ఈనాడు
అల్లూరి సీతారామరాజు
శుక్రవారం 6 ఫిబ్రవరి 2026

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో..

నేడు ప్రతిభా పాటవ పోటీలు

ఈనాడు, విశాఖపట్నం: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం ఉమ్మడి జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు జరగనున్నాయి. గోపాలపట్నం పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న మురళీకృష్ణ డిగ్రీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలోని 80 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రాంతీయస్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ఆయా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వారు ఉదయం 9 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.

తగని సాహసం.. తెస్తుంది ప్రమాదం

వాహన చోదకులతోపాటు ప్రయాణికులూ రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరముంది. ఇవేమీ పట్టకుండా కొందరు రాకపోకలు సాగిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. చోడవరం మండలం పీఎస్ పేట - జన్నవరం రోడ్డులో గురువారం పశువులను తరలిస్తున్న వ్యాన్ క్యాబిన్‌పై ఇద్దరు కూర్చున్నారు. వేగంగా వెళ్లే క్రమంలో గోతుల వద్ద, ఎదురుగా ఏదైనా అడ్డొచ్చి డ్రైవరు సడన్ బ్రేక్ వేస్తే వ్యాను పైనున్న ఇద్దరూ కింద పడే ప్రమాదముంది. ఇలా ప్రయాణించడం క్షేమం కాదని తెలియజేయడంతోపాటు వాహనాలను నడిపే వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. - న్యూస్‌టుడే, చోడవరం గ్రామీణం

సరిహద్దున.. తాళ్ల వంతెన!



ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో జాన్‌బై గ్రామానికి సమీపంలో నిర్మించిన తాళ్ల వంతెన అందర్నీ ఆకర్షిస్తోంది. సరిహద్దు ప్రాంతంలో ప్రజల రాకపోకలకు వంతెన సదుపాయం కల్పిస్తూ.. పర్యాటకులను ఆకర్షించేలా ఒడిశా ప్రభుత్వం ఈ వంతెన నిర్మాణం చేపట్టింది. పిల్లర్లు లేకుండా.. ఇనుపతీగలు, పలకలతో వంతెనను నిర్మించారు. ముంచంగిపుట్టు, పెదబయలు మండలాలకు సరిహద్దున ఉన్న తారాబు జలపాతం నుంచి 20 కి.మీ.ల దూరంలో రోప్ వంతెన నిర్మించడంతో రెండు రాష్ట్రాల నుంచి పర్యాటకులు పరుగులు తీస్తున్నారు. చింతపల్లి, లోతుగెడ్డ, సీలేరు, ధారకొండ ప్రాంతాల ప్రజలకు రాకపోలకు వీలు కలిగిందని సరిహద్దు ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. - ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

సంకేతం.. అందక సంకటం!

పాడేరు మండలంలోని బరిసింగి పంచాయతీ గడ్డివలస, బూరుగుపుట్టు, కొత్తవూరు గ్రామాలకు చెందిన రైతులు ఈ-కేవైసీ కోసం నానా అవస్థలు పడుతున్నారు. సిగ్నల్ కోసం కొండలు, గుట్టలు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. తక్షణమే ప్రభుత్వం స్పందించి బర్సింగి పంచాయతీ పరిధిలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ కల్పించాలని స్థానికులు డిమాండ్ చేశారు. - పాడేరు, న్యూస్‌టుడే

బరిసింగి సమీపంలో రైతుల పాట్లు

సంతలో ఫ్రాన్స్ దేశీయుల సందడి

ఆంధ్రా, ఒడిశా సరిహద్దులోని ఒనకడిల్లీ వారపు సంతలో గురువారం ఫ్రెంచ్‌కు చెందిన చిన్నారులు సందడి చేశారు. ఏటా శీతాకాలంలో జరిగే సంతకు విదేశీ పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. గురువారం ఫ్రాన్స్‌కు చెందిన ఏడుగురు కుటుంబ సభ్యులు వచ్చారు. - ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే

సంతలో ఫ్రెంచ్ చిన్నారులు

ఘాట్ ప్రయాణమంటే గుబులు

కొరవడిన భద్రత.. ఆందోళనలో వాహనదారులు

ఈనాడు డిజిటల్, పాడేరు

మన్యం అందాలు చూసేందుకు వస్తున్న పర్యాటకులను ఘాట్‌రోడ్డు భయపెడుతోంది. మొత్తం మలుపులతో.. ఇరుగ్గా ఉండే ఈ రహదారిపై పర్యాటకులకు పెద్దగా అవగాహన ఉండటం లేదు. ఇదే సమయంలో పక్కాగా భద్రతా చర్యలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్ల వెంబడి హెచ్చరిక బోర్డులు సక్రమంగా లేవు. రక్షణ గోడలు దెబ్బతిన్నా పట్టించుకోవడం లేదు. ప్రతి ఏడాది పక్కా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా యంత్రాంగం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో అటువంటి చర్యలు కనిపించడం లేదు.

మన్యంలో పర్యాటక ప్రాంతాలకు ఏటా లక్షల్లో సందర్శకులు వస్తారు. పెరుగుతున్న రద్దీకి తగ్గట్టు ఘాట్‌రోడ్ల భద్రతా కొరవడుతున్నాయి. ఒకప్పుడు డివిజన్‌గా ఉన్న పాడేరు ఇప్పుడు జిల్లా కేంద్రంగా మారింది. దీంతో ఆ మార్గంలో రాకపోకలు విపరీతంగా పెరిగాయి. వందల సంఖ్యలో వచ్చిపోయే వాహనాల్లో ఏ ఒక్కటి ఘాట్‌లో మొరాయించినా ట్రాఫిక్ నిలిచిపోతోంది. రాజమండ్రి నుంచి అరకు మీదుగా విజయనగరం వరకు ఎన్‌హెచ్ 516ఈ అభివృద్ధి చేస్తున్నారు. ఈ పనులు డుంబ్రిగుడ మండలం శివారు వరకు పూర్తయినా.. అరకు నుంచి ఘాట్‌రోడ్డులో ఎటువంటి పనులు జరగడం లేదు.

రక్షణగోడను ఢీకొని లోయలో దూసుకుపోయిన వ్యాన్

■ కొన్నాళ్ల క్రితం హైదరాబాద్‌కు చెందిన టూరిస్టులు బస్సులో అరకుకు వచ్చారు. తిరిగి వెళ్తుండగా డముకు దగ్గర లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా, ఎనిమిది మందికి గాయాలయ్యాయి.

■ ఇటీవల చింతూరు సమీపంలో భద్రాచలం వెళ్తున్న చిత్తూరు జిల్లా సందర్శకుల బస్సు రాత్రి వేళ అదుపు తప్పి లోయలో పడిపోయింది. తొమ్మిది మంది మృతి చెందారు. పలువురు గాయాలయ్యాయి. అతి వేగం, ఈ మార్గంపై అంచనా లేకపోవడం ప్రమాదానికి కారణమైంది.

గత ఏడాది రోడ్డు ప్రమాదాల వివరాలు	
ప్రమాదాలు	254
మృతులు	203
క్షతగాత్రులు	229

కారణాలివే : ★ అటవీ ప్రాంతంలో భారీ వృక్షాలను తొలగించేందుకు శాఖ అనుమతులు తప్పనిసరి కావడంతో పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ★ జిల్లా పరిధిలోని ఘాట్ రోడ్లలో ఎక్కడా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. రేడియం స్టిక్కర్లు సక్రమంగా కనిపించడం లేదు. ★ కీలకమైన మలుపుల్లో ఎక్కడా లైట్లు లేవు. పర్యాటకులు రాత్రి వేళ గమనించక ప్రమాదాల బారినపడుతున్నారు. ★ ప్రమాదాలు నివారించడంలో రక్షణ గోడలు కీలకం. వీటి నిర్వహణ సక్రమంగా లేదు. ★ వర్షా కాలంలో కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఇనుప కంచెతో కొండచరియలు రోడ్లపై పడకుండా గతంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కానీ.. ఇప్పటికీ అవి ఆచరణలోకి రాలేదు.

ఈ ప్రాంతాలు ప్రమాదకరం: ● పాడేరు మండల పరిధిలోని కోమాలమ్మ పనుకు ● వంజంగి వ్యూపాయింట్, 12 మైళ్లు, కందమామిడి ప్రాంతాలు ● అరకు-కాశీపట్నం ఘాట్‌లో డముకు దగ్గర మూలమలుపు ● డౌనూరు- లంబసింగి మధ్య బోడకొండమ్మ ఆలయ సమీపంలో ● లంబసింగి తొలి మలుపు దగ్గర.

భద్రతా చర్యలు చేపడతాం: ఘాట్ రోడ్డులో ప్రమాదాల కారణాలను తెలుసుకున్నాం. ముఖ్యమైన ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలంటూ ఆదేశించాం. పర్యాటకులకు ఎటువంటి ఆటంకం కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. ఇప్పటికే ఘాట్లలో భారీ వాహనాల రాకను నిలువరించాం. భద్రతా చర్యలు చేపడుతున్నాం. - అమిత్ బర్దార్, ఎస్పీ, అల్లూరి జిల్లా

ఈ-దస్త్రం.. ఇక పదిలం!

రికార్డుల కంప్యూటరీకరణ

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల్లో దస్త్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడ పడితే అక్కడ పేర్చేస్తున్నారు. కొన్నిచోట్ల మూటకట్టి అటకపై, మూలన నిల్వ ఉంచుతున్నారు. దీంతో విలువైన రికార్డులు మాయమవుతున్నాయి. కొందరు సిబ్బంది ద్వారా అక్రమంగా దస్త్రాలను మాయం చేయడం, కొన్ని పేజీలు చించివేయడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో రికార్డుల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దస్త్రాల కంప్యూటరీకరణ ప్రక్రియ చేపడుతున్నారు.

చెదలు పట్టి.. చిరిగిపోయి! : జిల్లా కలెక్టరేట్, రెవెన్యూ శాఖ, రెవెన్యూ డివిజనల్, తహసీల్దార్ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ అధ్వానంగా ఉంది. ఏ కార్యాలయానికి వెళ్లినా దస్త్రాల కట్టలు కుప్పలు, తెప్పలుగా కనిపిస్తున్నాయి. కొన్ని మండలాల్లో ప్రత్యేకంగా రికార్డు గదులుండగా.. మరికొన్ని చోట్ల బీరువాలు, అల్మారాలు, ర్యాక్‌లలో పేర్చేశారు. కొన్నింటికి చెదలు పట్టగా.. మరికొన్ని వర్షాలకు తడిసి, ఎలుకలు కొరికేయడం వల్ల చిరిగిపోతున్నాయి. చాలా కార్యాలయాల్లో ఎంతో విలువైన దస్త్రాలను సందర్శకులు వచ్చి వెళ్లే దారిలోనే పెడుతున్నారు. రెవెన్యూ, ఎంపీడీవో, ఇతర ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో సీసీ కెమెరాల నిర్వహణ అంతంతమాత్రంగానే ఉంది. జిల్లా కేంద్రంలో సైతం కొన్ని చోట్ల మాత్రమే సీసీ కెమెరాలున్నాయి. చాలా కారాలయాల్లో నిఘా కొరవడింది. కార్యాలయాలకు ఎవరు వచ్చి వెళ్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో కొన్నిచోట్ల దస్త్రాలు మాయమవడం, కొన్ని పేజీలు చిరిగిపోవడం జరుగుతోంది. కొన్ని కార్యాలయాల్లో రికార్డుల గదుల్లో ట్యాంపరింగ్ జరుగుతోంది. వీటన్నింటినీ అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అధికారులు అప్రమత్తంగా లేకపోవడంతో దస్త్రాలు మాయమవుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

అ'ధన'పు ఆశ.. అందక నిరాశ!

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే : పీఎం జన్‌మన్ పథకం గృహ నిర్మాణ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన అదనపు నిధులు నేటికీ విడుదల కాలేదు. పథకం లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం రూ. 2.39 లక్షలు అందజేస్తోంది. దీనికి అదనంగా మరో రూ. లక్ష అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించింది. వీటికోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ఎంతకూ నిధుల కేటాయింపు జరగకపోవడంతో తీవ్ర నిరాశ ఎదురవుతోంది.

జిల్లావ్యాప్తంగా పీఎం జన్‌మన్ పథకం ద్వారా గృహనిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వైకాపా హయాంలో ఈ పథకం పూర్తిగా నిర్వీర్యమవగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి దశలోనే గృహనిర్మాణ ప్రక్రియ జోరందుకుంది. జిల్లాలో పీఎం జన్‌మన్ పథకం కింద అర్హత పొందిన లబ్ధిదారులకు కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తోంది. పెరిగిన గృహనిర్మాణ సామగ్రి వ్యయంతో ఈ మొత్తం సరిపోక జిల్లాలోని ఆదివాసులు నిర్మాణాలకు పెద్దగా ఆసక్తి చూపలేదు. ఈ నేపథ్యంలో ఆదివాసీ గిరిజనులకు అదనపు ఆర్థిక సాయం అందిస్తామని అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రం నుంచి విడుదల కావాల్సిన నిధులు ఎప్పటికప్పుడు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమవుతున్నాయి. నిధులు సకాలంలో విడుదల అవుతుండటంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అదనపు సాయం మంజూరులో మాత్రం జాప్యం జరుగుతోంది. ఉప ప్రణాళిక ద్వారా ఈ సొమ్ము లబ్ధిదారులకు కేటాయించాల్సి ఉంది. ఉప ప్రణాళిక నిధులు వివిధ సాంకేతిక కారణాలతో బదలాయించలేదు. దీంతో వేలాది మంది లబ్ధిదారుల గృహనిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోతున్నాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

దీనిపై డీఈఈ రాజబాబును వివరణ కోరగా పీఎం జన్‌మన్ నిధులు ఎప్పటికప్పుడు విడుదల అవుతున్నాయని తెలిపారు. లబ్ధిదారులకు అదనంగా అందాల్సిన సొమ్ము కొన్ని సాంకేతిక కారణాలతో విడుదల కావాల్సి ఉందన్నారు.

పీఎం జన్‌మన్ నిధులతో నిర్మించిన ఓ లబ్ధిదారుని గృహం

పీఎం జన్‌మన్ లబ్ధిదారులు (అల్లూరి, పోలవరం)	ప్రారంభమైన యూనిట్లు	ప్రారంభం కాని యూనిట్లు
34,226	30,698	3,528

'ఉజ్వల్'లో గ్యాస్ కనెక్షన్ ఉచితం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లాలో దీపం-2 కింద గ్యాస్ కనెక్షన్లు ఉన్న 3.69 లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి నాలుగు సిలెండర్లు ఉచితంగా అందజేసి రూ. 71.51 కోట్ల రాయితీని ప్రభుత్వం భరించిందని పౌర సరఫరాల అధికారి కె.వి.ఎల్.ఎన్. మూర్తి చెప్పారు. దేవరాపల్లిలో గురువారం ఆయన మాట్లాడుతూ.. ఉజ్వల్ పథకంలో అర్హులను గుర్తించిన వారికి రూ. 4500 విలువైన గ్యాస్ కనెక్షన్ ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే స్మార్ట్‌కార్డులు అందజేస్తామన్నారు. జిల్లాలో 5.34 లక్షల రేషన్ కార్డులుండగా 5.32 లక్షల మందికి స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తయిందని చెప్పారు. కొత్తగా కార్డుల కోసం ఐదు వేల మంది దరఖాస్తు చేశారన్నారు. 1069 రేషన్ డిపోలుండగా వాటిలో ఖాళీగా ఉన్న 65 డీలర్ పోస్టులను గడచిన డిసెంబరులో భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా 32 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసేందుకు త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు చెప్పారు.

మే నుంచి గోధుమపిండి: జిల్లా కేంద్రంలో ప్రస్తుతం 40 వేల మంది రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి కేజీ గోధుమ పిండి రూ. 20 చొప్పున ఇస్తున్నట్లు డీఎస్ఓ మూర్తి చెప్పారు. జిల్లావ్యాప్తంగా మే నుంచి పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గృహావసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండరు (14.2 కేజీలు) ధర రూ. 860 మాత్రమేనని స్పష్టం చేశారు. అదనంగా వసూలు చేస్తే ఫిర్యాదు చేయవచ్చన్నారు.

ప్లాట్లు కొంటే పాట్లు ఉచితం

ఈనాడు, విశాఖపట్నం : మధ్య తరగతి ప్రజలు అప్పు చేసి, బంగారం తాకట్టు పెట్టి ప్లాట్లు కొనుగోలు చేస్తే విశాఖ మహా ప్రాంత అభివృద్ధి సంస్థ(వీఎంఆర్‌డీఏ) రిజిస్ట్రేషన్ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తోంది. కొనుగోలుదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు స్పందించడం లేదు. ఫలితంగా వందల మంది ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు ఎదురు చూస్తున్నారు.

మూడు జిల్లాల్లో 8 లేఅవుట్లు: విశాఖ, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో వీఎంఆర్‌డీఏ ఎనిమిది లేఅవుట్లను అభివృద్ధి చేసింది. 398 ఎకరాల్లో 2200 ప్లాట్లు వేశారు. వాటిల్లో లాటరీ కింద 844, వేలంలో 161 విక్రయించారు. వాటిల్లో ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేసినవి చాలా తక్కువ. విజయనగరం జిల్లాలోని జియ్యన్నవలస, రఘుమండ, విశాఖజిల్లా ఆనందపురం లేఅవుట్లలోని ప్లాట్లను దాదాపుగా అమ్మేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వాటిని కొనుగోలు చేశారు. ఇతర ప్రాంతాలకు చెందినవారు రిజిస్ట్రేషన్ల కోసం తరచూ విశాఖ రాలేక ఇబ్బందులు పడుతున్నారు. ఫోన్లలో సంప్రదిస్తున్నా వీఎంఆర్‌డీఏ ఉద్యోగులు పట్టించుకోవడం లేదు.

రఘుమండ లేఅవుట్

రిజిస్ట్రేషన్‌లో వీఎంఆర్డీఏ అలసత్వం | విసిగి వేసారుతున్న కొనుగోలుదారులు

లేఅవుట్	మొత్తం ప్లాట్లు	విక్రయించినవి
పాలవలస	558	521
జీవీ అగ్రహారం-1	388	9
జీవీ అగ్రహారం-2	83	4
రామవరం	375	3
జియ్యన్నవలస	152	150
రఘుమండ	287	280
గరివిడి	211	3
అడ్డూరు	146	35

అన్నీ అడ్డంకులే..: ఈ ప్లాట్లకు ఆన్‌లైన్‌లోనే డబ్బులు చెల్లించాలి. దరఖాస్తు చేశాక గడువులోగా చెల్లించకపోతే ఆ మొత్తానికి వడ్డీ వసూలు చేస్తున్నారు. అయితే డబ్బులు చెల్లించి ఏడాదైనా రిజిస్ట్రేషన్లు చేయకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సంబంధిత ప్లాట్లకు చెందిన సర్వే స్కెచ్ వివరాలు ప్లానింగ్ విభాగం అందించాలి. ఈ ప్రక్రియ ఆలస్యమవుతుండటంతో త్వరితగతిన రిజిస్ట్రేషన్లు చేయలేకపోతున్నారు.

ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తున్నాం..: ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో ఎదురవుతున్న ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయి. ఈ ప్రక్రియ వేగవంతం చేసేందుకు ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేస్తాం. ప్రతి విభాగం నుంచి అదనపు సిబ్బందిని నియమించి పని చేయిస్తాం. స్కెచ్చులు, సర్వే చేయడానికి అదనపు సిబ్బందిని నియమించుకోవాలని సూచించాం. ప్లాటు కొనుగోలు చేసిన తర్వాత 72 గంటల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నాం. - తేజ్‌భరత్, వీఎంఆర్‌డీఏ కమిషనర్

నాడు కష్టంగా.. నేడు సాఫీగా

ఎట్టకేలకు పాడేరు-వడ్డాది రోడ్డు పనులు

అద్దంలా కనిపిస్తున్న పాడేరు-వడ్డాది రహదారి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు- వడ్డాది రహదారి నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభం కావడంతో ఏళ్ల తరబడిగా అవస్థలు ఎదుర్కొంటున్న పాడేరు ఏజెన్సీవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే రహదారి మరమ్మతులపై గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. తాటిపర్తి నుంచి వడ్డాది వరకూ ఓ గుత్తేదారు నిర్మాణ పనులు చేపడుతుండగా.. వడ్డాది నుంచి వెంకన్నపాలెం కూడలి వరకూ మరో గుత్తేదారు పనులు చేయిస్తున్నారు. బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో సుమారు ఐదు సంవత్సరాలుగా రహదారి దుర్భరంగా మారింది. ఈ రహదారి మీదుగా వాహనాలు నడపడం ఓ సాహసంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాంకేతిక సమస్య పరిష్కరించారు. ఇటీవల నిర్మాణ పనులు పట్టాలెక్కాయి. తాటిపర్తి నుంచి వడ్డాది వరకూ 15 కిలోమీటర్ల రహదారి నిర్మాణ పనులు ప్రారంభించారు. వడ్డాది నుంచి చోడవరం మీదుగా వెంకన్నపాలెం కూడలి వరకూ ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేపడితే తమకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

★ పాడేరు- వడ్డాది రహదారిలో ప్రయాణికులు, సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న అవస్థలపై 'ఈనాడు'లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. గత ఏడాది సెప్టెంబర్ 30వ తేదీన 'ఈనాడు'లో 'ప్రయాణం దూరం.. రవాణా భారం.. రహదారి ఘోరం' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి అధికారులు స్పందించి.. రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి ప్రక్రియను వేగవంతం చేశారు. ఇప్పుడు కార్యరూపం దాల్చింది.

భయాన్ని వీడండి.. కొలువు పట్టండి

అరకులోయ, న్యూస్‌టుడే: గిరిజన నిరుద్యోగ యువత భయాన్ని వీడితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని ఎస్పీ అమిత్ బర్దార్ అన్నారు. అరకులోయలో నిరుద్యోగ యువతకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. యువత చిత్తశుద్ధి, ఏకాగ్రతతో చదవాలని పేర్కొన్నారు. ఎవరికి వారే పోటీగా భావించి కష్టపడి చదవాలన్నారు. కాకినాడకు చెందిన శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో ఆరు నెలల పాటు ఉచిత ఆన్‌లైన్ శిక్షణను అన్ని పోటీ పరీక్షలకు అందిస్తున్నామన్నారు. అరకులోయ శాఖా గ్రంథాలయంలో అవసరమైన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తాను మొదట ముంబయిలో ఓ ప్రైవేట్ ఉద్యోగాన్ని పొంది అక్కడే కొన్నాళ్లు గడిపానన్నారు. తర్వాత తనకు ఏమి అవసరం అన్న దానిని ప్రశ్నించుకొని.. ఐపీఎస్ అయ్యానని పేర్కొన్నారు. గిరిజనులు గంజాయి వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. డీఎస్పీ అభిషేక్, శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ అధ్యాపకులు శ్రీనివాసరావు, ఎస్సై గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు పుస్తకాలను అందజేస్తున్న ఎస్పీ అమిత్ బర్దార్

ఆయిల్‌పామ్ అ'ధర'హో

టన్ను రూ.20,680

ఆయిల్‌పామ్ రైతుల పంట పండింది. ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న ధర ఈ ఏడాది నుంచే అమలు కానుంది. తాజాగా సవరించిన ధరల ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి ఆయిల్‌పామ్ గెలలు టన్ను ధర రూ.20,680కి పెరిగింది. గతేడాది నవంబరులో టన్ను రూ. 19,598 ధర పలికింది. ఒకేసారి రూ. 20,680కి పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 'ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో నట్స్ రికవరీ' ఆధారంగా ధర నిర్ణయించారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో అనకాపల్లి, ఎలమంచిలి, దేవరాపల్లి, మాడుగుల, చీడికాడ, నర్సీపట్నం, రోలుగుంట, గొలుగొండ, పాయకరావుపేట, కోటవురట్ల, భీమునిపట్నం, కె.కోటపాడు, రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల్లో రెండు వేల మంది రైతులు ఐదు వేల ఎకరాలకు పైగా ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారు. 2025లో మార్చి, ఏప్రిల్ నెలల్లో ఒకేసారి టన్ను రూ. 20 వేలు దాటింది. ఆ తర్వాత తగ్గుతూ, పెరుగుతూ ఈ ఏడాది ప్రారంభం నుంచి రూ. 20,680 వరకు పెరగడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. - న్యూస్‌టుడే, రోలుగుంట

భోజనం బాగోలేదన్నందుకు విద్యార్థులను చితకబాదిన హెచ్‌ఎం

ధారకొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విజయ్‌కుమార్

మెరుగైన చికిత్స కోసం నర్సీపట్నం తరలింపు

సీలేరు, న్యూస్‌టుడే: జిల్లా గూడెంకొత్తవీధి మండలం ధారకొండ ఆశ్రమోన్నత పాఠశాలలో భోజనం బాగోలేదని ప్రశ్నించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు చితకబాదడంతో బాలలు ఆసుపత్రి పాలయ్యారు. బాధితుల కథనం ప్రకారం.. గురువారం మధ్యాహ్నం 8, 9 తరగతికి చెందిన విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడు హేమచంద్ర వద్దకు వచ్చి పాఠశాలలో భోజనాలు బాగోవడం లేదని, మెనూ సక్రమంగా అమలు చేసేలా చూడాలని కోరారు. హెచ్‌ఎం ఆగ్రహంతో ఊగిపోయి.. గుమ్మిరేవుల పంచాయతీ చోడిరాయికు చెందిన విజయ్‌కుమార్, దారకొండ ఒడియా క్యాంపునకు చెందిన ప్రభుదాస్‌లను చితకబాదారు. విజయకుమార్‌కు ఫిట్స్ వచ్చి పాఠశాలలోనే పడిపోవడంతోపాటు.. ప్రభుదాస్ ఆందోళనకు గురవ్వడంతో ధారకొండ పీహెచ్‌సీకి తరలించారు. వైద్యాధికారి బాబ్జి ఆక్సిజన్ అందజేసి ఇంజెక్షన్లు వేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆసుపత్రికి చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పిల్లలకు మెరుగైన వైద్యపరీక్షలు చేయించాలని డిమాండ్ చేయడంతో నర్సీపట్నం తరలించారు. స్థానికులు ఈ విషయాన్ని కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులకు సామాజిక మాధ్యమాల ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై విచారణ జరపాలని ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మిని.. గిరిజన సంక్షేమ శాఖ డీడీ పరిమళ ఆదేశించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి ఎ.బుజ్జిబాబు డిమాండ్ చేశారు. ★ పాఠశాల ఎల్‌ఎంసీ ఛైర్మన్ మణితో బాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆసుపత్రి వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. పాఠశాల సిబ్బంది అగౌరవంగా మాట్లాడారని ఎల్‌ఎంసీ ఛైర్మన్ మణి అన్నారు.

ఆసుపత్రి వద్ద పాఠశాల సిబ్బందిని నిలదీస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

మద్యానికి బానిసైన భర్త.. ఆవేదనతో భార్య ఆత్మహత్య

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: మద్యానికి భర్త బానిసవడంతో మనస్తాపం చెందిన భార్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అరమ పంచాయతీ పనసపుట్టులో చోటుచేసుకుంది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కిల్లో పుల్‌మొత్తి(60) భర్త దొసా రోజూ మద్యం తాగుతూ ఇంటికి వచ్చేవాడు. మద్యం తాగడం మానేయ్యాలని భార్య కోరేది. ఆయనలో మార్పు లేకపోవడంతో మనస్తాపానికి గురైన ఆమె బుధవారం రాత్రి పురుగుల మందు తాగింది. అపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఆమెను కుటుంబీకులు అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి ఆమె మృతిచెందింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

'ఇగ్నో'లో ప్రవేశాలకు గడువు పొడిగింపు

విశాఖపట్నం: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో)లో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సుల ప్రవేశాలకు ఈనెల 15వ వరకు గడువు పొడిగించినట్లు విశాఖ కేంద్రం సీనియర్ ఆర్‌డీ ధర్మారావు తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

సాంకేతికతపై అవగాహన అవసరం

చింతపల్లి గ్రామీణం: గిరి విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాలపై అవగాహన పెంచుకోవాలని ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి పేర్కొన్నారు. చింతపల్లి డిగ్రీ, ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, పలు ఆశ్రమ పాఠశాలలకు ప్రత్యేక సంచార ల్యాబ్ (బస్సు) గురువారం చేరుకుంది. స్వదేశీ సాంకేతికతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చింతపల్లి ఎస్సై వీరబాబు, ఎంఈవో ప్రసాద్ ల్యాబ్‌ను సందర్శించారు.

సంచారల్యాబ్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు

సీలేరులో చతుర్దశి పూజలు

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు శివాలయంలో సంకష్టహర చతుర్థి పూజలు గురువారం నిర్వహించారు. అర్చకుడు దామోదర్ శర్మ ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

వినాయకుని పూజలో భక్తులు

ఈనాడు, విశాఖపట్నం: రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న దొంగలను పట్టుకోవడం, రైల్వే ఆస్తుల పరిరక్షణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా తదితర కేసులను ఛేదించడంలో వాల్తేరు డివిజన్ రైల్వే పోలీసులు అత్యున్నత ప్రతిభ చూపారు. వారి సేవల్ని మెచ్చిన రైల్వేశాఖ బుధవారం భువనేశ్వర్‌లో జరిగిన కార్యక్రమంలో విశిష్ట సేవా పురస్కారాలతో సత్కరించింది.

దొంగల ఆటకట్టు.. గంజాయి గుట్టురట్టు

★ ప్రతిభ చాటిన వాల్తేరు ఆర్పీఎఫ్ అధికారులు
★ విశిష్ట రైలు సేవా పురస్కారాల ప్రదానం

ఏఎస్‌సీ బెహరా బరుణ్‌కుమార్: వాల్తేరు డివిజన్‌లో అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రైల్వే ఆస్తులకు భద్రత కల్పించడం, ప్రయాణికుల రక్షణ విషయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించారు. పూరి రథయాత్ర సమయంలో ప్రయాణికుల రద్దీని నియంత్రించడంలో విజయవంతమయ్యారు. మర్రిపాలెం కేంద్రంగా కదిలే రైళ్ల నుంచి డీజిల్ దొంగతనానికి పాల్పడుతున్న నేరస్థులను అరెస్టు చేసి విలువైన ఇంధనం స్వాధీనం చేసుకున్నారు.
★ రాయగడ ప్రాంతంలో రైళ్లలోని ఆహార ధాన్యాలను ఎత్తుక్కెళ్లే దొంగలను మాటువేసి పట్టుకున్నారు. దొంగలించిన ఆహార ధాన్యాల బస్తాలను స్వాధీనం చేసుకున్నారు.

ఏఎస్ఐ కిల్లి ఉమామహేశ్వరరావు: వాల్తేరు డివిజన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎగ్జిక్యుటివ్)హోదాలో విధులు నిర్వహిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆయన 2006లో ఆర్పీఎఫ్‌లో చేరారు. నేర కేసులను ఛేదించడంలో ప్రతిభ చూపారు. ప్రయాణికుల వస్తువులు, బంగారం దోచుకునే నాలుగు దొంగల ముఠా ఆట కట్టించారు. రూ.93.48 లక్షల సొత్తు స్వాధీనం చేసుకున్నారు. 75 మంది ప్రయాణికులకు వారి వస్తువులను తిరిగి అప్పగించారు.
★ విశాఖ మీదుగా ఒడిశా, తమిళనాడు, కర్ణాటక ఇతర రాష్ట్రాలకు మాదక ద్రవ్యాలను తరలించే ముఠాలను పట్టుకున్నారు. ★ 35 మంది గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేసి 582 కేజీల గంజాయి, రూ.1.16 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే 30 నార్కోటిక్స్ కేసులు నమోదు చేశారు. ★ రైల్వేకు చెందిన విలువైన ఖనిజాలను తరలిస్తున్న దొంగలను, హత్య కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరిని పట్టుకున్నారు.
★ విశాఖ రైల్వే స్టేషన్‌లో గత ఏడాది తనిఖీ చేసి మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న 12 మంది వ్యక్తులను పట్టుకున్నారు. 12 మంది బాలికలను కాపాడారు.

హలో డాక్టర్.. 'సామాజిక' యాక్టర్..!

ఈనాడు, విశాఖపట్నం: డాక్టర్ మాదిన ప్రసాదరావు.. విశాఖ పశు సంవర్ధక శాఖలో సంయుక్త సంచాలకులు (ఏడీ). పాడి రైతులకు అవగాహన కల్పించేందుకు ఒక్కోసారి కళాకారుడిగా మారతారు. మరోసారి శిక్షకుడిగా మారి పశు వైద్యులు, సిబ్బంది, రైతులకు మెలకువలు నేర్పిస్తున్నారు. మూడు దశాబ్దాలుగా వేలాది మంది పాడి రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ఇటీవల జాతీయస్థాయిలో డాక్టర్ సీఎం సింగ్ సుశ్రుత గౌరవ్ రత్న సమ్మాన్-2025 అవార్డు అందుకున్నారు.

● ఇప్పటివరకు 7 పుస్తకాలు, 154 వ్యాసాలు, 10 విజయగాథలు రచించారు. 'ఈటీవీ' అన్నదాతలో ఆయనవి 174 కార్యక్రమాలు, ఇతర టీవీ ఛానళ్లలో 36 కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.

● సామాజిక మాధ్యమాల ద్వారా ఉచితంగా టెలిమెడిసన్ సేవలందించడంతో పాటు ప్రతిరోజు 100 మందికి పైగా పాడి రైతుల ప్రశ్నలకు స్పందిస్తున్నారు. నూతన పద్ధతులు క్షేత్రస్థాయిలో రైతులకు చేరేలా కృషి చేస్తున్నారు. ఈ వనరులు ప్రస్తుతం రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమాల్లో కీలకంగా మారాయి.

లఘు చిత్రంలో గొర్రెల పెంపకందారుగా ప్రసాదరావు

40 మిలియన్ వీక్షణలు..: ప్రసాదరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా పెద్ద శ్రీరాంపురం. పాడి రైతులకు సేవ చేయాలన్న తండ్రి కలను నిజం చేస్తూ 1995లో పశు వైద్యుడిగా ప్రయాణాన్ని ప్రారంభించారు. 'కనీసం రెండు పాలిచ్చే పశువులు పెంచుకుంటే కుటుంబానికి ఆర్థిక భరోసా' అనే సందేశాన్ని రైతుల మనసుల్లో నాటారు.

లఘు చిత్రాలు, వీడియోలతో అవగాహన
డాక్టర్ సీఎం సింగ్ సుశ్రుత గౌరవ్ రత్న సమ్మాన్ అవార్డుకు ఎంపిక
పశుసంవర్ధక శాఖ ఏడీ ప్రసాదరావు ప్రస్థానమిదీ

● కొవిడ్ సమయంలో లఘు చిత్రాలు, యూట్యూబ్ వీడియోల ద్వారా పశువుల ఆరోగ్యం, వ్యాధి నివారణ, పాడి పోషణ, ప్రభుత్వ పథకాలపై రైతులు, పశువైద్య సిబ్బందికి అవగాహన కల్పించడం ప్రారంభించారు. ఇప్పటి వరకు 6 లఘు చిత్రాలు, 350కి పైగా యూట్యూబ్ వీడియోలు రూపొందించారు. ఆ వీడియోలు అనతి కాలంలోనే 1.10 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు, 40 మిలియన్ వీక్షణలతో ప్రజలకు చేరువైంది.

అందుకున్న అవార్డులు..: గతంలో పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా 'రైతు నేస్తం' అవార్డు, 2007లో ఏపీ ప్రభుత్వం నుంచి డాక్టర్ సీకే రావు అవార్డు, 2023లో కేంద్ర ప్రభుత్వం నుంచి దక్షిణ ప్రాంత ఉత్తమ ఫీల్డ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌గా గుర్తింపు పొందారు.

రైతుల అభివృద్ధికి కేవీకేలు దోహదం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కృషి విజ్ఞాన కేంద్రాల (కేవీకే) ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు రైతుల అభివృద్ధికి దోహదపడుతున్నాయని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం సంచాలకులు డాక్టర్ జి.శివనారాయణ చెప్పారు. కొండెంపూడి కేవీకేను గురువారం సందర్శించారు. రైతులకు నిర్వహిస్తున్న శిక్షణ, విస్తరణ కార్యకలాపాలపై సమీక్షించారు. పరిశీలన క్షేత్రాలు, ప్రథమ శ్రేణి క్షేత్రాలు, రైతు శిక్షణ కార్యక్రమాలను పరిశీలించి రైతులకు అందిస్తున్న సాంకేతిక సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన ఇన్‌పుట్ డీలర్లకు నిర్వహిస్తున్న సమగ్ర పోషణ యాజమాన్య శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు.

మైదానం ఉండాలి.. ఆటలాడించాలి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), నర్సీపట్నం, న్యూస్‌టుడే

'ప్రైవేటు'లోనూ వ్యాయామ విద్య అమలుకు ఆదేశాలు

ప్రైవేటు పాఠశాలల్లోనూ వ్యాయామ విద్య అమలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో సుమారు 178 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో పూర్తిస్థాయి క్రీడామైదానాలు ఉన్నవి 53 మాత్రమే. కొందరు దూరంగా స్థలాలను లీజుకు తీసుకుని విద్యార్థులను అక్కడకు తీసుకువెళ్లి ఆటలు ఆడిస్తున్నారు. ఈ పరిస్థితి సరిచేసేలా అన్ని చోట్ల బాలలంతా క్రీడల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను సర్కారు ఆదేశించింది.
★ ప్రభుత్వ పాఠశాలల్లో రోజూ ఒక గంట సమయం ఆటలకు కేటాయిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఆటలకు ప్రత్యేకంగా పీరియడ్ అంటూ లేదు. ఎప్పుడో ఒకసారి మొక్కుబడిగా ఆటలాడిస్తున్నారు. ఇకపై ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు రోజూ గంట సమయం ఆటలకు కేటాయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.
★ వ్యాయామ విద్యకు సంబంధించి ప్రభుత్వ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులతో ఉదయం అసెంబ్లీలో పది నిమిషాలు ధ్యానం చేయించాలి. వారానికి ఆరు పీరియడ్లు ఆటలాడించాలి. ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి. వారంలో ఒక పీరియడ్ వ్యాయామ విద్యకు ప్రత్యేకంగా కేటాయించాలని నర్సీపట్నం మండల విద్యాశాఖాధికారి తలుపులు చెప్పారు.

పురపాలక మైదానంలో ఆటలాడుతున్న విద్యార్థులు

'మీ ఊళ్లో తీర్థమా! అయితే పందేలు, జూదం నిర్వహించుకోండి. మేమేమీ అడ్డుపడం. కానీ.. స్టేషన్ మామూలు తలోకొంత ఇచ్చేయండి. ఏం జరిగినా విషయం బయటకు పొక్కకుండా చూసుకోండి'.. గ్రామాల్లో జరుగుతున్న తీర్థాల నిర్వహణపై పోలీసులు అనుసరిస్తున్న తీరిది.... ఈనాడు డిజిటల్, అనకాపల్లి

కాసులిచ్చెయ్.. కాయ్ రాజా కాయ్!

తీర్థాల్లో జూదాలపై పోలీసుల శీతకన్ను

జూదానికి సెప 'రేటు'

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారికి అడ్డుకట్ట వేయాల్సిన పోలీసులే దారితప్పుతున్నారు. సంపాదన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. గ్రామాల్లో తీర్థం నిర్వహించాలన్నా.. చేయి తడపందే అనుమతివ్వడంలేదు. దీంతోపాటు ఇష్టారాజ్యంగా కోడిపందేలకు అనుమతిస్తున్నారు. కోళ్లకు కత్తులు కట్టి కాలు దువ్విస్తున్నారు. ప్రస్తుతం మాడుగుల, చోడవరం నియోజకవర్గాల్లో తీర్థాల సందర్భంగా పందేలు జోరుగా సాగుతున్నాయి. దీంతోపాటు గుండాట, కాయ్‌రాజా కాయ్, లాటరీ బల్లాటలు బహిరంగానే ఆటలాడుతున్నారు.

రెండు నియోజకవర్గాల్లో ఎక్కడ తీర్థం జరిగినా స్టేషన్ మామూలు ఇవ్వాల్సిందే. దీంతోపాటు పందేలు, జూదాలు పెట్టుకుంటామంటే బల్లకు రూ. 5 వేల చొప్పున ఇవ్వాలని కొన్ని స్టేషన్లలో డిమాండ్ చేస్తున్నారు. రాత్రి ఏ సమయం వరకు స్టేజ్ డ్యాన్సులు నిర్వహిస్తున్నా పట్టించుకోవడం లేదు. కోడిపందేలు నిర్వహించే పక్షంలో రూ. 50 వేలు డిమాండ్ చేస్తున్నారు. తీర్థం జరుగుతున్న ప్రాంతానికి ఒకటి రెండు కి.మీ దూరంలో ఈ కోడిపందేలు నిర్వహిస్తున్నారు. దారి మధ్యలో ఒకరిద్దరి అనుచరులను పెట్టుకుని ఆడిస్తున్నారు. పోలీసుల అలజడి వస్తే.. ఈలోగా మకాం మార్చేస్తున్నారు.

సీఐ బదిలీకి రంగం సిద్ధం

ఈనెల మొదట్లో చీడికాడ తీర్థం సందర్భంగా రెండు కి.మీ. దూరంలో కల్లాల్లో కత్తులు కట్టి కోడి పందేలు నిర్వహించారు. కోడి ఎగిరి ఓ వృద్ధుడి కాలికి కోడి కత్తి తగిలి గాయమైంది. తీవ్రంగా రక్తస్రావం కావడంతో అపస్మారక స్థితికి చేరుకుని మరణించాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కనుసన్నల్లోనే పందేలు నిర్వహించడంపై జిల్లా ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఈ వ్యవహారంలో స్థానికంగా ఉన్న సీఐ పైడపునాయుడి ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్పీ ఆదేశాలతో ఆయన రెండు రోజులుగా జిల్లా కార్యాలయానికి హాజరవుతున్నారు. దీంతోపాటు తీర్థాల సందర్భంగా ఎక్కడెక్కడ పందేలు నిర్వహిస్తున్నారు, సంక్రాంతి నుంచి ఏ ప్రాంతాల్లో జరుగుతున్నాయి వంటి వివరాలు సేకరించే పనిలో పోలీసు ఉన్నతాధికారులు నిమగ్నమైనట్లు తెలుస్తోంది.

కోడిపందేల నిర్వహణపై ఆరా: కోడి పందేలు జిల్లాలో ఎక్కడెక్కడ నిర్వహిస్తున్నారో వివరాలు సేకరిస్తున్నాం. చీడికాడలో ఇటీవల జరిగిన వ్యవహారంపై సమగ్ర విచారణ చేస్తున్నాం. వచ్చిన నివేదిక బట్టి తదుపరి చర్యలు తీసుకుంటాం. కోడి పందేలు నిర్వహించి పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు.
– తుహిన్‌సిన్హా, ఎస్పీ, అనకాపల్లి

ఉపాధ్యాయుడి వికృత చేష్టలపై ఆందోళన

పాడేరు, న్యూస్‌టుడే: మారుమూల అయినాడ పంచాయతీ రాయిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు విద్యార్థినులతో వికృత చేష్టలకు పాల్పడటంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులు ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలపడంతో గురువారం పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. ఉపాధ్యాయుడిని తక్షణమే తొలగించాలని, కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. మండల విద్యాశాఖాధికారి కె.సువర్ణరాజు రాయిపాలెం పాఠశాలకు చేరుకుని విచారణ చేపట్టారు. ఉపాధ్యాయుడు సమావేశం నెపంతో గైర్హాజరు కాగా.. మండల విద్యాశాఖాధికారి తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు సేకరించారు. నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి అందిస్తామని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈఓ

కేజీహెచ్‌కు వెళ్లేందుకు కౌన్సెలింగ్

సీలేరు, న్యూస్‌టుడే: అనారోగ్యానికి గురైన విద్యార్థి మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు వెళ్లేందుకు మొండికేస్తే.. సహాయ గిరిజన సంక్షేమాధికారి (ఏటీడబ్ల్యూఓ) ఆ విద్యార్థిని, తల్లిదండ్రులను ఒప్పించారు. దారకొండ ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న పూజారి సూరిబాబు బుధవారం రాత్రి అకస్మాత్తుగా కాళ్లు కదపలేక స్పృహ కోల్పోయాడు. విషయం తెలుసుకున్న ఏటీడబ్ల్యూఓ నగ జయలక్ష్మి విద్యార్థిని చింతపల్లి తీసుకురమ్మని సూచించారు. విద్యార్థిని చింతపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కు తరలించాలని సూచించడంతో సూరిబాబు, తల్లిదండ్రులు అంగీకరించలేదు. ఏటీడబ్ల్యూఓ వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. తల్లిదండ్రులు అంగీకరించడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు.

విద్యార్థి సూరిబాబును కేజీహెచ్‌కు తరలిస్తున్న ఏటీడబ్ల్యూఓ

హస్తకళలపై అవగాహన

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: యువత భారతీయ హస్తకళలపై అవగాహన కలిగి ఉండాలని కేంద్ర జౌళి మంత్రిత్వశాఖ హస్తకళల విభాగం సహాయ డైరెక్టర్ అపర్ణలక్ష్మి అన్నారు. జౌళిమంత్రిత్వశాఖ హస్తకళల విభాగం, ఏపీ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 25 మంది హస్త కళాకారులు హాజరై విద్యార్థులకు వివిధ అంశాలను వివరించారు. వారి హస్తకళలను ప్రదర్శించారు. ప్రిన్సిపల్ చలపతిరావు, డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సహాయ డైరెక్టరు అపర్ణలక్ష్మి

మెనూ అమలు తప్పనిసరి

సీలేరు, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి బాలుర ఆశ్రమ పాఠశాలను ఎంపీపీ బోయిన కుమారి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, సిబ్బందితో మాట్లాడారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. తరగతి గదులు, వసతిగృహం ఒక్క దగ్గరగా ఉండటంతో ఇబ్బంది పడుతున్నట్లు విద్యార్థులు ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచి కె.సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీపీ కుమారి

సినిమా చిత్రీకరణ సందడి

నాతవరం, న్యూస్‌టుడే: నాతవరంలో సినిమా చిత్రీకరణ సందడి నెలకొంది. విలేజ్ టాకీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న హాస్య కథా చిత్రానికి సంబంధించి పలు సన్నివేశాలను గురువారం చిత్రీకరించారు. సచివాలయ ఉద్యోగి పాత్రలో కథానాయిక బ్రిగిడా సాగా, ఆమె తండ్రి పాత్రలో నటుడు బెనర్జీ నటించారు. కుమార్తెను కార్యాలయానికి తీసుకొచ్చిన సందర్భం, హీరో శ్రీనివాస్‌పై మరికొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. లోతుగెడ్డ పంచాయతీ దోమలగొంది గ్రామానికి చెందిన దాసు, పోతురాజుగున్నల గ్రామానికి చెందిన వంతల జానకమ్మ గురువారం ద్విచక్రవాహనంపై చింతపల్లి వస్తుండగా.. మార్గ మధ్యలో కొలపరి వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డాడు. అటుగా చింతపల్లి వస్తున్న ఎంపీపీ అనూషాదేవి, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య క్షతగాత్రులను అంబులెన్సులో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్థానిక వైద్యులు ప్రథమ చికిత్స అందించి.. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

జి.మాడుగుల, న్యూస్‌టుడే: భీరం పంచాయతీలోని అనర్భ గ్రామ సమీపంలో గురువారం జీపు, ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. ఇద్దరి కాళ్లు విరిగిపోయి పరిస్థితి విషమంగా మారింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కిల్లంకోట పంచాయతీ కె.బందవీధి గ్రామానికి చెందిన తీపూరి తిరుపతిరావు, ఎండ్రపల్లి మురళి ద్విచక్ర వాహనంపై జి.మాడుగుల వెళ్లి తిరుగు ప్రయాణమయ్యారు. భీరం పంచాయతీ అనర్భ సమీపంలో.. మద్దిగరువు వారపు సంత నుంచి ప్రయాణికులతో వస్తున్న జీపు, బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను జి.మాడుగుల పీహెచ్‌సీకి, అక్కడినుంచి పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు.

ఘటనా స్థలంలో క్షతగాత్రులు

పదో తరగతి విద్యార్థులపై శ్రద్ధ

కొయ్యూరు, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి (ఇన్‌ఛార్జ్) రావి కృష్ణారావు అన్నారు. కొయ్యూరులోని బీసీ బాలికల వసతిగృహాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, స్టోర్ గదిని పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు. ఇన్‌ఛార్జి మేట్రిన్ ఐ.సత్యవతి పాల్గొన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న జిల్లా బీసీ సంక్షేమ అధికారి కృష్ణారావు

అవకతవకలకు తావివ్వొద్దు

హుకుంపేట, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో అవకతవకలు లేకుండా చూడాలని ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) విద్యాసాగర్ పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలో అన్ని విభాగాల ద్వారా అభివృద్ధి పనులకు రూ. 47 కోట్లతో పనులు నిర్వహించారని తెలిపారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎంపీపీ రాజుబాబు, ఏపీవో మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలో ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాసాగర్ తదితరులు

ఏపీ జట్టు కోచ్‌గా కృష్ణవేణి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9 వరకు బెంగళూరులో జరగనున్న 69వ జాతీయ స్కూల్ గేమ్స్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో అండర్-19 మహిళా రాష్ట్ర జట్టుకు నర్సీపట్నంకు చెందిన **కొలుకుల కృష్ణవేణి** కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్‌గా ఆమె ఒంగోలులో పనిచేస్తున్నారు. శాప్ సీనియర్ కోచ్ కె.అబ్బు, సీనియర్ కోచ్ వై.శేఖర్, నింజాస్ అకాడమీ డైరెక్టర్ నారాయణరావు, శ్రావణ్ ఆమెను అభినందించారు.

JOBS
ఉచితహాస్టల్‌తో శిక్షణ& ఉపాధి
నిరుద్యోగ యువతీ/యువకులకు ఎలక్ట్రానిక్స్ హార్డ్‌వేర్ అసెంబ్లీ ఆపరేటర్, M.S.Office, స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ ఇవ్వబడును. 9704633675, 7331144859.

వల నిండుగా.. కల పండగా

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ చేపలరేవులో కేంద్రంగా ఆరు నెలల, 15 రోజుల వ్యవధిలో లక్ష టన్నులకు పైగా మత్స్యరాశుల దిగుబడి వచ్చింది. గత ఏడాదితో పోల్చితే ప్రస్తుతం సీజన్ ప్రారంభం నుంచి మత్స్య దిగుబడులు ఆశాజనకంగానే ఉంటున్నాయి. దీంతో నిర్దేశిత లక్ష్యం దిశగా మత్స్యశాఖ దూసుకెళుతోంది.

ట్యూనా చేపలు

'కూటమి' చేయూత..

● కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్యపరిశ్రమ అభివృద్ధికి చేయూత అందిస్తుంది.

● మత్స్యకారులకు ఇంధన రాయితీ, ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి రూ.10 లక్షల పరిహారం, వలలు, ఇతర సామగ్రి పంపిణీ, బోట్లకు ఉచితంగా ట్రాన్స్‌పాండర్లు అమర్చడం వంటి కార్యక్రమాలు అమలు చేస్తుంది.

● వేట విధానాలపై శిక్షణ ఇవ్వడంతో పాటు ట్యూనా చేపల వేటకు అనుకూలమైన ప్రోత్సాహాలు అందిస్తుండడంతో దిగుబడులు పెరుగుతున్నాయి.

ఇదీ పరిస్థితి..!: ■ విశాఖ చేపలరేవు ద్వారా 700 మరబోట్లు, వెయ్యి ఇంజిన్ బోట్లు, 3 వేల వరకు తెప్పబోట్లు వేట సాగిస్తున్నాయి.
■ ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు వేట నిషేధం అమల్లో ఉంటుంది. మిగిలిన పది నెలల పాటు వేట సాగుతోంది. ■ ప్రస్తుత సీజన్‌లో 1.44 లక్షల టన్నుల దిగుబడులు లక్ష్యంగా మత్స్యశాఖ నిర్ణయించింది. 2025 జూన్ 15 నుంచి డిసెంబరు 31 వరకు 1,00,351 టన్నుల మేర దిగుబడులు వచ్చాయి.
■ వాటిల్లో చేపలు 79,569 టన్నులు, రొయ్యలు 20,782 టన్నులు ఉన్నాయి. ఆయా మత్స్యరాశుల విలువ రూ.1,608 కోట్లు వరకు ఉంటుందని మత్స్యశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.
■ ట్యూనా చేపల శుద్ధి, నిల్వకు అవసరమైన వసతులు కల్పిస్తే వాటిని విదేశాలకు ఎగుమతి చేయొచ్చని, ప్రస్తుతం వాటిల్లో ఎక్కువ శాతం దేశీయ మార్కెట్లకు తరలించాల్సి వస్తోందని మత్స్యకారులు, బోటు ఆపరేటర్లు చెబుతున్నారు.

ఆశాజనకంగా మత్స్య దిగుబడులు



మత్స్యకారుల్లో ఉత్సాహం : అన్ని విధాలుగా అనుకూల పరిస్థితులు ఉండడంతో, ప్రస్తుత సీజన్‌లో లక్ష్యానికి మించి దిగుబడులు వస్తాయని భావిస్తున్నాం. ప్రభుత్వం తరఫున అన్ని కార్యక్రమాలు, పథకాలు సకాలంలోనే అమలు జరుగుతుండడంతో మత్స్యకారులు ఉత్సాహంగా వేట సాగిస్తున్నారు.
–పి.లక్ష్మణరావు, డీడీ, మత్స్యశాఖ

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ రమణబాబు పేర్కొన్నారు. వేసవి కార్యాచరణ ప్రణాళిక అమల్లో భాగంగా గురువారం క్రాష్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. చేతిపంపులు, పైపులైన్ల మరమ్మతులకు వీలుగా సంచార వాహనాన్ని గ్రామాల్లోకి పంపుతున్నామని తెలిపారు. తాగునీటి సరఫరా విభాగం జేఈ కల్యాణ్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంచార వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ రమణబాబు, జేఈ కల్యాణ్‌బాబు

వసతులు కల్పించడంలో విఫలం

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: కొరవంగి నుంచి గిన్నెలకోట పంచాయతీ తమలం వరకు తారురోడ్డు నిర్మించాలని సీపీఎం నాయకులు సన్నిబాబు డిమాండ్ చేశారు. గురువారం కొరవంగి పంచాయతీ గొల్ల గ్రామాన్ని సీపీఎం నాయకులు సందర్శించారు. మారుమూల గ్రామాలకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని పేర్కొన్నారు. లోవరాజు, సత్తిబాబు బి. దొర, సింహాచలం పాల్గొన్నారు.

కొరవంగి- తమలం రోడ్డు పరిశీలిస్తున్న నేతలు

లేబర్ కోడ్స్‌తో తీవ్ర నష్టం

చింతపల్లి గ్రామీణం, నూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఈనెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు భారీగా పాల్గొనాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ కోరారు. చింతపల్లి పంచాయతీ పారిశుద్ధ్య, హెచ్‌ఎన్‌టీసీ కార్మికులు గురువారం సంబంధిత అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. లేబర్‌కోడ్స్‌తో కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కార్మికులు శ్రీను, నూకరాజు, పాపయమ్మ, నాయుడు, రాజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

పద్మాపురం ఉద్యానం వద్ద సమ్మె నోటీసులతో కార్మికులు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: నూతన లేబర్‌కోడ్లు రద్దు, కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ ఈనెల 12న దేశవ్యాప్త కార్మిక సమ్మెకు అరకులోయ పర్యాటక కేంద్రాల కార్మికులు మద్దతు తెలిపారు. సీఐటీయూ ఆధ్వర్యంలో అరకులోయలో గిరిజన మ్యూజియం, కొత్తవలస హెచ్‌ఎన్‌టీసీ, పద్మాపురం ఉద్యానం, డుంబ్రిగుడ చాపరాయి పర్యాటక కేంద్రాల కార్మికులతో యూనియన్ నాయకులు రాజు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు భగత్‌రాం సమావేశం నిర్వహించారు. మేనేజర్లకు సమ్మె నోటీసు అందజేశారు. జగ్గారావు, శ్రీరాం, రాజు, ప్రశాంత్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: కార్మిక చట్టాల రద్దు సరి కాదని సీపీఎం మండల కార్యదర్శి లక్ష్మణరావు పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావుకు గురువారం వినతిపత్రం అందించారు. సీపీఎం నాయకులు బాలకృష్ణ, అప్పారావు, కృష్ణారావు పాల్గొన్నారు.

తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	125	120
లైవ్	152	140
డ్రెస్‌డ్	220	250
స్కిన్‌లెస్	251	260

(c) eenadu

పెదబయలు, న్యూస్‌టుడే: ?: పెదబయలులో ఐటీడీఏ ఆధ్వర్యంలోని ఉద్యోగుల నివాసగృహాలు శిథిలావస్థకు చేరాయి. వీటికి మరమ్మతులు చేయాలి. – సత్యారావు, ఉద్యోగి, పెదబయలు
✓: ఐటీడీఏకు ప్రతిపాదనలు పంపుతాం.

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు: 89853 66570 | అరకులోయ: 63034 86346 | చింతపల్లి: 94404 07658

నిధులు మంజూరైతే పనులు చేయిస్తాం. – రాము, ఏఈ, గిరిజనసంక్షేమశాఖ, పెదబయలు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: ?: గెమ్మెలి గ్రామంలో తాగునీటి సమస్య ఉంది. నాలుగు నెలల క్రితం జరిగిన గ్రామసభలో తెలియజేసినా పరిష్కారం కాలేదు. – నాయుడు, గెమ్మెలి
✓: మరమ్మతులు చేయాలని పంచాయతీ కార్యదర్శికి చెప్పాను. – నాగభూషణ్, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్, జి.మాడుగుల

జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా శ్రీనివాస్

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ప్రొఫెసర్ డాక్టర్ కె.శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో జనరల్ విభాగం సర్జన్ (హెచ్‌ఓడీ)గా పనిచేస్తున్న ఈయన్ను పర్యవేక్షకులుగా నియమిస్తూ వైద్యఆరోగ్య శాఖ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాల అధికారులు, స్టాఫ్ నర్సులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, ప్రజలు సమన్వయం చేస్తూ.. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఆసుపత్రిలో అనేకమైన సమస్యలున్నాయని, వాటిని పరిష్కరిస్తామని చెప్పారు.

కళాశాలలో కష్టాల చదువు!

ఇరుకు గదిలో విద్యార్థులు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా.. విద్యార్థులకు వసతులు కల్పించడంలో విఫలమవుతున్నాయి. అరకొర వసతుల మధ్య పాఠశాల చదువులు పూర్తి చేసి.. ఇంటర్మీడియట్ చదువుకునేందుకు కళాశాలలో చేరిన విద్యార్థులను వసతి సమస్య వెంటాడుతోంది. చాలీచాలని గదుల్లో.. చదువులు సాగిస్తున్నారు. ముంచంగిపుట్టులో 25 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పూర్తిస్థాయిలో భవనాలు సమకూరలేదు. ఇక్కడ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులు ఉన్నాయి. మొదటి సంవత్సరంలో 332 మంది, రెండో సంవత్సరంలో 248 మంది చదువుకుంటున్నారు. మొదటి సంవత్సరంలో కేవలం 55 మంది నుంచి గరిష్ఠంగా 100 మంది వరకు ఒక తరగతిలో ఉన్నారు. తెలుగు, ఆంగ్లం క్లాసులు వినేటప్పుడు ఒక తరగతిలో 150 మంది వరకు ఉండాల్సి వస్తోంది.

ముందుకు సాగని నిర్మాణాలు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన భవన నిర్మాణాలు ఏళ్లు గడుస్తున్నా అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. పదేళ్ల క్రితం పునాదులు వేసిన భవనాలకు.. గత ప్రభుత్వం నాడు- నేడు కింద రూ.98 లక్షల నిధులు మంజూరు చేసింది. పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు. పునాదులపై పిల్లర్లు కట్టి నిరుపయోగంగా విడిచిపెట్టారు. మరుగుదొడ్ల నిర్మాణాలు సైతం సగంలో నిలిచిపోయాయి. భవనాలకు పాక్షిక మరమ్మతులు చేపట్టి.. కనీసం సున్నం వేయలేదు. అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని, కళాశాలకు చుట్టూ ప్రహరీ నిర్మించాలని విద్యార్థులు విన్నవిస్తున్నారు.

అసంపూర్తిగా భవనాల నిర్మాణం

రచయిత వీరేంద్రనాథ్‌ను సత్కరిస్తున్న ట్రస్ట్ వ్యవస్థాపకులు శివప్రసాద్, సీఐ శ్రీనివాసరావు, ఎస్సైలు

ఇష్టపడి చదివితే విజయం తథ్యం

కొయ్యూరు, న్యూస్‌టుడే: ఇష్టపడి చదివితే విజయం తథ్యమని ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ పేర్కొన్నారు. కొయ్యూరు కస్తూర్బా విద్యాలయ ఆవరణలో నేనుసైతం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోటీపరీక్షలపై వ్యక్తిత్వ వికాసం, పదో తరగతి పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలన్నదానిపై గురువారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఇష్టపడి కంటే కష్టపడి చదవాలన్నారు. ప్రతి పనిని బుద్ధితో ఆలోచించి చేయాలన్నారు. పరీక్షలంటే భయపడకూడదని పేర్కొన్నారు. విద్యార్థులు పలు ప్రశ్నలు వేసి.. సరైన సమాధానాలు చెప్పిన వారికి బహుమతులు అందించారు. కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. డ్రగ్స్ రహిత సమాజం- సంక్షేమానికి సంకేతం పోస్టర్లను వీరేంద్రనాథ్, కొయ్యూరు, మంప ఎస్సైలు కిశోర్‌వర్మ, శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. అనంతరం వీరేంద్రనాథ్‌ను ట్రస్ట్ వ్యవస్థాపకులు శివప్రసాద్, సీఐ, ఎస్సైలు సత్కరించారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతపల్లిలో 8 డిగ్రీల ఉష్ణోగ్రత

చింతపల్లి, న్యూస్‌టుడే: తగ్గినట్టే తగ్గి మన్యంలో మళ్లీ చలి పంజా విసురుతోంది. గురువారం చింతపల్లిలో 8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు. అరకులోయలో 8.1, ముంచంగిపుట్టులో 8.8, పెదబయలు 9, హుకుంపేటలో 9.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొన్నారు.

మంచు ముసుగులో చింతపల్లి

ఎదిగే కొద్దీ ఒదగమని!

మౌనంగానే ఎదగమని మొక్క నీకు చెబుతుంది.. ఎదిగే కొద్దీ ఒదగమని అర్థమందులో ఉంది అంటూ ఓ సినీ కవి పాటలో రాశారు. ఈ చిత్రంలో వృక్షాన్ని చూస్తే అదే అనిపిస్తుంది. చింతపల్లి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల వసతిగృహం వద్ద విద్యార్థుల కోసం గతంలో మంచినీళ్ల ట్యాంకు నిర్మించారు. దీనికోసం అక్కడ సిమెంటు గట్టు కట్టారు. నీటి ఊట కారణంగా అక్కడ గోడకు ఆనుకుని ఒక చిన్న మొక్క మొలిచింది. అది కాలక్రమంలో పెరుగుతూ వచ్చింది. ఈ మొక్క బోధి వృక్షం కావడంతో సిబ్బంది తొలగించకుండా వదిలేశారు. అది కాస్తా వేళ్లూనుకుని పెద్ద వృక్షంగా ఎదిగింది. అక్కడ విద్యార్థులందరికీ చల్లని నీడనిస్తోంది. – చింతపల్లి, న్యూస్‌టుడే

రహదారి.. కలగానే మిగిలి!

మన్యంలోని చాలా గ్రామాలకు రహదారి కలగానే మిగిలిపోతోంది. స్వాతంత్ర్యం వచ్చి సుమారు 78 ఏళ్లు గడుస్తున్నా రహదారి సదుపాయం కల్పనలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రధాన రహదారికి దగ్గరలో ఉన్న గ్రామాలకు సైతం రోడ్డు లేదు. పెదబయలు మండలం పర్రెడ పంచాయతీ వంచపుట్టు గ్రామానికి రోడ్డు సదుపాయం లేదు. ఇక్కడ 15 కుటుంబాలు జీవిస్తున్నాయి. అత్యవసర సమయంలో సుమారు కిలోమీటరు దూరంలో ఉన్న ప్రధాన రహదారి వరకు గర్భిణులు, రోగులను మోసుకురావాల్సిన పరిస్థితి. వర్షాకాలంలో పొలాల వెంబడి వెళ్తున్నామని చెబుతున్నారు. లక్ష్మీపేట పంచాయతీ లువ్వాసింగి గ్రామానికి రోడ్డు లేదు. గత ప్రభుత్వంలో పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కష్టాలు తీర్చాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు. – పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే

పూర్తయినా.. పాట్లే!

పెదబయలు మండలం గంపరాయిలో సచివాలయ భవనం దాదాపుగా పూర్తయినా అధికారులు పట్టించుకోకపోవడంతో సిబ్బంది, ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. కొద్దిపాటి నిధులు వెచ్చిస్తే వినియోగంలోకి వచ్చే అవకాశం ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీని కారణంగా పాత పంచాయతీ భవనంలో ఇరుకు గదుల్లో ఇక్కట్లు పడుతూ విధులు నిర్వహిస్తున్నామని సిబ్బంది ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రజలు సైతం ఆరుబయటే వేచి ఉండాల్సి వస్తోంది. అధికారులు స్పందించి భవనాన్ని ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. – పెదబయలు, న్యూస్‌టుడే

పడవపై ప్రమాదకర ప్రయాణం

సుజనకోట పంచాయతీలోని కుమ్మరిపుట్టు సమీపంలో మత్స్యగెడ్డను దాటేందుకు ప్రజలు నాటుపడవలను ఆశ్రయిస్తున్నారు. పడవను తాడు ఆధారంగా ఒక ఒడ్డు నుంచి మరో ఒడ్డుకు చేర్చుతున్నారు. తాడు తెగితే పడవ నీట మునిగే ప్రమాదం పొంచి ఉంది. వంతెన సదుపాయం లేక ద్విచక్రవాహనాలను సైతం పడవపైనే తరలిస్తున్నారు. ఈ పంచాయతీలోని సుజనకోట, కుమ్మరిపుట్టు, తలాబుతోట, నర్సిపుట్టు తదితర పది గ్రామాల ప్రజలు పడవపై ప్రయాణించి ముంచంగిపుట్టు వెళ్లి వస్తుంటారు. అధికారులు ఇక్కడ స్టీమర్ బోట్లు ఏర్పాటు చేయకపోవడంతో తాడు ఆధారంగా పడవపై ప్రయాణం చేస్తున్నామని గిరిజనులు చెబుతున్నారు. వంతెన నిర్మించాలని విన్నవిస్తున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

■ సమస్యలు పరిష్కరించరూ...

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కించాయిపుట్టు పంచాయతీలోని మర్రిపుట్టు గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు కోరారు. గ్రామంలో కల్వర్టులు, కాలువలు నిర్మించాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్రకు విన్నవించారు. గ్రామాన్ని సందర్శించిన ఆమె భర్త జేవీవీఎన్‌మూర్తికి వినతిపత్రం అందించారు. సన్యాసీరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

■ రైల్వేగేటు ఏర్పాటు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: అరకు- పాడేరు ప్రధాన రహదారిలోని కరిడి రైల్వే ట్రాక్ వద్ద క్రేన్ ఢీకొని గేటు ధ్వంసమైంది. ఇక్కడ సిబ్బంది కొత్త గేటు ఏర్పాటు చేశారు. ఈ ప్రమాదంలో రెండు ద్విచక్రవాహనాలు నుజ్జయిన విషయం తెలిసిందే.

■ భూసార పరీక్షలతో రైతులకు ప్రయోజనం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: భూసార పరీక్షలతో రైతులకు అనేక ప్రయోజనాలు ఉంటాయని మండల వ్యవసాయాధికారి గిరిబాబు అన్నారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా మండలంలో భూసార పరీక్షలకు సంబంధించి మట్టి నమూనాల సేకరణపై గురువారం గ్రామాల్లో అవగాహన కల్పించారు. మండలంలో 1,705 మట్టి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించాల్సి ఉందని ఏవో తెలిపారు. ఫలితాల ఆధారంగా నేలలో భూసారం పెంపునకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏపీసీఎన్ఎఫ్ డివిజన్ పర్యవేక్షకులు వెంకట్ పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

అక్షరాస్యత పెంపునకు కృషి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: అక్షరాస్యతను పెంచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ముంచంగిపుట్టు మండలంలో నిరక్షరాస్యులను మూడేళ్లలో అక్షరాస్యులుగా మార్చేందుకు.. డీఆర్‌డీఏ పీడీ మురళి, వయోజనవిద్య జిల్లా నోడల్ అధికారి గంగన్నదొర పర్యవేక్షణలో గురువారం సర్వే నిర్వహించారు. గ్రామాల్లో స్వచ్ఛందంగా పనిచేసే వాలంటీరుకు పదిమంది నిరక్షరాస్యులను కేటాయించి.. వారి వివరాలను అంతర్జాలంలో, యాప్‌ల్లో నమోదు చేశారు. వాలంటీర్లు వంద గంటల్లో వయోజనులను అక్షరాస్యులుగా మార్చేందుకు పుస్తకాలు, ఇతర అభ్యాసన సామగ్రి పంపిణీ చేశామని నోడల్ అధికారి తెలిపారు.

ముంచంగిపుట్టులో నిరక్షరాస్యుల వివరాలను నమోదు చేస్తున్న వాలంటీర్లు

మాతాశిశు సంరక్షణలో నిర్లక్ష్యం వద్దు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ఆరేళ్లలోపు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం సక్రమంగా అందించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి విమలాకుమారి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పోషణ్ ట్రాకర్ యాప్‌లో లబ్ధిదారులు, పౌష్టికాహారం పంపిణీ తదితర వివరాలు నమోదు చేయాలని సూచించారు. మాతాశిశు సంరక్షణలో నిర్లక్ష్యం వద్దని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇంటర్నెట్ సేవలు సరిగ్గా లేకపోవడంతో యాప్ వినియోగంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కార్యకర్తలు పేర్కొన్నారు. సూపర్‌వైజర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచనలిస్తున్న సీడీపీఓ

విద్యార్థుల్లో దృష్టిలోపం నివారణకు చర్యలు

కిలగాడలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కళ్లద్దాలు చూపుతున్న విద్యార్థినులు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నిఖిల్ ఆధ్వర్యంలో గురువారం సర్పంచి శివశంకర్ కిలగాడ, బంగారుమెట్ట గ్రామాల్లోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. గత నెలలో కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిదోషం ఉన్నవారిని గుర్తించామని, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా కళ్లద్దాలు పంపిణీ చేశామని వైద్యాధికారి తెలిపారు. విద్యార్థుల్లో దృష్టిలోపం నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సీహెచ్ఓ సౌరి, ఎంపీహెచ్ఈఓ వెంకటరావు, పీఎంఓ కిషోర్‌కుమార్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఆర్వీనగర్ వైద్యాధికారిణి డాక్టర్ సౌమ్య, ఆప్తాలిక్ అధికారి రమణబాబు, ప్రధానోపాధ్యాయుడు రాజు, వార్డెన్ నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో..

గ్రామాల అభివృద్ధికి చొరవ

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: లుంగపర్తి పంచాయతీ మెట్టవలస గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో సీసీ రోడ్డు, అంగన్‌వాడీ భవనాల పనులకు జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు గురువారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. సుమారు రూ.10 లక్షలతో ఈ పనులు చేపడుతున్నామని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. సర్పంచి జన్ని సన్యాసిరావు, సర్పంచి కిల్లో మోస్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు చందర్‌రావు, భీమన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు, న్యూస్‌టుడే: లింగేటి పంచాయతీ లింగేటలో ఎంపీ నిధులు రూ. 10 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి గురువారం జడ్పీటీసీ సభ్యుడు కూడా బొంజుబాబు శంకుస్థాపన చేశారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో సిమెంటు రోడ్లతో పరిశుభ్రతకు ఆస్కారం ఉంటుందని చెప్పారు. సర్పంచి అప్పన్న, మాజీ ఎంపీపీ చల్లంగి ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు మత్స్యకొండబాబు, మాజీ సర్పంచి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

మెట్టవలసలో రహదారి పనులు ప్రారంభించిన జడ్పీటీసీ సభ్యుడు తదితరులు

రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరి రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తున్నామని తహసీల్దారు శంకరరావు అన్నారు. ఎర్రబొమ్మలు పంచాయతీ రోలంగి గ్రామంలో గురువారం ఎంపీపీ కోరాబు అనూషాదేవి, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్యతో కలిసి రైతులకు పాసు పుస్తకాలు అందజేశారు. గ్రామంలో 57 మందికి వీటిని అందజేశామని చెప్పారు. సర్పంచి లోతా పండయ్య, ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు బేరా సత్యనారాయణ తదితరలు పాల్గొన్నారు.

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: అరడకోట పంచాయతీ పాలవలసలో డిప్యూటీ తహసీల్దారు రంగారావు ఆధ్వర్యంలో 57 మంది రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఎంపీపీ వరహాలమ్మ, వైస్ ఎంపీపీ రాజుబాబు, తెదేపా మండల అధ్యక్షులు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలవలసలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న అధికారులు, నేతలు

■ నేటినుంచి క్రికెట్ పోటీలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయభారతి గురువారం తెలిపారు. ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు పోటీలు నిర్వహిస్తామన్నారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాలకు చెందిన యువత ఈ పోటీల్లో పాల్గొనవచ్చని, ప్రవేశరుసుం రూ.500 చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు. కిముడు శివరాంకుమార్, శ్రీనివాసరాజు, ఈశ్వరరావుల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నామని, మరిన్ని వివరాలకు 93985 58485, 63023 58827 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

■ హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

సీలేరు, న్యూస్‌టుడే: ధారకొండ ఆశ్రమ పాఠశాలలో మెనూ బాగోలేదని ప్రశ్నించిన విద్యార్థులను తీవ్రంగా కొట్టి ఆసుపత్రి పాల్జేసిన ప్రధానోపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మార్క్‌రాజు గురువారం డిమాండ్ చేశారు. పాఠశాల స్టాక్‌రూంలో 260 మంది విద్యార్థులకు రెండు కేజీల ఉల్లిపాయలు, ఐదు కేజీల కుళ్లిపోయిన అల్లం, కాలీఫ్లవర్, క్యాబేజీ ఉన్నాయన్నారు.

■ పారదర్శకంగా రేషన్ సరఫరా

జి.మాడుగుల, న్యూస్‌టుడే: డీఆర్ డిపోల ద్వారా రేషన్ సరకులు పారదర్శకంగా సరఫరా చేయాలని తహసీల్దారు రాజ్‌కుమార్ అన్నారు. జి.మాడుగుల మండల కేంద్రంలోని డీఆర్‌డిపోను గురువారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు, సరఫరా వివరాలు, నిల్వల రిజిస్టర్లను పరిశీలించారు. నిర్ణీత సమయానికి సరకులు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వీఆర్‌వో సింహాచలం, సేల్స్‌మెన్ నిరీక్షణరావు పాల్గొన్నారు.

జి.మాడుగుల డీఆర్‌డిపోలో రికార్డులు తనిఖీ చేస్తున్న తహసీల్దారు రాజ్‌కుమార్

ఉపాధి పథకం నిర్వీర్యానికి కుట్ర

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: వీబీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి.. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని పునరుద్ధరించాలని సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి పాంగి ధనుంజై డిమాండ్ చేశారు. స్థానిక రెవెన్యూ అధికారులకు గురువారం ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవితో కలిసి వినతిపత్రం అందజేశారు. పీఎం జన్‌మన్ గృహాల లబ్ధిదారులకు బకాయిలు చెల్లించాలన్నారు. దావీదు, చందు, చంటిబాబు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ఉపాధి కూలీలకు 200 పనిదినాలు కల్పించాలని, రోజుకు రూ.600 కూలీ చెల్లించాలని సీపీఎం నాయకులు, ఉపాధి కూలీలు ముంచంగిపుట్టులో నిరసన చేపట్టారు. జిల్లా పరిషత్ అతిథిగృహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి త్రినాథ్, సీపీఎం మండల అధ్యక్షులు భీమరాజు, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, శ్రీను, నర్శయ్య, గాసీరాం, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి, న్యూస్‌టుడే: అనంతగిరిలో ఉపాధి కూలీలు, సీపీఎం నాయకులు ఆందోళన చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు ఆరోపించారు. తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందించారు. మోస్య, నాగులు, తదితరులు పాల్గొన్నారు.

సీలేరు, న్యూస్‌టుడే: సీపీఎం మండల కార్యదర్శి ఎ.బుజ్జిబాబు ఆధ్వర్యంలో గూడెంకొత్తవీధిలో అఖిలపక్ష నాయకులు ఆందోళన చేపట్టారు. ఉపాధి కూలీలకు అన్యాయం చేసే కొత్త చట్టాన్ని రద్దు చేయాలన్నారు. గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు చంటిబాబు, బాలయ్య, సర్పంచులు సుభద్ర, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: సీపీఎం నాయకులు బాలదేవ్, రామారావు ఆధ్వర్యంలో అరకులోయ మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కార్యాలయం ఏఓ ఉదయ్‌భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. చట్టంలో మార్పులతో పథకం సక్రమంగా అమలు కాని పరిస్థితులు వస్తాయన్నారు. సీపీఎం నాయకులు బుజ్జిబాబు, అప్పలస్వామి, రామన్న తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు ర్యాలీలో సీపీఎం నాయకులు, ఉపాధి కూలీలు

సీలేరులో ఆందోళన

■ దరఖాస్తుల ఆహ్వానం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి ఏకలవ్య ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశాలకు బాలబాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ మనోజ్‌కుమార్ గురువారం తెలిపారు. ఫిబ్రవరి 28వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, బాలబాలికలకు చెరో 30 సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఏప్రిల్ నాలుగో తేదీన పరీక్ష నిర్వహిస్తామని ప్రిన్సిపల్ తెలిపారు.

■ నేడు అరకులోయలో ప్రజాదర్బార్

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయలో ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ దొన్నుదొర ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు. నియోజకవర్గంలోని సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని తెదేపా వర్గాలు తెలిపాయి. దొన్నుదొర క్యాంపు కార్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఆధార్‌కార్డు ప్రతులను వెంట తీసుకు రావాలని కోరారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

పెదబయలు, న్యూస్‌టుడే: పదో తరగతి ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని మండల విద్యాశాఖాధికారిణి పుష్పజోసెఫ్ పేర్కొన్నారు. తురకలవలస, స్థానిక బాలుర ఆశ్రమ పాఠశాలలో వంద రోజుల ప్రణాళిక అమలు తీరును గురువారం ఆయన పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు సూచనలిస్తున్న ఎంఈవో

శ్మశానవాటికతో విద్యార్థినుల ఆందోళన

పాడేరు, న్యూస్‌టుడే: లగిశపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయం సమీపంలో శ్మశానవాటిక ఏర్పాటుతో విద్యార్థినులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలను పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ మాట్లాడుతూ.. పాఠశాల సమీపంలో శ్మశానవాటిక ఏర్పాటు దుర్మార్గమన్నారు. తక్షణమే వేరే చోటకు మార్చాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కార్తీక్ శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జీవన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్యకు పరిష్కారం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధిలో పారిశుద్ధ్యం మెరుగుకు అధికారులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు చర్యలు ప్రారంభించారు. పూజారిపాకలు నుంచి ప్రధాన కూడలి వరకూ రహదారికి ఇరువైపులా కాలువల నిర్మాణ పనులు గురువారం ప్రారంభించారు. కాలువలు లేకపోవడంతో కొండల పైనుంచి వచ్చే వర్షపునీటితోపాటు ఇళ్లలో మురుగు నీరు ప్రధాన రహదారులపైకి వస్తోంది. దుర్గంధం వ్యాపించి పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. దీన్ని గుర్తించిన అధికారులు తగు చర్యలు తీసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి అరుణ్‌కుమార్ ఈ పనులను పర్యవేక్షించారు.

గూడెంకొత్తవీధిలో కాలువల తవ్వకం పనులు

7న మాజీ ఉపరాష్ట్రపతి రాక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు 7న విశాఖ రానున్నారు. ఆ రోజు ఉదయం 8.20 గంటలకు విమానాశ్రయానికి చేరుకుని, అక్కడ నుంచి కిర్లంపూడి లేఅవుట్‌లోని ఇంటికి చేరుకుంటారు. 10న ఉదయం బయలుదేరి హైదరాబాద్‌కు వెళ్తారు.

(c) eenadu

ఈనాడు
అమరావతి
గుంటూరు
శుక్రవారం ఫిబ్రవరి 6, 2026

సాగునీటి సంఘాల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు అచ్చెన్నాయుడు, రామానాయుడు, దుర్గేష్, భాజపా నేత మాధవ్

ప్రతి నీటి బొట్టు ఒడిసిపడదాం

సాగునీటి సంఘాల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడంలో నీటి సంఘాల ప్రతినిధులందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. గురువారం రాజధాని అమరావతిలో నిర్వహించిన నీరు-ప్రగతి-జలహారతి, సాగునీటి సంఘాల భాగస్వామ్యంపై రాష్ట్రంలోని సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యుల సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సమావేశానికి ముందు సభా ప్రాంగణంలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతిపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శన, స్టాల్స్ పరిశీలించిన సీఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రమణ బృందం ఆలపించిన గీతాలు, తెలంగాణకు చెందిన ఝాన్సీ ఆలపించిన జానపద గేయాలు ఆకట్టుకున్నాయి. మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, గల్లా మాధవి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, జలవనరుల కమాండ్ ఏరియా డెవలెప్‌మెంట్ సంచాలకురాలు ప్రశాంతి, కలెక్టర్ తమీమ్ అన్సారియా తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల ఛాయాచిత్ర ప్రదర్శన తిలకిస్తూ....

సీఎం ప్రసంగానికి జేజేలు..

అన్ని జిల్లాల నుంచి సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులు గురువారం ఉదయానికే భారీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. వారందరి పేర్లు నమోదు చేసుకొని జలవనరుల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన సాగునీటి రంగం పురోగతి బుక్‌లెట్లను ఇచ్చారు. సదస్సుకు హాజరైన వారందరికీ పసందైన భోజనం, అల్పాహారం, తాగునీరు అందజేశారు. ముఖ్యమంత్రి ప్రసంగానికి సాగునీటి సంఘాల అధ్యక్షులు ఉత్సాహంగా చప్పట్లు కొట్టి జేజేలు పలికారు. వివిధ అంశాలపై అర్జీలు అందించారు. సభాప్రాంగణం, గ్యాలరీలు నిండిపోవడంతో కొంత మందికి బయట కుర్చీలు వేశారు.

పట్టిసీమతో అన్నదాతలకు ఆదాయం

పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణం ఖర్చుతో పోలిస్తే అన్నదాతలకు నాలుగింతల ఆదాయం లభించింది. కూటమి ప్రభుత్వం వచ్చాక సాగునీటి రంగంలో కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పోలవరం ప్రాజెక్టుతో అనేక ప్రాంతాలు సస్యశ్యామలమవుతాయి. కుప్పం నియోజకవర్గంలో జగన్ సినిమా సెట్టింగ్‌లు వేసి ప్రాజెక్టులు ప్రారంభించారు. ఆయన వెళ్లిపోయాక సినీ ఫక్కీలో అక్కడ నీరింకిపోయింది. కృష్ణా, గోదావరి నదులు అనుసంధానం కావాలని కోరుతున్నా.

- తెనాలి శ్రావణ్‌కుమార్, తాడికొండ ఎమ్మెల్యే

వైకాపా ప్రభుత్వం నీటి సంఘాలను నిర్వీర్యం చేసింది

గత వైకాపా ప్రభుత్వం సాగునీటి సంఘాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కాలువలు, చెరువులు, తూములు పిచ్చి మొక్కలు, మట్టితో పూడిపోయాయి. పంటలకు నీరందక తీవ్ర ఇబ్బందులు పడ్డాం. కూటమి పాలనలో సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో కాలువలకు మరమ్మతులు జరిగాయి. పంటలకు నీరందుతోంది.
- శ్రీనివాసరెడ్డి, రామసముద్రం చెరువు నీటిసంఘం అధ్యక్షుడు, నంద్యాల జిల్లా

చివరి ఆయకట్టుకూ నీరు

గత వైకాపా ప్రభుత్వం సాగునీటి కాలువలను గాలికొదిలేసింది. కాలువలు పిచ్చి మొక్కలు, వ్యర్థాలతో నిండి సకాలంలో పొలాలకు నీరందక ఇబ్బందులు పడ్డాం. కూటమి ప్రభుత్వం వచ్చాక కాలువలను అభివృద్ధి చేసింది. చివరి ఆయకట్టుకు నీరందుతోంది. **- కాటం ఆంజనేయులు, ఉపాధ్యక్షులు, నాగార్జునసాగర్ కుడి కాలువ నీటిసంఘం**

పోలవరాన్ని ఛాలెంజ్‌గా పూర్తి చేస్తున్నారు

వైకాపా పాలనలో పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారు. కూటమి ప్రభుత్వం ఛాలెంజ్‌గా తీసుకొని పూర్తి చేస్తోంది. సీఎం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చి సాగునీటి సంఘాలను బలోపేతం చేస్తుంది. **-శంకర, పెద్దతిప్ప సముద్రం సాగునీటిసంఘం అధ్యక్షుడు, అన్నమయ్య జిల్లా**

సాగర్ జలాలు పుష్కలం

రాజధాని నిర్మాణాలు గ్రాఫిక్స్ అని గత ప్రభుత్వంలో జగన్ చెప్పారు. ఇక్కడకు వచ్చి స్వయంగా చూశాం. అమరావతి అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ముసి కాలువను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసింది. దీంతో పంటలకు పుష్కలంగా సాగర్ జలాలందుతున్నాయి. **- డి.వెంకటేశ్వర్లు, గోగినేనివారిపాలెం నీటి సంఘం అధ్యక్షుడు, ప్రకాశం జిల్లా**

పంట కాలువలు బలోపేతం

గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కొన్నిచోట్ల కాలువలు ఆక్రమణకు గురయ్యాయి. కూటమి ప్రభుత్వం చెక్‌డ్యామ్‌ల నుంచి కాలువలు నిర్మించి అభివృద్ధి చేస్తోంది. లుబర్తి జలాశయం నుంచి కాలువలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరుతున్నాం. కొయ్యూరు చెక్‌డ్యామ్ కాలువల్లో నీరు ప్రవహించేలా కాంక్రీట్‌తో పనులు చేయాలని కోరుతున్నాం. **- లోత మల్లేశ్వరరావు, లుబర్తి జలాశయం సంఘం అధ్యక్షుడు, అల్లూరి సీతారామరాజు జిల్లా**

శివ.. శక్తి.. సంగమం

గుంటూరు నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం రాత్రి శివపార్వతుల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. - న్యూస్‌టుడే, పట్టాభిపురం

యూరియా బస్తా రూ.350

లభ్యత ఉన్నా అధిక ధరకు అమ్మకాలు ● కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు

ఈనాడు – అమరావతి

ఉమ్మడి జిల్లాలో మొక్కజొన్న, మిర్చి, వరితో పాటు కూరగాయల పంటలకు నీటి తడులు అందిస్తున్న నేపథ్యంలో యూరియా అవసరమవుతోంది. రైతు సేవాకేంద్రాల్లో లభ్యత లేకపోవడం, డీసీఎంఎస్, సొసైటీలకు తగినంత సరఫరా లేనందున కర్షకులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో వారు గరిష్ఠ చిల్లర ధర కంటే అదనంగా వసూలుచేయడం లేదా లింకు ఎరువులు కొనుగోలు చేయాలని షరతులు పెడుతున్నారు. రైతులు ఒక్కో బస్తా రూ.350 వెచ్చించి కొనుగోలు చేయాల్సి వస్తోంది.

బాపట్ల జిల్లాలో మొక్కజొన్న, రబీ వరి, పల్నాడు జిల్లాలో మొక్కజొన్న సాగు అమాంతం పెరిగినందున వినియోగం అధికమైంది. ఈ నేపథ్యంలో ఆ జిల్లా అధికారి ఒకరు పది రోజుల కిందట కృత్రిమ కొరత సృష్టించేలా తీసుకున్న నిర్ణయంతో వారం రోజులపాటు డిమాండ్ పెరిగింది.

మార్క్‌ఫెడ్ వద్ద పల్నాడులో 2 వేల టన్నులు, గుంటూరులో 3 వేలు, బాపట్లలో 2500 టన్నుల నిల్వలున్నాయి.

టోకు వ్యాపారులు కొందరు రిటైల్ డీలర్లకే సరఫరా చేయడంతో కొన్ని మండలాల్లో లభ్యత లేక రైతులు నల్లబజారులో అధిక ధరకు కొనుగోలు చేశారు. నాలుగు రోజుల నుంచి యూరియా సరఫరా పెరగడం, బఫర్ నిల్వల నుంచి ఆర్ఎస్‌కేలు, సొసైటీలకు సరఫరా చేయడంతో సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి.

పల్నాడు జిల్లాలో కృష్ణా నదికి ఆనుకుని ఉన్న ఒక మండలంలో రైతులు బస్తా రూ.400కు కొనుగోలు చేయడం గమనార్హం. కంపెనీలు రూ.245కే ఇస్తూ రవాణా ఛార్జీలు వ్యాపారులే పెట్టుకోవాలని సూచిస్తున్నాయి. బస్తాకు రూ.30 రవాణా ఛార్జీలు, ఎత్తుడు, దించుడు కూలి, ఇతరత్రా కలిపి రూ.40 వరకు ఖర్చు వస్తోంది. ఇలా వ్యాపారికి రూ.285కే చేరుతుండగా కొంత లాభం వేసుకుని విక్రయిస్తుండటంతో బస్తా ధర రూ.300 దాటుతోంది. అప్పు తీసుకునే రైతులకు రూ.350కుపైగా విక్రయిస్తున్నారు. బిల్లులో మాత్రం యూరియా బస్తా గరిష్ఠ చిల్లర ధర రూ.266.50గా చూపుతున్నారు.

బార్‌లకు లాటరీ తీస్తున్న జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీసీ శ్రీనివాసులు, ఈఎస్ అరుణకుమారి, ఏఈఎస్ మారయ్యబాబు

31 బార్‌లకు లాటరీ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలోని బార్‌లకు గురువారం కలెక్టర్ కార్యాలయంలో సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ చేతుల మీదుగా లాటరీ తీశారు. 42 బార్‌లకు 126 దరఖాస్తులొచ్చాయి. వీటి ద్వారా రూ. 6.30 కోట్ల ఆదాయం సమకూరింది. అర్హత సాధించిన 31 బార్‌లకు సంయుక్త కలెక్టర్ లాటరీ తీసి లైసెన్సుదారులను ఎంపిక చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 194 బార్‌లు లాటరీకి అర్హత సాధించగా 31 బార్లతో గుంటూరు జిల్లా తొలిస్థానంలో నిలిచింది. గుంటూరు పరిధిలో 22, మంగళగిరి, తాడేపల్లిలో 6, తెనాలిలో 2, పొన్నూరులో 1 ఉన్నాయి. ఎక్సైజ్ శాఖ డీసీ డాక్టర్ శ్రీనివాసులు, ఈఎస్ అరుణకుమారి, ఏఈఎస్ మారయ్యబాబు, సీఐలు యశోధరాదేవి, లత, ఎస్సైలు పాల్గొన్నారు.

స్మృత్యాంజలి

శ్రీ బోయిందల అనంత కృష్ణారావు, B.A., B.L., గారు
సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (రిటైర్డ్) & అడ్వకేట్
వారి మరణానికి మేము ప్రగాఢ సంతాపం తెలుపుతున్నాము.
24 జనవరి 2026న పరమపదించారని తెలియజేయుటకు చింతిస్తున్నాం.
పెద్దకర్మ
శనివారం, 7 ఫిబ్రవరి 2026న
6-10-47, 10/2 అరండల్‌పేట, గుంటూరు - 522002 వద్ద నిర్వహించబడును. మీరు చూపిన కరుణ, ప్రేమానురాగాలు, ఆప్యాయత, మాకు మీరు అందించిన ఆశీస్సులు మేము ఎప్పటికీ మరువం. సదా మీ మధుర స్మృతులతో...
డా.చూడామణి, మధుబిందు, అనుపమ,
Cell : 92900 80094

5 రోజులు... 4.41 లక్షల కుటుంబాలు

న్యూస్‌టుడే – జిల్లా పరిషత్తు

గడువు చూస్తే ఐదు రోజులే... సర్వే చేయాల్సింది 4.41 లక్షల కుటుంబాలు. ఈ నెల 10లోగా స్టేట్ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పూర్తవుతుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సమగ్ర కుటుంబ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం జనవరిలో ప్రారంభించింది. ఈ బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు అప్పగించి.. ఫిబ్రవరి 10లోగా పూర్తి చేయాలని ఆదేశించింది.

10 - 15 నిమిషాల సమయం.. సర్వేలో ప్రశ్నలు 24. భార్య/భర్త, వారి సంతానానికి సంబంధించి ఆధార్ నంబర్ల నమోదు. ☛ ప్రభుత్వ ఉద్యోగులైతే వారి గుర్తింపు కార్డు, ఐడీ నంబరు, ఇతర గుర్తింపు కార్డులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. ☛ కుటుంబ సభ్యుల విద్యార్హతలు, ప్రస్తుతం ఏం చేస్తున్నారు? నిరుద్యోగులైతే ప్రభుత్వం చూపిస్తున్న ఉపాధి అవకాశాలను వినియోగించుకుంటున్నారా? ☛ నివాసం అద్దెదా? సొంతానిదా? విద్యుత్తు, కుళాయి కనెక్షన్లు, టీవీ, రిఫ్రిజిరేటర్ ఉన్నాయా? ☛ ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాలు, ట్రాక్టర్, ఇతర వాహనాలున్నా.. లేకున్నా... వివరాలను సిబ్బంది వారి మొబైల్ ఫోన్లలోనే నమోదు చేయాలి. ☛ భార్యాభర్తల ఆధార్ నంబర్లకు అనుసంధానం చేసిన ఫోన్ నంబర్లకు ఓటీపీలు జనరేట్ చేసి ఎంటర్ చేయాలి. ☛ ప్రక్రియ పూర్తికి ఓ కుటుంబానికి 10 నుంచి 15 నిమిషాల సమయం పడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో అంతర్జాల సిగ్నళ్లు అందక ఆలస్యమవుతోంది. ☛ సిబ్బంది సర్వేకు వెళ్లినప్పుడు చాలా కుటుంబాలవారు అందుబాటులో ఉండడం లేదు.

సమగ్ర కుటుంబ సర్వే పూర్తయ్యేనా?

మొత్తం సచివాలయాలు	567
సర్వే సిబ్బంది సంఖ్య	4,456
మొత్తం కుటుంబాలు	7,21,987
సర్వే పూర్తయినవి	2,80,362
ఇంకా చేయాల్సినవి	4,41,625

గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు

ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సర్వే పూర్తి చేసేలా సిబ్బందికి మార్గనిర్దేశం చేశాం. కలెక్టర్ తమీమ్ అన్సారియా కూడా అధికారులతో సమీక్షించారు. ప్రజలు.. సిబ్బందికి సహకరించాలి. **- సీహెచ్ కృష్ణ, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాలశాఖ అధికారి**

హిందూ కాలేజీ & హైస్కూల్స్ కౌన్సిల్, గుంటూరు.

పత్రికా ప్రకటన

హిందూ కాలేజీ & హైస్కూల్స్ కౌన్సిల్. (Hindu College High School, Sri Majety Guravaiah High School) గాంధీపార్క్ ఎదురు, గుంటూరు. నందు ఖాళీగా ఉన్న ఎయిడెడ్ టీచింగ్ పోస్టులు భర్తీ కొరకు రీజనల్ జాయింట్ డైరెక్టర్, గుంటూరు వారి కార్యవర్తనాలు ESE02/112/2026-B.SEC-RJD-GNT తేది.26.01.2026 ద్వారా అనుమతి మంజూరు చేసియున్నారు.

ఈ నేపథ్యంలో కౌన్సిల్ సెక్రటరీ & కరస్పాండెంట్ ఖాళీగా ఉన్న ఎయిడెడ్ టీచర్ పోస్టులు భర్తీ కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది.

వరుస సంఖ్య	స్కూల్ పేరు	పోస్ట్ పేరు	ఖాళీలు	రిజర్వేషన్	విద్యార్హతలు పొంది ఉండాలి
1.	Hindu College High School,Gnt.	SA లెక్కలు	01	OC	B.Ed మరియు టెట్‌లో ఉత్తీర్ణత.
2.	Hindu College High School,Gnt.	SA సైన్సు బయాలజీ	02	OC	B.Ed మరియు టెట్‌లో ఉత్తీర్ణత.
3.	Sri Majety Guravaiah High School, Gnt.	SA సైన్సు బయాలజీ		SC	
4.	Hindu College High School,Gnt.	SA సోషల్ స్టడీస్	02	OC	B.Ed మరియు టెట్‌లో ఉత్తీర్ణత.
5.	Sri Majety Guravaiah High School, Gnt.	SA సోషల్ స్టడీస్		SC	
6.	Hindu College High School,Gnt.	Physical Education Teacher (PET)	01	OC	B.P.Ed ఉత్తీర్ణత.
7.	Sri Majety Guravaiah High School, Gnt.	SA తెలుగు	01	OC	తెలుగు పండిట్ శిక్షణ, టెట్‌లో ఉత్తీర్ణత.

వయోపరిమితి ప్రస్తుతం ఉన్న నియమ నిబంధనల ప్రకారమే. కావున పై ఉద్యోగములకు అర్హత కలిగినవారు వారి యొక్క దరఖాస్తులను కౌన్సిల్ కార్యదర్శి, హిందూ కాలేజీ & హైస్కూల్స్ కౌన్సిల్, గుంటూరు వారి పనిదినములలో ఉ॥ గం.10:00 నుండి సా॥ గం.5:00 ల వరకు వ్యక్తిగతంగా కానీ, పోస్ట్ ద్వారా గానీ, ఆన్‌లైన్ ద్వారాగానీ అనగా https//cse.ap.in/aidedrecruitmentnotification ద్వారా ది.26-02-2026 లోగా దరఖాస్తు చేసుకోవలెను. దరఖాస్తుదారులు అందరికీ ఏకీకృత జాబితాను ప్రచురణ తేదీ నాడు డీఈఓ పోర్టల్ నందు మరియు పాఠశాల నందు ప్రచురించబడును. అర్హత కలిగిన అభ్యర్థుల జాబితాను ప్రచురణ తేదీని తెలియజేయుచు పరీక్ష తేదిని ప్రకటించబడును.

గమనిక : (1) నియమితులైనవారు ప్రభుత్వ G.O.Ms.No.58, dt.22-06-2023 ప్రకారం తాత్కాలిక కాంట్రాక్ట్ పద్ధతిపై మూడు (3) సంవత్సరాలు గడువు కాలము పనిచేయవలసి యున్నది. (2) అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సంబంధిత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవలెను. (3) దరఖాస్తు చేసుకొను అభ్యర్థులు రాష్ట్రంలోని ఏ జిల్లా ఉపాధి కార్యాలయంలోనైనా తమ పేరు తప్పనిసరిగా నమోదు చేసుకొని ఉండవలెను.

సెక్రటరీ & కరస్పాండెంట్, హిందూ కాలేజీ & హైస్కూల్స్ కౌన్సిల్, గాంధీపార్క్ ఎదురు, గుంటూరు.

జగన్ పర్యటనలో నిబంధనల ఉల్లంఘనపై కేసులు

ఈనాడు, అమరావతి: జగన్ పర్యటనలో అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించడంపై ఐదు కేసులు నమోదయ్యాయి. తాడేపల్లి స్టేషన్‌లో దొంతిరెడ్డి వేమారెడ్డిపై, పెదకాకాని ఠాణాలో నూనె ఉమామహేశ్వరరెడ్డిపై, నగరపాలెం స్టేషన్‌లో నూరి ఫాతిమాపై, నల్లపాడు ఠాణాలో బలసాని కిరణ్‌కుమార్‌పై, పట్టాభిపురం స్టేషన్‌లో అంబటి మురళీకృష్ణపై పోలీసులు గురువారం కేసులు నమోదు చేశారు. పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని, రాజకీయ ర్యాలీలు, ప్రదర్శనలకు అనుమతి లేదని పోలీసులు ముందుగానే సూచించారు. బుధవారం వైకాపా అధినేత జగన్ పర్యటన అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘిస్తూ.. కొనసాగింది. జాతీయ రహదారితో పాటు గుంటూరు నగరంలోనూ పలు కూడళ్లలో ట్రాఫిక్ స్తంభించి జనం నరకయాతన అనుభవించారు.

రాగి లడ్డూ కావాలి

న్యూస్‌టుడే – దుగ్గిరాల

అన్ని పాఠశాలల్లో రాగి జావ బదులుగా రాగి లడ్డూలు ఇవ్వాలని ఎక్కువమంది విద్యార్థులు కోరుకుంటున్నారు. జిల్లాలోని 17 మండలాల్లో 1,049 పాఠశాలల్లో 87,323 మంది బాలలు చదువుతున్నారు. జావ బాగుంటోందా? జావ కావాలా.. రాగి లడ్డూ కావాలా? రోజూ జావ తాగుతున్నారా.. తదితర ప్రశ్నలతో విద్యాశాఖ సర్వే చేస్తోంది. చాలా మంది బాలికలు జావ తాగడం లేదు. బాలురు సైతం ఆసక్తి చూపడం లేదు. ఉపాధ్యాయుల మాట కాదనలేక కొంతమంది అయిష్టంగా తాగుతున్నారు. సర్వేలో వ్యతిరేక అభిప్రాయం చెబితే ఇబ్బందులు వస్తాయేమోనన్న భయంతో రోజూ జావ తాగుతున్నామని, రుచి బాగుంటోందని నమోదు చేస్తున్నారు. జావ, లడ్డూ రెండూ కావాలని అభిప్రాయం చెబుతున్నారు. విడిగా వారితో మాట్లాడితే... జావపై అయిష్టత చూపుతూ.. లడ్డూ కావాలని అడుగుతున్నారు. వంద మందిలో 75 మందికిపైగానే ఇదే మాట చెబుతున్నారు. రాగి, బెల్లం మిశ్రమంలో ఐరన్, కాల్షియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఎముకల్లో బలం పెరగడానికి, జీర్ణక్రియ మెరుగుదల, రక్తహీనత నివారణకు ఉపయోగపడుతుంది.

శ్రద్ధాంజలి

జననం: 15-12-1941
నిర్యాణం: 28-01-2026

కీ॥శే॥ డా॥ శిష్టా సూర్యకుమారి గారు

నరస్య ఆభరణం రూపం । రూపస్య ఆభరణం గుణమ్ ॥
గుణస్య ఆభరణం జ్ఞానమ్ । జ్ఞానస్య ఆభరణం క్షమా ॥

అమరజీవి డాక్టర్ శిష్టా సూర్యకుమారి గారికి కన్నీటి నివాళి

ప్రేమ, కరుణ మరియు నిస్వార్థ సేవకు నిలువుటద్దంలా నిలిచిన డాక్టర్ శిష్టా సూర్యకుమారి గారు శివైక్యం చెందారు. ఆమె నిర్యాణం వారి కుటుంబ సభ్యులకే కాక, ఆమెను ఎరిగిన ప్రతి ఒక్కరికీ తీరని లోటు.

ఆమె జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం:
నిరుపమానమైన ప్రేమ: తన దరిచేరిన ప్రతి ఒక్కరినీ అప్యాయతతో, మమకారంతో ఆదరించడం ఆమె సహజ గుణం. ప్రతిఫలం ఆశించని సేవా దృక్పథం ఆమె సొంతం.
అకుంఠిత దీక్ష: సామాన్యమైన నేపథ్యం నుండి వచ్చినప్పటికీ, ఎన్నో పరిమితులను అధిగమించి వృత్తిలో అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. ఆమె నిరంతరం ఉత్తమ విలువల కోసం పరితపించేవారు.
గౌరవప్రదమైన జీవనం: క్రమశిక్షణ, నిబద్ధత మరియు హుందాతనానికి ఆమె మారుపేరుగా నిలిచారు. చివరి శ్వాస వరకు తనదైన శైలిలో అందరి మన్ననలు పొందారు.

మా హృదయాలలో ఆమె జ్ఞాపకాలు కలకాలం పదిలంగా ఉంటాయి.
ఆ మహనీయురాలి ఆత్మకు ఉత్తమలోక ప్రాప్తి కలగాలని, ఆమె పరమేశ్వరునిలో ఐక్యం కావాలని కోరుకుంటూ... అశ్రునయనాలతో వీడ్కోలు పలుకుతున్నాము.

భర్త గౌరవనీయులు డాక్టర్ శిష్టా విశ్వనాథ్ గారు
కుమారులు: డాక్టర్ శిష్టా రామచంద్రరావు, శిష్టా శ్రీనివాస్, శిష్టా సరస్వతి ప్రసాద్, వారి కుటుంబీకులు

12వ రోజు కార్యక్రమం: ది: 08-02-2026 (ఆదివారం), గుంటూరు, శ్యామలానగర్ 7వ లైను, డోర్ నెం: 2-14-159/48లో గల మా స్వగృహము నందు జరుపబడును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

పెదకాకాని, న్యూస్‌టుడే : మల్లేశ్వర స్వామి దేవస్థానంలో మహా

దేవదాయ శాఖ
శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానము
నెక్కల్లు (గ్రా), తుళ్లూరు (మం), గుంటూరు జిల్లా
ఇ-ప్రోక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెక్కల్లు (గ్రా), తుళ్లూరు (మం), గుంటూరు జిల్లా శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానములో పురాణ కాలక్షేప మండప నిర్మాణము కొరకు టెండర్లు (CGF Funds) ప్రకటన చేయడమైనది. మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in లో చూడవచ్చు.
సంప్ర: కార్యనిర్వహణాధికారి, శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానము
నెక్కల్లు (గ్రా), తుళ్లూరు (మం), గుంటూరు జిల్లా

THE GUNTUR DISTRICT CO-OP. CENTRAL BANK LTD., TENALI.
Administrative Office, 2/13 Brodipet, Guntur.
E-Tender Notification
The Guntur District Co-operative Central Bank ltd., Tenali invites E-Tender from the eligible bidders for Conducting "Financial and Digital Literacy Camps" within the Branches of the bank in Guntur, Bapatla and Palnadu Districts. (erst while Guntur District) through e-Procurement Portal. www.apeprocurement.gov.in last date for Bid submission on **09.02.2026 till 4-00 PM.** for Details visit www.gunturdccb.bank.in
Guntur
Dt: 06-02-2026
Sd/- Chief Executive Officer

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్స్‌డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ – 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె.యస్.హెచ్.శాస్త్రి (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.+91 89784 80704
ఆస్తి తనిఖీ కొరకు : 99204 59242

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ప్రసన్న ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ అబ్బూరి వంశీ కృష్ణ, తండ్రి : భాస్కరరావు, ఫ్లాట్ నెం.ఎ3, సాయి సునంద టవర్స్, పట్టాభిపురం, 2వ లైన్, గుంటూరు – 522006. హామీదారు : శ్రీమతి కొరిటాల ద్రాక్షాయమ్మ, ఫ్లాట్ నెం.ఎ3, సాయి సునంద టవర్స్, 2వ లైన్, పట్టాభిపురం, గుంటూరు – 522006. వేరొక చిరునామా: శ్రీమతి కొరిటాల ద్రాక్షాయమ్మ, భర్త: తిరుపతయ్య, దేవరపల్లి గ్రామం, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా – 523169 వారు డిమాండ్ నోటీసు తేది.27-01-2023 ప్రకారం తేది.27-01-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.91,79,494/- (అక్షరాల తొంభై ఒక్క లక్షల డెబ్బై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.28.01.2023 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే లాంఛనాత్మక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో సున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై తేది.26-02-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు
గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, రామిరెడ్డి నగర్, నల్లపాడు గ్రామ డి.నెం.118, సమీప డోర్ నెం.26-39-129/36ఎ, ప్లాట్ నెం.6 లోని 291.6 చ॥గ॥లు (వాస్తవంగా 281.5 చ॥గ॥లు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 10311/2014, తేది.30.07.2014 ప్రకారం శ్రీమతి కొరిటాల ద్రాక్షాయమ్మ, భర్త : తిరుపతయ్య గారికి చెందినది. హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: 30 అ॥ల వెడల్పు రోడ్డు – 35 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.7 – 75 అ॥లు, పడమర : ప్లాట్ నెం.2 – 35 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.5 – 75 అ॥లు. హద్దులు (వాస్తవంగా): తూర్పు: 30 అ॥ల వెడల్పు రోడ్డు – 34 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.7 – 75 అ॥లు, పడమర : ప్లాట్ నెం.2 – 33'.07" అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.5 – 75 అ॥లు.

రిజర్వు ధర : రూ.68,00,000/- ధరావత్తు : రూ.6,80,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 26-02-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:06-02-2026 నుండి 25-02-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 – 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
తేది: 05-02-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సామాన్య భక్తులకు ప్రాధాన్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

శివరాత్రి రోజు సామాన్య భక్తులు త్వరగా స్వామిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అధికారులకు సూచించారు. ఆలయ కల్యాణ మండపంలో తహసీల్దార్ పరాశరం ... నిర్వహించిన సమావేశంలో ఈవో గోగినేని లీలాకుమార్ ... మహా శివరాత్రి ఉత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. ... శాఖ ఏఈ బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి ... రులు, డీఎస్పీ మురళీకృష్ణ పలు అంశాలను ... మండల అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, ... స్వామి, అర్చకులు పాల్గొన్నారు. దేవాలయ ... వాహనాల కోసం కేటాయించిన ప్రైవేటు ... చేయొద్దని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ... ఆలయ ప్రాంగణానికి ఉచిత రవాణా సౌకర్యం ...

16న రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఈనెల 16న సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో ఈ లాటరీ ద్వారా రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనున్నట్లు రాష్ట్ర మంత్రి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ... ప్లాట్లు కేటాయింపు ... పొందిన రైతులు వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.

మన మంధానాలు.. మిథాలీలు

అదరగొట్టిన జిల్లా అమ్మాయిలు

నవభారత్‌నగర్(గుంటూరు), న్యూస్‌టుడే: గత ఏడాది భారత మహిళల క్రికెట్ జట్టు ... క్రికెట్‌లో ... స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ... జిల్లా ... అండర్-17 బాలికల ... గుంటూరు జిల్లా ... జాతీయ ... మహిళా క్రికెటర్ల మనోభావాలు తెలుసుకుందాం.

జట్టుకు నాయకత్వం వహించా..

పెదకాకానిలోని జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్నా. నాన్న వేణుగోపాలరెడ్డి క్రికెట్ ఆడటం చూసి 2020లో క్రికెట్ ఆడటం మొదలుపెట్టాను. గత ఏడాది స్కూల్ గేమ్స్ నేషనల్స్ ఆడాను. ఈ ఏడాది జట్టుకు నాయకత్వం వహించా. ఆరు మ్యాచ్‌లో 180 పరుగులు, మూడు వికెట్లు సాధించాను. మంగళగిరిలోని ఏసీఏ అకాడమీలో కోచ్ శ్రీనివాసరెడ్డి వద్ద శిక్షణ పొందుతున్నా. - తోట గుణచంద్రిక రెడ్డి, మంగళగిరి

రోజుకు 8 గంటల శిక్షణ..

తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగులు. మంగళగిరి వీజే జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నా. ... 2025లో ఏసీఏ అండర్-19 ... జాతీయ ... - గమిడి రాగచౌదరి, తాడేపల్లి

ఆల్‌రౌండర్‌గా..

తండ్రి ప్రైవేట్ ఉద్యోగి, తల్లి గృహిణి. రాజుపాలెంలోని నవోదయ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నా. ఏసీఏ అండర్-15 అంతర్ జిల్లా పోటీల్లో ఆల్‌రౌండర్‌గా సత్తా చాటా. స్కూల్ గేమ్స్‌లో 110 పరుగులు, మూడు వికెట్లతో సత్తా చాటా. ... - యతిరాజుల చిన్మయి పరమేశ్వరి, రాజుపాలెం

ఫైనల్స్‌లో సత్తా..

మాది సన్నకారు రైతు కుటుంబం. నాన్న ప్రైవేట్ ఉద్యోగి, తల్లి గృహిణి. ... చదువు, క్రికెట్ కోసం గుంటూరొచ్చాం. ... - మంగదొడ్డి ప్రియాంక, రెడ్డిపాలెం

ఉనికి కోసమే జగన్ జాతర యాత్ర

మాట్లాడుతున్న పిల్లి మాణిక్యరావు, ఎమ్మెల్యే రామాంజనేయులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వైకాపా ఉనికిని కాపాడుకునేందుకు జగన్ ... యాత్ర ... అని తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు విమర్శించారు. గుంటూరులోని తెదేపా జిల్లా కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ...

పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం సొంతం

రామాచారి దంపతులను సన్మానిస్తున్న లావు రత్తయ్య, మేఘన, మాలకొండయ్య, క్రిష్ణకిషోర్

పొన్నూరు, న్యూస్‌టుడే : పోటీ ప్రపంచంలో ... విజ్ఞాన్ మహోత్సవ్-2k26ను ... గురువారం ... ప్రముఖ సినీ దర్శకుడు ... విజ్ఞాన్ మహోత్సవ్‌లో ... విజ్ఞాన్ సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య ... పాల్గొన్నారు.

సూర్య నమస్కారం చేస్తున్న విద్యార్థులు

రాజధాని రైతులు త్యాగధనులు

వైష్ణవిని సన్మానిస్తున్న రాజధాని మహిళలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన అన్నదాతలు త్యాగధనులని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అయిన వైష్ణవి కొనియాడారు. గురువారం ఆమె తండ్రి మనోజ్‌తో కలిసి రాజధాని గ్రామం అనంతవరం కొండపై వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు, మహిళలకు పాద పూజ చేసి సన్మానించారు. ... అమరావతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని వైష్ణవి సూచించారు. ఈ సందర్భంగా వైష్ణవి, మనోజ్‌లను రాజధాని మహిళలు సన్మానించారు.

వసతిగృహ భవన నిర్మాణానికి విరాళం

వెంకట రమణారావు

పట్టాభిపురం: కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న విద్యార్థినుల వసతి గృహ భవనానికి నూరసనేని వెంకట రమణారావు రూ.10 లక్షలు విరాళం అందజేసినట్లు సమితి అధ్యక్షుడు మల్లెల హరీంద్రనాథ్ చౌదరి తెలిపారు. దీనికి సంబంధించిన సొమ్మును ఆన్‌లైన్ ద్వారా భవన నిర్మాణ ఖాతాకు పంపారన్నారు. సమితి లైఫ్‌టైమ్ ఛైర్మన్ నూతక్కి రామకృష్ణప్రసాద్ ప్రోత్సాహంతో ఆయన విరాళం అందజేశారన్నారు.

ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె

మాట్లాడుతున్న జేఏసీ నాయకుడు వెంకటేశ్వరరావు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే ... సమ్మెకు ... ఉద్యోగుల ... వేదిక రాష్ట్ర నాయకుడు మొవ్వా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గుంటూరు శ్యామలానగర్‌లోని రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన, వంటావార్పు కార్యక్రమాలు గురువారం ఎనిమిదో రోజుకు చేరాయి. ... సంఘాల ఉద్యోగులకు ... అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం చర్చలకు పిలిచి.. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా నుంచి వచ్చిన సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు. నిరసనలో జేఏసీ నాయకుడు తోట వెంకట్రామయ్య, సంఘ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కె.వి.వి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సీహెచ్.వెంకటేశ్వరరావు, సంఘ అధ్యక్షుడు జి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్.నారాయణరావు, అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	98,275
అమ్మకాలు:	96,075
నిల్వలు:	24,666

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	13,500-23,000
నంబర్ 5	13,500-23,500
273	14,000-21,000
341	14,000-26,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-20,500
బాడిగ	14,000-25,000
దేవనూరు డీలక్స్	15,000-27,000
ఆర్మూర్	12,000-17,500

ఏసీ కామన్ వెరైటీ

334	13,500-21,500
నెంబర్5	13,000-21,500
341	13,000- 23,000
సూపర్ 10	13,500-22,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-19,000
బాడిగ	14,000-24,500
దేవనూరు డీలక్స్	15,000-25,000
తాలు	7200-12,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

కేఎల్‌యూకు గ్రీన్ ఉర్జా ఎనర్జీ ఎఫిషియెన్సీ అవార్డు

అవార్డు అందుకుంటున్న రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు

తాడేపల్లి, న్యూస్‌టుడే: కేఎల్ డీమ్డ్ టూ బీ యూనివర్సిటీకి జాతీయస్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన గ్రీన్‌ఉర్జా ఎనర్జీ ఎఫిషియెన్సీ గోల్డ్ అవార్డు లభించినట్లు వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్‌హవీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ, డెలాయిట్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో న్యూదిల్లీలో అవార్డును ఈనెల 4న ప్రదానం చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు కేఎల్‌యూ తరపున ఈ అవార్డు అందుకున్నారు. పునరుత్పాదక శక్తి, ఇంధన సామర్థ్యం అనుబంధ రంగాల అభివృద్ధికి కేఎల్‌యూ అందిస్తున్న సేవలను గుర్తించి ఈఅవార్డు ప్రదానం చేశారని తెలిపారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ పార్థసారథివర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ వెంకట్రామ్, డాక్టర్ రాజశేఖర్‌రావు, రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు, పీ అండ్‌డీ సీనియర్ డైరెక్టర్ కమాండర్ గురుమూర్తి, అసోసియేట్ డీన్ శేషురెడ్డి, డాక్టర్ బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌కు ఎస్‌బీఐ రూ.4 కోట్ల విరాళం

జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణకు చెక్కు అందజేస్తున్న ఎస్‌బీఐ ప్రతినిధులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీగా విరాళం ఇచ్చింది. కార్డియాలజీ విభాగంలో పేదలకు మరింత అధునాతన వైద్యం అందించాలన్న లక్ష్యంతో రూ.4 కోట్ల విలువైన వైద్య పరికరాల కొనుగోలుకు జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణకు ఎస్‌బీఐ అధికారులు చెక్కు అందజేశారు. సీఎస్ఆర్ కింద ఈ మొత్తం అందజేసినట్లు ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ముంబై హెడ్ ఆఫీస్ ప్రతినిధులు, కార్డియాలజీ విభాగ వైద్యులు, ఎస్‌బీఐ జీజీహెచ్ బ్రాంచ్ మేనేజరు జి.విజయసింహ తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధ వారసత్వ సంపద పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు

గుంటూరు(గోరంట్ల), న్యూస్‌టుడే: లండన్‌లోని బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న అమరావతి సున్నపురాయి శిల్పాలు, ఇతర విలువైన పురావస్తు అవశేషాలను తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు వేగవంతం చేసిందని అఖిల భారత పంచాయతీ పరిషత్తు(న్యూదిల్లీ) జాతీయ ఉపాధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు తెలిపారు. ఈమేరకు రాష్ట్ర యువజన అభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్.. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు అధికారికంగా లేఖ రాసినట్లు తెలిపారు. రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో బౌద్ధ సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. బ్రిటిష్ మ్యూజియంలోని 133 అమరావతి శిల్పాలను మొదటి దశలో అప్పుగా భారత్‌కు తీసుకొచ్చే అంశాన్ని పరిశీలించాలని, ఇందుకు సంబంధించి బ్రిటిష్ మ్యూజియంతో చర్చించడానికి అవసరమైన సమగ్ర ప్రతిపాదనను సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ద్వారా పంపాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ సూచించినట్లు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 133, రిటైల్ ధర - 160, చికెన్ విత్‌స్కిన్ - 232, చికెన్ స్కిన్‌లెస్ - 264.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

ఆలయ అభివృద్ధికి సహకారం అవసరం

దాతలకు స్వామి వారి చిత్రపటాలు అందిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పెదకాకాని, న్యూస్‌టుడే : స్థానిక మల్లేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లే రోడ్డులో రెడ్డి వారి బావి సమీపంలో రూ.60 లక్షలతో ముఖద్వారం నిర్మించేందుకు ముందుకొచ్చిన తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన తేనెటి వెంకటేశ్వర రెడ్డి కుమారుడు మహేష్ రెడ్డిని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గురువారం సత్కరించారు. అనంతరం స్వామి వారి చిత్రపటంతో పాటు లడ్డూ ప్రసాదాలు అందించారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహాయ సహకారాలు అవసరమని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ ఈవో గోగినేని లీలాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU e Classifieds

AUTO
VEHICLES FOR SALE
Maruti Baleno ZETA AGS AP-40-A-9641-2023 Model is For Sale in as is Where is Condition ★ Sundaram Finance Ltd Guntur. ✆ 94409 09736, 0863-2243462.

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

WANTED
We are interested in taking over of schools in Guntur, Bapatla and Prakasam Districts. Interested may call on: 9985537617.

BUILDING CONSTRUCTION
చిర్రావూరులోని పాత భవనాన్ని (చర్పిని) తొలగించు వారు మరియు రద్దు, (టేకు) కలప, ఐరన్ ట్రస్సులు, బంగళా పెంకులు మొత్తంగా కానీ విడివిడిగా కానీ కొనుగోలు చేయుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి. 95334 86482, 88867 32208.

REAL ESTATE
PLOT FOR SALE
INNER RING ROAD
Commercial plot North 100 ft inner ring road 1373 Sq.yds with Bank loan, immediate sale. Call: 95734 54266.

TENALI
తెనాలిలో రాబోవు బైపాస్, ఇన్నర్ రింగ్‌రోడ్‌కు ప్రక్కనే CRDAవెంచర్లో స్థలాలు గ॥ 13వేలకే కలవు. 50లక్షలకే 2BR ఇల్లు బుకింగ్స్. ✆: 7673930924.

JOBS
IVY Overseas Hiring Processing Executives With Bachelor Degree, For More Info @ 9966605638, pooja@ivyoverseas.com.
Saripudi Suzuki is hiring for the following positions: Workshop Manager, MIS executives, System Operators, CRM, CRE & Service Advisors. Both experienced & Freshers can apply. Interview Dt: 10-02-2026, Location: Guntur. ✆ 77999 60199, 149.
SKILL Flex Academy Bapatla Hiring Jr. Marketing Executives MBA (Marketing) 0-2 Yrs. Exp. Eligible Candidates Apply Via. Contact: 89770 07055.
ఇంటీరియర్ కంపెనీ నందు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, మంగళగిరి ఏరియాలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 98855 37058.
స్వర్ణముఖి పెట్రోలియం (బోయపాలెం) నందు బాయ్స్ నైట్ డ్యూటీ & గర్ల్స్ పగల డ్యూటీ చేయుటకు కావలెను. Cont: 90001 02177.
హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:17K ✆ 96406 43899, 9848999183.
గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు హాస్టల్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు వయస్సు: 22 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు సంప్ర. ✆: 92487 33372.
అమర్‌నాద్ డైరీ ఫామ్స్ నాదెండ్లలో పనిచేయుటకు వెటర్నరీ డాక్టర్, వెటర్నరీ అసిస్టెంట్ కావలెను. ఆసక్తి గల వారు సంప్రదించగలరు. ✆ : 88864 43969.
అమర్‌నాద్ డైరీ ఫామ్స్ నాదెండ్లలో పనిచేయుటకు అకౌంటెంట్ కావలెను. ఆసక్తి గల వారు ఈ నెంబరుకు సంప్రదించగలరు. ✆ : 88864 43969.
గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఫార్మసిస్టు, నర్సింగ్ స్టాఫ్, రిసెప్షనిస్ట్, (డిగ్రీ చదువుకున్న ఫిమేల్స్ స్టాఫ్& డ్రైవర్ వీరికి వసతి + జీతం). ✆: 7799977855.
DTDC కొరియర్ గోరంట్ల, కన్నావారితోట నందు ఫుల్ టైమ్‌గా పనిచేయుటకు యువకులు కావలెను. లోకల్స్‌కు ప్రాధాన్యత. 91003 47997, 98661 08599.
గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు క్లాసు ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 14,000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు: 22 సం॥లు నుండి 40సం॥ల వరకు ఉండవలెను. వివరములకు ఫోన్ : 9248733320.
గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు బ్యాచ్ ఇన్‌ఛార్జీస్, క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ఇంటరు నుండి పి.జి. వరకు. వయస్సు: 21 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు ఫోన్ నెంబర్: 9248713335.

WANTED
WANTED MARKETING PROFESSIONALS TO WORK AS BUSINESS ASSOCIATE TO A FINTECH SOFTWARE COMPANY IN VIJAYAWADA, GUNTUR, HYDERABAD.
QUA: MBA FRESHERS FROM 2025, 2026 BATCH WITH STRONG COMMUNICATION & PRESENTATION SKILLS
CONTACT: SINDHU HR-EXECUTIIVE
7416240240
EMAIL : jaysoftechltd@gmail.com

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

తెనాలి

•తెనాలి •పొన్నూరు

పేద కుటుంబాలకు భరోసా

చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల, పక్కన నాయకులు

పెదకాకాని, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు పేద కుటుంబాలకు భరోసా అని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు. పెదకాకానిలోని తెదేపా కార్యాలయంలో తక్కెళ్లపాడు, కొప్పురావూరు, పెదకాకాని, ఉప్పలపాడు, నంబూరుకు చెందిన 11 మందికి రూ.8,12,085 నగదు చెక్కులను ఆయన గురువారం అందించారు. పేద సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తితో సువాసినుల సేవార్చన

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: లక్ష్మీదేవి విరసత్తరం సంకటహర చతుర్థి గురువారం బోసురోడ్డులోని వాసవీ అమ్మవారి దేవస్థానంలో 1,100 మంది సువాసినులచే నిర్వహించిన మణిద్వీపేశ్వరి అమ్మవారి సౌందర్యలహరి సేవార్చన కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది. వాసవీ పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి అమ్మవారి విశిష్టతను తెలిపారు. ముసునూరి శ్యామ్ ప్రసాద్, కొత్త సుబ్రహ్మణ్యం, ముద్దాభక్తుని నాగరాజు, గోవు రామకృష్ణ, నాళం రజనీకుమార్, గుండి విశ్వేశ్వరరావు, పోతర్లు ఆదిలక్ష్మి, మద్దాలి నరేష్, సురేష్, శ్రీనివాసరావు, ప్రతాప్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

స్పందన: ● తెనాలి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో తాగు నీరు వృథా అవుతోందని స్థానికులు ఈ నెల 4న 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా మున్సిపల్ అధికారులకు తెలిపారు. స్పందించిన ఇంజినీరింగ్ విభాగం పైపులైన్లు పగిలాయని గుర్తించి, వాటికి మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టారు. ● పట్టణంలోని నాజర్‌పేట చెరువు వారి రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదన్న ఫిర్యాదు మేరకు సిబ్బంది వాటి మరమ్మతులు పూర్తి చేశారు.

? పట్టణంలోని బోస్ రోడ్డు మీదుగా చినరావూరు పార్కుకు వెళ్లే ప్రధాన మార్గంలో రోడ్డు పక్కనే ఇసుక గుట్ట ఉంది. దానిపైకి వాహనాలు వేగంగా వెళుతున్నాయి. ఇసుక రోడ్డు మీదకు రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. **- శివకుమార్, తెనాలి** ✔ ఇసుకను తొలగింజేస్తాం. ప్రజలకు ఇబ్బందిలేకుండా చేస్తాం.

? పట్టణంలోని 38వ వార్డు వినాయక గుడి వీధిలో పైపులైన్లు పగిలి తాగు నీరు వృథా అవుతుంది. **- స్థానికులు, 38వ వార్డు**

✔ సత్వరం మరమ్మతులు చేయిస్తాం.

పై ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడు సమాధానాలు ఇచ్చారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

నూరు శాతం ఆస్తిపన్ను వసూలు చేయాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: నూరు శాతం ఆస్తిపన్ను వసూలు చేయాలని గుంటూరు మున్సిపల్ ఆర్జేడీ హరికృష్ణ పేర్కొన్నారు. ఆయన గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ స్వర్ణ వార్డు ఉద్యోగులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీ ఆదాయ వనరు పన్నును ప్రజలు సకాలంలో చెల్లించాలని కోరారు. వడ్డీ పడక ముందే బకాయిలు కట్టాలని ఆయన సూచించారు. ఏటా ఇచ్చే రాయితీ ఈ ఏడాది కూడా ఉంటుందని, సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

స్వచ్ఛతకు తూట్లు

న్యూస్‌టుడే, తెనాలి (కొత్తపేట)

మున్సిపాలిటీలో తరలించాల్సిన చెత్తకు నిప్పుపెట్టడం పరిపాటి అయ్యింది. స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఏ రోజుకారోజు సేకరించిన చెత్తను డంపింగ్‌కు తరలించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులదే. చెత్త తరలింపుకు వినియోగించే వాహనాల మరమ్మతులు సకాలంలో చేయించకుండా ఇంజినీర్లు తాత్సారం చేస్తున్నారు. దీంతో రోజూ వాహనాల్లో తరలించాల్సిన 20 టన్నుల చెత్త డంపింగ్‌కు చేరట్లేదు. 2 నెలల నుంచి చెత్తను మున్సిపల్ ట్రాక్టర్ల ద్వారా కంపోస్టు యార్డుకు తరలిస్తున్నారు. పట్టణంలో రోజుకు 90 టన్నుల చెత్తను సేకరిస్తున్నారు. 60 టన్నులు ఒప్పంద కాంట్రాక్టర్ లారీల ద్వారా పంపిస్తున్నారు. మిగిలింది మున్సిపల్ కాంపాక్టర్లలో తరలించాల్సి ఉంది. కానీ వాహనాలను సకాలంలో బాగు చేయించకపోవడంతో తరలించాల్సిన చెత్త మిగులుతోంది. చెత్తకు నిప్పు పెట్టడంతో ప్రజారోగ్యానికి హాని కలిగి శ్వాసకోశ వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. గతంలో స్థానికులు చెత్తకు నిప్పు పెట్టడంపై హరిత ట్రైబ్యునల్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా నిప్పు పెట్టొద్దని సూచించారు. దీనిపై కమిషనర్ రామఅప్పలనాయుడును సంప్రదించగా.. మూలనపడిన వాహనాల మరమ్మతులు సత్వరం చేయించాలని మున్సిపల్ ఇంజినీరును సూచించినట్లు తెలిపారు.

మరమ్మతుల కోసం ఎదురుచూస్తున్న కాంపాక్టర్లు

వారాహి అమ్మవారి సన్నిధిలో కోటి కుంకుమార్చన

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రజ్ఞానంద సరస్వతి తదితరులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: లోక కల్యాణం కోసం కొల్లిపర మండలం కుంచవరం లోని వారాహి అమ్మవారి ఆలయంలో ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు కోటి కుంకుమార్చన చేస్తున్నట్లు వాసవీ పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి పేర్కొన్నారు. ఆయన స్థానిక గంగానమ్మపేటలోని విద్యాపీఠంలో గురువారం మాట్లాడారు. భక్తులు కార్యక్రమానికి వచ్చి వేడుకను విజయవంతం చేయాలని కోరారు. రమణయ్య, రామోహనరావు, శ్రీనివాస్, వెంకట ఆదిలక్ష్మి, ప్రమీలా రాణి, ప్రభాకర్, సామ్రాజ్యం, వరలక్ష్మి, లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

ఏపీ చర్మకారుల అధ్యక్షుడి నియామకం

నియామక పత్రాలతో నూతన కార్యవర్గం

కొల్లిపర, న్యూస్‌టుడే: చర్మకారుల సమస్యల పరిష్కారంలో నూతన కార్యవర్గం క్రియాశీలకంగా సేవలందించాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అద్దేపల్లి క్రిష్టాఫర్ అన్నారు. కొల్లిపర మండలం నూతన కార్యవర్గం వివరాలను ఆయన గురువారం తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులుగా పందిపాటి అశోక్‌కుమార్, సిద్దెల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా పి.సత్యానందం, సహకార్యదర్శిగా ఏసురత్నం, వివిధ పదవుల్లో అత్తోట ఆదాం, గొల్లపూడి బాబూరావు నియమితులయ్యారని పేర్కొన్నారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

చిరు వ్యాపారులకు హామీ లేని రుణాలు

తెనాలి(కొత్తపేట): చిరు వ్యాపారులకు రూ.50వేల నుంచి రూ.3లక్షల వరకు హామీ లేని రుణాలు అందిస్తున్నట్లు తెనాలి డివిజన్ తపాలా కార్యాలయాల సూపరింటెండెంట్ కె.విద్యాపతి గురువారం కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్ భాగస్వామ్యంతో రుణ సదుపాయాన్ని తెచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. వీటిని వ్యాపార లావాదేవీల ప్రాతిపదికగా అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వ్యాపారులు వివరాల కోసం తపాలా కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.

నేటి నుంచి అంతర్జాతీయ నాటకోత్సవాలు

గుంటూరు సాంస్కృతికం: భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత్ రంగ్ మహోత్సవ్‌లో భాగంగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా-ఢిల్లీ, వేదిక (తెలుగు నాటక పరిషత్తుల సమాఖ్య సంఘం - యడ్లపాడు) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ నాటకోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఈనెల 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు వేదిక అధ్యక్షుడు ముత్తవరపు సురేష్‌బాబు చెప్పారు.

దారికి అడ్డంగా ఆవుల మంద

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణంలో రోడ్లపై ఆవుల సంచారం వల్ల పాదచారులు, వాహనచోదకులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వీటిని రాకుండా కట్టడి చేయాలని కమిషనర్ రామ అప్పలనాయుడు పలు దఫాలు యజమానులకు సూచించారు. వీటిని శ్రీశైలం గోశాలకు తరలిస్తామని అధికారులు ప్రసార మాధ్యమాల్లో ప్రకటించినప్పటికీ ఇంకా తరలించలేదని స్థానికులు తెలుపుతున్నారు.

రహదారికి మరమ్మతులు

'**అ**ధ్వాన రహదారితో అవస్థలు' అన్న శీర్షికన గత నెల 2న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆర్అండ్‌బీ అధికారులు స్పందించారు. బుర్రిపాలెం రహదారిలోని గుంతలకు గురువారం మరమ్మతు పనులు చేపట్టారు. స్థానికులు, వాహనచోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి(కొత్తపేట)**

వైద్యశాలల అభివృద్ధి కమిటీ భేటీ

తెనాలిటౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధి కమిటీ సమావేశం తెనాలి మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో గురువారం నిర్వహించారు. తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో ఏ.దీప్తి, ఆయా వైద్యాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వైద్యశాలల అవసరాలపై చర్చించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: లైన్ల నిర్వహణ, మరమ్మతుల నేపథ్యంలో ఈ నెల 6న శుక్రవారం చక్రాయపాలెం, చదలవాడ, కాకర్లమూడి గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ అశోక్‌కుమార్ గురువారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించాలి

తెనాలి(కొత్తపేట): పట్టణాభివృద్ధికి ఆటంకంగా ఉన్న ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించాలని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, ఎంహెచ్‌వో ఏసుబాబు పేర్కొన్నారు. వీరు గురువారం 23వ వార్డులో పర్యటించారు. ఆక్రమణలను సిబ్బందితో తొలగింజేశారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

పరిశీలిస్తున్న కమిషనర్ రామ అప్పలనాయుడు

వక్ఫ్ బోర్డు ఆస్తులపై సమావేశం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ ఖాజా, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఇస్మాయిల్ బేగ్ గురువారం తెనాలి తహసీల్దార్ గోపాలకృష్ణను ఆయన కార్యాలయంలో కలిశారు. మండలంలో వక్ఫ్ ఆస్తులకు సంబంధించి రెవెన్యూ రికార్డులను పరిశీలించి ధ్రువపత్రాలు కోరారు. సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

అనుమతి లేదని ఆగిన ప్రహరీ నిర్మాణం

పట్టణంలో ఎస్‌ఈపీసీఎస్ కార్యాలయ భవనానికి ఆర్నెల్ల కిందట రూ.53 లక్షలతో నిర్మించారు. కానీ నాడు ప్రహరీ నిర్మాణం చేపట్టకపోవడంతో రాత్రి వేళ మందుబాబులు పరిసరాలను పాడుచేస్తున్నారు. ఇటీవల ప్రహరీ నిర్మాణం చేపట్టగా.. ఉన్నతాధికారుల నుంచి అనుమతి తెచ్చుకోవాలని ఇరిగేషన్ అధికారులు అభ్యంతరం తెలిపారు. దీంతో పనులు నిలిచిపోయాయి. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, తెనాలి(కొత్తపేట)**

కాలిబాట వంతెన నిర్మించరూ...

మండలంలోని వెల్లలూరులో పొన్నూరు సాగు నీటి కాలువపై కాలిబాట వంతెనలు నిర్మించక పోవడంతో రైతులు రాకపోకలు నిర్వహించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కొంత మంది తాటి బొత్తలను ఏర్పాటు చేసుకుని వెళ్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా స్పందించి కాలి బాట వంతెనలను నిధులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

లేబర్ కోడ్స్ అమలుతో కార్మికులకు నష్టం

మాట్లాడుతున్న బాబూప్రసాద్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కేంద్రం తెచ్చిన లేబర్‌కోడ్‌ల వల్ల కార్మిక ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.బాబూప్రసాద్ పేర్కొన్నారు. మండలంలో ఏఐటీయూసీ, సీఐటీయూ శాఖల ఆధ్వర్యంలో గురువారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల శ్రమదోపిడీ చేయడానికి కేంద్రం వీటిని తెచ్చిందని ఆయన విమర్శించారు. వీటిని ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈ నెల 12న నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సీహెచ్. సింగారావు, బొల్లిముంత కృష్ణ, టి.బాలస్వామి, షేక్ హుస్సేన్ వలి పాల్గొన్నారు.

నూతన నటులతో 'ప్రయోగం'

యువనటులకు సన్నివేశాన్ని వివరిస్తున్న దర్శకుడు దిలీప్‌రాజా

తెనాలిటౌన్: విశ్వవిద్యాలయం నేపథ్యంలో సాగే కథతో 'ప్రయోగం' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు దర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు. మండలంలోని కొలకలూరు, అంగలకుదురు పరిసరాల్లో యువనటులతో కొన్ని సన్నివేశాలను ఆయన గురువారం చిత్రీకరించారు. ఇటీవల ఏపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త యువ కళాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహించిన లఘు చిత్రాల పోటీల్లో విజేతలుగా నిలిచిన పలువురు నటులు ఈ చిత్రంలో నటిస్తున్నట్లు ఆయన వివరించారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్లు అయిన కృష్ణాజిల్లా, విజయవాడ, మహానాడు రోడ్డు, రోడ్ నెం.2, డోర్.నెం.54-1-7/22 కాపురస్తులు డా॥పినపాటి సునీత@ బొల్లిబోయిన సునీత మరియు వారి మైనర్ కుమార్తెలకు గార్డియన్‌గా వారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది. ఏమనగా, నా క్లయింట్లు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి వారి వారసత్వం రీత్యా పూర్తి హక్కులు కలిగి వారి అనుభవములో ఉండి మునిసిపల్ పన్నులు చెల్లించుకొనుచున్న ఈ ఆస్తి గురించి డిక్లరేషన్ వగైరాల కొరకు మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి తెనాలి వారి కోర్టులో దావా ఓ.యస్.నెం.41/2022 ను పినపాటి బాబూరావు, వారి కుమార్తెలు పి.ఎస్.కిరణ్మయి మరియు పినపాటి జ్యోత్స్న దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి దాఖలు చేసికొనియున్నారు. ఇట్టి స్థితిలో పినపాటి బాబూరావు వగైరాలు షెడ్యూలు దాఖలా ఆస్తిని దొంగ వీలునామాలు ద్వారా ఇతరులకు అన్యాక్రాంతము చేయాలనే తలంపుతో వున్నట్లుగా మా క్లయింట్లకు తెలియవచ్చినది. కావున దిగువ షెడ్యూలు ఆస్తి గురించి ఎవరైనా దావాలోని ప్రతివాదులతో ఏవిధమైన లావాదేవీలు వగైరాలు జరిపినయెడల మా క్లయింట్లు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు. అట్టి లావాదేవీలు చట్టరీత్యాచెల్లనేరవు.

మా క్లయింట్లు తాలూకా పూర్తి షెడ్యూలు: గుంటూరు డి., తెనాలి సబ్ డి., తెనాలి మున్సిపల్ 1వ వార్డు17వ బ్లాకులోని డి.నె.607-3రు.యు.1-24. సెంట్లు మింజుమలె నా తాలూకు స్థలమునకు **హద్దులు.తూర్పు:** మున్సిపల్ బజారు,**దక్షిణం:**తిరిగి తూర్పు దిశలో లోగడ పినపాటి జాన్ సుందర రావుకు విక్రయించిన స్థలము, **తిరిగి దక్షిణం:** తుమలయ జంగయ్యా గారి కుమారుడు నాగేశ్వరరావుగారి స్థలము,**పడమర:**కొడాలి సుబ్బయ్య గారి స్థలము, **ఉత్తరం:** మున్సిపల్ వారి బజారు స్థలం. యీ హద్దులలోని లోగడ నేను విక్రయించిన స్థలము గాక నిల్వ వున్న స్థలం చ.గ.641 ఆరు వందల నలభై ఒక్క చదరపు గజములకు చదరపు మీటర్లు 536.80 శేరి పల్లం నివేశన స్థలమున్నూ, అందలి డోరు నెం.14-42-22ఎ లో గల రెండు గదుల డాబా యిల్లున్నూ, ముందు పంచయున్నూ, లెట్రిన్, బాత్రూములు, కరెంటు మీటరు వగైరాలున్నూ మాత్రం.

మరియు దావా షెడ్యూలు : 1వ అయిటం:- గుంటూరు డి॥ తెనాలి సబ్॥డి॥ యిలాకా, తెనాలి మున్సిపల్ టౌన్, సర్వే దాఖలా 1వ వార్డు, 17వ బ్లాకు, టి.యస్.నెం.607/3రు యు.1-24 ట్లు విస్తీర్ణం మింజుమలె తెనాలి టౌన్, మారీసుపేట, రెండు గేట్ల మధ్య, వెలువోలు వారి వీధి, డోర్ నెం.14-42-38రుగా కలిగిన ఆస్తికి **హద్దులు:తూర్పు:**మా రాకపోకల నిమిత్తం మాచే వదలబడిన అ.12లు వెడల్పుగల రోడ్డు హద్దు,39లు. **దక్షిణం:**మా తాలూకు నిల్వఆస్థి హద్దు,అ.47లు,**పడమర:**కొడాలి సుబ్బయ్య గారి ఆస్తిహద్దు, 41లు. **ఉత్తరం:**మున్సిపల్ రోడ్డుహద్దు,అ.47లు ఈ నాలుగు హద్దులమధ్య చ.గ. 208-88లు లేక చ.మీ.174-65ర్లు విస్తీర్ణం గల నివేశన స్థలం అందలి డోర్ నెం.14-42-38రు గా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి.డాబా ఇల్లు మాత్రం & సదరు ఇంటికిసంబంధించిన యావత్ సామాన్లతో సహా మరియు ఈవత్ ఈజ్‌మెంట్ హక్కులతోసహా.

2వ అయిటం:గుంటూరు డి॥, తెనాలి సబ్॥డి॥ యిలాకా తెనాలి మున్సిపల్ టౌన్, సర్వే దాఖలా 1వ వార్డు, 17వ బ్లాకు, టి.యస్.నెం.607/3 రు యు.1-24 ట్లు విస్తీర్ణం-మింజుమలె తెనాలి టౌన్, మారీసుపేట, రెండు గేట్ల మధ్య, వెలువోలు వారి వీధి, డోర్ నెం.14-42-38రు కు ప్రక్కన గల ఖాళీ స్థలమునకు **హద్దులు:తూర్పు:**మున్సిపల్ రోడ్డుహద్దు,అ.38లు.**దక్షిణం:**పినపాటి జాన్ సుందరరావు గారి ఆస్థిహద్దు.అ.32లు.**పడమర:**మా రాకపోకల నిమిత్తం మాచే వదలబడిన అ.12లు వెడల్పుగల రోడ్డు 40-08లు, **ఉత్తరం:**మున్సిపల్ రోడ్డు హద్దు.అ.29-09లు ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.135-00లు లేక చ.మీ.112-87 ర్లు విస్తీర్ణం గల ఖాళీ నివేశన స్థలం మాత్రమే. పై 1 మరియు 2 అయిటములు వెరశి చ.గ.343-88లు లేక చ.మీ. 287-52ర్లు నివేశన స్థలం అందలి గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. డాబా ఇల్లు మాత్రమే.

యస్. యస్. మొహమ్మద్, యస్. కోటయ్య, అడ్వకేట్స్,
జిల్లా కోర్టు ఎదురు, గుంటూరు, సెల్ : 94936 42338

తరగతి గదులు పూర్తయ్యేదెన్నడు?

చెంచుపేటలోని పురపాలక ప్రాథమిక పాఠశాల దుస్థితి ఇలా..

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ అంటూ గత వైకాపా ప్రభుత్వం ప్రణాళిక లేని తీరుతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. నాడు-నేడు పేరిట కొన్ని, 14వ ఆర్థిక సంఘ నిధుల కింద మరికొన్ని పనులు చేపట్టినప్పటికీ పూర్తి చేయలేదు. వేసవి సమయంలో పనులు చేయకుండా విద్యా సంవత్సరం ప్రారంభంలో చేపట్టి ఆవరణలో ఇసుక, కంకర, ఇటుకలు పడేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పనులు చేపట్టిన గుత్తేదారులు ప్రభుత్వంపై నమ్మకం లేక, బిల్లులు వస్తాయో రావోనన్న అనుమానంతో గదుల నిర్మాణాలు చేయలేమంటూ చేతులెత్తేశారు. గుత్తేదారుల్లో ఎక్కువ మంది వైకాపాకు చెందిన వారే కావడం గమనార్హం. ఈ గందరగోళ పరిస్థితుల నడుమ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కాలం గడుస్తున్నా బడుల పనులపై పూర్తిస్థాయిలో దృష్టి సారించినట్లు కనిపించడం లేదు. తెనాలిలోని చెంచుపేటలో కోగంటి శివయ్య పురపాలక ఉన్నత పాఠశాల ప్రాంగణం 5 ఏళ్ల కిందట మూడు అదనపు తరగతుల నిర్మాణం ప్రారంభించి గోడలకు పరిమితం చేశారు. ఈ బడిలో 126 మంది విద్యార్థులు ఉండగా వారంతా ఉన్న గదుల్లోనే సర్దుకోవాల్సి వస్తుంది. ఇదే తీరు నాజరుపేటలోని పురపాలక ప్రాథమిక పాఠశాల్లోనూ కొనసాగుతుంది. తెనాలి బాలికోన్నత పాఠశాల్లో నూతన గదులను 14వ ఆర్థిక సంఘ నిధులతో చేపట్టి గోడలు కట్టి శ్లాబ్ వేయకుండా రేకులతో మూసి నిర్మాణాన్ని పూర్తి చేశారు. పురపాలక పరిధిలోని దాదాపు 45 ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఈ తరహా విశ్లేషణ జరగాలి. దీనిపై విద్యాశాఖ అధికారులను సంప్రదిస్తే గతంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో మొదలై నిలిచిన నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మోసం కేసులో నిందితురాలి అరెస్టు

తెనాలిటౌన్, న్యూస్‌టుడే: మోసం కేసులో నిందితురాలిని అరెస్ట్ చేసినట్లు తెనాలి త్రీ టౌన్ పోలీసులు గురువారం తెలిపారు. గుంటూరు పేరేచర్లకు చెందిన వాసిరెడ్డి ప్రసన్నరాధిక తన వద్ద 400 గ్రాముల బంగారం, నాలుగు కిలోల వెండి, రూ.23 లక్షల నగదు తీసుకుని తిరిగి ఇవ్వట్లేదని తెనాలి పట్టణానికి చెందిన కనుమూరి కృష్ణవేణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితురాలిని అరెస్ట్ చేసి తెనాలి న్యాయస్థానంలో హాజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించడంతో గుంటూరు మహిళా జైలుకు తరలించారు. నిందితురాలిపై గతంలోనూ కొత్తపేట, నల్లపాడు, పట్టాభిపురం పోలీస్ స్టేషన్లలో చెక్కు బౌన్స్ కేసులు నమోదు అయ్యాయని పోలీసులు తెలిపారు.

జీవ ఎరువులతో నాణ్యమైన దిగుబడి

కొల్లిపర, న్యూస్‌టుడే: జాతీయ ప్రకృతి వ్యవసాయం కార్యక్రమంలో భాగంగా మట్టి నమూనాల సేకరణ పద్ధతులను జిల్లా వ్యవసాయ అధికారిణి ఎం.పద్మావతి రైతులకు వివరించారు. గురువారం చివలూరులో నిర్వహించిన రైతు సదస్సులో ఆమె మాట్లాడారు. వ్యవసాయ క్షేత్రాల్లోని ఐదు ప్రాంతాల్లో మట్టి సేకరించి, రైతుల వివరాలతో పరిశీలనా కేంద్రాలకు అందజేయాలని సూచించారు. కొల్లిపర మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో నిర్వహించిన సదస్సులో ఏరువాక శాస్త్రవేత్త సిహెచ్.శ్రీలతవాణి మాట్లాడుతూ జీవన ఎరువుల వినియోగంతో పంటల దిగుబడి పెంచుకోవచ్చని అన్నారు. ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం రాజకుమారి, మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి, వీఏఏ బంగారుబాబు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి

ఏఎన్‌యూ: అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే న్యాయ విద్యార్థులు నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని న్యాయ నిపుణుడు, కావేటి లా సంస్థల అధిపతి కావేటి శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఏఎన్‌యూకు వచ్చిన ఆయన న్యాయ విభాగం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. తమ సంస్థ ద్వారా 50 దేశాల్లో అంతర్జాతీయ న్యాయవృత్తిలో నైపుణ్యాలను పెంచేందుకు తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి పుస్తకావిష్కరణ

కార్యక్రమంలో ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, అధ్యాపకులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల విభాగం అధ్యాపకుడు ఆచార్య గుజ్జు చెన్నారెడ్డి రచించిన ధర్మపురి పుస్తకాన్ని ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ గురువారం ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ చెన్నారెడ్డి గతంలో క్యాంపస్‌కు సంబంధించినవి, సమాజంలో చైతన్యం నింపడానికి అనేక రచనలు చేశారని....తాజాగా ఆధ్యాత్మికతకు సంబంధించిన పుస్తకం రాయడం సంతోషంగా ఉందన్నారు. రెక్టార్ ఆచార్య శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ చెన్నారెడ్డి పలు అంశాలపై పుస్తకాలు రాయడం అభినందనీయమన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం మాట్లాడుతూ న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లు మెరుగవడంలో చెన్నారెడ్డి రచనలు దోహదం చేశాయన్నారు. యూజీ పరీక్షల విభాగం సమన్వయకర్త ఆచార్య ఎన్వీ కృష్ణారావు, సీఈ ఆలపాటి శివప్రసాద్, ఏసీఈ వెంకటేశ్వరరావు, నోడల్ అధికారి రెడ్డి ప్రకాశరావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగుపై దృష్టి సారించాలి

నమూనాల సేకరణపై అవగాహన కల్పిస్తున్న అధికారిణులు

తెనాలిటౌన్, న్యూస్‌టుడే: రసాయనాలు వీడి, ప్రకృతి సాగు చేయాలని జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు పద్మావతి, డీపీఎమ్ రాజకుమారి రైతులకు సూచించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా మండలంలోని హాఫ్‌పేటలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. మట్టి నమూనాల సేకరణపై అవగాహన కలిగించారు. మండల వ్యవసాయాధికారి సుధీర్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

తెనాలిటౌన్, న్యూస్‌టుడే: స్థానిక గౌడ సంఘ కార్యాలయంలో గ్రూప్- 1 విజేత సుజిత, గ్రూప్- 2 విజేతలు రామయ్యానాయుడు, దామోదర్, సూర్యప్రభ, ఎక్సైజ్ ఎస్సై పుష్ప వెంకటకుమారి తదితరులను సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడి దుర్మరణం

చేబ్రోలు, న్యూస్‌టుడే : ఆటో ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన వడ్లమూడి గరువుపాలెం వద్ద జరిగింది. ఎస్సై వీరనారాయణ కథనం ప్రకారం.. గుర్తు తెలియని సుమారు 65 ఏళ్ల వృద్ధుడు రెండు రోజులుగా గరువుపాలెం సమీపంలోనే తిరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున రోడ్డు దాటే క్రమంలో ఆటో ఢీకొనడంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108లో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రానికి మృతి చెందాడు. మృతుని వివరాలు తెలిస్తే చేబ్రోలు పోలీసులను ఆశ్రయించాలని ఎస్సై తెలిపారు.

రైల్వే స్టేషన్‌లో వ్యక్తి మృతి

రెజిమెంటల్‌బజార్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పొన్నూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన ముద్రబోయిన సుబ్బారావు(46) బుధవారం రాత్రి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మృతి చెందారు. గత కొంతకాలంగా నగరంలోని బాలాజీనగర్‌లో ఉంటున్న ఆయన ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నారు. సింహపురి ఎక్స్‌ప్రెస్ రైలులో స్వస్థలానికి వెళ్లేందుకు బుధవారం రాత్రి ఒకటో నంబరు ప్లాట్‌ఫాం నుంచి పైవంతెనపై వెళ్తుండగా ఆయాసం రావడంతో వంతెనపై కుప్పకూలి పడిపోయి మృతి చెందారు. అతని వద్ద లభ్యమైన గుర్తింపు కార్డు ఆధారంగా కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారాన్ని తెలియజేశారు.

వృద్ధురాలి అదృశ్యంపై ఫిర్యాదు

తెనాలిటౌన్, న్యూస్‌టుడే: మండలంలోని నందివెలుగు గ్రామానికి చెందిన 70 ఏళ్ల మాణిక్యం ఈ నెల 3న తెనాలి వచ్చి నాలుగు వరుసల రోడ్డు వద్ద అదృశ్యం అయ్యారని కుటుంబ సభ్యులు చెప్పారు. వారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు త్రీ టౌన్ పోలీసులు గురువారం తెలిపారు.

విద్యార్థినులకు పరీక్షా సామగ్రి వితరణ

చేబ్రోలు: మండలంలోని నారాకోడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న 158 మంది విద్యార్థులకు పద్మాస్ ఫౌండేషన్ అధ్యక్షుడు భాస్కరరావు గురువారం పరీక్షా సామగ్రిని అందజేశారు. ఉత్తమ మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఏడుకొండలు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెట్లదారి నిర్వహణపై నిర్లక్ష్యం

పట్టణంలో అత్యంత రద్దీ మార్గం తెనాలి- గుంటూరు ప్రధాన వంతెన. పాత బస్టాండ్ నుంచి రైల్వేస్టేషన్ మీదుగా చెంచుపేటకు వెళ్లే దారిలో ఈ వంతెనకు ఇరువైపులా మెట్ల మార్గాలు ఉన్నాయి. ఒక వైపు తెనాలి మారీసుపేటకు చేరుకోవచ్చు, మరోవైపు రైల్వేస్టేషన్‌కు దారి. కానీ నడక మార్గం నిర్వహణ సరిగా లేదు. రాత్రివేళ మందు బాబులు అక్కడే మద్యం తాగుతున్నారు. పాండురంగపేట నుంచి రైల్వేస్టేషన్‌కు దారితీసే మెట్ల వంతెనల వద్ద ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క ప్రధాన వంతెనపై ఉన్న నడక దారి(ఫుట్‌పాత్) గుంతలుగా మారింది. నడక మార్గం ఇలా ఉండడంతో ప్రధాన వంతెన ఉపయోగిస్తున్న ప్రజలు, వారి వెనుక నుంచి వాహనాలు ఢీ కొట్టడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, తెనాలిటౌన్**

12వ వర్ధంతి

ఆప్యాయత, అనురాగాలను మాకు పంచి, మా శ్రేయస్సుకై అహర్నిశలు శ్రమించిన మీరు మానుండి భౌతికంగా దూరమైననూ, సదా మా జ్ఞాపకాలలో ఉంటారు.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మరియు సదా మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ..

శ్రీ కొల్లిపర పూర్ణచంద్రరావు గారు
Rtd. Superintendent Engineer,
ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్
1-10-1941 ★ 6-2-2014

భార్య: కాశీ అన్నపూర్ణ మరియు కుటుంబసభ్యులు
శ్రీ కొల్లిపర పూర్ణచంద్రరావు వీధి, ఆలపాటినగర్, సుల్తానాబాద్, తెనాలి.
✆ : 98490 00066

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ఏపీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం అర్హులైన వారు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే డా.బూర్ల రామాంజనేయులు కోరారు. గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో ఆయన గురువారం మాట్లాడారు. 5వ తరగతి, జూనియర్ ఇంటర్‌లో ప్రవేశాలకు, 6 నుంచి 10 తరగతి వరకు ఉన్న ఖాళీలకు బాలురు, బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈనెల 19 వరకు గడువు ఉందని, పూర్తి వివరాలకు అడవితక్కెళ్లపాడు గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన 99518 21371, 94907 29129 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని అన్నారు.

ఎస్‌ఆర్ఎంలో అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎంలో గురువారం వార్షిక అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఉపకులపతి ఆచార్య సీహెచ్ సతీష్‌కుమార్ క్రీడా పతాకాన్ని ఎగుర వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్ల కవాతు ఆకట్టుకుంది. యోగా, బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలను వర్సిటీ విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.

పరుగు పోటీలో తలపడుతున్న విద్యార్థులు

డైట్ కళాశాలకు మరింత వసతి

రూ.13 కోట్లతో చేపట్టే పనులకు రేపు శంకుస్థాపన

బోయపాలెం (ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: ప్రత్తిపాడు మండలం బోయపాలెంలోని జిల్లా వృత్తి విద్య శిక్షణ సంస్థ (డైట్ కళాశాల)లో రూ.13 కోట్ల నిధులతో నిర్మించనున్న భవనాలకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు శనివారం శంకుస్థాపన చేయనున్నారు. విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చి సమూల మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను పొందేలా ప్రోత్సహిస్తున్నది. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన ప్రభుత్వ డైట్ కళాశాలలో డీఎడ్ విద్యార్థులు కౌన్సెలింగ్ ద్వారా ప్రవేశాలు పొందుతారు. దీంతో రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు చేరే అవకాశం ఉన్నది. ఈ కళాశాలను అభివృద్ధి చేసి నాణ్యమైన శిక్షణ, బోధన అందించేందుకు తగిన తరగతి గదులు, వసతి సౌకర్యాల నిర్మాణానికి సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా రూ.13 కోట్ల నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేశాయి.

వెంటనే పనులు చేపడతాం: నూతన భవనాల నిర్మాణానికి ఈనెల 7న శంకుస్థాపన జరుగుతుంది. ఇందులో అకడమిక్ బ్లాక్, ఆడిటోరియం, బాలికలు, బాలురకు వేర్వేరుగా వసతి, ప్రిన్సిపల్, అధ్యాపకులకు నివాససముదాయం, క్యాంటీన్ భవనాలు నూతనంగా నిర్మించనున్నాం. దీంతోపాటు పాత భవనాలకు మరమ్మతులకు చేయనున్నాం. పనులు వెంటనే చేపడతాం.

-రవీంద్ర, ఈఈ, సమగ్ర శిక్షా అభియాన్

ప్రమాదకరంగా ప్రధాన కూడళ్లు

మండలంలోని తాడికొండ అడ్డరోడ్డు, తాతిరెడ్డిపాలెం ప్రధాన కూడళ్లు ప్రమాదకరంగా మారాయి. ఈ ప్రాంతంలో వేగ నియంత్రికలు, హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో భారీ టిప్పర్లు, లారీలు వేగంగా దూసుకు వస్తూ ఢీకొంటున్నాయి. కొందరు ప్రాణాలు కోల్పోతుండగా.. కొందరు తీవ్రంగా గాయపడుతున్నారు. ఇటీవల తాతిరెడ్డిపాలెం ప్రధాన కూడలి సమీపంలో ఓ కారు వేగంగా వచ్చి అదుపుతప్పి ఎదురుగా ఉన్న కూరగాయల దుకాణంలోకి దూసుకెళ్లింది. దుకాణంలోని మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. తాడికొండ అడ్డరోడ్డు వద్ద గతంలో ఓ కారు పల్సర్ బైక్‌ను ఢీకొనడంతో ద్విచక్ర వాహనచోదకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ప్రధాన కూడళ్ల వద్ద వేగనియంత్రికలు ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని ప్రజలు ఎప్పటి నుంచో కోరుతున్నారు. స్పందించిన వారు లేరు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేగనియంత్రికలు ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులూ ఏర్పాటు చేసి వాహనచోదకులను అప్రమత్తం చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తాడికొండ

తాతిరెడ్డిపాలెం సెంటర్‌లో అస్తవ్యస్తంగా వాహనాలు

దారిలో ప్రమాదం.. చూసి వెళ్లండి

తాడికొండ: తాడికొండ మండలం బేజాత్పురం గ్రామ శివారులో వంతెన, రహదారి శిథిలమయ్యాయి. దీంతో రాకపోకలకు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటుగా నిత్యం వ్యవసాయ పనులకు ట్రాక్టర్లు, ఆటోల్లో కూలీలు వెళుతుంటారు. ఏ మాత్రం అదుపుతప్పినా వాహనాలు నేరుగా కందకంలోకి దూసుకెళ్లి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రాత్రివేళ రోడ్డుపై ఉన్న గుంతలు కనిపించక బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిన దుస్థితి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అధ్వానంగా వడపోత బావి

ప్రత్తిపాడులో వడపోత బావులు పాచి, ఇతర వ్యర్థాలతో అత్యంత దారుణంగా ఉన్నాయి. మూడు వడపోత బావులుంటే రెండింటి నిర్వహణను పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా విభాగాధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రత్తిపాడులో శుద్ధి చేసిన సురక్షిత నీటిని అరకొరగానే సరఫరా చేస్తున్నారు. వడపోత బావుల పూడిక తీయించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. - ప్రత్తిపాడు, న్యూస్‌టుడే

8న చదరంగం పోటీలు

తాడికొండ, న్యూస్‌టుడే: మోతడక చలపతి ఫార్మసీ కళాశాలలో ఆనంద్ చెస్ వింగ్స్ వార్షికోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 8న చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ నల్లాని వెంకట రామారావు తెలిపారు. ఈ పోటీలకు ఎంట్రీ ఫీజు రూ.800 నిర్ణయించామని వెల్లడించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఫిబ్రవరి 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పోటీల్లో మొత్తం ఎనిమిది రౌండ్స్ ఉంటాయని, విజేతలకు రూ.64,000 నగదు బహుమతి అందిస్తారని తెలిపారు. చలపతి విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు సూచించారు. పోటీలకు సంబంధించిన గోడపత్రిక విడుదల చేశారు.

గోడపత్రిక విడుదల చేస్తున్న వెంకట రామారావు తదితరులు

వంతెనల పనులు త్వరగా పూర్తి చేయండి

తాడేపల్లి, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిని అనుసంధానించే స్టీల్ వంతెన నిర్మాణ పనులను మంత్రి నారాయణ గురువారం సాయంత్రం పరిశీలించారు. ఉండవల్లి వద్ద కృష్ణాడెల్టా ప్రధాన కాలువ, గుంటూరు ఛానల్‌పై నిర్మిస్తున్న వంతెనల పనులను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తిచేయాలని గుత్తేదారులను ఆదేశించారు. విజయవాడ బైపాస్ రోడ్డు పనులను సైతం పరిశీలించారు.

ప్లాన్ పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

తాడేపల్లి, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న బాధితులకు మంత్రి నారాలోకేశ్ అండగా నిలుస్తున్నారు. వారి వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయ నిధి ద్వారా సహాయం చేయిస్తున్నారు. తాడేపల్లిలో గురువారం తొమ్మిది మందికి రూ.6,20,455 విలువైన చెక్కులను అందజేశారు. పట్టణ తెదేపా నాయకులు పాల్గొన్నారు.

దుగ్గిరాల: తుమ్మపూడికి చెందిన ఎడ్లూరి అరవిందకుమార్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.2,33,482 మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కును పార్టీ మండల అధ్యక్షురాలు శ్రీఅనిత, మాజీ సర్పంచి నర్రా శ్రీనివాసరావు, పలువురు నాయకులు గురువారం అందజేశారు.

చెక్కు అందజేస్తున్న తెదేపా నాయకులు

దేవాలయ అభివృద్ధికి కృషి చేయండి

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం ప్రతిష్ఠ పెంచేలా పాలకవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు సూచించారు. ఆలయ పాలకవర్గ సభ్యుడిగా జనసేన నుంచి నియమితులైన బళ్లా ఉమామహేశ్వరరావును గురువారం రాత్రి జన సైనికులు, పూర్వ విద్యార్థులు సంయుక్తంగా సత్కరించారు. మంత్రి నారాలోకేశ్ సహకారంతో ఆలయ అభివృద్ధికి ఐక్యంగా పనిచేయాలని సూచించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ గంజి చిరంజీవి, జనసేన మండల అధ్యక్షుడు సామల నాగేశ్వరరావు, అంబటి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరరావును సత్కరిస్తున్న వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, చిరంజీవి

పద్మశాలీల అభివృద్ధికి తోడ్పడండి

వెంకటసాంబశివరావును సన్మానిస్తున్న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

మంగళగిరి: చేనేత ఇతర వృత్తులపై ఆధారపడిన పద్మశాలీల సామాజికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వాలని ఏపీ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు జంజనం వెంకట సాంబశివరావు కోరారు. ఇటీవల జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన సాంబశివరావును మంగళగిరి వాకర్స్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చేనేత పరిశ్రమ పరిరక్షణతోపాటు కార్మికుల సంక్షేమానికి తోడ్పడాలని కోరారు. శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం పాలకవర్గ సభ్యులు మేకల మోహన్‌రావు, ది మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నేరెళ్ల లక్ష్మణరావు, మురహరిరావు, నాగేశ్వరరావు, రాజు, నిర్మల, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలి

తుళ్లూరు: ఈనెల 7న అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మాణాలకు శంకుస్థాపన జరగనుంది. గురువారం రాజధాని గ్రామం ఉద్దండరాయునిపాలెం సమీపంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పరిశీలించారు. ఈనెల 7న మధ్యాహ్నం 2.30 గంటలకు సీఎం చంద్రబాబు నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సకాలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

రాజధానికి తరలిన సాగునీటి సంఘాల ప్రతినిధులు

న్యూస్‌టుడే బృందం: రాష్ట్ర ప్రభుత్వం రాజధానిలో గురువారం నిర్వహించిన నీరు-ప్రగతి- జలహారతి, సాగునీటి సంఘాల భాగస్వామ్యం సమావేశానికి సాగునీటి సంఘాల అధ్యక్షులు బయలుదేరి వెళ్లారు. వీరి బస్సులను నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. నీటి పారుదలశాఖ అధికారులు పర్యవేక్షించారు.

ప్రాంగణ ఎంపికల్లో 92 మందికి ఉద్యోగాలు

ఎంపికైన విద్యార్థులతో కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్

చౌడవరం (ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: కంపెనీల అవసరాలకు తగినట్లు సాంకేతిక విద్య, నైపుణ్యాల పెంపుతోనే విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధించారని కళాశాల అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, జగదీశ్ చెప్పారు. చౌడవరంలోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో కాగ్నిజెంట్ టెక్నాలజీ గురువారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 92 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. వీరిని కళాశాల కార్యదర్శి, కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి కొండబోలు కృష్ణప్రసాద్, డైరెక్టర్లు కె.రవీంద్ర, ఎన్.శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. రూ.4 లక్షల నుంచి రూ.6.75 లక్షల వరకు ప్యాకేజీలతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డా.కొల్లా శ్రీనివాస్ వెల్లడించారు. కళాశాల శిక్షణ, ఉపాధి కల్పనాధికారులు సీహెచ్.శ్రీనివాసరావు, కె.సురేష్‌బాబు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ఛానల్ పూడికతీత పనులకు నిధులు కేటాయించండి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు భూసేకరణ నిమిత్తం అవసరమైన నిధులు వెంటనే కేటాయించి పనులు ప్రారంభించాలని సీపీఎం మండల కమిటీ కార్యదర్శి రమేష్‌బాబు కోరారు. స్థానిక తెళ్లనారాయణ విజ్ఞాన కేంద్రంలో గురువారం సీపీఎం మండల కమిటీ సమావేశం జరిగింది. రమేష్‌బాబు మాట్లాడుతూ నల్లమడ వాగు ఆధునికీకరణ పనులు వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు రామారావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతుల సంక్షేమానికి కృషిచేద్దాం

భాగ్యారావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

ప్రత్తిపాడు: మిర్చి రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు గుంటూరు మిర్చి యార్డు సభ్యుడిగా ఎంపికైన డొక్కుమల్ల భాగ్యారావుకు సూచించారు. గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను భాగ్యారావు కలిశారు. ఈ సందర్భంగా భాగ్యారావును ఎమ్మెల్యే అభినందించారు. మండల తెదేపా అధ్యక్షుడు శివరామప్రసాద్, మండల నాయకులు పాల్గొన్నారు.

పవర్‌లిఫ్టింగ్‌లో బంగారు పతకం

చింతలపూడి (దుగ్గిరాల): చింతలపూడిలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి భరత్‌రామ్ పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో బంగారుపతకాన్ని గెలుచుకున్నాడని ఛైర్మన్ చందు రామారావు గురువారం తెలిపారు. ఈనెల 2, 3 తేదీల్లో చీరాలలో జరిగిన జేఎన్‌టీయూ కాకినాడ పరిధిలోని అంతర్‌కళాశాలల పోటీల్లో భరత్‌రామ్ బంగారుపతకం సాధించడంతోపాటు ఈ నెలలో చెన్నైలో జరగనున్న అఖిలభారత స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. కార్యదర్శి చందు విజయలక్ష్మి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.లక్ష్మీనారాయణ, పీడీలు సాయిబాబు, గోపీకృష్ణ విజేతను అభినందించారు.

భరత్‌రామ్‌ను సత్కరిస్తున్న చందు రామారావు, విజయలక్ష్మి, ప్రిన్సిపల్, అధ్యాపకులు

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రత్తిపాడు: మేడవారిపాలెంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు గురువారం ఎంపీడీవో శివపార్వతి శంకుస్థాపన చేశారు. సర్పంచి చెంచు మహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీఆర్ ఏఈ రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు సాంబశివరావు, సొసైటీ ఛైర్మన్ సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్తాన్, శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

సంఘ అధ్యక్షుడికి సత్కారం

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి పద్మశాలీయ బహూత్తమ సంఘానికి అధ్యక్షుడిగా ఎంపికైన గుత్తికొండ ధనుంజయరావు పద్మశాలీయ సంక్షేమానికి కృషి చేయాలని సాహితీ కళావేదిక ప్రతినిధులు కోరారు. మంగళగిరిలోని కళావేదిక ప్రాంగణంలో ఆయనను గురువారం సత్కరించారు. కళావేదిక గౌరవాధ్యక్షులు కృష్ణార్జునరావు, అల్లక తాతారావు, తాటిపాముల లక్ష్మీపెరుమాళ్లు, గంజి రవీంద్ర, మంగళగిరి సాహితీ కళావేదిక కన్వీనర్ గోలి మధు తదితరులు పాల్గొన్నారు.

12న సమ్మె జయప్రదం చేయండి

తాడేపల్లి, మంగళగిరి (గ్రామీణం), న్యూస్‌టుడే: కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈనెల 12న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను నిలిపివేయాలని కోరారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. సీఐటీయూ నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, వేముల దుర్గారావు, బూరగ వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి పాల్గొన్నారు.

తాడేపల్లిలో నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

మంగళగిరి : రెవెన్యూ కార్యాలయం వద్ద సీపీఎం నాయకుల ధర్నా

★ మంగళగిరి మండల రెవెన్యూ కార్యాలయం వద్ద సీపీఎం పట్టణ, రూరల్ కమిటీ ఆధ్వర్యాన గురువారం నిరసన వ్యక్తంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన ప్రజావ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు కోరారు. నాయకులు చంగయ్య, జేవీ రాఘవులు, బాలకృష్ణ, వీవీ జవహర్‌లాల్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ, చిత్రంలో ఆదేశ్వరరావు తదితరులు

ప్రత్తిపాడు: కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు కార్మికులను బానిసలుగా మార్చుతాయని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ అన్నారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార జాతా గురువారం ప్రత్తిపాడు చేరింది. స్థానిక బస్టాండ్ సెంటర్లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, జిల్లా కార్యదర్శి రమణ, సీఐటీయూ నియోజకవర్గ కార్యదర్శి ఆదేశ్వరరావు, సీఐటీయూ మండల అధ్యక్షురాలు జ్యోతి పాల్గొన్నారు.

పెదనందిపాడు: ఈనెల 12న జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరారు. సమ్మె ప్రచారజాతా గురువారం పెదనందిపాడు వచ్చింది. ఈ సందర్భంగా పాత బస్టాండ్ కూడలిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ తగదు

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అప్పారావు, సీఐటీయూ నాయకులు

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. ఫిరంగిపురంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం జరిగిన అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో అప్పారావు పాల్గొని మాట్లాడుతూ కొత్త చట్టంతో 5 సంవత్సరాలు నిండిన కార్మికులు గ్రాట్యుటీ తీసుకునే అర్హత కోల్పోతారన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న దేశవ్యాప్త సమ్మెకు కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు. సమావేశం అనంతరం తహసీల్దార్ ప్రసాదరావుకు లేబర్‌కోడ్లు రద్దు చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు షేక్ మస్తాన్‌వలి, వెంగళరెడ్డి, వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

సంత్ రవిదాస్ జయంతి

సంత్ రవిదాస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: సంత్ రవిదాస్ జయంతి ఉత్సవాలను గురువారం మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్లో భాజపా, యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు, పట్టణ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అంబేడ్కర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, నాయకులు మేకల లక్ష్మణ్, తులిమిల్లి రామకృష్ణ, జగ్గారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డీసీ ఛైర్మన్లకు మంత్రి నిమ్మల అభినందన

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు బ్రాంచి కెనాల్ డీసీ ఛైర్మన్ కల్లూరి కుసుమ, వంకాయలపాడు మేజరు కాల్వ డీసీ ఛైర్మన్ అయినంపూడి నాగేశ్వరరావును మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు. వైకాపా ప్రభుత్వంలో, కూటమి ప్రభుత్వ హాయాంలో పెదనందిపాడు బ్రాంచి కెనాల్ పరిస్థితిని తెలియజేస్తూ సిద్ధం చేసిన చిత్రాలను పోస్టర్ ద్వారా మంత్రికి డీసీ ఛైర్మన్ కుసుమ వివరించారు. కాల్వల మరమ్మతులకు భారీగా నిధులు మంజూరు చేయడంతో రైతులు సంతోషంగా ఉన్నారని మంత్రికి అయినంపూడి నాగేశ్వరరావు గణపతి ప్రతిమను అందించారు.

బ్రాంచి కెనాల్ నాటి-నేటి చిత్రాలను మంత్రి రామానాయుడికి చూపుతున్న కుసుమ, శ్రీనివాసరావు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఫిరంగిపురం న్యూస్‌టుడే: పోషకాహారం తీసుకోవడం, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని వక్తలు సూచించారు. ఫిరంగిపురంలోని ఇమ్మి నర్సింగ్ కళాశాల విద్యార్థులకు గురువారం వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. ఆహారపు అలవాట్లపై పలు సూచనలు చేశారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ పి. ఇమ్మానియేల్ ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరిత, కళాశాల సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్లజోళ్లు అందజేత

మంగళగిరి గ్రామీణం: మంగళగిరి బ్యాంకు కాలనీలోని కేకే ఎంపీఎల్ హైస్కూల్‌లో గురువారం విద్యార్థులకు కళ్లజోళ్లు అందజేశారు. దృష్టి లోపం నియంత్రణలో భాగంగా డిసెంబర్ నెలలో చేపట్టిన జాతీయ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఐ స్క్రీనింగ్ నిర్వహించారు. అందులో కంటి లోపం ఉన్న విద్యార్థులను గుర్తించారు. ఈమేరకు 18 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగార్జున, డాక్టర్ పవిత్ర, పారామెడికల్ ఆప్తాలమిక్ ఆఫీసర్ ఎన్.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో డాక్టర్లు, ఉపాధ్యాయులు

దాడిపై కేసు నమోదు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: దాడి ఘటనపై నల్లపాడు పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పల్నాడు జిల్లా గురజాల మండలం మాడుగల గ్రామానికి చెందిన మందలపు వెంకటేశ్ చెన్నైలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలకు సెలవులు ఇవ్వడంతో జనవరి 31న గుంటూరు బాలాజీనగర్‌లోని తన స్నేహితుల ప్లాటుకు వెళ్లాడు. అదేరోజు అతని స్నేహితుడు వంశీ ద్విచక్ర వాహనాన్ని అదే అపార్ట్‌మెంటులో ఉంటున్న రాకేశ్ అడిగి తీసుకెళ్లాడు. అర్ధరాత్రి 12 గంటలకు రాకేశ్ వచ్చి వంశీకి వాహనాన్ని అప్పగించకుండా సెల్లార్‌లోనే ఉంచి వెళ్లిపోయాడు. తర్వాతరోజు ఈవిషయంపై ఇరువురి మధ్య వాదనలు జరిగాయి. ఈనెల 2న రాత్రి 11 గంటల సమయంలో రాకేష్ తన స్నేహితులతో కలిసి వచ్చి బేస్‌బాల్ స్టిక్‌తో వెంకటేశ్ నుదిటిపై కొట్టాడు. క్రతో, ఇటుక రాయితో నాపై దాడి చేశారని ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కాల్వలో మునిగి ఫార్మా కంపెనీ మేనేజరు మృతి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: కాల్వలో మునిగి ఒకరు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుంటూరులోని నగరపాలెంలో నివాసం ఉంటున్న ఆకుల సాయి కుమార్(40) ఓ ఫార్మా కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఉద్యోగరీత్యా ఈనెల 4న నరసరావుపేట వైపు వెళ్లి తిరిగి వస్తూ వెంగళాయపాలెం వద్ద కాలువ నీటిలో స్నేహితులతో కలిసి ఈతకు దిగారు. ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడని స్నేహితులు ఫోన్ చేసి చెప్పారని మృతుడి భార్య స్వరూపరాణి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు నల్లపాడు పోలీసులు తెలిపారు.

కోడి పందేలపై దాడి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: శృంగారపురం-పెదపాలెం మధ్య కాల్వ కట్టపై కోడిపందేలు వేస్తున్న వారిపై గురువారం సాయంత్రం పోలీసులు దాడి చేశారు. 10 వాహనాలు, ఆరు కోళ్లు, రూ.1000 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం నిజమే

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ పాలనలో తిరుమల లడ్డూలో కల్తీనెయ్యి వాడారనేది ముమ్మాటికీ నిజమని ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గ జనసేన కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమపాలన నడుస్తుంటే జగన్ చూసి ఓర్వలేక రాజకీయ విధ్వంసానికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కల్తీ నెయ్యి విషయాన్ని పక్కదారి పట్టించేందుకు అంబటి రాంబాబును జగన్ పావులా వాడుతున్నారని విమర్శించారు. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని సూచించారు. నిజంగా జగన్‌కు బాధ్యత ఉంటే అసెంబ్లీకి రావాలని సూచించారు. అసెంబ్లీలో తిరుపతి లడ్డూ అంశాన్ని చర్చించాలన్నారు. నగర జనసేన అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, బళ్లా ఉమామహేశ్వరరావు, మండల నాయకులు సామల నాగేశ్వరరావు, జొన్నా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: పరీక్షలు సమీపిస్తున్నందున పదో తరగతి విద్యార్థులు తమ పాఠ్యాంశాలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని డిప్యూటీ ఎంపీడీవో జవహర్‌లాల్‌నెహ్రూ అన్నారు. గురువారం ఆయన ఈమని జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలకు వెళ్లారు. పదో తరగతి బాలబాలికలతో మాట్లాడారు. వారు ఎలా చదువుతున్నది..100 రోజుల ప్రణాళిక అమలు తీరు గురించి తెలుసుకున్నారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.

(c) eenadu

గుంటూరు తూర్పు

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి వినతి

నెహ్రూనగర్: నగరపాలక సంస్థ ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి మాల్యాద్రి కోరారు. గురువారం కమిషనర్ మయూర్ అశోక్‌ను కలిసి వినతిపత్రం అందించారు. మాల్యాద్రి మాట్లాడుతూ ప్రజారోగ్య, పారిశుద్ధ్య కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ. 500 చెల్లించే విధానాన్ని రద్దు చేసి నెల జీతం అమలు చేయాలని కోరారు. వెంకటరావు, వీరాంజనేయులు, ఏడుకొండలు, సద్గుణరావు, శంకర్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి...(కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 17, వంగ 19, బెండ 30, పచ్చిమిర్చి 35, కాకర 44, క్యారెట్ 26, క్యాబేజీ 20, బీర 24, దొండ 44, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 35, దోస 36, పొట్ల 20, చామ 23, గోంగూర 10, తోటకూర 15, చుక్కకూర 15, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 24, కీర 35, క్యాప్సికం 55, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 65, సొర 10, అరటి 8.

- న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

స్పందన: పద్మావతినగర్ ప్రధాన రోడ్డు పైడు కాలువలో పూడికలు పేరుకుపోయి మురుగునీరు నిలిచి దోమలవ్యాప్తి అధికంగా ఉంటోందని స్థానికుడు ప్రవీణ్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్య శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో సిబ్బందిని పంపి పూడిక తీయించారు.

☛ వినోబానగర్ మూడోలైన్‌లో చెత్తకుప్పలను రోడ్డుపై వదిలేయడం వల్ల ఇబ్బంది పడుతున్నామని స్థానికుడు షేక్ నాగూర్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

చాలని బస్సులు... తప్పని అవస్థలు

న్యూస్‌టుడే – పట్నంబజారు

నగర చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి తగ్గట్టుగా ఆర్టీసీ బస్సులు నడవడం లేదు. గుంటూరు నుంచి పర్చూరు రూట్‌లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. ప్రత్తిపాడు, అబ్బినేనిగుంటవారిపాలెం, ఉప్పలపాడు, తిక్కిరెడ్డిపాలెం, బొర్రావారిపాలెం, 5వ మైలు రాయి, కొయ్యవారిపాలెం ప్రాంతాల నుంచి నిత్యం ప్రజలు గుంటూరుకు వస్తుంటారు. నగరంలో వివిధ సంస్థలు, కార్యాలయాల్లో పనులు చేసి సాయంత్రం తిరుగు ప్రయాణమవుతుంటారు. వీరితోపాటు విద్యార్థుల రాకపోకలు ఎక్కువే.

☛ గుంటూరు నుంచి పర్చూరు రూట్‌లో నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో 5 బస్సులు తిరుగుతున్నాయి. స్త్రీ శక్తి పథకం కారణంగా మహిళలు, విద్యార్థినులతో బస్సులు నిండిపోతున్నాయి. దీంతో పురుషులు బస్సుల్లో ప్రయాణించలేక ఆటోల్లో గుంటూరుకు చేరుకోవాల్సి వస్తోంది.

☛ అబ్బినేనిగుంటవారిపాలెం నుంచి గుంటూరుకు ఆర్టీసీ బస్సు ఛార్జీ రూ.30. ఆటోలకు రూ.50 చెల్లించాల్సి వస్తోందని ఆ ప్రాంతవాసులు చెబుతున్నారు. స్త్రీశక్తి పథకం కారణంగా మహిళలు అధికంగా బస్సులు ఎక్కుతున్నారు, కొందరు బస్సు డ్రైవర్లు ఆపడం లేదు. దీంతో విద్యార్థినులు ఉదయం వేళ గుంటూరులోని కళాశాలలకు సకాలంలో చేరుకోలేకపోతున్నారు. ఆర్థికంగా కాస్త భరించే శక్తి ఉన్నవారు ఫైనాన్స్ కంపెనీల ద్వారా వాయిదాల పద్ధతిలో ద్విచక్రవాహనాలు కొనుగోలు చేసి రాకపోకలు సాగిస్తున్నారు.

☛ ఉదయం వేళల్లో పర్చూరు వైపు నుంచి గుంటూరుకు వచ్చే కొన్ని బస్సుల్ని ప్రత్తిపాడులోని అంకమ్మతల్లి గుడి సెంటర్, మల్లయ్యపాలెం రోడ్డు ప్రాంతాల్లో నిలపడం లేదు. ఇక్కడ బస్టాప్ ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా ప్రయోజనం లేదని ఆ ప్రాంతవాసులు తెలిపారు.

☛ పర్చూరు వైపు నుంచి గుంటూరు వైపు వచ్చే బస్సులను అబ్బినేనిగుంటవారిపాలెం, తిక్కిరెడ్డిపాలెం, బొర్రావారిపాలెం, కొయ్యవారిపాలెం ప్రాంతాల్లో ఆపడం లేదు. దీంతో సీజన్ టికెట్టు ఉన్నా.. ఆటోలకు అదనపు మొత్తాల్లో ఛార్జీలు చెల్లించి గుంటూరుకు చేరుకుంటున్నారు. నాలుగు నెలలకు రూ. 1,250 చెల్లించి సీజన్ టికెట్ తీసుకుంటే బస్సులు ఆపకపోవడం వల్ల రోజుకు రూ.వంద చెల్లించి ఆటోల్లో గుంటూరుకు వచ్చి వెళ్తున్నట్లు గుమస్తాగా పని చేసే అబ్బినేనిగుంటవారిపాలెంకు చెందిన కొండారి ప్రభాకరరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో సలీంబాషా

సబ్జెక్టులపై పట్టు అవసరం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: తరగతి గదిలోని ప్రతి విద్యార్థి సబ్జెక్టులపై సామర్థ్యాలు పెంచుకోవాలని డీఈవో సలీంబాషా సూచించారు. గురువారం చలమయ్య బొల్లిశెట్టి పాండురంగారావు ఉన్నత పాఠశాలలో తనిఖీ చేశారు. 9వ తరగతి విద్యార్థులను ఓ పాఠంలోని ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాలు పరిశీలించారు. విద్యాంజలి 2.0 శిక్షణ ప్రధానోపాధ్యాయులు కూడా హాజరవ్వాలని చెప్పారు. డీసీఈబీ కార్యదర్శి ఎ.తిరుమలేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

జగన్ హయాంలోనే ఆటవిక పాలన

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: అధికారం కోల్పోయిన దగ్గరనుంచి బెంగళూరు ప్యాలెస్‌లోనే ఉంటున్న జంగిల్‌రాజ్ జగన్ అయిదేళ్ల పాటు ఆటవికపాలన సాగించారని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ విమర్శించారు. క్యాంప్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఆటవిక పాలన నడుస్తోందన్న జగన్ వ్యాఖ్యలను ఖండించారు. ఎవరు జంగిల్‌రాజ్, ఎవరు రాక్షస పాలన సాగించారో ప్రజలకు బాగా తెలుసన్నారు. సభ్యత, సంస్కారం లేని పదజాలంతో అంబటి రాంబాబు నోరు పారేసుకుంటే చీవాట్లు పెట్టాల్సింది పోయి రాంబాబు ఇంటిపై దాడి చేశారని మాట్లాడుతున్నారని అన్నారు. తాడేపల్లి నుంచి రాంబాబు ఇంటికి కేవలం అర గంటలో చేరుకున్నారని, ఆరు గంటలకు పైగా బలప్రదర్శన చేస్తూ ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తూ ప్రజలను నరకయాతన పెట్టారన్నారు. కనీసం అంబులెన్స్‌కు దారి ఇవ్వాలన్న ఇంగితజ్ఞానం కూడా లేకపోయిందని ధ్వజమెత్తారు. సమావేశంలో కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, తెదేపా నాయకులు కొనకళ్ల సత్యం, కోటపిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆహార శుద్ధిలో ప్రమాణాలు పెంచాలి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఆహార శుద్ధిలో పాటించాల్సిన ప్రమాణాలు పెంచి కఠినంగా అమలు చేయాలని భాజపా తూర్పు ఇన్‌ఛార్జి, ఆహార్య ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ కోరారు. ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా గురువారం దిల్లీలో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాసవాన్‌ను కలిసి పిల్లల ఆహారాల్లో అనారోగ్యకరమైన పదార్థాలు కలుస్తున్నాయని, వీటిని తీసివేయించాలని కోరారు. ప్రాసెస్ ఫుడ్‌లో పరిశోధనలు పెంచి ఆరోగ్యానికి ఉపయోగకరమైన విటమిన్‌లు, పోషక పదార్థాలు ఉండేలా చూడాలని కోరారు.

కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్‌కు జ్ఞాపిక అందజేస్తున్న డాక్టర్ ఉమాశంకర్

కమిషనర్‌ను కలిసిన కేశన

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ కమిషనర్ మయూర్ అశోక్‌ను గురువారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను సత్కరించారు. బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు ఉన్నారు.

వ్యర్థాల తొలగింపు

పట్నంబజారు, న్యూస్‌టుడే: బీఆర్ స్టేడియం సెంటర్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రం ఎదుట పేరుకుపోయిన వ్యర్థాలను గురువారం అధికారులు తొలగించారు. ఈ నెల 5న 'ఈనాడు'లో ప్రచురితమైన 'ఆరోగ్య కేంద్రం.. అనారోగ్య వాతావరణం' కథనానికి వారు స్పందించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం ఎదుట రోజుల తరబడి ఉన్న వ్యర్థాలను తొలగించి డస్ట్‌బిన్ చుట్టూ బ్లీచింగ్ చల్లారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా సామాజిక దండోరా యాత్రలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సామాజిక సంక్షేమ చైర్మన్ పోతుల బాలకోటయ్య తెలిపారు. హిందూ కళాశాల కూడలిలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులతో గురువారం దండోరా ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్, ఏఎస్‌డబ్ల్యూవో తేజ, హెచ్‌డబ్ల్యూవోలు పాల్గొన్నారు.

విద్యార్థులను ఆకట్టుకుంటున్న మెడికల్ ఎగ్జిబిషన్

ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న విద్యార్థులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: గుంటూరు వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న మెడికల్ ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు గురువారం పెద్ద సంఖ్యలో సందర్శకులు వచ్చారు. ముందస్తుగా నమోదు చేసుకున్న 1,130 మంది పాఠశాల విద్యార్థులు, నేరుగా వచ్చిన 328 మంది ఎగ్జిబిషన్‌ను వీక్షించారు. వైద్య కళాశాల ప్రాంగణమంతా పాఠశాల విద్యార్థులతో కళకళలాడింది. వివిధ విభాగాల వద్ద ఏర్పాటుచేసిన అంశాలను పరిశీలిస్తూ ముఖ్యమైన విషయాలను నోట్ చేసుకున్నారు. పీడియాట్రిక్స్ విభాగంలో ఏర్పాటు చేసిన పిల్లల ఎదుగుదల దశల ప్రదర్శన వారిని విశేషంగా ఆకట్టుకుంది. పొన్నెకల్లు నుంచి వచ్చిన 73 మంది గ్రామస్థులు ఎగ్జిబిషన్‌ను మొదటి రోజున సందర్శించారు. వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

ఎల్ఆర్ఎస్ గడువు తీరాక అనధికార లేఔట్లపై చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ పరిధిలో అనధికార లేఔట్ల యజమానులు ఎల్ఆర్ఎస్ స్కీమ్‌లో క్రమబద్ధీకరించుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ మయూర్ అశోక్ సూచించారు. గడువు తీరాక అనధికార లేఔట్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. గురువారం ఆయన ఎల్ఆర్ఎస్‌లో అందిన దరఖాస్తుల పరిశీలనలో భాగంగా పెదపలకలూరు, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గోరంట్ల ప్రాంతాల్లో పర్యటించారు. వార్డు సచివాలయాల వారీగా అనధికార లేఔట్లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల్లో భూమిస్థితి, 22ఏ, సర్వే నంబరు, నాలా ఛార్జీలు, మాస్టర్ ప్లాను వివరాలను పూర్తిగా పరిశీలించాలన్నారు. అనంతరం సిటీ ప్లానర్ చెక్ చేసుకోవాలని చెప్పారు. పర్యటనలో సీపీ రాంబాబు, డీసీపీ సూరజ్‌కుమార్, ఏసీపీ ధర్మశ్రీ, పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కొలతలు పరిశీలిస్తున్న కమిషనర్ మయూర్ అశోక్

☛ ఆర్టీజీ కార్యాలయం వద్ద అన్న క్యాంటీన్‌ను కమిషనర్ మయూర్ అశోక్ పరిశీలించారు. మౌలిక వసతులు లోపాల్లేకుండా చూడాలని నోడల్ అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ కాలనీల్లో మౌలిక సదుపాయాలకు ప్రతిపాదనలు

నగరపాలక సంస్థ: జీఎంసీ పరిధిలోని ప్రభుత్వ లేఔట్లలో గృహ నిర్మాణాలు పూర్తయిన చోట్ల నివాసాలకు అనువుగా ఉండేలా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశించారు. గురువారం కౌన్సిల్ హాల్‌లో జీఎంసీ ఇంజినీరింగ్, గృహనిర్మాణశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు నోడల్ అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం లేఔట్లవారీగా ఇళ్ల నిర్మాణం, నివాసాల వివరాలతో సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. లబ్ధిదారులకు పీఎంఏవై నిధులు అందేలా ఇంటి నిర్మాణ వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ప్రసాద్, జీఎంసీ ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

కలెక్టరేట్(గుంటూరు): గతేడాది మేలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన హెడ్‌కానిస్టేబుల్ కీర్తి వెంకటరావుకు రూ.1.11 కోట్ల బీమా చెక్కు మంజూరైంది. బ్యాంక్ ఆఫ్ బరోడా, పోలీస్ శాఖ మధ్య బీమా ఒప్పందం మేరకు ఈ మొత్తం వచ్చింది. చెక్కును ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, బ్యాంక్ ఆఫ్ బరోడా గుంటూరు ఏజీఎం కె.కిరణ్‌కుమార్‌రెడ్డి, డీజీఎం అనిమా శ్రీవాస్తవ, హైదరాబాద్ డిఫెన్స్ బ్యాంకింగ్ విభాగం బ్రిగేడియర్ సంజయ్ కుమార్ ప్రసాద్ చేతుల మీదుగా వెంకటరావు భార్య నన్నూరమ్మకు గురువారం డీజీపీ కార్యాలయంలో అందించారు.


నన్నూరమ్మకు చెక్కును అందిస్తున్న డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

7, 8 తేదీల్లో మూట్‌కోర్టు పోటీలు

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: జాగర్లమూడి చంద్రమౌళి న్యాయ కళాశాలలో ఈనెల 7, 8 తేదీల్లో 5వ జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి వేమన కుప్పుస్వామి తెలిపారు. కరపత్రాలను ఆయన ప్రిన్సిపల్ సీహెచ్.సుధాకరబాబు గురువారం ఆవిష్కరించారు.

మాట వినరు.. తీరు మార్చరు

హిందూ కాలేజీ సెంటర్లో ఆటోలను రహదారులపైనే నిలిపేస్తూ రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు వాటిని పక్కకు తీయించినా.. డ్రైవర్లు మళ్లీ రోడ్లపైనే నిలుపుతున్నారు. ఎన్నిసార్లు అవగాహన కలిగించినా.. వారిలో మార్పు రావడం లేదు. పోలీసులు కఠినంగా వ్యవహరిస్తేనేగానీ పరిస్థితి మారేలా లేదు.

రహదారా...? డంపింగ్ యార్డా?

రేపల్లివారి వీధిలో వ్యర్థాలు పేరుకుపోవడంతో అటుగా రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వాహనచోదకులు వాపోతున్నారు. రహదారిలా లేదని.. డంపింగ్‌యార్డును తలపిస్తోందని చెబుతున్నారు. దుర్వాసన భరించలేకపోతున్నామన్నారు. చెత్త కుప్పల వల్ల దోమలు అధికంగా వ్యాప్తి చెందుతున్నాయంటున్నారు. **- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు**

9,10 తేదీల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం

నగరపాలక సంస్థ (గుంటూరు): తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ నుంచి గుంటూరు నగరంలోకి నీటిని తెచ్చే పైపులైన్‌పై సీతానగర్ వద్ద లీకేజీ ఏర్పడి నీరు వృథాగా పోతోందని, ఈ నెల 9, 10 తేదీల్లో మరమ్మతులు చేయిస్తామని జీఎంసీ కమిషనర్ మయూర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటల నుంచి తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ ఫిల్టరేషన్ ప్లాంటును పూర్తిగా నిలిపేస్తామన్నారు. 9, 10 తేదీల్లో నెహ్రూనగర్, శారదా కాలనీ, వసంతరాయపురం, రాజీవ్‌గాంధీనగర్, హనుమయ్యనగర్, స్తంభాలగరువు, శ్యామలానగర్, గుజ్జనగుండ్ల, కోర్టు ఆవరణ, ఏటీ అగ్రహారం, తారకరామనగర్ రిజర్వాయర్ల పరిధిలోని ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

జీఆర్టీలో సిల్వర్ ఆభరణాల ప్రదర్శన.. అమ్మకాలు

గోరంట్ల, న్యూస్‌టుడే: జీఆర్టీ జువెలర్స్‌లో జనవరి 21వ తేదీ నుంచి మొదలైన సిల్వర్ కలెక్షన్ ప్రదర్శన, అమ్మకాలు ఫిబ్రవరి 15వ తేదీ వరకు ఉంటుందని సంస్థ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జీఆర్టీ జువెలర్స్‌లో ఈ ప్రదర్శన కొనసాగుతుందని, స్టైలిష్ సిల్వర్ ఆభరణాలు, సొగసైన డిన్నర్ సెట్స్, పూజా సెట్లతో సహా విస్తృత శ్రేణి వెండి వస్తువులను ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. బ్రాండ్ ప్రకారం స్వచ్ఛమైన 92.5 సిల్వర్ కలెక్షన్లను ప్రదర్శిస్తూ వినియోగదారులకు విస్తృత ఎంపికను అందిస్తున్నామని తెలిపారు.

సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారా అనేక రకాల పరిశ్రమల స్థాపనకు అవకాశాలు ఉన్నాయని.. వీటిని స్వయం సహాయక సంఘాలు అందిపుచ్చుకోవాలని ప్రధానమంత్రి సూక్ష్మ ఆహారశుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం (పీఎంఎఫ్ఎంఈ) సమన్వయకర్త ఎన్.సాయికృష్ణ సూచించారు. గురువారం ఆనందపేట కమ్యూనిటీ సెంటర్ హాలులో మెప్మా, ఐటీసీ-బంగారు భవిష్యత్తు ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ఆర్పీలకు ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త అంశంపై శిక్షణ ఇచ్చారు. పీఎంఎఫ్ఎంఈ కిందకు వచ్చే పరిశ్రమలు, ప్రభుత్వం నుంచి అందించనున్న సహకారం, రుణాలు, సబ్సిడీ వివరాలు తెలియజేశారు. పథకం కింద ఎంపికైన వారికి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ స్థాపనకు ఆర్థిక, సాంకేతిక తోడ్పాటు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఐటీసీ బంగారు భవిష్యత్తు మేనేజరు నారాయణ, మెప్మా సీవో అహ్మద్ పాల్గొన్నారు. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు నగరంలో పలుచోట్ల మెప్మా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

మాట్లాడుతున్న సాయికృష్ణ

ఆక్రమణల చెరలో చెరువులు

న్యూస్‌టుడే–నగరపాలక సంస్థ

పట్టించుకోని పట్టణ ప్రణాళిక విభాగం

రాజధాని నగరం.. సీఆర్డీఏలో అంతర్భాగంగా ఉన్న జీఎంసీ చుట్టూ విస్తరిస్తోంది. అభివృద్ధి వేగం పుంజుకుంటోంది. నివాసాలు పెరుగుతున్నాయి. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో దీర్ఘకాలంగా ప్రజల నీటి అవసరాలు తీరుస్తున్న చెరువులు, ఇతర జల వనరులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. నీటి వనరుల పక్కగా ఉన్న స్థలాలను కాపాడుకోవడంతో పాటు అభివృద్ధి చేయాల్సి ఉంది. కానీ... ఆటోనగర్ సమీపంలోని గడ్డిపాడు చెరువు, ఎస్వీఎన్ కాలనీ ఎక్స్‌టెన్షన్ నేతాజీనగర్ చెరువులను గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యంగా వదిలేశారు. ఇవి అభివృద్ధికి దూరమవడంతో చుట్టుపక్కల స్థలాలపై కబ్జాదారులు కన్నేశారు. దీంతో నీటి వనరులు, చెరువులు కుచించుకుపోతున్నాయి.

భూగర్భ జలాలకు విఘాతం.. చెరువుల చుట్టూ పెద్దఎత్తున చెత్త, నిర్మాణ, ఇతర వ్యర్థాలను డంపింగ్ చేసి పూడ్చడం వల్ల చెరువులు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడుతోంది. వీటిని సంరక్షించుకోలేకపోతే భూగర్భజలాలకు ముప్పు ఏర్పడుతుంది. ఇప్పటికే బృందావన్ గార్డెన్స్, లక్ష్మీపురం, అరండల్‌పేట, బ్రాడీపేట వంటి ప్రాంతాల్లో వంద అడుగుల లోతుకు బోర్లు వేసినా.. నీటి జాడ తెలియని పరిస్థితి. పరిస్థితి తీవ్రతను గుర్తించకపోవడంతోపాటు.. . జల వనరులు ఎలా ఉన్నాయో అటు పారిశుద్ధ్య విభాగం.. ఇటు పట్టణ ప్రణాళిక విభాగం పట్టించుకోవడం లేదు.

☛ గడ్డిపాడు, నేతాజీనగర్ చెరువుల వద్ద వ్యర్థాలు, చెత్త పేరుకుపోతుండడంతో పరిసరాలు రూపు కోల్పోతున్నాయి. అపరిశుభ్ర పరిస్థితుల మధ్య ఉండలేకపోతున్నామని స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేశారు.

☛ ఈ చెరువల అభివృద్ధికి అధికారులు.. ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటిని కార్యాచరణలోకి తేవాల్సి ఉంది. చెరువుల్లోంచి మురుగు నీటిని తోడించి చుట్టూ ఫెన్సింగ్, ప్రహరీ నిర్మించాలి. వాకింగ్‌ట్రాక్‌తోపాటు పచ్చదనం అభివృద్ధి చేస్తే చుట్టు పక్కల ప్రాంతాల వారికి ఉపయోగకరంగా ఉంటుంది.

నేతాజీనగర్ చెరువు వద్ద స్థలం చదును చేసిన స్థానికులు

ట్రేడ్ లైసెన్సులను నవీకరించుకోండి

పట్నంబజారు: వ్యాపార సంస్థల నిర్వాహకులు ట్రేడ్ లైసెన్సులను నవీకరణ చేయించుకోవాలని ఛాంబర్ గౌరవ అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ట్రేడ్ లైసెన్సులు ఉన్న వ్యాపారులు టర్నోవర్ల ఆధారంగా ఆన్‌లైన్‌లో నిర్దేశించిన మొత్తాలను చెల్లించాలని సూచించారు. ఇతర వివరాలకు జిన్నాటవర్ సెంటర్లోని ఛాంబర్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఏఆర్ పోలీసులకు ఫైరింగ్‌లో శిక్షణ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసులకు గురువారం పేరేచర్ల సమీపంలోని ఫైరింగ్ రేంజ్ ప్రాంతంలో వార్షిక ఫైరింగ్ శిక్షణ ఇచ్చారు. ఏఆర్ ఏఎస్పీ హనుమంతు పర్యవేక్షణలో అధికారులు, సిబ్బంది ఫైరింగ్ సాధనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సుంకరయ్య, ఆర్ఐలు శ్రీహరిరెడ్డి, సురేష్, శివరామకృష్ణ, శ్రీనివాసరావు, సీఐ వెంకప్రసాద్, ఆర్ఎస్సైలు, ఎస్సైలు పాల్గొన్నారు.

12న సార్వత్రిక సమ్మె జయప్రదానికి పిలుపు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆకిటి అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం జీటీరోడ్డులోని దర్గా వద్ద కార్మిక సంఘాలు, రైతు సమన్వయ సంఘాల ఆధ్వర్యంలో ప్రచార జాత ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి హనుమంతరావు నాయకులు రమణ, అంజిబాబు, శ్రీనివాసరావు, అనురాధ, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

ప్రచార జాత ప్రారంభిస్తున్న అరుణ్‌కుమార్, హనుమంతరావు, రమణ, అంజిబాబు, శ్రీనివాసరావు, అనురాధ

స్వచ్ఛ గుంటూరుకు ప్రత్యేక కార్యాచరణ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా చేసేందుకు 57 డివిజన్లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ అమలు చేయనున్నట్లు మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. గురువారం మేయర్ ఛాంబర్‌లో కమిషనర్ కె.మయూర్ అశోక్‌తో కలిసి స్థాయీసంఘ సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిపాదించిన 11 అంశాలపై స్థాయీ సంఘ సభ్యులు, విభాగాల అధికారులతో కలిసి చర్చించి ఆమోదం తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ కోవెలమూడి మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో స్వచ్ఛత సాధించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. కాలువల్లో పూడికలు తీయించడంతోపాటు డెబ్రిస్, చెట్ల కొమ్మలు, చెత్త, వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రహదారులపై పోస్టర్లు, బ్యానర్లు తొలగించడం, రాత్రి పారిశుద్ధ్య విధులు నిర్వహించేందుకు ప్రత్యేకంగా కార్మికులను తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద దుకాణ సముదాయంలో ఖాళీగా ఉన్న దుకాణాలకు నిబంధనల మేరకు వేలం నిర్వహించి కేటాయించామన్నారు. జీఎంసీలో ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు ఇచ్చేందుకు ఆమోదించినట్లు తెలిపారు. సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, కొమ్మినేని కోటేశ్వరరావు, నూకవరపు బాలాజీ, దాసరి లక్ష్మీదుర్గ, ముప్పవరపు భారతి, డీసీలు బి.శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య, జీఎంసీ ఎస్ఈ జి.వెంకటేశ్వరరావు, సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

స్థాయీసంఘం సమావేశంలో మేయర్ రవీంద్ర, కమిషనర్ అశోక్, సభ్యులు

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

పట్నంబజారు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొలసాని గురవయ్య (65) మృతి చెందినట్టు లాలాపేట పోలీసులు తెలిపారు. ఈ నెల 2న నల్లచెరువు 4వ లైనుకు చెందిన గురవయ్య తన మోటారు రిక్షాపై ఇంటికి వెళ్తుండగా అన్న క్యాంటీన్ వద్ద కుక్క అడ్డు వచ్చి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు.

మహిళ అదృశ్యం

పట్నంబజారు, న్యూస్‌టుడే: బావాజీనగర్‌కు చెందిన షేక్ రజ్వానా కనిపించటం లేదని గురువారం లాలాపేట పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. రిజ్వానా గురువారం ఉదయం తన భర్తతో గొడవ పడి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అప్పటి నుంచి తిరిగి రాలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు లాలాపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

404 బస్తాల చౌక బియ్యం జప్తు

గుంటూరు నేరవార్తలు: బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం గొరికపూడిలో ఓ ప్రైవేటు గోదాములో అక్రమంగా నిల్వ చేసిన 404 బస్తాల చౌక బియ్యాన్ని జప్తు చేసినట్టు గురువారం విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఆ విభాగం ఎస్పీ సూర్య శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో గుంటూరు విజిలెన్స్, పౌరసరఫరాల శాఖ అధికారుల బృందం ఈ దాడి చేసింది. నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావులపై 6ఏ కేసుతోపాటు క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు ఎస్పీ తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ తహసీల్దారు లక్ష్మీమాధవి, సబ్ ఇన్‌స్పెక్టర్ అమీర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

షేక్ నాజర్ ఆదర్శనీయులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: బుర్రకథ పితామహుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత షేక్ నాజర్ ఆదర్శనీయులని రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారావు, పూర్ణచంద్రరావు అన్నారు. గురువారం దేవాదాయశాఖకు చెందిన అన్నదాన సమాజంలో షేక్ నాజర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. నాజర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రంగస్థల, సినీ, టీవీ నటులు రాధాకృష్ణమూర్తి, షేక్ లాల్‌వజీర్, వైద్యులు రాజేంద్రప్రసాద్, ఈవో జి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాజర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సుబ్బారావు, పూర్ణచంద్రరావు, రాధాకృష్ణమూర్తి, లాల్‌వజీర్, శ్రీనివాసరావు

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ రంగ షెడ్యూల్డ్ బ్యాంక్)
ప్రధాన కార్యాలయం : గుంటూరు

స్టేషనరీ స్టోరేజ్ కొరకు భవనము లీజుకు కావలెను

ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ప్రధాన కార్యాలయమునకు గుంటూరు పట్టణంలో స్టేషనరీ స్టోరేజ్ కొరకు 1500 నుండి 2000 చ.అ. కార్పెట్ ఏరియా కలిగి, దిగువ పేర్కొన్న స్పెసిఫికేషన్లతో, వినియోగానికి సిద్ధంగా ఉన్న, దృఢంగా నిర్మించబడిన కమర్షియల్ భవనము కావలెను. ◆ భవనము ప్రధాన రహదారి నుండి నాలుగు చక్రాల వాహనం ద్వారా సులభంగా చేరుకోగలిగేలా ఉండాలి. ◆ భవనము ఎలుకలు, పురుగులు మరియు వర్షపు నీటి లీకేజీ నుండి పూర్తిగా రక్షించబడి ఉండాలి. ◆ స్థలం లేదా భవనంపై ఎటువంటి న్యాయపరమైన వివాదాలు లేదా ఆటంకాలు ఉండకూడదు. మరిన్ని వివరాల కొరకు దయచేసి సంప్రదించండి: ప్రధాన కార్యాలయం: ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, 2వ అంతస్తు, సర్వీసెస్ డిపార్ట్‌మెంట్, 5/2 లైన్, డోర్ నెం.5-38-27/28, HP పెట్రోల్ బంక్ ఎదురుగా, ఫోన్ నెం.9490158007 లేదా బ్యాంక్ వెబ్‌సైట్‌ను సందర్శించండి: http://apgb.bank.in. నిర్దేశిత నమూనాలో బిడ్లను సమర్పించుటకు చివరి తేదీ 26-02-2026 సాయంత్రం 4.00 గంటల వరకు. ఎటువంటి కారణాలు చూపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్లను తిరస్కరించే హక్కు బ్యాంకుకు ఉంది. *షరతులు వర్తిస్తాయి.

జనరల్ మేనేజర్, ప్రధాన కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, గుంటూరు.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

9,10 తేదీల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ నుంచి గుంటూరు నగరంలోకి నీటిని తెచ్చే పైపులైన్‌పై సీతానగర్ వద్ద లీకేజీ ఏర్పడి నీరు వృథాగా పోతోందని, ఈ నెల 9, 10 తేదీల్లో మరమ్మతులు చేయిస్తామని జీఎంసీ కమిషనర్ మయూర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటల నుంచి తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ ఫిల్టరేషన్ ప్లాంటును పూర్తిగా నిలిపేస్తామన్నారు. 9, 10 తేదీల్లో నెహ్రూనగర్, శారదాకాలనీ, వసంతరాయపురం, రాజీవ్‌గాంధీనగర్, హనుమయ్యనగర్, స్తంభాలగరువు, శ్యామలానగర్, గుజ్జనగుండ్ల, కోర్టు ఆవరణ, ఏటీ అగ్రహారం, తారకరామనగర్ రిజర్వాయర్ల పరిధిలోని ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజారులో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 17, వంగ 24, బెండ 30, పచ్చిమిర్చి 36, కాకర 44, బీర 44, క్యాలీఫ్లవర్ 20, క్యాబేజి 19, క్యారెట్ 26, దొండ 44, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు 35, దోస 35, సొర 12, పొట్ల 20, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 45, చామదుంప 28, బీట్‌రూట్ 24, కీరదోసకాయ 35, బీన్స్ 65, క్యాప్సికమ్ 55, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 37, అల్లం 75, వెల్లుల్లి 160. - న్యూస్‌టుడే, పట్టాభిపురం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

కాలువలో పూడికతీత: లక్ష్మీనగర్‌లో రహదారి పక్కనున్న డ్రెయిన్‌లో మురుగు ముందుకు కదలడంలేదు. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బందితో డ్రెయిన్‌లో పూడిక తీయించి మురుగు ముందుకు కదిలేలా చర్యలు తీసుకున్నారు.

వ్యర్థాల తొలగింపు: అంకమ్మనగర్ మసీదు రోడ్డులోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో దోమల బెడద ఎక్కువైంది. దుర్గంధం సైతం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా జీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన వెంటనే స్పందించి పారిశుద్ధ్య సిబ్బందితో కాలువలో వ్యర్థాలు తీసేలా చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

కార్యదర్శులతో సమీక్ష నేడు

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయ అధికారులు సమీక్షించనున్నారు. దీంతో పూర్తి నివేదికలతో హాజరు కావాలని పంచాయతీ కార్యదర్శులను డీపీవో అధికారులు ఆదేశించారు.

ప్రత్యర్థులకు పంచ్‌లిస్తూ.. పతకాలు పట్టేస్తూ..

రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థుల సత్తా

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: పిల్లలు ఆసక్తి ఉన్న రంగాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తే చక్కటి విజయాలు సాధిస్తారని నిరూపిస్తున్నారు గుంటూరు నగరానికి చెందిన విద్యార్థులు. చదువుతో పాటు ఎంచుకున్న క్రీడల్లోనూ సత్తా చాటి పతకాలు సాధిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. టీజేపీఎస్ కళాశాలలోని రుద్ర అకాడమీలో కుడో, బాక్సింగ్, కర్రసాముల్లో కోచ్‌లు సిద్ధార్థవర్మ, శివవర్మ, గణపతిల దగ్గర శిక్షణ తీసుకుంటున్నారు. ఇటీవల విశాఖపట్నంలోని గోపాలపట్నం డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో జరిగిన రెండో రాష్ట్ర స్థాయి కుడో ఛాంపియన్‌షిప్ పోటీల విజేతల అభిప్రాయాలు ఇలా..

మరిన్ని పోటీల్లో పాల్గొంటాం

ఏడాది నుంచి శిక్షణ తీసుకుంటున్నాను. తల్లిదండ్రులు, శిక్షకులు ఎంతో ప్రోత్సహిస్తున్నారు. చదువుకుంటూనే రోజూ కొంత సమయాన్ని కుడో సాధనకు కేటాయిస్తాను. గతంలో స్కేటింగ్, కర్రసాముల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించాను. జిల్లా స్థాయి కుడో పోటీల్లో బంగారు, రజత పతకాలు సాధించాను. విశాఖలో జరిగిన కుడో పోటీల్లో బంగారు పతకాలు సాధించడంతో మరిన్ని పోటీల్లో పాల్గొనాలనే ఆసక్తి పెరిగింది. - టి.శ్రీమంత్‌రెడ్డి, ఎస్.ఎస్.ఎన్.ఎస్.వెంకట సంతోష్‌రామ్

ఆత్మరక్షణకు ఉపయోగం..

కుడోతో శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుంది. ఆత్మరక్షణకూ ఉపయోగపడుతుంది. రోజూ సాధన చేయడంతో ఆరోగ్యంగా ఉంటున్నాం. కర్రసాము సౌత్‌జోన్‌లో పతకాలు సాధించాం. జనవరిలో జిల్లా స్థాయి కుడో పోటీల్లో బంగారు పతకాలు సాధించాం. ఫిబ్రవరి 1 వరకు విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి కుడో ఛాంపియన్‌షిప్ పోటీల్లో రజత పతకాలు సాధించాం. జాతీయ స్థాయిలో పతకాలే లక్ష్యంగా సాధన చేస్తున్నాం. - ఆదిత్ లోకేష్, కె.సుకేశ్వర్

ఉత్సాహంగా నేర్చుకుంటున్నాం..

చదువుకుంటూనే రెండేళ్లుగా కర్రసాము, బాక్సింగ్, కుడో ఉత్సాహంగా నేర్చుకుంటున్నాం. తొలుత కష్టంగా ఉన్నా ప్రణాళికతో ముందుకు సాగాం. గతంలో కర్రసాము సౌత్‌జోన్‌లో బంగారు, స్కేటింగ్‌లో రాష్ట్ర స్థాయిలో రెండు పతకాలు సాధించాం. జనవరిలో జరిగిన జిల్లా స్థాయి కుడో పోటీల్లో బంగారు పతకాలు సాధించాం. విశాఖలో జరిగిన కుడో పోటీల్లో బంగారు, కాంస్య పతకాలు సాధించడం ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. రాబోయే రోజుల్లో మరిన్ని పోటీల్లో పాల్గొంటాం.- సిద్ద బాంధవ్, తిరుమలశెట్టి ఉద్దీప్ త్రివేది

రేపు జిల్లాలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని పర్యటన

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈనెల 7వ తేదీ ఉదయం 10.15 గంటలకు ప్రత్తిపాడు నియోజకవర్గం బోయపాలెంలో డైట్ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 11.15 గంటలకు చిలకలూరిపేట మండలం పరిధిలోని కొండవీడు ఉత్సవాలకు వెళ్తారు. మధ్యాహ్నం 3 గంటలకు ఉద్దండరాయునిపాలెంలో జరగనున్న క్వాంటమ్ వ్యాలీ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొననున్నారు. ఈ మేరకు కేంద్ర సహాయ మంత్రి కార్యాలయం నుంచి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.

జగన్ పాలనలో కల్తీల మయం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: జగన్ పాలనలో అన్నీ కల్తీలమయం చేశారని తెదేపా జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పొదిల వాసు విమర్శించారు. కల్తీ నెయ్యి సరఫరా చేసి దేవాలయాలను అపవిత్రం చేశారన్నారు. తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారన్నారు. శ్రీశైలం లడ్డూ తయారీలోనూ కల్తీ నెయ్యి వాడినట్లు వెలుగులోకి వచ్చిందని చెప్పారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని విమర్శించారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో లోతుగా దర్యాప్తు నిర్వహించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

అలరించిన భక్తి సంగీత విభావరి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక నల్లచెరువు 5వ లైన్ కోదండ రామాలయంలో గురువారం సంకటహర చతుర్థి సందర్భంగా స్వరరాగసుధ ఆధ్వర్యంలో జరిగిన భక్తి సంగీత విభావరి అలరించింది. కటకరాజు వెంకట సాయిబాబుశర్మ బృందం వివిధ భక్తి గీతాలను ఆలపించారు.

రైతులకు పారదర్శకంగా సేవలందించాలి

పట్టాభిపురం: రైతులకు పారదర్శకంగా సేవలందించాలని ఎమ్మెల్యే గళ్లా మాధవి సూచించారు. మిర్చియార్డు డైరెక్టర్లుగా నియమితులైన మేకం సైదయ్య, షేక్ బాదర్‌వలీ, దర్శనపు విజయమ్మ, చంద్రగిరి బాబు, బత్తుల జాన్‌సైదా, కటకంశెట్టి విజయలక్ష్మి తదితరులను మాధవి దంపతులు గురువారం సత్కరించారు. మిర్చి యార్డుకు వివిధ ప్రాంతాల నుంచి రైతులు వస్తుంటారని, వారికి సౌకర్యాలు మెరుగుపర్చి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే మాధవి తెలిపారు.

డైరెక్టర్లను సత్కరించిన ఎమ్మెల్యే మాధవి దంపతులు

ఆహార శుద్ధిలో ప్రమాణాలు పెంచాలి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఆహార శుద్ధిలో పాటించాల్సిన ప్రమాణాలను పెంచి కొనసాగించాలని ఆహ్వాన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ కోరారు. ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా దిల్లీలో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాసవాన్‌ను కలిసి పిల్లల ఆహారంలో అనారోగ్యకరమైన పదార్థాలు కలుస్తున్నాయని, వీటిని నిరోధించాలని కోరారు. ప్రాసెస్ ఫుడ్ పరిశోధనలు పెంచి ఆరోగ్యానికి ఉపయోగకరమైన విటమిన్లు, పోషక పదార్థాలు ఉండేలా మార్చాలని కోరారు.

కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్‌కు జ్ఞాపిక అందజేస్తున్న డాక్టర్ ఉమాశంకర్

పొంచి ఉన్న ప్రమాదం

గుజ్జనగుండ్ల నుంచి పలకలూరు వెళ్లే ప్రధాన రహదారిలో గుంతలు తవ్వి వదిలేయడంతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్డులో తాగునీటి సరఫరా పైపులైనుకు ఏర్పడిన లీకును రెండు రోజుల క్రితం మరమ్మతులు నిమిత్తం అక్కడ గుంత తవ్వి వదిలేశారు. బుధవారం రాత్రి సైకిల్‌పై వెళ్తున్న విద్యార్థులు గుంత తప్పించే క్రమంలో మట్టి కుప్పపై పడడంతో చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. పెను ప్రమాదాలు జరగకముందే గుంతను వెంటనే పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, గుంటూరు నగరం**

7, 8 తేదీల్లో మూట్‌కోర్టు పోటీలు

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: గుంటూరు జాగర్లమూడి చంద్రమౌళి న్యాయ కళాశాలలో ఈనెల 7, 8 తేదీల్లో 5వ జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి వేమన కుప్పుస్వామి తెలిపారు. పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆయన ప్రిన్సిపల్ సీహెచ్.సుధాకర బాబు గురువారం ఆవిష్కరించారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ పోటీలకు 9 రాష్ట్రాల్లోని 32 విద్యాసంస్థల నుంచి న్యాయ విద్యార్థులు హాజరవుతారన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణప్రసాద్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ముగింపు కార్యక్రమానికి హైకోర్టు పూర్వ న్యాయమూర్తి వస్తారని ఆయన వెల్లడించారు. పోటీలకు న్యాయమూర్తులు, న్యాయవాదులు న్యాయ నిర్ణేతలుగా ఉంటారని పేర్కొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కార్యదర్శి కుప్పుస్వామి, ప్రిన్సిపల్ సుధాకరబాబు

వైభవంగా శివపార్వతుల కల్యాణం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ స్టేడియంలో శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు జొదేపూడి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం శ్రీభ్రమరాంబ, మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. శ్రీశైలం నుంచి వేదపండితులు ఉత్సవ మూర్తులను తీసుకొచ్చి శ్రీశైలంలో ఎలా నిర్వహిస్తారో అదే రీతిలో కల్యాణ క్రతువు జరిపించారు. కల్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రవచనకర్త హయగ్రీవాచార్య వ్యాఖ్యాతగా వ్యవహరించారు. భారతీయ విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపకులు బొర్రెపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు, ఆప్కాబ్ ఛైర్మన్ జీవీ ఆంజనేయులు దంపతులు, ఎమ్మెల్యే గళ్లా మాధవి దంపతులు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, భాష్యం ప్రవీణ్, ఏపీ గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తదితరులు కల్యాణం తిలకించారు. శ్రీశైలం నుంచి వచ్చిన ప్రత్యేక రథం ఆకర్షణగా నిలిచింది. గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయం నుంచి స్టేడియం వరకు ఉత్సవమూర్తులను ఊరేగించారు.

పరిశ్రమలపై కేంద్ర బడ్జెట్ ప్రభావం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్ ఆదాయ, వ్యయాల ప్రకటన మాత్రమే కాదని, దేశ ఆర్థిక దిశను నిర్దేశించే కీలక పత్రమని ఏఎన్‌యూ న్యాయ విభాగ అధ్యాపకుడు ఎస్.చంద్రశేఖర్ అన్నారు. అమరావతి రోడ్డులోని హిందూ కళాశాల మేనేజ్‌మెంట్ కళాశాలలో 'కేంద్ర బడ్జెట్- వివిధ రంగాలపై ప్రభావం' అంశంపై జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించారు. సెమినార్‌లో ఆయన మాట్లాడారు. సభకు ప్రిన్సిపల్ ఎస్వీ రమణ అధ్యక్షత వహించగా.. సెమినార్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌వోడీ చక్రవర్తి, ఎంసీఏ హెచ్‌వోడీ రాజ్యలక్ష్మి, ఐక్యూఏసీ డైరెక్టర్ లలిత, అసోసియేట్ ప్రొఫెసర్ కల్యాణి, కన్వీనర్ చల్లా వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు): రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా సామాజిక దండోరా యాత్రలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సామాజిక సంక్షేమ ఛైర్మన్ పోతుల బాలకోటయ్య తెలిపారు. గుంటూరులోని హిందూ కళాశాల కూడలిలో సంక్షేమ వసతి గృహాల విద్యార్థులతో గురువారం దండోరా ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. దొంగతనాలు, హింసాత్మక సంఘటనలకు గంజాయి కారణమని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. హిందూ కళాశాల కూడలిలోని పులే విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీని ప్రారంభించారు. నగరంపాలెంలోని జాషువా విగ్రహం వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో నగర ఏఎస్‌డబ్ల్యూవో శైలజ, హెచ్‌డబ్ల్యూవోలు రామారావు, రమాదేవి, సీతామహాలక్ష్మి, శ్రీదేవి, వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో బాలకోటయ్య, ఎమ్మెల్యే నసీర్

అధ్వానం.. ఆదర్శనగర్ రహదారి..

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఆదర్శనగర్ రహదారి అధ్వానంగా తయారైంది. ట్రాఫిక్ రద్దీగా ఉండే ఈ రోడ్డు గుంతలమయం కావడంతో రాకపోకలకు వాహనచోదకులు పడరాని పాట్లు పడుతున్నారు. నల్లపాడు రోడ్డు నుంచి చిలకలూరిపేట రోడ్డుకు అనుసంధానమైన ఈ దారిలో ఎన్ని గుంతలు పడ్డాయో లెక్కించడం కూడా కష్టమే. వాహనాల తాకిడి అధికమవడంతో ఈ పరిస్థితి దాపురించింది. రహదారి అభివృద్ధి చేయమని పలుమార్లు స్థానికులు.. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది.

గుంతలమయమైన ప్రధాన రహదారి

రాకపోకలు ఎక్కువే..

- శ్యామలానగర్, స్తంభాలగరువు, ఎన్జీవో కాలనీ, వెంకటరమణ కాలనీ వాసులు నిత్యం ఎంతో మంది ఇటువైపుగా రాకపోకలు సాగిస్తుంటారు. మిర్చియార్డుకు, శీతలగిడ్డంగులకు వెళ్లే వ్యాపారులు, హమాలీలు సైతం ఈ మార్గంలోనే వెళ్తుంటారు.
- గుంతలమయం కావడంతో వాహనచోదకులు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. కొన్ని గుంతలు దగ్గరకు వచ్చే వరకు కనిపించకపోవడంతో అక్కడకు రాగానే ఒక్కసారిగా బ్రేకులు వేయడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి.
- గుంతల్లో నుంచి కంకర రాళ్లు బయటపడ్డాయి. కొన్నిచోట్ల డస్ట్ కూడా రావడంతో దుమ్ము, ధూళి పైకి లేచి ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు.

విద్యార్థులను ఆకట్టుకుంటున్న మెడికల్ ఎగ్జిబిషన్

పట్నంబజారు, న్యూస్‌టుడే: గుంటూరు వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న మెడికల్ ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు గురువారం పెద్ద సంఖ్యలో సందర్శకులు వచ్చారు. ముందస్తుగా నమోదు చేసుకున్న 1,130 మంది పాఠశాలల విద్యార్థులు, నేరుగా వచ్చిన 328 మంది ఎగ్జిబిషన్‌ను వీక్షించారు. వైద్య కళాశాల ప్రాంగణమంతా పాఠశాల విద్యార్థులతో కళకళలాడింది. వివిధ విభాగాల వద్ద ఎగ్జిబిట్లను ఆసక్తిగా పరిశీలిస్తూ ముఖ్యమైన విషయాలను నోట్ చేసుకున్నారు. పీడియాట్రిక్స్ విభాగంలో ఏర్పాటు చేసిన పిల్లల ఎదుగుదల దశల ప్రదర్శన వారిని విశేషంగా ఆకట్టుకుంది. పాండ్రపాడు నుంచి వచ్చిన 73మంది గ్రామస్థులు ఎగ్జిబిషన్‌ను మొదటి రోజునే సందర్శించారు. వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

ప్రాంగణ ఎంపికల్లో 92 మందికి ఉద్యోగాలు

ఎంపికైన విద్యార్థులతో కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్

చౌడవరం(ప్రత్తిపాడు): కంపెనీల అవసరాలకు తగినట్లు సాంకేతిక విద్య, నైపుణ్యాల పెంపుతోనే విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధించారని కళాశాల అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, జగదీశ్ చెప్పారు. చౌడవరంలోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో కాగ్నిజెంట్ టెక్నాలజీ గురువారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 92 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. వీరిని కళాశాల కార్యదర్శి, కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి కొండబోలు కృష్ణప్రసాద్, డైరెక్టర్లు కె.రవీంద్ర, ఎన్.శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. రూ.4 లక్షల నుంచి రూ.6.75 లక్షల వరకు ప్యాకేజీలతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డా.కొల్లా శ్రీనివాస్ వెల్లడించారు. కళాశాల శిక్షణ, ఉపాధి కల్పనాధికారులు సీహెచ్.శ్రీనివాసరావు, కె.సురేశ్‌బాబు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

నివాసాల మధ్య బార్ ఏర్పాటు చేయొద్దు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: నివాసాల మధ్య బార్, రెస్టారెంట్ ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ కృష్ణబాబు కాలనీ వాసులు పలకలూరు రోడ్డులో గురువారం బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. సమాచారం అందుకున్న పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు అక్కడకు చేరుకుని వారితో చర్చించారు. స్థానికులు మాట్లాడుతూ కృష్ణబాబు కాలనీలో కల్యాణ్‌నగర్ వద్ద బార్, రెస్టారెంట్ ఏర్పాటు చేస్తే.. మందుబాబులతో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. పార్కింగ్‌కు కూడా సరైన సౌకర్యం లేదన్నారు. ఇటువైపుగా విద్యార్థులు పాఠశాలలకు వెళ్తుంటారని, మహిళలు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. ఈ ప్రాంతంలో బార్ ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకుంటామని సీఐ గంగా వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు సింగంశెట్టి వీరయ్య, కారుమూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై బైఠాయించి కృష్ణబాబు కాలనీవాసుల నిరసన

స్వచ్ఛ గుంటూరుకు ప్రత్యేక కార్యాచరణ

స్థాయీ సంఘ సమావేశంలో మేయర్ రవీంద్ర, కమిషనర అశోక్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా చేసేందుకు 57 డివిజన్లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ అమలు చేయనున్నట్లు మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. గురువారం మేయర్ ఛాంబర్‌లో కమిషనర్ కె.మయూర్ అశోక్‌తో కలిసి స్థాయీసంఘ సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిపాదించిన 11 అంశాలపై స్థాయీ సంఘ సభ్యులు, విభాగాల అధికారులతో కలిసి చర్చించి ఆమోదం తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ కోవెలమూడి మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో స్వచ్ఛత సాధించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. కాలువల్లో పూడికలు తీయించడంతోపాటు డెబ్రిస్, చెట్ల కొమ్మలు, చెత్త, వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రహదారులపై పోస్టర్లు, బ్యానర్లు తొలగించడం, రాత్రి పారిశుద్ధ్య విధులు నిర్వహించేందుకు ప్రత్యేకంగా కార్మికులను తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద దుకాణ సముదాయంలో ఖాళీగా ఉన్న దుకాణాలకు నిబంధనల మేరకు వేలం నిర్వహించి కేటాయించామన్నారు. జీఎంసీలో ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు ఇచ్చేందుకు ఆమోదించినట్లు తెలిపారు. సమావేశంలో స్థాయీసంఘం సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, కొమ్మినేని కోటేశ్వరరావు, నూకవరపు బాలాజీ, దాసరి లక్ష్మీదుర్గ, ముప్పవరపు భారతి, డీసీలు బి.శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య, జీఎంసీ ఎస్ఈ జి.వెంకటేశ్వరరావు, సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ గడువు తీరాక అనధికార లేఔట్లపై చర్యలు

నగరపాలక సంస్థ: జీఎంసీ పరిధిలో అనధికార లేఔట్ల యజమానులు ఎల్ఆర్ఎస్ స్కీమ్‌లో క్రమబద్ధీకరించుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ మయూర్ అశోక్ సూచించారు. గడువు తీరాక అనధికార లేఔట్లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. గురువారం ఆయన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో భాగంగా పెదపలకలూరు, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గోరంట్ల ప్రాంతాల్లో పర్యటించారు.

నేటి నుంచి అంతర్జాతీయ నాటకోత్సవాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత్ రంగ్ మహోత్సవ్‌లో భాగంగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా-దిల్లీ, వేదిక (తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం - యడ్లపాడు) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ నాటకోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో అంతర్జాతీయ స్థాయిలో పేరు గాంచిన నాటక సమాజాల ప్రదర్శనలు, వివిధ భాషల నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఈనెల 10వ తేదీ వరకు ప్రదర్శితమవుతాయని వేదిక అధ్యక్షుడు ముత్తవరపు సురేష్‌బాబు చెప్పారు.

నేటి కార్యక్రమాలు: 7 గంటలకు మణిపురి రాష్ట్ర నాటకం, ఇంఫాల్ కళాకారులు ది ట్రోజన్ ఉమెన్ నాటకాన్ని ప్రదర్శిస్తారు.

బీమా చెక్కు అందజేత

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గతేడాది మేలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన హెడ్‌కానిస్టేబుల్ కీర్తి వెంకటరాజుకు రూ.1.11 కోట్ల బీమా చెక్కు మంజూరైంది. బ్యాంక్ ఆఫ్ బరోడా, పోలీస్ శాఖ మధ్య బీమా ఒప్పందం మేరకు ఈ మొత్తం వచ్చింది. చెక్కును ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, బ్యాంక్ ఆఫ్ బరోడా గుంటూరు ఏజీఎం కె.కిరణ్‌కుమార్‌రెడ్డి, డీజీఎం అనుపమ్ శ్రీవాస్తవ, హైదరాబాద్ డిఫెన్స్ బ్యాంకింగ్ విభాగం బ్రిగేడియర్ సంజయ్ కుమార్ ప్రసాద్ చేతుల మీదుగా వెంకటరాజు భార్య పేరుగు నన్నూరమ్మకు గురువారం డీజీపీ కార్యాలయంలో అందించారు.



నన్నూరమ్మకు చెక్కు అందిస్తున్న డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

పురస్కారాలతో కవులకు ప్రోత్సాహం



పురస్కార గ్రహీతలతో అతిథులు, నిర్వాహకులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పురస్కారాల ఎంపిక పారదర్శకంగా ఉన్నప్పుడు కవులు, రచయితలకు ఎంతో ప్రోత్సాహంగా ఉంటుందని సుప్రసిద్ధ రచయిత అబ్దుల్ రజా హుస్సేన్ అన్నారు. గుంటూరు బృందావన్‌గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలోని అన్నమయ్య కళా వేదికపై గురువారం రాత్రి రావి రంగారావు సాహిత్య పీఠం నిర్వహించిన జన రంజక కవి ప్రతిభా పురస్కారాల ప్రదాన సభలో ఆయన ప్రసంగించారు. రావి రంగారావు కళాపీఠం ఎంతో పారదర్శకంగా ఏటా పురస్కారాలు ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. పద్యాలు, గేయాలు, బాల గేయాలు, వచన కవితలు, మినీ కవితలు తదితర అన్ని కవిత్వ ప్రక్రియల్ని పోటీకి ఆహ్వానించడం ప్రత్యేక విషయమన్నారు. ఈ సందర్భంగా పద్య ప్రక్రియలో శతక విభాగానికి ఇళ్ల మురళీధరరావు (విశాఖపట్నం), వచన కవిత సంపుటాలు చిగురించే పేజీలు కవయిత్రి నాగ జ్యోతి శేఖర్ (కోనసీమ), పావుకోళ్ల పుస్తక రచయిత కవి రాధేయ (అనంతపురం), జస్ట్ ఎ హౌజ్ వైఫ్ కవయిత్రి కుందుర్తి కవిత (సింగపూర్) పక్షాన ప్రతినిధి వెంకట నారాయణ పురస్కారాలు అందుకున్నారు. విజేతలకు నగదు బహుమతితో పాటు, శాలువా, ప్రశంసాపత్రం జ్ఞాపికలతో సత్కరించారు. సభలో డాక్టర్ పాపినేని శివశంకర్, సాహితీవేత్త సత్యాజీ తదితరులు ప్రసంగించారు. రావి రంగారావు మాట్లాడుతూ అందిన 91 కవితా సంపుటాల్లో నాలుగు ఎంపికయ్యాయన్నారు. వెలువోలు నాగరాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. రావి రంగారావు సాహిత్య పీఠం డైరెక్టర్ నర్రా ప్రభావతి, పింగళి భాగ్యలక్ష్మి, గడల శివప్రసాద్, కొల్లూరి నాగేంద్రం, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు. తొలుత దేవాలయ పాలక మండలి అధ్యక్షుడు చిటిపోతు మస్తానయ్య జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కాల్వలో మునిగి ఫార్మా కంపెనీ మేనేజరు మృతి

ప్రత్తిపాడు: కాల్వలో మునిగి ఒకరు ప్రాణాలు కోల్పోయారు. పోలీసుల కథనం ప్రకారం.. నగరంపాలెంలో నివాసం ఉంటున్న ఆకుల సాయి కుమార్(40) ఓ ఫార్మా కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నారు. ఉద్యోగరీత్యా ఈనెల 4న నరసరావుపేట వైపు వెళ్లి తిరిగి వస్తూ వెంగళాయపాలెం వద్ద కాలువ నీటిలో స్నేహితులతో కలిసి ఈతకు దిగారు. ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడని స్నేహితులు ఫోన్ చేసి చెప్పారని మృతుడి భార్య స్వరూపరాణి ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు నల్లపాడు పోలీసులు తెలిపారు.

జీఆర్టీలో సిల్వర్ ఆభరణాల ప్రదర్శన.. అమ్మకాలు

గోరంట్ల, న్యూస్‌టుడే: జీఆర్టీ జువెలర్స్‌లో జనవరి 21వ తేదీ నుంచి మొదలైన సిల్వర్ కలెక్షన్ ప్రదర్శన, అమ్మకాలు ఫిబ్రవరి 15వ తేదీ వరకు ఉంటుందని సంస్థ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జీఆర్టీ జువెలర్స్‌లో ఈ ప్రదర్శన కొనసాగుతుందని, స్టైలిష్ సిల్వర్ ఆభరణాలు, సొగసైన డిన్నర్ సెట్స్, పూజా సెట్లతో సహా విస్తృత శ్రేణి వెండి వస్తువులను ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. బ్రాండ్ ప్రకారం స్వచ్ఛమైన 92.5 సిల్వర్ కలెక్షన్లను ప్రదర్శిస్తూ వినియోగదారులకు విస్తృత ఎంపికను అందిస్తున్నామని తెలిపారు.

'రాజకీయ ఘర్షణలు-రాష్ట్రంపై ప్రతికూల ప్రభావాలు'పై ముఖాముఖి 8న

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 8న 'రాజకీయ ఘర్షణలు-రాష్ట్రంపై ప్రతికూల ప్రభావాలు' అంశంపై 'ముఖాముఖి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రామన్నపేటలోని వేదిక కార్యాలయంలో ఉదయం 11 గంటలకు 'ముఖాముఖి' కార్యక్రమం జరుగుతుందని, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు 'ముఖాముఖి'లో పాల్గొననున్నట్లు తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా తుగ్గలి మండలానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడు టి.ఎం. రమేష్ మాదిగ హత్యపై ప్రభుత్వం ఉన్నత స్థాయి విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా చేపట్టారు. అనంతరం డీఆర్వో ఖాజావలికి వినతిపత్రం అందించారు. బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ రమేష్ మాదిగ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ విజయ్‌కుమార్, రాష్ట్ర నాయకులు కె.బెర్నార్డ్, ఎస్.ప్రసాదరావు, యు.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ రంగ షెడ్యూల్డ్ బ్యాంక్)
ప్రధాన కార్యాలయం : గుంటూరు

స్టేషనరీ స్టోరేజ్ కొరకు భవనము లీజుకు కావలెను

ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ప్రధాన కార్యాలయమునకు గుంటూరు పట్టణంలో స్టేషనరీ స్టోరేజ్ కొరకు 1500 నుండి 2000 చ.అ. కార్పెట్ ఏరియా కలిగి, దిగువ పేర్కొన్న స్పెసిఫికేషన్లతో, వినియోగానికి సిద్ధంగా ఉన్న, దృఢంగా నిర్మించబడిన కమర్షియల్ భవనము కావలెను. ♦ భవనము ప్రధాన రహదారి నుండి నాలుగు చక్రాల వాహనం ద్వారా సులభంగా చేరుకోగలిగేలా ఉండాలి. ♦ భవనము ఎలుకలు, పురుగులు మరియు వర్షపు నీటి లీకేజీ నుండి పూర్తిగా రక్షించబడి ఉండాలి. ♦ స్థలం లేదా భవనంపై ఎటువంటి న్యాయపరమైన వివాదాలు లేదా ఆటంకాలు ఉండకూడదు. మరిన్ని వివరాల కొరకు దయచేసి సంప్రదించండి: ప్రధాన కార్యాలయం: ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, 2వ అంతస్తు, సర్వీసెస్ డిపార్ట్‌మెంట్, 5/2 లైన్, డోర్ నెం.5-38-27/28, HP పెట్రోల్ బంక్ ఎదురుగా, ఫోన్ నెం.9490158007 లేదా బ్యాంక్ వెబ్‌సైట్‌ను సందర్శించండి: http://apgb.bank.in. నిర్దేశిత నమూనాలో బిడ్లను సమర్పించుటకు చివరి తేదీ 26-02-2026 సాయంత్రం 4.00 గంటల వరకు. ఎటువంటి కారణాలు చూపకుండా ఏవైనా లేదా అన్ని బిడ్లను తిరస్కరించే హక్కు బ్యాంకుకు ఉంది. షరతులు వర్తిస్తాయి.

జనరల్ మేనేజర్, ప్రధాన కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, గుంటూరు.

(c) eenadu

రాళ్లు తేలి.. ధూళి ఎగసి..!

గన్నవరం నుంచి ఆగిరిపల్లి వరకు రోడ్డు విస్తరణ పనులకు 2021లో సుమారు రూ.30 కోట్ల అంచనాలతో వైకాపా ప్రభుత్వం శంకుస్థాపన చేసి తవ్వి వదిలేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక బిబిగూడెం నుంచి గొల్లనపల్లి వరకు తారు రోడ్డువేశారు. గొల్లనపల్లి నుంచి ఆగిరిపల్లి వరకు గ్రావెల్ పోసి వదిలేయడంతో రాళ్లు తేలి, వాహనాల రాకపోకలతో ధూళి ఎగసిపడుతోంది. దీంతో సుమారు నాలుగేళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా రోడ్డు వేసేలా చర్యలు చేపట్టాలని ఈ రోడ్డులోని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. -ఈనాడు, కృష్ణా

ఉపాధ్యాయుడిలా మారిన కలెక్టర్

వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఎస్ఎన్.గొల్లపాలెం, బీవీ తోట వయోజన విద్యా కేంద్రాలను కలెక్టర్ బాలాజీ గురువారం సందర్శించారు. అక్కడున్న మహిళలతో మాట్లాడి అభ్యసన సామర్థ్యాలు తెలుసుకున్నారు. సామాన్యునిలా నేలపై కూర్చుని వారితో సంభాషించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్, వయోజన విద్యా శాఖాధికారులు, తెదేపా నాయకులు కొనకళ్ల గోపి, కొల్లూరి సురేష్ పాల్గొన్నారు.
- ఎస్ఎన్.గొల్లపాలెం(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే

పోర్టు రహదారులకు మహర్దశ

ఫలించిన బందరు ఎంపీ కృషి

ఈనాడు అమరావతి, ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: మచిలీపట్నం పోర్టుకు ఒంగోలు-కత్తిపూడి.. మచిలీపట్నం-హైదరాబాద్ జాతీయ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు సిద్ధం చేసి.. ఎప్పుడెప్పుడు పట్టాలు ఎక్కుతాయోనని వేచిచూస్తున్న తరుణంలో ఎట్టకేలకు నిధులు మంజూరయ్యాయి. రోడ్ల అనుసంధానంపై పలుమార్లు మచిలీపట్నం ఎంపీ బాలశౌరి.. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి పలు నివేదికలు అందించారు. నిధుల మంజూరు.. పనులు చేపట్టేందుకు అనుమతులు కోరుతూ అనేక వినతులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో రోడ్ల కనెక్టివిటీకి రూ.573.77 కోట్లను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గురువారం మంజూరు చేశారు. ఏళ్లుగా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నించిన బాలశౌరి కృషి ఎట్టకేలకు ఫలించింది. మచిలీపట్నం పోర్టు నుంచి 6 వరుసలతో ప్రధాన సరకు రవాణా మార్గం (క్యారేజ్ వే), పక్కనే సర్వీసు రోడ్లు.. మూడు ఫైవంతెనలు.. ఓవర్‌పాస్, రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణాలు జరగనున్నాయి.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వివరిస్తున్న బాలశౌరి

సరకు రవాణా సులభతరం...

మచిలీపట్నం ఓడరేవు నిర్మాణం పూర్తయితే రాజధాని అమరావతి సహా.. హైదరాబాద్, తెలంగాణలకు భారీఎత్తున సరకు రవాణా జరగనుంది. దీంతో సరకు రవాణా వాహనాలు.. భారీ కంటైనర్లు.. తదితర వాహనాల రద్దీతో ట్రాఫిక్ సమస్యలు విపరీతంగా పెరిగే వీలుంది. సమస్య పరిష్కారానికి పోర్టు నుంచి జాతీయ రహదారులకు అనుసంధానం చేయడమే ప్రధాన పరిష్కారం. ఈనేపథ్యంలో అనుసంధానానికి నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు జరగనున్నాయి. దీంతో సరకు రవాణా సులభతరమై.. సమయం.. ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. మచిలీపట్నం నుంచి దేశం నలుమూలలకు సరకు రవాణా పెరగనుంది.

కృష్ణా జిల్లా అభివృద్ధికి కీలకం: ఎంపీ

పోర్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలో సరకు రవాణా ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో పోర్టు నుంచి జాతీయ రహదారుల అనుసంధానానికి కేంద్రం పెద్దఎత్తున నిధులు కేటాయించడం శుభపరిణామం. కృష్ణా జిల్లా అభివృద్ధిలో పోర్టు.. జాతీయ రహదారుల కలయిక కీలకంగా దోహదపడనున్నాయి. జిల్లాకు త్వరలో మహర్దశ రానుంది.

ముంగిట మృత్యుగంట

- రద్దీ సమయాల్లోనే ఎక్కువ ప్రమాదాలు...
- మరణాలు కూడా ఆ సమయాల్లోనే...

కోడూరుపాడులో ప్రమాదంలో నుజ్జయిన వాహనం

రద్దీ సమయాల్లోనే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మరణాలు కూడా ఈ సమయాల్లోనే అధికంగా నమోదవుతున్నాయి. నిబంధనలు సరిగా పాటించకుండా నిర్లక్ష్యంగా నడపడంతోనే ప్రమాదాలు పెరుగుతున్నాయి. ప్రమాదాలు ఎక్కువగా ద్విచక్ర వాహనాల కారణంగానే జరుగుతున్నాయి. వీరు సరైన జాగ్రత్తలు తీసుకోకుండానే నడుపుతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య కూడా ఆందోళనకర స్థాయిలో ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయంలోనూ ఇదే పరిస్థితి. – ఈనాడు, అమరావతి



2025లో..
ప్రమాదాలు 1105
గాయాలు 967
మరణాలు 373

ఏయే వాహనాలు కారణంగా..?	ప్రమాదాలు	మరణాలు
ద్విచక్ర వాహనం	377	137
ఆటో	133	28
కారు, జీపు, వ్యాన్	263	69
ట్రక్కు, లారీ	195	81
ఆర్టీసీ బస్సు	48	18
ప్రైవేటు బస్సు	17	3
మినీ, స్కూల్ బస్సు	7	1
ట్రాక్టర్, ట్రక్కు	31	18
ఇతర వాహనాలు	34	18

అతివేగం.. నిర్లక్ష్యం..

- వాహనదారుల నిర్లక్ష్యమే ప్రమాదాలకు ప్రధాన కారణం. ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా అడ్డదిడ్డంగా వాహనాలు నడుపుతున్నారు. దీని వల్ల వారి ప్రాణాలతో పాటు ఎదుటి వారి ప్రాణాలు పోవడానికి కారకులవుతున్నారు. అవసరాలకు తగ్గట్లుగా నగర రోడ్లు విస్తరించలేదు. బెజవాడలో ఉన్న కెనాల్ రోడ్డు, బందరు, ఏలూరు రోడ్లు ప్రధానమైనవి.
- వీటితో పాటు నగరవ్యాప్తంగా దాదాపు 1,200 కి.మీ మేర అంతర్గత రహదారులు ఉన్నా ఇరుకుగా మారాయి.
- నగరంలో వాహనాలు కూడా ఇబ్బడిముబ్బడిగా పెరుగుతూనే ఉన్నాయి. ఫలితంగా ప్రమాదాలు అదుపులోకి రావడం కష్టతరంగా మారింది.
- యువత 350 సీసీ బైకులు, స్పోర్ట్స్ బైకులనూ అతి వేగంగా నడుపుతూ ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. రద్దీగా ఉండే రోడ్లపై కూడా అత్యంత వేగంగా నడుపుతున్నారు. ద్విచక్ర వాహనదారులలో ఎక్కువ మంది తలకు గాయం కావడం తోనే మరణిస్తున్నారు. రద్దీగా ఉండే రహదారులపై పాదచారులు రోడ్డు దాటాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

ఓవర్‌టేక్ చేసే సమయాల్లో జాగ్రత్త...

- వాసు, 'వీడు' స్వచ్ఛంద సంస్థ, విజయవాడ

ద్విచక్ర వాహనదారులు తు.చ తప్పకుండా నిబంధనలు పాటించాలి. లేన్ డిసిప్లిన్ పాటిస్తే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చు. బైకులు నడిపేవాళ్లు భారీ వాహనాలు ఓవర్‌టేక్ సమయాల్లో జాగ్రత్తలు పాటించాలి. అతివేగంతో వాహనాలు నడపకూడదు. ఎక్కువగా అధికవేగం, నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

బార్‌లు కేటాయించేందుకు లాటరీ తీసిన జేసీ

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : జిల్లా పరిధిలో మిగిలి ఉన్న 11 బార్‌లు కేటాయించేందుకు జేసీ నవీన్ లాటరీ తీశారు. మొత్తం 11 బార్‌లకు దరఖాస్తులు ఆహ్వానించగా ఆరు బార్‌ల కోసం 37 దరఖాస్తులు అందాయి. ఈ మేరకు కలెక్టరేట్‌లో గురువారం ఈ దరఖాస్తుల నుంచి లాటరీ తీయడం ద్వారా అర్హత పొందే దరఖాస్తుదారుని ఎంపిక చేశారు. మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో 5, గుడివాడ మున్సిపాలిటీ పరిధిలో 1 బార్‌కు వచ్చిన దరఖాస్తుల నుంచి జేసీ లాటరీ తీశారు. గుడివాడ మున్సిపాలిటీలో 4, పెడన మున్సిపాలిటీలో 1 బార్‌లకు ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో వాటిని లాటరీ విధానం నుంచి తొలగించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీరియల్ నంబరు చూపుతున్న జేసీ నవీన్

ఉద్యోగులూ.. మీరే ప్రగతి వారధులు

బెజవాడలో సందడే సందడి

మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్‌యాదవ్‌లను గజమాలతో సత్కరిస్తున్న ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, టి.వి.ఫణి పేర్రాజు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, మహిళా విభాగం నేతలు

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: నాలుగో మహాసభలను పురస్కరించుకొని ఏపీ ఐకాస అమరావతి ఆధ్వర్యంలో గురువారం లెనిన్ సెంటర్ నుంచి ఏలూరురోడ్డు మీదగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు తరలిరావడంతో నగరం కోలాహలంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, బొప్పరాజు నాయకత్వంలో డిమాండ్లు సాధించుకుంటాం అంటూ దారి పొడవునా ఉద్యోగులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద జెండా ఆవిష్కరించి సభను ప్రారంభించారు. ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రివర్గ ఉప సంఘం సభ్యులకు ఐకాస నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రే నేరుగా ఉద్యోగ సంఘాల చర్చల్లో పాల్గొడంపై ఆనందం వ్యక్తం చేశారు.

హజ్ యాత్రికులకు ఏర్పాట్లు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా... వసతి, భద్రత తదితర ఏర్పాట్లు చేస్తామని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. హజ్ యాత్ర-2026 ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశాన్ని విజయవాడ లబ్బీపేటలోని పద్మశాలీయ కల్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. జిల్లాల వారీగా హజ్ సొసైటీలు తమ పరిధిలో యాత్రికులకు వ్యాక్సినేషన్, యాత్రలో పాటించాల్సిన అంశాల గురించి తెలియజేసేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని సూచించారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక చేయూత అందిస్తోందన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫరూక్‌షిబ్లీ మాట్లాడుతూ... చంద్రబాబులాంటి ముఖ్యమంత్రి ఉండడం ముస్లింలకు అదృష్టమన్నారు.

తుపాకీతో బెదిరించి..

కౌంటర్‌లో నగదు దోచి!

- ★ వేతనాలు ఇవ్వలేదు... ఉద్యోగం నుంచి తీసేశారని కక్షతో..
- ★ గ్యాస్ ఏజెన్సీలో ఉద్యోగినులను బెదిరించి రూ.లక్షతో పరారు

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - భవానీపురం: తమకు వేతన బకాయిలు ఇవ్వకుండా ఉద్యోగం నుంచి తొలగించడంతో... ఆగ్రహంతో గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి తుపాకీతో బెదిరించి.. కౌంటర్‌లో డబ్బు తీసుకెళ్లిన ఘటన విజయవాడలో చోటుచేసుకుంది. వైకాపా నేత మల్లాది విష్ణు సోదరుడి గ్యాస్ ఏజెన్సీలో బుధవారం రాత్రి జరిగిన ఘటన కలకలం సృష్టించింది. సీసీఫుటేజీ మేరకు.. అది అసలు తుపాకీ కాదనీ, బొమ్మ తుపాకీ అని పోలీసులు భావిస్తున్నారు.

కష్టమర్ల ఫిర్యాదుతో..: విద్యాధరపురంలో మల్లాది రాజేంద్రప్రసాద్ గ్యాస్ ఏజెన్సీ నడుపుతున్నారు. ఇందులో డెలివరీ బాయ్స్‌గా రాజస్థాన్ నుంచి వచ్చిన ఎనిమిది మందిని నిరుడు జూన్‌లో పనిలో పెట్టుకున్నారు. వసతి కల్పించారు. వీరికి తెలుగు రాకపోవడం, హిందీలోనే మాట్లాడటంతో కష్టమర్లు పలుమార్లు ఫిర్యాదు చేశారు. వీరిని మార్చి స్థానికులను పెట్టుకోమని సూచించారు. కష్టమర్ల ఒత్తిళ్లతో ఇటీవల వీరిని తొలగించగా.. ఆరుగురు రాజస్థాన్ వెళ్లిపోయారు. జోధ్‌పూర్‌వాసి భజరంగ్, బికనీర్‌వాసి దినేష్‌లే మిగిలారు.

విద్యాధరపురంలోని గ్యాస్ ఏజెన్సీ

పక్కా ప్రణాళికతో..: వీరికి యాజమాన్యం జీతాలివ్వలేదు. తమకు బకాయిలిస్తే.. మంగళగిరి వెళ్లి పని చేసుకుంటామన్నారు. బుధవారం రాత్రి 8.45 గంటలకు గ్యాస్ ఏజెన్సీకి భజరంగ్, దినేష్‌లు ధీరజ్‌తో వచ్చి.. యూనిఫామ్ అప్పగించారు. అప్పుడు ఇద్దరు ఉద్యోగినులు ఆరోజు కలెక్షన్లు లెక్కిస్తున్నారు. తమ జీతం గురించి వీరు ఉద్యోగినులతో గొడవపడ్డారు. యాజమాన్యానికి ఫిర్యాదు చేస్తామని ఉద్యోగినులు హెచ్చరించగా భజరంగ్ తుపాకీతో వారిని బెదిరించాడు.



ధీరజ్ భజరంగ్ దినేష్

ఒకరు బయటకెళ్లి షట్టర్ దించగా.. ఇద్దరు కౌంటర్‌లోని రూ.లక్ష, రెండు ఫోన్లతో ఉడాయించారు.

ద్విచక్ర వాహనంపై పరారు: గ్యాస్ ఏజెన్సీ బయట నిలిపిన ద్విచక్ర వాహనంపై ముగ్గురూ పరారయ్యారు. ఈవిషయాన్ని ఏజెన్సీ నిర్వాహకులు భవానీపురం పోలీసులకు చెప్పగా.. వారొచ్చి సీసీ కెమెరాలను పరిశీలించారు. క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించింది. ఏజెన్సీ వద్ద ఆధార్, పాన్‌కార్డుల్లో చిరునామాల మేరకు విచారణ ప్రారంభించారు. సితార సెంటర్ వైపు వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో నమోదైంది. వీరు రాజస్థాన్ వెళ్లి ఉండొచ్చని భావిస్తున్నారు. అర్ధరాత్రి బస్టాండు, రైల్వేస్టేషన్‌లో సీసీఫుటేజీ పరిశీలించినా జాడలేదు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేశారు. నిందితుల స్వస్థలాలకు ప్రత్యేక బృందాన్ని పంపిస్తున్నారు. వారు వాడింది అసలు తుపాకీ అయితే ఎక్కడి నుంచి తెచ్చారోనని ఆరా తీస్తున్నారు.

చెరకు.. కన్నీళ్లే చివరకు!

పెట్టుబడి పెరిగి తగ్గుతున్న సాగు ★ మూత పడుతున్న పరిశ్రమలు...

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

"జిల్లాలో చెరకు సాగు నానాటికీ తగ్గిపోతోంది. వేల మంది కార్మికులు జీవనోపాధి కోల్పోతున్నారు. గతంలో వరికి పోటీగా చెరకు సాగయ్యేది. ఇది దీర్ఘకాలిక పంట కావడం.. సాగువిధానాల్లో మార్పులు లేకపోవడం.. పెట్టుబడి భారం కావడంతో రైతులు ముందుకు రావట్లేదు. దీంతో పరిశ్రమలు మూతపడుతున్నాయి."

"సీజన్ ప్రారంభమైతే కార్మికులు, రైతులతో కర్మాగారాలు కిటకిటలాడేవి. ఇతర ప్రాంతాల నుంచీ కూలీలు వచ్చేవారు. చెరకు లోడ్లతో ఎడ్లబళ్లు, లారీలు, ట్రాక్టర్లు కర్మాగారాల వద్ద క్యూకట్టేవి. చల్లపల్లిలో లక్ష్మీపురం, ఉయ్యూరు, వీరవల్లిలో కలిపి మూడు చక్కెర కర్మాగారాలు జిల్లాలో ఉండగా రెండు మూత పడ్డాయి. ప్రస్తుతం ఉయ్యూరులోనే నడుస్తోంది. ఇలానే సాగితే చెరకు కనుమరుగయ్యే పరిస్థితి."

ఉయ్యూరు కర్మాగారంలో చక్కెర తయారీ

3 లక్షల టన్నులూ గగనమే... ఎనిమిదేళ్ల కిందట వరకు ఉయ్యూరు కర్మాగారంలో ఏటా 12 లక్షల టన్నుల చెరకు గానుగ ఆడేది. రికవరీ విధానాలు వచ్చాక ఫ్యాక్టరీలు.. రైతులకు గుదిబండగా మారింది. ఎకరా సాగుకు విత్తనం, కూలీలు, కోత, పంట తరలింపు కలిపి రూ.లక్షపైగా ఖర్చవుతోంది. ఈ ఏడాది టన్నుకు రూ.3,290 మద్దతు ధరగా కేంద్రం ప్రకటించింది. ఎరువులు, పురుగు మందులు, కూలీల రేట్లు పెరగడంతో చాలట్లేదని.. టన్నుకు కనీసం రూ.4 వేలైనా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

ఏడాది	సాగు (ఎకరాల్లో)
2022	11,500
2023	12,700
2024	11,492
2025	7,598

గిట్టుబాటు కావట్లేదు: వెంకటపతిరావు, రైతు

సాగు చేయడం కంటే చెరకు నరికేందుకు కూలీల ఖర్చులే ఎక్కువ. పెట్టుబడి పెరిగి గిట్టుబాటు కావట్లేదు. కేసీపీ అధికారులు స్పందించి చెరకు నరికే యంత్రాలు.. నూతన సాంకేతిక విధానంలో సాగు పద్ధతులు నేర్పితే అందరికీ ప్రయోజనం ఉంటుంది.

ప్రోత్సాహకాలు కల్పిస్తున్నాం

మద్దతు ధరకు అదనంగా టన్నుకు రూ.400 కేసీపీ అందిస్తోంది. సకాలంలో చెరకు నరికేలా కూలీలను సమకూరుస్తోంది. యాంత్రీకరణకు అనుకులంగా సాగు చేస్తే రైతులకు యంత్రాలనూ ఇస్తాం. ఈవిధానంలో టన్నుకు రూ.500 ఆదా చేస్తుంది. డిసెంబరు-ఫిబ్రవరి మధ్య చెరకు నాటే రైతులకు.. రూ. 50 వేల చొప్పున (రూ.10 వేలు ఆర్థిక సాయం, రూ.20 వేలు వడ్డీ లేని, రూ.20 వేలు స్వల్ప వడ్డీతో) రుణాలు ఇస్తున్నాం. 35 రోజుల చెరకు నార అందిస్తున్నాం. నిరుడు 85 లక్షల మొక్కలు ఇవ్వగా.. ఈసారి 1.50 కోట్ల మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. వీటితో దిగుబడి పెరుగుతోంది. ఈ ఏడాది కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల నుంచి 2,898 మంది రైతులు సంస్థతో ఒప్పందం చేసుకుంది.
- జి.వెంకటేశ్వర్లు, కేసీపీ షుగర్స్ డీజీఎం

22, 23 తేదీల్లో పీడీఎస్‌యూ జాతీయ మహాసభలు

విజయవాడ (గాంధీనగర్): ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జాతీయ ప్రథమ మహాసభలను ఈ నెల 22, 23 తేదీల్లో విజయవాడలో నిర్వహిస్తున్నట్లు జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో మహాసభల గోడపత్రికను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ మహాసభల్లో దేశంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యార్థుల హక్కులపై ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు. నాయకులు యు.గనిరాజు, విజయ్‌కన్నా, వెంకటరెడ్డి, ఎస్.కిరణ్‌కుమార్, సిద్ధు పాల్గొన్నారు.

'జగన్‌మోహన్‌రెడ్డి తీరు అత్యంత హేయం'

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరు అత్యంత హేయంగా ఉందంటూ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. మచిలీపట్నంలో గురువారం నిర్వహించిన అన్న క్యాంటీన్ సలహా మండలి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రితో పాటు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ పరామర్శ మాటున జగన్ చేసిన విమర్శలు, వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయన్నారు. చంద్రబాబుపై అంబటి ఉద్దేశ పూర్వకంగా చేసిన వ్యాఖ్యలు ప్రతి ఒక్కరూ గమనించినా... జగన్‌రెడ్డి మాత్రం రాంబాబు అన్న మాట్లాడిన దాంట్లో తప్పేముంది? అనడం చూస్తే ఆయన మానసిక స్థితిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. తాను అధికారంలో ఉండగా సాగిన అరాచకాలు, అక్రమాలు, దాడులు... మనోభావాలు దెబ్బతినడం, ప్రతిపక్షాల చేసిన వ్యాఖ్యలు తన అభిమానుల్లో బీపీ వచ్చేలా చేయడం వంటి కారణాలతో మరింత వత్తాసు పలుకుతూ వచ్చిన జగన్ ఇప్పుడు చట్టాలు, హక్కుల గురించి మాట్లాడుతూ ద్వంద వైఖరిని చాటుకోవడం సిగ్గుచేటన్నారు. పోలీస్ భద్రత లేకుండా ఒక్క అడుగు కూడా వేయలేని ఆయన వారినే అభ్యంతర భాషతో విమర్శిస్తుండడం గర్హనీయమన్నారు. అనంతరం కమిటీ ఛైర్మన్‌గా చిత్తజల్లు నాగరాము, సభ్యులు పూర్ణచంద్రరావు, పద్మజ, శ్రీనివాస నాంచారయ్య, సీతమ్మలతో ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న 199 క్యాంటీన్లకు అదనంగా మరో 63 క్యాంటీన్లు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబాప్రసాద్, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

జలవనరులకు జవసత్త్వాలు

- ✧ దెబ్బతిన్న గట్లకు శాశ్వత మరమ్మతులు
- ✧ 140 పనులకు రూ.37 కోట్లు మంజూరు

ఈనాడు, అమరావతి

బుడమేరు వరదలకు విజయవాడ అతలాకుతలమైంది. వరద తీవ్రతకు బుడమేరు గట్టు... చెరువులు, డ్రెయిన్ల గట్లు కోతకు గురై బలహీన పడ్డాయి. కూటమి ప్రభుత్వం ఇప్పటికే బుడమేరు గట్లు బలోపేతం చేయగా... చెరువులు, డ్రెయిన్ల గట్ల బలోపేతం, పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. ప్రస్తుతం ప్రక్రియ టెండర్ల దశకు చేరుకోగా ఏప్రిల్‌లోగా పనులు పూర్తి చేయాలని కసరత్తు చేస్తున్నారు.

మైలవరం పరిధిలో కోతకు గురైన డ్రెయిన్

★ బుడమేరు వరద తాకిడికి గన్నవరం, గుడివాడ, మైలవరం, పామర్రు, నూజివీడు నియోజకవర్గాల్లో గట్లు ఎక్కువగా బలహీనపడినట్లు అధికారులు గుర్తించారు. వీటి బలోపేతం.. మరీ ఎక్కువ దెబ్బతిన్న ప్రాంతాల్లో పునర్నిర్మిస్తారు. భారీగా కొట్టుకుపోయిన చెరువులకు తాత్కాలిక మరమ్మతులు చేయనున్నారు. ★ 110 చెరువు గట్ల పునర్నిర్మాణానికి రూ.27 కోట్లు మంజూరు చేశారు. 30 ప్రాంతాల్లో డ్రెయిన్ల గట్ల బలోపేతానికి రూ.10 కోట్లు కేటాయించారు. ★ వారంలో టెండర్లు పిలిచి ఫిబ్రవరిలో ప్రక్రియ పూర్తి చేసి మార్చిలో పనులు మొదలు పెట్టి ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలనేది జలవనరులశాఖ లక్ష్యం.

పాఠాలు నేర్వాలి.. ★ వరదలతో రూపు చెదిరిన బుడమేరు గట్ల బలోపేతానికి రూ.43 కోట్ల విలువైన 126 పనులు మంజూరు చేస్తే.. ఓ ప్రజాప్రతినిధి 20 శాతం కమీషన్ తీసుకుని వైకాపా నేతలకు సన్నిహితంగా ఉండే కడప గుత్తేదారులకు అప్పనంగా అప్పగించారు. వారు అరకొరగా పనులు చేసి సొమ్ము చేసుకున్నారు. ★ అత్యవసర పనుల పేరుతో ప్రభుత్వ అనుమతులు రాకుండానే పనులు చేయించేసి మరో పెద్ద తప్పు చేశారు. ★ ముందు పనులు చేసిన గుత్తేదారులకే పనులు అప్పగించేందుకు అధికారులపై ఒత్తిడి చేశారు. ★ ఇలాంటి వ్యవహారాలు పునరావృతమైతే పనుల్లో నాణ్యతకు నీళ్లొదిలినట్లే. ★ దీనిపై ఇరిగేషన్ ఎస్ఈ మోహనరావు మాట్లాడుతూ.. టెండర్లు, పనులు నిబంధనల ప్రకారం చేస్తామనీ, అతిక్రమణలకు తావుండదని తెలిపారు.

(c) eenadu

ప్రయోజలం లేని పనులు

తాగునీరు లేక విజయవాడ ఆటోనగర్ కార్మికుల అవస్థ

ఆటోనగర్, న్యూస్‌టుడే: తాగునీరు లేక ఆటో నగర్ కార్మికులు అవస్థ పడుతున్నారు. ఆటోనగర్‌లో చిన్న, మధ్య, భారీ పరిశ్రమలు సుమారు 2600 ఉన్నాయి. దాదాపు 80 వేల మంది కార్మికులు పనులు చేసుకుంటూ బతుకుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది... తాగునీటి కష్టాలు తీరుతాయని కార్మికులు ఆశపడ్డారు. కానీ ప్రభుత్వం వచ్చి సుమారు 19 నెలలు అవుతున్నా.. ఈ సమస్య పరిష్కారం కాలేదు.

నిరుపయోగంగా ట్యాంకు

సుమారు 12 ఏళ్ల కిందట..

★ ఆటోనగర్‌కు తాగు నీటి కోసం 12 ఏళ్ల కిందట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేశాయి. వీఎంసీకి చెందిన గంగిరెద్దుల దిబ్బ వాటర్ ప్లాంట్ నుంచి ఆటోనగర్‌కు పైప్ లైన్ వేశారు. అందుకు సుమారు రూ.3.2 కోట్లు ఖర్చు చేశారు. కొన్ని నెలలు నీరు సరఫరా అయింది. బిల్లుల చెల్లింపు విషయంలో వీఎంసీ, ఐలా మధ్య తేడా వచ్చి సరఫరా నిలిచిపోయింది. ★ వీఎంసీ తాగునీటితో సంబంధం లేకుండా బోరు నీటిని ట్యాంకుకు ఎక్కించి.. ఆటోనగర్‌కు సరఫరా చేయాలని 2022లో రూ.3.32 కోట్లు ఖర్చు చేసి 6 లక్షల లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంక్, ఆర్వో ప్లాంట్ నిర్మించారు. ★ 12 ఏళ్ల కిందట వేసిన పైప్ లైన్ల పరిస్థితిపై అంచనా లేకుండా ట్యాంకు నిర్మించారు. చాలా ప్రాంతాల్లో వాల్వులు కనిపించడం లేదు. ఆటో నగర్‌లో భూగర్భ జలాలు కలుషితమైనందున.. తాగకూడదని తేలడంతో మళ్లీ వీఎంసీ నుంచి తాగునీటి సరఫరాకు యత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు ట్యాంకును పరిశీలించారు. పటమట ప్రాంతంలోని వీఎంసీ పైప్‌లైన్ నుంచి ట్యాంకుకు పైపులైన్ ఏర్పాటుకు రూ.కోటి కేటాయిస్తామని చెప్పారు. ఏడు నెలలైనా ఆ దిశగా అడుగులు పడడం లేదు. ట్యాంక్ నిరుపయోగంగా మారింది.

'తూర్పు' ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. 'ఆటోనగర్ ట్యాంకుకు వీఎంసీ నీరు సరఫరా చేసేలా పైపులైన్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తారు.' అని తెలిపారు.

త్వరలో టెండర్లు

చీకటి జీవితంలో వెలుగుల విజయం

జూనియర్ అసిస్టెంట్‌గా అంధుడు నాగరాజు ఎంపిక

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ శివరామదుర్గాపురం(పాలేపేట)కి చెందిన నందం నాగరాజు అంధత్వాన్ని జయించి జీవితంలో విజయం సాధించాడు. గ్రూప్-2 ఫలితాలలో జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు ఎంపికయ్యాడు. అతడు చల్లపల్లిలోని ఎస్.ఆర్.వై.ఎస్. హైస్కూల్లో 1 నుంచి 9వ తరగతి వరకు చదివాడు. 2010లో హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. శస్త్ర చికిత్స చేసినప్పటికీ కంటిచూపు రాకపోయినా నిరాశలో కూరుకుపోలేదు. అంధుల వసతిగృహంలో చేరి బ్రెయిలీ లిపిలో 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యనభ్యసించాడు. అనంతరం దూరవిద్య ద్వారా ఎం.ఎ. హిస్టరీ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగం లక్ష్యంతో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాడు.

☛ ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించినందుకు 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నుంచి ప్రతిభ అవార్డును కూడా అందుకున్నాడు. కుటుంబాన్ని ఆదుకోవాలన్న బాధ్యతతో చదువును కొనసాగించిన నాగరాజు ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాడు. తల్లి వెంకటేశ్వరమ్మ పాఠశాలలో వంట ఏజెన్సీ కార్మికురాలు. తండ్రి మోహనరావు చల్లపల్లిలో ఒక హోటల్‌లో పనిచేస్తూ 2018లో విద్యుదాఘాతంతో మృతి చెందాడు.

☛ ఈ పరిస్థితులన్నింటినీ ఎదుర్కొంటూ కూడా వెనుకడుగు వేయని నాగరాజు 2022లో మొదటిసారిగా గ్రూప్-4 పరీక్ష రాశాడు. 2023లో గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడటంతో గట్టి ప్రణాళికతో చదువును కొనసాగించాడు. 2025 ఫిబ్రవరిలో పరీక్షలు హాజరై తాజాగా విడుదలైన ఫలితాలలో జూనియర్ అసిస్టెంట్ పోస్టు సాధించాడు.

☛ చూపు లేకపోయినా సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చునని నాగరాజు పేర్కొంటున్నాడు. గెజిటెడ్ అధికారి కావడమే తన లక్ష్యమన్నాడు.

తల్లితో నందం నాగరాజు

సేవాభావంతో సాగునీటి సంఘాల పనులు

జీఎస్టీ విధానం తొలగించాలని సీఎంకు ఆళ్ల వినతి

విజయవాడ (ఎన్టీఆర్ కలెక్టరేట్), న్యూస్‌టుడే: సాగునీటి సంఘాల పరిధిలో కాల్వల నిర్వహణ, మరమ్మతుల పనులు సేవాభావంతో చేస్తున్న క్రమంలో ప్రస్తుతం ఉన్న జీఎస్టీ విధానాన్ని తొలగించాలని సీఎం చంద్రబాబుకు వినతిపత్రం సమర్పించినట్లు ఏపీ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు తెలిపారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమక్షంలో దీనిపై సీఎంకు వివరించినట్లు పేర్కొన్నారు. అమరావతిలో నీరు-ప్రగతి-జలహారతి పేరిట గురువారం జరిగిన రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సమావేశంలో రాష్ట్ర ప్రతినిధిగా ఆళ్ల హాజరయ్యారు. అనంతరం విజయవాడలోని సాగు నీటి సంఘాల సమాఖ్య కార్యాలయంలో సాయంత్రం ఈ వివరాలు వెల్లడించారు.

సాగునీటి సంఘాల అధ్యక్షులు, డీసీ, పీసీ కమిటీల ఛైర్మన్లు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి వివరాలతో సీఎంకు వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. చిన్నతరహా నీటి పారుదల వ్యవస్థలో సాగునీటి చెరువులు ప్రస్తుతం పీఆర్ మత్స్యశాఖ సంఘాల పరిధిలో ఉన్నాయని, ఆర్థిక వనరులు దుర్వినియోగం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వీటి నిర్వహణ బాధ్యతలను సాగునీటి సంఘాలకు అప్పగించాలన్నారు. పంచాయతీ, డీఆర్‌డీ జిల్లా, మండల పరిషత్తులు, పంచాయతీ సమావేశాలకు సాగునీటి సంఘాల అధ్యక్షులు, ప్రాజెక్టు కమిటీల ఛైర్మన్, వైస్-ఛైర్మన్లను ప్రత్యేకంగా ఆహ్వానించేలా చూడాలన్నారు. ప్రోటోకాల్ అమలు చేయాలని కోరినట్లు చెప్పారు. ఎస్టిమేట్లు లేకపోవడంతో కాల్వలపై వచ్చే ఫిర్యాదులకు నిర్వహణ లోపించి ఇబ్బందిగా మారిందని, పొరుగు సేవల కింద వారిని నియమించేలా చూడాలన్నారు.

ఆళ్లను సత్కరించిన సీఎం

నాగార్జునసాగర్ ఎడమ కాలువ మూడో జోన్‌లో ఆయకట్టు సమగ్రంగా నీటి యాజమాన్యం నిర్వహించి 203ల ఎకరాల అదనపు పంటలకు సాగునీరు, 92 చెరువులకు తాగునీరు ఇచ్చి లబ్ధి చేకూర్చిన డీసీ వైస్-ఛైర్మన్, సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్లను, సీఎం చంద్రబాబు శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

బాలుడే.. కానీ ముదిరిపోయాడు!

15 ఏళ్లకే చోరీల బాట

మధురానగర్, న్యూస్‌టుడే: చిన్న వయసులోనే చదువు మానేసాడు. 15 ఏళ్లకే దొంగతనాలు ప్రారంభించాడు. తాళం విరిచి ద్విచక్ర వాహనాలు మాయం చేసేవాడు. తాళం వేసి ఉన్న ఇళ్లను ఎంపిక చేసుకుని బద్దలు కొట్టి చోరీలకు పాల్పడేవాడు. ఇలా వరుస నేరాలతో పోలీసులను పరుగులు పెట్టిస్తున్న చిట్టినగర్‌కు చెందిన ఒక బాలుడు ఎట్టకేలకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు దొరికిపోయాడు. ద్విచక్ర వాహనాలు, వెండి పూజా సామాగ్రి చోరీ కేసులో ఇతడిని అరెస్టు చేసి 3 ద్విచక్ర వాహనాలు, అరకిలో వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ చిట్టినగర్‌కు చెందిన బాలుడు చిన్నప్పుడే చదువు మానేసి దొంగతనాలకు అలవాటు పడ్డాడు. తాళం వేసి ఉన్న ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుంటాడు. వాటిని దొంగిలించి ఏదో ఒక ధరకు అమ్మేస్తాడు. గంజాయి, మద్యం తాగి జల్సాలు చేస్తాడు. డబ్బులు అయిపోగానే మళ్లీ నేరాలకు పాల్పడతాడు. గత ఏడాది హైదరాబాద్‌లో ఒక చరవాణిని లాక్కుని పారిపోయిన కేసులో అక్కడి పోలీసులు అరెస్టు చేసి జువైనల్ హోంకు తరలించారు. ఆ కేసులో ఏడాదిగా హోంలోనే ఉన్నాడు. గతేడాది డిసెంబరులో జైలు నుంచి విడుదలై విజయవాడకు చేరుకున్నాడు.

స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలతో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బి.వి.రామారావు, సిబ్బంది

నగరంలో 4 కేసులు.. సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2 ద్విచక్ర వాహనాల చోరీ కేసులు ఉన్నాయి. అజిత్ సింగ్‌నగర్‌లో ఈ నెలలో ఒక ద్విచక్రవాహనం, కేదారేశ్వరపేటలోని ఒక ఇంటి తాళం పగలకొట్టి వెండి పూజా సామాగ్రి చోరీ చేశాడు. దీనిపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రెండు చోరీ కేసుల్లో కీలకమైన ఆధారాలు లభించడంతో సీఐ వెంకటేశ్వర్లు, క్రైం ఎస్సై బి.వి.రామారావు నేతృత్వంలో ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో పామర్రులో ఉంటున్నాడని తెలుసుకుని అక్కడకు చేరుకున్నారు. అక్కడ అతడిని పట్టుకుని విజయవాడకు తరలించారు. ఇతని వద్ద నుంచి అజిత్‌సింగ్‌నగర్‌లో చోరీ చేసిన 2 ద్విచక్ర వాహనాలు, ఇబ్రహీంపట్నంలో చోరీ చేసిన 1 వాహనం, కేదారేశ్వరపేటలో చోరీ చేసిన వెండి పూజా సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు.

చూసుకోకుంటే కాలువలోకే..

రక్షణ గోడలు ధ్వంసమై ప్రమాదకరంగా వంతెన

విరిగిపోయి పడిపోతున్న రక్షణ దిమ్మెలు

కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం యలమర్రు నుంచి మద్రివాడ రహదారిలో కృష్ణా కాలువపై ఉన్న వంతెన గోడలు పూర్తిగా ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. పామర్రు వెళ్లేందుకు ఆయా గ్రామస్థులు ఈ రహదారిలో నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ఈ వంతెన దాటే సమయంలో మాత్రం అప్రమత్తంగా లేకుంటే కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు చాలావరకు దెబ్బతినటంతో ప్రయాణం కాస్తంత భయంగా సాగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. **- ఈనాడు, కృష్ణా**

'పేదల వైద్యుడు' మృతికి సంతాపం

తెన్నేరు (కంకిపాడు), న్యూస్‌టుడే: మండలంలోని తెన్నేరు, మారేడుమాక, మంతెన, కోమటిగుంట తదితర గ్రామాల్లో దాదాపు మూడున్నర దశాబ్దాలుగా పేదలకు నామమాత్రపు రుసుంతో వైద్య సేవలందించిన వేదాంతం రామకృష్ణమాచార్యులు (84) గురువారం మచిలీపట్నంలో మృతి చెందారు. ఆర్‌ఎంపీగా ప్రభుత్వ గుర్తింపు ప్రమాణపత్రంతో 'తెన్నేరు డాక్టర్' గా ఆయన పేరుగాంచారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు అందుబాటులో లేని కాలంలో అత్యవసర, రాత్రి సమయాల్లోనూ సైకిల్‌పై వెళ్లి వైద్య సేవలందించారని వారిని గ్రామస్థులు చెబుతున్నారు. ఆయన ప్రస్తుతం మచిలీపట్నంలో నివాసముంటున్నారు. తెన్నేరు నీటి సంఘాల (డీసీ) అధ్యక్షుడు యార్లగడ్డ రాజారావు, పీఏసీఎస్ ఛైర్మన్ ఉప్పలపాటి నాగేశ్వరరావు, స్థానిక ప్రతినిధులు నిమ్మగడ్డ నాగేశ్వరరావు, నాదెళ్ల భక్తవత్సలరావు, వేమూరి జయప్రసాద్ నివాళులర్పించారు. సేవలను గుర్తించిన గ్రామస్థులు సన్మానించారు.

రామకృష్ణమాచార్యులు (పాత చిత్రం)

పది పరీక్షలకు తత్కాల్ ఫీజు గడువు ఫిబ్రవరి 12

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ఎస్ఎస్‌సీ, ఓఎస్ఎస్‌సీ, ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలకు తత్కాల్ పద్ధతిలో ఫీజు చెల్లించేందుకు ఫిబ్రవరి 12వ తేదీ తుది గడువు అని జిల్లా విద్యాశాఖాధికారి యూవీ.సుబ్బారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తత్కాల్ ఫీజు రూ.1000ను సంబంధిత హెడ్ మాస్టర్లకు ఈ నెల 6 నుంచి 12 వరకు చెల్లించవచ్చని చెప్పారు. నామినల్ రోల్స్‌ను ఆన్‌లైన్‌లో సమర్పించేందుకు ఈ నెల 6 నుంచి 12 వరకు అవకాశం కల్పించినట్లు వివరించారు. తత్కాల్ ఫీజు చెల్లింపు గడువును ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించమని స్పష్టం చేశారు. మార్చి- 2026 ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలకు నమోదు చేసిన విద్యార్థులకే 2026 అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు అర్హత ఉంటుందని వెల్లడించారు.

రాష్ట్రాన్ని క్వాంటమ్ ఆవిష్కరణల కేంద్రంగా నిలపాలి

పోస్టరు ఆవిష్కరిస్తున్న హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ అనిల్‌కుమార్, కళాశాల ప్రిన్సిపల్ తదితరులు

పెనమలూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో శుక్ర, శనివారాల్లో నిర్వహించనున్న అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ పోస్టరును గురువారం గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ.అనిల్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని క్వాంటమ్ ఆవిష్కరణల కేంద్రంగా నిలపడమే లక్ష్యం పనిచేస్తున్నట్లు వివరించారు. శుక్రవారం ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరు రాష్ట్రాలలోని పలు కళాశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రాజెక్టులు సమర్పిస్తారన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీసీహెచ్ఈ ఛైర్మన్ కె.మధుమూర్తి, ఐబీఎం సంస్థ పూర్వ హెడ్ ఎల్.వెంకట సుబ్రమణ్యం, సీవీ శ్రీధర్, జైపూర్ ఈసీఐటీ అకాడమీ ప్రతినిధి పిల్లి ఇమ్మాన్యుయేల్ తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు ఈనెల 7న అమరావతిలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కడియాల రవి, డైరెక్టర్ రవిప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ

యార్లగడ్డ(చల్లపల్లి), న్యూస్‌టుడే: యార్లగడ్డలో పూలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై మూడురోజుల శిక్షణ గురువారంతో ముగిసింది. ఘంటశాల కేవీకే సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి మాట్లాడుతూ శిక్షణార్థులు ఉత్పత్తులను సొంతంగా తయారు చేసుకుని విక్రయించడం ద్వారా స్వయం ఉపాధి పొందాలని చెప్పారు

పూలతో తయారు చేసిన ఉత్పత్తులు

ముస్లింల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

ఈద్గా శంకుస్థాపనలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్ తదితరులు

తాడిగడప, కానూరు, న్యూస్‌టుడే : ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. తాడిగడపలో ఈద్గాకు ప్రభుత్వం కేటాయించిన 2 ఎకరాల స్థలంలో గోడ నిర్మాణానికి గురువారం పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. 2024 ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఈద్గాలు ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, స్థలం నిధులు కేటాయించారన్నారు. రంజాన్ నాటికి రూ.33 లక్షలతో ఈద్గా గోడ నిర్మాణం పూర్తి చేసి, పండగ రోజున ప్రత్యేక ప్రార్థనలు చేసుకునేలా చేస్తామన్నారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ.. ముస్లిం అభ్యున్నతికి తొలి అడుగు వేశామన్నారు. రంజాన్ నాటికి ముఖ్యమంత్రితో సహా, మైనారిటీ నాయకులు ఇక్కడికి తీసుకు రావడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు వెలగపూడి శంకర బాబు, అనుమోలు ప్రభాకరరావు, సాగి కృష్ణంరాజు, నర్రా చంటి, రామ్ కుమార్, మున్వర్ బేగ్, రఫీ, కటికల క్రిష్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెనెకాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 150, 159, 170 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

ప్రతి కళాశాల.. ఓ ప్రయోగశాల కావాలి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రతి కళాశాల.. ఒక ప్రయోగశాల కావాలని, తరగతి గదులు అందుకు వేదికలవ్వాలని, అన్ని కళాశాలల్లో ఆధునిక సాంకేతికతపై ప్రయోగాలు జరగాలని ప్రముఖ శాస్త్రవేత్త, ఐజీసీఏఆర్(ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ అటమిక్ రీసెర్చ్) మాజీ డైరెక్టర్ డా.బి.వెంకట్రామన్ తెలిపారు. ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌కు చెందిన ఏఎస్‌టీసీ(అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'యంగ్ సైంటిస్ట్ కాంక్లేవ్'ను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే ప్రయోగాలు చేసి దేశాభివృద్ధికి తోడ్పడాలని కళాశాల ఛైర్మన్ డా.రావి వెంకటరావు పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే ఎన్నో విప్లవాత్మక పరిశోధనలతో భారతదేశాన్ని అగ్రస్థాయిలో నిలపడానికి ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థి ముందుకు రావాలని, డా.ఏపీజే అబ్దుల్ కలామ్ కలల సాకారానికి అందరూ కృషి చేయాలని డీఆర్‌డీవో శాస్త్రవేత్త డా.ఎన్ కిశోర్‌నాథ్ తెలిపారు. వినూత్నమైన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల మేధా శక్తిని పెంపొందించే విధంగా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని మరో శాస్త్రవేత్త ఐ.వి.మురళీకృష్ణ తెలిపారు. అకడమిక్స్‌లో కూడా ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఒక భాగం చేసి విద్యార్థులను భవిష్యత్తు తరాలకు తయారు చేయడానికి ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కృషి చేస్తుందని ఏపీఎస్‌సీహెచ్ఈ వైస్ ఛైర్మన్ డా.విజయభాస్కర్ తెలిపారు.

విద్యార్థులు రూపొందించిన పోస్టర్ ప్రజంటేషన్‌ను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త డా.వెంకట్రామన్, ఇతర అతిథులు

ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన విద్యార్థులు

రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు ఓరల్, పోస్టర్ ప్రజెంటేషన్, హ్యాకథాన్లలో ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. గజియాబాద్‌కు చెందిన ట్రస్ట్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఆర్ఐ సంయుక్తంగా రాకెట్ తయారీ, లాంచింగ్‌పై కోర్ ఇంజినీరింగ్ విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించి, రాకెట్‌ను లాంఛనంగా ప్రయోగించారు. ఈ కార్యక్రమాన్ని 6వేల మంది విద్యార్థులు వీక్షించారు.

జోగి సోదరుల బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

నకిలీ మద్యం కేసులో నిందితులకు రిమాండ్ పొడిగింపు

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో జోగి సోదరుల బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ... నోటీసుల నిమిత్తం శుక్రవారానికి వాయిదా పడింది. సిట్ అధికారులు దాఖలు చేసిన ఈ పిటిషన్ గురువారం విజయవాడలోని ఎనిమిదో ఏడీజే కోర్టులో విచారణకు వచ్చింది. ప్రతివాదులకు నోటీసులు నిమిత్తం న్యాయాధికారి వాయిదా వేశారు.

☛ ఈ కేసులో నిందితుల రిమాండ్ గురువారంతో ముగియనుండడంతో.. వారిని విజయవాడలోని ఎక్సైజ్ కోర్టులో న్యాయాధికారి లెనిన్‌బాబు ఎదుట హాజరుపర్చారు. నిందితులు జనేష్, శిబు, ప్రసాద్, రమేష్, అల్లాబక్షలు హాజరయ్యారు. మిగిలిన వారు మదనపల్లి, నెల్లూరు జైళ్ల నుంచి వీసీ ద్వారా కోర్టులో హాజరుపరిచారు. బెయిల్‌పై విడుదలైన వారు కూడా హాజరయ్యారు. జోగి రమేష్, జోగి రాము కోర్టుకు రాలేదు. వీరి తరపున న్యాయవాది గైర్హాజరు పిటిషన్ దాఖలు చేశారు. నిందితులకు ఈనెల 19 వరకు న్యాయాధికారి రిమాండ్ పొడిగించారు.

☛ మధ్యంతర బెయిల్‌పై ఉన్న సుదర్శన్.. గడువు పూర్తి కావడంతో గురువారం ఎక్సైజ్ కోర్టులో లొంగిపోయాడు. నిందితుడిని పోలీసులు నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు.

తహసీల్దార్ కార్యాలయంలో డీఆర్వో తనిఖీ

కోడూరు, న్యూస్‌టుడే: కోడూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు తనిఖీలు నిర్వహించారు. కార్యాలయ నిర్వహణ, రికార్డుల సంరక్షణ, పరిపాలనా పరమైన అంశాలపై క్షుణ్ణంగా ఆరా తీశారు. తహసీల్దార్ జె.సౌజన్య కిరణ్మయి ఆయనకు కార్యాలయ పనితీరు, ప్రజలకు అందించే సేవల విధానాన్ని గురించి వివరించారు. కార్యాలయ, రికార్డుల నిర్వహణ బాగుందని, ప్రజలకు అందించే సేవలను మరింత మెరుగుపర్చాలని సూచించారు.

రికార్డులు పరిశీలిస్తున్న డీఆర్వో చంద్రశేఖరరావు

టాటా వ్యాన్ ఢీ - వ్యక్తి మృతి

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: టాటా వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన తోట్లవల్లూరు గ్రామ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తోట్లవల్లూరుకి చెందిన యర్రగుంట ప్రసాద్(59), భార్య మరియమ్మ చిన్నపాటి వ్యాపారం చేస్తూ జీవిస్తున్నారు. ప్రసాద్ ద్విచక్ర వాహనంపై చిన ఓగిరాల వైపు వస్తున్నాడు. టాటా వ్యాన్ తోట్లవల్లూరు నుంచి ఉయ్యూరు వెళుతుంది. తోట్లవల్లూరు వెళ్లడానికి బందరు కాలువ వంతెన వైపు తిరుగుతుండగా, వంతెనపై నుంచి కింద వస్తున్న టాటా వ్యాన్ ఢీకొట్టింది. ప్రసాద్‌కు నేల దెబ్బ బలంగా తగలడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.

ఎమ్మెల్యే మనుషులం.. టెండర్ వేయనివ్వం

తనను అడ్డుకున్నారని కృష్ణా జిల్లా మహిళ ఆరోపణ

నరసరావుపేట సెంట్రల్, నరసరావుపేట టౌన్, న్యూస్‌టుడే: నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో టెండర్ల విషయంలో గురువారం వాగ్వాదం జరిగింది. తాము జిల్లాలో ఓ ఎమ్మెల్యే మనుషులమని, టెండర్లు వేయనివ్వం అంటూ తనను బెదిరించి కొందరు అడ్డుకున్నారని ఓ మహిళ ఆరోపించారు. వివరాల్లోకి వెళితే.. మాచర్ల, సత్తెనపల్లి, పెదకూరపాడు, అమరావతి బస్టాండ్లలో మరుగుదొడ్ల నిర్వహణ, శానిటేషన్ పనుల కోసం టెండర్లు పిలిచారు. టెండరు అనంతరం లాటరీ ప్రక్రియను గురువారం నరసరావుపేట బస్టాండ్‌లో నిర్వహించారు. దీనిలో పాల్గొనేందుకు కృష్ణాజిల్లా ఉయ్యూరుకు చెందిన గూడూరు బాలాత్రిపురసుందరి వచ్చారు. అయితే తనను కొందరు ఎమ్మెల్యే మనుషులమని చెప్పి అడ్డుకున్నారని, సమయం అయిపోయే వరకు లోపలకు రానివ్వకుండా బయటే ఉంచేశారని, తన బ్యాగు కూడా లాగేసుకున్నారని ఆమె విలేకరుల ఎదుట వాపోయారు. టెండరు, లాటరీ ప్రక్రియ పూర్తయ్యే వరకు తనను భయభ్రాంతులకు గురిచేసి బెదిరింపులకు పాల్పడ్డారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషయమై ప్రజా రవాణా అధికారి అజితకుమారిని సంప్రదించగా టెండరు దాఖలుకు ఇచ్చిన గడువు వరకు ఆమె కనిపించలేదని, సమయం దాటిన తర్వాత వచ్చి తమతో వాగ్వాదానికి దిగారని సమాధానమిచ్చారు.

నవీన్‌కృష్ణకు ముగిసిన మధ్యంతర బెయిల్ గడువు

ఈనాడు - అమరావతి: మద్యం కుంభకోణం కేసులో మధ్యంతర బెయిల్‌పై ఉన్న నవీన్ కృష్ణ గడువు గురువారంతో ముగిసింది. దీంతో నిందితుడు విజయవాడలోని ఏసీబీ కోర్టులో లొంగిపోయాడు. అతడిని పోలీసులు గుంటూరులోని జిల్లా జైలుకు తరలించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతరప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించిఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆8142292071

REAL ESTATE

రామిశెట్టి ప్రాపర్టీస్ నేషనల్ హైవే ఫేసింగ్ గేటెడ్ కమ్యూనిటీ CRDA అప్రూవ్డ్ లేఅవుట్స్‌తో పరిటాల, కంచికచర్ల, పామర్రు ఏరియాలలో ఓపెన్ ప్లాట్లు కలవు ✆ 99481 10645

PLOT FOR SALE

ప్రైడ్ ప్రాజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16 య|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుంచి పురుషోత్తపట్నం 100అ|| రోడ్ ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్‌లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్ గ|| 21,500/- Hyma Prasad ✆ 99596 45468

JOBS

Wanted: Telecallers for Reputed Overseas Educational Consultancy in Vijayawada. Experience Preferred. ✆ +91 90103 63377.

Rajesh TV (RTV) ఛానల్‌లో స్క్రిప్ట్ రాయగలిగి, తెలుగు అనర్గళంగా మాట్లాడగలిగి, ఇంటర్వ్యూస్ చేయగలిగిన M/F యాంకర్స్ జర్నలిస్టులు కావలెను. అనుభవాన్నిబట్టి జీతం ✆ 95530 26437

Wanted Female Telecallers. Freshers / Exp. Qul: Inter / any Graduate. Sal: 10K to 18K, Timing: 9.30 to 6.30 ✆ 99080 98305.

Wanted Accountant & Receptionist for Zoya Labs (Homoeo Div) Moghalraj puram VJA. Send Resume to zoyalabs@gmail.com or ✆98495 83667.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:17K ✆ 96406 48899, 98489 99183.

హాస్పిటల్ మెడికల్ షాపులో పనిచేయుటకు 10th\ ఇంటర్ పాస్/ ఫెయిల్, అనుభవం ఉన్నా, లేని స్త్రీ అభ్యర్థులు కావలెను. సంప్ర: ✆ 93973 41745.

WANTED
WANTED MARKETING PROFESSIONALS TO WORK AS BUSINESS ASSOCIATE TO A FINTECH SOFTWARE COMPANY IN **VIJAYAWADA, GUNTUR, HYDERABAD.**
QUA: MBA FRESHERS FROM 2025, 2026 BATCH WITH STRONG COMMUNICATION & PRESENTATION SKILLS
CONTACT: **SINDHU HR-EXECUTIIVE**
7416240240
EMAIL : jaysoftechltd@gmail.com

Opportunity. 100% జెన్యూన్. న్యూగా స్టార్ట్ చేయబడిన ఇండియన్ కంపెనీలో P/F టైమ్ చేస్తూ వీక్లీ 5K to 10K. Q:ఇంటర్, డిగ్రీ. ✆63025 23677

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పాల సొసైటీ నిబంధనలపై అవగాహన తప్పనిసరి

చిట్టినగర్, న్యూస్‌టుడే: విజయ డెయిరీ పాల సొసైటీ అధ్యక్షుల సొసైటీ నిబంధనలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు సూచించారు. పాల ఫ్యాక్టరీ ఆవరణలోని 'వి' కన్వెన్షన్‌లో సొసైటీ (బైలా) నిబంధనలపై గన్నవరం క్లస్టర్ పరిధిలోని పాల సొసైటీ అధ్యక్షులకు అవగాహనా సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం పాలకవర్గం బాధ్యతలు, పాల సంఘాల ఆడిట్ నిర్వహణ, సొసైటీ ఎన్నికల నిర్వహణ, వార్షిక సర్వసభ్య సమావేశాలు నిర్వహించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతిలో పశుపోషణ చేపట్టడం వల్ల ఖర్చులు తగ్గుతాయని చెప్పారు. జ్యూరీ, హెడ్జ్ లూసర్న్, సూపర్ నేపియర్ వంటి పశుగ్రాసాలు పచ్చిమేతగా వినియోగించడం వల్ల పాల ఉత్పత్తి పెరగడంతో పాటుగా పశువుల పునరుత్పత్తి సామర్థ్యం కూడా మెరుగు పడుతుందని అన్నారు. ఇటీవల ప్రారంభించిన రెజీ వెట్‌కేర్ యాప్ ద్వారా పశువుల ఆరోగ్యంపై పూర్తిస్థాయి నిఘా, చూడు నిలవని గేదెలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సకాలంలో చూడు కట్టించే విధానం, పశు ఆరోగ్య పరిరక్షణ కోసం కృష్ణా మిల్క్ యూనియన్ తీసుకుంటున్న చర్యలపై సంఘ అధ్యక్షులకు వివరించారు. సదస్సులో విజయ డెయిరీ ఎం.డి. కొల్లి ఈశ్వరబాబు, గన్నవరం క్లస్టర్ సమితి బోర్డు, ట్రస్టు బోర్డు డైరెక్టర్స్, ఫీడ్ కమిటీ సభ్యులు, సంఘ అధ్యక్షులు, అధికారులు పాల్గొన్నట్లు వివరించారు.

మాట్లాడుతున్న ఆంజనేయులు

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

ప్రకటన

నా క్లయింటు, కుమారి మేడసాని స్ఫూర్తి, తండ్రి కృష్ణ ప్రసాద్, విజయవాడ వాస్తవ్యుల నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియచేయునది ఏమనగా..
ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్తి నా క్లయింటు యొక్క స్వార్జితపు ఆస్తియైయున్నది. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని, నా క్లయింటు కుమారి మేడసాని స్ఫూర్తి ది.28-09-2018న క్రయ దస్తావేజు నెం.8747/2018 సబ్ రిజిస్ట్రీ, పటమట, విజయవాడగా శ్రీమతి మాదల చంద్రికారాణి, భర్త అప్పారావు గారి నుండి క్రయ ప్రతిఫలం చెల్లించి క్రయం పొందిన దరిమిలా, సర్వ స్వాధీన హక్కు భుక్తములతో ఎటువంటి తనఖాలు గాని, కోర్టు గ్రంధములు గాని, మనోవర్తి దావాలు గాని లేని నిర్వివాదపు ఆస్తిగా అనుభవించుచున్నారు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఫొటోస్టాట్లుగాగల మేడసాని రామచంద్రరావు మరియు వారి వివాహిత కుమార్తె అయిన శ్రీమతి నాదెళ్ళ ఉషారాణి, భర్త రామారావు గార్ల మరణ, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రములు నా క్లయింటు వద్ద గైరుపీలు అయినవని తెలియచేసినారు. నా క్లయింటు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్తిని తనఖా చేసి బ్యాంకు వారి వద్దనుండి ఋణము పొందు ఆలోచనలోయున్నారు. సదరు విషయమై ఎవరికైనను, ఏవిధమైన అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లెయిమ్‌లు గానీ, మరియే యితర మనోవర్తి దావాలు, హక్కులు గానీ ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి ఏడు రోజులలో లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో ఈ దిగువ చిరునామాకు రిజిష్టరీ పోస్టు తిరుగు రసీదు ద్వారా తెలియచేయవలసినదిగా కోరడమైనది. సదరు గడువు తేదీ లోగా చట్టప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లెయిమ్‌లు గానీ రానియెడల నా క్లయింటు షెడ్యూలు దాఖలా ఆస్తిని హామీగా చూపుచూ ఏదైన పబ్లిక్ బ్యాంకు నుండి ఋణము పొందగలరు. తదుపరి వచ్చు క్లెయిమ్‌లు నా క్లయింటును గానీ సదరు ఆస్తిని గానీ ఏ విధంగాను బైండు చేయజాలవు.
షెడ్యూలు: కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనమలూరు మండలం, తాడిగడప మునిసిపాలిటి ఏరియాలో చేరినటువంటి తాడిగడప గ్రామ ఆర్.ఎస్.నెం. 122/17విరు దాఖలా చ॥గ॥ 213.44లు లేక చ॥మీ॥ 178.45ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** అ.33లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** నాదెళ్ళ అశోక్ కుమార్ గారి ఆస్తి, **పడమర:** రీ.సర్వే నెం.122/19రు దాఖలా స్థలము, **ఉత్తరం:** మేడసాని చక్కమాంబ గారి ఆస్తి. ఈ నాలుగు హద్దుల మధ్య చ॥గ॥ 213.44లు లేక చ॥మీ॥ 178.45ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము మరియు అందలి రివాజుగాగల హక్కులతో సహాయున్నూ.
K.VENKATARAMULU, S.VIJAYA LAKSHMI
Advocates, Door No. 11-267/10, Beeruvala Street, Polakampadu Village, Tadepalli Mandal, Guntur District-522 501. Cell No. 63025 04564.
విజయవాడ, తేదీ. 05-02-2026.

(c) eenadu

మచిలీపట్నం
•మచిలీపట్నం •పెడన

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన: ★ నగరంలోని రాజా గారి సెంటర్ ప్రాంతంలో ప్రధాన రహదారి మధ్యలో ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వారు స్పందించి గుంతలను పూడ్చారు.
★ నగరంలోని బ్రహ్మపురంలో రోడ్డు పక్కన వేసిన చెత్తను తొలగించక పోవడంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ఆ ప్రాంత వాసులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా అధికారులకు తెలిపారు. వారు పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి చెత్తను తీయించారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

ప్రభుత్వ బడులు.. ప్రమాణాలకు నిలయాలు

పెడన, న్యూస్‌టుడే : విద్యా ప్రమాణాలను కచ్చితంగా పాటించడంలో ప్రభుత్వ పాఠశాలలు అగ్రస్థానంలో నిలుస్తాయని ఎంఈవో సలోమి అన్నారు. ఉపాధ్యాయ యూనియన్ యూటీఎఫ్ చేపట్టిన 'ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం.. మన ఊరి బడిని కాపాడుకుందాం' ప్రచార పోస్టర్లను గురువారం స్థానిక మండల విద్యా శాఖ కార్యాలయంలో ఆమె ప్రారంభించారు. ఉపాధ్యాయులు ఈ తరహా కార్యక్రమాలను స్వచ్ఛందంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

మార్చి 2 నుంచి ఓపెన్ ఇంటర్ పరీక్షలు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : జిల్లాలో ఏపీ సార్వత్రిక విద్యా పీఠం ఇంటర్ పరీక్షలు మార్చి 2 నుంచి 13 వరకు జరుగుతాయని జిల్లా ఓపెన్ స్కూల్ సమన్వయకర్త విజయ కుమార తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని చెప్పారు. మార్చి 16 నుంచి 28 వరకు ఓపెన్ పది పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. ఇవి ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతాయని వివరించారు.

సినిమాలు

రేవతి : ఓంశాంతి శాంతి శాంతి, మినీరేవతి : ఒక గనగా ఒక రాజు, సిరి కృష్ణ : మన శంకరవర ప్రసాద్, సిరివెంకట్ : చిరంజీవం
- న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

ఖాళీ స్థలాలు.. ప్రజలకు అవస్థలు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

నగరంలో ఆయా ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల వల్ల తలెత్తే ఇబ్బందులపై ప్రజల నుంచి అధికారులకు ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. అధికారులు స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నా స్పందించడం లేదు. దీంతో చాలా చోట్ల ఖాళీ స్థలాల్లో.. మురుగు తటాకాలు, పొదలు వ్యాపించి చిట్టడవుల్లా తయారయ్యాయి. ఇలా ఏళ్ల తరబడి స్థానికులు అవస్థలు పడుతూనే ఉన్నారు. కనీసం స్థలాలకు సంబంధించిన పన్నులు కూడా చెల్లించకపోవడంతో ఏటా బకాయిలు పెరిగిపోతున్నాయి.

కొబ్బరి తోటలో ఇళ్ల మధ్యన మురుగు తటాకం

ఆందోళన చెందుతూ..

స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టక పోవడంతో కొన్నిచోట్ల పొదలతో నిండిపోతుంటే అనేక చోట్ల మురుగు తటాకాలుగా మారాయి. వాటి నుంచి వచ్చే దుర్వాసన, దోమలతో కొన్నేళ్లుగా ప్రజలు అవస్థలు పడుతున్నారు. నగరంలోని 50 డివిజన్ల పరిధిలో అనేక చోట్ల ఖాళీ స్థలాలున్నాయి. ఈడేపల్లి, పరాసుపేట, భాస్కరపురం, ఆర్టీసీ కాలనీ, గొడుగుపేట, రాజుపేట, మాచవరం, వలందపాలెం, హౌసింగ్ బోర్డు కాలనీ, టెంపుల్ కాలనీ, సుందరయ్య నగర్, కొబ్బరి తోటల్లో సమస్య అధికంగా ఉంది. విశ్వబ్రాహ్మణ కాలనీ, లక్ష్మణరావుపురం, సీఎస్‌రావు నగర్ తదితర ప్రాంతాల్లోని ఎక్కువ శాతం స్థలాల్లో మురుగు చేరి తటాకాలుగా మారాయి. మరికొన్ని చోట్ల పిచ్చిమొక్కలు మొలచాయి.

నగరంలోని డివిజన్లు	- 50
మొత్తం జనాభా	- 2 లక్షలు
ఖాళీ స్థలాలు ఎన్ని	- 3,333
రావాల్సిన పాత బకాయిలు	- రూ.4.93 (కోట్లలో)
ప్రస్తుత ఆర్థిక ఏడాది బకాయిలు	- రూ. 2.55
ఇప్పటి వరకు వసూలైంది	- రూ.1.33

పన్నులూ చెల్లించరూ..

వివిధ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల నుంచి కూడా పన్నులు వసూలు చేయడం అధికారుల బాధ్యత. క్షేత్ర స్థాయి సిబ్బందిపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వీటిని వాళ్లు పట్టించుకోవడం మానేశారు. దీంతో బకాయిలు పేరుకుపోతున్నాయి. కేవలం ఖాళీ స్థలాల నుంచి రావాల్సిన బకాయిలే రూ.5 కోట్ల వరకు ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అయినా అధికారులు వారిపై ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని నగరవాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

★ దీనిపై నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారి **సమ్మెట వెంకటేష్** మాట్లాడుతూ.. యజమానులందరికీ నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు. దీనిపై వారు స్పందించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వంద శాతం ఫలితాలకు ప్రత్యేక కార్యాచరణ

డీఈవో వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంఈవో, విద్యార్థులు

పెడన, న్యూస్‌టుడే : పదో తరగతిలో వంద శాతం ఫలితాలను సాధించాలన్న లక్ష్యంగా విద్యా శాఖ చర్యలు చేపట్టిందని ఎంఈవో- 2 వైవీ హరినాథ్ చెప్పారు. స్థానిక బల్ల మోహనరావు, హైమావతి హైస్కూల్లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎంఈవో అనంతరం విలేకరులతో మాట్లాడారు. పదిలో ఏడు సబ్జెక్టుల్లో ఎప్పటికప్పుడు విద్యార్థులకు మెలకువలు నేర్పిస్తున్నామన్నారు. మార్చి 16 నుంచి ప్రారంభం కానున్న పరీక్షల్లో ప్రభుత్వ హైస్కూల్స్ మెరుగైన ఫలితాలను సాధిస్తామని చెప్పారు.
పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని పలు పాఠశాలలను ఎంఈవో- 2 వైవీ హరినాథ్ గురువారం పరిశీలించారు. పెదనందమూరు, జింజేరు ప్రాథమిక పాఠశాలల్లో జీ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని చూశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను అంచనా వేశారు. పట్లవ బీజీ జడ్పీ, కౌతవరం జడ్పీ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల ప్రగతి గురించి ఆరా తీశారు. అభ్యసన ప్రదాతాసాయాలు లంక ఇందిరా, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులతో మాట్లాడి తగు సూచనలు చేశారు.

సీఎం సదస్సుకు నీటి సంఘాల ప్రతినిధులు

మచిలీపట్నం : అమరావతి వెళ్లే బస్సు వద్ద జెండా ఊపుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

బంటుమిల్లిలో పెడన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్..

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : అమరావతి పరేడ్ గ్రౌండ్‌లో సీఎం చంద్రబాబు నిర్వహించిన సదస్సుకు వెళ్తున్న సాగు నీటి సంఘాల ప్రతినిధుల బస్సుకు మంత్రి కొల్లు రవీంద్ర గురువారం పచ్చజెండా ఊపారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.
బంటుమిల్లి, న్యూస్‌టుడే : బంటుమిల్లిలో డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పాల్గొని జెండా ఊపి బస్సును ప్రారంభించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.
కృత్తివెన్ను, న్యూస్‌టుడే : కృత్తివెన్ను మండలం నుంచి బయలుదేరిన బస్సును ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. నీటి సంఘాల అధ్యక్షులు, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నందున వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య సూచించారు. గురువారం నగరంలోని ఈడేపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని ఆయన సందర్శించారు. వృద్ధులతో మాట్లాడి ఆశ్రమంలోని వసతులపై ఆరా తీయడంతో పాటు వారికి అందిస్తున్న భోజనాన్ని వడ్డించారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాయితీలు అందక పోయినా సంస్థ దృష్టికి తీసుకురావచ్చని వివరించారు. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయవాది చీలి ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

భోజనం వడ్డిస్తున్న న్యాయమూర్తి కృష్ణయ్య

ఎన్‌సీసీతో క్రమశిక్షణ అలవాటు

గూడూరు, న్యూస్‌టుడే : ఎన్‌సీసీ విద్యార్థుల్లో క్రమశిక్షణకు దోహదపడుతుందని ఎంఈవో పి.సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ఎన్‌సీసీ అధికారులు లక్ష్మణ్ పాటిల్, సీహెచ్ఎంఎస్ శంకర్ పాల్గొని మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, బ్యాటిల్ క్రాఫ్ట్ తదితర విభాగాల్లో పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం గొరిపర్తి విజయ కుమారి, వ్యాయామ ఉపాధ్యాయులు మత్తి అరుణ, చిలుకోటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థులతో ఎంఈవో, ఎన్‌సీసీ అధికారులు, ఉపాధ్యాయులు

పెడన నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని గరిశపూడి పంచాయతీ దోమలగొంది గ్రామంలో నూతన విద్యుత్తు ఉపకేంద్ర నిర్మాణానికి కాగిత భూమిపూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఆక్వా రైతులు, గృహ వినియోగదారులకు నిరంతరం విద్యుత్తును సరఫరా చేయాలని దీన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు, సర్పంచి నాగిడి నాగార్జున, డీసీ ఛైర్మన్ నెక్కంటి విజయభాస్కరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉపకేంద్ర నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కాగిత

పెడన, న్యూస్‌టుడే : తీర ప్రాంతంలో విస్తరించిన పెడన నియోజకవర్గంలో విద్యుత్తు రంగం అనూహ్యంగా ప్రగతి సాధిస్తోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక 2వ వార్డులో ఏర్పాటు చేసిన 63 కేవీ విద్యుత్తు నియంత్రికను ఆయన గురువారం ప్రారంభించారు. విద్యుత్తు శాఖ ఏఈ కొండలరావు, తెదేపా రాష్ట్ర నేత వేణుగోపాలరావు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీగణపతి హోమం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : నగరంలోని బ్రహ్మపురం సాయిగణేష్ ఆలయంలో లక్ష్మీగణపతి హోమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో పలువురు దంపతులు హోమం జరిపించగా భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధి బోయిన రాజశేఖర్ పర్యవేక్షించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

పూజ చేస్తున్న భక్తులు

వైభవంగా కల్యాణోత్సవం

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మండలంలోని పెదతుమ్మిడిలో శ్రీపార్వతి సమేత అగస్త్యేశ్వర స్వామి వారి కల్యాణం జరిగింది. దేవాలయ ఛైర్మన్ మట్టా విజయలక్ష్మి, నాగబాబు దంపతుల పర్యవేక్షణలో అర్చకులు సోమరాజుపల్లి ఈశ్వర శర్మ, సాయి ఆధ్వర్యంలో తొలుత స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. లక్కాప్రగడ మాధవరావు, జల్లూరి శరభయ్యగుప్త తదితరులు పాల్గొన్నారు.

పెదతుమ్మిడి: క్రతువులో పాల్గొన్న దంపతులు

సమస్యకు పరిష్కారం

పూడిక తొలగించిన ప్రాంతంలో బ్లీచింగ్ చల్లుతున్న కార్మికులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలోని మూడు స్తంభాల కూడలి నుంచి బైపాస్ రోడ్డు వెంబడి ఉన్న డ్రెయిన్ పూడిపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారుతోంది. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో చిత్ర వార్త ప్రచురితమైంది. అధికారులు స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తీయించి బ్లీచింగ్ చల్లించారు. ఎట్టకేలకు సమస్య పరిష్కారం కావడంతో ఆ ప్రాంతవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామీణుల విద్యుత్తు కష్టాలకు మోక్షం

రూ.2 కోట్లతో చేవేంద్ర- పెడన విద్యుత్తు లైను నిర్మాణం

పెడన, న్యూస్‌టుడే

పెడన మండలం చేవేంద్ర విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని విద్యుత్తు వినియోగదారులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న అంతరాయాల సమస్య త్వరలో తీరనుంది. సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం రూ.2 కోట్లు విడుదల చేయడంతో చేవేంద్ర- పెడన మధ్య కొత్తగా 33/11 కేవీ లైను నిర్మాణం చేపట్టారు. ఆయా పనులు ఈ నెలాఖరుకు పూర్తి కానున్నాయని అధికారులు తెలిపారు.
దాదాపు 15 ఏళ్ల కిందట చేవేంద్ర సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. దీని పరిధిలోకి మండలంలోని కమలాపురం, చేవేంద్ర, ఉరివి, చెన్నూరు తదితర గ్రామాల్లోని గృహ, ఆక్వా కేటగిరీలకు చెందిన 4 వేల సర్వీసులు తీసుకొచ్చారు.

అంధకారం నెలకొంటోంది

చేవేంద్ర సబ్‌స్టేషన్‌కు కౌతవరం సబ్‌స్టేషన్ నుంచి సరఫరా తీసుకుంటారు. అయితే కౌతవరంలో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తినా, లైనులో అంతరాయాలు ఏర్పడినా పెడన మండలంలో అంధకారం నెలకొంటోంది. ఈ సమస్యను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కేంద్ర రీవాంప్‌డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం(ఆర్‌డీఎస్ఎస్) పథకం కింద రూ.2 కోట్ల నిధులు విడుదల కావడంతో 14.6 కి.మీ పొడవున చేవేంద్ర నుంచి పెడన వరకు 33/11 కేవీ లైను ఏర్పాటు చేస్తున్నారు. ఫలితంగా పెడన నుంచి చేవేంద్రకు సరఫరా జరిగి అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయని పెడన డీఈఈ సీహెచ్.మాణిక్యాలరావు చెప్పారు. అలాగే లోవోల్టేజీ సమస్య కూడా తీరుతుందని తెలిపారు. కూడూరులో 132/33 కేవీ సబ్‌స్టేషన్ రూపు దిద్దుకుంటున్న నేపథ్యంలో ఈ ప్రాంతం విద్యుత్తు హబ్‌గా మారుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

పొక్లెయిన్ సాయంతో స్తంభాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

విద్యార్థులకు ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ

కార్యక్రమంలో గోపాలరావు, ఉపాధ్యాయులు

చిన్నాపురం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే : చిన్నాపురం జడ్పీ పాఠశాలలోని 17 మంది విద్యార్థులకు గురువారం ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. గతంలో కంటి పరీక్షలు చేయగా అవసరమైన వారికి ఆప్తాల్మిక్ అసిస్టెంట్ శ్యాంబాబు ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్లజోళ్లను పాఠశాలకు అందజేశారు. చిన్నాపురం జడ్పీ హైస్కూల్ మోడల్ వంటశాలగా అక్షయపాత్రకు ఎంపికైన సందర్భంగా సర్పంచి గోపాలరావు హెచ్ఎంను అభినందించారు. ఉప సర్పంచి కాట్రం నాంచారయ్య, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ భద్రయ్య, వేంకటాచల దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ పెరవలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ

పెడన, న్యూస్‌టుడే : నేపాల్‌లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ చాటిన పెడన వాసి వరదా భీమేశ్వరరావుకు పలువురు అభినందనలు తెలిపారు. స్వదేశానికి తిరిగొచ్చిన ఆయన గురువారం పెడన చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండు సెంటరులో పట్టణ ప్రజలు జాతీయ జెండాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. పలు దేశాల పవర్ లిఫ్టర్లు పాల్గొన్న ఈ పోటీల్లో భీమేశ్వరరావు ఎనిమిది స్వర్ణ, ఒక రజత పతకం సాధించడం గర్వకారణమన్నారు. 63 ఏళ్ల వయసులోనూ ఆయన పవర్ లిఫ్టింగ్‌లో రాణించడాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఊరేగింపుగా స్థానిక శ్యామలా నగర్‌లోని ఆయన నివాసానికి తరలివెళ్లారు.

భీమేశ్వరరావుకు స్వాగతం పలుకుతున్న పుర ప్రజలు

సన్మానం.. మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఎస్.సాయి ప్రవల్లిక డిప్యూటీ కలెక్టర్ పోస్టుకు అర్హత సాధించారు. ఈ నేపథ్యంలో గురువారం వాసవీ అనుబంధ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఆమెను సన్మానించారు. సంస్థల ప్రతినిధులు యండూరి సురేష్, శ్రీకాకుళపు రేణుకారాణి, వేముల శిరీష, జల్లూరి దివ్యశ్రీ పాల్గొన్నారు.

సాయి ప్రవల్లికను సత్కరిస్తున్న క్లబ్ ప్రతినిధులు

లలితాదేవి ప్రతి మహిళకు ఆదర్శం

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే : కమ్యూనిస్టు ఉద్యమమే ఊపిరిగా లలితాదేవి జీవనం కొనసాగించారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ తెలిపారు. మోదుమూడి లలితాదేవి వర్ధంతి సభ భాస్కరపురంలో గురువారం జరిగింది. ఇందులో వనజ మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమంలో పాల్గొంటూనే లలితాదేవి తన కుటుంబాన్ని సమన్వయం చేసుకున్న తీరు ప్రతి మహిళకు ఆదర్శమన్నారు. కుటుంబ సభ్యులందరిని కమ్యూనిస్టులుగా తీర్చిదిద్దిన గొప్ప మహిళ అని కొనియాడారు. రాష్ట్ర మహిళా సమాఖ్య కార్యదర్శి దుర్గాభవాని, సీపీఎం నాయకుడు కొడాలి శర్మ, కాంగ్రెస్ నాయకుడు అబ్దుల్ మతీన్, కోదాటి నారాయణరావు, వెలగపూడి ఆజాద్, ఒడుగు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

లలితాదేవి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

'ప్రజల భూములను దోచుకోవాలనుకున్న జగన్'

హుస్సేన్‌పాలెం(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే : ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో జగన్‌రెడ్డి ప్రజల భూములను దోచుకోవాలనుకుంటే చంద్రబాబు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు ఇచ్చి వారి భూములను సంరక్షించారని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ అన్నారు. గురువారం అరిశేపల్లి శివారు హుస్సేన్‌పాలెంలో 'మీ భూమి- మీ హక్కు' గ్రామ సభ నిర్వహించారు. సత్యనారాయణ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ దోపిడీ విధానాలకు చంద్రబాబు తెర దించారని చెప్పారు. అనంతరం రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుంచె నాని, క్లస్టర్ ఇన్‌ఛార్జులు తలారి సోమశేఖర్, లంకే శేషగిరి, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కాటం మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

పాస్ పుస్తకాలు అందుకున్న వారితో కూటమి నాయకులు

రక్షణ చట్టాలపై అవగాహన అవసరం

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : రక్షణ చట్టాలపై విద్యార్థినులు సంపూర్ణ అవగాహనతో ఉండాలని మహిళా పోలీస్ స్టేషన్ సీఐ వాసా వెంకటేశ్వరరావు తెలిపారు. హిందూ కళాశాల ప్రాంగణంలోని ఎస్‌వీ పబ్లిక్ స్కూల్‌లో గురువారం మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యాన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మహిళా రక్షణ చట్టాలు, బాల్య వివాహాలతో కలిగే అనర్థాలు, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలను సీఐ వివరించారు. ముఖ్యంగా సోషల్ మీడియా విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్లు, లింకులు, మెసేజ్‌లకు స్పందించకూడదని చెప్పారు. ఎటువంటి సమస్య ఎదురైనా పోలీసులను సంప్రదించాలని, హెల్ప్‌లైను నంబర్లు 181, 112లను వినియోగించుకోవాలని సూచించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వరరావు

రోగులకు మెరుగైన సేవలందించాలి

మల్లవోలు (గూడూరు), న్యూస్‌టుడే : రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీపీ సంగా మధుసూదనరావు అన్నారు. మల్లవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పీహెచ్‌సీలో నమోదవుతున్న ఓపీ, అందుబాటులో ఉన్న వసతులు తదితర అంశాలను వైద్యులు తరుణ్‌శంకర్, రూపశ్రీలను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. ఎంపీడీవో శైలజా కుమారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న ఎంపీపీ మధుసూదనరావు

రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా

బంటుమిల్లి, న్యూస్‌టుడే : స్థానిక కొమ్మారెడ్డి హైస్కూల్ విద్యార్థి తమ్ము అనన్య(3వ తరగతి) రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. రాజమహేంద్రవరం ఎడ్యుకేషన్ స్పెషల్ వారు నిర్వహించిన గోదావరి సైన్స్, మ్యాథ్స్ ఒలింపియాడ్ పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంకు సాధించాడు. ఈ మేరకు బాలుడిని పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, కార్యదర్శి శోభ, సొసైటీ ప్రెసిడెంట్ చైతన్య, వైస్ ప్రిన్సిపల్ హరణి తదితరులు గురువారం అభినందించారు.

తమ్ము అనన్య

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్


పెడన : కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న కార్మిక నేతలు

బందరు : కరపత్రాలతో నాయకులు, ఆటో డ్రైవర్లు

పెడన, న్యూస్‌టుడే : కార్మిక చట్టాల సంస్కరణల పేరిట కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్న డిమాండ్‌తో ఈనెల 12న ఒక రోజు సమ్మె చేపడుతున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ వెల్లడించింది. ఈ సమ్మెకు సంబంధించి నోటీసును ఆ సంఘ ప్రతినిధులు గురువారం మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. కార్మిక సంఘ నేతలు కైలా ప్రసాద్, నందమూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం.. కార్మికుల హక్కులు సాధించుకుందామంటూ సీఐటీయూ కార్యదర్శి సీహెచ్ జయరావు పిలుపునిచ్చారు. గురువారం ఆయన పలు సంఘాల నాయకులతో కలిసి నగరంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. నవచైతన్య ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్థ సేవలు ప్రశంసనీయం

మచిలీపట్నం కార్పొరేషన్: నగరంలోని దేశాయిపేట టిడ్కో గృహ సముదాయ ప్రాంగణంలో గుడివాడకు చెందిన హల్లెలూజా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో బోరింగ్ పంపు ఏర్పాటు చేయగా దాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహ సముదాయ కమిటీ అధ్యక్షుడు దేవరప్రసాద్, ఉపాధ్యక్షుడు ఎండీ నజీర్, కార్యదర్శి జి.వీరబాబు, సహాయ కార్యదర్శి నాగబాబు, కోశాధికారి మురాల యుగంధర్ తదితరులు పాల్గొని సంస్థ సేవలను ప్రశంసించారు. సంస్థ ప్రతినిధులు, దైవసేవకులు రవికుమార్, నాని, తెదేపా నాయకురాలు వసంత కుమారి, స్థానికులు పాల్గొన్నారు.

కార్యదర్శుల బాధ్యతల స్వీకారం

పెడన, న్యూస్‌టుడే : మడక పంచాయతీ గ్రేడ్- 3 కార్యదర్శిగా కె.రాజా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇప్పటి వరకు వడ్లమన్నాడు పంచాయతీ జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. కొంకేపూడి కార్యదర్శిగా యలమర్రు పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ యూ.ఎన్‌వీ రామకోటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు.

అన్ని ధ్రువపత్రాలు తిరిగి ఇవ్వండి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : ధ్రువపత్రాలు తిరిగి ఇవ్వడంతో పాటు పరిహారం చెల్లించాలని జిల్లా శాశ్వత లోక్ అదాలత్ గురువారం తీర్పు వెలువరించింది. గుడివాడకు చెందిన వి.శ్రీనివాసరావు తన కుమారుడిని నిడమానూరు నారాయణ కళాశాలలో 2023-24 విద్యా ఏడాదికి ఇంటర్‌లో చేర్పించారు. ఫీజు నిమిత్తం రూ.2,10,500 చెల్లించాలని కళాశాల ప్రతినిధులు చెప్పగా రాయితీ అడిగితే 5 శాతం ఇస్తామనడంతో శ్రీనివాసరావు రూ.1,92,500 చెల్లించారు. చదువు పూర్తి అయిన తర్వాత విద్యార్హత ధ్రువపత్రాలు తిరిగి ఇవ్వమని అడగ్గా తగ్గించిన ఫీజు ఇవ్వాలని కళాశాల ప్రతినిధులు చెప్పారు. దీంతో ఆయన శాశ్వత లోక్‌అదాలత్‌తో ఫిర్యాదు చేశారు. కేసు వివరాలు పరిశీలించిన తర్వాత కళాశాల విద్యార్థికి సంబంధించిన అన్ని పత్రాలు తిరిగి ఇవ్వడంతో పాటు ఫిర్యాదుదారుకు మానసిక వేదన కలిగించినందుకు రూ.5 వేలు, ఇతర ఖర్చుల కింద రూ.2 వేలు చెల్లించాలని ఆదేశిస్తూ లోక్ అదాలత్ ఛైర్మన్ ఒ.వెంకట నాగేశ్వరరావు, సభ్యుడు ఎస్.నరసింహారావు తీర్పు చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

రక్షణ కిట్లను అందజేస్తున్న ఇన్‌స్పెక్టర్ దీపక్‌కుమార్

విద్యార్థులకు అవగాహన

ఉయ్యూరు, న్యూస్‌టుడే: అత్యవసర సమయంలో ప్రాణ రక్షణ చర్యలు ఎలా చేపట్టాలో తెలిసి ఉండడం అవసరమని జాతీయ విపత్తు రక్షణ దళం ఇన్‌స్పెక్టర్ దీపక్ కుమార్ అన్నారు. ఉయ్యూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఆయా అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 25 రక్షణ పరికరాల కిట్లను పాఠశాల హెచ్ఎం నాగేశ్వరరావుకు దీపక్ అందజేశారు. సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గండిగుంటలో కలెక్టర్ తనిఖీ

ఆకునూరు (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే : ఉయ్యూరు మండలం గండిగుంటలోని తహసీల్దార్ కార్యాలయం, ఆకునూరు సచివాలయాన్ని గురువారం కలెక్టర్ డీకే బాలాజీ సందర్శించారు. భూ రీసర్వేపై, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ నిర్దేశించిన నిబంధనల మేర జరుగుతున్నాయా అని తహసీల్దార్ సురేశ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. వీటిపై కలెక్టర్ రైతులతో కూడా మాట్లాడారు. కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డీవో హేలా షారోన్, ఆకునూరు సర్పంచి గోలి వసంత్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందన: యనమలకుదురు అబ్దుల్ సత్తార్ కాలనీలో రోడ్లపై జరుగుతున్న పిచ్చిమొక్కలు పెరిగి విష పురుగులతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ కిరణ్ కుమార్ సిబ్బందిని పంపి పిచ్చిమొక్కలను తొలగించారు. ❖ తాడిగడప కార్పొరేషన్ కట్ట-2లో కొన్ని రోజులుగా డ్రెయిన్ పూడిక తీయక పోవడంతో దుర్వాసన వ్యాపించి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ నజీర్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. ❖ కానూరు సనత్‌నగర్‌లో డ్రెయిన్ పూడికతీతకు సంబంధించి స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన శానిటరీ అధికారి సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. - న్యూస్‌టుడే, కానూరు, తాడిగడప, యనమలకుదురు

❖ గన్నవరం మండలం కేసరపల్లి శివారు వీఎన్‌పురం కాలనీలో మురుగు సక్రమంగా పారడం లేదని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఈవో ప్రసాద్ స్పందించి సిబ్బందితో వ్యర్థాలను తొలగించారు. ❖ విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం ఎదురు కాలనీలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతున్నాయి. స్థానికుల సమస్యను ఏఈ రాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపి తీగలను సరిచేశారు. సమస్య పరిష్కారంపై స్థానికులు ఏఈకి అభినందనలు తెలిపారు. - న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం

సమన్వయంతో పని చేయాలి

యనమలకుదురు, న్యూస్‌టుడే : యనమలకుదురు రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఉయ్యూరు ఆర్డీవో హేలా షారోన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ వెతుకున్న సమయంలో విద్యుదాఘాతం ఇబ్బందులు తలెత్తకుండా ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతి భద్రతలపై పోలీసు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. స్నానఘాట్‌ల వద్ద ఏర్పాట్లు, శానిటేషన్ ఇతర అంశాలను పురపాలిక అధికారులు నిత్యం పరిశీలించాలన్నారు. ఈవో భవాని, కమిషనర్ షేక్ నజీర్, సీఐ వెంకటరమణ, ఆలయ కొండలరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం ఘనం.. ప్రణాళికా లోపం

కంకిపాడు, కానూరు, న్యూస్‌టుడే

సీఆర్డీఏ అనుమతి లేని లేఔట్ల క్రమబద్ధీకరణ విధానం (ఎల్ఆర్ఎస్) అమల్లోకి వచ్చి ఏడు నెలలైనా అమలు మందకొడిగా సాగుతోంది. నాలుగు నెలల కిందట దరఖాస్తు చేసుకున్న వారికి ఇంతవరకు అధికారిక ప్రొసీడింగ్స్ జారీ చేయలేదు. ఇప్పటికే మూడు పర్యాయాలు గడువు పొడిగించారు. ఈ క్రమంలో పెనమలూరు నియోజకవర్గంలో పలు చోట్ల ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వివిధమార్గాలు, ఆన్‌లైన్ దరఖాస్తు, స్థలం విలువ మదింపు, రాయితీ తదితర అంశాలపై అవగాహన లోపంతో మొదట్లో స్పందన కరువైంది.

★ నియోజకవర్గంలో సుమారు నాలుగు వేల దరఖాస్తులు సీఆర్డీఏకు చేరాయి. ఒక్క తాడిగడప మున్సిపాలిటీలోనే 1556 మంది 10 శాతం దరఖాస్తు రుసుం రూ.18 కోట్ల వరకు చెల్లించారు. పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు మండలాల ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరుతుందని అంచనా. భవనాల క్రమబద్ధీకరణ (బీపీఎస్) అమలుతో కూడా రుసుం వస్తుందని అధికారులు చెబుతున్నారు.

స్పష్టమైన మార్గదర్శకాలు కరవు

ఆన్‌లైన్ దరఖాస్తుల పరిశీలన, క్షేత్ర స్థాయి తనిఖీ బాధ్యతను సచివాలయ సిబ్బందికి అప్పగించారు. దీనికి తగిన విధంగా ముసాయిదా పరికరాలను అందజేయలేదు. సహాయకుల నియామకంపైనా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ కాలేదు. దరఖాస్తులు, ధ్రువపత్రాలు, దస్త్రాలు సచివాలయాలకు చేరలేదని చెబుతున్నారు. దీని తర్వాత గ్రామ పంచాయతీ కార్యదర్శి మరోసారి ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత అనుమతి/నిరాకరణ ధ్రువపత్రాన్ని సీఆర్డీఏకు సమర్పిస్తారు. ఆ తర్వాత సీఆర్డీఏ అధికారులు పరిశీలన అనంతరం 'అధికారిక అనుమతి పత్రాన్ని' జారీ చేస్తారు. ప్రక్రియ మొదలు పెట్టకుండానే మరో మూడు నెలల గడువు పొడిగించడంతో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారు అయోమయానికి గురవుతున్నారు.

10 శాతం రుసుమే రూ.50 కోట్లు

పథకం నిబంధనల మేరకు 2025 జూన్ 30 లోగా స్థలం రిజిస్ట్రేషన్ పూర్తి కావాలి. 'నాలా' చెల్లించి సహా సంబంధిత అధికారి 'అప్రూవల్' ఉత్తర్వులు ఉండాలి. దీనికి 10 శాతం దరఖాస్తు సమయంలో చెల్లించాల్సి ఉంటుంది. నియోజకవర్గంలోనే దాదాపు రూ.50 కోట్లు జమైనట్లు తెలుస్తోంది. పరిశీలన అనంతరం మిగతా 90 శాతం చెల్లించాలి. ప్రాధాన్యం కలిగిన పథకం అమలుపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నందున వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీరామ కృష్ణయ్య సూచించారు. గురువారం నగరంలోని ఈడేపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని ఆయన సందర్శించారు. వృద్ధులతో మాట్లాడి ఆశ్రమంలోని వసతులపై ఆరా తీయడంతో పాటు వారికి అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాయితీలు అందక పోయినా సంస్థ దృష్టికి తీసుకురావచ్చన్నారు. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయవాది బీబీ మనసయ్య తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ఎజెండా

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: నియోజకవర్గ అభివృద్ధే ప్రధానంగా తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. బాపులపాడు మండలం వేలేరు వద్ద రూ.2.70 కోట్లతో చేపట్టనున్న అరికెపూడి రహదారి పునర్నిర్మాణానికి ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం శేరినరసన్నపాలెం పేదల కాలనీలో నిర్మించిన రహదారులను హనుమాన్‌జంక్షన్‌లో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 నెలల వ్యవధిలో గణనీయమైన పురోగతి సాధించామని, రానున్న కాలంలో అంచనాలకు మించి అభివృద్ధి సాధించి చూపిస్తామన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని తెలిపారు. జి.పి.వి. గుడ్ల తదితరులు పాల్గొన్నారు. పీకా ఎంపీడీవో, ఉపాధి హామీ పనులు కూడా, మల్లవల్లి, వీరవల్లి నేతలు సహా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 15 వేల మందికి ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ గూడవల్లి నరసింహారావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్, సర్పంచులు సరిపల్లి కుమారబాబు, అడపా అంజిబాబు, ఉపసర్పంచి దుట్టా శివన్నారాయణ, నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు, మేరెడ్డి పాపారావు, మూల్పూరి కల్యాణి పాల్గొన్నారు.

శేరినరసన్నపాలెంలో సీసీ రహదారి ప్రారంభిస్తున్న విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తదితరులు

దుర్గమ్మకు విరాళాలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి కానూరుకు చెందిన వై.వెంకటస్వామి రూ.1,00,116, పెనమలూరుకు చెందిన శ్రీలక్ష్మి రూ.1,01,116 వేర్వేరుగా గురువారం విరాళాన్ని అందజేశారు. దాతల కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్, వేదపండితులు వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత వెంకటస్వామికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న వేదపండితులు

దాత శ్రీలక్ష్మికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఇన్‌స్పెక్టర్

నిత్యావసరాలు అందించేందుకు రైతుబజార్లు

కానూరు, న్యూస్‌టుడే : ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించేందుకు అన్ని ప్రాంతాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. కానూరు మురళీనగర్‌లో రైతు బజారును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతు బజార్లను విస్తృత పరచడం ద్వారా వారికి ప్రజలే సమాదానం చెప్పారన్నారు. వీటి ద్వారా వందలాది పేదలకు ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. తెదేపా నాయకులు యార్లగడ్డ సుచిత్ర, దొన్నుపాటి రవికిరణ్, అంగిరేకుల మురళి, తాతపూడి గణేష్, గుంటుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతుబజారు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడేప్రసాద్, యార్లగడ్డ సుచిత్ర, నాయకులు తదితరులు

జాతీయ స్థాయి ఏరోస్కేట్ బాల్ పోటీల్లో ప్రతిభ

కానూరు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి ఏరో స్కేట్ బాల్ ఛాంపియన్ షిప్ 2025-26 పోటీల్లో స్కాట్ స్ప్రైన్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు బహుమతులు సాధించారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రతిమ మాట్లాడుతూ.. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 4 వరకు మహారాష్ట్ర శిర్డీలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో తమ విద్యార్థులు అండర్-12 బాలికల విభాగంలో జోష్మిక స్పీడ్ రేస్, జిగ్‌జాగ్ రేస్‌లో పసిడి.. హర్డిల్ రేస్, టీమ్ గేమ్స్‌లో వెండి.. స్కేట్ బాల్‌లో కాంస్య పతకాలు సాధించారని చెప్పారు. అండర్ 10 బాలుర విభాగంలో వర్షిత్, రుత్విక్ సాయి వెండి పతకాలు సాధించారని తెలిపారు. ఛైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ, అకడమిక్ డైరెక్టర్ వీరమాచనేని శాంతి, సీఈవో కొడాలి జాహ్నవి విద్యార్థులను అభినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ ప్రతిమ తదితరులు

మార్చి 2 నుంచి ఓపెన్ ఇంటర్ పరీక్షలు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : జిల్లాలో ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ఇంటర్ పరీక్షలు మార్చి 2 నుంచి 13 వరకు జరుగుతాయని జిల్లా ఓపెన్ స్కూల్స్ సమన్వయకర్త విజయకుమారి తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని చెప్పారు. మార్చి 16 నుంచి 28 వరకు ఓపెన్ పది పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. ఇవి ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతాయని వివరించారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం నేడు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి తెదేపా నాయకులు, కార్యకర్తలు శుక్రవారం హాజరు కావాలని జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మండల పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో హరికృష్ణ, కామేశ్వరరావు, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

ట్రాఫిక్ నిమిత్తం ఆక్రమణల తొలగింపు

యనమలకుదురు, న్యూస్‌టుడే : యనమలకుదురు మసీదు ఈఫైజ్ కాంప్లెక్సులోని మొదటి మూడు దుకాణాలను పురపాలిక టౌన్ ప్లానింగ్ సిబ్బంది గురువారం తొలగించారు. మహాశివరాత్రి పురస్కరించుకొని ట్రాఫిక్ సమస్యలు అధికమయ్యే నేపథ్యంలో వాటిని తొలగించామని టౌన్‌ప్లానింగ్ అధికారి వాసు తెలిపారు. ★ ఆక్రమణలు తొలగించిన విధానం సరికాదని మసీదు అధ్యక్షుడు అష్రఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం ఇవ్వకుండానే ఇలా చేయడం సరైన విధానం కాదన్నారు. 19 నెలల నుంచి మధ్యంతర ఉత్తర్వుల కొనసాగుతున్నాయని చెప్పారు. త్వరలో ఈ ఘటనపై హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు.

రైతులకు ఇబ్బందులు కల్గించొద్దు

కంకిపాడు, న్యూస్‌టుడే : ఎరువుల కొరత లేకుండా మార్కెటింగ్ శాఖ ప్రణాళిక అమలు చేస్తోందని పెనమలూరు ఏఎంసీ ఛైర్మన్ అన్నే ధనయ్య తెలిపారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాన్ని స్థానిక మార్కెట్ యార్డులో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్‌లు, ప్రైవేటు డీలర్ల వద్ద తరచూ ఎరువులు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ మేరకు తగినంత పరిమాణంలో ఉండే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు ఎం.కల్యాణి, డైరెక్టర్లు రత్నభూషణ్, అన్నే విజయకుమార్, డీసీఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు అందిస్తున్న ధనయ్య, కల్యాణి

బార్ ఏర్పాటు చేయొద్దని ధర్నా

రామవరప్పాడు, న్యూస్‌టుడే: విజయవాడ రూరల్ మండలంలోని ఎనికేపాడు బీవీ రావు కల్యాణ మండపం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న బార్‌ను వ్యతిరేకిస్తూ స్థానికులు గురువారం నిరసన చేపట్టారు. బ్యానర్లు పట్టుకుని బార్ ఏర్పాటు చేయొద్దంటూ ప్రదర్శన చేశారు. జాతీయ రహదారి సమీపంలో బార్ ఏర్పాటు చేస్తే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుంటాయన్నారు. స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

ఎనికేపాడులో ప్రదర్శన చేస్తున్న స్థానికులు

దళిత ఆదివాసీల అభ్యున్నతికి కృషి చేయాలి

తాడిగడప, న్యూస్‌టుడే : కేంద్ర బడ్జెట్‌లో దళిత ఆదివాసీల అభ్యున్నతికి నిధులు కేటాయించలేదని దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు పేర్కొన్నారు. గురువారం తాడిగడపలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన దళిత బడ్జెట్‌కు సంబంధించిన నివేదికను ఆవిష్కరించారు. జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించలేదని తెలిపారు. వారి అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బంగారురాజు, గిరిధర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై అంగన్‌వాడీల నిరసన

ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నినాదాలు చేస్తున్న కార్యకర్తలు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: నూతనంగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ, అంగన్‌వాడీ కార్యకర్తలకు కేటాయింపులు చేయకపోవడంపై సిబ్బంది నిరసన ప్రదర్శించారు. గురువారం కంకిపాడు ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బడ్జెట్ ప్రతులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నళిని కుమారి, భవాని తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం ఫలితాలకు ప్రత్యేక కార్యాచరణ

పెడన, న్యూస్‌టుడే : పదో తరగతిలో వంద శాతం ఫలితాలను సాధించాలన్న లక్ష్యంగా విద్యా శాఖ చర్యలు చేపట్టిందని ఎంఈవో- 2 వైవీ హరినాథ్ చెప్పారు. స్థానిక భట్ట మోహనరావు, హైమావతి హైస్కూల్లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన ఎంఈవో అనంతరం విలేకరులతో మాట్లాడారు. పదిలో ఏడు సబ్జెక్టులపై ఎప్పటికప్పుడు విద్యార్థులకు మెలకువలు నేర్పిస్తున్నామన్నారు. మార్చి 16 నుంచి ప్రారంభం కానున్న పరీక్షల్లో ప్రభుత్వ హైస్కూళ్లలో మెరుగైన ఫలితాలను సాధిస్తామన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మండలంలోని పెదతుమ్మిడిలో శ్రీపార్వతి సమేత అగస్త్యేశ్వర స్వామి వారి కల్యాణం జరిగింది. ఆలయ ఛైర్మన్ మట్టా విజయలక్ష్మి, నాగబాబు దంపతుల పర్యవేక్షణలో అర్చకులు సోమరాజుపల్లి ఈశ్వరశర్మ, సాయి ఆధ్వర్యంలో తొలుత స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన నిర్వహించారు. లక్కా ప్రగడ మాధవరావు, జల్లూరి శరభయ్య గుప్త తదితరులు పాల్గొన్నారు.

'టెట్ రద్దు చేయాలి'

కంకిపాడు, న్యూస్‌టుడే : విద్యా హక్కు చట్టానికి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు అర్హత పరీక్ష (టెట్)ను రద్దు చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ప్రతినిధులు దిల్లీ జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ మేరకు సంఘ అధ్యక్షుడు పీకా ఇమ్మాన్యుయేల్, కార్యదర్శి కృష్ణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ రాష్ట్ర ప్రతినిధులు డి.చంద్రశేఖర్, విద్యాసాగర్, మాధవరావు తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

తెదేపా సీనియర్ నాయకుడి మృతికి సంతాపం

పెనమలూరు, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకుడు మాదు సాంబశివరావు(50) గురువారం గుండెపోటులో మృతి చెందారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్, నాయకులు కొనకళ్ల బుల్లయ్య, మురళి, ఆనంద్ తదితరులు నివాళులర్పించారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నున్న, న్యూస్‌టుడే: ప్రజలంతా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ద్విచక్రవాహనంపై రాకపోకల సాగించే క్రమంలో శిరస్త్రాణం తప్పకుండా ధరించాలని రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి చిట్టిబాబు కోరారు. నున్నలోని షాఫీ హైస్కూల్ విద్యార్థులతో కలిసి ప్రజలకు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు, అకడమిక్ ఇన్‌ఛార్జి ప్రసన్న, రెడ్‌క్రాస్ సమన్వయకర్తలు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్ విద్యార్థుల అవగాహన ర్యాలీ

భారీ వాహనాలకు బైపాస్ గండం

చిన ఆవుటపల్లి వద్ద తప్పని అవస్థలు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: నిత్యం ఎంతో రద్దీగా ఉండే చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై భారీ వాహనాలకు గండం తప్పడం లేదు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ కష్టాలను తొలగించేందుకు భారతమాల ప్రాజెక్టులో భాగంగా 30 కిలోమీటర్ల మేర విజయవాడ బైపాస్‌ను ప్యాకేజ్-3లో రూ.1,148 కోట్లతో గొల్లపూడి నుంచి చినఆవుటపల్లి వరకు నిర్మించారు. బైపాస్ అందుబాటులోకి వచ్చినప్పటికీ నిలిచిన అరకొర పనుల కారణంగా అటు బైపాస్‌తో పాటు.. ఇటు గన్నవరం మీదుగా ఏలూరు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

☆ హైటెన్షన్ విద్యుత్తు తీగల కారణంగా నున్న, గొల్లపూడి రైతుల సమస్యలతో కొంత జాప్యం ఏర్పడినప్పటికీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయా సమస్యలకు పరిష్కారం లభించింది. అయినప్పటికీ చిన్నఅవుటపల్లి జీరో పాయింట్, మార్గం మధ్యలోని బీబీగూడెం, నున్న, ఇతర ప్రాంతాల్లో పైవంతెనల అనుసంధాన ప్రక్రియలో జాప్యం ఏర్పడింది. ఫలితంగా భారీ లారీలు, ఇతర వాహనదారులు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావు. చినఅవుటపల్లి డా.పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల ఎదుట విజయవాడ మీదుగా వచ్చిన లారీల మళ్లింపును అతికష్టంగా నిర్వహించాల్సి వస్తోంది. బైపాస్, చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి అనుసంధాన పనులు నత్తనడకన సాగడం కూడా మరో కారణం.

☆ వీలైనంత త్వరగా పనులు పూర్తిచేయాలని, లేకపోతే రానున్న రోజుల్లో భారీ వాహనాల మళ్లింపు ఇబ్బందులు మరింత పెరగనున్నట్లు పోలీసులు, వాహనదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులు శరవేగంగా కొనసాగేలా చూడాలని కోరుతున్నారు.

అతికష్టంగా బైపాస్ అండర్ పాస్ దాటుతున్న లారీ

కబ్జా అన్నారు.. కనికరించారు

రెవెన్యూ అధికారుల తీరుపై రైతుల్లో వ్యతిరేకత

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం నియోజకవర్గంలోని చెరువులు, ప్రభుత్వ భూములు గత వైకాపా పాలనలో కబ్జాలకు గురయ్యాయని హడావుడి చేసిన రెవెన్యూ అధికారులు కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర దాటినా కబ్జాదారులపై చర్యలు చేపట్టకపోవడంపై ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆక్రమణలపై నిలదీసిన రైతులను.. అధికారం అడ్డం పెట్టుకొని వైకాపా నేతలు తీవ్ర వేధింపులకు గురిచేసిన సంగతి తెలిసిందే.

☆ గన్నవరం మండలం వెదురుపావులూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నం.765లో 5.05 ఎకరాల విస్తీర్ణం కలిగిన కాముడు(కోమటి) చెరువు ఉంది. 2015లో చెరువు భూమిలోని కొంత భాగాన్ని ఆక్రమించుకుని సాగు చేస్తున్నారు. వారి నుంచి అరకొర భూమిని ముస్తాబాదకు చెందిన వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వంశీ అనుచరుడు మేచినేని సత్యనారాయణ కొనుగోలు చేశారు. మిగిలిన చెరువు భూమిలో దాదాపు 70 శాతం మెరక చేసి ఆక్రమించారు. సదరు చెరువు ఆక్రమణపై మాజీ సైనికోద్యోగి ముప్పనేని రవికుమార్ లోకాయుక్తకి ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన లోకాయుక్త బృందం.. చెరువు ఆక్రమణకు గురవుతున్నా కనీస రక్షణ చర్యలు చేపట్టని తహసీల్దార్‌పై చర్యలకు ఆదేశాలిచ్చింది. దీంతో హడావుడి చేసిన రెవెన్యూ అధికారులు చెరువు భూమికి కంచె వేసి 'సర్వే నం.765లో 5.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారు శిక్షార్హులు' అని హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.

☆ సర్వే నం.765తో పాటు 766లో ఉన్న ఏడెకరాల చెరువు భూమి సైతం ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించినా నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కొందరు వ్యాపారం నిమిత్తం నిర్మించిన గోదాములకు డొంక భూములను ఆక్రమించి రోడ్లు వేసినా పట్టించుకోలేదు. ఫలితంగా ఎగువ పొలాల్లో వరద నిలిచి పంటలు నాశనం అవుతున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. కబ్జాలకు పాల్పడిన నేతలు, ప్రోత్సహించిన అధికారులపై ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడంపై పరిసర ప్రాంత రైతుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆక్రమణకు గురైన చెరువు భూమిలో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్, ఫ్లెక్సీ

ఇండియన్ బ్యాంక్, జోనల్ కార్యాలయం
ప్రైమిసెస్ విభాగం, 26-25-25, ఎస్.ఆర్.పి. రోడ్డు, గాంధీనగర్, విజయవాడ-520003. ✆ 9440808781 / 7000485559

పోరంకి లో ఆఫీసు ప్రాంగణం కొరకు లీజుకు టెండర్లను ఆహ్వానిస్తూ నోటీసు

ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన ఇండియన్ బ్యాంకు పోరంకి లో తమ శాఖ కోసం లీజు ప్రాతిపదికన (నిర్మించిన / నిర్మాణంలో ఉన్న ప్రాంగణం) ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ఆఫీసు ప్రాంగణం కొరకు, యజమానుల నుండి 2 బిడ్ వ్యవస్థ (టెక్నికల్ & ఫైనాన్షియల్ బిడ్) క్రింద టెండర్లను ఆహ్వానిస్తోంది. 1200 చ.అ.ల నుండి 1500 చ.అ.ల కార్పెట్ ఏరియా పరిధిలో, గ్రౌండ్ ఫ్లోర్ లో పార్కింగ్ సౌకర్యంతో, బ్రాంచిని ఏర్పాటు చేయటానికి 15 సంవత్సరాల కాలానికి లీజుకు కావలెను. టెండర్ ఫారంలను ఇండియన్ బ్యాంక్ వారికి డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా రూ.250/- (తిరిగి ఇవ్వబడదు) చెల్లించి జోనల్ కార్యాలయం నుండి లేదా బ్యాంకు వెబ్‌సైట్ నుండి తేదీ: 06.02.2026 నుండి 20.02.2026 వరకు పొందవచ్చు. బిడ్‌లు జోనల్ కార్యాలయంలో సమర్పించడానికి చివరి తేదీ: 20.02.2026, మధ్యాహ్నం 03:00 గంటల వరకు మాత్రమే. టెండర్ వివరాల్ని మా వెబ్‌సైట్ https://indianbank.bank.in నుండి పొందవచ్చు. ఎటువంటి కారణములు చూపకుండా ఏదైన లేదా అన్నీ ఆఫర్లు తిరస్కరించే హక్కు బ్యాంకుకు కలదు.

సం/- జోనల్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీలక్ష్మీ గణపతి హోమం

హోమ గుండం వద్ద కమిటీ సభ్యులు

గుడివాడ: గుడివాడ మెయిన్ రోడ్‌లోని శ్రీవిఘ్నేశ్వరుని దేవస్థానంలో సంకటహర చతుర్థిని పురస్కరించుకుని లోక కల్యాణార్థం శ్రీ లక్ష్మీ గణపతి హోమం గురువారం నిర్వహించారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ శయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు, సభ్యులు లోయ వాసు, పుప్పాల మల్లి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, గణపతి శాస్త్రి, వీరమాచినేని తేజస్వి, శారద, విజయలక్ష్మి, దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.

వెండి కుంభ హారతి బహూకరణ

స్వామివారికి వెండి కుంభ హారతి అందిస్తున్న దాత బసవపూర్ణ

పామర్రు (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ఉండ్రపూడి - పోలవరం అడ్డరోడ్డు వద్ద శ్రీ వీరాంజనేయస్వామి ఆలయానికి విజయవాడకు చెందిన యార్లగడ్డ బసవపూర్ణ 280 గ్రాముల వెండి కుంభ హారతి సమర్పించారు. పామర్రుకి చెందిన తమ్మా సత్తిరెడ్డి భార్య మాధవి కుమారి జ్ఞాపకార్థం 5 వేల డిస్పోజబుల్ గ్లాసులు సమర్పించారు. ఛైర్మన్ వెంకటేశ్వరరావు, ధర్మకర్తలు రమేష్‌బాబు, వీరసాంబశివరావు, గంటేశ్వరరావు, ఈవో ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

న్యూస్‌టుడే, అవనిగడ్డ: ? అవనిగడ్డలో సోషల్ క్లబ్ ఎదురుగా చెత్త గుట్ట పేరుకుపోయి దుర్వాసన కొడుతోంది. తొలగించి, డంపింగ్ యార్డుకు తరలించాలి. -శ్రీనివాస్, అవనిగడ్డ.
✔ వెంటనే తొలగించి డంపింగ్ యార్డుకు తరలిస్తాం. -కోట శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, అవనిగడ్డ.
? అవనిగడ్డ పాత కరెంట్ ఆఫీసు ఎదురుగా చెత్త పేరుకుపోయి దుర్వాసన కొడుతున్నా తొలగించడం లేదు. -గోపాల రావు, అవనిగడ్డ
✔ శుక్రవారం తొలగించి డంపింగ్ యార్డుకు తరలిస్తాం. -కోట శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, అవనిగడ్డ.

నిర్మాణానికి మూడేళ్లు... ఆరంభానికి ఎన్నేళ్లు..

మేడూరు (పమిడిముక్కల), న్యూస్‌టుడే

తమ గ్రామంలో సుమారు రూ. 50 లక్షలతో మూడేళ్ల క్రితం నిర్మించిన సచివాలయ భవన నిర్మాణం నేటికీ పూర్తికాలేదని మేడూరు గ్రామస్థులు వాపోతున్నారు. తుదిదశకు చేరిన భవనంలో ఇంకా శానిటేషన్ పరికరాలు అమర్చటం ఇతర పనులు నిలిపివేయడంతో, ఏళ్ల గడుస్తున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం పంచాయతీ భవనంలో పైభాగం పెచ్చులూడుతుండటంతో సిబ్బంది భయపడుతున్నారు. [illegible] రాజ్ మండల ఏఈ [illegible] మాట్లాడగా.. గత ప్రభుత్వంలో మొదలుపెట్టిన ఈ భవన నిర్మాణానికి సంబంధించిన బిల్లుల చెల్లింపులో జాప్యం జరగటంతో, గుత్తేదారులు ముందుకు రావటం లేదన్నారు.

కార్మికులు సంఘటితంగా పోరాడాలి

మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి

గుడివాడ, న్యూస్‌టుడే: కార్మికులు సంఘటితంగా పోరాడి సాధించిన చట్టాలను [illegible] ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ పేర్కొన్నారు. గురువారం జగన్నాథపురంలో ఏఐటీయూసీ 12వ జిల్లా మహాసభలో ఆయన మాట్లాడుతూ భాజపా ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌ల [illegible] నిలువరించేందుకు ఈ నెల 12న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలన్నారు. సీపీఐ జిల్లా [illegible] వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ రాష్ట్ర కన్వీనర్ కొఠారి [illegible], వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకటరామారావు, రాష్ట్ర నేతలు [illegible], పిచ్చయ్య, నాగేశ్వరరావు, జిల్లా కన్వీనర్ [illegible], అడ్డాడ ప్రసాద్, తాతయ్య పాల్గొన్నారు.

ప్రాథమిక తరగతుల విద్యార్థులపై దృష్టిపెట్టండి

సమావేశంలో మాట్లాడుతున్న పద్మారాణి

మొవ్వ (కూచిపూడి): మొవ్వలోని మండల విద్యా వనరుల కేంద్రంలో గురువారం జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఉప విద్యా శాఖాధికారి పద్మారాణి మాట్లాడుతూ.. ప్రాథమిక తరగతుల్లో చదివే విద్యార్థులందరికీ చదవటం, రాయటం వచ్చేటట్లు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. [illegible] పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి

మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, పక్కన అధికారులు

తోట్లవల్లూరు: మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఐలూరు శివాలయంలో గురువారం వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులతో తహసీల్దార్ కుసుమ కుమారి అధ్యక్షతలో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో రవికాంత్, సీఐ చిట్టిబాబు, ఎస్ఐ కిషోర్ ఆలయ ఈవో గోపాలరావు, ఆలయ ఛైర్మన్ వెంకటస్వామి, సర్పంచ్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న కమిటీ సభ్యులు

వైకాపా పాలనలో ధార్మిక సంస్థలు నిర్వీర్యం

గుడివాడ, న్యూస్‌టుడే: వైకాపా పాలకుల నిర్లక్ష్యం వలన ధార్మిక సంస్థలు నిర్వీర్యమయ్యాయని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక జగన్నాథపురంలోని కమ్మవారి సత్రం ఆధీనంలో కమిటీ ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించారు. సత్రాన్ని పట్టించుకోకుండా వైకాపా పాలకులు పాపం చేశారన్నారు. దీని అభివృద్ధికి కమిటీ కృషి చేయాలన్నారు. ఛైర్మన్‌గా సూరపనేని శరత్ కుమార్(బాబీ), సభ్యులుగా ఎన్.మస్తాన్, తుమ్మల సుబ్బారావు, ఆదినారాయణ, గొర్రెల ప్రసాదు, రెడ్డి జాన్సి, గీత, పణి, ప్రియ, అన్నపూర్ణ, కనకదుర్గ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో నేతలు దింట్యాల రాంబాబు, బూరగడ్డ శ్రీకాంత్, వాసే మురళీ, పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, పండ్రాజు సాంబశివరావు, చేకూరి జగన్‌మోహన్ రావు, కంభంపాటి రవి, డాక్టర్ మన్నెం భవాని శంకర్, ఆలయ ఈవోలు శిరీష, యార్లగడ్డ వాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారాన్ని జయప్రదం చేయాలి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఈ నెల 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు నిమ్మకూరు గ్రామంలో తెదేపా జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని తెదేపా శ్రేణులు జయప్రదం చేయాలని నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు కోరారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ నూతన అధ్యక్షుడిగా వీరంకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్య దర్శిగా గోపు సత్యనారాయణ, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, నాగాయలంక, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, బండే శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ జిల్లా నాయకులు

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా వసతులు

ఘంటసాల, న్యూస్‌టుడే: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరి వసతులను వినియోగించుకుని వృద్ధిలోకి రావాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.కనకారావు అన్నారు. గురువారం ఘంటసాల ఎమ్మార్సీ కార్యాలయం వద్ద [illegible] గోడపత్రికను ఆవిష్కరించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షౌకత్ హుస్సేన్, మండల [illegible] పాల్గొన్నారు.

మొవ్వ (కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ మండలంలోని విద్యా శాఖాధికారి కార్యాలయం వద్ద మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో 'మన బడిని కాపాడుకుందాం' అనే నినాదంతో పోస్టరును ఆవిష్కరించారు. [illegible] ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పటం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. [illegible] ఎమ్మీవో-1, 2 లు [illegible], యూటీఎఫ్ నాయకులు రవీంద్రబాబు, రత్నగిరి తదితరులు పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణ ఫలితాలపై అవగాహన

పమిడిముక్కల: భూమిలోని పోషక విలువలు తెలుసుకుని చేసే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని మండల వ్యవసాయాధికారి గణేష్ రెడ్డి తెలిపారు. పమిడిముక్కలలో రైతులకు గురువారం 'నేల ఆరోగ్యం - భూసార పరిరక్షణ' అంశంపై శిక్షణ నిర్వహించారు. మట్టి నమూనాల సేకరణ, ఫలితాలను యాప్‌లో నమోదు ప్రక్రియ అంశాలపై రైతులకు శిక్షణ ఇచ్చారు. మండల వ్యవసాయ విస్తరణాధికారి సునీల్ గవాస్కర్, వ్యవసాయశాఖ అధికారులు నిర్మల, అరుణ, వీఏఏలు పాల్గొన్నారు.

వసూళ్లపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

పన్ను వసూలు చేస్తున్న డీఎల్‌పీవో

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన తోట్లవల్లూరులో డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుతో కలిసి గురువారం డీఎల్‌పీవో సంపత్ కుమారి ఇంటి పన్ను వసూళ్లకు తిరిగారు. ఆమె మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 20 శాతం మాత్రమే ఇంటి పన్ను వసూళ్లు జరిగాయని తెలిపారు. ప్రజలు గమనించి సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు.

ఫోన్ పక్కన పెట్టండి...పుస్తకం చేతపట్టండి

గుడివాడ: విద్యార్థులు సెల్ ఫోన్‌కు బానిసలు కాకుండా పుస్తకాలు చేతబట్టి బంగారు భవితను సొంతం చేసుకోవాలని గుడివాడ రూరల్ ఎస్.ఐ ఎన్.చంటిబాబు పేర్కొన్నారు. బిళ్లపాడులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సైబర్ క్రైమ్, బాల్య వివాహాల నివారణ, రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు సూర్య నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్.ఐ. చంటిబాబు

భోజన కార్మికుల సమ్మె నోటీసు

పమిడిముక్కల, న్యూస్‌టుడే: ఈనెల 12న జరిగే సార్వత్రిక సమ్మెలో తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మెలో పాల్గొంటున్నామని తెలుపుతూ గురువారం ఎమ్మీవోకు పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె నోటీసు అందచేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి గంగాధరరావు, మధ్యాహ్న భోజన మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వరమ్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

నాగరాజును స్ఫూర్తిగా తీసుకోవాలి

లక్ష్మీపురం(చల్లపల్లి): నిర్విరామ కృషితో గ్రూప్-2లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ శివరామదుర్గాపురం(సాలిపేట)కు చెందిన నందం నాగరాజును ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు గురువారం సత్కరించారు. చిన్నతనంలోనే అంధుడైనా, తండ్రి చనిపోయినా పట్టుదలతో విజేతగా నిలిచిన నాగరాజును యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. నాగరాజు తల్లి వెంకటేశ్వరమ్మ, ప్రముఖులు పీతా గోవిందరాజులు, పులి కొండ వెంకట్రావ్ పాల్గొన్నారు.

గురుకులం విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

పులిగడ్డ(అవనిగడ్డ గ్రామీణం): స్థానిక గురుకులంలోని దృష్టిలోపం ఉన్న 20 మంది విద్యార్థులకు జాతీయ అంధత్వ నివారణ సంస్థ సరఫరా చేసిన కళ్లజోళ్లను గురువారం సర్పంచి దాసరి విసయ్ కుమార్, ప్రధానాచార్యులు కె.జాన్‌తో కలిసి పంపిణీ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆచార్యులు పాల్గొన్నారు.

స్పర్శ కోల్పోతే జరిగే నష్టాలపై అవగాహన

ఎదురుమొండి(నాగాయలంక), న్యూస్‌టుడే: ఎదురుమొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్పర్శ ప్రోగ్రాంపై అవగాహన జరిగింది. చర్మంపై స్పర్శ లేని మచ్చలపై గ్రామస్థులకు వైద్యాధికారి కె.రాజేశ్వరరావు అవగాహన కల్పించారు. పాదాల వాపు, అరచేయి, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం లాంటి లక్షణాలు వుంటే ఆరోగ్య కార్యకర్తకు చూపించుకోవాలన్నారు. ఎదురుమొండి ఆరోగ్య కార్యకర్త వద్ద ఎండీటీ మందులు ఉచితంగా లభిస్తాయన్నారు. బి.రాజేంద్రకుమార్, కె.మౌనిక, జగన్‌మోహన్‌రావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోన్ అప్పగింత

పామర్రు: పామర్రుకి చెందిన యార్లగడ్డ యశస్విని తన ఫోన్ పోయిందని పామర్రు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఎస్ఐ విజయ భాస్కర్ సిబ్బందితో కలిసి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి చరవాణిని రికవరీ చేసి బాధితురాలికి అందించారు.

CAUTION NOTICE

General Public hereby informed that, Sri. MOPIDEVI BABU RAO S/o Venkateswar, Aged about 57 years, Occ: Business R/o D.No.2-228, Mopidevi Village and Mandal, Krishna District-A.P - 521125, cancelled the General Power of Attorney Dated: 23-01-2019 at S.R.O. Challapalli in favour of Sri. Kantamaneni Shiva Shankar, which is registered as Doct. No. BK-IV 1/2019 relating to M/s KANTI CONDUCTORS LIMITED (CIN No. U27203TG1989 PLC010554) oral on 01-07-2023 and same has been put into writing on 29-01-2026, accordingly the General Public and all authorities hereby cautioned not to deal any thing with said Sri. Kantamaneni Shiva Shankar on the strength of Doct. No.BK-IV 1/2019 registered at Sub-Registrar Office, Challapalli regarding the matters pertaining to said M/s KANTI CONDUCTORS LIMITED, as said General Power of Attorney Document has been revoked/ cancelled and it became null and void, due to which said Sri. Kantamaneni Shiva Shankar, does not have any power and authority to act as attorney of Sri. MOPIDEVI BABU RAO and Mr. Ravi Ramesh Babu S/o Koteswara Rao in all matters relating to said M/s KANTI CONDUCTORS LIMITED.

Inspite of this caution notice, if any body enters anything, the same shall be treated as null and void and not binding on my clients.

M/s M.N.R.ASSOCIATES
M.NARENDER REDDY
B.A. B.L. (Spl), PG-Cyber Law
Plot No.24, Soujanya Colony, Bowenpally, Secunderabad-500011, Ph: 9394759735.

సమ్మెను విజయవంతం చేయండి

మొవ్వ (కూచిపూడి) న్యూస్‌టుడే: మొవ్వలో గురువారం జరిగిన సమావేశంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు యూనియన్ లీడర్ రాజరత్నం మాట్లాడుతూ.. ఈ నెల 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, కోరారు. అనంతరం మొవ్వలోని సీపీడీవో ప్రసన్న విశ్వనాథ్‌కు తమ సమస్యలతో కూడిన సమ్మె నోటీసును అందచేశారు. యూనియన్ నాయకులు శివకుమారి, విజయలక్ష్మి, లక్ష్మి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

పెదపారుపూడి, న్యూస్‌టుడే: ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీటీఐయూ పామర్రు మండల కార్యదర్శి గంగాధర్ అన్నారు. పెదపారుపూడిలో గురువారం సార్వత్రిక సమ్మె బ్రోచర్‌ను సీటీఐయూ నాయకులు ఆవిష్కరించారు.

నీళ్ల ట్యాంకుకు మరమ్మతులు

రామకోటిపురం (అవనిగడ్డ గ్రామీణం): రామకోటిపురంలోని గ్రామస్థుల దాహార్తిని తీర్చే నీళ్ల ట్యాంకు నూతన సొబగులను సంతరించుకుంది. శిథిలావస్థకు చేరి ట్యాంకు మెట్లు ఊడిపోతున్నాయంటూ ఈనాడులో ప్రచురించిన కథనాలకు యంత్రాంగం స్పందించి రూ. 5లక్షలతో మరమ్మతులు చేయించినట్లు ఈవో కడవకొల్లు నవీన్ తెలిపారు. గ్రామస్థులకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తున్నట్లుగా పేర్కొన్నారు.



వీధి దీపాల ఏర్పాటు

మోపిదేవి, న్యూస్‌టుడే: పెదప్రోలు పంచాయతీలో నూతన విద్యుత్ స్తంభాలకు గురువారం లైట్లు బిగించారు. ఈనాడులో 'వీధి దీపాల వెలుగు లేదీ?' అన్న శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించారు.

'రాంబాబును అంతం చేయడానికి కుట్ర'

అవనిగడ్డ, న్యూస్‌టుడే: మాజీ మంత్రి అంబటి రాంబాబును అంతం చేయడానికి కుట్ర జరిగిందని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ ఆరోపించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని రాజకీయం చేయాలని చూసిన కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. కాపు కులంలో దిట్ట అయిన అంబటి రాంబాబును ఎదుర్కోనడం సాధ్యంకాక అంతం చేయడానికి తెదేపా నాయకులు, కార్యకర్తలు కుట్ర పూరితంగా ఇంటి మీదకు వెళ్లి దాడులు చేశారన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కుటుంబ సభ్యులు లిక్కర్ బుడ్డిపై ఎమ్మార్పీ కంటే రూ. 20, రూ. 30 అదనంగా వసూలు చేయిస్తున్నారన్నారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు రేపల్లె శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్, చింతలపూడి బాలు, గాజుల జయగోపాల్, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్రంలో విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్'

గుడివాడ: మాజీ ముఖ్యమంత్రి జగన్ పరామర్శ పేరుతో రాష్ట్ర ప్రజల మనసులలో విద్వేషాలను రెచ్చగొట్టడం సిగ్గుచేటని జనసేన నాయకుడు సందు పవన్ పేర్కొన్నారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని అధికారులు విచారణలో తేల్చినా.. ఇంకా జగన్ మోహన్ రెడ్డికి కనువిప్పు కలగలేదన్నారు. నాయకులు సయ్యద్ నజీర్, గాడి కిరణ్, వంగలపూడి రాము, శాంతి నాయుడు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మేళ్లమర్తిలంక సర్పంచి హఠాన్మరణం

మోపిదేవి, న్యూస్‌టుడే: మేళ్లమర్తిలంక పంచాయతీ సర్పంచి కొలసాని **వెంకటకృష్ణ(45)** గురువారం ఉదయం హఠాన్మరణం చెందారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయన గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య శిరీష, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వెంకటకృష్ణ భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గరికపాటి వెంకటేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇసుక క్వారీ ప్రారంభం

పాపవినాశనం(ఘంటసాల): పాపవినాశనంలో జిల్లా అధికారుల అనుమతితో ఇసుక క్వారీ గురువారం ప్రారంభమైంది. క్వారీ ప్రారంభం అయిన కొద్దిసేపటికే స్థానిక సొసైటీ సభ్యులు కొందరు వెళ్లి అనుమతులు లేవని కొద్దిసేపు అడ్డుకున్నారు. ఎస్సై వేమన చందన వెళ్లి అనుమతులు ఉన్నాయని వివరించారు.

రహదారి పనులు..

మోపిదేవి: వెంకటాపురం-పెదకళ్లేపల్లి రహదారి నిర్మాణం పనులు గురువారం ప్రారంభించారు. నాబార్డు రూ. 2.60కోట్లు కేటాయించగా 4.40 కిలోమీటర్ల మేర నూతన రహదారి నిర్మితం కానుంది.

ఆర్థిక సాయం అందజేత

ఘంటసాల, న్యూస్‌టుడే: శ్రీకాకుళం పంచాయతీ పరిధిలోని శీలంవారిపాలేనికి చెందిన జి.నాగు కాలుకు ఇటీవల శస్త్రచికిత్స జరిగింది. తెదేపా తెలుగు యువత రాష్ట్ర నాయకుడు తాడికొండ వెంకటేశ్వరరావు(చిన్నా) గురువారం రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. జనసేన నాయకులు వినయ్, వెంకటదుర్గాప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యాప్‌లో పంట నమోదు చేయాలి

గుడివాడ, న్యూస్‌టుడే: ప్రతీ పొలంలో సాగు చేసే పంట వివరాలు ఈ పంట యాప్‌లో నమోదు చేయాలని గుడివాడ మండల వ్యవసాయ అధికారిణి బి.అనంత లక్ష్మి పేర్కొన్నారు. పలు గ్రామాలలో రైతులకు ఈమేరకు అవగాహన కల్పించారు.

'జగన్ బుకాయించడం విడ్డూరం'

కోడూరు: తిరుమల పవిత్రతను పాడు చేసేవిధంగా జగన్ ప్రభుత్వ హయాంలో లడ్డూలో కల్తీ నెయ్యి వాడిన విషయం నిజమేనని, దీనిపై జగన్ బుకాయించడం విడ్డూరంగా ఉందని కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మర్రే గంగయ్య అన్నారు. అంబటి రాంబాబును జగన్ ఒక పావులాగా వాడుతున్నారన్నారు. నేతలు కోట రాంబాబు, పూతబోయిన కరుణకుమార్, కాగిత రామారావు, జరుగు ఆదినారాయణ, అప్పికట్ల వినోద్ పాల్గొన్నారు.

పరిపాలన చూసి ఓర్వలేని వైకాపా

పామర్రు: స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జనసేన నియోజకవర్గ బాధ్యుడు నరేష్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఆదరణ చూపడంతో వైకాపా అధ్యక్షుడికి భయం పట్టుకుందన్నారు. లడ్డు వివాదాన్ని దారి మళ్లించటానికి జగన్ పన్నాగాలు పన్నుతున్నారన్నారు. ఎంపీటీసీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వెంకట కృష్ణారావుకు నివాళి

కోడూరు, న్యూస్‌టుడే: కోడూరులోని ప్రధాన కూడలిలో ఉన్న మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి లింగారెడ్డిపాలెం శివారు చిన గుడుమోటు గ్రామస్థులు గురువారం నివాళులర్పించారు. మహ్మద్ లతీఫ్, మహ్మద్ ఆలీషా, మహ్మద్ భాషా, అబ్దుల్ రెహ్మాన్‌ఉన్నారు.

సాంబశివరావు సేవలు చిరస్మరణీయం

ఘంటసాల: ప్రముఖ రైతు, ఉమ్మడి రాష్ట్ర కబడ్డీ క్రీడాకారుడు అరవపల్లి సాంబశివరావు సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. కొత్తపల్లిలో సాంబశివరావు దశదినకర్మ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో పలువురు అఖిలపక్ష నాయకులు ఆయన చిత్రపటానికి నివాళుర్పించారు.

నేడు విద్యుత్తు అంతరాయం

పమిడిముక్కల: మండల పరిధిలోని అలిన ఖీపాలెం, ముసలనాయకునిపాలెం, చోరగుడి, గోపాలకృష్ణాపురంలలో శుక్రవారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నట్టు మచిలీపట్నం ఈఈ గోవిందరావు తెలిపారు.

కోడూరులో వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

కోడూరు, న్యూస్‌టుడే: కోడూరుకు చెందిన కొమ్ముకూరి గంగారాజు బుధవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిపోయి నేటి వరకు తిరిగి రాలేదు. ఆయన భార్య శ్రీవాణి కోడూరు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వ్యక్తి అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.చాణక్య గురువారం తెలిపారు. తన భర్త కోడూరులో పండ్ల దుకాణం నడుపుతూ, ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యేవాడని ఫిర్యాదులో పేర్కొంది.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

గుడివాడ, న్యూస్‌టుడే: ఆటోనగర్ వద్ద ఈనెల 3వ తేదీన మచిలీపట్నం వైపు నుంచి గుడివాడకు వస్తున్న ఓ లారీ ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న గుడూరు మండలం కంకటావ గ్రామానికి చెందిన వాకా శివ కుమార్‌ను ఢీకొంది. గాయాల పాలైన శివ కుమార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



(c) eenadu

గొల్లపూడి వద్ద తెలుగులో మాత్రమే ఏర్పాటు చేసిన బోర్డులు...

తెలుగే వెలుగండి.. మరొకటి మేలండి!

విజయవాడ బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన బోర్డులతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే డ్రైవర్లు అయోమయానికి గురవుతున్నారు. హైదరాబాద్-విజయవాడ మార్గం వైపు వివిధ రాష్ట్రాల నుంచి లారీల డ్రైవర్లు వస్తుంటారు. ఈ క్రమంలో లారీలు, వాహనాలను గొల్లపూడి వద్ద నుంచి విజయవాడ బైపాస్ మీదుగా విశాఖపట్నం తదితర ప్రాంతాలకు మళ్లించేందుకు తెలుగులో చక్కగా బోర్డులను ఏర్పాటు చేశారు. అయితే ఇతర రాష్ట్రాలకు చెందిన లారీల డ్రైవర్లకు మన భాష అర్థం కాక బైపాస్ వద్ద వాహనాలను నిలిపి ట్రాఫిక్ పోలీసులు, అక్కడ ఉన్న వారిని అడగాల్సిన పరిస్థితి నెలకొంది. అదే హిందీ, ఆంగ్లంలో కూడా బోర్డులను ఏర్పాటు చేస్తే డ్రైవర్లు సులభంగా తెలుసుకునే వీలుంటుంది. - గొల్లపూడి, న్యూస్‌టుడే

మత్తు పోతే.. భవిత నీదైతే.. జీవితాన్ని ప్రేమించు- డ్రగ్స్‌కు దూరంగా ఉండు' అనే నినాదంతో గురువారం నున్న పోలీసుస్టేషన్ పరిధిలో పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల కళానృత్యాలు, అవగాహన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ప్రయోజలం లేని పనులు

తాగునీరు లేక విజయవాడ ఆటోనగర్ కార్మికుల అవస్థ

ఆటోనగర్, న్యూస్‌టుడే

తాగునీరు లేక ఆటో నగర్ కార్మికులు అవస్థ పడుతున్నారు. ఆటోనగర్‌లో చిన్న, మధ్య, భారీ పరిశ్రమలు సుమారు 2600 ఉన్నాయి. దాదాపు 80 వేల మంది కార్మికులు పనులు చేసుకుంటూ బతుకుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది... తాగునీటి కష్టాలు తీరుతాయని కార్మికులు ఆనంద పడ్డారు. కానీ ప్రభుత్వం వచ్చి సుమారు 19 నెలలు అవుతున్నా.. ఈ సమస్య పరిష్కారం కాలేదు.

నిరుపయోగంగా ట్యాంకు

సుమారు 12 ఏళ్ల కిందట..

★ ఆటోనగర్‌కు తాగునీటి కోసం 12 ఏళ్ల కిందట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేశాయి. వీఎంసీకి చెందిన గంగిరెద్దుల దిబ్బ వాటర్ ప్లాంట్ నుంచి ఆటోనగర్‌కు పైప్ లైన్ వేశారు. అందుకు సుమారు రూ.3.2 కోట్లు ఖర్చు చేశారు. కొన్ని నెలలు నీరు సరఫరా అయింది. బిల్లుల చెల్లింపు విషయమై వీఎంసీ, ఐలా మధ్య తేడా వచ్చి సరఫరా నిలిచిపోయింది. ★ వీఎంసీ తాగునీటితో సంబంధం లేకుండా బోరు నీటిని ట్యాంక్‌కు ఎక్కించి.. ఆటో నగర్‌కు సరఫరా చేయాలని 2022లో రూ.3.32 కోట్లు ఖర్చు చేసి 6 లక్షల లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంక్, ఆర్వో ప్లాంట్ నిర్మించారు. ★ 12 ఏళ్ల కిందట వేసిన పైపులైన్ల పరిస్థితిపై అంచనా లేకుండా ట్యాంకు నిర్మించారు. చాలా ప్రాంతాల్లో వాల్వ్‌లు కనిపించడం లేదు. ఆటో నగర్‌లో భూగర్భ జలాలు కలుషితమైనందున.. తాగకూడదని తేలడంతో మళ్లీ వీఎంసీ నుంచి తాగునీటి సరఫరాకు యత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు ట్యాంక్‌ని పరిశీలించారు. పటమట ప్రాంతంలోని వీఎంసీ పైప్‌లైన్ నుంచి ట్యాంకుకు పైపులైన్ ఏర్పాటుకు రూ.కోటి కేటాయిస్తామని చెప్పారు. ఏడు నెలలైనా ఆ దిశగా అడుగులు పడడం లేదు. ట్యాంక్ నిరుపయోగంగా మారింది.

త్వరలో టెండర్లు

'తూర్పు' ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. 'ఆటోనగర్ ట్యాంక్‌కు వీఎంసీ నీరు సరఫరా చేసేలా పైపులైన్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తారు.' అని తెలిపారు.

విద్యాంజలి పోర్టల్‌పై అవగాహన

మాట్లాడుతున్న డీఈఓ చంద్రకళ

విజయవాడ సిటీ: పాఠశాలలకు కావాల్సిన వసతుల వివరాలు విద్యాంజలి పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ అన్నారు. విద్యాంజలి పోర్టల్‌పై జిల్లాలోని ఎంఈఓలు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ ఛైర్మన్లు, రిసోర్స్‌పర్సన్లకు ఒక రోజు శిక్షణ నగరంలోని సీవీఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పోర్టల్‌లో వివరాలు నమోదు చేయడం వల్ల వివిధ సంస్థల అధినేతలు, ప్రతినిధులు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆయా పాఠశాలల్లో వసతులు కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. పూర్వ విద్యార్థులు, ప్రవాసాంధ్రులు, గ్రామస్థులు స్పందించే అవకాశం ఉందని అన్నారు. అధికారులు పి.సురేశ్‌కుమార్, రజనికుమారి, ఎస్.అశోక్‌బాబు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ముంగిట మృత్యుగంట

- రద్దీ సమయాల్లోనే ఎక్కువ ప్రమాదాలు...
- మరణాలు కూడా ఆ సమయాల్లోనే...

రద్దీ సమయాల్లోనే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మరణాలు కూడా ఈ సమయాల్లోనే అధికంగా నమోదవుతున్నాయి. నిబంధనలు సరిగా పాటించకుండా నిర్లక్ష్యంగా నడపడంతోనే ప్రమాదాలు పెరుగుతున్నాయి. ప్రమాదాలు ఎక్కువగా ద్విచక్ర వాహనాల కారణంగానే జరుగుతున్నాయి. వీరు సరైన జాగ్రత్తలు తీసుకోకుండానే నడుపుతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య కూడా ఆందోళనకర స్థాయిలో ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయంలోనూ ఇదే పరిస్థితి. - ఈనాడు, అమరావతి

కోడూరుపాడులో ప్రమాదంలో నుజ్జయిన వాహనం

ఏయే వాహనాలు కారణంగా..?	ప్రమదాలు	మరణాలు
ద్విచక్ర వాహనం	377	137
ఆటో	133	28
కారు, జీపు, వ్యాన్	263	69
ట్రక్కు, లారీ	195	81
ఆర్టీసీ బస్సు	48	18
ప్రైవేటు బస్సు	17	3
మినీ, స్కూల్ బస్సు	7	1
ట్రాక్టర్, ట్రక్కు	31	18
ఇతర వాహనాలు	34	18

2025లో..
ప్రమదాలు 1105
గాయాలు 967
మరణాలు 373



అతివేగం.. నిర్లక్ష్యం..

☛ వాహనదారుల నిర్లక్ష్యమే ప్రమాదాలకు ప్రధాన కారణం. ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా అడ్డదిడ్డంగా వాహనాలు నడుపుతున్నారు. దీని వల్ల వారి ప్రాణాలతో పాటు ఎదుటి వారి ప్రాణాలు పోవడానికి కారకులవుతున్నారు. అవసరాలకు తగ్గట్లుగా నగర రోడ్లు విస్తరించలేదు. బెజవాడలో ఉన్న కెనాల్ రోడ్డు, బందరు, ఏలూరు రోడ్లు ప్రధానమైనవి.

☛ వీటితో పాటు నగరవ్యాప్తంగా దాదాపు 1,200 కి.మీ మేర అంతర్గత రహదారులు ఉన్నా ఇరుకుగా మారాయి.

☛ నగరంలో వాహనాలు కూడా ఇబ్బడిముబ్బడిగా పెరుగుతూనే ఉన్నాయి. ఫలితంగా ప్రమాదాలు అదుపులోకి రావడం కష్టతరంగా మారింది.

☛ యువత 350 సీసీ బైకులు, స్పోర్ట్స్ బైకులనూ అతి వేగంగా నడుపుతూ ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. రద్దీగా ఉండే రోడ్లపై కూడా అత్యంత వేగంగా నడుపుతున్నారు. ద్విచక్ర వాహనదారులలో ఎక్కువ మంది తలకు గాయం కావడంతోనే మరణిస్తున్నారు. రద్దీగా ఉండే రహదారులపై పాదచారులు రోడ్డు దాటాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

ఓవర్‌టేక్ చేసే సమయాల్లో జాగ్రత్త...

- వాసు, 'వీడు' స్వచ్ఛంద సంస్థ, విజయవాడ

ద్విచక్ర వాహనదారులు తు.చ తప్పకుండా నిబంధనలు పాటించాలి. లేన్ డిసిప్లిన్ పాటిస్తే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చు. బైక్‌లు నడిపేవాళ్లు భారీ వాహనాలు ఓవర్‌టేక్ సమయాల్లో జాగ్రత్తలు పాటించాలి. అతివేగంతో వాహనాలు నడపకూడదు. ఎక్కువగా అధికవేగం, నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

ఉద్యోగులూ.. మీరే ప్రగతి వారధులు

బెజవాడలో సందడే సందడి

మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్‌యాదవ్‌లను గజమాలతో సత్కరిస్తున్న ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, టి.వి.ఫణి పేర్రాజు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, మహిళా విభాగం నేతలు

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: నాలుగో మహాసభలను పురస్కరించుకొని ఏపీ ఐకాస అమరావతి ఆధ్వర్యంలో గురువారం లెనిన్ సెంటర్ నుంచి ఏలూరురోడ్డు మీదగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు తరలిరావడంతో నగరం కోలాహలంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, బొప్పరాజు నాయకత్వంలో డిమాండ్లు సాధించుకుంటాం అంటూ దారి పొడవునా ఉద్యోగులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం తుమ్మలనల్లి కళాక్షేత్రం వద్ద జెండా ఆవిష్కరించి సభను ప్రారంభించారు. ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రివర్గ ఉప సంఘం సభ్యులకు ఐకాస నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రే నేరుగా ఉద్యోగ సంఘాల చర్చల్లో పాల్గొడంపై ఆనందం వ్యక్తం చేశారు.

క్యాబ్ తరహాలో.. కిసాన్ డ్రోన్ల బుకింగ్

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: డ్రోన్ల సేవలను సులభంగా రైతులకు చేరువ చేయడానికి మరో ముందడుగు వేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి డి.ఎం.ఎఫ్.విజయకుమారి తెలిపారు. ఇందుకు కిసాన్ డ్రోన్ ఉబరైజేషన్‌కు రూపకల్పన చేసినట్లు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం చరవాణిలో యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం లేదా రైతుసేవా కేంద్రాల్లోని క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా సేవలను యాక్సెస్ చేయవచ్చని సూచించారు. డ్రోన్లతో అతి తక్కువ వ్యవధిలో 10 నిమిషాల్లో ఒక ఎకరం పొలంలో పురుగు నివారణ మందును సమానంగా పిచికారీ చేయడం సాధ్యమని వివరించారు. జిల్లాలో ఆర్‌కేవీవై 2024-25 పథకం కింద 35 కిసాన్ డ్రోన్లను అందించినట్లు తెలిపారు. యాప్ ద్వారా డ్రోన్లను బుక్ చేసుకుని, వినియోగించుకోవాలని ఆమె అన్నదాతలకు విజ్ఞప్తి చేశారు.

జలవనరులకు జవసత్వాలు

- ✧ దెబ్బతిన్న గట్లకు శాశ్వత మరమ్మతులు
- ✧ 140 పనులకు రూ.37 కోట్లు మంజూరు

ఈనాడు, అమరావతి

బుడమేరు వరదలకు విజయవాడ అతలాకుతలమైంది. వరద తీవ్రతకు బుడమేరు గట్టు... చెరువులు, డ్రెయిన్ల గట్లు కోతకు గురై బలహీనపడ్డాయి. కూటమి ప్రభుత్వం ఇప్పటికే బుడమేరు గట్లు బలోపేతం చేయగా... చెరువులు, డ్రెయిన్ల గట్ల బలోపేతం, పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. ప్రస్తుతం ప్రక్రియ టెండర్ల దశకు చేరుకోగా ఏప్రిల్‌లోగా పనులు పూర్తి చేయాలని కసరత్తు చేస్తున్నారు.

★ బుడమేరు వరద తాకిడికి గన్నవరం, గుడివాడ, మైలవరం,

మైలవరం పరిధిలో కోతకు గురైన డ్రెయిన్

పామర్రు, నూజివీడు నియోజకవర్గాల్లో గట్లు ఎక్కువగా బలహీనపడినట్లు అధికారులు గుర్తించారు. వీటి బలోపేతం.. మరీ ఎక్కువ దెబ్బతిన్న ప్రాంతాల్లో పునర్నిర్మిస్తారు. భారీగా కొట్టుకుపోయిన చెరువులకు తాత్కాలిక మరమ్మతులు చేయనున్నారు. ★ 110 చెరువు గట్ల పునర్నిర్మాణానికి రూ.27 కోట్లు మంజూరు చేశారు. 30 ప్రాంతాల్లో డ్రెయిన్ల గట్ల బలోపేతానికి రూ.10 కోట్లు కేటాయించారు. ★ వారంలో టెండర్లు పిలిచి ఫిబ్రవరిలో ప్రక్రియ పూర్తి చేసి మార్చిలో పనులు మొదలు పెట్టి ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలనేది జలవనరులశాఖ లక్ష్యం.

పాతాలు నేర్వాలి.. ★ వరదలతో రూపు చెదిరిన బుడమేరు గట్ల బలోపేతానికి రూ.43 కోట్ల విలువైన 126 పనులు మంజూరు చేస్తే.. ఓ ప్రజాప్రతినిధి 20 శాతం కమీషన్ తీసుకుని వైకాపా నేతలకు సన్నిహితంగా ఉండే కడప గుత్తేదారులకు అప్పనంగా అప్పగించారు. వారు అరకొరగా పనులు చేసి సొమ్ము చేసుకున్నారు. ★ అత్యవసర పనుల పేరుతో ప్రభుత్వ అనుమతులు రాకుండానే పనులు చేయించేసి మరో పెద్ద తప్పు చేశారు. ★ ముందు పనులు చేసిన గుత్తేదారులకే పనులు అప్పగించేందుకు అధికారులపై ఒత్తిడి చేశారు. ★ ఇలాంటి వ్యవహారాలు పునరావృతమైతే పనుల్లో నాణ్యతకు నీళ్లొదిలినట్లే. ★ దీనిపై ఇరిగేషన్ ఎస్ఈ మోహనరావు మాట్లాడుతూ.. టెండర్లు, పనులు నిబంధనల ప్రకారం చేస్తామనీ, అతిక్రమణలకు తావుండదని తెలిపారు.

తీరంలో అలలపై తేలిపోదామా..

✶ భవానీ ద్వీపం ఒడ్డున హౌస్‌బోటు కార్యకలాపాలు ప్రారంభం ✶

కృష్ణానది అలలపై విహారం చేస్తూ అందాల్ని తిలకించేలా ఏర్పాటు చేసిన హౌస్ బోట్ కార్యకలాపాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. నగర వాసులతో పాటు పర్యాటకులకు సరికొత్త అనుభూతిని కలిగించేలా ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ(ఏపీటీడీసీ), ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో హౌస్‌బోట్‌లను ఏర్పాటు చేశారు. కేరళ, తదితర ప్రాంతాల్లోనే నీటిపై హౌస్‌బోట్లు ఉన్నాయి. కృష్ణానది మధ్యలో ఉన్న భవానీద్వీపం ఒడ్డున ఈ బోట్లను ఉంచారు. ప్రస్తుతం మూడు రకాల బోట్లు అందుబాటులో ఉన్నాయి. సందర్శకులు, పర్యాటకులు కృష్ణానది విహారంతో పాటు హౌస్ బోటులోనే బస చేసే అవకాశం ఉంది. కపుల్ ఫ్లోటింగ్ హోం, రొమాంటిక్ ఫ్లోట్ ఎన్ డెన్, ఫ్లోట్ పీవోడీ పేరుతో బోట్లను సిద్ధం చేశారు. రాత్రి సమయంలో బోట్లలోనే బస చేసే వీలుంది. భోజనం, అల్పాహారం, టీవీ వీక్షణ తదితర సౌకర్యాలు ఉన్నాయి. ఒక్కో బోటును బట్టి ప్యాకేజీలు రూపొందించారు. - భవానీపురం, న్యూస్‌టుడే

కృష్ణానదిలో విద్యుత్తు కాంతులతో సిద్ధం చేసిన బోట్లు

తుపాకీతో బెదిరించి.. కౌంటర్‌లో నగదు దోచి!

- ★ వేతనాలు ఇవ్వలేదు... ఉద్యోగం నుంచి తీసేశారని కక్షతో..
- ★ గ్యాస్ ఏజెన్సీలో ఉద్యోగినులను బెదిరించి రూ.లక్షతో పరారు

ధీరజ్ భజరంగ్ దినేష్

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - భవానీపురం: తమకు వేతన బకాయిలు ఇవ్వకుండా ఉద్యోగం నుంచి తొలగించడంతో... ఆగ్రహంతో గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి తుపాకీతో బెదిరించి.. కౌంటర్‌లో డబ్బు తీసుకెళ్లిన ఘటన విజయవాడలో చోటు చేసుకుంది. వైకాపా నేత మల్లాది విష్ణు సోదరుడి గ్యాస్ ఏజెన్సీలో బుధవారం రాత్రి జరిగిన ఘటన కలకలం సృష్టించింది. సీసీపుటేజీ మేరకు.. అది అసలు తుపాకీ కాదనీ, బొమ్మ తుపాకీ అని పోలీసులు భావిస్తున్నారు.

కస్టమర్ల ఫిర్యాదుతో..: విద్యాధరపురంలో మల్లాది రాజేంద్రప్రసాద్ గ్యాస్ ఏజెన్సీ నడుపుతున్నారు. ఇందులో గ్యాస్ డెలివరీ బాయ్స్‌గా రాజస్థాన్ నుంచి వచ్చిన ఎనిమిది మందిని నిరుడు జూన్‌లో పనిలో పెట్టుకున్నారు. వసతి కూడా కల్పించారు. వీరికి తెలుగు రాకపోవడం, హిందీలోనే మాట్లాడటంతో కస్టమర్లు పలుమార్లు ఫిర్యాదు చేశారు. వీరిని మార్చి స్థానికులను పెట్టుకోమని సూచించారు. కస్టమర్ల ఒత్తిళ్లతో ఇటీవల వీరిని తొలగించగా.. ఆరుగురు రాజస్థాన్ వెళ్లిపోయారు. జోధ్‌పూర్‌వాసి భజరంగ్, బికనీర్‌వాసి దినేష్‌లే మిగిలారు.

విద్యాధరపురంలోని గ్యాస్ ఏజెన్సీ

పక్కా ప్రణాళికతో..: వీరికి యాజమాన్యం జీతాలివ్వలేదు. తమకు బకాయిలిస్తే.. మంగళగిరి వెళ్లి పని చేసుకుంటామన్నారు. బుధవారం రాత్రి 8.45 గంటలకు గ్యాస్ ఏజెన్సీకి భజరంగ్, దినేష్‌లు ధీరజ్‌తో వచ్చి.. యూనిఫామ్ అప్పగించారు. అప్పుడు ఇద్దరు ఉద్యోగినులు ఆరోజు కలెక్షన్లు లెక్కిస్తున్నారు. తమ జీతం గురించి వీరు ఉద్యోగినులతో గొడవపడ్డారు. యాజమాన్యానికి ఫిర్యాదు చేస్తామని ఉద్యోగినులు హెచ్చరించగా భజరంగ్ తుపాకీతో వారిని బెదిరించాడు. ఒకరు బయటకెళ్లి షట్టర్ దించగా.. ఇద్దరు కౌంటర్‌లోని రూ.లక్ష, రెండు ఫోన్లతో ఉడాయించారు.

ద్విచక్ర వాహనంపై పరారు: గ్యాస్ ఏజెన్సీ బయట నిలిపిన ద్విచక్ర వాహనంపై ముగ్గురూ పరారయ్యారు. ఈవిషయాన్ని ఏజెన్సీ నిర్వాహకులు భవానీపురం పోలీసులకు చెప్పగా.. వారొచ్చి సీసీ కెమెరాలను పరిశీలించారు. క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించింది. ఏజెన్సీ వద్ద ఆధార్, పాన్‌కార్డుల్లో చిరునామాల మేరకు విచారణ ప్రారంభించారు. సితార సెంటర్ వైపు వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో నమోదైంది. వీరు రాజస్థాన్ వెళ్లి ఉండొచ్చని భావిస్తున్నారు. అర్ధరాత్రి బస్టాండు, రైల్వేస్టేషన్‌లో సీసీపుటేజీ పరిశీలించినా జాడలేదు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేశారు. నిందితుల స్వస్థలాలకు ప్రత్యేక బృందాన్ని పంపిస్తున్నారు. వారు వాడింది అసలు తుపాకీ అయితే ఎక్కడి నుంచి తెచ్చారోనని ఆరా తీస్తున్నారు.

తిరువూరులో ఏకైక బార్‌కు పోటాపోటీ

లాటరీ ద్వారా 21 బార్లు కేటాయింపు

న్యూస్‌టుడే, సూర్యారావుపేట: ఎన్టీఆర్ జిల్లాలో మిగిలిపోయిన బార్లకు గురువారం ఉదయం కలెక్టరేట్‌లో లాటరీ తీశారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 55 బార్లు మిగిలిపోగా వాటిలో నాలుగు అంత కన్నా ఎక్కువ దరఖాస్తులు వచ్చిన 21 బార్లకు కలెక్టర్ లక్ష్మీశ లాటరీ తీసి కేటాయించారు. తిరువూరు మున్సిపాలిటీ పరిధిలో ఒకే ఒక బార్ ఉండగా దానికి 9 మంది పోటీ పడ్డారు. ఉత్కంఠభరితంగా సాగిన లాటరీలో చలసాని హేమసునీల్ బార్‌ను గెలుచుకున్నారు. ఒక బార్‌కు ఒకే ఒక దరఖాస్తు పడడంతో నిబంధనల ప్రకారం లాటరీ తీయలేదు.

కొండపల్లిలో మూడింటికి పోటీ.. కొండపల్లి మున్సిపాలిటీలో మూడు బార్లకు పోటీ వచ్చింది. రెండు బార్లకు నలుగురేసి చొప్పున దరఖాస్తులు ఇవ్వగా వాటికి లాటరీ తీసి ఒక్కొక్కరికి కేటాయించారు. కొండపల్లిలోని మరో బార్‌కు పాలడుగు కిరణ్‌కుమార్ మూడు దరఖాస్తులు వేయగా, పెదర్ల కుటుంబరావు ఒకే దరఖాస్తు వేశారు. దీనికి లాటరీ తీయగా ఒకే దరఖాస్తు వేసిన కుటుంబరావుకు లాటరీ దక్కింది.

సీరియల్ నంబరు చూపుతున్న కలెక్టర్ లక్ష్మీశ

17 బార్లకు ఏకగ్రీవం: గురువారం నిర్వహించిన లాటరీలో మిగిలిన 17 బార్లకు ఒక్కొక్కరే నాలుగేసి దరఖాస్తులు వేశారు. దీంతో లాటరీ తీయనవసరం లేకుండానే వారికి కేటాయించారు. కలెక్టర్ లక్ష్మీశ లాటరీ తీసి లబ్ధిదారులకు కేటాయించారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ టి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్.వి.రామశివ అధికారులు పాల్గొన్నారు.

(c) eenadu

నదీతీరం.. ఆకతాయిలకు నిలయం

భవానీపురం, న్యూస్‌టుడే

విజయవాడ బస్టాండ్ సమీపంలోని పద్మావతి ఘాట్ వద్ద నుంచి పున్నమి, భవానీ, గొల్లపూడి, సూరాయిపాలెం, పవిత్ర సంగమం తదితర స్నానఘాట్‌ల వద్దకు ఎక్కువ మంది ఆకతాయిలు వస్తున్నారు. కొందరు అక్కడే మద్యం తాగి గొడవలకు దిగుతున్నారు.

పున్నమిఘాట్ వద్ద సందర్శకులు

☛ గత నెల 11న ఇద్దరు రౌడీషీటర్లు, మరో ముగ్గురు మద్యం మత్తులో పున్నమిఘాట్ సమీపంలో కారులో వేగంగా చక్కర్లు కొట్టారు. కారును ఎందుకు వేగంగా వెళ్తున్నారంటూ అక్కడ ఉన్న వారు ప్రశ్నించడంతో వారిపైకి పోనిచ్చారు. దీంతో తొమ్మిదేళ్ల బాలుడు సహా ముగ్గురు గాయపడ్డారు.

☛ గత నెల 15న రాత్రి నది ఒడ్డున పిండాల ఘాట్ వద్ద ఏఆర్ కానిస్టేబుల్ ఎం.శ్రీను, మరో ఇద్దరిపై ఆకతాయిలు మద్యం మత్తులో అకారణంగా కొట్టారు.

ఈ సంఘటనలే కాకుండా అనేక సంఘటనలు నదీతీర ప్రాంతంలో ఇటీవల కాలంలో జరుగుతున్నాయి. పోలీసుల గస్తీ తగ్గడంతో ఆకతాయిలు, రౌడీషీటర్లు, గంజాయి బ్యాచ్ చేరిపోయి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. కృష్ణా నదీ తీరం ఆకతాయిలకు అడ్డాగా మారుతుంది. ముఖ్యంగా గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లకు నిలయంగా మారింది. చీకటి పడితే వారంతా నదీతీర ప్రాంతం వద్దకు వచ్చి ఉంటున్నారు.

చీకటిపడితే అసాంఘిక కార్యక్రమాలు

కృష్ణానదీ తీరంలో ఇటీవల కాలంలో ఎగ్జిబిషన్‌లు, ఈవెంట్లు, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీంతో సందర్శకుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుంది. వారాంతం రోజుల్లో ఆ విధంగా వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే... నదీ తీర ప్రాంతంలో గస్తీ నిర్వహణకు ప్రత్యేకంగా చర్యలేమీ చేపట్టని పరిస్థితి. దీంతో ఆకతాయిలు ఎక్కువ మంది చీకటి పడితే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. వారికి సామాజిక మాధ్యమాల్లో ఖాతాలు ఉండడంతో అసభ్యంగా రీల్స్ చేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే ఎదురుదాడికి దిగుతున్నారు. మందుబాబులు ఆటోల్లో ఘాట్‌ల వద్దే మద్యం తాగుతున్నారు. దీంతో నగరవాసులు కుటుంబసమేతంగా రావాలంటే హడలిపోతున్నారు.

పర్యవేక్షణ అవసరం...

బస్టాండ్ సమీపంలో ఉండే పద్మావతి, సీతమ్మవారి పాదాలు, భవానీపురంలోని పున్నమి, భవానీఘాట్‌లు నిత్యం సందర్శకులతో రద్దీగా ఉంటుంది. దీంతో గంజాయి, బ్లేడ్ బ్యాచ్ సభ్యులు ఎక్కువగా వస్తున్నారు. ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమం ప్రాంతం ఆకతాయిలు, మందుబాబుల అడ్డాగా ఉంది. పోలీసులు ఆయా ప్రాంతాల్లో దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మత్తుకు దూరంగా ఉంటే బంగారు భవిష్యత్తు

ఈగల్ టీం ఐజీ ఆకే రవికృష్ణ

సైకిల్‌ర్యాలీలో ఐజీ ఆకే రవికృష్ణ, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, సీపీ రాజశేఖరబాబు తదితరులు

పాయకాపురం, న్యూస్‌టుడే: మత్తుకు దూరంగా ఉంటే ప్రతి ఒక్కరికి బంగారు భవిష్యత్తు సాధ్యపడుతుందని రాష్ట్ర ఈగల్ టీం ఐజీ ఆకే రవికృష్ణ అన్నారు. 'జీవితాన్ని ప్రేమించు-డ్రగ్స్‌కు దూరంగా ఉండు' అనే నినాదంతో పదో రోజు అవగాహన ర్యాలీ నున్న పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. వాంబేకాలనీ జీబ్లాక్ నుంచి ర్యాలీ ప్రారంభమై సాయంత్రం రాధానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగిసింది. 200 మంది విద్యార్థులు సైకిల్ తొక్కుతూ యాత్ర నిర్వహించారు. మొత్తం 114 కి.మీ యాత్ర నగర పోలీసుల ఆధ్వర్యంలో కొనసాగగా, నున్న పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం 15 కి.మీ ఈ యాత్ర కొనసాగింది. ఆకే రవికృష్ణ మాట్లాడుతూ...ప్రతి వీధి, ప్రతి రోడ్డుపై డ్రగ్స్ వినియోగానికి ఆస్కారం ఉన్న చోట ప్రత్యేక డ్రైవ్‌లు, తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐదుగురు మహిళా పోలీసు అధికారుల భాగస్వామ్యంతో 500 కి.మీకు పైగా జిల్లా అంతటా డ్రగ్స్‌పై దండయాత్ర పేరుతో విస్తృత యాంటీ డ్రగ్స్ ప్రచారం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ...గత వైకాపా ప్రభుత్వ హయాంలో 9వేల ఎకరాలలో గంజాయి సాగు జరిగేదని, నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించడంతో పాటు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే డ్రగ్స్ సరఫరాను నియంత్రించామని తెలిపారు. ఏపీని డ్రగ్స్‌ఫ్రీ రాష్ట్రంగా మార్చేందుకు సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్‌లు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. నగర పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ... నగరంలో 12వేల సీసీ కెమెరాలు, డ్రోన్‌లు, న్యాట్‌గ్రిడ్ డేటా బేస్ ద్వారా నిఘా కొనసాగిస్తున్నామన్నారు. ఎక్కడైనా నేరం జరిగిన వెంటనే తక్షణ చర్యలు తీసుకునేలా వ్యవస్థను బలోపేతం చేశామని తెలిపారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 112 లేదా 1972కు తెలపాలని ఆయన కోరారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో గోడపత్రికను ఆవిష్కరించారు. సాయంత్రం ముగింపు కార్యక్రమంలో ఏడీసీపీ జి. రామకృష్ణ, ఏసీపీ స్రవంతిరాయ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంధ్యామాధురి, నున్న పోలీసుస్టేషన్ సీఐ కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన కళానృత్యాలు, అవగాహన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డ్రగ్స్ తీసుకుంటే వచ్చే సమస్యలను వారు ప్రదర్శించారు.

సేవాభావంతో సాగునీటి సంఘాల పనులు

జీఎస్టీ విధానం తొలగించాలని సీఎంకు ఆళ్ల వినతి

విజయవాడ (ఎన్టీఆర్ కలెక్టరేట్), న్యూస్‌టుడే: సాగునీటి సంఘాల పరిధిలో కాల్వల నిర్వహణ, మరమ్మతుల పనులు రైతు ప్రతినిధులు సేవాభావంతో చేస్తున్న క్రమంలో ప్రస్తుతం ఉన్న జీఎస్టీ విధానాన్ని తొలగించాలని సీఎం చంద్రబాబుకు వినతిపత్రం సమర్పించినట్లు ఏపీ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు తెలిపారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమక్షంలో దీనిపై సీఎంకు వివరించినట్లు పేర్కొన్నారు. అమరావతిలో నీరు-ప్రగతి-జలహారతి పేరిట గురువారం జరిగిన రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సమావేశంలో రాష్ట్ర ప్రతినిధిగా ఆళ్ల హాజరయ్యారు. అనంతరం విజయవాడలోని సాగు నీటి సంఘాల సమాఖ్య కార్యాలయంలో సాయంత్రం ఆ వివరాలు వెల్లడించారు. సాగునీటి సంఘాల అధ్యక్షులు, డీసీ, పీసీ కమిటీల ఛైర్మన్లు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి వివరాలతో సీఎంకు వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. చిన్నతరహా నీటి పారుదల వ్యవస్థలో సాగు నీటి చెరువులు ప్రస్తుతం బినామీ మత్స్యకార సంఘాల పరిధిలో ఉన్నాయని, ఆర్థిక వనరులు దుర్వినియోగం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వీటి నిర్వహణ బాధ్యతలను సాగునీటి సంఘాలకు అప్పగించాలన్నారు.

ఆళ్లను సత్కరించిన సీఎం.. నాగార్జునసాగర్ ఎడమ కాలువ మూడో జోన్‌లో ఆయకట్టుకు సమర్థంగా నీటి యాజమాన్యం నిర్వహించి 20వేల ఎకరాల ఆరుతడి పంటలకు సాగునీరు, 92 చెరువులకు తాగునీరు ఇచ్చి లబ్ధి చేకూర్చిన డీసీ వైస్-ఛైర్మన్, సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్లను, సీఎం చంద్రబాబు శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

22, 23 తేదీల్లో పీడీఎస్‌యూ జాతీయ మహాసభలు

విజయవాడ (గాంధీనగర్): ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జాతీయ ప్రథమ మహాసభలను ఈ నెల 22, 23 తేదీల్లో విజయవాడలో నిర్వహిస్తున్నట్లు జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో మహాసభ గోడపత్రికను ఆవిష్కరించిన అనంతరం అయన మాట్లాడారు. ఈ మహాసభల్లో దేశంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యార్థుల హక్కులపై ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం- 2020 విద్యను వ్యాపార సరకుగా మార్చివేసి వ్యాపారీకరణ, కార్పొరేటీకరణను పెంచే విధంగా ఉందని, దేశంలోని ప్రభుత్వ యూనివర్సిటీల్లో కులం, మతం పేరుతో విద్యార్థుల మధ్య వివక్షను పెంచి పోషించే విధంగా విధానాలను ప్రకటిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు యు.గనిరాజు, విజయ్‌కన్నా, వెంకటరెడ్డి, ఎస్.కిరణ్‌కుమార్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ విలువకు నాలుగురెట్ల పరిహారం ఇవ్వాలి

సమావేశంలో పాల్గొన్న వీరులపాడు, కంచికచర్ల మండలాల రైతులు

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: బాహ్యవలయ రహదారి(ఓఆర్ఆర్) కింద భూములు కోల్పోయే రైతులకు బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, రోడ్డు వెడల్పు తగ్గించాలని ఓఆర్ఆర్ రైతులు డిమాండ్ చేశారు. మండల పరిధి జుజ్జూరు గ్రామ శివాలయంలో వీరులపాడు, కంచికచర్ల మండలాలకు చెందిన 30 మంది రైతులు గురువారం సమావేశమయ్యారు. రైతుల చేపట్టే భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ఓఆర్ఆర్‌ను మొదట 140 మీటర్లుగా ప్రభుత్వం ప్రతిపాదించగా.. ఈ ఏడాది జనవరి 5వ తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్‌లో 250 మీటర్లకు పెంచారన్నారు. బఫర్ జోన్ పరిధి మరో 500 మీటర్లు ఉంటుందనే ప్రచారం జరుగుతోందని రైతులు వాపోయారు. 250 మీటర్ల భూసేకరణ అనేది మితిమీరిన ఏకపక్ష నిర్ణయమని రహదారి వెడల్పును 70 మీటర్లకు కుదించాలని వారు కోరారు. సెక్షన్26(1) భూసేకరణ ప్రకారం.. రైతులకు నాలుగు రెట్లు అధికంగా పరిహారం చెల్లించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువకు, మార్కెట్ విలువకు ఎంతో వ్యత్యాసం ఉంటుందని, రైతులకు మార్కెట్ విలువ పరిగణనలోకి తీసుకుని నాలుగు రెట్లు అధికంగా పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక సంఘం నాయకులు కోట కల్యాణ్, చాట్ల రవి, రైతులు గంగిరెడ్డి రంగారావు, నన్నపనేని భాస్కరరావు, మల్లెల సుబ్బారావు, మంగినేని ఏడుకొండలు, జ్ఞానరెడ్డి, బోజెడ్ల శ్రీనివాసరావు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాల సొసైటీ నిబంధనలపై అవగాహన తప్పనిసరి

మాట్లాడుతున్న కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ ఆంజనేయులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: విజయ డెయిరీ పాల సొసైటీ అధ్యక్షుల సొసైటీ నిబంధనలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు సూచించారు. పాల ఫ్యాక్టరీ ఆవరణలోని 'వి' కన్వెన్షన్‌లో సొసైటీ (బైలా) నిబంధనలపై గన్నవరం క్లస్టర్ పరిధిలోని పాల సొసైటీ అధ్యక్షులకు అవగాహనా సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం పాలకవర్గం బాధ్యతలు, పాల సంఘాల ఆడిట్ నిర్వహణ, సొసైటీ ఎన్నికల నిర్వహణ, వార్షిక సర్వసభ్య సమావేశాలు నిర్వహించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతిలో పశుపోషణ చేపట్టడం వల్ల ఖర్చులు తగ్గుతాయని చెప్పారు. జ్యూరీ, హెడ్జ్ లూసర్న్, సూపర్ నేపియర్ వంటి పశుగ్రాసాలు పచ్చిమేతగా వినియోగించడం వల్ల పాల ఉత్పత్తి పెరగడంతో పాటుగా పశువుల పునరుత్పత్తి సామర్థ్యం కూడా మెరుగు పడుతుందని అన్నారు. ఇటీవల ప్రారంభించిన రెజీ వెట్‌కేర్ యాప్ ద్వారా పశువుల ఆరోగ్యంపై పూర్తిస్థాయి నిఘా, చూడు నిలవని గేదెలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సకాలంలో చూడు కట్టించే విధానం, పశు ఆరోగ్య పరిరక్షణ కోసం కృష్ణా మిల్క్ యూనియన్ తీసుకుంటున్న చర్యలపై సంఘ అధ్యక్షులకు వివరించారు. సదస్సులో విజయ డెయిరీ ఎం.డి. కొల్లి ఈశ్వరబాబు, గన్నవరం క్లస్టర్ సమితి బోర్డు, ట్రస్టు బోర్డు డైరెక్టర్స్, ఫీడ్ కమిటీ సభ్యులు, సంఘ అధ్యక్షులు, అధికారులు పాల్గొన్నట్లు వివరించారు.

అర్జున స్తంభ శాసనానికి ప్రతి లిపి

ప్రతి లిపి చేస్తున్న పురావస్తు శాఖ అధికారులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: భారత్ శ్రీ ప్రాజెక్టు కింద ఇంద్రకీలాద్రి దిగువన ఉన్న అక్కన్న మాదన్న గుహల్లో ఉన్న అర్జున స్తంభ శాసనానికి పురావస్తు శాఖ అధికారులు ప్రతి లిపి కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. కిరాతార్జున స్తంభంగా ప్రసిద్ధి చెందిన స్తంభంపై 9వ, 10వ శతాబ్దాలకు చెందిన పురాతన తెలుగు అక్షర శైలిలో శాసనం రాసి ఉంది. పెచువాడ(బెజవాడ) నివాసి అయిన కలియ బోయ కుమారుడు త్రికోటి బోయ ఈ స్తంభాన్ని స్థాపించినట్లు చరిత్రలో ఉందన్నారు. ఈ శాసనాన్ని చెక్కిన శిల్పి పేరు విజయాచార్యులుగా పురావస్తు శాఖ అధికారులు నిర్ధారణ చేశారు.

'సౌర విద్యుత్తు మిగులు చెల్లింపుల నిలిపివేత అన్యాయం'

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: వినియోగదారులు సౌర విద్యుత్తు మిగులును పంపిణీ సంస్థలకు అందిస్తున్నా వారికి నెల నెల బిల్లుల చెల్లింపులను నిలిపివేయడం అన్యాయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం విద్యుత్తు నియంత్రణ మండలి ఆన్‌లైన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బిల్లుల చెల్లింపుల్లో అలస్యమైతే ప్రతినెలా పెనాల్టీలతో సహా వసూలు చేస్తూ వినియోగదారులకు ఇవ్వాల్సిన నగదు నెలనెలా ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. [illegible], కుప్పం, [illegible] ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం కొనుగోలు ఒప్పందంపై విద్యుత్తు నియంత్రణ మండలి ఆన్‌లైన్‌లో విచారణ జరిపింది. దీనికి విజయవాడ నుంచి పాల్గొన్న బాబూరావు ఒప్పందంపై సీపీఎం పార్టీ అభిప్రాయాలు, అభ్యంతరాలను తెలిపారు. ప్రతి యూనిట్ స్టోరేజ్‌కి మొత్తం రూ.1.92 చెల్లింపులను చేసుకున్న ఒప్పందం అక్రమమన్నారు. ఇది కంపెనీలకు మేలు చేయడం, వినియోగదారులకు భారమవుతుందన్నారు. ఇతర రాష్ట్రాలు 5, 7 సంవత్సరాలకు ఒప్పందాలు చేసుకుంటుండగా, మన రాష్ట్రంలో 12 సంవత్సరాలకు ఒప్పందం ప్రతిపాదించడం సరికాదన్నారు. గత పదేళ్ల కాలంలో బ్యాటరీ స్టోరేజ్ పెట్టుబడి వ్యయం, రేట్లు 80 శాతం తగ్గాయని, భవిష్యత్తులో మరింత తగ్గుతాయన్నారు. ఈ నేపథ్యంలో 12 ఏళ్ల ఒప్పందాలు వినియోగదారులకు భారమే అవుతాయన్నారు. [illegible] అనే సంస్థకు 7 పైసలు ట్రేడింగ్ మార్జిన్ ఇవ్వాలని ప్రతిపాదించడం దారుణమని, టెండర్లు పిలిచి వాటిపై నిర్ణయం తీసుకునే సామర్థ్యం రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యుత్తు పంపిణీ సంస్థలకు లేదా అని ప్రశ్నించారు. కేంద్రం ఒక్కో మెగావాట్‌కు రూ.27 లక్షలు ఇస్తుండగా బడా కంపెనీలకు అధిక రేట్లు చెల్లించాల్సిన అవసరం ఏముందన్నారు. సౌర విద్యుత్తు వినియోగదారులను ప్రోత్సహించాల్సింది పోయి వారికి ప్రతినెలా ఇవ్వాల్సిన మిగులు డబ్బులు ఇవ్వటం లేదన్నారు. నియంత్రణ మండలి జోక్యం చేసుకుని ప్రతి నెలా చెల్లించేలా ఏర్పాట్లు చేయాలని బాబూరావు డిమాండ్ చేశారు.

బాలుడే.. కానీ ముదిరిపోయాడు!

15 ఏళ్లకే చోరీల బాట

స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలతో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బి.వి.రామారావు, సిబ్బంది

మధురానగర్, న్యూస్‌టుడే: చిన్న వయసులోనే చదువు మానేసాడు. 15 ఏళ్లకే దొంగతనాలు ప్రారంభించాడు. తాళం విరిచి ద్విచక్ర వాహనాలు మాయం చేసేవాడు. తాళం వేసి ఉన్న ఇళ్లను ఎంపిక చేసుకుని బద్దలు కొట్టి చోరీలకు పాల్పడేవాడు. ఇలా వరుస నేరాలతో పోలీసులను పరుగులు పెట్టిస్తున్న చిట్టినగర్‌కు చెందిన ఒక బాలుడు ఎట్టకేలకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు దొరికిపోయాడు. ద్విచక్ర వాహనాలు, వెండి పూజా సామాగ్రి చోరీ కేసులో ఇతడిని అరెస్టు చేసి 3 ద్విచక్ర వాహనాలు, అరకిలో వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

విజయవాడ చిట్టినగర్‌కు చెందిన బాలుడు చిన్నపుడే చదువు మానేసి దొంగతనాలకు అలవాటు పడ్డాడు. తాళం వేసి ఉన్న ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుంటాడు. వాటిని దొంగిలించి ఏదో ఒక ధరకు అమ్మేస్తాడు. గంజాయి, మద్యం తాగి జల్సాలు చేస్తాడు. డబ్బులు అయిపోగానే మళ్లీ నేరాలకు పాల్పడతాడు. గత ఏడాది హైదరాబాద్‌లో ఒక చరవాణిని లాక్కుని పారిపోయిన కేసులో అక్కడి పోలీసులు అరెస్టు చేసి జువైనల్ హోంకు తరలించారు. ఆ కేసులో ఏడాదిగా హోంలోనే ఉన్నాడు. గతేడాది డిసెంబరులో జైలు నుంచి విడుదలై విజయవాడకు చేరుకున్నాడు.

నగరంలో 4 కేసులు..

సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2 ద్విచక్ర వాహనాల చోరీ కేసులు ఉన్నాయి. అజిత్‌సింగ్‌నగర్‌లో ఈ నెలలో ఒక ద్విచక్రవాహనం, కేదారేశ్వరపేటలోని ఒక ఇంటి తాళం పగలకొట్టి వెండి పూజా సామాగ్రి చోరీ చేశాడు. దీనిపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రెండు చోరీ కేసుల్లో కీలకమైన ఆధారాలు లభించడంతో సీఐ వెంకటేశ్వర్లు, క్రైం ఎస్సై బి.వి.రామారావు నేతృత్వంలో ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో పామర్రులో ఉంటున్నాడని తెలుసుకుని అక్కడకు చేరుకున్నారు. అక్కడ అతడిని పట్టుకుని విజయవాడకు తరలించారు. ఇతని వద్ద నుంచి అజిత్‌సింగ్‌నగర్‌లో చోరీ చేసిన 2 ద్విచక్ర వాహనాలు, ఇబ్రహీంపట్నంలో చోరీ చేసిన 1 వాహనం, కేదారేశ్వరపేటలో చోరీ చేసిన వెండి పూజా సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు.

ఇబ్రహీంపట్నంకు నేడు జగన్

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై జరిగిన దాడి నేపథ్యంలో ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వైకాపా అధ్యక్షుడు జగన్ శుక్రవారం ఇబ్రహీంపట్నం రానున్నట్లు వైకాపా వర్గాలు తెలిపాయి. అందులో భాగంగా వివిధ నియోజకవర్గాలకు చెందిన సమన్వయకర్తలు ఆ పార్టీ కార్యకర్తలను పెద్ద సంఖ్యలో సమీకరణ చేస్తున్నారు. పోలీసులు అన్ని చోట్లా బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్‌ను మళ్లించే ఏర్పాట్లు పూర్తి చేశారు.

కేంద్ర బడ్జెట్.. ప్రజా పక్షం

లంక దినకర్‌ను సన్మానిస్తున్న అభిషేక్ మురళి, నారాయణరెడ్డి తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా బడ్జెట్ అని రాష్ట్ర ప్రభుత్వ 20 సూత్రాల అమలు కార్యక్రమం ఛైర్మన్ లంక దినకర్ పేర్కొన్నారు. గురువారం ఉదయం గవర్నర్‌పేట ఆలీబేగ్ వీధిలోని సీఏ భవన్‌లో 'కేంద్ర బడ్జెట్ 2026-27'పై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సంక్షేమం, అభివృద్ధి కలగలిపి ముందుచూపుతో యువత ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ ప్రవేశపెట్టారని కొనియాడారు. చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియచెబుతున్నామన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో సమర్థ నాయకత్వం ఉందని, ప్రధాని ఆశీస్సులు ఏపీకి ఎపుడూ ఉంటాయని తెలిపారు. మోదీ పాలనలో దేశం ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని కొనియాడారు. వచ్చే ఏడాది మూడో స్థానానికి చేరుకుంటామని వివరించారు. పీఎం ఆవాస్ యోజన కింద 4కోట్ల గృహాలను నిర్మించామని, అమృత్ పథకం కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. 70ఏళ్లు పైబడిన వారిలో 90 శాతం మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులను ఏపీలో ఇచ్చామన్నారు. దేశంలో 7 హైస్పీడ్ రైల్వే కారిడార్లు ఏర్పాటు చేశామని, వాటిలో మూడు ఏపీతో అనుసంధానమై ఉన్నాయని వివరించారు. సీఏలు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆలిండియా ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ రీజినల్ కౌన్సెల్ సభ్యుడు డాక్టర్ సీఏ అభిషేక్ మురళీ బడ్జెట్‌లోని ముఖ్యాంశాలను వివరించారు. కార్యక్రమంలో సీఏ అసోసియేషన్ ఛైర్మన్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవీన్‌కృష్ణకు ముగిసిన మధ్యంతర బెయిల్ గడువు

ఈనాడు - అమరావతి: మద్యం కుంభకోణం కేసులో మధ్యంతర బెయిల్‌పై ఉన్న నవీన్ కృష్ణ గడువు గురువారంతో ముగిసింది. దీంతో నిందితుడు విజయవాడలోని ఏసీబీ కోర్టులో లొంగిపోయాడు. అతడిని పోలీసులు గుంటూరులోని జిల్లా జైలుకు తరలించారు.

ముస్లింల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

కానూరు, న్యూస్‌టుడే : ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. తాడిగడపలో ఈద్గాకు ప్రభుత్వం కేటాయించిన 2 ఎకరాల్లో గోడ నిర్మాణానికి గురువారం పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.

జోగి సోదరుల బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

నకిలీ మద్యం కేసులో నిందితులకు రిమాండ్ పొడిగింపు

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో జోగి సోదరుల బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ... నోటీసుల నిమిత్తం శుక్రవారానికి వాయిదా పడింది. సిట్ అధికారులు దాఖలు చేసిన ఈ పిటిషన్ గురువారం విజయవాడలోని ఎనిమిదో ఏడీజే కోర్టులో విచారణకు వచ్చింది. ప్రతివాదులకు నోటీసులు నిమిత్తం న్యాయాధికారి వాయిదా వేశారు.

☛ ఈ కేసులో నిందితుల రిమాండ్ గురువారంతో ముగియనుండడంతో.. వారిని విజయవాడలోని ఎక్సైజ్ కోర్టులో న్యాయాధికారి లెనిన్ బాబు ఎదుట హాజరుపర్చారు. నిందితులు జినేష్, శిబు, ప్రసాద్, రమేష్, అల్లాబక్ష్‌లు హాజరయ్యారు. మిగిలిన వారు మదనపల్లి, నెల్లూరు జైళ్ల నుంచి వీసీ ద్వారా కోర్టులో హాజరుపరిచారు. బెయిల్‌పై విడుదలైన వారు కూడా హాజరయ్యారు. జోగి రమేష్, జోగి రాము కోర్టుకు రాలేదు. వీరి తరపున న్యాయవాది గైర్హాజరు పిటిషన్ దాఖలు చేశారు. నిందితులకు ఈనెల 19 వరకు న్యాయాధికారి రిమాండ్ పొడిగించారు.

☛ మధ్యంతర బెయిల్‌పై ఉన్న సుదర్శన్.. గడువు పూర్తి కావడంతో గురువారం ఎక్సైజ్ కోర్టులో లొంగిపోయాడు. నిందితుడిని పోలీసులు నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు.

బ్రాయిలర్ ధరలు

(కిలో ౹కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 150, 159, 170 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

GOVERNMENT OF ANDHRA PRADESH
THE ANDHRA PRADESH SHILPARAMAM ARTS, CRAFTS AND CULTURAL SOCIETY
Plot No.56, Door no.54-16-1/18C, Road No.2, Central Excise Colony, Loyola College Road, Vijayawada-520008

SHORT TENDER NOTICE

Tender Notice No.409/AP Shilparamam/DC(HL)/ SHE/UH/TPT/2025-26, dated: 05-02-2026

SEALED TENDERS are invited for construction of superstructure, installation of octonum stalls, theme pavilion setup, electricity charges, publicity, backup services, etc., for the Hathkargha Mela (State Handloom Expo(SHE) sponsored by O/o DC(Handlooms), MoT, GoI, New Delhi to be conducted at Shilparamam, Tirupati from 22-02-2026 to 07-03-2026. The details of Tender documents are available with the O/o CEO, AP Shilparamam Society, Vijayawada on payment of Rs.1,000/- by way of DD in favour of CEO THE APSACCS, Vijayawada. Earned Money Deposit (EMD): Rs.50,000/-, works should be completed by 20-02-2026. Issue of Tender documents from 06.02.2026 @10.00am to 12.02.2026 @1.00pm. Last date for submission of Tenders on 12-02-2026 @2.00pm at Office of the CEO, AP Shilparamam Society, Vijayawada. Tenders will be opened on the same day at 3.00 pm. For Further details, website. https://shilparamam.ap.gov.in, contact no. 88866 52012.

Sd/- Chief Executive Officer

హజ్ యాత్రికులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

జేబు కాలమానిని ఆవిష్కరిస్తున్న మంత్రి ఫరూక్, షిబ్లీ, హసన్ బాషా తదితరులు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా... వసతి, భద్రత తదితర ఏర్పాట్లు చేస్తామని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. హజ్ యాత్ర-2026 ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశాన్ని విజయవాడ లబ్బీపేటలోని పద్మశాలీయ కల్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. జిల్లాల వారీగా హజ్ సొసైటీలు తమ పరిధిలో యాత్రికులకు వ్యాక్సినేషన్, యాత్రలో పాటించాల్సిన అంశాల గురించి తెలియజేసేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని సూచించారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక చేయూత అందిస్తోందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫరూక్‌షిబ్లీ మాట్లాడుతూ... చంద్రబాబులాంటి ముఖ్యమంత్రి ఉండడం రాష్ట్ర ముస్లింలకు అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ షేక్ హసన్ బాషా, హజ్ కమిటీ సీఈవో గౌస్ పీర్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం హజ్ యాత్రకు సంబంధించిన జేబు కాలమానిని ఆవిష్కరించారు.

వక్ఫ్ బోర్డు సమావేశం వాయిదా

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాత బస్తీలోని రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయంలో గురువారం నిర్వహించాల్సిన బోర్డు సభ్యుల సమావేశం కోరం లేక వాయిదా పడినట్లు తెలిసింది. ఎజెండాలో చర్చించిన అంశాలను కనీసం పది రోజుల ముందు సభ్యులకు కాపీలను ఇవ్వాల్సి ఉండగా ఒక రోజు ముందు అంశాలను వాట్సాప్‌లో పంపారు. ఈ విషయాన్ని వక్ఫ్‌బోర్డు అధికారులు, ఛైర్మన్‌కు చెప్పినా కూడా స్పందన కరవైందని సభ్యులు మనస్తాపానికి గురైనట్లు సమాచారం. 11 మంది బోర్డు సభ్యులకు వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజీజ్, మరో సభ్యుడు మాత్రమే హాజరయ్యారు. దీంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు సమాచారం.

విద్యుత్తు మీటర్ రీడర్ల సమ్మె విరమణ

చీఫ్ సెక్రటరీకి సమ్మె విరమిస్తున్నట్లు వినతి పత్రం ఇస్తున్న ఈశ్వరయ్య, రవీంద్రనాథ్

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్లు వస్తున్న నేపథ్యంలో విద్యుత్తు సంస్థలలో పనిచేస్తున్న విద్యుత్తు మీటర్ రీడర్ల ఉపాధి ప్రమాదంలో పడిందని, సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని కోరుతూ జనవరి 29 నుంచి ధర్నాచౌక్‌లో ఆందోళన చేస్తున్నారు. వీరి న్యాయమైన సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హామీ ఇవ్వడంతో సమ్మె విరమించారు. ఈ మేరకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిశారు. ఈ నెల 9న మూడు డిస్కమ్‌ల సీఎండీలు, మీటర్ రీడర్ యూనియన్ నాయకులతో చర్చించి మీటర్ రీడర్ లందరికీ విద్యుత్ సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామని, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో అందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారం రోజులకు పైగా ఆందోళన చేస్తున్న విద్యుత్తు మీటర్ రీడర్లు సమ్మె విరమించారు. సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన సీఎస్‌కి, రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీ విద్యుత్ మీటర్స్ యూనియన్ కృతజ్ఞతలు తెలిపింది. యూనియన్ గౌరవాధ్యక్షుడు బాలకాశి ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతరప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించిఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆8142292071

REAL ESTATE

రామిశెట్టి ప్రాపర్టీస్ నేషనల్ హైవే ఫేసింగ్ గేటెడ్ కమ్యూనిటీ CRDA అప్రూవ్డ్ లేఅవుట్స్‌తో పరిటాల, కంచికచర్ల, పామర్రు ఏరియాలలో ఓపెన్ ప్లాట్లు కలవు ✆ 99481 10645

PLOT FOR SALE

ప్రైడ్ ప్రాజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16 య॥ ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ॥ రోడ్ ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్‌లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్ గ॥ 21,500/- Hyma Prasad ✆ 99596 45468

JOBS

Wanted: Telecallers for Reputed Overseas Educational Consultancy in Vijayawada. Experience Preferred. ✆ +91 90103 63377.

Rajesh TV (RTV) ఛానల్‌లో స్క్రిప్ట్ రాయగలిగి, తెలుగు అనర్గళంగా మాట్లాడగలిగి, ఇంటర్వ్యూస్ చేయగలిగిన M/F యాంకర్స్ జర్నలిస్టులు కావలెను. అనుభవాన్నిబట్టి జీతం ✆ 95530 26437

Wanted Female Telecallers. Freshers / Exp. Qul: Inter / any Graduate. Sal: 10K to 18K, Timing: 9.30 to 6.30 ✆ 99080 98305.

Wanted Accountant & Receptionist for Zoya Labs (Homoeo Div) Moghalraj puram VJA. Send Resume to zoyalabs@gmail.com or ✆98495 83667.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:17K ✆ 96406 48899, 98489 99183.

హాస్పిటల్ మెడికల్ షాపులో పనిచేయుటకు 10th\ ఇంటర్ పాస్/ ఫెయిల్, అనుభవం ఉన్నా లేని స్త్రీ అభ్యర్థులు కావలెను. సంప్ర: ✆ 93973 41745.

WANTED
WANTED MARKETING PROFESSIONALS TO WORK AS BUSINESS ASSOCIATE TO A FINTECH SOFTWARE COMPANY IN VIJAYAWADA, GUNTUR, HYDERABAD.
QUA: MBA FRESHERS FROM 2025, 2026 BATCH WITH STRONG COMMUNICATION & PRESENTATION SKILLS
CONTACT: SINDHU HR-EXECUTIIVE
7416240240
EMAIL : jaysoftechltd@gmail.com

Opportunity. 100% జెన్యూన్. న్యూగా స్టార్ట్ చేయబడిన ఇండియన్ కంపెనీలో P/F టైమ్ చేస్తూ వీక్లీ 5K to 10K. Q:ఇంటర్, డిగ్రీ. ✆63025 23677

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందనలు: తిరువూరు: తిరువూరులో రోడ్లపై దుకాణాల ముందు పెరుగుతున్న ఆక్రమణలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ నెల 1వ తేదీన ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పోలీసులు, మున్సిపల్ ప్లానింగ్ అధికారులు సంయుక్తంగా ప్రధాన రహదారి బోసుబొమ్మ సెంటర్ నుంచి చీరాల సెంటర్ వరకు రోడ్లపై ఉన్న ఆక్రమణలను తొలగింపజేశారు. తిరువూరు సెక్టార్ 1 ఎస్సై శాతకర్ణి పర్యవేక్షించారు. ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

కొండపల్లి: పెట్రోల్ బంకులు, ప్రమాద కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేశారు. చూసుకోరు.. అడిగేవారులేరు అనే ఈనాడు కథనానికి ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. కొండపల్లి పురపాలికతో పాటు, ఇబ్రహీంపట్నం పీఎస్ పరిధిలో ఉన్న అన్ని బంకులు, యూటర్న్‌ల వద్ద ప్రమాద సూచికలు, మెడికల్ ఎమర్జెన్సీకి సంబంధించిన సూచికలను జాతీయ రహదార్ల వెంట ట్రాఫిక్ ఎస్సైలు కృష్ణ, లక్ష్మణరావులు సిబ్బందితో ఏర్పాటు చేయించారు.

విలువలపై మాట్లాడే హక్కు వైకాపాకు లేదు

మాట్లాడుతున్న దేవినేని

గొల్లపూడి, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యం, హక్కులు, విలువలపై మాట్లాడే అర్హత వైకాపా నాయకులకు లేదని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలోని కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కల్తీ నెయ్యి కేసులో బాబాయ్‌కు క్లీన్ చిట్ ఇచ్చారంటూ వైకాపా నాయకులు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. వైవీ సుబ్బారెడ్డికి తెలియకుండా చిన్నప్పకు వందల కోట్ల రూపాయలు జరిపారా అని ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారంపై వైకాపా నేతలు ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలన్నారు. అమరావతిలో మహిళలను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర వైకాపా నాయకులదని విమర్శించారు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

హుండీ ఆదాయం రూ.3.05 లక్షలు

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని బొర్రగూడెంలో గల ప్రసిద్ధ తిరుపతమ్మ, గోపయ్యస్వామి ఆలయంలో హుండీలో కానుకల లెక్కింపును ఆలయ ధర్మకర్త సీహెచ్ సత్యవరప్రసాద్ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ అధికారులు గురువారం నిర్వహించారు. 5 నెలల 15 రోజులకు సంబంధించిన కానుకలను లెక్కించగా.. రూ. 3,05,864లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో మోహనరావు తెలిపారు. దేవస్థాన సత్రం, బొమ్మల దుకాణం, పార్కింగ్, పాలు, బియ్యం, తలనీలాలు పోగుచేసుకునే లైసెన్సుల నిమిత్తం టెండరు నిర్వహించగా, రూ. 2,62,200లు వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధికారులు, భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

పల్లెసీమల అభివృద్ధికి కృషి

విస్సన్నపేట, న్యూస్‌టుడే: పల్లెసీమల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని విస్సన్నపేట తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు అన్నారు. మండలంలోని తెల్లదేవరపల్లిలో రూ. 21,00,000 నరేగా నిధులతో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణానికి డీఈ లక్ష్మణరావు, ఏపీవో రామారావులతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గంపలగూడెం ఏఎంసీ ఛైర్మన్ రేగళ్ల లక్ష్మి అనిత, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు శంకుస్థాపనలో కూటమి నేతలు

రైతన్నా.. రిజిస్ట్రీ చేయించు..

ఇబ్రహీంపట్నం గ్రామీణం, గుంటుపల్లి, న్యూస్‌టుడే

ప్రభుత్వం అందించే పథకాల ద్వారా లబ్ధిపొందేందుకు రైతులు "ఫార్మర్ రిజిస్ట్రీ"నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. అసైన్‌మెంట్ పొలాలు మినహా సాగు భూమి ఉన్న ప్రతి రైతు వివరాలను నమోదు చేసి 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను జారీ చేస్తారు. పీఎం కిసాన్‌తో పాటు భవిష్యత్తులో వివిధ పథకాలలో లబ్ధి పొందాలంటే ఈ సంఖ్య తప్పనిసరి కానుంది.

కాచవరంలో వివరాలు నమోదు చేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు రవీంద్రకుమార్

ప్రయోజనాలు ఇలా: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సహాయం, ఎరువుల రాయితీ, పంటల బీమా, పంట దిగుబడుల విక్రయాలతోటు బ్యాంకుల నుంచి వ్యవసాయ రుణాలు పొందడానికి ఫార్మర్ రిజిస్ట్రీ విశిష్ట సంఖ్య తప్పనిసరి కానుంది. ఈ నేపథ్యంలో అర్హత ఉన్న రైతులందరూ నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ఏం చేయాలంటే..: గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమాన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో 2,187 మంది రైతులకు గాను 1,502 మంది రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. ఆధార్‌కార్డు నంబర్, భూమి పట్టాదారు పాస్‌పుస్తకం వివరాలు, ఆధార్‌తో అనుసంధానించిన చరవాణి వివరాలు వ్యవసాయ సహాయకులకు అందిస్తే నమోదు చేస్తారు. అనంతరం ఆధార్‌తో అనుసంధానించి రైతు చరవాణికి 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది. ఈ సంఖ్యతో మీ సేవా కేంద్రాలలో స్మార్టు కార్డును డౌన్‌లోడు చేయించుకోవచ్చు.

ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

త్వరపడండి: రజనీ, ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయాధికారి: ప్రభుత్వ పథకాలు వర్తింపజేసేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి. భవిష్యత్తులో దీనినే ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రైతులందరూ సకాలంలో నమోదు చేసుకోవడం ద్వారా పీఎం కిసాన్ నిధులు సైతం రైతుల ఖాతాలలో జమవుతాయి.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ

పాఠశాల నిర్వాహకులకు కంప్యూటర్ అందిస్తున్న దాతలు

గొల్లపూడి, న్యూస్‌టుడే: గొల్లపూడిలోని బి.ఆర్.అంబేడ్కర్ విద్యా అకాడమీ పాఠశాల పూర్వవిద్యార్థులైన సోదరులు మిరియాల విజయ్, నరేంద్ర, రాకేష్‌లు తండ్రి చిన వెంకయ్య జ్ఞాపకార్థం పాఠశాలకు కంప్యూటర్‌ను వితరణగా గురువారం అందించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు ఆర్.సత్యనారాయణ, ఆర్.గోపాళం, డి.నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తరుణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

'తెదేపాకు అండగా బీసీలు'

బీసీల ఆత్మగౌరవ సభలో మాట్లాడుతున్న ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ

కార్యక్రమానికి హాజరైన ప్రజలు

కొండపల్లి, న్యూస్‌టుడే: బీసీలందరూ తెదేపాకే అండగా ఉన్నారన్న సంగతి వైకాపా నాయకులు మర్చిపోవద్దని మైలవరం నియోజకవర్గ బీసీ నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గ బీసీ ఆత్మగౌరవ సభను కొండపల్లిలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణతో పాటు వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాలతో పాటు గొల్లపూడి విజయవాడ రూరల్ ప్రాంతాలకు చెందిన బీసీ నాయకులు పాల్గొన్నారు.

జి.కొండూరు, న్యూస్‌టుడే: కొండపల్లిలో నిర్వహించిన బీసీల ఆత్మగౌరవ సభకు చెవుటూరు గ్రామం నుంచి గురువారం తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు. గొల్లపూడి వెంకటనారాయణ, ప్రతిపాటి ఆదాం, రామిశెట్టి స్వామి, యర్రంశెట్టి పుల్లారావు, చట్టు రవి, లింగాల చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

గొల్లపూడి, న్యూస్‌టుడే: కొండపల్లిలో జరిగిన బీసీల ఆత్మగౌరవ సభ కార్యక్రమానికి కొత్తూరు తాడేపల్లి గ్రామం నుంచి తెదేపా నాయకులు గురువారం బయలుదేరి వెళ్లారు. ఎస్సీ సెల్ నియోజకవర్గ కార్యదర్శి జమలయ్య, మార్కెట్‌యార్డు డైరెక్టర్ రామకృష్ణ, నాయకులు సింహాద్రి, రామోజీ తదితరులు పాల్గొన్నారు.

చెవుటూరులో.. సభకు వెళ్తున్న శ్రేణులు

కొత్తూరుతాడేపల్లి నుంచి బయలుదేరిన తెదేపా నాయకులు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సాగు నీటి సంఘాల సమావేశానికి రెడ్డిగూడెం మండలం నుంచి సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా తెదేపా నాయకుడు ఎం.నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ..రైతుల సంక్షేమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు జె.వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం నుంచి బయలు దేరిన నీటి సంఘాల అధ్యక్షులు

గంపలగూడెం మండలం నుంచి..

గంపలగూడెం, ఎ.కొండూరు, : అమరావతిలో గురువారం నిర్వహించిన 'నీటి సంరక్షణ-నీటి సంఘాల బాధ్యత' సమావేశానికి గంపలగూడెం, ఎ.కొండూరు మండలాలకు చెందిన సాగు నీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులు తరలివెళ్లారు. సాగర్ కాల్వలు, చెరువులు, ఎత్తిపోతల పథకాలకు చెందిన సంఘాల నుంచి పెద్ద సంఖ్యలో వెళ్లగా వారు ఏర్పాటు చేసుకున్న వాహనాలకు తెదేపా నాయకులు జెండాలు ఊపి ప్రారంభించారు. సదస్సులో సీఎం చంద్రబాబు తమకు స్ఫూర్తిదాయకమైన సందేశమిచ్చారని, నీటి సంరక్షణలో తమ బాధ్యతలను వివరించారని సభ్యులు తెలిపారు.

సీఎం చంద్రబాబుతో కలిసి ప్రాజెక్టులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

గంపలగూడెం, న్యూస్‌టుడే: రాష్ట్ర రాజధాని అమరావతి పరేడ్ గ్రౌండ్‌లో గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎంతో కలిసి ప్రదర్శనలో ఏర్పాటు చేసిన పలు సాగునీటి ప్రాజెక్టులను ఆయన పరిశీలించారు

అల్లుకున్నాయ్.. అల్లాడిస్తున్నాయ్

మండల కేంద్రం విస్సన్నపేట గ్రంథాలయం ఏరియాలో విద్యుత్తు స్తంభాలకు పిచ్చి మొక్కల తీగలు అల్లుకుపోయాయి. దీంతో విద్యుత్తు సరఫరాలో తరుచూ హెచ్చుతగ్గులు వస్తుండడంతో గృహోపకరణాలు కాలిపోతున్నాయని నివాసితులు వాపోతున్నారు. సంబంధిత విద్యుత్తు శాఖాధికారులు గాని పంచాయతీ అధికారులు గాని సమస్యను చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఎన్నిసార్లు చెప్పినా తమ మొర ఆలకించడం లేదని నివాసితులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అల్లుకుపోయిన పిచ్చి మొక్కల తీగలను తొలగించాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, విస్సన్నపేట**

ఇటుకలతో పూడుస్తూ.. అవస్థల్లో వదిలేస్తూ..

విజయవాడ-విసన్నపేట ప్రధాన ఆర్‌అండ్‌బీ రహదారి వెల్లటూరు గ్రామంలో తీవ్ర దుస్థితికి చేరి రాకపోకలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యమే ప్రస్తుత స్థితికి కారణమని స్థానికులు మండిపడుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరిగే రహదారి తారు మొత్తం పోయి గుంతలు ఏర్పడడంతో వాహనదారులు పడుతూ లేస్తూ ప్రయాణిస్తున్నారు. అధికారులు తాత్కాలికంగా విరిగిన ఇటుకలు పోసి సర్దుబాటు చేస్తున్నారు తప్ప పూర్తి స్థాయిలో రహదారి అభివృద్ధి చేపట్టక పోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, జి.కొండూరు

స్పందించారు.. ఫాగింగ్ చేయించారు

కుంటముక్కల డా.బీఆర్.అంబేడ్కర్ గురుకులంలో విద్యార్థినులు దోమలతో అవస్థలు పడుతున్నామని ఇటీవల స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురుకులం సందర్శించిన సమయంలో తెలియజేయగా ఆయన స్పందించారు. స్థానిక ప్రజాప్రతినిధులను పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో కుంటముక్కల పీఏసీఎస్ అధ్యక్షుడు సుఖవాసి శ్రీహరి సహకారంతో గురుకులం పరిసర ప్రాంతమంతా గురువారం సాయంత్రం ఫాగింగ్ చర్యలు చేపట్టారు. సమస్య పరిష్కారం కావడంతో విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, జి.కొండూరు**

ఖోఖోలో ద్వితీయ స్థానం

మైలవరం: జేఎన్‌టీయూ కాకినాడ పరిధిలోని అంతర కళాశాలల సెంట్రల్ ఖోఖో పోటీల్లో స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి, ద్వితీయ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు తెలిపారు. గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన పోటీల్లో ప్రతిభ చాటిన జట్టులోని ఎస్.హనుమానాయక్ (సివిల్), పి.భారవతేజ (మెకానికల్)లు విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులను, పీడీలు రాజ్‌కుమార్, దుర్గారెడ్డి, ఎం.బేబీరాణిలను అధ్యక్షుడు జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్, ఉప ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ అప్పారావు

కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి

సురేష్‌ను సత్కరిస్తున్న సంఘ్ నాయకులు

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం గ్రామీణం): కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ, గుంటుపల్లి వ్యాగన్ వర్క్‌షాపు శాఖ కార్యదర్శి గద్దా సురేష్ హామీ ఇచ్చారు. సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ స్థాయిలో సీఎస్‌బీఎఫ్ సభ్యులుగా ఎంపికైన ఆయనను గుంటుపల్లి రైల్వే వర్క్ షాపు కార్యాలయంలో బ్రాంచి అధ్యక్షుడు గూడవల్లి సుధాకర్ అధ్యక్షతన గురువారం జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. కార్యనిర్వాహక అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, కోశాధికారి విమల్ సాయి, నాయకులు శివనాగేశ్వరరావు, మద్దయ్య, సుబ్రహ్మణ్యం బ్రాంచి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతానికి పిలుపు

సమ్మె గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

మైలవరం, న్యూస్‌టుడే: ఈ నెల 12న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ సుధాకర్ కోరారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. ఇతర సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వజ్రాల వెంకటరెడ్డి, తిరుపతిరావు, చంటి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: లేబర్ కోడ్స్ రద్దుతో పాటు కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సీఐటీయూ చేయనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. ఫిబ్రవరి 12న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కార్మికులను కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయడంతో పాటు కార్మిక హక్కుల పరిరక్షణ, కనీస వేతనం, పని భద్రత వంటి చట్టాలు పగడ్బందీగా నిర్వహించాలనే అంశాలపై సీఐటీయూ సమ్మెను నిర్వహిస్తుందన్నారు. పాత కార్మిక చట్టాలు తిరిగి అమల్లోకి వచ్చే వరకు పోరాటాలు సాగించాలని పేర్కొన్నారు. వాసుదేవన్, మహేష్, విఠలరావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేట, న్యూస్‌టుడే : కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలను వ్యతిరేకిస్తూ, సమస్యల సాధనకై ఈ నెల 12న దేశవ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే సమ్మెకు మద్దతుగా కరపత్రాలను, పుస్తకాలను ప్రజలకు పంచుతూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో విస్సన్నపేటలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సీఐటీయూ మండల కన్వీనర్ ఆకుల శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

తిరువూరు న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్‌కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం కార్యాలయంలో గురువారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సమన్వయంతో తిరునాళ్ల నిర్వహిద్దాం

సూచనలిస్తున్న సీఐ గిరిబాబు, అధికారులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : సమన్వయంతో కొండపర్వ గట్టు తిరునాళ్లను నిర్వహిద్దామని తహసీల్దార్ కె లక్ష్మీ కల్యాణి, ఎంపీడీవో చేకు చినరాట్నాలు, తిరువూరు సీఐ గిరిబాబు, మండల మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో జరగనున్న కొండపర్వ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవ తిరునాళ్ల ఏర్పాట్లు గురించి గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి పలు శాఖల అధికారులు, గ్రామ పెద్దలతో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో వారు పాల్గొన్నారు. మూడురోజులు పలు జిల్లాల నుంచి లక్ష మందికి పైగా భక్తులు పాల్గొనే తిరునాళ్లను సమన్వయంతో ప్రశాంతంగా నిర్వహించాలని తీర్మానించారు. కార్యక్రమంలో విస్సన్నపేట ఎస్సై అర్జున్‌రాజు, సామాజిక కార్యకర్త బొట్ల శివ సత్యనారాయణ, సర్పంచి జి.రమేష్, వైస్.ఎంపీపీ గాజుల శ్రీనివాసరావు, నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించాలి

మాట్లాడుతున్న విజయబాబు, ఏవో శ్రీనివాసరావు, నరేంద్రకుమార్ తదితరులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ప్రతి రైతు తమ పంట భూములో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేయించాలని రెడ్డిగూడెం మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం నాగులూరులో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో భూవాతావరణ స్థితిస్థాపకతపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ఉద్యాన అధికారి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పురుగు మందులు అవసరం మేరకే వాడాలని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి భూసారాన్ని పెంచాలని వివరించారు. తెదేపా నాయకుడు కె.విజయబాబు వ్యవసాయశాఖ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డిగూడెం: భూముల రీసర్వే జరిగిన కుదప, రుద్రవరం, పాత నాగులూరు గ్రామాల్లో రైతుల భూమి రికార్డుల ఆధారంగా పరిశీలించి నూతన పాస్‌పుస్తకాలు మంజూరు కోసం పరిశీలన నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జె.సుశీలాదేవి తెలిపారు. గురువారం కుదప గ్రామ సచివాలయ వద్ద జరిగిన కార్యక్రమంలో తమ భూముల వివరాలు పరిశీలించుకున్నారు. ఫొటోలు లేనివారి ఫొటోలు, ఆధార్ ఈకేవైసీ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ.జి. పుల్లయ్య, వీఆర్వో జ్యోతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మీ విజయం స్ఫూర్తిగా నిలవాలి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: మీ విజయం నేటి యువతకు స్ఫూర్తిగా నిలవాలని కొండపల్లి ఏబీఎం పేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.సారథి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన బి.నిఖిలశ్రీతో అన్నారు. ఇటీవల విడుదల చేసిన గ్రూప్స్ ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన బి.నిఖిలశ్రీని ఇబ్రహీంపట్నంలో గురువారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి సత్కరించారు. రానున్న రోజుల్లో డిప్యూటీ కలెక్టర్‌గా ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని కోరారు.

పాత చట్టం కొనసాగించాలని ధర్నా

తహసీల్దార్ అరవింద్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని కోరుతూ సీపీఎం నాయకులు పి.ఆనందరావు జె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఉపాధి కూలీలకు ఏటా 200 రోజులు పని కల్పించాలని, రోజుకు రూ. 600 వేతనం చెల్లించాలని కోరారు. తమ డిమాండ్ల వినతిపత్రాన్ని తహసీల్దార్ అరవింద్‌కు అందజేశారు.

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

గొల్లపూడి, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో కార్మికుడు చనిపోయినట్లు భవానీపురం పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు.. గొల్లపూడి వస్త్రలతకాలనీ వద్ద విద్యుత్తు లైన్ల పనులను గురువారం సాయంత్రం పశ్చిమ బెంగాల్‌కు చెందిన నరేన్‌కుమార్(21), సుమన్‌కుమార్ తదితరులు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా విద్యుత్తు సరఫరా అవడంతో నరేన్‌కుమార్, సుమన్‌కుమార్‌లు విద్యుదాఘాతానికి గురయ్యారు. వెంటనే స్థానికులు స్పందించి వారిద్దరినీ సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఈ క్రమంలో గాయాలు ఎక్కువగా అయిన నరేన్‌కుమార్ చికిత్స పొందుతూ చనిపోయాడు. సుమన్‌కుమార్‌కు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స చేస్తున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

భవానీపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడినట్లు భవానీపురం పోలీసులు తెలిపారు. గొల్లపూడి శ్రీనివాసనగర్‌లో జి.సూరిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఈనెల 3న అతడి మావయ్య నాగరాజును రైల్వేస్టేషన్‌లో దింపేందుకు ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. గొల్లపూడి వైజంక్షన్ వద్దకు వచ్చే సరికి వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొనడంతో వారిద్దరూ కిందపడి గాయపడ్డారు. స్థానికులు వారిని సమీపంలోని ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పక్షం రోజులు యోగా తరగతులు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం ఎస్వీసీటీ కల్యాణ మండపంలో పక్షం రోజులు యోగా తరగతులు నిర్వహించనున్నట్లు శాంతివన్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎల్.జనార్దన్ తెలిపారు. ఉదయం, సాయంత్రం నిర్వహించే ఈ శిక్షణ తరగతుల్లో ఆసక్తి కలిగిన వారందరూ పాల్గొనవచ్చునని చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ప్రవాసదారుల సాయం

శివరాత్రికి చకచకా ఏర్పాట్లు

మైలవరం, న్యూస్‌టుడే

ఆ గ్రామంలో.. సొంతూరికి కొంత మేలన్న నానుడి పనిచేయదు. ఎందుకంటే ప్రవాసుల సాయం అంతకుమించి ఉంటుంది. ఇప్పటి వరకు బడులు, గుడులు, అంతర్గత రహదారులకు రూ.కోట్లు వెచ్చించగా, తాజాగా మహాశివరాత్రి సంబరాలకు రవాణా సౌకర్యం మెరుగుదలకు మరింత సాయమందించడమే అందుకు నిదర్శనం.

చెరువు కట్టపై వేసిన తారు రోడ్డు

సుమారు లక్ష మంది రాక.. : మినీ అమెరికాగా పిలుచుకునే మండలంలోని వెల్వడంలో మహాశివరాత్రి వేడుకలను అక్కడి బాలకోటేశ్వరస్వామి ఆలయంలో మూడ్రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తారు. దాదాపు లక్ష మందికి పైగా భక్తులు అక్కడకు వచ్చి, వివిధ కార్యక్రమాలు, పూజల్లో పాల్గొంటారు. దాదాపు నాలుగు దశాబ్దాల కిందట నుంచే వేడుకలు నిర్వహిస్తుండగా, ప్రతి ఏటా ఊరి చివరన గల శివాలయానికి వెళ్లేందుకు కలిగే రవాణా ఆటంకాలపై అక్కడి ప్రవాస భారతీయులు దృష్టి సారించారు. అందులో భాగంగా రద్దీని అధిగమించి, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సరికొత్త దారులను ఆధునికీకరించారు.

రూ.కోటికి పైగా ఖర్చు

వెల్వడం ప్రధాన కూడలి మీదుగానే శివాలయానికి రాకపోకలు సాగిస్తుంటే, వేలాదిగా వచ్చే వాహనాలు ట్రాఫిక్‌లో ఇరుక్కోవడం, సరిదిద్దడానికి పోలీసులకు తలకు మించిన భారంగా మారుతోంది. దాంతో వరవకట్టను ఆధునికీకరిస్తే వన్‌వేగా రాకపోకలకు వీలుంటుందన్న సూచనలతో విద్యాదాతగా పేరొందిన డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి చెరువు కట్ట నుంచి దాదాపు 800 మీటర్ల వరకు సీసీ రహదారిని తాజాగా అభివృద్ధి చేశారు. పక్కా డ్రెయినులు నిర్మిస్తుంటే, సుమారు రూ.1 కోటి వరకు వ్యయమవుతోందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల గణతంత్ర వేడుకల్లో ఉత్తమ మార్గదర్శిగా ఆయనకు ప్రభుత్వం అవార్డు అందజేసింది. మరో ప్రవాస భారతీయుడు లకిరెడ్డి పుల్లారెడ్డి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి, సీసీ రహదారి వరకు అనుసంధానంగా కట్టపై తారు రోడ్డును అభివృద్ధి చేశారు. దాంతో ప్రత్యామ్నాయ రహదారి సౌకర్యవంతంగా మారటంతో, శివరాత్రి ఉత్సవాల ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దొరికినట్లేనని పోలీసులు భావిస్తున్నారు.

(c) eenadu

విజయవాడ తూర్పు

నగర పాలక సంస్థ ప్రత్యేక కమిటీల సమావేశం నేడు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ప్రత్యేక కమిటీ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో జరగనున్నాయి. కమిటీల సమావేశాల నిర్వహణకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ప్రధానంగా లైటింగ్ పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ; రోడ్లు, డ్రెయిన్లు, వంతెనలు, భవనాల నిర్మాణం; మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ, మురుగునీటి పారుదల; క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీల సమావేశాలు నిర్వహిస్తారు. ఆ కమిటీల ఛైర్మన్ల అధ్యక్షతన జరిగే సమావేశంలో సభ్యులు ప్రతిపాదించిన అంశాలపై చర్చించి తీర్మానాలు ఆమోదిస్తారు.

అసత్యాలు చెప్పడం జగన్ నైజం: అనురాధ

పటమట, న్యూస్‌టుడే : వివేకానందరెడ్డి హత్య నుంచి తిరుమల లడ్డూ కల్తీ వరకు జగన్‌మోహన్ రెడ్డి అసత్యాలే చెబుతున్నారని తెదేపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ ఓ ప్రకటనలో అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ అనేది సాధారణ అవినీతి కాదని, అది హిందూ మతం పవిత్రత, వెంకటేశ్వర స్వామి ప్రసాదంపై జరిగిన పెద్ద కుట్ర అని పేర్కొన్నారు. కోట్లాది భక్తుల విశ్వాసానికి ప్రతీకైన లడ్డూ ప్రసాదంలో జరిగిన కల్తీని కూడా తేలికగా కొట్టిపారేసే ప్రయత్నాలు జగన్, అతని అనుచరులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్.డి.డి.బి నివేదికలో నెయ్యిలో ఫిష్ ఆయిల్, ఇతర కొవ్వు పదార్థాలు ఉండే అవకాశం ఉందని పేర్కొనగా, సిట్ విచారణలో నెయ్యి కల్తీ జరిగిందని తేల్చి చెప్పిందని గుర్తు చేశారు. ప్రజలను మభ్యపెట్టేలా జగన్ చేస్తున్న ప్రయత్నాలను రాష్ట్ర ప్రజలు గ్రహించాలని పేర్కొన్నారు.

కుల గణనతోనే బీసీలకు సామాజిక న్యాయం

పటమట, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు సంబంధించి డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేయడం... బీసీల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.మారేష్ అన్నారు. గురువారం ఆర్టీసీ కాలనీలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో కుల సంఘాల సమావేశం నిర్వహించారు. మారేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కులగణన చేసినప్పుడే బీసీ కులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ పథకాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు వాటా.. జనాభా ఆధారంగా నిర్ణయిస్తారు కనుక కులగణన తప్పనిసరని అన్నారు. కుల గణనకు ముందు కుల సంఘాలు, రాజకీయ పార్టీలను పిలిచి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతున్నామని తెలిపారు.

రఘు గార్డెన్స్‌లో డ్రైనేజీ శుభ్రత పనులు

పటమట: అశోక్‌నగర్ పరిధిలోని రఘు గార్డెన్స్ ప్రాంతంలో డ్రైనేజీ శుభ్రం చేయించే పనులను కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు దగ్గరుండి చేయించారు. స్థానికులు ఫిర్యాదులపై స్పందించిన ఆయన వీఎంసీ అధికారులను సమన్వయం చేసుకొని సమస్య పరిష్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

స్పందన: ✦ మూడో డివిజన్ నాగార్జున నగర్, శ్రీరామ చంద్ర నగర్ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానిక నివాసి మాలకొండయ్య మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్. శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో మందులు పిచికారీ చేయించారు. ✦ 3వ డివిజన్ గుణదల ఈఎస్‌ఐ హాస్పిటల్ రోడ్డు, విష్ణు నగర్ ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హోల్ పొంగుతోందని స్థానిక నివాసి సుబ్బారావు మేమున్నాం.. .మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు. ✦ 3వ డివిజన్ బాయన బాబూజీ రోడ్డులోని 3-14/46 విద్యుత్తు స్తంభానికున్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి శేఖర్ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. – న్యూస్‌టుడే, కరెన్సీనగర్

పుల్లేటికట్ట డ్రెయిన్ అభివృద్ధి ఎప్పుడో?

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

వెడల్పుగా మారిన మురుగు కాలువ

పుల్లేటికట్ట డ్రెయిన్ అభివృద్ధి మొదటికి వచ్చింది. నాలుగు నెలల కిందట డ్రెయిన్ ఆధునికీకరణ పేరుతో ఈఎస్‌ఐ రోడ్డు నుంచి గుణదల సెంటర్ వరకు ఆక్రమణలు తొలగించారు. దాదాపు 30 మందికి నోటీసులు జారీ చేశారు. అనంతరం యంత్రాలతో పూడిక తీయించారు.

★ డ్రెయిన్‌కు ఓ వైపు రెయిలింగ్ ఏర్పాటు చేశారు. రోడ్డుకు మరో వైపు విస్తరణ చేయాలని అధికారులు మార్కింగ్ ఇచ్చారు. ఇంతలో నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో తాగు నీరు అందించడానికి, భూగర్భ డ్రైనేజీ, ప్రధాన డ్రెయిన్ల అభివృద్ధికి డీపీఆర్ సిద్ధం చేసి పంపితే ప్రభుత్వం సుమారు రూ.500 కోట్లు మంజూరు చేస్తుందని ప్రజాప్రతినిధులు చెప్పడంతో పనులు ఆగాయి. ★ 'తూర్పు' పరిధిలోని పంట కాలువ, గుంటతిప్ప, పుల్లేటికట్ట డ్రెయిన్ల అభివృద్ధి పనులు కూడా డీపీఆర్‌లో పొందుపరుస్తున్నారు. ఈ నెల రెండో వారంలో ఆ పని పూర్తి అవుతుందని అధికారులు చెబుతున్నారు. ★ గతంలో నాలుగు అడుగులు ఉండే డ్రెయిన్‌పై ఆక్రమణలు తొలగించి పది అడుగులకు విస్తరించారు. ఆ మేరకే అభివృద్ధి చేసేందుకు డీపీఆర్ తయారు చేస్తున్నారు. ★ డ్రెయిన్ వెంట ఆక్రమణల తొలగింపునకు కార్పొరేషన్ రూ.80 లక్షలు వెచ్చించింది. మట్టి గట్టిదనం లేక రెయిలింగ్ డ్రెయిన్‌లోకి ఒరిగి పోతోంది. దానికి అధికారులు మరమ్మతులు చేస్తామని చెబుతున్నారు. ★ ఏమైనా వర్షాకాలంలోగా పనులు పూర్తి చేయాలి. లేని పక్షంలో 'తూర్పు' పరిధిలోని డ్రెయిన్ పరీవాహక ప్రాంతాలు ముంపు బారిన పడతాయి.

తరచూ ఆగుతున్న ట్రాఫిక్

★ ఈఎస్‌ఐ ఆస్పత్రి రోడ్డు నుంచి గుణదల సెంటర్ వరకు డ్రెయిన్‌పై దాదాపు 6 చప్టాలు ఉన్నాయి. ఏలూరు రోడ్డు నుంచి మహానాడు కూడలికి దగ్గర మార్గం కావడంతో ఎక్కువ మంది ఇటుగా రాకపోకలు సాగిస్తున్నారు. చప్టాలు చిన్నవి కావడం వల్ల తరచూ ట్రాఫిక్ ఆగిపోతోంది. ★ చప్టాల వెడల్పు పనులు నగరపాలక సంస్థ చేపట్టనుంది. ఇప్పటికే ఈఎస్‌ఐ ఆస్పత్రి రోడ్డులో చప్టా నిర్మించగా, మరో రెండింటిని మాత్రమే నిర్మిస్తామని అధికారులు అంటున్నారు. ★ ఏలూరు రోడ్డు అప్రోచ్ ఉన్న రహదారులకు చప్టాలు వేసేది లేదని, ఆ ప్రాంత ప్రజలు అటుగానే రాకపోకలు సాగించాలని సర్కిల్-3 ఈఈ సామ్రాజ్యం చెబుతున్నారు.

సభ్యులతో మాట్లాడుతున్న కమిషనర్ ధ్యానచంద్ర

నగరాభివృద్ధికి సహకరించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరాభివృద్ధిలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ పాత్ర కీలకమని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫెడరేషన్ సభ్యులతో నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానచంద్ర మాట్లాడుతూ.. కాలనీల్లో సమస్యలు క్షేత్ర స్థాయిలో సంపూర్ణ దృష్టికి వస్తాయని, ఆయా సమస్యలను తమకు తెలియజేయాలని కోరారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, కార్యదర్శి కె.జె.రామారావు, సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక శాఖ అధికారి మాల్యాద్రి పేర్కొన్నారు. భవానీపురంలోని స్వాతి థియేటర్, ఏలూరు రోడ్డులోని షోరూంలను అగ్నిమాపక శాఖ అధికారులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ ప్రతి థియేటర్, షోరూంలో మంటలు ఆర్పే పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అగ్నిమాపక పరికరాల వినియోగం మంటలు ఆర్పే విధానంపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖ అధికారి నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నవదిన ప్రార్థనలు

గుణదల (పటమట), న్యూస్‌టుడే: దేవుడి తల్లి అయిన మేరీమాతను గౌరవిస్తే దేవుడి అనుగ్రహం లభిస్తుందని గుణదల పాస్టల్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ విజయరాజు అన్నారు. గుణదల మేరీమాత మహోత్సవాల్లో భాగంగా గురువారం ఆరో రోజు నిర్వహించిన నవదిన ప్రార్థనలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు సందేశం ఇచ్చారు. విజయవాడ కథోలిక పీఠం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, గుణదల పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు తదితర గురువులు దివ్యసత్ప్రసాద ఆరాధనతో కొండపైనున్న పూజ పీఠం వద్దకు చేరుకున్నారు. అనంతరం సమిష్టి దివ్య పూజాబలి సమర్పించారు. సునీల్‌రాజు తదితర గురువులు పాల్గొన్నారు. ఫాదర్లు కొలకాని మరియన్న, తోట భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

దివ్యసత్ప్రసాద ఆరాధనతో కొండపైకి వెళ్తున్న గురువులు

ఖురాన్ పఠనంతో మంచి సమాజ నిర్మాణం

ఆటోనగర్, న్యూస్‌టుడే: నేటి సమాజంలో అవినీతి, అనైతికత, నేరప్రవృత్తులు పెరిగిపోతూ.. మానవ జీవితంలో అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్నాయని, దివ్య ఖురాన్ పఠనంతో మంచి సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ దావూద్ అన్నారు. ఈ నెల 8న ఆటోనగర్‌లోని ఆటోమొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించనున్న ఖురాన్ కంఠస్థ తుది పోటీల గోడప్రతులను గురువారం ఆయన సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. దావూద్ మాట్లాడుతూ.. 3 నుంచి 12 ఏళ్ల చిన్నారులకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించగా.. 40 మంది ఎంపికయ్యాయని తెలిపారు. వారికి తుది పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు.



గోడప్రతులు ఆవిష్కరిస్తున్న మొహమ్మద్ దావూద్ తదితరులు

ఎలక్ట్రిక్ ఈ-ఎక్సిస్ స్కూటర్ ఆవిష్కరణ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: సుజుకి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ-ఎక్సిస్‌ను విజయవాడ రింగ్ రోడ్డు పద్మజ సుజుకి షోరూంలో గురువారం ప్రారంభించారు. పద్మజ సుజుకి రీజనల్ సేల్స్ మేనేజర్ కర్రి శివరామకృష్ణ, రీజనల్ సర్వీస్ మేనేజర్ ఎస్.సునీల్ ముఖ్యఅతిథులుగా, వరుణ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.వినోద్‌కుమార్, పద్మజ సుజుకి సీఈవో అనూరాధ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికత, మెరుగైన బ్యాటరీ పనితీరుతో ఈ-ఏక్సిస్ వాహనం మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. ఒకసారి ఛార్జింగ్ పెడితే 95 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని తెలిపారు. వాహనం కొనుగోలు చేసిన మూడేళ్లలో తిరిగి విక్రయించే వారికి బైబ్యాక్ ఆఫర్‌లో 60 శాతం వరకు సొమ్ము చెల్లిస్తామని చెప్పారు.

వాహనాల ప్రారంభోత్సవంలో అతిథులు

విద్యుత్తు ఉండని ప్రాంతాలు నేడు

కరెన్సీనగర్: మేరీమాత ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గుణదల, పుల్లేటికట్ట, అశోక్ గార్డెన్స్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నామని గుణదల కార్యనిర్వాహక ఇంజినీరు పి.హరిబాబు తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయంతో స్థిరాస్తి రంగానికి మేలు

విజయవాడ సిటీ: రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ పెంపును ప్రస్తుతానికి నిలిపివేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై క్రెడాయ్ ఆపిసియో ఇన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్‌నెస్ సంస్థ జిల్లా అధ్యక్షుడు పడుగు నాగరాజు గురువారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఫలితంగా స్థలాలు, గృహాల కొనుగోలు చేసే వారిపై రిజిస్ట్రేషన్ భారం తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల మార్కెట్‌లో నగదు లభ్యత పెరుగుతుందని, స్థిరాస్తి రంగం పుంజుకుంటుందని తెలిపారు.

రేపు డ్రోన్ మేళా

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: గురునానక్ రోడ్డులోని దా విన్సీ హైస్కూల్‌లో శనివారం రోబో, డ్రోన్ ఫెస్ట్ ఈనెల 7వ తేదీన నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. 2020 డిసెంబరులో నీతిఆయోగ్ అటల్ ఇన్నోవేషన్ హబ్ కింద దేశవ్యాప్తంగా కొన్ని పాఠశాలలను ఎంపిక చేయగా, అందులో భాగంగా తమ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ స్థాపించినట్లు తెలిపారు. నీతి ఆయోగ్ నిబంధనలకు అనుగుణంగా ప్రయోగాలు ఏర్పాటు చేసి 3డీ ప్రింటింగ్ మెషిన్, ఎలక్ట్రానిక్స్, సెన్సార్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతిక నిపుణుల్ని పాఠశాల స్థాయి నుంచే తయారు చేయాలనేది లక్ష్యమని చెప్పారు. అందులో భాగంగా ఈనెల 7వ తేదీన పాఠశాలలో 60కి పైగా ప్రాజెక్టులు ప్రదర్శనలో ఉంచుతున్నామని తెలిపారు.

ప్రకటన

మా క్లయింటు అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్.ఎ.సి.పి.సి లోన్ సెంటర్ వారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియచేయునది ఏమనగా: (1) బొప్పరాజు వెంకటేశ్వర్లు (2) బొప్పరాజు వెంకట యశ్వంత్ (3) తిమ్మసర్తి నాగేశ్వరరావు (4) తిమ్మసర్తి హరిప్రియ (5) తలుపుల మహేష్ (6) జొన్నాదుల హేమమాధురి (7) నీరుకొండ సుభాషిణి సాకిన్ విజయవాడ గారలు:

యీ దిగువ షెడ్యూలు ఆస్తిని భవర్‌లాల్ జైన్ గారి కుమారుడు మహవీర్ కుమార్ జైన్ వారి స్వార్జితపు సొమ్ముతో గుండు నరసలక్ష్మి గారి దగ్గర ది.14-9-1999వ [illegible]

...స్థలములో గల కొద్దిపాటి ఆర్.సి.సి. కట్టడములు సదరు కట్టడములకు సంబంధించిన యావద్విశిష్ట కలప వగైరా సామానులతో సహాయున్ను, యుండలి కరెంట్, ఫిట్టింగ్ సర్వీసు, సెక్యూరిటీ డిపాజిట్‌తో సహాయున్ను డ్రైనేజీతో సహాయున్ను సదరు ఆస్తిపై మాకు గల యావత్తు యాజమాన్యపు హక్కులతో సహా..

ఇట్లు: యల్.యస్. పవన్ కుమార్, అడ్వకేట్

ఆఫీస్: 59-12-9, ఫస్ట్ లేన్, గాయత్రినగర్, విజయవాడ-8

సెల్ నెం: 92469 88678

రోడ్డుపై మురుగు.. రాకపోకలకు ఇబ్బంది

రాణిగారితోట 17వ డివిజన్ మసీదు వీధిలో రెండు మ్యాన్‌హోళ్లు కొద్ది రోజులుగా పొంగి పొర్లుతున్నాయి. రోడ్డుపై మురుగు నీటి నిల్వ వల్ల రాకపోకలు సాగించడానికి వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని సమీప గృహస్థులు చెబుతున్నారు. అధికారులు సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కృష్ణలంక**

వ్యర్థాల గుట్టలు.. తొలగించక ఇక్కట్లు

ఏపీఐఐసీ కాలనీ నుంచి ఆటో నగర్‌లోని ఐదో నంబర్ సచివాలయానికి వెళ్లే రోడ్డు వ్యర్థాలతో నిండిపోయింది. పరిసర ప్రాంతాల్లోని చెత్త తీసుకొచ్చి ఇక్కడ గుట్టలుగా పోస్తున్నారు. కానీ తొలగించడం లేదు. దుర్వాసన వెదజల్లుతోంది. ముక్కు మూసుకొని అటుగా వెళ్లాల్సిందే. అధికారులు స్పందించి చెత్త వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. **- ఆటోనగర్, న్యూస్‌టుడే**

దారి ఆక్రమించి.. వ్యాపారాల నిర్వహణ

పాదచారుల సౌకర్యార్థం నగర పాలక సంస్థ మినర్వా గ్రాండ్ హోటల్ పక్క రహదారి మార్జిన్‌లో రూ.లక్షల వ్యయంతో పేవర్‌బ్రిక్స్ ఏర్పాటు చేసింది. దానిపై వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. తోపుడు బళ్లు, దుకాణాలు పెట్టుకొని చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ప్రజాధనం వెచ్చించినా ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. అధికారులు స్పందించాలి. **- న్యూస్‌టుడే, విజయవాడ సిటీ**

ప్రతీ కళాశాల.. ఓ ప్రయోగశాల కావాలి

జ్యోతి వెలిగించి కాంక్లేవ్ ప్రారంభిస్తున్న శాస్త్రవేత్త డా.వెంకట్రామన్, అతిథులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రతి కళాశాల.. ఒక ప్రయోగశాల కావాలని, అన్ని కళాశాలల్లో ఆధునిక సాంకేతికతపై ప్రయోగాలు జరగాలని ప్రముఖ శాస్త్రవేత్త, ఐజీసీఏఆర్(ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్) మాజీ డైరెక్టర్ డా.బి.వెంకట్రామన్ తెలిపారు. ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌కు చెందిన ఏఎస్‌టీసీ(అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'యంగ్ సైంటిస్ట్ కాంక్లేవ్'ను గురువారం ప్రారంభించారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే ప్రయోగాలు చేసి దేశాభివృద్ధికి తోడ్పడాలని కళాశాల ఛైర్మన్ డా.రావి వెంకటరావు పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే ఎన్నో విప్లవాత్మక పరిశోధనలతో భారతదేశాన్ని అగ్ర స్థాయిలో నిలపడానికి ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థి ముందుకు రావాలని డీఆర్‌డీవో శాస్త్రవేత్త డా.ఎన్ కిశోర్‌నాథ్ తెలిపారు. విద్యార్థుల మేధా శక్తిని పెంపొందించే విధంగా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని మరో శాస్త్రవేత్త ఐ.వి.మురళీకృష్ణ తెలిపారు. అకడమిక్స్‌లో కూడా ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఒక భాగం చేసి విద్యార్థులను భవిష్యత్తు తరాలకు తయారు చేయడానికి ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కృషి చేస్తుందని ఏపీఎస్‌సీహెచ్‌ఈ వైస్ ఛైర్మన్ డా.విజయభాస్కర్ తెలిపారు. ❖ రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు ఓరల్, పోస్టర్ ప్రజెంటేషన్, హ్యాకథాన్లలో ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. గజియాబాద్‌కు చెందిన ట్రస్ట్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఆర్ఐ సంయుక్తంగా రాకెట్ తయారీ, లాంచింగ్‌పై కోర్ ఇంజినీరింగ్ విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించి, రాకెట్‌ను లాంఛనంగా ప్రయోగించారు. ఈ కార్యక్రమాన్ని 6వేల మంది విద్యార్థులు వీక్షించారు.

అప్పుల బాధ.. కూలీ ఆత్మహత్య

పటమట, న్యూస్‌టుడే: అప్పుల బాధతో కూలీ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మొగల్రాజపురంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మొగల్రాజపురానికి చెందిన సుబ్బారావు(29) రోజువారీ కూలి పనులు చేస్తూ జీవిస్తున్నారు. అతనికి భార్య, మూడేళ్ల కుమారుడు ఉన్నారు. సుబ్బారావు గతంలో దుస్తుల వ్యాపారం చేయగా.. రూ.15 లక్షల వరకు నష్టం వచ్చింది. దీంతో మానసిక ఒత్తిడికి గురయ్యేవారు. బుధవారం రాత్రి సుబ్బారావు ఒక్కడే గదిలో పడుకున్నారు. గురువారం ఉదయం అతని తల్లి లేచి చూడగా.. ఉరి వేసుకుని ఉన్నాడు. ఆమె పెద్దగా కేకలు వేయగా... స్థానికులు, కుటుంబ సభ్యులు వచ్చి కిందకు దింపారు. అప్పటికే అతను మృతి చెందారు. మృతుడి భార్య దేవి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్లు మాచవరం సీఐ వెంకట రమణ తెలిపారు.

విద్యుత్తు స్తంభం ఏర్పాటుపై అభ్యంతరం

ఆటోనగర్, న్యూస్‌టుడే: ఆటోనగర్ విద్యుత్తు ఉప కేంద్రం నుంచి వెళ్లే తీగల కోసం కొత్తగా సాయి హోటల్ సెంటర్‌లో విద్యుత్తు స్తంభం ఏర్పాటు చేస్తున్నారు. అది రోడ్డుపై ఉందని, వాహనాలకు అడ్డుపడుతుందని కార్మికులు అభ్యంతరం తెలుపుతున్నారు. ఆటోనగర్‌లోకి నిత్యం భారీ వాహనాలు వస్తాయి. ఆటోనగర్ నుంచి ఐదో నెంబర్ రహదారి మీదుగా బస్టాండ్‌కు వెళ్లే సిటీ బస్సులకు ఇదే ప్రధాన దారి. ఫైర్‌స్టేషన్ కూడా అదే రోడ్డులో ఉంది. అవేమీ పట్టించుకోకుండా కొంత మంది ఐలా అధికారుల సూచనల మేరకు ముందు చూపు లేకుండా విద్యుత్తు శాఖ స్తంభాలు ఏర్పాటు చేయడంపై లారీ కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మరో చోట అడ్డు లేకుండా స్తంభం ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నాయి.

ఆకట్టుకుంటున్న ప్రదర్శన

కొనుగోలుదారులతో కళకళలాడుతున్న స్టాల్స్

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నగరంలోని ఎంజీ రోడ్డు మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీలోని ఎ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో రెండ్రోజుల పాటు నిర్వహించే వెడ్డింగ్ పాపప్ షాప్ ది బ్రైడల్ అటెలియర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అంజలి, భవ్య మాట్లాడుతూ.. బంగారు, వజ్రాభరణాలు, చీరలు, డిజైనర్ వేర్, క్లోతింగ్ మెటీరియల్, ఫ్యాషన్ యాక్సెసరీస్, ఒక గ్రాము జ్యూయలరీతో పాటు వివిధ ఉత్పత్తులు 75కి పైగా స్టాల్స్‌లో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. శుక్రవారం రాత్రి 8 గంటల వరకు మాత్రమే ప్రదర్శన ఉంటుందని, నగర, సమీప ప్రాంతాల ప్రజలు సందర్శించాలని కోరారు.

నెట్‌బాల్ పోటీలకు ఏర్పాట్లు

మైదానాన్ని చదును చేస్తున్న డోజర్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక మారిస్ స్టెల్లా కళాశాల మైదానంలో కృష్ణా వర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుంచి జరిగే ఆలిండియా అంతర్ వర్సిటీ మహిళా నెట్‌బాల్ పోటీలకు గ్రౌండ్ అండ్ ఎక్విప్‌మెంట్ కమిటీ కన్వీనర్ వి.రాజ్‌కుమార్ పర్యవేక్షణలో మైదానాన్ని సిద్ధం చేస్తున్నారు. ఓ వైపు ఆతిథ్య కృష్ణా వర్సిటీ జట్టు శిక్షణ శిబిరం జరుగుతుండగా.. మరో వైపు పోటీలకు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం ఆరు కోర్టులకు గాను... 2 ప్రాక్టీస్‌కు, 4 పోటీలకు అనువుగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే పోటీల డ్రా వేశారు. ఈ నెల 4న స్టెల్లా కళాశాలలో పోటీల నిర్వహణకు నియమించిన కమిటీలు చేసిన పనులపై సమీక్ష నిర్వహించారు. వర్సిటీ రెక్టార్ మండవ వెంకట బసవేశ్వరరావు, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి జె.నవీణ లావణ్య లత, ప్రిన్సిపల్ సిస్టర్ జి.ఇన్యాసమ్మ, వ్యాయామ సంచాలకురాలు ఎం.సునీత పాల్గొని సూచనలిచ్చారు.

రక్షణ కరవు.. ప్రమాదాలకు నెలవు

ఆటోనగర్, న్యూస్‌టుడే

ఇండస్ట్రియల్ ఎస్టేట్ మూడో రోడ్డులో నియంత్రిక చుట్టూ చెత్త, చెట్ల కొమ్మలు

ఆటో నగర్‌లోని చాలా నియంత్రికలకు విద్యుత్తు అధికారులు రక్షణ కంచె ఏర్పాటు చేయలేదు. వాటి చుట్టూ చెత్త పేరుకుపోయింది. ఏదైనా కారణంతో తీగలు రాసుకొని నిప్పు రవ్వలు పడితే వ్యర్థాలు కాలిపోయి ప్రమాదం చోటుచేసుకొనే అవకాశం ఉంది. పరిశ్రమల నిర్వహణ కోసం ఆటోనగర్ ఏర్పడిన కొత్తలో హెవీ విద్యుత్తు సరఫరా కోసం నియంత్రికలు ఏర్పాటు చేశారు. ఎక్కువ శాతం నియంత్రికలకు రక్షణగా ఎటువంటి కంచెలు లేవు. మెకానిక్ షెడ్ల నిర్వాహకులు సైతం వాటి పరిసర ప్రాంతాల్లో ప్రమాదకరంగా వాహనాల విడి భాగాలు, ఇనుప వస్తువులు పెడుతున్నారు. మరి కొన్ని చోట్ల చెత్త, నరికేసిన చెట్ల కొమ్మలు వేస్తున్నారు. కొందరు చెత్త తొలగించకుండా అక్కడే తగలబెడుతున్నారు. దిమ్మల ఎత్తు పెంచకపోవడంతో చాలా ప్రాంతాల్లో కేవలం రెండు అడుగుల ఎత్తులోనే నియంత్రికలు ఉన్నాయి. ఐలా అధికారులకు ఆటోనగర్‌పై పర్యవేక్షణ కొరవడిందని, ఫలితంగా ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ఠ వేశాయని పరిశ్రమల యజమానులు, కార్మికులు విమర్శిస్తున్నారు. ఐలా అధికారుల దృష్టికి సమస్య పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని మండి పడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వెంకట అఖిల్‌రెడ్డి, హనీత్‌లతో శాప్ ఛైర్మన్ రవినాయుడు తదితరులు

ప్రపంచ షూటింగ్ బాల్‌లో ప్రతిభ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: న్యూదిల్లీలో ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు జరిగిన ప్రపంచ కప్ షూటింగ్ బాల్ పోటీలో వి.వెంకట అఖిల్‌రెడ్డి (తాడికొండ), పొన్నాడ హనీత్ నాగ్ (విజయవాడ) దేశానికి ఆడి రజత పతకం సాధించారు. శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడిని నగరంలోని ఆయన కార్యాలయంలో గురువారం కలిశారు. ఛైర్మన్ వారిని అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎన్టీఆర్ జిల్లా షూటింగ్ బాల్ సంఘం అధ్యక్షుడు కొక్కిరిగడ్డ స్టాలిన్, కార్యదర్శి శివ, కోశాధికారి నసీమా తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవ ఆహ్వానము

UVR గ్రూప్ ఆఫ్ బిజినెస్ వారి

వశిష్ఠ మెడికల్స్

✆ 63045 83983

ప్లాటు నెం: 73, లహరి హాస్పిటల్ దగ్గరలో,

హైస్కూల్ రోడ్, పటమట, విజయవాడ.

ది. 06-02-2026 ఉదయం గం॥ 11-29 ని॥లకు

UP to 20% డిస్కౌంట్ మరియు ఫ్రీ హోమ్ డెలివరీ సౌకర్యం కలదు

ప్రారంభకులు: గౌ॥ శ్రీ గద్దె రామమోహన్‌రావు గారు M.Sc., Ex. M.P. శాసనసభ్యులు, విజయవాడ తూర్పు

ఆహ్వానించువారు : ఉప్పల వంశీకృష్ణ

ఇండియన్ బ్యాంక్ Indian Bank | इलाहाबाद ALLAHABAD

ఎన్.హెచ్.ఎస్ పటమట బ్రాంచి, నిర్మలా కాన్వెంట్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010.

పబ్లికేషన్ డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారం నోటీసు

టు: ఋణగ్రహీత: 1. శ్రీ కందెపు రామమోహన్‌రావు, తండ్రి: నరసింహారావు, డి.నెం: 73-2-6, ఫ్లాట్ నెం: 301, 3వ అంతస్తు, కమలా రెసిడెన్సీ, లక్ష్మి నర్సింగ్ హోమ్ హాస్పిటల్ రోడ్డు, పటమట, విజయవాడ-520010. 2. శ్రీమతి కందెపు కృష్ణవేణి, భర్త: క. రామమోహన్‌రావు, డి.నెం: 73-2-6, ఫ్లాట్ నెం: 301, 3వ అంతస్తు, కమలా రెసిడెన్సీ, లక్ష్మి నర్సింగ్ హోమ్ హాస్పిటల్ రోడ్డు, పటమట, విజయవాడ-520010.

విషయం: ఇండియన్ బ్యాంక్, ఎన్.హెచ్.ఎస్ పటమట బ్రాంచి వారి వద్ద మీ హోమ్ లోన్ అకౌంట్ నెం. 50315086242 కి చెందిన ఋణ ఖాతాల గురించి.

ది. 29-12-2025 నాటికి మీరు తిరిగి చెల్లించవలసిన బకాయి సొమ్ము రూ. 40,54,198/- (అక్షరాలా నలభై లక్షల యాభై నాలుగు వేల నూట తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు ది.29-12-2025 నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకాడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా ది.30-12-2025న జారీ చేసిన నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి మొత్తం ది. 29-12-2025 నాటికి మీరు తిరిగి చెల్లించవలసిన బకాయి సొమ్ము రూ. 40,54,198/- (అక్షరాలా నలభై లక్షల యాభై నాలుగు వేల నూట తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపిననూ మాకు తిరిగి వచ్చినది.

తేది. 29-12-2025 నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేది నుండి 60 రోజులలో చెల్లించవలసిన బకాయి సొమ్ము రూ. 40,54,198/- (అక్షరాలా నలభై లక్షల యాభై నాలుగు వేల నూట తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన సెక్యూర్డ్ అసెట్స్ షెడ్యూల్ లోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కలిగియున్నారు.

స్థిరాస్తి వివరము

ఆస్తి వివరములు: శ్రీ కందెపు రామమోహన్‌రావు గారి పేరున ఉన్న ఆస్తి డాక్యుమెంట్ నెం: 85/2016, విజయవాడ కార్పొరేషన్, పటమట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, పటమట, ఆర్.ఎస్. నెం: 100/6, మున్సిపల్ వార్డు నెం. 29, పాత అసెస్మెంట్ నెం: 32000 మరియు కొత్త అసెస్మెంట్ నెం: 247418 నందు గల డోర్ నెం: 73-2-66 లో గల మొత్తం 647.20 చదరపు గజాలు (541.12 చ.మీ.ల) విస్తీర్ణం గల స్థలంలో 72.00 చదరపు గజాలు (60.199 చ.మీ.ల) అవిభక్త వాటా మరియు అందులోని 'కమలా రెసిడెన్సీ' అపార్ట్‌మెంట్ నందు మూడవ అంతస్తులో గల ఫ్లాట్ నెం: 1. ఈ ఫ్లాట్ కామన్ ఏరియా మరియు బాల్కనీలతో కలిపి 1300 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ఏరియా, అన్ని రకాల సులభతర హక్కులతో. **మొత్తం స్థలం యొక్క హద్దులు: తూర్పు:** గొట్టిముక్కల కృష్ణారావు గారి ఆస్తి, **దక్షిణం:** ముల్పూరి ఐందాలమ్మ గారి ఆస్తి, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** కోనేరు బసవయ్య గారి ఆస్తి. కమలా రెసిడెన్సీ మూడవ అంతస్తులోని **ఫ్లాట్ నెం: 1 (3 బెడ్‌రూమ్స్) హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం: 2, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** కారిడార్.

తేది: 30.12.2025 అధీకృత అధికారి

ప్రదేశము: విజయవాడ ఇండియన్ బ్యాంక్

(c) eenadu

నందిగామ
• నందిగామ • జగ్గయ్యపేట

కాజ్‌వే నిర్మాణానికి నిధులివ్వండి



ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాసరావు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గోళ్లమూడి గ్రామం వద్ద వైరా ఏటిపై కాజ్‌వే/బ్రిడ్జి నిర్మించడానికి రూ.19.27 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ అమరావతి వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గ్రామ సొసైటీ అధ్యక్షుడు గాదెపల్లి శ్రీనివాసరావు, తెదేపా నాయకుడు సామినేని సత్యనారాయణ వినతిపత్రం అందజేశారు. గోళ్లమూడి-చెవిటికల్లు గ్రామాల మధ్య కాజ్‌వే నిర్మిస్తే రాకపోకలతోపాటు భూగర్భ జలం పెరుగుతుందని చెప్పారు. ఏడుగురు బాధితులకు సీఎంఆర్ఎఫ్ నిధులు రూ.15 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయని, ఆ సాయం మంజూరు చేయాలని, డొంకరోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

భక్తితో పూర్ణాహుతి పూజలు

పెనుగంచిప్రోలు: తిరుపతమ్మ పెద్ద తిరునాళ్లు గురువారం ఘనంగా ముగిశాయి. ఐదో రోజు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. కొల్ల, కాకాని వంశీకుల నుంచి కాకాని రవిబాబు, త్రివేణి, కొల్ల హరికృష్ణ, భవ్యశ్రీ దంపతులు, ఉత్సవ కమిటీ సభ్యుడు చుంచు రమేష్ దంపతులు, సీఐ వెంకటేశ్వర్లు దంపతులు, ఈవో మహేశ్వర్‌రెడ్డి, డీసీపీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. ఈఈ రమాదేవి, అర్చకులు గోపి బాబు, అంజి, ఉత్సవ సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందన: ● కంచికచర్ల ప్రణీత కాలనీలో చర్చి వెనుక వీధిలో చెత్త రోజుల తరబడి నిల్వ ఉండి, దుర్గంధం వస్తోందని కాలనీకి చెందిన గోపాల్ చేసిన ఫిర్యాదుకు పంచాయతీ కార్యదర్శి ప్రియాంక స్పందించారు. సిబ్బందితో చెత్త తొలగింపజేశారు. ● కంచికచర్ల పెద్ద బజారులోని స్థానిక ప్రైవేటు పాఠశాల సమీపంలో కాలువలో వ్యర్థాలు నిల్వ ఉండి మురుగు పారడం లేదని స్థానికుడు రామకృష్ణ ఫిర్యాదు చేశారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి ప్రియాంక సిబ్బందిని పంపి కాలువల్లో వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకున్నారు. ● చెవిటికల్లు పంచాయతీ కార్యాలయం సమీపంలో పైపు లైను పగిలి తాగునీరు వృథాగా పోతోందని గ్రామస్థుడు కోటేశ్వరరావు చేసిన ఫిర్యాదుకు కార్యదర్శి నాని బాబు స్పందించి మరమ్మతులు చేయించారు. ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, కంచికచర్ల

సాగునీటి సంఘాల సమావేశానికి పయనం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అమరావతి హైకోర్టు సమీపంలోని పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి సాగునీటి సంఘాల అధ్యక్షులు ప్రత్యేక బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. ఈ బస్సును ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య.. జెండా ఊపి ప్రారంభించారు.

కళ్లముందే రియల్ దగా!

పుట్టగొడుగుల్లా అక్రమ లేఔట్లు ★ చోద్యం చూస్తున్న అధికారులు

నందిగామ, న్యూస్‌టుడే

రెవెన్యూ డివిజన్ పరిధి వ్యవసాయ భూముల్లో అక్రమ లేఔట్లు వేస్తున్నారు. రోజుకో ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా వేసి ప్లాట్లు అమ్మకాలు చేస్తున్నారు. నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండలాల పరిధిలో ఈ పరిస్థితి ఎక్కువగా కన్పిస్తోంది. 'రియల్' వ్యాపారులు ఆకర్షణీయమైన బ్రోచర్లు తయారుచేసి కొనుగోలుదారులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. పక్కన రాజధాని అమరావతి అని, విజయవాడకు దగ్గరిలో ఉందంటూ ఊదర గొడుతున్నారు. అక్రమ లేఔట్లు కళ్లముందే కన్పిస్తున్నా సీఆర్డీఏ, మున్సిపల్, పంచాయతీ అధికారులు పట్టించుకోవట్లేదు. మామూళ్లు అందుతుండడం వల్లే వీరు మౌనం వహిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

అనాసాగరం వద్ద ఏర్పాటు చేసిన వెంచర్

సీఆర్డీఏ అనుమతి తప్పనిసరి

రాజధాని పరిధిలో ఉన్న నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో లేఔట్లకు సీఆర్డీఏ అనుమతి తప్పనిసరి. కమ్యూనిటీ స్థలం వదిలిపెట్టాలి. రహదారులు, డ్రెయిన్లు నిర్మించాలి. నీటి సౌకర్యం కల్పించాలి. ఇవన్నీ సక్రమంగా ఉంటేనే సీఆర్డీఏ అనుమతులు ఇస్తుంది. కానీ ఈ ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్న లేఔట్లను పరిశీలిస్తే నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదని స్పష్టమవుతుంది. లేఔట్లలో కమ్యూనిటీ స్థలాల ఊసేలేకుండా ప్లాట్లు అమ్మేస్తున్నారు. అనుమతులు లేకున్నా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. సీఆర్‌డీఏ జారీ చేసే లైసెన్స్ నంబర్ లేకుండానే అన్ని పనులు చేస్తున్నారు. రాజకీయ నాయకుల సిఫార్సులకు, మామూళ్లకు లొంగిపోయి అధికారులు అక్రమ లేఔట్ల జోలికెళ్లడం లేదన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి.

ఈ ప్రాంతాల్లో ఇబ్బడిముబ్బడిగా..

★ నందిగామ మున్సిపాలిటీ పరిధిలో బైపాస్ రోడ్డు పక్కన వినూత్న రీతిలో కంటైనర్ హౌస్‌లతో కూడిన ప్లాట్లు విక్రయాలు చేస్తున్నారు. దీనికి అనుమతులు లేవు. ★ అనాసాగరం వద్ద హైవే పక్కన ఇష్టారాజ్యంగా ప్లాట్లు వేసి అమ్మకాలు సాగిస్తున్నారు. ★ కంచికచర్ల, పరిటాల వద్ద పెనుగంచిప్రోలు మండలంలో హైవే పక్కన తోటచర్ల, నవాబుపేట, కొణకంచి, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలో, మండలంలోని బండిపాలెం తదితర ప్రాంతాల్లో అక్రమ లేఔట్లు వేశారు. ★ తెల్లవారే సరికి వ్యవసాయ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలంగా మార్చేస్తున్నారు. ★ వేదాద్రి, ముక్త్యాల, పెనుగంచిప్రోలు పుణ్యక్షేత్రాలకు అతిదగ్గరలో సువిశాలమైన ప్రాంతాల్లో అంటూ జనాన్ని ఆకర్షించేలా ప్రచారం చేస్తున్నారు.

నోటీసులు జారీ చేశాం: కమిషనర్

నందిగామ మున్సిపల్ కమిషనర్ లోవరాజును 'న్యూస్‌టుడే' సంప్రదించగా.. అనధికార లేఔట్లను గుర్తించి బాధ్యులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని సీఆర్డీఏ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. అక్రమ లేఔట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని, వీటిలో ఎవరూ ప్లాట్లు కొనుగోలు చేయవద్దని సూచించారు.

మార్చి 4 నుంచి తిరుపతమ్మ చిన్న తిరునాళ్లు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో తిరుపతమ్మ చిన్న తిరునాళ్ల మహోత్సవాలు మార్చి 4 నుంచి 8వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ ఈవో మహేశ్వరరెడ్డి తెలిపారు. ఆలయంలో మార్చి 4వ తేదీ ఉదయం 6.19 గంటలకు అఖండ జ్యోతి స్థాపనతో తిరునాళ్లు ప్రారంభమవుతాయని చెప్పారు. మొదటి రోజు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. 5వ తేదీ రాత్రి 7.02 గంటలకు గ్రామోత్సవం 6వ తేదీ రాత్రి 10.02 గంటలకు 90 అడుగుల ఇనుప ప్రభోత్సవం నిర్వహిస్తారు. 7వ తేదీన రాత్రి 7.32 గంటలకు అనిగండ్లపాడులోని అమ్మవారి పుట్టింటి వంశీకులైన కొల్లవారి ఇంటి నుంచి ఊరేగింపుగా పసుపు కుంకుమలు తీసుకొచ్చి ఆలయంలో సమర్పిస్తారు. మార్చి 8వ తేదీన బోనాల సమర్పణతో తిరునాళ్లు ముగుస్తాయి. ఈ మేరకు ఆలయ వద్ద ఇప్పటి నుంచే ఏర్పాట్లు ప్రారంభించినట్లు ఈవో తెలిపారు.

సర్వే వేగవంతం చేయాలి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామ సచివాలయ ఉద్యోగులు ఏకీకృత కుటుంబ సర్వే వేగవంతం చేయాలని ఎంపీడీవో ఆర్వీఎస్ ప్రసాదరావు ఆదేశించారు. గురువారం పాతకంచలలో ఏకీకృత కుటుంబ సర్వేను పరిశీలించారు. ఆయన మట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఈ సర్వే కచ్చితంగా చేయాలని చెప్పారు. పంచాయతీ కార్యాలయంలో ఉద్యోగుల బయోమెట్రిక్ హాజరు తనిఖీ చేశారు. మహిళా పోలీసు గైర్హాజరయ్యారని తెలిపారు. స్థానిక ఎంపీపీ పాఠశాలను సందర్శించి పారిశుద్ధ్యం, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి వెంకటరమేష్, డిజిటల్ సహాయకుడు దుర్గాప్రసాద్, ఇంజినీరింగ్ సహాయకురాలు నాగాంకిత తదితరులు పాల్గొన్నారు.

ఎక్కువ మార్కులు సాధించిన వారికి విమాన ప్రయాణం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి గత ఏడాది మాదిరిగా తన సొంత నిధులతో విమాన ప్రయాణం చేయిస్తానని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో దృష్టి లోపం ఉన్న 80 మంది విద్యార్థులకు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య గురువారం కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. క్రమశిక్షణ ఉండాలని, నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, సూపరింటెండెంట్ సత్యనారాయణ, డాక్టర్ స్వప్నలత, ఎం.శేషుకుమారి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము, ప్రధానోపాధ్యాయిని సి.విజయలక్ష్మి, ఎస్ఎంసీ ఛైర్మన్ మల్లెపాక శ్రీనివాసరావు, కూటమి నాయకులు కొండూరు వెంకటయ్య, వడ్లేటి సాంబశివరావు, షేక్ బాజా, గద్దె రమేష్, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నందిగామ: కళ్లజోళ్లు అందుకున్న విద్యార్థులతో ప్రభుత్వ విప్ సౌమ్య, కూటమి నాయకులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ కేవీఆర్ అనాసాగరం జడ్పీ ఉన్నత పాఠశాలలో 32 మంది విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు. నందిగామ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పాఠశాల కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు, కూటమి నాయకులు ఆనంద్, దుర్గినేని గోపీకృష్ణ, కొట్టె బద్రి, రామిరెడ్డి రమేష్, మెట్టెంపూడి గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు విస్తరణ

కొలతలు పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కోదాడ రోడ్డు నాలుగు లైన్ల విస్తరణ పనుల ప్రారంభానికి ముందుగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అధికారులతో కలిసి గురువారం క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న గృహాల యజమానులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు విస్తరణ చేస్తామని హామీ ఇచ్చారు. డి.లక్ష్మణరావు, జి.వెంకటరావు, కె.కిషోర్, కె.సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బోరుకు మరమ్మతులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తకంచల గ్రామంలో బోరుకు గురువారం మరమ్మతులు చేయించారు. 'మూలకు చేరిన బోర్లు' శీర్షికన గత నెల 26న 'ఈనాడు'లో చిత్రకథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి వెంకటరమేష్ మెకానిక్‌తో మరమ్మతు చేయించారు. బోరు పంపు అడుగుభాగాన నీరుపట్టుకునేలా సిమెంటుతో పళ్లెం నిర్మిస్తామని చెప్పారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

నందిగామ గ్రామీణం: మండలంలోని మాగల్లు గ్రామంలో పిరమిడ్ ధ్యాన సప్తాహం కొనసాగుతోంది. గురువారం పిరమిడ్ మాస్టర్ సంధ్యాత్రివేణి మహిళలకు ధ్యాన సాధనవల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. సామూహికంగా ధ్యానం చేశారు.

అంచు జారితే ప్రమాదమే!

కంచికచర్ల-మధిర ప్రధాన రహదారిలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మండల పరిధి అల్లూరు గ్రామంలో చిన్న బస్టాండు సమీపంలో కల్వర్టు వద్ద రహదారి అంచులో మట్టి కాలువలోకి కొట్టుకుపోయి భారీ గుంత ఏర్పడింది. దీంతో వాహనాలు రహదారి అంచుకు వచ్చినప్పుడు ఏమాత్రం అదుపుతప్పినా పెద్ద ప్రమాదమే జరుగుతుందని స్థానికులు ఆందోళన చెబుతున్నారు. రాత్రి సమయంలో ఇక్కడ గుంతను గుర్తించలేకపోతున్నామని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అల్లూరు(వీరులపాడు)

సాయం అందక.. ఇళ్లు పూర్తికాక..

మండలంలోని మోగులూరుకు చెందిన వంద మందికి పైగా పేదలకు గత తెదేపా ప్రభుత్వ హయాంలో నివేశన స్థలాలు కేటాయించారు. ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు కూడా చేయించారు. అనంతరం వైకాపా ప్రభుత్వం రావడం, ఇళ్లు నిర్మించుకుంటే నివేశన స్థలాలు తీసేసుకుంటామన్న బెదిరింపులు రావడంతో లబ్ధిదారులు అప్పులు చేసి మరీ ఇళ్ల నిర్మాణం చేపట్టారు. కానీ వైకాపా ప్రభుత్వం ఎటువంటి సహకారం అందించకపోవడంతో లబ్ధిదారులు గృహాలు నిర్మించలేక చేతులెత్తేశారు. కూటమి ప్రభుత్వమైనా సాయం అందించి తమను ఆదుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మోగులూరు(కంచికచర్ల)

నాసా పోటీలో ప్రతిభ

కంచికచర్ల: ప్రపంచ వ్యాప్తంగా నాసా నిర్వహించిన 'లివ్ ఇన్ ఏ హెల్దీ స్పేస్ - 2026' పోటీలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు 3వ బహుమతి సాధించినట్లు స్థానిక శ్రీచైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ తెలిపారు. ఈ పోటీలో మొత్తం ఎంపికైన 34 ప్రాజెక్టుల్లో తమ విద్యార్థుల ప్రాజెక్టు 3వ స్థానం దక్కించుకుందన్నారు. విద్యార్థులను గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

మోడల్ కాలనీలో ఇల్లు దగ్ధం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు మోడల్ కాలనీలో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో పిల్లి వెంకటలక్ష్మికి చెందిన ఇల్లు కాలిపోయింది. రేకుల ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి ఈ ప్రమాదం జరిగింది. వెంకటలక్ష్మి కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తుంది. గృహోపకరణాలతో పాటు, ధాన్యం, బియ్యం, ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. దీంతో ఆమె కన్నీరు మున్నీరుగా విలపించింది.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

గ్రామసభలో ఏపీవో శరత్‌బాబు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సోమవరం గ్రామంలో గురువారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో చేసిన పనులపై సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో మొత్తం రూ.80 లక్షల పనులు చేశారు. వీటిలో కూలీలకు వేతనాలకు రూ.51 లక్షలు, మెటీరియల్‌కు రూ.29.19 లక్షలు ఖర్చుపెట్టారని ఏపీవో శరత్‌బాబు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సీతారామిరెడ్డి, తెదేపా నాయకుడు మల్నీడి ప్రసాద్, ఉపాధి హామీ క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

అడిషనల్ ప్రభుత్వ న్యాయవాదిగా దుర్గాప్రసాద్

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ కోర్టు అడిషనల్ ప్రభుత్వ న్యాయవాదిగా దుర్గాప్రసాద్ నియమితులయ్యారు. గురువారం ఆయన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆయనను సత్కరించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, న్యాయవాదులు చావలి సాంబశివరావు, వేల్పుల కిషోర్, కన్నెకంటి జీవరత్నం, బొందలపాటి రామకృష్ణ, మట్ట ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాప్రసాద్‌ను సత్కరిస్తున్న న్యాయవాదులు

వైద్య శిబిరానికి స్పందన

మందులు అందిస్తున్న జయప్రద ఫౌండేషన్ ప్రతినిధులు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 790 మంది గ్రామస్థులు వైద్య సేవలు పొందారు. అందులో 238 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారు. 81 మందికి శుక్లాలు, పొరలు ఉన్నాయని గుర్తించామని, వీరికి విజయవాడ శంకర్ నేత్రాలయంలో ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. జయప్రద ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

దారులు బాగుపడేదెప్పుడో?

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట నియోజకవర్గంలో పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. గత వైకాపా ప్రభుత్వం హయాంలో వీటి నిర్వహణను పూర్తిగా గాలికొదిలేసింది. అనంతరం వచ్చిన కూటమి సర్కారు పూర్తి స్థాయిలో దృష్టి సారించకపోవడంతో రహదారుల పరిస్థితి మరింత దయనీయంగా తయారయ్యింది. గరికపాడు నుంచి తక్కెళ్లపాడు వెళ్లే మార్గంలో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. తెలంగాణ నుంచి జాతీయ రహదారికి వెళ్లే వారు ఈ రోడ్డులో ఎక్కువగా ప్రయాణిస్తుంటారు. బలుసుపాడు నుంచి జాతీయ రహదారికి వెళ్లే మలుపు వద్ద ఉన్న గుంతలు ప్రాణాంతకంగా మారాయి. గత ఏడాది వరదలు వచ్చి కొట్టుకుపోయిన రోడ్లను మాత్రం కంకర వేసి మధ్యలోనే ఆపేసి తారు వేయడం మాత్రం మానేశారు. రెడ్డినాయక్ తండా నుంచి బూదవాడ వెళ్లే రహదారికి కంకర కూడా వేయకపోవడంతో ఆ మార్గంలో ప్రయాణించడం సవాల్‌గా మారింది. వత్సవాయి నుంచి పెనుగంచిప్రోలు రోడ్డులో గత ఏడాది వచ్చిన వరదలకు కొత్తరేగులగడ్డ వాగు సమీపంలో రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో కంకర వేసి వదిలేశారు. వరదలొచ్చి ఏడాదిన్నర దాటినా తారు వేయకపోవడం దారుణమని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి గంతలు పూడ్చి రోడ్లను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బలుసుపాడు నుంచి జాతీయ రహదారికి వెళ్లే మలుపు వద్ద గుంత

గరికపాడు-తక్కెళ్లపాడు రోడ్డులో..

గోసంరక్షణకు విరాళం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: స్థానిక తిరుపతమ్మ ఆలయంలో గోసంరక్షణకు గ్రామానికి చెందిన షేక్ బాజీబాబా, షాజనాబేగం దంపతులు రూ.15116 విరాళం అందజేశారు. గురువారం వారు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ మొత్తాన్ని ఆలయ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్‌కు అందజేశారు.

'ఉపాధి' హామీ పేరు మార్పుపై నిరసన

జగ్గయ్యపేట: తహసీల్దార్ మనోహర్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

జుజ్జూరు(వీరులపాడు), జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగాలని కోరుతూ తహసీల్దారు కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. అనంతరం స్థానిక తహసీల్దారు రవికుమార్‌కు ప్రజాసంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోట కల్యాణ్, మండల సీఐటీయూ నాయకుడు లాల్ అహ్మద్ గౌస్, కౌలు రైతు సంఘం కార్యదర్శి చాట్ల రవి తదితరులు పాల్గొన్నారు. ● పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. ఈ చట్టాన్ని పునరుద్ధరించాలని కోరుతూ వివిధ గ్రామాల్లో సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని జగ్గయ్యపేట తహసీల్దార్ మనోహర్‌కు అందించారు.

వైభవంగా సామూహిక కుంకుమార్చన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ సాయి అయ్యప్ప దేవాలయ ఆవరణలో గురువారం రాత్రి సంకటహర చతుర్థి పురస్కరించుకుని లక్ష్మీగణపతి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించారు. గరికతో సహస్ర నామార్చనచేసి పుష్పాలతో అలంకరణ చేశారు. మహిళలు కుంకుమార్చన చేశారు. దేవాలయ కమిటీ ఛైర్మన్ శాఖమూరు వంశీధర్, సభ్యులు చిరుమామిళ్ల నారాయణ, పోసాని మోహనరావు, నాగయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. పాత బస్టాండు వరసిద్ధి వినాయకునికి గరికతో సహస్ర నామార్చన చేశారు. * నందిగామ శివాలయంలో శుకశ్యామలాంబ సమేత రామలింగేశ్వరస్వామికి పవళింపు సేవలు నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులకు స్థానాచార్యులు ముదిగొండ బాలశశాంకమౌళి, అర్చకుడు దండిభొట్ల బాలకృష్ణశాస్త్రి, వైఎస్ఆర్‌కే ప్రసాద్ ద్వాదశ ప్రదక్షిణలు చేశారు. మహిళలు పవళింపు సంకీర్తనలు ఆలపించారు. స్వామివారి మాఘమాస కల్యాణ మహోత్సవాలు ముగిశాయి.

ఏరియా వైద్యశాలలో నిత్యాన్నదానం

భోజనం వడ్డిస్తున్న ఆశ్రమ ప్రతినిధులు

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సద్గురు బోధానంద స్వామి ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వాహకులు గత మూడు నెలలు నుంచి రోజూ రోగులకు నిత్యాన్నదానం చేస్తున్నారు. గురువారం వైద్యశాల ఆవరణలో ఆశ్రమ కమిటీ ఛైర్మన్ బొగ్గవరపు రామకృష్ణ, కార్యదర్శి ఆత్మకూరు రమేష్, ఉపాధ్యక్షుడు బుజ్జి, రాధాకృష్ణ, జనార్దన్‌లు.. రోగులు, వారి బంధువులు, స్థానికులకు ఉచితంగా అన్నదానం చేశారు. వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, సూపరింటెండెంట్ సత్యనారాయణలు పూర్తి సహకారం అందిస్తున్నారు.

థాంగ్‌టా క్రీడలో మెరిశారు

విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం ఓంకార్, పీడీ మోహనలక్ష్మి

గని ఆత్కూరు (కంచికచర్ల), న్యూస్‌టుడే: గత నెల 30 నుంచి ఈ నెల 3వ తేదీ వరకు దిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పాఠశాల క్రీడా పోటీల్లో తమ పాఠశాలకు చెందిన ఎస్‌కే ఖతీజ(10వ తరగతి), సోని(9వ తరగతి)లు థాంగ్‌టా విభాగంలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చారని గని ఆత్కూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓంకార్ తెలిపారు. వీరిరువురు అనకాపల్లిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. వీరిని గురువారం పాఠశాలలో అభినందించారు. గ్రామ పెద్దలు, పీడీ మోహనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్ ప్రదర్శిస్తున్న సంఘ నాయకులు, ఉపాధ్యాయులు

పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పిస్తే మేలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పిలుపు మేరకు గురువారం పెనుగంచిప్రోలులో 'ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం.. ఊరు బడిని కాపాడుకుందాం' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోస్టర్లు ఆవిష్కరించారు. సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి.లీల మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరానికి ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు 12వ వేతన సంఘాన్ని నియమించాలని, మధ్యంతర భృతి 29 శాతానికి పెంచాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే చెల్లించాలని కోరారు. సంఘ మండల అధ్యక్షురాలు నందం భారతి, ప్రధాన కార్యదర్శి చాకర్ల రామారావు, యూటీఎఫ్ సభ్యులు ప్రభుదాస్, సుబ్బారావు, జామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు, గ్రామస్థులు

చందర్లపాడు, న్యూస్‌టుడే: కోనాయపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన 180 మంది విద్యార్థులకు పవర్‌మెక్ ప్రతినిధి వాసిరెడ్డి శ్రీనివాసరావు రాత పుస్తకాలు వితరణ చేశారు. వీటిని సహకార సంఘ అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్ గురువారం పంపిణీ చేశారు. ప్రభుత్వం, దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు డీవీఎల్ నారాయణ, కమిటీ ఛైర్మన్ మార్కపూడి జాన్‌కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న జనసేన నాయకులు

వీరులపాడు, న్యూస్‌టుడే: నరసింహారావుపాలెం నుంచి అగస్త్యముని పీఠం వరకు రహదారి నిర్మించాలని కోరుతూ మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో వినతిపత్రం అందజేసినట్లు వీరులపాడు మండల జనసేన నాయకులు తెలిపారు. గురువారం అక్కడ జనవాణి కార్యక్రమం నిర్వహిస్తున్న అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌కు తమ గ్రామ సమస్యలపై వినతిపత్రం అందజేసినట్టు నాయకులు కోరారు. రోడ్డు నిర్మాణం జరిగితే శ్రీలలితా మాత దేవాలయానికి వెళ్లే భక్తులకు, రైతులకు చేకూరే ప్రయోజనాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు, జుజ్జూరు పీఏసీఎస్ అధ్యక్షుడు రహింతుల్లా, బోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

జగ్గయ్యపేట గ్రామీణం: సంకటహర చతుర్థి సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారికి వివిధ రకాల పూలలో అందంగా అలంకరించారు. రేణుక పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో లక్ష్మీగణపతి, హనుమాన్, సుబ్రహ్మణ్యేశ్వర హోమం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అలంకరణలో విఘ్నేశ్వరస్వామి

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందన: ★ 2వ పట్టణ పోలీసు స్టేషన్ ఎదురువీధిలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు సిబ్బందితో వాటిని పట్టారు. - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్
? గొల్లపాలెం గట్టు క్వారీ సెంటర్ ప్రాంతంలో మురుగు కాలువలో పూడిక పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - శ్రీలక్ష్మి, స్థానికురాలు. ✔పూడిక తీయిస్తాం. - కృష్ణ, స్థానిక శానిటరీ అధికారి. ? కేఆర్ మార్కెట్ పోస్టాఫీసు వెనుక ప్రాంతంలో రోడ్డుపై చెత్త పేరుకుంది. - రవికృష్ణ, స్థానికుడు. ✔ చెత్త తరలిస్తాం. - యోగేంద్ర, స్థానిక శానిటరీ అధికారి
- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

నగరాభివృద్ధికి సహకరించండి

నగరపాలక సంస్థ: నగరాభివృద్ధిలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ పాత్ర కీలకమని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫెడరేషన్ సభ్యులతో నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానచంద్ర మాట్లాడుతూ... కాలనీల్లో సమస్యలు క్షేత్ర స్థాయిలో సంఘాల దృష్టికి వస్తాయని, ఆయా సమస్యలను తమకు తెలియజేయాలని కోరారు.

విజయవాడ పశ్చిమ

జగన్మాత సేవలో నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యం గురువారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఈవో శీనానాయక్ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యంకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో శీనానాయక్, పక్కన కలెక్టర్ లక్ష్మీశ

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక శాఖ అధికారి మల్లికార్జున పేర్కొన్నారు. విజయవాడలోని స్వాతి థియేటర్, ఏలూరు రోడ్డులోని షోరూంలను అగ్నిమాపక శాఖ అధికారులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున మాట్లాడుతూ ప్రతి థియేటర్, షోరూంలో మంటలు ఆర్పే పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అగ్నిమాపక పరికరాల వినియోగం మంటలు ఆర్పే విధానంపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖ అధికారి నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణ.. భవితకు ప్రేరణ

చిట్టినగర్, న్యూస్‌టుడే

ఆధునిక సాంకేతికత పరుగులు తీస్తున్న తరుణంలో యువత నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించింది. సమాజహితం, వివిధ అంశాల్లో ఇతరులకు కావాల్సిన సహకారం, ఉద్యోగ ఇంటర్వ్యూలకు ఏఐ సహకారం. ఇలా అన్ని వర్గాల వారు సాంకేతికతతో భవిష్యత్తులో ముందుకు సాగేందుకు కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో చదువుతున్న డిగ్రీ విద్యార్థులు ఆవిష్కరించిన ప్రాజెక్టుల గురించి తెలుసుకుందాం..

క్రాస్‌కోడ్ లాంగ్వేజ్ ట్రాన్స్‌లేటర్

కొత్తగా కంప్యూటర్ లాంగ్వేజ్ నేర్చుకునే వారికి కూడా సులభంగా ఉంటుంది. చాలా తేలికగా అర్థం అయ్యే విధంగా బీసీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎం.డి.రుబీనా, ఎం.లావణ్య, కె.పూజిత, ఎస్.గీతిక క్రాస్‌కోడ్ లాంగ్వేజ్ ట్రాన్స్‌లేటర్ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ఆఫ్‌లైన్‌లో కూడా దీని ఉపయోగించవచ్చు. ఈ ప్రాజెక్టు విద్యార్థులకు వివిధ ప్రోగ్రామింగ్ భాషల మధ్య తేడాలను తెలుసుకునేందుకు కోడ్ మార్పిడి ప్రక్రియను నేర్పేందుకు ఉపయోగపడుతుంది.

రూపొందించిన ప్రాజెక్టుతో విద్యార్థులు

నెక్స్ట్‌జెన్ ఇంటర్వ్యూ ప్రిపరేషన్

బీసీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న పి.హేమసుందర్, బీఎస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఐ.లేఖ్య, సిహెచ్.వినీత్ శ్రీ, పి.శ్వేత వర్ణిత అనే విద్యార్థులు 'నెక్స్ట్ జెన్ ఇంటర్వ్యూ ప్రిపరేషన్ ప్రాజెక్ట్' రూపొందించారు. దీనిలో మాక్ టెస్ట్ ఇన్ అప్టిట్యూడ్, రీజనింగ్, టెక్నికల్ స్కిల్స్ అండ్ హెచ్ ఆర్ సైకాలజీ, రెజ్యూమ్ స్కానర్ ప్రాక్టీస్ రౌండ్స్, టైమ్ మాక్ టెస్ట్ వంటి అంశాల్లో సాధన చేయవచ్చు. ఇంటర్వ్యూ పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఎదురయ్యే ప్రశ్నలపై స్పష్టమైన అవగాహన ఉంటుంది. అభ్యర్థులు సమగ్రంగా సిద్ధం కావడానికి వీలు కలుగుతుంది.

అకడమిక్ ఏఐ ట్యూటర్ ప్రాజెక్టు

కృత్రిమ మేధ టూల్స్‌ను విద్యార్థులు కళాశాల అవసరాల కోసం వినియోగించినప్పుడు అవి నిర్దిష్ట పరిధి లేకుండా ఎక్కువ సమాచారాన్ని అందిస్తాయి. తద్వారా ఏం చదవాలి అనే విషయంలో విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి అందించిన సిలబస్ పరిధిలోనే విద్యార్థులకు బోధించే ఏఐ ట్యూటర్ ప్రాజెక్టును బీసీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న జి.శంకరనారాయణ, డి.ఇమ్మాన్యుయేల్ అనే విద్యార్థులు ఆవిష్కరించారు. ఇది సిలబస్‌లో గందరగోళాన్ని తగ్గించి, చక్కటి బోధనకు విద్యార్థులను సిద్ధం చేస్తుంది. గరిష్ఠ మార్కులు సాధించే విధంగా పరీక్షా మోడ్ దీనిలో పొందుపరిచారు. క్విజ్ పోటీలు, స్టడీ మెటీరియల్‌ను మాన్యువల్‌గా అప్‌లోడ్ చేయకుండా సిలబస్ పబ్లిష్ అయిన వెంటనే ఏపీఎస్‌సీహెచ్ఈ నుంచి నేరుగా పొందడం, నేర్చుకునేందుకు వాయిస్ సదుపాయాన్ని ఈ ప్రాజెక్టులో కల్పించారు.

జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం

చిట్టినగర్, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర లక్ష్య సాధన, వికసిత్ భారత్ సాకారానికి అక్షరాంధ్ర వెలుగుబాట అని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. 48వ డివిజన్, ఆంజనేయ వాగు పంపింగ్ బూస్టర్ ప్రాంతంలో అక్షరాంధ్ర కేంద్రాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. వయోజనుల్లో 96 వేల మంది నిరక్షరాస్యులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించి వారికి అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాను ప్రథమంగా నిలిపేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు కూడా అక్షరాస్యులు చేస్తున్నట్లు వివరించారు. మార్చి నెలలో వారికి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ, మెప్మా, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ సమన్వయ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం అమలు అవుతుందని అన్నారు. అనంతరం అక్షర జ్ఞానాన్ని పొందుతున్న మహిళలతో మాట్లాడి, వారి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. బోధనా పద్ధతులను పరిశీలించారు.

వయోజనులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రతీ కళాశాల.. ఓ ప్రయోగశాల కావాలి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రతీ కళాశాల.. ఒక ప్రయోగశాల కావాలని, తరగతి గదులు అందుకు వేదికకావాలని, అన్ని కళాశాలల్లో ఆధునిక సాంకేతికతపై పరిశోధనలు జరగాలని ప్రముఖ శాస్త్రవేత్త, ఐజీసీఏఆర్(ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్) మాజీ డైరెక్టర్ డా.బి.వెంకట్రామన్ తెలిపారు. ఆగిరిపల్లి సమీపంలోని ఎన్‌ఆర్‌ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌ఆర్‌ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌కు చెందిన ఎన్ఐఆర్‌టీ(అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'యంగ్ సైంటిస్ట్ కాంక్లేవ్'ను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే ప్రయోగాలను చేసి దేశాభివృద్ధికి తోడ్పడాలని కళాశాల ఛైర్మన్ డా.ఆర్.వెంకటరావు పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే ఎన్నో విప్లవాత్మక పరిశోధనలతో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలపడానికి ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థి ముందుకు రావాలని, డా.ఏపీజే అబ్దుల్ కలాం కలలు సాకారానికి అందరూ కృషి చేయాలని డీఆర్‌డీవో శాస్త్రవేత్త డా. ఎస్ కిశోర్‌నాథ్ తెలిపారు. వినూత్నమైన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల మేధా శక్తిని పెంపొందించే విధంగా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని మరో శాస్త్రవేత్త ఐ.వి.మురళీకృష్ణ తెలిపారు. అకడమిక్స్‌లో ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఒక భాగం చేసి విద్యార్థులు భవిష్యత్తు తరాలకు ఉదాహరణగా నిలవాలని ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కృషి చేస్తుందని ఏపీఎస్‌సీహెచ్‌ఈ వైస్ ఛైర్మన్ డా.విజయభాస్కర్ తెలిపారు.

విద్యార్థులు రూపొందించిన పోస్టర్ ప్రజెంటేషన్‌ను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త డా.వెంకట్రామన్, ఇతర అతిథులు

ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన విద్యార్థులు

రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు ఓరల్, పోస్టర్ ప్రజెంటేషన్, హ్యాకథాన్‌లో ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. గజియాబాద్‌కు చెందిన ట్రస్ట్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఆర్ఐ సంయుక్తంగా రాకెట్ తయారీ, లాంచింగ్‌పై కోర్ ఇంజినీరింగ్ విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించి, రాకెట్‌ను లాంఛనంగా ప్రయోగించారు. ఈ కార్యక్రమాన్ని 6వేల మంది విద్యార్థులు వీక్షించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ముగ్గురు దాతలు రూ.3,01,232 విరాళాన్ని గురువారం అందజేశారు. కాకినాడకు చెందిన వై.వెంకటస్వామి రూ.1,00,116, పెనమలూరుకు చెందిన శ్రీలక్ష్మి రూ.1,01,116, ఏలూరు నివాసి గణేష్ రూ.లక్ష విరాళాలను వేర్వేరుగా అందజేశారు. దాతల కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్, వేద పండితులు వారికి విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత వెంకటస్వామికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న వేదపండితులు

దాతలు శ్రీలక్ష్మి, గణేష్‌లకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఇన్‌స్పెక్టర్

వంకాయలు-22, టమాటా-16, బెండ-30, పచ్చిమిర్చి-34 కాకర-38, బీర-30/32, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజి-16, క్యారెట్-28, దొండ-42, బంగాళదుంప-21, ఉల్లిపాయలు-23, గోరుచిక్కుళ్లు-30, దోస-24/34, సొర-12/10, పొట్ల-30, అరటికాయ-7/6, చామదుంప-24, అల్లం-72, మునగ-10/12, ఆకుకూరలు (కట్ట)-2.50, కంద-38, బీట్‌రూట్-28, కీరదోస-38, బీన్స్-56/62, క్యాప్సికమ్-58, చింతకాయలు-65, నిమ్మ (డజను)-18/25, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22 (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. **-న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు.**

ఇంద్రకీలాద్రిపై సంకట హర చతుర్థి పూజలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: సంకట హర చతుర్థిని పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై లక్ష్మీగణపతికి ప్రత్యేక పూజలు, గణపతి హోమాన్ని రుత్విక్కులు గురువారం నిర్వహించారు. ఈవో శీనానాయక్ ప్రత్యేక పూజ చేయించారు. పూజలో పాల్గొన్న ఉభయదాతలకు దేవస్థానం తరఫున అధికారులు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు.

ఈవో శీనానాయక్‌తో పూజ చేయిస్తున్న రుత్విక్కులు

ఆకట్టుకుంటున్న ప్రదర్శన

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: నగరంలోని ఎంజీ రోడ్డు మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీలోని ఎ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో రెండ్రోజుల పాటు నిర్వహించే వెడ్డింగ్ పాపప్ షాప్ ది బ్రైడల్ ఆటెలియర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అంజలి, భవ్య మాట్లాడుతూ.. బంగారు, వజ్రాభరణాలు, చీరలు, డిజైనర్ వేర్, క్లోతింగ్ మెటీరియల్, ఫ్యాషన్ యాక్సెసరీస్, ఒక గ్రాము జ్యువెలరీతో పాటు వివిధ ఉత్పత్తులు 75కి పైగా స్టాల్స్‌లో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. శుక్రవారం రాత్రి 8 గంటల వరకు మాత్రమే ప్రదర్శన ఉంటుందని, నగర, సమీప ప్రాంతాల ప్రజలు సందర్శించాలని కోరారు.

కొనుగోలుదారులతో కళకళలాడుతున్న స్టాల్స్

నేటి దుర్గగుడి సమాచారం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున ఉదయం 3 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు వస్త్రాలంకరణ సేవ, 4 గంటలకు దేవి ఖడ్గమాలార్చన నిర్వహిస్తారు.

ఉదయం 5 గంటల నుంచి భక్తులను క్యూలైన్లో అనుమతిస్తారు. యాగశాలలో ఉదయం 6.30 గంటలకు గణపతి హోమం, 7 గంటలకు రుద్ర హోమం, 7.30 గంటలకు నవగ్రహ శాంతి హోమం, 8 గంటలకు మృత్యుంజయ హోమం, 8.30 గంటలకు చండీహోమం నిర్వహిస్తారు. పూజా మండపంలో ఉదయం 7.30 గంటలకు లక్ష కుంకుమార్చన, 8 గంటలకు శ్రీచక్ర నవావరణార్చన, మల్లేశ్వరాలయ ప్రాంగణంలో 9 గంటలకు శాంతి కల్యాణం ఆర్జిత సేవలుగా చేస్తారు.

★ అమ్మవారికి ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పంచభోగ నివేదన చేస్తారు. ఈ సమయంలో అన్ని క్యూలైన్లు నిలిపి వేస్తారు.

మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు దర్శనాలకు భక్తులను అనుమతిస్తారు.

సాయంత్రం 4 గంటలకు స్వర్ణపుష్పార్చన సేవ(గురువారం మాత్రమే), 6 గంటల నుంచి 7 గంటల వరకు నివేదన, వేద స్వస్తి, పంచహారతులు నిర్వహిస్తారు. ఈ సమయంలో అన్ని దర్శనాలు నిలిపి వేస్తారు. సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు.

★ ప్రతి రోజు రాహుకాలంలో నటరాజ స్వామి ఆలయ ప్రాంగణంలో రాహుకేతు పూజలు జరుగుతాయి. ఆర్జిత సేవలకు టికెట్ రుసుము చెల్లించిన భక్తులను మాత్రమే అనుమతిస్తారు.

www.kanakadurgamma.com,https: ///www.aptemples.ap.gov.in వెబ్‌సైట్ల ద్వారా, వాట్సాప్ నంబరు 95523 00009లో ఆర్జిత సేవలు, దర్శనం టికెట్లు, విరాళాలను ఇచ్చేందుకు అవకాశం కల్పించారు. ★ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మల్లికార్జున మహామండపం రెండో అంతస్తులో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తారు.

★ దుర్గగుడి ఘాట్ రోడ్డు, కనకదుర్గానగర్ మెట్లమార్గం, అర్జునవీధిలో ఆన్‌లైన్ కౌంటర్లలో దర్శనం, ఆర్జిత సేవల టికెట్లు తీసుకునేందుకు వీలుగా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. దాతలు విరాళాలను కూడా ఆన్‌లైన్లో పంపపేందుకు కౌంటర్లను వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.

దేశవ్యాప్త సమ్మెలో హాకర్లు పాల్గొనాలి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు చేపడుతోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దోనేపూడి కాశీనాథ్, విజయవాడ సెంట్రల్ సిటీ అధ్యక్షుడు కె.దుర్గారావు పేర్కొన్నారు. మోదీ విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో హాకర్లు కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గురువారం ఉదయం గవర్నర్‌పేటలోని శ్రీశ్రీభవన్‌లో విజయవాడ హాకర్స్ అండ్ తోపుడు బండ్ల యూనియన్ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. 12న ఒక రోజు వ్యాపారం బంద్ చేసి సమ్మెలో పాల్గొనాలని కోరారు. విజయవాడలో హాకర్లు, తోపుడు బండ్ల వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి నాయకులు హాకర్లకు అండగా ఉండాల్సింది పోయి వారిని బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీహెచ్.మురళీ, బి.వెంకటేశ్వరరావు, బి.లక్ష్మణ్, మస్తాన్, గోవింద్, శ్రీను, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో ప్రతిభ

చిట్టినగర్, న్యూస్‌టుడే: పవర్ లిఫ్టింగ్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చాటారని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.శరవణకుమార్ తెలిపారు. జేఎన్‌టీయూ (కాకినాడ) పవర్ లిఫ్టింగ్ టోర్నమెంట్‌ను బాపట్ల జిల్లా వేటపాలెం సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల నిర్వహించినట్లు చెప్పారు. ఆ పోటీల్లో తమ విద్యార్థి గణేష్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌ను సాధించడమే కాకుండా బెస్ట్ ఫిజిక్‌లో 65 కిలోల విభాగంలో విశ్వవిద్యాలయం తరపున అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. పి.గౌతమ్ బెస్ట్ ఫిజిక్ 60 కిలోల విభాగంలో 3వ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన క్రీడా విభాగాధిపతి విక్టర్ జాన్సన్‌ను కళాశాల అధ్యక్షుడు మల్లికార్జునరావు, కార్యదర్శి అమర్‌సుధీర్ అభినందించారు.


విజేతలతో కళాశాల అధ్యక్షుడు మల్లికార్జునరావు, ప్రిన్సిపల్ శరవణకుమార్

ట్రాఫిక్ చిక్కులు.. తీరేది ఎప్పుడో..?

చిట్టినగర్, న్యూస్‌టుడే

పశ్చిమ నియోజకవర్గంలో ట్రాఫిక్ రద్దీ బాగా పెరిగింది. క్రమబద్ధీకరించేందుకు ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయడం లేదు. అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. ట్రాఫిక్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉన్నాయి. పని చేయని సిగ్నల్స్‌కు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకు రాకుండా అధికారులు పట్టించుకోకుండా వదిలేశారు.

అలంకార ప్రాయంగా సూచికలు

★ కొత్తగా సిగ్నల్స్ ఏర్పాటుకు గత ఏడాది డిసెంబరులో నగరపాలక సంస్థ ఎలక్ట్రికల్ విభాగం అధికారులు, ట్రాఫిక్ సీఐ సురేష్‌బాబు కలిసి పలు కూడళ్లల్లో పరిశీలించి మార్కింగ్ చేశారు. నెల రోజులు గడిచినా పనులు ముందుకు సాగడం లేదని వాహన చోదకులు చెబుతున్నారు.

ట్రాఫిక్‌తో నరకయాతన: చిట్టినగర్ కూడలిలో ట్రాఫిక్ రద్దీతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఉన్నప్పటికీ ఎవరికి వారు అడ్డదిడ్డంగా రాకపోకలు సాగిస్తున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఉంటే క్రమంగా రాకపోకలు సాగించేందుకు అవకాశం ఉంటుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చిట్టినగర్ కూడలిలో సిగ్నల్స్‌తో పాటుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, ఉన్నవి పని చేసే విధంగా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాకపోకల సర్వీసులు	
కార్లు: 200	బస్సులు: 100
ద్విచక్రవాహనాలు: 400	
గూడ్స్ వాహనాలు: 400	

★ పశ్చిమంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు విషయమై వీఎంసీ ఎలక్ట్రికల్ విభాగం డీఈ బసిరెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. ఇప్పటికే సిగ్నల్స్ ఏర్పాటుకు కాంట్రాక్టు వేశాం. అందుకు కావాల్సిన సామగ్రి కూడా వచ్చింది. మూడు రోజుల్లో పనులు ప్రారంభిస్తాం. వాటికి మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

కల్వర్టుకు మరమ్మతులు చేయరూ..

చిట్టినగర్ సమీపంలోని మరుపిళ్ల చిట్టి పార్కు పక్క వీధిలో కల్వర్టు దెబ్బతిని స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సిమెంటు దిమ్మెలు ఎగుడు దిగుడుగా ఉండడంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదని వాపోతున్నారు. రాత్రి సమయాల్లో పాదచారులు రోడ్డుకు ఎత్తుగా ఉన్న సిమెంటు దిమ్మెలకు తగిలి గాయాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టుపై సిమెంటు దిమ్మెలు సరి చేయాలని, కల్వర్టు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, చిట్టినగర్

ఛైర్మన్ అజీజ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ రుహుల్లా, వైకాపా నాయకులు

వక్ఫ్ బోర్డు ఆస్తులు పరిరక్షించాలని వినతి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వక్ఫ్ బోర్డు ఆస్తులను ఇతర అవసరాలకు వినియోగించకుండా పరిరక్షించాలని వైకాపా నాయకులు హఫీజ్ ఖాన్, నూరి ఫాతిమాలతో కలిసి ఎమ్మెల్సీ రుహుల్లా.. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అజీజ్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. పాతబస్తీలోని వక్ఫ్ బోర్డు కార్యాలయం వద్ద వైకాపా నాయకులు పీపీపీ పద్ధతిలో బోర్డు ఆస్తులను ఇతరులకు ఇవ్వడం సరికాదని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంజుమన్ సైట్ 72 ఎకరాలు ఉందని.. అందులో కూటమి ప్రభుత్వం హజ్ హౌస్ నిర్మించాలని కోరారు. వైకాపా నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నవదిన ప్రార్థనలు

గుణదల(పటమట): దేవుడి తల్లి అయిన మేరీమాతను గౌరవిస్తే దేవుడి అనుగ్రహం లభిస్తుందని గుణదల పాస్ట్రల్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ విజయరాజు అన్నారు. గుణదల మేరీమాత మహోత్సవాల్లో భాగంగా గురువారం ఆరో రోజు నిర్వహించిన నవదిన ప్రార్థనలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు సందేశం ఇచ్చారు.

నగర పాలక సంస్థ ప్రత్యేక కమిటీల సమావేశం నేడు

నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థ ప్రత్యేక కమిటీ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో జరగనున్నాయి. కమిటీల సమావేశాల నిర్వహణకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ప్రధానంగా లైటింగ్ పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ; రోడ్లు, డ్రెయిన్లు, వంతెనలు, భవనాల నిర్మాణం; మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ, మురుగునీటి పారుదల; క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీల సమావేశాలు నిర్వహిస్తారు.

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

గొల్లపూడి, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో కార్మికుడు చనిపోయినట్లు భవానీపురం పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు.. గొల్లపూడి వస్త్రలతకాలనీ వద్ద విద్యుత్తు లైన్ల పనులను గురువారం సాయంత్రం పశ్చిమ బెంగాల్‌కు చెందిన నరేన్‌కుమార్(21), సుమన్ కుమార్ తదితరులు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా విద్యుత్తు సరఫరా అవడంతో నరేన్‌కుమార్, సుమన్‌కుమార్‌లు విద్యుదాఘాతానికి గురయ్యారు. వెంటనే వారిద్దరినీ సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ నరేన్‌కుమార్ చనిపోయాడు. సుమన్‌కుమార్‌కు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

భవానీపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడినట్లు భవానీపురం పోలీసులు తెలిపారు. గొల్లపూడి శ్రీనివాసనగర్‌లో జి.సూరిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఈనెల 3న అతడి మావయ్య నాగరాజును రైల్వేస్టేషన్‌లో దింపేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. గొల్లపూడి వైజంక్షన్ వద్దకు వచ్చే సరికి వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొనడంతో వారిద్దరూ కిందపడి గాయపడ్డారు. స్థానికులు వారిని సమీపంలోని ఆసుపత్రికి తీసుకు వెళ్లగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాళం పగలగొట్టి చోరీ

చిట్టినగర్: తాళం పగలగొట్టి ఓ మెడికల్ షాపులో చోరీకి పాల్పడిన ఘటన గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. . కేఎల్‌రావునగర్ జేపీ అపార్టుమెంట్‌లో నెర్జి అనిల్‌కుమార్ నివాసముంటున్నారు. ఇస్లాంపేట, గులామ్ మొహిద్దీన్‌వీధిలో మెడికల్ అండ్ ఫ్యాన్సీ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈనెల 4వ తేదీన దుకాణం మూసేసి వెళ్లారు. తిరిగి 5న ఉదయం వచ్చి చూస్తే తాళం పగలగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా రూ.15 వేల నగదు, చరవాణి, సీసీ కెమెరాలు కనిపించలేదు. దీంతో కొత్తపేట నేర విభాగం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

బెదిరింపులపై కేసు నమోదు

చిట్టినగర్, న్యూస్‌టుడే: డబ్బులు విషయమై బెదిరించిన ఇద్దరు మహిళలపై కొత్తపేట పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. చిట్టినగర్ తమ్మిన ముత్యాలు వీధిలో న్యాయవాది ఉప్పాల ఝాన్సీరాణి కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నారు. స్థానిక నివాసితులు స్వరూప, మేరి అనే ఇద్దరు మహిళలు ఆమె భర్తకు రియల్ ఎస్టేట్ వ్యాపారం నిమిత్తం రూ. లక్ష డబ్బులు ఇచ్చారు. ఆ డబ్బులు విషయమై వారిద్దరు తరచూ ఇంటికి వచ్చి ఆమెను అడుగుతున్నారు. డబ్బులు ఇచ్చిన, తీసుకున్న విషయం తనకు తెలియదని చెప్పినా వినకుండా దూషిస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే బెదిరిస్తున్నట్లు న్యాయవాది కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

విద్యార్థులకు అభినందన

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: చిట్టినగర్‌లోని శ్రీ గౌతమ్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు అంతర్జాతీయ ఫిడే రేటింగ్ సాధించారని స్కూల్ కరస్పాండెంట్ నల్లాని సూర్యారావు తెలిపారు. గత నెల చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన బిలో-1600 రేటింగ్ చెస్ టోర్నీలో తమ స్కూల్‌కు చెందిన విజ్జి హేమంత్‌కుమార్ మెరుగైన ప్రతిభను ప్రదర్శించి ఫిడే రేటింగ్ 1630 పాయింట్లు సాధించగా.. మరో విద్యార్థి సక్కురి యశ్వంత్ ఫిడే రేటింగ్ 1597 పాయింట్లు సాధించాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ ఫిడే రేటింగ్ సాధించిన విద్యార్థులను, కోచ్ అవ్వారు రామకృష్ణను స్కూల్ ప్రిన్సిపల్ పి.తులసి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

చెస్‌లో ప్రతిభ చూపిన వారిని అభినందిస్తున్న సూర్యారావు, తులసి, చిత్రంలో రామకృష్ణ

DOCUMENT MISSING

Under instruction from my client Smt . Chegondi Prameela NLK W/o Satya Kumar R/o D.No: 10-10-13B, Bhirav Street, Near Ravichettu Centre Ramalayam, Bramin street, Vijayawada -520001, NTR district. following Notice as under here.
My client has lost original property document on 16-01-2025, while travelling in Passenger Auto at Church Center, Bhavanipuram, Vijayawada suddelnly Auto hit divider and skid then my client get away from that Auto & return to home by another auto After reacting home she realized she lost docments, she return to the accident spot searched for the document, but couldn't found it. The Registred documents is a original document no: 6928/2023 of my clients Residencial sites at Registred at sub-Registred at Bheemuni Patnam, with in limits of G.V.M.C Zone, Bheemuni Patanam, Municipal Corporation area Sangivalasa, Valanda pet, R.S No: 26-2A, ward No:9, Block No: 41, Near Door No: 9-41-43, Extent of 110-9 Sqyds or 93.156 Sqmts, If any body found the same please inform to the above mentioned or below my address
Pilla Kanaka Simhachalam, Advocate, Pithala Kanakaiah street,Tailor pet,Vijayawada -1, Cell: 9652147147

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ మధ్య

ఉల్లాస్ అక్షరాంధ్ర కేంద్రం పరిశీలన

మధురానగర్, న్యూస్‌టుడే: మధురానగర్‌లో వయోజనులకు విద్యను అందించే ఉల్లాస్ అక్షరాంధ్ర కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా, మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలవుతున్న కార్యక్రమాల తీరును పరిశీలించారు. బోధనా విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చదువుకునేందుకు వచ్చిన మహిళలతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. అక్షరాస్యత పెంపు లక్ష్యంగా చేపట్టిన ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. కేంద్రానికి వచ్చే వారికి నాణ్యమైన బోధన అందేలా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో దీనిపై అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచారం చేయాలని కోరారు.

మహిళలతో మాట్లాడుతున్న జేసీ ఇలక్కియా

ఫ్యామిలీ సర్వేపై ఆరా..

అనంతరం మున్సిపల్ కమిషనర్ పప్పులమిల్లు సెంటరు వద్ద జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జోనల్ కమిషనర్లు, స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి సర్వే పూర్తి చేయాలని కోరారు. అనంతరం దోమల నివారణకు చేపట్టిన ఫాగింగ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, జోనల్ కమిషనర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు పోటీతత్వం అలవర్చుకోవాలి

దుర్గాగ్రహారం (సీతారాంపురం), న్యూస్‌టుడే: విద్యార్థులు తమలో దాగున్న ప్రతిభను మెరుగుపరచుకొని పోటీతత్వం కలిగి ఉన్నప్పుడే లక్ష్య సాధనకు దోహదపడుతుందని వాణీ హైస్కూల్ డైరెక్టర్ అంజూరు శేషుబాబు పేర్కొన్నారు. వాసవి క్లబ్ సంస్థలు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన తమ పాఠశాల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. దుర్గాపురంలోని స్కూల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభలో ఆయన మాట్లాడారు. వివేకానంద సమితి, ఠాగూర్ గ్రంథాలయం, ప్రసన్న భారతి, లయన్స్ క్లబ్, స్కూల్ ప్రధానోపాధ్యాయుని ఎ.యున్నీలక్ష్మి మాట్లాడుతూ తమ విద్యార్థి వై.ఉజేష్, రాష్ట్ర జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్‌లో తలపడి పసిడి, రజత పతకాలు సాధించడం స్కూల్‌కే గర్వకారణమని కొనియాడారు.

ఉజేష్‌ను అభినందిస్తున్న శేషుబాబు, యున్నీలక్ష్మి

సీఎం సహాయ నిధితో పేదలకు ఊరట

అజిత్‌సింగ్‌నగర్, గాంధీనగర్, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి పేద వర్గాలకు ఆర్థిక ఇబ్బందుల నుంచి ఊరట కలిగిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం అజిత్‌సింగ్‌నగర్ తెదేపా కార్యాలయంలో 33, 58వ డివిజన్‌లకు చెందిన లబ్ధిదారులకు రూ. 3,82,261 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, 30వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి ఘంటా కృష్ణమోహన్, రత్నకుమారి, దొండపసాటి సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

నగరపాలక సంస్థ ప్రత్యేక కమిటీల సమావేశం నేడు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ప్రత్యేక కమిటీ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో జరగనున్నాయి. కమిటీల సమావేశ నిర్వహణకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ప్రధానంగా లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ; రోడ్లు, డ్రైనేజ్, వంతెనలు, భవనాల నిర్మాణం; మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ, మురుగునీటి పారుదల; క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీల సమావేశాలు నిర్వహిస్తారు. ఆ కమిటీల ఛైర్మన్ల అధ్యక్షతన జరిగే సమావేశంలో సభ్యులు ప్రతిపాదించిన అంశాలపై చర్చించి తీర్మానాలు ఆమోదిస్తారు.

నృత్య కళ భళా..

న్యూస్‌టుడే, విజయవాడ సాంస్కృతికం

చిన్న వయసులోనే అబ్బురపరిచేలా నృత్య ప్రదర్శనలు ఇస్తున్నారు.. కళపై ఉన్న మక్కువతో వారు కూచిపూడిలో రాణిస్తున్నారు. ఎన్నో పురస్కారాలు బహుమతులు సాధిస్తూ కూచిపూడి నృత్యంలో భళా అనిపిస్తున్నారు.

కూచిపూడి నృత్యంలో రాణిస్తూ..

సత్యనారాయణపురానికి చెందిన చిమురు అజయ్‌కుమార్, శ్రీప్రియ దంపతుల కుమార్తె అభినయ కార్తిక కూచిపూడిలో గత నాలుగేళ్లుగా రాణిస్తోంది. స్థానిక శ్రీ విజ్ఞాన విహార ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో అభినయ కార్తిక 6వ తరగతి చదువుతోంది. తండ్రి నాట్యాచార్యులు అజయ్‌కుమార్ వద్ద శిష్యరికం చేస్తూ పలు నగరాల్లో 800కు పైగా నృత్య ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకుల ఆదరణ పొందింది. శివుడు, పార్వతీదేవి, పద్మావతీదేవి, బాలత్రిపురసుందరి పాత్రల్లో ఒదిగిపోతుంది. 2022లో ఏలూరులోని అభినయ ఆర్ట్స్ అకాడమీ వారిచే నర్తన బాల పురస్కారం, 2025లో రాజమండ్రిలోని భారత్ ఆర్ట్స్ అకాడమీ నుంచి నంది పురస్కారం అందుకుంది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సొంతం చేసుకుంది. తన తండ్రి బాటలో పయనించి కూచిపూడి నృత్యంలో రాణిస్తానని అభినయ కార్తిక చెబుతోంది.

జీవితంలో భాగంగా చేసుకుంటా..

అయోధ్యనగర్‌కు చెందిన రామరాజు కౌశిక్ ముకేష్, సాహితీ భార్యాభర్తలు. వీరి కుమార్తె స్నిగ్ధ హాసినిని 4 ఏళ్ల వయసులోనే గురువు అజయ్‌కుమార్ వద్ద కూచిపూడి శిక్షణలో చేర్పించారు. సత్యనారాయణపురంలోని శ్రీ జ్ఞాన విహార ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో స్నిగ్ధ 3వ తరగతి చదువుతోంది. తల్లి కూచిపూడిలో డిప్లొమా పూర్తి చేసి పలు ప్రదర్శనలు ఇస్తున్నారు. కూచిపూడి నృత్యంపై మక్కువతో కుమార్తె స్నిగ్ధను కూడా చేర్పించారు. అనేక నగరాల్లో 150కి పైగా ప్రదర్శనలు ఇచ్చింది. రాముడు, శివుడు, కృష్ణుడు పాత్రలను పోషించింది. 2025లో గ్లోబల్ ఆర్ట్స్ అకాడమీ, తానా వారిచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో నృత్య కృష్ణప్రభ పురస్కారం అందుకుంది. 2024లో నాట్యాంజలి ఫెస్టివల్‌లో శారద నృత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్యంలో గోపిక పురస్కారం అందుకుంది. 2023, 2025లో సస్యాంధ్ర భారతి కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల నృత్యంలో ద్వితీయ బహుమతి సాధించింది. 2023లో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన బాల గోకులం పోటీల్లో 800పైగా అభ్యర్థుల్లో శ్రీకృష్ణ పాత్రకు రూ.1,01,116 బహుమతి గెలుచుకుంది. డాక్టర్ అవ్వాలని కోరుకుంటున్నానని, కూచిపూడిని జీవితంలో భాగంగా చేసుకుంటానని స్నిగ్ధ చెబుతోంది.

ప్రతిభతో మెరిశారు..

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: చిట్టినగర్‌లోని శ్రీ గౌతమ్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు అంతర్జాతీయ ఫిడే రేటింగ్ సాధించారని స్కూల్ కరస్పాండెంట్ నల్లూరి సూర్యారావు తెలిపారు. గత నెల చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన బిలో-1600 రేటింగ్ చెస్ టోర్నీలో తమ స్కూల్‌కు చెందిన విజ్ఞ హేమంత్‌కుమార్ మెరుగైన ప్రతిభను ప్రదర్శించి ఫిడే రేటింగ్ 1630 పాయింట్లు సాధించారు. మరో విద్యార్థి సక్కూరి యశ్వంత్ ఫిడే రేటింగ్ 1597 పాయింట్లు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ ఫిడే రేటింగ్ సాధించిన విద్యార్థులను, కోచ్ అబ్బూరి రామకృష్ణను స్కూల్ ప్రిన్సిపల్ పి.తులసి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న సూర్యారావు, తులసి

ధర వరలు

వంకాయలు-22, టమాటా-16, బెండ-30, పచ్చిమిర్చి-34 కాకర-38, బీర-30/32, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజీ-16, క్యారెట్-28, దొండ-42, బంగాళదుంప-21, ఉల్లిపాయలు-23, గోరుచిక్కుడు-30, దోస-24/34, చిక్కుడు-12/10, పొట్ల-30, అరటికాయ-7/6, చామదుంప-24, అల్లం-72, మునగ-10/12, ఆకుకూరలు (కట్ట)-2.50, కంద-38, బీట్‌రూట్-28, కీరదోస-38, బీన్స్-56/62, క్యాప్సికమ్-58 (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.

- న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు

ప్రతీ కళాశాల.. ఓ ప్రయోగశాల కావాలి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రతి కళాశాల.. ఒక ప్రయోగశాల కావాలని, తరగతి గదులు అందుకు వేదికలవ్వాలని, అన్ని కళాశాలల్లో ఆధునిక సాంకేతికతపై ప్రయోగాలు జరగాలని ప్రముఖ శాస్త్రవేత్త, ఐజీసీఏఆర్(ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ అటమిక్ రీసెర్చ్) మాజీ డైరెక్టర్ డా.బి.వెంకట్రామన్ తెలిపారు. ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌కు చెందిన ఏఎస్‌టీసీ(అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'యంగ్ సైంటిస్ట్ కాంక్లేవ్'ను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే ప్రయోగాలు చేసి దేశాభివృద్ధికి తోడ్పడాలని కళాశాల ఛైర్మన్ డా.రావి వెంకటరావు పిలుపునిచ్చారు. ప్రపంచలోనే ఎన్నో విప్లవాత్మక పరిశోధనలతో భారతదేశాన్ని అగ్ర స్థాయిలో నిలపడానికి ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థి ముందుకు రావాలని, డా.ఏపీజే అబ్దుల్ కలామ్ కలల సాకారానికి అందరూ కృషి చేయాలని డీఆర్‌డీవో శాస్త్రవేత్త డా.ఎన్ కిశోర్‌నాథ్ తెలిపారు. వినూత్నమైన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల మేధా శక్తిని పెంపొందించే విధంగా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని మరో శాస్త్రవేత్త ఐ.వి.మురళీకృష్ణ తెలిపారు. అకడమిక్స్‌లో కూడా ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఒక భాగం చేసి విద్యార్థులను భవిష్యత్తు తరాలకు తయారు చేయడానికి ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కృషి చేస్తుందని ఏపీఎస్‌సీహెచ్ఈ వైస్ ఛైర్మన్ డా.విజయభాస్కర్ తెలిపారు.

విద్యార్థుల పోస్టర్ ప్రజంటేషన్‌ను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త డా.వెంకట్రామన్, అతిథులు

ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన విద్యార్థులు.. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు ఓరల్, పోస్టర్ ప్రజెంటేషన్, హ్యాకథాన్లలో ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. గజియాబాద్‌కు చెందిన ట్రస్ట్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఆర్ఐ సంయుక్తంగా రాకెట్ తయారీ, లాంచింగ్‌పై కోర్ ఇంజినీరింగ్ విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించి, రాకెట్‌ను లాంఛనంగా ప్రయోగించారు. ఈ కార్యక్రమాన్ని 6వేల మంది విద్యార్థులు వీక్షించారు.

భక్తిశ్రద్ధలతో నవదిన ప్రార్థనలు

గుణదల(పటమట), న్యూస్‌టుడే: దేవుడి తల్లి అయిన మేరీమాతను గౌరవిస్తే దేవుడి అనుగ్రహం లభిస్తుందని గుణదల పాస్టల్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ విజయరాజు అన్నారు. గుణదల మేరీమాత మహోత్సవాల్లో భాగంగా గురువారం ఆరో రోజు నిర్వహించిన నవదిన ప్రార్థనలకు ఆయన హాజరై భక్తులకు సందేశం ఇచ్చారు. గురువులు దివ్యసత్ప్రసాద ఆరాధనతో కొండపైనున్న పూజ పీఠం వద్దకు చేరుకున్నారు.

దివ్యసత్ప్రసాద ఆరాధనతో కొండపైకి వెళ్తున్న గురువులు

రమేష్ మాదిగ హత్యపై విచారణకు డిమాండ్

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామానికి చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నాయకుడు టి.ఎం.రమేష్ మాదిగ హత్యపై తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని జిల్లా ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యుడు మానికొండ శ్రీధర్ మాదిగ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహానికి గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ.. బోయ కులానికి చెందిన ఒక మహిళకు అండగా నిలబడి, ఆ కుటుంబానికి రమేష్ న్యాయం చేశారని, దీనిని వ్యక్తిగత కక్షగా తీసుకున్న కొందరు దుండగులు ఆయన్ను తీవ్రంగా కొట్టి హత్య చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు యు.బ్రహ్మయ్య నేతృత్వంలో డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం, 5ఎకరాల సాగు భూమి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి, సత్వర విచారణ నిర్వహించాలని విన్నవించారు. కేవీపీసీఎస్ వ్యవస్థాపకుడు పరిశపోగు రాజేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు లంక బుజ్జి మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.సంజయ్ మాదిగ, వీర్ల అన్వేష్ మాదిగ, చుక్కా నరేష్ మాదిగ, బడ్డేటి ఇస్సాకు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

డీఆర్వో లక్ష్మీనరసింహానికి వినతిపత్రం అందజేస్తున్న మానికొండ శ్రీధర్ మాదిగ తదితరులు

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక శాఖ అధికారి మాల్యాద్రి పేర్కొన్నారు. భవానీపురంలోని స్వాతి థియేటర్, ఏలూరు రోడ్డులోని షోరూంలను అగ్నిమాపక శాఖ అధికారులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ ప్రతి థియేటర్, షోరూంలో మంటలు ఆర్పే పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అగ్నిమాపక పరికరాల వినియోగం మంటలు ఆర్పే విధానంపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖ అధికారి నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మంటలు ఆర్పే విధానాన్ని తెలియజేస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు

'హిందువుల మనోభావాలతో ఆటలు తగదు'

గాంధీనగర్, న్యూస్‌టుడే: తరతరాలుగా వెంకటేశ్వరస్వామి తమ ఇలవేల్పు అని, హిందువుల మనోభావాలతో కొందరు ఆటలాడుకుంటున్నారని, ఇది చాలా దారుణమని శృంగేరి పీఠం ప్రతినిధులు చలపతి విమర్శించారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ హిందూ ద్రోహి అని, అయినా హిందువులు ఓటు వేయలేదా అని ప్రశ్నించారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీతో హిందువులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని పేర్కొన్నారు. రాజకీయాలు చేయకుండా భక్తుల విశ్వాసాన్ని కాపాడేందుకు అందరూ పనిచేయాలని, భక్తులకు నాణ్యతగల లడ్డూలు అందించాలని కోరారు. సమావేశంలో శర్మ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెలో హాకర్లు పాల్గొనాలి

గవర్నర్‌పేట: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు చేపడుతోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దోనేపూడి కాశీనాథ్, విజయవాడ సెంట్రల్ సిటీ అధ్యక్షుడు కె.దుర్గారావు పేర్కొన్నారు. మోదీ విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో హాకర్లు కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గురువారం ఉదయం గవర్నర్‌పేటలోని శ్రీశ్రీభవన్‌లో విజయవాడ హాకర్స్ అండ్ తోపుడు బండ్ల యూనియన్ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. 12న ఒక రోజు వ్యాపారం బంద్ చేసి సమ్మెలో పాల్గొనాలని కోరారు. విజయవాడలో హాకర్లు, తోపుడు బండ్ల వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి నాయకులు హాకర్లకు అండగా ఉండాల్సింది పోయి వారిని బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీహెచ్.మురళీ, బి.వెంకటేశ్వరరావు, బి.లక్ష్మణ్, మస్తాన్, గోవింద్, శ్రీను, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ క్లర్క్ ఆత్మహత్యాయత్నం

పాయకాపురం: బెంజిసర్కిల్ ఎస్బీఐలో క్లర్క్‌గా విధులు నిర్వహిస్తున్న సాంబశివరావు ఈ నెల 2న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తండ్రి ఇత్యాల శ్రీనివాసరావు ఆర్టీసీ బస్సు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వాంబేకాలనీ బీబ్లాక్‌లో ఏడేళ్లుగా నివాసం ఉంటున్నారు. తన పెద్దకొడుకు సాంబశివరావు బ్యాంకులో విధులు నిర్వహిస్తుంటాడని నున్న పోలీసులకు గురువారం చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కుమారుడికి పెళ్లయిందని, భార్య పుట్టింట్లో ఉందని, వారి మధ్య ఎటువంటి గొడవలు లేవని తెలిపారు. వెంటనే స్వర ఆసుపత్రికి తరలించామని, వైద్య సహాయం అందించామని, ప్రస్తుతం మాట్లాడలేని పరిస్థితి ఉన్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. నున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎంబీయూ ఖాతాలపై విచారణ జరిపించండి

రాఘవయ్యపార్క్ కూడలి (కృష్ణలంక), న్యూస్‌టుడే: మోహన్ బాబు యూనివర్సిటీ (ఎంబీయూ)ని తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు. ఎంబీయూ అక్రమాలు, కిడ్నాప్ సంస్కృతిని వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బాలోత్సవ భవన్‌లో ఆయా సంఘాలతో కలిసి గురువారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022-24 మధ్య కాలంలో కెరీర్ డెవలప్‌మెంట్, ప్లేస్‌మెంట్ల పేరుతో విద్యార్థుల నుంచి వర్సిటీ రూ.26.17కోట్ల అదనపు ఫీజులను అక్రమంగా వసూలు చేసిందన్నారు. విద్యార్థి సంఘాల పోరాటం ఫలితంగా ఉన్నత విద్యా మండలి కమిటీ ఆధారంగా ఉన్నత న్యాయస్థానం కలుగజేసుకుని అక్రమంగా వసూలు చేసిన ఫీజులను తిరిగి చెల్లించాలని ఆదేశాలిచ్చిందని పేర్కొన్నారు. న్యాయస్థానం ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోని వర్సిటీ యాజమాన్యం ప్రస్తుత విద్యా సంవత్సరంలోనూ ఒక్కో విద్యార్థి నుంచి అదనంగా రూ.40 వేలు వసూలుకు పూనుకున్నందున, పది రోజులుగా విద్యార్థి సంఘాలు ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 3న తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్దకు నిరసన తెలిపేందుకు వెళ్తున్న సంఘం జిల్లా కార్యదర్శి అక్బర్, జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్‌లను ఎంబీయూకు సంబంధించిన గూండాలు వాహనాల్లో వచ్చి కిడ్నాప్ చేసి తీవ్రంగా కొట్టినట్లు పేర్కొన్నారు. దీనిని నిరసిస్తూ ఈ నెల 6న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తున్నట్లు చెప్పారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్సిటీ అకౌంట్లపై విచారణ జరిపిస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయన్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి నాసర్‌జీ, యూటీఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కేశవరావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి సావిత్రి, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రసన్నకుమార్, పక్కన వెంకటేశ్వర్లు, సావిత్రి తదితరులు

జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం

చిట్టినగర్, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు, వికసిత్ భారత్ సాకారానికి అక్షరాంధ్ర వెలుగుబాట అని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. 48వ డివిజన్, ఆంజనేయ వాగు పంపింగ్ బూస్టర్ ప్రాంతంలో అక్షరాంధ్ర కేంద్రాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వయోజనులైన 96 వేల మంది నిరక్షరాస్యులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించి వారికి అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాను ప్రథమంగా నిలిచేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు కూడా అక్షరాస్యులు చేస్తున్నట్లు వివరించారు. మార్చి నెలలో వారికి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ, మెప్మా, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ సమన్వయ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం అమలు అవుతుందని అన్నారు. అనంతరం అక్షర జ్ఞానాన్ని పొందుతున్న మహిళలతో మాట్లాడి, వారి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. బోధనా పద్ధతులను పరిశీలించారు.

వయోజనులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

దివ్యాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించండి

గాంధీనగర్, న్యూస్‌టుడే: దివ్యంగుల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించాలని అఖిల భారత దివ్యంగుల ఐకాస అధ్యక్షుడు లక్ష్మీనారాయణ కోరారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ బడ్జెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో లక్షల మంది దివ్యాంగులు నేటికీ జీవనోపాధి, విద్యా, వైద్యం, రవాణా, ఉపాధి అవకాశాల విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ఇచ్చిన హామీలు పూర్తికాక దివ్యాంగుల జీవితం అంతంత మాత్రంగా ఉందని, రాబోయే బడ్జెట్‌లో దివ్యాంగులకు తగిన నిధులు కేటాయించాలని, దివ్యాంగులకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలని కోరారు. ఐకాస కార్యదర్శి సురేష్, కోటేశ్వరరావు, శంకర్ నాయక్, సురేష్ యాదవ్, రాంప్రసాద్ సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి సహకరించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరాభివృద్ధిలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల పాత్ర కీలకమని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫెడరేషన్ సభ్యులతో నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానచంద్ర మాట్లాడుతూ... కాలనీల్లో సమస్యలు క్షేత్ర స్థాయిలో సంఘాల దృష్టికే వస్తాయని, ఆయా సమస్యలను తమకు తెలియజేయాలని కోరారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు వి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి కె.జి.రామారావు, సభ్యులు పాల్గొన్నారు.



సభ్యులతో మాట్లాడుతున్న కమిషనర్ ధ్యానచంద్ర

ఆకట్టుకుంటున్న ప్రదర్శన

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: నగరంలోని ఎంజీ రోడ్డు మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీలోని ఎ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో రెండ్రోజుల పాటు నిర్వహించే వెడ్డింగ్ పాపప్ షాప్ ది బ్రైడల్ అటెలియర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అంజలి, భవ్య మాట్లాడుతూ.. బంగారు, వజ్రాభరణాలు, చీరలు, డిజైనర్ వేర్, క్లోతింగ్ మెటీరియల్, ఫ్యాషన్ యాక్సెసరీస్, ఒక గ్రాము జ్యూయలరీతో పాటు వివిధ ఉత్పత్తులు 75కి పైగా స్టాల్స్‌లో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. శుక్రవారం రాత్రి 8 గంటల వరకు మాత్రమే ప్రదర్శన ఉంటుందని, నగర, సమీప ప్రాంతాల ప్రజలు సందర్శించాలని కోరారు.



ఎలక్ట్రిక్ ఈ-ఎక్సెస్ స్కూటర్ ఆవిష్కరణ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: సుజుకి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ-ఎక్సెస్‌ను విజయవాడ రింగ్ రోడ్డు పద్మజ సుజుకి షోరూంలో గురువారం ప్రారంభించారు. పద్మజ సుజుకి రీజనల్ సేల్స్ మేనేజర్ కర్ణ శివరామకృష్ణ, రీజనల్ సర్వీస్ మేనేజర్ ఎస్.సునీల్ ముఖ్యఅతిథులుగా, వరుణ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.వినోద్‌కుమార్, పద్మజ సుజుకి సీఈవో అనూరాధ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికత, మెరుగైన బ్యాటరీ పనితీరుతో ఈ-ఎక్సెస్ వాహనం మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. ఒకసారి ఛార్జింగ్ పెడితే 95 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని తెలిపారు. వాహనం కొనుగోలు చేసిన మూడేళ్లలో తిరిగి విక్రయించే వారికి బైబ్యాక్ ఆఫర్‌లో 60 శాతం వరకు సొమ్ము చెల్లిస్తామని చెప్పారు.

వాహనాల ప్రారంభోత్సవంలో అతిథులు

'మామ్' ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత

సీతారాంపురం, న్యూస్‌టుడే: సీతారాంపురం ఐనవోలువారి వీధిలోని మహంతి అప్పలనర్సయ్య మహాలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఛైర్మన్ మహంతి వాసుదేవరావు రెండు కుటుంబాలకు గురువారం ఆర్థిక చేయూత అందించారు. వాంబే కాలనీకి చెందిన గుంటి వెంకటేశ్వరమ్మ.. తన కూతురు, అల్లుడు లేకపోవడంతో ఇద్దరు మనుమళ్లకు అన్నీ తానే అయి చదివిస్తోంది. ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న విషయాన్ని స్థానికంగా ఉంటున్న తిరుపతిగౌడ్ ట్రస్ట్ ఛైర్మన్ దృష్టికి తీసుకురాగా.. స్పందించి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరకులు అందజేశారు. ఏలూరు రోడ్డులో పూలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న అప్పికట్ల వెంకటేశ్వరమ్మకు నాలుగు చక్రాల బండి కావాలని ట్రస్ట్‌ను సంప్రదించగా.. ఆమె వివరాలను తెలుసుకొని గురువారం నాలుగు చక్రాల బండిని అందజేశారు.

నిత్యావసర వస్తువులు, తోపుడు బండి అందుకుంటున్న జి.వెంకటేశ్వరమ్మ, ఎ.వెంకటేశ్వరమ్మ

'లేబర్ కోడ్‌ల మార్పు తగదు'

రాఘవయ్యపార్క్ కూడలి (కృష్ణలంక), న్యూస్‌టుడే: కార్మికులను కట్టుబానిసలుగా మార్చే లేబర్‌కోడ్‌లను రద్దు చేసి దేశ స్వావలంబనకు వెన్నుముక లాంటి ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని ఉద్యోగ సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె జయప్రదాన్ని కాంక్షిస్తూ బాలోత్సవ భవన్‌లో గురువారం సాయంత్రం సంఘాల ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశారు. ప్రధాన వక్తగా పాల్గొన్న బీమా ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య మాట్లాడుతూ కార్మికులు అనేక పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రం నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చివేసిందన్నారు. వేతనాలను యాజమాన్యాల దయాదాక్షిణ్యాలకు తగ్గట్లుగా కోడ్‌ను తెచ్చినట్లు చెప్పారు. కార్మికుల సంఖ్య పరిమితిని పెంచి సామాజిక భద్రతా పథకాలు, చట్టాల నుంచి పరిశ్రమలకు మినహాయింపు ఇచ్చారని, పనివేళల్లో మార్పు చేసి యాజమాన్యాలకు మేలు చేకూర్చి పని భద్రత లేకుండా చేస్తున్నట్లు మండిపడ్డారు. సమస్యల పరిష్కారానికి, సంఘం పెట్టుకోవడానికి, ఆందోళనలు నిర్వహించేందుకు అవకాశం లేకుండా చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఉరితాళ్ల లాంటి లేబర్ కోడ్‌లను రద్దు చేయడమే పరిష్కారంగా పేర్కొన్నారు. సదస్సులో బ్యాంకు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.అజయ్‌కుమార్, బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సంఘం, ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్, ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్‌లకు చెందిన కృష్ణయ్య, కృష్ణబాలాజీ, ఎల్.రాజు, జిలానీబాషా, డి.రమేష్, పి.కృష్ణ, పున్నారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తిరుపతయ్య, వేదికపై కృష్ణయ్య, జిలాని బాషా తదితరులు

శారదా జూనియర్ కాలేజ్
BRTS రోడ్ దగ్గర, గాంధీనగర్, విజయవాడ. Ph: 2433630
ఇంటర్ : MPC, BiPC, MEC, CEC, HEC & Vocational courses

(c) eenadu

‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో..

నేడు ప్రతిభా పాటవ పోటీలు

ఈనాడు, విశాఖపట్నం: ‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం ఉమ్మడి జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు జరగనున్నాయి. గోపాలపట్నం పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న మురళీకృష్ణ డిగ్రీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలోని 80 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రాంతీయస్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ఆయా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వారు ఉదయం 9 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.

తగని సాహసం.. తెస్తుంది ప్రమాదం

వాహన చోదకులతోపాటు ప్రయాణికులూ రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరముంది. ఇవేమీ పట్టకుండా కొందరు రాకపోకలు సాగిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. చోడవరం మండలం పీఎస్‌పేట - జన్నవరం రోడ్డులో గురువారం పశువులను తరలిస్తున్న వ్యాన్ క్యాబిన్‌పై ఇద్దరు కూర్చున్నారు. వేగంగా వెళ్లే క్రమంలో గోతుల వద్ద, ఎదురుగా ఏదైనా అడ్డొచ్చి డ్రైవరు సడన్ బ్రేక్ వేస్తే వ్యాను పైనున్న ఇద్దరూ కింద పడే ప్రమాదముంది. ఇలా ప్రయాణించడం క్షేమం కాదని తెలియజేయడంతోపాటు వాహనాలను నడిపే వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. - న్యూస్‌టుడే, చోడవరం గ్రామీణం

క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్లు

అనకాపల్లి, న్యూస్‌టుడే: క్యాబ్ బుకింగ్ తరహాలో వ్యవసాయ డ్రోన్లను రైతులు బుక్ చేసుకోవచ్చని జిల్లా వ్యవసాయాధికారి ఆశాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 19 మండలాల్లో 20 డ్రోన్లను రైతు బృందాలకు అందించామన్నారు. దాదాపు రూ. 10 లక్షల ఖరీదు చేసే డ్రోనుకు రూ. 7.38 లక్షల రాయితీ ఇచ్చామన్నారు. బృందంలోని ఒక రైతుకు డ్రోను నిర్వహణపై 12 రోజులు శిక్షణ ఇచ్చామని వివరించారు. డ్రోన్ మార్ట్ అనే ప్రత్యేక యాప్ ద్వారా అవసరమైన రైతులు బుక్ చేసుకోవచ్చని వివరించారు. సస్య రక్షణ మందులు పిచికారీ, ఎరువులు, విత్తనాలు జల్లడానికి వీటిని ఉపయోగించవచ్చన్నారు. ఎకరా భూమిలో కేవలం పది నిమిషాల్లో మందులు పిచికారీ చేయవచ్చని తెలిపారు.

మైదానం ఉండాలి.. ఆటలాడించాలి

‘ప్రైవేటు’లోనూ వ్యాయామ విద్య అమలుకు ఆదేశాలు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), నర్సీపట్నం, న్యూస్‌టుడే

ప్రైవేటు పాఠశాలల్లోనూ వ్యాయామ విద్య అమలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో సుమారు 178 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో పూర్తిస్థాయి క్రీడామైదానాలు ఉన్నవి 53 మాత్రమే. కొందరు దూరంగా స్థలాలను లీజుకు తీసుకుని విద్యార్థులను అక్కడకు తీసుకువెళ్లి ఆటలు ఆడిస్తున్నారు. ఈ పరిస్థితి సరిచేసేలా అన్ని చోట్లా బాలలంతా క్రీడల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను సర్కారు ఆదేశించింది.

పురపాలక మైదానంలో ఆటలాడుతున్న విద్యార్థులు

★ ప్రభుత్వ పాఠశాలల్లో రోజూ ఒక గంట సమయం ఆటలకు కేటాయిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఆటలకు ప్రత్యేకంగా పీరియడ్ అంటూ లేదు. ఎప్పుడో ఒకసారి మొక్కుబడిగా ఆటలాడిస్తున్నారు. ఇకపై ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు రోజూ గంట సమయం ఆటలకు కేటాయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

★ వ్యాయామ విద్యకు సంబంధించి ప్రభుత్వ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులతో ఉదయం అసెంబ్లీలో పది నిమిషాలు ధ్యానం చేయించాలి. వారానికి ఆరు పీరియడ్లు ఆటలాడించాలి. ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి. వారంలో ఒక పిరియడ్ వ్యాయామ విద్యకు ప్రత్యేకంగా కేటాయించాలని నర్సీపట్నం మండల విద్యాశాఖాధికారి తలుపులు చెప్పారు.

‘మీ ఊళ్లో తీర్థమా! అయితే పందేలు, జూదం నిర్వహించుకోండి. మేమేమీ అడ్డుపడం. కానీ.. స్టేషన్ మామూలు తలోకొంత ఇచ్చేయండి. ఏం జరిగినా విషయం బయటకు పొక్కకుండా చూసుకోండి’.. గ్రామాల్లో జరుగుతున్న తీర్థాల నిర్వహణపై పోలీసులు అనుసరిస్తున్న తీరిది.... ఈనాడు డిజిటల్, అనకాపల్లి

కోసులిచ్చేయ్.. కాయ్ రాజా కాయ్!

తీర్థాల్లో జూదాలపై పోలీసుల శీతకన్ను

జూదానికి సెప ‘రేటు’

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారికి అడ్డుకట్ట వేయాల్సిన పోలీసులే దారితప్పుతున్నారు. సంపాదన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. గ్రామాల్లో తీర్థం నిర్వహించాలన్నా.. చేయి తడపందే అనుమతివ్వడంలేదు. దీంతోపాటు ఇష్టారాజ్యంగా కోడిపందేలకు అనుమతిస్తున్నారు. కోళ్లకు కత్తులు కట్టి కాలు దువ్విస్తున్నారు. ప్రస్తుతం మాడుగుల, చోడవరం నియోజకవర్గాల్లో తీర్థాల సందర్భంగా పందేలు జోరుగా సాగుతున్నాయి. దీంతోపాటు గుండాట, కాయ్‌రాజా కాయ్, లాటరీ బల్లాటలు బహిరంగానే ఆటలాడుతున్నారు.

రెండు నియోజకవర్గాల్లో ఎక్కడ తీర్థం జరిగినా స్టేషన్ మామూలు ఇవ్వాల్సిందే. దీంతోపాటు పందేలు, జూదాలు పెట్టుకుంటామంటే బల్లకు రూ. 5 వేల చొప్పున ఇవ్వాలని కొన్ని స్టేషన్లలో డిమాండ్ చేస్తున్నారు. రాత్రి ఏ సమయం వరకు స్టేజ్ డ్యాన్సులు నిర్వహిస్తున్నా పట్టించుకోవడం లేదు. కోడిపందేలు నిర్వహించే పక్షంలో రూ. 50 వేలు డిమాండ్ చేస్తున్నారు. తీర్థం జరుగుతున్న ప్రాంతానికి ఒకటి రెండు కి.మీ దూరంలో ఈ కోడిపందేలు నిర్వహిస్తున్నారు. దారి మధ్యలో ఒకరిద్దరి అనుచరులను పెట్టుకుని ఆడిస్తున్నారు. పోలీసుల అలజడి వస్తే.. ఈలోగా మకాం మార్చేస్తున్నారు.

సీఐ బదిలీకి రంగం సిద్ధం

ఈనెల మొదట్లో చీడికాడ తీర్థం సందర్భంగా రెండు కి.మీ. దూరంలో కల్లాల్లో కత్తులు కట్టి కోడి పందేలు నిర్వహించారు. కోడి ఎగిరి ఓ వృద్ధుడి కాలికి కోడి కత్తి తగిలి గాయమైంది. తీవ్రంగా రక్తస్రావం కావడంతో అపస్మారక స్థితికి చేరుకుని మరణించాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కనుసన్నల్లోనే పందేలు నిర్వహించడంపై జిల్లా ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఈ వ్యవహారంలో స్థానికంగా ఉన్న సీఐ పైడపునాయుడి ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్పీ ఆదేశాలతో ఆయన రెండు రోజులుగా జిల్లా కార్యాలయానికి హాజరవుతున్నారు. దీంతోపాటు తీర్థాల సందర్భంగా ఎక్కడెక్కడ పందేలు నిర్వహిస్తున్నారు, సంక్రాంతి నుంచి ఏ ప్రాంతాల్లో జరుగుతున్నాయి వంటి వివరాలు సేకరించే పనిలో పోలీసు ఉన్నతాధికారులు నిమగ్నమైనట్లు తెలుస్తోంది.

కోడిపందేల నిర్వహణపై ఆరా: కోడి పందేలు జిల్లాలో ఎక్కడెక్కడ నిర్వహిస్తున్నారో వివరాలు సేకరిస్తున్నాం. చీడికాడలో ఇటీవల జరిగిన వ్యవహారంపై సమగ్ర విచారణ చేస్తున్నాం. వచ్చిన నివేదిక బట్టి తదుపరి చర్యలు తీసుకుంటాం. కోడి పందేలు నిర్వహించి పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు.
- తుహిన్‌సిన్హా, ఎస్పీ, అనకాపల్లి

వరి.. సిరి!

జిల్లాలో పెరిగిన సగటు దిగుబడి

అనకాపల్లి, న్యూస్‌టుడే

జిల్లాలో ఈ ఏడాది వరి రైతు పంట పండింది. ధాన్యం రాశులతో లోగిళ్లు కళకళలాడుతున్నాయి. హెక్టారుకు సగటున గతేడాది కంటే 437 కేజీలు ధాన్యం అధికంగా పండింది.



ఖరీఫ్‌లో జిల్లా రైతులు అన్ని పంటల కంటే వరి ఎక్కువగా సాగు చేస్తారు. ఇది కూడా ఎక్కువ వర్షాధారంగా సాగవుతుంది. అందుకే పంట చేతికి వచ్చే వరకు నమ్మకం ఉండదు. దీనికి తోడు తరచూ పురుగులు, తెగుళ్ల బారిన పడుతుంటుంది. ఈసారి వాతావరణం వరి సాగుకు అనుకూలంగా మారిందని వ్యవసాయాధికారులు తెలిపారు. జిల్లాలో సాధారణంగా హెక్టారుకు 60 బస్తాల వరకు దిగుబడి వస్తుంది. అలాంటిది ఈసారి 71 బస్తాలు రావడం విశేషం.

జిల్లాలో చోడవరం మండలంలో అత్యల్పంగా హెక్టారుకు 5,360 కేజీల దిగుబడి వచ్చింది. రాంబిల్లి, ఎలమంచిలి, అచ్యుతాపురం మండలాల్లోనూ దిగుబడులు అయిదు వేల కేజీల కంటే తక్కువే ఉన్నాయి.

హెక్టారుకు సగటు దిగుబడి కేజీల్లో		జిల్లాలో ఖరీఫ్‌లో సాగు (హెక్టార్లలో)	
గతేడాది	4923	అన్ని పంటలు	71,186
ఈ ఏడాది	5,360	వరి	66,116

▸▸ వరి పంటకు నీరే ప్రధానం. ఈసారి రిజర్వాయర్లు, కాలువల ద్వారా పుష్కలంగా నీరు లభించింది. వర్షాలు సమృద్ధిగా కురిశాయి. నారు నుంచి కోత దశ వరకు వాతావరణం అనుకూలంగా ఉందని వ్యవసాయాధికారులు తెలిపారు. నాట్లు ఆలస్యంగా వేసినా తర్వాత వాతావరణం అనుకూలించిందన్నారు. విత్తనాలు సకాలంలో అందించారని, పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా చేశారని రైతులు పేర్కొన్నారు. సుడిదోమ సోకడం కొన్ని మండలాల్లో దిగుబడిపై ప్రభావం చూపించింది.



▸▸ **ఎంటీయూ 1262 సూపర్ హిట్:** కొత్త వరిరకాలు ఈసారి అధిక దిగుబడులు సాధించాయి. జిల్లాలో మొత్తం 22 రకాలను రైతులు సాగు చేశారు. వీటిలో ఎంటీయూ 1262 రకం అన్నిటి కంటే మిన్నగా ఉంది. ఈ రకం హెక్టారుకు 7,342 కేజీల దిగుబడి వచ్చింది. దీనిని ఇటీవల విడుదల చేశారు. బియ్యం సన్నగా ఉంటాయి. పక్వానికి 160 రోజులలో వస్తుంది. దీని తర్వాత ఆర్‌జీఎల్ 7034 నిలిచింది. ఈ ఏడాది రైతులకు ప్రయోగాత్మకంగా మినీకిట్లు అందజేశారు. ఈ రకం హెక్టారుకు 7,250 కేజీలు, ఎంటీయూ 1318 రకం 6,836 కేజీల దిగుబడి వచ్చింది.

▸▸ ఈ మూడు రకాలు జిల్లాకు అనుకూలంగా ఉన్నాయని ప్రధాన శాస్త్రవేత్త కె.వి.రమణమూర్తి తెలిపారు. అన్నిటికంటే సాంబమసూరి తక్కువ దిగుబడులు వచ్చాయని వ్యవసాయాధికారులు తెలిపారు. ఈ రకం విడుదలై రెండు దశాబ్దాలు కావస్తోందని.. దీంతో పంట పురుగులు, తెగుళ్ల బారిన పడుతోందని శాస్త్రవేత్తలు తెలిపారు.

‘ఉజ్వల్’లో గ్యాస్ కనెక్షన్ ఉచితం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో దీపం-2 కింద గ్యాస్ కనెక్షన్లు ఉన్న 3.69 లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి నాలుగు సిలెండర్లు ఉచితంగా అందజేసి రూ. 71.51 కోట్ల రాయితీని ప్రభుత్వం భరించిందని పౌర సరఫరాల అధికారి కె.వి.ఎల్.ఎన్.మూర్తి చెప్పారు. దేవరాపల్లిలో గురువారం మాట్లాడుతూ.. ఉజ్వల్ పథకంలో అర్హులుగా గుర్తించిన వారికి రూ. 4500 విలువైన గ్యాస్ కనెక్షన్‌ను ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే స్మార్ట్‌కార్డులు అందజేస్తామన్నారు. జిల్లాలో 5.34 లక్షల రేషన్ కార్డులుండగా 5.32 లక్షల మందికి స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తయిందని చెప్పారు. కొత్తగా కార్డుల కోసం ఐదు వేల మంది దరఖాస్తు చేశారన్నారు. 1069 రేషన్ డిపోలుండగా వాటిలో ఖాళీగా ఉన్న 65 డీలర్ పోస్టులను గతేడాది భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా 32 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసేందుకు త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు చెప్పారు.

జిల్లా పౌర సరఫరాల అధికారి మూర్తి

మే నుంచి గోధుమపిండి

జిల్లా కేంద్రంలో ప్రస్తుతం 40 వేల మంది రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి కేజీ గోధుమ పిండి రూ. 20 చొప్పున ఇస్తున్నట్లు డీఎస్ఓ మూర్తి చెప్పారు. జిల్లావ్యాప్తంగా మే నుంచి పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గృహావసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండరు (14.2 కేజీలు) ధర రూ. 860 మాత్రమేనని స్పష్టం చేశారు. అదనంగా వసూలు చేస్తే ఫిర్యాదు చేయవచ్చన్నారు. గోదాముకు 15 కి.మీ. దూరంలో ఇల్లు ఉంటే సిలిండర్ డోర్ డెలివరీ ఛార్జీగా రూ. 50 చెల్లించాలని సూచించారు. పౌరసరఫరాల ఉప తహసీల్దారు రవిబాబు పాల్గొన్నారు.

దివ్యాంగ బాలలకు సాంస్కృతిక పోటీలు నేడు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా పాఠశాల విద్యాశాఖ, సమగ్రశిక్షా సహిత విద్య విభాగం అధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగ బాల బాలికలకు జిల్లా స్థాయి ఆర్ట్, సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖాధికారి, అదనపు పథక సమన్వయకర్త గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. పట్టణంలో గుండాల కూడలి వద్ద ఎస్.ఆర్.శంకరన్ మీటింగ్ కాంప్లెక్స్‌లో ఉదయం 9 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయి. చిత్రలేఖనం, నృత్యం, క్రాఫ్ట్, డ్రామా, పాటల పోటీలు తదితర విభాగాల్లో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, భవిత కేంద్రాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తామని వివరించారు.

సన్మార్గమే రక్షాకవచం

చాగంటిని సత్కరిస్తున్న హోం మంత్రి అనిత, నాయకులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ప్రతి మనిషి ఇంద్రియాలను నియంత్రించగలిగినప్పుడే జీవితానికి ధన్యత కలుగుతుందని ప్రముఖ ప్రవచనకర్త, ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు అన్నారు. నక్కపల్లి మండలం ఉపమాకలో మంత్రి వంగలపూడి అనిత కోరిక మేరకు గురువారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలనుద్దేశించి ఆయన అనుగ్రహభాషణం చేశారు. ప్రతి మనిషి మనసులో రాక్షసుడు ఉంటాడని, దీపం చీకట్లను తొలగించినట్లు గురువు జ్ఞానమార్గం చూపి మనసులోని చెడును బయటకు పంపిస్తాడని అన్నారు. ప్రతి ఒక్కరూ గురువును గౌరవించాలన్నారు. ఇందుకు క్రమశిక్షణతో చదువు కూడిన ఉండాలన్నారు. నేర్చుకున్న చదువు దుర్వినియోగమైతే అది సమాజానికి ప్రమాదకరమన్నారు. వద్దన్న పని చేయడం మనిషికి ఉన్న బలహీనత, మనసు భక్తితో నిండినప్పుడు అది రక్షాకవచంలా నిలుస్తుందన్నారు. అప్పుడు చేసే పని గురించి ఆలోచించి సమాజానికి మంచి చేయగలుగుతామని పేర్కొన్నారు. ధర్మం ఆచరించిన వారిని ఆచార్యులు అంటారన్నారు. ఉపమాక వెంకన్న పుణ్యక్షేత్రం చాలా గొప్పదని, ఇది మీ అందరి అదృష్టమని వెల్లడించారు. ఈ పుణ్యక్షేత్రం వద్ద ప్రవచనం చెప్పడం వేంకటేశ్వర స్వామి కల్పించిన వరంగా పేర్కొన్నారు. మంత్రి అనిత మాట్లాడుతూ ఇక్కడ ఆధ్యాత్మిక కార్యక్రమం ఏర్పాటు చేసే భాగ్యం దక్కడం తన అదృష్టంగా పేర్కొన్నారు. ఆలయానికి వచ్చిన చాగంటికి, మంత్రి అనితకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి వార్షిక కల్యాణ గోడప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు పలువురు చిన్నారులు చేసిన నృత్యాలు, కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కాగా కార్యక్రమాన్ని తిలకించేందుకు జనం వేలాదిగా తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి.

ఉపమాక ఆలయంలో ప్రవచనానికి హాజరైన జనం

ఆయిల్‌పామ్ అ‘ధర’హో

టన్ను రూ. 20,680

ఆయిల్‌పామ్ రైతుల పంట పండింది. ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న ధర ఈ ఏడాది నుంచే అమలు కానుంది. తాజాగా సవరించిన ధరల ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి ఆయిల్‌పామ్ గెలలు టన్ను ధర రూ. 20,680కి పెరిగింది. గతేడాది నవంబరులో టన్ను రూ. 19,598 ధర పలికింది. ఒకేసారి రూ. 20,680కి పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ‘ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో నట్స్ రికవరీ’ ఆధారంగా ధర నిర్ణయించారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో అనకాపల్లి, ఎలమంచిలి, దేవరాపల్లి, మాడుగుల, చీడికాడ, నర్సీపట్నం, రోలుగుంట, గొలుగొండ, పాయకరావుపేట, కోటవురట్ల, భీమునిపట్నం, కె.కోటపాడు, రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల్లో రెండు వేల మంది రైతులు ఐదు వేల ఎకరాలకు పైగా ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారు. 2025లో మార్చి, ఏప్రిల్ నెలల్లో ఒకేసారి టన్ను రూ. 20 వేలు దాటింది. ఆ తర్వాత తగ్గుతూ, పెరుగుతూ ఈ ఏడాది ప్రారంభం నుంచి రూ. 20,680 వరకు పెరగడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. - న్యూస్‌టుడే, రోలుగుంట

నాడు కష్టంగా.. నేడు సాఫీగా

ఎట్టకేలకు పాడేరు-వడ్డాది రోడ్డు పనులు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు-వడ్డాది రహదారి నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభం కావడంతో ఏళ్ల తరబడిగా అవస్థలు ఎదుర్కొంటున్న పాడేరు ఏజెన్సీవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే రహదారి మరమ్మతులపై గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. తాటిపర్తి నుంచి వడ్డాది వరకూ ఓ గుత్తేదారు నిర్మాణ పనులు చేపడుతుండగా.. వడ్డాది నుంచి వెంకన్నపాలెం కూడలి వరకూ మరో గుత్తేదారు పనులు చేయిస్తున్నారు. బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో సుమారు ఐదు సంవత్సరాలుగా రహదారి దుర్భరంగా మారింది. ఈ రహదారి మీదుగా వాహనాలు నడపడం ఓ సాహసంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాంకేతిక సమస్య పరిష్కరించారు. ఇటీవల నిర్మాణ పనులు పట్టాలెక్కాయి. తాటిపర్తి నుంచి వడ్డాది వరకూ 15 కిలోమీటర్ల రహదారి నిర్మాణ పనులు ప్రారంభించారు. వడ్డాది నుంచి చోడవరం మీదుగా వెంకన్నపాలెం కూడలి వరకూ ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేపడితే తమకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

★ పాడేరు- వడ్డాది రహదారిలో ప్రయాణికులు, సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న అవస్థలపై గత ఏడాది సెప్టెంబర్ 30వ తేదీన ‘ఈనాడు’లో ‘ప్రయాణం దూరం.. రవాణా భారం.. రహదారి ఘోరం’ శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి అధికారులు స్పందించి.. రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి ప్రక్రియను వేగవంతం చేశారు. ఇప్పుడు కార్యరూపం దాల్చింది.

ప్లాట్లు కొంటే పాట్లు ఉచితం

రిజిస్ట్రేషన్‌లో వీఎంఆర్డీఏ అలసత్వం | విసిగి వేసారుతున్న కొనుగోలుదారులు

ఈనాడు, విశాఖపట్నం : మధ్య తరగతి ప్రజలు అప్పు చేసి, బంగారం తాకట్టు పెట్టి స్థలాలు కొనుగోలు చేస్తే విశాఖ మహా ప్రాంత అభివృద్ధి సంస్థ(వీఎంఆర్‌డీఏ) రిజిస్ట్రేషన్ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తోంది. కొనుగోలుదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు స్పందించడం లేదు. ఫలితంగా వందల మంది ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు ఎదురు చూస్తున్నారు.

మూడు జిల్లాల్లో 8 లేఅవుట్లు: విశాఖ, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో వీఎంఆర్‌డీఏ ఎనిమిది లేఅవుట్లను అభివృద్ధి చేసింది. 398 ఎకరాల్లో 2200 ప్లాట్లు వేశారు. వాటిల్లో లాటరీ కింద 844, వేలంలో 161 విక్రయించారు. వాటిల్లో ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేసినవి చాలా తక్కువ. విజయనగరం జిల్లాలోని జియ్యన్నవలస, రఘుమండ, విశాఖజిల్లా ఆనందపురం లేఅవుట్లలోని ప్లాట్లను దాదాపుగా అమ్మేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వాటిని కొనుగోలు చేశారు. ఇతర ప్రాంతాలకు చెందినవారు రిజిస్ట్రేషన్ల కోసం తరచూ విశాఖ రాలేక ఇబ్బందులు పడుతున్నారు. ఫోన్లలో సంప్రదిస్తున్నా వీఎంఆర్డీఏ ఉద్యోగులు పట్టించుకోవడం లేదు.

రఘుమండ లేఅవుట్

లేఅవుట్	మొత్తం ప్లాట్లు	విక్రయించినవి
పాలవలస	558	521
జీఎస్ అగ్రహారం-1	388	9
జీఎస్ అగ్రహారం-2	83	4
రామవరం	375	3
జియ్యన్నవలస	152	150
రఘుమండ	287	280
గరివిడి	211	3
అడ్డూరు	146	35

అన్నీ అడ్డంకులే..: ఈ ప్లాట్లకు ఆన్‌లైన్‌లోనే డబ్బులు చెల్లించాలి. దరఖాస్తు చేశాక గడువులోపు చెల్లించకపోతే ఆ మొత్తానికి వడ్డీ వసూలు చేస్తున్నారు. అయితే డబ్బులు చెల్లించి ఏడాదైనా రిజిస్ట్రేషన్లు చేయకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సంబంధిత ప్లాట్లకు చెందిన సర్వే, స్కెచ్ వివరాలు ప్లానింగ్ విభాగం అందించాలి. ఈ ప్రక్రియ ఆలస్యమవుతుండటంతో త్వరితగతిన రిజిస్ట్రేషన్లు చేయలేకపోతున్నారు.

ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తున్నాం..: ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో ఎదురవుతున్న ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయి. ఈ ప్రక్రియ వేగవంతం చేసేందుకు ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేస్తాం. ప్రతి విభాగం నుంచి అదనపు సిబ్బందిని నియమించి పని చేయిస్తాం. స్కెచ్చులు, సర్వే చేయడానికి అదనపు సిబ్బందిని నియమించుకోవాలని సూచించాం. ప్లాటు కొనుగోలు చేసిన తర్వాత 72 గంటల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నాం. - తేజ్‌భరత్, వీఎంఆర్‌డీఏ కమిషనర్

బీమా.. మత్స్యకారులకు ధీమా

ఎలమంచిలి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అండగా నిలుస్తోంది. మత్స్యకారుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు ప్రమాద బీమాను రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచింది. సముద్రంలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోయిన మత్స్యకారుడికి గతంలో రూ. 2 లక్షలు పరిహారం చెల్లించేవారు. కూటమి ప్రభుత్వం దాన్ని రూ. 10 లక్షలకు పెంచింది. ఇందులో బీమా సంస్థ నుంచి రూ. 5 లక్షలు, కార్మికశాఖ నుంచి రూ. 5 లక్షలు చెల్లిస్తారు. ఈ బీమా పరిహారం పొందాలంటే నిబంధనల ప్రకారం ఆయా సంఘాల్లో సభ్యులై ఉండాలి. గతంలో మత్స్యకారుడు చనిపోతే ఏడేళ్ల తరవాత మరణ ధ్రువపత్రం అందించి సాయం అందించేవారు. దీనికి తెదేపా ప్రభుత్వం ముగింపు పలుకుతూ డివిజనల్‌స్థాయి అధికారులు ముగ్గురితో కమిటీ వేసి వారు నిర్ధారించిన తరవాత పరిహారం అందిస్తోంది.

పడవలో సముద్రంలోకి వేటకు వెళ్తున్న మత్స్యకారులు

● ఉమ్మడి విశాఖ జిల్లాలో పాయకరావుపేట మండలం అద్దరిపేట నుంచి భీమునిపట్నం శివారు వరకూ 120 కిలోమీటర్ల పొడవున సముద్రతీరం విస్తరించి ఉంది. అనకాపల్లి జిల్లాలో ఆరు మండలాల పరిధిలో 72 కిలోమీటర్ల పరిధిలో 70 వేల మంది మత్స్యకారులు తీర గ్రామాల్లో నివాసం ఉంటున్నారు. గతేడాది జనవరి నుంచి ఇప్పటివరకూ జిల్లాలో సముద్రంలో వేటకు వెళ్లిన పదిమందికి పైగా మృత్యువుపాలయ్యారు. ఒక్క పూడిమడక తీరంలోనే ముగ్గురు గల్లంతై మృతిచెందారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ఆయా కుటుంబాలకు ఈ బీమా బాసటగా నిలుస్తోంది.

పరిహారం అందిస్తాం : చేపలవేట సాగిస్తూ ప్రమాదవశాత్తూ చనిపోయినా, గల్లంతైనా ప్రభుత్వం నుంచి రూ. 10 లక్షల పరిహారం అందిస్తాం. చనిపోయిన మత్స్యకారుడి వయస్సు 18 నుంచి 60 ఏళ్లలోపు ఉండాలి. మత్స్యకారులు గల్లంతుకాకుండా నిత్యం అప్రమత్తం చేస్తున్నాం. వాతావరణ హెచ్చరికలు ఎప్పటికప్పుడు అందిస్తూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఎవరైనా మృతి చెందితే సమీపంలో ఉండే మండల మత్స్య అభివృద్ధి అధికారి లేదా సచివాలయాల్లో ఉండే మత్స్యశాఖ సహాయకులను సంప్రదిస్తే సరిపోతుంది.
- జి.విజయ, జిల్లా మత్స్యాభివృద్ధి అధికారిణి

తీర గ్రామాలు	మత్స్యకారుల సంఖ్య	చేపల వేటతో జీవనం సాగించేవారు	మత్స్యకార సహకార సంఘాలు
28	70 వేలు	13 వేలు	60

కంటైనర్ ఢీకొని అన్నదమ్ముల దుర్మరణం

కశింకోట, రాంబిల్లి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై కశింకోట మండలం తాళ్లపాలెం వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములు దుర్మరణం చెందారు. సీఐ అల్లు స్వామినాయుడు కథనం ప్రకారం.. రాంబిల్లి మండలం దిమిలి గ్రామానికి చెందిన అన్నదమ్ములు జనపరెడ్డి వెంకట తాతాజీ (51), జనపరెడ్డి వెంకటేశ్వరరావు (47) ద్విచక్రవాహనంపై ఎలమంచిలి నుంచి అనకాపల్లి వైపు వెళ్తున్నారు. తాళ్లపాలెం స్టేట్‌బ్యాంక్ సమీపంలో ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోతుండగా వెనుక నుంచి వచ్చిన కంటైనర్ వీరిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం నడుపుతున్న తాతాజీ, వెనుక కూర్చున్న వెంకటేశ్వరరావు రహదారిపై పడిపోయారు. లారీ వీరి కాళ్లపై నుంచి వెళ్లిపోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే సీఐ, ఎస్సై కె.లక్ష్మణరావు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 వాహనంలో అనకాపల్లి ప్రాంతీయాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

వెంకట తాతాజీ, వెంకటేశ్వరరావు (పాత చిత్రాలు)

» **దిమిలిలో విషాదం:** దిమిలి గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు మృత్యువాత పడటంతో ఆ గ్రామంలో విషాదం అలుముకుంది. వెంకటతాతాజీకి భార్య, పది, ఎనిమిది సంవత్సరాల వయస్సున్న ఇద్దరు కుమారులు ఉన్నారు. వెంకటేశ్వరరావుకు భార్య, ఎనిమిది సంవత్సరాల కుమారుడు ఉన్నారు. కుటుంబాలకు పెద్దదిక్కయిన అన్నదమ్ములు ఇద్దరు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాలు వీధిన పడ్డాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడును చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

రైతుల అభివృద్ధికి కేవీకేలు దోహదం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కృషి విజ్ఞాన కేంద్రాల (కేవీకే) ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు రైతుల అభివృద్ధికి దోహదపడుతున్నాయని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం సంచాలకులు డాక్టర్ జి.శివనారాయణ చెప్పారు. కొండెంపూడి కేవీకేను గురువారం సందర్శించారు. రైతులకు నిర్వహిస్తున్న శిక్షణ, విస్తరణ కార్యకలాపాలపై సమీక్షించారు. పరిశీలన క్షేత్రాలు, ప్రథమ శ్రేణి క్షేత్రాలు, రైతు శిక్షణ కార్యక్రమాలను పరిశీలించి రైతులకు అందిస్తున్న సాంకేతిక సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన ఇన్‌పుట్ డీలర్లకు నిర్వహిస్తున్న సమగ్ర పోషణ యాజమాన్య శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ఎరువులు, పురుగు మందులు, శిలీంధ్ర నాశినిల అధిక వినియోగంతో పర్యావరణం, నేల ఆరోగ్యం దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. పొలాలను సందర్శించి రైతుల అనుభవాలను తెలుసుకున్నారు. శాస్త్రవేత్తలు, ఇన్‌పుట్ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

రాంబిల్లి, న్యూస్‌టుడే: రాంబిల్లిలోని భాగవతుల ఛారిటబుల్ ట్రస్ట్ (బీసీటీ)- కృషి విజ్ఞాన కేంద్రాన్ని శివనారాయణ సందర్శించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి, బీసీటీ అధ్యక్షుడు ఎల్.వి.సుబ్రహ్మణ్యంతో కేవీకేలో జరుగుతున్న పలు కార్యక్రమాలను పరిశీలించారు. గృహవిజ్ఞాన విభాగంలో చిరుధాన్యాలతో చేసిన పోషక పదార్థాలను పరిశీలించారు. నూతన పాడి, కోళ్ల రకాలతోపాటు అధిక విలువగల డ్రాగన్ ఫ్రూట్ వంటి లాభదాయక పంటలను ప్రోత్సహించాలని కోరారు. యూట్యూబ్, రేడియో వంటి మాధ్యమాల ద్వారా సాగు పద్ధతులను విస్తృతంగా ప్రచారం చేయాలని శాస్త్రవేత్తలకు చెప్పారు. గిరిజన సాగు పద్ధతుల పరిరక్షణకు మ్యూజియం ఏర్పాటు చేయాలని సూచించారు. బీసీటీ ఛైర్మన్ భాగవతుల శ్రీరామ్మూర్తి, కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డా.శైలజ, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో చేసిన పోషకాలను పరిశీలిస్తున్న శివనారాయణ, సుబ్రహ్మణ్యం

కెనరాబ్యాంకు దోపిడీ యత్నం కేసు కొలిక్కి?

ప్రధాన నిందితుడి గుర్తింపు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి రింగురోడ్డులోని కెనరా బ్యాంకులో దుండగులు దోపిడీకి యత్నించిన కేసు దర్యాప్తులో పోలీసులు పురోగతి సాధించారు. ప్రధాన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మిగిలిన ఆరుగురి కోసం గాలింపు ముమ్మరం చేశారు.

★ గత ఏడాది డిసెంబరు 18వ తేదీన పట్టపగలే ఏడుగురు దుండగులు తుపాకులతో బ్యాంకులోకి ప్రవేశించి సిబ్బంది, ఖాతాదారులను బెదిరించి నగదు, నగలు చోరీకి యత్నించిన విషయం తెలిసిందే. ఆకతాయిలు ఎవరైనా డమ్మీ తుపాకీతో డబ్బు కోసం ఇలా చేసి ఉంటారని పోలీసులు తొలుత భావించారు. వీరి ఆచూకీ కోసం ఎస్పీ తుహిన్‌సిన్హా నేతృత్వంలో అనకాపల్లి డీఎస్పీ శ్రావణి, పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్. ఎస్సైలు సంతోష్ కుమార్, భాస్కరరావు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించారు. వీరితోపాటు సిబ్బంది తీవ్రంగా శ్రమించి నిందితుల్లో ఒకరిని పట్టుకున్నట్లు సమాచారం. ఇతడిని ప్రశ్నిస్తే విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. బిహార్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ఏడుగురు నిందితులు ఓ బృందంగా ఏర్పడి బ్యాంకు, జ్యూయలరీ దుకాణాల దోపిడీలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్నట్లు తేలింది. ఇప్పటికే వీరు బిహార్, కర్ణాటక. ఒడిశా రాష్ట్రాల్లో పలు బ్యాంకులు, జ్యూయలరీ దుకాణాల్లో చోరీలకు పాల్పడినట్లుగా గుర్తించారు.

అగనంపూడిలో నివాసం ఉంటూ...

పోలీసులు పట్టుకున్న ప్రధాన నిందితుడు బిహార్ రాష్ట్రానికి చెందిన వాడిగా గుర్తించారు. అగనంపూడిలో నివాసం ఉంటూ బిహార్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వారిని ఇక్కడికి తీసుకొచ్చాడు. వీరంతా కలిసి అనకాపల్లిలో దోపిడీకి యత్నించారు. విఫలం కావడంతో ఇక్కడి నుంచి పరారై కర్ణాటక రాష్ట్రం కౌసర్‌లోని జ్యూయలరీ దుకాణంలో తుపాకీతో యజమానిని బెదిరించి పట్టపగలే నగలు కాజేసినట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై కర్ణాటక పోలీసులు ఇటీవల అనకాపల్లి వచ్చి వివరాలు తీసుకున్నారు. ఏడుగురు నిందితులపై ఒడిశా, బిహార్‌లలో బ్యాంకు దోపిడీలతో పాటు హత్య కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఒడిశాలో బ్యాంకు దోపిడీ సమయంలో పోలీసులకు ఫోన్ చేస్తున్నారన్న అనుమానంతో ఇద్దరిని తుపాకీతో కాల్చారని విచారణలో వెల్లడైనట్లు సమాచారం. అనకాపల్లిలో బ్యాంకు దోపిడీ యత్నం సమయంలో సిబ్బంది చాకచక్యంగా అలారం మోగించడం వల్ల పోలీసులు వస్తున్నారని భయపడి వీరు పారిపోయారు.

నిందితుల సీసీ ఫుటేజ్

మిగిలిన వారి కోసం గాలింపు

బ్యాంకు దోపిడీ యత్నం కేసులో ఒకరు దొరకడంతో మిగిలిన ఆరుగురి కోసం అనకాపల్లి, కర్ణాటక పోలీసులు వెతుకుతున్నారు ఇక్కడి పోలీసుల సమాచారంతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, బిహార్ రాష్ట్రాల్లోని చోరీ, హత్య కేసుల్లో ప్రమేయం ఉన్నవారిని గుర్తించారు. వీరంతా వేర్వేరు చోట్ల నివాసం ఉంటూ దోపిడీ సమయంలో కలిసి పని ముగించుకుని తిరిగి వారి ప్రాంతాలకు వెళ్లిపోతున్నట్లు సమాచారం. అందరి నిందితులను వీలైనంత త్వరగా పట్టుకోవడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

నర్సీపట్నంలో పంచకర్మ వైద్య సేవలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం ఆయుష్ ఆసుపత్రిలో త్వరలో పంచకర్మ వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని ఆ ఆసుపత్రి కమిటీ ఛైర్‌పర్సన్, 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి తెలిపారు. గురువారం నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ సేవలకు అవసరమైన సదుపాయాలను సమకూర్చుతామని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి నిధులివ్వాలని సభాపతి అయ్యన్నపాత్రుడును కోరుతామని వివరించారు. డాక్టర్ యశోద తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే బంగారు భవిత

ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: చిన్నతనం నుంచే పట్టుదలతో కష్టపడి చదివితే బంగారు భవిత సొంతమవుతుందని ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ విద్యార్థులకు సూచించారు. స్థానిక కల్యాణ మండపంలో నేను సైతం ఛారిటబుల్ ట్రస్టు, పోలీసు శాఖ సంయుక్తంగా గురువారం ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు ఉపాధ్యాయులు, ట్రస్టు ప్రతినిధులు ఆయన్ను సత్కరించారు. అనంతరం ప్రసంగిస్తూ పట్టుదల, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసంతో ముందుకు సాగితే సులువుగా కొలువులు సాధించవచ్చన్నారు. సామర్థ్యాల మెరుగుకు పలు సూచనలు చేశారు. నాతవరం ఎస్సై తారకేశ్వరరావు సమకూర్చిన క్రీడా దుస్తులను ట్రస్టు సభ్యులు విద్యార్థులకు పంపిణీ చేశారు. స్థానిక ఎస్సై రుషికేశ్వరరావును సన్మానించారు. ట్రస్టు నిర్వాహకులు శివప్రసాద్, ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల, చోద్యం, ఎ.ఎల్.పురం జడ్పీ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సులో ప్రసంగిస్తున్న యండమూరి వీరేంద్రనాథ్

ఏకీకృత కుటుంబ సర్వే పరిశీలన

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాకలో ఏకీకృత కుటుంబ సర్వేను కలెక్టరు విజయకృష్ణన్ గురువారం పరిశీలించారు. కుటుంబ సభ్యుల వివరాలు ఎలా సేకరిస్తున్నారు మొక్కుబడిగా కాకుండా పక్కాగా సర్వే చేయాలని సిబ్బందికి తెలిపారు. ఆమె వెంట ఆర్డీఓ ఆయిషా, డీఎల్‌డీఓ మంజులవాణి, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ ఉషారాణి, ఈఓఆర్‌డీ సోమరాజు ఉన్నారు.

సర్వేను పర్యవేక్షిస్తున్న కలెక్టరు విజయకృష్ణన్, ఆర్డీఓ ఆయిషా

'ఇగ్నో'లో ప్రవేశాలకు గడువు పొడిగింపు

విశాఖపట్నం: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సుల ప్రవేశాలకు ఈనెల 15వ వరకు గడువు పొడిగించినట్లు విశాఖపట్నం కేంద్రం సీనియర్ ప్రాంతీయ సంచాలకులు ధర్మారావు తెలిపారు. ఆన్‌లైన్‌లో ప్రవేశాలు, ఫీజులు చెల్లించాలన్నారు. వివరాలకు ignouadmission.samarth.edu.in వెబ్‌సైట్‌లో చూడవచ్చన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

కశింకోట, న్యూస్‌టుడే: తాళ్లపాలెం గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ వి.రత్నవల్లి తెలిపారు. ఈనెల 19వ తేదీలోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు జిల్లాలోని ప్రభుత్వ, గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరంలో 4వ తరగతి పూర్తిచేసి ఉండాలని, విద్యార్థులు 2015 సెప్టెంబరు 1 నుంచి 2017 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2013 సెప్టెంబరు 1 నుంచి 2017 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరాలంటే రెగ్యులర్ విధానంలో పదో తరగతి పూర్తి చేయాలన్నారు. 5వ తరగతి 80 సీట్లు, ఇంటర్ బైపీసీ, ఎంపీసీ 40 సీట్లు ఖాళీ ఉన్నాయని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడంలో సందేహాలుంటే పాఠశాలలో సంప్రదిస్తే సహకరిస్తామని వివరించారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

ఆఫీస్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, డి.నెం.14-1-1/2బి, 2వ ఫ్లోర్, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం - 530002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : అనకాపల్లి

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీ నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన రిజిష్టర్డు ఆఫీసును మరియు శాఖా కార్యాలయాన్ని అనకాపల్లి వద్ద కలిగి, నాన్ - బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిష్టరై ఉన్నాము.

ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు/హామీదార్లు/ దిగువ తెలుపబడినవారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదార్లు/తనఖా రుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిపిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	ఎన్‌పిఎ తేది :	డిమాండ్ నోటీసు తేది :
Loan A/c No.: ANKPLTF2409260005 1. రావడ వెంకట కిషోర్ రెడ్డి, తండ్రి : ఆర్. అప్పల రెడ్డి, కాకరపల్లి గ్రామం, చర్చ్ దగ్గర, మునగపాక మండలం, అనకాపల్లి జిల్లా - 531033 (ఋణగ్రహీత). 2. రావడ వరలక్ష్మి, భర్త : రావడ అప్పల రెడ్డి, కాకరపల్లి గ్రామం, చర్చ్ దగ్గర, మునగపాక మండలం, అనకాపల్లి జిల్లా - 531033 (సహ-ఋణగ్రహీత). 3. రావడ జనార్థన్ రెడ్డి, తండ్రి : రావడ అప్పల రెడ్డి, కాకరపల్లి గ్రామం, చర్చ్ దగ్గర, మునగపాక మండలం, అనకాపల్లి జిల్లా - 531033 (హామీదారు). 4. రావడ గంగ కనక దుర్గ, భర్త : రావడ వెంకట కిషోర్ రెడ్డి, కాకరపల్లి గ్రామం, చర్చ్ దగ్గర, మునగపాక మండలం, అనకాపల్లి జిల్లా - 531033 (హామీదారు).	10.05.2025 ఋణ మొత్తం : రూ. 35,00,000/-	17.12.2025 బకాయి మొత్తం : రూ. 44,68,992/- (అక్షరాల నలభై నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల తొమ్మిది వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి షెడ్యూలు వివరములు : చోడవరం సబ్ రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం.9102/2024 ప్రకారం రావడ వరలక్ష్మి గారికి చెందినది: అనకాపల్లి జిల్లా, చోడవరం సబ్ డిస్ట్రిక్ట్, రావికమతం మండలం, మరుపాక గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలో జిరాయితీ మెట్ట భూమి సర్వే నెం.6-2 లోని ఎ.0.15.1/2 సెంట్లు లేదా 750.2 చ॥గ॥లు లేదా 603.911 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : పడాల నూకాలమ్మ గారి తాటాకు ఇల్లు, దక్షిణం : పోలరాతి రాజులమ్మ గారి ఖాళీ స్థలం, పడమర : రాస్తా, ఉత్తరం: దారి మరియు ఆ తరువాత గురిబెలి లక్ష్మి గారి స్థలం.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి గ్యారంటార్ల (వర్తించినచోట)కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ రుణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : అనకాపల్లి, తేది : 17.12.2025 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నిబంధనలకు లోబడి వ్యాపారం చేయాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: బార్ లైసెన్సులు పొందిన వారు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, చట్టాలకు కట్టుబడి, నిర్ణీత ప్రాంగణంలోనే వ్యాపారం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. కలెక్టరేట్ వీసీ హాల్‌లో గురువారం జిల్లా పరిధిలో నోటిఫైడ్ బార్ అండ్ రెస్టారెంట్లకు సంబంధించి లాటరీ ప్రక్రియ నిర్వహించారు. డీఆర్వో మాట్లాడుతూ జిల్లాలో రెండు నోటిఫైడ్ బార్లకు 10 దరఖాస్తులు వచ్చాయన్నారు. లాటరీ పద్ధతిలో ఇద్దరు విజేతలను ఎంపిక చేశారు. ప్రతి బార్‌కు ఇద్దరు రిజర్వ్ అభ్యర్థులను సైతం ఖరారు చేశామన్నారు. ఎంపికైన అభ్యర్థులు రూ. 13.75 లక్షలు చెల్లించి తాత్కాలిక లైసెన్సు పొందారన్నారు. ఆరు వాయిదాల్లో పూర్తి లైసెన్స్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మూడేళ్ల లైసెన్స్ పీజులో ఏటా 10 శాతం పెంపు ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.సుధీర్, ఏఈఎస్, అధికారులు పాల్గొన్నారు.

డ్రా తీస్తున్న డీఆర్వో సత్యనారాయణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్

వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

మునగపాక, న్యూస్‌టుడే: కట్నం వేధింపులకు ఓ వివాహిత నిండు ప్రాణం బలైంది. నాగులపల్లి పేదల కాలనీలో నివాసం ఉంటున్న సంతోషకుమారి (32) గురువారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మునగపాక పోలీసులు కథనం ప్రకారం నాగులాపల్లి గ్రామానికి చెందిన ఆళ్ల ఆదినారాయణ ఉరఫ్ శ్రీనుకు కోడూరుకు చెందిన సంతోషకుమారితో పదేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. అదనపు కట్నం తేవాలంటూ తరచూ భర్త వేధిస్తుండటంతో ఆవేదనకు గురై వివాహిత ఉరివేసుకుంది. ఈ మేరకు ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రసాదరావు తెలిపారు.

వేర్వేరు చోట్ల 150 కేజీల గంజాయి పట్టివేత

తొమ్మిది మంది నిందితుల అరెస్టు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి కార్లలో గంజాయి తరలిస్తున్న తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. రెండు చోట్ల 150 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అనకాపల్లి, నర్సీపట్నం డీఎస్పీలు శ్రావణి, శ్రీనివాసరావు గురువారం తెలిపారు.

★ కృష్ణదేవిపేట సమీపంలోని పల్లపూరు వద్ద వాహన తనిఖీలు చేపట్టగా ఏడుగురు నిందితులు గంజాయితో చిక్కారు. ఒడిశాలోని చిత్రకొండ పరిసరాల్లో కేజీ రూ. 10 వేల చొప్పున 50 కేజీల గంజాయి కొనుగోలు చేశారు. కారులో అల్లూరి సీతారామరాజు జిల్లా పెదవలస, రంపుల, అనకాపల్లి జిల్లా కృష్ణదేవిపేట మీదుగా రామచంద్రపురం, అక్కడి నుంచి తమిళనాడు తరలించాలని ప్లాన్ చేశారు. పట్టుబడిన నిందితుల్లో గంటిమల్ల రాజ్‌కుమార్ కాకినాడ జిల్లా తుని మండలం ఎన్.సూరవరం సమీపంలోని కొలిమేరు గ్రామానికి చెందిన వాడు. ఇతనిపై ఆరు గంజాయి కేసులు, రెండు హత్యాయత్నం కేసులు సహా 14 కేసులున్నాయి. తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా పెదతల్లపల్లికి చెందిన అబ్నేష్ మునియప్పన్, కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సంతపైడిపాకలు చెందిన మెదిపో కిశోర్, లంబ్బు దుంపతలు, ఆతడి సోదరుడు విజయ్‌కుమార్, గుమ్మిరేవులకు చెందిన గంటిమల్ల లోవరాజు, రాఘవపట్నానికి చెందిన చెన్నాడ ప్రవీణ్‌కుమార్ పట్టుబడిన వారిలో ఉన్నారు. కారు, మూడు స్కూటీలు, ఏడు సెల్‌ఫోన్లు సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. గంజాయి, వాహనాల విలువ రూ.40 లక్షల వరకు ఉంటుందని డీఎస్పీ చెప్పారు. గతంలో కేజీ గంజాయి విలువ రూ. 5 వేలుగా లెక్కించే వారమని, తాజా ఆదేశాల ప్రకారం కేజీ రూ. 10 వేలుగా లెక్కిస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితులను పట్టుకున్న కృష్ణదేవిపేట ఎస్సై రుషికేశ్వరరావును అభినందించారు. నర్సీపట్నం గ్రామీణ సీఐ రేవతమ్మ, ఎస్సై రామారావు పాల్గొన్నారు.

అనకాపల్లి పట్టణం: ఒడిశా నుంచి హైదరాబాద్ కారులో గంజాయిని తరలిస్తున్న నిందితులను పోలీసులు పట్టుకున్నారు. డీఎస్పీ శ్రావణి కథనం ప్రకారం... కె.కోటపాడు వద్ద బుధవారం సాయంత్రం తనిఖీలు చేపట్టగా కారులో గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన అబ్దుల్ హమీమ్, తెలంగాణ రాష్ట్రానికి చెందిన సయ్యద్ సమీర్ అలీలను అరెస్టు చేశారు. డ్రైవర్లుగా పని చేస్తున్న వీరికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి కారులో గంజాయిని తరలించే పని ఇచ్చినట్లు పోలీసుల విచారణలో గుర్తించారు. ప్రమేయం ఉన్న మరో ఇద్దరిని అరెస్టు చేయాల్సి ఉందని డీఎస్పీ తెలిపారు. చోడవరం సీఐ అప్పలరాజు, కె.కోటపాడు ఎస్సై ధనుంజయ్ పాల్గొన్నారు.

కృష్ణదేవిపేట పోలీసుల అదుపులో నిందితులు

విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అచ్యుతాపురంలోని ప్లైవుడ్ కర్మాగారంలో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో చెక్కలకు మంటలు అంటుకొని వ్యాపించాయి. మంటలు విస్తరించకుండా అందుబాటులో ఉన్న నీటితో ప్రయత్నించారు. అచ్యుతాపురం సెజ్‌లో ఉన్న ఏపీఐఐసీ అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను అదుపులోకి తీసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

మంటలు అంటుకున్న ప్యాలెట్ తయారీ యూనిట్

సమీకృత వేద పాఠశాలల్లో ప్రవేశాలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో చెన్నైకి చెందిన శ్రీ ప్రత్యక్ష ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సంప్రదాయ, సమీకృత వేద పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు ట్రస్ట్ ముఖ్య సమన్వయకర్త లక్ష్మి చెప్పారు. ద్వారకా నగర్‌లోని శంకరమఠంలో గురువారం మాట్లాడుతూ.. బ్రాహ్మణ బాలికలకు నాలుగో తరగతి నుంచి గ్రాడ్యుయేషన్ వరకు (ఇంటర్, బీఏ, బీకాం, బీబీఏ, బీఎస్సీ, బీఏఎల్ఎల్‌బీ, బీఏ సంగీతం, బీఏ ఫుడ్ అండ్ న్యూట్రిషన్ కోర్సుల్లో) సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. సమీకృత వేద, స్మార్థ, ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో నాయీబ్రాహ్మణ, కుమ్మరి, యాదవ వర్గాలకు చెందిన బాలురకు ప్రవేశాలు కల్పించనున్నట్లు చెప్పారు. వివరాలకు 95001 95021, 82175 63887 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు. ప్రవేశాలకు ఈ నెల 6న శ్రీకాకుళం, 7న విజయనగరం, 8న విశాఖపట్నం శంకరమఠంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును. అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

REAL ESTATE

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

121Sq. yards నార్త్, ఈస్ట్ కార్నర్ రెండు అంతస్తులు, మంచి లోకేషన్, మంచి రెంట్స్ వస్తాయి. తక్షణమే అమ్మకానికి ✆ 9885824528.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

ANAKAPALLI

అనకాపల్లి RTC కాంప్లెక్స్ దగ్గర AMAL కాలేజ్ వెనుక 162 గ॥ N/F పంచాయతీ లేఅవుట్‌లో ప్లాటు అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర॥ 6302888458

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

2600 Sq.Ft. Commercial Space for Sale. Near Madhavadhara VUDA Colony Corner Building, Near 48 Last Bus Stop, Vizag. Now receiving Rs.70,000/- Month Rent. ✆ 8143099665.

JOBS

Wanted Job Openings in Global City Vizag * Team Development Managers / Business Partners. Qlf: 40+, M/F. Prefer. Retd./ VRS / Employees, Housewives, LIC, Insurance, Marketing Agents. Salary: 20,000/- to 30,000/- + Incentives. T&C Apply. 7675964466, 9398372019.

ITI/ Diploma/ B.Tech, Civil or Any Degree Holders M/F with M.S. Office knowledge at Aditya Architects & Engineers, Sankaramatam Road, Vizag. ✆ 9440195777, 9182377149.

Wanted Male Admin Incharges, Marketing Staff and Female Telecallers (Must be Married) Qualification any Degree. Age Limit 25 to 45 Years. Salary: 12000/- to 22000/-. Working Location: Master Minds College, Vizag. Contact: 80085 57071, 92487 22267.

Wanted Cashier-1 Waiters -5, Stall Boys-5, Captain-1 to work at Subbaiahgaru Hotel, Vizag. Contact (✆): 8919836717.

VBC On TV News Channel Req News Readers-2, Reporters-3, Content Writers-3, Video Editor-1 Dwarakanagar, VSP. ✆ 9032535228

Wanted Faculty for Computers Geography Maths Reasoning Arithmetic English Vinex Degree College, Vizag. Ph: 9848053431

WALK-IN-INTERVIEW

A Two Decades Successfully Completed ORG; Wanted the below candidates in Visakhapatnam Division & Branches.

❖DIVISIONAL MANAGERS: M/F
☛Qlf: Retired in any banking sector, any Insurance Companies and head of the department in any Govt. Sectors.
☛Salary + Incentives (T&C Apply)
❖ADMINISTRATION CHIEF: M/F
☛Qlf: Working/ Retired/ VRS in any Govt. Departments.
☛Salary + Incentives (T&C Apply)
❖CLIENT SUPPORTING MANAGERS: Only Female
☛Age: 30 Years and above
☛Qlf: Any Degree, Minimum 1 Year Exp; in any Department & Companies.
☛Salary + Allowances (T&C Apply)
Note: Interviews at Office Premises Appointment Immediately.
INTERVIEWS ON: 6th & 7th - Feb 26
Con: GORLE RAMA RAO, GM DOCTORS COLONY, VSP
✆ 9553529529 9167761071

WANTED
BTAH, Gajuwaka, Vizag.
1. SUPERVISORS Mechanical for Dumpers
2. WELDERS
3. ELECTRICIAN for Dumpers
4. MECHANICS for Loaders & Excavators
5. SUPERVISORS (STORE) for Dumper Spares
9966228132

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైవ్స్. Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 7842125628.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు *బ్రాంచ్ మేనేజర్స్, *టీమ్‌లీడర్స్ & టెలీకాలర్స్ (F) జీతం+కమీషన్ ఇవ్వబడును. Ph.: 7075301602.

స్త్రీలు కావలెను (20 నుండి 50) తెలుగులో మంచి వాక్చాతుర్యంతో మాట్లాడగలిగే వారికి జీ: 9000 & బోనస్ మీ బయోడేటా వాట్సప్ ✆ 8074051881 గాజువాక.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులు పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ నర్సులు కావలెను. జీ.20k. ✆ 81216 31212, 89775 45749

ఉచితహాస్టల్‌తో శిక్షణ& ఉపాధి నిరుద్యోగ యువతీ/యువకులకు ఎలక్ట్రానిక్స్ హార్డ్‌వేర్ అసెంబ్లీ ఆపరేటర్, M.S.Office, స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ ఇవ్వబడును. 9704633675, 7331144859.

Wanted Computer ఆపరేటర్ టైపింగ్ తెలుగు, ఇంగ్లీషులో ప్రావీణ్యం కల్గి స్పీడుగా టైప్ చేయగల Exp. కావలెను. 9989765615, 9912208283

వైజాగ్ రెస్టారెంట్‌లో పనిచేయడానికి యువకులు కావలెను (వెయిటర్లు), భోజనం & వసతి కల్పించబడును అనుభవం అవసరం లేదు ✆ 9676575827.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బస్సు ఢీకొని తెదేపా నాయకుడి మృతి

అనకాపల్లి పట్టణం, మునగపాక, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని నెహ్రూచౌక్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మునగపాకకి చెందిన తెదేపా నాయకుడు మృతిచెందారు. నెహ్రూచౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వైపు నడిచివెళ్తున్న తెదేపా జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బీరా లక్ష్మణరావు (52)ను అనకాపల్లి నుంచి రావికమతం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ లక్ష్మణరావును ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించగా మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. లక్ష్మణరావు పార్టీకి అందించిన సేవలను గుర్తించి ఆలయ భార్య స్రవంతిని శ్రీకాళహస్తి ఆలయ బోర్డు సభ్యురాలిగా నియమించారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి వద్ద లక్ష్మణరావు కుటుంబ సభ్యులను ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ పరామర్శించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణరావు తెలిపారు. లక్ష్మణరావు మృతితో మునగపాకలో విషాద ఛాయలు అలుముకొన్నాయి. తెదేపాలో లక్ష్మణరావు, ఆయన భార్య స్రవంతి అంకితభావంతో పని చేసేవారని పలువురు నేతలు పేర్కొన్నారు.

మునగపాకలో విలపిస్తున్న స్రవంతి, పిల్లలు (అంతర చిత్రం) లక్ష్మణరావు

దాడి కేసులో ఇద్దరికి జరిమానా

చోడవరం, న్యూస్‌టుడే: పోలింగ్ కేంద్రం వద్ద జరిగిన గొడవలో దాడికి పాల్పడిన ఇద్దరికి జరిమానా విధిస్తూ చోడవరం కోర్టు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.స్వర్ణ గురువారం తీర్పు చెప్పారు. రామజోగిపాలెం గ్రామానికి చెందిన రొంగలి రమణకు రూ.పది వేలు, పోతల చిరంజీవికి రూ.వెయ్యి జరిమానా విధించారని పోలీసులు గురువారం తెలిపారు. 2019 ఎన్నికల్లో 80 ఏళ్ల వయసున్న రొంగలి దేముడమ్మ తన కుమారుడు శ్రీనివాసరావుతో కలిసి వీల్‌ఛైర్‌లో ఓటేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చారు. రమణ అడ్డుకోవడంతో గొడవ జరిగింది. శ్రీనివాసరావును కర్రతో రమణ కొట్టి, వేలు కొరికాడు. ఫిర్యాదు చేసిన దేముడమ్మపై చిరంజీవి దాడి చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు రమణ, చిరంజీవిపై పోలీసులు కేసు నమోదు చేసి స్టేషన్ బెయిల్ ఇచ్చారు. విచారణలో రమణ, చిరంజీవిది తప్పుగా తేలడంతో జరిమానా విధించారు. సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా హరిప్రియ వ్యవహరించారు.

రెండు ద్విచక్ర వాహనాలు దగ్ధం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని రైల్వేస్టేషన్ సమీపంలో పార్కింగ్ చేసిన రెండు ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. ఉద్దేశ పూర్వకంగా వీటిని ఎవరైనా దహనం చేసి ఉంటారన్న అనుమానంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అనకాపల్లి రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు నేపథ్యంలో స్టేషన్ ఆవరణలో ద్విచక్ర వాహనాల పార్కింగ్ నిలిపేశారు. దీంతో స్టేషన్‌కు వచ్చే వాహనదారులు గూడ్స్ షెడ్డు వద్ద ఖాళీ స్థలంలో ద్విచక్రవాహనాలను నిలిపి ఉంచుతున్నారు. దీనిలోభాగంగా కేర్‌టేకర్ ఉండేందుకు ఏర్పాటుచేసిన షెడ్డులో పెట్టిన రెండు ద్విచక్రవాహనాలు బుధవారం అర్ధరాత్రి దాటాక కాలిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపుచేశారు. ప్రమాద సంఘటనపై ఆర్‌పీఎఫ్ సీఐ శ్రీనవాస రెడ్డి విచారణ చేపట్టారు. పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీసీ టీవీ ఫుటేజీలు పరిశీలిస్తున్నారు. ఎవరైనా వాహనాలను తగలబెట్టారా అన్న కోణంలో విచారణ చేస్తున్నారు.

దగ్ధమైన ద్విచక్రవాహనాలు

ద్విచక్ర వాహనాలు ధ్వంసం.. పోలీసుల అదుపులో నిందితుడు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పట్టణంలోని టిడ్కో కాలనీలో డిసెంబరు తొమ్మిదిన ద్విచక్రవాహనాలు, ఆటోలు ధ్వంసం చేసిన కేసులో నిందితుడు కార్తిక్‌ను గురువారం అరెస్టుచేసి కోర్టులో హాజరుపర్చినట్లు పట్టణ ఎస్సై సావిత్రి తెలిపారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో గురువారం వివరాలు వెల్లడించారు. వ్యక్తిగత వివాదాల కారణంగా కార్తిక్ కాలనీలో ఆ రోజు అక్కడి వారిని భయభ్రాంతులకు గురిచేశాడన్నారు. వాహనాలను పడగొట్టి సిగ్నల్ లైట్లు ధ్వంసం చేశాడన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. హైదరాబాద్‌కి చెందిన నిందితుడు పెద్దల సమక్షంలో నేరాన్ని అంగీకరించాడని ఎస్సై వివరించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	125	120
లైవ్	152	140
డ్రెస్డ్	220	250
స్కిన్‌లెస్	251	260

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

రాజా: చిదంబరం గారు రామచంద్ర:
సుమిత్ శతకం వెంకటేశ్వర: హని
సత్యనారాయణ స్క్రీన్-1: అనగనగా ఒకరాజు,
స్క్రీన్-2: యుఫోరియా ప్రెసిడెంట్: మన శంకర
వరప్రసాద్‌గారు చిన్నాయి: విత్‌ల్
అచ్యుతాపురం: శ్రీవాణి విలేజ్ సినిమా
స్క్రీన్-1: మన శంకర వరప్రసాద్‌గారు
స్క్రీన్-2: అనగనగా ఒకరాజు

జాతీయ రహదారిపై లైట్లు ఏర్పాటు

ఎలమంచిలి గ్రామీణం: జాతీయ రహదారిపై పోతిరెడ్డిపాలెం కూడలిలో లైట్లు ఏర్పాటు చేశారు. కూడలిలో లైట్లు లేకపోవడంతో రోడ్డు దాటేటప్పుడు తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ విషయమై పోతిరెడ్డిపాలెం సర్పంచి యర్రంశెట్టి సన్యాసినాయుడు జాతీయ రహదారి 216 అధికారులకు గత నెలలో ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు లైట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. గురువారం లైట్లు వేసే ప్రాంతాన్ని గ్రామ ఎస్సై ఉపేంద్రతో కలిసి పర్యవేక్షించారు.

అవీ ఇవీ

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

అచ్యుతాపురం, ఎలమంచిలి గ్రామీణం: పెదపాడు, హరిపాలెం, తిమ్మరాజుపేట, ఖాజీపాలెం, జగ్గన్నపేట గ్రామాల్లో శుక్రవారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం 4వరకు విద్యుత్తు సరఫరా నిలుపు చేస్తున్నట్లు ఉపకేంద్రం ఏఈ ఈశ్వర రాజశేఖర్, ఏఈ బానుప్రకాశ్ తెలిపారు. ఎలమంచిలి మండలం జంపపాలెం గ్రామంలో శుక్రవారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ తెలిపారు.

పాస్టర్స్ ఫెలోషిప్ ఛైర్మన్‌గా శామ్యూల్

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక బేతేల్ చర్చిలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. వినోద్ అబ్రహం అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల్లో శామ్యూల్‌ను ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా దేవదీరజు, వైస్ ప్రెసిడెంట్‌గా అబ్రహం, కార్యదర్శిగా పాల్, సహాయ కార్యదర్శిగా డేవిడ్ కృపానందం, కోశాధికారిగా రూపస్‌పాల్ ఎన్నికయ్యారు. క్రైస్తవుల సంక్షేమానికి, సమాజ శాంతికి పాటుపడతామని శామ్యూల్ తెలిపారు.

జనార్దన్‌దాస్ ఆశయ సాధనకు కృషి

మునగపాక: ఆర్ఈసీఎస్ మాజీ ఛైర్మన్ పెంటకోట జనార్దన్‌దాస్ గ్రామాభివృద్ధికి తోడ్పడ్డారని పలువురు వక్తలు అన్నారు. మునగపాక గ్రామీణ యువజన మందిరం ఆవరణలో గురువారం జనార్దన్‌దాస్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి గ్రామపెద్దలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్ఈసీఎస్ మాజీ ఛైర్మన్ బొడ్డేడ ప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ, సహకార సంఘం మాజీ డైరెక్టర్ దాడి మునీలినాయుడు, టెక్కలి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

కిసాన్‌మోర్చా జిల్లా కమిటీలో సన్యాసిరావుకు చోటు

నక్కపల్లి, న్యూస్‌టుడే: కిసాన్‌మోర్చా జిల్లా కమిటీలో వినదొడ్డిగల్లుకు చెందిన గట్టెం సన్యాసిరావు (నానాజీ)కు చోటు దక్కింది. భాజపాలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఈయనను ఆ విభాగంలో జిల్లా కార్యనిర్వాహక సభ్యుడిగా పార్టీ నియమించింది. ఇతడికి అనకాపల్లిలో నియామక పత్రం అందించి జిల్లా మోర్చా అధ్యక్షుడు శంకరరావు, భాజపా అధ్యక్షుడు పరమేశ్వరరావు అభినందించారు.

విశ్రాంతి భవనం నిర్మించాలి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: వయో వృద్ధులకు ప్రభుత్వం విశ్రాంతి భవనం నిర్మించాలని రోటరీ కంటి ఆసుపత్రి అధ్యక్షుడు బుద్ధ రమణాజీ కోరారు. జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం గవరపాలెంలో వయోవృద్ధుల సమావేశం జరిగింది. రమణాజీ మాట్లాడుతూ వృద్ధులకు రైల్వే ఛార్జీలో రాయితీ కల్పించాలన్నారు. సంఘం అధ్యక్షులు అప్పారావు, కార్యదర్శి కాండ్రేగుల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

22న 'సాగర సంగ్రామ' దీక్ష

కొత్తూరు (అనకాపల్లి): కాంట్రిబ్యూటరీ పింఛన్ పథకం (సీపీఎస్) ఉద్యోగులకు పాత పింఛన్ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న విశాఖలో సాగర సంగ్రామ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె సతీష్, మాజీ అధ్యక్షుడు రొంగలి అప్పలరాజు, ఫ్యాప్టో అనకాపల్లి జిల్లా ఛైర్మన్ బోయిన చిన్నారావు తెలిపారు. అనకాపల్లిలో దీక్ష గోడ, కరపత్రాలు గురువారం విడుదల చేశారు. విశాఖ జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రహదారుల నిర్మాణానికి భూమిపూజ

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక 11,12 వార్డుల పరిధిలో ఎంపీటీసీ నిధులు, పంచాయతీ నిధులు రూ.2లక్షలతో సిమెంట్ డ్రైనేజీ, రోడ్డు నిర్మాణానికి గురువారం సర్పంచి దిమ్మల అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు బోడకుర్తి గణేష్ భూమిపూజ చేశారు.

కోటవురట్ల: పాములవాక శివారు భీమిరెడ్డిపాలెంలో గురువారంరూ.15 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి పీఏసీఎస్ ఛైర్మన్ వేచలపు జనార్దన్ శంకుస్థాపన చేశారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పీఏసీఎస్ డైరెక్టర్ సత్యనారాయణ, తెదేపా నాయకులు నానిబాబు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 విజేతకు సన్మానం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో సత్తాచాటి ఆర్టీవోగా ఎంపికైన అనకాపల్లి మండలం కొత్తూరు నరసింగరావుపేటకు చెందిన గొల్లిల్లి భరత్ కుమార్‌ను గ్రామస్థులు సత్కరించారు. ఈయన ప్రస్తుతం ముంబయిలోని నాబార్డులో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆర్టీవో నుంచి గురువారం ఇంటికి వచ్చారు. 80వ వార్డు జనసేన ఇన్‌ఛార్జి చేబోలు దుర్గాప్రసాద్, మాజీ సర్పంచి కొరెడ్డి సత్యనారాయణ, గ్రామస్థులు, యువకులు కేక్ కట్ చేసి శాలువతో సత్కరించి అభినందించారు. తల్లిదండ్రులు సునీత, ఈశ్వరరావులను సైతం ప్రత్యేకంగా అభినందించారు.

ఈశ్వరరావును సత్కరిస్తున్న జనసేన నాయకులు, గ్రామస్థులు

ఏళ్లనాటి సమస్యకు పరిష్కారం..

◆ ప్రారంభమైన రహదారుల పనులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా నాలుగేళ్ల నుంచి నిరీక్షిస్తున్న ప్రజలు, వాహనదారుల సమస్యను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలోని అనకాపల్లి, చోడవరం, మాడుగుల, నర్సీపట్నం నియోజకవర్గాలకు సంబంధించి 70 కిలోమీటర్ల రోడ్డు అస్తవ్యస్తంగా మారడంతో రహదారి విస్తరణ చేపట్టి, నిర్మాణ పనులకు 2022లో న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఎన్‌డీబీ) నిధులు మంజూరయ్యాయి. వైకాపా హయాంలో ఈ నిధులను పక్కదారి పట్టించి రోడ్డు నిర్మాణ పనులను గాలికొదిలేశారు. గుత్తేదారుకి బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిపేశారు. నాలుగేళ్లపాటు ఈ పనులకు అతీగతీ లేకుండా పోయింది. అనకాపల్లి నుంచి చోడవరం, మాడుగుల, నర్సీపట్నం వెళ్లే మార్గంలోని తారు రోడ్లు బాగా దెబ్బతినడంతో ఈ ప్రాంతీయులతోపాటు వాహనదారులు ఇబ్బందులు పడేవారు. తరచూ ప్రమాదాలు జరిగేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారి నిర్మాణ పనులపై దృష్టి సారించింది. పాత బిల్లులు చెల్లిస్తేనే పనులు చేస్తానని గుత్తేదారు భీష్మించుకుని కూర్చోవడంతో మళ్లీ ఈ పనులు ప్రారంభించడంలో కొంత జాప్యం నెలకొంది.

మాడుగుల మండలం తాటిపర్తి- కొడూరు మార్గంలో రోడ్డు పనులు

గుత్తేదారుకు పాత బిల్లులు మంజూరు చేయించడంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణ మూర్తి, కేఎస్ఎన్ రాజు ప్రత్యేక దృష్టి సారించారు. తమ నియోజకవర్గాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వీరంతా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. చోడవరం నియోజకవర్గంలో వంతెనలు కూలిపోవడం వల్ల ఈ మార్గంలో వెళ్లేవారు మరిన్ని ఇబ్బందులు పడుతున్నారని సీఎంకు వివరించారు. ఎట్టకేలకు వీటిని పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో రోడ్డు పనులు మొదలయ్యాయి. మార్చి నెలాఖరు నాటికి ఎన్‌డీబీ నిధులతో చేపడుతున్న ఈ పనులు పూర్తిచేస్తామని ఆర్ అండ్‌బీ ముఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణబాబు ఇటీవల అనకాపల్లి వచ్చినప్పుడు ప్రకటించారు. మే నెలాఖరుకు వంతెన పనులు పూర్తిచేస్తున్నారు. గుత్తేదారుకి గత ప్రభుత్వ హయాంలోని బకాయిలు చెల్లించడంతో పనులు ప్రారంభించారు.

నాణ్యతతో పనులు: ఎన్‌డీబీ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మార్చి నెలాఖరుకు 70 కిలోమీటర్ల మేర పనులు పూర్తిచేస్తాం. వంతెన పనులు వేగవంతంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం. అధికారుల పర్యవేక్షణలో నాణ్యతతో ఈ పనులు చేపట్టి వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం. - సందమూరి సాంబశివరావు, ఆర్అండ్‌బీ ఈఈ, అనకాపల్లి.

తల్లిదండ్రులు మందలించేది మీ బాగు కోసమే

ఎస్.రాయవరం: మనిషి వృద్ధిలోకి రావాలంటే తల్లిదండ్రులు, గురువుల మాటలు గౌరవించాలని ప్రభుత్వ సలహాదారు, ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. 'విద్యా దీప్తి - సంస్కార స్ఫూర్తి' కార్యక్రమంలో భాగంగా అడ్డరోడ్డులోని శ్రీఆదర్శ పాఠశాలలో గురువారం సుమారు రెండు వేల మంది విద్యార్థులకు భవిష్యత్తుపై దిశానిర్దేశం చేశారు. తల్లిదండ్రులు మందలిస్తే అది మీ బాగు కోసమేనని విద్యార్థులు గుర్తించాలన్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చాగంటి మాట్లాడుతూ లక్ష్యం లేకుండా కాలం గడిపితే జీవితంలో వృద్ధిలోకి రాలేమన్నారు. అమ్మను మోసగించడం అంటే మానవత్వం లేకపోవడమేనని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు తీసుకునే వారిని అందరూ దూరంగా పెడతారని, ఒంటరి వారు అవుతారన్నారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. పేట సీఐ అప్పన్న, మాజీ ఎంపీపీ వినోద్‌రాజు, తెదేపా మండల అధ్యక్షుడు అమలకంటి అబ్బాయి, మాజీ అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, కొర్లప్రోలు పీఏసీఎస్ ఛైర్మన్ గుర్రం రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న చాగంటి

బాలికల నృత్యం

పొంచి ఉన్న ప్రమాదం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: మండలంలోని ఏటికొప్పాక జగనన్న కాలనీలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా మారింది. స్తంభానికున్న విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు మొక్కలు అల్లుకున్నాయి. ప్రమాదకరంగా మారిన ఈ మొక్కలు తొలగించాలని, విద్యుదాఘాతానికి గురికాకుండా కాపాడాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా తాగునీటి పథకం

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గొర్లివానిపాలెంలో తాగునీటి పథకం ప్రమాదకరంగా మారింది. గ్రామస్థుల తాగునీటి అవసరాలు తీర్చడానికి వీలుగా 15 ఏళ్ల క్రితం 10 వేల లీటర్ల తాగునీటి పథకం నిర్మించారు. ప్రస్తుతం పథకం ట్యాంకు శిథిలమై స్తంభం పై నుంచి పెచ్చులు ఊడిపడుతున్నాయి. ఊచలు బయటకు కనిపిస్తున్నాయి. ఏ క్షణంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని గ్రామస్థులు పథకం వైపు వెళ్లడానికి వణికిపోతున్నారు. ప్రస్తుతం ఉన్న జనాభాకు పథకం సరిపడా తాగునీరు సరఫరా చేయలేక పోతుంది. శిథిల పథకం తొలగించి 20వేల లీటర్ల సామర్థ్యం ఉన్న కొత్త తాగునీటి పథకాన్ని నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

శరవేగంగా ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అచ్యుతాపురం సెజ్‌లో నిర్మిస్తున్న కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐ) ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆసుపత్రి నిర్మాణానికి 2024 అక్టోబర్ 24న ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఆసుపత్రి భవనంతోపాటు సిబ్బంది నివాస సముదాయాల నిర్మాణం కోసం రూ.62 కోట్లు కేటాయించారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయింది. కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ సైతం పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పనులు వేగంగా జరుగుతున్నాయి. మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

వీధి దీపాలు ఆర్పరా...?

పి.కొత్తపల్లిలో వీధి దీపాలు పట్ట పగలు వెలుగుతున్నాయి. లైట్లు ఆర్పాలని అధికారులకు చెబుతున్నా పట్టించుకోవటం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే పంచాయతీకి విద్యుత్తు బిల్లు ఎక్కువగా వస్తుందని విమర్శలు చేస్తున్నారు. పాలకులు స్పందించి విద్యుత్తు దీపాలు పట్ట పగలు వెలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోటవురట్ల

భక్తిశ్రద్ధలతో జాతర

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గొలగాం పంచాయతీ శివారు ఎల్లారమ్మ బీసీ కాలనీలో ఎల్లారమ్మ జాతరను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు పసుపు, కుంకుమ, అరటిగెలలు, పిండి వంటలతో ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. పురవీధుల్లో అమ్మవారి ఘటాలను ఊరేగించారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి చేనేత కాలనీలో గణపతి ఆలయ వార్షిక వేడుక గురువారం ఘనంగా జరిగింది. ఉదయం పండితుల ఆధ్వర్యంలో కలశారాధన, స్వామివారికి అభిషేకం చేశారు. దంపతులతో హోమం చేయించారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరిగింది. సాయంత్రం సారె ఊరేగింపు చేపట్టారు.

మునగపాక, న్యూస్‌టుడే: తోటాడలో ప్రజల విరాళాలతో నూతనంగా నిర్మించిన మరిడిమాంబ ఆలయాన్ని ఈనెల 22న ప్రారంభించనున్నట్లు ఉత్సవకమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో గురువారం గోడప్రతులను ఆవిష్కరించారు.

ప్రత్యేక అలంకరణలో ఎల్లారమ్మ జాతర

ఆలయం వద్ద హోమం చేస్తున్న పండితులు

సమస్యలపై మంత్రి అనితకు వినతి

నక్కపల్లి, న్యూస్‌టుడే: మంత్రి అనితకు పలువురు వివిధ సమస్యలను సారిపల్లిపాలెంలోని క్యాంపు కార్యాలయం వద్ద గురువారం మొరపెట్టుకున్నారు. అంగన్‌వాడీ సిబ్బంది సంఘ నాయకులు మంత్రిని కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, మినీ సెంటర్లను మెయిన్ కేంద్రాలుగా మార్పు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, వేసవి సెలవులు అమలు చేయాలని, మెనూ, గ్యాస్ ఛార్జీలు పెంచాలన్నారు పలువురు తమ వ్యక్తిగత సమస్యలపై వినతులు ఇవ్వగా వీటన్నింటిపై ఆమె సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి, ప్రధాన కార్యదర్శి నాగశేషు, సుబ్బలక్ష్మి, కవిత, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అనితకు సమస్యలు చెబుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

తాండవలో తగ్గిన నీటి నిల్వలు

పాయకరావుపేట/గ్రామీణం, న్యూస్‌టుడే: తాండవ నదిలో నీటి నిల్వలు తగ్గాయి. జలకళతో కళకళలాడిన నదిలో ఇసుక తిన్నెలు కనిపిస్తున్నాయి. పట్టణంలోని ముఠా, భూమి ఆనకట్టల వద్ద నీరు అడుగంటింది. దీంతో ఇసుక మేటలు దర్శనమిస్తున్నాయి. భూమి ఆనకట్ట వద్ద మట్టి మేటలు దర్శనమిస్తున్నాయి. పోలవరం ఎడమ కాలువ పనుల్లో భాగంగా తుని వద్ద ఉన్న కుమ్మరిలోవ పనులకు నీటిని వినియోగిస్తున్నారు. కొద్దిపాటి నిల్వలు తగ్గిపోతున్నాయి. తుని, పాయకరావుపేట, నక్కపల్లి మండలాల పరిధిలోని సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు సమృద్ధిగా అందింది. ఖరీఫ్ సీజన్‌లో శివారు భూములకు సైతం నీరు చేరడంతో వరికి నీటి ఎద్దడి తలెత్తలేదు. దీంతో వేసవిలో పూర్తిగా నీరు అడుగంటే అవకాశముంది.

భూమి ఆనకట్ట వద్ద అడుగంటిన నీటి నిల్వలు

సాగునీటి సంఘాల సమావేశానికి తరలిన ప్రతినిధులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అమరావతిలో గురువారం కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన సాగునీటి సంఘాల సమావేశానికి నియోజకవర్గానికి చెందిన వివిధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, రైతులు భారీగా తరలివెళ్లారు. సాగునీటి సంఘాల సమస్యలపై సీఎం చంద్రబాబుకు, నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి వినతిపత్రాలను అందించారు. సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులకు జీఎస్టీ భారీగా విధించడం వల్ల నష్టపోతున్నామని సంఘాల ప్రతినిధులు వివరించామని కొండకర్ల ఆవ నీటిసంఘం అధ్యక్షులు కాండ్రేగులు జోగినాయుడు తెలిపారు. గుడేల కనకరావు, కట్టామూరి బాబూరావు, రాంబాబు పాల్గొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి 88 మంది రెండు బస్సుల్లో జెండాలు పట్టుకుని అమరావతి వెళ్లారు.

పాయకరావుపేట నుంచి బస్సులో బయలుదేరిన నీటి సంఘాల సభ్యులు

ఏకాగ్రతతో చదివితే మంచి ఫలితాలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: పది విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సూచించారు. మండలంలో కొత్తూరు, మూజలజంప, పంచదార్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల బోధన, మధ్యాహ్న భోజనంపై ఆయన గురువారం తనిఖీలు నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు దగ్గర పడుతుండటంతో ఏకాగ్రతతో చదువుతూ మంచి మార్కులు సాధించాలని చెప్పారు. విద్యార్థి దశ నుంచే సమాజం, దేశం, భవిష్యత్తుపై బాధ్యతలను అలవరుచుకోవాలని దిశానిర్దేశం చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఎంఈఓలు-1, 2 మళ్ల సూర్యారావు, వంటాకుల సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కొత్తూరులో పదో తరగతి విద్యార్థులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

ఎలమంచిలి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ తెలిపారు. పట్టణంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన సైతారుపేట రోడ్డును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ పనులు నాణ్యతతో తొందరగా పూర్తి చేయాలన్నారు. కూటమి నాయకులు రమేష్ నాయుడు కొఠారు శ్రీనివాసరావు, బొద్దపు శ్రీను, రోడ్లు భవనాలశాఖ ఏఈ సత్యవేణి పలువురు అధికారులు పాల్గొన్నారు.

జాతరలో సామాన్య భక్తులకు పెద్దపీట

అనకాపల్లి, న్యూస్‌టుడే: త్వరలో నిర్వహించనున్న నూకాలమ్మ జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ గురువారం పరిశీలించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకున్నారు. జాతరలోపు ఆలయాన్ని ప్రారంభిస్తామన్నారు. చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పాలక వర్గ సభ్యులకు, దేవాదాయశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. నూకాలమ్మ జాతరలో సామాన్యభక్తులకు పెద్దపీట వేయాలన్నారు. ఆలయ ఛైర్మన్ పీలా నాగశ్రీను, ఈవో శ్రీధర్, ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొణతాల

మార్చి ఒకటిన దేవాంగ సంక్షేమ సంఘ సమావేశం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి చౌడేశ్వరి దేవాంగ సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశం, ఆత్మీయ వన సమారాధన కార్యక్రమం వచ్చే నెల ఒకటో తేదీన నిర్వహించనున్నట్లు దేవాంగ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు ముప్పల సుబ్రహ్మణ్యం తెలిపారు. అనకాపల్లిలో గురువారం కార్యవర్గ సమావేశంలో సమావేశం కరపత్రాలను విడుదల చేశారు. అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి వరప్రసాద్, బూడిద నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులకు తాఖీదులు

పాయకరావుపేట: పట్టణంలోని నర్సీపట్నం రోడ్డు కూడలి శాంతినగర్ నుంచి తాండవ చక్కెర కర్మాగారం వరకు ఉన్న ఆర్ అండ్ బీ రోడ్డు ఆక్రమణదారులకు అధికారులు తాఖీదులు జారీచేశారు. 'ఈనాడు'లో 'ఖాళీ జాగా..వేసెయ్ పాగా' శీర్షికన గురువారం ప్రచురితమైన కథనానికి తహసీల్దారు మహేశ్వరరావు స్పందించారు. సిబ్బందిని పంపించి ఆక్రమణలపై ఆరా తీశారు. నర్సీపట్నం రోడ్డు కూడలి నుంచి ఉన్న ఆక్రమణలు తొలగించాలని పేర్కొన్నారు.

ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత అవకాశాలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత అవకాశాలు ఉంటాయని డైట్ కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపల్ డాక్టర్ వైకుంఠరావు తెలిపారు. మొవేట్ టెక్నాలజీస్, మల్టీ నేషనల్ కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూలో డైట్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఆరుగురు ఉద్యోగాలకు ఎంపికయ్యారు

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల సిబ్బంది

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: విద్యుత్తు నగర్‌లో విద్యుత్తు స్తంభం తుప్పుపట్టింది. ఎప్పుడు పడిపోతుందోనన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. - కోన వరహా నర్సింహమూర్తి, అనకాపల్లి. ✓: సమస్యను పరిష్కరిస్తాం. - రాజశేఖర్, విద్యుత్తు విభాగం ఈఈ, అనకాపల్లి.

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రశాంతినగర్‌లో ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాలు పిచ్చిమొక్కలకు నిలయంగా మారాయి. విషసర్పాలు సంచరిస్తున్నాయి. భయాందోళనలు చెందుతున్నాం. - శ్రీనివాసరావు, స్థానికుడు ✓: పిచ్చిమొక్కలు తొలగించాలని స్థలాల యజమానులకు తాఖీదులు ఇస్తాం. - వై.సత్యనారాయణ, ఈఓ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలోని మండల కాంప్లెక్సు పక్కన ఉన్న వీధి రోడ్డు శిథిలమైంది. రాకపోకలకు ఇబ్బంది ఉంది. - సుబ్రహ్మణ్యం, స్థానికుడు ✓: కొత్త రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం. తాత్కాలికంగా మరమ్మతులు చేపడతాం. - వై.సత్యనారాయణ, ఈఓ

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట-
ఎలమంచిలి- 80085 74726	80085 74750

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: పూడిమడక జగనన్న కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి సమయంలో చీకటిగా ఉంటుంది. - మసేనమ్మ, పూడిమడక ✓: విద్యుత్తు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటాం - సరస్వతీ, పంచాయతీ కార్యదర్శి, పూడిమడక

అనకాపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రధాన రహదారి నుంచి గవరపాలెం వెళ్లే కూడలిలో గొయ్యి పడింది. దీనివల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. - పెంటకోట గణేష్, అనకాపల్లి. ✓: రహదారిని బాగు చేయిస్తాం. గొయ్యి లేకుండా చూస్తాం. - చక్రవర్తి, జోనల్ కమిషనర్, అనకాపల్లి.

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: ఎలమంచిలి పట్టణంలోని సైతారుపేట రోడ్డు ఎగువ ప్రాంతాలకు తాగునీరు పూర్తి స్థాయిలో సరఫరా కావడం లేదు. ఈ సమస్య పరిష్కరించాలి. - వి.ప్రణతి, ఎలమంచిలి ✓: కొత్త పథకం నిర్మాణం పూర్తయ్యే వరకూ ఈ సమస్య ఉంటుంది. పథకం పూర్తికాగానే పూర్తి స్థాయిలో నీరు అందుతుంది. - ప్రసాదరాజు, ఎలమంచిలి కమిషనర్

ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలి

అడ్డురోడ్డు ఆర్డీఓ కార్యాలయంలో ఏఓ నాగరాజుకు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నేతలు

ఎస్.రాయవరం, నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని, శ్రామికులకు ఏడాదికి 200 రోజుల పని కల్పించి, రూ.600 చొప్పున వేతనం చెల్లించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథం డిమాండ్ చేశారు. అడ్డురోడ్డు కూడలి రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయ ఏఓ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పేద కూలీల హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, రాజేష్, నాయకులు మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. నిర్వాసితులకు సదుపాయాలు ప్యాకేజీ చెల్లించకుండా బలవంతంగా వారిని ఇళ్ల నుంచి ఖాళీ చేయించడం సరికాదని లోకనాథం స్పష్టం చేశారు. పార్టీ నాయకులతో కలిసి నక్కపల్లి మండలం మూలపర్ర నిర్వాసితుల కాలనీలో పర్యటించారు. బల ప్రయోగంతో ఇళ్లను ఖాళీ చేయించడం ఎంతవరకు ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఉద్యమం ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు ఎం.సత్యనారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు బడ్జెట్ కేటాయించాలి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఉపాధి హామీలో వ్యవసాయ కూలీలకు బడ్జెట్ కేటాయించాలని కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కాండ్రేగులు రామసదాశివరావు కోరారు. మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో గురువారం జరిగిన నిరసన, ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 125 రోజుల పని కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్రం నిధులు కేటాయించకుండా మోసగిస్తోందన్నారు. ఉప తహసీల్దార్ శ్యామ్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు కర్రి అప్పారావు, రొంగలి రాము, సోమునాయుడు, కాసుబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావడానికి కృషి చేయండి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: సేవల కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సత్వర సేవలందించి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కోరారు. పిసినికాడ పంచాయతీ కార్యాలయంలోని సచివాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ముఖ్యంగా మహిళా పోలీస్ విధులు సక్రమంగా నిర్వహిస్తే పంచాయతీలో ఎక్కడా ఎటువంటి చెడు సంఘటనలు జరగవన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబీ), సంపతిపురం సర్పంచి నంబారి శ్రీను, ఎంపీటీసీ కడిమి గణేష్ సభ్యుడు తదితరులు పాల్గొన్నారు. పిసినికాడ, సంపతిపురం పంచాయతీల పరిధిలో తొమ్మిది మందికి రూ.6.13 లక్షల సీఎం సహాయ నిధి పరిహారం చెక్కులను పీలా పంపిణీ చేశారు.

సీఎం సహాయ నిధితో పేదలకు అండ

నక్కపల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల ద్వారా ఆయా కుటుంబాలకు ఎంతో అండ లభిస్తోందని తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ వెల్లడించారు. మంత్రి అనిత నాలుగు మండలాలకు చెందిన 16 మందికి రూ.13.44 లక్షల విలువైన చెక్కులు మంజూరు చేయించగా, ఆమె ఆధ్వర్యంలో వెంకటేష్, నాలుగు మండలాల నాయకులు కలిపి గురువారం సారిపల్లిపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద లబ్ధిదారులకు గురువారం అందజేశారు. తెదేపా మండలశాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, గోసల శ్రీకాంత్, వైబోయిన రమణ, కుంచె మధు తదితరులు పాల్గొన్నారు.

సారిపల్లిపాలెంలో చెక్కులు పంపిణీ చేస్తున్న నేతలు

(c) eenadu

కళ్లద్దాలు పెట్టుకున్న విద్యార్థులతో వైద్యాధికారిణి భవాని

కంటి చూపుపై నిర్లక్ష్యం తగదు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: కంటి చూపు దెబ్బతినకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని దేవరాపల్లి ఆసుపత్రి వైద్యాధికారిణి భవాని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఐజీవీల కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టి సంబంధ సమస్యతో బాధ పడుతున్న వారికి ప్రభుత్వం ఉచితంగా కళ్లద్దాలు సరఫరా చేసింది. వాటిని వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు అందజేశారు.

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

సినిమా చిత్రీకరణ సందడి

నాతవరం, న్యూస్‌టుడే: నాతవరంలో సినిమా చిత్రీకరణ సందడి నెలకొంది. విలేజ్ టాకీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న హాస్య కథా చిత్రానికి సంబంధించి పలు సన్నివేశాలను గురువారం చిత్రీకరించారు. సచివాలయ ఉద్యోగి పాత్రలో కథానాయిక బ్రిగిడా సాగా, ఆమె తండ్రి పాత్రలో నటుడు బెనర్జీ నటించారు. కుమార్తెను కార్యాలయానికి తీసుకొచ్చిన సందర్భం, హీరో శ్రీనివాస్‌పై మరికొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు.

కథానాయికతో నటుడు బెనర్జీ

ప్రథమ చికిత్స పెట్టెలొచ్చాయ్!

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో సదుపాయాలు, చిన్నారుల గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ఇందులో భాగంగా ప్రథమ చికిత్స కిట్లను అందజేస్తోంది. కేంద్రాలకు వచ్చే చిన్నారులు జ్వరం వచ్చినా, కింద పడి గాయపడినా ప్రథమ చికిత్స అందించేందుకు వీలుగా కిట్లు ఉపయోగపడనున్నాయి. మాడుగుల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని కేంద్రాలకు వీటిని పంపిణీ చేస్తున్నారు.

★ ఒక్కో కిట్‌లో 11 రకాల మందులు ఉంటాయి. చేతుల శుభ్రతకు లిక్విడ్, కట్టు కట్టేందుకు రోలర్ బ్యాండేజ్, దూది, మక్కులు మందు, పారాసిటమాల్ టాబ్లెట్లు, ఆయింట్‌మెంట్, దగ్గు, జలుబు సంబంధించిన సిరప్ ఉన్నాయి. ఏ మందు ఎలా వాడాలో వాడాలనే వివరాలను పొందుపరిచారు.

★ మాడుగుల ప్రాజెక్టు పరిధిలో 158 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో గర్భిణులు 551, బాలింతలు 577, ఐదేళ్లలోపు పిల్లలు 4,461 మంది ఉన్నారు. కిట్లలోని మందుల వినియోగంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

మాడుగుల చేరిన కిట్లు

చిన్ననీటి వనరులపై చిన్నచూపేలా?

రోలుగుంట, న్యూస్‌టుడే: సాగునీటి వనరుల అభివృద్ధి, మరమ్మతులకు నిధుల కేటాయింపు లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆయకట్టు దిగువ భూములకు నీరందక బీళ్లుగా మారుతున్నాయి. కాలువల్లో పూడికతీత, చెక్‌డ్యామ్ మరమ్మతు, పార్శ్వ గట్లకు రాతి పేర్పు తదితర పనులు చేయకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారు. రోలుగుంట, రావికమతం మండలాల్లో కొత్తకోట సెక్షన్ పరిధిలో సాగునీటి సంబంధ సమస్యలు అధికంగా ఉన్నాయి. రోలుగుంట, కె.నాయుడిపాలెం, కొమరవోలు, కుసర్లపూడి, శరభవరం, మేడివాడ, రావికమతం, కొత్తకోట తదితర ప్రాంతాల్లో సుమారు 50కిపైగా చెక్ డ్యామ్‌లు ఉన్నాయి. వీటిలో ఉపాధి హామీలో సగానికిపైగా బాగు చేశారని జలవనరుల శాఖ ఏఈ సూర్యనారాయణ చెబుతున్నారు. మిగతా పనులు జరగక వర్షపు నీరు వృథా అవుతోంది. కాలువల్లో పూడిక తీయకపోవడం, చెక్‌డ్యామ్‌ల వద్ద రాతిపేర్పును సరిచేయక పోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణపులోవ, కొమరవోలు ఆవ పరిధిలో ఏటా సీజన్ కాలువలను శుభ్రం చేస్తున్నప్పటికీ మిగతా చిన్ననీటి వనరులను పట్టించుకోకపోవడం విచారకరమని వాపోతున్నారు.

శిథిలమైన చెక్‌డ్యామ్

ప్రతిపాదనలు పంపాం..

జలవనరుల శాఖ కొత్తకోట సెక్షన్ పరిధిలో గతంలోనే 20కి పైగా చెక్‌డ్యామ్‌ల పునర్నిర్మాణం, మరమ్మతులు, రాతిపేర్పు పనులకు రూ.3 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపాం. ఉన్నతాధికారుల పరిశీలనలో ఉన్నాయి. త్వరలోనే నిధులు మంజూరయ్యే అవకాశముంది.

– సూర్యనారాయణ, ఏఈ, జలవనరుల శాఖ

మస్తర్లలో దిద్దుబాట్లు.. కొలతల్లో తేడాలు!

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు నర్సీపట్నం మండలంలో రూ. 16.06 కోట్ల వ్యయంతో 842 పనులు జరిగాయి. క్షేత్ర పరిశీలనలో గమనించిన అంశాలను సామాజిక తనిఖీ ప్రజావేదిక సిబ్బంది గురువారం వివరించారు. ఒకే వనరుగా ఉన్న రావణాపల్లి జలాశయంలో గురంధరపాలెం కూలీల ద్వారా మూడు చోట్ల పనులు చేపట్టారని, ఈ పనుల ద్వారా గ్రామానికి జరిగిన ఉపయోగం శూన్యమని సామాజిక తనిఖీ సిబ్బంది వెల్లడించారు. సుమారు రెండు కి.మీ. పొడవున గట్టుపై మొక్కలు నాటించి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. కూలీల మస్తర్ల దిద్దుబాట్లతో పలు గ్రామాల్లో వేతనాలు చెల్లించినట్లు గుర్తించామన్నారు. కేఎల్‌పురంలో పనులు చేపట్టే ముందు తీయాల్సిన ఫొటోలు లేవని చెప్పారు. కందకాల కొలతల్లో తేడాలను గమనించినట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్లు తిరగడంతో కొన్ని పాడయ్యాయని చెప్పారు. నీలంపేట, వేములపూడిలో జాబ్‌కార్డు లున్న చాలామంది పనులకు రావడం లేదన్నారు. డ్వామా పీడీ పూర్ణిమాదేవి మాట్లాడుతూ.. కందకాలు పాడైతే సరి చేయించాలని, మొక్కలు చనిపోతే కొత్తవి నాటించాలని ఆదేశించారు. మార్చి నెలాఖరుకు మార్గదర్శకాల ప్రకారం అందరికీ వంద రోజుల పని కల్పించాలని విజిలెన్స్ అధికారిణి లలిత, అంబుడ్స్‌మెన్ వేణుగోపాలరావు పాల్గొన్నారు.

క్షేత్రపరిశీలన వివరాలు పీడీకి వివరిస్తున్న సామాజిక తనిఖీ సిబ్బంది

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి1:** నారి నారి నడుమ మురారీ, భర్త మహాశయులకు విజ్ఞప్తి, **ఆడి2:** మన శంకర వర ప్రసాద్ గారు, **ఆడి3:** అనగా అనగా ఓ రోజు, **ఆడి4:** మన శంకర వర ప్రసాద్ గారు, **రాజు:** మన శంకర వరప్రసాద్ గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, **బంగార్రాజు:** అనగా అనగా ఓ రోజు

చోడవరం: **సాయిలక్ష్మి:** నారీ నారీ నడుమ మురారి, శ్రీ **సాయిలక్ష్మి:** అనగనగా ఒక రాజు, **పూర్ణా:** మన శంకర వరప్రసాద్ గారు

అ పీ ఇ వీ

ఏపీ జట్టు కోచ్‌గా కృష్ణవేణి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9 వరకు బెంగళూరులో జరగనున్న 69వ జాతీయ స్కూల్ గేమ్స్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో అండర్-19 మహిళా రాష్ట్ర జట్టుకు నర్సీపట్నంకు చెందిన కొలుకుల కృష్ణవేణి కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్‌గా ఆమె ఒంగోలులో పనిచేస్తున్నారు. శాప్ సీనియర్ కోచ్ కె.అబ్బు, సీనియర్ కోచ్ వై.శేఖర్, నింజాస్ అకాడమీ డైరెక్టర్ నారాయణరావు, శ్రావణ్ ఆమెను అభినందించారు.

డీటీ నూకరాజుకు పదోన్నతి

మాకవరపాలెం, న్యూస్‌టుడే: ఉప తహసీల్దారు కరక నూకరాజుకు తహసీల్దారుగా పదోన్నతి లభించింది. రోలుగుంట తహసీల్దారుగా నియమిస్తూ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

నాతవరం, న్యూస్‌టుడే: వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా గ్రామీణ నీటి సరఫరా శాఖ అత్యవసర మరమ్మతు నిర్వహణకు వాహనం సిద్ధం చేశామని ఏఈ దేవదత్త తెలిపారు. ఈ వాహనాన్ని గురువారం ఎంపీపీ లక్ష్మణరావు, జడ్పీటీసీ సభ్యులు అప్పలనర్స ప్రారంభించారు. మండలంలో 457 చేతి బోర్లున్నాయని, వీటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి నీటి తొట్టెలు

రావికమతం, న్యూస్‌టుడే: కొమిర, మర్రివలస, గర్నికం, వమ్మవరం, కన్నంపేట, జెడ్.కొత్తపట్నం తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో వీటిని గతంలో నిర్మించారు. తొట్టెల్లో నీటిని నింపే బాధ్యతను పంచాయతీలకు అప్పగించినా అధికారులు పట్టించుకోకుండా వదిలేశారు. దీనిపై 'దాహార్తి తీర్చని నీటి తొట్టెలు' శీర్షికన ఈనెల 1న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు కొమిరలో తొట్టెను నీటితో నింపే బాధ్యతను వీఆర్పీ కృష్ణకు అప్పగించారు.

భూముల సర్వే అడ్డగింత

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: డీఆర్‌డీవో విస్తరణకు చేపట్టిన భూముల సర్వేను లూలూరు రైతులు గురువారం అడ్డుకున్నారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా సర్వే చేపట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లూలూరులో 2010లో డీఆర్‌డీఓ కేంద్రం ఏర్పాటైంది. అప్పట్లో 110 ఎకరాలు సేకరించారు. విస్తరణ కార్యకలాపాల కోసం మరింత భూమి అవసరమని సంబంధిత అధికారులు నిర్ణయించారు. రెవెన్యూ అధికారులకు ప్రతిపాదనలిచ్చారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో వీఆర్వోలు, సర్వేయర్లు సర్వే చేసేందుకు గురువారం వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న రైతులు అక్కడకు చేరుకుని సిబ్బందిని అడ్డుకున్నారు. నోటీసులు ఇవ్వకుండా, లిఖితపూర్వకంగా సమాచారం లేకుండా సర్వే ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. సర్వే సిబ్బంది సరైన సమాధానం చెప్పకుండా నీళ్లు నమలడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా సర్వే చేయవద్దని చెప్పడంతో సిబ్బంది వెనుదిరిగారు. చప్పా వెంకట అప్పారావు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు. మల్లాం, ఆర్.శివరాంపురం తదితర గ్రామాల్లోనూ సర్వేను అక్కడి రైతులు అడ్డుకున్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ఈ రెండు గ్రామాల్లో భూములను సేకరించేందుకు అధికారులు సర్వే చేస్తున్నారు. వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు కోన మోహనరావు తదితరులు సర్వేను అడ్డుకున్న వారిలో ఉన్నారు.

రోడ్డుపై బైఠాయించి రైతుల నిరసన

ఆడపడుచుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

కె.కోటపాడు, దేవరాపల్లి, న్యూస్‌టుడే: వంటింట్లో ఆడపడుచులు పడే కష్టాలకు దీపం పథకం ద్వారా తెరదించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఉజ్వల పథకంలో పేద కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. దేవరాపల్లిలో వీర హనుమాన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో 566 మందికి గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యాయి. వీటిని గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఈ నెలలోనే స్మార్ట్ కార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మహిళల స్వయం ఉపాధి కోసం వెలుగు ఆధ్వర్యంలో ఎగ్‌కార్ట్ స్టాల్‌ను ప్రారంభించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్మాణంలో ఉన్న బాలికల వసతి గృహ భవన సముదాయాన్ని పరిశీలించారు. సమస్యలపై స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. సర్పంచి పెంటమ్మ, ఉప సర్పంచి భాస్కరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి కేవీఎల్ఎన్ మూర్తి, తహసీల్దారు లక్ష్మీదేవి, ఎంపీడీవో సువర్ణరాజు, తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరమణ, నాయుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రామ్మూర్తి నాయుడు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

★ కె.కోటపాడులో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. స్థానికులు పొడి చెత్త అందజేయగా వారికి సరకులు ఇచ్చారు. అనంతరం అయ్యన్న విద్యా సంస్థల్లో ఈ నెల 10న జరగనున్న మెగా జాబ్‌మేళాకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. సర్పంచి భవాని, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేశ్, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు జూరెడ్డి రాము, ప్రధాన కార్యదర్శి కన్నూరు సూర్యనారాయణ, అయ్యన్న విద్యా సంస్థల అధినేత ఖాసీం, నాయకులు రామారావు, రామునాయుడు, అప్పలనాయుడు, నారాయణమూర్తి, శ్రీను పాల్గొన్నారు. తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పూడి శ్రీనివాసరావు పాచిలవానిపాలెంలో అనాథ ఆశ్రమం చిన్నారులు పుస్తకాలు, పెన్నులు, అట్టలు, పండ్లు పంపిణీ చేశారు. కె.కోటపాడు సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు.

తల్లిదండ్రులు మందలించేది మీ బాగు కోసమే..

మాట్లాడుతున్న చాగంటి కోటేశ్వరరావు, బాలల నృత్యం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: మనిషి వృద్ధిలోకి రావాలంటే తల్లిదండ్రులు, గురువుల మాటలు గౌరవించాలని ప్రభుత్వ సలహాదారు, ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. 'విద్యా దీప్తి - సంస్కార స్ఫూర్తి' కార్యక్రమంలో భాగంగా అడ్డురోడ్డులోని శ్రీఆదర్శ పాఠశాలలో గురువారం సుమారు రెండు వేల మంది విద్యార్థులకు భవిష్యత్తుపై దిశానిర్దేశం చేశారు. తల్లిదండ్రులు మందలిస్తే అది మీ బాగు కోసమేనని విద్యార్థులు గుర్తించాలన్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ లక్ష్యం లేకుండా కాలయాపన చేస్తే జీవితంలో వృద్ధిలోకి రాలేమన్నారు. అమ్మను మోసగించడం అంటే మానవత్వం లేకపోవడమేనని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు తీసుకునే వారిని అందరూ దూరంగా పెడతారని, ఒంటరి వారు అవుతారన్నారు. విద్యార్థినుల నృత్యాలు అలరించాయి.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

రోలుగుంట, న్యూస్‌టుడే: జానకిరాంపురంలో డ్రైనేజీ సదుపాయం లేక మురుగు నీరంతా రోడ్లపైకి చేరుతోంది. – రాజునాయుడు, జానకిరాంపురం, ✔: దశల వారీగా మురుగు కాలువల నిర్మాణం చేస్తున్నాం. – కృష్ణంనాయుడు, సర్పంచి

ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికుల అవస్థలు

బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

చోడవరం ఆర్టీసీ బస్టాండులో వసతుల్లేమి ప్రయాణికుల సహనానికి పరీక్షలా మారింది. దూర ప్రాంతాలకు వెళ్లే వారంతా బస్సులు ఎక్కేందుకు బస్టాండుకు వస్తారు. ఆయా ప్రాంతాలకు రాకపోకలు సాగించే బస్సుల వివరాలతో సమయాలను తెలిపే బోర్డును ప్రయాణికులకు కనిపించేలా ఏర్పాటు చేయకుండా అధికారులు ఓ మూలన పడేశారు. కంట్రోల్ రూంలో అడిగి తెలుసుకుందామంటే సిబ్బంది అందుబాటులో ఉండటంలేదు. కొన్ని బస్సులు లోపలకు వచ్చి పాయింట్ వద్దకు రాకుండానే వెళ్లిపోతున్నాయి. బస్సులను నిలిపే స్థలంలో మట్టి కుప్పలు అడ్డుగా ఉన్నాయి. ఆర్టీసీ అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చోడవరం పట్టణం

'కూటమి ప్రభుత్వంలోనే రహదారుల అభివృద్ధి'

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలోనే రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని తెదేపా నాయకులు చెప్పారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తదితరులు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని, తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాజుపాలెం, చింతపాక రహదారుల అభివృద్ధి జరిగిందన్నారు. తాజాగా పెదమదిన - గున్నెంపూడి, పోలేపల్లి, బుచ్చెయ్యపేట మీదుగా కె.పి.అగ్రహారం, తిమ్మన్నపాలెం, కందిపూడి మీదుగా కె.బి.రోడ్డు వరకు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాజు నిధులు మంజూరు చేయించారన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

చోడవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ముఖ్యమైన రహదారులను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరుకు చొరవ చూపుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పీవీఎస్ఎన్ రాజు చెప్పారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు బలిజ మహరాజ్ (రోలుగుంట), మైచర్ల నాయుడు (రావికమతం), డి.ఎస్.నాయుడు (బుచ్చెయ్యపేట), పెదమదీనా సర్పంచి కొల్లిమిల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అంబటి, జోగిపై చట్టపరంగా చర్యకు డిమాండు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా నాయకులు అంబటి రాంబాబు, జోగి రమేష్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెదేపా నాయకులు డిమాండు చేశారు. దేవరాపల్లి మండలంలో లక్ష సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు గురువారం ప్రకటించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తితో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు అల్లు శ్రీనివాసరావు, కిలపర్తి భాస్కరరావు, పెద్దాడ వెంకటరమణ, నాయుడు, రామారావు, సూర్యనారాయణ, నాగేశ్వరరావు, రామ్మూర్తినాయుడు పాల్గొన్నారు.

ఘనంగా బహుళ చవితి హోమం

చోడవరం పట్టణం, రావికమతం, న్యూస్‌టుడే: స్థానిక స్వయంభూ విఘ్నేశ్వరాలయంలో మాఘ బహుళచవితి సంకటహర చతుర్థి సందర్భంగా సామూహిక లక్ష్మీగణపతి హోమం గురువారం జరిగింది. మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అర్చకులు చలపతి ఆధ్వర్యంలో హోమం చేశారు. పరిసరప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి హోమంలో పాల్గొన్నారు. టి.అర్జాపురం బాల వరసిద్ధి వినాయక ఆలయంలో సంకష్టహర చతుర్థి పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రధానార్చకులు గుంటూరు లక్ష్మణరావు లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు.

విఘ్నేశ్వరాలయంలో హోమం చేస్తున్న అర్చకులు

దేవరాపల్లి: వేచలం గ్రామదేవత మరిడిమాంబ అమ్మవారి తీర్థమహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, కొప్పల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్, కె.కోటపాడు ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. తీర్థం సందర్భంగా ఎడ్లబళ్ల పోటీలు ఏర్పాటయ్యాయి.

మాడుగుల గ్రామీణం, రోలుగుంట: ఎం.కోడూరులో మోదమాంబ ఆలయ అభివృద్ధికి కోడూరు గ్రామానికి చెందిన బొడ్డు శ్రీను, కుమారి, వెంకటరావు, రేవతి దంపతులు రూ.పది వేలు విరాళంగా అందజేశారు. రోలుగుంటలో గౌరీపరమేశ్వరుల ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో 70 అడుగుల ఎత్తున ఏర్పాటు చేసిన ప్రభ, ముఖ్య కూడళ్లలో విద్యుత్తు దీపాలంకరణలు ఆకట్టుకుంటున్నాయి.

నేడు వీరాంజనేయ తీర్థం

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: నర్సయ్యపేటలో వీరాంజనేయస్వామి తీర్థం శుక్రవారం జరగనుంది. జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన, పిడతల పోటీలు, కోలాటం ప్రదర్శన, తోడపెద్దు సేవ, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కోటవీధిలో ఆంజనేయస్వామి తీర్థం జరగనుంది.

ఖండివరంలో అభయాంజనేయస్వామి..

చీడికాడ: ఖండివరంలో కోదండ సీతారామ అభయాంజనేయస్వామి తీర్థం జరగనుంది. ఎడ్ల పరుగు, ముగ్గులు పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటుకానున్నాయి.

కేజేపురంలో సంతోషిమాత..

మాడుగుల గ్రామీణం: కేజేపురం కూడలిలో సంతోషిమాత తీర్థమహోత్సవం జరగనుంది. ఉదయం నుంచి పసుపు, కుంకుమ పూజలు, 108 బిందెలతో జలాభిషేకం, ఏకాహం భజన సేవ, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం చిన్నారుల కోలాటం, మహిళలకు ముగ్గుల పోటీలు కొనసాగనున్నాయి.

లేగదూడల ప్రదర్శన

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: కేజేపురంలో లేగదూడల ప్రదర్శన జరగనుంది. ఉదయం 9 గంటలకు ప్రదర్శన ప్రారంభమవుతుందని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు చిట్టినాయుడు చెప్పారు. ఏడాదిలోపు వయసున్న జెర్సీ, హెచ్ఎఫ్, ఒంగోలు, పుంగనూరు, దేశవాళీ, ముర్రా జాతి పెయ్యలను ప్రదర్శనకు తీసుకురావచ్చన్నారు.

7, 8 తేదీల్లో ఆటల పోటీలు

గొలుగొండ, న్యూస్‌టుడే: గౌరీపరమేశ్వరుల ఉత్సవాల సందర్భంగా ఈ నెల 7, 8 తేదీల్లో జోగుంపేటలో షటిల్ బ్యాడ్మింటన్, ముగ్గులు పోటీలు జరగనున్నాయి. మండల స్థాయిలో జరిగే ఈ పోటీల్లో పాల్గొనేందుకు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని కమిటీ సభ్యులు సూచించారు. వివరాలకు 91774 61710, 89783 79386 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

పదేళ్లుగా.. అసంపూర్తిగా!

గోవాడలో కల్యాణ మండపం నిర్మించాలంటూ స్థానికులు విన్నవిస్తున్నా.. ప్రజాప్రతినిధులు దృష్టిసారించకపోవడంతో కార్యరూపం దాల్చడం లేదు. 12 పంచాయతీలకు కేంద్రంగా ఉన్న గోవాడలో శుభకార్యాలతోపాటు ఏ కార్యక్రమాలు నిర్వహించాలన్నా సరైన భవనం, సదుపాయాల్లేవు. ఇటు చోడవరమో, అటు అంబేరుపురమో వెళ్లాల్సి వస్తోంది. తెదేపా ప్రభుత్వ హయాంలో విశాఖ డెయిరీ నిధులతో కల్యాణ మండపం నిర్మించాలన్న ఆలోచన చేశారు. రూ.పది లక్షలతో పనులు ప్రారంభించి మధ్యలో వదిలేశారు. పదేళ్లుగా భవనం అసంపూర్తిగా ఉండటంతో అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారింది. ప్రజాప్రతినిధులు దృష్టిసారించి నిర్మాణం పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చోడవరం



అసంపూర్తిగా సామాజిక భవనం

శిథిల భవనమే జలవనరుల కార్యాలయం!

నియోజకవర్గ కేంద్రమైన చోడవరంలో జలవనరుల శాఖ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరింది. చోడవరం, మాడుగుల పరిధిలో జలాశయాలుండగా.. వాటి పర్యవేక్షణకు స్థానికంగా ఎనిమిది కార్యాలయాలు ఏర్పాటయ్యాయి. వీటితోపాటు జలవనరుల శాఖ డబ్ల్యూఎంఎస్ ఈఈ కార్యాలయం ఇక్కడే ఉంది. గతంలో ఈ కార్యాలయం రేకుల షెడ్డులో ఉండేది. ఈఈ నివాసం ఉండేందుకు నిర్మించిన భవనం ఖాళీగా ఉండటంతో అందులోకి మార్చారు. ఈఈ కార్యాలయంతోపాటు రెండు డీఈఈ కార్యాలయాలు ఆ భవనంలో కొనసాగుతున్నాయి. భవనం పెచ్చులూడి పడుతున్నాయి. ఆవరణంతా తుప్పలతో దర్శనమిస్తోంది. ఈఈ కార్యాలయంలోకి విష కీటకాలు వస్తుండటంతో సిబ్బంది భయపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి భవనం మరమ్మతుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చోడవరం

సార్వత్రిక సమ్మె నోటీసుల అందజేత

దేవరాపల్లి, న్యూస్‌టుడే : దేశవ్యాప్తంగా ఈ నెల 12న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొనున్నట్లు కార్మికులు, సిబ్బంది అధికారులకు నోటీసులు ఇస్తున్నారు. సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ సీనియర్ నాయకుడు వెంకన్న కోరారు. వెలుగులో వీఓఏలతో కలిసి ఏపీఎం ప్రభాకర్‌కు సమ్మె నోటీసు గురువారం అందజేశారు. అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రజా తిరుగుబాటు తప్పదన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకుల ఆందోళన

కేంద్రమే నిధులు భరించాలి

గొలుగొండ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో రాష్ట్రాలపై ఆర్థికంగా భారం పడకుండా కేంద్ర ప్రభుత్వమే వంద శాతం నిధులు భరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. తహసీల్దారు కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు. పేరు మార్పు వల్ల శ్రామికులకు కలిగే ప్రయోజనం ఏమీ లేదన్నారు. 200 పనిదినాలు, రోజుకు రూ.600 వేతనం చెల్లించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరముందన్నారు. నారాయణమూర్తి, లక్ష్మణరావు పాల్గొన్నారు.

చోడవరం పట్టణం: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వీవీ శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నిరసన తెలియజేసి కార్యాలయంలో వినతిపత్రం అందించారు. సీపీఎం నాయకులు ఎస్వీనాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట: ఉపాధి హామీ పథకం పేరు మార్చిన కేంద్ర ప్రభుత్వమే పనులు చేసేందుకు వంద శాతం నిధులు ఇవ్వాలని సీపీఎం జిల్లా నాయకుడు చిరంజీవి డిమాండ్ చేశారు. రోలుగుంటలో గురువారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాలపై ఆర్థిక భారం పడకుండా నిధులను కేంద్రమే సర్దుబాటు చేయాలన్నారు.

చోడవరం, న్యూస్‌టుడే: దేశవ్యాప్త సమ్మెలో గోవాడ చక్కెర కర్మాగారం కార్మికులు భాగస్వాములు కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు కోరారు. సమ్మె విజయవంతం చేయాలంటూ కర్మాగారం గేటు వద్ద కార్మికులతో సమావేశమయ్యారు. సోమిరెడ్డి వీరునాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

PASSPORT MISSING
ఏక శ్రీను S/o. రమణ డి ఎర్రవరం గ్రామం నాతవరం మండలం అనకాపల్లి జిల్లా-531116. డి ఎర్రవరం నుంచి నర్సీపట్నం ఆర్టీసీ బస్టాండ్ వస్తుండగా మార్గమధ్యలో నా యొక్క పాస్‌పోర్ట్ (M1948301) పడిపోయింది. ఎవరికైనా దొరికిన యెడల ఈ కింది నెంబర్‌కు తెలియజేయవలసిందిగా కోరుచున్నాము.
PH: 9676332190

(c) eenadu

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1: శ్రీ చిదంబరం గారు
స్క్రీన్-2: మన శంకర వరప్రసాద్ గారు

9న జిల్లాస్థాయి కోలాటం పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామంలో శ్రీరామచంద్రమ్మ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ఈనెల 9న జిల్లాస్థాయి కోలాటం పోటీలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ఛైర్మన్ మాసవరపు అప్పలనాయుడు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేత బృందాలకు నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేస్తామన్నారు. ఆసక్తి గల వారు 99080 59782 నంబరుకు ఫోనులో సంప్రదించాలని కోరారు.

పెందుర్తి

డీఆర్ బకాయిలు జమ చేయరూ..

పెందుర్తి, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా సీతమ్మధార ఏటీవో పరిధిలోని పింఛనుదారులకు తక్షణమే డీఆర్ బకాయిలు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం పెందుర్తి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లం కృష్ణారావు, వై.కామరాజు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 30 నెలలకు సంబంధించిన డీఆర్ బకాయిలను ప్రభుత్వం ఈ ఏడాది సంక్రాంతి సమయంలోనే విడుదల చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లోని లబ్ధిదారులకు జమ చేయగా సీతమ్మధార ఏటీవో పరిధిలోని 14వేల మందిని విస్మరించారని వాపోయారు. దీంతో పింఛనుదారులు తీవ్ర ఆర్థిక సమస్యలతో పాటు మానసిక వేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం మరిశవానిపాలెం చెరువు వద్ద రహదారి అంచులు కోతకు గురై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – శ్రీను, కలపాక
✓: త్వరలో సమస్య పరిష్కరించేలా కృషి చేస్తాం. – మల్లికార్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో, పరవాడ

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 94వవార్డు శానాతివానిపాలెం కాలనీలో కాలువలు చెత్తతో పేరుకుపోయాయి. – హరినారాయణ
✓: కాలువలను శుభ్రం చేయిస్తాం. – ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం బంగారమ్మపాలెంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. – డి.అప్పారావు, సబ్బవరం
✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – గుణ లక్ష్మి, గ్రామ కార్యదర్శి, బంగారమ్మపాలెం

?: సబ్బవరం సమీప గణపతిపురంలోని మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – పి.నాగరాజు, సబ్బవరం
✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

ఉన్నత చదువులకు ఉపకార వేతనాల ఊతం

పెందుర్తి పాలిటెక్నిక్ కళాశాల నుంచి 32 మంది ఎంపిక

పెందుర్తి, న్యూస్‌టుడే

పేద పిల్లలు ఉన్నత విద్యాభ్యాసం చేసి కుటుంబాలకు అండగా ఉండాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు అందజేస్తోంది. అందులో భాగంగా సాంకేతిక విద్య అభ్యసించే బాలికలను ప్రోత్సహించేందుకు ప్రగతి ఉపకార వేతనాల పేరిట డిప్లొమా, ఇంజినీరింగ్ చదివే విద్యార్థినులకు ఏడాదికి రూ. 50వేలు చొప్పున అందిస్తోంది. అలాగే చదువులో ప్రతిభ చూపుతున్న వారికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి పీఎం యశస్వి పేరిట ఏడాదికి రూ. 30వేలు చొప్పున ఉపకార వేతనాలు అందిస్తోంది. పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న 8మంది బాలికలు ప్రగతి ఉపకార వేతనాలకు, 24 మంది పీఎం యశస్వి స్కాలర్‌షిప్‌నకు ఎంపికయ్యారు.

▲ పీఎం యశస్వి ఉపకార వేతనాలను ఏపీసీటీఈ 2024-25 సంవత్సరానికి గాను ఈ ఏడాది నుంచే ప్రవేశపెట్టింది. ఎంపిక చేసిన గ్రూపులకు మాత్రమే ఇవి అందుతాయి. రాష్ట్రంలో 107 మంది ఎంపికవగా వారిలో పెందుర్తి పాలిటెక్నిక్ కళాశాల నుంచి అత్యధికంగా 24మంది ఉన్నారు. గత నాలుగేళ్లుగా ప్రగతి ఉపకార వేతనాలకు 31మంది లబ్ధి పొందినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపకార వేతనాలు అందుకున్న విద్యార్థుల మనోభావాలు వారి మాటల్లోనే..

▲ నేను ఈఈఈ డిప్లొమా చేస్తున్నా. నాన్న సూర్యనారాయణ ఆటో డ్రైవర్. తల్లి కరుణకుమారి గృహిణి. తల్లిదండ్రుల కోరిక మేరకు పోటీ పరీక్షలు రాసి సర్కారు ఉద్యోగం సాధించాలని ఆశ. అందుకు పీఎం యశస్వి ఉపకార వేతనం అండగా ఉంటుంది. – వి.కిశోర్‌కుమార్, పాత ఐటీఐ కూడలి

▲ తండ్రి నాగరాజు పెయింటింగ్ పనులు చేస్తుంటారు. తల్లి సత్యవతి గృహిణి. పీఎం యశస్వి ఉపకార వేతనానికి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉంది. బ్యాంకింగ్, రైల్వే రంగంలో స్థిర పడాలని ఆకాంక్ష. అందుకు ఈ ఉపకార వేతనం మార్గం చూపుతుంది. – కారి సంధ్య, కంచరపాలెం

▲ నేను సివిల్ డిప్లొమా చదువుతున్నా. తండ్రి అకాల మరణం చెందడంతో అమ్మ అచ్చియమ్మ వ్యవసాయం చేస్తూ నన్ను చదివిస్తోంది. ప్రగతి ఉపకార వేతనం ద్వారా ఏడాదికి రూ. 50వేలు అందడం వల్ల అమ్మకు కష్టం తప్పింది. బాగా చదివి ఆమెకు ఏ లోటూ లేకుండా చూసుకోవాలన్నదే నా లక్ష్యం. – గళ్లా వసంత, ఎస్.కోట

▲ నేను ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ డిప్లొమా చదువుతున్నా. నాన్న జగన్నాథం సెలూన్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అమ్మ వెంకటలక్ష్మి గృహిణి. నేను బాగా చదువుకుని మంచి ఉద్యోగం సాధించాలని సంకల్పం. ప్రగతి ఉపకార వేతనం నా ఉన్నత చదువులకు ఎంతో దోహదం చేస్తుంది. – ఎన్.యశస్విని, విశాఖ కలెక్టర్ కార్యాలయ ప్రాంతం.

జనాభాకు అనుగుణంగా ఆసుపత్రులు నిర్వహించాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: ఆసుపత్రులకు వచ్చే జనాభాకు అనుగుణంగా వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత వంటి చర్యలు చేపట్టాలని జిల్లా జనాభా పరిశోధన కేంద్రం సభ్యులు డాక్టర్ యడ్ల రమణ, డాక్టర్ సీహెచ్.పాదాలు సూచించారు. వీరు గురువారం పెందుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం, ఎన్‌సీడీ కార్యక్రమాలను, శస్త్ర చికిత్సల గదులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఓపీ సేవలు, ఇతర వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శంకర్‌ప్రసాద్, పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ హెచ్ ఆర్‌కె దొర, జిల్లా మానసిక ఆరోగ్య కేంద్రం నోడల్ అధికారి డాక్టర్ నిత్య, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెందుర్తి సీహెచ్‌సీని సందర్శించిన జనాభా పరిశోధన కేంద్రం ప్రతినిధులతో వైద్యులు, సిబ్బంది

బస్సు సర్వీసులు పెంచాలంటూ నిరసన

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో అమలవుతున్న స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత రవాణా సదుపాయం కల్పించినా బస్సు సర్వీసులు పెంచకపోవడం వల్ల ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని సీపీఎం నాయకులు వాపోయారు. ఈ మేరకు సీపీఎం గోపాలపట్నం జోన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సుజాతనగర్ బస్‌స్టాప్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. జోన్ కమిటీ కార్యదర్శి బి.జగన్, జిల్లా కమిటీ సభ్యురాలు బి.రమణి, నాయకులు కె.అప్పలనాయుడు, ప్రభుదేవ, అప్పన్న, చిన్న, తదితరులు పాల్గొని ప్రయాణికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. బస్సుల సంఖ్య పెంచడంతో పాటు రాత్రి వేళ కూడా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు.

సుజాతనగర్ బస్‌స్టాప్ వద్ద మహిళలకు కరపత్రాలు అందజేస్తున్న సీపీఎం నాయకులు

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

■ ఘనంగా విద్యార్థుల స్నాతకోత్సవం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని భాష్యం పాఠశాలలో గురువారం ప్రాథమిక విద్యార్థుల స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ప్రిన్సిపల్ జీవీ దీపిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏఎస్ఐ ఎం.ఈశ్వరరావు, డాక్టర్ ఆదిత్య ముఖ్య అతిథులుగా పాల్గొని చిన్నారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాల బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో హెచ్ఎం టెన్నీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా సామూహిక సీమంతాలు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ ద్రోణంరాజునగర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం సామూహిక సీమంతాల కార్యక్రమం ఘనంగా జరిగింది. పెందుర్తి ఐసీడీఎస్ సీడీపీవో నీలవేణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత ముఖ్య అతిథిగా పాల్గొని గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అనిత, పద్మ, కనక, ఏఎన్ఎం జగ్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణులు, కార్పొరేటర్ శానాపతి వసంత, ఐసీడీఎస్ అధికారులు, తదితరులు

కమ్యూనిటీ హాలు మరమ్మతులకు శ్రీకారం

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్ తదితరులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాజువాక 76వ వార్డులో రూ. 50లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ తెదేపా ఫ్లోర్‌లీడర్ గంధం శ్రీనివాస్ గురువారం శంకుస్థాపన చేశారు. నడుపూరు కుమ్మరి వీధి, గాంధీనగర్‌లో కమ్యూనిటీ హాలు మరమ్మతులు, పార్కు ప్రహరీ పనులను ప్రారంభించారు. వార్డు అధ్యక్ష కార్యదర్శులు జుత్తుక రాజు, కూన వెంకటరావు, నాయకులు తెంటు సత్యనారాయణ, బాసంగి తిరుపతిరావు, బొడ్డు సత్యారావు, శివ, తదితరులు పాల్గొన్నారు.

సర్వే వేగవంతం చేయండి

వేపగుంట, న్యూస్‌టుడే: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వేగవంతం చేయాలని ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం గురువారం జోనల్ కార్యాలయంలో ఆయన ఏఎన్ఎంలతో సమీక్ష నిర్వహించారు. ఏయే సచివాలయాల్లో ఎంత మేర సర్వే జరిగింది. ఇంకా ఎంత మిగిలి ఉందన్న విషయంపై ఆరా తీశారు. ఆలస్యంగా సర్వే జరగడానికి గల కారణాలు తెలుసుకున్నారు. సర్వర్ సమస్య అధికంగా ఉంటోందని ఏఎన్ఎంలు చెప్పగా సర్వర్ పనిచేసే సమయాలు గుర్తించి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో శానిటరీ సూపర్‌వైజర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఏఎన్ఎంలు

కృత్రిమ మేధను సద్వినియోగం చేసుకోవాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: కృత్రిమ మేధను సురక్షితంగా, విశ్వసనీయంగా వినియోగించుకోవడం ద్వారా పనులు సులభతరం చేసుకోవడంతో పాటు అనేక ప్రయోజనాలు పొందవచ్చని వేల్ బ్రిడ్జ్ టెక్నాలజీ సంస్థ డైరెక్టర్ ఉమాశంకర్ సూచించారు. స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఫ్లోరా ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఏఐ అవగాహన సదస్సులో ఉమాశంకర్ విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. కరస్పాండెంట్ థియోఫిలస్, ఉప ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఏవో రవిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

పునరావాస కేంద్రానికి అప్పగింత

పెందుర్తి, న్యూస్‌టుడే: మద్యానికి బానిసై కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తిని గురువారం పునరావాస కేంద్రానికి అప్పగించినట్లు పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. పెందుర్తి మండలం పినగాడి గ్రామానికి చెందిన అంగటి సూరిబాబు మద్యానికి బానిసై తరచూ ఇంట్లో గొడవ చేస్తున్నాడు. దీనిపై అతడి భార్య సంతోషి పెందుర్తి పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు పోలీసులు సూరిబాబును చినముషిడివాడలోని న్యూలైఫ్ డ్రగ్స్ పునరావాస కేంద్రానికి తరలించారు.

గణనాథుడికి జేజేలు

పెందుర్తి, న్యూస్‌టుడే: సంకష్ట హర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం వినాయకుడి ఆలయాల్లో విశేష హోమాలు, అభిషేకాలు, అర్చనలు జరిగాయి. పెందుర్తి సూర్యానగర్‌లోని సంపత్ వినాయక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణపతి హోమం జరిగింది. పండితులు వేదమంత్రాలతో హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వేంపరాల వెంకటేశ్వర్లు, కీర్తి కామేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, నిట్టల బాపూరావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ★ వేంకటాద్రి ఘాట్‌రోడ్డులో కొలువైన ఆయుష్య గణపతి ఆలయంలో అర్చకులు గణనాథుడికి విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆయా పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హోమ పూజలో పాల్గొన్న భక్తులు

హరిహర సుతుడికి ఉత్తర నక్షత్ర పూజలు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: హరిహర సుతుడు అయ్యప్ప స్వామి అవిర్భవించిన ఉత్తర నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం సుజాతనగర్‌లోని పూర్ణ పుష్కల సమేత ధర్మశాస్తా అయ్యప్ప స్వామి ఆలయంలో విశేష అభిషేకాలు, పూజలు జరిగాయి. ఆలయ ధర్మకర్త వాకా చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు వేకువజామున మణికంఠుడికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. విశేష హారతులిచ్చి శరణుఘోషతో ఆరాధించారు.

గొర్లెవానిపాలెంలో తీర్థం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గొర్లెవానిపాలెం గ్రామ దేవతలు కుంచుమాంబ, బంగారమ్మతల్లి అమ్మవార్ల తీర్థం గురువారం ఘనంగా జరిగింది. ఆ గ్రామానికి చెందిన జిల్లా తెదేపా ఆర్గనైజింగ్ కార్యదర్శి గండి దేముడు ఆధ్వర్యంలో జరిగిన ఈ తీర్థం అత్యంత వేడుకగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఉదయం జిల్లా స్థాయిలో బాలుర కబడ్డీ పోటీలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఎంపీటీసీ సభ్యుడు కృష్ణచైతన్య, త్రిమూర్తులు, వినోద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూజలందుకున్న కుంచుమాంబ

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు పరిధిలోని పలు కాలనీల్లో రూ. 6కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన జరుగుతుందని వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత తెలిపారు. శ్రమశక్తినగర్, సిద్ధార్థనగర్, లక్ష్మీనగర్, ఎస్సీ బీసీ కాలనీ, శాంతినగర్, భాస్కరరెడ్డి లేఅవుట్, కుమ్మరికాలనీ, పులగాలపాలెం, జుత్తాడ రోడ్డు, తదితర ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, మేయర్ పీలా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొని పనులు ప్రారంభిస్తారని ఆమె తెలియజేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన పెంటకోట అప్పారావు, తండ్రి అప్పారావు, నివాసము D.No.14-3, ద్రోణంరాజునగర్, పెందుర్తి గ్రామం, పెందుర్తి మండలం, విశాఖపట్నంలో ... [illegible] ... ఆసామీ సోదరులైన కిల్లి దేముడు, కిల్లి త్రిమూర్తులు యితరులకు విక్రయించిన భూమి, దక్షిణం: కొరుపోలు పైడిరాజు, యేళ్ళ రత్న శేఖర్ వగైరాల భూమి, పడమర: పులగాలిపాలెం నుండి జుత్తాడ పోవు రోడ్డు, ఉత్తరం: మాలో 1వ ఆసామీ సోదరులైన కిల్లి దేముడు, కిల్లి త్రిమూర్తులు యితరులకు విక్రయించిన భూమి.

MALLA TULASI RAM, B.Sc., LLB ; Advocate
Off. & Res. # 15-2, Sarada Nagar, Pendurthi, VSP-531173.
Ph: 9348422444, 9490002727

పెనుగోకమాంబకు నీరాజనం

నరవ (వేపగుంట), న్యూస్‌టుడే: నరవ పరిసర ప్రాంతాల ప్రజల ఆరాధ్య దైవం పెనుగోకమాంబ అమ్మవారి పండగ గురువారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో అమ్మవారి పరస నిర్వహించారు. అమ్మవారి ప్రతిమలను భక్తులు భుజాలపై పెట్టుకుని గ్రామంలో ఊరేగించారు. రాత్రి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

గొల్లల పాలెంలో...

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గొల్లలపాలెం గ్రామదేవత శ్రీదుర్గమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. 7 గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారి గుడికి చేరుకుని ధూప, దీప, నైవేద్యాలతో పూజలు చేశారు. పసుపు కుంకుమలు సమర్పించి ముడుపులు చెల్లించారు. నిర్వాహకులు భక్తులకు ఉచిత తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఏర్పాటు చేసిన గుర్రాల పోటీల్లో విజేతలకు పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ బహుమతులు అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

గుర్రాల పోటీలో విజేతలను అభినందిస్తున్న పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, తదితరులు

కలపాకలో దుర్గమాంబ పండగ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం కలపాక గ్రామంలో గురువారం శ్రీదుర్గమాంబ అమ్మవారి పండగ కనులపండువగా జరిగింది. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, సర్పంచి బొండా కనకారావు, ఎంపీటీసీ సభ్యురాలు ప్రభ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, కూటమి నాయకులు నగిరెడ్డి చిన్నారావు, ఇందల కొండలరావు, ఎన్టీపీసీ హెచ్‌వోపీ ఆయస్కాంతజెనా తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ప్రసాదం, మజ్జిగ వితరణ చేశారు. సాయంత్రం ఘటాల ఊరేగింపు జరిగాక అనుపోత్సవం చేపట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సాంఘిక నాటక ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఉత్సవకమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బొట్టవానిపాలెంలో.. : పరవాడ మండలం బొట్టవానిపాలెం గ్రామంలో గురువారం శ్రీమరిడిమాంబ పండగ కనులపండువగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, గ్రామపెద్దలు, ఉత్సవకమిటీ ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం అనుపోత్సవం ఘనంగా జరిగింది. సాంఘిక నాటక ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

మరిశవానిపాలెంలో..: పరవాడ మండలం మరిశవానిపాలెంలో గురువారం శ్రీదుర్గమాంబ అమ్మవారి అనుపోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు కుంకుమ పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను మేళతాళాలు, కోలాటం, బాణసంచా వెలుగుల నడుమ ఊరేగించారు. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. గ్రామపెద్దలు, ఉత్సవకమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



అమ్మవారి సన్నిధిలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, తదితరులు

ఆలయంలో పట్టాభిషేక పారాయణం

సింహపురి కాలనీ (వేపగుంట), న్యూస్‌టుడే: సింహపురికాలనీ సీతారామాలయ వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ ప్రాంగణంలో సీతారాముల పట్టాభిషేక పారాయణం జరిపారు. ఉదయం భక్తులు ఆలయానికి చేరుకుని పారాయణం చేశారు. ఉత్సవాల్లో భాగంగా శాంతి హోమం నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

భక్తులకు అన్నసమారాధన

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర 14 గ్రామాల ప్రజల ఆరాధ్య దైవం ముత్యమాంబ అమ్మవారి మాసాంతర అన్నదాన కార్యక్రమం గురువారం ప్రారంభించారు. భక్తుల ఆర్థిక సహాయంతో ప్రతీ నెలా రెండవ గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపి భక్తులకు అన్నసమారాధన చేపట్టాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు. కొల్లూరు నానాజీ, ముత్తానాయుడు, అర్చకులు శేషాద్రిశర్మ తదితరులు పాల్గొన్నారు.

సిరుల స్వామికి స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే : భక్తుల కొంగు బంగారమైన సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు స్వామి వారిని అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై అధిష్ఠింపజేసి బంగారు సంపెంగ పుష్పాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. అనంతరం అదే వేదికపై నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు.

శిథిలావస్థకు చేరిన సామాజిక భవనం

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవ ఎస్సీకాలనీ సమీప సామాజిక భవనం నిరుపయోగంగా ఉంది. 15ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనం శిథిలావస్థకు చేరినప్పటికీ కొత్తది నిర్మించలేదని స్థానికులు వాపోతున్నారు. ఈ భవనాన్ని కొందరు వాహనాల పార్కింగ్‌కు వినియోగిస్తుండగా, మరి కొందరు అసాంఘిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పింఛనర్ల సమస్యలపై పోరు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ప్రభుత్వ పింఛనర్ల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరుకు సిద్ధం కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గురువారం పెదగంట్యాడ ఉక్కు సీడబ్ల్యూసీలో ఆల్ పెన్షనర్స్, రిటైర్డు పర్సన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పింఛనర్ల సమావేశం నిర్వహించారు. పీసీసీ కార్యదర్శి జె.రెడ్డిపోతుల ముత్యాలు.. మాట్లాడుతూ కనీస పింఛను రూ. 9వేలు ఇవ్వాలని కోరారు.

విజేతలకు అభినందన

సబ్బవరం, న్యూస్‌టుడే: ఇటీవల తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ఐపీఎస్ జీఎం స్పోర్ట్స్ మీట్‌లో జరిగిన వాలీబాల్ పోటీలో గాలి భీమవరం ఆర్యభట్ట పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈమేరకు కళాశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో సంబంధిత విద్యా సంస్థ ఛైర్మన్ సీహెచ్ మహందాతనాయుడు, ప్రిన్సిపల్ ఎన్.సుధీర్ బాబు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పీడీ ప్రవీణ్, వైస్ ప్రిన్సిపల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల ఛైర్మన్ మహందాతనాయుడు చేతులమీదుగా జ్ఞాపిక అందుకుంటున్న విద్యార్థులు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి

సబ్బవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తోందని, ఇందులో భాగంగా పలు ప్రయోజనకర పథకాలు అమలు చేస్తోందని సహాయ కార్మిక అధికారి (ఏఎల్‌వో) పి.సూర్యనారాయణ పేర్కొన్నారు. సబ్బవరం శ్రీగాయత్రి విశ్వకర్మ సంక్షేమ సంఘం సభ్యులు గురువారం స్థానిక మర్లమాంబ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇందులో భాగంగా 50 మంది భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు అందించారు. యూనియన్ అధ్యక్షులు పొన్నాడ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుడి వద్ద ఈ-శ్రమ్ కార్డు, బీమా కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. గౌరవ అధ్యక్షులు పట్నాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు లేబర్ కార్డులు అందిస్తున్న ఏఎల్‌వో సూర్యనారాయణ

(c) eenadu

8న ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగువారి ప్రియ పత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ-మీటీవీ' అంటూ మూడు దశాబ్దాలుగా ఈటీవీని తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @ 50, ఈటీవీ @ 30 వసంతాల వేడుకలకు అనంతపురం వేదిక కాబోతోంది. ఈనెల 8న అనంతపురం జేఎన్‌టీయూ కాలేజ్ గ్రౌండ్స్‌లో ఈ వేడుకలు సాయంత్రం 6 గంటల నుంచి జరగనున్నాయి. సినీ గీతాలు, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌తో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. ప్రముఖ గాయని సునీత, వర్షం బ్యాండ్ సంగీత విభావరితో అలరించనున్నారు. వీరితో పాటు వందేమాతరం శ్రీనివాస్, రోహిత్, దీపు, మోహన భోగరాజు, శ్రీలలిత తమ గానంతో ఉర్రూతలూగించనున్నారు. జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది పంచ్ డైలాగ్‌లతో కడుపుబ్బా నవ్వించనున్నారు. ఢీ ఫేమ్ అభి మాస్టర్, సాకేత్ డ్యాన్స్‌లతో హోరెత్తించనున్నారు. బుల్లితెర ప్రయోక్త, సినీ నటుడు ప్రదీప్ యాంకర్‌గా వ్యవహరిస్తారు. ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి.

7న పాస్‌ల పంపిణీ

ఫిబ్రవరి 7న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జేఎన్‌టీయూ కాలేజీ గ్రౌండ్స్ వద్ద పరిమిత సంఖ్యలో పాస్‌లు పంపిణీ చేస్తారు. అంతే కాదు పాస్‌లతోపాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్‌బ్యాండ్‌లను ధరించిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

వంతెన.. ప్రమాదం చెంతన

నార్పల మండలం బి.పప్పూరు గ్రామంలోని ప్రధాన రహదారిపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరింది. రోజూ వందలాది మంది ప్రయాణించే వంతెన పగుళ్లిచ్చి గుంతలతో నరకప్రాయంగా మారింది ప్రధానంగా భారీ వాహనాలు, పాఠశాల బస్సులు, రైతులు ఈ మార్గాన్ని తప్పనిసరిగా ఉపయోగించాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెనను బాగు చేయాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, నార్పల

గుడ్లు.. పాలు అమ్మేశారు!

- ఐసీడీఎస్‌లో అవినీతిపర్వం
- విచారణలో తేలిన వైనం

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఐసీడీఎస్ పరిధిలో లబ్ధిదారులకు అందజేయాల్సిన గుడ్లు, పాలు, కిట్లు.. వంటి పౌష్టికాహారాన్ని అక్రమార్కులు అమ్మేశారు. ఎక్కడికక్కడ సీడీపీఓలు, గుత్తేదారులు కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారు. నిజమేనని ఆ శాఖ కర్నూలు ఆర్జేడీ పువ్వుల రోహిణి.. విచారణలో తేల్చారు. ఎక్కడెక్కడ.. . ఎంతెంత అవినీతి జరిగిందన్న వివరాలతో సీడీపీఓల వారీగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపారు. సీసీఏ నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించాలని సిఫార్సు చేశారు. అక్రమ బాగోతంపై సదరు ఆర్జేడీ కార్యాలయం నుంచి గత నెల 27న ప్రభుత్వానికి పంపిన నివేదిక వ్యవహారాన్ని యంత్రాంగం గుట్టుగా ఉంచింది.

తాఖీదులతో సరిపెట్టి..

ఉమ్మడి జిల్లా పరిధిలోని గుత్తి, కంబదూరు, తాడిపత్రి, పెనుకొండ, కదిరి తూర్పు, కదిరి పశ్చిమం, హిందూపురం, మడకశిర ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని విచారణలో తేలింది. గుత్తేదారుల సరఫరా, లబ్ధిదారుల పంపిణీ మధ్య లక్షలాది గుడ్లు, వేలాది లీటర్ల పాలు, వేలల్లో కిట్ల లెక్క తేలడం లేదు. మొత్తమీ అక్రమ తంతుపై అప్పటి వైకాపా ప్రభుత్వం కేవలం తాఖీదులు ఇచ్చి చేతులు దులుపుకొంది.

మళ్లీ విచారణ

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అవినీతి తంతుపై పునఃవిచారణకు ఆదేశించింది. కర్నూలు ఆర్జేడీ రోహిణి 2024 నవంబరు 19న అనంత పీడీ కార్యాలయంలో విచారణ చేశారు. కొన్ని కేంద్రాలను ఎంపిక చేసుకుని పరిశీలించారు. అక్రమాలు జరిగిన మాట నిజమేనని తేల్చారు. ఒక్కొక్క ప్రాజెక్టులో ఒకో రూపంలో పౌష్టికాహారాన్ని పక్కదారి పట్టించారని పేర్కొన్నారు.

పంపిణీ చేయకున్నా..

కొవిడ్-19 మహమ్మారి కారణంగా 2020, మార్చి 23 నుంచి లాక్‌డౌన్ మొదలైంది. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలను సైతం మూసేశారు. గుడ్లు, పాలు, బియ్యం, కందిపప్పు, వంటనూనె.. తదితర పౌష్టికాహారాన్ని ఇంటింటా పంపిణీ (టీహెచ్‌ఆర్) ద్వారా లబ్ధిదారులకు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. అదే ఏడాది డిసెంబరు దాకా టీహెచ్‌ఆర్ ద్వారానే పంపిణీ చేసినట్లు 'లెక్క' నమోదైంది. ఇదే అదనుగా భావించిన కొందరు సీడీపీఓలు అందినంతా దోచుకున్నారు. ఆ సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్యలో పౌష్టికాహారాన్ని ఎక్కువగా నల్లబజారుకు తరలించి సొమ్ము చేసుకున్నారు. ఈవైనంపై అప్పట్లో 'ఈనాడు' వరుస కథనాలు ప్రచురించింది. దీంతో అప్పటి కలెక్టర్ నాగలక్ష్మి విచారణకు ఆదేశించారు.

సీడీపీఓలపై అభియోగాలు

పౌష్టికాహారం పక్కదారి పట్టించారని కొందరు సీడీపీఓలు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత కణేకల్లు సీడీపీఓ ఎ.నాగమణి(అప్పట్లో గుత్తి), తాడిపత్రి షాజిదాబేగం (కదిరి తూర్పు), హిందూపురం వరలక్ష్మి (కంబదూరు), మడకశిర నాగమల్లేశ్వరి(హిందూపురం), అప్పట్లో తాడిపత్రి సీడీపీఓ శశిరేఖ, మడకశిర పి.విజయకుమారి ఉన్నారు. పెనుకొండ, కదిరి పశ్చిమ ప్రాజెక్టులలో ఇన్‌ఛార్జిలు ఉండేవారు. వీరిద్దరిని మినహాయించారు. నమోదైన అభియోగాల ఆధారంగా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

పదిపై ప్రత్యేక దృష్టి

గైర్హాజరవుతున్న విద్యార్థులకు రెసిడెన్సియల్ శిక్షణ

ఎస్కేయూ, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి 100 రోజుల కార్యాచరణ అమలు చేస్తోంది. పాఠశాలల పనివేళల కంటే ముందు ఒకగంట, తరగతులు ముగిసిన అనంతరం ఒకగంట ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. నేర్చుకొన్న అంశాలపై విద్యార్థులు ప్రతి రోజూ పరీక్ష రాయాల్సి ఉంటుంది. పబ్లిక్ పరీక్షలు 40 రోజుల్లో ఆరంభం కానున్నాయి. కానీ కొందరు విద్యార్థులు సక్రమంగా శిక్షణ తరగతులకు హాజరుకావడం లేదు. గైర్హాజరవుతున్న విద్యార్థులకు రెసిడెన్సియల్ శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. అనంత జిల్లాలో 365 మంది విద్యార్థులు నెలరోజుల నుంచి 100 రోజుల కార్యాచరణకు హాజరు కావడం లేదు. అందులో 256 మంది బాలురు, 109 బాలికలున్నారు. బాలికలకు ఆయా మండలాల్లోని కేజీబీవీల్లో, బాలురకు సమీపంలోని ఆదర్శ పాఠశాలల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తారు.

అభ్యసన చేస్తున్న పదోతరగతి విద్యార్థులు

డివిజన్ల వారీగా గైర్హాజరు ఇలా..

విద్యాశాఖపరంగా అనంత జిల్లాలోని 31 మండలాలను 3 డివిజన్లుగా ఏర్పాటు చేశారు. అనంతపురం డివిజన్‌లో 79 మంది, గుంతకల్లు డివిజన్‌లో 118 మంది, కళ్యాణదుర్గం డివిజన్‌లో 168 మంది విద్యార్థులు గైర్హాజరవుతున్నట్లు గుర్తించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులు వెనుకబడకుండా ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

నెలరోజుల కార్యాచరణ

వందరోజుల కార్యాచరణకు హాజరు కాని విద్యార్థులకు నెలరోజుల పాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. కేజీబీవీ, ఆదర్శపాఠశాలల్లో ఆయా విద్యార్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించి, పరీక్షలకు సన్నద్ధం చేయిస్తాం. - **ప్రసాద్‌బాబు, డీఈవో, అనంతపురం**

రెవెన్యూ క్లినిక్‌పై అశ్రద్ధ

పరిష్కారానికి నోచుకోని అర్జీలు

న్యూస్‌టుడే: జిల్లా సచివాలయం

రెవెన్యూ క్లినిక్.. ఇదొక బృహత్తర కార్యక్రమం. రెవెన్యూ శాఖలో పేరుకుపోతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా క్లినిక్‌ను ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నారు. మంచి సదుద్దేశంతో మొదలు పెట్టినా.. ఎప్పటిలాగే కొందరు రెవెన్యూ అధికారుల్లో అశ్రద్ధ, నిర్లక్ష్యం కనిపిస్తోంది. ప్రభుత్వ ఆశయాన్ని నీరుగార్చేలా వ్యవహరిస్తుండటంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముగ్గురు ఆర్డీఓలు, 32 మంది తహసీల్దార్లు, వీరి వెంట మండలానికి ముగ్గురు చొప్పున సిబ్బందితో సహా ప్రతి సోమవారం కలెక్టరేట్‌లోనే ఉంటున్నారు. ఇంత మంది ఉంటున్నా ఆశించిన మేర ఫలితాలు కనిపించలేదన్న విమర్శలు వస్తున్నాయి.

తొమ్మిది మండలాల్లో..

జిల్లాలోని తొమ్మిది మండలాల నుంచే 583 వినతులు రావడం విశేషం. వాటిల్లో గార్లదిన్నె 94, కూడేరు 79, రాప్తాడు 67, బీకే సముద్రం 66, అనంత గ్రామీణం 64, శింగనమల 59, ఆత్మకూరు 57, తాడిపత్రి 53, నార్పల 44 అర్జీలు దాఖలు అయ్యాయి. తక్కువ విజ్ఞప్తులు వచ్చిన మండలాల్లో.. శెట్టూరు 3, ఎల్లనూరు 5, కళ్యాణదుర్గం, కుందుర్పిల్లో ఏడు, బ్రహ్మసముద్రం 8, అనంత నగరం, డి.హీరేహాళ్‌లో తొమ్మిది వచ్చాయి.

అనంత జిల్లాలో ఇలా..	
మొత్తం అర్జీలు	944
పరిష్కారం	85
తిరస్కరణ	40
పెండింగ్	819

కలెక్టరేట్‌లో రెవెన్యూ క్లినిక్ నిర్వహణ

నాలుగే ప్రధానం

రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం జనవరి 5న ప్రారంభమైంది. నాలుగు వారాల్లో 944 అర్జీలు దాఖలు అయ్యాయి. వాటిల్లో ఎక్కువగా వెబ్‌ల్యాండ్, మ్యూటేషన్, ఆర్‌ఓఆర్, భూరీసర్వే సమస్యలే అధికంగా ఉన్నాయి. భూ తగదాలు, న్యాయపరమైన చిక్కులు ఉన్నవి చాలా తక్కువ. తహసీల్దార్లు, ఆర్డీఓలు తగిన శ్రద్ధ పెడితే రెవెన్యూలో దాదాపు సమస్యలు పరిష్కారమవుతాయి.

ఈ-పంట నమోదుకు 15 రోజులే గడువు

- జిల్లాలో రబీ సాగు : 12,04,971 ఎకరాలు
- ఇప్పటివరకు ఈ-పంట నమోదు : 7,18,393 ఎకరాలు
- ఇంకా పెండింగ్ : 4,86,578 ఎకరాలు
- వీసీకి హాజరు: ఏడీఏలు వెంకట్రాముడు, యల్లప్ప, సత్యానారాయణ, సాంకేతిక వ్యవసాయాధికారులు రాకేశ్‌నాయక్, బాలూనాయక్, వంశీకృష్ణ, సునీత

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఈ-పంట నమోదుకు ఈనెల 20న గడువు ముగుస్తోంది. 15 రోజులు మాత్రమే సమయం ఉంది. ఆలోపు పూర్తి చేయాలని వ్యవసాయ సంయుక్త సంచాలకులు ముదిగల్లు రవి ఆదేశించారు. గురువారం అన్ని జిల్లాల జేడీఏలతో రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లాలోని ఏడీఏలు, ఏవోలతో నిర్వహించిన వీక్షణ సమావేశంలో జేడీఏ మాట్లాడుతూ. . వచ్చే మార్చి నెలాఖరుకు 202-26 ఆర్థిక సంవత్సరం ముగుస్తోంది. అంతలోపు ఎస్‌ఎఫ్‌ఎస్‌ఎం, ఆర్‌ఏడీ, పొలంబడి, పొలం పిలుస్తోంది, రైతు సేవాకేంద్రాల నిర్వహణ, అగ్రిల్యాబ్‌లు ఆర్‌ఎస్‌కేల నిర్వహణ కోసం విడుదలైన బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆదేశించారు.

వీనులవిందుగా సంగీతగాన కచేరి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయిని కీర్తిస్తూ విద్యార్థులు సంగీత గాన కచేరి నిర్వహించారు. గురువారం సాయికుల్వంత్ మందిరంలో సంగీత కళాశాల విద్యార్థులు "సాయి శివ నమస్తూ" పేరుతో సంగీత గాన కచేరి నిర్వహించి, భక్తులను మంత్రముగ్ధులను చేశారు. సాయి, శివ సంగీత గీతాలాపనతో మార్మోగిపోయింది.

అనంత గర్భంలో అరుదైన ఖనిజాలు

రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్‌తో ఊపందుకోనున్న అన్వేషణ

ఈనాడు, అనంతపురం

ఒకప్పుడు రతనాల సీమగా పేరుగాంచిన ప్రాంతం క్రమంగా రాళ్లసీమగా మారిందని చరిత్రకారులు చెబుతుంటారు. రత్నాల కంటే విలువైన ఖనిజ సంపద అనంత గర్భంలో దాగుంది. బంగారం, వజ్రాలు, ఇనుము వంటి ఖనిజ నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్‌లో ఏపీకి స్థానం లభించడంతో ఉమ్మడి జిల్లాలో ఖనిజాన్వేషణ ఊపందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఎన్‌జీఆర్ఐ పరిశోధనలు

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ 2023లో అనంతపురంలోని వివిధ ప్రాంతాల్లో పరిశోధనలు చేసింది. లాంథనం, సిరియం, ప్రాసోడైమియం, నియోడైమియం, స్కాండియం, నియోబియం, జిర్కోనియం తదితర ఖనిజాలను కనుగొన్నారు. వాటిని స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, ఎయిర్‌క్రాఫ్ట్స్, విండ్ టర్బైన్స్‌లో ఉపయోగిస్తారు.

విరివిగా లిథియం..

అరుదుగా లభించే లిథియం నిక్షేపాలను తాడిమర్రి సమీపంలో కనుగొన్నారు. తురకవారిపల్లి, దాడితోట, కడప జిల్లాలోని పార్నపల్లె, లోపటనూతల ప్రాంతాల్లో జరిపిన పరిశోధనల్లో లిథియం బయటపడింది. 18 పీపీఎం నుంచి 322 పీపీఎం(పార్ట్ పర్ మిలియన్) మోతాదులో లిథియం నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. బ్యాటరీలు, మొబైల్ ఫోన్లు, డిజిటల్ కెమెరాలు, విద్యుత్తు వాహనాల తయారీలో లిథియంను ఎక్కువగా వాడుతున్నారు.

కొనసాగుతున్న సర్వే

అనంత జిల్లాలోని కళ్యాణదుర్గం, పెద్దవడుగూరు, రాయదుర్గం, తాడిపత్రి, శ్రీసత్యసాయి జిల్లాలోని తాడిమర్రి, ముదిగుబ్బ, కదిరి ప్రాంతాల్లో ఖనిజాన్వేషణ ఊపందుకుంది. అటమిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లోరేషన్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ హెలికాప్టర్ సర్వేతో పాటు క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేస్తున్నారు.

స్కేటింగే రథం.. విజయ పథం

తాడిపత్రి, న్యూస్‌టుడే: వారిద్దరూ సోదరులు.. కఠోర సాధనకు మారుపేరుగా నిలుస్తున్నారు. స్కేటింగ్‌లో దూసుకుపోతున్నారు. .ప్రపంచ రికార్డులు, జాతీయ, రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధిస్తున్నారు. తాడిపత్రిలోని కృష్ణాపురం 2వ రోడ్డుకు చెందిన జయ వంశీపాల్ రెడ్డి, రాధికల కుమారులు ధర్మపాల్ రెడ్డి, అవినాష్‌రెడ్డిలు. తండ్రి ట్రాన్స్‌పోర్ట్ నిర్వహిస్తూ ఇరువురికి ఇష్టమైన స్కేటింగ్‌లో శిక్షణ ఇప్పించారు.

ఐఏఎస్ అవుతా..

ధర్మపాల్‌రెడ్డి డెహ్రాడూన్, మధురై, విశాఖపట్నం, కాకినాడ, హైదరాబాద్ పలు పట్టణాల్లో నిర్వహించిన జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని 28 వరకు పతకాలు సాధించారు. 52 గంటలపాటు స్కేటింగ్ చేసి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు, ఏసియా, ఎక్స్‌ట్రీమ్, నేషనల్, చిల్డ్రన్, గ్లోబల్, బెస్ట్ ఇండియా వంటి రికార్డులను సొంతం చేసుకున్నారు. విద్యలో రాణించి ఎంబీబీఎస్ పూర్తి చేసిన అనంతరం ఐఏఎస్ సాధించాలనేది ధర్మపాల్‌రెడ్డి లక్ష్యం.

సేవ చేస్తా..

అవినాష్‌రెడ్డి మధురై, డెహ్రాడూన్, హైదరాబాద్, విశాఖపట్నం, కడప, గుంటూరు పలు ప్రాంతాల్లో జాతీయ, రాష్ట్రస్థాయిలో పాల్గొని 12 బంగారు పతకాలు సాధించారు. 7.5 సెంటీమీటర్ల ఎత్తులో 15 మీటర్ల దూరాన్ని కేవలం 9 సెకండ్లలో చేరుకున్నాడు. నిప్పు, కార్లు, కటింగ్ బ్లేడ్లు, గ్లాసు వంటి వాటి కింద సాహసోపేతమైన స్కేటింగ్ చేసి హిందూస్థాన్, వజ్రా, వజ్రానేషనల్, గ్లోబల్ వంటి ప్రపంచస్థాయి రికార్డులను సొంతం చేసుకున్నాడు. ఎంబీబీఎస్ పూర్తి చేసి ప్రజా సేవ చేయాలన్నదే అవినాష్‌రెడ్డి లక్ష్యం..

'స్త్రీశక్తి' రద్దీకి అనుగుణంగా కొత్తగా ఈ-బస్సులు

ఆర్ఎం కార్యాలయం నిర్మాణానికి పూజ చేస్తున్న ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూలనాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: స్త్రీ శక్తి ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుగుణంగా ఈ-బస్సులు జూన్, జులై నెలలో రాబోతున్నాయని ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూలనాగరాజు పేర్కొన్నారు. గురువారం అనంతపురంలో 30 ఏళ్ల తర్వాత జిల్లా ప్రజారవాణా అధికారి కార్యాలయం నూతన భవన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో 750 కొత్త బస్సులు వస్తున్నాయని కడప జోన్ పరిధి అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలకు 250 బస్సులు కొత్తవి వస్తున్నాయన్నారు. ఇందులో ఎక్కువగా తిరుపతికి కేటాయిస్తారన్నారు. ప్రయాణ ప్రాంగణాల్లో సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో జోన్ పరిధిలో రూ.20 కోట్ల నిధులతో పలు నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు చేపట్టనున్నామన్నారు. వైకాపా ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చొరవతో 600 మందికి ఎంప్లాయిస్ మెడికల్ అన్‌ఫిట్ విషయంలో న్యాయం చేయడంతో 2వేల కుటుంబాలకు ప్రయోజనం చేకూరే చర్యలు చేపట్టిందన్నారు.

ERA INTERNATIONAL SCHOOL
Bellary Road, Rachanapalli (V), Anantapur-515004,
Andhra Pradesh, India
Email: eraiscareer@gmail.com
WALK-IN-INTERVIEW
EXECUTIVE OFFICERS/PROS
A leading institution providing excellent education since a decade is looking for dynamic and result -oriented Marketing Executive Officers/Public Relations Officers (PROs) to join our school admissions & outreach team
Location : ANANTAPUR
District Salary: 15 K to 30K + Incentives+ Food
Responsibilities:
Lead Local Promotional Campaign
Coordinate School Visits & Parent Interactions
Manage Apartment & Community Engagement Drives
Interested candidates may WALK-IN along with all Original Certificates at ERA INTERNATIONAL SCHOOL Bellary Road, Rachanapalli (V), Anantapur-515004. on 08-02-2026 (Sunday)
Interested Candidates may call or Whatsapp 70953 99991

పురిటి బిడ్డలకు ఆధునిక వైద్యం

సర్వజన వైద్యశాల ఎస్ఎన్‌సీయూలో 50 పడకల సామర్థ్యం

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: పుట్టిన పిల్లలకు ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే తల్లిదండ్రులు పడే ఆందోళన అంతా ఇంతా కాదు. పుట్టిన నెలలోపు పిల్లల్లో సమస్య తలెత్తితే ఆధునిక వైద్యం ఎక్కడ అందుబాటులో ఉందో తెలియక ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్లి రూ.వేల నుంచి రూ.లక్షల వరకూ ఖర్చు చేసుకుంటున్నారు. ఇందుకోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి. ఇలాంటి చికిత్స అందించేందుకు అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్పెషల్ న్యూ బార్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సీయూ) ప్రత్యేక విభాగం ఉంది. ఇక్కడ ఆధునిక వైద్యచికిత్స ఉచితంగా అందించి చిన్నారులకు వైద్యులు ఊపిరి పోస్తున్నారు. పేదవర్గాల వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతోంది.



ఎస్ఎన్‌సీయూలో వార్మర్స్‌పై చికిత్సలు పొందుతున్న చిన్నారులు

50 పడకలతో: పుట్టిన నెలలోపు చిన్నారులకు ఆరోగ్య సమస్యలున్నా ఆధునిక యంత్రాల ద్వారా చికిత్స అందిస్తున్నారు. 50 వార్మర్స్ ఉన్న పడకలు, ఐదు వెంటిలేటర్, హైఫ్రీక్వెన్సీ నేజల్ క్యానులా, బబుల్ సీయాపాప్ మిషిన్లు ఉన్నాయి. గత ఏడాది 2453 మంది చిన్నారులకు చికిత్స అందించారు.

ప్రత్యేక యంత్రం: ఎస్ఎన్‌సీయూలో రూ.10 లక్షలు విలువ చేసే న్యూయోథర్మ్ కూలింగ్ మిషిన్ ఉంది. పుట్టిన తరువాత ఏడవని పిల్లలను ఆరు గంటలలోపు మిషిన్ ద్వారా చికిత్సలు అందిస్తే కోలుకుంటారు.

ఏఏ చికిత్సలు అందుబాటులో..

నెలలోపు ఉన్న చిన్నారులందరికీ ఎస్ఎన్‌సీయూలో వైద్యచికిత్సలు అందిస్తారు. బరువు తక్కువ పిల్లలు, పురిటి బిడ్డలు, పుట్టిన తరువాత ఏడవని పిల్లలు, జాండీస్, ఆయాసం, రక్తం ఇన్‌ఫెక్షన్ వంటి సమస్యలున్న వారికి చికిత్సలు అందిస్తున్నారు.

- ఈ విభాగం 24 గంటలు పని చేస్తుంది. ఆరుగురు వైద్యులు ఉండగా 26 మంది నర్సులు పనిచేస్తున్నారు. హెచ్‌వోడీ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ దీన్‌కుమార్, వైద్యులు దినకర్, శ్రీధర్, హరిణి, నవీణ్, హారతి చిన్నారులను రొటేషన్ పద్ధతిలో పర్యవేక్షిస్తున్నారు.
- చిన్నారులు కోలుకున్న తరువాత వారికి ఇచ్చే మందులు ఉచితం. ఇవే సేవలు ప్రైవేట్ వైద్యశాలలో పొందాలంటే రోజులను బట్టి చిన్నారులు కోలుకునే వరకూ రూ.30 వేల నుంచి రూ.2 లక్షల వరకూ అవుతోంది.

కేసులు వేలల్లో.. జరిమానా రూ.కోట్లలో!

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతుండటం అధికారులకు తలనొప్పిగా మారింది. నిబంధనల ప్రకారం సర్వీసు తీసుకోకుండా అడ్డదారుల్లో కరెంటు వాడుకుంటున్నారు. చౌర్యాన్ని నివారించేందుకు విద్యుత్తు, విజిలెన్స్ అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేసి చౌర్యానికి పాల్పడుతున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయటంతో పాటు జరిమానా విధిస్తున్నారు.

- ఒకే వ్యక్తి రెండు సార్లు చౌర్యానికి పాల్పడినట్లు గుర్తిస్తే సదరు యజమానిపై కేసు నమోదు చేసి జైలుకు పంపేలా నిబంధనలు ఉన్నాయి. తీగలకు నేరుగా వైర్లు తగిలించుకుని వాడుకోవటం, గృహసర్వీసులు తీసుకుని వాణిజ్యానికి వాడటం, మీటర్ ఉన్నప్పటికీ వైర్లు బైపాస్ చేసి రీడింగ్ తిరగకుండా చేయటం, వ్యవసాయ సర్వీసును వాణిజ్యానికి వాడుకోవటం, ఇలాంటి తదితర మార్గాల ద్వారా విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్నారు.

అనంతపురం జిల్లాలో గత ఏడాది కేసుల వివరాలిలా..

అంశం	కేసులు	జరిమానా
మీటర్ తిరగకుండా..	2898	రూ.1.74 కోట్లు
కొక్కీలు తగిలించటం	2854	రూ.80 లక్షలు
మాల్‌ప్రాక్టీస్	580	రూ.46 లక్షలు
అదనపులోడు	3484	రూ.1.62 కోట్లు
బ్యాక్‌బిల్లింగ్	164	రూ.1.19 కోట్లు
మొత్తం కేసులు	9980	రూ.5.83 కోట్లు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

పూర్తి వివరములకు: 8008709784

చూపు లేకున్నా.. పతకాలు

ఈనాడు 'లక్ష్య' సహకారంతో అత్యున్నత స్థాయికి

పుట్టుకతోనే అంధులైన వీరంతా హైదరాబాద్ శంషాబాద్‌లోని నేత్ర విద్యాలయంలో చదువుతున్నారు. రోజువారీ కార్యక్రమాలు చేసుకోవడమే కష్టమైనా అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదిగారు. వారి సంకల్ప బలానికి.. 'ఈనాడు' సీఎస్ఆర్ కార్యక్రమం 'లక్ష్య' చేయూత అందించింది. స్ఫూర్తిదాయకమైన వారి ప్రయాణం ఎలా సాగిందో తెలుసుకుందామా!

మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గోవు శిరీష.. తల్లిదండ్రులు యాదమ్మ, వెంకయ్య వ్యవసాయ కూలీలు. ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. 2024లో 100, 200 మీటర్ల పరుగులో శిక్షణ తీసుకుంది. 2024లో తెలంగాణలో జరిగిన ఆసియా పారా ఒలింపిక్స్‌లో 100 మీటర్ల పరుగులో స్వర్ణం దక్కించుకుంది. 2025లో చెన్నైలో జాతీయస్థాయి 100 మీటర్ల పరుగులో కాంస్య పతకం గెలిచింది. మధ్యప్రదేశ్‌లో జాతీయస్థాయి 100 మీటర్ల పరుగులో స్వర్ణం, 200 మీటర్ల విభాగంలో రజత పతకాలు నెగ్గింది. జనవరిలో హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆమె 100, 200 మీటర్ల పరుగు పోటీల్లో పసిడి పతకాలు సాధించింది. ఇప్పటి దాకా వివిధ స్థాయిల్లో శిరీష 16 పతకాలు దక్కించుకుంది.

కర్నూల్ జిల్లాకు చెందిన జి. ప్రతిభ పేద కుటుంబం. తల్లి వరలక్ష్మి, తండ్రి జయరాములు కూలీలు. ప్రతిభ ప్రస్తుతం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. 2024లో ఆమె డిస్కస్ త్రో ఆటలో సాధన ఆరంభించింది. ఇప్పటి వరకు రెండు రాష్ట్రస్థాయి పోటీలు, మూడు జాతీయ స్థాయి పోటీలు, ఒక అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని 11 పతకాలను సాధించింది. అంతర్జాతీయ పోటీల్లో మరిన్ని పతకాలు సాధించడమే తన లక్ష్యమంది.

నాగవెంకట ప్రవీణ్ సాయికుమార్‌ది కృష్ణాజిల్లా పామర్రు నిమ్మకూరు. తండ్రి రామకోటేశ్వరరావు వ్యవసాయం చేస్తుంటారు. అమ్మ శ్రీలక్ష్మి గృహిణి. 2024 నుంచి ప్రవీణ్ డిస్కస్‌త్రో పోటీల్లో పాల్గొంటున్నాడు. 4 రాష్ట్రస్థాయి, ఒక జాతీయ స్థాయి పోటీల్లో 14 పతకాలు సాధించాడు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించడమే లక్ష్యమన్నాడు.

అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన షేక్ అల్లావలి డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నాడు. నాన్న జాఫర్‌వలి, అమ్మ సుదాంబి కూలీలు. 2023 నుంచి ఇతను 100 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందేల్లో పోటీ పడుతున్నాడు. నాలుగు రాష్ట్రస్థాయి, రెండు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న అతను.. అయిదు పతకాలు సాధించాడు. మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను బాగా చూసుకోవడమే తన లక్ష్యమట.

ఇంటర్ చదువుతున్న నక్కా కల్యాణిది కర్నూలు జిల్లా బొమ్మిరెడ్డిపల్లె. నాన్న రామకృష్ణ, అమ్మ రామేశ్వరి కూలీలు. 2024 నుంచి 400 మీటర్ల పరుగు పోటీల్లో బరిలోకి దిగి 4 రాష్ట్రస్థాయి పోటీలు, ఒక జాతీయ స్థాయి పోటీలో పాల్గొంది. ఇప్పటివరకు 6 పతకాలు సాధించింది. జాతీయ స్థాయి పతకం సాధించడమే లక్ష్యమంది.

వి.అక్షయ్ అనురాధది హైదరాబాద్. తండ్రి రమేష్ సెక్యూరిటీ గార్డు. తల్లి దేవి. 2019లో అథ్లెటిక్స్‌లో సాధన ఆరంభించి 2020లో కాకినాడలో షాట్‌పుట్ పోటీల్లో స్వర్ణం, 2022లో గుజరాత్‌లో షాట్‌పుట్‌లో స్వర్ణం, 100 మీటర్ల పరుగులో కాంస్యం నెగ్గింది. 2024లో అనంతపురంలో జాతీయ పోటీల్లో షాట్‌పుట్‌లో స్వర్ణం, డిస్కస్‌త్రోలో రజతం. 2025లో విశాఖపట్నం, మంగళగిరిలో రాష్ట్ర పోటీల్లో షాట్‌పుట్, జావెలిన్‌త్రో, డిస్కస్‌త్రోలో పసిడి పతకాలు సాధించింది. ఇప్పటివరకు 20కిపైగా పతకాలను పొందింది.

శ్రీకాకుళం జిల్లా దేవుపురానికి చెందిన అంబటి స్వరాజ్ నాన్న శ్యామలరావు డ్రైవర్. అమ్మ జ్యోతి ప్రైవేట్ పాఠశాలలో టీచర్. స్వరాజ్ 2023లో బెంగళూరులో లాంగ్‌జంప్ పోటీల్లో పసిడి పతకం కైవసం చేసుకున్నాడు. 2024లో చెన్నైలో జాతీయ పారా గేమ్స్‌లో రెండో స్థానంలో, జేపీలో ఒలింపిక్ పోటీల్లో 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్‌లో రజత పతకాలు సాధించాడు. 2025లో మధ్యప్రదేశ్‌లో 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్‌లో స్వర్ణాలు గెలిచాడు. జిబిఎల్ ఏపీలో రాష్ట్ర స్థాయి లాంగ్‌జంప్, 100 మీటర్ల పరుగులో పసిడి పతకాలు సాధించాడు. 2028లో పారాలింపిక్స్‌లో స్వర్ణం గెలవడమే లక్ష్యమన్నాడు.

ఈనాడు డిజిటల్, హైదరాబాద్

జిల్లా అభివృద్ధికి సఖ్యతతో పని చేద్దాం

కలెక్టర్ ఆనంద్‌ను సత్కరిస్తున్న ఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవ్, రవికుమార్, నాయకులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లా పురోభివృద్ధికి యావత్తు అధికార యంత్రాంగం సఖ్యత, సమన్వయంతో పని చేసి అనంతను అగ్రగామిగా నిలుపుదామని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జక్కుల మాధవ్, కార్యదర్శి రవికుమార్, కోశాధికారి ప్రవీణ్ సారథ్యంలో కలెక్టర్‌ను కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఎన్జీవో సంఘం ఆంగ్ల సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. 'మనమంతా ప్రజా సంక్షేమే లక్ష్యంగా పని చేయాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామవార్డు సచివాలయాల ఏఎన్ఎంలకు ఆరోగ్యేతర పనులు అప్పగించొద్దని కలెక్టర్‌కు విన్నవించారు. ఏపీ ఎన్జీఓ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్‌బాబు, దస్తగిరి, జమీలాబేగం, లక్ష్మీనారాయణ, అనంతయ్య, లింగమేశ్, సంయుక్త కార్యదర్శులు రిషికేష్, లక్ష్మీనరసయ్య, నగర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, జిల్లా నాయకులు మధుబాబు, శ్రీనివాసులు, సుదర్శన్‌శర్మ, రాజేంద్రప్రసాద్, శింగనమల అధ్యక్షుడు అక్కులప్ప పాల్గొన్నారు. ఆఖరుగా కలెక్టర్‌ను సత్కరించారు.

6న అనంతపురంలో మహా కుంభాభిషేకం

అనంత సాంస్కృతికం, శ్రీనివాస్‌నగర్, న్యూస్‌టుడే: నగరంలోని హౌసింగ్‌బోర్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 6 నుంచి 8 వరకు మూడు రోజుల పాటు 'మహా కుంభాభిషేకం' ఉత్సవాలు జరుగనున్నట్లు గురువారం ఆలయ కమిటీ తెలిపింది. **మొదటి రోజు(6న):** శుక్రవారం కలశస్థాపన, పలురకాల హోమాలు, పూజలు జరుగుతాయి. **రెండో రోజు(7న):** శనివారం హోమాలు, విశ్వకర్మ మహాస్వామి అనుగ్రహాభాషణం, పూజలు జరుగుతాయి. **మూడో రోజు(8న):** ఆదివారం 10.30కు వీరాపవిత చేతుల మీదుగా మహా కుంభాభిషేకం అనంతరం భక్తుల స్వహస్తాలతో కలశాభిషేకం, పూర్ణఫలం, కలశ పూజలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. మహా కుంభాభిషేకం కార్యక్రమానికి రావాలని ఆలయ కమిటీ ప్రతినిధులు జేసీ విష్ణు చరణ్‌కు ఆహ్వానం పలికారు. కమిటీ ప్రతినిధులు జేసీని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

13, 14, 15న సేవాఘడ్‌లో ఉత్సవాలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: గుత్తి మండలం సేవాఘడ్‌లో సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 287వ జయంతి మహోత్సవాలు జరుగనున్నాయి. ఇందుకు సంబంధించి గురువారం సేవాలాల్ మహరాజ్ ట్రస్టు సారథ్యంలో ప్రచార పత్రాలను కలెక్టర్ ఆనంద్ ఆవిష్కరించారు. ఆ తర్వాత ఉత్సవాలకు రావాలని కలెక్టర్‌తోపాటు జేసీ విష్ణుచరణ్, డీఆర్ఓ మలోలలను ఆహ్వానించారు. ఈ ఉత్సవాలకు ప్రతి ఏటా ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయాన్ని సత్వరమే మంజూరు చేయాలని కలెక్టర్‌ను ట్రస్టు ప్రతినిధులు కోరారు. ఆ ట్రస్టు నాయకులు అశ్వర్థ నాయక్, చక్రినాయక్, బాలాజీ నాయక్, బాలానాయక్, రంగులనాయక్, ఠాగూర్‌నాయక్, తిప్పేనాయక్, శ్రీరామ్‌నాయక్ పాల్గొన్నారు.

సేవాలాల్ మహరాజ్ ఉత్సవాల ప్రచార పత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆనంద్, కమిటీ ప్రతినిధులు

భద్రత ఏర్పాట్లపై వినతి

అజాద్‌నగర్: ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఎస్పీ జగదీశ్.. గిరిజన సంఘం నాయకులతో కలిసి గురువారం విడుదల చేశారు. గిరిజన నాయకులు జయరాం నాయక్, వెంకట రమణ నాయక్, మల్లికార్జున నాయక్‌లు మాట్లాడుతూ.. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉందని.. అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, భద్రత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఏపీజేఏసీ-అమరావతి రాష్ట్ర సహాధ్యక్షుడిగా శివానందరెడ్డి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఏపీజేఏసీ-అమరావతి రాష్ట్ర సహాధ్యక్షుడిగా జి.శివానందరెడ్డి ఎంపికయ్యారు. ఆ సంఘం 4వ రాష్ట్ర మహాసభలు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం జరిగాయి. 2026-29 కాలానికి రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతకు చెందిన గాండ్లపర్తి శివానందరెడ్డి రాష్ట్ర కో-ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన రాష్ట్ర భాషోపాధ్యాయసంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం ఉన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దామోదరరావు, సహాయాధ్యక్షుడు ఫణిపేర్రాజులకు కృతజ్ఞతలు తెలిపారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

4126 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ

రాయదుర్గం పట్టణం, గ్రామీణం, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నియోజకవర్గంలోని 4126 మందికి గురువారం ఇళ్ల స్థలాలు, పట్టాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రూ. 53.46 కోట్ల విలువ చేసే భూమిని పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. బాలికల విద్యను ప్రోత్సహిస్తూ అయిదేళ్లుగా ఆగిన ఆశ్రమ పాఠశాలల నిర్మాణాలను త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు.

అనంత ద్రోహి జగన్..

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు ద్రోహం చేసిన మాజీ సీఎం జగన్ అనంతకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. అయిదేళ్లు తుంగభద్ర ఎగువ కాలువను పట్టించుకోని జగన్‌కు ప్రజలే సరైన రీతిలో జవాబు చెప్పారని అన్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు తీసుకోకుండా నిధులు కాజేసేందుకే జగన్ కుట్రలు పన్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాయలసీమ ద్రోహులుగా మిగిలిన వైకాపా నాయకులు నేడు పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుల పరిశీలనకు వెళ్లడం సిగ్గుచేటని తెలిపారు. ఆర్డీవో వసంతబాబు, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి, తహసీల్దార్లు నాగరాజు, బ్రహ్మయ్య, రజాక్‌వలి, శ్రీనివాసులు, మునివేలు, తెదేపా పట్టణ అధ్యక్షులు బండి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మహిళకు పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే కాలవ, అధికారులు

అన్ని సొసైటీలు ఎరువుల వ్యాపారం ప్రారంభించాలి

అనంత గ్రామీణం (తపోవనం), న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలన్నీ ఎరువుల వ్యాపారం ప్రారంభించి రైతులకు మరింత చేరువ కావాలని ఏడీసీసీ బ్యాంకు అధ్యక్షుడు ఎం. కేశవరెడ్డి పిలుపునిచ్చారు. నష్టాల్లో ఉన్న సంఘాలు లాభాల దిశగా పయనించాలంటే పరపతేతర వ్యాపారాలు చేపట్టాలని ఆయన సూచించారు. గురువారం బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఇఫ్కో ఆధ్వర్యంలో నానో ఎరువుల వినియోగం, సొసైటీలకు వ్యాపార అవకాశాలపై సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని సొసైటీల సీఈఓలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. "నానో ఎరువుల వాడకం వల్ల నిర్జీవంగా తయారైన భూముల్లో సిరులు పండించవచ్చు. నానో ఎరువుల అమ్మకాలను ఇకపై సహకార సంఘాల్లో చేపట్టి లాభాలను గడించాలన్నారు. వ్యాపారానికి అవసరమైన రుణాలు కూడా బ్యాంకు ద్వారా మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు హామీ ఇచ్చారు. అలాగే ఎరువుల వ్యాపారానికి సంబంధించి వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్సులు కూడా ఇప్పిస్తామన్నారు. జిల్లా సహకారశాఖ అధికారి అరుణకుమారి మాట్లాడుతూ.. రసాయన ఎరువులు వాడకంతో భూములు కాలుష్యంగా తయారయ్యాయని తెలిపారు. నానో ఎరువుల వాడకాన్ని ప్రోత్సహిస్తే రైతులకు లాభాలున్నాయని వెల్లడించారు. జిల్లా వ్యవసాయశాఖ జేడీ రవి, నాబార్డు డీడీఎం కె. అనురాధ, బ్యాంకు సీఈఓ సురేఖరాణి, డీజీఎం రాంప్రసాద్, ఇఫ్కో రాష్ట్ర మార్కెటింగ్ మేనేజరు బి. రాజు, క్షేత్రస్థాయి అధికారి మణికల్యాణ్, సొసైటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

లక్ష్యం.. వందశాతం పన్నుల వసూలు

మాట్లాడుతున్న పంచాయతీరాజ్ అదనపు కమిషనర్ ఎం.సుధాకర్‌రావు, అధికారులు

15లోపు గడువు..

అనంత గ్రామీణం (తపోవనం), న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో అన్ని రకాల పన్నులు ఈ నెల 15లోగా వసూలు చేయాల్సిందేనని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి అదనపు కమిషనర్ ఎం. సుధాకర్‌రావు ఆదేశించారు. గ్రామ కార్యదర్శులు ఒకటికి రెండుసార్లు ఇంటింటా తిరిగి బాధ్యతగా పన్నులు వసూలు చేయాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీకి ముఖ్య కార్యనిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తున్న కార్యదర్శులంతా పంచాయతీల ఆదాయ వనరులు పెంచాలని పిలుపునిచ్చారు. గురువారం జేఎన్‌టీయూలో వసూళ్ల అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జడ్పీ ఉప సీఈఓ జి. వెంకట సుబ్బయ్య, ఇన్‌ఛార్జి డీపీఓ విజయ కుమార్‌రెడ్డి, డీడీఓలు నాగశివలీల, నాగేశ్వరరావు, విజయలక్ష్మి, ఎంపీడీఓలు, ఉప ఎంపీడీఓలు, గ్రామ కార్యదర్శులు సమీక్షలో పాల్గొన్నారు. డిమాండ్, వసూలైన శాతాలను పరిశీలించి తగిన సలహాలు అందజేశారు.

కొత్త విధానం..

- వసూలుకు డిజిటల్ విధానాన్ని అమలు
- బకాయిదారులకు డిమాండ్ నోటీసు చరవాణులకు పంపడం, డిజిటల్ పద్ధతిలో చెల్లింపునకు వీలు
- నోటీసు అందని వారికి నేరుగా ఇంటికి వెళ్లి అందించడం
- మొండిగా ప్రవర్తిస్తూ ఇతరులను చెడగొట్టే వారి ఆస్తులను సైతం జప్తునకు పోలీసుల సహకారం తీసుకోవడం

ఇబ్బందులు తొలగేలా..

అన్ని రకాల పన్నులు సక్రమంగా వసూలు చేస్తే తాగునీరు సరఫరా, విద్యుత్తు బిల్లుల చెల్లింపులు, పారిశుద్ధ్య పనులు, వీధి దీపాల నిర్వహణకు ఇబ్బందులు రాకుండా చూడటం..
- ప్రతి పంచాయతీ కార్యాలయంలో పంచాయతీరాజ్ చట్టాలు రూపొందించిన పుస్తకాలను అందుబాటులో ఉంచుకోవడం.

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| © 7382114647.

JOBS

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులు పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ నర్సులు కావలెను. జీ.20k. © 81216 31212, 89775 45749

స్కూలు మరియు కాలేజీ నందు పనిచేయటానికి టెలికాలర్స్ కావలెను. సెల్: 8019989913

మా ఆఫీస్‌లో వర్క్ చేయుటకు రిసెప్షన్ ఆఫీస్ అడ్మిన్ ఫీల్డ్ ఇంజనీర్ కావలెను. Q: 10th, B.Tech. Contact: 8500242049.

అనంతపురం పట్టణంలో ప్రముఖ కంపెనీ నందు టెలికాలర్స్‌గా పనిచేయుటకు యువతులు కావలెను. జీతం: 9000 - 11000 + Incentive సెల్: 9052160413.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS
5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రైల్వే పాఠశాల ప్రతిష్ఠ పెంచుదాం : డీఆర్ఎం

గుంతకల్లు, న్యూస్‌టుడే : రైల్వే ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలకు ఉన్న పేరుప్రతిష్ఠలు ఇదేవిధంగా ఉండేటట్లు చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులపై ఉందని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం సుధాకర్ అన్నారు. పాఠశాల వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడారు. ఏటా జోన్‌లో పాఠశాల ఉత్తమ అవార్డును అందుకుంటున్నందుకు తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. పాఠశాలలోని విద్యార్థులు పరీక్షల్లోనే కాకుండా వివిధ అంశాల్లో చాలా ప్రతిభ చూపుతున్నారన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన, విద్యార్థుల రంగవల్లుల పోటీలు, గోరింటాకు ప్రదర్శనలను పరిశీలించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి, మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. మహిళా సంక్షేమసంస్థ అధ్యక్షురాలు మమతా గుప్తా, కో-ఆర్డినేషన్ శ్రీనివాస్, సీనియర్ డీఓఎం శ్రావణ్‌కుమార్, డీపీఓ ప్రసాద్, ప్రధానాచార్యుడు మధుసూదన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నమూనాలను పరిశీలిస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు మమతా గుప్తా

అండర్-14 ఆంధ్ర క్రికెట్ జట్టుకు రోహిత్ ఎంపిక

కె.రోహిత్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: అంతర్ రాష్ట్ర అండర్-14 క్రికెట్ పోటీల్లో పాల్గొనే ఆంధ్ర-బి జట్టుకు కె. రోహిత్ ఎంపికయ్యాడు. హిందూపురం పట్టణానికి చెందిన ఈ బాలుడు ఇంటర్ జోన్ పోటీల్లో అసాధారణ ప్రతిభ చూపడంతో రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. ఎడమ చేతి వాటం బౌలరుగా అద్వితీయ ప్రతిభ చూపించడంతో ఈనెల 13 నుంచి 23 వరకు చెన్నైలో జరగనున్న అంతర్ రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాడు. సౌత్‌జోన్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఈ బాలుడు ఇంటర్ జోన్ పోటీల్లో పరిమళించాడు. రాష్ట్ర ప్రాబబుల్స్ జట్టుకు ఎంపికయిన తర్వాత సాధన పోటీల్లో 13 వికెట్లు పడగొట్టడంతో ఆంధ్ర-బి జట్టుకు ఎంపిక చేశారు. హిందూపురం ఎంజీఎం పాఠశాల మైదానంలో సాధన చేస్తున్న ఈ బాలుడికి సాల్మాన్ శిక్షణ ఇస్తున్నారు. ఈ బాలుడి ఎంపిక పట్ల జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్, కార్యదర్శి ఎ. యుగంధర్‌రెడ్డి, ఇతర సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఆంధ్ర-బి క్రికెట్ జట్టు శిక్షకుడిగా నియామకం

మహమ్మద్ షోయబ్

చెన్నైలో జరగనున్న అంతర్ రాష్ట్ర అండర్-14 క్రికెట్ పోటీల్లో పాల్గొనే ఆంధ్ర-బి జట్టుకు జిల్లాకు చెందిన మహమ్మద్ షోయబ్‌ను ఫీల్డింగ్ శిక్షకుడిగా నియమించారు. గుంతకల్లు రైల్వే సబ్ సెంటర్‌లో ఏసీఏ శిక్షకుడిగా పనిచేస్తున్నారు. ఎంతోమంది క్రికెటర్లను తీర్చిదిద్దిన ఆయనను ఫీల్డింగ్ శిక్షకుడిగా నియమించారు. గతంలో ఆయన అండర్-16, 19 విభాగాల రాష్ట్ర క్రికెట్ జట్లకు ప్రాతినిధ్యం వహించారు.

'కల్తీనెయ్యి బయటపడటంతో వైకాపాలో వణుకు'

మాట్లాడుతున్న మంత్రి సవిత

పెనుకొండ, న్యూస్‌టుడే: మహాప్రసాదం తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి కలిసిందనే విషయం బట్టబయలవ్వడంతో వైకాపాలో వణుకు మొదలైందని, ఇందులోంచి బయట పడేందుకే బూతులు తిడుతూ డైవర్షన్ రాజకీయాలకు జగన్ తెరతీశారని మంత్రి సవిత విమర్శించారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కాకిలాగా ఊరూరా తిరుగుతూ కాపులను మభ్యపెట్టి ఓట్లు దండుకుని నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు మీద తప్పులు చేసి కేసుల్లో ఇరుక్కున్నపుడు కులాల కార్డులు ఉపయోగిస్తూ చేస్తున్న చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైకాపా శ్రేణులను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీనెయ్యి కేసులో చట్టం తనపని తాను చేసుకుపోతుందని, సుప్రీంకోర్టు పరిధిలోని వ్యవహారంలో తాము జోక్యం చేసుకోలేదన్నారు. రాయలసీమ సస్యశ్యామలం చేయాలని అన్న ఎన్టీఆర్ సంకల్పిస్తే ఆయన ఆశయ సాధన కోసం సీఎం చంద్రబాబు నడుం బిగించారన్నారు. 2014-19 మధ్య సీమలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ. 12వేల కోట్లు వెచ్చించారని గుర్తుచేశారు. ప్రస్తుతం 19నెలల కాలంలోనే రూ. 8వేల కోట్లు వెచ్చించామన్నారు. శ్రీకృష్ణదేవరాయలు తవ్వించిన చెరువుల్లో నీళ్లు నింపిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్ రాయలసీమకు చేసిందేమీ లేదన్నారు. ఒక్క జలాశయంగాని, ఓ కాలువగాని నిర్మించలేదని, జగన్ రాయలసీమ ద్రోహి అని మండిపడ్డారు. ఈ విషయంపై జగన్, వైకాపా శ్రేణులను ప్రజలు నిలదీయాలని మంత్రి పిలుపునిచ్చారు.

నగరంలో రూ.10లక్షల విలువైన గుట్కా స్వాధీనం

అనంతపురం (అరవిందనగర్) న్యూస్‌టుడే : అనంతపురానికి ఓ ప్రైవేట్ వాహనంలో తరలిస్తున్న గుట్కా బండిళ్లను వాణిజ్య పన్నుల శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గుంతకల్లు సర్కిల్ డీసీటీఓ సంజీవరెడ్డి తెలిపిన మేరకు.. అనంతపురం నగరం, గుత్తి రోడ్డులో వాహన తనిఖీలు చేస్తుండగా హైదరాబాద్ నుంచి అనంతపురానికి వస్తున్న వాహనంలో ఒకరు బిల్లులు లేకుండా 7 సంచుల్లో గుట్కా పొట్లాలను రవాణా చేస్తున్నాడు. దాంతో వాటిని స్వాధీనం చేసుకున్నాం. వాటి ఖరీదు దాదాపు రూ. 10 లక్షలు ఉంటుందని అంచనా వేశాం. గుట్కా పొట్లాలను లెక్కించి, వాటి విలువ ఆధారంగా జీఎస్టీ పన్ను ఎగవేతకు సంబంధించి అపరాధరుసుము వసూలు చేస్తామన్నారు.

ఆటో నుంచి పడి మహిళ మృతి

కొడిగెనహళ్లి (పరిగి), న్యూస్‌టుడే: పరిగి చెరువు కట్ట కింద గురువారం ఉదయం ఆటలో ప్రయాణిస్తున్న మహిళ నిద్రమత్తులో కింద పడి మృత్యువాత పడిన ఘటన చోటుచేసుకుంది. గుడిబండ మండలం మదిగుబ్బకు చెందిన లక్ష్మదేవి(55) చింతపండును విక్రయించేందుకు ఆటోను బాడుగకు మాట్లాడుకొని హిందూపురం వ్యవసాయ మార్కెట్‌కు తీసుకెళ్తోంది. ఆ మహిళ డ్రైవర్ పక్కనే కూర్చొని ప్రయాణిస్తోంది. మార్గమధ్యలో సప్తమాతృకాదేవి ఆలయ సమీపంలో మలుపు వద్ద నిద్ర మత్తులో ఉన్న ఆమె ఉదయం 6 గంటల ప్రాంతంలో ఆటోలో నుంచి కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తల్లి అకాల మరణంతో కుమారుడు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. కుమారుడు అనిల్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంగడుయాదవ్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు.

నేటి నుంచి పోలీస్ స్పోర్ట్స్ ప్రారంభం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా పోలీస్ స్పోర్ట్స్ నేటి (శుక్రవారం) నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న క్రీడా పోటీల్లో పాల్గొనే జట్లకు అవసరమైన రంగుల టీషర్టులు, లోయర్లు, క్యాప్‌లు సిద్ధం చేశారు. క్రీడా దుస్తులను ఎస్పీ జగదీశ్ చేతుల మీదుగా గురువారం రాత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. సబ్‌డివిజన్ వారిగా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు డ్రెస్‌కోడ్‌తో దుస్తులు తయారు చేయించారు. వాటిని సంబంధిత సబ్‌డివిజన్ల టీం కెప్టెన్లకు ఎస్పీ అందించారు. పోలీస్ సిబ్బంది క్రీడల్లో చురుగ్గా పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, పలువురు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

జట్లకు సంబంధించిన టీషర్టులను ప్రదర్శిస్తున్న ఎస్పీ జగదీశ్

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: పులగుట్టపల్లి గ్రామంలో కౌలు రైతు శ్రీనివాసులు (50) బుధవారం రాత్రి పొలంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయా వివరాలను గ్రామీణం ఏఎస్సై వేణు వెల్లడించారు. 5 ఏళ్ల నుంచి 5.75 ఎకరాలను కౌలు తీసుకుని వ్యవసాయం సాగు చేస్తున్నాడు. 3 ఏళ్ల కిందట మిరప పంటను సాగు చేసి నష్టం వచ్చింది. ఈఏడాది కిందట కంది పంట సాగు చేయగా, దిగుబడి తక్కువ వచ్చింది. పంటల కోసం రూ. 10 లక్షల వరకు అప్పులు చేశాడని, అవి తీర్చే మార్గం లేకపోవడంతో గ్రామ పొలాల్లో చింత చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఏఎస్సై తెలిపారు. భార్య నాగవేణి ఫిర్యాదుతో గురువారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

చిన్నారి మృతిపై విచారణ

యల్లనూరు, న్యూస్‌టుడే : యల్లనూరు మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో చిన్నారి మృతికి సంబంధించి జిల్లా వైద్యాధికారులు గురువారం విచారణ చేశారు. మండల వైద్యాధికారి లోకేశ్ కుమార్, ఆశాకార్యకర్తలు సునీత, పి. ఎస్తేరాణి, డి. లక్ష్మీరాజ్యంలను విచారించారు. చిన్నారి ఇంటికి వెళ్లి మృతికి గల కారణాలను కుటుంబానికి తెలియజేశారు. వ్యాధి నిరోధక టీకాల జిల్లా అధికారి డీఐ. నాగఫణి భూషణ్, డీపీఎంఓ సి. శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న జిల్లా వైద్యాధికారులు

రెట్టింపు రిటర్న్‌లు, బహుమతుల పేరుతో మోసం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: 'మీరు కట్టే సొమ్ముకు రెట్టింపు ఇస్తామని.. ఖరీదైన కారు అందిస్తామని నమ్మించి మోసం చేసిన ఘటనపై నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణానికి చెందిన శిరీష.. అదే జిల్లాలోని చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురానికి చెందిన బొగ్గు శ్రీరాములు, పుష్పలతో పరిచయం ఉంది. ఈ దంపతులు శిరీషను మోసం చేయాలని ఆశజూపారు. 'తమకు 'కల్పవృక్ష ఛారిటబుల్ ట్రస్ట్' ఉందని, అందులో పెట్టుబడి పెడితే రెట్టింపు సొమ్ము రిటర్న్ చేస్తామని, అలాగే కారు ఇస్తామని బాధితురాలు శిరీషకు తెలిపారు. వారిని నమ్మిన బాధితురాలు తొలుత రూ. 5 లక్షలు నిందితుడి ఖాతాకు బదిలీ చేసింది. నిందితులు రూ. 9 లక్షలు రిటర్న్ చేశారు. మరింత నమ్మకం కుదిరాక రెండో దఫా రూ. 20 లక్షల నగదును నిందితులకు చెల్లించింది. రోజులు గడిచినా చెల్లించిన డబ్బును రెట్టింపు రిటర్న్‌లు చేయకపోగా, ఇచ్చిన అసలు కూడా ఇవ్వలేదు. బాధితురాలు పలుమార్లు డబ్బులివ్వాలని డిమాండ్ చేసినా పట్టించుకోలేదు. నిందితులిద్దరూ ఫోన్ నంబర్లు బ్లాక్ చేసి పరారయ్యారు. చివరకు బాధితురాలు శిరీష ఇటీవల ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గంజాయి విక్రేతలకు పదేళ్ల జైలుశిక్ష

అనంతపురం (లీగల్), న్యూస్‌టుడే: ఆరుగురు గంజాయి విక్రేతలకు పదేళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ. లక్ష జరిమానా విధిస్తూ మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి సత్యవాణి గురువారం తీర్పు ఇచ్చారు. శిక్ష పడిన వారిలో జిల్లా కేంద్రంలోని రెవెన్యూ కాలనీకి చెందిన కుంచపు పవన్‌కుమార్(ఏ1), బళ్లారి రోడ్డులో నివాసం ఉంటున్న గాజుల అఖిల్(ఏ2), తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన పల్లె వేంకట రవితేజ(ఏ3), అనంతపురం జిల్లా కళ్యాణదుర్గానికి చెందిన గాజుల నాగరాజు(ఏ4), శ్రీసత్యసాయి జిల్లా కదిరి మండలం కొండమానాయనిపల్లికి చెందిన పూల సునీల్‌కుమార్(ఏ5), అనంతపురం తపోవనంకు చెందిన బి. ధనరాజ్(ఏ6)లు ఉన్నారు. వీరందరూ ముఠాగా ఏర్పడి గంజాయిని విక్రయిస్తున్నారు.

- 2021 జూన్ 17న అనంతపురం గ్రామీణ సీఐ మురళీధర్‌రెడ్డి, ఎస్సై నబీరసూల్‌లు వాహనాలు తనిఖీ చేస్తూ అనుమానిత వాహనాన్ని గుర్తించారు. ఓ కారులో 29 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయిని ఆరుగురు నిందితులు విక్రయించడానికి తీసుకెళ్తున్నట్లు పోలీసులతో పేర్కొన్నారు. ఈ ఘటనపై అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును మొదటి అదనపు జిల్లా న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలను పరిశీలించారు. ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లేపాక్షినాయుడు వాదనలు వినిపించారు. నిందితులపై నేరారోపణ రుజువు కావడంతో శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పును వెలువరించారు.

నిందితులను జైలుకు పంపుతున్న పోలీసులు

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

సాదాసీదాగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

కుందుర్పి, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 2024- 25 సంవత్సరపు ఉపాధిహామీ పథకం 18 వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం జిల్లా డ్వామా పీడీ సలీం అధ్యక్షతన గురువారం నిర్వహించారు. మండలంలోని మొత్తం 13 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులు, క్షేత్రస్థాయిలో అమలు చేసిన తీరును తనిఖీ బృందం సభ్యులు సభలో వివరించారు. గతేడాదికి సంబంధించి, మండలంలోని మొత్తం 13 గ్రామ పంచాయతీల్లో కేవలం రూ.33,388ల రికవరీకి సిఫార్సు చేశారు. అడిషనల్ పీడీ సుధాకర్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు, ఎంపీడీవో లక్ష్మీశంకర్, ఏపీవో మురళీధర్, సహాయ విజిలెన్స్ అధికారి పర్వాజ్ పాల్గొన్నారు.

గుంతలు పూడ్చారు.. రోడ్డు రూపు మార్చారు

కణేకల్లు, న్యూస్‌టుడే: గుంతలు లేని రోడ్లే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రోడ్ల మరమ్మతుకు రెండో దఫా నిధులు మంజూరు, చేయడంతో నియోజకవర్గంలోని ర.భ శాఖ రోడ్లు కొత్త రూపు సంతరించుకొంటున్నాయి. రాయదుర్గం, కణేకల్లు మండలంలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు రూ. 15 లక్షలు నిధులు మంజూరయ్యాయి. రహదారుల మరమ్మతుకు చర్యలు తీసుకొంటున్నట్లు ర.భ శాఖ డీఈ రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంతో పాటు కణేకల్లు మండలంలో బళ్లారి-కళ్యాణదుర్గం ప్రధాన రోడ్డులో భాగంగా యర్రగుంట నుంచి గుండ్లపల్లి మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు.

రేపు ఆధ్యాత్మిక ప్రవచనాలు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 7న పట్టణంలో మహా సహస్రావధాని, గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మిక ప్రవచనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దేవినేని అవినాష్ తెలిపారు. గురువారం కరణం చిక్కప్ప క్రీడా మైదానాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 7న సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు.

జాఫర్ షా ఉరుసు ప్రారంభం

రాయదుర్గం, రాయదుర్గం పట్టణం: హజరత్ సయ్యద్ జాఫర్ షావలి ఖాద్రీ దర్గాలో గురువారం 346వ ఉరుసు మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం గంధం దర్గాకు చేరుకోనుందని, సాయంత్రం ఖవ్వాలి నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 7న షంషీర్ ఊరేగింపు ఆత్మకూరు వీధి నుంచి వినాయక సర్కిల్, బళ్లారి రోడ్డు మీదుగా శాంతినగర్ వరకు ఉంటుందని చెప్పారు.

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

శెట్టూరు, న్యూస్‌టుడే: మండలంలోని బచ్చేహళ్లిలో రైతులకు పట్టాదారు పాసుబుక్‌లను తహసీల్దారు ఈశ్వరయ్య, తెదేపా నాయకులు గురువారం పంపిణీ చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ ఏమైనా పొరపాట్లు ఉంటే అన్నదాతలు తమ దృష్టికి తేవాలని సూచించారు.

పాఠశాల స్థలానికి విరాళం

శెట్టూరు, న్యూస్‌టుడే: మాకొడికిలో ఉన్నత పాఠశాల స్థల సేకరణకు కానిస్టేబుల్ భాస్కర్ రూ..45 వేలు, ఎంఈవో-2 వాణీదేవి రూ.10 వేలు విరాళం అందించారు.

కాలువ గట్టు.. ప్రమాదం జరిగేట్టు

రక్షణగోడల నుంచి వృథాగా పోతున్న నీరు

గోడల నుంచి వృథాగా పోతున్న నీరు

ఉరవకొండ, న్యూస్‌టుడే: హీఎల్ఎల్‌సీ కుడికాలువ జిల్లాలోని ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, ధర్మవరం నాలుగు నియోజకవర్గాలకు ప్రాణ లాంటిది. కూడేరు మండలం పీఏబీఆర్ సమీపంలో కాలువపై ఎస్కేప్ ఛానల్ వద్ద ఉన్న అక్విడెక్టు శిథిలం అయ్యింది. రక్షణ గోడలు క్రమంగా కూలిపోతున్నాయి. దీంతో నీరు వృథా అవుతోంది. జలాశయంలో నీటి నిల్వ ఆశాజనకంగా ఉండటంతో కుడికాలువ ద్వారా ఆయా నియోజకవర్గాల్లోని 42 చెరువులను నింపడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రస్తుతం 800 క్యూసెక్కులకు పైగా నీరు కాలువలో ప్రవహిస్తోంది. అక్విడెక్టు పరిసరాల్లో నీటివృథా కూడా అలాగే ఉంటోంది. నీటి విడుదలకు ముందు జలవనరుల శాఖ జిల్లా ఉన్నతాధికారులు కనీస మరమ్మతుల దిశగా చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. 120 కిలోమీటర్లకు పైగా దూరం వెళ్లాల్సిన నీరు కాలువ ఆరంభంలోనే వృథాగా పోతున్నాయి.

కూలిపోతున్నా పట్టదు

ఎస్కేప్‌ఛానల్ వద్ద ఉన్న అక్విడెక్టు రెండు వైపుల గోడలతో పాటు, దాని ముందు భాగంలో ఉన్న కాలువ గట్టు కూడా ఓ వైపు క్రమంగా కూలిపోతోంది. ఇప్పటికే చాలావరకు గోడ కూలింది. తాజాగా అది ప్రమాదకర స్థితిలో దర్శనమిస్తోంది. ప్రస్తుత నీటిప్రవాహ ఉధృతికి రక్షణ ప్రశ్నార్థకంగా మారింది. అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

ఉన్నతాధికారులకు నివేదించాం

అక్విడెక్టు మరమ్మతులకు నిధులు కోరుతూ ఉన్నతాధికారులకు ప్రతిపాదించాం. మంజూరు కాగానే తగిన చర్యలు చేపడతాం. - శశిరేఖ, హెచ్చెల్సీ ఈఈ

అంగన్‌వాడీలకు బిల్లుల చెల్లింపుల్లో అక్రమ వసూళ్లు!

కణేకల్లు: అంగన్‌వాడీ కేంద్రాలకు కాండిమెంట్స్ బిల్లులు, కేంద్రం అద్దె, సీబీ ఈవెంట్ చెల్లింపుల్లో ఐసీడీఎస్ ప్రాజెక్టు సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడిన బాగోతం ఆలస్యంగా వెలుగు చూసింది. మెనూ ప్రకారం వండేందుకు గ్యాస్, కూరగాయలు, పోపు దినుసులకు గాను ప్రతి చిన్నారికి ప్రభుత్వం రూ.1. 50 పైసలు వంతున చెల్లిస్తోంది. కణేకల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 138 కేంద్రాలకు నెలకు రూ.1. 50 లక్షల వంతున 8 నెలలకు రూ.12 లక్షలు మంజూరైనట్లు అధికారులు చెబుతున్నారు. వీటిని గత నెలలో అంగన్‌వాడీ కార్యకర్తల బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. 42 అద్దె భవన కేంద్రాలకు రూ. 2 వేలు వంతున రూ.5.04 లక్షలు, సీబీ ఈవెంట్‌కు కేంద్రానికి నెలకు రూ.500 చొప్పున 6 నెలలకు రూ. 4.14 లక్షలు, 44 సొంత భవనాల మరమ్మతులకు ఏడాదికి రూ.3 వేల చొప్పున రూ.5.28 లక్షలు చెల్లించారు. ఇందుకు గాను చెల్లించిన బిల్లుల్లో 5-10శాతం కమీషన్ ఇవ్వాలని అధికారుల ఒత్తిళ్లతో, ఉద్యోగ భద్రత రీత్యా అంగన్‌వాడీ కేంద్ర కార్యకర్తలు ఐసీడీఎస్ సిబ్బందికి ముట్టజెప్పినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.1.5 లక్షల మేర కమీషన్ రూపంలో వసూలైనట్లు సమాచారం. కింది స్థాయి అధికారి చక్రం తిప్పి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు విమర్శలు వస్తున్నాయి.

ఎంజేపీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కుందుర్పి, న్యూస్‌టుడే: జిల్లాలోని మహాత్మా జ్యోతిరావు పులే గురుకుల పాఠశాలల్లో 2025- 2026 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో నూతన ప్రవేశాలకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎంజేపీ పాఠశాలల ప్రవేశాల కన్వీనర్ అస్రత్ వలి పేర్కొన్నారు. ప్రవేశాల ప్రక్రియకు సంబంధించి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఫిబ్రవరి 5- మార్చి 4 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సూచించారు.

పాడిఆవులతో రైతుల నిరసన

ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: తమ పొలానికి వెళ్లే వంక దార్లో వీఆర్ఏ అడ్డంగా మట్టిని వేసి రాని, పశువులు మేతకెళ్లే ఇబ్బందులు పడుతున్నామని రైతులు లింగన్న, రామాంజనేయులు, సర్పంచి జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. పాడిఆవులను తోలుకొని వచ్చి గురువారం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. రైతులు మాట్లాడుతూ కుందుర్పి మండలం మహంతాపురం గ్రామంలో 1977 నుంచి కాలువ దారిమెట్లు పొలానికి దారి ఉందన్నారు. సుమారు ఆరు ఎకరాల పొలంలో పశువులకు గడ్డి, ఇతర పంటలు సాగు చేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏగా పనిచేస్తున్న గోపాల్ జేసీబీతో వంకలో దారిని అడ్డంగా మట్టివేసి మూసివేశారని వారు ఆరోపించారు. దీనిపై తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఆర్డీవో కార్యాలయానికి వచ్చి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ బడుల్లోనే చేర్పిద్దాం

ఉరవకొండ: గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు, యూటీఎఫ్ నాయకులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించి, మన పాఠశాలను మనమే కాపాడుకోవాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పాషావలి, కరిబసవస్వామి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ పేర్కొన్నారు. యూటీఎఫ్ ప్రత్యేకంగా ముద్రించిన గోడపత్రాలను వారు గురువారం సంఘం జిల్లా సహ అధ్యక్షుడు రామప్పచౌదరి, కార్యదర్శి శేఖర్‌తో కలిసి ఆవిష్కరించారు. యూటీఎఫ్ నాయకులు బసవయ్య, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, ప్రసన్నకుమార్, రాజశేఖర్, జగదీశ్, వేణు, మధుబాబు, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

విడపనకల్లు, బెళుగుప్ప: బెళుగుప్ప మండలం యలగలవంక ప్రభుత్వ పాఠశాలలో యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పోస్టర్లను విడుదల చేశారు. మన ఊరి బడిని కాపాడుదామంటూ బాలురు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడం అని అధ్యక్షుడు శ్రీనివాసులు ఉపాధ్యాయుల రఘురాం, జయరాం ఆధ్వర్యంలో విద్యార్థుల నమోదు పెంచే కార్యక్రమం నిర్వహించారు. ఓబుళపతి, వీరమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

నూతన సీడీపీవోగా భారతి

కంబదూరు, న్యూస్‌టుడే: జిల్లా అధికారుల ఉత్తర్వుల మేరకు శెట్టూరు మండలంలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న భారతి కంబదూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవోగా నియమితులయ్యారు. గురువారం ఆమె స్థానిక కార్యాలయంలో నూతన సీడీపీవోగా బాధ్యతలు స్వీకరించారు.

ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిందే

పట్టణంలోని పాతబస్టాండ్‌లో సులభ్ కాంప్లెక్స్ మూతపడటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత ఆరు నెలల నుంచి మూసి ఉండటంతో బస్టాండ్‌కు వచ్చే వివిధ గ్రామాల ప్రజలు, స్థానిక వ్యాపారులు మలమూత్ర విసర్జనకు వెళ్లాలంటే ఆరుబయటకు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి. ఈ విషయమై కమిషనర్ వంశీకృష్ణభార్గవను వివరణ కోరగా సులభ్ కాంప్లెక్స్ యజమాని నిబంధనలను అతిక్రమించి పైపులు మురుగు కాలువలోకి వదులుతుండటంతో మూత వేయించామని, త్వరలోనే కొత్తవారికి లీజుకు ఇస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం

పెచ్చులూడి.. శిథిలావస్థకు చేరి

మండలంలోని రంగచేడు గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకు పెచ్చులూడి శిథిలావస్థకు చేరింది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. దీనికి సమీపంలోనే పిల్లలు ఆడుకుంటుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వారు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. సర్పంచి కవిత స్పందిస్తూ పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, గుమ్మఘట్ట

బడికి వెళ్లాలంటే.. అడుసు తొక్కాల్సిందే

కూడేరు మండలం పీపీబీఆర్ గ్రామంలో ప్రధాన దారిపై పైప్‌లైన్ లీకవుతోంది. దీనికి పక్కనే పాఠశాల ఉండటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పైప్‌లైన్ లీకేజీతో పాఠశాల పరిసరాల్లో నీరు నిలుస్తోంది. దీంతో బడిలోకి వెళ్లాలంటే విద్యార్థులు బురద దాటాల్సిన పరిస్థితి. గత రెండు నెలలుగా ఇదే పరిస్థితి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎంపీడీవో కుళ్లాయిస్వామిని వివరణ కోరగా, సమస్యను పరిష్కరించే దిశగా చొరవ చూపుతామన్నారు. – న్యూస్‌టుడే, కూడేరు(ఉరవకొండ)

వినియోగంలోకి వచ్చేదెన్నడో?

పట్టణ సమీపంలోని ముదిగల్లు బైపాస్ దారిలో చెక్‌పోస్టు పెట్టె వృథాగా ఉంచిపోయింది. గతంలో వ్యవసాయ మార్కెట్ యార్డు వారి ఆధ్వర్యంలో దీన్ని నిర్వహించే వారు. కొన్ని కారణాల వల్ల దీన్ని తొలగించారు. తిరిగి యథాస్థానంలో ఉంచాల్సిన అధికారులు మిన్నకుండిపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిని ఎప్పుడు ఉపయోగంలోకి తీసుకొస్తారోనని ప్రశ్నార్థకంగా మారింది. యార్డు కార్యదర్శి శ్రీనివాసులును వివరణ కోరగా చెక్‌పోస్టును త్వరలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

వాలుతున్న స్తంభాలు.. పట్టించుకునేదెవరు?

మండలంలోని 43 ఉడేగోళం రోడ్డులో పెట్రోలు బంకు సమీపంలో ఓ రైతు పొలంలో విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. స్తంభాలు ర.భ శాఖ రోడ్డు వైపునకు ఒరిగి, పక్కనున్న చెట్లపై వాలుతున్నాయి. వేగంగా వీచే గాలులకు నేలకూలే అవకాశముందని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్తు అధికారులు, సిబ్బంది స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కణేకల్లు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

కణేకల్లు, న్యూస్‌టుడే: డీఏ బకాయిలు, పీఆర్సీ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఏపీటీఎఫ్ 1938 మండల కమిటీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని మాల్యం ఉన్నత పాఠశాలలో ఏపీటీఎఫ్ 1938 నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి నాగార్జున, కార్యవర్గ సభ్యులుగా రామాంజినేయులు, డి.నాగరాజు, మనోహర్, సురేష్‌బాబు, అనిల్, హరికృష్ణ, భాస్కర్, వాహిద్‌ఖాన్, రామాంజినేయులు, శివరంగయ్య, జైపాల్‌రెడ్డి, ఇమామ్, ఇక్రమ్‌హుస్సేన్, గోవర్ధన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పంచాయతీ కార్యదర్శి గైర్హాజరు

కుందుర్పి, న్యూస్‌టుడే: మండలంలోని నిజవల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి చిన్న రామాంజినేయులు వారం రోజులుగా విధులకు రాకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి పన్నులు, వివిధ రకాల పత్రాల జారీకి పంచాయతీ కార్యదర్శి సంతకాలు అవసరం ఉండటంతో లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో నరసయ్య మాట్లాడుతూ సదరు కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీచేయనున్నట్లు తెలిపారు.

కుంటల అభివృద్ధికి ప్రణాళికలు

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఉట్లకుంట, సీతమ్మ కుంటలను హరిత, వినోద, ఆహ్లాదకర పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచనల మేరకు రూ.కోటి నిధుల మంజూరుకు ఏపీ జీబీసీ (ఆంధ్ర ప్రదేశ్ గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్)కు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. రూ.15 లక్షలతో పట్టణంలోని పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు.

అతిథి అధ్యాపకులకు మౌఖిక పరీక్ష

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న రాయదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితం సబ్జెక్టు అతిథి అధ్యాపకుని నియామకానికి మౌఖిక పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 7న రాయదుర్గం కళాశాలలో ఉదయం 10 గంటలకు మౌఖిక పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సర్టిఫికెట్లతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

వజ్రకరూరు, న్యూస్‌టుడే: రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ముగ్గురికి గాయాలైన ఘటన గురువారం మండలంలోని పీసీ ప్యాపిలి వద్ద చోటుచేసుకుంది. వివరాల మేరకు మద్దికెర మండలం హంప గ్రామానికి చెందిన హుసేన్, మస్తాన్ ద్విచక్ర వాహనంలో వెళ్తూ కాలినడకన వెళ్తున్న పందికుంట గ్రామానికి చెందిన రాజును ఢీకొన్నారు. ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అంకంపల్లిలో గడ్డివాముల దగ్ధం

విడపనకల్లు, బెలుగుప్ప న్యూస్‌టుడే: బెలుగుప్ప మండలం అంకంపల్లి గ్రామంలో జంగం గంగాధర్ అనే రైతుకు చెందిన గడ్డివాములకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని దగ్ధం అయ్యాయి. రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం(గ్రామీణం, న్యూస్‌టుడే: పేదలకు సీఎం చంద్రబాబు అండగా ఉంటారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. మండలంలోని హులికల్లు గ్రామానికి చెందిన అశోక్ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురికావడంతో గురువారం ఎమ్మెల్యే స్వగృహంలో సీఎం సహాయనిధి కింద రూ.1,57,358 విలువజేసే చెక్కును బాధితుడికి అందించారు.

ప్రమాద బీమా..

డి.హీరేహాళ్: మండలంలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన అనుమప్ప 2022లో ప్రమాదవశాత్తు పిడుగుపాటుకు గురయ్యాడు. మృతుడికి తెదేపా సభ్యత్వం ఉండటంతో ఆ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. గురువారం ప్రమాద బీమా కింద రూ.1.50 లక్షలు మంజూరైంది. దీంతో కుటుంబసభ్యులు మంగళగిరి తెదేపా కార్యాలయానికి చేరుకొని సిబ్బంది నుంచి చెక్కు అందుకున్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: కేంద్రం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు వీడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ 12న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. తాలూకా అధ్యక్షులు నాగార్జున, నాయకులు నరసింహులు, దుర్గన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చిగురుపాటి కుమారస్వామి

విపక్షాల దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

బ్రహ్మసముద్ర: ఉపాధి హామీ పథకంపై కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీ నాయకుల దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని, వీబీజీరామ్‌జీ పథకంలో ఎలాంటి అక్రమాలు జరగకుండా నవీకరించారని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి పేర్కొన్నారు. గురువారం ఆయన రాయలసీమ జోనల్, జిల్లా కిసాన్ మోర్చా నాయకులతో కలిసి వేపలపర్తి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బీటీప్రాజెక్టును సందర్శించారు. రాయలసీమ ఇన్‌ఛార్జి తెగదొడ్డి తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు సతీష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి శరత్‌కుమార్‌రెడ్డి, నాగరాజు, కార్యవర్గ సభ్యురాలు జింకా వసుంధర దేవి తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ శైలజ

ఉరవకొండ, న్యూస్‌టుడే: మహిళలకు ఉపాధిని కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని డీఆర్‌డీఏ పీడీ శైలజ, ఎంపీడీవో రవిప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని వెలుగు కార్యాలయంలో మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డిజైనింగ్ శిక్షణ కార్యక్రమాన్ని వారు గురువారం ప్రారంభించారు. ఫ్యాషన్‌కు తగినట్లుగా ప్రముఖ కంపెనీలతో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. సీడీపీవో శ్రీదేవి, వెలుగు ఏసీ శివప్రసాద్, ఏపీఎం శివయ్య, ఏఎంసీ మాజీ ఛైర్మన్ రేగటి నాగరాజు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

స్వావలంబన అన్నారు.. సాగదీస్తున్నారు

నెలరోజులుగా ప్రారంభం కాని కుట్టు శిక్షణ

నిరుపయోగంగా మారిన కుట్టు యంత్రాలు

రాయదుర్గం, న్యూస్‌టుడే: మహిళల స్వావలంబన కోసం పట్టణంలోని సీఎఫ్‌సీలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని అట్టహాసంగా ప్రారంభించి నెల రోజులు పూర్తయినా నేటికీ ప్రారంభించకపోవడంతో మహిళలు ఆందోళన చెందుతున్నారు. వెలుగు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జనవరి 4న కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. నెల రోజులుగా శిక్షణ కోసం మహిళలు ఎదురు చూస్తున్నారు. అధికారులు మాత్రం నేడు, రేపు అంటూ కాలయాపన చేస్తున్నారు. శిక్షణకు బడ్జెట్‌లో నిధుల మంజూరులో జాప్యం, మహిళలు వివరాలు నమోదుకు ఆన్‌లైన్ పని చేయకపోవటం, శిక్షకులు దొరక్కపోవడం, కంపోస్ట్ యార్డులో నెలకొన్న దుర్గంధం, వెలుగు అధికారుల నిర్లక్ష్యం తదితర కారణాలతో కుట్టు శిక్షణ ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో సీఎఫ్‌సీలోని 120 కుట్టు యంత్రాలు నిరుపయోగంగా మారాయి.

ప్రణాళిక ఇలా

పట్టణంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వంద మంది గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలకు దుస్తుల తయారీపై 40 రోజుల పాటు శిక్షణ ఇచ్చి గార్మెంట్స్ పరిశ్రమలో ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో కేంద్రాన్ని ప్రారంభించారు. ఏడాది పాటు శిక్షణ ఇచ్చేలా వెలుగు అధికారులు హామీ ఇచ్చారు. కొందరు స్థానిక గార్మెంట్స్ వ్యాపారులు శిక్షణ తర్వాత ఉపాధి కల్పించేందుకు కూడా ముందుకు వచ్చారు. అయినా సంబంధిత అధికారులు కుట్టు శిక్షణ ప్రారంభించడానికి చర్యలు తీసుకోవడం లేదు.

చర్యలు తీసుకుంటాం

శిక్షకుల నియామకంలో జాప్యం జరిగిన మాట వాస్తవం. వారంలోగా సీఎఫ్‌సీలో కుట్టు శిక్షణ ప్రారంభానికి చర్యలు తీసుకుంటాం. మహిళల వివరాలను ఆన్‌లైన్ చేయడం పూర్తయింది. - **గంగాధర్, వెలుగు జిల్లా ప్రాజెక్టు మేనేజర్**

ఆయిల్‌ఫామ్ సాగుతో అన్నదాతకు ఆదాయం

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు ఆదాయాన్ని పొందడానికి అవకాశాలు ఉన్నాయని జిల్లా ఉద్యాన అధికారిణి ఉమాదేవి, ఏడీ దేవానంద్ పేర్కొన్నారు. గురువారం కూడేరు మండలం ఉదిరిపికొండ తండాలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా మొక్కల సంరక్షణలో భాగంగా ఒక్కో ఎకరాకు రూ.5250, అంతర పంటల సాగు ప్రోత్సాహకానికి మరో రూ.5250 అందించనుందని చెప్పారు. డివిజన్ ఉద్యాన అధికారిణి యామిని, వీహెచ్ఏ కీర్తన, కంపెనీ ప్రతినిధి సుమంత్ పాల్గొన్నారు.

ఉద్యోగులు ఐక్యతతో ముందుకు సాగాలి

కాలమాని, డైరీలను ఆవిష్కరిస్తున్న అధికారులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఏ అంశంలోనైనా ఉద్యోగులు ఐక్యతతో ముందుకు సాగితే అన్ని కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని ఎంపీడీవో రవిప్రసాద్, సీడీపీవో శ్రీదేవి, ఏపీఎన్జీవో తాలుకా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీఆర్ భాస్కర్, గురుప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీఎన్జీవో సంఘం కాలమాని, డైరీలను వారు ఆవిష్కరించారు. ఇటీవల గణతంత్ర వేడుకల్లో అవార్డును అందుకున్న ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్‌ను అధికారులు సత్కరించారు. ఏపీఎన్జీవో సంఘం నాయకులు జగన్నాథ్, అశ్వర్థనారాయణ, ప్రసాద్, పర్వతప్ప, ప్రసాదరావు, అబ్దుల్‌మునాఫ్ పాల్గొన్నారు.



(c) eenadu

గుంతకల్లు

• గుంతకల్లు • శింగనమల • తాడిపత్రి

ప్రగతి పనులకు నిధులివ్వాలని వినతి

అహుడా అధ్యక్షుడు వరుణ్‌ను కలిసిన జనసేన నియోజకవర్గ బాధ్యుడు మణికంఠ

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు మున్సిపాలిటీతో పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపట్టడానికి అవసరమైన్ని నిధులను కేటాయించే విధంగా చూడాలని జనసేన నియోజకవర్గం బాధ్యుడు మణికంఠ కోరారు. ఆయన గురువారం అనంతపురంలో అహుడా అధ్యక్షుడు వరుణ్‌ను కలుసుకుని వినతిపత్రాన్ని అందజేశారు. పట్టణంలో, గ్రామ పంచాయతీల్లో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అభివృద్ధికి సహకారాన్ని అందిస్తామని పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తమకు హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.

కుష్ఠుపై అవగాహన అవసరం

తాడిపత్రి, న్యూస్‌టుడే : విద్యార్థులందరూ కుష్ఠుపై అవగాహన కలిగి ఉండాలని డీపీఎంవో బాల ఓబులు తెలిపారు. కుష్ఠు పక్షోత్సవాల సందర్భంగా శ్రీనివాసపురంలోని ఎస్ఎస్ ఎంఆర్ఎం పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో సిబ్బంది శంకర్, వాణి, పద్మావతి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వైద్యుడు తదితరులు

మొక్కజొన్నకు అగ్రతాంబూలం

కమలాపురంలో మొక్కజొన్న పంట

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : మొక్కజొన్నకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.2,400లు ఉండటంతో రైతులు ఈఏడాది రబీలో ఆ పంట సాగుపై మక్కువ చూపారు. గతంలో పోల్చుకుంటే ఈసారి విస్తీర్ణం రెట్టింపు అయింది. దిగుబడి ఆశానకంగా ఉండొచ్చని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. గత రబీలో సుమారు 300 ఎకరాల్లో సాగు కాగా, ఈఏడాది ఇప్పటివరకు 900 ఎకరాల్లో సాగు చేసినట్లు మండల వ్యవసాయాధికారి సోమశేఖర్ తెలిపారు.

చక్కగా ఆట.. పతకాల బాట!

కూత పెడితే ప్రత్యర్థి చిత్తే!

రెండో సంవత్సరం బీకాం కంప్యూటర్స్ చదువుతున్న సురేఖ కబడ్డీలో సత్తా చాటుతున్నారు. యూనివర్సిటీ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి ఇటీవల చెన్నైలో జరిగిన దక్షిణ భారత కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రత్యర్థి జట్టు సభ్యురాలిని కట్టడి చేయడానికి తుదివరకు పోరాడారు. ఈమె ఆటతీరును చూసి అధికారులు పతకాలు, ప్రశంసలతో ముంచెత్తారు. ఇక ముందు జరిగే పోటీల్లో మరిన్ని విజయాలు అందుకుంటున్నానని చెబుతున్నారు.

గుంతకల్లు, న్యూస్‌టుడే : కొందరు విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ ప్రతిభ చాటుతున్నారు. గుంతకల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టరు సురేశ్ విద్యార్థులకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. క్రీడా ప్రతిభను వెలికితీస్తూ ఉజ్వల భవితకు బాటలు వేస్తున్నారు.

మైదానంలో చిరుతలా..

కళాశాలలో బీఏ రెండో సంవత్సరం చదువుతున్న మల్లికార్జున అథ్లెటిక్స్‌లో ప్రత్యేకత చాటుతున్నారు. ఇటీవల జరిగిన యూనివర్సిటీ అంతర్ కళాశాల 800 మీటర్ల పరుగుల పోటీల్లో ప్రథమ స్థానం సాధించారు. దీంతో అఖిలభారత పోటీలకు ఎంపికయ్యారు. కర్ణాటక రాష్ట్రం బెలగావిలో జరిగిన జాతీయ అథ్లెటిక్ పోటీల్లో వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. భవిష్యత్తులో జరిగే జాతీయ పోటీల్లో ప్రథమ స్థానం సాధించాలన్న లక్ష్యంతో సాధన చేస్తున్నానని చెబుతున్నారు.

రాజముద్రతో పాసుపుస్తకాల పంపిణీ

నార్పల, న్యూస్‌టుడే : నార్పల మండలంలోని సిద్ధరాచర్ల గ్రామ పంచాయతీలో దుర్గం రెవెన్యూ గ్రామ రీసర్వే పూర్తి కావడంతో గురువారం రైతులకు కొత్త పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. పుస్తకాలపై ప్రభుత్వం రాజముద్ర వేసి ఇవ్వడంతో రైతు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తలారి కుల్లాయప్ప, డిప్యూటీ తహసీల్దార్ సూర్యప్రకాశ్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ నరోత్త తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య : బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీలో ఇందిరాగాంధీనగర్‌లో తాగునీటి అవసరాల కోసం బోరు వేశారు. పైపులైను ఏర్పాటు చేయకపోవడంతో ప్రయోజనం లేకుండా పోయింది.
-నల్లప్ప, బుక్కరాయసముద్రం

సమాధానం : ఇందిరాగాంధీనగర్‌లో పైపులైను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీరు అందిస్తాం.
-సదాశివ, డిప్యూటీ ఎంపీడీవో
- న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం

బాల్యవివాహాలతో అనర్థాలు

క్రిష్టిపాడులో ప్రచారం చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: బాలికలకు చిన్నవయసులో పెళ్లి చేయడం అనర్థాలకు దారి తీస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజరు వెంకటలక్ష్మి తెలిపారు. తాడిపత్రి సీడీపీవో షాజిదాబేగం ఆదేశాల మేరకు బాల్య వివాహరహిత ఏపీ వందరోజుల కార్యక్రమంలో భాగంగా బేటీబచావో.. బేటీ పడావో ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ముఖ్యమైన ప్రదేశాల వద్ద గ్రామసచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు మతపెద్దలతో కలిసి బాల్య వివాహాలు వద్దు అంటూ ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నాగరాణి, ఉమా, అనంతమ్మ, రమాదేవి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల సదస్సుకు హాజరు

నార్పల, న్యూస్‌టుడే : విజయవాడలో అమరావతి పరేడ్ గ్రౌండ్స్ వేదికగా గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న కార్యక్రమానికి నార్పల నుంచి పలువురు బయలుదేరి వెళ్లారు. అందులోభాగంగా సాగునీటి సంఘాల అధ్యక్షుల సదస్సుకు డీసీ ఛైర్మన్ కొర్రపాటి శేఖర్ నాయుడు, సాగునీటి సంఘం అధ్యక్షుడు ఆలం నాగార్జున నాయుడు తదితరులు హాజరయ్యారు.

గుండె లయ తప్పనివ్వం!

• అందుబాటులోకి టెనెక్టెప్లేస్
• బాధితులకు ఉచితంగా సరఫరా

అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి రోహినాథ్

శింగనమల, న్యూస్‌టుడే : శింగనమలలోని ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన సేవలకు అధికారులు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా గుండె జబ్బు బాధితులకు టెనెక్టెప్లేస్ ఇంజక్షన్‌ను ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా వేయడానికి అందుబాటులోకి తెచ్చారు. దీన్ని రోగులు సద్వినియోగపర్చుకోవాలని, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రోహినాథ్ వెల్లడించారు. గురువారం శింగనమల సీహెచ్‌సీలో గుండెపోటుకు నివారణ టెనెక్టెప్లేస్ ఇంజక్షన్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుండెపోటుకు సంబంధించిన లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో మొదటి గంట కీలకమని, బాధితులను 108 అంబులెన్స్ సాయంతో ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొస్తే ప్రాథమిక పరీక్షల తర్వాత రూ.45 వేల విలువ చేసే ఇంజక్షన్‌ను రోగికి అందించి 5 గంటల పాటు కాపాడేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఏమైనా ఇబ్బందులు వస్తే తదుపరి పరీక్షలకు పెద్ద ఆసుపత్రికి పంపుతామన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడి ఆసుపత్రిని జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలకు అనుగుణంగా జిల్లా నుంచి ఎంపికైందన్నారు. త్వరలోనే రక్తనిధి కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. వైద్యులు ప్రత్యూష, సర్జన్ లక్ష్మీపతి, శివకుమార్ పాల్గొన్నారు.

హుషారెత్తించిన.. బండలాగు పోటీలు

బరిలో దూసుకెళ్తున్న వృషభాలు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే : గుత్తి మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన ప్రసిద్ధ బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్ర స్థాయి బండలాగు పోటీలను ఆలయ కమిటీ ఛైర్మన్ రంగస్వామిరెడ్డి యాదవ్ నిర్వహించారు. న్యూ కేటగిరి వృషభాల పోటీలు నిర్వహించారు. రెండు పళ్ల విభాగంలో తెలంగాణ రాష్ట్రం బోయనిపల్లికి చెందిన వృషభాలు ప్రథమ బహుమతి సాధించాయి. ఆరు పళ్ల విభాగంలో ప్రథమ బహుమతి నంద్యాల జిల్లా బేతంచెర్లకు చెందిన వృషభ యజమాని మేకర్ల, ద్వితీయ బహుమతి శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి గ్రామానికి చెందిన వృషభ యజమాని భాస్కర్‌రెడ్డి అందుకున్నారు.

రైతు ఆత్మహత్యాయత్నం

గుంతకల్లు పట్టణం: పొలం వద్ద దారి వివాదం కారణంగా లింగాలు అనే రైతు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం జరిగింది. గుంతకల్లులోని కసాపురం రోడ్డు ఏరియాకు చెందిన బాధిత రైతు లింగాలు తిమ్మాపురం గ్రామ పరిధిలో 396-ఏలో 12 ఎకరాలు, 396-బీలో 9 ఎకరాల భూమిని సాగు చేస్తున్నారు. గురువారం లింగాలు పొలానికి వెళ్తుండగా బసప్ప, అతని భార్య రామాంజనమ్మ అడ్డుకుని గొడ్డలితో వెళ్లనివ్వమని వాగ్వాదానికి దిగారు. ఈ విషయమై లింగాలు మనస్తాపం చెంది పురుగు మందు తాగి పొలంలో పడిపోవడంతో పక్కన పొలాల రైతులు గమనించి ఆసుపత్రికి తరలించారు. ఎస్సై వెంకటస్వామి వివరాల విచారణ చేస్తామని చెప్పారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

యాడికి : మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ బాలిక అదృశ్యంపై గురువారం రాత్రి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంటి నుంచి యాడికికి పోయి వస్తానంటూ వెళ్లి తిరిగి రాలేదు. పలుచోట్ల గాలించినా ఆచూకీ కానరాకపోవడంతో తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేయాలి

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలోని ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి గదులను కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని హెచ్.ఎం. సుభహాన్ కోరారు. మూడేళ్ల నుంచి తరగతి గదులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. పాఠశాలలో 501మంది విద్యార్థులున్నారన్నారు. విద్యార్థులు తరగతి గదుల కొరతతో ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు.

రైతుల సమస్యలకు పరిష్కారం

పుట్లూరు (యల్లనూరు) : పుట్లూరు మండలంలోని ఎ.కొండాపురంలో కొన్ని నెలలుగా రైతులకు సంబంధించి పొలాలకు వెళ్లే పైప్‌లైన్ సమస్యను గురువారం తహసీల్దార్ శేషారెడ్డి పరిష్కరించారు. రైతులు, ఎన్‌హెచ్4 అధికారులకు కొన్ని నెలలుగా వివాదం ఉంది. వివాదానికి గల కారణాలు తెలుసుకొని ఇరువురితో చర్చించి సానుకూలంగా సమస్యను పరిష్కరించారు. పుట్లూరు సి.ఐ సత్య బాబు, మానవ హక్కుల సంఘం ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

కుండీ నిండినా.. చెత్త తీయరా?

పామిడిలోని ఎద్దులపల్లి రోడ్డు కూడలి సమీపంలో చెత్త కుండీ నిండిపోయింది. రోజుల తరబడి పరిస్థితి ఇలా ఉండటంతో కుండీలోని చెత్త అంతా రోడ్డుపైకి వస్తోంది. అసలే ఇక్కడ నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, పామిడి

అక్కరకు రాని నీటి పథకం

పాతగుంతకల్లులో జాతీయ రహదారి పక్కన మున్సిపల్ అధికారులు కాలనీ ప్రజల నీటి అవసరాలను తీర్చడానికి ఏర్పాటు చేసిన నీటి పథకం నాలుగు నెలల నుంచి మూలపడింది. పథకానికి చెందిన విద్యుత్తు మోటారు పని చేయడం లేదు. మున్సిపల్ సిబ్బంది పలుసార్లు వచ్చి పథకాన్ని చూసివెళ్లారే తప్ప మరమ్మతులు చేయలేదని కాలనీవాసులు అంటున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది -న్యూస్‌టుడే, గుంతకల్లు

కల్వర్టుకు రంధ్రాలు

గుంతకల్లులోని మొమినాబాదులో మటన్ మార్కెట్ వీధి మసీదుకు వెళ్లే రోడ్డులో కల్వర్టుకు రెండు రంధ్రాలు పడటంతో వాహన చోదకులు అవస్థ పడుతున్నారు. వాటిపై రెండు బండలను ఏర్పాటు చేశారు. కాలువలో మురుగును తొలగించడానికి బండలను పక్కకు నెట్టి పోతున్నారని స్థానికులు వాపోతున్నారు. పలువురు ద్విచక్ర వాహన చోదకులు పడ్డారని, కొత్త కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

జాతీయ రహదారేనా?

పాతగుంతకల్లు గుండా వెళ్లే నెల్లూరు - అకోలా జాతీయ రహదారిలో వాల్మీకి కూడలి వద్ద రోడ్డులో పెద్దపెద్ద గుంతలు ఉన్నాయి. ఇక్కడ మూడు రోడ్లు కలుస్తాయి. గుంతల రోడ్డు కావడంతో, జీపులు, ద్విచక్ర వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. భారీ వాహనాలు గుంతల కారణంగా తరచూ ఆగిపోతుంటే ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. పాతగుంతకల్లు పరిధిలోనూ ఇదే పరిస్థితి. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. -న్యూస్‌టుడే, గుంతకల్లు

'ఉపాధి' కొనసాగించాలి

ఆందోళన చేస్తున్న సీపీఎం కార్యకర్తలు

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలో గురువారం సీపీఎం కార్యకర్తలు కేంద్రం తెచ్చిన జీవీ జీరామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే ఉపాధి పథకాన్ని అమలు చేయాలని కోరుతూ సీపీఎం కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. పట్టణంలోని పలువార్డులకు చెందిన కార్యకర్తలు రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి ధర్నా చేశారు. మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని నినదించారు. నాయకులు నిర్మల, మల్లికార్జున, చందు, రవి, నాగరత్నమ్మ, నారాయణస్వామి, శ్రీను తహసీల్దారు పుణ్యవతికి వినతిపత్రం ఇచ్చారు.

జీవవైవిధ్య పరిరక్షణ అవసరం

బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : ప్రస్తుతం జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం చాలా ఉందని పలువురు అధికారులు పేర్కొన్నారు. గుంతకల్లులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 18 నుంచి రెండు రోజుల పాటు జరిగే జీవవైవిధ్య పరిరక్షణ జాతీయ సదస్సు జరగనుంది. దీనికి సంబంధించిన బ్రోచర్లను గురువారం కళాశాల ప్రధానాచార్యుడు లక్ష్మయ్యతో పాటు పలువురు అధికారులు రాజమండ్రిలో విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఉన్నతవిద్యాశాఖ అధికారులు తులసి, ప్రాంతీయ సంచాలకుడు జ్ఞానేశ్వర్, ఎస్కే యూనివర్సిటీ ప్రొఫెసర్ రవిప్రసాద్ రావు, ఇతర యూనివర్సిటీల అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్‌లో విలీనం వద్దు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : సత్యసాయి తాగునీటి ప్రాజెక్టును ఆర్‌డబ్ల్యూఎస్‌లో విలీనం చేయవద్దంటూ కార్మికులు బుక్కరాయసముద్రం పంప్‌హౌస్ వద్ద నిరసన తెలిపారు. విలీనం చేయడం వల్ల పథకం ముఖ్య ఉద్దేశం దెబ్బతింటుందన్నారు. దీంతోపాటు కార్మికుల ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. పథకంలో 550 మంది కార్మికులు పని చేస్తున్నామని, గ్రామాలకు నీరు సక్రమంగా విడుదల చేస్తున్నామని తెలిపారు. విలీన విషయంలో దశలవారీగా కార్మికులంతా ఆందోళనలు ఉద్ధృతం చేస్తామన్నారు. కార్మికులు విశ్వరూప్, నల్లప్ప, దేవరాసు, లక్ష్మన్, నాగరాజు, పెద్దన్న, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సత్యసాయి పథకం కార్మికులు

ఐద్వా మహిళ సంఘం సభ్యులు, ఎక్సైజ్ పోలీసుల ర్యాలీ

గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం నిజామాబాదు జిల్లాలో గంజాయి ముఠా దాడిలో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడంతో గురువారం గుంతకల్లులో ఐద్వా మహిళ సంఘం సభ్యులు, ఎక్సైజ్ పోలీసులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి రంగమ్మ, ఎక్సైజ్ పోలీసులు పొట్టిశ్రీరాముల విగ్రహం వద్ద నిరసన ర్యాలీ చేపట్టి గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. గంజాయి స్మగ్లర్ల దాడిలో ఎక్సైజ్ కానిస్టేబుల్ ప్రాణాలు పోవడం చాలా బాధాకరమన్నారు.

'సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం'

గోడపత్రాలు విడుదల చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : ఈనెల 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పలువురు పేర్కొన్నారు. గురువారం గుంతకల్లులో భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) నాయకులు గోడపత్రాలు విడుదల చేశారు. జిల్లా అధ్యక్షుడు సురేశ్ మాట్లాడుతూ కేంద్రం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు. కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండు చేశారు.

మురుగు సమస్య ఉండకూడదు : ఎమ్మెల్యే

పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి పురపాలికలో మురుగు సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక నందలపాడులో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని కాలనీల్లో ఎక్కడా కూడా మురుగు బయటకు రాకుండా చర్యలు చేపట్టామన్నారు. ఆధునిక యంత్రాలు, యూజీడీ పైపులైను పనులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పెన్నానది ఒడ్డున ఏర్పాటు చేయనున్న సోలార్ ప్లాంట్‌కు సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. కమిషనర్ శివరామకృష్ణ, డీఈ రాంప్రసాద్, పలువురు మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సౌకర్యంగా విద్యుత్తు ఉపకేంద్రం

ప్రజలకు సౌకర్యాంగా విద్యుత్తు ఉపకేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద విద్యుత్తు ఉపకేంద్రాన్ని పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల కిందట విద్యుత్తు ఉపకేంద్రం వరదల్లో స్తంభాలు ధ్వంసం కావడంతో నిరుపయోగంగా మారిందని, ప్రస్తుతం దాన్ని బాగు చేసి మళ్లీ వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఈఈ పద్మనాభపిళ్లై, డీఈఈ ప్రభాకర్‌రావు, ఏఈలు వీరాంజనేయ రెడ్డి, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కుళాయిలు ధ్వంసం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : బి.కొత్తపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు తాగునీటి కుళాయిలను ధ్వంసం చేయడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం పాఠశాలలో దాదాపుగా 30 మంది చదువుకుంటున్నారు. తాగునీటి కుళాయిలు ధ్వంసం చేయడంతో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు బిందెల్లో నీరు తెచ్చి విద్యార్థులకు ఇస్తున్నారు. మరి కొందరు విద్యార్థులు ఇళ్ల నుంచి సీసాల్లో తాగునీరు తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, ఉపాధ్యాయులు స్పందించాల్సిన అవసరం ఉంది.

శాంతి యాత్ర విజయవంతం

గుంతకల్లు పట్టణం: ఈనెల 3తేదీన పుట్టపర్తిలో సేవాలాల్ శాంతి యాత్ర విజయవంతం అయిందని బంజరా సేవా సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం గుంతకల్లులో నియోజకవర్గం భంజరా సేవా సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. బొజ్జనాయక్, బీమా నాయక్, బీరునాయక్, బాలు నాయక్ మాట్లాడుడారు.

సవరణ

24.01.2026వ తేదీన ప్రచురించబడిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఇ-వేలం విక్రయ ప్రకటన యందు పొరపాటుగా పాపంపేట శాఖ అని ప్రచురితమైనది. దీనిని తాడిపత్రి శాఖగా చదువుకొనగలరు.
సం/-బ్రాంచి మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిపత్రి శాఖ

CHANGE OF NAME

I, EEDULAPALLI GOUSIYA, Wife of Eedulapalli Shekshavali (No. 15230603F, Rank: L/HAV), Residing at 5-374, Chintavanam Kottala, Narpala (M) - 515425 Anantapur Dist, A.P., declare that my minor daughter name changed from EEDULAPALLI RASHIQA to **SHAIK RASHIQA** vide affidavit dt., 04-02-2026. Both names refer to the same person.

CHANGE OF NAME

I, EEDULAPALLI GOUSIYA, Wife of Eedulapalli Shekshavali (No. 15230603F, Rank: L/HAV) Residing at 5-374, Chintavanam Kottala, Narpala (M) - 515425 Anantapur Dist, A.P., declare that my minor Son name changed from EEDULAPALLI SIRAJ to **SHAIK SIRAJ** vide affidavit dt., 04-02-2026. Both names refer to the same person.

డాక్యుమెంట్స్ పోయినవి

గడేకల్ మణి, W/o ఉలవల సురేష్ కుమార్, D.No: 10/28A, యాడికి గ్రా॥, యాడికి మం॥ వారికి సంబంధించిన డాక్యుమెంట్స్ పోయినవి. సర్వే నెం: 432-24, 432-2B, వేల్పుమడుగు గ్రా॥, విడపనకల్లు మండలం, అనంతపురం జిల్లా. సర్వే నెం. 1287, 337, కుడితిని గ్రామం, బళ్ళారి జిల్లాకు సంబంధించిన డాక్యుమెంట్స్ రాయలచెరువు To యాడికి బస్సులో పోయినవి. దొరికినవారు పై అడ్రస్సుకు తెలుపగలరు.

ప్రజాసేవల్లో జాప్యం

• రెండు మండలాలకు ఒక్కరే తహసీల్దారు

బీకేఎస్ తహసీల్దారు కార్యాలయం వద్ద జనం పడిగాపులు

బుక్కరాయసముద్రం, నార్పల, న్యూస్‌టుడే : శింగనమల నియోజకవర్గంలో బుక్కరాయసముద్రం, నార్పల మండలాలు విస్తీర్ణం పరంగా పెద్దవి. ఈ మండలాలకు ఒక్కరే తహసీల్దారు ఉండటంతో భూ సంబంధిత సమస్యలు అనుకున్న సమయానికి పరిష్కారం కావడం లేదని జనం వాపోతున్నారు. రోజూ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందంటున్నారు.

● బుక్కరాయసముద్రం మండలంలో 19 పంచాయతీల్లో 60 వేలకు పైగా జనాభా ఉంది. నార్పల మండలంలో 17 పంచాయతీల్లో 55 వేల జనాభా ఉంది. రెండు మండలాల్లో భూ సమస్యలు చాలా ఎక్కువగా ఉన్నాయి. రెండు నెలల క్రితం నార్పల తహసీల్దారు అరుణకుమారిని జిల్లా అధికారులు ఆకస్మికంగా బదిలీ చేశారు. దీంతో బుక్కరాయసముద్రం తహసీల్దారు శ్రీధరమూర్తిని నార్పలకు ఇన్‌ఛార్జిగా నియమించారు. ఒక రోజు నార్పల, మరొకరోజు బుక్కరాయసముద్రంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. దీనికితోడు కోర్టు కేసులకు కూడా హాజరవ్వాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. దీంతో బుక్కరాయసముద్రం ప్రజలు నిత్యం తహసీల్దారు కోసం గంటల తరబడి వేచిచూస్తున్నారు. నార్పల మండలంలోనూ ఇదే పరిస్థితి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా రెవెన్యూశాఖ అధికారులు చొరవ తీసుకుని నార్పలకు రెగ్యులర్ తహసీల్దారును నియమించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్డీవో కేశవనాయుడిని వివరణ కోరగా తహసీల్దార్ల నియామకం అంశం కలెక్టరు పరిధిలో ఉంటుందని, ఈ అంశాన్ని కలెక్టరు దృష్టికి తీసుకెళ్తామన్నారు.

టెండర్లు సరే.. పనుల సంగతేంటి?

కొనకొండ్లరోడ్డు కాలనీలో అధ్వానంగా దారి

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు పురపాలికలోని పలు కాలనీల్లో పేరుకుపోయిన సమస్యలతో జనం ఇబ్బంది పడుతున్నారు. కాగా టెండర్లను నిర్వహించిన పనులను వెంటనే ప్రారంభించాలని కౌన్సిల్ సమావేశాల్లో సభ్యులు అధికారులను నిలదీస్తున్నా ప్రయోజనం లేకుండా పోతోందని జనం వాపోతున్నారు.

★ పురపాలిక : గుంతకల్లు
★ కాలనీ : కొనకొండ్లరోడ్డు, గిరిజనుల కాలనీ
★ నివాస గృహాలు: 1500
★ జనాభా : 8 వేలు

కాలనీవాసుల సహనానికి పరీక్ష

● గుంతకల్లులో పామిడి, గుత్తి, ఉరవకొండ రోడ్లకు అనుసంధానంగా ఉన్న మట్టిరోడ్డు కాలనీవాసుల సహనానికి పరీక్షగా మారింది. వాహనాలు వెళ్లే సమయంలో వచ్చే దుమ్ము కారణంగా ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నాయి. దాదాపు ఒకటిన్నర కి.మీ.ల పొడవున్న రోడ్డు పూర్తిగా గుంతలమయం అయింది. సీసీ రోడ్డు వేసే విషయంలో అధికారులు జాప్యం చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.

● రోడ్డు ఆరంభంలో మురుగు కాలువపై నిర్మించిన కల్వర్టు కొంతభాగం దెబ్బతిని కడ్డీలు లేచాయి. వీటి కారణంగా వాహనాల్లో వెళ్లేవారు కిందపడి గాయపడుతున్నారు. ఇక్కడ చాలా వరకు మురుగు, సీసీ రోడ్లు లేవు.

● గిరిజనుల కాలనీలో రోడ్లు, మురుగు కాలువలు లేక అవస్థ పడుతున్నారు.

● ఆయా కాలనీల్లో రిజర్వుడు స్థలాలున్నా అధికారులు ఉద్యానాలు ఏర్పాటు చేయలేదు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

కాలనీల్లోని సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు చేపడతాం. గతంలో ఎమ్మెల్యే, తెదేపా నాయకులు కాలనీల్లో పర్యటించి సమస్యలను తెలియజేశారు. దీనికి గాను రూ.50 కోట్లతో ప్రతిపాదనలను రూపొందించి నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి నివేదించాం. - హరికృష్ణ, ఏఈ

శిథిల వంతెన

యర్రగుంట్ల నుంచి ముకుందాపురం వెళ్లాలంటే ఎంపీఆర్ దక్షిణ కాలువపై నిర్మించిన వంతెనపైనే వెళ్లాల్సి ఉంది. 30 ఏళ్లనాటి వంతెన రక్షణ దెబ్బతిని ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునేవారు లేరు. దీనిపై హెచ్చెల్సీ ఇంజినీరు మల్లికార్జునరెడ్డిని వివరణ కోరగా వంతెన నిర్మాణ పనులు 43వ ప్యాకేజీలోనే చేర్చారు. గుత్తేదారులు చర్చించిన తర్వాత నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.
-న్యూస్‌టుడే, గార్లదిన్నె

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

పథకాల అమలులో ఏఈవోలే కీలకం : జేడీఏ

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: వ్యవసాయశాఖలో పథకాల అమలు, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో వ్యవసాయ విస్తరణాధికారుల పాత్ర కీలకమని జేడీఏ ముదిగిల్లు రవి పేర్కొన్నారు. ఏఈవోల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 దైనందిని, కాలమానినిని జేడీఏ ఆవిష్కరించారు. అనంతరం జేడీఏ మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ, రైతులకు ఏఈవోలు అనుసంధానకర్తలుగా పనిచేయాలన్నారు. కింది స్థాయిలో రైతు సేవా కేంద్రాల సిబ్బందిని అప్రమత్తం చేయడంతోపాటు మండల వ్యవసాయాధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు. ఏఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, కోశాధికారి శ్వేత, సభ్యులు భాగ్యశ్రీ, శైలజ, సుజాత, అలేఖ్య, రంజిత పాల్గొన్నారు.

తపాలాశాఖ నిర్వహణలో ఆధార్ శిబిరం

అరవిందనగర్ : విద్యార్థుల సంక్షేమం లక్ష్యంగా తపాలాశాఖ నిర్వహిస్తున్న ఆధార్ కార్డుల్లో సవరణలు, నవీకరణ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తపాలాశాఖ, అనంతపురం డివిజన్ ఎస్పీ కోనేటి అమర్‌నాథ్ పేర్కొన్నారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం (రాంనగర్), సమీపాన కస్తూర్బా జెంట్ జూనియర్ కళాశాలలో ఆధార్ సేవలను ఆయన ప్రారంభించారు. డివిజన్ ఎస్పీ మాట్లాడుతూ.. శుక్రవారం, శనివారం ఇక్కడ ఆధార్ సేవలు కొనసాగుతాయని చెప్పారు. ప్రస్తుతం ఐఐటీ, జేఈఈ కోర్సుల్లో ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు హాల్ టికెట్లో సమస్యలు ఎదురవకుండా ఆధార్ సేవలు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తపాలాశాఖ ,అనంతపురం డివిజన్ ఎస్పీ అమర్‌నాథ్ విద్యార్థులు, ప్రజలను కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఆత్మకూరు: 9701452321,
ఎస్కే యూనివర్సిటీ: 8008573005
శారదానగర్: 8008573049

మేమున్నాం..మీకు తోడుగా

సమస్య: శ్రీనివాస్‌నగర్ సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్ ఖాళీ ప్రదేశంలో చెత్త వేస్తుండటంతో ఇబ్బందిగా ఉంది **-రవికుమార్**

సమాధానం: వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం.

సమస్య: రాంనగర్ శివారులో మురుగు కాలువ నిర్మాణం చేస్తుండటంతో నిత్యం వచ్చే మురుగు, కాలువలో వెళ్లే విధంగా చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది **-మహేష్**

సమాధానం: మురుగు నిలబడకుండా తగు చర్యలు చేపడతాం.

(పై ప్రశ్నలకు నగరపాలిక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహ సమాధానాలు ఇచ్చారు.)

- న్యూస్‌టుడే, అశోక్‌నగర్

ఫలహార భవనం.. నిరుపయోగం

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో పశువులు, గొర్రెలు, మేకలు, బీసీ సంత నిర్వహించే వారు. సంతకు వచ్చే వ్యాపారులు, రైతులు, కాపర్ల కోసం ఫలహారశాలను 2008లో రూ.10 లక్షలతో నిర్మించారు. అప్పటి యార్డు ఛైర్మన్ ఆలం నరసానాయుడు, శింగనమల, అనంతపుర ఎమ్మెల్యేలు జయరాం, నారాయణరెడ్డి, లోక్‌సభ సభ్యులు కాలవ శ్రీనివాసులు ఈ భవనాన్ని ప్రారంభించారు. కొన్నాళ్ల తర్వాత వ్యాపారులకు విశ్రాంతి కోసం వసతి కల్పించాలని నిర్ణయించారు. కానీ ఇప్పటికీ మార్కెట్ కమిటీ, అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో భవనం నేటికి నిరుపయోగంగా ఉంది. అద్దెకిచ్చినా ఆదాయం వచ్చేది, ఎందుకు కట్టించారో కూడా ప్రజలకు అర్థం కావడంలేదు. అలానే వదిలేస్తే భవిష్యత్తులో శిథిలావస్థకు చేరుకుంటుంది. ఇప్పటికైనా భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు, పశుపోషకులు కోరుతున్నారు.

యార్డులో ఫలహారశాల మూత

దారిపైనే ఇసుక.. ప్రయాణికుల ప్రయాస

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే : అనంతపురం నగరం కోవూర్‌నగర్‌లోని హైదరాబాదు-బెంగళూరు జాతీయ రహదారి కింద భాగంలోని సర్వీసు రోడ్డులోకి కలుపుతున్న రహదారి ఇది. నారాయణ కళాశాల వెనక భాగంలో రెండో క్రాస్‌లో సుమారు 60 అడుగుల రహదారి ఉంది. కొన్నేళ్లుగా దారంతా ఓ వ్యక్తి ఆక్రమించుకుని ఇసుక, కంకర వ్యాపారం చేస్తున్నారు. అలాగే వ్యాపార దుకాణదారులు రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని వాహనచోదకులు వాపోతున్నారు. అక్కడే పాత ఇళ్లకు సంబంధించిన వ్యర్థాలు కొంత కాలంగా కుప్పగా పోస్తున్నారు. సంబంధిత అధికారులు ఇసుక, కంకర, వ్యర్థాల కుప్పలను తొలగించాలని స్థానిక ప్రజలు, చోదకులు కోరుతున్నారు.

లింకురోడ్డులో ఇసుక, కంకర కుప్పలు, వాహనాల పార్కింగ్

కుళాయి బిగించారు..

శారదానగర్: ఉమానగర్, రాజాజీ వీధిలోని నీటి సరఫరా పైపులైను నగర పాలక సిబ్బంది కుళాయి బిగించి వృథా నీటిని అరికట్టారు. ఈనెల 2న 'నీరు వృథా.. పట్టించుకోరా' అంటూ 'ఈనాడు' చిత్రకథనం ప్రచురించడంతో స్పందించి చర్యలు చేపట్టారు.

శ్రీశైల దేవస్థానానికి విరాళం

శ్రీశైలం ఆలయం: శ్రీశైల దేవస్థానానికి పలువురు భక్తులు గురువారం విరాళాలు అందజేశారు. గో సంరక్షణ పథకానికి అనంతపురానికి చెందిన బి.రాంప్రకాష్ కుటుంబ సభ్యులు రూ.5 లక్షలు విరాళం అందజేశారు. దాతలకు ఆలయ పర్యవేక్షకులు కె.శివప్రసాద్ స్వామివార్ల శేషవస్త్రాలు, ప్రసాదం, విరాళం బాండ్ అందజేశారు.

కాయగూరల ధరలు

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 20, రెండోరకం 10, ఉల్లిగడ్డలు 35, రెండోరకం 25, బంగాళాదుంపలు 35, మిరపకాయలు 35, బెండకాయలు 20, వంకాయలు 20, ముల్లంగి 20, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 40, చౌళికాయలు 30, క్యాప్సికమ్ 35, చిక్కుడుకాయలు 35, ఆనపకాయలు 40, క్యారెట్ 40, బీన్స్ 40, క్యాబేజీ 40, నిమ్మకాయలు (వంద)250, అల్లం 75.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : గౌరి : విత్ లవ్, గాయత్రి : బార్బర్ ప్రేమిస్తా, శ్రీచిదంబరం, గౌతమి : పద్మ, నీ కోసం : 3, ఎస్.వి సినిమా, త్రివేణి : సుమతీ శతకం, అనగనగా ఒక రాజు, శాంతి : మన శంకర వరప్రసాద్. తేజస్విని : భర్త మహాశయులకు విజ్ఞప్తి, సుధా : హనీ.

పథకానికి గాంధీ పేరు కొనసాగించాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు.. మార్చకుండా కొనసాగించాలని సీపీఎం మండల కార్యదర్శి శివశంకర్ కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీనాయక్‌కి గురువారం వినతి పత్రాన్ని అందించారు.

ప్రతిభ పాటవాలు.. విజ్ఞాన దీపికలు

జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి గురువయ్యచెట్టి, ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి, న్యాయనిర్ణేతలతో బహుమతులు అందుకున్న విద్యార్థులు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యావిషయ పోటీలు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించే దీపికలని జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి గురువయ్యచెట్టి పేర్కొన్నారు. గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రాంతీయస్థాయి ప్రతిభ పాటవ పోటీలు కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పోటీలు జరిగాయి. 'మాతృభాష ప్రాముఖ్యత, దాని పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలు' అనే అంశంపై వ్యాసరచన, 'నీటి సంరక్షణ, నిర్వహణ- ప్రతి నీటి బొట్టు విలువైనది' అనే అంశంపై చిత్రలేఖనం, 'ఆరోగ్యమే మహాభాగ్యం, మానసిక, శారీరక ఆరోగ్యానికి పాటించాల్సిన ఆహారపు అలవాట్లు, జీవనశైలి' అనే అంశంపై ఉపన్యాసం, 'వర్తమాన, జనరల్‌నాలెడ్జి' అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీవీఈవో మాట్లాడుతూ మానవీయ విలువలు తగ్గిపోతున్న తరుణంలో ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ సృజనాత్మకతను వెలికి తీయడానికి ప్రతిభా పోటీలు నిర్వహించడం హర్షనీయమన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అధ్యాపకులు వెంకటరమణ, లక్ష్మీనారాయణ, అక్బర్, విజయలక్ష్మి, కళాసాగర్ డ్రాయింగ్ మాస్టర్ కత్తి విజయ్‌కుమార్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

విజేతల వివరాలు ఇలా..

✤ **వ్యాసరచన:** ప్రథమ జోయనాజ్ (మాంటిస్సోరి), ద్వితీయ మన్విజ్ఞ (కేఎస్ఆర్), తృతీయ సారిక (శ్రీసాయి విద్యానికేతన్).

✤ **చిత్రలేఖనం:** ప్రథమ మహాదేవ (శ్రీకృష్ణదేవరాయ నగరపాలక పాఠశాల), ద్వితీయ ఆదర్శ్ (గ్లోబల్), తృతీయ నందిత లక్ష్మి (ప్రసాద్ కాన్సెప్ట్).

✤ **ఉపన్యాసం:** ప్రథమ మైత్రి (నవభారత్), ద్వితీయ ప్రవీణ్‌కుమార్ (నవభారత్), తృతీయ కౌసల్య (కేఎస్ఆర్).

✤ **క్విజ్ :** ప్రథమ పణవిన్ కార్తికేయ (మాంటిస్సోరి), ద్వితీయ జస్వంత్‌కుమార్ (శ్రీసాయి విద్యానికేతన్), తృతీయ జయశ్రీ (కేఎస్ఆర్).

ప్రయాణ ప్రాంగణాల మెరుగుకు చర్యలు

అనంతపురం ఆర్టీసీ, న్యూస్‌టుడే: ఆర్టీసీ ప్రజా రవాణా అధికార కార్యాలయ నిర్మాణం 30 ఏళ్ల తర్వాత సాకారం అవుతోందని కడప జోన్ జోనల్ ఛైర్మన్ పూలనాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. అనంతపురం ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో రూ.1.80 కోట్లతో కార్యాలయ నిర్మాణానికి గురువారం పూజలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనంతపురం డిపోకు 50 ఈ-బస్సులు వస్తున్నాయన్నారు. వాటితో 10 ప్రాంతాలకు సిటీ సర్వీసులుగా వినియోగించనున్నామన్నారు. గుత్తిలో రూ.6కోట్లతో కొత్త ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం, రాయదుర్గంలో బస్టాండ్ విస్తరణ పనులు, మడకశిర, కదిరి, ధర్మవరం, పెనుకొండలో పనులు ఇప్పటికే ప్రారంభించామన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ సర్వేలో 75శాతం రేటింగ్‌లో ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, తెదేపా జిల్లా కార్యదర్శి శ్రీధర్ చౌదరి, డీఈ సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

గోడు వినిపించండి

రాంనగర్: రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలపై ప్రస్తావించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. రెండోరోజు గురువారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. హామీ పత్రంపై ఎమ్మెల్యే సంతకం చేయించుకున్నారు. అనంతరం ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోపీకృష్ణ, కార్యదర్శి రామూనాయక్‌లు మాట్లాడుతూ వేతన సవరణ, నాలుగు విడతలు డీఏ, సరెండర్ లీవులు, తదితర ప్రయోజనాలు అందాల్సి ఉందని ఎమ్మెల్యేకు తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలైన సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించేలా చూడాలన్నారు.

జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: కక్కలపల్లి సమీపంలోని శ్రీచైతన్య ఐపీఎల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు వివిధ జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో బంగారు పతకాలు, నగదు బహుమతులు సాధించారు. డాక్టర్ హోమీబాబా బాల వైజ్ఞానిక పరీక్షల్లో 323 మంది విద్యార్థులు అర్హత సాధించారు. అందులో 100 మందికి బంగారు పతకాలు, 52 మందికి నగదు బహుమతులు దక్కాయి. ఐఏపీటీలో నలుగురు విద్యార్థులకు పతకాలు దక్కాయి. ఏటక్యూఎం పరీక్షల్లో 8 మంది జాతీయస్థాయికి అర్హత సాధించారు. విద్యార్థులను ఏజీఎం సుబ్బారెడ్డి అభినందించి సన్మానించారు.

వైభవం.. ఆలయ వార్షికోత్సవం

అలంకరణలో మహాగణపతి

అనంత సాంస్కృతికం: నగరంలోని పీటీసీ ఆవరణలోని కామితార్థ మహా గణపతి ఆలయ వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపకుడు, ప్రధాన అర్చకుడు సత్యనారాయణరావు సారథ్యంలో అర్చక బృందం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. మూల మూర్తులకు పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు.

15 వరకు జీఆర్టీ జ్యువెలరీ సిల్వర్ కలెక్షన్ ఎగ్జిబిషన్

కమలానగర్, న్యూస్‌టుడే : జీఆర్టీ జ్యువెలరీ షోరూమ్‌లో జనవరి 21 నుంచి ఫిబ్రవరి 15 వరకు సిల్వర్ కలెక్షన్ ఎగ్జిబిషన్ అండ్ సేల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఆభరణాలు, డిన్నర్ సెట్లు, పూజాసామగ్రితో పాటు 92.5 సిల్వర్ కలెక్షన్ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. కొన్నింటిపై తరుగు 25 శాతం, వెండి ఆభరణాల ఎమ్మార్పీపై 10శాతం తగ్గింపుతో అందుబాటులో ఉంచామన్నారు. ఏపీ, టీజీ, కేఎన్‌లలో ఉన్న జీఆర్టీ జ్యువెలరీ షోరూమ్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు.

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే : రాజముద్రతో ముద్రించిన కొత్త పట్టాదారుల పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్నామని సర్పంచి శివశంకర్ తెలిపారు. గురువారం అనంతపురం గ్రామీణం చిన్నంపల్లి పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. సజ్జలకాలవ రెవెన్యూ గ్రామంలో భూముల రీసర్వే పూర్తయిందన్నారు. మొత్తం 360 పట్టాదారు పాసుపుస్తకాలకు గాను 250 మందికి పంపిణీ చేశామన్నారు. మిగిలిన 110మందికి త్వరలో అందిస్తామన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సందీప్, వీఆర్వో రాజు పాల్గొన్నారు.

సారూ.. మురుగు పారుతోంది

రుద్రంపేటలోని మారుతీనగర్ ఎక్స్‌టెన్షన్ సీఎస్ఆర్ అపార్ట్‌మెంట్ ఎదురుగా మురుగునీటి కాలువ స్తంభించింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని చోదకులు వాపోతున్నారు. రోడ్డుపై మురుగు పారుతుండటంతో స్థానికులు ప్రయాణిస్తున్న సమయంలో జారి ప్రమాదాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నగర కార్పొరేషన్ అధికారులు స్పందించి మురుగు రోడ్డుపైకి చేరకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రుద్రంపేట**

వృక్షాలకు ముప్పు.. చేయవద్దు తప్పు

ఆకతాయిల దుశ్చర్యలకు ఎస్కేయూలో చెట్లు కాలిపోయాయి. ఎస్కేయూ బీఈడీ కళాశాలకు సమీపంలోని చెట్ల కింద ఉన్న గడ్డి ఎండిపోయింది. బుధవారం గుర్తుతెలియని వ్యక్తులు ఆ ఎండుగడ్డికి నిప్పుపెట్టారు. ఆ ప్రాంతంలో జనసంచారం తక్కువగా ఉంటుంది. మంటలు చెలరేగినా ఎవరికీ తెలియలేదు. ఆ మంటలకు చెట్లు కాలిపోయాయి. ప్రతి సంవత్సరం ఇలా ఎండుగడ్డికి నిప్పు పెడుతుండటంతో వృక్షసంపద మాయం అవుతోంది. **- న్యూస్‌టుడే, ఎస్కేయూ**

ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని అపుస్మా నాయకులు విద్యాశాఖ జేడీ సుబ్బారావుకి వినతి పత్రం సమర్పించారు. అనుమతుల మంజూరు, ఇతర నిబంధనల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల సంఘం నాయకులు రవిచంద్రారెడ్డి, రమణారెడ్డి, రాఘవేంద్ర, నరేంద్ర తదితరులు జేడీ సుబ్బారావుకి సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

నులిపురుగులతో జాగ్రత్త

ఆత్మకూరు, న్యూస్‌టుడే: చిన్నారులు నులిపురుగులతో జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారిని సభిహాసుల్తాన సూచించారు. మండల కేంద్రంలోని ఆర్‌హెచ్‌సీలో గురువారం నులిపురుగుల పోస్టర్లను విడుదల చేశారు. ఆమె మాట్లాడుతూ చిన్నారులు చేతులను శుభ్రంగా ఉంచుకోకుండా తినుబండారాలను తీసుకుంటే కడుపులో నులిపురుగులు ఉత్పత్తి అవుతాయని వివరించారు

అవీ.. ఇవీ.. అన్నీ..

9న రాష్ట్ర వ్యాప్త నిరసన

ఆజాద్‌నగర్ : ఉద్యోగ నియామక క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ.. ఎన్నికల హామీలను గాలికి వదిలేసిన ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని భారత యువజన సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్‌కుమార్ పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

టెట్ మినహాయించాలని ధర్నా

ఎస్కేయూ, : ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలు మినహాయించాలని డిమాండ్ చేస్తూ ఏఐజేఎసీటీఓ ఆధ్వర్యంలో దిల్లీలో ఎస్టీయూ నాయకులు ధర్నా నిర్వహించారు. గురువారం జంతర మంతర్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు, కృష్ణమూర్తి సుధాకర్, హైమావతి పాల్గొన్నారు.

సమస్యను వేగంగా పరిష్కరించాలి

అనంత నగరపాలక: ప్రతి సమస్యను వేగంగా పరిష్కరించాలని అహుడా ఛైర్మన్ వరుణ్ పేర్కొన్నారు. గురువారం అహుడా కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కారవేదిక నిర్వహించారు. సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు. అనధికారిక లేఅవుట్లను క్రమబద్ధీకరించాలన్నారు.

రీయింబర్స్‌మెంట్ బిల్లులు చెల్లించండి..

రుద్రంపేట: సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మల్లీశ్వరిని గురువారం ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా నాయకులు కలసి డైరీ అందజేసి ఆమెను అభినందించారు. జిల్లాలోని పెన్షనర్లకు సంబంధించిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్స్‌ను పరిశీలించి బిల్లులు మంజూరు చేయాలని అధ్యక్ష, కార్యదర్శి పెద్దన్నగౌడ్, జయరామప్ప కోరారు.

మార్కెట్ వేలం వాయిదా

అనంత నగరపాలక: కూరగాయల మార్కెట్ వేలం పాట వాయిదా వేసినట్లు కమిషనరు బాలస్వామి తెలిపారు. 2026-27 సంవత్సరానికి సంబంధించి వేలం గురువారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించారు. సెక్యూరిటీ ధరావతు, నగదు డిపాజిట్ చెల్లించనందువల్ల ఈనెల 12న మరోసారి వేలం నిర్వహిస్తామన్నారు.

హెడ్‌కానిస్టేబుల్ మృతికి నివాళి

అనంత నేరవార్తలు: అనంతపురం ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ సుబ్బరాజు మృతదేహానికి గురువారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఇతను 1996లో కానిస్టేబుల్‌గా చేరారు. స్థానిక నవోదయ కాలనీలో నివాసముంటున్న ఆయన జిల్లా ఏఆర్ విభాగంలో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఆయన బుధవారం రైలు కిందపడి మృతి చెందాడు. ఆయనకు భార్య రాధమ్మ, కుమారుడు మాధవ్, కుమార్తె మేఘనలు ఉన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి: సీఐటీయూ

ఆర్కేనగర్: కార్పొరేటు యజమానులకు శ్రామికుల కష్టాన్ని దోచిపెట్టేలా కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ ఈనెల 12న కార్మిక సంఘాలు చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు పిలుపునిచ్చారు.

దస్త్రాలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యాశాఖలో దస్త్రాల కదలిక, విచారణలు గురించి పట్టించుకోవడం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని విద్యాశాఖ జేడీ సుబ్బారావు హెచ్చరించారు. గురువారం ఆర్డీటీ ప్రత్యేక అవసరాల పాఠశాలలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల విద్యాశాఖ, సమగ్రశిక్షా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు, బోధనేతర ఉద్యోగులపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేయకుండా సస్పెండ్ చేసి మూలన పడేస్తున్నారన్నారు. కోర్టు కేసులకు సరైన నివేదిక అందించడం లేదని నిలదీశారు. ప్రైవేటు పాఠశాలల అనుమతుల మంజూరులో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీఈవోలు ప్రసాద్‌బాబు, కిష్టప్ప, ఏడీలు మునీర్‌ఖాన్, శ్రీనివాసరావు, ఉప, మండల విద్యాశాఖాధికారులు, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

15న శివకోటిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

అనంత సాంస్కృతికం: బెంగళూరు రోడ్డు శివకోటి శ్రీపీఠంలో ఈనెల 15న మహాశివరాత్రికి సంబంధించిన పలు ధార్మిక కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం యమపూజలు జరుగుతాయన్నారు. అర్ధరాత్రి లింగోద్భావ కాల మహాపూజలు, రాత్రి 8గంటలనుంచి శ్రీలలిత కామ సుందరులకు కల్యాణ మహోత్సవం ఉంటుందని తెలిపారు. యమపూజలు ఉదయం 6, 9, 11గంటలకు దంపతులు (ఇద్దరితో మాత్రమే) లేక భక్తుల తమ స్వహస్తాలతో షోడశో మండపంలోని శివలింగానికి అభిషేకాలు చేయిస్తామన్నారు. మరింత సమాచారానికి 85008 50026, 94901 23223, 70366 76676 నంబర్లను సంప్రదించాలని వారు సూచించారు.

ఎన్‌ఎస్‌ఎస్ సేవలు విస్తృతంగా నిర్వహించాలి

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జేఎన్‌టీయూ వీసీ ఆచార్య సుదర్శనరావు పేర్కొన్నారు. దిల్లీలో జనవరి 1 నుంచి 31వ తేదీ వరకూ జరిగిన రిపబ్లిక్ పరేడ్‌క్యాంపులో జేఎన్‌టీయూకి చెందిన ఎస్‌ఎస్‌ఎస్ వాలంటీరు హర్షితోదయ, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ అపర్ణ పాల్గొన్నారు. వారు పరేడ్ శిబిరం నుంచి తిరిగి వచ్చిన సందర్భంగా వారిని వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మమత అభినందించారు.

హరిహర దేవాలయంలో సామూహిక వ్రతంలో మహిళలు

ఆధ్యాత్మిక శోభతో విలసిల్లిన ఆలయాలు

అనంత సాంస్కృతికం: పౌర్ణమి అనంతరం వచ్చే చవితి రోజున సంకష్ట హర చతుర్థి జరపడంతో నగరంలోని విఘ్నేశ్వరాలయాలు గురువారం భక్తులతో నిండిపోయింది. ఉదయం నుంచి ఉపవాసం చేసి సాయంత్రం గణనాథుడిను పూజిస్తే శుభం కలుగుతుందని వారి విశ్వాసం. బెంగళూరు రోడ్డులోని శివబాలయోగి ఆశ్రమం, మూడో రోడ్డులోని బాబా మందిరం, హౌసింగ్‌బోర్డు వేంకటేశ్వరాలయం, అశోక్‌నగర్‌లోని సత్యదేవాలయం, హరిహర దేవాలయం, చెరువుకట్టపై బాబామందిరం, రాంనగర్ వరసిద్ధి వినాయకస్వామి ఆలయం, పాతూరు దత్తమందిరం, మొదటి రోడ్డు శివాలయాలకు భక్తులు తరలి వచ్చారు. స్వామివారిని పుష్పాలతోపాటు కుడుముల హారాలతో అలంకరించారు.

ఇంటింటికీ అధికారులు..



పదోతరగతి విద్యార్థి ఇంట్లో చర్చిస్తున్న విద్యాశాఖ జేడీ సుబ్బారావు, తదితరులు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యాశాఖాధికారులు పదో తరగతి విద్యార్థుల ఇంటిబాట పట్టారు. విద్యాశాఖ రాష్ట్ర సంయుక్త సంచాలకులు సుబ్బారావు, డీఈవో ప్రసాద్‌బాబు, డిప్యూటీ డీఈవో శ్రీనివాసరావు తదితరులు గురువారం అనంతపురం గ్రామీణం కందుకూరు గ్రామానికి వెళ్లారు. పది చదువుతున్న విద్యార్థుల ఇళ్ల కెళ్లారు. పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతున్నారో తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సమీపిస్తుడటంతో పిల్లలను చదివించాలని సూచించారు.

లాటరీతో బార్ల లైసెన్సుదారుల ఎంపిక

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలోని అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం మున్సిపాలిటీల్లో 2025-28 లీజు కాలానికి ఏడు బార్లకు ఇప్పటికే 17 దరఖాస్తులు స్వీకరించారు. వీటిలో అనంతపురంలో మూడు బార్లకు 12, గుంతకల్లులో ఒక బార్‌కు 4, మరొక బార్‌కు ఒక దరఖాస్తు వచ్చాయి. గురువారం నగరంలోని ఎక్సైజ్ సూపరింటెండెంటు కార్యాలయంలో నాలుగు బార్లకు లైసెన్సుదారులను ఎంపిక ప్రక్రియ చేపట్టారు. అసిస్టెంటు కలెక్టర్ సచిన్ రహర్ హాజరై లాటరీ తీశారు. నాలుగు దరఖాస్తులు రాని బార్లకు దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 7వ తేదీ వరకు పొడిగించారు.

అభివృద్ధి ఓర్వలేక బురదజల్లుతున్నారు: ఎమ్మెల్యే

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే : 'గత ఎన్నికల్లో 60 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న అనంతవెంకట్రామిరెడ్డిని ఓడించాం. అదంతా కార్యకర్త కృషి ఫలితమే'నని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం అర్బన్ తెదేపా కార్యాలయంలో 10, 11 క్లస్టర్ల ఇన్‌ఛార్జులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 'సామాన్య కార్యకర్త నుంచి నా ప్రయాణం మొదలైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నన్ను ఎమ్మెల్యే స్థాయికి తీసుకొచ్చారు. తెదేపాలో సామాన్య కార్యకర్త ఏ స్థాయికి వెళ్తారో చెప్పడానికి నేనే ఒక ఉదాహరణ. గతంలో అనంతపురంలో 23 వేలు ఉన్న సభ్యత్వాలు ప్రస్తుతం 78 వేలకు చేరాయి. కార్యాచరణతో మేము పనిచేస్తున్నాం. చిన్నచిన్న వాటికి భయపడే ప్రసక్తేలేదు. గత 20 నెలల్లో ఎప్పుడు లేని విధంగా నగరంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయి. పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందజేశాం. నియోజకవర్గానికి ఎక్కువగా నామినేటెడ్ పదవులు వచ్చాయి, 11 మంది రాష్ట్ర డైరెక్టర్లు, ఛైర్మన్లుగా అవకాశం కల్పించాం. అయితే మనం చేసే అభివృద్ధి ఓర్వలేక కొందరు నన్ను దెబ్బతియ్యడానికే బురదజల్లుతున్నారు. అవన్నీ అధిష్ఠానం గమనిస్తోంది' అని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఆరోపణలు తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు.

కాలువలు నిర్మించారు.. మట్టిదిబ్బలు వదిలేశారు!

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగు కాలువల నిర్మాణం చేపట్టి పనులు పూర్తి చేశారు. సంతోషించే లోపే కాలువలు నిర్మించే సమయంలో తీసిన మట్టిని రోడ్డుపై అలాగే వదిలేశారు. వాహనదారులకు దుమ్ము, ధూళి ఎగసి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుత్తేదారులు పనులు పూర్తి చేసి నెలలు గడుస్తున్నా.. రోడ్డుపై మట్టిని అలాగే వదిలేస్తున్నారు.

దుమ్ము రేగుతోంది

నగరంలోని త్రివేణి వంతెన కూడలి నుంచి శ్రీకంఠం కూడలి వరకు కొద్దిరోజుల క్రితం కాలువ నిర్మాణం చేపట్టారు. ఎన్నో ఏళ్ల అనంతరం నిర్మాణం చేయడంతో ప్రజలు సంతోషించారు. రద్దీ రహదారైనా పనుల సమయంలో వాహనాలను మళ్లించి పనులు పూర్తి చేశారు. పనులు పూర్తయి నెల కావస్తున్నా రోడ్డు మీద మట్టి అలాగే వదిలేయడంతో వాహనాల్లో వెళ్లే వారిపై దుమ్ము ఎగసిపడుతోంది.

రోడ్డు మీదే కుప్పలుగా..

గడియారం స్తంభం ఉపరితల వంతెన కింద రైల్వే ట్రాక్ వెళుతోంది. ట్రాక్ పక్కనే వెంకటరెడ్డి కాలనీ ఉంది. కొద్దిరోజుల క్రితం నివాసాల ముందు కాలువ నిర్మాణం చేపట్టారు. కాలువలో చెత్తాచెదారం, మట్టి రోడ్డు మీద పడేశారు. ఇళ్ల ముందే మట్టి దిబ్బలను వదిలేశారు. రాత్రి విష పురుగులు వస్తుండటంతో భయపడుతున్నారు.

నేటి నుంచి గ్రామీణ ఉత్పత్తుల ప్రదర్శన

అనంత గ్రామీణం (తపోవనం), న్యూస్‌టుడే: నాబార్డు సహకారంతో ఈ నెల 6 నుంచి 8వరకు నగరంలోని సాయినగర్‌లో ఉన్న అంబేడ్కర్ భవన్‌లో అనంత గ్రామీణ మహోత్సవం నిర్వహించనున్నట్లు నాబార్డు డీడీఎం అనురాధ తెలిపారు. మూడు రోజుల పాటు నేస్తం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రదర్శనలో వివిధ జిల్లాల నుంచి చేనేత కార్మికులు, స్వయం సహాయక సంఘాలు, రైతులు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శిస్తారని ఆమె వివరించారు. ఉమ్మడి జిల్లా వాసులు ఈ ప్రదర్శనలో పాల్గొని ఆయా వర్గాల వారు తయారు చేసిన వాటిని కొనుగోలు చేసి ప్రోత్సహించాలని ఆమె కోరారు.

(c) eenadu

ఈనాడు అన్నమయ్య

శుక్రవారం ఫిబ్రవరి 6, 2026

ప్రతిభ చూపించి.. విజయం సాధించి

'ఈనాడు -ఈటీవీ' ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉమ్మడి జిల్లా స్థాయి ప్రతిభ పాటవ పోటీలు గురువారం నిర్వహించారు. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఇందుకు వేదికైంది. శాంతి భద్రత విభాగం అదనపు ఎస్పీ కె. రవి మనోహరాచారి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, తిరుపతి (విద్య)

జిల్లాస్థాయి విజేతలతో ముఖ్యఅతిథి అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, ఎన్‌ఎస్‌యూ వీసీ జీఎస్‌ఆర్ కృష్ణమూర్తి, ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీధర్‌లాల్, న్యాయనిర్ణేతలు

రేకులకుంటకు జలహారతి

రామాపురం మండలం సుద్దమల్ల పంచాయతీలోని రేకులకుంటకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గురువారం జలహారతి నిర్వహించారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు ప్రతి చెరువుకు నీరు నింపుతున్నామన్నారు. కృష్ణా జలాలను హంద్రీ-నీవా కాలువ ద్వారా వెలుగల్లు ప్రాజెక్టుకు చేర్చుతామన్నారు. ప్రాజెక్టులో నీరు సమృద్ధిగా ఉందని, వేసవిలో సాగు, తాగునీటి సమస్య ఉండదన్నారు. జలవనరులశాఖ అధికారులను మంత్రి సత్కరించారు. - న్యూస్‌టుడే, రామాపురం

వన్యప్రాణులకు ఆహారం.. రూ.10తో సహకారం

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: పర్యావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషించే వన్యప్రాణులకు రూ.10తో ఆప్తులుగా నిలిచే అద్భుత అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. ధనిక, పేద తారతమ్యం లేకుండా ఎవరైనా తాహతును బట్టి ఆపన్న హస్తం అందించొచ్చు. అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూపార్కులోని వన్యప్రాణులను ఆదుకోవడం, దత్తత తీసుకోవడం ద్వారా చేయూత నివ్వొచ్చు. వీటి దత్తతకు ముందుకొచ్చే దాతలకు గుర్తింపునివ్వడంతో పాటు సదుపాయాలను, ఆదాయ పన్ను మినహాయింపు కల్పిస్తారు.

తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాల 1254.71 హెక్టార్ల విస్తీర్ణంతో ఆసియాలోనే రెండో అతిపెద్దది. శేషాచలం అడవుల చెంత సహజసిద్ధ అడవిలో మైథలాజికల్ థీమ్‌తో 1987లో దీన్ని ప్రారంభించారు. ఇందులో 289 హెక్టార్లలో వన్యప్రాణుల నివాస స్థావరాలు, సఫారీలు, సందర్శకుల ఆరామాలు ఏర్పాటు చేశారు. 84 రకాలకు చెందిన 1040 పక్షులు, జంతువులను సంరక్షిస్తున్నారు. వీటి పోషణకు సహకరించేలా వన్యప్రాణుల దత్తత కార్యక్రమాన్ని జూ అధికారులు ప్రోత్సహిస్తున్నారు. వాటికి ఒక్కరోజు నుంచి లైఫ్ టైమ్ వరకు అవసరమైన ఆహారాన్ని అందించేందుకు అవకాశం కల్పిస్తోంది.

ఏం తింటాయంటే..

జూపార్కులో వన్యప్రాణులకు ఉదయం, రాత్రివేళ రెండు పూటలు మాత్రమే ఆహారం అందజేస్తారు. మాంసాహార జంతువులకు ఉదయం పాలు, చికెన్, గుడ్లు; సాయంత్రం బీఫ్ పెడతారు. మంగళవారం మాంసాహారం బదులుగా నీరు, పాలు ఇస్తారు.



- సింహాలు, పెద్దపులులు, తెల్లపులులు, చిరుతపులులకు రోజుకు 5-6 కిలోల బీఫ్, 2 కిలోల కోడి మాంసం, అర లీటరు పాలు ఆహారంగా ఇస్తారు.
- తోడేళ్లు, అడవికుక్కలకు కోడిమాంసం, బీఫ్ పెడతారు.
- ఏనుగులకు 200 కిలోల గడ్డి, 4 కిలోల రాగి సంగటి, బెల్లం, బీట్‌రూట్, అరటిపండ్లు, కాండం, చెరకు, పుచ్చకాయ, గుమ్మడికాయలు, క్యారెట్ రెండుపూటలా ఇస్తారు.
- చిలుకలు ఇతర పక్షులకు కూరగాయలు, చిరుధాన్యాలు ఆహారంగా పెడతారు.
- జింకలు, ఇతర శాకాహార జంతువులకు క్యారెట్, బీట్‌రూట్, అరటిపండ్లు, పుచ్చకాయ, కీరకాయ, పచ్చగడ్డి, ఎండుగడ్డి, నానపెట్టిన పెసర, ఆకుకూరలు, క్యాటిల్ ఫీడ్ ఆహారంగా పెడతారు.

ఒక్కరోజు ఆహారానికి ఖర్చు

- సింహాలు, పులులు, చిరుతలు: రూ.990 -1330
- ఎలుగు బంటి: రూ.480
- ఇతర మాంసాహార జంతువులు: రూ.130
- ఏనుగులు, నీటి ఏనుగులు: రూ. 2,350
- శాకాహార జంతువులు: రూ.10-380

రూ.10కు మించి ఎంతైనా ఇవ్వొచ్చు

సామాజిక బాధ్యతతో, వన్యప్రాణులపై ప్రేమ, మమకారాలతో దాతలు తమ, ఆప్తుల పుట్టినరోజులు, సంస్మరణ దినోత్సవాలు, పెళ్లిరోజులను పురస్కరించుకుని రూ.10 నుంచి రూ.35 లక్షల.. అంతకుపైన ఎంతైనా విరాళంగా ఇవ్వొచ్చు.

పన్ను మినహాయింపు..

దాతలకు ఎనిమిది స్థాయిల్లో ధ్రువపత్రాలు అందజేయడంతోపాటు ఆదాయ పన్ను మినహాయింపు, జూ ఉచిత ప్రవేశం, జూ అధికారిక వెబ్‌సైట్‌లో, వన్యప్రాణుల నివాస స్థావరాల ముందు దత్తత తీసుకున్న వారి పేర్లు, ఫొటోలు ప్రదర్శిస్తారు.

ఎవరిపేరున ఇవ్వాలంటే..

దాతలు తమ విరాళాలు, డిపాజిట్లను క్యూరేటర్, ఎస్వీ జులాజికల్ పార్కు, తిరుపతి పేరున చెక్కుల రూపంలో అందజేయవచ్చు. కెనరా బ్యాంకు తిరుపతి ప్రధాన బ్రాంచిలో చెల్లేలా ఖాతా నంబరు 31712 21004 0128కు పంపాలి. ఇతర వివరాలకు క్యూరేటర్ నంబర్ 94408 10066ను సంప్రదించవచ్చు.



మాయదు.. తడవదు

ఇదేంటి కుళాయి కింద ఉంచినా బట్ట తడవలేదని అనుకుంటున్నారా.. అవును.. ఈ వస్త్రం తడవదు.. బయటకు వెళ్లినా మాయదు. ఇది నానో పార్టికల్స్‌తో తయారు చేసిన ఫ్యాబ్రిక్ వస్త్రం. ప్రకృతిలో తామర ఆకులు నీటితో తడవకుండా, వాటికి అవే శుభ్రం చేసుకుంటాయి. దీని నుంచి ప్రేరణ పొంది.. తయారు చేసిన ఫ్యాబ్రిక్ వస్త్రం తిరుపతి రీజినల్ సైన్స్ సెంటర్‌లో నూతనంగా ప్రారంభించిన బయో మిమిక్రీ గ్యాలరీలో కనిపించింది. వీటిని శుభ్రం చేసేందుకు సబ్బు అవసరం ఉండదు. నీరు సైతం పొదుపుగా ఉపయోగించవచ్చని సైన్స్ సెంటర్ ప్రదర్శనశాల సిబ్బంది పురుషోత్తం తెలిపారు.

- ఈనాడు, తిరుపతి

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే): శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటలు, రూ.300 ఎస్‌ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. బుధవారం శ్రీవారిని 68,586 మంది దర్శించుకున్నారు. రూ.3.71 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

12వేల టోకెన్ల జారీ: తిరుపతిలో గురువారం శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు 12 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శుక్రవారం ఉ.11 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది.

మ్యుటేషన్లలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

మదనపల్లె గ్రామీణ: మ్యుటేషన్లలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ నిశాంత్‌కుమార్ హెచ్చరించారు. గురువారం మదనపల్లెలో జిల్లాలోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లకు మ్యుటేషన్లు, భూ రికార్డుల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఆమోదం పొందిన, తిరస్కరించిన దస్త్రాలపై స్పష్టమైన కారణాలు రాయాలన్నారు. అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. మార్చి, ఏప్రిల్ మాసాల్లో పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. సకాలంలో మ్యుటేషన్లకు పరిష్కారం చూపిన కురబలకోట వీఆర్వో శ్రీనివాసులును కలెక్టర్ అభినందించారు.

మీ పిల్లల ఆరోగ్యం.. మా బాధ్యత

■ పేద విద్యార్థులకు అండగా ఆర్‌బీఎస్‌కే

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలతో పాటు వివిధ రకాల జబ్బులకు చికిత్సలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) ప్రారంభించింది. 18 ఏళ్లలోపు వయసున్న విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి..అవసరమైన వారికి చికిత్సలు అందిస్తున్నారు.

● మదనపల్లె మండలానికి చెందిన బాలుడి గుండెకు రంధ్రం ఉండటంతో ప్రైవేటు వైద్యానికి రూ.3-4 లక్షలు ఖర్చు అవుతుందని తెలిసి తల్లిదండ్రులు ఆర్‌బీఎస్‌కేను సంప్రదించారు. తిరుపతి పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్స చేయించారు.

ఆర్‌బీఎస్‌కేలో చిన్నారులకు వ్యాయామ సాధన

వీటిపై ప్రత్యేక దృష్టి

ఆర్‌బీఎస్‌కే ద్వారా వివిధ రకాల జబ్బులపై వైద్య సిబ్బంది దృష్టి పెడుతున్నారు. పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు, డౌన్ సిండ్రోమ్, న్యూరల్ ట్యూబ్ లోపాలు, చీలిక పెదవి, క్లబ్ ఫుట్, తుంటి అభివృద్ధి డిస్ప్లాస్పియా, దంతక్షయం, రూమాటిక్ గుండెజబ్బులు, రియాక్టివ్ ఎయిర్‌వే వ్యాధి, ఓటీటీఎస్, చర్మ సంబంధిత జబ్బులు, తీవ్రమైన రక్తహీనత విటమిన్ ఏ, డి, లోపం, పోషకాహార లోపం, ఆటిజం, అభ్యాస రుగ్మతలు, శ్రద్ధలోటు, హైపర్యాక్టివిటీ డిజార్డర్, దృష్టి, వినికిడి వంటి సమస్యలను పిల్లల్లో గుర్తిస్తున్నారు.

3 లక్షల మందికి పరీక్షలు..

జిల్లాలో 3,00,022 మంది విద్యార్థులు ఉన్నారు. ఏడాది కాలంలో అందరికీ పరీక్షలు చేసి హెల్త్‌కార్డులు అందజేశారు. మరో 24,808 కార్డులు ఇవ్వాల్సి ఉంది. గతేడాది చేసిన పరీక్షల్లో 4,447 మందికి వివిధ రకాల సమస్యలున్నట్లు గుర్తించారు. వీరిని స్థానిక ఆసుపత్రులు లేదా మదనపల్లెలోని డీఈఐసీ కేంద్రంలో చికిత్సలు అందజేస్తున్నారు.

48 రకాల సేవలు..



జిల్లాలో విద్యార్థులకు పరీక్షలు చేసి లోపాలు గుర్తిస్తున్నాం. చీలిక పెదవి, గుండె, కళ్లు, చెవులు, వంకర కాళ్ల సమస్యలతో బాధపడేవారికి ఆర్‌బీఎస్‌కే ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు అందిస్తున్నాం. డీఈఐసీ కేంద్రంలో 48 రకాల జబ్బులకు చికిత్స చేస్తున్నారు. వైద్య సిబ్బంది పాఠశాలకు వచ్చే సమయంలో విద్యార్థులు పరీక్షలకు హాజరై సేవలు వినియోగించుకోవాలి.

- శివప్రతాప్, ఆర్‌బీఎస్‌కే జిల్లా అధికారి

కాళ్లకు చక్రాలు.. మెడలో పతకాలు

ధనరాజ్

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరుకు చెందిన ధనరాజ్ రోలర్ స్కేటింగ్‌లో రాణిస్తూ సత్తా చాటుతున్నాడు. నారాయణవనం మండలం ఇప్పతాంగాల్‌కు చెందిన విజయ్‌కుమార్, సాగ్ని దంపతులు కుటుంబ పోషణ కోసం పుత్తూరులోని బెస్తవీధిలో ఉంటున్నారు. విజయ్‌కుమార్ కూలి పనులు, భార్య హోటల్‌లో పనిచేస్తున్నారు. వీరికి ధనరాజ్, ప్రతాప్ ఇద్దరు కుమారులు. ధనరాజ్ పుత్తూరు ప్రధాన జడ్పీ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి, ప్రతాప్ 6వ తరగతి చదువుతున్నారు. ధనరాజ్ రోలర్ స్కేటింగ్‌పై మక్కువ చూపడంతో శిక్షణ ఇప్పించారు. ఇటీవల తిరుపతిలో జరిగిన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచాడు. రెండు రోజుల క్రితం చెన్నైలో జరిగిన అంతర్జాతీయ స్కేటింగ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచాడు. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలన్నదే తన లక్ష్యమని ధనరాజ్ చెబుతున్నాడు.

ఎంపీపీ ఎన్నిక మళ్లీ వాయిదా

ఖాళీగా కుర్చీలు

బి.కొత్తకోట: ఎంపీటీసీ సభ్యుల గైర్హాజరుతో బి.కొత్తకోట ఎంపీపీ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. వైకాపాకు చెందిన లక్ష్మీనర్సమ్మను ఆ పార్టీ ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానంతో గతేడాది తొలగించారు. పదవి ఎస్సీ మహిళకు రిజర్వు కాగా ఓసీ సామాజిక వర్గానికి చెందిన ఉప ఎంపీపీ రాధ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తుండటంతో ఎన్నిక అనివార్యమైంది. ఈసీ ఆదేశాలకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటామని రిటర్నింగ్ అధికారి అమరనాథరెడ్డి తెలిపారు.

వృద్ధులకు అటల్ ప్రయోజనం

ముకోసం

పుత్తూరు, న్యూస్‌టుడే: అటల్ పింఛను యోజనను కేంద్ర ప్రభుత్వం మరో ఐదేళ్లు కొనసాగించేందుకు నిర్ణయించింది. అసంఘటిత రంగ కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే ఈ పథకంతో వేల మందికి ప్రయోజనం చేకూరనుంది. వృద్ధాప్యంలో వారికి, అనంతరం వారి కుటుంబసభ్యులకు ఆర్థిక భరోసా లభించనుంది.

ఇవీ వివరాలు

- ఆదాయపు పన్ను చెల్లించేవారు మినహా 18-40 ఏళ్ల లోపు వయసు వారు అర్హులు.
- 18 ఏళ్ల వయసు వారు నెలకు రూ.210 చొప్పున చెల్లిస్తే 60 ఏళ్ల అనంతరం రూ.5 వేల వరకు పింఛను పొందవచ్చు.
- 39 సంవత్సరాల వయసు వారైతే రూ.1318 వరకు చెల్లించాలి.
- అన్ని తపాలా కార్యాలయాలు, ప్రభుత్వ రంగ బ్యాంకు శాఖల్లో ఖాతాలున్న వారు దరఖాస్తు సమర్పించాలి.
- చందాదారుడు మరణిస్తే నామినీకి అదే మొత్తం పింఛనుతో పాటు నిధి మొత్తాన్ని చెల్లిస్తారు. ఏక మొత్తం కింద రూ.8.5 లక్షల వరకు నామినీకి చెల్లించే వెసులుబాటు ఉంది.
- ఎంచుకున్న ప్రకారం నెలవారీ, మూడు, ఆరు నెలల్లో వాయిదా సొమ్ము బ్యాంకు లేదా తపాలా ఖాతా నుంచి పింఛను పథకంలోకి వెళ్తాయి. ఇలా చెల్లించిన సొమ్ము ఆధారంగా ప్రతి నెలా రూ.1000 నుంచి రూ.5 వేల వరకు పింఛను పొందొచ్చు.

రిజిస్ట్రార్ కార్యాలయంలో స్టాంపుల కొరత

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రూ.100, రూ.50 నాన్-జుడీషియల్ స్టాంపుల కొరత వేధిస్తోంది. జిల్లాలోనే మదనపల్లెలో అత్యధికంగా భూ క్రయవిక్రయాలు జరుగుతాయి. జిల్లా పునర్వ్యవస్థీకరణకు ముందు రోజుకు 30 - 45 మంది రిజిస్ట్రేషన్ స్లాట్లు నమోదు చేసుకునేవారు. జిల్లా కేంద్రమైనప్పటి నుంచి రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరగడంతో 79 స్లాట్ల నమోదుకు వెసులుబాటు కల్పించారు. ఈ క్రమంలో 65 - 70 రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఇందుకు తగ్గట్లుగా నాన్‌జుడీషియల్ స్టాంపులు అందుబాటులో లేవు. ఈ నెల ఒకటి నుంచి అమలు చేయాల్సిన భూ విలువల పెంపు తాత్కాలికంగా వాయిదా పడటంతో భూ క్రయవిక్రయాలు పుంజుకుంటున్నాయి.

ఉన్నవి ఇవే..

ప్రస్తుతం రూ.20 సంబంధించి 5 వేలు, రూ.10కి సంబంధించి 8వేల నాన్-జుడీషియల్ స్టాంపులు మాత్రమే ఉన్నాయి. భూ రిజిస్ట్రేషన్లకు 5 నుంచి 8 స్టాంపులు అవసరమవుతాయి.

ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్లతోపాటు ధ్రువపత్రాలు, అఫిడవిట్, అగ్రిమెంట్లకు రూ.100, రూ.50, రూ.20, రూ.10 నాన్ జుడీషియల్ స్టాంపులు ఉపయోగిస్తుంటారు. రూ.100, రూ.50 నాన్-జుడీషియల్ స్టాంపులు పూర్తిగా లేవు. వీటిని అందుబాటులోకి తేవడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. స్థానిక ఈ-స్టాంపుల విక్రయదారులు కొందరు ప్రతి స్టాంపుపై అదనంగా వసూలు చేస్తున్నారు. కొరతపై సబ్‌రిజిస్ట్రారు గురుస్వామిని వివరణ కోరగా రూ.100, రూ.50 స్టాంపులు కావాలని రూ.10 లక్షలతో ప్రతిపాదనలు పంపామని తెలిపారు.

ఎరువు.. బరువు

■ రబీలో రెండో దఫా పెరిగిన ధరలు

ప్రతి సీజన్‌లోనూ మిశ్రమ (కాంప్లెక్స్) ఎరువుల ధరలు పెరుగుతుండటంతో అన్నదాతలపై భారం పడుతోంది. ఈ ఏడాది రబీ ప్రారంభంలో ధరలు పెరిగాయి. నెల రోజులు కాకుండానే మరోసారి పెంచడంతో కర్షకులు ఆందోళన చెందుతున్నారు. ఈ సారి బస్తాకు రూ.50 నుంచి రూ.150 వరకు పెరగడంతో పెట్టుబడి వ్యయం మరింత పెరగనుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, మదనపల్లె పట్టణం

జిల్లా వ్యాప్తంగా రబీలో 27 వేల హెక్టార్లలో వరి, వ్యవసాయ పంటలు, కూరగాయలు, మామిడి సుమారు 4 వేల హెక్టార్లలో సాగు చేస్తున్నారు. ఖరీఫ్‌లో ఎరువుల వినియోగం పెద్దగా అవసరం ఉండదు ఎకరానికి రెండు మూడు బస్తాలు సరిపోతాయి. అదే రబీ వచ్చేసరికి కూరగాయలు, మామిడి, పండ్ల తోటలకు ఎరువుల వినియోగం ఎక్కువగా ఉంటుంది. రబీలో కాంప్లెక్స్ ఎరువులు సుమారు 3,290 టన్నులు వినియోగిస్తున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

ధరలు ఇలా (రూ.ల్లో)..

ఎరువు	రబీ ప్రారంభంలో	ప్రస్తుతం
15.15.15	1550	1650
20.20.0.13	1400	1500
10.26.26	1900	2100
14.35.14	1950	2150
16.16.16	1,600	1,675

ముడిసరకు పెరగడంతోనే..

దేశీయంగా మిశ్రమ ఎరువుల తయారీకి అవసరమైన ముడిసరకు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో వీటి ధరలు హెచ్చుగా ఉండటమే ధరల పెరుగుదలకు కారణమని తయారీ కంపెనీల ప్రతినిధులు, అధికారులు పేర్కొంటున్నారు. దీనిపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి మాట్లాడుతూ ఎంఆర్‌పీ ధరలకే ఎరువుల విక్రయాలు జరిగేలా చర్యలు చేపట్టామని తెలిపారు.

డీఏపీ ధర యథావిధిగానే..

ఉద్యాన, ఇతర పంటలకు అధికంగా వాడే డీఏపీ, మ్యూరెట్ ఆఫ్ పొటాష్ ధరలు యథావిధిగానే ఉన్నాయి. ప్రస్తుతం డీఏపీ బస్తా రూ.1350 కాగా.. పొటాష్ రూ.1800 ఉందని డీలర్లు చెబుతున్నారు.

మదనపల్లె, రాయచోటిల్లో అనిశా సోదాలు

మదనపల్లె నేరవార్తలు, రాయచోటి, న్యూస్‌టుడే: కడప, సత్యసాయి జిల్లాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై ఆరోపణల నేపథ్యంలో వారి సొంత ప్రాంతాలైన మదనపల్లె, రాయచోటిల్లో అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులు గురువారం సోదాలు చేపట్టారు. ● కడపలోని రిమ్స్‌లో సదరం ధ్రువపత్రం కోసం రూ.30 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎంఆర్‌డీ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ బుధవారం ఏసీబీకి చిక్కగా.. మదనపల్లెలోని బీకేపల్లెలో ఉన్న సుబ్బయ్య ఇంట్లో కడప, అనంతపురం అనిశా అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి విలువైన పత్రాలు, సామగ్రి దొరకలేదన్నారు.

భోజనం బిల్లుల ఆమోదానికి కక్కుర్తి

బాలాజీని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అనిశా అధికారులు

సత్యసాయి జిల్లా కదిరిలో వెనకబడిన తరగతుల శాఖ సహాయ అధికారి (ఏఎస్‌డబ్ల్యూవో) పురుం బాలాజీ అక్కడి వార్డెన్ లక్ష్మీనారాయణ నుంచి ఆహార బిల్లుల ఆమోదానికి రూ.15 వేలు లంచం తీసుకుంటూ అనిశాకు చిక్కారు. ఈ నేపథ్యంలో ఆయన స్వస్థలమైన రాయచోటి కొత్తపేట చలపతివీధిలోని ఆయన నివాసంలో అనిశా సీఐలు జయమ్మ, రామకృష్ణ ఆధ్వర్యంలో రాత్రి 11 గంటల వరకు సోదాలు కొనసాగించారు. ఇంట్లో రూ.20 లక్షల నగదు, సుమారు 15 తులాల బంగారం, మూడు కిలోల వెండి స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు స్థిరాస్తి పత్రాలు కొన్ని దొరకడంతో వాటిని నిశితంగా పరిశీలిస్తున్నారు.

నాలుగురోడ్ల కూడలిలో మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షురాలు షర్మిల

అమెరికా చేతిలో మోదీ బానిస: షర్మిల

కలికిరి, న్యూస్‌టుడే: అమెరికా చేతిలో మోదీ బానిసగా వ్యవహరిస్తున్నారని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర గురువారం కలికిరి నాలుగురోడ్ల కూడలిలో కాంగ్రెస్ బాధ్యుడు సోమ్‌శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై సుంకాలు సున్నా చేయడం దారుణమని, దీన్ని అమెరికానే ప్రకటించిందన్నారు. పాలు, నూనె, మాంసం, పరికరాల దిగుమతులపై ఇక పన్నులు ఉండవట.. ఇదే జరిగితే మన రాష్ట్ర రైతుల సంగతి ఏంటి? అని ప్రశ్నించారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి అయితే మన రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ఉంటుందా? అని వ్యాఖ్యానించారు.

ఈ బియ్యం చౌకేం కాదు!

☛ విక్రయిస్తే పోషక విలువలు వదులుకున్నట్లే

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా ప్రజలకు సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని 90 శాతం మంది ప్రజలు తెలియక రూ.15, రూ.20 చొప్పున విక్రయిస్తున్నారు. చౌకబియ్యంలో శరీరానికి అవసరమయ్యే పోషక విలువలను అవగాహన లేక వదులుకుంటున్నారు. రేషన్ బియ్యం ప్రజలకు సరఫరా చేయడానికి కేంద్ర, ప్రభుత్వం రైతులు, రైస్ మిల్లుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి బియ్యంగా మార్చి ప్రజలకు సరఫరా చేస్తోంది. ఈ ప్రక్రియలో ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చు పెడుతోంది. ఇదేమీ తెలియదన్నట్లుగా ప్రజలు వ్యవహరిస్తూ ఉచితంగా వచ్చిన బియ్యాన్ని.. వచ్చినకాడికి రానీలే అని అమ్ముకుంటున్నారు.

జిల్లాలో చౌకదుకాణాలు: 1,036
రేషన్ కార్డులు: 4,03,452
ఏఏవై: 36,033

పోషక విలువలివీ..

ఇతర రకాల బియ్యం లాగానే రేషన్ బియ్యంలోనూ శరీరానికి శక్తి నందించే కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. పోషకాహార లోపాల్ని ఎదుర్కోవడానికి ఇనుము, ఫోలిక్ ఆమ్లం, విటమిన్ బీ12 వంటి సూక్ష్మపోషకాలు నిండి ఉంటాయి. పాలిష్ చేయని బియ్యం సాధారణ తెల్లబియ్యం కంటే ఎక్కువ ఫైబర్, ప్రొటీన్లు కలిగి ఉంటాయి. పోర్టిఫికేషన్, ఇనుము, ఫోలిక్ ఆమ్ల లోపాలు పరిష్కరించడానికి సహాయపడుతుంది.

సమస్యలు అధిగమించేందుకు..

పిల్లలు 67 శాతం, మహిళలు 57%, గర్భిణులు 52% రక్తహీనత కలిగి ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్య అధిగమించే స్వభావం రేషన్ బియ్యంలో ఉంది. ఈ బియ్యంతో ఇడ్లీ, రాగి సంగటి, దోశ, ఇడియప్పం, ఉప్మా, పొంగల్ చేసుకుని తింటే మంచి పోషక విలువలు శరీరానికి అందుతాయి. జీర్ణశక్తి పెరిగి మలబద్ధకం నుంచి ఉపశమనం పొందవచ్చు.

విక్రయంతో నష్టాలు

ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న చౌకబియ్యాన్ని విక్రయిస్తే వ్యాపారులు, దళారులు పాలిష్ పట్టిస్తున్నారు. అలా పోషక విలువలు లేని సన్నబియ్యంగా మార్చి 25 కిలోల సంచి రూ.1,800కు మళ్లీ ప్రజలకు అంటగడుతున్నారు. రూ.కోట్లు ఖర్చు చేసి ప్రజలందరూ తినేలా రేషన్ బియ్యాన్ని తయారుచేసి సరఫరా చేస్తున్నారు. ప్రజలు ఇదే విషయాన్ని గుర్తించి బియ్యాన్ని వినియోగించుకుని పోషక విలువలు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్‌వో సుమతి తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు క్లాసిఫైడ్స్

లీగల్ ప్రకటనలు

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

నో వెయిటింగ్.. ముందస్తు బజర్

మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం విద్యార్థుల వినూత్న ఆవిష్కరణ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఆసుపత్రిలో రోగులకు సెలైన్ పెడితే అది పూర్తయ్యేవరకు సహాయకులు, సిబ్బంది పలుమార్లు చూస్తూ ఉండాల్సిన పరిస్థితి. ఈ సమస్యకు పరిష్కారం చూపాలని మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆలోచించారు. గైడ్ అధ్యాపకుల సూచనలతో 'రియల్ టైమ్ సెలైన్ లెవల్ డిటాక్షన్ అండ్ అలర్ట్ సిస్టం' తయారు చేసి ప్రశంసలు అందుకున్నారు.

తయారు చేసిన ప్రాజెక్టు చూపుతున్న విద్యార్థులు, గైడ్ అధ్యాపకులు

ప్రాజెక్టు విధానం ఇలా..

ఈసీఈ ఫైనలియర్ చదువుతున్న జి.తనోజ్, డి.వైష్ణవ్‌కుమార్, ఎం.వంశీ బృందాలుగా ఏర్పడి గైడ్ అధ్యాపకులు డాక్టర్ నాగశ్వేత, డాక్టర్ రాజశేఖరన్ సాయంతో ప్రాజెక్టు ప్రారంభించారు. రెస్పిరేటరీపై జీరోడబ్ల్యూ, సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్, లోడ్ సెల్ సెన్సార్, బరువు కొలిచే యంత్రం, సెలైన్ బాటిల్, సింగిల్ యాంప్లిఫైర్, హెచ్ఎక్స్ 711 లోడ్ సెల్ యాంప్లిఫైర్, 12సి ఎల్‌సీడీ డిస్‌ప్లే, బజర్, రెడీ మాడ్యూల్‌ను వినియోగించి ప్రాజెక్టుతో పాటు యాప్‌ను విద్యార్థులే రూపొందించారు. దీన్ని ఇన్‌స్టాల్ చేసుకుని పర్యవేక్షణ చేసేలా ఏర్పాట్లు చేశారు.

ఇలా పని చేస్తుంది..

యంత్రాన్ని అమర్చిన తరవాత సెలైన్ మనిషి శరీరంలోకి వెళ్లే సమయంలో బరువు తగ్గుతూ వస్తుంది. ఈ బాటిల్లో సెలైన్ 20 శాతం ఉండగా ఒకట్రెండు సార్లు బజర్ వస్తుంది. 10 శాతం ఉండగా చరవాణి యాప్ ద్వారా నిత్యం బజర్ వస్తుంది. దీంతో సిబ్బంది అప్రమత్తమై సెలైన్ మార్చడమో లేదా ఆఫ్ చేయవచ్చు. దీని విలువ రూ.3,500.

కష్టపడితే ఫలితాలు వెన్నంటే

అదనపు ఎస్పీ రవి మనోహరాచారి

'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల మార్గదర్శనంలో శక్తి వంచన లేకుండా కష్టపడితే ఫలితాలు వెన్నంటే వస్తాయని అదనపు ఎస్పీ రవి మనోహరాచారి పేర్కొన్నారు. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో గురువారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో రీజనల్ స్థాయి విజేతలైన 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఉమ్మడి జిల్లా ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కార్యక్రమానికి ఏఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులను బిడ్డలుగా భావించి విద్యాబుద్ధులు నేర్పుతారని, ప్రస్తుతం విద్యార్థిని బెత్తంతో భయపెడితే తల్లిదండ్రులు గొడవకు దిగుతున్నారని ఆవేదన చెందారు. సంస్కృత విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడారు. తాను 1980 నుంచి 'ఈనాడు' దినపత్రిక చదువుతున్నానని, ఓ ప్రభంజనంగా ప్రారంభమై.. నేడు మహాప్రభంజనంగా ఎదిగి నిజాలు నిర్భయంగా చెబుతున్న ఏకైక పత్రిక అని కొనియాడారు. విద్యార్థులకు ఇలాంటి పోటీలు నిర్వహించడం మంచిదన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తిరుపతి ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి పి.శ్రీధర్‌లాల్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకే ప్రతిభా పాటవ పోటీలను గత ఆరు మాసాలుగా నిర్వహించినట్లు తెలిపారు. రీజినల్ స్థాయి విజేతలకు ఉమ్మడి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించామన్నారు. 96 పాఠశాలల నుంచి 38,040 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు 72 మంది ఎంపిక కాగా ఇందులో నాలుగు విభాగాల్లో ముగ్గురేసి చొప్పున 12 మందిని విజేతలుగా న్యాయ నిర్ణేతలు ప్రకటించడం జరిగిందని అన్నారు. న్యాయ నిర్ణేతలుగా సంస్కృత విశ్వవిద్యాలయ ఆచార్యులు దక్షిణామూర్తి శర్మ, రంగరామానుజాచార్యులు, యశ్వంత్ దీక్షితులు వ్యవహరించారు.

మాట్లాడుతున్న అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, వేదికపై వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీధర్‌లాల్

ప్రతిభా పాటవ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

విజేతలు వీరే...

- **క్విజ్ :** జె.నాగ భానుశ్రీ (ప్రథమ, శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ, పలమనేరు), పి.గుణ (ద్వితీయ, శ్రీ స్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, శ్రీకాళహస్తి), జె. హేమంత్ (తృతీయ, ప్రతిభ విద్యాలయ, తిరుపతి)
- **చిత్రలేఖనం:** డి.గంగోత్రి (ప్రథమ, ఎస్వీసీహెచ్ న్యూజన్ క్యాంపస్, తిరుపతి), ఎంఎస్.మోహిత్ సాయి (ద్వితీయ, నారాయణ ఒలంపియాడ్ స్కూల్, తిరుపతి), కె. సాత్విక (తృతీయ, శ్రీ చైతన్య పాఠశాల, చిత్తూరు)
- **ఉపన్యాసం:** పి.పూజిత (ప్రథమ, ప్రశాంత్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, తిరుపతి), జి. ఓవ్య శ్రీ (ద్వితీయ, నారాయణ స్కూల్, పలమనేరు), ఎం. వైష్ణవి (తృతీయ, రెయిన్బోస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, చిత్తూరు)
- **వ్యాసరచన:** బి.లక్ష్మి ప్రసన్న (ప్రథమ, భాష్యం హై స్కూల్, శ్రీకాళహస్తి), ఎం. హేమంత్ కుమార్ (ద్వితీయ, జ్ఞానజ్యోతి హైస్కూల్, మదనపల్లె), ఆర్పీ ఋషి (తృతీయ, వేదవ్యాస విద్యానికేతన్, పుత్తూరు)

స్ఫూర్తిదాయకంగా పోటీలు

పోటీలు నాలో స్ఫూర్తిని నింపాయి. పాఠశాల, ప్రాంతీయ, జిల్లా స్థాయిలో బహుమతి సాధించడం ఆనందంగా ఉంది. ఉపాధ్యాయుల శిక్షణ బాగా ఉపయోగపడింది. - డి. గంగోత్రి, చిత్రలేఖనం ప్రథమ బహుమతి

ఆత్మ స్థైర్యం పెరిగింది

పోటీలతో ఆత్మస్థైర్యం పెరిగింది. ఎటువంటి అంశమైనా పోటీలో ఉండవచ్చనే భావన కలిగింది. 'ఈనాడు- ఈటీవీ'కి నా అభినందనలు. విజేత కావడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గర్విస్తున్నారు. - బి.లక్ష్మి ప్రసన్న, వ్యాసరచన

క్విజ్‌తో విజ్ఞానం

ఎంసెట్, ఐఐటీ ప్రవేశ పరీక్షల స్థాయిలో ప్రశ్నలు వచ్చాయి. ఆ స్థాయిలోనే పోటీ ఉంటుందని ముందుగా చెప్పడంతో అందుకనుగుణంగా సిద్ధమయ్యా. విజేతగా నిలవడంతో పాటు విజ్ఞానం పెరిగింది. 'ఈనాడు- ఈటీవీ' సంస్థలకు ధన్యవాదాలు - నాగభాను శ్రీ, క్విజ్

భయం పోయింది



ఉపన్యాసం పోటీల్లో పాఠశాల, ప్రాంతీయ, జిల్లా స్థాయిలో విజేతగా నిలిచా. ఫలితంగా స్టేజీపై మాట్లాడేందుకు భయం పోయింది. నిర్భయంగా మాట్లాడుతున్నా. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు. - పి పూజిత, ఉపన్యాసం

రూ.45 లక్షలతో అభివృద్ధి పనులు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీలో రూ.45 లక్షలతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కడప డిప్యూటీ ఈఈ పోతురాజు తెలిపారు. డిపోలకు మంజూరైన పనుల పరిశీలనకు వచ్చారు. ఆయన మాట్లాడుతూ.. ఒకటో డిపో గ్యారేజీలో సిబ్బంది మరుగుదొడ్లకు రూ.15 లక్షలు, సిమెంటు రోడ్డుకు రూ.15 లక్షలు, బస్టాండులో తిరుపతి పాయింట్ వద్ద రోడ్డు పూర్తికి రూ.15 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. ఇక్కడ సమస్యలపై 'ఈనాడు'లో పలుమార్లు వార్తలు ప్రచురితమయ్యాయి. డీఎం ఎం.వి.రమణారెడ్డి ప్రతిపాదించగా ఈడీ పనులు మంజూరు చేయించారు.

రూ.62 కోట్లు చెల్లించేలా చర్యలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో వాటర్ షెడ్ పథకం కింద 12,711 పనులు వారంలోపు పూర్తి చేసి, బిల్లులు చెల్లించాలని వాటర్‌షెడ్ పీడీ వై.వి.కె.షణ్ముఖకుమార్ ఆదేశించారు. గురువారం మదనపల్లెలో పనులపై సమీక్షించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులకు మార్చి 10లోపు రూ.62 కోట్లు చెల్లిస్తామన్నారు. జిల్లాలో రూ.103.6 కోట్ల మెటీరియల్ పనులు చేయాల్సి ఉండగా, రూ.41.6 కోట్ల నిధులు ఖర్చు చేశారన్నారు. సిమెంటు రోడ్లు, గోకులం షెడ్లు, పండ్ల తోటల పెంపకం బిల్లుల చెల్లింపులు చేస్తామన్నారు.

ఆదిశక్తి.. ఆరోగ్య ప్రదాయిని

బోయకొండ (చౌడేపల్లె), న్యూస్‌టుడే: కాత్యాయని, కరుణామయిగా పూజలు అందుకుంటున్న బోయకొండ గంగమ్మ దేవస్థానంలో రెండో రోజు గురువారం లక్ష కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారిని విశేషంగా అలంకరించి పూజలు చేశారు. యాగశాలలో వేదపండితులు లలితా సహస్రనామాలు, దుర్గదేవి మంత్రాలు, అమ్మవారి నామాలను జపించారు.

విశేషాలంకరణలో అమ్మవారు →

వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, చిత్తూరు జిల్లా

ఉద్యోగ ప్రకటన

05.02.2026వ తేదీన కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్, చిత్తూరు వారి ఆదేశాల మేరకు డా॥ డి.టి.సుధారాణి గారు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, చిత్తూరు వారు చిత్తూరు జిల్లాలో **(ఉమ్మడి చిత్తూరు జిల్లా)** జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో ఖాళీగా ఉన్న డేటా మేనేజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ (SRLs), మైక్రోబయాలజిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ నెంబరు 02/2025-26 క్రింది అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించడమైనది. పూర్తి వివరాలకు మరియు దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకోవడానికి **www.chittoor.ap.gov.in** వెబ్‌సైట్ నందు 06.02.2026వ తేదీ నుండి ఉంచడం జరుగుతుంది. పూరించిన దరఖాస్తులను 06.02.2026వ తేదీ నుండి 20.02.2026 వరకు సాయంత్రం 05.00 గంటలలోపు **జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము, చిత్తూరు నందు** స్వీకరించబడును. పూర్తి వివరాలకు పై తెలిపిన వెబ్‌సైట్‌ను అనుసరించగలరు.

సం/- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, చిత్తూరు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.1-747, 2వ అంతస్తు, తిరుపతి టు మదనపల్లి రోడ్డు, పీలేరు, అన్నమయ్య జిల్లా - 517214

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారము లను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.30.01.2026**న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **టి.శివకుమార్,** తండ్రి విశ్వనాథం, డి.నెం. 8-148/2, సత్యపురం, కలికిరి, చిత్తూరు జిల్లా - 517234
2) **ఎస్.శిరీష కుమారి,** భర్త టి.శివకుమార్, డి.నెం. 8-148/2, సత్యపురం, కలికిరి, చిత్తూరు జిల్లా - 517234
3) **టి.రవికుమార్,** తండ్రి విశ్వనాథం, డి.నెం.7-145-2, క్రాస్‌రోడ్డు, కలికిరి, చిత్తూరు జిల్లా - 517234

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ59,22,671/- (యాభై తొమ్మిది లక్షల ఇరవై రెండు వేల ఆరు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది:24.06.2025 రుణఖాతా నెం. **PILERTF2301300004**
రుణమొత్తం: రూ.40,00,000/- (నలభై లక్షల రూపాయలు మాత్రమే)
స్వాధీనం చేసుకున్న తేది: 30.01.2026

స్థిరాస్తుల వివరములు:-

అన్నమయ్య జిల్లా, (మునుపటి చిత్తూరు జిల్లా), కలికిరి సబ్ జిల్లా, సోమల మండలం, కందూరు గ్రామ పంచాయతీ మరియుగ్రామలెక్కదాఖలా వార్డునెం.1, బోయవీధి ఎక్స్‌టెన్షన్ ఏరియా, సర్కారు మెట్ట, సర్వేనెం.386/3లో ఎ.164.44 చ.గ. స్థలం మరియు ఇందున నిర్మించిన ఆర్.సి.సి. బిల్డింగ్: హద్దులు: తూర్పు: బి.వి.రమేష్‌బాబు స్థలం, పడమర: బి.విసుబ్రమణ్యం స్థలం, ఉత్తరం:పెద్దబండకు వెళ్ళు బండిబాట, దక్షిణం: రెడ్డివారిపల్లెకు వెళ్ళు బండిబాట. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 20అ. లేదా 6.100మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు 80అ. లేదా 24.400 మీ. మరియు పడమర వైపు: 68అ. లేదా 20.780మీ. వెరశి విస్తీర్ణం 1480చ.అ. లేదా 164.44 చ.గ. స్థలం మరియు ఇందున నిర్మించిన ఆర్.సి.సి బిల్డింగ్ ఇందుకు అమర్చియుండు ఫిక్చర్లు మరియు అనుబంధస్థలం . గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ విస్తీర్ణం 1480 చ.అ. & రెండవ అంతస్తులతో సహా.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: పీలేరు సం/- అధీకృత అధికారి,
తేది: 30.01.2026 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పదో తరగతి విద్యార్థుల సెలవు బాట

జిల్లాలో రోజూ వెయ్యి మంది వరకు గైర్హాజరు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు గడువు ముందుకొస్తోంది. వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్న లక్ష్యంతో అధికారులు వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. రోజూ అభ్యసనం, పాఠ్యాంశ బోధనతో పాటు పరీక్షలు నిర్వహిస్తున్నారు. పలు శాఖల అధికారులను నియమించి మరీ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెడుతుండగా.. వారి గైర్హాజరు ఆందోళన కలిగిస్తోంది.

తరగతి గదిలో తక్కువగా ఉన్న విద్యార్థులు

జిల్లాలోని 304 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 13,953 మంది పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారు. పర్యవేక్షణ అధికారులు వీరి హాజరు మొదలు వారు సాధిస్తున్న మార్కులు, సామర్థ్యాలు, విద్యాబోధన ఎలా సాగుతుందోనే విషయాలను పరిశీలిస్తున్నారు. ఎక్కువ మంది ఊళ్లకు వెళ్లడం, ఇళ్ల వద్ద పర్యవేక్షణ లేకపోవడంతో పాఠశాలలకు రాకపోవడంతో గైర్హాజరు శాతం పెరుగుతోంది.

✶ మదనపల్లెలోని వివేకానంద మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 273 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. బుధవారం 254 మంది హాజరయ్యారు.

జిల్లాలో గణాంకాలిలా..

తేదీ	గైర్హాజరు
1.2.26	1531
2.2.26	1378
3.2.26	886

గ్రేడ్‌లుగా విభజించి..

పదో తరగతి విద్యార్థులను గ్రేడ్‌లుగా విభజించి మెరుగైన ఫలితాల సాధనకు కసరత్తు చేస్తున్నారు. ఎ, బి కేటగిరి విద్యార్థులను షైనింగ్ స్టార్స్; సి, డి కేటగిరి విద్యార్థులను రైజింగ్ స్టార్స్‌గా విభజించి చివరి రెండు క్యాటగిరి విద్యార్థులకు చదువులో వెనుకబడకుండా వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. తమ కసరత్తు ఇలా ఉంటే గైర్హాజరుతో విద్యార్థులు చదువులో వెనుకబడే అవకాశం ఉందని, తల్లిదండ్రులు వారిని క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపేలా చూడాలని విద్యాశాఖ అధికారులు కోరుతున్నారు.

సీనియర్ వైద్యులకు అదనపు బాధ్యతలు

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు సీనియర్ వైద్యులకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ గురువారం ఉత్తర్వులు వచ్చినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనరసయ్య తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ వైద్యుడికి నాలుగు విభాగాల ఇన్‌ఛార్జిగా ఇవ్వడం, బదిలీపై వెళ్లిన ఓ అధికారి హవా కొనసాగుతోందని గతనెల 30న 'ఈనాడు'లో 'బదిలీపై వెళ్లినా ఆ సార్‌దే హవా!', 'జూనియర్ అధికారికి నాలుగు శాఖల బాధ్యతలు' శీర్షికతో వార్త ప్రచురితమైంది. డీఎంహెచ్‌వో స్పందించి నిమ్మనపల్లె వైద్యాధికారి డాక్టర్ రమేష్‌బాబుకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నోడల్ అధికారి, డీపీఎంవో బాధ్యతలు అప్పగించారు. జిల్లా సర్వలెన్స్ ఇన్‌ఛార్జిగా మదనపల్లె పీపీ యూనిట్ వైద్యుడు శ్రీధర్‌ను అధికారులు నియమించారు.

స్పందనకు వందనం

రమేష్‌బాబు

శ్రీధర్

ముగిసిన సీటీఎం తిరుణాల

సీటీఎం (మదనపల్లె అర్బన్), న్యూస్‌టుడే: సీటీఎంలో జరిగిన తిరుణాల దోపు కార్యక్రమంతో ముగిసింది. గంగమ్మను పూజారి శ్రీనివాసులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేయించారు. గురువారం పలు ప్రాంతాల నుంచి పశువులను తీసుకొచ్చి పూజలు చేయించారు. గ్రామీణ సీఐ కళా వెంకటరమణ, కమిటీ ఛైర్మన్ ఆనంద్, సభ్యులు సురేంద్రరెడ్డి, ప్రతాప్, చంద్ర పర్యవేక్షించారు. ● తిరుణాల సందర్భంగా ఆర్టీసీ రెండో డిపో పరిధిలో 12 సర్వీసులు నడిపారు. రూ.2,36,815 ఆదాయం సమకూరిందని డిపో మేనేజరు బి.అమరనాథ్ తెలిపారు. సిబ్బందిని అభినందించారు.

పూజలు అందుకుంటున్న గంగమ్మ

'కల్తీ నెయ్యి కేసు నుంచి ఎవరూ తప్పించుకోలేరు'

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు వైకాపా నాయకులు ఎన్ని నాటకాలు ఆడినా శిక్ష నుంచి తప్పించుకోలేరని జనసేన రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో సమావేశమయ్యారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించారని సిట్ తేల్చినా, వైకాపా నాయకులు మాత్రం బుకాయిస్తున్నారన్నారు. అయిదేళ్ల పాలనలో వైకాపా ప్రజాప్రతినిధుల అవినీతికి లెక్క లేకుండా పోయిందన్నారు. ఏఎంసీ అధ్యక్షుడు జంగాల శివరామ్ మాట్లాడుతూ.. వైకాపా నాయకులకు దేవుడంటే భక్తి, భయం లేవన్నారు. తిరుమలతో పాటు శ్రీశైలం లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. జనసేన నాయకులు జగదీష్, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాందాస్‌చౌదరి, శివరామ్, కార్యకర్తలు

గంజాయితో నలుగురి అరెస్టు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి శ్రీసత్యసాయి జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న 162 కిలోల గంజాయిని కాకినాడ జిల్లా జగ్గంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు వివరాల మేరకు.. ఒడిశాకు చెందిన సుధాకర్ శ్రీసత్యసాయి జిల్లాకు గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందింది. పోలీసులు జగ్గంపేట మండలం జె.కొత్తూరులో గంజాయి ప్యాకెట్లతో ఉన్న ఆటో, నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. 80 ప్యాకెట్లలో ఉన్న 162.075 కిలోల గంజాయి, రూ.లక్ష నగదు, ఆటో, సెల్‌ఫోన్ వెరసి రూ.82,48,750గా గుర్తించినట్లు తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాలకు చెందిన ఎం.ప్రకాశ్, ఎం.శ్యామల, ఎ.శ్రీనివాసులు, అంజమ్మను అరెస్టు చేసినట్లు తెలిపారు.

చేనేతకు.. ఊతం

❖ ఏప్రిల్ నుంచి ఉచిత విద్యుత్తు అమలు ❖ జిల్లాలో 6500 మందికి లబ్ధి

రాయచోటి, న్యూస్‌టుడే: వస్త్ర తయారీదారులకు కూటమి ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీల భారం నుంచి ఊరట కల్పించింది.. నేత కార్మికులు మగ్గం నేయాలంటే విద్యుత్తు ఎంతో అవసరం. దీన్ని గుర్తించిన కూటమి నేతలు గత ఎన్నికల సమయంలో ఉచిత విద్యుత్తు ఇస్తామని ప్రకటించారు.. ఇచ్చిన మాట నిలుపుకోవడమే కాక చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తామని ఉచిత విద్యుత్తు పథకం అమలుకు శ్రీకారం చుట్టారు.. ఈ పథకం ఏప్రిల్ నుంచి అమల్లోకి వస్తుందని ఇటీవల మంత్రి సవిత ప్రకటించడంతో చేనేత కార్మికుల వర్గాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.. జిల్లాలో రాయచోటి, మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లో అత్యధికంగా ఉన్న చేనేత కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది. చేతి మగ్గాలు కలిగిన కుటుంబాలకు 200 యూనిట్లు, మర మగ్గాలు కలిగిన కుటుంబాలకు 500 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా ఇవ్వనున్నారు.

బిల్లులు సరిపోల్చుతూ..

జిల్లాలో ఉచిత విద్యుత్తు పథకానికి 6,500 చేనేత కుటుంబాలను చేనేత జౌళిశాఖ అధికారులు గుర్తించారు. వాటిలో 70 శాతం అత్యధికంగా మదనపల్లెలోని నీరుగట్టువారిపల్లి కార్మిక కుటుంబాలే ఉన్నాయి. తంబళ్లపల్లె నియోజకవర్గం రెండో స్థానంలో ఉంది. మదనపల్లెలోనే 5 వేల మంది, తంబళ్లపల్లె నియోజకవర్గంలో 950 కుటుంబాలు, రాయచోటి, పీలేరు, పుంగనూరులో 550 కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. ఇప్పటికే జౌళిశాఖ అధికారుల వద్ద ఉన్న అర్హుల జాబితాను ఎస్పీడీసీఎల్ అధికారుల వద్ద ఉన్న విద్యుత్తు వినియోగదారుల బిల్లుల జాబితాతో సరిపోల్చి చూస్తున్నారు. ఆ వివరాల ప్రకారం చేనేతల కుటుంబాలకు వెళ్లి సర్వే చేయనున్నారు. ఇంట్లో మగ్గం ఉందా..? లేదా..? నెలకు ఎన్ని యూనిట్లు వినియోగిస్తున్నారు? సౌర విద్యుత్తు అమర్చేందుకు అవకాశం ఉందా.. అనే అంశాలు పరిశీలించనున్నారు. ప్రస్తుతానికి ఉచిత విద్యుత్తు అవకాశం కల్పించినప్పటికీ భవిష్యత్తులో చేనేత కుటుంబాలకు సౌర విద్యుత్తు పలకలు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

మదనపల్లె నీరుగట్టువారిపల్లిలో మరమగ్గం చేస్తున్న కార్మికుడు

మాట్లాడుతున్న పీసీసీ మాజీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, నాయకులు

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

రామసముద్రం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పని చేద్దామని పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి పిలుపునిచ్చారు. రామసముద్రం మండలం బల్లసముద్రంలో గురువారం పర్యటించారు. గ్రామాల వారీగా పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన ప్రణాళికలపై చర్చించారు. త్వరలో మండల, గ్రామ స్థాయి కమిటీలను నియమించనున్నట్లు చెప్పారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందన్నారు. పుంగనూరు, మదనపల్లె నియోజకవర్గాల బాధ్యులు మురళీమోహన్‌యాదవ్, రెడ్డిసాహెబ్, మండలాధ్యక్షుడు ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

నూతన ఈవో రవిచంద్రకు ఘనస్వాగతం

తిరుపతి (నగరం), తిరుమల, న్యూస్‌టుడే: తితిదే నూతన ఈవోగా నియమితులైన ఎం.రవిచంద్ర గురువారం తిరుపతికి చేరుకున్నారు. ఆయనకు కలెక్టర్ డా.వెంకటేశ్వర్, జేసీ గోవిందరావు, ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ ఘనస్వాగతం పలికారు. సాయంత్రం తిరుమలలోని శ్రీ గాయత్రీ నిలయం అతిథిగృహం వద్ద ఈవోకు తితిదే ఇన్‌ఛార్జి ఈవో వెంకయ్యచౌదరి శ్రీవారి శేషవస్త్రం కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 10.08 గంటలకు ఈవోగా బాధ్యతలు స్వీకరించనున్నారు. జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో ఆర్1 భాస్కర్ తదితరులు స్వాగతం పలికారు.


రవిచంద్రకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

నకిలీ మద్యం కేసులో ఒకరికి బెయిల్

ములకలచెరువు, న్యూస్‌టుడే: ములకలచెరువు నకిలీ మద్యం కేసులో తంబళ్లపల్లె కోర్టు మరొకరికి బెయిల్ మంజూరు చేసింది. ఈ ఘటనలో 33 మందిపై కేసులు నమోదు చేయగా ఇప్పటి వరకు 19 మందికి బెయిల్ వచ్చింది. గురువారం నక్కిరేకంటి రవికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇబ్రహీంపట్నం కేసులోనూ ఈయన నిందితుడిగా ఉన్నాడు. లేబుళ్లు, సీసాలను సరఫరా చేశాడు.

కోడిపందెం శిబిరాన్ని పట్టించిన డ్రోన్

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మదనపల్లె నుంచి తీసుకొచ్చిన డ్రోన్‌తో నిఘా పెట్టడంతో కోడిపందెం రాయుళ్లు పట్టుబడ్డారు. ఎస్సై నాగేశ్వరరావు వివరాల మేరకు.. బోయకొండ సమీపంలో కొన్ని రోజులుగా కోడి పందేలు నిర్వహిస్తున్నారు. సమాచారం అందుకున్న డీఎస్పీ డ్రోన్ తెప్పించారు. నిఘా పెట్టి 13 మంది జూదరులు, 6 కోళ్లు, 13 చరవాణులు, 11 ద్విచక్ర వాహనాలు, రూ.25 వేలు నగదును స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

EENADU Classifieds

REAL ESTATE

బజాజ్ ఎలక్ట్రానిక్స్, TPTలో ప్యాకింగ్ హెల్పర్స్, వెయిట్ లిఫ్టింగ్ బాయ్స్. జీ 13K, హౌస్ కీ. (F)జీ. 9.5K, సె.గార్డ్స్ జీ. 12K. 9989139239, 8179196300.

PLOT FOR SALE

తిరుపతి IIT, IISERకేంద్ర ప్రభుత్వ సంస్థలకు సమీపంలో ఫైనల్‌ప్రూఫ్ గల ప్లాట్లు అతి తక్కువ ధరలో, డైరెక్ట్ ఓనర్. 9966262221/9502774175.

GENERAL

తిరుపతిలో ఒక CBSE స్కూల్‌లో అర్హత కలిగిన ప్రింట్ ఆఫీస్ ఎక్స్‌పర్ట్, రిసెప్షనిస్ట్ & టెలీకాలర్స్ (స్త్రీ/పు) కావలెను. ఏదైనా డిగ్రీ చదివిన కమ్యూనికేషన్ నైపుణ్యాలు (తెలుగు, ఇంగ్లీష్, హిందీ, కన్నడ, తమిళ్) ఉన్నవారు హాస్టల్ వార్డెన్ (లేడీస్) కావలెను. టైమింగ్: ఫుల్‌టైమ్. జీతం సం: 63019 59921, 63019 59922. E-mail ID: hrvsstpt@gmail.com

JOBS

Wanted Female Hostel Incharges Qualification any Degree. Age Limit: 25 to 45 Years. Salary upto: 15,000/- working Location: Master Minds College, Tirupati. Contact: 89781 80843.

హోటల్ సునీల్‌కృష్ణ - తిరుపతి నందు ఫైనాన్షియల్ అకౌంట్స్ మేనేజర్ (Tally), రూమ్‌బాయ్స్ కావలెను. 8099980999, 8886602345.

హైదరాబాద్ యూనిట్ హోంకేర్ వృద్ధులు పేషెంట్స్, పిల్లలు చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ కావలెను. జీ.30k. ✆ 81216 31212, 89775 45749

కారు డ్రైవర్ తిరుపతిలో 3 స్టార్ హోటల్ కోసం పనిచేయుటకు కావలెను. Cont: 9000095333.

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ F/M కావలెను. ఇంటర్నేషనల్ మ్యాట్రిమోనియల్ కన్సల్టెన్సీ తిరుపతి బ్రాంచ్ కొరకు. 9866698833, 9885528453.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు..
80085 13290

గమనిక

మీ పిల్లలకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

(c) eenadu

రాయచోటి
• రాయచోటి • పీలేరు

పీఎఫ్ బకాయిలు మంజూరు చేయాలి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులకు పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ బకాయిలు మంజూరు చేసి, ఈఎస్ఐ కార్డులు జారీ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుబ్బా శ్రీకాంత్, మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధరణీకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన పీలేరులో మాట్లాడుతూ ఇదే ఆసుపత్రిలో జ్యోతి సోషల్ వెల్ఫేర్ సొసైటీ, ఈగల్ హంటర్ సొల్యూషన్ లిమిటెడ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో 15 మంది పారిశుద్ధ్య కార్మికులు, 10 మంది సెక్యూరిటీ గార్డులు పనిచేస్తున్నారన్నారు. వీరిలో ఒకరు పారిశుద్ధ్య కార్మికుడిగా, వెస్ట్ కంట్రోల్ సిబ్బందిగా పనులు చేస్తున్నారని ఆయన తెలిపారు. కార్మిక చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఈ ఏజెన్సీలపై కార్మికశాఖ అధికారులకు ఫిర్యాదు చేశామని ఆయన పేర్కొన్నారు.

స్తంభాలకు దీపాలు

బాపూజీ వీధి శివారు ప్రాంతంలో విద్యుత్తు దీపాలు లేక ఆ ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతంలో స్తంభాలను పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసినా.. దీపాలు అమర్చడంలో జాప్యం సమస్యపై పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు యోగేశ్వర్‌రెడ్డి, ఈవో అశోక్.. స్తంభాలకు దీపాలు అమర్చారు. **-న్యూస్‌టుడే, కలికిరి**

తీరిన తాగునీటి సమస్య

చింతలవారిపల్లెలో తాగునీటి సమస్యపై 'నీరందించండి సారు' శీర్షిక కథనం గురువారం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు తాగునీటి బోరు, పైపులైన్లకు మరమ్మతులు చేసి చింతలవారిపల్లె గ్రామానికి నీటిని సరఫరా చేశారు. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. **-న్యూస్‌టుడే, వాల్మీకిపురం**

బోడిరెడ్డిగారిపల్లెలో వినతిపత్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

అభివృద్ధి, సంక్షేమం సీఎంతోనే సాధ్యం: మంత్రి

చిన్నమండెం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బోడిరెడ్డిగారిపల్లెలోని తన నివాసంలో గురువారం ప్రజా దర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజల సమస్యలు విన్నారు. వారు ఇచ్చిన వినతులను స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలు చక్కగా రాయాలి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు చక్కగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని అరుణోదయ పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జాకబ్ కోరారు. స్థానిక ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల ఆవరణలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో అవసరమయ్యే విద్యా సామగ్రిని జాకబ్ ఉచితంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాంగ్‌కాంగ్‌కు చెందిన దాతలు హరీష్, షండసాని సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు నాగసునీత, సువర్ణ, సంస్థ కో-ఆర్డినేటర్ ప్రభుకిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ఎస్ నేత కుటుంబానికి రూ.కోటి పరిహారం చెల్లించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా ఎంఆర్‌పీఎస్ఎస్ నేత టీఎం రమేష్ మాదిగను ట్రాక్టర్‌తో తొక్కించి రాళ్లతో కొట్టి చంపడం దుర్మార్గమని ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. పట్టణంలోని పాత కోర్టు సమీప అంబేడ్కర్ విగ్రహం వద్ద వారు గురువారం పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. మహిళలపై వేధింపులు, కబ్జాకోరుల దుర్మార్గాలను అడ్డుకున్నందుకు.. లింగాలదొడ్డి మౌలాలీతో పాటు మరికొందరు కక్షతో అతి కిరాతకంగా చంపారన్నారు. ఈ కేసులో ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు వెంటనే శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారంతో పాటు ఐదెకరాల పొలం, నివాస స్థలం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు, జిల్లా నాయకులు అశోక్, బాస్ నాయకులు తాతయ్య, బీఎస్పీ నాయకులు నాగేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు కదిరయ్య, విద్యావంతుల వేదిక నేతలు జీవానందం, చల్లా రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్యటించి.. పరిష్కరించి

- దీర్ఘకాలిక సమస్యలకు మోక్షం
- పుర పాలక అధికారులు చొరవ
- 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో వాక్‌విత్ కమిషనర్

న్యూస్‌టుడే, రాయచోటి

రాయచోటి పట్టణంలో నెలకొన్న పారిశుద్ధ్యం, మురుగు నీరు, తాగునీటి, విద్యుత్తు తదితర సమస్యల పరిష్కారానికి 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం 'వాక్‌విత్ కమిషనర్' కార్యక్రమం నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ఆయా సమస్యలకు అప్పటికప్పుడు మోక్షం లభించింది. కమిషనర్ జి.రవి, అధికారులు, సిబ్బంది తరలిరావడంతో ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు.

శ్రీనివాస వీధిలో తోపుడు బండ్ల ద్వారా చెత్త సేకరిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సూచనలిస్తున్న కమిషనర్ జి.రవి

తెల్లవారగానే..

ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా చేపట్టిన వాక్‌విత్ కమిషనర్ కార్యక్రమానికి కమిషనర్ రవి, అధికారులు, సిబ్బంది ఉదయం ఆరు గంటల నుంచే పట్టణంలోని 17వ వార్డు సచివాలయ పరిధిలో వీధివీధి తిరిగారు. ఇళ్ల నుంచి తోపుడుబండ్ల ద్వారా చెత్త సేకరించి డంపింగ్‌యార్డుకు తరలించారు. ప్రతి వీధిలో పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన పనులు పరిశీలించారు. ఇంటింటి నుంచి చెత్త సేకరించాలని పారిశుద్ధ్య కార్మికులను ఆదేశించారు. బోస్‌నగర్‌లోని మెయిన్ రోడ్డులో చెత్తాచెదారంతో నిండిన కాలువను కార్మికులు శుభ్రం చేసి మురుగు నీరు సజావుగా ప్రవహించేలా చేశారు. దుర్వాసన రాకుండా బ్లీచింగ్ చల్లారు. కొత్తపేట రోడ్డు జగదాంబ సెంటర్‌లో తరచూ రోడ్డుపైకి మురుగు పొంగి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు విన్నవించగా కాలువల్లో పూడిక తొలగించారు. ఇలా ఆయా ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారమయ్యాయి.

కొత్తపేట జగదాంబ సెంటర్‌లో మురుగు కాలువ శుభ్రం చేయిస్తున్న పారిశుద్ధ్య నిర్వహణ అధికారి నరసింహ

స్వచ్ఛ రాయచోటికి సహకరించాలి..

ఇళ్లలోని చెత్త, వ్యర్థాలను పురపాలక అందించిన బుట్టలలోనే వేయాలని కమిషనర్ రవి సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువల్లో వేయడం వల్ల తరచూ అవి చెత్తాచెదారంతో నిండి మురుగు ఇళ్ల ముంగిటకు వచ్చే అవకాశం ఉందన్నారు. తాగునీటి కనెక్షన్ వద్ద లీకేజీలు అరికట్టి నీరు కలుషితం కాకుండా చూడాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో వాక్‌విత్ కమిషనర్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. పారిశుద్ధ్య పర్యవేక్షణ అధికారి నరసింహ, టీం లీడర్ రాంబాబు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ప్రజల విన్నపాలు ఇవీ..

● ఇళ్లలోని చెత్త అందించడానికి చెత్త నిల్వ బుట్టలు అందించాలని బోస్‌నగర్‌లోని శ్రీనివాస వీధికి చెందిన అమీర్‌జాన్.. కమిషనర్‌కు విన్నవించారు. చాలా ఏళ్ల కిందట ఇచ్చిన బుట్టలు పాడైపోయాయని కొత్తవాటిని ఇస్తే చెత్త ఎక్కడ వీధుల్లో పడకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ● తమ వీధిలో తరచూ కాలువలు శుభ్రం చేయించాలని కొత్తపేట జగదాంబ సెంటర్‌లో సుబ్బారెడ్డి కోరారు. ● నిత్యం తాగునీరు సరఫరా కావడం లేదని వచ్చేది వేసవి కావడంతో నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని తొగటవీధికి చెందిన రమాదేవి అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
రాయచోటి: 9703622242
పీలేరు: 8008574958
చిన్నమండెం: 9440170752

న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ: సమస్య: పట్టణంలోని నాలుగు కుళాయిల వీధిలో చాలాకాలం క్రితం నీటి బోరు చెడిపోయింది. మరమ్మతులు చేయాలని అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదు. -కవిత, స్థానికురాలు

సమాధానం: వెంటనే పరిశీలించి నీటి బోరుకు మరమ్మతులు చేపడతాం. -రవి, కమిషనర్

న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ: సమస్య: పట్టణంలోని కొత్తపేట ప్రాంతంలో వారం రోజులుగా చెత్త సేకరణ వాహనాలు రావడం లేదు. చెత్త నిల్వలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. -మొగల్ మహమ్మద్, స్థానికుడు

సమాధానం: చెత్త సేకరణ వాహనాలు పంపి సేకరింపజేస్తాం. -రవి, కమిషనర్

అదనపు కమిషనర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న సిరిబాబు

సిరిబాబుకు ప్రశంస

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కాకుళవరం పంచాయతీ కార్యదర్శి సిరిబాబుకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కమిషనర్.. ఉత్తమ కార్యదర్శిగా ప్రశంసా పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి అధికారుల పనితీరుపై సమీక్ష నిర్వహించారని, అందులో భాగంగా.. పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను 100 శాతం వసూలు చేయడంతో పాటు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని, వీటన్నింటిపై సమీక్షించారని చెప్పారు. తడి, పొడి చెత్త అభివృద్ధి, శుభ్రతపై 100 శాతం పనులు పూర్తిచేసినందుకు అదనపు కమిషనర్ అభినందించారని సిరిబాబు తెలిపారు.

నేడు ఉపాధి సామాజిక తనిఖీ ప్రజావేదిక

చిన్నమండెం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథక సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నామని ఎంపీడీవో ఆదినారాయణ గురువారం తెలిపారు. ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి నెల 31, 2025 వరకు జరిగిన రూ.11 కోట్లకు సంబంధించిన పనులను మండలంలో సామాజిక తనిఖీ అధికారులు తనిఖీ చేశారన్నారు. గుర్తించిన అక్రమాలు, లోపాలు, ఇతర సమస్యలను ప్రజావేదికలో వివరిస్తారన్నారు. స్త్రీశక్తి భవన కార్యాలయ సముదాయంలో ఉదయం పది గంటల నుంచి ఈ కార్యక్రమం ఉంటుందని వివరించారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

సంబేపల్లె, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా సమగ్ర శిక్షా ఏపీసీ అనురాధ ఆదేశించారు. మండలంలోని కేజీబీవీ పాఠశాల, దేవపట్ల, శెట్టిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆమె గురువారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో మమేకమై పరీక్షలకు సంబంధించిన సూచనలు, సలహాలు ఇచ్చారు.

విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షిస్తున్న ఏపీసీ అనురాధ

చక్కగా చదివి మంచి మార్కులు తెచ్చుకుని పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశమై యుటిలైజేషన్ సర్టిఫికెట్లు తక్షణమే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. శెట్టిపల్లె ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు లేవని విద్యార్థినులు.. ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రహరీ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేస్తామన్నారు. శ్రీ దేవరరాయి నల్ల గంగమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఏఎల్ఎస్ కో-ఆర్డినేటర్ వెంకటరామయ్య, చంద్రశేఖర్, ఎంఈవోలు రమాదేవి, శ్రీనివాసులు, ఎన్‌టీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నల్లమల రామాంజులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యసేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోసూరి చంద్రమౌళి అన్నారు. తితిదే కల్యాణ మండపంలో గురువారం కూటమి నాయకులు, తిరుపతి రమాదేవి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని తెదేపా సీనియర్ నాయకులు రాజేంద్రాచారి, పీవీనారాయణతో కలిసి ఛైర్మన్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. 70 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వివిధ రుగ్మతలు ఉన్న 10 మందిని ఉచిత శస్త్రచికిత్సలకు ఎంపిక చేశామని వైద్యులు వెంకటరమణ, పీఆర్‌వో యల్లయ్య తెలిపారు. తెదేపా నాయకులు రాజగోపాల్, మురళి, కేకే, రెడ్డి, ధన, జనసేన నాయకులు ప్రభాకర్, ఆసుపత్రి సిబ్బంది పావని, భూమిక పాల్గొన్నారు.

శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పక్కకు వస్తే ప్రమాదం

పీలేరు నుంచి తలపులకు వెళ్లే మార్గంలో అడవిపల్లె వంకపై ఉన్న వంతెనకు రక్షణ గోడ లేనందున వాహన చోదకులు ఇబ్బందిగా వెళ్తున్నారు. ఈ మార్గంలో పీలేరు డిపోకు చెందిన మంచాలమంద బస్సు మాత్రమే పగటివేళ పీలేరు నుంచి మంచాలమందకు రెండుసార్లు రాకపోకలు సాగిస్తుంది. ఎక్కువగా ఈ మార్గంలో ప్రైవేట్ పాఠశాలలకు వ్యాన్లు, ద్విచక్ర వాహనాలు వెళ్తుంటాయి. వంతెనకు ఇరువైపులా ఇనుప కమ్ములు ఏర్పాటు చేసినందున ఏదైన వాహనం ఢీకొంటే ప్రమాదమే. ఎదురుగా ఏదైనా వాహనం వస్తే పక్కకు వెళ్లేందుకు అవకాశం లేదు. **-న్యూస్‌టుడే, పీలేరు**

ఈ వాసన భరించలేం..!

పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెత్తా చెదారంతో పాటు జంతు, పక్షి కళేబరాలు రోడ్లపై దర్శనమిస్తుండటంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మాండవ్య నది బ్రిడ్జిపై చెత్త తోపాటు చనిపోయిన కోళ్లు రోడ్లపై దర్శనమిచ్చాయి. తాజాగా మాండవ్య బ్రిడ్జిపై చనిపోయిన పొట్టేలును ప్లాస్టిక్ కవర్‌లో ఉంచి పడేసి వెళ్లి పోయారు. ఇది కుళ్లితే రోడ్డుపై వెళ్లేవారికి తీవ్ర దుర్వాసన తప్పదు. ఇలా రోడ్లపై జంతు, పక్షి కళేబరాలు కన్పిస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి

-న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం

పాఠశాల వద్ద కుళ్లిన వ్యర్థాలు

కొవలిపల్లె ప్రాథమిక పాఠశాల వెనుక వైపు చెత్తాచెదారం, కుళ్లిన వ్యర్థాలు పడేస్తున్నారు. నాలుగైదు రోజుల వరకు ఈ చెత్తకుప్పలు తొలగించకపోవడంతో విద్యార్థులు ముక్కులు మూసుకుని వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడ పరిసరాలను శుభ్రంగా ఉంచాల్సిన పంచాయతీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా స్థానికులు, పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. **-న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ**

అడవికాదు.. నదే..!

కలకడను ఆనుకుని ప్రవహిస్తున్న సత్యవతి నది చిట్టడవిని తలపిస్తోంది. ఈ నదిలో ఇసుకను తరలిస్తుండటంతో పిచ్చిమొక్కలు, కంపచెట్లు పెద్దవై అడవిలా మారింది. గ్రామంలో మురుగునీరు ఇదే నదిలోకే వచ్చి కలుషితమవుతోంది. కంపచెట్లతో నది రూపురేఖలు కోల్పోయింది. అధికారులు స్పందించి నదిలో కంప తొలగించి, శుభ్రపరచి పర్యావరణాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, కలకడ**

రోడ్డుపైనే మట్టి.. ప్రయాణానికి ఇబ్బంది..

కలకడ-గుర్రంకొండ మార్గం నుంచి గంగాపురానికి వెళ్లే దారి నుంచి వర్షానికి రోడ్డు పైకి మట్టి కోసుకొచ్చింది. సగం రోడ్డును ఈ మట్టి ఆక్రమించడంతో వాహనచోదకులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎదురెదురుగా వాహనాలు వచ్చేటప్పుడు మట్టిలోకి ద్విచక్ర వాహనాలు వెళ్తే అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. **-న్యూస్‌టుడే, కలకడ**

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

12న దేశవ్యాప్త సమ్మెకు పిలుపు

గాలివీడు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామాంజులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు మండెం సుధీర్‌కుమార్ కోరారు. స్థానిక పక్కీరారెడ్డిగారిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం సమ్మె సన్నాహక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ నెల 21న అమలులోకి తీసుకువచ్చే లేబర్ కోడ్‌లతో కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఇందుకు వ్యతిరేకంగా జరిగే సమ్మెను విజయవంతం చేయాలన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి లక్ష్మీదేవి, నాయకులు భాస్కర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, సంఘటిత రంగ కార్మికులు పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న విద్యార్థులు

సీఎన్ఆర్ విద్యార్థులకు అరుదైన గౌరవం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక సీఎన్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించినందుకు అరుదైన గౌరవం దక్కింది. గురువారం ఎస్వీయూ ఆడిటోరియంలో జరిగిన రైజింగ్ స్టార్-2026 మెరిటోరియస్ అవార్డులను ఉపకులపతి ఆచార్య నరసింహారావు నుంచి వారు అందుకున్నారు. ఫర్జానా(బీఎస్సీ బోటనీ), భానుప్రియ(బీకాం కంప్యూటర్స్), సాయి దీక్షిత(బీసీఏ), పూజిత(బీబీఏ) ఈ అవార్డులు అందుకున్నారు. కళాశాల కరెస్పాండెంట్ విజయ్ భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపల్ లావణ్య.. విద్యార్థులను అభినందించారు.

ఆ ముగ్గురూ మోదీ తొత్తులు: పీసీసీ చీఫ్

కలికిరి, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, ప్రతిపక్ష నేత జగన్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఎద్దేవా చేశారు. అన్నమయ్య జిల్లా కలికిరి నాలుగు రోడ్ల కూడలిలో గురువారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ 'కాంగ్రెస్ హయాంలో దాదాపు 20 ఏళ్ల కిందట ఉపాధి హామీ పథకాన్ని సోనియాగాంధీ ప్రారంభించారని, ఈ పథకాన్ని మోదీ, చంద్రబాబు, జగన్ కలిసి తుంగలో తొక్కేశారని విమర్శించారు. రాష్ట్రంపై భారం వేసేలా వీబీజీ రామ్‌జీ పథకానికి చంద్రబాబు, జగన్ ఎందుకు మద్దతు ఇచ్చారు? ఉపాధి పథకాన్ని పునరుద్ధరించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి' అని డిమాండ్ చేశారు. గతంలో 15 రోజులకోసారి కూలీలకు వేతనాలు చెల్లించేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం మూడు నెలలకోసారైనా సక్రమంగా వేతనాలు అందడం లేదన్నారు. అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయించారని గుర్తు చేశారు. ఆ పథకం అప్పుడు.. ఇప్పుడు ఎలా ఉందని ప్రజలను అడిగారు. కేంద్ర ప్రభుత్వం 125 రోజుల పనిదినాలు అంటూనే రాష్ట్రంపై 40 శాతం భారం మోపుతోందని మండిపడ్డారు. ప్రస్తుతం కూలీలకు 52 రోజులు కూడా కూలి దొరకడం లేదని చెప్పారు. చిత్తశుద్ధి ఉంటే వంద రోజుల పని కల్పించి సకాలంలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పీలేరు కాంగ్రెస్ బాధ్యుడు బాలిరెడ్డి సోమ్‌శేఖర్‌రెడ్డి, నాయకులు గాజుల భాస్కర్, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిత

విద్యార్థులతో ఉపాధ్యాయులు, ఎంఈవోలు, సిబ్బంది

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పేద, ధనిక అని తేడా లేకుండా విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈవోలు చక్రేనాయక్, వెంకటసుబ్బయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా విచ్చేసి మాట్లాడారు. గత 60 సంవత్సరాలుగా లక్కిరెడ్డిపల్లె బాలుర ఉన్నత పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులు విద్యనభ్యసించి ఎన్నో గొప్ప పదవులు అలంకరించారన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉద్యోగాలు చేసి ఉద్యోగ విరమణ పొందారన్నారు. పదో తరగతి విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వర్ల రమేష్, ఉపాధ్యాయులు నరసింహులు, కేవీ సుబ్బరాయుడు, సూర్యుడు నాయక్, హెచ్‌సీ శ్రీనివాసులు, పక్కీరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ ప్రాథమిక అక్షరాస్యత అవసరం

సంబేపల్లె, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతిఒక్కరికీ ప్రాథమిక అక్షరాస్యత అవసరమని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. అక్షరాంధ్రలో భాగంగా అక్షరాంధ్ర(ఉల్లాస్) కేంద్రాన్ని గట్టపల్లె గ్రామం గుదియవాండ్లపల్లెలో ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని వయోజనుల సామర్థ్యాలను పరీక్షించారు. వారికి తెలుగు వర్ణమాలపై ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. వయోజనులు ఇచ్చిన సమాధానాలపై సంతృప్తి వ్యక్తం చేసి కేంద్రం నిర్వాహకురాలిని అభినందించారు. ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత నేర్పించి మెరుగైన జీవన ప్రమాణాలు సాధించేలా చేయడమే అక్షరాంధ్ర(ఉల్లాస్) ముఖ్య ఉద్దేశమన్నారు. యానిమేటర్ జ్యోతి, స్వర్ణ గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్ నాగస్వామి నాయక్ పాల్గొన్నారు.

వయోజనుల సామర్థ్యాలు పరీక్షిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

జాతరకు వెళ్లొస్తూ.. కారు ఢీకొని మహిళ దుర్మరణం

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే: తిరుపతి నగరంలోని పద్మావతి పార్కు కేవీఆర్ లేఅవుట్‌కు చెందిన పెయింటర్ కె.హరికృష్ణ, భార్య అరుణకుమారి(32).. సీటీఎం జాతర చూసుకుని గురువారం తిరుపతికి తిరుగు ప్రయాణమయ్యారు. కలికిరి మండలం దిగువమాలపల్లె వద్ద హైవేపై వెనక నుంచి వచ్చిన ఓ కారు.. వారి ద్విచక్ర వాహనాన్ని అధిగమించే సమయంలో ఢీకొంది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలిద్దరూ తీవ్రంగా గాయపడగా వీరిని పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా అరుణకుమారి మృతిచెందింది. కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

కంకర పరిచి ఏళ్లు.. రోడ్డు నిర్మాణానికి ఇంకెన్నేళ్లో..?

- దృష్టిపెట్టని అధికారులు
- అవస్థల్లో గ్రామీణులు

న్యూస్‌టుడే, చిన్నమండెం

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వాలు పదేపదే చెబుతుంటాయి.. ఒక్కోసారి పనులు మొదలైన సమయంలో ప్రభుత్వాలు మారిపోవడం, వచ్చిన ప్రభుత్వాలు ఆ పనులకు పైసా ఖర్చు చేయకపోవడంతో అవి అసంపూర్తిగా ఉంటున్నాయి.. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.. ఈ కోవకు చెందినవే మండల పరిధిలోని రెండు గ్రామాల పరిధిలో అసంపూర్తిగా ఉన్న రహదారి నిర్మాణాలు. మండల పరిధిలోని చిన్నమండెం-దేవపట్ల ప్రధాన రోడ్డు నుంచి పొలిమేరపల్లె మీదుగా బోనమల రోడ్డు వరకు తారు రోడ్డు పనులు మూడేళ్ల కిందట రెండు విడతలుగా చేపట్టారు. ఇందులో గ్రామంలో సిమెంటు రోడ్డు పనుల కోసం కంకర పరిచారు. అదే సమయంలో మురుగు కాలువ నిర్మాణం చేపట్టడంతో సిమెంటు రోడ్డు పనులు ఆలస్యమయ్యాయి. తర్వాత సదరు రోడ్డు పనులు పూర్తిచేయలేదు. ఏళ్లు గడుస్తున్నా ఆయా పనులు జరగక పోవడంతో పరిచిన కంకర కొన్నిచోట్ల నలిగిపోగా మరికొన్ని చోట్ల తేలిపోయింది. ఫలితంగా ఆయా గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు.

చిన్నమండెం మండలం సద్దలగుట్టపల్లె నుంచి దళితవాడ వెళ్లే రోడ్డులో ఇలా..

❖ ఇక కేశాపురం పంచాయతీలోని సద్దలగుట్టపల్లె-దళితవాడల మధ్య ఏడేళ్ల కిందట సిమెంటు రోడ్డు పనులు చేపట్టారు. మధ్యలో 450 మీటర్ల దూరం తారు వేయాలని నిర్ణయించారు. పనులు చేపట్టిన గుత్తేదారు తారు రోడ్డు నిర్మించేందుకు కంకర పరిచారు. అంతలో ఎన్నికలు వచ్చి వైకాపా అధికారం చేపట్టింది. ఆ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లు కూడా సదరు పనులకు నయాపైసా నిధులు ఇవ్వలేదు. నేటికీ ఆ దారిన పొలాలకు, దళితవాడకు వెళ్లేవారు తేలిన కంకరలోనే నడక సాగిస్తున్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వమైనా ఈ పనులు పూర్తిచేయాలని, కష్టాలు తొలగించాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.



(c) eenadu

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

ఆక్రమణలు తొలగించకుండా నిబంధనలేంటి?

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ఆక్రమణలు తొలగించకుండా ట్రాఫిక్ నిబంధనలు పెడితే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలో రద్దీ, ట్రాఫిక్ అంతరాయంతో రోజూ అవస్థలు పడుతున్నారని, ముందుగా ఆక్రమణలు తొలగించాలని సూచించారు. రోడ్లు వెడల్పు చేయడంతో పాటు సిగ్నల్ పాయింట్లు, డివైడర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుత చర్యలతో విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, ఆసుపత్రులకు వెళ్లే వారు ఇబ్బందులు పడతారన్నారు. ఆర్టీసీ బస్సులను యథావిధిగా నడపాలన్నారు. సీపీఎం నాయకులు నాగరాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు పిలుపు

గాలివీడు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామాంజులు పిలుపునిచ్చారు.

శిథిలావస్థలో పీహెచ్‌సీ క్వార్టర్స్

రామసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది నివాస సముదాయం శిథిలావస్థకు చేరింది. సుమారు 35 ఏళ్ల క్రితం భవనాలు నిర్మించారు. వైద్యాధికారులు, ఏఎన్‌ఎంలు, పీహెచ్‌ఎన్, అటెండర్ల కోసం 22 నివాసాలు ఏర్పాటు చేశారు. కానీ నిర్వహణ సక్రమంగా లేక పైకప్పులు పాడయ్యాయి. వైద్యాధికారి ప్రత్యూష వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

– న్యూస్‌టుడే, రామసముద్రం

రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చు

రక్తదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: రక్తదానం చేస్తే ప్రాణాలు నిలిపే అవకాశం ఉందని మదనపల్లె మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం విద్యాలయంలో ఎన్ఎస్ఎస్, ఎస్వీ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 120 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. డాక్టర్ హరికుమార్, బాలచంద్రనాయుడు, డాక్టర్ చెన్నయ్యప్రసాద్, ఎన్ఎస్ఎస్ అధికారి పి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు ముఖాముఖి నేడు

ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు శుక్రవారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ముఖాముఖి నిర్వహిస్తారని సీడీపీవో సుజాత తెలిపారు. అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకుని కాల్ లెటర్స్ అందిన వారు ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఉదయం 10 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయానికి రావాలని సూచించారు.

అయిదేళ్లు.. అంతర్గత కుమ్ములాటలు

మదనపల్లె పురపాలిక తీరిది
✦ 1250 పనులకు ఆమోదం..
చేసింది 100 లోపే.

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మదనపల్లె పురపాలిక చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా వైకాపా రికార్డు స్థాయిలో కౌన్సిలర్లను గెల్చుకుని అధికారం చేజిక్కించుకుంది. 35 వార్డులకు 33 ఆ పార్టీకే దక్కాయి. దీంతో పట్టణంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రజలు భావించారు. కానీ అయిదేళ్ల పాలన అంతర్గత కుమ్ములాటలతో, అస్తవ్యస్త నిర్ణయాలతో గడిపేశారు. దీంతో ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.

వాల్మీకినగర్‌లో ట్యాంకు వద్ద నీరు పడుతున్న స్థానికులు

రూ.3 కోట్లు మాత్రమే ఖర్చు..

2021 నుంచి 2025 వరకు జరిగిన కౌన్సిల్ సమావేశాల్లో పట్టణంలో పలు పథకాల కింద రూ.187.62 కోట్ల అంచనా వ్యయంతో 1250 పనులు చేసేందుకు ఆమోదం తెలిపారు. వీటిలో పూర్తి చేసింది మాత్రం వందలోపే. ఇటీవల ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ.. తాము అయిదేళ్ల పాలనలో రూ.32 కోట్ల విలువైన పనులు చేశామని ప్రకటించారు. సాధారణ నిధులు రూ.79.38 కోట్లతో 869 పనులకు ఆమోదం తెలపగా కేవలం రూ.3 కోట్లతో 47 పనులు మాత్రమే చేశారు. కౌన్సిల్ ఆమోదించినా శ్రద్ధ లేకపోవడంతో అడుగులు ముందుకు పడలేదు.

తొలి నుంచే విమర్శలు..

పురపాలక ఛైర్మన్‌గా మొదట ప్రస్తుత ఉపాధ్యక్షుడు వెంకటచలపతి పేరు తెరమీదకు వచ్చింది. ఓ సందర్భంలో ఆయనే ఛైర్మన్‌గా ప్రచారం జరిగింది. కానీ ప్రస్తుత ఛైర్మన్ వి.మనూజ పదవి దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో పాలకపక్షం రెండుగా చీలింది. ఛైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా కౌన్సిల్ సమావేశాల్లో సొంత కౌన్సిలర్లే నినాదాలు చేసేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొందరు తెదేపాలో చేరుతారని సంకేతాలు రావడంతో ఎంపీ మిధున్‌రెడ్డి అందరితో తిరుపతిలో సమావేశమై నచ్చజెప్పడంతో ఐక్యతారాగం అందుకున్నారు.

మితిమీరిన రాజకీయ జోక్యం..

స్థానిక సంస్థలకు కొన్ని ప్రత్యేక అధికారాలు ఉంటాయి. పాలక మండలి ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులపై నిర్ణయం తీసుకుంటారు. కానీ మదనపల్లెలో ఆ పరిస్థితి కనుమరుగైంది. అప్పటి ఎమ్మెల్యే నవాజ్‌బాషా పర్యవేక్షణలో పాలకవర్గం ఉండటంతో ఛైర్‌పర్సన్ మనూజ మాటకు విలువ లేకుండా పోయింది. సొంత పార్టీ కౌన్సిలర్లు సైతం ఆమెను లెక్క చేయలేదు. అజెండా రూపకల్పన, అంశాల్లో మార్పులు, చేర్పులు మాజీ ఎమ్మెల్యే కనుసన్నల్లోనే జరిగేవి. అభివృద్ధి పనులు మంజూరు చేయాలన్నా ఆయన అనుమతి తప్పనిసరి. దీంతో అయిదేళ్లలో పనులు లేకుండానే పాలన సాగించారు.

ఆదమరిస్తే ప్రమాదం

సోమల మండలంలోని సూరయ్యగారిపల్లె- నంజంపేట మార్గంలో వ్యాసప్ప చెరువు మొరవలో కల్వర్టు పాడై గుంత ఏర్పడింది. ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు ఆదమరిస్తే ప్రమాదానికి గురయ్యే అవకాశముంది. గొయ్యి పూడ్చేందుకు సంబంధిత అధికారులు చొరవ చూపాలని చోదకులు కోరుతున్నారు. విషయం ర.భ.శాఖ డీఈ వెంకటయ్య వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి బాగు చేస్తామన్నారు.

– న్యూస్‌టుడే, సోమల

వైకాపా నాయకుల్లో మార్పు రాకపోవడం దురదృష్టకరం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: గత ఎన్నికల్లో ప్రజలు వైకాపాకు 11 సీట్లు ఇచ్చి తిరస్కరించినా వారిలో పరివర్తన రాకపోవడం దురదృష్టకరమని తెదేపా బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోడెం సిద్ధప్ప, పట్టణాధ్యక్షుడు నాదెళ్ల అరుణ్‌కుమార్ విమర్శించారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో మాట్లాడారు. కల్తీ నెయ్యి కేసును దారి మళ్లించేందుకు మాజీ మంత్రులు రోజా, జోగి రమేశ్ వ్యవహారం తెరమీదకు తెచ్చారన్నారు. అధికార పార్టీని అప్రతిష్ఠపాల్జేసేందుకు వైకాపా నాయకులు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లోనూ వారిని సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నాగయ్య, ముద్దుకృష్ణమనాయుడు, రామాంజులు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా నాయకులు

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్లకార్డులు చూపుతున్న జనసేన నాయకులు

మదనపల్లె పట్టణం, ములకలచెరువు, న్యూస్‌టుడే: తిరుమల లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వినియోగించిన వైకాపా నాయకులు అపచారం చేశారని, తప్పు చేసినవారిని పాప పరిహారం చేసుకోవాలని జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మహేశ్ అన్నారు. గురువారం గొల్లపల్లె పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. నాయకులు సందీప్‌రెడ్డి, రమణ, రాజా, జగదీశ్, శోభారాణి పాల్గొన్నారు. * శ్రీవారి లడ్డూను కల్తీ చేసిన వైకాపా నాయకులను కఠినంగా శిక్షించాలని తంబళ్లపల్లె జనసేన ఇన్‌ఛార్జి సాయినాథ్ డిమాండ్ చేశారు. వారిని 11 సీట్లకు ప్రజలు పరిమితం చేసినా బుద్ధిరాలేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు సురేంద్ర, సుదర్శన్, అంజనేయులు, చంద్రమోహన్, భరత్‌నాయక్, పవన్‌కుమార్, రాకేశ్ ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

ప్రసంగిస్తున్న రామానాయుడు, చిత్రంలో నాయకులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామానాయుడు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మీటర్ రీడర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. రామానాయుడు మాట్లాడుతూ.. విద్యుత్తు సంస్థలో పనిచేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లు, పోల్‌టూ పోల్, క్షేత్ర సహాయకులు తదితరులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. రీడర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్తుశాఖ అధికారులు, రీడర్స్ యూనియన్ నాయకులు నిర్వహించే చర్చలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, నాయకులు మహేశ్, కృష్ణప్ప, సుబ్రహ్మణ్యం, గంగులప్ప, ప్రశాంత్, గంగాధర్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తుప్పుపడుతున్నాయి.. పట్టించుకోరా?

పుంగనూరు పోలీసు స్టేషన్ ఆవరణలో ఉంచిన వాహనాలు తుప్పు పడుతున్నాయి. వివిధ కేసుల్లో పోలీసులకు పట్టుబడిన వాహనాలను తీసుకొచ్చి ఇక్కడ పార్కింగ్ చేశారు. ద్విచక్ర, మూడు చక్రాల వాహనాలు, కార్లు, ట్రాక్టర్లు, టెంపోలు సైతం పాడవుతున్నాయి. సీఐ సుబ్బరాయుడు వద్ద ప్రస్తావించగా.. కొన్ని వాహనాలను గుర్తించడానికి పుంగనూరు ఎంవీఐని పంపిస్తామని, వివరాలు సేకరించి ఎస్పీ ఆదేశాలతో వేలం వేస్తామన్నారు.

– న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణం

డీఈవో ఆకస్మిక తనిఖీ

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లె ఉన్నత, ఆదర్శ పాఠశాలలను డీఈవో సుబ్రహ్మణ్యం గురువారం తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు ప్రశ్నలు వేసి సామర్థ్యాలను పరిశీలించారు. మైక్రోప్లాన్ వంద రోజుల ప్రణాళికతో విద్యార్థుల వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఎంఈవో పద్మావతి, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్పర్శ లేని మచ్చలతో జాగ్రత్త

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: శరీరంపై స్పర్శ, నొప్పిలేని మచ్చలతో జాగ్రత్తగా ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. గురువారం మదనపల్లె పురపాలక పాఠశాలలో కుష్టు నివారణపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఇంటింటి సర్వే జరుగుతోందని, ఎవరికైనా స్పర్శలేని మచ్చలు ఉంటే చూపించుకోవాలన్నారు. ప్రభుత్వమే మందులు ఇస్తుందన్నారు.

విద్యాంజలి కార్యక్రమంతో మేలు

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే విద్యాంజలి పథకం లక్ష్యమని తిరుపతి డిప్యూటీ ఈవో ఇందిరాదేవి పేర్కొన్నారు. గురువారం రొంపిచెర్ల బాలికోన్నత పాఠశాలలో హెచ్‌ఎంలతో సమావేశమయ్యారు. పాఠశాలలకు కావాల్సిన అవసరాలను తెలియజేస్తే ప్రోత్సాహక దాతలు స్పందించి సమకూరుస్తారన్నారు. ఎంఈవో శ్రీనివాసులు ఉన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ

పెద్దమండ్యం, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని ఆర్‌బీఎస్‌కే జిల్లా అధికారి డాక్టర్ శివప్రసాద్ సూచించారు. శిద్దవరంలోని కేజీబీవీని గురువారం సందర్శించి, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. పాఠశాలలో కనీస సదుపాయాలు కల్పించాలని సూచించారు. మండల వైద్యాధికారి అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

సంకటహర చతుర్థి

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని సంతగేటు వినాయకస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. సంకటహర చతుర్థి సందర్భంగా స్వామివారి మూలవిరాట్ అభిషేకాలు చేపట్టారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

సైకిల్ తొక్కుతున్న రామచంద్రారెడ్డి

రొంపిచెర్లలో ఈ సైకిళ్ల పంపిణీ

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: మహిళల రక్షణ కోసం ఈ సైకిళ్లను రాయితీపై అందజేస్తున్నట్లు పుంగనూరు తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. ఈ సైకిళ్లతో అధిక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. పెట్రోలు ఖర్చు లేకుండా ప్రయాణం చేయొచ్చన్నారు. ఆటోలను ఆశ్రయించకుండా స్వయంగా వెళ్లి పనులు చేసుకోవచ్చన్నారు. మహిళల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం ఆలోచన చేస్తున్నారన్నారు. రొంపిచెర్ల మండలానికి 60 సైకిళ్లు వచ్చినట్లు తెలిపారు. తహసీల్దారు కిరణ్‌కుమార్, ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం మీకు తోడుగా..

మదనపల్లె పట్టణం: 80085 74611
తంబళ్లపల్లె: 94416 29636
పుంగనూరు: 80085 74622
(10 AM TO 1 PM)

? పెద్దతిప్పసముద్రం మండలంలోని పెద్దమేకలవారిపల్లెలో పశువుల తొట్టిలో నీరు వృథాగా పోతోంది. - రామాంజులు ● రెండు రోజుల్లో పైపులైను సరిచేసి తొట్టిలోకి నీరు వదులుతాం. - నాగరాణి పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, పెద్దతిప్పసముద్రం

? మదనపల్లె మండలంలోని రంగారెడ్డికాలనీ రెడ్డెప్ప పిండిమిషన్ ప్రాంతంలో మురుగు కాలువల్లో పూడిక తీయలేదు. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - కుమారి ● పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - తిరుపాల్‌నాయక్, డిప్యూటీ ఎంపీడీవో ? కోట్లవారిపల్లె మార్గంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - కిశోర్ ● పారిశుద్ధ్య పనులు చేపడతాం. - రవి, కార్యదర్శి ? రాజీవ్‌నగర్ ప్రధాన మార్గంలో చెత్త నిలిచిపోతోంది. - ఖాసీం ● చెత్త తొలగిస్తాం. - శిరీష, డీఈ, పురపాలిక ? పప్పిరెడ్డిగారిపల్లెలోని బెంగళూరు రోడ్డులో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. - సుబ్రహ్మణ్యం ● పరిసరాలు శుభ్రం చేయిస్తాం. - భారతి, డిప్యూటీ ఎంపీడీవో – మదనపల్లె గ్రామీణం

శుద్ధ జలం.. ప్రజలకు దూరం

సోమలలోని శివాలయం ముందున్న శుద్ధజల కేంద్రంలో పరికరాలు పాడయ్యాయి. దీంతో పది రోజులకు పైగా నీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని శుద్ధజలం అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. విషయం ఈవోఆర్డీ లక్ష్మీదేవి వద్ద ప్రస్తావించగా.. పరికరాలు బాగు చేయిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, సోమల

ఒలింపియాడ్‌లో విద్యార్థుల సత్తా

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో సుచిరిండియా ఫౌండేషన్ నిర్వహించిన సర్ సీవీ రామన్ యంగ్ జీనియస్ ఒలింపియాడ్‌లో మదనపల్లె శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ ఢిల్లీరెడ్డి తెలిపారు. ఎస్.అమీరా, జి.బిందువర్షిణి, రిత్విక్ రెడ్డి, మహమ్మద్ అఫన్‌ఖాన్, దేవ దక్షిత్, కె.మనస్వి, ఎం.ఉపజ్ఞ, ఆర్.షష్మిత్, ఎస్.ఫజిల్ అహ్మద్‌లు విజేతలుగా నిలిచారన్నారు. వీరికి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, సినీనటుడు శ్రీకాంత్ బహుమతులు అందించారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

అవగాహన కల్పిస్తున్న శక్తి బృందం సభ్యులు

ములకలచెరువు, న్యూస్‌టుడే: విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ములకలచెరువు సీఐ వెంకటేశులు సూచించారు. గురువారం మండలంలోని వేపూరికోట ఎస్వీ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శక్తి బృందం సభ్యులు సైబర్ నేరాలు, బాలికల భద్రత, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ.. మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. విద్యార్థులు చరవాణులకు దూరంగా ఉండి, బాగా చదువుకోవాలన్నారు. కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'నమ్మకంగా సేవలు అందిస్తున్నాం'

కార్యక్రమంలో పాల్గొన్న యాజమాన్య బృందం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: నీరుగట్టువారిపల్లెలోని మల్లికార్జున సిల్క్స్ 36వ వార్షికోత్సవం గురువారం జరిగింది. వస్త్ర దుకాణంలో ప్రత్యేక పూజలు చేశారు. యజమాని బొమ్మిశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. 35 ఏళ్లుగా నమ్మకంతో సేవలు అందించామని తెలిపారు. వస్త్ర దుకాణంలో సాధారణ, కాంచీపురం పట్టు చీరలు తక్కువ ధరకే అందుబాటులో ఉన్నాయన్నారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు, బొమ్మిశెట్టి ప్రకాశ్ పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కల్లూరు, న్యూస్‌టుడే: పులిచెర్లలోని మహాత్మా జ్యోతిరావు పులే బాలికల గురుకుల పాఠశాలలో 2026-27లో అయిదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాధారాణి తెలిపారు. 6, 7, 8 తరగతుల్లో ఖాళీలు ఉన్నాయన్నారు. మార్చి 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

భూసార పరీక్షలతో పంటలకు మేలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పంటలు సాగు చేసే ముందు రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ ఏడీ శివన్నారాయణ సూచించారు. మండలంలోని వలసపల్లె సమీపంలో మట్టి నమూనాలు సేకరించారు. మట్టి సేకరించే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఏడీఏ రమేశ్‌బాబు, ఏవో నవీన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడి మృతి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: మండలంలోని నాయనిబావికి చెందిన 104 ఏళ్ల వయసున్న కుమార చెంగల్‌రావు గురువారం మృతి చెందారు. అనారోగ్యం బారిన పడి కొన్నాళ్లు బెంగళూరులో చికిత్స పొందారు.

పాత కక్షలతో దాడి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: పాత కక్షలతో వ్యక్తిపై కొందరు దాడి చేశారు. బాధిత కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. కురబలకోట మండలంలోని తుమ్మచెట్లపల్లెకు చెందిన సురేంద్ర, రమణకు పాత గొడవలు ఉన్నాయి. సురేంద్ర నడిచి వెళ్తుండగా రమణ, కుటుంబ సభ్యులు దాడి చేసి కొట్టారు. తీవ్రగాయాలైన ఆయనను కుటుంబ సభ్యులు మదనపల్లె అక్కడ నుంచి తిరుపతి తరలించారు. పోలీసులు విచారణ చేపడుతున్నారు.

బాలిక అదృశ్యం

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలిక అదృశ్యమైనట్లు కల్లూరు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. పలుచోట్ల గాలించినా ఫలితం లేకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పెద్దతిప్పసముద్రం మండలంలోని మల్లెల గ్రామానికి చెందిన వెంకటేష్, రమణమ్మ ద్విచక్రవాహనంపై వెళ్తుండగా పులికల్లు సమీపంలో జింకల గుంపు రోడ్డుపైకి వచ్చింది. వాటిని తప్పించే క్రమంలో అదుపుతప్పి పడిపోయారు. గాయాలు కావడంతో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

యంత్రం మీద పడటంతో..

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: కోత యంత్రం మీద పడి వెల్డర్ తీవ్రంగా గాయపడిన ఘటన మదనపల్లె పట్టణంలో గురువారం జరిగింది. మదనపల్లె మండలం దండువారిపల్లెకు చెందిన ఖాదర్‌వలీ వెల్డింగ్ పనులు చేస్తారు. ఈయన గురువారం ఉదయం మదనపల్లె పట్టణంలోని ఎస్టేట్‌లో వెల్డింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు యంత్రం కాలిపై పడటంతో తీవ్రగాయాలయ్యాయి. ఆయనను స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వ్యర్థాలతో ఉపకరణాలు.. వృత్తి విద్యలో మెలకువలు

మెలకువలు నేర్చుకుంటున్న విద్యార్థినులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనూ అవకాశాలు పొందేలా, రాణించేలా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. మదనపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బాలురు, బాలికలకు వేర్వేరుగా వివిధ అంశాలపై ప్రత్యేక శిక్షణలు ఇస్తున్నారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా మెలకువలు నేర్చుకుంటున్నారు.

బాలురు, బాలికలు వేర్వేరుగా..

మదనపల్లె జడ్పీ పాఠశాలలో ఒకటి నుంచి పదో తరగతి వరకు 1100 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి మధ్య 720 మంది ఉన్నారు. వీరికి ప్రస్తుతం సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో వృత్తి విద్యపై వివిధ శిక్షణలు జరుగుతున్నాయి. బాలికలకు కుందన్లు కుట్టడం, టైలరింగ్, వ్యర్థాలతో గృహోపకరణాల తయారీ, బాలురకు కంప్యూటర్, ఎలక్ట్రికల్స్ విభాగంలో తరగతులు నిర్వహిస్తున్నారు. హెచ్‌ఎం సుబ్బారెడ్డి ప్రోత్సాహంతో క్రాఫ్ట్ ఉపాధ్యాయులు బేబిలత, మనిత, కంప్యూటర్ శిక్షణను రాజేష్, ఎలక్ట్రానిక్స్‌లో సుధీర్ మెలకువలు నేర్పిస్తున్నారు.

విద్యార్థులకు వివిధ విభాగాల్లో శిక్షణ

అన్ని విభాగాల్లో నైపుణ్యం..

పాఠశాలలో కుట్లు, అల్లికలు, చీరలపై వర్క్, కుందన్లు కుట్టడం, వ్యర్థ పదార్థాలతో వస్తువులు తయారు చేయడం, డ్రాయింగ్‌లో శిక్షణ ఇస్తున్నారు. చదువుతో పాటు ఇతర అంశాల్లో మెలకువలు నేర్చుకుంటున్నా. ప్రతి విద్యార్థి ఏదో ఒక విభాగంలో నైపుణ్యం సాధించేలా శిక్షణ ఇస్తున్నారు. దీంతో భవిష్యత్తులో మెరుగైన అవకాశాలు ఉంటాయి. – యోగశ్రీ, 9వ తరగతి

ఇంటికి కావలసిన వస్తువులు..

పాఠశాలలో వారంలో రెండు రోజులు కుట్లు, అల్లికలు, క్రాఫ్ట్‌పై శిక్షణ ఇస్తున్నారు. నేను కుందన్లు కుట్టడం నేర్చుకుంటున్నా. సమగ్ర శిక్షా నుంచి మెటీరియల్ వస్తోంది. మేము తయారు చేస్తే వస్తువులను పాఠశాలలో జరిగే అన్ని కార్యక్రమాల్లో అలంకరణ కోసం వినియోగిస్తున్నారు. ఏడాదిగా దీనిపై శిక్షణ తీసుకుంటున్నా. దుస్తులపై డిజైన్లు వేయడం, వ్యర్థాలతో గృహోపకరణాలు తయారు చేస్తున్నా. ఇంటికి కావాలసిన వస్తువులు తయారు చేస్తున్నా. – లక్ష్మీప్రసన్న, 9వ తరగతి

(c) eenadu

విస్తరణకు మార్గం సుగమం

నాలుగు వరుసలుగా గుంటూరు-బాపట్ల దారి

న్యూస్‌టుడే, బాపట్ల

ఏళ్లుగా ఎదురుచూస్తున్న బాపట్ల-గుంటూరు రహదారి విస్తరణ పనులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. పీపీపీ విధానంలో 60 కి.మీ. మేర నాలుగు వరుసలుగా విస్తరణ, భూసేకరణకు కలిపి రూ.వెయ్యి కోట్ల వ్యయమవుతుందని అంచనా వేశారు. త్వరలో టెండర్ పిలిచి నిర్మాణ పనులు చేపట్టనున్నారు.

జీబీసీ రోడ్డుపై వాహనాల రద్దీ

బాపట్ల - గుంటూరును కలిపే రాష్ట్ర రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని 2012లో నిర్ణయించారు. దీనికి రూ.672 కోట్ల వ్యయమవుతుందని ప్రాథమికంగా అంచనావేశారు. అయితే కార్యరూపం దాల్చలేదు. సూర్యలంక కేంద్రంగా పర్యాటక క్లస్టర్ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. బీచ్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో రిసార్టులు, మూడు, ఐదు నక్షత్రాల హోటళ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తోంది. ఐటీసీ, లెమన్‌ట్రీ, ర్యాడిసన్, ఆర్చిడ్ బ్లూ వంటి ప్రముఖ సంస్థలు ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థతో ఒప్పందం చేసుకున్నాయి. రూ.486 కోట్ల పెట్టుబడులు పెడతామని ప్రతిపాదించాయి. సూర్యలంక బీచ్‌లో ఇప్పటికే రూ.97.52 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

కేంద్రాన్ని కోరినా.. అమరావతి ఆర్థిక మండలిలో భాగంగా బాపట్లను పర్యాటక, ఆక్వా, జలక్రీడల హబ్‌గా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికల రూపకల్పనకు సింగపూర్ ప్రభుత్వ నిపుణుల సహకారం తీసుకుంటోంది. ఆ దేశం నుంచి అధికారుల బృందం బాపట్లలో పర్యటించి వెళ్లింది. అమరావతి నుంచి బాపట్లకు వేగంగా చేరుకోవడానికి జీబీసీ రాష్ట్ర రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని నిర్ణయించింది. దీనిని జాతీయ రహదారిగా గుర్తించి నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరినా నిబంధనలతో అనుమతులు రాలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వమే పీపీపీ విధానంలో రహదారి విస్తరణ పనులు చేపట్టడానికి ఆమోదం తెలిపింది.

బీవోటీ విధానంలో.. రోడ్డు విస్తరించాక 15 నుంచి 30 ఏళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు గుత్తేదారువే. భూ సేకరణ, రోడ్డు పక్కన ఉన్న విద్యుత్తు లైన్లను పక్కకు జరపడానికి అయ్యే వ్యయాన్ని ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. రహదారి విస్తరణ పనులు చేసిన గుత్తేదారుకు టోల్ వసూలుతోపాటు వయబిలిటీ గ్యాప్ ఫండ్ కింద బీవోటీ (నిర్మించు, నిర్వహించు, బదలాయించు) గడువు ఉన్నంత కాలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.150 కోట్ల మేర చెల్లించనున్నాయి.

ఐదేళ్లలో పెరిగిన రద్దీ.. గుంటూరు-బాపట్ల మార్గంలో గత ఐదేళ్లలో వాహనాల రద్దీ పెరిగింది. 60 కి.మీ. దూరం ప్రయాణానికి గంటన్నర సమయం పడుతోంది. నాలుగు వరుసలుగా విస్తరించడానికి నారాకోడూరు, చేబ్రోలు, పొన్నూరులో బైపాస్ మార్గాలను కొత్తగా నిర్మించాల్సి ఉంది. వీటి నిర్మాణం పూర్తయితే గుంటూరు నుంచి 45 నిమిషాల్లో బాపట్ల చేరుకోవచ్చు. ఎన్‌హెచ్ -16, ఎన్‌హెచ్-216ఏ అనుసంధానం అవుతాయి.

పెళ్లి ముహూర్తాలకు వేళాయె

కొత్తపేట, దర్బార్ రోడ్డు (చీరాల అర్బన్), న్యూస్‌టుడే: శుక్ర మౌఢ్యమి కారణంగా ఇప్పటివరకు మంచి ముహూర్తాలు లేవు. ఈ నెల 19వ తేదీ నుంచి మే నెల వరకు అన్ని రకాల శుభ కార్యక్రమాలకు అనుకూలమైన రోజులు ఉన్నట్లు పండితులు చెబుతున్నారు. సీజన్లో డిమాండ్ ఉంటుందనే ఉద్దేశంతో వధూవరుల తరపు కుటుంబ సభ్యులు ముందుగానే కల్యాణ మండపాలు.. బాజాభజంత్రీలు, క్యాటరింగ్ వారితో మాట్లాడి అన్నీ సిద్ధం చేసుకుంటున్నారు.

మంచి రోజులు ఇవీ.. ❖ ఫిబ్రవరి: 19, 20, 21, 24, 25, 26 ❖ మార్చి: 1, 3, 4, 7, 8, 9, 11, 12 ❖ ఏప్రిల్: 15, 20, 21, 25, 26, 27, 28 29 ❖ మే: 1, 3, 5, 6, 7, 8, 13, 14, 21, 22, 23, 24, 25, 26, 27, 29

ప్రజలకు అందుబాటులో ఉండాలి: కలెక్టర్

అధికారులతో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓడీ, డిప్యుటేషన్‌పై ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది జాబితాను శాఖల వారీగా సిద్ధం చేయాలన్నారు. వీరికి పోస్టింగ్, బదిలీ చేసే అధికారం కలెక్టర్‌కు మాత్రమే ఉందన్నారు. నో కేటగిరీ నుంచి ఎస్ కేటగిరీకి సిబ్బందిని తీసుకురావాలన్నారు. అనధికారికంగా విధులకు గైర్హాజరైన.. సెలవులపై వెళ్లిన సిబ్బంది జాబితాను ఈ-ఆఫీసు ద్వారా తనకు పంపించాలని ఆదేశించారు. ఆర్డీవో గ్లోరియా, ఏవో మల్లికార్జునరావు, డీఎంహెచ్‌వో విజయమ్మ, జేడీఏ విజయనిర్మల, డీపీవో ప్రభాకర్, జేడీ వేణుగోపాల్, డీఎల్డీవో విజయలక్ష్మి, సమన్వయకర్త యశ్వంత్, పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

చిలకలూరిపేట గ్రామీణ: మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 9, 11 తరగతుల్లో ఖాళీల భర్తీకి నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నవోదయ ప్రిన్సిపల్ నరసింహారావు గురువారం తెలిపారు. ఈ నెల 7న పరీక్ష ఉంటుందన్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 9వ తరగతికి 838 మంది, 11వ తరగతికి 1193 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. విద్యార్థులు అడ్మిట్, ఆధార్ కార్డులు తప్పనిసరిగా తీసుకురావాలని, ఉదయం 10 గంటలకు కేంద్రానికి చేరుకోవాలన్నారు. అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే 90143 07677, 94946 76751 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

బిస్కెట్ జొన్న.. లాభాలు మిన్న

ఇంకొల్లు, న్యూస్‌టుడే: తక్కువ ఖర్చుతో బిస్కెట్ జొన్న (ఎర్రజొన్న) సాగు చేసి లాభాలు ఆర్జిస్తున్నారు ఇంకొల్లు ప్రాంత రైతులు. బిస్కెట్ల తయారీ, బేకరి ఉత్పత్తుల్లో వాడటంతో ఈ రకాన్ని బిస్కెట్ జొన్నగా పిలుస్తారు. తేలికపాటి నేలల్లో 80 నుంచి 90 రోజుల్లో పంట చేతికి వస్తుంది. ఎకరాలో విత్తుకునేందుకు 5 నుంచి 6 కిలోల విత్తనాలు సరిపోతాయి. విత్తనాలకు రూ.300, వ్యవసాయానికి రూ.3 వేలు, బలం, పురుగు మందులకు రూ.3 వేలు, కలుపు, కోత కూలి రూ.2,500, ఇతర ఖర్చులు కలుపుకొని మొత్తం పెట్టుబడి రూ.10 వేలకు మించదు. 15 నుంచి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ప్రస్తుతం క్వింటా ధర రూ.2,200 వరకు ఉండగా.. ఎకరాకు రూ.30 వేల వరకు ఆదాయం లభిస్తోందని రైతులు చెబుతున్నారు. ఇంకొల్లు, చినగంజాం, నాగులుప్పలపాడు మండలాల్లో బిస్కెట్ జొన్న సాగు చేశారు. ఒక్క దుద్దుకూరులో ఈ ఏడాది 250 ఎకరాల్లో వేశారు. మండలంలో తెల్ల, పచ్చజొన్న కూడా సాగు చేస్తున్నారని వ్యవసాయాధికారిణి మేరమ్మ తెలిపారు. శనగకు ప్రత్యామ్నాయంగా జొన్న సాగు చేసుకోవచ్చని సూచించారు.

దుద్దుకూరులో సాగు చేసిన పంట

పల్లెపాలెం తీరంలో ఇద్దరు విద్యార్థుల గల్లంతు

సురక్షితంగా బయటపడ్డ మరో ఇద్దరు

శ్రీరామ్, అవినాష్ (పాత చిత్రాలు)

చినగంజాం, ఇంకొల్లు, న్యూస్‌టుడే: చినగంజాం మండలం పల్లెపాలెం తీరంలో స్నానం చేసేందుకు వచ్చిన నలుగురు విద్యార్థుల్లో ఇద్దరు గల్లంతయ్యారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల మేరకు.. ఇంకొల్లు మండలం దుద్దుకూరుకు చెందిన చందలూరి శ్రీరామ్, బిక్కి అవినాష్, గుంజి హేమవర్ధన్, ప్రకాశం జిల్లా కొరిశపాడు మండలం రాచపూడికి చెందిన తాటిపర్తి హేమంత్‌సాయి దుద్దుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. గురువారం శ్రీరామ్ పుట్టిన రోజు. ఉదయం గ్రామంలోని ఆలయంలో శ్రీరామ్ పూజలు చేయించుకొని ఇంటికి వెళ్లాడు. అనంతరం మిత్రులు అవినాష్, హేమవర్ధన్‌లను కలుపుకొని ద్విచక్ర వాహనంపై రాచపూడిలోని హేమంత్‌సాయి వద్దకు వెళ్లారు. అక్కడి నుంచి నలుగురు ఒకే బండిపై బిర్యాని తిందామని ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు వెళ్లారు. అక్కడి నుంచి ద్విచక్ర వాహనంపై మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు పల్లెపాలెం బీచ్ వద్దకు వచ్చారు. నలుగురు స్నానం చేసేందుకు సముద్రంలోకి దిగగా 2 గంటల సమయంలో శ్రీరామ్, అవినాష్‌లు గల్లంతయ్యారు. హేమవర్ధన్, హేమంత్‌సాయి సురక్షితంగా ఒడ్డుకు చేరారు. వీరిద్దరూ వారి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని తహసీల్దార్ జె.ప్రభాకరరావు, ఇంకొల్లు సీఐ రమణయ్య, మెరైన్ సీఐ రమేష్‌బాబు, జిల్లా అగ్నిమాపకాధికారి వినయ్, ఏడీఎఫ్‌వో రామకృష్ణ సందర్శించారు. గల్లంతైన విద్యార్థుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. విషయం తెలిసి సమీప గ్రామాల ప్రజలు ఘటనాస్థలానికి తరలి వచ్చారు. గల్లంతైన విద్యార్థుల కుటుంబ సభ్యులు సాయంత్రం ఘటన స్థలానికి వచ్చి శోక సంద్రంలో మునిగిపోయారు. విద్యార్థులు సముద్ర స్నానానికి వెళ్తున్నట్లు ఇళ్ల వద్ద చెప్పలేదని, గురువారం పాఠశాలకు వెళ్లలేదని అధికారులు చెప్పారు. చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, డీఎఫ్‌వో రవిశంకర్, డీఈవో శ్రీనివాస్, చీరాల డిప్యూటీ డీఈవో గంగాధర్ తదితరులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

పల్లెపాలెం బీచ్ వద్ద గల్లంతైన విద్యార్థుల కుటుంబ సభ్యులు, స్థానికులు

యూరియా బస్తా రూ.350

కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు

ఈనాడు, అమరావతి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొక్కజొన్న, మిర్చి, వరితో పాటు కూరగాయల పంటలకు నీటితడులు అందిస్తున్న నేపథ్యంలో యూరియా అవసరమవుతోంది. రైతు సేవాకేంద్రాల్లో లభ్యత లేకపోవడం, డీసీఎంఎస్, సొసైటీలకు తగినంత సరఫరా లేనందున కర్షకులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో వారు గరిష్ఠ చిల్లర ధర కంటే అదనంగా వసూలు చేయడం లేదా లింకు ఎరువులు కొనుగోలు చేయాలని షరతులు పెడుతున్నారు. రైతులు ఒక్కో బస్తా రూ.350 వెచ్చించి కొనుగోలు చేయాల్సి వస్తోంది.

❖ మార్క్‌ఫెడ్ వద్ద పల్నాడులో 2 వేల టన్నులు, గుంటూరులో 3 వేలు, బాపట్లలో 2500 టన్నుల నిల్వలున్నాయి.

బాపట్ల జిల్లాలో మొక్కజొన్న, రబీ వరి సాగు చేస్తుండటంతో యూరియా ఎక్కువ అవసరమవుతోంది. పల్నాడు జిల్లాలో మొక్కజొన్న సాగు అమాంతం పెరిగినందున వినియోగం అధికమైంది. ఈ నేపథ్యంలో ఆ జిల్లా అధికారి ఒకరు పది రోజుల కిందట కృత్రిమ కొరత సృష్టించేలా తీసుకున్న నిర్ణయంతో వారం రోజులపాటు యూరియాకు డిమాండ్ పెరిగింది. టోకు వ్యాపారులు కొందరు రిటైల్ డీలర్లకే సరఫరా చేయడంతో కొన్ని మండలాల్లో లభ్యత లేక రైతులు నల్లబజారులో అధిక ధరకు కొనుగోలు చేశారు. నాలుగు రోజుల నుంచి జిల్లాకు యూరియా సరఫరా పెరగడం, బఫర్ నిల్వల నుంచి ఆర్ఎస్‌కేలు, సొసైటీలకు సరఫరా చేయడంతో డిమాండ్ తగ్గి సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి.

పల్నాడు జిల్లాలోనే కృష్ణా నదికి ఆనుకుని ఉన్న ఒక మండలంలో రైతులు యూరియా బస్తా రూ.400కు కొనుగోలు చేయడం గమనార్హం. పల్నాడు జిల్లాకు కంపెనీలు బస్తా రూ.245కే సరఫరా చేస్తూ రవాణా ఛార్జీలు వ్యాపారులే పెట్టుకోవాలని సూచిస్తున్నాయి. బస్తాకు రూ.30 రవాణా ఛార్జీలు, ఎత్తుడు, దించుడు కూలి, ఇతరత్రా ఖర్చులు కలిపి బస్తాకు రూ.40 వరకు ఖర్చు వస్తోంది. ఇలా వ్యాపారికి రూ.285కే చేరుతుండగా కొంత లాభం వేసుకుని విక్రయిస్తుండటంతో బస్తా ధర రూ.300 దాటుతోంది. అప్పు తీసుకునే రైతులకు రూ.350కు పైగా విక్రయిస్తున్నారు. బిల్లులో మాత్రం యూరియా బస్తా గరిష్ఠ చిల్లర ధర రూ.266.50గా చూపుతున్నారు.

మహాశివరాత్రికి ఆలయాల వద్ద పటిష్ఠ భద్రత

బాపట్ల, న్యూస్‌టుడే: మహాశివరాత్రికి ఆలయాల వద్ద అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాల భద్రత ఏర్పాట్లపై జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి గురువారం ఆయన పోలీసు అధికారులతో వీసీ నిర్వహించారు. ఆలయాల వద్ద డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచి పర్యవేక్షించాలన్నారు. గోవాడ, అరవపల్లి, చిన్నగంజాంలో ఆలయాలకు భక్తులు భారీగా వస్తారన్నారు. డీఎస్పీలు, సీఐలు ముందస్తుగా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శక్తి యాప్, 112 నుంచి వచ్చే అత్యవసర కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలన్నారు. ఎస్బీ ఇన్‌స్పెక్టర్లు నారాయణ, రాంబాబు, సామాజిక మాధ్యమాల సెల్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ, డీసీఆర్బీ, పీజీఆర్ఎస్ ఇన్‌స్పెక్టర్లు భుజంగరావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

సాగర్ నీటిమట్టం 541.60 అడుగులు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం సాయంత్రం 6 గంటలకు 541.60 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 6,692 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. సాగర్ ప్రధాన జల విద్యుత్తు కేంద్రానికి నీటి విడుదలను నిలిపివేశారు. సాగర్ జలాశయం నుంచి మొత్తం 18,375 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

హిందూ కాలేజీ & హైస్కూల్స్ కౌన్సిల్, గుంటూరు.

పత్రికా ప్రకటన

హిందూ కాలేజీ & హైస్కూల్స్ కౌన్సిల్, (Hindu College High School, Sri Majety Guravaiah High School) గాంధీపార్క్ ఎదురు, గుంటూరు, నందు ఖాళీగా ఉన్న ఎయిడెడ్ టీచింగ్ పోస్టులు భర్తీ కొరకు రీజనల్ జాయింట్ డైరెక్టర్, గుంటూరు వారి కార్యవర్తనాలు ESE02/112/2026-B.SEC-RJD-GNT తేది.26.01.2026 ద్వారా అనుమతి మంజూరు చేసియున్నారు.

ఈ నేపథ్యంలో కౌన్సిల్ సెక్రటరీ & కరస్పాండెంట్ ఖాళీగా ఉన్న ఎయిడెడ్ టీచర్ పోస్టులు భర్తీ కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది.

వరుస సంఖ్య	స్కూల్ పేరు	పోస్ట్ పేరు	ఖాళీలు	రోస్టర్	విద్యార్హతలు పొంది ఉండాలి
1.	Hindu College High School,Gnt.	SA లెక్కలు	01	OC	B.Ed మరియు టెట్‌లో ఉత్తీర్ణత.
2.	Hindu College High School,Gnt.	SA సైన్సు బయాలజీ	02	OC	B.Ed మరియు టెట్‌లో ఉత్తీర్ణత.
3.	Sri Majety Guravaiah High School, Gnt.	SA సైన్సు బయాలజీ		SC	
4.	Hindu College High School,Gnt.	SA సోషల్ స్టడీస్	02	OC	B.Ed మరియు టెట్‌లో ఉత్తీర్ణత.
5.	Sri Majety Guravaiah High School, Gnt.	SA సోషల్ స్టడీస్		SC	
6.	Hindu College High School,Gnt.	Physical Education Teacher (PET)	01	OC	B.P.Ed ఉత్తీర్ణత.
7.	Sri Majety Guravaiah High School, Gnt.	SA తెలుగు	01	OC	తెలుగు పండిట్ శిక్షణ, టెట్‌లో ఉత్తీర్ణత.

వయోపరిమితి ప్రస్తుతం ఉన్న నియమ నిబంధనల ప్రకారమే. కావున పై ఉద్యోగములకు అర్హత కలిగినవారు వారి యొక్క దరఖాస్తులను కౌన్సిల్ కార్యదర్శి, హిందూ కాలేజీ & హైస్కూల్స్ కౌన్సిల్, గుంటూరు వారి పనిదినములలో ఉ॥ గం.10:00 నుండి సా॥ గం.5:00 ల వరకు వ్యక్తిగతంగా కానీ, పోస్ట్ ద్వారా గానీ, ఆన్‌లైన్ ద్వారాగానీ అనగా https//cse.ap.in/aidedrecruitmentnotification ద్వారా ది.26-02-2026 లోగా దరఖాస్తు చేసుకోవలెను. దరఖాస్తుదారులు అందరికీ ఏకీకృత జాబితాను ప్రచురణ తేదీ నాడు డీఈఓ పోర్టల్ నందు మరియు పాఠశాల నందు ప్రచురించబడును. అర్హత కలిగిన అభ్యర్థుల జాబితాను ప్రచురణ తేదీని తెలియజేయుచు పరీక్ష తేదిని ప్రకటించబడును.

గమనిక : (1) నియమితులైనవారు ప్రభుత్వ G.O.Ms.No.58, dt.22-06-2023 ప్రకారం తాత్కాలిక కాంట్రాక్ట్ పద్ధతిపై మూడు (3) సంవత్సరాలు గడువు కాలము పనిచేయవలసి యున్నది. (2) అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సంబంధిత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవలెను. (3) దరఖాస్తు చేసుకొను అభ్యర్థులు రాష్ట్రంలోని ఏ జిల్లా ఉపాధి కార్యాలయంలోనైనా తమ పేరు తప్పనిసరిగా నమోదు చేసుకొని ఉండవలెను.

సెక్రటరీ & కరస్పాండెంట్, హిందూ కాలేజీ & హైస్కూల్స్ కౌన్సిల్, గాంధీపార్క్ ఎదురు, గుంటూరు.

డ్రోనాస్త్రం.. సేవలు సులభం

బాపట్ల, న్యూస్‌టుడే: పంటల సాగులో సస్యరక్షణ మందుల పిచికారీకి డ్రోనాస్త్రం గేమ్ ఛేంజర్ కానుంది. రైతులు మూసపద్ధతిలో ఎరువుల పిచికారీపై ఆధారపడకుండా సులువుగా డ్రోన్ సేవలందుకునే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించింది. చరవాణి నుంచి క్యాబ్, బైక్‌ను ఎలా బుక్ చేసుకుని సేవలు అందుకుంటున్నామో అదే తరహా బుక్ చేసుకునే విధానాన్ని అమల్లోకి తెచ్చింది.

జిల్లాలో ఇలా..
సాగు విస్తీర్ణం: 4.72 లక్షల ఎకరాలు
రైతుల సంఖ్య: 2.18 లక్షలు

పొందడం ఇలా.. ప్లేస్టోర్‌లోకి వెళ్లి ఉబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన డ్రోన్ దీదీ, సేవల వాల్‌పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సేవలు పొందవచ్చు. ముందుగా రైతులు యాప్‌లో రిజిస్టర్ అవ్వాలి. డ్రోన్ సమకూర్చేవారు కూడా లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. జిల్లాలో 52 డ్రోన్ల వివరాలు యాప్‌లో నమోదయ్యాయి.

ఎన్నో ప్రయోజనాలు.. డ్రోన్‌కు అమర్చే కెమెరాతో పంటల ఫొటో తీయడం, చీడపీడలు గుర్తించడం సులభమవుతుంది. 15 నిమిషాల్లో ఎకరా విస్తీర్ణంలో ఎరువులు, పురుగు మందుల పిచికారీ పూర్తవుతుంది. తద్వారా కూలీల సమస్యను అధిగమించవచ్చు.

రైతు సంఘాలు, స్వయం సహాయక సంఘాలకు 80 శాతం రాయితీపై డ్రోన్లను వ్యవసాయశాఖ ద్వారా అందజేస్తున్నారు. ఒక్కో డ్రోన్ ఖరీదు రూ.9.80 లక్షలు. ఒక్కో యూనిట్‌కు 80 శాతం రాయితీ (రూ.7.84 లక్షలు) ఇవ్వనున్నారు. సంఘం వాటాగా రూ.1.96 లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. సంఘ సభ్యులకు ఆ నగదు కూడా భారం కాకుండా వెలుగు ద్వారా స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, వీవో నుంచి సాయం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

శ్రద్ధాంజలి

జననం: 15-12-1941
నిర్యాణం: 28-01-2026

కీ॥శే॥ డా॥ శిష్టా సూర్యకుమారి గారు

నరస్య ఆభరణం రూపం । రూపస్య ఆభరణం గుణమ్ ॥
గుణస్య ఆభరణం జ్ఞానమ్ । జ్ఞానస్య ఆభరణం క్షమా ॥

అమరజీవి డాక్టర్ శిష్టా సూర్యకుమారి గారికి కన్నీటి నివాళి

ప్రేమ, కరుణ మరియు నిస్వార్థ సేవకు నిలువుటద్దంలా నిలిచిన డాక్టర్ శిష్టా సూర్యకుమారి గారు శివైక్యం చెందారు. ఆమె నిర్యాణం వారి కుటుంబ సభ్యులకే కాక, ఆమెను ఎరిగిన ప్రతి ఒక్కరికీ తీరని లోటు.

ఆమె జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం:
నిరుపమానమైన ప్రేమ: తన దరిచేరిన ప్రతి ఒక్కరినీ అప్యాయతతో, మమకారంతో ఆదరించడం ఆమె సహజ గుణం. ప్రతిఫలం ఆశించని సేవా దృక్పథం ఆమె సొంతం.
అకుంఠిత దీక్ష: సామాన్యమైన నేపథ్యం నుండి వచ్చినప్పటికీ, ఎన్నో పరిమితులను అధిగమించి వృత్తిలో అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. ఆమె నిరంతరం ఉత్తమ విలువల కోసం పరితపించేవారు.
గౌరవప్రదమైన జీవనం: క్రమశిక్షణ, నిబద్ధత మరియు హుందాతనానికి ఆమె మారుపేరుగా నిలిచారు. చివరి శ్వాస వరకు తనదైన శైలిలో అందరి మన్ననలు పొందారు.

మా హృదయాలలో ఆమె జ్ఞాపకాలు కలకాలం పదిలంగా ఉంటాయి.
ఆ మహనీయురాలి ఆత్మకు ఉత్తమలోక ప్రాప్తి కలగాలని, ఆమె పరమేశ్వరునిలో ఐక్యం కావాలని కోరుకుంటూ... అశ్రునయనాలతో వీడ్కోలు పలుకుతున్నాము.

భర్త గౌరవనీయులు డాక్టర్ శిష్టా విశ్వనాథ్ గారు
కుమారులు: డాక్టర్ శిష్టా రామచంద్రరావు, శిష్టా శ్రీనివాస్, శిష్టా సరస్వతి ప్రసాద్, వారి కుటుంబీకులు

12వ రోజు కార్యక్రమం: ది: 08-02-2026 (ఆదివారం), గుంటూరు, శ్యామలానగర్ 7వ లైను, డోర్ నెం: 2-14-159/48లో గల మా స్వగృహము నందు జరుపబడును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

404 బస్తాల చౌక బియ్యం జప్తు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం గొరిసపూడిలోని ఓ ప్రైవేటు గోదాములో అక్రమంగా నిల్వ చేసిన 404 బస్తాల చౌక బియ్యాన్ని జప్తు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఆ విభాగం ఎస్పీ సూర్యశ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో గుంటూరు విజిలెన్స్, పౌరసరఫరాల శాఖ అధికారులు తనిఖీ చేశారు. నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావులపై 6ఏ కేసుతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ తహసీల్దార్ లక్ష్మీమాధవి, సబ్ ఇన్‌స్పెక్టర్ అమీర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

THE GUNTUR DISTRICT CO-OP. CENTRAL BANK LTD., TENALI.
Administrative Office, 2/13 Brodipet, Guntur.
E-Tender Notification
The Guntur District Co-operative Central Bank ltd., Tenali invites E-Tender from the eligible bidders for Conducting "Financial and Digital Literacy Camps" within the Branches of the bank in Guntur, Bapatla and Palnadu Districts. (erst while Guntur District) through e-Procurement Portal. **www.apeprocurement.gov.in** last date for Bid submission on **09.02.2026 till 4-00 PM.** for Details visit www.gunturdccb.bank.in
Guntur
Dt: 06-02-2026 Sd/- Chief Executive Officer

इंडियन बैंक Indian Bank ALLAHABAD
రేపల్లె బ్రాంచి
పి.బి.నెం.3, 5.30-11 బ్యాంక్ వీధి, రేపల్లె, బాపట్ల జిల్లా.
ఫోన్: 08648-222031, 9912223840. ఇ-మెయిల్: repalle@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
"APPENDIX - IV-A" [See proviso to rule 8(6) / 9(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/9(1) తో చదువుకొనవలెనని నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, రేపల్లె బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిసొమ్ము ది.05-02-2026 నాటికి రూ.1,46,94,385/- (అక్షరాల ఒక కోటి నలభై ఆరు లక్షల తొంభైనాలుగు వేల మూడు వందల యనభైఐదు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥ వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్, రేపల్లె బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని భౌతిక/నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. మరియు సదరు ఆస్తిని ది.25-02-2026 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని 1) మెస్సర్స్ శ్రీనివాస స్టీల్స్, యజమాని : ఘంటా శ్రీనివాసరావు(చనిపోవుటచేత), శ్రీమతి ఘంటా అనసూయ (హామీదారు), శ్రీ ఘంటా ఫణికుమార్(చట్టబద్ధమైన వారసులు), తండ్రి: శ్రీనివాసరావు (లేటు), శ్రీమతి ఘంటా దివ్యశ్రీ (చట్టబద్ధమైన వారసురాలు), తండ్రి: శ్రీనివాసరావు (లేటు), మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఇ- వేలం విధానం ద్వారా విక్రయించదానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరములు దిగువ పేర్కొనబడినవి.

స్థిరాస్తుల వివరములు

తనఖావుంచబడిన ఆస్తుల వివరములు : ఆస్తి నెం.1 : దస్తావేజు నెం.4323/2017 ప్రకారం బాపట్ల జిల్లా, రేపల్లె సబ్‌డిస్ట్రిక్ట్, రేపల్లె మండలం, పేటేరు గ్రామపంచాయతీ, పేటేరు గ్రామము లోని మెయిన్ రోడ్, దస్తావేజు నెం.2865/2010, డి.నెం.7-129, డి.నెం.313/4, 313/14 డోరు నెం.8-1 నందు శ్రీమతి ఘంటా అనసూయ, భర్త : శ్రీ లేటు జి. శ్రీనివాసరావుకు చెందిన 454.30 చ॥గ॥ల విస్తీర్ణములోని వాణిజ్య స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: యన్. సుశీల మరియు ఇతరుల యొక్క భూమి 45'-03", దక్షిణం: జి. అనసూయ యొక్క భూమి 79'-00"; పడమర : ఉమ్మడి గల్లీ మరియు ఎ. వెంకటస్వామి మరియు ఇతరుల యొక్క భూమి 58'-09", ఉత్తరం: కొల్లూరు సుబ్బారావు మరియు ఇతరుల యొక్క భూమి 79'-00".
ఆస్తి నెం.2 : బాపట్ల జిల్లా, రేపల్లె సబ్‌డిస్ట్రిక్ట్, రేపల్లె మండలం, పేటేరు గ్రామపంచాయతీ, పేటేరు గ్రామము, మెయిన్ రోడ్, దస్తావేజు నెం.5866/2010, డి.నెం.313/5, డోరు నెం.8-1 నందు శ్రీమతి ఘంటా అనసూయ, భర్త : శ్రీ జి. శ్రీనివాసరావుకు చెందిన 194 చ॥గ॥ల విస్తీర్ణములోని వాణిజ్య స్థలము/ఖాళీ భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: ఆర్ & బి రోడ్ 29'-00", దక్షిణం: జి. నాగేశ్వరరావు యొక్క భూమి 63'-03"; పడమర : జి. అనసూయ యొక్క భూమి 30'-00", ఉత్తరం: జి. అనసూయ యొక్క భూమి 55'-00".

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏమి లేవు
రిజర్వు ధర	రూ.73,90,000/-
ధరావత్తు సొమ్ము	రూ.7,39,000/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 25-02-2026 ఉ॥10.00 గం॥ల నుండి సా॥04.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB896676793

బిడర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220కు మరియు సర్వీస్ ప్రొవైడర్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com ను మరియు ఇయండి స్థితి కోసం support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సంప్రదించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్: 8291220220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్స్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.
గమనిక: ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంప్ డ్యూటి, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చటబద్ధమైన/ చటబద్ధం కాని బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలుదారే భరించవలెను.
స్థలం: రేపల్లె, సం/- అధీకృత అధికారి,
తేది: 05-02-2026 ఇండియన్ బ్యాంక్, రేపల్లె బ్రాంచి, బాపట్ల జిల్లా.

సొసైటీలో అక్రమాలు కోకొల్లలు

ఒకరికి రిజిస్ట్రేషన్ జరిగిన భూమి... నకిలీ పత్రాలతో మరొకరికి విక్రయం

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే: ది ఎవలెట్ స్టాఫ్-కోఆపరేటివ్ బిల్డింగ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ అధ్యక్షుడిగా తక్కెళ్లపాటి చిన వెంకటేశ్వర్లు పదవి చేపట్టినప్పటి నుంచి అనేక అక్రమాలకు పాల్పడ్డారని సభ్యులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. సొసైటీకి చెందిన అయిదు సెంట్ల భూమిని 2002లో ఒకరి పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. నాలుగు నెలల క్రితం ఇదే స్థలానికి అధ్యక్షుడు తప్పుడు పత్రాలు తయారుచేసి, మరొకరికి విక్రయించారు. ఐదుగురే ప్లాట్ నంబరు:3ని 2005లో ఒక వ్యక్తి కొనుగోలు చేశారు. దాన్ని ఇంకొకరికి రిజిస్ట్రేషన్ చేశారు. దీంతో బాధితులు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై విచారణ జరుగుతున్నట్లు తెలిసింది. సొసైటీ నుంచి స్థలాలు పొందిన కొందరు సభ్యులు నేటికీ ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందని, అధ్యక్షుడి నిర్లక్ష్యం కారణమని ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా అక్రమార్కులతో చేతులు కలిపి ఖాళీగా ఉన్న సొసైటీకి చెందిన స్థలాలు గుర్తించి కంచె వేసి, వాటికి తప్పుడు పత్రాలు పుట్టించి విక్రయించారని ఆరోపణలు ఉన్నాయి. గతనెలలో 90 సెంట్ల భూమిని చీరాల, ఇంకొల్లు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 22 మంది పేరిట రిజిస్ట్రేషన్ చేయించారని, ఎవరి పేరున ఎన్ని సెంట్లు చేశారో దానికి సంబంధించిన కరపత్రాలు ముద్రించి సభ్యులు పంపిణీ చేస్తున్నారు. ఇందులో అనేక మంది అనర్హులు, బినామీలు ఉన్నారని పేర్కొన్నారు.

ఇటీవల అనర్హులకు విక్రయించిన భూమి

పూర్తిస్థాయిలో విచారణ

సొసైటీకి సంబంధించిన అన్ని రకాల లావాదేవీలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని, దీనికోసం ఎన్నికలు నిలుపుదల చేయాలని సభ్యులు వేడుకుంటున్నారు. దీనిపై ఇప్పటికే కలెక్టరుతో పాటు ఆర్డీవోకి లేఖ పత్రాలు సమర్పించారు. అవసరమైతే మళ్లీ కలెక్టరుకు తమ మొర విన్నవించాలని ఆలోచనలో బాధితులు ఉన్నారు. సమస్యపై విచారణ చేయడానికి అధికారులు సన్నద్ధమవుతున్నారు. దీనిలో భాగంగా కో-ఆపరేటివ్ అధికారులతో సంప్రదించి వారి నుంచి ప్రాథమిక సమాచారాన్ని సేకరించి, తద్వారా ముందుకు వెళ్లాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

ప్రతి మహిళ చదవడం.. రాయడం నేర్చుకోవాలి

మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల్లో ఉన్న ప్రతి మహిళా చదవడం, రాయడం నేర్చుకోవాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. ఈతరు ఎంపీపీ పాఠశాలలోని వయోజన విద్యా కేంద్రంలో గురువారం నిర్వహించిన అక్షరాంధ్ర అందరికీ విద్య మనందరి బాధ్యత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యతో మహిళలతో పాటు కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతాయన్నారు. జిల్లాలో నూరు శాతం అక్షరాస్యత సాధించటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, మురుగు కాలువల సమస్య పరిష్కరించాలని కలెక్టరును మహిళలు కోరారు. సర్పంచి మార్తమ్మ, డీఆర్డీఏ పీడీ సింగయ్య, తహసీల్దారు సలీమా, డిప్యూటీ ఎంపీడీవో శ్రీరాములు, వయోజన విద్యా శాఖాధికారులు మధుసూదనరెడ్డి, మనోరంజన్ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ఏఆర్ పోలీసుల పాత్ర కీలకమని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. పోలీసు కవాతు మైదానంలో సాయుధ పోలీసు బలగాల గురువారం నిర్వహించిన డీ-మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసు సిబ్బంది అందిపుచ్చుకుని వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని మెరుగైన విధులు నిర్వహించాలన్నారు. 15 రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో ఆత్యాధునిక ఆయుధాల వినియోగం, డ్రిల్, మార్చ్‌పాస్ట్, వీఐపీ ఎస్కార్ట్, బాంబు నిర్వీర్య బృందాల పనితీరు, పీసీవో, బందోబస్తు విధులపై సిబ్బందికి అవగాహన కల్పించామన్నారు. తొలుత పరేడ్ వాహనంలో ఎస్పీ వెళ్లి పరేడ్‌ను పరిశీలించారు. ప్లటూన్ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. కవాతు, బ్యాండ్ ప్రదర్శన బాగుందని అభినందించారు. డీఎస్పీ జగదీష్‌నాయక్, సీఐలు, ఏఆర్ అధికారులు పాల్గొన్నారు.

సెల్యూట్ చేస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్

కవాతు ప్రదర్శన చేస్తున్న ఏఆర్ పోలీసులు

ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణాల్లో చెత్త, మురుగును పద్ధతి ప్రకారం తొలగించి పర్యావరణ పరిరక్షణకు పురపాలక కమిషనర్లు కృషి చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి వ్యర్థాలు సేకరించాలన్నారు. పట్టణాల్లో ట్రేడ్ లైసెన్సుల జాబితాలు సిద్ధం చేయాలన్నారు. నెలకు రూ.15 వేల వేతనం తీసుకునే ప్రతి ఒక్కరూ వృత్తి పన్ను చెల్లించాలన్నారు. గుత్తేదారులు పన్నులు చెల్లించేలా చూడాలని చెప్పారు. వాణిజ్య పన్నుల వసూళ్లలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. జీఎస్టీ రూపంలో జిల్లాలో రూ.35 కోట్ల పన్నులు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ ఉప కమిషనర్ మురళీకృష్ణ, ఈఎస్ నరేష్, అధికారులు పాల్గొన్నారు.

పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం సొంతం

రామాచారి దంపతులను సన్మానిస్తున్న లావు రత్తయ్య, మేఘన, మాలకొండయ్య, కృష్ణకిషోర్

పొన్నూరు, న్యూస్‌టుడే: పోటీ ప్రపంచంలో ఓటమికి తలవంచకుండా...పోరాడి గెలవడమే అసలైన విజయమని లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ కొమండూరి రామాచారి తెలిపారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో విజ్ఞాన్ మహోత్సవ్- 2కె26ను ఆయన గురువారం సాయంత్రం ప్రారంభించి మాట్లాడారు. పట్టుదలతో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏది లేదని చెప్పారు. ప్రతి విద్యార్థిలోనూ పుట్టుకతోనే ఏదో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని, దాన్ని గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షుడు లావు రత్తయ్య మాట్లాడుతూ ఓటమి అనేది ఒక పాఠశాల లాంటిదని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని భావి భారత నాయకులుగా తీర్చిదిద్దడమే తన ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రముఖ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి విజ్ఞాన్ మహోత్సవ్‌లో ఒక విద్యార్థిగా తన ప్రస్థానం మొదలు పెట్టానని తెలిపారు. ఓటమిని చూసి కుంగిపోవద్దని, అదే విజయానికి తొలి మెట్టు అవుతుందన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, విజ్ఞాన్ సలహాదారుడు, మాజీ డీజీపీ మాలకొండయ్య, ఇన్‌ఛార్జి ఉపకులపతి కేవీ.కృష్ణ కిషోర్, విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.ఫణీంద్ర కుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసబాబు తదితరులు పాల్గొన్నారు.

15 లోపు పంట నమోదు చేసుకోండి

గూడవల్లి (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: జిల్లాలో పంటలు సాగు చేస్తున్న రైతులు తమ పంటను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి విజయనిర్మల కోరారు. గురువారం గూడవల్లిలో ఆమె పర్యటించారు. వ్యవసాయ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి కొత్తగా కర్షకులే నేరుగా తమ పంటను చరవాణిలో ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా నమోదు చేసుకునే వీలు కల్పించిందన్నారు. ఇందుకు ఈనెల 15వ తేదీ వరకు గడువున్నారు. అనంతరం సాగు పొలాలలో రైతులకు యాప్‌లో పంట నమోదుపై ఆమె అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రేపల్లె ఏడీఏ ఎ.లక్ష్మి, జీవో ప్రాజెక్టు మేనేజరు కె.డి.వెంకటరామయ్య, ఏవో ఎం.డి.ఫరూక్, పీఏసీఎస్ ఛైర్మన్ ఏ.నరేంద్ర, ఈవో రామకృష్ణ, వీవీఏ తేజ, రైతులు పాల్గొన్నారు.

యూజీ అయిదో సెమిస్టర్ ఫలితాలు వెల్లడి

ఫలితాలు విడుదల చేస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో గతేడాది నవంబరులో నిర్వహించిన అయిదో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ గురువారం విడుదల చేశారు. మొత్తం 8,991 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 6,721 మంది ఉత్తీర్ణత సాధించారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకనం కోసం ఈ నెల 19లోపు ఒక్కో పేపర్‌కు రూ. 1640 చెల్లించాలని ఏసీఈ వెంకటేశ్వర్లు తెలిపారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో ఉంచామని చెప్పారు. రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ఆచార్య చెన్నారెడ్డి, యూజీ పరీక్షల విభాగం సమన్వయకర్త ఆచార్య కృష్ణారావు, సీఈ ఆలపాటి శివప్రసాద్, నోడల్ అధికారి రెడ్డి ఫ్రాంక్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

❖ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ కళాశాలల్లో గతేడాది నవంబరులో నిర్వహించిన మూడో సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ గురువారం విడుదల చేశారు. పరీక్ష రాసిన 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని సీఈ తెలిపారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకన కోసం ఈ నెల 16లోపు ఒక్కో పేపర్‌కు రూ. 1860 చెల్లించాలని సీఈ సూచించారు.

❖ ఏఎన్‌యూ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ కళాశాలల్లో మొదటి సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్‌ను సీఈ ఆలపాటి శివప్రసాద్ విడుదల చేశారు. ఈ నెల 23 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని చెప్పారు.

EENADU e Classifieds

AUTO
VEHICLES FOR SALE
Maruti Baleno ZETA AGS AP-40-A-9641-2023 Model is For Sale in as is Where is Condition ★ Sundaram Finance Ltd Guntur. ✆ 94409 09736, 0863-2243462.

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

WANTED
We are interested in taking over of schools in Guntur, Bapatla and Prakasam Districts. Interested may call on: 9985537617.

BUILDING CONSTRUCTION
చిర్రావూరులోని పాత భవనాన్ని (చర్చిని) తొలగించు వారు మరియు రద్దు, (టేకు) కలప, ఐరన్ ట్రస్సులు, బంగళా పెంకులు మొత్తంగా కానీ విడివిడిగా కానీ కొనుగోలు చేయుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి. 95334 86482, 88867 32208.

REAL ESTATE
PLOT FOR SALE
INNER RING ROAD
Commercial plot North 100 ft inner ring road 1373 Sq.yds with Bank loan, immediate sale. Call: 95734 54266.

TENALI
తెనాలిలో రాబోవు బైపాస్, ఇన్నర్ రింగ్‌రోడ్‌కు ప్రక్కనే CRDAవెంచర్లో స్థలాలు గ॥ 13వేలకే కలవు. 50లక్షలకే 2BR ఇల్లు బుకింగ్స్. ✆: 7673930924.

JOBS
IVY Overseas Hiring Processing Executives With Bachelor Degree, For More Info @ 9966605638, pooja@ivyoverseas.com.
Saripudi Suzuki is hiring for the following positions: Workshop Manager, MIS executives, System Operators, CRM, CRE & Service Advisors. Both experienced & Freshers can apply. Interview Dt: 10-02-2026, Location: Guntur. ✆ 77999 60199, 149.
SKILL Flex Academy Bapatla Hiring Jr. Marketing Executives MBA (Marketing) 0-2 Yrs. Exp. Eligible Candidates Apply Via. Contact: 89770 07055.
ఇంటీరియర్ కంపెనీ నందు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, మంగళగిరి ఏరియాలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 98855 37058.
స్వర్ణముఖి పెట్రోలియం (బోయపాలెం) నందు బాయ్స్ నైట్ డ్యూటీ & గర్ల్స్ పగల డ్యూటీ చేయుటకు కావలెను. Cont: 90001 02177.
హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:17K ✆ 96406 48899, 9848999183.
గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు హాస్టల్ ఇన్‌చార్జ్‌స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు వయస్సు: 22 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు సంప్ర. ✆: 92487 33372.
అమర్‌నాద్ డైరీ ఫామ్స్ నాదెండ్లలో పనిచేయుటకు వెటర్నరీ డాక్టర్, వెటర్నరీ అసిస్టెంట్ కావలెను. ఆసక్తి గల వారు సంప్రదించగలరు. ✆ : 88864 43969.
అమర్‌నాద్ డైరీ ఫామ్స్ నాదెండ్లలో పనిచేయుటకు అకౌంటెంట్ కావలెను. ఆసక్తి గల వారు ఈ నెంబరుకు సంప్రదించగలరు. ✆ : 88864 43969.
గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఫార్మసిస్టు, నర్సింగ్ స్టాఫ్, రిసెప్షనిస్ట్, (డిగ్రీ చదువుకున్న ఫీమేల్స్ స్టాఫ్& డ్రైవర్ వీరికి వసతి + జీతం). ✆: 7799977855.
DTDC కొరియర్ గోరంట్ల, కన్నావారితోట నందు ఫుల్ టైమ్‌గా పనిచేయుటకు యువకులు కావలెను. లోకల్స్‌కు ప్రాధాన్యత. 91003 47997, 98661 08599.
గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు క్లాసు ఇన్‌చార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 14,000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు: 22 సం॥లు నుండి 40సం॥ల వరకు ఉండవలెను. వివరములకు ఫోన్ : 9248733320.
గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు బ్యాచ్ ఇన్‌ఛార్జీస్, క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ఇంటరు నుండి పి.జి. వరకు. వయస్సు: 21 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు ఫోన్ నెంబర్: 9248713335.

WANTED
WANTED MARKETING PROFESSIONALS TO WORK AS BUSINESS ASSOCIATE TO A FINTECH SOFTWARE COMPANY IN **VIJAYAWADA, GUNTUR, HYDERABAD.**
QUA: MBA FRESHERS FROM 2025, 2026 BATCH WITH STRONG COMMUNICATION & PRESENTATION SKILLS
CONTACT: SINDHU HR-EXECUTIIVE
7416240240
EMAIL : jaysoftechltd@gmail.com

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- | 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- | 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

మొక్కజొన్నలో కాండం తొలిచే పురుగును నివారించండి

రైతులకు సూచనలిస్తున్న ప్రాజెక్టు మేనేజర్ హుస్సేన్

కొల్లూరు, న్యూస్‌టుడే: మొక్కజొన్న పైరులో కాండం తొలిచే పురుగును నివారించాలని జిల్లా ప్రాజెక్టు మేనేజరు సయ్యద్ అక్తర్ హుస్సేన్ అన్నారు. మండలంలోని ఈపూరు, క్రాప, పెసర్లంక గ్రామాలలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మొక్కజొన్న పైర్లను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. పంటపై పురుగు మందులు, ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. అధిక యూరియాను వాడొద్దని, భూమిలో ఉన్న శిలీంద్రాలు చనిపోతాయని పేర్కొన్నారు. భూసారం ఆధారంగా ఎరువులను వాడాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారి వాగోలు బుష్, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పీఆర్సీ కోసం పోస్టు కార్డు ఉద్యమం

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పీఆర్సీతో విడదీయరాని అనుబంధం ఉంటుంది. ప్రతి ఐదేళ్లకోసారి జీతభత్యాలు పెరుగుతాయని, కుటుంబ ఆర్థిక సమస్యల నుంచి ఉపశమనం పొందొచ్చని కొండంత ఆశతో ఉంటారు. గత ప్రభుత్వం రివర్స్ పేరిట 11వ పీఆర్సీ అమలు చేసి కోలుకోలేని దెబ్బతీసింది. ప్రస్తుతం 12వ పీఆర్సీ కోసం వేతనజీవులు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో పీఆర్సీ కోసం పోస్టు కార్డు ఉద్యమానికి తెరలేపారు. జిల్లాలో ఆరు వేల మంది వరకు ఉపాధ్యాయులు ఉండగా.. నాలుగు వేల మందితో పోస్టు కార్డులు రాయించి, ముఖ్యమంత్రికి నేరుగా పంపాలని ప్రణాళిక రచించారు. అందుకోసం ప్రతి మండలంలో కార్డులు సిద్ధం చేశారు.

* గత ప్రభుత్వం చేసిన దగాను వివరిస్తూ.. ప్రస్తుత కూటమి సర్కారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు గుర్తుచేస్తూ.. కార్డులు రాసి ప్రభుత్వానికి పంపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. తద్వారా కదలిక వస్తుందని నమ్ముతున్నారు. పీఆర్సీ కమిషన్‌కు ఛైర్మన్‌ను నియమించాలనేది తొలి డిమాండ్. 29 శాతం ఐఆర్ ప్రకటించి.. నాలుగు పెండింగ్ డీఏలు విడుదల చేయాలని కోరుతున్నారు. సీపీఎస్ రద్దు చేసి ఉద్యోగులకు మలి దశలో ఆర్థిక ఆసరా కల్పించాలని విన్నవిస్తున్నారు.

విజయవంతం చేయాలి

జిల్లాలో అధిక శాతం మంది ఉపాధ్యాయులను భాగస్వామ్యులను చేయాలని ప్రణాళికతో ఉన్నట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వినయ్‌కుమార్, శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 10 లోపు పోస్టు చేసే కార్యక్రమం పూర్తి చేసి 17వ తేదీ లోపు ముఖ్యమంత్రికి చేరేలా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు దారి తీసి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేస్తుందనే నమ్మకంతో కార్యాచరణ చేపట్టినట్లు వివరించారు.

నూరు శాతం పన్ను వసూలు చేయాలి

మాట్లాడుతున్న ఓఎస్‌డీ ఆనంద్

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఫిబ్రవరి 15 నాటికి ఇంటి, నీటి పన్ను నూరుశాతం వసూలు చేయాలని పంచాయతీరాజ్ శాఖ ఓఎస్‌డీ కె.ఆనంద్ అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు హాలులో గురువారం జిల్లాలోని అన్ని మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు స్వర్ణ గ్రామాలుగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఐ.వి.ఆర్.ఎస్. కాల్స్ 80 శాతం పాజిటివ్‌గా వచ్చేలా చూసుకోవాలన్నారు. స్వామిత్వ సర్వేపై మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. డీపీవో ప్రభాకరరావు మాట్లాడుతూ కార్యదర్శులు నిర్లక్ష్యం వహించక ఇచ్చిన సమయానికి అందరూ పన్ను వసూలు పూర్తిచేయాలన్నారు. అనంతరం ఓఎస్‌డీ మండలాల వారీగా కార్యదర్శులతో మాట్లాడి పన్నుల వసూళ్లను సమీక్షించారు. జనవరి 30 నాటికి నూరుశాతం పన్ను వసూలు చేసిన బాపట్ల మండలం చుండూరుపల్లి కార్యదర్శి నాగ మల్లేశ్వరరావుకు ఓఎస్‌డీ ప్రశంసాపత్రం అందజేసి సత్కరించారు. బాపట్ల, చీరాల, రేపల్లె డీడీవోలు విజయలక్ష్మీ, పద్మావతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాప్రమాణాలు

సాంబారు తయారీని పరిశీలిస్తున్న డీఈవో శ్రీనివాసరావు

మార్టూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాప్రమాణాలతో బోధన సాగుతోందని, విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం శ్రమించే ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని జిల్లా విద్యాశాఖాధికారి డి.సింగ్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మార్టూరు, వలపర్ల ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలో విద్యార్థుల నుంచి ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. సరుకు నిల్వ గదులు, వంటశాల, భోజనం నాణ్యత వంటివి పరిశీలించారు. డీఈవో మాట్లాడుతూ రానున్న పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. బాలలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ఇప్పటి నుంచే ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. మండలంలో ప్రతిరోజు 15 శాతం విద్యార్థులు, 49 మంది ఉపాధ్యాయులు గైర్హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఎంఈవో వస్రాం నాయక్, సీఆర్పీలు జి.రమేశ్, పి.శ్రీనివాసరావు, టి.తిరుపతమ్మ, ఎమ్మార్సీ సిబ్బంది వాసు, శ్రీను, ఆంజనేయులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 133, రిటైల్ ధర - 160, చికెన్ విత్‌స్కిన్ - 232, చికెన్ స్కిన్‌లెస్ - 264.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

చీరాల కేసు.. మధ్యప్రదేశ్‌లో దర్యాప్తు

చీరాల గ్రామీణం,న్యూస్‌టుడే: చీరాలలో నమోదైన ఓ కేసుకు సంబంధించి పోలీసులు మధ్యప్రదేశ్‌లో దర్యాప్తు చేస్తున్నారు. గత నెల 26న చీరాల మండలం ఎంజీసీ కాలనీలోని ఓ ఇంట్లో దొంగలు పడ్డారు. తెల్లవారుజామున నెల్లూరు ప్రయాణం నిమిత్తం రైల్వే స్టేషన్‌కు వెళ్లడం కోసం తలుపులు తీయగా.. హఠాత్తుగా నలుగురు ఆగంతుకులు ఇంట్లోకి వచ్చారు. ఒకరి మెడలో గొలుసు లాక్కున్నారు. మరొకరి వద్ద రెండు గొలుసులు లాక్కొని పరారయ్యారు. ఇదంతా నిఘా నేత్రాల్లో రికార్డు అయింది. రూ.10 లక్షలు విలువ చేసే 64 గ్రాముల బంగారం చోరీ అయిందని చీరాల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితుల ఆచూకీ కోసం డీఎస్పీ మొయిన్ ప్రత్యేక బృందాలు నియమించారు. ఒకటో పట్టణ సీఐ సుబ్బారావు, రూరల్ సీఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చర్యలు మొదలుపెట్టారు. చోరులు మధ్యప్రదేశ్‌కు ఉడాయించారని తెలుసుకున్న పోలీసులు సీఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో ఒక బృందాన్ని పంపించారు. అక్కడ నాలుగు రోజులుగా మకాం వేసి దర్యాప్తు చేస్తున్నారు. త్వరలో నిందితులను పట్టుకుని కటకటాల వెనక్కు పంపుతామని పోలీసులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

• బాపట్ల • రేపల్లె • వేమూరు

క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరించిన అధికారులు

రేపల్లె అర్బన్: రేపల్లె మండలం మొత్తుజంపాలెంలో 60, 61, 67/12డి సర్వే నంబర్లలో సాయిబాబు అనే వ్యక్తి ఉప్పునీటి రొయ్యల సాగు చేయడం వల్ల పక్కనున్న వ్యవసాయ భూముల పంట పండకుండా పాడవుతున్నాయని గ్రామస్థుల శ్రీనివాసరావుతో పాటు మరికొందరు రైతులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ వినోద్‌కుమార్‌కు అర్జీ అందజేశారు. ఆయన ఆదేశాల మేరకు గురువారం మత్స్యశాఖ జేడీ శ్రీనివాసరావు, రేపల్లె తహసీల్దారు మోర్ల శ్రీనివాసరావు, మత్స్యశాఖ రేపల్లె అధికారి కౌసర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మాగాణి భూముల ఇబ్బంది లేకుండా రొయ్యల సాగు చేసుకోవాలని అధికారులు సాయిబాబుకు సూచించారు. దీనికి ఇరు పక్షాల వారు అంగీకరించారని తహసీల్దారు తెలిపారు.

పనులు సకాలంలో పూర్తిచేయండి

గోకులం షెడ్డును పరిశీలిస్తున్న డ్వామా పీడీ విజయలక్ష్మి

వేమూరు: అసంపూర్తిగా ఉన్న ఉపాధి హామీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డ్వామా పీడీ విజయలక్ష్మి ఆదేశించారు. మండల పరిధిలోని బల్లిజేపల్లి, అబ్బనగూడవల్లిలోని ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన గోకులం షెడ్లను గురువారం పరిశీలించారు. మండలంలోని మంజూరైన 140 కంపోస్టు గుంతలను తీయించాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో రవికుమార్, ఏపీవో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల: 80085 73141, రేపల్లె: 80085 73136, వేమూరు: 91107 83738

? యేటేటిపాలెం శివారు వెలమవారిపాలెం రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదు. -గ్రామస్థుడు, వెలమవారిపాలెం

✔ రహదారిలో వెలగని దీపాలు తొలగించి కొత్త దీపాలు ఏర్పాటు చేయిస్తాం. -వెంకటేశ్వరరావు, కార్యదర్శి, యేటేటిపాలెం -న్యూస్‌టుడే, నగరం

? రేపల్లె 24వ వార్డు నేతాజీ నగర్, రైల్వేస్టేషన్ రోడ్డులో రెండు చెత్తకుండీలు పాడయ్యాయి. -ప్రభాకర్, రఘునాథ్

✔ వెంటనే చెత్తకుండీలను బాగు చేసేలా కృషి చేస్తాం. -శామ్యూల్, మున్సిపల్ ఏఈ రేపల్లె -న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

స్పందన: వీధిదీపాలు ఏర్పాటు.. **రేపల్లె అర్బన్:** రేపల్లె 2, 8, 26 వార్డుల్లో పలుచోట్ల వీధిదీపాలు వెలగడం లేదని సమస్యను ఈనెల 5న మేమున్నాం..మీకు తోడుగా శీర్షిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. స్పందించిన మున్సిపల్ ఏఈ శామ్యూల్ గురువారం కార్మికులను పంపి ఆయా వార్డుల్లో 12 స్తంభాలకు దీపాలు ఏర్పాటు చేయించారు.

కన్నేస్తూ.. కలిపేస్తూ!

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: రైతులకు పంట కాలువలు ఎంత ముఖ్యమో మురుగు కాలువలు అంతే అవసరం. మురుగు పారకపోతే పంటలు ముంపునకు గురవుతాయి. తద్వారా తీవ్ర నష్టం జరుగుతుంది. కర్లపాలెం మండలం యాజలి పరిధిలోని కోడు కాలువ ఆక్రమణలకు గురైంది. ఈ కాలువ పరిధిలోని బాపట్ల మండలం గుడిపూడి, యాజలి, బుద్దాం గ్రామాల మురుగు తుంగభద్ర డ్రెయిన్‌లో కలుస్తుంది. కొన్నేళ్ల నుంచి కోడు మురుగు కాలువ వల్ల పంటలు మునుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కాలువ భూమి 57 ఎకరాలుగా రికార్డుల్లో ఉంది. 40 ఎకరాల వరకు ఆక్రమణకు గురై ఉంటుందని స్థానికులు అంటున్నారు. దాదాపు 30 మీటర్ల వెడల్పుతో ఉండే కాలువ బోదె కాలువలా మారింది. తుపాన్ల సమయంలో మురుగు ప్రవహించక పది వేల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయని సమీప రైతులు వాపోతున్నారు.

పిల్ల కాలువలా మారిన కోడు కాలువ

కోడు కాలువ, సోమయ్య చెరువుల ఆక్రమణ

స్థానిక రైతులే.. కోడు కాలువను స్థానిక కొందరు రైతులు ఆక్రమించి సాగు చేస్తున్నారు. ఓ స్థానిక రైతు సుమారు 2 ఎకరాలు బాపట్ల మండలం సంధిరాజుతోటకు చెందిన వ్యక్తికి యాజలి గ్రామంలో కోడు కాలువను రూ.లక్షకు అమ్మినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ ఎకరం రూ.20 లక్షలు పైమాటే. కొనుగోలు చేసిన వ్యక్తి గ్రామ సమీపంలో రొయ్యల సాగు చేస్తున్నారు. ఆక్వా చెరువుల వల్ల గ్రామంలోని భూగర్భ జలాలు కలుషితం అవుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. ఆక్వా చెరువుల సాగు లేక ముందు కోడు కాలువలో నీళ్ల మోటార్ల ద్వారా తోడుకొని పంటలు సాగు చేసేవారు. ఆక్వా చెరువుల వల్ల మురుగు నీరు కూడా ఉప్పగా మారాయని గ్రామానికి చెందిన డి.పూర్ణచంద్రరావు అనే రైతు తెలిపారు.

ఇబ్బంది పడుతున్న రైతులు

యాజలి గ్రామంలో సోమయ్య చెరువు విస్తీర్ణం 3.51 ఎకరాలు. ప్రస్తుతం అది కేవలం 50 సెంట్లు మాత్రమే మిగిలింది. గతంలో ఈ చెరువు వేసవిలో కూడా ఎండిపోకుండా పశువుల నీళ్ల తాగేందుకు ఉపయుక్తంగా ఉండేది. ఇప్పుడు మార్చిలోనే ఎండిపోతోంది. గతంలో చుట్టుపక్కల పొలాల్లో మురుగు సోమయ్య చెరువులోకి చేరేది. చెరువు నుంచి కోడు కాలువ ద్వారా తుంగభద్రలోకి వెళ్లేది. చెరువు, కాలువ ఆక్రమించడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై తహసీల్దారు శ్రీదేవి మాట్లాడుతూ తాను ఇటీవలే బాధ్యతలు స్వీకరించానని, యాజలి గ్రామంలో ఉప్పు నీటి సమస్య, కోడు కాలువ, సోమయ్య చెరువు ఆక్రమణల గురించి వివరాలు తెలుసుకుని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులు, గ్రామస్థులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన అవసరం

ప్రదర్శన నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది, విద్యార్థినులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధిపై అందరికీ అవగాహన అవసరమని రేపల్లె డివిజన్ అధికారి సారంగపాణి అన్నారు. స్పర్శ కార్యక్రమంలో భాగంగా రేపల్లెలోని బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. శరీరంపై రాగిరంగు మచ్చలు ఏర్పడి స్పర్శ లేకపోవడం, అక్కడ వెంట్రుకలు ఊడిపోవడం, చెమట పట్టకపోవడం వ్యాధి లక్షణాలన్నారు. ఇవి ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలన్నారు. బాధితులపై వివక్ష అంతం చేయడం, గౌరవాన్ని పెంచడం తదితర అంశాలపై అవగాహన కల్పించి ప్రదర్శన నిర్వహించారు. సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యం

కొల్లూరు, న్యూస్‌టుడే: నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. కొల్లూరులో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిరుద్యోగులకు గురువారం జూనియర్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించారు. 15 ప్రముఖ కంపెనీలు మేళాలో పాల్గొన్నాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకోసారి జాబ్‌మేళా నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. 492 మంది నిరుద్యోగులు హాజరుకాగా 133 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వేమూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, తెదేపా నాయకులు మైనేని మురళీకృష్ణ, డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

9న ఉద్యోగ మేళా

నిజాంపట్నం, న్యూస్‌టుడే: ఐటీఐ, ఇంటర్‌లో ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఈనెల 9న నిజాంపట్నం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళా జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ పి. ఉమామహేశ్వరి తెలిపారు. పలు ప్రముఖ కంపెనీలు హాజరై విద్యార్థులను ఎంపిక చేసుకుంటాయని తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎంపిక జరుగుతుందని, ఆసక్తిగల అభ్యర్థులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

కల్తీ నెయ్యి మహా పాపం వైకాపాదే

బాపట్ల, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ పాలనలో తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో తయారు చేయించి మహా పాపం వైకాపా నేతలదేనని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. తెదేపా కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి హయాంలో నెయ్యి కల్తీ జరిగిన విషయం ముమ్మాటికి వాస్తవమన్నారు. సుప్రీంకోర్టు నియమించిన సీబీఐ సిట్ దర్యాప్తులో ఈ విషయం తేలిందని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌పై వైకాపా నేతలు అంబటి రాంబాబు, జోగి రమేష్ చేసిన అసభ్య దూషణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏఎంసీ ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, తెదేపా మండల, పట్టణ బాధ్యులు ముఖ్యనేతలు శివ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

రూ.480 కోట్లతో అభివృద్ధి..సంక్షేమం

నియోజకవర్గంలో 20 నెలల తెదేపా కూటమి పాలనలో రూ.480 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. తెదేపా కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మూడు కాలనీల్లో రహదారులు, సిమెంటు కాలువల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు రూ.50 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అప్పికట్ల కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులకు రూ.మూడు కోట్లు మంజూరైనట్లు తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.11.80 కోట్లతో ఇరవై గ్రామాల్లో రక్షిత నీటి పథకాలు నిర్మించి కొళాయి కనెక్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. రానున్న మూడేళ్లలో మరో రూ.500 కోట్ల నిధులు మంజూరు చేయించి భారీగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన వసతులు సమకూర్చి సేవలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం 73 మంది లబ్ధిదారులకు రూ.30.60 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

రూ.20 లక్షలతో సీసీ రహదారుల నిర్మాణం

నగరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ సంకల్పమని తెదేపా నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు. కొలగానివారిపాలెం శివారు గ్రామాలు నాగిట్టివారిపాలెం, వడ్లమూడివారిపాలెం గ్రామాల్లో గురువారం రూ.20 లక్షలతో సీసీ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఎంపీడీవో బొర్రా శ్రీనివాస్, సర్పంచి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న అనగాని శివప్రసాద్

మహిళా జాగృతే సప్తశక్తి లక్ష్యం

రేపల్లె అర్బన్: మహిళలను జాగృతం చేసి వారిలోని అంతర్గత శక్తులను వెలికితీసి ఉన్నతంగా తీర్చిదిద్దడమే సప్తశక్తి సంగం ఉద్దేశమని వక్తలు అన్నారు. రేపల్లె ఓల్డ్ టౌన్ శ్రీరామకృష్ణ విద్యానిలయంలో గురువారం శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో సప్తశక్తి సంగం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నా కొన్ని ప్రాంతాల్లో ఇంకా వెనుకబాటు కనిపిస్తోందన్నారు. వారు అన్నింటా రాణించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. విశ్రాంత హెచ్ఎం రూత్‌ల్యూత్, న్యాయవాది విజయకుమారి, ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవి వనితా క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసలు

అసిస్టెంట్ కమిషనర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న తిరుమలరావు

కూచిపూడి, బోడపాడు, కొరుతాడిపర్రు, (అమృతలూరు), న్యూస్‌టుడే: ఉత్తమ సేవలకు మండలంలోని ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు గురువారం ఉన్నతాధికారుల నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. నూరు శాతం ఇంటి పన్ను వసూలు, పారిశుద్ధ్యంపై ఐవీఆర్ఎస్ కాల్స్‌కు నూరు ప్రగతి సాధనకు కూచిపూడి కార్యదర్శి తిరుమలరావు, బోడపాడు, కొరుతాడిపర్రు కార్యదర్శులు సతీష్, వరప్రసాద్ నూరు శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేసినందుకు ఓఎస్‌డీ ఆనంద్ నుంచి ప్రశంసాపత్రాలు పొందారు. డీపీవో ప్రభాకర్, రేపల్లె, బాపట్ల, చీరాల డీఎల్‌డీవోలు పద్మ, విజయలక్ష్మి, పద్మావతి పాల్గొన్నారు.

సోమయ్యకు సన్మానం

కొల్లూరు, న్యూస్‌టుడే : విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ అందించి డాక్టరేట్ అందుకొన్న పులివర్తి సోమయ్యను కొల్లూరులో గురువారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందించడం అభినందనీయమన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రేపల్లె రైల్వేస్టేషన్, ప్రభుత్వ కార్యాలయాల సముదాయం, ఆటోనగర్, పెద్ద మసీదు, అంకమ్మచెట్టు, పేటేరు రోడ్డులో సరఫరా ఉండదని డీఈ శ్యాంసుందరబాబు తెలిపారు. వినియోగదారులు గమనించి అధికారులకు సహకరించాలని కోరారు.

10న సామాజిక తనిఖీ బృందం పర్యటన

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం కింద 2024 -2025 సంవత్సరంలో చేసిన పనులను తనిఖీ చేసేందుకు సామాజిక తనిఖీ బృందం 10 నుంచి మండలంలో పర్యటించనుందని ఎంపీడీవో పీఎ మహబూబ్ సుభానీ తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఆయన ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. బృందం తనిఖీ చేసేందుకు వీలుగా రికార్డులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఇంజినీరింగ్ సిబ్బంది, సాంకేతిక సహాయకులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

ఉపాధి చట్టం కొనసాగించండి

రేపల్లె అర్బన్: వ్యవసాయ కూలీల ఉపాధిని దెబ్బతీసే వీబీ జీ రామ్ జీ చట్టం రద్దు చేయాలని సీపీఎం రేపల్లె కార్యదర్శి సీహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. రేపల్లె తహసీల్దారు కార్యాలయం ఎదుట గురువారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కోరుతూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కొత్త చట్టంతో రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపిందన్నారు. తక్షణమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్ఐ రాంబాబుకు వినతి పత్రం అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలి

వేమూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావాల్సిన బకాయిల గురించి శాసన సభ దృష్టికి తీసుకువెళ్లాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రోశయ్య కోరారు. ఈ విషయంపై ఆ సంఘం నాయకులు ఎమ్మెల్యే ఆనందబాబును కలిసి వినతి పత్రం అందజేశారు.

అదుపు తప్పితే జీవితం అంధకారమే

చిలకాలవారిపాలెం వద్ద మలుపు చెరువు

ఉల్లిపాలెం (నగరం), న్యూస్‌టుడే: రేపల్లె-బాపట్ల ఆర్అండ్‌బీ రహదారిలో మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. సజ్జావారిపాలెం, పమిడిమర్రు అడ్డరోడ్డు, చిలకాలవారిపాలెం చెరువులు సమీపంలోని రెండుమూడు మలుపుల్లో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సజ్జావారిపాలెం శివారు మలుపులో జరిగిన ప్రమాదాల్లో ఒకరిద్దరు మృతి చెందిన సంఘటనల చోటు చేసుకున్నాయి. ఇటీవల చిలకాలవారిపాలెం మలుపులో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి ఎదురుగా ఉన్న చెరువులోకి దూసుకెళ్లింది. డ్రైవర్ సమయస్ఫూర్తితో 40 మంది ప్రయాణికులు సురక్షితంగా బయట పడ్డారు. ఇదే రహదారిలో వెలమవారిపాలెం, యేలేటిపాలెం గ్రామాల సమీపాల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరగకుండా వేగ నియంత్రికలు, సూచికలు, కంచెలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

చెరువును శుభ్రం చేయండి

వలివేరు పంచాయతీ చెరువులో గుర్రపుడెక్క పేరుకు పోయింది. గ్రామానికి కొద్ది దూరంలో తుంగభద్ర ప్రధాన కాలువ ఉన్నా... అధికారులు డ్రైనేజీ వ్యవస్థ గురించి పట్టించుకోకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇలా ఉండటం వల్ల చుట్టు పక్కల నివాసం ఉంటున్న వారికి దుర్గంధం వెదజల్లుతోంది. దోమల బెడద ఎక్కువగా ఉందని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో సుదీప మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. **-న్యూస్‌టుడే, వలివేరు (చుండూరు)**

మంచి నీరు వృథా.. స్థానికులు వ్యథ

కొళాయికి కర్రపుల్ల అడ్డు పెట్టిన స్థానికులు

ఉల్లిపాలెం గ్రామంలోని అంతర్గత రహదారుల్లో ఏర్పాటు చేసిన సుమారు 12 పబ్లిక్ కొళాయిలకు ట్యాప్‌లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రతి రోజులు వేల లీటర్ల మంచి నీరు నేలపాలవుతున్నాయి. స్థానికులు కొన్ని కొళాయిలకు కర్రపుల్లలు అడ్డుగా ఉంచి నీటి వృథాను అరికట్టే ప్రయత్నం చేస్తున్నారు. మరి కొన్ని కొళాయిలు నీరు సరఫరా జరిగినంత సమయం నేలపాలవుతూనే ఉన్నాయి. అధికారులు స్పందించి ట్యాప్‌లు ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, ఉల్లిపాలెం (నగరం)**

శిథిల భవనంతో విద్యార్థులకు ఇబ్బందులు

మంత్రిపాలెం ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ముందు ఏళ్ల కిందట నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరింది. దానిని నిరుపయోగంగా వదిలేయడంతో ముళ్లపొదలు పెరిగి విష కీటకాలకు నిలయంగా మారింది. భవనంలో కీటకాలు అప్పుడప్పుడు పాఠశాలలోకి వస్తున్నాయని విద్యార్థులు, ఉపాధ్యాయులు వాపోతున్నారు. విద్యాశాఖాధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చి దాని స్థానంలో ప్రహరీ నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, మంత్రిపాలెం (నగరం)**

పునాదులు గట్టిగా.. భవిత మెరుగ్గా

అంకమ్మచెట్టు(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రాథమిక స్థాయి నుంచే ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా అయిదో తరగతిలోకి ప్రవేశించిన విద్యార్థులు చదువులో వెనకబడకుండా ప్రత్యేక బోధన తరగతులు ఏర్పాటు చేసింది. అయిదో తరగతి పిల్లలు సైతం చక్కగా చదవలేక పోవడం, గణితంలో తడబాటు, అక్షరాలు గుర్తించలేక పోవడంతో విద్యాశాఖ గ్యారంటీడ్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (జీఎఫ్ఎల్ఎన్) బోధనకు శ్రీకారం చుట్టింది.

75 రోజుల కార్యాచరణ

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గత డిసెంబరు 8 నుంచి 75 రోజుల ప్రణాళికను ప్రభుత్వం అమలు చేస్తోంది. 1 నుంచి ఐదో తరగతి పిల్లలకు అక్షర పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాన్ని సాధించేలా శిక్షణ ఇస్తోంది. ఇందు కోసం విద్యార్థులను 1స్కై, 2 మౌంటెన్, 3 స్ట్రీమ్ గ్రూపులుగా విభజించారు. వీరికి మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3.30 వరకు ప్రత్యేక పాఠ్యాంశాలు ఉంటాయి. ఆటలు పాటలతోపాటు చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, ప్రాథమిక గణిత అవగాహన చేసుకోవడమే కాకుండా ఆయా అంశాల్లో నైపుణ్యాన్ని సాధించేలా ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు. రేపల్లె, వేమూరు, బాపట్ల నియోజకవర్గాల్లో 607 ప్రాథమిక పాఠశాలల్లో సుమారు 6200 మంది పిల్లలు తర్ఫీదు పొందుతున్నారు.

చిత్రం ఆధారంగా విద్యార్థినితో సమాధానాలు చెప్పిస్తున్న ఉపాధ్యాయుడు

రోజూ వారీ ఇలా..

మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.10 వరకు మానసిక ప్రశాంతత, 1.10 నుంచి 1.40 వరకు తెలుగు అక్షరాలు, పదాలు చదివించడం, అంకెలు గుర్తించడం, కృత్యాధార బోధన, చతుర్విధ ప్రక్రియ నేర్పుతారు. 1.40 నుంచి 1.50 వరకు వాటర్ బెల్, 1.50 నుంచి 2.30 వరకు గణితం, 2.30-2.40 వరకు విరామం, 2.40 నుంచి 3.20 వరకు పరీక్షలు, 3.20 నుంచి 3.30 వరకు పునశ్చరణ, హోంవర్క్. ఉంటుంది. 1, 2 తరగతులకు ఓ విధంగా, 3, 4, 5 తరగతులకు మరో విధంగా బోధన ఉంటుంది. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి ఏ, బీ, సీ గ్రూపులుగా విభజిస్తారు. ప్రారంభంలో అక్షరాలతో మొదలుపెట్టి 75 రోజుల తర్ఫీదు పూర్తయ్యే సరికి పట్టు సాధించేలా చూస్తారు. అన్ని పాఠశాలలకు వెళ్లి చిన్నారుల సామర్థ్యాలతో పాటు పురోగతిని అంచనా వేసి సూచనలు ఇస్తున్నామని, 75 రోజుల కార్యాచరణ పూర్తయిన తరువాత పిల్లలకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని రేపల్లె ఎంఈవో రత్నశ్రీధర్ తెలిపారు.

మృతి చెందిన ఏఎస్సైకి నివాళి

మృతుడి కుటుంబ సభ్యులకు నగదు అందిస్తున్న డీఎస్పీ జగదీష్‌నాయక్, సీఐ రాంబాబు

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణ పోలీస్‌స్టేషన్లో ఏఎస్సైగా పని చేస్తున్న కె.వెంకటరమణ(57) గుండెపోటుతో చికిత్స పొందుతూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మరణించారు. ఏఎస్సై మృతిపై ఎస్పీ ఉమామహేశ్వర్, డీఎస్పీ జగదీష్‌నాయక్ సంతాపం తెలిపారు. గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమన్నారు. వెంకటరమణ ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ఆయన మృతదేహానికి డీఎస్పీ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుడి కుటుంబసభ్యులకు రూ.లక్ష సాయాన్ని డీఎస్పీతో కలిసి సీఐ రాంబాబు అందించారు. స్వగ్రామం పొన్నూరు మండలంలోని గాయంవారిపాలెంలో పోలీసు లాంఛనాలతో వెంకటరమణ అంత్యక్రియలను గురువారం నిర్వహించారు.

రోడ్డు బాగైంది.. సమస్య తీరింది

నూతనంగా నిర్మించిన తారు రోడ్డు

కూచిపూడి, మూల్పూరు, (అమృతలూరు), న్యూస్‌టుడే: రహదారులు బాగుంటేనే గ్రామాల మధ్య రాకపోకలు సజావుగా సాగుతాయి. లేకుంటే ప్రజలు, వాహనదారులకు అవస్థలు తప్పవు. ఇలాంటి పరిస్థితే తెనాలి- చెరుకుపల్లి ఆర్అండ్‌బీ రహదారిలో నెలకొంది. కూచిపూడి లాకుల కూడలి నుంచి గోవాడ వరకు రహదారి అధ్వానంగా మారింది. యడవూరు, కూచిపూడి, మూల్పూరు, పెదపూడి గ్రామాల ప్రజలు మండల కేంద్రం అమృతలూరులోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే గుంతల రహదారిలో నరకయాతన పడ్డారు. ఈ పరిస్థితి పదేళ్లుగా ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులను వెంటాడుతూనే ఉంది. ఎట్టకేలకు రహదారి నిర్మాణంతో సమస్య తీరి వారు ఊపిరిపీల్చుకున్నారు.

రూ.4.42 కోట్లతో అభివృద్ధి

ప్రస్తుతం ఈ రహదారి కూచిపూడి లాకుల నుంచి పెదపూడి గ్రామం వెలుపల పెట్రోలు బంకు వరకు తారు రోడ్డు నిర్మించారు. ఇటు మండలం కేంద్రం అటు తెనాలి పట్టణానికి వెళ్లేందుకు మార్గం సుగమమైందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిని ఎస్‌డీఎంఎఫ్ నిధులు రూ.4.42కోట్లతో అభివృద్ధి చేసినట్లు ఆర్అండ్‌బీ డీఈ అరుణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మూల్పూరు, (అమృతలూరు), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొల్లూరు గ్రామానికి చెందిన వివేక్(22) ఈనెల 4వ తేదీ రాత్రి ద్విచక్రవాహనంపై తెనాలి నుంచి ఇంటికి వెళ్తూ మూల్పూరు వద్ద రహదారి మలుపులో అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని తల్లి సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు గురువారం కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

వేధింపులపై కేసు నమోదు

బాపట్ల, న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం తనను భర్త హరీష్ కుమార్ గుప్తా వేధిస్తున్నాడంటూ పట్టణ పోలీసులకు శిఖరంవారి వీధికి చెందిన మహిళ కట్టమూరి దివ్య తేజస్విని గురువారం ఫిర్యాదు చేసింది. నిందితుడిపై వరకట్న వేధింపుల నిరోధక చట్టం కింద ఎస్సై సుమన్ కేసు నమోదు చేశారు.

వడ్డీ వ్యాపారుల మోసంపై..

పట్టణంలోని అక్బరుపేటకు చెందిన రాజ్యలక్ష్మి కేబీపాలేనికి చెందిన మధుబాబు అనే వడ్డీ వ్యాపారి నుంచి రూ.రెండు లక్షల రుణం తీసుకుని తిరిగి చెల్లించారు. రుణం ఇచ్చే సమయంలో ఆమె నుంచి వడ్డీ వ్యాపారి ఖాళీ బ్యాంకు చెక్‌ను తీసుకుని తిరిగి ఇవ్వలేదు. బకాయి మొత్తం చెల్లించినా చీరాలకు చెందిన వెంకట శేషగిరిరావు చేత రూ.8 లక్షలు చెల్లించాలంటూ కోర్టులో చెక్ బౌన్స్ కేసు వేశారు. తనను మోసం చేసిన వడ్డీ వ్యాపారులపై బాపట్ల కోర్టులో రాజ్యలక్ష్మి పిటిషన్ వేసింది. కోర్టు ఆదేశాల మేరకు మధుబాబు, మరో ఇద్దరు నిందితులపై పట్టణ ఎస్సై సుమన్ గురువారం కేసు నమోదు చేశారు.

ఏఐ సాంకేతికతపై పట్టు పెంచుకోవాలి

మాట్లాడుతున్న విద్యార్థిని

బాపట్ల: ఏఐ సాంకేతికతపై ఇంజినీరింగ్ విద్యార్థులు పట్టు సాధించాలని నిపుణులు సీహెచ్ నాగరాజు అన్నారు. బీఈసీలో డేటా సైన్స్, సైబర్ భద్రత, ఏఐ, ఎంఎల్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన మూడ్రోజుల కార్యశాల గురువారం ముగిసింది. విద్యార్థులు పరిశోధనా పత్రాలు సమర్పించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ నూతన ఆవిష్కరణల దిశగా పరిశోధనలు సాగాలన్నారు. కొత్తగా వస్తున్న ఏఐ టూల్స్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. నిపుణులు శ్యామ్‌కుమార్, పార్థసారథి మాట్లాడుతూ పేటెంట్ ప్రచురణ విధానాలపై అవగాహన కల్పించారు.

అవీ ఇవీ

కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చొద్దు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడం కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చడమేనని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ మజుందార్ అన్నారు. ఈనెల 12న దేశవ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేయమని సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం గోడప్రతులు ఆవిష్కరించారు.

నేడు ఉపాధ్యాయులకు సమీక్ష సమావేశం

అమృతలూరు, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శుక్రవారం సమీక్ష సమావేశం జరుగుతుందని ఎంఈవో వనజాక్షి తెలిపారు. అమృతలూరు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో సాయంత్రం 4గం. జరిగే సమావేశానికి హాజరుకావాలని ఆమె కోరారు.

సాగునీటి సదస్సుకు తరలిన ప్రతినిధులు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం అమరావతిలో జరగనున్న నీటి సంరక్షణ -భవిష్యత్తు భద్రత అవగాహన సమావేశానికి మండలం నుంచి భారీగా నీటి సంఘాల ప్రతినిధులు వెళ్లారు. వెల్లటూరు ఛానల్ పరిధిలోని డీసీ ఛైర్మన్‌లు, ఉపాధ్యక్షులు, నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పయనమైన వాహనానికి రేపల్లె పార్టీ పొలిటికల్ మేనేజర్ కుమారస్వామి జెండా ఊపి ప్రారంభించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ముస్తాబు కార్యక్రమం

నిజాంపట్నం, న్యూస్‌టుడే: నిజాంపట్నం అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణుల నమోదు, ముస్తాబు కార్యక్రమాలు జరిగాయి. ఫిషర్మెన్ కాలనీలోని కేంద్రంలో గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం ప్రాముఖ్యం, క్రమం తప్పకుండా చేయించుకోవాల్సిన ఆరోగ్య తనిఖీలపై అవగాహన కల్పించారు. మొగదారమ్మ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ముస్తాబు కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవో అనసూయ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

గ్రంథాలయాధికారిణి మృతికి సంతాపం

పిట్టలవానిపాలెం: పిట్టలవానిపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రంథాలయాధికారిణిగా పని చేస్తున్న మాధవి (55) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతికి జిల్లా ఇంటర్ విద్యాధికారి, ప్రిన్సిపల్ జీకే జుచేర్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది మృత దేహాన్ని సందర్శించి నివాళి అర్పించి సంతాపం తెలిపారు.

కనీస వేతన చట్టం అమలు చేయాలంటూ నిరసన

భట్టిప్రోలు : ఆశా కార్యకర్తలకు కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద గురువారం నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి.మనోజ్ మాట్లాడుతూ కార్మికులకు ఇబ్బందిగా మారిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 12న జరనున్న సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

(c) eenadu

చీరాల

• చీరాల • పర్చూరు

భవన నిర్మాణానికి స్థల పరిశీలన

కారంచేడు, న్యూస్‌టుడే: గ్రామాల్లో నూతనంగా నిర్మించతలపెట్టిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర భవన నిర్మాణాలకు గురువారం కారంచేడు రెవెన్యూ, వైద్యాధికారులు స్థలాలు పరిశీలించారు. కారంచేడు-2, 3 సచివాలయాల పరిధిలోని మాస్కో బజారు, రామానాయుడు కాలనీల్లో స్థలాలను తహసీల్దార్ జి.నాగరాజు, డాక్టర్ పృథ్వీ చూశారు. ఒక్కొక్క భవనాన్ని ఆరు సెంటర్ల విస్తీర్ణంలో నిర్మించేలా స్థలాలకు కొలతలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సౌకర్యార్థం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర భవనాలను ప్రభుత్వం నిర్మించనుందని, స్థలాలు ఎంపిక చేసి ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 915484713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 6309994673 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

? పెదగంజాం పరిధిలోని దళితవాడలో వీధి దీపాలు వెలగడం లేదు. సమస్యను పరిష్కరించండి. **- సుబ్బారావు**

✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో వీధి దీపాల సమస్యను పరిష్కరిస్తాను **- కె.కృపారావు, ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి, పెదగంజాం** – న్యూస్‌టుడే, చినగంజాం

స్పందన: వెలిగిన వీధి దీపం.. **చినగంజాం, న్యూస్‌టుడే:** పెదగంజాం పరిధిలోని పల్లెపాలెం ఆలయం వద్ద నుంచి బీచ్‌కు వెళ్లే రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదని గురువారం 'మేమున్నాం... మీకు తోడుగా' దృష్టికి స్థానికులు తీసుకురాగా, వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి కె.కృపారావు సాయంత్రం ఒప్పంద విద్యుత్తు కార్మిక సిబ్బందిని పంపించి, వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చీరాల, చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ బి.శంకర్ తెలిపారు. రామకృష్ణాపురం, సాల్మన్‌సెంటర్, హస్తినాపురం ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి 12వరకు సరఫరా ఉండదని చెప్పారు.

✦ ఈపూరుపాలెం సబ్ స్టేషన్ 11 కేవీ లైన్ల మరమ్మతుల నిమిత్తం రాంనగర్, విజయ్‌కాలనీ, బోయినవారిపాలెం గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ రాజేంద్ర కుమార్ తెలిపారు.

ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణకు డిమాండ్

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: పాత ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని కోరుతూ గురువారం రెవెన్యూ అధికారులకు సీపీఎం నాయకులు వినతిపత్రాలు అందజేశారు. పర్చూరు, కారంచేడు తహసీల్దార్లు పి.బ్రహ్మయ్య, జి.నాగరాజుకు వినతిపత్రాన్ని అందించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య, జిల్లా నాయకులు పి.కొండయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండి శంకరయ్య, సీఐటీయూ మండల నేత శ్రీనివాసరావుతో పాటు పాల్గొన్నారు.

నిలిచిన ట్రాఫిక్

అవస్థలు పడిన ప్రయాణికులు

మార్టూరు, న్యూస్‌టుడే: చెన్నై-కోల్‌కతా 16వ నంబర్ జాతీయ రహదారిపై గురువారం రాత్రి కిలోమీటర్ల మేర బారులు తీరిన వాహనాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్థానిక రాజుపాలెం-దేగరమూడి కూడలి వద్ద దూర ప్రాంతానికి ప్రయాణించే వాహనం మరమ్మతులకు గురికావడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర అవస్థలు పడ్డారు. రాజుపాలెం కూడలి నుంచి మార్టూరు పట్టణం వరకు రెండు వరుసల మేర వాహనాలు నిలిచిపోవడంతో అత్యవసర పనులపై వెళ్లే ప్రయాణికులకు కష్టాలు తప్పలేదు. అనంతరం హైవే అధికారులు రంగప్రవేశం చేసి రాకపోకలను క్రమబద్ధీకరించారు.

నాట్య మయూరాలు

కూచిపూడి నృత్యంలో పర్చూరు చిన్నారుల ప్రతిభ

పర్చూరు, న్యూస్‌టుడే: కూచిపూడి నృత్యంలో పర్చూరు చిన్నారులు ప్రతిభ చాటుతున్నారు. చిన్ననాటి నుంచే ఈ నృత్యంపై పట్టు సాధిస్తూ ఔరా అనిపిస్తున్నారు. చదువులోనూ రాణిస్తూ తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువు నుంచి మెలకువలు నేర్చుకుంటూ దేవాలయాల ఉత్సవాలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రదర్శనలిస్తూ అభినందనలు అందుకుంటున్నారు. వేర్వేరు పాఠశాలల్లో చదివే వీరంతా వారానికి ఒకసారి విజయవాడకు చెందిన డి.లక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శిక్షణ పొందుతున్నారు.

ఇష్టంతో నేర్చుకుంటూ..

పర్చూరు కెనరా బ్యాంక్ ఉద్యోగి శ్రీకాంత్ కుమార్తె **తుపాకుల మనస్విని** నాల్గో తరగతి చదువుతోంది. నాట్య ప్రదర్శనలు చూసి ఇష్టంతో కూచిపూడిపై ఆసక్తి పెంచుకుంది. ఇప్పటి వరకు 50పైగా ప్రదర్శనలిచ్చింది. నాలుగేళ్లుగా నేర్చుకుంటూ సహచరులతో కలిసి ప్రదర్శనలిస్తూ ఆకట్టుకుంటోంది. నాట్యంలో ఉన్నతస్థాయి పోటీల్లో రాణించాలని మనస్విని చెప్పింది.

సంప్రదాయాలు కాపాడాలనే..

గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాసరావు కుమార్తె **ఆకుల మీనాక్షి శుభశ్రీ** ఆరో తరగతి చదువుతోంది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కూచిపూడి నాట్యం నేర్చుకుంటోంది. ఇప్పటికే 55 ప్రదర్శనలిచ్చింది. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడమే ధ్యేయమని తెలిపింది. సంప్రదాయాలు కాపాడటం మరో లక్ష్యంగా చెప్పింది.

ప్రదర్శనలతో పట్టుసాధిస్తూ..

కొల్లావారిపాలెం గ్రామానికి చెందిన శ్రీరాం కుమార్తె **గుండపనేని సరోష** ఆరో తరగతి చదువుతోంది. ఆదివారం రోజూ క్రమం తప్పకుండా నాట్యం తరగతులకు వెళుతూ సహచరులతో కలిసి ప్రదర్శనలిస్తోంది. తద్వారా కూచిపూడి నాట్యంలో పట్టు సాధిస్తోంది. దేవాలయాల్లో ప్రదర్శనలిస్తుండటం ఆనందంగా ఉందని చెప్పింది.

చిన్నారి మృతిపై వివరాల సేకరణ

నందిగుంటపాలెం (కారంచేడు), న్యూస్‌టుడే: మండల పరిధి రంగప్పనాయుడుపాలెం పంచాయతీ నందిగుంటపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి రోహిత్ కాలికి గాయమై చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మృతిచెందిన ఘటనపై గురువారం ఐసీడీఎస్ పీడీ రాధామాధవి వివరాలు సేకరించారు. గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంతోపాటు పరిసరాలను ఆమె పరిశీలించారు. ఘటన జరిగిన తీరుపై అంగన్‌వాడీ కార్యకర్త రమాదేవి, ఆయా నాగమణి, సూపర్‌వైజర్ సునీత, గ్రామస్థులు, బాలుడి కుటుంబ సభ్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని పీడీ రాధామాధవి తెలిపారు. ఆమె వెంట సీడీపీవో సులోచనరాణి ఉన్నారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలతో తెగుళ్లు దూరం

కొలలపూడి (మార్టూరు), న్యూస్‌టుడే: మామిడి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టి తెగుళ్లను దూరం చేయొచ్చని ప్రధాన శాస్త్రవేత్త ఎం.రవీంద్రబాబు తెలిపారు. మండలంలోని కొలలపూడిలో గురువారం ఉద్యాన పరిశోధన స్థానం, దర్శి సౌజన్యంతో మామిడి రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. శాస్త్రవేత్త రవీంద్రబాబు మాట్లాడుతూ మామిడి తోటలు ప్రస్తుతం పిందె, పూత దశలో ఉన్నందున అధికంగా పురుగు, తెగుళ్లు ఆశించే అవకాశం ఉందన్నారు. పిందె మీదలు ఆశించకుండా చేపట్టాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఉద్యానాధికారి హెచ్.హనుమంతనాయక్ మాట్లాడుతూ నిమ్మకాయ దశలో ఉన్న మామిడి తోటల్లో పిందెలకు కవర్లు తొడిగితే మంచి ధర పొందవచ్చన్నారు. ఉద్యాన శాఖ రాయితీపై కవర్లు అందిస్తోందని వెల్లడించారు. సర్పంచి మోరపాకుల సరితీశ్వరి, అజంతా సోయా కంపెనీ ప్రతినిధి బాషా, రైతులు పాల్గొన్నారు.

పూతను పరిశీలిస్తున్న ఉద్యాన శాస్త్రవేత్త రవీంద్రబాబు, హెచ్‌వో హనుమంతనాయక్

కోత యంత్రంతో సమయం ఆదా!

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ఒకప్పుడు వరి పొలాల్లో కోతలు కోయడానికి కూలీలను ఏర్పాటు చేసేవారు. ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. కేవలం గంట వ్యవధిలోనే ఎకరం పొలాన్ని యంత్రం ద్వారా కోసి ఒకచోటకే ధాన్యం తీసుకొచ్చి ఆరబోస్తోంది. దీనివల్ల సమయంతో పాటు డబ్బు ఆదా అవుతోందని అన్నదాతలు తెలుపుతున్నారు.

చీరాలలో వరిని కోస్తున్న యంత్రం

పశువైద్యశాలకు నిధుల మంజూరు

వేటపాలెం, న్యూస్‌టుడే: దీర్ఘకాలికంగా ఈ ప్రాంతంలో పశువైద్యశాలకు సొంత భవనం లేకపోవడంతో పశుపోషకులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య చొరవతో రూ.50 లక్షల భవన నిర్మాణానికి మంజూరయ్యాయని ఏఎంసీ ఛైర్మన్ కొండయ్య జనార్దనరావు, పార్టీ సీనియర్ నేత నాసిక వీరభద్రయ్య అన్నారు. గురువారం ఆనుమల్లిపేటలో పశువైద్యశాల నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడారు. రాబోయే రోజుల్లో రొంపేరుపై అసంపూర్తిగా నిలిచిన వంతెనను ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తామని నాయకులు చెప్పారు. డాక్టర్ భాగ్యశ్రీ, నాయకులు గుత్తి వీరప్రసాద్, నాగ, ఏఎంసీ డైరెక్టర్ గాయత్రి, గ్రామస్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

కరెంటు తీగలు కాలనీ మీదుగా వద్దని ఆందోళన

దేశాయిపేట (వేటపాలెం), న్యూస్‌టుడే: స్థానిక పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న ఎస్సీ కాలనీ నుంచి 33 కేవీ విద్యుత్తు వైర్లు లాగడానికి విద్యుత్తు అధికారులు సన్నాహాలు చేస్తుండటంతో ఆ ప్రాంతవాసులు తమ కాలనీ మీదుగా వైర్లు వేయవద్దని గురువారం ఆందోళనకు దిగారు. దీనివల్ల భవిష్యత్తులో ప్రమాదాలు జరుగుతాయని ఆందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న విద్యుత్తు డీఈ పెరుగు శ్రీనివాసరావు ఘటనా స్థలానికి చేరుకుని దీనివల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని, ప్రస్తుతం ఉన్న ఎల్‌టీ తీగలు మీ గృహాలకు తాకుతున్నాయని, వాటిని సరిచేస్తామని చెప్పినా వారు వినలేదు. ఈ సమయంలో ఎస్సై పి.జనార్దన్ ఘటనా స్థలానికి చేరుకోవడంతో కాలనీ వాసులు సమస్యను ఎస్సైకి వివరించారు.

సమస్యను ఎస్సై జనార్దన్‌కు వివరిస్తున్న కాలనీ వాసులు

ఆటపాటలతో కూడిన విద్యనందించాలి

కారంచేడు, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యనందించాలని సమగ్రశిక్షా సహిత విద్య జిల్లా సమన్వయకర్త మట్టా జ్యోత్స్న చెప్పారు. గురువారం కారంచేడు మసీదు సెంటర్ వద్ద గల మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రాన్ని ఎంఈవో ఎం.వెంకటేశ్వర్లుతో కలిసి ఆమె సందర్శించారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిత కేంద్రం వద్ద చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.. కేంద్రాలకు వచ్చే చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి చదవడం, రాయడం నేర్పించాలన్నారు. ఐఈఆర్‌టీలు వసంతబాబు, హెచ్ఎం సయ్యద్‌హుస్సేన్ పాల్గొన్నారు.

కేంద్రాన్ని పరిశీలిస్తున్న జ్యోత్స్న

మంచినీటికి ఇబ్బంది లేకుండా చూడండి

చీరాల, న్యూస్‌టుడే: వేసవి సమీపిస్తున్నందున పట్టణంలో మంచినీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలని ఛైర్మన్ ఎం.సాంబశివరావు అధికారులకు సూచించారు. పట్టణంలోని 10వ వార్డులో జరుగుతున్న మంచినీటి పైపుల మరమ్మతు పనులను గురువారం ఛైర్మన్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పైపుల్లో లీకేజీలు గుర్తించి వాటికి వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. అనంతరం 19వ వార్డులో జరుగుతున్న విద్యుత్తు స్తంభాల మార్పిడి పనులను పరిశీలించారు. 3వ వార్డులో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డీఈ రఘురాం, ఏఈ రవికుమార్, కౌన్సిలర్ యానాదిరావు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న ఛైర్మన్ సాంబశివరావు

వరద నీరు.. పొలాలను వీడదేమి?

చీరాల - కారంచేడు రహదారి పక్కన పొలాల్లో వరద నీరు

ఐదు నెలల క్రితం మొంథా తుపాను తాకిడికి కురిసిన భారీ వర్షాలు, పైనుంచి ప్రవహించిన వరద నీరు చీరాల చిట్టివాద పొలాలను ముంచెత్తింది. వరి పంటకు నష్టం మిగిల్చింది. దాదాపు నాలుగు వేల ఎకరాలు ఉండగా.. సగం వరకు వరద నీరు తిష్ఠ వేసి రెండు నెలలపాటు నిలిచిపోయింది. పాత చీరాల పరిధిలో డ్రెయిన్-2 పై షట్టర్లు పనికిరాకుండా పోవడంతో ఈ దుస్థితి నెలకొంది. ఎమ్మెల్యే, సాగునీటి అధికారులు, సంఘాల ప్రతినిధుల చొరవతో కొత్త షట్టర్లు బిగించడంతో ఎట్టకేలకు నీటి బెడద వదిలింది. కానీ డ్రెయిన్-2లో పూడిక తొలగించకపోవడంతో.. నేటికీ కొన్ని పొలాల్లో వరద నీరు అలాగే ఉంది. చీరాల - కారంచేడు ప్రధాన రహదారి పక్కనే ఉన్నా.. సాగు చేయలేక వదిలేశారు. స్వర్ణ రహదారిలో మరి కొన్ని పొలాలు ఇలాగే కనిపిస్తున్నాయి. అధికారులు వెంటనే డ్రెయిన్-2 ఆధునికీకరణకు కార్యాచరణ రూపొందించకుంటే భవిష్యత్తులోనూ సమస్య పునరావృతం కావడం తథ్యం. ఇకనైనా అధికారులు చొరవ చూపాలని చీరాల చిట్టివాద రైతు సంఘం నాయకులు కోరుతున్నారు. ఈ మేరకు జిల్లా అధికారులను కలిసి సమస్య విన్నవించడానికి సిద్ధమవుతున్నారు. **– న్యూస్‌టుడే, చీరాల గ్రామీణం**

ఆరేళ్లుగా తాగునీరు బంద్

పట్టించుకోని అధికారులు... అల్లాడిపోతున్న ప్రజలు

న్యూస్‌టుడే, వేటపాలెం

ఒకటి కాదు... రెండు కాదు... ఏకంగా ఆరేళ్లుగా ఆ ప్రాంతవాసులకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. అయినా అధికారులు సమస్య పరిష్కారానికి నేటికి చర్యలు చేపట్టలేదు. ఫలితంగా గొంతు తడుపుకోవడానికి ఇటు పంచాయతీ, అటు గృహాల వెంట వచ్చే నీటి క్యాన్లను కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన వేటపాలెంలో 2019లో భూగర్భకాలువ నిర్మాణ నిమిత్తం స్థానిక రైల్వేస్టేషను రోడ్డులో ఉన్న తాగునీటి పైపులను కట్ చేశారు. దీనివల్ల బాలాజీ నగర్, పోలీసు స్టేషన్ వెనుక, సర్వోదయ కాలనీ, తుపానుపేట ప్రాంతాల్లో పూర్తిగా సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆప్రాంతంలో నివసించే సుమారు 1500 మంది ఆరోజు నుంచి మంచినీటి కోసం పడే ఇబ్బందులు వర్ణనాతీతం. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని వారు వాపోతున్నారు. నిత్యం పని చేసుకుంటూ జీవించే వారు కేవలం తాగునీటి కోసం ఉదయాన్నే ఇటు పంచాయతీ కార్యాలయానికి వచ్చి ఆర్వో నీరు తీసుకెళుతున్నారు. మరికొందరైతే బబుల్స్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. అధికారులు స్పందించి వేసవి నాటికైనా పైపులు పునరుద్ధరించి, నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

బాలాజీనగర్‌లో నిరుపయోగంగా పబ్లిక్ కుళాయి

నీటిని కొనుక్కుంటున్నాం

తాగునీరు గడిచిన ఆరేళ్లుగా నిలిచిపోయాయి. దీంతో శుద్ధజలం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులను ఎప్పుడు అడిగినా ఇదిగో ఇస్తామని చెబుతున్నారు. కానీ సమస్య పరిష్కరించడంలేదు. ఏం చేయాలో అర్థం కావడంలేదని వాపోయారు. **- నీలాంబరం, స్థానికుడు**

వేసవిలోనైనా సరఫరా చేయాలి

వచ్చే వేసవిలోనైనా మంచినీరు అందించేందుకు అధికారులు కృషిచేయాలి. డ్రైనేజి నిర్మాణం కోసం పైపులైన్లు తొలగించారు. అది పూర్తికాకపోతే వీటిని వెంటనే బాగుచేయాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. **- చంద్రశేఖర్, స్థానికుడు**

'మాలంపాటి' బాధ్యతల స్వీకరణ

కారంచేడు, న్యూస్‌టుడే: ఏపీ విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినట్లు మాలంపాటి సత్యనారాయణ గురువారం తెలిపారు. మంగళగిరిలోని ఆ సంస్థ కార్యాలయంలో డైరెక్టర్‌గా లాం డైరెక్టర్ వై.సతీష్ చేతులమీదుగా బుధవారం ధ్రువపత్రం అందుకున్నట్లు మాలంపాటి చెప్పారు. అన్నదాతల అభ్యున్నతే తన ధ్యేయమని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ధ్రువపత్రం అందుకుంటున్న మాలంపాటి

అమరావతి తరలిన నీటి సంఘాల ప్రతినిధులు

కార్ల ర్యాలీ ప్రారంభిస్తున్న ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు

కారంచేడు, చినగంజాం, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబునాయుడు తలపెట్టిన మనం-జలం-మన బలం, మన నీరు-మన భవిష్యత్తు సాగునీటి సంఘాల పాత్ర సదస్సుకు కొమ్మమూరు కాలువ పరిధిలోని కృష్ణా,పశ్చిమడెల్టా ప్రాంతం సాగునీటి సంఘాల ప్రతినిధులు గురువారం భారీగా తరలివెళ్లారు. కారంచేడులోని కాలువ సెంటర్ వద్ద నుంచి పర్చూరు నియోజకవర్గంలోని కారంచేడు, చినగంజాం, చీరాల నియోజకవర్గం పరిధిలోని ఈపూరుపాలెం, గవినివారిపాలెం, తోటవారిపాలెంతో పాటు సంతనూతలపాడు నియోజకవర్గంలోని తిమ్మసముద్రం ప్రాంతాలకు చెందిన నీటి సంఘాల ప్రతినిధులు భారీ ఎత్తున కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ ర్యాలీని చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, జలవనరుల శాఖ డీఈ ఎన్.కె.వి ప్రసాద్, తహసీల్దార్ జి.నాగరాజు, ఎంపీడీవో కె.నేతాజీ, ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు మాట్లాడుతూ జలవనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. డీసీ అధ్యక్షులు వీరయ్య, పాండురంగారావు, మధుసూదనరావు, ఉపాధ్యక్షులు సాయిప్రసాద్, ఉపేంద్ర, బెంజిమెన్, యార్లగడ్డ చౌదరి ఉన్నారు. కుంకలమర్రు పీఏసీఎస్ అధ్యక్షుడు ఇండ్లమూడి బంగారుబాబు, తెదేపా మండల అధ్యక్షుడు శ్రీహరి, జేఈలు నీలిమ, గురుప్రసాద్, శ్రీధర్, నాగవనజా తదితర సిబ్బంది పాల్గొన్నారు.

హోరాహోరీగా ఎడ్ల బలప్రదర్శన

నాదెండ్ల (చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల నందికుంట విఘ్నేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని జరుగుతున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీలు 5వ రోజు గురువారం హోరాహోరీగా సాగాయి. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొని ఎడ్ల యజమానులకు జ్ఞాపికలు అందించి మాట్లాడారు. ఎడ్ల పోషణ, బల ప్రదర్శన పోటీలంటే సీఎం చంద్రబాబుకు ఎంతో మక్కువ అన్నారు. ఒంగోలు జాతి ఎడ్లు అంతరించిపోకుండా కాపాడుతున్న ప్రతి రైతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్‌జూనియర్స్ విభాగంలో గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడు గ్రామానికి చెందిన జి.ఎల్.ఆర్.బుల్స్ గరికపాటి లక్ష్మయ్య చౌదరి ఎడ్ల జత 3750 అడుగుల దూరం బండ లాగి ప్రథమస్థానం, బాపట్ల జిల్లా వేటపాలెం ఆర్‌కే బుల్స్ అత్తోట రామకృష్ణ చౌదరి ఎడ్ల జత 3514 అడుగుల దూరం లాగి ద్వితీయస్థానం, ప్రకాశం జిల్లా పొట్లపాడు జి.ఎల్.ఆర్ బుల్స్ గొనిగళ్ల గాయత్రి ఎడ్ల జత 3360 అడుగుల దూరం లాగి మూడోస్థానంలో నిలిచాయి. అనంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటిని నాదెండ్ల సొసైటీ అధ్యక్షుడు నల్లమోతు హరిబాబు, పోటీల నిర్వాహకుడు నల్లమోతు కోటేశ్వరరావు సత్కరించారు. ఎడ్ల బల ప్రదర్శన పోటీలను తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యం

కొల్లూరు, న్యూస్‌టుడే: నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. కొల్లూరులో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిరుద్యోగులకు గురువారం జూనియర్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించారు. 15 ప్రముఖ కంపెనీలు మేళాలో పాల్గొన్నాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకొకసారి జాబ్‌మేళా నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. 492 మంది నిరుద్యోగులు హాజరవగా 133 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వేమూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, తెదేపా నాయకులు మైనేని మురళీకృష్ణ, డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

సాగర్ కాలువల్లో జలం.. రైతుల్లో ఆనందం

బొల్లాపల్లి (మార్టూరు): కొద్దిరోజులుగా కాలువ అంచులను తాకుతూ ప్రవహిస్తున్న సాగర్ జలాలు రైతుల్లో ఆనందం నింపుతున్నాయి. నాగార్జున సాగర్ కుడికాలువ కింద ఉన్న అద్దంకి బ్రాంచి కాలువ (ఏబీసీ) పరిధిలో గురువారం కోనంకి సబ్‌డివిజన్ పరిధిలోని రామకూరు హెడ్‌రెగ్యులేటర్ వద్ద కాలువ కట్టలను ఆనుకుని జలాలు ప్రవహిస్తున్నాయి. జలవనరుల శాఖ అధికారులు పమిడిపాడు మేజర్‌కు 300 క్యూసెక్కులు, కోటపాడు మేజర్‌కు 270 క్యూసెక్కుల సాగర్ నీటిని మళ్లిస్తున్నారు. అంతేకాక లక్కవరం లాకుల వద్ద ఏడడుగుల ఎత్తు నీటి ప్రవాహానికి 5.5 అడుగుల నీరు చేరడంతో సాగర్ కాలువలు తొణికిసలాడుతున్నాయి. ఏబీసీ కాలువ ప్రారంభం 18-0 మైలురాయి వద్ద 1000 క్యూసెక్కుల ప్రవాహం ఉండటంతో మాగాణి, ఆరు తడి పంటలకు సమృద్ధిగా సాగు జలాలు అందుతున్నాయని అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నిండుకుండలా కనిపిస్తున్న యద్దనపూడి మేజర్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పర్చూరు, న్యూస్‌టుడే: మలుపు తిరుగుతున్న ద్విచక్రవాహనాన్ని మరో బండి ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన ఘటన మండల పరిధి బోడవాడమందగుంట గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం....బోడవాడ గ్రామానికి చెందిన ముప్వా వెంకట్రావు ద్విచక్ర వాహనంపై పర్చూరు నుంచి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా పెదనందిపాడు వైపు బైక్‌పై వెళ్తున్న చిలకలూరిపేటకు చెందిన హేమంత్‌కుమార్ వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ఘటనలో వెంకట్రావు కాళ్లు, తల భాగంలో, హేమంత్‌కుమార్‌కు తలభాగంలో గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటనా స్థలాన్ని పర్చూరు పోలీసులు పరిశీలించారు.

చోరీ కేసులో ఎనిమిది నెలలు జైలు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని ఎంజీహెచ్ కాలనీలో నివసించే విశ్రాంత తహసీల్దార్ ఏపీసీహెచ్ నాగేశ్వరరావు ఇంట్లో 2013 జనవరి 21న చోరీ జరిగింది. ఈ కేసులో తూర్పు గోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన షేక్ ఆలీ మొహిద్దీన్ గురువారం న్యాయమూర్తి ఎదుట తాను చేసిన నేరాన్ని ఒప్పుకొన్నాడు. దీంతో అతడికి ఎనిమిది నెలల జైలు శిక్షతో పాటు వంద రూపాయలు జరిమానా విధించినట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు.

వృథాగా విద్యుత్తు లైన్

రూ.లక్షల వ్యయంతో నిర్మించిన విద్యుత్తు లైన్ వృథాగా మారింది. వందలాది స్తంభాలు నిరుపయోగంగా ఉన్నాయి. మరోవైపు చోరులు కండక్టర్‌ను యథేచ్ఛగా చోరీ చేస్తున్నారు. ఇదీ చీరాల - బాపట్ల మధ్య ఈపూరుపాలెం, బోయినవారిపాలెం గ్రామాల దరివాద పొలాల మీదుగా 15 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన లైన్ దుస్థితి. కొంత కాలం బాగానే విద్యుత్తు ప్రసారం చేసినా..తర్వాత నిలిపివేశారు. దీంతో విలువైన తీగలు చోరీ అవుతున్నాయి. మరోవైపు గ్రామీణ ప్రాంతంలో జనావాసాల మధ్య అవసరమైన చోట స్తంభాల లేక విద్యుత్తు సౌకర్యం అందుబాటులో లేక ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. అధికారులు దీనిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చీరాల గ్రామీణం**

చీరాల - బాపట్ల మధ్య ఈపూరుపాలెం, బోయినవారిపాలెం మీదుగా లైన్

అసత్య ప్రచారాలు మానుకోవాలి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూపై వైకాపా నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరామప్రసాద్ అన్నారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించలేరన్నారు. దీన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. చట్టబద్ధ పాలనే కూటమి ధ్యేయమన్నారు. వేటపాలెం మండల పార్టీ అధ్యక్షుడు ఉగ్గిరాల మార్కండేయులు, పట్టణ నాయకులు అనుమకొండ కిషోర్, ఎరిచెర్ల అశోక్ కుమార్, గోకుల కిరణ్ పాల్గొన్నారు.

వడ్రంగికి ఆర్థిక సాయం

వేటపాలెం, న్యూస్‌టుడే: వడ్రంగి పనిచేసే సత్యదాసు ఇటీవల అనారోగ్యానికి గురై మంచానికి పరిమితమయ్యాడు. ఈయనకు కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున గురువారం రాత్రి రూ.14 వేలు ఆర్థిక సాయం చేశారు. సంఘ ప్రతినిధులు గాదె శ్రీనివాసరావు, పాములు, భగవాన్ రెడ్డి, సామేల్, ప్రసాద్, సుభానీ, నాగార్జున పాల్గొన్నారు.

అమ్మ ఆశ్రమంలో అన్నదానం

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరు అమ్మ ఆశ్రమంలో గురువారం పేదలు, వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. రోటరీ అధ్యక్షుడు మాదాల సాంబశివరావు ఆధ్వర్యంలో ఆయన తండ్రి సుబ్బయ్య జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించి, పండ్లు, మిఠాయిలు పంచారు. ఆశ్రమ అధ్యక్షుడు గుంటుపల్లి చందు పాల్గొన్నారు.

ఆదిపూడి వచ్చిన ఎమ్మెల్యేలు కన్నా, ప్రత్తిపాటి

ఆదిపూడి (కారంచేడు), న్యూస్‌టుడే: మండల పరిధి ఆదిపూడిలో గురువారం జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, ప్రత్తిపాటి పుల్లారావుతో పాటు జనసేన పార్టీ నేత కిలారి వెంకట రోశయ్య హాజరయ్యారు. పల్నాడు జిల్లా ఎస్బీ విభాగంలో సీఐగా పనిచేస్తున్న బండారు సురేష్‌బాబు తండ్రి వెంకటేశ్వర్లు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిసింది.

(c) eenadu

మాయదు.. తడవదు

ఇదేంటి కుళాయి కింద ఉంచినా బట్ట తడవలేదని అనుకుంటున్నారా.. అవును.. ఈ వస్త్రం తడవదు.. బయటకు వెళ్లినా మాయదు. ఇది నానో పార్టికల్స్‌తో తయారు చేసిన ఫ్యాబ్రిక్ వస్త్రం. ప్రకృతిలో తామర ఆకులు నీటితో తడవకుండా, వాటికి అవే శుభ్రం చేసుకుంటాయి. దీని నుంచి ప్రేరణ పొంది.. తయారు చేసిన ఫ్యాబ్రిక్ వస్త్రం తిరుపతి రీజినల్ సైన్స్ సెంటర్‌లో నూతనంగా ప్రారంభించిన బయో మిమిక్రీ గ్యాలరీలో కనిపించింది. వీటిని శుభ్రం చేసేందుకు సబ్బు అవసరం ఉండదు. నీరు సైతం పొదుపుగా ఉపయోగించవచ్చని సైన్స్ సెంటర్ ప్రదర్శనశాల సిబ్బంది పురుషోత్తం తెలిపారు. **- ఈనాడు, తిరుపతి, న్యూస్‌టుడే, మంగళం**

విజేతలతో ముఖ్యఅతిథి అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, ఎన్ఎస్‌యూ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీధర్‌లాల్, న్యాయనిర్ణేతలు

ప్రతిభ చూపించి.. విజయం సాధించి

'ఈనాడు -ఈటీవీ' ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉమ్మడి జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు గురువారం నిర్వహించారు. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఇందుకు వేదికైంది. శాంతి భద్రతల విభాగం అదనపు ఎస్పీ కె. రవి మనోహరాచారి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. **- న్యూస్‌టుడే, తిరుపతి (విద్య)** - వివరాలు 6లో

గ్రానైట్.. రైట్

పర్మిట్లు పదుల్లో.. రవాణా వందల్లో

- యాదమరి మండలంలో రాత్రి అక్రమంగా తరలిపోతున్న గ్రానైట్ వాహనమిది. చిత్తూరు-గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారిలో కన్నికాపురం, జోడిచింతల మధ్య రోజూ రాత్రయితే గ్రానైట్ అక్రమ రవాణా జరుగుతోంది. ప్రతినెలా కొందరు నాయకులు క్వారీల నుంచి మామూళ్లు వసూలు చేసి అధికారులకూ వాటాలు ఇస్తుండటంతో తనిఖీలు లేవు.
- శాంతిపురం మండలం రాళ్లబూదుగూరు, కోనేరుకుప్పం, గెసికపల్లి, 64 పెద్దూరు, 121 పెద్దూరు, సోమాపురం, సోలిశెట్టిపల్లి, బండపల్లి, గుడుపల్లె మండలం పొగురుపల్లి, యామగానిపల్లి, కుప్పంలో శీగలపల్లి తదితర ప్రాంతాల్లో అనధికారికంగా క్వారీలు నిర్వహిస్తున్నారు.

జిల్లాలో
క్వారీలు 685
తవ్వకాలు 325
పర్మిట్లు లేనివి 20 శాతం

జిల్లాలో గ్రా'నైట్' రవాణా జోరుగా సాగుతోంది. చీకటి పడితే క్వారీల నుంచి వాహనాల్లో ముడిరాయిని పాలిషింగ్ యూనిట్లకు తరలిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయార్జనలో కీలకమైన గనుల శాఖపై సీఎం చంద్రబాబు తరచూ సమీక్షిస్తున్నారు. ఉల్లంఘనలకు పాల్పడిన వారి నుంచి జరిమానా, సీనరేజీ వసూలు చేయాలని ఆశాఖ అధికారులను ఆదేశించారు. అయినా పర్మిట్లు లేకుండా.. దందా సాగిస్తున్నారు.

న్యూస్‌టుడే, చిత్తూరు(జిల్లా పంచాయతీ), జీడీనెల్లూరు

ఆదాయానికి గండి

రాళ్లకు ఇది వరకు క్యూబిక్ మీటరు లెక్కన రాయల్టీ వసూలు చేసేవారు. ఇప్పుడు టన్నుల లెక్కన వసూలు చేస్తున్నారు. నలుపు గ్రానైట్ టన్నుకు రూ.1200 నుంచి రూ.2 వేల వరకూ రాయల్టీ చెల్లించాలి. రంగుల గ్రానైట్‌కు టన్నుకు రూ.850 నుంచి రూ.1500 వరకూ చెల్లించాలి. జిల్లాలో క్వారీల నుంచి ఏటా రూ.150 కోట్ల వరకూ రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. అక్రమం అంతకు రెట్టింపు ఉంటుంది. అక్రమాన్ని అరికడితే ప్రభుత్వానికి రెండింతల ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

అడ్డుకునేలోపే చక్కబెట్టాలని

గతంలో పర్మిట్ల మంజూరు, రాయల్టీ వసూలు బాధ్యతను ఓ ప్రైవేటు సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. నిర్ణీత మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించి ఆ సంస్థ రాయల్టీ వసూలు చేసేది. అన్ని దారుల్లో ఆ సంస్థ సిబ్బందిని నియమించి అక్రమ రవాణాను అడ్డుకునేవారు. ఆ సంస్థకు గతేడాది అక్టోబరుతో కాంట్రాక్టు ముగియడంతో గనులశాఖ పర్మిట్లు మంజూరు చేస్తోంది. మళ్లీ ప్రైవేటు సంస్థకు కాంట్రాక్టు అప్పగించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ లోపే చక్కబెట్టేయాలని అక్రమంగా గ్రానైట్ రాళ్లను క్వారీల నుంచి తరలిస్తున్నారు.

ప్రభుత్వానికి నివేదించాం

క్షేత్రస్థాయిలో పరిస్థితిని ప్రభుత్వానికి నివేదించాం. త్వరలో రాయల్టీ వసూలు బాధ్యత ప్రైవేటు సంస్థకు అప్పగించే అవకాశం ఉంది. అక్రమ రవాణాపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటాం.

సత్యనారాయణ, డీడీ, మైన్స్

ప్రధానితో మాట్లాడాలనుకుంటున్నారా?

కేంద్ర బడ్జెట్‌పై యువతకు పోటీలు

చిత్తూరులోని సావిత్రమ్మ కళాశాలలో అవగాహన కల్పిస్తున్న ప్రదీప్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: దేశ పరిపాలనకు సంబంధించినదే కేంద్ర బడ్జెట్. ఉద్యోగులకు జీతాలు, సంక్షేమం/అభివృద్ధి కోసం కేటాయింపులు, చెల్లించాల్సిన అప్పులు.. వగైరా అన్నీ బడ్జెట్ పరిధిలో ఉంటాయి. భావిభారత పౌరులైన యువతకు బడ్జెట్‌పై అవగాహన కల్పించేందుకు కేంద్ర యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బడ్జెట్ క్వెస్ట్-2026 పేరిట యువతకు పోటీలు నిర్వహిస్తోంది. విజేతలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో వర్చువల్‌గా మాట్లాడే అవకాశాన్ని కల్పిస్తోంది. మైభారత్ జిల్లా యువజన అధికారి ప్రదీప్‌కుమార్.. ఈ పోటీలపై కళాశాలల్లో యువతకు అవగాహన కల్పిస్తున్నారు.

- **వేదిక :** mybharat.gov.in వెబ్‌సైట్‌లో యువత తమ పేర్లను రిజిస్టర్ చేసుకుని పోటీల్లో తలపడాలి.
- **అర్హత :** 15-29 ఏళ్లలోపు యువత పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు
- **ప్రక్రియ ఇలా :** బడ్జెట్ నిబంధనలపై అవగాహనను అంచనా వేసేందుకు ఆన్‌లైన్‌లో క్విజ్ పోటీలుంటాయి. 15 నిమిషాల్లో 30 ప్రశ్నలకు సమాధానాలివ్వాలి. క్విజ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి రాష్ట్ర స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. విజేతలకు ప్రధానితో వర్చువల్‌గా మాట్లాడే అవకాశాన్ని కల్పిస్తారు.
- **నిర్వహించే జరిగే తేదీలు :** ఈ నెల 3వ తేదీ నుంచి 17వ తేదీ వరకు

సద్వినియోగం చేసుకోవాలి

బడ్జెట్‌పై యువతకు అవగాహన కల్పించేందుకు కేంద్రం బడ్జెట్ క్వెస్ట్-2026 పేరిట పోటీలు నిర్వహిస్తోంది. ఆసక్తిగల యువత వెబ్‌సైట్‌లో రిజిస్టరై పోటీల్లో పాల్గొనవచ్చు. **- ప్రదీప్‌కుమార్, మైభారత్ జిల్లా యువజన అధికారి, ఉమ్మడి చిత్తూరు జిల్లా**

వన్యప్రాణులకు ఆహారం.. రూ.10తో సహకారం

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: పర్యావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషించే వన్యప్రాణులకు రూ.10తో ఆప్తులుగా నిలిచే అద్భుత అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. ధనిక, పేద తారతమ్యం లేకుండా ఎవరైనా తాహతును బట్టి ఆపన్న హస్తం అందించొచ్చు. అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూపార్కులోని వన్యప్రాణులను ఆదుకోవడం, దత్తత తీసుకోవడం ద్వారా చేయూతనివ్వొచ్చు. వీటి దత్తతకు ముందుకొచ్చే దాతలకు గుర్తింపునివ్వడంతో పాటు సదుపాయాలను, ఆదాయ పన్ను మినహాయింపు కల్పిస్తారు.

తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాల 1254.71 హెక్టార్ల విస్తీర్ణంతో ఆసియాలోనే రెండో అతిపెద్దది. శేషాచలం అడవుల చెంత సహజసిద్ధ అడవిలో మైథలాజికల్ థీమ్‌తో 1987లో దీన్ని ప్రారంభించారు. ఇందులో 289 హెక్టార్లలో వన్యప్రాణుల నివాస స్థావరాలు, సఫారీలు, సందర్శకుల ఆరామాలు ఏర్పాటు చేశారు. 84 రకాలకు చెందిన 1040 పక్షులు, జంతువులను సంరక్షిస్తున్నారు. వీటి పోషణకు సహకరించేలా వన్యప్రాణుల దత్తత కార్యక్రమాన్ని జూ అధికారులు ప్రోత్సహిస్తున్నారు. వాటికి ఒక్కరోజు నుంచి లైఫ్ టైమ్ వరకు అవసరమైన ఆహారాన్ని అందించేందుకు అవకాశం కల్పిస్తోంది.

ఏం తింటాయంటే..

జూపార్కులో వన్యప్రాణులకు ఉదయం, రాత్రివేళ రెండు పూటలు మాత్రమే ఆహారం అందజేస్తారు. మాంసాహార జంతువులకు ఉదయం పాలు, చికెన్, గుడ్లు; సాయంత్రం బీఫ్ పెడతారు. మంగళవారం మాంసాహారం బదులుగా నీరు, పాలు ఇస్తారు.

- సింహాలు, పెద్దపులులు, తెల్లపులులు, చిరుతపులులకు రోజుకు 5-6 కిలోల బీఫ్, 2 కిలోల కోడి మాంసం, అర లీటరు పాలు ఆహారంగా ఇస్తారు.
- తోడేళ్లు, అడవి కుక్కలకు కోడిమాంసం, బీఫ్ పెడతారు.
- ఏనుగులకు 200 కిలోల గడ్డి, 4 కిలోల రాగి సంగటి, బెల్లం, బీట్‌రూట్, అరటిపండ్లు, కాండం, చెరకు, పుచ్చకాయ, గుమ్మడికాయలు, క్యారెట్ రెండుపూటలా ఇస్తారు.
- చిలుకలు ఇతర పక్షులకు కూరగాయలు, చిరుధాన్యాలు ఆహారంగా పెడతారు.
- జింకలు, ఇతర శాకాహార జంతువులకు క్యారెట్, బీట్‌రూట్, అరటిపండ్లు, పుచ్చకాయ, కీరకాయ, పచ్చగడ్డి, ఎండుగడ్డి, నానపెట్టిన పెసర, ఆకుకూరలు, క్యాటిల్ ఫీడ్ ఆహారంగా పెడతారు.

ఒక్కరోజు ఆహారానికి..	
సింహాలు, పులులు, చిరుతలు:	రూ.990 -1330
ఎలుగు బంటి:	రూ.480
ఇతర మాంసాహార జంతువులు:	రూ.130
ఏనుగులు, నీటి ఏనుగులు:	రూ. 2,350
శాకాహార జంతువులు:	రూ.10-380

రూ.10కు మించి ఎంతైనా ఇవ్వొచ్చు

సామాజిక బాధ్యతతో, వన్యప్రాణులపై ప్రేమ, మమకారాలతో దాతలు తమ, ఆప్తుల పుట్టినరోజులు, సంస్మరణ దినోత్సవాలు, పెళ్లిరోజులను పురస్కరించుకుని రూ.10 నుంచి రూ.35 లక్షలు.. అంతకుపైన ఎంతైనా విరాళంగా ఇవ్వొచ్చు.

పన్ను మినహాయింపు..

దాతలకు ఎనిమిది స్థాయిల్లో ధ్రువపత్రాలు అందజేయడంతోపాటు ఆదాయ మినహాయింపు, జూ ఉచిత ప్రవేశం, జూ అధికారిక వెబ్‌సైట్‌లో, వన్యప్రాణుల నివాస స్థావరాల ముందు దత్తత తీసుకున్న వారి పేర్లు, ఫొటోలు ప్రదర్శిస్తారు.

ఎవరి పేరున ఇవ్వాలంటే..

దాతలు తమ విరాళాలు, డిపాజిట్లను క్యూరేటర్, ఎస్వీ జులాజికల్ పార్కు, తిరుపతి పేరున చెక్కుల రూపంలో అందజేయవచ్చు. కెనరా బ్యాంకు తిరుపతి ప్రధాన బ్రాంచిలో చెల్లేలా ఖాతా నంబరు 31712 21004 0128కు పంపాలి. ఇతర వివరాలకు క్యూరేటర్ నంబర్ 94408 10066ను సంప్రదించవచ్చు.

వృద్ధులకు అటల్ ప్రయోజనం

మకోసం

పుత్తూరు, న్యూస్‌టుడే: అటల్ పింఛను యోజనను కేంద్ర ప్రభుత్వం మరో ఐదేళ్లు కొనసాగించేందుకు నిర్ణయించింది. అసంఘటిత రంగ కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే ఈ పథకంతో వేల మందికి ప్రయోజనం చేకూరనుంది. వృద్ధాప్యంలో వారికి, అనంతరం వారి కుటుంబసభ్యులకు ఆర్థిక భరోసా లభించనుంది.

ఇవీ వివరాలు

- ఆదాయపు పన్ను చెల్లించేవారు మినహా 18-40 ఏళ్ల లోపు వయసు వారు అర్హులు.
- 18 ఏళ్ల వయసు వారు నెలకు రూ.210 చొప్పున చెల్లిస్తే 60 ఏళ్ల అనంతరం రూ.5 వేల వరకు పింఛను పొందవచ్చు.
- 39 సంవత్సరాల వయసు వారైతే రూ.1318 వరకు చెల్లించాలి.
- అన్ని తపాలా కార్యాలయాలు, ప్రభుత్వ రంగ బ్యాంకు శాఖల్లో ఖాతాలున్న వారు దరఖాస్తు సమర్పించాలి.
- చందాదారుడు మరణిస్తే నామినీకి అదే మొత్తం పింఛనుతో పాటు నిధి మొత్తాన్ని చెల్లిస్తారు. ఏక మొత్తం కింద రూ.8.5 లక్షల వరకు నామినీకి చెల్లించే వెసులుబాటు ఉంది.
- ఎంచుకున్న ప్రకారం నెలవారీ, మూడు, ఆరు నెలల్లో వాయిదా సొమ్ము బ్యాంకు లేదా తపాలా ఖాతా నుంచి పింఛను పథకంలోకి వెళ్తాయి. ఇలా చెల్లించిన సొమ్ము ఆధారంగా ప్రతి నెలా రూ.1000 నుంచి రూ.5 వేల వరకు పింఛను పొందొచ్చు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటలు, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. బుధవారం శ్రీవారిని 68,586 మంది భక్తులు దర్శించుకున్నారు.

104FM Tirupati ఈ FM 104 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

వసతి గృహాలు.. పర్యావరణ హితం

- జిల్లావ్యాప్తంగా నెట్ జీరో కార్యక్రమం అమలు

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: 'నెట్ జీరో'.. కాలుష్యంపై చర్చ జరిగినప్పుడల్లా ఈ పదం ప్రముఖంగా ప్రస్తావనకు వస్తోంది. వాతావరణంలో కర్బన ఉద్గారాలను సున్నా స్థాయికి తీసుకురావడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు తాను ప్రాతినిధ్యం వహిస్తోన్న కుప్పం నియోజకవర్గంలో ఐఐటీ కాన్పూర్ సహకారంతో దీన్ని అమలు చేస్తున్నారు. సౌర విద్యుత్తు, ఈ- సైకిళ్లు, ఈ-ఆటోల పంపిణీ తదితర కార్యక్రమాలకు ఒకొక్కటిగా ఆయన శ్రీకారం చుట్టారు. ఈక్రమంలోనే సంక్షేమ వసతి గృహాలు, ఆదర్శ, గురుకుల పాఠశాలలు, కేజీబీవీల్లోనూ అమలు చేయాలని నిర్ణయించారు.

త్వరలోనే అన్నిచోట్లా..

గతనెల 24న నగరికి వచ్చిన సీఎం.. బాలుర, బాలికల హాస్టల్ ప్రాంగణంలో జిల్లాలో ప్రయోగాత్మకంగా 'నెట్ జీరో'ను ప్రారంభించారు. ఆనాడే కలెక్టర్ సుమిత్‌కుమార్ జిల్లాలోని 113 వసతి గృహాల్లో ఈ విధానానికి శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. ప్రైవేటు భవనాలను మినహాయించి మిగతాచోట్ల అమలుకు సన్నద్ధమయ్యారు.

నగరిలోని వసతి గృహంపై అమర్చిన సౌర విద్యుత్తు పలకాలను ఇటీవల పరిశీలించిన సీఎం చంద్రబాబు

ముస్తాబు, సంజీవని సమ్మిళితం చేసి

సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థుల్లో పరిశుభ్రత పెంచేలా ముస్తాబు, ఆరోగ్య పరిరక్షణకు దోహదపడే సంజీవని కార్యక్రమాలనూ కూడా సమ్మిళితం చేయనున్నారు. ప్రస్తుతం వీటన్నింటికీ ఎంత ఖర్చవుతుందో అంచనాలు తయారు చేస్తున్నారు.

'సంక్షేమ సంకల్పం'లో పరిశ్రమలూ దత్తత

తిరుపతి జిల్లాలోని వసతి గృహాల్లో 'సంక్షేమ సంకల్పం' కార్యక్రమంలో భాగంగా సీఎస్ఆర్, డీఎంఎఫ్ కింద ఇప్పటికే రూ.20.40కోట్లతో సదుపాయాలు కల్పించారు. నిర్వహణ, ఇతర ఇబ్బందులు లేకుండా ఉండటానికి వసతి గృహాలను పరిశ్రమలు దత్తత తీసుకునేలా కసరత్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయులు, విద్యార్థులకు భాగస్వామ్యం

జిల్లాలోని సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమ వసతిగృహాలతోపాటు గురుకుల, ఆదర్శ, కేజీబీవీలకు 92 సొంత భవనాలున్నాయని గుర్తించారు. కర్బన ఉదార్గాల తగ్గింపునకు ఘన వ్యర్థాలను సేకరించిశుద్ధి చేయడం, వాననీటి సంరక్షణ, ఉపయోగించిన నీటిని పునర్వియోగం, సౌర విద్యుత్తు అందించడం, ప్రాంగణాల్లో 50 శాతం పచ్చదనం పెంచాలని నిర్ణయించారు. సైన్స్ ఉపాధ్యాయుడిని నోడల్ అధికారిగా నియమించనున్నారు. 10- 15 మంది విద్యార్థులకూ భాగస్వామ్యం కల్పించనున్నారు.

ఎరువు.. బరువు

- రబీలో రెండో దఫా పెరిగిన ధరలు

ప్రతి సీజన్‌లోనూ మిశ్రమ (కాంప్లెక్స్) ఎరువుల ధరలు పెరుగుతుండటంతో అన్నదాతలపై భారం పడుతోంది. ఈ ఏడాది రబీ ప్రారంభంలో ధరలు పెరిగాయి. నెల రోజులు కాకుండానే మరోసారి పెంచడంతో కర్షకులు ఆందోళన చెందుతున్నారు. ఈ సారి బస్తాకు రూ.50 నుంచి రూ.150 వరకు పెరగడంతో పెట్టుబడి వ్యయం మరింత పెరగనుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)**

ధరలు ఇలా (రూ.ల్లో)..

ఎరువు	రబీ ప్రారంభంలో	ప్రస్తుతం
15.15.15	1550	1650
20.20.0.13	1400	1500
10.26.26	1900	2100
14.35.14	1950	2150
16.16.16	1,600	1,675

కూరగాయలకు అధికంగా వినియోగం

జిల్లా వ్యాప్తంగా రబీలో 28 వేల హెక్టార్లలో వరి, వ్యవసాయ పంటలు, కూరగాయలు, మామిడి సుమారు 60 వేల హెక్టార్లలో సాగు చేస్తున్నారు. ఖరీఫ్‌లో ఎరువుల వినియోగం పెద్దగా అవసరం ఉండదు ఎకరానికి రెండు మూడు బస్తాలు సరిపోతాయి. అదే రబీ వచ్చేసరికి కూరగాయలు, మామిడి, పండ్ల తోటలకు ఎరువుల వినియోగం ఎక్కువగా ఉంటుంది. రబీలో కాంప్లెక్స్ ఎరువులు సుమారు 3,820 టన్నులు వినియోగిస్తున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

ముడిసరకు పెరగడంతోనే..

దేశీయంగా మిశ్రమ ఎరువుల తయారీకి అవసరమైన ముడిసరకు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో వీటి ధరలు హెచ్చుగా ఉండటమే ధరల పెరుగుదలకు కారణమని కంపెనీల ప్రతినిధులు, అధికారులు పేర్కొంటున్నారు. ఎంఆర్‌పీ ధరలకే ఎరువుల విక్రయాలు జరిగేలా చర్యలు చేపట్టామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి తెలిపారు.

డీఏపీ ధర యథావిధిగానే..

ఉద్యాన, వ్యవసాయ పంటలకు అధికంగా వినియోగించే డీఏపీ, మ్యూరెట్ ఆఫ్ పొటాష్ ధరలు మాత్రం యథావిధిగానే ఉన్నాయి. ప్రస్తుతం డీఏపీ బస్తా రూ.1350 కాగా.. పొటాష్ రూ.1800 ఉందని డీలర్లు పేర్కొంటున్నారు.

కాళ్లకు చక్రాలు.. మెడలో పతకాలు

ధనరాజ్

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరుకు చెందిన ధనరాజ్ రోలర్ స్కేటింగ్‌లో రాణిస్తూ సత్తా చాటుతున్నాడు. నారాయణవనం మండలం ఇప్పతాంగాల్‌కు చెందిన విజయ్‌కుమార్, సాగ్ని దంపతులు కుటుంబ పోషణ కోసం పుత్తూరులోని బెస్తవీధిలో ఉంటున్నారు. విజయ్‌కుమార్ కూలి పనులు, భార్య హోటల్‌లో పనిచేస్తున్నారు. వీరికి ధనరాజ్, ప్రతాప్ ఇద్దరు కుమారులు. ధనరాజ్ పుత్తూరు ప్రధాన జడ్పీ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి, ప్రతాప్ 6వ తరగతి చదువుతున్నారు. ధనరాజ్ రోలర్ స్కేటింగ్‌పై మక్కువ చూపడంతో శిక్షణ ఇప్పించారు. ఇటీవల తిరుపతిలో జరిగిన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచాడు. రెండు రోజుల క్రితం చెన్నైలో జరిగిన అంతర్జాతీయ స్కేటింగ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచాడు. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలన్నదే తన లక్ష్యమని ధనరాజ్ చెబుతున్నాడు.

నూతన ఈవో రవిచంద్రకు ఘనస్వాగతం

రవిచంద్రకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి (నగరం), తిరుమల: తితిదే నూతన ఈవోగా నియమితులైన ఎం.రవిచంద్ర గురువారం తిరుపతికి చేరుకున్నారు. ఆయనకు కలెక్టర్ వెంకటేశ్వర్, జేసీ గోవిందరావు, ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ ఘనస్వాగతం పలికారు. సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. నూతన ఈవోకు తితిదే ఇన్‌ఛార్జి ఈవో వెంకయ్యచౌదరి శ్రీవారి శేషవస్త్రం కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. శుక్రవారం ఈవోగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

12లోగా అపరాధ రుసుము చెల్లించాలి

చిత్తూరు విద్య: మార్చిలో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షకు రూ.1000 అపరాధ రుసుము ఈ నెల 12లోగా చెల్లించాలని డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. పరీక్ష రుసుమును వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చని చెప్పారు.

ఈ బియ్యం చౌకేం కాదు!

- విక్రయిస్తే పోషక విలువలు వదులుకున్నట్లే

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా ప్రజలకు సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని 90 శాతం మంది ప్రజలు తెలియక రూ.15, రూ.20 చొప్పున విక్రయిస్తున్నారు. చౌకబియ్యంలో శరీరానికి అవసరమయ్యే పోషక విలువలను అవగాహన లేక వదులుకుంటున్నారు. రేషన్ బియ్యం ప్రజలకు సరఫరా చేయడానికి కేంద్ర, ప్రభుత్వం రైతులు, రైస్ మిల్లుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి బియ్యంగా మార్చి ప్రజలకు సరఫరా చేస్తోంది. ఈ ప్రక్రియలో ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చు పెడుతోంది. ఇదేమీ తెలియదన్నట్లుగా ప్రజలు వ్యవహరిస్తూ ఉచితంగా వచ్చిన బియ్యాన్ని.. వచ్చినకాడికి రానీలే అని అమ్ముకుంటున్నారు.

జిల్లాలో	
చౌకదుకాణాలు:	1,036
రేషన్ కార్డులు:	4,03,452
ఏఏవై:	36,033

పోషక విలువలివీ..

ఇతర రకాల బియ్యం లాగానే రేషన్ బియ్యంలోనూ శరీరానికి శక్తినందించే కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. పోషకాహార లోపాల్ని ఎదుర్కోవడానికి ఇనుము, ఫోలిక్ ఆమ్లం, విటమిన్ బీ12 వంటి సూక్ష్మపోషకాలు నిండి ఉంటాయి. పాలిష్ చేయని బియ్యం సాధారణ తెల్లబియ్యం కంటే ఎక్కువ ఫైబర్, ప్రొటీన్లు కలిగి ఉంటాయి. పోర్టిఫికేషన్, ఇనుము, ఫోలిక్ ఆమ్ల లోపాలు పరిష్కరించడానికి సహాయపడుతుంది.

సమస్యలు అధిగమించేందుకు..

పిల్లలు 67 శాతం, మహిళలు 57శాతం, గర్భిణులు 52 శాతం రక్తహీనత కలిగి ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్య అధిగమించే స్వభావం ఈ రేషన్ బియ్యంలో ఉంది. ఇవేకాక ఇడ్లీ, రాగి సంగటి, దోశ, ఇడియప్పం, ఉప్మా, పొంగల్ ఈ బియ్యం ద్వారా చేసుకుని తింటే మంచి పోషక విలువలు శరీరానికి అందుతాయి. అన్నింటికంటే జీర్ణశక్తి పెరిగి మలబద్ధకం నుంచి ఉపశమనం పొందవచ్చు.

విక్రయంతో నష్టాలు

ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని పేదలకు ఉచితంగా సరఫరా చేస్తోంది. వ్యాపారులు, దళారులు ఈ బియ్యాన్ని కొనుగోలు చేసిపాలిష్ పట్టించి సన్నబియ్యంగా మార్చి మళ్లీ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. వీటినే 25 కిలోల సంచి రూ.1,800కు అమ్ముతున్నారు. దీంతో పోషకవిలువలు లేని బియ్యాన్ని మళ్లీ ప్రజలకు అంటగడుతున్నారు. రూ.కోట్లు ఖర్చు చేసి తయారు చేస్తున్న రేషన్ బియ్యాన్ని వినియోగించుకుని పోషక విలువలు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్‌వో సుమతి తెలిపారు.

(c) eenadu

స్వర్ణరథంపై పార్వతీపుత్రుడి విహారం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి సిద్ధిబుద్ధి సమేతుడై స్వర్ణరథంపై ఆలయ మాడవీధుల్లో విహరిస్తూ గురువారం రాత్రి భక్తులకు అభయప్రదాతగా కటాక్షించారు. స్వామివారి ఉత్సవమూర్తులకు ఆస్థాన మండప వేదిక వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గణేశ నామస్మరణల నడుమ ఊరేగించారు. ఆలయ ఈవో పెంచల కిశోర్ దంపతులు, అదనపు ఎస్పీ రాజశేఖర్ రాజు, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు, భక్తులు పాల్గొన్నారు.

నేడు నారా భువనేశ్వరి పర్యటన

శాంతిపురం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబునాయుడు సతీమణి ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి ఈ నెల 6న శుక్రవారం శాంతిపురం మండలంలో పర్యటించనున్నారు. గుండిశెట్టిపల్లె వద్ద ప్రభుత్వ తోడ్పాటుతో స్థాపించిన డెయిరీ ఉత్పత్తుల తయారీ పరిశ్రమ ప్రారంభోత్సవంలో పాల్గొంటారని నాయకులు తెలిపారు. పర్యటన ఏర్పాట్లను మండల తెదేపా అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, రెస్కో డైరెక్టర్ అనసూయ, నాగభూషణంనాయుడు, మునేగౌడు, రవి, శివానందం తదితరులు గురువారం పరిశీలించారు.

నేడు షర్మిల జీడీనెల్లూరు రాక

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధిహామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన జీడీనెల్లూరుకు పీసీసీ అధినేత్రి షర్మిల రానున్నట్లు డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ బాధ్యుడు రమేష్‌బాబు గురువారం తెలిపారు. ఈ యాత్రను ప్రజలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు జీడీనెల్లూరులో కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేశారు.

కష్టపడితే ఫలితాలు వెన్నంటే

అదనపు ఎస్పీ రవి మనోహరాచారి

'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల మార్గదర్శనంలో శక్తి వంచనా లేకుండా కష్టపడితే ఫలితాలు వెన్నంటే వస్తాయని అదనపు ఎస్పీ రవి మనోహరాచారి పేర్కొన్నారు. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో రీజనల్ స్థాయి విజేతలైన 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఉమ్మడి జిల్లా ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కార్యక్రమానికి ఏఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులను బిడ్డలుగా భావించి విద్యాబుద్ధులు నేర్పుతారని, ప్రస్తుతం విద్యార్థిని బెత్తంతో భయపెడితే తల్లిదండ్రులు గొడవకు దిగుతున్నారని ఆవేదన చెందారు. సంస్కృత విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడారు. తాను 1980 నుంచి 'ఈనాడు' దినపత్రిక చదువుతున్నానని, ఓ ప్రభంజనంగా ప్రారంభమై.. నేడు మహాప్రభంజనంగా ఎదిగి నిజాలు నిర్భయంగా చెబుతున్న ఏకైక పత్రిక అని కొనియాడారు. విద్యార్థులకు ఇలాంటి పోటీలు నిర్వహించడం మంచిదన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తిరుపతి ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి పి.శ్రీధర్‌లాల్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకే ప్రతిభా పాటవ పోటీలను గత ఆరు మాసాలుగా నిర్వహించినట్లు తెలిపారు. రీజినల్ స్థాయి విజేతలకు ఉమ్మడి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించామన్నారు. 96 పాఠశాలల నుంచి 38,040 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు 72 మంది ఎంపిక కాగా ఇందులో నాలుగు విభాగాల్లో ముగ్గురేసి చొప్పున 12 మందిని విజేతలుగా న్యాయ నిర్ణేతలు ప్రకటించడం జరిగిందని అన్నారు. న్యాయ నిర్ణేతలుగా సంస్కృత విశ్వవిద్యాలయ ఆచార్యులు దక్షిణామూర్తి శర్మ, రంగరామానుజాచార్యులు, యశ్వంత్ దీక్షితులు వ్యవహరించారు.

మాట్లాడుతున్న అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, వేదికపై వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీధర్‌లాల్

ప్రతిభా పాటవ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

విజేతలు వీరే...

- **క్విజ్ :** జె.నాగ భానుశ్రీ (ప్రథమ, శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ, పలమనేరు), పి.గుణ (ద్వితీయ, శ్రీ స్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, శ్రీకాళహస్తి), జె. హేమంత్ (తృతీయ, ప్రతిభ విద్యాలయ, తిరుపతి)
- **చిత్రలేఖనం:** డి.గంగోత్రి (ప్రథమ, ఎస్వీసీహెచ్ న్యూజన్ క్యాంపస్, తిరుపతి), ఎంఎస్.మోహిత్ సాయి (ద్వితీయ, నారాయణ ఒలంపియాడ్ స్కూల్, తిరుపతి), కె. సాత్విక (తృతీయ, శ్రీ చైతన్య పాఠశాల, చిత్తూరు)
- **ఉపన్యాసం:** పి.పూజిత (ప్రథమ, ప్రశాంత్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, తిరుపతి), జి. ఓవ్య శ్రీ (ద్వితీయ, నారాయణ స్కూల్, పలమనేరు), ఎం. వైష్ణవి (తృతీయ, రెయిన్బోస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, చిత్తూరు)
- **వ్యాసరచన:** బి.లక్ష్మి ప్రసన్న (ప్రథమ, భాష్యం హై స్కూల్, శ్రీకాళహస్తి), ఎం. హేమంత్ కుమార్ (ద్వితీయ, జ్ఞానజ్యోతి హైస్కూల్, మదనపల్లె), ఆర్‌పీ ఋషి (తృతీయ, వేదవ్యాస విద్యానికేతన్, పుత్తూరు)

స్ఫూర్తిదాయకంగా పోటీలు

పోటీలు నాలో స్ఫూర్తిని నింపాయి. పాఠశాల, ప్రాంతీయ, జిల్లా స్థాయిల్లో బహుమతి సాధించడం ఆనందంగా ఉంది. ఉపాధ్యాయుల శిక్షణ బాగా ఉపయోగపడింది. **- డి. గంగోత్రి, చిత్రలేఖనం ప్రథమ బహుమతి**

ఆత్మ స్థైర్యం పెరిగింది

పోటీలతో ఆత్మస్థైర్యం పెరిగింది. ఎటువంటి అంశమైనా పోటీలో ఉండవచ్చనే భావన కలిగింది. 'ఈనాడు-ఈటీవీ'కి నా అభినందనలు. విజేత కావడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గర్విస్తున్నారు. **- బి.లక్ష్మి ప్రసన్న, వ్యాసరచన**

క్విజ్‌తో విజ్ఞానం

ఎంసెట్, ఐఐటీ ప్రవేశ పరీక్షల స్థాయిలో ప్రశ్నలు వచ్చాయి. ఆ స్థాయిలోనే పోటీ ఉంటుందని ముందుగా చెప్పడంతో అందుకనుగుణంగా సిద్ధమయ్యా. విజేతగా నిలవడంతో పాటు విజ్ఞానం పెరిగింది. 'ఈనాడు- ఈటీవీ' సంస్థలకు ధన్యవాదాలు **- నాగభాను శ్రీ, క్విజ్**

భయం పోయింది

ఉపన్యాసం పోటీల్లో పాఠశాల, ప్రాంతీయ, జిల్లా స్థాయిలో విజేతగా నిలిచా. ఫలితంగా స్టేజీపై మాట్లాడేందుకు భయం పోయింది. నిర్భయంగా మాట్లాడుతున్నా. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు. **- పి పూజిత, ఉపన్యాసం**

కాలుష్య నియంత్రణకు చర్యలు

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: కాలుష్య నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు గురువారం పేర్కొన్నారు. సతత్ పథకం కింద గ్రీన్ ఎనర్జీ కంప్రెస్ట్ బయో గ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. ఏపీలోనూ ఈ పథకాన్ని అమలు చేసి ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

పెట్టుబడి పేరిట యువతి మోసం

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: మాయమాటలతో నమ్మించి.. విజయవాడకు చెందిన ఓ యువతి రూ.3.75 లక్షలు మోసం చేసిందని చిత్తూరు గ్రామీణ మండలంలోని పెద్దిసెట్టిపల్లికు చెందిన మునికృష్ణ చిత్తూరు తాలూకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మునికృష్ణ పెళ్లి సంబంధాల కోసం ఓ మ్యాట్రిమోనీలో తన పేరును నమోదు చేసుకోగా.. ఓ యువతి పరిచయమైంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. మాటలు కలిపి కొన్ని రోజులుగా చరవాణి ద్వారా మాట్లాడుతోంది. ఈ క్రమంలో ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే లాభం వస్తుందని, తాను సహకరిస్తానని నమ్మించింది. ఆమె మాటలను నమ్మిన మునికృష్ణ విడతల వారీగా సుమారు రూ.3.75 లక్షలు ఆమెకు పంపాడు. కొన్ని రోజులుగా ఆమె నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి గురువారం పోలీసులను ఆశ్రయించాడు.

వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, చిత్తూరు జిల్లా

ఉద్యోగ ప్రకటన

05.02.2026వ తేదీన కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్, చిత్తూరు వారి ఆదేశాల మేరకు డా॥ డి.టి.సుధారాణి గారు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, చిత్తూరు వారు చిత్తూరు జిల్లాలో **(ఉమ్మడి చిత్తూరు జిల్లా)** జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో ఖాళీగా ఉన్న డేటా మేనేజర్ , డేటా ఎంట్రీ ఆపరేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ (SRLs), మైక్రోబయాలజిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ నెంబరు 02/2025-26 క్రింది అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించడమైనది. పూర్తి వివరాలకు మరియు దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకోవడానికి **www.chittoor.ap.gov.in** వెబ్‌సైట్ నందు 06.02.2026వ తేదీ నుండి ఉంచడం జరుగుతుంది. పూరించిన దరఖాస్తులను 06.02.2026వ తేదీ నుండి 20.02.2026 వరకు సాయంత్రం 05.00 గంటలలోపు **జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము, చిత్తూరు నందు** స్వీకరించబడును. పూర్తి వివరాలకు పై తెలిపిన వెబ్‌సైట్‌ను అనుసరించగలరు.

సం/- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, చిత్తూరు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.13-87, 1వ అంతస్తు, ఎవిసి కాంప్లెక్స్, మదనపల్లి రోడ్డు, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు / గ్యారంటార్ల వివరాలు:-
1) **జి.చంద్రశేఖర్** తండ్రి మోహన్‌శెట్టి, డి.నెం.7-95, వేణుగోపాలస్వామి గుడి వీధి, చిత్తూరు జిల్లా - 517408 (ఋణగ్రహీత)
2) **కె.మోహన్ కుమారి,** భర్త చంద్రశేఖర్, డి.నెం.7-95, వేణుగోపాలస్వామి గుడి వీధి, చిత్తూరు జిల్లా - 517408 (గ్యారంటారు)
3) ఎం.గణేష్ తండ్రి మంగళరామ్, డి.నెం.16-7, జవిలి వీధి, పలమనేరు, చిత్తూరు జిల్లా, 517408(గ్యారంటారు)

సర్/ మేడమ్,

విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయిపడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు : **జి.చంద్రశేఖర్** కు చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన

సూచిక : ఋణ ఒప్పందం నెం. PLMNRTF2303160013

1.ఇందుమూలముగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" తేది 09.11.2022న సి.పి.నెం.69-76 ఆఫ్ 2022 లోని ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్"గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికెట్ ఇన్ కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది. దీని రిజిస్టర్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, దక్షిణ దిశ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై -600032 మరియు పరిపాలనా కార్యాలయం **6వ అంతస్తు (లెవల్2) బిల్డింగ్‌నెం. క్యూ2 అరమ్ క్యూ పార్క్, జెన్4/1, టిటిసి, థానే, బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి- 400710 మరియు వారి జోనల్ / బ్రాంచ్ కార్యాలయం: డి.నెం.13-87, 1వ అంతస్తు, ఎవిసి కాంప్లెక్స్, మదనపల్లి రోడ్డు, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408 వారు దిగువ విధంగా నోటీసు జారీ చేసినారు.**

2.సెక్యూర్డ్ ఋణదాత- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేది: 11.10.2025** న జారీ చేసిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది: **11.10.2025 నాటికి బకాయి రూ.22,76,533/- (ఇరవై రెండు లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) తో** పాటు ఇటీవల వడ్డీ/ ఖర్చులు మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితి లోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్ మెంట్) నిబంధనలలోని నిబంధన 8తో చదువుకొనేటి సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తు లను **తేది:13.01.2026** న లాంఛనంగా స్వాధీనం చేసుకొనిరి మరియు చట్టంలోని సెక్షన్-14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేది: 21.01.2026**న భౌతికంగా స్వాధీనం చేసుకొనిరి.

కావున శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెల్లించాల్సిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ, ఖర్చులు, వ్యయాలతో సహా విక్రయ ప్రకటన ప్రచురితమయ్యేలోపు చెల్లించిన యెడల విక్రయానికి సంబంధించిన ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఋణగ్రహీత చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద తమ యొక్క ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం కేటాయించబడమైనదని గమనించగలరు. మీరు ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 30 రోజులలోపు బకాయి మొత్తం చెల్లించడంతో విఫలమైనా లేక విస్మరించినా దిగువ సంతకం దారు బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించడం మినహా ఎటువంటి ప్రత్యామ్నాయ చర్యలు ఉండవని గమనించగలరు. అది కూడా మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి బకాయిలను రాబట్టుకునేందుకు పైన తెలిపిన ఋణసౌకర్యానికి సంబంధించి మాత్రమే చెల్లించాలి.

ఈ ఉద్దేశిత అమ్మకం ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్),2002 లోని రూల్ 8(6) విరుద్ధంగా జారీ చేయబడినది.

ఈ ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న హక్కులు మరియు నివారణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినది.

స్థిరాస్తి వివరములు:-

ప్రాపర్టీ హోల్డరు పేరు:- జి.చంద్రశేఖర్ యొక్క పత్రంనెం.2151/2023 : చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్ జిల్లా, పలమనేరు మండలం, పలమనేరు టౌన్ మరియు మున్సిపాలిటీ, పలమనేరు గ్రామలెక్కదాఖలా వార్డు నెం.7, వేణుగోపాల స్వామి వీధి, దక్షిణ వరుస, సర్వేనెం.308/2 లో 99.55చ.గ. స్థలం మరియు ఇందున నిర్మించిన డి.నెం. 7/103 అసెస్‌మెంట్ నెం.1117002596 గల ఆర్.సి.సి. బిల్డింగ్ హద్దులు: తూర్పు: సయ్యద్ మెయిద్దీన్ బాషా సాహెబ్ ఖాళీ స్థలం, పడమర:శ్రీ వేణుగోపాలస్వామి గుడి వీధి,ఉత్తరం: ఆరీఫున్నీసా ఇల్లు, దక్షిణం: మునిరత్నం ఇల్లు, ఈ హద్దుల మధ్య స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 64అ. లేదా 19.507మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 14అ. లేదా 4.268 మీ. వెరశి 99.55 చ.గ. స్థలం మరియు ఇందున నిర్మించిన ఆర్.సి.సి. బిల్డింగ్‌కు కొలతలు: తూర్పు నుండి పడమర:30అ., ఉత్తరం నుండి దక్షిణం: 14అ. వెరశి 420 చ.అ. మరియు షాపు రూము ఇందుకు అమర్చియుండు ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలంలోని దక్షిణంవైపు గోడలోని అర్ధ భాగం

ప్రదేశం: చిత్తూరు
తేది: 02.02.2026

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

బాధిత కుటుంబానికి రూ.3 లక్షల సాయం

ఆర్థిక సాయం చెక్కు అందజేస్తున్న నాయకులు

శాంతిపురం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 1న మండల పరిధి తుమ్మిశిలో పర్యటించిన సందర్భంగా.. ప్రకటించిన ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి మండల నాయకులు గురువారం అందజేశారు. తుమ్మిశికి చెందిన బాలకృష్ణ అనే వ్యక్తి ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని స్థానికులు సీఎం దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన ఆయన మృతుడి కుటుంబానికి రూ.3 లక్షలు అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆర్థిక సాయం చెక్కును మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ విశ్వనాథనాయుడు, క్లస్టర్ల ఇన్‌ఛార్జులు రాజేంద్ర, నాగరాజు, మండల సహకార బ్యాంకు అధ్యక్షుడు గోపాల్, ఏఎంసీ డైరెక్టర్ శ్యామల, మాజీ సర్పంచి నారాయణప్ప, శేఖర్, మధు, బీకే మంజు అందజేశారు.

ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయండి

పరిసరాలు పరిశీలిస్తున్న కడప జోనల్ ఈడీ రాఘవకుమార్, అధికారులు

చిత్తూరు (కొంగారెడ్డిపల్లి), న్యూస్‌టుడే: ప్రజల సౌకర్యార్థం మారుమూల ప్రాంతాలకు కూడా ఆర్టీసీ బస్సులను నడుపుతూ.. ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయండని కడప జోనల్ ఈడీ రాఘవకుమార్ తెలిపారు. జిల్లా పర్యటన నిమిత్తం చిత్తూరుకు వచ్చిన ఆయన ఆర్టీసీ రెండో డిపోను సందర్శించారు. అధికారులకు సూచనలు, సలహాలు అందించారు. డిపో గ్యారేజీని పరిశీలించారు. చక్కగా విధులు నిర్వహించిన ఉద్యోగులను అభినందించి, ధ్రువపత్రం అందించారు. డీపీటీవో రాము, డిప్యూటీ సీఎంఈ లక్ష్మీకాంత్, చిత్తూరు రెండో డిపో డీఎం రూపశ్రీ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అర్హులకు అవగాహన కల్పించాలని డీఆర్వో మోహన్‌కుమార్ ఆదేశించారు. అసంఘటిత కార్మికుల సాంఘిక భద్రత చట్టంపై గురువారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సహాయ కార్మిక కమిషనర్ సులోచన, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌సీడీ నియంత్రణలో ఆదర్శంగా నిలవాలి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వైద్యశాఖ అధికారులు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అసంక్రమిత వ్యాధుల(ఎన్‌సీడీ) నియంత్రణలో జిల్లా ఆదర్శంగా నిలవాలని డీఎంహెచ్‌వో సుధారాణి అన్నారు. ఐసీఎంఆర్ స్టార్ ఎన్‌సీడీ రీసెర్చ్ ప్రాజెక్టు కరపత్రాల్ని గురువారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ మధుమేహం, రక్తపోటు వంటి అసంక్రమిత వ్యాధులను ఎదుర్కొనేందుకు, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను పటిష్ఠం చేయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు మొదటి దశలో ఎస్ఆర్‌పురం, జీడీనెల్లూరు, ఐరాల, బంగారుపాళ్యం మండలాల్లో ప్రారంభమై జిల్లా మొత్తం విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. వ్యాధుల నియంత్రణలో సేవల కోసం వ్యవస్థలను బలోపేతం చేయడం, ఆరోగ్య సంరక్షణ నాణ్యతను మెరుగుపరచడం ప్రాజెక్టు ఉద్దేశమన్నారు. డీసీహెచ్ఎస్ పద్మాంజలిదేవి, ప్రాజెక్టు అధ్యక్షురాలు డోరోతీలాల్, శాస్త్రవేత్తలు లోకేష్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

మీటర్ రీడింగ్‌లో జాప్యం

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: గృహ విద్యుత్తు వినియోగదారుల మీటరు రీడింగ్‌లో జాప్యం నెలకొంది. బిల్లింగ్ మీటరు రీడర్లు ప్రతి నెలా మొదటి వారంలోపే వంద శాతం సర్వీసులకు బిల్లులు అందించేవారు. అయితే ఈ నెలలో ఇప్పటి వరకు 50 శాతం సర్వీసులకే మీటరు రీడింగ్ పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. మీటరు రీడింగ్‌లో ఆలస్యమైతే వినియోగదారులకు అదనపు భారం పడనుంది.

వినియోగదారులకు భారం

సకాలంలో ప్రతి నెలా మీటరు రీడింగ్ బిల్లులు జారీ చేస్తే హెచ్చుతగ్గులుండక నిర్దేశిత ప్రకారం బిల్లు ఉంటుంది. అయితే జాప్యం తలెత్తితే మీటరు రీడింగ్ పెరిగి.. తద్వారా విద్యుత్తు టారిఫ్ పెరుగుతుంది. దీంతో అధిక బిల్లు జారీతో అదనంగా ఆర్థిక భారం పడనుంది. మార్గదర్శకాల ప్రకారం బిల్లింగ్ మీటరు రీడింగ్ పూర్తి చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

రెండ్రోజుల్లో పూర్తిచేస్తాం



విద్యుత్తు మీటరు బిల్లింగ్ రీడింగ్ ఈ నెలలో కొంత ఆలస్యమైంది. రెండు రోజులుగా బిల్లింగ్ మీటరు రీడర్స్ సమ్మెలో ఉండగా.. గురువారం నుంచి విధులకు హాజరయ్యారు. వేగవంతం చేసి రెండు రోజుల్లో బిల్లుల జారీ పూర్తి చేస్తాం.

-ఇస్మాయిల్ అహ్మద్, ఎస్ఈ, జిల్లా విద్యుత్తు శాఖ

ఏజెన్సీ అలసత్వం..

జిల్లాలో 5.02 లక్షల గృహ సర్వీసు వినియోగదారులున్నారు. విద్యుత్తు సంస్థ గృహ సర్వీసుల మీటరు రీడింగ్ నిర్వహణ బాధ్యతను ఓ ఏజెన్సీకి అప్పగించింది. బిల్లింగ్ మీటరు రీడర్లు ప్రతి నెలా 7వ తేదీలోపు వంద శాతం సర్వీసులకు బిల్లులు జారీ చేయాల్సి ఉంది. బిల్లింగ్ మీటరు రీడర్లకు సంబంధిత ఏజెన్సీ రెండు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో మీటరు రీడర్లు రెండు రోజులుగా విధులకు హాజరుకాలేదు. తద్వారా ఏపీఎస్పీడీసీఎల్ డిస్కం పరిధిలో అన్ని జిల్లాల్లో మీటరు రీడింగ్‌లో తీవ్ర జాప్యం నెలకొంది. సత్వరమే ఉన్నతాధికారులు సంబంధిత ఏజెన్సీ నోటీసులు జారీతో పాటు శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించాల్సి ఉంది. ఆ దిశగా అధికారులు దృష్టి సారించక పోవడంతో వినియోగదారులకు అదనపు భారంతో పాటు. . ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశాలున్నాయని ఆ శాఖ అధికారులే పేర్కొంటున్నారు.

ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నియంత్రికలు అమర్చండి

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ విద్యుత్తు వినియోగదారులకు పీఎం సూర్యఘర్ పథకంలో ఉచితంగా సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, తద్వారా ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అదనపు నియంత్రికలు అమర్చడంతో పాటు సోలార్ మీటర్లను ఏర్పాటు చేయాలని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎస్ఈ కార్యాలయంలో కన్‌స్ట్రక్షన్, ఎంఆర్‌టీ విభాగాల అధికారులతో సమీక్షించారు.

డ్రైవర్లు, కండక్టర్లకు ఉద్యోగోన్నతులు

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: ఆర్టీసీ చిత్తూరు, తిరుపతి డివిజన్ పరిధిలోని 60 మంది డ్రైవర్లు, కండక్టర్లకు ఉద్యోగోన్నతులు లభించాయి. తిరుపతిలోని జిల్లా ప్రజా రవాణాధికారి కార్యాలయంలో గురువారం ఉమ్మడి చిత్తూరులో అర్హత కలిగిన డ్రైవర్లు కండక్టర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. చిత్తూరు డివిజన్‌లో 30, తిరుపతి డివిజన్‌లో 30 మందిని కంట్రోలర్లుగా పలు చోట్ల నియమించారు.

రసాయనాల పిచికారీతో పంటకు దెబ్బ

మల్బరీ పంటను పరిశీలిస్తున్న సీఐ ప్రసాద్

గంగవరం, న్యూస్‌టుడే: మామిడి తోటకు రసాయనిక మందులు పిచికారీ చేయడంతో ఆ పక్కనే ఉన్న మల్బరీ పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయిన ఘటన గంగవరంలో గురువారం చోటు చేసుకుంది. బాధిత రైతుల వివరాల మేరకు.. గంగవరానికి చెందిన పట్టు రైతులు వెంకటస్వామి, చిన్నబ్బ, మోహన్‌గౌడ్, చంద్ర, కిషోర్, చంద్రప్ప, ఈశ్వర్, నాగరాజు, బాబు, నందకుమార్ పట్టణ సమీపంలో మల్బరీ సాగు చేస్తున్నారు. వీరి పొలం పక్కనే పలమనేరుకు చెందిన సుధాకర్‌పిళ్లై మామిడి తోట ఉంది. ఈయన తోటను గంగవరం మండలం బండమీదజర్రావారిపల్లెకు చెందిన ఉదయ్ కౌలుకు తీసుకున్నారు. తోటకు రసాయనాలు వాడితే పక్కనే ఉన్న మల్బరీ పంట దెబ్బతింటుందని మాకే కౌలుకు ఇస్తే.. సేంద్రియ మందులు వాడతామన్నారు. యజమాని వారి మాటలు పట్టించుకోకుండా ఉదయ్‌కే కౌలుకు ఇచ్చారు. ఆయన రసాయనాలు పిచికారీ చేయడంతో మల్బరీ పంట, షెడ్డులో ఉన్న పట్టు పురుగులు చనిపోయాయి. ఘటనా స్థలాన్ని సీఐ ప్రసాద్ పరిశీలించి బాధిత రైతులకు తగిన న్యాయం చేస్తామన్నారు. రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రైతుకు రూ.2 లక్షల నష్టం

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధి ఎం.శాంతంపల్లెకు చెందిన పట్టు రైతు బాబునాయుడుకు చెందిన మల్బరీ తోటలపై విషపూరిత ద్రావణం ప్రభావం వల్ల రూ.2 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయారు. పట్టు సాగును నమ్ముకున్న బాబునాయుడు 150 గుడ్లతో పంటను సాగు చేశారు. పురుగులు గూళ్లు కట్టే దశకు చేరుకున్న నేపథ్యంలో.. బుధవారం సమీపంలోని మామిడి తోటలకు క్రిమిసంహారక మందు పిచికారీ చేశారు. ఆ రసాయనాలు మల్బరీ తోటపై పడ్డాయి. దీన్ని గుర్తించని రైతు ఆకును పురుగులకు మేతగా వేయడంతో పట్టు పరుగులు మృత్యువాత పడ్డాయని రైతు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు.

బెంగళూరులో ఉరేసుకుని జవాను ఆత్మహత్య

వానగుట్టపల్లెలో విషాదఛాయలు

తల్లిదండ్రులకు జాతీయ పతాకాన్ని అందిస్తున్న సైనికులు.. శివసుబ్రహ్మణ్యం(పాతచిత్రం)

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: శిక్షణ కేంద్రంలోని ఓ గదిలో ఆర్మీ జవాను ఉరేసుకుని మృతి చెందారు. వివరాల మేరకు... కుప్పం మండలం వానగుట్టపల్లెకు చెందిన కృష్ణప్ప కుమారుడు శివసుబ్రహ్మణ్యం(32) 14 ఏళ్లుగా సైన్యంలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో విధులు నిర్వర్తిస్తున్న అతను.. శిక్షణలో భాగంగా బెంగళూరులోని అల్సూరు సైనిక శిక్షణ కేంద్రానికి నెల కిందట వచ్చారు. ఏమైందో ఏమో సుబ్రహ్మణ్యం శిక్షణ కేంద్రంలోని ఓ గదిలో బుధవారం ఉరేసుకుని మృతి చెందారు. మృతదేహాన్ని బెంగళూరు నుంచి స్వగ్రామమైన వానగుట్టపల్లెకు గురువారం సాయంత్రం అధికారులు తీసుకొచ్చారు. సైనిక లాంఛనాలు మధ్య గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. శివసుబ్రహ్మణ్యం మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

సీఐల బదిలీ

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లాలో సీఐలను బదిలీ(అటాచ్‌మెంట్) చేస్తూ ఎస్పీ తుషార్‌డూడి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కె.రామచంద్రను చిత్తూరు వీఆర్ నుంచి చిత్తూరు తూర్పు విభాగానికి, జి.నిత్యబాబును చిత్తూరు తూర్పు విభాగం నుంచి చిత్తూరు ట్రాఫిక్‌కు, కె.లక్ష్మీనారాయణను చిత్తూరు ట్రాఫిక్ నుంచి చిత్తూరు సోషియల్ మీడియా సెల్‌కు, బి.ప్రసాద్‌ను గంగవరం నుంచి గంగాధరనెల్లూరుకు, ఎం.రామ్‌భూపాల్‌ను చిత్తూరు వీఆర్ నుంచి గంగవరానికి, ఇ.కృష్ణమోహన్‌ను చిత్తూరు వీఆర్ నుంచి చిత్తూరు పీజీఆర్ఎస్ సెల్‌కు బదిలీ చేశారు. వెంటనే వారి స్థానాల్లో రిపోర్టు చేసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.

నిందితులపై చట్టపరమైన చర్యలు: ఎమ్మెల్యే మురళీమోహన్

బంగారుపాళ్యం పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత



మనోజ్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్, పోలీసులు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని సదకుప్పంలో మనోజ్ మృతి ఘటనలోని నిందితులను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మురళీమోహన్, తెదేపా మండల అధ్యక్షుడు ధరణీ ప్రసాద్ నాయుడు మృతుని కుటుంబసభ్యులకు హామీ ఇచ్చారు. గురువారం రాత్రి మృతిని భార్య శ్రీతాగిని, తండ్రి సుబ్రహ్మణ్యం, బంధువులతో గురువారం రాత్రి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం తరపున రూ.3 లక్షల ఆర్థిక సాయం, రెండు ఎకరాల భూమి, మృతిని భార్యకు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతిగృహంలో ఉద్యోగం ఇప్పిస్తామని తెలిపారు. ఘటనను కలెక్టరు సుమిత్‌కుమార్ తెలిపామని వివరించారు. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశామని డీఎస్పీ ప్రభాకర్ తెలిపారు. అంతకుముందు మధ్యాహ్నం నిందితుడు సుమంత్‌రెడ్డిని అరెస్టు చేయాలని మృతుని కుటుంబసభ్యులు, బంధువులు పోలీస్‌స్టేషన్ వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. మృతుడి తండ్రి సుబ్రహ్మణ్యం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. సీఐ శ్రీనివాసులు మృతుని తండ్రిని ఓదార్చి పోలీస్ స్టేషన్‌లో కూర్చోబెట్టారు. పలమనేరు, గంగవరం, చిత్తూరు సీఐలు, ఎస్సైలు, ఎస్టీఎఫ్, పోలీసులు బలగాలు బంగారుపాళ్యం చేరుకున్నాయి. చిత్తూరు రెండో పట్టణ సీఐ నెట్టికంఠయ్య మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి ధర్నా విరమింపజేశారు.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతి IIT, IISERకేంద్ర ప్రభుత్వవిద్యాసంస్థల దగ్గరలో ఫైనల్‌అప్రూవ్డ్ గల ప్లాట్లు అతి తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్. 9966262221/9502774175.

JOBS

Wanted Female Hostel Incharges Qualification any Degree. Age Limit: 25 to 45 Years. Salary upto: 15,000/- working Location: Master Minds College, Tirupati. Contact: 89781 80843.

హోటల్ సునీల్‌కృష్ణ - తిరుపతి నందు పనిచేయుటకు అకౌంట్స్ మేనేజర్ (Tally), రూమ్‌బాయ్స్ కావలెను ✆ 8099980999, 8886602345.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులు పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ నర్సులు కావలెను. జీ.20k. ✆ 81216 31212, 89775 45749

బజాజ్ ఎలక్ట్రానిక్స్, TPTలో ప్యాకింగ్ హెల్పర్స్, వెయిట్ లిఫ్టింగ్, బాయ్స్. జీ 13K, హౌస్ కీ.(F)జీ. 9.5K, సె.గార్డ్స్ జీ. 12K. 9989139239, 8179196300.

తిరుపతిలో ఒక CBSE స్కూల్‌లో అర్హత కలిగిన ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, రిసెప్షనిస్ట్ & టెలికాలర్లు (స్త్రీ/ పు) కావలెను. ఏదైనా డిగ్రీ చదివిన మంచి కమ్యునికేషన్ నైపుణ్యాలు (తెలుగు, ఇంగ్లీష్, హిందీ, కన్నడ, తమిళ్) ఉన్నవారు అలానే గర్ల్స్ హాస్టల్ వార్డన్ కొరకు (లేడీస్) దరఖాస్తు చేసుకోవచ్చు. టైమింగ్స్: ఫుల్‌టైమ్. జీతం పని ఆధారంగా ఉంటుంది. సం: 63019 59921, 63019 59922. E-mail ID: hrvsstpt@gmail.com

కారు డ్రైవర్ తిరుపతిలో 3 స్టార్ హోటల్ కోసం పనిచేయుటకు కావలెను. Cont: 9000095333.

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ F/M కావలెను. ఇంటర్నేషనల్ మ్యాట్రిమోనియల్ కన్సల్టెన్సీ తిరుపతి బ్రాంచ్ కొరకు. 9866698833, 9885528453.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE WAY CLASSIFIEDS

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

గతపతి వ్రతం.. సకల పాపహరణం

కాణిపాకం, న్యూస్‌టుడే: సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో గురువారం ఉదయం, సాయంత్రం నిర్వహించిన మూడు విడతల సామూహిక సంకటహర గణపతి వ్రతంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. సిద్ధి బుద్ధి సమేతుడైన స్వామివారి ఉత్సవమూర్తులను పుష్పాలంకరణ గావించి వ్రతాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మురళీమోహన్, ఈవో పెంచల కిశోర్, అదనపు ఎస్పీ రాజశేఖర్‌రాజు, ఏఈవో రవీంద్రబాబు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రజాదర్బార్

తవణంపల్లె: స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎమ్మెల్యే మురళీమోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. అధికారులు హాజరుకావాలన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఎస్పీ తుషార్‌డూడి

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్పీ తుషార్‌డూడి ఆకాంక్షించారు. చిత్తూరు నగరంలోని పీసీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మత్తుపదార్థాల నివారణపై అవగాహన కార్యక్రమం జరిగింది. క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. శిక్షణ ఎస్పీ తరుణ్ పహ్వా, చిత్తూరు డీఎస్పీ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వడమాలపేట, న్యూస్‌టుడే: పాదిరేడు హైవేపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎద్దల గంగయ్య మృతి చెందాడు. గురువారం ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆయన మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నేడు ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

తవణంపల్లె, న్యూస్‌టుడే: అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నూతన ధర్మకర్తల మండలి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆలయ ఈవో మునిశేఖర్ తెలిపారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా పైమాఘం గ్రామానికి చెందిన ఎ.రఘుపతిని ఎన్నుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రమాణ స్వీకారానికి సంబంధించి వేదిక, భోజన వసతి ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి.

విలీన గ్రామాల్లో సాగు విస్తీర్ణం : 3,200 ఎకరాలు | రైతుల సంఖ్య : 6,500 | సాగయ్యే పంటలు : మామిడి, కూరగాయలు, వరి, వేరుసెనగ తదితర పంటలు

విలీనం.. పథకాలు దూరం

● అన్నదాతల లబోదిబో
● దయచూపని ప్రజాప్రతినిధులు, అధికారులు

గతంలో చిత్తూరు గ్రామీణ మండలంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: చిత్తూరు నగర పాలక సంస్థకు విలీనమైన గ్రామాల రైతులు దయనీయమైన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. సాగు విస్తరణ సేవలు, రాయితీ పథకాలు దరిచేరడం లేదు. ప్రధానంగా వీబీ జీ రామ్‌జీ(జాతీయ ఉపాధిహామీ) పథకం వర్తించకపోవడంతో వ్యవసాయ కూలీలు, రైతులు ఆర్థికంగా నష్టపోగా.. పాడి రైతులకు ఆర్థిక చేయూతనిచ్చే గోకులాలు, పశుగ్రాసం సాగు విస్తరణ పథకాలను పొందలేక నష్టపోతున్నామని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధిహామీ పథకాన్ని వర్తింపజేయాలని పదేళ్లుగా ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవిస్తున్నా కార్యరూపం దాల్చలేదని వాపోతున్నారు.

14 గ్రామ పంచాయతీలు విలీనం

చిత్తూరు పురపాలక సంస్థ 14 ఏళ్ల క్రితం నగర పాలక సంస్థగా అప్‌గ్రేడ్ అయ్యింది. చిత్తూరు గ్రామీణ మండల పరిధిలోని తొమ్మిది, పూతలపట్టు ఒకటి, యాదమరి రెండు, గుడిపాల మండలంలో రెండు గ్రామ పంచాయతీలు కలిపి 14 పంచాయతీలను విలీనం చేశారు. ఈ పంచాయతీల పరిధిలో సుమారు 60-65 గ్రామాలున్నాయి. జనాభాలో 80 శాతం మంది వ్యవసాయ కూలీలు, రైతులే. వ్యవసాయం, పాడి పరిశ్రమే జీవనం.

పశుగ్రాసం సాగు, గోకులాల షెడ్లు ఎక్కడ?

90 శాతం మంది రైతాంగానికి పశుపోషణే ప్రధాన జీవనాధారం. ఉపాధిహామీ పథకాన్ని విలీన గ్రామాల్లో అమలుకు నోచుకోకపోవడంతో ఉపాధి పనులు, ఇతర రోడ్ల అభివృద్ధి పనులు ఆగాయి. ఉపాధి నిధులతో నిర్మిస్తున్న గోకులం షెడ్లు, పశుగ్రాసం పెంపకానికి పట్టణ పరిధిలో నివాసం ఉన్నందున ఉపాధిహామీ పథకం వర్తించదని ఆ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. నగర పరిధిలోకి విలీనం కాకమునుపు ఉపాధి హామీ, ఇతర పథకాలతో ఆర్థిక లబ్ధి చేకూరేదని. విలీనం అయ్యాక పథకాలు ఆగిపోయి నష్టపోతున్నారు. కూటమి ప్రభుత్వం గోకులం షెడ్ల నిర్మాణాలను చేపడుతోందని.. ఈ పథకం అందక ఆర్థికంగా నష్టపోయామంటూ పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 80085 74568
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 80085 74601

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: సమస్య: దుర్గానగర్ కాలనీలోని ఖాళీ స్థలాల్లో మురుగు నిల్వ కారణంగా దోమలు, దుర్వాసన ఎక్కువగా ఉంది. దోమల నివారణకు చర్యలు చేపట్టాలి. -**స్థానికులు**

సమాధానం: దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. -**లోకేష్, నగరపాలక ఆరోగ్యాధికారి**

పాలసముద్రం, న్యూస్‌టుడే: సమస్య: బాలకృష్ణాపురం పంచాయతీ గ్రామంలో మురుగు కాలువ ఏర్పాటు చేయాలి. ఉన్న వీధుల్లో కాలువ లేకపోవడంతో మురుగు బయటకు వెళ్లేందుకు వీలులేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. -**మురుగయ్య, గ్రామస్థుడు**

సమాధానం: కాలువ నిర్మాణానికి ఇప్పటికే ప్రణాళిక ఉన్నతాధికారులకు నివేదించాం.

-**సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో**

పుత్తూరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని చీర్ల రామయ్య కాలనీలో కాలువలు శుభ్రం చేయడం లేదు. దీంతో ఇబ్బందిగా ఉంది. - **ఆనంద్, పుత్తూరు**

సమాధానం: మురుగునీటి కాలువలు తరచూ శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకుంటాం

- **మోహన్‌కృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

వారపుసంతలో వీధి దీపాల ఏర్పాటు

స్పందనకు వందనం

గంగాధరనెల్లూరు : జీడీనెల్లూరు వారపు సంతలో విద్యుత్తు స్తంభాలకు వీధి దీపాలు అమర్చారు. ఇటీవల 'ఈనాడు'లో వచ్చిన వార్తకు ఎంపీడీవో మనోహర్‌గౌడ్ స్పందించారు.



బండరాయి.. ప్రమాదమేనోయి

చిత్తూరు నగర శివారులోని అగ్రహారం నుంచి పూనేపల్లి వెళ్లే మార్గంలో ఓ పెద్ద రాయి ప్రమాదకరంగా ఉంది. రాయి పైభాగంలో నెర్రెలు చీలి కొంత భాగం వేరుగా ఉంది. ఇది ఎప్పుడు ఎవరిపై పడుతుందోనని అటుగా వెళ్లేవారు అక్కడికి వెళ్లగానే వేగంగా ముందుకు సాగుతున్నారు. ప్రమాదం పొంచి ఉంది.

- **ఈనాడు, చిత్తూరు**

అంతరిక్ష పరిశోధనలపై అవగాహన అవసరం

పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలపై అవగాహన అవసరమని స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి పేర్కొన్నారు. గురువారం పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయురాళ్లు విజ్ఞాన యాత్ర కోసం శ్రీహరికోట షార్ సందర్శనకు తీసుకెళ్లారు. షార్‌లో విద్యార్థినులకు మిషన్ కంట్రోల్ కేంద్రం, సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్, రాకెట్ లాంచింగ్ ప్యాడ్స్ 1, 2లను ఇస్రో సిబ్బంది వినోద్ దృశ్యాల సహాయంతో చక్కగా వివరించారు. ఈ పర్యటనకు సహకారం అందించిన డీవైఈవో మహేశ్వరరావు, ఆజాదీ శాట్ సీఈవో కేసన్, ఇస్రో సిబ్బంది అనిల్, కుమార్, సతీష్‌కు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

దాతల సహకారంతో అభివృద్ధి సాధ్యం

పలమనేరు, న్యూస్‌టుడే: పాఠశాలల అభివృద్ధికి విద్యాంజలి కార్యక్రమం ద్వారా దాతల సహకారం తీసుకోవాలని పలమనేరు ఎంఈవో లీలారాణి తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాంజలి కార్యక్రమంపై ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు.

మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ

పెనుమూరు : పంచాయతీల్లో పారిశుద్ధ్య పనుల నిమిత్తం సిబ్బందికి మూడు చక్రాల సైకిళ్లు అందించినట్లు ఎంపీడీవో నీలకంఠేశ్వర్‌రెడ్డి తెలిపారు. మొత్తం 25 సైకిళ్లు మంజూరు కాగా మొదటి విడతగా 18 వచ్చాయన్నారు. వాటిని గురువారం ఆయా పంచాయతీల సిబ్బందికి పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో మిగిలిన సైకిళ్లు రానున్నాయని వివరించారు.

సంతలో నాయకులు, ప్రజలు

వారపు సంతలో పెరిగిన రద్దీ

పూతలపట్టు: పి.కొత్తకోటలో ఏర్పాటు చేసిన వారపు సంత వారం వారం రద్దీ పెరుగుతోంది. సంత ఏర్పాటు చేయడంతో తాజా కూరగాయలు, ఆకుకూరలు తక్కువ ధరలకే లభ్యమవుతున్నాయి. ఎండ ఎక్కువగా ఉండడంతో సంతలో క్రయవిక్రయాలు సాఫీగా సాగేందుకు తెదేపా నాయకుడు బాబురావు సొంత నగదుతో విశాలంగా ఇనుప పైపులు అమర్చి పందిరి ఏర్పాటు చేశారు. ప్రతి వారం దాతలు భోజనం ఉచితంగా అందిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి.. ఐరాల: బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేసి.. పాఠశాలలను కాపాడుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమశేఖర్‌నాయుడు, కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గోపినాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. యూటీఎఫ్ ముద్రించిన గోడపత్రికలు, కరపత్రాలను పాఠశాల ఆవరణలో గురువారం ఆవిష్కరించి మాట్లాడారు.

గంజాయి వినియోగాన్ని అరికడదాం.. కార్వేటినగరం : గంజాయి వినియోగాన్ని అరికట్టడానికి అందరూ సహకరించాలని ఎంఈవోలు విజయ్‌కుమార్, మనోజ్‌కుమార్ అన్నారు. కార్వేటినగరంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో గంజాయి వ్యతిరేక కరపత్రాల్ని గురువారం ఆవిష్కరించారు. యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వెంకటేశులు, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్, భీమారావు పాల్గొన్నారు.

ప్రతిభ చాటి.. ప్రశంసలు పొంది

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు బొమ్మసముద్రం విద్యార్థుల ఎంపిక

గుడిపాల, న్యూస్‌టుడే: గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారు. కూలీ, వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన బొమ్మసముద్రం పాఠశాలకు చెందిన విద్యార్థులు పలువురు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు సారథ్యంలో వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్నారు.

పరుగుపందెంలో పూజ

తిమ్మయ్యపల్లెకు చెందిన వై.పూజ 8వ తరగతి చదువుతోంది. వ్యవసాయ కూలీలైన యోహాన్, తేన్మయి తల్లిదండ్రులు. చదువులో చక్కని ప్రతిభను కనబరుస్తూ ఖోఖో, పరుగుపందెంలో రాణిస్తోంది. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన పరుగుపందెంలో జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రశంసాపత్రం అందుకుంది.

ఆయుష్.. వాలీబాల్‌లో భేష్

మిట్టిండ్ల గ్రామానికి చెందిన ఆయుష్ 7వ తరగతి చదువుతున్నాడు. విద్యార్థి తండ్రి శివ టైల్స్ కూర్పులో రోజు వారి కూలీగా పని చేస్తుండగా, తల్లి శశి వ్యవసాయ కూలీ. వాలీబాల్, క్రికెట్, కబడ్డీలో రాణిస్తున్నాడు. ఇతని ఆసక్తిని గుర్తించిన వ్యాయామ ఉపాధ్యాయుడు వాలీబాల్ పోటీల్లో తర్ఫీదు ఇస్తున్నారు. మండల స్థాయి పోటీల్లో విజేతగా నిలిచి.. జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. పతకాన్ని సొంతం చేసుకున్నాడు.

ఖోఖో, త్రోబాల్‌లో దివ్య

కొటూరు గ్రామానికి చెందిన దివ్య పదో తరగతి చదువుతోంది. తల్లి అనిత గృహిణి కాగా, తండ్రి ఆనంద్ రోజువారి వాహన చోదకుడు. ఆయన పనికి వెళ్తేనే కుటుంబం గడిచేది. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పరుగు పందెం పోటీల్లో విజేతగా నిలిచింది. ఖోఖో, త్రోబాల్ పోటీల్లోనూ ప్రతిభను చూపుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు శిక్షణ పొందుతోంది.

కబడ్డీలో అజయ్ సత్తా

నంగమంగలం గ్రామానికి చెందిన అజయ్ 9వ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు నందిని, జయకుమార్‌లు వ్యవసాయ కూలీలు. రెక్కాడితేగానీ డొక్కాడని కుటుంబం వీరిది. విద్యార్థి చదువులో ప్రతిభ చూపుతూ వాలీబాల్, కబడ్డీలో రాణిస్తుండటంతో అతని ఆసక్తిని గమనించిన వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.

విద్యార్థులకు రైజింగ్ స్టార్ అవార్డులు

నగరి, న్యూస్‌టుడే: తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో జరిగిన రైజింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అవార్డులు అందుకున్నట్లు ప్రిన్సిపల్ డా.వేణుగోపాల్ తెలిపారు. కళాశాలకు చెందిన కె.వి.హంసప్రియ, జి.రిషిత, ఎస్.జనీఫ్ అన్ని విభాగాల్లో ప్రతిభ చాటి అవార్డులు సాధించినట్లు వివరించారు. విజేతలను గురువారం కళాశాలలో ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డా.బాస్కరరాజు, ఎన్సీసీ కెప్టెన్ డా.భాస్కర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.గోపి, అకడమిక్ కోఆర్డినేటర్ డా.స్వాతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

'స్త్రీశక్తి' రద్దీకి అనుగుణంగా ఈ-బస్సులు

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: స్త్రీ శక్తి ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుగుణంగా ఈ-బస్సులను జూన్, జులై నెలలో రాబోతున్నాయని ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూలనాగరాజు పేర్కొన్నారు. గురువారం అనంతపురంలో 30 ఏళ్ల తర్వాత జిల్లా ప్రజావాణా అధికారి కార్యాలయం నూతన భవన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో 750 కొత్త బస్సులు వస్తున్నాయని కడప జోన్ పరిధి అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాల్లో 250 బస్సులు కొత్తవి వస్తున్నాయన్నారు. ఇందులో ఎక్కువగా తిరుపతికి కేటాయిస్తారన్నారు. ప్రయాణ ప్రాంగణాల్లో సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో జోన్ పరిధిలో రూ.20 కోట్ల నిధులతో పలు నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు చేపట్టనున్నామన్నారు. వైకాపా ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.

తాగునీటి సమస్య తలెత్తకూడదు

మాట్లాడుతున్న ఎంపీడీవో రాజేంద్ర, చిత్రంలో ఎంపీపీ లక్ష్మీపతిరాజు, ప్రజాప్రతినిధులు

విజయపురం, న్యూస్‌టుడే: వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ లక్ష్మీపతిరాజు ప్రజాప్రతినిధులను కోరారు. గురువారం మండల పరిషత్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రజాప్రతినిధులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. మహారాజపురంలో తాగునీటి మోటారును కొందరు కావాలనే నెలలో రెండుమూడు సార్లు పాడు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని సింగిల్‌విండో అధ్యక్షుడు బాబుయాదవ్ అన్నారు. జంబాడ బస్సును పాతార్కాడు వరకు పొడిగించాలని సర్పంచి బొబ్బిలి అన్నారు. సరిహద్దు గ్రామాల నుంచి జిల్లా కేంద్రానికి అవసరమైన మేరకు ఆర్టీసీ బస్సులు నడపాలని ప్రజాప్రతినిధులు కోరారు. కేవీ శ్రీరామపురం కుశస్థలి నది నుంచి ఇసుకను తమిళనాడు తరలిస్తున్నారని దీనిపై అధికారులు దృష్టి సారించాలని ఎం.అగరం సింగిల్‌విండో అధ్యక్షుడు బాబునాయుడు కోరారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

డ్రంకన్ డ్రైవ్ కేసులో 14 మందికి జరిమానా

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన 14 మందికి న్యాయస్థానం రూ.1.40 లక్షలు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ లక్ష్మీనారాయణ నగరంలో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. పట్టుబడిన వారిని న్యాయస్థానంలో హాజరు పరచగా రూ.10 వేలు చొప్పున 14 మందికి న్యాయమూర్తి జరిమానా విధించారు.

బాలుడి అదృశ్యంపై కేసు

చిత్తూరు నగరానికి చెందిన బాలుడు(16) అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు చిత్తూరు రెండో పట్టణ ఎస్సై రమేష్ తెలిపారు. ట్యూషన్‌కు వెళ్తున్నానని ఇంటి నుంచి వెళ్లిన బాలుడు సాయంత్రమైనా తిరిగి ఇంటికి రాకపోవడంతో బాలుడి తండ్రి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

కుమార్తె ప్రేమ వివాహం: నివాళి అర్పించిన తండ్రి

శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన కుమార్తె ప్రేమ వివాహాన్ని జీర్ణించుకోలేకపోయాడు. అదే గ్రామానికి చెందిన ఓ యువకుడిని అతని కుమార్తె ప్రేమించింది. పెళ్లి చేయాలని తల్లిదండ్రులను కోరింది. వారు అంగీకరించకపోవడంతో బుధవారం ప్రేమించిన వ్యక్తిని వివాహం చేసుకుంది. దీంతో తల్లిదండ్రులు కుమార్తె ఫొటోకి దండేసి నివాళి అర్పించారు. 'నా కుమార్తె చనిపోయింది. నేను కర్మ తీర్చుకుంటున్నాన'ని తండ్రి ప్రకటించాడు. గ్రామంలో భోజనాలు కూడా పెట్టారు.

వెండి వస్తువుల కొనుగోలుపై తగ్గింపు

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: ఫిబ్రవరి 15వ తేదీ వరకు జీఆర్‌టీ జ్యువెలర్స్ సిల్వర్ కలెక్షన్ ఎగ్జిబిషన్ అండ్ సేల్, స్టైలిష్ సిల్వర్ ఆభరణాలు, సొగసైన డిన్నర్ సెట్లు, ఇతర విస్తృత శ్రేణి వెండి వస్తువులను అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో తమ కంపెనీల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వస్తువుల కొనుగోలుపై తగ్గింపు ఉందని పేర్కొన్నారు.

ఐరాల: మాట్లాడుతున్న ఎస్సై జయశ్రీ. చిత్రంలో ఉపాధ్యాయులు

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఐరాల, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఐరాల ఎస్సై జయశ్రీ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలపై విద్యార్థులకు గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వాసుదేవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ✦ **యాదమరి, న్యూస్‌టుడే:** మాదకద్రవ్యాలను నిర్మూలిద్దామని ఎస్సై ఈశ్వర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగంతో జరుగుతున్న నేరాలు, సామాజిక మాధ్యమాల ప్రభావాన్ని విద్యార్థులకు వివరించారు.

బలిజల ఐక్యతా సమావేశం

నిండ్ర, న్యూస్‌టుడే: మండలంలోని పలు పంచాయతీలకు చెందిన బలిజ కులస్థులు మండల కేంద్రంలో గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తాము ఐక్యమత్యంగా ఉండటంతో పాటు రాజకీయంగా బలపడే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు. సమావేశానికి నగరి, సత్యవేడు, తిరుపతి ప్రాంతాలకు చెందిన బలిజ కులస్థుల నాయకులు పాల్గొన్నారు. నిండ్ర మండలంలో బలిజలను ఏకం చేయడంలో కీలక పాత్ర పోషించిన త్యాగరాజురాయల్, కన్నివేలురాయల్, బాలాజీరాయల్, ఆర్పీఎఫ్ అధ్యక్షుడు రెడ్డిశేకర్‌రాయల్‌లను సత్కరించి అభినందించారు. నిండ్రకు చెందిన రవిరాయల్, కేశవులురాయల్, పరందామరాజయల్, కుల పెద్దలు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న బలిజ కులస్థులు

పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు

దిల్లీ ధర్నాలో జిల్లా టీచర్లు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: టెట్ రాయాలని ప్రభుత్వాలు నిబంధనలు తీసుకురావడానికి వ్యతిరేకంగా దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దేశంలోని ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఏఐఎస్‌టీఎఫ్, ఏఐ జాక్టో ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేపట్టారు. జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు ఆందోళనలో పాల్గొన్నారు.

శిరస్త్రాణం ధరించి ప్రాణాలు నిలుపుకోండి

నగరి, న్యూస్‌టుడే: ఎస్పీ ఆదేశాలతో ధైర్య స్పర్శ పథకం ద్వారా శిరస్త్రాణం ధరించి ప్రాణాలను పరిరక్షించుకోవాలనే అవగాహన బ్యానర్లను నగరిలో గురువారం ఏర్పాటు చేసినట్లు సీఐ మల్లికార్జునరావు తెలిపారు. తిరుపతి-చెన్నై జాతీయ రహదారిలో హెల్మెట్‌పై ప్రచార బ్యానర్లు ఏర్పాటు చేసి, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఐ విజయ్‌నాయక్, పోలీసులు పాల్గొన్నారు.

ఈ వృథా.. రోజుల తరబడి

నగరంలోని ఏదో ఒక ప్రాంతంలో పైప్‌లైన్ల ద్వారా నీటి వృథా సాధారణమైంది. వీధుల్లో ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన నీటి పైప్‌లైన్లు తుప్పు పట్టి లీకేజీలు తప్పడం లేదు. రోజుల తరబడి వృథా కారణంగా కొన్ని వేల లీటర్లు నేల పాలవుతున్నాయి. స్థానిక వినాయకపురంలోని పలు వీధుల్లో పైప్‌లైన్ల లీకేజీ ఎక్కువగా ఉంటోంది.

-**న్యూస్‌టుడే, చిత్తూరు నగరం**

పగలూ వెలుగుతున్న దీపం

కట్టమంచి చెరువు సమీపంలో తిరుపతి రోడ్డు నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలోని హైమాస్ట్ దీపం ఇది. పగటి పూటా వెలుగుతోంది. రాత్రి వేళ వెలగడం లేదు. దీంతో విద్యుత్తు బిల్లుల వృథా కారణంగా.. దీపం ఏర్పాటు చేసిన లక్ష్యం దెబ్బతింటోంది. సంబంధిత అధికారులు స్పందించి హైమాస్ట్ దీపం సరైన వేళల్లో వెలిగేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

- **న్యూస్‌టుడే, చిత్తూరు నగరం**

అసంపూర్తిగా గదుల నిర్మాణం

వెంగళరాజకుప్పం పంచాయతీ జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ పనులు అసంపూర్తిగా ఆగాయి. ఏళ్లుగా నిర్మాణానికి ఎదురుచూస్తోంది. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో ఇదే పరిస్థితి నెలకొంది. పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. -**న్యూస్‌టుడే, పాలసముద్రం**

ఐదేళ్లు చాల్లేదు.. భవనం పూర్తికాలేదు

వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన మరకాలకుప్పం గ్రామ సచివాలయ భవనం నేటికీ పూర్తికాలేదు. బెంగళూరు-చెన్నై జాతీయ రహదారిలో గట్రాళ్లమిట్ట వద్ద మరకాలకుప్పం పంచాయతీ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఐదేళ్ల క్రితం నిర్మాణం చేపట్టారు. గుత్తేదారుడు ప్రారంభంలో పనులను చురుగ్గా కొనసాగించి ఆపై వదిలేశాడు. దీంతో భవన వసతి లేక గ్రామసచివాలయ సిబ్బంది ఇరుకైన పంచాయతీ భవనంలో విధులు నిర్వర్తిస్తున్నారు.

- **న్యూస్‌టుడే, గుడిపాల**



ఇది వీధే.. నమ్మాలి మరి

నల్లరాళ్లపల్లె ప్రభుత్వ పక్కాఇళ్ల కాలనీలో వీధులన్నీ అధ్వానంగా ఉన్నాయి. వైకాపా పాలనలో కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయకనే ఇళ్ల నిర్మాణాన్ని ప్రజలతో చేయించారు. ఆపై మురుగు కాలువలు, వీధుల చదును వంటివి చేపట్టకపోవడంతో ఎగుడుదిగుడుగా ఉండి.. కొద్దిపాటి వర్షం వచ్చినా వీధుల్లోనే నీరు నిల్వ ఉంటోంది. ప్రజలే సొంత నగదుతో వీధుల్లో మట్టి తోలుకుంటూ చదును చేసుకుంటున్నారు. -**న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు**

(c) eenadu

వేగ నియంత్రికల వద్దే ప్రమాదాలు

పలమనేరు: ప్రమాదాల నివారణ కోసం అధికారులు ఏర్పాటు చేసిన వేగ నియంత్రికల (స్పీడు బ్రేకర్లు) వద్దే ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలను నివారించాల్సిన ప్రదేశమే మరిన్ని ప్రమాదాలకు కారణమవుతోంది. మొగిలిఘాట్‌లో గురువారం ఉదయం టమాటా తరలిస్తున్న లగేజీ ఆటోను చోదకుడు స్పీడు బ్రేకర్ల వద్ద బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న కంటైనర్ ఢీకొంది.

పలమనేరు

•పలమనేరు • కుప్పం

లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన బైరెడ్డిపల్లెలో నాలుగురోడ్ల కూడలి, కదపనత్తం రహదారి ప్రాంతంలో లోవోల్టేజీ సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి చొరవతో తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడ ఆధ్వర్యంలో గురువారం 100 కేవీ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. నూతనంగా అమర్చిన నియంత్రికకు పూజలు చేసి ప్రారంభించారు. లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న నేతలకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం, భువనచంద్ర గౌడ, అరుణ్, ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

ముగియనున్న పురపాలిక కార్యవర్గ పదవీ కాలం

ముందే మూతపడ్డ హాలు

పలమనేరు, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్యవర్గ పదవీ కాలం మరో నెల రోజుల్లో ముగియనుంది. సభ్యులు చివరి సమావేశం పెట్టుకోవాలని ఎదురు చూస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో అధికారులు సమావేశపు హాలుకు తాళాలు వేశారు. ఇక చివరి సమావేశం కూడా నిర్వహించుకోవడం సందేహమే. వైకాపా ప్రభుత్వం ఇద్దరు నాయకులకు వంతులవారీగా ఛైర్‌పర్సన్ పదవిని అప్పచెప్పింది. మొదటి రెండున్నరేళ్లు ఒకరు చివరి రెండున్నరేళ్లు మరొకరు అన్నట్లు పదవిని ఇచ్చారు. దీంతో మున్సిపల్ అభివృద్ధి పడకేసింది.

వార్డులు: 26

జనాభా: 50 వేలు

మున్సిపల్ కార్యాలయం

అంతా మహిళలే

మహిళలకు రిజర్వు చేసిన ఈ స్థానంలో ఇప్పటి వరకు కాంగ్రెస్‌కు చెందిన నాగమణి కపర్ధి.. వైకాపాకు చెందిన శారద, పవిత్ర, చాముండేశ్వరి ఛైర్‌పర్సన్లుగా పదవిలో ఉన్నారు.

రానున్న ప్రత్యేక అధికారి

మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారిని నియమించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియ ఇప్పటికే అధికారులు మొదలుపెట్టారు.

ఒప్పందంలో భాగంగా

మున్సిపల్ ఛైర్‌పర్సన్ సీటు కోసం ఇద్దరు నాయకులు ప్రయత్నించారు. అప్పట్లో వారిద్దరిని ఒప్పించి చెరి రెండున్నరేళ్లు పదవిలో కొనసాగేలా పంచాయతీ చేశారు. ఆ ప్రకారం 16వ వార్డుకు పోటీ చేసి గెలుపొందిన పవిత్రను మొదటి సగం పీరియడ్ ఛైర్‌పర్సన్‌గా... 12వ వార్డు వైకాపా అభ్యర్థి చాముండేశ్వరి మరో రెండున్నరేళ్లు పదవిలో ఉండేలా నిర్ణయించారు. ఆ మేరకు 2021 మార్చి 21న పవిత్ర పదవిలోకి రాగా.. ఇక 2023 అక్టోబరు చాముండేశ్వరి పదవిని అలంకరించారు. రాబోయే మార్చి 18 నాటికి ఆమె పదవీ కాలం ముగియనుంది.

అమ్మా.. ఇక్కడికి ఎందుకు రావమ్మా?

పలమనేరు, న్యూస్‌టుడే: నవమాసాలు మోసి పండంటి పసిబిడ్డను ప్రసవించడం ప్రతి మహిళకు మరో జన్మ ఎత్తినంత కష్టమైంది. ప్రస్తుత ప్రసవాలు వ్యయప్రయాసలతో కూడుకున్న వ్యవహారంగా మారింది. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఒక్కో డెలివరీకి సిజేరియన్ పేరిట రూ.40 వేల నుంచి రూ.50 వేలు.. ఒక్కోసారి రూ.లక్ష వరకూ వసూలు చేస్తున్నారు.

• ప్రైవేటులో ఇష్టారాజ్యంగా సిజేరియన్లు

పలమనేరు ప్రాంతీయ ఆసుపత్రి

ఇక్కడే అసలు సమస్య..

పలమనేరు నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రైవేటు ఆస్పత్రుల్లో అంత మొత్తం చెల్లించే స్థితిలో లేరు. వీరంతా కూడా ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిందే. ప్రస్తుతం ఏరియా ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వసతులు ఉన్నా... ఇక్కడే అసలు సమస్య ఎదురవుతోంది. చికిత్స ఇవ్వడంలో తాత్సారం, సరైన పలకరింపు, ధైర్యం ఇవ్వడం లేదనే ఆరోపణలున్నాయి. దీంతో చాలా మంది గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లడం లేదు.

5 సంవత్సరాలుగా జీరో..

నియోజకవర్గ పరిధిలోని కొలమాసనపల్లె, పత్తికొండ, గంగవరం పీహెచ్‌సీల్లో ఒక్క డెలివరీ కూడా చేయలేదంటే ఆశ్చర్యమేస్తుంది. 5 సంవత్సరాల నుంచి ఇక్కడ జీరో నంబరు చూపిస్తున్నారు. ఇక బైరెడ్డిపల్లె మండలంలోని తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా ఇదే పరిస్థితి.

ప్రభుత్వ నిబంధనలు..

ప్రతి పీహెచ్‌సీలో నెలకు: 10 డెలివరీలు తప్పకుండా చేయాలి.

ఏరియా ఆసుపత్రిలో నెలకు: 150

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం: 100

2025 సంవత్సరంలో

	సాధారణ	శస్త్రచికిత్సలు
ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి	729	449

అన్ని వసతులు

స్థానిక ఏరియా ఆస్పత్రిలో అన్ని వసతులు ఉన్నాయి. ఇక్కడ సాధారణ ప్రసవానికే ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేలా ప్రజల్లో కూడా అవగాహన కల్పిస్తున్నాం.
- డాక్టర్ మమతారాణి, వైద్యాధికారి, ఏరియా ఆసుపత్రి, పలమనేరు

విద్యుత్తు సమస్యలకు సత్వర పరిష్కారం

విద్యుత్తు అదాలత్‌లో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న శ్రీనివాస ఆంజనేయమూర్తి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యల సత్వర పరిష్కారానికి విద్యుత్తు అదాలత్ నిర్వహించినట్లు సీజీఆర్‌ఎఫ్ ఛైర్మన్, విశ్రాంత జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి పేర్కొన్నారు. స్థానిక రెస్కో కార్యాలయంలో గురువారం విద్యుత్తు అదాలత్‌ను నిర్వహించారు. ప్రజల నుంచి 18 వినతులు వచ్చాయి. వాటిని వెంటనే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్థిక సభ్యులు మధు కుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాసులు, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్, ఎండీ సోమశేఖర్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బడ్జెట్‌పై చైతన్యం కల్పించడమే ధ్యేయం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు కేంద్ర బడ్జెట్‌పై అవగాహన కల్పించేందుకు ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త జయలలిత ఆధ్వర్యంలో ముద్రించిన భారత్ బడ్జెట్ క్వెస్ట్-2026 పుస్తకాన్ని వీసీ ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్ గురువారం ఆవిష్కరించారు.

కేంద్ర బడ్జెట్‌ను వివరిస్తూ ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్

ఉద్యోగుల బకాయిలపై పరిష్కారం చూపాలి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనాలు సుమారు రూ.35 వేల కోట్లకు చేరుకున్న నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్‌లో నిర్దిష్టమైన కేటాయింపులు చేపట్టాలని, లేని పక్షంలో పరిష్కారానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివయ్య డిమాండ్ చేశారు. స్థానిక తెదేపా కార్యాలయంలో జన నాయకుడు కార్యక్రమంలో గురువారం వినతిని అందించారు.

జన నాయకుడులో వినతి అందిస్తున్న ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివయ్య

పందిరికి నిప్పు పెట్టిన దుండగులు

కుప్పం పట్టణం (గుడుపల్లె), న్యూస్‌టుడే: గుడుపల్లె మండల పరిధిలోని అలుగుమానుపల్లెలో ఇంటిముందు వేసిన పందిరిని గుర్తుతెలియని దుండగులు నిప్పుపెట్టారు. దీనిని బాధితులు గ్రామస్థుల సాయంతో ఆర్పివేశారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ సర్కిల్ సీఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. ఐదు మంది అనుమానితులపై బాధితురాలు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

దాతల సహకారంతో అభివృద్ధి సాధ్యం

సమావేశంలో మాట్లాడుతున్న లీలారాణి

పలమనేరు, న్యూస్‌టుడే: పాఠశాలల అభివృద్ధికి విద్యాంజలి కార్యక్రమం ద్వారా దాతల సహకారం తీసుకోవాలని ఎంఈవో లీలారాణి తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాంజలి కార్యక్రమంపై ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు, దాతల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం ప్రయత్నించాలన్నారు. తరగతి గదుల మరమ్మతులు, తాగునీటి వసతి కల్పించాలని సూచించారు.

ప్రయోగాత్మకంగా యాపిల్ సాగు

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మండలంలోని రాజుపల్లె పంచాయతీ కమ్మనాయనపల్లెకు చెందిన విశ్రాంత వైద్యాధికారి రమణారెడ్డి తన వ్యవసాయ పొలంలో ప్రయోగాత్మకంగా యాపిల్ సాగుకు శ్రీకారం చుట్టారు. రెండేళ్ల కిందట కశ్మీర్ నుంచి ఆరు యాపిల్ మొక్కలు తెప్పించుకుని పొలంలో నాటారు. ఈ ఏడాది అన్ని చెట్లలో కాయలు కాశాయి. ఇక్కడి వాతావరణం అనుకూలిస్తే సాగుపై దృష్టి సారించి భవిష్యత్తులో సాగు విస్తరణ చేపడతామని విశ్రాంత వైద్యాధికారి రమణారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న సైకాలజిస్టు తానియాదేవ్

సురక్షిత వాతావరణంలో పిల్లల పెంపకం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: సమాజంలో చిన్నారులు లైంగిక దాడులు, వేధింపులకు గురికాకుండా సురక్షిత వాతావరణంలో పెంపకం చేపట్టే బాధ్యత అందరిపై ఉందని సైకాలజిస్ట్ తానియాదేవ్ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం లైంగిక దాడుల నివారణకు సమగ్ర అవగాహనపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోక్సో చట్టం, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చందనప్రియ పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు మాధవి, విజయ్‌చందర్, అరుణ్‌కుమార్, ఎంఈవో సుబ్రహ్మణ్యం, మానసిక సామాజిక కార్యకర్త శిల్ప, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని దొరణాలపెంట్ల వీధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. వీధిలోని కాలువలు మురుగుతో నిండుకుని దుర్వాసన వస్తోంది. కాలువలు శుభ్రం చేసి దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి. - స్థానికులు

సమాధానం: సిబ్బందిని పంపి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని కసాయిఅంగడి వీధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. కాలువల్లో చెత్త పేరుకుపోయింది. - ఖాదర్

సమాధానం: సిబ్బందిని పంపి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

కాలువలు శుభ్రం

స్పందనకు వందనం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రంగాపురం వీధిలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వీధిలో కాలువలను శుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. మురుగు కారణంగా వీధిలో దుర్వాసన వస్తోందని 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో ప్రచురించిన సమస్యకు అధికారులు స్పందించారు.

మొక్కలు ఏమయ్యాయి..?

కుప్పంలో సుందరీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో పురపాలిక అధికారులు మొక్కలు నాటించారు. కుప్పం చెరువు కట్ట నుంచి బైపాస్ మార్గంలోని విజిలాపురం కూడలి వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. అయితే వాటికి రక్షణ ఏర్పాటు చేయకపోవడంతో పలు చెట్లను మూగజీవాలు తినేశాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రూ.లక్షల నిధులు వృథాగా మారాయని ప్రజలు విమర్శిస్తున్నారు. - న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

అసంపూర్తి నిర్మాణం.. తప్పని అవస్థలు

కుప్పం పట్టణం పాతపేట సోమేశ్వరస్వామి ఆలయ సమీపం నుంచి పైబాట వరకు నూతనంగా సిమెంటు రోడ్డు నిర్మించారు. పైబాటకు అటు వైపు సోమేశ్వరస్వామి ఆలయ సమీపంలోని వంతెన నుంచి రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. దీంతో కొత్త రోడ్డు ఎత్తుగా ఉండటంతో స్థానికులు మట్టిని తోలి రాకపోకలు సాగిస్తున్నారు. పలు సందర్భాల్లో అదుపుతప్పి వాహనచోదకులు ప్రమాదాలకు గురైన ఘటనలున్నాయి. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా... రోడ్డును బాగు చేసేందుకు చొరవ తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

రోగాలు వచ్చే వరకూ పట్టించుకోరా..?

మండల కేంద్రంలోని ద్వారకామాయి వీధిలో అండర్ గ్రౌండ్ మురుగునీటి పైపులు మరమ్మతులకు గురి కావడంతో మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తోంది. పైపులు పగిలిపోవడంతో మురుగునీరు ఇళ్లమధ్యలో నిలవడంతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. దోమలు కూడా స్వైరవిహారం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయితీ అధికారులు స్పందించి పైపులు మార్చాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గంగవరం

గుంత తీశారు.. దీపం మరిచారు

కుప్పం ప్యాలెస్ రోడ్డు కూడలి వద్ద వీధిదీపం ఏర్పాటు చేసేందుకు అధికారులు రోడ్డుపై గుంతను తవ్వించారు. రోజులు గడుస్తున్నా స్తంభం ఏర్పాటు చేయకపోవడంతో గుంత ప్రమాదకరంగా మారింది. వాహచోదకులు రాత్రి వేళల్లో గుంతను గమనించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా.. వీధిదీపం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

రబీలో విస్తారంగా వరి సాగు

ఎర్రకదిరేపల్లె వద్ద వరి నాట్లు వేస్తున్న కూలీలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: బోరుబావుల్లో పుష్కలంగా సాగునీరు లభిస్తుండటంతో అన్నదాతలు విస్తారంగా వరి సాగు చేస్తున్నారు. రబీలో ఆరుతడి పంటలపై ఎక్కువగా రైతులు దృష్టి సారించేవారు. ఈ ఏడాది హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణాజలాలను చెరువులకు అనుసంధానం చేయడంతో జలకళ సంతరించుకున్నాయి. భూగర్భ నీటిమట్టం పెరగడంతో వరి సాగుకు రైతులు శ్రీకారం చుట్టారు. రబీ సీజనులో గతంలో ఎన్నడూ లేని విధంగా మండల పరిధిలో దాదాపు 5 వేల ఎకరాలకు పైగా వరి సాగు చేపట్టారు.

10న మండల సర్వసభ్య సమావేశం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 10న ఉదయం 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆనందబాబు తెలిపారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు మాత్రమే సమావేశానికి హాజరుకావాలని పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు అభివృద్ధి పనుల ప్రగతి నివేదికతో సమావేశానికి తప్పక హాజరుకావాలని కోరారు.

మైలేరులో గాయపడిన వ్యక్తి మృతి

నాగరాజు (పాతచిత్రం)

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పలమనేరు మండలం కొలమాసనపల్లెలో గురువారం జరిగిన మైలేరు పండుగలో గాయపడిన నాగరాజు(50) మృతి చెందారు. బైరెడ్డిపల్లె మండలం చిన్నచెల్లారగుంటకు చెందిన నాగరాజు మైలేరు పండగను తిలకించడానికి వెళ్లి గోడపై కూర్చున్నారు. ప్రమాదవశాత్తు గోడపై నుంచి కిందికి జారిపడటంతో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పలమనేరు పోలీసులు తెలిపారు.

రుణం రాలేదని ఆత్మహత్యాయత్నం

పలమనేరు, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘంలో తనకు రుణం ఇవ్వనందుకు మనస్తాపంతో సరోజమ్మ అనే మహిళ ఆత్మహత్యాయత్నం చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఆమెకు సర్ది చెప్పి రుణం రావడానికి సహకరించాలని మండల సమాఖ్యకు సూచించారు. దాంతో సమస్య పరిష్కారమైంది. వివరాలిలా.. మండలంలోని నడింకల్లాడుకు చెందిన సరోజమ్మ భవాని గ్రూపులో సభ్యురాలు. తన అవసరాల నిమిత్తం రూ.2 లక్షల రుణం కావాలని కోరారు. రుణం ఇచ్చినా ఆమె కంతులు కట్టలేని పరిస్థితిలో ఉందని సభ్యులు నిరాకరించారు. దాంతో ఆమె గురువారం పట్టణంలోని వెలుగు కార్యాలయం ఎదుట శరీరంపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నానికి యత్నించారు.

గ్రామస్థుల చొరవతో మూడు దశాబ్దాల రహదారికి మోక్షం

రామకుప్పం, న్యూస్‌టుడే: సుమారు మూడు దశాబ్దాల నుంచి ఆ గ్రామానికి సరైన రహదారి లేదు. గ్రామస్థులే శ్రమించి గురువారం రహదారిని ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని పచ్చారుమాకులపల్లెలో సుమారు 30 ఇళ్లు కట్టుకుని నివసిస్తున్నారు. ఇళ్లతో పాటు శ్మశానానికి సరైన రహదారి లేక నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. గురువారం స్థానికంగా ఉన్న తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పట్రనారాయణ, యూనిట్ ఇన్‌ఛార్జి చంద్రారెడ్డి, నాయకులు గ్రామస్థులతో కలిసి శ్రమదానం చేపట్టారు. పొక్లెయిన్ సాయంతో సింగసముద్రం రోడ్డు ఆంజనేయస్వామి ఆలయం నుంచి కొత్తచెరువు వరకు రోడ్డును బాగు చేశారు.

పొక్లెయిన్ సాయంతో మొక్కలు తొలగిస్తున్న గ్రామస్థులు

ద్రవిడలో విద్యార్థి మండలి ఏర్పాటు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ద్రవిడ విశ్వవిద్యాలయంలో అభివృద్ధితోపాటు విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో గురువారం విద్యార్థి మండలిని ఏర్పాటు చేశారు. ఈ మండలి అధ్యక్షుడిగా ఓబన్నతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యార్థి మండలి సభ్యులను వీసీ ఆచార్య దొరస్వామి, అకడమిక్ డీన్ ఆచార్య శ్యామల, ప్రిన్సిపల్ హరికృష్ణ అభినందించారు.

విద్యార్థి మండలి సభ్యులతో వీసీ ఆచార్య దొరస్వామి

కోలాహలంగా బ్యాడ్మింటన్ పోటీలు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ద్రవిడ విశ్వవిద్యాలయంలో స్పోర్ట్స్, కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బ్యాడ్మింటన్ పోటీలు కోలాహలంగా జరిగాయి. పోటీలను వీసీ ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్, కుప్పం లైన్స్ క్లబ్ సభ్యులు మహేష్ చేతులమీదుగా ప్రారంభించారు. 10 జట్లు తలపడ్డాయి. విజేతలకు శుక్రవారం బహుమతులు ప్రదానం చేయనున్నారు.

క్రమశిక్షణతో ఉజ్వల భవిత

శాంతిపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన చదువుతో ఉజ్వల భవిష్యత్తును సాకారం చేసుకోవాలని కుప్పం గ్రామీణ సీఐ మల్లేష్ యాదవ్, రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ పేర్కొన్నారు. గురువారం రాళ్లబూదుగూరు జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ సభలో వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యావంతులుగా రాణించి చక్కటి ఉద్యోగాలు సాకారం చేసుకొని తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలన్నారు. ఎంఈవో శెల్వ పాండియన్, నాయకులు ఆర్.ఎస్.మణి, కుమార్, జయరాజ్, రెస్కో డైరెక్టర్ బసవరాజు, సర్పంచి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ మల్లేష్ యాదవ్

పోలీసుస్టేషన్‌కు డ్రోన్ కెమెరా అందజేత

పలమనేరు, న్యూస్‌టుడే: పెద్దపంజాణి పోలీసు స్టేషన్‌కు అదే మండలం గుండ్లపల్లెకు చెందిన సునీల్ రెడ్డి డ్రోన్ కెమెరాను బహూకరించారు. పలమనేరు డీఎస్పీ డేగల ప్రభాకర్‌కు గురువారం అందించారు.

కెమెరా అందుకుంటున్న డీఎస్పీ ప్రభాకర్

వర్షం వస్తే సరే.. ఇప్పుడైనా చర్యలు తీసుకోరే..!

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న రైల్వే గేటు సమస్య పరిష్కారమైందని అనుకునే లోపే.. రైల్వే అండర్ పాస్ సమస్య వేధిస్తోంది. వర్షం కురిస్తే చెరువును తలపించేలా తయారవడంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. మోటార్లు ఎత్తితే తప్పా నీరు కదలని పరిస్థితి ఉంటోంది.

• మోటార్లు ఎత్తితే కానీ కదలని నీరు
• ఏళ్లుగా సమస్య ఇలానే

కుప్పం పరిధిలోని కృష్ణగిరి రోడ్డు కూడలి వద్ద ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి, కొత్తపేటకు వెళ్లే మార్గంలోని అండర్ బ్రిడ్జి, దళవాయికొత్తపల్లె వద్ద ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జిలు వర్షం కురిస్తే చెరువును తలపిస్తున్నాయి. వర్షం మోస్తరుగా కురిస్తే రైల్వే బ్రిడ్జి కింద వెళ్లాలంటే వాహనచోదకులు భయపడాల్సిన పరిస్థితి. బెంగళూరు-చెన్నై ప్రధాన రైల్వే మార్గంలోని కుప్పం మీదుగా పదుల సంఖ్యలో రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. వీటి కారణంగా తరచూ రైల్వే గేటు పడటంతో గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చేది. ఏళ్లుగా కొత్తపేట, దళవాయికొత్తపల్లె, వేపనపల్లె మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలు గేటు కష్టం తీర్చేందుకు 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం కొత్తపేట, దళవాయికొత్తపల్లె ప్రాంతాల్లో రైల్వే బ్రిడ్జి నిర్మించేందుకు నిధులు కేటాయించి వంతెనను నిర్మించారు.

కొత్తపేట రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిలిచిన వర్షపునీరు

శాశ్వత పరిష్కారం చూపుతాం

ప్రస్తుతం వర్షాలు కురిసినప్పుడల్లా వంతెన కింద నీరు నిలుస్తోంది. ఆ నీరు తొలగించేందుకు ఆ సమయంలో తాత్కాలిక చర్యలు చేపడుతున్నారు. వర్షం కురిసినప్పుడు చర్యలు చేపట్టడం కన్నా.. నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కార చూపితే అవస్థలు తప్పుతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా... సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు.

PUBLIC NOTICE

This is to inform that HINDALCO INDUSTRIES LIMITED has been granted Environmental clearance from the State Environment Impact Assessment Authority (SEIAA), Andhra Pradesh, Ministry of Environment, Forest and Climate Change, Government of India, for the construction of an Industrial shed with a built-up area of 48,000 sq.mt at Sy. No.17, 254, APIIC Industrial Park, Ekarlapalli and Peddabangaru natham Village, Kuppam Mandal, Chittor District, Andhra Pradesh vide file File No: AP MIN EC CH 12 2025 2067 dated 22.01.2026.Copy of EC is Available at the PARIVESH portal of the Ministry at **https://parivesh.nic.in/.**

బహిరంగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరుజిల్లా కుప్పం మండలం, ఎకర్లపల్లి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, ఇండస్ట్రియల్‌పార్క్ సర్వేనెం.17, 254 మరియు పెద్ద బంగారునాథం గ్రామంలో 48000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఒక పారిశ్రామిక షెడ్డు నిర్మాణం కోసం మెస్సర్స్ హిండాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా అథారిటీ(**SEIAA**) నుండి పర్యావరణ అనుమతి లభించిందని తెలియజేయడానికి ఇది పంపబడింది. ఫైల్ నెంబరు AP MIN EC CH 12 2025 2067 తేది: 22.01.2026 మంత్రిత్వ శాఖ యొక్క **PARIVESH** పోర్టల్ **https://parivesh.nic.in/**లో అందుబాటులో ఉంది.

బుస కొడుతున్న బస్ ప్రమాదాలు

● గత నెల 28న సఖినేటిపల్లిలో ఓ ప్రైవేటు పాఠశాల బస్సు అదుపు తప్పి పంట కాలువలోకి దూసుకు వెళ్లబోయి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని ఆగింది. అక్కడ స్తంభం అడ్డురాకుంటే అందులో ప్రయాణిస్తున్న 23 చిన్నారులకు పెనుప్రమాదం జరిగేది.

● బుధవారం సమనసలో విద్యార్థులతో వెళ్తున్న ఓ ప్రైవేటు కళాశాల బస్సు అదుపుతప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. పక్కనే ప్రధాన పంట కాలువ ఉంది. అక్కడితో ఆగడం వల్ల గండం తప్పింది.

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

విద్యార్థులను తీసుకెళ్తున్న బస్సుల భద్రతపై పిల్లల తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ప్రమాదాలకు 80 నుంచి 90 శాతం డ్రైవర్ల నిర్లక్ష్యం, అతివేగం, సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రధాన కారణంగా తెలుతోంది. తక్కువ వేతనానికి వస్తున్నారని నైపుణ్యంలేని వారిని డ్రైవర్లగా నియమిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

సామర్థ్య పరీక్షలు ప్రైవేటుకు..

వాహన సామర్థ్య పరీక్షలను గతంలో రవాణాశాఖ అధికారులు చేసేవారు. గతేడాది జులై నుంచి ఈ బాధ్యతలు ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. వారు ఏటీఎస్(అటోమెటిక్ టెస్టింగ్ స్టేషన్) ద్వారా వాహనాలను పరీక్షించి ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నారు.

కట్టడి ఇలా..

పాఠశాల బస్సులు నడిపే చోదకుల వద్ద చరవాణి లేకుండా చూడాలి. ● హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారికి మాత్రమే వాహనం అప్పగించాలి. ● పూర్తి స్థాయి నైపుణ్యం ఉన్న డ్రైవర్లను నియమించుకోవాలి. ● ప్రతి బస్సుకు సహాయకుడిని ఏర్పాటు చేయాలి. ● నిర్ణీత వేగం మించి వెళ్లకుండా ఇంజిన్‌లో నియంత్రణ చర్యలు చేపట్టాలి. ● ప్రతి మూడు నెలలకోసారి బ్రేకులు, స్టీరింగ్ వంటి వాటిని సర్వీసింగ్ చేయించాలి.

క్రిమినల్ కేసులు నమోదు

విద్యాసంస్థల బస్సులు ప్రమాదాలకు గురైతే చోదకుడితో పాటుగా, పాఠశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. ఈ వారంలో జిల్లా సమావేశం జరగనుంది. దీనిలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంటాం. వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ పట్టుబడితే డ్రైవర్ లైసెన్స్ మూడు నెలలు రద్దు చేస్తాం. బస్సును సీజ్ చేస్తాం.

-డి.శ్రీనివాస్, రవాణా శాఖ జిల్లా అధికారి

బెబ్బులిని పట్టుకునేందుకు సాంకేతిక శస్త్రాలు

ఈనాడు, రాజమహేంద్రవరం: ఆరు రోజులుగా తూర్పుగోదావరిలో సంచరిస్తున్న పులిని పట్టుకునేందుకు దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ఎన్‌జీవో సంస్థ రెస్క్యూ బృందం రంగంలోకి దిగింది. అయిదుగురు గురువారం రాజమహేంద్రవరం చేరుకున్నారు. దాని మార్గం, దిశను అంచనా వేస్తారని, సురక్షితంగా పట్టుకునే వీలుందని ఓ సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి 'ఈనాడు'కు తెలిపారు. పులి జాడ కనుగొనేందుకు 25 ట్రాప్ కెమెరాలు వినియోగిస్తున్నారు. ముంబయి నుంచి పది 4జీ కెమెరాలను గురువారం తెప్పించారు. ఇవి జంతువును క్యాప్చర్ చేసిన వెంటనే కెమెరాకు అనుసంధానం చేసిన ఫోన్లకు ఆ చిత్రాలను, ప్రాంతాల సమాచారాన్ని చేరవేస్తాయి. ప్రస్తుతం పులి సంచరిస్తున్న ప్రాంతాల్లో మూడుచోట్ల ఏర్పాటు చేసిన ట్రాప్ కేజ్‌లకు అనుసంధానం చేసి అమర్చుతారు. బోనులో పులి చిక్కుకున్న వెంటనే అనుసంధానం చేసిన నంబర్లకు సమాచారం వెళ్తుంది.

పుణె నుంచి వచ్చిన నిపుణుల బృందంతో కలిసి వివరాలు వెల్లడిస్తున్న సీసీఎఫ్ మూర్తి

చిత్తడిని చుట్టేశారు..!

ఆక్రమణలతో ముంపునకు గురవుతున్న వేల ఎకరాల ఆయకట్టు

నిబంధనలతో పని లేదు.. అనుమతులు అవసరమే లేదు.. రాజకీయ, అధికార, ధన బలం ఉంటే వారు ఆడిందే ఆట.. సాగిపోతుంది. జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాల చిత్తడి నేలలు, మడ అడవులను ధ్వంసం చేసి అనధికారిక ఆక్వా సాగు చేపడుతుండటమే దీనికి నిదర్శనం. ఆక్రమణ వందల నుంచి వేల ఎకరాలకు చేరింది. ఆక్రమణల కారణంగా ఏటా ఖరీఫ్‌లో వేల ఎకరాలు సాగుకు దూరమవుతున్నాయి.

- న్యూస్‌టుడే, అల్లవరం

ఉప్పలగుప్తం పరిధిలో చిత్తడి నేలల్లో ఆక్వా చెరువులు

చాలా వరకు కనుమరుగు

మామిడికుదురు మండలం కరవాక నుంచి కాట్రేనికోన వరకు సముద్ర తీరం వెంట సుమారు 6వేల ఎకరాల చిత్తడి నేలలు ఉన్నాయి. అధిక వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ముంపు నీరు డ్రెయిన్లు, కాలువల ద్వారా చిత్తడి నేలల్లోకి చేరి సముద్ర ఆటుపోట్లకు తగ్గట్టుగా నెమ్మదిగా సముద్రంలోకి దిగేది. ఎంతటి భారీ వర్షాలు వచ్చినా రెండు మూడు రోజుల్లోనే పూర్తిగా దిగువకు వెళ్లేది. ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది.

ఆక్రమణలకు గురైన నేలలు.. (సుమారుగా..)

ప్రాంతం	విస్తీర్ణం
కరవాక	400
ఓడలరేవు–నక్కారామేశ్వరం	480
వాసాలతిప్ప–ఎస్.యానాం	1680
చిర్రయానాం	385

గత ప్రభుత్వంలో అలసత్వం

వైకాపా ప్రభుత్వ హయంలో కొంత మంది ఆ పార్టీ రైతు నాయకులు చిత్తడి నేలల ఆక్రమణల విషయాన్ని అప్పటి ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆక్రమణలపై సర్వే చేయాలని 2022లో ఆదేశాలు వచ్చాయి. కొంత మంది ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు ఈ సర్వేకు మోకాలడ్డారు. దీంతో ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. జిల్లాలో ప్రధానంగా నాలుగు మండల పరిధిలో చిత్తడి నేలలు ఎక్కువగా ఉన్నాయి.

ముఖ్యమంత్రి దృష్టికి..

చిత్తడి నేలల ఆక్రమణల విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి దృష్టికి తీసుకువెళ్తాం. పత్ర భూములను గుర్తించి, వాటిని నోటిపై చేయించేలా చర్యలు తీసుకుంటాం. అప్పుడు వాటిలోని ఆక్రమణల లెక్క తేలుతుంది. చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. -ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, దాట్ల బుచ్చిబాబు

సర్వేకు ఆదేశాలిచ్చాం

నాలుగు మండలాల పరిధిలోని చిత్తడి నేలలను గుర్తించి సర్వే చేయాలని ఆదేశాలు ఇచ్చాం. కొన్ని కారణాల వల్ల ఈ ప్రక్రియ ప్రారంభం కాలేదు. తాజాగా ప్రత్యేక సర్వే చేయించి ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - కె.మాధవి, ఆర్డీవో

శిశు మరణాల నియంత్రణలో జీజీహెచ్ ఘనత

దశాబ్దంలో 30 నుంచి 3 శాతానికి తగ్గుదల

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జీజీహెచ్‌లోని ఎన్ఐసీయూలో నవజాత శిశు మరణాల రేటు దశాబ్దంలోనే అత్యల్పంగా నమోదైందని సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి, ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్ తెలిపారు. 2018లో 30 శాతం ఉన్న మరణాల రేటు 2026 జనవరి నాటికి 3 శాతానికి తగ్గి చరిత్రాత్మక ఘనతను సాధించిందని చెప్పారు. ఆసుపత్రిలో గురువారం చిన్నపిల్లల విభాగం హెచ్‌వోడీ డా. మాణిక్యాంబ అధ్యక్షతన శిశుమరణాలపై సమీక్ష సమావేశం, అభినందన సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే శిశు మరణాల రేటు జీజీహెచ్‌లోనే తక్కువగా ఉందన్నారు. బరువు లేమితో పుట్టిన శిశువులకు కూడా సమగ్రంగా, నాణ్యమైన వైద్యం అందించడంలో ఎన్ఐసీయూ విభాగం విశేష ప్రతిభ కనబరిచిందన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్లు డా. రాంబాబు, డా.విజయభాస్కర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.వెంకటేశ్వర్లు, డా.సూర్యనారాయణ, డా.అలీషా తదితరులు సమన్వయంతో పనిచేసి సేవలను గణనీయంగా మెరుగుపరిచారన్నారు.

గోదావరి డెల్టా వ్యవస్థపై లైడార్ సర్వే ప్రారంభం

న్యూస్‌టుడే, పి.గన్నవరం

ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాలకు గుండెకాయలాంటి గోదావరి డెల్టా వ్యవస్థ(జీడీఎస్)పై ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న లైడార్ సర్వే గురువారం నుంచి మొదలైంది. భవిష్యత్తులో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై సర్వే చేసేందుకు ప్రభుత్వం రూ.13.42 కోట్లు కేటాయించింది. దీనికి సంబంధించి గుత్తేదారుగా ఐ.ఐ.సి. టెక్నాలజీస్ అనే సంస్థ ఖరారైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇటీవల ఈ ప్రాంతంలో 200 వరకు గ్రౌండ్ కంట్రోల్ పాయింట్లు(జీసీపీ) ఏర్పాటు చేశారు. ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా సర్వే కావడంతో దీనికి ఈ నెల 4న 'డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ), ఎయిర్ పోర్టు అథారిటీ నుంచి అనుమతులు వచ్చాయని జలవనరుల శాఖ ధవళేశ్వరం సర్కిల్ ఎస్.ఇ. కె.గోపీనాథ్ వెల్లడించారు. 3,500 అడుగుల ఎత్తు నుంచి సర్వే చేస్తారు.

మూడు వారాల్లో పూర్తి

ఎయిర్‌క్రాఫ్ట్ లోపల పైలట్, కోపైలట్‌తో పాటు కీలకమైన ఏరియల్ లైడార్ సెన్సార్ ఆపరేటర్ ఉంటారు. నేలమీద ఏర్పాటు చేసిన గ్రౌండ్‌కంట్రోల్ పాయింట్ల ఆధారం చేసుకుని సర్వే సాగుతుంది. వాతావరణం పూర్తిగా అనుకూలిస్తే సుమారు మూడు వారాల్లో పూర్తవుతుంది. కాలువలు, కట్టడాలు, పొలాలు, గోదావరి నది.. వివరాలు సెన్సార్‌లో నిక్షిప్తమవుతాయి. దీని ఆధారంగా కాంటూర్ పటాలు తయారు చేస్తారు.

సర్వేకు రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఎయిర్‌క్రాఫ్ట్

పిల్లల భద్రత పాఠశాలలదే: డీటీవో

ఉప్పలగుప్తం: చరవాణిలో మాట్లాడుతూ పాఠశాల బస్సులను నడిపితే చోదకులపై కఠినచర్యలు తీసుకుంటామని డీటీవో దేవిశెట్టి శ్రీనివాసరావు హెచ్చరించారు. గురువారం అమలాపురంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మితిమీరిన వేగంతో చోదకులు బస్సులు నడుపుతున్నా.. యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల భద్రతపై ఆయా యాజమాన్యాలు బాధ్యత వహించేలా విధానాలు రూపొందిస్తామని తెలిపారు. ఇటీవల ప్రమాదాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



(c) eenadu

నాగార్జున నుంచి అవార్డు అందుకుంటున్న తాడికోన పంచాయతీ కార్యదర్శి

ఉత్తమ పంచాయతీలకు ప్రశంసాపత్రాలు

అమలాపురం కలెక్టరేట్: ఇంటి పన్నుల వసూళ్లను నూరుశాతం పూర్తి చేసిన పంచాయతీలకు పురస్కారాలు లభించాయి. జిల్లాలో 11 పంచాయతీలు వంద శాతం పన్నులు వసూలు చేయగా.. సంబంధిత కార్యదర్శులకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ వి.నాగార్జున గురువారం కలెక్టరేట్‌లో ప్రశంసా పత్రాలు అందించారు. నవాబుపేట, తాండవపల్లి, గండేపల్లి, కత్రివాని రేవు, లంక ఆఫ్ ఠాణేలంక, మర్లపాలెం, చెయ్యేరు గున్నేపల్లి, కమిని, మోరిపాడు, ఎరుపల్లి, తాండవపల్లి పంచాయతీలకు అవార్డులు దక్కాయి.

కొబ్బరి పీచు ఉత్పత్తులతో ఆర్థిక పురోగతి

మామిడికుదురు, న్యూస్‌టుడే: కోనసీమలో లభ్యమయ్యే కొబ్బరి పీచుతో వైవిధ్యమైన ఉత్పత్తులను రూపొందించడం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన సాధించాలని నాబార్డ్ సీజీఎం ఎం.ఆర్.గోపాల్ అన్నారు. వివిధ జిల్లాలకు చెందిన నాబార్డ్ జనరల్ మేనేజర్లు, డీడీఎంల బృందం మామిడికుదురు మండలం పాశర్లపూడిలో మహిళలు తయారు చేస్తున్న పీచుబొమ్మల యూనిట్లను గురువారం పరిశీలించారు. వారికి మంజూరైన రుణాలు, ఉత్పత్తుల ద్వారా పొందుతున్న ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న మార్కెటింగ్ సౌకర్యాలపై ఆరాతీశారు. నాబార్డ్ జిల్లా అధికారి సోమునాయుడు, ఎల్‌డీఎం అభిషేక్‌వర్మ, ఆక్సిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కటికిరెడ్డి గంగాధరం పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుడి ఆదాయం రూ.56 లక్షలు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం రూ.56,10,249 వచ్చిందని ఆలయ ఏసీ నాగవరప్రసాద్ తెలిపారు. స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా దర్శనానికి వచ్చిన భక్తులు వేసిన నగదును తనిఖీ అధికారి రామలింగేశ్వరరావు సమక్షంలో గురువారం లెక్కించారు. మొత్తం రూ.56,10,249తో పాటు 6.66 మిల్లీగ్రాముల బంగారం, 141 గ్రాముల వెండి వస్తువులు, పలు విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు ఏసీ తెలిపారు.

మార్చి 15 నుంచి వేద అధ్యయనోత్సవాలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి కల్యాణ తీర్థ మహోత్సవాలకు పది రోజులు ముందుగా ఏటా జరిగే ద్రవిడ వేద అధ్యయనోత్సవాలు మార్చి 15 నుంచి 19 వరకు నిర్వహించేందుకు ముహూర్తం ఖరారు చేశారు. ఈ మేరకు దేవస్థానం ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా ఆయా రోజుల్లో ద్రవిడ వేద అధ్యయనంలో గరుడ, సింహ, హంస వాహనసేవ, పల్లకి ఉత్సవం నిర్వహించనున్నట్లు దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్(ఈవో) నల్లం సూర్యచక్రధరరావు గురువారం తెలిపారు.

గ్రామ దుకాణ్‌తో మహిళలకు ఆర్థిక భరోసా

అంతర్వేది, న్యూస్‌టుడే: గ్రామ దుకాణాలతో మహిళలకు ఆర్థిక స్వావలంబన కలుగుతుందని నాబార్డ్ ఏపీ సీజీఎం ఎంఆర్ గోపాల్ అన్నారు. నాబార్డ్ సహకారంతో అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో ఆక్సిజన్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన దుకాణాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు నాబార్డ్ ద్వారా వివిధ వస్తువుల తయారీలో శిక్షణ ఇప్పించడం, వాటికి మార్కెట్ కల్పించడం జరుగుతుందన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు, పర్యాటకులను దృష్టిలో పెట్టుకుని ఇక్కడ దుకాణ్‌ను ఏర్పాటు చేశామన్నారు. మహిళలు తయారు చేసిన పీచుబొమ్మలు, ఇతర వస్తువులను పరిశీలించారు. వివిధ జిల్లాల అధికారులు సోము నాయుడు, లీడ్‌బ్యాంకు మేనేజర్ వర్మ, ఆక్సిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగాధర్ పాల్గొన్నారు.

గ్రామ దుకాణ్‌ ప్రారంభిస్తున్న నాబార్డ్ సీజీఎం గోపాల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - దేవదాయ ధర్మదాయ శాఖ

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొమరగిరిపట్నం గ్రామం, అల్లవరం మండలంలోయున్న శ్రీ కనక మహాలక్ష్మీ దేవాలయ పునర్నిర్మాణం కొరకు టెండర్ పిలవబడుచున్నది.

1. Reconstruction of Temple	టెండర్ Notice No. P/COE/54/2026	Rs.60.00 Lakhs

బిడ్ డాక్యుమెంట్ తేది.05-02-2026 ఉదయం గం.10.00 AM నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండరు దాఖలు చేయుటకు ఆఖరి తేది. 19-02-2026 సాయంత్రం గం.04.30 PM వరకు, మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.inలో చూడవచ్చును.

సం/-ఛైర్మన్, శ్రీ కనక మహాలక్ష్మీ దేవాలయం, ఫోన్ నెం: 9618146768

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

కాకినాడ, కుళాయిచెరువు, నూకాలమ్మ గుడిదగ్గర 2 షాపులు, ఫైనఇల్లు E/F 120 గజాలు, APSP ఎదురు ఇందిరాగాంధీ బొమ్మలోపల 100 గజాల స్థలం అమ్మకం 9912130247

LEASE

GENERAL

RJY(రాజమండ్రిలో) Mainroadనందు A/c కల్యాణమండపం అన్ని వ్యాపారాలకు ఉపయోగించుటకు లాంగ్‌లీజుకు ఇవ్వబడును. 9440536803, 9553166666

JOBS

Wanted Female Telecalers (Must be Married) Qualification any Degree, Age Limit: 25to 45 Years having Experience in Educational Organisations will be preferable. Salary upto: 12,000/-. Working Location: Master Minds College, Rajahmundry. Contact: 9248733370.

ESM/Civilian, Age Limit-Below 45Y, Post- Operation Manager, Area- East,West Godavari Dists. ✆ 8925801859, 8939815415.

Rjy Exports Company need Female Computer Office work, any Degree, Tally Good Salary. KE Exports and Imports. 8919549175

Vizagలోని Trusted Company కొరకు * Managers (M/F) కావలెను. ఇంటి నుండి Work చేసుకోవచ్చును. Retd./ VRS/ Good Communication Skills ఉన్నవారికి ప్రాధాన్యత. Age: 40+, Any Degree. అధిక ఆదాయం ఆశించేవారు Pl Con: 9440579695 (10 AM to 5 PM).

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 17K ✆ 96406 48899, 9848999183.

ఫైడా కాలేజీ పటవల, కాకినాడ యందు పనిచేయుటకు Tele-Callers కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Contact: 7382315999, 7382456539

Rjy, దేవిచౌక్ శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 9989876799.

కాకినాడ ఇఖ రెడీమేడ్ షోరూమ్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, క్యాషియర్, ఫ్లోర్ మేనేజర్ కావలెను. ఫోన్: ✆ 92466 77388, 99089 91239.

Rjy, కాకినాడ, భీమవరంల్లో ప్ర॥కం బ్యాంకుల్లో సెక్యూరిటీగార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 12to15K రూం+భో. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, Rjy 9392269369

కాకినాడ వాకలపూడి ఇంట్లో పనిచేయుటకు ఆడమనిషి కావలెను. వయస్సు: 25to35, 7am to 7pm జీతం: 10,000/- ✆ 9492433897, 9440396004

URGENT REQUIREMENT FOR MEMORYZ BAR & RESTAURANT CHEF(INDIAN / CHINESE) BARTENDERS CAPTAIN STEWARD HELPER Experience and Freshers Also Apply. Contact 95738 77211 78938 92777 Building : 13-1-56/1 14th Ward, Main Road, Kakinada, Beside Unlimited Store 533001

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మంచివే తలకెక్కించుకోవాలి..

ఐఎస్ఐ శిరస్త్రాణాలతో ప్రాణాలకు రక్ష

మీ కోసం

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

ప్రస్తుత పరిస్థితుల్లో ద్విచక్ర వాహనం వాడకం తప్పనిసరి. ఇంట్లోంచి బయటకు వెళ్లాలంటే తక్షణ అవసరమిదే. మనస్సుకు నచ్చిన ద్విచక్ర వాహనాన్ని రూ.లక్షలు పెట్టి కొనేందుకు సిద్ధపడుతున్నా.. రూ.2 వేల లోపు వెచ్చించి మంచి శిరస్త్రాణం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలకు శిరస్త్రాణం లేకపోవడానికి తోడు నాణ్యత లేనివి వాడటమూ ఓ కారణమని సంబంధిత అధికారులు చెబుతున్నారు. హెల్మెట్ లేకుండా నడిపితే జరిమానా, ఆపై కేసులు, డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తామని పోలీసు, రవాణా శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నాసిరకం, తక్కువ ధరకు లభిస్తున్న వాటిని మొక్కుబడిగా కొంటున్నా అన్ని సందర్భాల్లోనూ చోదకులను అవి రక్షించలేకపోతున్నాయి. ఐఎస్ఐ మార్క్ హెల్మెట్ ధరించి వాహనం నడపడం శ్రేయస్కరమని కొవ్వూరు మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కేవీ శివ ప్రసాద్ తెలిపారు.

కవచంగానే కాకుండా..

❖ ఇది బయటకు కనిపించే కవచమే కాదు. లోపలి పొరలూ మన తలను రక్షించే అంశంలో ప్రధాన భూమిక పోషిస్తాయి.

❖ గాలి ప్రసరణ, లోపలి వేడి, చెమటను తగ్గించే సౌకర్యాలు వెంటిలేషన్ సిస్టంను సమకూరుస్తుంది.

అధీకృత డీలర్ల వద్దే..

తక్కువ ధరకు వస్తుందనే ఆశతో నాసిరకం హెల్మెట్ కొంటే ప్రమాదాల వేళ ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తుంది. అయితే ప్రస్తుతం ఐఎస్ఐ మార్కుతో అందరూ మోసగిస్తున్నారు. తీసుకున్న సొమ్ముకు బిల్లును ఇచ్చే అధీకృత డీలర్ల వద్ద కొనాలి. బయటే కాకుండా లోపలి నిర్మాణం కూడా సరిగా ఉందో లేదో పరీక్షించాలి.

ఇటువంటివైతే మేలు..

● భారతీయ ప్రమాణాల సంస్థ (బీఐఎస్) రూపొందించిన ఐఎస్-4151:2015 శిరస్త్రాణాన్ని ధరించడం శ్రేయస్కరం. ఇది 1500 గ్రాముల బరువు మించదు. అధికంగా బరువు ఉంటే మెడపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది.

● రోజువారీ వినియోగానికి ఫుల్, లోయర్ ఫేస్ కవరయ్యేలా ఉన్నవి మంచివి.స్థిరైన పరిమాణం, బిగువైన చిన్ స్ట్రాప్ ఉండాలి. పగుళ్లున్నాయేమో చూసుకోవాలి.

● మహిళలు వివిధ వర్ణాల్లో ఉండే ఫుల్‌ఫేస్ కవరయ్యేవి, మగవారు ముఖం వరకు అద్దం ఉండి చుట్టూ నాణ్యమైన కవచం ఉండేవి వాడొచ్చు. ద్విచక్ర వాహనంపై కూర్చున్నపుడు తల అటూ ఇటూ వాల్చకుండా నేరుగా ఉండేలా చూసుకోవాలి.

ప్రాణాలను కాపాడేది ఇలా..

▲ ఫైబర్ గ్లాస్, పాలీ కార్బొనేట్,కంపోజిట్ పదార్థాలతో చేసిన బయట పొర మొదటి దెబ్బను స్వీకరించి పదునైనవి తలలోకి చొచ్చుకెళ్లకుండా అడ్డుకుంటుంది.

▲ ఈపీఎస్ ప్రమాద సమయంలో మెదడుపై దెబ్బ తీవ్రత తగ్గిస్తుంది.

▲ దీనిపై మృదువైన పొర కంఫర్ట్ ప్యాడింగ్. హెల్మెట్ కదలకుండా చేస్తుంది.

▲ అలాగే గాలి, దుమ్ము, వర్షం, పురుగుల నుంచి కళ్లను విజర్ రక్షిస్తుంది.

▲ చిన్‌స్ట్రాప్ బిగువుగా లేకుంటే ఎంత ఖరీదైన హెల్మెట్ అయినా ప్రయోజనం లేదు.

అడవికి దూరంగా.. జనావాసాలకు దగ్గరగా.

ఆరు రోజులైనా చిక్కని పెద్దపులి

రాజానగరం(సీతానగరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం శివారు గ్రామాల్లో పెద్దపులి సంచారం కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. గురువారం ఉదయం రాజానగరం మండలంలోని జి.యర్రంపాలెంలోని తోటల్లో తిష్ట వేసినట్లు అధికారులు తెలిపారు. రాత్రికి జి.యర్రంపాలెం, మండపేట మండలంలోని కేశవరం గ్రామాల మధ్య కొండలపై ఉన్నట్లు గుర్తించారు. పులుల ఆవాసమైన పాపికొండలు అటవీ ప్రాంతానికి దూరంగా దాని ప్రయాణం సాగుతుండటం కొంత ఆందోళన కలిగిస్తుంది.

అటు వెళ్తే ప్రశాంతమే..

అటవీశాఖ అధికారుల సమాచారం మేరకు.. బుధవారం శాటిలైట్‌సిటీ పరిధిలోని అక్కమ్మ కొండ మీద తిష్ట వేసిన పులి రాత్రికి సమీపంలోని అగ్రగోల్డ్ తోటల్లోకి ప్రవేశించింది. అక్కడి నుంచి భూపాలపట్నం మీదుగా జి.యర్రంపాలెం గ్రామంలోని పామాయిల్ తోటల్లోకి వచ్చింది. దాని కదలికలను బట్టి వేటాడే ప్రాంతాల నుంచి ముందుకే వెళ్తుందని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. జి.యర్రంపాలెం నుంచి కొండగుంటూరు, చైతన్య నగర్, కడియం మండలం మీదుగా గోదావరి లంకల్లోకి వెళ్తే పరిస్థితి చక్కబడినట్లేనని యంత్రాంగం చెబుతుంది.

కేశవరం కొండలపై..

జి.యర్రంపాలెం, కేశవరం మధ్య కొండలపై ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కేశవరం, ద్వారపూడిలో వరి పొలాలు ఎక్కువగా ఉంటాయి. ఇటువైపు వెళ్తే మైదాన ప్రాంతం కావడంతో కఠిన పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

పట్టుకునేందుకు పూర్తి అనుమతులు..

పులిని బంధించేందుకు ఎన్‌టీసీఏ, పీసీసీఎఫ్ నుంచి అనుమతులు వచ్చాయని సీసీఎఫ్ మూర్తి తెలిపారు. ప్రత్యేక పరికరాలతో పూణె నుంచి రెస్క్యూ ఛారిటబుల్ ట్రస్ట్ బృందం వచ్చిందన్నారు. వారు రెండు థర్మల్ డ్రోన్ కెమెరాలు తీసుకొచ్చారన్నారు. ముంబయి నుంచి 4జీ కెమెరాలు వచ్చాయన్నారు. 20 రాపిడ్ రెస్క్యూ బృందాలు, 150 మందికి పైగా అటవీశాఖ సిబ్బంది, 100 మంది పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నట్లు చెప్పారు.

కొంపముంచుతున్న అత్యుత్సాహం..

పులి ఉనికిపై ఆయా ప్రాంతాల ప్రజలు అత్యుత్సాహం చూపిస్తున్నారు. దీంతో పట్టుకోవడం మరింత కష్టం అవుతోందని సీసీఎఫ్ బి.ఎన్.ఎన్.మూర్తి తెలిపారు. జనాలు గుంపులుగా వస్తుండటంతో దాని పాదముద్రలు చెరిగిపోతున్నాయన్నారు. 2 కిలోమీటర్ల దూరం నుంచి మనిషి వాసన పసిగట్టగలదన్నారు. ఇప్పటివరకు పశువులపైనే దాడి చేసిందని, మ్యాన్ ఈటర్‌గా మారలేదన్నారు. ఒకవేళ మారితే పట్టుకోవడం చాలా కష్టమన్నారు.

సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించాలి

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ, రష్ట్ర రహదారుల్లో బ్లాక్ స్పాట్‌లను గుర్తించి అక్కడ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. మలుపుల్లో ఏర్పాటు చేస్తున్న అనధికారిక దుకాణాలను తక్షణం తొలగించాలన్నారు. పాఠశాల, కళాశాలల బస్సులు, ఇతర వాహనాలను తనిఖీ చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, డీఆర్వో కె.మాధవి, రవాణాశాఖ అధికారి శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

రైతులకు పెద్దపీట వేయడమే లక్ష్యం

ర్యాలీగా బయలుదేరుతున్న నీటిసంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రైతులకు పెద్దపీట వేయడమే ప్రభుత్వ లక్ష్యమని గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కరుటూరి నరసింహారావు అన్నారు. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగే రాష్ట్రస్థాయి సమావేశానికి వెళ్లేందుకు జిల్లాలోని నీటిసంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గురువారం ఉదయం రావులపాలెం చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా నీటిసంఘాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతులకు ఉపయోగపడే పనులు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లో రైతుల నుంచి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేవిధంగా అందరూ కృషి చేద్దామన్నారు. అనంతరం ర్యాలీగా అమరావతి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటేశ్వరరావు, పి.గన్నవరం, అమలాపురం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రసాదరాజు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

పర్ర భూముల్లో ఆక్రమణలపై నిరసన


నిరసన శిబిరంలో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో సముద్ర తీరం వెంబడి సహజ సిద్ధంగా ఉన్న పర్ర భూముల్లోని ఆక్రమణల తొలగించాలని కోనసీమ రైతు పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో రైతులు డిమాండ్ చేశారు. గురువారం వారు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప్పలగుప్తం, అల్లవరం, కాట్రేనికోన, మామిడికుదురు మండలాల పరిధిలోని చిత్తడి నేలల్లో ఆక్రమణల కారణంగా వేల ఎకరాల్లో చేలు ముంపునకు గురవుతున్నాయన్నారు. ఈ ప్రాంతంలో అనధికారికంగా ఆక్వా సాగు చేస్తున్నారన్నారు. 'ఆపరేషన్ పర్ర' పేరుతో పోరాటం చేస్తామన్నారు. వీరికి ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, దాట్ల బుచ్చిబాబులు సంఘీభావం తెలిపారు. ఆనందరావు మాట్లాడుతూ సముద్ర తీరం వెంబడి 3 కి.మీ. మేర చిత్తడి నేలలను నోటిఫై చేయకపోవడం వల్ల వీటికి దస్త్రాలు లేకుండా పోయాయన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏళ్ల తరబడి ఈ సమస్య కొనసాగుతోందన్నారు. అనంతరం రైతులు కలెక్టర్ మహేష్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, మట్టా మహాలక్ష్మీ ప్రభాకర్, యాళ్ల బ్రహ్మానందం, మెట్ల రమణబాబు, అల్లాడి సోంబాబు, పెచ్చెట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పాడి పంటలతో అందరికీ ఆరోగ్యం

లచ్చిపాలెంలో పాడి రైతుకు కిట్టును అందిస్తున్న జేడీ కె.కృష్ణమూర్తి, డీడీ బి.ఆర్.అంబేడ్కర్

తాళ్లరేవు, న్యూస్‌టుడే: గ్రామాల్లో పాడి పంటలు పుష్కలంగా లభిస్తేనే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని పశుసంవర్ధక శాఖ జేడీ కె.కృష్ణమూర్తి అన్నారు. గురువారం లచ్చిపాలెంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, జాతీయ కృత్రిమ గర్భధారణ కార్యక్రమంలో భాగంగా లేగ దూడల ప్రదర్శనను ప్రారంభించారు. ఇంజరం పశువైద్యాధికారిణి డి.సుధ ఆధ్వర్యంలో 56 గేదెలు, 18 ఆవులు, పశువులకు గర్భకోశ పరీక్షలు చేశారు. సర్పంచి బిళ్లకుర్తి రామలక్ష్మి, పశువైద్యాధికారులు శుభశ్రీ, కళ్యాణ్, రమణమూర్తి, సుధీర్, జాన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన: లచ్చిపాలెంలో లేగ దూడల ప్రదర్శనలో జరిగింది. 40 దూడలను రైతులు ప్రదర్శించారు. వాటిలో పుంగనూరు పొట్టి లేగ దూడ ఆకట్టుకుంది. రెండు నెలల వయసు ఈ దూడ రెండు అడుగుల ఎత్తు, మూడు అడుగుల పొడవు ఉంది.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	19,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	133-00
రిటైల్ లైవ్	160-00
డ్రెస్డ్	232-00
స్కిన్‌లెస్	264-00

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-80 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎం కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

వెంకన్న ఆలయం.. ఏదీ ముఖద్వారం..!

● అక్కడే వాహనాలు, వైద్య శిబిరాలు

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులు ప్రధాన ద్వారం ఎక్కడ ఉందో తెలియక తికమక పడుతున్నారు. ప్రతి శనివారం సుమారు 50 వేల నుంచి 60 వేల మంది భక్తులు వస్తుంటారు. మిగిలిన రోజుల్లో వీరి సంఖ్య 5 వేల నుంచి 15 వేల వరకు ఉంటుంది. భక్తులకు ఆకర్షించేలా ఆహ్లాదకరంగా ఉండాల్సిన ముఖద్వారంలో ఒకవైపు అస్తవ్యస్తంగా వాహనాలు ఉంచారు. మరోవైపు వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. వాహనాల చెంతనే రోగులకు వైద్యపరీక్షలు జరుపుతున్నారు. మిగిలిన రోజుల్లో సెల్‌ఫోన్ సేకరించే వారితో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తిరుపతి, సింహాచలం, అన్నవరం, కాళహస్తి, ద్వారకా తిరుమల, అంతర్వేది, అయినవిల్లి ప్రధాన ఆలయాల ఎదురుగా ఉండే రాజగోపురాలు అందంగా, చూడముచ్చటగా ఉంటాయి. ఇక్కడి పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది.

ప్రధాన ద్వారం వద్ద ఇలా..

దర్శనం సులభంగా జరిగినా..

రద్దీ సమయాల్లో దర్శనానికి వెళ్లి తిరిగి వచ్చే భక్తులు నానా యాతన పడుతున్నారు. దర్శనం సులభంగానే జరిగిందనుకునేలోగా నిష్క్రమణ ద్వారం వద్ద బ్రేక్ పడుతోంది. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు యాతన పడుతున్నారు. పైవంతెన ఎక్కలేక అలాగే ఉండిపోవాల్సి వస్తోంది. కేవలం ప్రసాదం కౌంటర్ల వద్దకు, కార్యాలయ పని నిమిత్తం వెళ్లేవారికి మాత్రమే ఆ వంతెన సౌకర్యంగా ఉంటుంది. అక్కరలేని వారు నేరుగా మాడ వీధుల్లోకి రావడానికి అవకాశం లేకుండా పోయింది. నిష్క్రమణ ద్వారం వద్ద నుంచి ఆలయంలోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి బయటకు వెళ్లేవారికి ఇబ్బందులు లేకుండా చూస్తే ఉపశమనంగా ఉంటుంది. ఆ దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు ముఖద్వారాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయాన్ని దేవస్థానం ఈవో నల్లం సూర్యచక్రధరరావు వద్ద ప్రస్తావించగా వాహనాలను ఉంచేందుకు అద్దాల మండపం నిర్మించడంతోపాటు ముఖద్వారాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. బృహత్తర ప్రణాళిక అమలైతే చాలా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. స్థలాభావం కారణంగా వాహనాలను అక్కడ ఉంచాల్సి వచ్చిందన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.

వంతెన గేటుకు తాళం

వెనుతిరిగిన సర్వే అధికారులు

గేటుకు తాళం వేయడంతో నిలిచిపోయిన అధికారులు, మత్స్యకారులు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: కేశవపురంలో సర్వేనంబరు 78లో 18 ఎకరాల భూమి శ్రీనివాస ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీకి చెందుతుందని, సర్వే చేసి తమకు అప్పగించాలని రత్నావారిపేటకు చెందిన సొసైటీ సభ్యులంతా రెవెన్యూ, మత్స్య, డ్రెయిన్స్ అధికారులకు, బందరు కళాశాల యాజమానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సర్వే నంబరు 78లోని 18 ఎకరాల్లో సరిహద్దులను పరిశీలించేందుకు పోలేకుర్రు వీఆర్వో ప్రభుదాసు, మత్స్యశాఖ ఎఫ్‌డీవో అనురాధ, డ్రెయిన్స్ శాఖ లస్కర్ శేఖర్ గురువారం అక్కడికి బయలుదేరారు. వారితో పాటు అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ (జనసేన) తిరుమాని కుమారస్వామి, గ్రామ పెద్దలు, సొసైటీ సభ్యులు ఉన్నారు. బందరు కళాశాల భూములను లీజుకు తీసుకుని సాగుచేస్తున్న ఆక్వా సాగుదారులు ఆత్రేయ గోదావరిపై శాశ్వత వంతెన నిర్మించారు. గురువారం వంతెనకు గేటుకు తాళం వేసి వెళ్లిపోయారు. దీంతో అధికారులు అక్కడికి వెళ్లేందుకు వీలుపడలేదు. వంతెన గేటు వద్దనే కొద్దిసేపు ఆందోళన వ్యక్తం చేశారు. తమ భూములు అప్పగించే వరకు ఆందోళన చేపట్టతామని సొసైటీ సభ్యులు తెలిపారు. సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు రత్నా కామేశ్వరరావు, పినపోతు నాగేశ్వరరావు గురువారం తెలిపారు.

జిల్లా కార్యాలయానికి స్థలం కేటాయించాలని వినతి

మలికిపురం, న్యూస్‌టుడే: స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యాలయానికి అంతర్వేదిలో 20 సెంట్ల ప్రభుత్వ భూమిని కేటాయించాలని జిల్లా స్కౌట్స్ మాస్టర్స్ అండ్ గైడ్స్ కెప్టెన్ సంఘ సభ్యులు కోరారు. ఈ మేరకు విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌ను గురువారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రతి సంవత్సరం అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణ, తీర్థ మహోత్సవాల్లో సుమారు 150 మంది స్కౌట్ విద్యార్థులు, 40 మంది స్కౌట్ మాస్టర్లు, గైడ్స్ కెప్టెన్‌లు విధులు నిర్వర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. వారికి అక్కడ వసతిలేక ఇబ్బందులు పడుతున్నారని, స్థలం సమకూరిస్తే అందులో స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి కార్యాలయం నిర్మించుకుంటామని వివరించారు. జి.సుబ్బరాజు, కె.కృష్ణప్రసాద్, జేఎన్ఎస్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగులు

ఉద్యోగుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకువెళ్తా

మంత్రి సుభాష్

రామచంద్రపురం: ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను బడ్జెట్‌లో ప్రతిపాదించాలని కోరుతూ రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆదేశాల మేరకు వీఆర్వో సంఘ జిల్లా అధ్యక్షుడు మద్దాల బాపూజీ, జిల్లా కార్యదర్శి కాండ్రేగుల మల్లిబాబు మంత్రి సుభాష్‌కు వినతిపత్రం అందించారు. ఉద్యోగుల బకాయిలు చెల్లింపులకు స్పష్టమైన రోడ్డు మ్యాప్ విడుదల చేయాలని కోరారు. బకాయిలను నగదు రూపంలో చెల్లించని పక్షంలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని మంత్రికి విన్నవించారు. మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో మహిళా ఉద్యోగుల విభాగం జిల్లా అధ్యక్షురాలు యు.కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుజాత, తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్ముల స్వామినాయుడు, శ్రీమన్నారాయణ, మెడికల్ అండ్ హెల్త్ నాయకులు అడపా నాగేశ్వరరావు, రమణ, వీఆర్వోలు చీకట్ల వీరాంజనేయులు, సాయి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

అంబాజీపేట, న్యూస్‌టుడే: మామిడికుదురు నుంచి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం అంబాజీపేట మండలం ముక్కామల మీదుగా మితిమీరిన వేగంతో వెళ్తున్న వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. 82 బస్తాల బియ్యంతో పాటు వాహనాన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.చిరంజీవి తెలిపారు. మామిడికుదురు మండలానికి చెందిన గోకవరపు రాఘవఅవినాష్ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆలమూరు తదితర ప్రాంతాల్లో పనిచేసే కార్మికులు, కూలీలకు ఎక్కువ ధరకు విక్రయిస్తుంటారని గుర్తించారు.

(c) eenadu

రాజోలు
• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

ఎమ్మెల్యేని కలిసిన ఛైర్మన్, డైరెక్టర్లు

ఏఎంసీ పాలకవర్గానికి అభినందన
మలికిపురం, న్యూస్‌టుడే: రాజోలు ఏఎంసీకి నూతనంగా నియమితులైన పాలకవర్గ ఛైర్మన్ కేతా వెంకటలక్ష్మి, ఉపాధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాస్, డైరెక్టర్లు గురువారం విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం జరిగే పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని శాలువతో సత్కరించారు.

సంకటహర చతుర్థి పూజలు
ఆలమూరు, న్యూస్‌టుడే: సంకటహర చతుర్థి సందర్భంగా మండలంలోని పెదపళ్ల బాలగణపతి, ఆలమూరు, చింతలూరు లక్ష్మీగణపతి ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతలూరులో సంకటహర గణేశ హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

ఆలమూరు లక్ష్మీగణపతి

డ్రగ్స్‌ను తరిమికొడదాం

ఆరోగ్యాన్ని గుల్లచేసే డ్రగ్స్‌ను సమాజం నుంచి తరిమి కొడదామంటూ పి.గన్నవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నినదించారు. డ్రగ్స్ వాడొద్దు.. ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దు అంటూ గురువారం ప్లకార్డులు పట్టుకుని అవగాహన ర్యాలీ చేపట్టారు. ఉన్నత పాఠశాల నుంచి స్థానిక ర.భ. శాఖ రహదారి వరకు సాగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని కె.ఉమాదేవి పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, పి.గన్నవరం

రోడ్డు రూపు మారింది..

మాచవరం పంచాయతీ పరిధి విజయ బేతాళస్వామి(శ్రీనివాస నగర్) ఆలయం నుంచి కోఠీవారిఅగ్రహారం మీదుగా పోతాయిలంక ప్రధాన రహదారి వరకు మార్గం అధ్వానంగా ఉండేది. దాదాపు 25 ఏళ్ల నాటి నుంచి ఇదే పరిస్థితి. దీనిపై గత ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చి పట్టించుకోలేదు. ప్రస్తుత ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చొరవతో రూ.1.10 కోట్లు కేటాయించి అందంగా సీసీ రహదారి నిర్మించారు. దీంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.– న్యూస్‌టుడే, అంబాజీపేట.

మన ఊరు.. మన బడి

ఎస్టీయూ పి.గన్నవరం మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం జొన్నల్లంకలో 'మన ఊరు-మన బడి' కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ బడుల్లో అర్హత గల ఉపాధ్యాయులు బోధన చేస్తారని, ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. అధ్యక్షురాలు కొప్పుల సత్యవేణి, ప్రధాన కార్యదర్శి కాపవరపు గోపాలకృష్ణ, అరిగెల నాగేశ్వరరావు, చొల్లంగి కేశవ్‌కుమార్ పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, పి.గన్నవరం

మేమున్నాం.. మీకు తోడుగా
మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884
ఉ॥ 10 - మ॥ 1

విద్యుత్తు లైన్లకు మరమ్మతులు
ఆత్రేయపురం, న్యూస్‌టుడే: రావులపాలెంలో వీధి దీపాలు వెలగక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి మంగాయమ్మ దృష్టికి తీసుకురాగా విద్యుత్తు లైన్లకు మరమ్మతులు చేయించారు.

డ్రెయిన్‌లో పూడికతీత
రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: దేవరపల్లి డ్రెయిన్‌లో పూడిక తీయక మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. సమస్యను పంచాయతీ కార్యదర్శి శర్మ దృష్టికి తీసుకెళ్లగా పూడిక తీయించారు.

స్పందనకు వందనం

చెత్తాచెదారం శుభ్రం
మలికిపురం, న్యూస్‌టుడే: లక్కవరం కూడలిలో రోడ్డు కాలువల పక్కన చెత్తాచెదారం పేరుకుపోయింది. ఈ సమస్యను సర్పంచి కోట పుష్పకుమారి, పంచాయతీ కార్యదర్శి మైథిలి దృష్టికి తీసుకెళ్లగా పారిశుద్ధ్య పనులు చేయించారు.

చెట్టు కొమ్మలు తొలగించారు
మామిడికుదురు: పెదపట్నం పరిధి రత్నాపురం వద్ద పంటకాలువలో చెట్టు కొమ్మలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానిక రైతులు చెప్పిన సమస్యను జలవనరుల అధికారుల వద్ద ప్రస్తావించగా స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగించారు.

లడ్డూ కల్తీపై అసత్య ప్రచారం తగదు: గిడ్డి
పి.గన్నవరం, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ ప్రసాదాన్ని వైకాపా కల్తీచేసి పాపానికి ఒడిగట్టిందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆరోపించారు. కల్తీ జరిగిందని సిట్ నివేదిక ఇస్తే దానిని కూడా తప్పుపట్టి తమకు అనుకూలంగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ విషయంలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గురువారం పి.గన్నవరంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆక్వా చెరువులు.. అనుమతులకు దూరం
– న్యూస్‌టుడే, మామిడికుదురు

తీర ప్రాంతాల్లో విస్తరించిన ఆక్వా చెరువుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. రైతుల నుంచి స్పందన అంతంత మాత్రంగానే ఉండటంతో మత్స్యశాఖ అధికారులు హైరానా పడుతున్నారు. ఎలాగైనా వారిని ఒప్పించి ఈ నెల 8 నాటికి పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారు.

స్థానికంగా అభ్యంతరాలు
తీర గ్రామాల్లో విచ్చలవిడిగా చెరువులు నిబంధనలకు విరుద్ధంగా సాగు చేయడం వల్ల అనర్థాలు ఎదురవుతున్నాయి. వ్యవసాయ క్షేత్రాలకు సమీపంలో, మంచినీటి వనరుల దగ్గరలో, కరకట్టల చేరువలోనూ, నదీ తీరాన్ని ఆనుకుని ఉండటం వల్ల స్థానికుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అటువంటి వాటిని గుర్తించి తొలగించడం, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని అధికారికంగా నమోదు చేయడంలో మత్స్యశాఖ అధికారులు దృష్టిసారించాల్సి ఉంది. కొందరు కొద్దిపాటి విస్తీర్ణం మేరకే అనుమతులు తీసుకుని వాటి ఆధారంగా ఎక్కువ మొత్తాన్ని కొనసాగిస్తున్నారు. మరికొందరు గతంలో తీసుకున్న అనుమతులను నవీకరించుకోవడంలో శ్రద్ధ చూపడం లేదు. మీ-సేవలో గతంలో తెచ్చిన ధ్రువీకరణ పత్రాలు ప్రస్తుతం చెల్లుబాటులో లేవు. ఒకరికి చెందిన పట్టాభూముల్లో వేరేవారు సాగు చేయడం, దేవస్థానానికి చెందిన భూముల్లో చెరువులు ఉండటం, కొన్ని భూముల వివరాలు ఆన్లైన్‌లో కనిపించకపోవడంతో ఈ ప్రక్రియ నెమ్మదించింది. ● గొంది, అంతర్వేదిదేవస్థానం, అంతర్వేదికర, కేశవదాసుపాలెం తదితర గ్రామాల్లో పల్లం భూములు చెరువులుగా మారినప్పటికీ అక్కడ ఎంత మేర ఆక్వా చేస్తున్నారన్నది పరిశీలించి నమోదు చేయాల్సి ఉంది. రైతులు తమ చెరువుల సాగుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఏ.పి.ఎస్.ఏ.డి.ఎ) ఆమోదం తీసుకోవాల్సి ఉంది.

రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల పరిధిలో..(ఎకరాల్లో)

మండలం	విస్తీర్ణం	రిజిస్ట్రేషన్లు
సఖినేటిపల్లి	6,425	3,042
మామిడికుదురు	1,678	763
రాజోలు	1,647	635
మలికిపురం	1,378	800
పి.గన్నవరం	150	78
	11,278	5,318

గోగన్నమఠం తీరంలో ఆక్వా చెరువులు

అవగాహన కల్పిస్తున్నాం
ఆక్వా చెరువుల నమోదుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఏపీఎస్‌డీఏ ద్వారా ఏవిధంగా ఆమోదం పొందాలో తెలియజేస్తున్నాం. చెరువుల సాగుకు సంబంధించిన నిబంధనలపై కూడా అవగాహన పెంచుతున్నాం.
– ఎల్‌బీఎస్ వర్ధన్, ఏడీ, మత్స్యశాఖ, రాజోలు

ప్రజల భూములకు ప్రభుత్వం భద్రత
రాజోలు, పి.గన్నవరం, అంబాజీపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వం రూపొందించిన పట్టాదారు పాసుపుస్తకాలు భూ యజమానులకు శ్రీరామరక్ష అని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. చింతలపల్లి పంచాయతీ వద్ద తహసీల్దార్ సీహెచ్ భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం చింతలపల్లి, బి.సావరం గ్రామాలకు చెందిన వారికి పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పాలకులు చేసిన నిర్వాకంతో ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. భూములను రీసర్వే చేసి కచ్చితమైన సరిహద్దులు నిర్ణయించి రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మట్టా ప్రసన్నకుమారి, ఉప ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు, సొసైటీ అధ్యక్షుడు పిప్పళ్ల రాంబాబు, ఉప సర్పంచి బొక్కా రామకృష్ణ పాల్గొన్నారు. ● కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు అందించి ప్రజల భూములకు పూర్తి భద్రత కల్పించిందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్నవరం మండలం ఆర్.ఏనుగుపల్లి, అంబాజీపేట మండలం మొసలపల్లిలో పలువురు రైతులకు వీటిని పంపిణీ చేశారు. తహసీల్దార్ పి.శ్రీపల్లవి, సర్పంచి దొమ్మేటి పార్వతి, రాష్ట్ర చిన్నపరిశ్రమల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ అంబటి భూలక్ష్మి, కూటమి నాయకులు కడలి శంకరం, సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, చీకట్ల అర్జునరావు, శేరు శ్రీనుబాబు పాల్గొన్నారు.

చింతలపల్లిలో పాసుపుస్తకాలు ఇస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్

ఆర్.ఏనుగుపల్లిలో .. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు అర్హత

అంబాజీపేట, న్యూస్‌టుడే: జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు అంబాజీపేట శ్రీనివాస తైక్వాండో క్లబ్ విద్యార్థిని కె.వైష్ణవి ఎంపికైనట్లు శిక్షకుడు పితాని త్రిమూర్తులు తెలిపారు. నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 3న రాష్ట్రస్థాయి ఎంపికలు జరిగినట్లు చెప్పారు. 72 కిలోల విభాగంలో వైష్ణవి బంగారు పతకం సాధించి ఈ నెల 16 నుంచి 20 వరకు ఒడిశాలో జరిగే పోటీల్లో పాల్గొంటుంది.

పేదల వైద్యానికి ఆసరా కల్పిస్తాం
● రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

మలికిపురం, న్యూస్‌టుడే: పేదల వైద్యానికి ప్రభుత్వం ఆసరాగా ఉంటోందని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సీఎం సహాయ నిధి నుంచి 45 మందికి మంజూరైన రూ.24.31 లక్షల మొత్తానికి చెక్కులను అందజేశారు. ఇప్పటివరకు 802 మందికి రూ.6.30 కోట్లు అందించినట్లు తెలిపారు. అత్యవసర కేసుల నిమిత్తం క్రెడిట్ లెటర్లు కూడా ఇస్తున్నామని, ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి, గెడ్డం మహాలక్ష్మీప్రసాద్, సూరిశెట్టి శ్రీనివాస్, అచ్యుతరామరాజు, చాగంటి స్వామి, ముప్పర్తి నాని, యుంగంధర్, ఆరేటి రంగనాయకులు, కుసుమ నాని, ఉంగరాల బాలాజీ పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తప్పవు
ఇటీవల జనసేన పార్టీ కార్యకర్త ముత్యాల కన్నాపై జరిగిన దాడి ఘటనపై పలువురు నాయకులు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి బాధ్యులైన బాలాజీ, నాగుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అధిష్ఠానం దృష్టికి తీసుకెళతానని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయని చెప్పారు.

పేముల కాలువ.. తూడుతో నిండి

గుడిమెళ్లంక వద్ద పేముల కాలువ పొడవునా గుర్రపుడెక్క, తూడు పెరిగిపోయి నీటి ప్రవాహానికి ఆటంకంగా మారింది. దీనికితోడు పలుచోట్ల ఆక్రమణలకు గురై కుచించుకుపోయి చేలో ముంపునీరు దిగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం ప్రక్షాళన చేస్తేనే కాని పంటలు పండించలేని పరిస్థితులు ఉన్నాయని అంటున్నారు. దీనిపై ఏఈ బి.రేష్మాను వివరణ కోరగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, మలికిపురం

పుంత దారిలో పడరాని పాట్లు

మెర్లపాలెం, ర్యాలి గ్రామాల పుంతరోడ్డు అభివృద్ధి చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు కిలోమీటర్ల పొడవున రహదారి అభివృద్ధి విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించట్లేదని వాపోతున్నారు. ఎంపీడీవో వెంకటరామన్ వద్ద ప్రస్తావించగా ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.
– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

మురుగు నిండి.. దోమలు పెరిగి

రాజోలులో ఇటీవల దోమల బెడద అధికమవ్వడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారక దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. దాదాపు అన్ని వీధుల్లోను యాతన తప్పడం లేదు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రెహ్మాన్‌ను వివరణ కోరగా వ్యర్థాలను తొలగించి దోమల నివారణ మందు చల్లుతామన్నారు. స్థానిక కోఆపరేటివ్ పాఠశాల పక్కన పరిస్థితిని చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, రాజోలు

రెగ్యులేటర్ పాడై ఇక్కట్లు

నేదునూరు పంచాయతీ పరిధిలోని మెయిన్ కాలువ రెగ్యులేటర్‌కు తలుపులు లేకపోవడంతో రైతులు ఇక్కట్లు పడుతున్నారు. శివారు ప్రాంతాల చేలకు నీరందడం లేదని, అంతా దిగువకు పోతోందని వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శి అన్నవం వివరణకోరగా నీటిపారుదలశాఖ అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు.
– న్యూస్‌టుడే, అయినవిల్లి

అసంపూర్తిగా తరగతి భవనం

గుడిమెళ్లంక జడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పథకంలో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. ప్లాస్టింగ్ చేసి తలుపులు ఏర్పాటు చేయాల్సి ఉంది. సరైన వసతి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ ఏఈ రవికుమార్‌ను వివరణ కోరగా నిధుల లభ్యతను బట్టి పూర్తి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

గోదావరి డెయిరీ మాజీ డైరెక్టర్ నెక్కంటి మృతి

ఆదినారాయణ

ఆలమూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉత్తమ పాడి రైతు అవార్డు గ్రహీత, రాజమహేంద్రవరం గోదావరి డెయిరీ మాజీ డైరెక్టర్ నెక్కంటి ఆదినారాయణ(85) గురువారం వృద్ధాప్య కారణాలతో మృతిచెందారు. ఈయన ఆలమూరు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘానికి మూడు దశాబ్దాల పాటు అధ్యక్షునిగా సేవలందించారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ పాడిరైతు పురస్కారం అందుకున్నారు. నెక్కంటి మృతి పట్ల కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

కులాల మధ్య చిచ్చు పెట్టడమే వైకాపా లక్ష్యం: బండారు
రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: కులాల మధ్య చిచ్చుపెట్టడమే వైకాపా లక్ష్యమని కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ ఆరోపించారు. రావులపాలెంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి అంబటి రాంబాబును కాపు నాయకుడిగా మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి సంబోధించడం సరికాదన్నారు. గతంలో కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి కాపు మహిళలపై విచక్షణారహితంగా దాడి చేసినప్పుడు, ఇతర సందర్భాల్లోనూ ఆయన ఏమయ్యారని ప్రశ్నించారు. రాష్ట్ర స్థాయిలో జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా స్థాయిలో ఆ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి విషయాన్ని దారి మళ్లించేందుకు వైకాపా విశ్వప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇటువంటివి ఇప్పటికైనా మానుకోవాలని హితువు పలికారు.

అవీ ఇవీ అన్నీ

దాతకు సన్మానం
మలికిపురం, న్యూస్‌టుడే: లక్కవరం వేణుగోపాలపేట ప్రాథమిక పాఠశాలలో వంటశాల పునర్నిర్మాణానికి రూ.70 వేలు సమకూర్చిన రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబును ఎంఈవో ఎం.విజయశ్రీ, సర్పంచి కోట పుష్పకుమారి, ఉప సర్పంచి వులిశెట్టి లక్ష్మణరావు, సొసైటీ అధ్యక్షులు బోణం చంటి, గంటా నాయుడు, దిరిశాల బాలాజీ, ఎస్ఎంసీ ఛైర్మన్ రాయ ఉమాదేవి తదితరులు సన్మానించారు.

బకాయిలు చెల్లించాలని వినతి
పి.గన్నవరం, న్యూస్‌టుడే: బకాయిలు చెల్లించేందుకు కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు మద్దాల బాపూజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల మల్లిబాబు తదితరులు పి.గన్నవరంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణను కలుసుకుని వినతిపత్రం అందజేశారు. రానున్న బడ్జెట్‌లో నిధుల కేటాయింపునకు ప్రాధాన్యం ఇవ్వాలని విన్నవించారు.

ఎమ్మెల్యే గిడ్డి వైద్యపరీక్షలు
అంబాజీపేట, న్యూస్‌టుడే: మొసలపల్లిలో గురువారం నిర్వహించిన పవన్ అన్న ఆరోగ్య భరోసా వైద్యశిబిరంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ వైద్యపరీక్షలు చేయించుకున్నారు. పేదల కోసం వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు.

తెదేపా జిల్లా అధ్యక్షుడ్ని కలిసిన నాయకులు
మామిడికుదురు, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయిని గాడిలంకలోని ఆయన స్వగృహంలో గురువారం పలువురు నాయకులు కలిశారు. వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ముకరమ్ హుస్సేన్, నగరం సొసైటీ ఛైర్మన్ ఈలి శ్రీనివాసరావు, సర్పంచి సుందరనీడి రాజేష్‌కుమార్, నాయకులు సూదా బాబ్జీ, దొంగ సత్యనారాయణ, పోశింశెట్టి విస్సు తదితరులు పాల్గొన్నారు.

ఎక్కిరాల శతజయంతి ఉత్సవాలు
ఆత్రేయపురం, న్యూస్‌టుడే: హోమియో వైద్యనిపుణుడు ఎక్కిరాల కృష్ణమాచార్యులు శతజయంతి ఉత్సవాలు పేరవరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముళ్లపూడి ఛారిటబుల్ ట్రస్టు సహకారంతో ఉచిత హోమియో వైద్యశిబిరం నిర్వహించి రోగులకు పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు.

'పది'లో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

బి.సావరంలో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ జి.మమ్మీ

రాజోలు, మామిడికుదురు, సఖినేటిపల్లి, కొత్తపేట: పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యమని డిప్యూటీ కలెక్టర్, సమగ్రశిక్షా అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.మమ్మీ అన్నారు. రాజోలు మండలం బి.సావరంలోని శోభన పాఠశాలలో సి, డి-గ్రేడ్ విద్యార్థులకు గురువారం నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో సాకారం చేసుకోవాలన్నారు. సీఎంవో బి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా చదివి మంచి గ్రేడులు సాధించాలని ఆకాంక్షించారు. మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనరు బి.హనుమంతరావు మాట్లాడుతూ సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకుని ప్రణాళికాయుతంగా సాగాలని సూచించారు. సఖినేటిపల్లి మండలం మోరి జడ్పీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో కిషోర్‌కుమార్ పాల్గొని పలు అంశాలను వివరించారు. ఎంఈవో ప్రసాదరావు, ఎంఈవో-2 వెంకటేశ్వరరావు, వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్‌పర్సన్లు పాల్గొన్నారు.
● కొత్తపేట శ్రీకృష్ణదేవరాయల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పి.ఎస్.నరేష్‌కుమార్, ఎంఈవో ఎం.హరిప్రసాద్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మామిడికుదురులో అవగాహన కల్పిస్తున్న డీసీఈబీ కార్యదర్శి హనుమంతరావు

ప్రశంసాపత్రం అందుకుంటున్న అనూష

ఉత్తమ పురస్కారం అందజేత
సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: మోరిపోడు పంచాయతీ కార్యదర్శి చెవ్వాకుల అనూష ఉత్తమ సర్వీస్ అవార్డు, ప్రశంసాపత్రాన్ని పంచాయతీరాజ్ ఉప కమిషనర్ కె.నాగార్జున చేతుల మీదుగా అందుకున్నారు. గురువారం అమలాపురం గోదావరి భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గ్రామంలో ఇంటి, ఇతర పన్నులు నూరుశాతం వసూలు చేసి కంప్యూటర్‌లో నమోదు చేయడంతో ఈ అవార్డును ప్రదానం చేశారు. డీపీవో శాంతలక్ష్మి, డీఎల్‌పీవో బొజ్జరాజు, ఎంపీడీవో సూర్యనారాయణ, సర్పంచి అలివేలుగంగాత్రివేణి తదితరులు అనూషను అభినందించారు.

పొగమంచు... ప్రమాదాలు హెచ్చు
– న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

రావులపాలెం హైవేపై పొగమంచు

శీతాకాలం కావడంతో పొగమంచు దట్టంగా కురుస్తోంది. వాహనదారులు జాగ్రత్తగా వెళ్లకపోతే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఎక్కువ. మంచు తగ్గిన తరువాత ప్రయాణాలు సాగించడం మంచిదని అధికారులు, వైద్యులు సూచిస్తున్నారు.

ప్రధానంగా హైవేలపై..
రావులపాలెం మండలం గోపాలపురం వద్ద నుంచి హైవే ఉండటం, ఈతకోట నుంచి ఆర్‌అండ్‌బీ రహదారి మీదుగా పి.గన్నవరం, రాజోలు వెళ్లే రహదారులతో పాటు రావులపాలెం నుంచి కోనసీమ ముఖద్వారం మీదుగా అమలాపురం వెళ్లే కాలువగట్టు, జొన్నాడ నుంచి కాకినాడ వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారుల చుట్టూ ఎక్కువగా పంటపొలాలు, కాలువలు, గోదావరి చెంతన ఉండటంతో మంచు విపరీతంగా కురుస్తుంది. ఈ కారణంగా రోడ్డు అంచులు తెలియక కిందకు దిగితే కాలువలోకి వాహనాలు వెళ్లే ప్రమాదాలు ఉన్నాయి. జాతీయ రహదారి చెంతన లారీలు తదితర వాహనాలను పార్కింగ్ చేస్తుంటారు. మంచు కారణంగా వాటిని గమనించకపోవడంతో ఢీకొనే అవకాశాలు ఉన్నాయి. గతంలో కొత్తపేట-అమలాపురం మార్గంలో ఒకకారు కాలువలోకి దూసుకుపోయి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇదేవిధంగా ఆగి ఉన్న లారీ ఢీకొట్టిన ఘటనలు, ముందు వెళ్లే వాహనాలను ఢీకొన్న సంఘటనలు అనేకం ఉన్నాయి.

వీటిని తప్పక పాటించాలి
పొగమంచు నివాస ప్రాంతాల కంటే బయటే ఎక్కువగా కురుస్తోంది. వాహనాల లైట్లు వేసుకున్నా ఒక్కోసారి ముందు ఏముందో కూడా తెలియని పరిస్థితులు ఉంటాయి. నెమ్మదిగా వెళ్లడం మంచిది. రోడ్డు బాగా కనిపించేంత వరకూ వేచి ఉండాలి. నిర్లక్ష్యంగా నడపరాదు. సీటుబెల్ట్‌తో పాటు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలి.

జాగ్రత్తలు అవసరం
ప్రతిఒక్కరూ ప్రయాణాలు చేసే సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. తెల్లవారు జామున కొన్ని ప్రాంతాల్లో ఉదయం 9 గంటల వరకు మంచు కురుస్తుంది. ఇలాంటి వాతావరణంలో ప్రయాణాలు చేయడం ఇబ్బందికరం. తెల్లవారిన తరువాత ప్రయాణాలు చేయడం మంచిది.
– ఓలేటి శ్రీనివాస్, ఎం.వి.ఐ., రావులపాలెం

అన్నదాన ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం

అయినవిల్లి, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి సిద్ధివినాయక స్వామి ఆలయంలోని నిత్యాన్నదాన ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన కొండ నాగనరసింహారావు, మోహిని దంపతులు రూ.1,00,225 విరాళాన్ని గురువారం సమర్పించారు. వీరికి ఏసీ సత్యనారాయణరాజు స్వామివారి చిత్రపటం అందించారు.

ఆర్థిక క్రమశిక్షణ అవసరం
మలికిపురం, న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళలు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని యూనియన్ బ్యాంకు మలికిపురం బ్రాంచ్ మేనేజర్ సురేష్ కోరారు. విజన్ బిల్డింగ్ శిక్షణలో భాగంగా గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తీసుకున్న రుణాలతో జీవనోపాధిని మెరుగు పరుచుకోవడంలో ఆర్థిక క్రమశిక్షణ పాటించాలన్నారు. చెల్లింపులు తదితర కార్యక్రమాలకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఏపీఎం షేక్ సయీద్, సమాఖ్య అధ్యక్షురాలు దివ్వి భవాని, ఉపాధ్యక్షురాలు ఇంజేటి వసంత, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

నిఘా పెంచాలని వినతి

యానాం, న్యూస్‌టుడే: యానాంలో ట్రాఫిక్ సమస్యతో పాటు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి నిఘా పెంచాలని పుదుచ్చేరి ట్రాఫిక్ ఎస్ఎస్పీ నిత్యా రాధాకృష్ణన్ ఆదేశించారు. పోలీస్ విభాగం వార్షిక తనిఖీ నిమిత్తం వచ్చిన ఎస్ఎస్పీ గురువారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో వివిధ గ్రామాలు, పట్టణంలోని పలువురితో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు. అనధికారిక లాడ్జీలు, కొన్ని రహస్య ప్రాంతాల్లో జరుగుతున్న జూదం నియంత్రించాలని కోరారు. ఆటో యూనియన్ సభ్యులు ట్రాఫిక్ సమస్య గురించి తెలియజేశారు. అనంతరం పోలీసులతో వారి సంక్షేమానికి సంబంధించిన సమస్యలపై ఎస్ఎస్పీ సమావేశం నిర్వహించారు. సీఐ షణ్ముగసుందరం, ఎస్సై పునీత్‌రాజా తదితర అధికారులు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: టమాట - 18, వంకాయలు నలుపు - 32, తెలుపు- 28, బెండకాయలు - 44, పచ్చిమిర్చి - 42, కాకరకాయ - 44, బీరకాయలు - 40, కాలీఫ్లవర్ - 26, క్యాబేజీ - 32, క్యారెట్ - 34, దొండకాయలు - 46, బంగాళదుంపలు - 20, ఉల్లిపాయలు - 18, 25, గోరుచిక్కుళ్లు - 35, దోసకాయలు - 28, చిక్కుడుకాయలు -45, చేమదుంపలు - 38, కంద - 45, బీట్‌రూట్ - 30, కీరదోసకాయలు -32, అల్లం - 75, క్యాప్సికం - 75, చిలకడ దుంపలు - 40, 50, గుమ్మడి -34, ఉసిరి - 80, ముల్లంగి - 45, కరివేపాకు - 100, నిమ్మకాయలు - 40, మామిడికాయ - 100.● ఆనబకాయ - 18, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -18, ఆకుకూరలు కట్ట - 10, 15, కొత్తిమీర కట్ట - 8, కొబ్బరికాయ - 25.

సీహెచ్ గున్నేపల్లిలో సత్తెమ్మతల్లి ఆలయ ప్రాంగణం వద్ద విద్యుత్తు దీపాలంకరణ ఇలా.., లలితాత్రిపుర సుందరిదేవిగా సత్తెమ్మతల్లి

లలితాత్రిపుర సుందరిదేవిగా అమ్మవారు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: సీహెచ్ గున్నేపల్లిలోని సత్తెమ్మతల్లి అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా అమ్మవారిని లలితాత్రిపుర సుందరిదేవిగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి.. అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ నెల 8న అమ్మవారి జాతర.. ఊరేగింపు సందర్భంగా.. ఆలయ ప్రాంగణం విద్యుత్తు దీపాలతో దేదీప్యమానంగా వెలుగుతోంది.

ఆధ్యాత్మిక నడకతో ఆరోగ్యం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: గడియారస్తంభం కూడలి నుంచి అయినవిల్లి గణపతి ఆలయం వరకు వాకర్స్ హెల్త్ క్లబ్ మాజీ అధ్యక్షుడు యర్రమిల్లి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు గురువారం 50వ నడకయాత్ర నిర్వహించారు. వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షుడు బోణం సత్యవరప్రసాద్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నడకతో ఆరోగ్యం, దైవచింతనతో ప్రశాంతత అనే నినాదంతో జిల్లాలోని వివిధ ఆలయాలకు కాలినడక ప్రయాణిస్తున్నామని తెలిపారు. కూచిమంచి కృష్ణ, గోటేటి గంగాధరరావు, పుత్సా కృష్ణకామేశ్వర్, పైడిరాజు, సూరిబాబు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

నడకయాత్రను ప్రారంభిస్తున్న వాకర్స్ హెల్త్ క్లబ్ ప్రతినిధులు

నిలబడేందుకు.. చోటేదీ..?

• బస్‌షెల్టర్లులేక ప్రయాణికులకు అసౌకర్యం

న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

నిత్యం వివిధ అవసరాల కోసం అమలాపురం పట్టణానికి వచ్చే ప్రజలు తిరిగి వెళ్లేందుకు బస్సులను ఆశ్రయిస్తుంటారు. బస్‌షెల్టర్లు లేకపోవడంతో ప్రధాన కూడళ్లలో ఆరుబయట నిరీక్షించాల్సి వస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులదీ ఇదే పరిస్థితి. బస్సులు తిరిగి మార్గాల్లోని ప్రధాన కూడళ్లు, పాఠశాలలు, కళాశాలల వద్ద బస్‌షెల్టర్లు నిర్మించాలని కోరుతున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పట్టణంలో ప్రయాణికులు నిలబడేందుకు సరైన ఏర్పాట్లు లేవు. బస్సు ఎక్కాలన్నా.. వేచి ఉండాలన్నా అనేక ఇబ్బందులు ఎదరవుతున్నాయి. ప్రధానంగా ఈదరపల్లి వంతెన, సినిమారోడ్డు, గడియారస్తంభం కూడలి, కాలేజీరోడ్డు, నల్లవంతెన, ముమ్మిడివరంగేట్, ఎర్రవంతెనల ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాంతాలలో బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాల్సి ఉంది.

అమలాపురం గడియారస్తంభం కూడలి వద్ద ఎండలో ప్రయాణికులు

నిర్మించినా.. నిరుపయోగమే

పట్టణంలో నిర్మించిన కొన్ని బస్టాండ్లు నిరుపయోగంగా మారాయి. ఆ ప్రాంతాల్లో కొందరు వ్యాపారాలు నిర్వహిస్తుంటే.. మరికొందరు ఆటోలు అడ్డంగా నిలుపుతున్నారు. ఇంకొన్నిచోట్ల యాచకులు, ఆకతాయిలు తిష్టవేశారు. కొన్ని సాయంత్రమైతే మందుబాబులకు అడ్డాగా మారిపోతున్నాయి. కోర్టు ప్రాంగణం దగ్గర బస్‌షెల్టర్ నిరుపయోగంగా ఉంది. కొద్ది దూరంలో నల్లవంతెన వద్ద బస్‌షెల్టర్‌ను కూలగొట్టేశారు. హైస్కూల్‌సెంటర్‌లో ఆటోస్టాండ్‌గా మారిపోయింది. కాలేజీరోడ్డులో ఒక వైపు మాత్రమే ఏర్పాటు చేశారు. కళాశాల ఎదురుగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పట్టణంలో బస్‌షెల్టర్లు లేకపోవడంతో బస్సుల కోసం రోడ్లపైనే నిలబడి వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది.

ప్రతిపాదనలు వస్తే ఏర్పాటుకు చర్యలు

బస్ షెల్టర్లు నిర్మించేందుకు స్థలాలు లేవు. పాడైనవాటికి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటాం. కొన్నింటిని అందుబాటులోకి తీసుకువచ్చేలా సిబ్బందిని ఆదేశిస్తాం. పురపాలక కౌన్సిల్‌లో తీర్మానం చేస్తే కొత్తవి నిర్మించేలా చర్యలు తీసుకుంటాం.

–వి.నిర్మల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

మేమున్నాం.. మీకు తోడుగా

బ్లీచింగ్ చల్లించారు

సమస్య: కాట్రేనికోన బ్రహ్మన్నచెరువులో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి.- స్థానికులు

పరిష్కారం: ఈ సమస్యను సర్పంచి గంటి సుధాకర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. సిబ్బందితో పరిసరాలు శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు. –న్యూస్‌టుడే, కాట్రేనికోన

చెత్త తొలగించారు

సమస్య: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని 13వ వార్డులోని ప్రాంతాల్లో చెత్తపేరుకుపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.

– ఎంవీవీ నారాయణ, స్థానికుడు

సమస్య: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో డ్రెయిన్ పూడిపోవడంతో నీరు బయటకు పారక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. -కె.సతీష్, స్థానికుడు

పరిష్కారం: నగర పంచాయతీ పరిధిలోని 13వ వార్డు, మార్కెట్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరించారు.

– న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం	79939 35935
ముమ్మిడివరం	80085 74166
ఉప్పలగుప్తం	91548 46716
రామచంద్రపురం	80085 74191
పామర్రు	80085 74228
ద్రాక్షారామ	80085 74192

వైద్యారోగ్య ఉద్యోగులకు శిక్షణ

అమలాపురం పట్టణం: క్యాన్సర్ లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు, అసంక్రమిక వ్యాధులపై మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ దుర్గారావు దొర తెలిపారు. అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రి ప్రాంగణంలో శిక్షణ తరగతులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ అధికారిణి డాక్టర్ సుమలత మాట్లాడుతూ పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల్లో నర్సులకు క్యాన్సర్ లక్షణాల గుర్తింపు, నివారణపై శిక్షణ ఇస్తున్నామన్నారు.

22న కరాటే పోటీలు

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సుభాష్

రామచంద్రపురం న్యూస్‌టుడే : రామచంద్రపురం ఆర్సీఎం చర్చ్ వేదికగా ఈ నెల 22న ప్రథమ అంతర్ జిల్లాల ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్ షిప్-2026 పోటీలు జరుగుతాయని మాస్టర్ బి.కె.రత్నం పేర్కొన్నారు. సంబంధిత బ్రోచర్‌ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం ఉదయం ఆవిష్కరించారు.

మెరుగైన సేవలందించాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో మెరుగైన సేవలందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉప కమిషనర్ వి.నాగార్జున ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో పంచాయతీ కార్యదర్శులతో ఆయన గ్రామాల్లో అందిస్తున్న సేవలపై సమీక్ష చేశారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందన్నారు. సేవలను ఇంకా మెరుగు పరుచుకోవాలన్న అభిప్రాయం ప్రజల నుంచి వ్యక్తమవుతోందన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసే లోపల ఇంటి పన్నుల వసూలు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డీపీవో శాంత లక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉప కమిషనర్ నాగార్జున

రహదారి గుంతలమయం

కాట్రేనికోన మండలం చెయ్యేరు అగ్రహారం నుంచి చెయ్యేరు కాలువగట్టు ప్రాంతానికి వెళ్లే రహదారి ఇది. ఈ గ్రావెల్ రోడ్డు గుంతలమయంగా మారింది. వర్షాకాలంలో మరింత ఇబ్బందిగా ఉంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కాట్రేనికోన

అసంపూర్తి.. అసౌకర్యం

ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి-2 సచివాలయం పరిధిలో రైతు సేవా కేంద్ర భవనం అసంపూర్తిగా నిలిచిపోయింది. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం ప్రారంభించి నిధుల సమస్యతో అసంపూర్తిగా వదిలేశారు. చల్లపల్లిలో మూడు సచివాల పరిధిలో ఒక్క ఆర్ఎస్‌కే భవనం సైతం లేదు. ఈ భవనాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

పాములు, కీటకాలకు నిలయం

కాట్రేనికోనలోని రామస్వామితోటలో పోలీసుక్వార్టర్స్ పాత భవనాల చుట్టూ తుప్పలు ఏపుగా పెరిగి పాములు, కీటకాలు సంచారం ఎక్కువగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శిథిలస్థితికి చేరడంతో పదేళ్ల నుంచి ఈ భవనాలు వినియోగంలో లేవు. కొంతమంది బహిర్భూమిగా మార్చేశారు. పాములు విషపురుగులు సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.– న్యూస్‌టుడే, కాట్రేనికోన

వంతెన.. ప్రమాదం అంచున

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని మార్కెట్ నుంచి చింతలమెరక ప్రాంతానికి వెళ్లే వంతెన శిథిల స్థితికి చేరి ప్రయాణం ప్రమాదభరితంగా మారింది. చింతల మెరక ప్రాంతానికి వెళ్లేందుకు వృద్ధ గౌతమి డ్రెయిన్‌పై ఉన్న వంతెనకు రంధ్రాలు పడటంతోపాటు రెయిలింగ్ విరిగిపోయింది. మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ముమ్మిడివరం

విజయోత్సవ సభను జయప్రదం చేయాలి

సభ కరపత్రికలను ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగల విజయోత్సవ సభను జయప్రదం చేయాలని మాదిగ మహా నాయకులు పిలుపునిచ్చారు. అమలాపురం గడియారస్తంభం ప్రాంగణంలో నియోజకవర్గ ఇంఛార్జి ఆకుమర్తి రమేష్ ఆధ్వర్యంలో మాదిగ వర్గీయుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాదిగల విజయోత్సవ సభ కరపత్రికలను ఆవిష్కరించారు. అమలాపురం జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఈ నెల 25న మధ్యాహ్నం ప్రారంభమయ్యే సభకు అధిక సంఖ్యలో మాదిగలు హాజరవ్వాలని కోరారు. గంపల సత్యప్రసాద్, ఆకుమర్తి ఆశ్వీదామ్, నతానియేలు, చుట్టుగుళ్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్‌పై పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని భాజపా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గణిశెట్టి అరవింద్ కుమార్ పేర్కొన్నారు. ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించారు. పేదలు, అన్నదాతల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందన్నారు. పార్టీ యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఇటీవల ఎంపికైన అరవింద్‌ను ఈ సందర్భంగా పలువురు నాయకులు, గ్రామస్థులు సన్మానించారు. అడపా శ్రీనివాసరావు, కొండేటి ఈశ్వర్‌గౌడ్, రుద్రరాజు నరేంద్రవర్మ, వరదా శ్రీరామచంద్రమూర్తి, కంకటాల నవీన్, కాసిన ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

అర్చకుని కుటుంబానికి ఆర్థిక సాయం

పామర్రు, న్యూస్‌టుడే: కోట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన అర్చకుడు కొత్తలంక విద్యాధర శర్మ కుటుంబాన్ని వాసంశెట్టి సత్యం ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం గురువారం పరామర్శించారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి రూ.20వేలు సాయం అందజేశారు.

ఎంఈవోగా బాధ్యతల స్వీకరణ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: సమ్మేటివ్ పరీక్ష పేపరు లీకేజీ విషయంలో విధుల నుంచి బహిష్కరణకు గురైన రామచంద్రపురం మండల విద్యాశాఖాధికారి మానుపూడి శ్రీనివాస్ 13 నెలలు తరవాత తిరిగి గురువారం విధుల్లో చేరారు. సమ్మేటివ్ పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రం పరీక్షకు ముందే యూట్యూబ్‌లో ప్రత్యక్షం కావడంతో అప్పట్లో దీనిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపి ఆయనను బాధ్యులుగా గుర్తించి సస్పెండ్ చేశారు. ఎట్టకేలకు కోర్టు ఆదేశాలతో తిరిగి విధుల్లోకి తీసుకున్నారు.

సాంకేతిక శిక్షణతో వేట సురక్షితం

యానాం, న్యూస్‌టుడే: సముద్రంలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు ట్రాన్స్‌పాండర్లు, ట్రాన్స్‌మీటర్లు వినియోగించడంపై ఇచ్చే శిక్షణ వారికి ఎంతో ఉపయోగపడుతుందని పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ అన్నారు. యానాం మత్స్యశాఖ ప్రాంగణంలో విశాఖపట్నం, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ నాటికల్ ఇంజినీరింగ్ ట్రైనింగ్ (సిఫ్‌నెట్) సంస్థ నిపుణుల ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించిన శిక్షణ గురువారం ముగిసిన నేపథ్యంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అసిస్టెంట్ డైరెక్టర్ దడాల గొంతెయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిపుణులు ప్రసంగించారు.

ఒకేషనల్ కోర్సులపై అవగాహన

యానాం, న్యూస్‌టుడే: నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటీఐ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పాలిటెక్నిక్‌లో నేర్పుతున్న వృత్తి విద్యాకోర్సుల గురించి పదో తరగతి విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. పీఎంశ్రీ రాజీవ్ గాంధీ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు ఐటీఐలో నేర్పుతున్న ఫ్యాషన్ డిజైనింగ్, ఆటోమొబైల్ ఫిట్టర్, ఎలక్ట్రికల్ ట్రేడ్‌ల గురించి తెలుసుకున్నారు.

యాగశాలలో కలశాలపై నెలకొల్పిన అమ్మవారి రూపాలు

చండీపారాయణ చేస్తున్న రుత్వికులు

సహస్ర చండీయాగం ప్రారంభం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే : ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత భీమేశ్వరాలయంలో అయిదు రోజుల పాటు నిర్వహిస్తున్న శక్తిపంచాయతన పూర్వక సహస్ర చండీయాగ మహోత్సవాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన మంచం ఆంజనేయమూర్తి(చినబాబు) చిరంజీవి వెంకట సత్యరమ దంపతులు సొంత ఖర్చుతో దీన్ని నిర్వహిస్తున్నారు. పశర్లపాటి శ్రీనివాస బంగారయ్యశర్మ పర్యవేక్షణలో దువ్వూరి వేంకట సూర్యప్రకాశ మహాగ్నిచిత్ యజ్వ ఆచార్యత్వమున యాగాన్ని దేవులపల్లి ఫణిరామకృష్ణ శర్మ, దువ్వూరి శ్రీహరి ప్రసాద్ శర్మ బ్రహ్మత్వంలో నిర్వహించారు. మహారాష్ట్ర, రాజస్థాన్, రాజమహేంద్రవరం నుంచి 80 మంది ఋత్వికులు హాజరై పారాయణ చేశారు. సాయంత్రం మల్లాప్రగడ శ్రీమన్నారాయణ మూర్తితో అమృత భాషణ జరిగింది.

భవనాలను క్రమబద్ధీకరించుకునే అవకాశం

రామచంద్రపురం : పట్టణాల్లో భవన ప్లాన్‌లు, అనధికారిక లే-అవుట్లను క్రమబద్ధీకరించుకునేందుకు (ఎల్ఆర్ఎస్-2020)ప్రభుత్వం చక్కటి అవకాశం కల్పించిందని రీజినల్ ప్రణాళికా విభాగపు ఆర్డీ జి.సుబ్బారావు పేర్కొన్నారు. రామచంద్రపురంలో ఆయన టీపీవో రమణ, టీపీవో శేషగిరి, తదితరులతో కలసి పురపాలక ప్రణాళికా విభాగపు సిబ్బందికి గురువారం సమీక్ష నిర్వహించారు. బీపీఎస్ క్రింద భవన క్రమబద్ధీకరణ చేసుకున్నవారికి ఇంటి పన్నులో మినహాయింపు ఉంటుందన్నారు. ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, పట్టణ ప్రణాళికా విభాగపు అధికారి వి.శేషగిరి, లైసెన్సు సర్వేయర్లు, స్వర్ణ వార్డు ప్రణాళికా కార్యదర్శులు పాల్గొన్నారు.

7న నవోదయ 9, 11 తరగతుల ప్రవేశ పరీక్ష

యానాం, న్యూస్‌టుడే: పీఎంశ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11వ తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం ఎంపిక పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.శరత్‌చంద్ర కీర్తి గురువారం తెలిపారు. 9వ తరగతిలో ప్రవేశానికి 155 మందికి ఆర్‌జీజీ హైస్కూల్‌లో, 11వ తరగతి విద్యార్థులు 219 మందికి నవోదయలో పరీక్ష జరుగుతుందన్నారు. హాల్‌టికెట్ రానివారు సంప్రదించాలన్నారు.

దోమల నియంత్రణలో వృద్ధాశ్రమం కార్యకర్తలు

యానాం, న్యూస్‌టుడే: దోమల బెడద నిర్మూలనకు యానాం వృద్ధాశ్రమం ఆధ్వర్యంలోని స్వచ్ఛంద సేవాసంస్థ కార్యకర్తలు గురువారం నడుం కట్టారు. పురపాలక సంఘం తగిన చర్యలు తీసుకోకపోవడంతో తాము స్పందించినట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు. రూ.80వేలతో దోమల నిర్మూలన రసాయనాల్ని కొనుగోలు చేసి పది మంది స్వచ్ఛంద సేవా సంస్థ కార్యకర్తలతో కాలువలు, నీరునిల్వ ఉన్నచోట గురువారం నుంచి స్ప్రేయర్లతో చల్లించే పని చేపట్టారు.

ప్రణాళికతో చదివితే విజయం

నెహ్రూ మున్సిపల్ పాఠశాలలో ప్రసంగిస్తున్న సర్వేశ్వరశర్మ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పరీక్షలను భయంకరమైన ప్రక్రియగా కాకుండా ఆహ్లాదకరమైన క్రీడగా భావించాలని కోనసీమ సైన్స్ పరిషత్ అధ్యక్షుడు సీవీ సర్వేశ్వరశర్మ సూచించారు. అమలాపురంలోని కొంకాపల్లి నెహ్రూ మున్సిపల్ పాఠశాలలో 2932వ కోనసీమ సైన్స్ మహాసభ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సిలబస్‌ను, పాత పరీక్ష పత్రాలను చూసుకుని విశ్లేషణ చేసుకోవాలన్నారు. ప్రణాళిక వేసుకుని చిత్తశుద్ధితో దానిని ఆచరణలో పెట్టాలన్నారు. సైన్సులో ప్రశ్నలకు జవాబులు ఎలా రాయాలో అర్థమయ్యేలా వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని ఎం.సీతామహాలక్ష్మి, డాక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

జీవితంలో ఉన్నతంగా రాణించాలి

పామర్రు,పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులంతా పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలని దంగేరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుణ్ణం శ్రీనివాసు పేర్కొన్నారు. పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు పరీక్షలు రాసే విధానంపై ఉపాధ్యాయులు పలు సూచనలు చేశారు. ఉత్తీర్ణత సాధించిన అనంతరం చేరాల్సిన కోర్సులపై ఉపాధ్యాయులు రాయుడు సాంబశివరావు, రెడ్డి గంగరాజులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎస్ఎంసీ ఛైర్మన్ మల్లిపూడి సూర్యభవాని, వైస్ ఛైర్మన్ తోకల శ్రీదేవి, పలువురు గ్రామస్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలపై దిల్లీ జంతర్‌మంతర్ వద్ద అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించినట్లు ఎస్టీయూ రాష్ట్ర అదనపు కార్యదర్శి నాగిరెడ్డి శివప్రసాద్ తెలిపారు. అమలాపురం పట్టణం నుంచి అధికసంఖ్యలో ఉపాధ్యాయులు ధర్నాలో గురువారం పాల్గొన్నారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు దొరబాబు మాట్లాడుతూ టీఈటీ, సీపీఎస్ రద్దు చేయాలని పలు రాష్ట్రాల నుంచి వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ బాబు, చిక్కం మైనర్‌బాబు, నల్లా బాలాజీ, నందెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దిల్లీలో ధర్నా నిర్వహిస్తున్న ఎస్టీయూ నాయకులు

ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేయొద్దు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పేదలకు ఉపాధిని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గురువారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పొట్టకొట్టేందుకు, ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వారు ఆరోపించారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘాల నేతలు

ఓడలరేవు గ్రామస్థులకు కిట్లు అందజేత

అల్లవరం, న్యూస్‌టుడే: చమురు సంస్థ ఓఎన్జీసీ ఓడలరేవు గ్రామస్థులకు గురువారం సంక్రాంతి కిట్లు అందజేసింది. గ్రామంలోని 1,440 కుటుంబాలకు ఓఎన్జీసీ సంస్థ అధికారులు పంపిణీ చేశారు. ఈ ఏడాది ఓడలరేవు పంచాయతీకి అనుకుని ఉన్న అరగట్లపాలెం గ్రామస్థులకూ అందించారు. ఓఎన్జీసీ అధికారులు నదీం, సుశాంత, సర్పంచి మల్లాడి మంగాయమ్మ, ఉమామహేశ్వరరావు, భాను, తదితరులు పాల్గొన్నారు.

కూటమి నేతలు దూరం: సంక్రాంతి కిట్ల పంపిణీ కార్యక్రమానికి కూటమి నేతలు దూరంగా ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు సమాచారం ఇవ్వకుండా వైకాపా నాయకులు ఏకపక్షంగా ఓఎన్జీసీ అధికారులతో కలిసి నిర్వహించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కిట్ల నాణ్యత సక్రమంగా లేదని వాటిని మార్పు చేయాలని సూచించినా, స్థానిక సర్పంచి అధికారులతో కలిసి ఈపంపిణీని చేపట్టినట్లు తెదేపా నాయకులు తెలిపారు.

మురమళ్లలో రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వవిప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన అభిమానులు మురమళ్లలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 180 మంది రక్తదానం చేశారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరాన్ని బుచ్చిబాబు ప్రారంభించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి, సాకా సీతాదేవి, చెల్లి అశోక్, సాగిరాజు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యానాం బ్రాంచి
డి.నెం.17 14, విష్ణు స్ట్రీట్, యానాం, పుదుచ్చేరి-533464.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)}

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యానాం బ్రాంచ్ [illegible] రూ.13,22,799.00 [illegible] 16-10-2025 [illegible] 03 ఫిబ్రవరి 2026 [illegible] రూ.13,22,799.00 [illegible]

తనఖాపెట్టబడిన ఆస్తి వివరములు

[illegible]

తేది : 03.02.2026
ప్రదేశం : యానాం
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఉగాదికి 8,378 ఇళ్ల నిర్మాణాలు

వి.ఎల్.పురం: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఉగాదికి జిల్లాలో 8,378 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉందని జిల్లా హౌసింగ్ పీడీ నాతి బుజ్జి అన్నారు. గృహనిర్మాణాల పురోగతిపై గురువారం కలెక్టరేట్‌లోని హౌసింగ్ జిల్లా ప్రధాన కార్యాలయంలో క్షేత్రస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా అయిదు లక్షల గృహప్రవేశాలు చేయించే లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో నిర్మాణాలు పూర్తి చేయాలని హౌసింగ్ సిబ్బందిని ఆదేశించారు.

వంతెన దాటాలంటే దడే

సామర్లకోట నుంచి బిక్కవోలు, ద్వారపూడి వెళ్లే కెనాల్ రహదారిలో బిక్కవోలు-బలభద్రపురం మధ్య ప్రమాదకరంగా ఉన్న వంతెన ఇది. శిథిలావస్థకు చేరడంతో పాటు ఇరువైపులా రక్షణ గోడలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. వంతెన వెడల్పు చిన్నదిగా ఉండటంతో పాటు రాత్రి వేళల్లో ఇక్కడ విద్యుత్తు దీపాలు లేకపోవడంతో వాహనదారులు తరచూ ప్రమాదాల పాలవుతున్నారు. ఇటీవల ఇక్కడ రహదారికి మరమ్మతులు చేసిన అధికారులు దీనిని మాత్రం పట్టించుకోలేదు.

-ఈనాడు, కాకినాడ

మున్సిపల్ కమిషనర్ల బాధ్యతారాహిత్యంపై కలెక్టర్ ఆగ్రహం

షోకాజ్ నోటీసుల జారీ

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం): మహాశివరాత్రి ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి కొవ్వూరు, నిడదవోలు మున్సిపల్ కమిషనర్లు గైర్హాజరు కావడంపై కలెక్టర్ కీర్తి చేకూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ముందస్తు సమాచారం ఇచ్చినా హాజరు కాకపోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మహాశివరాత్రికి గోదావరిలో పవిత్రస్నానాలు ఆచరించేందుకు, శివాలయాలను దర్శించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారన్నారు. వారికి కల్పించాల్సిన సౌకర్యాల పై నిర్వహించిన కీలక సమావేశానికి గైర్హాజరు కావడం వారి బాధ్యతారాహిత్యాన్ని సూచిస్తోందన్నారు. నోటీసు అందిన 48 గంటల్లోగా వ్యక్తిగతంగా వివరణ ఇవ్వాలని, లేకుంటే నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

శివరాత్రికి పుష్కర ప్రయోగం..!

ట్రయల్ రన్ నిర్వహణకు సన్నద్ధమవుతున్న యంత్రాంగం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : రానున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ఈ శివరాత్రికి వచ్చే భక్తులు, ఘాట్‌ల వద్ద రద్దీ, పలు మార్గాలను అధ్యయనం చేయనున్నారు. దీని కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు.

డ్రోన్‌లతో అధ్యయనం

శివరాత్రి నేపథ్యంలో రాజమహేంద్రవరం ఘాట్‌లలో స్నానాలు చేసేందుకు 5 నుంచి 8 లక్షల మంది వస్తారని అంచనా. తెల్లవారుజామున 3 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకూ రద్దీ ఉంటుందని భావిస్తున్నారు. భక్తులు, ఆయా మార్గాలను డ్రోన్‌లతో వీడియో చిత్రీకరించనున్నారు.

మూడు కంట్రోల్ రూమ్‌లు

రద్దీని అంచనా వేసేందుకు మూడు కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఉంది. పుష్కర, కోటిలింగాల ఘాట్‌ల వద్ద వీటిని ఏర్పాటు చేస్తున్నారు.

గత శివరాత్రికి పుష్కర ఘాట్ వద్ద భక్తులు

11 ఘాట్‌ల కేటాయింపు

శివరాత్రి స్నానాలకు గోదావరి తీరాన్ని ఆనుకొని 11 ఘాట్‌లు కేటాయించారు. ముఖ్యంగా ఏడింటిని యంత్రాంగం ఆధీనంలోకి తీసుకొంది. ఇక్కడకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చేందుకు ఆస్కారం ఉందని గుర్తించారు. కోటిలింగాల, చింతాలమ్మ, పుష్కర, మార్కెండేయ స్వామి, గౌతమీ, సరస్వతి ఘాట్‌ల వద్ద డ్రోన్‌లతో ఎప్పటికప్పుడు రద్దీ అంచనా వేయనున్నారు.

ఏఐతో అనుసంధానం

ఏఐ అనుసంధాన కెమెరాలు వినియోగించనున్నారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో 140, ఆయా ఘాట్‌ల వద్ద 30 సీసీ కెమెరాలు ఉన్నాయి. వీటిని కృత్రిమ మేధ(ఏఐ) సాంకేతికతతో మిళితం చేస్తున్నారు. ఘాట్ వద్ద ఎంత మంది భక్తులు ఉన్నారు. ప్రస్తుతం ఎంత మంది ఉన్నారు, భక్తులు పెరిగితే వెంటనే అప్రమత్తం చేసే విధంగా ఏఐ సమాచారం ఇస్తుంది.

త్వరలో విద్యుత్తు ఛార్జీల తగ్గింపు

సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట: ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు త్వరలోనే విద్యుత్తు ఛార్జీలు తగ్గిస్తామని ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించారు. యూనిట్‌పై 40 పైసలు తగ్గించాలని నిర్ణయించామని, తొలి విడతలో ఇప్పటికే 13 పైసలు చొప్పున తగ్గింపు వర్తింపజేశామని చెప్పారు. త్వరలోనే మిగిలిన రుసుములు తగ్గించి వినియోగదారులకు ప్రయోజనం కల్పిస్తామని వివరించారు. మండపేట పట్టణంతో పాటు టేకి గ్రామంలో ఒక్కోటీ రూ.2.60 కోట్లతో నిర్మించిన రెండు సబ్‌స్టేషన్లను గురువారం ఆయన ప్రాంభించారు.

అసెంబ్లీకి రాకుండా పారిపోలేదు.. తెదేపా ప్రతిపక్షంలో ఉన్నపుడు 23 సీట్లు ఉంటే అందులో నలుగురు పార్టీ వీడి వెళ్లిపోయినా జగన్‌మోహన్‌రెడ్డిలాగా అసెంబ్లీకి రాకుండా పారిపోలేదని మంత్రి గొట్టిపాటి గుర్తుచేశారు. రోడ్ల మీద వాళ్ల ఎమ్మెల్యేలు, నాయకులతో రెచ్చగొట్టించేలా మాటలు చెప్పించడం, పరామర్శల పేరుతో జనాల్లో తిరగడం జగన్‌మోహన్‌రెడ్డికే చెల్లిందని విమర్శించారు.

అడవికి దూరంగా.. జనావాసాలకు దగ్గరగా..

ఆరు రోజులైనా చిక్కని పెద్దపులి

రాజానగరం(సీతానగరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం శివారు గ్రామాల్లో పెద్దపులి సంచారం కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. గురువారం ఉదయం రాజానగరం మండలంలోని జి.యర్రంపాలెంలోని తోటల్లో తిష్ట వేసినట్లు అధికారులు తెలిపారు. రాత్రికి జి.యర్రంపాలెం, మండపేట మండలంలోని కేశవరం గ్రామాల మధ్య కొండలపై ఉన్నట్లు గుర్తించారు. అటవీశాఖ అధికారుల సమాచారం మేరకు.. బుధవారం శాటిలైట్‌సిటీ పరిధిలోని అక్కమ్మ కొండ మీద తిష్ట వేసిన పులి రాత్రికి సమీపంలోని అగ్రిగోల్డ్ తోటల్లోకి ప్రవేశించింది. అక్కడి నుంచి భూపాలపట్నం మీదుగా జి.యర్రంపాలెం గ్రామంలోని పామాయిల్ తోటల్లోకి వచ్చింది. దాని కదలికలను బట్టి వేటాడే ప్రాంతాల నుంచి ముందుకే వెళ్తుందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

కేశవరం కొండలపై..

జి.యర్రంపాలెం, కేశవరం మధ్య కొండలపై ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కేశవరం, ద్వారపూడిలో వరి పొలాలు ఎక్కువగా ఉంటాయి.

కొంపముంచుతున్న అత్యుత్సాహం..

పులి ఉనికిపై ఆయా ప్రాంతాల ప్రజలు అత్యుత్సాహం చూపిస్తున్నారు. దీంతో పట్టుకోవడం మరింత కష్టం అవుతోందని సీసీఎఫ్ బి.ఎన్.ఎన్.మూర్తి తెలిపారు. జనాలు గుంపులుగా వస్తుండటంతో దాని పాదముద్రలు చెరిగిపోతున్నాయన్నారు. ఇప్పటి వరకు పశువులపైనే దాడి చేసిందని, మ్యాన్ ఈటర్‌గా మారలేదన్నారు. ఒకవేళ మారితే పట్టుకోవడం చాలా కష్టమన్నారు.

పట్టుకునేందుకు పూర్తి అనుమతులు..

పులిని బంధించేందుకు ఎన్‌టీసీఏ, పీసీసీఎఫ్ నుంచి అనుమతులు వచ్చాయని సీసీఎఫ్ మూర్తి తెలిపారు. పుణె నుంచి రెస్క్యూ ఛారిటబుల్ ట్రస్ట్ బృందం వచ్చిందన్నారు. వారు రెండు థర్మల్ డ్రోన్ కెమెరాలు తీసుకొచ్చారన్నారు. ముంబయి నుంచి 4జీ కెమెరాలు వచ్చాయన్నారు. 20 రాపిడ్ రెస్క్యూ బృందాలు, 150 మందికి పైగా అటవీ శాఖ సిబ్బంది, 100 మంది పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నట్లు చెప్పారు.

దళం.. గంజాయిపై ఉక్కుపాదం

ఈనాడు, రాజమహేంద్రవరం

మాదక ద్రవ్యాల కట్టడికి జిల్లా పోలీసు యంత్రాంగం సబ్‌డివిజన్ల పరిధిలో 5 'ఈగల్' బృందాలు ఏర్పాటు చేసింది. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, సిబ్బందితో కార్యశాల నిర్వహించి సంసిద్ధులను చేసింది.

నిఘా పెట్టి..

ఒక్కో బృందానికి ఎస్సై స్థాయి అధికారి సారథ్యం వహించనుండగా ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, మరో ఇద్దరు సభ్యులుగా ఉంటారు. వీరికి ప్రత్యేక యూనిఫాం, వాహనం ఉంటాయి. గంజాయి వినియోగించే వారు, పెడ్లర్లు, హాట్‌స్పాట్‌లపై వీరు నిఘా పెడతారు. పాత నేరగాళ్ల కదలికలపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారమిస్తారు. ప్రజలతో మమేకమై గంజాయి ఏ ప్రాంతంలో ఎవరు వాడుతున్నారో వివరాలు సేకరిస్తారు.

వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ నరసింహకిషోర్

ఏయే ప్రాంతాల్లో..

26 ప్రభావిత ప్రాంతాల గుర్తింపు

గంజాయి హాట్ స్పాట్‌లుగా 26 ప్రాంతాలను పోలీసు యంత్రాంగం గుర్తించింది. నారాయణపురం నీటి ట్యాంకులు, జాంపేట పోలీస్ క్వార్టర్స్, పేపర్ మిల్లు వెనుక వడ్డీలపేట, క్వారీ మార్కెట్‌లో చర్చి వెనుక, సింహాచల్‌నగర్ క్రషర్ వద్ద, కోటిలింగాలపేట.. లాలాచెరువు హెచ్‌బీ కాలనీ పరిధిలో డాగ్ కెనాల్, క్రషర్ తదితర ప్రాంతాల్లో ఎక్కువగా గంజాయి వినియోగం, విక్రయాలు ఉన్నట్లు గుర్తించారు. ధవళేశ్వరం పరిధిలో ఐవోసీ కాలనీ, రాజానగరం పీఎస్ పరిధిలో ఓ కళాశాల పరిసరాలు, దివాన్ చెరువులోని ఐటీసీ బంకు వెనుక ప్రాంతాలు ఈ జాబితాలో ఉన్నాయి.

జిల్లాలో గతేడాది నమోదైన కేసులు..
పట్టుకున్న నిల్వలు 3029.17 కిలోలు
అరెస్టులు 194 మంది
వాహనాలు 69

అవగాహన సదస్సులతో

మాదక ద్రవ్యాలతో ఎదురయ్యే అనర్థాలు, కేసుల వల్ల ఎదుర్కొనే ఇబ్బందులపై గ్రామాలు, విద్యాసంస్థల్లో అవగాహన కల్పించనున్నట్లు ఎస్పీ డి.నరసింహకిశోర్ తెలిపారు.

(c) eenadu

8న తెదేపా జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం

కోరుకొండ, న్యూస్‌టుడే: తెదేపా నూతన జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఈనెల 8వ తేదీ (ఆదివారం) జరుగుతుంది. రాజమహేంద్రవరంలోని చెరుకూరి వీర్రాజు- సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటరులో మధ్యాహ్నం 12 గంటలకు బహిరంగ సభ, ప్రమాణ స్వీకారం జరుగుతాయని రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రులు, జోన్- కోఆర్డినేటర్లు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ఉమ్మడి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, ముఖ్య నేతలు హాజరుకానున్నారని చెప్పారు. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి బూరుగుపూడి తెదేపా కార్యాలయం నుంచి సభా వేదిక వరకు భారీ ర్యాలీ జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షుడిగా తన ప్రమాణస్వీకారానికి పార్టీ శ్రేణులు తరలిరావలని ఓ ప్రకటన విడుదల చేశారు.

లోఓల్టేజీ నివారణకే సబ్‌స్టేషన్లు: మంత్రి గొట్టిపాటి

టేకిలో సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే వేగుళ్ల తదితరులు

మండపేట, అంగర, న్యూస్‌టుడే: లోవోల్టేజీ సమస్య లేకుండా చూడాలనేదే ముఖ్యమంత్రి ఉద్దేశమని, ఈ సమస్య పరిష్కారానికే సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టామని విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. విద్యుత్తు సరఫరాలో 96 శాతం లోపాలు లేని నాణ్యమైన కరెంట్‌ని అందిస్తున్నామని పేర్కొన్నారు. మండపేట పట్టణం, కపిలేశ్వరపురం మండలం టేకిలో రెండు సబ్‌స్టేషన్లను గురువారం మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమీప భవిష్యత్తులో వినియోగం భారీగా పెరుగుతుందని, అందుకు సన్నద్ధంగా ఉన్నామన్నారు. ఆర్డీఎస్‌ఎస్ పథకం కింద 55 శాతం పూర్తయ్యాయని పేర్కొన్నారు. అయిదేళ్ల వైకాపా పాలనలో విద్యుత్తు వ్యవస్థ మొత్తం సర్వనాశనమైందన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ మండపేట, టేకిలో రూ.5.12 కోట్లతో ఉప కేంద్రాలు నిర్మించినట్లు తెలిపారు. రూ.10.50 కోట్లతో 210 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి, ఏఎంసీ ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ రెడ్డి ప్రసాద్, కోనసీమ జిల్లా ఎస్‌ఈ రాజేశ్వరి, రామచంద్రపురం ఈఈ కె.రత్నాలరావు, డీఈఈ సీహెచ్ శ్రీధర్, ఏఈ మునిసి, మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు పాల్గొన్నారు.

అతడు మృత్యుంజయుడు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలుకు చెందిన ఒక వృద్ధుడు గురువారం ఉదయం గణేష్‌చౌక్ కూడలి నుంచి ద్విచక్ర వాహనంపై ఆర్వోబీ వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో చాగల్లు వైపు నుంచి వస్తున్న లారీ అతణ్ని ఆకస్మాత్తుగా ఢీకొని కొంత దూరం వెళ్లింది. ద్విచక్ర వాహనంపై ఉన్న వృద్ధుడు కింద పడి నేలకు అంటుకుని ఉండిపోయాడు. భారీ శబ్దం రావడంతో స్థానికులు వచ్చి లారీ రెండు చక్రాల మధ్య ఇరుక్కుపోయిన అతణ్ని అతి కష్టం మీద బయటకు లాగి ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన అతడు మృత్యుంజయుడని పలువురు పేర్కొన్నారు.

లారీ కింద ఇరుక్కుపోయిన వృద్ధుడిని బయటకు తీస్తున్న స్థానికులు

మంచివే తలకెక్కించుకోవాలి..

ఐఎస్ఐ శిరస్త్రాణాలతో ప్రాణాలకు రక్ష

మీ కోసం

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

ప్రస్తుత పరిస్థితుల్లో ద్విచక్ర వాహనం వాడకం తప్పనిసరి. ఇంట్లోంచి బయటకు వెళ్లాలంటే తక్షణ అవసరమిదే. మనస్సుకు నచ్చిన ద్విచక్ర వాహనాన్ని రూ.లక్షలు పెట్టి కొనేందుకు సిద్ధపడుతున్నా.. రూ.2 వేల లోపు వెచ్చించి మంచి శిరస్త్రాణం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలకు శిరస్త్రాణం లేకపోవడానికి తోడు నాణ్యత లేనివి వాడటమూ ఓ కారణమని సంబంధిత అధికారులు చెబుతున్నారు. హెల్మెట్ లేకుండా నడిపితే జరిమానా, ఆపై కేసులు, డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తామని పోలీసు, రవాణా శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నాసిరకం, తక్కువ ధరకు లభిస్తున్న వాటిని మొక్కుబడిగా కొంటున్నా అన్ని సందర్భాల్లోనూ చోదకులను అవి రక్షించలేకపోతున్నాయి. ఐఎస్ఐ మార్క్ హెల్మెట్ ధరించి వాహనం నడపడం శ్రేయస్కరమని కొవ్వూరు మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కేవీ శివప్రసాద్ తెలిపారు.

కవచంగానే కాకుండా..

❖ ఇది బయటకు కనిపించే కవచమే కాదు. లోపలి పొరలూ మన తలను రక్షించే అంశంలో ప్రధాన భూమిక పోషిస్తాయి.

❖ గాలి ప్రసరణ, లోపలి వేడి, చెమటను తగ్గించే సౌకర్యాలు వెంటిలేషన్ సిస్టంను సమకూరుస్తుంది.

అధీకృత డీలర్ల వద్దే..

తక్కువ ధరకు వస్తుందనే ఆశతో నాసిరకం హెల్మెట్ కొంటే ప్రమాదాల వేళ ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తుంది. అయితే ప్రస్తుతం ఐఎస్ఐ మార్కుతో అందరూ మోసగిస్తున్నారు. తీసుకున్న సొమ్ముకు బిల్లును ఇచ్చే అధీకృత డీలర్ల వద్ద కొనాలి. బయటే కాకుండా లోపలి నిర్మాణం కూడా సరిగా ఉందో లేదో పరీక్షించాలి.

ఇటువంటివైతే మేలు..

● భారతీయ ప్రమాణాల సంస్థ (బీఐఎస్) రూపొందించిన ఐఎస్-4151:2015 శిరస్త్రాణాన్ని ధరించడం శ్రేయస్కరం. ఇది 1500 గ్రాముల బరువు మించదు. అధికంగా బరువు ఉంటే మెడపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది.

● రోజువారీ వినియోగానికి ఫుల్, లోయర్ ఫేస్ కవరయ్యేలా ఉన్నవి మంచివి. సరైన పరిమాణం, బిగువైన చిన్ స్ట్రాప్ ఉండాలి. పగుళ్లున్నాయేమో చూసుకోవాలి.

● మహిళలు వివిధ వర్ణాల్లో ఉండే ఫుల్‌ఫేస్ కవరయ్యేవి, మగవారు ముఖం వరకు అద్దం ఉండి చుట్టూ నాణ్యమైన కవచం ఉండేవి వాడొచ్చు. ద్విచక్ర వాహనంపై కూర్చున్నపుడు తల అటూ ఇటూ వాల్చకుండా నేరుగా ఉండేలా చూసుకోవాలి.

ప్రాణాలను కాపాడేది ఇలా..

▲ ఫైబర్ గ్లాస్, పాలీ కార్బొనేట్,కంపోజిట్ పదార్థాలతో చేసిన బయటి పొర మొదటి దెబ్బను స్వీకరించి పదునైనవి తలలోకి చొచ్చుకెళ్లకుండా అడ్డుకుంటుంది.

▲ ఈపీఎస్ ప్రమాద సమయంలో మెదడుపై దెబ్బ తీవ్రత తగ్గిస్తుంది.

▲ దీనిపై మృదువైన పొర కంఫర్ట్ ప్యాడింగ్. హెల్మెట్ కదలకుండా చేస్తుంది.

▲ అలాగే గాలి, దుమ్ము, వర్షం, పురుగుల నుంచి కళ్లను విజర్ రక్షిస్తుంది.

▲ చిన్‌స్ట్రాప్ బిగువుగా లేకుంటే ఎంత ఖరీదైన హెల్మెట్ అయినా ప్రయోజనం లేదు.

మహాశివరాత్రికి 82 ప్రత్యేక బస్సులు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 15న ఆయా ప్రాంతాల్లోని గోదావరి రేవుల్లో పుణ్యస్నానాలు ఆచరించడానికి, ఆలయాలకు వెళ్లే భక్తుల కోసం జిల్లాలోని నాలుగు డిపోల నుంచి 82 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. షెడ్యూల్ సర్వీసులతోపాటు ఆయా డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి(డీపీటీవో) వై.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. రాజమహేంద్రవరం, గోకవరం, కొవ్వూరు, నిడదవోలు డిపోల నుంచి పట్టిసీమ, కోటిపల్లి, వంగలపూడి, శ్రీశైలం, రంప, శ్రీశైలం తదితర ప్రాంతాలకు 64 ప్రత్యేక బస్సులు తిరుగుతున్నాయి. వీటి సంఖ్యను 82కు పెంచారు. సాధారణ టికెట్ ఛార్జీతోనే వీటిల్లో ప్రయాణం చేయవచ్చని డీపీటీవో తెలిపారు.

డిపోల వారీగా..

✦ రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో నుంచి 20 ప్రత్యేక బస్సులు కేటాయించారు. కోటిపల్లికి ఆరు, సీతానగరం మండలం వంగలపూడికి అయిదు, శ్రీశైలానికి తొమ్మిది బస్సులు తిప్పనున్నారు. ✦ గోకవరం నుంచి 12 బస్సులు ఏర్పాటు చేయనున్నారు. ✦ కొవ్వూరు నుంచి పట్టిసీమకు 30, నిడదవోలు నుంచి పట్టిసీమకు వెళ్లే భక్తులకు 20 చొప్పున ప్రత్యేక బస్సులు తిప్పనున్నారు.

16 నుంచి కాకినాడలో సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు

గాంధీనగర్ (కాకినాడ), న్యూస్‌టుడే: సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు ఈ నెల 16 నుంచి 18 వరకూ కాకినాడ సూర్యకళామందిరంలో జరుగుతాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తాటిపాక మధు తెలిపారు. గురువారం స్థానిక మూర్తినగర్‌లోని పీఆర్ భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. మధు మాట్లాడుతూ ఈ సమావేశాలకు జాతీయ కార్యదర్శులు కె.రామకృష్ణ, పి.వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యతో పాటు అన్ని జిల్లాల ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మెడికల్ మాఫియాను అరికట్టాలని, ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరుతూ ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలన్నారు. తోకల ప్రసాద్ అధ్యక్షతన సమావేశంలో జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సభ్యులు పి.సత్యనారాయణ, ఆదినారాయణ, రామకృష్ణ, భవాని తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి పీచు ఉత్పత్తులతో ఆర్థిక పురోగతి

మామిడికుదురు, న్యూస్‌టుడే: కోనసీమలో లభ్యమయ్యే కొబ్బరి పీచుతో వైవిధ్యమైన ఉత్పత్తులను రూపొందించడం ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని నాబార్డ్ సీజీఎం ఎం.ఆర్.గోపాల్ అన్నారు. వివిధ జిల్లాలకు చెందిన నాబార్డ్ జనరల్ మేనేజర్లు, డీడీఎంల బృందం మామిడికుదురు మండలం పాశర్లపూడిలో మహిళలు తయారు చేస్తున్న పీచుబొమ్మల యూనిట్లను గురువారం పరిశీలించారు. వారికి మంజూరైన రుణాలు, ఉత్పత్తుల ద్వారా పొందుతున్న ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న మార్కెటింగ్ సౌకర్యాలపై ఆరాతీశారు. నాబార్డ్ జిల్లా అధికారి సోమునాయుడు, ఎల్‌డీఎం అభిషేక్‌వర్మ, ఆక్సిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కటికిరెడ్డి గంగాధరం పాల్గొన్నారు.

విజేతలుగా నిలిచిన విద్యార్థులతో ముఖ్య అతిథులు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పత్రిక పఠనంతో విజ్ఞానం..!

'ఈనాడు' ప్రతిభా పాటవ ప్రాంతీయ స్థాయి పోటీలకు విశేష స్పందన

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: 'ఈనాడు' వంటి దిన పత్రికల పఠనంతో విజ్ఞానం పెంపొందించుకోవచ్చని ఎస్‌కేవీటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బీవీ తిరుపణ్యం అన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ ప్రాంతీయ స్థాయి పోటీలు గురువారం రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీడీ డిగ్రీ కళాశాలలో జరిగాయి. చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్, వ్యాసరచన విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రీజనల్‌స్థాయిలో పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన తిరుపణ్యం మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు ఇటువంటి పోటీల్లోనూ పాల్గొనాలని సూచించారు. గ్రూప్స్ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన వంటి పోటీలు దోహదపడతాయన్నారు. గౌరవ అతిథిగా హాజరైన రాజమహేంద్రవరం కొవ్వూరు డివిజన్ డీవైఈవో బి.దిలీప్ కుమార్ మాట్లాడుతూ పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. వార్తాపత్రికల్లో వచ్చే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివినప్పుడే జ్ఞానం మరింత రెట్టింపవుతుందన్నారు. 'ఈనాడు'లో ప్రచురితమయ్యే చదువు, టెక్నాలజీ, ఆధ్యాత్మిక అంశాలు విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా కళాశాల తెలుగు అధ్యాపకులు పల్లి సుధా, కామర్స్ అధ్యాపకులు కె.నీలకంఠం, తెలుగు విభాగాధిపతి పీవీబీ సంజీవరావు వ్యవహరించారు. వైస్‌ప్రిన్సిపల్ వై.స్వర్ణశ్రీ, కళాశాల కో ఆర్డినేటర్ జి.శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

వ్యాసరచన: కె.జ్యోత్స్న శ్రీ 9వ తరగతి (ప్రగతి పాఠశాల), ఆర్.శిశిర 7వ తరగతి (సత్యసాయి గురుకులం), మేఘనశ్రీ 9వ తరగతి (అక్షరశ్రీ). చిత్రలేఖనం: ఎ.దీక్షిత వల్లి 9వ తరగతి (సత్యసాయి గురుకులం), సీహెచ్ భవిష్య 7వ తరగతి (శ్రీ గౌతమి), ఆర్.ఇందు 8వ తరగతి (ప్రగతి) ఉపన్యాసం: సీహెచ్.జులన్న గ్రేస్ 7వ తరగతి (అక్షరశ్రీ), సీహెచ్.మయూఖ 9వ తరగతి (శ్రీ గౌతమి), బి.శ్రావణ్‌నాగ పవన్ 7వ తరగతి (అక్షరశ్రీ). క్విజ్: కె.యువతేజ 9వ తరగతి, కె.నిఖిలేష్ 7వ తరగతి (శ్రీగౌతమి), కె.నవ్యశ్రీ 7వ తరగతి (అక్షరశ్రీ)

ఉత్సాహాన్ని పెంచాయి

'ఈనాడు' నిర్వహించిన పోటీల్లో విజయం సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇప్పటి వరకు పాఠశాలస్థాయిలోనే విజయం సాధించాను. ఈ పోటీలు నాలో మరింత ఉత్సాహాన్ని పెంచింది.

- ఆర్.శిశిర 7వ తరగతి, సత్యసాయి గురుకులం

పోటీ పరీక్షలకు దోహదం

ఇటువంటి పోటీలకు సన్నద్ధమవ్వటం వల్ల పోటీ పరీక్షలకు ఏ విధంగా సాధన చేయాలో తెలిసింది. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలి.

-కె.జ్యోత్స్న సుందరి, ప్రగతి

బెబ్బులిని పట్టుకునేందుకు సాంకేతిక శస్త్రాలు

రంగంలోకి పుణె నిపుణులు

పుణె నుంచి వచ్చిన నిపుణుల బృందంతో కలిసి వివరాలు వెల్లడిస్తున్న సీసీఎఫ్ మూర్తి

ఈనాడు, రాజమహేంద్రవరం: ఆరు రోజులుగా జిల్లాలో సంచరిస్తున్న పులిని పట్టుకునేందుకు రెస్క్యూ బృందం రంగంలోకి దిగింది. పుణె కేంద్రంగా వన్యప్రాణుల సంరక్షణ, పునరావాసం, చికిత్స తదితర విభాగాల్లో విశేష సేవలందిస్తూ గుర్తింపు పొందిన 'రెస్క్యూ' సంస్థ నుంచి రెండు ప్రత్యేక వాహనాల్లో అయిదుగురు గురువారం రాజమహేంద్రవరం చేరుకున్నారు. .

అత్యాధునిక సామగ్రితో

పులిని పట్టుకునేందుకు ఏఐ (కృత్రిమ మేధ) ఉపయోగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పులికి మత్తు ఇంజక్షన్ ఇచ్చేందుకు ఈ బృందంలో అన్ని విభాగాల నిపుణులున్నారు. ● 2007లో పుణే కేంద్రంగా ఏర్పడిన ఈ సంస్థ ఎటువంటి లాభాపేక్ష లేకుండా వన్యప్రాణుల సంరక్షణకు పాటుపడుతోంది. ఇప్పటివరకు వీరు 230కి పైగా జాతులను సంరక్షించారు. ఆ సంస్థ గణాంకాల మేరకు 2024 వరకు 7,293 వన్యప్రాణులను సంరక్షించి పునరావాసం కల్పించారు.

కెమెరాలు.. ప్రత్యేకతలు

● పులి జాడ కనుగొనేందుకు 25 ట్రాప్ కెమెరాలు వినియోగిస్తున్నారు. ఇది జంతు కదలికలను మెమెరీ కార్డులో నిక్షిప్తం చేస్తుంది.

● ముంబయి నుంచి పది 4జీ కెమెరాలను తెప్పించారు. ఇవి జంతువును క్యాప్చర్ చేసిన వెంటనే కెమెరాకు అనుసంధానం చేసిన ఫోన్లకు ఆ చిత్రాలను, ప్రాంతాల సమాచారాన్ని చేరవేస్తాయి.

● థర్మల్ డ్రోన్.. చీకటి పడిన తరువాత గమనించేందుకు ఉపకరిస్తాయి. చిత్రం కనిపించకపోయినా.. పులి శరీర ఉష్ణోగ్రతను డ్రోన్‌కు అనుసంధానం చేసి పరిశీలిస్తారు. ఆ ఉష్ణోగ్రతను గుర్తించిన వెంటనే సమాచారం చేరవేస్తుంది.

● పీటీజడ్ కెమెరాలు: ప్రస్తుతం పులి సంచరిస్తున్న ప్రాంతాల్లో మూడుచోట్ల ఏర్పాటు చేసిన ట్రాప్ కేజ్‌లకు అనుసంధానం చేసి అమర్చుతారు. బోనులో పులి చిక్కుకున్న వెంటనే అనుసంధానం చేసిన నంబర్లకు సమాచారం వెళ్తుంది.

బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌కు ఈఎంఐ చెల్లింపులు

మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడుతున్న ఆర్డీ సుబ్బారావు

మండపేట, న్యూస్‌టుడే: అక్రమ లేఔట్లు, నిర్మాణాల క్రమబద్ధీకరణకు అపరాధ రుసుములను వాయిదా పద్ధతుల్లో చెల్లించేందుకు వెసులుబాటు కల్పించామని టౌన్ అండ్ కంట్రీప్లానింగ్ ఆర్డీ సుబ్బారావు తెలిపారు. గురువారం పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. బీపీఎస్, ఎల్ఆర్ఎస్ వినియోగానికి ఆశించిన స్థాయిలో ప్రజలు ముందుకురాకపోవడంతో అన్ని మున్సిపాలిటీల్లో పర్యటించి సమీక్షలు చేపట్టామని వివరించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రీజియన్ పరిధిలో 5 కార్పొరేషన్లు, 34 మున్సిపాలిటీల నుంచి బీపీఎస్‌కు 6,718 దరఖాస్తులు రాగా వీటిలో 512 మాత్రమే అనుమతి పొందాయని పేర్కొన్నారు. వీటి ద్వారా రూ.15 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. అలాగే 6 కార్పొరేషన్ల ద్వారా 1,691 దరఖాస్తులు వస్తే 65 మాత్రమే అనుమతి పొందాయని, వీటి ద్వారా రూ.5.33 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. ఎల్ఆర్ఎస్ పథకంలో యూఎల్‌బీల ద్వారా 15,602 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 5,503 అనుమతిపొందగా రూ.182.47 కోట్ల ఆదాయం లభించిందన్నారు. బీపీఎస్ ద్వారా మార్చి 11 వరకు, ఎల్ఆర్ఎస్ ద్వారా ఏప్రిల్ 24 వరకు గడువుందని సూచించారు. అధిక మొత్తంలో చెల్లించలేనివారు వాయిదాల్లో చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు, టీపీవో కడియాల శ్రీరమ్యతో పలు అంశాలపై ఆయన సమావేశమయ్యారు.

లక్ష్మీనరసింహుడి ఆదాయం రూ.56 లక్షలు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం రూ.56,10,249 వచ్చిందని ఆలయ ఏసీ నాగవరప్రసాద్ తెలిపారు. స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా దర్శనానికి వచ్చిన భక్తులు వేసిన నగదును తనిఖీ అధికారి రామలింగేశ్వరరావు సమక్షంలో గురువారం లెక్కించారు. మొత్తం రూ.56,10,249తో పాటు 6.66 మిల్లీగ్రాముల బంగారం, 141 గ్రాముల వెండి వస్తువులు, పలు విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు ఏసీ తెలిపారు.

వ్యాపారాల్లో నష్టం వస్తుందని..

✦ దొంగగా మారిన వైనం

✦ నిందితుడి నుంచి 28 వాహనాలు స్వాధీనం

టి.నగర్, న్యూస్‌టుడే: వ్యాపారాల్లో లాభం రావడం లేదని దొంగతనం వృత్తినే ఎంచుకొన్నాడు. చాకచక్యంగా బైక్ దొంగతనాలు ఆరంభించాడు. ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. అతని నుంచి 28 మోడల్ బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశంనగర్ పోలీస్ స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇన్‌ఛార్జి సెంట్రల్ జోన్ డీఎస్పీ శ్రీకాంత్ వివరాలు వెల్లడించారు. పిఠాపురానికి చెందిన సీతా రామలింగేశ్వరరావు బంగారం వ్యాపారం చేసి, నష్టపోయాడు. ఆ తర్వాత ట్రావెల్స్‌లో పెట్టుబడులు పెట్టినా నష్టమే వచ్చింది. ఖరీదైన బైకులు సులువుగా దొంగతనం చేయడం నేర్చుకొన్నాడు. పోలీసులు స్వాధీనం చేసుకున్న వీటి విలువ సుమారు రూ.23 లక్షలుగా నిర్ధారించారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీకాంత్

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	19,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	133-00
రిటైల్ లైవ్	160-00
డ్రెస్డ్	232-00
స్కిన్‌లెస్	264-00

గ్రామ దుకాణ్‌తో మహిళలకు ఆర్థిక భరోసా

గ్రామ దుకాణ్‌ని ప్రారంభిస్తున్న గోపాల్

అంతర్వేది, న్యూస్‌టుడే: గ్రామ దుకాణ్‌లతో మహిళలకు ఆర్థిక స్వావలంబన కలుగుతుందని నాబార్డ్ ఏపీ సీజీఎం ఎంఆర్ గోపాల్ అన్నారు. నాబార్డ్ సహకారంతో అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో ఆక్సిజన్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన దుకాణ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడానికి నాబార్డ్ ద్వారా వివిధ వస్తువుల తయారీలో శిక్షణ ఇప్పించడం, వాటికి మార్కెట్ కల్పించడం జరుగుతుందన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు, పర్యాటకులను దృష్టిలో పెట్టుకుని ఇక్కడ దుకాణ్‌ను ఏర్పాటు చేశామన్నారు. మహిళలు తయారు చేసిన పీచుబొమ్మలు, ఇతర వస్తువులను పరిశీలించారు. వివిధ జిల్లాల అధికారులు సోము నాయుడు, లీడ్‌బ్యాంకు మేనేజర్ వర్మ, ఆక్సిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగాధర్ పాల్గొన్నారు.

92.7 FM Rajamahendravaram Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

Bank of Baroda | బ్యాంక్ ఆఫ్ బరోడా | RO SARB రాజమండ్రి

5వ అంతస్థు, 36-7-14, కొండూరు స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102. ఫోన్: 0883-2490509. ఈ-మెయిల్: sarrjy@bankofbaroda.com

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

APPENDIX- IV-A (రూల్ 6(2) & 8(6) చూడవలెను)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) & 8(6) నిబంధనతో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)కు చెందిన ఆస్తులను సెక్యూర్డ్ క్రెడిటారుకు తనఖా / ఛార్జి వుంచి నిర్మితం/భౌతికంగా అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా వారిచే బకాయి ఉన్న మొత్తమును రాబట్టుకునేందుకు భౌతిక స్వాధీనం చేసుకుని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ" "అక్కడ ఎలా ఉన్నదో అలానే" మరియు "అక్కడ ఏమి వున్నదో అదే" అనే పద్ధతిపై వేలం వేయుటకు నిర్ణయించినారు. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/హామీ ఆస్తు(లు)/బకాయి(లు)/రిజర్వుధర/ఇ-వేలం తేది & సమయము, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తములు ఈ దిగువ వివరముగా తెలుపబడినది.

1 ఋణగ్రహీత : శ్రీ గుబ్బల శ్రీను, తండ్రి : వీర్రాజు, 8-5-52, గొల్ల దొంకల వీధి, రామచంద్రాపురం, తూర్పు గోదావరి జిల్లా-533255, ఆంధ్రప్రదేశ్. ఖాతా నెం.06070500010229. హామీదారు : శ్రీ రుద్రారపు భాస్కర వీర వెంకట సుబ్బారావు, తండ్రి : రుద్రారపు సత్యనారాయణ, 19-1-363/1, లెక్చరర్స్ కాలనీ, పెద్దాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533437. బ్యాంకుకు రావలసిన మొత్తము బకాయి : రూ.1,32,23,921.48 పై. (తేది.21-04-2025 నుండి వడ్డీ + లీగల్ / ఇతర బ్యాంక్ చార్జీలు.

2 ఋణగ్రహీత : శ్రీ గుబ్బల సత్యనారాయణ, తండ్రి : నారాయణమూర్తి, 7-2-29, గుబ్బలవారి పేట, రామచంద్రాపురం, తూర్పు గోదావరి జిల్లా-533255, ఆంధ్రప్రదేశ్. ఖాతా నెం.06070500010230. హామీదారు : శ్రీ రుద్రారపు భాస్కర వీర వెంకట సుబ్బారావు, తండ్రి : రుద్రారపు సత్యనారాయణ, 19-1-363/1, లెక్చరర్స్ కాలనీ, పెద్దాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533437. బ్యాంకుకు రావలసిన మొత్తము బకాయి : రూ.1,32,15,295.35 పై. (తేది.21-04-2025 నుండి వడ్డీ + లీగల్ / ఇతర బ్యాంక్ చార్జీలు.

స్థిరాస్తుల వివరములు (పైన పేర్కొన్న 1 & 2 ఋణగ్రహీతలకు కలిపి ఒకటే ఆస్తి)

తూర్పు గోదావరి జిల్లా, రంగంపేట మండలం, గండేపల్లి-సూరంపాలెం రోడ్ దగ్గరలో, రంగంపేట గ్రామం & పంచాయితీ వద్ద ఆర్.యస్.నెం.82/1 లోని ఎ.3.51 సెంట్లు విస్తీర్ణంతో గల ఖాళీ స్థలము (దీనిని వ్యవసాయేతర అవసరాలకొరకు మార్చబడినది) హద్దులు : ఉత్తరం : గోపన్న & ఇతరుల భూమి, దక్షిణం : సిహెచ్.వెంకన్న & ఇతరుల భూమి, రోడ్డు, తూర్పు : వి.బుద్దులు గారి భూమి & పెద్దరాజు, పడమర : వి.వీర వెంకట లక్ష్మీపతి రావు గారి భూమి.

రిజర్వు ధర : రూ.1,15,00,000/- ధరావత్తు (ఇఎండి) : రూ.11,50,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఇ-వేలం తేది & సమయం : 13-03-2026, మ॥ గం॥ 02-00 ల నుండి సా॥ గం॥.06-00 ల వరకు

వేలం ముగిసే వరకు ప్రతీ 10 నిముషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం : 19-02-2026, ఉ॥గం. 11-00 ల నుండి సా.గం.3.00 ల వరకు

https://bankofbaroda.bank.in/e-auction ... https://baanknet.com ... 7389961199

తేది : 05.02.2026, ప్రదేశం : రాజమండ్రి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

కాకినాడ, కుళాయిచెరువు, నూకాలమ్మ గుడిదగ్గర 2 షాపులు, పైనఇల్లు E/F 120 గజాలు, APSP ఎదురు ఇందిరాగాంధీ బొమ్మలోపల 100 గజాల స్థలం అమ్మకం 9912130247

LEASE

GENERAL

RJY(రాజమండ్రిలో) Mainroadనందు A/c కల్యాణమండపం అన్ని వ్యాపారాలకు ఉపయోగించుటకు లాంగ్‌లీజుకు ఇవ్వబడును. 9440536803, 9553166666

JOBS

Wanted Female Telecalers (Must be Married) Qualification any Degree, Age Limit: 25to 45 Years having Experience in Educational Organisations will be preferable. Salary upto: 12,000/-. Working Location: Master Minds College, Rajahmundry. Contact: 9248733370.

ESM/Civilian, Age Limit- Below 45Y, Post- Operation Manager, Area- East,West Godavari Dists. ✆ 8925801859, 8939815415.

Rjy Exports Company need Female Computer Office work. any Degree. Tally Good Salary. KE Exports and Imports. 8919549175

Vizagలోని Trusted Company కొరకు * Managers (M/F) కావలెను. ఇంటి నుండి Work చేసుకోవచ్చును. Retd./ VRS/ Good Communication Skills ఉన్నవారికి ప్రాధాన్యత. Age: 40+, Any Degree. అధిక ఆదాయం ఆశించేవారు Pl Con: 9440579695 (10 AM to 5 PM).

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 17K ✆ 96406 48899, 9848999183.

ఐడియల్/ఫైడా కాలేజీ పటవల, కాకినాడ యందు పనిచేయుటకు Tele-Callers కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Contact: 7382315999, 7382456539

Rjy, దేవిచౌక్ శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 9989876799.

కాకినాడ ఇట రెడీమేడ్ షోరూమ్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, క్యాషియర్, ఫ్లోర్ మేనేజర్ కావలెను. ఫోన్: ✆ 92466 77388, 99089 91239.

Rjy, కాకినాడ, భీమవరంల్లో ప్ర॥కం బ్యాంకుల్లో సెక్యూరిటీగార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 12to15K రూం+భో. రాజ్ సెక్యూరిటీ, దేవీచౌక్, Rjy 9392269369

కాకినాడ వాకలపూడి ఇంట్లో పనిచేయుటకు ... 25to35, 7am to 7pm జీతం: 10,000/- ✆ 9492433897, 9440396004

URGENT REQUIREMENT FOR MEMORYZ BAR & RESTAURANT CHEF(INDIAN / CHINESE) BARTENDERS CAPTAIN STEWARD HELPER Experience and Freshers Also Apply. Contact 95738 77211 78938 92777 Building : 13-1-56/1 14th Ward, Main Road, Kakinada, Beside Unlimited Store 533001

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-80 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ...

రాజమహేంద్రవరం

పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు మరో అవకాశం

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: మార్చిలో జరిగే పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజు చెల్లించేందుకు విద్యార్థులకు విద్యాశాఖ మరో అవకాశం కల్పించిందని డీఈఈవో కె.వాసుదేవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 6 నుంచి 12 లోపు తత్కాళ్ పద్ధతిలో పరీక్ష ఫీజు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బీపీఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

టి.నగర్, న్యూస్‌టుడే: అనధికార భవనాల క్రమబద్ధీకరణకు బీపీఎస్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా గురువారం ప్రకటనలో కోరారు. 1985 నుంచి ఆగస్టు 31, 2025 మధ్య కాలంలో నిర్మించిన అనధికార భవనాలను క్రమబద్ధీకరిస్తున్నామన్నారు. అర్హులైన వారంతా వినియోగించుకోవాలన్నారు. మార్చి 11 వరకూ మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు.

మార్చిలోపు ఉప విద్యుత్తు కేంద్రాల పనులు పూర్తి

దేవీచౌక్, న్యూస్‌టుడే: గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఏపీ ట్రాన్స్‌కో పరిధిలో చేపట్టిన ఉప విద్యుత్తు కేంద్రాల పనులు మార్చి నాటికి పూర్తి చేయాలని విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. గురువారం ఓ ప్రైవేటు అతిథిగృహంలో జిల్లా విద్యుత్తు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతిపాదిత విద్యుత్తు మౌలిక వసతుల పనుల కార్యాచరణపై చర్చించారు. ఉప విద్యుత్తు కేంద్రాల నిర్మాణాలకు గుర్తించిన స్థలాలకు సంబంధించి సమగ్ర నివేదిక అందజేయాలని ఆదేశించారు.

సమీక్ష నిర్వహిస్తున్న విద్యుత్తు శాఖ మంత్రి రవికుమార్

కొత్తగా 17 కేంద్రాలు

జిల్లాలో కొత్తగా 17 ఉప విద్యుత్తు కేంద్రాల నిర్మాణానికి సంబంధించి డీపీఆర్‌లను అధికారులు మంత్రికి వివరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్ఈలు కె.తిలక్‌కుమార్, రమేష్, మనోహర్, ఈఈలు నారాయణ అప్పారావు, నటరాజన్, రాంబాబు, రవికుమార్, ట్రాన్స్‌కో డిప్యూటీ, సహాయ ఇంజినీర్లు పాల్గొన్నారు.

పరిశోధన.. ప్రగతి పథాన..!

● ప్రత్యేకత చాటుతున్న యువత

దేవీచౌక్, న్యూస్‌టుడే: యువత ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేస్తున్నారు. డిగ్రీ స్థాయిలోనే పరిశోధన పత్రాలు సమర్పించి పరిశోధన రంగం వైపు అడుగులు వేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సులు పరిశోధన రంగం వైపు వెళ్లాలనుకునే వారికి చక్కని వేదికలుగా నిలుస్తున్నాయి. గత ఏడాది డిసెంబరు 27, 28 తేదీల్లో ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లోని కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో నిర్వహించిన 62వ ఆల్‌ఇండియా పొలిటికల్ సైన్స్ అసోసియేషన్ సదస్సులో పాల్గొనే అవకాశం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రాజనీతి విభాగానికి చెందిన అయిదుగురు తృతీయ సంవత్సరం బీఏ విద్యార్థినులకు లభించింది. కళాశాల అందించిన ఆర్థిక సహకారంతో అయిదుగురు విద్యార్థినులు అంతర్జాతీయ సదస్సుకు హాజరయ్యారు. అక్కడ పత్రాలను విజయవంతంగా ప్రదర్శించారు. అంతర్జాతీయ వేదికలపై అధ్యాపకులతో కలిసి వివిధ అంశాలపై పరిశోధన పత్రాలు ప్రదర్శించడం వారి ఉన్నతికి దోహదపడుతుందని, డిగ్రీ అనంతరం పరిశోధన రంగం, అధ్యాపక వృత్తిలోకి వెళ్లాలనుకునే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రాజనీతిశాస్త్ర అధ్యాపకురాలు సయ్యద్ ఫరా ఎస్రూన్ తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలు సమర్పించిన వారికి నిర్వాహకులు సర్టిఫికెట్లు కూడా ప్రదానం చేశారన్నారు.

అధ్యాపకురాలితో పరిశోధన పత్రాలు సమర్పించిన విద్యార్థినులు

ఉన్నత విద్యకు ప్రోత్సాహం

జాతీయ సదస్సులో పాల్గొనడం ద్వారా ఉన్నత విద్యకు అవకాశాలు లభిస్తాయి. పరిశోధన రంగంవైపు వెళ్లేవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారితో సామాజిక సంబంధాలు మెరుగుపడతాయి. వారి దగ్గర నుంచి తెలియని విషయాలు నేర్చుకునే అవకాశం దక్కింది. – నూర్జన్‌హన్

భావవ్యక్తీకరణ మెరుగుపడింది

జాతీయ సదస్సులో పాల్గొనడం వల్ల భావ వ్యక్తీకరణ మెరుగుపడటంతోపాటు భయం పోగొట్టుకున్నా. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థుల ద్వారా మరిన్ని విషయాలు తెలుసుకున్నా. డిగ్రీ తర్వాత పీజీ చేసే ఆలోచన ఉంది. – కె.సంధ్యకుమారి

విజ్ఞానం పెంచుకునే అవకాశం

ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల వారితో పాల్గొనడం ద్వారా విజ్ఞానం పెంచుకునే అవకాశం లభించింది. ఎవరితో ఎలా మాట్లాడాలి, ఎలా స్పందించాలి అనే విషయాలు తెలిసింది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన రెండువేల మంది సదస్సులో పాల్గొన్నారు. వారితో అభిప్రాయాలు పంచుకునే అవకాశం లభించింది. డిగ్రీలో పరిశోధన పత్రం సమర్పించడం వల్ల ఉన్నత విద్యలో ప్రాధాన్యం లభిస్తుంది. – ఎం.తోష

8న ఎన్జీజీవో సంఘం ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ (ఏపీ ఎన్జీజీవో) సంఘం ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈ నెల 8న విజయవాడలో ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మీసాల మాధవరావు తెలిపారు. ఎన్జీజీవో సంఘ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం స్థానిక ఎన్జీజీవో హోమ్‌లో జరిగింది. ఆయన మాట్లాడుతూ అధ్యక్ష, కార్యదర్శులు విద్యాసాగర్, రమణల నేతృత్వంలో ఉద్యోగుల సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మార్చిలో విజయవాడలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఉంటాయన్నారు.

మాట్లాడుతున్న మాధవరావు

ఉద్యోగుల సమస్యలపై పోరాటం

వి.ఎల్.పురం: ఏపీఎస్ఆర్టీసీ ప్రజా రవాణా విభాగం(పీటీడీ) ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జేబీమ్ అసోసియేషన్ అలుపెరుగని పోరాటం సాగిస్తుందని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.కిరణ్‌బుజ్జి, నారాయణ అన్నారు. రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో ప్రాంగణంలో గురువారం జరిగిన జైభీమ్ అసోసియేషన్ జిల్లా సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్టీసీలో పనిచేసే సిబ్బంది సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నా... ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. చిన్నచిన్న తప్పిదాలకు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం సరికాదని, దీనిపై యాజమాన్యం పునః సమీక్షించాలని కోరారు. జోనల్ అధ్యక్షుడిగా వి.కె.మూర్తి, కార్యదర్శిగా సి.హెచ్.వి.కె.రావు, జిల్లా అధ్యక్షుడిగా జె.ఎస్.మణ్యం, జిల్లా కార్యదర్శిగా ఎం.అబ్బులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జేమ్స్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉత్తమ విద్యనందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి

టి.నగర్: గోదావరి గట్టున నిర్మాణంలో ఉన్న పులే, అంబేడ్కర్ భవనం యువతకు ప్రయోజనకరంగా ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రూ.50 లక్షలతో భవనం నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా విద్యను అందించే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ పిల్లలకు ఉచిత శిక్షణ, స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం ప్రధాన లక్ష్యమన్నారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే గోరంట్ల

టి.నగర్, న్యూస్‌టుడే: గ్రామీణం నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి సూచించారు. గురువారం ఆయన నివాసంలో ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాలువలు, రోడ్ల విస్తరణ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిరుపయోగంగా ఉన్న ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్లకు మరమ్మతులు చేయాలన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి

క్రీడలతో ఒత్తిడి దూరం

సుధీర్‌ను సత్కరిస్తున్న సెయింట్ డాన్ బాస్కో పాఠశాల యాజమాన్యం

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: నగరంలోని కొండగుంటూరులో సెయింట్ డాన్ బాస్కో ఆంగ్ల పాఠశాలలో గురువారం క్రీడాపోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యక్తిత్వ వికాస నిపుణులు సుధీర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. రోజూ ఒక గంట క్రీడలు ఆడటం వల్ల మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చన్నారు. స్కూలు డైరెక్టర్ పి.జార్జి, కార్యదర్శి పి.మెల్‌రోజ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుర్తించిన ఘాట్‌లలోనే స్నానాలు: కలెక్టర్

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ల పరిధిలో గుర్తించి ప్రధాన ఘాట్‌లలో మాత్రమే పుణ్యస్నానాలకు అనుమతించాలని కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఘాట్ల నిర్వహణ బాధ్యతలు ఆయా శాఖలకు కేటాయిస్తూ పలు సూచనలు చేశారు. ఘాట్‌లు, ఆలయాలు, రహదారి మార్గాల్లో పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ డి.నరసింహకిశోర్ తెలిపారు. భక్తుల భద్రత దృష్ట్యా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీసీ కెమెరాలు, డ్రోన్లు, ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడతామన్నారు.

మహాశివరాత్రికి మెరుగైన ఏర్పాట్లు

కోరుకొండ, న్యూస్‌టుడే: రానున్న మహాశివరాత్రికి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు. సీతానగరం ఎండీవో కార్యాలయంలో గురువారం ఆయన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 15న జరగబోయే మహాశివరాత్రికి వంగలపూడి నుంచి పట్టిసీమ వెళ్లే మార్గం పొడవునా చికిత్సా కేంద్రాలు, తాగునీటి సౌకర్యం, భక్తుల వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.

శ్రీవారి ఆలయంలో దీక్షా మహోత్సవాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సీతంపేట రామాలయంలో ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం గురువారం ఉదయం నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు త్రయాహ్నిక దీక్షతో ఉత్సవాలు అంకురార్పణ చేశారు. వేంకటేశ్వర స్వామి మూలవిరాట్‌కు పంచామృతాలు, గంధంతో పూర్ణాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి చామంతి పూలు, తులసి దళాలతో సహస్ర శతనామార్చన జరిపించారు. విష్వక్సేన పూజ, రక్షాబంధనం, నవగ్రహ పూజ, నవగ్రహ ధాన్య మండపం పూజ, నవగ్రహ జపం, స్వామివారికి ప్రసాద నివేదన, నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు. విగ్రహ ప్రతిష్ఠ సంకల్ప దాత సదాశివ శాస్త్రికి నివాళి అర్పించారు. దెందుకూరి సరసురామ్, శ్రీలత, ఫణికుమార్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి పంచామృతాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

ఫ్యూజు పెట్టెలకు రక్షణేదీ..?

స్థానిక గాంధీపురంలోని వీటీ కళాశాలకు వెళ్లే మార్గంలో ట్రాన్స్‌ఫార్మర్ పక్కన ఫ్యూజు పెట్టెలకు రక్షణగా నిర్మించిన రక్షణ గోడ సగం కూలిపోయి ప్రమాదకరంగా ఉంది. రక్షణ గోడ లేకపోవడంతో నిర్మాణ వ్యర్థాలు, చెత్తాచెదారం అక్కడే వేస్తున్నారు. రక్షణగోడ సక్రమంగా లేకపోవడం వల్ల పౌరులతోపాటు మూగజీవాలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రక్షణగోడ నిర్మించి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, దేవీచౌక్

ముక్కు మూసుకోవాల్సిందే..

స్థానిక ఆర్టీసీ ప్రధాన బస్టాండ్ నుంచి బస్సులు బయటకు వచ్చే మార్గంలోని డ్రెయిన్ అధ్వానంగా ఉంది. నిర్వహణ లేకపోవడంతో మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు ముక్కు మూసుకోవాల్సి వస్తోంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రెయిన్ శుభ్రం చేయించడానికి చర్యలు తీసుకోవాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, వీఎల్‌పురం

గుంతల మార్గం..

రాజమహేంద్రవరంలో నిత్యం రద్దీగా ఉండే తుమ్మలావ నటరాజ్, జయరామ్ థియేటర్ రోడ్డు ప్రాంతాల్లో రోడ్డు గుంతలమయంగా మారింది. దీనిపై ప్రయాణం ప్రమాదభరితంగా ఉంది. రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. ఈ మార్గంలో దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు ఉండటంతో నిత్యం రద్దీగా ఉంటోంది. అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

నన్నయలో ప్లానింగ్ సెల్ ఏర్పాటు

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయంలో ప్లానింగ్, డెవలప్‌మెంట్ సెల్‌ను ఏర్పాటు చేస్తూ వీసీ ప్రసన్నశ్రీ ఉత్తర్వులను జారీ చేశారు. ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్‌గా కంప్యూటర్స్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన పి.సురేష్‌వర్మ సభ్యులుగా వివిధ విభాగాలకు చెందిన వై.శ్రీనివాసరావు, డి.జ్యోతిర్మయి, కె.రమణేశ్వరి, బి.జగన్మోహన్ రెడ్డి, టి.హైమావతి, ఎస్.లింగారెడ్డి, లీగల్ అధికారి ఎన్.నాగేంద్రరావును నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం అర్బన్ మండలం, మోడల్ కాలనీ, వి.ఎల్.పురం, డోర్ నెం.85-52-26 కాపురస్తులు అయిన నారు పోలిరెడ్డి గారి కుమారుడు నారు హరినాథరెడ్డి గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని రాజమహేంద్రవరం అర్బన్ మండలం, మంగళవారపు పేట, డోర్ నెం.35-05-01 కాపురస్తులు Rikab Chandji గారి కుమారుడైన Manoj Kumar Jain గారి నుండి కొనుగోలు చేయుటకు నిశ్చయించుకొని వాకబు చేయగా ఈ షెడ్యూల్ ఆస్తిపై SBI, Tadithota Branchలో అప్పు ఉన్నదని మరియు శివప్రసాద్, కృష్ణారావు మరియు మల్లేశ్వరరావు అనువారలు దావాలు వేసిన షెడ్యూల్ ఆస్తిలో పై Attachment పొందియున్నారని తెలిసినది.

అమ్మకదారుడైన Manoj Kumar Jain గారు అన్ని అప్పులను తీర్చివేసి ఎలాంటి లావాదేవీలు లేకుండా Schedule ఆస్తిని అమ్ముతానని చెప్పియున్నారు. కావున యావన్మందికి తెలియచేయునది ఏమనగా, పైన తెలిపిన వ్యక్తుల అప్పులు గాక, Schedule ఆస్తిపై ఎవరికైనను హామీలు గానీ, తాకట్టులు గాని, ఎటాచ్‌మెంట్ గాని, ఇంజక్షన్లు గాని ఉన్నయెడల నాకు గాని లేదా నా క్లయింట్ గాని ఈ ప్రకటన జారీ చేసిన 7 రోజులలో తెలియపరచవలెను.

ఆస్తి షెడ్యూల్

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన రాజమహేంద్రవరం, దానవాయి పేటలో ఉన్నటువంటి సర్వే వార్డు నెం.5రు. బ్లాకు నెం.7రు. T.S.నెం.480రు దాఖలా సదరు నెం. 3669/2012 & 3670/2012ల క్రయ దస్తావేజులరీత్యా నేను క్రయం పొందిన చ.గ.110లు స్థలం అందలి డోర్ నెం.46-17-49రుగల మద్రాస్ టెర్రస్ డాబా యిల్లు, రేకులషెడ్డు స్థలం వగైరాలున్నూ మరియు నెం.3671/2012రు క్రయ దస్తావేజు దాఖలా నేను క్రయం పొందిన చ.గ.90లు స్థలం, అందలి డోర్ నెం.46-17-49/1రు గల మద్రాస్ టెర్రస్ డాబా యిల్లు, రేకులషెడ్డు స్థలం వగైరాలున్నూ వెరసి ఏకప్రతిగా నున్న చ.గ.200లు స్థలం అందలి మున్సిపల్ అసెస్మెంట్ నెం.1064003497రు డోర్ నెం.46-17-49 రు మరియు అసెస్‌మెంట్ నెం.1064053897రు డోర్ నెం.46-17-49/1రు గల రెండు మద్రాస్ టెర్రస్ డాబా యిండ్లు, రేకుల షెడ్డు స్థలం వగైరాలు యిందుకు ఏకప్రతిగా హద్దులు కొలతలు వివరం. **తూర్పు:** మున్సిపల్ కన్సర్వెన్సీ సందు మార్గం అ॥ 30'-0" లు; **దక్షిణం:** యీ ఆస్తి తాలూకు గోడను చేరి యస్.సయ్యద్ గారి డాబా యిల్లు కొంతవరకు, రోడ్డు కొంతవరకు అ॥ 60'-0"; **పడమర:** రోడ్డు అ॥30'-0"; **ఉత్తరం:** జుత్తిగ సూరి అప్పలస్వామి గారి ఆస్తిగోడ కొంతవరకు, దొడ్డి గోడ కొంతవరకు అ॥ 30'-0" లు.

యీ హద్దులమధ్య చ.గ.200లకు చ.మీ.167-22ల స్థలమున్నూ యిందుల తలుపులు, ద్వార బంధములు, కిటికీలు, అలమార్లు వగైరా పైకప్పుతో వున్నటువంటి మద్రాస్ టెర్రస్ డాబా యిండ్లు, రేకుల షెడ్డు వగైరా యావత్తు కట్టడములున్నూ, నెం.12462రుగల ఎలక్ట్రికల్ సర్వీసు కనక్షనున్నూ, మున్సిపల్ నీటికుళాయిస్నీ మామూలు యాజమెంటు హక్కులతో సహా యీ ఆస్తిని మీకు విక్రయించడమైనది.

D.V.KRISHNA RAO, B.Com., B.L., Advocate
Rajamahendravaram, Cell: 94901 78358

కొనసాగుతున్న ప్రయోగ పరీక్షలు

శ్యామలాసెంటర్: ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు గురువారం 64 కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగాయని ఆర్ఐవో ఐ.శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 2015కు 1996, మధ్యాహ్నం 2171కు 2130 మంది చొప్పున హాజరయ్యారన్నారు.

జంతర్‌మంతర్ వద్ద నిరసన

శ్యామలాసెంటర్: సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు 'టెట్' రాయాలనే నిబంధన సడలించాలని, వెంటనే సీపీఎస్ రద్దు చేయాలని జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు గురువారం దేశరాజధాని దిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో దీర్ఘకాలం కొనసాగుతున్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేపట్టామని జిల్లా సంఘ నేతలు ఐఆర్ ప్రసాద్, షరీఫ్, ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పదోన్నతులు కల్పించండి

టి.నగర్, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖలో మహిళా మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు హెల్త్ సూపర్‌వైజర్లుగా పదోన్నతులు కల్పించాలని జిల్లా ఏపీ ఎన్జీవో సంఘం విజ్ఞప్తి చేసింది. గురువారం ఆర్డీ కార్యాలయంలో రీజనల్ డైరెక్టర్ పద్మా శశిధర్‌ను ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మీసాల మాధవరావు ఆధ్వర్యంలో ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గూడ్స్ రైలు ఢీకొని వృద్ధుడి మృతి

వి.ఎల్.పురం: పట్టాలు దాటుతుండగా గూడ్స్ రైలు ఢీకొని గుర్తు తెలియని ఒక వృద్ధుడు మృతి చెందాడు. ద్వారపూడి, అనపర్తి రైల్వేస్టేషన్ల మధ్య గురువారం ఉదయం 9 గంటల సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. మృతుడి వయస్సు 60 ఏళ్లు ఉంటుంది. ఒంటిపై తెలుపు రంగు చొక్కా, నీలం రంగు గళ్ల లుంగీ ధరించి ఉన్నాడు. మృతుడు ఎవరనేది ఇంకా తెలియలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాత్రయితే.. క్షణమొక యుగంగా..

పులి దాడిలో ఆరు రోజుల్లో 8 పశువులు హతం

రాజానగరం, సీతానగరం, కొంతమూరు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం పరిసరాల్లో పెద్దపులి ఆరు రోజులుగా కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఆరు ఆవులు, ఒక గేదె, రెండు దూడలను చంపేసింది. బుధవారం అర్ధరాత్రి రాజానగరం మండలం భూపాలపట్నం పరిధిలోని పామాయిల్ తోటలో ఒక ఆవును చంపి రక్తం తాగింది. అక్కడి నుంచి జి.యర్రంపాలెం పరిధిలోని పామాయిల్ తోటలో రెండు ఆవులను చంపడంతో పాటు ఒక దూడను సగం తిని వదిలేసింది. గురువారం అటవీశాఖ అధికారులు అక్కడకు వెళ్లి పరిశీలించారు.

భూపాలపట్నం పరిధిలో పశు కళేబరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బత్తుల, అధికారులు

దానిని బంధించేందుకు రెస్క్యూ బృందం పూణె నుంచి వచ్చిందన్నారు. జి.యర్రంపాలెంలోని కృష్ణారావు కాలనీలో పులి పాదముద్రలు గుర్తించినట్లు వారు తెలిపారు. కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిషోర్, సీసీఎఫ్ బి.ఎన్.ఎన్.మూర్తి, డీఎఫ్‌వో ప్రభాకర్‌రావు, ఎఫ్ఆర్వో దావీదురాజు పామాయిల్ తోటల్లోకి వెళ్లి పరిశీలించారు. గురువారం రాత్రికి జి.యర్రంపాలెం, కేశవరం మధ్యలో కొండలపై, ఓ పరిశ్రమ ప్రాంతాల్లో సంచరించినట్లు అధికారులు గుర్తించారు. చీకటి పడితే ఏ క్షణం ఏం జరుగుతోందనని ఆందోళన చెందుతున్నారు.

అవే జీవనాధారం..

పులి సంచారంతో పాడిరైతులకు కంటిమీద కునుకు లేదు. అవే మాకు జీవనాధారం. వాటిని కోల్పోతే ఆధారం కోల్పోయినట్లే. వాటిని ఇంటి దగ్గరే ఉంచినా.. ఏ క్షణం ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్నాం. తాను చంపిన పశువుల కళేబరాల వద్దకు వస్తుందని అధికారుల చెప్పడంతో తిరిగి గ్రామంలోకి వస్తుందని అందరూ భయాందోళనలో ఉన్నారు. – కోన గోవిందు, జి.యర్రంపాలెం

ఇంటి దగ్గర స్థలం లేదు..

గ్రామాల్లో రైతులంతా ఎక్కువ సంఖ్యలో పశువులను పెంచుతాం. అధికారులు ఇంటివద్దనే వాటిని కట్టేయాలని అంటున్నారు. పొలాల్లో ఉన్న సౌకర్యం, ఇంటి వద్ద కల్పించలేం కదా. ఎప్పుడు.. ఎక్కడికి వస్తుందో అంచనా వేయలేమని అధికారులు చెబుతున్నారు. ఇంటి దగ్గర స్థలం లేని వారు ఏం చేయగలరు. దానిని త్వరగా పట్టుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. – యర్రగళ్ల రామకృష్ణ, పుణ్యక్షేత్రం

చీకటి పడితే ఆందోళనే..

కొన్నిరోజులుగా రాజానగరం, రాజమహేంద్రవరం గ్రామీణం మండలాల్లోనే పులి సంచరిస్తోంది. రాత్రి అయితే ఏం జరుగుతోందనని చాలా ఆందోళనగా ఉంది. ఎంత ముఖ్యమైన పని ఉన్నా చీకటి పడితే బయటకు వెళ్లలేని పరిస్థితి. పిల్లలను బడికి పంపించట్లేదు. అనారోగ్యంతో ఉన్నవారి పరిస్థితి ఏమిటి? – నారాయణ, జి.యర్రంపాలెం

ఈ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా

రాజానగరం, న్యూస్‌టుడే: జి.యర్రంపాలెం గ్రామపరిధిలో ఆపరేషన్ కొనసాగుతున్న నేపథ్యంలో రాజానగరం, మండపేట సీఐలు, సంబంధిత తహసీల్దారులు 5 నుంచి 10 కిలోమీటర్ల గ్రామాల పరిధిలోని ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా అటవీ అధికారి వి.ప్రభాకరరావు ఓ ప్రకటనలో సూచించారు. జి.యర్రంపాలెం, కేశవరం, సర్వారాయ షుగర్స్ కొండ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాత్రివేళలో కుక్కలు అసాధారణంగా మొరిగితే అటవీశాఖ లేదా పోలీసులకు తెలియజేయాలన్నారు.

● **కడియం:** రాజోలు, కొండగుంటూరు పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ వెంకటేశ్వరరావు సూచించారు. కడియం మండలం చైతన్యనగర్, పాముల మెట్ట కాలనీల్లో రాత్రిపూట బయట తిరగవద్దన్నారు. వదంతులు నమ్మొద్దన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

రాజానగరం, కొంతమూరు: మండలంలోని భూపాలపట్నం, జి.యర్రంపాలెం గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. గురువారం పులి సంచరించిన జి.యర్రంపాలెంలోని కృష్ణారావుకాలనీ సమీపంలో ఉన్న కొబ్బరి, పామాయిల్ తోటల్లో కలెక్టర్, ఎస్పీ నరసింహకిషోర్ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ అటవీశాఖ, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపడుతున్నాయన్నారు. సీసీఎఫ్ మార్గదర్శకత్వంలో అటవీశాఖ బృందాలు చర్యలు వేగవంతం చేశాయన్నారు. అటవీశాఖ అధికారుల సూచనలు పాటించాలని ఎస్పీ సూచించారు.

జి.యర్రంపాలెం : పరిశీలనలో కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిషోర్, అటవీశాఖ అధికారులు

వృద్ధులకు దుస్తులు, పించన్ల పంపిణీ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: వాకర్స్ యోగా, లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు ఆర్థిక చేయూత, నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. గురువారం ఎస్‌కేవీటీ కళాశాల ఆవరణలోని ఆనందా గార్డెన్స్‌లో క్లబ్ అధ్యక్షుడు సత్తిబాబు నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో లయన్ పి.ఎస్.ఎన్.మూర్తి, రొక్కం గోపాలరావు తదితరులు 15ఏళ్లుగా క్లబ్ అందిస్తున్న సేవలను కొనియాడారు. 80 మంది వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.500వంతున నగదు పంపిణీ చేశారు. చినవెంకటరావు తన తల్లి పాపాయమ్మ జ్ఞాపకార్థం వృద్ధులకు చీరలు, పుల్లేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు పంచెలు, తువాళ్లు అందించారు. క్లబ్ వ్యవస్థాపకుడు పామర్తి గోపాలరావు పాల్గొన్నారు.

దుస్తులు, ఆర్థిక సాయం అందిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

8న ఎన్జీజీవో సంఘం ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ (ఏపీ ఎన్జీజీవో) సంఘం ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈ నెల 8న విజయవాడలో ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మీసాల మాధవరావు తెలిపారు. ఎన్జీజీవో సంఘ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం స్థానిక ఎన్జీజీవో హోమ్‌లో జరిగింది. ఆయన మాట్లాడుతూ అధ్యక్ష, కార్యదర్శులు విద్యాసాగర్, రమణల నేతృత్వంలో ఉద్యోగుల సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మార్చిలో విజయవాడలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఉంటాయన్నారు.

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

శ్రీవారి త్రయాహ్నిక దీక్షా మహోత్సవాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సీతంపేట రామాలయంలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం గురువారం ఉదయం నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు త్రయాహ్నిక దీక్షతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. వేంకటేశ్వర స్వామి మూలవిరాటకు పంచామృతాలు, గంధంతో పూర్ణాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి చామంతి పూలు, తులసి దళాలతో సహస్ర శతనామార్చన జరిపించారు. విష్వక్సేన పూజ, రక్షాబంధనం, నవగ్రహ పూజ, నవగ్రహ మండపం పూజ, నవగ్రహ జపం, స్వామివారికి ప్రసాద నివేదన, నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు.

రాత్రయితే.. క్షణమొక యుగంగా..

పులి దాడిలో ఆరు రోజుల్లో 8 పశువులు హతం

రాజానగరం, సీతానగరం, కొంతమూరు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం పరిసరాల్లో పెద్దపులి ఆరు రోజులుగా కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఆరు ఆవులు, ఒక గేదె, రెండు దూడలను చంపేసింది. బుధవారం అర్ధ రాత్రి రాజానగరం మండలం భూపాలపట్నం పరిధిలోని పామాయిల్ తోటలో ఒక ఆవును చంపి రక్తం తాగింది. అక్కడి నుంచి జి.యర్రంపాలెం పరిధిలోని పామాయిల్ తోటలో రెండు ఆవులను చంపడంతో పాటు ఒక దూడను సగం తిని వదిలేసింది. గురువారం అటవీశాఖ అధికారులు అక్కడకు వెళ్లి పరిశీలించారు.

భూపాలపట్నం పరిధిలో పశు కళేబరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బత్తుల, అధికారులు

దానిని బంధించేందుకు రెస్క్యూ బృందం పూణె నుంచి వచ్చిందన్నారు. జి.యర్రంపాలెంలోని కృష్ణారావు కాలనీలో పులి పాదముద్రలు గుర్తించినట్లు వారు తెలిపారు. కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిషోర్, సీసీఎఫ్ బి.ఎన్.ఎన్.మూర్తి, డీఎఫ్‌వో ప్రభాకర్‌రావు, ఎఫ్‌ఆర్వో దావీదురాజు పామాయిల్ తోటల్లోకి వెళ్లి పరిశీలించారు. గురువారం రాత్రికి జి.యర్రంపాలెం, కేశవరం మధ్యలో కొండలపై, ఓ పరిశ్రమ ప్రాంతాల్లో సంచరించినట్లు అధికారులు గుర్తించారు. చీకటి పడితే ఏ క్షణం ఏం జరుగుతోందనని ఆందోళన చెందుతున్నారు.

అవే జీవనాధారం..

పులి సంచారంతో పాడిరైతులకు కంటిమీద కునుకు లేదు. అవే మాకు జీవనాధారం. వాటిని కోల్పోతే ఆధారం కోల్పోయినట్లే. వాటిని ఇంటి దగ్గరే ఉంచినా.. ఏ క్షణం ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్నాం. తాను చంపిన పశువుల కళేబరాల వద్దకు వస్తుందని అధికారుల చెప్పడంతో తిరిగి గ్రామంలోకి వస్తుందని అందరూ భయాందోళనలో ఉన్నారు. – కోన గోవిందు, జి.యర్రంపాలెం

ఇంటి దగ్గర స్థలం లేదు..

గ్రామాల్లో రైతులంతా ఎక్కువ సంఖ్యలో పశువులను పెంచుతాం. అధికారులు ఇంటివద్దనే వాటిని కట్టేయాలని అంటున్నారు. పొలాల్లో ఉన్న సౌకర్యం, ఇంటి వద్ద కల్పించలేం కదా. ఎప్పుడు.. ఎక్కడికి వస్తుందో అంచనా వేయలేమని అధికారులు చెబుతున్నారు. ఇంటి దగ్గర స్థలం లేని వారు ఏం చేయగలరు. దానిని త్వరగా పట్టుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. – యర్రగళ్ల రామకృష్ణ, పుణ్యక్షేత్రం

చీకటి పడితే ఆందోళనే..

కొన్నిరోజులుగా రాజానగరం, రాజమహేంద్రవరం గ్రామీణం మండలాల్లోనే పులి సంచరిస్తోంది. రాత్రి అయితే ఏం జరుగుతోందనని చాలా ఆందోళనగా ఉంది. ఎంత ముఖ్యమైన పని ఉన్నా చీకటి పడితే బయటకు వెళ్లలేని పరిస్థితి. పిల్లలను బడికి పంపించట్లేదు. అనారోగ్యంతో ఉన్నవారి పరిస్థితి ఏమిటి? – నారాయణ, జి.యర్రంపాలెం

ఆటోవాలా ఇష్టారాజ్యం... ప్రజలకు ప్రాణసంకటం

● మోరంపూడి ఫ్లైఓవర్ కింద సర్వీసు రోడ్డుపై కర్రల లోడుతో వెళ్తున్న ఆటోడ్రైవర్ బ్రేక్ వేయడంతో కర్రలు తగిలి దాని వెనుక వెళ్తున్న ద్విచక్రవాహనం మీద ప్రయాణించే వారు గాయపడ్డారు. ● ధవళేశ్వరం కాటన్ బోర్డు సమీపంలో ఆటోపై మంచినీటి పైపులైన్లు తరలిస్తుండగా వెనుక బండిపై ప్రయాణిస్తున్న వ్యక్తికి అవి తగలడంతో ప్రమాదం జరిగి అతడి ఎడమ చేయి విరిగింది.

● హుకుంపేట కూడలి వద్ద భవన నిర్మాణానికి వినియోగించే ఇనుప చువ్వలను ఆటో టాపుమీద కట్టి తీసుకువెళుతుండగా అవి ఒక్కసారిగా జారి పడ్డాయి. వెనుక వస్తున్న వాహన చోదకులు రెప్పపాటులో ప్రమాదం తప్పించుకున్నారు.

మోరంపూడిలో జనాలు తరలించే ఆటోలో ప్రమాదకరంగా కర్రల రవాణా

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: కొంతమంది నిర్లక్ష్యం.. మిగిలిన వారికి ప్రాణసంకటంగా మారుతోంది. నిబంధనల అతిక్రమణ కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పలువురు మృత్యువాత పడుతున్నారు. కొందరు ఆటోవాలాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పరిమితికి మించి ఎక్కించుకుని రాకపోకలు సాగించడం ఒకటైతే, జనాలు తిప్పే వాహనంలో నిబంధనలకు విరుద్ధంగా సరకులను ప్రమాదకరంగా రవాణా చేస్తున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా..

రాజమహేంద్రవరం నగరం, గ్రామీణంలో పరిధిలో ఎక్కడ చూసినా ఈ తరహా పరిస్థితి కనిపిస్తోంది. ఆటోలపై ఇనుప కడ్డీలు, పైపులు, భవన నిర్మాణ సామగ్రి, కర్రలు, సిమెంటు బస్తాలు తదితర సామగ్రి వేసుకొని రవాణా చేస్తున్నారు. దీంతో ఆటోల వెనుక ప్రయాణించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా కారణంతో ఆటో డ్రైవర్లు ఒక్కసారిగా బ్రేక్ వేస్తే వెనుక వచ్చే వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ● భవన నిర్మాణ సామగ్రిని చేరవేసేందుకు ప్రత్యేకంగా రవాణా ఆటోలు ఉంటాయి. వాటిలోనే తరలించాల్సి ఉండగా డబ్బుల కోసం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు, రవాణాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

ఈ కూడళ్లలో ప్రమాదమే..

కడియం, వేమగిరి, బొమ్మూరు, హుకుంపేట, మోరంపూడి, కవలగొయ్యి, లాలాచెరువు, దివాన్‌చెరువు కూడళ్లు నిత్యం రద్దీగా ఉంటాయి. పాఠశాలలు, కార్యాలయాలు ప్రారంభం, మూసే సమయాల్లో విపరీతమైన ట్రాఫిక్ ఉంటుంది. ఆయా సమయాల్లో ఆటోల్లో ప్రమాదకరంగా సామగ్రి రవాణా చేస్తుండటం గమనార్హం. వాహనాల పైభాగంలో పార్శిళ్లు కట్టి తరలిస్తున్నారు. అవి జారితే ప్రమాదమే. అధికారులు ఇప్పటికైనా వీరికి చెక్ పెట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

కొబ్బరి తోటలో కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిషోర్, అధికారులు

రాజానగరం, కొంతమూరు: మండలంలోని భూపాలపట్నం, జి.యర్రంపాలెం గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. గురువారం పులి సంచరించిన జి.యర్రంపాలెంలోని కృష్ణారావుకాలనీ సమీపంలో ఉన్న కొబ్బరి, పామాయిల్ తోటల్లో కలెక్టర్, ఎస్పీ నరసింహకిషోర్ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ అటవీశాఖ, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపడుతున్నాయన్నారు. సీసీఎఫ్ మార్గదర్శకత్వంలో అటవీశాఖ బృందాలు చర్యలు వేగవంతం చేశాయన్నారు. అటవీశాఖ అధికారుల సూచనలు పాటించాలని ఎస్పీ సూచించారు.

సంయమనం పాటించాలి

రాజానగరం: మండలంలోని ప్రజలు సంయమనం పాటించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విజ్ఞప్తి చేశారు. పులి పాదముద్రలను, వేటాడిన జంతువులను చూసేందుకు ఆసక్తి, సరదాతో ప్రజలు అధిక సంఖ్యలో వస్తున్నారని, దాంతో పులిజాడ కనిపెట్టేందుకు అటవీశాఖ అధికారులకు ఇబ్బంది కలుగుతోందన్నారు. ప్రజలు గుమిగూడకుండా సహకరించాలన్నారు.

ఈ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా

రాజానగరం, న్యూస్‌టుడే: జి.యర్రంపాలెం గ్రామపరిధిలో పులి అన్వేషణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజానగరం, మండపేట సీఐలు, సంబంధిత తహసీల్దారులు 5 నుంచి 10 కిలోమీటర్ల గ్రామాల పరిధిలోని ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా అటవీ అధికారి వి.ప్రభాకరరావు ఓ ప్రకటనలో సూచించారు. జి.యర్రంపాలెం, కేశవరం, సర్వారాయ షుగర్స్ కొండ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాత్రివేళలో కుక్కలు అసాధారణంగా మొరిగితే అటవీశాఖ లేదా పోలీసులకు తెలియజేయాలన్నారు.

● కడియం: రాజోలు, కొండగుంటూరు పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ వెంకటేశ్వరరావు సూచించారు. కడియం మండలం చైతన్యనగర్, పాముల మెట్ట కాలనీల్లో రాత్రిపూట బయట తిరగవద్దన్నారు. వదంతులు నమ్మొద్దన్నారు.

వృద్ధులకు దుస్తులు, పింఛన్ల పంపిణీ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: వాకర్స్ యోగా, లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు ఆర్థిక చేయూత, నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. గురువారం ఎస్‌కేవీటీ కళాశాల ఆవరణలోని ఆనందా గార్డెన్స్‌లో క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో లయన్ పి.ఎస్.ఎన్.మూర్తి, రొక్కం గోపాలరావు తదితరులు 15ఏళ్లుగా క్లబ్ అందిస్తున్న సేవలను కొనియాడారు. 80 మంది వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.500వంతున నగదు పంపిణీ చేశారు. దుబ్బిరెడ్డి చినవెంకటరావు తన తల్లి పాపాయమ్మ జ్ఞాపకార్థం వృద్ధులకు చీరలు, అనాపు పుల్లేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు పంచెలు, తువాళ్లు అందించారు.

గ్రామాల్లో ఆక్రమణలు తొలగించాలి

కడియం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిన పనులు రూ.కోట్లతో నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. గురువారం ఉదయం ఆయన నివాసంలో గ్రామీణం, కడియం మండలాలకు చెందిన ర.భ., ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్మాణ పనులపై నిరంతర పరిశీలన, తనిఖీలు చేయాలని సూచించారు. గ్రామాల్లో రహదారుల వెంబడి సరిహద్దుల్లో ఆక్రమణల తొలగింపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల పనుల నాణ్యత లోపిస్తే గుత్తేదారుడిని బ్లాక్‌లిస్టులో పెట్టేందుకు వెనకాడబోనని హెచ్చరించారు. ఫాగింగ్ యంత్రాలు వినియోగించాలని, పారిశుద్ధ్య సమస్యలను పర్యవేక్షించి సత్వరమే పరిష్కరించాలని వివరించారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్రథకంలో నిరుపయోగంగా, మరమ్మతులకు గురైన తాగునీటి యంత్రాల ప్లాంట్‌ను తిరిగి వాడుకలోకి తీసుకువచ్చి తాగునీటి ఇబ్బందులు అరికట్టాలన్నారు. ర.భ. డీఈ సాయి సతీశ్, పీఆర్‌డీఈ రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, గ్రామీణ ఇంచార్జి ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్, కడియం ఎంపీడీవో రమేశ్, బొడ్డు అమ్మిరాజు, జేఈలు సిద్ధార్థ, సంపత్‌కుమార్, రమేశ్ పలు గ్రామాలకు చెందిన కార్యదర్శులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

మహాశివరాత్రికి మెరుగైన ఏర్పాట్లు

కోరుకొండ, న్యూస్‌టుడే: రానున్న మహాశివరాత్రికి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు. సీతానగరం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆయన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 15న జరగబోయే మహాశివరాత్రికి వంగలపూడి నుంచి పట్టిసీమ వెళ్లే మార్గం పొడవునా చికిత్సా కేంద్రాలు, తాగునీటి సౌకర్యం, భక్తుకు వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.

రహదారి పనుల పరిశీలన

మోరంపూడి, న్యూస్‌టుడే: పిడింగొయ్యి పంచాయతీ బుచ్చయ్యనగర్ నుంచి పిట్లవాని చెరువు వరకు రూ.85లక్షలతో నిర్మిస్తున్న రహదారి పనులను గురువారం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పరిశీలించారు. త్వరితగతిన ఆ పనులు పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

నిజమైన విద్య మార్పునకు నాంది పలకాలి

కోరుకొండ, న్యూస్‌టుడే: నిజమైన విద్య మార్పునకు మాధ్యమం కావాలని సహవాసి స్వాభిమాన వేదిక నిర్వాహకులు పీఎస్ రవికాంత్ అన్నారు. గురువారం కోరుకొండ రాజా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగు సాంస్కృతిక యోధులు, గరికిపాటి రాజారావు, నాజర్‌ల జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు కార్యశాల నిర్వహించారు. ప్రత్యమ్నాయ రంగస్థల పరిచయంపై విద్యార్థులను స్ఫూర్తినింపేందుకు నిర్వహించారు.

తరచూ తాగునీరు వృథా

పిడింగొయ్యి నుంచి బుచ్చయ్యనగర్ వైపునకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే గోదావరి తాగునీటి పైపు నుంచి నీరు వృథాగా పోతోంది. కొన్ని రోజులుగా పోతుండటంతో రోడ్డుపైకి చేరి, అపరిశుభ్రంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. నీరు నిలిచిపోవడంతో పాటు రహదారి కోతకు గురవుతోందని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మోరంపూడి

పేరుకుపోతున్న వ్యర్థాలు

హుకుంపేట జాతీయ రహదారి పక్కన చెత్తనిల్వలు రోజురోజుకూ పేరుకుపోతున్నాయి. శుభ్రం చేయకపోవడంతో కుప్పలుగా ఉన్నాయి. ఆ మార్గంలో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్తాలతో పనికిరాని వస్తువులు, కొబ్బరి బొండాలు వేస్తున్నారు. సమస్యపై కార్యదర్శి శ్రీదేవిని సంప్రదించగా ఆ ప్రాంతం శుభ్రం చేయించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

గుంతల దారిలో రాకపోకలెలా?

రాజమహేంద్రవరంలో నిత్యం రద్దీగా ఉండే తుమ్మలావ నటరాజ్, జయరామ్ థియేటర్ రోడ్డు ప్రాంతాల్లో రోడ్డు గుంతలమయంగా మారింది. దీనిపై ప్రయాణం ప్రమాదభరితంగా ఉంది. రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. ఈ మార్గంలో దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు ఉండటంతో నిత్యం రద్దీగా ఉంటోంది. అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

బస్టాండ్ ప్రాంగణం.. అపరిశుభ్రం

స్థానిక ఆర్టీసీ ప్రధాన బస్టాండ్ నుంచి బస్సులు బయటకు వచ్చే మార్గంలోని డ్రెయిన్ అధ్వానంగా ఉంది. నిర్వహణ లేకపోవడంతో మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు ముక్కు మూసుకోవాల్సి వస్తోంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రెయిన్ శుభ్రం చేయించడానికి చర్యలు తీసుకోవాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, వీఎల్‌పురం

క్రీడలతో ఒత్తిడి దూరం

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: నగరంలోని కొండగుంటూరులో సెయింట్ డాన్ బాస్కో ఆంగ్ల పాఠశాలలో గురువారం క్రీడాపోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంద్ర సుధీర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. రోజూ ఒక గంట క్రీడలు ఆడటం వల్ల మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చన్నారు. స్కూలు డైరెక్టర్ పి.జార్జి, కార్యదర్శి పి.మెల్‌రోజ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

ధవళేశ్వరం:	91212 29057	కడియం:	91212 29062
బొమ్మూరు:	91549 78039	మోరంపూడి:	94935 92696
రాజానగరం:	98492 36167	కోరుకొండ:	80085 74213

కాలువలోకి మంచినీరు..

సమస్య: బొమ్మూరు చెరువుగట్టు దగ్గర వీధి కొళాయి నుంచి నీరు వృథాగా పోతుంది. కొద్ది రోజులుగా నీరు కాలువలో కలుస్తుంది. శివారు ప్రాంతాలకు నీరు పూర్తిగా రావడం లేదు.

సమాధానం: మరమ్మతులు చేయించి నీటి వృథా నియంత్రిస్తాం. – కాశీ, గ్రామకార్యదర్శి, బొమ్మూరు

– న్యూస్‌టుడే, బొమ్మూరు

దివాన్‌చెరువు చేరుకున్న భద్రాద్రి పాదయాత్ర

రాజానగరం, న్యూస్‌టుడే: కాకినాడ నుంచి భద్రాచలం సీతారామలక్ష్మణ ఆలయానికి పాదయాత్ర చేస్తున్న బృందం గురువారం దివాన్‌చెరువు చేరుకుంది. సుమారు 250 మంది భక్తులు పాదయాత్రగా భద్రాద్రి బయలుదేరారు. వీరికి దివాన్‌చెరువు గ్రామంలో గ్రంధి నానబ్బులు కుటుంబీకులు అల్పాహారం, తేనీరు ఏర్పాటు చేశారు. ఏటా వాసుదేవ గురుస్వామి సారథ్యంలో 100 మందికిపైగా రామభక్తులు పాదయాత్ర నిర్వహిస్తుంటారు.

నన్నయలో ప్లానింగ్ సెల్ ఏర్పాటు

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలో ప్లానింగ్, డెవలప్‌మెంట్ సెల్‌ను ఏర్పాటు చేస్తూ వీసీ ప్రసన్నశ్రీ ఉత్తర్వులను జారీ చేశారు. ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్‌గా కంప్యూటర్స్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన పి.సురేష్‌వర్మ సభ్యులుగా వివిధ విభాగాలకు చెందిన వై.శ్రీనివాసరావు, డి.జ్యోతిర్మయి, కె.రమణేశ్వరి, బి.జగన్మోహన్‌రెడ్డి, టి.హైమావతి, ఎస్.లింగారెడ్డి, లీగల్ అధికారి ఎన్.నాగేంద్రరావును నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసిన వీసీ వారికి దిశానిర్దేశం చేశారు.

ఉద్యోగుల సమస్యలపై పోరాటం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఏపీఎస్‌ఆర్టీసీ ప్రజా రవాణా విభాగం(పీటీడీ) ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జైభీమ్ అసోసియేషన్ అలుపెరుగని పోరాటం సాగిస్తుందని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.కిరణ్‌బుజ్జి, నారాయణ అన్నారు. రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో ప్రాంగణంలో గురువారం జరిగిన జైభీమ్ అసోసియేషన్ జిల్లా సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్టీసీలో పనిచేసే సిబ్బంది సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నా... ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్న నేపథ్యంలో పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సిబ్బందితోపాటు బస్సుల సంఖ్య పెంచాలన్నారు.

కల్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలి

7న శ్రీనివాస కల్యాణం

జగ్గంపేట గ్రామీణం, గోకవరం: ఏలేరు నదీ తీరాన శివకేశవుల క్షేత్రంలో మూడు రోజులపాటు కల్యాణ మహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే, తితిదే పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఇర్రిపాకలో ఆలయం వద్ద గురువారం నిర్వహించిన సమావేశంలో నెహ్రూ మాట్లాడారు. ఇర్రిపాకలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని తితిదే దత్తత తీసుకున్నట్లు చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం అర్చక, వేదపండితులతో ఈనెల 7న శ్రీనివాస కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జ్యోతుల నెహ్రూ తెలిపారు. 8న అన్నవరం వీరవెంకట సత్యనారాయణమూర్తి సామూహిక వ్రతాలు, స్వామివారి కల్యాణం జరుగుతాయన్నారు. భక్తులు సంప్రదాయ వస్త్రాలు ధరించి వస్తే వ్రతాలకు అవసరమైన పూజాసామగ్రిని ఆలయం నుంచి సమకూరుస్తామన్నారు. ఏఎంసీ ఛైర్మన్ అడపా భరత్‌బాబు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, గోసంరక్షణ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర, పాలూరి బోసుబాబు, వీరంరెడ్డి కాశిబాబు, సొసైటీ అధ్యక్షులు బుర్రి సత్తిబాబు పాల్గొన్నారు.

ఇర్రిపాకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

అమరావతికి సాగునీటి సంఘాల అధ్యక్షులు

కోరుకొండ, సీతానగరం, న్యూస్‌టుడే: అమరావతిలో గురువారం ఏర్పాటు చేసిన నీటి సంరక్షణ, భద్రత భవిష్యత్తు సాగునీటి సంఘాల పాత్ర దశ దిశ నిర్దేశం కార్యక్రమానికి రాజానగరం నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో సాగునీటి సంఘాల అధ్యక్షులు బయలుదేరి వెళ్లారు. తెదేపా ఇన్‌ఛార్జి బీవీఆర్ చౌదరి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో బూరుగుపూడి గేటు సమీపంలోని తెదేపా కార్యాలయం వద్ద నుంచి వివిధ వాహనాల ద్వారా సుమారు 60 సాగునీటి సంఘాల అధ్యక్షులు బయలుదేరి వెళ్లారు. అడపా వీరబాబు, వెంకటేశ్వరరావు, రామారావు, భీమరాజు, ముత్యాలరావు, సత్యనారాయణ, సూరిబాబు, సురేష్, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

బయలుదేరుతున్న అధ్యక్షులు, సభ్యులు

'పది' పరీక్ష ఫీజు చెల్లించేందుకు మరో అవకాశం

శ్యామలాసెంటర్: మార్చిలో జరిగే పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజు చెల్లించేందుకు విద్యార్థులకు విద్యాశాఖ మరో అవకాశం కల్పించిందని డీఈవో కె.వాసుదేవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 6 నుంచి 12 లోపు తత్కాల్ పద్ధతిలో పరీక్ష ఫీజు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు చెల్లించాలన్నారు.

గూడ్స్ రైలు ఢీకొని వృద్ధుడి మృతి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: పట్టాలు దాటుతుండగా గూడ్స్ రైలు ఢీకొని గుర్తు తెలియని ఒక వృద్ధుడు మృతి చెందాడు. ద్వారపూడి, అనపర్తి రైల్వే స్టేషన్ల మధ్య గురువారం ఉదయం 9 గంటల సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. మృతుడి వయస్సు 60 ఏళ్లు ఉంటుంది. ఒంటిపై తెలుపు రంగు చొక్కా, నీలం రంగు గళ్ల లుంగీ ధరించి ఉన్నాడు. మృతుడు ఎవరనేది ఇంకా తెలియలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అవసరాలు తీర్చుతూ.. ఆదాయం పెంచుతూ..

వీబీ జీ రామ్‌జీపై గ్రామాల్లో అవగాహన సదస్సులు

రాజానగరం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడంతో పాటు శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టేలా నూతన ఉపాధి హామీ పథకంలో మార్పులు చేసి, తీసుకొచ్చినట్లు కేంద్రం చెబుతోంది. వికసిత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా ప్రస్తుతం ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్ ఆర్ఈజీఎస్) పేరును వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (వీబీ జీ రామ్‌జీ)గా మార్చినట్లు ప్రకటించారు. గ్రామీణ ఉపాధి, మౌలిక వసతులు, ఉపాధి కల్పనే దీని ప్రధాన ఉద్దేశంగా చెబుతున్నారు. దీనిపై గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు.

మండలం	జాబ్ కార్డులు	యాక్టివ్ కార్డులు	కూలీలు	కల్పించిన పనిదినాలు
రాజానగరం	13,163	9,748	12,487	2,42,473
కోరుకొండ	10,880	9,450	12,697	2,57,517
సీతానగరం	7,415	6,698	9,201	19,6755

ఇవీ ప్రయోజనాలు..

● గతంలో ఉన్న 100 రోజుల పనిదినాలను 125కు పెంచడం ద్వారా కూలీల ఆదాయం 25 శాతం పెరుగుతుంది. ● ఆధునిక అవసరాలకు అనుగుణంగా పనుల ఎంపిక జరుగుతుంది. ● డిజిటల్ పారదర్శకత అందుబాటులోకి తీసుకొస్తారు. కూలీలకు రెండు పర్యాయాలు ముఖఆధారిత హాజరు తీసుకుంటారు. ● గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, దీర్ఘకాలిక ఆస్తుల సృష్టి జరుగుతుంది. ● పంట కాలంలో కూలీల కొరత రాకుండా 60 రోజుల పాటు పనులు నిలిపివేసే వెసులుబాటు కల్పించారు.

గ్రామసభల్లో వివరిస్తున్నాం..

కేంద్ర ప్రభుత్వం పలు మార్పులతో రూపొందించిన వీబీ జీ రామ్‌జీ పథకంపై గ్రామసభలు నిర్వహించి గ్రామీణ ప్రాంత ప్రజలకు, కూలీలకు అవగాహన కల్పించాం. పథకాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు చేస్తూ ఉపాధి పెంచేలా ప్రయత్నిస్తున్నాం.
– యు.భ్రమరాంబ, ఏపీవో, గ్రామీణ ఉపాధి హామీ పథకం, రాజానగరం

ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం అర్బన్ మండలం, మోడల్ కాలనీ, వి.ఎల్.పురం, డోర్ నెం.85-52-26 కాపురస్తులు అయిన నారు పోలిరెడ్డి గారి కుమారుడు నారు హరినాథరెడ్డి గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,
నా క్లయింట్ ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని రాజమహేంద్రవరం అర్బన్ మండలం, మంగళవారపు పేట, డోర్ నెం.35-05-01 కాపురస్తులు Rikab Chandji గారి కుమారుడైన Manoj Kumar Jain గారి నుండి కొనుగోలు చేయుటకు నిశ్చయించుకొని వాకబు చేయగా ఈ షెడ్యూల్ ఆస్తిపై SBI, Tadithota Branchలో అప్పు ఉన్నదని మరియు శివప్రసాద్, కృష్ణారావు మరియు మల్లేశ్వరరావు అనువారలు దావాలు వేసిన షెడ్యూల్ ఆస్తిలో పై Attachment పొందియున్నారని తెలిసినది.
అమ్మకదారుడైన Manoj Kumar Jain గారు అన్ని అప్పులను తీర్చివేసి ఎలాంటి లావాదేవీలు లేకుండా Schedule ఆస్తిని అమ్ముతానని చెప్పియున్నారు. కావున యావన్మందికి తెలియచేయునది ఏమనగా, పైన తెలిపిన వ్యక్తుల అప్పులు గాక, Schedule ఆస్తిపై ఎవరికైనను హామీలు గానీ, తాకట్టులు గాని, ఎటాచ్‌మెంట్ గాని, ఇంజక్షన్లు గాని ఉన్నయెడల నాకు గాని లేదా నా క్లయింట్ గాని ఈ ప్రకటన జారీ చేసిన 7 రోజులలో తెలియపరచవలెను.

ఆస్తి షెడ్యూల్

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన రాజమహేంద్రవరం, దానవాయిపేటలో ఉన్నటువంటి సర్వే వార్డు నెం.5రు. బ్లాకు నెం.7రు, T.S.నెం.480రు దాఖలా సదరు నెం. 3669/2012 & 3670/2012ర్లు క్రయ దస్తావేజులరీత్యా నేను క్రయం పొందిన చ.గ.110లు స్థలం అందలి డోర్ నెం.46-17-49రుగల మద్రాస్ టెర్రస్ డాబా యిల్లు, రేకుల షెడ్డు స్థలం వగైరాలున్నూ మరియు నెం.3671/2012రు క్రయ దస్తావేజు దాఖలా నేను క్రయం పొందిన చ.గ.90లు స్థలం, అందలి డోర్ నెం.46-17-49/1రు గల మద్రాస్ టెర్రస్ డాబా యిల్లు, రేకులషెడ్డు స్థలం వగైరాలున్నూ వెరసి ఏకప్రతిగా నున్న చ.గ.200లు స్థలం అందలి మున్సిపల్ అసెస్మెంట్ నెం.1064003497రు డోర్ నెం.46-17-49 రు మరియు అసెస్మెంట్ నెం.1064053897రు డోర్ నెం.46-17-49/1రు గల రెండు మద్రాస్ టెర్రస్ డాబా యిండ్లు, రేకుల షెడ్డు స్థలం వగైరాలు యిందుకు ఏకప్రతిగా హద్దులు కొలతలు వివరం. తూర్పు: మున్సిపల్ కన్సర్వెన్సీ సందు మార్గం అ॥ 30'-0" లు; దక్షిణం: యీ ఆస్తి తాలూకు గోడను చేరి యస్.సయ్యద్ గారి డాబా యిల్లు కొంతవరకు, రోడ్డు కొంతవరకు అ॥ 60'-0"; పడమర: రోడ్డు అ॥30'-0"; ఉత్తరం: జుత్తిగ సూరి అప్పలస్వామి గారి ఆస్తిగోడ కొంతవరకు, దొడ్డి గోడ కొంతవరకు అ॥ 30'-0" లు.
యీ హద్దులమధ్య చ.గ.200లుకు చ.మీ.167-22ర్లు స్థలమున్నూ యిందుల తలుపులు, ద్వార బంధములు, కిటికీలు, అలమార్లు వగైరా పైకప్పుతో వున్నటువంటి మద్రాస్ టెర్రస్ డాబా యిండ్లు, రేకుల షెడ్డు వగైరా యావత్తు కట్టడములున్నూ, నెం.12462రుగల ఎలక్ట్రికల్ సర్వీసు కనక్షనున్నూ, మున్సిపల్ నీటికుళాయిన్నీ మామూలు యీజిమెంటు హక్కులతో సహా యీ ఆస్తిని మీకు విక్రయించడమైనది.

D.V.KRISHNA RAO, B.Com., B.L., Advocate
Rajamahendravaram, Cell: 94901 78358

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

తేనెటీగల పెంపకంపై ఉచిత శిక్షణ

నల్లజర్ల, న్యూస్‌టుడే: కృషి విజ్ఞాన కేంద్రంలో (వెంకట్రామన్నగూడెం, ఉద్యాన విశ్వవిద్యాలయం) శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రధాన శాస్త్రవేత్త విజయలక్ష్మి తెలిపారు. ఈనెల 6 నుంచి ఏడు రోజుల పాటు జరిగే ఉచిత శిక్షణలో ఆసక్తి గల యువకులు, రైతులు, డ్వాక్రా మహిళలు, ఔత్సాహికులు రిజిస్ట్రేషన్‌లో తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. జాతీయ బీబోర్డు ప్రాజెక్ట్ ప్రకారం ఉచిత శిక్షణ ఇచ్చి 50 శాతం రాయితీపై తేనె పెట్టెలు, తేనెటీగలను ఇవ్వనున్నట్లు చెప్పారు. వివరాల కోసం 9490505926 నెంబరుకు సంప్రదించాలని ఆమె ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కొవ్వూరు పట్టణం : నూతన విద్యుత్తు వ్యవస్థ నిర్మాణ పనుల్లో భాగంగా వేములూరులో ఈనెల 6 నుంచి 9వ తేదీ వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలగనుందని సంబంధిత ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. వ్యవసాయ కనెక్షన్లకు ఉదయం 4 నుంచి 9, మధ్యాహ్నం 3 గంటల నుంచి 7 గంటల వరకు సరఫరా ఉంటుందన్నారు.

నిడదవోలు: ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా 11 కేవీ ఉనకరమిల్లి వ్యవసాయ ఫీడర్ నిర్వహణ పనుల్లో భాగంగా శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ గురువారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పౌల్ట్రీ, వ్యవసాయ విద్యుత్తు వినియోగదారులకు సరఫరాకు ఆటంకం కలగనుందన్నారు. వ్యవసాయ 3 ఫేజ్ విద్యుత్తును ఉదయం 4 గంటల నుంచి 10 వరకు అందిస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య: పెరవలి మండలం ఖండవల్లిలో కొన్ని వీధుల్లో జలజీవన్ మిషన్‌లో భాగంగా కుళాయిలు వేయలేదు. - స్థానికుడు, సత్తికొండ

పరిష్కారం: సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆ వీధుల్లో కుళాయిలు వేయించారు. – న్యూస్‌టుడే, పెరవలి

సమస్య: జగన్నాథపురం నుంచి సంజీవపురం వెళ్లే పంచాయతీ ప్రధాన రహదారిపై లోడు వాహనాల రాకపోకల వల్ల రోడ్డు గుంతలు పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి. -ముత్యాలదొర, సంజీవపురం.

సమాధానం: సమీపంలో జాతీయ రహదారి నిర్మాణ పనులు జరగడం వల్ల లారీలు తిరుగుతున్నాయి. అటుగా వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ వారి ద్వారా తెలియజేస్తాం. -ఎంపీడీవో, రాజ్‌మనోహర్, – న్యూస్‌టుడే, గోపాలపురం

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497
నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

వైకాపా నిర్లక్ష్యం.. మొండిగోడలే దర్శనం

దేవరపల్లి, న్యూస్‌టుడే: అక్కచెల్లెమ్మలకు అభివృద్ధి జరగాలంటే వైకాపా ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని ఆ పార్టీ నాయకులు ఊరూరా తిరిగి ఊదరగొట్టారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు మహిళా సాధికారత వైపు కన్నెత్తి చూడని పరిస్థితి. గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా మహిళలు సభలు, సమావేశాలు, శిక్షణలు, ప్రభుత్వ పథకాల కోసం చర్చించుకోవడానికి గత 2014-2019 తెదేపా ప్రభుత్వంలో మహిళా సాధికారత కోసం ఒక్కో పంచాయతీకి రూ.10 లక్షలు వెచ్చించి భవనాల నిర్మాణాలు ప్రారంభించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా పాలనలో శిథిలావస్థకు చేరాయి. కూటమి ప్రభుత్వంలోనైనా వాటిని పూర్తి చేయాలని అతివలు కోరుతున్నారు.

యాదవోలులో మొండి గోడలతో దర్శనమిస్తోన్న మహిళా సాధికారత భవనం

నియోజకవర్గం	డ్వాక్రా (గ్రూపులు)	సభ్యులు	పూర్తయిన భవనాలు	అసంపూర్తి భవనాలు
గోపాలపురం	5629	56427	15	41
కొవ్వూరు	4549	45627	8	30
నిడదవోలు	5186	51950	1	42

శిథిలావస్థకు చేరాయి

నేను గత 27 సంవత్సరాలుగా స్వయం సహాయక బృందంలో ఉంటున్నాను. దేవరపల్లి మండల సమైక్య అధ్యక్షురాలిగా 8 సంవత్సరాలు పని చేశాను. గ్రామాల్లో డ్వాక్రా మహిళలు సభలు, సమావేశాలు, శిక్షణ తరగతులు నిర్వహించడానికి గత తెదేపా ప్రభుత్వంలో భవనాల నిర్మాణాలు చేపట్టింది. వైకాపా వచ్చాక వాటిని పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరాయి. కూటమి ప్రభుత్వంలోనైనా పూర్తి అవుతాయని కోరుకుంటున్నాను. – గద్దే రమాదేవి, దేవరపల్లి

భవనాల దుస్థితి ఇలా

మహిళా సాధికారత భవనాలు మొండి గోడలతో ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్నాయి. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలపై సమావేశాలు నిర్వహించాలంటే ఇబ్బందిగా ఉంటోందని డ్వాక్రా మహిళలు చెబుతున్నారు.

ఏయే ప్రాంతాల్లో అంటే..

దేవరపల్లిలో పునాది స్థాయిలో, దుద్దుకూరులో స్లాబు పోసినా గదుల నిర్మాణం పూర్తి కాలేదు. యాదవోలులో పిచ్చి మొక్కలతో అధ్వానంగా తయారైంది. బంధపురం, గోపాలపురం గ్రామాల్లో నిర్మాణం పూర్తైనా వసతులు లేక వినియోగంలోకి రాలేదు. చిట్యాలలో నీటి సదుపాయం, తలుపులు ఏర్పాటు చేయలేదు. నల్లజర్ల మండలంలోని ఘంటావారిగూడెం, ముసల్లగుంట, సుభద్రపాలెం, ఇతర పంచాయతీలు, కొవ్వూరు, నిడదవోలు నియోజకవర్గాల్లోని కొన్ని గ్రామాల్లో భవనాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి.

ఉన్నతాధికారుల దృష్టికి..

క్షేత్ర స్థాయిలో మహిళా సాధికారత భవనాలను పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్తాము. భవనాల నిర్మాణం త్వరలో పూర్తయ్యేలా కృషి చేస్తాం. – బి.నగేష్, డీఆర్‌డీఏ పీడీ, తూర్పుగోదావరి జిల్లా

లయన్స్ సేవలు అభినందనీయం

తాళ్లపూడి: లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా గవర్నర్ పాపారావు నాయుడు అన్నారు. మలకపల్లి ఎండీవీటీ కల్యాణ మండపంలో లయన్స్ జోన్ అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. కొవ్వూరు, తాళ్లపూడి, దేవరపల్లి లయన్స్‌క్లబ్ సభ్యులు హాజరయ్యారు. తాళ్లపూడి క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. కొవ్వూరు క్లబ్ ఆధ్వర్యంలో వాత్సల్య వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు అందించారు. జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి దంపతులకు జోన్ ఛైర్మన్ యనమదల సుబ్రహ్మణ్యం జ్ఞాపిక అందించి సత్కరించారు.

పారదర్శకంగా విద్యుత్తు కనెక్షన్ల మంజూరు

కొవ్వూరు పట్టణం: విద్యుత్తు వ్యవస్థ, సేవలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలను తీసుకొచ్చిందని జిల్లా భాజపా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్తు సవరణ నిబంధనలు-2024 ప్రకారం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే మెట్రో నగరాల్లో మూడు, పురపాలక సంఘాల్లో ఏడు, పల్లెల్లో 15 రోజుల్లో కొత్త కనెక్షన్ ఇస్తారన్నారు. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదన్నారు.

ఇసుక ర్యాంపు తనిఖీ

తాళ్లపూడి, న్యూస్‌టుడే: మండలంలోని వేగేశ్వరపురం ఇసుక ర్యాంపును భూగర్భ గనులశాఖ ఏడీ ఫణిభూషణ్‌రెడ్డి గురువారం తనిఖీ చేశారు. దస్త్రాలు పరిశీలించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే నోటీసు జారీ చేస్తామన్నారు. ఇసుక రవాణా, తవ్వకాలకు సంబంధించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

భూసారంపై విద్యార్థులకు అవగాహన

నిడదవోలు: నిడదవోలు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం భూసార పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిడదవోలు బయోలాజికల్ కంట్రోల్ ల్యాబ్ వ్యవసాయ సహాయ సంచాలకుడు పి.చంద్రశేఖర్, మండల వ్యవసాయాధికారి జి.సత్యనారాయణలు కాలుష్య నివారణ పద్ధతులు వివరించారు.

ఘనంగా సాయిబాబా వార్షికోత్సవం

నిడదవోలు: చిన్నకాశీరేవులో షిరిడి సాయిబాబా ద్వారకామాయి మందిర 31వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, 58 కేజీల అటుకులతో అర్చనాభిషేకం, కుంభం పూజ, లక్షపుష్పార్చన నిర్వహించారు.

ముందు జాగ్రత్తలతో క్యాన్సర్ దూరం

ఉండ్రాజవరం: క్యాన్సర్‌కు ముందుగా పరీక్షలు చేయించుకుంటే వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. వేలివెన్నులో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పటల్, రీసెర్చ్ సెంటర్(హైదరాబాదు) సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. 250 మందికి వైద్యులు పరీక్షలు చేశారు.

పూర్వ విద్యార్థుల వితరణ

తాళ్లపూడి : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు 2004-05 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు రూ.15 వేల విలువ చేసే బీరువా గురువారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని సుబ్బలక్ష్మి, పూర్వ విద్యార్థులు ఆలేఖ్య, పోశిమల్లిక, ప్రకాష్, రాములవ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే ఉజ్వల భవిత

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో కె.వాసుదేవరావు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పదో తరగతి పునాది వంటిదని డీఈవో కె. వాసుదేవరావు అన్నారు. స్థానిక అల్లూరి నాగరత్నం బాలికోన్నత పాఠశాలను గురువారం ఆయన పరిశీలించారు. పదో తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ, విద్యార్థుల సన్నద్ధతపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి బోధనలో ప్రగతిని సమీక్షించారు. ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ ఏడాది ఉత్తమ ఫలితాల సాధనకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారన్నారు. శతశాతం ఉత్తీర్ణత దిశగా కార్యాచరణ రూపొందించామన్నారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

ప్రజా సాధికారతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

నల్లజర్ల, న్యూస్‌టుడే: ప్రజా సాధికారతే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. మండలంలోని తూర్పు చోడవరం గ్రామానికి చెందిన 24 మంది వైకాపా శ్రేణులు ఎమ్మెల్యే సమక్షంలో గురువారం ఆ గ్రామ తెదేపా పార్టీ కార్యాలయం వద్ద తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువా వేసి వారిని ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని, కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. ఉండవల్లి గోపి, అనుదీప్, తానికి రాంబాబు, పెండ్యాల చందు, ఉప్పు నరేష్, మద్దిపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-I విజేతకు సత్కారం

దేవరపల్లి : గ్రూప్-1 ఫలితాల్లో విజయం సాధించి వాణిజ్య పన్నుల శాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా ఎంపికైన దేవరపల్లి గ్రామానికి చెందిన పుస్సే లేఖనను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గురువారం సత్కరించారు. నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను స్థానిక తెదేపా నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసారు. కార్యక్రమంలో గన్నమని హరికృష్ణ, సొసైటీ ఛైర్మన్ ఉప్పులూరి రామారావు, తదితరులు, పాల్గొన్నారు.

గోదావరి తీరాన్ని ఆహ్లాదంగా తీర్చిదిద్దాలి

కొవ్వూరు పట్టణం: గోదావరి తీరాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దే ప్రణాళిక ఉందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. పర్యాటక, రెవెన్యూ, పురపాలక అధికారులు, నాయకులతో కొవ్వూరు గోష్పద క్షేత్రం పొడవునా రేవు, ఏటిగట్టు రోడ్డు (ఆరికిరేవుల సమీపంలో) గోదావరి, ఔరంగాబాదు- వాడపల్లి సమీపంలోని గోంగూరలంక రేవులను గురువారం పరిశీలించారు. ప్రత్యేక బోటు ద్వారా గోదావరిలో పర్యటించి ఐలాండ్ ఏర్పాటు, కాటేజీల నిర్మాణం, తాత్కాలిక, శాశ్వత రీతిలో ఏర్పాట్లు, ఆహ్లాదకర వాతావరణం కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై ఆరా తీసి క్షేత్రస్థాయి పరిశీలన చేసి వివరాలు సేకరించారు. పుష్కరాల క్రతువు నిర్వహణతో పాటు యాత్రికులు సేద తీరే విధంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దేందుకు పీపీపీ పద్ధతిని పరిశీలిస్తున్నామన్నారు. ఇప్పటికే పర్యాటకశాఖ ద్వారా రూ.35.50 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేశామన్నారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి వెంకటాచలం, ఈఈ విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ దుర్గాప్రసాద్, ఇన్‌ఛార్జి కమిషనర్ జి.సందీప్ పాల్గొన్నారు.

భూములను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి, ఆర్డీవో సుస్మిత

సేంద్రియ పొగాకు పండించాలి

దేవరపల్లి, న్యూస్‌టుడే: ప్రతి రైతు పురుగు మందు అవశేషాలు లేని పొగాకును పండించాలని పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి జి.ఎల్.కె ప్రసాద్ సూచనలు ఇచ్చారు. మండంలోని కృష్ణంపాలెం, యర్నగూడెం, సంగాయిగూడెం, గాంధీనగరం గ్రామాల్లో వేలం నిర్వహణ అధికారిణి పి.హేమస్మితతో ఆయన గురువారం పర్యటించారు. పొగాకు తోట పెంపకం, జిద్దు మందు కొట్టే పద్ధతులను రైతులకు వివరించారు. కార్యక్రమంలో టి.కిరణ్‌కుమార్, బసవరాజు, సత్యనారాయణ, రవి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

తోటను పరిశీలిస్తున్న ఆర్ఎం జి.ఎల్.కె.ప్రసాద్, అధికారిణి హేమస్మిత

నైతిక విలువలకు తిలోదకాలిస్తూ జగన్ రాజకీయం

కొవ్వూరు పట్టణం : మాజీ ముఖ్యమంత్రి జగన్ నైతిక విలువలకు తిలోదకాలిస్తూ రాజకీయం చేస్తున్నారని, నేరస్థులు, దుర్భాషలు మాట్లాడేవారిని కాపాడటానికి యాత్రలు చేస్తున్నారని ధన్వంతరి నాయీ బ్రాహ్మణ్య సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సుందరపల్లి గోపాలకృష్ణ విమర్శించారు. కొవ్వూరులో గురువారం ఆయన సంఘ నాయకులతో కలసి సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి తల్లిని దూషించిన వారిని జగన్ పరామర్శిస్తారని, పార్టీ కార్యకర్త కారు కింద పడి చనిపోతే పట్టించుకోరని ఆరోపించారు. సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మేడూరి వీర్రాజు, జిల్లా సహాయ కార్యదర్శి పొన్నాడ సూరిబాబు, పట్టణ గౌరవాధ్యక్షుడు బొండపల్లి నరసింహరావు, ప్రధాన కార్యదర్శి పట్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతలకు పదేళ్లు జైలు

అనంతపురం (లీగల్), న్యూస్‌టుడే: ఆరుగురు గంజాయి విక్రేతలకు పదేళ్లు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా విధిస్తూ మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి సత్యవాణి గురువారం తీర్పు ఇచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2021 జూన్ 17న అనంతపురం గ్రామీణ సీఐ మురళీధర్‌రెడ్డి, ఎస్సై నబీరసూల్‌లు వాహనాలు తనిఖీ చేస్తూ ఓ కారులో 29 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు నిందితులను గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులో అనంతపురం జిల్లాకు చెందిన కుంచపు పవన్‌కుమార్, గాజుల అఖిల్, గాజుల నాగరాజు, బి.ధనరాజ్, శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన పూల సునీల్‌కుమార్, కొవ్వూరుకు చెందిన పల్లె వెంకట రవితేజ ఉన్నారు. వీరంతా ముఠాగా ఏర్పడి గంజాయిని విక్రయిస్తున్నారు. న్యాయస్థానం విచారణ చేపట్టి ఇరువర్గాల వాదనలను పరిశీలించారు. నేరారోపణ రుజువు కావడంతో నిందితులకు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పును వెలువరించారు.

దొంగకు ఎనిమిది నెలల జైలు

చీరాల అర్బన్: చీరాల పట్టణ పరిధిలోని ఎంజీహెచ్ కాలనీలో నివసించే విశ్రాంత తహసీల్దార్ ఏపీసీహెచ్ నాగేశ్వరరావు ఇంట్లో 2013 జనవరి 21న చోరీ జరిగింది. ఈ కేసులో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన షేక్ ఆలీ మొహిద్దీన్ గురువారం న్యాయమూర్తి ఎదుట తాను చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు. దీంతో అతడికి ఎనిమిది నెలల జైలు శిక్షతో పాటు వంద రూపాయలు జరిమానా విధించినట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

ఉండ్రాజవరం: తాడిపర్రుకు చెందిన అక్కిన అన్నపూర్ణ(75) గత నెల 30న గ్యాస్ పొయ్యి వెలిగించగా చీర అంటుకుని తీవ్ర గాయాలయ్యాయి. తణుకులోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె గురువారం మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వాహనాలు దూసుకొస్తున్నాయి

దేవరపల్లి మండలం దుద్దుకూరులోని ప్రధాన రహదారిపై వేగ నిరోధకం అరిగిపోవడంతో ప్రయాణికులు, స్థానికులు అవస్థలు పడుతున్నారు. చెరుకుమెల్లి వెళ్లే రోడ్డు ఎదురుగా ఉన్న ప్రధాన మార్గం పల్లంగా ఉండడం గతంలో ఉన్న వేగ నిరోధకం అరిగిపోవడంతో వాహనాలు, లారీలు వేగంగా దూసుకెళ్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీనిపై ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ విజయ్‌ను సంప్రదించగా సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

శునకాల దాడులతో భయం

నల్లజర్ల మండలంలో ఏ వీధి చూసినా గుంపులుగా శునకాలు సంచరిస్తూ ఆందోళన కలిగిస్తున్నాయి. పశువులపై దాడి చేసి రైతులకు ఆర్థికంగా నష్టం కలిగిస్తున్నాయి. ఇటీవల ఆవపాడులో ఒకే రోజు 15 మందిపై ఓ వీధి కుక్క దాడి చేసింది. అందులో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. వెంకట్రామన్నగూడెం, చీపురుగూడెం, కొత్తపల్లి గ్రామాల్లో అటవీ ప్రాంతం ఎక్కువగా ఉండడంతో ఇతర ప్రాంతాల నుంచి లారీల ద్వారా రాత్రుళ్లు వీధి కుక్కలను వదిలి వెళుతున్నారు. దీంతో అవి ఒంటరిగా వెళుతున్నవారిపై దాడి చేస్తున్నాయి. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నల్లజర్ల

కుంగిన రోడ్డు....రాకపోకలకు ఇబ్బంది

దేవరపల్లిలోని సచివాలయం-3కి వెళ్లే రహదారిలో గత వైకాపా ప్రభుత్వంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డును నిర్మించారు. లోడు లారీల రాకపోకల వల్ల రోడ్డుకు ఒక వైపు పూర్తిగా కుంగిపోయింది. దీంతో స్థానికులు రాకపోకలు సాగించడం ఇబ్బందిగా మారింది. నిర్మాణ సమయంలో నాణ్యత సరిగా లేకపోవడం వల్ల రోడ్డు కుంగిపోయిందని స్థానికులు అంటున్నారు. దీనిపై ఇన్‌ఛార్జి పీఆర్ ఏఈ షాజహాన్‌ను వివరణ కోరగా రోడ్డును పరిశీలించామని, త్వరలోనే మరమ్మతుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

మారుతీనగర్‌లో చోరీ

పెరవలి: పెరవలిలోని మారుతీ నగర్‌లో బుధవారం రాత్రి ఇంటి తాళం పగలకొట్టి పదికాసుల వెండిపట్టీలు, రూ.10వేలు నగదు చోరీ చేశారు. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. పేర్ల గంటాలు ఇంటికి తాళం వేసి, తన బంధువుల ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తాళాలు పగలుగొట్టి బీరువా చెల్లాచెదురుగా ఉండటం చూసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

మహిళలకు ఆర్థిక చేయూత

ఉండ్రాజవరం: జాతీయ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, మధ్యతరహా ఆహార ఉత్పత్తుల తయారీదారులకు ఆర్థికంగా చేయూత లభిస్తుందని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ హేమంత్ అన్నారు. ఉండ్రాజవరంలోని వెలుగు కార్యాలయంలో డ్వాక్రా మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.

కాశీ యాత్రకు తరలిన భక్తులు

ఉండ్రాజవరం: తాడిపర్రు నుంచి సుమారు 75 మంది భక్తులు కాశీ యాత్రకు గురువారం బయల్దేరి వెళ్లారు. తొలుత శివ నామ స్మరణతో నగర సంకీర్తన చేశారు. పార్వతీ సోమేశ్వరస్వామి, గోగులమ్మ తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. బంధుమిత్రులతో పాటు గ్రామస్థులు వారిని అట్టహాసంగా సాగనంపారు.

సమన్వయంతో నియోజకవర్గం అభివృద్ధికి కృషి

నల్లజర్ల: అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ సమన్వయంతో నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. ప్రకాశరావుపాలెం తెదేపా కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధికారులతో అభివృద్ధి పనులపై ఆయన సమావేశమయ్యారు. తాగునీరు, విద్యుత్తు, పారిశుద్ధ్య సమస్యలు రాకుండా చూడాలన్నారు. సీసీరోడ్లు, డ్రెయిన్లు, చెరువులు, దేవాలయాల అభివృద్ధి పనులను మార్చి 15లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, ఎంపీడీవోలు, ఏఈలు, ఏపీవోలు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నల్లజర్ల: అనంతపల్లి గ్రామానికి చెందిన వెంకట కృష్ణారావుకు రూ.4.26 లక్షల నగదు గల సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గురువారం అందజేశారు. కార్యక్రమంలో జమ్ముల సతీష్, కూచిపూడి ఉదయ్ భాస్కర్, వల్లిరెడ్డి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పథకాన్ని కొనసాగించాలని వినతి

దేవరపల్లి : వీబీ-జీ రామ్- జీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ఉపాధి కార్మికుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన చేసి, సిబ్బందికి గురువారం వినతిపత్రం అందజేశారు.

రైతుల సమక్షంలో నమూనాలు సేకరించాలి

గోపాలపురం : రైతుల వ్యవసాయ భూమిలో వారి సమక్షంలో మట్టి నమూనాలను సేకరించాలని మండల వ్యవసాయాధికారి ఏసుబాబు పేర్కొన్నారు. వ్యవసాయ, సేంద్రియ శాఖల ఆధ్వర్యంలో మండల పరిధిలో పలు గ్రామాల్లో మట్టి నమూనాల సేకరణపై సిబ్బందికి గురువారం శిక్షణ ఇచ్చారు. ఏవో మాట్లాడుతూ ఆన్‌లైన్ వివరాలు నమోదు చేసే సమయంలో పూర్తి స్థాయిలో రైతు, భూమి సమాచారం ఉండాలన్నారు. మండల పరిధిలో సుమారు 350 మట్టి నమూనాలు సేకరించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణపై సిబ్బందికి శిక్షణ ఇస్తున్న ఏవో

కూడళ్లు.. ప్రమాదాల వాకిళ్లు

పెరవలి, న్యూస్‌టుడే: జాతీయరహదారిపై పలు కూడళ్లు ప్రమాదకరంగా మారాయి. వీటి వద్ద ఎటువంటి రక్షణ చర్యలు లేకపోవడం వల్ల ప్రమాదాల్లో కొంతమంది ప్రాణాలు కోల్పోతుంటే మరికొందరు వికలాంగులవుతున్నారు. నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యం, ప్రమాదకర కూడళ్లను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి తగిన రక్షణ చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పెరవలి మండలంలో జాతీయ రహదారి తణుకు నుంచి రావులపాలెం వరకు 16 కి.మీ. మేర రోడ్డు విస్తరించి ఉంది. ఈ రహదారిపై తరచూ కూడళ్ల వద్ద, మలుపుల్లోను ప్రమాదాలు జరుగుతున్నాయి.

కూడళ్లు, మలుపుల వద్ద ప్రమాదాలు..

పెరవలి మండలంలో జాతీయరహదారిపై ఖండవల్లి, పెరవలి కూడళ్లు ప్రమాదకరంగా ఉన్నాయి. నల్లాకులవారిపాలెం-ముక్కామల, అన్నవరప్పాడు కూడళ్ల వద్ద మలుపుల్లో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికి తోడు మంచు కమ్మేయడంతో అటు నుంచి ఇటు వైపునకు వచ్చే వాహనాలు కనపడక ఈ ప్రమాదాల భారిన పడి పలువురు మృత్యువాతపడుతున్నారు. ● ఇటీవల నల్లాకులవారిపాలెం-ముక్కామల కూడలి వద్ద జనవరి 7న రాత్రి ఎదురుగా వచ్చే వాహనం కాంతి వల్ల కారు అదుపు తప్పి పంటకాలవలోకి బోల్తాకొట్టింది. కారులో 4గురు ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. వీరు స్వల్పగాయాలతో బయట పడ్డారు. ● ఈ ప్రాంతంలోనే అక్టోబరులో పెరవలి మండలం బొక్కావారిపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఈ మలుపు వద్ద మృత్యువాత పడ్డారు. ● ఇదే ప్రాంతంలో నవంబరులో ఖండవల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందారు. ఇటువంటి ప్రమాదాలు జరిగే ప్రాంతంలో రహదారి మధ్యల్లో కూడళ్ల వద్ద, మలుపులు వద్ద విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ముక్కామల-నల్లాకులవారిపాలెం వద్ద ప్రమాదకరంగా జాతీయరహదారి కూడలి

ఉన్నతాధికారులకు నివేదించాం

జాతీయరహదారి మలుపుల వద్ద, కూడళ్ల వద్ద విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకుంటామన్నారు.



(c) eenadu

మండపేట

• మండపేట • అనపర్తి

సాయిబాబా మాలధారణ

మాలధారణ చేస్తున్న భక్తులు

బిక్కవోలు, న్యూస్‌టుడే: బలభద్రపురంలోని ఆంధ్రా షిర్డీసాయి మందిరంలో గురువారం బాబా మాలధారణ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ఈనెల 27న బాబా మందిరం వార్షికోత్సవం సందర్భంగా 30 మంది భక్తులు దీక్ష స్వీకరించారని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్‌వీవీ పురుషోత్తమరెడ్డి, సభ్యులు సత్తి సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం మరో 30 మంది మాలలు ధరిస్తారని వెల్లడించారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళి మాలధారణ చేయించారు.

మహా శివరాత్రికి మెరుగైన ఏర్పాట్లు

కోరుకొండ, న్యూస్‌టుడే: రానున్న మహాశివరాత్రి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు. సీతానగరం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆయన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 15న జరగబోయే మహాశివరాత్రికి వంగలపూడి నుంచి పట్టిసీమ వెళ్లే మార్గం పొడవునా చికిత్స కేంద్రాలు, తాగునీటి సౌకర్యం, భద్రత వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ 10 - మ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
మండపేట: 80085 74183 ద్వారపూడి: 98490 93850
అనపర్తి: 95333 66637 అంగర: 97044 16418
రాయవరం: 80085 74185

దీపాలకు మరమ్మతులు

సమస్య: మండపేట మండలం పాలతోడు గ్రామం ఎస్సీకాలనీ రెండో వీధిలో రాత్రి వేళల్లో వీధిదీపాలు వెలగడం లేదు. స్థానికులు చీకట్లో ఇబ్బందిపడుతున్నారు.
- చీకట్ల వాసు, పాలతోడు

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి కె. వర్మ దృష్టికి తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి దీపాలకు మరమ్మతులు చేయించారు.
- న్యూస్‌టుడే, ద్వారపూడి

దోమల మందు పిచికారీ

ఈనాడు కథనానికి స్పందన

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం పంచాయతీ అధికారులు గురువారం దోమల నివారణకు నడుం బిగించారు. గ్రామాల్లో దోమలు విజృంభిస్తున్నాయని ఈనెల 4న 'ఈనాడు'లో 'దోమ పోటు.. కట్టడి కానరాక' శీర్షికన ప్రచురించిన కథనానికి స్పందించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ వుండవిల్లి రాంబాబు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది దోమల నివారణకు మందు పిచికారీ చేశారు.

తాగునీటికి కటకట

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పట్టణంలోని 1, 2 వార్డుల్లో పలు సమస్యలు అపరిష్కృతంగా మిగిలాయి. దశాబ్దాలుగా ఇవి స్థానికులను వేధిస్తున్నాయి. అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

• ఒకటో వార్డు వీరభద్రపురంలో రూ.40 లక్షలు వెచ్చించి నిర్మించిన రక్షితనీటి వ్యవస్థ మూలనపడింది. వీరభద్రపురం మెయిన్‌రోడ్డులో వీధిదీపాలు వెలగడంలేదు. విజయలక్ష్మినగర్‌లో మురుగునీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేదు. ఉద్యానవనాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. పలు ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, తుప్పలు పెరిగాయి.

వార్డు నంబరు: 1

ముఖ్య ప్రాంతాలు: మండపేట పట్టణంలోని ఒకటో వార్డులో వీరభద్రపురం, మెహర్‌నగర్, విజయలక్ష్మినగర్ తదితర ప్రాంతాలు ఉన్నాయి. కోళ్లఫారాలు, వెంకటేశ్వరస్వామి ఆలయం, మెహర్ పాఠశాల, శశి కార్పొరేట్ పాఠశాల, కళాశాలలు ఉన్నాయి. వీరభద్రపురంలో చిరువ్యాపారులతో పాటు వ్యాపారులు ఎక్కువగా ఉన్నారు. విజయలక్ష్మినగర్‌లో ధనవంతులు, ఉద్యోగులు పారిశ్రామికవేత్తలు ఉన్నారు.

వీరభద్రపురంలో నిరుపయోగంగా మిగిలిన కుళాయి

డ్రైనేజీలు విస్తరణ చేయాలి..

విజయలక్ష్మినగర్‌లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. వీరభద్రపురంలో రక్షితనీటి వ్యవస్థ పనిచేయక స్థానికులు తాగునీటిని కొనుగోలు చేస్తున్నారు. కొత్త పైపులైను వేయడం లేదా వీరభద్రపురం, మెహర్ కాలనీలకు ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం చేస్తే సమస్య పరిష్కారమవుతుంది. ఈ విషయాలను కౌన్సిల్ దృష్టికి తీసుకెళతాను.
- పోతంశెట్టి ప్రసాద్, కౌన్సిలర్

అపరిష్కృత సమస్యలు: వీరభద్రపురంలో రక్షితనీటి పైపులైను ఏర్పాటుచేసినా నీటి సరఫరా నిలిపివేశారు. విజయలక్ష్మినగర్‌లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మురుగునీరు లాగే పరిస్థితి లేదు. విస్తరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది.

జనాభా: 1,849 ఓటర్లు: 1,530 కౌన్సిలర్: పోతంశెట్టి ప్రసాద్, (వైకాపా) కౌన్సిల్‌లో విప్

అభివృద్ధికి నోచుకోని రోడ్లు..

2వ వార్డులో రోడ్లు, డ్రైనేజీ సక్రమంగా లేవు. పార్కులు అభివృద్ధికి నోచుకోలేదు. కొత్తగా ఏర్పడిన కాలనీలు ఎక్కువగా ఉండటంతో ఆయా చోట్ల మురుగునీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేదు. లేఅవుట్లలో ఖాళీ ప్రదేశాలను ఉద్యానాలుగా అభివృద్ధి చేయకపోవడంతో దూరంగా ఉన్న ఉద్యానవనాలకు చిన్నారులను తీసుకువెళ్లాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. బ్యాంకుకాలనీ, శ్రీనగర్‌కాలనీ, వాసవీనగర్, గొల్లలగుంటలో వీధి దీపాలు వెలగడం లేదు.

జనాభా: 2,068
ఓటర్లు: 1610.
కౌన్సిలర్: చిట్టూరి సతీష్
పార్టీ: వైకాపా నుంచి గెలిచి ప్రస్తుతం తెదేపా పక్షంలో ఉన్నారు.

అభివృద్ధి చేయాల్సిన ఉద్యానవనం

వార్డు నంబరు 2.: ముఖ్య ప్రాంతాలు: బ్యాంకుకాలనీ, శ్రీనగర్‌కాలనీ, వాసవీనగర్, శ్రీలక్ష్మీనగర్. వార్డులో ఎక్కువ మంది రైస్‌మిల్లర్లు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు ఉన్నారు. నారాయణ కార్పొరేట్ కళాశాల, సెయింట్ ఆన్స్ పాఠశాల ఉన్నాయి.

ఖాళీ స్థలాలు అభివృద్ధి చేయాలి..

వార్డులో ఎక్కువగా కొత్త లేఔట్లు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు వేయాలి. ఉద్యానాలు అభివృద్ధి చేయక తుప్పలు పెరిగాయి. ఈ విషయాలను అధికారులకు లేఖ ద్వారా తెలిపాను. కౌన్సిల్‌లో పెట్టి అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తాను.
- చిట్టూరి సతీష్, కౌన్సిలర్

అపరిష్కృత సమస్యలు: గొల్లలగుంట ప్రధాన డ్రైనేజీ సమస్య ఏళ్లుగా ఉంది. బ్యాంకుకాలనీ, వాసవి గర్ శివారు ప్రాంతాల్లో డ్రైనేజీలు, రహదారులు నిర్మించాలి. వీధిదీపాలు తరచుగా మరమ్మతులకు గురవుతున్నాయి.

విద్యార్థులకు సూచనలిస్తున్న ఉప విద్యాశాఖ అధికారి

పరీక్షల సమయంలో ప్రశాంతంగా ఉండాలి

మండపేట, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల సమయంలో విద్యార్థులు ప్రశాంతంగా ఉంటే బాగా రాయగలరని రామచంద్రపురం ఉప విద్యాశాఖ అధికారి రామలక్ష్మణమూర్తి చెప్పారు. గురువారం పాలడుగు సత్యవతి చంద్రమౌళి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రశ్నపత్రంలో అర్థంకాని, తెలియని ప్రశ్నల గురించి ఆలోచిస్తూ సమయం వృథా చేసుకోకుండా తెలిసిన ప్రశ్నలకు వెంటనే సమాధానాలు రాయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల రాతపుస్తకాలు పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు ముంగర వెంకటరాజు, బోళ్ల సాయిరాం, సుధారాణి, సూర్యకుమారి, సాయిబాబా, రాణి తదితరులు పాల్గొన్నారు.

పులి సంచారం.. అంతటా అప్రమత్తం

• కేశవరం, ద్వారపూడి పరిసరాల్లో పెద్దపులి జాడలు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పెద్దపులి సంచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రాజానగరం మండలం జి. యర్రంపాలెం నుంచి మండపేట మండలం కేశవరం శీతలపానీయాల కర్మాగారం వెనుక వ్యవసాయ క్షేత్రంలో సంచరించినట్లు ఆనవాళ్లు కనిపించడంతో గురువారం రాత్రి నుంచి బందోబస్తు పెంచారు. పోలీసు, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు కేశవరంలో పులి పాదముద్రలు గుర్తించారు. వెంటనే బోను ఏర్పాటుచేసి గాలిస్తున్నారు. కేశవరం, ద్వారపూడి, వేములపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఆయా ప్రాంతాలను సందర్శించిన డీఎఫ్‌వో ప్రభాకరరావు మాట్లాడుతూ డ్రోన్ సాయంతో పులి పాదముద్రలు గుర్తించామని చెప్పారు. స్థానికులు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్ల నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

కేశవరంలో సీఐ పి.దొరరాజు, ఎస్సై వి.కిషోర్ పహారా

హెచ్చరికలు జారీ..

పులి సంచారంతో మండపేట రూరల్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. గ్రామాల్లో ప్రజలు ఇళ్లలోనే ఉండాలని కోరారు. ఇప్పటికే పులి సంచరించినట్లు గుర్తించిన ప్రాంతాల్లో పశువులను ఉంచవద్దన్నారు. అత్యవసరమైతే గుంపుగా బయటకు వెళ్లాలని, అనవసరంగా తిరగరాదని సూచించారు. రాత్రి వేళల్లోనే క్రూరమృగం ఎక్కువగా తిరుగుతుందని వివరించారు. పులి చిత్రాలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేయవద్దని హెచ్చరించారు.

గ్రామాల్లో భయం

రంగంపేట: మెట్ట మండలమైన రంగంపేటలోనూ పెద్ద పులి భయం మొదలైంది. రాజానగరం మండలం కానవరం నుంచి ఎస్.టి.రాజాపురం వైపు పులి కదలికలు ఉన్నాయని సామాజిక మాధ్యమాల్లో హడావిడి చేయడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎస్.టి.రాజాపురం, గోవిందరాజపురంలో గురువారం పులి సంచారంపైనే చర్చలు సాగాయి. సాయంత్రం దాటిన నాటి నుంచి రాత్రిపూట పొలాల్లోకి వెళ్లొద్దంటూ ఆయా ప్రాంతాల్లో అధికారులు ప్రచారం చేశారు.

నేడు ఎమ్మెల్యే వేగుళ్ల పర్యటన

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం మండలం వెంటూరులో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శుక్రవారం పర్యటించనున్నారు. రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి రిమ్మలపూడి వేణుగోపాలదొర మాట్లాడుతూ రూ.1.20 కోట్ల నిధులతో 1.20 లక్షల లీటర్ల సామర్థ్యపు తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటుచేశామని వివరించారు.

ఉద్యోగుల బకాయిలకు ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాలివ్వాలి

మండపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ.35 వేల కోట్ల బకాయిలకు ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుకు ఉద్యోగ సంఘాల నాయకులు గురువారం వినతిపత్రం అందించారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా 2026-27 బడ్జెట్‌లో నిధులు విడుదల చేయలేని పక్షంలో స్థలాలు ఇవ్వాలన్నారు.

నన్నయలో ప్లానింగ్ సెల్ ఏర్పాటు

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలో ప్లానింగ్, డెవలప్‌మెంట్ సెల్‌ను ఏర్పాటు చేస్తూ వీసీ ప్రసన్నశ్రీ ఉత్తర్వులను జారీ చేశారు. ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్‌గా కంప్యూటర్స్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన పి.సురేష్‌వర్మ సభ్యులుగా వివిధ విభాగాలకు చెందిన వై.శ్రీనివాసరావు, డి.జ్యోతిర్మయి, కె.రమణేశ్వరి, బి.జగన్మోహన్‌రెడ్డి, టి.హైమావతి, ఎస్.లింగారెడ్డి, లీగల్ అధికారి ఎన్.నాగేంద్రరావును నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసిన వీసీ వారికి దిశానిర్దేశం చేశారు.

సవరణ ప్రకటన

డి.05-02-2026వ తేదీన (అనగా నిన్నటి తేదీన) ఈనాడు దినపత్రికలో మా క్లయింట్లు రంగంపేట మండలం, వడిశలేరు గ్రామ కాపురస్తులు 1.(లేట్) కరిపిన వీర్రాజు గారి భార్య కరిపిన సత్యవతి, 2. వీరి కుమారుడు కరిపిన రాజు, మరియు 3.(లేట్) కరిపిన వీర్రాజు గారి కుమార్తె గుణ్ణం పద్మరాజు గారి భార్య గుణ్ణం విజయ కుమారి ల తరుపున ఇచ్చిన ఖండన ప్రకటన లో సొడసాని శ్రీను తండ్రి గారు అయిన సొడసాని వీర్రాజు గారి పేరును పొరపాటున 'సొడసాని శ్రీను S/o. (లేట్) వీర్రాజు' గా ప్రచురించుట జరిగినది. యదార్థమునకు G.దొంతమూరు గ్రామస్థుడైన సొడసాని శ్రీను తండ్రి గారు అయిన సొడసాని వీర్రాజు గారు జీవించి యున్నారు. సదరు పొరపాటును సవరించుమా డి.05-02-2026వ తేదీన ప్రచురించిన ఖండన ప్రకటనను ఈక్రింది తెలిపిన విధముగా చదువవలసినదిగా తెలియజేయుచున్నాము.

ఖండన ప్రకటన

మా క్లయింట్లు రంగంపేట మండలం, వడిశలేరు గ్రామ కాపురస్తులు 1.(లేట్) కరిపిన వీర్రాజు గారి భార్య కరిపిన సత్యవతి, 2.వీరి కుమారుడు కరిపిన రాజు, మరియు 3.(లేట్) కరిపిన వీర్రాజు గారి కుమార్తె గుణ్ణం పద్మరాజు గారి భార్య గుణ్ణం విజయ కుమారి ల సంజాయిషీపై, డి.25-01-2026వ తేదీన ఈనాడు దినపత్రికలో శ్రీ కర్రి వెంకటరెడ్డి, అడ్వకేట్, బలభద్రపురం వారి ద్వారా G.దొంతమూరు గ్రామస్థుడైన సొడసాని వీర్రాజు గారి కుమారుడు సొడసాని శ్రీను తరుపున ప్రచురించిన పబ్లిక్ నోటీసులోని అంశములను ఖండిస్తూ యావన్మందికి తెలియజేయు యదార్థ విషయములు ఏమనగా.

డి.25-01-2026వ తేదీన ఈనాడు దినపత్రికలో పైన తెలిపిన సొడసాని శ్రీను వారి అడ్వకేట్ గారి ద్వారా ప్రచురించిన పబ్లిక్ నోటీసులోని మా క్లయింట్లుకు వ్యతిరేకంగా వ్రాయించిన వివరములు అన్నీ కల్పితములు. మా క్లయింట్లు పరువు ప్రతిష్టలకు భంగం కలిగించే దురుద్దేశ్యంతో సొడసాని శ్రీను తప్పుడు సంగతులతో ప్రకటన వేయించినారు. ఈ క్రింది షెడ్యూలు లో చూపిన ఆస్తిని కరిపిన వీర్రాజు గారు డి.02-03-2016వ తేదీన రిజిస్టర్డ్ క్రియ దస్తావేజు ద్వారా క్రియమునకు పొందినారు. షెడ్యూలు లో చూపిన ఆస్తిపై సొడసాని వీర్రాజు గారి కుమారుడు సొడసాని శ్రీనుకు ఎటువంటి హక్కు స్వాధీనము లేవు. షెడ్యూలు ఆస్తిపై మా క్లయింట్లుకు గల హక్కు, స్వాధీనములను పరిశీలించి పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు O.S.No.129/2017 దావాలో మా క్లయింట్లుకు అనుకూలముగా తీర్పు ఇచ్చినారు. క్రింది షెడ్యూలు ఆస్తిపై సర్వహక్కులు కలిగి యదేచ్ఛగా షెడ్యూలు ఆస్తిని అనుభవించే హక్కు మా క్లయింట్లుకు మాత్రమే కలదు. కాగా డి.25-01-2026వ తేదీ ప్రకటనలో ఈ యదార్థ విషయములకు వ్యతిరేకంగా సొడసాని శ్రీను వ్రాయించిన విషయములు ఏవి యదార్థములు కావు, మరియు చెల్లదగినవి కావు. షెడ్యూలు ఆస్తిపై సొడసాని శ్రీను ఎటువంటి చర్యలు జరిపినా అవి చెల్లనేరవు, మా క్లయింట్లును మరియు వారి నుండి హక్కు పొందేవారిని బైండ్ చేయవు. షెడ్యూలు ఆస్తి మింజువలె సొడసాని శ్రీను S/o.వీర్రాజు కానీ, మరి ఎవరు కానీ మా క్లయింట్లు హక్కుకు వ్యతిరేకముగా ఎటువంటి చర్యలు జరిపినా మా క్లయింట్లు వారిపై తీసుకునే సివిలు, క్రిమినల్ చర్యలకు వారు బాధ్యులు కాగలరని ఇందుమూలముగా తెలుపడమైనది.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, రంగంపేట మండలం, G.దొంతమూరు గ్రామం తాలూకు రివిజను సర్వే నెంబరు 139/1C లోని ఎ.0.44 సెంట్లు భూమికి హద్దులు: **తూర్పు:** గ్రంధి ప్రభావతి గారి భూమి, **దక్షిణం:** సొడసాని శ్రీను వగైరాల భూమి. **పడమర:** పుంత. **ఉత్తరం:** సొడసాని నాగేశ్వరరావు వగైరాల నుండి కరిపిన వీర్రాజు గారు క్రియమునకు పొందిన భూమి. ఈ హద్దులు మధ్యస్థమైన ఎ.0.44 సెంట్లు భూమి. సమస్త దారి మార్గములు, నీటి వనరులు, మరియు సమస్త ఈజిమెంటు హక్కులతో సహా.

దేవులపల్లి V.N.S. సూర్యప్రకాశ రావు,
శ్రీమతి B. (D) ఉమాదేవి, న్యాయవాదులు,
డోర్.నెం.2-8-12/7, రామారావు పేట, పెద్దాపురం, సెల్: 9392815822

రహదారి బాగయ్యేనా..?

మండపేట మండలం ఏడిద గ్రామంలోని కమ్మర బాగయ్యవారి వీధి రహదారి అధ్వానంగా మారింది. సిమెంట్ మార్గం పగుళ్లిచ్చింది. ఓ పక్కకు ఒరిగిపోవడంతో డ్రైనేజీలో మురుగు పారడంలేదు. మధ్యలో నీరు నిలిచిపోయి దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారని చెబుతున్నారు. మురుగు నిలిచిపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాస్‌ను వివరణ కోరగా సమస్యను వెంటనే పరిశీలించి మరమ్మతులు చేపడతామన్నారు.
- న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

బస్సుల కోసం తప్పని నిరీక్షణ..

మండపేట మండలం జడ్.మేడపాడు కూడలి నుంచి మండపేట వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను బస్టాప్‌లో ఆపడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. నిత్యం మండపేట, రామచంద్రపురంలోని పాఠశాలలకు వెళ్లేందుకు జడ్.మేడపాడు షెల్టర్ వద్ద ఎక్కువ మంది విద్యార్థులు వేచి ఉంటారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం బస్సులు ఆపలేదని, పాఠశాలలు, కళాశాలలకు నిర్ణీత సమయానికి చేరుకోలేకపోయామని విద్యార్థులు ఆవేదన చెందారు. ఆర్టీసీ అధికారులు స్పందించి షెల్టర్ వద్ద బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై రామచంద్రపురం ఆర్టీసీ డిపో మేనేజర్ పేపకాయల భాస్కరరావును వివరణ కోరగా ఓ బస్సులో సాంకేతిక సమస్య తలెత్తడంతో గురువారం అక్కడ ఆపలేదని చెప్పారు. రోజూ ఆ స్టాప్‌లో బస్సులు నిలుపుతున్నట్లు వివరించారు.
- న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

ఇళ్ల తొలగింపుపై నిరసన

ఏడీబీరోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రంగంపేట ప్రధాన కూడలిలో ఇళ్ల తొలగింపుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో జేసీబీ సాయంతో ఇష్టారాజ్యంగా ఇళ్లను తొలగిస్తున్నారని నిరసన వ్యక్తం చేస్తున్నారు. మార్కింగ్ ప్రకారం తొలగించకుండా ఒక్కోచోట ఒక్కోరకంగా ఇళ్లను కూలదోస్తున్నారని, దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. దుకాణాలను వేసిన మార్కింగ్‌కు మించి తొలగించడంతో తీవ్రంగా నష్టపోయానని బాధితుడు చీకట్ల ప్రసాద్ వాపోయారు. దీనిపై ఆర్‌అండ్‌బి (ఆర్డీసీ) డీఈ వర్మను వివరణ కోరగా స్వచ్ఛందగా ఇళ్లు, దుకాణాలను తొలగించుకోవాలని గతంలోనే కోరామని, వారు ముందుకొస్తే ఇలాంటి పరిస్థితి తలెత్తేదికాదని అన్నారు. బాధితులు నష్టపోకుండా తొలగింపు పనులు పూర్తి చేస్తామని వివరించారు.
- న్యూస్‌టుడే, రంగంపేట

ప్రసన్నాంజనేయ దేవాలయ వార్షికోత్సవం

బిక్కవోలు, న్యూస్‌టుడే: మెళ్లూరులోని ప్రసన్నాంజనేయస్వామివారి ఆలయ వార్షికోత్సవ పూజలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారికి మేలుకొలుపు అనంతరం సింధూరపూజ, విశిష్ట పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం తెల్లటి వస్త్రాలు ధరించి గ్రామంలో స్వామివారి ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కొందరు రామదండు వేషధారణలో ఆకట్టుకున్నారు. కోలాటం, కళానృత్యాలతో గ్రామోత్సవం సాగింది. ఉత్సవ కమిటీ కన్వీనర్ దూళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులకు శిక్ష విధించాలి

మండపేట, న్యూస్‌టుడే: కర్నూలులో దళిత నాయకుడు టి.ఎం.రమేష్‌ను హతమార్చిన వారికి కఠిన శిక్ష విధించాలని ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ సంజయ్ డిమాండ్ చేశారు. ఇటీవల హత్యకు గురైన రమేష్ సంతాప సభను గురువారం గొల్లపుంతలోని కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మృతుని కుటుంబానికి రూ.కోటి పరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు దూలి జయరాజు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు వెంటపల్లి జాన్‌మార్క్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ద్వారపూడి రైల్వేస్టేషన్ పరిధిలో గురువారం ఉదయం సమయంలో పట్టాలు దాటుతుండగా గూడ్స్ రైలు ఢీకొని సుమారు 60 సంవత్సరాల వ్యక్తి మృతిచెందినట్లు రాజమహేంద్రవరం జీఆర్పీ హెచ్‌సీ నాగేశ్వరరావు తెలిపారు. మృతుడు తెలుపురంగు చొక్కా, నీలంరంగు గళ్లలుంగీ ధరించి ఉన్నాడని వివరించారు. మరిన్ని వివరాలకు ఫోన్ 9154578486 నంబర్‌లో సమాచారం ఇవ్వాలని హెచ్‌సీ కోరారు.

పంటకాల్వలో గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం

రాయవరం: రాయవరం వారపుసంత సమీపంలోని పంటకాలువలో గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహాన్ని స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. సుమారు 60 ఏళ్ల వయసు ఉంటుందని, ఎత్తు 5.2 అడుగులు, చామన ఛాయతో ఉన్న ఆమె మృతదేహంపై పచ్చనిరంగు చీర, ఎరుపురంగు లంగా ఉందని ఎస్సై వివరించారు. రామచంద్రపురం ప్రాంతీయ ఆసుపత్రిలో మూడు రోజుల పాటు మృతదేహాన్ని భద్రపరుస్తామని, సంబంధిత వ్యక్తులు మరిన్ని వివరాల కోసం ఫోన్ 94409 04843 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

పదిలో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం

ప్రేరణ కార్యక్రమంలో డీవైఈవో రామలక్ష్మణమూర్తి, ఉపాధ్యాయులు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని డీవైఈవో పి.రామలక్ష్మణమూర్తి పేర్కొన్నారు. మండపేట మండలం తాపేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రేరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో సీ, డీ గ్రేడ్ విద్యార్థులుగా గుర్తించిన 200 మందికి నిపుణులైన ఉపాధ్యాయులతో ఆయా సబ్జెక్టుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. పరీక్షలపై భయాన్ని పోగొట్టి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో నాయుడు రామచంద్రరావు, హెచ్‌ఎం వై.హేమలత, ఉపాధ్యాయులు జనార్దనస్వామి, మహేశ్వరి, భవాని, సుబ్రహ్మణ్యం, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలి

ఇర్రిపాకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట గ్రామీణం, గోకవరం: ఏలేరు నదీ తీరాన శివకేశవుల క్షేత్రంలో మూడు రోజుల పాటు కల్యాణ మహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే, తితిదే పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఇర్రిపాకలో ఆలయం వద్ద గురువారం నిర్వహించిన సమావేశంలో నెహ్రూ మాట్లాడారు. ఇర్రిపాకలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని తితిదే దత్తత తీసుకున్నట్లు చెప్పారు.

7న శ్రీనివాస కల్యాణం

తిరుమల తిరుపతి దేవస్థానం అర్చక, వేదపండితులతో ఈనెల 7న శ్రీనివాస కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జ్యోతుల నెహ్రూ తెలిపారు. 8న అన్నవరం వీరవెంకట సత్యనారాయణమూర్తి సామూహిక వ్రతాలు, స్వామి వారి కల్యాణం జరుగుతాయన్నారు. భక్తులు సంప్రదాయ వస్త్రాలు ధరించి వస్తే వ్రతాలకు అవసరమైన పూజాసామగ్రిని ఆలయం నుంచి సమకూరుస్తామన్నారు. ఏఎంసీ ఛైర్మన్ అడపా భరత్‌బాబు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, గోసంరక్షణ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర, పాలూరి బోసుబాబు, వీరంరెడ్డి కాశిబాబు, సొసైటీ అధ్యక్షులు బుర్రి సత్తిబాబు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ ఉల్లంఘనపై కలెక్టర్‌కు ఫిర్యాదు

మండపేట, న్యూస్‌టుడే: మున్సిపల్ వాటర్‌వర్క్స్ ప్రాంగణంలో విద్యుత్తు సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ నిబంధనలు పాటించలేదని, దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి చెప్పారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2007లో అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్ బిక్కిన కృష్ణార్జున చౌదరి హయాంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరుచేయగా అప్పటి తెదేపా కౌన్సిల్ తిరస్కరించిందన్నారు. తాజాగా నిధులు కేటాయించడంతో కౌన్సిల్‌లో తీర్మానం చేసి రూ.3 కోట్ల విలువైన స్థలాన్ని రూ.18 లక్షలతో లెవెలింగ్ చేసి అప్పగించామని, అయితే ప్రారంభోత్సవ శిలాఫలకంపై తన పేరును ప్రాముఖ్యత లేకుండా కింద వేశారని, కౌన్సిలర్ల పేర్లు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

పరీక్ష ఫీజు చెల్లించేందుకు మరో అవకాశం

శ్యామలా సెంటర్: మార్చిలో జరిగే పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజు చెల్లించేందుకు విద్యార్థులకు విద్యాశాఖ మరో అవకాశం కల్పించిందని డీఎస్ఈవో కె.వాసుదేవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 6 నుంచి 12 లోపు తత్కాల్ పద్ధతిలో పరీక్ష ఫీజు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు చెల్లించాలన్నారు.

అమరావతికి సాగునీటి సంఘాల అధ్యక్షులు

కోరుకొండ, సీతానగరం: అమరావతిలో గురువారం ఏర్పాటు చేసిన నీటి సంరక్షణ, భద్రత భవిష్యత్తు సాగునీటి సంఘాల పాత్ర దశ దిశ నిర్దేశం కార్యక్రమానికి రాజానగరం నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో సాగునీటి సంఘాల అధ్యక్షులు బయలుదేరి వెళ్లారు. తెదేపా ఇన్‌ఛార్జి బీవీఆర్ చౌదరి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో బూరుగుపూడి గేటు సమీపంలోని తెదేపా కార్యాలయం వద్ద నుంచి వివిధ వాహనాల ద్వారా సుమారు 60 సాగునీటి సంఘాల అధ్యక్షులు బయలుదేరి వెళ్లారు. అడపా వీరబాబు, వెంకటేశ్వరరావు, రామారావు, భీమరాజు, ముత్యాలరావు, సత్యనారాయణ, సూరిబాబు, సురేష్, త్రిమూర్తులు పాల్గొన్నారు.

BERORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

CASE No: O.A No. 1204/2025

Between
State Bank of India, Mandapeta Branch,
Visakhpatnam rep.by its Chief Manager .....Applicant
And
1. M/s Model Communications, a partnership firm,
Rep by its partner Smt. Nandam Lakshmi,
2.Smt. Nandam Lakshmi,
3.Sri Konchada Durga Prasad ....Defendants

1. M/s Model Communications, a partnership firm,rep by its partner Smt. Nandam Lakshmi,residing at D.No. 32-2-7,Saidulpeta, 1st Street,Mandapeta, Dr.B.R Ambedkar Konaseema District- 533 308, (Mobile No.79890 72227 & 9963665466)
2.Smt. Nandam Lakshmi,W/o Penta Rao, Aged 34 Years, residing at D.No. 32-2-7,Saidulpeta, 1st Street,Mandapeta, Dr.B.R Ambedkar Konaseema District- 533 308, (Mobile No.79890 72227 & 9963665466)
3.Sri Konchada Durga Prasad, S/o Konchada Lakshman Rao,Aged 40 Years, residing at D.No. 32-2-7,Saidulpeta, 1st Street, Mandapeta, Dr.B.R Ambedkar Konaseema District- 533 308, (Mobile No.79890 72227 & 9963665466)

SUMMONS BY WAY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELEF PRAYED FOR SHOULD NOT BE GRANTED

1.WHEREAS the Applicant has instituted Application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act,1993 against you for the recovery of sum mentioned therein together with Current and future interest and other reliefs you are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 AM or at such time immedately there after according to the convenience of Tribunal on 25.02.2026 to answer the claim
2.You are directed to collect the OA COPY AND annexure on your appearance before the Tribunal
3.If you intend to file any documents, you may file the same with a list along with the written statement
4.You Should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.
5.Take notice that in default of your appearance on the day mentioned herein before the proceedings will be heard and determined in your absence

Sd/- Signature of the Officer Authorized to issue

పిల్లలూ.. శాసనసభ సమావేశాలు చూస్తారా!

ఆసక్తి గల విద్యార్థులకు అవకాశం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శాసనసభలో గత నవంబరులో 'విద్యార్థి అసెంబ్లీ సమావేశాలు' నిర్వహించడం తెలిసిందే. తాజాగా బడ్జెట్ సమావేశాలను నేరుగా తిలకించే అవకాశాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కల్పించారు. ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాలను రోజుకు 30 మంది చొప్పున విద్యార్థులు 45 నిమిషాల పాటు వీక్షించనున్నారు. చట్టసభలపై అవగాహన పెంచడమే దీని లక్ష్యం.

ఏం చేయాలంటే..

ప్రధానోపాధ్యాయులు లేదా ప్రిన్సిపల్ తమ పాఠశాల, కళాశాల నుంచి శాసనసభ సమావేశాల సందర్శనకు వెళ్లే విద్యార్థుల జాబితాతో పాటు వారి సంతకాలు, ఆధార్ నంబరు తదితర వివరాలతో కూడిన జాబితాను స్కాన్ చేసి legis.passes@gmail.comకు పంపాలి. మరింత సమాచారం కోసం 86324 49184 లేదా 86324 49185 చరవాణి నంబర్లకు ఫోన్ చేయవచ్చని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పెట్రోలే అడగండి.. సౌకర్యాలు కాదు

పరిశీలన

కుక్కునూరు, జంగారెడ్డిగూడెం పట్టణం, మండవల్లి, నూజివీడు, న్యూస్‌టుడే : పెట్రోలు బంకుల్లో తాగునీరు, మరుగుదొడ్లు, గాలి మిషన్లు వంటివి తప్పనిసరిగా ఉండాలి. కానీ.. జిల్లాలో 200కు పైగా ఉన్న బంకులు ఉండగా.. వాటిలో కొన్నింట్లో మాత్రమే ఇవి కనిపిస్తున్నాయి. జిల్లాలో 'న్యూస్‌టుడే' బృందం పరిశీలన చేయగా, చాలా చోట్ల సౌకర్యాల ఊసేలేదు.

పెట్రోల్, డీజిల్ నాణ్యతను నిర్ధారించేందుకు అవసరమైన వ్యవస్థ అందుబాటులో ఉండాలి. వాహనదారుడికి అనుమానం వస్తే నివృత్తి చేసుకునేందుకు తగిన పరీక్షలు నిర్వహించాలి. ఇవేమీ అందుబాటులో ఉంచటం లేదు. వినియోగదారులు ప్రశ్నించినా, నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారు. ప్రతి బంకులో సేల్స్ మేనేజర్ల నంబర్లు పెట్టాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. అగ్ని ప్రమాద నివారణ పరికరాలు అలంకారప్రాయంగానే ఉంటున్నాయి. ప్రథమ చికిత్స కిట్లు ఎక్కడా కనిపించడం లేదు. కొన్ని బంకుల్లో గాలిమిషన్లు ఉన్నా ఉపయోగపడే స్థితిలో లేవు.

మరుగుదొడ్లలోకి వెళ్లలేం..

స్వచ్ఛమైన తాగునీరు, మరుగుదొడ్లు, స్నానాల గదులు, మూత్రశాలలు ఉండాలి. ఇందులో మరుగుదొడ్లు కొన్నిచోట్లే ఉన్నాయి. అవి కూడా వినియోగించుకోలేని పరిస్థితుల్లో ఉంటున్నాయి. సిబ్బంది వాడుకొనే వాటికి తాళాలు వేసి, వినియోగదారులవి దారుణంగా వదిలేస్తున్నారు.

పరిశీలనలో తేలినవి

✦ కుక్కునూరు బంకులో ఏ సౌకర్యాలు లేవు. గాలిమిషన్ లేదు. ఇప్పుడు మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. తాగునీటి సౌకర్యం అంతంతమాత్రమే.. నాణ్యత పరికరాలు మచ్చుకు కనిపించవు.

జంగారెడ్డిగూడెంలోని ఓ బంకులో మూలకు చేరిన గాలిపంపు

✦ మండవల్లిలో ఉన్న బంకులో గత రెండేళ్లుగా గాలిపంపు మరమ్మతులోనే ఉంటోంది. మరుగుదొడ్లు ఇరుకైన ప్రదేశంలో ఉండి, వినియోగదారులకు ఉపయోగపడటం లేదు.

✦ జంగారెడ్డిగూడెం పట్టణంలో 8 బంకులు ఉండగా, ఆరింటిలో అసౌకర్యాలే కనిపిస్తున్నాయి.

✦ ఆగిరిపల్లి, నూజివీడు, చాట్రాయి, ముసునూరు మండలాల్లో ఎక్కడా నిబంధనలు పాటించడం లేదు. గాలి పంపులు ఉన్నా, పెట్టేవారు లేరంటున్నారు. మరుగుదొడ్లు కూడా వినియోగించలేని పరిస్థితి.

మరుగుదొడ్లు ఉండటమే కాదు, అవి శుభ్రంగా ఉండాలి. గాలిమిషన్, తాగునీరు, మూత్రశాలలు, నాణ్యతను పరీక్షించే పరికరాలు తప్పనిసరి. తనిఖీలకు వెళ్లినపుడు, మూలన పడిన వాటిని చూపి, కొత్తవి తెప్పిస్తున్నామంటారు. జిల్లాలో చాలా బంకుల్లో ఎక్కువ శాతం సౌకర్యాలు లేనివే కనిపిస్తున్నాయి. **- విలియమ్స్, డీఎస్వో, ఏలూరు**

భీమవరానికి అయోధ్య రాముని స్వర్ణ ధనుస్సు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : అయోధ్యలో కల్యాణ రాముని స్వర్ణ ధనుస్సు భీమవరం వచ్చింది. ఆకుల వారి వీధిలో ఉన్న సత్యసాయి మందిరానికి భక్తుల దర్శనార్థం అయోధ్య ప్రతినిధి శ్రీనివాసశాస్త్రి తీసుకొచ్చినట్లు ఆలయ కన్వీనర్ చలపతి తెలిపారు. శ్రీరాముని పాదుకలు, బాలరాముని పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకున్నారు.

పీహెచ్‌సీల్లో కునికి పాట్లు

నిలిచిన శస్త్రచికిత్సలు

మండవల్లి, కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి, ఆగిరిపల్లి, చాట్రాయి, న్యూస్‌టుడే: కరోనా తర్వాత జిల్లాలోని 63 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు పూర్తిగా నిలిచిపోయాయి. గైనకాలజిస్టులు, మత్తు వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడం, ఆపరేషన్ థియేటర్లలో వసతుల లేమితో ప్రైవేటు ఆసుపత్రులకు వరంగా మారింది.

గతంలో ప్రభుత్వం ఆసుపత్రులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల లక్ష్యం ఇచ్చేది. ఇప్పుడు వసతులు, వైద్యులు లేక కు.ని. చికిత్సలు జిల్లా, ప్రాంతీయ ఆసుపత్రుల్లో మాత్రమే చేస్తుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు.

స్టోర్ రూమ్‌గా కోరుకొల్లు ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్

● మండవల్లిలో నాలుగేళ్ల క్రితం వరకు నెలకు 20 నుంచి 30 వరకు ట్యూబెక్టమీ ఆపరేషన్లు చేసేవారు. ప్రస్తుతం ఆపరేషన్ థియేటర్‌ను రెండో వైద్యురాలి గదిగా మార్చేశారు. ఎవరైనా కు.ని. చేయించుకోవాలనుకుంటే కైకలూరు సీహెచ్‌సీకి వెళ్లాలని సూచిస్తున్నారు.

● కలిదిండి మండలం కోరుకొల్లులో ఆపరేషన్ థియేటర్‌ను స్టోర్ రూమ్‌గా మార్చేశారు. దీంతో పాటు కలిదిండి, మూలలంక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వారు శస్త్రచికిత్స చేయించుకోవాలంటే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది.

● ముదినేపల్లి, దేవపూడి, గురజ ఆరోగ్య కేంద్రాల్లో మత్తు వైద్యుడు లేకపోవడంతో గుడివాడ లేదా కైకలూరు వెళ్లాల్సి వస్తోంది.

● కైకలూరు మండలం సీతనపల్లిలో ఆపరేషన్ థియేటర్‌లో అన్ని వసతులు ఉన్నా.. నిపుణులైన వైద్యులు లేక కైకలూరు సీహెచ్‌సీకి పంపిస్తున్నారు.

✪ ఆగిరిపల్లి మండలం ఈదర, సగ్గూరు, ఆగిరిపల్లిలో సాధారణ ప్రసవాలు మాత్రమే చేస్తున్నారు. కు.ని.లకు మాత్రం సీహెచ్‌సీలకు, లేదా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. చాట్రాయిలో కరోనా తర్వాత పూర్తిగా నిలిచిపోయాయి. 'ఎక్కువ శాతం మంది రెండో కాన్పు తర్వాత కు.ని. శస్త్రచికిత్సకు ముందుకొస్తున్నారని, వారికి సీహెచ్‌సీ, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రుల్లో చేయిస్తున్నామని డీఎంహెచ్‌వో పి.అమృతం తెలిపారు.

ఏడు బార్లకు లాటరీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన ఏడు మద్యం బార్లకు స్థానిక కలెక్టరేట్‌లో గురువారం లాటరీ ప్రక్రియ నిర్వహించారు. మొత్తం 28 దరఖాస్తులందగా.. అర్జీదారుల సమక్షంలో కలెక్టర్ వెట్రిసెల్వి లాటరీ తీశారు. ఆమె మాట్లాడుతూ.. ఏలూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ పరిధిలో ఏడు బార్లకు 2026-28 సంవత్సరానికి లాటరీ ద్వారా అనుమతులు ఇచ్చామన్నారు. బసు సాంబశివరావు, ఎరకల నాగ వెంకట కామాక్షి, సుంకర శ్రీదేవి, తల్లూరి శివ రామారావు, ఎర్రగోడు భానుప్రకాశ్, ఆరేపల్లి సంతోశ్ కుమార్, మద్దుల జగదీశ్వర వేణుగోపాల్ లాటరీ ద్వారా బార్లు దక్కించుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ ఉప కమిషనరు బి.శ్రీలత, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఏ.ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

లాటరీ తీస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ఆదిలక్ష్మిగా మావుళ్లమ్మ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా అమ్మవారికి అష్టలక్ష్మి అలంకరణలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఆదిలక్ష్మి రూపంలో నేత్రపర్వంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. శుక్రవారం ధాన్యలక్ష్మిగా కనిపించనున్నారు.

చేప పెరిగేదెలా.. చేవ పెంచేదెలా?

మేత ధర కిలోకు రూ.2.50 పెంపు

గణపవరం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో చేపల సాగు క్లిష్టంగా మారింది. ఆక్వా రైతులు గత వైకాపా ప్రభుత్వ హయాంలో తీవ్ర నష్టాలు చవిచూశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాది పాటు ధరలు ఆశాజనకంగా కొనసాగాయి. తాజాగా కిలోకు రూ.2.50 మేత ధరలు పెంచుతున్నట్లు పరిశ్రమల యాజమాన్యాలు ప్రకటించడంతో.. రైతులు లబోదిబోమంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ఆక్వా సాగు సుమారు 2.5 లక్షలు ఎకరాల్లో ఉంది.

ముడి సరకుతో.. చేపల మేతలో వినియోగించే వేరుశనగ చక్క, తవుడు, సోయా ధరలు పెరగడంతో.. మేత ధరలు పెంచినట్లు పరిశ్రమల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. ఎగుమతులపై కేంద్రం దృష్టి సారిస్తే ముడి సరకు ధరలు అదుపులోకి వచ్చే అవకాశముందని వెల్లడిస్తున్నాయి. అప్పటి వరకు తామేమీ చేయలేమని చేతులెత్తేస్తున్నాయి.

లక్ష టన్నుల్లో.. చేపల మేత పిల్లెట్లను ఏడాదికి సుమారు లక్ష టన్నుల వరకు వినియోగిస్తున్నారు. తాజాగా కిలోకు రూ.2.50 పెరగడంతో.. లక్ష టన్నులకు రూ.250 కోట్ల మేర రైతులపై అదనపు భారం పడనుంది. ప్రస్తుత మార్కెట్ ప్రకారం చేపలు విక్రయిస్తుంటే పెట్టుబడులు సైతం రావడం లేదని రైతులు వాపోతున్నారు. ఎకరాకు రూ.15 వేల మేర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

(c) eenadu

మెప్మా పీడీ బాధ్యతల స్వీకరణ

కలెక్టర్‌కు మొక్క ఇస్తున్న రాజబాబు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏలూరు నగరపాలక సంస్థలో పట్టణ పేద రిక నిర్మూలన సంస్థ(మెప్మా) పీడీగా ఎం.రాజబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. మెప్మా ద్వారా నిర్దేశిత లక్ష్యాలు సాధించాలని ఆయనకు కలెక్టర్ సూచించారు.

17 నుంచి నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులి పురుగుల నివారణలో భాగంగా ఈ నెల 17 నుంచి 24 వరకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో గురువారం సమావేశమై మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 1-19 ఏళ్లలోపు వయసున్న 3,73,873 మందికి మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. 4,08,012 మాత్రలు సిద్ధం చేశామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని బాలలకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు. డీఎంహెచ్‌వో అమృతం, డీసీహెచ్ఎస్ పాల్ సతీశ్, అధికారులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్-అనకాపల్లికి ప్రత్యేక రైలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ కారణంగా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ నెల 22న సికింద్రాబాద్- అనకాపల్లి(07041), 23న అనకాపల్లి-సికింద్రాబాద్(07042) రైళ్లు తిరుగుతాయని చెప్పారు. ప్రత్యేక రైళ్లలో ఏసీ-1, 2, 3 కోచ్‌లతో పాటు స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయని వారు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
05న రాత్రి 10గంటల సమయానికి	06న	07న
ధర్మప్పారాయ నిలయం	107	108
తితిదే సత్రం	12	16
రాణి చిన్నమ్మారావు సత్రం	15	23
కాటేజీలు	29	22
బాలాజీ	07	07

సంప్రదించాల్సిన నంబర్లు:
90375 69891, 90375 67892
ఆన్‌లైన్ బుకింగ్ కోసం:www.aptemples.ap.gov.in

ఉత్తమ యాజమాన్య పద్ధతులతో పంటల్లో అధికోత్పత్తి

'ఈనాడు' ఫోన్ ఇన్‌లో రైతులకు కేవీకే శాస్త్రవేత్తల సూచనలు

ఉండి, న్యూస్‌టుడే: విత్తు కొద్దీ పంట అన్నారు పెద్దలు. విత్తన ఎంపిక నుంచి వరి నాట్లు, సమపాలల్లో ఎరువులు చల్లడం వంటి ఉత్తమ యాజమాన్య పద్ధతులు అవలంబించినప్పుడే తక్కువ పెట్టుబడితో అధికోత్పత్తి సాధించవచ్చని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో కేవీకే ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జునరావు, శాస్త్రవేత్తలు ఏ.శ్రీనివాసరావు(మత్స్య), వినయలక్ష్మి(పంటల ఉత్పత్తి), ఆర్.బిందుప్రవీణ(ఉద్యానం) ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన వ్యవసాయం, ఆక్వా రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

ఈనాడు మిత్రుడు

? **సమస్య :** రబీలో ఎరువుల యాజమాన్య పద్ధతులు తెలియజేయండి. - సీహెచ్ వెంకటేశ్వరరావు, మత్స్యపురి, ఆర్.విజయ కుమార్, ద్వారకాతిరుమల.

» **సమాధానం :** డీఏపీ 75 కిలోలు, యూరియా 125 కిలోలు, పొటాష్ 40 కిలోలు సరిపోతోంది. నత్రజనిని దమ్ములో, దుబ్బు, అంకురం దశల్లో మూడు దఫాలుగా బురద పదునుల్లో మాత్రమే చల్లాలి. భాస్వరాన్ని ఆఖరి దమ్ము, పొటాష్‌ను ఆఖరి దమ్ములో, అంకురం దశల్లో సమానంగా చల్లుకోవాలి.

? చేలపై కాండం తొలుచు పురుగు కన్పిస్తోంది. అరికట్టే విధానాలు తెలియజేయండి. - నిమ్మల శివ సత్యనారాయణ, ఆకివీడు, కె.సుబ్రహ్మణ్యం, భీమడోలు

» ఎకరానికి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 8 కిలోలు/ క్లోరాంట్రనిలిప్రోల్ 4 కిలోల గుళికలు పలచగా నీరు ఉంచి 20 కిలోల ఇసుకలో కలిపి పొలమంతా సమానంగా చల్లుకోవాలి. ఆ తరువాత నాలుగు రోజుల వరకూ బయటనీరు లోపలికి, చేలల్లో నీరు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. - ఎన్.మల్లికార్జునరావు, ప్రధాన శాస్త్రవేత్త, ఉండి

? వరి దుబ్బులు పిలకలు వేయకుండానే పసుపు రంగులోకి మారి చనిపోతున్నాయి.
- ఎస్.సతీష్‌కుమార్, భువనపల్లి, నిడమర్రు మండలం

» నేల నుంచి బుడగల రూపంలో హైడ్రోజన్ సల్ఫైడ్ గ్యాస్ బయటకొచ్చి వేరు వ్యవస్థను నల్లగా మార్చేస్తోంది. కొత్త వేరు రాకుండా చేస్తోంది. ఆ పొలాన్ని చీమ నెర్రెలు వచ్చేంత వరకూ బాగా ఆరగట్టాలి. కాంప్లెక్స్ ఎరువులు చల్లకూడదు. యూరియా, పొటాష్‌లను మాత్రమే వేయాలి. కలుపు నివారణ చర్యలు కూలీలతో చేపడితే కాలి బాటలకు లోపలి గ్యాస్ బయటకొస్తోంది. కొత్త వేరు వ్యవస్థ పుట్టుకొస్తోంది. మొక్కలు పోషకాలు తీసుకోవడానికి ఆస్కారమేర్పడుతోంది.

? రబీ చేలపై జింకు ధాతు లోప సమస్య బాగా వేధిస్తోంది. - బి.వెంకట సుబ్బారావు, కొణితివాడ, వీరవాసరం మండలం, ప.గో.జిల్లా, ఎస్.శివాజీ, ఉంగుటూరు, ఏలూరు జిల్లా

» నాట్లేసి 2- 6 వారాల్లోపు ముదురాకుల చివర్లో మధ్య ఈనెకు ఇరువైపులా తుప్పు రంగు మచ్చలు ఏర్పడతాయి. ఆకులు చిన్నవై పెలుసుగా తయారవుతాయి. వాటిని వంచగానే శబ్దం చేస్తూ విరిగిపోతాయి. మొక్కలు గిడస బారి దుబ్బులు చేయవు. ఆఖరి దమ్ములో 20 కిలోలు జింకు సల్ఫేట్ వేయాలి. లేని పక్షంలో పైరుపై 2 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. 5 రోజుల వ్యవధిలో రెండు, మూడు సార్లు పిచికారీ చేయాలి.

వివాహ వేడుకకు జగన్

కాళ్ల, న్యూస్‌టుడే: శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు కుమారుడు చిట్టిరాజు(ఐపీఎస్) వివాహ వేడుక కాళ్ల మండలం పెదఅమిరం రాధాకృష్ణ కన్వెన్షన్‌లో గురువారం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హాజరై వధూవరులు చిట్టిరాజు, తేజరిషితలను ఆశీర్వదించారు. ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైకాపా నాయకులు తదితరులు హాజరయ్యారు. చిత్రంలో మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

దిల్లీలో విద్యార్థి కూచిపూడి నృత్య ప్రదర్శన

తనూష్ తేజతో డైరెక్టర్ అమరేంద్రకుమార్ తదితరులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: గణతంత్ర దినాన సాంస్కృతిక ఉత్సవంలో ట్రిపుల్ ఐటీ విద్యార్థి ఎం.తనూష్ తేజ పాల్గొని కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించినట్లు డైరెక్టర్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. గురువారం కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 220 మంది కళాకారులను ఆహ్వానించినట్లు తెలిపారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి ఇతర అతిథుల సమక్షంలో సంగీతం ద్వారా కళా నైపుణ్యాన్ని ట్రిపుల్ ఐటీ విద్యార్థి బృంద సభ్యులతో కలిసి ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం క్యాంపస్ అసోసియేట్ డీన్ రఘుకుమార్, అకడమిక్ డీన్ చిరంజీవి, ఏవో లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

8న ట్రిపుల్ ఐటీలో నైతిక విలువలపై చాగంటి ప్రసంగం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు నైతికత, విలువలు, వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సును ఈ నెల 8న నిర్వహిస్తున్నట్లు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు ట్రిపుల్ ఐటీ శాక్ ఆడిటోరియంలో ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ప్రసంగం ఉంటుందన్నారు.

రాత పరీక్ష తేదీ మార్పు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో డేటా ఎంట్రీ ఆపరేటర్, ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 7న నిర్వహించాల్సిన రాత పరీక్షను 12వ తేదీకి మార్పు చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి తెలిపారు. సీఆర్ఆర్ కళాశాల ఇంటర్మీడియట్ బ్లాక్‌లో ఉదయం 11 గంటలకు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, మధ్యాహ్నం 3 గంటలకు ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ పోస్టులకు రాత పరీక్ష ఉంటుందని ఆమె గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతి కళాశాల.. ఓ ప్రయోగశాల కావాలి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రతి కళాశాల.. ఒక ప్రయోగశాల కావాలని, తరగతి గదులు అందుకు వేదికలవ్వాలని, అన్ని కళాశాలల్లో ఆధునిక సాంకేతికతపై ప్రయోగాలు జరగాలని ప్రముఖ శాస్త్రవేత్త, ఐజీసీఏఆర్(ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ అటమిక్ రీసెర్చ్) మాజీ డైరెక్టర్ డా.బి.వెంకట్రామన్ తెలిపారు. ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఆర్ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌కు చెందిన ఏఎస్‌టీసీ(అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'యంగ్ సైంటిస్ట్ కాంక్లేవ్'ను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే ప్రయోగాలు చేసి దేశాభివృద్ధికి తోడ్పడాలని కళాశాల ఛైర్మన్ డా.రావి వెంకటరావు పిలుపునిచ్చారు. ప్రపంచలోనే ఎన్నో విప్లవాత్మక పరిశోధనలతో భారతదేశాన్ని అగ్రస్థాయిలో నిలపడానికి ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థి ముందుకు రావాలని, డా.ఏపీజే అబ్దుల్ కలామ్ కలల సాకారానికి అందరూ కృషి చేయాలని డీఆర్‌డీవో శాస్త్రవేత్త డా.ఎన్ కిశోర్‌నాథ్ తెలిపారు. వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యార్థుల మేధా శక్తిని పెంపొందించే విధంగా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని మరో శాస్త్రవేత్త ఐ.వి.మురళీకృష్ణ తెలిపారు. అకడమిక్స్‌లో కూడా ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఒక భాగం చేసి విద్యార్థులను భవిష్యత్తు తరాలకు తయారు చేయడానికి ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కృషి చేస్తుందని ఏపీఎస్‌సీహెచ్ఈ వైస్ ఛైర్మన్ డా.విజయభాస్కర్ తెలిపారు.

విద్యార్థులు రూపొందించిన పోస్టర్ ప్రజంటేషన్‌ను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త వెంకట్రామన్, ఇతర అతిథులు

ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన విద్యార్థులు.. రాష్ట్రం నలు మూలల నుంచి వచ్చిన విద్యార్థులు ఓరల్, పోస్టర్ ప్రజెంటేషన్, హ్యాకథాన్లలో ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. గజియాబాద్‌కు చెందిన ట్రస్ట్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఆర్ఐ సంయుక్తంగా రాకెట్ తయారీ, లాంచింగ్‌పై కోర్ ఇంజినీరింగ్ విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించి, రాకెట్‌ను లాంఛనంగా ప్రయోగించారు. ఈ కార్యక్రమాన్ని 6 వేల మంది విద్యార్థులు వీక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.సి.నాగభాస్కర్, సీఈవో ఎమ్.తేజ్ సాయి, అకడమిక్ డైరెక్టర్ డా.జి.సాంబశివరావు, ఎ.ఎస్.టి.సి.కార్యదర్శి డా.సి.ఎల్.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లింగరాజు

ఆర్టీసీలో అక్రమ చర్యలపై విచారించండి: సీఐటీయూ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో నిరంకుశంగా వ్యవహరిస్తున్న ఆర్టీసీ అధికారులు, వారి అక్రమ చర్యలపై సమగ్ర విచారణ చేపట్టాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏలూరు పెట్రోల్ బంక్‌లో చోటు చేసుకున్న ఆర్థిక అవకతవకలతో ఎలాంటి సంబంధం లేని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుందరయ్య అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలన్నారు. నాయకులు డీఎన్‌వీడీ ప్రసాద్, ఇస్సాకు, రవికుమార్, శ్రీనివాస్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సులభంగా.. సౌఖ్యంగా

రైల్వే సేవలన్నింటికీ రైల్ వన్ యాప్

తణుకు, న్యూస్‌టుడే: రైలు టికెట్ కొనాలంటే ఇక క్యూలైన్లో నిల్చోవాల్సిన పనిలేదు. పండగ సీజన్లు, రద్దీ వేళల్లో బుకింగ్ కౌంటర్ వద్ద జనరల్ టికెట్ తీసుకునేలోగా కొన్ని సార్లు రైలు వెళ్లిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో కుటుంబ సమేతంగా వెళ్లే ప్రయాణికులు అవస్థలు పడుతుంటారు. ఇలాంటివాటికి చెక్ పెట్టేందుకు రైల్వే సేవలను ప్రయాణికులకు సులభతరం చేసేందుకు ఆ శాఖ రైల్ వన్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఇంటి నుంచే టికెట్లు కొనుగోలు చేసుకోవచ్చు. మనం ప్రయాణించాల్సిన రైలు ఎక్కడుందో తెలుసుకోవచ్చు. ఈ యాప్‌లో క్యూఆర్ కోడ్ స్కాన్ సదుపాయం కూడా ఉంది.

3 శాతం రాయితీ.. యాప్‌లో జనరల్ టికెట్ కొనుగోలు చేయడం, నగదు రహిత సేవలు ప్రోత్సహించేందుకు టికెట్ ధరలో 3 శాతం రాయితీ కూడా ఇస్తున్నారు. ఈ సదుపాయం జనవరి 14 నుంచి జులై 14 వరకు అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. దీని ద్వారా రిజర్వ్‌డ్, అన్ రిజర్వ్‌డ్, ప్లాట్‌ఫాం, సీజన్ టికెట్లు, సెర్చ్ ట్రైన్స్, పీఎన్ఆర్ స్టేటస్, కోచ్ పొజిషన్, ట్రాక్ యువర్ ట్రైన్, ఫుడ్ ఆర్డర్ తదితర సేవలు పొందొచ్చు.

వినియోగం ఇలా..

☛ ప్లే స్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అన్‌రిజర్వ్‌డ్ ఆప్షన్‌లోకి వెళ్లి సాధారణ టికెట్లు, సీజనల్ పాస్‌లు కొనుగోలు చేయొచ్చు. ప్లాట్‌ఫాం టికెట్ కొనడానికి దూరంతో సంబంధం లేదు. ☛ మీకు కావాల్సిన రూట్‌లో రైళ్లను వెతుక్కునే సదుపాయ కల్పించారు. రైళ్ల లైవ్ ట్రాకింగ్ చూసుకోవచ్చు. సేవలు, అసౌకర్యాలపై తెలియజేయొచ్చు. రేటింగ్ ఇవ్వొచ్చు.

☛ ఆర్-వాలెట్‌లో డబ్బులు వేసి తర్వాత టికెట్ బుకింగ్ సమయంలో వినియోగించుకోవచ్చు.

☛ పీఎన్ఆర్, రైళ్ల కోచ్‌ల వరుస, రిఫండ్ ప్రాసెస్ లాంటి సదుపాయాలు కూడా ఉన్నాయి.

'తత్కాల్'లో పరీక్ష రుసుము చెల్లించేందుకు అవకాశం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: మార్చిలో నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తత్కాల్ పథకం ద్వారా రుసుము చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని డీఈవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు. ఈ నెల 12 లోపు రూ.వెయ్యి అపరాధ రుసుముతో.. www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో రుసుము చెల్లించవచ్చని ఆమె గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 150, 159, 170 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

అదుపులేని వేగం.. త్రుటిలో తప్పిన ప్రమాదం

టి.గుడిపాడు వద్ద ఒరిగిన పాఠశాల వాహనం



పొలంలోకి వాలిన పాఠశాల బస్సు

ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేటలో చికిత్స పొందుతున్న బాలిక, బాలుడు

చాట్రాయి, న్యూస్‌టుడే: పోలవరం.. మర్లపాలెం మీదుగా టి.గుడిపాడు నుంచి ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేటలో పాఠశాలలకు విద్యార్థులను తీసుకు వెళ్లే వాహనం.. ఆ ప్రాంత ప్రజలకు సుపరిచితం. సజావుగా విద్యార్థులను తీసుకు వెళుతుందనుకుంటే పొరబాటే.. నిత్యం అపరిమిత వేగంతో వెళ్లే ఈ బస్సు చోదకుడిని చాలాసార్లు స్థానికులు హెచ్చరించిన ఘటనలున్నాయి. అదేవిధంగా గురువారం బస్సు నడపడంతో ఒక్కసారిగా అదుపు తప్పింది. రోడ్డు పక్కకు దూసుకు వెళుతూ అక్కడే ఉన్న మొద్దు వద్ద వేగంగా పక్కకు ఒరిగిపోయింది. అదుపు తప్పిన బస్సులో విద్యార్థులు కేకలు వేయడంతో సమీపంలోని గ్రామస్థులు వచ్చి విద్యార్థులను బయటకు తీశారు. అయిదారుగురు విద్యార్థులు గాయపడగా వారికి స్థానికులే ప్రథమ చికిత్స చేసి.. ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో నలభై మంది విద్యార్థులున్నారు. మరికొందరు ఎదర గ్రామాల నుంచి రావాల్సి ఉంది. సమాచారం తెలుసుకున్న ఎస్సై డి.రామకృష్ణ సంఘటన స్థలానికి వచ్చి వాహనాన్ని స్టేషన్‌కు తరలించారు. నూజివీడు ఎంవీఐ కృష్ణవేణి బస్సు పరిశీలించారు.

ఆ బడి వద్ద ఏం జరుగుతోంది?

కలెక్టర్ ఆరాతో కదిలిన యంత్రాంగం

పోతునూరు మోడల్ ప్రైమరీ పాఠశాలను ఆనుకుని ఉన్న ఖాళీ స్థలం

ఈనాడు-ఏలూరు

బడి.. గుడి ఉండే ప్రాంతాల్లో మద్యం దుకాణాలు.. వాటి విక్రయాలు నిషిద్ధం. వాటి వద్ద అసలు మందుబాబులకు స్థానమే ఉండకూడదు. కానీ దెందులూరు మండలం పోతునూరు గ్రామ మోడల్ ప్రాథమిక పాఠశాలను ఆనుకుని ఉన్న ఓ ప్రజోపయోగ ఖాళీ స్థలంలో పట్టపగలే మందుబాబులు కూర్చొని యథేచ్ఛగా మద్యం తాగేవారు. వీరి తీరుతో బడి వాతావరణం దెబ్బతింటోంది. దీంతో అక్కడి ఉపాధ్యాయులే ఆ ఖాళీ స్థలంలోకి మందుబాబులు ప్రవేశించకుండా గేట్లకు తాళాలు వేసి నిలువరిస్తున్నారు. ఇక్కడి పరిస్థితిపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో కలెక్టర్ ఆ బడి వద్ద పరిస్థితి ఏమిటి? పక్కన ఉన్న ఖాళీ స్థలం ఎవరిది అని జిల్లా విద్యాశాఖను వివరణ కోరారు. దీంతో గురువారం ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో ఏలూరులో డీఈవోను కలిశారు. ఖాళీ స్థలంలో విద్యార్థులను ఆడిస్తున్నామని అది తప్ప క్రీడలకు అక్కడ మరో స్థలం లేదని, అది బడి స్థలం కాదని నివేదిక అందజేశారు. దెందులూరు రెవెన్యూ అధికారులు గురువారం మధ్యాహ్నం వచ్చి ఆ ఖాళీ స్థలం ఫొటోలు తీసుకెళ్లారు. ఇక్కడ 1 నుంచి ఐదు తరగతులు నడుస్తున్నాయి. మరో రెండు గదుల్లో రెండు అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. బడి పిల్లలే 91 మంది ఉన్నారు. వీరిని ఆ ఖాళీ స్థలంలో నిత్యం ఆడిస్తున్నామని ప్రధానోపాధ్యాయుడు టి.శ్రీనివాసరావు తెలిపారు.

బాలలకు ఉపయోగపడాలని.. బడి పక్కన నిరుపయోగంగా ఉన్న ఆ స్థలాన్ని అభివృద్ధి చేస్తే విద్యార్థులకు ఉపయోగపడుతుందనే లక్ష్యంతో గ్రామదీప్ స్వచ్ఛంద సంస్థ ప్రజా భాగస్వామ్యం, దాతల సహకారంతో అభివృద్ధి చేసి ఆనందవనం అని నామకరణం చేసింది. దీంతో ఆ ఖాళీ స్థలం పిల్లలకు ఆటస్థలంగా ఉపయోగపడుతోంది. అయితే కొంతకాలం క్రితం నుంచి దానిలోకి మందుబాబులు రావటంతోపాటు తర్వాత దాన్ని వేరే అవసరాలకు కేటాయించాలని, ఆటో స్టాండ్‌కు ఇవ్వాలని కొందరు కోరుతున్నారు.

స్వీయ సామర్థ్యం పెంచేందుకు చర్యలు: ఏపీసీ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో స్వీయ సామర్థ్యం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్ కుమార్ సూచించారు. వట్లూరులోని బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో జిల్లాలోని అటల్ టింకరింగ్ ల్యాబ్ (ఏటీఎల్) పాఠశాలల ఉపాధ్యాయులకు గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ ప్రయోగశాలల ద్వారా విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన చేయాలన్నారు. అనంతరం ఏటీఎల్ మాడ్యూళ్లను విడుదల చేశారు. జిల్లా సైన్స్ అధికారి సోమయాజులు, విషయ నిపుణుడు రాజీవ్ పాల్గొన్నారు.

దాడి కేసులో నిందితుడికి అయిదేళ్ల జైలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: యువకుడిపై దాడి చేసి.. అతడి మృతి కారణమైన నిందితుల్లో ఒకరికి అయిదేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం గురువారం తీర్పునిచ్చింది. ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడేనికి చెందిన జొన్నకూటి రవి(31) క్రికెట్ ఆడేందుకు 2024 ఏప్రిల్ 7న మత్తేవారిగూడెం వెళ్లారు. అక్కడ ఆట విషయమై గుండిగంటి మహేశ్‌బాబు, గుండిగంటి బాబుతో గొడవ జరిగింది. మిగతా క్రీడాకారులు సర్దిచెప్పి పంపారు. రవి ఇంటికెళ్తుండగా.. మహేశ్‌బాబు, బాబు దారి కాచి దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అతడిని గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఏప్రిల్ 12న రవి చనిపోయారు. దీనిపై అప్పటి ఎస్సై జి.సతీశ్ కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు. ఏలూరు అయిదో అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి ఆర్.వి.వి.ఎస్.మురళి గురువారం కేసు తుది విచారణ చేపట్టారు. నేరం రుజువు కావడంతో.. మహేశ్‌బాబుకు అయిదేళ్ల జైలు, రూ.5,500 జరిమానా, బాబుకు రూ.500 జరిమానా విధించారు. మృతుడి భార్యం జొన్నకూటి భవానికి రూ.3 లక్షలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు.

ఉపాధ్యాయులపై పని భారం తగదు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల ఇన్విజిలేషన్‌లో ఆటోమేషన్ విధానం అమలుతో ఉపాధ్యాయులపై పని భారం పెరుగుతుందని ఏపీటీఎఫ్-1938 జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామ్మోహన్, జి.మోహన్ అన్నారు. ఇప్పటి వరకు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అమలవుతున్న ఇన్విజిలేటర్ల నియామక ప్రక్రియను పూర్తిగా పక్కన పెట్టి సాఫ్ట్‌వేర్ ఆధారిత ఆటోమేషన్ విధానాన్ని తీసుకొస్తే కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదముందని వారు గురువారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.

నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

పీఆర్సీని వెంటనే నియమించండి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో గురువారం నిర్వహించిన ఏపీ ఐకాస అమరావతి రాష్ట్ర మహాసభలకు జిల్లా నుంచి పలువురు ఉద్యోగులు తరలివెళ్లారు. సంఘ జిల్లా ఛైర్మన్ కె.రమేశ్ కుమార్ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. అపరిష్కృత బకాయిలన్నింటినీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 12వ పీఆర్సీని నియమించాలని కోరారు. నాయకులు ప్రమోద్ కుమార్, బి.రాంబాబు, కె.మహాలక్ష్మి, టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

తణుకు పురపాలక సంఘ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది 05.02.2026.

తణుకు పురపాలక సంఘం 12వ వార్డు, సర్వే నెం. 298/1A, 298/1B, 299/2B, 299/1B, 300/1, ఆఫ్ తణుకు నందు G.O.Ms.No. 480, Dt. 19.09.2000 ప్రకారము అనుమతి పొందిన మాస్టర్ ప్లాన్ ఇరగవరం రోడ్డు నుండి కొమరవరం రోడ్డు వరకు 100' రోడ్డును అభివృద్ధి పరచుటకు రోడ్డు అభివృద్ధి ప్రణాళిక (RDP) ను గౌరవ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ కంట్రీ ప్లానింగ్ & (RDDTP) రాజమహేంద్రవరం వారు RDP No. 7/2023/R, ది.22.7.2023 ద్వారా అనుమతిని ఇచ్చియున్నారు మరియు గౌరవ తణుకు మున్సిపల్ కౌన్సిల్ వారు సి.ఆర్. నెం. 349, తేది. 10.12.2025 ద్వారా రోడ్డు విస్తరణ చేయుటకు ఆమోదం తెలిపియున్నారు.

అందుపై తణుకు నందు ప్రతిపాదిత రోడ్డు విస్తరణలో భాగముగా G.O.Ms. No.4, MA & UD డిపార్ట్‌మెంట్, Dt. 09.01.2025 లో రూల్ నెం.XIV in No.169(1) (C) ప్రకారము ఏమైనా క్లెమ్ లు మరియు అభ్యంతరములు (objections) ఉన్న యెడల 7 రోజులలోపు పురపాలక సంఘ కార్యాలయమునకు తెలియజేయవలసిందిగా కోరడమైనది.

సం/- కమిషనరు,
తణుకు పురపాలక సంఘము.

THE ANDHRA SUGARS LIMITED
REGISTERED OFFICE: VENKATARAYAPURAM, TANUKU-534215 (A.P)
PHONE:08819-224911 Email: info.tnk@theandhrasugars.com
website:www.theandhrasugars.com CIN: L15420AP1947PLC000326

Extract of Un-audited Financial Results for the Quarter / Nine Months Ended 31.12.2025
(As per Regulation 33 read with Regulation 47(1) of SEBI (LODR) Regulations, 2015)

The Board of Directors of the Company, at its meeting held on 05th February, 2026 approved the unaudited financial results of the Company, for the quarter and nine months ended 31st December, 2025
The results along with the Limited review reports given by the Statutory Auditors, has been posted on the Company's website at www.theandhrasugars.com and can also be accessed by Scanning the QR Code.

For and on behalf of the Board of Directors

Place : Tanuku
Date : 05-02-2026

P.NARENDRANATH CHOWDARY
Chairman & Managing Director
DIN:00015764

EENADU Classifieds

BUSINESS SERVICES | JOBS | REAL ESTATE | LAND FOR SALE | TO LET | COMMERCIAL

బంగారం బ్యాంకులో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

ESM/Civilian, Age Limit Below 45Y, Post- Operation Manager, Area- East, West Godavari Dt. ✆ 8925801859, 8939615415.

WANTED Tally Prime (Pure Accounting) GST Workings (GSTR1 & 3B) TDS Workings, M.S.Office (Especially Excell & Word) Keyboard Typing, Emails operating ... jobs2026@gmail.com

2 ఎకరాలు 20 సెంట్లు ... బీమడోలు ... 8500405678, 9885912559

Vizagలోని Trusted Company కొరకు "Managers (M/F) కావలెను ... Retd./VRS/ Good Communication Skills ... Age: 40+, Any Degree ... Con: 9440579695 (10 AM to 5 PM).

ఏలూరు శ్రీరామనగర్ 7వ రోడ్ ఎదురుగా ... G+3 బిల్డింగ్ 2100 sft (Each Floor) ... 94401 87995, 76803 32325.

ఏలూరులో ప్రముఖ లాడ్జినందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్: 99893 22927.

భీమవరంలో ఫైనాన్స్ కంపెనీ యందు పనిచేయుటకు రికవరీ స్టాఫ్ (Male) జీ: 14000. to 16000. Ph: 91339 87779, 96526 74226.

SECURITY GUARDS

గమనిక

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

బదులు బలోపేతానికి 'విద్యాంజలి' దోహదం

మాట్లాడుతున్న పంకజ్ కుమార్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి 'విద్యాంజలి' దోహదపడుతుందని సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్ కుమార్ అన్నారు. స్థానిక సుబ్బమ్మదేవి నగరపాలక సంస్థ పాఠశాలలో ఎంఈవోలు, ఎస్‌ఎంసీలు, ఏపీసీ సభ్యులు, విషయ నిపుణులకు గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఏపీసీ మాట్లాడుతూ.. విద్యాంజలి పోర్టల్‌లో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేసుకుని తమకు అవసరమైన సహాయాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఏఎంవో ఆర్. రామారావు, సీఎంవో యోహోషువా, ఏఎల్ఎస్ సమన్వయకర్త నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

సర్కారు పాఠశాలల్లో మెరుగైన బోధన

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న డీవైఈవో, నాయకులు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన విద్య అందుతోందని ఏలూరు డీవైఈవో నిమ్మగడ్డ రవీంద్రభారతి అన్నారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో యూటీఎఫ్ ఆధ్వర్యాన 'ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం.. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుదాం' గోడపత్రాలను గురువారం ఆమె ఆవిష్కరించారు. ఎంఈవో-2 సాయిబాబా, యూటీఎఫ్ గౌరవాధ్యక్షుడు శీతల సత్యనారాయణ, అధ్యక్ష కార్యదర్శులు జోగినాయుడు, రాంబాబు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పడమరవీధి పంపుల చెరువు రోడ్డులో పశువులను వదిలేస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఓవైపు దుర్వాసన, మరోవైపు దోమల బెడదతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - కుమార్

✔ సిబ్బందిని పంపి వ్యర్థాలు తొలగింపజేస్తాం. దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తాం. - శ్రీనివాస్, అదనపు కమిషనర్

దెందులూరు, న్యూస్‌టుడే: ? దెందులూరు శివారు అలుగులగూడెంలో పారిశుద్ధ్యం లోపించింది. రాత్రింబవళ్లు తేడా లేకుండా దోమలు విజృంభిస్తున్నాయి. - ఏసుపాదం, స్థానికుడు

✔ గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం. దోమల నివారణ మందులు చల్లిస్తాం. - గాయత్రి, పంచాయతీ కార్యదర్శి

పెదపాడు, న్యూస్‌టుడే: ? మండలంలో కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకొని.. వాటిని పెదపాడు పోలీసుస్టేషన్ ఆవరణలో ఉంచేస్తున్నారు. వాహనాల నుంచి దుర్వాసన వస్తుండటంతో ముక్కులు మూసుకొని బతుకుతున్నాం. - ఇందిరమ్మ కాలనీ వాసులు

✔ స్టేషన్‌కు దూరంగా వాహనాలను ఉంచుతాం. దుర్వాసన రాకుండా జాగ్రత్తలు చేపడతాం. - ఆర్.శ్రీను, ఎస్సై

నగరమా.. పద్మవ్యూహమా!

ఏలూరు ఒకటో పట్టణం అంబికా థియేటర్ కూడలి నుంచి వైఎంహెచ్ఏ హాలు వరకు తరచూ ట్రాఫిక్ నిలిచిపోతోంది. అశ్విబున్‌ని గాంధీ మైదానం వంతెన వరకు నిత్యం వాహనాల రద్దీ ఉంటోంది. ఉదయం 7.30 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల తర్వాత రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు, నగరవాసులు నరకం చూస్తున్నారు.

వాహనాల రద్దీతో ఇక్కట్లు
నరకం చూస్తున్న జనం

రెండో పట్టణంలో ప్రైవేటు కళాశాలలు, వ్యాపార సముదాయాలు ఎక్కువ. ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలు, కళాశాలలు వదిలే సమయంలో బడి బస్సులు, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలతో విపరీత రద్దీ ఏర్పడుతోంది. సమస్య రోజురోజుకూ ఎక్కువవుతోంది. ట్రాఫిక్ నుంచి బయట పడేందుకు 30-45 నిమిషాల సమయం పడుతోంది. ఆర్ మెయిన్ బజార్ రోడ్డు మీదుగా ప్రయాణమంటేనే నగర వాసులు హడలిపోతున్నారు.

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం ఏలూరులో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ జటిలమవుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ఏ ప్రాంతం చూసినా.. వాహనాల రద్దీ కనిపిస్తోంది. నగరంలో ఇటు జనాభా, అటు వాహనాల సంఖ్య పెరగడమే ఇందుకు కారణం. నగర రోడ్లను విస్తరించకపోవడంతో.. ఇరుకు మార్గాల్లోనే రాకపోకలు సాగించడం క్లిష్టంగా మారుతోంది. దీనికితోడు రోడ్లపై ఇష్టానుసారంగా ఆటోలు, వాహనాలు నిలుపుదల చేస్తున్నారు. ఫలితంగా సమస్య మరింత తీవ్రమవుతోంది.

ఆర్ఆర్ పేట, ఎన్ఆర్ పేట, పత్తేబాద ఎక్కడికక్కడ అంతే.. అంబికా కూడలి, జూట్ మిల్లు నుంచి అగ్నిమాపక కేంద్రం పైవంతెన, పురపాలక సముదాయం, చందన బ్రదర్స్ రోడ్డు, మెయిన్ బజార్, కన్నయ్య పార్కు నుంచి కత్తేపువీధి రోడ్డు వరకు ట్రాఫిక్ ఎక్కువగా ఉంటోంది. పవర్‌పేట, జీఎస్టీ రోడ్ల పక్కన మోటారు వాహనాల మెకానిక్ దుకాణాలుండటంతో.. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. ఆయా ప్రాంతాల్లో పాదచారులు రోడ్డు దాటలేని పరిస్థితి. ప్రధాన మార్గాల్లో ఏదైనా వాహనం ఆగితే చాలు.. తిరిగి కదిలేందుకు అరగంటకు పైగా సమయం పడుతోంది. 'నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం. ప్రధాన రోడ్లపై వాహనాలు నిలుపుదల చేయకుండా చూస్తాం. ఆక్రమణలు తొలగించి రద్దీని క్రమబద్ధీకరిస్తాం' అని ట్రాఫిక్ సీఐ లక్ష్మణరావు తెలిపారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు: బడేటి

పవరుపేట(ఏలూరు అర్బన్), న్యూస్‌టుడే: నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. పవరుపేట రైల్వే గేటు వద్ద ఆర్వోబీ నిర్మాణానికి డీపీఆర్ ఖరారు చేసేందుకు గురువారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఉపయుక్త పైవంతెన నిర్మాణం విషయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం కొన్నిచోట్ల మార్కింగ్ వేయించారు. ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీశ్, తహసీల్దారు గాయత్రి, జనసేన, తెదేపా నాయకులు అప్పలనాయుడు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొలతలను పరిశీలిస్తున్న చంటి

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి: చింతమనేని

దుగ్గిరాల(పెదవేగి), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దుగ్గిరాల వేణుగోపాలస్వామి ఆలయాభివృద్ధి పనులను గురువారం ఆయన ప్రారంభించారు. తొలుత ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చింతమనేని మాట్లాడుతూ.. శతాబ్దాలుగా విరాజిల్లుతోన్న వేణుగోపాలస్వామి ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. భక్తుల విజ్ఞప్తి మేరకు రూ.15 లక్షలతో వివిధ పనులు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం విడిది కార్యాలయంలో ఆయన్ను పలు గ్రామాల ప్రజలు కలిసి.. తమ సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలు అందజేశారు.

శంకుస్థాపన చేస్తున్న ప్రభాకర్

సమన్వయంతో పని చేద్దాం: పత్సమట్ల

గణపవరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ అర్ధవరం రాము అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి మహేశ్ కోరారు. పాసు పుస్తకాల్లో తప్పులను త్వరలోనే సరిచేస్తామని తహసీల్దార్ వైకేవీ అప్పారావు హామీ ఇచ్చారు. వాకపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సర్పంచి ఆదిమూలం శ్రీనివాసరావు కోరారు. నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు చర్యలు చేపట్టామని ఏఈ పరమేశ్వరరావు పేర్కొన్నారు. అసంపూర్తిగా వెల్‌నెస్ కేంద్రాలు పూర్తి చేస్తామని, రూ.4.25 కోట్లతో సీసీ రోడ్లు నిర్మిస్తామని పీఆర్ జేఈ దుర్గాప్రసాద్ చెప్పారు. మండలంలో 76 శాతం అప్పడా లైసెన్సులు నమోదయ్యాయని ఎఫ్‌డీవో శివరామకృష్ణ వివరించారు. ఉగాది నాటికి 183 గృహాలు పూర్తి చేస్తామని ఏఈ నరేంద్ర తెలిపారు. పిప్పర పంపింగ్ పథకాన్ని రూ.50 లక్షలతో ఆధునికీకరిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రూపేశ్ పేర్కొన్నారు. ఎంపీడీవో సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు సోమ లక్ష్మి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న ధర్మరాజు

ప్రమాదాల నివారణకు ఏం చేస్తున్నారు?: ఎంపీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రహదారులపై బస్సు ప్రమాదాల నివారణకు ఏయే చర్యలు చేపడుతున్నారని ఎంపీ మహేశ్‌కుమార్ గురువారం పార్లమెంటులో ప్రశ్న వేశారు. ఇందుకు కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమాధానమిచ్చారు. బస్సు ప్రమాదాలను నివారించేందుకు కఠిన నిబంధనలు అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి బస్సుకు ఏటా తప్పనిసరిగా ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలిచ్చామని కేంద్ర మంత్రి వివరించారు.

బాల్య వివాహాలు సామాజిక దురాచారం

భీమడోలు, న్యూస్‌టుడే: సామాజిక దురాచారమైన బాల్య వివాహాలను అడ్డుకట్ట వేద్దామని సీడీపీవో ఎం.రాజేశ్వరి పిలుపునిచ్చారు. ఐసీడీఎస్, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథం గురువారం భీమడోలుకు చేరుకుంది. ఈ సందర్భంగా వాహనానికి ఆయన స్వాగతం పలికారు.

ఉంగుటూరు: బాల్య వివాహాల విముక్తి రథం గురువారం ఉంగుటూరుకు చేరుకుంది. బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో రాజ్‌మనోజ్, క్రాఫ్ జిల్లా సమన్వయకర్త వినోద్ కుమార్, సర్పంచి సింధు ప్రతిజ్ఞ చేశారు.

అమర్చని తలుపులు

నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామ సచివాలయం-2, రైతు సేవా కేంద్ర ఆవరణలో నిర్మించిన మరుగుదొడ్డి నిరుపయోగంగా దర్శనమిస్తోంది. నీటి సౌకర్యం కల్పించకపోవడం, తలుపులు బిగించకపోవడంతో.. దాన్ని ఎవరూ వినియోగించడం లేదు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

తేలిన రాళ్లు

ఏలూరు సీఆర్ఆర్ కళాశాల సమీప రైల్వే అండర్ పాస్ కెళ్లే దారి అధ్వానంగా మారింది. కంకర తేలి.. గుంతలు ఏర్పడి రాకపోకలు సాగించలేని విధంగా తయారైంది. రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు గోతులు తప్పించే క్రమంలో అదుపు తప్పి పడిపోతున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు నగరం

దోమల ఆవాసాలు

ఏలూరు తంగెళ్లమూడి సమీప లక్ష్మీనగర్‌లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఇక్కడి నివాస గృహాల మధ్య నున్న ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, ముళ్లచెట్లు పెరిగిపోయి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. దాంతో కంటి మీద కునుకు కరవైందని స్థానికులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు

నిలిచిన పనులు

నిడమర్రు మండలం క్రొవ్విడిలో రైతు సేవా కేంద్ర భవన నిర్మాణం పునాది దశ లోనే నిలిచిపోయింది. గత ప్రభుత్వం గ్రామంలో ఆర్బీకే ఏర్పాటుకు నిధులు మంజూరు చేసింది. గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతో పునాది దశ దాటకుండానే ఆగిపోయింది. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

పూడ్చని గుంతలు

దెందులూరు మండలం పోతునూరులో రోడ్డు దెబ్బతింది. భారీ గుంతలు పడి రాకపోకలు సాగించలేని విధంగా మారింది. ఎవరైనా ఆదమరిచి నడిస్తే గుంతలో పడిపోయే ప్రమాదముంది. అధికారులు స్పందించి గోతులు పూడ్చించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, దెందులూరు

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	మన శంకర వరప్రసాద్ గారు
అంబిక మినీ	జగన్నాథ్
సాయి బాలాజీ	హానీ
బాలాజీ	ఆపరేషన్ పద్మ
సత్యనారాయణ 1	అనగనగా ఒక రాజు
సత్యనారాయణ 2	యుపోరియా
సత్యనారాయణ 3	విత్ లవ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	మన శంకర వరప్రసాద్ గారు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	సుమతీ శతకం
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	నారీ నారీ నడుమ మురారి
ఎస్‌వీసీ మల్టీఫ్లెక్స్ స్క్రీన్ 1	భర్త మహాశయులకు విజ్ఞప్తి
ఎస్‌వీసీ మల్టీఫ్లెక్స్ స్క్రీన్ 2	మన శంకర వరప్రసాద్ గారు
ఎస్‌వీసీ మల్టీఫ్లెక్స్ స్క్రీన్ 3	అనగనగా ఒక రాజు

చదువుతో ఆర్థికాభివృద్ధి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: చదువుతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. స్థానిక గానుగులపేటలో నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమాన్ని గురువారం ఆమె తనిఖీ చేసి మాట్లాడారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఆమె వెంట జిల్లా వయోజన విద్యాశాఖ డీడీ ప్రభాకర్, నగరపాలక కమిషనరు భానుప్రతాప్, తహసీల్దారు గాయత్రి తదితరులున్నారు.

మహిళలతో మాట్లాడుతున్న వెట్రిసెల్వి

వినికిడి యంత్రం పంపిణీ.. విభిన్న ప్రతిభావంతురాలు మారోతు లక్ష్మీరాజ్యానికి గురువారం కలెక్టర్ వెట్రిసెల్వి వినికిడి యంత్రం అందజేశారు. విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ రామ్‌కుమార్ పాల్గొన్నారు.

నాలుగేళ్ల బాలిక దత్తత.. స్థానిక జిల్లా శిశు గృహలో వసతి పొందుతున్న నాలుగేళ్ల బాలిక నిధిలాయాను బెంగళూరుకు చెందిన రక్షిత్ ప్రభాకర్, కెల్లి దంపతులకు కలెక్టర్ వెట్రిసెల్వి గురువారం దత్తత ఇచ్చారు. ఇద్దరు ఆడ పిల్లలున్నా.. మూడో సంతానంగా ప్రత్యేక అవసరాలున్న బాలలను దత్తత తీసుకోవచ్చన్న కారా నిబంధనల ప్రకారం.. బాలల సంక్షేమ కమిటీ ఉత్తర్వుల మేరకు బాలికను దత్తత ఇచ్చినట్లు ఆమె తెలిపారు. కలెక్టర్ వెంట ఐసీడీఎస్ పీడీ శారద తదితరులున్నారు.

ఈ-పంట నమోదుకు 20 ఆఖరు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ-పంట నమోదుకు ఈ నెల 20వ తేదీతో గడువు ముగుస్తుందని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.కె.హబీబ్ బాషా తెలిపారు. 'పొలం పిలుస్తోంది'లో భాగంగా ఎనికేపల్లిలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అన్నదాతలతో కలిసి వరి చేలను పరిశీలించారు. ఈ-పంట నమోదు చేయకుంటే ప్రభుత్వ పథకాల లబ్ధి అందదని ఆయన స్పష్టం చేశారు. ఏడీఏ ఉషారాజకుమారి, మండల వ్యవసాయాధికారి ఇంగర్ ఆశీర్వాదం, రైతులు పాల్గొన్నారు.

నిడమర్రు: వరి పైరును పరిశీలిస్తున్న హబీబ్ బాషా, అధికారులు

ఏలూరు గ్రామీణ: చాటపర్రులో గురువారం 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. అపరాల సాగుకు ఏడీఏ అనిల్‌కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారి జీవనసంధ్య, సిబ్బంది ఉన్నారు.

హుండీల లెక్కింపు

ఏలూరు ఆధ్యాత్మికం: ఆర్ఆర్ పేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం హుండీ కానుకలను లెక్కించారు. 43 రోజులకు రూ.8,44,331 ఆదాయం వచ్చిందని ఆలయ ఛైర్‌పర్సన్ రమాదేవి తెలిపారు. దేవదాయశాఖ తనిఖీదారు వి.సురేశ్‌కుమార్, ఈవో ఎన్.సతీశ్ కుమార్, కమిటీ సభ్యుడు ఈతకోట శ్రీనివాస్ పర్యవేక్షించారు.

CHANGE OF NAME

I, Vempala Srinivasa Rao, S/o (Late) Satyanarayana, Resident of D.No.1-28, Ramachandrapuram Village, Unguturu Mandal, Eluru District (A.P.). Have Changed my Name from Vempala Srinivasu (Old Name) to Vempala Srinivasa Rao (New Name) henceforth I am being called as Vempala Srinivasa Rao (New Name) for all purposes.

చేపల చెరువు టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, పోణంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వైనతేశ్వర స్వామి వారి దేవస్థానమునకు పోణంగి గ్రామ సర్వే నెం. 424/3, 425, 427 లలో య. 5-95 సెంట్లు వ్యవసాయ భూమిని సొంత ఖర్చుతో చేపల చెరువుగా మార్చుకొని చేపలు పెంచుకొనే హక్కు 2026-27 నుండి 2032-33 అనగా 6 సంIIలకు లైసెన్సు హక్కునకు టెండర్-కమ్-బహిరంగ వేలం ది. 27-02-2026వ తేదీ ఉదయం 11-00 గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో శ్రీ వైనతేశ్వర స్వామి వారి ఆలయం, పోణంగి గ్రామం నందు బహిరంగ వేలం పాట జరుపబడును. కావల్సినవారు ఈ క్రింది విధంగా ధరావతులు కట్టి పాటలో పాల్గొనవలెను.

S. No.	గ్రామం	R.S. No.	విస్తీర్ణం య. సెం.	ధరావతు సొమ్ము	బహిరంగ వేలం తేదీ, సమయం, ప్రదేశం
1	పోణంగి గ్రామం	424/3 425 427	5.95	రూ. 30,000/-	శ్రీ వైనతేశ్వర స్వామివారి దేవస్థానం, పోణంగి వద్ద ది. 27-02-2026 ఉ. 11.00 గంటలకు

పోణంగి
తేది: 5-2-2026

సం/- కార్యనిర్వహణాధికారి
98666 52962

శాస్త్రోక్తంగా గంగానమ్మకు స్నానం

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పడమరవీధి గంగానమ్మ ఆలయంలో గురువారం అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నాన మహోత్సవం నిర్వహించారు. జాతర కమిటీ ఆధ్వర్యంలో 90 రోజులకు పైగా అమ్మవారి జాతర నిర్వహించిన విషయం విదితమే. జాతర కమిటీ అధ్యక్షుడు చోడే బాలు దంపతుల ఆధ్వర్యంలో గంగానమ్మకు ప్రత్యేక పూజలు, అలంకరణలు చేపట్టారు. అనంతరం మేడల తొలగింపు ప్రక్రియను వేదోక్తంగా నిర్వహించారు.

అంజన్న ఆలయ వార్షికోత్సవం

ఉంగుటూరు: దొంతవరం అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం గురువారం నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణ చేశారు. స్వామివారిని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు వేర్వేరుగా దర్శించుకుని పూజలు చేశారు.

రామకోటి మహోత్సవాలు ఆరంభం

ఏలూరు ఆధ్యాత్మికం: అగ్రహారంలోని రామకోటి ప్రాంగణంలో గురువారం రామకోటి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి పూజలు చేశారు.

బంగారు గొలుసు అపహరణ

ఉంగుటూరు: కైకరానికి చెందిన వీరపార్వతి కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం రాత్రి తాడేపల్లిగూడెం వెళ్లారు. తిరిగి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా.. చేబ్రోలు వద్దకొచ్చేసరికి ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై వెనుక నుంచి దూసుకొచ్చారు. వీర పార్వతి మెడలోని 3 కాసుల బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఏలూరు గ్రామీణ: కంద్రికగూడెం కూడలిలో పోలీసులు గురువారం వాహన తనిఖీలు చేస్తుండగా.. ఓ వ్యాన్‌లో సుమారు అయిదు టన్నుల రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు గొల్లాయిగూడేనికి చెందిన లుక్కా జశ్వంత్, కొబ్బరితోటకు చెందిన గొల్లపల్లి తరుణ్‌వాసును అరెస్టు చేశారు.

సంపద కేంద్రం పరిశీలన

భీమడోలు, న్యూస్‌టుడే: మండల కేంద్రం భీమడోలులో డీఎల్‌డీవో లక్ష్మి గురువారం పర్యటించారు. సంపద కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి కార్యకలాపాలపై ఆరా తీశారు. స్వర్ణ పంచాయతీ ఆన్‌లైన్ పన్ను వసూళ్ల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.

అవి ఇవి అన్నీ

నేడు ఏఐ ల్యాబ్ ప్రారంభం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓఎన్‌జీసీ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా 20 కంప్యూటర్లతో ఏర్పాటు చేసిన ఏఐ ల్యాబ్‌ను ఎంపీ మహేశ్‌కుమార్ శుక్రవారం ప్రారంభిస్తున్నట్లు ప్రధానాచార్యురాలు వసుధ తెలిపారు. అనంతరం పలు గ్రామాల్లో ఎంపీ నిధులతో శ్మశానాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఎమ్మెల్యే ధర్మరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ వీరాంజనేయులు పాల్గొననున్నారు.

తప్పును సమర్థించడం హేయం

భీమడోలు: తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం మహా అపచారమని జనసేన మండలాధ్యక్షుడు ప్రత్తి మదన్ ధ్వజమెత్తారు. భీమడోలులో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. వైకాపా నేత అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అసభ్య పదజాలంతో దూషించడం తగదన్నారు. దీన్ని ఖండించాల్సిన మాజీ సీఎం జగన్.. తప్పు చేసిన వ్యక్తిని సమర్థించడం మరింత హేయమని దుయ్యబట్టారు.

సమస్యల పరిష్కారానికి వినతి

ఏలూరు విద్యా విభాగం: నగరపాలక పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నాయకులు ఆనందకుమార్, శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనరు భానుప్రతాప్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయులకు డీఏ, అపరిష్కృత బకాయిలు మంజూరు చేయాలని వారు కోరారు.

చేప పిల్లల సరఫరా

ఉంగుటూరు: బాదంపూడి మత్స్య కేంద్రం నుంచి పోలవరం మండలం గుటాలలోని లాంచీల రేవుకు గురువారం 20 లక్షల చేప పిల్లలను లారీలో తరలించారు. మత్స్యశాఖ ఏడీ నర్సయ్య జెండా ఊపి లారీని ప్రారంభించారు.

స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరి

ఏలూరు గ్రామీణ: మహిళలు తప్పనిసరిగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని డీఎంహెచ్‌వో అమృతం సూచించారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా నగరంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, ప్రశ్నావళి పోటీలు నిర్వహించి.. విజేతలకు జ్ఞాపికలు ప్రదానం చేశారు.

హక్కుల రక్షణకు పోరాటం

ఏలూరు వన్‌టౌన్: రాజ్యాంగ హక్కుల రక్షణకు కర్షక, కార్మికులు పోరాటం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బద్దా వెంకట్రావు పిలుపునిచ్చారు. ఈ నెల 12న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ.. నగరంలో గురువారం గోడపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు.

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

Karur Vysya Bank — Smart way to bank

తాడేపల్లిగూడెం బ్రాంచ్
ఇంటి నెం.3-1-5/1, ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీస్ ఎదురుగా, కె.యన్.రోడ్, తాడేపల్లిగూడెం, ఆం.ప్ర.-534101. ఫోన్ : 08818-222037

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (యాక్టు 54, 2002) ప్రకారం **ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్**, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత కమ్ టైటిల్ హోల్డర్ (01) : శ్రీమతి పత్సమట్ల పద్మావతి, భర్త : శ్రీ పత్సమట్ల శివరామరాజు**, ఇంటి నెం.3-74, రాజవీధి, చిననింద్రకొలను గ్రామం, నిడమర్రు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534406. **హామీదారు (02) : శ్రీ పత్సమట్ల శివరామరాజు, తండ్రి : శ్రీ పత్సమట్ల నారాయణ రాజు**, ఇంటి నెం.3-74, రాజవీధి, చిననింద్రకొలను గ్రామం, నిడమర్రు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534406 వారి బకాయి సొమ్ము **రూ.1,75,63,255.68 పై. (అక్షరాల ఒక కోటి డెబ్బై ఐదు లక్షల అరవై మూడు వేల రెండు వందల యాభై ఐదు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.13.10.2025** న డిమాండు నోటీసును జారీచేయబడినది మరియు దానిని **తేది.25-10-2025 న ఈనాడు దినపత్రిక మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో** ప్రచురించడమైనది.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీతకు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సదరు సెక్షన్ లోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.04.02.2026** న స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **రూ.1,75,63,255.68 పై. (అక్షరాల ఒక కోటి డెబ్బై ఐదు లక్షల అరవై మూడు వేల రెండు వందల యాభై ఐదు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులతో సహా ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

సౌకర్యం స్వభావం	ఖాతా నెం.	దిగువ తెలిపిన తేది నాటికి బకాయి మొత్తం
Green Card	1424272000000232	తేది.30.04.2025 నాటికి రూ.1,75,63,255.68 పై.

షెడ్యూలు -ఎ : (శ్రీమతి పత్సమట్ల పద్మావతి గారి పేరున గల తనఖాచేయబడిన ఆస్తి) : ఆంధ్రప్రదేశ్, ఏలూరు జిల్లా (ప్రస్తుతం), పశ్చిమ గోదావరి జిల్లా (మునుపటి), ఉంగుటూరు మండలం, ఉంగుటూరు గ్రామం మరియు పంచాయతీ, వెటర్నరీ హాస్పిటల్ పక్కన, ఆర్.యస్.నెం.1167/1, 1167/2 మరియు 1167/4 ల వద్ద, ఇంటి నెం.1-94 సమీపంలో, 1452 చదరపు గజాల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఖాళీ భూమి. హద్దులు : తూర్పు: పత్సమట్ల సత్య వెంకట శ్రీ హరివర్మ మరియు వెటర్నరీ హాస్పిటల్, పడమర : పత్సమట్ల శివ రామరాజు స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ప్రభుత్వ స్థలం

షెడ్యూల్ - బి : (శ్రీమతి పత్సమట్ల పద్మావతి గారి పేరున గల తనఖాచేయబడిన ఆస్తి) : ఆంధ్రప్రదేశ్, ఏలూరు జిల్లా (ప్రస్తుతం), పశ్చిమ గోదావరి జిల్లా (మునుపటి), ఉంగుటూరు మండలం, ఉంగుటూరు గ్రామం మరియు పంచాయతీ, డా.సుంకపల్లి స్మారక విజ్ఞాన భారతి హై స్కూల్ ప్రక్కన ప్రక్కన, సమీప ఇంటి నెం.1-80, ఆర్.యస్.నెం.1167/4 వద్ద 1288 చదరపు గజాల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఖాళీ భూమి. హద్దులు: తూర్పు: బొమ్మదేవర అనంత పదమనాభం, పడమర : పత్సమట్ల శివ రామరాజు, ఉత్తరం: సుంకపల్లి రామ కృష్ణ చౌదరి, దక్షిణం: యన్‌హెచ్ రోడ్.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తి విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

తేది : 04.02.2026
స్థలం : తాడేపల్లిగూడెం

సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్.,

అధ్వాన దారి.. అద్దంలా మారి!

ఏలూరు వంగాయగూడెం రోడ్డుకు మోక్షం లభించింది. గతేడాది అక్టోబరులో గోతులమయమై జల్లెడను తలపించిన రహదారి.. నేడు ప్రజాప్రతినిధులు, అధికారుల చొరవతో సీసీ రోడ్డు నిర్మించారు. ఎట్టకేలకు సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. - ఈనాడు, ఏలూరు

శివరాత్రికి పటిష్ఠ ఏర్పాట్లు

పెదవేగి, న్యూస్‌టుడే: శివరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నట్లు సీఐ రాజశేఖర్ తెలిపారు. తమ్మిలేరులో శివరాత్రి ఏర్పాట్లను ముసునూరు, పెదపాడు, పెదవేగి, దెందులూరు ఎస్సైలు హరిగోపాల్, చిరంజీవి, శ్రీను, శివాజీలతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు.

ప్రధాన రహదారి నుంచి ఏపూరుకు వెళ్లే రహదారి ఇది. రాళ్లు లేచి ప్రమాదకరంగా మారింది. ఛిద్రమైన రోడ్లలో ప్రయాణం ప్రహసనమే. దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నారు. రాత్రి సమయంలో అదుపు తప్పి గాయపడుతున్నారు. వాహనాలు తరచూ పాడవుతున్నాయని వాపోతున్నారు. రోడ్లకు తాత్కాలిక మరమ్మతులైనా చేయాలని కోరుతున్నారు.

అప్పనవీడు ప్రధాన రహదారి నుంచి తాళ్లమూడి ఎస్సీ కాలనీకి వెళ్లే ఈ రహదారి పూర్తిగా ధ్వంసమైంది. ఎక్కడికక్కడ బీటలు వారి ఛిద్రమైంది. దీంతో ఈ దారిలో ప్రయాణం నరక ప్రాయంగా మారింది. రాత్రి వేళల్లో ఎత్తు పల్లాలు కనిపించకపోవడంతో చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.



తప్పిన ప్రమాణాలు.. తప్పని ప్రయాణాలు

ఏళ్లుగా బాగుపడని గ్రామీణ రహదారులు

పెదపాడు, న్యూస్‌టుడే

గ్రామీణ రహదారులు అధ్వానంగా మారాయి. ఏళ్ల క్రితం వేసిన రోడ్లే నేటికీ దిక్కయ్యాయి. దెందులూరు నియోజకవర్గంలోని పెదపాడు, పెదవేగి, దెందులూరు, ఏలూరు గ్రామీణ మండలాల పరిధిలో ఆరేళ్లగా ఒక్క రోడ్డుకీ మరమ్మతులు చేసిన దాఖలాలు లేవు. గ్రామాల్లోని ప్రధాన వీధులు పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది.

బకాయిల పేరుతో..

సాధారణంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు పంచాయతీ నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విడుదలయ్యే గ్రాంట్ల ద్వారా చేస్తుంటారు. గత ప్రభుత్వం పంచాయతీ నిధులను విద్యుత్తు బకాయిల పేరుతో వెనక్కి తీసుకుంది. దీంతో పంచాయతీ ఖాతాల్లో నగదు లేకపోవడంతో గ్రామ స్థాయిలో రహదారుల పనులు ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వమైనా రోడ్లను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. 'చాలా గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. మిగతా చోట్ల పనులు చేపట్టి పూర్తి చేస్తాం' అని ఇన్‌ఛార్జి పీఆర్ ఏఈ శివ తెలిపారు.

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

సీతారామ కల్యాణానికి తలంబ్రాల బియ్యం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: రానున్న శ్రీరామనవమి పర్వదినాన భద్రాచలంలో జరగనున్న సీతారామకల్యాణం కోసం గోటితో ఒలిచిన బియ్యాన్ని తలంబ్రాలుగా అందించడానికి భక్తులు సిద్ధం అవుతున్నారు. రాజవరంలో శిర్డీసాయి మందిరంలో జరిగిన కార్యక్రమంలో బియ్యాన్ని ఒలిచేందుకు 100 కిలోల వడ్లను ప్యాకెట్లుగా చేసి మహిళలకు గురువారం అందజేశారు. ఒలిచిన బియ్యాన్ని వెంటబెట్టుకుని వచ్చే నెల 20న పాదయాత్రగా బయలుదేరి భద్రాచలం వెళ్లామని శిర్డీ సాయి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వడ్లు ప్యాకెట్లు తీసుకుంటున్న మహిళలు

విద్యార్థులకు అభినందన

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను భాష్యం పాఠశాల యాజమాన్యం గురువారం అభినందించింది. ఈ మేరకు జనవరి 31న విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన గొరంట్ల హన్వేశ్రీ కార్తికేయ, రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ప్రథమస్థానం గెలుపొందిన జి.జయవిఘ్నేశ్, సీవీ రామన్ టాలెంట్ టెస్టులో యంగ్ జీనియస్ అవార్డు సొంతం చేసుకున్న ఎస్.నైనికలను పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో సన్మానించారు.

మాట్లాడుతున్న క్రాంతికుమార్

మంచి, చెడులపై అవగాహన ఉండాలి: సీఐ

రంగాపురం(చింతలపూడి), న్యూస్‌టుడే: విద్యార్థినులు మంచి, చెడులపై అవగాహన కలిగి ఉండాలని సీఐ క్రాంతికుమార్ అన్నారు. లింగపాలెం మండలం రంగాపురం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు 'గుడ్ టచ్-బ్యాడ్ టచ్' పై పోలీసులు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థినులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినట్లు అనిపించినా, ఈవ్ టీజింగ్ చేసినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

ఉన్నట్టా.. లేనట్టా!

మొక్కుబడిగా ఐటీడీఏలో శాఖల పనితీరు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కేఆర్‌పురం ఐటీడీఏలో కొన్ని శాఖల పనితీరు మొక్కుబడి తంతుగా తయారయ్యింది. కీలక శాఖల్లో అధికారుల ఖాళీలు భర్తీకి నోచుకోవడం లేదు. అధికారులు ఉన్న శాఖల నిర్వహణ కూడా అంతంతమాత్రంగానే ఉంది. ఇన్‌ఛార్జిలతో కాలక్షేపం చేస్తున్న శాఖల్లో పూర్తిస్థాయి పర్యవేక్షణ కొరవడి నిర్వహణ గాడితప్పుతోంది. నిధుల వినియోగం, పథకాల అమలు తీరుపై తగిన అజమాయిషీ లేకుండా ఉంది. ఇటీవల ఏలూరులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఐటీడీఏ ఛైర్మన్ అయిన సాక్షాత్తు కలెక్టర్ అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

తొమ్మిది మందికి ఒక్కరే

ఐటీడీఏ లో కీలకమైన ప్రత్యేక చిన్నతరహా జలవనరుల విభాగాన్ని ఏళ్ల తరబడి నిర్లక్ష్యం వెంటాడుతోంది. ఈఈ పోస్టు 2020 మే నుంచి ఖాళీగా ఉండి ఇన్‌ఛార్జితో కొనసాగుతుంది. కేఆర్‌పురం డివిజన్ పరిధిలో తొమ్మిది ఏఈఈ ఉద్యోగాలకు గాను ఒక్కరు మాత్రమే ఉన్నారు. కేఆర్‌పురం సెక్షన్‌లో నలుగురికి ఒక్కరు పనిచేస్తున్నారు. జీలుగుమిల్లి మండలంలో మూడు, పోలవరం మండలంలో రెండు ఖాళీగా ఉన్నాయి. సాగు నీటి వనరుల నిర్వహణలో కీలకమైన లష్కర్లు అయిదు మండలాల్లో పదహారు మందికి ఒక్కరూ లేకపోవడం గమనార్హం.

నిర్మానుష్యంగా ఐటీడీఏ ప్రాంగణం

● ఐటీడీఏ ఏపీవో (సాధారణ) దాదాపు ఏడాది కాలంగా గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టరేట్ (అమరావతి)లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు ఏపీవోగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ● ప్రాజెక్టు వ్యవసాయాధికారి పోస్టు ఐదేళ్లుగా ఖాళీగా ఉండటంతో ప్రాజెక్టు ఉద్యానాధికారి ఇన్‌ఛార్జిగా ఉన్నారు. దీంతో ఈ రెండు ఉద్యోగాలు నామమాత్రంగా ఉన్నాయి. ప్రతిపాదనలు, మంజూరు సాధనలు లేక కుంటుపడ్డాయి. ● డిప్యూటీ డీఎంహెచ్‌వో ఉద్యోగం ఏడాదిగా ఖాళీగా ఉంది. పులిరామన్నగూడెం పీహెచ్‌సీ వైద్యుడు ఇన్‌ఛార్జిగా ఉన్నారు. ● ఐటీడీఏలో అకౌంట్స్ అధికారి ఉద్యోగం మూడు నెలలుగా ఖాళీగా ఉంది. పీవో దాని బాధ్యతలు చూస్తున్నారు. ఐటీడీఏ విభాగంలో రెండు సీనియర్, ఒక జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. బుట్టాయగూడెం ఏటీడబ్ల్యూవో ఉద్యోగం ఏడాదిగా ఇన్‌ఛార్జితో కాలక్షేపం చేస్తోంది. ఖాళీల భర్తీ కోసం ఉన్నతాధికారులకు లేఖలు రాశామని ఐటీడీఏ అధికారులు పేర్కొన్నారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..

జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ? బుట్టాయగూడెం నుంచి కంగాలవారిగూడెం వరకు, కృష్ణాపురం నుంచి పైడావారిగూడెం రహదార్లు కంకర పైకి తేలి, గుంతలతో నిండి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **-కృష్ణమోహన్, కంగాలవారిగూడెం**

✔ రహదారి నిర్మాణానికి అంచనాలు రూపొందించి, ప్రతిపాదనలు పంపుతున్నాం. మంజూరు కాగానే పనులు చేస్తాం.
- హరికృష్ణ, ర.భ.శాఖ డీఈ, జంగారెడ్డిగూడెం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ? దిప్పకాయలపాడు రాజు చెరువు వద్ద తాగునీటి పైపులైను నుంచి నీరు లీకై వృథా అవుతున్నాయి. చాలా రోజులుగా ఈ సమస్య ఉన్నా పట్టించుకోవడం లేదు.
- కె.సుబ్బారావు, స్థానికుడు

✔ వెంటనే సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.
- కె.కిరణ్‌కుమార్ ఎంపీడీవో, కొయ్యలగూడెం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ? జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఎస్సీ పేటలో డ్రెయిన్లు వ్యర్థాలతో నిండిపోవడంతో మురుగు పారడం లేదు. తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. **- వెంకటేశు, జంగారెడ్డిగూడెం**

✔ పూడిక తీయిస్తాం. **- కేవీ రమణ, కమిషనర్**

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి ఎన్‌వీఎన్ కాలనీ శివారు ప్రాంతాల్లో ఒక్కోసారి తాగునీరు సరఫరా కావడం లేదు. **- వెంకటేశ్వరరావు, స్థానికుడు**

✔ శివారు ప్రాంతాలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం. **- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**

?ముస్లిం వీధిలో పందుల సంచారం ఎక్కువగా ఉంటుంది. పరిసరాలను అపరిశుభ్రంగా మార్చుతున్నాయి.- **రహీం, స్థానిక యువకుడు.**

✔పందుల యజమానులకు నోటీసులు జారీ చేసి వాటిని పట్టణానికి దూరంగా తరలించే విధంగా చర్యలు తీసుకుంటాం.
- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్.

పొగాకు ఉత్పత్తులపై పన్నుల రద్దుకు వినతి

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పొగాకు ఉత్పత్తులపై కేంద్రం విధించిన పన్నులను రద్దు చేయాలని కోరుతూ జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రాలు 18, 32 రైతు సంఘం నాయకులు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్‌కుమార్‌ను చింతలపూడిలోని ఆయన కార్యాలయంలో గురువారం కలిసి వినతిపత్రం అందించారు. పొగాకు రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు రైతు నాయకులు తెలిపారు.

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న పొగాకు రైతులు

చింతలపూడి, న్యూస్‌టుడే: పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం పరిధిలో ఉన్న అగ్నిమాపక శకటం కాలపరిమితి పూర్తి కావడంతో పక్కన పెట్టామని, దీని స్థానంలో నూతన వాహనాన్ని సమకూర్చేలా చర్యలు చేపట్టాలని అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

● చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగ, పింఛనుదారుల బకాయిలు సుమారు రూ.35 వేల కోట్లు వెంటనే చెల్లించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌కు ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా 5 రోజులపాటు జరిగే మహోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఏఎస్పీ సుస్మిత సూచించారు. జంగారెడ్డిగూడెం మండలం తాడువాయిలోని భద్రకాళీ సమేత వీరేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భక్తులకు ఎండ తీవ్రత తగలకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలను విధిగా అమర్చాలని సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చెప్పారు. నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాలను ముందుగానే ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని చెప్పారు. ఏఎస్పీ వెంట జంగారెడ్డిగూడెం సీఐ సుభాశ్, ఎస్సై వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద సిబ్బందికి సూచనలు చేస్తున్న ఏఎస్పీ

పశు వైద్యశాలలో తనిఖీ

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ప్రభుత్వం కల్పిస్తున్న పశుబీమా పథకాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధకశాఖ ఇన్‌ఛార్జి సంయుక్త సంచాలకుడు గోవిందరాజు సూచించారు. బుట్టాయగూడెం పశువైద్యశాలలో గురువారం ఆయన వార్షిక తనిఖీ చేశారు. మండలంలోని పశువైద్యశాలలతోపాటు రైతు సేవా కేంద్రాల దస్త్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుబీమా పథకానికి ప్రభుత్వం 85 శాతం రాయితీ కల్పిస్తుందని చెప్పారు. పశువైద్యుల ఖాళీలను త్వరలోనే ప్రభుత్వం భర్తీ చేయనుందని పేర్కొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న గోవిందరాజు

బీసీ చైతన్య సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా..

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: బీసీ చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొయ్యలగూడేనికి చెందిన చిటికిన రమేష్ ఎంపికయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెలగల దుర్గారావు నుంచి నియామక పత్రాన్ని గురువారం ఏలూరులో జరిగిన సంఘ సమావేశంలో అందుకున్నట్లు రమేశ్ చెప్పారు. బీసీల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

'12న సార్వత్రిక సమ్మె'

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 12న నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శుక్లబోయిన రాంబాబు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో కలిసి ఎంఈవో సీహెచ్.వెంకటేశ్వరరావుకు ఈ మేరకు గురువారం సమ్మె నోటీసు అందజేశారు.

ఆసుపత్రి నిర్మాణం త్వరగా పూర్తిచేయాలి : ఆయుష్ డీడీ

కామవరపుకోట, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు గ్రామాల్లో ఆసుపత్రి భవనాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయుష్ శాఖ ఏలూరు జోన్-2 రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ (ఆర్‌డీడీ) కె.వి. కుమార్‌బాబు తెలిపారు. గురువారం తడికలపూడిలో రూ.30లక్షలతో నిర్మాణం జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రగడవరం, రాజవరం, ముండూరు, పోలవరం, కొవ్వూరు గ్రామాల్లో త్వరలో నిర్మాణాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నిర్మాణం త్వరగా జరిగేలా చూడాలని స్థానిక హోమియో డాక్టర్ రఫియా పర్వీన్ షేక్‌కు సూచించారు.

పనులు పరిశీలిస్తున్న కుమార్‌బాబు

అటుగా వెళ్లాలంటే.. ముక్కు మూసుకోవాల్సిందే..

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణం ఏలూరు రోడ్డులోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ప్రధాన మురుగు కాలువ చెత్త, వ్యర్థాలతో నిండి అధ్వానంగా మారింది. తాగి పడేసిన టీ గ్లాసులు, ప్లాస్టిక్ సీసాలు పేరుకుపోయి మురుగు పారేందుకు వీలులేకుండా ఉంది. దీంతో ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. ఈ పరిస్థితిపై మున్సిపల్ కమిషనర్ రమణ స్పందిస్తూ.. పూడికతీయిస్తామని చెప్పారు.

అడ్డూ.. అదుపూ లేని మట్టి దందా..

మెట్ట మండలాల్లో అడ్డగోలు తవ్వకాలు

టి.నరసాపురం, కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: మెట్ట మండలాల్లో మట్టి దందా అధికమయ్యింది. ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు పొందకుండానే అక్రమార్కులు రాత్రి పగలూ తేడా లేకుండా మట్టి, కంకరతో వ్యాపారం చేస్తూ తమ జేబులు నింపుకొంటున్నారు. కొండగుట్టలు, కాల్వలు, చెరువుల నుంచి నిత్యం భారీ మొత్తంలో మట్టి తవ్వి టిప్పర్లు, ట్రాక్టర్లతో తరలిస్తున్నా, ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

గట్టు మాయం... గత వైకాపా ప్రభుత్వంలో మొదలైన మట్టి దందాకు కూటమి ప్రభుత్వంలోనూ కొనసాగుతోంది. అక్రమార్కుల దెబ్బకు టి.నరసాపురం మండలం పరిధిలో చింతలపూడి ఎత్తిపోతల పథకం గట్టు దాదాపు కనుమరుగయ్యింది. కేతవరంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం ప్రభుత్వ అనుమతితో కొంత మట్టి తవ్వి తరలించారు. ఇదే అదనుగా కొందరు అక్రమార్కులు ఆ ప్రాంతంలో కంకర తవ్వి, రాత్రి పగలు తేడా లేకుండా ఇతర మండలాలకు తరలిస్తూనే ఉన్నారు. బొర్రంపాలెం, వెంకటాపురం, మక్కినవారిగూడెం, బండివారిగూడెం, అప్పలరాజుగూడెం వంటి గ్రామాల్లో యథేచ్ఛగా చెరువుల నుంచి మట్టి తవ్వకాలు కొనసాగుతూనే ఉన్నాయి. కొయ్యలగూడెం మండలంలో రాజవరం, దిప్పకాయలపాడు, కన్నాపురం గ్రామాల్లో మట్టి తవ్వకాలు అధికం అయ్యాయి. మంగపతిదేవిపేట, యర్రంపేట గ్రామాల్లో జిరాయితీ భూముల్లో అనుమతులు లేకుండా భారీగా తవ్వకాలు జరిపి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. అడపాదడపా దాడులతో కొన్ని కేసులు నమోదవుతున్నా, అక్రమార్కులు వాటిని లెక్కచేయకుండా తమ దోపిడీని కొనసాగిస్తున్నారు.

రాజవరంలో చెరువు మట్టి తవ్వకాలు

చేపలు వేటాడితే పడవలు సీజ్ చేస్తాం: పీవో

పోలవరం, న్యూస్‌టుడే: గోదావరిలో పదిహేను రోజుల వరకు చేపల వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు ఐటీడీఏ పీవో రాములునాయక్ తెలిపారు. మండలంలో గురువారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ట్రైకార్ సంస్థ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులతో కలిసి పీవో పాతపోలవరం రేవులో చేపపిల్లలు వదిలిపెట్టారు. అనంతరం పీవో మాట్లాడుతూ మత్స్యకారుల జీవన ప్రమాణాలు ఆర్థికాభివృద్ధి కోసం మత్స్యసంపద పెంపొందించడం కోసం ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేస్తుందని అందుకే గోదావరిలో 30 లక్షల చేపపిల్లలు వదిలిపెట్టినట్లు ప్రకటించారు. అంతకు ముందు పోలవరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పీ4 గదిని ఇరువురు కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖాధికారి రాజ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ మంగారావు, ఎంపీడీవో శ్రీనివాసబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పోలవరం రేవులో చేప పిల్లలు వదిలిపెడుతున్న ట్రైకార్ సంస్థ ఛైర్మన్, ఐటీడీఏ పీవోలు

50 మీటర్ల పొడవు.. మురుగు మడుగు

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: రామవరం పంచాయతీ మల్లారంలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. డ్రెయినేజీ వ్యవస్థ లేక.. మురుగు ఇళ్ల మధ్య నిలిచి దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఆనుకుని 50 మీటర్ల వరకు మురుగు కదలకుండా నిలిచి ఉంటోంది. దోమల బెడదతో నిత్యం నరకం అనుభవిస్తున్నామని వాపోతున్నారు. సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కదిపితే కరుస్తాం..!

వేలేరుపాడు, న్యూస్‌టుడే: వేలేరుపాడులోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు శునకాలకు ఆవాసాలుగా మారాయి. నిత్యం సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉండే మండల పరిషత్, తహసీల్దారు, ఎంఈవో కార్యాలయాల్లో వీధి కుక్కలు సేదతీరుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గుంపులుగా చేరి దాడికి పాల్పడుతున్నాయి. దీంతో వృద్ధులు, మహిళలు ఆయా కార్యాలయాలకు రావాలంటేనే భయపడిపోతున్నారు. ఇప్పటికైనా వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పాత చట్టాన్ని అమలు చేయాలి: సీపీఎం

వేలేరుపాడు గ్రామీణ, టి.నరసాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన 'వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' రద్దు చేసి పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గురవారం స్థానిక పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. టి.నరసాపురంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద కూడా కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు.

జంగారెడ్డిగూడెం పట్టణం, కామవరపుకోట, న్యూస్‌టుడే: సీపీఎం ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం, కామవరపుకోటలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయా తహసీల్దార్లకు వినతిపత్రాలు అందించారు.

టి.నరసాపురంలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నిధులు వచ్చాయి.. పనులెప్పుడు..

పోలవరం, న్యూస్‌టుడే: రేపల్లెవాడ - పోలవరం రహదారి గోతులతో అధ్వానంగా మారింది. పోలవరం, ఇటుకలకోట, వింజరం, ప్రగడపల్లి, చేగొండపల్లి పంచాయతీల పరిధిలోని 22 గ్రామాల ప్రజలు, రైతులు నిత్యం రాకపోకలు సాగించే రెండో ప్రధాన మార్గం ఇది. ద్విచక్ర వాహనచోదకులు తరచూ గోతుల్లో పడి గాయపడుతున్నారు. వర్షాకాలం వస్తే నీళ్లతో నిండిన గోతుల కారణంగా వాహనదారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా సాంకేతిక కారణాలతో విడుదల కాలేదు. ఎట్టకేలకు ప్రస్తుతం నిధులు మంజూరైనా పనులు చేపట్టకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై ర.భ.శాఖ డీఈ హరికృష్ణను సంప్రదించగా రేపల్లెవాడ నుంచి ఇటుకలకోట వరకు రూ.3.80 కోట్లు మంజూరయ్యాయని, పనులు ఖరారు చేశామని త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు.

బోడిగూడెం వద్ద దెబ్బతిన్న రహదారి

చెల్లిని కొట్టిన అన్నయ్యపై కేసు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: తనకు ఇస్తానన్న పొలం అడిగినందుకు చెల్లిని కర్రతో కొట్టిన అన్నపై కేసు నమోదు చేసినట్లు ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ తెలిపారు. దెందులూరు మండలం రామారావుగూడెంకు చెందిన నంబూరి ఊహ భర్తతో గొడవపడి మండలంలోని మత్తేవారిగూడెంలో పుట్టింటి వద్దే ఉంటుంది. ఈ నెల 1న తనకు వివాహ సమయంలో ఇస్తానన్న పొలం ఇవ్వమని తన అన్నయ్య ఉచ్చుల నవీన్‌ను అడిగింది. దీంతో నవీన్ కోపంతో పొలం కావాలంటావా అని ఊహను కర్రతో ఇష్ట మొచ్చినట్లు కొట్టాడు. ఆమెకు దెబ్బలు తగలడంతో ద్వారకాతిరుమల పీహెచ్‌సీలో వైద్యం చేయించుకుంది. ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

పాత నిందితుడి బైండోవర్

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో సారా స్థావరాలపై దాడులు చేసినట్లు సీఐ అశోక్ గురువారం తెలిపారు. ఈ దాడుల్లో లింగపాలెం మండలం ఈస్ట్ యడవల్లికి చెందిన వెంకటేశ్వరరావు అదుపులోనికి తీసుకొని స్థానిక తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా అతడిపై బైండోవర్ నమోదు చేసినట్లు తెలిపారు. సారా కేసుల్లో అతడు పాత నిందితుడు. చింతలపూడి మండలంలోని మద్యం దుకాణాలను తనిఖీ చేసి నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు.

ఇసుక లారీ పట్టివేత

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: జీలుగుమిల్లి శివారులో పోలీసులు గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఒక లారీని గుర్తించి పట్టుకున్నారు. జంగారెడ్డిగూడెం వైపు నుంచి జీలుగుమిల్లి వైపునకు వెళ్తుండగా పట్టుకుని స్వాధీనం చేసుకుని ఏఎస్ఐ సుబ్బారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కోడి పందేల స్థావరంపై దాడి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం జాజులకుంటలో కోడి పందేల స్థావరంపై పోలీసులు గురువారం దాడి చేశారు. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.1,100, ఒక కోడి పుంజును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సుధీర్ తెలిపారు.

అక్కడే బాగుంది.. ఇక్కడేముంది..

ఉపాధి లేక అవస్థలు పడుతున్న నిర్వాసితులు

తాడువాయి(జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: భవిష్యత్తు బాగుంటుందనే ఆశతో పోలవరం ముంపు ప్రాంతాల నుంచి పునరావాసానికి వచ్చినా తమ తలరాత మారడం లేదని నిర్వాసితులు వాపోతున్నారు. ప్రాజెక్టు 41.15 కాంటూరు పరిధిలోని పోలవరం, వేలేరుపాడు, కుక్కునూరు మండలాలకు చెందిన నిర్వాసిత కుటుంబాలకు 2022 ఆగస్టులో గోదావరి వరదల సమయంలో జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెంలో పునరావాసం కల్పించారు. నాటి నుంచి నేటి వరకు కాలనీల్లో సరైన ఉపాధి లేకపోవడంతో నిర్వాసితులు దయనీయ పరిస్థితుల్లో కాలం వెళ్లదీస్తున్నారు. పస్తులుండలేక వ్యవసాయ పనులకు వెళ్తామన్నా.. సక్రమంగా లేకపోవడంతో దిక్కుతోచడం లేదని వాపోతున్నారు. ఇటీవల కాలనీలో అధికారులు ఏర్పాటు చేసిన గ్రామ సభలో కాలనీని ప్రత్యేక పంచాయతీగా చేసి ఆయా నిధులతో ఉపాధి కల్పన చేయడంతోపాటు మౌలిక వసతులు సమకూర్చాలని నిర్వాసితులు ప్రాధేయపడ్డారు.

చల్లవారిగూడెం పునరావాస కాలనీ వివరాలు	
మంజూరైన గృహాలు :	3905
నిర్మాణం పూర్తయినవి :	2452
నివాసముంటున్న కుటుంబాలు:	600లకుపైగా

పనులు కల్పించాలని అడుగుతున్నాం..

నాలుగేళ్ల కిందట కాలనీకి వచ్చాం. మేము వచ్చినప్పుడు కాలనీ ఎలా ఉందో ఇప్పుడూ అంతే. వేలేరుపాడులో ఉండగా టీ కేఫ్ నడిపేవాడిని. ఖర్చులు పోనూ నెలకు రూ.25వేల వరకు మిగిలేది. ప్రస్తుతం పనులు ఏమీ ఉండటం లేదు. కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో వాటిల్లో పనిచేసేందుకు అవకాశం కల్పించాలని గుత్తేదారులు, అధికారులను అడుగుతున్నాం.
- బద్దె ప్రేమ్‌కుమార్, శ్రీరామపురం

ఇల్లు గడవటం కష్టంగా ఉంది

మాది తాటుకూరుగొమ్ము గ్రామం. స్వగ్రామంలో పదెకరాల భూమి కౌలుకు తీసుకుని మినుములు, కంది, మిర్చి వంటి పంటలు పండించే వాడిని. ఏడాదికి ఖర్చులు పోనూ రూ.2 లక్షల వరకూ ఆదాయం వచ్చేది. కాలనీకి వచ్చిన తర్వాత ఇల్లు గడవటం కష్టంగా మారింది.
- పెరుమాళ్ల నరసింహారావు

రుణాలిచ్చి ఆదుకోవాలి..

అయిదేళ్ల కిందట కాలనీకి వచ్చాం. ఉపాధి అవకాశాలు సరిగా లేక కూలీ పనులకు వెళ్లాల్సి వస్తోంది. కాలనీలో మహిళలకు రుణాలు ఇచ్చి ఇస్తరాకులు, పచ్చళ్ల తయారీ వంటి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తే అందరికీ ఉపాధి దొరుకుతుంది. మహిళలకు కుట్లు, అల్లికలపై శిక్షణ ఇచ్చి ఆదాయ మార్గాలను చూపాలి. కాలనీలో చదువుకున్న వారు ఉన్నారు. వారికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. **- పడాల సంతోషి, శివగిరి**

'నిర్వాసితుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఉపాధి అవకాశాల మెరుగుకు కృషి చేస్తాం.' అని ఐటీడీఏ పీవో రాములునాయక్ తెలిపారు.

దస్తావేజు పోయినది

ఏలూరు జిల్లా, టి.నరసాపురం మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన కర్పూరపు చిన్నపుల్లారావు తండ్రి వెంకట రామారావు అను నాకు సంబంధించిన 448/1లో 394 చ॥గ॥ స్థలం ఒరిజినల్ సవరణ దస్తావేజు నెం.2704/2006 తేది.23-12-2006. ఈ దస్తావేజు ఇంటి వద్ద నుండి బొర్రంపాలెం సెంటర్‌లో ది.29-01-2026 తేదీన జిరాక్స్ తీసుకొని వస్తుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

99087 17451

IN THE COURT OF THE HON'BLE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION):: ELURU:: W.G.DIST., S.O.P. No. 1/2026

Between:
1. Shaik Hussainbi @ Hussain Be,
2. Shaik Baji ... Petitioners
And
Kamavarapukota Sub-Post Office, Kamavarapukota ... Respondents

NOTICE

Please take notice that the above said matter is posted to 20-02-2026 at about 10.30 hours before the Hon'ble Prl. Civil Judge (Senior Division) Court, 12 Term Deposit Bonds each bond of Rs.5,000/- total Rs.60,000/- 1).82BB945239, 2).82BB945240, 3).82BB945241, 4).82BB945242, 5).82BB945499, 6).82BB945500, 7).82BB945501, 8).82BB945502, 9).82BB945503, 10).82BB945504, 11).82BB945505, 12).82BB945506, Eluru for the appearance of above named respondent either in person or through their counsel to submit answer to the claim of petitioners in the above case. If you fail to appear as said the matter would be decided in your absence as per law.

Sd/- **K.Srinivas,**
Advocate for the Petitioners

(c) eenadu

నూజివీడు
•నూజివీడు •కైకలూరు

పీజీఆర్ఎస్ ఫిర్యాదుపై డీఎల్పీవో విచారణ

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి పంచాయతీలో జల్‌జీవన్ మిషన్ పనుల నిర్వహణ, తాగునీటి కుళాయిల పంపిణీలో అవకతవకలపై, నీటి పన్ను బకాయి వివరాలపై గ్రామస్థుడు మన్నేపల్లి ఆదాం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇటీవల ఫిర్యాదు చేశారు. దీనిపై గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏలూరు డీఎల్పీవో వై. అమ్మాజీ విచారణ చేపట్టారు. పంచాయతీ దస్త్రాలను తనిఖీ చేసి సంబంధిత రికార్డులను ఆమె వెంట తీసుకువెళ్లారు. దీనిపై పూర్తి నివేదిక జిల్లా కలెక్టరుకు అందించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. రక్షిత తాగునీటి పథకం అపరిశుభ్రంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేసి శుభ్రపరచాలని ఆదేశించారు. ఇందులో పంచాయతీ ఈవో గిరిజ కుమారి, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

పారదర్శక సేవలే లక్ష్యం

అడవినెక్కలం (ఆగిరిపల్లి), న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి, పౌరులకు సత్వర పారదర్శక సేవలే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో బి. భార్గవి తెలిపారు. ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం, నెక్కలం గొల్లగూడెం గ్రామాల్లో గురువారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయాలను తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు రిజిస్టర్లు, పలు సర్వేల పురోగతి, మన మిత్ర వాట్సాప్ సేవలు, ఇంటి పన్ను వసూళ్లు, బస్సుస్టాండ్, ప్రధాన రహదారిలో ఆక్రమణలను పరిశీలించారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

సచివాలయ సిబ్బందిని ప్రశ్నిస్తున్న ఎంపీడీవో భార్గవి

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు: 80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు: 93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు: 73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి: 90594 84862	ముదినేపల్లి: 8008574693

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ? ముదినేపల్లి ప్రధాన సెంటరులో వంతెనపై దీపాలు లేక రాత్రి వేళ కారుచీకటి ఉంటోంది. అటు వెళ్లాలంటే భయమేస్తోంది. - **రాజు, ముదినేపల్లి**

✔ వంతెనపై స్తంభాలు లేక దీపాలు వేయడానికి వీలు కలగడం లేదు. స్తంభాల ఏర్పాటుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - **రమేశ్, పంచాయతీ కార్యదర్శి**

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని శృంగవరప్పాడు నుంచి గుమ్మళ్లపాడు వెళ్లే మార్గంలో కొన్ని రోజులుగా పంచాయతీ వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి సమయంలో పాదచారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. దీనిపై స్థానికులు హనుమాన్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వెలగని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయించారు.

ఇళ్ల స్థలాల పంపిణీలో అంతులేని అవినీతి: కామినేని

కైకలూరు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీలో అంతులేని అవినీతి చోటు చేసుకుందని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. స్థానిక ట్రావెలర్స్ బంగ్లాలో గురువారం ఆర్డీవో అచ్యుత అంబరీశ్, గృహ నిర్మాణ సంస్థ ఈఈ సత్యనారాయణతో కలిసి రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కైకలూరు 100 ఎకరాల లేఅవుట్లలో 3,072 పట్టాలు ఇవ్వగా 2,714 పట్టాలు మంజూరు చేసినట్లు అధికారులు వివరించారు. అయితే అధికశాతం ఇందులో ఫోర్జరీ సంతకాలతో దొంగ పట్టాలు, ఇద్దరేసి లబ్ధిదారులకు ఒకటే పట్టా ఇచ్చినట్లు గుర్తించినట్లు పలువురు నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేసి గతంలో ఎన్ని పట్టాల రిజిస్ట్రేషన్లు చేశారు. లబ్ధిదారుల వివరాలపై విచారణ చేయాలని ఆదేశించారు. ఇదే లేఅవుట్లో రూ.220 కోట్లు ఖర్చు చేసినా కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని అసహనం వ్యక్తం చేశారు.

వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

అవినీతికి తావివ్వద్దు.. నియోజకవర్గంలోని ఇళ్ల స్థలాల్లో మట్టి పూడిక, [illegible] ఎమ్మెల్యే తెలిపారు. అవినీతికి తావు లేకుండా అర్హులకు మిగతా స్థలాలు అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాల్లో 48 లే అవుట్లలో ఖాళీ ప్లాట్లు ఉండగా సుమారు 4 వేల స్థలాలు ఖాళీగా ఉన్నట్లు అధికారులు వివరించారు. కొత్తగా 4,504 మంది ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం.. మండవల్లి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. రూ. 7.70 కోట్ల నిధులతో ఏర్పాటు చేయనున్న మండలంలోని ఇంగిలిపాకలంక - పెనుమాకలంక ప్రధాన రోడ్డు మార్గానికి కూటమి శ్రేణులతో కలిసి గురువారం భూమిపూజ నిర్వహించారు.

సాగుదారులకు బాసట.. ఫార్మర్ రిజిస్ట్రీ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: రైతులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 'ఫార్మర్ రిజిస్ట్రీ' నమోదు ప్రక్రియ చేపట్టింది. దీంతో సాగు భూమి ఉన్న ప్రతి రైతుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తారు. ఈ విధానంలో పీఎం కిసాన్‌తో పాటు భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది తప్పనిసరి కానుంది.

మండలం	నమోదు లక్ష్యం	చేసినవారు
ముదినేపల్లి	8527	6392
మండవల్లి	6417	2162
కైకలూరు	4461	1393
కలిదిండి	7571	1012
చాట్రాయి	9802	8928
ఆగిరిపల్లి	11830	9518
ముసునూరు	9972	9286
నూజివీడు	10,694	9669

మళ్లీ అవకాశం.. 11 అంకెల విశిష్ట గుర్తింపు (యూనిక్ ఐడీ) సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) ప్రక్రియను గ్రామాల్లో రైతు సేవాకేంద్రాల్లో వీఏఏలు నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఈ ప్రక్రియ నిర్వహించారు. రిజిస్ట్రీ చేసుకోని రైతులకు తిరిగి మళ్లీ అవకాశం కల్పించారు. సంబంధిత భూ యజమాని, ఆధార్ కార్డు నంబరు, భూమి పట్టాదారు పాసు పుస్తకం వివరాలు నమోదు చేస్తే ఆధార్‌తో అనుసంధానించిన చరవాణి నంబరుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది.

నమోదు చేస్తున్న వీఏఏ

ఇదీ ప్రయోజనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సాయం, ఎరువుల రాయితీలు, పంటల బీమా, పంట దిగుబడుల విక్రయాలతో పాటు అవసరమైన పంట రుణాలు పొందాలంటే ఈ సంఖ్య తప్పనిసరి కానుంది.

తప్పనిసరిగా చేయించుకోవాలి

ప్రభుత్వ పథకాలు వర్తించేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి. భవిష్యత్తులో దీనినే ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రైతులందరూ సకాలంలో నమోదు చేసుకోవడం ద్వారా పీఎం కిసాన్ నిధులు సైతం రైతులు ఖాతాలో జమవుతాయి. **- జి.వెంకటమణి, ఏడీఏ, మండవల్లి**

సాయిబాబాకు విశేష పూజలు

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం సాయిబాబా ఆలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకుడు దీపక్ పాండ్యే స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించి హారతులిచ్చారు. ధూప దీప నైవేద్యం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

నేడు మంత్రి పార్థసారథి పర్యటన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు, ఆగిరిపల్లి మండలాల్లో శుక్రవారం జరిగే పలు కార్యక్రమాల్లో మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొంటారని పార్టీ కార్యాలయం ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటలకు ఆగిరిపల్లిలో మెగా గ్యాస్ కనెక్షన్ స్మార్ట్ మీటర్ ప్రారంభోత్సవం, 9.30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో పుష్ కార్ట్స్ ప్రారంభం, 10 గంటలకు బడ్జెట్ సమావేశం, 11 గంటలకు తెదేపా కార్యాలయంలో నిర్వహించే ప్రజా దర్బార్‌లో, అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పాల్గొంటారని తెలిపారు. కూటమి నాయకులు, శ్రేణులు హాజరు కావాలని కోరారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: అత్యవసరంగా విద్యుత్తు లైన్ల నిర్వహణ కారణంగా 6వ తేదీ ఉదయం 9.30 నుంచి 11.30 వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు ఈఈ సత్యనారాయణ తెలిపారు. హాజరయ్యపేట, కమ్మరిపేట, దండం గార్డెన్స్, జీఎంహెచ్ ఏరియా లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. ★ హనుమాన్ జంక్షన్ రోడ్డులో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పొట్టి శ్రీరాములు బొమ్మ, ద్వారకా సెంటర్, చిన్న గాంధీ బొమ్మ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరానిలిపేస్తారన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కూటమితోనే సాగునీటి సంఘాలకు పునరుజ్జీవం

కైకలూరు, న్యూస్‌టుడే: గత వైకాపా సర్కారు సాగునీటి సంఘాలను నీరసపరిచేందుకు చేస్తే వాటికి పునరుజ్జీవం కల్పించి కూటమి ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చిందని డీసీ ఛైర్మన్ పొత్తూరి వాసురాజు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి అధ్యక్షతన అమరావతిలో గురువారం నిర్వహించిన సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశానికి మండలంలోని డీసీ, టీసీ ఛైర్మన్లు, సభ్యులు స్థానిక ట్రావెలర్స్ బంగ్లా నుంచి ర్యాలీగా తరలివెళ్లారు. వాసురాజు మాట్లాడుతూ అయిదేళ్ల అభివృద్ధి ఎరుగని పంట కాలువలు, మురుగు డ్రెయినేజీల ఆధునికీకరణకు ముఖ్యమంత్రి రూ. కోట్లాది నిధులు అందించారని తెలిపారు. డీసీ వైస్ ఛైర్మన్ పెద్దిరాజు, టీసీ ఛైర్మన్లు ఏసురాజు, కన్నా ముసలయ్య, రమేశ్‌బాబు, పి. వాసు పాల్గొన్నారు.

కైకలూరు: అమరావతి సభకు వెళ్తున్న నాయకులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సాగునీటి సంఘాల పునరుజ్జీవం.. రైతుల భాగస్వామ్యం పేరిట ప్రభుత్వం గురువారం అమరావతిలో నిర్వహించిన సమావేశానికి మండలం నుంచి సాగునీటి సంఘాల అధ్యక్షులు తరలివెళ్లారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం నుంచి కార్లపై ర్యాలీగా తరలివెళ్లారు. పెదగొన్నూరు డీసీ ఛైర్మన్ గుడిశేవ సురేశ్, బొమ్మినంపాడు, ప్రొద్దువాక, వైవాక, కోమర్రు, వేమవరప్పాడు, చేవూరు సంఘాల అధ్యక్షులు జ్ఞానప్రసాద్, సీతారామయ్య, పోతురాజు సోమేశ్వరరావు, రామకృష్ణ, వసంతరావు, శాయన ప్రసాద్ పాల్గొన్నారు.

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గం నుంచి సాగు నీటి సంఘాల అధ్యక్షులు గురువారం తరలి వెళ్లారు. నూజివీడు, చాట్రాయి, ఆగిరిపల్లి, ముసునూరు మండలాల నుంచి వచ్చిన అధ్యక్షులు నూజివీడు తెదేపా కార్యాలయం వద్ద నుంచి పార్థసారథి ఏర్పాటు చేసిన బస్సుల్లో తరలి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు వాసు, గద్దే రఘు తదితరులున్నారు.

'గాంధీ పేరు తొలగించడం సరికాదు'

మండవల్లి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీజీ పేరు తొలగించడం సరికాదని సీపీఎం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ అన్నారు. ఈ పథకానికి మహాత్ముడి పేరును పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మండవల్లిలో తహసీల్దార్ గోపాల్‌కు వినతిపత్రం అందించారు. వీబీజీరామ్‌జీ పథకంతో ఉపాధి కూలీలకు 125 రోజులు పని కల్పిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా పథకంతో పొందుపరిచిన నిబంధనలు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు.

ప్రమాదాల నివారణకు ఏం చేస్తున్నారు?: ఎంపీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రహదారులపై బస్సు ప్రమాదాల నివారణకు ఏయే చర్యలు చేపడుతున్నారని ఎంపీ మహేశ్‌కుమార్ గురువారం పార్లమెంటులో ప్రశ్న వేశారు. ఇందుకు కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమాధానమిచ్చారు. బస్సు ప్రమాదాలను నివారించేందుకు కఠిన నిబంధనలు అమలు చేయనున్నట్లు చెప్పారు. అంతర్రాష్ట్ర సర్వీసులకు అఖిల భారత టూరిస్ట్ నిబంధనలు అమలు చేయాలని ఉత్తర్వులిచ్చినట్లు మంత్రి తెలిపారు.

పిచ్చి మొక్కల తొలగింపు.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని రామన్నగూడెం రహదారిలో ఉన్న జగనన్న కాలనీలో నియంత్రిక వద్ద పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించినట్లు ఏఈ సత్యనారాయణ తెలిపారు. 28న 'నియంత్రికను అల్లుకున్న పాదులు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించి చర్యలు తీసుకున్నారు.

చెరువు భూమిని ఆక్రమిస్తే చర్యలు: సబ్ కలెక్టర్

ముసునూరు, న్యూస్‌టుడే: చెరువు భూమిని ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న హెచ్చరించారు. ముసునూరు మండలం చింతలవల్లి నాగళ్ల రామయ్యకుంట చెరువును ఎన్నో ఏళ్ల నుంచి రైతులకు సాగుకు, పశువులు నీరు తాగేందుకు ఎంతో ఉపయోగపడుతుందని.. కొంతమంది వ్యక్తులు ఆక్రమించి సాగు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఇటీవల రైతులు, గ్రామస్థులు కలెక్టరుకు, సబ్ కలెక్టర్‌కు, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. గురువారం సబ్ కలెక్టర్ ఆ చెరువు భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను విచారించారు. ఈ చెరువు భూమి కోర్టులో ఉందని ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాట్రేనిపాడులో ఎన్నెస్పీ కాలువను పరిశీలించారు. దీనిపై నివేదికను తయారుచేసి అందించాలని కోరారు. తహసీల్దార్ ప్రశాంతి పాల్గొన్నారు.

చింతలవల్లిలో విచారణ చేస్తున్న వినూత్న

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని అన్నవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం స్టడీ మెటీరియల్ నూజివీడు మండల పీఆర్‌టీయూ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయిని విజయకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మండల శాఖ అధ్యక్షులు వీబీ రాజేంద్రప్రసాద్, భోగి ప్రసాద్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యాపారి ఆత్మహత్య

బలిజిపేట, న్యూస్‌టుడే: మనస్తాపంతో వ్యాపారి ఆత్మహత్య చేసుకున్న ఘటన బలిజిపేట మండలంలో చోటుచేసుకుంది. ఏఎస్సై రమణ వివరాల మేరకు.. పార్వతీపురం జిల్లా బలిజిపేట మండలంలోని గౌరీపురం గ్రామ చెరువును వ్యాపారి సైదు సత్యనారాయణ(52) లీజుకు తీసుకుని చేపలు పెంచుతున్నాడు. ఏలూరు జిల్లా కైకలూరుకు చెందిన ఆయన మొదటి భార్య చనిపోగా, కొన్నాళ్ల క్రితం రెండో పెళ్లి చేసుకున్నాడు. మూడేళ్లుగా గరుగుబిల్లి మండలం రావుపల్లిలో నివాసముంటున్నాడు. చేపల వ్యాపారంలో సుమారు రెండు నెలల క్రితం రూ. లక్షల్లో నష్టం వచ్చింది. ఇదే కారణంతో అతని భార్యతో గొడవలు పడగా, ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పులు కావడం, భార్యతో గొడవ నేపథ్యంలో మనస్తాపానికి గురైన ఆయన గురువారం ఉదయం గౌరీపురం చేపల చెరువు వద్ద క్రిమిసంహారక మందు తాగాడు. ఈ విషయం తెలుసుకున్న సమీప బంధువులు పార్వతీపురం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు ఏఎస్సై తెలిపారు. శవానికి పోస్టుమార్టం చేయించి కైకలూరు బంధువులకు అప్పగించినట్లు ఆయన చెప్పారు.

ప్రమాదం 'అంచున' ప్రయాణం!

కలిదిండి, న్యూస్‌టుడే: ఉప్పుటేరు తీరంలోని రహదారులపై వాహనదారులు 'ప్రమాదం అంచున ప్రయాణం' చేయాల్సి వస్తోంది. గుర్వాయిపాలెం నుంచి సంతోషపురం మీదుగా మూలలంక వెళ్లే మార్గంలోని రోడ్డు అంచులు కోతకు గురయ్యాయి. ఈ ప్రాంతంలో ఆక్వా చెరువులు విస్తరించడంతో నిత్యం మేత, మందులు, రొయ్యలు, చేపలతో భారీ లోడు వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. భారీ వాహనాలు ఎదురుగా వస్తున్న సమయంలో ఆటోలు, ద్విచక్ర వాహనాలు కోతకు గురైన రోడ్డు అంచులపై తడబడుతున్నాయి. కాస్త పట్టు జారితే చోదకులు కింద పడిపోతున్నారు. ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రోడ్డు అంచులు పటిష్ఠంగా ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

గుర్వాయిపాలెం-మూలలంక మార్గంలో రహదారి అంచు

రహదారిపై మురుగు..

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి-గన్నవరం ప్రధాన రహదారిలో సినిమా థియేటర్ ఎదురుగా ఉన్న వీధిలో మురుగు నీరు పారేందుకు దారి లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఫలితంగా దుర్వాసన వస్తోందని, దోమలు వ్యాపించడంతో వ్యాధులు ప్రబలుతున్నాయని ఆ ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశీలించి మురుగు నీరు నిల్వ కుండా చర్యలు చేపడతామని డిప్యూటీ ఎంపీడీవో బి. ఆనంద్‌బాబు వివరించారు.

సంపద కేంద్రం శుభ్రంగా.. రహదారి చెత్తగా..

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు, చెత్త నుంచి ఆదాయం తెచ్చేందుకు ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించి చెత్త సంపద కేంద్రాలను నిర్మించింది. అధికారులు మాత్రం వాటిని వినియోగంలోకి తీసుకురావడంలో విఫలమయ్యారు. అందుకు నిదర్శనమే బొమ్మినంపాడు చెత్త సంపద కేంద్రం. దానిని వినియోగించకుండా ఎంతో శుభ్రంగా ఉంచుతున్నారు. దాని సమీపంలోని రహదారి పక్కనే చెత్త కుప్పలుగా పోస్తున్నారు. దీంతో గ్రామస్థులు అటు వెళ్లాలంటే ముక్కుమూసుకుంటున్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో అశోక్‌ను సంప్రదించగా.. వెంటనే సంపద కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకువచ్చి, రహదారి పక్కన చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

గృహ నిర్మాణాలను మార్చి 15 లోపు పూర్తి చేయాలి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సెంటు స్థలంలో నిర్మాణ దశలో వివిధ గృహాలను మార్చి 15 నాటికి గృహాలను పూర్తి చేసుకోవాలని నూజివీడు గృహ నిర్మాణ సంస్థ ఈఈ ఎం. రామోజీనాయక్ తెలిపారు. నూజివీడు పట్టణ మండల పరిధిలో 12 లేఅవుట్‌లలోని లబ్ధిదారులు ఈ విషయాలను గుర్తించాలని సూచించారు. పట్టణంలోని ఎమ్మార్ అప్పారావు కాలనీలో గృహాల లబ్ధిదారులతో బుధవారం రాత్రి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రూ. 50, ఎస్టీలకు రూ. 75 వేలు ఆర్థిక సాయం చేస్తుందని తెలిపారు. లబ్ధిదారులు ఈ స్థలంలో గృహాలను నిర్మించకపోతే వాటిని రద్దు చేసి మరొకరికి కేటాయిస్తామని స్పష్టం చేశారు. 2,737 గృహాలకు 1401 పూర్తయ్యాయన్నారు. వీరి అకౌంట్లలో రూ. 32.52 కోట్లు నగదు జమ చేసినట్లు తెలిపారు. అసలు ప్రారంభం కానివి 341 ఉండగా బేస్‌మెంట్ స్థాయిలో 828, రూఫ్ లెవల్‌లో 129 ఉన్నాయని తెలిపారు. ఇదే ఆఖరి అవకాశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఎండీ. నజీమా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈఈ రామోజీనాయక్

'ఉపాధి హామీకి తూట్లు పొడవద్దు'

ముసునూరు, న్యూస్‌టుడే: గ్రామీణ పేద ప్రజల ఆర్థిక భరోసా కల్పించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మోదీ ప్రభుత్వం తూట్లు పొడిచిందని సీపీఎం మండల కార్యదర్శి కొడవలి శ్రీనివాసరావు అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని గురువారం ముసునూరు తహసీల్దార్ ప్రశాంతిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కార్మికులను బానిసలుగా మార్చేలా ఉన్న లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలికేలా చట్టాలను మార్చడం తగదన్నారు. నూతనంగా తీసుకొచ్చిన పథకాన్ని రద్దు చేయాలన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న శ్రీనివాసరావు

భూ సమస్యల పరిష్కారంపై శ్రద్ధ చూపాలి: ఆర్డీవో

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలోని భూ సమస్యలపై వస్తున్న దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారంపై శ్రద్ధ చూపాలని ఆర్డీవో అచ్యుత అంబరీశ్ రెవెన్యూ అధికారును ఆదేశించారు. స్థానిక ట్రావెలర్స్ బంగ్లాలో గురువారం ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 22ఏ సమస్యలు, జాయింటు ఎల్పీఎం నంబర్ల సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మండవల్లి మండలం ఉనికిలి, కలిదిండి మండలం గుర్వాయిపాలెం, భాస్కరరావుపేట, ముదినేపల్లి మండలం వైవాక గ్రామాల్లో మండల స్థాయిలో పరిష్కరించే సమస్యలు రైతుల వద్ద ఉన్న సంబంధిత ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేసి వేగంగా పూర్తి చేయాలన్నారు. దేవస్థాన భూముల సమస్యలు ముందుగా ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తదుపరి చర్యలపై ముందుకెళ్లాలని సూచించారు. రంగనాయక స్వామి, మిలటరీ భూ సమస్యలను ఎమ్మెల్యేతో కలిసి ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమీక్షిస్తామన్నారు. నాలుగు మండలాల తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

మానవతావాదిని కోల్పోవడం బాధాకరం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సంఘసేవకుడు, మానవతావాది, ఉత్తమ ఉపాధ్యాయుడిగా పేరు గడించిన గోవిందరావు మృతి సమాజానికి తీరని లోటని ప్రముఖ పారిశ్రామికవేత్త మూల్పూరి లక్ష్మణ స్వామి అన్నారు. గురువారం నూజివీడులోని ఆయన స్వగృహం వద్ద విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకుడు ఈమని శేషయ్య అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు బొబ్బిలి సాయిబాబు, ఆర్టీసీ కృష్ణప్రసాద్, కార్యదర్శి సోమయాజులు తదితరులు పాల్గొని ఆయన చిత్ర పటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చోరీ నిందితుడి అరెస్టు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లిలో ఇటీవల వరుస చోరీలకు పాల్పడిన నిందితుడిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు... భీమవరం మండలం డేగాపురం గ్రామానికి చెందిన ఓలేటి దుర్గా మల్లేశ్వరరావు ముదినేపల్లి వై. జంక్షన్, అలేఖ్య అపార్టుమెంటులో ద్విచక్ర వాహనం, కిరాణా దుకాణంలో చోరీలకు పాల్పడ్డాడు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించి గాలిస్తున్న క్రమంలో గురువారం ఉదయం ముదినేపల్లి ప్రధాన కూడలిలో అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో గుర్తించి అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి కైకలూరు కోర్టుకు తరలించగా రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వీరభద్రరావు తెలిపారు.

తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి..

ముసునూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని దాతలు రాయంకుల రామారావు, కొల్లి గంగారాం అన్నారు. గురువారం ముసునూరు మండలం గుడిపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు దాతలు ఉదయం, సాయంత్రం శుభ దినం భోజనం, పండ్లు, మిఠాయిలు, బిర్యానీ రోజూ అందిస్తున్నారని ప్రధానోపాధ్యాయుడు నాగబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని చేరాలంటే క్రమశిక్షణ, బాధ్యతతో విద్యను అభ్యసించాలన్నారు. పదిలో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు, ప్రతిష్ఠలు తేవాలన్నారు. రాయంకుల లక్ష్మణరావు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఆహారం అందిస్తున్న దాతలు

వాషింగ్ మిషన్ వితరణ.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: తుక్కులూరులోని జేబీఎల్ హోం (వృద్ధుల ఆశ్రమం)కు నూజివీడు రూరల్ ఎస్.ఐ. లక్ష్మణబాబు గురువారం వాషింగ్ మిషన్ బహూకరించారు. ఇటీవల కుటుంబ సభ్యులతో ఆశ్రమాన్ని సందర్శించారు. ఆయనకు వృద్ధులు తాము దుస్తులు ఉతుక్కునేందుకు అవస్థలు పడుతున్నామని, ఒక వాషింగ్ మిషన్ అందించాలని కోరారు. స్పందించిన ఆయన వెంటనే వాషింగ్ మిషన్‌ను కొనుగోలు చేసి జేబీఎల్ హోం నిర్వాహకులకు అందించారు.

అగ్రిగోల్డ్ సమావేశానికి తరలిరావాలి.. కలిదిండి, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి అవలంబించాల్సిన చర్యలపై శుక్రవారం ఉదయం విజయవాడ హనుమాన్ పేటలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించే రాష్ట్రస్థాయి సభకు తరలి రావాలని బాధితుల సంఘం కైకలూరు శాఖ అధ్యక్షుడు చక్కా జగన్ గుప్తా గురువారం ఒక ప్రకటనలో కోరారు. అగ్రి గోల్డ్ సంస్థలో స్థలాలు, పొలాలు, కొనుగోలు చేసిన ఖాతాదారులు, ఏజెంట్లు సంబంధిత ధ్రువ పత్రాల జిరాక్సు కాపీలను తీసుకురావాలని సూచించారు.

అవి ఇవి అన్నీ

'కొత్త పథకంతో నయవంచన'.. కలిదిండి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని వీబీజీరామ్‌జీగా మార్పు చేసి ఉపాధి కూలీలను కేంద్ర ప్రభుత్వం వంచనకు గురి చేస్తోందని సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి మహంకాళిరావు అన్నారు. ఈ మేరకు పథకానికి పాత పేరునే కొనసాగించాలని కలిదిండి రెవెన్యూ కార్యాలయంలో డీటీకి గురువారం నాయకులతో కలిసి వినతిపత్రం అందించారు. గతంలో ఉపాధిహామీ పథకానికి కేంద్రం 90 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా వీబీజీరామ్‌జీతో 60 శాతం మాత్రమే ఇస్తూ రాష్ట్రంపై భారం మోపుతోందని ఆరోపించారు. ఇందులో సీపీఎం నాయకులు భాస్కరరావు, నాగేంద్రరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సలహాలు ఇవ్వాలి.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మామిడి పరిశోధన కేంద్రాన్ని రైతు సంఘం ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడి యల్లమందరావు, నియోజకవర్గ రైతు నాయకులు ఎన్. నరసింహ మామిడి శాస్త్రవేత్తలు కనకమహాలక్ష్మి, శాలిరాజు కలిశారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల్లో మామిడి తోటలకు వివిధ తెగుళ్లు వచ్చే అవకాశం ఉందని తోటలను పరిశీలించి సలహాలు సూచనలు అందించాలని కోరారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి..

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఈ నెల 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆస్పత్రితో పాటు పట్టణంలో పలు ప్రదేశాల్లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెలో పాల్గొని హక్కులను సాధించుకోవాలన్నారు.

పశు వైద్య శిబిరాలతో మేలు.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పశు వైద్య శిబిరాలతో.. పాడి రైతులకు మేలు చేకూరుతుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ నూజివీడు డివిజన్ ఉప సంచాలకుడు డా. జి. రమేశ్ తెలిపారు. ఆగిరిపల్లి పశువైద్య శాల ఆవరణలో గురువారం 'మండవ ఫౌండేషన్' సహకారంతో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులను పరిశీలించి, వైద్య సలహాలు, రైతులకు కావాల్సిన ఔషధాలను అందజేశారు. ఈ శిబిరంలో 70 గేదెలు, 700 గొర్రెలు, మేకలకు డీ-వార్మింగ్ ఔషధాలు వేశారు. కార్యక్రమంలో మండవ ఫౌండేషన్ ప్రతినిధి డా. బెల్లం సుబ్బారావు, మండల తెదేపా నాయకుడు చవటపల్లి విక్టర్ బాబు, ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకుడు డా. కె. నరసింహారావు, పశువైద్యాధికారి డా. సీహెచ్ హనుమంతురావు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుకు ఔషధాలు అందజేస్తున్న రమేశ్, సుబ్బారావు తదితరులు

అధిక ఎరువుల వినియోగంతో చేటు

కైకలూరు, న్యూస్‌టుడే: వ్యవసాయ సాగులో అధిక మోతాదులో ఎరువులు, రసాయనికాల వినియోగం పంటలకు చేటు చేస్తాయని జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ హబీబ్ బాషా అన్నారు. గురువారం మండలంలోని వింజరంలో పంటల నమోదు, మట్టి నమూనాల సేకరణ ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి రైతు సాగు వివరాలను రైతు సేవా కేంద్రాల సిబ్బందికి తెలియజేయడంతో పాటు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. దీంతో పాటు ఫార్మర్ రిజిస్ట్రీలోనూ నమోదు చేసుకుని 11 అంకెల విశిష్ట సంఖ్యను పొందాలన్నారు. దీంతో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలకు అర్హులవుతారని తెలిపారు. ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. ఇందులో ఏడీఏ పార్వతి, ఏవో దివ్య, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

మట్టి నమూనా సేకరణ పద్ధతులను వివరిస్తున్న డీఏవో హబీబ్ బాషా

నమోదు తప్పనిసరి.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రతి రైతు సాగు చేస్తున్న పంటల వివరాలను ఈ-పంటలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ బాషా అన్నారు. మండలంలోని అప్పారావుపేటలో గురువారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించి రైతుల నుంచి వివరాలను సేకరించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి మోతాదుకు మించి ఎరువులు వాడరాదని తెలిపారు. ప్రకృతి సాగు కోసం ఎంపిక చేసిన 6 గ్రామాల్లో మట్టి నమూనాలు సేకరించారు. ఇందులో ఏడీఏ వెంకటమణి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

వంతెన దాటాలంటే దడే

సామర్లకోట నుంచి బిక్కవోలు, ద్వారపూడి వెళ్లే కెనాల్ రహదారిలో బిక్కవోలు-బలభద్రపురం మధ్యలో ప్రమాదకరంగా ఉన్న వంతెన ఇది. శిథిలావస్థకు చేరడంతో పాటు ఇరువైపులా రక్షణ గోడలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. వంతెన వెడల్పు చిన్నదిగా ఉండటంతో పాటు రాత్రి వేళల్లో ఇక్కడ విద్యుత్తు దీపాలు లేకపోవడంతో వాహనదారులు తరచూ ప్రమాదాల పాలవుతున్నారు. ఇటీవల ఇక్కడ రహదారికి మరమ్మతులు చేసిన అధికారులు దీనిని మాత్రం పట్టించుకోలేదు.

-ఈనాడు, కాకినాడ

కమనీయం.. నృత్యరూపకం

కాకినాడ రామకృష్ణారావుపేటలోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ప్రదర్శించిన నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది. వేంకటేశ్వరస్వామి కల్యాణ వైభోగంపై ఈషా ఫైన్ ఆర్ట్స్ కూచిపూడి, భరత నాట్య కళాకారుల ప్రదర్శన భక్తులను మంత్రముగ్ధులను చేసింది. -న్యూస్‌టుడే, గాంధీనగర్

నిధులు రావు.. పూర్తికావు

నిలిచిన ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

జిల్లాలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు శిథిల భవనాల్లోనే కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రం కాకినాడలోనూ కీలక శాఖ కార్యాలయాలకు సొంత గూడు కరవైంది. నిర్మాణాలు ప్రారంభించినా నిధులు ఇవ్వక మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో అటు ఉద్యోగులు, ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆగిన నగరపాలక సంస్థ కార్యాలయం పనులు

ఏడేళ్లుగా అతీగతీ లేదు

కాకినాడలో తూనికలు, కొలతల శాఖ డిప్యూటీ కంట్రోలర్, అసిస్టెంట్ కంట్రోలర్, ఇన్‌స్పెక్టర్ల కార్యాలయానికి ఏడేళ్ల కిందట కేంద్ర ప్రభుత్వం రూ.1.50 కోట్లు మంజూరు చేసింది. గుత్తేదారు గ్రౌండ్ ఫ్లోర్ నిర్మించి, బిల్లులు రాక పనులు ఆపేశారు. కేంద్ర నిధులను వైకాపా ప్రభుత్వం దారి మళ్లించింది.

అయిదేళ్లుగా అవస్థలు

కాకినాడ నగరపాలక సంస్థ నూతన భవన నిర్మాణాన్ని జీ+4 విధానంలో రూ.38 కోట్ల స్మార్ట్‌సిటీ నిధులతో అయిదేళ్ల కిందట ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం ఈ నిధులను వేరే పనులకు మళ్లించింది. దీంతో నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. గత అయిదేళ్లుగా నగరపాలక సంస్థ విభాగాలను నాలుగుచోట్ల నిర్వహిస్తున్నారు. ఒకేచోట అందే సేవలకు వేర్వేరు ప్రదేశాలకు ప్రజలు కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

మధ్యలో వదిలేశారు

జిల్లాలో మత్స్యకారులకు పథకాలు, కార్యక్రమాల అమలు పర్యవేక్షించే మత్స్యశాఖ భవన నిర్మాణాన్ని మధ్యలో వదిలేశారు. కాకినాడ ఏటిమొగ వద్ద రూ.1.90 కోట్లతో కార్యాలయాల సముదాయానికి పనులు చేపట్టారు. స్మార్ట్‌సిటీ నిధులిచ్చినా జగన్ ప్రభుత్వం దారిమళ్లించడంతో నిర్మాణం ఆగిపోయింది.

వందేళ్లు దాటిన భవనంలోనే...

బ్రిటిష్ కాలంలో నిర్మించిన, వందేళ్లు దాటిన శిథిల భవనంలోనే కాకినాడ అర్బన్ తహసీల్దారు కార్యాలయం నిర్వహిస్తున్నారు. రూ.5.20 లక్షల సీఎస్‌ఆర్ నిధులతో తాత్కాలిక మరమ్మతులు చేసినా పరిస్థితిలో మార్పు రాలేదు. వైకాపా హయాంలో సీఎండీఎఫ్ కింద రూ.35 లక్షలతో కొత్త భవనానికి శంకుస్థాపన చేశారు. ఒక్క పైసా విడుదల చేయకపోవడంతో పనులు ప్రారంభించలేదు. వర్షం వస్తే ఉద్యోగులు, సందర్శకులు భయపడుతున్నారు.

పాడాకు మంచి రోజులు!

రూ.100 కోట్ల నిధులకు ప్రతిపాదనలు

కాకినాడ కలెక్టరేట్: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన పాడా(పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ)కు మంచి రోజులు రానున్నాయి. రూ.3 కోట్ల నిధులతో దీని నిర్వహణకు చర్యలు చేపట్టినా, సకాలంలో అందక అధికారులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఐఏఎస్ స్థాయి అధికారిని పాడా పీడీగా నియమించాల్సి ఉన్నా.. ఇప్పటి వరకు డిప్యూటీ కలెక్టర్లతో సరిపెట్టారు. ప్రస్తుతం బీసీ కార్పొరేషన్ ఈడీ, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు పీడీగా వ్యవహరిస్తున్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులు, ఇతర కార్యకలాపాలను పాడా నుంచి పర్యవేక్షిస్తున్నారు. లోటుపాట్లను అధిగమించి పాడాను మరింత బలోపేతం చేసేందుకు కసరత్తు మొదలుపెట్టారు. రాష్ట్ర బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించేలా ప్రయత్నాలు మొదలుపెట్టారు.

శాఖలవారీ అవసరాల గుర్తింపు

ఇప్పటికే శాఖల వారీగా నియోజకవర్గంలో ఉన్న అవసరాలను గుర్తించారు. దస్త్రాలను జిల్లా కలెక్టర్ ఆమోదంతో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు పంపించి, రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు సమీకరణకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. దీనిపై పాడా పీడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు.

శిశు మరణాల నియంత్రణలో జీజీహెచ్ ఘనత

పదేళ్లలో 30 నుంచి 3 శాతానికి తగ్గుదల

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ జీజీహెచ్‌లోని ఎన్ఐసీయూలో నవజాత శిశు మరణాల రేటు దశాబ్దంలోనే అత్యల్పంగా నమోదైందని సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి, ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్ తెలిపారు. 2016లో 30 శాతం ఉన్న మరణాల రేటు 2026 జనవరి నాటికి 3 శాతానికి తగ్గి ఘనతను సాధించిందని చెప్పారు. ఆసుపత్రిలో గురువారం చిన్నపిల్లల విభాగం హెచ్‌వోడీ డా.మాణిక్యాంబ అధ్యక్షతన శిశుమరణాలపై సమీక్ష సమావేశం, అభినందన సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే శిశు మరణాల రేటు జీజీహెచ్‌లోనే తక్కువగా ఉందన్నారు. బరువు లేమితో పుట్టిన శిశువులకు కూడా సమగ్రంగా, నాణ్యమైన వైద్యం అందించడంలో ఎన్ఐసీయూ విభాగం విశేష ప్రతిభ కనబరిచిందన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్లు డా.రాంబాబు, డా.విజయభాస్కర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.వెంకటేశ్వర్లు, డా.సూర్యనారాయణ, డా.అలీషా, వైద్యులు, నర్సులు, పీజీలు, ఇతర సిబ్బందిని సత్కరించి అభినందించారు. ఎన్ఐసీయూకి ప్రభుత్వం అందించిన మౌలిక సదుపాయాలు, కోరమాండల్ ఇంటర్నేషనల్, ఎస్‌బీఐ సీఎస్ఆర్ ద్వారా అందించిన ఆధునిక వైద్య పరికరాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు.

సమావేశంలో పాల్గొన్న సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డా.ఎ.విష్ణువర్ధన్, వైద్యులు

సూచనలిస్తున్న కలెక్టర్, చిత్రంలో డీఈవో

పదిలో మెరుగైన ఫలితాలే లక్ష్యం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు జిల్లాలో వంద రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఆయన ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు. సీ, డీ గ్రేడుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మార్చి 16 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించి, నూరుశాతం ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించే ఉద్దేశంతో జీఎఫ్ఎల్ఎన్ పరీక్షలు సక్రమంగా నిర్వహించాలన్నారు. డీవైఈవోలు కేవీవీ సత్యనారాయణ, శర్మ, అధికారులు ఎం.వెంకటరావు, ఏసీ రమణి, శ్రీరాం, తదితరులు పాల్గొన్నారు.

◆ జనవరి 28న సఖినేటిపల్లి మండలం టేకిశెట్టి పాలెంలో 23 మంది విద్యార్థులతో వెళ్తోన్న పాఠశాల బస్సు పంటకాలువ పక్కన ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీ కొట్టింది.

◆ గత నెల 29న సామర్లకోట మండలం రాయుడుపాలెం వద్ద పాఠశాలకు ఆటోలో వెళ్తోన్న విద్యార్థులను టిప్పర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లక్ష్మి ఐశ్వర్య అనే విద్యార్థిని అక్కడికక్కడే మృతిచెందగా, ఆరుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి.

బడీడు బాలలకు భద్రతేదీ..?

రోజూ ప్రమాదకరంగా రాకపోకలు

గండేపల్లి, న్యూస్‌టుడే: పాఠశాలలకు విద్యార్థులను తీసుకెళ్లే ఆటో, బస్సులు ఇటీవల ప్రమాదాలకు గురవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. రవాణా, పోలీస్‌శాఖల పర్యవేక్షణ లేక చోదకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

ఆటోచోదకులూ.. ఇలా వద్దు..

సామర్థ్యం లేని ఆటోల్లో పాఠశాలలకు తీసుకెళ్లడం.. నాలుగు నుంచి ఆరుగురు విద్యార్థులు ప్రయాణించే ఆటోల్లో 10 నుంచి 15 మందిని ఎక్కించుకోవడం ప్రమాదకరంగా మారుతోంది. ఆటో వెనుక, కుడివైపు, ఎడమవైపు గ్రిల్స్ ఏర్పాటు చేయకపోవడం, చిన్నారులను వెనుక కూర్చోబెట్టడం, పుస్తకాల బ్యాగులు, భోజనం బ్యాగులు తగిలించడంతో వేలాడుతూ ఉండడంతో వెనుక వచ్చే వాహనాలు కనిపించకపోవడం, అతివేగం తదితర కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఆటో వెనుక పడిపోయేలా కూర్చున్న విద్యార్థులు

నిబంధనలు పాటించాలి

ప్రతి బస్సు పసుపు రంగుతో, పాఠశాల, కళాశాల పేరు ఉండాలి. సామర్థ్యం (ఫిట్‌నెస్) ఉన్న వాహనాలనే యాజమాన్యాలు నడపాలి. డ్రైవర్‌తో పాటు క్లీనర్ ఉండాలి. బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు జాగ్రత్తలు వహించాలి. అత్యవసర సమయంలో బయటకు వచ్చేందుకు ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉండాలి.

చర్యలు తీసుకుంటాం

యాజమాన్యాలు లైసెన్స్ ఉన్న డ్రైవర్లను పెట్టుకోవాలి. ప్రతి బస్సుకు క్లీనర్ (అటెండెంట్) ఉండేలా చూడాలి. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోవద్దు. నిబంధనలు పాటించకుంటే కేసులు కడతాం.

- కె.ప్రసాద్. ఎంవీఐ, పెద్దాపురం

20వ వర్ధంతి
9వ వర్ధంతి

కీ.శే. గంగుమళ్ళ వెంకట్రావు గారు, కీ.శే. గంగుమళ్ళ సత్యవతి గారు
జననం: 1940 మరణం: 6-2-2006 జననం: 1941 మరణం: 04-12-2016

మీ పెంపకమే మా ఉన్నతి... మీ జీవనమే మాకు ఆదర్శం... మీ మాటలే మాకు స్ఫూర్తి.

వ్యవస్థాపకులు:
శ్రీ సత్యనారాయణ నర్సరీ, కడియపులంక
శ్రీ సత్యనారాయణ ఫ్లవర్ మర్చంట్స్
Gangumalla

కుమారులు : సత్యనారాయణ, శేషగిరిరావు (తాతాజీ), నాగేశ్వరరావు (నాగేష్)
కోడళ్లు : వెంకట సుబ్బలక్ష్మి, శారద, శాంతిరత్నం
కుమార్తెలు : తిరుమలనాథుని దుర్గ, రత్నం రత్నకుమారి
అల్లుళ్లు : నాగేశ్వరరావు, వీర్రాజు
మనుమరాండ్రు : చందన సత్యశ్రీ, Advocate (G.S.N.), గుండాబత్తుల నిర్మలా గంగాలక్ష్మి, META, USA (G.S.N.), సత్యశ్రీ, Software Eng., Accenture (G.T.J.), సత్యశ్రీ, Software Eng., Accenture (G.N.R.), శ్రీదుర్గ, B.Tech (G.N.R.)
మనుమలు : నాంచారయ్య (చంటి), G.M., APTDC, సత్యకేశవ్, (Google, USA), వెంకటేష్, B.Tech (G.S.N.), వెంకటేష్, BBA (G.T.J.), వెంకటేష్ (G.N.R.)

గంగుమళ్ళ వెంకట్రావు గారి బ్రదర్స్, సిస్టర్స్, వియ్యంకులు, వియ్యపురాళ్ళు
మునిమనుమరాండ్రు: చందన జస్వితశ్రీ, సాత్విక అరుణశ్రీ, కుమారులు, కుమార్తెలు, మనుమలు, మనుమరాండ్రు

శ్రీ సత్యనారాయణ నర్సరీ స్టాఫ్, శ్రీ సత్యనారాయణ ఫ్లవర్ మర్చంట్స్ స్టాఫ్
Cell: 93939 11199, 93939 11188, 93939 11191

SRI SHIRDI SAI
PROTSAHAN
Emboldening Benefaction for Young Achievers

TOP-NOTCH SCHOLARSHIP TEST
For students seeking admission into 6th, 7th, 8th, 9th & 10th classes

JEE MAIN 2025 (B.PLANNING)
All India 1st RANK (PwBD)
I S S HIMNISH
7 years class room Program (6th to 12th)

NEET 2025
STATE 13th RANK
PAAVAN THANAYA
7 years class room Program (6th to 12th)

Lakshya
LAKSHYA IIT/NEET FOUNDATION PROGRAM
6th Class to 10th Class
"Integrated MBIPC Syllabi Revolution" ...is definitely the Future Solution.
Our 5 years LAKSHYA foundation Classroom Contact Program (CCP) is impetus and the motivating force that provides an ideal launch pad for the steadfast and resolutely devoted IIT and Medical aspirants. The program is structured in such a way that the students are thorough on all basic concepts before they leap into greater applications and complex problems.

Maestros in AIMED Exam

STATE 1st 2024-25 GRADE - IX G SRI ANJALI PRANAYA
STATE 1st 2024-25 GRADE - IX G JAYANTH YASHWIN
STATE 1st 2025-26 GRADE - IX K SIRI MADHAVI

Laureates of A.S.Rao Exam

STATE 1st 2024-25 GRADE - X I KASHYAP VAMSI
STATE 2nd 2024-25 GRADE - X V POOJENDRA
STATE 2nd 2025-26 GRADE - X G JAYANTH YASHWIN

Time of Exam 09:30am
All Bank Colony RAJAHMUNDRY
Sun 08 Feb

Exam fee ₹200.
Minimum Scholarship assured for the qualified
Register on or before 7th Feb
For Registration click
www.srishirdisaigroup.com

SRI SHIRDI SAI
EDUCATIONAL INSTITUTIONS
CBSE & STATE - Nursery to XII

All Bank Colony, RAJAHMUNDRY
Shirdi Sai Nagar, KADIAM

For Syllabus/Enrollment

Contact :
8297321119
9281030545

(c) eenadu

నేడు పాదగయలో హైకోర్టు జడ్జి పూజలు

పిఠాపురం, న్యూస్‌టుడే: ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ రవి చీమలపాటి గురువారం రాత్రి పిఠాపురం చేరుకున్నారు. కుమారపురంలోని హోటల్ గోకులంలో ఆయన బస చేశారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ షాన్‌మోహన్ జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందజేశారు. శుక్రవారం జస్టిస్ రవి చీమలపాటి పాదగయ క్షేత్రంలో పూజల్లో పాల్గొంటారు.

జస్టిస్ రవి చీమలపాటికి మొక్క అందిస్తున్న కలెక్టర్

అన్నిరంగాలకు ఆశాజనకంగా కేంద్ర బడ్జెట్

గాంధీనగర్, న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని అన్నిరంగాలకు ఎంతో ఆశాజనకంగా ఉందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కాకినాడ గాంధీనగర్ క్షత్రియ పరిషత్ హాల్లో భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావుతో కలిసి గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్.. రాష్ట్రానికి ఎంతో మేలు చేసేలా ఉందన్నారు. పోలవరం, అమరావతి, రైల్వే ప్రాజెక్టుల వంటి వాటికి నిధుల కేటాయింపుతో వాటి నిర్మాణ పనులు పరుగులు పెడతాయన్నారు. ఆకర్షణీయంగా కనిపించకపోయినా కేంద్ర బడ్జెట్ దేశ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. తొలుత పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి కృష్ణకాంత్ కేంద్ర బడ్జెట్, రాష్ట్రానికి ఒనగూరే ప్రయోజనాలపై వివరించారు. భాజపా నాయకులు యెనిమిరెడ్డి మాలకొండయ్య, యార్లగడ్డ రాంకుమార్, గిరి సత్యనారాయణ, పెండెం శ్రీదేవి, గోడి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, భాజపా నాయకులు

తిరుమల లడ్డూ కల్తీ క్షమించరాని ఘోరం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూను కల్తీ చేయడమే పాపమనుకుంటే.. దానిని వైకాపా నాయకులు బుకాయించడం క్షమించరాని మహా ఘోరమని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లడ్డూ తయారీలో కల్తీ జరిగిందని అత్యున్నత ప్రమాణాలు కలిగిన ఎన్‌డీడీబీ నివేదిక తేల్చిందని.. దీనిని తప్పుదోవ పట్టించేలా వైకాపా నాయకులు ప్రవర్తించడం తగదన్నారు.

హోరాహోరీగా హాకీ పోటీలు

మహిళల జట్ల మధ్య జరుగుతున్న హాకీ మ్యాచ్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కోకనాడ గోల్డ్ కప్ హాకీ టోర్నమెంట్-2026లో మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా కొనసాగాయి. కాకినాడలోని డీఎస్ఏలో రెండోరోజు గురువారం పల్లాడు జిల్లా అదనపు ఎస్పీ పల్లెపతి, జాతీయస్థాయి హాకీ సీనియర్ క్రీడాకారిణి సీహెచ్ రేణుక, శాప్ డైరెక్టర్ రవీంద్ర తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్ ఫౌండర్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.రవిచంద్రప్రసాద్, క్లబ్ అధ్యక్షుడు ఎ.బాబ్జి, కోశాధికారి ఎం.వినయ్ కుమార్ పర్యవేక్షించారు. పీడీలు సత్యగౌరి, సుధారాణి, దీప్తి ఎస్తేర్, క్లబ్ సభ్యులు కన్నా, అవినాష్, హాకీ కోచ్ నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు మ్యాచ్ వివరాలిలా..

మహిళల విభాగం: బీపీసీఎల్‌పై ఎస్ఏఐ(సాయి) భోపాల్ జట్టు 2-1 గోల్స్ తేడాతో గెలిచింది. టాటా నావెల్ అకాడమీపై హాకీ హరియాణా 5-0తో ఘటన విజయం సాధించింది. సోనిపట్ ఎన్‌సీవోఈ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జట్ల మధ్య మ్యాచ్ 0-0తో డ్రాగా ముగిసింది. పురుషుల విభాగం: ఇండియన్ నేవీ, సౌత్ సెంట్రల్ రైల్వే జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 3-3తో డ్రాగా ముగిసింది. కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్ జట్టుపై 4-0తో హాకీ కర్ణాటక జట్టు గెలుపొందింది.

ఆలయం వద్ద కమిటీ సభ్యులతో జనసేన నాయకుడు శ్రీనివాస్

సేనాని అన.. జనసైనికుడి కార్యాచరణ

రూ.10 లక్షల సొంత డబ్బుతో ఆలయాభివృద్ధి

కొత్తపల్లి, న్యూస్‌టుడే: సాధారణంగా ఏ పార్టీలోనైనా నాయకులు, కార్యకర్తలు పదవులు ఆశిస్తుంటారు. జనసేన పార్టీలో కొందరు మాత్రం 'సేనాని మాట నిలబెడుతున్నారు. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం పొన్నాడలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన బుచ్చిలమ్మ(బంగారుపాప) ఆలయానికి ఎన్నికలకు ముందు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పూజలు చేశారు. ఆ సమయంలో ఆలయ నిర్మాణం శిథిల స్థితికి చేరుకున్నట్లు గమనించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థుల సూచనను పవన్‌కల్యాణ్ వివరించారు. అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన పక్షాన ఉన్న జనసేన సీనియర్ నాయకుడు, ప్లానింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ ఆ హామీని తానే నెరవేర్చాలని నిర్ణయించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం ఆలయ కమిటీ అధికారులతో మాట్లాడి శ్రీనివాస్ కమిటీ సభ్యులతో సమావేశమై ఆలయాభివృద్ధికి ఏర్పాట్లు చేశారు. రూ.10 లక్షల సొంత డబ్బుతో నిర్మాణ పనులు చేయించారు. నూతన ఆలయాన్ని ఈ నెల 6న జనసేన పార్టీ ఆధ్వర్యంలో పునఃప్రారంభం చేయనున్నారు. కాగా అదే రోజు ఉత్సవాలు కూడా ప్రారంభం కానున్నాయి. అధినేత హామీని నెరవేర్చడం తనకు చాలా సంతోషంగా ఉందని జనసేన సీనియర్ నేత డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ తెలిపారు.

16 నుంచి కాకినాడలో సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు

గాంధీనగర్ (కాకినాడ), న్యూస్‌టుడే: సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు ఈ నెల 16 నుంచి 18 వరకూ కాకినాడ సూర్యకళామందిరంలో జరుగుతాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తాటిపాక మధు తెలిపారు. గురువారం సాంబమూర్తినగర్‌లోని పీఆర్ భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. మధు మాట్లాడుతూ ఈ సమావేశాలకు జాతీయ కార్యదర్శులు కె.రామకృష్ణ, పి.వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యతో పాటు అన్ని జిల్లాల ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మెడికల్ మాఫియాను అరికట్టాలని, ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరుతూ ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలన్నారు. తోకల ప్రసాద్ అధ్యక్షతన సమావేశంలో జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సభ్యులు పి.సత్యనారాయణ, ఆదినారాయణ, రామకృష్ణ, భవానీ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారాల్లో నష్టం వస్తుందని..

★ దొంగగా మారిన వైనం ★ పోలీసుల అదుపులో నిందితుడు

టి.నగర్ (రాజమహేంద్రవరం): వ్యాపారాల్లో లాభం రావడం లేదని దొంగతనం వృత్తినే ఎంచుకొన్నాడు. చాకచక్యంగా బైక్ దొంగతనాలు ఆరంభించాడు. ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. అతని నుంచి 28 మోడల్ బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశంనగర్ పోలీస్ స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇన్‌ఛార్జి సెంట్రల్ జోన్ డీఎస్పీ శ్రీకాంత్ వివరాలు వెల్లడించారు. పిఠాపురానికి చెందిన సీతా రామలింగేశ్వరరావు బంగారం వ్యాపారం చేసి, నష్టపోయాడు. ఆ తర్వాత ట్రావెల్స్‌లో పెట్టుబడులు పెట్టినా నష్టమే వచ్చింది. ఖరీదైన బైకులు సులువుగా దొంగతనం చేయడం నేర్చుకొన్నాడు. పోలీసులు స్వాధీనం చేసుకున్న వీటి విలువ సుమారు రూ.23 లక్షలుగా నిర్ధారించారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీకాంత్

తలనొప్పి తాళలేక యువకుడి ఆత్మహత్య

కొత్తవలస/వేపాడ, న్యూస్‌టుడే: తలనొప్పి తట్టుకోలేక ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన విజయనగరం జిల్లా కొత్తవలసలో గురువారం వెలుగులోకి వచ్చింది. సీఐ షణ్ముఖరావు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా కాజులూరు మండలం పల్లెపాలెం గ్రామానికి చెందిన బాలుడు (16) కొత్తవలస మండలం చింతలదిమ్మ వద్దగల ఒక ప్రైవేటు డిఫెన్స్ అకాడమీలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్నాడు. తలనొప్పిగా ఉందంటూ బుధవారం సాయంత్రం క్రీడా మైదానానికి వెళ్లకుండా హాస్టల్‌లోనే ఉండిపోయాడు. తిరిగివచ్చిన తోటి విద్యార్థులు చూసేసరికి గదిలోని పంకాకు వేలాడుతూ కనిపించాడు. వెంటనే పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

> 'రంజిత్ సార్.. నేను వెళ్లిపోతున్నా. ఈ తల నొప్పి తాళలేను. చనిపోతే బెటర్ అనిపిస్తోంది. ఇలానే ఉంటే అమ్మానాన్నలకు డబ్బులు దండగ. ఇంక బతకాలనే ఆశ లేదు. చాలా కష్టంగా ఉంది. బుర్ర మొత్తం ఒకటే నొప్పి'.
>
> – విద్యార్థి రాసిన లేఖలో మాటలు

తెల్లవారితే ఇంటికి వెళ్లాల్సి ఉండగా..

తలనొప్పిగా ఉందని, ఇంటికెళ్తానని వికాస్ బుధవారం ఉదయం సెలవు అడిగినట్లు కళాశాల యాజమాన్యం చెబుతోంది. అనుమతి కోసం ఆయన తండ్రికి ఫోన్‌లో సమాచారం ఇవ్వగా గురువారం పంపించాలని సూచించినట్లు చెప్పారు. ఈ క్రమంలో సాయంత్రం సెలవు చీటీతో పాటు ఆత్మహత్య లేఖరాసి అఘాయిత్యానికి పాల్పడినట్లు యాజమాన్యం చెప్పింది.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	19,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	133-00
రిటైల్ లైవ్	160-00
డ్రెస్డ్	232-00
స్కిన్‌లెస్	264-00

ఆర్.సి.నెం.హెచ్.5/544437/2025 జిల్లా ప్రజా పరిషత్, కాకినాడ

పత్రికా ప్రకటన

కాకినాడ రామారావుపేటలో గల జిల్లా ప్రజా పరిషత్ కళ్యాణ మండపమును 2026 మరియు 2027 సంవత్సరములు కాలమునకు విద్యుత్ దీపాలంకరణ, టెంట్ సామాన్లు మరియు కళ్యాణ మండపం అలంకరణ నిమిత్తం ప్రైవేటు సంస్థలకు లీజులకు ఇచ్చుటకు నిర్ణయించడమైనది. బహిరంగ వేలము ది.11-02-2026వ తేదిన జిల్లా ప్రజా పరిషత్ కళ్యాణ మండపము నందు మధ్యాహ్నం గం. 3.00 ని.లకు నిర్వహించబడును.

1. విద్యుత్ దీపాలంకరణ, టెంట్ సామాన్లు కొరకు 1 సం. కాలమునకు రూ.12,00,000/-లు
2. కళ్యాణ మండపం అలంకరణ నిమిత్తం 1 సం. కాలమునకు రూ.12,00,000/-లు కనీస ధరగా నిర్ణయించడమైనది.

బహిరంగ వేలములో పాల్గొనుటకు అనుభవం గల సంస్థలును ఆహ్వానించుచూ ఇతర నియమ నిబంధనలు కొరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, హెచ్ విభాగం లోని రికార్డు రూము నందు ఆఫీసు పనివేళల యందు సంప్రందించవలసినదిగా తెలియజేయడమైనది.

సం/- **ముఖ్యకార్యనిర్వహణాధికారి,** జిల్లా ప్రజా పరిషత్, కాకినాడ

కాకినాడ నగరపాలక సంస్థ
నీటి సరఫరా బైలాల సవరణ నోటిఫికేషన్

ఆర్.ఓ.సి.నెం.9557/25/E3 **ది.05-02-2026**

కాకినాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతము అమలులో ఉన్న 2009 నీటి సరఫరా బైలాలను 1955వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టము ప్రకారము సవరించుటకు ప్రతిపాదనలు రూపొందించబడినది.

తదుపరి కౌన్సిల్ తీర్మానము ననుసరించి కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ మరియు గౌరవనీయ ప్రత్యేక అధికారి, కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ వారు నీటి సరఫరా బైలాలను సవరించు ప్రతిపాదనలను ఆమోదించియున్నారు. సదరు ప్రతిపాదిత నీటి సరఫరా బైలాల ముసాయిదా ప్రకటనను అన్ని ప్రభుత్వ కార్యాలయములు మరియు సచివాలయముల నోటీసు బోర్డుల నందు సమాచారము నిమిత్తము ప్రదర్శించబడినది. కావున సదరు కార్యాలయముల పని గంటలలో సదరు ప్రకటనను పరిశీలించుకొనవచ్చును మరియు ప్రచురింపబడిన తేది నుండి ఆరు వారములలోపున చట్టములో 588(1) సెక్షను ప్రకారము సూచనలు మరియు అభ్యంతరములను తెలియచేయవలసినదిగా ఇందుతో ప్రకటించడమైనది.

సం/- **కమిషనరు (ఎఫ్.ఎ.సి.),** కాకినాడ నగరపాలక సంస్థ.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా | ROSARB RAJAHMUNDRY

5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102. ఫోన్: 0883-2490509. Email : sarrjy@bankofbaroda.com

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం నోటీసు

అనుబంధం-IV-ఎ (రూల్ 6(2) & 8(6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) భౌతికంగా స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అస్సెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

1	ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1. శ్రీ మోటుపల్లి వీర గణేష్, తండ్రి: సత్యనారాయణ, డి.నెం. 1-180, శ్రీనివాస నగర్, మారేడుబాక గ్రామం, మండపేట మండలం, కోనసీమ జిల్లా - 533436. అకౌంట్ నెం: 06070500008272. బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం బకాయి: రూ. 1,44,50,257.39/- (21.04.2025 నుండి వడ్డీ + చట్టపరమైన మరియు ఇతర బ్యాంక్ ఛార్జీలు ఏవైనా ఉంటే).
2	ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1. శ్రీ కర్రి సూర్యనారాయణ, తండ్రి: శ్రీ రాఘవ, 1-57, పోస్ట్ ఆఫీస్ వీధి, పి. వేమవరం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా-533440. అకౌంట్ నెం: 06070500008274. 2. శ్రీ మోటుపల్లి వీర గణేష్ (హామీదారు), తండ్రి: సత్యనారాయణ, డి.నెం. 1-180, శ్రీనివాస నగర్, మారేడుబాక గ్రామం, మండపేట మండలం, కోనసీమ జిల్లా-533436. బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం బకాయి: రూ. 1,44,30,296.64/- (21.04.2025 నుండి వడ్డీ + చట్టపరమైన మరియు ఇతర బ్యాంక్ ఛార్జీలు ఏవైనా ఉంటే).

స్థిరాస్తి యొక్క వివరములు (పైన పేర్కొన్న 1 & 2 ఋణగ్రహీతలకు కలిపి ఒకటే ఆస్తి)
కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం, పెద్దాపురం - గుడివాడ రోడ్డు సమీపంలో, ఆర్.ఎస్ నెం. 247/2ఎ లో గల ఖాళీ స్థలం (వ్యవసాయేతర అవసరాల కోసం మార్చబడినది), విస్తీర్ణం ఎకరా 1.00 సెంట్లు. హద్దులు: ఉత్తరం: ఉమ్మడి బాట, దక్షిణం: ఇతరుల భూమి, తూర్పు: కె. రామారావు గారి భూమి, పడమర: వి. పద్మరాజు గారి భూమి.

రిజర్వు ధర: రూ. 32,50,000/- ధరావత్తు: రూ. 3,25,000/- బిడ్ పెంపుదల: రూ. 15,000/-

ఈ-వేలం తేదీ & సమయం: 13-03-2026, మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు
వేలం ముగిసే వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: 19-02-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 3.00 గం॥ల వరకు

అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ లింక్: https://bankofbaroda.bank. in/e-auction మరియు ఆన్‌లైన్ ఆక్షన్ పోర్టల్ https://baanknet.com నందు చూడగలరు. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 7569961199 నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం: రాజమండ్రి, తేది: 05.02.2026 అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా | ROSARB RAJAHMUNDRY

5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102. ఫోన్: 0883-2490509. Email : sarrjy@bankofbaroda.com

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం నోటీసు

అనుబంధం-IV-ఎ (రూల్ 6(2) & 8(6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) భౌతికంగా స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అస్సెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

1	ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1. శ్రీ యెర్ర కృష్ణ, 9-57, సాయిబాబా గుడి దగ్గర, వడిశలేరు, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533294. అకౌంట్ నెం: 06070500006354. బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం బాకాయి: రూ. 1,19,34,041.33/- (21.04.2025 నుండి వడ్డీ + చట్టపరమైన మరియు ఇతర బ్యాంక్ ఛార్జీలు ఏవైనా ఉంటే).
2	ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1. శ్రీ పోతబత్తుల దుర్గా ప్రసాద్ (ఋణగ్రహీత), 1-323, మహిళా నగర్, మారేడుబాక, మండపేట మండలం, కోనసీమ జిల్లా-533308. 2. శ్రీ యెర్ర కృష్ణ (హామీదారు), 9-57, సాయిబాబా గుడి దగ్గర, వడిశలేరు, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా-533294. అకౌంట్ నెం: 06070500006355. బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం బాకాయి: రూ. 1,19,29,465.95/- (21.04.2025 నుండి వడ్డీ + చట్టపరమైన మరియు ఇతర బ్యాంక్ ఛార్జీలు ఏవైనా ఉంటే).

స్థిరాస్తి యొక్క వివరములు (పైన పేర్కొన్న 1 & 2 ఋణగ్రహీతలకు కలిపి ఒకటే ఆస్తి)
కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం, భీమేశ్వర అవెన్యూస్ సమీపంలో ఉన్న ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర అవసరాలకు మార్చబడింది). దీని విస్తీర్ణం ఆర్.ఎస్ నెం. 3/3సి3బి లో 0.08 ఎకరాలు మరియు ఆర్.ఎస్ నెం. 3/4సి5బి లో 0.43 ఎకరాలు. హద్దులు: ఉత్తరం: సి.హెచ్. వీరబాబు గారి భూమి, దక్షిణం: ఎం. దుర్గా ప్రసాద్ గారి భూమి, తూర్పు: బి. శ్రీనివాస్ గారి భూమి, పడమర: బండి దారి.

రిజర్వు ధర: రూ. 44,00,000/- ధరావత్తు: రూ. 4,40,000/- బిడ్ పెంపుదల: రూ. 15,000/-

ఇ-వేలం తేది సమయం: 13-03-2026, మ॥గం॥ 02.00 ల నుండి సా॥గం॥ 06.00 ల వరకు
వేలం ముగిసే వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: 19-02-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥గం॥ 3.00 ల వరకు

అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ లింక్: https://bankofbaroda.bank. in/e-auction మరియు ఆన్‌లైన్ ఆక్షన్ పోర్టల్ https://baanknet.com నందు చూడగలరు. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 7569961199 నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం: రాజమండ్రి, తేది: 05.02.2026 అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా | ROSARB RAJAHMUNDRY

5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102. ఫోన్: 0883-2490509. Email : sarrjy@bankofbaroda.com

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం నోటీసు

అనుబంధం-IV-ఎ (రూల్ 6(2) & 8(6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) భౌతికంగా స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అస్సెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

1	ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1. శ్రీ కొండ్రెడ్డి శ్రీను, తండ్రి: అప్పారావు, 7-41/2, మార్కెట్ దగ్గర, వడిశలేరు, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533294. అకౌంట్ నెం: 06070500006368. బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం బాకాయి: రూ. 49,91,834.91/- (21.04.2025 నుండి వడ్డీ + చట్టపరమైన మరియు ఇతర బ్యాంక్ ఛార్జీలు ఏవైనా ఉంటే).
2	ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1. శ్రీ [illegible] శ్రీనివాస్ (ఋణగ్రహీత), 2-34, [illegible] వీధి, మారేడుబాక, మండపేట మండలం, కోనసీమ జిల్లా - 533308. అకౌంట్ నెం: 06070500006369. 2. శ్రీ కొండ్రెడ్డి శ్రీను (హామీదారు), తండ్రి: అప్పారావు, 7-41/2, మార్కెట్ దగ్గర, వడిశలేరు, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా-533294. బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం బాకాయి: రూ. 44,79,900.96/- (21.04.2025 నుండి వడ్డీ + చట్టపరమైన మరియు ఇతర బ్యాంక్ ఛార్జీలు ఏవైనా ఉంటే).

స్థిరాస్తి యొక్క వివరములు (పైన పేర్కొన్న 1 & 2 ఋణగ్రహీతలకు కలిపి ఒకటే ఆస్తి)
కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం, భీమేశ్వర అవెన్యూస్ సమీపంలో ఉన్న ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర అవసరాలకు మార్చబడింది). దీని విస్తీర్ణం ఆర్.ఎస్ నెం. 3/3సి2బి లో 0.08 ఎకరాలు మరియు ఆర్.ఎస్ నెం. 3/4సి4బి లో 0.43 ఎకరాలు. అది మొత్తం విస్తీర్ణం 0.51 ఎకరాలు. హద్దులు: ఉత్తరం: [illegible], దక్షిణం: [illegible] గారి భూమి, తూర్పు: [illegible] గారి భూమి, పడమర: బండి దారి.

రిజర్వు ధర: రూ. 51,00,000/- ధరావత్తు: రూ. 5,10,000/- బిడ్ పెంపుదల: రూ. 15,000/-

ఈ-వేలం తేదీ & సమయం: 13-03-2026, మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు
వేలం ముగిసే వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: 19-02-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 3.00 గం॥ల వరకు

అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ లింక్: https://bankofbaroda.bank. in/e-auction మరియు ఆన్‌లైన్ ఆక్షన్ పోర్టల్ https://baanknet.com నందు చూడగలరు. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 7569961199 నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం: రాజమండ్రి, తేది: 05.02.2026 అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా | ROSARB RAJAHMUNDRY

5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102. ఫోన్: 0883-2490509. Email : sarrjy@bankofbaroda.com

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం నోటీసు

అనుబంధం-IV-ఎ (రూల్ 6(2) & 8(6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) భౌతికంగా స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అస్సెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

1	ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1. శ్రీ [illegible], తండ్రి: [illegible], 4-307, [illegible] గుడి వీధి, గొల్లప్రోలు - 533468, కరప మండలం, తూర్పు గోదావరి జిల్లా. అకౌంట్ నెం: 06070500007145. బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం బాకాయి: రూ. 1,26,47,337.76/- (21.04.2025 నుండి వడ్డీ + చట్టపరమైన మరియు ఇతర బ్యాంక్ ఛార్జీలు ఏవైనా ఉంటే).
2	ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1. శ్రీ [illegible] గోవిందు (ఋణగ్రహీత), తండ్రి: [illegible], 14-2-7/48, [illegible], కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533255. అకౌంట్ నెం: 06070500013459. 2. శ్రీ [illegible] (హామీదారు), 4-307, [illegible], గొల్లప్రోలు-533468, కరప మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం బాకాయి: రూ. 1,41,99,777.15/- (21.04.2025 నుండి వడ్డీ + చట్టపరమైన మరియు ఇతర బ్యాంక్ ఛార్జీలు ఏవైనా ఉంటే).

స్థిరాస్తి యొక్క వివరములు (పైన పేర్కొన్న 1 & 2 ఋణగ్రహీతలకు కలిపి ఒకటే ఆస్తి)
[illegible] కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం, పెద్దాపురం మున్సిపల్ ప్రాంతం పరిధిలో ఆర్.ఎస్. నెం. 2-2-16/2బి2 లో [illegible] హద్దులు: [illegible] విస్తీర్ణం ఎకరా 0.50 సెంట్లు.

రిజర్వు ధర: రూ. 22,00,000/- ధరావత్తు: రూ. 2,20,000/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-

ఈ-వేలం తేదీ & సమయం: 13-03-2026, మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు
వేలం ముగిసే వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: 19-02-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 3.00 గం॥ల వరకు

అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ లింక్: https://bankofbaroda.bank. in/e-auction మరియు ఆన్‌లైన్ ఆక్షన్ పోర్టల్ https://baanknet.com నందు చూడగలరు. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 7569961199 నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం: రాజమండ్రి, తేది: 05.02.2026 అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా | RO SARB రాజమండ్రి

5వ అంతస్థు, 36-7-14, కొండూరు స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102. ఫోన్ : 0883-2490509. ఈ-మెయిల్ : sarrjy@bankofbaroda.com

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

APPENDIX- IV-A (రూల్ 6(2) & 8(6) చూడవలెను)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) & 8(6) నిబంధనతో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)కు చెందిన ఆస్తులను సెక్యూర్డు క్రెడిటారుకు తనఖా / ఛార్జి వుంచి నిర్మితం/భౌతికంగా అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా వారిచే బకాయి ఉన్న మొత్తమును రాబట్టుకునేందుకు భౌతిక స్వాధీనం చేసుకుని ""ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ" "అక్కడ ఎలా ఉన్నదో అలానే" మరియు "అక్కడ ఏమి వున్నదో అదే" అనే పద్దతిపై వేలం వేయుటకు నిర్ణయించినారు. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/హామీ ఆస్తు(లు)/బకాయి(లు)/రిజర్వుధర/ఇ-వేలం తేది & సమయము, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తములు ఈ దిగువ వివరముగా తెలుపబడినది.

1	**ఋణగ్రహీత : శ్రీ యెండ్రు పల్లయ్య, తండ్రి : జోగారావు,** 2-11, కుమ్మర వీధి, వేట్లపాలెం, సామర్లకోట-533434. **ఖాతా నెం.06070500010883. హామీదారు : శ్రీ గున్నాబత్తుల స్వామి, తండ్రి : ఏసుబాబు,** 1-230, మెయిన్ రోడ్, చంద్రం పాలెం, పావర, సామర్లకోట మండలం, తూర్పు గోదావరి జిల్లా-533450. **బ్యాంకుకు రావలసిన మొత్తము బకాయి : రూ.1,36,19,473.23 పై.** (తేది. 21-04-2025 నుండి వడ్డీ + లీగల్ / ఇతర బ్యాంక్ చార్జీలు.
2	**ఋణగ్రహీత : శ్రీ గున్నాబత్తుల స్వామి, తండ్రి : ఏసుబాబు,** 1-230, మెయిన్ రోడ్, చంద్రం పాలెం, పావర, సామర్లకోట మండలం, తూర్పు గోదావరి జిల్లా-533450. **ఖాతా నెం.06070500010884. హామీదారు : శ్రీ యెండ్రు పల్లయ్య, తండ్రి : జోగారావు,** 2-11, కుమ్మర వీధి, వేట్లపాలెం, సామర్లకోట-533434. **బ్యాంకుకు రావలసిన మొత్తము బకాయి : రూ.1,36,13,332.02 పై.** (తేది. 21-04-2025 నుండి వడ్డీ + లీగల్ / ఇతర బ్యాంక్ చార్జీలు.

స్థిరాస్తుల వివరములు (పైన పేర్కొన్న 1 & 2 ఋణగ్రహీతలకు కలిపి ఒకటే ఆస్తి)
కాకినాడ జిల్లా, పెద్దాపురం, గుడివాడ గ్రామం దగ్గర, పెద్దాపురం గ్రామం వద్ద ఆర్.యస్.నెం.433/2-ఎ లోని ఎ.1.29 సెంట్లు విస్తీర్ణంతో గల ఖాళీ స్థలము (దీనిని వ్యవసాయేతర అవసరాలకొరకు మార్చబడినది) **హద్దులు : ఉత్తరం** : వి.బసవన్న గారి భూమి, **దక్షిణం** : కె.సాయిబాబు గారి భూమి, **తూర్పు** : గవర్నమెంటు కెనాల్ రోడ్డు, **పడమర** : కె.సాయిబాబు గారి భూమి.

రిజర్వు ధర : రూ.42,00,000/- ధరావత్తు (ఇఎండి) : రూ.4,20,000/- బిడ్ పెంపుదల : రూ.15,000/-

ఇ-వేలం తేది & సమయం : 13-03-2026, మ॥ గం॥ 02-00 ల నుండి సా॥ గ॥.06-00 ల వరకు
వేలం ముగిసే వరకు ప్రతీ 10 నిముషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : 19-02-2026, ఉ॥గం. 11-00 ల నుండి సా.గం.3.00 ల వరకు

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంకు వెబ్‌సైట్ లింక్ : https://bankofbaroda.bank.in/e-auction మరియు ఆన్‌లైన్ ఆక్షన్ పోర్టల్ https://baanknet.com నందు చూడగలరు. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం.: 75699 61199 నందు సంప్రదించగలరు.

తేది : 05.02.2026, ప్రదేశం : రాజమండ్రి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా | RO SARB రాజమండ్రి

5వ అంతస్థు, 36-7-14, కొండూరు స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102. ఫోన్ : 0883-2490509. ఈ-మెయిల్ : sarrjy@bankofbaroda.com

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

APPENDIX- IV-A (రూల్ 6 (2) & 8 (6) చూడవలెను)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) & 8(6) నిబంధనతో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)కు చెందిన అస్తులను సెక్యూర్డు క్రెడిటారుకు తనఖా / ఛార్జి వుంచి నిర్మితం/భౌతికంగా అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా వారిచే బకాయి ఉన్న మొత్తమును రాబట్టుకునేందుకు భౌతిక స్వాధీనం చేసుకుని ""ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ" "అక్కడ ఎలా ఉన్నదో అలానే" మరియు "అక్కడ ఏమి వున్నదో అదే" అనే పద్దతిపై వేలం వేయుటకు నిర్ణయించినారు. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/హామీ ఆస్తు(లు)/బకాయి(లు)/రిజర్వుధర/ఇ-వేలం తేది & సమయము, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తములు ఈ దిగువ వివరముగా తెలుపబడినది.

1	**ఋణగ్రహీత : శ్రీ గుత్తుల వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : అన్నవరం,** 2-35, రెడ్డివారిపాలెం, పసుపల్లి-533228, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **ఖాతా నెం.06070500007108.** **బ్యాంకుకు రావలసిన మొత్తము బకాయి : రూ.1,42,27,025.48 పై.** (తేది.21-04-2025 నుండి వడ్డీ + లీగల్ / ఇతర బ్యాంక్ చార్జీలు. **స్థిరాస్తుల వివరములు :** కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం, పి నాయకంపల్లి రోడ్డు దగ్గర, భీమేశ్వర అవెన్యూస్ దగ్గర, జ్యోతిర్మయి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ దగ్గర, ఆర్ఎస్ నెం.3/3సి4లో ఎ.0.08 మరియు ఆర్ఎస్ నెం 3/4సి6లో ఎ.0.43 విస్తీర్ణం, **మొత్తం కలిపి ఎ.0.51 సెంట్లు విస్తీర్ణం** గల ఖాళీ స్థలం (వ్యవసాయేతర ప్రయోజనాల కోసం మార్చబడింది) **హద్దులు : ఉత్తరం:** ఐ.వెంకట రమణ గారి భూమి, **దక్షిణం:** సిహెచ్. వీరబాబు గారి భూమి, **తూర్పు:** ఐ. శ్రీనివాసులు గారి భూమి, **పడమర** : బండి దారి.
	రిజర్వు ధర : రూ.44,00,000/- ధరావత్తు (ఇఎండి) : రూ.4,40,000/- బిడ్ పెంపుదల : రూ.15,000/-
2	**ఋణగ్రహీత : శ్రీ జలదని వెంకట తేజ, తండ్రి : వెంకటేశ్వర్లు,** 5-77, ఉండ్రాజవరం, పశ్చిమ గోదావరి (జిల్లా), ఆంధ్రప్రదేశ్-534216. **ఖాతా నెం. 06070500007148.** **బ్యాంకుకు రావలసిన మొత్తము బకాయి : రూ.1,26,45,288.09 పై.** (తేది.21-04-2025 నుండి వడ్డీ + లీగల్ / ఇతర బ్యాంక్ చార్జీలు. **స్థిరాస్తుల వివరములు:** కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం-గుడివాడ రోడ్డు దగ్గర, పెద్దాపురం వద్ద, ఆర్ఎస్ నెం.2-2-16/2బి2 లోని ఎ.0.50 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న ఖాళీ స్థలం (వ్యవసాయేతర ప్రయోజనాల కోసం మార్చబడింది) **హద్దులు : ఉత్తరం:** బి.సుబ్బాయమ్మ & కె రాములు గార్ల భూమి, **దక్షిణం** : పి.వీరభద్రరావు గారి భూమి, **తూర్పు** : మహారాణి ధర్మ సత్రం భూమి, **పడమర** : రైతు వారి పుంత మార్గము.
	రిజర్వు ధర : రూ.22,00,000/- ధరావత్తు (ఇఎండి) : రూ.2,20,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
3	**ఋణగ్రహీత : శ్రీ మవిరెడ్డి దుర్గాప్రసాద్, తండ్రి : కృష్ణారావు,** 4-158, గంగమ్మ మల్లి వీధి, వడిశలేరు, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా-533294, ఆంధ్రప్రదేశ్. **ఖాతా నెం.06070500007109.** **బ్యాంకుకు రావలసిన మొత్తము బకాయి : రూ.1,42,56,773.60 పై.** (తేది.21-04-2025 నుండి వడ్డీ + లీగల్ / ఇతర బ్యాంక్ చార్జీలు. **స్థిరాస్తుల వివరములు:** కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం వద్ద భీమేశ్వర అవెన్యూస్ దగ్గరలో, పి నాయకంపల్లి రోడ్డు, జ్యోతిర్మయి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ దగ్గర, ఆర్ఎస్ నెం 3/3సి2బిలో ని ఎ.0.08 మరియు ఆర్ఎస్ నెం 3/4సి4బిలోని ఎ.0.43 విస్తీర్ణం మొత్తం కలిపి ఎ.0.51 సెంట్లు విస్తీర్ణం ఖాళీ స్థలం (వ్యవసాయేతర ప్రయోజనం కోసం మార్చబడింది) **హద్దులు: ఉత్తరం:** వై కృష్ణ గారి భూమి, **దక్షిణం:** బి శ్రీను గారి భూమి, **తూర్పు:** ఐ శ్రీనివాస్ గారి భూమి, **పడమర** : బండి దారి.
	రిజర్వు ధర : రూ.44,00,000/- ధరావత్తు (ఇఎండి) : రూ.4,40,000/- బిడ్ పెంపుదల : రూ.15,000/-
4	**ఋణగ్రహీత : శ్రీ కర్రి రామారావు, తండ్రి : వీరభద్రరావు,** 2-51/2, కర్రివారి వీధి, శంకవరం గ్రామం, శంకవరం మండలం, కాకినాడ జిల్లా-533446. **ఖాతా నెం.06070500008191.** **బ్యాంకుకు రావలసిన మొత్తము బకాయి : రూ.1,42,76,589.43 పై.** (తేది.21-04-2025 నుండి వడ్డీ + లీగల్ / ఇతర బ్యాంక్ చార్జీలు. **స్థిరాస్తుల వివరములు:** కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం-గుడివాడ రోడ్డు దగ్గర, పెద్దాపురం వద్ద, ఆర్ఎస్ నెం.247/2ఎ లోని ఎ.0.52 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న ఖాళీ స్థలం (వ్యవసాయేతర ప్రయోజనాల కోసం మార్చబడింది) **హద్దులు : ఉత్తరం:** ఉమ్మడి నడక మార్గము, **దక్షిణం** : ఆర్.యస్.నెం.246/1 లోని డి.రాంబాబు & ఇతరుల ఎ.0.48 సెంట్లు విస్తీర్ణం భూమి, **తూర్పు** : ఎమ్.విశ్వనాథం గారి భూమి, **పడమర** : వి.పద్మ రాజు & ఎమ్.వీర గణేష్ గార్ల భూమి.
	రిజర్వు ధర : రూ.17,00,000/- ధరావత్తు (ఇఎండి) : రూ.1,70,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
5	**ఋణగ్రహీత : శ్రీ పోతుల గోవిందు, తండ్రి : చక్రం,** 1-62, గొల్లప్రోలు, కాకినాడ జిల్లా-533446. **ఖాతా నెం.06070500010885.** **హామీదారు : శ్రీ మర్రి పుల్లయ్య,** 28-4-19/1, అధూరి వారి వీధి, కాకినాడ-533001. **బ్యాంకుకు రావలసిన మొత్తము బకాయి : రూ.1,18,98,655.41 పై.** (తేది.21-04-2025 నుండి వడ్డీ + లీగల్ / ఇతర బ్యాంక్ చార్జీలు. **స్థిరాస్తుల వివరములు:** కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, వాలు తిమ్మాపురం గ్రామం మరియు పంచాయతీలోని, సూరంపాలెం రోడ్డు సమీపంలో ఉన్న, ఆర్.యస్.నెం.93/1బి1లో (వ్యవసాయేతర ప్రయోజనం కోసం మార్చబడిన) ఎ.1.00 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం **హద్దులు: ఉత్తరం:** ఇతరుల భూమి, **దక్షిణం:** వై. గోవిందు గారి భూమి, **తూర్పు:** ఎ. సింహాద్రి గారి భూమి, **పడమర:** ఎ. సింహాద్రి గారి భూమి.
	రిజర్వు ధర : రూ.54,00,000/- ధరావత్తు (ఇఎండి) : రూ.5,40,000/- బిడ్ పెంపుదల : రూ.15,000/-

ఇ-వేలం తేది & సమయం : 13-03-2026, మ॥ గం॥ 02-00 ల నుండి సా॥ గ॥.06-00 ల వరకు
వేలం ముగిసే వరకు ప్రతీ 10 నిముషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : 19-02-2026, ఉ॥గం. 11-00 ల నుండి సా.గం.3.00 ల వరకు

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంకు వెబ్‌సైట్ లింక్: https://bankofbaroda.bank.in/e-auction మరియు ఆన్‌లైన్ ఆక్షన్ పోర్టల్ https://baanknet.com నందు చూడగలరు. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం.: 75699 61199 నందు సంప్రదించగలరు.

తేది : 05.02.2026, ప్రదేశం : రాజమండ్రి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

కాకినాడ

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన-2.0 పథకం కింద సొంత స్థలాలున్న పేదలకు రూ.2.50 లక్షల యూనిట్ విలువతో ఇళ్లు మంజూరు చేశారని జిల్లా గృహనిర్మాణ అధికారి ఎన్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ఈ పథకం కింద 1,009 మందికి గృహాలు మంజూరు కాగా, స్థానిక 10వ డివిజన్ దుమ్ములపేటలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను ఆయన ఇంజినీర్లతో కలిసి పరిశీలించారు. లబ్ధిదారులు పనులు వేగవంతం చేయాలని సూచించారు. కార్యనిర్వాహక ఇంజినీరు కేవీఎస్ రెడ్డి, ఏఈ ఐవీవీ సురేశ్‌కుమార్ ఉన్నారు.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- విత్‌లవ్, ఎర్రచీర, ఓం శాంతి శాంతి శాంతిః, మన శంకరవరప్రసాద్ గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- విత్ లవ్, హనీ, భర్త మహాశయులకు విజ్ఞప్తి, లక్ష్మి- యుఫోరియా, సత్యగౌరి - సుమతీ శతకం, తిరుమల- మన శంకరవరప్రసాద్ గారు, సీఅండ్‌సీ 1- అనగనగా ఒకరాజు, సీఅండ్‌సీ 2- నారీనారీ నడుమ మురారి, శ్రీప్రియ - బరాబర్ ప్రేమిస్తా(ఉ.సా) శ్రీచిదంబరం గారు, పద్మప్రియ- అనగనగా ఒకరాజు, సూర్య1(వాకలపూడి) - భర్త మహాశయులకు విజ్ఞప్తి, సూర్య 2.- మన శంకరవరప్రసాద్ గారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఉ. 10 - మ. 1

కాకినాడ నగరం	80085 74157
సాంబమూర్తినగర్	91548 46719
మసీదుసెంటర్	91541 18210
గాంధీనగర్	80085 74159
బాలాజీచెరువు	80085 74154

ఇనుప గ్రిల్ ఏర్పాటు

స్పందనకు వందనం

కాకినాడ కలెక్టరేట్: స్థానిక 41వ డివిజన్ రెడ్‌క్రాస్ సమీపంలోని కరెళ్ల వారి వీధిలో కల్వర్టుకు ఇనుప గ్రిల్‌ను అమర్చారు. గతనెల 25న ఈనాడులో 'ఇనుప గ్రిల్ అపహరణ' శీర్షికతో ప్రచురించిన కథనంపై నగరపాలక అధికారులు స్పందించారు.

మురుగు పారేదెలా..

గాంధీనగర్: నగరంలోని గాంధీనగర్‌లోని రామాలయం వీధిలో మురుగు కాలువ సక్రమంగా పారడం లేదు. చెత్త, పూడిక పేరుకుపోయింది. దీనికి తోడు కాలువ శిథిలమైన స్థితిలో సిమెంట్ ర్యాంపులు అడ్డుగా రావడంతో ప్రవాహం ముందుకు వెళ్లడం లేదు. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి పూడిక తొలగించి, మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ట్రాఫిక్ యాతన.. ఎన్నాళ్లీ వేదన

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

రామారావుపేట శివాలయం ఎదురుగా నాలుగు రోడ్ల కూడలిలో గురువారం సాయంత్రం నిలిచిపోయిన వాహనాలు

నాలుగు లక్షల జనాభా, వేల సంఖ్యలో వాహనాలు, 37 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నగరం, అత్యంత రద్దీగా ఉండే మార్కెట్ ప్రదేశాలు, పైవంతెనలు, కాలువలపై వారధులు ఉన్న కాకినాడలో ట్రాఫిక్ వెతలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. దీనిని సరిచేయడానికి సిబ్బంది లేక పోలీసుశాఖ సతమతమవుతోంది.

నగరంలో ఇదీ పరిస్థితి...

కొండయ్యపాలెం పైవంతెనపై గత రెండు రోజులుగా ట్రాఫిక్ గంటల తరబడి నిలిచిపోతోంది. ఎస్.అచ్యుతాపురం రైల్వేగేటు మరమ్మతుల నిమిత్తం మూసివేయడంతో ఇటువైపే రాకపోకలు సాగుతున్నాయి. ఈనెల 13 వరకు అక్కడ పనులు జరుగుతున్న నేపథ్యంలో పైవంతెన ఇరువైపులా ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

- మెయిన్‌రోడ్డులో ఇష్టానుసార పార్కింగ్‌తో ట్రాఫిక్ చిక్కులు తప్పడం లేదు.
- సంతచెరువు మార్కెట్ వద్ద వ్యాపారులు వాహనాలను రోడ్లపై పెట్టడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.

38 మందితో నియంత్రణ ఎలా?

జిల్లాల విభజన తర్వాత ట్రాఫిక్ పోలీసుల సంఖ్య బాగా తగ్గిపోయింది. ప్రస్తుతం నగరంలోని ట్రాఫిక్-1, 2 పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఒక డీఎస్పీ, ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, నలుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నా.. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు కేవలం 38 మంది మాత్రమే ఉన్నారు. వీరిలోనూ 35 శాతం మంది ఇతర జిల్లాల్లో సభలు, సమావేశాలు, జాతరలు, పలు కార్యక్రమాలకు బందోబస్తు కింద వెళుతున్నారు. దీంతో నగరంలో సుమారు 50 వరకు ట్రాఫిక్ పాయింట్లు ఉన్నా కేవలం పది చోట్ల మాత్రమే సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

- అన్నమ్మఘాటీ కూడలిలో వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇక్కడ పోలీసు బీట్ ఉదయం, సాయంత్రం కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.
- జగన్నాథపురం, మునసబు కూడలిలో ఇదే పరిస్థితి. ఎన్టీఆర్ వారధి, జగన్నాథపురం పాత వంతెన వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

చర్యలు చేపడతాం

అందుబాటులో ఉన్న సిబ్బందితో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తున్నాం. ఎక్కడైనా ట్రాఫిక్‌జామ్ అయితే సమాచారం అందించాలి. కొండయ్యపాలెం పైవంతెన వద్ద నియంత్రణకు చర్యలు తీసుకుంటాం.

- డి.రామారావు, ఇన్‌స్పెక్టర్, ట్రాఫిక్-2, కాకినాడ

శెభాష్.. శ్రీనివాస్!

ఆర్టీసీ డ్రైవర్ మండపల్లి శ్రీనివాసరావు గత నెలలో హరియాణాలో జరిగిన జాతీయస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో మూడు బంగారు పతకాలతో సత్తాచాటారు. ఇప్పటి వరకు ఈయన రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 97 పతకాలు సాధించారు. శ్రీనివాసరావు గురువారం కలెక్టర్ షాన్‌మోహన్‌ను కలిసి సాధించిన విజయాలను వివరించారు. అక్టోబర్‌లో పోలెండ్‌లో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యానని, పూర్తి సహకారం అందించాలని కోరారు. ఆయనను కలెక్టర్ అభినందించి, సహాయం అందిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

చురుగ్గా రైల్వేట్రాక్ మరమ్మతులు

నగరంలోని కీలకమైన ఎస్.అచ్యుతాపురం రైల్వేగేటు వద్ద ట్రాక్ మరమ్మతులు వేగంగా సాగుతున్నాయి. గతంలో ఇక్కడ రైలు పట్టాలకు, రహదారి మధ్య ఎత్తు పల్లాలతో పనులు చేపట్టడంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారని 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గత రెండు రోజుల నుంచి పనులు చేస్తున్నారు. రైల్వే సీనియన్ సెక్షన్ ఇంజినీర్లు శాస్త్రి, చందు పర్యవేక్షిస్తున్నారు. ఈ నెల 13లోపు పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

విద్యార్థుల అభ్యున్నతికి చేయూత

విద్యార్థులను అభినందిస్తున్న ఇంపాక్ట్ ఫౌండేషన్ ప్రతినిధులు పియర్ గూలెన్, మారియల్ గూలెన్, వర్సిటీ అధికారులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఎం.పి.జి.ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థుల అభ్యున్నతికి చేయూతనిస్తామని నెదర్లాండ్స్‌కు చెందిన పియర్ గూలెన్, మారియల్ గూలెన్ అన్నారు. జేఎన్‌టీయూకేలో కంప్యూటర్ సైన్స్ చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన 8 మంది విద్యార్థులను ఉపకారవేతనాలకు ఎంపికచేశారు. ఫౌండేషన్ తరఫున వారిని గురువారం అభినందించారు. ఈసందర్భంగా యూనివర్సిటీ రెక్టార్ పి.సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రతిభ చాటి ఇంజినీరింగ్‌లో చేరిన విద్యార్థులను గుర్తిస్తూ ఉపకార వేతనాలు అందిస్తున్న ఫౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. ఆ సంస్థ ప్రతినిధి మధునాపంతుల కిరణ్ మాట్లాడుతూ వచ్చే ఏడాది నుంచి పది మంది విద్యార్థులను ఎంపిక చేస్తామని, వీరికి నాలుగు సంవత్సరాలపాటు కళాశాల ఫీజు, హాస్టల్ ఫీజు, పుస్తకాలు, ల్యాప్‌టాప్ ఖర్చులను సమకూరుస్తామని తెలిపారు. ఇంజినీరింగ్ చివరి సంవత్సరంలో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. సీనియర్ ప్రొఫెసర్ ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డీఆర్వో వెంకటరావు రిలీవ్

కాకినాడ కలెక్టరేట్: జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు గురువారం విధుల నుంచి రిలీవ్ అయ్యారు. ఆయనను సింహాచలం దేవస్థానం ఈవోగా బదిలీ చేస్తూ ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో దేవాదాయశాఖ నుంచి నియమాక ఆదేశాలు రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆయన అమరావతి వెళ్లారు. కొత్త డీఆర్వోగా నియమించిన టి.తిప్పేనాయక్ సోమవారం విధుల్లో చేరనున్నట్లు కలెక్టరేట్ వర్గాలు తెలిపాయి.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పెన్షనర్ల సంఘ నాయకులు

9న పెన్షనర్ల సమస్యలపై ధర్నా

గాంధీనగర్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ఈపీఎస్-95 పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఈ నెల 9న కాకినాడ కలెక్టరేట్ వద్ద ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రమణమూర్తి, కె.సత్తిరాజు తెలియజేశారు. గురువారం కచేరిపేట యూటీఎఫ్ హోంలో జిల్లా కమిటీ సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు మాట్లాడుతూ దేశంలో ఈపీఎస్-95 పెన్షనర్లు 62లక్షల మంది ఉన్నారని, వీరిలో 36లక్షల మందికి పెన్షన్ వెయ్యి రూపాయలు కూడా రావడం లేదన్నారు. వీరికి కనీస పెన్షన్ రూ.9వేలు, డీఏతో చెల్లించాలని గత 11 సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. కర్రి బాబూరావు, యుఎస్ఎన్.రెడ్డి, జోగా అప్పారావు, మురళి, రామకృష్ణ, జార్జిబర్నర్, సాయిబాబు, రమణ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలకు ఎంపిక

కాకినాడ పైడా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని ఎన్.లక్కి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరఫున అంతర్ విశ్వవిద్యాలయ తైక్వాండో పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఛైర్మన్ పైడా సత్యప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ రాజు, వైస్ ప్రిన్సిపల్ విశ్వనాథ్, ఇతర అధ్యాపకులు ఆమెను అభినందించారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

లయన్స్ పూర్వ గవర్నర్లను సత్కరిస్తున్న సభ్యులు

సేవా కార్యక్రమాల్లో నిరంతరం భాగస్వాములు కావాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమాల్లో సభ్యులంతా నిరంతరం భాగస్వాములు కావాలని క్లబ్ జిల్లా గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు అన్నారు. రామారావుపేటలోని లయన్స్ హాల్లో క్లబ్ కాకినాడ ప్రెసిడెంట్ సీమకుర్తి పాపారావు ఆధ్వర్యంలో పూర్వపు జిల్లా గవర్నర్లు బాదం బాలకృష్ణ, కుసుమ, ఈవీవీ ఈశ్వర్‌కుమార్, ముంజులూరి విశ్వేశ్వరరావులను సత్కరించారు. వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు చిట్నీడి శ్రీనివాసు, పి.ఉమామహేశ్వరరావు, కుమార్, తలారి రామచంద్రరావు, ప్రాజెక్టు ఛైర్మన్లు సుబ్రహ్మణ్యం, మోహన్‌కుమార్, సత్యనారాయణ, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి ప్రింటరు అందజేస్తున్న కమిషనర్

సచివాలయాలకు కొత్త ప్రింటర్లు

కాకినాడ నగరం: నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయాలకు కొత్త ప్రింటర్లను సమకూర్చారు. వీటిని గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ అందించారు. ఆయన మాట్లాడుతూ వార్డుల్లో సత్వర సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అందులో భాగంగా నగర పరిధిలో గల 101 వార్డు సచివాలయాలకు ప్రింటర్లను సమకూర్చినట్లు చెప్పారు. అదనపు కమిషనర్ సుధాకర్, ఉప కమిషనర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బార్ల కేటాయింపునకు లాటరీ

లాటరీ తీస్తున్న అధికారులు

కాకినాడ కలెక్టరేట్, మసీదుసెంటర్, న్యూస్‌టుడే: జిల్లాలో అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో ఏడు బార్లను దరఖాస్తుదారులకు కేటాయించారు. గురువారం కలెక్టరేట్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.భారతి ఆధ్వర్యంలో డ్రా తీశారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో 4, పిఠాపురం, పెద్దాపురం, తుని పురపాలక సంఘాల్లో ఒక్కొక్కటి చొప్పున 2025-28 సంవత్సరాలకు కేటాయించారు. సామర్లకోట పురపాలక సంఘం పరిధిలో ఒక బారుకు దరఖాస్తులు రాకపోవడంతో వాయిదా వేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారిణి ఎం.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఇటొస్తే ముక్కుమూసుకోవాల్సిందే

కాకినాడ దుమ్ములపేట బైపాస్ రోడ్డు పక్కన కుప్పలుకుప్పలుగా చెత్తాచెదారం పేరుకుపోయి అధ్వానంగా దర్శనమిస్తోంది. గతకొంత కాలంగా వ్యర్థాలను అక్కడే వేయడంతో వాహనదారులు, ఆ ప్రాంతవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. దుర్వాసనతో పాటు కళ్లల్లో దుమ్ము పడిపోతుందని వాహనదారులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నారు. - న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

లీకులకు అడ్డుకట్ట పడేదెప్పుడో?

కాకినాడ గొడారిగుంట మూడుగుళ్ల నుంచి వలసపాకలకు వెళ్లే బైపాస్ రహదారిలో వీఎస్ లక్ష్మీ మహిళా కళాశాల సమీపంలో తాగు నీరు వృథాగా పోతోంది. భూగర్భంలోని పైపులైను లీకులతో ఈ దుస్థితి నెలకొంది. రెండు నెలలైనా ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టలేదని స్థానికులు చెబుతున్నారు. రోడ్డుపై నీరు చేరడంతో మొత్తం బురదగా మారి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

కాకినాడ, కుళాయిచెరువు, నూకాలమ్మ గుడిదగ్గర 2 షాపులు, పైనఇల్లు E/F 120 గజాలు, APSP ఎదురు ఇందిరాగాంధీ బొమ్మలోపల 100 గజాల స్థలం అమ్మకం 9912130247

LEASE

GENERAL

RJY(రాజమండ్రిలో) Mainroadనందు A/c కల్యాణమండపం అన్ని వ్యాపారాలకు ఉపయోగించుటకు లాంగ్‌లీజుకు ఇవ్వబడును. 9440536803, 9553166666

JOBS

Wanted Female Telecalers (Must be Married) Qualification any Degree, Age Limit: 25to 45 Years having Experience in Educational Organisations will be preferable. Salary upto: 12,000/-. Working Location: Master Minds College, Rajahmundry. Contact: 9248733370.

ESM/Civilian, Age Limit- Below 45Y, Post- Operation Manager, Area- East,West Godavari Dists. ✆ 8925801859, 8939815415.

Rjy Exports Company need Female Computer Office work. any Degree. Tally Good Salary. KE Exports and Imports. 8919549175

Vizagలోని Trusted Company కొరకు * Managers (M/F) కావలెను. ఇంటి నుండి Work చేసుకోవచ్చును. Retd./ VRS/ Good Communication Skills ఉన్నవారికి ప్రాధాన్యత. Age: 40+, Any Degree. అధిక ఆదాయం ఆశించేవారు Pl Con: 9440579695 (10 AM to 5 PM).

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 17K ✆ 96406 48899, 9848999183.

పైడా కాలేజీ పటవల, కాకినాడ యందు పనిచేయుటకు Tele-Callers కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Contact: 7382315999, 7382456539

Rjy, దేవిచౌక్ శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 9989876799.

కాకినాడ ఇబి రెడీమేడ్ షోరూమ్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, క్యాషియర్, ఫ్లోర్ మేనేజర్ కావలెను. ఫోన్: ✆ 92466 77388, 99089 91239.

Rjy, కాకినాడ, భీమవరంల్లో ప్ర||కం బ్యాంకుల్లో సెక్యూరిటీగార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 12to15K రూం+భో. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, Rjy 9392269369

కాకినాడ వాకలపూడి ఇంట్లో పనిచేయుటకు ఆడమనిషి కావలెను. వయస్సు: 25to35, 7am to 7pm జీతం: 10,000/- ✆ 9492433897, 9440396004

URGENT REQUIREMENT FOR MEMORYZ BAR & RESTAURANT
CHEF(INDIAN / CHINESE)
BARTENDERS
CAPTAIN
STEWARD
HELPER
Experience and Freshers Also Apply.
Contact
95738 77211
78938 92777
Building : 13-1-56/1
14th Ward, Main Road,
Kakinada,
Beside Unlimited Store
533001

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-80 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

చోరీ కేసులో 6 నెలల జైలు

మసీదు సెంటర్ (కాకినాడ): మహిళ పర్సును చోరీ చేసిన నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ కాకినాడ ఒకటో అదనపు జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి వి.సాహితి గురువారం తీర్పు చెప్పారు. కాకినాడకు చెందిన కామాడి దుర్గ 2023లో ఆటో కోసం ఎదురు చూస్తుండగా ఓ వ్యక్తి ద్విచక్రవాహనంపై వేగంగా వచ్చి ఆమె చేతిలోని పర్సును లాక్కుని పరారయ్యాడు. త్రీటౌన్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు స్థానిక దుమ్ములపేటకి చెందిన సీహెచ్ చిన్నను అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.18 వేల నగదు, మరో కేసులో చరవాణిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, ఒక్కొక్క కేసులో ఆరునెలల జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ పి.రఘువీర్ వాదనలు వినిపించారు.

సారా కేసులో ఏడాది జైలు, జరిమానా

మసీదుసెంటర్: సారా కేసులో ఓ వ్యక్తికి ఏడాది జైలు, రూ.2లక్షలు జరిమానా విధిస్తూ కాకినాడ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి ఎ.నాగమల్లేశ్వరి తీర్పు చెప్పారు. సామర్లకోట మండలం, పెదబ్రహ్మదేవానికి చెందిన పులిదిండి పోతురాజు వద్ద 5 లీటర్ల సారాను 2021లో సామర్లకోట పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిపై నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి శిక్ష విధించారు. ఈ కేసులో ఏపీపీ రాధిక వాదనలు వినిపించారు.

యువతి అదృశ్యంపై కేసు

మసీదుసెంటర్: యువతి అదృశ్యంపై కాకినాడ మూడో పట్టణ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. డెయిరీఫాం సెంటర్‌కు చెందిన 21 ఏళ్ల యువతి డిగ్రీ పూర్తి చేసి ఇంటి వద్దే ఉంటుంది. ఈ నెల 4న రాత్రి హైదరాబాద్‌కు ఉద్యోగం నిమిత్తం వెళ్తున్నానని తండ్రి ఫోన్‌కు మెసేజ్ చేసి వెళ్లిపోయింది. కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జీఎన్ఎం పరీక్షలు ప్రారంభం

సాంబమూర్తినగర్, మసీదుసెంటర్, న్యూస్‌టుడే: జనరల్ నర్సింగ్, మిడ్‌వైఫరీ(జీఎన్ఎం) పరీక్షలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో నిర్వహించిన పరీక్షలకు తొలిరోజు మొదటి సంవత్సరం విద్యార్థులు సుమారు 1800 మంది హాజరయ్యారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి తదితరులు పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 3058 మంది హాజరు

కాకినాడ నగరం: ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం సాధారణ విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షలు ఐదోరోజు గురువారం ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఇంటర్ విద్య అధికారి వి.కేశవరావు తెలిపారు. ఉదయం పరీక్షలకు 1404 మంది, మధ్యాహ్నం 1654 మంది విద్యార్థులు హాజరయ్యారు.

తత్కాల్ ద్వారా ఫీజు చెల్లింపునకు అవకాశం

కాకినాడ నగరం: పదో పరీక్షలకు తత్కాల్ కింద ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించారని డీఈవో పిల్లి రమేష్ తెలిపారు. రూ.వెయ్యి ఆలస్య రుసుముతో ఈ నెల 12లోపు కట్టాలని, ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ ఖాతాకు పరీక్ష ఫీజును చెల్లించాలన్నారు. అదే రోజు లోపు నామినల్ రోల్స్‌ను ఆన్‌లైన్‌లో సమర్పించాలని డీఈవో సూచించారు.

వైభవంగా వేంకటేశ్వరుడి కల్యాణం

స్వామి, అమ్మవార్ల కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని రామకృష్ణారావుపేట కృష్ణమూర్తి వారి వీధిలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఉదయం మూల విరాట్ మూర్తులకు విశేష పూజల అనంతరం దివ్య కల్యాణోత్సవాన్ని ఆలయ గౌరవాధ్యక్షుడు దారపు వెంకటరమణారెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. వేడుకల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం స్వామి, అమ్మవార్లను శేష వాహనంపై పుర వీధుల్లో ఊరేగించనున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా మాఘ చతుర్థి పూజలు

గాంధీనగర్: మాఘమాస సంకష్టహర చతుర్థిని గురువారం సూర్యారావుపేటలోని భోగి గణపతి పీఠంలో ఘనంగా నిర్వహించారు. నగర వీధుల్లో సంకీర్తన నిర్వహించి, పీఠంలో పంచామృతాలతో అభిషేకించారు. రాత్రి పీఠంలో చంద్రునికి జ్వాలా తోరణ హారతి నిర్వహించిన భక్తులు ఉపవాస దీక్షలు విరమించారు. నిర్వాహకుడు రమణరాజు మాట్లాడుతూ ఈనెల 15న భారీ శివలింగ ప్రతిమతో ఊరేగింపుగా కోటిపల్లి చేరుకుని, ద్రాక్షారామం భీమేశ్వరుడిని దర్శించుకుని, పీఠం వద్దకు చేరుకుంటామని, శివరాత్రి జాగరణను మహా జ్యోతిర్లింగాలతో పూర్తిచేస్తామన్నారు.

ప్రత్యేక పూజలందుకున్న భోగి గణపతి

WANTED

A reputed Eggs Export company requires the following Personals to work at Peddapuram, Kakinada Dist

Godown Manager

Qualification: **Any Degree.**
Age: 30 to 35 Years, Exp: 2 to 3 Years in Poultry, Salary 20000/- to 25000/-
Attend Interview with complete Bio-data, Testimonials & Passport Size Photograph On 08.02.2026 at 10 AM to 1 PM

JUPITER EGG TRADERS
Address: D.No.23-14-30, Ramana Clinic Road, Sajjapuram, Tanuku-534211,
Contact No. **9396963606**

అమృతమూర్తికి అశ్రునివాళి

కీ॥శే॥ నిమ్మల రామకృష్ణారావు గారు
పాశర్లపూడిబాడవ
జననం: 14-03-1956 మరణం: 28-01-2026

మంచితనం, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, అనురాగం, ఆప్యాయతలను మాకు పంచి, మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన మహోన్నతవ్యక్తి శ్రీ నిమ్మల రామకృష్ణారావు గారి మరణం మాకు తీరనిలోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య: గంగాభవాని

కుమార్తెలు	: సూకల పద్మజ	అల్లుళ్లు: ఫణి
	కోన సాయిజ	- మణికంఠ
	నిమ్మల శ్రావ్య	-
సోదరులు	: నిమ్మల లక్ష్మీనారాయణరావు (లేటు)	- సత్యవతి
	నిమ్మల నాగేశ్వరరావు	- సూర్యకుమారి
	నిమ్మల సూర్యారావు	- మహాలక్ష్మి
	నిమ్మల అప్పారావు	- రత్నమాణిక్యం
సోదరీమణులు	: రామాయణం సత్యనారాయణమ్మ (లేటు)	- సుబ్బారావు (లేటు)
	కోయ అప్పలనర్సమ్మ (లేటు)	- సత్యనారాయణమూర్తి (లేటు)
	బెల్లంకొండ శ్రీరామరత్నం	- అహికిషోర్ (లేటు)
	బయ్యవరపు చంద్రమహేశ్వరి	- పల్లంరాజువర్మ
	మోటుపల్లి పద్మావతి	- త్రినాథరావు
తోడల్లుళ్లు	: బావిశెట్టి సత్యనారాయణ	- సత్యవతి
	సత్తి సత్యనారాయణ	- వెంకట సుబ్బలక్ష్మి

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

పెద్దకార్యం: ది.07-02-2026 శనివారం డా॥ B.R.A కోనసీమ జిల్లా, అమలాపురం గాంధీనగర్, గోల్డెన్ హైట్స్, ఫ్లాట్ నెం.110 లో జరుపబడును. సెల్: 98663 32433, 99499 92228

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

ప్రయాణికులూ.. దొంగలున్నారు జాగ్రత్త

అవగాహన కల్పిస్తున్న సీఐ కృష్ణభగవాన్

సామర్లకోట: చోరీలు, సైబర్ నేరాలు, ప్రమాదాలపై ప్రజలు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సామర్లకోట సీఐ కృష్ణభగవాన్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్టీసీకాంప్లెక్స్‌లో ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్సై గరగారావు, పోలీసులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతానికి కార్మిక సంఘం పిలుపు

పిఠాపురం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని నిరసిస్తూ ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జములపల్లిలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. అమెరికా ప్రభుత్వ ఆంక్షలు లేకుండా వ్యవసాయ ఉత్పత్తులను దేశంలోకి దిగుమతి చేయడానికి ప్రధాని మోదీ ప్రభుత్వం అనుమతిచ్చిందన్నారు. దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. సింహాచలం తదితరులు పాల్గొన్నారు. ● సర్పవరం: డిమాండ్ల సాధనకు నిర్వహిస్తున్న సమ్మెకు సీపీఎం మద్దతిస్తోందని ఆ పార్టీ కన్వీనర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

సేవలు ప్రశంసనీయం

గొల్లప్రోలు: విద్య, వైద్యరంగాల్లో డాక్టర్ మలిరెడ్డి వెంకట్రాజు అందించిన సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. గొల్లప్రోలులోని ఎంపీఆర్ ప్రాథమిక పాఠశాలలో వెంకట్రాజు స్మారకసభ, పాఠశాల వార్షికోత్సవం గురువారం నిర్వహించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు, ఉత్తమ ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందించారు. సుభద్ర, రాముడు, పుల్లపురాజు, సత్తిబాబు, నారాయణరావు, కృష్ణవేణి పాల్గొన్నారు.

రాయితీ ఉపయోగించుకోండి

పిఠాపురం: ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పొందేవారికి ప్రభుత్వ వడ్డీ రాయితీ సదుపాయం కల్పించిందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యవతి తెలిపారు. గురువారం పిఠాపురంలో సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో స్వయం ఉపాధి పథకం కింద కార్పొరేషన్ రుణాలు నిరుపేదలకు అందిస్తున్నామన్నారు. లాజర్‌బాబు, అప్పారావు, రాజు, సుధారాణి, రాజు, స్వప్న పాల్గొన్నారు.

ప్రగతి పరుగులెత్తాలి

గొల్లప్రోలు: ఉపాధి హామీ పథకంలో మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు సత్వరం ప్రారంభించి చేల వర్కులు చేపట్టాలని డ్వామా ఏపీడీ వసంతమాధవి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. గొల్లప్రోలులో అధికారులతో గురువారం సమావేశం నిర్వహించి సమీక్షించారు. గొల్లప్రోలు మండలంలో రూ.6.88 కోట్లతో 98 పనులు సరిగా లేదని అసహనం వ్యక్తం చేశారు. అధికారులు కృష్ణమోహన్, కుమార్, గంగాభవానీ పాల్గొన్నారు.

ఉప్పాలమ్మ ఆలయ వార్షికోత్సవం

కరప: కరప గ్రామస్థుల ఆరాధ్యదైవమైన ఉప్పాలమ్మతల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవం గురువారం నిర్వహించారు. కనకదుర్గదేవి ఆలయం నుంచి చిన్నారులు, యువత, ముత్తైదువులు 108 కలశాలతో గ్రామోత్సవం చేపట్టి ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు జరిపారు. అనంతరం పది వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. ఎంపీపీ శ్రీలక్ష్మి, ఉప ఎంపీపీ భీమన్న, ఆలయ కమిటీ ఛైర్మన్ ఆనందమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సర్వే సత్వరం పూర్తి

గొల్లప్రోలు: అక్షరాంధ్ర, ఏకీకృత సర్వేలు సత్వరం పూర్తి చేయాలని జడ్పీ సీఈవో లక్ష్మణరావు సిబ్బందిని ఆదేశించారు. గొల్లప్రోలులో గురువారం మాట్లాడుతూ అక్షరాంధ్ర సర్వే గొల్లప్రోలు మండలంలో సర్వే 43శాతం మాత్రమే అయ్యిందన్నారు. ఎంపీడీవో సలాట్‌రాజు, డిప్యూటీ ఎంపీడీవోలు కుమార్, వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏ ఏపీవో సన్యాసిరావు, ఉపాధి ఏపీఎం గంగాభవానీ తదితరులు పాల్గొన్నారు.

ఆకలేస్తోంది.. అలాగే చదవాలా..

పరిశీలన

– న్యూస్‌టుడే, పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోట, సర్పవరం

పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణ నియోజకవర్గాల్లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలకకింకా 39 రోజులుంది. ఇలా రోజుకు 9 గంటలకుపైగా తరగతిలో విద్యార్థులు ఉంటున్నారు. మంచి మార్కులు సాధించేందుకు వారంతా శ్రమిస్తున్నారు. కానీ వీరికి సరైన పౌష్టికాహారం అందడం లేదు. దాంతో చదువుపై ధ్యాస ఉంచలేక అవస్థపడుతున్నారు. రోజువారీ తరగతులకు హాజరవుతూనే ప్రత్యేక ఉదయం, సాయంత్రం గంట చొప్పున రోజుకో పాఠ్యాంశంలో పట్టు సాధించేలా ఉపాధ్యాయుల సూచనలతో చదువుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఇలా..

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పిఠాపురం	16	1190
గొల్లప్రోలు	8	696
కొత్తపల్లి	11	885
పెద్దాపురం	15	933
సామర్లకోట	16	1091
కరప	13	923
కాకినాడ గ్రామీణం	14	1151

పిఠాపురం మండలం బాలికోన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు

పది శాతం గైర్హా జరవుతున్నారు..

ప్రతి మండలంలోనూ సాయంత్ర సమయంలో తల్లిదండ్రులు పాఠశాలలకు వెళ్లి తీసుకొచ్చేందుకు వీలు కుదరక ప్రత్యేక తరగతులకు సాయంత్ర వేళల్లో పంపించడం లేదు. పాఠశాల అయిపోయిన తరువాత పది శాతం మంది విద్యార్థులు వెంటే ఇళ్లకు వెళ్లిపోతున్నారు. గ్రామాల్లో సరైన రవాణా సౌకర్యంలేక, పట్టణాల నుంచి పల్లెలకు వెళ్లేందుకు ప్రయాస, బాలికలు చీకటి పడ్డాక ఇబ్బందిపడే పరిస్థితుల తదితర అనేక కారణాలతో కొందరు గైర్హాజరవుతున్నారు. మరోపక్క 100 రోజుల ప్రణాళికకు సంబంధించిన ప్రత్యేక పుస్తకాలు అందలేదు. సబ్జెక్టు టీచర్‌కు ఒకటే మెటీరియల్ పుస్తకం ఇచ్చారు. మిగిలినదంతా ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. రోజువారీ తరగతుల ఉపాధ్యాయులు ఆయా కాపీలు ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు అందిస్తున్నారు. ఇలా అనేక సవాళ్ల మధ్య ప్రత్యేక తరగతుల బోధన జరుగుతోంది. ఇలాంటి ఇబ్బందులు కలగకుండా గతంలో అల్పాహారానికి ప్రభుత్వం జిల్లా పరిషత్ నుంచి నిధులు ఇప్పించేది. ఈ ఏడాది అవి అందక విద్యార్థులకు పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం పౌష్టికాహారం అందించలేకపోతున్నారు.

ఉపాధ్యాయులు, దాతలే దిక్కు

ప్రతి రోజూ సబ్జెక్టు టీచర్లే విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. గ్రామ పెద్దలు, ఉద్యోగులు, విద్యాకమిటీ ఛైర్మన్లు, ఉపాధ్యాయులు సొమ్ము సేకరించుకుని, బిస్కెట్లు, ఇతర స్నాక్స్ విద్యార్థులకు సాయంత్రం అందిస్తున్నారు. అలసిపోతున్న విద్యార్థులకు కాస్త ఊరటగా స్వల్పాహారం అందిస్తున్నారు. విద్యాశాఖ, జిల్లాపరిషత్, కలెక్టరేట్ అధికారులు మాత్రం ఈ విషయంపై ఇప్పటివరకు కనీసం దృష్టి సారించడం లేదు.

సజావుగా తరగతులు నిర్వహిస్తున్నాం..

100 రోజుల ప్రణాళికలో భాగంగా సజావుగా తరగతులు నిర్వహిస్తున్నాం. అదనపు తరగతుల్లో పది పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు అల్పాహారం విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. ప్రస్తుతం ఇబ్బందులు తలెత్తకుండా ఉపాధ్యాయులు, దాతల సహకారంతో అందిస్తున్నాం. ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసి మెటీరియల్ కూడా ఇస్తున్నాం. నూరు శాతం ఫలితాలకోసం విద్యాశాఖ కృషి చేస్తోంది.

- ఈరంకి ప్రభాకర్‌శర్మ, డీవైఈవో(పెద్దాపురం), శ్యాంబాబు, ఎంఈవో(పిఠాపురం), శ్రీనివాస్, ఎంఈవో(కాకినాడ గ్రామీణం)

పరిస్థితి ఇదీ..

✦ పెద్దాపురం ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో 100 మందికి 92 మంది హాజరయ్యారు. సాయంత్రం వారికి అల్పాహారం ఇవ్వలేదు. ✦ పిఠాపురం పట్టణంలోని బీఎంఆర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 114 మందికి 107 మంది హాజరు కాగా.. సోషల్ టీచర్లు పీఎస్ఎస్ పద్మ, జె. ప్రతిభ స్నాక్స్ అందించారు. ✦ కరపలోని నక్కా సత్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో 200 మందికి పూర్వ విద్యార్థి బండారు సతీష్ అల్పాహారం సమకూర్చారు. ✦ కాకినాడ గ్రామీణంలో ఏపీఎస్పీ జడ్పీ ఉన్నత పాఠశాల(రమణయ్యపేట)లో 218 కి 198 మంది రాగా స్నాక్స్ లేవు.

బాల్యవివాహాలతో వేదన

మాట్లాడుతున్న సూరింటెండెంట్ డా.కీర్తిప్రియ

పిఠాపురం: బాల్యవివాహాలతో అమ్మాయిలు ప్రసవం సమయంలో వేదన ఎదుర్కోవాల్సివస్తుందని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా. కీర్తిప్రియ తెలిపారు. గురువారం పిఠాపురంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సెలర్ దుర్గారాణి ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్తభారత్ ప్రచార కార్యక్రమం జరిగింది. బాలికల విద్య ఎంతో కీలకమని, చదువుకుంటే వారికి మంచి భవిష్యత్తు ఇవ్వొచ్చన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది అరుణశ్రీ, సత్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

‘ఆ కార్మిక చట్టాలు రద్దు చేయాలి’

పిఠాపురం: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని సీఐటీయూ కోరింది. గురువారం పిఠాపురం డీటీకి వినతిపత్రం ఇచ్చారు. మండల కన్వీనర్ చిన్నా మాట్లాడారు. నాయకులు వీరబాబు, సత్తిబాబు, గోవిందు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో రూ.5 లక్షల బంగారు గొలుసు చోరీ

పెద్దాపురం: పెద్దాపురం సుధాకాలనీకి చెందిన పద్మావతి అనే వృద్ధురాలు గురువారం ఇంట్లో ఒంటరిగా ఉండగా గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి ఆధార్ వివరాలు అడిగాడు. దాహం వేస్తోందని అతను అడగ్గా ఆమె మంచినీళ్లు ఇచ్చే క్రమంలో మెడలోని రూ.5 లక్షల విలువచేసే బంగారు గొలుసు లాక్కుని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదుతో పెద్దాపురం సీఐ విజయ్‌శంకర్, ఎస్సై మౌనిక వెళ్లి పరిశీలించారు. ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. రెండు నెలల క్రితం బ్యాంకుకాలనీలోనూ ఇలాంటి ఘటనే జరగడం గమనార్హం.

గేటుకు తాళం.. వెనుదిరిగిన సర్వే అధికారులు

తాళ్లరేవు: కేశవపురంలో సర్వేనంబరు 78లో 18 ఎకరాల భూమి శ్రీనివాస ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీకి చెందుతుందని, సర్వే చేసి తమకు అప్పగించాలని రత్నావారిపేటకు చెందిన సొసైటీ సభ్యులు అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. పోలేకుర్రు వీఆర్వో ప్రభుదాస్, ఎఫ్‌డీవో అనురాధ తదితరులు గురువారం అక్కడికి సర్వేకోసం వచ్చారు. అక్కడి వంతెనకు ఆక్వా సాగుదారులు తాళం వేయడంతో చేసేదిలేక వెనుదిరిగారు. భూములు అప్పగించేవరకు ఆందోళన చేపడతామని సొసైటీ నేతలు కామేశ్వరరావు, నాగేశ్వరరావు పేర్కొన్నారు.

పాడి పంటలతో అందరికీ ఆరోగ్యం

తాళ్లరేవు: గ్రామాల్లో పాడి పంటలు పుష్కలంగా లభిస్తేనే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని పశుసంవర్ధకశాఖ జేడీ కృష్ణమూర్తి అన్నారు. గురువారం లచ్చిపాలెంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శనను ప్రారంభించారు.

ఆరోగ్య సమాజం.. స్వచ్ఛతతో సాధ్యం

అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న ప్రదీప్ తదితరులు

సామర్లకోట: స్వచ్ఛత, పరిశుభ్రతలతోనే ఆరోగ్యకర సమాజ స్థాపన సాధ్యమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిపుణుడు వాడకెళ్ల ప్రదీప్ పేర్కొన్నారు. గురువారం సామర్లకోట పట్టణం పీఎంశ్రీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు సాయిరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రదీప్ మాట్లాడుతూ విద్యార్థులకు వ్యర్థపదార్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. శ్రీనివాసు, సాయిచరణ్, రాజు, శివకుమార్, శిరీష, పద్మావతి, బబిత పాల్గొన్నారు.

పన్నులు చెల్లించని వారిపై చర్యలు

కుళాయి కనెక్షన్ తొలగిస్తున్న అధికారులు

సామర్లకోట: పట్టణంలో ఇంటి, కుళాయి పన్నులు చెల్లించని యజమానుల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు తొలగిస్తున్నామని పురపాలిక కమిషనర్ శ్రీవిద్య తెలిపారు. గురువారం పట్టణంలో పన్ను బకాయిదారులకు చెందిన కుళాయిల తొలగింపు చేపట్టారు. యజమానులు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

లయన్స్‌క్లబ్ విజన్ సేవలు

సర్పవరం: రమణయ్యపేటలోని లయన్స్ మల్టీసర్వీస్ సెంటర్‌లో గురువారం లయన్స్‌క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో లయన్స్ మాజీ గవర్నర్ వేలూరి సూర్యనారాయణ, బొమ్మారెడ్డి గణేష్ సౌజన్యంతో 6 నెలల కుట్టు శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు మిషన్లు, ధ్రువపత్రాలు అందించారు. అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి, శ్రీవాణి, డా.జయలక్ష్మి పాల్గొన్నారు.

నేత్రదానం

తాళ్లరేవు: పి. మల్లవరానికి చెందిన అందె కాశీరాజు బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో గురువారం కాకినాడ బాదం బాలకృష్ణ ఐబ్యాంక్ సిబ్బంది కాశీరాజు కార్నియాలు సేకరించారు.

గుర్రపుడెక్కతో కాలువ మూత

గొల్లప్రోలు పరిధి రాయవరం రోడ్డులోని ప్రధాన కాలువ గుర్రపుడెక్క, వ్యర్థాలతో మూసుకుపోయి మురుగు నీరు ప్రవహించక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో దుర్వాసన, దోమల ఉద్ధృతితో రోగాలు ప్రబలుతున్నాయి. డ్రెయిన్‌లో గుర్రపు డెక్క, పూడిక తొలగించే పనులు చేపడతామని ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ తెలిపారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

జారుడుబల్ల శిథిలమై పిల్లలకు వెత

పిఠాపురం ఆర్‌ఆర్ పార్కులో పిల్లలు ఆడుకునే జారుడుబల్ల శిథిలమైంది. కిందిభాగం పగుళ్లు చోటుచేసుకోగా, ఇనుప గొట్టాలు తుప్పుపట్టే స్థితిలో ఉన్నాయి. తక్షణం కొత్తవి ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ సమస్య గురించి కమిషనర్ కనకారావుకు చెప్పగా వెంటనే సిబ్బందిని కేటాయించి బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

కుక్కేసి తరలింపు.. కలగదే కనువిప్పు!

ఎన్ని ప్రమాదాలు జరిగినా, రవాణా, పోలీస్‌శాఖ అధికారులు ఎన్నిసార్లు అవగాహన కల్పించి హెచ్చరికలు జారీ చేస్తున్నా.. వినేవారే కరవవుతున్నారు. ఇటీవల గ్రామీణం పరిధిలో ఆటోను లారీ ఢీకొట్టిన ప్రమాదంలో విద్యార్థిని మృతి చెందిన ఘటన అందరికీ తెలిసినా.. ఆలోచనలో మార్పు రావడం లేదు. రమణయ్యపేట, వలసపాకల, వాకలపూడి నుంచి కార్మికులను నిబంధనలకు విరుద్ధంగా సరకు రవాణా వాహనాల్లో ఇలా పరిశ్రమలకు తరలిస్తుంటారు.

– న్యూస్‌టుడే, సర్పవరం

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

కాకినాడ, కుళాయిచెరువు, నూకాలమ్మ గుడిదగ్గర 2 షాపులు, పైనఇల్లు E/F 120 గజాలు, APSP ఎదురు ఇందిరాగాంధీ బొమ్మలోపల 100 గజాల స్థలం అమ్మకం 9912130247

LEASE

GENERAL

RJY(రాజమండ్రిలో) Mainroadనందు A/c కల్యాణమండపం అన్ని వ్యాపారాలకు ఉపయోగించుటకు లాంగ్‌లీజుకు ఇవ్వబడును. 9440536803, 9553166666

JOBS

Wanted Female Telecalers (Must be Married) Qualification any Degree, Age Limit: 25to 45 Years having Experience in Educational Organisations will be preferable. Salary upto: 12,000/-. Working Location: Master Minds College, Rajahmundry. Contact: 9248733370.

ESM/Civilian, Age Limit- Below 45Y, Post- Operation Manager, Area- East,West Godavari Dists. ✆ 8925801859, 8939815415.

Rjy Exports Company need Female Computer Office work, any Degree, Tally Good Salary. KE Exports and Imports. 8919549175

Vizagలోని Trusted Company కొరకు * Managers (M/F) కావలెను. ఇంటి నుండి Work చేసుకోవచ్చును. Retd./ VRS/ Good Communication Skills ఉన్నవారికి ప్రాధాన్యత. Age: 40+, Any Degree. అధిక ఆదాయం ఆశించేవారు Pl Con: 9440579695 (10 AM to 5 PM).

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 17K ✆ 96406 48899, 9848999183.

హైడా కాలేజీ పటవల, కాకినాడ యందు పనిచేయుటకు Tele-Callers కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Contact: 7382315999, 7382456539

Rjy, దేవిచౌక్ శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 9989876799.

కాకినాడ ఇభ రెడీమేడ్ షోరూమ్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, క్యాషియర్, ఫ్లోర్ మేనేజర్ కావలెను. ఫోన్: ✆ 92466 77388, 99089 91239.

Rjy, కాకినాడ, భీమవరంలో ప్ర||కం బ్యాంకుల్లో సెక్యూరిటీగార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 12to15K రూం+భో. రాజ్ సెక్యూరిటీ, దేవీచౌక్, Rjy 9392269369

కాకినాడ వాకలపూడి ఇంట్లో పనిచేయుటకు ఆడమనిషి కావలెను. వయస్సు: 25to35, 7am to 7pm జీతం: 10,000/- ✆ 9492433897, 9440396004

URGENT REQUIREMENT

FOR MEMORYZ BAR & RESTAURANT

CHEF(INDIAN / CHINESE) BARTENDERS CAPTAIN STEWARD HELPER

Experience and Freshers Also Apply.

Contact

95738 77211 78938 92777

Building : 13-1-56/1 14th Ward, Main Road, Kakinada, Beside Unlimited Store 533001

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **4-80** పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: **8008597607**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

లడ్డూ కల్తీతో తిరుమల సొమ్ము దోచిన వైకాపా

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఫ్లెక్సీతో ఈశ్వరి తదితరులు

సర్పవరం: గత వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూల్లో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో రూ.233 కోట్లు దోచేశారని, కల్తీపై సిట్ నివేదిక విడుదల చేసినా వైకాపా నాయకులు డైవర్షన్ రాజకీయాలు చేస్తూ కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ కడలి ఈశ్వరి ఆరోపించారు. సర్పవరం జంక్షన్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో కడలి ఈశ్వరి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. రాజకుమారి, లక్ష్మీదేవి, హిమ గంగోత్రి, జాహ్నవి, భువనేశ్వరి, రోజా, హారతి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: కరప ప్రధాన సెంటర్‌లో ఆటోలు నిలిపి ఉంచడంతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. – సత్యనారాయణ

పరిష్కారం: ఎస్సై సునీతకు చెప్పగా సిబ్బందిని పంపి ఆటోలు నిలపకుండా చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, కరప

సమస్య: స్థానిక సత్తిరెడ్డిపేటలో మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో దోమల బెడద నెలకొంది. – ప్రసాద్

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా కార్మికులను పంపి శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: పిఠాపురంలోని లయన్స్‌క్లబ్ ఏరియాలో డ్రెయిన్‌లతో మురుగు పారక దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. – శ్యాంకుమార్

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా కార్మికులతో కాలువలు శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: గొల్లప్రోలు పల్లపువీధిలో వ్యర్థాలతో కాలువ పూడుకుపోయి రోడ్డుపై మురుగు నీరు ప్రవహిస్తోంది. – స్థానికులు

పరిష్కారం: ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో పూడిక తొలగింపజేశారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: ఉప్పాడ నుంచి కొత్తపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. – స్థానికులు

పరిష్కారం: సమస్య వివరించగా పరిశీలించి దీపాలకు సిబ్బందిని ఆదేశించి చర్యలు చేపట్టారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: రమణయ్యపేట పంచాయతీ గైగోలుపాడులో మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు. – శ్రీనివాస్‌ప్రసాద్

పరిష్కారం: కార్యదర్శి పాండురంగారావుకు చెప్పగా సిబ్బందితో పూడిక తీయించారు. – న్యూస్‌టుడే, రమణయ్యపేట

7న శివానీ ఆధ్వర్యంలో సదస్సు

సర్పవరం: జేఎన్‌టీయూకేలో ఈ నెల 7న సాయంత్రం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మోటివేషనల్ స్పీకర్ బీకే శివానీ ‘సంబంధాలతో సఖ్యతకు తాళం చెవి’ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహిస్తారని, ప్రవేశం ఉచితమని కాకినాడ కేంద్రం హెడ్ సోదరి రజని గురువారం తెలిపారు.

‘గుడ్‌మార్నింగ్ పిఠాపురం’ మొదలు పెడదాం

పిఠాపురం: పట్టణంలో త్వరలో ‘గుడ్‌మార్నింగ్ పిఠాపురం’ పేరుతో వార్డుల పర్యటన కార్యక్రమం చేపడుతున్నట్లు డీసీసీబీ ఛైర్మన్, జనసేన ఫైవ్‌మెన్ కమిటీ సభ్యుడు తుమ్మల రామస్వామి ప్రకటించారు. గురువారం పిఠాపురంలో జనసేన పార్టీలో ఇటీవల ఎన్నికైన నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలపై చర్చించారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెస్తున్న నిధులు, ఇక్కడ జరుగుతున్న సీసీరోడ్లు, డ్రెయిన్లపై ప్రజలకు వివరిద్దామన్నారు.

గడ్డి మందు తాగి ఒకరి బలవన్మరణం

కరప, న్యూస్‌టుడే: గొర్రిపూడికి చెందిన వాసంశెట్టి సుబ్బారావు(60) గ్రామంలోని ఆక్వా చెరువుల వద్ద పనిచేస్తూ భార్య దుర్గమ్మతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. సుబ్బారావు కొంతకాలంగా మోకాళ్ల నొప్పితో బాధపడుతున్నాడు. చెరువుల వద్ద పనిచేయడం కష్టంగా ఉందని, హైదరాబాద్ వెళ్లి ఏదైనా అపార్ట్‌మెంట్ వద్ద వాచ్‌మెన్‌గా చేరదామనుకున్నాడు. ఊరుగాని ఊరిలో బతకడం కష్టమని భార్య ఒప్పుకోకపోవడంతో ఈ నెల 3న గడ్డిమందు తాగాడు. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్సపొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సునీత తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

పెద్దాపురం: పెద్దాపురం చేపలవీధికి చెందిన వడిశ లక్ష్మి(60) గత నెల 30న తులసి మొక్క వద్ద దీపం వెలిగిస్తుండగా చీరకు నిప్పు అంటుకుంది. గాయపడిన ఆమె కాకినాడలోని ఆసుపత్రిలో చికిత్సపొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్సై మౌనిక తెలిపారు.

రహదారి ప్రమాదంలో నలుగురికి గాయాలు

సామర్లకోట: సామర్లకోట-కాకినాడ రోడ్డులో గురువారం కాకినాడవైపు వెళుతున్న ఆటోను ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి. వారిని కాకినాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

WANTED

A reputed Eggs Export company requires the following Personals to work at Peddapuram, Kakinada Dist

Godown Manager

Qualification: **Any Degree.**

Age: 30 to 35 Years, Exp: 2 to 3 Years in Poultry, Salary 20000/- to 25000/-

Attend Interview with complete Bio-data, Testimonials & Passport Size Photograph On 08.02.2026 at 10 AM to 1 PM

JUPITER EGG TRADERS

Address: D.No.23-14-30, Ramana Clinic Road, Sajjapuram, Tanuku-534211, Contact No. **9396963606**

ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ 3వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

O.S.142/16 E.P. 35/2024

Between:

DHR: Pathuri Veerraju

and

JDRs: 1) యాళ్ళ వీరబాబు (died) 2) యాళ్ళ రమా మహేశ్వరి, W/o. లేటు వీరబాబు, 40 సం॥లు, 1-46, యాళ్ళ వారి సావరం, H/o. పెద్దాపురప్పాడు, కరప మండలం **3) యాళ్ళ గ్రీష్మా శ్రీదేవి,** D/o. లేటు వీరబాబు మైనరు అయినందున గార్డియను తల్లి యాళ్ళ రమా మహేశ్వరి **4) యాళ్ళ శ్రీసాయిరామ్,** S/o. లేటు వీరబాబు మైనరు అయినందున గార్డియను తల్లి యాళ్ళ రమా మహేశ్వరి

పై నెంబరులో JDRs పై నెంబరు దావా తాలూకు డిక్రీ బాకీ చెల్లించనందున ఈ క్రింది తెలిపిన JDRs తాలూకు స్థిరాస్తిని పై కోర్టు వారి ఎదుట ది.**20-02-2026**వ తేదీ ఉదయం 10.30 ని॥ల లగాయితూ వేలం కాబడును. వేలం పాటలో పాల్గొను వారు పై కోర్టు వారి నాజరు వారి ఆఫీసులో గాని, ఈ క్రింది తెలిపిన DHR తరపు అడ్వకేట్ గారి ఆఫీసులో గాని సంప్రదించవలెను.

షెడ్యూలు:

Item No.1: Kakinada District, erstwhile East Godavari District, Kajuluru Mandal, Tallarevu Sub Registrar's Office, Aryavatam Gram Panchayath, Aryavatam village, zerayathi wet, Survey No.118/1, a land to an extent of Ac.0-44.5 cents situated within the following boundaries:

East: Drain (Murugu Kaluva) **West:** Land belonging to Devasthanam to some extent; Medisetti Jagapathi and others' land to some extent **South:** Land belonging to Devasthanam **North:** Land belonging to Yalla Ramakrishna

Item No.2: Kakinada District, erstwhile East Godavari District, Kajuluru Mandal, Tallarevu Sub Registrar's Office, Aryavatam Gram Panchayath, Aryavatam village, zerayathi wet, Survey No.118/3B, a land to an extent of Ac.0-64 cents situated within the following boundaries:

East: Land belonging to Kondepudi Buli Venkanna **West:** Drain (Murugu Kaluva) **South:** Land belonging to Pulup Latchanna **North:** Land belonging to Matha Butchamma

Item No.3: Kakinada District, erstwhile East Godavari District, Kajuluru Mandal, Tallarevu Sub Registrar's Office, Aryavatam Gram Panchayath, Aryavatam village, zerayathi wet, Survey No.118/3A, a land to an extent of Ac.0-30 cents situated within the following boundaries:

East: Land belonging to Kesanakurthi Rambabu **West:** Raju Drain (Murugu Kaluva) **South:** Raju Drain (Murugu Kaluva) **North:** Land belonging to J.Dr with all rights of easements, common ways and water ways etc.

D.Hr's Value:	Amins Value:
Item No.1: Rs.8,00,000/-	Item No.1: Rs.14,84,000/-
Item No.2: Rs.9,00,000/-	Item No.2: Rs.20,48,000/-
Item No.3: Rs.5,00,000/-	Item No.3: Rs.9,60,000/-

JDR విలువ ఇవ్వలేదు

కాకినాడ 01-02-2026

ఇట్లు, **మెర్ల సూర్యనారాయణ మల్లంపల్లి సర్వేశ్వరరావు, అడ్వకేట్స్,** ఓలేటి వారి వీధి, గాంధీనగర్, కాకినాడ. సెల్: 98482 65645

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

ఏకీకృత సర్వే త్వరితగతిన పూర్తిచేయాలి

సర్వేను పరిశీలిస్తున్న సచివాలయాల అధికారి శిరీష

గండేపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఏకీకృత సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని మండల/గ్రామవార్డు సచివాలయ అధికారి శిరీష అన్నారు. గురువారం మండల కేంద్రమైన గండేపల్లిలో కార్యదర్శి వణిందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ప్రభుత్వం చేపడుతున్న సర్వేను ప్రతి ఒక్కరు శ్రద్ధగా పూర్తిచేయాలని సచివాలయ సిబ్బంది సహకరించాలని సూచించారు.

సత్యదేవుని హుండీ ఆదాయం రూ.1.83 కోట్లు

అన్నవరం: అన్నవరం సత్యదేవుని హుండీ ఆదాయం గత 35 రోజులకు రూ.1.83 కోట్లు సమకూరింది. ఛైర్మన్ రోహిత్, ఈవో త్రినాథరావుల సమక్షంలో గురువారం హుండీలను తెరిచారు. నిత్యకల్యాణ మండపంలో సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు సొమ్ము లెక్కించారు. రూ.1,72,56,645 నగదు, రూ. 10,72,014 చిల్లర మొత్తం రూ. 1,83,28,659 ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. సరాసరి రోజుకు రూ. 5,23,675 ఆదాయం వచ్చిందన్నారు. 11.5 గ్రాముల బంగారం, 625 గ్రాముల వెండి, పలు విదేశీడాలర్లు హుండీల ద్వారా సమకూరాయని తెలిపారు.

పోలీసుల పల్లెనిద్ర

శంఖవరం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు తమ పిల్లలకు గారాబం చేయడం ద్వారా వారి జీవితాలు ప్రమాదాలకు సంకేతంగా మారతాయని అన్నవరం అదనపు ఎస్సై ప్రసాద్ అన్నారు. కొంతంగి కొత్తూరు గ్రామంలో గురువారం రాత్రి నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రయాణాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మత్తుపానీయాలు, సైబర్ నేరాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఎటువంటి అసంఘటిత కార్యక్రమాలు జరిగినా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.

సమగ్ర సస్యరక్షణ పద్ధతులే మేలు

శంఖవరం, న్యూస్‌టుడే: పంటల సాగులో సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా సాగులో పెట్టుబడి తగ్గించుకోవచ్చని వ్యవసాయాధికారి గాంధీ అన్నారు. మండలంలోని శృంగధార గ్రామంలో గురువారం మినుము పంటను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. మినుము పంట చుట్టూ నాలుగు వరుసల జొన్న లేదా ఆవాలు వేసుకోవడం వల్ల తెల్లదోమ, తామర పురుగుల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు.

ఆటస్థలం అనుకుంటే.. మురుగులో కాలుపెట్టినట్లే

తుని పట్టణంలోని రామకృష్ణాకాలనీ వీధుల్లో పూర్తి స్థాయిలో డ్రైనేజీ సౌకర్యాలులేవు. దీంతో మురికికూపాలు తయారయ్యాయి. రోజు ఇళ్లల్లో నుంచి వచ్చే వాడుకనీరు, వర్షపునీరు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయి. దీంతో తీవ్రమైన దుర్వాసన వస్తోందని, దోమలు పెరగడంతో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే – తుని

వేసవి వస్తోంది.. ట్యాంకుల నిర్వహణ పట్టదా..

తొండంగి, జగ్గంపేట గ్రామీణం, తుని గ్రామీణం: వేసవి ప్రారంభమవుతోంది.. ప్రజలకు నీటి అవసరాలు పెరుగుతున్నాయి... అధికారులు తాగునీటి పథకాలపై అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఇది. తుని, జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో తాగునీటి ట్యాంకుల శుభ్రత ఆయా శాఖల అధికారులు దృష్టి సారించడం లేదని ఆయా గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

చేతిపంపులకు మరమ్మతులు చేపట్టాలి..

తొండంగి, తుని, కోటనందూరు మండలాల్లో 82, 79, 68 ఓవర్‌హెడ్ ట్యాంకులున్నాయి. మొత్తంగా 2.50 లక్షల జనాభా ఉన్నారు. సీహెచ్ అగ్రహారం, కృష్ణాపురం, వాకదారిపేట, కోదాడ తదితర గ్రామాల్లో ఉన్న ట్యాంకుల శుభ్రతకు అవసరమైన ... దంతో పాటు ట్యాంకులను శుభ్రం చేసేందుకు ఏర్పాటు చేసిన మెట్లు శిథిలావస్థకు చేరాయి. నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉన్న చేతిపంపుల సంగతి అధికారులు పట్టించుకోవడం లేదని వీటికి సైతం మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నీటి కొరత ఉన్న ప్రాంతాలు ఇవి..

అగ్రహారంలో శిథిలమైన తాగునీటి ట్యాంకు మెట్లు

● జగ్గంపేట మండలం జె. కొత్తూరు, రాజపూడి గ్రామాలకు నీటి సరఫరా చేసే బోర్లు గండేపల్లి మండలం జెడ్. రాగంపేట, ఉప్పలపాడు గ్రామాల్లో ఉండడం వల్ల పైపులైన్ల మరమ్మతులు, విద్యుత్తు సమస్యలతో ఏటా వేసవి సమయంలో నీటికోసం అవస్థలు ఎదుర్కొంటున్నారు. ● గండేపల్లి మండలంలో విద్యుత్తు సరఫరా నిలుపుదల ఉన్న సమయంలోనూ నీరు అందని పరిస్థితి. ● ప్రజల తాగునీటి అవసరాల దృష్ట్యా జలజీవన్ మిషన్ పథకంలో మండలంలోని రామవరంలో రెండు, వెంగాయమ్మపురంలో ఒకటి ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించినా నేటికీ ప్రారంభానికి నోచుకోని పరిస్థితి. ట్యాంకు నిర్మాణాలు, బోర్లు ఏర్పాటు పూర్తికాగా విద్యుత్తు సమకూర్చాల్సి ఉందని ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ రాంజీరావు చెబుతున్నారు.

పరిశీలన

● కాట్రావులపల్లిలో ఏటా వేసవిలో ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడంలేదు. కిర్లంపూడి మండలం గోనేడ నుంచి పైపులైన్లు సమకూర్చడం వల్ల తరచూ మరమ్మతులు ఏర్పడి నీటి సరఫరా నిలిచిపోతోంది. ● తుని మండలం వల్లూరు, సీతయ్యపేట, తిమ్మాపురం ఎస్సీ కాలనీల్లో తాగునీటి కొరత ఎక్కువగా ఉంటుంది. ● తొండంగి మండలం బెండపూడి జగనన్న కాలనీ, ఎ.కొత్తపల్లి జంగాలకాలనీ, రావికంపాడు బీసీ కాలనీ, గ్రామాలకూ ఇదే పరిస్థితి.

చర్యలు చేపడతాం..

గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తాం. ఆయా గ్రామాల ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయించి సమస్య ఉన్నచోట పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం.

– సాయినవీన్, ఎంపీడీవో, తొండంగి మండలం

ఇలాంటి ప్రయాణం ప్రమాదమే..

కళాశాల విద్యార్థుల ప్రయాణం ఇలా సాగుతోంది. ప్రత్తిపాడు నుంచి సామర్లకోట, జగ్గంపేట, తుని వైపు వెళ్లే బస్సుల తరచూ రద్దీగా ఉంటుండంతో ఈ పరిస్థితి ఎదురవుతోంది. ప్రత్తిపాడు నుంచి మూడు వైపుల మార్గాల్లోనూ రోజూ వందల మంది విద్యార్థులు ప్రయాణిస్తుండగా... కళాశాల వేళల్లో వారికి ప్రయాణం అంతుచిక్కడం లేదు. రాష్ట్రంలో స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చాక పెరిగిన రద్దీతో విద్యార్థులు వేలాడుతూ వెళ్తున్నారు. ఈ దృశ్యం గురువారం ప్రత్తిపాడు-సామర్లకోట రోడ్డులోనిది. - న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

వాహనం చిన్నది.. సామగ్రి పెద్దది

చిన్నచిన్న వాహనాల్లో అధిక బరువు, భారీలోడు రవాణా చేయడం వాహనదారులకు ఇతర ప్రయాణికులకు ప్రమాదమే. గుర్రంపాలెం రోడ్డులో గురువారం ప్లాస్టిక్ వ్యర్థాలతో వెళుతున్న చిన్న వాహనం అటుగా ఊగుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తుండటంతో అటుగా వెళ్తున్న వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. పరిమితికి మించి, అనుమతుల్లేకుండా సరకులను తరలించే వాహనాలపై సంబంధిత అధికారుల నిఘా కొరవడడంతో ఈ పరిస్థితులు వస్తున్నాయంటూ పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

గ్రామాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

ట్యాంకు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలోనూ అన్ని సౌకర్యాలు ఉండేలా ప్రణాళిక రూపకల్పనతో పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ గురువారం శ్రీకారం చుట్టారు. భద్రవరంలో జలజీవన్ మిషన్ పథకంలో రూ. 39.53 లక్షలతో నిర్మించిన మంచినీటి ట్యాంకును ఎమ్మెల్యే ప్రారంభించారు. లింగంపర్తిలో రంగస్థలం కాలనీలో రూ.30లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి, భద్రవరంలో రూ.8లక్షలతో సీసీ రోడ్డు పనులకు, సి.రాయవరం హైస్కూలులో భోజనశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, ఎంపీటీసీ రవికుమార్‌వర్మ, కౌన్సిలర్ బొదిరెడ్డి గోపి తదితరులు పాల్గొన్నారు. కమిటీ ప్రతినిధులు బేతా ఈశ్వరరావు, సింగిలిదేవి సత్తిరాజు, ముక్కు సుబ్రహ్మణ్యం తదితరులు ఎమ్మెల్యే సత్యప్రభకు వినతిపత్రం అందజేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ఆలయం పూర్వవైభవానికి తోడ్పాటు నివ్వాలని వినతిపత్రం అందజేశారు.

ఆలయ పునర్నిర్మాణానికి వినతి

ప్రత్తిపాడు: గ్రామంలోని కొండపై ఉన్న స్వయంభూ శ్రీఉమారామలింగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి తితిదే శ్రీవాణి ట్రస్టు నిధులు మంజూరు చేయించమని ఆలయ

కల్యాణ మహోత్సవాలను విజయవంతం చేయండి: నెహ్రూ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట గ్రామీణం, గోకవరం, న్యూస్‌టుడే: ఏలేరు నదీ తీరాన శివకేశవుల క్షేత్రంలో మూడు రోజులపాటు కల్యాణ మహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే, తితిదే పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ కోరారు. ఇర్రిపాకలో గురువారం విలేకర్లు, నాయకులతో నెహ్రూ మాట్లాడారు. ఇర్రిపాకలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని తితిదే దత్తత తీసుకుందన్నారు. భవిష్యత్తులో ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా విరజిల్లుతుందన్నారు.

ఈనెల 7న శ్రీనివాస కల్యాణం

తిరుమల తిరుపతి దేవస్థానం అర్చక, వేద పండితులతో ఈనెల 7న శ్రీనివాస కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జ్యోతుల నెహ్రూ తెలిపారు. కళియుగ వేంకటేశ్వరస్వామి ఆలయ నమూనాతో దేవస్థానం నుంచి ఉత్సవమూర్తులను తీసుకొచ్చి తితిదే సిబ్బంది పర్యవేక్షణలో కల్యాణం జరుగుతుందన్నారు. తితిదే బోర్డు ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, దేవాదాయ, ధర్మాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పాలకవర్గ సభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. 8న అన్నవరం వీరవెంకట సత్యనారాయణమూర్తి సామూహిక వ్రతాలు, స్వామి వారి కల్యాణం నిర్వహించబడుతుందన్నారు. భక్తులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి వస్తే వ్రతాలకు అవసరమైన పూజాసామగ్రిని ఆలయం నిర్వాహకులు అందజేస్తారన్నారు. ఎంఎంసి ఛైర్మన్ అడపా భరత్‌బాబు, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, గోసంరక్షణ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర, పాలూరి బోసుబాబు, వీరంరెడ్డి కాశిబాబు, సొసైటీ అధ్యక్షులు బుర్రి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిబాఫులే గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: జగన్నాథగిరి పరిధిలో ఉన్న జ్యోతాబాఫులే గురుకుల పాఠశాలలో రానున్న విద్యాసంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ప్రజ్ఞా విశ్వశాంతి తెలిపారు. 5, 6, 7, 8, తరగతుల్లో బ్యాక్‌ల్యాగ్ ఖాళీలుతోపాటు భర్తీ కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థులు మార్చి 4వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

నీటివసతి కల్పించండి

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ప్రజలు కోరినచోట నీటి వసతి కల్పించాలని మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు సూచించారు. తన స్వగ్రామమైన లింగంపర్తిలో నూకాలమ్మ గుడి సమీపంలో తన హయాంలోనే బోరు, మోటారు ఏర్పాటు చేయించానన్నారు. ఇదే ప్రదేశంలో పంచాయతీ కొళాయి ఉన్నందున ఇక్కడ వెచ్చించే నిధులను గ్రామంలో తాగునీటి కోసం చూస్తున్న జగనన్నకాలనీ, సత్రంపంపు ప్రాంతాల్లో ఖర్చు చేయాలని పేర్కొన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన

గండేపల్లి, న్యూస్‌టుడే: సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సైబర్ మోసాలపై అధ్యాపకుల డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ పి.కృష్ణారావు తెలిపారు. సైబర్ క్రైమ్, డిజిటల్ ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్‌వంటి వాటిపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న సర్పంచి, అధికారులు

తొండంగి: మండలంలోని దానవాయిపేట పంచాయతీ నర్సిపేట నుంచి తాటియాకులపాలెం బీచ్ మార్గాన్ని సీసీ రోడ్డుగా మార్చేందుకు ఉపాధిహామీ నిధులు రూ.3 లక్షలు మంజూరు చేశారు. గురువారం సర్పంచి అంగులూరి సుధాకర్, మాజీ జెడ్పీటీసీ చొక్కా కాశి, కార్యదర్శి విశ్వాస్, ఇతర నాయకులు శంకుస్థాపన చేశారు. మత్స్యకారులు, సముద్ర తీరానికి వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ నిర్మాణం చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు.

పంచాయతీలకు జిరాక్సు ప్రింటర్లు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో ప్రజా అవసరాలకు అంతరాయం లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వంలో సరఫరా చేసిన సచివాయాల్లోని పాడైపోయిన జిరాక్సు ప్రింటర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టింది. మండల పరిధిలోని సుమారు 23 పంచాయతీలు ఉండగా సుమారు 17 పంచాయతీల్లోని ఈ పరికరాలు పాడైపోయినట్లు ఎంపీడీవో సాయి తెలిపారు.

అన్నవరంలో నేటినుంచి కోటి తులసి పత్రి పూజ

తులసి దళాలు సిద్ధం చేస్తున్న భక్తులు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో శుక్రవారం ఉదయం 7.30 గంటల నుంచి కోటి తులసి పత్రి పూజ ప్రారంభం కానుంది. లోక కల్యాణార్థం ఈ నెల 15 వరకు ఆలయ ప్రాంగణంలో కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రత్యేక పూజలతో పాటు రుద్రాభిషేకం, సూర్యనమస్కారాలు, చతుర్వేద పారాయణ, నక్షత్ర జపాలు నిర్వహిస్తారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.30 గంటల వరకు పూజలు జరగనున్నాయి. స్వచ్ఛంద సేవకులతో దళాలను సిద్ధం చేస్తున్నారు. రూ.50 వేలు చెల్లిస్తే ఒక రోజు పూజలో పాల్గొనే అవకాశంతో ఉండడంతో పాటు వారి కుటుంబసభ్యుల పేర్లమీద 10 రోజులు పూజ చేయించి స్వామివారి ప్రసాదం, చిత్రపటం, కండువ, రవిక, కుంకుమ, అక్షింతలు అందిస్తారు. రూ. 1,500 చెల్లిస్తే (ప్రత్యక్షంగా, పరోక్షంగా) పదిరోజుల్లో వారుకోరిన రోజున పూజ చేయించి ప్రసాదం పంపిస్తారు. భక్తులు ఆన్‌లైన్ ద్వారా రుసుము చెల్లించవచ్చు. పలువురు భక్తులు రూ.లక్ష చొప్పున విరాళం అందించగా అరబిందో ఫార్మా ఎండీ, వైస్‌ఛైర్మన్ నిత్యానంద రెడ్డి సంస్థ ప్రతినిధి రామకృష్ణా ద్వారా రూ.5 లక్షలు విరాళంగా గురువారం అందించారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

ESM/Civilian, Age Limit-Below 45Y, Post- Operation Manager, Area East,West Godavari Dists. ✆ 8925801859, 8939815415.

Rjy Exports Company need Female Computer Office work. any Degree, Tally Good Salary. KK Exports and Imports. 8919549175

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

Vizag Trusted Company Managers (M/F) ... Retd./ VRS/ Good Communication Skills ... Age: 40+, Any Degree. ... Pl Con: 9440579695 (10 AM to 5 PM).

LEASE

GENERAL

JOBS

Wanted Female Telecalers (Must be Married) Qualification any Degree, Age Limit: 25 to 45 Years having Experience in Educational Organisations will be preferable. Salary upto: 12,000/- . Working Location: Master Minds College, Rajahmundry. Contact: 9248733370.

URGENT REQUIREMENT FOR MEMORYZ BAR & RESTAURANT CHEF(INDIAN / CHINESE) BARTENDERS CAPTAIN STEWARD HELPER Experience and Freshers Also Apply. Contact 95738 77211 78938 92777 Building : 13-1-56/1 14th Ward, Main Road, Kakinada, Beside Unlimited Store 533001

★ For the Information of Trade & Industry ... 4-80 ... 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

సమ్మె జయప్రదం చేయండి

ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు, మహిళలు

కోటనందూరు, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు జనార్దన్, వాడబోయిన శివ, నాగమణి తదితరులు గురువారం కోరారు. ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో సత్యనారాయణకు అందజేశారు. ఈనెల 25న జరిగే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని సైతం విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి బుగత బంగార్రాజు పిలుపునిచ్చారు..

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని కూలీలకు 200 రోజులు పని కల్పించేలా అమలు చేయాలని సి.పి.ఐ(ఎంఎల్)లిబరేషన్ డిమాండ్ చేసింది. మండలంలోని లంపకలోవ గ్రామంలో లిబరేషన్ అనుబంధ సంస్థలు కార్యకర్తలు గురువారం ప్రదర్శన నిర్వహించారు. పార్టీ నాయకులు మానుకొండ లక్ష్మబాబు, రాజాల రత్నం, బండి ఏసుబాబు తదితరులు నాయకత్వం వహించారు. ఉపాధి పథకం పేరుమార్చవద్దని, రూ.600లు రోజువారీ వేతనం చెల్లించాలని నినాదాలు చేశారు. ఈనెల 25న చలో కలెక్టరేట్, ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

లంపకలోవలో లిబరేషన్ ప్రదర్శన

అవగాహన కల్పిస్తున్న ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది

విద్యార్థులు సాహసంతో ముందడుగు వేయాలి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాల సమయంలో విద్యార్థులు ధైర్యం, సాహసంతో ముందడుగు వేయాలని ఎన్‌డీఆర్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుశాంత్‌కుమార్ సూచించారు. మండలంలోని జగన్నాథగిరి పరిధిలో ఉన్న ఏపీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రకృతి వైపరీత్యాలు జరుగుతున్న సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు అగ్నిప్రమాదాలు, భూకంపాలు, తుపానులు, జరుగుతున్న సందర్భాల్లో చేపట్టిన చర్యలపై అవగాహన కల్పించారు.

ద్విచక్ర వాహనం చోరీ

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయినగర్‌లో ఈనెల 1న ద్విచక్ర వాహనం చోరీ అయిన ఘటనపూ గురువారం కేసు నమోదు చేశామని సీఐ ఎం. గీతారామకృష్ణ తెలిపారు. స్థానికంగా నివాసముంటున్న నారాయణ ఇంటి ముందే ద్విచక్రవాహనం పెట్టి, ఊరికి వెళ్లారు. 2వ తేదీ తిరిగి వచ్చి చూసేసరికి కనిపించలేదన్నారు. ఈ మేరకు ఇచ్చిన ఫిర్యదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆటోలపై కేసులు

రౌతులపూడి, న్యూస్‌టుడే: పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న రెండు ఆటోలపై కేసులు నమోదు చేశామని ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. రౌతులపూడి శివారున గురువారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చోదకులకు నిబంధనలపై అవగాహన కల్పించామన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో గంజాయితో 11మంది అరెస్టు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి శ్రీసత్యసాయి జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న 162కిలోల గంజాయిని జగ్గంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు వివరాలు వెల్లడించారు. ఒడిశాకు చెందిన సుధాకర్ శ్రీసత్యసాయి జిల్లాకు గంజాయి తరలిస్తున్నట్లుగా సమాచారం అందింది. ఈ మేరకు పోలీసులు జగ్గంపేట మండలం జె.కొత్తూరు శివారు దుర్గాదేవి గుడి సమీపంలో గంజాయి ప్యాకెట్లతో ఉన్న ఆటో, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. 80ప్యాకెట్లలో ఉన్న 162.075కిలోల గంజాయి, రూ.లక్ష నగదు, ఆటో, సెల్‌ఫోన్ వెరసి రూ.82,48,750 గుర్తించినట్లు తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న సత్యసాయి జిల్లాకు చెందిన మేకల ప్రకాష్, మేకల శ్యామల, అన్నమయ్య జిల్లాకు చెందిన ఆవుల శ్రీనివాసులు, ధనియ్యల అంజమ్మలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సై రఘునాథరావు, సిబ్బంది పాల్గొన్నారు.

జె.కొత్తూరులో గంజాయి రవాణాకు పాల్పడుతున్న నిందితులతో పోలీసులు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: కారులో గంజాయి తరలిస్తూ ఏడుగురు నిందితులు పోలీసులకు పట్టుబడ్డారు. ముందస్తు సమాచారంతో అనకాపల్లి జిల్లా కృష్ణదేవిపేట సమీపంలోని పల్లావూరు వద్ద గురువారం వాహన తనిఖీలు చేపట్టినట్లు డీఎస్పీ శ్రీనివాసరావు చెప్పారు. ఒడిశాలోని చిత్రకొండ పరిసరాల్లో కేజీ రూ.10 వేల చొప్పున 50 కేజీల గంజాయి కొనుగోలు చేశారు. కారులో అల్లూరి సీతారామరాజు జిల్లా పెదవలస, రంపుల, అనకాపల్లి జిల్లా కృష్ణదేవిపేట మీదుగా రాజమహేంద్రవరం, అక్కడి నుంచి తమిళనాడు తరలించాలని ప్లాన్ చేశారు. పట్టుబడిన నిందితుల్లో గంటిమల్ల రాజ్‌కుమార్ తుని మండలం ఎన్. సూరవరం సమీపంలోని కొలిమేరు గ్రామానికి చెందిన వాడు. ఇతనిపై ఆరు గంజాయి కేసులు, రెండు హత్యాయత్నం కేసులు సహా 14 కేసులున్నాయి. తమిళనాడుకు చెందిన అభినేష్ మునియప్పన్, కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సంతపైడిపాలకు చెందిన మెరిపో కిశోర్, లావణ్య దంపతులు, అతడి సోదరుడు విజయ్‌కుమార్, గుమ్మిరేవులకు చెందిన గంటిమల్ల లోవరాజు, రాఘవపట్నానికి చెందిన చెన్నాడ ప్రవీణ్‌కుమార్‌లు ఉన్నారు. కారు, మూడు స్కూటీలు, ఏడు సెల్‌ఫోన్లు సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. గంజాయి, వాహనాల విలువ రూ.40 లక్షల వరకు ఉంటుందని డీఎస్పీ చెప్పారు.

కల్తీనెయ్యిపై వైకాపా వాదనలు సరికాదు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మలపల్లి రమేష్

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగించిన నెయ్యి కల్తీ జరగలేదంటూ వాదించడం సరికాదని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. కాపు కల్యాణ మండపంలో గురువారం విలేర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిట్ నివేదికలో కెమికల్ యాసిడ్, ఇతర కొవ్వుపదార్థాలు వాడినట్లు నివేదికలు వచ్చినా తప్పు చేయలేదంటూ వైకాపా బుకాయించడంపై తీవ్రంగా ఖండించారు.

పీఈచిన్నాయిపాలెంలో వలస పక్షుల సందడి

తొండంగి, న్యూస్‌టుడే: పీఈచిన్నాయిపాలెం పెద్ద చెరువు వద్ద వలస పక్షులు సందడి చేశాయి. విషయం అటవీశాఖ అధికారుల దృష్టికి వెళ్లడంతో గురువారం వాటిని లెక్కించారు. వన్యప్రాణుల పర్యవేక్షణ, చిత్తడినేలల సంరక్షణ చర్యల్లో భాగంగా వంద ఎకరాల్లో ఉన్న ఈ చెరువులో ఏలేశ్వరం రేంజ్ అధికారి దుర్గారామ్‌ప్రసాద్, జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు పక్షుల గణనను విజయవంతంగా నిర్వహించారు. మొత్తం 354 పక్షులు గుర్తించినట్లు తెలిపారు.

(c) eenadu

భిన్నత్వంలో ఏకత్వ సాధన

అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న అధికారులు

కేకు కోస్తున్న విశ్రాంత ఉద్యోగులు

బెళగావి, న్యూస్‌టుడే : బెళగావి మరాఠా లైట్ రెజిమెంటల్ కేంద్రంలో గురువారం మరాఠా దినోత్సవాన్ని నిర్వహించారు. షర్కత్ యుద్ధ స్మారకం వద్ద అధికారులు, సిబ్బంది నివాళి అర్పించారు. బ్రిగేడియర్ జోయ్‌దీప్ ముఖర్జీ, ఉద్యోగులు, సిబ్బంది కుటుంబ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మృణాలిని ముఖర్జీ ఈ వేడుకలను ప్రారంభించారు. సీనియరు సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు వేడుకల్లో పాల్గొన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తూ ఉద్యోగులు, సిబ్బంది, 547 మంది అగ్నివీరులు నిర్వహించిన కార్యక్రమాలకు ఆహూతులను అలరించాయి.

మాలూరు విజేత.. నంజేగౌడ!



బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కోలారు జిల్లా మాలూరు నియోజవర్గంలో మొన్నటి విధానసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన కేవై నంజేగౌడ ఎన్నికను సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. రీకౌంటింగ్ అనంతరమూ భాజపా అభ్యర్థి ఎస్.మంజునాథ్ గౌడ కన్నా 250 ఓట్లు ఎక్కువగా వచ్చాయని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ మల్యబాగ్చి పీఠం గుర్తించింది. నంజేగౌడను అనర్హుడిగా ప్రకటిస్తూ కర్ణాటక ఉన్నత న్యాయస్థానం 2025 సెప్టెంబరులో ఇచ్చిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం రద్దు చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నంజేగౌడకు 50,957 ఓట్లు రాగా, మంజునాథ గౌడకు 50,707 ఓట్లు దక్కాయి. నంజేగౌడ తరఫున సీనియరు న్యాయవాది సింఘ్వీ వాదించారు.

బెళగావికి పద్దుల మూట?

అభిప్రాయ సేకరణలో సిద్ధు

బెళగావిలోని సువర్ణసౌధ

శివాజీనగర, యశ్వంతపుర, న్యూస్‌టుడే : ఈసారి బడ్జెట్ సమావేశాలను బెళగావిలో నిర్వహించే అంశంపై మంత్రులు, అధికారుల అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కోరారు. గతంలో హెచ్‌డీ కుమారస్వామి మొదటిసారి బెళగావిలో పద్దును ప్రవేశపెట్టి రికార్డు సృష్టించారు. ప్రతి ఏడాది జనవరి చివరి వారంలో ఆయా శాఖలతో సిద్ధరామయ్య వరుస సమావేశాలను నిర్వహించేవారు. గతంలో విడుదల చేసిన నిధులు, ఖర్చు చేసిన మొత్తం, మిగులుబాటు, కొత్తగా కేటాయించవలసిన నిధులు, ప్రకటించాల్సిన పథకాలకు సంబంధించి నిత్యం ఒకటి లేదా రెండు శాఖల అధికారులు, మంత్రులతో విశ్లేషించేవారు. ఈ ఏడాది రెండు వారాల ఆలస్యంగా- గురువారం ఈ ముందస్తు సమీక్ష సమావేశాలను ప్రారంభించారు. ఇప్పటి వరకు 16 సార్లు సిద్ధు బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టారు. మార్చి ఆరు నుంచి శాసనసభ సమావేశాలను నిర్వహిస్తూ, బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ఆర్థిక శాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. ముఖ్యమంత్రి పీఠం మార్పు ఉంటుందని భావించే బడ్జెట్‌కు ముందస్తు సమీక్ష సమావేశాలు నిర్వహించలేదని డీకే శివకుమార్ వర్గం నేతలు భావించగా, ప్రత్యేక శాసనసభ సమావేశాల నిర్వహణతోనే జాప్యం జరిగిందని సిద్ధరామయ్య తరఫు నేతలు వాదిస్తున్నారు. ముఖ్యమంత్రి పీఠం మార్పు, మంత్రివర్గంలో చేర్పులకు సంబంధించి కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటి వరకు స్పందించకపోవడంతో ఎమ్మెల్యేలు, ఆశావహులు నిరాశకు గురవుతూ వచ్చారు. ఇదే కారణంతో శాసనసభ సమావేశాల్లోనూ ఆశించిన స్థాయిలో వారు పాల్గొనలేదు. జూన్ నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు, గ్రేటర్ బెంగళూరు ప్రాధికారకు ఎన్నికలు పూర్తయ్యే వరకు సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా కొనసాగుతారని రాజకీయ విశ్లేషకుల మదింపు.

మంత్రులు, అధికారుల సమావేశంలో సిద్ధరామయ్య

బంగ్లా చొరబాటుదార్ల ఏరివేత

అలనాటి పోలీసు వాహనంపై హోం మంత్రి పరమేశ్వర్ దర్జా

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : బంగ్లాదేశ్‌తో పాటు, ఇతర దేశాల నుంచి కర్ణాటకలోకి వచ్చి స్థిరపడిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక ఏరివేత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ వెల్లడించారు. కర్ణాటకలో 20 లక్షల మంది బంగ్లా ప్రజలు ఉన్నారని ఉన్నత న్యాయస్థానం చేసినట్లు చెబుతున్న వ్యాఖ్యలను తాను పరిశీలించలేదన్నారు. కేంద్ర విదేశాంగ శాఖ ఎఫ్ఆర్ఆర్ఓ సంస్థ రికార్డుల్లో 20 లక్షల మంది అక్రమంగా ఉంటున్నట్లు ఎటువంటి వివరాలూ లేవన్నారు. ఈ-డీఏఆర్ జారీ, జాతీయ రహదారి సురక్షతా మాసోత్సవాలు-2026 ముగింపు కార్యక్రమంలో హోంశాఖ, రవాణాశాఖ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో పరమేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనను కలుసుకున్న విలేకరులతో ఆయన మాట్లాడారు. బెంగళూరులో అక్రమంగా ఉంటున్న 390 మంది బంగ్లా పౌరులను కేంద్ర ప్రభుత్వ సాయంతో ఇప్పటికే వారి దేశానికి పంపించామని తెలిపారు. మరికొందరిని డిటెన్షన్ సెంటర్‌లో ఉంచామన్నారు. 'నమ్మ మెట్రో' ప్రయాణ ఛార్జీలను పెంచే అంశంలో ప్రభుత్వ జోక్యం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం దివాలా తీసిందని, కొత్త పథకాలు ఉండవని విపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఖండించారు. ప్రతి ఏటా బడ్జెట్‌లో కేటాయింపులను 15 శాతం పెంచుతూ వస్తున్నామని చెప్పారు. ఎక్సైజ్ శాఖ మంత్రి ఆర్‌బీ తిమ్మాపుర్ లంచాలు తీసుకున్నారని ఆరోపణలు చేస్తున్న విపక్షాలు సరైన సాక్ష్యాధారాలను అందిస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. హోంశాఖకు కావలసిన నిధుల వివరాలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు అందిస్తామన్నారు.

బస్సుల్లో ప్రచారం

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా రవాణాశాఖతో కలిసి జాగృతి కార్యక్రమాలను అమలు చేస్తామని హోం మంత్రి పరమేశ్వర్ తెలిపారు. జాగృతి కార్యక్రమాలకు తమతో చేతులు కలిపేందుకు రవాణాశాఖ ముందుకు వచ్చిందన్నారు. దేశంలో ఏటా 4.70 లక్షల ప్రమాదాలు జరుగుతుండగా, కర్ణాటకలో 43 వేల ప్రమాదాలు నమోదవుతున్నాయని వివరించారు. మైసూరు ఎక్స్‌ప్రెస్ హైవేలో మొదటి రెండు నెలల్లోనే 120 మంది మరణించారని, బ్లాక్ స్పాట్లను గుర్తించి, సమస్యను పరిష్కరించిన అనంతరం ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని వివరించారు. నగరంలో మోటారు వాహన చట్టాలను ఉల్లంఘించే వారిని గుర్తించేందుకు 500 కూడళ్లలో 10 వేలకు పైగా కృత్రిమ మేధ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. రవాణాశాఖ, పోలీసులు, అగ్నిమాపకదళ సిబ్బంది ప్రారంభ రోజుల్లో వినియోగించిన వాహనాలను మంత్రులు పరమేశ్వర్, దినేశ్ గుండూరావు, రామలింగారెడ్డి పరిశీలించారు. స్పీడ్‌గన్‌లు, సీసీ కెమెరాల పనితీరును కొత్వాలు సీమంత్ కుమార్ సింగ్, రవాణా శాఖ అధికారులతో కలిసి సమీక్షించారు.

ప్రమాదంలో నుజ్జయిన వాహనాన్ని పరిశీలిస్తున్న మంత్రులు పరమేశ్వర్, రామలింగారెడ్డి తదితరులు

రాజధానిలో భూగర్భ రైలు!

'హైస్పీడ్' నిర్మాణానికి సన్నాహాలు

బెంగళూరు దిశగా పరుగులు తీసే హైస్పీడ్ రైలు నమూనా ఇదీ..

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : తాజా కేంద్ర బడ్జెట్లో బెంగళూరు- చెన్నై హైస్పీడ్ రైలు కారిడార్ ప్రతిపాదనతో మూడు రాష్ట్రాల ప్రయాణికుల్లో ఆనందం తొణికిసలాడుతోంది. మొత్తం 306 కిలోమీటర్ల దూరాన్ని ఇక వాయువేగంతో ముగించేయొచ్చనే ఆలోచనే ఆనందాన్నిస్తోంది. ఈ పథకాన్ని సాకారం చేయడానికి వీలుగా బెంగళూరు నగరంలోని బయ్యప్పనహళ్లి, వైట్‌ఫీల్డ్ పరిధిలో భూగర్భ ప్రయాణ ప్రాంగణాలు నిర్మించేందుకు జాతీయ హైస్పీడ్ రైల్ అభివృద్ధి మండలి కార్యాచరణ పథకాలను సిద్ధం చేయనుంది. ఇప్పటికిప్పుడు బెంగళూరు- చెన్నై మధ్య సర్వే పనులను పూర్తి చేశారు. ఈ నడవాలో చెన్నై సెంట్రల్, పూనవల్లి, పరందూరు, రామపురం (చిత్తూరు), హుడుకుళ (కోలారు), హొసకోట సమీప కోడిహళ్లి (రైలు నిర్వహణ డిపో), వైట్‌ఫీల్డ్, బయ్యప్పనహళ్లి స్టేషన్లను నిర్మించాలని తీర్మానించారు. గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసే రైలు మార్గం కోసం చెన్నై నగరంలో 2.5 కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లోని మోగిలిఘాట్ (చిత్తూరు జిల్లా)లో 11.5 కిలోమీటర్లు, బెంగళూరులో 12 కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని నిర్మించనున్నారు. వైట్‌ఫీల్డ్ నుంచి బయ్యప్పనహళ్లి వరకు సొరంగమార్గమే కీలకం. కోలారు, బంగారపేట ప్రజల అవసరాలను తీర్చేలా హుడుకుళ సమీపాన ఓ ప్రాంగణం సిద్ధమవుతుంది. అటు పూనవల్లి, ఇటు కోడిహళ్లి శివార్లలో రైలు డిపోలు తలెత్తనున్నాయి. దేశంలో ఏడు హైస్పీడ్ రైళ్లను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ బడ్జెట్లో ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో ఈ మార్గం ఎంతో కీలకం. రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం 1.13 గంటలుగా అంచనా వేస్తున్నారు. ఇటు నుంచి మైసూరు వరకు హైస్పీడ్ రైలు సేవలు విస్తరించబోతోంది. రెండో దశలో రాచనగరికి మేలు చేకూరనుందని నైరుతి రైల్వేశాఖ అధికారులు ప్రకటించారు. బెంగళూరు- హైదరాబాద్ మధ్య ఈ రైలు ప్రయాణ సమయాన్ని 2.55 గంటలుగా మదించిన విషయం తెలిసిందే.

దొంగ ఏడుపు



మా ఆయన రోడ్డుప్రమాదంలో చనిపోయాడన్నా.. అంటూ పుష్ప ఏడుస్తోంటే పోలీసులకు ఎక్కడో అనుమానం కలిగినా అప్పటికి ఏమీ చేయలేకపోయారు. ఓ చిన్న ఆధారం చేతికి చిక్కడంతో రంగంలోకిదిగారు. ఓసారి మాట్లాడాలి.. రండి అని ఆమెను ఠాణాకు పిలిచి 'వారి' శైలిలో ప్రశ్నించడంతో దిమ్మతిరిగే విషయాలు వెలుగులోకి వచ్చాయి.

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ప్రియునిపై వ్యామోహంతో భర్తను హత్య చేయించిన పుష్ప (36), ఆమె ప్రియుడు దేవరాజ్ వ్యవహారం ఎట్టకేలకు వెలుగులోకి వచ్చింది. సూలిబెలె ఠాణా పోలీసులు ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించారు. ఆ వివరాల్లోకి ఓసారి తొంగిచూస్తే.. జనవరి 24న పుష్ప భర్త అశోక్ (40) మృతదేహం సిద్దేనహళ్లి గ్రామ శివార్లలో కనిపించింది. తలకు బలమైన గాయాలు కనిపించడంతో ఆయన రోడ్డుప్రమాదంలో మరణించాడని అందరూ భావించారు. మరణోత్తర పరీక్షల్లో తల వెనుక ఎవరో కొట్టినట్లు నమోదైంది. అనుమానంపై పుష్పను అదుపులోనికి తీసుకుని విచారించగా, ఆమె తన ప్రియుని విషయాన్ని వెళ్లగక్కింది. పార్టీ చేసుకుందామని అశోక్‌ని పిలిపించి, తన సహచరులు మునీంద్ర, సిద్ధప్పతో కలిసి మద్యం తాగించిన దేవరాజ్ కుట్రను అమలు చేశాడు. అశోక్ మత్తులోకి జారిన అనంతరం తలపై ఇనుప రాడ్‌తో కొట్టి హత్య చేసి, రోడ్డు మలుపులో మృతదేహాన్ని పడేసి వెళ్లారు. పరారీలో ఉన్న మునీంద్ర, సిద్ధప్పల కోసం సూలిబెలె ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

ఉపాధి పోరు

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని.. వీబీ జీ రామ్‌జీ పథక అమలు సరికాదంటూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు గురువారం రేవునగరి మంగళూరులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారంతా నినదించారు.
- న్యూస్‌టుడే, మంగళూరు

తీరని పన్నుల దాహం

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : రాజధాని నగరంలో నమ్మ మెట్రో ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిన ప్రభుత్వం.. తన కొరడాను తాగునీటి వ్యవస్థపైనా ఎక్కుపెడుతోంది. గొంతులు తడుపుకోవాలన్నా.. మరింత రొక్కం విదల్చక తప్పని వాతావరణం తలెత్తింది. పెంచిన తాగునీటి పన్నులు ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి వస్తాయి. మంచి ఎండాకాలంలో నీటి ధరలు మూడు శాతం పెంచాలని పరిపాలన సంస్కరణల సమితి సిఫార్సు చేసింది. ఏడాదికి ఓసారి నీటిధరలు పెంచుకోవాలని సమితి సూచించింది. దాని ప్రకారం బెంగళూరు జలమండలి పన్నులు వడ్డిస్తోంది. గత ఏప్రిల్‌లో గృహ వినియోగదారులు వినియోగించే లీటరు నీటిపై .015 పైసలు, వాణిజ్య అవసరాలకు వినియోగించే తాగునీరు లీటరుపై ఒక పైసా పెంచిన విషయం తెలిసిందే. ఈసారీ ఏప్రిల్ నుంచి ధరలు పెరుగుతాయని అధికారులు ధ్రువీకరించారు.

ఇంటి యజమానిపైనే చోరుడి ఫిర్యాదు

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : దొంగతనం చేసేందుకు వెళ్లిన సమయంలో ఇంటి యజమాని, ఆయన భార్య తనపై దాడి చేశారని అస్గర్ అనే చోరుడు సంపిగెహళ్లి ఠాణాలో ఫిర్యాదు చేశాడు. తన ఇద్దరు స్నేహితులతో కలిసి అస్గర్ ఆటోలో చిక్కనహళ్లి అపార్ట్‌మెంట్ ఆవరణలో ఇనుప చువ్వలు దొంగిలించేందుకు వెళ్లాడు. అక్కడి ఫ్లాట్‌లో ఉంటున్న దంపతులు నిందితులను చూసి పట్టుకునేందుకు ప్రయత్నించగా, ఇద్దరు పరారయ్యారు. దొరికిపోయిన అస్గర్‌ను పట్టుకుని దేహశుద్ధి చేస్తుండగా, ఇతర ఫ్లాట్‌లకు చెందిన వారు కూడా అతనిపై తలో చేయి వేశారు. తాను దొంగతనానికి వెళ్లిన సమయంలో దాడి చేశారని, హత్యాయత్నం జరిగిందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో నిందితుడు వాపోయాడు.

పరిహారం ఇవ్వలేక ఆత్మహత్యాయత్నం

బాగలకోటె, న్యూస్‌టుడే : కుటుంబ కలహాలతో దూరమైన భార్య, తనకు పరిహారం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. పరిహారం ఇవ్వలేనని భార్యకు చెప్పినా వినకపోవడంతో యాకోబ్ దొడ్డమని అలియాస్ మాదార (35) తీవ్ర నిరాశకు గురయ్యాడు. బనహట్టి న్యాయస్థానానికి హాజరైన సమయంలో నల్లుల ఔషధాన్ని తాగి పడిపోయాడు. బాధితుడ్ని తక్షణమే ఆసుపత్రికి తీసుకువెళ్లి చేర్పించారు. అతనికి చికిత్స కొనసాగించామని వైద్యులు తెలిపారు. బనహట్టి తాలూకా జగదాళకు చెందిన యాకోబ్ తొమ్మిదేళ్ల కిందట మాలవ్వ అలియాస్ మాలాశ్రీని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు. రెండేళ్ల నుంచి కాపురంలో కలతలు రావడంతో వేర్వేరుగా ఉంటున్నారు. ఇటీవల ఆమె విడాకులకు అర్జీ వేసుకుని భర్త నుంచి భరణం, మనోవర్తి ఇప్పించాలని కోరింది. ఈ వేదనతో యాకోబ్ ఆత్మహత్యకు ప్రయత్నించాడు.

కృత్రిమమేధతో 'యువత' పురోగతి

కార్యక్రమ ప్రారంభ వేదికపై బసవరాజ హొరట్టి తదితరులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : ఆధునిక సమాజంలో కృత్రిమ మేధ(ఏఐ)పై యువత అవగాహన పెంచుకోవాలని విధానపరిషత్తు అధ్యక్షుడు బసవరాజ హొరట్టి పిలుపునిచ్చారు. బెంగళూరులోని గాంధీ కృషి విజ్ఞాన కేంద్రం (జీకేవీకే)లో వ్యవసాయ విశ్వవిద్యాలయం, శామ్‌సంగ్ ఇన్నోవేషన్, మ్యాపింగ్ స్కిల్స్ టెక్నాలజీ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఏఐ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. అన్నింటా నేడు కృత్రిమ మేధకు పెద్దపీట వేస్తున్నారని, విద్యార్థులు తప్పనిసరిగా శిక్షణ పొందాలని సూచించారు. రానున్న కాలమంతా ఆ సాంకేతికతదేనని వివరించారు. విద్యార్థులు వివిధ వృత్తుల్లో నైపుణ్యం సాధించాలని కార్మిక శాఖ మంత్రి సంతోష్ లాడ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈఎస్‌సీఐ ఉపాధ్యక్షుడు సరోజ్ ఆపాటో, శామ్‌సంగ్ ఉన్నతాధికారి శుభమ్ ముఖర్జి, ఉపకులపతి డాక్టర్ ఎస్.వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిని బలిగొన్న రోడ్డుప్రమాదం

గదగ, న్యూస్‌టుడే : రోణ తాలూకా జిగళూరు సమీపాన గురువారం ఉదయం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించగా, 15 మంది గాయపడ్డారు. గజేంద్రగడలోని శివాజీపేట నివాసులు అన్నపూర్ణ (56), సంగీత హొసమని (48), మరియంబు హునగుంద (55) అనే వ్యక్తులు ఈ ఘటనలో మరణించారని గుర్తించారు. నాగమ్మ జాదవ్ కాళ్లు విరిగిపోగా.. శశికళ మరాఠ, లక్ష్మవ్వ హాలకేరి, అనే వారూ గాయపడటంతో గదగ జిమ్స్‌లో చేర్పించారు. వీరంతా పొలం పనులకు క్రూసర్ వాహనంలో వెళుతుండగా ఎదురుగా వచ్చిన లారీ ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. రోణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఎస్పీ రోహన్ జగదీశ్ పరిశీలించారు.

స్నేహితులు.. ఒకే బైకుపై వెళుతూ..

బెళగావి, న్యూస్‌టుడే : ఒకే బైకుపై వెళుతున్న సందర్భంలో సంభవించిన ప్రమాదంలో గజానన మహదేవ ఒడెయరు (22), మాళప్ప మల్లప్ప గోలబావి (22), మహదేవ మల్లప్ప గోలబావి (26) అనే యువకులు మరణించారు. అథణి- గోకాక రహదారిలో ముగళఖోడ్ నుంచి హారోగేరికి వీరు వెళుతున్న బైకును ఎదురుగా వచ్చిన భారీ వాహనం ఢీకొంది. ప్రమాదానికి కారకుడైన డ్రైవరు వాహనాన్ని నిలపకుండా పరారయ్యాడు. అదనపు ఎస్పీ బసర్గి స్థలాన్ని పరిశీలించారు. హారోగేరి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నకిలీ పత్రాలతో ఆ మాస్టార్ల అడ్డదారి?

బాగలకోటె, న్యూస్‌టుడే : బాగల్‌కోటె జిల్లాలోని 18 ప్రభుత్వ కళాశాలల్లో వంద మందికి పైగా గెస్ట్ లెక్చరర్లు సేవలు అందిస్తుండగా.. వారిలో 60 శాతం మంది నకిలీ పరిశోధక పట్టాలతో ఉద్యోగం చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఉత్తరప్రదేశ్‌లోని చౌదరి చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయంతో పాటు గుర్తింపు లేని కొన్ని విశ్వవిద్యాలయాల నుంచి తలా రూ.3 లక్షలు లంచం ఇచ్చి డాక్టరేట్లు పొందారని ప్రాథమిక విచారణలో అధికారులు గుర్తించారు. వాస్తవాలను గుర్తించేందుకు విద్యాశాఖ అధికారులు ఆ లెక్చరర్ల ప్రమాణ పత్రాలను పరిశీలించే ప్రక్రియను ప్రారంభించారు.

ఎస్‌డీపీఐ కార్యకర్తలకు కారాగార శిక్ష

కార్వార, న్యూస్‌టుడే : భాజపా అల్పసంఖ్యాత మోర్చాకు 2019లో అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న అనీశ్ తహసీల్దార్‌పై హత్యాయత్నం, ఎస్‌డీపీఐ కార్యకర్త అస్లం సయ్యద్ బాబాజాన్‌ను హత్య చేసిన ఆరోపణలు రుజువు కావడంతో ఆరుగురు నిందితులకు తలా పదేళ్ల కారాగార శిక్షను విధిస్తూ శిరసి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిందని సంబంధిత అధికారులు గురువారం ధ్రువీకరించారు. ఎస్‌డీపీఐ కార్యకర్తలైన మహ్మద్ ఫారూక్ (32), మహ్మద్ సలీం (36), సర్ఫరాజ్ పటేల్ (35), మహ్మద్ ఆరిఫ్ (34), నిసార్ అహ్మద్ షేక్ (29), మోసిన్ అబ్దుల్ శోఖర్ (39)లను నిందితులుగా గుర్తించారు. శిరసి మార్కెట్ ఠాణాలో హత్య, హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. అనీశ్‌ని కడతేర్చాలని వీరంతా తొలుత ప్రణాళిక సిద్ధం చేసుకున్నారని గుర్తించారు. పొరపాటున వారిలో ఒకరైన అస్లంకు కత్తిపోట్లు తగిలి నేలకొరిగినట్లు దర్యాప్తులో తేలింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

చురుగ్గా హంపీ ఉత్సవాల ఏర్పాట్లు

ప్రభుత్వ పెద్దలకు ఆహ్వాన పత్రికల పంపిణీ

హొసపేటె శివారు మరియమ్మనహళ్లి మార్గంలో విద్యుద్దీపాలంకరణ

పూర్తిగా విద్యుద్దీపాలతో ఏర్పాటు చేసిన ఏకశిలా రథం నమూనా

బెంగళూరులో ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌ను కలిసి హంపీ ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందిస్తున్న జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి

హొసపేటె, న్యూస్‌టుడే: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హంపీ ఉత్సవాలకు ఘడియలు దగ్గర పడుతున్నాయి. ఈ నెల 13 నుంచి మూడు రోజులపాటు ఉత్సవాలను వైభవంగా ఆచరించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసుకుంటోంది. ఉత్సవాల్లో కళాకారుల కోసం 5 వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. 13 నుంచి 19 వరకూ గజశాల వద్ద ధ్వని, వెలుగు కార్యక్రమం జరుగుతుంది. ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. హొసపేటె, చుట్టుపక్కల ప్రాంతాలను అనుసంధానం కల్పించే రహదారులను విద్యుద్దీపాలతో అలంకరించారు. హంపీకి వెళ్లే మార్గంలో కూడా విద్యుద్దీపాలను అమర్చారు. హొసపేటె ప్రవేశద్వారం సౌరంగ మార్గం వద్ద స్వాగత ద్వారాన్ని సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. సండూరు, కంప్లి, బళ్లారి మార్గాలు విద్యుద్దీపాల శోభతో వెలిగిపోతున్నాయి. ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, మంత్రులు శివరాజ్ తంగడగి, జమీర్, హెచ్.కె.పాటిల్‌లను బెంగళూరులో కలిసిన జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి ఆహ్వాన పత్రిక అందించి ఉత్సవాలకు రావాల్సిందిగా కోరారు.

కారులో మంటలు .. తప్పిన ముప్పు

హిరియూరు తాలూకా బాలేనహళ్లి వద్ద దగ్ధమవుతున్న కారు

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: హిరియూరు తాలూకా బాలేనహళ్లి క్రాస్ వద్ద బెంగళూరు- బళ్లారి రహదారిలో వేగంగా వెళ్తున్న కారుకు నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమైనట్లు పోలీసులు తెలిపారు. గురువారం వారు తెలిపిన వివరాల మేరకు.. చెళ్లకెర నుంచి హిరియూరు వైపు వెళ్తున్న కారు ఇంజిన్‌లో ఆకస్మికంగా మంటలు వ్యాపించాయి. వెంటనే గుర్తించిన చోదకుడు వెంటనే రహదారి పక్కన కారు ఆపి ప్రయాణికులతో పాటు దిగిపోయారు. క్షణాల వ్యవధిలో కారుకు మంటలు వ్యాపించి అది కాలి పోయింది. కొద్ది సేపు రహదారిలో వాహన సంచారానికి అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకొన్న అగ్నిమాపక దళం సిబ్బంది వచ్చి మంటలను నియంత్రించారు. హిరియూరు రూరల్ పోలీసు ఠాణాలో కేసు నమోదు చేసుకొన్నారు.

7 నుంచి అళ్నావర్, దాండేలి నడుమ డెము రైలు సేవలు

హొసపేటె, న్యూస్‌టుడే: నైరుతి రైల్వే హుబ్బళ్లి విభాగం పరిధిలోని ధార్వాడ్ జిల్లా అళ్నావర్ - దాండేలి నడుమ 7 నుంచి డెము రైలు సేవలు ప్రారంభమవుతాయని అధికారి డాక్టర్ మంజునాథ్ కనమడి ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు దాండేలి రైల్వేస్టేషన్‌లో కేంద్ర మంత్రి వి.సోమణ్ణ పచ్చజెండా ఊపి రైలు సేవలను ప్రారంభిస్తారు. దాండేలి నుంచి ఉదయం 6.45కి బయల్దేరే ఈ రైలు 7.30 గంటలకు అళ్నావర్ చేరుకుంటుంది. రోజుకి మూడు సార్లు రాకపోకలు సాగిస్తుంది. ఆదివారం తప్పితే మిగిలిన ఆరు రోజులు ఈ రైలు సేవలందిస్తుందని, నాలుగు బోగీలు ఉంటాయని అధికారులు పేర్కొన్నారు.

శిరస్త్రాణం .. ప్రాణరక్షక కవచం

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రారంభిస్తున్న డా.డి.సుమన్ పెన్నేకర్ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో శిరస్త్రాణాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలను తగ్గించవచ్చని జిల్లా పోలీస్ అధికారి డా.డి.సుమన్ పెన్నేకర్ పేర్కొన్నారు. రావ్ బహద్దూర్ వై. మహబలేశ్వరప్ప సాంకేతిక మహావిద్యాలయం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ విభాగం (ఏఐఎంఎల్) సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా వారోత్సవాలను ఎస్పీ ప్రారంభించి మాట్లాడారు. తాను బళ్లారి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నగరంలో పలు ఉల్లంఘనలు గుర్తించానని.. ప్రతి ప్రయాణికుడు, వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత, పాదచారులు, సైకిల్ తొక్కే వారు సైతం నిబంధనలు పాటించాలన్నారు. ట్రాఫిక్ పోలీసులు దీనిని బలవంతం చేయకూడదన్నారు. విద్యార్థులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను నివారించాలన్నారు. కళాశాల అధ్యక్షుడు జానెకుంటె బసవరాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక భద్రత కల్పించడం తమ కళాశాల బాధ్యత అన్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఉంది. సమాజంలో మార్పులు తీసుకుని వచ్చే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. ప్రధానాచార్యుడు డా.రాజశేఖర్ షణ్ముగం మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పకుండా శిరస్త్రాణం పెట్టుకోవాలి. కారు డ్రైవర్ సీటు బెల్ట్ పెట్టుకోవాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఆచార్యులు డా.సాయి మాధవి మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతి రంగంలో ఏఐ పాత్ర తప్పనిసరి అవుతుందన్నారు. అధికారులు శశిధర్, సునీల్‌కుమార్‌లు శిరస్త్రాణం ఉపయోగాలను వివరించారు. అధ్యాపకులు గంగాధర, కుసమ్మనవర్ బసవరాజ్, డా.శిల్ప పాటీల్, సుమన, రాజేశ్, నాజ్నీన్ పాల్గొన్నారు.

శిరస్త్రాణాలు పెట్టుకుని సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

బాంబు బూచీపై దర్యాప్తు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : ఇటాలియన్ రాయబార కార్యాలయాన్ని ఐదు కిలోల ఆర్‌డీఎక్స్ బాంబుతో పేల్చివేస్తామని గత నెల 30న వచ్చిన బెదిరింపుకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని హలసూరు ఠాణా పోలీసులు తెలిపారు. ఇటాలియన్ కాన్సులేట్ సెక్యూరిటీ మేనేజరు జియోడోమెనిక్ ఒమిలానో ఈ అంశంపై ఫిర్యాదు చేశారు. ఆ రోజు బాంబు నిష్క్రియదళం, శ్వానదళం సభ్యులు సోదాలు నిర్వహించి అది ఉత్తుత్తి బెదిరింపుగా తేల్చారు. ఈ-మెయిల్ ఐడీ ఆధారంగా హలసూరు ఠాణా, సైబర్ క్రైమ్ ఠాణా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

బెదిరింపులు నగ్నసత్యం

బెళగావి, న్యూస్‌టుడే: ఒక మహిళ వీడియోలను అడ్డుపెట్టుకుని బెదిరింపులకు పాల్పడుతున్న ముగ్గురిని బెళగావి నగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. తాము విలేకరులమని అహ్మద్ షేక్ (32), అబ్దుల్ రషీద్ నజీర్ అహ్మద్ మకాందార్ (51), సహ కార్యకర్తనని మహ్మద్ దిలావర్ బాళేకుంద్రి (43) ఆ మహిళను బెదిరిస్తూ వచ్చారు. తమకు రూ.50 లక్షలు ఇవ్వకపోతే నీ వీడియోలను సామాజిక మాధ్యమాలు, వార్తా ఛానెళ్లలో ప్రసారం చేస్తామని బెదిరిస్తూ వచ్చారు. వారి బెదిరింపులను తాళలేక బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కార్యాచరణ చేపట్టి నిందితులను అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతును కష్టపెట్టదు

కాంగ్రెస్ ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి

సింధనూరు, న్యూస్‌టుడే: వేల మంది రైతుల జీవనాడి తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్ల సరిచేయడానికి ఇప్పటికే మా ప్రభుత్వం సకాలంలో సరైన నిర్ణయం తీసుకుని రైతుల అభినందనలు అందుకుంటోంది. పనులు సజావుగా సాగుతున్నాయి. సకాలంలో పూర్తవుతాయని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి ఓ ప్రకటనలో వెల్లడించారు. గేట్ల పనుల కోసం మా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సిఫారసుతో రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి తుంగభద్ర జలాశయం పాలక మండలి ఖాతాకు రూ.10 కోట్ల నిధులను విడుదల చేశారని బసనగౌడ వెల్లడించారు. దీనిపై ప్రతిపక్షాలు ఇటీవల నోరు పారేసుకుని కొండంతలు చేసి నానా విమర్శలతో రభస చేశాయి. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నంత మమకారం మరే ప్రభుత్వానికి లేదని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలు మా పార్టీ సాధిస్తున్న గొప్ప కార్యాలను సహించలేక ఇలాంటి ఆరోపణలు సృష్టిస్తున్నాయి. రూ.10 కోట్ల విషయమై.. అంతర్ రాష్ట్ర నిధులను కూడా తినేస్తున్న ప్రభుత్వం అంటూ.. చవకబారు ఆరోపణలతో ప్రతిపక్షాలు ప్రజలను దారి తప్పించే ప్రయత్నం చేశాయి. నేడు మా ప్రభుత్వం ప్రతిపక్షాల నోళ్లు మూయించేలా నడుచుకుని రైతుల మేలు కోరుతూ తుంగభద్ర జలాశయం గేట్ల పనులు త్వరితగతిన పూర్తి చేయించాలనే గట్టి నిర్ణయంతో ముందడుగు వేసిందని బసనగౌడ పేర్కొన్నారు.

కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి

భరతమాత చిత్రపటానికి నీరాజనాలు పడుతున్న కె.కరియప్ప తదితరులు

సింధనూరు, న్యూస్‌టుడే: ఇంత కాలం ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న లూటీని అరికట్టి నిజమైన అర్హులకు జీవనోపాధి కల్పించే ప్రయత్నంతో కేంద్ర ప్రభుత్వం జీ రామ్ జీ పేరిట వినూత్నంగా ప్రవేశపెట్టిన పథకంపై ప్రజలకు సరైన అవగాహన కల్పించి జిత్తులమారి కాంగ్రెస్ అప ప్రచారాన్ని తిప్పి కొట్టండని సింధనూరు భాజపా సీనియర్ నాయకుడు కె.కరియప్ప కార్యకర్తలకు సూచించారు. గురువారం ఆయన దీనిపై పార్టీ కార్యాలయంలో కార్యకర్తల జాగృతి సమావేశం జరిపారు. తొలుత ఆయన భరత మాతకు నీరాజనాలు పట్టి, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటాలకు నివాళి అర్పించారు. అనంతరం కార్యక్రమంలో మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోశ్ రాజగురు, జిల్లా వక్త సిద్ధనగౌడ, పార్టీ సీనియర్ నాయకులు ఎం.దొడ్డబసవరాజ్, యంకోబ నాయక్, సిద్ధరామేశ్, ఎన్.సుబ్బారావు, మహిళా నాయకురాలు మహదానంద పాల్గొన్నారు.

వీధి శునకాల ఏరివేతకు చర్యలు

చిక్కమగళూరు: చిక్కమగళూరు నగరసభ పరిధిలో 8 వేలకు పైగా వీధి కుక్కలు ఉన్నాయి. వాటిని పట్టుకుని సంతానహరణ చికిత్సలు చేయడం, స్థానిక అటవీ విభాగంలో విడిచి పెట్టి వచ్చేందుకు ఇప్పటి వరకు ఏడుసార్లు టెండర్లు పిలిచినా స్పందన రాలేదు. దీంతో తమ సిబ్బందికి 'డాగ్ క్యాచింగ్' శిక్షణ ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. శిక్షణ కోసం వారిని గోవా పంపించాలని నగరసభ కమిషనర్ బసవరాజ్ భావించారు. ప్రాణిదయా సంఘాలు, వీధి జాగిలాల హిత రక్షణ సమితి ప్రతినిధుల్లో నిపుణులు ఉండడంతో వారి వద్దే శిక్షణ ఇప్పించాలని తీర్మానించారు. శిక్షణతో పాటు స్థానికులకు కూడా జాగృతి కల్పిస్తామని చెప్పారు. వీధుల్లో ఆహారాన్ని ఎక్కడంటే అక్కడ పడేయకుండా ఉండడం, వీధి కుక్కలు కనిపిస్తే తక్షణమే నగరసభ సిబ్బంది దృష్టికి తీసుకురావడం చేయాలని ప్రజలను కోరారు.

10 రోజుల్లో బీఈడీ సెమిస్టర్ ఫలితాలు

విశ్వవిద్యాలయ పరిపాలన భవనం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో బీఈడీ పరీక్ష ఫలితాలను 10 రోజుల్లో ప్రకటించినట్లు ఉపకులపతి మునిరాజు తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలో మొత్తం 14 బీఈడీ కళాశాలలు ఉండగా, మొత్తం 2500 మంది విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. మొత్తం 15,000 సమాధాన పత్రాలు వచ్చాయని, మూల్యాంకనం రిజిస్ట్రార్ ఎన్.ఎం.సాలి మార్గదర్శనంలో యు.యు.సి.ఎం.ఎస్ సాంకేతిక పరిజ్ఞానంతో చేశారని చెప్పారు. విశ్వవిద్యాలయం చరిత్రలో మొదటి సారి విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 10 రోజుల్లో ఫలితాలను విడుదల చేసినట్లు ఉపకులపతి వివరించారు. ఫలితాలను విడుదల చేసిన మూల్యాంకనం రిజిస్ట్రార్, ఆచార్యులు, అధ్యాపకులను అభినందించారు.

తెక్కలకోటెలో బయటపడిన చారిత్రక ఆనవాళ్లు

తెక్కలకోట(బళ్లారి), న్యూస్‌టుడే: తెక్కలకోట పట్టణంలోని పశ్చిమ నైరుతి ప్రాంతాల వరకు విస్తరించి ఉన్న కొండలు 'గౌడ మూలే'లో క్రీ.పూ. 3.5 వేల నుంచి 5 వేల సంవత్సరాల నాటి మానవ శిలాజాలు, మట్టికుండలు, ఇతర వస్తువులు బయట పడ్డాయని అమెరికా హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఆచార్యులు ఎస్.సుగంధి వెల్లడించారు. నెల రోజులుగా ఈ ప్రాంతంలో తవ్వకాలు జరుగుతున్నాయి. మూడు బృందాలుగా విడిపోయి తవ్వకాలు చేస్తున్నారు. పట్టణంలోని 'హిరే అర్లా' 'బుది దిబ్బ' 'బాలే తోట' 'జక్కేరు గుడ్డ' 'హుడేదగుడ్డ' చుట్టూ ఉన్న అనేక ప్రదేశాల్లో తవ్వకాలు, పరిశోధనలు జరగుతున్నాయని చెప్పారు.

తెక్కలకోటెలో చేపట్టిన తవ్వకాలు

తవ్వకాల్లో బయటపడిన మట్టి కుండ

నవీన శిలాయుగంనాటి వస్తువుల గుర్తింపు

తవ్వకాల్లో నవీన శిలాయుగం నాటి ప్రజల దైనందిన జీవితంలో ఉపయోగించిన పదునైన రాతి ఆయుధాలు, చేతి గొడ్డళ్లు, జంతువుల దంతాలు, పూసలు, ఇతర ముఖ్యమైన వస్తువులు కనుగొన్నారు. తవ్వకాల సమయంలో క్రీ.పూ. 5వేల సంవత్సరాల క్రితం నాటి మానవ శరీరం అవశేషాలు కనుగొన్నట్లు పరిశోధకులు చెప్పారు. 5.5 అడుగుల పొడవున్న మానవ అస్థిపంజరాన్ని కనుగొన్నారు. దాని అంతిమ సంస్కారం ప్రత్యేకమైంది. మృతదేహంపై రాళ్లను ఉంచడం ద్వారా ఖననం చేసినట్లు గుర్తించారు. గ్రీస్ విశ్వవిద్యాలయంలో జీవశాస్త్ర సాంకేతిక నిపుణురాలు సుసేన్ క్రిక్ ప్యాట్రిక్ స్మిత్ శిలాజాలను వాటి కాలక్రమాన్ని, కుండలను సంరక్షించడంపై సలహాలు, మార్గదర్శకత్వం అందిస్తున్నారని ఎస్.సుగంధి తెలిపారు.

చరిత్రకారుల పరిశోధనలు

కొన్ని ప్రదేశాల్లో వివిధ పరిమాణాల్లో ఉన్న పూసలు లభించాయి. 2 నుంచి 2.5 అడుగుల ఎత్తు, ఒక అడుగు వ్యాసం కలిగిన కుండలు కనుగొన్నారు. వీటిలో మేకులను గుర్తించారు. ఈ కుండలు వేర్వేరు పరిమాణాలు, డిజైన్లను కలిగి ఉన్నాయి. వాటిని అంత్యక్రియలకు ఉపయోగించారని భావిస్తున్నట్లు సుగంధి తెలిపారు. ఈ బృందంలో ఐఐటీ కాన్పూర్‌కు చెందిన డా.యశస్విని జయదేవయ్య, కలబురగి కేంద్రీయ విశ్వవిద్యాలయం పరిశోధకురాలు జి.రోహిణి, అశోక్ అబకారి పాల్గొన్నారు. నాగరికత చరిత్రను అధ్యయనం చేయడంలో ఈ ప్రాంతం ప్రాముఖ్యతను సంతరించుకున్నప్పటికీ దానిని రక్షించడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని అధ్యాపకుడు మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఖననం చేసిన మానవ శరీరం

సాహిత్యం, సంస్కృతిని చాటిచెప్పే ఉత్సవాలు

ఉత్సవాలనుద్దేశించి ప్రసంగిస్తున్న శరణప్రకాశ్ పాటిల్

రాయచూరు, న్యూస్‌టుడే : వేలాది మంది సమక్షంలో రాయచూరు ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. స్థానిక వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం మైదానంలో గురువారం రాత్రి వైద్య విద్యాశాఖ, జిల్లా బాధ్యమంత్రి డాక్టర్ శరణప్రకాశ్ పాటిల్ డోలు వాయించి మూడు రోజుల ఉత్సవ వేడుకలకు తెరతీశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ రాయచూరు జిల్లా ఇతిహాసం, సంస్కృతి, సాహిత్యం, పరంపర, వైభవాన్ని చాటేందుకు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి రంగంలో వైశిష్టతతో కూడుకున్న ఈ ప్రాంతం ఖ్యాతి ఉత్సవాలతో మరింత ఇనుమడిస్తుందని అభిలషించారు. జిల్లా వాసుల ఆకాంక్షల మేరకు జరుగుతున్న పండగలో స్థానిక కళాకారులకు ప్రాధాన్యం కల్పించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి కళాకారుల సంగీత, నృత్యాలకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. బడ్జెట్‌కు రూపకల్పన జరుగుతున్నందున ముఖ్యమంత్రి హాజరు కాలేదని, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ ముగింపు వేడుకలకు విచ్చేస్తారని చెప్పారు. చిన్న నీటిపారుదల శాఖ మంత్రి బోసురాజు ఉపన్యసిస్తూ గత 20 ఏళ్లుగా ఉత్సవం జరపాలని అనుకుంటున్నామని.. కొన్ని కారణాల వల్ల వాయిదా పడిందన్నారు. సాహితీవేత్తలు, క్రీడాకారులు, పాత్రికేయుల ఒత్తిడితో ఈ ఏడాది నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ఔన్నత్యాన్ని నేటి తరానికి తెలియజేసేందుకు ఉత్సవాలు ఉపకరిస్తాయని చెప్పారు. ఇతర ప్రదేశాలు స్ఫూర్తిగా తీసుకునేలా ఉత్సవం విజయవంతంలో ప్రజలు భాగస్వామం కావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ ఆధారిత జిల్లా అయిన రాయచూరులో గత పాతికేళ్లుగా విద్యారంగం వేగంగా వికసిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రభుత్వం నీటి పారుదల, పరిశ్రమలు, కమ్యూనికేషన్స్ రంగాల ప్రగతికి ఊతమిస్తోందన్నారు. రాయచూరు గ్రామీణ ఎమ్మెల్యే బసనగౌడ దద్దల్ మాట్లాడుతూ శరణులు, దాసులు, సంతులకు పుట్టినిల్లు అయినా ఈ జిల్లాలో పుట్టడం అదృష్టంగా భావించాలన్నారు. అత్యంత ఘనంగా జరుగుతున్న కార్యక్రమాలను కుటుంబ సమేతంగా తిలకించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా పాలనాధికారి నితీశ్, అదనపు జిల్లా పాలనాధికారి శివానంద, జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ, ఎస్పీ అరుణాంగ్షు గురి, నగరపాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహాపాత్ర, ఎమ్మెల్యేలు బాదర్లి హంపనగౌడ, మానప్ప వజ్జల్, ఎమ్మెల్సీ వసంతకుమార్, గ్యారంటీ పథకాల అమలు సమితి అధ్యక్షుడు పామయ్య మరారీ, తాలూకా అధ్యక్షుడు పవన్ పాటిల్, శిల్పా ఫార్మసీ పరిశ్రమ ఛైర్మన్ విష్ణుకాంత్, రైస్ మిల్లుల సంఘం అధ్యక్షుడు సావిత్రి పురుషోత్తం వేదిక మీద ఆసీనులయ్యారు.

ఉత్సవ వేదికపై హోరెత్తించిన వీరేంద్ర జల్దర్ నృత్యం

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

3BHK Flat For Sale (Ready to move) In DSR Highland Greenz Size: 1422 sft Chikkanayakahalli, Bangalore, karnataka, 560035. For more details contact owner Praveen: 7075826929.

PLOT FOR SALE

BDA Plot for Sale in HSR 133.33 Sq.yds (Gajas) 20th Cross Road, Sector-VII, HSR Layout, Bengaluru, 560102. For More Details Owner Contact Praveen: 7075826929.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఎద్దుల బండ్లు స్వాధీనం

ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ పోలీస్ స్టేషన్ ముందు నిలబడిన ఎద్దుల బండ్లు

బళ్లారి, న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుక తరలిస్తున్న 13 ఎద్దుల బండ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హగరినది (వేదావతి) నుంచి అక్రమంగా ఎద్దుల బండ్లలో బళ్లారికి తరలిస్తున్న విషయం తెలుసుకున్న గనులు, భూగర్భశాఖాధికారులు, అటవీశాఖ, రెవెన్యూ శాఖ, పోలీసులు గురువారం తెల్లవారుజామున కాపుగాశారు. అంధ్రహాళ్ వద్ద ఇసుక తరలిస్తున్న బండ్లను స్వాధీనం చేసుకుని ప్రశ్నించారు. తమ వ్యక్తిగతంగా నిర్మాణానికి ఇసుక తరలిస్తున్నట్లు రైతులు చెప్పారు. చివరికి ఇసుకను తరలించి విక్రయిస్తున్నట్లు గుర్తించి, వాటిని బళ్లారి ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు గనుల భూగర్భశాఖ డీసీ ద్వితీయ 'న్యూస్‌టుడే'కి తెలిపారు.

బోల్తా కొట్టిన ఉద్యోగుల బస్సు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : జాలహళ్లి నుంచి దేవనహళ్లికి ఉద్యోగులను తీసుకువెళుతున్న ఒక పరిశ్రమకు చెందిన బస్సు భద్రప్ప లేఅవుట్ రింగ్‌రోడ్డులో గురువారం ఉదయం బోల్తా కొట్టింది. బస్సులో వెళుతున్న 14 మంది సిబ్బంది, డ్రైవరు చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు.

గుర్తింపు ఉన్న వారికే ఇళ్ల బాడుగ

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : విదేశీయులకు ఇళ్లను బాడుగకు ఇవ్వాలంటే ముందస్తుగా స్థానిక ఠాణాలో సి-ఫారాన్ని తప్పని సరిగా ఇవ్వాలని ఈశాన్య విభాగం డీసీపీ జీకే మిథున్ కుమార్ తెలిపారు. విదేశీయుల వీసా, పాస్‌పోర్టు నకలు ప్రతులతో ఇంటి యజమాని దరఖాస్తును భర్తీ చేసి ఠాణాలో అందించాలని చెప్పారు. పోలీసులు అనుమతించిన అనంతరమే విదేశీయులకు ఇళ్లను బాడుగకు ఇవ్వాలని స్పష్టం చేశారు. కొత్తనూరు ఠాణా పరిధిలో రియాన్ హుసేన్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా బాడుగకు ఉంటున్న సూడాన్‌కు చెందిన ఇద్దరిని అదుపులోనికి తీసుకున్నామని చెప్పారు. రియాన్ హుసేన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశామన్నారు. కొన్ని దేశాల నుంచి అక్రమంగా వచ్చి ఉంటున్న విదేశీయులు మాదక ద్రవ్యాల విక్రయిస్తున్నారని గుర్తు చేశారు. నేరాలను అడ్డుకునేందుకు ఇళ్ల యజమానులు కూడా తమకు సహకరించాలని కోరారు.

అరుదైన పక్షుల రక్షణకు అధికారుల చర్యలు

క్షేత్ర పర్యటనలో అధికారుల బృందం

సిరుగుప్ప, న్యూస్‌టుడే: అంతరించిపోయే దశలో ఉన్న గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షుల రక్షణకు అందరూ కలిసి కృషి చేద్దామని తహసీల్దార్ గౌసియాబేగం పేర్కొన్నారు. తాలూకా స్థాయి అధికారులతో కలిసి హచ్చొళ్లి ఫిర్కా బొమ్మాలపుర గ్రామ పరిసరాల్లో 350 ఎకరాల ఎండి గడ్డి, మొక్కలతో కూడిన ప్రదేశంలో ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం, అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో దాని రక్షణకు ఏర్పాట్లు చేసింది. ఈ ప్రాంతంలో ఎవరూ తిరగకుండా బోర్డులు ఏర్పాటు చేసి, ప్రత్యేక కెమెరాలు, నిఘా ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించారు, ఇక్కడ వేట నిషేధించామని బోర్డులు పెట్టారు. ప్రస్తుతం సుమారు ఆరు పక్షులు ఉన్నట్లు గుర్తించారు. ఉదయం 6 గంటల నుంచి పది గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు మేత కోసం వాటి స్థావరాల నుంచి బయటకు వచ్చి తిరుగుతాయని అధికారులు పేర్కొన్నారు. అటవీ శాఖ అధికారి ఆర్ఎఫ్ఓ నాగరాజు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు పక్షుల గురించి, వాటి రక్షణపై అవగాహన కల్పించామన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పక్షి విశిష్టతను వివరిస్తున్నామని పేర్కొన్నారు. తాలూకా పంచాయతీ కార్యనిర్వహణ అధికారి పవన్‌కుమార్, నగరసభ కమిషనర్ గంగాధర్, విద్యా శాఖ అధికారి గుర్రప్ప పాల్గొన్నారు.



బొమ్మాలపుర గ్రామ పరిధిలో గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షి చిత్రం



జింక, పక్షి ఎత్తు పోలికలు తెలిపే చిత్రం



గ్రేట్ ఇండియన్ పక్షి పెట్టిన గుడ్లు

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

క్రికెట్ పోటీల్లో విజేత గాదిగనూరు జట్టు

క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన గాదిగనూరు జట్టు

హొసపేటె: తాలూకాలోని గాదిగనూరు గురు రేవణ్ణసిద్ధేశ్వర జాతర మహోత్సవం సందర్భంగా గురువారం యూత్ క్లబ్, జిందాల్ ఫౌండేషన్ సంయుక్తంగా గాదిగనూరులో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీల్లో గాదిగనూరు కేవీవీ బాయ్స్ జట్టు విజయం సాధించింది. అదే ప్రాంతానికి చెందిన మరో జట్టు రన్నరప్‌గా నిలిచింది. 8 జట్లు నుంచి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. జిందాల్ ఫౌండేషన్‌వారు విజేతలకు ట్రోఫీ బహూకరించారు. గాదిగనూరు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు, జిందాల్ అధికారులు పాల్గొని విజేతలను అభినందించారు.

11, 12 తేదీల్లో కంప్లి ఉత్సవాలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేశ్

కంప్లి, న్యూస్‌టుడే: చారిత్రక కంప్లి ఉత్సవాలు ఈనెల 11, 12 తేదీల్లో నిర్వహిస్తామని ఎమ్మెల్యే గణేశ్ తెలిపారు. కంప్లి పురసభ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇది అందరి ఉత్సవం. పార్టీలకతీతంగా పెద్దలు, నాయకులు, సంఘ సంస్థలు, ప్రజల సహకారంతో ఉత్సవాలు జరుగుతాయి. 11న తుంగా హారతి ఉంటుంది. వారణాసి నుంచి వచ్చే వేద పండితులతో ఈ హారతి జరుగుతుంది. ఉత్సవాల విషయమై గ్రామాల్లో విద్యార్థులతో జాతా నిర్వహిస్తామన్నారు. 16, 17 తేదీల్లో తాలూకా మదుగోడ ఉత్సవాలు జరుగుతాయని, ఏటా ఈ ఉత్సవాలు జరపాలన్న విషయమై ముఖ్యమంత్రితో మాట్లాడానని తెలిపారు. పట్టణ పెద్దలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

13న రవాణా అదాలత్

బళ్లారి, న్యూస్‌టుడే: రవాణాకు సంబంధించిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించడానికి ఈనెల 13న మధ్యాహ్నం 3 గంటలకు బళ్లారి ప్రాంతీయ రవాణా అధికారి కార్యాలయంలో రవాణా అదాలత్ నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించుకోవచ్చని సూచించారు. వాహనదారులు అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

ఐదు గ్యారంటీలపై అవగాహన

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు, ఉపాధ్యక్షులు, పీడీవో తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: మీనాళ్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఐదు గ్యారంటీలపై జానపద కళాకారులు వీధి నాటకం, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని గురువారం పీడీవో నశ్రద్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు గ్యారంటీలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు సుజాత తాయణ్ణ, ఉపాధ్యక్షురాలు మహానంది తిమ్మయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు వరలక్ష్మి, అక్షయ, కళాకారులు సుంకప్ప, సర్వమంగళమ్మ, పార్వతి, దేవేంద్రప్ప, సోమశేఖర్ పాల్గొన్నారు.

వాల్మీకి జాతరకు తరలిరండి

కంప్లిలో జాతర పోస్టర్లను ప్రదర్శిస్తున్న వాల్మీకి సముదాయ నాయకులు

కంప్లి, న్యూస్‌టుడే: ఈనెల 8, 9 తేదీల్లో రాజేనహళ్లి గురుపీఠంలో జరగనున్న వాల్మీకి జాతరకు సముదాయ ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని వాల్మీకి మహాసభ తాలూకా అధ్యక్షుడు నీరగంటి వీరేశ్ కోరారు. కంప్లి ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో గురువారం జాతర పోస్టర్లను ప్రదర్శించి మాట్లాడారు. సముదాయ సంఘటన, ధర్మ జాగృతితో పాటు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ప్రజలు అధిక సంఖ్యలో జాతరకు తరలిరావాలన్నారు. నాయకులు బి.నారాయణప్ప, వాల్మీకి ఈరణ్ణ, వెంకోబణ్ణ, నాగభూషణం, సుగ్గేనహళ్లి జడెప్ప, సుధాకర్, రంగయ్య పాల్గొన్నారు.

ఇద్దరు బాల కార్మికుల రక్షణ

సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి పట్టణంలో గురువారం 20కి పైగా దుకాణాలు, గ్యారేజీలపై దాడి చేసి ఇద్దరు బాల కార్మికులను రక్షించామని బళ్లారి బాల కార్మిక శాఖ యోజనాధికారి ఎ.మౌనేశ్ తెలిపారు. కంప్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగిన అధికారుల టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలలను పనిలో చేర్చుకున్న రెండు దుకాణాల యజమానులకు నోటీసులు ఇచ్చామన్నారు. బాల కార్మికులను పనుల నుంచి విముక్తి కలిగించేందుకు కార్మిక శాఖ నెలలో 20, ఇతర శాఖల అధికారులు 5 తనిఖీలు జరపాలని లక్ష్యంగా నిర్ణయించాం. గత నెల పిల్లల సహాయవాణికి రెండు ఫిర్యాదులు వచ్చాయన్నారు. అధికారులు జి.పంపాపతి, శివశంకర్ తళవార్, ప్రకాష్ చిత్రగార్, టి.ఎం.బసవరాజ్, లతీఫా బేగం, అవినాశ్ కాంబ్లే పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి సేవాసమితి అధ్యక్షుడిగా సురేశ్‌శెట్టి

సేవాసమితి నూతన అధ్యక్షుడిని సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు

గంగావతి, న్యూస్‌టుడే: గంగావతి పట్టణం కన్యకాపరమేశ్వరి సేవాసమితి అధ్యక్షుడిగా సురేశ్ శెట్టి నియమితులయ్యారు. గంగావతి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు రూపారాణి రాయచూరు స్థానిక నగరేశ్వర ఆలయంలో జరిగిన కార్యక్రమంలో గురువారం ఈ విషయం ప్రకటించారు. గత సేవాసమితి అధ్యక్షుడు దరోజీ శ్రీరంగను ఆ బాధ్యతల నుంచి తొలగించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సామాజికవర్గం ప్రతినిధులు ఈశ్వరశెట్టి, మారుతిప్రసాద్, గోపాలకృష్ణశెట్టి, మిఠాయిగార వీరభద్రప్ప పాల్గొన్నారు.

రాతిస్తంభాల చోరీ నిందితులకు మూడేళ్ల జైలుశిక్ష

గంగావతి,న్యూస్‌టుడే: ద్రాక్షతోటల్లో ఉపయోగించే రాతి స్తంభాలను అనుమతులు లేకుండా తరలిస్తున్న కేసుకు సంబంధించిన ఏడుగురు నిందితులకు గంగావతి ప్రధాన సివిల్, జేఎంఎఫ్‌సీ న్యాయస్థానం శిక్ష విధించింది. ఆనెగుంది సర్వేనంబర్ 193లో అక్రమంగా రాళ్లను కొట్టి తరలిస్తున్న సమయంలో 2021లో గంగావతి గ్రామీణ ఎస్సై ప్రకాశ్ ఉమచగి దాడిచేసి కేసు నమోదు చేశారు. రూ.24 వేల విలువైన 15 టన్నుల రాతి స్తంభాలను స్వాధీనం చేకున్నారు. పోలీసులు సమర్పించిన అభియోగపత్రం ప్రకారం నేరం రుజువు కావంతో న్యాయమూర్తి నాగేశ్ పాటిల్ నిందితులు అరుణచవన్, గురప్ప, కృష్ణమూర్తి, చెన్నబసప్ప, నాగరాజ్, గోపి, కుమార్‌లకు మూడేళ్ల సాధారణ జైలుశిక్ష, తలా రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ప్రభుత్వ న్యాయవాది నిరంజనస్వామి హిరేమఠ తెలిపారు.

సేవాభావంతో ముందుకు సాగండి

జంబణ్ణ

కంప్లి: సంఘం నూతన కార్యవర్గసభ్యులు సేవా భావంతో ముందుకు సాగాలని కర్ణాటక మాదిగ రక్షణ వేదిక కంప్లి తాలూకా అధ్యక్షుడు ఇ.ధనుంజయ సూచించారు. తాలూకాలోని కొండయ్య క్యాంపులో గురువారం మాదిగ రక్షణ వేదిక నూతన కార్యవర్గం ఏర్పడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపులోని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. వేదిక అధ్యక్షుడిగా జంబణ్ణ, గౌరవ అధ్యక్షుడిగా నానెపాటి, రాజేశ్, ఉపాధ్యక్షులుగా ఆలూరు శ్రీను, బలరామ్, ప్రధాన కార్యదర్శిగా ఆంథోని, కోశాధికారులుగా ఈశ్వర్, జి.బాబు తదితర కార్యవర్గ సభ్యులు నియమితులయ్యారు. తాలూకా నాయకులు నీలప్ప పేంటర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

05-02-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1603.29	1615.52
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,913	6,961
నీటి నిల్వ (టి.ఎం.సి)	26.080	49.664

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

మైదానానికి గ్రహణం .. క్రీడాకారులకు శాపం

• దుస్థితికి చేరుకున్న షటిల్ బ్యాడ్మింటన్ కోర్టు

• నిర్వహణ లోపంతో తప్పని అవస్థలు

క్రీడా సముదాయంలోని షటిల్ కోర్ట్, జిమ్, ఈతకొలను, టేబుల్ టెన్నిస్ కోర్టులు

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించాలి. ఉదయం మైదానానికి నడక వచ్చిన వారు ఈత కొట్టడానికి కొలను, జిమ్నాసియం, షటిల్ బ్యాడ్మింటన్ కోసం 2014లో రూ.25 కోట్లకు పైగా నిధులు వెచ్చించి నిర్మించిన ఇండోర్ స్టేడియం పనికిరాకుండా పోయింది. ఎంతో భవిష్యత్తు ఉన్న క్రీడాకారులు, ఆరోగ్యం కోసం వచ్చే సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిందాల్, సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధులు ఖర్చు చేసి... హైటెక్ స్థాయిలో నిర్మించారు. రాష్ట్రంలోనే బళ్లారి ఈత కొలను, షటిల్ బ్యాడ్మింటన్ మైదానాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించామన్న మాటేగాని నిర్వహణ లోపంతో నేడు దుస్థితికి చేరుకుంది. నిర్మాణం సరిగ్గా లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే గోడలు తేమగా మారుతున్నాయి. ఫలితంగా షటిల్ బ్యాడ్మింటన్‌కు వచ్చే క్రీడాకారులు నిరాశగా రుసుములు చెల్లించడం లేదు. కనీస సాధన చేయడానికి వచ్చే వారు చెల్లించే రుసుములు విద్యుత్తు ఛార్జీలు, తాగునీరు, నిర్వహణ వ్యయం సైతం రావడం లేదని అధికారులు అంటున్నారు.

నిర్వహణ గాలికి

2014లో నిర్మించిన ఇండోర్ షటిల్ బ్యాడ్మింటన్ స్టేడియంలో మొత్తం ఆరు కోర్టులు ఉన్నాయి. షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు మోకాళ్ల నొప్పులు, దూకినా కాళ్ల నొప్పులు రాకుండా ఉండటానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కింద వైపు చెక్కలను వేసి దానిపై కృత్రిమ మ్యాట్ వేశారు. ఈ కోర్టులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలను సైతం నిర్వహించారు. సరిగ్గా నిర్వహణ చేయకపోవడంతో షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు పాదాల నొప్పులు వస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో చెక్క పలకలు విరిగిపోయి క్రీడాకారులు గాయపడిన సందర్భాలున్నాయి. పురుషులు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు అధ్వానస్థితికి చేరుకున్నాయి.

సరైన శిక్షకులు ఏరీ?

జిల్లా క్రీడామైదానంలో రూ.కోట్లు ఖర్చు చేసి ఈతకొలను, జిమ్నాసియం, టేబుల్ టెన్నిస్, ఇండోర్ షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులను నిర్మించారు. వాటి నిర్వహణకు సరైన అధికారి, సిబ్బంది లేకపోవడంతో అవి పనికిరాకుండా పోతున్నాయి. ప్రభుత్వ నిర్వహణ సక్రమంగా లేక ఎక్కువ మంది ఎంతో నిరాశగా రుసుములు చెల్లించకుండా వస్తున్నారు. వారిని ప్రశ్నించే వారు లేకపోవడం ఇబ్బందిగా మారింది. కనీసం సాధన చేయడానికి వచ్చిన వారు చెల్లించిన నెల వారి రుసుములు విద్యుత్తు ఛార్జీలు, తాగునీరు, కోచ్‌లకు వేతనాలకూ సరిపోవడం లేదని అధికారి తెలిపారు. రెండు రోజుల ముందు అదనపు జిల్లా పాలనాధికారి మహమ్మద్ ఝుబేర్, బళ్లారి ఉప విభాగం ఏసీ రాజేశ్ ఆకస్మికంగా వెళ్లి షటిల్ బ్యాడ్మింటన్ ఆడుతున్న వారిని పరిశీలించగా, మొత్తం 27 మంది షటిల్ బ్యాడ్మింటన్ ఆడుతుండగా, కేవలం 8 మంది మాత్రమే రుసుములు చెల్లించినట్లు రికార్డులో నమోదైంది.

డీసీ అధ్యక్షతన రెండు సమావేశాలు

జిల్లా క్రీడామైదానం నిర్వహణ, దుస్థితికి చేరిన కోర్టులను మరమ్మతులు చేయడానికి డీసీ నాగేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జిల్లా పంచాయతీ సీఈవో మహమ్మద్ హ్యారిస్ సుమైర్, ఏడీసీ మహమ్మద్ ఝుబేర్, ఏసీ రాజేశ్, క్రీడాశాఖాధికారి గ్రేసి, నిర్మితి కేంద్రం అధికారి వీరేశ్ తదితరులు సమావేశం నిర్వహించారు. అక్కడ పరిస్థితులు చూసి డీసీ ఆశ్చర్యం వ్యక్తం చేశారని ఓ అధికారి తెలిపారు.

షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులో దుస్థితికి చేరిన చెక్కను చూపుతున్న క్రీడాకారులు

షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్

పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం

జిల్లా క్రీడామైదానం రూపురేఖలు పూర్తిగా మారుస్తాం. దీనిపై ఇప్పటికే సమావేశం నిర్వహించి, నిపుణులతో నివేదిక సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశా. ప్రధానంగా కోచ్‌లు లేకపోవడంతో ఇద్దరిని తీసుకోవాలని ఆదేశాలు కూడా జారీ చేశా. ఇండోర్ షటిల్ బ్యాడ్మింటన్ కోర్టుతో పాటు జిమ్, ఈతకొలనును మరమ్మతులు చేయడానికి సీఎస్ఆర్, డీఎంఎఫ్, ఎన్ఎండీసీ, జిందాల్ వంటి సంస్థలతో పాటు, ఎమ్మెల్యే, ఎంపీల నిధులు ఖర్చు చేయడానికి సిద్ధమయ్యాం. నిధుల కొరత లేదు. త్వరలో పూర్తి స్థాయిలో మరమ్మతులు చేసి, కనీస సాధన చేసే వారు చెల్లించే రుసుములు నిర్వహణకు సరిపడే విధంగా చేయాలని ఉంది. క్రీడామైదానం అధికారులు, సిబ్బంది లోపాలు కనిపిస్తున్నాయి. అన్నింటిని సరిచేస్తాం.

-కె.నాగేంద్ర ప్రసాద్, జిల్లా పాలనాధికారి, బళ్లారి

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై నిరసన

నిరసన తెలియజేస్తున్న రైతు సంఘం అధ్యక్షుడు గోవింద్ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ అఖిల భారత రైతు కృషి కార్మికర సంఘం బళ్లారి నగరంలో గురువారం ఆందోళన నిర్వహించింది. సంఘం అధ్యక్షుడు గోవింద్ నేతృత్వంలో బళ్లారిలో రైతులు, కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ రష్యా నుంచి చమురు దిగుమతిపై అమెరికా నిబంధనలు విధించిందని, కక్ష సాధింపులో భాగంగా మన దేశానికి ఎగుమతి చేసే వస్తువులపై సుంకాలు పెంచి రైతులు, మహిళలు, కార్మికులు, తదితరులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ప్రస్తుతం రష్యా నుంచి చమురు దిగుమతిని నిలిపివేయాలని నిబంధనలు పెట్టి సుంకాలను 18 శాతానికి తగ్గించడం, అమెరికాపై విధించిన సుంకాలను సున్నాకు తగ్గించడం వంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడం సరికాదన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కార్యదర్శి గురల్లి రాజ మాట్లాడుతూ భారత్ - అమెరికా ఒప్పందం రైతు, ప్రజా వ్యతిరేకంగా ఉందన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన కొన్ని గంటల్లోనే ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు. కార్యదర్శి గురల్లి రాజ, సభ్యులు హనుమంతప్ప, లింగప్ప, ఖాసీంసాబ్, మల్లప్ప, దస్తగిరి, బసవరాజ్, అక్బర్ పాల్గొన్నారు.

భార్యాభర్తలు పట్టింపులు వీడాలి

ఉచిత సామూహిక వివాహాలతో ఏకమైన జంటలు

చెళ్లకెర(చిత్రదుర్గ), న్యూస్‌టుడే: భార్యాభర్తలు అహంకారం, పట్టింపులను విడనాడి సామరస్యంగా జీవించినప్పుడు మాత్రమే సుఖ సంసారాన్ని చేయవచ్చని ఆధ్యాత్మిక గురువు డా.బసవప్రభు స్వామి పేర్కొన్నారు. గురువారం ఇక్కడ నిర్వహించిన ఉచిత సామూహిక వివాహాల కార్యక్రమంలో నూతన వధువరులను ఆశీర్వదించి మాట్లాడారు. మన దేశ సంస్కృతి, కుటుంబ వ్యవస్థపై ప్రపంచ దేశాల్లో ఎంతో గౌరవం ఉందన్నారు. 3 జంటలు కులాంతర వివాహాలు, మొత్తం 16 జంటలు దాంపత్య జీవితంలోకి అడుగిడినట్లు చెప్పారు. ఆధ్యాత్మిక గురువులు బసవనాగిదేవస్వామి, నిష్ఫాణి బసవ మల్లికార్జున స్వామి, ఫైల్వాన్ తిప్పేస్వామి, విశ్రాంత అధ్యాపకులు జ్ఞానమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతుల ఆచరణపై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీ రాజేశ్, చిత్రంలో కన్నడ సాంస్కృతికశాఖాధికారి నాగరాజు

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా ప్రధాన కార్యాలయంలో వివిధ ప్రముఖుల జయంతులను ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని బళ్లారి ఉప విభాగం అసిస్టెంట్ కమిషనర్ హెచ్.డి.రాజేష్ అధికారులకు సూచించారు. గురువారం డీసీ కార్యాలయంలో వివిధ సంఘ సంస్థల సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీ మాట్లాడారు. ఈ నెల 15న సంత్ సేవాలాల్ జయంతి, 19న ఛత్రపతి శివాజీ జయంతి, 20న కవి సర్వజ్ఞ జయంతిని డా.జోళదరాశిదొడ్డనగౌడ రంగమందిరంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. జయంతి సందర్భంగా ఊరేగింపును పోలీసులు సూచించిన రూట్ మ్యాప్ ప్రకారం నిర్వహించాలన్నారు. కన్నడ సాంస్కృతిశాఖాధికారి నాగరాజు, విద్యాశాఖ, నగర పాలికె. ఆరోగ్యశాఖ వివిధశాఖాధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

కోలుకున్న ఎమ్మెల్యే హంపయ్యనాయక్

ఎమ్మెల్యేను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజా

మాన్వి, న్యూస్‌టుడే : శాసనసభ్యుడు హంపయ్యనాయక్ అనారోగ్యం కారణంగా బెంగళూరులో చికిత్స పొందుతున్న విషయం విదితమే. వారం రోజుల పాటు ఐసీయూలో ఉంచి చికిత్సలు అందించారు. మాజీ ఎమ్మెల్యే రాజా వెంటకప్పనాయక్ బెంగళూరుకు వెళ్లి ఎమ్మెల్యేను పరామర్శించారు. ఎమ్మెల్యే పూర్తిగా కోలుకున్నారని తనతో ఎప్పటిలాగానే జోకులేస్తూ ఉత్సాహంగా మాట్లాడారన్నారు. కార్యక్రమాలు, పని ఒత్తిడి కారణంగా విశ్రాంతి లేకపోవటంతో అనారోగ్యం పాలయ్యారన్నారు. త్వరగా ఆసుపత్రి నుంచి తిరిగి వచ్చి ఎప్పటిలా ప్రజల మధ్యలో గడపాలని ఆకాంక్షించారు.

పార్టీ బలోపేతానికి సమైక్యంగా ముందుకు సాగుదాం

భాజపాలో చేరిన పలువురితో పార్టీ జిల్లా అధ్యక్షుడు దడేసుగూరు బసవరాజ్

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: కనకగిరి విధానసభ క్షేత్రంలో భాజపా బలోపేతానికి సమైక్యంగా ముందుకు సాగుదామని స్థానిక మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు దడేసుగూరు బసవరాజ్ తెలిపారు. గంగావతి తాలూకా హొసకేర గ్రామంలో గురువారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను, రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు భాజపాలో చేరారు. పార్టీ కారటగి మండల అధ్యక్షుడు మంజునాథ మస్కి, నాయకులు మంజునాథ హొసకేర, చిట్టూరి దుర్గారావు, యడ్లపల్లి ఆనందరావు, హొన్నూరప్ప మడివాళ, దేవరాజ్ నాయక్ పాల్గొన్నారు.

పరీక్షలను ఇష్టపడి రాయండి

విద్యార్థులకు రాతపరీక్షల అట్టలను పంపిణీ చేస్తున్న దాత తిమ్మప్ప, ఉపాధ్యాయులు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షలను ఇష్టపడి రాయాలని భయపడరాదని క్షేత్ర విద్యాశాఖ అధికారి కస్తూరి విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం తాలూకాలోని హొసయరగుడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జి.టి.ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాతపరీక్షలు, అట్టలు, పెన్నుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పరీక్షలకు సిద్ధమయ్యేందుకు కష్టమైనా ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితం వస్తుందన్నారు. చరవాణుల జోలికి పోరాదని సూచించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు తిమ్మప్ప మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో చదివి ఉత్తమ మార్కులు సాధించి పాఠశాల, గ్రామానికి కీర్తి తేవాలన్నారు. అనంతరం విద్యార్థులకు అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బెణకల్లు నాగలింగస్వామి, చంద్రప్ప, భీమేష్, ఈరణ్ణ, ప్రకాశ్, రమేష్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

13న ఈపీఎఫ్‌వోపై పింఛను అదాలత్

బళ్లారి, న్యూస్‌టుడే: కార్మిక భవిష్య నిధి సంస్థ ఆధ్వర్యంలో పింఛనుదారుల సమస్యలను పరిష్కరించడానికి ఈనెల 13న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నగర ప్రాదేశిక కార్యాలయంలో పింఛను అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రాదేశిక భవిష్యతు నిధి కమిషనర్ కె.వి.ప్రవీణ్ తెలిపారు. బళ్లారి, విజయనగర, కొప్పళ, చిత్రదుర్గం జిల్లాలకు చెందిన పింఛనుదారులు ఈనెల 10వ తేదీ లోపు ఇ-మెయిల్‌లో సమస్యలను పంపాలన్నారు. అదాలత్‌లో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

రాఘవేంద్రుడికి..విశేష పూజలు

సత్యనారాయణ పేటలో రాఘవేంద్రుడికి పుష్పాలంకరణ

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: సత్యనారాయణ పేట రాఘవేంద్ర స్వామి మఠంలో గురువారం స్వామి వారి బృందావనానికి పంచామృతాలతో అభిషేకించారు. పుష్పాలు, రజతకవచనం, పట్టువస్త్రాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉత్సవ విగ్రహాన్ని రథంలో ఉంచి మఠం ఆవరణలో ఊరేగించారు. భక్తులు భక్తి కీర్తనలను ఆలపించారు. భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మఠం వ్యవస్థాపకులు ప్రసన్నాచార్, సిబ్బంది, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలతో జాగ్రత్త

కొప్పళలో విద్యార్థినులతో సంవాదంలో పాల్గొన్న మహిళా కమిషన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి

గంగావతి,న్యూస్‌టుడే: విద్యార్థినులు సామాజిక మాధ్యమాల ప్రలోభాలకు లోనుకాకుండా ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు నాగలక్ష్మీ చౌదరి పేర్కొన్నారు. ఆమె గురువారం కొప్పళలో కళాశాలల విద్యార్థినులతో జరిగిన సంవాద కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కొందరు వంచకులు అమాయక ఆడపిల్లలను మోసం చేస్తున్నారన్నారు. కొన్ని సందర్భాల్లో బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నట్లు చెప్పారు. కొందరు జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. అంతర్జాలం, సామాజిక మాధ్యమాల శక్తిని విద్యాభ్యాసానికి ఉపయోగించుకోవాలన్నారు. అన్యాయం జరిగినప్పుడు ఎదుర్కొనే ధైర్యం ఉండాలన్నారు. విద్య వల్లే హక్కులు, బాధ్యతలు తెలుస్తాయంటూ అది భవిష్యత్తుకు మార్గదర్శి అవుతుందన్నారు. జీవితంలో సాధించే విజయాలకు అడ్డదారులు ఉండవన్నారు. శ్రమ, శ్రద్ధలను సోపానాలుగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి సురేశ్ ఇట్నాళ, ఎస్పీ రామ్ అరసిద్ధి పాల్గొన్నారు.

సంవాదంలో పాల్గొన్న విద్యార్థినులు, అధికారులు

తంబ్రహళ్లికి తీరనున్న విద్యుత్తు సమస్య

తంబ్రహళ్లిలో ఏర్పాటు చేయనున్న భారీ ట్రాన్స్‌ఫార్మర్

హొసపేటె, న్యూస్‌టుడే: హగరిబొమ్మనహళ్లి తాలూకాలోనే పెద్ద ఫిర్కా కేంద్రం తంబ్రహళ్లికి ఎట్టకేలకు విద్యుత్తు సమస్య తీరనుంది. తంబ్రహళ్లిలో ఉన్న విద్యుత్తు ఉపకేంద్రంలో 20 మెగావాట్ల సామర్థ్యం ఉన్న విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చాలని ఫిర్కా రైతులు డిమాండ్ చేసిన నేపథ్యంలో జెస్కాం అధికారులు చొరవచూపారు. సమస్య పరిష్కారానికి ముందడుగు వేశారు. గుజరాత్ నుంచి వచ్చిన ట్రాన్స్‌ఫార్మర్‌కు రైతులు సంతోషంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ సభ్యుడు అక్కి తోటేశ్ మాట్లాడుతూ తంబ్రహళ్లి ఫిర్కాలో పెద్ద సంఖ్యలో వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయి. తక్కువ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల సమస్య ఏర్పడేది. జెస్కాం అధికారులు రూ.9.5 కోట్లతో ప్రతిపాదన పంపగా, ప్రభుత్వం మంజూరు చేసిందని హర్షం వ్యక్తంచేశారు. త్వరలో ట్రాన్స్‌ఫార్మర్‌ను వినియోగంలోకి తెస్తామని పేర్కొన్నారు.

పేదలకు వాత్సల్య కిట్లు, పింఛన్ల పంపిణీ

కిట్లను అందిస్తున్న ధర్మస్థల సంస్థ ప్రతినిధులు

మాన్వి, న్యూస్‌టుడే : ధర్మస్థల గ్రామీణాభివృద్ధి యోజన ఆధ్వర్యంలో పేదలకు వాత్సల్య కిట్లు, నెలవారు పింఛన్లను పంపిణీ చేశారు. తాలూకాలోని గిల్లేస్గూరు వలయం గిల్లేస్గూరులో దుస్తులు, దుప్పట్లు, వంట సామగ్రి, చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మాన్వి తాలూకా యోజనాధికారిణి సునీత ప్రభు, జ్యోతి, విజ్ఞాన వికాస సమన్వయ అధికారులు, ఒక్కూట నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

(c) eenadu

ఉద్యానవనగరిలో చిత్ర మెరుపులు!

సెమినార్ వేదికపై సినీవిమర్శకుడు మంజునాథ్ అద్దె, చలనచిత్ర మండలి అధ్యక్షుడు సాధుకోకిల తదితరులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బెంగళూరు అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రేక్షకుల ఆదరణ పొందిన వివిధ భాషల ఉత్తమ చిత్రాలను గురువారం ప్రదర్శించారు. నగరంలోని ఒబెరాయ్ మాల్‌తో పాటు వివిధ చిత్రమందిరాల్లో వీటిని వీక్షించడానికి సినీ ప్రియులు కదలివచ్చారు. పలు సెమినార్లు, చర్చా కార్యక్రమాలు కొనసాగాయి. డాక్టర్ రాజ్‌కుమార్ నటించిన 'జీవన చైత్ర', శ్యామ్‌బెనగల్ దర్శకత్వంలో స్మితా పాటిల్ నటించిన హిందీ చిత్రం 'భూమిక', అస్సామీ జానీర్ దర్శకత్వం వహించిన అరబిక్ భాష చిత్రం, యూరోపియన్ శైలి చిత్రం 'కేస్ 137'(ఫ్రెంచ్), పోర్చుగీస్ చిత్రం 'ది ప్రామిస్డ్ ల్యాండ్' (పోలిష్), సామాజిక సమస్యల నేపథ్య చిత్రం అమ్రమ్ (అర్మేని), డాక్టర్ రాజ్‌కుమార్, కల్పనా నటించిన 'ఉయ్యాలె' (కన్నడ), యూరోపియన్ కథాంశంతో తెరకెక్కిన 'ది పోర్చుగీస్ హౌస్', భారతీయ ప్రాంతీయ చిత్రం 'సర్కిట్' (మలయాళం) తదితర చిత్రాలను ప్రదర్శించారు. వాటిలో నటించిన, సాంకేతిక సహకారం అందించిన వారు సెమినార్లలో పాల్గొన్నారు. పేద వర్గాలకు ఆత్మాభిమానం, విశ్వాసం కల్పించిన ఘనత డాక్టర్ రాజ్‌కుమార్‌కు దక్కుతుందని సినీ విమర్శకుడు మంజునాథ్ అద్దె వివరించారు. అందుకే ఆయన పేదల హృదయాల్లో స్థానం పొందారన్నారు. సాహితీవేత్త డాక్టర్ బరగూరు రామచంద్రప్ప దర్శకత్వం వహించిన 'మహాకవి' చిత్రాన్ని ప్రదర్శించారు. సినీరంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సినీవిమర్శకులు చర్చించారు.

'మహాకవి' చిత్రంలో రాజప్ప దళవాయి

వివిధ భాషల్లో పేరొందిన దర్శకులు, నటులు

మెట్రో ప్రయాణానికి వారధి!

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : నిత్యం రద్దీగా ఉండే పాత మద్రాసు రహదారిలోని కె.ఆర్.పురం రైల్వేస్టేషన్-మెట్రో ప్రయాణ ప్రాంగణాల మధ్య వారధి సిద్ధమైంది. ఈ రెండు ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా కొత్తగా పాదచారి వంతెన రూపొందించారు. ఇదివరకు రహదారిని దాటి అటు.. ఇటు రాకపోకలు సాగించడానికి అనేక ప్రయాసలకు గురికావాల్సి వచ్చేది. ఎంతో కాలంగా ఉన్న సమస్య పరిష్కారమైందని ప్రయాణికులు ఊపిరి పీల్చుకుంటున్నారు. వంతెన అస్తిత్వంలోకి రావడంతో వారి కష్టాలు తీరాయి. ఇదివరకు రహదారి దాటే సమయంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. పాదచారి మార్గం నిర్మించాలని స్థానికులతో పాటు ప్రయాణికులూ చాన్నాళ్లుగా డిమాండు చేయడంతో రైల్వే, మెట్రో, పాలికె అధికారులు స్పందించారు. బీఎంఆర్‌సీఎల్ ఆధ్వర్యంలో ఉపరితల వంతెన నిర్మించామని సంబంధిత అధికారులు తెలిపారు.

ప్రయాణ ప్రాంగణాలను కలిపే ఉపరితల నడక దారి లోపల భాగం

మంటల్లో గోదాము బుగ్గి

కాలిపోతున్న గోదాములోని వస్తువులు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : కోణనకుంటె శ్రీనిధి లేఅవుట్‌లోని ఒక గోదాములో గురువారం ఉదయం 11 గంటలకు మంటలు చెలరేగాయి. పాత సామగ్రి, ప్లాస్టిక్ వస్తువులు, ఇతర వ్యర్థాలకు అంటుకున్న మంటలు చూస్తుండగానే గోదాము మొత్తం వ్యాపించాయి. సమాచారం అందుకుని రెండు వాహనాల్లో వచ్చిన అగ్నిమాపకదళ సిబ్బంది మూడు గంటల పాటు శ్రమించి మంటల్ని అదుపు చేశారు. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. కోణనకుంటె ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ట్రాఫిక్ చిక్కుముళ్ల పరిష్కారానికి చర్యలు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : ప్రపంచంలోనే సంచార రద్దీ ఎక్కువగా ఉన్న నగరాల్లో ఒకటైన బెంగళూరులో ఆ సమస్య నివారణకు సర్కారు ముందడుగు వేసింది. గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టింది. స్థానిక ప్యాలెస్ మైదానంలో జాతీయ రహదారి సురక్షిత మాసోత్సవాన్ని జీబీఏ ఆధ్వర్యంలో గురువారం హోంమంత్రి డాక్టర్ పరమేశ్వర్ ప్రారంభించారు. వాహనాలు తిన్నగా వెళ్లడానికి ఉన్న అవకాశాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని, ట్రాఫిక్ ఇక్కట్ల కారణంగా నగరానికున్న చెడ్డ పేరు తొలగిపోవాలని ఆయన ఆకాంక్షించారు. సమస్య నివారణకు ఆనంద రావు కూడలి, కె.ఆర్.కూడలి, హెడ్సన్, కార్పొరేషన్, రెసిడెన్సీ కూడలి, బ్రిగేడ్ రోడ్, టౌన్ హాల్, సిటీమార్కెట్, యశ్వంతపుర, సుమనహళ్లి కూడలి, దీపాంజలి నగర, బెమల్ కార్యాలయం, మారతహళ్లి, బెళ్లందూరు, సర్జాపుర, కోరమంగల, మడివాళ, సిల్క్‌బోర్డు కూడళ్లలో చేపట్టిన చర్యల ఛాయాచిత్ర ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమాల ప్రత్యేకతలను ప్రాధికార చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు వివరించారు. సంచార రద్దీ ఉండే కూడళ్లలో రద్దీ లేకుండా పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. కూడళ్లను సంచార రద్దీ నివారణ ప్రాంతాలుగా మార్చేందుకు ఇంజినీరింగ్ నిపుణులు ప్రత్యేక కార్యాచరణ పథకాలను సిద్ధం చేశారన్నారు. మంత్రి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంచార రద్దీ నియంత్రణ ప్రణాళిక సిద్ధం చేసిన ఇంజినీరింగ్ నిపుణుల బృందం

రహదారి సురక్షత మాసోత్సవాల్లో పాల్గొన్న మంత్రులు డాక్టర్ పరమేశ్వర్, రామలింగారెడ్డి తదితరులు

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	60
క్యారెట్-	65
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	45
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	74
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	35
టమాటా(సాధారణ)-	25
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	30
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	180
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	140

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	265
గ్రీన్ ఆపిల్-	355
అరటి కాయలు-	35
సపోటా-	55
పైనాపిల్-	55
బొప్పాయి-	35
ఆరంజి-	115
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

బెదిరింపులు 'నగ్న'సత్యం

బెళగావి, న్యూస్‌టుడే: ఒక మహిళ వీడియోలను అడ్డుపెట్టుకుని బెదిరింపులకు పాల్పడుతున్న ముగ్గురిని బెళగావి నగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. తాము విలేకరులమని అహ్మద్ షేక్ (32), అబ్దుల్ రషీద్ నజీర్ అహ్మద్ మకాందార్ (51), సహ కార్యకర్తనని మహ్మద్ దిలావర్ బాళేకుంద్రి (43) ఆ మహిళను బెదిరిస్తూ వచ్చారు. తమకు రూ.50 లక్షలు ఇవ్వకపోతే నీ వీడియోలను సామాజిక మాధ్యమాలు, వార్తా ఛానెళ్లలో ప్రసారం చేస్తామని బెదిరిస్తూ వచ్చారు. వారి బెదిరింపులను తాళలేక బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కార్యాచరణ చేపట్టి నిందితులను అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

హుబ్బళ్లిలో కశ్మీరీలకు పనేంటి?

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : కశ్మీరు నుంచి వచ్చామని చెప్పుకొని చెన్నమ్మ కూడలి దాజీబానపేటలోని లాడ్జ్‌లో ఉన్న ఇద్దరు వ్యక్తులను ఉపనగర ఠాణా పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. స్థానికంగా ఉన్న కొన్ని సంఘాల ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కార్యాచరణ నిర్వహించారు. టైమ్ పాస్‌కు వచ్చామని మొదట చెప్పిన వారు, అనంతరం భిక్షాటనకు వచ్చామంటూ మాటమార్చారు. వారి సంచుల్లో మత్తు వచ్చే పొడి పొట్లాలు, రూ.500 ముఖ విలువ కలిగిన నోట్లు ఉన్నాయి. ఒకని చేతికి ఖరీదైన చేతి గడియారం గుర్తించారు. వారిద్దరి వద్ద ఆధార్ కార్డులు మినహా మరే ఇతర గుర్తింపు కార్డులు లేవు. కశ్మీరు పోలీసులకు సమాచారం అందించి విచారణ చేస్తున్నామని ఠాణా అధికారులు తెలిపారు.

గుర్తింపు ఉన్న వారికే ఇళ్ల బాడుగ

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : విదేశీయులకు ఇళ్లను బాడుగకు ఇవ్వాలంటే ముందస్తుగా స్థానిక ఠాణాలో సిఫారసు తప్పని సరిగా ఇవ్వాలని ఈశాన్య విభాగం డీసీపీ జీకే మిథున్‌కుమార్ తెలిపారు. విదేశీయుల వీసా, పాస్‌పోర్టు నకలు ప్రతులతో ఇంటి యజమాని దరఖాస్తును భర్తీ చేసి ఠాణాలో అందించాలని చెప్పారు. పోలీసులు అనుమతించిన అనంతరమే విదేశీయులకు ఇళ్లను బాడుగకు ఇవ్వాలని స్పష్టం చేశారు. కొత్తనూరు ఠాణా పరిధిలో రియాన్ హుసేన్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా బాడుగకు ఉంటున్న సుడాన్‌కు చెందిన ఇద్దరిని అదుపులోనికి తీసుకున్నామని చెప్పారు. రియాన్ హుసేన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశామన్నారు. కొన్ని దేశాల నుంచి అక్రమంగా వచ్చి ఉంటున్న విదేశీయులు మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్నారని గుర్తు చేశారు. నేరాలను అడ్డుకునేందుకు ఇళ్ల యజమానులు కూడా తమకు సహకరించాలని కోరారు.

మాదక ద్రవ్యాల స్వాధీనం

మైసూరు, న్యూస్‌టుడే : రాచనగరిలో ఉదయగిరి ఠాణా పరిధిలోని మూన్‌బక్స్ కెఫే వద్ద మాదక ద్రవ్యాలను విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఆమీర్ ఖాన్, సయ్యద్ ఇమ్రాన్, మహ్మద్ నబీల్ అనే వ్యక్తులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.1.20 లక్షల విలువైన 11.9 గ్రాముల ఎండీఎంఏ గుళికలను జప్తు చేసుకున్నారు. ఆమీర్‌ఖాన్ గతంలో మాదక ద్రవ్యాలను విక్రయిస్తూ నరసింహరాజ ఠాణా పోలీసులకు దొరికిపోయాడు. బెయిలుపై బయటకు వచ్చి తన సహచరులతో కలిసి మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్నాడని ప్రాథమిక విచారణలో గుర్తించారు.

కారాగారాల ప్రక్షాళన షురూ

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : కారాగారాల్లో జరుగుతున్న అక్రమాలను అడ్డుకునేందుకు ప్రక్షాళన చేపట్టామని డీజీపీ అలోక్ కుమార్ తెలిపారు. ఒకే చోట చాన్నాళ్లుగా పని చేస్తున్న వారిని ఇతర కారాగారాలకు బదిలీ చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. కారాగారాల్లో పారదర్శకత, క్రమశిక్షణకు తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. సీసీ కెమెరాలు, జామర్ల సంఖ్యను పెంచుకుంటూ, ఆకస్మిక తనిఖీలు చేయాలని అధికారులకు సూచించానని చెప్పారు. కారాగారాల్లో అక్రమాలు జరిగితే అక్కడి అధికారులను బాధ్యులను చేస్తామని హెచ్చరించారు.

వీధి శునకాల పరివేతకు చర్యలు

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : చిక్కమగళూరు నగరసభ పరిధిలో 8 వేలకు పైగా వీధి కుక్కలు ఉన్నాయి. వాటిని పట్టుకుని సంతానహరణ చికిత్సలు చేయడం, స్థానిక అటవీ విభాగంలో విడిచి పెట్టి వచ్చేందుకు ఇప్పటి వరకు ఏడుసార్లు టెండర్లు పిలిచినా స్పందన రాలేదు. దీంతో తమ సిబ్బందికి 'డాగ్ క్యాచింగ్' శిక్షణ ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. శిక్షణ కోసం వారిని గోవా పంపించాలని నగరసభ కమిషనర్ బసవరాజ్ భావించారు. ప్రాణిదయా సంఘాలు, వీధి జాగిలాల హితరక్షణ సమితి ప్రతినిధుల్లో నిపుణులు ఉండడంతో వారి వద్దే శిక్షణ ఇప్పించాలని తీర్మానించారు. శిక్షణతో పాటు స్థానికులకు కూడా జాగృతి కల్పిస్తామని చెప్పారు. వీధుల్లో ఆహారాన్ని ఎక్కడంటే అక్కడ పడేయకుండా ఉండడం, వీధి కుక్కలు కనిపిస్తే తక్షణమే నగరసభ సిబ్బంది దృష్టికి తీసుకురావడం చేయాలని ప్రజలను కోరారు. సంతానహరణ చేసి, నాలుగు రోజులు వాటిని సంరక్షించి, విడిచి పెట్టేందుకు జిల్లాధికారి అనుమతి కోరుతున్నామని తెలిపారు.

జాగిలాన్ని లాక్కెళ్లిన చిరుత

రామనగర, న్యూస్‌టుడే : చెన్నపట్టణ తాలూకా దేవరహొసహళ్లి గ్రామ వీధిలో పడుకున్న వీధి జాగిలంపై బుధవారం అర్ధరాత్రి ఒక చిరుత దాడి చేసి తనతో లాక్కొని వెళ్లింది. జాగిలం అరుపులు విని స్థానికులు బయటకు వచ్చేలోగా అక్కడ ఏమీ కనిపించలేదు. ఒక ఇంటి వెలుపల నిలిపి ఉంచిన సీసీ కెమెరా ఫుటేజ్ పరిశీలించగా చిరుత దాడి చేసిన దృశ్యాలు కనిపించాయి. స్థానికుల ఫిర్యాదుతో రామనగర విభాగం అటవీశాఖ అధికారులు చిరుతను బంధించేందుకు బోనులను ఏర్పాటు చేశారు.

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

3BHK Flat For Sale (Ready to move) In DSR Highland Greenz Size: 1422 sft Chikkanayakahalli, Bangalore, karnataka, 560035. For more details contact owner Praveen: 7075826929.

PLOT FOR SALE

BDA Plot for Sale in HSR 133.33 Sq.yds (Gajas) 20th Cross Road, Sector-VII, HSR Layout, Bengaluru, 560102. For More Details Owner Contact Praveen: 7075826929.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

బాంబు బూచీపై దర్యాప్తు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : ఇటాలియన్ రాయబార కార్యాలయాన్ని ఐదు కిలోల ఆర్‌డీఎక్స్ బాంబుతో పేల్చివేస్తామని గత నెల 30న వచ్చిన బెదిరింపుకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని హలసూరు ఠాణా పోలీసులు తెలిపారు. ఇటాలియన్ కాన్సులేట్ సెక్యూరిటీ మేనేజరు జియోడోమెనిక్ ఒమిలానో ఈ అంశంపై ఫిర్యాదు చేశారు. ఆ రోజు బాంబు నిష్క్రియదళం, శ్వానదళం సభ్యులు సోదాలు నిర్వహించి అది ఉత్తుత్తి బెదిరింపుగా తేల్చారు. ఈ-మెయిల్ ఐడీ ఆధారంగా హలసూరు ఠాణా, సైబర్ క్రైమ్ ఠాణా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

బోల్తా కొట్టిన ఉద్యోగుల బస్సు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : జాలహళ్లి నుంచి దేవనహళ్లికి ఉద్యోగులను తీసుకువెళుతున్న ఒక పరిశ్రమకు చెందిన బస్సు భద్రప్ప లేఅవుట్ రింగ్‌రోడ్డులో గురువారం ఉదయం బోల్తా కొట్టింది. బస్సులో వెళుతున్న 14 మంది సిబ్బంది, డ్రైవరు చిన్నపాటి గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. రహదారికి అడ్డుగా బస్సు బోల్తా కొట్టడంతో గంటకు పైగా వాహన సంచారం స్తంభించింది.

రాజధాని శివార్లలో వ్యాపార నడవా

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : 'బెంగళూరు వ్యాపార నడవా (బిజినెస్ కారిడార్)' పనులను శరవేగంగా నిర్వహించడానికి సర్కారు చర్యలు తీసుకుంటోంది. ఈ పథకంపై గురువారం ఇక్కడ బెంగళూరు అభివృద్ధి ప్రాధికార(బీడీఏ) కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించారు. నగర శివార్లలో ఈ నడవా అభివృద్ధికి బీడీఏ శ్రీకారం చుట్టింది. దానికి అవసరమైన భూస్వాధీన ప్రక్రియ కీలకంగా మారనుంది. కనీసం 700 ఎకరాల భూస్వాధీనం కోసం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికిప్పుడు భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదు. పథకం ప్రత్యేకతలు, నిర్మించే భవనాలు, కొనసాగే కార్యకలాపాల వివరాలను కంప్యూటర్లో వీక్షించిన ఉప ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. నిపుణులు సిద్ధం చేసిన కార్యాచరణ పథకాన్ని పరిశీలించారు. డీకే వెంట బీడీఏ అధ్యక్షుడు ఎన్.ఎ.హ్యారిస్ తదితరులున్నారు.

'బిజినెస్ కారిడార్' నమూనాలను కంప్యూటర్లో పరిశీలిస్తున్న డీకే శివకుమార్ తదితరులు

ఆమె సాధన.. అపూర్వం!

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కృషి, పట్టుదల, ఆసక్తి ఉంటే ఎంచుకున్న రంగంలో రాణించడం కష్టంకాదని నిరూపిస్తున్నారు. 57 ఏళ్ల డాక్టర్ పరిమళ జగ్గేశ్. వయసు కేవలం మనసుకు మాత్రం పరిమితమని, సాధనలకు అడ్డురాదని కర్ణాటక రైఫిల్ సంఘం ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి షూటింగ్ క్రీడలో రజత పతకాన్ని సాధించి నిరూపించారు. ఈమె సినీనటుడు, రాజ్యసభ సభ్యుడు జగ్గేశ్ సతీమణి. ఆహార నిపుణురాలిగా పేరుగాంచిన ఆమె నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా క్రీడాప్రాంగణంలో డాక్టర్ నాగరాజరావు జగదాళే షూటింగ్-2026 పోటీలో పాల్గొన్నారు. పది మీటర్ల ఎయిర్ పిస్టల్ షూటింగ్‌లో పాల్గొన్న ఆమె వ్యక్తిగత విభాగంలో చక్కని స్కోర్ సాధించి రజత పతకాన్ని సొంతం చేసుకున్నారు. గోల్డన్ ఏస్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీలో కోచ్ బి.ఎన్.సంతోశ్‌తో శిక్షణ పొందిన ఆమె ఒక వ్యాపారవేత్తగా సంస్థ బాధ్యతలు, కుటుంబ నిర్వహణ సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. నిత్యం తెల్లవారుజామునే షూటింగ్‌లో అభ్యాసం చేస్తున్నారు. జగ్గేశ్‌తో వివాహమైనపుడు పరిమళ పదో తరగతి విద్యార్థిని. అతి చిన్నవయస్సులోనే ఇద్దరు పిల్లలకు తల్లి. వివాహం తర్వాత పీయూసీలో ర్యాంక్ సాధించి బీఎంఎస్ కళాశాలలో కంప్యూటర్ డిప్లొమా చేశారు. మెడికల్ ట్రాన్స్‌స్క్రిప్షన్ తర్వాత డైట్ సంస్థలో చేరి ఆహార పద్ధతులపై పుస్తకాన్ని రచించారు. అంతర్జాతీయ కోచింగ్ ఫెడరేషన్‌లో సర్టిఫైడ్ కోచ్ అయ్యారు. ఆమెరికన్ కౌన్సిల్ ఆన్ ఎక్సర్సైజ్ (ఏసీఈ) నేషనల్ అకాడమీ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ నుంచి బరువు నిర్వహణ నిపుణురాలిగా గుర్తింపు పొందారు. సైకాలజీ కోచ్‌గా అలంపిరాప్ న్యూట్రిషన్ అండ్ జీఎల్ఏఎం సంస్థ తరఫున జీవిత శైలిని మార్చే విధానాన్ని అమలు చేస్తున్నారు. 1994 నుంచి చక్కెర వ్యాధితో బాధపడుతున్న ఆమె ఆహార పద్ధతుల్లో నియంత్రణ పాటిస్తూ తన క్రీడా సాధనకు నడుం బిగించారు. చక్కెర వ్యాధిపై చేసిన పరిశోధనకు ఆమె డాక్టరేట్ అందుకున్నారు.

వెండిపతకం సాధించిన ఆనందంలో పరిమళ

ప్రముఖులతో పతక ప్రదానోత్సవ వేదికపై పరిమళ

చురుగ్గా హంపీ ఉత్సవాల ఏర్పాట్లు

ప్రభుత్వ పెద్దలకు ఆహ్వాన పత్రికల పంపిణీ

హొసపేటె శివారు మరియమ్మనహళ్లి మార్గంలో హంపీ ఉత్సవాల విద్యుద్దీపాలంకరణ

హొసపేటె, న్యూస్‌టుడే: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హంపీ ఉత్సవాలకు ఘడియలు దగ్గర పడుతున్నాయి. ఈ నెల 13 నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలను వైభవంగా ఆచరించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసుకుంటోంది. ఉత్సవాల్లో కళాకారుల కోసం 5 వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. 13 నుంచి 19 వరకూ గజశాల వద్ద ధ్వని, వెలుగు కార్యక్రమం జరుగుతుంది. ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. హొసపేటె, చుట్టూ ప్రాంతాల్లో అనుసంధానం కల్పించే రహదారులను విద్యుద్దీపాలతో అలంకరించారు. హంపీకి వెళ్లే మార్గంలో కూడా విద్యుద్దీపాలను అమర్చారు. హొసపేటె ప్రవేశద్వారం సొరంగం మార్గం వద్ద స్వాగత ద్వారాన్ని సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. సండూరు, కంప్లి, బళ్లారి మార్గాలు విద్యుద్దీపాల శోభతో వెలిగిపోతున్నాయి. ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్, మంత్రులు శివరాజ్ తంగడగి, జమీర్, హెచ్.కె.పాటిల్‌లను బెంగళూరులో కలిసిన జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి ఆహ్వాన పత్రిక అందించి ఉత్సవాలకు రావాల్సిందిగా కోరారు.

బెంగళూరులో ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌ను కలిసి హంపీ ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందిస్తున్న జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి

పక్షుల రక్షణకు చర్యలు

సిరుగుప్ప : అంతరించిపోయే దశలో ఉన్న గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షుల రక్షణకు అందరూ కలిసి కృషి చేద్దామని తహసీల్దార్ గౌసియాబేగం పేర్కొన్నారు. తాలూకా స్థాయి అధికారులతో కలిసి హచ్చొళ్లి ఫిర్కా బొమ్మాలపుర గ్రామ పరిసరాల్లో 350 ఎకరాల ఎండి గడ్డి, మొక్కలతో కూడిన ప్రదేశంలో ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం, అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో దాని రక్షణకు ఏర్పాట్లు చేసింది. ఈ ప్రాంతంలో ఎవరూ తిరగకుండా బోర్డులు ఏర్పాటు చేసి, ప్రత్యేక కెమెరాలు, నిఘా ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించారు, ఇక్కడ వేట నిషేధించామని బోర్డులు పెట్టారు. ప్రస్తుతం సుమారు ఆరు పక్షులు ఉన్నట్లు గుర్తించారు. ఉదయం 6 గంటల నుంచి పది గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు మేత కోసం వాటి స్థావరాల నుంచి బయటకు వచ్చి తిరుగుతాయని అధికారులు పేర్కొన్నారు.

తెక్కలకోటెలో చారిత్రక ఆనవాళ్లు

తెక్కలకోట(బళ్లారి), న్యూస్‌టుడే: తెక్కలకోట పట్టణంలోని పశ్చిమ నైరుతి ప్రాంతాల వరకు విస్తరించి ఉన్న కొండలు 'గౌడ మూలే'లో క్రీ.పూ. 3.5 వేల నుంచి 5 వేల సంవత్సరాల నాటి మానవ శిలాజాలు, మట్టికుండలు, ఇతర వస్తువులు బయటపడ్డాయని అమెరికా హార్ట్‌విక్ విశ్వవిద్యాలయం ఆచార్యులు ఎస్.సుగంధి వెల్లడించారు. నెల రోజులుగా ఈ ప్రాంతంలో తవ్వకాలు జరుగుతున్నాయి. మూడు బృందాలుగా విడిపోయి తవ్వకాలు చేస్తున్నారు. పట్టణంలోని 'హిరే అర్లా' 'బుది దిబ్బ' 'బాలే తోట' 'జక్కేరు గుడ్డ' 'హుడేదగుడ్డ' చుట్టూ ఉన్న అనేక ప్రదేశాల్లో తవ్వకాలు, పరిశోధనలు జరుగుతున్నాయని చెప్పారు.

● తవ్వకాల్లో నవీన శిలాయుగం నాటి ప్రజల దైనందిన జీవితంలో ఉపయోగించిన పదునైన రాతి ఆయుధాలు, చేతి గొడ్డళ్లు, జంతువుల దంతాలు, పూసలు, ఇతర ముఖ్యమైన వస్తువులు కనుగొన్నారు. తవ్వకాల సమయంలో క్రీ.పూ. 5వేల సంవత్సరాల క్రితం నాటి మానవ శరీర అవశేషాలు కనుగొన్నట్లు పరిశోధకులు చెప్పారు. 5.5 అడుగుల పొడవున్న మానవ అస్థిపంజరాన్ని కనుగొన్నారు. దాని దహన సంస్కారం ప్రత్యేకమైంది. దేహంపై రాళ్లను ఉంచడం ద్వారా మానవ శరీరాన్ని ఖననం చేసినట్లు గుర్తించారు.

తెక్కలకోటెలో కొనసాగుతున్న తవ్వకాలు

ఏనుగు దాడిలో వ్యక్తి మృతి

మైసూరు : హెగ్గడదేవనకోటె సమీపంలోని సరగూరు తాలూకా బి.మటకెరె ఎస్టీ కాలనీలో బహిర్భూమికి వెళ్లిన మాద (65) అనే కాపలాదారుపై అడవి ఏనుగు గురువారం ఉదయం దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించాడు. స్థానిక కాలనీలోని ఆలయం వద్ద మాద రాత్రుళ్లు కావలి ఉండేవాడు. గురువారం ఉదయం నిద్రలేచి, సమీప పొదల్లోకి బహిర్భూమికి వెళ్లిన సమయంలో ఏనుగు దాడి చేసింది. స్థానికుల ఫిర్యాదుతో ఏనుగును బంధించేందుకు అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగారు.

విద్యార్థుల బియ్యం గుటకాయ స్వాహా

చిక్కబళ్లాపుర : గుడిబండె తాలూకా కొండరెడ్డిహళ్లి కిత్తూరు రాణి చెన్నమ్మ వసతి పాఠశాల ప్రిన్సిపల్ నాగరాజ్, వార్డెన్ ఎస్.రాధికను సస్పెండ్ చేస్తూ జిల్లాధికారి జి.ప్రభు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల కోసం పంపించిన నిత్యావసరాల నుంచి 4.4 క్వింటాళ్ల బియ్యం, 12 క్వింటాళ్ల గోధుమలను నల్లబజారుకు తరలించినట్లు తనిఖీలో గుర్తించారు. అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా వారిద్దరినీ సస్పెండ్ చేస్తూ జిల్లాధికారి ఆదేశాలు జారీ చేశారు.

లోకాయుక్త వలలో అంగన్‌వాడీ సిబ్బంది

కలబురగి, న్యూస్‌టుడే : కోడిగుడ్ల కొనుగోలుకు సంబంధించి లంచం తీసుకుంటున్న అంగన్‌వాడీ టీచర్ హీనా, యూఎఫ్‌డబ్ల్యూసీ సిబ్బంది పింకుబాయి గైక్వాడ్‌లను లోకాయుక్త పోలీసులు అరెస్టు చేశారు. ఉదయనగర నివాసి సౌభాగ్య బలభీమ రాఠోడ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో బుధవారం సాయంత్రం దాడి చేశారు. సరఫరా చేసిన గుడ్లకు నగదు ఇవ్వాలంటే లంచం కక్కాల్సిందేనని వారిద్దరూ డిమాండ్ చేశారు. లోకాయుక్త ఎస్పీ సిద్ధరాజు, ఇన్‌స్పెక్టర్ రాజశేఖర బడదెసార నేతృత్వంలోని సిబ్బంది దాడి చేసి లంచం తీసుకుంటున్న సమయంలోనే బంధించారు. వారిద్దరినీ కోర్టు ముందు హాజరుపరచగా, న్యాయనిర్బంధానికి పంపిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు.

(c) eenadu

బెంగళూరు
● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

మండికల్‌లో చౌడేశ్వరి ఉత్సవం

తాలూకాలోని మండికల్ గ్రామంలో చౌడేశ్వరి రథోత్సవాల్లో భాగంగా చివరి భాగమైన అగ్ని గుండోత్సవం గురువారం ఉదయం ముగిసింది. వందలాది మహిళలు దీపాలు మోస్తూ అగ్నిగుండంలో ప్రవేశించారు. రాత్రి మహిషాసుర మర్దిని ఉత్సవం నిర్వహించారు. **- న్యూస్‌టుడే, ముళబాగిలు.**

వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తున్న రవణయ్య

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : జాలహళ్లి ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో పనిచేస్తున్న ప్రవాసాంధ్రుడు మారంరెడ్డిపల్లి ఎం.రవణయ్య యూసీసీ వైస్‌ఛైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా అబ్బిగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించి స్వామి ఆశీస్సులు పొందారు. ఉద్యోగులకు చక్కటి సేవలు, కార్మికుల మన్ననలు పొందిన కారణంగా యూసీసీ ఎన్నికల్లో రెండో సారి ఘన విజయం సాధించినట్లు ఆయన వెల్లడించారు.

హో సూ రు క బు ర్లు

సైన్స్ పార్కును ప్రారంభించిన ముఖ్యమంత్రి

పార్కును పరిశీలిస్తున్న మేయర్ సత్య, ఎమ్మెల్యే ప్రకాశ్

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు కార్పొరేషన్ పరిధిలోని రామానాయక చెరువు తీరంలోని బొటానికల్ పార్కులో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసిన సైన్సు పార్కును గురువారం ముఖ్యమంత్రి స్టాలిన్ చెన్నైలోని తన కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హోసూరు ఎమ్మెల్యే వై.ప్రకాశ్, మేయర్ ఎస్.ఎ.సత్య, ఉప మేయర్ సి.ఆనందయ్య, ట్యాక్స్ కమిటీ ఛైర్మన్ చెన్నీరప్ప, ఆరోగ్య కమిటీ ఛైర్మన్ ఎన్.ఎస్.మాదేశ్వరన్, కాంగ్రెస్ కార్పొరేటరు ఇంద్రాణి, భాగ్యలక్ష్మి, దేవీ, కార్పొరేషన్ కమిషనర్ మహమ్మద్ ఆలం, ప్రధాన ఇంజనీరు, అధికారులు పాల్గొన్నారు.

రూ.45 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రామచంద్రన్, తదితరులు

డెంకణీకోట, న్యూస్‌టుడే : డెంకణీకోట నియోజకవర్గం అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని తళి ఎమ్మెల్యే రామచంద్రన్ తెలిపారు. గురువారం డెంకణీకోట శివారు నొతనూరు పంచాయతీలో రూ.45 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి నూతన వంట గదిని ప్రారంభించారు. ప్రారంభించి ఆయన అన్నారు. నొగనూరు పంచాయతీ అర్తకూరులో తారురోడ్డు నిర్మాణం, చట్నపల్లిలో పాఠశాల వంట గది నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో తళి బీడీఓ విజయ, సీపీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లగుమయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు సుందరవల్లి, కౌన్సిలర్ ప్రశాంత్, రాజ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అధికమైన వీధికుక్కల దాడులు

చికిత్స పొందుతున్న బాధితులు

డెంకణీకోట, న్యూస్‌టుడే : డెంకణీకోట పట్టణం తేరుపేట ప్రాంతంలో వీధి కుక్కల బెడద ఎక్కువైంది. పలుమార్లు పట్టణ పంచాయతీ అధికారులకు తెలిపినా ప్రయోజనం లేదు. గురువారం అదే ప్రాంతానికి చెందిన రాఘవేంద్ర కొడుకు గణేశ్ (10), హరీశ్ కొడుకు నవీన్‌కుమార్ (11), లక్ష్మిపతి భార్య తేన్‌మొళి (34), మంగల రామ్ (52) వీధి కుక్కల దాడికి గురయ్యారు. గాయపడిన నలుగురు డెంకణీకోట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అధికారులు చర్యలు తీసుకొని కుక్కలను పట్టణం నుంచి బయటకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

ముగిసిన తిమ్మరాయస్వామి ఉత్సవాలు

పల్లకీల్లో ఊరేగుతున్న దేవతామూర్తులు

గుడిచెట్లు, (బేరికె), న్యూస్‌టుడే : బాగలూరు సమీపంలోని గుడిచెట్లు గ్రామంలోతిమ్మరాయస్వామి ఉత్సవాలు ముగిశాయి. దేవాలయ సేవాసమితి, ఆలయ ధర్మకర్త రాజపట్యం చొక్కనాథ రాజు నేతృత్వంలో తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తిమ్మరాయస్వామి కృపాపోషిత నాటక మండలి, సేవా సమితి ముదుగానపల్లి ఎ.రాజేంద్ర, వి.అబ్బయ్య, నారాయణస్వామి ఆధ్వర్యంలో పి.జె.వెంకటేశాచారి దర్శకత్వంలో రాజా సత్యవ్రత పౌరాణిక నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత తిమ్మరాయస్వామి, ఆంజనేయస్వామి, వినాయకస్వామి దేవతామూర్తులను పూల పల్లకీలు, ముత్యాల పల్లకీలు, వెండిరథంపై ఊరేగించారు. ఆలయ సేవా సమితి కార్యనిర్వాహకులు, చుట్టుపక్కల గ్రామాల నుంచి తెలుగు భాషాభిమానులు, ప్రేక్షకులు, తెలుగు కళాకారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

హత్య కేసులో ఇద్దరి అరెస్టు

రాజశేఖర్



చిన్నస్వామి

కెలమంగలం (డెంకణీకోట): కెలమంగలం శివారు గట్టూరులో బుధవారం భూతగాదాలలో తన పినతండ్రి గోవిందస్వామిని రాజశేఖర్ కత్తితో పొడిచి హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో చిన్నస్వామి, రాజశేఖర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రవాణా సౌకర్యం లేని చిక్కబండహళ్లి

స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా నగరానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న చిక్కబండహళ్లి గ్రామానికి ఇప్పటికీ రవాణా సౌకర్యాలు లేవు. రవాణా వ్యవస్థ దుర్భర పరిస్థితిలో ఉందనేందుకు ఈ గ్రామం నిదర్శనం. ద్విచక్ర వాహనాలు ఉన్నవారు మినహా మిగిలిన వారు నడిచి వెళ్లాల్సిందే. గ్రామీణ విద్యార్థులు ఉన్నత పాఠశాల, కళాశాలలకు వెళ్లాలంటే నడిచి వెళ్లాలి. గ్రామంలో 30 ఇళ్లు ఉన్నాయి. కోలారు జిల్లాలో రవాణా సౌకర్యం లేని గ్రామం ఇదే. రహదారి, రవాణా సౌకర్యాల కోసం అధికారులను సంప్రదిస్తున్నా.. ఫలితం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, ముళబాగిలు**

ప్రయాణికుల భద్రతకు జాగ్రత్తలు

మాట్లాడుతున్న సుమిత్ బట్నాగర్

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : నగరంలో మెట్రో నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందని, బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ బీఎంఆర్‌సీఎల్ ప్రయాణికుల భద్రతకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సంబంధిత అధికారి సుమిత్ భట్నాగర్ పేర్కొన్నారు. గురువారం బెంగళూరు అంతార్జాతీయ ప్రదర్శన సెంటర్‌లో ఏర్పాటు చేసిన స్మార్ట్ లిఫ్ట్ అండ్ మొబిలిటీ వరల్డ్ 2026 కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం 83 స్టేషన్లతో 96 కిలోమీటర్ల పొడవునా పనిచేస్తున్న మెట్రో నెట్‌వర్క్ రాబోయే రెండేళ్ళలో 127 స్టేషన్లతో దాదాపు 175 కిలోమీటర్లకు విస్తరిస్తుందన్నారు. మేక్ ఇండియాకు ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తామన్నారు. లిఫ్టులు, ఎస్కలేటర్లలో 60 శాతం స్థానిక ఉత్పత్తులను ఉపయోగిస్తామన్నారు. కార్యక్రమంలో కర్ణాటక రేరా కార్యదర్శి డాక్టర్ హెచ్.ఆర్.శివకుమార్, మెట్రో ఆపరేటర్లు, ఉత్పత్తిదారులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ముమ్మరంగా రహదారుల పనులు

జక్కూరులో సాగుతున్న వైట్‌ట్యాపింగ్ పనులు

పరికరాలను అందజేసిన కమిషనర్ సునీల్‌కుమార్ తదితరులు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : నగర రహదారులను తరచూ పాడుకాకుండా ఉండేందుకు గ్రేటర్ బెంగళూరు ప్రాధికార వివిధ ప్రాంతాల రహదారులను వైట్‌ట్యాపింగ్‌గా మార్చుతున్నారు. సిమెంట్, కంకర మిశ్రమంలో ఉన్న నాణ్యతను ఇంజినీరింగ్ నిపుణులు ప్రత్యేక పరీక్షలు చేపట్టారు. ఓ వైపు సిమెంట్ పనులు జరుగుతుంటే మరోవైపు నిపుణులు నాణ్యత పరీక్షలు అక్కడికక్కడే చేపడుతున్నారు. బీఈఎల్, జక్కూరు, బనశంకరి, యలహంక తదితర ప్రాంతాల్లో జోరుగా వైట్‌ట్యాపింగ్ పనులు సాగుతున్నాయి. పదేపదే గుంతలు పడుతున్న రహదారులను ప్రాధికార అధికారులు గుర్తించి వాటిని సిమెంట్ రహదారులుగా మార్చుతున్నారు. సిమెంట్ రహదారి పనులతో పాటు ఇరువైపుల వాననీటి కాలువల నిర్మాణం, పాదచారిమార్గాలను కూడా నిర్మిస్తున్నారు. నాణ్యత కోసం నిపుణులు దగ్గర ఉండి పనులు చేయిస్తున్నారని అధికారులు తెలిపారు. వైట్‌ట్యాపింగ్ దారులు ఎక్కువ కాలం మన్నిక ఉంటున్నందున దశల వారీగా నగరంలోని రహదారులను చేస్తామని అధికారులు వివరించారు.

కార్మికులకు శుభ్రత పరికరాలు పంపిణీ

రహదారులు, పాదచారిమార్గాలను శుభ్రం చేసేందుకు పారిశుద్ధ్య కార్మికులకు కొత్త పరికరాలను గురువారం ఇక్కడ బెంగళూరు ఉత్తర నగర పాలికె కమిషనర్ సునీల్‌కుమార్ పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆధునిక పరికరాలను అందించినట్లు తెలిపారు. సహకార నగరలో రహదారులు శుభ్రం చేసేందుకు కొత్త యంత్రాలను అందించామన్నారు. పరికరాల ద్వారా మట్టి తొలగింపు, దుమ్ము దూళీ తొలగించేందుకు అనుకూలమవుతుందన్నారు. ప్రస్తుతం సహకార నగరలో ప్రయోగాత్మకంగా పారిశుద్ధ్య కార్మికులకు అందించామని విజయవంతమైతే అన్ని వార్డులకు విస్తరించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

వైభవంగా వసంతవల్లభుని రథోత్సవం

రథోత్సవంలో ఎమ్మెల్యే కృష్ణప్ప, స్థానిక నేతలు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : వసంత వల్లభరాయస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు గురువారం తెరపడింది. భక్తుల గోవింద నామస్మరణతో వసంతపుర మారుమోగింది. స్వామి ఉత్సవ మూర్తిని వసంతపుర వీధుల్లో బుధవారం ఊరేగించగా, స్వామిని దర్శించుకునేందుకు గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. నగరంతో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సవాలకు హాజరయ్యారు. ఎమ్మెల్యే కృష్ణప్ప, ఆలయం సమితి అధ్యక్షుడు కె.కుమార్ రథాన్ని ముందుకు లాగి ఉత్సవాలను ప్రారంభించారు. జానపద కళాకారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు కల్పించారు.

12న బంద్‌ను విజయవంతం చేయండి

కరపత్రాలను ప్రదర్శిస్తున్న నాయకులు, కార్మికులు

పావగడ, న్యూస్‌టుడే : ఈ నెల 12వ తేదీ చేపట్టే అఖిల భారత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కమల పిలుపునిచ్చారు. పట్టణంలోని విశ్రాంతి భవనంలో గురువారం జేసీటీయూ సంయుక్త పోరాట సమితి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూ.53 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికీ రూ.17 లక్షల కోట్ల రుణాలు తీసుకుంటోందని, పెట్టుబడిదారులు, ధనవంతులకు రూ.16 లక్షల కోట్ల పన్ను మినహాయింపులు ఇచ్చిందన్నారు. ప్రభుత్వాలన్నీ ధనవంతులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయని, ఎన్నికల సమయంలో ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసి గెలిచి వారికి కావలసిన చట్టాలను రూపొందించుకొంటున్నాయని దుయ్యబట్టారు. నిరుపేదలు, దళితులు, కూలీలు, కార్మికులు, రైతులను దోపిడీ చేస్తున్నాయన్నారు. ఇందుకు వ్యతిరేకంగా సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని, పెద్ద ఎత్తున మద్దతిచ్చి విజయవంతం చేయాలని కమల పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్రీయ కిసాన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.నాగభూషణరెడ్డి, డీజేఎస్ అధ్యక్షుడు నారాయణప్ప, తాలూకా అంగన్‌వాడీ సంఘం అధ్యక్షురాలు సుశీలమ్మ, హమాలీ సంఘం అధ్యక్షుడు రామాంజినప్ప, సీఐటీయూ నాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రేపు బృహత్ హిందూ సమాజోత్సవం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 7న సాయంత్రం నగరంలోని బీజీఎస్ ఆటమైదానంలో బృహత్ హిందూ సమాజోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గోవిందరాజనగర హిందూ సమాజోత్సవ నిర్వహణ సమితి గౌరవ అధ్యక్షురాలు, బరకాలి ఆశ్రమ అధ్యక్షులు మతాజీ వివేకమయి తెలిపారు. గురువారం ఇక్కడ నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రశాంతనగర కూడలి నుంచి బీజీఎస్ ఆటమైదానం వరకు శోభాయాత్ర సాగుతుందన్నారు. పాటు వంద మంది బాలలతో సామూహిక వందేమాతరం, మల్లకంభ, గీతాగాయన తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

నేడు గురుగాన లహరి సంగీతోత్సవం

వాగీశ్ భట్

ప్రభురావ్ సొన్నే

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : నగరంలోగల శ్రీగురుగాన లహరి సంగీత సంస్థ 16 సంగీతోత్సవాన్ని, పుట్టశ్రీ సమ్మాన్ ప్రశస్తి ప్రదాన కార్యక్రమాలను నిర్వహించనుంది. శనివారం ఈ ఉత్సవం కన్నడ సాహిత్య పరిషత్తులోని శ్రీకృష్ణరాజ పరిషన్మందిరంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రముఖ తబలా వాద్య విద్వాంసుడు పండిత్ సతీశ్ హంపిహోళి ప్రారంభిస్తారు. విశ్రాంత న్యాయమూర్తి సంతోష్ హెగ్డే అధ్యక్షత వహించి ప్రశస్తి ప్రదానం చేయనున్నారు. ముఖ్య అతిథిగా ప్రముఖ కథక్ నృత్య కళాకారిణి పూర్ణాఆర్య హాజరవుతారు. హిందుస్థానీ సంగీత విద్వాంసుడు పం. వాగీశ్‌భట్, విద్వాన్ ప్రభురావ్ సొన్నేల పుట్టశ్రీ సమ్మాన్ ప్రశస్తితో సత్కరిస్తారు. సంగీత కచేరీలు ఆహూతులను అలరించనున్నాయి. పండిత్ శివానంద హీరేమఠ, విద్వాన్ గౌరవ్ అగ్నిహోత్రి, విదుషి అమృతా త్రిపాఠీలు వివిధ సంగీత ప్రక్రియల వివరాలు ప్రస్తుత పరచనున్నారని నిర్వాహకులు తెలిపారు.

కొండపై సముదాయ భవన నిర్మాణం

దాతలను సత్కరిస్తున్న అర్చకులు

పావగడ, న్యూస్‌టుడే : రహదారి లేని కొండపైన భవన నిర్మాణం చేపట్టాలంటే చాలా కష్టం. ఆంధ్రప్రదేశ్ శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లికి చెందిన అమరాయి రామచంద్రప్ప, రామాంజినమ్మ దంపతులు పావగడ తాలూకాలోని నీలమ్మనహళ్లి సమీపంలో రాంపేట గ్రామం కాకాద్రి కొండపై శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద సముదాయ భవనం నిర్మించారు. కొండ చుట్టూ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన గ్రామాలున్నాయి. ఈ కొండను తెలుగులో కామిలికొండ అని పిలుస్తారు. కొండపైకి కాకి కూడా ప్రవేశించదు. ఒకవేళ వెళితే మరణం తప్పదనే విశ్వాసం ఉంది. శ్రీరాముడు, సీత ఈ కొండపై సంచరించాని చరిత్ర చెపుతోంది. అప్పట్లో పూర్వీకులు కొండపై దేవాలయాన్ని చిన్నగా నిర్మించారు. నడిచి వెళ్లడానికి సరిగా దారిలేని ఈ కొండపైన స్వామిని దర్శించుకోవడానికి శివరాత్రి రోజు భక్తులు అధిక సంఖ్యలో వెళతారు. కొండపై పుష్కలంగా నీరు లభిస్తుంది. శివరాత్రి రోజు దాదాపు వెయ్యి మందికి పైగా ఆరు బయలులోనే భోజనాలు వడ్డించేవారు. భక్తులు భోజనం చేయడానికి, శుభ కార్యాలయాలకు అనుకూలంగా ఉండేలా సముదాయ భవనం నిర్మించాలని నిర్ణయించుకొన్న రామచంద్రప్ప, రామాంజినమ్మ దంపతులు 16 గాడిదలను అద్దెకు తీసుకొని వాటి ద్వారా పరికరాలు, సామగ్రి కొండపైకి తరలించి నాలుగు లక్షల రూపాయలు వ్యయంతో భవన నిర్మాణం చేపట్టారు. వీరి భక్తి, పట్టుదలకు మెచ్చిన దేవాలయ అర్చకులు శంకరప్ప, శివశంకరస్వామి, గ్రామస్థులు శివనాయక, నాగరాజు, తిమ్మారెడ్డి, లింగమయ్యలు దాతలను ఘనంగా సత్కరించారు.

రహదారులను ప్రారంభించిన ఎమ్మెల్యే

రిబ్బను కత్తిరిస్తున్న ప్రియాకృష్ణ

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : గోవిందరాజనగర నియోజకవర్గం 104వ వార్డులో వైట్‌ట్యాపింగ్ పనులు పూర్తయ్యాయి. మాజీ ఉప మేయర్ పుట్టరాజు, మాజీ కార్పొరేటర్ డి.ఉమాశంకర్, స్థానిక సీనియర్ సిటిజన్లతో కలిసి ఈ రహదారులను ఎమ్మెల్యే ప్రియాకృష్ణ గురువారం ప్రారంభించారు. నియోజకవర్గం పరిధిలోని ప్రధాన రహదారులను కాంక్రీటు రహదారులుగా మార్చే ప్రక్రియను వేగంగా కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

ఎమ్మెల్యేల విదేశీ పర్యటనలు

బెంగళూరు (మల్లేశ్వరం) : పదిహేను మంది ఎమ్మెల్యేలను 15 రోజుల పాటు ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్‌లకు పంపించాలని ప్రభుత్వం తీర్మానించింది. పశుసంవర్ధక, వ్యవసాయశాఖ అధికారులు, మంత్రులు, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎమ్మెల్యేలను అధ్యయనం నిమిత్తం పంపించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

ముళబాగిలు, న్యూస్‌టుడే : జాతీయ రహదారి 75 హాళేకుప్ప గ్రామం సమీపంలో బుధవారం రాత్రి రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొని తాలూకాలోని తొండహళ్లి గ్రామానికి చెందిన రాజప్ప (47) అక్కడిక్కడే మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు, నంగలి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మరో ఘటనలో మాలూరు తాలూకా టేకల్ సమీపంలో ద్విచక్రవాహనం గుంతలో పడి ముఫీజ్ (17) అనే యువకుడు దుర్మరణం చెందారు. మాస్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఏడు నాటు తుపాకుల స్వాధీనం

శివమొగ్గ, న్యూస్‌టుడే : నాటు తుపాకులు తయారు చేసి విక్రయిస్తున్న ఆరోపణలపై లక్ష్మణప్ప (67) అనే వడ్రంగిని శికారిపుర పట్టణ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. భద్రాపుర గ్రామానికి చెందిన నిందితుడి నుంచి 7 సింగల్ బ్యారెల్ నాటు తుపాకులు, ఇతర వస్తువులను జప్తు చేసుకున్నారు. ఇంట్లోనే తుపాకులు తయారు చేసి స్థానికులకు విక్రయిస్తున్నాడని ప్రాథమిక విచారణలో గుర్తించారు.

క్రైం కార్నర్

చిరుత దాడికి గురైన పెంపుడు కుక్క

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని వీరమ్మనహళ్లి గ్రామానికి చెందిన రామాంజినప్ప తన పొలంలో రేకుల షెడ్డు వేసుకొని తోడుగా రెండు కుక్కలను పెంచుకుంటున్నాడు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో సమీపంలోని కొండలో నుంచి వచ్చిన చిరుత ఒక కుక్కను నోటితో కరుచుకోవడంతో అది గట్టిగా అరచింది. చిరుత వదలకుండా కుక్కను తీసుకెళ్లి తినేసిందని బాధతో చెప్పారు. చిరుతను అటవీశాఖాధికారులు బంధించి మూగజీవాలు, మనుషులకు రక్షణ కల్పించాలని గురువారం వినతిపత్రాన్ని అందజేశారు.

ఏడు చోట్ల లోకాయుక్త దాడులు

మైసూరు, న్యూస్‌టుడే : ఆదాయంతో పొంతనలేని ఆస్తులు కలిగి ఉన్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న మైసూరు పాలికె జూనియర్ ఇంజినీరు కేఆర్ చంద్రశేఖర్, చాముండేశ్వరి విద్యుత్తు సరఫరా మండలి డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇంజినీరు అల్తాఫ్ హుసేన్ జకార్తి నివాసాలు, కార్యాలయాలు, బంధువుల నివాసాలపై లోకాయుక్త అధికారులు గురువారం దాడులు చేశారు. మైసూరు జిల్లా పరిధిలో ఏడు చోట్ల సోదాలు చేశారు. చంద్రశేఖర్ నివాసంలో లెక్కలోకి రాని రూ.60 లక్షల నగదు, ఆస్తులకు సంబంధించిన పలు పత్రాలు దొరికాయి. వీరిద్దరి నివాసాల్లో లభించిన నగదు, నగలు, ఆస్తులకు సంబంధించిన వివరాలను లోకాయుక్త అధికారులు వెల్లడించవలసి ఉంది.

అధికారులకు రూ.45.29 లక్షల జరిమానా

బెంగళూరు (యశ్వంతపుర) : రాష్ట్రంలోని సమాచార హక్కు కింద సమాచారం అందించని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు 241 మందిపై కేసులు నమోదు చేసి వారి నుంచి రూ.45.29 లక్షల జరిమానా వసూలు చేసినట్లు రాష్ట్ర సమాచార హక్కుల ప్రధాన కమిషనర్ రామన్ తెలిపారు. ఏడాదిలో 36474 కేసులను పరిష్కరించినట్లు గుర్తు చేశారు.

ధ్రువపత్రాలు అందుకున్న మహిళలలో ఎమ్మెల్యే సోమశేఖర్ తదితరులు

కూడగెహళ్లిలో మహిళల గ్రామసభ

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : యశ్వంతపుర విధాన సభా క్షేత్రం కూడగెహళ్లి గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన మహిళల గ్రామసభ, వికలాంగుల సభా కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ఎస్.టి.సోమశేఖర్ ప్రారంభించారు. స్త్రీశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం, దివ్యాంగులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎస్.టి.ఎస్ అభిమానుల బళగ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్, బ్యుటీషియన్ తరగతులను పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లను ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, సభ్యులు, అభిమాని బళగ పదాధికారులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



రవిని సత్కరిస్తున్న సంజీవ్‌రాజ్, తదితరులు

విశ్వవిద్యాలయం ఉపకులపతికి సన్మానం

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : బెంగళూరు ఉత్తర విశ్వవిద్యాలయం-కోలారు నూతన ఉప కులపతిగా ఆచార్య బీకే రవి బాధ్యత బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బెంగళూరు విశ్వవిద్యాలయం కమ్యూనికేషన్ విభాగం అధ్యాపకుడు డాక్టర్ ఎన్.సంజీవ్‌రాజ్ ఆయనను సత్కరించారు. రవి గతంలో తమ పత్రికా విభాగంలో పనిచేయడం గర్వకారణమని సంజీవ్‌రాజ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పరిశోధనా విద్యార్థులు ఈశ్వర్, కె.మంజునాథ్, పి.శశికుమార్, డి.వినోద్‌కుమార్, చౌహాన్, ప్రవీణ్‌కుమార్, బి.హరిణీ, వై.గాయత్రి, పునీత, సి.వి.కెంపరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ కళాశాల వార్షికోత్సవం

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: ఐటీఐ కాలనీలోని శ్రీకృష్ణా విద్యాసంస్థలకు చెందిన ద్వితీయ పీయూసీ (ఇంటర్) విద్యార్థులకు వీడ్కోలు, వార్షికోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సహాయక పోలీస్ కమిషనర్ (వీవీపురం విభాగం) శమీద్ భాషా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థుల జీవితంలో ద్వితీయ పీయూసీ ఉన్నత విద్య, అభ్యున్నతికి సోపానం లాంటిదన్నారు. సంస్థ ఛైర్మన్ రుక్మాంగద నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దటంలో బోధకుల పాత్ర ఎంతో కీలకమన్నారు. సంస్థ డైరెక్టర్ ఆచార్య మనోహర్ పరీక్షల సమయంలో విద్యార్థులు దృఢచిత్తాన్ని, ధైర్యాన్ని కలిగి ఉండాలని సలహా ఇచ్చారు. క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

శమీద్‌బాషాను సత్కరిస్తున్న రుక్మాంగదనాయుడు తదితరులు.

ఔషధ రంగానికి ప్రాధాన్యం

ప్రముఖులతో పట్టాలు అందుకుంటున్న విద్యార్థులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : ఔషధ రంగానికి వాణిజ్య పరిశ్రమ కంటే చాలా ప్రాధాన్యం ఉందని, ఆధునిక ప్రజారోగ్యానికి అవి పాథమిక స్తంభం అని రాజీవ్ గాంధీ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ బి.సి.భగవాన్ అభిప్రాయపడ్డారు. గురువారం నిట్టి కళాశాలలో ఏర్పాటు చేసిన రెండో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్మాల్‌పాక్స్ నిర్మూలన నుంచి హెచ్ఐవీ, ఎయిడ్స్ నిర్వహణ, కోవిడ్-19 వ్యాధులకు విరుగుడుగా ఔషధ రంగం సామర్థ్యాన్ని ప్రదర్శించిందన్నారు. ఈ సందర్భంగా 63 మంది విద్యార్థులకు పట్టాలను అందజేశారు. విద్యార్థిని లావణ్య అధిక మార్కులతో బంగారు పతకాన్ని అందుకొంది. నిట్టి విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ మూడిత్తాయ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు హెచ్.సి.నాగరాజ్, వి.కుసుమాదేవి, విశ్వేశ్వరయ్య సాంకేతిక విశ్వవిద్యాలయం సమితి సభ్యుడు కరుణాకరర్రై, అధ్యాపకులరాలు వేదా.బి.హచ్చోళ్లి పాల్గొన్నారు.

(c) eenadu

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

తీరని పన్నుల 'దాహం'

బెంగళూరు (బాణసవాడి) : రాజధాని నగరంలో నమ్మ మెట్రో ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిన ప్రభుత్వం.. తన కొరడాను తాగునీటి వ్యవస్థ పైనా ఎక్కుపెడుతోంది. గొంతులు తడుపుకోవాలన్నా.. మరింత రొక్కం విదల్చక తప్పని వాతావరణం తలెత్తింది. మంచి ఎండాకలంలో నీటి ధరలు మూడు శాతం పెంచాలని పరిపాలన సంస్కరణల సమితి సిఫార్సు చేసింది. ఏడాదికి ఓసారి నీటిధరలు పెంచుకోవాలని సమితి సూచించింది. గత ఏప్రిల్‌లో గృహ వినియోగదారులు వినియోగించే లీటరు నీటిపై .015 పైసలు, వాణిజ్య అవసరాలకు వినియోగించే తాగునీరు లీటరుపై ఒక పైసా పెంచిన విషయం తెలిసిందే. ఈసారీ ఏప్రిల్ నుంచి ధరలు పెరుగుతాయని అధికారులు ధ్రువీకరించారు.

భిన్నత్వంలో ఏకత్వ సాధన

బెళగావి, న్యూస్‌టుడే : బెళగావి మరాఠా లైట్ రెజిమెంటల్ కేంద్రంలో గురువారం మరాఠా దినోత్సవాన్ని నిర్వహించారు. షర్కత్ యుద్ధ స్మారకం వద్ద అధికారులు, సిబ్బంది నివాళి అర్పించారు. బ్రిగేడియర్ జోయ్‌దీప్ ముఖర్జీ, ఉద్యోగులు, సిబ్బంది కుటుంబ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మృణాలిని ముఖర్జీ ఈ వేడుకలను ప్రారంభించారు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తూ ఉద్యోగులు, సిబ్బంది, 547 మంది అగ్నివీరులు నిర్వహించిన కార్యక్రమాలకు ఆహూతులను అలరించాయి.

అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న అధికారులు

సాహిత్యం, సంస్కృతిని చాటి చెప్పే వేడుక

ప్రసంగిస్తున్న మంత్రి శరణప్రకాశ్ పాటిల్

అ ధరాయచూరు : వేలాది మంది సమక్షంలో రాయచూరు ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. స్థానిక వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం మైదానంలో గురువారం రాత్రి వైద్య విద్యాశాఖ, జిల్లా బాధ్యమంత్రి డాక్టర్ శరణప్రకాశ్ పాటిల్ డోలు వాయించి మూడు రోజుల ఉత్సవ వేడుకులకు తెరతీశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ రాయచూరు జిల్లా ఇతిహాసం, సంస్కృతి, సాహిత్యం, పరంపర, వైభవాన్ని చాటేందుకు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి రంగంలో విశిష్టతతో కూడుకున్న ఈ ప్రాంతం ఖ్యాతి ఉత్సవాలతో మరింత ఇనుమడిస్తుందని అభిలషించారు. జిల్లా వాసుల ఆకాంక్షాల మేరకు జరుగుతున్న పండగలో స్థానిక కళాకారులకు ప్రాధాన్యం కల్పించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి కళాకారుల సంగీత, నృత్యాలకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. బడ్జెట్‌కు రూపకల్పన జరుగుతున్నందున ముఖ్యమంత్రి హాజరు కాలేదని, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ ముగింపు వేడుకలకు విచ్చేస్తారని చెప్పారు. చిన్న నీటిపారుదల శాఖ మంత్రి బోసురాజు ఉపన్యసిస్తూ గత 20 ఏళ్లుగా ఉత్సవం జరపాలని అనుకుంటున్నామని.. కొన్ని కారణాల వల్ల వాయిదా పడిందన్నారు. సాహితీవేత్తలు, క్రీడాకారులు, పాత్రికేయుల ఒత్తిడి మేరకు ఈ ఏడాది నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ఔన్నత్యాన్ని నేటి తరానికి తెలియజేసేందుకు ఉత్సవాలు ఉపకరిస్తాయని చెప్పారు. ఇతర ప్రదేశాలు స్ఫూర్తిగా తీసుకునేలా ఉత్సవం విజయవంతంలో ప్రజలు భాగస్వామం కావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ ఆధారిత జిల్లా అయిన రాయచూరులో గత పాతికేళ్లుగా విద్యారంగం వేగంగా వికసిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రభుత్వం నీటి పారుదల, పరిశ్రమలు, కమ్యూనికేషన్స్ రంగాల ప్రగతికి ఊతమిస్తోందన్నారు. రాయచూరు గ్రామీణ ఎమ్మెల్యే బసనగౌడ దద్దల్ మాట్లాడుతూ శరణులు, దాసులు, సంతులకు పుట్టినిల్లు అయినా ఈ జిల్లాలో పుట్టడం అదృష్టంగా భావించాలన్నారు. అత్యంత ఘనంగా జరుగుతున్న కార్యక్రమాలను కుటుంబ సమేతంగా తిలకించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా పాలనాధికారి నితీశ్, అదనపు జిల్లా పాలనాధికారి శివానంద, జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ, ఎస్పీ అరుణాంగ్షు గిరి, నగరపాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహాపాత్ర, ఎమ్మెల్యేలు బాదర్లి హంపనగౌడ, మానప్ప వజ్జల్, ఎమ్మెల్సీ వసంతకుమార్, గ్యారంటీ పథకాల అమలు సమితి అధ్యక్షుడు పామయ్య మరారీ, తాలూకా అధ్యక్షుడు పవన్ పాటిల్, శిల్పా ఫార్మసీ పరిశ్రమ ఛైర్మన్ విష్ణుకాంత్, రైస్ మిల్లుల సంఘం అధ్యక్షుడు సావిత్రి పురుషోత్తం వేదిక మీద ఆసీనులయ్యారు.

అలరించిన వీరేంద్ర జల్దర్ బృంద నృత్యం

అంగరంగ వైభవంగా ఉత్సవ ఊరేగింపు

ప్రధాన వీధుల్లో సాగుతున్న ఊరేగింపు

రాయచూరు, న్యూస్‌టుడే : రాయచూరు ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలో ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. కర్నాటక సంఘం భవనం వద్ద గురువారం మధ్యాహ్నం ప్రారంభమైంది. ఊరేగింపు బంగారు బజార్, తీనకందిల్, నగర పాలక సంస్థ కచేరి, బస్టాండ్, అంబేడ్కర్, బసవేశ్వర కూడళ్ల మీదుగా వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయాన్ని చేరింది. కళాకారుల ప్రదర్శనలు, ద్విచక్రవాహనాల ర్యాలీని ప్రజలు ఆసక్తితో తిలకించారు. ఉదయం మహిళా సమాజంలో జిల్లా కసాప అధ్యక్షుడు రంగణ్ణ పాటిల్ కవిగోష్ఠిని ప్రారంభించారు. 75 మంది రచయితలు తాము రాసిన కవ్యాలను వినిపించారు. కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యుడు చిదానంద సాలి, రాయచూరు తాలూకా కసాప అధ్యక్షుడు విజయ రామచంద్ర, అర్బన్ కమిషనర్ ఈరణ్ణ బిరాదార్, మేటిగౌడ, రావుత్‌రావ్ బరూర తదితరులు హాజరయ్యారు.

సాహిత్యంపై అవగాహన అవసరం

రాయచూరు : జిల్లా చరిత్ర, కళలు, సాహిత్యం, సంస్కృతి, పరంపరను విద్యార్థులు తెలుసుకోవాలని మాన్వి తహసీల్దార్ అబ్దుల్ వహీద్ సూచించారు. రంగమందిరంలో నాటకోత్సవాన్ని, సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన ప్రారంభించి ఉపన్యసించారు. కన్నడ భాష, నేల, జలాలను రక్షించుకుందామని పిలుపునిచ్చారు. నాటక కళాకారులు అల్తాఫ్ రంగమిత్ర, వి.ఎన్. అక్కి, ప్రవీణరెడ్డి, లక్ష్మణ, ఉరుకుందప్ప, హనుమంతప్ప, అణవీరయ్య, వెంకట నరసింహులు, రంగస్వామి ప్రదర్శించిన నాటకాలు ప్రేక్షకులను ఆలరించాయి.

ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు

రాయచూరు ఉత్సవానికి అపూర్వ స్పందన

కీటకాల ప్రదర్శనను వీక్షిస్తున్న విద్యార్థులు

రాయచూరు, న్యూస్‌టుడే : రాయచూరు ఉత్సవాలు గురువారం అట్టహాసంగా మొదలయ్యాయి. జిల్లా బాధ్య మంత్రి శరణప్రకాశ్ పాటిల్ మేళాను ప్రారంభించారు. అనంతరం ఆహార అమ్మకం కేంద్రాలను పరిశీలించారు. మహిళా స్వసహాయ సంఘం మహిళలు తయారు చేసిన జిలేబీని ఆరగించి, రుచి బాగుందని కితాబునిచ్చారు. ఎమ్మెల్యేలు శివరాజ్ పాటిల్, బసనగౌడ దద్దల్, జిల్లా పాలనాధికారి నితీశ్, జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్, ఎస్పీ అరుణాంగ్షు గిరి, నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహాపాత్ర తదితరులు పర్యవేక్షించారు. తొలిరోజే అనూహ్య స్పందన లభించింది. వివిధ దుకాణాలను తిలకించేందుకు జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. అత్యధిక సంఖ్యలో విద్యార్థులు విచ్చేయడం గమనార్హం. శాస్త్ర, విజ్ఞాన సంబంధ ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించిన సామగ్రి, విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక దుకాణాల వద్ద అన్నదాతలు గుమిగూడారు. వ్యవసాయశాఖ అధికారులు సమగ్ర వ్యవసాయ పద్ధతుల ప్రయోజనాలను వివరించారు. వివిధ కంపెనీల ట్రాక్టర్ల ప్రదర్శన ఆకట్టుకుంది. రాయచూరు, ఉడుపి, దక్షిణ, ఉత్తర కన్నడ, బళ్లారి జిల్లాలు, హంపీ (విజయనగరం) స్వసహాయ, స్త్రీశక్తి సంఘాలు తయారు చేసిన వివిధ వస్తువులను కొనడం కనిపించింది. పట్టు, చేనేత, ఖాదీ దుస్తులను రాయితీ ధరలకే విక్రయించారు. శనివారం ఖాదీ దుస్తులు ధరించాలని ప్రభుత్వం సూచించనందున ఉద్యోగులు కొనుగోలు చేశారు. ఆయా కంపెనీల ప్రతినిధులు తమ ఉత్పత్తుల గురించి వివరించారు. ప్రభుత్వ ఐదు గ్యారంటీ పథకాలపై ఏర్పాటు చేసిన ప్రచార ప్రదర్శన ఆకర్షించింది. మహిళల ఉచిత ప్రయాణం చేస్తున్న శక్తి యోజన గురించి తెలియజేసేందుకు ఉంచిన చిన్నబస్సు ఆకట్టుకుంది.

ట్రాక్టర్లను తిలకిస్తున్న రైతులు

సమగ్ర వ్యవసాయ పద్ధతులపై ప్రదర్శన

ప్రత్యేకంగా ఆహార మేళా

స్టాల్‌తో సంబంధం లేకుండా ప్రత్యేకంగా ఆహార కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 80కి పైగా దుకాణాలు వెలిశాయి. అన్ని రకాలను సరసమైన ధరకు అమ్ముతున్నందున రద్దీగా మారింది. ఫాస్ట్‌ఫుడ్, చాట్స్, గోబీ మంచూరి, పానీపూరి కొనేందుకు విద్యార్థులు మొగ్గు చూపారు. ఉగ్గాని, మిర్చి, వంకాయ బజ్జీలు విక్రయిస్తున్నారు. ఆంధ్రా స్వీట్స్, భోజనం అందుబాటులో ఉంది. పేరు గాంచిన ధారవాడ పేడా దుకాణం వద్ద సందడి కన్పించింది. చిక్కమగళూరు, మైసూరు, బాగలకోట, బెళగావి, కలబురగి జిల్లా తిండి పదార్థాలను అమ్ముతున్నారు.

దుకాణాలను పరిశీలిస్తున్న మంత్రి శరణప్రకాశ్, తదితరులు

ఆకట్టుకున్న శక్తి పథకం బస్సు

కృత్రిమమేధతో పురోగతి సాధన

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : ఆధునిక సమాజంలో కృతిమ మేధ(ఏఐ)పై యువత అవగాహన పెంచుకోవాలని విధానపరిషత్తు అధ్యక్షుడు బసవరాజ హొరట్టి పిలుపునిచ్చారు. బెంగళూరులోని గాంధీ కృషి విజ్ఞాన కేంద్రం (జీకేవీకే)లో వ్యవసాయ విశ్వవిద్యాలయం, సామ్సంగ్ ఇన్నొవేషన్, మ్యాపింగ్ స్కిల్స్ టెక్నాలజీ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఏఐ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. అన్నింటా నేడు కృత్రిమ మేధకు పెద్దపీట వేస్తున్నారని, విద్యార్థులు తప్పనిసరిగా శిక్షణ పొందాలని సూచించారు. రానున్న కాలమంతా ఆ సాంకేతికతదేనని వివరించారు. విద్యార్థులు వివిధ వృత్తుల్లో నైపుణ్యం సాధించాలని కార్మిక శాఖ మంత్రి సంతోష్ లాడ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈఎస్‌సీఐ ఉపాధ్యక్షుడు సరోజ్ ఆపాటో, సామ్సంగ్ ఉన్నతాధికారి శుభమ్ ముఖర్జి, ఉపకులపతి డాక్టర్ ఎస్.వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమ ప్రారంభ వేదికపై బసవరాజ హొరట్టి తదితరులు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతును కష్టపెట్టదు

సింధనూరు, న్యూస్‌టుడే: వేల మంది రైతుల జీవనాడి తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్ల సరిచేయడానికి ఇప్పటికే మా ప్రభుత్వం సకాలంలో సరైన నిర్ణయం తీసుకుని రైతుల అభినందనలు అందుకుంటోంది. పనులు సజావుగా సాగుతున్నాయి. సకాలంలో పూర్తవుతాయని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి ఓ ప్రకటనలో వెల్లడించారు. గేట్ల పనుల కోసం మా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సిఫారసుతో రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి తుంగభద్ర జలాశయం పాలక మండలి ఖాతాకు రూ.10 కోట్ల నిధులను విడుదల చేశారని బసనగౌడ వెల్లడించారు. దీనిపై ప్రతిపక్షాలు ఇటీవల నోరు పారేసుకుని కొండంతలు చేసి నానా విమర్శలతో రభస చేశాయి. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నంత మమకారం మరే ప్రభుత్వానికి లేదని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలు మా పార్టీ సాధిస్తున్న గొప్ప కార్యాలను సహించలేక ఇలాంటి ఆరోపణలు సృష్టిస్తున్నాయి. రూ.10 కోట్ల విషయమై.. అంతర్ రాష్ట్ర నిధులను కూడా తినేస్తున్న ప్రభుత్వం అంటూ. .చవకబారు ఆరోపణలతో ప్రతిపక్షాలు ప్రజలను దారి తప్పించే ప్రయత్నం చేశాయి. నేడు మా ప్రభుత్వం ప్రతిపక్షాల నోళ్లు మూయించేలా నడుచుకుని రైతుల మేలు కోరుతూ తుంగభద్ర జలాశయం గేట్ల పనులు త్వరితగతిన పూర్తి చేయించాలనే గట్టి నిర్ణయంతో ముందడుగు వేసిందని బసనగౌడ పేర్కొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి

కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి

భరతమాత చిత్రపటానికి నీరాజనాలు పడుతున్న కె.కరియప్ప తదితరులు

సింధనూరు, న్యూస్‌టుడే: ఇంత కాలం ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న లూటీని అరికట్టి నిజమైన అర్హులకు జీవనోపాధి కల్పించే ప్రయత్నంతో కేంద్ర ప్రభుత్వం జీ రామ్ జీ పేరిట వినూత్నంగా ప్రవేశపెట్టిన పథకంపై ప్రజలకు సరైన అవగాహన కల్పించి జిత్తులమారి కాంగ్రెస్ అప ప్రచారాన్ని తిప్పికొట్టండని సింధనూరు సీనియర్ భాజపా నాయకుడు కె.కరియప్ప కార్యకర్తలకు సూచించారు. గురువారం ఆయన దీనిపై పార్టీ కార్యాలయంలో కార్యకర్తల జాగృతి సమావేశం జరిపారు. తొలుత ఆయన భరతమాతకు నీరాజనాలు పట్టి, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటాలకు నివాళి అర్పించారు. అనంతరం కార్యక్రమంలో మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోశ్ రాజగురు, జిల్లా వక్త సిద్ధనగౌడ, పార్టీ సీనియర్ నాయకులు ఎం.దొడ్డబసవరాజ్, యంకోబ నాయక్, సిద్ధరామేశ్, ఎన్.సుబ్బారావు, మహిళా నాయకురాలు మహదానంద పాల్గొన్నారు.

దొంగ ఏడుపు

● మా ఆయన రోడ్డు ప్రమాదంలో చనిపోయాడన్నా.. అంటూ పుష్ప ఏడుస్తోంటే పోలీసులకు ఎక్కడో అనుమానం కలిగినా అప్పటికి ఏమీ చేయలేకపోయారు. ఓ చిన్న ఆధారం చేతికి చిక్కడంతో రంగంలోకి దిగారు. ఓసారి మాట్లాడాలి.. రండి అని ఆమెను ఠాణాకు పిలిచి 'వారి' శైలిలో ప్రశ్నించడంతో దిమ్మతిరిగే విషయాలు వెలుగులోకి వచ్చాయి.

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ప్రియునిపై వ్యామోహంతో భర్తను హత్య చేయించిన పుష్ప (36), ఆమె ప్రియుడు దేవరాజ్ వ్యవహారం ఎట్టకేలకు వెలుగులోకి వచ్చింది. సూలిబెలె ఠాణా పోలీసులు ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించారు. ఆ వివరాల్లోకి ఓసారి తొంగిచూస్తే.. జనవరి 24న పుష్ప భర్త అశోక్ (40) మృతదేహం సిద్దేనహళ్లి గ్రామ శివార్లలో కనిపించింది. తలకు బలమైన గాయాలు కనిపించడంతో ఆయన రోడ్డు ప్రమాదంలో మరణించాడని అందరూ భావించారు. మరణోత్తర పరీక్షల్లో తల వెనుక ఎవరో కొట్టినట్లు నమోదైంది. అనుమానంపై పుష్పను అదుపులోనికి తీసుకుని విచారించగా, ఆమె తన ప్రియుని విషయాన్ని వెళ్లగక్కింది. పార్టీ చేసుకుందామని అశోక్‌ని పిలిపించి, తన సహచరులు మునీంద్ర, సిద్ధప్పతో కలిసి మద్యం తాగించిన దేవరాజ్ కుట్రను అమలు చేశాడు. అశోక్ మత్తులోకి జారిన అనంతరం తలపై ఇనుప రాడ్‌తో కొట్టి హత్య చేసి, రోడ్డు మలుపులో మృతదేహాన్ని పడేసి వెళ్లారు. పరారీలో ఉన్న మునీంద్ర, సిద్ధప్పల కోసం సూలిబెలె ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

గుర్తింపు ఉన్న వారికే ఇళ్ల బాడుగ

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : విదేశీయులకు ఇళ్లను బాడుగకు ఇవ్వాలంటే ముందస్తుగా స్థానిక ఠాణాలో సి-ఫారాన్ని తప్పనిసరిగా ఇవ్వాలని ఈశాన్య విభాగం డీసీపీ జీకే మిథున్‌కుమార్ తెలిపారు. విదేశీయుల వీసా, పాస్‌పోర్టు నకలు ప్రతులతో ఇంటి యజమాని దరఖాస్తును భర్తీ చేసి ఠాణాలో అందించాలని చెప్పారు. పోలీసులు అనుమతించిన అనంతరమే విదేశీయులకు ఇళ్లను బాడుగకు ఇవ్వాలని స్పష్టం చేశారు. కొత్తనూరు ఠాణా పరిధిలో రియాన్ హుసేన్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా బాడుగకు ఉంటున్న సుడాన్‌కు చెందిన ఇద్దరిని అదుపులోనికి తీసుకున్నామని చెప్పారు. రియాన్ హుసేన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశామన్నారు. కొన్ని దేశాల నుంచి అక్రమంగా వచ్చి ఉంటున్న విదేశీయులు మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్నారని గుర్తు చేశారు. నేరాలను అడ్డుకునేందుకు ఇళ్ల యజమానులు కూడా తమకు సహకరించాలని కోరారు.

కోలుకున్న ఎమ్మెల్యే హంపయ్యనాయక్

మాన్వి, న్యూస్‌టుడే : శాసనసభ్యుడు హంపయ్యనాయక్ అనారోగ్యం కారణంగా బెంగళూరులో చికిత్స పొందుతున్న విషయం విదితమే. వారం రోజుల పాటు ఐసీయూలో ఉంచి చికిత్సలు అందించారు. మాజీ ఎమ్మెల్యే రాజా వెంటకప్పనాయక్ బెంగళూరుకు వెళ్లి ఎమ్మెల్యేని పరామర్శించారు. ఎమ్మెల్యే పూర్తిగా కోలుకున్నారని తనతో ఎప్పటిలాగానే జోకులేస్తూ ఉత్సాహంగా మాట్లాడారన్నారు. కార్యక్రమాలు, పని ఒత్తడి కారణంగా విశ్రాంతి లేకపోవటంతో అనారోగ్యం పాలైయ్యారన్నారు. త్వరగా ఆసుపత్రి నుంచి తిరిగివచ్చి ఎప్పటిలా ప్రజల మధ్యలో గడపాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యేను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజా

ఆశాజనకంగా ఆవ పంట సాగు

మాన్వి : ఈ ఏడాది తుంగభద్ర జలాశయం క్రస్ట్‌గేట్ల మార్పిడి కారణంగా రెండో పంటకు నీటి లభ్యతలేదు. దీంతో తాలూకాలోని రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆవాలు (నూనె), జూట్, పిల్లిపెసర, నువ్వుల పంటలను రెండో పంటగా సాగుచేస్తున్నారు. ఈ పంటలకు ఒక్కతడి నీరు అందితే చాలు భూమిలోని తేమను తీసుకుని పండేస్తాయి. ఎకరం పొలంలో ఆవాలు సాగుచేసేందుకు రైతులు 2 నుంచి 2.5 కేజీల ఆవాల గింజలను చల్లుతున్నారు. ఎకరాకు 3 నుంచి 3.5 క్వింటాళ్ల దిగుబడులు సాధించినట్లు రైతులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో ఆవాల ధర క్వింటాల్‌కు రూ.6 వేలు పలుకుతోంది. ఆవ పంట సాగుకు రూ.5 వేల వరకు ఖర్చులు వస్తున్నాయి. పెట్టుబడులు పోయి రూ.12వేల వరకు నికర ఆదాయం సమకూరుతుందని రైతులంటున్నారు. తాలూకాలో రైతులు పంట మార్పిడికి అవకాశం లేకుండా వరి, పత్తి తదితర పంటలను వేయటం వలన భూమి సారాన్ని కోల్పోతుందని, పంటల మార్పిడితో భూమి, రైతులకు ఉపయోగమని రాయచూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. రైతులు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శాస్త్రజ్ఞులను సంప్రదిస్తే ఇందుకు సంబధించిన సమగ్ర వివరాలందిస్తారని రాయచూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం విజ్ఞాన కేంద్రం సంచాలకుడు డాక్టర్ తిమ్మణ్ణనాయక్ తెలిపారు. వరికి ప్రత్యామ్నాయంపై దృష్టిసారించాలని మరో శాస్త్రవేత్త డాక్టర్ మల్లారెడ్డి సూచించారు.

పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ఏనుగు దాడిలో కాపలాదారుడు మృతి

మైసూరు, న్యూస్‌టుడే : హెగ్గడదేవనకోటె సమీపంలోని సరగూరు తాలూకా బి.మటకెరె ఎస్టీ కాలనీలో బహిర్భూమికి వెళ్లిన మాద (65) అనే కాపలాదారుపై అడవి ఏనుగు గురువారం ఉదయం దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించాడు. స్థానిక కాలనీలోని ఆలయం వద్ద మాద రాత్రుళ్లు కావలి ఉండేవాడు. గురువారం ఉదయం నిద్రలేచి, సమీప పొదల్లోకి బహిర్భూమికి వెళ్లిన సమయంలో ఏనుగు దాడి చేసింది. స్థానికుల ఫిర్యాదుతో ఏనుగును బంధించేందుకు అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం		
పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు		
05-02-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1603.29	1615.52
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,913	6,961
నీటి నిల్వ (టి.ఎం.సి)	26.080	49.664
గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు)	వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు	

మంటల్లో గోదాము బుగ్గి

బెంగళూరు (జేపీనగర) : కోణనకుంటె శ్రీనిధి లేఅవుట్‌లోని ఒక గోదాములో గురువారం మంటలు చెలరేగాయి. పాత సామగ్రి, ప్లాస్టిక్ వస్తువులు, ఇతర వ్యర్థాలకు అంటుకున్న మంటలు చూస్తుండగానే గోదాము మొత్తం వ్యాపించాయి. సమాచారం అందుకుని రెండు వాహనాల్లో వచ్చిన అగ్నిమాపక దళ సిబ్బంది మూడు గంటల పాటు శ్రమించి మంటల్ని అదుపు చేశారు.

పులుల సంరక్షణకే కంకణం

● విశ్వ సదస్సుకు కన్నడనాట సన్నాహాలు

చామరాజనగర, న్యూస్‌టుడే : భారతదేశంలో మొదటిసారిగా నిర్వహించనున్న అంతర్జాతీయ 'బిగ్ క్యాట్ అలయెన్స్' సదస్సుకు బండీపుర, నాగరహొళె ఎంపికయ్యాయి. ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు ఈ సదస్సు నిర్వహించనున్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ గత ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ 'గ్లోబల్ బిగ్‌క్యాట్ అలయెన్స్' పథకానికి సంబంధించిన వివరాలను ప్రకటించారు. ఈ ఏడాది సదస్సులో భారత్‌తో పాటు ప్రపంచంలోని 18 దేశాల ప్రతినిధులు పాల్గొంటారని అటవీశాఖ అధికారులు తెలిపారు. పులల గణన, సంరక్షణతో పాటు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి వాటి జాడను, ప్రయాణించే మార్గాలను గుర్తించే అంశాలపై సదస్సులో సుదీర్ఘంగా చర్చిస్తామని పులుల సంరక్షిత అటవీ విభాగం ప్రధాన అటవీశాఖ అధికారి రమేశ్‌కుమార్ తెలిపారు. దేశంలో పులల సంఖ్య విషయంలో కర్ణాటక రెండో స్థానంలో ఉంది. మధ్యప్రదేశ్‌లో 600కు పైగా పులులు ఉండగా, చందన సీమలో వాటి సంతతి 564 ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. వీటిలో బండిపురలో 190, నాగరహొళెలో 175 ఉన్నాయని ఇప్పటికే గుర్తించామని అధికారులు చెప్పారు.

బండీపుర పులుల సంరక్షిత ప్రదేశం వద్ద స్వాగత ద్వారం

సఫారీలో వేళ.. కానవచ్చిన పులి

'బంగ్లా' చొరబాటుదార్ల ఏరివేత

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : బంగ్లాదేశ్‌తో పాటు, ఇతర దేశాల నుంచి కర్ణాటకలోకి వచ్చి స్థిరపడిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక ఏరివేత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ వెల్లడించారు. కర్ణాటకలో 20 లక్షల మంది బంగ్లా ప్రజలు ఉన్నారని ఉన్నత న్యాయస్థానం చేసినట్లు చెబుతున్న వ్యాఖ్యలను తాను పరిశీలించలేదన్నారు. కేంద్ర విదేశాంగ శాఖ ఎఫ్ఆర్ఆర్ఓ సంస్థ రికార్డుల్లో 20 లక్షల మంది అక్రమంగా ఉంటున్నట్లు ఎటువంటి వివరాలూ లేవన్నారు. ఈ-డీఏఆర్ జారీ, జాతీయ రహదారి సురక్షతా మాసోత్సవాలు-2026 ముగింపు కార్యక్రమంలో హోంశాఖ, రవాణాశాఖ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో పరమేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనను కలుసుకున్న విలేకరులతో ఆయన మాట్లాడారు. బెంగళూరులో అక్రమంగా ఉంటున్న 390 మంది బంగ్లా పౌరులను కేంద్ర సహాయంతో ఇప్పటికే వారి దేశానికి పంపించామని తెలిపారు. మరికొందరిని డిటెన్షన్ సెంటర్‌లో ఉంచామన్నారు. 'నమ్మ మెట్రో' ప్రయాణ ఛార్జీలను పెంచే అంశంలో ప్రభుత్వ జోక్యం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం దివాలా తీసిందని, కొత్త పథకాలు ఉండవని విపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఖండించారు. ప్రతి ఏటా బడ్జెట్‌లో కేటాయింపులను 15 శాతం పెంచుతూ వస్తున్నామని చెప్పారు. ఎక్సైజ్ శాఖ మంత్రి ఆర్‌బీ తిమ్మాపుర్ లంచాలు తీసుకున్నారని ఆరోపణలు చేస్తున్న విపక్షాలు సరైన సాక్ష్యాధారాలను అందిస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

ప్రమాదంలో నుజ్జయిన వాహనాన్ని పరిశీలిస్తున్న మంత్రులు పరమేశ్వర్, రామలింగారెడ్డి తదితరులు

బోల్తా కొట్టిన ఉద్యోగుల బస్సు

బెంగళూరు (సదాశివనగర) : జాలహళ్లి నుంచి దేవనహళ్లికి ఉద్యోగులను తీసుకువెళుతున్న ఒక పరిశ్రమకు చెందిన బస్సు భద్రప్ప లేఅవుట్ రింగ్‌రోడ్డులో గురువారం ఉదయం బోల్తా కొట్టింది. బస్సులో వెళుతున్న 14 మంది సిబ్బంది, డ్రైవరు చిన్నపాటి గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. రహదారికి అడ్డుగా బస్సు బోల్తా కొట్టడంతో గంటకు పైగా వాహన సంచారం స్తంభించింది. బాధితులకు స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి పంపించారు. సంజయనగర ట్రాఫిక్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ముగ్గురిని బలిగొన్న రోడ్డుప్రమాదం

గదగ, న్యూస్‌టుడే : రోణ తాలూకా జిగళూరు క్రాస్ సమీపాన గురువారం ఉదయం సంభవించిన రోడ్డుప్రమాదంలో ముగ్గురు మరణించగా, 15 మంది గాయపడ్డారు. గజేంద్రగడలోని శివాజీపేట నివాసులు అన్నపూర్ణ (56), సంగీత హొసమని (48), మరియంబు హునగుంద (55) అనే వ్యక్తులు ఈ ఘటనలో మరణించారని గుర్తించారు. నాగమ్మ జాధవ్ కాలు, తొడ విరిగిపోగా.. శశికళ మరాఠ, లక్ష్మవ్వ హొలకేరి, అనే వారూ గాయపడటంతో గదగ జిమ్స్‌లో చేర్పించారు. వీరంతా పొలం పనులకు క్రూసర్ వాహనంలో వెళుతుండగా ఎదురుగా వచ్చిన లారీ ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. రోణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఎస్పీ రోహన్ జగదీశ్ పరిశీలించారు.

రైతన్న బలవన్మరణం

హాసన, న్యూస్‌టుడే : పంట నష్టంతో తీసుకున్న రుణాన్ని రైతన్న యోగేశ్ (50) తిరిగి సకాలంలో చెల్లించలేకపోయారు. బాధితుడు శ్రవణబెళగొళ సమీపంలోని కొత్తనఘట్ట గ్రామ నివాసి. రుణం చెల్లించనందుకు మీ ఇంటిని జప్తు చేస్తామని సంబంధిత ఫైనాన్స్ సంస్థ సిబ్బంది బెదిరించడంతో ఆవేదనకు గురైన బాధితుడు విషం తాగి ఆత్మహత్య చేసుకున్నారు. యోగేశ్ నివాసం వద్దకు వచ్చిన ఇద్దరు సిబ్బంది బుధవారం రాత్రి బెదిరించి వెళ్లారని సమాచారం. ఇంటిని జప్తు చేస్తే తన పరువు పోతుందన్న బాధతో విషం తాగి ఆత్మహత్య చేసుకున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రవణబెళగొళ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

విద్యార్థుల బియ్యం గుటకాయ స్వాహా

చిక్కబళ్లాపుం : గుడిబండె తాలూకా కొండరెడ్డిహళ్లి కిత్తూరు రాణి చెన్నమ్మ వసతి పాఠశాల ప్రిన్సిపల్ నాగరాజ్, వార్డెన్ ఎస్.రాధికను సస్పెండ్ చేస్తూ జిల్లాధికారి జి.ప్రభు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల కోసం పంపించిన నిత్యావసరాల నుంచి 4.4 క్వింటాళ్ల బియ్యం, 12 క్వింటాళ్ల గోధుమలను నల్లబజారుకు తరలించినట్లు తనిఖీల్లో గుర్తించారు. అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా వారిద్దరినీ సస్పెండ్ చేస్తూ జిల్లాధికారి ఆదేశాలు జారీ చేశారు.

లోకాయుక్త వలలో అంగన్‌వాడీ సిబ్బంది

కలబురగి, న్యూస్‌టుడే : కోడిగుడ్ల కొనుగోలుకు సంబంధించి లంచం తీసుకుంటున్న అంగన్‌వాడీ టీచర్ హీనా, యూఎఫ్‌డబ్ల్యూసీ సిబ్బంది పింకుబాయి గైక్వాడ్‌లను లోకాయుక్త పోలీసులు అరెస్టు చేశారు. లోకాయుక్త ఎస్పీ సిద్ధరాజు, ఇన్‌స్పెక్టర్ రాజశేఖర బడదెసార నేతృత్వంలోని సిబ్బంది దాడి చేసి లంచం తీసుకుంటున్న సమయంలోనే బంధించారు. వారిద్దరినీ కోర్టు ముందు హాజరుపరచగా, న్యాయనిర్బంధానికి పంపిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు.

(c) eenadu

ఈనాడు కర్నూలు

శుక్రవారం ఫిబ్రవరి 6, 2026

పశ్చిమ ప్రాంతం.. ఎర్ర, నల్లరేగడితో కూడిన నేల.. శ్రమజీవుల వేదిక.. పక్కనే తుంగభద్ర పరవళ్లు తొక్కుతోంది.. నిల్వ చేసుకొనే అవకాశం లేక మగాణి నెర్రలుబారుతోంది.. విధిలేక పల్లె తట్టాబుట్టా నెత్తిన పెట్టుకొని సుగ్గిబాట పడుతోంది.. కరవు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేలా గతంలో తెదేపా జలాశయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా పక్కనపెట్టింది..'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దృష్టి సారించింది. ఈనెల 6న ఎమ్మిగనూరుకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నీళ్లకు మరిన్ని నిధులు ఇస్తారని అన్నదాతలు ఆశగా ఎదురు చూస్తున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు జలమండలి, ఎమ్మిగనూరు

ఆర్డీఎస్ ఆనకట్ట వద్ద నిర్మించిన డిస్ట్రిబ్యూటరీ

నిండుగా తుంగ.. నిధులిస్తే పశ్చిమాన పండగ

■ ప్రాజెక్టులను పట్టించుకోని గత వైకాపా సర్కారు

■ ముఖ్యమంత్రి చంద్రబాబుపైనే అన్నదాతల ఆశలు

గుండ్రేవుల గుండెకాయ

- పశ్చిమ ప్రాంతంలో సాగుకు గుండెకాయ లాంటి గుండ్రేవుల జలాశయం నిర్మాణానికి 2019 మార్చి 2న అప్పటి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు.
- 6700 ఎకరాల భూ సేకరణ, రూ.2,890 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును వైకాపా ప్రభుత్వం పక్కన పెట్టింది.
- తాజాగా ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.4,530 కోట్లకు చేరింది. ఆరేళ్ల వ్యవధిలో రూ.1,640 కోట్ల అదనపు భారం పడుతోంది. గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తయితే 20-25 టీఎంసీల తుంగభద్ర జలాలు నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. కేసీ కాల్వ కింద రెండు పంటలకు సాగునీరు అందుతుంది.

- పశ్చిమ ప్రాంతంలో కీలకమైన వేదవతి ప్రాజెక్టు పూర్తిచేస్తే 80 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశముంది. 2019 మార్చిలో తెదేపా ప్రభుత్వం రూ.1,942 కోట్ల అంచనా వ్యయంతో దీనికి శంకుస్థాపన చేసింది.
- తర్వాత వైకాపా ప్రభుత్వం దీనిని నిధులు ఇవ్వలేదు. ఈ ప్రాజెక్టుకు 4,819 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా 23 ఎకరాలకు మాత్రమే అనుమతి లభించింది. కూటమి ప్రభుత్వం దీనిని ప్రాధాన్య ప్రాజెక్టుల జాబితాలో చేర్చి రూ.15 కోట్లు కేటాయించడంతో పనులు కొనసాగుతున్నాయి.

ఎత్తిపోస్తే ఎంతో మేలు

గురురాఘవేంద్ర ప్రాజెక్టు పరిధిలో ఎత్తిపోతల పథకాలను గత ప్రభుత్వం వైకాపా పట్టించుకోలేదు. విద్యుత్తు మోటార్లు, నియంత్రికలు.. ఇలా రూ.2.50 కోట్ల విలువ చేసే యంత్రాలు దొంగలించారు. చిలకలడోన, పూలచింత, బసలదొడ్డి, మాధవరం, మూగలదొడ్డి, సోగనూరు మాధవరం మోటార్లు పనిచేయడం లేదు. వీటిని బాగు చేస్తే 18,974 ఎకరాలకు సాగునీరు ఎత్తిపోయొచ్చు.

దిగువన ఆధునికీకరణ అత్యవసరం

1.51 లక్షల ఆయకట్టుకు నీరు అందించే తుంగభద్ర దిగువ కాల్వ పూర్తిగా చెదిరిపోయింది. 74 కి.మీ. మేర ప్రధాన కాల్వ, 350 పిల్ల కాల్వలు అధ్వానంగా మారాయి. డిస్ట్రిబ్యూటరీలు, కాల్వలు కోతకు గురికావడంతో 8 టీఎంసీల నీటి వాటాను కోల్పోవాల్సి వస్తోంది. ఆధునికీకరిస్తే రెండు పంటలకు నీటిని అందించొచ్చు.

ఏడాది / తుంగభద్రలో ప్రవాహం (టీఎంసీలు)

ఏడాది	ప్రవాహం (టీఎంసీలు)
2025- 26	402
2024- 25	353
2023- 24	10
2022- 23	599
2021- 22	253
2020- 21	229

ఆర్డీఎస్ అంటే సస్యశ్యామలమే

- తుంగభద్ర జలాలు సద్వినియోగం చేసుకునేందుకు 2019లో తెదేపా ప్రభుత్వం ఆర్డీఎస్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ఆర్డీఎస్ ఆనకట్ట నుంచి 122 కి.మీ కాలువ నిర్మించి 40 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని నిర్ణయించింది. దీని అంచనా వ్యయం రూ.1,985 కోట్లు. సుమారు 5,800 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది.
- వైకాపా హయాంలో ఎకరా కూడా సేకరించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనుల్లో కదలికొచ్చింది. రూ.11.60 కోట్ల విలువైన పనులు జరిగాయి. కోసిగి వద్ద 0.500, పెద్దకడబూరు వద్ద 0.500, చిన్నమర్రివీడు వద్ద 0.200, కౌటెకల్ వద్ద 1.500 టీఎంసీల సామర్థ్యంతో జలాశయాలు నిర్మించాల్సి ఉంది.
- పూర్తయితే ఆస్పరి, ఆలూరు, ఆదోని, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం, నందవరం, కోడుమూరు, కల్లూరు మండలాలు సస్యశ్యామలం అవుతాయి.

తెదేపాలో కష్టపడే వారికి సముచిత స్థానం

■ అట్టహాసంగా తెదేపా జిల్లా కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం

మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్, వేదికపై జిల్లా నూతన అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ప్రధాన కార్యదర్శి నాగరాజుయాదవ్ తదితరులు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం ఉంటుందని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. తెదేపా కర్నూలు జిల్లా నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాన్ని నగరంలో గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ధర్నాచౌక్‌కు చేరుకుని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేశారు. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షురాలిగా గుడిసె కృష్ణమ్మ, ప్రధాన కార్యదర్శిగా నాగరాజుయాదవ్, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులతోమాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు.

- ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. అన్ని సమీకరణలను పరిశీలించాకే అధిష్ఠానం కొత్త కమిటీని ఎంపిక చేసిందన్నారు. తెదేపాతోనే నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. పార్టీకి చెడ్డపేరు తెచ్చే పనులు చేయకూడదన్నారు. ఏవైనా సమస్యలుంటే సమన్వయంతో పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. వైకాపాలో బూతులు మాట్లాడే వారికే అధిక మార్కులు పడతాయన్నారు.
- కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబును దూషించిన అంబటి రాంబాబును జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించడం సిగ్గుచేటన్నారు.
- ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ.. కూటమిలో విభేదాలు తలెత్తాలని జగన్‌మోహన్‌రెడ్డి ఎదురుచూస్తున్నారని చెప్పారు. వైకాపా కుట్రలను కూటమి నాయకులు అర్థం చేసుకోవాలన్నారు.
- మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు మాట్లాడుతూ మహిళలకు అధ్యక్ష పదవులు ఇచ్చిన పార్టీ తెదేపానే అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు.
- కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ.. పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు.
- కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి రాఘవేంద్రారెడ్డి, ఆలూరు ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, ఆయా కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, కార్పొరేటర్లు, తెదేపా, భాజపా, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు జిల్లాకు ముఖ్యమంత్రి రాక

■ కలుగొట్లలో రైతులతో ముఖాముఖి

■ భూసర్వేను పరిశీలించనున్న సీఎం

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి తదితరులు

ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామానికి రానున్నారు.. అక్కడ నిర్వహించే గ్రామ సభలో రైతులతో మాట్లాడనున్నారు. అనంతరం పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నారు. ఉదయం 11:40 గంటల నుంచి సాయంత్రం 4:10 వరకు గ్రామంలోనే ఉంటారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి తెలిపారు.

- 11:40 గంటలకు గ్రామసభ మొదలవుతుంది. 1:30 గంటల వరకు గ్రామసభలో పాల్గొంటారు.. రైతులతో మాట్లాడుతారు. పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేస్తారు.
- 2:05 నుంచి 2:35 గంటల వరకు పక్కనే ఉన్న పొలంలోకి వెళ్లి అక్కడ జరుగుతున్న భూముల రీసర్వే పరిశీలిస్తారు.
- 2:40 నుంచి 4:10 వరకు తెదేపా కార్యకర్తలను కలుస్తారు.
- 4:10 గంటలకు పార్టీ ముఖ్యనేతలతో సమావేశం అవుతారు.

9న అప్రెంటిస్‌షిప్ మేళా

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : నగర పరిధిలోని బి.తాండ్రపాడులో ఉన్న ప్రభుత్వ బాలికల ఐటీఐ కళాశాలలో ఈనెల 9వ తేదీన అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్ నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ పూర్తి చేసుకున్న అభ్యర్థులు apprenticeshipindia.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

తప్పులు దిద్ది.. తిప్పలు తీర్చి

☛ పట్టాదారు పుస్తకాల్లో దోషాలు

☛ గత వైకాపా హయాంలో పంపిణీ

☛ సరి చేసి ఇస్తున్న కూటమి ప్రభుత్వం

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : భూముల రీసర్వే పేరుతో గత వైకాపా సర్కారు జగన్నాటకానికి తెరతీసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 450కి పైగా రెవెన్యూ గ్రామాల్లో భూములు రీసర్వే చేశారు. హద్దులు చెరిపి రైతుల హక్కులు హరించారు. కీలకమైన పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ బొమ్మ ముద్రించి.. భూ వివరాలు తప్పులుగా నమోదు చేశారు. వాటిని సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ప్రతి నెలా నియోజకవర్గంలో రెండు గ్రామాల చొప్పున ఎంపిక చేసి గ్రామసభలో వచ్చిన అర్జీలు పరిష్కరించేలా చర్యలు చేపట్టింది.

ప్రతినెలా గ్రామ సభలు

- మొదటి విడత రీసర్వేకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో 237 రెవెన్యూ గ్రామాల్లో 1,43,438 పట్టాదారు పాసు పుస్తకాలు అందజేశారు. వాటిలో చాలా వరకు తప్పులు దొర్లాయి. దిద్దుబాటు ప్రక్రియకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రతి నెలా ఒక్కో నియోజకవర్గంలో రెండు గ్రామాలను ఎంపిక చేస్తారు.
- ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రతి నెలా 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తారు. రైతుల సమక్షంలోనే రెవెన్యూ దస్త్రాలు పరిశీలించి సమస్య పరిష్కరించి తహసీల్దార్ ధ్రువీకరణతో కొత్త పాసుపుస్తకం ఇస్తారు.

ఈకేవైసీ చేయించి

- గత నెల, ప్రస్తుతం పంపిణీ చేసిన పట్టాదారు పాసు పుస్తకాల్లో దొర్లిన తప్పులు సరిదిద్దుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 196 గ్రామాలకు సంబంధించి 1,64,853 పుస్తకాల్లో దిద్దుబాటు ప్రక్రియ ముమ్మరం చేశారు. రెండో విడతకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో 26 రెవెన్యూ గ్రామాల్లో 13,622 పాసు పుస్తకాలు జారీ ప్రారంభమైంది. ఆర్‌వోఆర్ రికార్డులు సరిదిద్దుతున్నారు.. ఈకేవైసీ చేయిస్తున్నారు. ఈ నెల 2వ తేదీ నాటికి ఉమ్మడి జిల్లాలో 5,371 తప్పుల్లేని పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ పూర్తయ్యింది.

వెబ్‌ల్యాండ్‌లోనూ మార్పులు

- వెబ్‌ల్యాండ్‌లో 'ఇతరులు' పేరుతో (క్లెయిం చేయని భూమి, ఇతరులు, పట్టాదారు, ఎర్రర్, తెలియదు, అన్‌సెటిల్ తదితర తప్పులు) సర్వే నంబర్లు, ఎల్‌పీఎంల ప్రకారం.. కర్నూలు జిల్లాలో 24,080 (సర్వే నంబర్లు/ ఎల్‌పీఎంల) పరిధిలో 37,671.38 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 31,774 సర్వే నంబర్లు/ ఎల్‌పీఎంల పరిధిలో 38,301.38 ఎకరాల భూములున్నాయి. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న ''ఇతరులు'' సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు వేగవంతమయ్యాయి.

69 సెంట్లు తగ్గించారు

–రంగనాయకులు, గంజెహళ్లి

గోనెగండ్ల మండలం గంజెహళ్లి గ్రామ పరిధిలో సర్వే నంబరు-511లో 5.75 ఎకరాల పొలం ఉంది. ఆ పొలం మా అమ్మ సుంకమ్మ పేరుపై ఉంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రీసర్వే చేశారు. 69 సెంట్లు తక్కువగా చూపారు. నాలుగుసార్లు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు.

ఈ-పంటను సరిచేసుకోవచ్చు

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పంట విక్రయించాలన్నా.. నష్ట పరిహారం పొందాలన్నా.. సాగు పథకాల రాయితీలు రావాలన్నా ఈ-పంట నమోదు తప్పనిసరి. రబీ సీజన్‌కు సంబంధించి పంటల నమోదు ప్రక్రియ ఈ నెల 20వ తేదీతో ముగియనుంది. వ్యవసాయశాఖ అధికారుల అలసత్వం వల్ల తప్పులు దొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులే నేరుగా తప్పులు సరిదిద్దుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది.

☛ ఈ నెల 3వ తేదీ నాటికి కర్నూలు జిల్లాలో 91,737 మంది రైతులకు సంబంధించి 2,47,419 ఎకరాలు, నంద్యాలలో1,38,256 మంది రైతుల 4,03,659 ఎకరాల పంటల వివరాలు ఈ-పంటలో నమోదు చేశారు.

☛ ఈ.పంట నమోదులో ఏవైనా తప్పులుంటే www.karshak.ap.gov.in, www.agriculture.ap.gov.in వెబ్‌సైట్‌లో వెళ్లి సరిచేసుకోవచ్చు.

(c) eenadu

సాధన నిత్యం.. పతకాలే లక్ష్యం

డోన్ పట్టణం, డోన్, న్యూస్‌టుడే: డోన్ పట్టణానికి చెందిన మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తున్నారు. జనవరి 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరిగిన రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీల్లో 55 ప్లస్ విభాగంలో వీరు పాల్గొని పతకాన్ని కైవసం చేసుకున్నారు. పలువురి మన్ననలను పొందుతున్నారు.

మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ

డోన్ పట్టణంలోని జడ్పీ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లూథియమ్మ క్రీడలపై ఆసక్తితో.. షాట్‌పుట్, జావెలిన్‌త్రో, వాలీబాల్, త్రోబాల్, రన్నింగ్ వంటి క్రీడల్లో ప్రావీణ్యం పొందారు. వివిధ స్థాయిల్లో ప్రతిభను చాటి పతకాలు సాధిస్తున్నారు. ఆ స్ఫూర్తితోనే 55 ప్లస్ వయస్సులోనూ క్రీడాపోటీల్లో సత్తా చాటుతూ పతకాల పంట సాగిస్తున్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయస్థాయి షాట్‌పుట్, డిస్కస్‌త్రో వంటి క్రీడా పోటీల్లో పాల్గొని విజయాలు సాధిస్తూ పతకాలను కైవసం చేసుకుని ప్రముఖుల మన్ననలు, ప్రశంసలు అందుకున్నారు. 2024 ఏప్రిల్‌లో సికింద్రాబాద్‌లోని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ తరపున జాతీయ స్థాయి షాట్‌పుట్, డిస్కస్‌త్రోలో స్వర్ణ పతకం కైవసం చేసుకున్నారు. గత జనవరిలో హైదరాబాద్‌లోని 55 ప్లస్ విభాగంలో షాట్‌పుట్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. ప్రస్తుతం అజ్‌మేర్‌లో జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీల్లో 55 ప్లస్ విభాగంలో షాట్‌పుట్‌లో రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. డిస్కస్‌త్రోలో నాలుగో స్థానంలో నిలిచి పలువురి మన్ననలను పొందారు.

'ఆటో' డ్రైవర్

వయసు 55 ఏళ్లయినా ఆటల్లో ఆటోడ్రైవర్ రాణిస్తూ పతకాలను దక్కించుకుంటున్నారు. కుటుంబ పోషణకు ఆటోను నడుపుతున్న డోన్ మండలంలోని కొచ్చెర్వుకు చెందిన నారాయణస్వామి పోల్‌వాల్ట్, లాంగ్‌జంప్, హైజంప్‌లలో వివిధ స్థాయిల్లో 60 పైగా పతకాలను దక్కించుకుంటున్నారు. పోల్‌వాల్ట్‌లో అంతర్జాతీయస్థాయిలో రాణించేందుకు తర్ఫీదు పొందుతున్నారు. 2024 జనవరిలో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోల్‌వాల్ట్, లాంగ్‌జంప్, హైజంప్‌లలో రాణించి రెండు రజతాలు, ఒక కాంస్యాన్ని సాధించారు. 2024 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లోని జరిగిన జాతీయస్థాయి పోల్‌వాల్ట్‌లో రాణించారు. గత ఏడాది డిసెంబరులో బాపట్లలో జరిగిన రాష్ట్ర స్థాయి 55 ప్లస్ విభాగం పోల్‌వాల్ట్‌లో స్వర్ణ పతకం సాధించారు. అజ్‌మేర్‌లో ప్రస్తుతం నిర్వహించిన హైజంప్, పోల్‌వాల్ట్‌లో కాంస్య పతకాలు సాధించారు. అంతర్జాతీయస్థాయి 55 ప్లస్ విభాగానికి ఎంపికైనట్లు తెలిపారు. మరో నెలరోజుల్లో అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఈపీఎఫ్‌వో పేరుతో కొంతమంది మధ్యవర్తులు పనులు చేయిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని.. అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని ఈపీఎఫ్‌వో కడప ప్రాంతీయ కార్యాలయం భవిష్య నిధి ప్రాంతీయ కమిషనర్-1 సి.రవితేజకుమార్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో సూచించారు. కొంతమంది మధ్యవర్తులు మరణ క్లెయిమ్స్, జాయింట్ డిక్లరేషన్స్, డీఎస్సీ ఈ-సైన్ ప్రాసెసింగ్, పీవోహెచ్‌డబ్ల్యూ దరఖాస్తులు తదితర ఈపీఎఫ్‌వోకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈపీఎఫ్‌వో ఎప్పుడు డబ్బులు అడగదన్నారు. ఈపీఎఫ్‌వో కార్యాలయం అన్ని సేవలను ఉచితంగా అందిస్తుందని స్పష్టం చేశారు. సంస్థలు, లబ్ధిదారులు మధ్యవర్తుల మోసాల గురించి తెలిస్తే ఈపీఎఫ్‌వో కార్యాలయంలో ఫిర్యాదు చేయాలన్నారు.

గ్రామీణ రోడ్లకు రూ.58.38 కోట్లు

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : జిల్లాలోని గ్రామీణ రహదారులకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీఆర్ఎస్‌పీ పథకం కింద 26 రహదారులను 107 కి.మీ మేర నిర్మించేందుకు రూ.58.38 కోట్లు కేటాయిస్తూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

RAYALASEEMA UNIVERSITY, KURNOOL

Advt. No.01/26 **ADVERTISEMENT**

Applications are invited for Female Medical Officer (01 No.) and Female Nurses (02 NOs) on **Purely TEMPORARY BASIS** to work in the Rayalaseema University, Kurnool. The last date to apply is **21-02-2026**. For more details visit university website **www.rukap.edu.in.**

05-02-2026 Sd/- **REGISTRAR**

జిల్లా సంయుక్త కలెక్టరు (మత్స్యశాఖ విభాగము) వారి కార్యాలయము, నంద్యాల

షార్ట్ టెండరు నోటీసు

రేక.నెం.2497/సి/2025 తేదీ:05-02-2026

2026 సంవత్సరము మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల సందర్భంగా తేదీ: 08-02-2026 నుండి 18-02-2026 వరకు శ్రీశైలములో అవసరమైన నైపుణ్యము గల 228 గజఈతగాళ్లతో పాటు మంచి నాణ్యత గల 112 తెప్పలు 04 ఇంజిన్ బోట్స్ సరఫరా చేయుటకు మరియు 228 గజఈతగాళ్లకు టి.షర్టులు, షార్ట్స్ (యూనిఫారం) టోపీలు, విజిల్లు మరియు గుర్తింపు కార్డులు సరఫరా చేయుటకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరు షెడ్యూలు జిల్లా మత్స్యశాఖ అధికారి నంద్యాల వారి కార్యాలయములో తేదీ: 06-02-2026 ఉ॥10.30ల నుండి తేదీ: 07-02-2026 మ॥ 4.00ల వరకు రూ.3,000/- Demand Draft జిల్లా మత్స్యశాఖ అధికారి, నంద్యాల పేరిట మీద చెల్లించి పొందవచ్చును మరియు తేదీ: 07-02-2026 సా॥ 4.00ల లోపల టెండర్లు దాఖలు చేయవలెను. తేదీ: 08-02-2026 ఉదయం: 10.00 గం॥లకు టెండర్లు తెరువబడును. టెండరు ఖరారు చేయుటకు, రద్దు పరుచుటకు జిల్లా కొనుగోలు కమిటీ వారికి సర్వహక్కులు కలిగి ఉందురు. నిబంధనలు షెడ్యూలులో కనబరచబడినవి. ఇతర వివరములు, కార్యాలయపు వేళలలో జిల్లా మత్స్యశాఖ అధికారి నంద్యాల వారి కార్యాలయంలో పొందవచ్చును.

వ. నెం.	వివరములు	తేదీ	సరఫరా చేయవలసిన సంఖ్య	టెండరు EMD డిపాజిట్ 2.50%
1.	నైపుణ్యము గల గజఈతగాళ్లతో పాటు మంచి నాణ్యత తెప్పలు శ్రీశైలంలోని భ్రమరాంబికా ఘాట్ మరియు పాతల గంగా ఘాట్లకు, లింగాల హై లెవెల్ ఘాట్, లింగాలలో లెవెల్ ఘాట్లకు చేర్పువరకు (రవాణా ఛార్జీలు+భోజనవసతి కలిపి) II) గజఈతగాళ్లకు టి.షర్టులు, షార్ట్స్ (యూనిఫారం) టోపీలు, విజిల్లు మరియు గుర్తింపు కార్డులు	08-02-2026 నుండి 13-02-2026, 16.02.2026 నుండి 18-02-2026 (మొదటి షిఫ్ట్ అనగా వేకువజామున 4.00 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు) (రెండోవ షిఫ్ట్ అనగా మధ్యాహ్నం 12.00 నుండి రాత్రి 8.00 గంటల వరకు) తేదీ: 14-02-2026 మరియు 15-02-2026 (మొదటి షిఫ్ట్ అనగా వేకువజామున 3.00 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు) (రెండోవ షిఫ్ట్ అనగా మధ్యాహ్నం 12.00 నుండి రాత్రి 10.00 గంటల వరకు)	ప్రతి రోజుకు 228 మంది గజఈతగాళ్ల మరియు 112 తెప్పలు మరియు 04 ఇంజిన్ బోట్స్ వాటితో పాటు 228 టి.షర్టులు, షార్ట్స్ (యూనిఫారం) టోపీలు, విజిల్లు మరియు గుర్తింపు కార్డులు	రూ.67,893/-

సం/- సంయుక్త కలెక్టరు & చైర్మన్ జిల్లా కొనుగోలు కమిటీ, నంద్యాల

చంద్రబాబు మాట.. ప్రగతి బాట

- వీధుల్లో సీసీ రహదారులు
- నెరవేరిన ముఖ్యమంత్రి హామీ

పత్తికొండ, పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్చిన హామీలను సకాలంలో నెరవేర్చి ఆ గ్రామస్థుల మనసులో ఆయన శాశ్వతంగా నిలిచిపోయారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి సారిగా పత్తికొండ మండలం పుచ్చకాయలమడ గ్రామానికి 2024 అక్టోబరు 1న వచ్చారు. స్థానికులు అడిగిన పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి, సకాలంలో పూర్తయ్యేలా చేశారని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇవి కూడా చేస్తే.. మేలు

గ్రామంలో శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మించలేదు. పుచ్చకాయలమడ నుంచి పెరవలి వరకు బీటీ రహదారి నిర్మాణానికి రూ.11 కోట్లతో అంచనాలు పంపినా మంజూరు కాలేదు. పుచ్చకాయలమడ నుంచి హోసూరు వరకు రూ.2.25 కోట్లు బీటీ రహదారికి నిధులు మంజూరు కాలేదు. హంద్రీనీవా కాలువ నుంచి పంట కాల్వలు లేక తూమ్ ఏర్పాటు చేయాలి. ఈ ప్రాంత రైతులకు నీటి కష్టాలు తప్పడం లేదు. ఈ పనుల మంజూరు కోసం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మరోసారి ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలు అందాయి. ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ద్వారా వాటిని మళ్లీ పంపినట్లు ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు.

పుచ్చకాయలమడలో నిర్మించిన సీసీ రహదారి

రూ.2.83 కోట్లతో పనులు

పుచ్చకాయలమడ గ్రామంలో రూ.2.83 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని చంద్రబాబు నాయుడు గ్రామస్థులకు హామీ ఇచ్చారు. గ్రామంలో అర్హులైన నిరుపేదలకు పక్కా గృహాల మంజూరుతో పాటు, మరుగుదొడ్లు లేని వారికి వెంటనే నిర్మించేలా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు గ్రామంలోని ప్రధాన వీధుల్లో నిధులు రూ.1.38 కోట్లతో సీసీ రహదారులు నిర్మించారు. ఉపాధి నిధులు రూ.20 లక్షలతో అసంపూర్తిగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ పూర్తిచేశారు. రూ.30 లక్షలు ఎంపీ నిధులతో సామూహిక భవనం నిర్మించారు. మరో రూ.80 లక్షలతో వాటర్ హార్వెస్టింగ్ పనులు పూర్తిచేశారు. రూ.8 లక్షలతో 11కేవీ విద్యుత్తు లైను మార్పిడితో గ్రామంలోని ప్రధానమైన సమస్యలన్నీ తీరిపోయాయని గ్రామ సర్పంచి హరిత చెప్పారు.

28వేల ఎకరాలకు సాగునీరు

పత్తికొండ మండలంలో 28 వేలఎకరాలకు సాగు నీరు అందించే లక్ష్యంతో పంట కాల్వల నిర్మాణానికి తక్షణమే చర్యలు చేపడతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ పనులకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదని ఇక్కడి రైతులు చెపుతున్నారు. పంట కాల్వలు నిర్మిస్తే ఈ ప్రాంత రైతులంతా కరవు కాటకాల్లోనూ పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని, కనీసం తూమ్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదంటున్నారు.

ఇంటి కల నెరవేరేనా

పుచ్చకాయలమడలో ఇళ్ల స్థలాలు లేని 44 మందికి స్థలాలు కేటాయించిన వారికి పక్కా గృహాలు మంజూరు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. దీంతో గూడు లేని నిరుపేదలంతా ప్రభుత్వం మంజూరు చేసే గృహాల కోసం ఎదురు చూస్తున్నారు. కొందరు మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. వాటికి సంబంధించి నిధుల మంజూరులో జాప్యం జరుగుతోంది.

టమాటా జ్యూస్ పరిశ్రమకు శ్రీకారం

పత్తికొండ ప్రాంతంలో టమాటా రైతులను ఆదుకునేందుకు అవసరమైన టమాటా జ్యూస్ పరిశ్రమను మరో ఆరు నెలల్లో పూర్తిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. ఇటీవలే ఈ పరిశ్రమ నిర్మాణం ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ పనులను పూర్తిచేసి రానున్న ఖరీఫ్ సాగు సమయానికి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టనున్నారు.

మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కేసు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన పలువురిపై కర్నూలు రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో వేర్వేరు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్ల మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను మంత్రి టీజీ భరత్ మీడియా ద్వారా ఖండించారు. ఈ నేపథ్యంలో కాటేపోగు మధు, కసుమ నాగరాజు, రమణారెడ్డి, బషీర్ అహ్మద్, మధ్యాహ్నజ్ఞ, సనా నస్రీ, గుండ్రేవుల వెంకటేష్, వైస్సార్ ఫుడ్‌పోతం మరికొందరు మంత్రి భరత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ మంత్రి సంస్థలో పనిచేసే ఉద్యోగి శరత్‌బాబు బుధవారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితుల్లో ఒకరైన కాటేపోగు మధును ఇటీవల కర్నూలు ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే.

ముఖ్యమంత్రి సభకు ఏర్పాట్లు పూర్తి

ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణం న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మిగనూరు మండలంలోని కలుగొట్లలో నిర్వహించే కార్యక్రమంపై ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. శుక్రవారం ఉదయం కలుగొట్లలో ముఖ్యమంత్రి రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నారు. ఈ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి తదితరులు పర్యవేక్షించారు. గ్రామ పరిధిలో కొండమ్మ చెరువు పక్కన హెలీప్యాడ్‌ను పరిశీలించారు. హెలీప్యాడ్ వద్ద సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. హెలీప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు వచ్చే వాహనాలను ట్రయల్ రన్ చేసి చూశారు.

పదివేల మందికి భోజన వసతి

ముఖ్యమంత్రి సభకు రైతులు, ప్రజలు కలిపి పదివేల మంది రానున్నారు. వారికి భోజన, తాగునీటి ఏర్పాట్లను జిల్లా అధికారిణులు రాధిక, ప్రసూన పర్యవేక్షిస్తున్నారు. వారికి బాక్స్‌ల ద్వారా ఆహారాన్ని అందిస్తున్నారు. గ్రామంలో ఉన్న పొలంలో షామియానాలు వేశారు. వీరికి బాక్స్‌లు ద్వారా భోజనాలు సరఫరా చేస్తారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి వారిని కోరారు.

కట్టుదిట్టమైన భద్రత

మండలంలోని కలుగొట్లలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన నేపథ్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీగా విధులు నిర్వహించాలని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ సూచించారు. సీఎం పర్యటన సందర్భంగా గురువారం కలుగొట్లలో పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ.. సీఎం పర్యటనలో ట్రాఫిక్ నియంత్రణ, రూట్ బందోబస్తు కీలకమన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే మార్గాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీలు యుగంధర్‌బాబు, కృష్ణమోహన్, కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాల డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్, జిల్లా కలెక్టర్ సిరి తదితరులు

అధ్వాన దారికి మోక్షం

హెలీప్యాడ్ నుంచి గ్రామసభ వరకు తారురోడ్డు పనులు

ఎమ్మిగనూరు గ్రామీణం: కలుగొట్లలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేశారు. రెండు రోజుల్లో హెలీప్యాడ్, తారోడ్డు నిర్మాణం, గ్రామ సభ వేదిక ఏర్పాటు చేశారు. ఎమ్మిగనూరు నుంచి గూడూరుకు వెళ్లే రహదారి కలుగొట్ల వద్ద చెత్తాచెదారంతో అధ్వానంగా ఉండేది. రహదారికి ఇరువైపులా శుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్దడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కలుగొట్ల నుంచి కె.తిమ్మాపురం మధ్య గుంతల రోడ్డుకు మోక్షం కలిగింది.

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా విజయవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈనెల 6వ తేదీన ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో ముఖ్యమంత్రి చేతులమీదుగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను రెవెన్యూ శాఖ మంత్రి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామసభ ప్రాంగణం, స్టాళ్లు, గ్రీన్‌రూం, పార్కింగ్, హెలిప్యాడ్ ఏర్పాట్లు భద్రతా పరంగా తీసుకుంటున్న చర్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. సభకు హాజరయ్యే ప్రజలు, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, భోజనం ఏర్పాట్లు చేయాలన్నారు. అన్నిశాఖల అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సీఎం ప్రోగ్రాం సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, అడిషనల్ సీసీఎల్ఏ వెంకట మురళి, సీసీఎల్ఏ జాయింట్ సెక్రెటరీ చేతన్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, జేసీ నూరుల్‌ఖమర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గూడూరు బార్ అనుమతి కేటాయింపు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : గూడూరు నగర పంచాయతీ పరిధిలోని బార్ అనుమతి కేటాయింపు ప్రక్రియ గురువారం పూర్తయింది. ఈ ఏడాది జనవరి 28న గూడూరు నగర పంచాయతీ, ఎమ్మిగనూరు పురపాలక పరిధిలోని బార్ల అనుమతులకు దరఖాస్తులు ఆహ్వానించారు. ఈనెల 4న దరఖాస్తుకు చివరి గడువుగా నిర్ణయించారు. ఎమ్మిగనూరు బార్ అనుమతికి దరఖాస్తులు రాలేదు. గూడూరు నగర పంచాయతీ బార్‌కు మాత్రమే నాలుగు దరఖాస్తులు వచ్చాయి. కర్నూలు కలెక్టరేట్‌లో డీఆర్వో వెంకటనారాయణమ్మ గురువారం లాటరీ విధానంలో కర్నూలు మండలం బాలాజీనగర్‌కు చెందిన అశోక్‌కు బార్ అనుమతిని ఖరారు చేశారు. కార్యక్రమంలో ఆ శాఖ జిల్లా అధికారి సుధీర్‌బాబు, సహాయ పర్యవేక్షణాధికారి రామకృష్ణారెడ్డి, సీఐలు మంజుల, చంద్రహాస్ పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫెసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి : శ్రీ పి.శ్రావణ్‌కుమార్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 81217 65159, ఆస్తి తనిఖీ కొరకు : 83328 35007

Appendix – IV –A

[See Proviso to Rule 8(6) R/W Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద చర & స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత : మెస్సర్స్ ప్రగతి ఉమెన్స్ కోఆపరేటివ్ త్రిఫ్ట్ & క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, డి.నెం. 50-770, ప్రగతి భవన్, దేవి నగర్, కర్నూలు - 518002 మరియు హామీదారులు: 1. శ్రీమతి డి. షకీలా, భర్త : శ్రీ అబ్దుల్ కరీమ్, ప్రెసిడెంట్, ఇ.నెం. 78/3-11-ఎ-17, విట్టల్ నగర్, కర్నూలు. 2. శ్రీమతి జి. పద్మలత, భర్త : శ్రీ కె. వి. శివ కుమార్, వైస్ ప్రెసిడెంట్, ఇ.నెం. 51-966ఎ, సీతారామ్‌నగర్, కర్నూలు. 3. శ్రీమతి డి. షమీమ్, భర్త : శ్రీ మహబూబ్ బాషా, డైరెక్టర్, ఇ.నెం. 78/3-11-9-4, విట్టల్ నగర్, కర్నూలు. 4. శ్రీమతి టి. భాగ్యమ్మ, భర్త : శ్రీ టి. మద్దిలేటి, డైరెక్టర్, ఇ.నెం. 78/3-11-9-18, విట్టల్ నగర్, కర్నూలు. 5. శ్రీమతి పి. రమీజా బీ, భర్త : శ్రీ లేటు డి. ఇస్మాయిల్, డైరెక్టర్, ఇ.నెం. 46/36-529, బుధవారపేట, కర్నూలు. 6. శ్రీమతి జి. అరుణమ్మ, భర్త : శ్రీ జి. రత్నమయ్య, డైరెక్టర్, ఇ.నెం. 50-829ఎ, దేవా నగర్, కర్నూలు. 7. శ్రీమతి బి. ఫాతిమా బీ, భర్త : శ్రీ బి. ఖాసిమ్ సాహెబ్, డైరెక్టర్, ఇ.నెం. 78/3-11-ఎ-16, విట్టల్ నగర్, కర్నూలు. 8. శ్రీమతి టి. రాములమ్మ, భర్త : శ్రీ టి. రామస్వామి, డైరెక్టర్, ఇ.నెం. 33/38, చిట్టారి వీధి, కర్నూలు. 9. శ్రీమతి ఎస్. రహమత్ బీ, భర్త : శ్రీ ఎస్. మహబూబ్ బాషా, డైరెక్టర్, ఇ.నెం. 36/38/31, చిట్టారి వీధి, కర్నూలు. 10. శ్రీమతి పి. ఖాసిమ్ బీ, భర్త : శ్రీ పి. చాంద్ బాషా (లేటు) మరియు చట్టరీత్యా వారసురాలు, ప్లాట్ నెం.9, న్యూ విట్టల్ నగర్, కర్నూలు వారు డిమాండ్ నోటీసు తేది 25-06-2018 ప్రకారం తేది. 24-06-2018 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.3,91,26,951/- (అక్షరాల మూడు కోట్ల తొంభై ఒక వేల ఇరవై ఆరు లక్షల తొమ్మిది వందల యాభై ఒక రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన చర & స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై" తేది: 23-02-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

ఇ-వేలం తేదీ : 23-02-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:06-02-2026 నుండి 22-02-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

షెడ్యూల్ ఆస్తి వివరములు:

కర్నూలు, కల్లూరు, న్యూ విట్టల్ నగర్ వద్ద మెస్సర్స్ ప్రగతి ఉమెన్స్ కో ఆపరేటివ్ త్రిఫ్ట్ & క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, సర్వే నెం. 765/3 మరియు 766/1బి లోని (9415 చ॥అ॥లు లేదా 1046.11 చ॥గ॥లు లేదా 21.61 సెంట్లు) విస్తీర్ణం గల భూమి మరియు సర్వే నెం. 470/డి2 లోని ప్లాట్ నెం.లు 26,27,28,29 (3956 చ॥అ॥లు లేదా 438.20 చ॥గ॥లు లేదా 9.05 సెంట్లు) మరియు 20 ఎ(735 చ॥అ॥లు), 21ఎ (1552.50 చ॥అ॥లు), 22ఎ (1793.13 చ॥అ॥లు), 23ఎ (1579.38 చ॥అ॥లు), 24ఎ (1341.88 చ॥అ॥లు), 25ఎ (1116.25 చ॥అ॥లు), 26ఎ (975.25 చ॥అ॥లు), 27ఎ (891 చ॥అ॥లు), 28ఎ (615 చ॥అ॥లు), 29ఎ (606.38 చ॥అ॥లు), (మొత్తం 11205.77 చ॥అ॥లు లేదా 1242.42 చ॥గ॥లు లేదా 25.67 సెంట్లు) మరియు 30 (989 చ॥అ॥లు లేదా 109.89 చ॥గ॥లు లేదా 2.27 సెంట్లు) లతో గల జి + 4 అంతస్తులతో కూడిన భవనం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 6614/2012, తేది. 22.12.2012, డాక్యుమెంట్ నెం. 4536/2008, తేది. 21.07.2008, డాక్యుమెంట్ నెం. 1903/2007, తేది. 31.01.2007 మరియు డాక్యుమెంట్ నెం. 1904/2007, తేది. 31.01.2007 మరియు రెక్టిఫికేషన్ డీడ్ నెం. 9399/2007, తేది. 19.06.2007 (సర్వే నెం. 470/డి2 లోని ప్లాట్ నెం. 20ఎ నుండి 29ఎ కొరకు) ప్రకారం మెస్సర్స్ ప్రగతి ఉమెన్స్ కోఆపరేటివ్ త్రిఫ్ట్ & క్రెడిట్ సొసైటీ లిమిటెడ్‌నకు చెందినది (తేది. 31.03.2012 నాటి ఆమోదపు ప్లాన్ నెం. 568/2012/జి1 ప్రకారం గల భవనం). ప్లాట్ నెం. 26,27,28 మరియు 29 లకు హద్దులు: ఉత్తరం : జి. పురుషోత్తం గారి ప్లాట్ నెం. 30, దక్షిణం : వై. రఘోత్తమ్ రెడ్డి గారి ప్లాట్ నెం. 25, తూర్పు : ఇదే సర్వే నెం.లో గల ప్లాట్ నెం. 26ఎ, 27ఎ, 28ఎ మరియు 29ఎ, పడమర : 20 అ॥ల వెడల్పు రోడ్డు. ప్లాట్ నెం. 20ఎ, 21ఎ, 22ఎ, 23ఎ, 24ఎ, 25ఎ, 26ఎ, 27ఎ, 28ఎ మరియు 29ఎ లకు హద్దులు: ఉత్తరం : ప్లాట్ నెం. 30ఎ, దక్షిణం : కొండయ్య గారి భూమి, తూర్పు : ఇతరుల భూమి, పడమర : ఇదే సర్వే నెం.లో గల ప్లాట్ నెం. 20, 21, 22, 23, 24, 25, 26, 27, 28 మరియు 29. ప్లాట్ నెం. 30 హద్దులు: ఉత్తరం : ప్లాట్ నెం. 31, దక్షిణం : ప్లాట్ నెం. 29, తూర్పు : ఇదే సర్వే నెం.లలో గల భూమి, పడమర : 20 అ॥ల వెడల్పు రోడ్డు. సర్వే నెం. 765/3 మరియు 766/1బి లో గల భూమికి హద్దులు: ఉత్తరం : ఇదే సర్వే నెం.లోని మిగిలిన భూమి, దక్షిణం : ఇతరుల భూమి, తూర్పు : ఇతరుల భూమి, పడమర : సర్వే నెం. 470/డి2 లోని భూమి.

రిజర్వు ధర : రూ.3,80,00,000/- ధరావత్తు : రూ.38,00,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 05-02-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పశ్చిమాన ఎర్ర తివాచీ

పశ్చిమ ప్రాంతంలో భూమికి ఎర్రటి రంగేసినట్లుగా మారాయి. హాలహర్వి, హొళగుంద మండలాల్లో ప్రస్తుతం ఎండు మిరప కోత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గూళ్యం, సిద్ధాపురం, చింతకుంట, కొక్కరచేడు, శిరగాపురం, హొళగుంద, ఎల్లార్తి, హెబ్బటం తదితర గ్రామాల్లో మిరప పంట సాగు చేశారు. పంట ఎదుగుదల సమయంలో వివిధ రకాల తెగుళ్లు, సోకడంతో కొంత దెబ్బతిని, దిగుబడి తగ్గింది. కోత కోసిన మిరపను గ్రేడింగ్ చేసేందుకు ఖాళీ పొలంలో అన్నదాతలు ఆరబెడుతున్నారు. రహదారి పక్కనే ఉండటంతో ఎండు మిరపతో ఎర్రటి తివాచీ పరిచినట్లుగా చూపరులను ఆకట్టుకుంటోంది. నెల రోజుల పాటు పొలాల్లో ఇలాంటి దృశ్యాలే కనిపిస్తుంటాయి. – న్యూస్‌టుడే, హాలహర్వి

మేడ పైనుంచి పడి వ్యక్తి దుర్మరణం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇంటి మేడపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి మల్లికార్జున(35) మృతిచెందిన ఘటన ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామంలో గురువారం జరిగింది. పెద్దతుంబళం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రైతు కె.మల్లికార్జున ఈ నెల 3వ తేదీన ఇంటి మేడపై రేకుల షెడ్డు వేసేందుకు పెద్ద స్టూలుపై ఎక్కి పనులు చేస్తుండగా.. ప్రమాదవశాత్తు కిందపడటంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. గుర్తించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆదోని ఆస్పత్రిలో చేర్పించగా.. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. కర్నూలులో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. మల్లికార్జున మృతితో భార్య సునీత, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కన్నీరుమున్నీరుగా విలపించారు.

మల్లికార్జున (పాతచిత్రం)

పెళ్లయిన రెండు నెలలకే మృత్యువాత

కోడుమూరు, న్యూస్‌టుడే: వివాహ బంధంలోకి అడుగు పెట్టిన రెండు నెలలకే ఆ యువకుడి జీవితం ముగిసింది. రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు నూతన వరుడిని తీసుకెళ్లింది. ఈ విషాద ఘటన కృష్ణగిరి మండలంలోని చెరుకులపాడులో జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. కృష్ణగిరి మండలం చెరుకులపాడు గ్రామానికి చెందిన బోయ హరికృష్ణ (25)కు ఇటీవల కాలంలో కాలికి గాయమైంది. దీంతో తన స్నేహితుడితో కలిసి కోడుమూరుకు కట్టు కట్టించుకోవడానికి బుధవారం వచ్చాడు. కట్టు కట్టించుకొని తిరిగి తమ స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా బుధవారం రాత్రి వెంకటగిరి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో బోయ హరికృష్ణకు తీవ్రగాయాలు కాగా స్నేహితుడికి స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ బోయ హరికృష్ణ గురువారం మృత్యువాత పడ్డాడు. బోయ కృష్ణకు వెల్దుర్తికి చెందిన యువతితో రెండు నెలల క్రితమే వివాహమైంది. ఇంతలోనే ఇలా జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతుడు రామళ్లకోటలోని ఓ ఎరువుల దుకాణంలో పనిచేస్తున్నాడు. ఘటనపై కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బోయ హరికృష్ణ (పాత చిత్రం)

మద్యం తాగుతూ.. బస్సు నడుపుతూ

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే : ఓ ప్రైవేటు బస్సు డ్రైవర్ మద్యం తాగుతూ బస్సు నడుపుతుండగా ప్రయాణికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అప్రమత్తమై అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున నంద్యాల జిల్లా పాణ్యం వద్ద చోటు చేసుకుంది. తిరుపతి- హైదరాబాద్‌కు వెళ్తున్న కావేరి ప్రైవేటు బస్సులో మొత్తం 26 మంది ప్రయాణికులు ఉన్నారు. వాహన డ్రైవర్లు నీళ్ల సీసాలో మద్యం కలుపుకొని తాగుతూ మత్తులో డ్రైవింగ్ చేశారు. అనుమానంతో వెంటనే 112 నంబరుకు సమాచారం అందించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

హెల్పర్లు (బాయ్స్) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: అనుభవానికి జీతం ఉండును. Add: MN రాయల్ ఫర్నిచర్, స్క్వేర్ మాల్ ఎదురుగా, కర్నూలు. ✆ 88869 95345.

టెలికాలింగ్ & Data Entry వర్క్ ఫ్రం హోమ్ M/F కావలెను. 10th పైన, Age: 18 to 35, జీ: 18k - 25k. ✆ 84640 16870, 63051 86209.

REAL ESTATE

4BHK విల్లాస్, ప్లాట్లు, పొలాలు: కర్నూలు సిటీలో 4BHK విల్లాస్ అమ్మబడును. నంద్యాల హైవేకు ప్లాట్లు సిటీ అన్ని రోడ్డులకు పొలాలు అమ్మబడును. ✆ 9989115558.

LAND REQUIRED

Required Land above 3 Acres for Development at Kurnool, Munagala padu, Peddapadu. Contact: 97015 49945.

JOBS

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులు పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ నర్సులు కావలెను. జీ. 20k. ✆ 81216 31212, 89775 45749.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం రూ.10,000/-ల నుండి 15,000/- నో టార్గెట్. మంచి కమీషన్. 63055 97809.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

బోసిపోయిన బంగారు బజారు

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో సీనియర్ బంగారు వ్యాపారి కుబేర్‌రావు మృతికి సంతాప సూచికంగా పట్టణంలోని స్వర్ణ వ్యాపారులు గురువారం తమ దుకాణాలను బంద్ చేశారు. నిత్యం వాహనాలు, జనంతో రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతం బోసిపోయింది. రోజంతా బంగారం వ్యాపారం స్తంభించింది. ఆయన మృతి పట్ల వ్యాపారులు నివాళి అర్పించారు. కొంత మంది కొనుగోలుదారులకు దుకాణాల బంద్ విషయం తెలియక, వెనుతిరగాల్సి వచ్చింది.

సంక్షిప్త సమాచారం

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పురపాలక పట్టణ ప్రణాళిక విభాగం ఏపీపీ శిరీషా, టీపీవో బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదోని పట్టణంలో గురువారం పురపాలక కమిషనర్ కృష్ణ ఆధ్వర్యంలో కౌన్సిల్ హాల్లో వార్డు ప్లానింగ్ కార్యదర్శులతో పై అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో స్త్రీశక్తి పథకం కారణంగా ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని.. బస్సులను పెంచాలని డిమాండు చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం డిపో మేనేజరు రఫిక్‌ను కలిసి నాయకులు వినతిపత్రాన్ని ఇచ్చారు.

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యా హక్కు చట్ట సవరణ చేయాలని, ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండు చేస్తూ జాతీయ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆదోని ఎస్టీయూ రాష్ట్ర మాజీ పురపాలక కన్వీనరు వీరచంద్రయాదవ్ పాల్గొని మద్దతు తెలిపారు.

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల్లో భయం పోగొట్టేందుకు ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన ప్రజ్ఞా వికాసం పదో తరగతి మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు.

బైచిగేరి(ఆదోని గ్రామీణం), న్యూస్‌టుడే: బైచిగేరి గ్రామంలోని శివాలయంలో గురువారం శివస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదోని తెదేపా యువ నాయకుడు కొంకా సిద్ధార్థ నాయుడు స్వామివారిని దర్శించుకుని, పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తెదేపా నాయకులు ధనాసింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, వీబీ జీరామ్‌జీ పేరును రద్దు చేయాలని డిమాండు చేశారు. ఆదోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సీపీఎం మండల కార్యదర్శి లింగన్న మాట్లాడారు.

హక్కుల పరిరక్షణకు పోరాటం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న హక్కుల పరిరక్షణకు కార్మికులు, కర్షకులు, ఉద్యోగ సంఘాలు ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పెద్దఎత్తున పాల్గొనాలని ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఎన్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. పత్తికొండ ఆర్టీసీ డిపో వద్ద గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధానాలను అవలంబిస్తోందన్నారు. 2025 నవంబర్ 21 నుంచి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతోందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాజశేఖర్, ఈపీఎం రాజు, ఏఐటీయూసీ నాయకులు జి.నెట్టే కంతయ్య, రంగన్న, పరశురాముడు, రామాంజనేయులు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

'డోన్ సీఐపై చర్యలు తీసుకోవాలి'

వెల్దుర్తి, న్యూస్‌టుడే: డోన్ సీపీఐ మండల కార్యదర్శి నారాయణపై దాడి చేసిన డోన్ పట్టణ సీఐపై చర్యలు తీసుకోవాలని మండల సీపీఐ కార్యదర్శి కృష్ణ డిమాండ్ చేశారు. వెల్దుర్తి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన సీపీఐ నాయకుడిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ విషయంలో తమకు న్యాయం జరగకపోతే ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాజు, చిన్నమాధులు, శివ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమపై యాజమాన్యంపై ఫిర్యాదు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: అరేకల్ సమీపంలోని ఆదిగురు గ్రానైట్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని ఆదోని మండల భాజపా అధ్యక్షుడు ఉషారాజు గురువారం డిమాండు చేశారు. ఆదోని తాలుకా సీఐ నల్లప్పను భాజపా నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. బుద్ధమాన్ రాజ్‌మాన్ ఆపరేటర్‌గా పనిచేస్తూ.. బండ మీదపడి మృతిచెందారు. పరిశ్రమ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందన్నారు. యాజమాన్యంపై చర్యలు తీసుకుని, మృతుడు కుటుంబానికి పరిహారం అందించాలని కోరారు.

ఫలించని ప్రయోగం.. దక్కని ప్రయోజనం

◆ అగ్రి ల్యాబ్స్ భవనానికి అవినీతి పగుళ్లు ◆ నాడు వైకాపా పాలనలో నాసిరకం పనులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు సాగు చేసే విత్తనాలు, ఎరువుల నాణ్యత పరిశీలించేందుకు ఆదోని పట్టణంలోని మార్కెట్ యార్డు శివారులో రాష్ట్ర ప్రభుత్వం - వ్యవసాయ శాఖ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేసింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ భవనం నాణ్యత లోపం కారణంగా గోడలు పగుళ్లిచ్చాయి. మరో వైపు ఈ ల్యాబ్‌లో విత్తనాలు, ఎరువుల పరీక్షల నిర్వహణ స్తున్నారు. ఈ ప్రాంతంలో ఉప్పు నీటి సరఫరా వల్ల పలు యంత్రాలు పనిచేయకుండా పోతున్నాయి.

నీరుగారుతున్న లక్ష్యం

పరీక్షల గది గోడలకు పగుళ్లు

ఆదోని మార్కెట్ యార్డు శివారులో 2021 సంవత్సరంలో రూ.55 లక్షలతో రాష్ట్ర ప్రభుత్వం - వ్యవసాయ శాఖ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ భవనం నిర్మించారు. గుత్తేదారు నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో నిర్మించిన ఐదేళ్లకే గోడలు పగుళ్లిచ్చాయి. వర్షం కురిస్తే.. తేమగా మారుతుందని సిబ్బంది తెలిపారు. ఇందులో సుమారు రూ.కోటి నిధులు వెచ్చించి విత్తనాలు, ఫర్టిలైజర్లు పరీక్షించేందుకు సుమారు 14 రకాల పరికరాలు ఏర్పాటు చేశారు. ఏటా సుమారు 240 విత్తనాల నమూనాలు పరీక్షిస్తుంటారు.. ఈ ఏడాది ఇప్పటి వరకు 226 పరీక్షించారు. 240 ఎరువులకు గాను ఇప్పటి వరకు 168 నమూనాలు పరీక్షించారు. మరో 40 పరిశీలనలో ఉన్నాయి. ఈ కార్యాలయంలో ఒక ఏవో, ఇద్దరు అనాలిసిస్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

పరిశీలన

ఉప్పు నీటితో ఇబ్బందులు

☛ ఈ ల్యాబ్‌కు ఉప్పునీరు సరఫరా అవుతుండటంతో పలు పరికరాలు మొరాయిస్తున్నాయి. ఫలితంగా ఉప్పునీటిని మంచి నీరుగా మార్చేందుకు వాటర్ సాఫ్ట్‌నెస్ యంత్రాన్ని బిగించడంతో తీవ్రత తగ్గిందని సిబ్బంది పేర్కొంటున్నారు.

☛ అగ్రి ల్యాబ్స్ భవనం ఆదోని మార్కెట్ యార్డు ఆవరణలోఎక్కడో మూలకు ఉండటంతో రక్షణ కరవైంది. చుట్టూ ముళ్ల పొదలు నిండిపోయాయి. భవనం దూరంగా ఉండటంతో రాత్రివేళల్లో మద్యం ప్రియులు ఈ ప్రాంతానికి వచ్చి కార్యాలయ పరిసరాల్లో మద్యం తాగుతున్నారని పలువురు పేర్కొంటున్నారు.

నిరుపయోగమే..

పగిలిపోయిన కిటికీ అద్దాలు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని ల్యాబ్ నిర్వహణకు ఓ సీనియర్ వ్యవసాయాధికారి, ఇద్దరు సాంకేతిక నిపుణులు ఉండేవారు. ప్రస్తుతం ఎలాంటి పరీక్షలు నిర్వహించకపోవడంతో నిరుపయోగంగా మారింది. ల్యాబ్ నిర్మాణ సమయంలో ప్రహరీ చుట్టూ వేయకపోవటంతో ఇప్పటికే భవనం కిటికీల అద్దాలు ధ్వంసమయ్యాయి. విష పురుగులతో పాటు నిత్యం ల్యాబ్ ప్రాంతంలో ఆకతాయిల బెడద అధికంగా ఉంటోంది. పొదురు స్వేల మహిళా ఉద్యోగి స్థానిక పశువైద్యశాలలో విధులు నిర్వహిస్తూ.. వెళ్తున్నారు. కొన్ని నెలలుగా రీజనల్ కోడింగ్ కేంద్రాల నుంచి నమూనాలు రాకపోవడంతో ప్రస్తుతం పరీక్షలు నిలిపి వేసినట్లు అధికారి మునెప్ప తెలిపారు. తిరిగి సీజన్ ఏప్రిల్ నుంచి సీజన్ మొదలైతే పరీక్షలు చేసేందుకు వీలుంటుందని ఆమె చెప్పారు. సిబ్బందిలో ఒకరు డిప్యుటేషన్‌పై వెళ్లారు. మరో ఉద్యోగి ఏడీఏ కార్యాలయానికి అనుబంధంగా విధులు నిర్వర్తిస్తున్నట్లు సమాచారం.

ఇక్కడ పరీక్షలు చేయరు

ఆలూరులో నిరుపయోగంగా ఉన్న పరీక్షల సామగ్రి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరు మార్కెట్ యార్డులోని అగ్రి ల్యాబ్‌లో ప్రస్తుతం పశువైద్య పరీక్షలు మాత్రమే నిర్వహిస్తున్నారు. గతంలో ఇక్కడ విత్తనాలు, ఎరువుల నాణ్యత పరీక్షలు నిర్వహించేవారు. నెల రోజుల కిందట వీటిని నిలిపివేశారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందిని ఇతర చోట్ల నియమించినట్లు ఏడీఏ చెంగల్రాయుడు తెలిపారు. ఇక్కడ పరీక్షలు చేయకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, ఫలితాలు రావడానికి సైతం ఆలస్యం అవుతోందని రైతులు వాపోతున్నారు.

ఇబ్బందులు లేకుండా సర్వే పూర్తిచేస్తాం

మద్దికెర, న్యూస్‌టుడే: రీ-సర్వే జరుగుతున్న పొలాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సర్వే పూర్తిచేస్తామని తహసీల్దారు గుండాల నాయక్ సూచించారు. మద్దికెర పెద మర్రి రెవెన్యూ గ్రామంలో జరుగుతున్న సర్వే ప్రక్రియను ఆయన గురువారం పరిశీలించారు. రైతులతో మాట్లాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

దేవనకొండ, న్యూస్‌టుడే: ?: దేవనకొండలో పందులు ఇష్టారాజ్యంగా తిరుగుతున్నాయి. వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. - వాలి, స్థానికుడు

✔: పందుల యజమానులకు తాఖీదులు జారీ చేస్తాం. గ్రామానికి 2కి.మీ. దూరం తరలించేలా చర్యలు తీసుకుంటాం - రఫీ, డిప్యూటీ ఎంపీడీవో, దేవనకొండ

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: బిణిగేర గ్రామంలో ప్రధాన రహదారిలో మురుగు పారుతోంది. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. -రామాంజనేయులు, ఈరన్న, బిణిగేర

✔: మురుగు కాల్వల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాం. ప్రస్తుతం పారిశుద్ధ్యపనులు చేయిస్తాం. - నబీసాహెబ్, పంచాయతీ కార్యదర్శి

కూడళ్లలో జీబ్రా చారలు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో కొత్త కూడలిలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద జీబ్రా చారలు గీయకపోవడంతో సిగ్నల్స్ పడినపుడు వాహన చోదకులు అయోమయానికి గురయ్యేవారు. ఫలితంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుండేది. ఈ సమస్యపై 'ఈనాడు'లో ఈ నెల 2న ప్రచురితమైన 'ట్రాఫిక్ జామ్.. కనిపించని జీబ్రా చారలు' అనే కథనానికి పురపాలక శాఖ అధికారులు స్పందించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్న కూడళ్లలో జీబ్రా చారలు వేస్తున్నారు.

ఇరుకు దారిలో తప్పని ఇక్కట్లు

ఆలూరు పట్టణంలోని గుంతకల్లు వెళ్లే మార్గంలో తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కొంత దూరం వరకు దారి ఇరుకుగా ఉంది. దీంతో రెండు భారీ వాహనాలు ఒకేసారి ఎదురు పడితే.. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి పోవాల్సిందే. కొన్నిసార్లు అరగంట పాటు వాహనాలు బారులు తీరుతుంటాయి. ఇలా వాహనాలు ఎక్కడికక్కడ నిలుస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆలూరు

అందని నిధులు.. ఆగిన పనులు

మండల కేంద్రమైన దేవనకొండ కస్తూర్బా గాంధీ విద్యాలయ ఆవరణలో వైకాపా హయాంలో నాడు-నేడు పనుల్లో భాగంగా రూ.93లక్షలతో 5 అదనపు గదుల నిర్మాణం చేపట్టారు. నిధులు లేక వైకాపా హయాంలోనే పనులు ఆగిపోయాయి. భవనం పగుళ్లిచ్చి ప్రజాధనం పూర్తిగా నిరుపయోగంగా మారింది. నిర్మాణ దశలోనే ఓ వైపు పునాదులు చెదురుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, దేవనకొండ

గోతుల దారిలో.. వాహనాలు బోల్తా

హొళగుంద మండల కేంద్రం నుంచి ఆదోని వెళ్లే రహదారి గుంతలు పడి రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. హొళగుంద మండలం హెబ్బటం గ్రామానికి చెందిన రైతు మార్లమడికి నుంచి పశువుల మేత కోసం జొన్నసొప్పను ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్నారు. హొళగుంద శివారులో మారెమ్మవ్వ ఆలయం వద్ద గుంతలు తప్పించబోయి బోల్తా పడింది. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఐదారేళ్లుగా రహదారి బాగు చేయాలని విన్నవిస్తున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని గ్రామీణ ప్రజలు ఆరోపిస్తున్నారు. - న్యూస్‌టుడే,హాలహర్వి

నిండు కుండలా బ్రహ్మగుండం

వెల్దుర్తి సమీపంలోని బ్రహ్మగుండ క్షేత్రంలోని కోనేరు జలకళను సంతరించుకుంది. మహాశివరాత్రి సందర్భంగా ఆలయ నిర్వాహకులు సైతం శివరాత్రి ఉత్సవాలకు క్షేత్రాన్ని ముస్తాబు చేస్తున్నారు. కొన్నిరోజులుగా నీరు లేక వెలవెలబోయిన కోనేరును నీటి నింపారు. పుణ్యస్నానాలు చేసేందుకు అధిక సంఖ్యలో బ్రహ్మగుండక్షేత్రానికి రానున్న నేపథ్యంలో చర్యలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. - న్యూస్‌టుడే, వెల్దుర్తి

విద్యార్థి దశ నుంచే పోటీతత్వం అలవర్చుకోవాలి

✦'ఈనాడు- ఈటీవీ' రీజినల్ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే పోటీ తత్వం అలవర్చుకోవాలని పత్తికొండ శాంతి టాలెంట్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి అన్నారు. శాంతి టాలెంట్ హైస్కూల్‌లో గురువారం ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన రీజినల్ స్థాయి పోటీల్లో ఆయా పాఠశాలలకు చెందిన సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు ప్రధానోపాధ్యాయినితో పాటు న్యాయనిర్ణేతలు బహుమతులు అందజేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలన్నారు. పోటీల కో-ఆర్డినేటర్ కె.నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలు నాగేటి ప్రసాద్, సారాబీ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి, తదితరులు

విజేతలు వీరే..

నాలుగు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ఒక్కో విభాగంలో అత్యుత్తమ ప్రతిభతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి విజేతలుగా నిలిచారు.

వ్యాసరచన: మదీహామర్వా (సెయింట్ జోసఫ్ స్కూల్), ఫౌజియా అంజుమ్ (యశోద గార్డెన్ స్కూల్), దేవమణి (బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల) వరుసగా మూడు స్థానాల్లో నిలిచారు.

చిత్రలేఖనం: జ్యోత్స్న (జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల), బి.రుతిక (అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల), పి.మేఘన (ఏపీ మోడల్ స్కూల్, పత్తికొండ) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

ఉపన్యాస పోటీలు: అక్షయ (సెయింట్ జోసఫ్ స్కూల్), జి.నవీన్ (ఏపీ గురుకుల బాలుర పాఠశాల), ఆర్.హారిక (యశోద గార్డెన్ స్కూల్) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

క్విజ్ పోటీలు: సమీనాభాను (సెయింట్ జోసఫ్ స్కూల్), ఎస్.రసూల్ (ప్రభుత్వ బాలుర పాఠశాల), సి.షర్మిల (బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల).

వేదమాత గాయత్రీదేవికి పల్లకోత్సవం

శంకరబండ (ఆస్పరి), న్యూస్‌టుడే: శంకరబండ గ్రామ సమీపంలోని రామతీర్థం క్షేత్రంలో కొండపై కొలువైన వేదమాత గాయత్రీదేవి ఆలయ 23వ వార్షికోత్సవం సందర్భంగా రెండో రోజు గురువారం అమ్మవారికి విశేష పూజలు, పంచామృతాభిషేకాలు, లక్ష్మీ, గౌరీ హోమాలను వేదపండితులు అనిల్‌కుమార్‌శర్మ, కర్తలు నిర్వహించారు. అనంతరం దాతలు విరుపాక్షిగౌడ్, రామాంజనేయులు, వేంకటేష్ భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తికి పల్లకోత్సవం చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన యామిని నాట్యకళాబృందం సభ్యులు కూచిపూడి నాట్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. రాత్రి భజన కార్యక్రమాలు చేపట్టారు.

కూచిపూడి నృత్య ప్రదర్శనలో యామినీ కళాబృందం

మాచయ్యస్వామి ఆలయ నిర్మాణానికి తితిదే సహకారం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని దోబిఘాట్ వద్ద తితిదే సహకారంతో రజకుల ఆరాధ్యదైవం మడివాళ మాచయ్యస్వామి దేవాలయం నిర్మాణం త్వరలో చేపడుతున్నట్లు రజక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సావిత్రి తెలిపారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తితిదే జేఈఒ వెంకన్నచౌదరిని గతంలో కలిసి విన్నవించానన్నారు. వారు విధించిన నిబంధనల మేరకు ఆదోని మున్సిపల్ ఛైర్‌పర్సన్ లోకేశ్వరి అధ్యక్షతన జరిగిన ఆదోని పురపాలక కౌన్సిల్ సమావేశంలో ఆలయ నిర్మాణానికి కౌన్సిల్ సభ్యులు తీర్మానించి సహకరించారన్నారు. త్వరలో ఆలయ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

'కబ్జా కాకుండా నేను కాపలా కాస్తా'

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు కబ్జా, అన్యాక్రాంతం కాకుండా నేను కాపలాదారుడిగా ఉండి, భవిష్యత్తు తరాలకు, అభివృద్ధికి అందించేందుకు చొరవ చూపుతానని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. గురువారం ఆదోని మండలం బైచిగేరి గ్రామ ప్రాంతంలో 167వ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న 91 సర్వే సంఖ్యలో శ్మశాన వాటికకు చెందిన 78 సెంట్ల స్థలం 15 రోజుల కిందట కబ్జాకు గురైన అంశం తన దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే రెవెన్యూ దస్త్రాలు పరిశీలించి, ఇది శ్మశాన వాటిక స్థలమని తేలడంతో.. సంరక్షణకు చుట్టూ కంచె వేసి, బోర్డు ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుత స్థలం వెనుకే మరో 13 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని, ఇందులో ఐదెకరాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, మిగిలిన స్థలం ఆర్డీవో కార్యాలయానికి కేటాయిస్తామన్నారు. భాజపాతో పాటు కూటమి శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.

In the Court of the Second Additional District Judge of Kurnool at Adoni
G.O.P.1 of 2026
Between: Chintha Manjunath ...Petitioner
V/s.
To Whom so ever it may concern ...Respondents

నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా 13 సంవత్సరముల వయసు గల మైనర్ యస్.రాజశేఖర్ అనునతడు యస్.చంద్రశేఖర్ బాబు మరియు చింతా విశాలక్షి కుమారుడని, యస్.చంద్రశేఖర్ బాబు ఆదవానిలో గల ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో లైన్‌మ్యాన్‌గా పని చేసేవాడని, అతడు సర్వీసులో ఉండగానే 17-12-2011 నాడు చనిపోయినాడని, అందువల్ల అతని భార్యకు ఫ్యామిలీ పెన్షన్ వచ్చిందని, మైనర్ యస్.రాజశేఖర్ తల్లి క్యాన్సర్ వ్యాధితో 06-05-2024నాడు చనిపోయినదని, అందువల్ల అతడు అనాథైనాడని, అప్పుడు పిటిషనర్ చింతా మంజునాథ్, అతనికి ఆశ్రయమిచ్చాడని, పిటిషనర్ తల్లి, చింతా విశాలాక్షి సొంత అక్కచెల్లెళ్ళని, ఆమె తనకు చిన్నమ్మని, యస్.చంద్రశేఖర్‌బాబు గాని లేక చింతా విశాలాక్షిగాని వారి మైనర్ కుమారుడు యస్.రాజశేఖర్ కొరకు ఏ ఒక్కరిని లీగల్ గార్డియన్‌గా, వీలునామా ద్వారాగాని లేక న్యాయస్థానము ద్వారాగాని నియమింపజేయలేదని, సదరు మైనర్ యస్.రాజశేఖర్ యొక్క యోగక్షేమాలను మరియు అతని ఆస్తిని చూసుకొనుటకు పిటిషనర్ చింతా మంజునాథ్ తప్ప ఇతరులెవ్వరులేరని, 09-05-2025 నాడు మైనర్ యస్.రాజశేఖర్, తన తల్లి మరణాంతరము అతడు ఫ్యామిలీ పెన్షన్ కొల్పోయాడని, అతని జీవనోపాధికిగాని లేక విద్యానభ్యసించుటకుగాని ఎటువంటి ఆర్థిక వనరులు లేవని, ఫ్యామిలీ పెన్షన్ తనకు మంజూరు చెయ్యమని ప్రార్థిస్తు దరఖాస్తును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ.పి.యస్.పి.డి.సి., ఆదవాని వారికి సమర్పించినాడని, 11-08-2025 నాడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.పి.యస్.పి.డి.సి. వారు యస్.రాజశేఖర్ మైనర్ అయినందున, అతడు ఎవరి సంరక్షణలో పెరుగుతున్నాడో వారి గార్డియన్ సర్టిఫికెట్ కోరినందున, పిటిషనర్ చింతా మంజునాథ్, కర్నూలు జిల్లాలోని ఆదవాని గ్రామములో గల మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా కోర్టులో తనను మైనర్ యస్.రాజశేఖర్‌కు లీగల్ గార్డియన్‌గా నియమించమని కోరుతూ ఉత్తర్వులు జారీ చేయమని కోరుతూ G.O.P.1 of 2026 దాఖలు చేసియున్నారు. ఇందు గురించి ఎవరికైన ఆక్షేపణలు ఉన్నయెడల ఈ కోర్టులో 13-02-2026వ తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలను తెలుపవలయునని తెలియజేయడమైనది.

టి.రవీంద్ర, అడ్వకేట్ ఫర్ పిటిషనర్
ఆదవాని. Cell:99891 02101.

ఆదోని జిల్లా సాధించుకుందాం

ఆలూరు, న్యూస్‌టుడే: కలసికట్టుగా పోరాడి ఆదోని జిల్లా సాధించుకుందామని ఐకాసా నాయకులు కత్తి రామాంజినేయులు, భూపేష్, సామాజిక కార్యకర్త కమలాకర్ నాయుడు పిలుపునిచ్చారు. ఆదోని జిల్లా సాధన కోసం ఆలూరులో చేపడుతున్న నిరాహార దీక్షలో గురువారం సీఎస్ఐ చర్చి క్రైస్తవ సంఘం సభ్యులు దేవదానం, జాన్, ప్రభాకర్, రాజశేఖర్, సుందర్‌రాజు, రాజన్న, సంపత్ తదితరులు కూర్చున్నారు. కార్యక్రమంలో ఐకాస నాయకులు రామాంజి, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న సీఎస్ఐ చర్చి క్రైస్తవ సంఘం సభ్యులు

రేపటి నుంచి యడవలి జాతర

యడవలి (మద్దికెర), న్యూస్‌టుడే: యడవలి గ్రామంలో కొలువైన తిమ్మప్ప స్వామి వారి జాతర ఈ నెల 7 నుంచి ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. 8న ఉదయం హోమం, సాయంత్రం స్వామి రథోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెప్పారు.

☛ ఈ నెల 9న రాష్ట్ర స్థాయి రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించనున్నారు. విజేతలకు నగదు, ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నారు.

ఫులె దంపతుల సేవలు చిరస్మరణీయం

ఫులె దంపతుల విగ్రహాలు ఆవిష్కరిస్తున్న దాతలు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ఫులె దంపతులు సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వక్తలు వ్యాఖ్యానించారు. స్థానిక పీఎంశ్రీ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపులే, సావిత్రిబా పులే దంపతుల విగ్రహాలను గురువారం ఆవిష్కరించారు. మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, విగ్రహాల దాత నక్కలమిట్ట శ్రీనివాసులు, మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని చంద్రావతి, ఛైర్మన్ రాజేష్, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు బాలకృష్ణ, నాగసురేంద్ర యాదవ్, మైనార్టీ నాయకులు అన్వర్‌హుసేన్, మహిళా ఐక్య వేదిక నాయకురాలు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

అతివకు చేయూత.. ఆర్థిక భరోసా

◆ పరిశ్రమల ఏర్పాటుకు రాయితీ రుణాలు ◆ పీఎంఎఫ్ఈ కింద ప్రయోజనాలు

ఆలూరు గ్రామీణం, హాలహర్వి, న్యూస్‌టుడే: ఇంట్లోనే ఉంటూ పారిశ్రామిక వేత్తలు కావచ్చు. కూరలు చేయడం, పచ్చళ్ల తయారీ చేయడం, కారం పొడిచేయడం, వడియాలు పెట్టడం వంటివి తెలిస్తే చాలు. సొంతంగా వ్యాపారాలు ప్రారంభించవచ్చు. రైస్‌మిల్లు వంటివి పెట్టుకోవాలనే ఆస్తికి ఉంటే.. అలాంటి వారందరికీ ప్రధాన మంత్రి సూక్ష్మ, ఆహారశుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (పీఎంఎఫ్ఎంఈ) కింద రుణాలు ఇస్తారు. యూనిట్ ఏదైనా దానికయ్యే ఖర్చులో సొంతంగా 10 శాతం మీరు పెట్టుబడి పెడితే చాలు.. ప్రభుత్వం మీకు 35 శాతం రాయితీ ఇచ్చి బ్యాంకు రుణం 55 శాతం అందించేలా చేస్తుంది. దీంతో మీరు పారిశ్రామిక వేత్తగా మారి తోటివారికి ఉపాధి కల్పించే అవకాశం వస్తుంది.

రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు

హాలహర్వి మండలం విరుపాపురం గ్రామంలో రొట్టెల తయారీ మిషన్‌తో మహిళ

మహిళలు తమకు ఇష్టమైన రంగంలో రాణించాలంటే వారు పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా రుణం పొందొచ్చు. వాటిలో పచ్చళ్ల తయారీ, పిండి మరలు, అరటి చిప్స్, రొట్టెలు, కేక్స్, ఇడ్లీ, దోశ పిండి, అప్పడాలు వడియాలు, నూడుల్స్, చీజ్, పన్నీర్, అల్లం వెల్లుల్లి పేస్ట్, నన్నారి, పానీపూరి తయారీ వంటి వాటికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల లోపు వ్యయంతో వీటిని ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. పప్పుల మిల్లులు, తేనే, నూనెల తయారీ, సాస్, చపాతి, పరోటా, పిండి యూనిట్లు, మిల్లెట్ పాస్తా, కాఫీపొడి ప్రాసెసింగ్, చేపలు, మాంసం ప్రాసెసింగ్ వంటి వాటికి రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షలు ఆ పైన పరిశ్రమలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది.

మహిళలకు ప్రోత్సాహకాలు

పొదుపు సంఘాల మహిళలకు ఒక్కొక్కరికి రూ.40వేల చొప్పున సాయం అందిస్తారు. ముడిసరుకు, ప్యాకింగ్, ఇతరత్రా పెట్టుబడిగా ఉపయోగించుకొని తర్వాత పొదుపు సంఘానికి చెల్లించాలి. వీరు కూడా 35 శాతం రాయితీపై రుణం తీసుకొని యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. ఇదివరకే ఉన్న యూనిట్‌ను విస్తరించుకునేందుకు కూడా రుణం ఇస్తుంది. తీసుకున్న వారికి మూడు శాతం రాయితీ వస్తుంది.

ఈ పత్రాలు తప్పనిసరి

ఆధార్ కార్డు, పాన్‌కార్డు, పరిశ్రమ అడ్రస్ ప్రూఫ్, పరిశ్రమ నిర్వహించే భవనం లేదా భూమికి సంబంధించిన యాజమాన్య హక్కు ధ్రువీకరణ పత్రాలు, గడిచిన ఆరు నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్, బ్యాంకు పాస్‌పుస్తకం నకలు, ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న మిషన్‌కు సంబంధించిన షెడ్ కొటేషన్ ఇవ్వాలి.

సద్వినియోగం చేసుకోవాలి

–ఆంజనేయులు, ఏపీఎం, ఆలూరు

18 సంవత్సరాలపైన వయసున్న వారంతా ఈ పీఎంఎఫ్ఎంఈ పథకానికి అర్హులే. ఇందులో బ్యాంకు సిబిల్ బాగుండాలి. అలాంటి వారిని గుర్తించి వారికి రుణం మంజూరు చేస్తారు. పొదుపులో ఉన్న వారికి మంజూరు చేసిన రుణంపై మూడు శాతం వడ్డీ వస్తుంది. పొదుపులో లేని వారికి ఇది రాదు. ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో ఈ పథకం ప్రవేశపెట్టింది. మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావొద్దు

కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత తహసీల్దారు షేక్షావలి

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దని విశ్రాంత తహసీల్దారు షేక్షావలి సూచించారు. కౌతాళం మండలంలోని బదినేహాల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం ప్రేరణ తరగతులను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బదినేహాల్‌కు చెందిన విశ్రాంత తహసీల్దారు షేక్షావలి, కో ఆప్షన్ సభ్యుడు మాబుసాబ్ హాజరయ్యారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.

గురుకులంలో ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు

సి.బెళగల్, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన సి.బెళగల్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ చింతలయ్య తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 11 చివరి తేదీ అని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

సి.బెళగల్, న్యూస్‌టుడే: ?: కృష్ణదొడ్డి గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేక పాఠశాలలోకి శునకాలు, పశువులు వస్తున్నాయి. సత్వరం ప్రహరీ నిర్మించాలి. **- గోకారి, స్థానికుడు**

✔: ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ నిర్మాణం కోసం సర్వశిక్ష అభియాన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం. **-రాణెమ్మ, ఎంపీడీవో, సి.బెళగల్**

బురాన్‌దొడ్డి: ?: గ్రామంలోని వంకలో వంతెన నిర్మాణం చేపట్టి బురాన్‌దొడ్డి నుంచి పెద్దనాటూరుకు రవాణా సదుపాయం కల్పించండి. **- వెంకటప్ప, బురాన్‌దొడ్డి**

✔: కోడుమూరు పంచాయతీరాజ్ శాఖ డీఈఈ దృష్టికి తీసుకెళ్లి వంకలో వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. **- రాణెమ్మ, ఎంపీడీవో, సి.బెళగల్**

నందవరం, న్యూస్‌టుడే: ?: మండల పరిధిలోని నాగలదిన్నె మైనార్టీ కాలనీలో తాగునీటికి సమస్య ఉంది. రోజువారీగా తాగునీరు సరఫరా చేయండి. **- అబ్దుల్ బాషా, నాగలదిన్నె** ✔: సంబంధిత అధికారులకు విషయాన్ని తెలియజేసి, రోజూ తాగునీరు సరఫరా అయ్యేలా చూస్తాం. **- సందీప్, ఈవోపీఆర్డీ**

నిధులిస్తే పశ్చిమం.. అభివృద్ధి పథం

● నేడు కలుగొట్లకు సీఎం రాక

పట్టణంలో వృథాగా ఉన్న తాగునీటి పథకం

ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మండలంలోని కలుగొట్లలో శుక్రవారం పర్యటించనున్నారు. నియోజకవర్గంలో పలు సమస్యలు తాండవిస్తున్నాయి. నిధులిస్తే అభివృద్ధి పనులు వేగవంతమవుతాయి. ప్రధానంగా విద్య, వ్యవసాయం, తాగునీరు, ఇతర సమస్యలు తీరి పశ్చిమ ప్రాంతం అభివృద్ధి బాట పడుతుంది.

బాలికలకు బంగారు భవిత

పట్టణంలోని మాచాని సోమప్ప బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో 3356 మంది విద్యార్థినులు చదువుతున్నారు. వీరిని 50 సెక్షన్లుగా విభజించగా.. గదులు చాలక 16 సెక్షన్లకు చెట్ల కిందే పాఠాలు చెబుతున్నారు.

రూ.6 కోట్లతో మురుగు సమస్యకు చెక్

రూ.44 కోట్లతో 2009లో భూగర్భ మురుగు కాల్వ పనులు మొదలుపెట్టారు. రూ.40 లక్షలతో దాదాపు 120 కిలోమీటర్ల మేర పైపులైన్, మురుగు సెప్టిక్ ట్యాంకులు నిర్మించారు. మ్యాన్ హోల్స్, హౌస్ కాంటాక్ట్ 9 వేలు పూర్తి చేశారు. మరో రూ.ఆరు కోట్లు కేటాయిస్తే పట్టణంలో మురుగు సమస్య ఉండదు.

చదువులకు ఊతం

పట్టణంలోని శ్రీ నీలకంఠేశ్వర, గుడేకల్లు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 'నాడు- నేడు' కింద పనులు చేపట్టేందుకు వైకాపా హయాంలో తరగతి గదులను కూల్చారు. వీటికి రూ.2 కోట్లు కేటాయిస్తే అసంపూర్తిగా ఉన్న 20 తరగతి గదులు పూర్తవుతాయి.

నేతన్నలకు అదే పదివేలు

చేనేత టెక్స్‌టైల్ పార్కు కోసం ప్రభుత్వం బనవాసి ఫారం వద్ద 77 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఇందులో రూ.6.90 కోట్లతో పనులు సాగుతున్నాయి. ఇవి పూర్తయ్యి పారిశ్రామికవేత్తలు, ఇతర వర్గాలను త్వరగా కేటాయిస్తే పదివేల మంది నేతన్నలకు ఉపాధి లభిస్తుంది.

గాజులదిన్నె పూర్తయితే సిరులు

గాజులదిన్నె ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం దాదాపు రూ.52 కోట్లతో పనులు చేపట్టారు. అనంతరం ప్రతిపాదనలు రూ.105 కోట్లకు పెంచారు. రూ.25 కోట్ల బిల్లులు మంజూరు కాక పనులు నిలిపివేశారు.

చేనేతపురిలో దాహార్తి తీరేను

పట్టణంలో తాగునీటి పథకానికి 2019లో తెదేపా హయాంలో దాదాపు రూ.144 కోట్లు మంజూరు చేశారు. అయితే వైకాపా హయాంలో 8 శాతం పనులు చేసి వదిలేశారు. 120 కిలోమీటర్ల మేర పైపులైన్, ఐదు ట్యాంకులు నిర్మిస్తే చేనేతపురి దాహార్తి తీరనుంది.

కదిలిన పసుపు దళం

ప్రమాణ స్వీకారానికి వెళ్తున్న తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడితో తెదేపా శ్రేణులు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో చేపట్టిన తెదేపా జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తెదేపా నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో గురువారం తరలివెళ్లారు. ఎమ్మిగనూరు నుంచి వాహన శ్రేణులతో బయలుదేరిన జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌కు గోనెగండ్ల తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. పూలమాల వేసి సన్మానించారు. ఆయన వాహన శ్రేణి వెంట సుమారు 40 వాహనాల్లో తరలివెళ్లారు.

ఉచిత కంటి శస్త్రచికిత్సలకు 60 మంది ఎంపిక

వృద్ధురాలి కళ్లను పరీక్షిస్తున్న వైద్యుడు డా.హేమంత్ కుమార్

కోసిగి: ఉచిత కంటి వైద్య శిబిరంలో ఎంపిక చేసిన 60 మంది వ్యక్తులకు తేదీల ప్రకారం ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేస్తామని ఎమ్మిగనూరు ఆర్కే ఆసుపత్రి కంటి వైద్య నిపుణుడు హేమంత్ కుమార్ తెలిపారు. కోసిగిలోని మార్కండేయ స్వామి కల్యాణ మండపంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి దాదాపు 200 మంది వరకు రోగులు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నట్లు డా. హేమంత్ కుమార్ తెలిపారు. శిబిరానికి ముఖ్య అతిథిగా కోసిగి ఎస్సై రమేష్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ఎన్టీఆర్ వైద్య సేవ కింద 60 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయాలని గుర్తించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆర్ఎంపీ వైద్యులు లక్ష్మన్న, లక్ష్మీ నారాయణ, గోపాల్ పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచాలి

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రాథమిక పాఠశాల స్థాయిలో విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు జీఎల్ఎఫ్ఎన్ అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చినట్లు కోడుమూరు ఎంఈఓ1 జె.రామచంద్రుడు పేర్కొన్నారు. మండల పరిధిలోని రామచంద్రపురం(కొత్తూరు) ఎంపీపీ పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా రాణించేలా పిల్లలను తయారు చేయలని సూచించారు. ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యమిస్తోందని.. పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలన్నారు. బోధన విధానంపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

తొమ్మిదేళ్ల తర్వాత జలకళ

మండలంలోని హాల్వి ఎస్ఎస్ ట్యాంకు ఎట్టకేలకు జలకళ సంతరించుకుంది. 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వంలో సుమారు రూ.15 కోట్లతో నిర్మించారు. నిర్మాణం పూర్తవగానే 2019లో వైకాపా ప్రభుత్వం వచ్చాక దీని గురించి పట్టించుకోలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో తగిన మోటార్లను ఏర్పాటు చేసి పగలంతా సీపీడబ్ల్యూ పథకానికి, రాత్రంతా ఎస్ఎస్ ట్యాంకుకు నీటిని పంపింగ్ చేస్తున్నారు. – న్యూస్‌టుడే, మంత్రాలయం గ్రామీణం(కౌతాళం)

తెదేపాతోనే బీసీల అభ్యున్నతి

కృష్ణమ్మకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న చరణ్ కుమార్

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బీసీల అభ్యున్నతికి, ఎదుగుదలకు నిరంతరం కృషి చేస్తున్న పార్టీ తెదేపా అని కర్నూలు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ అన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షురాలిగా కర్నూలులో గురువారం ప్రమాణం చేసిన గుడిసె కృష్ణమ్మకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో వాల్మీకిలకు పెద్దపీట వేసిన ఘనత తెదేపాదేనన్నారు. కార్యక్రమంలో సురేష్, రేవుల గోవిందు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో మొదలైన తాగునీటి కష్టాలు

కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు

గూడూరు, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో వేసవికి ముందే తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. మూడు రోజులకోసారి అరకొరగా కుళాయిలకు నీళ్లు వస్తుండటంతో సింగనగేరికి చెందిన మహిళలు గురువారం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో ఆందోళనకు దిగారు. రూ.వేలల్లో పన్నులు వసూలు చేస్తున్నా అధికారులు కనీసం తాగునీటిని సరఫరా చేయలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో నగర పంచాయతీ ఛైర్మన్ జె.వెంకటేశ్వర్లు అధికారులపై మండిపడ్డారు. ఫిబ్రవరిలోనే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో నీటిని ఎలా సరఫరా చేస్తారని ప్రశ్నించారు.

నూతన కార్మిక చట్టాల రద్దుకు డిమాండ్

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 నూతన కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేసి పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు జి.పి.వీరన్న డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 12న ఆశా కార్యకర్తలతో కలిసి సమ్మె నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సమ్మెకు సంబంధించిన వినతిపత్రాన్ని ఆరోగ్య కేంద్రం విస్తరణాధికారి కృష్ణమోహన్‌కు అందజేశారు. ఆశా ఉద్యోగుల సంఘం కార్యదర్శి సుబేదా తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను పెంచాలి

ప్రభుత్వ వైద్యశాల ముందు నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్ల ప్రభుత్వ వైద్యశాలలను గతంలో మాదిరిగానే తిరిగి 30 పడకల వైద్యశాలగా మార్చాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముల్లా కాశింవలి డిమాండ్ చేశారు. గురువారం ప్రభుత్వ వైద్యశాల ముందు కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఆయన ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఆసుపత్రిలో విలువైన ఆపరేషన్ యంత్రాలు, ఎక్స్ రే గది నిరుపయోగంగా ఉందన్నారు. స్థాయి పెంచి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిరసనలో పార్టీ కార్యకర్తలు నజీర్, సోకు, మాబాషా, ఖాజా, గౌస్ బాషా, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్రుని సన్నిధిలో ఆర్ఎస్ఎస్ నాయకుడు

పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల నుంచి జ్ఞాపిక అందుకుంటున్న ముకుంద్ జీ

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ముఖ్య నాయకుడు ముకుంద్ జీ గురువారం సందర్శించారు. క్షేత్రానికి వచ్చిన ఆయన ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను, అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు ఆయనకు జ్ఞాపిక, ఫలమంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.

మైనర్లు రోడ్డెక్కితే జరిమానా తప్పదు

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణంలో పాఠశాల, కళాశాలకు వెళ్లే మైనర్లు ద్విచక్ర వాహనంపై రోడ్డెక్కితే పోలీసులు జరిమానా విధిస్తున్నారు. పట్టణ పోలీసులు వారం రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ ద్విచక్ర వాహనాలపై వెళ్లే మైనర్లను గుర్తించి మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులకు మంత్రణం నిర్వహిస్తున్నారు. పోలీసులు చర్యతో పిల్లల ద్విచక్ర వాహనాల డ్రైవింగ్ కొంత తగ్గింది. సీఎం పర్యటనలో పోలీసులు నిమగ్నమై ఉండటంతో కొందరు ద్విచక్ర వాహనాలతో హల్‌చల్ చేస్తున్నారు. ప్రమాదాల నివారణకు పోలీసులు చర్యలు కొనసాగించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

రేణుకా యల్లమ్మ అవ్వ జాతరకు ఏర్పాట్లు

● రేపు వైభవంగా రథోత్సవం

ఆలయంలో పూజలు అందుకుంటున్న రేణుకా యల్లమ్మ

కోసిగి, న్యూస్‌టుడే: అభయదాతగా ప్రసిద్ధి చెందిన కోసిగి రేణుకా యల్లమ్మ అవ్వ మహారథోత్సవం శనివారం వైభవంగా జరగనుంది. కోసిగిలో వెలసిన యల్లమ్మ అవ్వ మూలవిరాటకు స్థానిక దేవాలయం ఆవరణలో వేలాది మంది భక్త జన సందోహం మధ్య ఉత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తారు. అమ్మవారికి మొక్కులు తీర్చుకునేందుకు ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి వేలాది మంది భక్తులు వస్తుంటారని ఆలయ అర్చకులు తెలిపారు.

200 మంది పోలీసులతో బందోబస్తు

అమ్మవారి రథోత్సవం, జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా శాంతియుతంగా జరుపుకోవాలని కోసిగి ఎస్సై రమేష్ రెడ్డి సూచించారు. ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి, కోసిగి సీఐ మంజునాథ్ ఆధ్వర్యంలో 200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆరుగురు సీఐలు, 12 మంది ఎస్సైలు, 178 మంది సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. జాతర సందర్భంగా నిర్వహించే బండలాగుడు, గుండు ఎత్తుడు, కబడ్డీ, పుట్‌బాల్ పోటీల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జాతరలో భక్తులకు తాగునీరు, వైద్య సౌకర్యాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని పంచాయతీ, వైద్యశాఖ అధికారులకు సూచించారు.

ముగిసిన ఇంటర్ ప్రయోగ పరీక్షలు

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్‌లో అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారంతో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు ముగిసినట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ చింతలయ్య తెలిపారు. గురుకులం, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలలకు చెందిన 112 మంది విద్యార్థులు ప్రయోగ పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.

ఘనంగా సాయిబాబాకు పూజలు

కంబదహల్(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కంబదహల్ గ్రామంలో వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు కాగడా హారతి ఇచ్చారు. సాయంత్రం బాబా ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు.

గడప దాటాలంటే గుండె దడ

○ వీధుల్లో కుక్కల స్వైరవిహారం

గుంపులుగా సంచరిస్తున్న శునకాలు

గూడూరు, గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీధుల్లో గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయపెడుతున్నాయి. దీంతో ఇళ్ల నుంచి జనం బయటి రావాలంటేనే భయపడుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకుని కుక్కల బెడద తప్పించాలని ప్రజలు కోరుతున్నారు. నగర పంచాయతీలోని 20 వార్డుల్లో శునకాలు పదుల సంఖ్యలో సంచరిస్తున్నాయి. రాజవీధి, కొత్త ఎస్సీ కాలనీ, కటిక వీధి, తెలుగు వీధి, కొండవీధి, గొల్లగేరిలో శునకాల బెడద ఎక్కువగా ఉంది. చిన్నారులు, వృద్ధులపై దాడులకు తెగబడుతున్నాయి. శివారులోని డంప్‌యార్డును ఆవాసంగా చేసుకుని అక్కడి వ్యర్థాలు తింటూ మేకలు, గొర్రెలు, పశువులపైనా దాడి చేస్తున్నాయి.

కుక్కకాటుకు ప్రభుత్వాసుపత్రుల్లో టీకాలు అందుబాటులో ఉన్నా కొందరు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా బాధితులకు ప్రాణాంతకమవుతోంది. గతంలో అధికారులు కుక్కలను పట్టి కర్నూలు నగరపాలక సంస్థలో కుక్కల నియంత్రణ విభాగానికి తరలించారు. అక్కడ సంతానోత్పత్తి నియంత్రణకు చర్యలు తీసుకుని వదిలారు. ప్రస్తుతం వాటిని పట్టించుకోక పోవడంతో సంతతి పెరిగిపోతోంది.

పిల్లలకు రక్షణ కరవవుతోంది
- కరీంబాషా, గూడూరు

రోడ్లపై తిరుగుతున్న కుక్కలను చూసి బయటికి రావాలంటే భయంగా ఉంది. పిల్లలు ఒంటరిగా తిరగలేరు. రోడ్లనే ఆవాసంగా చేసుకుని వాహనదారుల వెంట పడుతున్నాయి. అధికారులు కుక్కల బెడద తొలగించాలి.

నియంత్రణకు చర్యలు తీసుకుంటాం
- రమేష్‌బాబు, కమిషనర్

కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేసేలా చర్యలు చేపడతాం. నివాస ప్రాంతాల నుంచే దూరంగా తరలించేలా చూస్తాం. మిగిలిన ఆహార పదార్థాలు వాటికి పెట్టవద్దు. పుంపుడు కుక్కలకు టీకా తప్పనిసరిగా వేయించాలి.

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

నగరపాలక సంస్థ కార్యాలయం మార్పు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : వెంకటరమణ కాలనీలోని ప్రైడ్ ప్లాజాలోకి తాత్కాలికంగా మార్చిన నగరపాలక సంస్థ కార్యాలయానికి కమిషనర్ పి.విశ్వనాథ్ గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నూతన కార్యాలయ భవన నిర్మాణంలో భాగంగా ప్రస్తుత నగరపాలక కార్యాలయ కూల్చివేత పనులు ప్రారంభించాల్సి ఉందన్నారు. దీంతో కార్యాలయాన్ని ప్రైడ్‌ప్లాజాలోకి తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం నుంచి నగరపాలక సేవలు ప్రైడ్‌ప్లాజా నుంచే కొనసాగుతాయని వెల్లడించారు. కర్నూలు నగర ప్రజలు ఈ మార్పును గుర్తించాలని కోరారు. సోమవారం నుంచి వీఆర్ కాలనీలోని కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సంకష్టహర చతుర్థి పూజలు

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : సంకష్టహర చతుర్థిని పురస్కరించుకుని కర్నూలులోని గణపతి ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. గణేశ్‌నగర్‌లోని విజయగణపతి, వినాయక ఘాట్‌లోని విఘ్నేశ్వరుని ఆలయంలో హోమాలు జరిపించారు. పార్కురోడ్‌లోని గోశాల కేంద్రంలో నిర్వహించిన వినాయక వ్రతంలో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85000 05408, పత్తికొండ : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ? : ప్రకాష్‌నగర్, రోజావీధిలో కాలువలు పూడిపోయి మురుగు నిల్వ ఉంటోంది. శుభ్రం చేయాలి. – నవీన్

? : శ్రీనివాసనగర్, నిర్మల్‌నగర్‌లో దోమల బెడద తీవ్రంగా ఉంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. – స్థానికులు ✓: సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం. – నగరపాలక అధికారులు

పార్కుల అభివృద్ధికి చర్యలు

ఎల్ఐసీ కాలనీ పార్కులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలో ఉద్యానవనాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు. ప్రేమ్‌నగర్, ఎంపీఎల్ ఎన్‌క్లేవ్, ఎల్‌ఐసీ కాలనీ, మద్దూర్‌నగర్, సి.క్యాంప్, బిర్లావన్ కాలనీల్లో రూ.1.05 కోట్లతో చేపట్టనున్న ఉద్యానవనాల అభివృద్ధి పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రెండు నెలల్లో పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ఇంజినీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14న అధికారికంగా నిర్వహించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కైలాస్‌నాయక్ కోరారు. నగరంలోని గోర్ బంజారా లంబాడీ సుగాలి కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, నాయకులు నేనావత్ రాము నాయక్, శంకర్‌నాయక్, సుబ్బానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎటుచూసినా వ్యర్థాలు.. ఇదేనా స్వచ్ఛ కర్నూలు

■ వీధుల్లో, రహదారులపై పేరుకుపోతున్న చెత్త ■ పారిశుద్ధ్య లోపంతో నగర ప్రజల అవస్థలు

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : 'స్వచ్ఛ కర్నూలు' సాకారమే లక్ష్యంగా పలు అభివృద్ధి పనులు చేపట్టాం. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం.. పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం అంటూ నగరపాలక అధికారులు చేస్తున్న ప్రకటనలు ప్రచారానికే పరిమితం అయ్యాయి. క్షేత్రస్థాయిలో అపరిశుభ్రత తాండవిస్తోంది. ప్రధాన రహదారుల పక్కన, కూడళ్లు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పెద్దఎత్తున పోగయ్యాయి. విభాగినులపై పెరిగిన మొక్కల కొమ్మలను కత్తిరించి రోడ్లపైనే పడేస్తున్నారు. చెట్ల కొమ్మలను కొట్టించి ఎక్కడికక్కడ కుప్పలుగా వేస్తున్నారు. వాటివల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారాలు, నెలల తరబడి తొలగించకుండా తమాషా చూస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైల్వేస్టేషన్ నుంచి అశోక్‌నగర్‌కు వెళ్లే రహదారి పక్కన కొన్ని రోజులుగా చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాల కుప్పలుగా పోగుపడ్డాయి. ● స్థానిక చిన్న పార్కు సమీపంలోని సెయింట్ జోసఫ్ స్కూల్ వద్ద చెత్త డబ్బాలను రోడ్డుపైనే పెట్టారు. వీటివల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఎస్టీబీసీ కళాశాల ఎదురుగా గిప్సన్‌కాలనీ ప్రధాన రహదారి పక్కన సుమారు నెలరోజులుగా ఎండిన చెట్ల కొమ్మలను పడేశారు. వాటితోపాటే చెత్త పేరుకుపోయింది. వీటివల్ల నిత్యం వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరపాలక అధికారులు, సిబ్బంది ఈ దారిలోనే రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకోవడం లేదు.

పరిశీలన

గిప్సన్‌కాలనీలో నెల రోజులుగా మురుగు కాలువల నిర్మాణం చేపడుతున్నారు. కాలువల నిర్మాణం కోసమని అడ్డుగా ఉన్న చెట్లను నరికేశారు. మూడు వారాలైనా వాటిని తొలగించడం లేదు. అసంపూర్తి పనులు, చెట్ల కొమ్మలు, వ్యర్థాలతో ఇక్కడి వీధులు తీవ్ర అపరిశుభ్రంగా మారాయి.

బాబు జగ్జీవన్‌రామ్ నగర్‌కు వెళ్లే మార్గంలో తొలగించిన పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని పారిశుద్ధ్య సిబ్బంది ప్రధాన రహదారిపైనే వదిలేశారు. వారం రోజులైనా వాటిని తరలించడం లేదు. పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను అక్కడక్కడ కుప్పలుగా పోగేసి నిప్పుపెడుతున్నారని.. దీనివల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని దామోదరం సంజీవయ్య కూడలి నుంచి కేవీఆర్ గార్డెన్స్ వరకు చేపట్టనున్న 340సీ రహదారి విస్తరణలో స్థలాలు పోయే యజమానులు నగరాభివృద్ధికి సహకరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ కోరారు. గురువారం ఆయన సంతోష్‌నగర్ చెక్‌పోస్టులోని ఓ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు.

కల్లూరు గ్రామీణ : వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని జనసేన నాయకుడు చింతా సురేష్‌బాబు ఆరోపించారు. బిర్లా కాంపౌండ్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్ల అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ : అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 9న కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర కార్యదర్శి చిన్నప్ప పిలుపునిచ్చారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : నగర శివారులోని దిన్నదేవరపాడు పంచాయతీలో ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడిన ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణిరెడ్డి, భారతి డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.

ఉద్యానవనం.. పచ్చదనం కనం

నగరంలోని ఎన్‌సీసీనగర్ సమీపంలో ఉన్న రామచంద్రనగర్ పార్కు అధ్వానంగా మారింది. దీని చుట్టూ ప్రహరీ నిర్మించిన నగరపాలక సంస్థ అధికారులు ఇక్కడ ఎలాంటి అభివృద్ధి చేయలేదు. పిచ్చిమొక్కలు, కంపచెట్లు పెరిగి విషపురుగుల సంచారం పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేసేవారు. ఈ నేపథ్యంలో ఇటీవలే పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేశారు. ఇందులో పచ్చదనం పెంపొందించి చిన్నపిల్లలు ఆడుకునేందుకు ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అంజిబాబు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీపీ హాల్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సదస్సులో వారు మాట్లాడారు. అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్ల కారణంగా కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి సునియకుమార్, బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సంఘం నాయకుడు రామరాజు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఈనెల 12న తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కల్లూరు కాలనీల ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు నంద్యాల జిల్లా తెదేపా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చెప్పారు. నగరంలోని 36వ వార్డులో రూ.60 లక్షలతో, 37వ వార్డులో రూ.1.80 కోట్లతో చేపట్టనున్న మురుగు కాలువల నిర్మాణానికి గురువారం ఆమె శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు.

ప్రాజెక్టుల నిర్మాణంతోనే వలసల నివారణ

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో వలసలను నివారించాలంటే వేదవతి, ఆర్డీఎస్, గుండ్రేవుల సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని న్యూ కర్నూలు జిల్లా డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు డా.కూసుపాటి తిరుపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలులో రిమ్స్ లేదా సీబీనిమ్స్ పేరుతో మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్, హైకోర్టు బెంచ్, న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. హైదరాబాద్- బెంగళూరు నగరాలకు మధ్యలో ఉన్న కర్నూలును ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్ స్టేడియాలను నిర్మించాలన్నారు. కర్నూలు- నంద్యాల, కర్నూలు- మంత్రాలయం మార్గాల్లో రైల్వేలైన్లు అభివృద్ధి చేయాలని కోరారు. ఈ డిమాండ్లను శుక్రవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం కలుగొట్ల గ్రామానికి రానున్న సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు గురువారం ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.

స్పందించారు.. స్తంభాలు సరిచేశారు

విరిగిన స్తంభం స్థానంలో ఏర్పాటు చేసిన కొత్త పోల్

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : నగర పరిధిలోని విష్ణు టౌన్‌షిప్‌లో ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను ఎట్టకేలకు విద్యుత్తు శాఖ అధికారులు సరిచేశారు. విరిగిన స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో కూలే స్థితిలో ఉన్న స్తంభాలపై ఈనెల 1న 'ఈనాడు'లో 'ఒరిగిన స్తంభాలు.. వణుకుతున్న జనాలు' శీర్షికతో చిత్రవార్త ప్రచురితమైంది. కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి, బళ్లారి రోడ్ ఏఈ సంజీవరెడ్డి స్పందించి ఒరిగిన స్తంభాలను సరిచేశారు. విరిగిపోయిన స్తంభం స్థానంలో కొత్తది ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించారు.

స్పందనకు వందనం

పాఠశాలల్లో శుభ్రత పాటించకుంటే చర్యలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నీరు తాగే ప్రదేశాలను శుభ్రంగా ఉంచకపోతే చర్యలు తప్పవని సమగ్ర శిక్షా ఏపీసీ లోకరాజు ఉపాధ్యాయులను హెచ్చరించారు. 'శుద్ధ జలం.. బడిపిల్లలకు దూరం' శీర్షికన 'ఈనాడు'లో ఈనెల 5న ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. నగరంలోని ప్రభుత్వ టౌన్ మోడల్ పాఠశాలను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ప్రభుత్వం ఇస్తున్న గ్రాంట్‌తో శుభ్రత పనులు చేపట్టాలన్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన ఆర్వో ప్లాంట్లు పాడైతే వాటి వివరాలు తమకు ఇవ్వాలన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై సర్వజన వైద్యశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక అధికారులు ఆర్ఎఫ్‌వో భూపాల్‌రెడ్డి, డీఎఫ్‌వో అవినాష్ జయసింహ, ఏడీఎఫ్‌వో చిన్నబజారు ఆధ్వర్యంలో ఆసుపత్రిలో తనిఖీలు చేశారు. అనంతరం ఆసుపత్రిలో వివిధ విభాగాల సిబ్బందికి మంటలను ఆర్పే విధానంపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులు, సిబ్బంది బయటకు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ఎగ్జిట్ పాయింట్ల వద్ద ఎలాంటి అడ్డంకుల్లేకుండా చూడాలని ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లుకు సూచించారు.

డాక్టర్ ప్రియాంకను అభినందిస్తున్న ప్రిన్సిపల్ చిట్టినరసమ్మ

రాష్ట్రస్థాయిలో కేఎంసీ విద్యార్థిని ప్రతిభ

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : విశాఖపట్నంలో ఈనెల 1న జరిగిన పీడియాట్రిక్ సర్జన్ తెలుగు రాష్ట్రాల సదస్సులో కర్నూలు వైద్య కళాశాలలో పీడియాట్రిక్ సర్జరీ చదువుతున్న పీజీ విద్యార్థిని డాక్టర్ ప్రియాంక పత్ర సమర్పణలో ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా గురువారం పీడియాట్రిక్ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో ప్రియాంక వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మను కలిశారు. ప్రిన్సిపల్ వారిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరిచరణ్, పీడియాట్రిక్ సర్జరీ విభాగం వైద్యులు పాల్గొన్నారు.

వైద్య వృత్తి పవిత్రమైన సేవ

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : వైద్య వృత్తిని ఓ ఉద్యోగంగానే కాకుండా పవిత్రమైన సేవగా భావించాలని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ, ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. స్థానిక వైద్య కళాశాలలోని న్యూలెక్చరర్స్ గ్యాలరీలో నైతిక విలువలపై వైద్యులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. వైద్యులపై రోగులకు ఉండే నమ్మకాన్ని కాపాడటం ప్రతి డాక్టర్ బాధ్యత అన్నారు. రోగులకు వైద్యం అందించే క్రమంలో ఎలాంటి అపోహలకు తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరించడం ద్వారా వైద్య వ్యవస్థపై ప్రజలకు గౌరవం పెరుగుతుందన్నారు.

మిర్చి గరిష్ఠ ధర రూ.33,509

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో గురువారం ఎండుమిర్చి సూపర్-10 రకం క్వింటా గరిష్ఠ ధర రూ.33,509 పలికింది. బ్యాడిగ మిర్చి రూ.26,619, మిర్చి దేవనూరు డీలక్స్ రూ.23,229తో అమ్ముడుపోయాయి. వేరుసెనగకాయలు రూ.9,117, పొద్దు తిరుగుడు విత్తనాలు రూ.4,860, ఆముదాలు రూ.6,069, వాము రూ.27,188, వాము పొట్టు రూ.4,440, మొక్కజొన్నలు రూ.1,650, కందులు రూ.8,201, కందుల వడకలు రూ.4,639, శనగలు రూ.5,709, ఉల్లి రూ.1,519, కొర్రలు రూ.2,789, మినుములు రూ.8,609, సజ్జలను రూ.2,326 గరిష్ఠ ధరలకు వ్యాపారులు కొనుగోలు చేశారు.

18 నుంచి రోజా దర్గా ఉరుసు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : నగరంలోని ప్రకాష్‌నగర్‌లో ఉన్న బాబా హజ్రత్ సయ్యద్‌షా ఇస్హాక్ సనావుల్లా ఖాద్రీ (రోజాదర్గా) ఉరుసు ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి సయ్యద్‌షా దాదాబాషా ఖాద్రీ తెలిపారు. ఉరుసుకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను గురువారం స్థానిక రోజాదర్గాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఆహ్వాన పత్రాలు ఆవిష్కరిస్తున్న దర్గా కమిటీ సభ్యులు

18న గంధోత్సవం, 19 ఉరుసు, ఖవ్వాలి, 20న జియారత్ ఉంటాయన్నారు. కార్యక్రమంలో మత పెద్దలు మాసుం సాహెబ్, ఖలీలుల్లా సాహెబ్, సలాం తదితరులు పాల్గొన్నారు.

సబ్‌రిజిస్ట్రారు కార్యాలయాల్లో సౌకర్యాలు కల్పించండి

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : రూ.కోట్ల ఆదాయం అందిస్తున్న కర్నూలు, కల్లూరు సబ్‌రిజిస్ట్రారు కార్యాలయాల్లో వసతులు కల్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, నాయకులు కోరారు. ఈమేరకు గురువారం వారు స్థానిక కలెక్టరేట్‌లో డీఆర్వో వెంకటనారాయణమ్మను కలిసి వినతిపత్రం సమర్పించారు. నిత్యం వందలాది మంది ప్రజలు, రైతులు ఆయా కార్యాలయాలకు వస్తుంటారని తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వృద్ధుల కోసం లిఫ్ట్ సౌకర్యం కల్పించాలన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు గొందిపర్ల మాజీ సర్పంచి ఆంజనేయులు, ఈశ్వరయ్య, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర, లవకుశ పాల్గొన్నారు.



డీఆర్వోకు వినతిపత్రం ఇస్తున్న ఏపీ రైతు సంఘం నాయకులు

జీఎన్ఎం పరీక్ష కేంద్రం తనిఖీ

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు వైద్యకళాశాలలో జనరల్ నర్సింగ్, మిడ్ వైఫరీ వార్షిక పరీక్షలు జరుగుతున్న కేంద్రాన్ని ఆసుపత్రి పర్యవేక్షకుడు డా.వెంకటేశ్వర్లు గురువారం తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. నర్సింగ్ పర్యవేక్షకురాలు సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : వ్యవసాయ మార్కెట్‌లో పంట ఉత్పత్తుల తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని మార్కెట్ కమిటీ సెక్రెటరీ ఆర్.జయలక్ష్మి వ్యాపారులు, కాటాదారులను హెచ్చరించారు. సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు శివన్న, కేశవరెడ్డి, నగేష్, క్రిస్టోఫర్‌తో కలిసి గురువారం ఆమె పంట ఉత్పత్తులను తూకాలు వేసే కాటాలను తనిఖీ చేశారు. తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఫిర్యాదులు చేయాలని రైతులకు సూచించారు.



కాటాలను పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ సెక్రెటరీ జయలక్ష్మి

ఉపాధిహామీ పథకాన్ని పునరుద్ధరించాలి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ఉపాధిహామీ పథకాన్ని పునరుద్ధరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాంభూపాల్, జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ కోరారు. సీపీఎం ఆధ్వర్యంలో కల్లూరు మండల తహసీల్దారు కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎ.కృష్ణ, కె.మధు తదితరులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీరామ్‌జీ పథకాన్ని రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి నాగన్న డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలంటూ ఓర్వకల్లు ఎంపీడీవో కార్యాలయం ఎదుట పార్టీ నాయకులు గురువారం ధర్నా చేశారు.

ప్రజా సంఘాల నాయకులకు నోటీసులు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 6వ తేదీ ఎమ్మిగనూరు మండలం కలుగొట్లకు రానున్న సందర్భంగా పోలీసు అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం కర్నూలులో ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా సంఘాల నాయకులకు బీఎన్ఎస్ 132 సెక్షన్ కింద నోటీసులు జారీ చేశారు. శుక్రవారం ఉదయం పలువురిని ముందస్తు అరెస్టులు చేస్తారనే ప్రచారం జరుగుతోంది.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, KURNOOL

G.O.P. No: 7/2026

(In the matter of Minors C.A.Divya, C.A.Mahesh Babu)

C.A.Anasuya **...Petitioner**

-VS-

V.Uma Devi **...Respondent**

GENERAL NOTICE

It is to inform to the public in general that the above petitioner filed the above G.O.P. praying the Hon'ble Court to appoint her to act as gurdian to the minor children and to dispose the property for the welfare of the minor children. If any person having any objection in this regard may appear before the Hon'ble Court and may file such objections personally or by engaging an advocate on 23-02-2026 at 10 AM.

SCHEDULE PROPERTY

Plot situated in Kurnool district, Kurnool Sub-Division, B.Thandrapadu Grama Panchayat, in Maaruti Mega Hills, bearing number 217 and 218 Sy.No: 171/6. Extent: 266.66 Sq.yards. **East:** Plot No. 219, **West:** 30 feet Road, **North:** Plot No-243, 244 and 245, **South:** Plot No-216.

Sd/- **D.BHASKARA REDDY**
D.SATYANARAYANA REDDY
Advocates, Kurnool.
Cell: 98853 17313

IN THE COURT OF THE Prl.Sr.Civil Judge, Kurnool.

E.P.No-38/2023 In O.S.No.191/2018

B.Venkataramana ..D.Hr

V/s

K.Swamy setty, S/o K.Subbaiah Setty, H.No.2-68, Pusuluru(V), Naikallu(P), Kalluru(M),Kurnool(Dt) ..J.Dr

O.21, R.66 Notice to J.Dr

పై నెంబర్ E.P.లో D.Hr, J.Dr తాలుకు షెడ్యూలు ఆస్తిని జప్తిచేసి వేలంనకు తెచ్చినాడు. వేలం షరతులు నిర్ణయించుటకుగాను 6-03-2026 తేదీన వాయిదా ఉన్నది J.Dr అయిన నీకు ఆక్షేపణ ఉన్న పై తేదిన పగలు 10.30గం॥కు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

షెడ్యూలు: Land Situated at Pusuluru Village, Kalluru Mandal in Kurnool District with Sub Registration of Guduru in Sy.No162/1 for an Extent of Ac. 1-1500 with the following.

Boundaries: East: Land of N.Krishna Reddy, **West:** Land of K.Somanna & K.Chinna venkateswarlu, **North:** Pilligoondla and Chinna Nakkala vagu, **South:** Land of K.Sesharaih Setty.

Total Extent Ac. - 1.1500

Market Value Rs.2,00,000/- Per Acre.

Ameena Value Rs. 6,00,000/-

కోర్టువారి ఉత్తర్వు మేరకు

Y.N.మూర్తి, D.Hr.అడ్వకేటు,

కర్నూలు సెల్: 93477 12835

చదరంగంలో చిచ్చరపిడుగులు

☛ జాతీయస్థాయిలో విద్యార్థుల ప్రతిభ

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఏకాగ్రత.. చురుకుదనంతో పాటు మేధాశక్తిని పెంపొందించే చదరంగం క్రీడలో కర్నూలు నగరానికి చెందిన దర్శిల్, జోషిత్‌రెడ్డి అద్భుత ప్రతిభ చూపుతున్నారు. ఆసక్తితో ఆట నేర్చుకుని.. నిత్య సాధన ద్వారా ప్రావీణ్యం సాధించారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచి పతకాలు అందుకుంటున్నారు. 2025- 26 క్రీడా ఏడాదిలో మెరుగైన ఫిడే రేటింగ్ సాధించి ప్రత్యేక గుర్తింపుపొందారు.

దర్శిల్.. మెరుపుల్

నగరంలోని కృష్ణానగర్‌కు చెందిన వేణుమాధురి, శ్రీధర్ దంపతుల కుమారుడు అంగడి దర్శిల్ 8వ తరగతి చదువుతున్నాడు. చెస్ పట్ల ఆసక్తితో రెండేళ్ల నుంచి శిక్షకుడు ఇమామ్‌హుసేన్ వద్ద తర్ఫీదు పొందుతూ పోటీల్లో రాణిస్తున్నాడు. ● 2024 అక్టోబరు 17న విజయవాడలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-12 రాష్ట్రస్థాయి చదరంగం టోర్నమెంట్‌లో కాంస్య పతకం సాధించాడు. ● 2025 జనవరి 22న కాకినాడ జిల్లాలో పెద్దాపురంలోని జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఐదో స్థానంలో నిలిచాడు. ● 2025 ఏప్రిల్ 26 నుంచి 30వ తేదీ వరకు విజయవాడలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బిలో 1800 ఫిడే క్లాసికల్ రేటింగ్ చదరంగం పోటీల్లో ప్రతిభ చూపాడు. అంతర్జాతీయ ఫిడే సంస్థ విడుదల చేసిన జాబితాలో 1563 రేటింగ్ సాధించాడు. ● 2025 అక్టోబరు 17న కర్నూలు నగర శివారులోని కేవీ సుబ్బారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఫిడే ర్యాపిడ్ రేటింగ్ పోటీల్లో రాణించి అంతర్జాతీయ స్థాయిలో 1412 రేటింగ్ సాధించాడు. ● ఈనెల 1న బళ్లారిలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో కాంస్య పతకం అందుకున్నాడు.

శెభాష్ జోషిత్

నగరంలోని మద్దూర్‌నగర్‌కు చెందిన ఉమాదేవి, శివరామిరెడ్డి దంపతుల కుమారుడు జోషిరెడ్డి ఆరో తరగతి చదువుతున్నాడు. మూడేళ్లు చదరంగం సాధన చేస్తున్న ఈ విద్యార్థి పోటీల్లో ప్రతిభ చూపుతున్నాడు. ● 2024 అక్టోబరు 22న విజయవాడలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-9 రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో కాంస్య పతకం గెలుపొందాడు. ● 2025 జనవరి 22న కాకినాడలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ఆరో స్థానంలో నిలిచాడు. ● 2025 సెప్టెంబరు 27న రాజమహేంద్రవరంలో జరిగిన భారతీయ నవీన క్రీడా ఉత్సవ్ (బీఎన్‌కేయూ) అంతర్జాతీయ క్లాసికల్ రేటింగ్ అండర్-9 విభాగంలో రజత పతకం అందుకున్నాడు. ● 2025 డిసెంబరు 16న తమిళనాడు రాష్ట్రం కరూర్‌లో జరిగిన ఫిడే రాపిడ్ రేటింగ్ అండర్-9 విభాగంలో స్వర్ణ పతకం, నగదు బహుమతి గెలుపొందాడు. ● ఈనెల 1న బళ్లారిలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఐదో స్థానంలో నిలిచాడు.

కర్నూలు- బి జట్టు భారీ స్కోరు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : యువ క్రికెటర్లను ప్రోత్సహించడమే లక్ష్యంగా జిల్లాస్థాయిలో ఎం.ఎ.ఇస్పాన్ మెమోరియల్ అండర్-14 క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.కేజీ గోవిందరెడ్డి తెలిపారు. స్థానిక డీఎస్ఏ స్టేడియంలో కర్నూలు- బి, నంద్యాల- బి జట్ల మధ్య గురువారం జరిగిన మ్యాచ్‌ను క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి దేవేంద్రగౌడ్, మేనేజర్ రమేష్‌బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన కర్నూలు- బి జట్టు మొదటి ఇన్నింగ్‌లో 228 పరుగులు చేసింది. మనోజ్‌రెడ్డి అద్భుతంగా ఆడి 99 పరుగులు చేశారు. షేక్ రజియా సుల్తానా 50 పరుగులు చేసి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగింది. నంద్యాల- బి జట్టు మొదటి ఇన్నింగ్ ప్రారంభించి ఆట ముగిసే సమయానికి 37 పరుగులు చేసింది.

99 పరుగులు చేసిన మనోజ్‌రెడ్డి

50 పరుగులు చేసిన షేక్ రజియా సుల్తానా

కొడుకు నెట్టేయడంతో కిందపడి తండ్రి మృతి



ఎద్దుల దేవదానం (పాతచిత్రం)

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : కుమారుడు బలంగా నెట్టేయడంతో కిందపడిపోయిన తండ్రి తీవ్ర గాయాలతో మృతి చెందిన ఘటన కర్నూలు నగర పరిధిలోని బాలాజీనగర్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీకి చెందిన ఎద్దుల దేవదానం అలియాస్ దేవరాజు (70) ఏపీఎస్పీ బెటాలియన్-2లో స్వీపర్‌గా పనిచేసి 2011లో ఉద్యోగ విరమణ పొందారు. అతనికి ఐదుగురు సంతానం ఉన్నారు. నాలుగో సంతానమైన ఎద్దుల రవికుమార్ గురువారం సాయంత్రం తండ్రితో గొడవపడ్డాడు. ఇద్దరి మధ్య జరిగిన తోపులాటలో దేవదానం కిందపడిపోయారు. ఆయన తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న కర్నూలు తాలూకా పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

మృత్యుబడ్డీ

- జాతీయ రహదారులపైనే వాహనాల నిలుపుదల
- రాత్రి వేళల్లో గుర్తించలేక ఢీకొనడంతో ప్రమాదాలు

☛ తాళ్లూరు నుంచి వెల్లంపల్లి జాతీయ రహదారిపైకి ద్విచక్ర వాహనంపై వస్తున్న యువకులు ఆగి ఉన్న లారీని ఢీకొన్నారు. ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు.

☛ సింగరాయకొండ మండలం కనుమళ్ల వద్ద రహదారిపై నిలిపిన లారీని వెనుక పెళ్లి బృందంతో వస్తున్న మినీ వ్యాను బోల్తా పడింది. వ్యానులో ప్రయాణిస్తున్న పది మంది గాయాలతో బయటపడ్డారు.

ఇటీవల సింగరాయకొండ మండలం కలికివాయి వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో బోల్తా పడిన కారును పరిశీలిస్తున్న పోలీసులు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 16వ నంబరు జాతీయ రహదారిపై దాబాలు, అల్పాహారశాలల వద్ద ఇష్టానుసారంగా వాహనాలు నిలిపేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారిపై వాహనాలు నిలిపిన విషయాన్ని గుర్తించలేక ద్విచక్రవాహనాలు, కార్ల చోదకులు వాటిని ఢీకొని మృత్యువాత పడుతున్నారు. ప్రధానంగా రాత్రి వేళల్లో జాతీయ రహదారిపైనే లారీలను నిలిపేసి చోదకులు నిద్రపోతున్నారు. టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాల నిలుపుదలకు రెండు వైపులా ప్రత్యేక స్థలం ఉన్నప్పటికీ అక్కడ నిలపడంలేదు. వల్లూరమ్మతల్లి ఆలయం వద్ద లారీల నిలుపుదలకు 12 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. అక్కడకు వెళ్లే మార్గం సక్రమంగా లేక వినియోగంలో లేకుండా పోయింది. కనీసం రహదారి అంచు కూడా దిగకుండా వాహనాలు నిలుపుతుండడం ప్రమాదాలకు కారణమవుతోంది.

– ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే బృందం

టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద రహదారిపై నిలిపిన వాహనాలు

ఎక్కడెక్కడ..

▶ మేదరమెట్ల వద్ద నామ్ రహదారి కలిసేచోట దాబాలుండడంతో రహదారిపైనే వాహనాలు నిలిపేస్తుండడంతో పార్కింగ్ సమస్య ఎదురవుతోంది. ▶ మద్దిపాడు మండలంలో గ్రోత్ సెంటరుకిరువైపులా వాహనాలు నిలుపుదల చేయడంతో ప్రమాదకరంగా మారింది. ఇక్కడ అల్పాహారశాలలు రహదారిపైనే ఉండడంతో వాహనాలు నిలిపేస్తున్నారు. ▶ వెల్లంపల్లిలో పండ్ల దుకాణాలకు ఇరువైపులతోపాటు కొష్టాలు వద్ద విజయవాడ వైపు వాహనాలు నిలిపేస్తున్నారు. ▶ ఏడుగుండ్లపాడు, దొడ్డవరప్పాడు, ఒంగోలు బైపాస్ వద్ద రహదారులపైనే వాహనాలు నిలిపేస్తున్నారు. ▶ టంగుటూరు టోల్‌గేట్ వద్ద అటు నెల్లూరు వైపు, ఇటు ఒంగోలు వైపు వాహనాలు నిలిపేస్తుండడంతో ఇటీవల పొగమంచు నేపథ్యంలో ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ▶ సింగరాయకొండ మండలం మూలగుంటపాడు, కనుమళ్ల, కలికివాయి దగ్గర వాహనాలు నిలిపేస్తుండడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. ▶ సింగరాయకొండ నుంచి వెళ్లేటప్పుడు ఉలవపాడులోకి అడుగుపెట్టేటప్పుడు, మన్నేటికోట అడ్డ రోడ్డు వద్ద, కరేడు ఇసుక ర్యాంపు వద్ద జాతీయ రహదారిపై వాహనాలు నిలుపుతున్నారు. ▶ గుడ్లూరు మండలం చేవూరులో హోటళ్లు, టీస్టాళ్లు ఉన్నచోట రోడ్డుపై వాహనాలు నిలిపేస్తున్నారు.

మేల్కొలిపితేనే ముప్పు తప్పేది

● జాతీయ రహదారులపై ఆగి ఉన్న వాహనాలు ఎప్పటికప్పుడు కదిలేవిధంగా చూస్తే ప్రమాదాల ముప్పు తప్పుతుంది. ● గస్తీలో ఉన్న కొంతమంది పోలీసు సిబ్బంది పశువుల రవాణా, వరి కోత యంత్రాలు వంటివి వెళ్తుంటే వాటిని అడ్డుకుని డబ్బులు వసూలు చేయడంపైనే దృష్టి పెడుతున్నారు. కొందరు చెట్ల కింద ఆపేసి చరవాణుల్లో గడుపుతున్నారు. ● అధికారికంగా కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలిపేవిధంగా లారీ, ఇతర వాహన చోదకులను అప్రమత్తం చేయాల్సి ఉంది.

పట్టు తప్పితే బతుకులు కూలిపోతాయ్!

సామగ్రిని తరలించాల్సిన వాహనంలో కిక్కిరిసిపోయి ప్రమాదకర ప్రయాణం సాగిస్తున్నారు. కంభం పట్టణంలోని జాతీయ రహదారిపై ఓ లగేజీ ఆటోలో పరిమితికి మించి కూలీలను ఎక్కించుకుని ఇలా ప్రమాదకరంగా ప్రయాణం సాగిస్తున్నారు. వాహనం ఏ మాత్రం అదుపు తప్పినా పెద్ద ప్రమాదం జరగక తప్పదు. ఇలాంటి ప్రయాణాలపై పోలీసులు నిత్యం అవగాహన కల్పిస్తున్నా వాహనచోదకులు తీరు మారడంలేదనడానికి ఈ చిత్రమే నిదర్శనం. –న్యూస్‌టుడే, కంభం

సింహ వాహనంపై వేణుగోపాలుడు



తర్లుపాడులో రుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం సింహ వాహనంపై స్వామివారు నరసింహ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఈవో చెన్నకేశవరెడ్డి, పలువురు దాతలు, పట్టణ ప్రముఖులు, పెద్దసంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.. –న్యూస్‌టుడే, తర్లుపాడు

ఆర్‌ఏడీ పథకంతో అదనపు ఆదాయం

ఉద్యాన రైతులకు ప్రభుత్వం భరోసా

న్యూస్‌టుడే, తర్లుపాడు

ఉద్యాన రైతులకు అదనపు ఆదాయం సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పథకం ప్రవేశపెట్టింది. పండ్ల తోటలు సాగుచేసే కర్షకులకు ప్రకృతి వ్యవసాయంతోపాటు అదనపు ఆదాయాన్ని సమకూర్చేందుకు వర్షాధార ప్రాంత అభివృద్ధి (ఆర్‌ఏడీ) పథకం అమలు చేయనుంది. జిల్లాలోని మార్కాపురం మండలం మాలివంతునిపాడు, చింతగుంట్ల, తిప్పాయిపాలెం, నాయుడిపల్లి, తర్లుపాడు మండలం సీతానాగులవరం, తాడివారిపల్లి, మీర్జాపేట, లక్ష్మక్కపల్లి గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. పథకంలో భాగంగా స్వయం వ్యవసాయ పద్ధతుల్లో ప్రకృతి సేద్యం చేసుకునేందుకు ప్రభుత్వం రైతులకు రాయితీలివ్వనుంది. ఇందులో భాగంగా వానపాముల ఎరువు తయారీతోపాటు తేనెటీగల షెడ్ల ఏర్పాటుకు రాయితీలివ్వనుంది. ప్రతి షెడ్‌పై ప్రభుత్వం రూ.30 వేలు రాయితీ కింద అందిస్తుందని ఇన్‌ఛార్జి డీపీవో బాలాజీ నాయక్ వివరించారు. మార్కాపురం, తర్లుపాడు మండలాల్లో ఇప్పటికే 66 మంది రైతులను గుర్తించి యూనిట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

తర్లుపాడు మండలంలో సాగవుతున్న తైవాన్ జామ

ఇదేం బస్టాండు?

అధ్వాన పరిస్థితులపై జేసీ ఆగ్రహం

మార్కాపురం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో మరుగుదొడ్ల అధ్వానం ఉండడంతో పాటు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంపై సంయుక్త కలెక్టర్ పి.శ్రీనివాసులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కాపురం ఆర్టీసీ బస్టాండును గురువారం ఆయన అధికారులతో కలిసి అకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండు ఆవరణలోని మరుగుదొడ్లతో పాటు మూత్రశాలలు అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని, తక్షణమే పరిశుభ్రత పనులు చేపట్టాలని సూచించారు. బస్టాండులో మరుగుదొడ్ల వినియోగానికి రూ.10 తీసుకుంటున్నారని పలువురు ప్రయాణికులు ఫిర్యాదు చేయడంతో సిబ్బందిపై మండిపడ్డారు. మరోసారి ఇలాంటి ఫిర్యాదులొస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనవెంట ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ వెంకటశివరామిరెడ్డి, ఇన్‌ఛార్జి ఆర్టీసీ డీఎం లావణ్య తదితరులున్నారు.

ఆర్టీసీ బస్టాండు పరిసరాలను పరిశీలిస్తున్న జేసీ శ్రీనివాసులు, అధికారులు

చేతిపంపుల మరమ్మతులకు క్రాష్

▶ వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

న్యూస్‌టుడే, కలెక్టరేట్

వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ఈ నెల 1వ తేదీ నుంచి మార్చి 15వ తేదీ వరకు ప్రకాశం, మార్కాపురం జిల్లాల వ్యాప్తంగా క్రాష్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చేతి పంపులతోపాటు, రక్షిత తాగునీటి పథకాలను వినియోగంలోకి తీసుకురావాలన్నది కార్యక్రమం ఉద్దేశం. గ్రామాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేతి పంపులే కీలకం. వేసవిలో అధిక శాతం గ్రామాల్లో తాగునీటి పైపు లైన్లు మరమ్మతులకు గురవుతుండడంతో రోజుల తరబడి సరఫరా నిలిచిపోతోంది. ఈ నేపథ్యంలో వాడుక నీటి కోసం స్థానికంగా ఉండే చేతి పంపులపైనే ఆధారపడనున్నారు. వినియోగ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏటా వేసవికి సన్నద్ధత క్రమంలో ముందస్తుగా చేతి పంపులకు (బోర్లు) మరమ్మతులు చేస్తున్నారు.

కొత్తపట్నంలో తాగునీటి బోరుకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

సామగ్రికి మండల పరిషత్తు నిధులు

'క్రాష్' కార్యక్రమం కింద బోర్ల మరమ్మతులకు అవసరమైన సామగ్రిని కొనుగోలు చేసేందుకు మండల ప్రజాపరిషత్తు నిధులు కేటాయించనున్నారు. ఇటీవలే మండల పరిషత్తులకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావడంతో అందులోని 15 శాతం నిధులను తాగునీటి అవసరాలకు కేటాయించారు. గ్రామాల్లో అంచనా మేరకు ప్రతి మండలంలోనూ సరాసరిన రూ.5 లక్షల నిధులతో గొట్టాలు తదితర పరికరాలు కొనుగోలు చేశారు. అవసరమైతే గ్రామ పంచాయతీల నుంచి మరో 15 శాతం నిధులు ఖర్చు చేయనున్నారు.

నిరుపయోగంగా 5,222 బోర్లు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 729 గ్రామ పంచాయతీల్లో మొత్తం 13,345 తాగునీటి బోర్లు ఉండగా, నీటి వనరుల లభ్యత లేని కారణంగా ఇప్పటికే 5,222 బోర్లు ఎండిపోయాయి. వీటికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురానున్నారు. రక్షిత తాగునీటి పథకాలు, మినీ రక్షిత మంచినీటి పథకాలు, డైరెక్ట్ పంపింగ్ పథకాలు మొత్తం 4,655 ఉండగా, ప్రస్తుతం 697 తాగునీటి పథకాల నీటివనరులు పూర్తిగా ఎండిపోవడంతో నిరుపయోగంగా మారాయి. ప్రత్యేకించి పశ్చిమ ప్రకాశం మండలాల్లో చేతి పంపులకు పూడికతీత కార్యక్రమం చేపడుతున్నా పెద్దగా ప్రయోజనం ఉండటంలేదు. ఈ ఏడాది వేసవికి మార్కాపురం, తర్లుపాడు, పొదిలి, కొనకనమిట్ల, దొనకొండ మండలాల్లోని 35 గ్రామాల్లో ట్యాంకర్లతో తాగునీటి సరఫరా నిమిత్తం గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ప్రణాళిక చేశారు. ఇందుకు రూ.1.12 కోట్ల నిధులతో అంచనాలు రూపొందించారు.

మందుబాబులపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. మద్యం తాగి బండెక్కితే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలతో హడలెత్తిస్తున్నారు. 2024తో పోలిస్తే 2025లో పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహించి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకున్నారు. మోతాదుకు మించి మద్యం తాగి ఆ మత్తులో వాహనాలు నడుపుతున్నవారిపై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయి. కొన్ని కేసుల్లో జైలుకు పంపడానికి కూడా వెనుకాడటం లేదు. 2024తో పోలిస్తే 2025లో జైలుశిక్షల సంఖ్య గణనీయంగా పెరిగింది. –న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

మద్యం తాగి బండెక్కితే జేబు గుల్లే!

- 2024తో పోలిస్తే 2025లో మూడురెట్ల జరిమానా
- కారాగారమూ తప్పదంటున్న పోలీసు అధికారులు

రహదారి ప్రమాదాల్లో అధిక శాతం మద్యం మత్తులో జరుగుతున్నవే ఉంటున్నాయి. రక్తంలో మద్యం శాతం 30 మిల్లీగ్రాములు దాటితే శిక్షకు అర్హుడు. మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడితే తొలిసారి రూ.10 వేలు జరిమానా, ఆరు నెలల జైలుశిక్ష విధించే అవకాశం ఉంది. అదే వ్యక్తి రెండోసారి పట్టుబడితే రూ.15 వేలు జరిమానా, రెండేళ్లదాకా జైలుశిక్ష విధించవచ్చు. గతంలో జరిమానా రూ.2 వేలు ఉండేది. ప్రస్తుతం జరిమానాలు భారీగా పెరగడమే కాకుండా జైలుశిక్షల విషయంలో న్యాయస్థానాలు కఠినంగానే వ్యవహరిస్తున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 90, 100 రోజుల జైలుశిక్షలు విధించిన ఉదంతాలున్నాయి.

ఒంగోలులో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

తనిఖీలు ముమ్మరం

మద్యం తాగి వాహనాలు నడిపేవారిని ఉపేక్షించేది లేదు. ఆ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలోనూ తనిఖీలు జరుగుతున్నాయి. ఈ తరహా కేసులపై న్యాయస్థానాలు సైతం కఠినంగా వ్యవహరిస్తున్నాయి.

– ఎస్.జగదీష్; ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, ఒంగోలు

గత రెండేళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఇలా..

సంవత్సరం	పరీక్షలు చేసినవి	పరీక్షలు కేసులు	జరిమానా (రూ.కోట్లలో)	జైలుశిక్షలు పడినవి
2024	4,136	2,978	0.60	20
2025	5,808	3,363	1.77	57

వంతెన.. ప్రమాదపుటంచున!

ప్రకాశం, మార్కాపురం జిల్లాల మధ్య ముండ్లమూరు సమీపంలోని చిలకలేరు వాగుపైనున్న వంతెన ప్రమాదకరంగా తయారైంది. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వంతెన రక్షణ స్తంభాలతోపాటు అంచులు కొట్టుకుపోయాయి. వంతెనపై రహదారి సైతం తారు లేచిపోయి గుంతలమయంగా తయారైంది. నిత్యం పొదిలి, దర్శి, అద్దంకి తదితర ప్రాంతాల నుంచి వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ వంతెనకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని వాహనచోదకులు, ప్రయాణికులు కోరుతున్నారు. –ఈనాడు, ప్రకాశం

మహాశివరాత్రికి ఏర్పాట్లు

మార్కాపురం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన మార్కాపురం, త్రిపురాంతకం ప్రాంతాల్లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సంయుక్త కలెక్టర్ పి.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రముఖ క్షేత్రమైన త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం దేవాదాయశాఖ సహాయ కమిషనర్ పి.పానకాలరావు మాట్లాడుతూ త్రిపురాంతకేశ్వరస్వామి రథోత్సవానికి వేలాది మంది భక్తులు తరలివస్తారని, భక్తుల సౌకర్యార్థం రూ.10, రూ.100, రూ.250 టిక్కెట్లు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. భక్తులకు భోజన వసతి, మజ్జిగ ప్యాకెట్లు, చిన్నారులకు వేడి పాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

తాళ్లూరు, న్యూస్‌టుడే : కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఏపీ మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. వారం రోజుల్లో కొనుగోళ్లు ప్రారంభించాలని నిర్ణయించినట్లు మార్క్‌ఫెడ్ డీఎం హరికృష్ణ తెలిపారు. ప్రకాశం జిల్లాలో 19, మార్కాపురం జిల్లాలో 30 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. రైతులు సీఎం యాప్‌లో ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని డీఎం సూచించారు. ఇప్పటికే 2,977 మంది రైతులు 13,443 ఎకరాల్లో సాగు చేసిన 6,402 మెట్రిక్ టన్నుల కందులను విక్రయించేందుకు నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం క్వింటాకు రూ.8 వేలు మద్దతు ధర ప్రకటించిందని, రైతులు విక్రయించిన రెండు, మూడ్రోజుల్లోపే నగదును నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

WANTED PRO'S
PUBLIC RELATION OFFICERS
Young and dynamic candidates with, pleasing manners and convincing skills,
(OWNING A TWO WHEELER ESSENTIAL)
Attractive Salary for deserving Candidates
A REPUTED SCHOOL IN ONGOLE.
Cell: 99859 99501

చెట్టే కదాని నరికేయలేదు



పచ్చని చెట్లు...ప్రగతికి మెట్లు అని ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా చెట్లను నరికేస్తున్న ఘటనలు అనేకం నిత్యం చూస్తున్నాం. అలాంటిది తర్లుపాడులోని ఆర్‌ఎంపీ నరసింహారెడ్డి తన ఇంటి నిర్మాణంలో అడ్డుగా ఉన్న వేపచెట్టును నరకకుండా దాని చుట్టూ కొంత స్థలం వదిలేసి పూర్తి చేశారు. ఈ చెట్టు వీధి వాసులకు నీడనిస్తోందని, అలాంటి చెట్టును నరకడం ఇష్టం లేక ఇంటి నిర్మాణంలోనే సరిపడా ఖాళీ స్థలం వదిలి ఇంటిని పూర్తి చేశానని ఆయన తెలిపారు. 'వృక్షో రక్షతి రక్షితః' సూత్రాన్ని పాటిస్తున్న ఆర్‌ఎంపీని అందరూ అభినందిస్తున్నారు.

–న్యూస్‌టుడే, తర్లుపాడు

ఆసుపత్రికి అస్వస్థత!

- 13 మంది వైద్యులతో నెట్టుకొస్తున్న మార్కాపురం జీజీహెచ్
- ఇటీవల 53 మంది వైద్యసిబ్బందిని బదిలీ చేసిన ప్రభుత్వం

మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్) పూర్తిస్థాయిలో వైద్యులు, వైద్యసిబ్బంది లేక కునారిల్లుతోంది. రోగులకు వైద్యసేవలు అందకపోగా, వైద్యులు, వైద్య సిబ్బందిని ప్రభుత్వం పీపీపీ విధానం పూర్తిగా అమల్లోకి రాకముందే ఇతర ప్రాంతాలకు బదిలీ చేసింది. ఒక్కసారిగా 53 మంది వైద్య సిబ్బందిని పిడుగురాళ్ల జీజీహెచ్‌కు బదిలీ చేయడంతో రోగులకు వైద్యసేవలందించేందుకు కనీస సిబ్బంది లేని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో ఇక్కడ రోగులకు వైద్యసేవలందకపోవడంతో ప్రైవేటు వైద్య శాలలకు పరుగులు పెడుతున్నారు. గతంలో ప్రతి రోజు 600 వరకు ఓపీ నమోదవుతుండగా, ప్రస్తుతం 200కు పడిపోయింది. గతంలో ఆసుపత్రికి మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, దర్శి నియోజకవర్గాలతోపాటు శ్రీశైలం, సున్నిపెంట, ఆత్మకూరు ప్రాంతాల నుంచి కూడా పేద రోగులు వచ్చేవారు. ప్రస్తుతం మార్కాపురం ప్రాంత వాసులు మాత్రమే వస్తుండడం గమనార్హం.

– న్యూస్‌టుడే, మార్కాపురం

ఆసుపత్రిలో ఖాళీగా దర్శనమిస్తున్న పడకలు

కొద్దిమంది వైద్యులతోనే...

మార్కాపురం జీజీహెచ్‌కి అనుసందానంగా వైద్యకళాశాల ఉప్పప్పుడు అన్ని రకాల విభాగాలకు చెందిన 75 మంది వైద్యులు ఉండేవారు. ప్రస్తుతం వైద్యశాలలో జనరల్ మెడిసిన్ వైద్యులు ఇద్దరు, జనరల్ సర్జన్ ముగ్గురు, చర్మవ్యాధుల నిపుణులు ఒక్కరు, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు ఇద్దరు, చిన్న పిల్లల వైద్యులు ఇద్దరూ, చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు ఒక్కరు, దంత, స్త్రీల వైద్య నిపుణులు ఒక్కరు చొప్పున ఉన్నారు. ఇలా కేవలం 13 మంది మాత్రమే విధుల్లో ఉన్నారు. గతంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే కాన్పులు ఎక్కువగా జరిగిన రికార్డు ఆసుపత్రికి ఉంది. అటువంటిది ప్రస్తుతం గైనకాలజిస్ట్ ఒక్కరు మాత్రమే ఉండడంతో కాన్పుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది.

పడకలన్నీ ఖాళీ...

మార్కాపురం జీజీహెచ్‌లో 420 పడకలుండగా, ప్రస్తుతం 80 శాతం ఖాళీగా ఉన్నాయి. ఐపీ పూర్తిగా తగ్గిపోయింది. రోజుకు వైద్యశాలలో 30 నుంచి 40 మంది వరకు మాత్రమే రోగులు ఉంటున్నారు. ఉన్న వైద్యులు కూడా ఎక్కువగా బయట ప్రైవేటు వైద్యశాలల్లో సగం సమయం గడుపుతుండడంతో వైద్యశాలకు వచ్చే రోగుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. ప్రమాదం జరిగినా, ఆయాసంతో వచ్చినా ఒంగోలు రిమ్స్‌కి రిఫర్ చేస్తున్నారు. ఈ విషయమై వైద్యశాల పర్యవేక్షణాధికారి డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉన్న వైద్యులతో రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నామన్నారు. వైద్యశాలలోని 53 మంది వైద్య సిబ్బంది బదిలీని నిలుపుదల చేయాలని ప్రభుత్వానికి నివేదించామన్నారు.

(c) eenadu

ఎంపీ మాగుంటతో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు

దిల్లీలో మన ప్రజాప్రతినిధులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు దిల్లీ పర్యటనకు వెళ్లారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి దేశ రాజధానిలోని ఆయన నివాసంలో బుధవారం రాత్రి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తోపాటు, జిల్లాలోని తెదేపా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులకు ఆతిథ్యం ఇచ్చారు. అనంతరం పార్లమెంట్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, బీఎన్.విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఏలూరి సాంబశివరావు, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఎం.ఎం.కొండయ్య, ఇన్‌ఛార్జులు గూడూరి ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మి, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే అటవీ విస్తీర్ణం వృద్ధి

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: హరితాంధ్రప్రదేశ్ సాధనలో ప్రజలు, సంబంధిత ప్రభుత్వ శాఖలు చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం పెంపుపై స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు ఆయా శాఖల నుంచి డిమాండ్ తెలుసుకోవాలన్నారు. ఆ మేరకు మొక్కలు సరఫరా చేసి నాటించడంతోపాటు, వాటిని పర్యవేక్షించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న స్థలాల్లో అడవుల పెంపకానికి సమర్థంగా వినియోగించుకునేలా భాగస్వాములు దృష్టి సారించాలని దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి ప్రకాశంలో అటవీ విస్తీర్ణం 37 శాతం ఉందని, 2030 నాటికి మరో 7 శాతం జోడించాల్సి ఉందని జిల్లా అటవీ అధికారి రాజశేఖర్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో వినోద్ కుమార్, డీఈవో రేణుక, ఆర్‌ఐవో ఆంజనేయులు, డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతకు ప్రత్యేక చర్యలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఒంగోలు-కర్నూలు రహదారిలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో తగిన భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా రహదారి భద్రతా కమిటీ సూచించింది. ఇటీవల ఈ రోడ్డు గురించి 'ఈనాడు'లో కథనాలు ప్రచురితం కావడంతో గురువారం అధికారుల బృందం ప్రర్యటించింది. ఒంగోలు నుంచి చీమకుర్తి మండలం మర్రిచెట్లపాలెం ముసి నది వంతెన వరకు వారు పరిశీలించారు. చీమకుర్తి బైపాస్ రెండు వైపులా, కె.వి.పాలెం కూడలిలో తక్షణం ఐమాక్స్ వీధి దీపాలు ఏర్పాటు చేయించాలని పురపాలక సంఘం అధికారులకు సూచనలు చేశారు. దెబ్బతిన్న చోట్ల మరమ్మతులు చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. స్థానిక బస్టాండు కూడలిలో ప్రయాణ ప్రాంగణం ముందు ఆక్రమణలు తొలగింపచేసి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలన్నారు. సంతనూతలపాడు చెరువు మైనంపాడు మలుపుతోపాటు ఆయా ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కమిటీలో సభ్యులైన డీటీసీ ఆర్.సుశీల, పంచాయతీ రాజ్ ఎస్ఈ జి.అశోక్, డీపీటీవో జి.సత్యనారాయణ, ర.భ.శాఖ ఈఈ గోపీనాయక్, ఎంవీఐ సురేంద్ర ప్రసాద్, చీమకుర్తి సీఐ డి.ప్రసాద్, ఎస్సైలు కృష్ణయ్య, అజయ్ బాబు, ఆయా శాఖల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

చీమకుర్తి బైపాస్ రోడ్డు తూర్పు వైపు కూడలిలో పరిశీలిస్తున్న కమిటీ సభ్యులు

మాటలతో మెప్పించు.. వక్తగా రాణించు

☛ పాఠశాల స్థాయిలో మొదలైన పోటీలు ☛ జేవీవీ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

విద్యా బుద్ధులతోపాటు, చక్కని మాటతీరు విద్యార్థుల ఎదుగుదలకు దోహదపడుతుంది. అత్యధిక మార్కులు సాధించినా కొందరు నలుగురిలో మాట్లాడాలంటే వణికిపోతారు. తనకు తెలిసిన విషయాలను ఇతరులకు చక్కగా వివరించాలంటే ముందు ధైర్యంగా మాట్లాడగలగాలి. దానివల్ల ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణించవచ్చు. దీనికోసం జన విజ్ఞాన వేదిక ఈ ఏడాది ఒక కొత్త కార్యక్రమాన్ని చేపట్టింది. వక్త-26 పేరుతో పాఠశాలల్లో ప్రసంగ పోటీలు నిర్వహిస్తోంది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పోటీలు నిర్వహించడంతోపాటు, విద్యార్థులకు దీనివల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడానికి ప్రణాళిక రూపొందించారు. తక్కువ సమయంలో సులువుగా, స్పష్టంగా విషయాన్ని చెప్పగలిగేలా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని జేవీవీ రాష్ట్ర బాధ్యులు కొల్లా మధు, సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.

హెచ్‌ఎంపాడు కేజీబీవీలో వక్తృత్వ పోటీలో మాట్లాడుతున్న విద్యార్థిని

ఎవరికి ఏయే అంశాలంటే..

సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో వక్త పోటీలు నిర్వహిస్తారు. ప్రస్తుతం జిల్లాలోని 300 పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సైతం పోటీలు నిర్వహిస్తారు. పాఠశాల, మండల స్థాయిలో 'నీకు నచ్చిన దేశ నాయకుడు, ప్లాస్టిక్-కాలుష్యం, ఆహారపు అలవాట్లు, నీకు నచ్చిన శాస్త్రవేత్త, నేటి విద్యావిధానం' తదితర అంశాలను ఇచ్చారు. జిల్లా స్థాయిలో 'భవిష్యత్తుపై కృత్రిమ మేధ ప్రభావం, పోటీ ప్రపంచంలో నైపుణ్యాల ఆవశ్యకత, శాస్త్ర సాంకేతికత అంశాలు, రాష్ట్ర స్థాయిలో సోషల్ మీడియా ప్రభావం, పర్యావరణ కాలుష్యం, భారత రాజ్యాంగ ఆవిర్భావం ఎలా జరిగింది'.. తదితర అంశాలపై ప్రసంగ పోటీలు నిర్వహిస్తారు. మండలస్థాయి విజేతలకు పుస్తకాలు, జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి పుస్తకాలు, ల్యాప్‌టాప్‌లు, రాష్ట్రస్థాయిలో నగదు బహుమతులు అందజేస్తారు. ఈ నెల 26 లోపు జిల్లా స్థాయిల్లో పూర్తిచేసి 27, 28 తేదీల్లో గుంటూరులో తుది పోటీలు జరుపుతారు. ఈ సందర్భంగా వివిధ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థి ఆంగ్లం, తెలుగు భాషల్లో తనకు ఇచ్చిన అంశాన్ని చక్కగా వివరించగలిగే నైపుణ్యం ఉంటే ప్రపంచంలో ఎక్కడైనా రాణించవచ్చన్నారు.

10 సెంట్ల స్థలం ప్రభుత్వానికి విరాళం

శివకుమారిని సన్మానిస్తున్న మార్కాపురం తహసీల్దారు చిరంజీవి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం మండలం భూపతిపల్లి గ్రామంలో కందురు శివకుమారి అనే మహిళ తమ గ్రామంలో గ్రామ ఆరోగ్య క్లినిక్ నిర్మాణానికి 10 సెంట్ల స్థలం పట్టా భూమిని సుమారు రూ. 30లక్షల విలువ చేసే ఆస్తిని ప్రభుత్వానికి దానం చేసింది. ఆ భూమిని రెవెన్యూ రికార్డుల్లో 'గ్రామ ఆరోగ్య క్లినిక్‌గా మార్చి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు చిరంజీవి దాత శివకుమారి, భర్త శ్రీనివాసరెడ్డిని మార్కాపురం ఎమ్మార్వో కార్యాలయంలో సత్కరించారు. శివకుమారి మాట్లాడుతూ.. గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ఈ సహకారం ఒక చిన్న ప్రయత్నం మాత్రమేనని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టమీదిపల్లి సహకార సంఘం అధ్యక్షుడు నాసర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి డిగ్రీ మూడో సెమిస్టర్ మూల్యాంకనం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఏకేయూ పరిధిలోని డిగ్రీ మూడో సెమిస్టర్ మూల్యాంకనం శుక్రవారం నుంచి స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా కళాశాలలో జరుగుతుందని క్యాంప్ అధికారి డి.కల్యాణి పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే మూల్యాంకనానికి డ్యూటీ ఆర్డర్లు పొందిన అధ్యాపకులు తప్పక హాజరు కావాలన్నారు. అన్ని సబ్జెక్టుల సమాధాన పత్రాలు కేటాయించినట్లు తెలిపారు. సంబంధిత అధ్యాపకులను ప్రిన్సిపాళ్లు రిలీవ్ చేసి పంపాలని కోరారు.

రేపు నవోదయ ప్రవేశ పరీక్ష

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం శనివారం ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ సి.శివరామ్ పేర్కొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 9 కేంద్రాల్లో పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 11.15 నుంచి మధ్యాహ్నం 1.45 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, విద్యార్థులు గంట ముందుగానే కేంద్రాల వద్దకు రావాలన్నారు. ఎవరైనా హాల్ టిక్కెట్టు రాకపోతే కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ప్రతిభకు దక్కిన పురస్కారాలు

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పోటీల్లో అయిదు పాఠశాలల నుంచి 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో పోటీలు జరిగాయి. పోటీలకు ముఖ్య అతిథులుగా ఎంఈవో పి.ఆంజనేయులు, ఎస్సై చౌడయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఖాశీం బాషా హాజరై విద్యార్థులకు బహుమతులు అందించారు.

వ్యాసరచన: ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎస్కే ఉమైజ (ప్ర.ఉ.పాఠశాల), కె.మహేష్ (నలంద), సీహెచ్ ధనుష్ ఆదిత్య (కృష్ణవేణి) నిలిచారు. **చిత్రలేఖనం:** జాహ్నవి (ప్ర.ఉ.పాఠశాల), చందన (కృష్ణవేణి), ఎస్.లావణ్య (చైతన్య) తొలి మూడు స్థానాలు సాధించారు. **ఉపన్యాసం:** ఎస్.జాజ్‌షారోన్ (నలంద), డి.హన్నా ఏంజెల్ (కృష్ణవేణి), వై.బ్లెస్సీవిశ్వాస్ (నలంద) విజేతలుగా నిలిచారు. **క్విజ్:** బి.వరుణ్‌రెడ్డి (నలంద), ఎం.తేజస్విని (నలంద), వి.ఎస్తేరీ (ప్ర.ఉ.పాఠశాల) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు.

విజేతలతో అధికారులు, ఉపాధ్యాయులు

మాట్లాడుతున్న ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, పక్కన జనసేన నాయకులు

'కులాల మధ్య చిచ్చుకు జగన్ కుట్ర'

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారా లేదా అనేది చర్చించడానికి జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని ఒడా ఛైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ గుంటూరు పర్యటన సభ్య సమాజం తలదించుకునే రీతిలో ఉందన్నారు. ఎన్‌డీడీబీ, సిట్ నివేదికల్లో నెయ్యిలో కల్తీ జరిగిందని స్పష్టంగా చెప్పినా వైకాపా నాయకులు బుకాయిస్తున్నారన్నారు. చేసిన పనికి సిగ్గు పడాల్సింది పోయి రోడ్డుకెక్కి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని బూతులు తిడుతున్నారన్నారు. అంబటి రాంబాబు బూతులు జగన్‌కు పవిత్రమైన మాటలుగా ఉన్నాయన్నారు. వైకాపాకు ప్రజాసమస్యలు పట్టవని, రాష్ట్రంలో కులాల మధ్య చిచ్చురేపి లబ్ధిపొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. పవన్‌పై అవాకులు, చవాకులు పేలితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ సమావేశంలో కనిగిరి పార్టీ ఇన్‌ఛార్జి నాగరాజు, పొందిల శ్రీదేవి, పల్లా ప్రమీల, పర్వతరెడ్డి కిషోర్, కల్యాణ్ ముత్యాల తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు భైరవకోనలో ఏర్పాట్లు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనలో మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎం.పానకాలరావు గురువారం ఆయా పనులను పరిశీలించారు. భక్తులకు ఏ స్థాయిలోనూ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈవో డి.వంశీకృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికార ప్రతినిధి శివప్రసాద్‌రెడ్డి, పక్కన తెదేపా నాయకులు

అరాచకవాదులను పరామర్శించడం సిగ్గుచేటు

కనిగిరి, న్యూస్‌టుడే: వైకాపా నాయకుల అరాచకాలను సమర్థిస్తూ వారి పరామర్శలకు మాజీ ముఖ్యమంత్రి జగన్ వెళ్లడం సిగ్గుచేటని తెదేపా ఒంగోలు పార్లమెంటరీ కమిటీ జిల్లా అధికార ప్రతినిధి యారవ శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. కనిగిరి అమరావతి మైదానంలో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. దళిత, మైనార్టీలను చంపి డోర్ డెలివరీ చేసిన నాయకులను, బాలుడిని చంపిన వ్యక్తులను, ముఖ్యమంత్రి చంద్రబాబును అసభ్య పదజాలంతో దూషించిన అంబటి రాంబాబును పరామర్శించడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. కల్తీ నెయ్యి ఘటన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కొత్త నాటకం ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని... ఇప్పటికే 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. సమావేశంలో కమిటీ కార్యదర్శి షేక్ షరీఫ్, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు అచ్చాల రవి, తెదేపా నాయకులు సుబ్బారావు, లక్ష్మయ్య, శ్రీనివాసరెడ్డి, నజీముద్దీన్, మాల్యాద్రి, కోటి, రాహుల్ యాదవ్ తదితరుల పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని జింక మృతి

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గుర్తుతెలియని వాహనం ఢీకొని జింక మృతి చెందిన సంఘటన 16వ నంబరు జాతీయ రహదారిపై సింగరాయకొండలో గురువారం వేకువజామున చోటుచేసుకుంది. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల మేరకు.. స్థానిక శానంపూడి గ్రామ అడ్డరోడ్డు వద్ద ఒంగోలు మార్గంలో జింక మృతిచెందిన సమాచారం అందుకున్న హైవే సిబ్బంది.. సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోలీసుస్టేషన్‌కు తరలించారు. అనంతరం స్థానిక పశుసంవర్ధక కార్యాలయం వద్ద ఒంగోలు అటవీ శాఖ అధికారి శశిభూషణరావు ఆధ్వర్యంలో శవపరీక్ష నిర్వహించి, సమీప కనుమళ్ల అటవీ ప్రాంతంలో పూడ్చిపెట్టారు. దాహం వేసినప్పుడు జింకలు బహిరంగ ప్రదేశాలకు వస్తుంటాయని, ఈ క్రమంలో ప్రమాదం జరిగి ఉంటుందని చెప్పారు.

మూడు కిలోల గంజాయి స్వాధీనం

చీమకుర్తి, ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: చీమకుర్తి మండలం మర్రిచెట్లపాలెంలో అక్రమంగా గంజాయి అమ్మకాలు చేస్తున్న అయిదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి మూడు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ డి.ప్రసాద్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల మేరకు..మర్రిచెట్లపాలెంలో బిహార్ రాష్ట్రానికి చెందిన అయిదుగురు వ్యక్తులు గంజాయి అమ్మకాలు చేస్తున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్ సీఐ సుధాకర్, చీమకుర్తి సీఐ ప్రసాద్‌లు తమ సిబ్బందితో దాడి చేశారు. మధ్యవర్తుల సమక్షంలో గంజాయి అమ్మకాలు చేస్తున్న వారిని అరెస్టు చేసి 3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఏఎస్సై మహబూబ్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రయల్ వేస్తానని చెప్పి.. బైకుతో ఉడాయించి!

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ట్రయల్ వేస్తామని చెప్పి రూ.3.75 లక్షల విలువైన బైకుతో గుర్తు తెలియని వ్యక్తి ఉడాయించిన సంఘటన ఒంగోలులో గురువారం జరిగింది. తాలూకా పోలీసులు కథనం ప్రకారం.. కొరిశపాడు మండలం తిమ్మనపాలెం గ్రామానికి చెందిన అన్నంగి ఆంజనేయులు ఈ విలువైన ద్విచక్ర వాహనం కొనుగోలు చేశారు. దానికి సంబంధించిన పత్రాల నిమిత్తం గురువారం ఒంగోలులోని షోరూం వద్దకు వచ్చారు. బండి పార్క్ చేస్తున్న సమయంలో అతని వద్దకు గుర్తుతెలియని ఆగంతకుడు వచ్చాడు. తాను కూడా ఇదే తరహా బైక్ కొనుగోలు చేయాలని అనుకుంటున్నానని, ఒకసారి ట్రయల్ వేసి చూస్తానని చెప్పడంతో ఆంజనేయులు నమ్మి తన బైకు తాళాలు అతని చేతిలో పెట్టాడు. వాహనం స్టార్ట్ చేసిన ఆగంతకుడు మెరుపు వేగంతో అక్కడి నుంచి దూసుకెళ్లాడు. తిరిగి వెనక్కి రాలేదు. తాను మోసపోయానని గ్రహించిన ఆంజనేయులు ఈ ఉదంతంపై తాలూకా పోలీసులను ఆశ్రయించారు. సీఐ విజయ్‌కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: నిధులు దుర్వినియోగానికి సంబంధించి సంతమాగులూరు మండలం మామిళ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.డానియేలును సస్పెన్షన్ చేస్తూ కలెక్టర్ పి.రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. మార్గదర్శకాల ప్రకారం ఇంటి పన్ను ఆన్‌లైన్‌లో జమ చేయాలి. కానీ పన్నుల కింద సుమారు రూ.లక్ష వసూలు చేసి సొంత ఖర్చులకు వినియోగించారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో మండల అధికారులు విచారణ చేపట్టి కలెక్టర్‌కు నివేదించారు. కొంత కాలంగా గ్రామ కార్యదర్శి డానియేలు విధులకు రావడం లేదు. సదరు దస్త్రాలు కూడా పంచాయతీకి అప్పగించలేదు. దీంతో విచారణ నివేదిక ఆధారంగా గ్రామ కార్యదర్శిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

విద్యాంజలిలో భాగస్వాములు కావాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పిల్లల కోసం అమలు చేస్తున్న విద్యాంజలిలో అందరూ భాగస్వాములు కావాలని డీఈవో సీవీ.రేణుక సూచించారు. స్థానిక ప్రకాశం భవన్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో గురువారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజం, వాలంటీర్లను దేశంలోని ప్రభుత్వ పాఠశాలలతో నేరుగా అనుసంధానం చేయడమే విద్యాంజలి ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడం జరుగుతుందని వివరించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ఇతర దాతల సహాయంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సమగ్ర శిక్షా జిల్లా ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ అనిల్‌కుమార్, ఏఎంవో నాగేంద్ర నాయక్‌తోపాటు, ఉమ్మడి జిల్లాలోని ఎంఈవోలు, ఎస్జీవోలు, ఎస్ఎంసీ ఛైర్మన్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో రేణుక

అమరావతి తరలివెళ్లిన ఉద్యోగులు

రాష్ట్ర మహాసభకు బయలుదేరిన జిల్లా ఉద్యోగులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం జరిగిన ఏపీ జేఏసీ అమరావతి 4వ రాష్ట్ర మహాసభకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో రెవెన్యూ, ఇతర శాఖలకు చెందిన ఉద్యోగులు తరలివెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొత్తం 13 బస్సులతోపాటు, కార్లలో 800 మంది ఉద్యోగులు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి జిల్లా అధ్యక్షుడు పి.మధుసూదనరావు, ప్రధాన కార్యదర్శి పోలయ్య, సంఘం నాయకులు ఆర్.వాసుదేవరావు, ఊతకోలు శ్రీనివాసరావు, సత్యసాయి శ్రీనివాసరావు, రాజేష్ పాల్గొన్నారు.

పొగాకు క్యూరింగ్‌లో జాగ్రత్తలు తప్పనిసరి

పొగాకు రైతులకు సూచనలిస్తున్న అధికారులు

పొదిలి, న్యూస్‌టుడే: పొగాకు రైతులు క్యూరింగ్‌లో జాగ్రత్తలు పాటించి నాణ్యమైన దిగుబడిపై దృష్టి సారించాలని బోర్డు ఒంగోలు ప్రాంతీయ మేనేజరు ఎస్.రామారావు పేర్కొన్నారు. పొదిలి వేలం కేంద్రం పరిధిలోని గోగినేనివారిపాలెం, తలమల్ల, చింతగుంపల్లి, కంభాలపాడు గ్రామాల్లోని పొగాకు తోటలు, క్యూరింగ్ తీరును గురువారం పరిశీలించారు. పక్వానికి వచ్చిన ఆకులనే రెలవాలన్నారు. క్యూరింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండి అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. క్యూరింగ్ చేసిన ఆకును చిన్న చిన్న మండెలుగా వేసి.. ఎప్పటికప్పుడు వాటిని తిరగేయాలన్నారు. తద్వార నాణ్యత దెబ్బతినకుండా ఉంటుందన్నారు. ప్రస్తుతం అదును దాటినందున కొత్తగా సాగు చేయొద్దని తెలిపారు. పేనుబంక, పొగమల్లె నివారణ చర్యలు తెలియజేశారు. రైతుమిత్ర బృందం సభ్యులు, పొదిలి వేలం కేంద్రం నిర్వహణాధికారి గిరిరాజ్‌కుమార్, ఐటీసీ, జీపీఐ డీఎంలు జి.వెంకటరావు, యు.శ్రీనివాసరావు, పొలిశెట్టి కంపెనీ మేనేజరు ఎ.రామాంజనేయులు, బోర్డు క్షేత్ర, సాంకేతిక సహాయకులు బసవరాజు, సమయుద్దీన్, మౌనిక, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులకు యావజ్జీవ జైలు

ఒంగోలు న్యాయవిభాగం, జె.పంగులూరు, న్యూస్‌టుడే: జె.పంగులూరు మండలం కొండమూరుకు చెందిన చిలంకూరి అనంతారెడ్డి హత్య కేసులో నిందితులైన చిలంకూరి వెంకటకృష్ణారెడ్డి, భీమనాథం దిలిప్‌రెడ్డిలకు ఒంగోలు మూడో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎ.పూర్ణిమ యావజ్జీవ జైలు శిక్ష విధించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.వి.రామేశ్వరరెడ్డి గురువారం తెలిపిన వివరాల ప్రకారం.. హతుడికి, వెంకటకృష్ణారెడ్డికి చాలా కాలంగా భూ వివాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో అనంతారెడ్డి తన ఇంటి దగ్గర నిర్మించిన ప్రహరీ మరో వివాదానికి కారణమైంది. దీంతో కృష్ణారెడ్డి, అనంతారెడ్డిపై పగ పెంచుకున్నారు. 2019 ఏప్రిల్ 8వ తేదీ రాత్రి సమయంలో అనంతారెడ్డి తన స్నేహితుడితో కలిసి రేణంగివరం నుంచి కొండమూరు వెళుతుండగా నిందితులిద్దరూ అనంతారెడ్డిని అడ్డగించి ఇనుపరాడ్డుతో కొట్టడంతో చనిపోయాడని పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తుచేసి నిందితులపై ఛార్జిషీటు దాఖలు చేశారు. విచారించిన జడ్జి నిందితులపై నేరారోపణలు రుజువైనందున యావజ్జీవ జైలు శిక్ష విధించారు. రూ.5 వేలు చొప్పున జరిమానా వేశారు. కేసు నమోదు మొదలు, తీర్పు వచ్చే వరకు కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అభినందించారు.

మార్చి 15 లోపు ఉపాధి పనులు పూర్తి చేయాలి

మాట్లాడుతున్న రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ అదనపు కమిషనర్ శివప్రసాద్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం కింద జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో చేపట్టిన మెటీరియల్ కాంపొనెంట్ పనులను మార్చి 15 లోపు పూర్తి చేయాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ ఎం.శివప్రసాద్ సూచించారు. ఉపాధిహామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక డ్వామా కార్యాలయంలో గురువారం జిల్లాలోని ఎంపీడీవోలు, ఏపీవోలు, ఈసీలు, పీఆర్ ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను ఎన్ఐసీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని వివరించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం మార్చి నెలాఖరుకల్లా పూర్తి కానున్న నేపథ్యంలో మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ ఒకటో తేది నుంచి 'వీబీజీ రామ్‌జీ' పథకానికి సన్నద్ధం కావాలని సూచించారు. అనంతరం మండలాల వారీగా జరుగుతున్న పనుల పురోగతి, బిల్లుల చెల్లింపుల స్థితిగతులపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్, పీఆర్ ఎస్ఈ అశోక్ పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 133, రిటైల్ లైవ్ - 160, చికెన్ విత్ స్కిన్ - 232, చికెన్ స్కిన్‌లెస్- 264

తెల్లరాయి వెలికి తీస్తున్న యంత్రాల స్వాధీనం

పీసీపల్లి, న్యూస్‌టుడే: అనుమతి లేకుండా మురుగమ్మిలో అక్రమంగా తెల్లరాయి వెలికి తీస్తున్న యంత్రాలను జిల్లా మైనింగ్ విజిలెన్స్ అధికారులు జప్తు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... ఈ ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో భారీ యంత్రాలతో కొద్ది రోజులుగా తెల్లరాయి తవ్వకాలు చేపడుతున్నారు. రాత్రి వేళ టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. విషయం జిల్లా అధికారుల దృష్టికి వెళ్లడంతో విజిలెన్స్ అధికారి సురేష్‌కుమార్ సిబ్బందితో కలిసి గురువారం సాయంత్రం దాడులు నిర్వహించారు. తవ్వకాలు చేపడుతున్న జేసీబీ, ఓ లారీని జప్తు చేసినట్లు తెలిపారు.

రవాణాకు సిద్ధం చేసిన తెల్లరాయి నిల్వలు

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

WANTED

We are interested in taking over of schools in Guntur, Bapatla and Prakasam Districts. Interested may call on: 9985537617

JOBS

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి. భోజనం. జీ:17K ✆ 96406 48899, 9848999183.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు వార్డెన్స్ మరియు హాస్టల్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు వయస్సు: 22 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు సంప్ర. ✆ : 92487 33372.

ఒంగోలులోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్ కావలెను. సంప్ర ✆ 91824 10299.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు క్లాసు ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 14,000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు:22 సం||లు నుండి 40సం|| లవరకు ఉండవలెను. వివరములకు ఫోన్ : 9248733320.

ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ JL'S కావలెను. అర్హత: M.Sc ఆకర్షణీయమైన జీతం. ✆ 87121 64111

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆర్మీ లాంఛనాలతో మృతదేహాన్ని అంత్యక్రియలకు తరలిస్తున్న అధికారులు

అశ్రునయనాలతో ఆర్మీ అధికారికి వీడ్కోలు

కంభం, న్యూస్‌టుడే: తురిమెళ్ల గ్రామానికి చెందిన ఆర్మీ అధికారి యేలం వెంకటరమణ (48) అంత్యక్రియలు ఆర్మీ లాంఛనాల మధ్య గురువారం నిర్వహించారు. ఈ నెల 3న అసోం రాష్ట్రం దిబ్రూగఢ్‌లో విధులు నిర్వహిస్తూ బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురై ప్రాణాలు కోల్పోయారు. పార్థివదేహాన్ని విమానంలో బుధవారం హైదరాబాద్ తరలించారు. అక్కడ మిలిటరీ అధికారులు ప్రత్యేకంగా నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో స్వస్థలానికి గురువారం తీసుకువచ్చారు. విగతజీవిగా మారిన వెంకటరమణను చూసి తల్లి శేషమ్మ, భార్య పుష్ప, పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపించారు. దేహంపై ఉంచిన జాతీయ జెండాను భార్యకు అందజేశారు. వెంకటరమణ గౌరవార్థం మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు. మేజర్ ఎస్.పి.సింగ్ ఆధ్వర్యంలో అంతిమయాత్ర నిర్వహించారు. తహసీల్దార్ కిరణ్, ఎస్సై శివకృష్ణారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, కంభం మండల విశ్రాంత సైనికుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్, విశ్రాంత సైనికులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.

వెంకటరమణ పార్థివదేహం వద్ద విలపిస్తున్న భార్య పుష్ప, తల్లి శేషమ్మ, పిల్లలు

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

శివరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎం.పానకాలరావు పేర్కొన్నారు. గురువారం ఆలయాన్ని సందర్శించి... అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. వేలాదిగా వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాలయం పర్యవేక్షకుడు జి.శ్రీధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ, చైతన్య, ఈవో ఎస్.నరసింహబాబు పాల్గొన్నారు. ◗ **పామూరు:** భుజంగేశ్వరస్వామి దేవస్థానంలో శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

జాగ్రత్తలతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎం.వెంకటేశ్వర నాయక్ పేర్కొన్నారు. వెలుగు కార్యాలయంలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఏదైనా మోసం జరిగితే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాల నిరోధానికి అందరూ కృషి చేయాలన్నారు. మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఏపీఎం ఎం.లక్ష్మీనారాయణ, సమాఖ్య అధ్యక్షురాలు సుబ్బమ్మ, సీసీలు పాల్గొన్నారు.

మైనర్ డ్రైవింగ్‌తో అనర్థం

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ సాయి యశ్వంత్

కనిగిరి, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ హెచ్చరించారు. కనిగిరి పట్టణంలో గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వాహనాలు నడుపుతున్న 17 మంది మైనర్లను గుర్తించారు. వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. వారి వల్ల ప్రమాదాలు సంభవిస్తే... తరువాత తలెత్తే పరిణామాలను తెలియజేశారు. నిబంధనలు పాటించని మరో 105 మంది వాహనదారులకు జరిమానాలు విధించారు. సీఐ యు.శ్రీనివాసులు, హనుమంతునిపాడు ఎస్సై మాధవరావు పాల్గొన్నారు.

పామూరు: సీఐ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పామూరు, వెలిగండ్ల, సి.ఎస్.పురం ఎస్సైలు, సిబ్బంది పామూరులో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మైనర్ డ్రైవింగ్‌ను గుర్తించి తల్లిదండ్రులను హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్‌కు తొలిసారి రూ.5 జరిమానా, రెండోసారి చిక్కితే రూ.25 వేల జరిమానా ఉంటుందని తెలిపారు. శిరస్త్రాణం, లైసెన్స్, వాహనపత్రాలు లేకుండా నడిపిన చోదకులకు... మొత్తంగా రూ.36 వేల అపరాధరుసుము విధించారు.

ఉత్తమ అధికారులకు సత్కారం

కంభం, న్యూస్‌టుడే: ఉత్తమ అధికారులుగా గణతంత్ర దినోత్సవం రోజున జేసీ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్న వారిని... ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో గురువారం ఘనంగా సత్కరించారు. కొమరోలు జూనియర్ సహాయకుడు దేవానాయక్, పిటికాయగుళ్ల ఉన్నత పాఠశాల రికార్డు అసిస్టెంట్ వెంకటేశ్వర్లును ప్రతినిధులు సన్మానించారు. సంఘం అధ్యక్షుడు చిట్టెం నాగరాజు, ప్రధాన కార్యదర్శి డొక్కా సైలస్, కోశాధికారి కాంతారావునాయక్, అర్ధవీడు ఎంఈవో లక్ష్మీనాయక్, భాస్కర్‌రావు, వరప్రసాద్, అంకయ్య, అనిల్, మార్టిన్ లూథర్, నాగేశ్వరరావు, బాబూరావు పాల్గొన్నారు.

పరిధి విస్తరించినా సామర్థ్యం పెరగలా!

● కనిగిరి, గిద్దలూరులో విద్యుత్తు సరఫరా తీరిది

● గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో కొనసాగుతున్న సమస్య

విస్తరిస్తున్న ప్రాంతాలకు అనుగుణంగా పరివర్తకాల సామర్థ్యం పెంచకపోవడం, చాలా చోట్ల పాత తీగలతోనే నెట్టుకొస్తుండడంతో గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యలు తలెత్తుతున్నాయి. ఆయా పట్టణాల్లో ఇళ్లను ఆనుకుని, భవనాల మీదుగా తీగలు వెళ్లడమూ ప్రమాదకరంగా మారింది. గత వైకాపా ప్రభుత్వం నిర్వహణ గాలికొదిలేయడంతో నేటికీ సమస్యలు కొనసాగుతున్నాయి. వ్యవసాయ విద్యుత్తుదీ ఇదే పరిస్థితి.

న్యూస్‌టుడే - గిద్దలూరు పట్టణం, కనిగిరి

కాలనీలు విస్తరిస్తున్నా...

గిద్దలూరు పట్టణం, కంభం, బేస్తవారపేట మేజర్ పంచాయతీలు రోజురోజుకూ విస్తరించి కొత్తగా కాలనీలు వెలుస్తున్నా... ఆ మేరకు విద్యుత్తు పరివర్తకాల సామర్థ్యం పెంచలేదు. ఏళ్ల నాటి లైన్లే సరఫరాకు వినియోగిస్తుండడంతో తరచూ అంతరాయలు తలెత్తుతున్నాయి. అనంతపురం - అమరావతి జాతీయ రహదారి గిద్దలూరు మీదుగానే వెళ్తోంది. భారీ వాహనాల రాకపోకల సమయంలో తక్కువ ఎత్తులో ఉన్న తీగలు తగిలి సమస్య నెలకొంటోంది.

పాత స్తంభాలు తొలగించి... టవర్లు, కొత్త కండెన్సర్ వేయాల్సిన అవసరం ఉంది. గిద్దలూరు, కంభం, కృష్ణంశెట్టిపల్లెల్లోని రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేయాల్సి ఉంది.


గిద్దలూరు గణేష్‌నగర్‌లో నేటికీ దశాబ్దాల నాటి ఇనుప స్తంభమే ఆధారం

ఉప కేంద్రాలు అవసరం... నియోజకవర్గంలో ఎక్కువ మంది రైతులు బోర్లపై ఆధారంగానే పంటలు సాగు చేస్తున్నారు. సీజన్‌లో అధికలోడు కారణంగా లో ఓల్టేజీ సమస్య తలెత్తి తడులు అందించడం కష్టమవుతోంది. సమస్య పరిష్కారానికి పోకలవీడు (రాచర్ల), సూరవారిపల్లె (కొమరోలు), గంటాపురం (బేస్తవారపేట)లో 33 కేవీఏ ఉప కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. గిద్దలూరు పట్టణంలోని టిడ్కో ఇళ్లు, కొమ్మునూరు, కృష్ణంశెట్టిపల్లె పంచాయతీ ప్రతాప్‌రెడ్డి కాలనీ, కంభంలో కొత్త కేంద్రాల ఏర్పాటుతో పాటు గిద్దలూరు పీఆర్‌కాలనీ, జె.పి.చెరువు, ఆకవీడు, కొమరోలు, నాగులవరం కేంద్రాల సామర్థ్యం పెంచాల్సిన అవసరం ఉంది.

ప్రాణాలు పోతున్నాయ్...

కనిగిరి నియోజకవర్గంలో ప్రధానంగా తీగలు తక్కువ ఎత్తులో ఉండడం ప్రమాదకరంగా మారింది. గత అయిదేళ్ల కాలంలో తీగలు తగిలి శంకవరం, చింతలపాలెం, కొత్తూరు, గార్లపేట రోడ్డు తదితర ప్రాంతాల్లో పలు దుర్ఘటనలు చోటుచేసుకున్నాయి. వీటిలో ఇద్దరు చిన్నారులు, ఇద్దరు పెద్దలు మృత్యువాత పడడం సమస్య తీవ్రతను తెలియజెబుతోంది. కొద్దిరోజుల క్రితం దేవాంగ్‌నగర్‌లో అక్షయ్ అనే చిన్నారి ఇలానే ప్రమాదానికి గురై రెండు చేతులు కోల్పోయాడు. కనిగిరి పట్టణంలో ఇళ్లను ఆనుకునే స్తంభాలు, తీగలు వెళ్తున్నాయి. భవనాల మీదుగానూ హైటెన్షన్ వైర్లు వెళ్లడం సమస్యగా మారింది. విద్యుదాఘాతానికి గురికాకుండా రక్షణ చర్యలు తీసుకోలేదు. చాకిరాల, మాచవరం, లింగారెడ్డిపల్లి, కొత్తూరు, గుడిపాడు, కొత్తపాలెం, యడవల్లి, దిరిశవంచ తదితర ప్రాంతాల్లో స్తంభాలు ఒరిగి ప్రమాదకరంగా మారాయి. రద్దీ ప్రాంతాల్లోని పరివర్తకాల వద్ద కనీస భద్రతా చర్యలు కొరవడ్డాయి. ఈ విషయమై డీఈఈ ఉమాకాంత్ మాట్లాడుతూ... విద్యుత్తు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న జిల్లా ఫ్లోరోసిస్ అధికారి డాక్టర్ అనిల్

ఫ్లోరోసిస్‌పై అవగాహన అవసరం

బేస్తవారపేట, న్యూస్‌టుడే: ఫ్లోరోసిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా అధికారి డాక్టర్ అనిల్ పేర్కొన్నారు. మోక్షగుండం ప్రాథమికోన్నత పాఠశాలలో ఫ్లోరోసిస్ నియంత్రణపై గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉన్న నీటి వినియోగంతో సమస్య తలెత్తుతుందన్నారు. దంతక్షయం, ఎముకలు, కీళ్లు, వెన్నెముక బిగుసుకుపోవడం వంటి ఇబ్బందులు మొదలవుతాయన్నారు. ఫ్లోరైడ్ స్థాయి 1.5 శాతానికి మించని నీటినే వినియోగించాలన్నారు. కాల్షియం అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలన్నారు. పీహెచ్‌సీ వైద్యుడు వికాస్, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్యాంకు లీకవుతోంది!

గిద్దలూరు పట్టణం రాజానగర్‌లోని మంచి నీటి ట్యాంకు ఇది. పగుళ్లివడంతో నీరు చిమ్ముతూ ట్యాంకు చుట్టూ పాచి పట్టి అపరిశుభ్రత నెలకొంది. దీంతో చాలా వరకు జలాలు వృథాగా పోవడంతో పాటు... ఉన్న వాటినీ పట్టుకునేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కొత్త ట్యాంకు నిర్మించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని... ఇప్పటికైనా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

ఉన్నా... వినియోగించరు!

రాచర్ల మండలం ఆకవీడులో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనం ఇది. ఏళ్లు గడుస్తున్నా అందుబాటులోకి తీసుకురాలేదు. ప్రస్తుతం అద్దె భవనంలో చాలీచాలని వసతుల మధ్య నిర్వహిస్తున్నారు. దీంతో వచ్చే ప్రజలూ ఇబ్బంది పడుతున్నారు. రైతు సేవా కేంద్రానిదీ ఇదే తీరు. నూతన ప్రాంగణాలను వినియోగంలోకి తేవాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. డిప్యూటీ ఎంపీడీవో వెంకటేష్ స్పందిస్తూ తర్వలోనే ప్రారంభిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, రాచర్ల

కుళాయి విరిగింది.. తొట్టె ఎండింది

మూగ జీవాల దాహార్తి తీర్చేందుకు కంభం నుంచి చెరువు కట్టకు వెళ్లే దారిలో నిర్మించిన నీటి తొట్టె ఇది. దీనికి నీరు సరఫరా చేసే కుళాయి విరిగిపోవడంతో ఎండి పోయింది. నెల రోజులుగా ఇదే పరిస్థితి ఉన్నా సంబంధిత సిబ్బంది పట్టించుకోవడం లేదని రైతులు చెబుతున్నారు. పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు స్పందిస్తూ కుళాయిని బాగు చేయించి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, కంభం

పగలూ వెలుగుతున్నాయ్!

మండల కేంద్రం పి.సి.పల్లిలో రాత్రీ పగలన్న తేడా లేకుండా వీధి దీపాలు వెలుగుతున్నాయి. తహసీల్దార్, మండల పరిషత్, పోలీసు స్టేషన్, ఉపాధి హామీ, వెలుగు కార్యాలయాల సమీపంలోనూ ఇదే పరిస్థితి ఉన్నా పట్టించుకున్న వారు కరవయ్యారు. ఇప్పటికైనా దీపాల నిర్వహణ పక్కాగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, పి.సి.పల్లి

ప్రమాదకరంగా ఫ్యూజు బాక్సు

కనిగిరి జడ్పీ బాలికోన్నత పాఠశాల మార్గంలోని విద్యుత్తు పరివర్తకం ఇది. దిగువగా ఉండడంతో పాటు ఫ్యూజులు బయటకు వచ్చి ప్రమాదకరంగా మారాయి. నిత్యం పిల్లలు ఇటుగా తిరుగుతుండడం... చేతికి అందేలా రక్షణ లేని తీగలు ఉండడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వాటిని సరి చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కనిగిరి

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **సి.ఎస్.పురం:** పామూరు రహదారిలో విద్యుత్తు ఉప కేంద్రం వరకు ఉన్న దీపాల్లో చాలా వరకు వెలగక... వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. – కె.నారాయణ

✓: అవసరమైన చోట కొత్త దీపాలు వేస్తాం. – శ్రీహరి, పంచాయతీ అభివృద్ధి అధికారి

?: **హనుమంతునిపాడు:** కస్తూర్బా విద్యాలయం సమీపంలోని మురుగు గుంత నుంచి దుర్వాసన వెలువడుతుండడంతో... సమీప బస్టాప్‌లో నిరీక్షించే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. – డి.వెంకటేశ్వర్లు

✓: సర్పంచ్, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటాం. – రంగసుబ్బారాయుడు, ఎంపీడీవో

?: **కంభం:** పార్కు వీధిలోని ప్రాథమిక పాఠశాల వద్ద వ్యర్థాలు పేరుకు పోయి సమస్యగా మారింది. – రాజేష్

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. – విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో

?: **పామూరు:** తూర్పువీధి మూడో లైన్లో రెండు వీధి దీపాలు వెలగడం లేదు. – సుబ్బమ్మ

✓: సిబ్బందిని పంపి కొత్త దీపాలు వేయిస్తాం. – అరవింద రెడ్డి, పంచాయతీ కార్యదర్శి

ధర్నాలో పాల్గొన్న జిల్లా ప్రతినిధులు

మహాధర్నాకు తరలిన ఉపాధ్యాయులు

గిద్దలూరు పట్టణం, కంభం- న్యూస్‌టుడే: ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయించాలని కోరుతూ దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద గురువారం నిర్వహించిన ఉపాధ్యాయుల మహా ధర్నాకు మార్కాపురం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో యూటీఎఫ్ నాయకులు తరలివెళ్లారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, ఎన్ఈపీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గిద్దలూరు నియోజకవర్గం నుంచి యూటీఎఫ్ నాయకులు పి.రమణారెడ్డి, కె.సునీల్‌కుమార్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సి.ఎస్.పురం: మండల ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, కుటుంబ సంక్షేమ జిల్లా డైరెక్టర్ జె.వెంకట్రావు, ఎస్టీయూ సీనియర్ నాయకుడు బి.వెంగళరెడ్డి పాల్గొన్నారు.

నమ్మండి... తహసీల్దారు కార్యాలయమేనండి!

పి.సి.పల్లి తహసీల్దారు కార్యాలయ భవనం పరిస్థితి ఇది. కనీస నిర్వహణ లేక మేడ పైనే మొక్కలు మొలిచాయి. వేర్లు చొచ్చుకు రావడంతో గోడలు నెర్రెలిచ్చాయి. దీంతో చిన్న చినుకు పడినా నీరు కారి విలువైన దస్త్రాలు తడిచిపోతున్నాయి. మరోవైపు భవనం పరిస్థితీ ప్రమాదకరంగా మారడంతో ఉద్యోగులు, సిబ్బంది భయంభయంగా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొక్కలు తొలగించడంతో పాటు... గోడల మరమ్మతులకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, పి.సి.పల్లి

అమరావతికి నీటి సంఘాల ప్రతినిధులు

కనిగిరి, పామూరు – న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం నిర్వహించిన నీటి సంఘాల ప్రతినిధుల సదస్సుకు కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ప్రత్యేక వాహనాల్లో గురువారం తరలివెళ్లారు. మొత్తం 54 సంఘాల నుంచి 104 మంది హాజరైనట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. సంఘాల బలోపేతం, నీటి వనరుల పరిరక్షణ తదితర అంశాలను ప్రస్తావించినట్లు తెలిపారు.

వెలిగండ్ల నుంచి తరలి వెళ్తు న్న నీటి సంఘాల ప్రతినిధులు

సదస్సులో మాట్లాడుతున్న డీపీఎం దానం

జీవనోపాధుల మెరుగుకు శిక్షణ

కంభం, న్యూస్‌టుడే: ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో మెరుగైన జీవనోపాధులు పొందవచ్చని అధికారులు తెలిపారు. కంభం, అర్ధవీడు, బేస్తవారపేట, తర్లుపాడు మండలాలకు చెందిన 99 మంది లబ్ధిదారులకు స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. లైవ్లీహుడ్ డీపీఎం దానం మాట్లాడుతూ సీడ్ క్యాపిటల్ (ఆహార ఉత్పత్తులు) పనులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. స్త్రీ నిధిలో మొదట విడతగా రూ.40 వేల రుణం ఇవ్వనున్నట్లు తెలిపారు. తిరిగి చెల్లింపు సక్రమంగా ఉంటే మరింత రుణం పొందవచ్చన్నారు. ఎన్ఆర్ఎల్ఎం పోర్టల్, ఏపీ మాస్ సైట్లలో వివరాలు నమోదు చేయాలన్నారు. ఏపీఎంలు మాధవి, రమేష్‌బాబు, రఘునాథ్, సీసీలు, వీవోఏలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

మామిడి మొక్కను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపీచంద్

ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహం

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రస్తుత శీతల వాతావరణంలో మామిడి, బీర, డ్రాగన్ తదితర పంటలు సాగు చేస్తున్న రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపీచంద్ తెలిపారు. ముత్రాసపల్లె, రెడ్డిచెర్ల గ్రామాల్లో సాగు చేస్తున్న తోటలను గురువారం పరిశీలించారు. ఉద్యాన పంటల సాగును ప్రోత్సహిస్తూ ప్రభుత్వం పలు పథకాలు, రాయితీలు అందజేస్తోందని... సాగుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గిద్దలూరు హెచ్‌వో శ్వేత, విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

గుంతలు... ఆపై చిల్లచెట్లు

హనుమంతునిపాడు మండలం తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ రెడ్డింవారిపల్లి రహదారి ఇది. ఇరువైపులా చిల్లచెట్లు పెరిగి దారిపైకి కొమ్మలు విస్తరించడంతో..

. ఎదురెదురు వాహనాలు తప్పుకోవడం కష్టంగా మారింది. రాత్రి వేళ ముఖానికి కొమ్మలు తగలడంతో ప్రమాదాలకు గురవుతున్నామని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు. సమస్యపై పంచాయతీరాజ్ ఏఈ బ్రహ్మయ్య స్పందిస్తూ... అంతర్గత రహదారుల మరమ్మతులకు అంచనాలు పంపామని, అనుమతులు రాగానే బాగు చేస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, హనుమంతునిపాడు

ఈ దారిలో వెళ్లేదెలా..?

గిద్దలూరు మండలం పొదల కుంటపల్లె ఎస్సీ కాలనీలో పరిస్థితి ఇది. కాలువలు లేక రహదారిపైనే మురుగు నిలిచిపోతోంది. రోడ్డు ఆరంభంలోనే ఇలా ఉండడంతో అటుగా రాకపోకలు సాగించేవారు నానా అవస్థలు పడుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని... ఇప్పటికైనా చొరవ చూపి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

మురుగు వీడదు... దోమ ఆగదు!

సచివాలయం-1లో అట్టపెట్టెకే పరిమితమైన ఫాగింగ్ యంత్రం

పల్లెల్లో అనుకున్న స్థాయిలో పారిశుద్ధ్య పనులు ముందుకు సాగక సమస్యలు తలెత్తుతున్నాయి. కొన్ని చోట్ల కాలువలు లేకపోవడం, ఉన్నవీ పూడిపోవడంతో పలు ప్రాంతాల్లో రహదారులపైనే మురుగు ప్రవహిస్తోంది. ఖాళీ స్థలాలు సైతం మురుగు తటాకాలుగా దర్శనమిస్తూ దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. బేస్తవారపేటలో సమస్య మరీ తీవ్రంగా ఉంది. స్థానిక జ్యోతి మెడికల్స్ వెనుక, అంకాలమ్మ ఆలయ సమీపంలో, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వెనుక నివాసాల మధ్య మురుగు పేరుకుపోయింది. రాణీపేట, నెహ్రూబజార్, బీసీ కాలనీ, ఇస్లాంపేట, మర్రిచెట్టు బజార్, అంబేడ్కర్ కాలనీ, పాపాయిపల్లి తదితర ప్రాంతాల్లో కాలువలు లేక, ఉన్నవీ శుభ్రం చేయక సమస్య నెలకొంది. మరోవైపు దోమల తీవ్రత పెరిగినా వాటి నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. ప్రతి పంచాయతీలో ఫాగింగ్ యంత్రాలు ఉన్నా... వాటిని బయటకు తీసిన దాఖలాలు లేవు. ఫాగింగ్ చేయాలంటే ఒక్కో యంత్రానికి లీటర్ పెట్రోలు, నాలుగు లీటర్ల డీజిల్ అవసరం.

అంకాలమ్మ ఆలయ సమీపంలో ఇళ్ల మధ్య నిలిచిన మురుగు

ఆ లెక్కన మైనర్ పంచాయతీలకు రూ.15 వేలు, మేజర్ పంచాయతీల్లో రూ.30 వరకు ఖర్చవుతుంది. ఆర్థికంగా ఇది భారం కావడంతో ఆ జోలికి వెళ్లడం లేదు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో షేక్ జిలానీబాషా మాట్లాడుతూ... నివాసాల మధ్య మురుగు నిల్వ లేకుండా చూడడంతో పాటు ఫాగింగ్ యంత్రాల వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, బేస్తవారపేట

రాజమార్గం... ప్రమాదభరితం!

జాతీయ రహదారి-565పై పామూరు సమీపంలో పరిస్థితి ఇది. కనీస రక్షణ లేకుండా పరిమితికి మించి టిప్పర్లలో ఇసుక, కంకర రవాణా చేస్తుండడంతో ఎక్కడికక్కడ అవి జారి పడి సమస్య నెలకొంటోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి గాయాలపాలవుతున్నారు. రాత్రి వేళ పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉంటోంది. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, పామూరు

(c) eenadu

మార్కాపురం

•మార్కాపురం •యర్రగొండపాలెం

ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చిన కేంద్రం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం పాత చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ 9న సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య చెప్పారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఉపాధి కూలీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీలో వీబీ జీరామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని కొనసాగించాలని 9న అన్ని ఏపీవో కార్యాలయాల ముందు సీపీఐ ధర్నాలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. 200ల పనిదినాలు, ప్రమాదాల్లో మృతి చెందిన కూలీలకు రూ.10లక్షల బీమా ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కౌన్సిల్ సభ్యుడు కృష్ణగౌడ్, మండల కార్యదర్శి సాంబశివరావు, తిరుమలయ్య, యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ప్రదర్శిస్తున్న సీపీఐ నాయకులు

పిల్లల అభిరుచులను ప్రోత్సహించాలి

పొదిలి, న్యూస్‌టుడే: విద్యార్థుల అభిరుచులు, ఆసక్తికి అనుగుణంగా వారి అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని మార్కాపురం డిప్యూటీ డీఈవో ఎం.శ్రీనివాసులు అన్నారు. గురువారం పొదిలిలోని శ్రీరాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రగతి, హాజరు, క్రమశిక్షణ, ప్రవర్తన తదితర అంశాలపై తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు గ్రంథాలయంలోని పుస్తకాలు చదివేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు తయారుచేసిన సైన్సు ప్రాజెక్టులను ఆయన పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బ్రహ్మారెడ్డి ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

సైన్సు ప్రాజెక్టు వివరాలు తెలుసుకుంటున్న డిప్యూటీ డీఈవో శ్రీనివాసులు

విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి

పొదిలి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషిచేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాజా రహంతుల్లా అన్నారు. గురువారం పొదిలి యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన "ఊరి బడిని కాపాడుకుందాం" కార్యక్రమంలో ఉపాధ్యాయులతో సమావేశమై ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా నాలుగు దశల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ బడుల ప్రాధాన్యతను తల్లిదండ్రులకు వివరించి చేరేలా చూడాలన్నారు. అనంతరం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి, జిల్లా సహాధ్యక్షుడు పి.బాలవెంకటేశ్వర్లు, పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల యూటీఎఫ్ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు

పొదిలి, న్యూస్‌టుడే: నిర్మమహేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని దేవాదాయశాఖ సహాయ కమిషనరు పానకాలరావు సూచించారు. గురువారం పొదిలిలోని దేవస్థానాన్ని సందర్శించారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ఛైర్మన్ ఒగ్గు వెంట్రామయ్య, ఈవో ఎన్.నారాయణరెడ్డిలతో మాట్లాడారు. ఈసారి వీఐపీ పాసులు ఉండవన్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లు ఉండాలన్నారు.

ఆలయానికి చేరాలంటే.. మురుగు నీటిలో నడవాల్సిందే

తర్లుపాడులోని నీలంపాటి అమ్మవారి ఆలయానికి భక్తులు వెళ్లాలంటే ముక్కు మూసుకొని మురుగు నీటిలో నడవాల్సిందే. ప్రతి ఆదివారం అమ్మ వారి గుడిలో ప్రత్యేక పూజలు చేస్తుంటారు. నీలంపాటి అమ్మకు పూజలు నిర్వహిస్తే సంతానం లేనివారికి పిల్లలు కలుగుతారనే నమ్మకంతో భక్తులు నిత్యం ఇక్కడికి వస్తుంటారు. ఈ ఆలయానికి వెళ్లే రహదారిలో ఊరి మురుగు నీరు మొత్తం ఇక్కడికి చేరటంతో భక్తులు రాకపోకలు సాగించాలంటే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి నీలంపాటి అమ్మవారి ఆలయానికి వెళ్లే రహదారి వెంబడి మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, తర్లుపాడు

బాల్యవివాహాలతో అనర్థం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: మండలంలో అన్ని గ్రామాల్లో బాల్య వివాహాలపై సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రచారం రథం తో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గురువారం స్థానిక జెడ్పీ పాఠశాల, ఎంపీపీ పాఠశాలల్లో ఈ ప్రచారం రథంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాల వలన జరిగే నష్టాల గురించి సంస్థ ప్రతినిధి బాబు వివరించారు. 18 ఏళ్ల లోపు వారికి పెళ్లిళ్లు చేయకూడదని తెలియజేశారు. బాల్యవివాహాలు జరిగితే 1098 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి నయోమి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రచార రథం వద్ద ఉపాధ్యాయులు, విద్యార్థులు

వినపడని 'పొలం పిలుపు'

న్యూస్‌టుడే, కొనకనమిట్ల

పంటల సాగులో రైతుల సమస్యలు తెలుసుకుని..వాటికి పరిష్కార మార్గాలు చూపేలా ప్రభుత్వం చేపట్టిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం మొక్కుబడిగా సాగుతోంది. ఇందులో వ్యవసాయ శాఖ అధికారులు తప్ప అనుబంధ శాఖల అధికారులు పాల్గొనడం లేదు. దీంతో అసలు లక్ష్యం నీరుగారుతోంది.

కొనకనమిట్లలో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

మార్కాపురం నియోజకవర్గంలో పొగాకు, పత్తి, మిరప, కంది, మినుము తదితర పంటలను సుమారు 30 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ప్రతి మంగళ, బుధవారాల్లో గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అంతవరకూ బాగానే ఉన్నా.. కీలక అధికారులు హాజరు కాకపోవడం ఆవేదన కలిగిస్తోంది. వ్యవసాయ శాఖతో పాటు పశుసంవర్ధక, ఉద్యాన, పట్టు పరిశ్రమ, మార్కెటింగ్, నీటిపారుదల, బిందు సేద్యం తదితర శాఖల అధికారులు విధిగా హాజరు కావాలి. వ్యవసాయ, పశుసంవర్ధక అధికారులు మినహా మిగిలిన వారెవరూ ఇటుగా కన్నెత్తి చూడడంలేదు. దీంతో సాగు యాజమాన్య పద్ధతులు, పంటల సస్యరక్షణ చర్యలు, రసాయన ఎరువుల వాడకం, విత్తనోత్పత్తి, సేంద్రియ వ్యవసాయం, యాంత్రీకరణపై అవగాహన కల్పించేవారు కరవవుతున్నారు. మార్కెటింగ్ వసతులపై సందేహాలకు సమాధానం చెప్పే వారు లేకుండా పోతున్నారు. రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టక ఆర్థికంగా నష్టపోతున్నారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి నెలకు రూ.10 వేల వరకు ఒక్కో మండలంలో ఖర్చు చేస్తున్నారు. దీనిపై కొనకనమిట్ల మండలం వ్యవసాయాధికారి ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అధికారులందరూ హాజరయ్యేలా కృషి చేస్తామన్నారు. రైతులకు మెరుగైన సూచనలు, సలహాలు అందేలా చొరవ చూపుతామన్నారు.

వర్షాధార పంటలతో లాభాల బాట

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పశుగ్రాసం, నూనె గింజలు వంటి పంటల సాగుకు చేపట్టాల్సిన చర్యలపై ఏడీఏ వెంకటరమణ రైతులకు శిక్షణనిచ్చారు. చిన్నదోర్నాల క్లస్టర్ పరిధిలో గురువారం రైతులకు వర్షాధార పంటలపై శిక్షణనిచ్చారు. వర్షాధార పంటలు సాగు చేసిన రైతులకు ప్రభుత్వం రూ.30వేలు రాయితీ అందిస్తుందన్నారు. అలాగే ఉద్యాన పంటలు, పశువులు, కోళ్లు, మేకలు, గొర్రెల పెంపకం, సేంద్రియ వ్యవసాయం, వర్మీ కంపోస్టు తయారీ, తేనె టీగల పెంపకం వంటి వాటికి రాయితీ అందుతుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్‌నాయక్ పాల్గొన్నారు.

జేసీని కలిసి జనసేన నాయకులు

మార్కాపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర మైనార్టీ నేత సయ్యద్ సాదిక్, జనసేన నాయకులు గురువారం జేసీ శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాసీంవలీ, సోను, కొండలు, ప్రజాపతి, డి.ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client Shriram Finance Ltd. Rep by it's Branch Manager, Markapur Branch, Prakasam District, I issue the following **PUBLIC NOTICE** to general public.

(1) Haritha Rajya Lakshmi, W/o Venkata Swamy of Door No. 9/34, Harijana Palem, **MARKAPUR** - Town, Post and Mandal connected to Item No. 1 of the schedule property and (2) Kondra Kesava Babu, S/o Nasaraiah (Late) of Door No. 9/46, Harijanawada, **MARKAPUR** Town, Post and Mandal, Markapur District connected to Item No.2 of the schedule property Intends to create Equitable Mortgage over their respective following schedule properties of **them.** As such if any one have any claims, charges, mortgages, sale agreements, Court attachments, Court disputes etc. should be informed by them to me within Seven days from the date of this public notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE

ITEM No:1 : Prakasam District, Markapur Registration District, Now Ongole Registration District, Markapur Sub District, Not Relating to any ward or Block of Markapur Municipality, In Markapur Town Vacant site in Sy.No.1233 to the extent of 1694 Sq.Yrds or Ac. 0-35 cents out of Ac.1-22 Cents Bounded by **North:** Land of Syed Rasool **South:** Land of Vaagicherla Chenchaiah and Manikyam SrinivasaRao **East:** Road **West:** D Schedule Property of Konda Kesava Babu.

ITEM No:2 : Prakasam District, Markapur Registration District, Ongole Registration District, Markapur Sub District, Not Relating to any ward or Block of Markapur Municipality, In Markapur Town Land, Vacant site in Sy.No.1233 to the extent of 1694 Sq.Yrds or Ac. 0-35 cents out of Ac.1-22 Cents. Bounded by **North:** Land of Syed Rasool **South:** Land of Vaagicherla Chenchaiah and Manikyam SrinivasaRao **East:** B Schedule Property fell to the share of Medida Haritha Rajya Lakshmi **West:** C Schedule Property fell to the share of Konda Hari Babu

Markapur Date:03-2-2026

Sd/- SHAIK YUSUF ALI, B.Com, LL.B., Advocate & Legal Advisor for Shriram Finance Ltd., 10th ward, Markapur -523 316, Prakasam District (Cell No. 9440565787)

దళితులపై దాడులు దారుణం

మార్కాపురం, న్యూస్‌టుడే: దళితులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పి.షాలేంరాజ్, జిల్లా అధ్యక్షుడు ఎం.పీటర్ అన్నారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కర్నూలు జిల్లా బొందిమడుగులకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు రమేష్‌ను దారుణ హత్యను ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుడిపై హత్య చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మోహన్, భాస్కర్, ఆనంద్ రమేష్, రాజేష్, శీలా, రాజు, శ్రీధర్, మహేష్, సుధీర్, ప్రవీణ్ రాజు, కాలేబు, వినయ్, పోలయ్య, సింగరయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కందుల విక్రయానికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి

పొదిలి, న్యూస్‌టుడే: కంది పంటకు ప్రభుత్వ మద్దతు ధర రూ.8 వేలు ప్రకటించినట్లు ఏడీఏ కె.బాలాజీనాయక్ చెప్పారు. వచ్చే వారం కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం కానున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ద్వారా కందులు విక్రయించేందుకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు, ఉద్యాన సహాయకురాలు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313

యర్రగొండపాలెం : 8008552658

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: కొనకనమిట్ల జాతీయ రహదారి పక్కనే సీసీ రోడ్డుపైనే మురుగునీరు పారుతూ రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - శ్రీనివాసులు, స్థానికుడు

✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి

తర్లుపాడు, న్యూస్‌టుడే:

?: మండలంలోని తుమ్మలచెరువు ప్రధాన రహదారిలో శ్రీషణ్ముఖరామస్వామి ఆలయం ముందు మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. -తుమ్మలచెరువు, స్థానికుడు.

✓: మురుగు కాలువలను త్వరలోనే శుభ్రం చేయిస్తాం. - పద్మ, పంచాయతీ అభివృద్ధి అధికారి, తుమ్మలచెరువు

మార్కాపురం, న్యూస్‌టుడే:

?: మార్కాపురం పట్టణంలోని తోటవారి వీధిలో ఉన్న పార్కును పూర్తి స్థాయిలో ఆధునికీకరణకు చర్యలు తీసుకోలేదు. - నాగార్జున, తోటవారి వీధి, మార్కాపురం

✓: పార్కును పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే చర్యలు తీసుకుంటాం. - నారాయణరావు, మున్సిపల్ కమిషనర్, మార్కాపురం

?: మార్కాపురం-తర్లుపాడు రోడ్డులోని సుబ్బరామిరెడ్డి పార్కులో చిన్నారుల ఆడుకునే ఆట వస్తువులు నిరుపయోగంగా పడి ఉన్నాయి. - రాజేష్, మార్కాపురం

✓: కొత్తవి ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించాం. నిధులు వచ్చిన వెంటనే ఏర్పాటు చేస్తాం. - నారాయణరావు, మున్సిపల్ కమిషనర్, మార్కాపురం.

?: పెద్దనాగులవరం గ్రామానికి సమీపంలో ఉన్న గుండ్లకమ్మనది వంతెన వరద పోగిన పుడుపై రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - ఏడుకొండలు, సీపీఎం నాయకులు, పెద్దనాగులవరం

✓: గుండ్లకమ్మనది వంతెన నిర్మాణం చేయడానికి ప్రభుత్వానికి నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన తర్వాత చర్యలు తీసుకుంటాం. - విజయమోహన్‌రాజా, ఏఈ, పంచాయతీరాజ్, మార్కాపురం

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని అంబేడ్కర్ నగర్ పాఠశాల రోడ్డులో కొన్ని వీధిదీపాలు వెలగడం లేదు. - చెన్న కేశవులు, స్థానికుడు

✓: మరమ్మతులు చేయిస్తాం. -రామసుబ్బయ్య, పీఎస్

నిరుపయోగంగా ప్రభుత్వ స్థలం

స్థానిక పోలీసుస్టేషన్ సమీపంలోని ఖాళీ స్థలంలో అతిథి గృహం నిర్మించాలని పోలీసు ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదించారు. అది కార్యరూపం దాల్చకపోవడంతో విలువైన స్థలం వృథాగా ఉంది. గతంలో ఈ స్థలంలో ఎస్సై క్వార్టర్ ఉండేది. అది శిథిలావస్థకు చేరడంతో దానిని తొలగించారు. గ్రామం నడిబొడ్డున ఉండటంతో ఆ స్థలం విలువ పెరిగింది. అది ఆక్రమణకు గురికాకముందే దానిలో అతిథి గృహం నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. న్యూస్‌టుడే పెద్దదోర్నాల

సారూ.. సూచికలేవీ?

పెద్దదోర్నాల-ఆత్మకూరు ఘాట్ రహదారిలో ప్రమాదకర మలుపులు ఉన్నాయి. మలుపుల వద్ద ఏర్పాటు చేసిన బోర్డుల్లో సూచికలు అదృశ్యమయ్యాయి. దీంతో వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వేళ బోర్డులకు సూచికలు ఏర్పాటు చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

మార్కాపురం గ్రామీణ ఎస్సైగా వేమన

మార్కాపురం: మార్కాపురం గ్రామీణ ఎస్సైగా ఉన్నం వేమనను నియమిస్తూ జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గతంలో పొదిలిలో ఎస్సైగా పని చేసిన సమయంలో ఆర్య వైశ్య వ్యాపారిపై దాడి చేసిన నేపథ్యంలో వ్యాపారులు అందరూ ఆందోళన చేపట్టారు. ధర్నాలు చేయడంతో పాటు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో ఎస్సై వేమనను వీఆర్‌కు పంపుతూ అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో వీఆర్‌లో ఉన్న ఎస్సై వేమనను మార్కాపురం గ్రామీణ ఎస్సైగా నియమిస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. మార్కాపురం గ్రామీణ ఎస్సైగా పని చేస్తోన్న పి.అంకమ్మరావును జిల్లా కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: త్రిపురాంతకం ఎన్నెస్పీ కాలనీలోని సాయిబాబా వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు శ్రీను ఆధ్వర్యంలో స్వామికి కాకడ హారతి, గణపతి పూజ, అభిషేకం, అర్చన, శ్రీవారి పాదపూజ, విష్ణు సహస్ర నామపారాయణం, సాయి చాలీసా పారాయణ పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

విద్యార్థి అదృశ్యంపై కేసు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రెయిన్‌బో పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి వడితే మహేష్‌నాయక్ కనిపించడం లేదని వారి తల్లిదండ్రులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం మేరకు పల్నాడు జిల్లా బొల్లాపల్లె మండలం దొమలగుండుతండాకు చెందిన మహేష్‌నాయక్ వై.పాలెంలోని రెయిన్‌బో పాఠశాల్లో పదోతరగతి చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లాడు. గత నెల 21న వై.పాలెంలోని తాను చదివే పాఠశాలకు తిరిగి వచ్చాడు. ఆరోజు సాయంత్రం వరకు స్నేహితులతో గడిపాడు. అనంతరం విద్యార్థి కనిపించకుండా పోయాడు. ఇంటి నుంచి తల్లిదండ్రులు అరుణాబాయి, పూలేనాయక్‌లు ఫోన్ చేస్తే ఎత్తపోవటంతో వారు యర్రగొండపాలెం వచ్చి వెతికారు. విద్యార్థి జాడ కనిపించకుండా పోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో తల్లి అరుణా బాయి ఫిర్యాదు చేశారు. ఎస్సై చౌడయ్య విద్యార్థి అదృశ్యం కేసు కింద నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్టీయూ ఆధ్వర్యంలో గురువారం దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేశారు. ఈ ధర్నాలో మార్కాపురం జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు వై.పాలెం ఎస్టీయూ నాయకులు పాల్గొన్నట్లు జిల్లా ఎస్టీయూ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, దేశానాయక్‌లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వరకు ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తదితర సమస్యలపై ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం, వై.పాలెం తదితర మండలాల నుంచి ఎస్టీయూ నాయకులు వెంగళరెడ్డి, తిరుపతిరెడ్డి, చంద్రమోహన్, వేణుగోపాల్, శివప్రసాద్, అంకన్న, మస్తాన్ తదితర నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.

దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న ఎస్టీయూ నాయకులు

అరగంటలో మల్లన్న దర్శనం

- ఆన్‌లైన్‌లో స్లాట్లవారీగా టికెట్లు
- శివ మాలధారులకు స్పర్శ దర్శనం
- శ్రీశైలం ఈవో శ్రీనివాసరావు

ఈనాడు, నంద్యాల: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వేళ అతిశీఘ్ర, శీఘ్ర దర్శనం టికెట్లు కొనుగోలు చేసిన భక్తులకు అరగంటలో మల్లన్న దర్శనం పూర్తయ్యేలా ఏర్పాట్లు చేశాం.. ఉచిత దర్శనం 40 నిమిషాల నుంచి గంటన్నర లోపు దర్శనం పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించాం.. బ్రహ్మోత్సవాల్లో గంటకు ఆరు వేల నుంచి ఏడు వేల మంది దర్శనం చేసుకునేలా క్యూలైన్లు పెంచాం.. శివదీక్షా భక్తులకు మాత్రమే స్పర్శ దర్శనం ఉంటుందని శ్రీశైలం ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ నెల 8 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలపై ఏర్పాట్లను 'ఈనాడు'కు వివరించారు.

ఆన్‌లైన్లో విస్తృతంగా టికెట్లు

- శ్రీశైలం దేవస్థానం అంతర్జాల చిరునామా నుంచి ఆన్‌లైన్‌లో టికెట్లు తీసుకోవచ్చు. అతిశీఘ్ర దర్శనం టికెట్ రూ.500, శీఘ్ర దర్శనం టికెట్ రూ.300 ఉంటుంది. తమకు అనుకూలమైన సమయంలో దర్శనం చేసుకునేలా వివిధ టైమ్ స్లాట్లలో టికెట్లు కొనుగోలు చేయొచ్చు. ఫలితంగా ఎక్కువ సమయం క్యూలైన్లలో నిరీక్షించాల్సిన బాధ తప్పుతుంది.
- శ్రీశైలానికి వచ్చేవారు తమ ఫోన్లలో 'వన్‌స్టాప్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే అవసరమైన సమగ్ర సమాచారం అందులో ఉంటుంది. కావాల్సిన సేవల వివరాలన్నీ అందులో ఉంటాయి.
- ప్రొటోకాల్ దర్శనాలకు వచ్చేవారు ఉదయం 6.30 నుంచి 7.30 గంటలు, మధ్యాహ్నం 12.30 నుంచి ఒంటి గంట, రాత్రి 7 నుంచి 7.30 గంటల వరకు మాత్రమే రావాలి.

భక్తులు సేదదీరేలా ఏర్పాట్లు

- ఆలయ పరిసరాల్లో మొత్తం 6,27,000 చదరపు అడుగుల్లో భక్తులు సేదదీరేందుకు టెంట్లు వేస్తున్నాం. జర్మన్ హ్యాంగర్లతో కొన్ని టెంట్లు వేస్తుండడంతో మరింత సౌకర్యవంతంగా ఉంటాయి.
- దేవస్థానానికి సంబంధించి 597 గదులు అందుబాటులో ఉండగా.. సత్రాల నిర్వాహకుల నుంచి 1,446 గదులు తీసుకుంటున్నాం. ఆయా గదులను దేవస్థానం అధికారులు భక్తులకు కేటాయిస్తారు. వీటికి అదనంగా సత్రాల్లో మరిన్ని గదులు అందుబాటులో ఉన్నాయి.
- ఇరుముడితో వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. ఎక్కువ సేపు నిరీక్షించాల్సిన అవసరం లేకుండా దర్శనానికి పంపేలా చర్యలు చేపట్టాం. వారు విశ్రాంతి తీసుకొనేందుకు ప్రత్యేకంగా కొన్ని టెంట్లు కేటాయించాం.

చరవాణి మూగబోకుండా

- బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు భారీగా రానుండటంతో సెల్‌టవర్ల సామర్థ్యం చాలక సిగ్నళ్లు నిలిచిపోతుంటాయి. ఫలితంగా ఆన్‌లైన్, యూపీఐ చెల్లింపులు చేసేందుకు భక్తులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని బీఎస్ఎన్ఎల్ అధికారులతో మాట్లాడి మొబైల్ సెల్ టవర్లు ఏర్పాటు చేయిస్తున్నాం. జియో సంస్థ ప్రతినిధులతోనూ సంప్రదింపులు జరుపుతున్నాం.

38 లక్షల లడ్డూలు సిద్ధం

గతేడాది 32 లక్షల లడ్డూలు విక్రయించాం. ప్రస్తుతం 38 లక్షల లడ్డూలను భక్తులకు అందుబాటులో ఉంచాలని నిర్ణయించాం. దీంతోపాటు లడ్డూ ప్రసాదాల విక్రయాలకు 30 కౌంటర్లు ఏర్పాటుచేశాం. శ్రీశైలంలోని 68 చౌల్ట్రీల్లోనూ లడ్డూలు అందుబాటులో ఉంటాయి. చౌల్ట్రీల నిర్వాహకులు కోరినన్ని లడ్డూలు వారికి కేటాయిస్తాం. వారూ భక్తులకు విక్రయించుకోవచ్చు. లడ్డూల కోసం భక్తులు క్యూలైన్లలో వేచిచూడాల్సిన అవసరం లేకుండా ఆయా ఏర్పాట్లు చేశాం.

ఎక్కడికక్కడ సూచిక బోర్డులు

- ఆలయానికి వచ్చే చిన్నపిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని క్యూఆర్ కోడ్ ఉన్న రిస్ట్‌బ్యాండ్లు అందుబాటులో ఉంచాం. శ్రీశైలం వచ్చిన వెంటనే పిల్లలకు వాటిని వేయిస్తే ఒకవేళ వారు పొరబాటున తప్పిపోయినా వారి తల్లిదండ్రులకు వెంటనే సమాచారం ఇస్తాం.
- దేవస్థానం చేసిన ఏర్పాట్లను వివరించేందుకు 12 చోట్ల హెల్ప్‌డెస్క్‌లు అందుబాటులో ఉంటాయి. అనారోగ్యం బారిన పడినవారికి వైద్యం అందించేందుకు వీలుగా 10చోట్ల శిబిరాలు ఏర్పాటుచేస్తున్నాం.

ఉచిత బస్సులు

- వాహనాలు భారీ సంఖ్యలో రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుంటాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని శ్రీశైలానికి వచ్చే వాహనాల సౌకర్యార్థం 12 ప్రదేశాల్లో 40 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకున్నాం.
- వివిధ ప్రాంతాల్లో ఉన్న సత్రాల నుంచి దర్శనానికి వచ్చే వారి కోసం 12 బస్సులు, ఆరు బ్యాటరీ వాహనాలు, 4 కమాండర్ జీపులు ఏర్పాటు చేశాం. ఉచిత బస్సులు 12 చోట్ల ఆగుతాయి. ఆలయానికి రావాలనుకున్నవారు ఉచిత బస్సు నిలిపే పాయింట్ల వద్ద ఉంటే చాలు.

అనుక్షణం అప్రమత్తత

- క్యూలైన్ల పర్యవేక్షణ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసేందుకు వీలుగా మూడు వేల మంది పోలీసులను మోహరిస్తున్నాం. దీంతోపాటు 610 నిఘా కెమెరాలు. వివిధ ప్రాంతాల్లో పరిస్థితిని నిరంతరాయంగా చిత్రీకరిస్తుంటాయి. కంట్రోల్ రూంలోని సిబ్బంది ఆయా దృశ్యాలను విశ్లేషించి తగిన నిర్ణయాలు తీసుకుంటారు.
- నదిలో స్నానాలు చేసేవారి రక్షణకు మొత్తం 72 గత ఈతగాళ్లు అందుబాటులో ఉంటారు. భక్తులు నాలుగున్నర అడుగుల లోతుకు మించి దూరం వెళ్లకుండా ఫెన్సింగ్ వేశాం. నదిలో స్నానాల కోసం భక్తులు ఇబ్బందులు పడకుండా 18 చోట్ల జల్లు స్నానాలకు చర్యలు తీసుకున్నాం.
- బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అవసరమైన సేవలు అందించేందుకు వీలుగా పలువురు స్వచ్ఛందంగా శివ సేవకులుగా పేర్లు నమోదు చేసుకుంటున్నారు. వారు రోజుకు ఐదు గంటలపాటు సేవ చేసేలా విధులు కేటాయిస్తాం. వారిని తగిన సమయంలో స్వామి దర్శనానికి పంపుతాం.

తప్పులు దిద్ది.. తిప్పలు తీర్చి

- పట్టాదారు పుస్తకాల్లో దోషాలు
- గత వైకాపా హయాంలో పంపిణీ
- సరి చేసి ఇస్తున్న కూటమి ప్రభుత్వం

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : భూముల రీసర్వే పేరుతో గత వైకాపా సర్కారు జగన్నాటకానికి తెరతీసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 450కి పైగా రెవెన్యూ గ్రామాల్లో భూములు రీసర్వే చేశారు. హద్దులు చెరిపి రైతుల హక్కులు హరించారు. కీలకమైన పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ బొమ్మ ముద్రించి.. భూ వివరాలు తప్పులుగా నమోదు చేశారు. వాటిని సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ప్రతి నెలా నియోజకవర్గంలో రెండు గ్రామాల చొప్పున ఎంపిక చేసి గ్రామసభలో వచ్చిన అర్జీలు పరిష్కరించేలా చర్యలు చేపట్టింది.

ప్రతినెలా గ్రామ సభలు

- మొదటి విడత రీసర్వేకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో 237 రెవెన్యూ గ్రామాల్లో 1,43,438 పట్టాదారు పాసు పుస్తకాలు అందజేశారు. వాటిలో చాలా వరకు తప్పులు దొర్లాయి. దిద్దుబాటు ప్రక్రియకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రతి నెలా ఒక్కో నియోజకవర్గంలో రెండు గ్రామాలను ఎంపిక చేస్తారు.
- ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రతి నెలా 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తారు. రైతుల సమక్షంలోనే రెవెన్యూ దస్త్రాలు పరిశీలించి సమస్య పరిష్కరించి తహసీల్దార్ ధ్రువీకరణతో కొత్త పాసుపుస్తకం ఇస్తారు.

ఈకేవైసీ చేయించి

- గత నెల, ప్రస్తుతం పంపిణీ చేసిన పట్టాదారు పాసు పుస్తకాల్లో దొర్లిన తప్పులు సరిదిద్దుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 196 గ్రామాలకు సంబంధించి 1,64,853 పుస్తకాల్లో దిద్దుబాటు ప్రక్రియ ముమ్మరం చేశారు. రెండో విడతకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో 26 రెవెన్యూ గ్రామాల్లో 13,622 పాసు పుస్తకాలు జారీ ప్రారంభమైంది. ఆర్వోఆర్ రికార్డులు సరిదిద్దుతున్నారు.. ఈకేవైసీ చేయిస్తున్నారు. ఈ నెల 2వ తేదీ నాటికి ఉమ్మడి జిల్లాలో 5,371 తప్పులేని పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ పూర్తయ్యింది.

వెబ్‌ల్యాండ్‌లోనూ మార్పులు

- వెబ్‌ల్యాండ్‌లో 'ఇతరులు' పేరుతో (క్లెయిం చేయని భూమి, ఇతరులు, పట్టాదారు, ఎర్రర్, తెలియదు, అన్‌సెటిల్ తదితర తప్పులు) సర్వే నంబర్లు, ఎల్‌పీఎంల ప్రకారం.. కర్నూలు జిల్లాలో 24,080 (సర్వే నంబర్లు/ ఎల్‌పీఎంల) పరిధిలో 37,671.38 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 31,774 సర్వే నంబర్లు/ ఎల్‌పీఎంల పరిధిలో 38,301.38 ఎకరాల భూములున్నాయి. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న ''ఇతరులు'' సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు వేగవంతమయ్యాయి.

ప్రభుత్వ భూమిగా నమోదైంది

- రాముడు, గార్గేయపురం

కర్నూలు గ్రామీణ మండల పరిధి గార్గేయపురంలో సర్వే నంబరు-731లో 1.77 ఎకరాల పట్టా భూమి ఉంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రీసర్వే చేశారు. ప్రభుత్వ భూమిగా నమోదు చేశారు. జాయింట్ ఎల్‌పీఎంగా ఉంది.

శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

నంద్యాల రైతు నగరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా నంద్యాల జిల్లాలోని శైవ క్షేత్రాలకు ఆర్టీసీ సంస్థ 200 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారిణి రజియా సుల్తానా తెలిపారు. పట్టణంలోని కార్యాలయంలో గురువారం మాట్లాడారు. శ్రీశైలం, ఓంకారం, బ్రహ్మగుండం, కొలనుభారతి, సంగమేశ్వరం, యాగంటి, రుద్రకోడూరు, భోగేశ్వరం ఆలయాలకు నంద్యాల, ఆత్మకూరు, బనగానపల్లి, డోన్, నందికొట్కూరు డిపోల నుంచి బస్సులు నడుపుతామన్నారు. గతేడాది ఛార్జీలే ఉంటాయన్నారు.

- శివరాత్రి నేపథ్యంలో ప్రత్యేకంగా 18 మంది అధికారులు, 80 మంది ఉద్యోగులు పనిచేస్తారని చెప్పారు. బస్సుల నిర్వహణ కోసం శ్రీశైలం బస్టాండు, శిఖరం, హఠకేశ్వరం, దోర్నాల పాయింట్లలో అవసరమైన సిబ్బంది సిద్ధంగా ఉంటారన్నారు. బస్సుల రాకపోకలు తెలుసుకొనేందుకు శిఖరం, దోర్నాల పాయింట్లలో ఎంఐఎస్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు.

అక్షరమార్గం.. ఆదర్శం

క్రమశిక్షణతో ఉన్నవారు ఎక్కడున్నా విజయపథంలో నడుస్తారని పెద్దలు చెబుతారు. అలాంటి క్రమశిక్షణను చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పాటిస్తున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన 40 మంది విద్యార్థులు పట్టణంలోని మార్తోమా మిషనరీ హాస్టల్‌లో వసతి పొందుతున్నారు. ప్రతి రోజూ వసతి గృహం నుంచి పాఠశాలకు జాతీయ రహదారి వెంట దాదాపు 2 కి.మీ. దూరం నడవాల్సి ఉంటుంది. అయితే నిత్యం రద్దీగా ఉండే దారి కావడంతో విద్యార్థులు ఒకే వరుస పాటించి నడుస్తూ ప్రమాదం బారిన పడకుండా ఆదర్శంగా నిలుస్తున్నారు.

– న్యూస్‌టుడే, చాగలమర్రి

నేడు కర్నూలు జిల్లాకు ముఖ్యమంత్రి రాక

- కలుగొట్లలో రైతులతో ముఖాముఖి

ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామానికి రానున్నారు.. అక్కడ నిర్వహించే గ్రామ సభలో రైతులతో మాట్లాడనున్నారు. అనంతరం పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నారు. ఉదయం 11:40 గంటల నుంచి సాయంత్రం 4:10 వరకు గ్రామంలోనే ఉంటారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి తెలిపారు.

రాయలసీమ అభివృద్ధిపై చర్చకు జగన్ సిద్ధమా - మంత్రి బీసీ

బనగానపల్లి, న్యూస్‌టుడే: రాయలసీమను ఎవరు అభివృద్ధి చేశారో తెలియాలంటే చర్చకు సిద్ధం కావాలని వైకాపా అధ్యక్షుడు జగన్‌కు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సవాల్ విసిరారు. సీమకు ఏ ప్రభుత్వ హయాంలో న్యాయం జరిగిందో అసెంబ్లీలో చర్చిద్దామని, దమ్ముంటే ఈ నెల 11న ప్రారంభమయ్యే సమావేశాలకు హాజరు కావాలని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేందుకు వైకాపా నాయకులు దొంగ దీక్షలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా ఐదేళ్లపాటు రాయలసీమపై నిర్లక్ష్యం చేసి, ఇప్పుడు దీక్షల పేరుతో రాజకీయ లబ్ధి కోసం నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాయలసీమలో బిందు సేద్యానికి శ్రీకారం చుడితే వైకాపా అధికారంలోకి రాగానే రద్దు చేసిందని ఆరోపించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు ఆగిపోయింది 2020లోనే అని గుర్తు చేశారు.

(c) eenadu

సాధన నిత్యం.. పతకాలే లక్ష్యం

డోన్ పట్టణం, డోన్, న్యూస్‌టుడే: డోన్ పట్టణానికి చెందిన మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తున్నారు. జనవరి 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరిగిన రాజస్థాన్‌లోని అజ్‌మేర్‌లో జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీల్లో 55 ప్లస్ విభాగంలో వీరు పాల్గొని పతకాన్ని కైవసం చేసుకున్నారు. పలువురి మన్ననలను పొందుతున్నారు.

మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ

డోన్ పట్టణంలోని జడ్పీ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లూథియమ్మ క్రీడలపై ఆసక్తితో.. షాట్‌పుట్, జావెలిన్‌త్రో, వాలీబాల్, త్రోబాల్, రన్నింగ్ వంటి క్రీడల్లో ప్రావీణ్యం పొందారు. వివిధ స్థాయుల్లో ప్రతిభను చాటి పతకాలు సాధిస్తున్నారు. ఆ స్ఫూర్తితోనే 55 ప్లస్ వయస్సులోనూ క్రీడాపోటీల్లో సత్తా చాటుతూ పతకాల పంట సాగిస్తున్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయస్థాయి షాట్‌పుట్, డిస్కస్‌త్రో వంటి క్రీడా పోటీల్లో పాల్గొని విజయాలు సాధిస్తూ పతకాలను కైవసం చేసుకుని ప్రముఖుల మన్ననలు, ప్రశంసలు అందుకున్నారు. 2024 ఏప్రిల్‌లో సికింద్రాబాద్‌లోని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ తరపున జాతీయ స్థాయి షాట్‌పుట్, డిస్కస్‌త్రోలో స్వర్ణ పతకం కైవసం చేసుకున్నారు. గత జనవరిలో హైదరాబాద్‌లోని 55 ప్లస్ విభాగంలో షాట్‌పుట్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. ప్రస్తుతం అజ్‌మేర్‌లో జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీల్లో 55 ప్లస్ విభాగంలో షాట్‌పుట్‌లో రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. డిస్కస్‌త్రోలో నాలుగో స్థానంలో నిలిచి పలువురి మన్ననలను పొందారు.

'ఆటే' డ్రైవర్

వయసు 55 ఏళ్లయినా ఆటల్లో ఆటోడ్రైవర్ రాణిస్తూ పతకాలను దక్కించుకుంటున్నారు. కుటుంబ పోషణకు ఆటోను నడుపుతున్న డోన్ మండలంలోని కొచ్చెర్వుకు చెందిన నారాయణస్వామి పోల్‌వాల్ట్, లాంగ్‌జంప్, హైజంప్‌లలో వివిధ స్థాయుల్లో 60 పైగా పతకాలను దక్కించుకుంటున్నారు. పోల్‌వాల్ట్‌లో అంతర్జాతీయస్థాయిలో రాణించేందుకు తర్ఫీదు పొందుతున్నారు. 2024 జనవరిలో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోల్‌వాల్ట్, లాంగ్‌జంప్, హైజంప్‌లలో రాణించి రెండు రజతాలు, ఒక కాంస్యాన్ని సాధించారు. 2024 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లోని జరిగిన జాతీయస్థాయి పోల్‌వాల్ట్‌లో రాణించారు. గత ఏడాది డిసెంబరులో బాపట్లలో జరిగిన రాష్ట్రస్థాయి 55 ప్లస్ విభాగం పోల్‌వాల్ట్‌లో స్వర్ణ పతకం సాధించారు. అజ్‌మేర్‌లో ప్రస్తుతం నిర్వహించిన హైజంప్, పోల్‌వాల్ట్‌లో కాంస్య పతకాలు సాధించారు. అంతర్జాతీయస్థాయి 55 ప్లస్ విభాగానికి ఎంపికైనట్లు తెలిపారు. మరో నెలరోజుల్లో అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల ద్వారా ప్రజాభిప్రాయం మెరుగుపడేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. ఆమె గురువారం వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్షించారు. సేవల సంతృప్తి స్థాయి తెలుసుకునేందుకు ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్, వాట్సప్ గవర్నెన్స్ వంటి వ్యవస్థల ద్వారా ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ల శాఖ చివరి స్థానంలో ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్టాండ్లలో మరుగుదొడ్ల వసతి కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ రజియా సుల్తానా, పౌరసరఫరాల అధికారి రవిబాబు, డీఆర్డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, డీఎల్‌డీవో శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాట.. ప్రగతి బాట

- వీధుల్లో సీసీ రహదారులు
- నెరవేరిన ముఖ్యమంత్రి హామీ

పత్తికొండ, పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్చిన హామీలు సకాలంలో నెరవేర్చి ఆ గ్రామస్థుల మనసులో ఆయన శాశ్వతంగా నిలిచిపోయారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి సారిగా పత్తికొండ మండలం పుచ్చకాయలమడ గ్రామానికి 2024 అక్టోబరు 1న వచ్చారు. స్థానికుల అడిగిన పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి, సకాలంలో పూర్తయ్యేలా చేశారని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇవి కూడా చేస్తే.. మేలు

గ్రామంలో శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మించలేదు. పుచ్చకాయలమడ నుంచి పెరవలి వరకు బీటీ రహదారి నిర్మాణానికి రూ.11 కోట్లతో అంచనాలు పంపినా మంజూరు కాలేదు. పుచ్చకాయలమడ నుంచి హోసూరు వరకు రూ.2.25 కోట్లు బీటీ రహదారికి నిధులు మంజూరు కాలేదు. హంద్రీనీవా కాలువ నుంచి పంట కాల్వల లేక తక్షణమే తూమ్ ఏర్పాటు చేయాలి. ఈ ప్రాంత రైతులకు నీటి కష్టాలు తప్పడం లేదు. ఈ పనుల మంజూరు కోసం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మరోసారి ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలు అందాయి. ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ద్వారా వాటిని మళ్లీ పంపినట్లు ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు.

పుచ్చకాయలమడలో నిర్మించిన సీసీ రహదారి

రూ.2.83 కోట్లతో పనులు

పుచ్చకాయలమడ గ్రామంలో రూ.2.83 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని చంద్రబాబు నాయుడు గ్రామస్థులకు హామీ ఇచ్చారు. గ్రామంలో అర్హులైన నిరుపేదలకు పక్కా గృహాల మంజూరుతో పాటు, మరుగుదొడ్లు లేని వారికి వెంటనే నిర్మించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు గ్రామంలోని ప్రతి ఉపాధి నిధులు రూ.1.38 కోట్లతో సీసీ రహదారులు నిర్మించారు. ఉపాధి నిధులు రూ.20 లక్షలతో అసంపూర్తిగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ పూర్తిచేశారు. రూ.30 లక్షలు ఎంపీ నిధులతో సామూహిక భవనం నిర్మించారు. మరో రూ.80 లక్షలతో వాటర్ హార్వెస్టింగ్ పనులు పూర్తిచేశారు. రూ.8 లక్షలతో 11కేవీ విద్యుత్తు లైను మార్పిడితో గ్రామంలోని ప్రధానమైన సమస్యలన్నీ తీరిపోయాయని గ్రామ సర్పంచి హరిత చెప్పారు.

28వేల ఎకరాలకు సాగునీరు

పత్తికొండ మండలంలో 28 వేలఎకరాలకు సాగు నీరు అందించే లక్ష్యంతో పంట కాల్వల నిర్మాణానికి తక్షణమే చర్యలు చేపడతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ పనులకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదని ఇక్కడి రైతులు చెపుతున్నారు. పంట కాల్వలు నిర్మిస్తే ఈ ప్రాంత రైతులంతా కరవు కాటకాల్లోనూ పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని, కనీసం తూమ్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదంటున్నారు.

ఇంటి కల నెరవేరేనా

పుచ్చకాయలమడలో ఇళ్ల స్థలాలు లేని 44 మందికి స్థలాలు కేటాయించిన వారికి పక్కా గృహాలు మంజూరు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. దీంతో గూడు లేని నిరుపేదలంతా ప్రభుత్వం మంజూరు చేసే గృహాల కోసం ఎదురు చూస్తున్నారు. కొందరు ముందుగానే నిర్మించాలని కోరారు. వాటికి సంబంధించి నిధులు మంజూరులో జాప్యం జరుగుతోంది.

టమాటా జ్యూస్ పరిశ్రమకు శ్రీకారం

పత్తికొండ ప్రాంతంలో టమాటా రైతులను ఆదుకునేందుకు అవసరమైన టమాటా జ్యూస్ పరిశ్రమను మరో ఆరు నెలల్లో పూర్తిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. ఇటీవలే ఈ పరిశ్రమ నిర్మాణం ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ పనులను పూర్తిచేసి రానున్న ఖరీఫ్ సాగు సమయానికి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టనున్నారు.

నృసింహ దర్శనం.. సర్వ పాప హరణం

స్వామి వారి పల్లకి వద్ద డీఎస్పీ దంపతులు

ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అహోబిల క్షేత్రం పార్వేటోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా స్వామి వార్ల ఉత్సవ పల్లకి గురువారం తిరిగి ఆళ్లగడ్డకు చేరుకుంది. సర్వాపల్లె నుంచి నేరుగా ఆళ్లగడ్డ చేరుకున్న ఉత్సవమూర్తులకు ప్రజలు ఎదురేగి స్వాగతం పలికారు. పల్లకిలో కొలువైన ప్రహ్లాదవరదుడు, జ్వాలా నృసింహస్వామివార్లకు సబ్ డివిజన్ పోలీసు అధికారులు పూజలు చేశారు. డీఎస్పీ కార్యాలయంలో ఆళ్లగడ్డ డీఎస్పీ కె.ప్రమోద్ దంపతులు పూజలు చేసి ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమంలో సీఐ యుగంధర్, బీవీ రమణ, రమేష్ బాబు, రాము పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారి పల్లకి పి.చింతకుంట చేరుకుంది.

'జగన్.. రాయలసీమ ద్రోహి'

అలగనూరు జలాశయం వద్ద మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖరరెడ్డి

మిడుతూరు, న్యూస్‌టుడే : గత ఐదేళ్ల వైకాపా పాలనలో అలగనూరు జలాశయానికి మరమ్మతులు చేయకుండా కాలయాపన చేసిన జగన్.. రాయలసీమ ద్రోహి అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఆయన గురువారం మిడుతూరు మండల పరిధిలోని అలగనూరు జలాశయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయలసీమకు.. ముఖ్యంగా వైఎస్సార్ కడప జిల్లా రైతులకు జీవనాధారమైన అలగనూరు ప్రాజెక్టు మరమ్మతులకు గురైతే ఆ నెపాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని, అసలు ఐదేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వం ఏం చేసిందని నిలదీశారు. ఇప్పుడేమో రాయలసీమపై ప్రేమ ఉన్నట్లు.. ఎత్తిపోతల పథకం పేరుతో వైకాపా నాయకులు సభలు, సమావేశాలు నిర్వహించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.

వరండానే తరగతి గది

ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె తండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గదుల కొరత వేధిస్తోంది. పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 48 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఒక తరగతి మాత్రమే ఉండటంతో వరండాలో కూర్చోబెట్టి చదువు చెప్పాలని దుస్థితి నెలకొంది. విద్యార్థులు ఇబ్బందులు పడుతుండటంతో టీవీఎస్ కంపెనీ వారు వరండాకు కటాంజనం ఏర్పాటు చేశారు. దీంతో ఉపాధ్యాయులు వరండాలో బల్లలు ఏర్పాటు చేసి తరగతి గదిగా మార్చుకున్నారు. అయినప్పటికీ ఇరుకుగా ఉండటంతో అవస్థలు తప్పడం లేదు. పాఠశాల శిథిల గదులు టీవీఎస్ కంపెనీ వారు పునరుద్ధరణ చేస్తున్నారని అవి వినియోగంలోకి వస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు బాబావలి తెలిపారు. - న్యూస్‌టుడే, బాచేపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం)

పశ్చిమాన ఎర్ర తివాచీ

పశ్చిమ ప్రాంతంలో భూమికి ఎర్రటి రంగేసినట్లుగా మారాయి. హాలహర్వి, హొళగుంద మండలాల్లో ప్రస్తుతం ఎండు మిరప కోత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గూళ్యం, సిద్ధాపురం, చింతకుంట, కొక్కరచేడు, శిరగాపురం, హొళగుంద, ఎల్లార్తి, హెబ్బటం తదితర గ్రామాల్లో మిరప పంట సాగు చేశారు. పంట ఎదుగుదల సమయంలో వివిధ రకాల తెగుళ్లు, సోకడంతో కొంత దెబ్బతిని, దిగుబడి తగ్గింది. కోత కోసిన మిరపను గ్రేడింగ్ చేసేందుకు ఖాళీ పొలంలో అన్నదాతలు ఆరబెడుతున్నారు. రహదారి పక్కనే ఉండటంతో ఎండు మిరపతో ఎర్రటి తివాచీ పరిచినట్లుగా చూపురులను అకట్టుకుంటోంది. నెల రోజుల పాటు పొలాల్లో ఇలాంటి దృశ్యాలే కనిపిస్తుంటాయి. - న్యూస్‌టుడే, హాలహర్వి

తమలపాకు పంట పండింది

పూజలు, శుభకార్యాల్లోనూ తమలపాకులకు ప్రాధాన్యం ఉంది. ఆరోగ్యపరంగానూ వీటిని తింటారు. ఇలాంటి తమలపాకుల ధరలు ఆకాశాన్ని ఎగబాకాయి. ఒక సట్ట(110) ఆకుల ధర రూ.80 నుంచి 100 వరకు పలుకుతుండటంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఒక ఆకు ధర సుమారు రూ.1 పైగా పలుకుతోందని పేర్కొంటున్నారు. గతంలో ఆకుల ధరలు ఎన్నడూ ఇలా చూడలేదంటున్నారు. జిల్లాలోని రుద్రవరం, ప్యాపిలి మండలం తదితర ప్రాంతాల్లో తమలపాకు తోటలు సాగుచేస్తారు. ఆకుల తోటలకు ఎక్కువగా తెల్లగా మారి రాలిపోతుండటం, తెగుళ్లతో ధరలు పెరిగాయని పలువురు వ్యాపారులు పేర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, డోన్, రుద్రవరం

ఆదోనిలో ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో భూ కబ్జాల పర్వం కొనసాగుతూనే ఉంది. పట్టణ శివారులోని జాతీయ రహదారి-167 బైపాస్ సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని ఓ ప్రధాన పార్టీకి చెందిన నాయకుడు ఒకరు కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. పొక్లెయిన్‌తో స్థలాన్ని చదును చేస్తూ.. మట్టిని ట్రాక్టరులో తరలిస్తున్నారు. విషయం తెలుసుకున్న సమీపంలోని సచివాలయ సిబ్బంది పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పొక్లెయిన్, ట్రాక్టరును స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. ఓ బడా బాబు నుంచి పోలీసులపై ఒత్తిడి రావడంతో వాహనాలను వదిలేసినట్లు తెలిసింది. అధికారులే ఇలా చూసీచూడనట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నకిలీ నెయ్యి సరఫరా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం

☛ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

మాట్లాడుతున్న పట్టాభిరామ్

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : తిరుమలకు సరఫరా చేసిన నెయ్యి కల్తీది కాదని.. అది నకిలీదని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అభిప్రాయపడ్డారు. శ్రీశైల దేవస్థానానికి కూడా నకిలీ నెయ్యి సరఫరా చేసినట్లు వచ్చిన వార్తలు బాధ కలిగిస్తున్నాయన్నారు. శ్రీశైలంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణపై దేవస్థానం, అటవీ శాఖ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులు, అవినీతి, వారు చేసిన పాపాలు కోట్లాది మంది హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయని ఆరోపించారు. ఒక మతంపై దాడి చేసినట్లు వర్ణించారు. స్వామివారి ప్రసాదానికి వినియోగించే పదార్థాల్లో కూడా ఈ రకమైన పాపాలు చేస్తారా అని ప్రశ్నించారు. కొద్దిగా కూడా స్వామి వారి పట్ల భయం, భక్తి లేకుండా వ్యవహరించారని అన్నారు. అక్కడ తిరుమలలో, ఇక్కడ శివయ్య సన్నిధిలో చేసిన పాపాలు క్షమించరానివని అన్నారు. స్వామివారి ఆగ్రహానికి గురైన ఫలితాన్ని వైకాపా చవిచూసిందన్నారు. శ్రీశైల దేవస్థానంలో జరిగినటువంటి నకిలీ నెయ్యి సరఫరాపై ట్రస్టు బోర్డు ఛైర్మన్, సభ్యుల పరిధిలో విచారణ చేస్తారని, ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పట్టాభిరామ్ స్పష్టం చేశారు. శ్రీశైలంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి డంప్‌యార్డ్ సమస్యను పరిష్కరించడమేకాక దేవస్థానానికి ఆదాయం వచ్చేలా చర్యలు చేపడతామన్నారు.

- స్వచ్ఛతలో శ్రీశైలాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. సాలిడ్ వేస్ట్‌ను తరలించేందుకు 3 బ్యాటరీ వాహనాలను ఉచితంగా ఇవ్వనున్నట్లు చెప్పారు. శ్రీశైలంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించినందున ప్రత్యామ్నాయంగా కాన్‌స్టార్చ్‌తో తయారు చేసిన బయో డిగ్రేడబుల్ వాటర్ బాటిళ్లను ట్రయల్ రన్‌గా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రవేశపెట్టి భక్తులకు ప్రయోజనం కలిగించనున్నట్లు పట్టాభిరామ్ తెలిపారు. ఈ సమావేశంలో శ్రీశైల దేవస్థానం ఛైర్మన్ రమేష్‌నాయుడు, ఈవో ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తత్కాల్ పద్ధతిలో పది రుసుం చెల్లించొచ్చు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, తప్పిన విద్యార్థులు తత్కాల్ ద్వారానూ పరీక్ష రుసుం చెల్లించేందుకు అవకాశం ఉన్నట్లు డీఈవో జనార్దన్ రెడ్డి గురువారం తెలిపారు. ఈనెల 12వ తేదీ వరకు గడువు ఉందని చెప్పారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

7న వైద్య సిబ్బందికి ఇంటర్వ్యూలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా చెంచుల సంక్షేమం కోసం త్వరలో ప్రారంభం కానున్న 'మీ ఇంటికి మీ డాక్టర్' ప్రాజెక్టులో పనిచేసేందుకు దరఖాస్తు చేసుకున్న మెరిట్ అభ్యర్థులకు 7వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రాజకుమారి గురువారం తెలిపారు. స్థానిక కేసీ కెనాల్ కార్యాలయ సముదాయంలో ఉన్న రెడ్‌క్రాస్ కార్యాలయంలో వైద్యులు, స్టాఫ్ నర్సులు, డ్రైవర్ తదితర అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హాజరయ్యే అభ్యర్థులు సరైన ధ్రువపత్రాలు తీసుకురావాలని కోరారు.

RAYALASEEMA UNIVERSITY, KURNOOL

Advt. No.01/26 ADVERTISEMENT

Applications are invited for Female Medical Officer (01 No.) and Female Nurses (02 NOs) on **Purely TEMPORARY BASIS** to work in the Rayalaseema University, Kurnool. The last date to apply is **21-02-2026.** For more details visit university website **www.rukap.edu.in.**

05-02-2026 Sd/- REGISTRAR

జిల్లా సంయుక్త కలెక్టరు (మత్స్యశాఖ విభాగము) వారి కార్యాలయము, నంద్యాల

షార్ట్ టెండరు నోటీసు

రేక.నెం.2497/సి/2025 తేదీ:05-02-2026

2026 సంవత్సరము మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల సందర్భంగా తేదీ: 08-02-2026 నుండి 18-02-2026 వరకు శ్రీశైలములో అవసరమైన నైపుణ్యము గల 228 గజఈతగాళ్లతో పాటు మంచి నాణ్యత గల 112 తెప్పలు 04 ఇంజన్ బోట్స్ సరఫరా చేయుటకు మరియు 228 గజఈతగాళ్లకు టి.షర్టులు, షార్ట్స్ (యూనిఫారం) టోపీలు, విజిల్లు మరియు గుర్తింపు కార్డులు సరఫరా చేయుటకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరు షెడ్యూలు జిల్లా మత్స్యశాఖ అధికారి నంద్యాల వారి కార్యాలయములో తేదీ: 06-02-2026 ఉ॥10.30ల నుండి తేదీ: 07-02-2026 మ॥ 4.00ల వరకు రూ.3,000/- Demand Draft జిల్లా మత్స్యశాఖ అధికారి, నంద్యాల పేరిట మీద చెల్లించి పొందవచ్చును మరియు తేదీ: 07-02-2026 సా॥ 4.00ల లోపల టెండర్లు దాఖలు చేయవలెను. తేదీ: 08-02-2026 ఉదయం: 10.00 గం॥లకు టెండర్లు తెరువబడును. టెండరు ఖరారు చేయుటకు, రద్దు పరుచుటకు జిల్లా కొనుగోలు కమిటీ వారికి సర్వహక్కులు కలిగి ఉందురు. నిబంధనలు షెడ్యూలులో కనబరచబడినవి. ఇతర వివరములు, కార్యాలయపు వేళలలో జిల్లా మత్స్యశాఖ అధికారి నంద్యాల వారి కార్యాలయంలో పొందవచ్చును.

వ. నెం.	వివరములు	తేదీ	సరఫరా చేయవలసిన సంఖ్య	టెండరు EMD డిపాజిట్ 2.50%
1.	నైపుణ్యము గల గజఈతగాళ్లతో పాటు మంచి నాణ్యత తెప్పలు శ్రీశైలంలోని భ్రమరాంబికా ఘాట్ మరియు పాతల గంగా ఘాట్లకు, లింగాల హై లెవెల్ ఘాట్, లింగాలలో లెవెల్ ఘాట్లకు చేర్చువరకు (రవాణా చార్జీలు+భోజనవసతి కలిపి) II) గజఈత గాళ్లకు టి.షర్టులు, షార్ట్స్ (యూనిఫారం) టోపీలు, విజిల్లు మరియు గుర్తింపు కార్డులు	08-02-2026 నుండి 13-02-2026, 16.02.2026 నుండి 18-02-2026 (మొదటి షిఫ్ట్ అనగా వేకువజామున 4:00 నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు) (రెండోవ షిఫ్ట్ అనగా మధ్యాహ్నం 12:00 నుండి రాత్రి 8.00 గంటల వరకు) తేదీ: 14-02-2026 మరియు 15-02-2026 (మొదటి షిఫ్ట్ అనగా వేకువజామున 3:00 నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు) (రెండోవ షిఫ్ట్ అనగా మధ్యాహ్నం 12:00 నుండి రాత్రి 10.00 గంటల వరకు)	ప్రతి రోజుకు 228 మంది గజఈతగాళ్ల మరియు 112 తెప్పలు మరియు 04 ఇంజన్ బోట్స్ వాటితో పాటు 228 టి.షర్టులు, షార్ట్స్ (యూనిఫారం) టోపీలు, విజిల్లు మరియు గుర్తింపు కార్డులు	రూ.67,893/-

సం/- సంయుక్త కలెక్టరు & ఛైర్మన్ జిల్లా కొనుగోలు కమిటీ, నంద్యాల

అనిశా వలలో ఆత్మకూరు కమిషనరు

◆ లంచం కేసులో పట్టుబడిన వైనం

అనిశా అధికారులకు పట్టుబడిన కమిషనర్, బిల్ కలెక్టర్

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే : ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలో ఖాళీ స్థలానికి పన్ను విధించేందుకుగాను ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండు చేసిన ఘటనలో ఆత్మకూరు కమిషనర్ రమేష్‌బాబు, బిల్ కలెక్టర్ భాస్కర్ పట్టుబడ్డారు. అనిశా డీఎస్పీ సోమన్న ఆధ్వర్యంలో ఆత్మకూరు పురపాలక కార్యాలయంలో దాడులు నిర్వహించి ఇద్దరిని పట్టుకున్నారు. సాజిద్ అలీ అనే వ్యక్తి శ్రీశైలం రస్తాలో ఫంక్షన్ హాల్ నిర్మించేందుకుగాను ఖాళీ స్థలం పన్ను కోసం కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. పన్ను వేసేందుకు బిల్ కలెక్టర్ భాస్కర్ ద్వారా కమిషనర్ రూ.20 వేలు డిమాండు చేశారు. సాజిద్ అలీ బుధవారం ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. సాజిద్ అలీ ఫిర్యాదుతో అనిశా అధికారులు 15 మంది కలిసి మూడు బృందాలుగా విడిపోయి గురువారం సాయంత్రం ఆత్మకూరు చేరుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండు, గీతా భవన్ హోటల్ ప్రాంతాల్లో మూడు బృందాలు మాటువేశాయి. కమిషనర్ వస్తున్నట్లు తెలుసుకుని పురపాలక కార్యాలయానికి చేరుకున్నారు. సాయంత్రం 4 గంటలకు కమిషనర్ రమేష్‌బాబు కార్యాలయానికి వచ్చారు. ఈ క్రమంలో సాజిత్ అలీ రూ.20 వేలను కమిషనరు గదిలోకి వెళ్లి ఇచ్చేందుకు ప్రయత్నించారు. పక్కనే ఉన్న బిల్ కలెక్టర్ భాస్కర్‌కు ఇవ్వమని కమిషనర్ సూచించగా ఇచ్చారు. భాస్కర్ డబ్బులు జేబులో పెట్టుకున్న వెంటనే అనిశా అధికారులు దాడి చేసి బిల్ కలెక్టర్‌ను పట్టుకున్నారు. బిల్ కలెక్టర్‌ను గట్టిగా ప్రశ్నించగా కమిషనరు తీసుకోమంటే తీసుకున్నానని చెప్పారు. బిల్ కలెక్టర్ స్టేట్‌మెంట్, అంతకుముందే ఫిర్యాదుదారుడు అనిశా అధికారులకు అందించిన వాయిస్ రికార్డు ఆధారంగా కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ సోమన్న వెల్లడించారు. ఈ దాడుల్లో అనిశా సీఐ కృష్ణయ్య, ఎస్సై సుబ్బరాయుడు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పది పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఏపీ గిరిజన గురుకుల బాలికల పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కోటయ్య, ప్రిన్సిపల్ మేరీ సలోమి, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం తాగుతూ.. బస్సు నడుపుతూ

పోలీసులు స్వాధీనం చేసుకున్న బస్సు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే : ఓ ప్రైవేటు బస్సు డ్రైవర్ మద్యం తాగుతూ బస్సు నడుపుతుండగా ప్రయాణికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అప్రమత్తమై అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున నంద్యాల జిల్లా పాణ్యం వద్ద చోటు చేసుకుంది. తిరుపతి- హైదరాబాద్‌కు వెళ్తున్న కావేరి ప్రైవేటు బస్సులో మొత్తం 26 మంది ప్రయాణికులు ఉన్నారు. వాహన డ్రైవర్లు నీళ్ల సీసాలో మద్యం కలుపుకొని తాగుతూ మత్తులో డ్రైవింగ్ చేశారు. అనుమానంతో వెంటనే 112 నంబరుకు సమాచారం అందించారు. పోలీసులు బస్సును ఆపి డ్రైవర్లను పరిశీలించగా మద్యం తాగినట్లు గుర్తించారు. హైదరాబాద్‌కు చెందిన డ్రైవర్లు ఆంజనేయులు, విశ్వనాథ్‌ను అదుపులోకి తీసుకున్నారు. మరో బస్సులో హైదరాబాద్‌కు పంపారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న షేక్ మహమ్మద్ వలిని అరెస్టు చేసి నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఒకటో పట్టణ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో గురువారం వివరాలు వెల్లడించారు. కర్నూలు నగరానికి చెందిన చెందిన నరసప్ప అనే వ్యక్తి జనవరి 25న నంద్యాల బస్టాండ్ ఆవరణలో ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి బస్సు సమాచారం కోసం వెళ్లి తిరిగి వచ్చి చూసేసరికి కనపడలేదు. బాధితుడు స్థానిక ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పోలీసులు గురువారం నంద్యాల చెరువు కట్ట వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న షేక్ మహమ్మద్ వలిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా విషయం బయటపడింది. నిందితుడిపై కర్నూలు, ఓర్వకల్లు, ఆత్మకూరు, బేతంచెర్ల, నంద్యాల పరిధిలోని పలు స్టేషన్లలో మొత్తం 9 కేసులు నమోదైనట్లు సీఐ తెలిపారు. ద్విచక్ర వాహనాలను రికవరీ చేసిన సీఐ సుధాకర్‌రెడ్డిని, సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

REAL ESTATE

4BHK విల్లాస్, ప్లాట్లు, పొలాలు: కర్నూలు సిటీలో 4BHK విల్లాస్ అమ్మబడును. నంద్యాల హైవేకు ప్లాట్లు సిటీ అన్ని రోడ్డులకు పొలాలు అమ్మబడును. ✆ 9989115558.

LAND REQUIRED

Required Land above 3 Acres for Development at Kurnool, Munagala padu, Peddapadu. Contact: 97015 49945.

JOBS

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులు పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ నర్సులు కావలెను. జీ. 20k. ✆ 81216 31212, 89775 45749.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం రూ.10,000/-ల నుండి 15,000/- నో టార్గెట్. మంచి కమీషన్. 63055 97809.

హెల్పర్లు (బాయ్స్) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: అనుభవానికి జీతం ఉండును. Add: MN రాయల్ ఫర్నిచర్, స్క్వేర్ మాల్ ఎదురుగా, కర్నూలు. ✆ 88869 95345.

టెలికాలింగ్ & Data Entry వర్క్ ఫ్రం హోమ్ M/F కావలెను. 10th పైన, Age: 18 to 35, జీ: 18k - 25k. ✆ 84640 16870, 63051 86209.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల
•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా : ఎమ్మెల్యే

ఆత్మకూరు, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో గాడిలో పెట్టామని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. కరివేన గ్రామంలో గురువారం పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి విషయంలో వైకాపా నాయకులు చర్చకు రావాలన్నారు. తమ పంట పొలాల్లో పారే నీటిని చూపి వైకాపా నేతలను నిలదీయాలని రైతులను కోరారు.

నేడు కరెంటోళ్ల జనబాట

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : నంద్యాల విద్యుత్తు డివిజన్‌లో శుక్రవారం కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యుత్తు శాఖ ఈఈ శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ పరిధిలోని 17 మండలాల్లో.. మండలంలోని ఒక గ్రామంలో పర్యటించి విద్యుత్తు సమస్యలు పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

?: గంగమ్మ దేవాలయం ప్రాంతంలోని కాలువల్లో పూడిక పేరుకుపోయింది. దోమలు వృద్ధి చెందుతున్నాయి. - వెంకటరమణ ✔: కాలువల్లో పూడిక తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - జీవన్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ?: గరీబ్‌నగర్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే మార్గంలో వీధి దీపానికి మరమ్మతులు చేయాలి. - షాలు, స్థానికుడు ✔: మరమ్మతులు చేయిస్తాం. - షాహీర్‌బాషా, పురపాలక ఏఈ

- న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

?:పట్టణంలోని రాజావీధి, శివప్రియనగర్‌లోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. - రంజిత్, పవన్
?:పట్టణంలోని ఫరూక్‌నగర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. - మహి ✔: సిబ్బందిని పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. కుక్కలను పట్టించి సమస్యను పరిష్కరిస్తాం. - లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

- న్యూస్‌టుడే, నంద్యాల పురపాలకం

కంటి చూపుపై అప్రమత్తత అవసరం

కళ్లద్దాలు పంపిణీ చేసిన డాక్టర్ షేక్షావలి

గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంటి చూపు తక్కువగా ఉండటం, తలనొప్పితో బాధపడటం,

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కంటి చూపు విషయంలో అప్రమత్తంగా ఉండాలని కంటి వైద్యాధికారి షేక్షావలి సూచించారు. ఆత్మకూరు పట్టణంలోని కస్తూర్బా బాలికల వసతి గృహంలో కళ్లలో నీరుకారుతున్న 52 మంది విద్యార్థినులకు పరీక్షలు చేసి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారిణి శ్యామల, ఏఎన్‌ఎం మల్లేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పగిడ్యాల, న్యూస్‌టుడే : మండల పరిధిలోని లక్ష్మాపురం గురుకుల (బాలికల) పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రమణమ్మ గురువారం తెలిపారు. 2025-26లో గుర్తింపు పొందిన పాఠశాలల్లో 4, 10వ తరగతి చదివి ఉండాలన్నారు. తల్లిదండ్రులు లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు.. 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో చేరేందుకు ఆన్‌లైన్ ద్వారా 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మార్చి 1, 2 తేదీల్లో ప్రవేశ పరీక్ష ఉంటుందని చెప్పారు.

నిర్వహణ పట్టక.. ఆహ్లాదం పంచక

★ ఉద్యానవనాల్లో వసతులు కరవు

పరిశీలన

మరమ్మతులు చేయించక..

నంద్యాల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ పార్కును 2015లో సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. ఈ ఉద్యానవనానికి ప్రతిరోజూ 300 మంది వరకు వస్తుంటారు. పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఊయలలు, జారుడు బండలు తదితరాలు ఏర్పాటు చేశారు. కొన్నేళ్లకు అవన్నీ విరిగిపోయాయి. వీటికి మరమ్మతులు చేయించకుండా కొన్ని పార్కులో.. మరికొన్ని బయట ఉంచేశారు. నడక మార్గంలో గుంతలు పడ్డాయి. ఫలితంగా ఉద్యానవనానికి వచ్చేందుకు జనం ఆసక్తి చూపడం లేదు.

ఆత్మకూరు : అభివృద్ధికి నోచుకోని చిన్నపిల్లల పార్కు

ఆత్మకూరు పట్టణం, నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : నంద్యాలతోపాటు ఆత్మకూరు పట్టణంలో ఉద్యానవనాలు అధ్వానంగా ఉన్నాయి. నిర్వహణను గాలికొదిలేశారు. ఏటా నిధులు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నా వాటిల్లో ఆహ్లాదం కరవైంది. పరికరాలు మూలకు చేరుతున్నా మరమ్మతులు కానరావడం లేదు. ఈ నేపథ్యంలో ఉద్యానవనాలకు వచ్చేవారి సంఖ్య రోజురోజుకు తగ్గిపోతోంది.

నంద్యాల పట్టణంలో 3 లక్షల వరకు జనాభా ఉన్నా ఆహ్లాదం కలిగించే ఉద్యానవనాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. పార్కుల నిర్వహణ సరిగా లేక అధ్వానంగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో ఆట, వ్యాయామ పరికరాలు మూలకు చేరాయి. ఉద్యానవనాల కోసం కేటాయించిన స్థలాల్లో కంప చెట్లు పెరిగిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో ఆక్రమణలకు గురయ్యే పరిస్థితి. ● నంద్యాల పట్టణంలో పురపాలక టౌన్ హాల్ పక్కన తెలుగు తల్లి పార్కులో ఆట పరికరాలు విరిగిపోయాయి. ఊయలలు దెబ్బతిని కడ్డీలు మాత్రమే మిగిలాయి.

● రామనాథరెడ్డి నగర్‌లోని పార్కులో గడ్డి పెరిగిపోయింది. విషపురుగులు సంచరిస్తున్నాయని జనం భయాందోళన చెందుతున్నారు. ● పట్టణంలోని లలితానగర్‌లో పార్కు కోసం కేటాయించిన స్థలంలో కంప చెట్లు పెరిగిపోయాయి. మిగిలిన ఉద్యానవనాల నిర్వహణ అధ్వానంగా ఉంది. ఫలితంగా పట్టణవాసులకు ఆహ్లాదం కరవైంది.

పిచ్చిమొక్కలు పెరిగి..

ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలోని సాయిబాబానగర్, వెంగళరెడ్డినగర్‌లలో రెండు పార్కులు ఉన్నాయి. పేరుకు ఉద్యానవనాలున్నా కూర్చునేందుకు, ఆడుకునేందుకు, సేదదీరేందుకు అవసరమైన ఏర్పాట్లు లేవు. సాయిబాబానగర్‌లో అర్ధ ఎకరా స్థలంలో చిన్న పిల్లల పార్కుకు స్థలం కేటాయించారు. వసతులు మాత్రం కానరావడం లేదు. వెంగళరెడ్డినగర్‌లో ఉన్న మినీ పార్కులో పిచ్చి మొక్కలు పెరిగాయి. పార్కు లోపలికి వెళ్లే పరిస్థితి కానరావడంలేదు.

దస్త్రాలు పరిశీలిస్తున్న పీడీ, ఇతర అధికారులు

ఉపాధి పనుల్లో అవకతవకల గుర్తింపు

కొత్తపల్లి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పనులు చూపడంలో నిర్లక్ష్యం తగదని పీడీ సూర్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 961 పనులకు సంబంధించి రూ.9.90 కోట్లు ఖర్చు చేయగా.. 1.79 కోట్ల మేర అవకతవకలు గుర్తించినట్లు తెలిపారు. పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వెంకటరామిరెడ్డి, అదనపు విజిలెన్స్ అధికారి పరమేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

బాటసారీ.. ఈ రోడ్డు ఇంతేమరి

కర్నూలు-కడప జాతీయ రహదారి నుంచి మండలంలోని చాబోలు గ్రామానికి వెళ్లే ఒక వరుస రహదారి అధ్వానంగా మారింది. ఒకవైపు పూర్తిగా దెబ్బతినడంతో వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. దీనికితోడు వీధి దీపాలు లేకపోవడంతో పలువురు గుంతల్లో పడి ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, నంద్యాల గ్రామీణం

బతుకులు పొగబారుతున్నాయ్

కర్నూలు-కడప జాతీయ రహదారిపై తమ్మరాజుపల్లె గ్రామ సమీపంలో రోడ్డు పక్కన వ్యర్థాలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. పెద్దఎత్తున పొగ రహదారిని కమ్మేయడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకోలేక ఇబ్బందులు పడ్డారు. కొద్దిదూరంపాటు పొగ అలానే ఉండటంతో వాహనాలు నడపలేని పరిస్థితి. అధికారులు స్పందించి ఇలాంటివి జరగకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

అడ్డు తొలగించేదెన్నడో

పట్టణంలో బొమ్మలసత్రం నుంచి నూనెపల్లె వరకు రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ దారిలో ఆక్రమణల తొలగింపు చేపట్టారు. గాంధీనగర్ నుంచి మూలసాగరం వెళ్లేదారిలో ఊరి పేర్లను సూచించే బోర్డును తొలగించి రహదారి ఆనుకుని పడేశారు. ఈ మార్గంలో వేలాది నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అడ్డుగా ఉండటంతో వాహనదారులు గమనించకుండా వీటిని ఢీకొంటున్నారు. వెంటనే దీనిని తొలగించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

బస్సు కదలక.. ప్రయాణం సాగక

నంద్యాల ఆర్టీసీ డిపోలో కాలం చెల్లిన బస్సులతో ప్రయాణం దినదినగండంగా మారింది. ఏ బస్సు ఎక్కడ ఆగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. నంద్యాల నుంచి మహానంది వెళ్లే బస్సు గురువారం మధ్యాహ్నం నంద్యాల బస్టాండు నుంచి బయలుదేరి శ్రీనివాస సెంటర్ చేరుకోగానే ఒక్కసారిగా ఆగిపోయింది. దీంతో ప్రయాణికులు, పిల్లలు ఇబ్బందులు పడ్డారు. బస్సు రోడ్డుపై నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారింది. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

నిరుద్యోగుల సమస్యలపై చర్చించాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగుల సమస్యలపై చర్చించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం మాట్లాడారు. ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించాలని, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి ఇవ్వాలన్నారు. వాలంటీర్ వ్యవస్థను కొనసాగించాలని కోరారు. ఈ సమావేశంలో మధు, సాములేటి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు

శ్రీశైల దేవస్థానానికి విరాళాలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల దేవస్థానానికి పలువురు భక్తులు గురువారం విరాళాలు అందజేశారు. గోసంరక్షణ పథకానికి అనంతపురానికి చెందిన బి.రూపేశ్‌సింగ్ కుటుంబ సభ్యులు రూ.5 లక్షలు, కృష్ణా జిల్లా గన్నవరానికి చెందిన సి.శ్రీరామమూర్తి రూ.1,23,456, అన్నప్రసాద వితరణ పథకానికి హైదరాబాద్‌కు చెందిన లక్ష్మీనారాయణరెడ్డి రూ.లక్ష విరాళం అందజేశారు. దాతలకు ఆలయ పర్యవేక్షకుడు కె.శివప్రసాద్ స్వామివార్ల శేషవస్త్రం, ప్రసాదం, విరాళం బాండ్ అందజేశారు.

16 నుంచి బండలాగుడు పోటీలు

మహానంది, న్యూస్‌టుడే: మహానందిలో ఈనెల 16వ తేదీ నుంచి నిర్వహించే రాష్ట్రస్థాయి వృషభాల బండలాగుడు పోటీల ప్రారంభానికి రావాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డిని తెదేపా నాయకులు కోరారు. మహానంది మండల తెదేపా అధ్యక్షుడు కంచెర్ల శివశంకరచౌదరి, గోపవరం సింగిల్ విండో ఛైర్మన్ గంగవరపు ఉమామహేశ్వరరెడ్డి, హరిశ్చంద్ర ప్రసాద్ తదితరులు గురువారం వెలుగోడు మండలం వేల్పనూరుకు వెళ్లి ఆహ్వానపత్రిక అందించారు.

నకిలీ నెయ్యిపై విచారణ చేయాలి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో వైకాపా ప్రభుత్వ హయాంలో సరఫరా చేసిన నకిలీ నెయ్యి వ్యవహారంపై సిట్ లేదా సీబీఐతో విచారణ జరిపించాలని ధర్మకర్తల మండలి సభ్యులు అనిల్‌కుమార్, దేవకి వెంకటేశ్వర్లు గురువారం డిమాండ్ చేశారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ తిరుమల తరహాలో శ్రీశైలంలోనూ నకిలీ నెయ్యి సరఫరా చేశారన్నారు. రాజేష్ కార్పొరేషన్‌కు డెయిరీ లేకపోయినా నెయ్యి సరఫరా టెండర్లలో పాల్గొన్నట్లు చెప్పారు. దీనిపై విచారణ జరిపించాలంటూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. నెయ్యి లేనప్పుడు కల్తీ కిందనే పరిగణించాల్సి ఉంటుందని సభ్యుడు దేవకి వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు.

మౌలాలిరెడ్డికి పురస్కారం

నంద్యాల పాత పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణానికి చెందిన శ్రీగురురాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ మౌలాలిరెడ్డి ఉత్తమ ఛైర్మన్ పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రదానోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, సినీ నటుడు శ్రీకాంత్ రాజా చేతుల మీదుగా అందుకున్నారు. ర్యాంకింగ్ రంగంలో విశేష కృషి చేస్తూ విద్యార్థులకు ఉత్తమ విద్య అందిస్తున్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా శిక్షణ అందిస్తున్నారని కొనియాడారు. పురస్కారం అందుకున్న ఆయనను ఆ విద్యాసంస్థల ఛైర్మన్ ద్వారకనాథరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్బారావు, వెంకటేశ్వర్‌రెడ్డి, పుల్లయ్య తదితరులు సన్మానించారు.

గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా పురస్కారం అందుకుంటున్న మౌలాలిరెడ్డి

భక్తిశ్రద్ధలతో ఉరుసు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్‌లో వెలసిన తిక్కస్వామి ఉరుసు గురువారం ప్రారంభమైంది. మొదటి రోజు గంధం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గాను ప్రత్యేకంగా అలంకరించారు. ఫాతేహాలు తదితరాలు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

తిక్కస్వామి సమాధి అలంకరణ

స్వయం ఉపాధికి సహకారం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం స్వయం ఉపాధి పొందేలా సహకారం అందిస్తామని పీడీ శ్రీధర్‌రెడ్డి చెప్పారు. పాణ్యంలోని ఐకేపీ భవనంలో జీవనోపాధిపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకులు అందిస్తున్న రుణాలను పొదుపు మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం రవీంద్ర, ఏరియా సమన్వయకర్త ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

టెట్ నుంచి మినహాయించాలి

నంద్యాల విద్య, న్యూస్‌టుడే: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘునాథరెడ్డి, సాయి శ్రీనివాస్, నంద్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, జయరామిరెడ్డి డిమాండ్ చేశారు. ఆలిండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ పాత పింఛను విధానం పునరుద్ధరించాలని చెప్పారు. జాతీయ విద్యా విధానంలోని లోపాలను సవరించాలన్నారు. ఈ ధర్నాలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివశంకర్, నాయకులు నూరుల్లా, ప్రసాద్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న ఎస్టీయూ నాయకులు

సంక్షిప్త సమాచారం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో జీవ వైవిధ్యం పెంపునకు బహుళ వార్షిక మొక్కల పెంపకం చేపట్టాలని ఎస్‌ఈఎస్ సంస్థ మేనేజర్ రమేష్‌బాబు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో సాల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బైర్లూటి, ఎస్‌ఎస్‌టెంకెం, నాగలూటి గ్రామ కమిటీలను గురువారం ఏర్పాటు చేశారు.

పగిడ్యాల, న్యూస్‌టుడే: పాస్ పుస్తకాల్లో తప్పులుంటే చెప్పాలని తహసీల్దార్ శివరాముడు గురువారం కోరారు. రీసర్వేలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు తెలిపారు.

పగిడ్యాల, న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మాపురంలో 20వ నంబరు రేషన్ దుకాణంలో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన తహసీల్దార్ శివరాముడు దానిని సీజ్ చేశారు. ఆ దుకాణంలోని బియ్యం బస్తాలు దించుతుండగా స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. వీఆర్వో, వీఆర్‌ఏలు అక్కడికి చేరుకుని బస్తాలు దించొద్దని చెప్పినా వినలేదు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పాణ్యంలోని పాణికేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లను తహసీల్దారు నరేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఈవో సువర్ణ తదితరులు పరిశీలించారు.

గడివేముల : ప్రైవేటు తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో సుబ్బరామిరెడ్డి సూచించారు. గడివేములలోని ఆదర్శ పాఠశాలలో గురువారం 'పది' విద్యార్థులకు నిర్వహిస్తున్న తరగతులను తనిఖీ చేశారు.

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల సర్వజన ఆసుపత్రి ఆవరణలో ఓ వ్యక్తి మృతి ఒక రోజు అవుతున్నా ఎవరూ పట్టించుకోలేదు. మృతదేహం గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆసుపత్రి ఆవరణలోని మురుగు కాల్వపైనే ఉంది. పలువురు సెక్యూరిటీ సిబ్బందికి చెప్పినా ప్రయోజనం లేకపోయింది. చివరికి అవుట్‌పోస్టు కానిస్టేబుల్ స్పందించి వైద్యుల దృష్టికి తీసుకెళ్లగా అప్పుడు మృతదేహాన్ని పోస్టుమార్టంగదికి తరలించారు.

బాల్య వివాహాలు అరికడదాం

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టడంలో భాగంగా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు బాల్య వివాహ ముక్తి రథాన్ని ప్రారంభించినట్లు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పీడీ లీలావతి అన్నారు. స్థానిక వన్‌స్టాప్ సెంటరు వద్ద గురువారం ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తుంటే 1098కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వప్న ప్రియదర్శిని, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహ ముక్తి రథాన్ని ప్రారంభిస్తున్న పీడీ లీలావతి

కఠిన చర్యలు తీసుకోవాలి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని మారుతినగర్ కాలనీలో మహేష్ కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డ వ్యక్తులను గ్రామ బహిష్కరణ చేయాలని వీహెచ్‌పీ రాష్ట్ర నాయకుడు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా పటేల్ కూడలిలో గురువారం వీహెచ్‌పీ నాయకులు, శివస్వాములు ధర్నా చేశారు. కమిషనర్ వెంకటరామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. నంద్యాల జిల్లా అధ్యక్షుడు బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, కార్యదర్శి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న శివస్వాములు, నాయకులు

అలంకరణలో స్వామివారు

వినాయకస్వామికి విశేష పూజలు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం సంజీవనగర్ కోదండ రామాలయంలో వరసిద్ధి వినాయకస్వామికి గురువారం లక్ష దూర్వార్చన (గరిక) నిర్వహించారు. భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో గణపతికి పంచామృతాభిషేకాలు, అర్చనలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం ఆత్మకూరు బస్టాండ్ వద్దనున్న లక్ష్మి గణపతి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే స్వామికి పంచామృత అభిషేకాలు, అర్చనలు తదితరాలు జరిపారు. అనంతరం హోమం నిర్వహించారు. ● ఎన్‌కే రోడ్డులోని నాగలింగేశ్వర స్వామి ఆలయంలో విశ్వనాథ్ శాస్త్రి ఆధ్వర్యంలో గురువారం సంకష్టహర చతుర్థి పూజలు జరిపారు.

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణం గుడిపాటిగడ్డలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో ఉత్తరా నక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గురువారం ఉదయాన్నే స్వామికి పంచామృతాభిషేకాలు, అర్చనలు జరిపారు.

ధీరజ.. నృత్య విజేత

★ వివిధ పోటీల్లో రాణింపు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణానికి చెందిన రామసుబ్బయ్య, రేవతి దంపతుల కుమార్తె ధీరజ రెండో తరగతి చదువుతోంది. చిన్ననాటి నుంచే నృత్యంపై ఆసక్తి చూపడంతో తల్లిదండ్రులు గుర్తించి గురువు సురేష్ వద్ద కూచిపూడిలో శిక్షణ ఇప్పించారు. ఈ నేపథ్యంలో ప్రతిరోజు క్రమం తప్పకుండా సాధన చేస్తూ మెలకువలు నేర్చుకుంది. ఎక్కడ పోటీ జరిగినా పాల్గొని బహుమతులు అందుకుంటోంది.

● చిన్న వయస్సులోనే కూచిపూడి ప్రదర్శనలతో అబ్బురపరుస్తుండడం విశేషం. వేదికపై ధీరజ నృత్యం చేస్తే ప్రేక్షకులు మైమరచిపోవాల్సిందే. మరోవైపు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రదర్శనలిస్తూ అలరిస్తోంది.

బహుమతులు అందుకుని..

2024లో నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయ స్థాయి జన్‌భారత్ రంగ మహోత్సవంలో పాల్గొని ప్రశంసాపత్రం అందుకుంది. గతేడాది శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన నృత్య పోటీల్లో ప్రతిభ చాటింది. అదే ఏడాది నవంబరులో అహోబిలంలో జరిగిన జాతీయ, అంతర్జాతీయ నృత్య పండగ పోటీల్లో పాల్గొని పురస్కారం అందుకుంది. డిసెంబరులో నంద్యాలలో జరిగిన మువ్వ పూజ మహోత్సవంలో అద్భుత ప్రదర్శన ఇచ్చి బహుమతి సాధించింది. ఈ ఏడాది జనవరిలో నంద్యాలలో ప్రదర్శన ఇచ్చిన అందరినీ ఆకట్టుకుంది.

● ఈ సందర్భంగా ధీరజ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలన్నది తన లక్ష్యమని పేర్కొంది. దీనికోసం నిత్యం సాధన చేస్తున్నట్లు తెలిపింది.

హుండీ ఆదాయం రూ.21.89 లక్షలు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్.కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కించారు. రూ.21.89 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో రామకృష్ణ తెలిపారు. గతేడాది నవంబరు 30 నుంచి గురువారం వరకు భక్తులు సమర్పించిన కానుకలు, ముడుపులు లెక్కించగా మొత్తం వచ్చినట్లు చెప్పారు. ఈవో జనార్దన్, ఏపీ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

లెక్కిస్తున్న సిబ్బంది, గ్రామపెద్దలు

బహిరంగ సభ జయప్రదానికి పిలుపు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : నంద్యాలలో ఈనెల 17న జరిగే కార్మిక ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి నరసింగరావు పిలుపునిచ్చారు. వివేకానంద ఆడిటోరియంలో గురువారం సమావేశం నిర్వహించారు.

మహానందమే

★ పుణ్యక్షేత్రంలో శరవేగంగా అభివృద్ధి పనులు

మహానందిలో దాతల సాయంతో జరుగుతున్న పనులు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో వివిధ అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పనుల్లో వేగం పుంజుకుంది. మరోవైపు దాతలు సైతం తమవంతు సహకారం అందిస్తున్నారు. ఈ నిధులను దేవస్థానం సద్వినియోగం చేసుకుంటూ భక్తులకు అవసరమైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంది.

కళావేదికను తీర్చిదిద్దేలా..

కర్నూలుకు చెందిన దాతలు పోగుల మహేశ్వరరెడ్డి, చంద్రశేఖరమ్మ దంపతులు రూ.30 లక్షలకుపైగా అందించిన విరాళంతో కళావేదిక ముందు తాండూరు బండలతో ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. త్వరితగతిన పూర్తి చేసి మహాశివరాత్రి మహోత్సవాలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా దేవస్థానం అధికారులు కృషి చేస్తున్నారు. మరో రూ.42 లక్షలతో స్వామి, అమ్మవార్ల కల్యాణ నిశ్చితార్థ వేదికకు పునాది పనులు జరుగుతున్నాయి.

తితిదే చేయూత

తిరుమల తిరుపతి దేవస్థానం అందజేసిన నిధులతో పీఏసీ కాంప్లెక్స్ పనులు చేపట్టారు. రూ.5 కోట్లతో గ్రౌండ్‌ఫ్లోర్ పూర్తవగా.. మొదటి, రెండో అంతస్తు నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఇదే క్రమంలో రూ.10.50 కోట్లతో నాగనంది సదనం పనులు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.

● మొదటి అంతస్తు నిర్మించేందుకుగాను హైదరాబాద్‌కు చెందిన ఎన్‌ఆర్‌ఐ మహిళా దాత వడ్లమూడి సరోజినీ తన భర్త నారాయణ జ్ఞాపకార్థం రూ.కోటితో పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టారు.

● తమడపల్లె గ్రామంలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో సీజీఎఫ్ నిధులు రూ.కోటికిపైగా వెచ్చించి వివిధ పనులు చేపట్టారు. దాతల సహకారంతో మరిన్ని పనులు చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

వేధింపులపై మంత్రికి ఫిర్యాదు చేస్తాం

డోన్, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్మికులపై వేధింపులు ఆపకపోతే మున్సిపల్ శాఖామంత్రికి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా నాయకులు సుంకయ్య, శివరాలు అన్నారు. ఈనెల 12వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తప్పుచేస్తే నోటీసులు ఇవ్వాలి, చర్యలు తీసుకోవాలి కానీ వారిని బెదిరించటం చట్టవిరుద్ధమన్నారు. మున్సిపల్ అధికారులు ఇలాగే కార్మికులను వేధింపులకు గురిచేస్తే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు అబ్బాస్, మాణిక్యంశెట్టి, నక్కి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేగాన్ని నియంత్రించాలి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ప్రయివేట్ ఆర్టీసీ బస్సులు, లారీలు, టిప్పర్ వాహనాల వేగాన్ని నియంత్రించాలని రాయలసీమ విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బందెల ఓబులేసు అన్నారు. కోవెలకుంట్ల నుంచి నంద్యాలకు వెళ్లే మార్గంలో హైవే పనులు జరుగుతున్నందున రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, వాహనాల వేగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లి: 80085 73763

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: గోవిందపల్లె సర్వేను రహదారికి ఇరువైపులా ఉన్న డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయాలి. - లక్ష్మీనరసింహ. ✓: కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. -వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి.

చాగలమర్రి, న్యూస్‌టుడే: ?: చక్రవర్తులపల్లె గ్రామంలో పారిశుద్ధ్యం లోపించింది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. -ప్రసాదు, చక్రవర్తులపల్లె. ✓: గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపడతాం. - వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి.

బనగానపల్లి, న్యూస్‌టుడే: ?: పెండేకంటినగర్‌లో జ్ఞానసరస్వతి కళాశాల వద్ద విద్యుద్దీపం వెలగడం లేదు. - కృష్ణారెడ్డి, కాలనీవాసి. ✓: సిబ్బందిని పంపించి తగు చర్యలు తీసుకుంటాం. -సతీష్‌కుమార్, ఏఈ.

బనగానపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: ?: తెల్లకొత్తూరు గ్రామంలోని ప్రధాన రహదారిలో మురుగు ప్రవహిస్తోంది. - రంగయ్య, చెర్లోకొత్తూరు. ✓: సమస్యను గుర్తించి చర్యలు తీసుకుంటాం. -నాగరాజు, ఎంపీడీవో, బనగానపల్లి.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?: శ్రీనివాసనగర్‌లో బైపాస్ రహదారి సమీపంలో విద్యుత్తు దీపం ఏర్పాటు చేయాలి. - ఎల్లయ్య, స్థానికుడు. ✓: స్తంభానికి దీపం ఏర్పాటు చేయిస్తాం. - సురేష్, మున్సిపల్ ఏఈ.

?: ఆటోనగర్‌లో వీధుల్లోని కాల్వల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది. - సుబ్బరాయుడు, ఆటోనగర్. ✓: సిబ్బందితో వ్యర్థాలను తొలగిస్తాం. - రంగన్న, ఇన్‌ఛార్జి మున్సిపల్ శానిటరీ అధికారి

ఆర్.కృష్ణాపురం(ఆళ్లగడ్డ (గ్రామీణం), న్యూస్‌టుడే: ?: ఆర్.కృష్ణాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో మినీ నీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. వినియోగంలోకి తీసుకురావాలి. -లింగన్న, ఆర్.కృష్ణాపురం. ✓: ట్యాంకు వినియోగంలోకి తీసుకువస్తాం. -సూర్యభాను, ఎంపీడీవో.

అన్నదాత ఉన్నతే ప్రభుత్వ లక్ష్యం

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల

డోన్, న్యూస్‌టుడే: అన్నదాత ఉన్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి తెలిపారు. డోన్ సహకార సంఘం సింగిల్ విండో ఛైర్మన్‌గా శ్రీరాములు గురువారం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. మద్దతు ధరతో పంట దిగుబడి కొనుగోలుతో పాటు సాగుకు అవసరమైన యంత్రాలు రాయితీపై అందిస్తున్నామన్నారు. సహకార సంఘంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ.. కోట్ల కుటుంబం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయమని, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. సహకార సొసైటీ ద్వారా రైతులకు రుణాలు విరివిగా వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించేందుకు రైతులు సహకరిస్తే సంఘం మరింత బలోపేతం అవుతుందన్నారు. సొసైటీని ఆర్థికంగా బలోపేతం చేయాలంటే అందరి సహకారం అవసరమన్నారు. సభ్యులుగా మల్లికార్జున, సుంకన్నలు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వలసల రామకృష్ణ, ఫణిరాజ్, శ్రీనివాసులు, లక్ష్మిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, హరికిషన్, శేషఫణి గౌడ్, నారాయణగౌడ్ పాల్గొన్నారు.

పారదర్శకంగా డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు

◆ ఈనాడు ఫోన్-ఇన్‌కు విశేష స్పందన

సమస్యలు వింటున్న ఎంవీఐ టి.క్రాంతికుమార్

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డ్రైవింగ్ లైసెన్స్‌కు దళారులను ఆశ్రయించవద్దని, పారదర్శకంగా ఆర్టీవో కార్యాలయం ద్వారా ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ పరీక్షను పరిశీలించి లైసెన్స్ మంజూరుకు చర్యలు తీసుకుంటామని మోటార్ వాహనాల తనిఖీ అధికారి టి.క్రాంతికుమార్ పేర్కొన్నారు. గురువారం ఎంవీఐ కార్యాలయంలో 'ఈనాడు' ఫోన్‌ఇన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

?: ద్విచక్రవాహనం ఉంది. డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి.
– మాధవి, నగేష్ (డోన్).

✓: సారథి.పరివాహన్.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. నిర్ణీత ఫీజు కట్టిన తర్వాత ఆర్టీవో కార్యాలయం ఆమోదించిన తర్వాత ఎల్ఎల్ఆర్ ప్రింట్‌ను తీసుకోవచ్చు. నెల నుంచి 6 నెలల లోపు డ్రైవింగ్ టెస్టుకు రావాల్సి ఉంటుంది.

?: నాకు టూ వీలర్ లైసెన్స్ ఉంది. ఫోర్ వీలర్ ఎల్ఎల్ఆర్‌కు ఎలా దరఖాస్తు చేసుకోవాలి.
– శంకర్‌గౌడ్, డోన్.

✓: దీనికీ ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి. ఫీజు కట్టిన తర్వాత గరిష్ఠంగా 48 గంటల లోపు ఆర్టీవో కార్యాలయం నుంచి ఆమోదం లభించిన తర్వాత ప్రింట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నెల నుంచి 6 నెలల లోపు డ్రైవింగ్ టెస్టుకు రావాల్సి ఉంటుంది.

?: 2+4 వాహనం లైసెన్స్ కోసం ఆధోనిలో దరఖాస్తు చేసుకుని.. పరీక్షలో ఉత్తీర్ణత సాధించా. లైసెన్స్ కార్డు కార్డు ఇంతవరకు ఇంటికి రాలేదు.
– చంద్రశేఖర్, ఉడుములపాడు.

✓: లైసెన్స్ సాఫ్ట్ కాపీ ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లైసెన్స్‌పై క్యూఆర్‌కోడ్ ఉంటుంది కాబట్టి దీన్ని ఒరిజినల్ కార్డుగా చెల్లుతుంది.

?: టూవీలర్ లైసెన్స్ 2027కి గడువు ఉంది. గడువు తీరాక రెన్యువల్ ఎలా చేసుకోవాలి. – చంద్రశేఖర్, వలసల.

✓: గడువు సమయానికి ఒక నెల ముందు నుంచి ఒక ఏడాది వరకు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసి రెన్యువల్ పొందవచ్చు.

?: డ్రైవింగ్ లైసెన్స్‌లో పుట్టిన తేదీ తప్పుగా నమోదై ఉంది. ఎలా సరిచేసుకోవాలి. – రాజశేఖర్, ప్యాపిలి.

✓: జనన ధ్రువీకరణ లేదా పదో తరగతి మార్కుల జాబితాతో దరఖాస్తు చేసుకోవాలి.

?: నేను ట్రాక్టరు డ్రైవర్‌ని. గతంలో ఫిట్‌నెస్ కోసం డోన్ ఆర్టీవో కార్యాలయానికి వచ్చేవాళ్లం. కానీ ఇప్పుడు నంద్యాల లేదా కర్నూలుకు వెళ్లాల్సి వస్తోంది. డోన్‌లోనే ఫిట్‌నెస్ చేసుకునేలా సౌకర్యం కల్పించాలి.
–మహేంద్ర, ప్యాపిలి.

✓: కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు ప్రతి రాష్ట్రంలోనూ ఫిట్‌నెస్ అనేది ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్‌లోనే జరగాలి. దానికి అనుగుణంగా అక్కడికే మీరు వెళ్లాలి తప్ప ఆర్టీవో ఆఫీసుకు వచ్చేందుకు వీలుండదు.

మధ్యాహ్న భోజనం.. అవస్థలమయం

కొలిమిగుండ్లలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న సమయంలో ఎండలో, చెట్లకింద కూర్చొని భోజనం చేయాల్సిన దుస్థితి నెలకొంది. పాఠశాలలో మొత్తం 320 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాల ప్రధాన రహదారికి సమీపంలో ఉండటంతో దుమ్మూధూళీ అన్నంలో పడుతోందని విద్యార్థులు వాపోతున్నారు. గాలులు చెట్ల మీద దుమ్ము, పత్రాలు ప్లేట్లపై పడుతోందని చెబుతున్నారు. షెడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొలిమిగుండ్ల

పార్కులో ప్రవేశం లేదు

బనగానపల్లి పట్టణంలో గ్రామ పంచాయతీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఉద్యాన వనాన్ని 2005లో అప్పటి సర్పంచి బీసీ రాజారెడ్డి 40 సెంట్ల స్థలంలో అభివృద్ధి చేశారు. ఉన్నపాటి స్థలంలోనే వాటర్ ఫౌంటెయిన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు, మొక్కలు, వృక్షాలు పెంచి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. పాఠకులు చదువుకునేందుకు గదిని సైతం నిర్మించారు. కొంత కాలంగా నిర్వహణ లేక నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం ఎవరికీ ప్రవేశం కల్పించట్లేదు. అధికారులు స్పందించి ఉన్న వినియోగంలోకి తీసుకురావాలని పుర ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బనగానపల్లి

నీటి తుంపర్లు.. వాహన దారుల ఇక్కట్లు

సంజామల- పేరుసోముల రహదారిలో తాగునీటిని అందించే విద్యుత్తు మోటారు మరమ్మతులకు గురైంది. దీంతో నీరు వృథాగా పోతోంది. గాలికి తుంపరు పడటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఈ రహదారి గుండా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు, ద్విచక్ర వాహనాలు తాడిపత్రి, కోవెలకుంట్ల వంటి పట్టణాలకు వెళ్తుంటాయి. చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవటం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సంజామల

గుంతల మార్గం.. ప్రయాణం నరకం

శిరివెళ్ల మండలంలోని వీరారెడ్డిపల్లె, కోటపాడు, యాళ్లూరు బీటీ రహదారి గుంతలమయంగా మారి అధ్వాన స్థితికి చేరుకోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శిరివెళ్లమెట్ట నుంచి గోస్పాడు మండలం యాళ్లూరు వరకు 12 కి.మీ. వరకు బీటీ రహదారి ఉండగా 4 కి.మీ. మేర గుంతలు ఏర్పడటంతో వాహనదారులు రోజూ ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బీటీ రహదారి సమస్యను పరిష్కారం చూపాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, శిరివెళ్ల

వాల్మీకుల సంక్షేమానికి కృషి చేయాలి

కృష్ణయ్యను సన్మానిస్తున్న వాల్మీకి సంఘం సభ్యులు

డోన్, న్యూస్‌టుడే: వాల్మీకుల రాజకీయ, సామాజిక ఎదుగుదల కోసం వాల్మీకులందరూ కలిసికట్టుగా ముందుకు నడవాలని వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకులు [illegible] అన్నారు. తెదేపాతోనే వాల్మీకులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కృష్ణయ్యను డోన్ వాల్మీకి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. వాల్మీకి సంఘం నాయకులు నాగేంద్ర, రామకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు

దొర్నిపాడు, న్యూస్‌టుడే: దొర్నిపాడు మండలం అర్జునాపురం-నందిపల్లె ప్రధాన రహదారికి రూ.45 లక్షల నిధులతో సీసీ రహదారి నిర్మాణం మంజూరైంది. గత వైకాపా ప్రభుత్వం కేసీ కాల్వ కట్ట నుంచి అమ్మిరెడ్డినగర్, అర్జునాపురం మీదుగా నందిపల్లె వరకు తారు రహదారి వేయాలని... కానీ అర్జునాపురం గ్రామం వద్దకే రోడ్డు వేసి వదిలేశారు. నిధులు మాత్రం నందిపల్లె వరకు రోడ్డు మంజూరైనదని అధికారులు చెబుతున్నారు. తీరా చూస్తే మధ్యలోనే రోడ్డు పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు గ్రామాల తెదేపా నాయకుల వినతి మేరకు ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరైందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులు త్వరలోనే పూర్తి కానున్నాయని అధికారులు చెబుతున్నారు.

అర్జునాపురం-నందిపల్లె గ్రామాల మధ్య జరుగుతున్న రహదారి పనులు

అహోబిలం బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

సీఎస్‌ను ఆహ్వానిస్తున్న రామూయాదవ్, లక్ష్మణ్‌యాదవ్

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌ను ఆళ్లగడ్డ తెదేపా నేత, శ్రీశైల మండల తెదేపా పరిశీలకుడు బంగారు రామూయాదవ్ గురువారం అమరావతిలోని వెలగలపూడిలో కలిశారు. ఈ నెలలో జరిగే అహోబిలం లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారి కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు.

యాగంటిలో బండలాగుడు పోటీలు

ఆధ్యాత్మికం

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలంలోని యాగంటి ఉమామహేశ్వరస్వామి శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రైతు సంబరాల్లో భాగంగా రాష్ట్రస్థాయి వృషభాల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. ఆసక్తిగల వారు నిర్వాహకులను సంప్రదించాలన్నారు.

భక్తిశ్రద్ధలతో గ్రామాల్లో ఉరుసు

బేతంచెర్ల: గుర్రంపై గంధం తీసుకెళ్తున్న దర్గా నిర్వాహకులు

కొలుములపల్లె(బేతంచెర్ల),న్యూస్‌టుడే: మండలంలోని కొలుములపల్లె గ్రామంలో వెలసిన వన్నూర్‌స్వామి దర్గా ఉరుసు ఉత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మేళతాళాల మధ్య గుర్రంపైన గంధాన్ని ఉంచి గ్రామంలో ఊరేగించారు. దర్గాను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. కార్యక్రమంలో తెదేపా సింగిల్ విండో అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్, రామనాథం, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

అవుకు, న్యూస్‌టుడే: అవుకు మండలం కునుకుంట్ల సమీపంలో టెక్కె స్వామి(అపాంషావలి) దర్గాలో మూడు రోజులపాటు నిర్వహించనున్న ఉరుసు గురువారం ఘనంగా ప్రారంభమైంది. నిర్వాహకులు గూడాల ప్రతాప్‌రెడ్డి, మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పవిత్ర జెండాను ఊరేగింపుగా దర్గావద్దకు తెచ్చి పాతేహా నిర్వహించారు. బనగానపల్లి, తాడిపత్రి, జమ్మలమడుగు తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 6న అన్నదానం ఉంటుంది.


అవుకు: ప్రార్థనల్లో పాల్గొన్న నిర్వాహకులు

క్రీడా పరికరాలను సద్వినియోగం చేసుకోండి

పాఠశాలకు క్రీడా పరికరాలను అందజేసిన యాజమాన్యం

రాచర్ల (ప్యాపిలి), న్యూస్‌టుడే: క్రీడా పోటీలో సత్తా చాటి దేశంలో కాక ప్రపంచ స్థాయిలో కీర్తి ప్రతిష్ఠలను పెంపొందించుకోవడానికి సాధ్యపడుతుందని జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ విభాగం దక్షిణ భారతదేశ హెడ్ శివ విద్యార్థులకు సూచించారు. మండలంలోని రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విండ్ పవర్ జేఎస్‌డబ్ల్యూ యాజమాన్యం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడానికి రూ. లక్ష విలువ చేసే ఆట పరికరాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, నాగార్జున రెడ్డి, సంతోష్‌కుమార్, నరసింహారెడ్డి, శేషయ్య పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

డోన్, న్యూస్‌టుడే: క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన గోడ పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం మనం తీసుకునే ఆహార పదార్థాలను కల్తీ లేకుండా చూసుకోవాలన్నారు. హానికర చిరుతిళ్లు, దుకాణాల్లో లభించే ప్యాకింగ్ ఆహార పదార్థాలు తీసుకోరాదన్నారు. కార్యక్రమంలో ఏఈ నాగరాజు, శేఖర్, శంకర్‌గౌడ్, రాంబాబు, పరశురాముడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు సాధ్యం

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు సాధించవచ్చని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఉయ్యాలవాడ ఆదర్శ పాఠశాలలో గురువారం వార్షికోత్సవాన్ని నిర్వహించారు. చదువులో పోటీతత్వాన్ని పెంచుకోవాలన్నారు. ప్రతి తరగతిలో ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ పతకాలు, బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. ఉయ్యాలవాడ గ్రామ సర్పంచి ఓబులేసు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థినులతో హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు

మహిళలు వ్యాపారవేత్తలు కావాలి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందించే ప్రోత్సాహాలతో మహిళలు వ్యాపారవేత్తలు కావాలని ఎంపీడీవో వరప్రసాదరావు అన్నారు. కోవెలకుంట్లలోని వెలుగు కార్యాలయంలో పీఎంఎఫ్ఎంఈ, అక్షర ఆంధ్ర కార్యక్రమం గురువారం నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పట్టణంలోని తొమ్మండ్రు వీధిలో ఓ చిన్నారిపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. శరీరంపై మూడు చోట్ల గాయాలయ్యాయి. చిన్నారిని ఆళ్లగడ్డ సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, నివారణ, చికిత్స తదితరాలపై గురువారం అవగాహన కల్పించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: అర్హత ఉండి అన్నదాత సుఖీభవ జాబితాలో పేరులేని రైతులు తమ ఆధార్, పొలం పాస్‌బుక్, వన్‌బీ పత్రాలతో ఆయా గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాల్లో మరోమారు దరఖాస్తు చేసుకోవాలని ఏవో సుధాకర్ తెలిపారు.

బేతంచెర్ల, చాగలమర్రి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ అఖిల భారతీయ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్. చంద్రశేఖర్, ఆజాంబేగ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: డోన్ సీపీఐ మండల కార్యదర్శి నారాయణ, తిమ్మాపురం గ్రామ నాయకుడు సురేష్‌లను డోన్ సీఐ స్టేషన్‌లో కొట్టిన విషయాన్ని జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ దృష్టికి తీసుకెళ్లామని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నాగార్జున సూచించారు. పోతుదొడ్డి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించి బాల్య వివాహాలు, సైబర్ కేసులు, మైనర్ డ్రైవింగ్, శిరస్త్రాణం, రోడ్డు ప్రమాదాల ప్రతిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలోని 16 సచివాలయాల పరిధిలోని పలు ప్రాంతాల్లో సీసీ రహదారి మరమ్మతులు చేపట్టినట్లు పురపాలక ఇంజినీరింగ్ విభాగం అధికారులు తెలిపారు. రూ.1.20 లక్షలతో పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్ ఏఈ సురేష్ పేర్కొన్నారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గురువారం అమరావతిలో చేపట్టిన 'నీరు-ప్రగతి- జలహారతి'లో సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో చాగలమర్రి మండల సాగునీటి సంఘాల నాయకులు హాజరయ్యారు. గోపాల్, గోపాల్ రెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని బి.తాడిపత్రి గ్రామం శివారులోని చెంచుకాలనీ వాసులకు గురువారం ఎంపీడీవో దస్తగిరిబాబు ఆర్థిక సాయం అందించారు. పీ4 కింద 12 కుటుంబాలవారు ఎంపికైనట్లు ఎంపీడీవో తెలిపారు.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రగా కార్యక్రమంలో భాగంగా దొర్నిపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు చెత్తసేకరణ సైకిళ్లు, తడి, పొడి చెత్త సేకరణ డబ్బాలు పంపిణీ చేసింది.

CHANGE OF NAME

I MACCHUKANTI VENKATA RAMANA (Old Name) S/o. MACHU KANTI VENKATRAMUDU. H.No: 2 - 65, Chinna kambaloor Village, Rudravaram Mandal, Nandyal (Dist), A.P. Now I have changed my name as MACHUKANTI CHINNABABU (New Name) S/o.MACHUKANTI VENKATRAMUDU.

హెచ్చరిక ప్రకటన

నా క్లయింటు ఈశ్వర శశిధర కుమార్ తండ్రి హరినాథ బాబు, వయస్సు:42సం॥, ఇంటి.నెం: 9-656, పెట్రోల్ బంకు, ప్యాపిలి, నంద్యాల జిల్లా. ప్రస్తుతము ప్రెసిడెంటు శ్రీ షిరిడి సాయిబాబా మందిరము కమిటీ, ప్యాపిలి అనువారి నుండి సరియైన సూచనలు పొంది జారీ చేయు ప్రకటన ఏమనగా ప్యాపిలి గ్రామము నందు వెలసిన శ్రీ షిరిడిసాయిబాబా మందిరము వ్యవస్థాపక అధ్యక్షులు కీ॥శే॥ ఇ.హరినాథబాబు గారు శ్రీ షిరిడిసాయిబాబా మందిరము కమిటీ, ప్యాపిలిని సొసైటీ నెం: 121/2017గా కర్నూలు డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫ్ అస్యూరెన్స్ నందు సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్టు XXXV of 2001 క్రింద నమోదు చేయించినారు. ఆయన మరణానంతరము అతని కుమారుడైన నా క్లయింటును అతని స్థానములో సదరు కమిటీకి నూతన ప్రెసిడెంటుగా ప్రస్తుతము ఏర్పడిన నూతన ఆలయ కమిటీలోని సభ్యులు, కార్యనిర్వాహక సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా నియమించుకొన్నారు. ఈ క్రమంలో ఆలయ అభివృద్ధికి నిర్వహణకు ఆటంకములు కలిగించుచున్న ఇరువురు సభ్యులను తొలగించడమైనది. వారిలో ఒకరు అందుకు కక్ష పూరితంగా వ్యవహరిస్తూ ప్రస్తుత ఆలయ కమిటీ ఆలయ నిధుల దుర్వినియోగము జరుగుచున్నది అని గ్రామము నందు చెడు ప్రచారము చేయుచు ఆలయ ప్రతిష్ఠకు, ఆలయ కమిటీ సభ్యుల గౌరవానికి భంగము కలిగిస్తూ దుష్ప్రచారము చేయుచున్నది. కాగా, నూతన ఆలయ కమిటీ ఏర్పడిన తరువాత వారి ఆధ్వర్యంలో ఆలయ స్థిర, చరాస్తులను ఆలయ లాకర్ నుండి వీడియో ద్వారా చిత్రీకరించి వాటిని క్రమబద్ధీకరించడమైనది. ఆలయం యొక్క స్థిరాస్తిని అన్ని దస్తావేజులు పరిశీలించి సర్వేయరు ద్వారా సర్వే చేయించి బ్లూప్రింట్ తీసుకొనడమైనది. అలాగే ఆలయ ఆదాయ వ్యయాలు, జమా ఖర్చులు, హుండి ఆదాయాలు ఆడిటర్‌ను నియమించుకొని ఈ దినము వరకు సక్రమంగా నిర్వహించి ఆడిట్ రిపోర్టు తయారు చేయడమైనది. ఈ కార్యక్రమముల వివరములు సమగ్రంగా పొందుపరచి "డిజిటలైజేషన్" చేయించి ఆలయము నందు నూతన ఆలయ కమిటీ భద్రపరచడమైనది. కావున ఈ ప్రకటన ద్వారా హెచ్చరించడము ఏమనగా, ఆలయము నందు ఎటువంటి నిధుల దుర్వినియోగము జరుగకున్నా, జరిగినట్లు దుష్ప్రచారము చేయుచు ఆలయ ప్రతిష్ఠకు భంగము కలిగించే వారిపై, గాలి వార్తలు ప్రసారము చేయు వారిపై పరువు నష్టం దావా వేస్తు మరియు వారిపై కఠిన సివిల్ మరియు క్రిమినల్ కేసులు వేయబడునని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వి.సంజీవరెడ్డి, B.Sc., LL.B, అడ్వకేటు.
Flot No.504, Datta Sai Residency, Opp: St.Joseph College, Sunkesula Road, S.B.I.Colony, Kurnool. Cell: 94400 47457.

బస్సులు అధ్వానం.. అవస్థల పయనం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఏ బస్సు చూసిన మహిళా ప్రయాణికులతో నిండిపోతోంది. ఇటీవల బస్సు ప్రయాణాలు బాగా పెరిగిపోగా బస్సులు మార్గమధ్యలో మొరాయిస్తూ ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. నిత్యం వేల సంఖ్యలో ప్రయాణిస్తుండగా రూ.లక్షల ఆదాయాన్ని ఆర్టీసీ డిపోలు ఆర్జిస్తున్నాయి.

గమ్యస్థానాలకు చేరుకోలేక..

బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని కోరుతున్న అధికారులు పాత బస్సులనే నడుపుతుండటంతో మార్గమధ్యలో మరమ్మతులకు గురై ఆగిపోతున్నాయి. సకాలంలో గమ్యస్థానాలకు చేరుకోలేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కొత్త బస్సులను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఇటీవల ఘటనలు

☛ జనవరి 2న కోవెలకుంట్ల డిపో బస్సు కోవెలకుంట్ల నుంచి కర్నూలు వెళ్తుండగా బేతంచెర్ల ఘాట్‌రోడ్డు దగ్గర ఇంజిన్ దగ్గర ఫ్యాన్ బెల్టు తెగి నిలిచిపోయింది. ప్రయాణికులను మరో బస్సులో పంపారు.

☛ జనవరి 10న కోవెలకుంట్ల డిపో బస్సు కోవెలకుంట్ల నుంచి నంద్యాలకు ఉదయం బయలుదేరింది. కానాల గ్రామ సమీపానికి చేరుకోగానే బస్సు ముందు భాగంలోని టైరు పంక్చరై పొలాల వైపు దూసుకెళ్తుండగా డ్రైవర్ అప్రమత్తమై బ్రేక్ వేసి అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది. బస్సులో ప్రయాణిస్తున్న 70 మంది ప్రయాణికులను మరో బస్సులోకి ఎక్కించి పంపారు.

☛ ఇటీవల బనగానపల్లి డిపో బస్సు తాడిపత్రి నుంచి వస్తూ బనగానపల్లి బస్టాండ్ ఎదురుగా మరమ్మతుకు గురై నిలిచిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

డిపోల వివరాలు	కోవెలకుంట్ల	బనగానపల్లి
బస్సుల సంఖ్య	51	55
రోజు ప్రయాణించే దూరం(కి.మీ)	12 వేలు	11 వేలు
రోజుకు ప్రయాణికుల సంఖ్య	25 వేలు	23 వేలు
రోజు వచ్చే ఆదాయం	రూ.9 లక్షలు	రూ.8.5 లక్షలు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎమ్మెల్యే కోట్లకు వినతిపత్రం అందిస్తున్న సంఘం నాయకులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డికి ప్రభుత్వోద్యోగుల సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఏపీ ప్రభుత్వోద్యోగుల సంఘం మహిళా విభాగం రాష్ట్ర సహాధ్యక్షురాలు మంజుల, నంద్యాల జిల్లా ఛైర్మన్ నాగేంద్రప్ప, తాలూకా అధ్యక్షుడు చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ.. వేతన సవరణ, పీఆర్సీ కమిషన్ ఏర్పాటు, డీఏలు, మధ్యంతర భృతి వంటి అంశాలను బడ్జెట్‌లో కేటాయింపులు చూపాలని కోరారు. ప్రత్యామ్నాయ పరిష్కారంపై ప్రభుత్వం తమ విధాన ప్రకటనను బడ్జెట్ ద్వారా తెలియపరచాలన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాలూకా నాయకులు శంషాద్ బేగం, చెన్నయ్య, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్‌రెడ్డి, అరుణ్, ఐ.రాజేశ్వరి, అరుణకుమారి, నాగరత్న, పెద్దక్క పాల్గొన్నారు.

ఇద్దరి అదృశ్యం.. కేసు నమోదు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల మండలంలోని కొలుములపల్లె గ్రామానికి చెందిన చెరువుపల్లె నాగమధు అనే వ్యక్తి బుధవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయారు. అతని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు వివిధ ప్రాంతాల్లో వెతికినా కన్పించక పోవడంతో భార్య సుధారాణి స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు గురువారం తెలిపారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల మండలంలోని శంకలాపురం గ్రామానికి చెందిన ఓ యువతి బుధవారం మధ్యాహ్నం ఉదయం ఇంటి నుంచి వెళ్లి పోయింది. ఆమె ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు పలు చోట్ల వెతికారు. ఎక్కడ సమాచారం లభించక పోవడంతో యువతి తండ్రి స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు యువతి అదృశ్యం కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖరప్ప గురువారం రాత్రి తెలిపారు.

(c) eenadu

ఈనాడు ఒడిశా
శుక్రవారం ఫిబ్రవరి 6, 2026

వాట్సాప్ సేవలు ప్రారంభిస్తున్న సీఎం మోహన్. పక్కన మంత్రి సురేష్, సీఎస్ అనూగార్గ్

ప్రజల చేతిలో రెవెన్యూ సేవలు: సీఎం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పాలనలో పారదర్శకత ధ్యేయంగా చేసుకున్న తమ ప్రభుత్వం రెవెన్యూ సేవలను ప్రజల చేతుల్లోకి తెచ్చామని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. గురువారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం 'ఆమొ సాథీ యూనిఫైడ్ వాట్సాప్' సేవలను ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాటైన 57 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 94472-92000' వాట్సాప్ ద్వారా 11 రకాల రెవెన్యూ సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇక కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన అవసరం ఉండదన్నారు. త్వరలో కౌలు రైతుల ప్రయోజనాలు ధ్యేయంగా సరికొత్త చట్టం అమలు చేయనున్నామని తెలిపారు. పాలనా సంస్కరణలు చేపట్టిన తమ ప్రభుత్వం ప్రజల ఆశలు, రెవెన్యూ, విపత్తుల నివారణ శాఖల మంత్రి సురేష్ పూజారి, ప్రధాన కార్యదర్శి అనూగార్గ్, ఇతర అధికారులు, 12 జిల్లాల పాలనాధికారులు పాల్గొన్నారు.

బ్లూ ఎకానమీకి బాటలు పడ్డాయి: ముఖ్యమంత్రి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భారత్, అమెరికా వాణిజ్య బంధం, సుంకాల తగ్గింపుతో ఒడిశాలో బ్లూ ఎకానమీకి బాటలు పడ్డాయని, రొయ్యలు, పీతలు, చేపలు అమెరికాకు ఎగుమతి అవుతాయని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి గురువారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఎగుమతుల ద్వారా సముద్ర ఉత్పత్తులకు ఆదరణ పెరుగుతుందని, మత్స్యకారుల ఆర్థిక వికాసం సాధ్యమని తెలిపారు. వాణిజ్య ఒప్పందం వల్ల నేత కార్మికుల ప్రయోజనాలు నెరవేరుతాయని, రాష్ట్రం నుంచి సంబల్‌పూర్ చీరలు, ఇతర వస్త్రాలు, రడీమేడ్ దుస్తులకు ఆదరణ పెరుగుతుందని పేర్కొన్నారు. నేత కార్మికుల భవిష్యత్తు ఉజ్వలం అవుతుందన్నారు.

కానిస్టేబుల్ ఆత్మహత్య

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నయాగఢ్ జిల్లా ఒడగామ్ రిజర్వు పోలీస్ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ సునాని శెఠి (26) గురువారం ఉదయం రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం క్యాంప్ కార్యాలయానికి చేరువలోనే ఈ ఘటన జరిగింది. మృతుడు ఒడగామ్ పరిధిలోని బెరూబారి గ్రామవాసి. నయాగఢ్ ఎస్పీ ఎస్.సుశ్రీ విలేకరులతో మాట్లాడుతూ సునాని బంధువుల అమ్మాయిని ప్రేమించాడని, త్వరలో ఆయనకు వివాహం జరగాల్సి ఉందని, ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడన్న దానిపై దర్యాప్తు చేస్తామన్నారు. కుటుంబ సమస్యలు దీనికి కారణం కావచ్చని, సునాని మొబైల్ కాల్స్, ఇతర ఆధారాలు పరిశీలిస్తున్నట్లు వివరించారు. 2023లో ఆయన పోలీసు శాఖలో చేరాడు. కానిస్టేబుల్ ఆత్మహత్యకు వినియోగించిన రివాల్వర్ ఎవరిదన్న చర్చ సాగుతోంది.

అన్నదాతల ఉత్పత్తులు పెంచే పరిశోధనలు చేయండి

వేదికపై వ్యవసాయ పరిశోధకులతో ఉపముఖ్యమంత్రి సింగ్‌దేవ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: అన్నదాతల ఉత్పత్తులు పెంచేలా పరిశోధనలు చేయాలని, ఉత్తమ జాతుల విత్తనాలు కనుగొనాలని వ్యవసాయ శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ కోరారు. గురువారం లంగీర్ జిల్లా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సింగ్‌దేవ్ మాట్లాడుతూ శ్రీధాన్యం, మేలిమి జాతి రాగులు, మినప, పెసర విత్తనాలు, ఆరుతడి పంటలకు సంబంధిత విత్తనాలు సాగుచేసి రైతులకు కేటాయించాలన్న ధ్యేయం నెరవేర్చడానికి పరిశోధనలు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అరవింద్ పాడి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చదువు మధ్యలో ఆపేయొద్దు: రాష్ట్రపతి

సునారామ్ సొరెన్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్రపతితో గవర్నరు హరిబాబు, సీఎం మోహన్

విద్యార్థులతో ముచ్చటించిన ద్రౌపదీ ముర్ము

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గురువారం మయూర్‌భంజ్ జిల్లాలోని తన స్వగ్రామం ఉపరబెడకు వెళ్లారు. బంధుమిత్రులందర్నీ ఆప్యాయంగా పలకరించి మాట్లాడారు. దీనికి ముందు మొహలడిహ గ్రామంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. భవిష్యత్తులో ఏం చేయాలనుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. మధ్యలో చదువు ఆపేయొద్దని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమన్నారు. అభిరుచిగల రంగాలపై అడుగులేయాలని, క్రీడల్లో ముందంజ వేయాలన్నారు. ఉద్యోగాన్వేషణకే పరిమితం కాకుండా ప్రభుత్వ ప్రోత్సాహకాలతో స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బాలికలకు పండ్లు, మిఠాయిలు, చాక్లెట్లు పంచారు. మయూర్‌భంజ్ జిల్లా గిరిజనుల ప్రయోజనాల కోసం జీవితకాలం సేవలు చేసిన సునారామ్ సోరెన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రాయ్‌రంగపూర్‌లోని ఎంఎస్‌సీబీ వర్సిటీలో కొత్తగా నిర్మించిన ఐటీ క్యాంపస్‌ను ప్రారంభించారు. తర్వాత సిమిలిగుడ అటవీప్రాంత పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి కార్యక్రమాల్లో గవర్నరు కంభంపాటి హరిబాబు, ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి, ఐటీశాఖ మంత్రి ముఖేష్ మహాలింగ పాల్గొన్నారు.

బాలికలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాటా మంతి

కళా, సంస్కృతుల నిలయం గంజాం

పంచాయతీరాజ్ మంత్రి నాయక్

అలీకి జ్ఞాపిక అందజేస్తున్న చికిటి ఎమ్మెల్యే మనోరంజన్ ధ్యాన్ సామంత్రాయ్

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కళలు, సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్యానికి నిలయం గంజాం జిల్లా అని పంచాయతీరాజ్, తాగునీరు, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి రబి నారాయణ నాయక్ అన్నారు. గంజాం జిల్లా చికిటి సమితిలోని సున్నాపురం తీరాన జరుగుతున్న 'సున్నాపురం తీర సంబరాలు-2026' రెండోరోజు బుధవారం రాత్రి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి నాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా, అక్కడ గంజాం జిల్లావాసులు కనిపిస్తారని, అది ఈ జిల్లా ప్రత్యేకమని చెప్పారు. గంజాం జిల్లాలోని తీర ప్రాంతాలు, ఇతర సుందరీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తాయన్నారు. చికిటి నియోజకవర్గంలోని సున్నాపురం పరిసర పంచాయతీల్లో ఉప్పునీరు కారణంగా నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి చేపట్టనున్న చర్యల గురించి మంత్రి నాయక్ వివరించారు. చికిటి ఎమ్మెల్యే, తీర సంబరాల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు మనోరంజన్ ధ్యాన్ సామంత్రాయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు పూర్ణచంద్ర సెఠి (కళ్లికోట), కె.అనిల్‌కుమార్ (బ్రహ్మపుర), బ్రహ్మపుర ఎంపీ ప్రతినిధి మినాధ్యాన్ సామంత్రాయ్, భాజపా గంజాం జిల్లా అధ్యక్షుడు సరోజ్‌సాబత్, గంజాం అదనపు పాలనాధికారి సునీల్ కెర్కెటే తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. అంతకుముందు వారంతా సాగరానికి హారుతులు ఇచ్చారు.

నవ్వులు పండించిన తెలుగు సినీ నటుడు అలీ

సంబరాల్లో ప్రముఖ తెలుగు సినీ హాస్య నటుడు అలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తన డైలాగులతో సందర్శకుల్ని కడుపుబ్బా నవ్వించిన అలీ, రంగొబొతి పాటకు చిందులు వేసి సందడి చేశారు. ప్రముఖ గాయని సుజ్ఞాని మహాపాత్ర్ పాటలతో సందర్శకుల్ని ఉర్రూతలూగించగా, ఓలీవుడ్ డ్యాన్సర్లు శైలేంద్ర-సోహిని నృత్యాలతో సందడి చేశారు. గంజాం జిల్లాతోపాటు వివిధ జిల్లాలకు చెందిన కళా బృందాలు శాస్త్రీయ, ఆధునిక, జానపద నృత్యాలతో సందడి చేశాయి.

సందర్శకులకు అభివాదం చేస్తున్న మంత్రి రబి నారాయణ నాయక్. చిత్రంలో ఎమ్మెల్యేలు తదితరులు

ఆధునిక నృత్యాలతో సందడి

లింగరాజ్ సేవలపై సీఎస్ సమీక్ష

అధికారులతో మాట్లాడుతున్న అనూగార్గ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ప్రముఖ శైవపీఠం లింగరాజ్‌లో తరచూ ముక్కంటి సేవలకు అంతరాయం కలుగుతోంది. సేవాయత్‌ల మధ్య సమన్వయం లేకపోవడం, కలహించుకోవడం ఇందుకు ప్రధాన కారణాలు. వారంతా ఆలయ చట్టాలు ఉల్లంఘిస్తున్నారు. దీనిపై గురువారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనూగార్గ్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ నెల 15న మహాశివరాత్రి పర్వదినం నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులిక్కడ జాగరణ చేస్తారు. ఇతర సేవలూ కొనసాగుతాయి. ఈ నేపథ్యంలో అంతా సజావుగా జరిగేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని నిర్ణయించారు. రాకపోకలు, మంచినీరు, విద్యుత్తు సరఫరా తదితర సౌకర్యాలకు ప్రాధాన్యమిస్తారు. సేవాయత్‌లతో దేవదాయశాఖ అధికారులు సమావేశమై సజావుగా సేవలు జరిగేలా చర్యలు తీసుకుంటారు. పోలీసు యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తుంది. శివరాత్రి వేడుకలను అపశ్రుతులు లేకుండా చేపట్టాలని సీఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో న్యాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి పవిత్ర మోహన్ సామంత్, పోలీస్ కమిషనర్ సురేష్ దేవదత్త సింగ్, భువనేశ్వర్ అదనపు కలెక్టర్ రమేష్‌కుమార్ జెనా తదితర అధికారులు పాల్గొన్నారు.

పదహారు గ్రామాలకు ఏడాదిలోగా రహదారులు

సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి రబి నారాయణ నాయక్ (మధ్యలో). ఇరువైపులా ఎమ్మెల్యే నాయక్, కీర్తివాసన్

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లాలోని 150 మంది జనాభా గల పదహారు సుదూర గ్రామాలకు ఏడాదిలోగా రహదారుల నిర్మాణం చేస్తామని, ఈ మేరకు సమగ్ర పథక నివేదిక (డీపీఆర్) రూపొందిస్తున్నామని పంచాయతీరాజ్, తాగునీరు, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి రబి నారాయణ నాయక్ అన్నారు. గంజాం జిల్లా కేంద్రం ఛత్రపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలోని రుషికుల్యా సమావేశ మందిరంలో గురువారం ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహించిన మంత్రి నాయక్ ఆవాస్ యోజన, అంత్యోదయ గృహ యోజన, వికసిత్ గ్రామం, వికసిత ఒడిశా, స్వచ్ఛ భారత్ మిషన్, రహదారులు, వంతెనలు, తాగునీరు తదితర పథకాలపై సమీక్షించారు. జిల్లాలో ఉప్పునీటి వల్ల తాగునీటి సమస్య నెలకొన్న ప్రాంతాల్లో చేపట్టిన మంచినీటిపథకాలను రెండు, మూడు నెలల్లో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. నిర్ధారిత గడువులోగా పనులు పూర్తి చేయనివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాయక్ హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఛత్రపురం ఎమ్మెల్యే కృష్ణచంద్ర నాయక్, గంజాం పాలనాధికారి వి.కీర్తివాసన్, జిల్లా ముఖ్య గ్రామీణాభివృద్ధి అధికారి బిజయ్ కుమార్ బెహర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పూడిక పెరిగింది.. రైతులను ముంచింది

కాశిలి చెరువు ఆయకట్టు రైతుల కష్టాలు

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: ఏటా రెండు పంటల సాగుకు నీటిని అందించే కాశిలి చెరువు కష్టాలు తీర్చాలని రైతులు కోరుతున్నారు. చెరువులో పేరుకుపోయిన పూడికతో కర్షకులు నష్టపోతున్నారు. రెండు పంటల మాట పక్కన పెడితే కనీసం ఒక పంటకైనా నీరు అందిస్తే చాలంటున్నారు. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు ద్వారా దాదాపు మల్లిగాం పంచాయతీలో 900 ఎకరాల్లో సాగు చేసే సామర్థ్యం ఉందన్నారు. రెండు సంవత్సరాలుగా చెరువులో పేరుకుపోయిన పూడిక కారణంగా ఈ ఏడాది రబీ పంటపై ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని రైతులు వాపోతున్నారు. ఏటా చెరువు మరమ్మతుల పేరుతో రూ.లక్షలు ఖర్చు చేస్తున్నా ఫలితం శూన్యం.

పనులు నామమాత్రం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాయగడ సమితి ద్వారా ఏజీఏబీ నిధుల పథకం కింద రూ.3 లక్షల 50 వేలు ఖర్చు చేశారు. అయినా పనుల్లో నాణ్యత కనిపించలేదు. నామమాత్రం పనులు చేసి చేతులు దులిపేసుకున్నారు. ఎక్కడ పూడిక అక్కడే ఉందని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పూడికతో నిండిపోయిన చెరువు

పంటలు సాగు చేయలేక ఖాళీగా వదిలేసిన పొలం

వడివడిగా రాయగడ డివిజన్ పనులు

ఏప్రిల్ నుంచి కార్యరూపం దాల్చేందుకు సన్నాహాలు

కేంద్ర రైల్వే సహాయ మంత్రి ప్రకటనతో మరింత ఊతం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాయగడ రైల్వే డివిజన్ ఏర్పాటు పనులు చకచకా కొనసాగుతున్నాయి. ఏప్రిల్ నుంచి డివిజన్ కార్యాలయం పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. లోక్‌సభ సమావేశాల సందర్భంగా శూన్య గంటలో కేంద్ర రైల్వే సహాయమంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టూ ఈ అంశాన్ని ప్రస్తావించడం సందేహాలకు మరింత బలం చేకూరుస్తోంది. కొరాపుట్ ఎంపీ సప్తగిరి ఉలక అడిగిన ప్రశ్నకు మంత్రి బిట్టూ బదులిస్తూ రాయగడ రైల్వే డివిజన్ ఏర్పాటు పురోగతి సాధిస్తుందన్నారు. డివిజన్ కోసం 2025 జనవరి 6న ప్రధానమంత్రి మోదీ శిలాఫలకం ఆవిష్కరించిన మరుసటి రోజే డీఆర్ఎం పోస్టు నియామకం జరిగిందని గుర్తు చేశారు. డీఆర్ఎం కార్యాలయ సముదాయం నిర్మాణానికి సంబంధించి తాజాగా సవరించిన డీపీఆర్‌ను రైల్వే మంత్రిత్వశాఖ ఆమోదించినట్లు బిట్టు వెల్లడించారు. పనులు పూర్తయిన వెంటనే అదనపు సిబ్బంది నియామకానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాజధాని కొరాపుట్‌కు రైల్వే అనుసంధానం అంశాన్ని మంత్రి ప్రస్తావిస్తూ రాయగడ మీదుగా భువనేశ్వర్-జగదల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ నడుస్తుందన్నారు.

సిద్ధమవుతున్న తాత్కాలిక కార్యాలయం..

రాయగడలో డీఆర్ఎం కార్యాలయం ఏర్పాటుకు సంబంధించి శాశ్వత భవనం నిర్మాణ దశలో ఉన్న విషయం తెలిసిందే. దీనికి తోడు తాత్కాలిక కార్యాలయ సముదాయం కొరకు రైల్వే క్రీడా మైదానం సమీపంలో తాత్కాలిక షెడ్ల నిర్మాణం తుది దశకు చేరుకున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ ఒకటి నుంచి ఇది కార్యరూపం దాల్చనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. శాశ్వత కార్యాలయ భవన నిర్మాణం పూర్తయ్యేందుకు ఇంకొంత సమయం పట్టనున్న నేపథ్యంలో త్వరితగతిన తాత్కాలిక షెడ్లను నిర్మించినట్లు తెలుస్తోంది. దీంతో అధికారికంగా డివిజన్ ఎప్పుడెప్పుడు కార్యరూపం దాల్చుతుందోనని ఎదురుచూస్తున్న ఆశావాహుల కల నెరవేరనుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

తుది దశకు చేరుకున్న డీఆర్ఎం తాత్కాలిక కార్యాలయ సముదాయం

పార్లమెంటులో మన ప్రజావాణి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: పార్లమెంటులో కొరాపుట్ ఎంపీ సప్తగిరి ఉలక మన ప్రజావాణి వినిపించారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ సమస్యలు, అంశాలపై ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. ఆ వివరాలను కాంగ్రెస్ శ్రేణులు మీడియాకు వెల్లడించాయి. వీటిలో రాయగడ, కొరాపుట్ జిల్లాల్లోని గ్రామాల్లో వేధిస్తున్న మొబైల్ నెట్‌వర్క్ సమస్య, కాశీపూర్ సమితికి చెందిన జొడియాలను గిరిజనులుగా గుర్తించడం, సవర భాషకు రాజ్యాంగ గుర్తింపు తదితర అంశాలను ఎంపీ ఉలక పార్లమెంటులో ప్రస్తావించారు. ఆ వివరాలను ఓసారి పరిశీలిస్తే..

సప్తగిరి ఉలక

238 గ్రామాలకు లేని నెట్‌వర్క్

రాయగడ, కొరాపుట్ జిల్లాల్లో 238 గ్రామాలు మొబైల్ నెట్‌వర్క్‌కు నోచుకోక కొట్టుమిట్టాడుతున్నాయి. 2025 డిసెంబర్ 31 నాటికి రాయగడలో ఉన్న మొత్తం 2,671 గ్రామాల్లో 149 గ్రామాలకు మొబైల్ అనుసంధానం జరగలేదు. 2047 గ్రామాలున్న కొరాపుట్‌లో 89 గ్రామాలకు ఈ సదుపాయం లేదు. రాయగడలోని బిసంకటక్, మునిగుడ, గుణుపురం, రాయగడ, కె.సింగుపూర్, కాశీపూర్ సమితుల పరిధిలో ఆయా గ్రామాలు ఉన్నాయి. కొరాపుట్ జిల్లాలో బందుగాం, దశమంతపురం, లమతపుట్, పొట్టంగి, నారాయణపట్టణం, నందపూర్ సమితులకు చెందిన ఆయా గ్రామాలు నెట్‌వర్క్‌కు నోచుకోలేదు.

సవర భాషకు రాజ్యాంగ గుర్తింపు..

సవర భాషను రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చాలన్న విషయమై గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ స్పందిస్తూ ఇందుకు నిర్దేశిత ప్రమాణాలు ఏవీ లేవంటూ స్పష్టం చేసింది. గతంలోనే దీనికి సంబంధించి ప్రత్యేక కమిటీ (1996), సీతాకాంత్ మహాపాత్ర్ కమిటీ (2003) వంటి నిపుణుల కమిటీలు విఫలమయ్యాయి. దీంతో ఒడిశాతోపాటు తెలుగు రాష్ట్రాల్లోనూ లక్షలాది మంది మాట్లాడే సవర భాషను రాజ్యాంగంలో చేర్చలేకపోయారు.

జూడియాలను ఆదివాసీలుగా గుర్తించాలి..

రాయగడ జిల్లా కాశీపూర్‌కు చెంది జూడియా తెగ ప్రజలను గిరిజనులుగా గుర్తించి ఎస్టీ జాబితాలో చేర్చాలని దీర్ఘకాలంగా డిమాండు ఉంది. దీనికి భారత రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం నుంచి మద్దతు లభించలేదు. ప్రతిపాదనను పరిశీలించాలంటూ మరోసారి రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపింది.

ఆంగ్లం పేర్లు ఒడియాలోకి మార్చాలి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఆంగ్లేయుల పాలనా కాలంలో ఒడియా పేర్లు ఆంగ్లంలో అస్పష్టంగా నిర్ధారించారు. ఉదాహరణకు బాలేశ్వర్‌ను బాలాసోర్, కేంద్రపడను కేంద్రపర, నయాగఢ్‌ను నయాగర్‌గా, అనుగోల్‌ను అనుగుల్‌గా రికార్డుల్లోకి ఎక్కించారు. ఒడిశా భాష శబ్దాలూ వక్రీకరించారు. మాతృభాషకు ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం తప్పులు సరిదిద్దాలని నిర్ణయించుకుంది. గురువారం రెవెన్యూశాఖ యంత్రాంగం తొలిదశలో 7 జిల్లాల పేర్లు సవరించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఏమైనా అభ్యంతరాలుంటే 15 రోజుల్లోగా ప్రజలు రెవెన్యూ శాఖకు తెలియపరచాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భార్గవి ఆనకట్ట పనులు పరిశీలించిన ప్రభాతి

గోపాల్‌పూర్, న్యూస్‌టుడే: పూరీ జిల్లా నిమపడ సమితి హరిపూర్ వద్ద భార్గవి నది ఆనకట్ట నిర్మాణం పనుల ప్రగతిపై గురువారం ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిఢ పరిశీలించారు. దీనికి ముందుగా ఆమె జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ చంద్రశేఖర్ పాడితో చర్చించారు. 2026 డిసెంబర్‌నాటికి భార్గవి ఆనకట్ట పనుల పూర్తి చేయాలన్నది ధ్యేయం. ఈ నేపథ్యంలో నిమపడ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతిభ స్వయంగా నిర్మాణం పనులు పరిశీలించారు.

నిర్మాణ స్థలంలో ఉపముఖ్యమంత్రి ప్రతిభా పరిఢ

ప్రిన్సిపల్ కార్యదర్శుల బదిలీలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం గురువారం రాత్రి సీనియర్ బీఏఎస్ అధికారుల స్థాయిలో బదిలీలు చేసింది. కొంతమందికి అదనపు బాధ్యతలు కేటాయించింది. వివరాలు..

- అభివృద్ధి కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న దేవ్‌రంజన్‌కుమార్ సింగ్‌కు ఉక్కుగనుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.
- సాధారణ పాలనా విభాగం ప్రిన్సిపల్ కార్యదర్శి సురేంద్రకుమార్‌కు శాసనసభా వ్యవహారాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా బదిలీ చేశారు.
- అటవీ కార్పొరేషన్ అధ్యక్షుడు బిష్ణుపద సెఠికి కేబీకే జిల్లాల చీఫ్‌గా అదనపు బాధ్యతలిచ్చారు.
- కార్మికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి చిత్రా అర్ముగంకు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు.
- వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అరవింద పాడి రెవెన్యూశాఖకు బదిలీ చేశారు. మునుపటి మాదిరిగా ఆయన శ్రీక్షేత్ర పాలనాధికారిగా విధులు నిర్వహిస్తారు.
- పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఉషా పాడికి ఇడ్కో అధ్యక్షురాలిగా నియమించారు.
- మత్స్య, పశు సంవర్ధక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్.కె.వశిష్ఠ సామాజిక భద్రత, దివ్యాంగ సంక్షేమశాఖ ప్రిన్సిపల్‌గా బదిలీ చేశారు.
- ప్రభుత్వ రంగ సంస్థల ప్రిన్సిపల్ కార్యదర్శి ఎన్.బి.ఎస్.రాజ్‌పుత్‌కు ఓఎస్ఆర్‌టీసీ అధ్యక్షుడిగా, వాణిజ్య, రవాణాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు.

సురేంద్రకుమార్

దేవారంజన్‌కుమార్

అరవింద పాఢి

ఎస్.బి.ఎస్.రాజ్‌పుత్

- మహిళా శిశుసంక్షేమశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శోభాశర్మకు జలవనరుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా నియమించారు.
- పంచాయతీరాజ్, మంచినీటి సరఫరాశాఖల ప్రిన్సిపల్ కార్యదర్శి గిరీష్ ఎస్.ఎన్.కు సీఎంసీ అధ్యక్షునిగా నియమించారు.
- ప్రత్యేక రిలీఫ్ కమిషనర్ మృణాళిని దర్శపాల్‌కు, మహిళా శిశుసంక్షేమశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు.
- సహకారశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రాజేష్ ప్రభాకర్‌కు పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణశాఖల ప్రిన్సిపల్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.
- పర్యాటక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బల్వంత్ సింగ్‌కు రాష్ట్ర హైవే అథారిటీ అధ్యక్షునిగా ఎపాయింట్ చేశారు.
- క్రీడలు, యువజన సర్వీసు శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సచిన్ రామచంద్రయాదవ్ వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు.
- ఓఎంసీ ఎండీ సుధాంశు మోహన్‌సామల్ కటక్ ఆర్డీసీగా నియమించారు.

(c) eenadu

భారత్ చూపిన ధైర్యసాహసాలు మరువలేనివి: సీఎం


సీఎం మోహన్, ప్రధాన కార్యదర్శి అనుగార్గ్, ఎన్‌డీసీ బృందం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: 'ఆపరేషన్ సిందూర్'లో భారత సేన చూపిన ధైర్య సాహసాలు దేశ ప్రజలు మరువలేనివని స్మరణీయమని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి ప్రశంసించారు. భారత్, భూటాన్, ఆర్మేనియా, శ్రీలంక, మంగోలియా, నేపాల్ దేశాల సైనికాధికారుల బృందం రాష్ట్రంలో అధ్యయనానికి వచ్చింది. గురువారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో సైనికాధికారులంతా సీఎం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనుగార్గ్ తదితర అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఎయిర్ మార్షల్ మనీష్‌కుమార్ గుప్తా, మేజర్ జనరల్ వి.పి.సంగారా, ఇతర దేశాల ఆర్మీ అధికారులు పాల్గొన్నారు. సీఎం ఈ బృందం ప్రతినిధులకు జ్ఞాపికలు అందజేశారు.

జాతీయ జూనియర్ ఖోఖో ఛాంపియన్ ఒడిశా

ఛాంపియన్ ట్రోఫీతో రాష్ట్ర జట్టు బాలురు. చిత్రంలో అతిథులు, నిర్వాహకులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: హరియాణాలోని కురుక్షేత్రలో జరిగిన 35వ సబ్‌జూనియర్ బాలుర జాతీయ ఖోఖో పోటీల్లో ఒడిశా బాలురు సత్తా చాటి ఛాంపియన్‌గా నిలిచారు. ఇందులో బుధవారం నిర్వహించిన తుదిపోరులో రాష్ట్ర జట్టు 31-24 పాయింట్ల తేడాతో కొల్హాపూర్ జట్టును ఓడించి విజేతగా నిలిచి పసిడి పతకాన్ని, ట్రోఫీని గెలుచుకుంది. రాష్ట్ర జట్టుకు చెందిన సత్య రంజన్ బెహరా ఉత్తమ క్రీడాకారుడిగా ప్రత్యేక బహుమతి, రూ.10 వేల నగదు పురస్కారం అందుకున్నాడు. రాష్ట్ర క్రీడల మంత్రి సూర్యవంశీ సూరజ్, క్రీడాశాఖ కార్యదర్శి సచిన్ యాదవ్, సంచాలకుడు విజయ్ ఎద్దుల, ఒడిశా ఖోఖో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ పాత్ర్, ప్రద్యుమ్న మిశ్ర తదితరులు రాష్ట్ర జట్టు క్రీడాకారులను అభినందించారు.

భగవాన్ గంతాయత్‌కు అభినందనలు

భగవాన్ గంతాయత్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న అతిథులు. చిత్రంలో బీఈఎంసీ మేయరు దొలాయి, ఉప మేయరు వివేక్ రెడ్డి తదితరులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బిజు జనతా దళ్ (బిజద) గంజాం జిల్లా కొత్త వర్కింగ్ అధ్యక్షుడు భగవాన్ గంతాయత్‌ను ఆ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. గురువారం స్థానిక హిల్‌పట్నలోని ఎస్‌ఎంఐటీ కార్యాలయం ఆవరణలో బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) మేయరు సంఘమిత్ర దొలాయి ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో బీఈఎంసీ ఉప మేయరు ఈ.వివేక్ రెడ్డి, పలు పుర వార్డు కార్పొరేటర్లు, బిజద నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహ ముక్తి రథంతో ప్రచారం

చైతన్య రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న బ్రహ్మపుర ఎమ్మెల్యే అనిల్‌కుమార్. చిత్రంలో నిర్వాహకులు, ఇతరులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'బాల్య వివాహాలు జరగని భారత్' లక్ష్యంగా గజియా అభివృద్ధి కమిటీ (గంజాం) ఆధ్వర్యంలో గురువారం 'బాల్య వివాహ ముక్తి రథం'తో ప్రచారం చేపట్టింది. ఉదయం స్థానిక గిరిజా కూడలిలో ఈ రథానికి బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్‌కుమార్ పూజలు చేసి పచ్చజెండా ఊపారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఈ రథం ద్వారా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపడతామని కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు తెలిపారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రీతిశ్మితకు కాంస్యం

కాంస్య పతకంతో ప్రీతిశ్మిత భోయి

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: మోదీనగర్‌లో జరుగుతున్న జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రాష్ట్ర మహిళా లిఫ్టర్ ప్రీతిశ్మిత భోయి పతకం సాధించింది. బుధవారం నిర్వహించిన 48 కిలోల శరీరబరువు కేటగిరీలో పోటీపడిన ప్రీతిశ్మిత స్నాచ్, క్లీన్‌జర్క్‌లలో మొత్తం 166 కిలోలు బరువులెత్తి తృతీయస్థానంలో నిలిచి కాంస్య పతకం గెలుచుకున్నట్లు రాష్ట్ర సీనియర్ కోచ్ కె.రవికుమార్ గురువారం మధ్యాహ్నం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

న్యాయం చేయండి

గాంధీమార్గ్‌లో ఆశావహుల ధర్నా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఎస్.ఐ. రాత పరీక్షల రద్దు తరువాత మళ్లీ ఎప్పుడు నిర్వహించేది పోలీసు యంత్రాంగం ప్రకటించడంలేదు. దీనిపై ఆశలు పెంచుకున్న వారంతా ఆవేదనకు, ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల జరిగిన రాత పరీక్షల్లో అవినీతి, అక్రమాలు వెలుగు చూసిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. దర్యాప్తు సంస్థ పరిశోధన సాగుతోంది. ఈ నేపథ్యంలో ఎస్.ఐ. పరీక్షలు మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై ఎలాంటి స్పష్టత లేదు. దీంతో పోస్టులపై ఆశలు పెంచుకున్న వారంతా తమకు న్యాయం చేయాలని గురువారం 'స్టూడెంట్ ఎగైనెస్ట్ కరప్షన్' పేరుతో భువనేశ్వర్‌లోని గాంధీమార్గ్‌లో ప్లకార్డులతో ధర్నా చేశారు.

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలు

పోటీలో తలపడుతున్న బాలురు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడాశాఖ సౌజన్యంతో ఒడిశా రెజ్లింగ్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలు జరుగుతున్నాయి. కటక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఇందులో గురువారం గంజాం, గజపతి, కటక్, పూరీ, ఖుర్దా, సంబల్‌పూర్, కొంధమాల్, కొరాపుట్, ఝార్సుగుడ, ఢెంకనాల్ తదితర జిల్లాలకు చెందిన సుమారు 300 మంది బాలబాలికలు నువ్వా నేనా అన్నట్టు పోటీపడ్డారు. అండర్-15, 17, 23 కేడెట్ ఫ్రీస్టయిల్ కేటగిరీలలో వీరికి పోటీలు నిర్వహిస్తున్నారు.

ఒడిశా కప్ క్రికెట్ ఛాంపియన్‌గా ఉత్కళ రైజింగ్ స్టార్స్

ఛాంపియన్ ట్రోఫీతో రైజింగ్ స్టార్స్ జట్టు క్రీడాకారులు. చిత్రంలో అతిథులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: దుబాయిలోని ఒడిశా కప్ స్పోర్ట్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన 12వ ఎడిషన్ ఒడిశా కప్ 2025-26 క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచులో ఉత్కళ రైజింగ్ స్టార్స్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఇందులో బుధవారం నిర్వహించిన తుదిపోరులో కళింగ వారియర్స్, ఉత్కళ రైజింగ్ స్టార్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచులో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన రైజింగ్ స్టార్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 126 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కళింగ వారియర్స్ జట్టు క్రీడాకారులు 9 వికెట్లు కోల్పోయి 102 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. రాజేంద్ర పొలై ప్లేయర్ ఆఫ్ ది మ్యాచుగా బహుమతి అందుకున్నాడు. ముగింపు కార్యక్రమంలో అతిథులుగా హాజరైన ఓలీవుడ్ హీరోయిన్ శిబానీ సంగీత, నిర్వాహక సంఘం గౌరవసలహాదారుడు ప్రియదర్శి పాణిగ్రహి విన్నర్, రన్నర్ జట్లకు ట్రోఫీలు ప్రదానం చేశారు. స్పోర్ట్స్ సంఘం ప్రతినిధులు రజత్ రథ్, నిర్లిప్త మహంతి, అబనికాంత్ పాత్ర్, దేబమిశ్ర తదితరులు టోర్నీను పర్యవేక్షించారు.

తాల్‌బగీచాలో సామూహిక వివాహాలు

వివాహ తంతు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ తాల్‌బగీచా వాల్కనో సంస్థ ఏటా మాదిరిగా ఈ ఏడాది కూడా సామూహిక వివాహాలు అంగరంగ వైభవంగా జరిపించింది. ఇందులో 11 జంటలకు సంప్రదాయబద్ధంగా వివాహం చేసింది. నూతన వధూవరులకు పెండ్లి దుస్తులు, బంగారు ఉంగరాలు, ఇతర సామగ్రి సమకూర్చారు.

రమేష్‌కు బొబ్బిలి ఎమ్మెల్యే సన్మానం

రమేష్‌ను సన్మానిస్తున్న బేబీనాయన

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ, అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటుతున్న రాయగడకు చెందిన ఎల్.రమేష్ కుమార్‌ను బొబ్బిలి ఎమ్మెల్యే సన్మానించారు. ఈ విషయాన్ని రమేష్ 'న్యూస్‌టుడే'కు వెల్లడిస్తూ బుధవారం బొబ్బిలిలోని తన కార్యాలయానికి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీనాయన) ఆహ్వానించారన్నారు.

రహదారి నిర్మించాలని వినతి

రాయగడ, న్యూస్‌టుడే: గుణుపురం పురపాలక సంస్థ పరిధి 3వ వార్డు పాలియాసాహిలో రహదారులు అధ్వానంగా ఉన్నాయని వార్డు ప్రజలు గురువారం కార్యనిర్వాహక అధికారి సంతోష్‌కుమార్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వార్డు కౌన్సిలర్‌కు పలుమార్లు సమస్యలు వివరించామన్నారు. రహదారులు ఛిద్రంగా ఉండడం వల్ల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.

కార్యనిర్వాహక అధికారికి వినతిపత్రం అందిస్తున్న స్థానికులు

కల్యాణ మహోత్సవాలు ప్రారంభం

కొలువైన లక్ష్మీ నరసింహ స్వామి

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా జేకేపూర్ సమీపాన అమలాపేట శ్రీక్షేత్ర టౌన్‌షిప్‌లో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహ ఆలయంలో ద్వితీయ వార్షిక కల్యాణ మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఐదు రోజులపాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో వివిధ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది.

పార్టీలో రక్షణ కరవై లొంగిపోతున్నా..

డీఐజీ కువార్ విశాల్‌సింగ్‌కు ఆయుధాన్ని అప్పగిస్తున్న మావోయిస్ట్ మమతా పోడియామి

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో దక్షిణ పశ్చిమాంచల డీఐజీ కువార్ విశాల్ సింగ్ ఎదుట ఏరియా కమాండర్ కేడర్ మావోయిస్టు మమత పొడియామి ఆయుధంతో లొంగియారు. ఛత్తీస్‌గఢ్, బీజాపూర్ జిల్లా లింగాపురం గ్రామానికి చెందిన మావోయిస్టు మమత కొన్ని సంవత్సరాలుగా పలు స్థాయిల్లో మావోయిస్టు కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు ఆమెపై పదుల సంఖ్యలో కేసులు నమోదైనట్లు విలేకరుల సమావేశంలో డీఐజీ కువార్ విశాల్‌సింగ్ తెలిపారు. లొంగిపోవడానికి గల కారణాలలో ముఖ్యంగా మావోయిస్టు దళంలో నాయకత్వం లోపించిందని, రక్షణ కరవైందని, లక్ష్య సాధన కనుమరుగైందని మమత తెలిపారు.

చెక్‌డ్యామ్‌కు మరమ్మతులు

మరమ్మతులు చేస్తున్న రైతులు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: పంట పొలాలకు సాగు నీరు అందక అధికారులకు, ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా స్పందించక పోవడంతో రైతులే కదలి వచ్చి శ్రమదానంతో చెక్‌డ్యామ్ తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. రాయగడ జిల్లా పద్మపూర్ సమితి లవుడుగుడ దేశికా తోట చెక్‌డ్యామ్ రెండేళ్ల క్రితం భారీ వర్షాలకు కొంతభాగం దెబ్బతింది. దీంతో ఖరీఫ్‌లో 2 వేలు, వేసంగి పంటలకు 500 ఎకరాలకు అందాల్సిన సాగునీరు అందకపోవడంతో కలెక్టర్ అశుతోష్ కులకర్ణికి రైతులు ఫిర్యాదు చేశారు. దీంతో ఇరిగేషన్ శాఖ అధికారులు పరిశీలించి వెళ్లారే తప్పా పనులు చేపట్టలేదు. దీంతో రైతులు కొంత మేర చందాలు వేసుకొని శ్రమదానంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. పూర్తిస్థాయిలో బాగుచేయాలని కోరుతున్నారు.

మజ్జిగౌరి ఆలయంలో పూజల వివరాలు

● 5.00 గంటలకు తొలిపూజ, దీప, దూప, నివేదన, హారతి ● 6.00 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అమ్మవారి సర్వదర్శనం ● 12.30 నుంచి 2 గంటల వరకు మహానైవేద్యం, ఆలయం మూత ● 2 గంటల నుంచి రాత్రి 8.30 వరకు సర్వదర్శనం ● సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక హారతి.

మహా శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అక్షయ్‌సునీల్ అగర్వాల్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: జిల్లాలోని రాయగడ సమితిలో పుణ్య క్షేత్రమైన మహేంద్రగిరి పర్వతంపై ఈ నెల 14, 15 తేదీలలో జరగనున్న మహా శివరాత్రి ఉత్సవాలకు కలెక్టర్ అక్షయ్‌సునీల్ అగర్వాల్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

సీడీఎస్‌సీవో బృందం పర్యటన

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రధానాసుపత్రిలో గురువారం సీడీఎస్‌సీవో బృందం పర్యటించింది. ఆసుపత్రిలో రక్తనిధి కేంద్రం, ఔషధాల పంపిణీ ఇతర వార్డులను సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. బృందం సభ్యులు డాక్టర్ మంగల జ్యోతి, డాక్టర్ నక్షత్ర నాయక్‌లను డీఎంవో డాక్టర్ అక్షయ్‌కుమార్ రథ్ ఆహ్వానించారు.

ఉపాధి పథకం పేరు మార్పుపై అభ్యంతరం

నవీన్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న అప్పలస్వామి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే అప్పలస్వామి కడ్రక నేతృత్వంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ నవీన్ చంద్ర నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

ధాన్యం కొనండయ్యా..!

జయపురం, న్యూస్‌టుడే: లక్ష్యం పూర్తి కావడంతో కొరాపుట్ జిల్లా కుంద్ర సమితి ఘమర మండీ వద్ద ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండీ వద్ద మిల్లర్లు కనిపించడం లేదని, ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' ల్యాంప్స్ ఎండీ పరశురామ్ మహరాణాను అడగ్గా త్వరలో ధాన్యం కొనుగోలు చేస్తామని భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.

అభివృద్ధి పనులపై దృష్టి సారించాలి

కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే మచ్చో, రాజేంద్ర, సుజిత్, రీతులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులపై కౌన్సిలర్లు దృష్టి సారించాలని కొరాపుట్ ఎమ్మెల్యే రఘురామ్ మచ్చో పిలుపునిచ్చారు. సునాబెడ పురపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం గురువారం నిర్వహించారు. పురపాలక సంస్థ అధ్యక్షులు రాజేంద్రకుమార్ పాత్ర్ అధ్యక్షతన ఉపాధ్యక్షురాలు రీతు కంట, కార్యనిర్వాహక అధికారి సుజిత్‌కుమార్ చౌదరి, ఎంపీ ప్రతినిధి సుశాంత్ కార్, కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు.

విద్యార్థులతో సరదాగా

ఎమ్మెల్యే రూపు బొత్ర

కొరాపుట్, న్యూస్‌టుడే: కొట్పాడ్‌లోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రూపు బొత్ర హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పనిచేయాలని ప్రభుత్వ పాఠశాలలపై అందరికి నమ్మకం కలిగేలా పనితీరు మార్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సంప్రదాయ, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, విద్యార్థులతో సరదాగా స్టెప్పులేశారు.

అన్ని గ్రామాలకు తాగునీరు అందించాలి

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మచ్చో, రాజేంద్ర, సుజాత తదితరులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు మంచినీటి సదుపాయాన్ని అందించడమే లక్ష్యమని కొరాపుట్ ఎమ్మెల్యే రఘురామ్ మచ్చో అన్నారు. సునాబెడ పురపాలక సంస్థ పరిధిలో జడగుడ, మాలిగూడ గ్రామాల ప్రజల సౌకర్యార్థం నీటి ట్యాంక్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే మచ్చో గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు గ్రామాలకు నీటి సమస్య ఉన్న నేపథ్యంలో ఈ ట్యాంక్ నిర్మాణం జరుగుతుందని, తద్వారా 24 గంటలు నీటి సరఫరా జరుగుతుందన్నారు.

విద్యార్థులకు నేత్ర చికిత్స శిబిరం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: పొట్టంగి సమితిలో పాఠశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి సురేంద్రసాయి దివ్యదృష్టి యోజన కింద దిగ్గగొల్లూరు ఉన్నత పాఠశాలలో గురువారం నేత్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. సమితి విద్యాధికారిని చమేలీ మజుందార్ శిబిరాన్ని ప్రారంభించారు. నేత్ర నిపుణులు బిజయకుమార్ ఆచార్య, ప్రశాంత్‌కుమార్ పాల్గొని 162 మంది విద్యార్థులకు నేత్ర చికిత్సలు జరిపి అవసరమైన మందులు అందజేశారు.

సాంస్కృతిక మండపం ప్రారంభం

కాశీనగర్, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీరామ ఉచ్చ మాధ్యమిక పాఠశాలలో నిర్మించిన రఘునాథ సాంస్కృతిక మండపాన్ని ఎన్ఏసీ అధ్యక్షురాలు ఎం.సుధారాణి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్థలదాత భూపతి చిన్నయ్య, ప్రధానాచార్యురాలు సంజుక్త పాడి, కవి ప్రశాంత మిశ్ర, తోటి ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విఫలమైన ప్రయత్నాలు.. తప్పించుకున్న యువకుడు

జయపురం, న్యూస్‌టుడే: ఓ యువకుడు త్రుటిలో కిడ్నాప్ నుంచి తప్పించుకున్న ఘటన జయపురంలో హల్‌చల్ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక విక్రమ్‌దేవ్ విశ్వవిద్యాలయంలో +3 చదువుతున్న మౌకిత్ ఆచార్య గురువారం ఎప్పటిలాగే కళాశాల నుంచి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఓ దుండగుడు పరాబెడ వరకు లిఫ్ట్ అడిగి అతడి వాహనం ఎక్కాడు. కాసేపటికి అతడు దిగే ప్రాంతం వచ్చినా దిగకుండా ఇంకా ముదుకు వెళ్లాలని అడిగాడు. హఠాత్తుగా కత్తి తీసి మౌకిత్ మెడపై పెట్టగా సమయస్ఫూర్తితో మౌకిత్ వాహనాన్ని విడిచి కింద పడిపోయాడు. వెంటనే కిడ్నాపర్‌ను పట్టుకునే ప్రయత్నం చేయగా అతడు పరారయ్యాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

పార్టీకి పూర్వవైభవం తీసుకొద్దాం

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రూపక్ తురుక్ అన్నారు. బొయిపరిగూడలో జరిగిన కార్యకర్తల సమావేశంలో అధ్యక్షుడు రూపక్ తురుక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాలన ప్రజా విరుద్ధంగా సాగుతోందని ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజా వ్యతిరేకతను ప్రభుత్వానికి తెలియజేయాలని అన్నారు.

చిన్నారులకు పరీక్షలు

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టిక పరీక్షలు నిర్వహిస్తున్నారు. చిన్నారుల వయసు, ఎదుగుదల, బరువు, మానసిక ఎదుగుదల వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని పరీక్షలు జరిపి ప్రత్యేక నివేదిక తయారు చేసి జిల్లా యంత్రాంగానికి అందజేయనున్నారు.

ఐఐటీని సందర్శించిన కలెక్టర్

సుమన్‌చక్రవర్తి- బిజిన్ కృష్ణకు జ్ఞాపిక అందజేస్తూ..

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్ బిజిన్‌కృష్ణ బుధవారం ఖరగ్‌పూర్ ఐఐటీని సందర్శించారు. ఆయనకు ఐఐటీ డైరెక్టర్ ఆచార్య సుమన్ చక్రవర్తి హృదయపూర్వకంగా స్వాగతం పలికారు.

స్నానానికి వెళ్లి యువకుడి మృత్యువాత

నవరంగపూర్, న్యూస్‌టుడే: చెరువులో పడి యువకుడు మృతి చెందిన ఘటన నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జగన్నాథ్ బొత్ర (32) గురువారం స్నేహితులతో కలిసి స్నానం చేసేందుకు గ్రామ శివారులో ఉన్న చెరువు దగ్గరకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు అందులో పడి మునిగిపోయాడు. స్నేహితులు వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వగా, సిబ్బంది ఘటనా స్థలం వద్దకు వచ్చి జగన్నాథ్‌ను బయటకు తీసి ఆసుపత్రిలో చేర్చారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

వ్యక్తి మృతదేహం లభ్యం

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి ఠాణా ఎం.వి.16 గ్రామంలో ఓ వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైంది. వివరాలకు వెళ్తే.. మల్కాన్‌గిరి ఠాణా ఎం.వి.16 గ్రామానికి చెందిన ఉత్తమ్ విశ్వాస్ (35) బుధవారం రాత్రి నుంచి కనబడటం లేదని కుటుంబ సభ్యులు చాలా చోట్ల గాలించారు. గురువారం ఉదయం గ్రామం దగ్గర ఉన్న ఓ గొడౌన్ దగ్గర ఉత్తమ్ మృతదేహం పడుంది. గ్రామస్థులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన మల్కాన్‌గిరి ఎస్పీ వినోద్ పాటిల్‌తో పోలీస్ బృందం ఘటనా స్థలానికి వచ్చి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని హత్యగా భావించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

వివాహిత అనుమానాస్పద మృతి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా దిగపొహండి పోలీసు స్టేషన్ పరిధిలోని జకరాపల్లి గ్రామానికి చెందిన సంధ్యా బిశోయి అనే వివాహిత బుధవారం సాయంత్రం దిగపొహండి ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతూ మృతిచెందింది. విష పదార్థం తిని ఆమె ఆత్మహత్య చేసుకుందని అత్తింటివారు అంటుండగా, అదనపు వరకట్నం కోసం అత్తింటివారే తమ కుమార్తెను హతమార్చారంటూ పుట్టింటి వారు ఆరోపించారు. ఈ మేరకు సంధ్యా తల్లి సబితా స్వయిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పరీక్షకు తరలించారు. సంధ్యా భర్తను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నదిలో మునిగి వ్యాపారి ...

గంజాం జిల్లా పొలసరా ఠాణా పరిధిలోని ధనెయి నదిలో బుధవారం రాత్రి మునిగి జయసేన్ బెహర అనే చేపల వ్యాపారి మృతిచెందాడు. పొలసరా ఠాణా పరిధిలోని రాణిపడ గ్రామానికి చెందిన బెహర రోజులాగే వ్యాపారం ముగించుకుని స్నానం చేసేందుకు నదిలో దిగుతున్న సమయంలో ప్రమాదవశాత్తూ జారిపడటంతో తలకు తీవ్ర గాయమై నీటిలో మునిగి మృతిచెందినట్లు తెలిసింది. పోలీసులు బెహర మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని గురువారం పరీక్షకు తరలించి దర్యాప్తు చేపట్టారు.

టిప్పర్‌ను ఢీకొన్న ద్విచక్ర వాహనం

● ఒకరి మృతి మరొకరికి గాయాలు

నవరంగపూర్, న్యూస్‌టుడే: ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడిన ఘటన నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ - రాయ్‌ఘర్ రహదారిపై కటపరా గ్రామం వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయ్‌ఘర్ సమితి గంజపరా పంచాయతీ హతిబెనా గ్రామానికి చెందిన మంగు గండ్ (23), ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మోహన్‌గండ్ కలిసి ద్విచక్ర వాహనంపై బుధవారం రాత్రి సర్గులి గ్రామంలో జరుగుతున్న మాఘ మండేయి ఉత్సవాన్ని చూడటానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఘటనా స్థలంలో మంగు మృతి చెందగా, మోహన్ గాయపడ్డాడు. ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

సారా బట్టీలపై ఆబ్కారీ దాడులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం సమితి బర్నిపుట్ ప్రాంతంలో గురువారం ఆబ్కారీ ఓఐసీ సుబ్రత్ కేసరి హిరణ్ నేతృత్వంలో సారా బట్టీలపై దాడులు నిర్వహించారు. రెండు బట్టీలను ధ్వంసం చేయగా 1,400 లీటర్ల సారాను నష్టం చేశారు. అధికారుల రాకను గమనించిన బట్టీ యజమానులు పరారయ్యారు.

చోరీ చేశారు.. చెరువులో పడేశారు

నవరంగపూర్, న్యూస్‌టుడే: దుండగులు ఓ ఇంట్లో చోరీ చేసి బీరువాను చెరువలో పడేసిన ఘటన నవరంగపూర్ జిల్లా నందహండి సమితిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సదరు సమితి మాఝిగూడ గ్రామానికి చెందిన క్రిష్ణ హంతల్ రెండు రోజుల క్రితం కుటుంబంతో కలిసి మల్కాన్‌గిరి వెళ్లి గురువారం తిరిగి వచ్చాడు. గ్రామంలో ఉన్న చెరువులో బీరువాను గమనించి ఇంటికి వెళ్లి చూడగా ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బీరువాను బయటకు తీశారు. బీరువాలో ఉన్న రూ.1.30 లక్షల నగదు, బంగారు ఆభరణాలను చోరీ చేసి బీరువాను పడేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

యువకుడిపై సామూహిక దాడి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కవిసూర్యనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని గుడియాపల్లి కూడలి వద్ద బుధవారం సాయంత్రం భూవివాదం, పాత కక్షల నేపథ్యంలో రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చిన నలుగురు యువకులు బాబులా స్వయిన్ (24) అనే యువకుడిపై మారణాయుధాలతో సామూహికంగా దాడి చేసి పరారయ్యారు. తీవ్రంగా గాయపడ్డ బాబులాను కవిసూర్యనగర్ ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స అనంతరం రాత్రి స్థానిక ఎమ్మెకేసీజీ ఆసుపత్రికి తరలించారు. గుడియాలి గ్రామానికి చెందిన బాబులా తన స్నేహితుడి ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి వస్తుండగా.. మార్గమధ్యంలో ఆయనపై ఈ దాడి జరిగిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి సీసీటీవీ ఫుటేజీలను సేకరించి దర్యాప్తు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.

గుణుపురం అధ్యాపకుడి ఇంట్లో చోరీ

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: గుణుపురం జీఐఈటీ వర్సిటీ అధ్యాపకుడు డాక్టర్ దేవాశిష్ మహాపాత్ర్ ఇంట్లో దొంగతనం సంచలనం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వర్సిటీ ఉద్యోగుల కాలనీలో నివాసముంటున్న మహాపాత్ర్ బ్రహ్మపుర వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించారు. రెండు బంగారు గొలుసులు, ఉంగరాలు చోరీకి గురైనట్లు తెలిపారు. బుధవారం ఐఐసీ కేబీకే కొహార్, సైంటిఫిక్ బృందాలు జాగిలంతో ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

కారు ఇంజిన్‌లో మంటలు.. మల్కాన్‌గిరి: మల్కాన్‌గిరి పట్టణంలో బుధవారం ఓ కారు అగ్ని ప్రమాదానికి గురైంది. మల్కాన్‌గిరి పట్టణంలో మాల్యవంత ఉత్సవాన్ని చూడడానికి వస్తుండగా బుధవారం అర్ధరాత్రి స్వాగత్ హోటల్ ఎదురుగా అకస్మాత్తుగా ఓ కారు ఇంజిన్ నుంచి మంటలు చెలరేగాయి. కారులో ఉన్న నలుగురు వ్యక్తులు వెంటనే బయటకు వచ్చేశారు.

భాజపా నాయకుడిపై దాడి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: నందిగ్రామ్ ఒకటో నెంబర్ సమితిలోని సోనాచురా గ్రామపంచాయతీకి చెందిన భాజపా నాయకుడు వేణుమాధవ్ మండల్ పెళ్లి ఊరేగింపు నుంచి మంగళవారం రాత్రి తిరిగి ఇంటికి వస్తున్నప్పుడు గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. ఆయన ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ దాడికి పాల్పడ్డ నిందితులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని డిమాండుతో భాజపా నేతలు ఆందోళనలు జరిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

చూపు లేకున్నా.. పతకాలు

ఈనాడు 'లక్ష్య' సహకారంతో అత్యున్నత స్థాయికి

పుట్టుకతోనే అంధులైన వీరంతా హైదరాబాద్ శంషాబాద్‌లోని నేత్ర కళాశాలలో చదువుతున్నారు. రోజువారీ కార్యక్రమాలు చేసుకోవడమే కష్టమైనా అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదిగారు. వారి సంకల్ప బలానికి.. 'ఈనాడు' సీఎస్ఆర్ కార్యక్రమం 'లక్ష్య' చేయూత అందించింది. స్ఫూర్తిదాయకమైన వారి ప్రయాణం ఎలా సాగిందో తెలుసుకుందామా!

మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన గొవు శిరీష.. తల్లిదండ్రులు యాదమ్మ, పెంటయ్య వ్యవసాయ కూలీలు. ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. 2024లో 100, 200 మీటర్ల పరుగులో శిక్షణ తీసుకుంది. 2024లో తెలంగాణలో జరిగిన ఆసియా పారా ఒలింపిక్స్‌లో 100 మీటర్ల పరుగులో స్వర్ణం దక్కించుకుంది. 2025లో చెన్నైలో జాతీయస్థాయి 100 మీటర్ల పరుగులో కాంస్య పతకం గెలిచింది. మధ్యప్రదేశ్‌లో జాతీయస్థాయి 100 మీటర్ల పరుగులో స్వర్ణం, 200 మీటర్ల విభాగంలో రజత పతకాలు నెగ్గింది. జనవరిలో హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆమె 100, 200 మీటర్ల పరుగు పోటీల్లో పసిడి పతకాలు సాధించింది. ఇప్పటి దాకా వివిధ స్థాయిల్లో శిరీష 16 పతకాలు దక్కించుకుంది.

కర్నూల్ జిల్లాకు చెందిన జి.శ్రుతిది పేద కుటుంబం. తల్లి వరలక్ష్మి, తండ్రి జయరాములు కూలీలు. శ్రుతి ప్రస్తుతం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. 2024లో ఆమె డిస్కస్‌త్రో ఆటలో సాధన ఆరంభించింది. ఇప్పటి వరకు రెండు రాష్ట్రస్థాయి పోటీలు, మూడు జాతీయ స్థాయి పోటీలు, ఒక అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని 11 పతకాలను సాధించింది. అంతర్జాతీయ పోటీల్లో మరిన్ని పతకాలు సాధించడమే తన లక్ష్యమంది.

నాగవెంకట ప్రవీణ్ సాయికుమార్‌ది కృష్ణాజిల్లా పామర్రులోని నిమ్మలూరు. తండ్రి రామకోటేశ్వరరావు వ్యవసాయం చేస్తుంటారు. అమ్మ శ్రీలక్ష్మి గృహిణి. 2024 నుంచి ప్రవీణ్ డిస్కస్‌త్రో పోటీల్లో పాల్గొంటున్నాడు. 4 రాష్ట్రస్థాయి, ఒక జాతీయ స్థాయి పోటీల్లో 14 పతకాలు సాధించాడు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించడమే లక్ష్యమన్నాడు.

అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన షేక్ అల్లావలి డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నాడు. నాన్న జావర్‌వలి, అమ్మ సుదాంబి కూలీలు. 2023 నుంచి ఇతను 100 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందేల్లో పోటీ పడుతున్నాడు. నాలుగు రాష్ట్రస్థాయి, రెండు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న అతను.. అయిదు పతకాలు సాధించాడు. మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను బాగా చూసుకోవడమే తన లక్ష్యమట.

ఇంటర్ చదువుతున్న నక్కా కల్యాణిది కర్నూలు జిల్లా బొడ్డిమడుగుల. నాన్న రామకృష్ణ, అమ్మ రామేశ్వరి కూలీలు. 2024 నుంచి 400 మీటర్ల పరుగు పోటీల్లో బరిలోకి దిగి 4 రాష్ట్రస్థాయి పోటీలు, ఒక జాతీయ స్థాయి పోటీలో పాల్గొంది. ఇప్పటివరకు 6 పతకాలు సాధించింది. జాతీయ స్థాయి పతకం సాధించడమే లక్ష్యమంది.

బి.అక్షయ అనురాధది హైదరాబాద్. తండ్రి రమేష్ సెక్యూరిటీ గార్డు. తల్లి దేవి. 2019లో అథ్లెటిక్స్‌లో సాధన ఆరంభించి 2020లో కాకినాడలో షాట్‌పుట్ పోటీల్లో స్వర్ణం, 2022లో గుజరాత్‌లో షాట్‌పుట్‌లో స్వర్ణం, 100 మీటర్ల పరుగులో కాంస్యం నెగ్గింది. 2024లో అనంతపురంలో జాతీయ పోటీల్లో షాట్‌పుట్‌లో స్వర్ణం, డిస్కస్‌త్రోలో రజతం, 2025లో విశాఖపట్నం, మంగళగిరిల్లో రాష్ట్ర పోటీల్లో షాట్‌పుట్, జావెలిన్‌త్రో, డిస్కస్‌త్రోలో పసిడి పతకాలు సాధించింది. ఇప్పటివరకు 20కిపైగా పతకాలు పొందింది.

శ్రీకాకుళం జిల్లా దేవపురానికి చెందిన అంబటి స్వరాజ్ నాన్న శ్యామలరావు డ్రైవర్. అమ్మ జ్యోతి ప్రైవేటు పాఠశాలలో టీచర్. స్వరాజ్ 2023లో బెంగళూరులో లాంగ్‌జంప్ పోటీల్లో పసిడి పతకం కైవసం చేసుకున్నాడు. 2024లో చెన్నైలో జాతీయ పారా గేమ్స్‌లో రెండో స్థానంలో, ఖేలో ఇండియా పోటీల్లో 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్‌లో రజత పతకాలు సాధించాడు. 2025లో మధ్యప్రదేశ్‌లో 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్‌లో స్వర్ణాలు గెలిచాడు. ఇటీవల ఏపీలో రాష్ట్ర స్థాయి లాంగ్‌జంప్, 100 మీటర్ల పరుగులో పసిడి పతకాలు దక్కించుకున్నాడు. 2028లో పారాలింపిక్స్‌లో స్వర్ణం గెలవడమే లక్ష్యమన్నాడు.

ఈనాడు డిజిటల్, హైదరాబాద్

సగంలో వదిలేశారు..

ఇచ్ఛాపురం పుర పరిధి పోలలవీధి కూడలి నుంచి బజానావీధి మీదుగా బ్రాహ్మణవీధికి వెళ్లే మార్గం ఇది. కొంత వరకు సీసీ రోడ్డును నిర్మించి పనులు సగంలో ఆపేశారు. ఈ దారిలో విద్యార్థులు, స్థానికులు రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు, కాలువ నిర్మాణాలను పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను పుర కమిషనర్ నల్లి రమేష్ వద్ద ప్రస్తావించగా నిధుల మేరకు పనులు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మైదానం కాదు చెరువే!

కవిటి మండలం నెలవంక గ్రామంలోని రోడ్డు పక్కనే ఉన్న చెరువులో గుర్రపుడెక్క, ఇతర పనికిరాని మొక్కలు పేరుకుపోయి మైదానంలా దర్శనమిస్తోంది. గ్రామస్థులు సైతం చెరువులో దిగేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వాటిని తొలగించాలని కోరుతున్నారు. దీనిపై ఏపీవో మోహనరావును వివరణ కోరగా ఉపాధి పనుల ద్వారా చెరువును సుందరీకరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

నీరుండదు... దాహం తీరదు

కంచిలి మండల పరిధి కర్తివరం గ్రామంలో పశువుల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన పశువుల నీటి తొట్టెలో నీరు నింపకపోవడంతో పశువులు, పక్షుల దాహం తీరడంలేదని స్థానికులు వాపోతున్నారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో మూగజీవాలకు నీరందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయం పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్ వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ఇరుకు.. ఇబ్బంది..

ఇదీ మందస, హరిపురం మధ్య ప్రధాన రహదారి దుస్థితి. విస్తరణ పనులు జరగక వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎదురెదురుగా బస్సులు, లారీలు, ఇతర భారీ వాహనాలు తప్పించడానికి చోదకులు ముప్పుతిప్పలు పడుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ విక్రం మాట్లాడుతూ రహదారి విస్తరణ ప్రతిపాదనలో ఉందని, నిధులు వచ్చాక పనులు ప్రారంభిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, హరిపురం (మందస)

కల్వర్టు నిర్మించరూ!

ఇచ్ఛాపురం పురపాలకసంఘం బెల్లుపడ కాలనీ మూడో వీధిలో రహదారి మధ్యలో ఉన్న కాలువపై సీసీ పలకలను గతంలో ఏర్పాటు చేశారు. దానికి అనుసంధాన నిర్మాణ పనులు సవ్యంగా జరగకపోవడంతో వాహనాల రాకపోకలకు అవి ప్రమాదకరంగా మారాయి. దీంతో పూర్తిస్థాయిలో కల్వర్టు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని పుర ఏఈ కిశోర్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

వైద్య ఖర్చులకు చేయూత

హిరమండలం, న్యూస్‌టుడే: హిరమండలం మెండువీధికి చెందిన సింధిరి ప్రకాశరావు కొన్ని నెలలుగా తీవ్రంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారి కుటుంబ సభ్యులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులు తెలుసుకుని శ్రీసేవ సంస్థ సభ్యులు బుధవారం రూ.25 వేలు నగదు అందజేశారు. ప్రతి నెల రూ.2 వేలు ఆర్థికసాయం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పి.శ్రీధర్, డి.రమణయ్య, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

సారేరీ.. రారేంటి..?

ఈ చిత్రంలో కనిపిస్తున్నవారు కోటబొమ్మాళి మండలం మాసాహెబ్‌పేట పంచాయతీ కమలనాభపురం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు. ఈ బడిలో ఉపాధ్యాయుడు గత నెలలో ఉద్యోగ విరమణ చేశారు. ఆయన స్థానంలో వేరొకరికి విధులు కేటాయించారు. ఆయన బుధవారం ఉదయం 10.30 గంటలు దాటినా బడికి రాకపోవడంతో పిల్లలు చాలా సేపు నిరీక్షించారు. ఫోన్ చేసినా స్పందించలేదు. స్థానికులు సమస్యను ఎంఈవో-2 గోవిందరావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సీఆర్పీని పంపి.. తరగతులు జరిగేలా చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

మండి వద్ద ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి సంపద్

రైతుల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం మోహన్ సర్కార్ కృషి చేస్తోందని సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి సంపద్ స్వైన్ అన్నారు. గురువారం గజపతి జిల్లాకు చేరుకున్న ఆయన గుసాని సమితిలోని గారబంద, జంగలపాడు గ్రామాల్లో ఉన్న ప్రాథమిక వ్యవసాయ కేంద్రాలను సందర్శించి అక్కడున్న రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యేలు రూపేష్ పాణిగ్రహి, దాశరథి గమాంగ్, కలెక్టర్ అక్షయ్ సునీల్ అగర్వాల్, పౌర సరఫరాల శాఖ అధికారి ,సబ్ కలెక్టర్ అనుప్ పండా తదితరులు పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని 45 ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సజావుగా సాగాయన్నారు. సమావేశంలో జడ్పీ అధ్యక్షుడు గవర తిరుపతిరావు, సహకార సంఘాల డిప్యూటీ రిజిస్టర్ హరిహర సెఠ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు.. తాగలేరు..!

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం, నరసన్నపేట, జలుమూరు

అడుగంటిన బావులు, నదులు, కాలువల్లో కలుషిత నీటి వినియోగంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తరచూ వ్యాధుల బారిన పడుతున్నారు. వీరికి సురక్షితమైన తాగునీరందించాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జల్‌జీవన్ మిషన్ పేరిట రూ.కోట్ల నిధులతో పనులు ప్రారంభించింది. ఇంత వరకు బాగానే ఉన్నా కొన్ని గ్రామాల్లో కాలువలు, మురుగు ప్రాంతాల్లో గొట్టాలు వేయడంతో లీకులు ఏర్పడి తాగునీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.

వేసవిలో సమస్య తీవ్రం

★ నరసన్నపేట మండలానికి సంబంధించి సుమారు 80 వేలకు పైగా జనాభా ఉన్నారు. ఒక్కొక్కరికి 50 లీటర్ల చొప్పున సగటున రోజుకి 40 లక్షల లీటర్ల నీరు అవసరం. కానీ ఆ స్థాయిలో యంత్రాంగం సరఫరా చేయడం లేదు. వేసవిలో సమస్య మరింత తీవ్రంగా మారుతోంది.

లుకులాంలో మురుగు కాలువలో పైపులైన్లు

భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారడంతో లీకులతో తాగునీరు, మురుగు కలిసిపోతున్నాయి.

★ లుకులాం, తెలగవలస, తామరాపల్లి, జమ్ము గ్రామాలతో పాటు నరసన్నపేట పట్టణంలోని జగన్నాథపురం, పవర్‌కాలనీ, దేశవానిపేట, శివసాగర్ కాలనీ, వజ్రంపేట, సత్యవరం ప్రాంతాల్లో మురుగు కాలువల్లోనే రక్షిత నీటి పైపులు ఏర్పాటు చేయడంతో తాగునీరు దుర్వాసన రావడంతో పాటు రంగు మారుతోందని ప్రజలు వాపోతున్నారు.

★ జలుమూరు మండలం యలమంచిలి, లచ్చన్నపేట, అంధవరం తదితర గ్రామాల్లో తాగునీటి పైపులైన్ల పరిస్థితి ఇలాగే ఉంది.

చర్యలు తీసుకుంటాం

మురుగు కాలువల్లో ఏర్పాటు చేసిన రక్షిత నీటి పైపుల ద్వారా తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టి సురక్షిత జలం అందేలా చర్యలు చేపడతాం. సమస్యలు పునరావృతం కాకుండా సంబంధిత కార్యదర్శులు, ఇంజినీరింగ్ సిబ్బందికి సూచనలు చేస్తాం.

– అర్జున్ రాయ్, ఉమామహేశ్వరరావు, అప్పన్న, ఈవోపీఆర్డీలు, నరసన్నపేట, జలుమూరు, సారవకోట

మురుగు కదలక ముప్పుతిప్పలు..

– న్యూస్‌టుడే, సోంపేట

సోంపేట మేజర్ పంచాయతీకి సంబంధించిన ప్రధాన కాలువ నిర్మాణ పనులు కొన్నేళ్లుగా ముందుకు సాగడం లేదు. ఎక్కడికక్కడ మురుగు తిష్ఠ వేస్తోంది. ఎగువభాగం నుంచి వివిధ వీధులకు సంబంధించిన మురుగు బీల ప్రాంతంలో చేరుతుండగా పలుచోట్ల ఆక్రమణలతో నిలిచి పోతోంది. దీంతో దోమలు, దుర్వాసనతో స్థానికులు అవస్థలు పడుతున్నారు.

పక్కా నిర్మాణం లేక ప్రధాన కాలువతో అవస్థలు

✤ కొత్త సోంపేటతోపాటు బజారువీధి, ఇతర వీధులకు సంబంధించిన మురుగు వెళ్లేందుకు సరైన నిర్మాణాలు లేవు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు బీలప్రాంతానికి చేరే విధంగా గతంలో కాలువ వ్యవస్థ ఉండేది. ప్రధాన కాలువలు ఆక్రమణలు, ఇతర అవసరాల పేరిట మూతపడటంతో నానాటికీ ఇబ్బందులు అధికమవుతున్నాయి. పక్కా నిర్మాణం చేపట్టి ప్రధాన కాలువ మెరుగుపరచాలని ఏళ్ల తరబడిగా స్థానికులు కోరుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం లేదు.

✤ డాబాకాలనీ, రేకుల కాలనీ, గాంధీనగర్, నేతాజీ నగర్, కొత్తపేట, కొత్తూరు వారి వీధి, యశోధానగర్, కోర్టుపేట తదితర ప్రాంతాలకు సంబంధించిన మురుగు కాలువలు రాజుగారి నుంచి చదంబాల చెరువు మీదుగా పోలీసు చెరువు ద్వారా బీలకు వెళ్లేలా గతంలో డ్రైనేజీ వ్యవస్థ ఉండేది. ఈ మార్గంలోనే వరదనీరు కూడా ప్రవహించేది. పోలీసు చెరువు, చదంబాల చెరువుల కాలువలు పూర్తిగా ఆక్రమించడంతో మురుగు కదిలే పరిస్థితి లేక ఇబ్బందులు నెలకొన్నాయి.

సోంపేట మండల విద్యా వనరుల కార్యాలయ సమీపంలో మురుగు తిష్ఠ

✤ పోలీసు చెరువు నుంచి సోమపోలమాంబ ఆలయం మీదుగా సోమేశ్వర ఆలయం వరకు ప్రధాన కాలువ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైంది. పూర్తిస్థాయి డ్రైనేజీ నిర్మాణం కోసం గతంలో చర్యలు చేపట్టినప్పటికీ పూర్తికాలేదు. పోలీసు చెరువు నుంచి జోడునూతుల వరకు కాలువల ఆనవాలు కనిపించకపోగా అక్కడ నుంచి సోమపోలమాంబ ఆలయం వరకు ఉన్న కాలువల్లో చెత్త, వ్యర్థాలు తొలగించ లేదు.

✤ మండల విద్యావనరులకేంద్రం నుంచి సోమేశ్వర ఆలయం వరకు డ్రైనేజీ కూడా కనిపించడం లేదు. ఇక్కడ వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలోకి వెళ్లే కాలువలు మూతబడి రహదారిగా మార్చడంతో ఇరువైపులా చెత్త చెదారాలు, మురుగు నిలిచిపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. తెలగవీధి ప్రాథమికోన్నత పాఠశాల కూడా ఇక్కడే ఉండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.

పనులు చేసేందుకు చర్యలు..

ప్రధాన మురుగు కాలువ నిర్మాణానికి ఉపాధి నిధులు ప్రతిపాదనలు పంపించాం. పక్కా డ్రైనేజీ నిర్మాణ విషయమై ప్రత్యేకంగా పంచాయతీ తీర్మానం చేసి పనులు చేసేందుకు అనుమతులు కోరుతున్నాం. నిధుల మంజూరైన వెంటనే పనులు చేస్తాం. – ఎం.శాంతికుమారి, పంచాయతీ అభివృద్ధి అధికారి, సోంపేట

చెరువులో మునిగి కార్మికుడి మృతి

జి.రామారావు (పాత చిత్రం)

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: చెరువులో మునిగి కార్మికుడు మృతి చెందిన ఘటన గుసాని సమితి గురండి ఠాణా పరిధిలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తాటి పెట్టి గ్రామానికి చెందిన జి.రామారావు (57) సాయంత్రం చెరువుకు స్నానానికి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. అనంతరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేయగా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటికి తీసినట్లు వివరించారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

ఖానాపురం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై అక్రమంగా రూ.10.70 లక్షల విలువ గల 21.414 కిలోల ఎండు గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను అరెస్ట్ చేసినట్లు నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణలోని వరంగల్ జిల్లా ఖానాపురం మండల పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒడిశాలోని మల్కాన్‌గిరి జిల్లా, కలిమెలా తహసీల్ మహారాజుపల్లి పంచాయతీకి చెందిన మడకం శ్రీను, సలబం రాహుల్‌లు ద్విచక్రవాహనంపై 11 కిలోల రెండు ఎండు గంజాయి ప్యాకెట్లతో భద్రాచలం మీదుగా మహబూబాబాద్ నుంచి వరంగల్ రైల్వేస్టేషన్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో ఖానాపురం మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద బుధవారం ఎస్సై రఘుపతి వాహన తనిఖీలు చేస్తున్నారు. పోలీసులను చూసిన శ్రీను, రాహుల్ తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుండగా అదుపులోకి తీసుకుని విచారించారు. కాగా వారు ఒడిశా నుంచి భీమరాజు ఇచ్చిన గంజాయిని వరంగల్ రైల్వే స్టేషన్‌కు తీసుకెళ్లి తాను ఫోన్‌లో సూచించిన వ్యక్తికి అందిస్తే తమకు రూ.40 వేల కమీషన్ ఇస్తానని ఒప్పందం చేసుకున్నట్లు పోలీసులకు వెల్లడించారు. దీంతో పోలీసులు గంజాయి, ద్విచక్రవాహనం, ఫోన్లను స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రధాన నిందితుడు భీమరాజు పరారీలో ఉండగా.. గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కేసులో కీలకంగా వ్యవహరించిన దుగ్గొండి సీఐ సాయిరమణ, ఎస్సై రఘుపతిలను ఏసీపీ అభినందించారు.

గంజాయితో ఏడుగురి అరెస్టు

పోలీసులకు పట్టుబడిన నిందితులు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: కారులో గంజాయి తరలిస్తూ ఏడుగురు నిందితులు పోలీసులకు పట్టుబడ్డారు. ముందస్తు సమాచారంతో అనకాపల్లి జిల్లా కృష్ణదేవిపేట సమీపంలోని పల్లావూరు వద్ద గురువారం వాహన తనిఖీలు చేపట్టినట్లు డీఎస్పీ శ్రీనివాసరావు చెప్పారు. ఒడిశాలోని చిత్రకొండ పరిసరాల్లో కేజీ రూ.10 వేల చొప్పున 50 కేజీల గంజాయి కొనుగోలు చేశారు. కారులో అల్లూరి సీతారామరాజు జిల్లా పెదవలస, రంపుల, అనకాపల్లి జిల్లా కృష్ణదేవిపేట మీదుగా రాజమహేంద్రవరం, అక్కడి నుంచి తమిళనాడు తరలించాలని ప్లాన్ చేశారు. పట్టుబడిన నిందితుల్లో గంటిమల్ల రాజ్‌కుమార్ కాకినాడ జిల్లా తుని మండలం ఎన్.సూరవరం సమీపంలోని కొలిమేరు గ్రామానికి చెందినవాడు. ఇతనిపై ఆరు గంజాయి కేసులు, రెండు హత్యాయత్నం కేసులు సహా 14 కేసులున్నాయి. తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా పెద తల్లాపల్లికి చెందిన అభినేష్ మునియప్పన్, కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సంతపైడిపాలకు చెందిన మెరిపో కిశోర్, లావణ్య దంపతులు, అతడి సోదరుడు విజయ్ కుమార్, గుమ్మిరేవులకు చెందిన గంటిమల్ల లోవరాజు, రాఘవపట్నానికి చెందిన చెన్నాడ ప్రవీణ్‌కుమార్ పట్టుబడిన వారిలో ఉన్నారు. కారు, మూడు స్కూటీలు, ఏడు సెల్‌ఫోన్లు సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. గంజాయి, వాహనాల విలువ రూ.40 లక్షల వరకు ఉంటుందని డీఎస్పీ చెప్పారు. గతంలో కేజీ గంజాయి విలువ రూ.5 వేలుగా లెక్కించే వారమని, తాజా ఆదేశాల ప్రకారం కేజీ రూ.10 వేలుగా లెక్కిస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితులను పట్టుకున్న కృష్ణదేవిపేట ఎస్సై రుషికేశ్వరరావు అభినందించారు. నర్సీపట్నం గ్రామీణ సీఐ రేవతమ్మ, ఎస్సై రామారావు పాల్గొన్నారు.

ఊపిరి ఆపేస్తున్నా పట్టదా?

లావేరు మండలం బుడుమూరు వద్ద జాతీయ రహదారిపై గతేడాది ఆగస్టు 28న టిప్పర్ నిలిపివేయడంతో వెనక నుంచి మరో లారీ వచ్చి ఢీకొంది. ప్రమాదంలో డ్రైవర్ తీవ్రగాయాలతో బయటపడ్డారు.

● ఎచ్చెర్ల మండలం చిలకపాలెం వద్ద గతేడాది అక్టోబరు 27న ఇసుక లారీ రహదారిపై ఆపేయడంతో వెనక నుంచి మినీ వ్యాను వచ్చి బలంగా ఢీకొట్టింది. ఘటనలో డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.

● గతేడాది డిసెంబరు 24న విశాఖ నుంచి కోల్‌కతా వెళ్తున్న లారీ లావేరు మండలం సుభద్రాపురం వద్ద జాతీయ రహదారిపై వంతెన మీద ఆగి ఉన్న మరో లారీని ఢీకొట్టింది. డ్రైవర్ ఘటనా స్థలంలో మృతి చెందాడు.

ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

జాతీయ రహదారిపై లారీల చోదకులు వాహనాలను ఎక్కడ పడితే అక్కడ ఆపేస్తుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. డ్రైవర్ల నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వం కారణంగా ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గతేడాది మొత్తం 81 లారీ ప్రమాదాలు జరగ్గా..అందులో సగానికిపైగా రహదారిపై నిలిపేసిన వాహనాల కారణంగానే జరిగాయి.

● రోడ్లపై భారీ వాహనాలు నిలపకుండా పెట్రోలింగ్ వాహనాలు, రవాణా, పోలీసుశాఖాధికారులు కట్టడి చేయాల్సి ఉన్నా పట్టించుకోవట్లేదు.

● పెట్రోలింగ్ వాహనాలను ఎక్కడో ఓ ప్రాంతంలో ఆపేసి సిబ్బంది కాలం వెళ్లదీస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

● మోటారు వాహన చట్ట ప్రకారం ఎన్‌హెచ్‌పై నిలిపేసిన వాహనాలకు రూ.5 వేల వరకు జరిమానా విధించొచ్చు. ఆ నిబంధనలు తూతూమంత్రంగానే అమలవుతున్నాయి.

జిల్లా పరిధిలో చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి పైడిభీమవరం నుంచి ఇచ్ఛాపురం వరకు 174 కి.మీ. విస్తరించి ఉంది. నిత్యం వేల సంఖ్యలో భారీ వాహనాలు, లారీలు జిల్లా మీదుగానే రాకపోకలు సాగిస్తుంటాయి. చోదకులు విశ్రాంతి సమయంలో నిర్దేశించిన ట్రక్ లే బయ్స్ వద్ద కాకుండా రోడ్లపైనే వాహనాలను నిర్లక్ష్యంగా నిలిపేస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

● ఎన్‌హెచ్‌పై ఇష్టారాజ్యంగా లారీల నిలిపివేత

● ప్రమాదాల కట్టడికి యంత్రాంగం చర్యలు శూన్యం

పేరుకే విశ్రాంతి స్థలాలు..

జిల్లా పరిధిలో రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, పోలాకి, కోటబొమ్మాళి, నెమలి, నారాయణపురం, మందస, మదనాపురం, బారువ, లక్కవరం, టెక్కలి(2) ప్రాంతాల్లో మొత్తం 13 ట్రక్ లే బయ్స్(విశ్రాంతి స్థలాలు) ఉన్నాయి. ఆయా చోట్ల మరుగుదొడ్లు, సీసీ కెమెరాలు, విద్యుద్ధీకరణ, భోజనం చేసేందుకు సౌకర్యాలు ఉండాల్సి ఉన్నా ఎక్కడా లేవు. సీసీ కెమెరాలు సైతం లేకపోవడంతో గతంలో డీజిల్ చోరీకి గురవ్వడం వంటి ఘటనలు జరిగాయి. దీంతో చోదకులు అక్కడికి వెళ్లేందుకు ఆసక్తి చూపట్లేదు. నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన గుత్తేదారు సంస్థలు పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

అలా ఆపకుండా చూస్తారు..

జాతీయ రహదారిపై వాహనాలు నిలపకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల పెట్రోలింగ్ కోసం 15 ద్విచక్ర వాహనాలు కేటాయించాం. వాళ్లు రోడ్లపై వాహనాలు ఆపకుండా చర్యలు చేపడతారు. ప్రమాదాల కట్టడికి రాత్రి వేళ డ్రైవర్లకు వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహిస్తున్నాం. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్నాం. – కె.వి.మహేశ్వరరెడ్డి, ఎస్పీ

నిందితులను కఠినంగా శిక్షించాలి...

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పూరీ జిల్లా పిపిలిలో కిన్నెర అంజలిని గుర్తు తెలియని ఇద్దరు దుండగులు హత్య చేశారని, వారిని కఠినంగా శిక్షించాలని గజపతి జిల్లా కిన్నెరుల సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం పర్లాఖెముండి పట్టణంలోని పాత కోర్టు కూడలి ప్రాంగణంలో అంజలి చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. సంఘం కార్యదర్శి జాస్మిన్ షేక్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా సమాజంలో కిన్నెరలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కిన్నెరులు, మహిళలు

(c) eenadu

ఈనాడు పల్నాడు
శుక్రవారం ఫిబ్రవరి 6, 2026 5

బెలూన్లు ఎగురవేసి రన్ ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

కొండవీడు వైభవాన్ని చాటుదాం

కొండవీడు ఉత్సవాలను ఈ నెల 7, 8 తేదీల్లో నిర్వహిస్తున్న నేపథ్యంలో సన్నాహక కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేటలో గురువారం 2కె రన్ నిర్వహించారు. కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, డీఎఫ్‌వో కృష్ణప్రియ, ఆర్డీవో మధులత బెలూన్లు ఎగురవేశారు. జెండా ఊపి పరుగు ప్రారంభించారు. రిజిస్ట్రార్ కార్యాలయం, చౌత్రా సెంటర్, కళామందిర్ సెంటర్, గడియార స్తంభం, అడ్డరోడ్డు మీదుగా ఎన్నార్టీ సెంటర్ వరకు సాగిన పరుగులో జిల్లా, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, విద్యార్థులు, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు, పురప్రజలు హాజరయ్యారు. కొండవీడు ఉత్సవాలను విజయవంతం చేయాలని నినదించారు. ప్రతిఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని ప్రకృతి అందాలు, చారిత్రక కట్టడాలు, తిలకించి మధురానుభూతి పొందాలని ఆకాంక్షించారు.

– న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం

సాగర్ నీటిమట్టం 541.60 అడుగులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం సాయంత్రం 6 గంటలకు 541.60 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 6,692 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. సాగర్ ప్రధాన జల విద్యుత్తు కేంద్రానికి నీటి విడుదలను నిలిపివేశారు. సాగర్ జలాశయం నుంచి మొత్తం 18,375 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

పెళ్లి ముహూర్తాలకు వేళాయె

కొత్తపేట, దర్బార్ రోడ్డు (చీరాల అర్బన్), న్యూస్‌టుడే: శుక్ర మౌఢ్యమి కారణంగా ఇప్పటివరకు మంచి ముహూర్తాలు లేవు. ఈ నెల 19వ తేదీ నుంచి మే నెల వరకు అన్ని రకాల శుభ కార్యక్రమాలకు అనుకూలమైన రోజులు ఉన్నట్లు పండితులు చెబుతున్నారు. సీజన్లో డిమాండ్ ఉంటుందనే ఉద్దేశంతో వధూవరుల తరఫు కుటుంబ సభ్యులు ముందుగానే కల్యాణ మండపాలు, బాజాభజంత్రీలు, క్యాటరింగ్ వాళ్లను మాట్లాడి సిద్ధం చేసుకుంటున్నారు.

మంచి రోజులు ఇవీ..

ఫిబ్రవరి	19, 20, 21, 24, 25, 26
మార్చి	1, 3, 4, 7, 8, 9, 11, 12
ఏప్రిల్	15, 20, 21, 25, 26, 27, 28 29
మే	1, 3, 5, 6, 7, 8, 13, 14, 21, 22, 23, 24, 25, 26, 27, 29

బృహత్తర భాగ్యం.. పట్టణాభివృద్ధికి దోహదం

ప్రభుత్వ ఆమోదానికి మాస్టర్ ప్లాన్లు సిద్ధం

నరసరావుపేట, న్యూస్‌టుడే

పట్టణాల సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేసే నూతన బృహత్తర ప్రణాళికల(మాస్టర్ ప్లాన్) రూపకల్పనను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇప్పటివరకు పాతకాలం నాటి ప్లాన్లపై ఆధారపడి భవన నిర్మాణాలకు అనుమతులు, రోడ్లు, డ్రెయిన్లు, మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టాల్సిన దుస్థితి జిల్లాలో ఉంది.

ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళిక చట్టం- 1920 అనుసరించి 20 ఏళ్లకు ఒకసారి మాస్టర్ ప్లాన్లు నవీకరించాలి. జనాభా, వాహనాలు, భవన, వ్యాపార సముదాయాలు, చెరువులు, రోడ్లు, నివాసిత, వ్యాపార, పారిశ్రామిక విభాగాల్ని గుర్తించాలి. పట్టణాభివృద్ధికి కీలకమైన గ్రీన్ బెల్టు, పార్కులు, క్రీడా ప్రాంతాలు, విద్య, నివాస, నివాసేతర ప్రాంతాలు, ప్రభుత్వ భూములు, స్థలాల వివరాలతో మాస్టర్ ప్లాన్లు రూపకల్పన చేయాల్సి ఉంది. అయితే ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు పట్టించుకోకపోవడంతో ఈ ప్రక్రియ సరిగ్గా జరగట్లేదు. ఎప్పుడో 1985 -95 సంవత్సరాల్లో రూపుదిద్దుకున్న ప్లాన్లపైనే ఇప్పటికీ ఆధారపడాల్సి వస్తోంది. ఫలితంగా నివాస ప్రాంతాల్లో నివాసేతర భవనాల నిర్మాణం యథేచ్ఛగా జరిగి పురపాలక సంఘాలు ఆదాయం కోల్పోతున్నాయి. విలువైన ప్రభుత్వ భూములు, స్థలాల ఆక్రమణలు పెరుగుతున్నాయి.

❖ 2020లో దాచేపల్లి, గురజాల నగర పంచాయతీలుగా ఏర్పాటయ్యాయి. వీటికి గతంలో ప్లాన్లు లేవు. కొత్త మాస్టర్ ప్లాన్ల రూపకల్పన చేయాల్సి ఉంది. పట్టణాల దశ, దిశ మార్చేందుకు మాస్టర్ ప్లాన్లు ఉపయోగపడతాయని పౌడా పీవో సుబ్బారెడ్డి, పట్టణ ప్రణాళికా విభాగం ఆర్డీ మధుకుమార్ తెలిపారు.

రెండింటికే కొత్తవి

❖ జిల్లాలో ఆరు పురపాలక సంఘాల, రెండు నగర పంచాయతీలు ఉండగా.. నరసరావుపేట, చిలకలూరిపేట మున్సిపాలిటీల్లో మాత్రమే కొత్త మాస్టర్ ప్లాన్ల రూపకల్పన జరిగింది. మిగిలిన చోట్ల ఆ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది.

❖ వినుకొండ, పిడుగురాళ్ల పట్టణాలు 2005లో మున్సిపాలిటీలుగా మారాయి. వీటిల్లో నూతన ప్లాన్లు తయారై డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రక్రియ కూడా పూర్తయ్యింది. ప్రభుత్వ ఆమోదానికి దస్త్రాలు వెళ్లాల్సి ఉంది. మాచర్ల మున్సిపాలిటీకి సంబంధించి నూతన మాస్టర్ ప్లాన్ తయారు చేశారు. కొన్ని మార్పులు, చేర్పులు చేసి ప్రభుత్వ ఆమోదానికి పంపాల్సి ఉంది.

❖ సత్తెనపల్లి మున్సిపాలిటీ 1993 నాటి మాస్టర్ ప్లాన్‌పైనే ఆధారపడుతోంది. సీఆర్‌డీఏ నూతన ప్లాన్ తయారు చేసే బాధ్యతను ఆర్వే ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ సంస్థకు అప్పగించారు. వారు రెండు సమావేశాలు ఏర్పాటుచేసి వివిధ వర్గాల అభిప్రాయాలు సేకరించారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 9, 11 తరగతుల్లో ఖాళీల భర్తీకి నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నవోదయ ప్రిన్సిపల్ నల్లూరి నరసింహారావు గురువారం తెలిపారు. ఈ నెల 7వ తేదీన పరీక్ష ఉంటుందన్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 9వ తరగతికి 838 మంది, 11వ తరగతికి 1193 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. పరీక్షకు వచ్చేటప్పుడు విద్యార్థులు అడ్మిట్, ఆధార్ కార్డులు తప్పనిసరిగా తీసుకురావాలని, ఉదయం 10 గంటలకు కేంద్రానికి చేరుకోవాలన్నారు. అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే 90143 07677, 94946 76751 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

SRI VIDYA
HERITAGE IN EVERY WEAVE
GRAND OPENING
On 6th Feb, 2026
Timing : 10:15 am
Inauguration by :
Mrs. Vangalapudi Anitha Garu
(Honorable Home Minister, Andhra Pradesh)
&
Mr. Kesineni Sivanath (Chinni) Garu
(Member of the Lok Sabha, Vijayawada)
&
Mr. Gadde Ram Mohan Garu
(Member of the Legislative Assembly, Vijayawada East)
&
Ms. Payal Rajput
(Indian Actress)
INAUGURAL OFFER
Flat - 10% Off on All
Designer Sarees / Lehangas / Dresses / Kurta Sets

KALYANI ADS
Jammi Chettu Street, PVP Mall Road, Vijayawada-520010

ఒకే గది.. రెండు తరగతులు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మండలంలో పమిడిమర్రు మండల పరిషత్తు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి అయిదో తరగతి వరకు 60 మంది చదువుతున్నారు. బడిలో రెండు గదులు మాత్రమే ఉన్నందున 1, 2 తరగతులు ఒక గదిలో.. 3, 4 తరగతులు మరో గదిలో, అయిదో తరగతి విద్యార్థులకు వరండాలో పాఠాలు బోధిస్తున్నారు. ఒకే గదిలో రెండు తరగతుల విద్యార్థులకు పాఠాలు చెప్పాలంటే ఉపాధ్యాయులకు కష్టంగా మారింది. విద్యార్థులకు పాఠాలు సరిగా అర్థం కాని పరిస్థితి ఉంటోంది. ఈ విషయాన్ని ఎంఈవో ఏసుబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆ పాఠశాలను పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వినూత్నం.. ప్రయోగాత్మకం

అంగన్‌వాడీ పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివేలా చర్యలు

సత్తెనపల్లి, క్రోసూరు, న్యూస్‌టుడే

మూడు నుంచి 6 ఏళ్లలోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన బోధన అందిస్తున్నారు. ఆరో ఏడాది నిండిన వెంటనే ఒకటో తరగతి స్థానిక బడుల్లో చేరాల్సిన పిల్లలు వేరే పాఠశాలలకు వెళ్తున్నారు. తద్వారా ప్రభుత్వ విద్య వారికి చేరువ కావట్లేదు. మౌలిక వసతులు కల్పించి పూర్వ ప్రాథమిక విద్య పూర్తయిన వెంటనే బాలలు స్థానిక ప్రభుత్వ బడుల్లోనే ప్రాథమిక విద్య పూర్తి చేసేలా కూటమి ప్రభుత్వం వినూత్న ఆలోచన చేసింది. పైలట్ ప్రాజెక్టుగా మొదట ఒక మండలంలో అమలుచేసి విజయవంతమైతే అంతటా ఆచరణలోకి తీసుకురావాలని భావిస్తోంది.

క్రోసూరు మండలం ఎంపిక

జిల్లాలో క్రోసూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని క్రోసూరు మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. మండలంలోని హసనాబాద్ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలోని ఒక గదిలో నడుస్తున్న హసనాబాద్-2, దొడ్లేరు ఎంపీపీఎస్ మెయిన్ ఎస్సీ పరిధిలోని దొడ్లేరు-1, ఇదే గ్రామంలోని ఎంపీపీఎస్ ముస్లిం ఏరియాలోని దొడ్లేరు-5, అనంతవరం ఎంపీపీఎస్ (బీసీ) పరిధిలోని అనంతవరం-3 కేంద్రాలను ఎంపిక చేశారు.

❖ వీటిలో మౌలిక వసతుల్ని ఎంఈవో, సీడీపీవో, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల నిర్వహణ కమిటీ ఛైర్మన్, ఇద్దరు చిన్నారుల తల్లులు, స్వయం సహాయక సంఘం నుంచి ఒకరితో కూడిన సభ్యుల బృందం పరిశీలించింది. కిచెన్ షెడ్లు, స్టాక్ గదులు, తరగతి గదులు, ఫర్నిచర్ అవసరమని గుర్తించింది.

❖ జిల్లాలోని క్రోసూరు మండలాన్ని కో-లొకేటెడ్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి అక్కడి నాలుగు కేంద్రాలు, బడుల్లో మౌలిక వసతుల్ని అధికారుల బృందం పరిశీలించి నివేదిక రూపొందించినట్లు ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి చెప్పారు. అంగన్‌వాడీ సేవల్ని బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.

❖ తరగతి గదులు, ప్రహరీ, ఆటస్థలం, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్.. ఇలా అన్ని వసతులున్న పాఠశాలల్ని ప్రీస్కూల్‌గా అభివృద్ధి చేయనున్నారు. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం తీసుకుని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్ని అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన చేస్తున్నారు.

యూరియా బస్తా రూ.350

కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు

ఈనాడు – అమరావతి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొక్కజొన్న, మిర్చి, వరితో పాటు కూరగాయల పంటలకు నీటితడులు అందిస్తున్న నేపథ్యంలో యూరియా అవసరమవుతోంది. రైతు సేవాకేంద్రాల్లో లభ్యత లేకపోవడం, డీసీఎంఎస్, సొసైటీలకు తగినంత సరఫరా లేనందున కర్షకులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో వారు గరిష్ఠ చిల్లర ధర కంటే అదనంగా వసూలు చేయడం లేదా లింకు ఎరువులు కొనుగోలు చేయాలని షరతులు పెడుతున్నారు. రైతులు ఒక్కో బస్తా రూ.350 వెచ్చించి కొనుగోలు చేయాల్సి వస్తోంది.

బాపట్ల జిల్లాలో మొక్కజొన్న, రబీ వరి సాగు చేస్తుండటంతో యూరియా ఎక్కువ అవసరమవుతోంది. పల్నాడు జిల్లాలో మొక్కజొన్న సాగు అమాంతం పెరిగినందున వినియోగం అధికమైంది. ఈ నేపథ్యంలో ఆ జిల్లా అధికారి ఒకరు పది రోజుల కిందట కృత్రిమ కొరత సృష్టించేలా తీసుకున్న నిర్ణయంతో వారం రోజుల పాటు యూరియాకు డిమాండ్ పెరిగింది. టోకు వ్యాపారులు కొందరు రిటైల్ డీలర్లకే సరఫరా చేయడంతో కొన్ని మండలాల్లో లభ్యత లేక రైతులు నల్లబజారులో అధిక ధరకు కొనుగోలు చేశారు. నాలుగు రోజుల నుంచి జిల్లాకు యూరియా సరఫరా పెరగడం, బఫర్ నిల్వల నుంచి ఆర్ఎస్‌కేలు, సొసైటీలకు సరఫరా చేయడంతో డిమాండ్ తగ్గి సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి.

మార్క్‌ఫెడ్ వద్ద పల్నాడులో 2 వేల టన్నులు, గుంటూరులో 3 వేలు, బాపట్లలో 2500 టన్నుల నిల్వలు న్నాయి.

పల్నాడు జిల్లాలోనే కృష్ణా నదికి ఆనుకుని ఉన్న ఒక మండలంలో రైతులు యూరియా బస్తా రూ.400కు కొనుగోలు చేయడం గమనార్హం. పల్నాడు జిల్లాకు కంపెనీలు బస్తా రూ.245కే సరఫరా చేస్తూ రవాణా ఛార్జీలు వ్యాపారులే పెట్టుకోవాలని సూచిస్తున్నాయి. బస్తాకు రూ.30 రవాణా ఛార్జీలు, ఎత్తుడు, దించుడు కూలి, ఇతరత్రా ఖర్చులు కలిపి బస్తాకు రూ.40 వరకు ఖర్చు వస్తోంది. ఇలా వ్యాపారికి రూ.285కే చేరుతుండగా కొంత లాభం వేసుకుని విక్రయిస్తుండటంతో బస్తా ధర రూ.300 దాటుతోంది. అప్పు తీసుకునే రైతులకు రూ.350కు పైగా విక్రయిస్తున్నారు. బిల్లులో మాత్రం యూరియా బస్తా గరిష్ఠ చిల్లర ధర రూ.266.50గా చూపుతున్నారు.

అవినీతి నిగ్గు తేల్చాలంటూ ఫిర్యాదు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: నరసరావుపేట మండలం జొన్నలగడ్డ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రూ.2 కోట్లకుపైగా అవినీతి జరిగిందని డివిజనల్ కోఆపరేటివ్ అధికారి కె.తిరుపతయ్య గురువారం గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సొసైటీ మాజీ కార్యదర్శి నంద్యాల వీరారెడ్డి అవినీతికి పాల్పడ్డారని, విచారణచేసి చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో వీరారెడ్డి రైతులు, ఖాతాదారుల్ని నమ్మించి డబ్బులు వసూలుచేసి సొసైటీకి జమ చేయలేదని ఆరోపణలొచ్చాయి. దీనిపై ఉన్నతాధికారులు అప్పట్లో విచారణకు ఆదేశించారు. వినుకొండ అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు విచారణ జరిపి ఇచ్చిన నివేదిక ఆధారంగా వీరారెడ్డిని సస్పెండ్ చేశారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోండి

నరసరావుపేట అర్బన్: జిల్లాలో డ్వాక్రా మహిళల రుణాలకు సంబంధించి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం మెప్మా, డీఆర్‌డీఏ పీడీలతో సమావేశం నిర్వహించారు. తప్పుడు ధ్రువపత్రాలు, ఫొటోలతో నకిలీ సంఘాలు సృష్టించి రుణాలు తీసుకున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. మెప్మా పీడీ మురళీకృష్ణ, డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి, జిల్లా సహకార అధికారి నాగశ్రీనివాసరావు, ఏపీపీ కల్పన పాల్గొన్నారు.

హిందూ కాలేజీ & హైస్కూల్స్ కౌన్సిల్, గుంటూరు.

పత్రికా ప్రకటన

హిందూ కాలేజీ & హైస్కూల్స్ కౌన్సిల్, (Hindu College High School, Sri Majety Guravaiah High School) గాంధీపార్క్ ఎదురు, గుంటూరు, నందు ఖాళీగా ఉన్న ఎయిడెడ్ టీచింగ్ పోస్టులు భర్తీ కొరకు రీజనల్ జాయింట్ డైరెక్టర్, గుంటూరు వారి కార్యవర్తనాలు ESE02/112/2026-B.SEC-RJD-GNT తేది.26.01.2026 ద్వారా అనుమతి మంజూరు చేసియున్నారు.

ఈ నేపథ్యంలో కౌన్సిల్ సెక్రటరీ & కరస్పాండెంట్ ఖాళీగా ఉన్న ఎయిడెడ్ టీచర్ పోస్టులు భర్తీ కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది.

వరుస సంఖ్య	స్కూల్ పేరు	పోస్ట్ పేరు	ఖాళీలు	రోస్టర్	విద్యార్హతలు పొంది ఉండాలి
1.	Hindu College High School,Gnt.	SA లెక్కలు	01	OC	B.Ed మరియు టెట్‌లో ఉత్తీర్ణత.
2.	Hindu College High School,Gnt.	SA సైన్సు బయాలజీ	02	OC	B.Ed మరియు టెట్‌లో ఉత్తీర్ణత.
3.	Sri Majety Guravaiah High School, Gnt.	SA సైన్సు బయాలజీ		SC	
4.	Hindu College High School,Gnt.	SA సోషల్ స్టడీస్	02	OC	B.Ed మరియు టెట్‌లో ఉత్తీర్ణత.
5.	Sri Majety Guravaiah High School, Gnt.	SA సోషల్ స్టడీస్		SC	
6.	Hindu College High School,Gnt.	Physical Education Teacher (PET)	01	OC	B.P.Ed ఉత్తీర్ణత.
7.	Sri Majety Guravaiah High School, Gnt.	SA తెలుగు	01	OC	తెలుగు పండిట్ శిక్షణ, టెట్‌లో ఉత్తీర్ణత.

వయోపరిమితి ప్రస్తుతం ఉన్న నియమ నిబంధనల ప్రకారమే. కావున పై ఉద్యోగములకు అర్హత కలిగినవారు వారి యొక్క దరఖాస్తులను కౌన్సిల్ కార్యదర్శి, హిందూ కాలేజీ & హైస్కూల్స్ కౌన్సిల్, గుంటూరు వారి పనిదినములలో ఉ॥ గం.10:00 నుండి సా॥ గం.5:00 ల వరకు వ్యక్తిగతంగా కానీ, పోస్ట్ ద్వారా గానీ, ఆన్‌లైన్ ద్వారాగానీ అనగా https://cse.ap.in/aidedrecruitmentnotification ద్వారా ది.26-02-2026 లోగా దరఖాస్తు చేసుకోవలెను. దరఖాస్తుదారులు అందరికీ ఏకీకృత జాబితాను ప్రచురణ తేదీ నాడు డీఈఓ పోర్టల్ నందు మరియు పాఠశాల నందు ప్రచురించబడును. అర్హత కలిగిన అభ్యర్థుల జాబితాను ప్రచురణ తేదీని తెలియజేయుచు పరీక్ష తేదీని ప్రకటించబడును.

గమనిక : (1) నియమితులైనవారు ప్రభుత్వ G.O.Ms.No.58, dt.22-06-2023 ప్రకారం తాత్కాలిక కాంట్రాక్ట్ పద్ధతిపై మూడు (3) సంవత్సరాలు గడువు కాలము పనిచేయవలసి యున్నది. (2) అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సంబంధిత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవలెను. (3) దరఖాస్తు చేసుకొను అభ్యర్థులు రాష్ట్రంలోని ఏ జిల్లా ఉపాధి కార్యాలయంలోనైనా తమ పేరు తప్పనిసరిగా నమోదు చేసుకొని ఉండవలెను.

సెక్రటరీ & కరస్పాండెంట్, హిందూ కాలేజీ & హైస్కూల్స్ కౌన్సిల్, గాంధీపార్క్ ఎదురు, గుంటూరు.

డ్రోనాస్త్రం.. సేవలు సులభం

సత్తెనపల్లి, నరసరావుపేట వ్యవసాయం: పంటల సాగులో సస్యరక్షణ మందుల పిచికారీకి డ్రోనాస్త్రం గేమ్ ఛేంజర్ కానుంది. రైతులు మూసపద్ధతిలో ఎరువుల పిచికారీపై ఆధారపడకుండా సులువుగా డ్రోన్ సేవలందుకునే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించింది. చరవాణి నుంచి క్యాబ్, బైక్‌ను ఎలా బుక్ చేసుకుని సేవలు అందుకుంటున్నామో అదే తరహా బుక్ చేసుకునే విధానాన్ని అమల్లోకి తెచ్చింది.

పొందడం ఇలా.. ప్లేస్టోర్‌లోకి వెళ్లి ఉబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లేకుంటే గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన డ్రోన్ దీదీ, సేవల వాల్‌పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సేవలు పొందవచ్చు. ముందుగా రైతులు యాప్‌లో రిజిస్టర్ అవ్వాలి. డ్రోన్ సమకూర్చే వారూ లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. జిల్లాలో 61 డ్రోన్ల వివరాలు యాప్‌లో నమోదయ్యాయి.

జిల్లాలో ఇలా..

సాగు విస్తీర్ణం : 3.15 లక్షల హెక్టార్లు

రైతుల సంఖ్య: సుమారు 3.10 లక్షలు

ఎన్నో ప్రయోజనాలు.. డ్రోన్‌కు అమర్చే కెమెరాతో పంటల ఫొటో తీయడం, చీడపీడలు గుర్తించడం సులభమవుతుంది. కేవలం 15 నిమిషాల్లోనే ఎకరా విస్తీర్ణంలో ఎరువులు, పురుగు మందుల పిచికారీ పూర్తవుతుంది. తద్వారా కూలీల సమస్యను అధిగమించవచ్చు. సమయం, ఖర్చు ఆదా అవుతుంది.

రాయితీపై.. రైతు సంఘాలు, స్వయం సహాయక సంఘాలకు 80 శాతం రాయితీపై డ్రోన్లను వ్యవసాయశాఖ ద్వారా అందజేస్తున్నారు. ఒక్కో డ్రోన్ ఖరీదు రూ.9.80 లక్షలు. ఒక్కో యూనిట్‌కు 80 శాతం రాయితీ (రూ.7.84 లక్షలు) ఇవ్వనున్నారు. సంఘం వాటాగా రూ.1.96 లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. సంఘ సభ్యులకు భారం పడకుండా వెలుగు ద్వారా స్త్రీనిధి, బ్యాంకు లింకేజి, వీవో నుంచి సాయం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

శ్రద్ధాంజలి

జననం: 15-12-1941

నిర్యాణం: 28-01-2026

కీ॥శే॥ డా॥ శిష్టా సూర్యకుమారి గారు

నరస్య ఆభరణం రూపం । రూపస్య ఆభరణం గుణమ్ ॥
గుణస్య ఆభరణం జ్ఞానమ్ । జ్ఞానస్య ఆభరణం క్షమా ॥

అమరజీవి డాక్టర్ శిష్టా సూర్యకుమారి గారికి కన్నీటి నివాళి

ప్రేమ, కరుణ మరియు నిస్వార్థ సేవకు నిలువుటద్దంలా నిలిచిన డాక్టర్ శిష్టా సూర్యకుమారి గారు శివైక్యం చెందారు. ఆమె నిర్యాణం వారి కుటుంబ సభ్యులకే కాక, ఆమెను ఎరిగిన ప్రతి ఒక్కరికీ తీరని లోటు.

ఆమె జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం:

నిరుపమానమైన ప్రేమ: తన దరిచేరిన ప్రతి ఒక్కరినీ అప్యాయతతో, మమకారంతో ఆదరించడం ఆమె సహజ గుణం. ప్రతిఫలం ఆశించని సేవా దృక్పథం ఆమె సొంతం.

అకుంఠిత దీక్ష: సామాన్యమైన నేపథ్యం నుండి వచ్చినప్పటికీ, ఎన్నో పరిమితులను అధిగమించి వృత్తిలో అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. ఆమె నిరంతరం ఉత్తమ విలువల కోసం పరితపించేవారు.

గౌరవప్రదమైన జీవనం: క్రమశిక్షణ, నిబద్ధత మరియు హుందాతనానికి ఆమె మారుపేరుగా నిలిచారు. చివరి శ్వాస వరకు తనదైన శైలిలో అందరి మన్ననలు పొందారు.

మా హృదయాలలో ఆమె జ్ఞాపకాలు కలకాలం పదిలంగా ఉంటాయి.
ఆ మహనీయురాలి ఆత్మకు ఉత్తమలోక ప్రాప్తి కలగాలని, ఆమె పరమేశ్వరునిలో ఐక్యం కావాలని కోరుకుంటూ... అశ్రునయనాలతో వీడ్కోలు పలుకుతున్నాము.

భర్త గౌరవనీయులు డాక్టర్ శిష్టా విశ్వనాథ్ గారు
కుమారులు: డాక్టర్ శిష్టా రామచంద్రరావు, శిష్టా శ్రీనివాస్, శిష్టా సరస్వతి ప్రసాద్, వారి కుటుంబీకులు

12వ రోజు కార్యక్రమం: ది: 08-02-2026 (ఆదివారం), గుంటూరు, శ్యామలానగర్ 7వ లైను, డోర్ నెం: 2-14-159/48లో గల మా స్వగృహము నందు జరుపబడును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

ప్రజారోగ్యంతోనే గ్రామాల అభివృద్ధి

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. మండలంలోని యల్లమందలో గురువారం నిర్వహించిన స్వర్ణగ్రామ ఆరోగ్యదర్శినిలో ఎమ్మెల్యే అరవిందబాబుతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాధులపై అవగాహన అవసరమన్నారు. స్వర్ణగ్రామ ఆరోగ్యదర్శినిపై వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థినులు ఎక్కువ మంది కంటి, రక్తహీనత సమస్యలతో బాధపడుతున్నారన్నారు. విద్యార్థినులు చదువుతో

మాట్లాడుతున్న కలెక్టర్ కృతికాశుక్లా, పక్కన ఎమ్మెల్యే అరవిందబాబు తదితరులు

పాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. క్యారెట్, బీట్‌రూట్, ఆకుకూరలు ఎక్కువగా తినాలని విద్యార్థినులకు సూచించారు. నెలలో రెండు సార్లు గ్రామాలకు 104 వాహనం వస్తుందని, వైద్య సిబ్బంది దగ్గరుండి ప్రజలను తీసుకెళ్లి వారికి అవసరమైన వైద్యసేవలు అందేలా చూసినప్పుడే వారు ఆరోగ్యాన్ని కాపాడుకోగలుగుతారన్నారు. ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ వ్యాధులు రాకముందే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పౌష్టికాహారం అందజేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు, డీఎంహెచ్‌వో రవికుమార్, ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఉమాదేవి, ఎంపీడీవో కృష్ణకుమారి, ఏపీఎం భరత్‌కుమార్, నాయకులు బండారుపల్లి విశేశ్వరరావు, కడియాల తాండవకృష్ణ పాల్గొన్నారు.

హోరాహోరీగా ఎడ్ల బల ప్రదర్శన

నాదెండ్ల(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల నందికుంట విఘ్నేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని జరుగుతున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీలు 5వ రోజు గురువారం హోరాహోరీగా సాగాయి. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఎడ్ల యజమానులకు జ్ఞాపికలు అందించి మాట్లాడారు. ఎడ్ల పోషణ, బల ప్రదర్శన పోటీలంటే సీఎం చంద్రబాబునాయుడుకు ఎంతో మక్కువ అన్నారు. ఒంగోలు జాతి ఎద్దు అంతరించిపోకుండా కాపాడుతున్న ప్రతి రైతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్‌జూనియర్స్ విభాగంలో గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడు గ్రామానికి చెందిన జి.ఎల్.ఆర్.బుల్స్ గరికపాటి అక్షయ చౌదరి ఎడ్ల జత 3750 అడుగుల దూరం బండ లాగి ప్రథమస్థానం, బాపట్ల జిల్లా వేటపాలెం ఆర్‌కే బుల్స్ అత్తోట రామకృష్ణ చౌదరి ఎడ్ల జత 3514 అడుగుల దూరం లాగి ద్వితీయస్థానం, ప్రకాశం జిల్లా పొట్లపాడు జి.ఎల్.ఆర్ బుల్స్ గొనిగళ్ళ గాయత్రి ఎడ్ల జత 3360 అడుగుల దూరం లాగి మూడోస్థానంలో నిలిచాయి. అనంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటిని నిర్వాహకులు సన్మానించారు. పోటీల నిర్వాహకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

సబ్ జూనియర్స్ విభాగంలో ప్రథమస్థానం సాధించిన ఎడ్ల జత

కొండవీడును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే చంద్రబాబు ఆశయం

చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం, న్యూస్‌టుడే : కొండవీడు కోటను ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఉత్సవ సన్నాహక కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేటలో గురువారం ఉదయం నిర్వహించిన 2కె రన్‌లో ఆయన పాల్గొన్నారు. తొలుత ఏర్పాటైన కార్యక్రమంలో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరిలో కొండవీడు ఉత్సవాలు నిర్వహించామని మళ్లీ ఈ నెల 7, 8 తేదీల్లో పెద్ద ఎత్తున ఉత్సవాలకు శ్రీకారం చుట్టామన్నారు. రెడ్డిరాజుల ఘన చరిత్రకు ప్రతీక అయిన కొండవీడు కోట గొప్పతనం భావితరాలకు తెలియజేయాలన్న ఆలోచనతో ఉత్సవాలను భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రారంభ కార్యక్రమంలో ఈనెల 7వ తేదీ ఉదయం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, అదే రోజు సాయంత్రం చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు, ఎమ్మెల్యేలు, 8వ తేదీ ఉదయం రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి, 8వ తేదీ సాయంత్రం ఉప సభాపతి రఘురామ కృష్ణరాజు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రత్యేక అతిథులుగా పాల్గొంటారన్నారు.

చిలకలూరిపేటలో 2కె రన్‌లో పాల్గొన్న మహిళలు, విద్యార్థులు, యువత

తెలుగుజాతి చరిత్రకు సజీవ సాక్ష్యం: కలెక్టర్ కృతికా శుక్లా

తెలుగు జాతి చరిత్రకు సజీవసాక్షిగా కొండవీడు కోట కనిపిస్తుందని కలెక్టర్ కృతికాశుక్లా అన్నారు. కొండవీడు ఉత్సవాల్లో హెలీరైడ్ (ఒకరికి రూ.3,500), అడ్వంచర్స్, గుర్రపుస్వారీ, ఫ్లవర్‌షో, సైకత శిల్పాల రూపకల్పన ఏర్పాటు చేశామన్నారు. గాయకులు సమీర భరద్వాజ్, గీతామాధురిచే మైమరించే పాటలు, జబర్దస్త్ బృందం హాస్యపు జల్లులు వంటి ఎన్నో కార్యక్రమాలు పర్యాటకులకు ఆహ్లాదం పంచనున్నట్లు చెప్పారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొండవీడు కోటపై, సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు కోట కింది భాగంలో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు పర్యాటకులను ఉర్రూతలూగించనున్నాయన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో కృష్ణప్రియ, ఆర్డీవో మధులత, పురపాలక ఛైర్మన్ రఫాని, యార్డు ఛైర్మన్ కరీముల్లా, కమిషనర్ శ్రీహరిబాబు, తహసీల్దార్ షేక్ మహ్మద్‌హుస్సేన్, సీఐలు రమేష్, సుబ్బానాయుడు, కూటమి నాయకులు ఇనగంటి జగదీష్, పిల్లి కోటేశ్వరరావు, మురకొండ మల్లిబాబు, మద్దిబోయిన శివ, మున్సిపల్ డీఈ రహీం, కౌన్సిలర్లు పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

కొండవీడుపై ప్రత్యేక గీతం

యడ్లపాడు: తెలుగు వారి పాలనా వైభవాన్ని భావితరాలకు తెలియజేసేందుకు కొండవీడు కోట చరిత్రపై ప్రత్యేకంగా రూపొందించిన పాటను కొండవీడు ఉత్సవాల సందర్భంగా ఆవిష్కరించనున్నారు. యడ్లపాడు నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రిన్సిపల్ చెరుకూరి సృజన సమర్పణలో రూపొందిన ఈ గీతాన్ని వైహెచ్‌కే మోహనరావు రచించగా పీవీ రమణ గానం చేశారు. కలెక్టర్ కృతికా శుక్లా నేతృత్వంలో రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో గీతాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ ప్రత్యేక గీతానికి ఆ పాఠశాల విద్యార్థులు నృత్యాభినయం చేయనున్నారు. ఇందుకు విద్యార్థులు గురువారం నృత్య సాధన చేశారు.

ప్రత్యేక గీతంపై రూపొందించిన కరపత్రం

ఆత్మకూరు ఎస్సీలకు ఎమ్మెల్యే భరోసా

115 మందికి రూ.లక్ష చొప్పున అందజేత

గురజాల, దుర్గి, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో గ్రామం విడిచిన ఆత్మకూరు ఎస్సీలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి గురువారం పంపిణీ చేశారు. వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 115 మందికి చెక్కులు అందజేశారు. నియోజకవర్గంలోని ఆత్మకూరు గ్రామం విడిచి దూరంగా ఉంటున్న ఎస్సీలను ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు వద్దకు బ్రహ్మారెడ్డి తీసుకెళ్లారు. ఆ సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు చెక్కులు అందజేశామని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి చెప్పారు. బాధితులకు భరోసాగా ఉంటామన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

యూజీ అయిదో సెమిస్టర్ ఫలితాలు వెల్లడి

ఫలితాలు విడుదల చేస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, అధికారులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో గతేడాది నవంబరులో నిర్వహించిన అయిదో సెమిస్టర్ ఫలితాలను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ గురువారం విడుదల చేశారు. మొత్తం 8,991 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 6,721 మంది ఉత్తీర్ణత సాధించారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకనం కోసం ఈ నెల 19లోపు ఒక్కో పేపర్‌కు రూ.1640 చెల్లించాలని సీఈ వెంకటేశ్వర్లు తెలిపారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో ఉంచామని చెప్పారు. రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ఆచార్య చెన్నారెడ్డి, యూజీ పరీక్షల విభాగం సమన్వయకర్త ఆచార్య కృష్ణార్జున, సీఈ ఆలపాటి శివప్రసాద్, నోడల్ అధికారి రెడ్డి ప్రకాశ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ★ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ కళాశాలల్లో గతేడాది నవంబరులో నిర్వహించిన మూడో సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ గురువారం విడుదల చేశారు. పరీక్ష రాసిన 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని సీఈ తెలిపారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకనం కోసం ఈ నెల 16లోపు ఒక్కో పేపర్‌కు రూ.1860 చెల్లించాలని సీఈ సూచించారు. ★ ఏఎన్‌యూ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ కళాశాలల్లో మొదటి సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్‌ను సీఈ ఆలపాటి శివప్రసాద్ విడుదల చేశారు. ఈ నెల 23 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని చెప్పారు.

THE GUNTUR DISTRICT CO-OP. CENTRAL BANK LTD., TENALI.
Administrative Office, 2/13 Brodipet, Guntur.
E-Tender Notification
The Guntur District Co-operative Central Bank ltd., Tenali invites E-Tender from the eligible bidders for Conducting "Financial and Digital Literacy Camps" within the Branches of the bank in Guntur, Bapatla and Palnadu Districts. (erst while Guntur District) through e-Procurement Portal. www.apeprocurement.gov.in last date for Bid submission on 09.02.2026 till 4-00 PM. for Details visit www.gunturdccb.bank.in
Guntur
Dt: 06-02-2026
Sd/- Chief Executive Officer

పట్టుదలతో కృషి చేస్తే గెలుపు సొంతం

పొన్నూరు, న్యూస్‌టుడే : పోటీ ప్రపంచంలో ఓటమికి తలవంచకండి. ...పోరాడి గెలవడమే అసలైన విజయమని లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమి వ్యవస్థాపకుడు డాక్టర్ కొమండూరి రామాచారి తెలిపారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో విజ్ఞాన్ మహోత్సవ్-2కే26ను ఆయన గురువారం సాయంత్రం ప్రారంభించి మాట్లాడారు. పట్టుదలతో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏది లేదని చెప్పారు. ప్రతి విద్యార్థిలోనూ పుట్టుకతోనే ఏదో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని, దాన్ని గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షుడు లావు రత్తయ్య మాట్లాడుతూ ఓటమి అనేది ఒక పాఠశాల లాంటిదని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని భావి భారత నాయకులుగా తీర్చిదిద్దడమే తన ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రముఖ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి విజ్ఞాన్ మహోత్సవ్‌లో ఒక విద్యార్థిగా తన ప్రస్థానం మొదలు పెట్టారని తెలిపారు. ఓటమిని చూసి కుంగిపోవద్దని, అదే విజయానికి తొలి మెట్టు అవుతుందన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, విజ్ఞాన్ సలహాదారుడు, మాజీ డీజీపీ మాలకొండయ్య, ఇన్‌ఛార్జి ఉపకులపతి కేవీ.క్రిష్ణ కిషోర్, విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.ఫణీంద్ర కుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసబాబు తదితరులు పాల్గొన్నారు.

రామాచారి దంపతులను సన్మానిస్తున్న లావు రత్తయ్య, మేఘన, మాలకొండయ్య, క్రిష్ణకిషోర్

సూర్య నమస్కారం చేస్తున్న విద్యార్థులు

ఎమ్మెల్యే మనుషులం..

టెండర్ వేయనివ్వం

తనను అడ్డుకున్నారని కృష్ణా జిల్లా మహిళ ఆరోపణ

నరసరావుపేట సెంట్రల్, నరసరావుపేట టౌన్, న్యూస్‌టుడే: నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో టెండర్ల విషయంలో గురువారం వాగ్వాదం జరిగింది. తాము జిల్లాలో ఓ ఎమ్మెల్యే మనుషులమని, టెండర్లు వేయనివ్వం అంటూ తనను బెదిరించి కొందరు అడ్డుకున్నారని ఓ మహిళ ఆరోపించారు. వివరాల్లోకి వెళితే.. మాచర్ల, సత్తెనపల్లి, పెదకూరపాడు, అమరావతి బస్టాండ్లలో మరుగుదొడ్ల నిర్వహణ, శానిటేషన్ పనుల కోసం టెండర్లు పిలిచారు. టెండరు అనంతరం లాటరీ ప్రక్రియను గురువారం నరసరావుపేట బస్టాండ్‌లో నిర్వహించారు. దీనిలో పాల్గొనేందుకు కృష్ణాజిల్లా ఉయ్యూరుకు చెందిన గూడూరు బాలాత్రిపురసుందరి వచ్చారు. తనను కొందరు ఎమ్మెల్యే మనుషులమని చెప్పి అడ్డుకున్నారని, సమయం అయిపోయే వరకు లోపలకు రానివ్వకుండా బయటే ఉంచేశారని, తన బ్యాగు కూడా లాగేసుకున్నారని ఆమె విలేకరుల ఎదుట వాపోయారు. టెండరు, లాటరీ ప్రక్రియ పూర్తయ్యే వరకు తనను భయభ్రాంతులకు గురిచేసి బెదిరింపులకు పాల్పడ్డారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషయమై ప్రజారవాణా అధికారి అజితకుమారిని సంప్రదించగా టెండరు దాఖలుకు ఇచ్చిన గడువు వరకు ఆమె కనిపించలేదని, సమయం దాటిన తర్వాత వచ్చి తమతో వాగ్వాదానికి దిగారని సమాధానమిచ్చారు.

బెయిల్‌పై విచారణ 9న

గురజాల: గుండ్లపాడు జంట హత్యల కేసులో నిందితులుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలపై బెయిల్ విచారణను ఈనెల 9కి వాయిదా వేస్తూ 10వ అదనపు జిల్లా కోర్టు జడ్జి జి.ప్రియదర్శిని గురువారం వెల్లడించారు. ఈనెల 6న నిందితులను నెల్లూరు జిల్లా జైలులో మాచర్ల పోలీసులు విచారించేందుకు అనుమతి ఉన్న నేపథ్యంలో విచారణ వాయిదా వేశారు.

యువకుడిపై అత్యాచార కేసు నమోదు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణంలో ఇస్లాంపేటకు చెందిన షేక్ జానీ షరీఫ్‌పై రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో గురువారం అత్యాచార కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు ఇస్లాంపేటకు చెందిన జానీషరీఫ్ అదే ప్రాంతానికి చెందిన ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నేర్చుకోవడం.. ప్రయత్నించడంలోనే విజయం

'ఈనాడు' రీజినల్‌స్థాయి పోటీల్లో ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: నిరంతరం నేర్చుకోవడం, అన్ని ప్రతిభాపాటవ పోటీల్లో పాల్గొని ప్రయత్నించడంలోనే విజయం దాగి ఉంటుందని ఆర్డీవో జీవీ రమణకాంత్‌రెడ్డి అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో సత్తెనపల్లి రీజినల్‌స్థాయి ప్రతిభా పాటవ పోటీలను స్థానిక అమరావతి పబ్లిక్ స్కూల్‌లో గురువారం నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి ఆర్డీవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విజేతలుగా నిలిచినవారు ప్రతిభను మరింత సానబెట్టుకోవాలని, విజయానికి దగ్గర్లో నిలిచిన వారు తప్పులు సరిదిద్దుకోవాలన్నారు. నేర్చుకోవడం, ప్రయత్నించే ప్రక్రియను ఏ దశలోనూ ఆపకూడదన్నారు. బాల్యదశలోనే ఉన్నత లక్ష్యాల్ని నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు పట్టుదలతో విద్యార్థులు ప్రయత్నించాలన్నారు. పిల్లల్లో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ప్రోత్సహించేలా 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ సత్తెనపల్లి విద్యార్థులు సత్తా చాటాలని ఆర్డీవో కోరారు. అమరావతి పబ్లిక్ స్కూల్ బాధ్యుడు సూర్యదేవర శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని 'ఈనాడు' పోటీలు నిర్వహిస్తోందని, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే విధంగా మరింత ప్రతిభ కనబర్చాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ వీవీ రమణాచార్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి

విజేతలతో రమణకాంత్‌రెడ్డి, అమరావతి పబ్లిక్ స్కూల్ బాధ్యుడు శ్రీనివాసరావు

విజేతలు వీరే..: రీజినల్‌స్థాయి వ్యాసరచన: విజేతలుగా కె.ఆశ్రిత, ఎస్‌కే షబానా(ఎనిమిదో తరగతి, భాష్యం పాఠశాల), ఎస్‌కే ఎండీ తౌసిఫ్(పదో తరగతి, అమరావతి పబ్లిక్ స్కూల్). చిత్రలేఖనం: వి.దేవికసాయి(ఎనిమిదో తరగతి, విద్యాకేంద్రం పాఠశాల), ఎస్.లిఖితశ్రీ(ఎనిమిదో తరగతి, అమరావతి పబ్లిక్ స్కూల్), కె.సిరివెన్నెల(పదో తరగతి, విద్యాకేంద్రం). ఉపన్యాసం: సీహెచ్ రోహిత(ఆరో తరగతి), ఎం.మనస్వి(ఎనిమిదో తరగతి, హోలీఫ్యామిలీ పాఠశాల), కేవీఎస్ పార్థువరెడ్డి(ఎనిమిదో తరగతి, అమరావతి పబ్లిక్ స్కూల్). క్విజ్: పి.తన్విక(ఆరో తరగతి, అమరావతి పబ్లిక్ స్కూల్), వి.రిత్విక్(ఏడో తరగతి), జి.దివ్య షారూన్(ఎనిమిదో తరగతి, హోలీఫ్యామిలీ పాఠశాల)లు వరుసగా మొదటి మూడుస్థానాల్లో నిలిచారు. విజేతలకు ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

అత్యుత్తమ ర్యాంకు సాధిస్తే ఇంటికొచ్చి సత్కరిస్తా

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థుల ఇంటికి తానే స్వయంగా వచ్చి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సత్కరిస్తానని జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు చెప్పారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గురజాల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల పదోతరగతి మెరిట్ విద్యార్థులకు ర్యాంకు ఎటైన్‌మెంటు తరగతులను పరిశీలించడానికి ఆయన వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా జిల్లాలోని విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకు కైవసం చేసుకోవాలని చెప్పారు. ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటించి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి డీవైఈవో వి.ఏసుబాబు, ఎంఈవోలు ఎ.శ్రీనివాసరెడ్డి, వై.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు కొత్త మల్లికార్జునరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రామారావు

వెల్దుర్తి, క్రోసూరులో కార్స్ బేస్ స్టేషన్లు

క్రోసూరు(అచ్చంపేట) న్యూస్‌టుడే: క్రోసూరులో సర్వేఆఫ్ ఇండియాకు సంబంధించిన కార్స్(కంటిన్యూ అబ్జర్వేషన్ ఆఫ్ రిఫరల్ స్టేషన్) బేస్ స్టేషన్ ఏర్పాటుకు సర్వేఆఫ్ ఇండియా అధికారి, రెవెన్యూ అధికారులు గురువారం స్థల పరిశీలన చేశారు. వెల్దుర్తి, క్రోసూరులో వీటిని ఏర్పాటు చేస్తామని మధుసూదన్ తెలిపారు. శాటిలైట్ సిగ్నల్స్ బలపడి, సర్వేకు ఉపకరిస్తుందన్నారు. క్రోసూరులోని రెవెన్యూ కార్యాలయం, జడ్పీపాఠశాల, మార్కెట్‌యార్డు పరిధిలోని స్థలాలు పరిశీలించారు. ఆర్.ఐ వెంకట్రావు, సర్వే సిబ్బంది, వ్యవసాయమార్కెట్‌యార్డు సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 133, రిటైల్ ధర - 160, చికెన్ విత్‌స్కిన్ - 232, చికెన్ స్కిన్‌లెస్ - 264.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

ఆర్టీసీ బస్సులో చెలరేగిన మంటలు

29 మంది ప్రయాణికులు సురక్షితం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లా నాయుడుపేట విన్నమాల వద్ద గురువారం రాత్రి 9.30 గంటల సమయంలో ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. అగ్నిమాపక శాఖ అధికారి సత్యంబాబు తెలిపిన వివరాల మేరకు... తిరుపతి నుంచి పల్నాడు జిల్లా వినుకొండకు 29 మంది ప్రయాణికులతో బస్సు బయల్దేరింది. నాయుడుపేట విన్నమాల వద్ద బస్సు వెనుకభాగంలో పొగలు రావడంతో ఓ ప్రయాణికుడు అరవడంతో డ్రైవరు పక్కన ఆపేశాడు. ప్రయాణికులంతా కిందకు దిగేశారు. బస్సు వెనుక భాగంలో బ్యాటరీ నుంచి వచ్చే వైర్లలో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు వ్యాపించినట్లు అనుమానిస్తున్నారు. ప్రయాణికులు అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం తెలపడంతో హుటాహుటిన చేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చారు. బస్సులోని సీట్లు కాలిపోయాయి.

నాయుడుపేట విన్నమాల వద్ద ఆర్టీసీ బస్సులో మంటలు

EENADU eClassifieds

AUTO
VEHICLES FOR SALE
Maruti Baleno ZETA AGS AP-40-A-9641-2023 Model is For Sale in as is Where is Condition ★ Sundaram Finance Ltd Guntur. ✆ 94409 09736, 0863-2243462.

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

WANTED
We are interested in taking over of schools in Guntur, Bapatla and Prakasam Districts. Interested may call on: 9985537617.

BUILDING CONSTRUCTION
చిర్రావూరులోని పాత భవనాన్ని (చర్చిని) తొలగించు వారు మరియు రద్దు, (టేకు) కలప, ఐరన్ ట్రస్సులు, బంగళా పెంకులు మొత్తంగా కానీ విడివిడిగా కానీ కొనుగోలు చేయుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి. 95334 86482, 88867 32208.

REAL ESTATE
PLOT FOR SALE
INNER RING ROAD
Commercial plot North 100 ft inner ring road 1373 Sq.yds with Bank loan, immediate sale. Call: 95734 54266.

TENALI
తెనాలిలో రాబోవు బైపాస్, ఇన్నర్ రింగ్‌రోడ్‌కు ప్రక్కనే CRDAవెంచర్లో స్థలాలు గ|| 13వేలకే కలవు. 50లక్షలకే 2BR ఇల్లు బుకింగ్స్. ✆: 7673930924.

JOBS
IVY Overseas Hiring Processing Executives With Bachelor Degree, For More Info @ 9966605638, pooja@ivyoverseas.com.
Saripudi Suzuki is hiring for the following positions: Workshop Manager, MIS executives, System Operators, CRM, CRE & Service Advisors. Both experienced & Freshers can apply. Interview Dt: 10-02-2026, Location: Guntur. ✆ 77999 60199, 149.
SKILL Flex Academy Bapatla Hiring Jr. Marketing Executives MBA (Marketing) 0-2 Yrs. Exp. Eligible Candidates Apply Via. Contact: 89770 07055.
ఇంటీరియర్ కంపెనీ నందు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, మంగళగిరి ఏరియాలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 98855 37058.
స్వర్ణముఖి పెట్రోలియం (బోయపాలెం) నందు బాయ్స్ నైట్ డ్యూటీ & గర్ల్స్ పగల డ్యూటీ చేయుటకు కావలెను. Cont: 90001 02177.
హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:17K ✆ 96406 48899, 9848999183.
గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు హాస్టల్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు వయస్సు: 22 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు సంప్ర. ✆: 92487 33372.
అమర్‌నాద్ డైరీ ఫామ్స్ నాదెండ్లలో పనిచేయుటకు వెటర్నరీ డాక్టర్, వెటర్నరీ అసిస్టెంట్ కావలెను. ఆసక్తి గల వారు సంప్రదించగలరు. ✆ : 88864 43969.
అమర్‌నాద్ డైరీ ఫామ్స్ నాదెండ్లలో పనిచేయుటకు అకౌంటెంట్ కావలెను. ఆసక్తి గల వారు ఈ నెంబరుకు సంప్రదించగలరు. ✆ : 88864 43969.
గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఫార్మసిస్టు, నర్సింగ్ స్టాఫ్, రిసెప్షనిస్ట్, (డిగ్రీ చదువుకున్న ఫిమేల్స్ స్టాఫ్& డ్రైవర్ వీరికి వసతి + జీతం). ✆: 7799977855.
DTDC కొరియర్ గోరంట్ల, కన్నావారితోట నందు ఫుల్ టైమ్‌గా పనిచేయుటకు యువకులు కావలెను. లోకల్స్‌కు ప్రాధాన్యత. 91003 47997, 98661 08599.
గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు క్లాసు ఇన్‌చార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 14,000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు: 22 సం||లు నుండి 40సం||ల వరకు ఉండవలెను. వివరములకు ఫోన్ : 9248733320.
గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు బ్యాచ్ ఇన్‌ఛార్జీస్, క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ఇంటరు నుండి పి.జి. వరకు. వయస్సు: 21 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు ఫోన్ నెంబర్: 9248713335.

WANTED
WANTED MARKETING PROFESSIONALS TO WORK AS BUSINESS ASSOCIATE TO A FINTECH SOFTWARE COMPANY IN VIJAYAWADA, GUNTUR, HYDERABAD.
QUA: MBA FRESHERS FROM 2025, 2026 BATCH WITH STRONG COMMUNICATION & PRESENTATION SKILLS
CONTACT: SINDHU HR-EXECUTIIVE
7416240240
EMAIL : jaysoftechltd@gmail.com

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్‌టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

జీవిత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

శావల్యాపురం, న్యూస్‌టుడే : శావల్యాపురం జడ్పీ పాఠశాలలో గురువారం శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైజ్ఇండియా విజన్- 2047 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక నిపుణుడు రావులపల్లి పుల్లారావు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించడానికి పాఠశాల తొలి మెట్టు అన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం అలవర్చుకోవడంతో పాటు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దల పట్ల గౌరవభావంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని [illegible], వెంకట నవీన్, పాండు, సీనియర్ ఆంగ్ల ఉపాధ్యాయుడు బి.వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలోని డైక్‌మెన్ కాలనీలో మున్సిపల్ కార్యాలయం వెనుక బజారులో కాలువలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్డు పైకి చేరి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- అనిల్**
✔ కాలువ నిర్మాణం చేపట్టి మురుగునీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకుంటాం. **- మణికుమార్, పురపాలక సంఘ ఏఈ**
– న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

లక్ష్మీనరసింహుడి ఆలయంలో సుదర్శనహోమం


అలంకరణలో స్వామి

సుదర్శన హోమంలో పాల్గొన్న భక్తులు

యడ్లపాడు, న్యూస్‌టుడే: కొండవీడులో పురాతన శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ ద్వితీయ వార్షిక మహోత్సవం సందర్భంగా గురువారం మహా సుదర్శనయాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు పరాంకుశం నరసింహాచారి, అజయ్‌స్కంద ఆధ్వర్యంలో స్వామికి విశేష అలంకరణ గావించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉత్సవ విగ్రహాలకు పుష్పాలంకరణ చేసి విశేష పూజలు చేశారు. యాగశాలలో నిర్వహించిన హోమంలో పదుల సంఖ్యలో దంపతులు, భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ అధికారి కృష్ణప్రసాద్ పర్యవేక్షించారు.

2కె రన్ విజేతలకు అభినందన

తొలి అయిదు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు, యువకుడు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : కొండవీడు ఉత్సవాలు-2026లో భాగంగా చిలకలూరిపేట పట్టణంలో నిర్వహించిన 2కె రన్‌లో పట్టణంలో పలు పాఠశాలల నుంచి విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. రైతుబజారు, చౌత్రాసెంటర్, కళామందిర్ సెంటర్, అడ్డరోడ్డు, ఎన్ఆర్‌టీ కూడలి మీదుగా సాగిన 2కె రన్‌లో వేగంగా పరుగెత్తి వరుసగా తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన ఏఎంజీ పాఠశాల విద్యార్థులు జి.శివరామరాజు, ఉమా మణికంఠ, జె.హరివెంకట అఖిల్, సీహెచ్ లక్ష్మీ నరసింహమూర్తి, అయిదో స్థానంలో నిలిచిన పట్టణానికి చెందిన యువకుడు టి.వెంకటేశ్వరరావును పురపాలక సంఘ ఛైర్మన్ ఎస్‌కే రఫాని, కమిషనర్ శ్రీహరిబాబుతో పాటు పలువురు అభినందించారు.

కొండ ఉత్సవాలకు వడివడిగా ఏర్పాట్లు

సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కొండ దిగువన సిద్ధమవుతున్న వేదిక

వెదుళ్ల చెరువు ఒడ్డున ప్లాట్‌ఫాం వద్ద శుభ్రత చర్యలు

యడ్లపాడు, చిలకలూరిపేట పట్టణం, (గ్రామీణ), న్యూస్‌టుడే: కొండవీడు ఉత్సవాల ఏర్పాట్ల పనులు చురుగ్గా సాగుతున్నాయి. రేపటి నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కొండ దిగువన వాహనాల పార్కింగ్ స్థలాన్ని చదును చేస్తున్నారు. దాని పక్కనే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వేదిక సిద్ధం చేశారు. భారీ విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు. అక్కడి వరకు ప్రత్యేక విద్యుత్తు లైన్, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఘాట్‌రోడ్డుపై గతంలో నిర్మించిన హెలీప్యాడ్‌ను సిద్ధం చేశారు. ఘాట్‌రోడ్డులో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలకు మరమ్మతులు చేశారు. ఘాట్‌రోడ్డుతో పాటు నగరవనంలో పారిశుద్ధ్య కార్మికులు వ్యర్థాలు తొలగించారు. కొండపైన నడకదారులకు ఇరువైపులా కర్రలతో బారికేడ్లు నిర్మించారు. పిల్లల పార్కు, వెదుళ్ల చెరువు పక్కన మూత్రశాల, వాటర్ పాండ్, మరుగుదొడ్లు, ఫుడ్‌కోర్టులు సిద్ధం చేశారు. వ్యూపాయింట్లు, పురాతన మంటపాలకు వెళ్లే మార్గాన్ని శుభ్రం చేసి, విద్యుద్దీపాలంకరణ చేశారు. నడక మార్గం సాఫీగా ఉండేలా మట్టి వేసి చదును చేశారు. వెదుళ్ల చెరువు ఒడ్డున ఉన్న బోటింగ్ ప్లాట్‌ఫాం వద్ద కంచెలను తొలగించారు. కొండవీడు చరిత్ర తెలిపే బోర్డులకు రంగులు వేసి అలంకరించారు. కొత్తపాలెంలో బైపాస్ రోడ్డు పనులు చురుగ్గా సాగాయి. అదే గ్రామంలో బీటీ రోడ్డు నిర్మించారు. జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణప్రియ గురువారం కొండవీడును సందర్శించి పనులు పరిశీలించారు. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.

బోనులో చిక్కిన కోతులు.. ఉత్సవాల నేపథ్యంలో పర్యాటకులకు కోతుల నుంచి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇందు కోసం అటవీ శాఖ అధికారులు ప్రత్యేక బోనులు ఏర్పాటు చేశారు. వాటిలో కొన్ని కోతులు చిక్కుకున్నాయి. పెద్ద సంఖ్యలో వచ్చే పర్యాటకులు ఇబ్బంది పడకుండా బోనుల్లో చిక్కుకున్న కోతులను అటవీ ప్రాంతంలో దూరంగా వదిలేస్తామని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు.

లడ్డూ కల్తీపై బుకాయింపు తగదు

ఆలయం ఎదుట జనసేన నేతలు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో రసాయనాలు వాడరని సిట్ నివేదిక ఇచ్చినా వైకాపా అధినేత, పార్టీ నాయకులు ఇంకా బుకాయింపు మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని జనసేన నేతలు మండిపడ్డారు. పట్టణంలోని బరంపేటలో శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం జనసేన నేతలు ప్రత్యేక పూజలు చేసి వైకాపా నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అద్దేపల్లి ఆనందబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుప్తా శ్రీకాంత్, గోవిందరావు, ఏరియా వైద్యశాల బోర్డు సభ్యురాలు మిరియాల వెంకట సుబ్బమ్మ, తెదేపా నేత ఉదయశ్రీ, జక్కా నిర్మల, లక్ష్మి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ఎమ్మెల్యే అరవిందబాబు పిలుపునిచ్చారు. యూటీఎఫ్ రూపొందించిన ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం.. మన ఊరి బడిని కాపాడుకుందాం అనే నినాదంతో గోడపత్రికలను గురువారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, ఆధునిక వసతులతో అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, రామాంజనేయులు, సుందరరావు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

శావల్యాపురం, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి 'ఊరి బడిలో విద్యార్థులను చేర్పిద్దాం- ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందాం' అనే వినూత్న కార్యక్రమానికి యూటీఎఫ్ శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు పి.ప్రేమకుమార్ తెలిపారు. శావల్యాపురం మండల వనరుల కేంద్రంలో ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఎంఈవో మద్దిగుంట సాంబశివరావు చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమయ్యే నూతన విద్యా సంవత్సరంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు కల్పిస్తున్న అన్ని వసతులు గురించి తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు మాదాల వెంకట రామకోటేశ్వరరావు, జి.ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

ఈవోకు నగదు అందిస్తున్న దాత

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మండలంలో ఇస్సపాలెంలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి ఇస్సపాలెంకు చెందిన పమిడి జగన్నాథరావు, శివాయమ్మ రూ.1,11,016 నగదును విరాళంగా ఈవో మాధవిదేవికి గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బండ్లమూరి చంద్రశేఖరరావు, విజయలక్ష్మి, వెంకట్రావు, గాయత్రి పాల్గొన్నారు.

బకాయిల చెల్లింపునకు చర్యలు చేపట్టరూ!

చిలకలూరిపేట: ఎమ్మెల్యే ప్రత్తిపాటికి వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగసంఘ నాయకులు

నరసరావుపేట అర్బన్, చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు నరసరావుపేట, చిలకలూరిపేట ఎమ్మెల్యేలు అరవిందబాబు, ప్రత్తిపాటిని ఆయా పట్టణాల్లో గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు స్వర్ణ చినరామిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.వేల కోట్లకు చేరాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్‌సీ ఏర్పాటు, మధ్యంతర భృతిపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఆయన వెంట పలువురు స్థానిక నాయకులు ఉన్నారు.

తిరునాళ్లకు పాప విమోచన స్వామి గుడి ముస్తాబు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోటప్పకొండ విష్ణు శిఖరంపై ఉన్న పాప విమోచన స్వామి ఆలయం తిరునాళ్లకు ముస్తాబవుతోంది. ఆలయానికి రంగులు వేయడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు. స్వామి దర్శనం అనంతరం భక్తులు సేద తీరేందుకు పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తున్నారు. ఆలయ సమీపంలో కోనేరును సిద్ధం చేస్తున్నారు. ఈ దేవాలయానికి కొండ దిగువ నున్న యాదవుల సత్రం నుంచి చేరుకోవచ్చని ఆలయ అర్చకుడు కోటేశ్వరరావు తెలిపారు.

అసత్యాలు మాట్లాడటం జగన్ నైజం: జీవీ

శావల్యాపురం, న్యూస్‌టుడే : గ్రామాల్లో ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యలను పరిష్కరించి, కూటమి ప్రభుత్వం ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందిస్తుంటే, ప్రతిపక్ష హోదా కూడా లేని వైకాపా రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తోందని చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు విమర్శించారు. మండలంలోని శానంపూడిలో రూ.40లక్షల వ్యయంతో వాగుపై నూతనంగా నిర్మించనున్న పైపు కల్వర్టు, వయ్యకల్లు-ధర్మపురి మార్గంలో రూ.50లక్షల వ్యయంతో నిర్మించనున్న వంతెనకు భూమి పూజ, గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, పైపు లైను నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టి మాట్లాడారు. ప్రజల సమస్యలపై చర్చించడానికి దమ్ముంటే ఈనెల 11 నుంచి నిర్వహించే అసెంబ్లీ సమావేశాలకు రావాలని సవాల్ విసిరారు. అనంతరం ఆయా గ్రామాల్లో చేపట్టిన స్వర్ణ ఆరోగ్య గ్రామదర్శిని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట జిల్లా సొసైటీ బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జడ్పీటీసీ సభ్యురాలు పారా హైమావతి, సొసైటీ అధ్యక్షుడు గడుపూడి విశ్వనాథం, గోపాళం శివయ్య, మండల తెదేపా అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, డీసీ అధ్యక్షుడు వెంకటనారాయణ, గోనుగుంట్ల వెంకట్రావు, గద్దె వీరమస్తాన్‌రావు, మాజీ ఎంపీపీలు యరమాసు కోటేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య, తహసీల్దారు అర్జున్‌నాయక్, వివిధ గ్రామాలకు చెందిన తెదేపా నేతలు పాల్గొన్నారు.

పక్కా ఇంటి నిర్మాణానికి హామీ

మహిళతో మాట్లాడుతున్న ఆంజనేయులు

శానంపూడి నుంచి బయలు దేరిన చీఫ్ విప్ జీవీ అకస్మాత్తుగా కారు ఆపి రోడ్డు పక్కనే ఉన్న ఓ పూరింటి వద్దకు వెళ్లారు. ఏమ్మా … బాగున్నారా? అంటూ ఆ ఇంటి వారిని ఆప్యాయంగా పలకరించారు. ఇప్పటి వరకు ఎందుకు పక్కా ఇల్లు నిర్మించుకోలేదని అడిగారు. ఇంటికి దరఖాస్తు చేసుకుంటే కచ్చితంగా శాశ్వత ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. తమ ఇంటి వద్దకు నేరుగా వచ్చి సమస్య తెలుసుకుని తమకు భరోసా ఇవ్వడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. పక్కా ఇంటికి దరఖాస్తు చేయించి, వారి ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అమృతపూడి కోటయ్య, మాజీ సర్పంచి చిమటా కాశయ్య, వంకాయలపాటి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య సమస్య తలెత్తనీయొద్దు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మహా శివరాత్రి తిరునాళ్లలో పారిశుద్ధ్య సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే అరవిందబాబు అధికారులకు సూచించారు. కోటప్పకొండ సమీపంలో శివ కుటుంబం విగ్రహాలు, స్నానాల ఘాట్ వద్ద పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించి మాట్లాడుతూ తిరునాళ్లకు గత ఏడాది కన్నా ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

సంతగుడిపాడు(రొంపిచర్ల), న్యూస్‌టుడే: మండలంలో సంతగుడిపాడుకు చెందిన చల్లా నారాయణమ్మ బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మృతదేహాన్ని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు గురువారం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుమారులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట గ్రామ పార్టీనేతలు ఉన్నారు.

భూసార పరీక్షలతో సమగ్ర పంటల యాజమాన్యం

చిరుమామిళ్ల (చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే : రైతులు భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగు చేసుకుని సమగ్ర యాజమాన్యంతో మంచి దిగుబడులు సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి రైతులకు సూచించారు. నాదెండ్ల మండలం చిరుమామిళ్లలో భూసార పరీక్షలపై ఆమె రైతులకు గురువారం అవగాహన కల్పించారు.

ప్రజారోగ్యమే గ్రామ ఆరోగ్యదర్శిని లక్ష్యం

రొంపిచర్ల: రక్త నమూనాల సేకరణ పరిశీలిస్తున్న జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారి ఉపేంద్రకుమార్

ప్రజారోగ్యం స్వర్ణ గ్రామ ఆరోగ్యదర్శిని కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వక్తలు అన్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లోని మండలాల్లో గురువారం స్వర్ణ గ్రామ ఆరోగ్యదర్శిని గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామ సభల వద్ద వైద్య ఆరోగ్యశాఖ పరీక్షలు నిర్వహించగా, అంగన్‌వాడీలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం తయారీ, వాటి ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి వివరించారు. మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలపై వివరాలు నమోదు చేసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా చేపట్టవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. గ్రామాల్లో ఆరోగ్య సమస్యలను క్రోడీకరించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆయా మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, పీహెచ్‌సీ వైద్యులు, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే బృందం**

ఆసుపత్రి ఉన్నతీకరణకు ధర్నా

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని వంద పడకలుగా మార్చాలని కోరుతూ సీపీఐ నేతలు గురువారం ఆసుపత్రి ఆవరణలో ధర్నా నిర్వహించారు. పార్టీ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని 30 ఏళ్లుగా సీపీఐ పోరాటం చేస్తూనే ఉందన్నారు. అధికారంలోకి రాకముందు నాయకులంతా వైద్యశాల ఉన్నతీకరణకు వాగ్దానాలు చేస్తున్నారే తప్ప అమలుకు నోచుకోవడం లేదన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రతి రోజూ 300 మంది వినుకొండ వస్తున్నారని 30 పడకల వైద్యశాల ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. శాశ్వత వైద్యులను నియమించి, సీటీ స్కాన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. 100 పడకల వైద్యశాల వచ్చే వరకు దశల వారీగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, అఖిల భారత యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, కొండ్రముట్ల సుభాని, మల్లికార్జునరావు, మస్తాన్, కిషోర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారి నియామకం

నాదెండ్ల (చిలకలూరిపేట గ్రామీణ) న్యూస్‌టుడే : నాదెండ్ల మండల ప్రత్యేకాధికారిగా కె.అమలకుమారి నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల మెప్మా పీడీ సీహెచ్ మురళిని ప్రత్యేకాధికారిగా నియమించారు. ఆయన ఆసక్తి చూపించకపోవడంతో తాజాగా ఆయన స్థానంలో అమలకుమారిని నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కే-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఏరో నేషనల్ స్కేటింగ్ పోటీల్లో విశేష ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపల్ బర్నబాస్ గురువారం తెలిపారు. మహారాష్ట్రలోని శిర్డీలో జనవరి 30 నుంచి ఈనెల 2 వరకు నిర్వహించిన ఏరో నేషనల్ స్కేటింగ్ పోటీల్లో భాగంగా అండర్-12 విభాగంలో మోక్షిత్ మొదటి బహుమతి, చైతన్యరామ్, కార్తికేయ, ప్రభురాం, గోపి ద్వితీయ బహుమతి, అండర్-14 విభాగంలో మోక్ష రామ్‌చరణ్ తృతీయ బహుమతి సాధించినట్లు ఆయన వివరించారు. తమ విద్యార్థులు జాతీయ పోటీల్లో పతకాలు సాధించటం గర్వకారణమని ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు. విద్యార్థులను కోమటినేని నాసరయ్య, క్యాంపస్ ఇన్‌ఛార్జి కోట బాపూజీ తదితరులు అభినందించారు.

ఆధ్యాత్మిక సంస్కర్తకు నివాళి

నరసరావుపేట వ్యవసాయం, వినుకొండ: సమానత్వం చాటిన ఆధ్యాత్మిక సంస్కర్త సంత్ రవిదాస్ అని భాజపా జిల్లా అధ్యక్షుడు ఏలూరు శశికుమార్ అన్నారు. ఆయన జయంతి పురస్కరించుకొని పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ భాజపా ఆధ్వర్యంలో 5 రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మేళం మధుబాబు, నాగేశ్వరరావు, బ్రహ్మయ్య తదితరులు వినుకొండలో భాజపా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో గురువారం ఏబీఎం కాంపౌండ్‌లో ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎనుమల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయన గొప్పతనం అందరికీ తెలియజేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సీనియర్ నాయకులు మస్తాన్‌రావు, అప్పారావు పాల్గొన్నారు.

బస్సును ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

గొరిజవోలు(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం గొరిజవోలు గ్రామ పరిధిలో మేరకపూడి పెట్రోల్ బంక్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మేరికపూడికి చెందిన బొంతా సమాధానం తన ద్విచక్రవాహనంపై నరసరావుపేట నుంచి గుంటూరు వెళ్తున్నారు. లారీని దాటే క్రమంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టారు. ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఆయనకు 108 సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి నరసరావుపేటలోని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి..

పర్చూరు, న్యూస్‌టుడే: మలుపు తిరుగుతున్న ద్విచక్రవాహనాన్ని మరో బండి ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన ఘటన మండల పరిధి బోడవాడమందగుంట గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.... బోడవాడ గ్రామానికి చెందిన ముప్పా వెంకట్రావు ద్విచక్ర వాహనంపై పర్చూరు నుంచి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా పెదనందిపాడు వైపు బైక్‌పై వెళ్తున్న చిలకలూరిపేటకు చెందిన హేమంత్‌కుమార్ వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ఘటనలో వెంకట్రావు కాళ్లు, తల భాగంలో, హేమంత్‌కుమార్‌కు తలభాగంలో గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటనా స్థలాన్ని పర్చూరు పోలీసులు పరిశీలించారు.

రెచ్చిపోతున్న చోరులు

రాగి తీగ కోసం విద్యుత్తు నియంత్రికలు ధ్వంసం

దొంగలు ధ్వంసం చేసిన విద్యుత్తు నియంత్రిక

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణ శివారు ప్రాంతాల్లో విద్యుత్తు నియంత్రికలు (ట్రాన్స్‌ఫార్మర్లు) లక్ష్యంగా దొంగలు చెలరేగుతున్నారు. వ్యవసాయ మార్కెట్‌యార్డ్ వెనక వెంచర్లలో గురువారం తెల్లవారుజామున రెండు 16 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టి అందులో ఉన్న రాగి తీగలను అపహరించారు. ఇదే తరహాలో పది రోజుల క్రితం జాలలపాలెం రోడ్డులోని పొలంలో రెండు ట్రాన్స్‌ఫార్మర్లలో తీగను అపహరించారు. వీటి విలువ ఒక్కొక్కటి రూ.1.50లక్షల వంతున రూ.6లక్షలు ఉంటుందని ఎలక్ట్రికల్ ఏఈ పిచ్చయ్య తెలిపారు. కొద్ది పాటి రాగి కోసం మొత్తం ట్రాన్స్‌ఫార్మర్‌ను పగలగొట్టడంతో నష్టం ఎక్కువగా ఉంటోందన్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనాస్థలిని పరిశీలించామని, దీనిపై పోలీసుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

'పది' విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

అల్పాహారం అందజేస్తున్న డాక్టర్ జయమ్మ తదితరులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని బీఆర్‌ఐజీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులకు సంస్థ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ ఆధ్వర్యంలో సాయంత్రం అల్పాహారం పంపిణీ చేశారు. మార్చి 16 నుంచి పది పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు అల్పాహారం అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్.ఎం. నాగేశ్వరరావునాయక్, సంస్థ కార్యదర్శి కరణం విజయలక్ష్మి, డాక్టర్ ప్రఫుల్లాదేవి, కౌన్సిలర్ పాములపాటి శివకుమారి, లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొరవడిన సమన్వయం.. పునాదుల్లోనే పారిశుద్ధ్యం

బస్టాండ్ వద్ద ఆగిన నిర్మాణ పనులు

కాకతీయనగర్ (నరసరావుపేట సెంట్రల్), న్యూస్‌టుడే

జిల్లా కేంద్రం నరసరావుపేటలో ప్రజల అవసరాలకు సరిపడా సులభ్ కాంప్లెక్స్‌లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో 2023లో మరుగుదొడ్ల నిర్మాణానికి టెండర్లు పిలిచారు. నిర్మాణానికి అవసరమైన స్థలం చూపకపోవటంతో పనులు ప్రారంభం కాలేదు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కొలువుదీరాక స్థలం చూపిస్తే నిర్మాణ పనులు చేపడతానని కాంట్రాక్టర్ ముందుకు రావడంతో పట్టణంలో బస్టాండ్ సెంటర్, అరండల్‌పేట, మార్కెట్ సెంటర్లలో అనువైన స్థలాలను అధికారులు చూపించారు. దీంతో గత ఏడాది అక్టోబరులో కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. ఏం జరిగిందో ఏమో గానీ నిర్మాణ పనులు పునాదులకే పరిమితమయ్యాయి. అధికార పార్టీ నేతలు కొందరు సదరు కాంట్రాక్టును రద్దు చేసి వేరే వారికి ఇవ్వాలని అధికారులపై ఒత్తిడి తేవడమే దీనికి కారణమని మున్సిపల్ కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. అధికార పార్టీకి చెందిన కొందరు మున్సిపల్ కార్యకలాపాల్లో జోక్యం చేసుకుంటుండటంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

నిర్మాణాలు పూర్తయి ఉంటే..

పట్టణంలో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణాలు పూర్తయి ఉంటే శివరాత్రి రోజు మూడు ప్రాంతాల్లో తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు చేసే అవసరం ఉండేది కాదని, పాలకులు, గుత్తేదారుల మధ్య సమన్వయం కొరవడటంతో మున్సిపాలిటీ ఆదాయం కోల్పోవాల్సి వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

త్వరలో పనులు ప్రారంభిస్తాం

సులభ్ కాంప్లెక్స్ నిర్మాణాలు నిలిచిపోయిన విషయాన్ని మున్సిపల్ డీఈ రవీ దృష్టికి తీసుకెళ్లగా మరుగుదొడ్లు నిర్మించే ప్రాంతాల వద్ద చుట్టూ ఉండే స్థల యజమానులు ఒప్పుకోవడం లేదని, దీంతో నిర్మాణ ప్రాంతాలు మార్చాల్సి వస్తుందని చెప్పారు. గుత్తేదారుడిని మారుస్తున్నారనే విషయాన్ని ప్రస్తావించగా అలాంటిదేమీ లేదన్నారు. త్వరలో కొత్త స్థలాలు పరిశీలించి తిరిగి నిర్మాణ పనులు చేపడతామన్నారు.

కూలిన చెట్టు.. తప్పిన ముప్పు

వినుకొండ, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దారు కార్యాలయానికి వెళ్లే దారిలో ఐనవోలు పోలీస్‌స్టేషన్ ఎదురుగా గురువారం సాయంత్రం అకస్మాత్తుగా పెద్ద చెట్టు కూలి దారికి అడ్డంగా పడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ చెట్టు ఎండిపోయినా తొలగించకుండా వదిలేశారు. చివరికి అది నేలవాలింది. సమీపంలో విద్యుత్తు తీగల అంచులకు చెట్టు కొమ్మలు తగిలి ఆగాయి. విద్యుత్తు తీగలు తెగితే ప్రమాద తీవ్రత పెరిగేదని స్థానికులు ఆందోళన చెందారు. ద్విచక్రవాహనాలు, బాటసారులు నడిచేందుకు వీలుగా కొన్ని కొమ్మలు తొలగించడంతో రాకపోకలకు ఇబ్బంది లేకుండా సాగుతున్నాయి. శుక్రవారం ఉదయం చెట్టు తొలగింపు చేపడతామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

(c) eenadu

సత్తెనపల్లి

•సత్తెనపల్లి •పెదకూరపాడు •మాచర్ల •గురజాల

సత్రశాలలో చురుగ్గా ఏర్పాట్లు

మరమ్మతులు చేసిన రహదారి

రెంటచింతల: పల్నాడులో పురాతన పుణ్యక్షేత్రమైన సత్రశాలలో ఫిబ్రవరి 15న జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు సుమారు రూ.12 లక్షలతో 14 కిలోమీటర్లు సత్రశాల రోడ్డుకు మరమ్మతులు చేశారు. జెట్టిపాలెం పంచాయతీ అధికారుల సహకారంతో ఆలయ ప్రాంగణంలో పిచ్చిచెట్లు తొలగించారు. విద్యుత్తు వినియోగం కోసం ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధం చేశారు. వీధి లైట్లు బిగించారు. 15 అన్నదాన సత్రాల నిర్వాహకులు వేలాది మందికి అన్నదానం చేసేందుకు గదులను శుభ్రం చేయించారు. కృష్ణానదిలో పుణ్యస్నానం చేసేందుకు ఘాట్‌ను సిద్ధం చేశారు.

వైకాపా వదిలేస్తే.. పూర్తి చేశారు

వైకాపా నేతలు అసంపూర్తిగా వదిలేసిన భవనాలను కూటమి నేతలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఉంగుటూరులో గత వైకాపా ప్రభుత్వంలో గ్రామ సచివాలయం, విలేజ్ క్లినిక్, రైతు సేవా కేంద్రాల కోసం భవన నిర్మాణాలను మొదలు పెట్టారు. ఎన్నికల నాటికి పూర్తి కాక పోవడంతో అసంపూర్తిగా ఉన్నా హడావుడిగా ప్రారంభోత్సవాలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ భవనాల పనులు గ్రామానికి చెందిన తెదేపా నేతలు పూర్తి చేశారు. లోపల టైల్స్, రంగులు, సిబ్బంది కూర్చునేలా సౌకర్యాలు, మరుగుదొడ్లు, విద్యుత్తు ఏర్పాట్లు చేశారు. త్వరలో ప్రారంభించనున్నట్లు సర్పంచి మేదరమెట్ల అనురాధ సోమశేఖర్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఉంగుటూరు (అమరావతి)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? పట్టణంలోని రఘురామ్‌నగర్‌లోని కోడెల కార్యాలయం సమీపంలో బహుళ అంతస్తుల భవనం ముందు చెత్త, వ్యర్థాలను పడేస్తున్నారు. మినీ డంపింగ్ యార్డును తలపిస్తోంది. దోమల బెడద ఎక్కువగా ఉంది. చెత్త, వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చాలి. **- స్థానికులు, రఘురామ్‌నగర్.**

✔ చెత్త, వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తాం. **- విజయసారథి, శానిటరి ఇన్‌స్పెక్టర్. – న్యూస్‌టుడే, సత్తెనపల్లి**

ప్రగతి పరుగు.. పట్టణంలో వెలుగు..!

రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు

సత్తెనపల్లి అభివృద్ధికి ఊతమిచ్చిన సీఆర్‌డీఏ

ఇరువైపులా డ్రెయిన్ల నిర్మాణం చేపట్టనున్న నరసరావుపేట రోడ్డు

రఘురామ్‌నగర్, రామకృష్ణాపురం, (సత్తెనపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలో ప్రగతి పరుగు తీసేలా.. దీర్ఘకాలంగా వేధిస్తున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేలా సత్తెనపల్లి అభివృద్ధికి సీఆర్‌డీఏ ఊతమిచ్చింది. రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు సంబంధించి ఏడు పనులు చేపట్టేందుకు రూ.5 కోట్లు మంజూరు చేసింది. గత నెలలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, భూమిపూజలో పాల్గొనేందుకు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ వచ్చారు. ఈ సందర్భంగా పట్టణాభివృద్ధి పనులకు రూ.5 కోట్లు, మున్సిపల్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి మరో రూ.2 కోట్లు నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన మాట మేరకు సీఆర్‌డీఏ నుంచి రూ.5 కోట్లను మంత్రి మంజూరు చేయించారు. వాటితో వెంటనే పనులు చేపట్టేలా మార్గదర్శకాలు విడుదల చేశారు.

చేపట్టబోయే పనులు ఇవే..

పట్టణంలోని నరసరావుపేట రోడ్డులోని చెక్‌పోస్టు వద్ద నుంచి పరివర్తన ఆశ్రమ పాఠశాల వరకు రోడ్డుకు ఇరువైపులా ఆర్‌సీసీ డ్రెయిన్ నిర్మాణం రూ.2 కోట్లతో చేపట్టనున్నారు. 29వ వార్డులోని హిందూ మహాప్రస్థానం నుంచి పాత కంపోస్టు యార్డు వరకు వెట్ మిక్స్ రోడ్డును రూ.50 లక్షలతో నిర్మించనున్నారు. వేద కళాశాల నుంచి నందిగామ డొంక రోడ్డు వరకు(10వ వార్డు) వెట్ మిక్స్ రోడ్డును రూ.25 లక్షలు, 11వ వార్డు రఘురామ్‌నగర్‌లోని డొంక రోడ్డు నుంచి అమరావతి మేజర్ కాల్వ వరకు వరద నీటి కాల్వ డ్రెయిన్‌ను రూ.60 లక్షలు, 23వ వార్డు నరసరావుపేట రోడ్డులో వెంకటపతికాలని వరకు బీటీ రోడ్డును రూ.40 లక్షలు, 29వ వార్డులోని పాతకంపోస్టు యార్డు నుంచి హిందూ మహాప్రస్థానం వరకు ఆర్‌సీసీ డ్రెయిన్‌ను రూ.55 లక్షలు, 10వ వార్డులోని నందిగామ డొంక రోడ్డు నుంచి ఎన్నెస్పీ కాల్వ వరకు బీటీ రోడ్డును రూ.70 లక్షలతో నిర్మించనున్నారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు జరిగేలా మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలని సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు ఆదేశాలు చేశారు.

కూటమి ప్రభుత్వంలోనే నీటి సంఘాలు బలోపేతం

బస్సును ప్రారంభిస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు జానీసైదా

అమరావతి, పిడుగురాళ్ల, పెదకూరపాడు, సత్తెనపల్లి, అచ్చంపేట, క్రోసూరు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంలోనే సాగునీటి సంఘాలు బలోపేతం అవుతాయని తెదేపా జిల్లా అధ్యక్షుడు షేక్ జానీసైదా అన్నారు. రాజధాని అమరావతిలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన నీటి సంరక్షణ, భద్రత, సాగునీటి సంఘాల పాత్ర కార్యక్రమానికి తరలి వెళ్లిన వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. తహసీల్దార్ డానియేలు, డీసీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, మండల తెదేపా అధ్యక్షుడు రాజ పాల్గొన్నారు. ✦ పిడుగురాళ్ల పట్టణం నుంచి డీసీ ఛైర్మన్ గండికోట వెంకటేశ్వర్లు, సాగునీటి సంఘాల అధ్యక్షులు బస్సులో అమరావతి తరలివెళ్లారు. నీటిపారుదలశాఖ ఈఈ రమేష్, డీఈ ఆది నారాయణ తదితరులు ఉన్నారు. ✦ జిల్లా తెదేపా కార్యదర్శి, మండల పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ వడ్లమూడి అప్పారావు, ఇరిగేషన్ ఏఈ పేరం చిరంజీవిరెడ్డి, నేతలు, నీటి సంఘాల అధ్యక్షులు సమావేశానికి తరలి వెళ్లారు. ✦ సాగునీటి రంగం కూటమి ప్రభుత్వంతో బలోపేతం అయ్యిందని కూటమి పార్టీల నాయకులు, సాగునీటి సంఘాల బాధ్యులు శ్రీనివాసరావు, వెంకటకోటయ్య, రమేష్, శంకరరావు అన్నారు. ✦ ప్రత్యేక బస్సులో టీడీపీ శ్రేణులు, అధ్యక్షులు అమరావతి తరలివెళ్లారు. ✦ డీసీల అధ్యక్షులు దూళ్ల సాంబశివరావు, పాపిరెడ్డి, క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ పరిధిలోని సాగునీటి సంఘాల అధ్యక్షులు తరలివెళ్లారు.

పెదకూరపాడు: అమరావతి బయలుదేరిన కూటమి నేతలు

జిగురు అట్టల ఏర్పాటుతో తల్లి పురుగు నివారణ

మిర్చి రైతులకు సూచనలిస్తున్న ఉద్యాన అధికారి

దాచేపల్లి, న్యూస్‌టుడే: మిర్చి పంటకు వ్యాపిస్తున్న నల్ల తామర పురుగు కారణంగా రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న పరిస్థితిపై ఈనాడులో ప్రచురితమైన కథనానికి ఉద్యానవన శాఖ అధికారులు స్పందించారు. గురజాల ఉద్యాన అధికారి వై.మోహన్ దాచేపల్లి మండలంలోని ముత్యాలంపాడు, తంగెడ గ్రామాల్లో మిర్చి తోటలను సిబ్బందితో కలిసి పరిశీలించారు. నీలిరంగు జిగురు అట్టల ఏర్పాటు ద్వారా తల్లి పురుగులను నివారించవచ్చని చెప్పారు. తక్కువ పవర్ మందుల పిచికారీపై రైతులకు సలహాలు ఇచ్చారు. ఏఈవో వంశీ, వీహెచ్‌ఏ జబీన, సైదారెడ్డి, పమ్మి పల్లారెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సమన్వయ సమావేశం

ముప్పాళ్ల, న్యూస్‌టుడే : మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలకు సమన్వయ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. 488 పనులకు సంబంధించి వేతన రూపంలో వెచ్చించిన రూ.4.45 కోట్లు, మెటీరియల్ రూపంలో వెచ్చించిన రూ.2.54 కోట్ల వ్యయం రికార్డులను తనిఖీ బృందాలు పరిశీలించనున్నాయి. సామాజిక తనిఖీలకు వేతనదారులు, ప్రజలు సహకరించాలని ఎంపీడీవో రత్నం, ఏపీవో ఏడుకొండలు కోరారు.

వేర్వేరుగా తరగతులు నిర్వహించాలి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: లైమ్‌సిటీలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసి 77 ఏళ్లు అయ్యింది. ఇది రాష్ట్రంలోనే అత్యధికంగా విద్యార్థులు చదువుతున్న మూడో పాఠశాలగా గుర్తింపు పొందింది. ప్రస్తుతం పాఠశాలలో 1700 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు, వారిలో బాలురు 850, బాలికలు 850 మంది ఉండగా 54మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వసతుల్లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. బాలికలు, బాలురులకు వేరువేరుగా తరగతులు నిర్వహించడం వల్ల కొన్ని సమస్యలు తగ్గే అవకాశం ఉందని, బాలికలకు భద్రత, రక్షణ పెరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రజల ఆరోగ్యం మెరుగుకే స్వర్ణ గ్రామదర్శిని

అచ్చంపేట: మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

మాచవరం: మాట్లాడుతున్న ఎంపీడీవో చిరంజీవి

పిడుగురాళ్ల, బెల్లంకొండ, రెంటచింతల, మాచర్ల పట్టణం, ముప్పాళ్ల, మాచవరం, అచ్చంపేట, క్రోసూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని, ప్రజల ఆరోగ్యం మెరుగుపర్చేందుకే స్వర్ణ గ్రామదర్శిని నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి ఆంజనేయులు చెప్పారు. గురువారం బ్రాహ్మణపల్లిలో జరిగిన స్వర్ణ గ్రామదర్శిని కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ✦ బెల్లంకొండ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో సునిత రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్కే మస్తాన్ షరీఫ్, బెల్లంకొండ సర్పంచి జ్యోతి సముద్రం, గిరిరెడ్డి, గ్రామ పెద్దలు, ఆరోగ్య, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ✦ పల్లె ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతోనే స్వర్ణగ్రామ ఆరోగ్యదర్శిని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి నాగరాజు అన్నారు. రెంటచింతల, గోలి గ్రామ సభల్లో పాల్గొన్నారు. మండలంలో 9 గ్రామాల్లో సభలు జరిగాయి. ✦ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్త వహించాలని తహసీల్దార్ కిరణ్ కుమార్ అన్నారు. మాచర్ల మండలం జమ్మల మడక గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. ✦ మాచర్లలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. మహిళలు, బాలికల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ✦ ఎంపీపీ కళ్లం వీరభాస్కరరెడ్డి ఇరుకుపాలెంలో ఏర్పాటుచేసిన సభలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఆరోగ్యంగా ఉడాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ✦ అచ్చంపేట, క్రోసూరు మండలాల పరిధిలో అన్ని గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. అచ్చంపేటలో మండల ప్రత్యేకాధికారి మస్తానమ్మ, క్రోసూరులో మండల ప్రత్యేకాధికారి కె.శ్రీనివాసులు ప్రారంభించారు. ✦ ✦ ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని చింతలతండా స్పెషల్ ఆఫీసర్ మరియదాసు పేర్కొన్నారు. చింతలతండాలో నిర్వహించిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

మంటలు ఆర్పుతున్న విద్యార్థినికి సూచనలు ఇస్తున్న అగ్నిమాపకశాఖ సిబ్బంది

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు స్థానిక అగ్నిమాపకశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని రామచంద్ర బాలికల పాఠశాలలో గురువారం విద్యార్థులకు ప్రమాద సమయంలో ఎలా వ్యవహరించాలి, మంటలను ఎలా ఆర్పాలి, స్వీయ జాగ్రత్తలు ఎలా పాటించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. వంటగ్యాస్ సిలెండర్, నివాస గృహాల్లో ప్రమాదాల సమయంలో మంటలు ఆర్పడంపై విద్యార్థులకు నేర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ సుబ్బరాయుడు, ప్రిన్సిపల్ గీతాంజలి, అగ్నిమాపకశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఊరు బడిని కాపాడుకుందాం

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం.. మన ఊరి బడిని కాపాడుకుందాం గోడపత్రికను ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పిడుగురాళ్ల ప్రాంతీయశాఖల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. యూటీఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి జి.విజయసారథి మాట్లాడుతూ దేశంలోని అనేకమంది మేధావులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఉన్నత స్థానాలకు ఎదిగారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్.కె.ఖాశింపీరా, జేవీడీ నాయక్, ఎస్ఎన్ దాసు, ప్రసాద్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పైపులు పరిస్తేనే పంటకు నీరు

ఆరుతడి పంటలు సాగు చేస్తున్న రైతులకు సాగర్ కాలువ నుంచి నీరు సమృద్ధిగా అందుతున్నా పంట కాలువల చివరి భూములకు చేరక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గురజాల మండల పరిధిలోని కృష్ణానది ఒడ్డున రైతులు సమాధానంపేట, గొట్టెముక్కల, మిట్టగుడిపాడు, గోలిప్రాంతాల్లో ఆరుతడి పంటలు వేశారు. మిరప, కంది, మొక్కజొన్న పంటలను కాపాడుకోవడానికి అవస్థలు పడుతున్నారు. కుంటలు, కాలువల నుంచి ఆయిల్ మోటార్లు ఏర్పాటు చేసుకుని నీళ్లు తరలించుకోవాల్సి వస్తోంది. ఎకరాకు రూ.4వేల వరకు ఖర్చుచేయాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. – న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

కాలువ ఇలా.. మురుగు పారేదెలా?

మండల పరిధిలోని తేలుకుట్లలోని గొట్టెముక్కల రహదారి పక్కన మురుగు కాలువలో వ్యర్థాలు, పిచ్చిమొక్కలు పేరుకుపోయి మురుగు ముందుకు కదలడం లేదు. దుర్వాసనతోపాటు దోమల వ్యాప్తి పెరిగిందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి మురుగు కాలువలను శుభ్రం చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

చారిత్రక వంతెనకు పొంచిన ప్రమాదం

మాచర్ల-జమ్మలమడక మధ్యలో నిర్మించిన బొంబాయి కంపెనీ వంతెనకు ముప్పు పొంచి ఉంది. గోడలు పిచ్చి మొక్కలతో నిండి గోడలు బీటలు వాలాయి. ఆంధ్రా అన్నపూర్ణగా పిలువ బడే నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రవాహం ఈ వంతెన నుంచే ప్రవహిస్తుంది. ఈ నీరు ఉమ్మడి గుంటూరు జిల్లాతోపాటు ప్రకాశం జిల్లాలకు తాగు, సాగు నీరు అందిస్తోంది. అధికారులు పట్టించుకుని ప్రమాదం జరగకముందే మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మాచర్ల పట్టణం

విద్యార్థుల అభివృద్ధికి క్రీడలు దోహదం

మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న క్రీడాకారులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు అన్నారు. గురువారం పట్టణంలోని చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. పది మండలాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. విద్యాసంస్థల ఏజీఎం డాక్టర్ అంజయ్య, రీజినల్ ఇన్‌ఛార్జి సీహెచ్.సురేంద్ర, ప్రిన్సిపల్ జి.అంజిరెడ్డి, అనిల్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు 33 అర్జీలు

కారంపూడి: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 33 అర్జీలు స్వీకరించారు. అందులో వైకాపా హయంలో కబ్జాకు గురైన భూములు, రెవెన్యూ, సివిల్ కేసులకు సంబంధించినవి ఉన్నాయని వెల్లడించారు.

చర్మకారుడికి సత్కారం

క్రోసూరు: సంత్ గురుదాస్‌జీ జయంతి ఉత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం క్రోసూరులో భాజపా దళిత మోర్చా ఆధ్వర్యంలో చర్మకారుడు యోబును సత్కరించారు. ఎస్సీమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.బ్రహ్మయ్య, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మధుబాబు, మండల భాజపా అధ్యక్షుడు డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

గ్రామస్థులకు సూచనలిస్తున్న సీఐ భాస్కర్, ఎస్సై ఖాసింవలి

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండలం తంగెడ గ్రామంలో రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై సీఐ పి.భాస్కర్, ఎస్సై ఖాసింవలి గ్రామస్థులకు గురువారం అవగాహన కల్పించారు. సీఐ భాస్కర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు పై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు తప్పించుకోవచ్చని సూచించారు. తెలియని లింకులు క్లిక్ చేసి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె విజయవంతానికి వినతి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉల్లిగడ్డల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో జరిగిన కార్మికసంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్‌కోడ్‌లను తీసుకు వచ్చారన్నారు. నాలుగు లేబర్ కోడ్ చట్టాలు, నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో నీలాద్రి రాంబాబు, కొండారెడ్డి చెన్నయ్య, ముత్యాల వరప్రసాద్, గంజి ఆంజనేయులు, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో స్థిరమైన ఆదాయం

పీహెచ్‌డీ విద్యార్థులకు వివరిస్తున్న మౌనిక

బెల్లంకొండ, న్యూస్‌టుడే : ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ పెట్టుబడితో స్థిరమైన దిగుబడి, ఆదాయం సాధించుకోవచ్చని ప్రకృతి వ్యవసాయ స్టేట్ ఆఫీసర్ మౌనిక అన్నారు. గురువారం మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు అవుతున్న సూర్యమండలం నమూనాలను ఇతర రాష్ట్రాల పీహెచ్‌డీ విద్యార్థులతో కలిసి పరిశీలించారు. వివిధ విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు యశ్వంత్, స్వాతి, శృతి, రంజన్, రైతు తిరుపతమ్మ పాల్గొన్నారు.

తిరుమల ప్రతిష్ఠ దెబ్బతీసినందుకే 11 సీట్లు

ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ముందు మాట్లాడుతున్న జనసేన నాయకులు

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: మహాపాపం నిజం అంటూ పట్టణంలోని పార్కు సెంటర్లో గురువారం ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ నాయకులు బూసా రామాంజనేయులు మాట్లాడుతూ కలియుగ దైవం తిరుమల వేంకటేశ్వరస్వామి ప్రతిష్ఠను దెబ్బతీసినందుకే వైకాపాకు 151 స్థానాల నుంచి 11 వచ్చాయని ఎద్దేవా చేశారు. 68.17 లక్షల కిలోల కల్తీనెయ్యి వినియోగించి కోట్లాది లడ్డూలు తయారీ చేసి భక్తుల మనోభావాలు దెబ్బ తీశారన్నారు. అసలు ఆవుపాలే లేకుండా నెయ్యి ఎలా తయారు చేస్తారని విమర్శించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూటీఎఫ్ పోస్టుకార్డు ఉద్యమం

దాచేపల్లి: దాచేపల్లి పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో 12 పీఆర్‌సీ అమలు, పెండింగ్ బకాయిల చెల్లింపులు, ఉపాధ్యాయుల ఆర్థిక డిమాండ్ల పరిష్కారానికి యూటీఎఫ్ ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమాన్ని గురువారం ప్రారంభించారు. పోస్టుకార్డులను ఆవిష్కరించారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసమే ప్రారంభించామన్నారు. వి.నాగేశ్వరావు, ఆనంద్ కుమార్, యేసయ్య, శ్రీనివాసరావు, రాంబాబు, మోజెస్, కొండలు, వాసు, సోమశేఖర్ పాల్గొన్నారు.

నోటీసులు చూశారు.. చెల్లింపు మరిచారు..!

పెదకూరపాడు నియోజకవర్గంలో పేరుకుపోయిన పన్ను బకాయిలు

అమరావతి, ధరణికోట, అచ్చంపేట, న్యూస్‌టుడే: పంచాయతీల్లో ఇంటి పన్నుల బకాయిలు పేరుకుపోయి గ్రామాల ప్రగతికి ఆటంకంగా మారింది. పెదకూరపాడు నియోజవర్గంలోని ఐదు మండలాల్లోని 104 గ్రామ పంచాయతీల్లో రూ.6.8 కోట్ల మేర బకాయిలు వసూలు చేయాల్సి ఉంది. ఉన్నతాధికారులు ఒత్తిడి చేసిన సమయంలో మాత్రమే కింది స్థాయి సిబ్బంది పన్నులు వసూళ్లపై దృష్టి పెడుతున్నారు. పన్నులు వసూలు చేయాల్సిన అధికారులు, సిబ్బంది డిమాండ్ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఆ పన్నుల ద్వారా పంచాయతీ అభివృద్ధికి దోహదపడే అంశాలను ప్రజలకు వివరించక పోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. నియోజకవర్గంలోని అమరావతి, పెదకూరపాడు, అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ మండలాల్లో ఇంటి పన్నులు వసూలు కోసం సిబ్బంది డిమాండ్ నోటీసులు ఇచ్చారు. అందులో మార్చి 31వ తేదీ లోపు వసూలు పూర్తి చేయాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అక్రమాలకు తావు లేకుండా స్వర్ణపంచాయతీ యాప్‌లో పన్నులు చెల్లించేలా ఆన్‌లైన్ విధానం అమలులోకి తీసుకొచ్చినా బకాయిలు ఉండటంపై విమర్శలు వస్తున్నాయి.

అచ్చంపేటలో అత్యల్పం

అచ్చంపేట మండలంలో అత్యల్పంగా 18 శాతం మాత్రమే పన్నులు వసూలు చేశారు. అమరావతి 25, క్రోసూరు 24, పెదకూరపాడు 47, బెల్లంకొండ 30 శాతం చొప్పున ఇప్పటి వరకు ఇంటి పన్నులు వసూలు చేశారు. ఫిబ్రవరి 15 నాటికి 100 శాతం వసూలు చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలు ఉన్నా వసూలు శాతాలు మాత్రం పెరగడం లేదు. దీనిపై అమరావతి ఈవోపీఆర్డీ పద్మజను వివరణ కోరగా ఆన్‌లైన్ చెల్లింపులను ప్రోత్సహిస్తున్నామని, ప్రజలకు అవగాహన కల్పించి 100 శాతం వసూళ్లకు కృషి చేస్తున్నామని చెప్పారు.

ఏఎంవోగా ఉద్యోగోన్నతి

నాదెండ్ల (చిలకలూరిపేట (గ్రామీణ): నాదెండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీహెచ్‌ఈవోగా పనిచేస్తున్న ఎం.భూపతిరావు ఏఎంవోగా పదోన్నతి పొందారు. మాచర్ల మలేరియా కార్యాలయంలో ఏఎంవోగా శుక్రవారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయనను పీహెచ్‌సీ వైద్యాధికారి జ్ఞానేశ్వరి, సిబ్బంది అభినందించారు.

బాధితుడికి ఆర్థిక సాయం

పిడుగురాళ్ల: జానపాడు గ్రామానికి చెందిన తెదేపా మైనార్టీ నాయకుడు గురజాల ఇమాం సాకు తెదేపా నాయకులు రూ.పదివేలు నగదు, క్వింటా బియ్యం, సరుకులు అందజేశారు. బాధితుడికి ఈమధ్య ఓపెన్‌హార్ట్ సర్జరీ చేశారు, భార్యకు పక్షవాతం వచ్చింది. విషయం తెలిసి మాజీ ఎంపీపీ చింతలపూడి రాంమూర్తి, జానపాడు తెదేపా అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసరావు, దియ్యా వెంకటేశ్వర్లు ఆర్థిక సాయం అందజేశారు.

వివాదాస్పద స్థలాల పరిశీలన

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: మాచర్ల పట్టణంలో అక్రమ కట్టడాలు తొలగించేందుకు గురువారం మున్సిపల్ కమిషనర్ వేణుబాబు రాయవరం కూడలి నుంచి చంద్రవంక వంతెన వరకు వివాదాస్పదంగా ఉన్న స్థలాలను పరిశీలించారు. ఇళ్లు, దుకాణాల యజమానులకు ప్రభుత్వ భూమి హద్దులు తెలుపి కొలతలు వేయించారు. ఇప్పటికే నోటీసులు అందించినా స్పందన లేని వారి షాపులు, ఇళ్లను జేసీబీల సాయంతో తొలగింపు కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించారు.

కారు ఢీకొని ఆటో డ్రైవర్‌కు గాయాలు

ముప్పాళ్ల: రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్‌కు గాయాలైన సంఘటన సత్తెనపల్లి- నరసరావుపేట ప్రధాన రహదారిపై గురువారం చోటుచేసుకుంది. సత్తెనపల్లికి చెందిన మాబుజాని ఉల్లిపాయలు విక్రయించేందుకు దమ్మాలపాడు వైపునకు ఆటోలో వెళ్తున్నాడు. ఎదురుగా వచ్చిన కారు ఆటోను ఢీకొని పక్కనే ఉన్న పొలాల్లో పడిపోయింది. గాయాలైన ఆటోడ్రైవర్‌ను సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి.

భూసార పరీక్షలతో అధిక దిగుబడులు

ప్రకృతి విభాగ సిబ్బందికి సూచనలు ఇస్తున్న నందకుమార్

పెదకూరపాడు, న్యూస్‌టుడే: నేల స్వభావం, పోషకాల స్థాయిని గుర్తించడం ద్వారా ఎరువుల వాడకాన్ని తగ్గించి సాగు ఖర్చును తగ్గించుకోవచ్చని జిల్లా భూసార పరీక్షల కో-ఆర్డినేటర్ నందకుమార్ అన్నారు. గురువారం పెదకూరపాడులో వాణిజ్య పంటలు సాగుచేస్తున్న పంట పొలాల్లో మట్టి పరీక్షల నమూనాలు సేకరించారు. రైతులు సమీపంలోని రైతు భరోసా కేంద్రాలలో సాయిల్ హెల్త్ కార్డులు పొందాలని సూచించారు.

రైతు మృతి బాధాకరం

నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

రెంటచింతల, న్యూస్‌టుడే: మంచికల్లులో విద్యుదాఘాతానికి గురైన రైతు రావెళ్ల చెంచయ్య మృతి బాధాకరమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుగ్గవాగు డ్యాంలో విద్యుత్తు మోటారు మరమ్మతుల సందర్భంగా ప్రమాదంలో చనిపోయిన బాధితుడికి గురువారం మంచికల్లు వెళ్లిన ఎమ్మెల్యే నివాళి అర్పించారు. కుటుంబీకులను ఓదార్చారు. పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట తెదేపా నేతలు మట్టయ్య, వెంకట్రామిరెడ్డి, శివ, పుల్లయ్య తదితరులున్నారు.

ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

భూమిపూజ చేస్తున్న బాపిరాజు, ఆశీర్వాదం తదితరులు

పెదపాలెం (అచ్చంపేట) న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెదేపా జిల్లానేత పి.బాపిరాజు, మండల తెదేపా అధ్యక్షుడు ఆశీర్వాదం పేర్కొన్నారు. గురువారం మండలంలోని పెదపాలెంలో రూ.53లక్షలతో నిర్మించే ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణానికి గ్రామానికి చెందిన నెల్లూరి శ్రీను పదిసెంట్ల స్థలం దానం చేశారు. కార్యక్రమంలో మండల పీహెచ్‌సీ వైద్యాధికారి రాంబాబునాయక్, మాజీ సర్పంచి నెల్లూరి చిన్నవెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

భజే నారసింహం

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీ నరసింహునికి గురువారం ముడుపుల పూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మూల విరాట్‌ను పూలు, తులసిమాలలతో అలంకరించారు.

పనులు.. పన్నులే లక్ష్యం

పీఆర్, ఆర్డీ కమిషనరు కృష్ణతేజ ఆదేశం

గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న కమిషనరు కృష్ణతేజ

పార్వతీపురం, న్యూస్‌టుడే: పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరు కృష్ణతేజ గురువారం జిల్లాలో పర్యటించారు. ఉదయం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ భవనంలో డ్వామా సిబ్బందితో సమావేశమై, మాట్లాడారు. ఉపాధిహామీ పథకం రానున్న ఆర్థిక సంవత్సరం నుంచి జీరామ్‌జీగా కొత్త నిబంధనలతో అమలు లోకి వస్తున్న నేపథ్యంలో ఈఏడాది చేపట్టిన పనులు మార్చి 15 నాటికి పూర్తి చేసి, బిల్లులు అప్‌లోడ్ అయ్యేలా ప్రగతి చూపాలని ఆదేశించారు. బిల్లులు సమర్పించకపోతే సంబంధిత ఉద్యోగులే దానికి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. జిల్లాలో గతంలో తీసుకున్న పనుల్లో కొన్నింటిని తొలగించారని, తొమ్మిది వేలు మాత్రమే ఉండేలా చూడాలని డ్వామా పీడీ రామచంద్రరావుకు సూచించారు. పంచాయతీ వనరుల కేంద్రం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. దీని పూర్తికి మరో రూ. 40 లక్షలు అవసరమని జిల్లా పీఆర్ ఇంజినీరింగ్ అధికారి వీఎస్ నగేష్ కమిషనరును కోరారు. జడ్పీ నిధుల నుంచి మంజూరు చేయాలని జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వాహక అధికారి బి.సత్యనారాయణను ఆదేశించారు. ఆపై గెడ్డలుప్పి రహదారి పనులను కమిషనరు పరిశీలించారు. పీఆర్ ఇంజినీరింగు అధికారి నగేష్‌బాబు, డీఎల్‌డీవో రమేష్‌రామన్ తదితరులు పాల్గొన్నారు.

శతశాతం జరగాలి: జిల్లాలో మార్చి 15 నాటికి పంచాయతీల్లో పన్నుల వసూలు శతశాతం చేయాల్సిందేనని కమిషనరు కృష్ణతేజ స్పష్టం చేశారు. పట్టణంలోని ఒక ప్రైవేటు హాలులో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై, మాట్లాడారు. లక్ష్యాల మేరకు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. డీపీవో టి.కొండలరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

నాడి పట్టేదీ.. నడిపించేదీ ఒక్కరే

- ఆయుష్ ఆసుపత్రుల్లో దుస్థితి
- ఖాళీగా దిగువస్థాయి ఉద్యోగుల పోస్టులు

పేరుకే ఆయన వైద్యుడు.. కానీ ఆసుపత్రి భవనం తాళాలు తీసేది.. రోగులు వస్తే ఓపీ చీటీ రాసేది.. ఆపై వారి నాడి పట్టి మందుల రాసేది.. చివరికి ఆ ఆయుర్వేద గుళికల మందు ద్రావణంలో కలిపి ఇచ్చేది.. ఆ వివరాలన్నీ దస్త్రాల్లో నమోదు చేసేది ఆయనే. పరిసరాలు చెత్తతో నిండితే శుభ్రం చేయాల్సిన, చేయించుకోవాల్సిన బాధ్యత ఆయనదే. ఆయుష్ ఆసుపత్రుల్లో పరిస్థితి ఇది. కింద స్థాయి సిబ్బంది నియామకాలు లేక ఇటు రోగులు, అటు వైద్యులు ఇబ్బందులు పడుతున్నారు.

రోగులకు ఇచ్చేందుకు హోమియో మందు కలుపుతున్న వైద్యురాలు

జిల్లాలోని 15 మండలాల పరిధిలో తొమ్మిది ఆయుర్వేదం, నాలుగు హోమియో వైద్యశాలలున్నాయి. వైద్యులు, సిబ్బంది పోస్టులు భర్తీకాక ఇటీవల వరకు మూడొంతులు మూతపడ్డాయి. ఎట్టకేలకు గతేడాది జాతీయ ఆయుష్ మిషన్ ద్వారా వైద్యుల పోస్టులను భర్తీ చేశారు. వైద్యులు అందుబాటులో ఉండటంతో ఆయుర్వేదంపై ఆసక్తితో రోగులు వస్తున్నారు. పల్లె ప్రాంతాల్లో రోజుకు 20 నుంచి 30 వరకు ఓపీ ఉంటోంది. అదే పట్టణ ప్రాంతాలు, పెద్ద మండలాల్లో 30 నుంచి 40 వరకు రోగులు ఓపీకి వస్తున్నారు. ఇంత వరకు బాగున్నా.. ఆయా చోట్ల సిబ్బంది లేక అన్నీ పనులు వైద్యుడే చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

150 మంది అవసరం

ప్రతి కేంద్రంలో మెడికల్ అధికారి, కాంపౌండర్, నర్సింగ్ స్టాఫ్ తప్పనిసరిగా ఉండాలి. అదే జిల్లా ఆసుపత్రిలోని హోమియో వైద్యశాలకు డాక్టరు, ఏఎన్ఎం, కాంపౌండర్, నర్సింగ్ ఆర్డర్లీ(ఎన్‌వో) క్లాస్-4, పార్ట్‌టైం స్లీపర్ ఉండాలి. ఇక్కడ కూడా ప్రస్తుతం డాక్టర్, ఎన్‌వో మాత్రమే ఉన్నారు. దీంతో రోగులను చూడటం, గుళిక, పొడి మందులు కట్టడం, దస్త్రాల పనులు అన్నీ వైద్యాధికారి చేసుకుంటున్నారు. పల్లె ప్రాంతాల్లో ముగ్గురు స్టాఫ్ ఉండాలి. చాలాచోట్ల వైద్యులు ఒక్కరే ఉన్నారు. జిల్లాకి 150 మంది వరకు దిగువ స్థాయి సిబ్బంది అవసరం ఉంది.

వీరే ఎక్కువ

కేంద్ర ప్రభుత్వం హోమియో, ఆయుర్వేదం, యునాని.. అన్నింటినీ ఒకే గొడుగు కిందకు తెస్తూ ఆయుష్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు(బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు, ఆయాసం తదితర) ఎక్కువగా ఈ వైద్యానికే మొగ్గు చూపుతున్నారు. జిల్లాలో పార్వతీపురం ఆసుపత్రి, గరుగుబిల్లి, భాసూరు, తలవరంలో హోమియో, బూర్జ, దుగ్గేరు, సాలూరు, మక్కువ, రస్తాకుంటుబాయి, జియ్యమ్మవలస, నీలానగరం, సీతంపేట తదితర చోట్ల ఆయుర్వేద వైద్యశాలలున్నాయి.

త్వరలో భర్తీ: సిబ్బంది నియామకాల కోసం ఉన్నతాధికారులు నివేదికలు అడిగారు. జిల్లాకు సంబంధించి అవసరమైన ప్రతిపాదనలు చేశాం. త్వరలో పోస్టుల భర్తీకి అవకాశం ఉంది. ఎక్కడా సేవలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. - శ్రీనివాస్, ఆర్డీడీ, విశాఖపట్నం

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో..

నేడు ఉమ్మడి జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు

విజయనగరం విద్య, న్యూస్‌టుడే: ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల విద్యార్థులకు ఉమ్మడి జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీలు జరగనున్నాయి. విజయనగరం ఎస్వీ బంగ్లా సమీపంలో శ్రీ చైతన్య డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు ఇవి ప్రారంభం కానున్నాయి. విజయనగరం, గజపతినగరం, బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం, పాలకొండ, రాజాం కేంద్రాల్లోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొంటారు. గత నాలుగు నెలలుగా ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో ప్రాంతీయ స్థాయి పోటీలు జరిగాయి. నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది బహుమతులందుకుని 84 మంది జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. వారంతా శుక్రవారం ఉదయం 9 గంటలకు కేంద్రానికి చేరుకోవాలి. విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

న్యూస్‌టుడే, పార్వతీపురం

నిధులిస్తేనే నిర్మాణాలు సాగేది..

ఏళ్లుగా అసంపూర్తిగా భవనాలు

జిల్లాలో ప్రజాధనంతో తలపెట్టిన భవన నిర్మాణాలు దాదాపు అన్నీ మధ్యలో ఆగిపోయాయి. వీటిపై కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు. మరిన్ని నిధులను విడుదల చేస్తే ఇవి అందుబాటులోకి వస్తాయి. ఆ మేరకు చర్యలు లేక చేపట్టినవి కూడా పాడైపోతున్నాయి.

గత తెదేపా ప్రభుత్వ హయాంలో సుమారు ఎనిమిదేళ్ల క్రితం అంగన్‌వాడీ కేంద్రాలు, వైకాపా ప్రభుత్వ హయాంలో 2020-21లో తలపెట్టిన సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు.. ఇలా ప్రతి వ్యవస్థలో అసంపూర్తి నిర్మాణాలు ఏళ్లుగా కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం కొంత మొత్తం ఇస్తే నిర్మాణాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

బలిజిపేట మండలం గంగాడ పంచాయతీ భవనంపై 2020లో చేపట్టిన సచివాలయ నిర్మాణం ఇది. బిల్లుల సమస్యతో పనులు ఆగాయి.

- ఈ కేంద్రాలు పూర్తయ్యే పరిస్థితులు కనిపించడం లేదు. సుమారు ఎనిమిదేళ్ల క్రితం ఐసీడీఎస్ నుంచి రూ.2 లక్షలు, పీఆర్ నుంచి రూ.3 లక్షలు మంజూరు చేశారు. ఇప్పుడు రూ.5 లక్షలు ఖర్చు చేసినా పూర్తయ్యే పరిస్థితిలో లేవు.
- గత ప్రభుత్వం 2020 నాడు-నేడులో 113 భవనాలు మంజూరు చేసింది. ఇన్నేళ్లయినా ఒక్కటీ పూర్తి కాలేదు. నిధుల ఖర్చు చూపించాలనే తపనతో పునాదు లైనా వేయకుండానే టైల్స్, మార్బుల్స్ కొనుగోలు చేశారు. కొన్నిచోట్ల ఇనుము కొన్నారు. ఇవన్నీ ఎక్కడ ఉన్నాయి? వీటికి లెక్కా పత్రం ఏమీ లేదు.

కార్యాలయం	మొత్తం	భవనాల మంజూరు	కేటాయింపు (రూ.కోట్లలో)	మధ్యలో ఆగినవి	కావాల్సిన నిధులు (రూ.కోట్లలో)
సచివాలయాలు	531	311	135.60	189	56.79
ఆర్ఎస్‌కే	301	301	72.05	201	35.77

- నాబార్డు కింద 131 మంజూరయ్యాయి. 11 మాత్రమే పూర్తయ్యాయి.
- ఏపీఐపీ కింద 39 మంజూరయ్యాయి. 11 పూర్తి చేశారు.
- జిల్లా మొత్తంపైన అంగన్‌వాడీ కేంద్రాలు పూర్తిచేయాలంటే రూ.20.20 కోట్లకు పైగా నిధులు అవసరం.

నిధులొస్తే.. పూర్తి చేస్తాం

'ప్రస్తుతానికి సచివాలయాలు, ఆర్ఎస్‌కేల నిర్మాణాలు నిలిచిపోయాయి. నిధులు మంజూరైతే పూర్తి చేస్తాం. పూర్తయినవి అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నాం' అని పీఆర్ ఇంజినీరింగు అధికారి నగేష్‌బాబు చెప్పారు. 'అంగన్‌వాడీ భవనాల పూర్తికి నిధుల అవసరాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశాం'' అని జిల్లా మహిళా సంక్షేమాధికారిణి కనకదుర్గ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలదీ అదే దారి: ● వివిధ పథకాల కింద మంజూరైనవి: 830 ● పూర్తి: 237 ● ప్రగతిలో ఉన్నవి: 272 ● ప్రారంభం కానివి: 321

12న జేఎన్‌టీయూలో ఉద్యోగ మేళా



గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఉపకులపతి, రిజిస్ట్రార్ తదితరులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయంలో ఈనెల 12న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య వి.వి.సుబ్బారావు తెలిపారు. జేఎన్‌టీయూజీవీ, నిర్మాణ్ ఆర్గనైజేషన్- ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపికలు జరుగుతాయన్నారు. గురువారం రిజిస్ట్రార్ జి.జయసుమతో కలిసి సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. అభ్యర్థులను ముఖాముఖికి సిద్ధం చేసేందుకు ఈనెల 9 నుంచి 11 వరకు ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు రూ.100 రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించి వివరాలు నమోదు చేసుకోవాలని, విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, దరఖాస్తుతో హాజరుకావాలని సూచించారు.

అర్హులు: ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్
పాల్గొనే కంపెనీలు: మేధా సర్వో, రాయల్ ఎన్‌ఫీల్డ్, టాటా ఎలక్ట్రానిక్స్, వోల్టాస్, కియా మోటార్స్, హ్యుందాయ్, యోకోహామా..
ఉద్యోగాలివే: ట్రైనీ, అసెంబ్లీ ఆపరేటర్, ఆపరేటర్, ఎన్ఏపీఎస్ ట్రైనీ
జీత భత్యాలు: రూ. 11,400- రూ. 21,000
ఉద్యోగాలు కల్పించే ప్రదేశాలు: ఏపీ, తమిళనాడు, కర్ణాటక

ఐటీఐలో 7న..: విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరంలోని వీటీ అగ్రహారంలో ఉన్న ప్రభుత్వ ఐటీఐలో నిరుద్యోగ అభ్యర్థులకు ఈనెల 7న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఉపాధి కల్పన విభాగం జిల్లా అధికారి ఆర్.వహీదా ఓ ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ విద్యార్హతలు కలిగినవారు ధ్రువపత్రాలు, ఆధార్‌కార్డు, బయోడేటా ప్రతులతో హాజరవ్వాలని సూచించారు. ముందుగా www.employment.ap.gov.in, www.ncs.gov.in వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

జిల్లా.. జలపాతాల ఖిల్లా

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మన్యం జిల్లా జలపాతాల ఖిల్లా అని, వాటిని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సాలూరు మండలం కొదమ పంచాయతీ శిఖరాగ్ర గ్రామం లొద్ద సమీపంలోని మహాలొద్ద జలపాతం వద్ద ఏర్పాటు చేసిన వెదురు నిర్మాణాలను కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఈ గ్రామానికి రూ.6 కోట్లతో రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం పర్యాటకుల సౌకర్యార్థం నిర్మించనున్న అతిథి గృహానికి శంకుస్థాపన చేశారు. పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏల పీవోలు యశ్వంత్‌కుమార్, స్వప్నిల్ జగన్నాథ్, సబ్ కలెక్టర్ వైశాలి, డీఎఫ్‌వో ప్రసూన, ఐటీడీఏ ఈఈ మణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న మంత్రి సంధ్యారాణి

ప్రతిఒక్కరూ అక్షరాస్యులు కావాలి

కేంద్రంలోని వాలంటీర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి

మక్కువ, న్యూస్‌టుడే: చదువుకునేందుకు వయసుతో సంబంధం లేదని, ప్రతిఒక్కరూ అక్షరాస్యులు కావాలని కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో వయోజన విద్యా కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు మక్కువ మండలంలోని పాపయ్యవలసలోని అక్షరాస్యతా కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో తరగతులు నిర్వహిస్తున్న తీరు, అభ్యాసకుల హాజరు, బోధనా పద్ధతులను పరిశీలించారు. వాలంటీర్లకు పలు సూచనలు చేశారు. డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించాలన్నారు. జేసీ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా విద్యాశాఖాధికారులు ఆయన వెంట ఉన్నారు.

ఏఎస్ఐకు 'విశిష్ట రైల్ సేవా పురస్కారం'

కొత్తవలస, న్యూస్‌టుడే: అత్యుత్తమ దర్యాప్తు సామర్థ్యం, సమగ్ర నేర నిరోధక నైపుణ్యం, ప్రయాణికుల రక్షణ, రైల్వే ఆస్తుల భద్రత తదితర సేవల్లో చూపిన అంకిత భావానికి కొత్తవలస రైల్వే రక్షణ దళం(ఆర్పీఎఫ్) సహాయ సబ్ ఇన్‌స్పెక్టర్ కిల్లి ఉమామహేశ్వరరావు 'విశిష్ట రైల్ సేవ పురస్కారం-2025' అందుకున్నారు. భువనేశ్వర్‌లోని ఈస్ట్‌కోస్ట్ రైల్వే ప్రధాన కార్యాలయంలో బుధవారం రాత్రి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రైల్వే జీఎం పరమేశ్వర్ ఫంక్వాల్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఐసీ/పీసీఎస్సీ అశోక్ బోరా, సీనియర్ డీఎస్పీ అజయ్ దుబే తదితరులున్నారు.



(c) eenadu

ప్రధాన మార్గం.. అడ్డంకులతో కష్టం

వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్న విజయనగరం-పాలకొండ రహదారి

న్యూస్‌టుడే-గరివిడి/చీపురుపల్లి

విజయనగరం-పాలకొండ ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి... విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాలతో పాటు ఒడిశాకు రాకపోకలకు కీలకమైన మార్గమిది. ఏళ్లుగా విస్తరణకు నోచుకోలేదు సరికదా అధ్వానంగా తయారైంది. ప్రస్తుతం రోడ్డు వెడల్పు 5.50 మీటర్ల నుంచి 14 మీటర్ల వరకే ఉండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది. ప్రమాదాలకు కారణమవుతోంది.

70 కి.మీ పొడవు గల ఈ రాష్ట్ర రహదారిని ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యంతో నాలుగు వరుసలుగా విస్తరించాలని ప్రభుత్వం భావించింది. ర.భ.శాఖ రూ.642 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు రూపొందించింది. దీనిపై ఓ సలహా సంస్థ ద్వారా అధ్యయనం చేయించగా పీపీపీ విధానంలో విస్తరిస్తే.. గుత్తేదారులకు గిట్టుబాటు కాదని, వయబులిటీ గ్యాప్ ఫండ్‌గా ప్రభుత్వం ఎక్కువ నిధులు వెచ్చించాల్సి ఉంటుందన్నారు. భూసేకరణకు ఎక్కువ చెల్లించాలని నివేదించడంతో విస్తరణకు అవకాశం లేకుండా పోయింది. జాతీయ రహదారిగా ఉన్నతీకరించాలన్న మరో ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉండడంతో దానికైనా మోక్షం లభిస్తుందో లేదో చూడాలి.

ఎన్‌హెచ్‌గా అభివృద్ధికి ప్రతిపాదించాం... ఈ రోడ్డును పీపీపీ విధానంలో విస్తరించాలన్న ప్రతిపాదనకు వాణిజ్య పరంగా వయబులిటీ లేదని తొలిదశలో అవకాశం రాలేదు. జాతీయ రహదారిగా ఉన్నతీకరించాలన్న ప్రతిపాదన పంపాం. రెండో దశలో విస్తరణకు అవకాశం ఉంటుందని భావిస్తున్నాం. - రవిశేఖర్, డీఈ, ర.భ.శాఖ.

విజయనగరం-పాలకొండ రోడ్డు విస్తరణ

సాధ్యం కాదని తేల్చడంతో నిరాశ

అప్పుడలా.. ఇప్పుడిలా

2016లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలోనే ఈ రోడ్డును పీపీపీ విధానంలో విస్తరించడానికి చర్యలు చేపట్టారు. అదే ఏడాది డిసెంబరు 8న రూ.613.91 కోట్లతో నిర్మించడానికి అనుమతులిచ్చారు. కి.మీ నిర్మాణానికి రూ.5.42 కోట్లు అవుతుందని డీపీఆర్‌ను సిద్ధం చేశారు. ఈ రహదారిలో చీపురుపల్లి, గరివిడి, నెల్లిమర్ల, రాజాం పట్టణాల వద్ద బైపాస్‌లు నిర్మించాలని ప్రతిపాదించారు. టెండర్లు పిలవగా గుత్తేదారులు ముందుకు రాకపోవడం, 2019లో ఎన్నికలు రావడంతో ప్రక్రియ నిలిచిపోయింది.

ఏళ్లుగా ఎదురుచూపు

విజయనగరం-పాలకొండ మీదుగా ఒడిశా రాష్ట్రం హడ్డుబంగి వరకు ఉన్న రోడ్డును అభివృద్ధి చేయాలన్న డిమాండు కొన్నేళ్లుగా ఉంది. ఈ మార్గంలో విజయనగరం, నెల్లిమర్ల, గరివిడి, చీపురుపల్లి, రాజాం, పాలకొండ వంటి ప్రధాన పట్టణాలున్నాయి. ఇవన్నీ పారిశ్రామికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందుతున్నాయి. 2018 ట్రాఫిక్ గణన ప్రకారం ఈ రోడ్డుపై రోజుకు నాలుగు చక్రాల వాహనాలు 22,443 వరకు తిరుగుతున్నాయి.

పరుగులో అదరహో...

పరుగు తీస్తున్న ఎడ్లు

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని నల్లబిల్లి గ్రామంలో మల్లికార్జునస్వామి జాతర సందర్భంగా గురువారం సాయంత్రం నిర్వహించిన ఎడ్లబళ్ల పరుగు పోటీలు ఉత్సాహంగా సాగాయి. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల నుంచి 14 జతల ఎడ్లు పోటీలో పాల్గొన్నాయి. అర్జునగిరికి చెందిన పరవాడ నాయుడు, నర్సయ్యపేట నివాసి ముమ్మన రామకృష్ణ, దేవరపల్లి నుంచి వచ్చిన జైవీరంజనేయ ఎడ్లు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. వారికి రూ.15వేలు, రూ.13, రూ.12 నగదు బహుమతులను గ్రామపెద్దలు నాగిరెడ్డి మురళీ, బోజంకి మహేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అందించారు.

సాలూరులో అనిశా సోదాలు

సాలూరు, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ శాఖ విశ్రాంత ఎస్ఈ కె.శ్రీనివాసరావుపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించి గురువారం సాలూరులోని ఆయన బంధువు నారాయణరావు ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం వరకు బంధువుల నుంచి పలు వివరాలు సేకరించారు. ఆయనకు సంబంధించిన ఆస్తి పత్రాలు ఏమైనా ఉన్నాయా? తనిఖీలు చేశారు. విశాఖపట్నం అనిశా అధికారులు ఈ సోదాలు చేశారు.

లాటరీ విధానంలో 11 బార్లకు లైసెన్సులు

లాటరీ తీస్తున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో 11 బార్ల కేటాయింపునకు సంబంధించి గురువారం నగరంలోని కలెక్టరేట్‌లో అధికారులు లాటరీ తీశారు. రెండు రౌండ్లలో సాగిన ప్రక్రియలో 6 బల్లలను ఏర్పాటు చేశారు. ఒక్కో బల్ల వద్ద తహసీల్దారు, స్టేషన్ హౌస్ అధికారి ఉన్నారు. కలెక్టర్ రాంసుందర్ రెడ్డి యజమానితో పాటు రిజర్వ్ కింద మరో ఇద్దరి పేర్లను వెల్లడించారు. 62 దరఖాస్తుల ద్వారా రూ.3.10 కోట్ల రుసుము వసూలైనట్లు అబ్కారీ శాఖ కమిషనర్ బి.శ్రీనాథుడు తెలిపారు. ఉప కమిషనర్ వై.శ్రీనివాస చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా కేటాయింపు

మన్యంలో లాటరీ తీస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి హేమలత, అబ్కారీ అధికారులు

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో కొత్తగా మంజూరైన నాలుగు బార్లకు గురువారం లాటరీ పద్ధతిన నిర్వాహకులను ఖరారు చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత ఈ ప్రక్రియ పూర్తి చేశారు. పార్వతీపురంలో మూడు, సాలూరులో ఒక బారుకు లైసెన్సులు పొందేందుకు 20 దరఖాస్తులు వచ్చాయని ఆమె తెలిపారు. అందులో ఎవరికి బారు నిర్వహణ అవకాశం వచ్చిందో ప్రకటించామని, అంతా పారదర్శకంగా జరిగినట్లు వెల్లడించారు. అబ్కారీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆశలు చిగురించేలా.. పంట పండేలా

న్యూస్‌టుడే, బొబ్బిలి

జిల్లాలో ఈ ఏడాది మామిడి పూత విరగ్గాసింది.. తోటలు పూత, పచ్చదనంతో కళకళలాడుతున్నాయి.. ఇది కీలక దశ అని.. అప్రమత్తంగా ఉంటే ఆశించిన ఫలితాలు సాధించొచ్చని ఉద్యానశాఖాధికారులు చెబుతున్నారు. అయితే గత కొన్నేళ్లుగా వాతావరణంలో మార్పులు, తెగుళ్ల బెడద, ధరల పతనం కారణంగా మామిడి రైతులు తీవ్ర నష్టాలు చవిచూశారు. దిగుబడులు తగ్గాయి.. దీంతో చివరి దశలో ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో నూజివీడు శాస్త్రవేత్తలతో జిల్లా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

బాడంగి మండలంలో ఆశాజనకంగా మామిడిపూత

గతేడాది తెగుళ్లతో మామిడి రైతులకు నష్టం

ప్రత్యేక కార్యక్రమాలు

ఈ ఏడాది ఉపాధి పథకంలో రైతులకు ఉచితంగా మొక్కలు ఇవ్వడంతో సాగు విస్తీర్ణం పెరిగింది. గత సీజన్‌లో అనుభవాల దృష్ట్యా పంటలకు నష్టం కలగకుండా ఉండేందుకు నూజివీడుకు చెందిన శాస్త్రవేత్తల ద్వారా రైతులకు అవగాహన కల్పించేందుకు సదస్సుల నిర్వహణకు ఉద్యానశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఈ సాగు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. మార్చి నెలాఖరు నుంచి జూన్ వరకు పంట కోతలు ఉంటాయి. ఆలోగా నష్ట నివారణ చర్యలు చేపడితే.. హెక్టారుకు 8-9 టన్నుల దిగుబడి సాధించవచ్చని చెబుతున్నారు.

నూజివీడు శాస్త్రవేత్తలతో అవగాహనకు సదస్సులు

జిల్లాలో సాగు విస్తీర్ణం: 35,549 హెక్టార్లు

రకాలు: పనుకులు, బంగినపల్లి, రసాలు, సువర్ణరేఖ, కలెక్టర్, హిమయత్తు, మెట్టవలస పీచు మాను

ఎగుమతులు: కోల్‌కతా, రాయపూర్, దిల్లీ, బెంగళూరు

పండిస్తున్న ప్రాంతాలు: బొండపల్లి, మెరకముడిదాం, గంట్యాడ, తెర్లాం, బాడంగి, బొబ్బిలి మండలాలు

ఇలా కాపాడుకోండి..

పూత రాలకుండా విచ్చుకున్నప్పుడు ఎలాంటి మందులూ పిచికారీ చేయకూడదు. అలా చేస్తే కొమ్మలపై ఒత్తిడి పెరిగి పూత రాలి పిందె రాకుండా ఉండే ప్రమాదముంది. ఈ సీజన్‌లో తేనె మంచు పురుగు కాస్త తక్కువగానే వ్యాపించింది. లీటరు నీటిలో మోనోక్రొటోఫాస్ 1.6 మి.లీ సల్ఫర్ 2 గ్రా. కలిపి పిచికారీ చేస్తే ఆరోగ్యకరమైన పూత వస్తుంది. బూడిద తెగులు, రసం పీల్చే పురుగుల నివారణకు లీటరు నీటిలో బూప్రొఫిజన్ 1.2 మి.లీ హెక్సాకొనజోల్ 2.మి.లీ కలిపి పిచికారీ చేయాలి. 'ఈ ఏడాది పూత బాగుంది. గత ఏడాది నష్టాలను దృష్టిలో పెట్టుకుని, ఈ ఏడాది మామిడి రైతులకు పంట కాపాడుకోవడంలో సూచనలకు నూజివీడు శాస్త్రవేత్తలతో ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం.' అని జిల్లా ఉద్యాన శాఖాధికారి చిట్టిరాజు చెప్పారు.

'అసత్యాలు అతనికి అలవాటే'

మాట్లాడుతున్న మాజీ మంత్రి పడాల అరుణ

గజపతినగరం, న్యూస్‌టుడే: కల్తీ నెయ్యి వ్యవహారంలో సిట్ క్లీన్ చిట్ ఇచ్చిందని మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి చెప్పడం చూస్తుంటే దొంగే దొంగ అంటున్న చందంగా ఉందని మాజీ మంత్రి, జనసేన పార్టీ రాష్ట్ర వ్యవహారాల కమిటీ సభ్యురాలు పడాల అరుణ అన్నారు. గురువారం ఆమె తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. బాబాయ్‌ని చంపించి గుండెపోటుగా చిత్రీకరించిన వ్యక్తికి ఇలాంటి అసత్యాలు చెప్పడం అలవాటేనని ఎద్దేవా చేశారు. సమావేశంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు జగన్, లక్ష్మనాయుడు తదితరులు ఉన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	250	260

ఉపాధి మాట.. అవినీతి ఊట

ఈనాడు, విజయనగరం

ఉమ్మడి జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకం నిధులు పక్కదారి పట్టాయి. పేదలకు పని కల్పించి వలసలు నివారించాల్సిన అధికారుల అక్రమాల వల్ల ఇప్పటికీ అవినీతి ఊట ఊరుతోంది. నీటి యాజమాన్య సంస్థలో(డ్వామా) కింది స్థాయి ఉద్యోగుల నుంచి పీడీ వరకు అందినంత దోచేశారు. విజయనగరం జిల్లాలో వైకాపాకు చెందిన కీలక ప్రజాప్రతినిధి అండతో అర్హత లేకున్నా డిప్యుటేషన్‌పై వచ్చి అడ్డదారిలో నాలుగేళ్లు పీడీగా కొనసాగిన ఓ అధికారి అవినీతి, అక్రమాలపై ఫిర్యాదులు వచ్చినా పంచాయతీరాజ్ కమిషనరేట్ అధికారులు బుట్టదాఖలు చేశారు. కూటమి పాలనలోనూ విచారణ ఊసెత్తేవారే లేరు. శుక్రవారం జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇక్కడే ఎక్కువ.. రెండు జిల్లాల్లో ఎక్కువ మంది ఉపాధి వేతనదారులున్నారు. పెద్ద ఎత్తున పనులు కేటాయిస్తున్నారు. 2022-23 ఏడాదిలో రూ.869.27 కోట్లు, 2023-24లో రూ.509.28 కోట్లు వెచ్చించారు. వైకాపా హయాంలో ఓ ప్రజాప్రతినిధి అండతో అప్పటి పీడీ దండిగా దోచేశారు. ఒకరిద్దరు ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. ప్రతి సామాజిక తనిఖీ పీడీ నిర్వహించడం, 63 సామాజిక తనిఖీలకు ముందు రోజే రూ.50 వేల చొప్పున చెల్లించారని సమాచారం.

రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ దృష్టిసారించేనా?

మన్యంలో.. ● మోదుగ, పి.కోనవలస పంచాయతీల్లో రోడ్ల నిర్మాణం, పాచిపెంట జూనియర్ కళాశాల, పి.కోనవలస, పి.పనుకువలసలో భూమి చదును పనుల్లో అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులొచ్చాయి. ● సాలూరు మండలంలో 2019-20 నుంచి 20221-22 వరకు రూ.29.54 లక్షలను గ్రామ పంచాయతీ సహా పలువురి వ్యక్తిగత ఖాతాల్లో నిబంధనలకు విరుద్ధంగా జమ చేశారు. బోర్డుల కొనుగోళ్లలోనూ అక్రమాలకు పాల్పడ్డారు.

అక్రమాలు ఇలా..

★ చెరువుల్లో పూడిక తొలగింపు, కందకాల తవ్వకాలకు సంబంధించి కూలీల పేరిట దొంగ మస్తర్లు వేశారు. ఎక్కువ కొలతలు వేసినట్లు గుర్తించారు.

★ భోగాపురం మండలంలో మృతులు, పరిశ్రమల కార్మికులు, వలస వెళ్లినవారు పనులు చేసినట్లు నమోదు చేసి రూ.45 లక్షలు స్వాహా చేశారు. ఓదూరు పాప, శీల సూరి, ఎరుబోతు గౌరమ్మ మృతి చెందినా వేతనం తీసుకున్నట్లు చూపారు. కవులువాడ పంచాయతీ కొత్త చెరువు, కొయ్యవాని చెరువుల్లో పనులు చేయకుండా రూ.20 లక్షలు లాగేశారు.

★ బోగస్ సంస్థ పేరిట మెంటాడ మండల అధికారులు బోర్డులు కొనుగోలు చేశారని విచారణలో బయటపడింది.

★ రామభద్రపురం మండలంలో రూ.6కోట్లతో 102 చెక్‌డ్యామ్‌లు, చప్టాల పనుల్లో రూ.3 కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీలో బయటపడింది. ఓ ఏపీవో సుమారు రూ.26 లక్షలకు పైగా మెక్కేసినా ఇప్పటి వరకు రికవరీ చేయలేకపోయారు.

తలనొప్పి తాళలేక విద్యార్థి ఆత్మహత్య

కొత్తవలస/వేపాడ, న్యూస్‌టుడే: తలనొప్పి తట్టుకోలేక ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన కొత్తవలసలో గురువారం వెలుగులోకి వచ్చింది. సీఐ షణ్ముఖరావు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా రామచంద్రపురం మండలం యానాం సమీపంలోని పల్లెపాలెం గ్రామానికి చెందిన విద్యార్థి(16) కొత్తవలస మండలం చింతలదిమ్మ వద్ద ఉన్న ఓ ప్రైవేటు డిఫెన్స్ అకాడమీలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్నాడు. తలనొప్పిగా ఉందంటూ బుధవారం సాయంత్రం క్రీడా మైదానానికి వెళ్లకుండా హాస్టల్‌లోనే ఉండిపోయాడు. తోటి విద్యార్థులు తిరిగొచ్చి చూసేసరికి గదిలోని పంకాకు వేలాడుతూ కనిపించాడు. వెంటనే పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై మృతుడి తండ్రి సుబ్రహ్మణ్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

'రంజిత్ సార్.. నేను వెళ్లిపోతున్నా. ఈ తల నొప్పి తాళలేను. చనిపోతే బెటర్ అనిపిస్తోంది. ఇలానే ఉంటే అమ్మానాన్నలకు డబ్బులు దండగ. ఇంక బతకాలనే ఆశ కూడా లేదు. చాలా కష్టంగా ఉంది. బుర్ర మొత్తం ఒకటే నొప్పి'.
- విద్యార్థి రాసిన లేఖలో మాటలు

తెల్లవారితే ఇంటికి వెళ్లాల్సి ఉండగా...

తలనొప్పిగా ఉందని, ఇంటికెళ్తానని బాలుడు బుధవారం ఉదయం సెలవు అడిగినట్లు కళాశాల యాజమాన్యం చెబుతోంది. అనుమతి కోసం ఆయన తండ్రి సుబ్రహ్మణ్యానికి ఫోన్‌లో సమాచారం ఇవ్వగా గురువారం పంపించాలని సూచించినట్లు చెప్పారు. ఈ క్రమంలో సాయంత్రం సెలవు చీటీతో పాటు ఆత్మహత్య లేఖరాసి అఘాయిత్యానికి పాల్పడినట్లు యాజమాన్యం చెప్పింది.

క్రిమిసంహారక మందు తాగి వ్యాపారి మృతి

బలిజిపేట, న్యూస్‌టుడే: మనస్తాపంతో వ్యాపారి ఆత్మహత్య చేసుకున్న ఘటన బలిజిపేట మండలంలో చోటుచేసుకుంది. ఏఎస్సై రమణ వివరాల మేరకు.. గౌరీపురం గ్రామ చెరువును వ్యాపారి సైదు సత్యనారాయణ(52) లీజుకు తీసుకుని చేపలు పెంచుతున్నాడు. ఏలూరు జిల్లా కైకలూరుకు చెందిన ఆయన మొదటి భార్య చనిపోగా, కొన్నాళ్ల క్రితం రెండో పెళ్లి చేసుకున్నాడు. మూడేళ్లుగా గరుగుబిల్లి మండలం రావుపల్లిలో నివాసముంటున్నాడు. చేపల వ్యాపారంలో సుమారు రెండు నెలల క్రితం రూ.లక్షల్లో నష్టం వచ్చింది. ఇదే కారణంతో అతని భార్యతో గొడవలు పడగా, ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పులు కావడం, భార్యతో గొడవ నేపథ్యంలో మనస్తాపానికి గురైన ఆయన గురువారం ఉదయం గౌరీపురం చేపల చెరువు వద్ద క్రిమిసంహారక మందు తాగాడు. విషయం తెలుసుకున్న సమీప బంధువులు పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కైకలూరుకు చెందిన బంధువులకు అప్పగించినట్లు ఆయన చెప్పారు.

వ్యాన్ బోల్తా: ఒకరి దుర్మరణం

పాచిపెంట, న్యూస్‌టుడే: వ్యాన్ బోల్తా పడి ఒకరు మృతి చెందగా, ఇద్దరికి గాయాలైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై అర్జున్ వివరాల మేరకు.. గరెళ్లవలసకు చెందిన మంచాల గణేష్ (22), కొనిశి జమరాజు, కేసలి గ్రామానికి చెందిన కొనిశి వసంతరావు బుధవారం సాయంత్రం శివలింగాపురం అంగన్‌వాడీ కేంద్రానికి పాల ప్యాకెట్లు అందజేసేందుకు వ్యాన్‌లో వెళ్తుండగా కొదువలస ఘాట్‌రోడ్డులో అదుపు తప్పి బోల్తా పడింది. ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు సాలూరు ప్రాంతీయాసుపత్రికి, అక్కడి నుంచి విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. గణేష్ పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళంలోని కిమ్స్‌కు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. అందొచ్చిన కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు సత్యవతి, పద్మారావు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఎస్సై తెలిపారు.

అనారోగ్య సమస్యలతో బలవన్మరణం

మృతుడు పరమేశు (పాతచిత్రం)

సాలూరు, న్యూస్‌టుడే: మూర్ఛవ్యాధి కారణంగా మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై అనిల్ వివరాల మేరకు.. సాలూరులోని డబ్బి వీధికి చెందిన బి.పరమేశు(37) భవన నిర్మాణ కార్మికుడు. మూర్ఛవ్యాధితో బాధపడుతున్నాడు. ఎప్పటికప్పుడు మూర్ఛ వస్తుండడంతో మనస్తాపానికి గురై గురువారం ఇంట్లో పంకాకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పరమేశు పెద్ద కుమారుడు పాఠశాల నుంచి వచ్చి చూసేసరికి వేలాడుతూ ఉండడంతో తల్లికి సమాచారమిచ్చి, ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

క్షేత్ర సహాయకుడిపై దాడి: ఇద్దరి అరెస్టు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలోని వసి గ్రామంలో క్షేత్ర సహాయకుడు గుమ్మడి ఎర్నిబాబును పాత గొడవలు మనసులో పెట్టుకుని వెదురు కర్రలతో దాడిచేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు వసి పైడిరాజు, సోమేష్‌ను అరెస్టు చేసి గురువారం రిమాండుకు తరలించామని సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు.

బాగు చేశారు.. నీటి సమస్య తీర్చారు

స్పందనకు వందనం

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణంలోని వేంకటేశ్వర కాలనీలో ఏర్పాటు చేసిన తాగునీటి పథకం ప్రారంభించిన మూడు రోజులకే మూలకు చేరింది. దీంతో నీటి కొరతతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. దీనిపై 'ఈనాడు'లో 'మంత్రిగారు ప్రారంభించినా.. మూడు రోజుల ముచ్చటే' శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన మంత్రి సంధ్యారాణి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని పుర అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పుర డీఈ బివి.ప్రసాద్ పథకానిని మరమ్మతులు చేయించి, వినియోగంలోకి తీసుకువచ్చారు. స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పైలట్ వాటర్ పథకం వద్ద నీరు పడుతున్న మహిళలు

EENADU Classifieds

JOBS

HDFC Lifeలో ఉద్యోగ అవకాశాలు ఫుల్ టైమ్ (డిగ్రీ) 25,000/- & పార్ట్ టైమ్ (10th) 15,000/- గృహిణులు, రిటైర్డ్, etc. Contact: 8247748056.

Do you need Workers? Hire with ease www.mrvijay.in HR solutions call: 8309661801.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులు పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ నర్సులు కావలెను. జీ.20k. ✆ 81216 31212, 89775 45749

హైదరాబాద్‌లో గల మా సంస్థలో పనిచేయుటకు Domestic helper's కావలెను. Food & accommodation కలదు. Ph: 8247566969.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పశువుల పాక దగ్ధం

రేగిడి, న్యూస్‌టుడే: రేగిడి మండలంలోని సోమరాజుపేటలో బుధవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో రైతు మజ్జి అప్పలనాయుడుకు చెందిన పశువుల పాక దగ్ధమైంది. స్థానికులు, బాధిత రైతు వివరాల ప్రకారం.. అంతా నిద్రలో ఉన్న సమయంలో అగ్ని ప్రమాదం జరిగి, మంటలు వ్యాపించాయి. బాధిత కుటుంబీకులు మేల్కొని కేకలు వేయడంతో స్థానికులు పరుగున వచ్చి, మంటలు అదుపు చేశారు. ప్రమాదంలో టైరు బండి, నాటుబండితో సహా పలు వస్తువులు కాలిపోయాయి. గురువారం ఘటనా స్థలాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఆస్తి నష్టం సుమారుగా రూ.2లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ప్రమాదానికి కారణం తెలియరాలేదన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

వైభవంగా ధ్వజారోహణం

విజయనగరంలోని అయ్యన్నపేట అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. గురువారం రెండోరోజు నిత్యారాధన, బాలభోగం, వైనతేయ ప్రతిష్ఠ, గరుడ హోమం సాగాయి. అనంతరం నిర్వహించిన ధ్వజారోహణం ఆకట్టుకుంది. సాయంత్రం తిరువీధి ఉత్సవం, ఎదుర్కోలోత్సవం చేపట్టారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. మహిళలు కోలాటంతో అలరించారు.

- న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

సుప్రభాత సేవలో వేంకటేశ్వరస్వామి

శ్రీవారి తిరువీధి ఉత్సవంలో మహిళల కోలాటం

తక్షణ సహాయంతో ప్రాణాలకు రక్ష

సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యుడు ధనుంజయ నాయుడు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: గుండె సంబంధిత సమస్య ఎదురైనప్పుడు తక్షణ సహాయంతో ప్రాణాలను రక్షించొచ్చని వైద్యుడు ధనుంజయనాయుడు తెలిపారు. గురువారం పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోలీసు సిబ్బందికి శిక్షణలో భాగంగా సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఎవరికైనా గుండెనొప్పి వస్తే తక్షణం సీపీఆర్ చేయాలని ఆ విధానం వివరించారు. సిబ్బంది ఆరోగ్యం కోసం యోగా, ధ్యానం, ప్రాణాయామంపై శిక్షణ ఇచ్చారు. ఏఆర్ డీఎస్పీ థామస్‌రెడ్డి, ఏఆర్ ఆర్ఐ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు

పిల్లలు తప్పు చేస్తే మందలించాలి

కొమరాడ, న్యూస్‌టుడే: పిల్లలు తప్పు చేస్తే పెద్దలు మందలించాలని, విభేదాలకు తావివ్వకూడదని ఏఎస్పీ మనీషారెడ్డి అన్నారు. గురువారం విక్రాంపురంలో పోలీసుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఏఎస్పీ మాట్లాడుతూ.. ఆటలు ఆడే సమయంలో చిన్నచిన్న విభేదాలు వస్తుంటాయి.. అవి స్పోర్టివ్‌గా తీసుకోవాలే తప్ప.. ఘర్షణలకు పాల్పడొద్దన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకుని గ్రామాభివృద్ధికి సహకరించుకోవాలని పేర్కొన్నారు. అనవసర తగాదాలకు పోయి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకోవద్దన్నారు. పోటీ ప్రపంచంలో చదువు ఎంత విలువైందో వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ రంగనాథం, ఎస్సై జగదీష్‌నాయుడు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఎస్పీ మనీషారెడ్డి

యూత్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న యూత్ వెయిట్‌లిఫ్టింగ్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజయనగరం మండలం కొండకరకాం ప్రాంతానికి చెందిన రెడ్డి భవానీ సత్తా చాటింది. 48 కిలోల విభాగంలో 55 కిలోల(67 కిలోల స్నాచ్, 88 కిలోల క్లీన్ అండ్ జర్క్) బరువులెత్తి వెండి పతకం సాధించింది. తనకు ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులు, శిక్షకులు, సోదరుడు ఆనంద్‌కు భవాని కృతజ్ఞతలు తెలిపారు. పలువురు ఆమెను అభినందించారు.

(c) eenadu

ఎలా నడిచేది సారూ?

పాలకొండ పట్టణంలోని సంపత్‌సాయినగర్ కాలనీలో నడిచేందుకు ఇబ్బందులు తప్పడంలేదు. నిర్మాణ వ్యర్థా లను రోడ్డు మధ్యలోనే వేసేశారు. దీంతో వాహనాలే కాదు పాదచారులు రాకపోకలు సాగించ లేకపోతున్నారు. నెల రోజులుగా ఇబ్బందులు పడుతున్నా చర్యలు కానరా వడం లేదు. రహదారికి నిధులు మంజూరయ్యాయని, టెండర్లు ఖరారైతే పనులు ప్రారంభిస్తామని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

మురుగు కదలనంటోంది

కురుపాంలోని ప్రదీప్‌నగర్ కాలనీ వద్ద ప్రధాన కాలువ దుస్థితి ఇది. కాలువ ఆక్రమణకు గురవు తుండడంతో మురు గు ముందుకు సాగక, ఇలా ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండింది. సమీపం లోని దుకాణాల యజమానులు, కాలనీ వాసులు చెత్తా చెదారాలను పడేస్తున్నారు. దోమలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. పంచా యతీ ఈవో కె.సురేష్‌ను వివరణ కోరగా.. పూడిక లను తొలగించి, కాలనీవాసులకు అవగాహన కల్పిస్తా మన్నారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

నిత్యం తాగునీరు వృథా

పులిగుమ్మిలో రక్షిత ట్యాంకు నుంచి తాగునీరు వృథాగా పోతోంది. దీన్ని ఆపేం దుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు ఏమీ చేయలేదు. రోజూ ప్రధాన ట్యాంకు నుంచి గ్రామా లకు నీరు వదిలినప్పుడు ట్యాంకు దిగువన గ్రామస్థులు నీరు పట్టుకుంటారు. అవసరం తీరిన తర్వాత ఆపేందుకు వీలులేక వృథాగా పోతు న్నాయి. వెంటనే తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతు న్నారు. పరిస్థితిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బసవరాజు అన్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

నిర్మించి.. పక్కన పెట్టారు

పెదగొత్తిలి సచివా లయ భవనం పూర్తయి రెండేళ్లు కావస్తోంది. విద్యుత్తు సరఫరా, మరు గుదొడ్లు వంటి ఏర్పాట్లు పూర్తిచేయక వినియోగా నికి దూరంగా ఉంది. రంగులు వేసి సిద్ధం చేసిన భవనాన్ని ఏళ్లుగా వదిలేయడంతో పాడవుతోంది. సిబ్బంది పంచాయతీ భవనంలోని ఇరుకు గదుల్లోనే విధులు నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఈ విష యాన్ని ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి వద్ద ప్రస్తావిం చగా అధికారులతో చర్చించి, ప్రారంభానికి చర్యలు తీసు కుంటామన్నారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

కోనేరు.. శుభ్రం చేయరూ

మండలంలోని చినతుంబలిలో జియ్యమ్మవలసకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న చెల్లమ్మకర చెరువు పరి స్థితి ఇది. ప్రస్తుతం వ్యర్థాలు, గుర్రపుడెక్కతో అధ్వానంగా తయారైంది. దీని ద్వారా ఆయకట్టు భూములకు సాగు నీరు అందాల్సి ఉంది. పూడిక తొలగించి, బాగు చేయా లని గ్రామస్థులు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి కె.అప్పలనాయుడిని వివరణ కోరగా పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? వెంకంపేట ఎస్సీ కాలనీలో గొట్టపుబావి పనిచేయడం లేదు. బాగు చేయాలి.
- కురమలు ● చర్యలు తీసుకుంటాం.
- కె.సత్యం, ఎంపీడీవో
- న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? కృష్ణరాయపురం నుంచి నిడగల్లు వరకు ఉన్న రహదారి అధ్వానంగా ఉంది.
- అప్పలనాయుడు ● నిధులు ఉన్నాయి. పనులు ప్రారంభిస్తాం.
- చంద్రమౌళి, ఏఈ – న్యూస్‌టుడే, సీతానగరం

? బాలేరు మజ్జల వీధిలో మురుగు కాలు వల్లో పూడిక పేరుకుపోయి దోమల బెడద ఎక్కువైంది. - స్థానికులు ● పరిశీలించి, పారి శుద్ధ్య పనులు చేపడతాం.
- జగన్నాథం, ఈవోపీఆర్డీ – న్యూస్‌టుడే, భామిని

విద్యార్థులకు రక్షిత నీరు

స్పందనకు వందనం

పార్వతీపురం గ్రామీణం: నర్సిపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు ఐడీబీఐ యాజమాన్యం రక్షిత నీటి సౌకర్యం కల్పించింది. ఇక్కడ గత ప్రభుత్వం ఇచ్చిన పథకం పనిచేయక పోవ డంపై డిసెంబరు నెలలో 'ఈనాడు'లో వచ్చిన వార్తకు స్పందించింది. నూతన రక్షిత పథకం ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు సత్య నారాయణ తెలిపారు.

చెత్త తొలగింపు

సాలూరు: పట్టణంలోని కొంకివీధి రహదా రిపై పేరుకుపోయిన చెత్తను సిబ్బంది తొల గించి శుభ్రం చేశారు. సమస్యపై 'ఈనాడు'లో గురువారం 'డంపింగ్‌యార్డు కాదు.. రోడ్డే' శీర్షి కతో ప్రచురితమైన వార్తకు స్పందించిన పారి శుద్ధ్య అధికారి బాలకృష్ణ చర్యలు చేపట్టారు.

గెడ్డకు గండం.. కాలువకు కష్టం

● యథేచ్ఛగా ఆక్రమణలు

న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం, వీరఘట్టం, మక్కువ

చెరువులు, గెడ్డలు, కాలువలు కాదేవీ అక్రమార్కులకు అనర్హం అన్నట్లు.. దొరికి నకాడికి చెరబట్టేస్తున్నారు. పట్టణాలకు ఆనుకుని ఉండడంతో వారికి వరంగా మారాయి. అధికారులు సైతం పట్టించు కోక పోవడంతో దందా పెచ్చుమీరుతోంది. నిర్లక్ష్యం కారణంగా గెడ్డల్లో పూడిక పెరిగి పోయి రూపుమారుతున్నాయి. ఇటీవల భూముల ధరలకు రెక్కలొస్తుండడంతో ఆక్రమణలకు తావిస్తోంది.

విస్తీర్ణం తగ్గిన పోతులగెడ్డ

పోతులగెడ్డ ఇలా..

పాలకొండ పట్టణంలో ప్రధా నంగా పోతులగెడ్డ కాలువ ఆక్ర మణలకు గురవుతోంది. కాపువీ ధుల నుంచి అన్నవరం వరకు 3 కి.మీ. మేర ఇది విస్తరించి ఉంది. గారమ్మకాలనీ, శెగిడి వీధి, జల్లువీధి, బల్లంకివీధి, కొండవీధి, వీరఘట్టం రోడ్డు, కార్గిల్ కూడలి వద్ద, ఆర్‌అండ్‌బీ బంగ్లా తదితర ప్రాంతాల్లో ఆక్రమణలు జరిగాయి. గెడ్డ గర్భాన్నీ వదల్లేదు.

10 అడుగులే మిగులు..

పట్టణ ప్రధాన రహదారిని ఆనుకుని ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కన ప్రవ హిస్తున్న వరద గెడ్డ కనుమరుగవుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం నీరు పంటపొ లాలను ముంచెత్తకుండా దీన్ని నిర్మించారు. 30 అడు గుల మేర ఉండే ఈ కాలువ ప్రస్తుతం పది అడుగు లకే పరిమితమైంది. ప్రధాన రహదారిలో గట్టుపై భవనాలు వెలిశాయి. తోటపల్లి శివారు కాలువ సైతం కుచించుకుపోతోంది. సీపీఎల్‌నాయుడున గర్, శ్రీనివాసానగర్, ఎంఎంనగర్, ఏలాం కూడలి, ఇందిరానగర్ వరకు ఆక్ర మణలున్నాయి.

ఆనవాళ్లే లేవు..

వీరఘట్టం మండల కేంద్రానికి కూతవేటు దూరంలో నడుకూరు పంచాయతీ పరిధి లోని సర్వే నంబరు 31లో 22.50 ఎకరాల్లో వట్టిగెడ్డ విస్తరించి ఉంది. పూడికతీయకపోవడం, ఆక్రమణలతో కుచించుకుపో తోంది. 120 ఎకరాల విస్తీర్ణంలోని వెంకమ్మ సాగరం పరి స్థితి ఇంతే. నడిమికెల్లలో కొన్ని చెరువులు ఆనవాళ్లు లేకుండా పోయాయి. ● మక్కువలో 20 ఎకరాలకు పైగా ఉన్న భైరవసాగరం చెరువును చెరబట్టారు. శాశ్వత నిర్మాణాలు చేపట్టారు.

చర్యలు తప్పవు..: ప్రభుత్వ స్థలాలను ఆక్రమిం చుకుంటే చర్యలు తప్పవు. పట్టణ పరిధిలో గెడ్డలు, కాలువల ఆక్రమణలపై దృష్టిసారిస్తాం. రెవెన్యూ, ఇరి గేషన్ అధికారుల సమన్వయంతో ఆయా ఆక్రమణలు తొలగిస్తాం. – రత్నరాజ్, కమిషనర్, పాలకొండ

తెరపై ఈనాడు

● శ్రీ సినిమా (ఎస్‌వీబీ): భర్త మహాశ యులకు విజ్ఞప్తి, అనగనగా ఒక రాజు
● టీబీఆర్: మన శంకర వరప్రసాద్ గారు, నారీ నారీ నడుమ మురారి

కూరగాయల ధరలు

పార్వతీపురం రైతు బజారు: గురువారం సాయంత్రానికి కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. (కిలో..రూపాయిల్లో)
టమాటా: 13, వంకాయలు: 22, బెండ: 52, బీర: 64, దొండ: 45, చిక్కుడు: 30, పచ్చి మిర్చి: 65, కాకర: 36, క్యారెట్: 33, బీట్‌రూట్: 34, ఉల్లి: 23, బంగాళాదుంపలు: 22, అల్లం: 77, వెల్లుల్లి: 130, క్యాప్సికమ్: 66
– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

తెదేపాలో చేరికలు

సీతానగరం: మండలంలోని పెద్ద గ్రామాల్లో ఒకటైన బూర్జ నుంచి 150 కుటుంబాలు తెదే పాలో చేరాయి. ఎమ్మెల్యే విజయచంద్ర నాయకు లకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్.చంద్రశేఖర్, జ్యోతిలక్ష్మి, బలరాం ఆధ్వ ర్యంలో పి.అచ్యుతరావు, రమేష్‌తోపాటు మరో 150 కుటుంబాలకు చెందిన వారు చేరారు.

ఈ జలం.. గొంతులో గరళం

పాలకొండ పట్ట ణంలో శాఖా గ్రంథా లయ ఆవరణలోని రక్షిత పథకం నుంచి రంగుమారిన, కలుషిత నీరు గురువారం సర ఫరా అయినట్లు స్థాని కులు తెలిపారు. దీని ద్వారా పది వార్డుల ప్రజలకు సరఫరా అవుతోంది. గుర్తించిన నగర పంచాయతీ సిబ్బంది ట్యాంకర్ ద్వారా నాగవంశంవీధి, కోమ టిపేట, సెగిడివీధి, వడ్డాదివారి వీధులకు మంచి నీరు అందించారు. రక్షిత పథకం శుభ్రం చేశా మని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు.
– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

వృద్ధులకు వైద్య సేవలు

పాలకొండ గ్రామీణం: పాలకొండలోని బాల గోపాల లక్ష్మీనరసమ్మ వృద్ధాశ్రమంలో గురు వారం 350 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కలెక్టర్ సూచనల మేరకు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రాజీవ్, భారతి, లోకేశ్వరరెడ్డి, రాజేశ్వరరావు, లక్ష్మణరావు, కృష్ణా రావు పరీక్షించి, మందులు అందజేశారు.

రైతు సంక్షేమ ప్రభుత్వమిది

పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణ

పాలకొండ, న్యూస్‌టుడే: కూటమి రైతు సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే నిమ్మక జయ కృష్ణ పేర్కొన్నారు. మండలంలోని టీడీపారా పురం గ్రామంలో గురువారం పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిపి, సకాలంలో నగదు జమ చేశామన్నారు. తెదేపా సీనియర్ నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, యోగిత దంపతులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఎంపీపీ భాను, నాయకులు శ్రీధర్, తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర కార్యదర్శి గర్భాన సత్తిబాబు, తహసీ ల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి పాల్గొ న్నారు. ● వీరఘట్టం: మండలం లోని అడారు పంచాయతీ చేబి య్యంవలసలో రైతులకు పట్టా దారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే జయకృష్ణ పంపిణీ చేశారు. తహసీల్దారు ఎ.సాయి కామేశ్వరరావు, సర్వే డీటీ ప్రసా దరావు, ఆర్ఐ రవితేజ, సర్పంచి నీలం సుధారాణి, కూటమి నాయకుడు ఉదయాన ఉదయ భాస్కర్ ఉన్నారు.

సర్కారు స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

కాలనీ మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పార్వతీపురం గ్రామీణం/పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ చెరువులు, గెడ్డల స్థలాల్లో ఆక్రమణ, కట్ట డాలు చట్టరీత్యా నేరమని, ఈ విషయంలో ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందని ఎమ్మెల్యే బి. విజయచంద్ర అన్నారు. గురువారం పట్టణం సమీ పంలోని వెంకంపేట పంచాయతీ ఆఫీసర్సు కాలనీ వద్ద ఉన్న వెంకమ్మ చెరువు వాలుగెడ్డ ప్రవాహ స్థలంలో కట్టిన దిమ్మెలను పరిశీలించారు. ఇక్కడ నిర్మాణంతో పైన తమ కాలనీల్లో 300 ఇళ్లు ముంపు నకు గురవుతాయని ఆఫీసర్సు కాలనీ, వసుంధర నగర్ వాసులు ఎమ్మెల్యే వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆయన స్పందించారు. పత్రాలను పరిశీలించారు. అక్రమ నిర్మాణదారుడిపై మండిప డ్డారు. చర్యలు తీసుకుంటామన్నారు.

విజేతకు స్వాగతం

కలెక్టరేట్ ప్రాంగణం: పార్వతీపురం జలవనరుల శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎం.కామేశ్వ రరావు నేపాల్‌లో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పత కాలు సాధించిన సంగతి తెలిసిందే. గురువారం ఆయన పట్టణానికి చేరుకోవడంతో ఆ శాఖ ఉద్యోగులు ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం పట్టణంలో ఊరేగించారు. కొమరాడ మండలం పాలెం పంచాయతీ మర్రిగూడ గిరిజన గ్రామానికి చెందిన ఆయన త్వరలో శ్రీలంక, ఇంగ్లాండులో జరిగే ప్రపంచ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొననున్నారు.

రైల్వేస్టేషన్ వద్ద జలవనరుల శాఖ ఉద్యోగులతో కామేశ్వరరావు

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న శ్రీనివాస్

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీజన్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఒలింపియాడ్ పోటీల్లో ప్రతిభ చాటారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో పోటీలు జరిగాయి. పి.చందన ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం కైవసం చేసుకుంది. జిల్లాస్థా యిలో ఎం.లాలిత్య, పి.మోక్షితప్రియ, కె.పార్థసారధి ప్రథమ, డి.రుత్, వి.ఉమామహేష్ ద్వితీయ స్థానాలు దక్కించుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ యు.శ్రీను, ప్రిన్సిపల్ వి.నాగరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆధునికీకరణకు నిధులు ఇవ్వాలని వినతి

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పాలకొండ, న్యూస్‌టుడే: తోటపల్లి పాత ఆయకట్టు కుడి, ఎడమ కాలు వల ఆధునికీకర ణకు అవసర మైన నిధుల విడుదలకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర రైతు సంఘం, ఆధుని కీకరణ సాధన సమితి నాయకులు పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్‌ను కోరారు. గురువారం శ్రీకాకుళం జిల్లా ఆము దాలవలసలో ఆయనను కలిసి వినతిపత్రం అందించారు. ఆధునికీకరణ జరగక పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళంలోని శివారు భూములకు నీరందడం లేదన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, జి. అప్పలనాయుడు, రామ్మూర్తినాయుడు తదితరులున్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

సబ్ డిపోను ప్రారంభిస్తున్న జగదీశ్వరి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదలు, బల హీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, పౌర సరఫరా వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తోందని విప్ జగదీశ్వరి అన్నారు. గురు వారం గొటివాడ పంచాయతీ నేరేడువలస గ్రామంలో కొత్తగా ఏర్పాటైన పౌర సరఫరాల సబ్‌డిపోను ప్రారం భించారు. గిరిజనులు ఇకపై రేషన్ కోసం ప్రయాస పడాల్సిన అవసరం లేకుండా సకాలంలో అందుతాయ న్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.జయ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ ఛైర్మన్ గౌరీశంకర్, తెదేపా మండల కన్వీనర్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

వీరఘట్టం: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతూ ఆ సంఘం బాధ్యులు సింహా చలం, రమేష్, నగేష్ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు గురు వారం వినతిపత్రం అందజేశారు. ప్రతినెలా ఒకటిన జీతాలు, విశ్రాంత ఉద్యోగుల పింఛను చెల్లింపు జరగడం లేదన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథ కంలో 20 ఏళ్లుగా క్షేత్ర సహాయకులుగా పనిచేస్తున్న తమకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించాలని ఆ సంఘ జిల్లా అధ్య క్షుడు ఎం.హరనాథ్ అన్నారు. గురువారం పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ పర్యటనలో భాగంగా కలెక్టరేట్‌లో ఆ శాఖ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమయంలో సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు.

నేటి నుంచి ముక్కిడి దేవత జాతర

సీతంపేట, న్యూస్‌టుడే: కోరిన కోర్కెలు తీర్చే మన్యం ప్రజల ఆరాధ్య దేవత పులిపుట్టి ముక్కిడి దేవత అమ్మవారి జాతరకు సర్వం సిద్ధం చేశారు. ఆలయ 47వ వార్షికోత్సవాలు ఈనెల 6 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు సవర తోటముఖలింగం, జి.వరప్రసాద్‌నా యుడు, సర్పంచులు బాజన్న, సుజాత తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు రానున్నారని, ఏర్పాట్లు చేశామని చెప్పారు.

ప్రజాదర్బార్‌కు 21 అర్జీలు

పార్వతీపురం గ్రామీణం: నియోజకవర్గం నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజయచంద్ర ఆదే శించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహిం చిన ప్రజాదర్బార్‌లో 21 వినతులు స్వీకరించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ● పార్వతీపురం: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరు ఎం.కృష్ణతేజను గురువారం పోలీసు అతిథి గృహంలో ఎమ్మెల్యే విజయచంద్ర కలిశారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

రాజముద్రతో భూహక్కు పత్రాలు

పార్వతీపురం గ్రామీణం: ఏళ్లుగా నిరీక్షిస్తున్న భూహక్కు పత్రాలను ప్రభుత్వం రాజముద్రతో అందిస్తోందని రాష్ట్ర కొ.వె. కార్పొరేషన్ డైరెక్టరు జీవీ నాయుడు అన్నారు. గురువారం సంగంవలస సచివాలయంలో అడ్డూరివలస రైతులకు తహసీ ల్దారు సురేష్‌తో కలిసి పట్టాదారు పాసు పుస్తకాలను అందిం చారు. సర్పంచి శ్రీరంజన్, వీఆర్వో తిరుపతి పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసం అవసరం

పార్వతీపురం గ్రామీణం: ప్రాథమిక దశ నుంచే విద్యా ర్థులు ఆత్మవిశ్వాసంతో ఉండాలని శక్తిటీం జిల్లా ప్రతినిధి గురుమూర్తి తెలిపారు. నర్సిపురం పాఠశాలలో అవగాహన కల్పించారు. మహిళా ప్రతినిధులు పద్మ, నిర్మల ఉన్నారు.

12 మందికి అపరాధ రుసుం

పార్వతీపురం పురపాలక: మద్యం తాగి వాహనం నడిపిన 8 మందికి కోర్టు అపరాధ రుసుం విధించినట్లు పట్టణ ఎస్సై గోవింద్ తెలిపారు. ఇటీవల తనిఖీల్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరుపర్చగా ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.80 వేలు అపరాధ రుసుం విధించినట్లు చెప్పారు. ఎవరైనా మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ● కొమ రాడ: మండల పోలీసు ఠాణా పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన నలుగురికి న్యాయస్థానం రూ.10 వేలు చొప్పున రూ.40 వేల జరిమానా విధించినట్లు ఎస్సై జగదీష్‌నాయుడు తెలిపారు.

జూదరుల అరెస్టు

వీరఘట్టం, న్యూస్‌టుడే: మండలంలోని కడకెల్ల శివారులో గురువారం పొట్టేల పందేలు నిర్వహిస్తున్న అయిదుగురిని పట్టు కున్నట్లు ఎస్సై షణ్ముఖరావు తెలిపారు. వారి నుంచి రెండు పొట్టేళ్లు, రూ.1,500 నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

ఇంట్లో అగ్నిప్రమాదం

పార్వతీపురం పురపాలక: పట్టణంలోని 29వ వార్డు రామా పురం కాలనీకి చెందిన చింతల రమణమ్మ ఇంట్లో విద్యుదాఘా తంతో అగ్నిప్రమాదం జరిగింది. బీరువా, ఫ్రిడ్జ్ కాలిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది చేరుకుని, మంటలను అదుపు చేశారు.

శాంతిభద్రతలు పరిశీలించండి

పాలకొండ, న్యూస్‌టుడే: గ్రామాల్లో శాంతి భద్రతలను నిరం తరం పరిశీలిస్తూ ఉండాలని ఎస్సై వెంకన్న చెప్పారు. గురువారం మహిళా పోలీసులతో మాట్లాడారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాల న్నారు. వివాదాలు, ఘర్షణలు జరగకుండా చూడాలన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: కుదమ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగు తుందని ఆ శాఖ మండల ఏఈ శంకరరావు తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

సేంద్రియ సాగుతో బాగు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: ప్రతి రైతు ప్రకృతి వ్యవ సాయం చేయాలని జిల్లా సేంద్రియ వ్యవసాయం విస్త రణ అదనపు డీపీఎం ప్రవీణ్ కుమార్ అన్నారు. గురు వారం రావుపల్లి సర్పంచి బి.మహేష్ అధ్యక్షతన ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. శిక్షకుడు శ్రీరాం నాయుడు, ఐసీఆర్‌పీలు అపర్ణ, పార్వతి, సచివాలయ ఉద్యోగులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారి

కొమరాడ, న్యూస్‌టుడే: రెండు నదుల సంగ మంలో వెలసిన గుంప సోమేశ్వరాలయానికి సరైన రహదారి సౌకర్యం లేదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొల్లి సాంబమూర్తి అన్నారు. గురువారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. మరో పదిరోజుల్లో మహా శివరాత్రి వస్తుందని, భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో రోడ్డు సక్రమంగా లేకపోతే భక్తులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని, దారంతా రాళ్లు తేలి ఉందని చెప్పారు. రోడ్డు బాగుకు రూ.కోటి నిధులు విడుదలైనా అధికారులు పనుల నిర్వహణలో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే రోడ్డు నిర్మించాలని డిమాండు చేశారు.

ఆశల పూత.. కర్రలు ఊత

ఈ ఏడాది రైతుల గుండెల్లో జీడి ఆశలు చిగురి స్తున్నాయి. దేరువాడ సమీపంలో నిండు పూతతో ఉన్న చెట్లు నేలను తాకడంతో ఓ గిరిజన రైతు వాటికి దన్నుగా కర్రలను ఏర్పాటు చేశారు. తెగుళ్ల బారినపడకుండా ఉంటే ఈ సారి జీడితో ఆదాయం కలిసొచ్చే అవకాశం ఉందని అంతా భావి స్తున్నారు. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

ఉద్యానమా.. మందుబాబుల అడ్డానా?

సాలూరు పట్టణ మూడో వార్డు గుమడాంలో పార్కు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఉద్యానం అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు చేయగా.. అధికారులు ప్రతిపాదనలు చేసి చేతులు దులి పేసుకుంటున్నారు తప్పా.. పనులు మాత్రం జరగడం లేదు. దీంతో పార్కు స్థలాన్ని మద్యం సేవించేందుకు, వాహనాల పార్కింగ్‌కు వినియోగిస్తున్నారు. ఈ విష యంపై పుర డీఈ ప్రసాద్ వద్ద ప్రస్తావించగా.. పార్కు అభివృద్ధికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు.
– న్యూస్‌టుడే, సాలూరు

పక్కాగా మెనూ అమలు

భోజనం తయారీని పరిశీలిస్తున్న అన్నాదొర

సీతంపేట, న్యూస్‌టుడే: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం మెనూ పక్కాగా అమలు చేయాలని, ఆహార పదార్థాలు రుచికరంగా ఉండాలని జిల్లా గిరి జన సంక్షేమ, సాధికా రత అధికారి ఎం. అన్నాదొర అన్నారు. సీతంపేట మండలంలోని సామ రెల్లి, దోనుబాయి ఆశ్రమ ఉన్నత పాఠశా లలను గురువారం సందర్శించారు. పదిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాల న్నారు. డీడీ కార్యాలయ పర్యవేక్షకుడు అప్పారావు, ప్రధానో పాధ్యాయుడు ఎ.భాస్కరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆరోగ్య రక్ష

11 రకాల ఔషధాలు

కొమరాడ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకునే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వసతుల కల్పనతోపాటు ఇటీవల కేంద్రాలకు రంగులు వేసింది. కొత్తగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టింది. ఆట వస్తువులు అందించింది. ఇకపై చిన్నారుల ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టింది. ఈ మేరకు పలు రకాల ఔషధాలు అందించేందుకు సిద్ధమైంది.

కార్యకర్తలకు శిక్షణ: పార్వతీపురం మన్యం జిల్లాలోని 15 మండలాల పరిధిలో మొత్తం 10 ప్రాజె క్టులు, 84 సెక్టార్లు, 2,075 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. కార్యకర్తలకు మందులు ఎంత మోతాదులో ఉపయోగించాలో శిక్షణ ఇస్తారు. చిన్న చిన్న చికి త్సలపై కూడా తర్ఫీదు ఇవ్వనున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు కాలానుగుణ వ్యాధులు, చిన్నచిన్న ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుం టారు. గ్రామాల్లోని తల్లిదండ్రులు అయితే ఆందోళనతో పట్టణాల్లోని వైద్యుల చెంతకు వెళ్లి వైద్యం అందిస్తుంటారు. ఆర్థికంగానూ ఇబ్బంది ఏర్పడుతుంది. ఇలాంటి వారి కోసం 11 రకాల మందులు కేంద్రాలకు పంపిణీ చేస్తున్నారు. గాయాలకు, చెవినొప్పి, జ్వరా నికి, దగ్గు, జలుబు, నీళ్ల విరేచనాల నియం త్రణ తదితరాలకు అందుబాటులో మందు లను ఉంచుతున్నారు.

త్వరలోనే పంపిణీ..: అన్ని కేంద్రాల్లో జరిగే కార్యక్రమా లను పరిశీలిస్తున్నాం. విద్యతో పాటు, ఆరోగ్య భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ఔషధాల కిట్లు జిల్లాకు రాగాగే పంపిణీ చేస్తాం. అంగన్‌వాడీ కార్య కర్తలకు దీనిపై పూర్తి అవగాహన కల్పిస్తాం.
– కనకదుర్గ, ఐసీడీఎస్ పీడీ

పిల్లలకు కళ్లద్దాల పంపిణీ

బలిజిపేట, గ్రామీణం: చిలకలపల్లి, వంతరాం, బలి జిపేట, పెదపెంకి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలకు చెందిన 37 మంది విద్యార్థులకు జిల్లా అంధత్వ నివా రణ వైద్య సిబ్బంది ఉచితంగా కళ్లద్దాలను గురువారం పంపిణీ చేశారు. బలిజిపేట పీహెచ్‌సీ ఆరోగ్య పర్యవేక్ష కుడు ఉమామహేశ్వరరావు, రమేష్, ప్రధానోపాధ్యా యుడు వెంకటినాయుడు తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న చిన్నబాబు

పాలకొండ, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిం చాలని ఐటీడీఏ ఏపీవో జి.చిన్న బాబు పేర్కొన్నారు. బడ్డుమాసింగి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను గురువారం సందర్శించారు. విద్యా ర్థుల విద్యా ప్రగతిని పరీక్షించారు. వెనుకబడిన విద్యా ర్థులపై దృష్టి సారించాలన్నారు. వసతి గృహ భవన నిర్మాణాలను పరిశీలించి, గడువులోగా పూర్తి చేయాలని గుత్తేదారుకు ఆదేశించారు. ప్రధానోపాధ్యాయుడు కోటి బాబు, ఉపాధ్యాయులు ఉన్నారు.

బడి నిర్మాణానికి భూమి అప్పగింత

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: పాఠశాల భవన నిర్మాణానికి భూమి విరాళంగా అందించడం అభినంద నీయమని ఎంఈవో చంద్రశేఖర్ అన్నారు. మండలం లోని శిఖరాగ్ర గ్రామమైన ఇజ్జుకాయిలో రూ.13.50 కోట్లతో మంజూరైన పాఠశాల భవన నిర్మాణానికి గురు వారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థలదా త సామెలమ్మను సత్కరించి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు సన్యాసినాయుడు, వెంకటరమణ, శంకరరావు, పాఠశాల కమిటీ ఛైర్మన్ ఉన్నారు.

భూమి పూజ చేస్తున్న సామెలమ్మ

(c) eenadu

నేడు ప్రజాదర్బార్

రాజవొమ్మంగి: వట్టిగెడ్డ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వారు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే శిరీషాదేవి హాజరయ్యే కార్యక్రమానికి దరఖాస్తుదారులు హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గిరిజనులకు అన్యాయం జరిగితే చర్యలు తప్పవు

రంపచోడవరం: రాష్ట్రంలో గిరిజనులకు ఎక్కడైనా అన్యాయం జరిగితే బాధ్యులపై చర్యలు తప్పవని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి పేర్కొన్నారు. గురువారం విజయవాడ ఎస్టీ కమిషన్ కార్యాలయ కోర్టులో వివిధ కేసులపై జడ్జి హోదాలో బొజ్జిరెడ్డి విచారణ జరిపారు. పలు కేసులకు సంబంధించి తీర్పును వెలువరించారు. గిరిజన హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కమిషన్ పనిచేస్తుందన్నారు.

వంద హెక్టార్లలో రబ్బరు సాగుకు ప్రణాళిక

రైతులకు సూచనలిస్తున్న రబ్బరుబోర్డు అధికారులు

మారేడుమిల్లి: మారేడుమిల్లి ప్రాంతంలో మరో వంద హెక్టార్ల (250 ఎకరాలు) పరిధిలో రబ్బరు సాగు చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు రబ్బరుబోర్డు ఫార్మ్ అధికారి సాల్మన్‌రాజు తెలిపారు. గురువారం మండల పరిధిలోని పూజారిపాకలు, వేటుకూరు, పులిలోవ, కొత్తవలస గ్రామాల్లో గిరిజనులు సాగు చేస్తున్న రబ్బరు తోటలను ఆయన పరిశీలించారు. అనంతరం వేటుకూరులో రైతులతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. మారేడుమిల్లిలో రబ్బరు సాగుకు అనువైన వాతావరణం ఉందని.. ఈ సాగుతో రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చన్నారు. రానున్న వేసవిలో సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రబ్బరుబోర్డు ఫీల్డు అధికారి సాయిమౌళి, రైతులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 5గురు గైర్హాజరు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జిల్లాలో 5 పరీక్ష కేంద్రాల్లో గురువారం నిర్వహించిన ఇంటర్ ప్రయోగ పరీక్షలకు అయిదుగురు గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల కమిటీ (డీఈసీ) సభ్యుడు అనపర్తి శ్రీనివాసరావు తెలిపారు. రసాయన శాస్త్రం పరీక్షకు 64 మందికి 59 మంది హాజరయ్యారన్నారు. జిల్లాలో పరీక్షలు ముగిసినట్లు డీఈసీ తెలిపారు.

అయిదు కుటుంబాలను దత్తత తీసుకున్న యువకుడు

ఇన్‌ఛార్జి ఎంపీడీవో నుంచి దత్తత పత్రాలు అందుకుంటున్న రవి

కూనవరం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 పిలుపులో భాగంగా కూనవరానికి చెందిన ఎచ్చు రవి గ్రామానికి చెందిన అయిదు నిరుపేద కుటుంబాలను గురువారం దత్తత తీసుకున్నారు. తెదేపా పట్టణ శాఖ అధ్యక్షుడిగా ఉన్న రవి గ్రామానికి మార్గదర్శకంగా ఉండాలని ఇలా చేశానన్నారు. ఇకపై ఆ కుటుంబాలకు విద్య, వైద్యం, సంక్షేమ పథకాలు, అవకాశాలను వివరించడం, ప్రోత్సహించడం వంటి అన్ని కార్యక్రమాలను విధిగా వారికి అందిస్తానన్నారు. దత్తత తీసుకున్న పత్రాలను ఇన్‌ఛార్జి ఎంపీడీవో జగన్నాథరావు ఆయనకు అందించారు.

సీలేరు కాంప్లెక్స్‌లో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటుచేయాలి

మోతుగూడెం: సీలేరు కాంప్లెక్స్‌లో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలని కాంప్లెక్స్‌లోని గుత్తేదారు కార్మికులు గురువారం మోతుగూడెంలోని టెక్నికల్ డీఈ వరప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కాంప్లెక్స్‌లో 210 మంది గుత్తేదారు కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నాం. మా అందరికీ ఈఎస్ఐ సదుపాయం ఉన్నా, మన్యంలో ఉండటం వల్ల ఆరోగ్యపరంగా చూపించుకోవడానికి 150 కి.మీ దూరంలో ఉన్న రాజమహేంద్రవరం వెళ్లి వైద్యం చేయించుకోవాల్సి వస్తుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. పొన్నాడు సన్యాసిరావు, వేపకాయల శ్రీను, రాజా, కుమార్, అప్పలనాయుడు పాల్గొన్నారు.

హాల్‌టికెట్లపై పోలవరం పేరు

- ఇంటర్ పరీక్షలకు ప్రత్యేక ఏర్పాట్లు
- కేంద్రాల్లో చూచిరాతకు ఆస్కారం లేకుండా సీసీ కెమెరాలు

న్యూస్‌టుడే, రాజవొమ్మంగి

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర థియరీ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 18 వరకు నిర్వహించడానికి అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటుచేస్తున్నారు. వాటిని కలెక్టర్, డీఐఈవో కార్యాలయాలతో పాటు అమరావతిలోని ఇంటర్ బోర్డు కమిషనర్ కార్యాలయానికి అనుసంధానం చేస్తున్నారు. జిల్లా ఏర్పడిన తర్వాత మొదటి సారిగా 'పోలవరం జిల్లా' పేరుతో విద్యార్థులకు హాల్‌టికెట్లు అందజేయనున్నారు.

జంబ్లింగ్ పద్ధతిలో..

రాజవొమ్మంగి గురుకుల కళాశాలలో ప్రత్యేక తరగతుల్లో విద్యార్థినిలు (అంతర చిత్రం) సీసీ కెమెరా

జంబ్లింగ్ పద్ధతిలో కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేస్తున్నారు. కళాశాల కోడ్, చిరునామాలతో కూడిన వివరాలను ఆయా కేంద్రాల వద్ద ప్రదర్శిస్తారు. జిల్లాలో 7 స్టోరేజీ పాయింట్లను ఏర్పాటుచేశారు. డీవైఈఓ, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి, హైపవర్ కమిటీ, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లతో పరీక్ష కేంద్రాలపై అనుక్షణం పర్యవేక్షణ ఉంటుంది.

10 కేంద్రాల్లో పరీక్షలు..

రంపచోడవరం డివిజన్‌లో 7 కేంద్రాలను (రంపచోడవరం 2, అడ్డతీగల 2, మారేడుమిల్లి, రాజవొమ్మంగి, వై.రామవరం) చింతూరు డివిజన్‌లో 3 కేంద్రాలను (వీఆర్ పురం, కూనవరం, చింతూరు) పరీక్షల నిర్వహణకు ఏర్పాటుచేశారు.

జిల్లాలో ఇంటర్ విద్యార్థుల వివరాలు ఇలా..

జిల్లాలో ప్రభుత్వ 11, కేజీబీవీ 8, హైస్కూల్ ప్లస్ 3, ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ 2, గిరిజన సంక్షేమ గురుకులం 8 మొత్తం 32 కళాశాలలు ఉన్నాయి. తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో పరీక్ష జరగనుండగా, జిల్లా పరిధిలోని రంపచోడవరం, చింతూరు డివిజన్లలో 4,955 మంది పరీక్షలు రాయనున్నారు. వీరిలో ప్రథమ సంవత్సరం 2,619 మంది, ద్వితీయ సంవత్సరం 2,336 మంది ఉన్నారు. వీరికి 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

సజావుగా నిర్వహించేందుకు కసరత్తు..

పరీక్షలు సజావుగా సాగేందుకు జిల్లా వ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులను నియమించేందుకు కసరత్తు జరుగుతుంది. మాస్ కాపీయింగ్ జరగకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నాం.

- అనపర్తి శ్రీనివాసరావు, డీఈసీ సభ్యుడు

గిరిజనుల ముంగిటకే ప్రభుత్వ పాలన

▲ గుర్తేడులో మండల కార్యాలయాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే శిరీషాదేవి

మాట్లాడుతున్న కలెక్టర్ దినేశ్‌కుమార్, చిత్రంలో ఎమ్మెల్యే శిరీషాదేవి, పీవోలు స్మరణ్‌రాజ్, శుభం నోక్వాల్, ప్రజాప్రతినిధులు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజనుల ముంగిటకే అధికార యంత్రాంగాన్ని తీసుకువచ్చి, ప్రభుత్వ పాలన చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పోలవరం జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్, రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవి తెలిపారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతాన్ని కొత్తగా గుర్తేడు మండలం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం గుర్తేడులో ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. గుర్తేడులో సరిపడా భవనాలు అందుబాటులో లేని కారణంగా ప్రస్తుతం రైతు సేవా కేంద్రంలోనే మండల పరిషత్తు, మండల రెవెన్యూ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. వీటిని వారు ప్రారంభించారు. అనంతరం గుర్తేడు సర్పంచి గొర్లె దుష్యంతుడు అధ్యక్షతన బహిరంగసభ నిర్వహించారు. అంతకు ముందు గిరిజన సంప్రదాయ నృత్యాలు, డప్పుల మోతలతో, హారతులు ఇస్తూ అధికారులకు గిరిజనులు స్వాగతం పలికారు. ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్, చింతూరు ఐటీడీఏ పీవో శుభంనోక్వాల్, ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత, ఎంపీపీ కడబాల ఆనంద్, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్‌ఎంపీపీ ముర్ల జోగిరెడ్డి, ఎంపీటీసీలు వెంకటరమణ, లక్ష్మి, విశ్వమ్మ, స్వప్న కుమారి, రాజ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

సభలో పాల్గొన్న గిరిజనులు

రెండు మండలాలతో విడదీయరాని అనుబంధం..

కలెక్టర్ దినేశ్‌కుమార్ మాట్లాడుతూ మారేడుమిల్లి, వై.రామవరం మండలాలతో తనకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. కనీస సదుపాయాలు లేని గుర్తేడు, పాతకోట, బొడ్డగండి, కానివాడ, చింతలపూడి, ధారగడ్డ పంచాయతీల పరిధిలోని గ్రామాల ప్రజలకు కనీసం మండల కేంద్రానికి వెళ్లాలన్నా వందలాది కిలోమీటర్లు ప్రయాణించాల్సిన దుస్థితి ఉండేదన్నారు. 2016 సంవత్సరంలో చాపరాయి గ్రామంలో అనారోగ్యాలతో 16 మంది గిరిజనులు మృత్యువాత పడినా, సమాచారం బయటకు తెలియడానికే చాలా రోజులు పట్టిందన్నారు. దీనిపై తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు సత్వరమే రహదారులు, తాగునీరు, అంగన్‌వాడీ, పాఠశాల, ఇంటింటికీ కుళాయిలు, విద్యుత్తు సదుపాయాలకు సుమారు రూ. 300 కోట్లు మంజూరు చేసి సదుపాయాలు కల్పించారన్నారు.

మౌలిక సదుపాయాలకు పెద్దపీట..

ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ పోలవరం జిల్లా, గుర్తేడు మండల ఏర్పాటుతో ప్రజల కష్టాలు తీరిపోయాయని, ఇక అభివృద్ధి పనులు శరవేగంగా పరుగులు పెడతాయన్నారు. కూటమి ప్రభుత్వం గిరిజన గ్రామాల్లోని సమస్యల పరిష్కారంతో పాటు, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోందన్నారు. అన్ని గ్రామాల్లో సెల్‌ఫోన్ టవర్లు వేస్తున్నామన్నారు.

పట్టాలిచ్చి రెండేళ్లు.. ఇళ్ల స్థలాల చదునుకు ఇంకెన్నాళ్లు?

దేవీపట్నం, గోకవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణ కష్టాలు తప్పడం లేదు. దేవీపట్నం మండలం పోలవరం ప్రాజెక్టు ద్వారా ముంపునకు గురైన గిరిజనేతర నిర్వాసితులకు కృష్ణునిపాలెం వద్ద పునరావాస కాలనీ నిర్మించిన సంగతి తెలిసిందే. అయితే వీరిలో కొంతమంది నిర్వాసితులను అర్హులుగా గుర్తించిన ప్రభుత్వం 2024లో తొయ్యేరు, దండంగి, సీతారం, గంగంపాలెంలో దాదాపు 100 మందికి పట్టాలు మంజూరు చేశారు. లబ్ధిదారులకు పట్టాలిచ్చి రెండేళ్లు అవుతున్నా నేటికీ ఆపనులు ముందుకు సాగడం లేదని నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కృష్ణునిపాలెం పునరావాస కాలనీకి గుత్తేదారుడు తీసుకువచ్చిన ఇనుము

ఆర్థికంగా ఇబ్బందులు..

కృష్ణునిపాలెం ఆర్‌అండ్‌ఆర్ పునరావాస కాలనీలో నిర్వాసితులకు స్థలాలను చూపించారు. అయితే ఆర్‌అండ్‌ఆర్ అధికారులు నిర్వాసితులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను వారికి అప్పగించి గుత్తేదారుడుతో స్థలాన్ని చదును చేసే పనులను త్వరగా ప్రారంభించాలని కోరుతున్నారు. ప్రతి నెలా అద్దె ఇళ్లకు డబ్బులు చెల్లించలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు.

అధికారులు పచ్చజెండా ఊపితే..

ఇళ్ల స్థలాలను చదును చేయడంతో పాటు మౌలిక వసతులను కల్పించడానికి వచ్చిన గుత్తేదారుడుకి అధికారుల నుంచి ఆదేశాలు రాకపోవడంతో ఆ పనులు ముందుకు సాగడం లేదు. ఇప్పటికే గుత్తేదారుడు సిమెంట్, ఇనుమును కాలనీకి తరలించారు. అధికారులు పచ్చజెండా ఊపితే పనులను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దీనిపై నిర్వాసితుడు పోలిశెట్టి శివరామకృష్ణనాయుడు ధవళేశ్వరంలో ఆర్‌అండ్‌ఆర్ అధికారులను కలిసి సమస్యను విన్నవించామన్నారు.

(c) eenadu

నాగార్జున నుంచి అవార్డు అందుకుంటున్న తాడికోన పంచాయతీ కార్యదర్శి

ఉత్తమ పంచాయతీలకు ప్రశంసాపత్రాలు

అమలాపురం కలెక్టరేట్: ఇంటి పన్నుల వసూళ్లను నూరుశాతం పూర్తి చేసిన పంచాయతీలకు పురస్కారాలు లభించాయి. జిల్లాలో 11 పంచాయతీలు వంద శాతం పన్నులు వసూలు చేయగా.. సంబంధిత కార్యదర్శులకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ వి.నాగార్జున గురువారం కలెక్టరేట్‌లో ప్రశంసా పత్రాలు అందించారు. నవాబుపేట, తాండవపల్లి, గుడేపల్లి, కరవాక రేవు, లంక ఆఫ్ ఠాణేలంక, మర్లపాలెం, వెదుర్ల గున్నేపల్లి, కమిని, మోరిపోడు, ఎరుపల్లి, తాండవపల్లి పంచాయతీలు అవార్డులు దక్కాయి.

కొబ్బరి పీచు ఉత్పత్తులతో ఆర్థిక పురోగతి

మామిడికుదురు, న్యూస్‌టుడే: కోనసీమలో లభ్యమయ్యే కొబ్బరి పీచుతో వైవిధ్యమైన ఉత్పత్తులను రూపొందించడం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన సాధించాలని నాబార్డ్ సీజీఎం ఎం.ఆర్.గోపాల్ అన్నారు. వివిధ జిల్లాలకు చెందిన నాబార్డ్ జనరల్ మేనేజర్లు, డీడీఎంల బృందం మామిడికుదురు మండలం పాశర్లపూడిలో మహిళలు తయారు చేస్తున్న పీచుబొమ్మల యూనిట్లను గురువారం పరిశీలించారు. వారికి మంజూరైన రుణాలు, ఉత్పత్తుల ద్వారా పొందుతున్న ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న మార్కెటింగ్ సౌకర్యాలపై ఆరాతీశారు. నాబార్డ్ జిల్లా అధికారి సోమనాయుడు, ఎల్‌డీఎం అలీ షేక్‌వర్, ఆక్సిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కడలి కోటేష్ గంగాధరం పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుడి ఆదాయం రూ.56 లక్షలు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం రూ.56,10,249 వచ్చిందని ఆలయ ఏసీ నాగవరప్రసాద్ తెలిపారు. స్వామివారి కళ్యాణోత్సవాల్లో భాగంగా దర్శనానికి వచ్చిన భక్తులు వేసిన నగదును తనిఖీ అధికారి రామలింగేశ్వరరావు సమక్షంలో గురువారం లెక్కించారు. మొత్తం రూ.56,10,249తో పాటు 6.66 మిల్లీగ్రాముల బంగారం, 141 గ్రాముల వెండి వస్తువులు, పలు విదేశీ నోట్లు వచ్చినట్లు ఏసీ తెలిపారు.

మార్చి 15 నుంచి వేద అధ్యయనోత్సవాలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి కల్యాణ తీర్థ మహోత్సవాలకు పది రోజుల ముందుగా ఏటా జరిగే ద్రవిడ వేద అధ్యయనోత్సవాలను మార్చి 15 నుంచి 19 వరకు నిర్వహించేందుకు ముహూర్తం ఖరారు చేశారు. ఈ మేరకు దేవస్థానం ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా ఆయా రోజుల్లో ద్రవిడ వేద అధ్యయనంతో పాటు గరుడ, సింహ, హంస వాహనసేవ, పల్లకి ఉత్సవం నిర్వహించనున్నట్లు దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్(ఈవో) నల్లం సూర్యచక్రధరరావు గురువారం తెలిపారు.

గ్రామ దుకాణ్‌తో మహిళలకు ఆర్థిక భరోసా

గ్రామ దుకాణ్‌ని ప్రారంభిస్తున్న నాబార్డ్ సీజీఎం గోపాల్

అంతర్వేది: గ్రామ దుకాణ్‌తో మహిళలకు ఆర్థిక స్వావలంబన కలుగుతుందని నాబార్డ్ ఏపీ సీజీఎం ఎంఆర్ గోపాల్ అన్నారు. నాబార్డ్ సహకారంతో అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో ఆక్సిజన్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన దుకాణ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడానికి నాబార్డ్ ద్వారా వివిధ వస్తువుల తయారీలో శిక్షణ ఇప్పించడం, వాటికి మార్కెట్ కల్పించడం జరుగుతుందన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు, పర్యాటకులను దృష్టిలో పెట్టుకుని ఇక్కడ దుకాణ్‌ను ఏర్పాటు చేశామన్నారు. మహిళలు తయారు చేసిన పీచుబొమ్మలు, ఇతర వస్తువులను పరిశీలించారు.

తెదేపాలో పదవుల కేటాయింపు

చింతూరు, న్యూస్‌టుడే: మండలంలోని పలు విభాగాల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తెదేపా తరఫున పనిచేసేందుకు పార్టీ అధిష్ఠానం పదవులను ప్రకటించినట్లు మండల అధ్యక్షుడు జమాల్‌ఖాన్ గురువారం తెలిపారు. మండల కార్యదర్శిగా మల్లెల వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా తుర్రం చినముత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా కరణం లక్ష్మయ్య, తెలుగు మహిళా అధ్యక్షురాలిగా నాగ మంగవేణి, ప్రధాన కార్యదర్శిగా పొడియం సావిత్రి, బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా ముత్యాల శ్రీరామ్, ప్రధాన కార్యదర్శిగా జట్‌పాటి అంజి, తెలుగు యువత అధ్యక్షుడిగా రియాజ్, ప్రధాన కార్యదర్శిగా నాగ జగదీశ్, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా జాఫర్, ప్రధాన కార్యదర్శిగా ఆజామ్‌లను నియమించినట్లు పేర్కొన్నారు.

మంచివే తలకెక్కించుకోవాలి..

ఐఎస్ఐ శిరస్త్రాణాలతో ప్రాణాలకు రక్ష

మీ కోసం

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

ప్రస్తుత పరిస్థితుల్లో ద్విచక్ర వాహనం వాడకం తప్పనిసరి. ఇంట్లోంచి బయటకు వెళ్లాలంటే తక్షణ అవసరమిదే. మనస్సుకు నచ్చిన ద్విచక్ర వాహనాన్ని రూ.లక్షలు పెట్టి కొనేందుకు సిద్ధపడుతున్నా.. రూ.2 వేల లోపు వెచ్చించి మంచి శిరస్త్రాణం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలకు శిరస్త్రాణం లేకపోవడానికి తోడు నాణ్యత లేనివి వాడటమూ ఓ కారణమని సంబంధిత అధికారులు చెబుతున్నారు. హెల్మెట్ లేకుండా నడిపితే జరిమానా, ఆపై కేసులు, డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తామని పోలీసు, రవాణా శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నాసిరకం, తక్కువ ధరకు లభిస్తున్న వాటిని మొక్కుబడిగా కొంటున్నా అన్ని సందర్భాల్లోనూ చోదకులను అవి రక్షించలేకపోతున్నాయి. ఐఎస్ఐ మార్క్ హెల్మెట్ ధరించి వాహనం నడపడం శ్రేయస్కరమని కొవ్వూరు మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కేవీ శివప్రసాద్ తెలిపారు.

కవచంగానే కాకుండా..

❖ ఇది బయటకు కనిపించే కవచమే కాదు. లోపలి పొరలూ మన తలను రక్షించే అంశంలో ప్రధాన భూమిక పోషిస్తాయి.

❖ గాలి ప్రసరణ, లోపలి వేడి, చెమటను తగ్గించే సౌకర్యాలు వెంటిలేషన్ సిస్టంను సమకూరుస్తుంది.

అధీకృత డీలర్ల వద్దే..

తక్కువ ధరకు వస్తుందనే ఆశతో నాసిరకం హెల్మెట్ కొంటే ప్రమాదాల వేళ ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తుంది. అయితే ప్రస్తుతం ఐఎస్ఐ మార్కుతో అందరూ మోసగిస్తున్నారు. తీసుకున్న సొమ్ముకు బిల్లును ఇచ్చే అధీకృత డీలర్ల వద్ద కొనాలి. బయటే కాకుండా లోపలి నిర్మాణం కూడా సరిగా ఉందో లేదో పరీక్షించాలి.

ఇటువంటివైతే మేలు..

● భారతీయ ప్రమాణాల సంస్థ (బీఐఎస్) రూపొందించిన ఐఎస్-4151:2015 శిరస్త్రాణాన్ని ధరించడం శ్రేయస్కరం. ఇది 1500 గ్రాముల బరువు మించదు. అధికంగా బరువు ఉంటే మెడపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది.

● రోజువారీ వినియోగానికి ఫుల్, లోయర్ ఫేస్ కవరయ్యేలా ఉన్నవి మంచివి. సరైన పరిమాణం, బిగువైన చిన్ స్ట్రాప్ ఉండాలి. పగుళ్లున్నాయేమో చూసుకోవాలి.

● మహిళలు వివిధ వర్ణాల్లో ఉండే ఫుల్‌ఫేస్ కవరయ్యేవి, మగవారు ముఖం వరకు అద్దం ఉండి చుట్టూ నాణ్యమైన కవచం ఉండేవి వాడొచ్చు. ద్విచక్ర వాహనంపై కూర్చున్నపుడు తల అటూ ఇటూ వాల్చకుండా నేరుగా ఉండేలా చూసుకోవాలి.

ప్రాణాలను కాపాడేది ఇలా..

▲ ఫైబర్ గ్లాస్, పాలీ కార్బొనేట్,కంపోజిట్ పదార్థాలతో చేసిన బయట పొర మొదటి దెబ్బను స్వీకరించి పదునైనవి తలలోకి చొచ్చుకెళ్లకుండా అడ్డుకుంటుంది.

▲ ఈపీఎస్ ప్రమాద సమయంలో మెదడుపై దెబ్బ తీవ్రత తగ్గిస్తుంది.

▲ దీనిపై మృదువైన పొర కంఫర్ట్ ప్యాడింగ్. హెల్మెట్ కదలకుండా చేస్తుంది.

▲ అలాగే గాలి, దుమ్ము, వర్షం, పురుగుల నుంచి కళ్లను విజర్ రక్షిస్తుంది.

▲ చిన్‌స్ట్రాప్ బిగువుగా లేకుంటే ఎంత ఖరీదైన హెల్మెట్ అయినా ప్రయోజనం లేదు.

అడవికి దూరంగా.. జనావాసాలకు దగ్గరగా..

ఆరు రోజులైనా చిక్కని పెద్దపులి

రాజానగరం(సీతానగరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం శివారు గ్రామాల్లో పెద్దపులి సంచారం కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. గురువారం ఉదయం రాజానగరం మండలంలోని జి.యర్రంపాలెంలోని తోటల్లో తిష్ట వేసినట్లు అధికారులు తెలిపారు. [illegible] జి.యర్రంపాలెం, మండపేట మండలాల్లోని కేశవరం గ్రామాల మధ్య కొండలపై ఉన్నట్లు గుర్తించారు. పులుల ఆవాసమైన పాపికొండలు అటవీ ప్రాంతానికి దూరంగా దాని ప్రయాణం సాగుతుండటం కొంత ఆందోళన కలిగిస్తోంది.

అటు వెళ్తే ప్రశాంతమే..

అటవీశాఖ అధికారుల సమాచారం మేరకు.. బుధవారం శాటిలైట్‌సిటీ పరిధిలోని అశ్వినమ్మ కొండ మీద తిష్ట వేసిన పులి రాత్రికి సమీపంలోని అగ్రిగోల్డ్ తోటల్లోకి ప్రవేశించింది. అక్కడి నుంచి భూపాలపట్నం మీదుగా జి.యర్రంపాలెం గ్రామంలోని పామాయిల్ తోటల్లోకి వచ్చింది. దాని కదలికలను బట్టి వేటాడే ప్రాంతాల నుంచి ముందుకే వెళ్తుందని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. జి.యర్రం

కేశవరం కొండలపై..

జి.యర్రంపాలెం, కేశవరం మధ్య కొండలపై ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కేశవరం, ద్వారపూడి వైపు పొలాలు ఎక్కువగా ఉంటాయి. ఇటువైపు వెళ్తే మైదాన ప్రాంతం కావడంతో కఠిన పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

పట్టుకునేందుకు పూర్తి అనుమతులు..

పులిని బంధించేందుకు ఎన్‌టీసీఏ, పీసీసీఎఫ్ నుంచి అనుమతులు వచ్చాయని సీసీఎఫ్ మూర్తి తెలిపారు. ప్రత్యేక పరికరాలతో పులిని రెస్క్యూ చాలెంజ్ ట్రస్ట్ బృందం వచ్చిందన్నారు. వారు రెండు డ్రోన్ కెమెరాలు తీసుకొచ్చారన్నారు. ముంబయి నుంచి 4జీ కెమెరాలు వచ్చాయన్నారు. 20 రాపిడ్ రెస్క్యూ బృందాలు, 150 మంది పైగా అటవీశాఖ సిబ్బంది, 100 మంది పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నట్లు చెప్పారు.

కొంపముంచుతున్న అత్యుత్సాహం..

పులి ఉనికిపై ఆయా ప్రాంతాల ప్రజలు అత్యుత్సాహం చూపిస్తున్నారు. దీంతో పట్టుకోవడం మరింత కష్టం అవుతోందని సీసీఎఫ్ బి.ఎన్.ఎన్.మూర్తి తెలిపారు. జనాలు గుంపులుగా వస్తుండటంతో దాని పాదముద్రలు చెరిగిపోతున్నాయన్నారు. 2 కెమెరాట్రాప్ ద్వారా దాని మనిషి వాసన పసిగట్టగలదన్నారు. ఇప్పటివరకు పశువులపైనే దాడి చేసిందని, మ్యాన్ ఈటర్‌గా మారలేదన్నారు. ఒకవేళ మారితే పట్టుకోవడం చాలా కష్టమన్నారు.

సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ మహేశ్‌కుమార్

ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించాలి

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ మహేశ్‌కుమార్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ, రాష్ట్ర రహదారులపై బ్లాక్ స్పాట్‌లను గుర్తించి అక్కడ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. [illegible] పాఠశాల, కళాశాల బస్సులు, ఇతర వాహనాలను తనిఖీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, డీఆర్వో కె.మాధవి, రవాణాశాఖ అధికారి శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

రైతులకు పెద్దపీట వేయడమే లక్ష్యం

ర్యాలీగా బయలుదేరుతున్న నీటిసంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రైతులకు పెద్దపీట వేయడమే ప్రభుత్వ లక్ష్యమని గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కరుటూరి నరసింహారావు అన్నారు. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగే రాష్ట్రస్థాయి సమావేశానికి వెళ్లేందుకు జిల్లాలోని నీటిసంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గురువారం ఉదయం రావులపాలెం చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగం ఎన్నడూ లేనివిధంగా నీటిసంఘాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతులకు ఉపయోగపడే పనులు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లో రైతుల నుంచి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేవిధంగా అందరూ కృషి చేద్దామన్నారు. అనంతరం ర్యాలీగా అమరావతి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటేశ్వరరావు, పి.గన్నవరం, అమలాపురం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రసాదరాజు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

పర్ర భూముల్లో ఆక్రమణలపై నిరసన

నిరసన శిబిరంలో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో సముద్ర తీరం వెంబడి సహజ సిద్ధంగా ఉన్న పర్ర భూముల్లోని ఆక్రమణల తొలగించాలని కోనసీమ రైతు పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో రైతులు డిమాండ్ చేశారు. గురువారం వారు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప్పలగుప్తం, అల్లవరం, కాట్రేనికోన, మామిడికుదురు మండలాల పరిధిలోని చిత్తడి నేలల్లో ఆక్రమణల కారణంగా వేల ఎకరాల్లో చేలు ముంపునకు గురవుతున్నాయన్నారు. ఈ ప్రాంతంలో అనధికారికంగా ఆక్వా సాగు చేస్తున్నారన్నారు. 'ఆపరేషన్ పర్ర' పేరుతో పోరాటం చేస్తామన్నారు. వీరికి ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, దాట్ల బుచ్చిబాబులు సంఘీభావం తెలిపారు. ఆనందరావు మాట్లాడుతూ సముద్ర తీరం వెంబడి 3 కి.మీ. మేర చిత్తడి నేలలను నోటిఫై చేయక పోవడం వల్ల వీటికి దస్త్రాలు లేకుండా పోయాయన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏళ్ల తరబడి ఈ సమస్య కొనసాగుతోందన్నారు. అనంతరం రైతులు కలెక్టర్ మహేష్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, మట్టా మహాలక్ష్మీ ప్రభాకర్, యాళ్ల బ్రహ్మానందం, మెట్ల రమణబాబు, అల్లాడి సోంబాబు, పెచ్చెట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పాడి పంటలతో అందరికీ ఆరోగ్యం

లచ్చిపాలెంలో పాడి రైతుకు కిట్టును అందిస్తున్న జేడీ కె.కృష్ణమూర్తి, డీడీ బి.ఆర్.అంబేడ్కర్

తాళ్లరేవు, న్యూస్‌టుడే: గ్రామాల్లో పాడి పంటలు పుష్కలంగా లభిస్తేనే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని పశుసంవర్ధక శాఖ జేడీ కె.కృష్ణమూర్తి అన్నారు. గురువారం లచ్చిపాలెంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, జాతీయ కృత్రిమ గర్భధారణ కార్యక్రమంలో భాగంగా లేగ దూడల ప్రదర్శనను ప్రారంభించారు. ఇంజరం పశువైద్యాధికారిణి డి.సుధ ఆధ్వర్యంలో 56 గేదెలు, 18 ఆవులు, పశువులకు గర్భకోశ పరీక్షలు చేశారు. సర్పంచి బిళ్ల కుర్తి రామలక్ష్మి, పశువైద్యాధికారులు శుభశ్రీ, కళ్యాణ్, రమణమూర్తి, సుధీర్, జాన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన: లచ్చిపాలెంలో లేగ దూడల ప్రదర్శనలో జరిగింది. 40 దూడలను రైతులు ప్రదర్శించారు. వాటిలో పుంగనూరు పొట్టి లేగ దూడ ఆకట్టుకుంది. రెండు నెలల వయసు ఈ దూడ రెండు అడుగుల ఎత్తు, మూడు అడుగుల పొడవు ఉంది.

వెంకన్న ఆలయం.. ఏదీ ముఖద్వారం..!

● అక్కడే వాహనాలు, వైద్య శిబిరాలు

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులు ప్రధాన ద్వారం ఎక్కడ ఉందో తెలియక తికమక పడుతున్నారు. ప్రతి శనివారం సుమారు 50 వేల నుంచి 60 వేల మంది భక్తులు వస్తుంటారు. మిగిలిన రోజుల్లో వీరి సంఖ్య 5 వేల నుంచి 15 వేల వరకు ఉంటుంది. భక్తులకు ఆకర్షించేలా ఆహ్లాదకరంగా ఉండాల్సిన ముఖద్వారంలో ఒకవైపు అస్తవ్యస్తంగా వాహనాలు ఉంచారు. మరోవైపు వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. వాహనాల చెంతనే రోగులకు వైద్యపరీక్షలు జరుపుతున్నారు. మిగిలిన రోజుల్లో సెల్‌ఫోన్ సేకరించే వారితో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తిరుపతి, సింహాచలం, అన్నవరం, కాళహస్తి, ద్వారకా తిరుమల, అంతర్వేది, అయినవిల్లి ప్రధాన ఆలయాల ఎదురుగా ఉండే రాజగోపురాలు అందంగా, చూడముచ్చటగా ఉంటాయి. ఇక్కడి పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది.

ప్రధాన ద్వారం వద్ద ఇలా..

దర్శనం సులభంగా జరిగినా..

రద్దీ సమయాల్లో దర్శనానికి వెళ్లి తిరిగి వచ్చే భక్తులు నానా యాతన పడుతున్నారు. దర్శనం సులభంగానే జరిగిందనుకునేలోగా నిష్క్రమణ ద్వారం వద్ద బ్రేక్ పడుతోంది. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు యాతన పడుతున్నారు. పైవంతెన ఎక్కలేక అలాగే ఉండిపోవాల్సి వస్తోంది. కేవలం ప్రసాదం కౌంటర్ల వద్దకు, కార్యాలయ పని నిమిత్తం వెళ్లేవారికి మాత్రమే ఆ వంతెన సౌకర్యంగా ఉంటుంది. అక్కరలేని వారు నేరుగా మాడ వీధుల్లోకి రావడానికి అవకాశం లేకుండా పోయింది. నిష్క్రమణ ద్వారం వద్ద నుంచి ఆలయంలోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి బయటకు వెళ్లేవారికి ఇబ్బందులు లేకుండా చూస్తే ఉపశమనంగా ఉంటుంది. ఆ దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు ముఖద్వారాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయాన్ని దేవస్థానం ఈవో నల్లం సూర్యచక్రధరరావు వద్ద ప్రస్తావించగా వాహనాలను ఉంచేందుకు అద్దాల మండపం నిర్మించడంతోపాటు ముఖద్వారాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. బృహత్తర ప్రణాళిక అమలైతే చాలా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. స్థలాభావం కారణంగా వాహనాలను అక్కడ ఉంచాల్సి వచ్చిందన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

కాకినాడ, కుళాయిచెరువు, నూకాలమ్మ గుడిదగ్గర 2 షాపులు, పైనఇల్లు E/F 120 గజాలు, APSP ఎదురు ఇందిరాగాంధీ బొమ్మలోపల 100 గజాల స్థలం అమ్మకం 9912130247

LEASE

GENERAL

RJY(రాజమండ్రిలో) Mainroadనందు A/c కల్యాణమండపం అన్ని వ్యాపారాలకు ఉపయోగించుటకు లాంగ్‌లీజుకు ఇవ్వబడును. 9440536803, 9553166666

JOBS

Wanted Female Telecalers (Must be Married) Qualification any Degree, Age Limit: 25to 45 Years having Experience in Educational Organisations will be preferable. Salary upto: 12,000/-. Working Location: Master Minds College, Rajahmundry. Contact: 9248733370.

ESM/Civilian, Age Limit-Below 45Y, Post- Operation Manager, Area- East,West Godavari Dists. ✆ 8925801859, 8939815415.

Rjy Exports Company need Female Computer Office work. any Degree. Tally Good Salary. KE Exports and Imports. 8919549175

Vizagలోని Trusted Company కొరకు * Managers (M/F) కావలెను. ఇంటి నుండి Work చేసుకోవచ్చును. Retd./ VRS/ Good Communication Skills ఉన్నవారికి ప్రాధాన్యత. Age: 40+, Any Degree. అధిక ఆదాయం ఆశించేవారు Pl Con: 9440579695 (10 AM to 5 PM).

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 17K ✆ 96406 48899, 9848999183.

హైడా కాలేజీ పటవల, కాకినాడ యందు పనిచేయుటకు Tele-Callers కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Contact: 7382315999, 7382456539

Rjy, దేవిచౌక్ శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 9989876799.

కాకినాడ ఇభ రెడీమేడ్ షోరూమ్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, క్యాషియర్, ఫ్లోర్ మేనేజర్ కావలెను. ఫోన్: ✆ 92466 77388, 99089 91239.

Rjy, కాకినాడ, భీమవరంల్లో ప్ర||కం బ్యాంకుల్లో సెక్యూరిటీగార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 12to15K రూం+బో. రాజ్ సెక్యూరిటీ, దేవీచౌక్, Rjy 9392269369

కాకినాడ వాకలపూడి ఇంట్లో పనిచేయుటకు ఆడమనిషి కావలెను. వయస్సు: 25to35, 7am to 7pm జీతం: 10,000/- ✆ 9492433897, 9440396004

URGENT REQUIREMENT FOR MEMORYZ BAR & RESTAURANT
CHEF(INDIAN / CHINESE)
BARTENDERS
CAPTAIN
STEWARD
HELPER
Experience and Freshers Also Apply.
Contact
95738 77211
78938 92777
Building : 13-1-56/1 14th Ward, Main Road, Kakinada, Beside Unlimited Store 533001

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-80 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	19,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	133-00
రిటైల్ లైవ్	160-00
డ్రెస్డ్	232-00
స్కిన్‌లెస్	264-00

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

వంతెన గేటుకు తాళం

వెనుతిరిగిన సర్వే అధికారులు

గేటుకు తాళం వేయడంతో నిలిచిపోయిన అధికారులు, మత్స్యకారులు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: కేశవపురంలో సర్వేనంబరు 78లో 18 ఎకరాల భూమి శ్రీనివాస ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీకి చెందుతుందని, సర్వే చేసి తమకు అప్పగించాలని రత్నావారిపేటకు చెందిన సొసైటీ సభ్యులంతా రెవెన్యూ, మత్స్య, డ్రెయిన్స్ అధికారులకు, బందరు కళాశాల యాజమానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సర్వే నంబరు 78లోని 18 ఎకరాల్లో సరిహద్దులను పరిశీలించేందుకు పోలేకుర్రు వీఆర్వో ప్రభుదాసు, మత్స్యశాఖ ఎఫ్‌డీవో అనురాధ, డ్రెయిన్స్ శాఖ లస్కర్ శేఖర్ గురువారం అక్కడికి బయలుదేరారు. వారితో పాటు అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ (జనసేన) తిరుమాని కుమారస్వామి, గ్రామ పెద్దలు, సొసైటీ సభ్యులు ఉన్నారు. బందరు కళాశాల భూములను లీజుకు తీసుకుని సాగుచేస్తున్న ఆక్వా సాగుదారులు ఆత్రేయ గోదావరిపై శాశ్వత వంతెన నిర్మించారు. గురువారం వంతెనకు గేటుకు తాళం వేసి వెళ్లిపోయారు. దీంతో అధికారులు అక్కడికి వెళ్లేందుకు వీలుపడలేదు. వంతెన గేటు వద్దనే కొద్దిసేపు ఆందోళన వ్యక్తం చేశారు. తమ భూములు అప్పగించే వరకు ఆందోళన చేపట్టతామని సొసైటీ సభ్యులు తెలిపారు. సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు రత్నా కామేశ్వరరావు, పినపోతు నాగేశ్వరరావు గురువారం తెలిపారు.

జిల్లా కార్యాలయానికి స్థలం కేటాయించాలని వినతి

మలికిపురం, న్యూస్‌టుడే: స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యాలయానికి అంతర్వేదిలో 20 సెంట్ల ప్రభుత్వ భూమిని కేటాయించాలని జిల్లా స్కౌట్స్ మాస్టర్స్ అండ్ గైడ్స్ కెప్టెన్ సంఘ సభ్యులు కోరారు. ఈ మేరకు విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌ను గురువారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రతి సంవత్సరం అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణ, తీర్థ మహోత్సవాల్లో సుమారు 150 మంది స్కౌట్ విద్యార్థులు, 40 మంది స్కౌట్ మాస్టర్లు, గైడ్స్ కెప్టెన్‌లు విధులు నిర్వర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. వారికి అక్కడ వసతిలేక ఇబ్బందులు పడుతున్నారని, స్థలం సమకూరిస్తే అందులో స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి కార్యాలయం నిర్మించుకుంటామని వివరించారు. జి.సుబ్బరాజు, కె.కృష్ణప్రసాద్, జేఎస్ఎస్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగులు

ఉద్యోగుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకువెళ్తా

మంత్రి సుభాష్

రామచంద్రపురం: ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను బడ్జెట్‌లో ప్రతిపాదించాలని కోరుతూ రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆదేశాల మేరకు వీఆర్వో సంఘ జిల్లా అధ్యక్షుడు మద్దాల బాపూజీ, జిల్లా కార్యదర్శి కాండ్రేగుల మల్లిబాబు మంత్రి సుభాష్‌కు వినతిపత్రం అందించారు. ఉద్యోగుల బకాయిలు చెల్లింపులకు స్పష్టమైన రోడ్డు మ్యాప్ విడుదల చేయాలని కోరారు. బకాయిలను నగదు రూపంలో చెల్లించని పక్షంలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని మంత్రికి విన్నవించారు. మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. మంత్రిని కలసిన వారిలో మహిళా ఉద్యోగుల విభాగం జిల్లా అధ్యక్షురాలు యు.కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుజాత, తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్ముల స్వామినాయుడు, శ్రీమన్నారాయణ, మెడికల్ అండ్ హెల్త్ నాయకులు అడపా నాగేశ్వరరావు, రమణ, వీఆర్వోలు చీకట్ల వీరాంజనేయులు, సాయి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

అంబాజీపేట, న్యూస్‌టుడే: మామిడికుదురు నుంచి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం అంబాజీపేట మండలం ముక్కామల మీదుగా మితిమీరిన వేగంతో వెళ్తున్న వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. 82 బస్తాల బియ్యంతో పాటు వాహనాన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.చిరంజీవి తెలిపారు. మామిడికుదురు మండలానికి చెందిన గోకవరపు రాఘవఅవినాష్ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆలమూరు తదితర ప్రాంతాల్లో పనిచేసే కార్మికులు, కూలీలకు ఎక్కువ ధరకు విక్రయిస్తుంటారని గుర్తించారు.

(c) eenadu

మద్యం మత్తులో ఆసుపత్రికి వెళ్లి ఘర్షణ

- బలవంతంగా తల్లీబిడ్డల తరలింపు
- కుటుంబీకులకు అధికారుల కౌన్సెలింగ్

మోతుగూడెం, న్యూస్‌టుడే: మోతుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న తల్లి, నవజాత శిశువును ఆమె కుటుంబ సభ్యులు మద్యం మత్తులో గొడవపడి బలవంతంగా తీసుకెళ్లిపోయిన ఘటన ఇది. వివరాలిలా ఉన్నాయి.. చింతూరు మండలం చదలవాడ పంచాయతీ పరిధి తులసిపాక దిగువ గ్రామానికి చెందిన బుల్లమ్మ ఈ పీహెచ్‌సీలో బుధవారం మగ శిశువుకు జన్మనిచ్చింది. ఆమె భర్త, బంధువు మద్యం తాగి వచ్చి స్టాఫ్ నర్సుతో గొడవపడ్డారు. బుల్లమ్మ, శిశువును తీసుకెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న ఆసుపత్రి వైద్యాధికారి ఉదయ్‌కుమార్ రెడ్డి, చింతూరు సీడీపీవో జయలక్ష్మి, మోతుగూడెం ఎస్సై అబ్దుల్ నాసిర్ హుస్సేన్ గురువారం తులసిపాక వెళ్లారు. గొడవకు కారణమైన వారిని కఠినంగా హెచ్చరించారు. ప్రసవం అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. తల్లీ, బిడ్డ ఆరోగ్య భద్రత దృష్ట్యా ఫీడర్ అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకువచ్చారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని సిబ్బంది తెలిపారు.

ఫీడర్ అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తున్న వైద్యాధికారి, సిబ్బంది

కళాశాల అభివృద్ధికి కృషి చేస్తాం

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం డిగ్రీ కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పింజర్ల వీరభద్రరావు తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రవికుమార్ అధ్యక్షతన పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ నాక్(ఎన్ఏఏసీ) ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు. విద్యార్థులంతా సహకరించాలన్నారు. ఇప్పటికే పూర్వ విద్యార్థి అయిన బత్తుల రత్నశేఖర్ స్వచ్ఛందంగా అందించిన రూ.8లక్షలతో కళాశాల ముఖ ద్వారం, వాహనాలు నిలిపేందుకు షెడ్డు, క్రీడా మైదానం అభివృద్ధి తదితర పనులను చేపట్టామన్నారు. భవిష్యత్తులో మరిన్ని పనులకు శ్రీకారం చుట్టేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడు విశ్వరాజ్, సభ్యులు వాసు, కిరణ్, పెదలింగన్న, కుమారి, భవాని పాల్గొన్నారు.

గోడపత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

జీవవైవిధ్య పరిరక్షణతోనే భవిష్యత్తు

చింతూరు, న్యూస్‌టుడే: జీవ వైవిధ్య పరిరక్షణతోనే భావితరాల భవిష్యత్తు ఉంటుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రత్నమాణిక్యం అన్నారు. గురువారం కళాశాలలో వాతావరణ మార్పు, జీవ వైవిధ్యంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సంపదను కాపాడి భావితరాలకు అందించాలన్నారు. పర్యావరణ సమతుల్యం, అడవులు, వన్య ప్రాణుల సంరక్షణ వంటి అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పర్యావరణ అసమానతలను సమతుల్యం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటాలని పేర్కొన్నారు. అనంతరం సావనీర్‌ను ఆవిష్కరించారు. జగ్గంపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చెన్నారావు, ప్రొఫెసర్లు శ్రీనివాసరావు, వెంకటరత్నం, మాధవ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సావనీర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ రత్నమాణిక్యం, అధ్యాపకులు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ 10 - మ 1
రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045
దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

సమస్య: మారేడుమిల్లి పంచాయతీ పరిధిలోని కుండాడ కూడలి నుంచి మూసూరు గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా శిథిలమైపోయింది. - అల్లుకల రమేష్‌రెడ్డి
సమాధానం: రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతాం. - వెంకటరమణ, డీఈఈ, పంచాయతీరాజ్‌శాఖ

సమస్య: మండలంలోని బందమామిడి - పందిరిమామిడి రహదారి రాళ్లు తేలి అధ్వానంగా ఉంది. - సత్యనారాయణ
సమాధానం: ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం. - ప్రసాద్, ఎంపీడీవో, రంపచోడవరం

- న్యూస్‌టుడే, మారేడుమిల్లి, రంపచోడవరం

లేత తాటాకులతో ఉపాధి

- బొమ్మల ఆకారంలో కత్తిరించి ఇతర రాష్ట్రాలకు రవాణా
- ఆదాయం పొందుతున్న మన్యం వాసులు

గంగవరం, న్యూస్‌టుడే

సాధారణంగా తాటాకులతో ఇళ్ల పైకప్పులు నిర్మించుకుంటాం. వేసవిలో విసన కర్రల తయారీకి వినియోగిస్తుంటాం. కాని మన్యం వాసులు లేత తాటాకుల సేకరణతో ఉపాధి పొందుతున్నారు. మండలంలోని గార్లపాడు, కొత్తాడ నెల్లిపూడి గ్రామాల్లో మకాలను ఏర్పాటు చేసి ఆకులను కొనుగోలు చేస్తున్నారు. వాటిని ఆరబెట్టి వివిధ ఆకృతుల్లో కత్తిరించి రంగులు అద్ది.. పెళ్లిలో, పలు రకాల కార్యక్రమాల్లో అలంకరణకు వినియోగిస్తున్నారు. వీటిని కొనుగోలు చేసేందుకు దూర ప్రాంతాల నుంచి వ్యాపారులు వస్తున్నారు. దీంతో ఆయా గ్రామాల గిరిజనులు ఆదాయం పొందుతున్నారు.

రంగులు అద్ది అలంకరణకు వినియోగించే విధంగా..

సేకరణ ఇలా...

స్థానికంగా ఉండే పొలాల్లో, అటవీ ప్రాంతాల్లో లేత తాటి ఆకులను సేకరించి ద్విచక్రవాహనాలపై మగవారు మకాలకు చేరుస్తున్నారు. మకాల్లో ఉండే మహిళా కూలీలు వాటిని ఆరబెట్టి పచ్చని ఆకులు తెల్లగా మారిన తరువాత పాకల్లో పోగులుగా వేస్తారు. అనంతరం వాటిని వివిధ ఆకృతుల్లో కత్తిరించి బరకం సంచుల్లో నింపుతారు. అనంతరం వాటికి రంగులు అద్దేందుకు రాజానగరం పంపిస్తున్నారు. అక్కడ నుంచి ఇతర రాష్ట్రాలకు, మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఏళ్లుగా ఈ వ్యాపారం సాగుతుంది. గత రెండేళ్లలో గంగవరం, చిన్నగార్లపాడు, కొత్తాడ గ్రామాల్లో బాగా పెరిగింది. రోజుకు పది వేల నుంచి ఇరువై వేల వరకు రవాణా చేస్తున్నారు. ఇక్కడ దాదాపు నాలుగు కొనుగోలు కేంద్రాలు ఉండగా.. ఒక్కో కేంద్రంలో 20 నుంచి 30 మంది పనిచేస్తున్నారు. ఆకులను కత్తిరించేందుకు జగ్గంపేట, తుని, కొక్కిరాలపల్లి, గుమ్ములూరు తదితర మైదాన ప్రాంతాలకు చెందిన కూలీలు వస్తున్నారు.

✦ తాటాకుల మకాలతో పలువురి మహిళలకు స్థానికంగానే ఉపాధి లభిస్తుంది. ఆకులు ఆరబెట్టి రోజుకు అయిదు వందలకు పైగా ఆదాయం పొందుతున్నాను.
-ఎస్.నాగమణి, నెల్లిపూడి

✦ రోజుకు దాదాపు వెయ్యి ఆకులు సేకరిస్తాను. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే పనిచేస్తాను. అనంతరం సొంతంగా ఉన్న పొలం చేసుకుంటాను. రోజుకు దాదాపు రూ.1200 ఆదాయం వస్తుంది.
- బి.వీరబాబు, పిడతమామిడి

అవకాశాల కల్పనే లక్ష్యం

పలువురికి ఉపాధి కల్పిస్తున్నాను. సేకరించిన ఆకులను చెన్నై, తమిళనాడు, కోల్‌కత్త తదితర ప్రాంతాలకు పంపిస్తున్నాను. పలువురు వ్యాపారులు ఇక్కడికి వచ్చి కొనుగోలు చేస్తున్నారు.
- బయ్యా ఏసమ్మ, నిర్వాహకురాలు

అధికారుల పర్యటన.. కట్టుదిట్టమైన భద్రత

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: పోలవరం జిల్లా మన్యంలో అధికారులు, ప్రజాప్రతినిధుల పర్యటనతో గురువారం కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. మారేడుమిల్లి నుంచి గుర్తేడు, పాతకోట వరకు రహదారుల పొడవునా అడుగడుగునా తుపాకులతో సీఆర్పీఎఫ్ దళాలను మోహరించారు. జిల్లాలో కొత్తగా ఏర్పడిన గుర్తేడు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను అధికారికంగా ప్రారంభించే కార్యక్రమాన్ని నిర్వహించారు. రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవి, జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్, ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్, చింతూరు ఐటీడీఏ పీవో శుభంనొఖ్వాల్, ఇతర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు భారీగా హాజరయ్యారు. అసలే గుర్తేడు లోతట్టు ప్రాంతంలో ఉండడం, పూర్వం ఏడుగురు ఐపీఎస్ అధికారులను ఇదే ప్రాంతంలో మావోయిస్టులు అపహరించిన ఘటన జరిగిన దాఖలాలు ఉండడంతో భద్రత కట్టుదిట్టం చేశారు. మారేడుమిల్లి సీఐ గోవిందరాజు ఆధ్వర్యంలో గుర్తేడు ఎస్సై రాజశేఖర్ సీఆర్పీఎఫ్ దళాలతో కలిసి గిరిజన గ్రామాలను జల్లెడ పట్టారు.

సర్పంచి చెక్‌పవర్ రద్దు

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరం సర్పంచి మల్లంపల్లి హేమంత్ కుమార్ చెక్ పవర్ రద్దుచేసినట్లు ఎంపీడీవో అశోక్‌రాం తెలిపారు. పంచాయతీలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఏపీఎస్సీ, అంబేడ్కర్ సంఘాల నాయకులు పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడంతో అధికారులు విచారణ చేపట్టారు. నిధుల దుర్వినియోగం వాస్తవమని తేలడంతో చెక్ పవర్ రద్దు చేసినట్లు తెలిపారు. తదుపరి ఆదేశాలు అనంతరం ఎవరు చెక్‌పవర్ నిర్వహిస్తారనేది తెలుస్తుందన్నారు.

చర్యలు తీసుకోవాలి

కూనవరం: పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన కూనవరం సర్పంచిపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కుంజా శ్రీను కోరారు. అవకతవకలపై జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శికి ఫిర్యాదులు చేసిన ఫలితంగానే చెక్ పవర్ రద్దు జరిగినట్లు వివరించారు. దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయడంతో పాటు కేసు నమోదు చేయాలన్నారు. చర్యలు తీసుకోకుంటే జాతీయ ఎస్టీ కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని వివరించారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న నలుగురు అరెస్ట్

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: కింద్ర కూడలి నుంచి లబ్బర్తి వెళ్లే మార్గమధ్యలో బుధవారం రాత్రి రహదారి పక్కన బహిరంగంగా మద్యం తాగుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శివకుమార్ గురువారం తెలిపారు. కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ, పబ్లిక్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అమరావతికి సాగునీటి సంఘాల అధ్యక్షులు

కోరుకొండ, సీతానగరం, న్యూస్‌టుడే: అమరావతిలో గురువారం ఏర్పాటు చేసిన నీటి సంరక్షణ, భద్రత భవిష్యత్తు సాగునీటి సంఘాల పాత్ర దశ దిశ నిర్దేశం కార్యక్రమానికి రాజానగరం నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో సాగునీటి సంఘాల అధ్యక్షులు బయలుదేరి వెళ్లారు. తెదేపా ఇన్‌ఛార్జి బీవీఆర్ చౌదరి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో బూరుగుపూడి గేటు సమీపంలోని తెదేపా కార్యాలయం వద్ద నుంచి వివిధ వాహనాల ద్వారా సుమారు 60 సాగునీటి సంఘాల అధ్యక్షులు బయలుదేరి వెళ్లారు. అడపా వీరబాబు, వెంకటేశ్వరరావు, రామారావు, భీమరాజు, ముత్యాలరావు, సత్యనారాయణ, సూరిబాబు, సురేష్, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు

ఎటపాక, న్యూస్‌టుడే: ఎటపాక మండలం పరిధి సీతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబూరావు ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి అనుభవాలను, జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదువుతోపాటు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని.. విద్యార్థులంతా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

వాతంగిలో భూసార పరీక్షలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: కొమరాపురం యూనిట్ వాతంగిలో గురువారం భూసార పరీక్షలు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న ఎకరం వరిపొలంలో ఆర్ఎస్‌కే, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భూసార పరీక్ష చేశారు. కార్యక్రమంలో వీఏఏ రాజు, ఎఫ్ఎంటీ అప్పలరాజు, ఐసీఆర్పీలు లోవరెడ్డిసత్యనారాయణ పాల్గొన్నారు.

సైబర్ నేరస్థులతో అప్రమత్తంగా ఉండాలి

చింతూరు, న్యూస్‌టుడే: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కుమ్మూరులో ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు బ్యాంక్ ఖాతాల్లోని డబ్బులు కొల్లగొట్టేందుకు అనేక మార్గాల్లో ప్రజలను మభ్యపెడుతున్నారని, అలాంటి ఉచ్చులో పడకుండా జాగ్రత్తలు పడాలని సూచించారు. బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని ఫోన్‌లకు ఓటీపీ పంపితే స్పందించవద్దని తెలిపారు. అనుమానస్పద నెంబర్ల నుంచి ఫోన్లు వస్తే తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలని వివరించారు. వాహనాలు నడిపేటప్పుడు విధిగా శిరస్త్రాణం ధరించాలని తెలిపారు. ఎస్సై రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలతో జాగ్రత్త

మోతుగూడెం, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని మోతుగూడెం ఎస్సై అబ్దుల్ నాసిర్ హుస్సేన్ అన్నారు. గురువారం చింతూరు మండలం చదలవాడ పంచాయతీలోని రెడ్డివీధి గ్రామంలో యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. యువత చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి కనబరచాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మహిళల భద్రత, రహదారి ప్రమాదాలపై జాగ్రత్తలను వివరించారు.

మాట్లాడుతున్న చింతూరు సీఐ గోపాలకృష్ణ

రెడ్డివీధి గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై అబ్దుల్ నాసిర్ హుస్సేన్

గూడ్స్ రైలు ఢీకొని వృద్ధుడి మృతి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: పట్టాలు దాటుతుండగా గూడ్స్ రైలు ఢీకొని గుర్తు తెలియని ఒక వృద్ధుడు మృతి చెందాడు. ద్వారపూడి, అనపర్తి రైల్వేస్టేషన్ల మధ్య గురువారం ఉదయం 9 గంటల సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. మృతుడి వయస్సు 60 ఏళ్లు ఉంటుంది. ఒంటిపై తెలుపు రంగు చొక్కా, నీలం రంగు గళ్ల లుంగీ ధరించి ఉన్నాడు. మృతుడు ఎవరనేది ఇంకా తెలియలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధి కూలీలకు కనీస వేతనం చెల్లించాలి

వరరామచంద్రాపురం, కూనవరం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులను నిరసిస్తూ రేఖపల్లిలో గురువారం కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ హాజరు విధానం వల్ల నెట్‌వర్క్ సమస్యలు తలెత్తి కూలీలు నష్టపోతున్నారని, పాత పద్ధతిలోనే మస్తర్లు నమోదు చేయాలని కోరారు. ఏడాదికి 200 వందల రోజులకు పనిదినాలను పెంచాలని.. పెండింగులో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలన్నారు. రోజువారీ వేతనం కనీసంగా రూ.600లు చెల్లించాలని నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. అనంతరం ఏపీవో రెడ్డిబాబుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సోయం చిన్నబాబు, పులి సంతోష్‌కుమార్, వడ్లది రమేష్, కారం సుందరయ్య, ప్రదీప్‌కుమార్, కాంతారావు, తాతబాబు, సత్యనారాయణ, చిక్కాల రామారావు, లక్ష్మణరావు, సారా పాండురాజు, వీర్ల నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

రేఖపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు

ఏపీవోకు వినతిపత్రం అందిస్తున్న నేతలు

✦ ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనంగా రూ.600 ఇవ్వాలని కోరుతూ సీపీఎం నాయకులు ఏపీవో శ్రీకాంత్‌కు వినతిపత్రం అందించారు. జిల్లా కమిటీ సభ్యుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మహాత్మ గాంధీ పేరును కొనసాగించాలన్నారు. రెండు పూటల హాజరు విధానం రద్దు చేసి.. పాత విధానంలోనే హాజరు తీసుకోవాలని కోరారు. మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, సీతారామయ్య, పుల్లారావు, తమ్మయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.

పెరటి తోటల పెంపకంపై ఆసక్తి పెంచేలా కృషి

చింతూరు, న్యూస్‌టుడే: మహిళలకు పెరటి తోటల పెంపకంపై ఆసక్తి పెంచేలా చింతూరు వెలుగు కార్యాలయంలో సిబ్బంది స్వచ్ఛందంగా తోటల పెంపకాన్ని చేపట్టారు. పలు రకాల పండ్ల మొక్కలు, కూరగాయలు, ఆకు కూరలను పెంచుతున్నారు. కార్యాలయానికి వచ్చిన గ్రామ సమాఖ్య మహిళలకు పెరటి తోటల పెంపకంపై అవగాహన కల్పించి వారి ఇళ్లల్లో పెంచుకునేలా ప్రోత్సహించేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారు. సొంత ఖర్చులతో వీటిని నిర్వహిస్తున్నట్లు ఏపీఎం సుధాకర్ తెలిపారు.

వెలుగు కార్యాలయంలో..

మినీ అంగన్‌వాడీల రద్దు తగదు

రంపచోడవరం: వై.రామవరం మండలం పైడిపుట్ట, పసరుగిన్నె, కొయితిగొంది, సింగవరం, సింహాద్రిపాలెం గ్రామాలలో మినీ అంగన్‌వాడీ కేంద్రాలను రద్దు చేయడం దారుణమని ఆయా కేంద్రాలలో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు అన్నారు. యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. గుర్తేడుకు వచ్చిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను గురువారం సీఐటీయూ జిల్లా నాయకులు కంభం శాంతిరాజు ఆధ్వర్యంలో కలసి వినతి పత్రం అందజేశారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను రద్దు చేసి తమను బదిలీ చేయడం తగదన్నారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు.

కలెక్టర్‌కు సమస్యను విన్నవిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చండి

గంగవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి ఊరి బడిని కాపాడుకోవాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.కృష్ణ పిలుపునిచ్చారు. 'ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుదాం.. ఊరి బడిని కాపాడుకుందాం' నినాదంతో ఆ సంఘ రాష్ట్ర కమిటీ రూపొందించిన గోడపత్రికను గురువారం నెల్లిపూడిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మండల శాఖ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు విద్య అందుతుందన్నారు. కార్పొరేట్ మాయాజాలాన్ని గుర్తించి తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కె.బోజ్జిదొర, మహిళా అధ్యక్షురాలు రుక్మిణదేవి, జిల్లా కౌన్సిలర్ వంశీప్రియ, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, యూటీఎఫ్ సభ్యులు

వ్యసనాలకు దూరంగా

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని మండల యూటీఎఫ్ శాఖ పిలుపునిచ్చింది. గురువారం మండలంలోని మోహనాపురం, గంగవరం, టేకుల వీధి(కొత్తాడ) ఆశ్రమబాలురు ఉన్నత పాఠశాలలు, గంగవరం, నెల్లిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో, గంగవరం జూనియర్ కళాశాలలో గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.కృష్ణ, హెచ్ఎంలు బి.నాగేశ్వరరావు, హేమంత్‌కుమారి, ఎం.శ్రీరాములుదొర, జి.సోమయ్య, మండల యూటీఎఫ్ నాయకులు కె.బోజ్జిదొర, ఆర్.చిన్నవెంకటరెడ్డి, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన

అడ్డతీగల, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎల్లవరం పీహెచ్‌సీ వైద్యాధికారిణి దేవీ ప్రియాంక అన్నారు. సోమవారం స్థానిక సోమాలమ్మ గుడి వీధిలో, సినిమా హాల్ కాలనీలో కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవీ ప్రియాంక మాట్లాడుతూ చర్మంపై మచ్చలు పడడం, స్పర్శ లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ వెంకటేశ్వరరావు, ఏఎన్ఎంలు సత్యవతి, రమనమ్మ, ఆశా కార్యకర్తలు దేవుడమ్మ, యశోద, అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది, తదితరులు

విద్యుత్తు స్తంభం.. సరిచేయకుంటే ప్రమాదం

మారేడుమిల్లి నుంచి గుర్తేడు వెళ్లే ప్రధాన రహదారిలోని ధారగడ్డ సమీప ఘాట్‌రోడ్డు ప్రారంభంలో ఓ విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉంది. తీగల ఆధారంగా నిలబడి ఉంది. ఏ మాత్రం తీగలు తెగినా.. ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఘాట్‌రోడ్డు కావడంతో ఈ ప్రాంతంలో వాహనాలు నెమ్మదిగా వెళ్తాయి. గ్రామస్థులు సైతం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మారేడుమిల్లి

ఈ దారిలో ప్రయాణించతరమా..?

మారేడుమిల్లి నుంచి ఆకులమామిడికోట, బొడ్లంక మీదుగా గుర్తేడు వెళ్లే రహదారి దారుణంగా ఉంది. ఇటీవలే ఈ రహదారిని నిర్మాణం చేపట్టినప్పటికీ పలు చోట్ల సిమెంట్‌తో రహదారి నిర్మించేందుకు మెటల్ పరిచి వదిలేశారు. దీంతో ఆయా ప్రాంతాల వద్ద వేసిన మెటల్ లేచిపోయి ప్రమాదకరంగా మారింది. వాహనదారులు జారి పడిపోతున్నారు. దుమ్ము కళ్లల్లోకి పడి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని ... తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మారేడుమిల్లి

దారిపైనే సంత రాకపోకలెలా..

మారేడుమిల్లి నుంచి గుర్తేడు వెళ్లే ప్రధాన రహదారిలోని పోతవరంలో నిర్వహించే వారపు సంతలో సరిపడే స్థాయిలో షెడ్డులు నిర్మించకపోవడంతో గిరిజనులు అమ్మేందుకు తీసుకువచ్చిన ఉత్పత్తులను రోడ్డుపైనే దుకాణాలుగా ఏర్పాటు చేసి విక్రయించాల్సి వస్తోంది. ప్రతి బుధవారం పాతకోట, గురువారం పోతవరం, శుక్రవారం ఆకుమామిడికోట, శనివారం మారేడుమిల్లిలో వారపు సంతల్లో ఇదే పరిస్థితి ఉంటుంది. దీంతో ఆయా మార్గాల్లో వాహనాలు వెళ్లే ఆస్కారం లేకుండా పోతుంది. ఆయా సంతలకు గిరిజనులను తరలించేందుకు ప్రైవేటు వాహనాల రద్దీ కూడా ఎక్కువగానే ఉంటుంది. దీనిపై అధికారులు స్పందించి, వారపు సంతల్లో అవసరమైన సదుపాయాలను కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, మారేడుమిల్లి

(c) eenadu

వంతెన.. ప్రమాదపుటంచున!

ప్రకాశం, మార్కాపురం జిల్లాల మధ్య ముండ్లమూరు సమీపంలోని చిలకలేరు వాగుపైనున్న వంతెన ప్రమాదకరంగా తయారైంది. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వంతెన రక్షణ స్తంభాలతోపాటు అంచులు కొట్టుకుపోయాయి. వంతెనపై రహదారి సైతం తారు లేచిపోయి గుంతలమయంగా తయారైంది. నిత్యం పొదిలి, దర్శి, అద్దంకి తదితర ప్రాంతాల నుంచి వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ వంతెనకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని వాహనచోదకులు, ప్రయాణికులు కోరుతున్నారు. -ఈనాడు, ప్రకాశం

కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

తాళ్లూరు, న్యూస్‌టుడే : కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఏపీ మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. వారం రోజుల్లో కొనుగోళ్లు ప్రారంభించాలని నిర్ణయించినట్లు మార్క్‌ఫెడ్ డీఎం హరికృష్ణ తెలిపారు. ప్రకాశం జిల్లాలో 19, మార్కాపురం జిల్లాలో 30 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే 2,977 మంది రైతులు 13,443 ఎకరాల్లో సాగు చేసిన 6,402 మెట్రిక్ టన్నుల కందులను విక్రయించేందుకు నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం క్వింటాకు రూ.8 వేల మద్దతు ధర ప్రకటించిందని, రైతులు విక్రయించిన రెండు, మూడ్రోజుల్లోపే నగదును నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

మృత్యుబడ్డీ

- జాతీయ రహదారులపైనే వాహనాల నిలుపుదల
- రాత్రి వేళల్లో గుర్తించలేక ఢీకొనడంతో ప్రమాదాలు

☛ తాళ్లూరు నుంచి వెల్లంపల్లి జాతీయ రహదారిపైకి ద్విచక్ర వాహనంపై వస్తున్న యువకులు ఆగి ఉన్న లారీని ఢీకొన్నారు. ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు.

☛ సింగరాయకొండ మండలం కనుమళ్ల వద్ద రహదారిపై నిలిపిన లారీని వెనుక పెళ్లి బృందంతో వస్తున్న మినీ వ్యాను బోల్తా పడింది. వ్యానులో ప్రయాణిస్తున్న పది మంది గాయాలతో బయటపడ్డారు.

ఇటీవల సింగరాయకొండ మండలం కలికివాయి వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో బోల్తా పడిన కారును పరిశీలిస్తున్న పోలీసులు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 16వ నంబరు జాతీయ రహదారిపై దాబాలు, అల్పాహారశాలల వద్ద ఇష్టానుసారంగా వాహనాలు నిలిపేయడంతో ప్రమాదాలు జరుగు తున్నాయి. రహదారిపై వాహనాలు నిలిపిన విషయాన్ని గుర్తించలేక ద్విచక్రవాహనాలు, కార్ల చోదకులు వాటిని ఢీకొని మృత్యువాత పడుతున్నారు. ప్రధానంగా రాత్రి వేళల్లో జాతీయ రహదారిపైనే లారీలను నిలిపేసి చోదకులు నిద్రపోతున్నారు. టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాల నిలుపుదలకు రెండు వైపులా ప్రత్యేక స్థలం ఉన్నప్పటికీ అక్కడ నిలపడంలేదు. వల్లూరమ్మతల్లి ఆలయం వద్ద లారీల నిలుపుదలకు 12 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. అక్కడకు వెళ్లే మార్గం సక్రమంగా లేక వినియోగంలో లేకుండా పోయింది. కనీసం రహదారి అంచు కూడా దిగకుండా వాహనాలు నిలుపుతుండడం ప్రమాదాలకు కారణమవుతోంది.

– ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే బృందం

టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద రహదారిపై నిలిపిన వాహనాలు

ఎక్కడెక్కడ..

- మేదరమెట్ల వద్ద నామ్ రహదారి కలిసేచోట దాబాలుండడంతో రహదారిపైనే వాహనాలు నిలిపేస్తుండడంతో పార్కింగ్ సమస్య ఎదురవుతోంది.
- మద్దిపాడు మండలంలో గ్రోత్ సెంటరుకిరువైపులా వాహనాలు నిలుపుదల చేయడంతో ప్రమాదకరంగా మారింది. ఇక్కడ అల్పాహారశాలలు రహదారిపైనే ఉండడంతో వాహనాలు నిలిపేస్తున్నారు.
- వెల్లంపల్లిలో పండ్ల దుకాణాలకు ఇరువైపులతోపాటు కొష్టాలు వద్ద విజయవాడ వైపు వాహనాలు నిలిపేస్తున్నారు.
- ఏడుగుండ్లపాడు, దొడ్డవరప్పాడు, ఒంగోలు బైపాస్ వద్ద రహదారులపైనే వాహనాలు నిలిపేస్తున్నారు.
- టంగుటూరు టోల్‌గేట్ వద్ద అటు నెల్లూరు వైపు, ఇటు ఒంగోలు వైపు వాహనాలు నిలిపేస్తుండడంతో ఇటీవల పొగమంచు నేపథ్యంలో ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.
- సింగరాయకొండ మండలం మూలగుంటపాడు, కనుమళ్ల, కలికివాయి దగ్గర వాహనాలు నిలిపేస్తుండడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది.
- సింగరాయకొండ నుంచి వెళ్లేటప్పుడు ఉలవపాడులోకి అడుగుపెట్టేటప్పుడు, మన్నేటికోట అడ్డ రోడ్డు వద్ద, కరేడు ఇసుక ర్యాంపు వద్ద జాతీయ రహదారిపై వాహనాలు నిలుపుతున్నారు.
- గుడ్లూరు మండలం చేవూరులో హోటళ్లు, టీస్టాళ్లు ఉన్నచోట రోడ్డుపై వాహనాలు నిలిపేస్తున్నారు.

మేల్కొలిపితేనే ముప్పు తప్పేది

- జాతీయ రహదారులపై ఆగి ఉన్న వాహనాలు ఎప్పటికప్పుడు కదిలేవిధంగా చూస్తే ప్రమాదాల ముప్పు తప్పుతుంది.
- గస్తీలో ఉన్న కొంతమంది పోలీసు సిబ్బంది పశువుల రవాణా, వరి కోత యంత్రాలు వంటివి వెళ్తుంటే వాటిని అడ్డుకుని డబ్బులు వసూలు చేయడం పైనే దృష్టి పెడుతున్నారు. కొందరు చెట్ల కింద ఆపేసి చరవాణుల్లో గడుపుతున్నారు.
- అధికారికంగా కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలిపేవిధంగా లారీ, ఇతర వాహన చోదకులను అప్రమత్తం చేయాల్సి ఉంది.

ప్రశ్నించకుంటే పట్టించుకోరంతే..!

ఈ చిత్రం ఒంగోలు నగరంలోని అన్నవరప్పాడు నుంచి రామ్‌నగర్‌కు వెళ్లే మార్గంలోనిది. ఇక్కడ పైపులైన్ మరమ్మతులకు గుంత తవ్వి పూడ్చారు. మళ్లీ అక్కడ గుంత ఏర్పడటంతో మట్టిని దిబ్బగా పోసి అలాగే వదిలేశారు. దీంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో మట్టిదిబ్బ కనిపించక ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా పెట్టలేదు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

వైకాపా పాపం.. క్రీడాకారులకు శాపం!

ఈ చిత్రంలో కనిపిస్తున్నది నియోజకవర్గ కేంద్రం కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలోని ఇండోర్ స్టేడియం. దీని నిర్మాణం చేపట్టి.. సుమారు 8 ఏళ్లు కావస్తోంది. గత తెదేపా ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులను క్రీడల్లో మెరికలుగా తీర్చిదిద్దేందుకు సుమారు రూ.2 కోట్లతో పనులు ప్రారంభించారు. అనంతరం కొన్ని నెలలకే వైకాపా అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆగిపోయింది. ఈ విషయమై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ వైకాపా సర్కారు నిర్లక్ష్యంతో స్టేడియం పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఏప్రిల్‌లో నిధులు కేటాయించి, నిర్మాణం పూర్తి చేయించి అందుబాటులోకి తెస్తామని చెప్పారు. -న్యూస్‌టుడే, కొండపి గ్రామీణం

మందుబాబులపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. మద్యం తాగి బండెక్కితే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలతో హడలెత్తిస్తున్నారు. 2024తో పోలిస్తే 2025లో పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహించి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకున్నారు. మోతాదుకు మించి మద్యం తాగి ఆ మత్తులో వాహనాలు నడుపు తున్నవారిపై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయి. కొన్ని కేసుల్లో జైలుకు పంపడానికి కూడా వెనుకాడటం లేదు. 2024తో పోలిస్తే 2025లో జైలుశిక్షల సంఖ్య గణనీయంగా పెరిగింది. –న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

మద్యం తాగి బండెక్కితే జేబు గుల్లే!

- 2024తో పోలిస్తే 2025లో మూడురెట్ల జరిమానా
- కారాగారమూ తప్పదంటున్న పోలీసు అధికారులు

రహదారి ప్రమాదాల్లో అధిక శాతం మద్యం మత్తులో జరుగుతున్నవే ఉంటున్నాయి. రక్తంలో మద్యం శాతం 30 మిల్లీగ్రాములు దాటితే శిక్షకు అర్హుడు. మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడితే తొలిసారి రూ.10 వేలు జరిమానా, ఆరు నెలల జైలుశిక్ష విధించే అవకాశం ఉంది. అదే వ్యక్తి రెండోసారి పట్టుబడితే రూ.15 వేలు జరిమానా, రెండేళ్లదాకా జైలుశిక్ష విధించవచ్చు. గతంలో జరిమానా రూ.2 వేలు ఉండేది. ప్రస్తుతం జరిమానాలు భారీగా పెరగడమే కాకుండా జైలుశిక్షల విషయంలో న్యాయస్థానాలు కఠినంగానే వ్యవహరిస్తున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 90, 100 రోజుల జైలుశిక్షలు విధించిన ఉదంతాలున్నాయి.

ఒంగోలులో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

తనిఖీలు ముమ్మరం

మద్యం తాగి వాహనాలు నడిపేవారిని ఉపేక్షించేది లేదు. ఆ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలోనూ తనిఖీలు జరుగుతున్నాయి. ఈ తరహా కేసులపై న్యాయస్థానాలు సైతం కఠినంగా వ్యవహరిస్తున్నాయి.

– ఎస్.జగదీష్; ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, ఒంగోలు

గత రెండేళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఇలా..

సంవత్సరం	పరీక్షలు		జరిమానా (రూ.కోట్లలో)	జైలుశిక్షలు పడినవి
	చేసినవి	కేసులు		
2024	4,136	2,978	0.60	20
2025	5,808	3,363	1.77	57

మహాశివరాత్రికి ఏర్పాట్లు

మార్కాపురం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన మార్కాపురం, త్రిపురాంతకం ప్రాంతాల్లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సంయుక్త కలెక్టర్ పి.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రముఖ క్షేత్రమైన త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించాచు. అనంతరం దేవాదాయశాఖ సహాయ కమిషనర్ పి.పానకాలరావు మాట్లాడుతూ త్రిపురాంతకేశ్వరస్వామి రథోత్సవానికి వేలాది మంది భక్తులు తరలివస్తారని, భక్తుల సౌకర్యార్థం రూ.10, రూ.100, రూ.250 టిక్కెట్లు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. భక్తులకు భోజన వసతి, మజ్జిగ ప్యాకెట్లు, చిన్నారులకు వేడిపాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

WANTED PRO'S
PUBLIC RELATION OFFICERS
Young and dynamic candidates with, pleasing manners and convincing skills,
(OWNING A TWO WHEELER ESSENTIAL)
Attractive Salary for deserving Candidates
A REPUTED SCHOOL IN ONGOLE.
Cell: 99859 99501

చేతిపంపుల మరమ్మతులకు క్రాష్

- వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

న్యూస్‌టుడే, కలెక్టరేట్

వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ఈ నెల 1వ తేదీ నుంచి మార్చి 15వ తేదీ వరకు ప్రకాశం, మార్కాపురం జిల్లాల వ్యాప్తంగా క్రాష్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చేతి పంపులతోపాటు, రక్షిత తాగునీటి పథకాలను వినియోగంలోకి తీసుకురావాలన్నది కార్యక్రమం ఉద్దేశం. గ్రామాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేతి పంపులే కీలకం. వేసవిలో అధిక శాతం గ్రామాల్లో తాగునీటి పైపులైన్లు మరమ్మతులకు గురవుతుండడంతో రోజుల తరబడి సరఫరా నిలిచిపోతోంది. ఈ నేపథ్యంలో వాడుక నీటి కోసం స్థానికంగా ఉండే చేతి పంపులపైనే ఆధారపడనున్నారు. వినియోగ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏటా వేసవికి సన్నద్ధత క్రమంలో ముందస్తుగా చేతి పంపులకు (బోర్లు) మరమ్మతులు చేస్తున్నారు.

సామగ్రికి మండల పరిషత్తు నిధులు

'క్రాష్' కార్యక్రమం కింద బోర్ల మరమ్మతులకు అవసరమైన సామగ్రిని కొనుగోలు చేసేందుకు మండల ప్రజాపరిషత్తు నిధులు కేటాయించనున్నారు. ఇటీవలే మండల పరిషత్తులకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావడంతో అందులోని 15 శాతం నిధులను తాగునీటి అవసరాలకు కేటాయించారు. గ్రామాల్లో అంచనా మేరకు ప్రతి మండలంలోనూ సరాసరిన రూ.5 లక్షల నిధులతో గొట్టాలు తదితర పరికరాలు కొనుగోలు చేశారు. అవసరమైతే గ్రామ పంచాయతీల నుంచి మరో 15 శాతం నిధులు ఖర్చు చేయనున్నారు.

కొత్తపట్నంలో తాగునీటి బోరుకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

నిరుపయోగంగా 5,222 బోర్లు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 729 గ్రామ పంచాయతీల్లో మొత్తం 13,345 తాగునీటి బోర్లు ఉండగా, నీటి వనరుల లభ్యత లేని కారణంగా ఇప్పటికే 5,222 బోర్లు ఎండిపోయాయి. వీటికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురానున్నారు. రక్షిత తాగునీటి పథకాలు, మినీ రక్షిత మంచినీటి పథకాలు, డైరెక్ట్ పంపింగ్ పథకాలు మొత్తం 4,655 ఉండగా, ప్రస్తుతం 697 తాగునీటి పథకాల నీటివనరులు పూర్తిగా ఎండిపోవడంతో నిరుపయోగంగా మారాయి. ప్రత్యేకించి పశ్చిమ ప్రకాశం మండలాల్లో చేతి పంపులకు పూడికతీత కార్యక్రమం చేపడుతున్నా పెద్దగా ప్రయోజనం ఉండటంలేదు. ఈ ఏడాది వేసవికి మార్కాపురం, తర్లుపాడు, పొదిలి, కొనకనమిట్ల, దొనకొండ మండలాల్లోని 35 గ్రామాల్లో ట్యాంకర్లతో తాగునీటి సరఫరా నిమిత్తం గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ప్రణాళిక చేశారు. ఇందుకు రూ.1.12 కోట్ల నిధులతో అంచనాలు రూపొందించారు.

పాకల బీచ్ ఫెస్టివల్‌కు ఏర్పాట్లు

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ రాజాబాబు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ మండలం పాకల సముద్ర తీరంలో ఈ నెల 14, 15వ తేదీల్లో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్‌ను అధికారులందరూ సమష్టిగా పని చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ రాజాబాబు ఆదేశించారు. ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లను గురువారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. రెండ్రోజుల పాటు నిర్వహించే వేడుకలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, సాహస క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషన్ తదితరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. తీరం వద్దకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని, వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో సందర్శకులు రానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయనవెంట డీఆర్వో చిన ఓబులేసు, జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీవో వెంకటేశ్వరరావు, విద్యుత్తుశాఖ ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, డీఎస్పీ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

అత్తాకోడళ్ల చెరువులు

మోపాడు చెరువు గేట్లకు రాతికట్టడం

బ్రిటిష్ పాలనలో అత్తాకోడళ్లు రెండు చెరువులు తవ్వించి సమీప గ్రామాల ప్రజలకు ఆరాధ్య దైవాలుగా మారారు. రాయపాడు నేలతిప్పకు చెందిన ముమ్మడి బైపరెడ్డి, రుక్మిణమ్మల కుమార్తె మాచవరం సమీపంలో, ఆమె సోదరుడి కుమార్తె మోపాడులో చెరువులు తవ్వించారు. వీటికి 64, 24 గేట్ల చొప్పున అమర్చారు. అంతా రాతికట్టడం కావడంతో నేటికీ చెక్కుచెదరలేదు. ఆయా తటాకాలు తవ్వే పనులకు వచ్చిన వారు మట్టి తట్టను కట్టల వద్ద తిరగేసి ఉంచేవారు. మరుసటి రోజు వారు వచ్చేసరికి చేసిన పనికి తగిన ప్రతిఫలం తట్టకింద ఉండేది. దీనికి ప్రతిఫలంగా సాగునీరు పారుదల జరిగే గ్రామాలకు చెందిన రైతులు మాచవరం చెరువు కట్ట వద్ద ఇద్దరికీ 8 ఏళ్ల కిందట ఆలయం నిర్మించారు. వీరికి ఏటా పొంగళ్లు సమర్పించి తిరునాళ్లు చేస్తున్నారు. నాటి నుంచి రెండు చెరువులను అత్తాకోడళ్లుగా పిలుచుకుంటున్నారు. రెండు చెరువుల కింద మాచ వరం, మోపాడు, కొండముడుసుపాలెం, శ్రీరంగరాజపురం, పాలూరు, దొండపాడు, ఆనందపురం గ్రామాల్లో 4 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉండడం విశేషం.

–న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

ఆలయంలో ప్రతిష్ఠించిన అత్తాకోడళ్ల విగ్రహాలు

ఆక్వా రంగానికి ఊరట!

- తగ్గిన సుంకాలతో రైతులకు మేలు

- జిల్లాలో ఆక్వా సాగు చేసే మండలాలు
ఒంగోలు, కొత్తపట్నం, నాగులుప్పలపాడు, టంగుటూరు, సింగరాయకొండ, ఉలవపాడు, గుడ్లూరు

- సాగు విస్తీర్ణం : 17 వేల ఎకరాలు
- సాగుదారులు : 5 వేల మంది
- రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలు : 25

ఒంగోలు మండలం దేవరంపాడులో రొయ్యల సాగు

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

గతేడాది ఆగస్టులో తొలుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం సుంకాలు విధించారు. అనంతరం అదనంగా మరో 25 శాతం కలిపి 50 శాతానికి పెంచారు. యాంటీ డంపింగ్ డ్యూటీ 9 శాతం కలిపి రొయ్యలపై 59 శాతం పన్ను భారం పడింది. సుంకాల భారం కారణంగా ఆ దేశానికి ఎగుమతులు నిలిచిపోవడంతో రొయ్య ధరలు తగ్గుముఖం పట్టాయి. ట్రంప్ ప్రకటనతో అప్పట్లో జిల్లాలోని రొయ్య రైతుల్లో ఆందోళన నెలకొంది. అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందంతో సుంకాల భారం 18 శాతానికి తగ్గిస్తున్నట్లు వెలువడిన ప్రకటనతో కోస్తా తీర ప్రాంత మండలాల్లోని సాగు రైతులకు ఊరట లభించింది. మార్కెట్ ఆశాజనకంగా ఉండనున్న నేపథ్యంలో సాగు విస్తీర్ణం కొంత మేర పెరగనుంది. ఈ నేపథ్యంలో సాగుదారులతోపాటు ఉపాధి రంగాలు ఆశాజనకంగా ఉండనున్నాయి.

సింహ భాగం అమెరికాకే...

జిల్లాలోని సముద్ర తీర ప్రాంత మండలాల్లోని గ్రామాల్లో ఆక్వా సాగు జరుగుతోంది. ఆయా ప్రాంతాల్లో అత్యధిక విస్తీర్ణం చౌడు భూములతోపాటు ఇసుక నేలలు కావడంతో ఇతరత్రా వ్యవసాయ పంటల సాగుకు ప్రతికూలమైనవి. తీర ప్రాంతం కావడంతో పాటు ఆటు,పోటుల ద్వారా కాలువల్లో ఉప్పునీటి లభ్యతకు కొదవలేదు. దీంతో ఏటా రెండు సీజన్‌ల్లో పంట సాగు చేస్తుండగా; ప్రస్తుతం ఎక్కువ మంది రైతులు టైగర్ రకం సాగు చేస్తున్నారు. వ్యాపారులు రొయ్య పంటను కొనుగోలు చేసి జిల్లాలోని ప్రాసెసింగ్ ప్లాంట్లకు తరలిస్తున్నారు. అక్కడ శుద్ధి చేసి పోర్టులకు తరలించడం ద్వారా 90 శాతం పంటను విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అందులోనూ సింహభాగం వాటా అమెరికాదే. జిల్లాలో నాణ్యమైన రొయ్యల దిగుబడి ఉండటంతో అమెరికా, జపాన్, చైనా తదితర దేశాలకు ఎగుమతులు జరుగుతాయి. తద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.3 వేల కోట్ల విదేశీ మారకద్రవ్యం సమకూరుతోంది.

అనుబంధ రంగాలపైనా ప్రభావం

ఏటా రెండు సీజన్లల్లో పంట సాగు ద్వారా 30 వేల టన్నుల మేర పంట ఉత్పత్తి జరుగుతోంది. మరో పక్క చెరువులపై నిరంతరం 10 వేల మంది ఉపాధి పొందుతున్నారు. కొత్తపట్నం మండలం రాజుపాలెం, గవండ్లపాలెం, వజ్జిరెడ్డిపాలెం, ఈతముక్కల, మడనూరు ప్రాంతాల్లో హేచరీలు ఉన్నాయి. వాటి ద్వారా సాగుకు అవసరమైన నాణ్యమైన రొయ్య పిల్లలను ఉత్పత్తి చేస్తున్నారు. జిల్లాలో నాణ్యమైన పిల్లల ఉత్పత్తి జరగడంతో పొరుగు జిల్లాలకు చెందిన రైతులు ఇక్కడ నుంచే కొనుగోలు చేస్తున్నారు. హేచరీల వద్ద 12 వేల మంది; జిల్లాలోని మరో అయిదు ప్రాసెసింగ్ ప్లాంట్ల వద్ద మరో 10 వేల మంది వరకు ఉపాధి పొందుతున్నారు. స్థానికంగా కూలీల కొరత ఉండటంతో ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చినవారు ఇక్కడే శాశ్వత ఉపాధి పొందుతున్నారు. మేత, మందులు తయారీ పరిశ్రమలు, జనరేటర్లు అద్దెకు ఇచ్చేవారు, ఐస్ ప్లాంట్లు, లారీలు, ఇతర వాహనాల వారి ఉపాధి మరింత మెరుగుపడనుంది.

సింహ వాహనంపై వేణుగోపాలుడు

తర్లుపాడులో రుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం సింహ వాహనంపై స్వామివారు నరసింహ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఈవో చెన్నకేశవరెడ్డి, పలువురు దాతలు, పట్టణ ప్రముఖులు, పెద్దసంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు..

–న్యూస్‌టుడే, తర్లుపాడు

(c) eenadu

ఎంపీ మాగుంటతో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు

దిల్లీలో మన ప్రజాప్రతినిధులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు దిల్లీ పర్యటనకు వెళ్లారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి దేశ రాజధానిలోని ఆయన నివాసంలో బుధవారం రాత్రి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తోపాటు, జిల్లాలోని తెదేపా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులకు ఆతిథ్యం ఇచ్చారు. అనంతరం పార్లమెంటును సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, బీఎన్.విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఏలూరి సాంబశివరావు, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఎం.ఎం.కొండయ్య, ఇన్‌ఛార్జులు గూడూరి ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మి, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే అటవీ విస్తీర్ణం వృద్ధి

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: హరితాంధ్రప్రదేశ్ సాధనలో ప్రజలు, సంబంధిత ప్రభుత్వ శాఖలు చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం పెంపునకు స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు ఆయా శాఖల నుంచి డిమాండ్ తెలుసుకోవాలన్నారు. ఆ మేరకు మొక్కలు సరఫరా చేసి నాటించడంతోపాటు, వాటిని పర్యవేక్షించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న స్థలాల్లో అవసరమైన మొక్కలు పెంచేందుకు సమగ్రంగా వినియోగించుకోవడంలో భాగస్వాములను దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి ప్రకాశంలో అటవీ విస్తీర్ణం 37 శాతం ఉందని, 2030 నాటికి మరో 7 శాతం జోడించాల్సి ఉందని జిల్లా అటవీ అధికారి రాజశేఖర్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో వినోద్ కుమార్, డీఆర్‌వో రేణుక, ఆర్‌డీవో ఆంజనేయులు, ఉమ్మడి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతకు ప్రత్యేక చర్యలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఒంగోలు-కర్నూలు రహదారిలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో తగిన భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా రహదారి భద్రతా కమిటీ సూచించింది. జాతీయ ఈ రోడ్డు గురించి 'ఈనాడు'లో కథనాలు ప్రచురితం కావడంతో గురువారం అధికారుల బృందం ప్రత్యక్షంగా పరిశీలించింది. ఒంగోలు నుంచి చీమకుర్తి మండలం మర్రిచెట్లపాలెం మీదుగా వెళ్లే రహదారి వంతెన వరకు దారి పొడవునా పరిశీలించారు. చీమకుర్తి బైపాస్ రెండు వైపులా, కె.వి.పాలెం కూడలిలో తక్షణం వేగనియంత్రికలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పాలక సంస్థల అధికారులకు సూచనలు చేశారు. దెబ్బతిన్న చోట్ల మరమ్మతులు చేపట్టాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో ప్రయాణ ప్రాంగణం ముందు ఆక్రమణలు తొలగించేందుకు పురపాలక సంఘ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. సంతనూతలపాడు చెరువు మైనంపాడు మలుపువద్ద వంపులు తొలగించేలా ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కమిటీలో సభ్యులైన డీటీసీ ఆర్.సుశీల, పంచాయతీ రాజ్ ఎస్ఈ జి.శరత్, ఆర్టీసీ డీఎం జి.సత్యనారాయణ, ర.భ.శాఖ ఈఈ గోపీనాయక్, ఎంవీఐ సురేంద్ర ప్రసాద్, చీమకుర్తి సీఐ డి.ప్రసాద్, ఎస్సైలు కృష్ణయ్య, అజయ్ బాబు, ఆయా శాఖల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

చీమకుర్తి బైపాస్ రోడ్డు తూర్పు వైపు కూడలిలో పరిశీలిస్తున్న కమిటీ సభ్యులు

మాటలతో మెప్పించు.. వక్తగా రాణించు

☛ పాఠశాల స్థాయిలో మొదలైన పోటీలు ☛ జేవీవీ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

విద్యా బుద్ధులతోపాటు, చక్కని మాటతీరు విద్యార్థుల ఎదుగుదలకు దోహదపడుతుంది. అత్యధిక మార్కులు సాధించినా కొందరు నలుగురిలో మాట్లాడాలంటే వణికిపోతారు. తనకు తెలిసిన విషయాలను ఇతరులకు చక్కగా వివరించాలంటే ముందు ధైర్యంగా మాట్లాడగలగాలి. దానివల్ల ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణించవచ్చు. దీనికోసం జన విజ్ఞాన వేదిక ఈ ఏడాది ఒక కొత్త కార్యక్రమాన్ని చేపట్టింది. వక్తృత్వ పోటీలు నిర్వహిస్తోంది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పోటీలు నిర్వహించడంతోపాటు, విద్యార్థులకు వేదికపై కలిగే భయాన్ని జనాలను వివరిస్తున్నారు. పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడానికి ప్రణాళిక రూపొందించారు. తక్కువ సమయంలో సులువుగా, స్పష్టంగా విషయాన్ని చెప్పగలిగేలా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని జేవీవీ

హెచ్ఎంపాడు కేజీబీవీలో వక్తృత్వ పోటీలో మాట్లాడుతున్న విద్యార్థిని

రాష్ట్ర బాధ్యులు కొల్లా మధు, సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఎవరికి ఏయే అంశాలంటే..

సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో వక్త పోటీలు నిర్వహిస్తారు. ప్రస్తుతం జిల్లాలోని 300 పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సైతం పోటీలు నిర్వహిస్తారు. పాఠశాల, మండల స్థాయిలో 'నీకు నచ్చిన దేశ నాయకుడు, ప్లాస్టిక్-కాలుష్యం, ఆహారపు అలవాట్లు, నీకు నచ్చిన శాస్త్రవేత్త, నేటి విద్యావిధానం' తదితర అంశాలను ఇచ్చారు. జిల్లా స్థాయిలో 'భవిష్యత్తుపై కృత్రిమ మేధ ప్రభావం, పోటీ ప్రపంచంలో నైపుణ్యాల ఆవశ్యకత, శాస్త్ర సాంకేతిక అంశాలు, రాష్ట్ర స్థాయిలో సోషల్ మీడియా ప్రభావం, పర్యావరణ కాలుష్యం, భారత రాజ్యాంగం ఆవిర్భావం ఎలా జరిగింది..' తదితర అంశాలపై ప్రసంగ పోటీలు నిర్వహిస్తారు. మండల స్థాయి విజేతలకు పుస్తకాలు, జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి పుస్తకాలు, ల్యాప్‌టాప్, రాష్ట్రస్థాయిలో నగదు బహుమతులు అందజేస్తారు. ఈ నెల 26 లోపు జిల్లా స్థాయిలో పూర్తిచేసి 27, 28 తేదీల్లో గుంటూరులో తుది పోటీలు జరుపుతారు. ఈ సందర్భంగా వివిధ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థి ఆంగ్లం, తెలుగు భాషల్లో తనకు ఇచ్చిన అంశాన్ని చక్కగా వివరించగలిగే నైపుణ్యం ఉంటే ప్రపంచంలో ఎక్కడైనా రాణించవచ్చన్నారు.

మాట్లాడుతున్న ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, పక్కన జనసేన నాయకులు

'కులాల మధ్య చిచ్చుకు జగన్ కుట్ర'

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారా లేదా అనేది చర్చించడానికి జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని ఒడా ఛైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ గుంటూరు పర్యటన సభ్య సమాజం తలదించుకునే రీతిలో ఉందన్నారు. ఎన్‌డీడీబీ, సిట్ నివేదికల్లో నెయ్యిలో కల్తీ జరిగిందని స్పష్టంగా చెప్పినా వైకాపా నాయకులు బుకాయిస్తున్నారన్నారు. చేసిన పనికి సిగ్గు పడాల్సింది పోయి రోడ్లెక్కి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని బూతులు తిడుతున్నారన్నారు. అంబటి రాంబాబు బూతులు జగన్ పవిత్రమైన మాటలుగా ఉన్నాయన్నారు. వైకాపా ప్రజాసమస్యలు పట్టవని, రాష్ట్రంలో కులాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. పవన్‌పై అవాకులు, చవాకులు పేలితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ సమావేశంలో కనిగిరి పార్టీ ఇన్‌ఛార్జి నాగరాజు, పొందిల శ్రీదేవి, పల్లా ప్రమీల, పర్వతరెడ్డి కిషోర్, కల్యాణ్ ముత్యాల తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు భైరవకోనలో ఏర్పాట్లు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనలో మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎం.పానకాలరావు గురువారం ఆయా పనులను పరిశీలించారు. భక్తులకు ఏ స్థాయిలోనూ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈవో డి.వంశీకృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికార ప్రతినిధి శివప్రసాద్‌రెడ్డి, పక్కన తెదేపా నాయకులు

అరాచకవాదులను పరామర్శించడం సిగ్గుచేటు

కనిగిరి, న్యూస్‌టుడే: వైకాపా నాయకుల అరాచకాలను సమర్థిస్తూ వారి పరామర్శలకు మాజీ ముఖ్యమంత్రి జగన్ వెళ్లడం సిగ్గుచేటని తెదేపా ఒంగోలు పార్లమెంటరీ కమిటీ జిల్లా అధికార ప్రతినిధి యారవ శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. కనిగిరి అమరావతి మైదానంలో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. దళిత, మైనార్టీలను చంపి డోర్ డెలివరీ చేసిన నాయకులను, బాలుడిని చంపిన వ్యక్తులను, ముఖ్యమంత్రి చంద్రబాబును అసభ్య పదజాలంతో దూషించిన అంబటి రాంబాబును పరామర్శించడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. కల్తీ నెయ్యి ఘటన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కొత్త నాటకం ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని... ఇప్పటికే 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. సమావేశంలో కమిటీ కార్యదర్శి షేక్ షరీఫ్, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు అచ్చాల రవి, తెదేపా నాయకులు సుబ్బారావు, లక్ష్మయ్య, శ్రీనివాసరెడ్డి, నజీముద్దీన్, మాల్యాద్రి, కోటి, రాహుల్ యాదవ్ తదితరుల పాల్గొన్నారు.

10 సెంట్ల స్థలం ప్రభుత్వానికి విరాళం

శివకుమారిని సన్మానిస్తున్న మార్కాపురం తహసీల్దారు చిరంజీవి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం మండలం భూపతిపల్లి గ్రామంలో కందురు శివకుమారి అనే మహిళ తమ గ్రామంలో గ్రామ ఆరోగ్య క్లినిక్ నిర్మాణానికి 10 సెంట్ల స్థలం పట్టా భూమిని సుమారు రూ. 30లక్షల విలువ చేసే ఆస్తిని ప్రభుత్వానికి దానం చేసింది. ఆ భూమిని రెవెన్యూ రికార్డుల్లో 'గ్రామ ఆరోగ్య క్లినిక్'గా మార్చి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు చిరంజీవి దాత శివకుమారి, భర్త శ్రీనివాసరెడ్డిని మార్కాపురం ఎమ్మార్వో కార్యాలయంలో సత్కరించారు. శివకుమారి మాట్లాడుతూ.. గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ఈ సహకారం ఒక చిన్న ప్రయత్నం మాత్రమేనని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టమీదిపల్లి సహకార సంఘం అధ్యక్షుడు నాసర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి డిగ్రీ మూడో సెమిస్టర్ మూల్యాంకనం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఏకేయూ పరిధిలోని డిగ్రీ మూడో సెమిస్టర్ మూల్యాంకనం శుక్రవారం నుంచి స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా కళాశాలలో జరుగుతుందని క్యాంప్ అధికారి డి.కల్యాణి పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే మూల్యాంకనానికి డ్యూటీ ఆర్డర్లు పొందిన అధ్యాపకులు తప్పక హాజరు కావాలన్నారు. అన్ని సబ్జెక్టుల సమాధాన పత్రాలు కేటాయించినట్లు తెలిపారు. సంబంధిత అధ్యాపకులను ప్రిన్సిపాళ్లు రిలీవ్ చేసి పంపాలని కోరారు.

రేపు నవోదయ ప్రవేశ పరీక్ష

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం శనివారం ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ సి.శివరామ్ పేర్కొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 9 కేంద్రాల్లో పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 11.15 నుంచి మధ్యాహ్నం 1.45 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, విద్యార్థులు గంట ముందుగానే కేంద్రాల వద్దకు రావాలన్నారు. ఎవరైనా హాల్ టిక్కెట్టు రాకపోతే కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

15 నాటికి వంద శాతం పన్నుల వసూలు

కుంకుబాడు(అద్దంకి), న్యూస్‌టుడే : ఈనెల 15వ తేదీ నాటికి గ్రామ పంచాయతీల్లో నూరుశాతం ఇంటి పన్ను, ఇతరత్రా పన్నులు వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని కుంకుబాడులో గురువారం ఉదయం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రణాళికాబద్ధంగా ఇంటిపన్ను వసూలు లక్ష్యాలను నిర్దేశించుకొని, తదనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఐవీఆర్ఎస్ సర్వేలో ప్రజల నుంచి వ్యతిరేక సమాధానం రావటానికి వీల్లేదన్నారు. ప్రతిరోజూ ఉదయం 6-9 గంటల వరకు గ్రామ పంచాయతీ సిబ్బంది క్షేత్రస్థాయిలో పని చేయాలన్నారు. హరిత రాయబారుల సేవల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెత్తను సంపద కేంద్రాలకు మాత్రమే తరలించాలన్నారు. తడి చెత్త ద్వారా వానపాముల తయారీ, వర్మీ కంపోస్టు యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో బి.వరూధిని, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి మస్తాన్ శ్రీధర్, సర్పంచి గాలం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కొత్తగా ఇంటి పన్ను చెల్లించిన వారిని రసీదు అందించారు.

ఇంటి పన్ను రసీదు అందిస్తున్న డీపీవో

గుర్తు తెలియని వాహనం ఢీకొని జింక మృతి

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గుర్తుతెలియని వాహనం ఢీకొని జింక మృతి చెందిన సంఘటన 16వ నంబరు జాతీయ రహదారిపై సింగరాయకొండలో గురువారం వేకువజామున చోటుచేసుకుంది. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల మేరకు.. స్థానిక శానంపూడి గ్రామ అడ్డరోడ్డు వద్ద ఒంగోలు మార్గంలో జింక మృతిచెందిన సమాచారం అందుకున్న హైవే సిబ్బంది.. సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోలీసుస్టేషన్‌కు తరలించారు. అనంతరం స్థానిక పశుసంవర్ధక కార్యాలయం వద్ద ఒంగోలు అటవీ శాఖ అధికారి శశిభూషణరావు ఆధ్వర్యంలో శవపరీక్ష నిర్వహించి, సమీప కనుమళ్ల అటవీ ప్రాంతంలో పూడ్చిపెట్టారు. దాహం వేసినప్పుడు జింకలు బహిరంగ ప్రదేశాలకు వస్తుంటాయని, ఈ క్రమంలో ప్రమాదం జరిగి ఉంటుందని చెప్పారు.

మూడు కిలోల గంజాయి స్వాధీనం

చీమకుర్తి, ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: చీమకుర్తి మండలం మర్రిచెట్లపాలెంలో అక్రమంగా గంజాయి అమ్మకాలు చేస్తున్న అయిదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి మూడు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ డి.ప్రసాద్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల మేరకు..మర్రిచెట్లపాలెంలో బిహార్ రాష్ట్రానికి చెందిన అయిదుగురు వ్యక్తులు గంజాయి అమ్మకాలు చేస్తున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్ సీఐ సుధాకర్, చీమకుర్తి సీఐ ప్రసాద్‌లు తమ సిబ్బందితో దాడి చేశారు. మధ్యవర్తుల సమక్షంలో గంజాయి అమ్మకాలు చేస్తున్న వారిని అరెస్టు చేసి 3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఏఎస్సై మహబూబ్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రయల్ వేస్తానని చెప్పి.. బైకుతో ఉడాయించి!

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ట్రయల్ వేస్తామని చెప్పి రూ.3.75 లక్షల విలువైన బైకుతో గుర్తు తెలియని వ్యక్తి ఉడాయించిన సంఘటన ఒంగోలులో గురువారం జరిగింది. తాలూకా పోలీసులు కథనం ప్రకారం.. కొరిశపాడు మండలం తిమ్మనపాలెం గ్రామానికి చెందిన అన్నంగి ఆంజనేయులు ఈ విలువైన ద్విచక్ర వాహనం కొనుగోలు చేశారు. దానికి సంబంధించిన పత్రాల నిమిత్తం గురువారం ఒంగోలులోని షోరూం వద్దకు వచ్చారు. బండి పార్క్ చేస్తున్న సమయంలో అతని వద్దకు గుర్తుతెలియని ఆగంతకుడు వచ్చాడు. తాను కూడా ఇదే తరహా బైక్ కొనుగోలు చేయాలని అనుకుంటున్నానని, ఒకసారి ట్రయల్ వేసి చూస్తానని చెప్పడంతో ఆంజనేయులు నమ్మి తన బైకు తాళాలు అతని చేతిలో పెట్టాడు. వాహనం స్టార్ట్ చేసిన ఆగంతకుడు మెరుపు వేగంతో అక్కడి నుంచి దూసుకెళ్లాడు. తిరిగి వెనక్కి రాలేదు. తాను మోసపోయానని గ్రహించిన ఆంజనేయులు ఈ ఉదంతంపై తాలూకా పోలీసులను ఆశ్రయించారు. సీఐ విజయ్‌కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: నిధులు దుర్వినియోగానికి సంబంధించి సంతమాగులూరు మండలం మామిళ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.డానియేలును సస్పెన్షన్ చేస్తూ కలెక్టర్ పి.రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. మార్గదర్శకాల ప్రకారం ఇంటి పన్ను ఆన్‌లైన్‌లో జమ చేయాలి. కానీ పన్నుల కింద సుమారు రూ.లక్ష వసూలు చేసి సొంత ఖర్చులకు వినియోగించారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో మండల అధికారులు విచారణ చేపట్టి కలెక్టర్‌కు నివేదించారు. కొంత కాలంగా గ్రామ కార్యదర్శి డానియేలు విధులకు రావడం లేదు. సదరు దస్త్రాలు కూడా పంచాయతీకి అప్పగించలేదు. దీంతో విచారణ నివేదిక ఆధారంగా గ్రామ కార్యదర్శిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

విద్యాంజలిలో భాగస్వాములు కావాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పిల్లల కోసం అమలు చేస్తున్న విద్యాంజలిలో అందరూ భాగస్వాములు కావాలని డీఈవో సీవీ.రేణుక సూచించారు. స్థానిక ప్రకాశం భవన్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో గురువారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజం, వాలంటీర్లను దేశంలోని ప్రభుత్వ పాఠశాలలతో నేరుగా అనుసంధానం చేయడమే విద్యాంజలి ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడం జరుగుతుందని వివరించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ఇతర దాతల సహాయంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సమగ్ర శిక్షా జిల్లా ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ అనిల్‌కుమార్, ఏఎంవో నాగేంద్ర నాయక్ తోపాటు, ఉమ్మడి జిల్లాలోని ఎంఈవోలు, ఎస్జీవోలు, ఎస్ఎంసీ ఛైర్మన్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో రేణుక

అమరావతి తరలివెళ్లిన ఉద్యోగులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం జరిగిన ఏపీ జేఏసీ అమరావతి 4వ రాష్ట్ర మహాసభకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో రెవెన్యూ, ఇతర శాఖలకు చెందిన ఉద్యోగులు తరలివెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొత్తం 13 బస్సులతోపాటు, కార్లలో 800 మంది ఉద్యోగులు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి జిల్లా అధ్యక్షుడు పి.మధుసూదనరావు, ప్రధాన కార్యదర్శి పోలయ్య, సంఘం నాయకులు ఆర్.వాసుదేవరావు, ఊతకోలు శ్రీనివాసరావు, సత్యసాయి శ్రీనివాసరావు, రాజేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభకు బయలుదేరిన జిల్లా ఉద్యోగులు

పొగాకు క్యూరింగ్‌లో జాగ్రత్తలు తప్పనిసరి

పొదిలి, న్యూస్‌టుడే: పొగాకు రైతులు క్యూరింగ్‌లో జాగ్రత్తలు పాటించి నాణ్యమైన దిగుబడిపై దృష్టి సారించాలని బోర్డు ఒంగోలు ప్రాంతీయ మేనేజరు ఎస్.రామారావు పేర్కొన్నారు. పొదిలి వేలం కేంద్రం పరిధిలోని గోగినేనివారిపాలెం, తలమల్ల, చింతగుంపల్లి, కంభాలపాడు గ్రామాల్లోని పొగాకు తోటలు, క్యూరింగ్ తీరును గురువారం పరిశీలించారు. పక్వానికి వచ్చిన ఆకులనే రెలవాలన్నారు. క్యూరింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండి అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. క్యూరింగ్ చేసిన ఆకును చిన్న చిన్న మండెలుగా వేసి.. ఎప్పటికప్పుడు వాటిని తిరగేయాలన్నారు. తద్వార నాణ్యత దెబ్బతినకుండా ఉంటుందన్నారు. ప్రస్తుతం అదును దాటినందున కొత్తగా సాగు చేయొద్దని తెలిపారు. పేనుబంక, పొగమల్లె నివారణ చర్యలు తెలియజేశారు. రైతుమిత్ర బృందం సభ్యులు, పొదిలి వేలం కేంద్రం నిర్వహణాధికారి గిరిరాజ్‌కుమార్, ఐటీసీ, జీపీఐ డీఎంలు జి.వెంకటరావు, యు.శ్రీనివాసరావు, పొలిశెట్టి కంపెనీ మేనేజరు ఎ.రామాంజనేయులు, బోర్డు క్షేత్ర, సాంకేతిక సహాయకులు బసవరాజు, సమయుద్దీన్, మౌనిక, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు సూచనలిస్తున్న అధికారులు

హత్య కేసులో నిందితులకు యావజ్జీవ జైలు

ఒంగోలు న్యాయవిభాగం, జె.పంగులూరు, న్యూస్‌టుడే: జె.పంగులూరు మండలం కొండమూరుకు చెందిన చిలంకూరి అనంతారెడ్డి హత్య కేసులో నిందితులైన చిలంకూరి వెంకటకృష్ణారెడ్డి, భీమనాథం దిలిప్‌రెడ్డిలకు ఒంగోలు మూడో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎ.పూర్ణిమ యావజ్జీవ జైలు శిక్ష విధించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.వి.రామేశ్వరరెడ్డి గురువారం తెలిపిన వివరాల ప్రకారం.. హతుడికి, వెంకటకృష్ణారెడ్డికి చాలా కాలంగా భూ వివాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో అనంతారెడ్డి తన ఇంటి దగ్గర నిర్మించిన ప్రహరీ మరో వివాదానికి కారణమైంది. దీంతో కృష్ణారెడ్డి, అనంతారెడ్డిపై పగ పెంచుకున్నారు. 2019 ఏప్రిల్ 8వ తేదీ రాత్రి సమయంలో అనంతారెడ్డి తన స్నేహితుడితో కలిసి రేణంగివరం నుంచి కొండమూరు వెళుతుండగా నిందితులిద్దరూ అనంతారెడ్డిని అడ్డగించి ఇనుపరాడ్డుతో కొట్టడంతో చనిపోయాడని పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తుచేసి నిందితులపై ఛార్జిషీటు దాఖలు చేశారు. విచారించిన జడ్జి నిందితులపై నేరారోపణలు రుజువైనందున యావజ్జీవ జైలు శిక్ష విధించారు. రూ.5 వేలు చొప్పున జరిమానా వేశారు. కేసు నమోదు మొదలు, తీర్పు వచ్చే వరకు కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అభినందించారు.

మార్చి 15 లోపు ఉపాధి పనులు పూర్తి చేయాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం కింద జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో చేపట్టిన మెటీరియల్ కాంపొనెంట్ పనులను మార్చి 15 లోపు పూర్తి చేయాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ ఎం.శివప్రసాద్ సూచించారు. ఉపాధిహామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక డ్వామా కార్యాలయంలో గురువారం జిల్లాలోని ఎంపీడీవోలు, ఏపీవోలు, ఈసీలు, పీఆర్ ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను ఎన్ఐసీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని వివరించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం మార్చి నెలాఖరుకల్లా పూర్తి కానున్న నేపథ్యంలో మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ ఒకటో తేది నుంచి 'వీబీజీ రామ్‌జీ' పథకానికి సన్నద్ధం కావాలని సూచించారు. అనంతరం మండలాల వారీగా జరుగుతున్న పనుల పురోగతి, బిల్లుల చెల్లింపుల స్థితిగతులపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్, పీఆర్ ఎస్ఈ అశోక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ అదనపు కమిషనర్ శివప్రసాద్

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 133, రిటైల్ లైవ్ - 160, చికెన్ విత్ స్కిన్ - 232, చికెన్ స్కిన్‌లెస్- 264

తెల్లరాయి వెలికి తీస్తున్న యంత్రాల స్వాధీనం

పీసీపల్లి, న్యూస్‌టుడే: అనుమతి లేకుండా మురుగమ్మిలో అక్రమంగా తెల్లరాయి వెలికి తీస్తున్న యంత్రాలను జిల్లా మైనింగ్ విజిలెన్స్ అధికారులు జప్తు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... ఈ ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో భారీ యంత్రాలతో కొద్ది రోజులుగా తెల్లరాయి తవ్వకాలు చేపడుతున్నారు. రాత్రి వేళ టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. విషయం జిల్లా అధికారుల దృష్టికి వెళ్లడంతో విజిలెన్స్ అధికారి సురేష్‌కుమార్ సిబ్బందితో కలిసి గురువారం సాయంత్రం దాడులు నిర్వహించారు. తవ్వకాలు చేపడుతున్న జేసీబీ, ఓ లారీని జప్తు చేసినట్లు తెలిపారు.

రవాణాకు సిద్ధం చేసిన తెల్లరాయి నిల్వలు

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

WANTED

We are interested in taking over of schools in Guntur, Bapatla and Prakasam Districts. Interested may call on: 9985537617

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు క్లాసు ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 14,000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు:22 సం||లు నుండి 40సం|| లవరకు ఉండవలెను. వివరములకు ఫోన్ : 9248733320.

ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ JL'S కావలెను. అర్హత: M.Sc ఆకర్షణీయమైన జీతం. ✆ 87121 64111

JOBS

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:17K ✆ 96406 48899, 9848999183.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు హాస్టల్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు వయస్సు: 22 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు సంప్ర. ✆ : 92487 33372.

ఒంగోలులోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్ కావలెను. సంప్ర ✆ 91824 10299.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అశ్రునయనాలతో ఆర్మీ అధికారికి వీడ్కోలు

ఆర్మీ లాంఛనాలతో మృతదేహాన్ని అంత్యక్రియలకు తరలిస్తున్న అధికారులు

కంభం, న్యూస్‌టుడే: తురిమెళ్ల గ్రామానికి చెందిన ఆర్మీ అధికారి యేలం వెంకటరమణ (48) అంత్యక్రియలు ఆర్మీ లాంఛనాల మధ్య గురువారం నిర్వహించారు. ఈ నెల 3న అసోం రాష్ట్రం దిబ్రూగడ్‌లో విధులు నిర్వహిస్తూ బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురై ప్రాణాలు కోల్పోయారు. పార్థివ దేహాన్ని విమానంలో బుధవారం హైదరాబాద్ తరలించారు. అక్కడ మిలిటరీ అధికారులు ప్రత్యేకంగా నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో స్వస్థలానికి గురువారం తీసుకువచ్చారు. విగతజీవిగా మారిన వెంకటరమణను చూసి తల్లి శేషమ్మ, భార్య పుష్ప, పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపించారు. దేహంపై ఉంచిన జాతీయ జెండాను భార్యకు అందజేశారు. వెంకటరమణ గౌరవార్థం మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు. మేజర్ ఎస్.పి.సింగ్ ఆధ్వర్యంలో అంతిమయాత్ర నిర్వహించారు. తహసీల్దార్ కిరణ్, ఎస్సై శివకృష్ణారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, కంభం మండల విశ్రాంత సైనికుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్, విశ్రాంత సైనికులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.

వెంకటరమణ పార్థివదేహం వద్ద విలపిస్తున్న భార్య పుష్ప, తల్లి శేషమ్మ, పిల్లలు

కందుకూరు

• కందుకూరు • కొండపి

తగిన జాగ్రత్తలతో పొగాకులో నాణ్యమైన దిగుబడులు

వలేటివారిపాలెంలో పొగాకు దిగుబడులను పరిశీలిస్తున్న అధికారులు, కంపెనీల ప్రతినిధులు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: పొగాకు సాగు, దిగుబడుల సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే లాభాలు పొందవచ్చని ఒంగోలు పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి ఎస్.రామారావు అన్నారు. కందుకూరు రెండో వేలం కేంద్రం ఎస్జీవో రాజగోపాల్ ఆధ్వర్యంలో మండలంలోని వలేటివారి పాలెం, పోలినేనిపాలెం, రామచంద్రాపురం గ్రామాల్లో గురువారం పర్యటించి.. పొగాకు తోటలు, దిగుబడులను పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. పూత దశకు ముందే పొగమల్లెను తొలగించి దహనం చేయడం లేదా భూమిలో పూడ్చడమో చేయాలన్నారు. అలా చేయకుంటే దిగుబడులపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని చెప్పారు. తోటల్లో పురుగు మందుల అవశేషాల నియంత్రణకు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలన్నారు. పక్వానికి వచ్చిన ఆకులను రెలచడం ద్వారా నాణ్యమైన దిగుబడులు వస్తాయన్నారు. వాటిలో అన్యపదార్థాలు లేకుండా చూసుకోవాలన్నారు. కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ చేయాలనుకునే వారు క్షేత్రస్థాయి అధికారి అనుమతి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జీపీఐ మేనేజరు ఉన్నం శ్రీనివాసులు, ఐటీసీ ప్రతినిధి ఎం.వెంకటరావు, పోలిశెట్టి కంపెనీ ప్రతినిధి రామాంజనేయులు, రైతులు కట్టా హనుమంతరావు, అనుమోలు లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

● పొన్నలూరు: పొగాకు వేలం నిర్వహణాధికారులు, కంపెనీల ప్రతినిధులు గురువారం మండలంలోని తిమ్మపాలెం, మాలపాడు, చెరువుకొమ్ముపాలెం గ్రామాల్లో పర్యటించి రైతులకు పలు సూచనలు చేశారు. వేలం నిర్వహణాధికారి వి.శివకుమార్, ప్రాంతీయ అధికారి ఎస్.రామారావు, ఉన్నం శ్రీనివాసులు, వెంకటరావు, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

లింగసముద్రం: లింగ సముద్రం ఎస్సైగా నియమితులైన **రాంబాబు** గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పని చేసిన ఎస్సై సెలవు వెళ్లడంతో ఉన్నతాధికారులు రాంబాబును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూదాలు, మైనర్ల డ్రైవింగ్ వంటి వాటిని నియంత్రించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624

కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

గుడ్లూరు, న్యూస్‌టుడే

?: మండలంలోని దారకానిపాడు ట్యాంకు వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. -ప్రేమ్‌కుమార్, స్థానికుడు

✓: పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. -గోపాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే

?: మండలంలోని మాచవరం ఉన్నత పాఠశాల వద్ద మురుగు నిలుస్తోంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. -రవి, మాచవరం

✓: పరిశీలించి శుభ్రం చేయిస్తాం. -సుధాకర్, పంచాయతీ కార్యదర్శి

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే

?: మండలంలోని శాఖవరం గ్రామంలో చెరువు కట్ట ప్రాంతంలో పలు వీధి దీపాలు వెలగడం లేదు. -కోటేశ్వరరావు, స్థానికుడు

✓: మరమ్మతులు చేయిస్తాం. -వేణు, పంచాయతీ కార్యదర్శి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

?: పట్టణంలోని వెంకటేశ్వరనగర్, శారదా నిలయం, వడ్డెపాలెం, మస్జిద్ బజారు ప్రాంతాల్లో కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. -జవహర్‌బాషా, స్థానికుడు

✓: కోతుల బెడద తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. -కె.అనూష, మున్సిపల్ కమిషనర్

కిక్కిరిసి.. ఆపై వేలాడుతూ..!

టంగుటూరులో విద్యార్థుల ఫుట్‌బోర్డు ప్రయాణం

టంగుటూరు, న్యూస్‌టుడే:

ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా సర్వీసులు లేకపోవడంతో టంగుటూరు, సింగరాయకొండ, కొండపి, కందుకూరు, కావలి మార్గాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో ఆర్టీసీ బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. వాటిలో సామర్థ్యానికి మించి ఎక్కిస్తుండటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, సాధారణ ప్రజానీకం సైతం సకాలంలో గమ్యస్థానాలకు చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.

● కందుకూరు, కొండపి నియోజకవర్గాల్లో సుమారు 5.5 లక్షల మంది జనాభా ఉంటారు. వారంతా వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రం ఒంగోలుకు వెళుతుంటారు. ఎక్కువ మంది ఆర్టీసీ బస్సులనే ఆశ్రయిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఉదయం 7 నుంచి 11 గంటల వరకు తీవ్ర రద్దీ ఉంటుంది. సాయంత్రం 5 నుంచి 8 గంటల మధ్య అయితే కాలు తీసి అడుగు పెట్టలేని పరిస్థితి. పల్లెవెలుగుకు సంబంధించి ఒక్కో బస్సులో 40-46 మంది ప్రయాణికులను ఎక్కించాల్సి ఉండగా.. 50 నుండి 70 మంది వరకు ఎక్కిస్తున్నారు. కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఫుట్‌బోర్డులో వేలాడుతూ ప్రయాణిస్తున్నారు.

పెరగని బస్సుల సంఖ్య

జిల్లాల విభజనలో భాగంగా గతంలో కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరులో కలిపారు. నాటి నుంచి కందుకూరు-ఒంగోలు మార్గంలో సర్వీసులను కుదించారు. టూస్టాప్ బస్సులే 20 వరకు నడపగా, వీటికి అదనంగా పల్లెవెలుగు సర్వీసులు ఉండేవి. అప్పట్లో వాటిని నెల్లూరు, కావలి ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశంలో కలిపినా.. బస్సులు సంఖ్య మాత్రం పెంచలేదు. దీంతో రద్దీ పెరిగి గంటల తరబడి నిలబడి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రత్యేకంగా మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావలి, కందుకూరు, పామూరు, కొండపి ప్రాంతాల నుంచి ఒంగోలుకు 60 సర్వీసుల వరకు తిరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నా.. క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు.

30 సర్వీసుల అవసరం ఉంది

ఒంగోలు డిపో పరిధిలో 30 పల్లె వెలుగు సర్వీసులు అవసరం ఉంది. ప్రభుత్వం కొత్త బస్సులు సమకూరిస్తే అవసరమైన మార్గాల్లో అదనంగా నడుపుతాం.
-ఘట్టమనేని శ్రీనివాసరావు, ఆర్టీసీ డీఎం, ఒంగోలు

ఇంటింటా చెత్త సేకరణపై ఆరా

పొన్నలూరు, న్యూస్‌టుడే: మండలంలోని విప్పగుంట, భోగనంపాడు, నాజోలుపాడు, కె.అగ్రహారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను జడ్పీ సీఈవో బి.చిరంజీవి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిత్యం ఇంటింటి చెత్త సేకరణ జరుగుతుందా లేదా అని ఆరా తీశారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించాలని హరిత రాయబారులకు సూచించారు. అనంతరం సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి, ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.సుజాత, నాయకులు ఉన్నం కొండలరావు, నరసింగరావు, మాదవరావు, రమణారెడ్డి పాల్గొన్నారు.

విప్పగుంటలో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో చిరంజీవి

శనగలో సస్యరక్షణ చర్యలు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శనగలో సస్యరక్షణ చర్యలు పాటించడం ద్వారా రైతులు మేలైన దిగుబడులను సాధించవచ్చని ఏవో అబ్దుల్ రహీం సూచించారు. గురువారం మండలంలోని కోవూరు గ్రామంలో శనగపంటను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం పంట కాయ ఏర్పడే దశలో ఉందని, ఎండు తెగులు ఆశించే అవకాశం ఉందన్నారు. నివారణకు ఎకరాకి ఐదు కిలోల ట్రైకోడెర్మావిరిడి జీవశిలీంధ్రనాశినిని లేదా కిలో కాపర్‌ఆక్సీక్లోరైడ్‌ను నీటిలో కలిపి తెగులు ఆశించిన ప్రాంతంలో నేల తడిచేలా పిచికారీ చేయాలని సూచించారు. ఏఈవో అభిషిక్త్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

ఉలవపాడు తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

గుడ్లూరు, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో కూలీలు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం ప్రాంతీయ కమిటీ నాయకుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీరామ్‌జీ పథకం కార్పొరేట్లకు అనుకూలంగా ఉందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. అనంతరం ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకయ్య, మల్లికార్జున, రాజగోపాల్, సుభాన్ పాల్గొన్నారు.

◗ ఉలవపాడు: ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దారు శ్రీనివాసులుకు సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జీవీబీ కుమార్, నాగార్జున, వెంకటేశ్వర్లు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

◗ వలేటివారిపాలెం: వలేటివారిపాలెంలో ఎంపీడీవో వై.శంకరరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మాదాల రమణయ్య, జీవీబీ కుమార్, సాధు చెన్నకేశవులు, వెంకటేశ్వర్లు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పోటీలో మూడో స్థానం

కందుకూరు పట్టణం: అపూస్మా ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పరీక్షలో పట్టణంలోని కందుకూరు పబ్లిక్ పాఠశాల విద్యార్థిని ఎ.వైశాలి ప్రతిభ చూపి జిల్లాస్థాయిలో మూడో స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు డి.బాలబ్రహ్మం తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ పి.వేణుగోపాల్, అకడమిక్ డీన్ టి.పద్మావతిలు విద్యార్థినికి జ్ఞాపిక అందజేసి అభినందించారు.

8న పూర్వ విద్యార్థుల సమావేశం

కందుకూరు పట్టణం: టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం ఈనెల 8న కళాశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఎం.రవికుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కందుకూరు పరిసర ప్రాంతాలకు చెందిన వారంతా హాజరుకావాలన్నారు. సమావేశంలో కళాశాల అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

అమరావతి తరలిన సాగునీటి సంఘాల ప్రతినిధులు

కందుకూరు పట్టణం: అమరావతిలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సాగునీటి సంఘాల సమావేశానికి కందుకూరు నియోజకవర్గం నుంచి ఆయా సంఘాల ప్రతినిధులు రెండు బస్సుల్లో తరలివెళ్లారు. వాటిని స్థానిక తెదేపా కార్యాలయం వద్ద ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, అన్న క్యాంటీన్ ఛైర్మన్ ఉన్నం కొండలరావు ప్రారంభించారు. మొత్తం 45 సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు తరలివెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాళ్లపాడు డీఈలు హజరత్, వెంకటేశ్వర్లు, జేఈలు వినోద్, సీతారామయ్య పాల్గొన్నారు.

● పొన్నలూరు: అమరావతిలో నిర్వహించిన సాగునీటి సంఘాల సమావేశానికి మండలంలోని సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గురువారం ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. మండవ ప్రసాద్, సన్నమూరి నరసింహం, నల్లూరి తిరుపతినాయుడు, పైడి సుబ్బారావు, పిల్లి శ్రీనివాసరెడ్డి, మహబూబ్‌సుభాని, మాల కొండయ్య, ఉన్నం శ్రీను, మాదాల మాలకొండయ్య, తదితరులు ఉన్నారు.

కందుకూరులో జెండా ఊపి బస్సులు ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు

రహదారుల మరమ్మతులకు రూ.22.61 కోట్లు

టంగుటూరు, న్యూస్‌టుడే: కొండపి నియోజకవర్గంలోని పలు రోడ్ల మరమ్మతులకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ రూ.22.61 కోట్లు గురువారం విడుదల చేసింది. మర్రిపూడి మండలం జువ్విగుంట-ఉప్పలపాడు-శివరాయునిపేట, నాగిరెడ్డిపాలెం, చెరుకూరు, పైరెడ్డి పాలెం, సింగరాయకొండ-రామనాథపురం, టంగుటూరు మండలం పెళ్లూరు-వాసేపల్లిపాడు, కొణిజేడు-పొందూరు, టంగుటూరు-ఆలకూరపాడు-మడనూరు, టంగుటూరు-తాళ్లపాలెం, జరుగుమల్లి మండలం కామేపల్లి-ఎన్ఎస్‌కండ్రిక, కొండపి మండలం అనకర్లపూడి-రేగలగడ్డ పాలెం రహదారులకు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు మంత్రి స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

మేలు జాతి పశువులతో ఆదాయం

లింగసముద్రం: మేలు జాతి లేగ దూడలతో పశుపోషకులకు లాభం చేకూరుతుందని పశుగణాభివృద్ధి ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ మురళీ అన్నారు. గురువారం మండలంలోని మొగిలిచర్లలో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రీయ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఖనిజ లవణ మిశ్రమం, మూడు దూడలను అందజేశారు. వలేటివారిపాలెం సహాయ సంచాలకుడు చెన్నకేశవులు, పశువైద్యాధికారి సుబ్రహ్మణ్యం, సిబ్బంది రమణయ్య పాల్గొన్నారు.

అక్షర ఆంధ్ర.. పట్టించుకునేదెవరు?

కందుకూరు, గుడ్లూరు, న్యూస్‌టుడే

సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏడాది క్రితం అమల్లోకి తెచ్చిన అక్షర ఆంధ్ర కార్యక్రమం కందుకూరు నియోజకవర్గంలో నామమాత్రంగా మారింది. వయోజన విద్యా శాఖ పర్యవేక్షణలో 15 నుంచి 59 సంవత్సరాల్లోపు నిరక్షరాస్యులను గుర్తించి.. ప్రతి పదిమందికి ఓ వాలంటీరును నియమించాలి. రోజుకు గంటకు తగ్గకుండా వంద రోజుల్లో 100 గంటల పాటు తరగతులు నిర్వహించాలి. పరీక్షలు కూడా నిర్వహించాలి. ఇందుకు అవసరమైన పుస్తకాలు, సాంకేతిక పరికరాలను ప్రభుత్వాలు అందజేశాయి. అయితే అయిదు మండలాల్లో ఆయా కేంద్రాల నిర్వహణ ఎక్కడా కనిపించడం లేదు.

● నియోజకవర్గంలో 92 సచివాలయాల పరిధిలో 13,351 మంది నిరక్షరాస్యులను గుర్తించారు. తరగతులు నిర్వహించేందుకు కేంద్రాలను ఎంపికచేశారు. విద్యుత్తు సౌకర్యం ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో తరగతులు నిర్వహించి.. ఎంపిక చేసిన వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడా అమలు కావడం లేదు. పర్యవేక్షించాల్సిన వెలుగు, ఉపాధి హామీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొంది.

నియోజకవర్గంలో వివరాలు

మండలం	సచివాలయాలు	వాలంటీర్లు	ఎంపిక చేసిన నిరక్షరాస్యులు
గుడ్లూరు	16	400	4,000
వలేటివారిపాలెం	12	230	2,300
కందుకూరు	29	607	6,702
ఉలవపాడు	16	282	2,816
లింగసముద్రం	11	160	1,593

గుడ్లూరులో ఎంపిక చేసిన కేంద్రం

కేంద్రాలను ప్రారంభిస్తాం

గుడ్లూరు మండలంలో వయోజన విద్యా కేంద్రాలను వెంటనే ప్రారంభిస్తాం. ఇందుకోసం వాలంటీర్లను ఎంపిక చేశాం. పకడ్బందీగా తరగతులు నిర్వహించి, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతాం. -ఎం.చినబాబు, ఏపీఎం వెలుగు

ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందాం: యూటీఎఫ్

పోస్టుకార్డులు చూపుతున్న నాయకులు, ఉపాధ్యాయులు

గుడ్లూరు, న్యూస్‌టుడే: విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని ఎంఈవో హరేరామ్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మార్సీ కేంద్రం వద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో పోస్టుకార్డుల ఉద్యమం నిర్వహించారు. గోడపత్రికలను ఆవిష్కరించారు. ప్రభుత్వం ఐఆర్ బకాయిలు చెల్లించాలని యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, సూర్యనారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్లు మధుసూదనరావు, గుడ్లూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

9 నుంచి ఎఫ్‌ఏ-4 పరీక్షలు

టంగుటూరు న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1 నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఫార్మెటివ్ అసెసెమెంట్ (ఎఫ్‌ఏ-4), పదో తరగతి విద్యార్థులకు ప్రీఫైనల్ పరీక్షలు ఈ నెల 9 నుంచి 19 వరకు జరగనున్నాయి. టంగుటూరు మండలంలో 43 ప్రాథమిక, 2 బీసీ, 11 జడ్పీ పాఠశాలలున్నాయి. ఆయా పాఠశాలల్లో 5,300 మంది విద్యార్థులు ఉన్నారు. ఇప్పటికే ఆయా పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు మండల విద్యాశాఖ కార్యాలయానికి చేరినట్లు ఎంఈవోలు చెల్లి ఆనందరావు, మహతీ బాలాజీ తెలిపారు.

విద్యార్థుల ఉన్నతికి కెరీర్ గైడెన్స్ విభాగం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల ఉన్నతి కోసం స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెరీర్ గైడెన్స్ విభాగం ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ నాగూర్‌వలీ తెలిపారు. కళాశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు వృత్తి విద్య కోర్సులపై దృష్టిసారించాలన్నారు. ఇంటర్ అనంతరం వివిధ పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు పొందడానికి గైడెన్స్ విభాగం సలహాలు, సూచనలు అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ నాగూర్‌వలీ

కుష్ఠు నివారణపై అవగాహన

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కుష్ఠు నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పెట్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి అనూష అన్నారు. ఆ మేరకు గురువారం కొండపి బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ శరీరంపై స్పర్శలేని మచ్చలు, తిమ్మిర్లు వంటివి కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అరుణ, సీహెచ్‌వో శ్రీనివాసరావు, ఎంపీహెచ్‌వో ఏడుకొండలరావు, ఎంపీహెచ్‌ఎస్‌లు కాంతారావు, లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిరోధంపై చైతన్యం

టంగుటూరు: మండలంలోని ఎం.నిడమానూరు, కందులూరు గ్రామాల్లో సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం బాల్య వివాహాల నిరోధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. సంస్థ ప్రతినిధులు ఎస్.కాశమ్మ, స్వప్న మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే 100కు లేదా 1098 నంబరుకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

పట్టుదలతో చదివితే ఉజ్వల భవిత

లింగసముద్రం, న్యూస్‌టుడే: పట్టుదలతో చదివితే ఉజ్వల భవిత సాధ్యమని ఎంఈవో మాల్యాద్రి పేర్కొన్నారు. తిమ్మారెడ్డిపాలెం ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం ప్రిన్సిపల్ హఫ్తార్ అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో-2 శివకుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో మాల్యాద్రి, ప్రిన్సిపల్ హఫ్తార్

సార్వత్రిక సమ్మె విజయవంతానికి పిలుపు

టంగుటూరు: నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.మోహన్ డిమాండ్ చేశారు. ఆ మేరకు ఈ నెల 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం టంగుటూరు బొమ్మల కూడలిలో సమ్మె గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వెంకట్రావు, అధ్యక్షుడు రంగారావు, మనోహర్, రవీంద్ర, శ్రీనివాసరావు, నారాయణ పాల్గొన్నారు.

అద్దంకి
• అద్దంకి • దర్శి

దాతల సాయంతో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి

అద్దంకి, న్యూస్‌టుడే : మహిళలు, విద్యార్థినుల ఆత్మగౌరవానికి ప్రతీక మరుగుదొడ్లు అని ఎడ్యుకేషన్ ఎపిఏజీ కన్వీనర్ పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అన్నారు. గారికాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలకు నాడు-నేడు పథకంలో మంజూరైన మరుగుదొడ్లు నిధులలేమి కారణంగా అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో అటు విద్యార్థినులు, ఇటు ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎడ్యుకేషనల్ ఎపిఏజీ కన్వీనర్ సంప్రదించారు. తక్షణం రూ.75 వేలు మంజూరు చేశారు. దీంతో పాఠశాలకు కేటాయించిన మెటీరియల్‌ను సద్వినియోగం చేసి రెండు మరుగుదొడ్లను వినియోగంలోకి తెచ్చారు. ఆమేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్.సుజాత, ఉపాధ్యాయులు ఏల్చూరి సుధాకర్, మెప్మా శ్రీనివాసరావు తదితరుల ఆధ్వర్యంలో పనులు పూర్తి చేశారు. ఎపి పలే దాతలు టి.వెంకట్రావు, హేమచంద్రమోహన్, త్రినాథరెడ్డి, పరిమి జగదీష్, పుట్టంరాజు చక్రధర్, డిజ్జి స్వామి, నాగబాబు, సుబ్రహ్మణ్యం, ఈశ సురేష్, నబీలు ఆర్థిక సాయం చేశారు.

వాసవీ క్లబ్బులతో సేవలు విస్తృతం

సేవా కార్యక్రమాల గురించి వివరిస్తున్న ఉమా అన్నపూర్ణ

తాళ్లూరు, న్యూస్‌టుడే : వాసవీ క్లబ్బుల ద్వారా సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తున్నట్లు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టరు ఊటుకూరి ఉమా అన్నపూర్ణ అన్నారు. తాళ్లూరులోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో గురువారం నూతనంగా క్లబ్ ఏర్పాటు విషయమై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్‌ను ఏర్పాటు చేస్తే కలిగే ప్రయోజనాలు గురించి వివరించి అవగాహన కల్పించారు. క్లబ్ డిప్యూటీ గవర్నర్ అయితా రాజా, స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు సీహెచ్. రామారావు, సీహెచ్. శివరాంకృష్ణ, వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిరక్షరాస్యత నిర్మూలనే ధ్యేయం

సమావేశానికి హాజరైన వాలంటీర్లు

అద్దంకి, న్యూస్‌టుడే : నిరక్షరాస్యత నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమని పురపాలక కమిషనర్ రవీంద్ర అన్నారు. 'అక్షర ఆంధ్ర' కార్యక్రమంపై మెప్మా కార్యాలయం వద్ద పురపాలక వాలంటీర్లతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. మెప్మా కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సీఏంసీ సత్యవతి అధ్యక్షత వహించారు. అద్దంకి పట్టణంలో 470 మంది వాలంటీర్లను ఎంపిక చేశామని, వారి ద్వారా 4700 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయటమే లక్ష్యంగా చేసుకున్నట్లు చెప్పారు. ఇప్పటికే 92శాతం మంది నిరక్షరాస్యులను మ్యాపింగ్ చేశామని, ఎంపిక చేసిన వాలంటీర్ల వద్ద సాయంత్రం 5-7 గంటల వరకు విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. వంద రోజుల ప్రణాళికలను సిద్ధం చేసుకుని అక్షరాస్యతను పెంచాలన్నారు. కార్యక్రమంలో సీవో శ్రీలత, వాలంటీర్లు పాల్గొన్నారు.

దినసరి కార్మికుల్ని ఆదుకోరూ!

అద్దంకి, న్యూస్‌టుడే : పురపాలికలో పనిచేస్తున్న దినసరి వేతన కార్మికుల్ని ఆప్కాస్‌లో చేర్చాలని, సీఐటీయూ నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఉదయం పురపాలక కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొవిడ్ సమయంలో అద్దంకి పురపాలక సంఘంలో పనిచేసేందుకు 25 మంది కార్మికుల్ని పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ సహాయకులుగా నియమించారు. కేవలం రూ.15 వేలు మాత్రమే జీతంగా ఇస్తున్నారని, అదే ఆప్కాస్‌లో చేర్చితే రూ.21వేల వరకు జీతం వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పురపాలక వర్కర్స్ యూనియన్ నేతలు పెనుబాక ఆదాం, ఉసురుపాటి శామ్యూల్, అలివేలమ్మ, కృష్ణ, అంజమ్మ, రాఘవయ్య, జాన్, రవి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పురపాలక కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

భూ సమస్యలకు సత్వర పరిష్కారం

బల్లికురవ, న్యూస్‌టుడే: భూముల రీ సర్వేలో పాసు పుస్తకాల్లో నమోదైన తప్పులకు సత్వర పరిష్కారం చూపుతామని తహసీల్దార్ రవినాయక్ అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ మండలంలోని బల్లికురవ, వల్లాపల్లి, వైదన, వేమవరం, కొప్పెరపాడు, కూకట్లపల్లి, ఎస్.ఎల్.గుడిపాడు గ్రామాల్లో తొలుత పరిష్కరిస్తామన్నారు. పాసు పుస్తకాల్లో తప్పులు గుర్తించిన వారు ఆయా గ్రామాల సచివాలయ పరిధిలోని రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎత్తిపోతల.. ఎన్నాళ్లిలా..!

● రూ.కోట్ల పథకంపై నీలినీడలు

కొరిశపాడు సమీపంలోని జలాశయం

న్యూస్‌టుడే, మేదరమెట్ల:

వర్షాధార భూములను ఆరుతడి, మాగాణి భూములుగా మార్చడం కోసం యర్రం చిన పోలిరెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రూ.177 కోట్ల అంచనాతో 2008లో ప్రారంభించారు. ఇది పూర్తయితే కొరిశపాడు, దైవాలరావూరు, రావినూతల, పమిడిపాడు, రాచపూడి, ప్రాసంగులపాడుతో పాటు నాగులుప్పలపాడు మండలంలోని పోతవరం, బి.నిడమానూరు, కె.తక్కెళ్లపాడు, కళ్లగుంట, జె.పంగులూరు మండలాల్లోని 20 వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుంది. అయితే 67 శాతం పనులు పూర్తయినా బిల్లుల చెల్లింపులో జాప్యం కారణంగా మధ్యలోనే నిలిపేశారు. దీనివల్ల గుండ్లకమ్మ జలాశయంలో నీరు పుష్కలంగా ఉన్నా.. రైతుల పొలాలకు తరలించే అవకాశం లేకుండా పోయింది. కొరిశపాడులోని ఎత్తిపోతల పథకం నిర్మాణానికి 2008 జూన్ 5న మైటాస్ కంపెనీ ఒప్పందం కుదుర్చుకుంది. 2010 నాటికి పూర్తి చేయాల్సి ఉంది. నాటి నుంచి ఏదో ఒక సాకు చూపుతూ పనులను సాగదీస్తూ రావడంతో 2026కు కూడా పూర్తికాలేదు. తూర్పుపాలేన్ని ముంపు గ్రామంగా గుర్తించారు. గత 16 ఏళ్లలో ఇక్కడ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదు. ఎత్తిపోతల పథకం నుంచి పొలాలకు వెళ్లే కాలువలు పూర్తయితే రైతులకు ప్రయోజనం ఉంటుంది.

పరిహారం అందక..

కొరిశపాడు చెరువు కింద గతంలో 164 ఎకరాల ఆయకట్టు సాగయ్యేది. పథకంలో భాగంగా రిజర్వాయర్ నిర్మాణంతో చెరువు ఎండగడుతున్నాం.. కాబట్టి మూడేళ్లు ఆయకట్టు రైతులు కోల్పోయే పంట ఉత్పత్తికి పరిహారం ఇస్తామని అధికారులు పథకం ప్రారంభంలో చెప్పారు. ఇప్పటికీ దాని ఊసే లేదు. నిర్ణీత సమయంలో ప్రాజెక్ట్ పూర్తయితే 20 వేల ఎకరాల్లో కూరగాయలు, వరితో పాటు వివిధ రకాల పంటలతో భూమి కళకళలాడేది.

14 ఏళ్లుగా ఎదురుచూస్తున్నాం..

ప్రాజెక్ట్ పూర్తయితే ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పడంతో రిజర్వాయర్ నిర్మాణానికి భూములు అందించాం. ఇప్పటి వరకు పూర్తి కాలేదు. ముంపు గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టకూడదనే నిబంధన వలన గ్రామం అంతా మురుకి కూపంగా మారింది. కూటమి ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి.

ఏడుకొండలు, రైతు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

అద్దంకి, న్యూస్‌టుడే :

?: చిన్నగానుగపాలెం నుంచి పసుమర్తిపాలెం వెళ్లే దారిలో సిమెంటు రోడ్డు అంచులు దెబ్బతిన్నాయి. సకాలంలో స్పందించి మరమ్మతులు జరిపించినట్లయితే ఎక్కువ నష్టం జరకుండా ఉంటుంది. తక్షణం మరమ్మతులు చేపట్టగలరు.
– స్థానికులు, చిన్నగానుగపాలెం, అద్దంకి

✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
– జి. లోకేశ్, ఏఈ, అద్దంకి పురపాలక సంఘం

కురిచేడు, న్యూస్‌టుడే:

?: పడమర గంగవరంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో నివాసాల నుంచి రాత్రి వేళల్లో బయటకు రావాలంటే మహిళలు, చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.
– రమణయ్య, స్థానికుడు

✓: రెండు రోజుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తా.
– జ్యోత్స్న, పంచాయతీ కార్యదర్శి

ముండ్లమూరు, న్యూస్‌టుడే:

?: ముండ్లమూరులో కోతుల బెడద అధికంగా ఉంది. గత నెలలో ఇద్దరిపై దాడిచేసి కరిచాయి. ఇళ్లలోకి వచ్చి వస్తువులను చిందరవందర చేస్తున్నాయి. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.
– నాగేశ్వరరావు, ముండ్లమూరు

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తా.
– ఆర్.జనార్దన్, డిప్యూటీ ఎంపీడీవో, ముండ్లమూరు

మేదరమెట్ల, న్యూస్‌టుడే:

?: మేదరమెట్ల గ్రామంలోని పాత గుంటూరు రోడ్డులో మిద్దెలడొంక కూడలిలో వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలి. కొరిశపాడు వైపు నుంచి వచ్చే వాహనాలు వేగంగా వస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.
– స్థానికులు, మేదరమెట్ల

✓: పాత గుంటూరు రోడ్డును పరిశీలించి త్వరలో వేగనిరోధకాలు ఏర్పాటు చేస్తాం.
– శివన్నారాయణ, ర.భ.జేఈ, అద్దంకి

ఊరి బడిని కాపాడుకుందాం

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

దర్శి, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్న నేపథ్యంలో వారిని పెంచే క్రమంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో 'ఊరి బడిని కాపాడుకుందాం' కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం దర్శి యూటీఎఫ్ కార్యాలయంలో కార్యక్రమ గోడపత్రాలను సంఘ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హై చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరి బడిని కోల్పోతే పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని, బడిని కాపాడుకోవటమే లక్ష్యంగా యూటీఎఫ్ ఒక యజ్ఞంలా భావించి ఫిబ్రవరి 1 నుంచి ఊరి బడిని కాపాడుకుందాం కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. సంఘ నాయకులు మీనిగ శ్రీను, రాజశేఖర్, కోటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, విజయ్‌కుమార్, ఖాసిం, శ్రీనివాసరావు, ఇతరులు పాల్గొన్నారు.

మడుగు కాదు.. రహదారే !

శివరాంపురం ప్రధాన రహదారి చిన్నపాటి మడుగును తలపిస్తోంది. తాళ్లూరు-వెల్లంపల్లి ప్రధాన రహదారి నుంచి పూర్వపు పంచాయతీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన మార్గంలో డ్రైనేజీ నీరంతా రోడ్డుపై చేరి నిలిచిపోతోంది. స్థానికులు కాలువలు పూడ్చించడంతో ఈ పరిస్థితి తలెత్తిందని అక్కడి వారంటున్నారు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావును సంప్రదించగా, వెంటనే విచారించి త్వరితగతిన సమస్య పరిష్కరిస్తామన్నారు. – **తాళ్లూరు, న్యూస్‌టుడే :**

అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట

గుండ్లకమ్మ నదిలో యథేచ్ఛగా సాగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలను ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలోని గురువారం అడ్డుకట్ట వేశారు. బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన 'గుండ్లకమ్మకు గుండెకోత' కథనానికి స్పందించారు. నదిలో రామాయపాలెం రేవు వద్ద ఇసుక తవ్వుతున్న జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆర్డీవో వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా వంతెనలు, నీటిబావుల పరిధిలో యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరిపితే చర్యలు తప్పవన్నారు. తహసీల్దార్ శ్రీచరణ్, సిబ్బంది పాల్గొన్నారు. – **అద్దంకి, న్యూస్‌టుడే :**

గ్రామాల్లో కుక్కల స్వైర విహారం

మండలంలోని కుక్కల బెడద అధికంగా ఉంది. వేంపాడు, తమ్మలూరు, నాయుడుపాలెం, మారెళ్ల గ్రామంలో ఇవి గుంపులుగా సంచరిస్తూ ఆ మార్గంలో వెళ్లే వారిపై దాడి చేస్తున్నాయి. ఇటీవల గొర్రెలు, మేకలపై దాడి చేస్తుండటంతో అవి మృత్యువాతపడుతున్నాయి. చిన్నారులు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు. మారెళ్ల గ్రామంలో బీసీ కాలనీలో ఇటీవల 21 మంది కుక్కకాటుకు గురయ్యారు. గ్రామ కూడలికి రావాలంటే..కర్ర చేతితో ఉండాల్సిందేనని స్థానికులంటున్నారు. అధికారులు స్పందించి కుక్కలను పట్టి గ్రామానికి దూరంగా వదిలేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో జనార్దన్ వివరణ కోరగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి త్వరలోనే కుక్కలను పట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. –ముండ్లమూరు, న్యూస్‌టుడే

పన్నుల చెల్లింపుతో ప్రగతి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ఇంటి పన్ను సకాలంలో చెల్లించి పంచాయతీల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపీడీవో స్వరూపరాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇంటి పన్ను వసూలు, స్వర్ణ గ్రామాల సిబ్బంది హాజరు, కుటుంబ సర్వేలు నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు కె.సుమంత్, పి.శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీడీవో స్వరూపరాణి

వినాయకునికి పంచామృతాభిషేకాలు

బల్లికురవ: వరసిద్ధి వినాయకస్వామి

అలంకరణలో సాయిబాబా

బల్లికురవ, న్యూస్‌టుడే: బల్లికురవలోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయ వార్షికోత్సవాలు గురువారం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువనుంచి స్వామి వారికి విశేష పంచామృత అభిషేకాలు, విశేష అలంకరణ, అర్చన, అష్టోత్తర పూజలు నిర్వహించారు. దేవాలయాన్ని పూలమాలలతో సుందరంగా అలంకరించారు. బల్లికురవ తహసీల్దార్ రవినాయక్, డిప్యూటీ ఎంపీడీవో, ఎస్సైలు ప్రత్యేక పూజలు చేశారు. సుమారు మూడువేల మంది భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. సాయంత్రం వేళ కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ ప్రత్యేక ఏర్పాటు చేశారు.

కొత్తపాలెంలో అన్నదానం

తాళ్లూరు: తాళ్లూరు శివారు కొత్తపాలెంలో ప్రఖ్యాతిగాంచిన షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం బాబాకు విశేషంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా తాళ్లూరు, కొత్తపాలెం, విఠలాపురం, తదితర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి బాబా కీర్తనలు ఆలపిస్తూ భజనలు చేశారు. తదుపరి సాయిభక్తుల కమిటీ ఆధ్వర్యాన భక్తులందరికీ తీర్థ, ప్రసాదాలతోపాటు అన్నదానం ఏర్పాటుచేశారు. దీంతో సందడి నెలకొంది. పలువురు పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్పకు ఘనంగా పూజలు

తాళ్లూరు, న్యూస్‌టుడే : తూర్పుగంగవరంలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం విశేష పూజలు నిర్వహించారు. ఉత్తర నక్షత్రం ప్రాముఖ్యతను పురస్కరించుకొని వేకువజామునే అష్టోత్తరం, సహస్ర నామార్చనలు ఘనంగా చేశారు. తదుపరి ఉత్సవాల కోసం పూలమాలలతో సుందరంగా అలంకరించి ముస్తాబు చేశారు. భక్తులందరికీ నిర్వాహకులు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. పలువురు పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీవల్లీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ వార్షికోత్సవం

రామ్‌నగర్(అద్దంకి), న్యూస్‌టుడే : రామ్‌నగర్ సమీపంలోని రాజీవ్‌కాలనీ వద్ద వెలిసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం 7న జరుగుతుందని నిర్వాహకులు రవీంద్రరెడ్డి తెలిపారు. దేవేరులకు కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదానం జరుగుతుందని వెల్లడించారు.

అమరావతికి నీటిసంఘాల నేతలు

అద్దంకి : తరలివెళుతున్న నీటిసంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు

అద్దంకి, న్యూస్‌టుడే : సాగునీటి సంఘాల పరిధి పెంచాలని, పాలకమండలి సభ్యుల్లో అవగాహన కల్పించేందుకు అమరావతిలో సదస్సు నిర్వహిస్తున్నట్లు నీటిపారుదలశాఖ ఏఈ టి.నారాయణస్వామి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన ఈ సదస్సుకు అద్దంకి నియోజకవర్గానికి చెందిన సాగునీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు రెండు ప్రత్యేక బస్సుల్లో బయల్దేరారు. ఎన్నెస్పీ కాలనీ సమీపం నుంచి అద్దంకి, జె.పంగులూరు, కొరిశపాడు మండలాల బాధ్యులు, బల్లికురవ, సంతమాగులూరు మండలాల బాధ్యులు వేరే వాహనంలో వెళ్లారు. ఆర్డీవో లక్ష్మీప్రసన్న వివరాలు తెలుసుకున్నారు. తహసీల్దార్ శ్రీచరణ్, ఎన్నెస్పీ ఈఈ సతీష్, డీఈ రామకృష్ణ, ఏఈలు వేణు తదితరులు హాజరయ్యారు. కొంతమంది నీటిసంఘాల బాధ్యులు వారి సొంత వాహనాల్లో వెళ్లారు.

సంతమాగులూరు: అమరావతికి సంతమాగులూరు మండలం నుంచి 50 మందికి పైగా బస్సులో తరలివెళ్లారు. తహసీల్దారు కె.రవిబాబు జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. సంతమాగులూరు, కొమ్మాలపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, యలమంద, నీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

జె.పంగులూరు: అమరావతిలో జరిగే సమావేశానికి పంగులూరు డీసీ ఛైర్మన్ కుక్కపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం ఉదయం ముప్పవరం నుంచి తరలివెళ్లారు. ప్రత్యేక వాహనాన్ని తహసీల్దారు శింగారావు జెండా ఊపి ప్రారంభించారు. మండల తెదేపా అధ్యక్షులు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, అల్లంనేని బ్రహ్మానందస్వామి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దర్శి: నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు అమరావతికి తరలివెళ్లారు. దర్శి, కురిచేడు మండలాలకు చెందిన 150 మంది తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బస్సుల్లో తరలి వెళ్లారు. **ముండ్లమూరు:** అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన తలపెట్టిన నీటి సంఘాల అధ్యక్షుల సమావేశానికి మండలం నుంచి అధిక సంఖ్యలో నీటిసంఘాల నాయకులు తరలివెళ్లారు. మోదేపల్లి, రజానగరం మేజర్ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు కంచుమాటి శ్రీనివాసరావు, సందాడి సుబ్బారావు, మోదేపల్లి మేజరు డీఈ పూర్ణచంద్ ఆధ్వర్యంలో అన్ని మేజర్ల, మైనర్ కాలువల నీటి సంఘాల అధ్యక్షులు ప్రత్యేక బస్సులో గురువారం ఉదయం బయలుదేరివెళ్లారు.

జె.పంగులూరు నుంచి..

ఇటు చదువు..అటు కొలువు

☛ జేకేసీతో భవితకు బాట

యువ

న్యూస్‌టుడే, అద్దంకి :

ఉద్యోగాలు సాధించిన వారితో ప్రధానాచార్యులు మోహనరావు

జవహర్ విజ్ఞాన కేంద్రం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. డిగ్రీ చదువు ఒక్కటే కాకుండా ఉపాధి కల్పించేందుకు శింగరకొండ కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2008 నుంచి జవహర్ విజ్ఞాన కేంద్రం కొనసాగుతోంది. తృతీయ సంవత్సరం విద్యార్థులు ఉద్యోగాలు సాధించేందుకు కంప్యూటర్ నైపుణ్యాలు నేర్పిస్తున్నారు. ఇప్పటి వరకు మొత్తం 1427 మంది శిక్షణ పొందగా, 557 మంది కొలువులు సాధించారు. వీరంతా చిత్తూరు జిల్లాలోని శ్రీసిటీ, హైదరాబాద్‌లోని ప్రైవేటు కంపెనీల్లో రూ.18 వేల వరకూ ఆరంభ జీతం పొందుతున్నారు. శింగరకొండలోని కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏతో పాటు బీకాం (కంప్యూటర్స్), బీఎస్సీ (కంప్యూటర్స్) తదితర కోర్సులున్నాయి. పట్టణానికి అయిదు కి.మీ. దూరంగా ఉంది. 2021-22 నుంచి 2024-25 వరకు మొత్తం 310 మంది విద్యార్థులు జేకేసీలో శిక్షణ పొందగా, అందులో 235 మంది ఉద్యోగాలు సాధించారు.

విద్యార్థులకు మరిన్ని అవకాశాలు

శింగరకొండ కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓ వైపు చదువులు కొనసాగిస్తూనే మరోవైపు కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నాం. ఇప్పటికే విశ్వవిద్యాలయం నుంచి 'న్యాక్' గ్రేడు పొందింది. విద్యార్థుల భవితకు బంగారు బాటకు ఈ శిక్షణ ఉపకరిస్తోంది. - డాక్టర్ వి.మోహనరావు, ప్రధానాచార్యులు

ఉపాధిని నీరుగార్చిన కేంద్రం

తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న సీపీఎం నాయకులు

కొరిశపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ ఉపాధిహామీ చట్టాన్ని అదే పేరుతో యథావిధిగా కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోండ్రె ఆంజనేయులు అన్నారు. కొరిశపాడులో గురువారం ఉపాధిహామీ కూలీలతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భాజపా ప్రభుత్వం ఉపాధి పథకాన్ని నీరుగార్చిందన్నారు. రాష్ట్రాలపై 40 శాతం నిధుల భారం వేయడం అన్యాయమన్నారు. అనంతరం తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు వై.రవి, జి.శ్రీనివాసరావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

మృతదేహం గుర్తింపు

అద్దంకి, న్యూస్‌టుడే : శింగరకొండ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం సమీపంలోని బస్‌షెల్టర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి (40) మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఈ మేరకు మృతదేహాన్ని అద్దంకి ప్రభుత్వాసుపత్రికి తరలించామని, యాచకుడు అయి ఉండొచ్చని భావిస్తున్నట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు.

మాట్లాడుతున్న ఏపీఎం కోటేశ్వరరావు

సుస్థిర ఆదాయంతో అసమానతలు దూరం

అవీ... ఇవీ.. అన్నీ...

జె.పంగులూరు, న్యూస్‌టుడే: జీవనోపాధులు మెరుగుపరుచుకొని సుస్థిర ఆదాయం పొందడం వల్ల సమాజంలో అసమానతలు తొలగుతాయని ఏపీఎం కోటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని వెలుగు కార్యాలయంలో ఏపీఎం అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీలు సల్మాన్, సురేష్, చంద్ర, క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.

రబీలో ఈ-క్రాప్ నమోదు

దొనకొండ, న్యూస్‌టుడే: దొనకొండ మండలంలో రబీలో పంటలు సాగుచేసినవారు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని ఏవో బాలకృష్ణ నాయక్ చెప్పారు. పంటలు సాగుచేసినవారు వ్యవసాయ సహాయకునికి సమాచారం ఇస్తే వచ్చి పరిశీలించి వేసిన పంటను నమోదు చేస్తారన్నారు. రైతులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఆధార్ నెంబర్‌తో ఫార్మర్ రిజిస్టర్ చేసుకొని వారి పంటను వారే నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దర్శి: విద్యుత్తు మరమ్మతులు, చెట్ల తొలగింపు కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పొదిలి రోడ్డులో బాలాజీ కాలనీ, గాంధీనగర్, లంకోజనపల్లి రోడ్డు, దద్దాలమ్మ ఆలయం, టీచర్స్ కాలనీ, హ్యాపీహోమ్స్, కొత్తరెడ్డిపాలెం ప్రాంతాల్లో సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఉద్యాన రైతుల విజ్ఞాన యాత్ర

దర్శి, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో దర్శి, కురిచేడు, దొనకొండ, ముండ్లమూరు, తాళ్లూరు, పొదిలి మండలాల్లో దానిమ్మ సాగు చేస్తున్న రైతులకు ఈ నెల 6 నుంచి 8 వరకు విజ్ఞానయాత్ర నిర్వహిస్తున్నట్లు ఉద్యాన శాఖాధికారి రవివెంకన్న తెలిపారు. అనంతపురం జిల్లాలో ఆధునిక విధానంలో దానిమ్మ సాగుచేస్తున్న రైతుల తోటల సందర్శనతో పాటు ఆదాయం పెంచుకునేందుకు ఈ యాత్ర ఉపకరిస్తుందన్నారు.

సీఐటీయూ నేతల ప్రచారం

దర్శి, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారికి రూ.10 వేల వేతనం జీవోను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రంగారావు డిమాండ్ చేశారు. కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రచారంలో భాగంగా గురువారం రాజంపల్లి, కొత్తపల్లి, కొర్లమడుగు, రామచంద్రాపురం, వెంకటాపురం గ్రామాల్లో కార్మికులు, రైతులు, ఇతరులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బాలగురవయ్య, తిరుపతయ్య, అనోక్, ఇస్సాక్, విశ్రాంతమ్మ, అంజమ్మ, చలమయ్య పాల్గొన్నారు.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?: మద్దిపాడు చెరువు గట్టుపై పశువుల పెంట దిబ్బలు వేస్తున్నారు. దీని వల్ల చెరువు వ్యర్థాల మయమవుతుంది. -ఎస్.రవీంద్ర, గ్రామస్థుడు

✓: చెరువు గట్టుపై పెంట దిబ్బలను తొలగింపజేస్తాం. ఇకపై వేయకుండా చర్యలు తీసుకుంటాం. -నూరుల్లా, పంచాయతీ కార్యదర్శి

?: మద్దిపాడు మండల పరిధిలోని గుండ్లాపల్లి వద్ద 16వ జాతీయ రహదారిలో విజయవాడ వైపు నూతన లేయర్ నిర్మించారు. కానీ అంచులను సరిచేయడం మరిచారు.
-జి.శ్రీనివాస్, వాహన చోదకుడు

✓: మట్టి తోలించి ప్రమాదాలు జరగకుండా చూస్తాం. - సురేష్, సైట్ ఇంజినీర్

?: నాగులుప్పలపాడు ఎస్సీ కాలనీలో వారం రోజులుగా తాగునీటి సరఫరా నిలిచి నానా అవస్థలు పడుతున్నాం. ఇంట్లో చిన్న పిల్లలు ఉండటంతో ఇబ్బందులు పడుతున్నాం.
- రామచంద్రరావు, గ్రామస్థుడు

✓: వెంటనే పరిశీలించి సమస్య పరిష్కారానికి తగు చర్యలు చేపడతాం.
- తెళ్ల రవికుమార్, ఎంపీడీవో

?: ఒంగోలు నగరంలోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల రోడ్డులో సాయంత్రం వేళ ప్రైవేట్ వాహనాలు నిలుపుతున్నారు. దీంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుంది. -రాము, స్థానికుడు

✓: పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తాం.
-ఎస్.జగదీష్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

- న్యూస్‌టుడే, మద్దిపాడు, నాగులుప్పలపాడు, ఒంగోలు అంజయ్యరోడ్డు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మరమ్మతుల దృష్ట్యా ఒంగోలు నగర, మండల పరిధిలోని సర్వేరెడ్డిపాలెం, వెంగముక్కపాలెం, యరజర్ల, మదర్‌థెరిసా కాలనీ, కొత్త మామిడిపాలెం తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేయనున్నట్లు డీఈ శ్రీకాంత్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

దాతల దొడ్డ మనసు.. విద్యార్థుల ఆకలి తీర్చు

పల్లామల్లి పాఠశాల విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేస్తున్న చలమయ్య, ఉపాధ్యాయులు

ఈనాడు మీ తోడు

చీమకుర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు కాస్తంత ఊరట కలిగించే విధంగా దాతలు పెద్ద మనసుతో ముందుకు వస్తున్నారు. 'ఈనాడు' చొరవతో సాయంత్రం వేళల్లో అల్పాహారం అందజేస్తున్నారు. మండలంలోని నాలుగు జడ్పీ ఉన్నత పాఠశాలల్లోనూ ఈ కార్యక్రమం ప్రారంభం కాగా. .గురువారం పల్లామల్లి, గాడిపర్తివారిపాలెం పాఠశాలల్లో చీమకుర్తి పట్టణ తెదేపా అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య అల్పాహారం పంపిణీకి శ్రీకారం చుట్టారు. రెండు పాఠశాలల్లోని 70 మంది విద్యార్థులకు సాయంత్రంపూట ఆకలి తీర్చుతున్నారు. నూరుశాతం ఉత్తీర్ణత, ఉత్తమ ఫలితాలే ధ్యేయంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నారు. దీంతో విద్యార్థులు ఉదయం 7 గంటలకే పాఠశాలకు వచ్చి సాయంత్రం ఆరు గంటల వరకు ఉండాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో వారికి సాయంత్రం వేళల్లో కాస్తంత సాంత్వన చేకూర్చే విధంగా అల్పాహారం అందజేసేందుకు దిశగా ఈనాడు చొరవ చూపింది. ప్రధానోపాధ్యాయులు జీఎస్ఆర్. సాయి, రంగారావు, ఎస్ఎంసీ ఛైర్మన్ వి.హరి నారాయణ, తెదేపా నాయకులు కరిచేటి వెంకటేశ్వర్లు, యడ్లపల్లి సురేష్, మలినేని అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల కేంద్రం మద్దిపాడులో ఉపాధిహామీ నిధులతో సుమారు 2 కిలోమీటర్లు సిమెంట్ రహదారుల నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే సహకారంతో ముందుగా రూ.కోటి నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు మండల తెదేపా అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు తెలిపారు.

కర్నూలు రోడ్డు పరిశీలన

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ప్రమాదాల నివారణకు పోలీసు, ఆర్టీసీ, రవాణాశాఖాధికారులు కర్నూల్ రోడ్డును పరిశీలించారు. మండల పరిధిలోని ఈ రహదారిలో ఏ ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డీటీసీ సుశీల, డీవీవో సత్యనారాయణ, ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త గుట్ట.. కరుగుతోందిట్ట!

న్యూస్‌టుడే, చీమకుర్తి

డంపింగ్‌యార్డులో యంత్రాలతో వ్యర్థాల తొలగింపు పనులు

చీమకుర్తి పురపాలక సంఘం పరిధిలోని పాత డంపింగ్ యార్డులో ఏళ్లుగా పేరుకుపోయిన చెత్త, ఇతర వ్యర్థాలను శుభ్రం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. చీమకుర్తి-పాటిమీద పాలెం రహదారి అంచులో వ్యర్థాలు కొండలా పేరుకుపోయి రోడ్డుపైకి చేరుతుండేవి. దీంతో యార్డును నాయుడుపాలెం సమీపంలో ఏర్పాటు చేసి ప్రస్తుతం అక్కడికి చెత్తను తరలిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాత డంపింగ్ యార్డుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగింపజేసే దిశగా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆయా యార్డుల్లో ఉన్న చెత్త నిల్వలను డ్రోన్ కెమెరాల ద్వారా అంచనా వేయించి తొలగించేందుకు టెండర్లు పిలిచారు. చీమకుర్తిలో చెత్తను తొలగించే కాంట్రాక్టును విజయవాడకు చెందిన తరుణ్ అసోసియేట్‌వారు దక్కించుకున్నారు. ఆ మేరకు నాలుగు నెలల కిందట పనులను ప్రారంభించారు. యార్డులో 15 వేల మెట్రిక్ టన్నుల ఉంటుందని అంచనా వేయగా.. క్షేత్ర స్థాయిలో 50 వేల మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలు పేరుకుపోయినట్లు తేలింది. దీంతో గుత్తేదారు పనులు నిలిపివేశారు. దీనిపై 'ఈనాడు'లో కథనం కూడా ప్రచురితమైంది. దీంతో అధికారులు చెత్త తొలగింపు పనులకు మళ్లీ చర్యలు చేపట్టారు. యార్డులో కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన మొత్తం చెత్తను తొలగింప చేసే దిశగా ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు సంబంధిత గుత్తేదారు సంస్థ కొద్ది రోజులుగా చెత్తను వేరే చేసే ప్రక్రియ నిర్వహిస్తోంది. తడిచెత్త నుంచి ఎరువు తయారు చేస్తున్నారు. పొడి చెత్తను గుంటూరు సమీపంలోని విద్యుత్తు ఉత్పత్తి కేంద్రానికి తరలిస్తున్నారు. చిన్నపాటి రాళ్లు, మట్టితో కూడిన వ్యర్థాలను ఆయా ప్రాంతాల్లో ఉన్న గుంతలను పూడ్చేందుకు వినియోగిస్తున్నారు. యార్డులోని చెత్త మొత్తం పూర్తిగా తొలగిస్తే పురపాలక సంఘానికి 1.5 ఎకరాల విలువైన భూమి అందుబాటులోకి రానుంది.

బాల్య వివాహాలతో అనర్థం

గుమ్మళంపాడు(సంతనూతలపాడు): బాల్య వివాహాలతో జీవితాలు నాశనమవుతాయని సామాజిక కార్యకర్త బాలకాశమ్మ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గుమ్మళంపాడు, చంద్రపాలెంలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రచార రథంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్న వయసులో వివాహాలతో ఇబ్బందులు తప్పవన్నారు. బాలికల్లో పౌష్టికాహార సమస్య తలెత్తుతుందని తెలిపారు. బాలికల్లో ఆరోగ్య రక్షణ, విద్య ఉంటే వారు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశాలున్నాయన్నారు.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు వేలం ప్రకటన

గౌరవ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: ఒంగోలు
E.P.No.50/2024

Between
మన్నే శ్రీనివాసరావు ...DHR
And
చుంచు దశరథరామయ్య ...JDR

గౌరవ పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై కనపరచిన ఇ.పి. నందు డి.హెచ్.ఆర్‌కు రావాల్సిన బాకీ వసూలు నిమిత్తమై జె.డి.ఆర్ తాలూకు షెడ్యూలు ఆస్తిని బహిరంగ వేలము ద్వారా తే. 06.03.2026దిన ఉదయము గం.10.30 లకు పై కోర్టులో వేలము వేయుదురని ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఆసక్తి గల వారు సదరు తేదీన పై కోర్టులో హాజరుపడి వేలంలో పాల్గొనగలరు.

షెడ్యూలు:షెడ్యూలు ఆస్తిలో జె.డి.ఆర్ తాలూకు విభజించబడని సగభాగం: ప్రకాశంజిల్లా, అమ్మనబ్రోలు సబ్ - రిజిస్ట్రార్ ఏరియా, కనపర్తి గ్రామ పంచాయతీ మరియు గ్రామం, సర్వేనెం. 30లో ఎ.4.50 సెంట్లలో ఎ.1.16 సెంట్లు మరియు సర్వేనెం. 31లో ఎ. 8.85 సెంట్లలో ఎ.0.40 సెంట్లు, వెరసి పూర్తి విస్తీర్ణం ఎ.1.56 సెంట్ల భూమికి హద్దులు: తూర్పు: కనగాల రవి మరియు ఇతరుల భూమి, దక్షిణం: సర్కారు డొంక, పడమర: జమ్మి కోటయ్య భూమి, ఉత్తరం: కనగాల రవిబాబు మరియు ఇతరుల భూమి.

షెడ్యూలు ఆస్తికి డి.హెచ్.ఆర్ విలువ రూ. 10,00,000/-
షెడ్యూలు ఆస్తికి అమీనా విలువ రూ. 15,00,000/-
షెడ్యూలు ఆస్తికి మార్కెట్ విలువ రూ. 6,63,000/-
వేలం తేదీ: 06.03.2026
ఫర్‌దర్ హియరింగ్ తేదీ: 13.03.2026

Virigineni Narasimharao (VNR), Jajula Madhuri
Advocates for DHR, Ongole: Ph: 9440077226

గ్రూప్స్ విజేతలకు సత్కారం

మద్దిపాడు, న్యూస్‌టుడే: ఐక్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గ్రూప్-1, 2 విజేతలను గురువారం ఘనంగా సన్మానించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో డీఎస్పీగా ఎంపికైన లింగంగుంట పాఠశాల ఉపాధ్యాయురాలు కాట్రగడ్డ మాధవీ కుమార్తె నవీనకు, మున్సిపల్ కమిషనర్‌గా ఎంపికైన ఎం. రవీంద్ర, ఏఎస్‌వోగా ఎంపికైనా ఆర్.సుబ్బారావులను సత్కరించారు. ఎంఈవోలు ఆంజనేయులు, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. యువత క్రమశిక్షణతో కష్టపడి చదవడంలో వీరిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వరరావు, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దిపాడులో గ్రూప్-I, 2 విజేతలను సత్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

కొత్తపట్నంలో శ్రుతికి సన్మానం చేస్తున్న మహిళలు

◗ కొత్తపట్నం: గ్రూప్-1 ఫలితాల్లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణిగా ఎంపికైన శ్రుతికి కొత్తపట్నం వెలుగు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఏసమ్మ, ఏపీఎం శ్రీనివాస ప్రసాద్, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

అందరినీ అక్షరాస్యులుగా మార్చడమే ధ్యేయం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: మండలంలో 301 అక్షరాంధ్ర కేంద్రాల్లో విద్యను అందిస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవోలు రవికుమార్, అరుణకుమారిలు తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అక్షరాంధ్రకు సంబంధించి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్షరాంధ్ర కేంద్రాల్లో 3,014 మందిని అభ్యాసకులుగా గుర్తించామన్నారు. రోజూ సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల వరకు 100 రోజుల పాటు వారికి విద్యను అందించనున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం బాబూరావు, ఎంపీడీవో కార్యాలయ ఏవో ప్రసూన, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అక్షరాంధ్ర కేంద్రాలకు వచ్చిన పుస్తకాలు పంపిణీ చేస్తున్న అధికారులు

మరమ్మతులేనా.. శాశ్వత పరిష్కారం లేదా..?

గుండ్లకమ్మ జలాశయం నుంచి మంచి నీరు సరఫరా కాక పలు గ్రామాల ప్రజలు ఆరు రోజుల నుంచి అవస్థలు పడుతున్నారు. వెల్లంపల్లి, మద్దిపాడు, సీతారామపురంతో పాటు ఇతర పల్లెలవాసులకు తాగునీరు అందడం లేదు. వెల్లంపల్లి చిన్న వంతెన సమీపంలో పైపులు లీకయ్యాయి. దీంతో ఆయా గ్రామాలకు నీటి సమస్య ఏర్పడింది. గురువారం గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు పైపులైన్ల మరమ్మతులు చేపట్టారు. ప్రతి నెలలో ఏదో ఒకచోట లీకులు పడి రోజులతరబడి నీటి సరఫరా కాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, మద్దిపాడు

లక్ష్యం వంద శాతం ఉత్తీర్ణత

మాచవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో చంద్రమౌళి

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని డిప్యూటీ డీఈవో చంద్రమౌళి ఉపాధ్యాయులను ఆదేశించారు. మండలంలోని మాచవరం, ఉప్పుగుండూరు, నాగులుప్పలపాడు ఉన్నత పాఠశాలలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో సమావేశమయ్యారు. ఉత్తీర్ణత సాధించే విషయంపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏంఈవో రవి, హెచ్ఎం శివరాం ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యశాలకు తరలిన సాగునీటి సంఘాల ప్రతినిధులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: సాగునీటి సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు రాజధాని అమరావతిలో గురువారం నిర్వహించిన కార్యశాలకు జిల్లా నుంచి దాదాపు 250 మంది హాజరయ్యారు. వారికోసం అధికారులు మార్కాపురం, ఒంగోలు, దర్శి, కనిగిరి, అద్దంకి ప్రాంతాల నుంచి 18 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఒంగోలు నగరంలో ఈ బస్సులను జలవనరుల శాఖ ఎస్ఈ వరలక్ష్మి జెండాఊపి ప్రారంభించారు. నీటి వినియోగదారుల సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ప్రతినిధులతో పాటు జలవనరుల శాఖ ఇంజినీర్లు, సిబ్బంది ఒక్కో బస్సుకు ముగ్గురు చొప్పున నాయకులతో కలిసి వెళ్లారు. సాగునీటి సంఘాల ఎన్నికల తరువాత రాష్ట్ర స్థాయిలో సమావేశం జరగడం ఇదే మొదటిసారి.

●సంతనూతలపాడు: మండలం నుంచి పెద్ద ఎత్తున నీటి సంఘాల నాయకులు రాజధానికి తరలివెళ్లారు. రెండు బస్సుల్లో నీటి సంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు, నాయకులు వెళ్లారు. ముందుగా డీసీ ఛైర్మన్ నల్లూరి కృష్ణారావు, రామా శ్రీనివాసరావు, తహసీల్దార్ నారాయణరెడ్డిలు సంతనూతలపాడు నుంచి బస్సులను ప్రారంభించారు. జలవనరుల శాఖ సహాయ ఇంజినీర్ వి. వెంకటేశ్వరరెడ్డి, ఎన్నెస్పీ ఇంజినీర్లు కరిముల్లా, రమణారెడ్డి తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.

● చీమకుర్తి: ముఖ్యమంత్రితో సమావేశానికి మండలం నుంచి పలువురు నీటి సంఘాల అధ్యక్షులు రాజధానికి తరలివెళ్లారు. ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసుకొని వీరంతా అమరావతికి వెళ్లారు. చీమకుర్తి నీటి పంపిణీ సంఘం ఒకటి, రెండు అధ్యక్షులు పాలడుగు వెంకటనారాయణ, దొడ్డా వెంకట్రావు, ఆయా నీటి సంఘాల అధ్యక్షులు వెళ్లిన వారిలో ఉన్నారు. వీరితోపాటు అధికారులు వెళ్లారు.

సంతనూతలపాడు నుంచి బయలుదేరిన నాయకులు

రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: భూముల రీ సర్వే, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత రెవెన్యూ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారి హెచ్చరించారు. గురువారం మద్దిపాడు సచివాలయ ప్రాంగణంలో తహసీల్దార్ ఆదిలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మీ భూమి - మీ హక్కు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీకి జేసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రీ సర్వేలో తలెత్తిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని, తప్పుగా నమోదైన వాటిని సరిదిద్ది ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయాలని ఆదేశించారు. అనంతరం సమస్యలు తెలియజేయాలని రైతులను కోరగా.. పలువురు తమ పాసుపుస్తకాల్లో లోపాలను వివరించారు. దీంతో ఆమె స్థానిక వీఆర్వోపై అసహనం వ్యక్తం చేశారు. ఇంకా కొందరు రైతులు తమ సమస్యలు చెబుతుండడంతో ఇన్ని ఇబ్బందులుంటే మీరేం చేస్తున్నారని తహసీల్దార్‌తోపాటు, ఆర్డీవో లక్ష్మీప్రసన్నలను ప్రశ్నించారు. భూ సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందారని వీఆర్వో, సర్వేయర్‌లకు మెమోలు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మండలంలో రీసర్వే డ్రోన్లతో చేశారని, తదుపరి చెట్లు కింద కూర్చుని పొలాల విస్తీర్ణాలు నమోదు చేశారని రైతులు జేసీ దృష్టికి తీసుకురాగా.. తక్షణమే వీటన్నింటినీ పరిష్కరించాలని తహసీల్దార్, ఆర్డీవోలను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఏపీ పొగాకు పెంపకం దారుల సమాఖ్య ఛైర్మన్ జయంత్ బాబు, ఆర్ఐ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారు పాసు పుస్తకం పంపిణీ చేస్తున్న జేసీ కల్పనా కుమారి

వేలం ప్రకటన

ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
(సీనియర్ డివిజన్)

E.P. 69/2023/ O.S. 344/2009

కరిచేటి సరిత - DHR.
Vs
బొమ్మినేని వెంకటరామానందకుమార్ - JDR.

పై నెంబరు E.P. షెడ్యూలు ఆస్తిని పై కోర్టు వారు తేది: 26-02-2026 ఉదయం 10:30గం॥ నుండి సాయంత్రం 5.00 గం॥లోపు బహిరంగంగా వేలం జరుపుదురు. వేలంలో ఎవరైనను పాల్గొనవచ్చును ఇంకా వివరములు కావాల్సినవారు D.H.R అడ్వకేట్ అఫీసు నందు సంప్రదించగలరు.

E.P. షెడ్యూల్

Prakasm District, Registration, Santhanuthalapadu Sub Registration, and Mandal Endluru Village Survy No. 10 an extent of Ac. 2-16 cents & in survy No. 11 an extent of Ac.1.06 cents making total of Ac. 3-22 cents with in the following boundaries. **East:** Polimera, **South:** Bommineni Venkateswarlu, **West:** Donka, **North:** Pothini Seshamma.
DHR. Value: 6,00,000/-, Amina Value: 32,20,000/-, Total Market Value: 2,16,50,800/-, Ac: 1.06 Market Value7,42,000/-

వేలం వాయిదా: 26-02-2026.
Further hearing On : 5-3-2026

ఒంగోలు (కోర్టువారి అనుమతితో)
తేది: 05/02/2026 ఇట్లు/- కరణం వాసుదేవరావు
DHR తరపు అడ్వకేటు, ఒంగోలు. Cell: 93904 10585

(c) eenadu

'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో నగరంలోని సర్వోదయ కళాశాలలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గురువారం జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు డీఈవో ఆర్. బాలాజీరావు బహుమతులు అందించారు. కార్యక్రమంలో నెల్లూరు 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి ఆర్. దుర్గాప్రసాద్, సర్వోదయ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. రజినీకుమారి, న్యాయ నిర్ణేతలు ఎం. రత్నయ్య, బి. ప్రభాకర్‌రావు, బి. స్వర్ణలత పాల్గొన్నారు.
-న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

నైపుణ్యాభివృద్ధికి ఉచిత శిక్షణ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద ఉచిత స్వల్పకాలిక నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి అబ్దుల్ ఖయ్యూం ప్రకటనలో తెలిపారు. 'అప్లికేషన్ డెవలపర్-వెబ్, మొబైల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తామన్నారు. డిగ్రీ/డిప్లొమా/పీజీ, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత శిక్షణ పొందవచ్చని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విక్రమ సింహపురి వర్సిటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 95734 82179 నంబరును సంప్రదించాలన్నారు.

కలలు కల్లలు.. కన్నీటి జ్ఞాపకాలు!

ఈనాడు, నెల్లూరు: చిన్న నిర్లక్ష్యం.. జీవితాన్ని తలకిందులు చేస్తోంది. అప్పటి వరకు ఆనందంగా ఉన్న కుటుంబం లిప్తపాటులో వీధిపాలవుతోంది. నిన్నటి వరకు సంపాదించిన చేతిపై నిలబడిన ఇల్లు.. దాతల దయ మీద బతికే స్థితికి జారిపోతోంది. భర్తను కోల్పోయిన భార్యకు.. తండ్రిని కోల్పోయిన పిల్లలకు.. రోడ్డు ప్రమాదమంటే, ఓ దుర్ఘటన మాత్రమే కాదు.. జీవితాలను తలకిందులు చేసిన విషాదం. అందుకే.. రోడ్డు ఎక్కే ముందు ప్రతి ఒక్కరూ తమ కుటుంబాన్ని, బాధ్యతలను తప్పనిసరిగా గుర్తు చేసుకుంటూ.. రహదారి భద్రత నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత ఉంది.

ఇదీ పరిస్థితి!	ప్రమాదాలు	తీవ్రం	స్వల్పం	మృతులు	క్షతగాత్రులు
2024	822	415	407	447	897
2025	902	460	442	514	894

రోడ్డు ప్రమాదాల్లో తలకిందులవుతున్న బతుకులు

అలసట.. అతివేగం.. అనాథలను చేసింది

కావలి: సిరిపురం గ్రామానికి చెందిన సురేష్(41), వనిత(37) దంపతులకు ఇద్దరు బిడ్డలు. సురేష్.. ఏటా హనుమాన్ మాల ధరించి మొక్కు తీర్చుకునేందుకు జపాలికి వెళ్లేవారు. 2024 డిసెంబరులో ఇదే విధంగా వెళ్లాలని నిర్ణయించుకోగా.. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కారు కొనడంతో.. తెలంగాణ రాష్ట్రంలోని కొండగట్టు ఆంజనేయస్వామి గుడికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. సురేష్ తన భార్యను సైతం తీసుకువెళ్లారు. అలా మొత్తం 8 మంది బయలుదేరారు. రెండు రోజులు వివిధ పుణ్యక్షేత్రాలు దర్శించుకున్నారు. అప్పటికే అలసిపోవడం. నిద్రమత్తుకు అతివేగం తోడుకావడంతో పల్నాడు జిల్లా పిడుగురాళ్ల వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో దంపతులు ఇద్దరూ మృతి చెందగా.. వీరి బిడ్డలు అనాథలయ్యారు. కుమారుడు మహేశ్ ప్రస్తుతం పదో తరగతి, కుమార్తె సురుచి ఎనిమిదో తరగతి చదువుతున్నారు. తల్లిదండ్రులను పోగొట్టుకున్న వీరిని పోషించడం బంధువర్గానికి కష్టతరంగా మారగా.. అమ్మానాన్నలపై దిగులుతో సురుచి తరచూ అనారోగ్యం బారిన పడుతోంది.

ఆ ప్రమాదం.. కోలుకోలేని జీవితం

మనుబోలు: మడమనూరుకు చెందిన ఉప్పు శ్రీనివాసులు(38). భార్య శ్రీజ, ఇద్దరు బిడ్డలు వైష్ణవి, విష్ణులతో కలిసి ఆనందంగా జీవించేవారు. ఉపాధి నిమిత్తం ఆటోలో పండ్లు, కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగించేవారు. ఏడాది కిందట ఆటోలో నెల్లూరుకు వస్తుండగా.. కొండూరుసత్రం సమీపంలో ఓ కారు వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీనివాసులు అక్కడికక్కడే చనిపోయారు. ఇప్పటి వరకు బాధిత కుటుంబానికి ఎలాంటి బీమా అందలేదు. ఒక్కసారిగా ఆ కుటుంబం ఇబ్బందుల్లో పడింది. తల్లి శ్రీజ పిల్లల చదువు.. ఇతర ఇంటి బాధ్యతలను నెగ్గుకు వచ్చేందుకు కూలి పనులకు వెళుతున్నారు.

జిల్లాలో(సగటున)! | రోజుకు జరుగుతున్న ప్రమాదాలు: 3 | వీటిలో చనిపోతున్న వారు: ఒకరిద్దరు | ప్రమాద స్థలిలోనే మృతి చెందుతున్న వారు: 28 శాతం | ఆసుపత్రికి వెళ్లేలోపు.. 10 శాతం | తీవ్ర గాయాలై.. చికిత్సలో: 62 శాతం | గాయాలతో బయటపడుతున్నవారు(సగటున): ముగ్గురు

సాగు పథంలో ప్రత్యూషం

నెల్లూరుకు చెందిన ఐఐటీహెచ్ పూర్వ విద్యార్థి ఘనత

'ఈనాడు-ఈటీవీ' కథనం

ఈనాడు, సంగారెడ్డి, నెల్లూరు

దేశీయ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం ఇప్పటికీ తక్కువే. ఎక్కువ మంది అన్నదాతలు వరినాట్లను కూలీలతోనే వేయిస్తున్నారు. యంత్రాలు వాడుతున్నది మూడు శాతం మాత్రమే.. ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లకు అమర్చే యంత్రాలు వచ్చినా.. ధరలు భారీగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఐఐటీ హెచ్ పూర్వ విద్యార్థిని.. జిల్లాకు చెందిన ప్రత్యూష(సుజుకీ ఇన్నోవేషన్ సెంటర్).. ఐఐటీహెచ్, ఇసుజు సంయుక్త భాగస్వామ్యంతో తక్కువ ధరకు లభించే వరినాటు యంత్రాన్ని తయారు చేస్తున్నారు. ఆ ప్రయత్నాలు.. యంత్రం తీరుతెన్నులపై

స్టార్టప్ పేరే 'కొంగ'

వరి సాగులో యంత్రాల వినియోగంతోనే అన్నదాతలకు ప్రయోజనం కలుగుతుందని ప్రత్యూష గుర్తించారు. ఇందుకోసం 'కొంగ' పేరుతో స్టార్టప్ ఏర్పాటు చేశారు. అన్నదాతలకు మేలు చేసే 'కొంగ' పేరునే తన స్టార్టప్‌కు నామకరణం చేశారు.

జపాన్‌తో పాటు మన దేశంలోనూ..

రెండేళ్లుగా జపాన్‌లోని సాగు పద్ధతులను అధ్యయనం చేశారు. కేరళ, తమిళనాడుతోపాటు నల్గొండ, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో వరినాట్లు వేసేందుకు కర్షకులు అవలంబిస్తున్న విధానాలు, వ్యయాలను పరిశీలించారు.

వరి నాట్ల యంత్రంతో ప్రత్యూష

సన్న, చిన్నకారు రైతులు రూ. 13 లక్షల నుంచి రూ. 15 లక్షల విలువైన యంత్రాల కొనుగోలుకు సిద్ధపడటం లేదన్న నిర్ధారణకు వచ్చారు. తక్కువ ధరలో.. నారు పోసే విధానాన్ని సులభతరం చేస్తే వినియోగిస్తారన్న విషయాన్ని గ్రహించారు.

ప్రయోగాత్మకంగా...

ప్రస్తుతం వరినాట్లకు వినియోగిస్తున్న యంత్రాన్ని ఆధునికీకరించాలని నిర్ణయించారు. మొదటి దశలో కంది మండలం చిమ్నాపూర్, తూనికి తండాలో అయిదు ఎకరాల విస్తీర్ణంలో నారుమడులు సిద్ధం చేసి.. యంత్రాలతో నాట్లు వేశారు. రెండో దశలో 200 మంది రైతులను సంప్రదించి ఏర్పాటు చేసి.. ఒకే ప్రాంతంలో నారుమడి ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించారు. తక్కువ మైక్రాన్ల పాలిథీన్ కవర్ పరిచి దానిపై మట్టి పోసి.. అందులో వడ్లు చల్లి నారు మొలకెత్తిస్తున్నారు. డ్రిప్, స్ప్రింక్లర్లను వాడుతుండటంతో నీరు, విద్యుత్తు వినియోగం భారీగా తగ్గుతోంది. 15-21 రోజులపాటు పెరిగిన నారును వినియోగించి యంత్రం సాయంతో నాట్లు వేసే ఏర్పాటు చేశారు. మరో ఆరు నెలల్లో రూ. 3 లక్షల విలువైన యంత్రాన్ని తయారు చేయాలని నిర్ణయించినట్లు ప్రత్యూష చెబుతున్నారు.

బొక్కేదంతా.. తరుగే

న్యూస్‌టుడే, దుత్తలూరు: పౌరసరఫరాల శాఖలో అక్రమాల నిరోధానికి.. పారదర్శకతకు.. కూటమి ప్రభుత్వం అనేక నూతన విధానాలను తీసుకొచ్చింది. అయినప్పటికీ ఎంఎల్ఎస్ గోదాముల నుంచి ఆయా చౌక దుకాణాలకు సరఫరా చేసే బియ్యం బస్తాల తూకంలో భారీ తేడాలు వస్తున్నాయి. నెల నెలా ఈ పరిస్థితి ఎదురవుతోందని డీలర్లు వాపోతుండగా.. అంతిమంగా కార్డుదారులే నష్టపోతున్న పరిస్థితి నెలకొంది.

ఏకంగా 16 కిలోలు..

ఎంఎల్ఎస్ గోదాముల నుంచి చౌక దుకాణాలకు సరఫరా చేసే ప్రతి బియ్యం బస్తా 50.500 కిలోలు ఉండాల్సి ఉండగా- దుత్తలూరు మండలంలోని ఓ చౌక దుకాణంలో కేవలం 34.550 కిలోలే ఉంది. అంటే.. మిగిలిన 16 కిలోల తరుగు ఏమైందో అధికారులకే తెలియాల్సి ఉంది. మరికొన్ని చోట్ల 42, 45, 47 కిలోల చొప్పున ఉంటున్నట్లు డీలర్లు చెబుతున్నారు. దీంతో దిక్కుతోచని స్థితిలో కొందరు గోదాముల వద్దకే వెళ్లి.. వారికి కేటాయించిన బియ్యం.. అక్కడే తూకం వేయించుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది.

● ఈ పరిస్థితిపై ఇన్‌ఛార్జి డీఎస్వో లీలా రాణి మాట్లాడుతూ.. బియ్యం తూకం వేయించుకుని తీసుకువెళ్లాల్సిన బాధ్యత డీలర్లదే. ఇప్పటికే ఈ విషయాన్ని పలు మార్లు స్పష్టం చేశాం. గోదాముల వద్ద తూకం తక్కువగా ఇస్తే వెంటనే ఫిర్యాదు చేయమని ఆదేశాలిచ్చాం. వాహనాల ద్వారా పంపిణీ చేసే ప్రతి బస్తా తూకం కూడా సక్రమంగా ఉండాల్సిందే. అవకతవకలు జరిగి ఉంటే.. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం అన్నారు.

జిల్లాలో ఇలా..
చౌక దుకాణాలు: 1513
ఎంఎల్ఎస్ పాయింట్లు: 11
కార్డులు: 7,21,524
లబ్ధిదారులు: 20,04,581
ప్రతి నెలా బియ్యం సరఫరా: 11 వేల మెట్రిక్ టన్నులు

మాఫియా పనేనా?

బియ్యం బస్తాల్లో తూకం తేడాల వెనుక.. గోదాముల్లో పని చేసే కొందరు అధికారులు, సిబ్బంది అవినీతి. బియ్యం మాఫియా హస్తం కూడా ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గోదాముల్లో ఉన్న తూనికలు పర్యవేక్షణ లేమికే నిదర్శనమన్న విమర్శలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో దృష్టిసారిస్తే.. తగ్గిస్తున్నదెవరో? తింటున్నదెవరో? తేలే అవకాశం ఉంది.

'ఆ గ్యాంగ్ చెప్పింది.. 160 మంది గంజాయి కొంటున్నారని'..

మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ సీహెచ్ సౌజన్య

కొడవలూరు, న్యూస్‌టుడే: 'ఇటీవల కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు నెల్లూరు నగరంలోని అసాంఘిక శక్తులకు అనుచరులుగా ఉండాలని ఎందుకు అనుకుంటున్నారో అర్థం కావడం లేదు. కోవూరు ఎస్సై ఒక గ్యాంగ్‌ను అరెస్టు చేశారు. వారి ద్వారా తెలిసిందేమిటంటే.. సుమారు 150 నుంచి 160 వరకు విద్యార్థులు, సాధారణ వ్యక్తులు గంజాయి కొనుగోలు చేస్తున్నారని..'- కొడవలూరు మండలం నార్తురాజుపాళెంలోని శ్రీ వేంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో నెల్లూరు రూరల్ డీఎస్పీ జి.శ్రీనివాసరావు వెల్లడించిన విస్తుగొలిపే అంశాలివి. డ్రగ్స్ నిశ్శబ్ద శత్రువు అని.. వాటిని తీసుకోవడం వల్ల జీవితాలు నాశనమవుతాయని హెచ్చరించారు. అంతకు ముందు ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడిషనల్ ఎస్పీ సీహెచ్ సౌజన్య మాట్లాడుతూ... యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డాక్టర్ గుణశేఖర్, ప్రిన్సిపల్ శ్రీనివాసకుమార్, సీఐలు ఏ.సుబ్బారావు, టీ.సుబ్బారావు, ఎస్సై కోటిరెడ్డి పాల్గొన్నారు.

క్రీడా వికాసం.. పిల్లర్లకే పరిమితం



కోటలో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం నిర్మాణం ఎనిమిదేళ్లుగా గోడలకే పరిమితమైంది. 2018లో నాటి తెదేపా ప్రభుత్వ హయాంలో రూ. 2కోట్లతో రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ సహకారంతో ఈ పనులు చేపట్టగా.. 2020 నుంచి పూర్తిగా నిలిచి పోయాయి. ఇటీవల అధికారులు పరిశీలించి వెళ్లినా.. పనులు మాత్రం మొదలు కాలేదు. దీన్ని సాకారం చేస్తే కోట, చిల్లకూరు మండలాల యువతకు, క్రీడాకారులకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉంది. ఆ దిశగా అడుగులు వేగంగా పడాలని కోరుకుంటున్నారు. – న్యూస్‌టుడే, కోట

బాధ్యత.. అలా చూస్తూ ఉండటమే..

గ్రామస్థాయి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం ఈచిత్రం. వారి కళ్లెదురుగా నీరు వృథాగా పోతున్నా పట్టించుకోవడం లేదు. మండలంలోని ఆమని చిరువెళ్ల సచివాలయం వద్ద తాగునీటి ట్యాంకు నుంచి రెండు రోజులుగా వృథా పోతుంది. సిబ్బంది చూస్తూ పోతున్నారే కానీ నియంత్రించడం లేదు.
– న్యూస్‌టుడే, అనంతసాగరం

ఎన్‌సీడీ 4.0 సర్వేపై నిర్లక్ష్యపు నీడ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ప్రస్తుత కాలంలో ఎక్కువ మరణాలకు కారణం.. క్యాన్సర్. ఈ మహమ్మారి బారినపడి బాధితులుగా మారుతున్నవారూ ఎక్కువే. ప్రాథమిక దశలో గుర్తించి.. చికిత్స చేయించుకుంటే.. ప్రాణాలతో బయటపడే పరిస్థితి ఉంది. అందుకే.. ప్రభుత్వాలు బాధితులను గుర్తించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని నాన్ కమ్యూనికబుల్ డిసీజ్(ఎన్‌సీడీ) ఆధ్వర్యంలో సర్వే చేపట్టాయి. గతంలో ఎన్‌సీడీ 2.0, 3.0 జరగ్గా. ప్రస్తుతం 4.0 జరుగుతోంది. దీని కింద జిల్లా వ్యాప్తంగా 52 పీహెచ్‌సీలు, పది సీహెచ్‌సీలు, 28 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 18 ఏళ్లు పైబడిన వారికి ఓరల్, సర్వైకల్, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు జరుగుతున్నాయి.

ఈ నెల 3వ తేదీ వరకు...

క్యాన్సర్ రకం	అనుమానిత కేసులు	పీహెచ్‌సీలు సిఫారసు	వెళ్లిన వారు
ఓరల్	5801	98	12
సర్వైకల్	3350	85	9
బ్రెస్ట్	2378	62	10

సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

తొలి నుంచి నత్తనడకే...

సర్వే ప్రారంభించి నాలుగు నెలలు అవుతోంది. ఇప్పటికీ మొక్కుబడిగానే సాగుతోందనే విమర్శలు ఉన్నాయి. గత నెల 23వ తేదీ నాటికి అనుమానిత కేసులను వైద్యాధికారులు పరీక్షించడంలో జిల్లా వెనుకబడే ఉంది. ఓరల్ క్యాన్సర్ అనుమానితులను పరీక్షించడంలో 9, బ్రెస్ట్ క్యాన్సర్ 11, సర్వైకల్ క్యాన్సర్ బాధితులను పరీక్షించడంలో 12 పీహెచ్‌సీలు, యూహెచ్‌సీలు వంద శాతం సాధించలేకపోయాయి. దాంతో ప్రక్రియను వేగవంతం చేయాలని ఉన్నతాధికారుల నుంచి జిల్లాకు సందేశాలు అందాయి. అయినప్పటికీ.. బాధితులను పరీక్షలకు పంపడం.. వైద్య పరీక్షలు చేయడంలో ఆశించిన పురోగతి కొరవడింది.

● దీనిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత వివరణ కోరగా.. ఎన్‌సీడీ 4.0 సర్వే లక్ష్యం మేరకు జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. నిర్లక్ష్యం ప్రదర్శించే వైద్య సిబ్బందిని ఉపేక్షించం. ప్రస్తుతం సర్వే వేగంగా, లక్ష్యం మేరకు జరుగుతోందని అన్నారు.

నిద్రలేని నగరం.. దొంగల భయం!

తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే

జిల్లాలో ఓ వైపు పోలీసులు కార్డన్ సెర్చ్‌లు.. డ్రోన్ నిఘా.. నాకాబందీ పేరుతో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను విస్తృతం చేసినా.. మరోవైపు తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలు పెరిగిపోయాయి. వీటిని నియంత్రించడంలో విఫలమయ్యారనే విమర్శలు నెలకొన్నాయి. నెల రోజుల వ్యవధిలో వరుస సంఘటనలు జరుగుతుండటం.. నగరంలోని ఆరు పోలీసు స్టేషన్ల పరిధిలో నిత్యం ఎఫ్ఐఆర్‌లు నమోదవుతుండటం ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. పాత నేరస్థులే ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో తేలడం గమనార్హం.

● గత నెల 20వ తేదీ జ్యోతినగర్ టీచర్స్ కాలనీలో తాళం వేసిన ఇంట్లో దొంగలు పడ్డారు. బీరువాలోని 64 గ్రాముల బంగారు ఆభరణాలు, 500 గ్రాముల వెండి వస్తువులు అపహరించారు. వాటి విలువ రూ. 10.60 లక్షలు.

● తాజాగా కోవూరులోని గొల్లవీధిలో తాళం వేసిన ఇంట్లో దొంగలు పడ్డారు. 472 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి, రూ. 3 లక్షల నగదు దోచుకువెళ్లారు. విలువ సుమారు రూ. 76.80 లక్షలు.

కోవూరులో బాధితులతో మాట్లాడుతున్న పోలీసు అధికారి

రాత్రి గస్తీ ఏదీ ?

ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో రాత్రి 9 నుంచి ఉదయం 5 గంటల వరకు కానిస్టేబుల్, హోంగార్డు బీట్ నిర్వహించాలి. ఈ విధుల్లో ఉన్నవారిని ఉత్సాహపరిచేందుకు.. తనిఖీలు చేసేందుకు గతంలో అధికారులు 'ఛాయ్ విత్ బీట్స్' అనే కార్యక్రమం నిర్వహించేవారు. ప్రస్తుతం అలాంటివి కొరవడ్డాయి. పాత నేరస్థుల కదలికలపై నిఘాను పెంచడం.. ఎల్‌హెచ్ఎంఎస్ లాంటి యాప్‌ల ఉపయోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాల ద్వారా ఈ పరిస్థితిని అడ్డుకునే అవకాశం ఉంది.

ఇదీ పరిస్థితి...

సంవత్సరం	దొంగతనాలు
2021	364
2022	645
2023	723
2024	816
2025	899

చమురు నిక్షేపాల అన్వేషణ

కుడితిపల్లి సమీపంలో ఓఎన్‌జీసీ సిబ్బంది తవ్వకాలు

మనుబోలు, న్యూస్‌టుడే: సహజవాయువులు, చమురు నిక్షేపాల అన్వేషణ కోసం గురువారం కుడితిపల్లి సమీప పొలాల్లో తవ్వకాలు చేపట్టినట్లు ఓఎన్‌జీసీ పీఆర్వో సుధీర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ దిల్లీ నుంచి శాటిలైట్ ద్వారా వచ్చిన 2డి ఛాయాచిత్రాల ఆధారంగా జిల్లాలోని మైపాడు నుంచి చెన్నూరు వరకు సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఆ క్రమమంలో మండలంలోని మనుబోలు, చెర్లోపల్లి, మడమనూరు తదితర గ్రామాల్లో సర్వే చేశామన్నారు. బోరుతో రిగ్గింగ్ చేసి 80 అడుగులలో మట్టిని సేకరించి పరీక్ష నిమిత్తం దిల్లీకి పంపుతామన్నారు. పొలాలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని, ఇందుకు రైతులు సహకరించాలని కోరారు.

అడవిలో.. అలా దారి తప్పి..

వరికుంటపాడు, న్యూస్‌టుడే:

అరవై అయిదేళ్ల వయసు.. చూపు అంతంత మాత్రమే.. నడిచేందుకూ ఓపిక లేదు. దారి తప్పి అడవిలోకి వెళ్లారు.

చుట్టూ నిర్మానుష్యం.. కనుచూపు మేరలో మనుషుల జాడలేదు. ఏం చేయాలో.. ఎటు వెళ్లాలో తెలియదు..

- ఇంతటి విపత్కర పరిస్థితుల్లోనూ.. ఆ వృద్ధురాలు బెదిరిపోలేదు. ధైర్యం కూడదీసుకుని.. అడుగులో అడుగు వేసుకుంటూ.. జనావాసాల చెంతకు చేరారు. దాంతో అంత వరకు ఆమె జాడ తెలియక హైరానా పడిన వారు.. క్షేమంగా ఉన్నారన్న పోలీసుల మాటతో ఊపిరి పీల్చుకున్నారు. కనియంపాడు ప్రాంతంలో బుధవారం జరిగిన ఈ సంఘటన అందరినీ ఉత్కంఠకు గురి చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. వైఎస్సార్ కడప జిల్లా అట్లూరు మండలం వేమలూరుకు చెందిన మామిడి నాగమ్మ బంధువులతో కలిసి చీపురుపుల్లల సేకరణకు వరికుంటపాడు మండలంలోని కనియంపాడుకు బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో వచ్చారు. 12 గంటల వరకు అందరితో కలిసి పని చేసిన నాగమ్మ.. ఆ తరువాత దిక్కులు మరిచి పుల్లలు సేకరిస్తూ.. తామొచ్చిన ఆటో నిలిపిన ప్రాంతాన్ని మరిచిపోయారు. నడుచుకుంటూ ఎటో వెళ్లిపోయారు. చాలాసేపటి తర్వాత వృద్ధురాలు తప్పిపోయినట్లు గుర్తించారు. ఊరిలో ఉన్న ఆమె కుమారుడు కొండారెడ్డికి సమాచారమిచ్చారు. ఆయన డయల్ 100 కు ఫోన్ చేశారు. కందుకూరు డీఎస్పీ.. స్థానిక ఎస్సైకు తెలిపి బంధువులతో గాలింపు చేపట్టారు. జంగంరెడ్డిపల్లె, కాకొల్లువారిపల్లెలోని వాళ్లకు ఫోన్లు చేసి ఆరా తీయగా కాకొల్లువారిపల్లె బస్టాండులో వృద్ధురాలు ఉన్నట్లు చెప్పడంతో... వెళ్లి గుర్తించారు. రాత్రి 10.30 గంటల ప్రాంతంలో కనియంపాడులో ఉన్న బంధువుల వద్దకు చేర్చారు. దీంతో ఎస్సైకు కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధురాలిని బంధువులకు అప్పగిస్తున్న ఎస్సై రఘునాథ్

నేటి నుంచి సుదర్శన యాగం

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: నెల్లూరులో శ్రీ శ్రీనివాస లక్ష్మీ నరసింహ సుదర్శన యాగం.. కృష్ణ ఆదిత్య ఆచార్యులు (సాయిస్వామి) ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి గురువారం గణపతి హోమం, గోమాత పూజలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిస్వామి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ శబరి శ్రీరామ క్షేత్రానికి సంబంధించిన శ్రీరామ స్తూపం ప్రాంగణంలో శుక్ర, శని, ఆది వారాలు యాగాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ- చలానా.. మన వాట్సప్‌లో

దుత్తలూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వ సేవలన్నీ ఒక్క క్లిక్‌తో చరవాణిలోనే పొందవచ్చు. ఈ సేవలు వాట్సప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి వచ్చాయి. తాజాగా పోలీస్ సేవలనూ కూడా ఇందులోకి చేర్చారు. మీ వాహనంపై ఉన్న ఈ- చలానాల వివరాలు తెలుసుకోవచ్చు. ఆన్‌లైన్‌లోనే చెల్లింపులు కూడా చేయవచ్చు. ఈ సేవలు పొందేందుకు ముందు 95523 00009 నంబరును చరవాణిలో సేవ్ చేసుకోవాలి. వాట్సప్‌లో హాయ్ అని మెసేజ్ చేస్తే మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ యాప్ వస్తోంది. కింది భాగంలో ఉన్న సేవను ఎంచుకోవాలి. పోలీస్ సేవలు ఎంపిక చేసుకుంటే అందులో ఎఫ్ఐఆర్ స్థితి, ఈ- చలానా ఆప్షన్లు కనిపిస్తాయి. ఈ- చలానా ఎంచుకుని వాహనం నంబరు నమోదు చేయాలి. మీ వాహనంపై ఉన్న చలానాల మొత్తాన్ని ఆన్‌లైన్‌లో చెల్లించి రసీదు పొందవచ్చు. ఒకవేళ లేకపోతే నో చలానాస్ ఫౌండ్ అని వస్తుంది.

చెల్లింపు ఇలా...

నిబంధనలు ఉల్లంఘించిన వాహన చోదకులపై రవాణా శాఖ కూడా చలానాలు విధిస్తోంది. వీటిని ప్రత్యేకంగా పరివాహన్ సేవ అనే వెబ్‌సైట్‌లో చూడవచ్చు. parivahan.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఈ-చలానా పేమెంట్ ఆప్షన్‌ను క్లిక్ చేయాలి. మీ వాహనం నంబరు నమోదు చేసి క్లిక్ చేస్తే ఈ- చలానాలు కనిపిస్తాయి. ఇక్కడ రవాణా శాఖ చలాన్లతోపాటు పోలీస్ శాఖ నమోదు చేసినవి కూడా కనిపిస్తాయి. అక్కడే పేమెంట్ ఆప్షన్ ఉంటుంది. దాన్ని క్లిక్ చేసి చెల్లించవచ్చు.

ఉపాధి పనులన్నీ మార్చిలోగా పూర్తి చేయాలి

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: ఉపాధి హామీ అనుసంధానంతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎంజీఎన్ఆర్ఈజీఎస్ అడిషనల్ కమిషనర్ ఎం.శివప్రసాద్ తెలిపారు. జిల్లాలోని 723 గ్రామ పంచాయతీల్లో నరేగా అనుసంధానంతో చేపట్టిన అభివృద్ధి మెటీరియల్ కాంపోనెంట్ పనుల పురోగతి, పెండింగ్ అంశాలపై గురువారం కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రూ.80 కోట్ల మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో చేపట్టిన పనులన్నీ మార్చి 31వ తేదీ లోగా పూర్తి చేసి, సంబంధిత బిల్లులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 20 అభివృద్ధి పనులు పురోగతిలో ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యాన ప్లాంటేషన్, గృహ నిర్మాణ పనులు మినహా 14,175 పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డ్వామా పీడీ గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంజీఎన్ఆర్ఈజీఎస్ అడిషనల్ కమిషనర్ శివప్రసాద్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం: ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ చిరునామా నెం.3-6-478, 4వ అంతస్థు, ఆనంద్ ఎస్టేట్, లిబర్టీ రోడ్, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. వెబ్‌సైట్: www.shriramfinance.in

కార్యాలయ చిరునామా: డి.నెం.26-2-7, 2వ అంతస్థు, పద్మావతి ప్లాజా, కెనరా బ్యాంక్ ప్రక్కన, ఎసి నగర్, నెల్లూరు-524004

భౌతిక స్వాధీనత ప్రకటన (రూల్ 8(3) స్థిరాస్తి కొరకు)

మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తర్వాత NCLT బెంచ్-II చెన్నై, తేది.09.11.2022) వారి ఆదేశాలతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందిన తర్వాత (కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది.30.11.2022) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది. కంపెనీస్ యాక్ట్, 2013 క్రింద రిజిష్టర్ కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడినది. రిజిష్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 సందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలు ఈ క్రింద తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తమును చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించిన తేదీన డిమాండు నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున గౌరవనీయ చీఫ్ మెట్రోపాలిటన్ - కమ్ - ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి, నెల్లూరు వారు జారీచేసిన ఆర్డర్ ప్రకారం క్రింద వివరించిన తనఖా ఆస్తుల భౌతిక స్వాధీనం సదరు చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం SFL యొక్క అధీకృత అధికారిగా ఉన్న వ్యక్తికి తేది.04.02.2026న అప్పగించబడినదని ఋణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలకు ఈ నోటీసు ఇవ్వబడింది

ఋణగ్రహీతలు : 1. తులసి జయరామయ్య, తండ్రి: నరసయ్య, మంగళపాలెం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, నెల్లూరు జిల్లా - 524 305

2. తులసి జయలక్ష్మి, భర్త: జయరామయ్య, మంగళపాలెం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, నెల్లూరు జిల్లా - 524 305.

3. కొండూరు పవన్, తండ్రి: యానాదయ్య, డి.నెం.4/368 కోనేటిమిట్ట, బుచ్చిరెడ్డిపాలెం మండలం, నెల్లూరు జిల్లా - 524 305.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.54,31,344/- (అక్షరాల యాభై నాలుగు లక్షల ముప్పై ఒక్క వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ.

లోన్ అకౌంట్ నెం.NELL3TF1712270001, డిమాండ్ నోటీసు తేది: 02.03.2023.

స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ జిల్లా, సంగం మండలం, దువ్వూరు గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలో, తడి సర్వే నెం.192/1సి 1-ఎలో విస్తీర్ణం ఎ.0.31 1/2 సెంట్లు లేదా 0.127 హెక్టార్ల భూమి హద్దులు : తూర్పు : కునిసెట్టి సుబ్బయ్య గారి భూమి, పడమర : కునిసెట్టి సుబ్బయ్య గారి భూమి, ఉత్తరం : కాకి శీనయ్య గారి కొంత మేర భూమి మరియు దారా ఆదిశేషయ్య గారి కొంత మేర భూమి, దక్షిణం : రోడ్డు. వీటి మధ్యలో విస్తీర్ణం ఎ.0.31 1/2 సెంట్లు లేదా 0.127 హెక్టార్ల భూమితో పాటు అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఇరిగేషన్‌తో కలదు.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి భౌతికంగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుట గానీ (SFL) వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

స్థలం : నెల్లూరు, తేది : 04.02.2026 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478,4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.8-3, 1వ అంతస్తు, బోడా కాంప్లెక్స్ ఎదురుగా, రాజా వీధి, వెంకటగిరి మండలం, నెల్లూరుజిల్లా

భౌతిక స్వాధీనతా ప్రకటన (రూల్8(3) ప్రకారం)

(స్థిరాస్తి కొరకు)

గమనిక: "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" చెన్నైలోని ఎన్‌సిఎల్‌టి యొక్క ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనమైనది మరియు ఆ తరువాత "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున 30.11.2022 నాటి పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(సదరు చట్టం)లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (సదరు రూల్స్) యొక్క రూల్3తో చదువుకోవాల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అదికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్‌నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలో వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున (ఎస్ఎఫ్ఎల్) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు నిబంధనలను అనుసరించి దిగువ పేర్కొన్న తనఖా ఆస్తులను 02.02.2026న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఇందు మూలముగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) శరాబు సుబ్రమణ్యం, తండ్రి రామయ్య, డి.నెం.6-1-13, ప్రకాష్ నగర్, స్టోన్‌హౌస్ పేట, తవ్వ రంగయ్య కళ్యాణ మండపం, నెల్లూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - 524002
2) శరాబు వెంకట సుప్రజ భర్త సుబ్రమణ్యం, డి.నెం.6-1-13, ప్రకాష్ నగర్, స్టోన్‌హౌస్ పేట, తవ్వ రంగయ్య కళ్యాణ మండపం, నెల్లూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - 524002
3) కొండా బాలసుబ్రమణ్యం, తండ్రి కొండా సుబ్బరాయుడు, డి.నెం.5-78, మెయిన్‌రోడ్డు, వింజమూరు పోస్ట్ & మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా- 524228
4) శరాబు వెంకట సురేష్‌బాబు తండ్రి శరాబు రామయ్య, డి.నెం.6-3-66, బాలాజి అవెన్యూ, సింగరాజు వారి వీధి, స్టోన్‌హౌస్ పేట, పప్పుల వీధి పార్కు దగ్గర, నెల్లూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - 524002
5) బొగ్గవరపు శ్రీనివాసరావు తండ్రి వెంకటాచలమయ్య, డి.నెం.10-6-2ఎ, రాజా వీధి,కావలి, నెల్లూరు జిల్లా - 524201
6) శరాబు వెంకట నాగ కావ్య హిమజ తండ్రి సుబ్రహ్మణ్యం, డి.నెం.6-1-13, ప్రకాష్ నగర్, స్టోన్‌హౌస్ పేట, తవ్వ రంగయ్య కళ్యాణ మండపం, నెల్లూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - 524002
7) శరాబు వెంకట యామిని, తండ్రి సుబ్రహ్మణ్యం, డి.నెం.6-1-13, ప్రకాష్ నగర్, స్టోన్‌హౌస్ పేట, తవ్వ రంగయ్య కళ్యాణ మండపం, నెల్లూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - 524002
8) శరాబు వెంకట సుమ కావ్య హంసా కేరిణి, తండ్రి సుబ్రహ్మణ్యం, డి.నెం.6-1-13, ప్రకాష్ నగర్, స్టోన్‌హౌస్ పేట, తవ్వ రంగయ్య కళ్యాణ మండపం, నెల్లూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - 524002

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.1,01,50,225/- (ఒక కోటి ఒక లక్ష యాభై వేల రెండు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)

రుణఖాతా నెం.GUDRBTF1901240007 డిమాండ్ నోటీసు తేది: 05.02.2025

స్థిరాస్తుల వివరములు:-

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరుసబ్ జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, కాకుపల్లి బిట్-2, మాధరాజు గూడూరు గ్రామ పంచాయతీ & గ్రామలెక్కదాఖలా పట్టా నెం.405, సర్వేనెంబర్లు 387/1, 387/2, 388/1, 388/2, మరియు 392/1 లో ఎ.6.70 సెంట్లు లోని భూమిని మార్పు చేసి ఎల్.పి.నెం.21/2008/డిటిసిపిఓ/ ఎన్ఎల్ఆర్ వారిచే అప్రూవల్ పొంది కింగ్స్ ఫోర్ట్ పేరున వేసిన లేఔట్ ప్లాట్లలో సర్వేనెం.388/1 & 388/2 డి-బ్లాక్‌లోని ప్లాటు నెం.21 యొక్క విస్తీర్ణం 76.45 అంకణములు, ప్లాటు నెం.22 విస్తీర్ణం 60.69 అంకణములు, ప్లాటు నెం.23 విస్తీర్ణం 56.66 అంకణములు, ప్లాటు నెం.24 విస్తీర్ణం 52.63 అంకణములు మరియు ప్లాటు నెం.25 విస్తీర్ణం 48.61 అంకణములు వెరశి మొత్తం విస్తీర్ణం 295.04 అంకణములు లేదా 2360.32చ.గ. ఖాళీ స్థలం హద్దులు: తూర్పు: ఇతరుల స్థలం, పడమర: 33అ. వెడల్పు గల లేఔట్ రోడ్డు, ఉత్తరం: 33అ. వెడల్పు గల లేఔట్ రోడ్డు, దక్షిణం: లేఔట్‌లోని ఖాళీస్థలం మరియు ప్లాటు నెం.21ఎ, ఈ హద్దుల మధ్యస్థలం విస్తీర్ణం 295.04 అంకణములు లేదా 2360.32 చ.గ. ఖాళీ స్థలం అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి భౌతికంగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: గూడూరు సం/- అధీకృత అధికారి,

తేది: 02.02.2026 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రతిభా పాటవ పోటీలతో విద్యార్థుల్లో సృజనాత్మకత

'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో విజేతలకు బహుమతుల ప్రదానం

మాట్లాడుతున్న డీఈవో బాలాజీరావు.. హాజరైన విద్యార్థులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు 'ఈనాడు' సంస్థ ఏటా పలు కార్యక్రమాలు చేపడుతోందని.. ఆ కోవలో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడమే ధ్యేయంగా ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించడం అభినందనీయమని డీఈవో బాలాజీరావు తెలిపారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు గురువారం నగరంలోని సర్వోదయ కళాశాలలో నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రదానోత్సవానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో సమాజంలో విలువలతో కూడిన విద్య అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. నెల్లూరు 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి ఆర్.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లో 'ఈనాడు' సంస్థ ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించిందని, విద్యార్థుల నుంచి విశేష స్పందన వచ్చిందని వెల్లడించారు. విజ్ఞానాన్ని పంచేందుకు 'ఈనాడు- ఈటీవీ' ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్వోదయ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రజనీకుమారి, న్యాయ నిర్ణేతలుగా ఆధ్యాపకులు ఎం.రత్నయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు బి.ప్రభాకరరెడ్డి, ఆధ్యాపకురాలు బి.స్వర్ణలత వ్యవహరించారు.

నాలుగు విభాగాల్లో పోటీలు..

జిల్లా స్థాయి పోటీల్లో భాగంగా క్విజ్, చిత్రలేఖనం, ఉపన్యాసం, వ్యాసరచన నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహించారు.

- వ్యాసరచన: ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో సీహెచ్ శ్రీవర్ష (10వ తరగతి, శ్రీ జేబీసీ హైస్కూల్, కోవూరు), వి.సాయిహిత (9వ తరగతి, నారాయణ హైస్కూల్, ఏఎస్‌పేట), ఎం.మన్విత కృష్ణ (10వ తరగతి నెల్లూరు కేఎన్ఆర్ మున్సిపల్ స్కూల్)
- చిత్రలేఖనం: మొదటి మూడు స్థానాల్లో జి.హరిరెడ్డి (9వ తరగతి, రత్నం రిడ్జ్ హైస్కూల్, నెల్లూరు), ఎస్‌కే ఇమాన్ ఫాతిమా (8వ తరగతి లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్, నెల్లూరు), ఎం.అక్షర (9వ తరగతి శ్రీచైతన్య, గూడూరు)
- ఉపన్యాసం: మొదటి మూడు స్థానాల్లో జి.మౌర్యతేజ (9వ తరగతి, వీఎస్ఆర్ గూడూరు), ఎం.కుపాల్ (9వ తరగతి, అమరావతి స్కూల్, పొదలకూరు), పి.తన్విత (9వ తరగతి జీవీఎస్ గూడూరు)
- క్విజ్: ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎం.నరేంద్ర (9వ తరగతి వీబీఆర్ స్కూల్ దగదర్తి), ఎన్.తేజశంకర్ (8వ తరగతి శ్రీచైతన్య స్కూల్, కోవూరు), టీవీఎస్ఎస్ ప్రసన్న మూర్ (9వ తరగతి, శ్రీ జీబీసీఎస్ మెమోరియల్ స్కూల్ గూడూరు)

పోటీతత్వం పెరిగింది

సీహెచ్ శ్రీవర్ష.. 'ఈనాడు' యాజమాన్యం విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో చేపడుతోంది. దీనివల్ల మాకు పోటీతత్వం పెరిగింది. పాఠశాల, మండల, రీజనల్, జిల్లా స్థాయిలో పోటీపడ్డా. చాలా సంతోషంగా ఉంది.

భయం తొలగి ఆత్మస్థైర్యం

జి.హరిరెడ్డి.. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో పలు పాఠశాలల విద్యార్థులను ఒకచోట చేర్చి నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలు.. పరీక్షలంటే భయపడేలా ఉండే వాతావరణాన్ని తగ్గించాయి. మాలో ఆత్మస్థైర్యాన్ని పెంచింది. ఇకపై ఎటువంటి పోటీలకైనా హాజరవ్వాలని నిర్ణయించుకున్నా.

ధైర్యంగా మాట్లాడగలిగా..

జి.మౌర్యతేజ.. ఇదివరకు వేదిక మీద మాట్లాడాలంటే భయంగా ఉండేది. 'ఈనాడు' నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో వివిధ దశల్లో పాల్గొని అనర్గళంగా మాట్లాడేలా ధైర్యం వచ్చింది. నేటి పరిస్థితుల్లో మాలో దాగిన ప్రతిభను సభలు, వేదికపై వ్యక్తం చేయడంతో ఉపయోగంగా ఉంటుంది.

చాలా ఉపయోగం

ఎం.నరేంద్ర.. తరచూ ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. పోటీ పరీక్షలను సులభంగా ఎదుర్కోవచ్చు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు 'ఈనాడు' నిర్వహిస్తున్న పోటీలు విద్యార్థుల జీవితాల్లో ఎంతో మేలు జరుగుతుంది.

ట్యాంకు శిథిలం.. కూలితే ప్రమాదం

గ్రామంలోని బీసీ కాలనీలో నీటి ట్యాంకు ప్రమాదకరంగా ఉంది. శిథిలావస్థకు చేరుకోవడంతో ఏ క్షణంలోనైనా కూలిపోయే అవకాశం ఉంది. సమీపంలో నివాసాలు ఉండడంతో ప్రజలు భయపడుతున్నారు. ఈ విషయమై అల్లూరు నగర పంచాయతీ కమిషనర్ ఉమామహేశ్వరరావును అడగ్గా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, అల్లూరు

నీటి వనరుల్ని కలిపేసి.. ప్లాట్లు వేసి

కావలి మండలంలోని ఆముదాలదిన్నెలో నీటివనరుల్ని ఆక్రమించి స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నారు. జలవనరుల శాఖ పోరంబోకు, పంటకాలువల్ని ఆక్రమిస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో ముజఫర్ రహీం స్పందిస్తూ అనుమతులు లేకుండా రియల్ వ్యాపారం తగదన్నారు. నీటి వనరుల్ని కాపాడేందుకు కృషి చేస్తామన్నారు.

- న్యూస్‌టుడే, కావలి

నిరంతరం వెలుగులే

రాపూరు మండల కేంద్రం ప్రారంభంలో ప్రధాన రోడ్డుకి మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలు నిరంతరం వెలుగుతున్నాయి. వృథా విద్యుత్ ఖర్చు గ్రామ పంచాయతీకి భారంగా మారింది. ఉదయం సమయంలో సెంట్రల్ లైటింగ్ దీపాలు ఆర్పితే ఖర్చులు తగ్గించుకోవచ్చని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

-ఈనాడు, నెల్లూరు, న్యూస్‌టుడే, రాపూరు

వసతిగృహాలపై నిఘా

నిర్వహణ తీరుపై ఐవీఆర్ఎస్

సర్వే చేస్తున్న వివరాలు

- ? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా..లేదా?
- ? సంక్షేమాధికారులు (వార్డెన్లు) నిత్యం అందుబాటులో ఉంటున్నారా.. సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా.. లేదా?
- ? వసతిగృహాల భవనాల పరిస్థితి, పారిశుద్ధ్యం?
- ? తాగునీరు అందుతుందా.. లేదా ?
- ? సదుపాయాల్లో ఇబ్బందులు ఉన్నాయా?

వసతిగృహంలో భోజనం చేస్తున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, దుత్తలూరు

సంక్షేమ వసతి గృహాల నిర్వహణను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. వసతిగృహాల్లోని సంక్షేమాధికారుల పనితీరు, మెనూ అమలు, సౌకర్యాలు తదితర అంశాలపై నిఘా పెట్టింది. ఇందుకోసం ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం (ఐవీఆర్ఎస్) ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తోంది. జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 56 వసతిగృహాలుండగా వాటిలో 40 ప్రీమెట్రిక్, 16 పోస్ట్‌మెట్రిక్ ఉన్నాయి. వీటిలో 3,275 మంది విద్యార్థులు ఉన్నారు.

వేధిస్తున్న వార్డెన్ల కొరత

జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ వసతిగృహాలు 56 ఉంటే 26 చోట్ల మాత్రమే రెగ్యులర్ వార్డెన్లు ఉన్నారు. కొంత మంది రెండు నుంచి మూడింటిని పర్యవేక్షించాల్సి వస్తోంది. దీంతో వారు ఎక్కడా సక్రమంగా విధులు నిర్వహించలేని పరిస్థితి. ఏటా పదవీ విరమణ చేస్తున్నా వారి స్థానాల్లో నియమించకపోవడంతో పర్యవేక్షణ లోపించింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ నిత్యం ఉంటే గృహాలు మరింత మెరుగ్గా తయారవుతాయి. ఈవిషయమై జిల్లా బీసీ సంక్షేమాధికారిణి వెంకటలక్ష్మమ్మను వివరణ కోరగా ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా ఇటీవల సర్వే చేపట్టిందన్నారు. ఇందులో రాష్ట్రంలోనే జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు. సంక్షేమాధికారులు విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పన్నులు చెల్లించని వారిపై చర్యలు: కలెక్టర్

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జీఎస్టీ వసూళ్లను పెంచేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నమోదు కాని వ్యాపార సంస్థలను గుర్తించి జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. పన్ను ఎగవేతదారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. రూ.10లక్షల వార్షిక టర్నోవర్ దాటిన వ్యాపార సంస్థలు, వైద్యులు, ఆర్కిటెక్ట్స్ వంటి నిపుణులు ప్రొఫెషన్ ట్యాక్స్ చట్టం కింద పన్ను చెల్లించాలని తెలిపారు. కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ వై.కిరణ్‌కుమార్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పన్ను వసూళ్లను వివరించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఎం.సత్యప్రకాష్, నగర ఏఎస్పీ దీక్ష నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, పరిశ్రమలశాఖ అధికారి శ్రీధర్, డీటీసీ చందర్, డీఈవో బాలాజీరావు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో సహాయ లోకోపైలట్

కావలి, న్యూస్‌టుడే: బోగోలు మండలంలోని విశ్వనాథరావుపేటలో భార్యపై హత్యాయత్నం చేసిన అసిస్టెంట్ లోకోపైలట్ వెంకట శేషగిరిరావును అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు. గురువారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొదటి భార్య పిల్లల యోగక్షేమాలను నిందితుడు ఆరా తీస్తుండడంతో భార్యతో వివాదాలు తలెత్తాయని తెలిపారు. ఇవి తీవ్రమై కత్తితో పొడిచారని వివరించారు. సమావేశంలో కావలి గ్రామీణ సీఐ పాపారావు ఉన్నారు.

ఆసుపత్రిలో విచారణ.. బిట్రగుంట: భర్త చేతిలో దాడికి గురైన పైడిమెట్ల కరుణకుమారి ఘటనపై కావలి డీఎస్పీ శ్రీధర్ విచారణ చేపట్టారు. విశ్వనాథరావుపేటలో ఘటన జరిగిన ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం నెల్లూరులోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కరుణకుమారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు చెప్పారని తెలిపారు. ఆయన వెంట బిట్రగుంట ఎస్సై ఎన్.ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

పెంచలయ్యకు 75 శాతం పెన్షన్

ఈనాడు, కడప : కడప ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సీఎస్ ఆర్ఎంవోగా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన డాక్టర్ పెంచలయ్యకు 75 శాతం పెన్షన్ మాత్రమే మంజూరు చేయాలని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులను ప్రభుత్వం గురువారం ఆదేశించింది. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కృష్ణాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పని చేసిన వంశీకృష్ణ సుమన్ విధులకు హాజరు కాకపోయినా 2022 మే 5 నుంచి 2024 సెప్టెంబరు వరకు జీతాలు, అలవెన్సులు చెల్లింపులో పెంచలయ్య అక్రమాలకు పాల్పడ్డారనే అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయిలో కాకుండా కొంత వరకు మాత్రమే ఉద్యోగ విరమణ అనంతరం ప్రయోజనాలు కల్పించాలని ఆదేశించింది. తదుపరి తుది తీర్పు మేరకు శాఖాపరమైన, క్రిమినల్ చర్యలు ఉంటాయని ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది.

మూడు నెలల పసికందు మృతి

టీకా వికటించిందని బంధువుల ఆరోపణ

దుత్తలూరు, న్యూస్‌టుడే : మండలంలోని భైరవరం ఎస్సీ కాలనీలో బుధవారం రాత్రి మూడు నెలల పసికందు మృతి చెందడం వివాదాస్పదంగా మారింది. టీకా వికటించడమే ఇందుకు కారణమని బంధువులు ఆరోపిస్తుండగా.. దానికి సంబంధం లేదని వైద్యులు చెబుతున్నారు. పోలీసుల వివరాల మేరకు... ఎస్సీ కాలనీకి చెందిన కట్టా లక్ష్మీదేవి మూడు నెలల క్రితం నెల్లూరు జీజీహెచ్‌లో ప్రసవించింది. అనంతరం గ్రామానికి వచ్చి పేరు నమోదు చేసుకుంది. ఏఎన్ఎం దేవి బుధవారం ఉదయం ఆ చిన్నారికి పోలియో టీకా వేసింది. అర్ధరాత్రి సమయంలో ఉలుకూపలుకూ లేకపోవడంతో 108కు సమాచారం ఇచ్చారు. దీంతో వారు వచ్చి చూసి ఊపిరి ఆడడం లేదని, వైద్యశాలకు తరలించాలని సూచించారు. ఇప్పటికే చనిపోయింది.. ఇంకెందుకు ఆసుపత్రికని బంధువులు నిరాకరించారు. గురువారం వైద్యాధికారి డాక్టర్ ఆయుబ్ అన్సర్‌కు విషయం తెలియడంతో గ్రామానికి వెళ్లి పరీక్షించారు. టీకా వేస్తే గంటలోనే ప్రభావం చూపుతుందని, కానీ మృతికి అది కారణం కాదని స్పష్టం చేశారు. విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు కూడా తెలియజేశామన్నారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎస్ఐ ఆదిలక్ష్మి గ్రామానికి వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యుల నివేదిక వచ్చిన తరువాత వాస్తవాలు తెలుస్తాయని వివరించారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై వివరించారు.

పరీక్ష ఫీజుకు నేటి వరకు గడువు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు తత్కాల్ కింద రూ.1000 అపరాధ రుసుంతో ప్రధానోపాధ్యాయులు ఫీజు చెల్లించడానికి ఈ నెల 6వ తేదీ వరకు గడువు ఉందని డీఈవో ఆర్.బాలాజీరావు ప్రకటనలో తెలిపారు. అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఈపీఎఫ్‌వో సేవలన్నీ ఉచితమే

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ఈపీఎఫ్‌వో ద్వారా అందించే అన్ని సేవలు ఉచితమేనని ఈపీఎఫ్‌వో ప్రాంతీయ కార్యాలయం కడప ప్రాంతీయ భవిష్యనిధి కమిషనర్-1 సి.రవితేజా కుమార్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కొంతమంది మధ్యవర్తులు సేవల పరిష్కారం కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఏవైనా సందేహాలు, సహాయం కోసం ఈపీఎఫ్‌వో ప్రాంతీయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

ప్రయోగ పరీక్షలకు 67 మంది గైర్హాజరు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జిల్లాలో గురువారం జరిగిన ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా సాగాయి. ఉదయం జరిగిన పరీక్షలకు 2091 మందికి 27 మంది, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 2191 మందికి 40 మంది గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు టి.వరప్రసాదరావు తెలిపారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర: (3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	రూ. 14,580
సవర ధర:	రూ. 1,16,640
వెండి గ్రాము :	రూ. 271.00

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	137
లేయర్	90
బ్రాయిలర్స్	244
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	270
లేయర్ మాంసం	153

ప్రోత్సాహం.. క్రీడోత్సాహం

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఖోఖో శిక్షకుడిగా సుకుమార్

న్యూస్‌టుడే, నెల్లూరు (క్రీడా విభాగం) ఆయన ఖోఖోలో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించేలా క్రీడాకారులను తీర్చిదిద్దారు. అతని వద్ద శిక్షణ పొంది పోటీల్లో పాల్గొంటే.. పతకాలు సాధించినట్లే. క్రీడాకారులను తీర్చిదిద్దుతున్న ఆయనే.. ఖోఖో శిక్షకుడు సుకుమార్. మట్టిలో మాణిక్యాలు వెలికితీస్తున్న ఆయనకు ఉత్తమ శిక్షకుడిగా పురస్కారం లభించింది.

ఎంతోమంది క్రీడాకారులు..

నెల్లూరు నగరానికి చెందిన సుకుమార్.. 2016లో శిక్షకుడిగా క్రీడా రంగంలో ప్రవేశించారు. తొలి పోస్టింగ్ కర్ణాటక రాష్ట్రం మాండియాలో శిక్షకుడిగా పనిచేశారు. అనంతరం ఏడాదిలోనే ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఖేలో ఇండియా పోటీలకు రాష్ట్ర జట్టుకు కోచ్‌గా వ్యవహరించారు. నాడు పోటీల్లో రాష్ట్ర జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. అనంతరం ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో జిల్లా క్రీడాప్రాధికార సంస్థలో ఖోఖో క్రీడకు శిక్షకుడిగా చేరారు. నాటి నుంచి ఎంతో మంది క్రీడాకారులకు శిక్షణ అందించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేకంగా తరగతులు నిర్వహిస్తూ క్రీడలో ఉన్న మెలకువలు నేర్పించారు.

అవార్డు అందుకుంటున్న సుకుమార్

క్రీడా అకాడమీలో అవకాశం

పేద పిల్లలను ప్రోత్సహించి వారిని క్రీడల్లో రాణించేలా చేశారు. ఇప్పటి వరకు జిల్లా నుంచి ఎవరూ వెళ్లని జాతీయ స్థాయి క్రీడా అకాడమీకి సుకుమార్ దగ్గర క్రీడా నైపుణ్యాలు నేర్చుకున్న ఇద్దరు క్రీడాకారులకు అవకాశం కలిగింది. ప్రస్తుతం వారు ఒడిశాలోని పూరిలో గల అకాడమీలో ఉన్నారు. 60 మందికి పైగా క్రీడాకారులు జాతీయస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించారు.. రాష్ట్రస్థాయి పోటీల్లో వందల మంది పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా ఖోఖో క్రీడకు క్షేత్రస్థాయిలో సేవలందించిన శిక్షకులను గుర్తించి గత నెల 29న ఒడిశా రాష్ట్రం పూరిలోని ఖోఖో జాతీయస్థాయి అకాడమీలో అవార్డు ఇచ్చి సన్మానించారు. అందులో రాష్ట్రం నుంచి నెల్లూరు నగరానికి చెందిన సుకుమార్ ఉన్నారు. ఇటీవల జరిగిన డీఎస్ఏ నుంచి శాప్ బదిలీల్లో ఆయనకు అవకాశం వచ్చింది.

EENADU e Classifieds

EDUCATION

DISTANCE EDUCATION

B.Tech, M.Tech, MBA, MCA, MSc, BSc, BCA, BBA, B.Com, BA, BLisc, MLisc, Ph.D, Para-medical, B.VOC, M.VOC - RIPS Nellore Ph : 8008010144

REAL ESTATE

FLAT FOR SALE

పావని ట్రైడెంట్, మాగుంట లేఅవుట్ నందు 1660 Sq.ft. 3 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 73869 13216

PLOT FOR SALE

నెల్లూరు ఆత్మకూరు బస్టాండ్ దగ్గరగా 20 లక్షలకే ప్లాట్ నుడా అప్రూవల్ స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోన్ కలదు. ✆ 91214 59131, 76619 63007

ఆత్మకూరు బస్టాండ్ Opp: కొత్తకాలువ సెంటర్, గూడూరు, మనుబోలు హైవేకి ప్లాట్స్, స్పాట్ రిజి||, బ్యాంకు లోన్, గోల్డ్ కాయిన్ గిఫ్ట్. ✆ 99633 20167, 94400 46140

TO LET

నెల్లూరు బి.వి.నగర్ RTO ఆఫీసు దగ్గర 2000 S.ft. ఇండిపెండెంట్ ఇల్లు ఆఫీసు, గెస్ట్‌హౌస్, ఫ్యామిలీలకు అద్దెకు. 90322 88699, 94401 49982

JOBS

Wanted MBA, B.Com, B.Sc. Graduates for Marketing and Office work. Contact: 95027 38983

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులు పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ నర్సులు కావలెను. జీ.20k. ✆ 81216 31212, 89775 45749

SECURITY GUARDS

నెల్లూరు నందు మహాలక్ష్మిపురంలో పనిచేయుటకు లేడీస్ సెక్యూరిటీ గార్డ్స్ & జెంట్స్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Qul : 10th P/F, 12 గం|| డ్యూటీ. జీతం: 14000. ✆ 8639508437

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...

B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

వివరాలకు..

నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.

B&W : రూ. 600

Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

విద్యుత్తు శాఖ డీఈ తనిఖీ

దగదర్తి, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ కావలి డీఈ విజర్డ్ గురువారం దగదర్తి, దుండిగంలో పర్యటించారు. తీగలు, స్తంభాలు దెబ్బ తిన్న చోట్ల కొత్త వాటిని ఏర్పాటు చేసి సరిచేయించారు. ఆయన వెంట ఏఈ బాజా, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఆర్డీవో

విద్యార్థికి అభినందనలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పెన్‌కాక్ సిలాట్ జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించిన సయ్యద్ మొహిద్దీన్ బాదరి ఆర్డీవో పావని గురువారం తన కార్యాలయంలో అభినందించారు. కోచ్ సాయి, ఆమె చదివే పాఠశాల కరస్పాండెంట్ వెంకటసుబ్బయ్య, తల్లిదండ్రులు సయ్యద్ జలీల్-ఆయిషాబేగంను సన్మానించారు.

కావలి

•కావలి •ఉదయగిరి •ఆత్మకూరు

అభివృద్ధి పనుల్లో ప్రాధాన్యం ఇవ్వాలి: కౌన్సిలర్లు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో తమకు ప్రాధాన్యం ఇవ్వాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. గురువారం పట్టణంలోని పురపాలక కార్యాలయంలో చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇందులో వైస్‌చైర్మన్ సర్దార్ మాట్లాడుతూ కౌన్సిలర్లతో చర్చించి నిధులను ఖర్చు చేయాలని కోరారు. 13 వార్డు కౌన్సిలర్ తిరుపతమ్మ మాట్లాడుతూ పట్టణ సుందరీకరణకు రూ.2 కోట్లతో ప్రతిపాదనలు పెట్టారని.. మా వార్డులో 2018లోనే పార్కుకు ఆమోదం తెలిపినా ఇప్పటికీ కార్యరూపంలోకి రాలేదని వాపోయారు. సూరా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో తమకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కమిషనర్ గంగాప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

బీఎల్‌ఏల ఆధ్వర్యంలో ఓటరు సర్వే

కావలి, న్యూస్‌టుడే: బూత్ స్థాయి ఏజెంట్ల సమక్షంలో ఓటరు జాబితాపై సమగ్ర సర్వే నిర్వహించాలని కావలి ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణ సిబ్బందిని ఆదేశించారు. గురువారం తన ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో ఓటరు జాబితాల సర్వేపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో తెదేపా పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మాజీ కౌన్సిలర్ కసిరెడ్డి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జీవన ఎరువులతో భూసారం పెంపు

జలదంకి: జీవన ఎరువులతో భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం ఏడీ ఎస్.రామ్మోహన్ సూచించారు. గురువారం మండలంలోని అన్నవరంలో పంటల సాగులో యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ జరిగింది. కేవీకే శాస్త్రవేత్త అనూష, జిల్లా వనరుల కేంద్రం ఏవో య.గీతాకుమారి, మండల వ్యవసాయాధికారి ఎం.శ్రీవాణి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామ్మోహన్

జలం.. గరళం!

పురపాలక అధికారుల నిర్లక్ష్యం

న్యూస్‌టుడే, కావలి

రక్షిత జలం.. ఇది పేరుకే. కలుషితమై వస్తోంది. తాగితే వ్యాధులు వస్తున్నాయి. ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా పురపాలక అధికారులు స్పందించడం లేదు. స్తోమత ఉన్న వారు క్యాన్లను కొని దాహం తీర్చుకుంటున్నారు. నిరుపేదలు గత్యంతరం లేక ఆ నీటినే వినియోగిస్తున్నారు. దీంతో వ్యాధుల బారిన పడుతున్నామని వాపోతున్నారు.

పట్టణంలోని 40 వార్డుల్లో లక్షన్నర మంది నివసిస్తున్నారు. 263 కిలోమీటర్ల మేరకు పైపులైన్ల వ్యవస్థ ద్వారా వీరికి నీరందుతోంది. సుమారు 7,642 వరకు వ్యక్తిగత కుళాయి కనెక్షన్లున్నాయి. వీటి ద్వారా వచ్చే నీరు తాగేందుకు అనువుగా ఉండడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పైపులు వివిధ ప్రాంతాల్లో మురుగుకాలువల మీదుగా వెళుతున్నాయి. దశాబ్దాల క్రితం వేయడంతో కాలం చెల్లి తరచూ లీకులు పడుతున్నాయి. వీటికి మరమ్మతులు చేయడంలో జాప్యం కారణంగా కలుషితమవుతోంది.

పట్టణంలోని పదో వార్డు ఎస్సీ కాలనీలో మురుగు కాలువలో పైపులైన్

వాల్వు గుంతలపై కానరాని మూతలు

వాల్వు గుంతలపై మూతలు లేకపోవడంతో చెత్తాచెదారం చేరుతోంది. బాలకృష్ణారెడ్డినగర్‌లో ఓవర్‌హెడ్ ట్యాంక్ నుంచి పైపులైన్ల ద్వారా నీరు సరఫరా జరిగే క్రమంలో ఈ గుంతలు మురుగుమయంగా మారుతున్నాయి. అక్కడే ఉన్న బడి పిల్లలు ఈ నీరు తాగి తరచూ ఇబ్బందులు పడుతున్నారు. మినీ వాటర్‌స్కీములను శుద్ధి చేసిన పాపానపోవడం లేదు. అప్పుడప్పుడు బ్లీచింగ్ పౌడి కలుపుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. రోజువారీగా బావుల్లో నీటిని నేరుగా సరఫరా చేస్తున్నారు. అడవిరాజుపాలెం, అంబేడ్కర్‌నగర్, పాతూరు, అంకమ్మ బావి, రామ్మూర్తినగర్ ప్రాంతాల్లోని మినీస్కీముల పరిస్థితి దయనీయంగా ఉంది. పైపులైన్ల ద్వారా వచ్చే సమయంలో పట్టణంలోని ఎస్సీ కాలనీ, తుపాన్‌నగర్, బైరాగుల కాలనీ, తదితర ప్రాంతాల్లో నీటి కలుషితం ఫిర్యాదులు తరచూ వస్తున్నాయి.

ట్యాంకుల శుభ్రత అంతంతమాత్రమే

ప్రతి ఓవర్ హెడ్ ట్యాంక్‌ను 15 రోజులకోసారి శుద్ధి చేయాలన్న నిబంధన ఆచరణలో లేదు. సాక్షాత్తు పురపాలక కార్యాలయంలో ఉన్న ట్యాంక్‌ను ఎప్పుడు శుభ్రం చేశారు.. తిరిగి ఎప్పుడు చేయాలనే వివరాలు దానిపై కనిపించడం లేదు. దీన్నిబట్టి వీటిని శుద్ధి చేస్తున్నారో లేదో తెలుస్తోంది. ఈ విషయమై పురపాలక డీఈ సాయి రాంను 'న్యూస్‌టుడే' అడగ్గా.. రెండు రోజుల్లో అన్నీ సరిచేస్తామని వివరించారు.

మున్సిపాలిటీపై నమ్మకం లేదు

డి.రమణమ్మ, వెంగళరావునగర్

మున్సిపాలిటీ నుంచి తాగేందుకు మంచి నీరు ఇస్తుందనే నమ్మకం లేదు. తరచూ లీకుల సమస్యతో కలుషితమై వస్తోంది. దీంతో రోజూ రెండు క్యాన్లు కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటున్నాం.

రెడ్‌క్రాస్‌లో రాజకీయాలకు తావులేదు: వైదీ

కావలి, న్యూస్‌టుడే: తమ సంస్థలో రాజకీయాలకు తావు లేదని రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ వైదీ రామారావు స్పష్టం చేశారు. గురువారం రెడ్ క్రాస్ కమిటీ వైస్‌చైర్మన్ పి.రామచంద్ర రాజు, కోశాధికారి డి.శ్రీహరిరావుతో కలసి పట్టణంలోని బ్రాంచిని సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పార్టీల పదవులు ఉన్న వారిని కమిటీల నుంచి తొలగించామన్నారు. సంస్థ సిద్ధాంతాల ప్రకారం ఎవరైనా కొనసాగాలన్నారు. తలసీమియా బాధితులకు బోన్‌మారో మార్పిడి శస్త్రచికిత్సలు బెంగళూరు సంకల్ప ట్రస్ట్‌తో ఒప్పందం కుదిరిందన్నారు. వైద్యులు బెజవాడ రవికుమార్, కావలి బ్రాంచి చైర్మన్ రవి ప్రకాశ్, సభ్యులు జనిగర్ల మనోహర్, బెజవాడ ప్రసన్న, కలికి శ్రీహరిరెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, వరలక్ష్మి, శ్రీనివాసకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణను కలిసి సత్కరించారు.

ఆర్డీవోను సన్మానిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

మురుగుకాలువ నిర్మాణానికి సర్వే

వింజమూరు, న్యూస్‌టుడే : స్థానిక ప్రధాన రహదారిలో గ్రంథాలయం నుంచి సిద్ధార్థనగర్ వరకు సుమారు కి.మీ. వరకు మురుగుకాలువ నిర్మాణానికి అధికారులు గురువారం సర్వే చేశారు. దీనికి నుడా రూ. 87 లక్షలు మంజూరు చేయగా మండల పరిషత్ నిధులు రూ. 30 లక్షలు వినియోగించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి కె. రామారావు తెలిపారు. కార్యక్రమంలో నుడా డీఈ మనోహర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మసూద్‌అహ్మద్, సర్వేయరు రవి, తెదేపా నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసులనాయుడు, గురజాల గోపి, కోడూరు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కొత్త చట్టంపై నిరసన

నిరసన తెలుపుతున్న ఉపాధి కూలీలు

జలదంకి, న్యూస్‌టుడే : కూలీల ఉపాధిని దెబ్బకొట్టేందుకు ప్రధాని మోదీ తెచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేసి, పాత దాన్ని అమలుచేయాలని సీపీఎం నాయకుడు టి.మాల్యాద్రి డిమాండ్ చేశారు. దీంతో పనులు జరగక పేదలు ఉపాధి కోల్పోతారని వాపోయారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద కూలీలతో కలసి ఆందోళన చేశారు. అనంతరం ఉపతహసీల్దార్ వెంకట్రామిరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. నాయకులు రావి మాల్యాద్రి, గడ్డం మాల్యాద్రి, మస్తానమ్మ, రజని, పద్మావతి పాల్గొన్నారు.

కావలి : ఉపాధి హామీ పాత పథకాన్ని కొనసాగించాలని సీపీఎం కావలి పట్టణ కమిటీ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య డిమాండ్ చేశారు. ఈ విషయమై కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు.

విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేలా పోటీలు

సీతారామపురం, న్యూస్‌టుడే : జేవీవీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేలా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆసంస్థ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. సీతారామపురంలో ఎంఈవో మస్తాన్‌వలి, జేవీవీ నాయకులు కలసి ఈ పోటీలపై గురువారం గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నాలుగు ఉన్నత పాఠశాలలు, ఆదర్శ పాఠశాల, కేజీబీవీలో పాఠశాల స్థాయిలో శుక్రవారం ఉపన్యాస పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి ఈ నెల తొమ్మిదోతేదీ మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తామన్నారు. మండల స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేయడంతోపాటు జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక నాయకులు బసిరెడ్డి శ్రీనివాసులు, గాజులపల్లి రామిరెడ్డి, షేక్ దస్తగిరి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంఈవో, జేవీవీ నాయకులు

అటవీ శాఖకు ఎర్రచందనం దుంగల అప్పగింత

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఉదయగిరి అటవీ శాఖ రేంజ్ పరిధిలోని ఆర్లపడియ అటవీ ప్రాంతంలో స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు, వాహనాన్ని ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి గురువారం అటవీ శాఖకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్లపడియ అటవీ ప్రాంతం నుంచి గత నెల 18వ తేదీ అక్రమంగా దుంగలు తరలిస్తున్నారన్న సమాచారంతో ఉదయగిరి సీఐ వెంకట్రావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించామన్నారు. 430 కేజీలున్న 30 ఎర్రచందనం దుంగలు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటికి ప్రభుత్వం విలువ రూ. 2 లక్షల వరకు ఉండగా బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ. 20 లక్షలు ఉంటుందన్నారు. ఈ కేసులో కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో చిన్న వెంకటయ్య, ఏబీవో బి.వెంకటేశ్వర్లు, పోలీసు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అటవీ శాఖ సిబ్బందికి దుంగలను అప్పగిస్తున్న ఎస్సై ఇంద్రసేనారెడ్డి

వెనుకబడిన విద్యార్థులపై దృష్టి

ఉదయగిరి, న్యూస్‌టుడే : విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని పల్లెపాడు ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం అధ్యాపకుడు షేక్ షఫీవుల్లా పేర్కొన్నారు. పట్టణంలోని నార్త్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. సులభ రీతిలో బోధన చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైల్వే పరిసరాల్లో ముళ్ల చెట్ల తొలగింపు

బిట్రగుంట, న్యూస్‌టుడే: బిట్రగుంట రైల్వే పరిసరాల్లో ఉన్న ముళ్లపొదలను ఎట్టకేలకు రైల్వే అధికారుల అనుమతితో గుత్తేదారులు తొలగిస్తున్నారు. ఈప్రాంతంలో చెట్లు భారీగా పెరగడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శుభ్రం చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వెంగమాంబ సముద్ర స్నానానికి ఏర్పాట్లు

దుత్తలూరు, న్యూస్‌టుడే : మూడేళ్లకోసారి జరిగే నర్రవాడ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి సముద్ర స్నాన ఉత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఇన్‌ఛార్జి ఈవో శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రాత్రి గ్రామంలో అమ్మవారి రథోత్సవం జరుగుతుందన్నారు. శనివారం ఉదయం ఎనిమిది గంటలకు దేవస్థానం నుంచి ఊరేగింపు ఉంటుందన్నారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు తుమ్మలపెంటలోని కొత్తసత్రంలో సముద్ర స్నానం (జలాధి పూజ) నిర్వహిస్తామన్నారు.

దారంతా చెత్త.. రాకపోకలెట్టా!

బోగోలు పెద్ద పంచాయతీలో ప్రధానమైన చోట్ల వీధుల్లో చెత్తకుప్పలు పేరుకుపోయాయి. వీటిని తొలగించాలని ప్రజలు వేడుకుంటున్నారు. ఈ విషయమై ఎంపీడీవో సుబ్రహ్మణ్యం స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, బిట్రగుంట

రూ.లక్షల ఖర్చు.. వినియోగిసే ఒట్టు!

గత వైకాపా హయాంలో పక్కా గృహాల కోసం రూ. లక్షలతో కొనుగోలు చేసిన ఫ్యాన్లు నిరుపయోగంగా మారాయి. వరికుంటపాడు మండలంలో 42 ఇళ్లకు తెచ్చారు. వీటి సరఫరా సమయంలో అధికారులు అందుబాటులో లేకపోవడంతో దుత్తలూరులోని గృహ నిర్మాణశాఖ కార్యాలయంలో దించారు. రెండేళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. ఈవిషయమై ఏఈ యప్రాయం మాట్లాడుతూ ఆ మండల అధికారులకు పలుమార్లు తెలియజేసినా.. పట్టించుకోకపోవడంతో ఉన్నతాధికారులకు తెలిపామన్నారు. – న్యూస్‌టుడే, దుత్తలూరు

శునకమా.. కరవకుమా!

బోగోలు, విశ్వనాథరావుపేట పెద్ద పంచాయతీల్లో వీధి కుక్కలు ప్రజల్ని బెంబేలెత్తిస్తున్నాయి. ఎక్కడ చూసినా గుంపులుగా తిరుగుతున్నాయి. ద్విచక్రవాహనాలపై వెళ్లే వారిని వెంటబడుతున్నాయి. రైల్వేలో రాత్రిళ్లు ఉద్యోగాలకు వెళ్లి వచ్చే వారు ఇబ్బంది పడుతున్నారు. – న్యూస్‌టుడే, బిట్రగుంట

శిథిలం.. కూల్చడంలో నిర్లక్ష్యం

మండలంలోని కంపసముద్రం ఉన్నత పాఠశాలలో ఓవర్ హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన ట్యాంకును కూల్చివేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం)

పారని మురుగు.. తీరని బాధ

గ్రామంలోని గంగమిట్ట వద్ద కాలువలో పూడిక చేరడంతో మురుగునీరు ముందుకు కదలడంలేదు. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమల ఉద్ధృతి అధికమై జనం వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కె.రామారావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, వింజమూరు

వేధింపులతో మృతి

దగదర్తి, న్యూస్‌టుడే: ఆస్తి వివాదాలు, కుటుంబ సభ్యుల వేధింపులతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని దుండిగంలో గురువారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లుకు సుధాకర్, లక్ష్మమ్మ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమార్తె వాసిలిలో ఉండగా.. కుమారుడు సుధాకర్ (42) భార్య శాంతికుమారితో కలసి గ్రామంలో ఉంటున్నాడు. ఆరు నెలలుగా కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి వివాదాలు జరుగుతున్నాయి. వారి వేధింపులు, సంతానం లేకపోవడం, భార్య అనారోగ్యం తదితర కారణాలతో మానసికంగా కుంగిపోయాడు. ఈ క్రమంలో భార్య వైద్య పరీక్షలకు పుట్టింటికి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో సుధాకర్ ఉరి వేసుకున్నాడు. బంధువులు పరిశీలించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. ఎస్సై జంపాని కుమార్ పరిశీలించారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై జంపాని కుమార్

బైక్‌పై నుంచి పడి మహిళ..

చేజర్ల, న్యూస్‌టుడే: మండలంలోని ఆదూరుపల్లి సమీపంలో గురువారం జరిగిన రహదారి ప్రమాదంలో మహిళ మృతి చెందిన వైనమిది. చిట్టమూరు మండలంలోని గునపాడుకు చెందిన పుల్లం లక్ష్మమ్మ (61) గురువారం కుమారుడితో కలసి బైక్‌పై కలువాయిలో ఉత్తరక్రియలకు వెళుతూ జారి పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతురాలి కుమార్తె లత ఫిర్యాదు మేరకు ఎస్సై తిరుమలరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అనుమసముద్రంలో రైతుపై దాడి

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: మండలంలోని అనుమసముద్రంలో రైతుపై గురువారం దాడి జరిగింది. అశోక్‌రెడ్డి పొలంలో పని చేస్తుండగా.. గ్రామానికి చెందిన ప్రసాద్‌రెడ్డి, హజరత్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి మరికొందరు కలసి దాడికి పాల్పడ్డారు. గాయాలైన అశోక్‌రెడ్డిని స్థానికులు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 2024 నుంచి ప్రసాద్‌రెడ్డి, అశోక్‌రెడ్డి మధ్య పొలాల విషయమై గొడవలున్నాయి. ఈ నేపథ్యంలో దాడి జరిగింది. అశోక్‌రెడ్డి ఫిర్యాదు మేరకు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్సై సైదులు తెలిపారు.

టోల్‌ప్లాజాలో నేత్ర పరీక్షలు

కావలి: పట్టణ శివారు ముసునూరు టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో వాహన చోదకులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా 180 మందికి కంటి అద్దాలను అందజేశారు. కార్యక్రమంలో 16వ నంబర్ జాతీయ రహదారి డైరెక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వస్త్ర, అన్నదానం

అనుమసముద్రంపేట: గ్రామంలో ఎంబీటీ బస్ సర్వీసుల యజమాని దివంగత వాకిచర్ల ఈశ్వరయ్య సతీమణి సుశీలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం పేదలకు వస్త్ర, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సుశీలమ్మ కుమారులు వాకిచర్ల వీరప్రతాప్, సువర్ణకుమారి దంపతుల ఆధ్వర్యంలో 150 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

పెరటి కోళ్ల పెంపకంతో ఆదాయం

వరికుంటపాడు: పెరటి కోళ్ల పెంపకంతో ఆదాయం సమకూర్చుకోవచ్చని తెదేపా మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యులు రావెళ్ల నాగేంద్ర తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సంఘమిత్ర ఆధ్వర్యంలో గురువారం పొదుపు సభ్యులకు పెరటి కోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్‌యాదవ్, పోకా మహేష్, ఏపీఎం బీడబ్ల్యూ సుధాకర్ రావు, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

తేడాలుంటే 6 ఏ కేసుల నమోదు

అనుమసముద్రంపేట: మండలంలోని చౌక ధరల దుకాణాలను గురువారం పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు ఎండీ అజీముల్లా ఖాన్ తనిఖీ చేశారు. ఏఎస్‌పేట 1,2, జమ్మవరం, కాకర్లపాడు, గుంపర్లపాడు గ్రామాల్లోని రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. తేడాలుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రమాదంలో తీవ్ర గాయాలు

దువ్వూరు (సంగం): సంగం, బుచ్చిరెడ్డిపాలెం మండలాల సరిహద్దులో ముంబయి జాతీయరహదారిపై గురువారం రాత్రి ద్విచక్రవాహనంపై నెల్లూరు వైపు వెళుతున్న కలువాయి మండలం చింతలాత్మకూరుకు చెందిన కె.సిసింద్రీని వెనక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయాలయ్యాయి. సంగం ఎస్సై పి.రాజేష్ ఆధ్వర్యంలో బాధితుడ్ని చికిత్సకు నెల్లూరుకు తరలించారు.

ఆమనిచిరువెళ్లలో వాగ్వాదం

అనంతసాగరం: మండలంలోని ఆమనిచిరువెళ్లలో పొలాల విషయమై ఇరువర్గాల మధ్య గురువారం వివాదం జరిగింది. ఘర్షణకు దారి తీయడంతో గ్రామస్థులు సర్దిచెప్పి పంపించారు.

అంగన్‌వాడీల నిరసన

ఉదయగిరి, న్యూస్‌టుడే : కేంద్ర బడ్జెట్‌లో అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, కార్యకర్తల వేతనాలకు నిధులు కేటాయించలేదని స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు రజియాబేగం, సీఐటీయూ నాయకులు నాయబ్, జి.నాగేశ్వరరావు, రమాదేవి, శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతసాగరం : కేంద్ర బడ్జెట్‌లో అంగన్‌వాడీలకు నిధులు కేటాయించకపోవడం అన్యాయమని సీఐటీయూ అనంతసాగరం అంగన్‌వాడీ సిబ్బంది సంఘం అధ్యక్షురాలు వసుంధర, సహాయ కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ ఆధ్వర్యంలో అనంతసాగరంలో నిరసన తెలిపారు.

ఉదయగిరి: కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య: ట్రంకురోడ్డు నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారి ఇరుకుగా ఉంది. వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలిపేస్తున్నారు. ఇబ్బందులు తప్పడం లేదు. –ఏటూరి బిజ్జంరెడ్డి, రైల్వే రోడ్డు

సమాధానం: నియంత్రణకు మా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. – సుమన్, ఎస్సై, ఒకటో పట్టణం –న్యూస్‌టుడే, కావలి

? గ్రామంలోని స్వాంపు రోడ్డులో మార్జిన్లు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. – వెంకటేశ్వర్లు, అల్లూరు

✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –భాస్కర్, పీఆర్ ఏఈ – న్యూస్‌టుడే, అల్లూరు

? మాగ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్లు పని చేయనందున తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. – వెంకటేశ్వర్లు, పెరమన

✓ పరిశీలించి ఉపయోగంలోకి తెస్తాం. – షాలెట్, ఎంపీడీవో –న్యూస్‌టుడే, సంగం

ముస్తాబు.. మాసిపోయింది

ఆరంభశూరత్వంగా పథకం

న్యూస్‌టుడే, దుత్తలూరు

ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై చైతన్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఇటీవల 'ముస్తాబు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బడికి వచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి. 'శుభ్రత తోనే ఆరోగ్యం- ఆరోగ్యమే ఆయుష్షు' అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలలు, వసతిగృహాల్లో ఈ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టింది. ఇది ఆరంభశూరత్వంగా మారింది.

ఉదయగిరి నియోజకవర్గంలో ఎనిమిది మండలాలుండగా 342 ప్రాథమిక పాఠశాలలతో పాటు 39 ప్రాథమికోన్నత, 51 ఉన్నత పాఠశాలలున్నాయి. ఇవికాక నాలుగేసి చొప్పున ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు, రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, పది వసతిగృహాలున్నాయి. వీటిలో 43,854 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

సబ్బు లేకుండా ప్లేట్లు శుభ్రంచేస్తున్న విద్యార్థులు

ఇదీ కార్యక్రమం

ముస్తాబు కార్యక్రమంలో విద్యార్థుల కోసం అద్దం, దువ్వెన, సబ్బు, గోళ్ల కత్తెర, హ్యాండ్ వాష్, బక్కెట్, తువ్వాలు తదితర వస్తువులను అందుబాటులో ఉంచాలి. ఇంటి నుంచి క్రమశిక్షణ లేకుండా సరిగా ముస్తాబు కాని వారిని గుర్తించి పాఠశాలకు ఎలా రావాలో నేర్పించాలి. ఈ కార్యక్రమం ప్రారంభంలో ఎంతో ఉల్లాసంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాటించారు. కానీ ఆతరువాత మరిచిపోయారు. ఎక్కడా పాటించడం లేదు. దీంతో బాలల ఆరోగ్యం మెరుగుపడడం లేదు.

ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం

కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చినా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఉపాధ్యాయులు అలసత్వం వహిస్తున్నారు. ప్రారంభంలో ఏర్పాటుచేసిన వస్తువులు ప్రస్తుతం చాలా చోట్ల కనిపించడం లేదు. ఫలితంగా దీని అమలు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈవిషయమై జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పరిశుభ్రత అంశాలు చిన్నతనం నుంచే నేర్చుకోవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేసిందన్నారు. సక్రమంగా అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఆర్థిక మోసంపై కేసు

కావలి, న్యూస్‌టుడే: నమ్మకంగా పనిచేస్తూ ఓ సంస్థలో రూ.4.3 లక్షల వరకు మోసగించిన ఉదంతంపై ఒకటో పట్టణ ఎస్సై షేక్ మహ్మద్‌ఖాసిం కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌లో క్రిస్ ఫెనాన్షియల్ లిమిటెడ్ సంస్థలో ఈ మోసం జరిగింది. బ్రాంచి మేనేజరు కొమెర లింగమయ్య, రుణవితరణ అధికారులుగా పనిచేస్తున్న కోలా ప్రకాశ్, జనుముల వెంకట్రావు కలసి మోసానికి పాల్పడ్డారు. నాలుగు నెలలుగా వాయిదా వేస్తూ నగదు వాపసు చేయకపోవడంతో క్లస్టర్ మేనేజరు పాతూరి ధనుష్‌బాబు పోలీసులను ఆశ్రయించారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

దుత్తలూరు: కుమార్తె ఇంటికి వచ్చిన తండ్రి అదృశ్యమైన వైనమిది. ఎస్ఐ ఆదిలక్ష్మి వివరాల మేరకు.. ఉదయగిరి మండలం గండిపాలేనికి చెందిన పాముల వెంకటరత్నం గత నెల 30వ తేదీ మండలంలోని వెంగన్నపాలెంలో ఉంటున్న కుమార్తె ఇంటికి వచ్చారు. ఈనెల 2వ తేదీ ఇంటికి వెళుతున్నానని చెప్పి బయలుదేరారు. కానీ ఇంటికి వెళ్లలేదు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

CHANGE OF NAME

I, **CHIRUMAVILLA LAKSHMAN KUMAR** (Old Name) has changed my name to **CHIRUMAMILLA LAKSHMAN KUMAR** (New Name) S/o. Chirumamilla Ramachandraiah Choudhary, Resident of Doruvupadu Village, Vavileru Panchayathi, Adurupalli Post, Chejarla Mandal, SPSR Nellore District, Andhra Pradesh.

ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు

H.M.O.P. No. 30 / 2025

పూనూరు అనూష .. పిటిషనర్

Vs.

అల్లంపాటి కొండారెడ్డి

S/o. బాలిరెడ్డి, పెద్దబ్బీపురం(V),

A.S. పేట మండలం,

S.P.S.R. నెల్లూరు జిల్లా. .. రెస్పాండెంట్

నోటీసు

పై కోర్టులో పిటిషనర్ విడాకులు కోరుచూ రెస్పాండెంట్‌పై పై నంబరు కేసు వేసినందున సదరు కేసులో రెస్పాండెంటుకి నోటీసు నిమిత్తం తే.03.03.2026న వాయిదా వేసి ఉన్నది. కావున పై తేదీన ఉదయం 10.30 గం॥లకు రెస్పాండెంటు హాజరై తన ఆక్షేపణలు తెలియపరచుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడును.

కె.వి.శేషారెడ్డి,

పిటిషనరు తరపు న్యాయవాది, ఆత్మకూరు.

గూడూరు

•గూడూరు •కోవూరు •సర్వేపల్లి

సహకారం అందిస్తూ.. పురోగతి సాధిస్తూ

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: అక్కడ రైతులు తమకు చేయూతనిచ్చేలా సహకార బ్యాంకు ఏర్పాటు చేసుకున్నారు. అనతి కాలంలోనే వారి అవసరాలు తీర్చడమే కాకుండా దినదినాభివృద్ధి సాధిస్తూ ప్రస్తుతం జిల్లాలో మూడో స్థానంలో నిలిచింది. అర్ధశతాబ్దం క్రితం ఏర్పాటైన ఇందుకూరుపేట సహకార బ్యాంకుపై ప్రత్యేక కథనం.

రూ.45వేలతో ప్రారంభం

1956 అక్టోబర్ 10న ఏర్రరెడ్డి బాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభంకాగా.. తొలుత 645 మంది ఖాతాదారులు, 45 వేల రూపాయలతో ఫండ్స్‌తో మొదలైంది. ప్రస్తుతం 4751 మంది సభ్యులతో రూ.63 లక్షల షేర్ కలిగి ఉంది. 1957లో ఎరువుల వ్యాపారం రూ.25 వేలతో ప్రారంభించగా అది రూ.6.50 కోట్లకు చేరింది. ఇందుకూరుపేట మండలంలోని 700 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన మూడు గోదాములు, జగదేవిపేటలో 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఒకటి, మైపాడులో 350 సామర్థ్యం కలిగిన మరొక గోదాం దీని పేరిట ఉన్నాయి.

రుణాలు, ఎఫ్‌డీలు కలిపి మరో 70 కోట్లు ఉండగా.. టర్నోవర్ రూ.90 కోట్లు ఉంది. ఎరువుల వ్యాపారమే కాక పురుగుమందులు, రొయ్యల మేత అమ్మకాలను సైతం ప్రారంభించింది.

మెరుగైన సేవలు

ఛైర్మన్ గండవరపు అమర్నాథ్‌రెడ్డి

ఉదయం 8 గంటల నుంచి 11 వరకు మధ్యాహ్నం 3 నుంచి 6 వరకు బ్యాంకు కార్యకలాపాలు సాగుతున్నాయి. జగదేవిపేట, కొరుటూరు, మైపాడు, చింతోపులో రైతులకు సేవలు అందుబాటులో ఉన్నాయి. యూరియా కొరత లేకుండా చేశాం. సంస్థ ఆస్తులు పెంచుతున్నాం. ఆధార్, గ్యాస్ ఏజెన్సీ ద్వారా మరింత లాభాలు సాధించేందుకు అనుతులు కోరి ఉన్నాం. అనుమతులు రాగానే కార్యకలాపాలు ప్రారంభిస్తాం.

సీఎస్సార్ నిధులతో ఆసుపత్రుల్లో సౌకర్యాలు

వెంకటాచలం, న్యూస్‌టుడే: సీఎస్సార్ నిధులతో నియోజకవర్గంలోని ఆసుపత్రిల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గురువారం వెంకటాచలం సీహెచ్‌సీని సందర్శించారు. వైద్యులు, కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిల్లో సౌకర్యాలు, వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. రూ.70 లక్షలతో కంప్యూటర్లు, జనరేటర్లు, ఏసీలు, శుద్ధ జలాల ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పొదలకూరు సీహెచ్‌సీలో డయాలసిస్ కేంద్రంలో సీఎస్సార్ నిధులతో మూడు బెడ్లతో పాటు, అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. వెంకటాచలం ఆసుపత్రికి జాతీయ స్థాయి గుర్తింపు రావటం హర్షణీయమన్నారు. సీహెచ్‌సీకి క్వాలిటీ ధ్రువీకరణ పత్రం పొందిన నేపథ్యంలో వైద్యాధికారులు, సిబ్బంది, కమిటీ సభ్యులను అభినందించి, సన్మానించారు.

వైద్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

మొక్కల పెంపకం పరిశీలన

సైదాపురం, న్యూస్‌టుడే: సైదాపురం సమీపంలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని అదనపు పీసీసీఎఫ్ శాంతిప్రియపాండే గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడి పెంచుతున్న వివిధ రకాల మొక్కలపై ఆశాఖ రేంజర్ అధికారి మాల్యాద్రి ఆమెకు వివరించారు. సీసీఎఫ్ కాశీవిశ్వనాథరాజు, డీఎఫ్‌వో మహబూబ్‌బాషా, ఎఫ్ఎస్‌వో శ్రీనివాసులు, ఎఫ్‌బీవో రవిశేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న అదనపు పీసీసీఎఫ్

బుచ్చి-చెన్నూరురోడ్డు విస్తరణ చేయొద్దంటూ వినతి

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: బుచ్చి-చెన్నూరు రోడ్డు విస్తరణ చేయొద్దంటూ వ్యాపారస్థులు బుచ్చిక మిషనర్ బాలకృష్ణను కోరారు. గురువారం కార్యాలయానికి పెద్ద ఎత్తున చేరుకొని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యాపారస్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన రీతిలో చర్యలు తీసుకుంటామన్నారు.

పేదల పేరు చెప్పి.. పెన్నాకు తూట్లు పొడిచి

బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం, రేబాల పక్కన ఓ లే అవుట్‌లో ఇసుకను డంప్ చేశారిలా.. అనుమతి లేని రీచ్‌ల నుంచి దర్జాగా తరలించి భూమి చదునుకు వినియోగిస్తున్నారు. ఉచిత ఇసుక.. స్థిరాస్తి వ్యాపారులకు కాసులపంటగా మారింది.

ఎక్కడెక్కడంటే..

నియోజకవర్గంలో బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని మినగల్లు, పెనుబల్లి, జొన్నవాడ, దామరమడుగు, కోవూరులో మండలంలోని జమ్మిపాళెం, వేగూరు, విడవలూరు మండలంలోని ముదివర్తి, ఊటుకూరు, ఇందుకూరుపేటలోని ముదివర్తిపాళెం, కుడితిపాళెంల నుంచి అక్రమంగా ఇసుక తరలిపోతోంది. ఈ ఇసుకను పేదలు వినియోగించుకోవడం ఒక వైపైతే బడాబాబులు వ్యాపారుల కోసం వినియోగించుకోవడమే ఎక్కువగా మారింది. ట్రక్కు ఇసుక ధర రూ.1800 నుంచి 2,000 ఉంటోంది. దూరాన్ని బట్టి ధర మారుతోంది.

\- న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం, కోవూరు

కోవూరు నియోజకవర్గంలో ఉచిత ఇసుక పేరుతో అక్రమ దందా సాగుతోంది. అనుమతులు లేని చోట్ల తవ్వి. వందల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. నిరుపేద, మధ్య తరగతి, భవన నిర్మాణ కార్మికులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని తెచ్చింది. ఇదే అదనుగా పలువురు యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారు. పేదల పేరు చెప్పి ఇసుకను లేఅవుట్లకు తరలిస్తున్నారు.

తనిఖీలు శూన్యం

నిబంధనలకు విరుద్ధంగా స్థానిక అవసరాలకు వినియోగించకుండా దూర ప్రాంతాలకు, లేఅవట్లకు తరలిస్తున్న రెవెన్యూ, మైనింగ్, పోలీసుశాఖ అధికారులు మౌనంవహిస్తున్నారు. తనిఖీలు నిర్వహించడం లేదు. కోవూరులో కొందరు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించి డంపింగ్ చేసి అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నది వనరులను రక్షించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రాజకీయాలతో సంబంధం లేకుండా నియోజకవర్గంలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న ప్రతి పేదవాడికి సీఎంసహాయనిధి ద్వారా సాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని ఆయన కార్యాలయంలో రూ.36.43లక్షల సీఎం సహాయనిధి చెక్కులను 66మందికి గురువారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 20 విడతలుగా రూ.5కోట్లు వరకు సీఎం చంద్రబాబు సహకారంతో నియోజకవర్గంలో అందజేశామన్నారు. నాయకులు కిరణ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, చెంచురామయ్య, శ్రీనివాసులుపాల్గొన్నారు. చిల్లకూరు: నెలబల్లిరెట్టపల్లి ఉన్నత పాఠశాలలో పెన్నార్ ఆక్వా పరిశ్రమ సీఎస్ఆర్ నిధులు రూ.5.65లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. స్థానిక పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పెంచలకోన ఆలయ మాజీ ఛైర్మన్ తానంకి నానాజీ, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

సాహిత్య అనువాదంతో మరింత గుర్తింపు

వెంకటాచలం, న్యూస్‌టుడే: తెలుగు సాహిత్యాన్ని ఇతర భాషల్లోకి అనువదించడం ద్వారా మన సంస్కృతి ప్రపంచానికి చేరి మరింత గుర్తింపు లభిస్తోందని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ప్రముఖ తెలుగు రచయిత పొట్లూరి సుబ్రహ్మణ్యం రాసిన పది తెలుగు కథలను డాక్టర్ ఐనాపురం రామలింగేశ్వరరావు హిందీలోని అనువదించి రాసిన 'శాంతి సమర్' పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు కథలను హిందీలోకి తీసుకురావటం భాషల మధ్య అనుసంధానాన్ని బలపరుస్తుందన్నారు. ఈ సందర్భంగా ఇటీవల కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు అందుకున్న నెల్లూరు వాసి శివకుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ సునీత, పలువురు రచయితలు పాల్గొన్నారు.

శాంతి సమర్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ, ఆచార్యులు

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి :80085 73980

సమస్య: నెల్లూరు నుంచి ఇందుకూరుపేట మండలం మైపాడు వరకు రోడ్డు నిర్మించే క్రమంలో అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించకుండానే పనులు చేపడుతున్నారు. ప్రమాదాలు జరుగుతున్నాయి. - **కులదీప్**

సమాధానం: స్తంభాలను తొలగించి ఇబ్బందులు లేకుండా చూస్తాం. - **నరేశ్, ర.భ, ఏఈ**

? విడవలూరులోని కామాక్షినగర్, రామ్‌నగర్ కాలనీల్లో మురుగు కాలువల్లో పూడిక తీసి రోడ్డుపై వేయడంతో దుర్గంధం వస్తోంది. - **స్థానికులు**

✓ పూడిక మట్టిని తొలగించి సమస్య పరిష్కరిస్తాం. - **జగదీష్, పంచాయతీ కార్యదర్శి**

? కోవూరు మండలం చిన్నపడుగుపాడు బండారుమాన్యంలో పందుల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. - **వెంకటసుబ్బయ్య, స్థానికుడు**

✓ సమస్య పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి సూచిస్తాం. - **శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో**

? పొదలకూరు రూరల్ పరిధిలోని మరుపూరు వద్ద రోడ్డు గుంతలతో నిండిపోయింది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **హమీద్**

✓ పరిశీలించి రోడ్డుకు మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకుంటాం. - **శ్రీనివాసులు, ఏఈ**

? తోటపల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీ కొత్తకోడూరు రోడ్డు అధ్వానంగా ఉంది. రాకపోకలు చేయాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - **సుధాకర్, స్థానికుడు**

✓ రోడ్డు నిర్మాణ విషయమై అధికారులకు ప్రతిపాదనలు పంపాం. - **రమేష్, ఏఈ, పంచాయతీరాజ్**

? తోటపల్లిగూడూరు మండలం ముంగలదొరువు సమీపంలో రోడ్డుపైనే వ్యర్థాలు, చెత్త వేస్తున్నారు. - **రమణయ్య, స్థానికుడు**

✓ చెత్త రోడ్డు పక్కన వేయకుండా చర్యలు తీసుకుంటాం. - **లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో**

? పొదలకూరు మహ్మదాపురంలో పీహెచ్‌సీ కొత్త భవనం అసంపూర్తిగా ఉంది. ప్రస్తుతం వైద్య సేవలందిస్తున్న భవనం శిథిలావస్థకు చేరడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - **రమణయ్య,**

✓ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. తాత్కాలికంగా మరమ్మతులు చేయిస్తాం. - **డాక్టరు నరసింహారావు, వైద్యాధికారి,పీహెచ్‌సీ**

? కోట అడ్డరోడ్డు సమీపంలోని ర.భ రోడ్డు పక్కనే పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. వాహనాలకు అడ్డుగా వస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. - **రాజేష్‌కుమార్, వాహనచోదకుడు**

✓ సమస్య పరిష్కరిస్తాం. - **రాజశేఖర్, ఈవో**

మనదే ఇదంతా.. చెత్త వేస్తే పోలా!

నరుకూరు పంచాయతీ పరిధిలో ప్రధాన రోడ్డు పక్కన చెత్త పేరుకుపోతోంది. దుకాణదారులతోపాటు స్థానికులు సైతం ఇక్కడ నుంచి వ్యర్థాలను వేస్తుండడంతో ఈ పరిస్థితి వస్తుంది. రాకపోకలు చేసే వారు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. చెత్తను ఇలా రోడ్డుపై వేయనీయకుండా అధికారులు సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

మా కాలనీలో పూడిక తీయరూ..

విడవలూరులోని కామాక్షినగర్ గిరిజన కాలనీలో మురుగు కాలువల్లో పూడిక తీయక మురుగునీరు ముందుకు పోవడం లేదు. దీంతో దోమల బెడద అధికంగా ఉంది. దుర్వాసన భరించలేకున్నామని స్థానికులు వాపోతున్నారు. పూడిక తీసి నెలలు గడుస్తున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలువల్లో పూడిక తీయాలని, దోమల నివారణ చర్యలుచేపట్టాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, విడవలూరు

మితిమీరి.. రోడ్డుపైనే తాగి

కోవూరు మండలం విగ్నేశ్వరపురం గిరిజన కాలనీ సమీపంలో పొలాలకు వెళ్లే మార్గంలోనే మద్యం బాబులు పట్టపగలే మద్యం తాగుతున్నారు. పక్కనే ఉన్న పంటకాలువల్లో ప్లాస్టిక్ గ్లాసులు, మద్యం సీసాలు వేస్తున్నారు. నిత్యం ఈ మార్గంలో రైతులు, కూలీ పనులకు వెళ్లే మహిళలు రాకపోకలు సాగిస్తుంటారు. మద్యం తాగే ఆకతాయిల వల్ల వారంతా ఇబ్బందులు పడుతున్నారు. -న్యూస్‌టుడే, కోవూరు

మీమాంస వదిలి.. తొలగించాలి మరి!

పొదలకూరు లింగంపల్లితోపులో నివాసాల మధ్య ఉన్న ప్రాథమిక పాఠశాల భవనం ఇది. పూర్తిగా శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించగా స్లాబు పెచ్చులూడిపడుతోంది. దీంతో కొన్నేళ్లుగా వినియోగంలో లేదు. పక్కనే నూతన భవనం నిర్మించినప్పటికీ దీన్ని తొలగించలేదు. అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే తొలగించాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

ముప్పు పొంచి ఉంది.. స్తంభం సరిచేయండి

పొదలకూరు మండలం కనుపర్తి గ్రామంలోని వరి పొలాల్లో విద్యుత్తు స్తంభం వాలిపోయి ప్రమాదకరంగా మారింది. పొలం మధ్యలో తీగలు వేలాడుతున్నాయి. ప్రమాదం పొంచి ఉందని రైతులు చెబుతున్నారు. వెంటనే వాలిన స్తంభంతోపాటు, తీగలను సరి చేయాలని కోరుతున్నారు. - పొదలకూరు, న్యూస్‌టుడే

వెండి శంఖు, చక్రాల బహూకరణ

వెండి, శంఖు, చక్రాలు అందిస్తున్న దాతలు

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు రామనగర్ అయ్యప్పనగర్‌లోని కళ్యాణ వెంకటేశ్వరస్వామికి గురువారం యనమల దశరథరామిరెడ్డి, ఓబులమ్మ దంపతులు సుమారు రూ.5.00 లక్షల విలువైన వెండి శంఖు, చక్రాలు బహూకరించారు. వాటిని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు అల్లూరు రమణయ్య అందుకున్నారు.

పాత చట్టాన్నే కొనసాగించాలని నిరసన

తోటపల్లిగూడూరులో ఆందోళన చేస్తున్న సీపీఎం శ్రేణులు

గూడూరు, వెంకటాచలం, విడవలూరు, కోవూరు, మనుబోలు, తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కోవూరు తహసీల్దారు కార్యాలయం వద్ద సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మోహన్‌రావు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ఆలోచిస్తోందన్నారు. విడవలూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద సీపీఎం నాయకులు, కౌలురైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నిరసన చేశారు. తోటపల్లిగూడూరులో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో, వెంకటాచలం ఎంపీడీవో కార్యాలయం వద్ద సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. మనుబోలులో ఎంపీడీవో జలజాక్షి సీఐటీయూ మండల కార్యదర్శి ఆదిశేషయ్య వినతిపత్రం అందజేశారు. గూడూరులో సీపీఎం నాయకులు జోగి శివకుమార్ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

కోవూరులో నిరసన తెలుపుతున్న నాయకులు

తహసీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

పెరటి కోళ్ల పెంపకం.. స్వయం ఉపాధికి ఊతం

విడవలూరు, న్యూస్‌టుడే: మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. పెరటి కోళ్ల పెంపకం ద్వారా మరింత ఆదాయం పొందేలా వారికి చేయూతనిస్తోంది. కోవూరు నియోజకవర్గంలోని విడవలూరు, కొడవలూరు, బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు, ఇందుకూరుపేట మండలాల్లో స్వయం సహాయక సంఘాలు సుమారు 6,250 ఉండగా, సభ్యులు 63,550 ఉన్నారు. మండలాల వారీగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. మొదట విడతగా మండలానికి వంద చొప్పున 500 యూనిట్లు మంజూరు చేయగా.. రూ.3,300 చెల్లించిన వారికి ఒక్కోటి.. కిలో బరువు ఉన్నటువంటి 11 కోళ్లు, అవసరమైన మందులను ఇప్పటికే అధికారులు పంపిణీ చేశారు.

కోళ్లు అందజేస్తున్న ఏపీఎం, పశువైద్యురాలు తదితరులు

గొప్ప అవకాశం

అంకమ్మ, ఏపీఎం, విడవలూరు

స్వయం ఉపాధి పొందాలనుకునే మహిళలకు గొప్ప అవకాశం అవకాశమని, సద్వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలి. సుమారు కిలో బరువుతో కోళ్లు బాగున్నాయని లబ్ధిదారులు సైతం సంతృప్తి చెందుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కలువాయి, న్యూస్‌టుడే: లారీ ఢీకొన్ని ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం మాదన్నగారిపల్లి వద్ద ఎన్‌హెచ్565 పై చోటుచేసుకుంది. వివరాల మేరకు అనంతసాగరం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన నరసింహులు(47) అనే వ్యక్తి మాదన్నగారిపల్లిలోని ఆయన అక్క ఇంటికి వారం రోజుల క్రితం వచ్చారు. పని నిమిత్తం హైవే వద్దకు వచ్చి రోడ్డు దాటుతుండగా చుంచులూరు వైపు వెళ్తున్న లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

ద్విచక్ర వాహనదారుడికి గాయాలు

దువ్వూరు (సంగం), న్యూస్‌టుడే: సంగం, బుచ్చిరెడ్డిపాలెం మండలాల సరిహద్దులో ముంబయి జాతీయరహదారిపై గురువారం రాత్రి ద్విచక్రవాహనంపై నెల్లూరు వైపు వెళుతున్న కలువాయి మండలం చింతలాత్మకూరుకు చెందిన కె.సిసింద్రీని వెనక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయాలయ్యాయి. సంగం ఎస్సై పి.రాజేష్ ఆధ్వర్యంలో బాధితుడ్ని చికిత్సకు నెల్లూరుకు తరలించారు.

కోళ్ల వ్యర్థాల వాహనం స్వాధీనం

పొదలకూరు, న్యూస్‌టుడే: తిరుపతి నుంచి సంగానికి కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న వ్యానును గురువారం పోలీసులు పొదలకూరులో స్వాధీనం చేసుకున్నారు. ఎం.కృష్ణ, రవిప్రసాద్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేశారు. అనంతరం వ్యర్థాలను గ్రామాలకు దూరంగా తరలించి పూడ్చినట్లు పోలీసులు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

పొదలకూరు, న్యూస్‌టుడే: అపరిష్కృత ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీటీఏ ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని అమ్మవారిపాళెం, మొగుళ్లూరు, ఇనుకుర్తి పాఠశాలల పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. పిల్లల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలను మూయించాలన్న ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మాసప్రసాద్ తెలిపారు. అలా చేస్తే బడుగు, బలహీన వర్గాల పిల్లలు విద్యకు దూరమవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు కె.శీనయ్య, హజరత్, ఖాజా రంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న బీటీఏ సంఘం ఉపాధ్యాయులు

డిగ్రీ పరీక్షలకు 30 మంది గైర్హాజరు

వెంకటాచలం, న్యూస్‌టుడే: వీఎస్‌యూ పరిధిలో జిల్లాలో డిగ్రీ పరీక్షలు జరుగుతున్నాయి. గురువారం జరిగిన పరీక్షలకు మొత్తం 376 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా.. 30 మంది గైర్హాజరయినట్లు పరీక్షల నిర్వహణాధికారి మధుమతి తెలిపారు.

ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం యూరియా పంపిణీ చేస్తుందని తెదేపా మండల అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యుడు కొణతం రఘుబాబు అన్నారు. మండలంలోని నరుకూరులో గురువారం రైతులకు మూడో విడత యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా ఎమ్మెల్యే సోమిరెడ్డి చొరవచూపి ప్రభుత్వం నుంచి అదనంగా యూరియా అందేలా ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెంకయ్య, వ్యవసాయ సిబ్బంది దీపక్, రైతులు పాల్గొన్నారు.

వైభవం.. వినాయకుడి కల్యాణోత్సవం

ప్రత్యేక అలంకరణలో స్వామి అమ్మవార్లు

కోవూరు, న్యూస్‌టుడే: పడుగుపాడు కాటంరెడ్డి రామచంద్రారెడ్డి నగర్‌లో వరసిద్ధి లక్ష్మీ వినాయక స్వామి ఆలయ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారి కల్యాణోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక హోమం, అభిషేకాలు చేశారు. అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణం జరిపారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

కల్యాణాన్ని వీక్షిస్తున్న మహిళా భక్తులు

వాహనాలే కాదు.. మురుగూ.. పరుగు

రహదారిపై ప్రవహిస్తున్న మురుగునీరు

వెంకటాచలం, న్యూస్‌టుడే: గ్రామాల్లోని మురుగు, రహదారిపై పడిన వర్షపు నీరు ఎక్కడా నిలవకుండా ఉండేందుకు జాతీయ రహదారి పక్కన మురుగు కాలువలు ఏర్పాటు చేయగా.. ప్రస్తుతం చాలా చోట్ల దెబ్బతిన్నాయి. వాటి మరమ్మతులను రహదారి నిర్వహణ సిబ్బంది పట్టించుకోకపోవటంతో రోడ్డుపై మురుగు పరుగులు పెడుతోంది.

పదేళ్లుగా..

నియోజకవర్గ కేంద్రమైన వెంకటాచలంలో 2003లో జాతీయ రహదారి ఏర్పాటు చేసిన సమయంలో రహదారికి రెండు వైపులా సర్వీస్ రోడ్డు పక్కన మురుగు కాలువలు నిర్మించి వాటిపై స్లాబులు ఏర్పాటు చేశారు. వెంకటాచలంలోని మురుగు ఈ కాలువల ద్వారా బయటకు వెళ్లాల్సి ఉంది. సర్వేపల్లి రోడ్డు కూడలి వద్ద నుంచి వడ్డిపాళెం సమీపం వరకు దాదాపు కిమీ దూరం ఉన్న ఈ కాలువ రెండు దశాబ్దాల కింద నిర్మించినది కావడంతో పలుచోట్ల దెబ్బతిని కూలిపోయాయి.

నిర్వహణ లేక..

కాలువల నిర్వహణను జాతీయ రహదారి నిర్వాహకులు చేపట్టాల్సి ఉంది. వారు పట్టించుకోకపోవటంతో సమస్య తీవ్రమైంది. ప్రముఖులు ఎవరైనా వచ్చే సమయంలో ఆయా ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లి వదలేస్తున్నారు. కాలువలకు కట్టిన గోడలు చాలా ప్రాంతాల్లో ధ్వంసమై కూలిపోయాయి. చాలా మంది పాదచారులు రాత్రి వేళల్లో కాలువ స్లాబ్‌పై నడుస్తున్న క్రమంలో పడి గాయపడిన సంఘటనలు ఉన్నాయి. ప్రధానంగా స్వర్ణభారత్ ట్రస్టు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మసీదుకు వెళ్లే మార్గం, ఎంపీడీవో కార్యాలయం సమీపంలో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. కొన్ని నివాసాలు, దుకాణదారులు కాలువలను పూడ్చి వేశారు. దీంతో మురుగు ఎక్కడికక్కడ నిలిచి రోడ్డుపైకి చేరుతుంది. ఇటీవల ఒకటి, రెండు చోట్ల కూలిన స్లాబు స్థానంలో నిర్వాహకులు అచ్చులు వేసి వదిలివేశారు. అవి వెంటనే కూలి పోయాయి. దీంతో ఎక్కడికక్కడ మురుగు రోడ్డుపై ప్రవహిస్తుంది. ఎంపీడీవో కల్పన స్పందిస్తూ. రహదారి నిర్వాహకులతో మాట్లాడి చర్యలు చేపడతామన్నారు.

కుల విభేదాలు సృష్టించేలా వైకాపా కుట్ర: జనసేన

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అరాచకాలు, కుల విభేదాలు సృష్టించేలా వైకాపా కుట్రలు చేస్తోందని జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్రశేఖర్ తెలిపారు. గూడూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అనే వ్యక్తి వీకెండ్ పొలిటీషియన్ అని, ప్రజల సంక్షేమం, అభివృద్ధి గురించి పట్టించుకొనే బాధ్యత లేదన్నారు. జగన్‌కి బాధ్యత ఉంటే అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి, తిరుపతి లడ్డూ గురించి చర్చించాలన్నారు. నాయకులు మోహన్, సాయి. నవీన్, రవి, సునీల్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

కోట, న్యూస్‌టుడే: కోటలోని ఏస్సీ గురుకుల కళాశాలకు చెందిన 20 మంది విద్యార్థులు ఇటీవల చిల్లకూరు గురుకుల కళాశాలలో జరిగిన కుస్తీ పోటీల్లో ప్రతిభ చూపారని, ఈక్రమంలోనే ఈ నెల 5వ తేదీ నుంచి చిత్తూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, వ్యాయామ అధ్యాపకుడు రాజ్‌కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే గురువారం కళాశాలలో విజేతలను వారు అభినందించారు.

విజేతలతో ఉపాధ్యాయులు

(c) eenadu

నెల్లూరు

• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

జాషువా గ్రంథాలయానికి రూ.17 లక్షలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే : నగరంలోని జాషువా గ్రంథాలయానికి ఎంపీ బీద మస్తాన్‌రావు నిధులు సమకూర్చారని ఆ గ్రంథాలయ కార్యదర్శి షేక్ ఖాసీం తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం పనులు రెండు సంవత్సరాలుగా నిధుల కొరతతో ఆగి ఉన్నాయని.. విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకుపోగా.. ఎంపీ నిధుల నుంచి రూ.17 లక్షలు మంజూరు చేశారని తెలిపారు.

అంబేడ్కర్ భవనానికి..

నెల్లూరు (విద్య): అంబేడ్కర్ భవన్‌లో సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని.. దానికి గ్రామీణ ఎమ్మెల్యే రూ.16 లక్షలు కేటాయించారని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు వాదనాల వెంకటరమణ తెలిపారు. గురువారం నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

అంబటిని సమర్థించడం తగదు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: సంస్కారం లేకుండా మాట్లాడిన వైకాపా నేత అంబటి రాంబాబును సమర్థించిన జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు అన్నారు. మాగుంట లేవుట్‌లోని జనసేన నగర కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన నాయకులు నాగరత్నం, అజయ్‌బాబు, రాము, భీమయ్య, శ్రీనివాసులునాయుడు సుమంత్, ఉదయ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: నగరంలోని చాకలివీధిలోని ఒక స్తంభానికి విద్యుద్దీపం వెలగడం లేదు. రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్నాం. – **ప్రభావతి**

? వేదాయపాలెం సావిత్రినగర్ పుట్టవీధిలో ఎస్ఎన్2/బీ2/214 స్తంభానికి విద్యుద్దీపం వెలగడం లేదు. చీకటిలో ఇక్కట్లకు గురవుతున్నాం. – **రాధాకృష్ణ, స్థానికుడు**

సమాధానం: విద్యుద్దీపాల్ని ఏర్పాటు చేయిస్తాం. - **ముజాహిద్దీన్, డీఈ**

? గాంధీనగర్ పార్కు ప్రాంతంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లో తిరుగుతూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. – **రబ్బాని**

? నగరంలోని ఆకుతోట యూకోనగర్‌లో కుక్కల బెడద అధికంగా ఉంది. వాటితో ఇబ్బంది పడుతున్నాం. – **శ్రీను, స్థానికుడు**

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. - **డా॥ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి**

? మూలాపేట అలంకార సెంటర్ మహాలక్ష్మమ్మ దేవాలయం పక్క వీధిలో తాగునీటి పైపుల నుంచి నీరు లీకవుతోంది. – **బాలసుబ్రహ్మణ్యం**

✓ సమస్య పరిష్కరిస్తాం. - **నందన్, కమిషనర్**

–న్యూస్‌టుడే, నెల్లూరు (టౌన్, స్టోన్‌హౌస్ పేట)

ప్రమాదాల నివారణకు ఎస్‌వోసీ అవసరం

మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

నెల్లూరు(కలెక్టరేట్): పరిశ్రమల నిర్వహణలో ఇబ్బందికర సమస్యలు ఉత్పన్నమైన వెంటనే సదరు విషయాన్ని అధికారులు విధిగా తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగిన వెంటనే ముందస్తు సమాచారం తెలియజేయడం ముఖ్యమని, నిపుణుల సలహాలు అవసరమన్నారు. ప్రమాదాల నివారణకు స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టం (ఎస్‌వోసీ) ఉండాలన్నారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఈశ్వర్‌చంద్, పోలీసు, అగ్నిమాపక, వైద్యఆరోగ్యశాఖ, వ్యవసాయశాఖ, వివిధ పరిశ్రమల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

నెల్లూరు(నగరపాలకసంస్థ): కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని రూపొందించినట్లు నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. గురువారం 40వ డివిజన్‌లో కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఇళ్లు, స్థలాలతో పాటు పింఛనుకు సంబంధించిన అర్జీలు వచ్చినట్లు వివరించారు. ● నెల్లూరు(టౌన్): మంత్రి నారాయణ ఆదేశాల మేరకు నగర నియోజకవర్గంలో ప్రతి 15 రోజులకోసారి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తెలిపారు. గురువారం 4, 11, 40, 49 వార్డు సచివాలయాల పరిధిలో 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ అరుణ, ప్రత్యేక అధికారి హిమబిందు పాల్గొన్నారు.

పసిడి లోగిళ్లు.. కన్నీళ్లు

ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులు

పెరుగుతున్న పసిడి ధరలతో వినియోగదారులు డీలా పడుతున్నారు. ధరల హెచ్చుతగ్గులతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధి పొందుతున్న స్వర్ణకారులు పనులు లేక పస్తులుంటున్నారు. సమస్యపై 'ఈనాడు- ఈటీవీ' కథనం.

న్యూస్‌టుడే నెల్లూరు(టౌన్)

పరిశీలన

రాష్ట్రంలోనే నెల్లూరులో అత్యధికంగా బంగారు హోల్‌సేల్ దుకాణాలు ఉన్నాయి. బంగారు, వెండి వస్తువులు తయారు చేసే వృత్తిదారులు కూడా ఇక్కడ ఎక్కువే. నైపుణ్యంగా బంగారు వస్తువులు తయారు చేస్తుండటంతో సింహపురి స్వర్ణ కారులకు పేరు ఉంది. నగరంలోని చిన్నబజారు, గిడ్డంగివీధి, కొరడావీధి, కాపువీధి, ఆచారివీధి తదితర ప్రాంతాల్లో స్వర్ణకారులు చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని వస్తువులు తయారు చేస్తున్నారు. నగరంలోనే 20 వేల మంది ఉన్నారు. బంగారం, వెండి ధరల పెరుగుదలతో వ్యాపారులు పనులు ఇవ్వడం లేదు. వస్తువు ఆర్డర్ తీసుకుని తయారు చేసేలోపే ధరలు పెరుగుతున్నాయి. వస్తువు తయారు చేసి విక్రయిస్తే వచ్చే లాభం కన్నా.. బిస్కెట్ బంగారం ధర వ్యాపారులకు లాభంగా మారాయి. కొనుగోలుదారులు కూడా బంగారు ఆభరణాల కన్నా.. బిస్కెట్ బంగారం కొనుగోలు చేస్తున్నారు.

బంగారు ఆభరణాల తయారీ లేక ఖాళీగా ఉన్న యంత్రాలు

బంగారు వస్తువు తయారీకి 10 రకాల పనులు

ఒక్క బంగారు వస్తువు తయారీకి పది రకాల పనులు ఉంటాయి. నైపుణ్యం కలిగిన స్వర్ణకారులు వీటిని చేస్తారు. పది రకాల పనులు చేసే వారికి జరుగుబాటు కష్టంగా మారింది. షాపులకు అద్దెలు చెల్లించలేక ఖాళీ చేస్తున్నారు. ఒకే షాపులో అయిదుగురు కలిసి పనులు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. మరికొందరు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల వైపు మరలిపోతున్నారు. నగల దుకాణాల్లో పనిచేసే వారిని తొలగిస్తున్నారు. వెండి వస్తువులు తయారు చేసే వారు ఆరు నెలలుగా ఉపాధి కోల్పోయారు.

ధరల కారణంతోనే సమస్య నెలకొంది

రామకృష్ణ–బంగారు వ్యాపారి..

ప్రస్తుత ధరల కారణంగా పనులు లేక స్వర్ణకారులు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం అద్దెలు కూడా కట్టలేకపోతున్నారు. నెల్లూరునగరం స్వర్ణకార నిరుద్యోగ సమస్యగా మారింది. ప్రభుత్వం స్వర్ణకార వృత్తిలో మిషనరీ ఉపయోగిస్తే బాగుంటుంది.

ప్రభుత్వం ఆదుకోవాలి

చంద్రమోహన్, స్వర్ణకారుడు..

ధరలు పెరగడం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. మూడు నెలలుగా పనులు లేవు. రుణాలు చెల్లించలేకపోతున్నాం. పిల్లలను చదివించుకునేందుకు అవస్థలు పడుతున్నాం. అప్పులు చేసి బతకాల్సి వస్తోంది. 30 ఏళ్లలో ఇటువంటి పరిస్థితి ఎన్నడూ లేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

ఇన్‌ఛార్జి మేయర్‌ను కలిసిన ఆరోగ్యాధికారి దినేష్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ ఆరోగ్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఒ. దినేష్ ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కార్యాలయంలోని ఛాంబరులో శాలువాతో సత్కరించారు.

మురుగు కదలదు.. సమస్య తీరదు..

నగరంలోని 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పల్లెపాలెం కాలువలో పెద్దఎత్తున ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ముందుకు కదలడం లేదు. ఈ ప్రాంతంలో దోమల సమస్య అధికంగా ఉంది. కాలువ నుంచి పురుగులు పైకి వస్తుండడం, దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (నవాబుపేట)

తుప్పుపట్టి.. తిప్పలు

నగరంలోని ఏకేనగర్ మొదటి వీధిలో చెత్త డబ్బా తుప్పు పట్టింది. శిథిలావస్థకు చేరడంతో వ్యర్థాలు వేసేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కాంపాక్టర్ బిన్ కావడంతో పారిశుద్ధ్య కార్మికులు చెత్తను తీసుకెళ్లేందుకు అవస్థలు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి కొత్తది ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

ఖాళీ స్థలాలు.. దోమలకు ఆవాసాలు

నగరంలోని గోమతినగర్‌లో ఖాళీ స్థలాలు మురికి కూపాలుగా మారుతున్నాయి. నివాస ప్రాంతాల పక్కనే ఉన్న ఖాళీ స్థలాలు స్థానికులకు సమస్యలు సృష్టిస్తున్నాయి. రోజుల తరబడి నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతున్నాయి. దోమల కారణంగా తమకు కంటిమీద కునుకు లేకుండా పోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

తొలగిస్తేనే క్షేమం

నగరంలోని జీఎన్‌టీరోడ్డు నుంచి ఏకేనగర్‌కు వెళ్లే వీధిలో చెట్టు ప్రమాదకరంగా మారింది. సిమెంటు రోడ్డు అంచున ఉన్న ఇది పూర్తిగా ఎండిపోయింది. నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఎప్పుడు పైన పడిపోతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

పేదలను ఆదుకునేందుకే పీ4

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: పీ4 కార్యక్రమం ద్వారా సమాజంలోని పేదలను ఆదుకోవడం ప్రధాన లక్ష్యమని నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ డి. చెన్నుడు తెలిపారు. గురువారం పీ4 మార్గదర్శి కార్యక్రమంలో భాగంగా దత్తత తీసుకున్న నాలుగో డివిజన్‌లో తన సొంత నిధులతో 25 బంగారు కుటుంబాలకు బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి శ్రీనివాసరెడ్డి, నాయకులు మామిడాల మధు, పొత్తూరి శైలజ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం బస్తాలు అందిస్తున్న డిప్యూటీ కమిషనర్ చెన్నుడు

జిల్లాలో 21 బార్లు కేటాయింపు

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: జిల్లాలో ఓపెన్ కేటగిరికి సంబంధించిన మొత్తం 21 బార్లకు ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ ద్వారా నోటిఫికేషన్ జారీ చేయగా.. 87 దరఖాస్తులు అందాయి. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన లాటరీ విధానం ద్వారా బార్లు కేటాయించారు. నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలోని 18 బార్లకు 2025-26 సంవత్సరానికి రూ. 10,12,50,000 లైసెన్స్ ఫీజుతో, కావలి మున్సిపాలిటీ పరిధిలో రెండు బార్లకు రూ. 82,50,000, ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒక బార్‌కు రూ. 26,25,000 లైసెన్సు ఫీజుతో కేటాయించారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఎం.శంకరయ్య, సహాయ కమిషనర్ పి.దయాసాగర్, అధికారులు ఎ.శ్రీనివాసులునాయుడు, జె.రమేష్, ఆర్.జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చోరీ సొత్తు స్వాధీనం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: మహిళ నుంచి దోచుకెళ్లిన బంగారు ఆభరణాలను సంతపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం నెల్లూరు నగర ఏఎస్పీ దీక్ష తన కార్యాలయంలో సంతపేట ఇన్‌స్పెక్టర్ వైవీ సోమయ్యతో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన వి.నరేష్ చెడు వ్యసనాలకు బానిసై దొంగగా మారాడు. గతేడాది నెల్లూరుకు వచ్చి రైల్వేస్టేషన్‌లో నెల్లూరు కుక్కల గుంటకు చెందిన ఓ మహిళతో పరిచయమైంది. ఆమెతో తరచూ ఫోనులో మాట్లాడుతూ రూ.6వేలు అప్పుగా తీసుకున్నాడు. డబ్బులు ఇస్తానని ఆగస్టు 27న నెల్లూరు రైల్వేస్టేషన్ రోడ్డులోని రాధాకృష్ణ లాడ్జి వద్దకు రమ్మని ఆమెకు ఫోన్ చేసి చెప్పాడు. ఆమె వెళ్లగా మత్తు మాత్రలు కలిపిన కూల్‌డ్రింక్‌ను తాగించాడు. స్పృహ కోల్పోవడంతో ఒంటిపై ఉన్న 130 గ్రాముల బంగారు ఆభరణాలను అపహరించుకెళ్లాడు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు అప్పట్లో సంతపేట పోలీసులు కేసు నమోదు చేశారు. సెప్టెంబరులో నిందితుడిని అరెస్టు చేసి 80 గ్రాముల బంగారు ఆభరణాలు, సెల్‌ఫోను స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన బంగారాన్ని వైజాగ్‌లోని ఓ బ్యాంకులో కుదువ పెట్టినట్లు వెల్లడించారు. దీంతో పోలీసులు వైజాగ్ వెళ్లి 50 గ్రాముల బంగారాన్ని ఈ నెల 2న స్వాధీనం చేసుకున్నారు. చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇన్‌స్పెక్టర్ వైవీ సోమయ్య, ఎస్సై బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుళ్లు సుబ్బారావు, కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, గోపి, అల్లాబక్షు, రఫిలను ఏఎస్పీ అభినందించారు.

పార్వీ సినిమాస్ (ఎం.ఐ) షెడ్యూల్ : స్క్రీన్ 2.. మన శంకర వరప్రసాద్ (తెలుగు) స్క్రీన్ 3. అనగనగా ఒక రాజు (తెలుగు), యుఫోరియా (తెలుగు)
పార్వీ సినిమాస్ (స్పైస్) స్క్రీన్..1. అనగనగా ఒక రాజు (తెలుగు), యుఫోరియా (తెలుగు) స్క్రీన్ 2. విత్ లవ్ (తెలుగు), హనీ (తెలుగు), మర్దానీ 3 (హిందీ) స్క్రీన్ 3. ఎర్రచీర (తెలుగు), బార్డర్ 2 (హిందీ), శ్రీ చిదంబరం గారు (తెలుగు) స్క్రీన్.4..బరాబర్ ప్రేమిస్తా (తెలుగు), స్కార్లెట్ (జపనీస్) స్క్రీన్.5.. మన శంకర వరప్రసాద్ (తెలుగు)
రైన్ సినిమా షెడ్యూల్ స్క్రీన్..1. హనీ (తెలుగు), విత్ లవ్ (తెలుగు) స్క్రీన్ 2. యుఫోరియా (తెలుగు), సుమతి శతకం (తెలుగు) స్క్రీన్ 3. మన శంకర వరప్రసాద్ (తెలుగు) స్క్రీన్.4.. శ్రీ చిదంబరం గారు (తెలుగు), ఆపరేషన్ పద్మ(తెలుగు)

దాతల సహకారంతో పాఠశాలల అభివృద్ధి

మాట్లాడుతున్న ఎస్ఎస్ఏ ఏపీసీ వెంకటసుబ్బయ్య

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విద్యాంజలి పోర్టల్‌లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు నమోదు కావాలని సమగ్రశిక్ష అభియాన్ ఏపీసీ డాక్టర్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. గురువారం నగరంలోని దర్గామిట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవోలు, రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ విద్యాంజలి 2.0 పోర్టల్‌లో నమోదు చేసుకొని దాతల సహకారంతో పాఠశాలలను అభివృద్ధి చేసేలా చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ముందుండాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంవో సుధీర్‌బాబు పాల్గొన్నారు.

ఏపీ జేఏసీ కార్యదర్శిగా చంద్ర

నెల్లూరు (వేదాయపాలెం), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీ జేఏసీ అమరావతి) కార్యదర్శిగా ఏపీ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ రాష్ట్ర అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం విజయవాడలో ఏపీ జేఏసీ అమరావతి కార్యవర్గ ఎన్నిక జరిగింది. అందులో ఈయన్ని ఎన్నుకున్నారు. జిల్లాకు చెందిన అగ్నిమాపక, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

వెంటనే అరెస్టు చేయాలి

నెల్లూరు(పద్మావతిసెంటర్): తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో భాగస్వామ్యం ఉన్న వారందరినీ వెంటనే అరెస్టు చేయాలని భాజపా నేత కె.అంజనేయరెడ్డి తెలిపారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

జాతీయ రహదారుల నిర్వహణ వేగవంతంపై ఎంపీ ఆరా

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ఏపీలో జాతీయ రహదారుల నిర్వహణను వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆరా తీశారు. గురువారం లోక్‌సభలో జాతీయ రహదారుల అంశంపై పలు ప్రశ్నలు వేశారు. అయిదేళ్లలో జాతీయ రహదారి విస్తరణలలో జరిగిన ప్రమాదాల వివరాలు తెలియజేయాలన్నారు. కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమాధానం ఇచ్చారు. ఏపీలో మెట్రో రైల్‌ప్రాజెక్టు ప్రతిపాదనలు వివరాలు తెలియజేయాలని కోరారు. దీనికి కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ సహాయ మంత్రి తోఖాన్‌సాహు సమాధానమిచ్చారు.

ప్రజలకు జవాబుదారీతనంగా పని చేస్తున్నాం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలనే 12 ఏళ్లుగా పని చేస్తున్నానని నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గురువారం నెల్లూరురూరల్ నియోజకవర్గం పరిధిలోని కలివెలపాలెంలో రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులను తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నెల్లూరురూరల్‌ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ విజయ్‌కుమార్, నాయకులు రవీంద్రరెడ్డి, గున్నయ్య, జలదంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్త వెల్లంటి గ్రామంలో రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

కాలువను పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కమిషనర్ నందన్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తెలిపారు. గురువారం ఏడో డివిజన్ తోటబడి, లక్ష్మీపురం, బాబావీధి, వీవర్స్ కాలనీ, రైతుబజారు రోడ్డు, మైపాడుగేటు తదితర ప్రాంతాల్లో కమిషనర్ వైవో నందన్, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని స్టోరు మిల్లు ప్రాంతం రవాణా సౌకర్యానికి అనుకూలంగా లేదని, వెడల్పు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, పలువురు అధికారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

లేఅవుట్ తనిఖీ

నెల్లూరు(టౌన్): నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ గురువారం 13వ డివిజన్ పద్మావతి గ్రీన్ సిటీ లేఅవుట్‌ను పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. లేఅవుట్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు, ప్లాన్ తదితర పత్రాలను తనిఖీ చేసి లేఅవుట్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏసీపీ వేణు, టీపీవో సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సుకు తరలిన నీటి సంఘాల అధ్యక్షులు

నెల్లూరు(పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరగనున్న సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశానికి జిల్లా నుంచి 920 మంది నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వంద మంది నీటిపారుదల శాఖ అధికారులు బస్సుల్లో బయలుదేరారు. రామలింగాపురం జలవనరుల శాఖ కార్యాలయం వద్ద బస్సులను జిల్లా నీటిపారుదల శాఖ ఎస్ఈ దేశినాయక్ జెండా ఊపి పంపించారు.

అన్న క్యాంటీన్‌లకు రూ.2లక్షలు అందజేత

సీఎంకు చెక్కును అందజేస్తున్న మస్తానయ్య

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం 76ఏళ్ల వయసులో సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు పనిచేస్తున్నారని మాజీ సర్పంచి, విక్రమ సింహపురి లెజెండ్రీ వాకర్ వుప్పు మస్తానయ్య తెలిపారు. సీఎంకి సంఘీభావంగా నగరంలోని 17వ డివిజన్ వడ్డిపాళెం శివాలయం నుంచి ఈనెల 1వ తేదీన మహా సంకల్ప సైకిల్ యాత్ర ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసం వరకు చేసినట్లు తెలిపారు. సీఎంను కలిసి అన్న క్యాంటీన్‌ల నిర్వహణకు రూ.2లక్షల విరాళం అందజేసినట్లు వివరించారు.

పనులన్నీ నాణ్యతగా చేస్తాం

నెల్లూరు(పొదలకూరురోడ్డు): సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారాయణ ఆశీస్సులతో రూరల్ నియోజకవర్గంలో రూ.25 కోట్లతో 240 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గురువారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబరులో కార్పొరేషన్‌కు చెందిన వివిధ విభాగాల అధికారులతో ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కమిషనర్ వైవో నందన్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ అత్యంత నాణ్యతతో పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

యూరియా.. ఏదయా!

నెల్లూరు గ్రామీణ మండల రైతుల ఆందోళన

న్యూస్‌టుడే, నెల్లూరు గ్రామీణం

పొలంలో చల్లేందుకు యూరియా సిద్ధం చేస్తున్న రైతులు

నెల్లూరు రూరల్ మండలంలో యూరియా కొరత నెలకొంది. రైతులకు సరిపడా అందక అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. 18 గ్రామ పంచాయతీలు ఉండగా.. రబీలో 17,112 ఎకరాల్లో వరిసాగు చేపట్టారు. మరో 200 ఎకరాల వరకు పత్తి, వేరుసెనగ తదితర పంటలు సాగు చేస్తున్నారు. 45కేజీల బస్తా రూ. 266.50. కొద్ది రోజులుగా సౌత్‌మోపూరు, కందమూరు, వెల్లంటి గ్రామాల పరిధిలో సొసైటీలు, ఆర్ఎస్‌కేల వద్ద యూరియా ఇవ్వడం లేదు. దీన్నే ఆసరాగా చేసుకుని కొందరు ప్రైవేటు దుకాణదారులు ధరలు పెంచి అమ్ముతున్నారు. ఈ గ్రామాల రైతులు పొదలకూరుకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. పలు దుకాణాల్లో రూ. 350 చొప్పున అమ్ముతున్నట్లు వాపోతున్నారు. యూరియా కావాలంటే కాంప్లెక్స్ ఎరువులు, దుక్కిపిండి కొనాలని కొర్రీలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రైవేటు డీలర్లతో చిక్కులు

నెల్లూరు రూరల్ మండలంలోని 21 గ్రామాల పరిధిలో 14 ఆర్ఎస్‌కేలు, 7 సొసైటీలు ఉన్నాయి. వీటి ద్వారా ఇప్పటి వరకు 3,078 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు మండల వ్యవసాయశాఖ లెక్కలు చెబుతున్నాయి. వీటితో పాటు ప్రైవేటుగా మరో 1500 మెట్రిక్ టన్నులు అమ్మకాలు జరిగి ఉంటాయని సమాచారం. ప్రస్తుతం పంటల సాగులో యూరియా అవసరం ఉంది. ఎమ్మార్పీ

దుకాణాల్లో రూ.350

పముజుల సురేష్, సౌత్‌మోపూరు

ప్రైవేటు దుకాణాల్లో యూరియా బస్తా రూ.350 చెబుతున్నారు. దుక్కిపిండి 20:20 బస్తా రూ.1450 చొప్పున కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తున్నారు. కందమూరులో ఆర్ఎస్‌కేల ద్వారా అందించాలి.

ఇబ్బందులు లేకుండా చేస్తాం

నాగమోహన్‌రెడ్డి, గ్రామీణ మండల వ్యవసాయాధికారి

ఇప్పటికే చాలావరకు రైతులకు యూరియా అందించాం. ప్రస్తుతం దిగుమతి అవుతోంది. దాన్ని సౌత్‌మోపూరుతో పాటు ఎక్కడ అవసరమో అక్కడకు పంపుతాం.

సరిపడా అందడం లేదు

జానా మస్తానయ్య, సౌత్‌మోపూరు

ప్రస్తుతం రైతులకు యూరియా అవసరం ఉంది. సరిపడా అందక ఇబ్బందులు పడుతున్నాం. సౌత్‌మోపూరు ప్రాంతంలో సమస్య అధికంగా ఉంది. అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలి.

వీబీ జీ రాంజీ చట్టంతో సమస్యలే

నెల్లూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని. వీబీ జీ రాంజీ చట్టాని రద్దు చేయాలని కోరుతూ సీపీఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం ధర్నా జరిగింది. ఎంపీడీవో శైలేంద్రబాబుకి వినతిపత్రం అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, ఆలూరి తిరుపాలు, రూరల్ మండల పార్టీ కార్యదర్శి పి.జనార్దన్‌లు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు ఉపాధిహామీ పథకం ఎంతో ఉపయోగపడిందన్నారు. అలాంటి చట్టాన్ని రద్దు చేసి వీబీ జీ రాంజీ చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గమన్నారు.

దొంగతనం కేసులో నిందితుడి అరెస్టు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: ఫొటోఫ్రేమ్ దుకాణంలో చోరీకి పాల్పడిన నిందితుడిని సంతపేట పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను గురువారం నగర ఏఎస్పీ దీక్ష తన కార్యాలయంలో సంతపేట ఇన్‌స్పెక్టర్ వైవీ సోమయ్యతో కలిసి వెల్లడించారు. నెల్లూరు రామ్మూర్తి నగర్‌కు చెందిన సాయికిషోర్ వినాయక హాలు సమీపంలో శుభమస్తు ఫొటో ఫ్రేమ్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఇటీవల దుకాణం పైకప్పు రేకులు పగులగొట్టి గుర్తుతెలియని దుండగులు రూ.20వేల నగదు అపహరించుకెళ్లారు. బాధితుని ఫిర్యాదు మేరకు సంతపేట పోలీసులు ఈ నెల 2న కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ వైవీ సోమయ్య ఎస్సై బాలకృష్ణ, సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఫోన్ నంబరు ఆధారంగా నిందితుడు ఇందుకూరుపేటకు చెందిన పాత నేరస్థుడు ఎన్.శివను నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డు వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.14వేలు స్వాధీనం చేసుకున్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

నెల్లూరు(నేర విభాగం): బుజబుజనెల్లూరు సమతా నగర్‌లో గోపి ఒంటరిగా ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత నెల 15 నుంచి కనిపించలేదు. ఆయన కుమార్తె శాలిని గురువారం వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

In the Court of the Principal Junior Civil Judge: Nellore.
O.S. No. 256 / 2024
Kurichetti Lakshmi Narayana - Plaintiff
Vs.
1. Penumadi Chandrasekhar and 3 others - Defendants
Notice
To,
D1. Penumadi Chandrasekhar S/o. Ayyanna, residing at Fathekhanpet, Nellore City.
D2. Angalakurthi Venkata Krishna Prasad, S/o. Kotaiah, residing at D.No. 25-1-940/1, 4th Street, Nethaji Nagar, Padmavathi Centre, Nellore City-4.
D4. Biradavolu Balarami Reddy S/o. Veera Reddy, residing at Kanupartipadu Village, Nellore Rural Mandalam, SPSR Nellore District.
[illegible] తే. 11-02-2026న [illegible]
ఎ.వి.మురళీ కృష్ణ, B.A., B.L.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

In the Court of the Principal Junior Civil Judge: Nellore.
I.A. No. 746 / 2025
O.S. No. 256 / 2024
Kurichetti Lakshmi Narayana - Petitioner/ Plaintiff
Vs.
1. Penumadi Chandrasekhar and others - Respondents/ Defendants
Ratakonda Kavitha (Proposed defendant is L.R. of 3rd defendant here in)
Notice
To,
R1. Penumadi Chandrasekhar S/o. Ayyanna, residing at Fathekhan Pet, Nellore City.
R2. Angalakurthi Venkata Krishna Prasad, S/o. Kotaiah, residing at D.No. 25-1-940/1, 4th Street, Nethaji Nagar, Padmavathi Centre, Nellore City-4.
R4. Biradavolu Balarami Reddy S/o. Veera Reddy, residing at Kanupartipadu Village, Nellore Rural Mandal, SPSR Nellore District.
O.S.No. 256/2024 [illegible] L.Rs [illegible] తే. 11-02-2026న [illegible]
ఎ.వి.మురళీ కృష్ణ, B.A., B.L.,
పిటీషనరు తరపు న్యాయవాది, నెల్లూరు.

IN THE COURT OF PRL DISTRICT JUDGE:: AT KHAMMAM
O.S.No 5 of 2021
Between:
Dhanala Venkateswarlu (Died) (Plaintiff) & 3 others .... Petitioners/Plaintiffs
And
Dhanala Peraiah & 4 others .. Respondents/Defendants
To,
Ratakonda Venkata Ratnaiah, S/o. Ramaiah, Age: 57 years, Occ: Agriculture, R/o. H.No: 2-6, Gazetted Officers Colony, Kothuru, Nellore, A.P.
NOTICE
Take Notice that you are impleaded as Defendant No.5 in the above suit. the above suit is posted to 13-02-2026 for your appearance. you are Defendant No.5 in the suit. You may appear either in person or through your Counsel/s by 10.30 A.M. before the above Hon'ble Court on that day, failing which you shall be set exparte and the suit shall be decided by the above Hon'ble Court in your absence, as per merits.
(By the order of Court)
Sd/- Kolipaka Ramesh Kumar
B.Sc, L.L.B., Advocate
KHAMMAM Dt.05-02-2026 H.No.10-4-74, Mamillagudem, Khammam-507001

8న ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగువారి ప్రియ పత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ- మీటీవీ' అంటూ మూడు దశాబ్దాలుగా ఈటీవీని తెలుగు ప్రజలు ఆదరిస్తున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @ 50, ఈటీవీ @ 30 వసంతాల వేడుకలను అనంతపురం వేదికగా జరుపుకోబోతోంది. ఈనెల 8న అనంతపురం జేఎన్‌టీయూ కాలేజ్ గ్రౌండ్స్‌లో ఈ వేడుకలు సాయంత్రం 6గంటల నుంచి జరగనున్నాయి. సినీ గీతాలు, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. ప్రముఖ గాయని సునీత, ప్రముఖ బ్యాండ్ సంగీత దర్శకులు వీరితో పాటు వందేమాతరం శ్రీనివాస్, రోహిత్, దీపు, మోహన భోగరాజు, శ్రీలలిత తమ గానంతో ఉర్రూతలూగించనున్నారు. జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది పంచ్ డైలాగ్‌లతో కడుపుబ్బా నవ్వించనున్నారు. ఢీ ఫేమ్ అభి మాస్టర్, సాకేత్ డ్యాన్స్‌లతో హోరెత్తించనున్నారు. బుల్లితెర ప్రయోక్త, సినీ నటుడు ప్రదీప్ యాంకర్‌గా వ్యవహరిస్తారు. అద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి.

7న పాస్‌ల పంపిణీ

ఫిబ్రవరి 7న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జేఎన్‌టీయూ కాలేజీ గ్రౌండ్స్ వద్ద పరిమిత సంఖ్యలో పాస్‌లు పంపిణీ చేస్తారు. అంతేకాదు పాస్‌లతోపాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్‌బ్యాండ్‌లను ధరించిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

పశుఔషధి కేంద్రాలు ఏర్పాటు చేయండి

పుట్టపర్తి: జిల్లాలో పశు ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ కమిటీ సభ్యులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో పశు ఔషధి కేంద్రాలపై జిల్లా ప్రథమ సాంకేతిక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. రైతులకు పశుఔషధాలు సకాలంలో అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని సూచించారు. జాబితాను సిద్ధం చేయడానికి వెటర్నరీ వైద్యుల ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

మర్రిమాను చెంతన ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

14 నుంచి శివరాత్రి ఉత్సవాలు

నంబులపూలకుంట: ప్రపంచ ప్రసిద్ధ తిమ్మమ్మమర్రిమాను ప్రాంగణంలో ఈనెల 14, 15, 16వ తేదీల్లో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. తిమ్మమ్మమర్రిమానును ప్రత్యేక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ మేరకు ఏర్పాట్లను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.

కొను గోల్‌మాల్!

✧ ఐసీడీఎస్‌లో సక్షం సామగ్రి తీరు

ఈనాడు, పుట్టపర్తి: అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాల మెరుగు కోసం కేంద్ర ప్రభుత్వం సక్షం పథకాన్ని అమలు చేస్తోంది. పథకం రెండో విడతలో భాగంగా ఉమ్మడి అనంత జిల్లాకు రూ.64.75 లక్షలు మంజూరయ్యాయి. శ్రీసత్యసాయి జిల్లాలో 154 అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిక చేశారు. రూ.19,200 ఖర్చుతో ఒక్కో కేంద్రానికి స్టీలు సామగ్రి పంపిణీ చేసేందుకు రూ.29.56 లక్షలు మంజూరు చేశారు. డిస్ట్రిక్ట్ పర్చేజింగ్ కమిటీ (డీపీసీ) ద్వారా అనుమతి తీసుకుని టెండర్లు పిలిచి.. సరఫరా బాధ్యతలు అప్పగించాలి. కలెక్టర్ ఆమోదం తెలిపారంటూ అనంతపురంలో సరఫరా చేసిన గుత్తేదారుకే బాధ్యతలు అప్పగించారు.

నిధులు విడుదలలో.. పీడీ కార్యాలయం నుంచి గతేడాది నవంబరు 25న డీడీఓ ఖాతాకు రూ.60 వేలు, డిసెంబరు 1న రూ.50 వేలు, అదే నెల 8న ఓ గుత్తేదారు సంస్థకు రూ. 1,40,000, 29న మరో గుత్తేదారు సంస్థకు రూ. 7,58,585 బదిలీ చేశారు. ఎందుకు చేశారో తెలియడం లేదు. కాగా ఇద్దరు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇద్దరు ప్రైవేట్ వ్యక్తుల బ్యాంకు ఖాతాలకూ నిధులు బదిలీ జరిగినట్లు ఆరోపణలున్నాయి.

అనుమానాలెన్నో..

టెండరు దాఖలు చేయడానికి సమయం లేదని.. ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా అక్కడ టెండరు దక్కించుకున్నవారికి సరఫరా బాధ్యతలు ఇచ్చే వెసులుబాటు ఉందని ఐసీడీఎస్ పీడీ చెబుతున్నారు. సక్షం నిధులు ఆగస్టు, సెప్టెంబరులోనే మంజూరైనప్పుడు జనవరి వరకు ఎందుకు వేచివున్నారు? ఏదైనా కారణం ఉంటే.. అనంతపురంలో ఎలా టెండర్లు పిలిచారు? అక్కడ ఎలా సరఫరా చేశారు? ఇక్కడెందుకు చేయలేకపోయారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

శ్రీసత్యసాయి జిల్లాలో..

అంగన్‌వాడీ కేంద్రాలు	2,824
గర్భిణులు, బాలింతలు	16,866
6 నెలల నుంచి 3 ఏళ్లలోపు పిల్లలు	50,209
3 నుంచి 6 ఏళ్లలోపు వారు	48,989

ఓ అంగన్‌వాడీ కేంద్రానికి పంపిణీ చేసిన సామగ్రి

నిబంధనల మేరకే చేశాం

సక్షం పథకం కింద అంగన్‌వాడీ కేంద్రాలకు నిబంధనల మేరకే సామగ్రి కొనుగోలు చేశాం. సమయం లేనందువల్ల నిధులు మురిగిపోకూడదన్న ఉద్దేశంతో ఉన్నతాధికారుల అనుమతితో కొనుగోలు చేశాం. నిధుల బదిలీని పారదర్శకంగానే చేశాం. మరో నాలుగు జిల్లాల్లోనూ ఇలాగే చేశారు.

\- ప్రమీల, ఐసీడీఎస్ పీడీ

ఏమి ఇచ్చారో..

అనంత జిల్లాలో ఖరారైన టెండరు ప్రకారం 13 రకాల వస్తు సామగ్రిని అందజేయాలి. నాణ్యతగా.. ఐసీడీఎస్ పేరు, లోగోతో ఇవ్వాలి. ఏపీ వస్తువుల సరఫరా చేశారో సీడీపీఓలు పరిశీలించి, అన్నీ సక్రమంగా ఉంటే.. స్టాక్ ఎంట్రీ రిజిస్టర్‌లో నమోదు చేసి సంతకాలు పెట్టాలి. ఆ తర్వాత సదరు గుత్తేదారుకు బిల్లులు చెల్లించాలి. ఇక్కడ ముందుగానే బిల్లులు చెల్లించేశారు. అంతేకాదు.. కేంద్రాల వరకు వారే చేర్చాలి. ఇక్కడ ఐసీడీఎస్ ప్రాజెక్టుల గోదాములకు చేర్చి వెళ్లిపోయారు. ఏమి ఇచ్చారో అన్న వివరాలు చాలామంది సీడీపీఓలకు తెలియకపోవడం గమనార్హం.

● బియ్యం నిల్వ చేసుకునే డ్రమ్ములు 50, 20, 15, 10 కిలోల చొప్పున ఇవ్వాలి. వాటికి తప్పనిసరిగా కింద చక్రాలు ఉండాలి. కానీ వేటికీ లేవు. అందులోనూ 50 కిలోల స్టీల్ డ్రమ్ములు ఇవ్వలేదని తెలిసింది.

భోజనం బిల్లుల ఆమోదానికి కక్కుర్తి

✧ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అధికారి

కదిరి పట్టణం: భోజనం బిల్లులు ఆమోదించేందుకు ఓ వార్డెన్ నుంచి లంచం తీసుకుంటున్న సంక్షేమశాఖ సహాయ అధికారిని ఏసీబీ అధికారులు గురువారం వలపన్ని పట్టుకున్నారు. కదిరి బీసీ సంక్షేమశాఖ సహాయఅధికారి బాలాజీ గాండ్లపెంట వసతిగృహం బిల్లులను ఆమోదించడానికి వార్డెన్ లక్ష్మీనారాయణను రూ. 18 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో వార్డెన్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఆతర్వాత బాలాజీని కలిసి రూ.15 వేలు ఇవ్వగలనని విజ్ఞప్తి చేశారు. ఏసీబీ అధికారుల సూచన మేరకు వార్డెన్, అధికారి బాలాజీ ఇంటికి వెళ్లి లంచం ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి, సీఐలు రామకృష్ణయ్య, మోహన్‌ప్రసాద్, హమీద్, జయమ్మ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ.15 వేలు స్వాధీనం చేసుకొని వార్డెన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ చెప్పారు. నిందితుడిని కర్నూలు ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు.

స్వాధీనం చేసుకున్న నగదు, నిందితుడు బాలాజీ

రాయచోటిలోని ఇంట్లో సోదాలు

రాయచోటి: ఏఎస్‌డబ్ల్యూవో బాలాజీ స్వస్థలమైన రాయచోటిలోనూ అనిశా అధికారులు విస్తృతంగా సోదాలు చేశారు. పట్టణంలోని కొత్తపేట చలపతి వీధిలోని ఆయన నివాసానికి అనిశా సీఐ జయమ్మ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది సాయంత్రం 5 గంటలకు వచ్చారు. రాత్రి 11 గంటల వరకు సోదాలు కొనసాగించారు. ఇప్పటివరకు రూ.20 లక్షల నగదు, సుమారు 15 తులాల బంగారం, మూడు కిలోల వెండి స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు స్థిరాస్తి పత్రాలు కొన్ని దొరకడంతో వాటిని నిశితంగా పరిశీలిస్తున్నారు. ఎక్కడెక్కడ ఆస్తులు ఉన్నాయి. . తదితర వివరాలన్నీ ఆరా తీస్తున్నారు.

తమలపాకు.. ఊరంతా పండింది

✧ తోటల సాగుతో జీవనోపాధి

తోటలో ఆకులు కోస్తున్న రైతు చలపతి

తనకల్లు, న్యూస్‌టుడే: ఆ గ్రామాల్లో ప్రతి ఇంటికి తమలపాకు తోటే జీవనోపాధి. ఒక్కో కుటుంబం 20 నుంచి 50 సెంట్ల విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ సుదీర్ఘకాలంపాటు పంటను పండిస్తున్నారు. ప్రస్తుతం ధర ఆశాజనకంగా ఉండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమలపాకుల సాగులో 60 సంవత్సరాలకుపైగా అనుభవం ఉన్న తనకల్లు మండలం దిగువచెక్కవారిపల్లి, నల్లచెరువు మండలం మారిశెట్టిపల్లి గ్రామాల రైతుల గురించి ఆదర్శనీయ కథనం.

మండలం	గ్రామం	సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)
తనకల్లు	దిగువచెక్కవారిపల్లి	10
నల్లచెరువు	మారిశెట్టిపల్లి	17

కట్ట ధర రూ.30 పలికిన సమయంలో కూలీల ఖర్చు కూడా దక్కదు. ఏడాదికి రెండుసార్లు పశువుల ఎరువు, ఒకసారి చెరువు మట్టి వేయడంతో పంట నాణ్యత బాగా వచ్చి దిగుబడి పెరుగుతుందని రైతులు చెబుతున్నారు. వర్షాల వల్ల తోట దెబ్బతిన్న సమయంలో వదిలేయాల్సి రావడంతో ఆ ఏడాదంతా నష్టం జరుగుతుంది. తరువాతి ఏడాది సస్య రక్షణ చర్యలతో మళ్లీ మొదలవుతుంది. ఆకుతోటలకు నీటి వసతి ముఖ్యం. కదిరి నియోజకవర్గంలోని చెర్లోపల్లి జలాశయం నుంచి కృష్ణాజలాలు దిగువచెక్కవారిపల్లిలో 360 ఎకరాల ఆయకట్టు కలిగిన కొక్కెర్లకుంటకు చేరుతుండటంతో నీటి సమస్య తీరిందని రైతులు చెబుతున్నారు.

చిత్తూరు, కర్ణాటక ప్రాంతాల్లో గిరాకీ

కార్పాకు అనే రకం తమలపాకులను రైతులు సాగు చేస్తున్నారు. మొక్క నాటిన రెండేళ్లకు కోత మొదలవుతుంది. 50 సెంట్ల విస్తీర్ణంలో 15 మోపుల దిగుబడి వస్తుంది. నెలకోసారి ఆకులను కోసి అన్నమయ్య జిల్లా మదనపల్లి సంతకు తరలిస్తారు. అక్కడి నుంచి కర్ణాటక రాష్ట్రం చింతామణి, శ్రీనివాసపురంతోపాటు పుత్తూరు, పుంగనూరు, పలమనేరు ప్రాంతాల్లో మంచి గిరాకీ ఉంటుంది. దిగువచెక్కవారిపల్లిలో 450కి పైగా మారిశెట్టిపల్లిలో వంద కుటుంబాలు జీవిస్తుండగా 80 శాతంపైగా కుటుంబాలు తోటలతో ఉపాధి పొందుతున్నారు.

జంప్‌రోప్ ఆటలో.. దూకుడు

● అంతర్జాతీయ పోటీల్లో విద్యార్థి సత్తా

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: పేదరికం. . ఆటలాడేందుకు కనీస సౌకర్యాలు లేవు. అరకొర శిక్షణతో ఆ కుర్రాడు జంప్‌రోప్ క్రీడలో దూసుకెళ్తున్నాడు. పతకాలు, ప్రశంసలు అందుకొని అంతర్జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటాడు. నల్లమాడకు చెందిన తాహిర్ ఒక ప్రైవేట్ పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్నాడు. తల్లి మెహతాజ్ మిషన్ కుడుతూ కుమారుడ్ని చదివిస్తున్నారు. ఆటల్లో ప్రోత్సహిస్తున్నారు. మూడేళ్ల కిందట జంప్‌రోప్‌లో తాహిర్ ప్రతిభను గుర్తించిన కోచ్ హనీఫ్ మెలకువలు నేర్పి శిక్షణ ఇచ్చారు. ఆ తర్వాత జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో నాలుగు పతకాలు సాధించాడు. నంద్యాల జిల్లా మిడుతూరులో జరిగిన పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం అందుకొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. మహారాష్ట్రలోని శిర్డీ, నాసిక్, మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని, ఇండోర్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో వరుసగా 4 బంగారు పతకాలు సాధించి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. 2024 జులైలో జపాన్‌లోని కవాసాకిలో జరిగిన ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లో 11వ స్థానం సాధించాడు. గతేడాది జనవరిలో నేపాల్‌లో జరిగిన సౌత్ ఏషియన్ జంప్‌రోప్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని వెండి పతకం సాధించాడు.

తాహిర్

అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనాలంటే ఖర్చుతో కూడుకున్నది. జపాన్, నేపాల్‌కు అమ్మ అప్పు చేసి పంపింది. ప్రోత్సాహమిచ్చి, శిక్షణనిస్తే దేశానికి మరిన్ని పతకాలు సాధిస్తానని తాహిర్ ధీమా వ్యక్తం చేశాడు.

అనంత గర్భంలో అరుదైన ఖనిజాలు

● రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్‌తో ఊపందుకోనున్న అన్వేషణ

ఈనాడు, అనంతపురం: ఒకప్పుడు రతనాల సీమగా పేరుగాంచిన ప్రాంతం క్రమంగా రాళ్లసీమగా మారిందని చరిత్రకారులు చెబుతుంటారు. రత్నాల కంటే విలువైన ఖనిజ సంపద అనంత గర్భంలో దాగుంది. బంగారం, వజ్రాలు, ఇనుము వంటి ఖనిజ నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్‌లో ఏపీకి స్థానం లభించడంతో ఉమ్మడి జిల్లాలో ఖనిజాన్వేషణ ఊపందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఎన్‌జీఆర్‌ఐ పరిశోధనలు

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ 2023లో అనంతపురంలోని వివిధ ప్రాంతాల్లో పరిశోధనలు చేసింది. లాంథనం, సిరియం, ప్రాసోడైమియం, నియోడైమియం, స్కాండియం, నియోబియం, జిర్కోనియం తదితర ఖనిజాలను కనుగొన్నారు. వాటిని స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, ఎయిర్‌క్రాఫ్ట్స్, విండ్ టర్బైన్లలో ఉపయోగిస్తారు.

విరివిగా లిథియం..

అరుదుగా లభించే లిథియం నిక్షేపాలను తాడిమర్రి సమీపంలో కనుగొన్నారు. తురకవారిపల్లి, దాడితోట, కడప జిల్లాలోని పార్నపల్లె, లోపటనూతల ప్రాంతాల్లో జరిపిన పరిశోధనల్లో లిథియం బయటపడింది. 18 పీపీఎం నుంచి 322 పీపీఎం (పార్ట్ పర్ మిలియన్) మోతాదులో లిథియం నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. బ్యాటరీలు, మొబైల్ ఫోన్లు, డిజిటల్ కెమెరాలు, విద్యుత్తు వాహనాల తయారీలో లిథియంను ఎక్కువగా వాడుతున్నారు.

కొనసాగుతున్న సర్వే

అనంత జిల్లాలోని కళ్యాణదుర్గం, పెద్దవడుగూరు, రాయదుర్గం, తాడిపత్రి, శ్రీసత్యసాయి జిల్లాలోని తాడిమర్రి, ముదిగుబ్బ, కదిరి ప్రాంతాల్లో ఖనిజాన్వేషణ ఊపందుకుంది. అటమిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లోరేషన్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ హెలికాప్టర్ సర్వేతో పాటు క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేస్తున్నారు.

87 గ్రామాల్లో భూ రీసర్వే పూర్తి

బుక్కపట్నం, న్యూస్‌టుడే: శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 87 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి పాసు పుస్తకాలు మంజూరు చేశాం. ప్రస్తుతం మరో 41 గ్రామాల్లో రీసర్వే చేస్తున్నట్లు జేసీ మౌర్యభరద్వాజ్ పేర్కొన్నారు. రైతుల భూహక్కులకు సరైన సర్వేనంబర్లు, విస్తీర్ణంతో పట్టాదారు పాసుపుస్తకాలను అందించడమే లక్ష్యమని తెలిపారు. బుక్కపట్నం తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆర్డీఓ సువర్ణతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు దస్త్రాలను పరిశీలించారు. మండలంలో 3వేల ఎకరాలు మిగులు భూములు ఉన్నట్లు పేర్కొన్నారు. వాటిని సరిచేసి, హక్కుదారులకు సరైన ఆధారాలతో రికార్డుల్లో నమోదు చేయాలని జేసీ ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్త్రీశక్తి రద్దీకి అనుగుణంగా కొత్తగా ఈ-బస్సులు

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: స్త్రీ శక్తి ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుగుణంగా ఈ-బస్సులు జూన్, జులై నెలలో రాబోతున్నాయని ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూలనాగరాజు పేర్కొన్నారు. గురువారం అనంతపురంలో 30 ఏళ్ల తర్వాత జిల్లా ప్రజారవాణా అధికారి కార్యాలయం నూతన భవన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో 750 కొత్త బస్సులు వస్తున్నాయని కడప జోన్ పరిధి అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాల్లో 250 బస్సులు కొత్తవి వస్తున్నాయన్నారు. ఇందులో ఎక్కువగా తిరుపతికి కేటాయిస్తారన్నారు. ప్రయాణ ప్రాంగణాల్లో సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో జోన్ పరిధిలో రూ.20 కోట్ల నిధులతో పలు నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు చేపట్టనున్నామన్నారు. వైకాపా ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చొరవతో 600 మందికి ఎంప్లాయిస్ మెడికల్ అన్‌ఫిట్ విషయంలో న్యాయం చేయడంతో 2వేల కుటుంబాలకు ప్రయోజనం చేకూరే చర్యలు చేపట్టిందన్నారు.

ఆర్‌ఎం కార్యాలయ నిర్మాణానికి పూజ చేస్తున్న ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

వీనులవిందుగా సంగీతగాన కచేరి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి కీర్తిస్తూ విద్యార్థులు సంగీత గాన కచేరి నిర్వహించారు. గురువారం సాయికుల్వంత్ మందిరంలో సంగీత కళాశాల విద్యార్థులు "సాయి శివ నమస్తు" పేరుతో సంగీతగాన కచేరి నిర్వహించి, భక్తులను మంత్రముగ్ధులను చేశారు. సాయి, శివ సంగీత గీతాలాపనతో మార్మోగిపోయింది. భక్తిగీతాలను విద్యార్థులు శ్రావ్యంగా ఆలపించారు. బాబా మహాసమాధిని దర్శించుకున్నారు.

కేసులు వేలల్లో.. జరిమానా రూ.కోట్లలో!

● తలనొప్పిగా మారిన విద్యుత్తు చోరులు

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతుండటం అధికారులకు తలనొప్పిగా మారింది. నిబంధనల ప్రకారం సర్వీసు తీసుకోకుండా అడ్డదారుల్లో కరెంటు వాడుకుంటున్నారు. చౌర్యాన్ని నివారించేందుకు విద్యుత్తు, విజిలెన్స్ అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేసి చౌర్యానికి పాల్పడుతున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయటంతో పాటు జరిమానా విధిస్తున్నారు.

● ఒకే వ్యక్తి రెండుసార్లు చౌర్యానికి పాల్పడినట్లు గుర్తిస్తే సదరు యజమానిపై కేసు నమోదు చేసి జైలుకు పంపేలా నిబంధనలు ఉన్నాయి. తీగలకు నేరుగా వైర్లు తగిలించుకుని వాడుకోవటం, గృహసర్వీసులు తీసుకుని వాణిజ్యానికి వాడటం, మీటర్ ఉన్నప్పటికీ వైర్లు బైపాస్ చేసి రీడింగ్ తిరగకుండా చేయటం, వ్యవసాయ సర్వీసును వాణిజ్యానికి వాడుకోవటం, ఇలాంటి తదితర మార్గాల ద్వారా విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్నారు.

శ్రీసత్యసాయి జిల్లాలో గత ఏడాది కేసుల వివరాలిలా..

అంశం	కేసులు	జరిమానా
మీటర్ తిరగకుండా..	2354	రూ.1.09కోట్లు
కొక్కీలు తగిలించటం	3320	రూ.94లక్షలు
మాల్‌ప్రాక్టీస్	468	రూ.29లక్షలు
అదనపులోడు	2599	రూ.2.28కోట్లు
బ్యాక్‌బిల్లింగ్	148	రూ.56లక్షలు
మొత్తం కేసులు	8919	రూ.5.11కోట్లు

పుట్టపర్తి నుంచి పులివెందులకు ప్రత్యేక బస్సు సర్వీసు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నుంచి పులివెందులకు ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజారవాణాధికారి మధుసూదన్ తెలిపారు. బస్సు రోజు ఉదయం 10.20 గంటలకు పులివెందులలో బయలుదేరి ముదిగుబ్బ మీదుగా మధ్యాహ్నం 12.55 గంటలకు పుట్టపర్తి చేరుకుంటుంది. మధ్యాహ్నం 1.30 గంటలకు పుట్టపర్తిలో బయలుదేరి, ముదిగుబ్బ మీదుగా సాయంత్రం 5 గంటలకు పులివెందులకు చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఈ సర్వీసును ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ERA INTERNATIONAL SCHOOL
Bellary Road, Rachanapalli (V), Anantapur-515004, Andhra Pradesh, India
Email: eraiscareer@gmail.com
WALK-IN-INTERVIEW
EXECUTIVE OFFICERS/PROS
A leading institution providing excellent education since a decade is looking for dynamic and result -oriented Marketing Executive Officers/Public Relations Officers (PROs) to join our school admissions & outreach team
Location : ANANTAPUR
District Salary: 15 K to 30K + Incentives + Food
Responsibilities:
Lead Local Promotional Campaign
Coordinate School Visits & Parent Interactions
Manage Apartment & Community Engagement Drives
Interested candidates may WALK-IN along with all Original Certificates at ERA INTERNATIONAL SCHOOL Bellary Road, Rachanapalli (V), Anantapur-515004. on 08-02-2026 (Sunday)
Interested Candidates may call or Whatsapp 70953 99991

వంతెన.. ప్రమాదం చెంతన

నార్పల మండలం బి.పప్పూరు గ్రామంలోని ప్రధాన రహదారిపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరింది. రోజూ వందలాది మంది ప్రయాణించే వంతెన పగుళ్లిచ్చి గుంతలతో నరకప్రాయంగా మారింది ప్రధానంగా భారీ వాహనాలు, పాఠశాల బస్సులు, రైతులు ఈ మార్గాన్ని తప్పనిసరిగా ఉపయోగించాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెనను బాగు చేయాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, నార్పల

పురిటి బిడ్డలకు ఆధునిక వైద్యం

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: పుట్టిన పిల్లలకు ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తే తల్లిదండ్రులు పడే ఆందోళన అంతా ఇంతా కాదు. పుట్టిన నెలలోపు పిల్లల్లో సమస్య తలెత్తితే ఆధునిక వైద్యం ఎక్కడ అందుబాటులో ఉందో తెలియక ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్లి రూ.వేల నుంచి రూ.లక్షల వరకూ ఖర్చు చేసుకుంటున్నారు. ఇందుకోసం అప్పులు చేయాల్సిన దయనీయ పరిస్థితి. ఇలాంటి చికిత్స అందించేందుకు అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్పెషల్ న్యూ బార్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సీయూ) ప్రత్యేక విభాగం ఉంది. ఇక్కడ ఆధునిక వైద్యచికిత్స ఉచితంగా అందించి చిన్నారులకు వైద్యులు ఊపిరి పోస్తున్నారు. పేదవర్గాల వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతోంది.

50 పడకలతో..

పుట్టిన నెలలోపు చిన్నారులకు ఆరోగ్య సమస్యలున్నా (ఎస్ఎన్‌సీయూ)లో ఆధునిక యంత్రాల ద్వారా చికిత్స అందిస్తున్నారు. విభాగంలో 50 వార్మర్స్ ఉన్న పడకలు, ఐదు వెంటిలేటర్, హైఫ్రీక్వెన్సీ నేజల్ క్యానులా (హెచ్ఎఫ్ఎన్‌సీ) బబుల్ సీయాపాప్ మిషిన్లు ఉన్నాయి. ఇందులో గత ఏడాది 2453 మంది చిన్నారులకు వైద్యచికిత్సలు అందించి వారికి ప్రాణం పోశారు.

ఏఏ చికిత్సలు అందుబాటులో..

నెలలోపు ఉన్న చిన్నారులందరికీ ఎస్ఎన్‌సీయూలో వైద్యచికిత్సలు అందిస్తారు. బరువు తక్కువ పిల్లలు, పురిటి బిడ్డలు, పుట్టిన తరువాత ఏడవని పిల్లలు, జాండీస్, ఆయాసం, రక్తం ఇన్‌ఫెక్షన్ వంటి సమస్యలున్న వారికి చికిత్సలు అందిస్తున్నారు.

✦ ఈ విభాగం 24 గంటలు పని చేస్తుంది. ఆరుగురు వైద్యులు ఉండగా 26 మంది నర్సులు పనిచేస్తున్నారు. హెచ్‌వోడీ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ దీన్‌కుమార్, వైద్యులు దినకర్, శ్రీధర్, హరిణి, నవీణ్, హారతి చిన్నారులను రొటేషన్ పద్ధతిలో పర్యవేక్షిస్తున్నారు.

✦ చిన్నారులు కోలుకున్న తరువాత వారికి ఇచ్చే మందులు ఉచితం. ఇవే సేవలు ప్రైవేట్ వైద్యశాలలో పొందాలంటే రోజులను బట్టి చిన్నారులు కోలుకునే వరకూ రూ.30వేల నుంచి రూ.2 లక్షల వరకూ అవుతోంది.



ఎస్ఎన్‌సీయూలో వార్మర్స్‌పై చికిత్స పొందుతున్న చిన్నారులు

ప్రత్యేక యంత్రం

ఎస్ఎన్‌సీయూలో రూ.10 లక్షలు విలువ చేసే న్యూయోథర్మ్ కూలింగ్ మిషిన్ ఉంది. పుట్టిన తరువాత ఏడవని పిల్లలను ఆరు గంటలలోపు మిషిన్ ద్వారా చికిత్సలు అందిస్తే త్వరగా కోలుకుంటారు. ఇప్పటివరకూ ఆరుగురు చిన్నారులకు యంత్రం ద్వారా సేవలు అందించారు.

(c) eenadu

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 1,009 మంది హాజరు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షా కేంద్రాలను రాష్ట్ర ఇంటర్ పరీక్షల బోర్డు అబ్జర్వర్ సౌజన్య గురువారం పరిశీలించారు. జిల్లాలో 16 కళాశాలల్లో జనరల్, ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు సజావుగా జరిగాయని డీఐఈవో చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు. ఉదయం పరీక్షకు 484 మందికిగాను 480 మంది హాజరవగా నలుగురు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 535 మందికి 529 మంది హాజరవగా ఆరుగురు గైర్హాజరయ్యారని డీఐఈవో తెలిపారు. రాష్ట్ర అబ్జర్వర్ కొత్తచెరువు, హిందూపురం, పుట్టపర్తిలోని పరీక్ష కేంద్రాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు.

ప్రాణవాయువు ఆగిపోయింది..!

● కదిరి ప్రాంతీయ వైద్యశాలలో పని చేయని ఆక్సిజన్ ప్లాంటు ● సిలిండర్లే దిక్కు

ఆసుపత్రి ప్రాంగణంలోని ఆక్సిజన్ ప్లాంటు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి ప్రాంతీయ వైద్యశాలలో ఆక్సిజన్ ప్లాంటు చిన్న మరమ్మతుల కారణంగా పని చేయడం లేదు. ప్రాణవాయువు కోసం సిలిండర్లపైనే ఆధారపడాల్సి వస్తోంది. కదిరి పరిసరాల్లోని పది మండలాల రోగులు అత్యవసర, సాధారణ జబ్బులకు వైద్యం కోసం ఈ ఆసుపత్రికే వస్తుంటారు. వంద పడకల సామర్థ్యం కలిగిన ఆసుపత్రిలో రోజూ 60 నుంచి 100 మంది వరకు ఇన్‌పేషెంట్లు ఉంటారు. వీరిలో శ్వాసకోశ సంబంధ సమస్యలతో బాధపడేవారికి విధిగా ఆక్సిజన్ అవసరం.

మరమ్మతుల్లో నిర్లక్ష్యం

2020లో ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంటు ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి వార్డుల్లోకి పైపుల ద్వారా ఆక్సిజన్ సరఫరా అయ్యేలా ఏర్పాటు చేశారు. రెండేళ్ల నుంచి ప్లాంటు పని చేయడం లేదు. సాంకేతిక సమస్య వల్ల మరమ్మతుకు గురైంది. ఫలితంగా సిలిండర్లపైనే ఆధారపడాల్సి వస్తోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

ఆర్.ఎం.ఓ డాక్టర్ హుసేన్ ఏమన్నారంటే..

ప్లాంటుకు సంబంధించిన బ్యాటరీలో సాంకేతిక సమస్య వల్ల పని చేయడం లేదు. ఈ విషయాన్ని గుత్తేదారుడి ద్వారా టెక్నికల్ టీమ్‌కు పలుమార్లు తెలియజేశాం. ఆక్సిజన్ ప్లాంటు పని చేయకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

'కల్తీనెయ్యి బయటపడటంతో వైకాపాలో వణుకు'

మాట్లాడుతున్న మంత్రి సవిత

పెనుకొండ, న్యూస్‌టుడే: మహాప్రసాదం తిరుపతి లడ్డూలో కల్తీనెయ్యి కలిసిందనే విషయం బట్టబయలవ్వడంతో వైకాపాలో వణుకు మొదలైందని, ఇందులోంచి బయటపడేందుకు బూతులు తిడుతూ డైవర్షన్ రాజకీయాలకు జగన్ తెరతీశారని మంత్రి సవిత విమర్శించారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కాలికాల ఊరూరా తిరుగుతూ కాపులను మభ్యపెట్టి ఓట్లు దండుకుని నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుమీద తప్పులు చేసి కేసుల్లో ఇరుక్కున్నపుడు కులాల కార్డులు ఉపయోగిస్తూ చేస్తున్న చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైకాపా శ్రేణులను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీనెయ్యి కేసులో చట్టం తనపని తాను చేసుకుపోతుందని, సుప్రీంకోర్టు పరిధిలోని వ్యవహారంలో తాము జోక్యం చేసుకోలేదన్నారు. రాయలసీమ సస్యశ్యామలం చేయాలని అన్న ఎన్టీఆర్ సంకల్పిస్తే ఆయన ఆశయ సాధన కోసం సీఎం చంద్రబాబు నిరంతరం శ్రమించారన్నారు. 2014-19 మధ్య సీమలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12వేల కోట్లు వెచ్చించారని గుర్తుచేశారు. ప్రస్తుతం 19నెలల కాలంలోనే రూ.8వేల కోట్లు వెచ్చించారన్నారు. శ్రీకృష్ణదేవరాయలు తవ్వించిన చెరువుల్లో నీళ్లు నింపిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. ఐదేళ్ల అధికారంలో ఉన్న జగన్ రాయలసీమకు చేసిందేమీ లేదన్నారు. ఒక్క జలాశయంగాని, ఓ కాలువగాని నిర్మించలేదని, జగన్ రాయలసీమ ద్రోహి అని మండిపడ్డారు. ఈ విషయంపై జగన్, వైకాపా శ్రేణులను ప్రజలు నిలదీయాలని మంత్రి పిలుపునిచ్చారు.

సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'అక్షరాంధ్ర' కార్యక్రమం ద్వారా జిల్లాలోని నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని గోపాలంలో వయోజన విద్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, మహిళలతో ముచ్చటించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో జిల్లాలో మొత్తం 93,886 మందిని అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. డీఆర్‌డీఏ, మెప్మా, డ్వామా శాఖల ద్వారా వాలంటరీ టీచర్లను నియమించి అభ్యాసకులను గుర్తించి వారికి బోధనాభ్యసన ప్రక్రియ అందిస్తున్నట్లు తెలిపారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మెప్మా సంఘాల్లోని 32,860 మందిని, డీఆర్‌డీఏ ద్వారా 51,637 మంది, ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న 9,389 మందిని ఎంపిక చేసి, బోధించడం జరుగుతుందని తెలిపారు. వీరి సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఫిబ్రవరి చివరి వారంలో ప్రీ-ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వయోజన విద్య నోడల్ అధికారి జనార్దన్‌గౌడ్, పర్యవేక్షకులు సుధాకర్, కౌన్సిలర్ వెంకటరమణమ్మ, మెప్మా సీసీ రామాదేవి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పుస్తకంలోని అక్షరాలను వివరిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

ఇంటిపన్ను.. డిజిటల్ చెల్లింపులతోనే జరగాలి

గోరంట్ల, న్యూస్‌టుడే: ఇంటిపన్ను వసూలు విషయంలో జిల్లా వ్యాప్తంగా ప్రతి పంచాయతీలో ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా నిర్వహించి ఆర్థిక సంవత్సరం చివరి నాటికి వందశాతం లక్ష్యానికి చేరుకోవాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. అలసత్వంతో లక్ష్యానికి ఆమడదూరంలో ఉన్న సిబ్బందిపై శాఖాపరమైన చర్యలతో పాటు వేతనాలు ఆపేస్తానని హెచ్చరించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, ఇంటి పన్ను, సాగుతున్న వివిధ సర్వేలపై జిల్లాస్థాయి సమీక్ష గురువారం గోరంట్లలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాష్ట్రస్థాయిలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. పంచాయతీ పరిధిలో పనితీరు అధ్వానంగా ఉన్న కారణాలుపై చర్చించారు. ఏ విషయంలోనూ ప్రజలు ఇబ్బందిపడరాదన్నారు. ఒకరు పనిచేయకపోయినా జిల్లా గ్రేడింగ్ పడిపోతుందని, సంబంధిత అన్నిశాఖల ఉద్యోగులు సమన్వయంలో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పరిశుభ్రత, వీధిదీపాలు, తాగునీరు, శ్మశానవాటికల సమస్యలు, చెత్తసేకరణ, సంపద తయారీ తదితర అంశాలపై ప్రతిఒక్కరూ ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. వీధిదీపాలు పగలు వెలుగుతున్నాయి, థర్డ్‌లైన్ వేయించుకోవాలన్నారు. వేసవి రాబోతున్న నేపథ్యంలో తాగునీటి విషయంపై ముందస్తు చర్యలు అవసరమన్నారు. సాయంత్రం ఇళ్లకు వెళ్లే సమయంలో కాస్తా ఆలస్యంగా వెళ్లిన పర్వాలేదు, ఆరోజుకు లక్ష్యం పూర్తిచేసుకుని వెళ్లాలన్నారు. పంచాయతీరాజ్ అదనపు కమిషనర్ సుధాకరరావు, సహాయ సంచాలకులు లహరి, డీపీవో సమత, డీఎల్‌డీవోలు సుధాకరరెడ్డి, రామకృష్ణ, డీఎల్‌పీవోలు శివనారాయణరెడ్డి, శివకుమారీ, జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవోలు, 32 మంది డిప్యూటీలు, 467 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

13, 14, 15న సేవాఘడ్‌లో ఉత్సవాలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: గుత్తి మండలం సేవాఘడ్‌లో సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ 287వ జయంతి మహోత్సవాలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి గురువారం సేవాలాల్ మహరాజ్ ట్రస్టు సారథ్యంలో ప్రచార పత్రాలను కలెక్టర్ ఆనంద్ ఆవిష్కరించారు. ఆ తర్వాత ఉత్సవాలకు రావాలని కలెక్టర్‌తోపాటు జేసీ విష్ణుచరణ్, డీఆర్‌ఓ మాలోలను ఆహ్వానించారు. ఈ ఉత్సవాలకు ప్రతి ఏటా ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయాన్ని సత్వరమే మంజూరు చేయాలని కలెక్టర్‌ను ట్రస్టు ప్రతినిధులు కోరారు. ఆ ట్రస్టు నాయకులు అశ్వర్థనాయక్, చక్రినాయక్, బాలాజీ నాయక్, బాలానాయక్, రంగులనాయక్, ఠాగూర్‌నాయక్, తిప్పేనాయక్, శ్రీరామ్‌నాయక్ పాల్గొన్నారు.

సేవాలాల్ మహరాజ్ ఉత్సవాల ప్రచార పత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆనంద్, కమిటీ ప్రతినిధులు

భద్రత ఏర్పాట్లపై వినతి

ఆజాద్‌నగర్: ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఎస్పీ జగదీశ్.. గిరిజన సంఘాల నాయకులతో కలిసి గురువారం విడుదల చేశారు. గిరిజన నాయకులు జయరాం నాయక్, వెంకట రమణ నాయక్, మల్లికార్జున నాయక్‌లు మాట్లాడుతూ.. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉందని.. అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, భద్రత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి దర్శనం నేటి (శుక్రవారం) ఉదయం ఆరు నుంచి 6.45 గంటల వరకు ఉంటుంది. 7.30 గంటలకు అమృతవల్లి అమ్మవారికి అభిషేకం. ఖాద్రీశునికి 7 గంటల నుంచి 9 గంటల మధ్య అభిషేక, స్వర్ణ కవచ సేవలు. తర్వాత 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

కొత్త వాహనాలతో మెరుగైన సేవలు

వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సింధూర, ఎస్పీ సతీశ్‌కుమార్

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: కొత్త వాహనాలతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ సతీశ్‌కుమార్ తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సీఎస్‌ఆర్ నిధులతో అందించిన ఐదు వాహనాలను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలతో కలసి ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందికి అత్యవసర సమయాలలో ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యసాయిబాబా శత జయంత్యుత్సవాలను సమర్థవంతంగా నిర్వహించడంలో పోలీస్ శాఖ కృషి ఎనలేనిదన్నారు. రాష్ట్రపతి, ప్రధాని వంటి ప్రముఖులు పుట్టపర్తికి వచ్చిన సందర్భంలో ఎలాంటి అవాంఛనీయ ఘటలు తలెత్తకుండా ఎస్పీ తీసుకున్న చర్యలు ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా వాహనాలు అందించిన దాతలు ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రాజీవ్, బిల్డర్ కిట్టు, సాయికుమార్, ప్రదీప్, భువనేశ్వర్‌రెడ్డిలను ఎమ్మెల్యే, ఎస్పీ, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్, ఎస్బీ సీఐ వెంకటేశ్వర్లు, సీఐలు శ్రీనివాసులు, సురేశ్, మారుతీశంకర్, నరేంద్రరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం రైతులకు వరం

తాడిమర్రి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం భారతదేశంలో పురాతన కాలం నుంచి వస్తోంది. దాన్ని సక్రమంగా పాటిస్తే రైతులకు ఆదాయం మెండుగా ఉంటుందని ఫ్రాన్స్ దేశస్థులు డాక్టర్ బ్రూనో డోరియన్, క్యారీ లేపాల్ట్ (పీహెచ్‌డీ పరిశోధకురాలు) తెలిపారు. సీఏఆర్‌ఈడీ (ఇంటర్నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్) ఆధ్వర్యంలో మండల పరిధిలోని నార్శింపల్లి గ్రామంలో నబిరసూల్ అనే రైతు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించారు. తక్కువ విస్తీర్ణంలో పలు రకాల కూరగాయలు పండిస్తున్నారు. గురువారం ఈ వ్యవసాయ క్షేత్రాన్ని ఫ్రాన్స్ దేశస్థులు సందర్శించారు. రైతును అడిగి సాగు వివరాలు తెలుసుకున్నారు. అంతకు ముందు విదేశీయులను గ్రామస్థులు సంప్రదాయ పద్ధతిలో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సీటీఐవో లక్ష్మణ్‌నాయక్, ప్రోగ్రాం మేనేజర్ నవీన్, సిబ్బంది హరికుమార్, గంగమ్మ, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల పంటలను పరిశీలిస్తున్న విదేశీయులు

సేంద్రియ సాగుపై దృష్టి సారించాలి

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: రైతులు సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని టింబక్టు ఎకాలజీ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కల, ముష్ఠికోవెల, గువ్వలగొందంపల్లి, సుబ్బరాయునిపల్లి గ్రామాల్లోని రైతులకు వేపచెక్క, వేపనూనెను ఉచితంగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ టింబక్టు సంస్థ ద్వారా రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

162కిలోల గంజాయి స్వాధీనం.. నలుగురి అరెస్టు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి శ్రీసత్యసాయి జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న 162కిలోల గంజాయిని కాకినాడ జిల్లా జగ్గంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు విలేకరులతో మాట్లాడుతూ ఒడిశాకు చెందిన సుధాకర్ శ్రీసత్యసాయి జిల్లాకు గంజాయి తరలిస్తున్నట్లుగా సమాచారం అందింది. ఈ మేరకు పోలీసులు జె.కొత్తూరు శివారులో గంజాయి ప్యాకెట్లతో ఉన్న ఆటో, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. 80ప్యాకెట్లలో ఉన్న 162.075కిలోల గంజాయి, రూ.లక్ష నగదు, ఆటో, సెల్‌ఫోన్ వెరసి రూ.82,48,750 విలువగా గుర్తించినట్లు తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన మేకల ప్రకాష్, మేకల శ్యామల, అన్నమయ్య జిల్లాకు చెందిన ఆవుల శ్రీనివాసులు, ధనియ్యాల అంజమ్మలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

అండర్-14 ఆంధ్ర క్రికెట్ జట్టుకు రోహిత్ ఎంపిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: అంతర్ రాష్ట్ర అండర్-14 క్రికెట్ పోటీల్లో పాల్గొనే ఆంధ్ర-బి జట్టుకు కె.రోహిత్ ఎంపికయ్యాడు. హిందూపురం పట్టణానికి చెందిన ఈ బాలుడు ఇంటర్ జోన్ పోటీల్లో అసాధారణ ప్రతిభ చూపడంతో రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. ఎడమ చేతివాటం బౌలరుగా అద్వితీయ ప్రతిభ చూపించడంతో ఈనెల 13 నుంచి 23 వరకు చెన్నైలో జరగనున్న అంతర్ రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాడు. సౌత్‌జోన్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఈ బాలుడు ఇంటర్ జోన్ పోటీల్లో పరిమళించాడు. రాష్ట్ర ప్రాబబుల్స్ జట్టుకు ఎంపికయిన తర్వాత సాధన పోటీల్లో 13 వికెట్లు పడగొట్టడంతో ఆంధ్ర-బి జట్టుకు ఎంపిక చేశారు. హిందూపురం ఎంజీఎం పాఠశాల మైదానంలో సాధన చేస్తున్న ఈ బాలుడికి సాల్మాన్ శిక్షణ ఇస్తున్నారు. ఈ బాలుడి ఎంపిక పట్ల జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్, కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, ఇతర సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

'అన్ని సొసైటీలు ఎరువుల వ్యాపారం ప్రారంభించాలి'

అనంత గ్రామీణం (తపోవనం): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలన్నీ ఎరువుల వ్యాపారం ప్రారంభించి రైతులకు మరింత చేరువ కావాలని ఏడీసీసీ బ్యాంకు అధ్యక్షుడు ఎం.కేశవరెడ్డి పిలుపునిచ్చారు. నష్టాల్లో ఉన్న సంఘాలు లాభాల దిశగా పయనించాలంటే పరపతేతర వ్యాపారాలు చేపట్టాలని ఆయన సూచించారు. గురువారం బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఇఫ్కో ఆధ్వర్యంలో నానో ఎరువుల వినియోగం, సొసైటీలకు వ్యాపార అవకాశాలపై సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని సొసైటీల సీఈఓలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. "నానో ఎరువుల వాడకం వల్ల నిర్జీవంగా తయారైన భూముల్లో సిరులు పండించవచ్చు. నానో ఎరువుల అమ్మకాలను ఇకపై సహకార సంఘాల్లో చేపట్టి లాభాలను గడించాలన్నారు. వ్యాపారానికి అవసరమైన రుణాలు కూడా బ్యాంకు ద్వారా మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు హామి ఇచ్చారు. అలాగే ఎరువుల వ్యాపారానికి సంబంధించి వ్యవసాయశాఖ ద్వారా లైసెన్సులు కూడా ఇప్పిస్తామన్నారు. జిల్లా సహకారశాఖ అధికారి అరుణకుమారి మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వాడకంతో భూములు కాలుష్యంగా తయారయ్యాయని తెలిపారు. జిల్లా వ్యవసాయశాఖ జేడీ రవి, నాబార్డు డీడీఎం కె.అనురాధ, బ్యాంకు సీఈఓ సురేఖరాణి, డీజీఎం రాంప్రసాద్, ఇఫ్కో రాష్ట్ర మార్కెటింగ్ మేనేజరు బి.రాజు, క్షేత్రస్థాయి అధికారి మణికల్యాణ్, సొసైటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

రెట్టింపు రిటర్న్‌లు, బహుమతుల పేరుతో మోసం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: 'మీరు కట్టే సొమ్ముకు రెట్టింపు ఇస్తామని.. ఖరీదైన కారు అందిస్తామని నమ్మించి మోసం చేసిన ఘటనపై నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణానికి చెందిన శిరీష.. అదే జిల్లాలోని చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురానికి చెందిన బొగ్గు శ్రీరాములు, పుష్పలతో పరిచయం ఉంది. ఈ దంపతులు శిరీషను మోసం చేయాలని ఆశజూపారు. 'తమకు 'కల్పవృక్ష చారిటబుల్ ట్రస్ట్' ఉందని, అందులో పెట్టుబడి పెడితే రెట్టింపు సొమ్ము రిటర్న్ చేస్తామని, అలాగే కారు ఇస్తామని బాధితురాలు శిరీషకు తెలిపారు. వారిని నమ్మిన బాధితురాలు తొలుత రూ.5 లక్షలు నిందితుడి ఖాతాకు బదిలీ చేసింది. నిందితులు రూ.9 లక్షలు రిటర్న్ చేశారు. మరింత నమ్మకం కుదిరాక రెండో దఫా రూ.20 లక్షల నగదును నిందితులకు చెల్లించింది. రోజులు గడిచినా చెల్లించిన డబ్బును రెట్టింపు రిటర్న్‌లు చేయకపోగా, ఇచ్చిన అసలు కూడా ఇవ్వలేదు. బాధితురాలు పలుమార్లు డబ్బులివ్వాలని డిమాండ్ చేసినా పట్టించుకోలేదు. నిందితులిద్దరూ ఫోన్ నంబర్లు బ్లాక్ చేసి పరారయ్యారు. చివరకు బాధితురాలు శిరీష ఇటీవల ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గంజాయి విక్రేతలకు పదేళ్లు జైలుశిక్ష

అనంతపురం (లీగల్), న్యూస్‌టుడే: ఆరుగురు గంజాయి విక్రేతలకు పదేళ్లు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా విధిస్తూ మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి సత్యవాణి గురువారం తీర్పు ఇచ్చారు. శిక్ష పడిన వారిలో జిల్లా కేంద్రంలోని రెవెన్యూ కాలనీకి చెందిన కుంచపు పవన్‌కుమార్(ఏ1), బళ్లారి రోడ్డులో నివాసం ఉంటున్న గాజుల అఖిల్(ఏ2), తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన పల్లె వేంకట రవితేజ(ఏ3), అనంతపురం జిల్లా కళ్యాణదుర్గానికి చెందిన గాజుల నాగరాజు(ఏ4), శ్రీసత్యసాయి జిల్లా కదిరి మండలం కొండమానాయనిపల్లికి చెందిన పూల సునీల్‌కుమార్(ఏ5), అనంతపురం తపోవనంకు చెందిన బి.ధనరాజ్(ఏ6)లు ఉన్నారు. వీరందరూ ముఠాగా ఏర్పడి గంజాయిని విక్రయిస్తున్నారు.

● 2021 జూన్ 17న అనంతపురం గ్రామీణ సీఐ మురళీధర్‌రెడ్డి, ఎస్సై నబీరసూల్‌లు వాహనాలు తనిఖీ చేస్తూ అనుమానిత వాహనాన్ని గుర్తించారు. ఓ కారులో 29 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయిని ఆరుగురు నిందితులు విక్రయించడానికి తీసుకెళ్తున్నట్లు పోలీసులతో పేర్కొన్నారు. ఈ ఘటనపై అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును మొదటి అదనపు జిల్లా న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలను పరిశీలించారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లేపాక్షినాయుడు వాదనలు వినిపించారు. నిందితులపై నేరారోపణ రుజువు కావడంతో శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పును వెలువరించారు.

నిందితులను జైలుకు పంపుతున్న పోలీసులు

జాతీయ రహదారిపై లారీ దగ్ధం

కనగానపల్లి, న్యూస్‌టుడే : జాతీయ రహదారిపై లారీ దగ్ధమైన ఘటన కనగానపల్లి మండలంలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల మేరకు.. తమిళనాడుకు చెందిన లారీ బెంగళూరు నుంచి పేపరు అట్టలను తీసుకొని హైదరాబాద్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలోనే తెల్లవారుజామున 4 గంటల సమయంలో మండలంలోని పర్వతదేవరపల్లి సమీపంలో 44వ జాతీయ రహదారి వద్దకు రాగానే లారీ మధ్యభాగంలోని టైరు పేలడంతో నిప్పురవ్వలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమై వాహన చోదకులు రాజేంద్ర, వెంకటేష్‌లు లారీలో నుంచి వెంటనే కిందకు దిగారు. లారీకి పూర్తిగా మంటలు వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనాస్థలికి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. పేపరు అట్టలతో సహా లారీ మొత్తం కాలిపోయింది. డ్రైవర్ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

మంటల్లో కాలిపోతున్న లారీ

ఏపీజేఏసీ-అమరావతి రాష్ట్ర సహాధ్యక్షుడిగా శివానందరెడ్డి

అనంతపురం విద్య: ఏపీజేఏసీ- అమరావతి రాష్ట్ర సహాధ్యక్షుడిగా జి.శివానందరెడ్డి ఎంపికయ్యారు. ఆ సంఘం 4వ రాష్ట్ర మహాసభలు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం జరిగాయి. 2026-29 కాలానికి రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతకు చెందిన గాండ్లపర్తి శివానంద రెడ్డి రాష్ట్ర కో-చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర భాషోపాధ్యాయసంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం ఉన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దామోదరరావు, సహాయాధ్యక్షుడు ఫణిపేర్రాజులకు కృతజ్ఞతలు తెలిపారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: పులగుట్టుపల్లి గ్రామంలో కౌలు రైతు శ్రీనివాసులు (50) బుధవారం రాత్రి పొలంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయా వివరాలను గ్రామీణం ఏఎస్సై వేణు వెల్లడించారు. 5 ఏళ్ల నుంచి 5.75 ఎకరాలను కౌలు తీసుకుని వ్యవసాయం సాగు చేస్తున్నాడు. 3 ఏళ్ల కిందట మిరప పంటను సాగు చేసి నష్టం వచ్చింది. ఈఏడాది కిందట కంది పంట సాగు చేయగా, దిగుబడి తక్కువ వచ్చింది. పంటల కోసం రూ.10 లక్షల వరకు అప్పులు చేశాడని, అవి తీర్చే మార్గం లేకపోవడంతో గ్రామ పొలాల్లో చింత చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఏఎస్సై తెలిపారు. భార్య నాగవేణి ఫిర్యాదుతో గురువారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

బస్సు నుంచి జారిపడి యువకుడి దుర్మరణం

సాయికిరణ్

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: బస్సు పైనుంచి జారి పడి యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని మామిళ్లపల్లి క్రాస్‌లో గురువారం చోటు చేసుకుంది. పుట్టపర్తి రూరల్ ఎస్సై క్రాంతి తెలిపిన వివరాల మేరకు.. బీడుపల్లికి చెందిన సాయికిరణ్(18) కొత్తచెరువులోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గురువారం సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి రావడానికి ధర్మవరం నుంచి గోరంట్లకు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఎక్కాడు. మామిళ్లపల్లి క్రాస్‌లో దిగాల్సిన సాయికిరణ్ జనం ఎక్కువగా ఉండటంతో దిగడానికి సమయం పట్టింది. ఇంతలో బస్సు కదలడంతో ప్రమాదవశాత్తు టైరు కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. కుమారుడి మృతి విషయం తెలుసుకున్న ప్రభాకర్, పద్మావతి దంపతులు గుండెలవిసేలా విలపించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆటో నుంచి పడి మహిళ మృతి

లక్ష్మీదేవి

కొడిగెనహళ్లి (పరిగి), న్యూస్‌టుడే: పరిగి చెరువు కట్ట కింద గురువారం ఉదయం ఆటలో ప్రయాణిస్తున్న మహిళ నిద్రమత్తులో కింద పడి మృత్యువాత పడిన ఘటన చోటుచేసుకుంది. గుడిబండ మండలం మదిగుబ్బకు చెందిన లక్ష్మదేవి(55) చింతపండును విక్రయించేందుకు ఆటోను బాడుగకు మాట్లాడుకొని హిందూపురం వ్యవసాయ మార్కెట్‌కు తీసుకెళ్తోంది. ఆ మహిళ డ్రైవర్ పక్కనే కూర్చొని ప్రయాణిస్తోంది. మార్గమధ్యలో సప్తమాతృకాదేవి ఆలయ సమీపంలో మలుపు వద్ద నిద్ర మత్తులో ఉన్న ఆమె ఉదయం 6 గంటల ప్రాంతంలో ఆటోలో నుంచి కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తల్లి అకాల మరణంతో కుమారుడు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. కుమారుడు అనిల్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంగడుయాదవ్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు.

జిల్లా కలెక్టరు (పౌరసరఫరాలు) శ్రీ సత్యసాయి జిల్లా వారి బహిరంగ వేలము ప్రకటన

తేది: 05-02-2026

శ్రీయుత జిల్లా సంయుక్త కలెక్టరు, శ్రీ సత్యసాయి జిల్లా వారి ఉత్తర్వుల నెం. **Rc.No.K8/06/2026 తేది: 05-02-2026** మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యం జప్తు చేయబడినది. ఈ క్రింద తెలుపబడిన 08 మండల స్థాయి గోదాముల నందు నిల్వ ఉంచిన బియ్యమును వేలము వేయుటకు నిర్దేశించడమైనది.

ఈ వేలం పాట నందు వేలం వేస్తున్న బియ్యం మానవులకు పనికి రాదు **(Not fit for Human Consumption)** దీనిని పశువులకు దాణాగా వాడుకోవడానికి మాత్రమే పనికి వచ్చును. దీనిని వేలం పాట నందు పాల్గొనదలచిన వారు బియ్యం యొక్క నాణ్యతను పరిశీలించిన తరువాత మాత్రమే అప్లికేషన్‌లో మీ ఆక్షన్ ధరను పొందుపరచి డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీస్ నందు ఉన్న టెండర్ బాక్స్ నందు అప్లికేషన్ వేయవలసినదిగా తెలియజేయడమైనది.

ఆక్షన్ నందు పాల్గొనక ముందే బియ్యము యొక్క విలువలను మరియు నాణ్యతను పరిశీలించాక మాత్రమే ఆక్షన్ నందు పాల్గొనవలెను. ఒక్కసారి ఆక్షన్ నందు పాల్గొన్నాక బియ్యము నాణ్యతతో జిల్లా యంత్రాంగానికి ఎటువంటి సంబంధము ఉండదు. కావున ఆక్షన్‌కి దరఖాస్తు చేసుకొను మునుపే బియ్యం నాణ్యతను సంబంధిత గోదాము నందు స్వయంగా వెళ్లి పరిశీలించాక మాత్రమే వేలము పాటనందు పాల్గొనవలెను.

సీజ్ చేయబడిన బియ్యం (Raw Rice) నిల్వ ఉన్న మండల స్టాక్ పాయింట్లు

క్రమ సంఖ్య	మండల స్థాయి గోదాము పేరు	వేలం నిర్వహించబడు సరుకు మొత్తం (క్వింటాళ్లలో)	బహిరంగ వేలము నిర్వహించు ప్రదేశము తేదీ మరియు సమయం	దరఖాస్తు రుసుము మరియు ధరావత్తు	దరఖాస్తు పొందు ఆఖరు తేదీ, సమయం మరియు ప్రదేశం (డిస్ట్రిక్ట్ సప్లై ఆఫీసర్ ఆఫీస్, కలెక్టర్ ఆఫీస్, శ్రీ సత్యసాయి జిల్లా)
1	బుక్కపట్నం	202.96	కోర్ట్ హాల్, కలెక్టరు వారి కార్యాలయము, శ్రీ సత్యసాయి జిల్లా. తేది: 13-02-2026 ఉ॥ 11:00 గం॥	రూ. 3000/- మరియు రూ. 2,00,000/-	బహిరంగ వేలము ప్రకటన ఇచ్చినప్పటి నుండి తేది: 12-02-2026 సాయంత్రం 5.00 గం॥ వరకు కార్యాలయ పనివేళలు మరియు పని దినాలలో
2	చెన్నేకొత్తపల్లి	120.00			
3	గోరంట్ల	1070.97			
4	కదిరి	30.03			
5	మడకశిర	1000.00			
6	OD చెరువు	105.00			
7	పెనుకొండ	99.72			
8	తనకల్లు	91.31			
	మొత్తము	2,719.99			

నిబంధనలు: 1) బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు, వేలంలో బియ్యం కొనుగోలు చేయుటకు నిర్ణయించుకున్న ధరను దరఖాస్తు నందు తప్పనిసరిగా పొందుపరచవలెను. (2) బహిరంగ వేలంలో పాల్గొనదలచినవారు District Civil Supply Officer, Sri Sathyasai District వారి పేరు మీద చెల్లుబాటు అగునట్లు డి.డి. రూ. 2,00,000/- తీయవలెను. (3) ఒక్కసారి వేలము పాటలో పాల్గొన్న వారు, ఎవరైతే వారు ఎక్కువ ధరకు దాఖలు చేసుకుంటారో వారు ఖచ్చితముగా దరావత్తు మినహా మిగిలిన రుసుము చెల్లించిన పిదప వేలములో పాడిన స్టాక్‌ను లిఫ్ట్ చేయబడును. వేలం పాట నందు సదరి బియ్యమును పొందిన వ్యక్తి ఏ కారణము చేతనైన మిగతా సొమ్ము చెల్లించని యెడల మొదట ధరావత్తు చేయబడిన 2,00,000/- రూపాయలు తిరిగి చెల్లించబడదు. సదరి ధరావత్తు మొత్తము ప్రభుత్వము వారి ఖాతాకు జమచేయబడుతుంది. (4) కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంటు వారి లైసెన్స్ ఉన్న ట్రేడర్ / రైస్ మిల్లర్ అయి ఉండవలెను. (5) వేలము ముగిసిన అనంతరం అర్హత పొందిన వారికి వేలం కోసం చెల్లించిన ధరావతు పైకమునకు సంబంధించిన రసీదు తీసుకొని డి.డి. తిరిగి ఇవ్వబడును. (6) వేలం పాటలో పాల్గొనదలచిన ప్రతి ఒక్కరూ ఆయా సంబంధిత మండలాల స్టాక్ పాయింట్‌కి వెళ్లి ముందుగానే అక్కడ ఉన్న బియ్యం నాణ్యత సరిచూసుకొని దాన్ని బట్టి మాత్రమే కొనదలచిన ధరను అప్లికేషన్ నందు పొందుపరచవలెను. వేలం పాట జరిగిన తరువాత జిల్లా యంత్రాంగానికి ఎటువంటి సంబంధం ఉండదు. దీన్ని గమనించగలరు. (7) బహిరంగ వేలంలో ఎక్కువ పాటపాడి అర్హత పొందిన వారు వేలం ముగిసిన 5 దినములలో మొత్తం పైకం చెల్లించి, పైకం చెల్లించిన 10 దినములలో సరుకును స్వాధీన పరుచుకోవలెను. (8) వేలం పాటలో అర్హత పొంది నిర్ణీత సమయంలో మిగిలిన పైకమును చెల్లించని యెడల ధరావతుగా చెల్లించిన సొమ్ము (డి.డి.) తిరిగి ఇవ్వబడదు. (9) వేలం ద్వారా పొందిన బియ్యాన్ని మళ్లించడం లేదా స్టాకును దుర్వినియోగం చేయడాన్ని నిరోధించుటకు బియ్యం యొక్క తార్కిక ముగింపు వరకు స్టాకు ఉపయోగమును మరియు కదలికల విధానాన్ని రెవెన్యూ / పౌరసరఫరాలు / విజిలెన్సు మరియు ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు గమనిస్తూ ఉంటారు. (10) వేలము వేయు సరుకును కార్యాలయ పనిదినములలో వేలము జరుపుటకు ముందు రోజులోపు, దానిని నిల్వ ఉంచిన ప్రదేశము అనగా, పై పట్టికలో కనపరిచిన మండల స్థాయి గోదాముల నందు పరిశీలించుకొనుటకు అనుమతించబడును. (11) బహిరంగ వేలంలో ఎక్కువ వేలం పాడిన ట్రేడర్ / రైస్ మిల్లర్ వారు రవాణా మరియు హమాలి ఖర్చులను భరించి పై విడతల వారిగా మండల స్టాక్ పాయింట్ల నుండి బియ్యం తీసుకొనవలెను. (12) ఈ బహిరంగ వేలం అనేది జిల్లా సంయుక్త కలెక్టర్ వారి తుది నిర్ణయానికి లోబడి ఉండును. (for further information and application format visit http://srisathyasai.ap.gov.in/notice category/announcements/)

సం/- సంయుక్త కలెక్టరు (పౌర సరఫరాలు), శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

JOBS

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులు పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ నర్సులు కావలెను. జీ.20k. ✆ 81216 31212, 89775 45749

స్కూలు మరియు కాలేజీ నందు పనిచేయటానికి టెలికాలర్స్ కావలెను. సెల్: 8019989913

మా ఆఫీస్‌లో వర్క్ చేయుటకు రిసెప్షన్ ఆఫీస్ అడ్మిన్ ఫీల్డ్ ఇంజనీర్ కావలెను. Q: 10th, B.Tech. Contact: 8500242049.

అనంతపురం పట్టణంలో ప్రముఖ కంపెనీ నందు టెలికాలర్స్‌గా పనిచేయుటకు యువతులు కావలెను. జీతం: 9000 - 11000 + Incentive సెల్: 9052160413.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: దొడ్డిపల్లి న్యూ ఇందిరమ్మ కాలనీలో తాగునీరు సరఫరా కావడం లేదు. **-మంజునాథ్**
సమాధానం: గేట్ వాల్వు వేసి వెంటనే సరఫరా చేస్తాం. **-రంగనాథ్, పంచాయతీ కార్యదర్శి**
సమస్య: దొడ్డిపల్లి ఎస్సీ కాలనీలో చెట్టు కొమ్మలు లైనుకు తాకుతున్నాయి. **- మూర్తి**
సమాధానం: వెంటనే కొమ్మలను తొలగిస్తాం. **- నవీన్, లైన్‌మెన్**
సమస్య: పైడేటిలో పైప్‌లైన్ దెబ్బతిని వారం రోజులుగా నీటి సమస్య ఉంది. **-వెంకటేశ్**
సమాధానం: మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరిస్తాం. **-గంగాదేవి, సర్పంచి**
సమస్య: పరిగిలోని అంబేడ్కర్ నగర్‌కు నీటి సరఫరా కావడం లేదు. **-నరసింహులు**
సమాధానం: పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటాం. **-అరుణ, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి -న్యూస్‌టుడే, అగళి, కొడిగెనహళ్లి (పరిగి)**
సమస్య: కొంకల్లు బీసీకాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **-నాగరాజు**
సమాధానం: మూడు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **-కవిత, సర్పంచి, కొంకల్లు**
సమస్య: రామయ్యహట్టి ఇందిరమ్మ కాలనీలో తాగునీటి సమస్య ఉంది. **-చిత్తప్ప**
సమాధానం: బోరు తవ్వించాం. త్వరలో మోటారు, స్టార్టర్ బిగించి సమస్య తీర్చుతాం. **-హరి, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరు, గుడిబండ**
సమస్య: ఎం.వెంకటాపురంలో డ్రైనేజీలు శుభ్రం చేయడం లేదు. **-సావిత్రమ్మ**
సమాధానం: వెంటనే శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లిస్తాం. **-నిర్మలమ్మ, సర్పంచి, మానేపల్లి**
సమస్య: లక్ష్మీపల్లిలో వీధి దీపాలు వెలగడం లేదు. **-నారాయణప్ప**
సమాధానం: వారంలోపు ఏర్పాటు చేయిస్తాం. **-రత్నమ్మ, సర్పంచి, నాయనిపల్లి -న్యూస్‌టుడే, గుడిబండ, లేపాక్షి**

సమస్యల పరిష్కారం

లేపాక్షి, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను 'ఈనాడు'లో ప్రచురితమయ్యే 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకురావడంతో సంబంధిత బాధ్యులు స్పందించి వాటిని పరిష్కరించారు. మండలంలోని తిరుమలదేవరపల్లిలో మురుగు రహదారిపైకి రాకుండా సర్పంచి నేత్రావతి ఆదేశాలతో సిబ్బంది శుభ్రం చేశారు. మైదుగోళంలో సర్పంచి రామచంద్రారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని వీధుల్లో ఎక్కడపడితే అక్కడ వేసిన చెత్త కుప్పలను తొలగింపజేశారు.

సాంకేతిక సమస్య.. సిబ్బంది కొరత

సోమందేపల్లి కార్యాలయంలో ఇంటి పన్ను చెల్లిస్తున్న యజమాని

గుదిబండగా మారిన ఇంటిపన్ను వసూళ్లు

గోరంట్ల, సోమందేపల్లి, పరిగి, న్యూస్‌టుడే: గ్రామపంచాయతీలకు ప్రధాన ఆదాయ వనరు ఇంటిపన్నులే.. ప్రతీ ఏటా మార్చి 31 నాటికి వందశాతం పన్నులు వసూలు చేయాల్సి ఉంటుంది. అయితే దాదాపుగా అన్ని ప్రాంతాల్లో జనవరి నుంచి ఈ ప్రక్రియ ప్రారంభిస్తారు. కేవలం మూడు నెలల్లో వసూలు చేయడానికి నానా తంటాలు పడుతుంటారు. ప్రస్తుతం ఇంటి యజమానుల నుంచి నగదు రూపంలో కాకుండా ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా ఇంటి పన్ను చెల్లింపులు జరగాలని ఆదేశాలు జారీ కావడం తలకు మించిన భారంగా ఉందని సిబ్బంది వాపోతున్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని మేజర్ పంచాయతీల్లో ఒప్పంద సర్వర్, నెట్‌వర్క్ సమస్యకు తోడు రెగ్యులర్ కార్యదర్శులు లేకపోవడం పరిస్థితికి అద్దం పడుతోంది. ఉన్నతాధికారులు ఫిబ్రవరి 15 నాటికి ఇంటిపన్ను వసూళ్లలో వందశాతం లక్ష్యానికి చేరుకోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

మేజర్ పంచాయతీ	డిమాండ్ రూ.లక్షల్లో (బకాయి+కొత్తది కలిపి)	వసూలైనది	శాతం
గోరంట్ల	82.78	28.53	35
కొడిగెనహళ్లి	40.78	15.96	39
సోమందేపల్లి	30.59	8.0	36
పరిగి	20.96	9.81	46

పెనుకొండ నియోజకవర్గంలో గోరంట్ల, సోమందేపల్లి, పరిగి, కొడిగెనహళ్లి (సేవామందిర్) నాలుగు మేజర్ పంచాయతీలున్నాయి. ఈ నాలుగింటి ఇన్‌ఛార్జిలే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంటిపన్ను డిమాండ్ ఇప్పటి వరకు వసూలు, ఎంతమేరకు వసూలు కావాల్సి ఉందన్న వివరాలు ఈవిధంగా ఉన్నాయి.

ఇవీ సమస్యలు : ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా తీసుకోవడానికి నెట్‌వర్క్ సమస్య ఉంటుంది. మరోవైపు ఇంటి యజమాని వద్ద ఆండ్రాయిడ్ ఫోన్ తప్పనిసరిగా ఉండాలి. ఒకవేళ ఆన్‌లైన్ పేమెంట్ చేసిన బిల్‌కలెక్టర్ అక్కడికక్కడే రసీదు ఇవ్వడానికి అవకాశం లేదు. మళ్లీ కార్యాలయానికి వెళ్లి ప్రింట్ తీసి తెచ్చివ్వాలి. పేమెంట్ చేయాల్సిన సర్వర్ పనిచేయకపోవడం, బిజీగా ఉండడం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆన్‌లైన్ పేమెంట్‌పై అవగాహన లేకపోవడం.

లక్ష్యాలు ఛేదించడానికి కృషి

ఇంటి పన్ను వసూళ్లలో సమస్యలు ఎదురవుతున్న విషయం వాస్తవమే. అయితే వాటిని అధిగమించి చర్యలు తీసుకుంటున్నాం. నెట్‌వర్క్ సమస్యతో సమయం చాలా వృథా అవుతోంది. లక్ష్యానికి చేరుకోవడానికి కృషి చేస్తాం.

-సాయిసంజయ్, ప్రేమకుమార్, అరుణ, ఇన్‌ఛార్జి కార్యదర్శులు

ఇంటిపన్ను డిజిటల్ చెల్లింపులతోనే జరగాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

గోరంట్ల, న్యూస్‌టుడే: ఇంటిపన్ను వసూలు విషయంలో జిల్లా వ్యాప్తంగా ప్రతి పంచాయతీలో ప్రక్రియ ప్రజా శిక్షణిద్ధంగా నిర్వహించి ఆర్థిక సంవత్సరం చివరి నాటికి వందశాతం లక్ష్యానికి చేరుకోవాలని కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు. అల సత్యంతో లక్ష్యానికి ఆమడదూరంలో ఉన్న సిబ్బందిపై శాఖాపరమైన చర్యలతో పాటు వేతనాలు ఆపేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, ఇంటిపన్ను, సాగుతున్న వివిధ సర్వేలపై జిల్లాస్థాయి సమీక్ష గురువారం గోరంట్లలోని ఓ ఫంక్షన్‌హాలులో నిర్వహించారు. ఈసందర్భంగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాష్ట్రంలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. పంచాయతీ పరిధిలో పనిలేని అధ్యాపకాలు ఉన్న కార్యాలపై చర్చించారు. ఏ విషయంలోనూ ప్రజలు ఇబ్బందిపడరాదన్నారు. ఒకరు పనిచేయకపోయినా జిల్లా గ్రేడింగ్ పడిపోతుందని, సంబంధిత అన్నిశాఖల ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పరిశుభ్రత, వీధిదీపాలు, తాగునీరు, శ్మశానవాటికల సమస్యలు, చెత్తసేకరణ, సంపద తయారీ కేంద్రాల తదితర అంశాలపై ప్రతిఒక్కరూ ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. వీధిదీపాలు పగలు వెలుగుతున్నాయి, ఆర్డర్‌లేని సీసీరోడ్లు ఎందుకు రోజులుగా చేయిస్తారో ఎందుకు వేసవి రాబోతున్న నేపథ్యంలో తాగునీటి విషయంపై ముందస్తు చర్యలు అవసరమన్నారు. సాయంత్రం ఇళ్లకు వెళ్లే సమయంలో కాస్తా ఆలస్యంగా వెళ్లిన పర్వాలేదు, ఆరోజు లక్ష్యం పూర్తిచేసుకుని వెళ్లాలన్నారు. పంచాయతీరాజ్ అదనపు కమిషనర్ సుధాకరరావు, సహాయ సంచాలకులు లహరి, డీపీవో సమత, డీఎల్‌డీవోలు శివశంకర్‌రెడ్డి, రామకృష్ణ, డీఎల్‌పీవోలు శివనారాయణరెడ్డి, శివకుమార్, జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవోలు, 32 మంది డిప్యూటీలు, 467 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

162కిలోల గంజాయితో నలుగురి అరెస్టు

జగ్గంపేట (గ్రామీణం), న్యూస్‌టుడే: ఒడిశా నుంచి శ్రీసత్యసాయి జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న 162కిలోల గంజాయిని కాకినాడ జిల్లా జగ్గంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు వివరాలు వెల్లడించారు. ఒడిశాకు చెందిన సుధాకర్ శ్రీసత్యసాయి జిల్లాకు గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు పోలీసులు జగ్గంపేట మండలం జె.కొత్తూరు శివారులో గంజాయి ప్యాకెట్లతో ఉన్న ఆటో, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. 80ప్యాకెట్లలో ఉన్న 162.075కిలోల గంజాయి, రూ.లక్ష నగదు, ఆటో, సెల్‌ఫోన్ వెరసి రూ.82,48,750 విలువగా గుర్తించినట్లు తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న సత్యసాయి జిల్లాకు చెందిన మేకల ప్రకాశ్, మేకల శ్యామల, అన్నమయ్య జిల్లాకు చెందిన ఆవుల శ్రీనివాసులు, ధనియ్యల అంజమ్మలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

దోచుకోవడం.. దాచుకోవడమే వైకాపా నైజం: మంత్రి

కొడిగెనహళ్లి (పరిగి): దోచుకోవడం.. దాచుకోవడం వైకాపా నైజమని మంత్రి సవిత పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లిలో రూ.లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన కన్యకాపరమేశ్వరి వినాయకుడు, వీరభద్రస్వామి, హైద్రస్వామి వారి విగ్రహాల ప్రతిష్ఠాపనలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని విశేషంగా పూజలు నిర్వహించారు. స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యుడు సోమప్ప స్వగ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నా కాపులు, నా బీసీలు అంటూ పదేళ్ల భజన చేసిన జగన్మోహన్‌రెడ్డి కాపుల ద్రోహిగా మిగిలిపోయారని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ ఎస్.ఎన్.గోవిందరెడ్డి, నాయకులు బాలాజీ, శివారెడ్డి, అక్కులప్ప, శివ, అశోక్, మంజునాథ్, రంగనాథ్, రామాంజి, వెంకటేశ్‌రెడ్డి, తహశీల్దార్ హసీనాసుల్తానా, ఎండీవో పూల రెడ్డప్ప, ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మంత్రి సవిత

కల్తీనెయ్యి బయటపడటంతో వణుకు

పెనుకొండ, న్యూస్‌టుడే: మహాప్రసాదం తిరుపతి లడ్డూలో కల్తీనెయ్యి కలిపిందనే విషయం బట్టబయలవడంతో వైకాపాలో వణుకు మొదలైందని, ఇందులోంచి బయట పడేందుకే బూతులు తిడుతూ డైవర్షన్ రాజకీయాలకు జగన్ తెరతీశారని మంత్రి సవిత విమర్శించారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కులాలు లాగా ఊరూరా తిరుగుతూ కాపులను మభ్యపెట్టి ఓట్లు దండుకుని నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుమీద తప్పులు చేసి కేసుల్లో ఇరుక్కున్నపుడు కులాల కార్డులు ఉపయోగిస్తూ చేస్తున్న చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైకాపా శ్రేణులను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీనెయ్యి కేసులో చట్టం తనపని తను చేసుకుపోతుందని, సుప్రీంకోర్టు పరిధిలోని వ్యవహారంలో తాము జోక్యం చేసుకోలేదన్నారు. రాయలసీమ సస్యశ్యామలం చేయాలని అన్న ఎన్టీఆర్ సంకల్పిస్తే ఆయన ఆశయ సాధన కోసం సీఎం చంద్రబాబు నడుం బిగించారన్నారు. 2014-19 మధ్య సీమలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12వేల కోట్లు వెచ్చించారని గుర్తుచేశారు. ప్రస్తుతం 19నెలల కాలంలోనే రూ.8వేల కోట్లు వెచ్చించామన్నారు. శ్రీకృష్ణదేవరాయలు తవ్వించిన చెరువుల్లో నీళ్లు నింపిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. ఐదేళ్ల అధికారంలో ఉన్న జగన్ రాయలసీమకు చేసిందేమీ లేదన్నారు. ఒక్క జలాశయంగాని, ఓ కాలువగాని నిర్మించలేదని, జగన్ రాయలసీమ ద్రోహి అని మండిపడ్డారు. ఈ విషయంపై జగన్, వైకాపా శ్రేణులను ప్రజలు నిలదీయాలని మంత్రి పిలుపునిచ్చారు.

యూజీసీ నెట్ ఫలితాల్లో ఆల్ఇండియా ర్యాంకు

రవి

హిందూపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర, జాతీయ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులు, సహాయ ఆచార్యుల నియామకాలకు నిర్వహించే యూజీసీ నెట్ (నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2026) పరీక్షా ఫలితాల్లో హిందూపురం పట్టణానికి చెందిన ఎ.రవి ఆలిండియా స్థాయిలో 595 ర్యాంకుతో ప్రతిభ చాటారు. మేనేజ్‌మెంట్ విభాగంలో 97 శాతానికి 49 శాతం మార్కులు సాధించినట్లు ఆయన గురువారం విలేకరులకు తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, ANANTAPURAMU
G.W.O.P. 2/2026

(In the matter of granting permission to the petitioner. Who is a natural guardian and mother to alienate the minors property i.e., C.Niraj, C.Niharika)

Between:
C.Pushpa W/o Late C.Nanjappa, R/o D.No. 21-8-27/4, Housing Board Colony, Bangalore Road, Hindupur. ... Petitioner
V/s
Nil ... Respondent

కోర్టు వారి ద్వారా వేలరు ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడమేమనగా పై తెలిపిన కోర్టునందు పిటిషనర్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణ నిమిత్తం ఈ కేసును 10-02-2026 వ తేదీన ఉదయం 10.30 గంటలకు వాయిదా వేయడమైనది. ఆ తేదీన క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నయెడల స్వయముగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరు కావలసినది. ఆ రోజున హాజరు కాని యెడల కేసు ఏకపక్షంగా పరిష్కరించబడును.

SCHEDULE
ITEM No.2 OF THE A-SCHEDULE PROPERTY AS PER PARTITION DEED DOCT NO. 12001/2018

Property situated within Sri Sathyasai District and RD and SRD of Hindupur within Hindupur Grama Polam and Municipal Limits. Govt. Dry Part-In Sy.No. 400, A.C. 31.71 out of it A.C. 4.00 out of it Plot No. 5.
Measuring: East to West: Northern side 59.6 feet or 18.166 meters, **East to West:** Southern side: 56.6 feet or 17.251 meters, **North to South:** 100 feet or 30.48 meters. i.e. total 645.55 Sq. Yards.
Bounded by: East: Plot No.4, West: Plot Sold by C.Mallaiah, North: 20 feet Road, South: 20 feet Road.

SCHEDULE
AS PER THE PARTITION DEED DOCT NO. 12001/2018 E-SCHEDULE PROPERTIES FELL TO THE SHARE OF C.NANJAPPA IS AS MENTIONED BELOW

Item No. 1: Property situated within Sri Sathyasai District and RD and SRD of Hindupur within Hindupur Grama Polam and Municipal Limits. Govt. Dry Part-1 Sy.No. 400, A.C. 31.71 out of it A.C.4.00 out of it Plot No.1.
Measuring: East to West: Northern side 37 feet or 11.277 meters, **East to West:** Southern side: 38 feet or 11.582 meters, **North to South:** 78 feet or 23.774 meters. i.e. total 325.86 Sq. Yards.
Bounded by: East: 20 feet road, **West:** Property in same Plot No.1, **North:** Burial Ground, **South:** 20 feet Road.
Item No. 2: Property situated within Sri Sathyasai District and RD and SRD of Hindupur within Hindupur Grama Polam and Municipal Limits. Govt. Dry Part-1, Sy.No. 400, A.C. 31.71 out of it A.C.4.00 out of it Plot No.1.
Measuring: East to West: 23 feet or 7.010 meters, **North to South:** 100 feet or 30.48 meters. i.e. total 255.55 Sq. Yards.
Bounded by: East: Property in same Plot No. 1 and A-schedule property Giriyamma, **West:** Plot No. 2, **North:** 20 feet Road, **South:** 20 feet Road.

P.V.Srinivasa Reddy, M.Sudhakar, Advocates, Hindupur

'కేంద్ర బడ్జెట్లో చేనేత పరిశ్రమకు అన్యాయం'

సోమందేపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో చేనేత పరిశ్రమకు కేవలం రూ.200 కోట్లు కేటాయించి తీవ్ర అన్యాయం చేసిందని ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు నారాయణస్వామి, సుధాకర్, కిష్టప్ప ధ్వజమెత్తారు. పలు రాష్ట్రాల్లో వ్యవసాయం తర్వాత అత్యధికులకు ఉపాధి కల్పిస్తున్న చేనేత పరిశ్రమపై దేశవ్యాప్తంగా ప్రత్యక్షంగా.. పరోక్షంగా 35 లక్షల మగ్గాలపై ఆధారపడి 8 కోట్ల మంది జీవనం సాగిస్తున్నారన్నారు. మొత్తం రూ.51 లక్షల కోట్ల బడ్జెట్లో కేవలం రూ.200 కోట్లు కేటాయించడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమైనా బడ్జెట్లో పూర్తిగా నిధులు కేటాయించి, చేనేతలను ఆదుకోవాలని కోరారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

JOBS

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులు పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ నర్సులు కావలెను. జీ.20k. ✆ 81216 31212, 89775 45749

స్కూలు మరియు కాలేజీ నందు పనిచేయటానికి టెలికాలర్స్ కావలెను. సెల్: 8019989913

మా ఆఫీస్‌లో వర్క్ చేయుటకు రిసెప్షన్ ఆఫీస్ అడ్మిన్ ఫీల్డ్ ఇంజనీర్ కావలెను. Q: 10th, B.Tech. Contact: 8500242049.

అనంతపురం పట్టణంలో ప్రముఖ కంపెనీ నందు టెలికాలర్స్‌గా పనిచేయుటకు యువతులు కావలెను. జీతం: 9000 - 11000 + Incentive సెల్: 9052160413.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds
5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు : 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

జిల్లా కలెక్టరు (పౌరసరఫరాలు) శ్రీ సత్యసాయి జిల్లా వారి బహిరంగ వేలము ప్రకటన తేది: 05-02-2026

శ్రీయుత జిల్లా సంయుక్త కలెక్టరు, శ్రీ సత్యసాయి జిల్లా వారి ఉత్తర్వుల నెం. **Rc.No.K8/06/2026 తేది: 05-02-2026** మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యం జప్తు చేయబడినది. ఈ క్రింద తెలుపబడిన 08 మండల స్థాయి గోదాముల నందు నిల్వ ఉంచిన బియ్యమును వేలము వేయుటకు నిర్దేశించడమైనది.

ఈ వేలం పాట నందు వేలం వేస్తున్న బియ్యం మానవులకు పనికి రాదు **(Not fit for Human Consumption)** దీనిని పశువులకు దాణాగా వాడుకోవడానికి మాత్రమే పనికి వచ్చును. దీనిని వేలం పాట నందు పాల్గొనదలచిన వారు బియ్యం యొక్క నాణ్యతను పరిశీలించిన తరువాత మాత్రమే అప్లికేషన్‌లో మీ ఆక్షన్ ధరను పొందుపరచి డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీస్ నందు ఉన్న టెండర్ బాక్స్ నందు అప్లికేషన్ వేయవలసినదిగా తెలియజేయడమైనది.

ఆక్షన్ నందు పాల్గొనక ముందే బియ్యము యొక్క విలువలను మరియు నాణ్యతను పరిశీలించాక మాత్రమే ఆక్షన్ నందు పాల్గొనవలెను. ఒక్కసారి ఆక్షన్ నందు పాల్గొన్నాక బియ్యము నాణ్యతతో జిల్లా యంత్రాంగానికి ఎటువంటి సంబంధము ఉండదు. కావున ఆక్షన్‌కి దరఖాస్తు చేసుకొను మునుపే బియ్యం నాణ్యతను సంబంధిత గోదాము నందు స్వయంగా వెళ్లి పరిశీలించాక మాత్రమే వేలము పాటనందు పాల్గొనవలెను.

సీజ్ చేయబడిన బియ్యం (Raw Rice) నిల్వ ఉన్న మండల స్టాక్ పాయింట్లు

క్రమ సంఖ్య	మండల స్థాయి గోదాము పేరు	వేలం నిర్వహించబడు సరుకు మొత్తం (క్వింటాళ్లలో)	బహిరంగ వేలము నిర్వహించు ప్రదేశము తేదీ మరియు సమయం	దరఖాస్తు రుసుము మరియు ధరావత్తు	దరఖాస్తు పొందు ఆఖరు తేదీ, సమయం మరియు ప్రదేశం (డిస్ట్రిక్ట్ సప్లై ఆఫీసర్ ఆఫీస్, కలెక్టర్ ఆఫీస్, శ్రీ సత్యసాయి జిల్లా)
1	బుక్కపట్నం	202.96	కోర్ట్ హాల్, కలెక్టరు వారి కార్యాలయము, శ్రీ సత్యసాయి జిల్లా. తేది: 13-02-2026 ఉ|| 11:00 గం||	రూ. 3000/- మరియు రూ. 2,00,000/-	బహిరంగ వేలము ప్రకటన ఇచ్చినప్పటి నుండి తేది: 12-02-2026 సాయంత్రం 5.00 గం|| వరకు కార్యాలయ పనివేళలు మరియు పని దినాలలో
2	చెన్నేకొత్తపల్లి	120.00			
3	గోరంట్ల	1070.97			
4	కదిరి	30.03			
5	మడకశిర	1000.00			
6	OD చెరువు	105.00			
7	పెనుకొండ	99.72			
8	తనకల్లు	91.31			
	మొత్తము	2,719.99			

నిబంధనలు: 1) బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు, వేలంలో బియ్యం కొనుగోలు చేయుటకు నిర్ణయించుకున్న ధరను దరఖాస్తు నందు తప్పనిసరిగా పొందుపరచవలెను. (2) బహిరంగ వేలంలో పాల్గొనదలచినవారు District Civil Supply Officer, Sri Sathyasai District వారి పేరు మీద చెల్లుబాటు అగునట్లు డి.డి. రూ. 2,00,000/- తీయవలెను. (3) ఒక్కసారి వేలము పాటలో పాల్గొన్న వారు, ఎవరైతే వారు ఎక్కువ ధరకు దాఖలు చేసుకుంటారో వారు ఖచ్చితముగా దరావత్తు మినహా మిగిలిన రుసుము చెల్లించిన పిదప వేలములో పాడిన స్టాక్‌ను లిఫ్ట్ చేయబడును. వేలం పాట నందు సదరి బియ్యమును పొందిన వ్యక్తి ఏ కారణము చేతనైన మిగతా సొమ్ము చెల్లించని యెడల మొదట ధరావత్తు చేయబడిన 2,00,000/- రూపాయలు తిరిగి చెల్లించబడదు. సదరి ధరావత్తు మొత్తము ప్రభుత్వము వారి ఖాతాకు జయచేయబడుతుంది. (4) కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటు వారి లైసెన్స్ ఉన్న ట్రేడర్ / రైస్ మిల్లర్ అయి ఉండవలెను. (5) వేలము ముగిసిన అనంతరం అర్హత పొందిన వారికి వేలం కోసం చెల్లించిన ధరావతు పైకమునకు సంబంధించిన రసీదు తీసుకొని డి.డి. తిరిగి ఇవ్వబడును. (6) వేలం పాటలో పాల్గొనదలచిన ప్రతి ఒక్కరూ ఆయా సంబంధిత మండలాల స్టాక్ పాయింట్‌కి వెళ్లి ముందుగానే అక్కడ ఉన్న బియ్యం నాణ్యత సరిచూసుకొని దాన్ని బట్టి మాత్రమే కొనదలచిన ధరను అప్లికేషన్ నందు పొందుపరచవలెను. వేలం పాట జరిగిన తరువాత జిల్లా యంత్రాంగానికి ఎటువంటి సంబంధం ఉండదు. దీన్ని గమనించగలరు. (7) బహిరంగ వేలంలో ఎక్కువ పాటపాడి అర్హత పొందిన వారు వేలం ముగిసిన 5 దినములలో మొత్తం పైకం చెల్లించి, పైకం చెల్లించిన 10 దినములలో సరుకును స్వాధీన పరుచుకోవలెను. (8) వేలం పాటలో అర్హత పొంది నిర్ణీత సమయంలో మిగిలిన పైకమును చెల్లించని యెడల ధరావతుగా చెల్లించిన సొమ్ము (డి.డి.) తిరిగి ఇవ్వబడదు. (9) వేలం ద్వారా పొందిన బియ్యాన్ని మళ్లించడం లేదా స్టాకును దుర్వినియోగం చేయడాన్ని నిరోధించుటకు బియ్యం యొక్క తార్కిక ముగింపు వరకు స్టాకు ఉపయోగమును మరియు కదలికల విధానాన్ని రెవెన్యూ / పౌరసరఫరాలు / విజిలెన్సు మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గమనిస్తూ ఉంటారు. (10) వేలము వేయు సరుకును కార్యాలయ పనిదినములలో వేలము జరుపుటకు ముందు రోజులోపు, దానిని నిల్వ ఉంచిన ప్రదేశము అనగా, పై పట్టికలో కనపరిచిన మండల స్థాయి గోదాముల నందు పరిశీలించుకొనుటకు అనుమతించబడును. (11) బహిరంగ వేలంలో ఎక్కువ వేలం పాడిన ట్రేడర్ / రైస్ మిల్లర్ వారు రవాణా మరియు హమాలి ఖర్చులను భరించి పై విడతల వారిగా మండల స్టాక్ పాయింట్ల నుండి బియ్యం తీసుకొనవలెను. (12) ఈ బహిరంగ వేలం అనేది జిల్లా సంయుక్త కలెక్టర్ వారి తుది నిర్ణయానికి లోబడి ఉండను. (for further information and application format visit http://srisathyasai.ap.gov.in/notice category/announcements/)

సం/- సంయుక్త కలెక్టరు (పౌర సరఫరాలు), శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి

నిర్దేశించిన లక్ష్యం పూర్తి చేయండి

సోమందేపల్లి వద్ద పొలంలో డ్రిప్పులను పరిశీలిస్తున్న ఓఎస్డీ రవికుమార్, తదితరులు

పెనుకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని ఏపీఎంఐపీ ఓఎస్డీ రవికుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం పెనుకొండలోని ఉద్యానవన కార్యాలయంలో ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు. డ్రిప్పు కంపెనీల డీసీవోలకు, ఎంఐఏవోలు, ఎంఐ ఇంజినీర్లకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం 14వేల హెక్టార్ల లక్ష్యం నిర్దేశించారు. ఇప్పటి వరకు 10,805హెక్టార్లకు ప్రభుత్వ రాయితీపై సూక్ష్మ, బిందు సేద్యం పరికరాలు సమకూర్చారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ ప్రకారం మంజూరు చేయాలని సూచించారు. మండలాల వారీగా మంజూరైన పరికరాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ప్రభుత్వం మంజూరుచేసిన అత్యాధునిక ఆటోమిషన్ ఇంప్లిమెంటేషన్, ఆటో ఫార్మ్ గురించి వివరించారు. సోమందేపల్లి, పెనుకొండ, రొద్దం మండలాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో రైతుల పొలాలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏపీడీ ధనుంజయ, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పెంకాక్ సిలాట్ పోటీల్లో ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం

హిందూపురం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి పెంకాక్ సిలాట్ పోటీల్లో గ్రామీణ మండలం ఎల్ఆర్‌జీ విద్యాలయానికి చెందిన కె.మణితేజ, షఫీవుద్దీన్‌లు గండా విభాగాల్లో రజత పతకాలు సాధించారు. జనవరి 29 నుంచి 31 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ పరేడ్ మైదానంలో ఈ పోటీలు జరిగాయన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి 1,800 మంది క్రీడాకారులు పాల్గొనగా సత్యసాయి జిల్లా నుంచి ఎల్ఆర్‌జీ విద్యాలయానికి చెందిన ఇద్దరు విద్యార్థులు పాల్గొన్నారన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యాలయం డైరెక్టర్ ప్రసాద్, హెచ్‌ఎం సుధ, హెచ్ఓడీ హరినాథ్, ఎన్ఐఎస్ కోచ్ ఎన్ఆర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా పెంకాక్ సిలాట్ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, కోశాధికారి రియాజ్‌బాషా, ఖాన్‌బాబా, ఫక్రుద్దీన్‌లు విద్యార్థులను అభినందించారు.

కూలీలకు 200 పని దినాలు కల్పించాలి

లేపాక్షి, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించి కూలీలకు 200 రోజుల పనిదినాలు కల్పించాలని సీపీఎం నాయకులు ప్రవీణ్‌కుమార్, కృష్ణమూర్తి, వెంకటేశ్ తదితరులు కోరారు. ఈ మేరకు గురువారం వారు కూలీలతో కలిసి ఉప తహసీల్దార్ కుమార్ రెడ్డిశేఖర్‌కు వినతిని అందించారు. కూలీలకు దినసరి కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆటో నుంచి పడి మహిళ మృతి

లక్ష్మీదేవి

కొడిగెనహళ్లి (పరిగి): పరిగి చెరువు కట్ట కింద గురువారం ఉదయం ఆటలో ప్రయాణిస్తున్న మహిళ నిద్రమత్తులో కింద పడి మృత్యువాత పడిన ఘటన చోటుచేసుకుంది. గుడిబండ మండలం మదిగుబ్బకు చెందిన లక్ష్మదేవి(55) చింతపండును విక్రయించేందుకు ఆటోను బాడుగకు మాట్లాడుకొని హిందూపురం వ్యవసాయ మార్కెట్‌కు తీసుకెళ్తోంది. ఆ మహిళ డ్రైవర్ పక్కనే కూర్చొని ప్రయాణిస్తోంది. మార్గమధ్యలో సప్తమాతృకాదేవి ఆలయ సమీపంలో మలుపు వద్ద నిద్ర మత్తులో ఉన్న ఆమె ఉదయం 6 గంటల ప్రాంతంలో ఆటోలో నుంచి కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తల్లి అకాల మరణంతో కుమారుడు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. కుమారుడు అనిల్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంగడుయాదవ్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు: చోదకుడి దుర్మరణం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక నలగొండ్రాయనపల్లి వద్ద జాతీయ రహదారిపై బుధవారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో లేపాక్షి మండలం తిమ్మగాని పల్లికి చెందిన చోదకుడు వెంకటేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని వెంటనే రహదారి అంబులెన్స్‌లో పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్సల కోసం బెంగళూరుకు తరలించారు. కోలుకోలేక గురువారం సాయంత్రం మృతి చెందినట్లు సమాచారం వచ్చిందని పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియలేదని చెప్పారు.

రెట్టింపు రిటర్న్‌లు, బహుమతుల పేరుతో మోసం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: 'మీరు కట్టే సొమ్ముకు రెట్టింపు ఇస్తామని.. ఖరీదైన కారు అందిస్తామని నమ్మించి మోసం చేసిన ఘటనపై నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణానికి చెందిన శిరీష.. అదే జిల్లాలోని చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురానికి చెందిన బొగ్గు శ్రీరాములు, పుష్పలతో పరిచయం ఉంది. ఈ దంపతులు శిరీషను మోసం చేయాలని ఆశజూపారు. 'తమకు 'కల్పవృక్ష చారిటబుల్ ట్రస్ట్' ఉందని, అందులో పెట్టుబడి పెడితే రెట్టింపు సొమ్ము రిటర్న్ చేస్తామని, అలాగే కారు ఇస్తామని బాధితురాలు శిరీషకు తెలిపారు. వారిని నమ్మిన బాధితురాలు తొలుత రూ.5 లక్షలు నిందితుడి ఖాతాకు బదిలీ చేసింది. నిందితులు రూ.9 లక్షలు రిటర్న్ చేశారు. మరింత నమ్మకం కుదిరాక రెండో దఫా రూ.20 లక్షల నగదును నిందితులకు చెల్లించింది. రోజులు గడిచినా చెల్లించిన డబ్బును రెట్టింపు రిటర్న్‌లు చేయకపోగా, ఇచ్చిన అసలు కూడా ఇవ్వలేదు. బాధితురాలు పలుమార్లు డబ్బులివ్వాలని డిమాండ్ చేసినా పట్టించుకోలేదు. నిందితులిద్దరూ ఫోన్ నంబర్లు బ్లాక్ చేసి పరారయ్యారు. చివరకు బాధితురాలు శిరీష ఇటీవల ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
హిందూపురం బ్రాంచ్ (1933), గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515201. E-Mail : iob1933@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచి వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు చెల్లించవలసిన బకాయి మొత్తము + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.20-02-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https:// www.baanknet.com. నందు గల ఇ-వేలం ఫ్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత & తనఖాదారు పేరు & చిరునామా : శ్రీమతి షేక్ మహబూబ్ రబ్బాని, భర్త : టి. ఆసీఫుల్లా, డోర్ నెం. 26-4-1128, ప్లాట్ నెం.22 & 23, 26వ వార్డు, టి.ఎస్.నెం.405-1బి & 405-2 & 407-2, కొట్నూరు గ్రామం, ఆర్‌టిసి కాలనీ ఏరియా, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా - 515201. ఋణగ్రహీత & తనఖాదారు పేరు & చిరునామా : శ్రీమతి ఎస్. షర్మిళ బేగం, తండ్రి: లేటు ఎస్. అబ్దుల్ వహాబ్,4-5-253, ధర్మపురం, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా - 515201.

బకాయి మొత్తం : తేది.30.01.2026 నాటికి రూ.67,96,807.84/-, NPA తేది. 30.01.2021, డిమాండ్ నోటీసు తేది : 24.11.2022

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : రూ.52,08,295.84/- మరియు తదుపరి వడ్డీ & కాస్ట్స్

స్వాధీనత నోటీసు తేది: 19.07.2023

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: రూ.56,05,950.84/- మరియు తదుపరి వడ్డీ & కాస్ట్స్

స్థిరాస్తి వివరములు: శ్రీ సత్యసాయి జిల్లా-515201, హిందూపురం, హిందూపురం మున్సిపాలిటీ, కొట్నూరు గ్రామ పొలం, ఆర్‌టిసి కాలనీ ఏరియా, వార్డు నెం.26, సమీప డోర్ నెం.26-4-1128, ప్లాట్ నెం.లు 22&23, సర్వే నెం.405-1బి, 405-2, 407-2 పైకి వద్ద 80 చ||గ||ల స్థల విస్తీర్ణంలో నిర్మించిన క్రింది, మొదటి & రెండవ అంతస్తులతో గల నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీమతి షేక్ మహబూబ్ రబ్బాని మరియు శ్రీమతి ఎస్. షర్మిళ బేగం గార్ల పేరున కలదు. ఆస్తి హద్దులు: ఉత్తరం: డి.ఎ. ఓబులేశు గారు అమ్మిన ఖాళీ ప్రదేశం, దక్షిణం: 40 అ||ల వెడల్పు రోడ్డు, తూర్పు : ఇదే ప్లాట్ నెం.లో గల వి. అయేషా తాస్నిమ్మ్ గారి మిగిలిన ఖాళీ ప్రదేశం, పడమర: నాగిరెడ్డి గారి ఇల్లు.

రిజర్వుధర: రూ.45,89,000/- ధరావత్తు ధర : రూ.4,58,900/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

ఇ- వేలం తేది మరియు సమయం: తేది.20-02-2026, ఉ|| 11.00 గం||ల నుండి మ|| 01.00 గం||ల వరకు మరియు https:// www.baanknet.com. ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని||లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https: // www.baanknet.com. పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 20-02-2026, మధ్యాహ్నం 1.00 గంట లోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఐంర్ఘుటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.06-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:06-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.20-02-2026, మ|| 1.00 గం|| వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : (1) https:// www.baanknet.com. లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చిరునామా : గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515201. ఫోన్ :08556-224066, మొబైల్ నెం: 8838540702 లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network (BAANKNET), రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com వారిని సంప్రదించగలరు.

తేది : 30-01-2026, ప్రదేశం : హిందూపురం సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

(c) eenadu

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

భక్తిశ్రద్ధలతో కలశ స్థాపన

పుష్పాలంకరణలో కలశములు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీనివాసథియేటర్ సమీపంలో ఉన్న బాలాజీనగర్‌లో ఉన్న శ్రీనివాసుని ఆలయంలో గురువారం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి వారికి సుప్రభాత సేవ, తిరుమంజనం నిర్వహించారు. రాత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికలో వివిధ రకాల పుష్పాలతో చేసిన కలశాలు ఉంచి ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. ఆలయ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం కార్యదర్శి ఆంజనేయులు, ట్రెజరర్ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు ప్రకాశ్, రామకృష్ణప్ప, ప్రసాద్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండల తహసీల్దార్‌గా మధునాయక్ గురువారం పదవీ బాధ్యతలు తీసుకున్నారు. జిల్లా కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ఆయనకు పూర్తి అదనపు బాధ్యతగా గోరంట్లను అప్పగించారు. ఇక్కడ రెగ్యులర్‌గా పనిచేస్తున్న మారుతీప్రసాద్ సోమందేపల్లికి బదిలీపై వెళ్లారు. అన్ని వేళలా మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన తహసీల్దార్ పేర్కొన్నారు.

తహసీల్దార్ మధునాయక్

అన్నదాతల సంక్షేమమే లక్ష్యం

పెనుకొండ, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పట్టు రైతులకు విస్తృత స్థాయిలో రాయితీపై యంత్ర పరికరాలు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని 21మంది రైతులకు మంజూరైన రాయితీ యంత్ర పరికరాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా సీఎం చంద్రబాబు నిలిచారన్నారు. రాయలసీమ ప్రాంతానికి సాగునీటితో పాటు తాగునీరు అందించిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో పట్టు రైతులకు రాయితీలు అందలేదని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే పట్టురైతులకు రాయితీపై షెడ్లు, ఆధునిక యంత్రపరికరాలు, పురుగుమందులు అందజేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 90శాతం, బీసీలకు 75శాతం రాయితీ అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్‌కుమార్, పట్టు పరిశ్రమశాఖ జిల్లా అధికారిణి శోభారాణి, ఏడీ ఉమామహేశ్వరరావు, సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

సామాజిక సేవలతో సంతృప్తి..

సామాజిక సేవలో లభించే సంతృప్తి ఎన్ని పదవులు వచ్చినా లభించదని మంత్రి సవిత అన్నారు. గురువారం పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 75మంది చిరువ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సామాజిక సేవలో చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం అన్నారు. గతేడాది కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు పంపిణీ చేశారని గుర్తుచేశారు. చేతన ఫౌండేషన్ ఛైర్మన్ రవి కుమార్, సంయుక్త కార్యదర్శి సీతారామయ్య, సభ్యులను సత్కరించారు.

పట్టు రైతులకు రాయితీ యంత్రపరికరాలు పంపిణీ చేస్తున్న మంత్రి సవిత

మందలపల్లిలో సర్వేపై కలెక్టర్ ఆరా

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండలంలోని మందలపల్లి గ్రామంలో ప్రభుత్వ సర్వేలు సాగుతున్న తీరును జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ గురువారం స్వయంగా పరిశీలించారు. గోరంట్లలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ తిరుగు ప్రయాణంలో మందలపల్లిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా అక్కడ సర్వే నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఆదేశించారు. ఎంపీడీవో కమలాబాయి పాల్గొన్నారు.

యూఎఫ్ సర్వేపై ఆరా తీస్తున్న కలెక్టర్

వివాదాస్పద కుంట పరిశీలన

రొద్దం, న్యూస్‌టుడే : ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ఫిర్యాదుల దినోత్సవంలో భాగంగా రొద్దకంపల్లి గ్రామ పొలంలో ఉన్న సాంబయోగేశ్వర కుంటను కొనుగోలు చేయడంతో పలువురు స్థానికులు ఫిర్యాదు చేశారు. గురువారం ఈ విషయంపై పెనుకొండ ఆర్డీవో ఆనంద్‌కుమార్‌తో పాటు, తహసీల్దార్ ఉదయశంకర్‌రాజు, మండల సర్వేయర్లు కుంటను పరిశీలించారు. అనంతరం రొద్దం ఎస్సీ కాలనీకి చెందిన ఎనిమిది మందితో పాటు పలువురు రొద్దకంపల్లి వాసులతో గ్రామ సభ నిర్వహించారు. భూ వివాదంపై ఎదుర్కొంటున్న సమస్యలపై రెవెన్యూ అధికారులు ప్రజల వద్ద అభిప్రాయాలను సేకరణ చేశారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని ఆర్డీవో తెలిపారు. కార్యక్రమంలో డీటీ చంద్రశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు వీరాంజనేయులు, తెదేపా నాయకులు రుద్రప్రసాద్, నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, చిన్నా, గ్రామస్థులు పాల్గొన్నారు.

కుంటను పరిశీలిస్తున్న ఆర్డీవో ఆనంద్‌కుమార్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

హిందూపురం బ్రాంచ్ (1933), గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515201. E-Mail : iob1933@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచి వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు చెల్లించవలసిన బకాయి మొత్తము + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.20-02-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https:// www.baanknet.com. నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత & తనఖాదారు పేరు & చిరునామా : ఋణగ్రహీత: 1) మెస్సర్స్ ఎస్.కె.లలిత, భర్త: బి.నంజున్‌డప్పా, డి.నెం.5-6-72, రైల్వే స్టేషన్ రోడ్డు, లక్ష్మీపురం, హిందూపురం-515201, శ్రీ సత్యసాయి జిల్లా. హామీదారు/తనఖాదారు: 2) బి.నంజున్‌డప్పా, తండ్రి: బి.సి.బంగప్పా, డి.నెం.5-6-72, రైల్వే స్టేషన్ రోడ్డు, లక్ష్మీపురం, హిందూపురం-515201, శ్రీ సత్యసాయి జిల్లా.

బకాయి మొత్తం : తేది.30.01.2026 నాటికి రూ.8,87,085.72/-, NPA తేది. 30.06.2017, డిమాండ్ నోటీసు తేది : 15.07.2017

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : రూ.6,68,961/- మరియు తదుపరి వడ్డీ & కాస్ట్స్

స్వాధీనత నోటీసు తేది: 10.11.2017

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: రూ.6,00,571/- మరియు తదుపరి వడ్డీ & కాస్ట్స్

స్థిరాస్తి వివరములు: శ్రీ సత్యసాయి జిల్లా, హిందూపురం, హిందూపురం మున్సిపల్ పరిధిలో, 5వ వార్డు, రైల్వే స్టేషన్ రోడ్డు, లక్ష్మీపురం, శ్రీకాంతపురం గ్రామం పొలం, సర్వే నెం.123-2ఎలోని 1500 చ॥అ॥లు లేదా 3.44 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో డి.నెం.5-6-72తో గల నివాస ఇల్లు శ్రీమతి ఎస్.కె.లలిత, భర్త: బి.నంజున్‌డప్పా, డి.నెం.5-6-72, 5వ వార్డు, రైల్వే స్టేషన్ రోడ్డు, లక్ష్మీపురం, హిందూపురం-515201, శ్రీ సత్యసాయి జిల్లా గారికి చెందినది. హద్దులు: ఉత్తరం: ఇదే సర్వే నెం.123-2A లోని ఓపెన్ స్థలం, దక్షిణం: 40 అ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు: 25 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ఇదే సర్వే నెం.123-2A లోని ఓపెన్ స్థలం.

రిజర్వుధర: రూ.31,56,000/- ధరావత్తు ధర : రూ.3,15,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

ఇ- వేలం తేది మరియు సమయం: తేది.20-02-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https:// www.baanknet.com. ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https: // www.baanknet.com. పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 20-02-2026, మధ్యాహ్నం 1.00 గంట లోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.06-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:06-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.20-02-2026, మ॥ 1.00 గం॥ వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : (1) https:// www.baanknet.com. లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చిరునామా : గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515201. ఫోన్ :08556-224066, మొబైల్ నెం: 8838540702 లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network (BAANKNET), రిజిస్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com వారిని సంప్రదించగలరు.

తేది : 30-01-2026, ప్రదేశం : హిందూపురం — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

యువత విజయాలు జిల్లాకు గుర్తింపు

మడకశిర, న్యూస్‌టుడే : యువత అన్ని రంగాల్లో రాణిస్తే జిల్లాకు మంచి గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. ఈ నెల 1వ తేదిన 'ఈనాడు'లో 'అడుగు నుంచి అధిరోహణ దాకా..' శీర్షికతో మడకశిరకు చెందిన యువకుడు ఈశ్వర్ పర్వతారోహణ, విజయాలపై కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడల అధికారి కొరోలు గండికోటలో ఉన్న ఆ యువకుడిని గురువారం కలెక్టరేట్‌కు పిలిపించి ఘనంగా సన్మానించారు. యువత అడ్వెంచర్, స్పోర్ట్స్ వైపు ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. సాధారణ కుటుంబం నుంచి కష్టపడి ఎంతో మంది విద్యార్థులను ట్రెక్కింగ్‌కు సిద్ధం చేయడాన్ని అభినందించారు. ఈ అభినందనలు తనకు మరింత స్ఫూర్తిని ఇచ్చాయని ఈశ్వర్ తెలిపారు.

బ్యాంకు తరఫున దీపికకు బహుమతి

అమరాపురం, న్యూస్‌టుడే: అంధ మహిళల క్రికెట్ కెప్టెన్ దీపికను గురువారం గొల్లమరణపల్లిలో అమరాపురం కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ సూర్యదేవనాయక్ సిబ్బంది కలిసి బ్యాంకు తరఫున కానుక అందజేశారు. ప్రపంచకప్ జట్టుకు సారథ్యం వహించిన దీపిక తమ మండలవాసి కావడం గర్వకారణమని మేనేజర్ అన్నారు. ఆమెతో పాటు కుటుంబ సభ్యులను బ్యాంకుకు సందర్శించి ఖాతాలను ప్రారంభించారు.

దీపికతో అమరాపురం కెనరా బ్యాంకు సిబ్బంది

తాగునీటి సమస్య పరిష్కారం

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షి పంచాయతీ పరిధిలోని బసవన్న వీధిలో నెలకొన్న తాగునీటి సమస్యను సర్పంచి ఆదినారాయణ పరిష్కరించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో నూతనంగా బోరుబావిని తవ్వించి పైప్‌లైన్ ద్వారా కాలనీ వాసులకు నీటిని అందించారు.

యువతులు స్వీయరక్షణ విద్య నేర్చుకోవాలి

హిందూపురం, న్యూస్‌టుడే: యువతులు చదువుతో పాటు స్వీయ రక్షణ విద్య నేర్చుకోవాలని, అది ఆపద సమయంలో కాపాడుతుందని పట్టణ ఒకటో పోలీస్‌స్టేషన్ సీఐ రాజగోపాలనాయుడు అన్నారు. పట్టణంలోని ఎన్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం స్వీయరక్షణపై సమావేశం ఏర్పాటు చేశారు. సీఐ మాట్లాడుతూ గొలుసు దొంగతనాలు, లైంగిక దాడులు చేసినప్పుడు ఈ విద్యల ద్వారా ఎవరి సాయం లేకుండా రక్షించుకోవచ్చన్నారు. ప్రిన్సిపల్ ప్రగతి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థినులకు స్వీయరక్షణ విద్యపై శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. సమావేశంలో రుద్రమదేవి సెల్ఫ్‌డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకులు లక్ష్మీ స్వామి, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ రాజగోపాలనాయుడు

పాలఏకరి ఉపకులాలను ఓబీసీలో చేర్చాలి

పెనుకొండ, న్యూస్‌టుడే: పాలఏకరి కులానికి చెందిన ఉపకులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని కోరుతూ రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ నాగేశ్వరరావు మంత్రి సవితకు వినతి పత్రం అందజేశారు. గురువారం ఆయన మంత్రి సవితను మర్యాద పూర్వకంగా కలిసి శాలువ, పూలమాలతో సత్కరించారు. సోమందేపల్లిలో పాలఏకరి కుల దైవం వీరపాండ్యకట్టబొమ్మన్ విగ్రహస్థాపన కోసం స్థలం కేటాయించాలని కోరారు. ఉపకులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలన్న వినతిని సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. పలువురు పాలఏకరి కులస్తులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

పెనుకొండ, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మంత్రి సవిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మంత్రి నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఈఈ, డీఈ ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా సమస్యలు గుర్తించి, పంచాయతీల్లో నిర్వహించాల్సిన అభివృద్ధి పనుల గురించి చర్చించారు. అధికారులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ మురళి, డీఈ వెంకటరమణ, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ డీఏ బకాయిలు చెల్లించాలని వినతి

పెనుకొండ, న్యూస్‌టుడే: పీఆర్సీ, డీఏ, సరెండర్ లీవులకు సంబంధించిన ఉద్యోగులకు అందాల్సిన రూ.35వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ గురువారం ఏపీజేఏసీ(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం) ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితకు వినతి పత్రం అందజేశారు.

కమిటీ నియమించాలి : 12వ పీఆర్సీ కమిటీని నియమించాలని, నియామకం ఆలస్యమైతే వెంటనే 29శాతం చేస్తున్నామని మధ్యంతర భృతి ఆర్థిక అంశాలపై గురువారం యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సవితకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన

పట్టణంలోని బెంగళూరు రోడ్డులోని వినాయక ఆలయంలో మాఘమాసం పురస్కరించుకుని గురువారం రాత్రి నృత్య ప్రదర్శన నిర్వహించారు. సత్యనారాయణపేటలో ఉన్న సిద్ధేంద్ర కూచిపూడి నృత్యాలయం నిర్వాహకురాలు సుభాషిణి బృందం భక్తిగీతాలకు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. –న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

హిందూపురం బ్రాంచ్ (1933), గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515201. E-Mail : iob1933@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచి వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు చెల్లించవలసిన బకాయి మొత్తము + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.09-03-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https:// www.baanknet.com. నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత & తనఖాదారు పేరు & చిరునామా : ఋణగ్రహీత: ఎ. నరేంద్రబాబు, తండ్రి : శ్రీ ఎ. వెంకటేశులు, డోర్ నెం.2-463-3, ఎస్.టి హాస్టల్ దగ్గర, పెట్రోల్ బంక్ వెనుక, పెనుకొండ, శ్రీ సత్యసాయి జిల్లా - 515110 మరియు 2. (హామీదారు/తనఖాదారు) ఎ. వెంకటేశులు, తండ్రి : ఎ.సుబ్బయ్య, డోర్ నెం.2-463-3, ఎస్.టి. హాస్టల్ దగ్గర, పెట్రోల్ బంక్ వెనుక, పెనుకొండ, శ్రీ సత్యసాయి జిల్లా- 515110.

బకాయి మొత్తం : తేది.30.01.2026 నాటికి రూ.3,83,541.28/-, NPA తేది.28.08.2023, డిమాండ్ నోటీసు తేది : 05.11.2023

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.05.11.2023 నాటికి రూ.5,64,409.36/- మరియు తదుపరి వడ్డీ & కాస్ట్స్

స్వాధీనత నోటీసు తేది: 05.01.2024

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.05.01.2024 నాటికి రూ.6,04,765.63/- మరియు తదుపరి వడ్డీ & కాస్ట్స్

స్థిరాస్తి వివరములు ; శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ గ్రామం & పంచాయితీ, హిందూపురం రోడ్డు దగ్గర, ఎస్.టి హాస్టల్ దగ్గర, పెట్రోల్ బంక్ వెనుక, డి.నెం.2-463, 2వ వార్డు, అనంతపురం ఆర్.డి & పెనుకొండ ఎస్ఆర్‌డి, గవర్నమెంట్ డ్రై సర్వే నెం.213/2బి/6జి వద్ద గల నివాస ఇల్లు మరియు భూమి యావత్తు ఆస్తి శ్రీ ఎ. వెంకటేశులు, తండ్రి : ఎ. సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు: ఉత్తరం : ఎస్.టి. హాస్టల్ కాంపౌండ్, దక్షిణం: దారి, తూర్పు : ఎస్.నెం.213/2బి/6హెచ్, పడమర : ఎస్.నెం.213/2బి/6ఎఫ్. మొత్తం విస్తీర్ణం : 2.25 సెంట్లు, ఆర్‌సిసి 735 చ॥అ॥లు.,

రిజర్వుధర: రూ.12,83,000/- ధరావత్తు ధర : రూ.1,28,300/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

ఇ- వేలం తేది మరియు సమయం: తేది.09-03-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https:// www.baanknet.com. ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https: // www.baanknet.com. పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 09-03-2026, మధ్యాహ్నం 1.00 గంట లోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.06-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:06-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.09-03-2026, మ॥ 1.00 గం॥ వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : (1) https:// www.baanknet.com. లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చిరునామా : గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515201. ఫోన్ :08556-224066, మొబైల్ నెం: 8838540702 లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network (BAANKNET), రిజిస్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com వారిని సంప్రదించగలరు.

తేది : 30-01-2026, ప్రదేశం : హిందూపురం — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

హిందూపురం బ్రాంచ్ (1933), గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515201. E-Mail : iob1933@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచి వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు చెల్లించవలసిన బకాయి మొత్తము + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.09-03-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https:// www.baanknet.com. నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత & తనఖాదారు పేరు & చిరునామా : [illegible]

బకాయి మొత్తం : తేది.30.01.2026 నాటికి రూ.50,99,142.11/-, NPA తేది.30.04.2021, డిమాండ్ నోటీసు తేది : 18.12.2021

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.30.11.2021 నాటికి రూ.46,63,779.11/- మరియు తదుపరి వడ్డీ & కాస్ట్స్

స్వాధీనత నోటీసు తేది: 15.03.2022

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.15.03.2022 నాటికి రూ.48,05,486.11/- మరియు తదుపరి వడ్డీ & కాస్ట్స్

స్థిరాస్తి వివరములు: [illegible]

రిజర్వుధర: రూ.1,51,30,000/- ధరావత్తు ధర : రూ.15,13,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

ఇ- వేలం తేది మరియు సమయం: తేది.09-03-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https:// www.baanknet.com. ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https: // www.baanknet.com. పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 09-03-2026, మధ్యాహ్నం 1.00 గంట లోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.06-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:06-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.09-03-2026, మ॥ 1.00 గం॥ వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : (1) https:// www.baanknet.com. లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చిరునామా : గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515201. ఫోన్ :08556-224066, మొబైల్ నెం: 8838540702 లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network (BAANKNET), రిజిస్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com వారిని సంప్రదించగలరు.

తేది : 30-01-2026, ప్రదేశం : హిందూపురం — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

హిందూపురం బ్రాంచ్ (1933), గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515201. E-Mail : iob1933@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచి వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు చెల్లించవలసిన బకాయి మొత్తము + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.20-02-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https:// www.baanknet.com. నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత & తనఖాదారు పేరు & చిరునామా : శ్రీ ఎస్. నరేష్, తండ్రి: ఎస్. నరసింహులు, డోర్ నెం.27-5-3, ఫ్లాట్ నెం.3(భాగం), వార్డు నెం.27, ముద్దిరెడ్డి పల్లి, కొట్నూరు గ్రామం, హిందూపురం తాలూకా, శ్రీ సత్యసాయి జిల్లా - 515201.

బకాయి మొత్తం : తేది.30.01.2026 నాటికి రూ.24,15,199.10/-, NPA తేది.30.09.2022, డిమాండ్ నోటీసు తేది : 04.11.2023

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.31.10.2023 నాటికి రూ.19,07,862.30/- మరియు తదుపరి వడ్డీ & కాస్ట్స్

స్వాధీనత నోటీసు తేది: 24.06.2025

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.24.06.2025 నాటికి రూ.22,17,787.30/- మరియు తదుపరి వడ్డీ & కాస్ట్స్

స్థిరాస్తి వివరములు: [illegible]

రిజర్వుధర: రూ.21,02,000/- ధరావత్తు ధర : రూ.2,10,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

ఇ- వేలం తేది మరియు సమయం: తేది.20-02-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https:// www.baanknet.com. ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https: // www.baanknet.com. పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 20-02-2026, మధ్యాహ్నం 1.00 గంట లోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.06-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:06-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.20-02-2026, మ॥ 1.00 గం॥ వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : (1) https:// www.baanknet.com. లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చిరునామా : గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515201. ఫోన్ :08556-224066, మొబైల్ నెం: 8838540702 లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network (BAANKNET), రిజిస్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com వారిని సంప్రదించగలరు.

తేది : 30-01-2026, ప్రదేశం : హిందూపురం — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

పట్టణాల్లోనూ ఉపాధి పథకం అమలు చేయాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాతపద్ధతిలోనే కొనసాగిస్తూ పట్టణ ప్రాంతాల్లోని కూలీలకు పనులు కల్పించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కదిరి తహసీల్దార్ రెడ్డిశేఖర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కూలీలకు రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు నరసింహులు, జగన్‌మోహన్, నారాయణ, కృష్ణానాయక్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏవో సేవలు అభినందనీయం

సుజాతను సన్మానిస్తున్న ఎస్పీ సతీశ్‌కుమార్

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో నాలుగేళ్లపాటు ఏవోగా సుజాత అంకితభావంతో విధులు నిర్వహించారని ఎస్పీ సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఏవోగా పదోన్నతి పొంది, కడపకు బదిలీపై వెళ్తున్న ఆమెను ఎస్పీ జ్ఞాపిక అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, మహిళా డీఎస్పీ ఇందిర, ఎస్సీ సెల్ వెంకటేశ్వర్లు, సీఐలు శ్రీనివాసులు, లక్ష్మీకాంత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: కదిరి మండలం మొటుకుపల్లి పంచాయతీ కొలెపల్లి కాలనీలో ప్రాథమిక పాఠశాల వద్ద రోడ్డుపై మురుగు నిల్వ చేరుతోంది. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. **- రామచంద్ర**

సమస్య: కొలెపల్లి ఎస్సీ కాలనీలో రాత్రివేళ వీధి దీపాలు వెలగడం లేదు. **- విజయ్**

సమాధానం: రహదారిపై మురుగు చేరకుండా చర్యలు తీసుకుంటాం. ఎస్సీ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం.

(ప్రశ్నలకు మొటుకుపల్లి పీడీవో గురుస్వామి సమాధానం ఇచ్చారు.)

– న్యూస్‌టుడే, కదిరిగ్రామీణం

వినియోగంలోకి సంపద కేంద్రం

తలుపుల, న్యూస్‌టుడే: వేపమానిపేట పంచాయతీలోని చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని సిబ్బంది వాడుకలోకి తీసుకొచ్చారు. 'నిర్వీర్యంగా.. వదిలేశారు' శీర్షికన డిసెంబరు 18న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు, సిబ్బంది స్పందించారు. పంచాయతీలోని గుర్రంగండ్లపల్లి సమీపంలో ఓబులేశ్వరస్వామి కొండకింద నిర్మించిన సంపద తయారీ కేంద్రాన్ని ఆధునీకరించారు. పంచాయతీలోని కొత్త ట్రాక్టర్లను ప్రమాదాల్లు కేటాయించడంతో చెత్తను తీసుకెళ్లి అక్కడ నిల్వ చేస్తున్నట్లు కార్యదర్శి గణేశ్ తెలిపారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

తలుపుల, న్యూస్‌టుడే: సాధారణ బదిలీల్లో భాగంగా తలుపుల తహసీల్దార్‌గా మురళీకృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కదిరి నుంచి తలుపులకు బదిలీపై వచ్చారు. తలుపులలో పనిచేస్తున్న తహసీల్దార్ రెడ్డిశేఖర్ కదిరికి బదిలీ అయ్యారు.

రామగిరి: రామగిరి నూతన తహసీల్దార్‌గా చెన్నకేశవనాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ధర్మవరంలో సీఎస్‌డీటీగా పని చేస్తున్న ఆయన రామగిరి తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఆర్ఐ పురుషోత్తం, రెవెన్యూ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

పెండింగ్ కేసులపై దృష్టి సారించాలి

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: పెండింగ్ కేసులపై దృష్టి సారించి, ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని ఎస్పీ సతీశ్‌కుమార్ ఆదేశించారు. గురువారం పుట్టపర్తి డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతిపై రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించడంతో పాటు, డ్రోన్‌తో ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డీఎస్పీ విజయ్‌కుమార్, సీసీ చిరంజీవి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంతుల ఇంటా.. ఉపాధి కాంతులు

ధర్మవరం పట్టణం, పుట్టపర్తి, న్యూస్‌టుడే: మహిళలు పొదుపు సంఘాల్లో సభ్యులుగా చేరి రుణాలు పొందుతున్నారు. వాటితో చిరు వ్యాపారాలు ప్రారంభిస్తున్నారు. ఇంటిల్లిపాదికి మంచి ఆదాయం ఆర్జిస్తున్నారు. కుటుంబ పోషణకు ఆసరాగా నిలుస్తున్నారు. పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరింత రాణిస్తామని చెబుతున్న మహిళల గురించి స్ఫూర్తిదాయక కథనం.

ఇంటిల్లిపాది కలిసి వ్యాపారం

ధర్మవరం పట్టణంలోని మార్కెట్ వీధిలో నివాసం ఉంటూ చిరుతిళ్ల వ్యాపారం చేసుకునే వాళ్లం. నెలంతా కష్టపడి వ్యాపారం చేస్తే వచ్చిన ఆదాయం అప్పులకు వడ్డీలు కట్టేందుకే సరిపోయేది. ఈ తరుణంలో పన్నెండేళ్ల కిందట ద్వాక్రా సంఘంలో చేరి రూ.50వేలు రుణం పొందాను. క్రమం తప్పకుండా చెల్లించడంతో సంఘం రూ.2 లక్షలు వ్యక్తిగత రుణం మంజూరైంది. ఆ డబ్బుతో హోల్‌సేల్ వ్యాపారంలో అడుగుపెట్టాం. ఇద్దరు కుమారులు వేరువేరు వ్యాపారం చేస్తుంటే వారిని విభజించాను. రెండు ఆటోలు కొనిచ్చి వాటితోనే వ్యాపారాన్ని వృద్ధి చేశారు. ప్రతి నెలా పెట్టుబడులు పోనూ రూ.70 వేల దాకా ఆదాయం పొందుతున్నాం. **- జరీనా, ధర్మవరం**

నెలకు రూ.50 వేలు ఆదాయం

మాది బత్తలపల్లి మండలం పొట్లమర్రి గ్రామం. 13 ఏళ్ల కిందట ధర్మవరం పట్టణానికి వలస వచ్చాం. రాజేంద్రనగర్‌లో ఉంటూ ఇతరుల వద్ద కూలీకి మగ్గాలు నేసేవాళ్లం. వచ్చిన డబ్బు కుటుంబ పోషణకు సరిపోయేది కాదు. శ్రీసాయిరాం పొదుపు సంఘంలో చేరి మొదట రూ.40వేలు రుణం పొంది సొంతంగా మగ్గం వేశాను. చీరలు నేసి వచ్చిన ఆదాయంతో రుణం సక్రమంగా చెల్లించడంతో మళ్లీ రూ.2 లక్షలు ఇచ్చారు. ఇంట్లోనే నాలుగు మగ్గాలను సొంతంగా ఏర్పాటు చేసుకున్నాం. ప్రతి నెలా రూ.50వేలు దాకా సంపాదిస్తున్నాం. **- నాగేంద్రమ్మ**

పిల్లలను చదివిస్తున్నా..

పుట్టపర్తిలోని బర్కత్ పొదుపు సంఘం చేరిన తరువాత కుటుంబ కష్టాలు తీరిపోయాయి. మొదట్లో రూ.40వేలు రుణం తీసుకుని చిల్లర దుకాణాన్ని ప్రారంభించాను. తరువాత రూ.2 లక్షల రుణం ఇవ్వడంతో దుకాణాన్ని విస్తరించి ఊరగాయలు, నాణ్యమైన నూనె, ఇతర నిత్యావసర సరకులు విక్రయిస్తున్నా. ఇద్దరు పిల్లలను బీటెక్, డిగ్రీ చదివిస్తున్నా. దుకాణంలో పెట్టుబడిపోనూ ప్రతి నెలా రూ.20వేల నుంచి రూ.25 వేల వరకు ఆదాయం పొందుతున్నా. **- వెంకటసుబ్బులు**

'జగన్ ఐదేళ్ల పాలనలో ఏమి చేశారో చెప్పాలి'

కదిరి, న్యూస్‌టుడే: గడిచిన ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాంత ప్రజల సాగు, తాగునీటి కోసం కేటాయించిన డబ్బులు, తెచ్చిన ప్రాజెక్టులు ఎన్నో జగన్ ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ డిమాండ్ చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ వద్ద ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని వైకాపా చేపట్టిన బహిరంగ సభను ఉద్దేశించి కదిరిలోని ఆర్‌అండ్‌బీ అతిథి భవనంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజలను మోసం చేసే జగన్ మాటలు చేస్తే మండిపడుతున్నారు. అయితే అధికారంలో ఏమీ చేయకుండా ప్రతిపక్షంలో మాట్లాడటం సరికాదన్నారు. వైకాపా ఐదేళ్ల కాలంలో రూ.2 వేల కోట్లు ఖర్చు చేస్తే, 2014-19 కాలంలో చంద్రబాబునాయుడు రాయలసీమ కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. రూ.3870 కోట్లు ఖర్చుతో హంద్రీనీవా పూర్తి చేసి కుప్పం వరకు నీళ్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తెదేపా నాయకులు రాజశేఖర్‌బాబు, నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

రహదారి పనుల పరిశీలన

గాండ్లపెంట: కదిరి-రాయచోటి ప్రధాన రహదారి నుంచి వద్దిరెడ్డిపల్లి మీదుగా బోగాదమ్మ కనుమకు వేస్తున్న రహదారి పనులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గురువారం పరిశీలించారు. దాదాపు రెండు కిలోమీటర్ల మేర రహదారికి రూ. కోటి వెచ్చించి పనులు చేస్తున్నారు.

29 శాతం ఐఆర్ విడుదలకు వినతి

కదిరి, న్యూస్‌టుడే: పీఆర్సీ, 29 శాతం ఐఆర్ విడుదల చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు యూటీఎఫ్ నాయకులు విన్నవించారు. కదిరిలో గురువారం యూటీఎఫ్ నాయకులు ఎమ్మెల్యేను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. యూటీఎఫ్ నాయకులు శ్రీనివాసులు, మల్లికార్జున, రవివర్ధన్‌రెడ్డి, సునీల్‌కుమార్, సుబ్బారెడ్డి, మధుసూదన్, ఆజమ్‌బాషా, రెడ్డిరాజశేఖర్ పాల్గొన్నారు.

హంద్రీనీవా జలం... కరవు జిల్లాకు వరం

హంద్రీనీవా కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సింధూర

కొత్తచెరువు, న్యూస్‌టుడే: హంద్రీనీవా ద్వారా ప్రవహిస్తున్న కృష్ణాజలాలు కరవు జిల్లాకు వర ప్రసాదమని ఎమ్మెల్యే సింధూర పేర్కొన్నారు. కొత్తచెరువు మండల పరిధిలో హంద్రీనీవా కాలువ దగ్గర పరిసర మండలాలకు చెందిన కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి గురువారం రైతులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా కాలువలో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పుట్టపర్తి: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 49 మందికి రూ.40.45 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి గురువారం పంపిణీ చేశారు.

లాటరీ ద్వారా మద్యం బార్ ఎంపిక

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఎక్సైజ్ అధికారులు, బార్ లైసెన్స్‌దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ ద్వారా మద్యం బారును ఎంపిక చేశారు. ధర్మవరంలోని రెండు బార్లకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ విడుదల చేయగా, ఒక బారుకు మాత్రమే నాలుగు దరఖాస్తులు వచ్చాయి. రెండో బారుకు ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. గురువారం కలెక్టరేట్‌లో లాటరీ ద్వారా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ బారును ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి గోవిందనాయక్, జిల్లా ఉప అధికారి నరసింహులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఆత్మీయ సన్మానం

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కదిరి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రెడ్డిశేఖర్‌ను గురువారం మండల తెదేపా నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. వివిధ రకాల రెవెన్యూ సమస్యలతో కార్యాలయానికి వచ్చే వారికి త్వరగా సేవలు అందేలా చూడాలని వారు తహసీల్దార్‌ను కోరారు. మండల కన్వీనర్ హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి సురేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రమణ పాల్గొన్నారు.

ఆలయానికి రూ.లక్ష విరాళం

నగదు అందజేస్తున్న సంధా రాఘవ

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని రామనగర్‌లో నిర్మిస్తున్న శ్రీ లలిత త్రిపుర సుందరీదేవి సమేత జలలింగేశ్వరస్వామి ఆలయానికి గురువారం పట్టుచీరల వ్యాపారి, తెదేపా నాయకుడు సంధా రాఘవ రూ.లక్ష విరాళం అందించారు. ఆలయ కమిటీకి నగదును అందజేశారు. రాజేంద్రనగర్‌లో నిర్మిస్తున్న శ్రీశ్వేతార్క వరాల వరసిద్ధి వినాయకుడి ఆలయానికి రూ.50వేలు విరాళం ఇవ్వడంతో ఆయన్ని అభినందించారు.

అధిక మోతాదులో మాత్రలు మింగి ఉపాధ్యాయుడి మృతి

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని లింగశెట్టిపాళ్యం కాలనీకి చెందిన వేలూరు చక్రవర్తి (38) అధిక మోతాదులో మాత్రలు మింగి అపస్మారకస్థితిలోకి వెళ్లి బుధవారం రాత్రి మృతి చెందాడు. ఒకటో పట్టణ పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. చక్రవర్తి కొంతకాలం పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేశాడు. మానసికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఆరోగ్యం కుదుటపడేందుకు మాత్రలు తీసుకునేవాడు. బుధవారం రాత్రి అధిక మోతాదులో మాత్రలు మింగి అపస్మారకస్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గురువారం ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని చక్రవర్తి మృతదేహానికి పోస్టుమార్టం చేయించారు.

పోటీ పరీక్షలతో విద్యార్థుల భవితకు బాటలు

'ఈనాడు-ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలో వక్తలు

బహుమతులు అందుకున్న విద్యార్థులు, చిత్రంలో డీఎస్పీ హేమంత్‌కుమార్, ప్రిన్సిపల్ వనితావాణి

ధర్మవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొన్నప్పుడే ప్రతిభను తెలుసుకొని, మరింతగా రాణించవచ్చని ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్ అన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రాంతీయ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. మాతృభాష ప్రాముఖ్యత దాని పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలు అంశంపై వ్యాసరచన, నీటి సంరక్షణపై చిత్రలేఖనం, ఆరోగ్యమే మహాభాగ్యంపై ఉపన్యాసం, మానసిక, శారీరక ఆరోగ్యానికి పాటించాల్సిన ఆహారపు అలవాట్లు జీవన శైలిపై వక్తృత్వం, వర్తమాన జనరల్ నాలెడ్జిపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా డీఎస్పీ హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోటీల్లో పాల్గొనడం వల్ల పోటీతత్వం అలవడుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వనితావాణి మాట్లాడుతూ 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బండి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభను వెలికితీసేందుకు 'ఈనాడు' చేస్తున్న కృషి హర్షనీయమన్నారు. విజేతలకు డీఎస్పీ, ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా నాగరాజు, హరినాథ్, చంద్రకళ వ్యవహరించారు.

విజేతల వివరాలు

వ్యాసరచన: ఎం. నాగప్రణీత (కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాల) ప్రథమ, టి. వైష్ణవి (బీఎస్సార్ ఉన్నత పాఠశాల) ద్వితీయ, ఆర్. మేఘన (మహర్షి పాఠశాల) తృతీయ.

చిత్రలేఖనం: బి. ఉదయసాయిరాం (సాధన ఉన్నత పాఠశాల) ప్రథమ, టి. కల్యాణి (కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాల) ద్వితీయ, పి. మనోజ్ఞ (బీఎస్సార్ బాలికల ఉన్నత పాఠశాల) తృతీయ.

ఉపన్యాసం: సి. తరుణ శ్రీవత్సల (కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాల), డి. లలితేష్ (బీఎస్సార్ బాలుర పాఠశాల) ద్వితీయ, హెచ్. వి. లాస్యలిక (ఆదిత్య ఉన్నత పాఠశాల) తృతీయ.

క్విజ్: డి. వివేక్ (కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాల) ప్రథమ, ఎం. నవ్యశ్రీ (మహర్షి ఉన్నత పాఠశాల) ద్వితీయ, కె. మురళీకృష్ణ (బీఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాల) తృతీయ.

మీభూమి.. మీహక్కుపై అవగాహన

నల్లచెరువు, న్యూస్‌టుడే: పంతులచెరువు పంచాయతీలో మీ భూమి.. మీ హక్కు పథకంపై తహసీల్దార్ రవికుమార్‌నాయక్ రైతులకు అవగాహన కల్పించారు. రెవెన్యూ సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ వెంకటరెడ్డి, ఆర్ఐ లక్ష్మీదేవి, సర్వేయర్ షాహతాజ్ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు

కొక్కంటిక్రాస్(తనకల్లు), న్యూస్‌టుడే : ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరు గాయపడిన ఘటన కొక్కంటిక్రాస్‌లో రామాలయం వద్ద గురువారం జరిగింది. తిరుమలయ్యగారిపల్లికి చెందిన రెడ్డెప్ప నడుచుకుంటూ వెళ్తుండగా ముళ్లవారిపల్లికి చెందిన యశ్వంత్ ద్విచక్రవాహనంలో వచ్చి ఢీకొన్నాడు. ఇద్దరు గాయపడగా వందేమాతరం బృంద సభ్యులు ఉచిత అంబులెన్స్‌లో తనకల్లు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. వైద్యుల సూచన మేరకు యశ్వంత్‌ను కదిరి ప్రాంతీయ వైద్యశాలకు తీసుకెళ్లారు.

మాంసపు వ్యర్థాలతో కంపు

ధర్మవరం పట్టణంలోని హిందూ శ్మశానవాటిక సమీపంలో రైల్వేశాఖకు చెందిన ఖాళీ స్థలంలో మాంసపు వ్యర్థాలు పేరుకుంటున్నాయి. వీటిని తొలగించకపోవడంతో భరించలేని దుర్వాసన వస్తోందని ప్రజలు వాపోతున్నారు. సాయంత్రం కాసేపు నడకకు వెళ్దామంటే వ్యర్థాలతో ఇబ్బందిగా ఉందని గాంధీనగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పట్టణ శానిటేషన్ అధికారి శ్యామ్‌సన్ దృష్టికి తీసుకెళ్లగా పారిశుద్ధ్య కార్మికులతో వాటిని తొలగించేస్తామని, ఆ ప్రదేశంలో వ్యర్థాలు వేయకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

నీరు చేరి.. మడుగులా మారి

తలుపుల ప్రధాన వీధుల్లో నీరు నిల్వ చేరి మడుగులను తలపిస్తున్నాయి. పంచాయతీ అధికారులు తాగునీటిని రాత్రివేళ సరఫరా చేస్తుండటంతో కొంతమంది తమ ఇళ్లలోని కుళాయిలను ఆన్‌చేసి వదిలేస్తున్నారు. మరికొందరు ఇళ్లను శుభ్రపరచి నీటిని రోడ్లపైకి వదిలేస్తున్నారు. విషయాన్ని పంచాయతీ కార్యదర్శి రమణప్పనాయుడు దృష్టికి తీసుకెళ్లగా రాత్రిళ్లు నీటి సరఫరాను నిలిపేస్తామన్నారు. రోడ్లపైకి నీటిని వదిలే వారిపై చర్యలు తీసుకొంటామని చెప్పారు. **- న్యూస్‌టుడే, తలుపుల**

రహదారి అధ్వానం

తలుపుల-నంబులపూలకుంట రోడ్డు నుంచి ఈదులకుంట్లపల్లికి వెళ్లే తారురోడ్డు పలు చోట్ల దెబ్బతిని అధ్వానంగా మారింది. ఈ రోడ్డుపై ఓ క్వారీకి చెందిన లారీలు అధిక టన్నేజ్‌తో తిరగడం వల్ల త్వరగా దెబ్బతిందని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డును బాగుచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై పీఐయు జేఈ రాజేంద్రప్రసాద్‌ను వివరణ కోరగా పరిశీలించి మరమ్మతులు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, తలుపుల

బీసీ కాలనీలో తాగునీటి కటకట

ఓబుళదేవరచెరువులోని బీసీ కాలనీలో గత ఐదు రోజులుగా తాగునీరు రాకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. బోరుకు ఉన్న మోటారు మరమ్మతుకు గురికావడంతో సమస్య తలెత్తిందని కాలనీవాసులు భాగ్యమ్మ, గౌసియా, ప్రమీల, రమణమ్మ తెలిపారు. వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నట్లు వారు వాపోయారు. అధికారులు మోటారుకు మరమ్మతు చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీఓ శివరామ్‌ప్రసాద్‌రెడ్డిని వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు.
– న్యూస్‌టుడే, ఓబుళదేవరచెరువు

డిప్యూటీ ఎంపీడీఓకు అవార్డు ప్రదానం

డిప్యూటీ కమిషనర్ సుధాకర్‌రావు నుంచి అవార్డు అందుకుంటున్న విజయ్‌శేఖర్‌నాయుడు

తాడిమర్రి, న్యూస్‌టుడే: పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాల్లో ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేసి ప్రభుత్వానికి ఆదాయం కల్పించినందుకు డిప్యూటీ ఎంపీడీఓ విజయ్‌శేఖర్‌నాయుడు రాష్ట్ర ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. గురువారం గోరంట్లలో జరిగిన పంచాయతీ కార్యదర్శుల కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ సుధాకర్‌రావు చేతుల మీదుగా విజయ్‌శేఖర్‌నాయుడు ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవోను కార్యాలయ సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

కదిరి, న్యూస్‌టుడే: విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజులుయాదవ్ డిమాండ్ చేశారు. గురువారం దిల్లీలోని జంతర్‌మంతర్‌లో జరిగిన ధర్నాలో కదిరి ప్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. హక్కు చట్ట సవరణ, ఓపీఎస్ అమలుతో పాటు ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

చెత్త తొలగదు.. మురుగు కదలదు

బత్తలపల్లి ఎస్సీకాలనీలో కాలువల దుస్థితి

బత్తలపల్లి, న్యూస్‌టుడే: బత్తలపల్లి శివారులోని బీసీ కాలనీ, పాతూరు, ఎస్సీ కాలనీలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా మౌలిక వసతులకు నోచుకోవడం లేదు. డ్రైనేజీ కాలువలు శిథిలమవడం, కాలవల్లో చెత్తా చెదారం పూడిపోయి మురుగు రోడ్లపై చేరుతోంది. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే మురుగు తొక్కాల్సిందేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నారు. బత్తలపల్లిలోని అనంతపురం, కదిరి రోడ్డులో చెత్తా చెదారం రోడ్డు పక్కనే పేరుకుపోతుంది. చికెన్ సెంటర్ నిర్వాహకులు కోడి ఈకలను రోడ్డు పక్కనే పారవేయడంతో గాలి వీచినప్పుడు అవి వాహనదారులపై పడుతున్నాయి. మండలంలోని లింగారెడ్డిపల్లి, అనంతసాగరం బోయవీధిలోను, సంజీవపురం ఎస్సీ కాలనీ, ఓసీ కాలనీ, మాల్యవంతం పీర్ల చావిడి దగ్గర, ఎస్సీకాలనీలోను ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి శివారు కాలనీల్లో మురుగు కాలవలు నిర్మించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

శివారు కాలనీల్లో పర్యటించి సమస్యలను గుర్తిస్తాం. ఇప్పటికే మురుగు కాలువల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాము. గ్రామాల్లో ఇళ్ల ముందు స్థలం ఉన్న వారు మురుగు నీరు ఇంకిపోవడానికి గుంతలు ఏర్పాటు చేసుకుంటే డబ్బులు ఇస్తాం. కాలువల్లో అడ్డుపడ్డ చెత్తా చెదారాన్ని తొలగిస్తాం. అనంతపురం రోడ్డులో కోళ్ల వ్యర్థాలను తొలగిస్తాం. మరోసారి వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- క్రిష్టప్ప, ఈవోఆర్డీ**

గంగమ్మ ఆలయంలో వేలం

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని యర్రదొడ్డి గంగమ్మ ఆలయం వద్ద ఏడాది కాలానికి వివిధ దుకాణాల నిర్వహణకు గురువారం ఆలయ అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి అక్కిరెడ్డి సమక్షంలో వేలం నిర్వహించగా కూల్ డ్రింక్స్ రూ.3.26 లక్షలు, ఐస్‌క్రీం అమ్మకాలు రూ.3.25 లక్షలు, దారాలు- బొమ్మల విక్రయం రూ.1.01 లక్షలకు హక్కులు దక్కించుకున్నారు. కొబ్బరికాయలు, గాజులు, అమ్మవారి పూజా సామగ్రి హక్కులు గత ఏడాది కంటే తక్కువ పలకడంతో వాయిదా వేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో నరసింహరాజు, మాజీ ఎంపీపీ ఈశ్వర్‌నాయక్, మాజీ సర్పంచి కుపేంద్రరెడ్డి పాల్గొన్నారు.

'విభేదాలు సృష్టించడం మానుకోవాలి'

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు కులాల మధ్య విభేదాలు సృష్టించడం మానుకోవాలని జనసేన నాయకులు హితవు పలికారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రిపై అసభ్యపదజాలంతో దూషించిన అంబటి రాంబాబును వెనకేసుకురావడం ద్వారా జగన్ దిగుజారుడతనం అర్థమవుతోందని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్ అన్నారు. లడ్డూలో కల్తీ నెయ్యి విషయంలో దోషులను ఈ ప్రభుత్వం చట్టం ముందు ఉంచుతుందన్నారు. నాయకులు శివశంకర్, చలపతి, రవికుమార్, చిన్నపరెడ్డి, అంజిబాబు పాల్గొన్నారు.

శాంతియుతంగా భూసమస్యలు పరిష్కారం

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఆర్డీవో, డీఎస్పీ

గాండ్లపెంట, న్యూస్‌టుడే: రెండు కుటుంబాల మధ్య నెలకొన్న వర్గ కక్షలతో మూడు తరాలుగా నెలకొన్న భూ సమస్యను శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. గురువారం ఆర్డీవో వివిఎస్ శర్మ, తహసీల్దార్ బాబురావు, డీఎస్పీ శివనారాయణ స్వామి, సీఐ నాగేంద్ర, ఎస్ఐ సుమతి, మండల సర్వేయర్ చందన తదితరులు భూములను పరిశీలించారు. మండల పరిధిలోని గజ్జలవాండ్లపల్లికి చెందిన ఇరువర్గాల భూ లబ్ధిదారులతో మాట్లాడారు. దాదాపు 12 ఎకరాలు ఉన్న భూమిలో మూడు తరాల క్రితం ఐదుగురు భాగస్తులు ఉండేవారని తెలిపారు. వీరి నుంచి వంశపార్యపరంగా సంక్రమిస్తూ కొందరు విక్రయాలు చేసుకున్నారు. గతంలో రెండు కుటుంబాల మధ్య నెలకొన్న విభేదాల వల్ల భూములు సాగు చేయకుండా నిలిపివేశారు. కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్‌బాబు ఆదేశాల మేరకు భూ సమస్యను పరిష్కరించేందుకు రెవెన్యూ, పోలీస్ అధికారులు భూమిని పరిశీలించారు. మార్చి 5 నాటికి పూర్తి సర్వే చేయించి హక్కులు కల్పిస్తామని తెలిపారు. భూ లబ్ధిదారులు తమ వద్ద ఉన్న ఆధారాలతో రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

(c) eenadu

3 వేల ఎకరాల్లో టౌన్‌షిప్‌లు

టెక్కలి నుంచి నౌపడా వరకు భూముల గుర్తింపు

– న్యూస్‌టుడే, టెక్కలి, టెక్కలి పట్టణం

మూలపేట పోర్టు నిర్మాణం జోరందుకుంది. ఓ వైపు పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటుకు శరవేగంగా అడుగులు వేస్తూనే.. మరోవైపు టౌన్‌షిప్‌ల నిర్మాణానికి అవసరమైన భూముల్ని గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. టెక్కలి జాతీయ రహదారి నుంచి మూలపేట వరకు వేస్తున్న పోర్టు అనుసంధాన రహదారికి రెండు వైపులా టౌన్‌షిప్‌లు నిర్మించాలని నిర్ణయించారు. ఆ మేరకు భూసేకరణకు చర్యలు చేపట్టాలని జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

మర్రిపాడు రెవెన్యూ పరిధిలో సేకరించనున్న భూములు

రెండు వైపులా కిలోమీటరు మేర..

పోర్టు అనుసంధాన రహదారికి ప్రస్తుతం 100 మీటర్ల వెడల్పుతో భూసేకరణ పూర్తి చేశారు. రహదారి నిర్మాణం వేగంగా జరుగుతోంది. అయితే పోర్టుకు అనుబంధంగా వచ్చే పరిశ్రమలకు అవసరమైన టౌన్‌షిప్‌ల నిర్మాణానికి ఈ రహదారి రెండు వైపులా స్థలాలు తీసుకోనున్నారు. మొదటి 50 మీటర్లు పచ్చదనం కోసం కేటాయిస్తారు. అక్కడి నుంచి కిలోమీటరు మేర భూముల్ని గుర్తించి వాటిని పరిశ్రమలకు అవసరమైన టౌన్‌షిప్‌లకు ఇస్తారు. ఆ ప్రకారం మొత్తంగా 3 వేల ఎకరాలు సేకరిస్తే టౌన్‌షిప్‌లకు సరిపోతుందని అధికారులు అంచనా వేశారు. అందుకు తగ్గట్లుగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

మర్రిపాడులో భూసమీకరణ

ప్రస్తుతం నౌపడాలో నిర్మిస్తున్న ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి సమీపంలో మరో టౌన్‌షిప్ కోసం కసరత్తు చేస్తున్నారు. మర్రిపాడు రెవెన్యూ పరిధిలో ఉయ్యాలపేట రహదారిలో సర్వేనంబరు 332లో 485 ఎకరాల జిరాయితీ ఉప్పు భూములున్నాయి. వాటిని భూసమీకరణ ద్వారా తీసుకుంటే ప్రభుత్వానికి భారం కాకుండా టౌన్‌షిప్ సిద్ధం చేయొచ్చని భావిస్తున్నారు. ఆ మేరకు రైతుల్ని ఒప్పించాలని నిర్ణయించారు. ఆ భూములను టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తితో కలిసి జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గురువారం పరిశీలించారు.

సృజనాత్మకతతో భవితకు బాటలు

విద్యార్థులు సృజనాత్మకత కలిగి ఉంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు సులువుగా చేరుకుంటారని వక్తలు పేర్కొన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరంలోని భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయంలో పాఠశాలల విద్యార్థులకు గురువారం జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రవిబాబు, డీఎస్పీ వివేకానంద ముఖ్య అతిథులుగా హాజరై విజేతలను అభినందించి.. బహుమతులు ప్రదానం చేశారు. 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

హద్దులు మీరుతాం.. దోచుకుని తీరుతాం..!

ఒడిశా ధాన్యంతో మిల్లర్ల దోపిడీ

– ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

మిల్లర్ల దోపిడీ హద్దులు దాటుతోంది. ఒడిశా నుంచి అక్రమంగా ధాన్యాన్ని స్థానిక రైతుల పేరిట మిల్లులకు తరలించి రూ.కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారు. రైతు సేవా కేంద్రాల సిబ్బందితో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ-పంట వివరాలతో గారడీ చేసి దోచుకుంటున్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని పాతపట్నం, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలో ఉన్న మిల్లులు, ఆర్ఎస్‌కేల్లో దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది.

ఎల్‌ఎన్‌పేట మండలం స్కాట్‌పేటలోని ఓ మిల్లు వద్ద ఇద్దరు పౌరసరఫరాల శాఖ అధికారులు 29 టన్నుల ఒడిశా ధాన్యంతో ఉన్న లారీని పట్టుకున్నారు. మిల్లరకు నోటీసులు జారీ చేశారు.

కొత్తూరు, ఎల్‌ఎన్‌పేట, హిరమండలం, పలాస గ్రామీణం, కంచిలి మండలాల్లో నవంబరు నాటికే ధాన్యం సిద్ధమైంది. రైతులు ముందుగానే గోదావరి జిల్లాల నుంచి వచ్చిన దళారులకు పంట అమ్మేశారు. స్థానిక రైతుసేవ కేంద్రాల్లో మాత్రం వారి పేరిట ఈ-పంట నమోదై ఉంది. ప్రస్తుతం మన దగ్గర ఈ-పంట ఆధారంగానే ధాన్యం కొనుగోలు చేపడుతున్నారు. దీన్ని ఆసరాగా తీసుకుని దళారులు ఆర్ఎస్‌కే సిబ్బంది ద్వారా ఈ-పంటలో నమోదు చేసుకున్నా ధాన్యం విక్రయించని వారి వివరాలను తీసుకుని సంప్రదిస్తున్నారు.

20కిపైగా దారులు.. ఒక్కటే తనిఖీ కేంద్రం..

ఒడిశా నుంచి జిల్లాకు ధాన్యం తీసుకొచ్చేందుకు పాతపట్నం, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలో 20కి పైగా ప్రధాన మార్గాలు ఉన్నాయి. తనిఖీ కేంద్రం మాత్రం పురుషోత్తపురం వద్ద ఒక్కటే ఉంది. మిగిలిన మార్గాల్లో దర్జాగా ధాన్యంతో పాటుగా, ఇతర నిషేధిత పదార్థాల రవాణా జరుగుతోంది. కంచిలిలోని డీజీపురం, ఇచ్ఛాపురంలోని ముచ్చింద్ర, మందసలోని భోగాపురం, సోంపేటలోని బాతుపురం తదితర దారుల్లో అక్రమ ధాన్యం ఎక్కువగా సాగుతోంది.

అంతా జరుగుతోంది ఇలా..

★ రైతులతో చేతులు కలిపిన మిల్లరు తాలూకా దళారీ ఒడిశా సరిహద్దు గ్రామాల నుంచి తక్కువ ధరకు ధాన్యాన్ని సేకరిస్తున్నారు.

★ ముందుగానే దోపిడీలో భాగస్వాములైన ఆర్ఎస్‌కే సిబ్బందితో రైతు పేరిట ట్రక్ షీట్లు జనరేట్ చేయించి ఒడిశా ధాన్యాన్ని మిల్లుకు తీసుకొస్తున్నారు.

★ ప్రభుత్వం నుంచి సొమ్ము జమకాగానే రైతు, దళారీ, మిల్లర్లు పంచుకుంటున్నారు.

★ సరిహద్దు నియోజకవర్గాల్లో ఇలాగే నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, లారీల ద్వారా ఒడిశా ధాన్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు.

★ ఒడిశాలో ధాన్యం బస్తా ధర రూ.3,169 కాగా.. మన రాష్ట్రంలో బస్తా రూ.2,380గా ఉంది. మనకంటే అక్కడ రూ.789 అధికమైనప్పటికీ అక్కడ రైతులతో ముందుగానే మాట్లాడుకొని తీసుకొస్తున్నారు.

చర్యలు తప్పవు..

నిబంధనలకు అనుగుణంగానే ధాన్యం సేకరణ జరగాలి. ఒడిశా నుంచి అక్రమంగా స్థానిక రైతుల పేరిట మిల్లులకు తరలిస్తే బాధ్యులపై చర్యలు తప్పవు. మిల్లుల్ని బ్లాక్ లిస్టులో పెడతాం. – వేణుగోపాల్, డీఎం, పౌరసరఫరాలశాఖ

జిల్లాలో ధాన్యం సేకరణ వివరాలిలా..

★ మండలాలు: 30 ★ మిల్లులు: 268 ★ రైతు సేవా కేంద్రాలు: 404 ★ కొనుగోలు చేసిన ధాన్యం: 6.39 లక్షల మెట్రిక్ టన్నులు ★ రైతుల సంఖ్య: 1.3 లక్షలు ★ చెల్లించిన సొమ్ము: రూ.1,347 కోట్లు

పల్లెలకు పన్నుపోటు..!

★ లక్ష్యాలకు దూరంగా పంచాయతీల్లో వసూళ్లు

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

పంచాయతీల ఆర్థిక బలోపేతానికి, అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఇంటి పన్ను(ఆస్తి పన్ను)ల ద్వారా సమకూరే ఆదాయమే ఆధారం. అందుకే ఏటా పంచాయతీల్లో వాటి వసూళ్లకు ఉన్నతాధికారులు లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. ఆ మేరకు చర్యలు తీసుకోవాల్సిన క్షేత్ర స్థాయి సిబ్బంది పెద్దగా పట్టించుకోకపోవడంతో వసూలు కావట్లేదు. మరో 54 రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో జిల్లాకు విధించిన లక్ష్యంలో సగం కూడా చేరుకోలేకపోవడం గమనార్హం.

జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం ఇంకా రూ.17.90 కోట్ల బకాయిలు వసూలు కావాల్సి ఉంది. పంచాయతీలవారీగా నిర్దేశించిన మొత్తం పన్నుల వసూళ్లు జరగకపోవడంతో ఆ ప్రభావం అభివృద్ధిపై పడుతోంది. ఎక్కడికక్కడ సమస్యలు పేరుకుపోతున్నాయి. నిధులు అందుబాటులో లేక మౌలిక సదుపాయాల కల్పనలో పంచాయతీలు వెనకబడుతున్నాయి. సొంతంగా నిధులు సమకూర్చుకునే పరిస్థితి లేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఆధారపడాల్సి వస్తోంది.

డివిజన్	మండలాలు	బకాయిలు (రూ.కోట్లలో..)
శ్రీకాకుళం	13	8.90
టెక్కలి	9	5.28
పలాస	9	3.72

జిల్లాలో వివరాలు..

★ మండలాలు: 30 ★ గ్రామ పంచాయతీలు: 912
★ కుటుంబాలు: 5.01 లక్షలు ★ ఈ ఆర్థిక సంవత్సరం పన్ను వసూళ్ల లక్ష్యం: రూ.31.56 కోట్లు
★ ఇప్పటి వరకు చేసింది: రూ.13.66 కోట్లు

15 లోగా వసూలుకు చర్యలు..

పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాం. ఈ నెల 15లోగా శత శాతం బకాయిలు వసూలు చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించాం. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటాం. – కె.భారతీ సౌజన్య, జిల్లా పంచాయతీ అధికారి

రోడ్డేగా వేద్దాం లే.. ఎవరడుగుతారు

ఈ చిత్రంలో కనిపిస్తున్నది ఆమదాలవలస మండలం తొగరాం నుంచి రాగోలు వరకు నిర్మిస్తున్న రహదారి. పనుల్లో భాగంగా రాళ్లు పరిచి వదిలేయడంతో వాహన చోదకులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో వెళ్తుంటే రాళ్లు గుచ్చుకుని వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తారు రోడ్డు వేయాలని కోరుతున్నారు. ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ వీలైనంత త్వరగా పనులు చేయిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

ఏకలవ్య, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మెళియాపుట్టిలోని సీతంపేట ఐటీడీఏ పరిధి గిరిజన సంక్షేమ ఏకలవ్య గురుకుల పాఠశాల, పెద్దమడి గురుకుల సంక్షేమ ఉన్నత పాఠశాల (బాలురు)లో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పీవో జగన్నాథ్ పవర్ స్వప్నిల్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల వయసు 2026 మార్చి 31 నాటికి(ఏప్రిల్ 1 కూడా పరిగణలోకి తీసుకుంటారు) 10 ఏళ్లు నిండి 13 సంవత్సరాలలోపు ఉండాలని సూచించారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో రాత పరీక్ష జరుగుతుందన్నారు. దరఖాస్తులకు ఈ నెల 28 గడువు ఉందని, ఏప్రిల్ 4న పెద్దమడి గురుకుల బాలురు పాఠశాలలో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు సంబంధిత యాజమాన్యాలను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఏడేళ్ల నిర్లక్ష్యం.. కళ్లెదుటే సాక్ష్యం..!

కవిటి మండలం కొత్త కొజ్జిరియా జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు ఏడేళ్ల కిందట అదనపు తరగతి భవనం మంజూరైంది. అప్పట్లో నిర్మాణ పనులు చేపట్టి పునాదులు వేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పనులు నిలిపేయడంతో ఆ ప్రాంతంలో ప్రస్తుతం ఇలా పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. ఉన్న గదులు చాలకపోవడంతో వరండాలోనే తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడు పి.చలపతి మాట్లాడుతూ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

మెలకువలు తెలుసుకో.. మార్కులు తెచ్చుకో..!

పది విద్యార్థులకు విషయ నిపుణుల సూచనలు



విద్యార్థి జీవితంలో పదో తరగతి చాలా కీలకం. మార్చి 16 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో విద్యార్థులు పక్కా ప్రణాళికతో అన్ని సబ్జెక్టులకు సమప్రాధాన్యమిస్తూ చదివితే మంచి మార్కులు సాధించొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ప్రశ్నపత్రంపై పూర్తి అవగాహన పెంచుకుని.. ముఖ్యాంశాలను పునశ్చరణ చేస్తే కచ్చితంగా విజయం సాధించొచ్చని చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి.. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

తెలుగు

దోషరహితంగా మంచి దస్తూరితో అర్థమయ్యేలా రాస్తే వంద మార్కులు పొందడం చాలా సులువు. తెలుగు ప్రశ్నపత్రాన్ని అవగాహన, వ్యక్తీకరణ, భాషాంశాలు అనే మూడు భాగాలుగా విభజించారు. కవి పరిచయాలు, కథానిక, వ్యాసం, నాటక ప్రక్రియలు, పద్య, గద్య పాఠ్యాంశాల్లోనే సృజనాత్మక ప్రశ్నలను బాగా సాధన చేయాలి. అలంకారాలు, ఛందస్సు, పర్యాయ పదాలు, ప్రకృతి-వికృతులు, నానార్థాలపై పట్టు సాధిస్తే 2 మార్కుల ప్రశ్నలకు తేలిగ్గా సమాధానాలు రాయొచ్చు. – ఆర్.శ్రీనివాసరావు

హిందీ

పద్యభాగంలో 'బరసతే బాదల్, కణ్ కణ్ కా అధికారి', గద్యభాగంలో ఈద్గాహ్, లోకగీత్ సారాంశాలు నేర్చుకుంటే 8 మార్కుల ప్రశ్నలు సులువుగా రాయొచ్చు. లేఖలు, దోహేలు, కవి పరిచయం తప్పనిసరిగా చదవాలి. నమూనా ప్రశ్నపత్రాలు సాధన చేయడంతో పాటు చక్కని దస్తూరితో రాస్తే హిందీలో మంచి మార్కులు తెచ్చుకోవచ్చు. – ఇ.సంతోష్‌కుమార్

ఆంగ్లం

ప్రశ్న ప్రత్రాన్ని క్షుణ్నంగా చదవాలి. శతశాతం మార్కులు సాధించాలంటే మూడు సెక్షన్లు రివిజన్ చేయాలి. పాఠ్యపుస్తకం, సప్లిమెంటరీ రీడర్ పేరా గ్రాఫ్ ప్రశ్నలపై పట్టు సాధించాలి. 18 నుంచి 34వ ప్రశ్న వరకు క్రమం తప్పకుండా రోజూ సాధన చేయాలి. కొత్త అంశాల జోలికి పోకూడదు. చదివినవే మళ్లీ చదవాలి. – పి.కాశీవిశ్వనాథరావు

భౌతిక, రసాయన శాస్త్రం



హ్రస్వదృష్టి, దీర్ఘదృష్టి, వివిధ భౌతిక రాశుల నిర్వచనాలు, సమాంతర, శ్రేణి సంధానాల ఫలిత నిరోధం, రసాయన చర్యల రకాలతో పాటు విద్యుదయస్కాంత బలరేఖలు, ప్రయోగాలు, లోహాలు వివిధ సమ్మేళనాలతో జరిపే చర్యలు వివరించే కృత్యాలు చదవాలి. చిత్రాలు, అంకెల విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. – ముప్పెన ఈశ్వరరావు

గణితం

ఇప్పటి నుంచి రెండు రోజులకో అధ్యాయం చొప్పున కేటాయించుకుని రివిజన్ చేయాలి. మిగిలిన రోజుల్లో గ్రాండ్ టెస్టులు, నమూనా పరీక్షలు రాయాలి. ఎస్ఎస్‌సీ బోర్డు విడుదల చేసిన మాదిరి ప్రశ్న పత్రాలు సాధన చేయాలి. 100 మార్కులు రావాలంటే ఒక మార్కు, రెండు మార్కుల ప్రశ్నలే కీలకం. వీటితో పాటు 1, 2, 3, 7, 11, 13, 14 అధ్యాయాలపై పట్టు సాధించాలి. – జి.వి.ఎస్.శాస్త్రి

జీవశాస్త్రం..

జీవశాస్త్రంలో మొదటి మూడు పాఠాల్లోని చిత్రాలను బాగా ప్రాక్టీస్ చేయాలి. వాటి నుంచి కచ్చితంగా నాలుగు మార్కుల ప్రశ్న వస్తుంది. 8 మార్కుల ప్రశ్నల్లో రెండు ప్రయోగాలు ఉంటాయి. ఒకటి, మూడో పాఠం నుంచి రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రయోగాలతో పాటు 2, 4వ పాఠాలు బాగా చదవాలి. – ఎస్.ఉమామహేశ్వరి

సాంఘిక శాస్త్రం..

ఒక మార్కు, మ్యాప్‌ల విషయంలో పట్టుసాధించాలి. ఆ ప్రశ్నల్లోనే ఎక్కువగా తప్పులు దొర్లుతుంటాయి. పాఠ్యపుస్తకంపై పూర్తి అవగాహన అవసరం. భూగోళం, చరిత్ర, పౌరశాస్త్రం, అర్థశాస్త్రం అన్నింటి నుంచి 8, 4 మార్కుల ప్రశ్నలు వస్తాయి. ప్రతి అంశాన్ని బాగా చదవడంతో పాటు రాయడం సాధన చేయాలి. – కె.రాజేశ్వరరావు

సమన్వయంతోనే భూవివాద కేసుల పరిష్కారం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో పని చేసి భూవివాద కేసులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం రెవెన్యూ, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పోలీసు స్టేషన్ల వారీగా భూవివాద కేసుల వివరాలు తెలుసుకుని అధికార దుర్వినియోగానికి అవకాశం లేకుండా పరిష్కరించాలని సూచించారు. ఎస్పీ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ బైండోవర్ కేసులకు సంబంధించి పూచీకత్తుగా ఉన్న మొత్తాన్ని తగ్గించకూడదని స్పష్టం చేశారు. జిల్లాలో జనవరికి ముందు 292 కేసులున్నాయని.. వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డీఆర్వో లక్ష్మణమూర్తి, ఆర్డీవోలు, డీఎస్పీలు, రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, చిత్రంలో ఎస్పీ మహేశ్వరరెడ్డి

డీఎంహెచ్‌వో కార్యాలయ సిబ్బంది విచారణకు ఆదేశం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఏవో ఎం.వీర్రాజు, మరో ఇద్దరు ఉద్యోగులపై అవినీతి, ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి సంబంధించి వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం శాఖా పరమైన విచారణ చేపట్టాలని ఆదేశిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖలోని విక్టోరియా ఆసుపత్రి సీఎస్ఆర్ఎంవో ఎస్.శ్రీనివాస్‌ను విచారణాధికారిగా నియమించింది.

వాహన చోదకులూ పారాహుషార్..!

● నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సు రద్దు

ముకోసం

– న్యూస్‌టుడే, సోంపేట

కేంద్ర ప్రభుత్వం వాహనాల చట్టంలో మార్పులు చేసింది. గతంలో మాదిరిగా నిబంధనలు విస్మరిస్తే జరిమానాతో సరిపెట్టకుండా ఇక నుంచి లైసెన్సు రద్దు చేయడం, కొద్దిరోజులు లైసెన్సు నిలిపివేసే విధంగా కొత్త నిబంధనలు పొందుపరిచింది. ఐదు తప్పులు దాటితే లైసెన్సు రద్దు చేసేలా చర్యలు చేపడుతుండటంతో వాహనదారులు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

గతంలో.. అతి వేగంతో వాహనం నడపడం, పరిమితికి మించి సామగ్రి రవాణా, కిడ్నాప్, దొంగతనం, ప్రయాణికులపై దాడి, బహిరంగ ప్రదేశంలో వాహనాన్ని నిలపడం వంటి కేసులకు మాత్రమే లైసెన్సు రద్దు చేసేవారు.

ఇక నుంచి.. శిరస్త్రాణం లేకుండా ప్రయాణం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం, నిబంధనలు పట్టించుకోకుండా వాహనం నడపడం, వంటివి సైతం లైసెన్సు రద్దుకు పరిగణనలోకి తీసుకోనున్నారు. గతంలో ఈ తప్పులకు జరిమానా మాత్రమే విధించేవారు.

● జనవరి 1 నుంచి అమలులోకి వచ్చిన కొత్త నిబంధనల మేరకు చిన్న, పెద్ద తేడా లేకుండా ఏడాదిలో ఐదు సార్లు నిబంధనలు ఉల్లంఘిస్తే మూడు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్సు నిలిపివేస్తారు. గతంలో మాదిరిగా శిక్షార్హమైన తప్పులే కాకుండా చిన్న అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నారు.

●కొత్త చట్టం ప్రకారం ప్రాంతీయ రవాణా అధికారి, జిల్లా రవాణా అధికారికి లైసెన్సు రద్దు, నిలిపివేసే అధికారం ఉంటుంది. రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ మోటారు వాహనాల చట్టంలో తెచ్చిన మార్పుల ప్రకారం తరచూ నిబంధనలు ఉల్లంఘించే డ్రైవర్లకు ఇబ్బందులు తప్పవు. 'ప్రస్తుతానికి 10 కేసులకు జరిమానా చెల్లించకపోతే వాహనాలు సీజ్ చేస్తున్నాం. కొత్త నిబంధనలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే అమలు చేస్తాం' అని ఇచ్ఛాపురం ఎంవీఐ గోవిందరాజు తెలిపారు.

ఆ దారానికి ఆధారంగా..!

సంక్షేమ పథకాలతో నేతన్నలకు చేయూత

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

చేనేత రంగంలో నైపుణ్యమే కీలకం. మారుతున్న కాలానికి అనుగుణంగా అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ.. పెట్టుబడులు సమకూర్చుకోగలిగితేనే ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని సంప్రదాయ మగ్గానికి సాంకేతికతను జోడించి ఆర్థిక భారం తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయి. వాటి గురించి తెలుసుకుని.. అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

'ఎన్‌హెచ్‌డీపీ'తో ఊరట

నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఎన్‌హెచ్‌డీపీ) కింద జిల్లాలో 4 క్లస్టర్లు ఏర్పాటు చేశారు. ఈ పథకం ద్వారా ఖరీదైన పరికరాలను 10 శాతం లబ్ధిదారుని వాటాతో అందజేశారు. ఉదాహరణకు రూ.32 వేల విలువైన ఐరన్ ఫ్రేం లూమ్(ఇనుప మగ్గం) కావాలంటే నేతన్న రూ.3 వేలు చెల్లిస్తే సరిపోతుంది. మిగిలింది ప్రభుత్వమే భరిస్తుంది. ★ క్లస్టరుగా ఎంపికైతే రూ.లక్షల విలువ చేసే అధునాతన యంత్రాలు అందుబాటులోకి వస్తాయి. ఇప్పటి వరకు నాలుగు క్లస్టర్లలో 774 మందికి ఎలక్ట్రానిక్ జకాడ్లు, శారీరక శ్రమ తగ్గించే లిఫ్టింగ్ డివైజ్‌లు, వేగంగా దారపు కండెలు చుట్టే డబ్బా వైండింగ్ యంత్రాలు వంటివి అందజేశారు.

ఆమదాలవలస మండలం అక్కులపేటలో మగ్గంపై పని చేస్తున్న చేనేత కార్మికులు

'ముద్ర' ఆదుకుంటుంది..

నేతన్నలు పెట్టుబడికి వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా బ్యాంకుల ద్వారా ముద్ర రుణాలు పొందొచ్చు. వీటికి కేవలం 6 శాతం వడ్డీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన వడ్డీని ప్రభుత్వం ఇంట్రస్ట్ సబ్ వెన్షన్ కింద బ్యాంకులకు చెల్లిస్తుంది. తీసుకున్న రుణంలో 20 శాతం(గరిష్ఠంగా రూ.10 వేల నుంచి రూ.20 వేలు) మార్జిన్ మనీ రూపంలో రాయితీ వస్తుంది. గతంలో రుణం పొంది తిరిగి చెల్లించని లబ్ధిదారులకు ఇది వర్తించదు. జిల్లాలో గతేడాది 214 మంది లబ్ధిదారులకు రూ.235.25 లక్షల రుణం మంజూరు చేశారు.

'ఆర్ఎంఎస్ఎస్'తో ఆసరా

నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా పట్టు, నూలు కొనుగోలుపై రాయితీ లభిస్తుంది. ముడి సరకు సరఫరా పథకం(ఆర్ఎంఎస్ఎస్) ద్వారా ముడి సరకు ధరపై 15 శాతం రాయితీ లభిస్తుంది. సొసైటీలు, మాస్టర్ వీవర్స్ బృందాల ద్వారా లబ్ధి పొందొచ్చు. జిల్లాలో 5 ప్రాథమిక చేనేత సహకార సంఘాలు ఎంపికయ్యాయి.

ఉచిత వర్క్ షెడ్లు

సొంత స్థలం ఉండి, ఆర్థిక స్థోమత లేని బీపీఎల్ చేనేత కుటుంబాలు మగ్గం వేసుకునేందుకు వర్క్ షెడ్లు నిర్మించుకోవడానికి నిధులిస్తారు. ఇది పూర్తిగా ఉచితం. జిల్లాలో 7 చేనేత సహకార సంఘాల నుంచి 240 మంది ఈ పథకం కింద ఎంపికయ్యారు. ఇప్పటికే ఆరు త్రైమాసికాల్లో రూ.26.15 లక్షలు మంజూరయ్యాయి.

మీకోసమే 'హెచ్ఎస్ఎస్'..

మగ్గం పరికరాలు, లూమ్ విడిభాగాల కొనుగోలుకు హత్కార్గ సంవర్ధన్ సహాయత(హెచ్ఎస్ఎస్) పథకం ఉపయోగపడుతుంది. హిరమండలం, పొందూరు క్లస్టరులో ఇప్పటికే 60 మందిని ఎంపిక చేసి విడతల వారీగా లబ్ధి చేకూరుస్తున్నారు.

'మనమిత్ర'లో పోలీసు సేవలు

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పోలీసు సేవలను మరింత సులభతరం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఉన్నతాధికారులతో సమావేశమై డిజిటల్ సేవల అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సిబ్బంది సాంకేతిక అంశాలపై పట్టు సాధిస్తే నిందితులను గుర్తించడం తేలికవుతుందని తెలిపారు. పరిపాలన పరమైన అంశాలను తప్పనిసరిగా ఈ-ఆఫీసు విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుకు జవాబుదారీతనం ఉండాలని.. పీజీఆర్ఎస్‌లో అర్జీలపై గడువులోగా విచారణ చేసి సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. వాట్సప్ నంబరు 95523 00009కు హాయ్ అని మెసేజ్ చేస్తే ఎఫ్ఐఆర్ కాపీ, ప్రస్తుతం కేసు స్థితి, ఈ-చలానా వివరాలు తెలుసుకోవచ్చని చెప్పారు. అదనపు ఎస్పీ కేవీ రమణ, డీఎస్పీలు సీహెచ్ వివేకానంద, షేక్ షహబాజ్ అహ్మద్, ఏవో గోపీనాథ్, సీఐలు పాల్గొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్ | పదవీ విరమణ శుభాకాంక్షలు | జన్మదిన శుభాకాంక్షలు | లీగల్ ప్రకటనలు | జయంతి, వర్ధంతి | అంత్యక్రియలు,
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80085 97609

(c) eenadu

కోస్టల్ సైక్లోథాన్‌కు స్వాగతం

కె.మత్స్యలేశం చేరుకున్న సైకిల్ యాత్రికులు

గార (కళింగపట్నం-మత్స్యలేశం), న్యూస్‌టుడే: వందేమాతరం గీతం రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన కోస్టల్ సైక్లోథాన్ ర్యాలీ గురువారం గార మండలం కళింగపట్నం-మత్స్యలేశం సాగరతీరానికి చేరింది. ఎమ్మెల్యే గొండు శంకర్, స్థానిక నాయకులు, విద్యార్థులు జాతీయ పతాకాలు చేతపట్టి ఘన స్వాగతం పలికారు. ఆ సమయంలో 'వందేమాతరం' నినాదం హోరెత్తింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ సముద్ర పరిరక్షణ, సీఐఎస్ఎఫ్ ప్రాధాన్యం, అందులో ఉద్యోగావకాశాలు, జాతీయ సమైక్యతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి చేపట్టిన ఈ యాత్ర అభినందనీయమన్నారు. దేశవ్యాప్తంగా తీరప్రాంతంలోని 52 మత్స్యకార గ్రామాలను సీఐఎస్ఎఫ్ దత్తత తీసుకుంటుందని ఆ విభాగం డైరెక్టర్ జనరల్ ప్రవీర రంజన్ తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సీఐఎస్ఎఫ్ సౌత్ జోన్ డీఐజీ ఎంజీ రాఘవేంద్ర కుమార్, కమాండర్ దువ్వాడ జితేంద్రబాబు, డిప్యూటీ కమాండర్ అవినాశ్‌కుమార్, కమాండర్లు సిద్ధార్థ గౌర్, వికాస్‌కుమార్, సహాయ కమాండర్లు సిద్ధార్థగోస్వామి, సాయినాయిక్, లలిత్‌గౌర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గొండు శంకర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న సీఐఎస్ఎఫ్ అధికారులు

ఉత్కంఠగా పోలీసు క్రీడలు

తండ్యాంవలస వద్ద శిక్షణ కేంద్రంలో గురువారం పోలీసు క్రీడలు ఉత్కంఠగా సాగాయి. బ్యాడ్మింటన్ పోటీలో పోలీసు అధికారులు, రిజర్వ్ పోలీసు విభాగాల జట్లు తలపడ్డాయి. అధికారుల జట్టులో అదనపు ఎస్పీ కేవీ రమణ, డీఎస్పీ గోవిందరావు పాల్గొన్నారు. జావెలిన్ త్రో, షాట్‌పుట్ పోటీల్లో పలువురు తలపడ్డారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

యూకో బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
UCO BANK
N.D. కాంప్లెక్స్, కృష్ణా పార్క్ జం॥, పాలకొండ రోడ్, శ్రీకాకుళం - 532001. (A.P.)
విజయవాడ జోన్, సెల్: 9230502188 - మీ నమ్మకాన్ని గౌరవిస్తున్నాం

అనుబంధం IV
(నిబంధన 8(I) చూడండి)
స్వాధీన ప్రకటన (స్థిరాస్తి కొరకు)

దరఖాస్తుదారుడు:	సహ దరఖాస్తుదారుడు:
శ్రీ నల్లపల్లి అఖిల్, S/o నల్లపల్లి జనార్ధనరావు లేటు, 4-4-73 పెదరెల్లి వీధి, సైనిక వెల్ఫేర్ దగ్గర, శ్రీకాకుళం, A.P.-532 001, Cell: 90522 06609	శ్రీమతి నల్లపల్లి సూర్యకళ, భర్త: స్వర్గీయ నల్లపల్లి జనార్ధనరావు, 4-4-73 పెదరెల్లి వీధి, సైనిక వెల్ఫేర్ దగ్గర, శ్రీకాకుళం, A.P.-532 001, Cell: 86399 72356

రుణ ఖాతా నెంబరు: 21880610189528 & 21880610197585

క్రింది సంతకదారుడు మా యూకో బ్యాంకు, శ్రీకాకుళం శాఖకు అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8తో చదువుకొనేలా సెక్షను 13(2) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రస్తులు శ్రీ నల్లపల్లి అఖిల్ S/o స్వర్గీయ నల్లపల్లి జనార్ధనరావు మరియు సహదరఖాస్తుదారురాలు శ్రీమతి నల్లపల్లి సూర్యకళ భర్త: స్వర్గీయ నల్లపల్లి జనార్ధనరావు బకాయిలు మొత్తం గృహ రుణ బ్యాంకు 21880610189528 & 21880610197585 నోటీసులో వివరించిన బకాయిలు రూ. 17,11,656.30 (రూపాయలు పదిహేడు లక్షల పదకొండు వేల ఆరు వందల ఏభైఆరు రూపాయల ముప్పై పైసలు) తేది 29-10-2025 నాటికి (తేది 31.5.2025 నాటి వరకు గల వడ్డీ కలుపుకొని) తదుపరి వడ్డీ మరియు దానిపై అయిన మధ్యంతర ఖర్చులు మొత్తాన్ని, సదరు నోటీసు చేరిన తేదీ నుండి గల 60 రోజుల లోగా చెల్లించమంటూ తేదీ 31.10.2025లో ఒక డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.

రుణగ్రస్తుడు/గ్యారంటీ దారులు బకాయి మొత్తంగా గాని చెల్లించనందున క్రింద సంతకదారుడు సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువుకొనేలా సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఈ రోజున దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకొన్నట్లుగా తెలుపుతూ రుణగ్రస్తుడు/గ్యారంటీదార్లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. సదరు ఆస్తిలో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని ఒకవేళ చేసినచో యూకో బ్యాంకు, శ్రీకాకుళం శాఖవారు 31.1.2026 నాటికి గల బకాయి మొత్తం రూ. 16,42,656.30 (రూపాయలు పదహారు లక్షల నలభై రెండు వేల ఆరు వందల ఏభై ఆరు మరియు పైసలు ముప్పై మాత్రమే) (31.01.2026 వరకు గల వడ్డీతో) పాటు అదనపు వడ్డీ మరియు దానిపై అయిన మధ్యంతర ఖర్చులతో...

స్థిరాస్తి వివరాలు:

ఆస్తి వివరాలు: శ్రీ నల్లపల్లి అఖిల్ తండ్రి స్వర్గీయ నల్లపల్లి జనార్ధనరావు గారికి చెంది వయసు 30 సం॥లు, స్థల విస్తీర్ణం: 202 చ॥గ॥ లేదా 168.89 చ.మీ. మరియు 200 చ.అ॥ పూరిల్లు D/No. 4-73, T.S. No. 13/2 భాగం ఉండే చోటు పెదరెల్లివీధి ఉత్తర భాగం, సైనిక సంక్షేమ కార్యాలయం దగ్గర, బలగ వార్డు శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్, శ్రీకాకుళం పట్టణం మరియు జిల్లా జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం శ్రీకాకుళం పరిధిలో కలదు.

హద్దులు: తూర్పు: జలగడుగుల సాయి గృహం, దక్షిణ: పెదరెల్లివీధి మున్సిపల్ సీసీ రోడ్డు, పడమర: జలగడుగుల రాజు ఇంటి గోడ, ఉత్తరం: అరుగుల విజయ్‌గారి ఖాళీ స్థలం. రిజిష్టర్డు సేల్ డీడ్ నెం: 7918/2017 తే 28.12.2017దీ ఎస్.ఆర్.ఓ., శ్రీకాకుళం వారిది.

స్థలం: శ్రీకాకుళం
తేది: 31-01-2026
సం/- అధీకృత అధికారి
యూకో బ్యాంక్

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street,
Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530 020
Case No.: OA 616/2024

Between:
United Commercial Bank (UCO Bank),
Srikakulam Branch, Rep. by it's Manager ...Applicant
And:
M/s Sri Abhayanjaneya Traders reptd by its
Proprietor: **Gode Venkata Nagesh and others** ... Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To
Defendant No:5 Smt. Korada Sobharani W/o K.Narendra & D/o Late Gode Kanatha Rao D.No:16-2-44, old Post office street, Brahmamgari Matam Road, Gujaratipeta, Srikakulam-532 005.

WHEREAS, **OA 616/2024** is listed before Hon'ble Presiding Officer/Registrar on **23/02/2026**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.45,19,965/-** (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **23/02/2026** at **10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this tribunal on this 21/11/2025

Signature of the officer Authorized to issue Summons
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

యూకో బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
UCO BANK
N.D. కాంప్లెక్స్, కృష్ణా పార్క్ జం॥, పాలకొండ రోడ్, శ్రీకాకుళం - 532001. (A.P.)
విజయవాడ జోన్, సెల్: 9230502188 - మీ నమ్మకాన్ని గౌరవిస్తున్నాం

అనుబంధం XIV
(నిబంధన 8(I) చూడండి)
స్వాధీన ప్రకటన (స్థిరాస్తి కొరకు)
దిగువ పేర్కొన్నవారికి

దరఖాస్తుదారుడు:	సహ దరఖాస్తుదారుడు:
శ్రీమతి కోటిపల్లి సరోజిని, భర్త: శ్రీ రామారావు, బ్లాక్: C9 ప్లాట్ నెం: F2, మొదటి అంతస్తు YSR జగనన్న నగర్, పాత్రునివలస, శ్రీకాకుళం-532 001. AP	శ్రీ కోటిపల్లి రామారావు, తండ్రి: శ్రీ లచ్చయ్య, బ్లాక్: C9, Plot No: F2, మొదటి అంతస్తు: YSR జగనన్న నగర్, పాత్రునివలస, శ్రీకాకుళం-532 001, AP

క్రింది సంతకదారుడు మా యూకో బ్యాంకు, శ్రీకాకుళం శాఖకు అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (2002 నాటి నెం. 54) మరియు 2002 మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8తో చదువుకొనేలా సెక్షను 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రస్తులు శ్రీమతి కోటిపల్లి సరోజిని భర్త: రామారావు మరియు సహదరఖాస్తుదారుడు శ్రీ కోటిపల్లి రామారావు తండ్రి: శ్రీ లచ్చయ్య వార్లకు తే 22-10-2025 వరకు, నోటీసులో వివరించిన బకాయి మొత్తం రూ. 3,99,830 (రూపాయలు మూడు లక్షల తొంబై తొమ్మిది వేల ఎనిమిది వందల ముప్పయి మాత్రమే) మరియు 30.11.2024 వరకు లెక్కించిన వడ్డీ మొత్తంలను సదరు నోటీసు చేరిన తేదీ నుండి 60 రోజులు లోగా చెల్లించమంటూ తే 23-10-2025తో ఒక డిమాండు నోటీసు ఇవ్వడమైనది.

ఋణగ్రస్థుడు సదరు బకాయి మొత్తం చెల్లించనందున క్రింది సంతకదారుడు సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువుకొనేలా సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని తే 31.01.2026న స్వాధీనపరుచుకున్నట్లుగా తెలుపుతూ ఋణగ్రస్థుడు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఎవరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని ఒకవేళ ఎవరైనా వ్యవహారం చేసినచో యూకో బ్యాంకు వారు 31.01.2026 తేదీకి గల బకాయి మొత్తం రూ. 3,99,830 (రూపాయలు మూడు లక్షల తొంబై తొమ్మిది వేల ఎనిమిది వందల ముప్పయి మాత్రమే) మరియు 30.11.2024 వరకు లెక్కించిన వడ్డీ మరియు దానిపై అయిన వడ్డీ మొత్తాలపై తీసుకోనున్న చర్యలకు బాధ్యులగుదురని ముఖ్యంగా ఋణగ్రస్థుడు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు:

ఆస్తి వివరాలు: శ్రీమతి కోటిపల్లి సరోజిని భర్త: రామారావుకు చెందినది. వయసు: 42 సం॥లు

EM 22 చ॥గ॥ భూమి అవిభక్త వాటాతో, మొత్తం బ్లాక్ ఏరియా 441.57 చ॥గ॥ భూమి నుంచి ఉన్న చోటు బ్లాక్ నెం: C9 మొదటి అంతస్తు ప్లాట్ నెం: F2 "PMAY(U)-YSR జగనన్న ప్లాట్లు" ఉన్నచోటు: పాత్రునివలస దగ్గర, శ్రీకాకుళం మరియు సర్వే నెంబర్ 168-II, బలగ గ్రామీణ రెవెన్యూ గ్రామం, శ్రీకాకుళం తాలూకా, సబ్‌రిజిస్ట్రార్ జిల్లా శ్రీకాకుళంకు లోబడి మరియు శ్రీకాకుళం రిజిస్ట్రేషన్ జిల్లా లోది. ప్లాట్ నెం. F2తో దీని సొంతదారుడు శ్రీమతి కోటిపల్లి సరోజిని W/o రామారావు, ఆస్తి విలువ: 8,55,000.

C9 బ్లాక్‌కు హద్దులు:

ఉత్తర: బహిరంగ స్థలం B/W C9 & C14	దక్షిణ: రోడ్డు
తూర్పు: బహిరంగ స్థలం B/W C9 & C10	పడమర: బహిరంగ స్థలం

ఫ్లాట్ నెం: F2 (ఆస్తి)కి హద్దులు:

ఉత్తర: మెట్లు మరియు F3	దక్షిణ: ఎదురుగా F1
తూర్పు: ఎదురుగా కారిడార్ & F7	పడమర: బహిరంగ స్థలం

రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెంబర్: 5861/2022 తే 19-5-2022దీతో రిజిష్టర్ అయినది.

స్థలం: శ్రీకాకుళం
తేది: 31-01-2026
సం/- అధీకృత అధికారి
యూకో బ్యాంక్

యూకో బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
UCO BANK
N.D. కాంప్లెక్స్, కృష్ణా పార్క్ జం॥, పాలకొండ రోడ్, శ్రీకాకుళం - 532001. (A.P.)
విజయవాడ జోన్, సెల్: 9230502188 - మీ నమ్మకాన్ని గౌరవిస్తున్నాం

అనుబంధం IV
(నిబంధన 8(I) చూడండి)
స్వాధీన ప్రకటన (స్థిరాస్తి కొరకు)

దరఖాస్తుదారుడు:	సహ దరఖాస్తుదారుడు:
శ్రీమతి పాలవలస లక్ష్మీకుమారి, భర్త: శ్రీ పాలవలస రమేష్, 13-71-78, కొత్తదమ్మలవీధి, వాటర్ ట్యాంక్ దగ్గర, శ్రీకాకుళం, AP-532 001, మొబైల్: 9701092918	శ్రీ పాలవలస రమేష్, తండ్రి: స్వర్గీయ శ్రీ పి.రాములు, 13-71-78, కొత్తదమ్మలవీధి, వాటర్ ట్యాంక్ దగ్గర, శ్రీకాకుళం A.P-532 001, Cell: 9701092918

రుణ ఖాతా నెంబరు: 21880610245842

క్రింది సంతకదారుడు మా యూకో బ్యాంకు, శ్రీకాకుళం శాఖకు అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8తో చదువుకొనేలా సెక్షను 13(2) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రస్తుడు అగు పాలవలస లక్ష్మీకుమారి భర్త: శ్రీ పాలవలస రమేష్ మరియు సహ దరఖాస్తుదారుడు శ్రీ పాలవలస రమేష్ తండ్రి స్వర్గీయ శ్రీ పి.రాములు వార్లకు నోటీసులు వివరించిన బకాయి మొత్తం (గృహ ఋణ ఖాతా: 21880610245842) రూ॥ 4,36,978 (రూ. నాలుగు లక్షల ముప్పైఆరు వేల తొమ్మిదివందల డెబ్బై ఎనిమిది) తే 29.10.2025 నాటికి గల (31.5.2025 వరకు అయిన వడ్డీతో) లతో అదనపు వడ్డీ దానిపై అయిన మధ్యంతర ఖర్చులు మొత్తాన్ని సదరు నోటీసుచేరిన తేదీ నుండి 60 రోజులు లోగా చెల్లించమని కోరుతూ తే 30-10-2025తో ఒక డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.

రుణగ్రస్తుడు/గ్యారంటీ దారులు బకాయి మొత్తంగా గాని చెల్లించనందున క్రింద సంతకదారుడు సదరు నిబంధనలు లోని నిబంధన 8తో చదువుకొనేలా సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఈ రోజున దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకొన్నట్లుగా తెలుపుతూ రుణగ్రస్తుడు/గ్యారంటీదార్లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. సదరు ఆస్తిలో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని ఒకవేళ చేసినచో యూకో బ్యాంకు, శ్రీకాకుళం శాఖవారు తే 31.1.2026 నాటికి గల బకాయి మొత్తం 4,36,978 (రూపాయలు నాలుగు లక్షల ముప్పై ఆరువేల తొమ్మిది వందల డెబ్బది ఎనిమిది) (31.5.2025 వరకు గల వడ్డీతో) పాటు అదనపు వడ్డీ మరియు దానిపై అయిన మధ్యంతర ఖర్చులపై తీసుకొనే చర్యలకు బాధ్యులగుదురని తెలుపుతూ ముఖ్యంగా ఋణగ్రస్థుడు, గ్యారంటీ దారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలకంగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరాలు:

ఆస్తి వివరాలు: శ్రీమతి పాలవలస లక్ష్మీకుమారి W/o పాలవలస రమేష్‌కు చెందినది. బ్లాక్ నెం: C9, ఫ్లాట్ నెం: S1 సెకెండ్ ఫ్లోర్, విస్తీర్ణం: 430 చ॥అ॥ కామన్ ఏరియాలలో సమాన వాటాతో సర్వే నెంబరు 168-II PMAY (U)-YSR జగనన్న నగర్, బలగ గ్రామీణం అవి విభజనకాని భూమి వాటా 2189 Yards మొత్తం బ్లాక్ ఏరియా 441.57 చ॥గజాల నుండి పాత్రునివలస దగ్గర, బలగ గ్రామీణం రెవెన్యూ గ్రామం, శ్రీకాకుళం తాలూకా, శ్రీకాకుళం సబ్ రిజిస్ట్రార్ పరిధికి లోబడి మరియు శ్రీకాకుళం జిల్లా ఆంధ్రప్రదేశ్.

మొత్తం ప్లింత్ ఏరియా, మార్కెట్ విలువ: 8,55,000

C9 బ్లాక్ హద్దులు:

ఉత్తర: బహిరంగ స్థలం B/W C9 & C14	దక్షిణ: రోడ్డు
తూర్పు: బహిరంగ స్థలం B/W C9 & C10	పడమర: బహిరంగ స్థలం

2వ ఫ్లోర్‌లో ప్లాట్ నెం: 5కి హద్దులు:

ఉత్తర: S2 ప్లాట్	దక్షిణ: ఎదురుగా రోడ్డు
తూర్పు: ఎదురుగా కారిడార్ S8	పడమర: బహిరంగ స్థలం

రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెంబర్: 11181/2022 తేది 6-9-2022 ఎస్.ఆర్.ఓ. శ్రీకాకుళం వారిది.

స్థలం: శ్రీకాకుళం
తేది: 31-01-2026
సం/- అధీకృత అధికారి
యూకో బ్యాంక్

ప్రసంగిస్తున్న డీఈవో రవిబాబు, చిత్రంలో డీఎస్పీ వివేకానంద, ఈనాడు శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి

హాజరైన న్యాయనిర్ణేతలు, విద్యార్థులు

సామాజిక అంశాలపై పట్టు అవసరం

'ఈనాడు-ఈటీవీ' జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీల్లో వక్తలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపైనా పట్టు సాధిస్తే పోటీ ప్రపంచంలో రాణించగలరని డీఈవో ఎ.రవిబాబు అన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నాలుగు నెలలుగా శ్రీకాకుళం, ఆమదాలవలస, పలాస, టెక్కలి, పాతపట్నంలో 56 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో జరిగిన పోటీలకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వాటిలో గెలుపొందిన వారికి శ్రీకాకుళం నగరంలోని భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయంలో గురువారం జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు.

ఈనాడు-ఈటీవీ చొరవ అభినందనీయం

ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో ఎ.రవిబాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించడానికి 'ఈనాడు-ఈటీవీ' యాజమాన్యం పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. 4 కేటగిరీల్లోనూ సామాజిక దృక్పథం, బాధ్యతను గుర్తుచేస్తూ ఎంపిక చేసిన అంశాలు వారిలో మార్పు తీసుకురావడానికి దోహదపడతాయన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివితేనే రాణించగలరన్నారు.

జిల్లా స్థాయి విజేతలు వీరే....

- **వ్యాసరచన:** సి.సత్యఇందు (పదో తరగతి, ఎంసీహెచ్, అరసవల్లి), కె.తేజశ్రీ (పదో తరగతి, ఆక్స్‌ఫర్డ్ స్కూల్, శ్రీకాకుళం), బి.కావ్యశ్రీ (పదో తరగతి, ఎంజేపీబీసీ స్కూల్, టెక్కలి)
- **చిత్రలేఖనం:** కె.వర్ధన్ (7వ తరగతి, స్మార్ట్ స్కూల్, పలాస), జి.రోషిణి (పదో తరగతి, అమరజ్యోతి స్కూల్, పాతపట్నం), పి.జ్యోత్స్న (9వ తరగతి, ఎంజేపీబీసీ, టెక్కలి)
- **ఉపన్యాసపోటీలు:** పి.తేజస్విని (8వ తరగతి, పీఎంశ్రీ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, కాశీబుగ్గ), ఎం.లిఖిత (9వ తరగతి, స్మార్ట్ స్కూల్, పలాస), సీహెచ్ అభిరాం (9వ తరగతి, శ్రీవాణి విద్యానికేతన్, ఆమదాలవలస)
- **క్విజ్:** ఎస్.వర్షిత్ (8వ తరగతి, శ్రీకృష్ణ సాహితి స్కూల్, పలాస), బి.జ్యోతిష్ (9వ తరగతి, శ్రీ కృష్ణ సాహితి స్కూల్, పలాస), ఎస్.గౌతమ్ (9వ తరగతి, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, సీతాపురం)

ఓటమి ఉన్నతికి దోహదం

డీఎస్పీ వివేకానంద మాట్లాడుతూ విద్యార్థుల్లోని తెలివితేటలను వెలుగులోకి తీసుకురావడానికి 'ఈనాడు' కృషి చేస్తోందన్నారు. వివిధ రకాల పోటీలు నిర్వహించి పోటీతత్వాన్ని, ఆలోచనలు పెంపొందించడానికి దోహదపడుతుందన్నారు. ఈ పోటీల్లో బహుమతులు పొందే వారుంటారని.. గెలుపొందని వారు ఉంటారని పేర్కొన్నారు. విజేతలకు శుభాకాంక్షలని.. గెలుపొందని వారికి డబుల్ శుభాకాంక్షలన్నారు. ఓటమి మనల్ని మనం తెలుసుకుని మరింత ఉన్నతంగా అడుగు వేయడానికి దోహదపడుతుందన్నారు. 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఎస్‌వీ రమణ, ప్రధానోపాధ్యాయుడు గుణశేఖర్, డ్రాయింగ్ టీచర్ ఎంవీ రమణ వ్యవహరించారు.

పోటీ పరీక్షలపై అవగాహన

'ఈనాడు' నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో పాల్గొనడంతో వివిధ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావలనే విషయంపై అవగాహన కలిగింది. పోటీ పరీక్షలకు విషయ సేకరణ, ప్రజంటేషన్‌పై స్పష్టత వచ్చింది. విద్యార్థులకు ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయి. – పి.సత్యఇందు

అధ్యయనానికి దోహదం

పాఠశాల స్థాయిలో పాఠ్యాంశాలు చదవడానికే పరిమితమవుతాం. 'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీల కారణంగా సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకునే అవకాశం వచ్చింది. మా సామర్థ్యాన్ని తెలుసుకోగలిగాం. – సీహెచ్ అభిరామ్

మంచి అవకాశం

పోటీ పరీక్షల్లో నెగ్గాలంటే చదువుతో పాటు ఇతర అంశాలపై పట్టు ఉండాలని తెలుసుకున్నాను. సామాజిక స్పృహతో కూడుకున్న ఈ పోటీలు భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడతాయి. 'ఈనాడు' విద్యార్థులకు మంచి అవకాశాన్ని కల్పించింది. – ఐ.నివేదిత

సామర్థ్యాన్ని పెంచాయి

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం అదృష్టంగానే భావించాలి. మంచి అనుభూతిని ఇచ్చింది. విజ్ఞానాన్ని పెంచుకోవడం, కొత్త విషయాలు అన్వేషించడం, సొంతంగా కావలసిన అంశాలు సిద్ధం చేసుకోగల సామర్థ్యాన్ని పెంచాయి. – పి.పవిత్ర

సామగ్రి దించుతుండగా కార్మికుడికి తీవ్ర గాయాలు

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

గార (వమరవల్లి), న్యూస్‌టుడే: పని ప్రదేశంలో ఓ కార్మికుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఉదంతమిది. గార మండలం వమరవల్లికి చెందిన కొమనాపల్లి వెంకటరమణ (50) భవన నిర్మాణ కార్మికుడు. సేకరించిన పాత ఇనుము విక్రయించి ఉపాధి పొందుతున్నాడు. అతనికి భార్య రాధ, ఇద్దరు కుమారులు ఉన్నారు. అదే గ్రామంలో శిథిలమైన ఓ రెండు అంతస్తుల భవనం కూల్చివేసి అందులోని ఇనుప సామగ్రి సేకరించే పని కుదుర్చుకున్నాడు. బుధవారం పై అంతస్తులో సేకరించిన ఇనుమును సోదరుడు శివాజీ సాయంతో దించుతుండగా ప్రమాదవశాత్తు జారి పడటంతో తలకు తీవ్ర గాయమైంది. కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని సర్వజనాసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో విశాఖలోని కేజీహెచ్‌కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

బంగారం చోరీ కేసులో ముగ్గురి అరెస్టు

కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వివేకానంద, చిత్రంలో పోలీసు అధికారులు

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం నందగిరిపేట వద్ద వృద్ధురాలి మెడలో బంగారు పుస్తెల తాడు చోరీ కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. శ్రీకాకుళం నగరంలోని సబ్‌డివిజన్ పోలీసు కార్యాలయంలో గురువారం డీఎస్పీ సీహెచ్ వివేకానంద ఆయా వివరాలు వెల్లడించారు. ఆమదాలవలస పట్టణ పరిధి మెట్టక్కివలసకు చెందిన మెండ వెంకటరమణ, గుంట ప్రమీల, జగదీశ్వరరావు గత నెల 31న తెల్లవారుజామున కారులో బయలుదేరి నందగిరిపేటలో పాతిన రామచంద్రరావు ఇంటి వద్ద ఆగారు. కారులో నుంచి దిగిన ప్రమీల ఆయన తల్లి భూదేవమ్మను పిలిచి బహిర్భూమికి వెళ్లడానికి నీరు కావాలంటూ సీసా చేతికి ఇచ్చింది. ఆమె నీరు తెచ్చి ఇస్తుండగా మెడలో ఉన్న సుమారు 32.4 గ్రాముల బంగారు పుస్తెలతాడును తెంచి కారులో పరారయ్యారు. రామచంద్రరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీకాకుళం గ్రామీణ పోలీసు స్టేషన్ ఎస్సై రాము సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి దూసి రోడ్డు వద్ద పట్టుకున్నారు. ఎస్సై, సిబ్బంది సూరిబాబు, తిరుపతిరావు, జగదీశ్‌ను డీఎస్పీ అభినందించారు. సీఐ పైడపునాయుడు పాల్గొన్నారు.

బాలికల విద్యాభివృద్ధే లక్ష్యం

సూచనలిస్తున్న సమగ్ర శిక్షా ఏపీసీ వేణుగోపాలరావు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: బాలికల విద్యాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని డీఈవో ఎ.రవిబాబు, సమగ్ర శిక్షా ఏపీసీ పి.వేణుగోపాలరావు సూచించారు. విజయనగరం జిల్లాలోని కేజీబీవీల ఎస్‌వోలకు శ్రీకాకుళం నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఐదు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఆహార పట్టిక అమలులో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

పది పరీక్షల ఫీజు చెల్లింపునకు మరో అవకాశం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: వివిధ కారణాలతో ఇప్పటి వరకు పదో తరగతి పరీక్షలకు ఫీజు చెల్లించని వారికి విద్యా శాఖ అవకాశం కల్పించిందని డీఈవో ఎ.రవిబాబు తెలిపారు. ఈ నెల 6 నుంచి 12 లోగా రూ.వెయ్యి అదనంగా చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. రెగ్యులర్ విద్యార్థులకు తత్కాల్ ద్వారా ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించిందని తెలిపారు.

ఆర్పీఎఫ్ ఏఎస్సైకు విశిష్ట రైల్ పురస్కారం

అత్యుత్తమ దర్యాప్తు సామర్థ్యం, సమగ్ర నేర నిరోధక నైపుణ్యం, ప్రయాణికుల రక్షణ, రైల్వే ఆస్తుల భద్రత తదితర సేవల్లో చూపిన అంకితభావానికి రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) సహాయ సబ్ ఇన్‌స్పెక్టర్ కిల్లి ఉమామహేశ్వరరావు 'విశిష్ట రైల్ సేవ పురస్కారం-2025' అందుకున్నారు. సరుబుజ్జిలి మండలం కూన జమ్మన్నపేటకు చెందిన ఆయన కొత్తవలసలో విధులు నిర్వహిస్తున్నారు. భువనేశ్వర్‌లోని తూర్పుకోస్తా రైల్వే ప్రధాన కార్యాలయంలో బుధవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో జీఎం పరమేశ్వర్ ఫంక్వాల్ నుంచి పురస్కారం అందుకున్నారు. ఐజీ/పీసీఎస్‌సీ అశోక్ బోరా, సీనియర్ డీఎస్పీ అజయ్ దుబే తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కొత్తవలస

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	255	275

ఈ-ఆటోలు ప్రారంభం

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పంపిణీ చేసిన 8 ఎలక్ట్రానిక్ ఆటోలను గురువారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జెండా ఊపి ప్రారంభించారు. లబ్ధిదారులకు వాటి తాళాలు అందజేశారు. డీపీవో భారతీసౌజన్య తదితరులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, కలెక్టరేట్ (శ్రీకాకుళం)

EENADU e Classifieds

REAL ESTATE

HOUSE FOR SALE

శ్రీకాకుళం విశాఖ 'బి' కాలనీ సాయిబాబా ఆలయం వెనక 2079 చ॥అ॥ల విస్తీర్ణంలో 2 BHK ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. రేటు- 1.5Cr నో బ్రోకర్స్. ✆ 9440195959.

PLOT FOR SALE

Site for sale W/F 4.5cents House site Govt. hospital road to Shanthinagar Colony road Srikakulam ✆7036597320.

Bhogapuram East NH 16, Nr. International Airport Gated Community Open Plots in PH-1, 2, 3, 4.... Size: 167, 200, 400, 600 Syds. Sale. ✆ 9346516388.

TO LET

COMMERCIAL

శ్రీకాకుళం RTC కాంప్లెక్స్ దగ్గర 2 G+3 బిల్డింగ్స్ 15500 & 5500SFT విద్యాసంస్థలు హాస్పిటల్స్ బ్యాంక్స్ అద్దెకు ✆9703779230 -9398873241.

JOBS

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులు పేషంట్స్ పిల్లలను చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ నర్సులు కావలెను. జీ.20k. ✆ 81216 31212, 89775 45749

ఉచితహాస్టల్‌తో శిక్షణ& ఉపాధి నిరుద్యోగ యువతీ/యువకులకు ఎలక్ట్రానిక్స్ హార్డ్‌వేర్ అసెంబ్లీ ఆపరేటర్, M.S.Office, స్పోకెన్ఇంగ్లీష్‌పై శిక్షణ ఇవ్వబడును. 9704633675, 7331144859.

హైదరాబాద్‌లో గల మా సంస్థలో పనిచేయుటకు Domestic helper's కావలెను. Food & accommodation కలదు. Ph: 8247566969

Officeలో పనిచేయుటకు Boy కావలెను. వసతి, భోజనం కలదు. మంచి జీతం. ద్వారకానగర్, విశాఖపట్నం. Ct: 8500711637.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

బ్యాంకు సిబ్బందితో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మాధురి

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: వచ్చే నెల 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి మాధురి అన్నారు. కాశీబుగ్గ, పలాస పట్టణాల్లోని పలు బ్యాంకుల సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసులను రాజీ చేసుకుని ప్రయోజనం పొందాలని జడ్జి కోరారు. న్యాయవాదులు, పలు బ్యాంకుల సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వర ఆలయ వార్షికోత్సవం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి కొత్తూరు గ్రామంలో వెలసిన అలివేలుమంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి సుప్రభాతసేవ, నవ కలశ స్థాపన ఆరాధన పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ★ బెజ్జిపుట్టుగలో వెలసిన శ్రీక పెరుమాళ్ల స్వామి ఆలయంలో సుదర్శన హోమం నిర్వహించారు.

స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

వందేమాతరం సైక్లోథాన్ సందడి

పలాస పట్టణం, సోంపేట, న్యూస్‌టుడే: వందేమాతరం గేయానికి 150 ఏళ్లు నిండిన సందర్భం.. సీఐఎస్ఎఫ్ చేపట్టిన 'వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్' కార్యక్రమం నేటి తరంలో దేశభక్తి, స్ఫూర్తిని నింపుతోంది. జనవరి 28న బెంగాల్‌లో ప్రారంభమైన ఈ యాత్ర 9 రాష్ట్రాల తీరప్రాంతం ద్వారా 6500 కి.మీ. సాగి ఫిబ్రవరి 22న కొచ్చిన్‌లో ముగియనుంది. ఇందులో భాగంగా గురువారం పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చేరిన ర్యాలీకి సంప్రదాయ నృత్యాలతో విద్యార్థులు అపూర్వ స్వాగతం పలికారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కార్యక్రమ లక్ష్యాన్ని కొనియాడారు. ★ బారువ తీరంలో ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌తో పాటు యువత, వివిధ వర్గాల ప్రతినిధులు ఆహ్వానించారు. యువత, విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత పెరిగేందుకు ఈ యాత్ర దోహదపడుతుందని అశోక్ పేర్కొన్నారు. సీఐఎస్ఎఫ్ సౌత్ డీజీ ఎ.జి. రామచంద్ర కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

బారువతీరంలో సైకిల్ యాత్రికులతో ప్రభుత్వ విప్ అశోక్, డీజీ రఘువేంద్ర

ప్రాంగణ ఆశ్రయం.. ఇబ్బందులతో ఆహ్వానం

– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

ఆరోగ్యవంతమైన బాలల సమాజం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టాయి. అందులో ప్రధానమైనది స్త్రీ శిశు సంక్షేమశాఖ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ. ఈ కేంద్రాలు అద్దెల్లోని తలపించేలా ఉంటాయి. పోషకాహారంతో పాటు గాలి, వెలుతురు వచ్చే భవనాలు ఉండాలి. ఏజెన్సీ ప్రాంతాల్లో మాత్రం నేటికీ పాకలు, రేకుల షెడ్లల్లోనే అంగన్‌వాడీ కేంద్రాలు నడుస్తున్నాయి. ఈ పాకల్లో శీతాకాలంలో చిన్నారులు చలికి గజగజ వణుకుతున్నారు. వేసవిలో ఎండ తీవ్రతకు విలవిల్లాడుతున్నారు.

మండలాల వివరాలు..

మండలం	మొత్తం కేంద్రాలు	అద్దె కేంద్రాలు
మందస	120	56
సోంపేట	180	48
పలాస	189	171

మందస మండలం కాళీంజనగర్‌లో ఈ షెడ్డే అంగన్‌వాడీ కేంద్రం

ఇరుకు గదులు, పాకల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

మందస, పలాస, సోంపేట ఐసీడీఎస్ పరిధిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మందస, కంచిలి మండలాల పరిధిలోని పలు తండాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు మరీ దారుణంగా ఉన్నాయి. మందస మండలం హంసరాలి పంచాయతీ బుబ్బూరు, బాతుపురం, బీపీ పంచాయతీ బెల్లుపత్ర, బుడార్సింగి పంచాయతీ కాళీంజనగర్, బలరాంపురం, భోగాపురం పంచాయతీ లలితానగర్ తదితర గ్రామాల్లో పాకల్లోనే కేంద్రాలు నిర్వహిస్తున్నారు. పలాస మండలం చినపలియా, పెద్దపలియా తదితర తండాల్లోనూ కేంద్రాలు పాకల్లో నడుస్తున్నాయి.

ప్రతిపాదనలు పంపించాం

సౌకర్యవంతంగా లేని అంగన్‌వాడీ కేంద్రాల విషయమై కొత్త భవనాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. ఈ ఏడాది కొన్ని మంజూరయ్యాయి. ప్రాధాన్యతా క్రమంలో మంజూరైన వాటికి నిర్మాణాలు పూర్తయ్యాక ప్రారంభించి వినియోగంలోకి తెస్తాం.

– వసుంధరదేవి, పి.అరుణ సీడీపీవోలు, సోంపేట, మందస

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 8008574279 9063144707

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్య: లోతట్టు ప్రాంత వీధిలో డ్రైనేజీలు లేక ఇబ్బంది పడుతున్నాం. స్థానికులు

సమాధానం: త్వరలో కాలువలు నిర్మించి సమస్య పరిష్కరిస్తాం. మెట్ల వైకుంఠ రావు, డిప్యూటీ ఎంపీడీవో, పలాస

– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

? రత్తకన్న నాయుడువీధి కాలనీలో కల్వర్టు శిథిలంగా ఏర్పడి నెలలు గడుస్తున్నా పరిష్కార చర్యలు లేవు. బి.రామారావు, ఇచ్ఛాపురం ★ సమస్య పరిష్కారానికి ప్రతిపాదించాం. అప్పటివరకు తాత్కాలిక చర్యలు తీసుకుంటాం. – ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

అంతరకుడ్డ నీటి సంఘ అధ్యక్షుడికి అరుదైన అవకాశం

వజ్రపుకొత్తూరు, శ్రీకాకుళం అర్బన్, ఇచ్ఛాపురం, ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: వంశధార ఎడమ కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, అంతరకుడ్డ నీటి సంఘం అధ్యక్షుడు గొనప నిరంజన్‌కు అరుదైన అవకాశం దక్కింది. అమరావతిలో గురువారం నీటిపారుదల సంఘాల అధ్యక్షులతో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు, మంత్రులు నిమ్మల రామానాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో సాగునీటి నిర్వహణ సమయంలో ఎదురైన సవాళ్లు వివరించారు. నిరంజన్‌ను సీఎం జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ఎమ్మెల్యే గౌతు శిరీష, మంత్రి అచ్చెన్నాయుడు, ఆయకట్టు రైతులు, సంబంధిత శాఖ ఇంజినీరింగ్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ★ బాహుదా గ్రోయిన్ల అభివృద్ధి కోసం సీఎంకు వినతి పత్రాన్ని అందించినట్లు ఇచ్ఛాపురం నీటి సంఘాల అధ్యక్షులు పేర్కొన్నారు.

రైతులు పంట నమోదు చేసుకోవాలి

సోంపేట, మందస, పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: సాగుచేసే ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని సోంపేట వ్యవసాయ ఏడీ టి.భవానీశంకర్ కోరారు. గురువారం గొల్లగండిలో పంటనమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ★ ప్రకృతి వ్యవసాయం ప్రగతికి దోహదపడుతుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఏపీఎం పి.కూర్మారావు అన్నారు. మందసలో మహిళా రైతులకు అవగాహన కల్పించారు. ★ కొంకడాపుట్టిలో చెత్త సేకరణ, తడి, పొడి చెత్త వేరుచేయడం, దాన్ని వర్మీ కంపోస్టుగా ఎలా మార్చాలో వివరించారు.

గొల్లగండిలో పంట నమోదు చేస్తున్న అధికారులు

వ్యాయామ విద్య కార్యక్రమాలను తప్పనిసరిగా పాటించాలి

మాట్లాడుతున్న డాక్టర్ ఎస్.కె.మహబూబ్ బాషా

పలాస క్రీడలు, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్దేశించిన వ్యాయామవిద్య కార్యక్రమాలను, సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని, ఆరోగ్యవంతమైన విద్యార్థులను అందివ్వాలని రాష్ట్ర వ్యాయామవిద్య పర్యవేక్షణాధికారి డాక్టర్ ఎస్.కె.మహబూబ్ బాషా అన్నారు. పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించిన నియోజకవర్గ స్థాయి పాఠశాలల వ్యాయామవిద్య ఉపాధ్యాయులతో సమీక్షించారు. ప్రధానోపాధ్యాయుడు పి.రవికుమార్, జిల్లా వ్యాయామోపాధ్యాయ సంఘ అధ్యక్షుడు పి.తవిటయ్య, సంయుక్త కార్యదర్శి పద్మలోచన పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిని కాపాడుకుందాం

కంచిలి, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఏపీ యూటీఎఫ్ ఉపాధ్యాయ శాఖ పిలుపునిచ్చింది. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం కంచిలిలో మురళీ నాయక్ అధ్యక్షతన బడిబాట గోడప్రతులను మండల విద్యాశాఖాధికారులు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఎంఈవోలు

ఎస్టీవోగా శ్రీధర్

శ్రీధర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎన్జీవో నాయకులు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస ఉప ఖజానా అధికారి (ఎస్టీవో)గా బి.శ్రీధర్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన శ్రీకాకుళం జిల్లా కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పనిచేసి ఉద్యోగోన్నతిపై పలాస ఎస్టీవోగా నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్జీవోస్ పలాస శాఖ అధ్యక్షుడు బి.గోపాల్‌తో పాటు త్రివేది, శ్రీనివాసరావు ఆయనను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

సోంపేట, న్యూస్‌టుడే: ఎయిడ్స్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకొని మిగిలిన వారికి ప్రమాదం గురించి తెలియజేయాలని బారువ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.రామారావు పేర్కొన్నారు. గురువారం కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మాధవరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రామారావు

మాట్లాడుతున్న ఉత్తరాంధ్ర ఒడియా డీడీ చౌదరి

తల్లిదండ్రుల పాత్ర కీలకం

సోంపేట, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థుల పరంగా తల్లిదండ్రులు క్రియాశీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఉత్తరాంధ్ర ఒడియా డీడీ దుర్గాప్రసాద్ చౌదరి పేర్కొన్నారు. గురువారం సోంపేట బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన పదోతరగతి తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. వందరోజుల యాక్షన్ ప్లాన్, ఇతర అంశాలను ఉపాధ్యాయులు వివరించారు.

సీఎం సహాయనిధి అందజేత

వజ్రపుకొత్తూరు, పలాస: ఆపదలో అండగా సీఎం సహాయనిధి ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. తన కార్యాలయంలో గురువారం నియోజకవర్గ పరిధిలో 20 మందికి రూ.10.85లక్షల చెక్కులను అందజేశారు.

బోరు.. పట్టించుకోరు

కంచిలి మండల పరిధి మండపల్లి కాలనీలోని చేతి పంపు మరమ్మతులకు గురైంది. దీంతో తాగునీటికి ఇక్కట్లు పడుతున్నామని, వేరే ప్రాంతానికి వెళ్లి తీసుకు రావాల్సి వస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీటి సమస్య రాకుండా ముందే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మోహన్‌ను వివరణ కోరగా పరిశీలించి, త్వరలోనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

నిర్మించారు.. ప్రారంభించరా..?

చీపి పంచాయతీ పరిధిలోని దాదాపు పది గిరిజన గ్రామాలకు సుజల స్రవంతి పథకం ద్వారా తాగునీరు అందించడానికి మేఘమాల సమీపంలో పంపుహౌస్, సంపు నిర్మించారు. నెలలు గడుస్తున్నా.. ప్రారంభానికి నోచుకోలేదు. వేసవిలో కొండ ప్రాంతాల్లో తాగునీటి సమస్య నెలకొంటుందని త్వరగా దీన్ని ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. కొన్ని చోట్ల పైపులైన్లు అనుసంధానం చేయాలి. పూర్తయ్యాక ప్రారంభిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ప్రసన్న కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

పడకేసిన పారిశుద్ధ్యం

మండపల్లిలోని వీధులు చెత్త, పనికిరాని మొక్కలతో దర్శనమిస్తున్నాయి. కొన్ని నెలలుగా పారిశుద్ధ్య పనుల జరగక దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉందని గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో విషసర్పాలతో రాకపోకలు చేయలేకపోతున్నామని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై ఏవో కె.రామారావును వివరణ కోరగా సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

అధ్వాన దారి

ఇచ్ఛాపురం పురపాలక సంఘం ఆవిర్భవించే సమయానికి గుర్తింపు పొందిన బెల్లుపడ కాలనీ ప్రధాన మార్గంలో ఇదో వీధి. ఈ రోడ్డులో రాకపోకలకు సాహసం చేస్తుంటారు. వర్షం పడితే, నడిచేందుకూ ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రహదారి నిర్మించాలని కోరుతున్నారు. పుర కమిషనర్ నల్లి రమేష్ స్పందిస్తూ.. ఈ వార్డులో కొంత మేరకు అభివృద్ధి పనులు జరిగాయని, ఈ సమస్యను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

బెంచీలు ఏర్పాటు చేయరూ..

మందస మండలం హరిపురం సామాజిక ఆసుపత్రిలో అరకొర సౌకర్యాలతో రోగులు అవస్థలు పడుతున్నారు. బెంచీలు చాలక రోగులు, వారి సహాయకులు గంటల తరబడి నిలబడి ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోడలపై కూర్చోవాల్సి వస్తోందని అంటున్నారు. ప్రతి వైద్యుడి గది వద్ద బెంచీలు ఏర్పాటు చేశామని, పేర్ల నమోదు వద్ద మరికొన్ని ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తామని సూపరింటెండెంట్ స్వరాజ్యలక్ష్మి తెలిపారు.

– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

దుకాణాల అద్దెపై ఉద్రిక్తత

దుకాణాల వద్ద బైఠాయించిన చిరు వ్యాపారులు

పలాస, న్యూస్‌టుడే: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో కె.టి.రోడ్డులో దుకాణాల సమస్య ఉద్రిక్తతగా మారింది. కె.టి.రోడ్డులో శ్మశానవాటిక ముందు ఉన్న చిరువ్యాపారులకు చెందిన దుకాణాలపై అద్దె రూపంలో కొంత ప్రతినెలా ఇవ్వాలని నిర్వాహకులు కోరడంతో ఇరువర్గాల మధ్య సయోధ్య కుదరలేదు. దీంతో గురువారం శ్మశానవాటిక నిర్వాహకులు అక్కడికి చేరుకుని దుకాణాలను తొలగించాలనడంతో చిరువ్యాపారులంతా నిలదీశారు. తాము ఏళ్ల తరబడి ఉపాధి పొందుతున్నామని శ్మశానవాటిక అభివృద్ధికి నెలకు రూ.20 వేల చొప్పున చందాలు వేసుకుని ఇస్తామని చెప్పినా రోజుకు ఒక్కో దుకాణం నుంచి రూ.500 చొప్పున ఇవ్వాలంటూ నిర్వాహకులు కోరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పురపాలక సంఘం కమిషనర్, ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టికి తీసుకెళ్లామన్నారు. తమపై దౌర్జన్యం చేస్తూ అద్దెలు చెల్లించాలని, లేదంటే ఖాళీ చేయాలంటూ ఇబ్బంది పెడుతున్నారని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. దుకాణాలు తొలగించేకంటే తమ ప్రాణాలు తీసుకోవాలంటూ నిర్వాహకుల వాహనం ముందు బైఠాయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని రహదారులపై దుకాణాలను తొలగించాలని, సమస్య ఉంటే మాట్లాడుకోవాలని కోరటంతో గొడవ సద్దుమణిగింది..

'దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి'

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూను కల్తీచేసి అడ్డంగా దొరికిపోయిన వైకాపా బ్యాచ్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని గురువారం ఇచ్ఛాపురం జనసేన పార్టీ సమన్వయకర్త దాసరి రాజు అన్నారు. లడ్డూ కల్తీ విషయాన్ని సిట్ స్పష్టంగా చెప్పినా, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు హీన ప్రకటనలు చేస్తున్నారని రాజు ఎద్దేవా చేశారు. పటాన రుక్మాంగధరరెడ్డి, శ్యామ్, రమేష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దాసరి రాజు

రైతు సంక్షేమమే ధ్యేయం

మెళియాపుట్టిలో పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిరీష

వజ్రపుకొత్తూరు, పలాస గ్రామీణం, పలాస: రైతులకు ఎలాంటి సమస్య రాకుండా ఉండాలనే రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. రీసర్వేకు సంబంధించిన పాసుపుస్తకాలను అందజేశారు. ★ గృహ నిర్మాణదారులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు వేగవంతం చేయాలని కోరారు.

కాలువ ఆక్రమణ అడ్డుకోవాలని వినతి

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అంపురం గ్రామ పరిధిలో హెత్తా చెరువు ఆయకట్టు రైతుల భూములకు వెళ్లాల్సిన నీటి కాలువను కొంత మంది అక్రమంగా పూడ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని గ్రామస్థులు కోరారు. ఈ మేరకు గురువారం ఉప తహసీల్దారు డి.సంతోష్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన చెరువును పరిశీలించి, కోర్టులో కేసు నడుస్తుందని ఇరు వర్గాలు సంయమనం పాటించాలని కోరారు.

కంచిలి ఉప తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

లక్ష్యంతో చదివితే.. మంచి మార్కులు

స్పందనకు వందనం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: రత్తకన్నలో ఉన్న పుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆదిత్య కళాశాలల యాజమాన్యం గురువారం 65 మంది విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. లక్ష్యంతో చదివితే మంచి మార్కులు సాధించవచ్చని విద్యార్థులకు వారు సూచించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందిని 'ఈనాడు'లో 'సత్తువ లేకుండా సత్తా చాటేదెలా?' శీర్షికన వచ్చిన కథనానికి దాతలు స్పందిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు దేవరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు బిస్కెట్లు అందజేస్తున్న దాతలు

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలికి సత్కారం

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం మండలం ఈదుపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయిని బూరవిల్లి ఉమామహేశ్వరి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికవ్వడం జిల్లాకే గర్వకారణమని ఎంఈవో కురమాన అప్పారావు తెలియజేశారు. దేశ వ్యాప్తంగా ఎంపికైన 154 మందిలో ఉమామహేశ్వరి ఉండటం ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరిని సత్కరిస్తున్న ఎంఈవో అప్పారావు, ఉపాధ్యాయ సిబ్బంది

పాఠశాలకు 200 కుర్చీల వితరణ

కుర్చీలతో పాటు ఉపాధ్యాయులు

హరిపురం (మందస), న్యూస్‌టుడే: గుడారిరాజమణిపురం ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.రమణమూర్తి తన మాతృమూర్తి కళావతి జ్ఞాపకార్థం పాఠశాలకు వంద కుర్చీలు వితరణ చేశారు. అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పి.మోహనరావు, కె.పాపారావు 50 కుర్చీల చొప్పున వితరణ చేశారు. ఆ కుర్చీలను గురువారం పాఠశాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అందజేశారు.

ఒడిశా జట్టుపై ఇచ్ఛాపురం విజయం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఒడిశా దిగపాహండి క్రికెట్ జట్టుపై భారీ ఆధిక్యంతో ఇచ్ఛాపురం ఎఫ్‌సీసీ క్రికెట్ జట్టు విజయం సాధించారు. ఇచ్ఛాపురం రాజావారి మైదానంలో జరుగుతున్న వెచ్చా జయంతి స్మారక అంతర్రాష్ట్ర టీ20 క్రికెట్ టోర్నమెంట్ రసవత్తరంగా సాగుతోంది. నిర్వాహకులు వెచ్చా కేశవరావు, కాళ్ల దిలీప్, బత్తిన కృష్ణయ్య చేతుల మీదుగా ఉత్తమ ఆటగాడు కుమార్‌కు జ్ఞాపిక అందజేశారు.

అప్పుడు ఆతిథ్యం.. ఇప్పుడు అధ్వానం

ఇచ్ఛాపురం ర.భ.శాఖ బంగ్లా తీరు

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం పట్టణం పాత జాతీయ రహదారి నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గాన్ని బంగ్లారోడ్డుగా పిలుస్తారు. అందుకు కారణం ఈ మార్గంలో రహదారి, భవనాల శాఖ వసతి మందిరం ఉండటమే. నాడు తెల్లదొరలు నిర్మించిన భవనాల్లో ఇదొకటి. చక్కటి ఆకృతిలో విశాలమైన గదులు, వరండాలతో నిర్మించారు. నాటి ముఖ్యమంత్రులు విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలకు ఆతిథ్యమిచ్చింది. అప్పట్లో రాజకీయ పార్టీలకు సమావేశాలకు వేదికగా నిలిచింది.

పైకప్పు, వరండా కప్పు కూలిన ర.భ.శాఖ బంగ్లా

✪ కొబ్బరి, నేరేడు, మర్రి, రావి, జువ్వి, టేకు తదితర జాతిరకాల చెట్లతో కూడిన విశాలమైన ప్రాంగణం ఉండటంతో వివాహాది శుభకార్యక్రమాలకూ వేదికగా నిలిచింది. నాటి సమితులకు (నేడు ఇచ్ఛాపురం, కవిటి మండలాలు) ఒక బంగ్లా చొప్పున నిర్మించారు. ఒడిశా వెళ్లేవారు ఇక్కడ దిగి, ఒక రోజు ఉండి వెళ్లేవారు. 22 ఏళ్ల కిందట అప్పటి ఎమ్మెల్యే ఎంవీ కృష్ణారావు గదిలో ఉండగానే, పైకప్పు భాగం కొద్ది దూరంలో కూలిపడింది.

✪ కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురవ్వడం, కనీస మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో గదుల పైకప్పులన్నీ కుప్పకూలాయి. వరండా శ్లాబ్ కూడా కొంతమేరకు కూలిపోయింది. మిగిలిందీ ఊగిసలాడుతోంది. ప్రస్తుతం పనుల పర్యవేక్షకుడు, బంగ్లా కాపలాదారు మాత్రమే ఇక్కడ ఉంటున్నారు. కాపలాదారుకు ఇందులోనే నివాస గృహం ఉంది. అదీ శిథిలావస్థలో ఉన్నా బంగ్లా రక్షణ కోసం అక్కడే ఉంటున్నారు.

✪ సుమారు ఐదెకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భవన ప్రాంగణంలోని కొంత భాగాన్ని బాలికల కళాశాలలకు కేటాయించారు. బాలికల డిగ్రీ కళాశాలకూ స్థలం ఉంది. బంగ్లా విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

నివేదిక పంపించాం

బంగ్లా పరిస్థితిపై పూర్తి వివరాలతో గతంలోనే నివేదిక పంపించాం. ఆదేశాలు వస్తే దాన్ని అనుసరిస్తాం. బంగ్లా ప్రాంగణం ఆక్రమణలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకున్నాం.

– నాగమోహనరావు, డీఈఈ, ర.భ.శాఖ

పునరుద్ధరిస్తే మేలు..

ప్రస్తుతం తహసీల్దారు కార్యాలయంలో కలెక్టరు బస కేంద్ర భవనం, రూరల్ పోలీసు ఠాణా వద్ద పోలీసు అధికారుల వసతిగృహం ఉన్నాయి. అవి ఆయా శాఖల అధికారులకే పరిమితం. మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు వచ్చినపుడు ఇబ్బంది అవుతోంది. అన్ని శాఖలతో పాటు, చలానా చెల్లించిన సామాన్యులకు కూడా ర.భ.శాఖ వసతి సహకారం ఉంది. దీన్ని పునరుద్ధరిస్తే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు.

ఉపాధి పథకానికి తూట్లు

పలాస గ్రామీణం, సోంపేట, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలంటూ పలాస మండల పరిషత్తు కార్యాలయం వద్ద సీపీఎం నాయకులు గురువారం ధర్నా చేశారు. కేంద్రం కొత్తగా తీసుకొస్తున్న వీబీ జీరామ్‌జీ రాష్ట్రంతో పాటు శ్రామికులకు నష్టం చేస్తుందన్నారు. అనంతరం ఎంపీడీవో వసంతకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ★ ఉపాధిహామీ పథకం యథావిధిగా కొనసాగించాలని, లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ సోంపేటలో సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గ్రామీణ పేదలు, రైతులు, కూలీలకు పని కల్పించే ఈ చట్టం యథావిధిగా కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు కోరారు.

సోంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద..

పలాస గ్రామీణం: ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

కుష్ఠువ్యాధి నిర్మూలనకు చైతన్యం అవసరం.. ఇచ్ఛాపురం: రోగాలపై అవగాహన కలిగి ఉండాలని ఏఎన్ఎం పి.శాంతకుమారి అన్నారు. జాతీయ కుష్ఠువ్యాధి నివారణ దినాన్ని పురస్కరించుకుని ఇచ్ఛాపురం జ్ఞానభారతి విద్యాలయంలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. రోగాలు, వాటి లక్షణాల గురించి విద్యార్థులకు వివరించారు.

(c) eenadu

టెక్కలి

●టెక్కలి ●నరసన్నపేట ●పాతపట్నం

రేవు ఇలా..చక్రతీర్థస్నానం జరిగేదెలా?

మహాశివరాత్రి సందర్భంగా శ్రీముఖలింగేశ్వర స్వామి చక్రతీర్థస్నానాలు ఏటా ఘనంగా నిర్వహిస్తారు. ఈ వేడుకకు జిల్లావాసులతోపాటు ఒడిశా, ఇతర ప్రాంతాలు నుంచి లక్షల్లో భక్తులు వస్తారు. ఈ స్నానాలు జరిగే ఎల్ఎన్‌పేట మండలంలోని మిరియాపల్లి, ఎల్ఎన్‌పేట, వాడవలస, దబ్బపాడు తదితర గ్రామాల వద్ద రేవుల దుస్థితి అధ్వానంగా ఉండటంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దారు ఈశ్వరమ్మ వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. - న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగంలో ఈ నెల 15 నుంచి 18 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శ్రీముఖలింగంలో అన్ని శాఖల అధికారులతో గురువారం ఎమ్మెల్యే సమీక్షించారు. ఆర్డీవో కె.సాయిప్రత్యూష, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్, డీఎస్పీ లక్ష్మణరావు పాల్గొన్నారు.

సైకిల్ యాత్రకు స్వాగతం

నరసన్నపేట, నందిగాం, న్యూస్‌టుడే: సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలోని నిర్వహిస్తున్న 'వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్' సైకిల్ యాత్ర గురువారం మధ్యాహ్నం టెక్కలి, నరసన్నపేట నియోజకవర్గాల మీదుగా సాగింది. నందిగాం, నరసన్నపేట మండలం తామరాపల్లిలో పోలీసులు, మాజీ సైనికోద్యోగులు, ఎన్‌సీసీ విద్యార్థుల బృందం యాత్రకులకు ఘన స్వాగతం పలికింది.

నరసన్నపేట: తామరాపల్లిలో స్వాగతం పలుకుతున్న పోలీసులు, స్థానికులు

రోగులకు పూర్తిస్థాయిలో సేవలందించాలి

జలుమూరు, సారవకోట, న్యూస్‌టుడే: రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలందించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. జలుమూరు, అచ్యుతాపురం, సైరిగాం ఆసుపత్రుల అభివృద్ధి కమిటీ సమావేశం జలుమూరులో గురువారం నిర్వహించారు. ఇందులో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్యులు ఆసుపత్రి సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. ● కూటమి ప్రభుత్వం అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. సీతంపేట ఐటీడీఏ నుంచి గిరిజనుల కోసం ఉచితంగా మంజూరైన చేప పిల్లలను సారవకోట మండలం బుడితి గ్రామ ధవళేశ్వర కార్పొరేషన్ సొసైటీ పరిధిలో ఉన్న లంగేటివాని చెరువులో విడిచిపెట్టారు.

ఆకట్టుకున్న ఆర్ట్స్, క్రాఫ్ట్స్ ప్రదర్శన

పాతపట్నం ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కె.వి.రత్నకుమారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆర్ట్స్, క్రాఫ్ట్స్ ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రదర్శనను ఎంఈవో తిరుమలరావు ప్రారంభించారు. ఇలాంటి కార్యక్రమాలతో సృజనాత్మకత, నైపుణ్యం పెరుగుతుందన్నారు. రంగురంగుల చిత్రాలు, పెన్సిల్ డ్రాయింగ్, పోస్టర్ మేకింగ్స్, పేపర్ ఆర్ట్స్‌తోపాటు పలు రకాల ప్రదర్శనలు నిర్వహించారు. - న్యూస్‌టుడే, పాతపట్నం

నాడు-నేడు అవే అవస్థలు..

● అసంపూర్తి భవనాలతో విద్యార్థులకు తప్పని ఇబ్బందులు

- న్యూస్‌టుడే, సారవకోట, జలుమూరు, నరసన్నపేట గ్రామీణం, పోలాకి

వైకాపా ప్రభుత్వం నాడు-నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మిస్తామని, అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పినా ఎక్కడా పూర్తిస్థాయిలో పనులు జరగలేదు. అన్నిచోట్ల అసంపూర్తి నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి. దీంతో సరిపడ గదులు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. పాత భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో భయాందోళన చెందుతున్నారు.

● సారవకోట మండలంలో సారవకోట కేజీబీవీలో 8, బుడితి ఉన్నత పాఠశాలలో 3, చిన్న కిట్టాలపాడుల ఉన్నత పాఠశాలలో 2 భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. గుత్తేదార్లు శ్లాబు వరకు పనులు పూర్తి చేసి వదిలేశారు. కేజీబీవీలో ఈ గదులు వినియోగంలోకి రాక పోవడంతో ఇరుకు గదుల్లోనే కాలం వెళ్లదీస్తున్నారు. పొప్పంగి, రైవాడ, రేగులపాడు, కొత్తూరు ప్రాథమిక పాఠశాలకు చెందిన భవనాలు శిథిలావస్థలో ఉండి పెచ్చులూడి కింద పడుతున్నాయి.

● జలుమూరు మండలంలో పాగోడులో 4, తిమడాంలో 6, పెద్దదూగాంలో 4, రామకృష్ణాపురంలో 7 భవనాల పనులు సగంలో వదిలేయడంతో ఇబ్బందులు తప్పడం లేదు. పోలాకి మండలంలోని గుప్పిడిపేట, కోదూరు, అంపలాం, గొల్లలవలస, దీర్ఘాసి, పోలాకి బాలికోన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులు పూర్తి కాలేదు.

సారవకోట కేజీబీవీ పాఠశాలలో అదనపు తరగతి గదుల దుస్థితి

● నరసన్నపేట మండలం ఉర్లాంలో 2, లుకలాంలో 4, సుందరాపురంలో 2 తరగతి గదులు నాడు-నేడులో ప్రారంభించారు. అవి అర్ధాంతరంగా నిలిచిపోవడంతో విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. సుందరాపురం, లుకలాం పాఠశాలల్లో అసంపూర్తి భవనాల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారు. కొత్తపోలవలస ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరడంతో పంచాయతీ కార్యాలయ భవనంలో బోధనలు కొనసాగిస్తున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం..

అసంపూర్తి భవనాల నిర్మాణ పనులపై ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించాం. వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

- వెంకటరమణ, మాధవరావు, శాంతారావు, శ్రీనివాసరెడ్డి నాలుగు మండలాల ఎంఈవోలు

● నరసన్నపేట నియోజకవర్గ వివరాలు ● మండలాలు పాఠశాలలు.. సారవకోట 79 జలుమూరు 82 నరసన్నపేట 81 పోలాకి 96

ఓబీసీలో చేర్చాలని వినతి

కళింగకోమట్లు, శిష్టకరణం సామాజిక వర్గాలను ఓబీసీలో చేర్పించాలని రాష్ట్ర కళింగకోమట్ల కార్పొరేషన్ ఛైర్మన్ బోయిన గోవిందరాజులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడికి గురువారం దిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు. -న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

నేడు మంత్రి అచ్చెన్న పర్యటన

టెక్కలి: రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం టెక్కలి మండలంలో పర్యటించనున్నట్లు మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నాయి.

విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ

స్పందనకు వందనం

మెళియాపుట్టి ఏఎంసీ తనిఖీ కేంద్రానికి విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ చేశారు. 'ఈనాడు'లో 'ఈనెల 5న "అంతా చీకటి.. చేసేదెలా తనిఖీ" శీర్షికన వచ్చిన వార్తకు అధికారులు స్పందించి శుక్రవారం చర్యలు చేపట్టారు. - న్యూస్‌టుడే, మెళియాపుట్టి

కాలువలు నిర్మించరూ..

హిరమండలం మండలం కిట్టాలపాడు గ్రామ నాయుడు వీధిలో సీసీ కాలువలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి తాగునీటి కుళాయిల ద్వారా వచ్చే వృథానీరు సీసీ రహదారిపైకి నిలిచిపోతోంది. రోజూ ఇదే సమస్య నెలకొంటుందని, కాలువలు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఎంపీడీవో ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ పాలవలస సమస్యలతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, హిరమండలం

పశువులశాలగా మారింది..

నందిగాం మండలం కర్లపూడి గ్రామంలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం భవన పనులు మధ్యలో నిలిచిపోవడంతో స్థానికులు సొంత అవసరాలు వినియోగిస్తున్నారు. పశువులను ఇక్కడ కడుతుండటంతో పలువురు ఇదేంటని ప్రశ్నిస్తున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై పరిశీలించి చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి రాము పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, నందిగాం



నిర్లక్ష్యంతో అధ్వానం..

కొత్తూరు మండలంలోని మదనాపురం పంచాయతీ వెంకటాపురంలో సోలార్ తాగునీటి పథకం చుట్టూ పనికిరాని మొక్కలు ఏపుగా పెరిగాయి. దీంతో ట్యాంకు శుభ్రం చేసే సమయంలో, క్లోరినేషన్ చేసేందుకు సిబ్బందికి అవస్థలు తప్పడం లేదు. కుళాయి వద్ద నీటిని పట్టుకునేందుకు స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్ మాట్లాడుతూ మొక్కలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, కొత్తూరు

శిథిలం..కూల్చేస్తే నయం

నందిగాం మండలం బోరుభద్ర పంచాయతీ కామదేనువు గ్రామంలో ప్రాథమిక పాఠశాల పక్కన శిథిల భవనాన్ని కూల్చేయాలని స్థానికులు కోరుతున్నారు. 1986లో నిర్మించిన ఈ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో పక్కనే ఉన్న కొత్త భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. సెలవు రోజుల్లో పిల్లలు తరచూ ఈ భవనంలోకి వెళ్లి ఆటలు ఆడుకుంటున్నారు, ఏ క్షణంలో కూలిపోతుందోనని భయం నెలకొందని గ్రామస్థులు వాపోతున్నారు. మండల ఇంజినీరింగ్ అధికారితో మాట్లాడి శిథిల భవనాన్ని కూల్చి వేస్తామని ఎంఈవో జి.నరసింహులు పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, నందిగాం

పైపులైన్ ధ్వంసం..

టెక్కలి పట్టణంలోని పాతజాతీయ రహదారి అభివృద్ధి పనులు, సుందరీకరణలో భాగంగా ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన తవ్వకాల్లో పలుచోట్ల పైపులైను మరమ్మతులకు గురైంది. దీంతో రోటరీనగర్-1, 2, 3 వీధులతో పాటు శ్రీనివాసనగర్, వెంకటేశ్వరకాలనీ, వంశధార కాలనీ ప్రాంతాల్లో రెండు తాగునీటి సరఫరా నిలిచిపోయి. స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యపై పంచాయతీ కార్యదర్శి వెంకటశ్రీనివాసరావు మాట్లాడుతూ పైపులైను ధ్వంసమైన చోట్ల మరమ్మతులు చేశామనని, కొన్నిచోట్ల లీకులు వస్తున్నాయన్నారు. - న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

దాతల సాయంతో తరగతి గది ప్రారంభం

గదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, దాతలు

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మండల పరిషత్తు ప్రాథమిక ఆదర్శ మెయిన్ పాఠశాలలో దాతల సాయంతో నిర్మించిన అదనపు తరగతి గదిని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గురువారం ప్రారంభించారు. పాతపట్నానికి చెందిన శాసపురి మహేశ్వరరావు పరమేశ్వరి దంపతులు రూ.7 లక్షల నిధుల వినియోగించి, విద్యార్థులకు అవసరమైన అదనపు తరగతి భవనాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పాఠశాల స్థలాన్ని ఇదే కుటుంబం అందించారని, నేడు మరో గదిని నిర్మించడం గొప్ప విషయమన్నారు. రాష్ట్ర కళింగ కోమటి సంఘం డైరెక్టర్ శాసపురి మధుబాబు, పట్టణ కమిటీ అధ్యక్షుడు సైలాడ సతీష్, ఎంఈవోలు తిరుమలరావు, గోవిందరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంచు ఇత్తడి పరిశ్రమ పరిశీలన

సారవకోట: బుడితి గ్రామ కంచు, ఇత్తడి పరిశ్రమను శిక్షణ కలెక్టర్ డి.పృథ్వీరాజ్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఇక్కడి మత్తకం బ్రాస్ అండ్ బెల్‌మెటల్ యూనిట్‌లో కార్మికులు ఏవిధంగా డిజైన్, నగిషీ వస్తువులు తయారు చేస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులు అద్దాల రామకృష్ణ పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ వితరణ

జలుమూరు: జలుమూరు మండలం యలమంచిలి ఉన్నత పాఠశాల అభివృద్ధి కోరుతూ ఆ గ్రామ ఉప సర్పంచి కొర్ను జగ్గారావు ప్రింటర్ వితరణ చేశారు. ప్రధానోపాధ్యాయులు జి.రమణారావుకు దానిని అందజేశారు.

8న రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు జట్ల ఎంపిక

టెక్కలి పట్టణం: ఈ నెల 8న టెక్కలి ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో 12 ఏళ్ల విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు బాలబాలికల రగ్బీజట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డొంకాన రామకృష్ణ, పొన్నాడ పార్వతీశం తెలిపారు. ఎంపికయిన క్రీడాకారులు ఈ నెల 13, 14 తేదీల్లో గుంటూరులో జరగనున్న పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

ఆత్మీయ కలయిక

పూర్వ విద్యార్థులు సేవాభావంతో ముందుకు సాగాలని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎ.గోవిందరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 1989-90 పూర్వ విద్యార్థులు తాము నెలకొల్పిన గౌతమబుద్ధుని విగ్రహ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. - న్యూస్‌టుడే, కొత్తూరు

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఎల్ఎన్‌పేట: మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎల్ఎన్‌పేట మండలంలో వైకాపా నాయకులు, బంధువులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మీనర్సుపేట గ్రామానికి చెందిన ఒనుము అమ్మాయి, మల్లికార్జునపురంలో బొడ్డేపల్లి కృష్ణమనాయుడు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను కలిశారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని రేంజ్ అధికారి జి.జగదీశ్వరరావు సూచించారు. ముఖలింగాపురంలో డమర, చిన్నకేదారి, లంకపాడు, ముఖలింగాపురం గిరిజనులతో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

రోడ్డు విస్తరించాలని వినతి

సారవకోట: బుడితి గ్రామంలోని కొసన్నపేట వీధి రోడ్డు ఇరుకుగా ఉందని స్థానికులు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

అక్షరాంధ్ర విజయవంతం చేయాలి

సారవకోట, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేసిన అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధితశాఖ డీడీ ఎం.వెంకటరమణ సూచించారు. సారవకోటలో వాలంటీర్లతో గురువారం మాట్లాడారు. ఎంపీడీవో మోహన్‌కుమార్, ఏడీ ఏ.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

కోటబొమ్మాళి: న్యాయవాదులకు సూచనలిస్తున్న జూనియర్ సివిల్‌జడ్జి ఎస్.వాణి

కొత్తూరు, కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: వచ్చే నెల 14న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగించుకోవాలని కొత్తూరు జూనియర్ సివిల్ జడ్జి కందికట్ల రాణి, కోటబొమ్మాళి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి తెలిపారు. గురువారం కొత్తూరు, కోటబొమ్మాళిలో వారు సమావేశం నిర్వహించారు. సివిల్ కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకునే కక్షిదారులకు కోర్టు రుసుం వాపసు చేస్తామని తెలిపారు.

రబీలోనూ పంట నమోదు తప్పనిసరి

తిర్లంగిలో పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి త్రినాథస్వామి

టెక్కలి, నందిగాం, న్యూస్‌టుడే: రబీలోనూ ఖరీఫ్ మాదిరిగానే పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాథస్వామి సూచించారు. టెక్కలి మండలం తిర్లంగిలో నందిగాం మండలం పెంటూరు, నర్సిపురం గ్రామాల్లో క్షేత్రపర్యటన చేశారు. సహాయ సంచాలకుడు జగన్మోహనరావు, మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పాతపట్నం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా సంఘం నాయకులు కోరారు. పాతపట్నంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావును కలిసి ఉద్యోగ, ఉపాధ్యాయ పింఛనుదారులకు రావాల్సిన బకాయిలు విడతల వారీగా విడుదల చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు ఎస్.సోమేశ్వరరావు, కార్యదర్శి సంతోష్‌కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ● పాతపట్నం మండలం బూరగాంలో గ్రామ సభ, రీ సర్వే కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రైతులకు రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.

కేజీబీవీ విద్యార్థినికి అభినందన

మెళియాపుట్టి: అవంతికను సత్కరిస్తున్న తేజేశ్వరరావు

మెళియాపుట్టి, హిరమండలం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన మెళియాపుట్టి కేజీబీవీ విద్యార్థిని అవంతికను భాజపా జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. విద్యాలయాన్ని సందర్శించిన ఆయన విద్యార్థినితోపాటు కరాటే శిక్షకురాలు, పాఠశాల ప్రత్యేకాధికారి రమ్యలను ప్రశంసించారు. ● గణతంత్ర దినోత్సవం సందర్భంగా దిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పరేడ్‌లో ఎన్ఎస్ఎస్ విభాగంలో పాల్గొన్న హిరమండలం గ్రామానికి చెందిన తోలేటి అక్షితను భాజపా జిల్లా అధ్యక్షుడు ఎస్.తేజేశ్వరరావు అభినందించారు.

నాటుసారాతో ఒకరి అరెస్టు

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి 2 లీటర్ల నాటు సారాను తరలిస్తున్న వ్యక్తిని నరసన్నపేట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. మడపాం టోల్‌గేట్ వద్ద సోదాలు చేస్తుండగా ఒడిశాకు చెందిన బీమా భూయాన్ వ్యక్తిని పట్టుకున్నారు.

పోలీసు జీపు డ్రైవర్ మృతికి సంతాపం

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక పోలీసు జీపు డ్రైవర్ కోల చక్రవర్తి(30) బుధవారం రాత్రి మృతి చెందారు. తామరాపల్లి గ్రామానికి చెందిన చక్రవర్తి సీఐ జీపు డ్రైవరుగా పని చేస్తున్నారు. కిడ్నీ వ్యాధితో కొద్ది రోజులుగా వైద్య చికిత్స పొందుతూ శ్రీకాకుళం ఆసుపత్రిలో మృతి కన్నుమూశారు. ఆయన మృతికి పోలీసులు సంతాపం వ్యక్తం చేశారు.

కొట్లాటపై కేసు... జలుమూరు, న్యూస్‌టుడే: జలుమూరు మండలం చిన్నదూగాం వద్ద ఇరువురి మధ్య జరిగిన కొట్లాటపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు దుంగ భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె భర్త దుంగ వల్లయ్యతో కలిసి కారులో విశాఖ నుంచి తిరిగి వస్తుండగా గ్రామ సమీపంలో స్థానికంగా ఉండే రావాడ హిమంత్ ద్విచక్రవాహనాన్ని అడ్డంగా పెట్టి తన భర్తపై దాడి చేశారన్నారు. ఆమెను కూడా అసభ్య పదజాలాలతో దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. దీనిపై గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వి.లక్ష్మీనారాయణ తెలిపారు.

కార్మిక సంక్షేమం విస్మరించొద్దు

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తేజేశ్వరరావు

నరసన్నపేట, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించొద్దని సీఐటీయూ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు అన్నారు. స్థానిక ఆదివరపుపేటలోని భవన నిర్మాణ కార్మిక సంఘ భవనంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సంఘం జిల్లా శాఖ ప్రతినిధి తర్ల లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి

కొత్తూరు మండల పరిషత్తు కార్యాలయంలో ధర్నా చేస్తున్న వేతనదారులు

టెక్కలి పట్టణం, హిరమండలం, కొత్తూరు, న్యూస్‌టుడే : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా అమలుచేయాలని వివిధ కార్మిక సంఘాల నాయకులు కోరారు. గురువారం టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆయాచోట్ల నాయకులు పాల్గొన్నారు.

సీఎం సభలో సాగునీటి సంఘాల సభ్యులు

అమరావతిలో నిర్వహించిన సాగునీటి సంఘాల సమావేశంలో ఎల్ఎన్‌పేట మండలంలో ఉన్న ఐదు సంఘాల సభ్యులు పాల్గొన్నారు. సాగునీటి వనరులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేశారని వంశధార ప్రాజెక్టు జిల్లా వైస్ ఛైర్మన్ ఒమ్మి ఆనందరావు పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

ఒకసారి బీమా.. మూడేళ్లు ధీమా

- న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

గత వైకాపా ప్రభుత్వం వ్యవసాయం, అనుబంధ పాడి పరిశ్రమలకు చేసిన మేలు శూన్యం. రైతులకు ఒక్క రూపాయి కూడా సాయం చేసే పరిస్థితి లేదు. కూటమి సర్కారు వచ్చిన తరువాత ఈ పరిశ్రమ వృద్ధికి బీమా పథకం ప్రారంభించింది. మూగజీవాలకు ఒకసారి బీమా చెల్లిస్తే మూడేళ్ల పాటు ప్రమాదావశాత్తు నష్టపోయిన బాధిత రైతులకు పరిహారం మంజూరవుతుంది. సచివాలయం, పశువైద్యశాఖలను సంప్రదించి రైతులు బీమా ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది.

స్కాట్‌పేటలో పశువులకు బీమా నమోదు చేస్తున్న వైద్య సిబ్బంది

రైతులను ఆదుకునేందుకు ఈ బీమా ఉపయోగపడనుంది. ఏటా బీమా చెల్లించలేని వారు ఒక ఏడాది బీమా చెల్లిస్తే మూడేళ్ల వరకు వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

పాతపట్నం నియోజకవర్గ వివరాలు

మండలం	ఆవులు,గేదెలు	మేకలు, గొర్రెలు	పెరటికోళ్లు
పాతపట్నం	15,310	18,740	36,874
కొత్తూరు	20,359	24,732	25,011
మెళియాపుట్టి	17,594	25,346	53,802
హిరమండలం	8,073	97,29	30,056
ఎల్ఎన్‌పేట	6,387	26,926	15,790

కుటుంబానికి గరిష్ఠంగా పది మూగజీవాలకు వరకు పథకం వర్తిస్తుంది. పశువులకు చెవిపోగు వేయించి బీమా చెల్లించాలి. ప్రభుత్వ రాయితీ నాటు పశువులకు రూ.816, మేలు జాతి పశువులకు రూ.1,632 మాత్రమే వర్తిస్తుంది. గొర్రె, మేకకు రైతు రూ.27 ప్రీమియం చెల్లిస్తే ప్రభుత్వం రూ.6 వేలు నష్ట పరిహారం అందజేస్తుంది.

ప్రభుత్వ చర్యలు....

పశువులు మేతకు వెళ్లినప్పుడు విద్యుదాఘాతం, పిడుగుపాటు, ఊబిలో చిక్కుకుపోవడం తదితర ప్రమాదాలతో మృత్యువాత పడితే దాని నుంచి

వర్తింపు ఇలా..

నగదు	ప్రీమియం	రాయితీ	రైతు వాటా
రూ.లక్ష	6,400	1,632	4,937
రూ.95వేలు	6,080	1,632	4,605
రూ.90వేలు	5,760	1,632	4,274
రూ.85వేలు	5,440	1,632	3,943

★ ఈ పథకాన్ని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు, ఎస్సీ, ఎస్టీ పశుపోషకులు సద్వినియోగం చేసుకుంటే మేలు జరుగుతుంది. ఒక

రైతులు వినియోగించుకోవాలి..

నూతన పశు బీమా విధానంతో రైతుకు చాలా మేలు జరుగుతుంది. మండలానికి కొంత మేర మాత్రమే ప్రీమియం రాయితీ అందిస్తుంది. రైతులు ముందస్తుగానే బీమా చేయించుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

- సజ్జా శ్రీనివాసరావు, ఏడీ కొత్తూరు

స్వచ్ఛందంగా నిర్మాణాల తొలగింపు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : కొండ్రవీధిలో నిర్మాణాల తొలగింపు పనులు జోరుగా జరుగుతున్నాయి. ప్రధాన రహదారి నుంచి కొండ్రవీధి, చిన్నబజారు మీదుగా సుదర్శన్ థియేటర్ కూడలి వరకు ఇరుకుగా ఉన్న ఈ మార్గాన్ని 30 అడుగుల మేర విస్తరించేందుకు మంత్రి అచ్చెన్నాయుడు ఇటీవల స్థానికులతో సంప్రదింపుల అనంతరం ఆదేశాలు జారీ చేశారు.

బస్సులో విద్యార్థుల ఘర్షణ

జలుమూరు: బస్సులో విద్యార్థుల ఘర్షణ కొట్లాటకు దారితీసింది. నరసన్నపేట కాంప్లెక్సులో శ్రీముఖలింగం బస్సులో పలు ప్రైవేటు కళాశాలల విద్యార్థులు గురువారం ఎక్కారు. తిలారు కూడలికి వచ్చేసరికి సరదాగా మాట్లాడుకుంటూ ఒక్కసారిగా గొడవ పడ్డారు. దీంతో బస్సు డ్రైవరు రాణా వద్ద నిలిపివేసి పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి విద్యార్థులను సముదాయించడంతో సమస్య సద్దుమణిగింది.

చేపలు మృత్యువాత

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక జమ్ము కూడలి సమీపంలోని కోలవానిచెరువులో వేలాది చేపలు మృత్యువాత పడ్డాయి. గురువారం చెరువులో చేపలు మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గమనించారు. నీరు కలుషితమై చేపలు మృతి చెంది ఉండొచ్చని భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

ఆదిత్య, కూర్మనాథ సేవలో పంచాయతీరాజ్ శాఖ కమిషనర్

శ్రీకూర్మంలో పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజకు కూర్మనాథుడి చిత్రపటాన్ని అందజేస్తున్న అర్చకులు

శ్రీకాకుళం నగరం, గార (శ్రీకూర్మం), న్యూస్‌టుడే: అరసవల్లిలో కొలువైన సూర్యనారాయణస్వామిని గురువారం పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఎంవీఆర్ కృష్ణతేజ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం అనివెట్టి మండపంలో అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం పలికి ప్రసాదాలు అందజేశారు. ఆదిత్యాలయ ప్రధానార్చకుడు ఇప్పిలి శంకరశర్మ స్వామి చిత్రపటాన్ని బహూకరించారు. ★ గార మండలం శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రాన్ని కృష్ణతేజ సందర్శించి పూజలు చేశారు. ఈవో వాసుదేవరావు, వైదిక సిబ్బంది క్షేత్ర విశిష్టత వివరించారు.

తెరపై ఈనాడు

● ఎస్వీసీ(రామలక్ష్మణ): మన శంకరవరప్రసాద్ గారు ● మారుతి : సుమతీ శతకం, హనీ ● కిన్నెర : భర్త మహాశయులకు విజ్ఞప్తి, బరాబర్ ప్రేమిస్తా ● సూర్య : అనగనగా ఒక రాజు ● కీర్తన : నారీ నారీ నడుమ మురారీ ● కీర్తిక : విత్ లవ్ ● సన్‌మ్యాక్స్ : యుఫోరియా ● సరస్వతి : శ్రీ చిదంబరం – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

ప్రాంగణ నియామకాల్లో సత్తా

ఆల్ డిజీ టెక్ క్యాంపస్ నియామకాల్లో కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు 125 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఎన్వీ వేణుగోపాల్ తెలిపారు. కళాశాలలో ప్రాంగణ నియామకాలకు సంబంధించి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలల ఛైర్మన్ శేషారెడ్డి, కార్యదర్శి సుగుణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్ నాయుడు, డైరెక్టర్ బీఎస్ చక్రవర్తి తదితరులు అభినందించారు.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

తప్పు కప్పిపుచ్చేందుకే వైకాపా అల్లర్లు సృష్టిస్తోంది: జనసేన

వైకాపా తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్న విశ్వక్సేన్, జనసేన నేతలు

లావేరు, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూలో రసాయనాలను వినియోగించి ఇప్పుడు దానిని కప్పిపుచ్చుకోవడానికే వైకాపా రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తోందని జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ ఉపాధ్యక్షుడు, ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి విశ్వక్సేన్ మండిపడ్డారు. గురువారం లావేరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వైకాపా నేతలు తమకు తామే క్లీన్‌చిట్ ఇచ్చుకోవటం దుర్మార్గమన్నారు. రణస్థలం ఎఫ్‌పీసీఎస్ ఛైర్మన్ విజయకృష్ణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సురక్షిత తాగునీటి సరఫరాకు చర్యలు: ఎమ్మెల్యే

ఎచ్చెర్లలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ప్రజలకు సురక్షితమైన శుద్ధినీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. ఎచ్చెర్ల గ్రామంలో గురువారం రెడ్డీస్ ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన నీటిశుద్ధి ప్లాంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో ఇటీవల నిర్వహించిన నమస్తే ఎచ్చెర్ల కార్యక్రమంలో మహిళలు శుద్ధనీటి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారన్నారు. రెడ్డీస్ ఫౌండేషన్ సహకారంతో ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డీసీఎంఎస్ ఛైర్మన్ చౌదరి అవినాష్, తెదేపా పూర్వ జిల్లా అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు బెండు మల్లేసు పాల్గొన్నారు.

ఇటుక బట్టి.. నిబంధనలు పక్కన పెట్టి..!

అనుమతుల్లేకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు

– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం, బూర్జ

ఆమదాలవలస నియోజకవర్గం శ్రీకాకుళం నగరానికి ఆనుకుని ఉండటంతో నిర్మాణ రంగంలో అనూహ్య మార్పులు వస్తున్నాయి. ఎక్కడికక్కడే భవనాలు నిర్మిస్తున్నారు. ఈ రంగంలో కీలకంగా ఉండే ఇటుకలకు గిరాకీ ఉంటుంది. దీన్ని ఆసరాగా తీసుకుని కొంత మంది నిర్వాహకులు ఎలాంటి అనుమతులు లేకుండానే ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తున్నారు. పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు.

పాతూరు వద్ద బట్టీ నుంచి వెలువడుతున్న పొగ

★ ఆమదాలవలస, బూర్జ, పొందూరు మండలాల్లో భారీగా ఇటుకల వ్యాపారం సాగుతోంది. వ్యవసాయ భూములు లీజుకు తీసుకుని కొందరు, సొంత పొలాల్లో మరికొందరు బట్టీలు పెడుతున్నారు.

అనుమతులు ఉండాలి..

నిబంధనల ప్రకారం ఇటుక బట్టీ పెట్టాలంటే గ్రామ పంచాయతీ, పంచాయతీ రాజ్, నీటి పారుదల, రెవెన్యూ, గనులు, విద్యుత్తు శాఖలు, కాలుష్యనియంత్రణ మండలి అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలి. రెండు బట్టీల మధ్య కిలోమీటరు దూరం ఉండాలి. గ్రామాలకు 800 మీటర్ల దూరం ఉండాలి. చుట్టుపక్కల తోటలు ఉండకూడదు. కాలుష్యకారక వ్యర్థాలు వినియోగించకూడదు. భూ పరిరక్షణ చట్టం ప్రకారం వ్యవసాయానికి పనికిరాని భూముల్లోనే ఏర్పాటు చేయాలి. ప్రభుత్వానికి నాలా రుసుం చెల్లించాలి. కానీ వీటికి ఎవరూ పాటించడం లేదు.

రహదారుల పక్కనే..

బట్టీలు రహదారి పక్కనే ఏర్పాటు చేయడంతో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోంది. ఆయా ప్రాంతాల నివాసితులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇటుకలు కాల్చే సమయంలో వెలువడే పొగ, కాల్చిన తర్వాత రేగుతున్న బూడిదతో రోగాలబారిన పడుతున్నామని వాపోతున్నారు. బట్టీ ఏర్పాటుకు కనీసం 5 ఎకరాల స్థలం ఉండాలి. కానీ అటువంటి ఎక్కడా కనిపించడం లేదు.

ఎక్కడెక్కడ ఉన్నాయంటే..

ఆమదాలవలస: కొత్తవలస, పాతూరు. ఎన్టీవాడ, సేపేనపేట, దూసి, వంజంగి, కలివరం, తొగరాం, తోటాడ, అక్కివరం, గోపీనగరం **పొందూరు :** పొందూరు, గోరింట, తాడివలస, లక్ష్యంపేట, జోగన్నపేట, ఎరుకలపేట, లోలుగు **బూర్జ:** నారాయణపురం, గుత్తావల్లి, లాభాం, చీడివలస, పెద్దపేట

చర్యలు తీసుకుంటాం: ఇటుక బట్టీలపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. నిబంధనల ప్రకారమే నిర్వహించాలి. క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమంగా నిర్వహిస్తున్న బట్టీలను గుర్తించి చర్యలు తీసుకుంటాం.

- రాంబాబు, వై.వి.పద్మావతి, ఆర్.వెంకటేష్. తహసీల్దార్లు, ఆమదాలవలస, బూర్జ, పొందూరు

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9502198883 8008552704

? : వెంగళరావుకాలనీ మలుపు వద్ద విద్యుత్తు దీపాలు వెలగటం లేదు. **- అప్పలనాయుడు, స్థానికుడు** ☛ : విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **- జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస**

? : బీఆర్‌నగర్ అమరావతి పార్కులో ముళ్ల పొదలు, పుట్టలు ఉండటంతో స్థానిక నివాసాల్లోకి పాములు వస్తున్నాయి. **- పాపారావు, స్థానికుడు** ☛ : పొదలు, పుట్టలు తొలగించి ఇబ్బందులు లేకుండా చూస్తాం. **- టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస.**

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. పొట్టి శ్రీరాములు కూడలి నుంచి రంగిరీజు వీధి వరకు నగర పాలక సంస్థ నిధులు రూ.52 లక్షలతో చేపట్టనున్న పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ★ పొట్టి శ్రీరాములు కూరగాయల మార్కెట్‌ను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్కెట్‌ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. అనంతరం పాలకొండ రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. ఆయన వెంట నగరపాలక సంస్థ కమిషనర్ కమలాకర్, పలువురు అధికారులు, తెదేపా నాయకులు ఉన్నారు.

వ్యర్థాలు.. అనర్థాలు..

పొందూరు మండలం బురిడి కంచరాం గ్రామంలో ప్రధాన వీధిలోని మురుగు కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. కాలువల్లో మురుగు కదలకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. దోమల బెడద ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

గుంత.. ప్రయాణానికి చింత

కొత్తకోట-దకరవలస గ్రామాల మధ్య రాకపోకలకు కొత్తకోట మినీ జలాశయం గట్టుపై నిర్మించిన తారు రోడ్డు ఇది. ఇటీవల ఇనుప చక్రాలతో దమ్ము చేసే ట్రాక్టర్లు, కోత యంత్రాలు తిరగడంతో తారు పెచ్చులూడి రోడ్డు మరమ్మతులకు నోచుకోలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రహదారిని అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. నిధుల కోసం ప్రతిపాదనలు పంపించామని పంచాయతీ రాజ్ ఏఈ కూర్మనాథరావు తెలిపారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

నిర్వహణ లేక మరుగున..

మెట్టక్కివలస అంబేడ్కర్ నగర్ సమీపంలో కుమ్మరి చెరువుగట్టు వద్ద ఉన్న మరుగుదొడ్లు వినియోగానికి దూరంగా ఉన్నాయి. నిర్వహణ లేక చుట్టూ ముళ్లపొదలు పెరిగాయి. పరిసరాలు, తలుపులు లేకుండా అధ్వానంగా ఉంటే ఎలా వినియోగించుకుంటామని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పురపాలిక అధికారులు నిర్వహణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ స్వచ్ఛ వార్డు సచివాలయాల మేనేజరు ఈశ్వరరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి, పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

రోడ్డుపైకి మురుగు..

పాతర్లపల్లి పంచాయతీ సూరంపేటలో రహదారిపైకి మురుగు వచ్చేస్తుంది. దీంతో రహదారి మీదుగా రాకపోకలు సాగించేవారు ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే మురుగు కాలువ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఈవిషయంపై డిప్యూటీ ఎంపీడీవో ప్రసాదరావు వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రణస్థలం

వంట.. తంటా..!

పొందూరు మండలం పుల్లాజీపేట ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజనం వండే సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం ఉన్న షెడ్డుపైన రేకులు లేకపోవడంతో ఎండలో వంట వార్పు చేయాల్సి వస్తోందని నిర్వాహకులు వాపోతున్నారు. వర్షాకాలంలో అయితే పరిస్థితి మరీ అధ్వానంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎంఈవో-1 వాగ్దేవి వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

గంజాయితో పట్టుబడిన యువకుడు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్‌లో గురువారం ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడికి చెందిన యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్ ఆవరణలో అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకుడి బ్యాగు తనిఖీ చేయగా గంజాయి లభ్యమైంది. ఎస్‌ఐ బాలరాజు అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ వెల్లడిస్తామని తెలిపారు.

సూర్య పబ్లిక్ పాఠశాల వ్యవస్థాపకుడు మృతి



చింతపల్లి వీర వెంకటరావు

రణస్థలం, న్యూస్‌టుడే : రణస్థలంలోని సూర్యపబ్లిక్ పాఠశాల వ్యవస్థాపకులు, కరెస్పాండెంట్ చింతపల్లి వీర వెంకటరావు గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఈయన 25 ఏళ్లుగా పాఠశాలను నడుపుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో డీసీసీబీ బ్యాంకు మేనేజరుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ తర్వాత బంధువులంతా ఇక్కడే ఉంటున్నారని రణస్థలంలో పాఠశాలను స్థాపించారు. ఎమ్మెల్యే ఈశ్వరరావు, ఇతర నాయకులు వెంకటరావు భౌతికకాయానికి నివాళులర్పించారు.

నేత్ర దానం



రామ్మోహనరావు

నిర్మల

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగర పరిధి ఆఫీసర్స్ కాలనీకి చెందిన అనంత పట్నాయకుని రామ్మోహనరావు (65), గుజరాతీపేటకు చెందిన పొట్నూరు నిర్మల (45) గురువారం కన్నుమూశారు. వారి కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకొచ్చారు. మగటపల్లి నేత్ర సేకరణ సాంకేతిక నిపుణులు కార్నియాలు సేకరించి విశాఖలోని ఎల్‌వీ ప్రసాద్ నేత్ర బ్యాంకుకు పంపినట్లు రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ పి.జగన్మోహనరావు తెలిపారు.

తోటపల్లి ఆధునికీకరణకు చర్యలు తీసుకోండి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: తోటపల్లి ప్రాజెక్టు ఆధునికీకరణకు నిధులు మంజూరయ్యేలా సహకరించాలని ఏపీ రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, పలువురు ప్రతినిధులు కోరారు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను శ్రీకాకుళంలోని ఆయన కార్యాలయంలో గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు కిమిడి రామ్మూర్తి, బీవీ రమణ, రామకృష్ణ పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సులో పత్ర సమర్పణ

సింగుపురం (శ్రీకాకుళం గ్రామీణం):కేంద్ర మానవ వనరుల శాఖ, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం (మైసూర్), మారిస్ స్టెల్లా కళాశాల (విజయవాడ) సంయుక్తంగా ఈ నెల 5, 6 తేదీల్లో 'భారతీయ జ్ఞాన పరంపర.. తెలుగు సాహిత్యం' అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేశాయి. ఇందులో మునసబుపేట వద్ద గాయత్రి కళాశాల తెలుగు విభాగాధిపతి బమిడిపాటి గౌరీశంకర్ తెలుగు సాహిత్యంలో నాట్యకళ అనే అంశం పై గురువారం పత్ర సమర్పణ చేశారని ప్రిన్సిపల్ కేవీవీ సత్యనారాయణ తెలిపారు.

యురేకా సైన్స్ ఎక్స్‌పో విజయవంతం చేయాలి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డీఈవో రవిబాబు తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: యురేకా సైన్సు ఎక్స్‌పోను విజయవంతం చేయాలని డీఈవో ఎ.రవిబాబు కోరారు. డీఈవో కార్యాలయంలో గురువారం ఎక్స్‌పో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్సు ప్రయోగాలు చేయడం ద్వారా శాస్త్రీయ దృక్పథం పెరుగుతుందన్నారు. ఆన్‌లైన్‌లో పోటీలో పాల్గొనాలన్నారు. ఉప విద్యాశాఖాధికారులు విజయకుమారి, విలియం, పరీక్షల విభాగం కమిషనర్ చంద్రభూషణ్, డీసీఈబీ కార్యదర్శి సంజీవరావు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ గొంటి గిరిధర్, కె.కామేశ్వరరావు, పి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి డిమాండ్లు తీసుకెళ్లండి

ఎమ్మెల్యే గొండు శంకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగ సంఘ నేతలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చొరవ చూపాలని ఆయా సంఘాల నేతలు కోరారు. గురువారం ఎమ్మెల్యేలు గొండు శంకర్, మామిడి గోవిందరావు తదితరులను కలిసి ఈమేరకు వినతిపత్రాలు అందజేశారు. వేతన సవరణ, డీఏ, సరెండర్ లీవ్‌లకు సంబంధించిన అంశాలు అపరిష్కృతంగా ఉన్నాయని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ఎస్.సోమేశ్వరరావు, నాయకులు ఎం.సంతోష్‌కుమార్, ఐ.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్ బడుల్లో అమ్మభాష..!

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి, ఆమదాలవలస గ్రామీణం

ఆంగ్లంతో పాటు తెలుగుకు ప్రాధాన్యం

మాతృభాష మనిషి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తూ.. మన సంస్కృతికి అద్దం పడుతూ.. ఆలోచనలు, భావోద్వేగాలను రేకెత్తిస్తుంది. అలాంటి అమ్మభాషను వెనక్కి నెడుతూ గత వైకాపా ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమానికి ప్రాధాన్యం ఇచ్చింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆంగ్ల మాధ్యమ పుస్తకాలను మాత్రమే పంపిణీ చేశారు. దీంతో గత ఐదేళ్లు పూర్వ ప్రాథమిక విద్యలోనే చిన్నారులు మాతృభాషకు దూరమయ్యారు. ఈ విషయాన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీసేలా మాతృభాషలో ముద్రించిన నూతన పుస్తకాలను ఇటీవల సరఫరా చేసి బోధనకు ఉన్న ఆటంకాలు తొలగించింది. చిన్నారులకు చదువుపై ఆసక్తి పెంచేలా తెలుగు, ఆంగ్లంలో రూపొందించిన పీపీ-1, పీపీ-2 పుస్తకాలను ఉచితంగా అందించారు. గతంలో పిల్లలకు నాలుగు పుస్తకాలు ఇచ్చేవారు. ప్రస్తుతం ఐదు చొప్పున పాఠ్యపుస్తకాలు అందజేశారు. ప్రస్తుతం మూడేళ్లలోపు వారిని ప్రీ ప్రైమరీ(పీపీ)-1, మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలను ప్రీ ప్రైమరీ (పీపీ)-2గా విభజించి పాఠాలు బోధిస్తున్నారు. బోధనలో ఉన్న అడ్డంకులన్నీ తొలగి ఆసక్తిగా నేర్చుకుంటున్నారు.

నందికొండకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పాఠాలు చెబుతున్న కార్యకర్త

మండలాలు:	ఆమదాలవలస, సరుబుజ్జిలి, పొందూరు, బూర్జ
ప్రాజెక్టులు:	02
అంగన్‌వాడీ కేంద్రాలు:	349
చిన్నారులు:	8,361

ఆసక్తి పెరిగేలా ఆకర్షణీయంగా..

గత ప్రభుత్వం ఆంగ్లంలో పుస్తకాలను పంపిణీ చేయడంపై తల్లిదండ్రుల నుంచి అభ్యంతరాలు వచ్చినప్పటికీ పట్టించుకోలేదు. కానీ ప్రస్తుత ప్రభుత్వం మాతృభాషకు ప్రాధాన్యమిస్తూ పుస్తకంలోని పేజీనీ ఆకర్షణీయంగా తీర్చిదిద్దింది. అక్షరాన్ని చిత్రంతో జతపరచడం పరిశీలనా శక్తి, భావన నిర్మాణం, రంగుల అన్వేషణ, అక్షరాన్ని తిరిగి రాయగలడం, ఆట పాటలతో కూడిన విద్యను బోధిస్తే చిన్నారులు త్వరగా విద్యపై మక్కువ చూపుతారని కూటమి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేసింది.

ప్రతి చిన్నారికి పుస్తకం...: ఆమదాలవలస, బూర్జ అంగన్‌వాడీ సెక్టార్లకు జిల్లా అధికారులు పంపించిన పుస్తకాలను ప్రతి చిన్నారికీ పంపిణీ చేశాం. వీటి ద్వారా ఆసక్తి కర విధానంలో ఆటపాటలతో బోధన అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం మంచి ఫలితాలు రాబడుతున్నాం. **- గీత, సత్యశ్రీ, బూర్జ, ఆమదాలవలస ఐసీడీఎస్ పీవోలు**

భక్తిశ్రద్ధలతో సాయిబాబాకు పూజలు

గుమ్మడాం శిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, చందనోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సత్యవ్రతాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, లావేరు

కోటదుర్గ ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం

కొత్తకోట గ్రామంలో వెలసిన కోట దుర్గాదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

– న్యూస్‌టుడే, లావేరు

అభయాంజనేయస్వామికి ప్రత్యేక అర్చనలు

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: లొద్దలపేట గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు.

నేటి నుంచి మహాకుంభాభిషేక మహోత్సవాలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాలకొండ రోడ్డులోని కోదండ రామాలయంలో శుక్రవారం మహాకుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభమవుతాయని ఈవో కె.సర్వేశ్వరరావు తెలిపారు. ఈ నెల 12 వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు.

రాజరాజేశ్వరీదేవి సేవలో ఎమ్మెల్యే రవికుమార్

శ్రీకాకుళం నగర పరిధి గోవిందనగర్ కాలనీలో కొలువైన రాజరాజేశ్వరీదేవి ఆలయంలో సహస్ర చండీ మహాయాగ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారిని గురువారం ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ దర్శించుకుని పూజలు చేశారు. శుక్రవారం మహాపూర్ణాహుతితో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

ఇస్కాన్ గోశాల ఇన్‌ఛార్జికి సత్కారం

శ్రీకాకుళం నగర పరిధి గాంధీ పార్కు ఎదురుగా కిల్లాన కాంప్లెక్సులోని మిత్ర యోగ కేంద్రంలో గురువారం ఇస్కాన్ గోశాల ఇన్‌ఛార్జి (ముంబయి) పవన్‌పుత్ర దాస్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. భాగవత కథల సారాంశం, భగవద్గీత బోధనలు, పలు ఆధ్యాత్మిక అంశాలు వివరించారు. ఆయన్ను మిత్ర యోగ కేంద్రం ప్రతినిధులు కిల్లాన భోజ్‌కుమార్ సత్కరించారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

కోడి గుడ్ల లారీ బోల్తా

అదుపుతప్పి బోల్తాపడిన లారీ

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల సమీపంలో బైపాస్ జాతీయ రహదారిపై గురువారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాకుళం వైపు వస్తున్న కోడిగుడ్ల లారీ బోల్తాపడింది. ఎచ్చెర్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా హనుమాన్ కూడలి నుంచి పశ్చిమ బెంగాల్ వెళుతున్న కోడి గుడ్లలారీ ఎచ్చెర్ల సమీపానికి వచ్చేసరికి లారీ టైరు పేలటంతో అదుపు తప్పి రోడ్డు నుంచి పొలాల్లో దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ఘటనలో సుమారు రూ. 10లక్షల విలువైన గుడ్లు పాడయ్యాయి. పశ్చిమబెంగాల్‌కు చెందిన లారీ డ్రైవర్ రోహిత్ ఖాజీ, క్లీనర్ షేక్ రోహిత్‌లు స్వల్పంగా గాయపడ్డారు. ఎచ్చెర్ల ఎస్‌ఐ జి.లక్ష్మణరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నాణ్యతతో పనులు చేపట్టాలి

దస్త్రాలు పరిశీలిస్తున్న పంచాయతీ రాజ్ డీఈ చంద్రశేఖర్

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలని పంచాయతీ రాజ్ డీఈ చంద్రశేఖర్ అధికారులని ఆదేశించారు. గురువారం ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామంలో చేపడుతున్నా సీసీ రోడ్లు, చెరువులు కల్వర్టు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని పల్లెల్లో పనులు వేగంగా పూర్తిచేయాలని గుత్తేదారులకు సూచించారు. సర్పంచి ప్రతినిధి సనపల అప్పలనాయుడు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: లోలుగులో సత్యసాయిబాబా శత జయంతి వేడుకల్లో భాగంగా గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. లోలుగు కేజీబీవీ, జడ్పీ పాఠశాల విద్యార్థులు పోటీలకు హాజరయ్యారు. సీనియర్, జూనియర్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన వారికి బహుమతులు అందించారు. శ్రీ సత్యసాయి భజన మండలి సభ్యులు పొట్నూరు వెంకటరమణ, గుడ్ల రామారావు, సాయి భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ట్రస్టు సభ్యులు

ఉపాధి పథకాన్ని పునరుద్ధరించాలి

జి.సిగడాం ఎంపీడీవో రామకృష్ణకు వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ, రైతు సంఘ నాయకులు

రణస్థలం, పొందూరు గ్రామీణం, జి.సిగడాం, సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.అమ్మన్నాయుడు రణస్థలం ఎంపీడీవో ఈశ్వరరావుకు వినతిపత్రం అందించారు. ★ ఉపాధిహామీ చట్టాన్ని పునరుద్ధరించాలని రైతు సంఘం జిల్లా నేత వెలమల రమణ జి.సిగడాం మండల అభివృద్ధి అధికారి రామకృష్ణకు గురువారం వినతి పత్రం అందజేశారు. సరుబుజ్జిలి ఎంపీడీవో కార్యాలయం వద్ద సీపీఎం మండల నాయకులు అదపాక రాజేశ్వరరావు, రామస్వామి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.

(c) eenadu

15 ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదం

సమావేశంలో సీఎం స్టాలిన్, మంత్రులు

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 15 ప్రాజెక్టులకు మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. బడ్జెట్ సమావేశాలు త్వరలో ప్రారంభంకానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం గురువారం సచివాలయంలో జరిగింది. ఇందులో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, మంత్రులు పాల్గొన్నారు. సమావేశం తర్వాత పరిశ్రమలశాఖ మంత్రి టి.ఆర్.బి.రాజా మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. 15 కొత్త ప్రాజెక్టులకు మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపిందని, వాటి ద్వారా రాష్ట్రానికి రూ.34,237 కోట్ల పెట్టుబడులు, 55వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. రాష్ట్ర విస్తృత అభివృద్ధికి సహకరించేలా చెన్నై, చెంగల్పట్టు, కాంచీపురం, తిరువళ్లూర్, రాణిపేట్టై, తిరువణ్ణామలై, కృష్ణగిరి, నామక్కల్, పెరంబలూర్, తిరుచ్చిరాపల్లి, కరూర్, రామనాథపురం, తూత్తుకుడి జిల్లాల్లో ఈ పెట్టుబడులు రానున్నాయని వెల్లడించారు. 12న జరగనున్న సదస్సులో కీలక ప్రకటనలు వెలువడనుండగా 13న బృహత్ ప్రాజెక్టులను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి ఆశావహులకు దరఖాస్తుల పంపిణీ: ప్రేమలత

చెన్నై, న్యూస్‌టుడే: శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపే డీఎండీకే ఆశావహులకు శుక్రవారం నుంచి దరఖాస్తులు పంపిణీ చేయనున్నట్లు ఆ పార్టీ ప్రధానకార్యదర్శి ప్రేమలత ఓ ప్రకటనలో తెలిపారు. కోయంబేడులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నుంచి దరఖాస్తులు పొందవచ్చని తెలిపారు. 12వ తేదీ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసిన దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని జనరల్ నియోజకవర్గానికి రుసుముగా రూ.15వేలు, రిజర్వు నియోజకవర్గానికి రూ.10వేలు, పుదుచ్చేరిలోని జనరల్ నియోజకవర్గానికి రూ.10వేలు, రిజర్వు నియోజకవర్గాలకు రూ.5వేలను రుసుముగా నిర్ణయించినట్లు తెలిపారు.

ఈ ఏడాది అంతరిక్షంలోకి మరిన్ని ఉపగ్రహాలు

ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్

చెన్నై, న్యూస్‌టుడే: ఈ ఏడాది అంతరిక్షంలోకి మరిన్ని ఉపగ్రహాలను ప్రయోగించనున్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. చెన్నైలో బుధవారం సాయంత్రం జరిగిన ఓ డీమ్డ్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. తూత్తుకుడి జిల్లా కులశేఖరపట్టణంలో కొత్తగా ఏర్పాటు కానున్న రాకెట్ ప్రయోగ కేంద్రం పనులు అనుకున్న విధంగానే జరుగుతున్నాయని తెలిపారు. ఇక్కడి నుంచి 2027 మార్చిలోపు తొలి రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు పేర్కొన్నారు. 2040లో మానవులను చంద్రుడి పైకి పంపనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారని, దానికి అనుగుణంగా ప్రస్తుతం ప్రయోగాలు, కార్యాచరణలు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. వాటికి ముందుగా చంద్రయాన్-4, చంద్రయాన్-5 అంతరిక్ష నౌకలను పంపనున్నట్లు పేర్కొన్నారు. భారత్-జపాన్ ఉమ్మడి ప్రయత్నంతో రూపొందిస్తున్న చంద్రయాన్ ప్రాజెక్టు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులో 6,500 కిలోల బరువైన ల్యాండర్, 350 కిలోల బరువైన రోవర్‌ను పంపనున్నట్లు పేర్కొన్నారు. దీనిని 2028లో ప్రయోగించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ, ఎల్‌వీఎం3, మానవరహిత గగన్‌యాన్ తదితర ఉపగ్రహాలను ప్రయోగించనున్నట్లు వెల్లడించారు.

విలేకరులతో మాట్లాడుతున్న వి.నారాయణన్

వేధిస్తున్న ఒత్తిడి

తల్లిదండ్రుల మధ్య ఎప్పుడూ గొడవలే.. విసిగిపోయి ఓ చిన్నారి పారిపోయివచ్చాడు. నాన్న రెండో వివాహం చేసుకున్నాక.. వచ్చిన సవతి తల్లి తీవ్రంగా వేధించడం భరించలేక మరో బాలిక ప్రభుత్వ శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆశ్రయించింది. ఇలాంటి బాధితులు ఎంతోమంది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శిశు సంరక్షణ కేంద్రాల్లో తమ జీవితాల్ని బాగుచేసుకుంటున్నారు.

❖ సంరక్షణ కేంద్రాల్ని ఆశ్రయించిన పిల్లల్లో ముప్పుఛాయలు
❖ ఇళ్లలో నిర్లక్ష్యానికి గురై వస్తున్నవారే ఎక్కువ

ఈనాడు-చెన్నై

రాష్ట్ర శిశు సంక్షేమశాఖతో కలిసి స్కిజోఫ్రీనియా రీసెర్చి ఫౌండేషన్ ఆఫ్ ఇండియా(స్కార్ఫ్) స్వచ్ఛంద రాష్ట్రంలోని 8 జిల్లాల్లో ఉన్న 125 శిశు సంరక్షణ కేంద్రాల్ని పర్యవేక్షిస్తోంది. ఇక్కడి పిల్లలు రాగానే వారి ఆరోగ్య స్థితి, మానసిక స్థితిని పరీక్షించిన తర్వాత.. వారిని సాధారణ స్థితికి తెచ్చేందుకు ఏం చేయాలనేదానిపై ప్రణాళిక చేస్తుంటుంది. ఈ సంస్థ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం.. పిల్లలు తీవ్ర వేదనలో ఉన్నట్లు తేల్చింది. ఆయా కేంద్రాలకు వచ్చిన పిల్లల్లో 75శాతం మంది ఇళ్లలో నిర్లక్ష్యానికి గురైనవారే ఉన్నట్లు వెల్లడించింది. సుమారు 35 శాతం మందిలో భావోద్వేగ, ప్రవర్తనాపరమైన సమస్యలు బయటపడ్డాయని తెలిపింది. మరో బాధాకర విషయం ఏంటంటే.. కనీసం సగంమంది పిల్లలు తీవ్ర ఒత్తిడి, భయాల్లో ఉన్నట్లు గుర్తించింది.

60 శాతం మందిలో మానసిక సమస్యలు

వేధింపులు, నిర్లక్ష్యానికి గురై.. ఇలా వివిధ కారణాలతో శిశు సంరక్షణ కేంద్రాలకు వస్తున్న పిల్లల్లో 60శాతం మంది మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు సంస్థ సభ్యులు ప్రకటించారు. వారు సాధారణ స్థితికి వచ్చేందుకు కొంత సమయం పడుతుందన్నట్లుగా తెలిపారు. ఇలాంటి పిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు వారికి రక్షణగా సిబ్బందిని నియమించినట్లు స్కార్ఫ్ సంస్థ సభ్యులు తెలిపారు.

ప్రత్యేక టూల్‌కిట్

స్కార్ఫ్ స్వచ్ఛంద సంస్థ ఆయా కేంద్రాల్లో శిక్షణ ఇచ్చిన ప్రత్యేక సిబ్బందిని ఉంచారు. పిల్లల్లో ఉన్న ఒత్తిళ్లను ఎలా గుర్తించాలి, కోపం, అసహనాలంటివి ఎలా గుర్తించాలి, ఆ తర్వాత ఏం చేయాలనేదానిపై వారికి మెళకువలు నేర్పారు. ఇలా ఇప్పటిదాకా రాష్ట్రవ్యాప్తంగా వేయి మందికి శిక్షణ ఇచ్చి విధుల్లో ఉంచారు. పిల్లల్లో మార్పు తేవడానికి ఈ స్వచ్ఛంద సంస్థ ప్రత్యేక టూల్ కిట్‌ను అందుబాటులోకి తెచ్చింది. వాటితో పిల్లలకు వివిధరకాల ఆటలు ఆడించడం, కార్యక్రమాలు నిర్వహించడం చేస్తుంటారు. తద్వారా పిల్లలు కొంత ఉపశమనం పొందేలా చేస్తున్నారు.

6 నెలల్లో మార్పులు

మార్పులు సాధ్యమవుతున్నాయని స్కార్ఫ్ సభ్యులు తెలిపారు. పిల్లల మధ్య మంచి మనస్తత్వం ఉండేలా, ఒత్తిళ్ల నుంచి దూరంగా వచ్చి స్నేహపూర్వక వాతావరణంలో జీవించేలా పిల్లలకు కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. సమాజంలో వారు జీవించేందుకు అవకాశాల్ని ఇవ్వడం మెరుగుపరుస్తున్నట్లు వివరించారు. ఆయా కేంద్రాల్లో 'జువైనైల్ యాక్సెసింగ్ మెంటల్ హెల్త్ సర్వీసెస్(జేఏఎంఎస్)' కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామని.. పిల్లల్ని పరీక్షించిన 6 నెలల్లో ఆశాజనక మార్పులొస్తున్నాయని వివరించారు. వారు మరింత సాధారణస్థితికి వచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు.

డీఎంకే నుంచి కాంగ్రెస్ బయటికొచ్చేస్తుంది

పొల్లాచ్చి జయరామన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డీఎంకే కూటమి నుంచి కాంగ్రెస్ త్వరలో బయటికొచ్చేస్తుందని అన్నాడీఎంకే ఎమ్మెల్యే పొల్లాచ్చి జయరామన్ తెలిపారు. ఆయన గురువారం తిరుప్పూర్‌లో విలేకరులతో మాట్లాడారు. అన్నాడీఎంకే హయాంలో అమలు చేసిన పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ఐదేళ్ల డీఎంకే పాలనలో పెరిగిన ధరల కారణంగా ఒక్కో కుటుంబానికి సుమారు రూ.4లక్షల నుంచి రూ.5లక్షల వరకు నష్టం వాటిల్లిందన్నారు. మహిళలకు భద్రత లేని పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల హామీలను డీఎంకే నెరవేర్చలేదని ఆరోపించారు. మిగిలిన రాష్ట్రాల కంటే తమిళనాడులో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయన్నారు.

బెలారస్‌లో చిక్కుకున్న కార్మికులు

కాపాడండి

బెలారస్‌లో చిక్కుకున్న 9 మంది కార్మికుల వేడుకోలు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: తమను కాపాడాలని బెలారస్‌లో చిక్కుకున్న కన్నియాకుమరికి చెందిన 9 మంది కార్మికులు వేడుకుంటూ వీడియో విడుదల చేశారు. బెలారస్‌లో కాంక్రీట్, డ్రైవర్ పనులకు వ్యక్తులు అవసరమని కోయంబత్తూర్ జిల్లాకు చెందిన ఓ ఏజెన్సీ ప్రకటించటంతో నమ్మిన కులచ్చల్ అలాంచి ప్రాంతాలకు చెందిన 9 మంది సంప్రదించారు. లక్షన్నర రూపాయల వేతనం ఇప్పిస్తానని చెప్పి ఒక్కొక్కరి నుంచి రూ.4 లక్షలు చొప్పున వసూలు చేశారు. అనంతరం వారిని బెలారస్ పంపారు. వారికి అక్కడ ఆశించిన పనులు దొరకలేదు. తమను గదిలో బంధించారని, ఆహారం కూడా ఇవ్వడంలేదని, కాపాడి భారత్‌కు తీసుకెళ్లడానికి కేంద్రం చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తూ వీడియో పంపారు.

వీధి పేర్లు మార్చితే సరిపోదు

మదురై ధర్మాసనం

చెన్నై, న్యూస్‌టుడే: ప్రజల మనసులోని వివక్ష పోగొట్టకుండా వీధి పేర్లు మార్చడంతో ఫలితంలేదని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం అభిప్రాయపడింది. నివాస ప్రాంతాలు, వీధులు, రోడ్లు, ప్రభుత్వరంగ సంస్థల పేర్లలో ఉన్న కులం పేర్లను తొలగించే విషయమై ప్రభుత్వం జారీ చేసిన జీవోను సవాల్ చేస్తూ మదురై జిల్లా మేల అనుపానడికి చెందిన పరమశివం ఇటీవల మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేశారు. రానున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా అధికార పార్టీ ఈ ఉత్తర్వు జారీ చేసిందని, రద్దు చేయాలని కోరారు. ఆ పిటిషన్ న్యాయమూర్తులు జస్టిస్ జయచంద్రన్, జస్టిస్ రామకృష్ణన్ తదితరుల సమక్షంలో విచారణకు వచ్చింది. ప్రజల మనసులో వివక్ష ఉందని, దానిని పోగొట్టకుండా పేర్లను మార్చడంతో ఎలాంటి ప్రయోజనం ఉండదని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ప్రజల మనసు మార్చేందుకు తొలి విడతగా ఈ ప్రయత్నం చేపట్టినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది వెల్లడించారు. తమ వాదనలు వినిపించడానికి పిటిషన్‌దారుని తరఫున అవకాశం కోరడంతో తదుపరి విచారణ 9వ తేదికి ధర్మాసనం వాయిదా వేసింది.

బర్డ్ ఫ్లూపై అప్రమత్తంగా ఉండాలి

✷ కాకుల నుంచి సోకే ప్రమాదం ✷ చెన్నైవాసులకు ప్రభుత్వం హెచ్చరిక

టీనగర్, న్యూస్‌టుడే: చెన్నైపై 'బర్డ్ ఫ్లూ' నీడలు కమ్ముకున్నాయి. కేవలం కాకుల మరణాలే కదా అని తేలికగా తీసుకున్న పరిస్థితి ఇప్పుడు వైరస్ నిర్ధారణతో ఒక్కసారిగా మారిపోయింది. అడయార్ నుంచి ఆవడి, వేలచ్చేరి నుంచి ఈసీఆర్ వరకు పలు ప్రాంతాల్లో కాకులు కుప్పకూలుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు దాదాపు 1,500 కంటే ఎక్కువ కాకులు చనిపోయాయని స్థానికులు చెబుతున్నారు. వాటి నమూనాలను భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్‌కు పంపారు. అక్కడి పరీక్షల్లో అవి 'హైలీ పాథోజెనిక్ ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా' (హెచ్5ఎన్1) వైరస్‌తో మరణించినట్లు అధికారికంగా వెల్లడైంది.

యుద్ధప్రాతిపదికన చర్యలు

బర్డ్‌ఫ్లూ నిర్ధారణ కావడంతో చెన్నై మహానగర పాలక సంస్థ(జీసీసీ), పశుసంవర్ధక శాఖ రంగంలోకి దిగాయి. కాకులు ఎక్కువగా మరణించిన ప్రాంతాల్లో చర్యలు చేపట్టాయి. వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి బ్లీచింగ్ పౌడర్, బలమైన క్రిమిసంహారక మందులు చల్లుతున్నారు. వైరస్ ఇతర జంతువులకు సోకకుండా ఉండేందుకు, మరణించిన పక్షులను 8 నుంచి 10 అడుగుల లోతులో సున్నం వేసి పూడ్చిపెడుతున్నారు. నగర సరిహద్దుల్లోని కోళ్లఫారాలపై నిరంతర పర్యవేక్షణ పెంచారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు ప్రకటించింది.

● ఇంటి పరిసరాల్లో పక్షులు చనిపోయి కనిపిస్తే వాటిని చేతులతో తాకకూడదు. పిల్లలను ఆ దరిదాపుల్లోకి వెళ్లనివ్వకూడదు. ● అసాధారణ రీతిలో పక్షులు మరణిస్తే వెంటనే 1962 (పశుసంవర్ధక శాఖ హెల్ప్‌లైన్)కు లేదా స్థానిక మున్సిపల్ అధికారులకు ఫోన్ చేయాలి. ● పక్షులు ఎక్కువగా ఉండే పార్కులు లేదా బహిరంగ ప్రదేశాలకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించాలి. ● మాంసాహారం తీసుకునేవారు చికెన్, గుడ్లను బాగా ఉడికించి మాత్రమే తినాలి. పచ్చిమాంసం శుభ్రం చేసేటప్పుడు చేతులకు గ్లౌజులు వాడటం శ్రేయస్కరమని సూచించారు. భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్యశాఖ అధికారులు పేర్కొన్నారు.

ప్రాజెక్టుల పూర్తికి చర్యలు తీసుకోని రాష్ట్ర ప్రభుత్వం: అన్నామలై

సైదాపేట, న్యూస్‌టుడే: తమిళనాడులో ఏం జరుగుతుందో డీఎంకే ఎంపీ కనిమొళికి తెలియదని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై తెలిపారు. కేంద్ర బడ్జెట్‌పై కనిమొళి విమర్శలకు సంబంధించి అన్నామలై ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.35,701 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయన్నారు. భూ స్వాధీనం తదితర తమిళనాడు ప్రభుత్వ వైఫల్యంతో అవి నత్తనడకన సాగుతున్నాయని పేర్కొన్నారు. అదే పరిస్థితి రాష్ట్ర జాతీయ రహదారుల ప్రాజెక్టుల విషయంలోనూ ఉందన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ముఖ్యమంత్రి స్టాలిన్‌ను అడగాలని సూచించారు.

28న మదురైలో ఎన్డీయే బహిరంగసభ

పాల్గొననున్న ప్రధాని మోదీ

టీనగర్: ప్రధాని మోదీ మరోసారి రాష్ట్రానికి రానున్నారు. మదురైలో 28న నిర్వహించనున్న ఎన్డీయే కూటమి భారీ బహిరంగసభలో ఆయన పాల్గొననున్నారు. మదురై ఎయిమ్స్ ఆస్పత్రి మొదటి విడత భవనాలను ప్రారంభించే అవకాశం ఉంది. సుమారు రూ.2,021 కోట్లతో చేపట్టిన వైద్య కళాశాల, పరిపాలన బ్లాక్, ఓపీడీ విభాగాలకు సంబంధించిన పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ప్రధాని పర్యటన దృష్ట్యా మదురైలో ఇప్పటికే భద్రతా ఏర్పాట్లను అధికారులు సమీక్షిస్తున్నారు. కొంతకాలంగా మదురై ఎయిమ్స్ నిర్మాణంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఎన్నికలకు ముందు దానిని ప్రారంభించడం ద్వారా వాటికి చెక్ పెట్టాలని భాజపా భావిస్తోంది. గత నెల 23న చెంగల్పట్టు జిల్లా మదురాంతకంలో జరిగిన ఎన్డీయే బహిరంగసభలో ప్రధాని పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఈపీఎస్ విమర్శలు

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: ఓటమి భయంతోనే అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి టీవీకేపై విమర్శలు చేస్తున్నారని టీవీకే ఎగ్జిక్యూటివ్ కమిటీ చీఫ్ కో-ఆర్డినేటర్ సెంగోట్టైయన్ విమర్శించారు. కోయంబత్తూరు విమానాశ్రయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... డీఎంకే 'బీ' టీమ్‌గా ఎవరు వ్యవహరిస్తున్నారో ప్రజలకు బాగా తెలుసన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను పూర్తిగా ప్రకటించకుండా నిత్యం దాని గురించి ఆలోచించడాన్ని చూస్తే ఓటమికి ఎంత భయపడుతున్నారో అర్థమవుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో విజయ్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.

మాట్లాడుతున్న సెంగోట్టైయన్

ఘనంగా పెరియార్ వర్సిటీ స్నాతకోత్సవం

టీనగర్, న్యూస్‌టుడే: సేలం జిల్లాలోని పెరియార్ విశ్వవిద్యాలయం 24వ స్నాతకోత్సవం గురువారం ఘనంగా జరిగింది. కులపతి గవర్నర్ ఆర్ఎన్ రవి విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. వివిధ విభాగాల్లో టాపర్లుగా నిలిచిన 110 మందికి పతకాలు అందజేశారు. ఉప కులపతి సుందరవల్లి, రిజిస్ట్రార్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేస్తున్న గవర్నర్ ఆర్ఎన్ రవి

డీఎంకే గెలుపునకు విజయ్ కృషి: భాజపా

సైదాపేట, న్యూస్‌టుడే: డీఎంకే విజయం కోసం టీవీకే అధ్యక్షుడు విజయ్ పాటుపడుతున్నారని తమిళనాడు భాజపా విభాగం విమర్శించింది. భాజపా రాష్ట్ర ప్రతినిధి ఏఎన్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ... తమిళగ వెట్రి కళగాన్ని వెట్రి వ్యాపార కళగంగా మార్చి, అభిమానులను, కార్యకర్తలను, పార్టీని తాకట్టుపెట్టి డీఎంకే విజయానికి పాటుపడే వసూల్ రాజాగా మారారని విమర్శించారు. డీఎంకే ప్రభుత్వాన్ని నిలదీసి న్యాయం కోరాల్సిన విజయ్.. అదవ్ అర్జున దర్శకత్వంలో చెప్పినట్లు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు.

ఎన్నికల కమిషనర్ల సమావేశం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం: సీపీఎం

టీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని సీపీఎం రాష్ట్ర కమిటీ ఖండించింది. భారత ఎన్నికల సంఘం 24న నిర్వహించనున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ల అఖిల భారత సమావేశం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. దాదాపు 25 ఏళ్ల విరామం తర్వాత హఠాత్తుగా ఈ సమావేశం ఏర్పాటు చేయడం వెనుక భాజపా ప్రభుత్వ రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని ఆరోపించింది. 'ఒక దేశం, ఒక ఎన్నిక' అనే నినాదంతో అధికార వికేంద్రీకరణను అణచివేసి, రాష్ట్రాల అధికారాలను హస్తగతం చేసుకోవడమే ఈ సమావేశం అసలు ఉద్దేశమని విమర్శించింది.

9న టాటా మోటార్స్ ప్లాంట్ ప్రారంభం

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా నెమిలి సమీపం పనపాకం సిప్కాట్‌లోని టాటా మోటార్స్ ప్లాంట్‌ను 9న ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించనున్నారు. 470 ఎకరాల విస్తీర్ణంలో రూ.9వేల కోట్ల పెట్టుబడితో ఆ పరిశ్రమ నిర్మించారు. అందులో జాగ్వార్, ల్యాండ్ రోవర్ ఎలక్ట్రిక్ కార్లను తయారు చేయనున్నారు. 5 వేల మందికి ప్రత్యక్షంగా, 15వేల మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం ప్రకటించింది.

యువత కలల నమోదుకు వెబ్‌సైట్

సైదాపేట, న్యూస్‌టుడే: నా కల నా భవిష్యత్ అనే పథకం అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పథకం అమలు బాధ్యత యువజన సంక్షేమ, క్రీడాభివృద్ధి శాఖకు అప్పగించింది. అందులో భాగంగా వెబ్‌సైట్‌ను రూపొందించారు. 18 నుంచి 29 ఏళ్లలోపు ఉండే యువత క్యూఆర్ కోడ్, enkanavu.tn.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా కలలు నమోదు చేసుకోవచ్చు.

పవిత్ర క్షేత్రం.. తోరణమలై ఆలయం

❖ రెండు నదుల మధ్య పర్వతంపై కొలువైన మురుగన్ ❖ సంతానం, వివాహ ప్రాప్తికి ప్రతీతి

తోరణమలై మురుగన్ ఆలయం

– న్యూస్‌టుడే, విల్లివాక్కం

తెన్‌కాశి నుంచి కడైయం వెళ్లే రోడ్డులో పశ్చిమం వైపు ఏనుగు పడుకుని ఉన్నట్లు ఓ అందమైన కొండ కనిపిస్తుంది. అదే తోరణమలై కొండ. రెండు నదుల మధ్య ఓ ఆలయం ఉంటే దాన్ని పవిత్ర స్థలంగా పరిగణిస్తారు. ఆ క్రమంలో తోరణమలై కూడా ప్రత్యేకతను సంతరించుకుంది. రామ నది పర్వతం నుంచి తోరణమలైకి దక్షిణంగా ప్రవహించగా, జంబు నది పర్వతానికి ఉత్తర దిశలో ప్రవహిస్తుంది. ఈ రెండు నదులు తోరణ పర్వతానికి పూలమాలలు వేసినట్టు కనిపిస్తాయి. ఈ పర్వతం ఎక్కితే మనకు తెలియకుండానే శరీరం పులకరించి ఆహ్లాదకర అనుభూతి కలుగుతుంది. దారిలో స్వయంభువుగా వెలిసిన శివుడిని దర్శించుకోవచ్చు. ఈ ప్రదేశాలన్నీ ఆహ్లాదకరమైన గాలి, సువాసన వెదజల్లే మూలికలతో నిండి ఉన్నాయి.

అసాధారణ నీటి బుగ్గ

పశ్చిమ కనుమల సహజ సౌందర్యం, పర్వతాలను తాకుతూ ఉండే మేఘాలను ఆస్వాదిస్తూ శిఖరాన్ని చేరుకోవచ్చు. పైన ఉన్న గుహలో తూర్పు ముఖంగా మురుగన్ చేతిలో వెండి శూలం, నెమలి వాహనంతో నిలబడి దర్శనమిస్తారు. స్వామివారు తిరుచ్చెందూర్ ఆలయం వైపు తిరిగి ఉన్నందున ఆయన్ను పూజిస్తే తిరుచ్చెందూర్ మురుగన్‌ను పూజించిన పుణ్యం లభిస్తుందని నమ్మకం. అదే విధంగా స్వామివారికి కుడి వైపు ఓ చెయ్యి మాత్రమే దూరే రంధ్రముంది. అది సాధారణ ద్వారం కాదు. ఓ నీటి బుగ్గ. అందులో నిత్యం నీరు ప్రవహిస్తోంది. ఎదురుగా రాముడి పాదం ఉంది. దాని సమీపంలో భద్రకాళి దేవికి ప్రత్యేక మందిరం ఉంది. కొండ దిగువన వల్లభ వినాయకుడు, కన్నిమారియమ్మన్, బృహస్పతి, నవగ్రహాలకు ప్రత్యేక మందిరాలున్నాయి. అదేవిధంగా శివుడు, సరస్వతి, మహాలక్ష్మికి కూడా ప్రత్యేక సన్నిధులున్నాయి.

నీటి బుగ్గ

కోర్కెలు తీర్చే రాజవృక్షం

ఇక్కడి రాజవృక్షం కింద కూర్చుని సప్త కన్యలను పూజించి గాజులు, ఊయలలు కడితే కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. కొండకు దారి తీస్తున్న మెట్ల ప్రారంభంలో బాలమురుగన్‌ను ప్రత్యేక మందిరంలో ప్రతిష్ఠించారు. కొండ ఎక్కి మూలవిరాట్టును దర్శించే ముందు బాలమురుగన్‌ను పూజిస్తే మంచిదని చెబుతారు. తైపూసం, వైకాశి విశాఖ, చిత్తిరై పర్వదినాల్లో ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇప్పటికీ పలువురు సిద్ధులు ఇక్కడ నిరాకారంగా నివసిస్తున్నారు.

శారీరక, మానసిక రుగ్మతలు నయం

పర్వతంపై వైద్య గుణాలున్న అరుదైన మూలికలు కనిపిస్తాయి. ఇక్కడికి రావడం ద్వారా అన్ని రకాల శారీరక, మానసిక రుగ్మతలు నయమవుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. స్వామివారిని దర్శించుకుంటే వివాహం, సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తులు విశ్వసిస్తున్నారు. కీళ్ల నొప్పులున్నవారు సైతం నిటారుగా ఉన్న కొండను ఎక్కగలగడం గమనార్హం.

మాట్లాడుతున్న మాజీ మంత్రి వళర్మతి

ఈపీఎస్‌ను సీఎం చేద్దాం

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామిని ముఖ్యమంత్రిని చేద్దామని తీర్మానించారు. జయలలిత 78వ జయంతిని ఘనంగా జరుపుకోవటం, రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అన్నాడీఎంకే మహిళా విభాగ సమావేశం గురువారం జరిగింది. మహిళా విభాగ అధ్యక్షురాలు, మాజీ మంత్రి వళర్మతి నేతృత్వం వహించారు. పలు తీర్మానాలు ఆమోదించారు.

ధర్మపురి పాత బస్టాండ్‌కు వీడ్కోలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ధర్మపురి శివారు బస్టాండ్ ఇక కనుమరుగవనుంది. నగరపాలక సంస్థ తరఫున నాలుగు రోడ్ల కూడలిలో 5.75 ఎకరాల విస్తీర్ణంలో 1978లో బస్టాండ్ నిర్మాణం మొదలుపెట్టి పూర్తి చేయగా 1980 సెప్టెంబరు 28న అప్పటి ముఖ్యమంత్రి ఎంజీఆర్ ప్రారంభించారు. జనాభా పెరుగుదల, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అన్ని సౌకర్యాలతో కొత్త బస్టాండ్ నిర్మించనున్నట్లు పదేళ్ల కిందట నగరపాలక సంస్థ ప్రకటించింది. ఆ మేరకు ధర్మపురి ఎ.రెడ్డిహళ్ళిలో రూ.39.14 కోట్లతో ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన కొత్త బస్టాండ్‌ను గురువారం స్టాలిన్ ప్రారంభించారు. 46 ఏళ్ల సుదీర్ఘ సేవలందించిన పీఆర్ రాజగోపాల్ బస్టాండ్ శాశ్వతంగా కనుమరుగవనుంది.

కళాకారుడితో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి స్టాలిన్ ❖ తాటాకులతో చేసిన వస్తువులను పరిశీలిస్తున్న సందర్శకులు

హస్తకళా ప్రదర్శన ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై కలైవాణర్ అరంగంలో ఏర్పాటు చేసిన హస్తకళా వస్తువుల ప్రదర్శన, సదస్సును గురువారం ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. హస్తకళల కోసం జీవితాన్ని అంకితం చేసుకున్న 65ఏళ్లకు పైబడిన 10 మంది ఉత్తమ హస్తకళాకారులను 'వాళుం కైవినై పొక్కిషం' పురస్కారాలతో సత్కరించి రూ.లక్ష బ్యాంకు చెక్కు, 8 గ్రాముల స్వర్ణపతకం, షీల్డు, అర్హతాపత్రాన్ని అందించారు. హస్తకళా వృత్తిలో భాగస్వామ్యం, అభివృద్ధి, సృష్టి వంటివాటికి విశేష కృషి చేసిన మరో 10 మందికి 'పూంపుహార్' రాష్ట్ర పురస్కారాలను ప్రదానం చేసి రూ.50వేలు నగదు, 4 గ్రాముల స్వర్ణ పతకం, షీల్డు, అర్హతా పత్రం ప్రదానం చేశారు.

(c) eenadu

భారత్‌కు తొలిసారి విచ్చేసిన షెల్స్ రిపబ్లిక్ అధ్యక్షుడు

పెటరిక్ హర్మినికి స్వాగతం పలుకుతున్న మంత్రి మదివేందన్

చెన్నై, న్యూస్‌టుడే: సెషెల్స్ రిపబ్లిక్ అధ్యక్షుడు పెటరిక్ హర్మిని తొలిసారి భారత్ పర్యటన చేపట్టారు. సెషెల్స్ రిపబ్లిక్ అధ్యక్షుడిగా గత ఏడాది బాధ్యతలు చేపట్టిన పెటరిక్ హర్మిని తొలిసారిగా భారత్‌కు విచ్చేశారు. గురువారం చెన్నై విచ్చేసిన ఆయనకు విమానాశ్రయంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి మదివేందన్, చెన్నై మహానగర పాలకసంస్థ మేయర్ ప్రియ స్వాగతం పలికారు. 7 రోజుల పర్యటనలో విచ్చేసిన ఆయన రాష్ట్రపతి, ప్రధానితో భేటీ కానున్నారు. దేశంలోని పలుచోట్ల జరుగనున్న కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. గత ఏడాది జరిగిన పెటరిక్ హర్మిని ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ పాల్గొనడం గమనార్హం.

ఘనంగా డాక్టర్ ఎంజీఆర్ వర్సిటీ స్నాతకోత్సవం

పట్టా ప్రదానం చేస్తున్న నటుడు భాగ్యరాజ్

చెన్నై, న్యూస్‌టుడే: డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డీమ్డ్ విశ్వవిద్యాలయం 34వ స్నాతకోత్సవం బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది. వేలప్పన్‌చావడిలోని ఏసీఎస్ హాస్పిటల్ కన్వెన్షన్ హాలులో జరిగిన కార్యక్రమానికి వర్సిటీ కులపతి ఏసీ షణ్ముగం అధ్యక్షత వహించగా నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ అభిజిత్ చంద్రకాంత్ షేత్, ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణ్, సినీ దర్శకుడు కె.భాగ్యరాజ్ ప్రత్యేక అతిథులుగా పాల్గొని విద్యార్థులకు పతకాలు, పట్టాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా భాగ్యరాజ్ మాట్లాడుతూ... నటుడు ఎంజీఆర్ తనను కళా వారసుడిగా ప్రకటించడం అతిపెద్ద వరమన్నారు. సముద్రంలో ప్రయాణించేటప్పుడు ఓడలకు ఎన్ని నక్షత్రాలు కనిపించినా తీరానికి చేరడానికి దీపస్తంభం ముఖ్యమని, అలాంటి దీపస్తంభంగా నేటివరకు ఎంజీఆర్ ఉన్నారని తెలిపారు.

డీఎంకే కూటమి విచ్ఛిన్నం కాదు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డీఎంకే కూటమిని వదిలి ఎవరూ వెళ్లరని మంత్రి రఘుపతి పేర్కొన్నారు. పుదుకోట్టైలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ... ఎప్పుడో పళనిసామి ఓటమిని అంగీకరించినట్లు తెలుస్తోందన్నారు. ఇందుకోసమే ఆయన ఇచ్చిన హామీలన్నీ తన పాలనలో నెరవేర్చని వని తెలిపారు. టీవీకే పరిస్థితి ఎన్నికల ఫలితాల తర్వాతే తెలుస్తుందన్నారు. కాంగ్రెస్, డీఎంకే పొత్తు విషయంలో ప్రతికూలంగా ఏమీ సరిగా లేదని, ముఖ్యమంత్రి ఓ కమిటీని ఏర్పాటు చేస్తారని, అందుకూనూ చర్చలు జరుగుతాయని కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. తమ కూటమి ఎవరూ విడిపోలేదని స్పష్టం చేశారు.

కేపీటీ ఒలింపియాడ్ లెవల్-2లో

సత్తా చాటిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్

వడపళని, న్యూస్‌టుడే: 'కేపీటీ ఒలింపియాడ్ లెవల్ 2'లో పల్లావరంలోని 'శ్రీ చైతన్య టెక్నో స్కూల్' సత్తా చాటింది. లెవల్-2లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు పాఠశాల నిర్వాహకులు విద్యార్థులను ప్రశంసించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు, ప్రిన్సిపల్, సిబ్బంది గురువారం విద్యార్థులకు నగదు బహుమతులతో సత్కరించారు. మొత్తం 338 మంది విద్యార్థులు పురస్కారాలందుకున్నారు.

విజేతలతో నిర్వాహకులు

పార్కు ప్రారంభానికి

తొలగిన అడ్డంకులు

☛ మామల్లపురంలో 2023లో మొదలైన పనులు

☛ ఎట్టకేలకు ప్రారంభానికి అనుమతి

మామల్లపురం, న్యూస్‌టుడే: మామల్లపురంలో లూమినస్ పార్కు నిర్మాణానికి పురావస్తుశాఖ సహా వివిధ శాఖల అనుమతి కమిటీ అనుమతి లభించడంతో అధికారులు పార్కును త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నారు. మామల్లపురంలో పల్లవుల కాలం నాటి శిల్పాలను సందర్శించడానికి దేశీయ, విదేశీ పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తుంటారు. వీరు సేద తీరడానికి ఒక్క పార్కు కూడా లేదు. దీంతో తమిళనాడు పర్యాటకాభివృద్ధి సంస్థ 2009లో పురావస్తుశాఖ కార్యాలయం సమీపంలో 2.47 ఎకరాల విస్తీర్ణంలో రూ.60 లక్షల వ్యయంతో ఎమరాల్డ్ పార్కును ఏర్పాటు చేసింది. మొదట్లో ఇక్కడ పర్యాటకుల తాకిడి ఉండేది. కాల క్రమేణా నిర్వహణ కరువైంది.

పార్కులో ఏర్పాటు చేసిన జింకల బొమ్మలు

పర్యాటకులకు అనుమతి నిరాకరణ

తర్వాత పర్యాటకులను పార్కులోనికి అనుమతించకపోవడంతో పాటు పరిరక్షణ కరువైంది. దీంతో పార్కు శిథిలావస్థకు చేరింది. 2019లో ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మామల్లపురంలో భేటీ అయిన సందర్భంగా మున్సిపాలిటీ తరఫున రూ.30 లక్షల వ్యయంతో పార్కును పునరుద్ధరించారు. కానీ పర్యాటకులను లోనికి అనుమతించలేదు. ఈ క్రమంలో పర్యాటకాభివృద్ధి సంస్థ ప్రైవేట్ పెట్టుబడితో 'గ్లోగార్డెన్' అనే పార్కు నిర్మాణాన్ని నిర్ణయించింది. ఆ పనులు 2023 సెప్టెంబరులో ప్రారంభమై ప్రస్తుతం పూర్తయ్యాయి. అయితే పురావస్తు ప్రాంతంలో అమలు చేయాల్సిన ఈ ప్రాజెక్టును అక్రిడిటేషన్ కమిటీ అనుమతి పొందకుండా అందుబాటులోకి తీసుకురావడం సాధ్యపడకపోవడంతో వివాదం నెలకొంది.

ముందుగానే సందర్శన

పురావస్తు ప్రాముఖ్యత ఉన్న ప్రాంతంలో కొత్తగా నిర్మాణాలు చేపట్టాలంటే పురావస్తు శాఖ సహా కీలక విభాగాలతో కూడిన అక్రిడిటేషన్ కమిషన్ నుంచి సరైన అనుమతి పొందాలి. అనుమతి లేకుండా ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. వివాదం మళ్లీ మొదటికి రావడంతో కమిషన్ అనుమతి లభించలేదు. ఈ స్థితిలో పార్కు ప్రారంభించకుండా కొన్ని రోజులుగా పర్యాటకులను రూ.300 రుసుముతో లోనికి అనుమతిస్తున్నారు. ప్రస్తుతం లూమినస్ పార్కు నిర్మాణానికి పురావస్తుశాఖ అనుమతి లభించడంతో పార్కును త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ పార్కులో పలు ఆకట్టుకునే అంశాలు కొలువుదీరాయి. వన్యప్రాణుల బొమ్మలు, పక్షులు, కీటకాలు, ఎల్ఈడీ లైట్ల కింద మెరిసే రంగురంగుల పువ్వుల మొక్కలు ఉన్నాయి. అంతేకాకుండా కృత్రిమ ఫౌంటెన్లు నెలకొన్నాయి. పిల్లల ఆట పరికరాలు, రైలు, 5డీ థియేటర్, రెస్టారెంట్ ఉన్నాయి.

రాష్ట్రంలో కూటమి ఉంటేనే గెలుపు

సెల్వ పెరుంతగై

దర్గాలో ప్రార్థనలు చేస్తున్న సెల్వ పెరుంతగై

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఎన్నికల కూటమి ఏర్పాటు చేస్తేనే గెలవగలరని టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వపెరుంతగై తెలిపారు. అన్నాసాలైలోని దర్గాలో బుధవారం రాత్రి జరిగిన మూసాషా ఖాదిరి సూఫీ అవులియా 650వ వార్షిక చందనగంధ మహోత్సవంలో పాల్గొన్న ఆయన విలేకర్లతో మాట్లాడారు... పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యం లేదని, ఉందంటే ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మాట్లాడేందుకు అనుమతించాలని తెలిపారు. ప్రస్తుత కేంద్ర బడ్జెట్‌లో తమిళనాడుకు ఎలాంటి ప్రకటనలు లేవన్నారు. తమిళనాడులో గెలవలేమనే విషయం గ్రహించడంతోనే రాష్ట్రానికి ఎలాంటి ప్రకటనలు చేయలేదని తెలిపారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉన్న మీడియాపై దాడి ఖండించదగిందని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులకు తగిన భద్రతను పోలీసుశాఖ, రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పటిష్ఠంగా ఉందని, ఎవరైనా కూటమి ఏర్పాటు చేస్తేనే రాష్ట్రంలో గెలవగలరని పేర్కొన్నారు.

పూర్తయిన పనులను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

రూ.3,511.13 కోట్ల పనులు ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: మున్సిపల్ నిర్వహణ, తాగునీటి సరఫరాశాఖ తరఫున రూ.3,511.13 కోట్లతో పూర్తయిన 183 పనులను సచివాలయం నుంచి గురువారం ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. రూ.1,267.62 కోట్లతో 10 ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారు. చెన్నై మెట్రోవాటర్ బోర్డు కార్యాలయం ఉపయోగార్థం రూ.47లక్షలతో 5 వాహనాలు అందించారు.

పాల ఉత్పత్తిదారుల సహకార సొసైటీ తరఫున..

చెన్నై: తమిళనాడు పాల ఉత్పత్తిదారుల సహకార సొసైటీ తరఫున రూ.100.85 కోట్ల వ్యయంతో పూర్తయిన ప్రాజెక్టు పనులను ముఖ్యమంత్రి సచివాలయం నుంచి ప్రారంభించారు. వాటిలో నామక్కల్ జిల్లా లత్తువాడిలో రూ.89.28 కోట్లతో ఏర్పాటు చేసిన పాల కేంద్రం, చెన్నై అంబత్తూర్‌లో రూ.11.57 కోట్లతో ఏర్పాటు చేసిన పరిశోధన, అభివృద్ధి ప్రయోగకేంద్రం వంటివి ఉన్నాయి. పాల సహకార సంఘాల్లో పనిచేసి విరమణ చెందిన ఉద్యోగులకు రూ.వెయ్యి నెలవారీ కారుణ్య పింఛన్ అందించారు.

కార్యాలయాన్ని పేడతో ఎందుకు శుభ్రం చేశారు?

☛ ఐదు రోజుల్లో సమాధానమివ్వాలి

☛ జాతీయ ఎస్సీ కమిషన్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: షెడ్యూల్డ్ కులాల అధికారి కార్యాలయాన్ని పేడతో శుభ్రం చేసిన వ్యవహారంపై ఐదు రోజుల్లో సమాధానం ఇవ్వాలని షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఆదేశించింది. కోయంబత్తూరు మేట్టుపాళైయం బ్రాంచ్ ప్రభుత్వ రవాణా డిపోలో షెడ్యూల్డ్ అధికారి ప్రకాశ్‌కుమార్ మేనేజర్‌గా పనిచేశారు. ఇతనిని అదే బ్రాంచ్‌లో పనిచేసిన డీఎంకే ట్రేడ్ యూనియన్ కార్యకర్త శశిరాజ్ కులం పేరుతో దూషించారనే ఆరోపణలు ఉన్నాయి. తన ఆదేశాలను ప్రకాశ్‌కుమార్ అంగీకరించలేదని రాజకీయ పలుకుబడితో వేరే బ్రాంచ్‌కి బదిలీ చేయించాడని తెలిసింది. ప్రకాశ్‌కుమార్ బదిలీ తర్వాత ఆయన ఉపయోగించిన కార్యాలయాన్ని ఆవు పేడతో శశిరాజ్ శుభ్రం చేయించాడు. ఫిర్యాదు మేరకు శశిరాజ్ సస్పెండయ్యాడు. సమగ్ర దర్యాప్తు జరిపి, నివేదిక అందించాలని రవాణా శాఖ కార్యదర్శి ఆదేశించారు. ఈ

కార్యాలయాన్ని పేడతో శుభ్రం చేస్తున్న దృశ్యం

వ్యవహారంపై కోయంబత్తూరు కలెక్టర్, రవాణా శాఖ కార్యదర్శి, జిల్లా సూపరింటెండెంట్‌లకు షెడ్యూల్డ్ కులాల కమిషన్ నోటీసు పంపింది.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కారంబాక్కం, మాధవరం, కోయంబేడు మార్కెట్ ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలగనుందని విద్యుత్తుశాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

కాకినాడ టౌన్-తిరువణ్ణామలై ప్రత్యేక రైలు

చెన్నై: ప్రయాణికుల రద్దీ కారణంగా కాకినాడ టౌన్-తిరువణ్ణామలై-కాకినాడ టౌన్ ప్రత్యేక రైలు నడుపుతున్నట్టు దక్షిణ రైల్వే గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. ■ **07617** కాకినాడ టౌన్‌లో 14వ తేదీ 14.00కు బయలుదేరి మరుసటి రోజు 06.30కి తిరువణ్ణామలై చేరుతుంది. ■ **07618** తిరువణ్ణామలైలో 16న 03.00కు బయలుదేరి అదేరోజు 20.30 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. శుక్రవారం నుంచి రిజర్వేషన్లు ప్రారంభమవుతాయి. ఈ రైలు కాట్పాడి, చిత్తూరు, పాకాల, తిరుపతి, రేణిగుంట, విజయవాడ, రాజమండ్రి మీదుగా కాకినాడ టౌన్ చేరుకుంటుంది.

చెన్నై-రామేశ్వరం

మార్చి నుంచి వందేభారత్ రైలు సేవలు ప్రారంభం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నై, రామేశ్వరం మధ్య మార్చి నుంచి వందేభారత్ రైలు సేవలు ప్రారంభమవుతాయని దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ ఆర్ఎన్ సింగ్ తెలిపారు. రామనాథపురం జిల్లా రామేశ్వరం రైల్వే స్టేషన్‌లో రూ.90.20 కోట్ల వ్యయంతో 2022 మే నుంచి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ పనులను బుధవారం మదురై డివిజనల్ మేనేజర్ ఓం ప్రకాష్ మీనాతో కలిసి ఆర్ఎన్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. రామేశ్వరం స్టేషన్‌లో పనులన్నీ ఒకటిన్నర నెలలో పూర్తవుతాయని, రామేశ్వరం నుంచి చెన్నైకు వందే భారత్ రైలు సర్వీసు వచ్చే నెలలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. పాంబన్ పాత వంతెన మధ్య భాగంలో ఉన్న ఇనుప కమ్మీలను తొలగించే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

మద్రాస్ వర్సిటీ కొత్త కోర్సు పూర్తిచేసిన వారికి పట్టాల ప్రదానం

వడపళని: మొదటిసారిగా ఆస్ట్రేలియాలోని 'మెల్బోర్న్ వర్సిటీ'తో కలిసి 'మద్రాస్ వర్సిటీ' అందించిన బీఎస్సీ (బ్లెండెడ్) కోర్సు పూర్తి చేసిన 11 మంది విద్యార్థులకు మద్రాస్ వర్సిటీలో బుధవారం డిగ్రీల ప్రదానోత్సవం జరిగింది. ఈ కోర్సు బహుళ విభాగాలతో కూడుకుంది. థియెరాటికల్ ఫిజిక్స్, బయో ఫిజిక్స్, అనలిటికల్ కెమిస్ట్రీ, ఇన్‌ఆర్గానిక్ కెమిస్ట్రీ, జువాలజీ, జెనెటిక్స్, మైక్రోబయోలజీ, మేథమేటిక్స్, మెటీరియల్స్ సైన్స్ వంటి విభాగాల చొరవతో బీఎస్సీ (బ్లెండెడ్) కోర్సు అందిస్తున్నారు. మొదటి నాలుగు సెమిస్టర్లు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలజీ, మ్యాథ్స్ సబ్జెక్టులు ఉంటాయి. ఈ కోర్సును త్వరలో డ్యుయల్ డిగ్రీ కోర్సుగా స్థాయి పెంచనున్నట్టు మద్రాస్ వర్సిటీ రిజిస్ట్రార్ రీటా జాన్ పేర్కొన్నారు. ఇక్కడి విద్యార్థులు మెల్బోర్న్ వర్సిటీలో డిగ్రీ పూర్తి చేసే వీలుంటుందన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి పి.శంకర్ విద్యార్థులకు పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో మెల్బోర్న్ వర్సిటీ బీఎస్సీ (బ్లెండెడ్) సైన్స్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ విల్లా హస్టన్, తిరువనంతపురంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐఐఎస్ఈఆర్) ప్రోగ్రామ్ నేషనల్ కోఆర్డినేటర్ జి.అంబిక తదితరులు పాల్గొన్నారు.

వైగై నదిని శుభ్రపరుస్తాం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: మదురై వైగై నదిలో జరగకూడని పనులు జరుగుతున్నాయని ప్రముఖ చర్చావేదిక నాయకుడు ప్రొఫెసర్ సాలమన్ పాపయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మైటౌన్-మైడ్రీమ్ 2030 విజన్ స్ట్రాటజీ అండ్ ప్రాజెక్ట్ డాక్యుమెంట్ తయారీపై మదురైలో బుధవారం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రి మూర్తి, చర్చావేదిక నాయకుడు ప్రొఫెసర్ సాలమన్ పాపయ్య, మదురై కార్పొరేషన్ కమిషనర్ చిత్ర విజయన్ సహా పలువురు అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. సాలమన్ పాపయ్య మాట్లాడుతూ మదురై నగరాన్ని విస్తరించాలన్నదే తన కల అన్నారు. వైగై నది లేకపోతే మదురై ఏర్పడేది కాదని, నదికి ఇరువైపులా కూర్చొని ఏం జరుగుతుందో చెప్పలేమన్నారు. నది నుంచి ఇసుక తరలిపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సదస్సులో పాల్గొన్న వారు మాట్లాడుతూ మదురై సజీవంగా ఉండటానికి కారణం మీనాక్షి అమ్మవారి ఆలయమని, గుడికి ఏదైనా నష్టం వాటిల్లితే మదురై కథ ముగిసినట్లేనని హెచ్చరిక చేశారు. మంత్రి మూర్తి మాట్లాడుతూ వైగై నదికి ప్రత్యేకత ఉందని, దానిని శుభ్రపరిచే పనులు కొనసాగిస్తామన్నారు. రద్దీ తగ్గించడానికి అమ్మవారి ఆలయ పరిసరాలను అందంగా తీర్చిదిద్దుతామన్నారు.

పీయూలో ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం

గిండి, న్యూస్‌టుడే: పాండిచ్చేరి విశ్వవిద్యాలయంలో గురువారం 'తమిళనాడు ప్లాట్‌ఫార్మ్స్ అండ్ గిగ్ వర్కర్లపై కీలక విశ్లేషణ' అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ఇందులో స్కూల్ ఆఫ్ ఓరియెంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ సీనియర్ ఫెలో డా.మురళీ షణ్ముగవేలన్, మద్రాసు స్కూల్ ఆఫ్ సోషియల్ వర్క్స్ సహాయ ఆచార్యులు శంకరపాండి సభనుద్దేశించి ప్రసంగించారు. 150 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో అతిథులు, విద్యార్థులు

పరిశోధన ప్రాజెక్టులో చేరిన చంద్రశేఖరన్

వడపళని: అమెరికాలోని బ్లూమ్‌బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌లోని జాన్స్ హాప్కిన్స్ వర్సిటీ నుంచి 'అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ - ప్రైమ్ మినిస్టర్ ప్రొఫెసర్‌షిప్-2025' పురస్కారం పొందిన ఆచార్యులు ఎస్.చంద్రశేఖరన్, పాండిచ్చేరి వర్సిటీ ఉపకులపతి పి.ప్రకాష్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. పాండిచ్చేరి వర్సిటీలో సింథటిక్ బయోలజీ, జీనోమ్ ఎడిటింగ్‌పై నిర్వహించే పరిశోధన ప్రాజెక్టులో చంద్రశేఖరన్ చేరారని వర్సిటీ గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ సందర్భంగా చంద్రశేఖరన్‌ను వర్సిటీ బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగాధిపతి, ఆచార్యులు ఆర్.కృష్ణ, ఆచారిణి పీటీవీ లక్ష్మి, ఉపకులపతి ప్రకాశ్‌బాబు సత్కరించారు.

కారుణ్య నియామకపత్రాల అందజేత

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్(ఎంటీసీ)లో పనిచేస్తూ మరణించిన వారి వారసులకు కారుణ్య ప్రాతిపదికన నియామకపత్రాలు అందజేసే కార్యక్రమం గురువారం చెన్నైలోని ఎంటీసీ ప్రధాన కార్యాలయంలో జరిగింది. రవాణాశాఖ మంత్రి శివశంకర్ నియామకపత్రాలు అందజేశారు. ఎంటీసీ ఎండీ ప్రభుశంకర్, డిప్యూటీ ఎండీ సుందరపాండియన్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నియామకపత్రాలు అందుకున్నవారితో మంత్రి శివశంకర్

తిరుప్పరంకుండ్రం అంశంపై సీఎం క్షమాపణ చెప్పినట్లే

అన్నామలై

మాట్లాడుతున్న అన్నామలై

వేళచ్చేరి: తిరుప్పరంకుండ్రం అంశంపై మదురై జిల్లా కలెక్టర్ క్షమాపణ చెప్పడం ముఖ్యమంత్రి స్టాలిన్ క్షమాపణ చెప్పినట్లేనని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై పేర్కొన్నారు. మదురైలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. తిరుప్పరంకుండ్రం అంశంపై మదురై జిల్లా కలెక్టర్ మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనంలో క్షమాపణ చెప్పడం రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ స్వయంగా క్షమాపణ చెప్పడంతో సమానమని పేర్కొన్నారు. ఇటీవల ప్రైవేట్ వార్తా ఛానెల్ విలేకరులు, వీడియోగ్రాఫర్లపై ఎమెల్యే పళనియాండి దాడి చేసినట్లు వీడియో ఆధారాలు లభించినందున ఆ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దిల్లీ నుంచి తమిళనాడుకు వచ్చే కాంగ్రెస్ నాయకుల ఆలోచనలు ఓవిధంగా ఉండగా తమిళనాడులో ఉన్న నాయకుల తీరు మరోలా ఉందని విమర్శించారు.

ప్రజలు అన్ని భాషలు నేర్చుకోవాలి

నయినార్ నాగేంద్రన్

వేలూరు, న్యూస్‌టుడే: ప్రజలు అన్నిభాషలు నేర్చుకోవాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. గురువారం ఆయన తిరుపత్తూర్‌లో విలేకరులతో మాట్లాడారు. తమిళనాడులో హిందీని బలవంతంగా రుద్దలేదని పేర్కొన్నారు.

ఎన్.ఎస్.కృష్ణన్ విగ్రహావిష్కరణ

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: సినీ కళాకారుడు ఎన్.ఎస్.కృష్ణన్ పునరుద్ధరించిన విగ్రహాన్ని కలైవాణర్ అరంగం ప్రాంగణంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. సినీ కళాకారుడు దివంగత ఎన్.ఎస్.కృష్ణన్ అలియాస్ కలైవాణర్‌కు త్యాగరాయనగర్‌లోని వాణి మహల్ వద్ద 1969 జనవరి 14న ఏర్పాటు చేసిన విగ్రహాన్ని పైవంతెన నిర్మాణ పనులు కారణంగా 2008 ఫిబ్రవరి 26న తొలగించారు. పనులు ముగిసిన తర్వాత జీఎన్ చెట్టి వీధిలోని తిరుమలైపిళ్లై రోడ్డు జంక్షన్ వద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కలైవాణర్ కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు ఆ విగ్రహాన్ని కలైవాణర్ అరంగం ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నట్లు గతేడాది జూన్ 23న ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆ మేరకు రూ.50లక్షలతో పునరుద్ధరించిన విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఎన్.ఎస్.కృష్ణన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

దేవనాథన్‌కు మళ్లీ బెయిల్ నిరాకరణ

చెన్నై, న్యూస్‌టుడే: మయిలాపూర్ చిట్‌ఫండ్స్ మోసం కేసులో దేవనాథన్ బెయిల్ పిటిషన్‌ను మద్రాసు హైకోర్టు మరోసారి తోసిపుచ్చింది. వందలాది మంది మదుపర్లను మోసగించిన చెన్నైలోని ది మయిలాపూర్ హిందు పర్మినెంట్ ఫండ్ సంస్థ మోసం కేసులో ఆ సంస్థ సంచాలకులు దేవనాథన్ యాదవ్ అరెస్టై జైలులో ఉన్నారు. నిబంధనలు అతిక్రమించినందుకు ఆయనకు గతంలో కోర్టు బెయిల్‌ను రద్దు చేసింది. మూడుసార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినా కోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో మరోసారి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌లో... ఆస్తులను అమ్మి మదుపర్లకు డబ్బులు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నట్లు, మద్రాసు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తిని కమిషనరుగా నియమించాలని కోరారు. ఈ పిటిషన్ న్యాయమూర్తి జస్టిస్ రాజశేఖర్ సమక్షంలో విచారణకు రాగా... ఆస్తులను గుర్తించి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టామని, ఆయనకు బెయిల్ మంజూరు చేయకూడదని పోలీసుశాఖ కోరింది. మదుపర్ల సంఘం తరఫున హాజరైన న్యాయవాది ఆర్.తిరుమూర్తి కూడా బెయిల్ మంజూరు చేయకూడదని కోరారు. వాదనలు విన్న తర్వాత బెయిల్ పిటిషన్‌ను న్యాయమూర్తి కొట్టివేశారు.

దిల్లీ వెళ్లేందుకు భద్రత కోరిన పిటిషన్ కొట్టివేత

చెన్నై, న్యూస్‌టుడే: ధర్నా, ఆందోళనలు చేసేందుకు దిల్లీ వెళ్లేందుకు అనుమతి కోరిన అయ్యాకన్ను పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జాతీయ దక్షిణ భారత నదుల అనుసంధాన రైతుల సంఘం అధ్యక్షుడు అయ్యాకన్ను తరఫున జనవరి 15న సుప్రీంకోర్టులో సివిల్ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో... పేద రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించేలా సంఘం తరఫున ధర్నా, ఆందోళనలు, నిరాహారదీక్షలు చేపట్టనున్నామని తెలిపారు. దిల్లీలో ఆందోళనలు చేపట్టడానికి తిరుచ్చి నుంచి గతేడాది పలుమార్లు రైలులో వెళ్లిన తమను మధ్యప్రదేశ్ పోలీసులు బలవంతంగా అడ్డుకుని వెనక్కి పంపారని పేర్కొన్నారు. ధర్నా, ఆందోళనలు చేసేందుకు దిల్లీ వెళ్లేందుకు అవసరమైన భద్రతను అందించాలని కోరారు. ఈ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం సమక్షంలో బుధవారం విచారణకు రాగా.. ఆందోళనకు తగిన స్థలాన్ని కేటాయించారని, అక్కడ చేపట్టొచ్చని, సంబంధిత అధికారి వద్ద తగిన అనుమతి పొందాలని సూచించింది. ఈ పిటిషన్ అస్పష్టంగా ఉందంటూ కొట్టివేసింది.

కరూర్ తొక్కిసలాట వ్యవహారం

నెలాఖరులోగా సీబీఐ అభియోగపత్రం దాఖలు?

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ తొక్కిసలాట దుర్ఘటనకు సంబంధించి సీబీఐ తరఫున ఈ నెలాఖరులోగా తిరుచ్చి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేయవచ్చని సమాచారం. గతేడాది సెప్టెంబరు 27వ తేదీ కరూర్ వేలుసామిపురంలో టీవీకే అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో చోటుచేసుకున్న తొక్కిసలాటలో 41 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ దర్యాప్తు చేపట్టింది. పలువురి వద్ద అధికారులు ఇప్పటికే దర్యాప్తు పూర్తిచేశారు. గతేడాది కరూర్ 1వ నెంబరు జ్యుడిషియల్ కోర్టులో ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. దీంతో విచారణ ఇదే కోర్టుకి బదిలీ చేశారు. అనంతరం కరూర్ జిల్లా మేజిస్ట్రేట్ తంగవేల్, జిల్లా ఎస్పీ జోష్ తంగయ్య, టీవీకే అధ్యక్షుడు విజయ్, నిర్వాహకులు బుస్సీ ఆనంద్, ఆదవ్ అర్జున్ తదితరులను ఇటీవల దిల్లీలోని సీబీఐ కార్యాలయంలో దర్యాప్తు చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 12వ తేదీ లేదా నెలాఖరులోగా తిరుచ్చి చీఫ్ క్రిమినల్ జడ్జి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేసే అవకాశం ఉందని చెబుతున్నారు.

నేడు 'రాజధాని'లో అంతర్ కళాశాలల పోటీలు

అన్నానగర్, న్యూస్‌టుడే: చెన్నైలోని రాజధాని కళాశాలలో శుక్రవారం అంతర్ కళాశాలల పోటీలు జరగనున్నాయి. ఆంధ్ర భాషాభివర్ధిని తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో 'నేటి విద్యార్థులకు సామాజిక మాధ్యమాల వినియోగం అవసరమా? కాదా?' అనే అంశంపై వక్తృత్వ పోటీలు, 'నువ్వు మెచ్చిన ఆధునిక కవి' అంశంపై ఉపన్యాసం, క్విజ్ పోటీలు ఉంటాయి. పోటీల విజేతలకు కళాశాల తెలుగు శాఖలో పనిచేసిన పరవస్తు చిన్నయసూరి, కందుకూరి వీరేశలింగం, కొక్కండ పంతుల పేర్లతో బహుమతులు అందజేయనున్నట్లు శాఖాధ్యక్షులు డా.ఎన్.ఎలిజబెత్ జయకుమారి తెలిపారు.

కమల్‌హాసన్ ఏం చెబుతున్నారో అర్థం కాదు

మాట్లాడుతున్న వానతి శ్రీనివాసన్

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: కమలహాసన్ ఏం చెబుతున్నారో అర్థం కాకపోవడంతో కోయంబత్తూరు ప్రజలు ఆయన్ను ఇంటికి పంపారని భాజపా ఎమ్మెల్యే వానతి శ్రీనివాసన్ అన్నారు. కోయంబత్తూరులో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. అన్నాడీఎంకే-భాజపా కూటమి అన్ని నియోజకవర్గాల్లో విజయానికి కృషి చేస్తున్నామని చెప్పారు. తాను ఎక్కడ పోటీ చేయాలో అధిష్ఠానం ప్రకటన చేస్తుందన్నారు. అన్నామలై అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి శాసనసభకు వెళ్లాలని కోరుకుంటున్నామన్నారు.

సాగును ప్రోత్సహించాలి

చెట్ల నుంచి పండ్లను కోసే పరికరాన్ని ప్రారంభిస్తున్న కులపతి విశ్వనాథన్

వేలూరు, న్యూస్‌టుడే: భారతదేశం అత్యధికంగా పండ్లు, కూరగాయలు పండిస్తోందని వీఐటీ కులపతి జి.విశ్వనాథన్ తెలిపారు. వర్సిటీ వ్యవసాయ కళాశాల వార్షికోత్సవం, వ్యవసాయ ప్రదర్శనను ఆయన గురువారం ప్రారంభించారు. వరి, గోధుమ ఉత్పత్తిలో దేశం రెండో స్థానంలో ఉందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కోరమండల్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసన్, వీఐటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంధ్య, కాంచన భాస్కరన్, వేలూరు జిల్లా వ్యవసాయశాఖ జేడీ స్టీఫెన్‌జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

48 సబర్బన్ స్టేషన్లలో

డిజిటల్ సమాచార బోర్డులు

చెన్నై, న్యూస్‌టుడే: సబర్బన్ ప్రయాణికుల సౌకర్యార్థం రైళ్ల సమాచారం తెలుసుకునేందుకు 48 స్టేషన్లలో ఆధునిక సాంకేతికతతో కూడిన డిజిటల్ సమాచారం బోర్డులను దక్షిణ రైల్వే చెన్నై డివిజన్ ఏర్పాటు చేసింది. బోర్డులో రైలు వచ్చే సమయం, బయలుదేరే సమయం, ప్లాట్‌ఫారం నెంబర్లు ప్రదర్శిస్తారు. సబర్బన్ రైళ్లలో ప్రయాణించేవారికి ఈ బోర్డులు మరింత ఉపయోగకరంగా ఉంటాయని రైల్వే అధికారులు పేర్కొంటున్నారు.

ఎగ్మోర్ స్టేషనులో ఏర్పాటు చేసిన బోర్డు

ఎన్నికల పొత్తుపై త్వరలో నిర్ణయం: ఓపీఎస్

తిరుచ్చెందూర్ ఆలయంలో పన్నీర్‌సెల్వం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని అన్నాడీఎంకే బహిష్కృత నేత, మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం తెలిపారు. ఆయన తన మద్దతుదారులతో బుధవారం రాత్రి తిరుచ్చెందూర్ మురుగన్‌ను దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో పొత్తు గురించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. తాను ప్రస్తుతం స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చానని, రేపు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదని, రేపు కలుద్దామని విలేకరులకు చెప్పారు.

(c) eenadu

20న ఓటీటీలోకి లక్కీ

చెన్నై, న్యూస్‌టుడే: ఉదయ్ మహేశ్ దర్శకత్వంలో జీవీ ప్రకాశ్‌కుమార్, అనస్వర రాజాన్ జంటగా నటించిన చిత్రం 'లక్కీ'. దేవదర్శిని ముఖ్యపాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హాస్యం, రాజకీయం, యాక్షన్, సున్నితమైన భావోద్వేగాలతో కూడిన సన్నివేశాలతో తెరకెక్కించినట్లు చిత్రబృందం తెలిపింది. తమిళంలో ఈ నెల 20న చిత్రం జియో హాట్‌స్టార్ ప్లాట్‌ఫారంపై విడుదల కానున్నట్లు చిత్రబృందం తెలిపింది.

పూకీ నుంచి పాట విడుదల

చెన్నై: గణేశ్ చంద్ర దర్శకత్వంలో విజయ్ ఆంటోని అక్క కుమారుడు అజయ్ దీశన్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'పూకీ'. ఇందులో ధనుష కథానాయిక. పాండియరాజన్, సునీల్, ఇందుమతి మణికంఠన్, వివేక్ ప్రసన్న తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. 2కే తరం ప్రేమికుల అనుబంధ సమస్యలను కేంద్రంగా చేసుకుని హాస్యం, ఉత్కంఠభరితమైన స్క్రీన్‌ప్లేతో రూపొందుతున్న చిత్రం నుంచి 'పుడిక్కలే పుడిక్కలే' పాటను చిత్రబృందం విడుదల చేసింది. విజయ్ ఆంటోని నిర్మించి సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 13న విడుదల కానుంది.

లీడర్ రాజకీయ సినిమా కాదు

లెజెండ్ శరవణన్

చెన్నై: ఆర్.ఎస్.దురై సెంథిల్‌కుమార్ దర్శకత్వంలో లెజెండ్ శరవణన్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'లీడర్'. శ్యామ్, ఆండ్రియా, సంతోశ్ ప్రతాప్, పాయల్ రాజ్‌పుత్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని లెజెండ్ శరవణ స్టోర్స్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. బహుభాషా చిత్రంగా ఏప్రిల్‌లో చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో టైటిల్ గ్లింప్స్ ఆవిష్కరణ కార్యక్రమం చెన్నైలో జరిగింది. కార్యక్రమంలో తమిళనాడు వర్తకుల సంఘాల మహాసభ అధ్యక్షుడు విక్రమరాజా ప్రత్యేక అతిథిగా పాల్గొని టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా శరవణన్ మాట్లాడుతూ... టైటిల్‌ను చూసిన వెంటనే ఇది రాజకీయానికి చెందిన చిత్రమనే ఆలోచన పలువురిలో వస్తుందన్నారు. చిత్రంలో రాజకీయానికి సంబంధించిన సన్నివేశాలు కాని, సంభాషణలుగాని రవ్వంతైనా లేవని స్పష్టం చేశారు. ఇదో కమర్షియల్ ఎంటర్‌టైనర్ అని తెలిపారు.

టైటిల్ గ్లింప్స్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

పూజ కార్యక్రమంలో చిత్రబృందం

పోలీస్‌స్టేషన్ నేపథ్యంతో ప్రేమకథా చిత్రం

చెన్నై: మణికంఠన్ సెల్వరాజ్ దర్శకుడిగా పరిచయమవుతూ ఓ చిత్రంలో కథానాయకుడిగా నటిస్తున్నారు. చెన్నైలో గురువారం ఈ సినిమాకు పూజ కార్యక్రమంతో చిత్రీకరణ ప్రారంభించారు. దీనిని ఫైర్ ఫాక్స్ ఫిలిమ్ హౌస్ పతాకంపై సరణికా నిర్మిస్తున్నారు. ఇందులో ముఖ్యమైన కథాపాత్రల్లో వెంకటేశ్, అరువి మదన్ నటిస్తున్నారు. పోలీస్‌స్టేషన్ నేపథ్యంతో ప్రేమకథ చిత్రంగా దీనిని ఉత్కంఠ, యాక్షన్ కలబోతతో కూడిన కమర్షియల్ చిత్రంగా రూపొందిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. రెండోదశ చిత్రీకరణను చెన్నై, దాని పరిసర ప్రాంతాల్లో జరపనున్నట్లు వెల్లడించారు.

కోర్టులో వాదనలు వినిపించిన మాజీ ఎంపీ

కోర్టు ప్రాంగణంలో వైగో, ఇతర న్యాయవాదులు

చెన్నై, న్యూస్‌టుడే: ఎల్‌టీటీఈపై నిషేధం ఎత్తివేయాలంటూ కోర్టులో ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో వాదనలు వినిపించారు. ఎల్‌టీటీఈ చట్టవ్యతిరేక కార్యకలాపాల నిషేధ చట్టం కింద 2012వ ఏడాది నిషేధించగా దానిని చట్టవ్యతిరేక కార్యకలాపాల నిషేధ చట్టం ట్రైబ్యునల్ ధ్రువీకరిస్తూ ఆదేశించింది. ఈ ఆదేశాన్ని సవాల్ చేస్తూ ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో 2013వ ఏడాది మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. న్యాయమూర్తులు జస్టిస్ అనితా సుమంత్, జస్టిస్ సుధీర్‌కుమార్‌ల సమక్షంలో గురువారం విచారణకు వచ్చింది. ఎల్‌టీటీఈపై నిషేధాన్ని తొలగించాలని కోరుతూ వైగో వాదనలు వినిపించారు. కేంద్ర ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ హాజరుకానుండటంతో విచారణను వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వం తరపున హాజరైన న్యాయవాది కోరారు. ఏకీభవించిన న్యాయమూర్తులు తదుపరి విచారణ 16కి వాయిదా వేశారు.

మహాత్మాగాంధీ పేరు ఎందుకు తొలగించారు?

తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

బహిరంగసభలో ప్రసంగిస్తున్న మల్లు భట్టి విక్రమార్క

ఈనాడు-చెన్నై: ఉపాధిహామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తిరిగి పెట్టే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉపాధిహామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆ పార్టీ శ్రేణులు చెన్నైలో పాదయాత్ర చేశాయి. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగసభలో మల్లు భట్టి విక్రమార్క పాల్గొని ప్రసంగించారు. మహాత్మాగాంధీ ఏం పాపం చేశారని కేంద్ర ప్రభుత్వం ఆయన పేరును తొలగించిందని ప్రశ్నించారు. గాంధీజీ న్యాయవాద వృత్తిని వదిలి అధికారం కోసమో, వ్యక్తిగత ప్రయోజనాల కోసమో దక్షిణాఫ్రికా నుంచి ఈ దేశానికి తిరిగి రాలేదని గుర్తుచేశారు. బ్రిటిష్‌పాలన నుంచి దేశవాసుల్ని విముక్తి కల్పించడానికి సహాయ నిరాకరణ, దండి మార్చ్, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలు తెచ్చారన్నారు. ఆయన త్యాగ ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఉపాధిహామీ పథకంలో మార్పులుచేసి.. అసలా పథకం ఉనికినే లేకుండా చేయాలని చూస్తున్నట్లు ఆరోపించారు. దేశంలో కోట్లాది వ్యవసాయ కార్మికుల జీవితాల్లో ఈ పథకం నిశ్శబ్ద విప్లవమని పేర్కొన్నారు. ఈ పథకాన్ని నీరుగారనివ్వమని తెలిపారు. కార్యక్రమంలో తమిళనాడు పీసీసీ అధ్యక్షులు సెల్వపెరుంతగై, ఏఐసీసీ నేత గిరీష్ చొడాంకర్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ఫిర్యాదు చేసిన నిఖితను అరెస్టు చేయాలి

విలేకర్లతో మాట్లాడుతున్న అజిత్‌కుమార్ తల్లి మాలతి

సైదాపేట, న్యూస్‌టుడే: తప్పుడు ఫిర్యాదు చేసిన నిఖితను అరెస్టు చేయాలని మడప్పురం అజిత్‌కుమార్ తల్లి తెలిపారు. శివగంగై జిల్లా తిరుభువనం ప్రాంతానికి చెందిన అజిత్‌కుమార్(28)ను గత జూన్‌లో నగల చోరీ ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణకు తీసుకెళ్లగా ఆ సమయంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తుంది. అజిత్‌కుమార్‌ను తీసుకెళ్లి దాడి చేసిన ప్రత్యేక దళ పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. మదురై హైకోర్టులో కేసు విచారణకు రాగా తప్పుడు ఫిర్యాదు చేసిన నిఖితపై ఎందుకు చర్యలు తీసుకోలేదని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో అజిత్‌కుమార్ తల్లి గురువారం విలేకర్లతో మాట్లాడారు. తన కుమారుడు చోరీకి పాల్పడలేదని కోర్టు చెప్పటం సంతోషంగా ఉందని తెలిపారు.


ప్రభుత్వ రాయితీ అందుకున్నవారితో ముఖ్యమంత్రి, మంత్రులు

ఆలయాలకు పెంచిన రాయితీ అందజేత

చెన్నై: హిందూ దేవాదాయ, ధర్మాదాయశాఖ తరపున కన్నియాకుమరి, పుదుకోట్టై, తంజావూర్ దేవస్థాన ఆలయాల నిర్వహణ, పర్యవేక్షణ ఖర్చుల నిమిత్తం పెంచిన ప్రభుత్వ రాయితీ రూ.36 కోట్లకు సంబంధించిన బ్యాంకు చెక్కులను ముఖ్యమంత్రి స్టాలిన్ సచివాలయంలో అందించారు. ముక్తినాథ్ ఆధ్యాత్మిక యాత్ర చేపట్టిన 389 మంది భక్తులకు ప్రభుత్వ రాయితీ రూ.1.17 కోట్లను అందించడానికి సూచనప్రాయంగా 10 మందికి బ్యాంకు చెక్కులు ఇచ్చారు.

ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారంపై చిన్మయి స్పందన

చెన్నై, న్యూస్‌టుడే: ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సెక్స్ కుంభకోణం ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారంపై గాయని చిన్మయి స్పందించారు. ఆమె తన 'ఎక్స్' ఖాతాలో... ఎప్‌స్టీన్ పత్రాల్లో దీపక్ చోప్రా, ఇంకా ఎంతమంది ప్రభావశీలురైన భారతీయుల పేర్లు బయటకు రాబోతున్నాయో అని విస్మయం చెందుతున్నానని తెలిపారు. మరో ట్వీట్‌లో... వెయ్యి మంది ప్రాణాలతో ఉన్న మహిళలను నమ్మడానికి చనిపోయిన ఒకరి పత్రాలు ప్రజలకు అవసరమవుతున్నాయని పేర్కొన్నారు. వారు ఎవరి గళానికి విలువ ఇస్తున్నారు, ఎవరి గొంతుకకు విలువ ఇవ్వడం లేదనేది ఇది వెల్లడిస్తోందని తెలిపారు.

'అన్నాడీఎంకే ఓటమి ఖాయం'

పెరియపాళ్యం, న్యూస్‌టుడే: అసత్య ప్రచారాలతో రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్న అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామిని ఎన్నికల్లో ప్రజలు ఓడించడం ఖాయమని డీఎంకే ఎంపీ జగద్రక్షగన్ విమర్శించారు. తిరువళ్లూర్ జిల్లా పెరియపాళ్యంలో బుధవారం రాత్రి డీఎంకే భారీ బహిరంగసభ జరిగింది. జగద్రక్షగన్ అధ్యక్షత వహించి మాట్లాడారు. టీవీకే అధ్యక్షుడు విజయ్ కలలు ఫలించవన్నారు. డీఎంకే జిల్లా కార్యదర్శి రమేష్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

టాస్మాక్ ఉద్యోగుల ఆందోళన

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కోర్కెల సాధనకు తమిళనాడు టాస్మాక్ ఉద్యోగుల సంఘం (ఏఐటీయూసీ) బుధవారం చెన్నై ఎగ్మోర్‌లోని టాస్మాక్ ప్రధాన కార్యాలయం సమీపంలో ఆందోళన చేపట్టింది. గురువారం రెండో రోజుగా ఆందోళన కొనసాగింది. సుమారు 200 మంది సిబ్బంది పాల్గొన్నారు. 23ఏళ్లుగా తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని, వారికి వేతనాలు సక్రమంగా ఇవ్వాలని, సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేశారు.

మహిళా పోలీసు స్టేషన్ ప్రారంభం

అన్నానగర్, న్యూస్‌టుడే: చెన్నై అరుంబాక్కంలో మహిళలు, చిన్నపిల్లల రక్షణకు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. దీనిని గురువారం పోలీసు కమిషనర్ అరుణ్ ఆదేశాల మేరకు పశ్చిమ మండల డిప్యూటీ కమిషనర్ ఉమా, అన్నానగర్ సహాయ కమిషనర్ ఉదయకుమార్ తదితరులు ప్రారంభించారు.

వాణియార్ జలాశయం నీటి విడుదల

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ధర్మపురి జిల్లా పాపిరెడ్డిపట్టి సమీపంలోని వాణియార్ జలాశయం నుంచి సాగుకు 6 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు నీటిని విడుదల చేస్తారు. అదేవిధంగా తిరునెల్వేలి జిల్లా నాంగునేరి సమీపంలోని వడక్కుపచ్చయార్ డ్యామ్ నుంచి సాగుకు ఈ నెల 6 నుంచి మార్చి 31వ తేదీ వరకు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

నేడు శోళింగర్ చోళపురీశ్వరాలయ మహా కుంభాభిషేకం

శోళింగర్, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా శోళింగర్ పట్టణంలోని ప్రసిద్ధ చోళపురీశ్వరాలయంలో మహా కుంభాభిషేకం శుక్రవారం ఉదయం జరుగనుంది. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. యాగశాల పూజలు ప్రారంభించారు.

'రైల్ వన్' యాప్ సేవలపై ప్రయాణికుల అసంతృప్తి

వడపళని, న్యూస్‌టుడే: రైలు ప్రయాణికులకు సేవలు సులభతరంగా అందాలన్న ఉద్దేశంతో కేంద్ర రైల్వేశాఖ 'రైల్ వన్' యాప్‌ను ప్రవేశపెట్టింది. అయితే యాప్ సేవలపై ప్రయాణికులు అసంతృప్తితో ఉన్నారు. రైల్ వన్ యాప్‌తో అన్ రిజర్వ్‌డ్, యూటీఎస్ టికెట్లు, రైలు లైవ్ ట్రాకింగ్, ఫిర్యాదుల పరిష్కారం, కేటరింగ్, పోర్టర్ బుకింగ్, చివరి క్షణాల్లో ట్యాక్సీ బుకింగ్‌ల వంటి సేవలందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని గురించి చెన్నైకి చెందిన ఓ ప్రయాణికుడు మాట్లాడుతూ... ఇటీవల తన భార్య, మూడేళ్ల పాప కోసం 12680 నెంబరు కోయంబత్తూరు నుంచి చెన్నైకి వచ్చే రైలులో మోరపూర్ నుంచి చెన్నైకి రైల్ వన్ యాప్‌లో టికెట్ల కోసం ప్రయత్నించానని చెప్పారు. అందులో వెయిటింగు లిస్టు 1గా చూపించిందని, ఐఆర్‌సీటీసీలో మాత్రం 325 సీట్లు ఉన్నట్టు ఉందన్నారు. పీఎన్ఆర్‌ను చూడగా రైల్ వన్ యాప్ మేరకు భార్య, పాపకు వేర్వేరు బోగీల్లో కేటాయించినట్టు తెలిపారు. రద్దు ఛార్జీలు ఉన్నప్పటికీ రైల్ వన్ యాప్‌లో టికెట్లు రద్దు చేసి అందరికీ ఒకేచోట సీట్ల కోసం ఐఆర్‌సీటీసీలో బుక్ చేసుకున్నట్టు వివరించారు. దీనిపై దక్షిణ రైల్వే సీనియర్ అధికారిని సంప్రదించగా.. సమమస్యల పరిష్కారానికి పనిచేస్తున్నామని చెప్పారని పేర్కొన్నారు.

దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాల అందజేత

దివ్యాంగురాలికి వాహనం అందిస్తున్న మంత్రి నాజర్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా కడంబత్తూరు సమీపం వెంగత్తూరు పంచాయతీ ఒండికుప్పంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు అందజేసే కార్యక్రమం గురువారం జరిగింది. మంత్రి నాజర్ 68 మందికి వాహనాలను అందజేశారు. ఎమ్మెల్యేలు గోవిందరాజన్, రాజేంద్రన్, కృష్ణస్వామి, చంద్రన్, దురైచంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ప్రతాప్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

'మంత్రి పన్నీర్‌సెల్వం క్షమాపణ చెప్పాలి'

సైదాపేట, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి ఎంఆర్‌కే పన్నీర్‌సెల్వం చేసిన వ్యాఖ్యలను భాజపా ఖండించింది. ఇటీవల చెంగల్పట్టులో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి ఎంఆర్‌కే పన్నీర్‌సెల్వం మాట్లాడుతూ... తమిళనాడు ద్విభాషా విధానం అవలంబిస్తున్నందున బాగా అభివృద్ధి చెందిందని, రాష్ట్ర యువత విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని, అయితే ఉత్తర భారతదేశంలో హిందీ మాత్రమే నేర్చుకుంటున్నందున వారికి ఎక్కడా అవకాశాలు దొరక్క తమినాడులో చిన్న ఉద్యోగాలు, పానీపూరి అమ్ముతున్నట్లు పేర్కొన్నారు. మంత్రి వ్యాఖ్యలను పలు రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీలు, పలువురు రాజకీయ నేతలు ఖండించారు. ఇందుకు సంబంధించి నయినార్ నాగేంద్రన్ విడుదల చేసిన ప్రకటనలో... డీఎంకే నాయకులు తమిళనాడులో ఉన్న ఉత్తరాది వారిపై దాడులు చేసే ఘటనలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితిలో మంత్రి విద్వేషపూరిత వ్యాఖ్యలు ఖండించదగినవని చెప్పారు. మంత్రి క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. ఐకమత్యంగా జీవించే భారత్‌లో డీఎంకే ప్రాంతీయవాదంతో రాజకీయాలు చేయటం దారుణమన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు డీఎంకేకు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కళాశాల విద్యార్థి మృతి

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా వందవాసి సమీపం నడుకుప్పం గ్రామానికి చెందిన కిశోర్(19) బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇతను గురువారం ఉదయం ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఇలంగాడు వద్ద డివైడర్‌ను ఢీకొని కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు వందవాసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పొన్నూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రేబిస్ వ్యాధితో యువకుడు...

ఆర్కేనగర్: తిరువారూర్ జిల్లా నన్నిలం సమీపం ముడికొండాన్ గ్రామానికి చెందిన జయకుమార్-అముద దంపతులు. వీరికి ఆకాశ్(22) సహా ఐదుగురు పిల్లలున్నారు. కూలీ పనులు చేసుకునే ఆకాశ్‌ను మూడు నెలల క్రితం కాలిపై కుక్క కరిచింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీటీ ఇంజక్షన్ వేయించుకున్నాడు. విషయం ఇంట్లో వారికి చెప్పకుండా మెరుగైన చికిత్స పొందకుండా నిర్లక్ష్యంగా ఉన్నాడు. ఈ క్రమంలో ఆకాశ్ ప్రవర్తనలో మార్పు రావడంతో తల్లిదండ్రులు తిరువారూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు రేబిస్ వ్యాధి సోకినట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఆకాశ్ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించకుండా ఆరోగ్యశాఖ తరఫున తెన్నగుడి శ్మశానంలో పూడ్చిపెట్టారు.

కాలిపోయిన స్థితిలో వృద్ధుడి మృతదేహం లభ్యం

సేలం, న్యూస్‌టుడే: సేలం జిల్లా పొన్నమ్మపేట సమీపం తిల్లినగర్‌కు చెందిన రామస్వామి(80) విశ్రాంత ఉపాధ్యాయుడు. ఈయన ఇంట్లో ఒంటరిగా జీవిస్తున్నారు. ఆయన కుమారుడు న్యాయవాది అయిన శ్రీనివాసన్ మరో వీధిలో నివసిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున రామస్వామి ఇంట్లో నుంచి దట్టమైన పొగ రావడాన్ని గమనించిన స్థానికులు వెళ్లి చూడగా తలుపులు గడియపెట్టి ఉన్నాయి. తలుపులు పగులగొట్టి లోనికెళ్లగా మంచంపై రామస్వామి శరీరం పూర్తిగా కాలిపోయి విగతజీవిగా పడి ఉన్నాడు. సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు జరుపుతున్నారు.

ప్రభుత్వాస్పత్రి వైద్యుడి ఆత్మహత్య

శివ సుబ్రహ్మణ్యం (పాతచిత్రం)

వేలూర్, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా వాణియంబాడి బైపాస్ రోడ్డు ప్రాంతానికి చెందిన డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం(50) వాణియంబాడి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రధాన వైద్యుడిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం తన ఇంటి పక్కనే ఇల్లు, ఆస్పత్రికి భవనం కట్టిస్తున్నారు. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి కొత్తగా నిర్మిస్తున్న భవనంలో శివసుబ్రహ్మణం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. ఆత్మహత్యకు కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

సస్పెండైన ప్రత్యేక ఎస్సై...


గిరిధరన్ (పాతచిత్రం)

వేళచ్చేరి: చెన్నై కొలత్తూర్ మహాత్మాగాంధీ నగర్‌కు చెందిన ఆది అలియాస్ ఆదికేశవన్ ప్రముఖ రౌడీషీటర్. ఇతను గత నెల 12వ తేదీ చెన్నై కీళ్పాక్కం ప్రభుత్వాస్పత్రిలో ప్రసవానికి చేరిన భార్యను చూడటానికి వెళ్లాడు. ఆది ఆసుపత్రి వెనుక వైపు మరొకరితో మాట్లాడుతుండగా హెల్మెట్లు ధరించి ఆయుధాలతో వచ్చిన దుండగులు ఆదిని హత్య చేసి పారిపోయారు. కేసులో పోలీసులు 9 మందిని అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా హత్య జరిగిన సమయంలో అక్కడే విధుల్లో ఉన్న ముగ్గురు మహిళా పోలీసులు, ప్రత్యేక సబ్ ఇన్‌స్పెక్టరు గిరిధరన్(55)ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఈ క్రమంలో మనస్తాపంతో ఉన్న గిరిధరన్ తన స్వస్థలమైన తిరువళ్లూర్ జిల్లా వేపంపట్టులోని ఇంట్లో బుధవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు జరుపుతున్నారు. మృతుడికి భార్య వినిత, ఓ కుమార్తె, ఓ కుమారుడు ఉన్నారు.

వడ్డీ వ్యాపారి హత్య కేసులో ఆరుగురి అరెస్టు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తేని జిల్లా కొట్టైకళం ప్రాంతానికి చెందిన పాండియన్(71) వడ్డీ వ్యాపారి. ఈయనకు భార్య వసంత, ముగ్గురు పిల్లలున్నారు. ముగ్గురు పిల్లలకు వివాహాలై వేర్వేరు ప్రాంతాలలో నివసిస్తున్నారు. పాండియన్ దంపతులు అద్దె ఇంట్లో ఉంటున్నారు. సోమవారం ఉదయం పాండియన్‌ను తన ఇంటి ముందే గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి పారిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తేని అల్లినగరానికి చెందిన వనిత అనే మహిళకు పాండియన్ వడ్డీకి డబ్బులు ఇచ్చారని, ఆమె తిరిగివ్వకపోవడంతో ఇంటిని రాయించుకున్నాడని తెలిసింది. దీంతో పరారీలో ఉన్న వనిత, ఆమె కుటుంబీకుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో నిందితులు అల్లినగరం వీరప్ప అయ్యనార్ పర్వత ఆలయ మార్గంలోని ఓ తోటలో దాగి ఉన్నట్లు సమాచారం అందింది. ఆ మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని వనిత బంధువులు కర్ణన్, ప్రభాకరన్, మనోజ్‌కుమార్, వీరపాండి, శివకుమార్, వైరం అనే ఆరుగురిని అరెస్టు చేశారు. దర్యాప్తులో.. వనిత తన కుమార్తె పెళ్లి కోసం 2015లో తన ఇంటి పత్రాలను కుదువపెట్టి పాండియన్ వద్ద రూ.3.5 లక్షలు అప్పుగా తీసుకుందని, పదేళ్ల తర్వాత వడ్డీ రూ.15లక్షలు అడిగినట్లు తెలుస్తోంది. ఇందులో రూ.13లక్షలు ఇచ్చినా కోర్టుకు వెళ్లి ఇంటిని రాయించుకున్నాడని, అంతేకాకుండా వనిత కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించాడని తెలిసింది. ఆ పగతోనే పాండియన్‌ను హత్య చేసినట్లు తేలింది. పరారీలో ఉన్న వనిత, ఆమె భర్త రాజశేఖర్, బంధువు కార్తిక కోసం గాలిస్తున్నారు.

ప్రేయసిపై అత్యాచారానికి యత్నించిన యువకుడు...

ట్రిప్లికేన్: తేని జిల్లా జయమంగళానికి చెందిన జాన్‌పాండియన్ అనే యువకుడు అదే ప్రాంతానికి చెందిన 20ఏళ్ల యువతిని ప్రేమించాడు. అభిప్రాయబేధాలతో యువతి విడిపోయింది. తర్వాత ఇద్దరి మధ్య గొడవ జరగడంతో పెరియకుళం పోలీసుస్టేషన్‌లో యువతి ఫిర్యాదు చేసింది. పోలీసులు జాన్‌పాండియన్, అతని కుటుంబీకులను స్టేషన్‌కు పిలిపించారు. యువతి జోలికి వెళ్లకూడదని జాన్‌పాండియన్‌తో రాయించుకున్నారు. దీంతో యువతిపై పగ పెంచుకున్న జాన్ పాండియన్ బుధవారం ఆమె ఇంటికెళ్లి దుర్భాషలాడి అత్యాచారానికి యత్నించాడు. స్థానికులు రావడంతో పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు జయమంగళం పోలీసులు జాన్‌పాండియన్‌ను అరెస్టు చేశారు.

పెట్రోల్ బాంబులు విసిరిన పాఠశాల విద్యార్థులు ఐదుగురు...

వేళచ్చేరి: మదురై జైహింద్‌పురం ప్రాంతంలో గత నెల 25వ తేదీ రాత్రి మూడుచోట్ల పెట్రోల్ బాంబులు విసిరిన ఘటనలో నలుగురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో ఈనెల 2వ తేదీ జీవానగర్‌కు చెందిన 60ఏళ్ల వ్యక్తికి ఓ పాఠశాల విద్యార్థి తల్లికి వివాహేతర సంబంధం ఉండటంతో ఇరు కుటుంబాల మధ్య గొడవలు జరిగాయి. ఈ క్రమంలో తల్లితో సంబంధం పెట్టుకున్న వ్యక్తిపై బాలుడు దాడి చేయగా పోలీసులు అతనితోపాటు స్నేహితుడిని అరెస్టు చేశారు. దీంతో ఆగ్రహించిన సహచరులు సామాజిక మాధ్యమాల్లో వీడియోలు చూసి పెట్రోల్ బాంబులు తయారుచేసి మద్యం మత్తులో వృద్ధుడిని బెదిరించడానికి వాటికి నిప్పంటించి విసిరారు. దీంతో ఆ ప్రాంతంలో ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ నేపథ్యంలో పదో తరగతి చదివే ఐదుగురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి బాల నేరస్థుల హోంకు తరలించారు.

తిరుప్పూర్‌లో బంగ్లాదేశీయులు...

ఆర్కేనగర్: తిరుప్పూర్‌లో చట్టవిరుద్ధంగా ఉంటున్న ఇద్దరు మహిళల సహా 9మంది బంగ్లాదేశీయులను పోలీసులు అరెస్ట్ చేశారు. నల్లూర్ ముజియపురం ప్రాంతంలో తనిఖీలు చేపట్టగా బంగ్లాదేశ్‌కు చెందిన ఇద్దరు మహిళలతోపాటు సైపుల్ ఇస్లామ్, రహ్మదుల్లా, మెరియం తదితర 9మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సరైన పత్రాలు లేకుండ తిరుప్పూర్‌లో ఉంటూ బనియన్ కంపెనీలో పనిచేస్తున్నట్లు గుర్తించారు. నకిలీ ఆధార్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

మత్తుపదార్థాలు తరలిస్తున్న ఇద్దరు...

గిండి: మత్తుపదార్థాలు తరలిస్తున్నట్లు చెన్నై వానగరం పోలీసులకు అందిన సమాచారం మేరకు మంగళవారం వానగరం పైవంతెన వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఓ సరకు వాహనాన్ని ఆపారు. అందులోని పాండిదురై, చంద్రు అనే వ్యక్తులు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అనుమానంతో వాహనంలో సోదా చేశారు. నిషేధిత నొప్పి నివారణ మాత్రలు, కిలో గంజాయిని గుర్తించారు. ఇద్దరిని అరెస్టు చేసి 510 నొప్పి నివారణ మాత్రలు, కిలో గంజాయి, 2 సెల్‌ఫోన్లు, సరకు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను బుధవారం కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించారు.

ఆటోలో తరలిస్తున్న యువకుడు...

గిండి: మత్తుపదార్థాలను తరలిస్తున్నట్లు చెన్నై అడయారు పోలీసులకు సమాచారం అందింది. ఆ మేరకు గిండి వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఓ ఆటో ఆపి పరిశీలించి 56 నిషేధిత నొప్పి నివారణ మాత్రలు, 1.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని ఆటో నడుపుతున్న లోకేష్ అనే యువకుడిని అరెస్టు చేశారు. బుధవారం కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు.

మరో కేసులో ఆటో డ్రైవరు...

సదాం హుస్సేన్

అన్నానగర్: చెన్నై ఎంజీఆర్ నగర్ పోలీసులకు అందిన సమాచారం మేరకు ఆర్టీవో కార్యాలయం వెనుక తనిఖీలు చేపట్టారు. ఓ ఆటోలో నిషేధిత నొప్పి నివారణ మాత్రలను గుర్తించారు. ఇందుకు సంబంధించి రామాపురానికి చెందిన సదాం హుస్సేన్‌ను బుధవారం అరెస్టు చేశారు. అతని నుంచి 15 మాత్రలు, పది ఇంజెక్షన్లు, ఆటో స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించారు.

మత ప్రచారకుడిని బెదిరించిన వ్యక్తి...

క్రైం కార్నర్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: మయిలాడుతురై జిల్లా మాప్పడుగై సమీపం కిట్టప్పానగర్‌కి చెందిన షేక్ అలావుద్దీన్ ఆ ప్రాంతంలో ఇస్లాం మత ప్రచారం చేస్తుంటాడు. సోమవారం పెరంబూరు సమీపం పందారవడైలో హిందువులు ఎక్కువగా నివసించే వీధిలో కరపత్రాలతో ప్రచారం చేస్తుండగా హిందూ రివల్యూషనరీ ఫ్రంట్ కార్యకర్త జ్యోతికుమార్ అతనితో వాగ్వాదానికి దిగాడు. అలావుద్దీన్ ధరించిన టోపీ తీసి విబూది పెట్టి, కాషాయ రంగు శాలువా మెడలో వేసి హిందూ మత ప్రచారం చేయాలని బెదిరించాడు. తర్వాత ఇరువురు తరపున పెరంబూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి జ్యోతికుమార్‌ను అరెస్టు చేశారు.

ఇల్లు లీజు పేరిట నగదు మోసం

మహమ్మద్ రిజ్వాన్

అన్నానగర్, న్యూస్‌టుడే: చెన్నై పురసైవాక్కానికి చెందిన కౌసర్ జహాన్ తండ్రి సైపుద్దీన్ అద్దె ఇంటి కోసం వెతుకుతున్న క్రమంలో సేత్తుపట్టికి చెందిన మహమ్మద్ రిజ్వాన్ పరిచయమయ్యాడు. తనకు ఇల్లు ఉందని లీజు రూ.18 లక్షలని చెప్పి బేరం కుదుర్చుకున్నాడు. నాలుగు నెలలుగా కౌసర్ జహాన్, సైపుద్దీన్ ఆ ఇంట్లో నివసిస్తుండగా అసలు ఇంటి యజమాని ముజమ్మిల్ అన్సార్ వేప్పేరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి మహమ్మద్ రిజ్వాన్‌ను అరెస్టు చేశారు. అతను ఇదే తరహాలో చాలామందిని మోసం చేసినట్లు తేలింది.

లంచం తీసుకున్న పోలీసు అధికారి

సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్

వేలూర్, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా జోలార్‌పేట ప్రాంతానికి చెందిన దేవన్ కుమారుడు చిరంజీవి(24) తన సోదరుడితో కలిసి రెండు నెలల క్రితం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా కోర్టు ఆదేశాల మేరకు చిరంజీవి తన వాహనాన్ని తీసుకునేందుకు నాట్రాంపల్లి పోలీసు స్టేషన్‌కు వెళ్లారు. అక్కడున్న పోలీసు అధికారి అప్పటికే చిరంజీవి నుంచి రూ.10వేలు లంచం తీసుకుని ఉన్నాడు. ప్రస్తుతం మరో రూ.5వేలు ఇస్తేనే వాహనం అప్పగిస్తామని బెదిరించాడు. దీంతో అతను రూ.5వేలు ఇవ్వగా వాటిని పోలీసు అధికారి జేబులో పెట్టుకుంటున్న వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

దాడి కేసులో దోషికి రెండేళ్ల జైలుశిక్ష

వేళచ్చేరి, న్యూస్‌టుడే: తూత్తుకుడి జిల్లా తిరుచ్చెందూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ వ్యక్తిపై కొడవలితో దాడి చేసి హత్య చేస్తానని బెదిరించిన కేసులో పోలీసులు తూత్తుకుడికి చెందిన కాళియప్పన్(30)ను అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా కాళియప్పన్‌కు వివిధ కేసుల్లో సంబంధం ఉన్నందున తమిళనాడు ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ కింద ఆర్ముగనేరి పోలీసులు అరెస్టు చేయడంతో ప్రస్తుతం అతను మదురై కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నాడు. ఈ క్రమంలో తిరుచ్చెందూర్ కేసులో కాళియప్పన్‌ను బుధవారం తిరుచెందూర్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. విచారించిన న్యాయమూర్తి చిదంబరం.. కాళియప్పన్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

ప్రతిభ చూపించి.. విజయం సాధించి

'ఈనాడు -ఈటీవీ' ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉమ్మడి జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు గురువారం నిర్వహించారు. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఇందుకు వేదికైంది. శాంతి భద్రతల విభాగం అదనపు ఎస్పీ కె. రవి మనోహరాచారి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, తిరుపతి (విద్య)

జిల్లాస్థాయి విజేతలతో ముఖ్యఅతిథి అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, ఎన్ఎస్‌యూ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీధర్‌లాల్, న్యాయనిర్ణేతలు

వివరాలు 4లో

ప్రధానబలిపీఠం శుద్ధిచేస్తున్న ఆలయ అధికారులు

వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

చంద్రగిరి: ఈ నెల 8 నుంచి జరిగే శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. స్వామివారికి అలంకరించే ఆభరణాలు, వస్తు సామాగ్రిని శుద్ధి చేశారు. సుగంధ ద్రవ్యాలను రంగరించి లేపనాన్ని స్వామివారి నిజాలయం, గంటామండపం, గరుడాళ్వార్ తదితర ప్రాంతాల్లో ప్రోక్షణ చేశారు.

వన్యప్రాణులకు ఆహారం.. రూ.10తో సహకారం

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: పర్యావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషించే వన్యప్రాణులకు రూ.10తో ఆపన్నహస్తం అందించే అద్భుత అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. ధనిక, పేద తారతమ్యం లేకుండా ఎవరైనా తాహతును బట్టి ఆపన్న హస్తం అందించొచ్చు. అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూపార్కులోని వన్యప్రాణులను ఆదుకోవడం, దత్తత తీసుకోవడం ద్వారా చేయూత నివ్వొచ్చు. వీటి దత్తతకు ముందు కొచ్చే దాతలకు గుర్తింపునివ్వడంతో పాటు సదుపాయాలను, ఆదాయ పన్ను మినహాయింపు కల్పిస్తారు.

తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాల 1254.71 హెక్టార్ల విస్తీర్ణంతో ఆసియాలోనే రెండో అతిపెద్దది. శేషాచలం అడవుల చెంత సహజసిద్ధ అడవిలో మైద లాజికల్ థీమ్‌తో 1987లో దీన్ని ప్రారంభించారు. ఇందులో 289 హెక్టార్లలో వన్యప్రాణుల నివాస స్థావరాలు, సఫారీలు, సందర్శకుల ఆవాసాలు ఏర్పాటు చేశారు. 84 రకాలకు చెందిన 1040 పక్షులు, జంతువులను సంరక్షిస్తున్నారు. వీటి పోషణకు సహకరించేలా వన్యప్రాణుల దత్తత కార్యక్రమాన్ని జూ అధికారులు ప్రోత్సహిస్తున్నారు. వాటికి ఒక్కరోజు నుంచి లైఫ్ టైమ్ వరకు అవసరమైన ఆహారాన్ని అందించేందుకు అవకాశం కల్పిస్తోంది.

ఏం తింటాయంటే..

జూపార్కులో వన్యప్రాణులకు ఉదయం, రాత్రివేళ రెండు పూటలు మాత్రమే ఆహారం అందజేస్తారు. మాంసాహార జంతువులకు ఉదయం పాలు, చికెన్, గుడ్లు, సాయంత్రం బీఫ్ పెడతారు. మంగళవారం మాంసాహారం బదులుగా నీరు, పాలు ఇస్తారు.

● సింహాలు, పెద్దపులులు, తెల్లపులులు, చిరుతపులులకు రోజుకు 5-6 కిలోల బీఫ్, 2 కిలోల కోడి మాంసం, అర లీటరు పాలు ఆహారంగా ఇస్తారు.



● తోడేళ్లు, అడవికుక్కలకు కోడిమాంసం, బీఫ్ పెడతారు.

● ఏనుగులకు 200 కిలోల గడ్డి, 4 కిలోల రాగి సంగటి, బెల్లం, బీట్‌రూట్, అరటిపండ్లు, కాండం, చెరకు, పుచ్చకాయ, గుమ్మడికాయలు, క్యారెట్ రెండుపూటలా ఇస్తారు.

● చిలుకలు ఇతర పక్షులకు కూరగాయలు, చిరుధాన్యాలు ఆహారంగా పెడతారు.

● జింకలు, ఇతర శాకాహార జంతువులకు క్యారెట్, బీట్‌రూట్, అరటిపండ్లు, పుచ్చకాయ, కీరకాయ, పచ్చగడ్డి, ఎండుగడ్డి, నానపెట్టిన పెసర, ఆకుకూరలు, క్యాటిల్ ఫీడ్ ఆహారంగా పెడతారు.

ఒక్కరోజు ఆహారానికి..

సింహాలు, పులులు, చిరుతలు:	రూ.990-1330
ఎలుగు బంటి:	రూ.480
ఇతర మాంసాహార జంతువులు:	రూ.130
ఏనుగులు, నీటి ఏనుగులు:	రూ. 2,350
శాకాహార జంతువులు:	రూ.10-380

రూ.10కు మించి ఎంతైనా ఇవ్వొచ్చు

సామాజిక బాధ్యతగా, వన్యప్రాణులపై ప్రేమ, మమకారంతో దాతలు తమ, తమ ఆప్తుల పుట్టినరోజులు, పెళ్లిరోజులను పురస్కరించుకుని రూ.10 నుంచి రూ.35 లక్షలు.. అంతకుపైన ఎంతైనా విరాళంగా ఇవ్వొచ్చు.

పన్ను మినహాయింపు..

దాతలకు వివిధ స్థాయిలో ప్రశంసాపత్రాలు అందజేయడంతోపాటు ఆదాయ పన్ను మినహాయింపు, జూ ఉచిత ప్రవేశం, జూ అధికారిక వెబ్‌సైట్‌లో, వన్యప్రాణుల నివాస స్థావరాల వద్ద దత్తత తీసుకున్న వారి పేర్లు, ఫొటోలు ప్రదర్శిస్తారు.

ఎవరిపేరున ఇవ్వాలంటే..

దాతలు తమ విరాళాలు, డిపాజిట్లను క్యూరేటర్, ఎస్వీ జులాజికల్ పార్కు, తిరుపతి పేరున చెక్కుల రూపంలో అందజేయవచ్చు. కెనరా బ్యాంకు తిరుపతి ప్రధాన బ్రాంచిలో చెల్లెలా ఖాతా నంబరు 31712 21004 0128కు పంపాలి. ఇతర వివరాలకు క్యూరేటర్ నంబర్ 94408 10066ను సంప్రదించవచ్చు.

కళ్లన్నీ ఖాళీలపైనే..!

☛ రాజీవ్‌నగర్‌లో ఇళ్ల స్థలాల కబ్జాకు యత్నం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములు చేజిక్కించుకునేందుకు ప్రయత్నాలు జోరందుకుంటున్నాయి. శ్రీకాళహస్తి శివారు రాజీవ్‌నగర్‌లో రాజకీయ ప్రాబల్యం కలిగిన వారు భూముల్ని కాజేయడానికి ప్రణాళికలు రచిస్తున్నారు.

అవినీతి ఆనవాళ్లు

2007లో పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలన్న సంకల్పంతో రాజీవ్‌నగర్‌ను ఏర్పాటు చేశారు. నాడు దాదాపు 6500 ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. వైకాపా హయాంలో దీనికి సమీపంలో జగనన్న కాలనీ ఏర్పాటు చేశారు. సాధారణ ఎన్నికలకు ఏడాది ముందు ఈ స్థలాలకు సంబంధించి భారీ అక్రమాలు జరిగాయి. కాలనీలో అక్రమంగా ప్లాట్లను అమ్ముకున్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అక్రమ కట్టడాలను కూల్చివేయడంతో పాటు లబ్ధిదారుల వివరాలను గుర్తించేందుకు రెండు దఫాలు ఇంటింటి సర్వేలు చేయించింది. రాజీవ్‌నగర్ ప్రాంతంలో దాదాపు 1800 ఖాళీ స్థలాలు గుర్తించినట్లు సమాచారం. ఇవే కాకుండా జగనన్న కాలనీలోనూ ఖాళీ స్థలాలున్నాయి. వీటిని ఇళ్లు లేని నిరుపేదలకు అందజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.

రాజీవ్‌నగర్ ప్రాంతంలో ఖాళీగా ఉన్న ఇళ్ల ప్లాట్లు

ఒత్తిళ్లు.. పైరవీలు

రాజీవ్‌నగర్‌లో నివాస గృహాలు ఏర్పడటం, త్వరలో టిడ్కో ఇళ్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉండటంతో స్థలాలకు డిమాండ్ పెరిగింది. దీంతో ఖాళీ స్థలాలు ఆక్రమించుకునేందుకు కొందరు రంగంలోకి దిగారు. వాటి వివరాలు ఇవ్వాలని, వీలైతే పట్టాలు చేసుకునే మార్గం చూపాలంటూ రెవెన్యూ అధికారులపై ఒత్తిడి పెంచుతున్నారు. రెగ్యులర్ తహసీల్దారు లేకపోవడంతో కార్యాలయంలో సిబ్బంది, ఉద్యోగుల పరిస్థితి ఎవరికివారే యమునా తీరే అన్నట్లుగా మారింది. పార్టీలతో సంబంధం లేకుండా కింది స్థాయి అధికారులతో స్థలాలు కబ్జాచేయడానికి నాయకులు అడుగులేస్తున్నారు.

వసతి గృహాలు.. పర్యావరణ హితం

■ జిల్లావ్యాప్తంగా నెట్ జీరో కార్యక్రమం అమలు

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: 'నెట్ జీరో'.. కాలుష్యంపై చర్చ జరిగినప్పుడల్లా ఈ పదం ప్రముఖంగా ప్రస్తావనకు వస్తోంది. వాతావరణంలో కర్బన ఉద్గారాలను సున్నా స్థాయికి తీసుకురావడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు తాను ప్రాతినిధ్యం వహిస్తోన్న కుప్పం నియోజకవర్గంలో ఐఐటీ కాన్పూర్ సహకారంతో దీన్ని అమలు చేస్తున్నారు. సౌర విద్యుత్తు, ఈ- సైకిళ్లు, ఈ-ఆటోల పంపిణీ తదితర కార్యక్రమాలకు ఒకొక్కటిగా ఆయన శ్రీకారం చుట్టారు. ఈక్రమంలోనే సంక్షేమ వసతి గృహాలు, ఆదర్శ, గురుకుల పాఠశాలలు, కేజీబీవీల్లోనూ అమలు చేయాలని నిర్ణయించారు.

త్వరలోనే అన్నిచోట్ల..

గతనెల 24న నగరికి వచ్చిన సీఎం.. బాలుర, బాలికల హాస్టల్ ప్రాంగణంలో జిల్లాలో ప్రయోగాత్మకంగా 'నెట్ జీరో'ను ప్రారంభించారు. ఆనాడే కలెక్టర్ సుమిత్‌కుమార్ జిల్లాలోని 113 వసతి గృహాల్లో ఈ విధానానికి శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. ప్రైవేటు భవనాలను మినహాయించి మిగతాచోట్ల అమలుకు సన్నద్ధమయ్యారు.

నగరిలోని వసతి గృహంపై అమర్చిన సౌర విద్యుత్తు ఫలకాలను ఇటీవల పరిశీలించిన సీఎం చంద్రబాబు

ముస్తాబు, సంజీవనీ సమ్మిళితం చేసి

సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థుల్లో పరిశుభ్రత పెంచేలా ముస్తాబు, ఆరోగ్య పరిరక్షణకు దోహదపడే సంజీవని కార్యక్రమాలనూ కూడా సమ్మిళితం చేయనున్నారు. ప్రస్తుతం వీటన్నింటికీ ఎంత ఖర్చవుతుందో అంచనాలు తయారు చేస్తున్నారు.

'సంక్షేమ సంకల్పం'లో పరిశ్రమలూ దత్తత

తిరుపతి జిల్లాలోని వసతి గృహాల్లో 'సంక్షేమ సంకల్పం' కార్యక్రమంలో భాగంగా సీఎస్ఆర్, డీఎంఎఫ్ కింద ఇప్పటికే రూ.20.40కోట్లతో సదుపాయాలు కల్పించారు. నిర్వహణ, ఇతర ఇబ్బందులు లేకుండా ఉండటానికి వసతి గృహాలను పరిశ్రమలు దత్తత తీసుకునేలా కసరత్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయులు, విద్యార్థులకు భాగస్వామ్యం

జిల్లాలోని సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమ వసతి గృహాలతో పాటు గురుకుల, ఆదర్శ, కేజీబీవీలకు 92 సొంత భవనాలున్నాయని గుర్తించారు. కర్బన ఉదార్గాల తగ్గింపునకు ఘన వ్యర్థాలను సేకరించిశుద్ధి చేయడం, వాననీటి సంరక్షణ, ఉపయోగించిన నీటిని పునర్వినియోగం, సౌర విద్యుత్తు అందించడం, ప్రాంగణాల్లో 50 శాతం పచ్చదనం పెంచాలని నిర్ణయించారు. సైన్స్ ఉపాధ్యాయుడిని నోడల్ అధికారిగా నియమించనున్నారు. 10- 15 మంది విద్యార్థులకూ భాగస్వామ్యం కల్పించనున్నారు.

మాయదు.. తడవదు

ఇదేంటి కుళాయి కింద ఉంచినా బట్ట తడవలేదని అనుకుంటున్నారా.. అవును.. ఈ వస్త్రం తడవదు.. బయటకు వెళ్లినా మాయదు. ఇది నానో పార్టికల్స్‌తో తయారు చేసిన ఫ్యాబ్రిక్ వస్త్రం. ప్రకృతిలో తామర ఆకులు నీటితో తడవకుండా, వాటికి అవే శుభ్రం చేసుకుంటాయి. దీని నుంచి ప్రేరణ పొంది.. తయారు చేసిన ఫ్యాబ్రిక్ వస్త్రం తిరుపతి రీజినల్ సైన్స్ సెంటర్‌లో నూతనంగా ప్రారంభించిన బయో మిమిక్రీ గ్యాలరీలో కనిపించింది. వీటిని శుభ్రం చేసేందుకు సబ్బు అవసరం ఉండదు.

- ఈనాడు, తిరుపతి; న్యూస్‌టుడే, మంగళం

12లోగా అపరాధ రుసుము చెల్లించాలి

తిరుపతి (విద్య) న్యూస్‌టుడే: ఈ ఏడాది మార్చిలో నిర్వహించనున్న ఎస్ఎస్‌సీ (వృత్తి విద్య) పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, ఒకసారి ఫెయిల్ అయిన అభ్యర్థుల కోసం తత్కాల్ ఫీజు చెల్లింపు గడువులను తత్కాల్ పథకం కింద రూ1,000 ఆలస్య రుసుముతో పరీక్షా ఫీజు చెల్లించడానికి అవకాశం ఇచ్చారు. శుక్రవారం నుంచి ఈనెల 12 వరకు గడువు ఇచ్చినట్లు డీఈవో కేవీఎన్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

రవిచంద్రకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

నూతన ఈవో రవిచంద్రకు ఘనస్వాగతం

తిరుపతి (నగరం), తిరుమల, న్యూస్‌టుడే: తితిదే నూతన ఈవోగా నియమితులైన ఎం.రవిచంద్ర గురువారం తిరుపతికి చేరుకున్నారు. ఆయనకు కలెక్టర్ డా.వెంకటేశ్వర్, జేసీ గోవిందరావు, ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ ఘన స్వాగతం పలికారు. సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. స్థానిక శ్రీ గాయత్రీ నిలయం అతిథిగృహం వద్ద నూతన ఈవోకు తితిదే ఇన్‌ఛార్జి ఈవో వెంకయ్యచౌదరి శ్రీవారి శేషవస్త్రం కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 10.08 గంటలకు ఈవోగా పదవి ప్రమాణం చేయనున్నారు. జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో ఆర్1 భాస్కర్ తదితరులు స్వాగతం పలికారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి(తితిదే): శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటలు, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. బుధవారం శ్రీవారిని 68,586 మంది దర్శించుకున్నారు. రూ.3.71 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

12వేల టోకెన్ల జారీ: తిరుపతిలో గురువారం శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు 12 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శుక్రవారం ఉ.11 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది.

ఈ బియ్యం చౌకేం కాదు!

☛ విక్రయిస్తే పోషక విలువలు వదులుకున్నట్లే

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా ప్రజలకు సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని 90 శాతం మంది ప్రజలు తెలియక రూ.15, రూ.20 చొప్పున విక్రయిస్తున్నారు. చౌకబియ్యంలో శరీరానికి అవసరమయ్యే పోషక విలువలను అవగాహన లేక వదులుకుంటున్నారు. రేషన్ బియ్యం ప్రజలకు సరఫరా చేయడానికి కేంద్ర, ప్రభుత్వం రైతులు, రైస్ మిల్లుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి బియ్యంగా మార్చి ప్రజలకు సరఫరా చేస్తోంది. ఈ ప్రక్రియలో ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చు పెడుతోంది. ఇదేమీ తెలియదన్నట్లుగా ప్రజలు వ్యవహరిస్తూ ఉచితంగా వచ్చిన బియ్యాన్ని.. వచ్చినకాడికి రానీలే అని అమ్ముకుంటున్నారు.

జిల్లాలో చౌకదుకాణాలు: 1,036
రేషన్ కార్డులు: 4,03,452
ఏఏవై: 36,033

పోషక విలువలివీ..

ఇతర రకాల బియ్యం లాగానే రేషన్ బియ్యంలోనూ శరీరానికి శక్తి నందించే కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. పోషకాహార లోపాల్ని ఎదుర్కోవడానికి ఇనుము, ఫోలిక్ ఆమ్లం, విటమిన్ బీ12 వంటి సూక్ష్మపోషకాలు నిండి ఉంటాయి. పాలిష్ చేయని బియ్యం సాధారణ తెల్లబియ్యం కంటే ఎక్కువ ఫైబర్, ప్రొటీన్లు కలిగి ఉంటాయి. పోర్టిఫికేషన్, ఇనుము, ఫోలిక్ ఆమ్ల లోపాలు పరిష్కరించడానికి సహాయపడుతుంది.

సమస్యలు అధిగమించేందుకు..

పిల్లలు 67 శాతం, మహిళలు 57శాతం, గర్భిణులు 52 శాతం రక్తహీనత కలిగి ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్య అధిగమించే స్వభావం ఈ రేషన్ బియ్యంలో ఉంది. ఇవేకాక ఇడ్లీ, రాగి సంగటి, దోశ, ఇడియప్పం, ఉప్మా, పొంగల్ ఈ బియ్యం ద్వారా చేసుకుని తింటే మంచి పోషక విలువలు శరీరానికి అందుతాయి. అన్నింటికంటే జీర్ణ శక్తి పెరిగి మలబద్ధకం నుంచి ఉపశమనం పొందవచ్చు.



విక్రయంతో నష్టాలు

ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని పేదలకు ఉచితంగా సరఫరా చేస్తోంది. వ్యాపారులు, దళారులు ఈ బియ్యాన్ని కొనుగోలు చేసిపాలిష్ పట్టించి సన్నబియ్యంగా మార్చి మళ్లీ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. వీటినే 25 కిలోల సంచి రూ.1,800కు అమ్ముతున్నారు. దీంతో పోషకవిలువలు లేని బియ్యాన్ని మళ్లీ ప్రజలకు అంటగడుతున్నారు. రూ.కోట్లు ఖర్చు చేసి తయారు చేస్తున్న రేషన్ బియ్యాన్ని వినియోగించుకుని పోషక విలువలు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్‌వో సుమతి తెలిపారు.

రేపు కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఫిబ్రవరి 7న సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 8 నుంచి 17వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. అంకురార్పణ సందర్భంగా సాయంత్రం మూషిక వాహనంపై శ్రీ వినాయకస్వామివారు పురవీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 8న ఉదయం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ప్రతిరోజు ఉదయం, రాత్రి వాహన సేవలు నిర్వహిస్తారు.

చంద్రగిరి అభివృద్ధికి ప్రణాళికలు

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: స్వర్ణనారావారిపల్లె తరహాలో చంద్రగిరిని అభివృద్ధి చేసేందుకు జిల్లా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ డా.వెంకటేశ్వర్ పిలుపు నిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లో స్వర్ణ నారావారిపల్లె అభివృద్ధిపై ఆర్డీవో రామ్మోహన్, డీపీవో సుశీలాదేవితో కలిసి సమీక్షించారు. వ్యవసాయ రంగాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో మరింత అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

నాలుగు బార్ల కేటాయింపు.. తిరుపతి(నేరవిభాగం): జిల్లాలో పెండింగ్‌లోని నాలుగు బార్లకు టెండర్ ప్రక్రియ గురువారం నిర్వహించారు. కలెక్టరేట్‌లో లాటరీ ద్వారా లబ్ధిదారులను కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎంపిక చేశారు. శ్రీకాళహస్తి, సూళ్లూరుపేటలో ఒకటి చొప్పున, గూడూరులో రెండింటికి గత నెలలో దరఖాస్తులు ఆహ్వానించారు. ఎక్సైజ్ ఈఎస్ నాగమల్లీశ్వరరెడ్డి, ఏఈఎస్ వాసుదేవ చౌదరి పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో చెలరేగిన మంటలు

☛ 29 మంది ప్రయాణికులు సురక్షితం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట విన్నమాల వద్ద గురువారం రాత్రి 9.30 గంటల సమయంలో ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సులో మంటలు చెలరేగడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. అగ్నిమాపక శాఖ అధికారి సత్యంబాబు తెలిపిన వివరాల మేరకు తిరుపతి నుంచి పల్నాడు జిల్లా వినుకొండ వెళ్లే బస్సు 29 మంది ప్రయాణికులతో రాత్రి బయల్దేరింది. విన్నమాల వద్ద బస్సు వెనుకభాగంలో పొగలు రావడంతో ప్రయాణికుడొకరు అప్రమత్తం చేయడంతో డ్రైవరు పక్కన ఆపేశాడు. పొగలు కాస్త మంటలుగా మారడంతో ప్రయాణికులందరూ కిందకు దిగేశారు. బస్సు బ్యాటరీ వైర్లలో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు వ్యాపించినట్లు అనుమానిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటల్ని అదుపు చేశారు.

నాయుడుపేట విన్నమాల వద్ద ఆర్టీసీ బస్సులో మంటలు

కాళ్లకు చక్రాలు.. మెడలో పతకాలు

ధనరాజ్

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరుకు చెందిన ధనరాజ్ రోలర్ స్కేటింగ్‌లో రాణిస్తూ సత్తా చాటుతున్నాడు. నారాయణవనం మండలం ఇప్పతాంగాల్‌కు చెందిన విజయ్‌కుమార్, సాగ్ని దంపతులు కుటుంబ పోషణ కోసం పుత్తూరులోని బెస్తవీధిలో ఉంటున్నారు. విజయ్‌కుమార్ కూలి పనులు, భార్య హోటల్‌లో పనిచేస్తున్నారు. వీరికి ధనరాజ్, ప్రతాప్ ఇద్దరు కుమారులు. ధనరాజ్ పుత్తూరు ప్రధాన జడ్పీ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి, ప్రతాప్ 6వ తరగతి చదువుతున్నారు. ధనరాజ్ రోలర్ స్కేటింగ్‌పై మక్కువ చూపడంతో శిక్షణ ఇప్పించారు. ఇటీవల తిరుపతిలో జరిగిన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచాడు. రెండు రోజుల క్రితం చెన్నైలో జరిగిన అంతర్జాతీయ స్కేటింగ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచాడు. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలన్నదే తన లక్ష్యమని ధనరాజ్ చెబుతున్నాడు.



(c) eenadu

కాలినడకన తిరుమలకు మీనాక్షీ చౌదరి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన సినీనటి మీనాక్షి చౌదరి గురువారం సాయంత్రం అలిపిరి నడకమార్గంలో కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. స్థానిక ప్రైవేటు అతిథిగృహంలో బసచేసిన ఆమె శుక్రవారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకోనున్నారు.

డ్రైవర్లు, కండక్టర్లకు ఉద్యోగోన్నతులు

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: ఆర్టీసీ చిత్తూరు, తిరుపతి డివిజన్ పరిధిలోని 60 మంది డ్రైవర్లు, కండక్టర్లకు ఉద్యోగోన్నతులు లభించాయి. తిరుపతిలోని జిల్లా ప్రజా రవాణాధికారి కార్యాలయంలో గురువారం ఉమ్మడి చిత్తూరులో అర్హత కలిగిన డ్రైవర్లు కండక్టర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. చిత్తూరు డివిజన్‌లో 30, తిరుపతి డివిజన్‌లో 30 మందిని కంట్రోలర్లుగా పలు పోస్టుల నియమించారు.

ప్రశాంతంగా ప్రయోగ పరీక్షలు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జిల్లాలో గురువారం ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 57 కేంద్రాల్లో ఉదయం జరిగిన ఒకేషనల్ ప్రథమ, జనరల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 2,322 మందికి గాను 2,301 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన ఒకేషనల్, జనరల్ ద్వితీయ విద్యార్థులు 59 కేంద్రాల్లో 2,480 మందికి గాను 2,450 మంది హాజరయ్యారు.

కష్టపడితే ఫలితాలు వెన్నంటే

అదనపు ఎస్పీ రవి మనోహరాచారి

'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల మార్గదర్శనంలో శక్తి వంచన లేకుండా కష్టపడితే ఫలితాలు వెన్నంటే వస్తాయని అదనపు ఎస్పీ రవి మనోహరాచారి పేర్కొన్నారు. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో రీజనల్ స్థాయి విజేతలైన 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఉమ్మడి జిల్లా ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కార్యక్రమానికి ఏఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులను బిడ్డలుగా భావించి విద్యాబుద్ధులు నేర్పుతారని, ప్రస్తుత విద్యార్థి దశలో భయపెట్టే తల్లిదండ్రులు గొడవకు దిగుతున్నారని ఆవేదన చెందారు. సంస్కృత విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడారు. తాను 1980 నుంచి 'ఈనాడు' దినపత్రిక చదువుతున్నానని, ఓ ప్రభంజనంగా ప్రారంభమై.. నేడు మహా ప్రభంజనంగా ఎదిగి నిజాలు నిర్భయంగా చెబుతున్న ఏకైక పత్రిక అని కొనియాడారు. విద్యార్థులకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తిరుపతి ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి పి.శ్రీధర్‌లాల్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది వారిలోని ప్రతిభను వెలికితీసేందుకే ప్రతిభా పాటవ పోటీలను గత ఆరు మాసాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రీజనల్ స్థాయి విజేతలకు ఉమ్మడి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించామన్నారు. 96 పాఠశాలల నుంచి 38,040 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు 72 మంది ఎంపిక కాగా ఇందులో నాలుగు విభాగాల్లో ముగ్గురేసి చొప్పున 12 మందిని విజేతలుగా న్యాయనిర్ణేతలు ప్రకటించడం జరిగిందని అన్నారు. న్యాయ నిర్ణేతలుగా సంస్కృత విశ్వవిద్యాలయ ఆచార్యులు దక్షిణామూర్తి శర్మ, రంగరామానుజాచార్యులు, యశ్వంత్ దీక్షితులు వ్యవహరించారు.

మాట్లాడుతున్న అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, వేదికపై వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీధర్‌లాల్

ప్రతిభా పాటవ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

విజేతలు వీరే...

క్విజ్: జె.నాగ భానుశ్రీ (ప్రథమ, శ్రీ చైతన్య చిల్డ్రన్ అకాడమీ, పలమనేరు), పి.గణ (ద్వితీయ, శ్రీ స్వామి వివేకానంద ఇంగ్లిష్ మీడియం హైస్కూల్, శ్రీకాళహస్తి), జె. హేమంత్ (తృతీయ, ప్రతిభ విద్యాలయం, తిరుపతి)

చిత్రలేఖనం: డి.గంగోత్రి (ప్రథమ, ఎస్‌వీసీహెచ్ న్యూజన్ క్యాంపస్, తిరుపతి), ఎంఎస్.మోహిత్ సాయి (ద్వితీయ, నారాయణ ఒలింపియాడ్ స్కూల్, తిరుపతి), కె. సాత్విక (తృతీయ, శ్రీ చైతన్య పాఠశాల, చిత్తూరు)

ఉపన్యాసం: పి.పూజిత (ప్రథమ, ప్రశాంత్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్, తిరుపతి), జి. ఓవ్య శ్రీ (ద్వితీయ, నారాయణ స్కూల్, పలమనేరు), ఎం. వైష్ణవి (తృతీయ, రెయిన్‌బోస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, చిత్తూరు)

వ్యాసరచన: బి.లక్ష్మి ప్రసన్న (ప్రథమ, భావ్యం హై స్కూల్, శ్రీకాళహస్తి), ఎం. హేమంత్ కుమార్ (ద్వితీయ, జ్ఞానజ్యోతి హైస్కూల్, మదనపల్లె), ఆదిత్ ఋషి (తృతీయ, వేదవ్యాస విద్యానికేతన్, పుత్తూరు)

స్ఫూర్తిదాయకంగా పోటీలు

పోటీలు నాలో స్ఫూర్తిని నింపాయి. పాఠశాల, ప్రాంతీయ, జిల్లా స్థాయిల్లో బహుమతి సాధించడం ఆనందంగా ఉంది. ఉపాధ్యాయుల శిక్షణ బాగా ఉపయోగపడింది. - డి. గంగోత్రి, చిత్రలేఖనం ప్రథమ బహుమతి

ఆత్మస్థైర్యం పెరిగింది

పోటీలతో ఆత్మస్థైర్యం పెరిగింది. ఎటువంటి అంశమైనా పోటీలో ఉండవచ్చనే భావన కలిగింది. 'ఈనాడు-ఈటీవీ'కి నా అభినందనలు. విజేత కావడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గర్విస్తున్నారు. - బి.లక్ష్మి ప్రసన్న, వ్యాసరచన

క్విజ్‌తో విజ్ఞానం

ఎంసెట్, ఐఐటీ ప్రవేశ పరీక్షల స్థాయిలో ప్రశ్నలు వచ్చాయి. ఆ స్థాయిలో పోటీ ఉంటుందని ముందుగా చెప్పడంతో అందుకనుగుణంగా సిద్ధమయ్యా. విజేతగా నిలవడంతో పాటు విజ్ఞానం పెరిగింది. 'ఈనాడు- ఈటీవీ' సంస్థలకు ధన్యవాదాలు. - నాగభాను శ్రీ, క్విజ్

భయం పోయింది

ఉపన్యాసం పోటీల్లో పాఠశాల, ప్రాంతీయ, జిల్లా స్థాయిలో విజేతగా నిలిచా. ఫలితంగా స్టేజిపై మాట్లాడేందుకు భయం పోయింది. నిర్భయంగా మాట్లాడుతున్నా. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు. - పి.పూజిత, ఉపన్యాసం

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.8-119, 2వ అంతస్తు, ఆర్.సి.రోడ్డు, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు / గ్యారంటార్ల వివరాలు:-
1) పి.ధరణి, భర్త పి.వెంకటేశ్వర్లు, డి.నెం.5-115/1, శ్రీ పద్మావతి నిలయం, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517501(రుణగ్రహీత)
2) ముప్పల భావన, భర్త ముప్పల జయచంద్రరావు డి.నెం.12-30, తిమ్మరాజు కండ్రిగ, పుత్తూరు, వడమాలపేట, చిత్తూరు జిల్లా (గ్యారంటారు)
3) ముప్పల శివరాజు, తండ్రి ముప్పల జయచంద్రరావు డి.నెం.12-30, తిమ్మరాజు కండ్రిగ, పుత్తూరు, వడమాలపేట, చిత్తూరు జిల్లా (గ్యారంటారు)
4) ఎం.లోకేష్, తండ్రి నాగిరెడ్డి, డి.నెం.18-4-53, రైల్వే కాలనీ, తిరుపతి, చిత్తూరు జిల్లా (గ్యారంటారు)

సర్/ మేడమ్,

విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువు కొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయిపడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు : ఎం.భావన & ఎం.శివరాజు గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన

సూచిక : ఋణ ఒప్పందం నెం. TRPTITF1803310004

1.ఇందుమూలముగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" తేది 09.11.2022న సి.పి.నెం.69-76 ఆఫ్ 2022 లోని ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్" గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికెట్ ఇన్ కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది. దీని రిజిస్టర్ కార్యాలయం: శ్రీ టవర్స్ ఫ్లాట్ నెం.14ఎ, దక్షిణ దిశ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై -600032 మరియు పరిపాలనా కార్యాలయం 6వ అంతస్తు (లెవల్2) బిల్డింగ్‌నెం. క్యూ2 ఔరమ్ క్యూ పార్క్, జెన్4/1, టిటిసి, థానే, బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి- 400710 మరియు వారి జోనల్ / బ్రాంచ్ కార్యాలయం: డి.నెం.8-119, 2వ అంతస్తు, ఆర్.సి.రోడ్డు, తిరుపతి, తిరుపతి జిల్లా-517501 వారు దిగువ విధంగా నోటీసు జారీ చేసినారు.

2.సెక్యూర్డ్ ఋణదాత- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద తేది: 03.02.2023 న జారీ చేసిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది: 03.02.2023 నాటికి బకాయి రూ. 26,75,760/- (ఇరవై ఆరు లక్షల డెబ్బై ఐదు వేల ఏడు వందల అరవై రూపాయలు మాత్రమే)తో పాటు ఇటీవల వడ్డీ/ ఖర్చులు మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితి లోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్ మెంట్) నిబంధనలలోని నిబంధన 8తో చదువుకొనేటీ సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తు లను తేది:12.06.2023 న లాంఛనంగా స్వాధీనం చేసుకొనిరి మరియు చట్టంలోని సెక్షన్-14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో తేది: 09.01.2026న భౌతికంగా స్వాధీనం చేసుకొనిరి.

కావున శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెల్లించాల్సిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ, ఖర్చులు, వ్యయాలలతో సహా విక్రయ ప్రకటన ప్రచురితమయ్యే లోపు చెల్లించిన యెడల విక్రయానికి సంబంధించిన ఎటువంటి చర్యలు తీసుకోకుండా రుణగ్రహీత చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద తమ యొక్క ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం కేటాయించడమైనదని గమనించగలరు. మీరు ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 30 రోజులలోపు బకాయి మొత్తం చెల్లించడంతో విఫలమైనా లేక విస్మరించినా దిగువ సంతకం దారు బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించడం మినహా ఎటువంటి ప్రత్యామ్నాయ చర్యలు ఉండవని గమనించగలరు. అది కూడా మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి బకాయిలను రాబట్టుకునేందుకు పైన తెలిపిన రుణసౌకర్యానికి సంబంధించి మాత్రమే చెల్లించాలి.

ఈ ఉద్దేశిత అమ్మకం ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్),2002 లోని రూల్ 8(6) విరుద్ధంగా జారీ చేయబడినది.

ఈ ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న హక్కులు మరియు నివారణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినది.

స్థిరాస్తి వివరములు:-

పాపర్టీ హోల్డరు పేరు:- ఎం.భావన & ఎం.శివరాజు యొక్క పత్రంనెం.907/2018 :

షెడ్యూలు-1:- (భావన పేరున వున్న రిజిస్టర్డ్ విక్రయపత్రంనెం.1581/2015 ప్రకారం)
చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, పుత్తూరు సబ్ జిల్లా, పుత్తూరు మండలం, నెం.30, పుత్తూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, సర్వేనెం.215/4, రజక కాలనీ ఎక్స్‌టెన్షన్, పాత వార్డునెం.10, కొత్త వార్డునెం.18 డి.నెం.18-100కు సమీపంలోని చిన్నబ్బనగర్ రెసిడెన్షియల్ ఏరియా లోని ప్లాటు నెం.11 యొక్క విస్తీర్ణం ఎ.1.42 సెంట్లు.హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1 స్థలం, పడమర: 20అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాటునెం.11. దక్షిణం: ప్లాటు నెం.9. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 40అ. లేదా 12.192మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 20అ. లేదా 9.096మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 800 చ.అ. లేదా 88.88 చ.గ. ఖాళీ స్థలం.

షెడ్యూలు-2:- (భావన పేరున వున్న రిజిస్టర్డ్ విక్రయపత్రంనెం.1582/2015 ప్రకారం)
చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, పుత్తూరు సబ్ జిల్లా, పుత్తూరు మండలం, నెం.30, పుత్తూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, సర్వేనెం.215/4, రజక కాలనీ ఎక్స్‌టెన్షన్, పాత వార్డునెం.10, కొత్త వార్డునెం.18 డి.నెం.18-100కు సమీపంలోని చిన్నబ్బనగర్ రెసిడెన్షియల్ ఏరియా లోని ప్లాటు నెం.8 & 9 యొక్క విస్తీర్ణం ఎ.1.42 సెంట్లు.హద్దులు: తూర్పు: ప్లాటు నెం.2 & 3 లోని స్థలం, పడమర: 20అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాటునెం.10. దక్షిణం: శివరాజుకు చెందిన ప్లాటు నెం.7. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 40అ. లేదా 12.192మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 40అ. లేదా 12.192మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 1600 చ.అ. లేదా 177.77వ.గ. ఖాళీ స్థలం.

షెడ్యూలు-3:-(ఎం.శివరాజ్ పేరున వున్న రిజిస్టర్డ్ విక్రయపత్రంనెం.1583/2015 ప్రకారం): చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, పుత్తూరు సబ్ జిల్లా, పుత్తూరు మండలం, నెం.30, పుత్తూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, సర్వేనెం.215/4, రజక కాలనీ ఎక్స్‌టెన్షన్, పాత వార్డు నెం.10, కొత్త వార్డునెం.18 డి.నెం.18-100కు సమీపంలోని చిన్నబ్బనగర్ రెసిడెన్షియల్ ఏరియా లోని ప్లాటు నెం.6 & 7 యొక్క విస్తీర్ణం ఎ.1.42 సెంట్లు. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.4 & 5 లోని స్థలం, పడమర: 20అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ఎం.భావనకు చెందిన ప్లాటునెం.8. దక్షిణం: 20అ. వెడల్పు గల రోడ్డు. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 40అ. లేదా 12.192మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 40అ. లేదా 12.192మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 1600 చ.అ. లేదా 177.77చ.గ. ఖాళీ స్థలం.

ప్రదేశం: తిరుపతి
తేది: 02.02.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వేదిక్ రిజిస్ట్రార్‌పై వేటు

◆ మాతృసంస్థకు సాగనంపుతూ ఉత్తర్వులు
◆ కొత్త ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌గా ఆచార్య తారకరామకుమార శర్మ

తిరుపతి (విద్య, తితిదే), న్యూస్‌టుడే: శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ పి.భాస్కరుడుపై బదిలీ వేటుపడింది. ఆయన్ను వెంటనే విధుల నుంచి తప్పిస్తూ (రిలీవ్ చేస్తూ), మాతృసంస్థ అయిన ఎస్.వి. ఆర్ట్స్ కళాశాలకు తిప్పి పంపుతూ (రిపాట్రియేషన్) ఈవో కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో రిజిస్ట్రార్ తీరుపై ఉద్యోగుల్లో తీవ్ర ఆరోపణలు వెలుగుచూడటం చర్చనీయాంశమైంది. కాగా ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

సంబంధం లేని అంశాల్లో జోక్యం..: వీసీకున్న పరిపాలనాపరమైన విశేషాధికారాలను కుదిస్తూ, తనకు సంబంధం లేని అంశాల్లో రిజిస్ట్రార్ జోక్యం చేసుకుంటున్నారని, అనధికారిక ఉత్తర్వులను సాగిస్తున్నారని వీసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వివరణ కోరుతూ ఇచ్చిన మెమోలకు (11.12.2025, 12.11.2025 నాటి లేఖలు) సమాధానం ఇవ్వకపోగా, ముఖ్యమైన ఫైళ్లను పరిష్కరించకుండా పెండింగ్‌లో పెట్టి సహాయ నిరాకరణ చేస్తున్నారన్న ఆరోపణలు చేశారు. రిజిస్ట్రార్ ప్రవర్తన, చర్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ తితిదే ఈవోకు, జేఈవోలకు వీసీ నివేదిక పంపారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన తితిదే ఉన్నతాధికారులు రిజిస్ట్రార్‌ను 'తొలగించాలని (టు రిమూవ్)' స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ నేపథ్యంలో వీసీకి రావాల్సిన ఈ కీలకమైన లేఖను సైతం రిజిస్ట్రార్ కార్యాలయం వీసీకి చేరనీయకుండా, నేరుగా రిజిస్ట్రార్ టేబుల్‌కే మళ్లించడం గమనార్హం. అలాగే వర్సిటీలో కీలకమైన తపాలాను వీసీకి అందజేయకుండా మళ్లించే చర్యకు రిజిస్ట్రార్ కొనసాగిస్తున్నారని ఉత్తర్వుల్లో పేర్కొనడం వివాదం కలిగిస్తోంది. ఈ రిజిస్ట్రార్ స్థానంలో కృష్ణ యజుర్వేద విభాగానికి చెందిన ఆచార్య కె.తారకరామకుమార శర్మకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. భాస్కరుడు ఈ నెల విధుల్లో ఉన్నట్లు తెలుస్తోంది.

వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, చిత్తూరు జిల్లా

ఉద్యోగ ప్రకటన

05.02.2026వ తేదిన కలెక్టరు మరియు జిల్లా మెజిస్ట్రేట్, చిత్తూరు వారి ఆదేశాల మేరకు డా. డి.జి.సుధారాణి గారు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, చిత్తూరు వారు చిత్తూరు జిల్లాలో (ఉమ్మడి చిత్తూరు జిల్లా) జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో ఖాళీగా ఉన్న డేటా మేనేజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ (SRLs), మైక్రోబయాలజిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ నెంబరు 02/2025-26 క్రింద అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించడమైనది. పూర్తి వివరాలు మరియు దరఖాస్తు ఫారమ్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు www.chittoor.ap.gov.in వెబ్‌సైట్ నందు 06.02.2026వ తేదీ నుండి ఉంచడం జరుగుతుంది. పూరించిన దరఖాస్తులను 06.02.2026వ తేదీ నుండి 20.02.2026 వరకు సాయంత్రం 05.00 గంటలలోపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము, చిత్తూరు నందు స్వీకరించబడును. పూర్తి వివరాలకు పై తెలిపిన వెబ్‌సైట్‌ను అనుసరించగలరు.

సం/- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, చిత్తూరు.

కిడ్నాప్ కేసులో 8 మందికి రిమాండ్

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: తిరుచానూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో విద్యార్థిని సంపు నాయకున్ని అపహరించిన కేసులో నిందితులైన 8 మందికి ఈనెల 18 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు ఆదేశించిన తిరుపతి అయిదో మున్సిఫ్ కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి ఎం.సంధ్యారాణి గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు కోర్టు లైజన్ అధికారులు తెలిపారు. ఎంబీయూ విశ్వవిద్యాలయంలో పనిచేసే ఆరుగురు సిబ్బంది, ఇద్దరు విద్యార్థులను గురువారం అరెస్టుచేసిన తిరుచానూరు స్టేషన్ పోలీసులు సదరు నిందితులను న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. నిందితులు మునిచంద్రయ్య, చింతమాకుల బద్రినాథ్, పాలగుడి రాజేష్, పి. జానకి రామానాయుడు, చిత్తూరు సురేంద్ర, ఎన్. వాసుదేవ, సి. కృష్ణ చైతన్య, ఎ. మునితేజను జైలుకు తరలించారు.

ఎర్రచందనం స్వాధీనం

ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: తిరుపతిలోని ఏపీ టాస్క్‌ఫోర్స్ బలగాలు శ్రీకాళహస్తి - పిచ్చాటూరు మార్గంలో మారపుదుర్గ క్రాస్ వద్ద కారు మార్గంలో నిర్వహించిన దాడుల్లో ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసి 6 ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారు తిరుపతి జిల్లాకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. ఏఆర్ ఎస్సై ఈశ్వర్ రెడ్డి, ఎఫ్ఆర్ఓ సుభాష్, ఎఫ్‌బీఓ సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎర్రచందనం, స్మగ్లర్లతో టాస్క్ ఫోర్స్ అధికారులు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.11/458, వేల్కూరు కాంప్లెక్స్, 2వ అంతస్తు, ఓటికె రోడ్డు, చిత్తూరు, చిత్తూరు జిల్లా - 517001

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు / గ్యారంటార్ల వివరాలు:-
1) ఎం.మనోహర్ అనే మనోహర్ నాయుడు తండ్రి దొరస్వామి నాయుడు డి.నెం.37-88 ఊట్లవారిపల్లి, పాకాల, చిత్తూరుజిల్లా - 517112(రుణగ్రహీత)
2) ఎం.వినాయకి, భర్త ఎం.మనోహర్, డి.నెం.37-88, ఊట్లవారిపల్లి, పాకాల, చిత్తూరు జిల్లా - 517112(గ్యారంటారు)
3) ఎం.కోటేశ్వరి, తండ్రి శరవణన్, డి.నెం.16, 29వ వీధి, సి-సెక్టార్, శివశక్తి నగర్, రైల్వే కార్ షెడ్ కాంప్లెక్స్, తిరువళ్ళూరు, తమిళనాడు - 600019(గ్యారంటారు)
4) శరవణం రాజి, తండ్రి రాజి, డి.నెం.2/244, కరుమారియమ్మ కోయిల్ వీధి, మెట్టు కాలనీ, పోతూరు, పమ్మదుకుళం పోస్ట్, అత్తివాకం, తిరువళ్లూరు, తమిళనాడు - 600052 (గ్యారంటారు)
5) ఎం.దొరస్వామి నాయుడు, తండ్రి మునస్వామి నాయుడు, డి.నెం.37-88, ఊట్లవారి పల్లి, పాకాల, చిత్తూరుజిల్లా - 517112 (గ్యారంటారు)

సర్/ మేడమ్,

విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువు కొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయిపడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు : ఎం.మనోహర్ అనే మనోహర్ నాయుడు & ఎం.దొరస్వామినాయుడు గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన

సూచిక : ఋణ ఒప్పందం నెం. CHTORTF1511300006

1.ఇందుమూలముగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" తేది 09.11.2022న సి.పి.నెం.69-76 ఆఫ్ 2022 లోని ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్" గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికెట్ ఇన్ కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది. దీని రిజిస్టర్ కార్యాలయం: శ్రీ టవర్స్ ఫ్లాట్ నెం.14ఎ, దక్షిణ దిశ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై -600032 మరియు పరిపాలనా కార్యాలయం 6వ అంతస్తు (లెవల్2) బిల్డింగ్‌నెం. క్యూ2 ఔరమ్ క్యూ పార్క్, జెన్4/1, టిటిసి, థానే, బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి- 400710 మరియు వారి జోనల్ / బ్రాంచ్ కార్యాలయం: డి.నెం.11/458, వేల్కూరు కాంప్లెక్స్, ఓటికె.రోడ్డు, చిత్తూరు జిల్లా - 517001 వారు దిగువ విధంగా నోటీసు జారీ చేసినారు.

2.సెక్యూర్డ్ ఋణదాత- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద తేది: 11.09.2025 న జారీ చేసిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది: 11.09.2025 నాటికి బకాయి రూ.44,94,780/- (నలభై నాలుగు లక్షల తొంభై నాలుగు వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ/ ఖర్చులు మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితి లోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్ మెంట్) నిబంధనలలోని నిబంధన 8తో చదువుకొనేటీ సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తు లను తేది:06.01.2026న లాంఛనంగా స్వాధీనం చేసుకొనిరి మరియు చట్టంలోని సెక్షన్-14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో తేది: 21.01.2026న భౌతికంగా స్వాధీనం చేసుకొనిరి.

కావున శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెల్లించాల్సిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ, ఖర్చులు, వ్యయాలలతో సహా విక్రయ ప్రకటన ప్రచురితమయ్యే లోపు చెల్లించిన యెడల విక్రయానికి సంబంధించిన ఎటువంటి చర్యలు తీసుకోకుండా రుణగ్రహీత చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద తమ యొక్క ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం కేటాయించడమైనదని గమనించగలరు. మీరు ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 30 రోజులలోపు బకాయి మొత్తం చెల్లించడంతో విఫలమైనా లేక విస్మరించినా దిగువ సంతకం దారు బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించడం మినహా ఎటువంటి ప్రత్యామ్నాయ చర్యలు ఉండవని గమనించగలరు. అది కూడా మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి బకాయిలను రాబట్టుకునేందుకు పైన తెలిపిన రుణసౌకర్యానికి సంబంధించి మాత్రమే చెల్లించాలి.

ఈ ఉద్దేశిత అమ్మకం ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్),2002 లోని రూల్ 8(6) విరుద్ధంగా జారీ చేయబడినది.

ఈ ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న హక్కులు మరియు నివారణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినది.

స్థిరాస్తి వివరములు:-

పాపర్టీ హోల్డరు పేరు:- ఎం.మనోహర్ అనే మనోహర్‌నాయుడు & ఎం.దొరస్వామి నాయుడు యొక్క పత్రంనెం.2625/2015 : చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, పాకాల సబ్ జిల్లా, పాకాల మండలం, ఉప్పరపల్లి పంచాయతీ, పాకాల గ్రామ లెక్కదాఖలా, సర్వేనెం.2185 లో ఎ.0.15 సెంట్లు మరియు ఇందున ఎ.0.05 1/2 సెంట్లు స్థలంలో నిర్మించిన డి.నెం.37-88 గల బిల్డింగ్. హద్దులు: తూర్పు: పి.ఆంజనేయరెడ్డి ఇల్లు, పడమర: సిద్ధలింగంశెట్టి ఖాళీ స్థలం, ఉత్తరం: వెంకట్రామానాయుడు ఖాళీ స్థలం, దక్షిణం: దామలచెరువు -నేంద్ర గుంట రోడ్డు. ఈ హద్దుల మధ్య స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 31అ. లేదా 9.44 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 67అ. లేదా 20.42 మీ. వెరశి 2077 చ.అ. లేదా 231 చ.గ. ఖాళీ స్థలం మరియు ఇందున నిర్మించిన ఆర్.సి.సి. బిల్డింగ్‌కు కొలతలు: తూర్పు నుండి పడమర: 26అ. లేదా7.92 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 50అ. లేదా 15.25 మీ. వెరశి 1300 చ.అ. అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలం 86 అర్‌ఎఫ్‌టి లోని కాంపౌండ్ గోడతో సహా.

ప్రదేశం: చిత్తూరు
తేది: 02.02.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము : శ్రీకాళహస్తి

భౌతిక స్వాధీనతా ప్రకటన (రూల్8(3) ప్రకారం)

(సర్ఫేసి చట్టంలోని 13(4) ప్రకారం స్థిరాస్తి యొక్క భౌతిక స్వాధీనత)

రిఫరెన్స్ రుణఖాతానెం.SKLT1TF1806300001

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించు టకు రిజిస్టరు కాబడి వారి రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీ ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారము లను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని డి.03.02.2026న భౌతికంగా స్వాధీనం చేసుకోవడ మైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) అదపాల మహేష్, తండ్రి కుప్పయ్య, డి.నెం.2-726, కొండమిట్ట, శ్రీకాళహస్తి, చిత్తూరు జిల్లా - 517644
2) ఎ.కుప్పయ్య, తండ్రి చెంచయ్య డి.నెం.2-726, కొండమిట్ట, శ్రీకాళహస్తి, చిత్తూరు జిల్లా - 517644
3) ఆర్.సూర్యకుమార్, తండ్రి సి.ఎస్.రుక్మాంగదన్, డి.నెం.4/601, కార్ వీధి, శ్రీకాళహస్తి, చిత్తూరు జిల్లా - 517644

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.70,09,300/- (డెబ్బై లక్షల తొమ్మిది వేల మూడు వందల రూపాయలు మాత్రమే).
రుణ ఖాతా నెంబరు : SKLT1TF1806300001
డిమాండ్ నోటీసు తేది: 17.11.2023

స్థిరాస్తుల వివరములు:-

చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, శ్రీకాళహస్తి సబ్ జిల్లా, శ్రీకాళహస్తి టౌన్ మరియు మున్సిపాలిటీ, కొండమిట్ట వీధి, పాత వార్డునెం.2, పాత ఇంటి నెం.2-440, అసెస్‌మెంట్ నెం2593, కొత్త డి.నెం.2-726 హద్దులు:తూర్పు: రాజావీధి (రోడ్డు), మరియు శ్రీమతి పులి మోహన రూప ఇల్లు పడమర : వెంకటసుబ్బయ్య ఇల్లు, ఉత్తరం: పసుపులేటి అంకయ్య ఇల్లు, దక్షిణం: అదపాల రామమూర్తి ఇల్లు. స్థలానికి కొలతలు: ఐటం నెం.1: తూర్పు నుండి పడమర: 33అ.మరియు ఉత్తరం నుండి దక్షిణం: 11అ. వెరశి 363 చ.అ. ఐటం నెం.2: తూర్పు నుండి పడమర: 41అ.మరియు ఉత్తరం నుండి దక్షిణం: 35అ. వెరశి 1435చ.అ. పై రెండు ఐటంల యొక్క పూర్తి విస్తీర్ణం 1798చ.అ. లేదా 199.97 చ.గ. మరియు ఇందున నిర్మించిన ఆర్.సి.సి. బిల్డింగ్‌అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లు అన్ని అనుబంధాలతో...

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి భౌతికంగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ SFL వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: శ్రీకాళహస్తి
తేది: 03.02.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478,4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.8-3, 1వ అంతస్తు, పోడా కాంప్లెక్స్, ఎదురుగా, రాజా వీధి, వెంకటగిరి మండలం, నెల్లూరుజిల్లా

భౌతిక స్వాధీనతా ప్రకటన (రూల్8(3) ప్రకారం)

(సర్ఫేసి చట్టం లోని 13(4) ప్రకారం స్థిరాస్తి యొక్క భౌతిక స్వాధీనత)

గమనిక: "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" చెన్నైలోని ఎన్‌సిఎల్‌టి యొక్క ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనమైనది మరియు ఆ తరువాత "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున 30.11.2022 నాటి పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ప్రకారం 30.11.2022 నుండి " శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(సదరు చట్టం)లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (సదరు రూల్స్) యొక్క రూల్3తో చదువుకోవాల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(ఎస్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్‌నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలో వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున (ఎస్‌ఎఫ్‌ఎల్) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు, గౌరవనీయ చీఫ్ మెట్రోపాలిటన్ - కమ్-ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, నెల్లూరు వారి ఉత్తర్వుల మేరకు సదరు చట్టంలోని సెక్షన్ 14 యొక్క నిబంధనలను అనుసరించి దిగువ పేర్కొన్న తనఖా ఆస్తులను 03.02.2026న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఇందు మూలముగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) మన్నేపల్లి క్రిష్ణయ్య, తండ్రి లేట్ చిన్నరమణయ్య, డి.నెం.5-20, దొమ్మరపాళెం, ఎన్‌టీఆర్ కాలనీ, వెంకటగిరి టౌన్ నెల్లూరు జిల్లా - 524132
2) మన్నేపల్లి చంద్రమ్మ, భర్త ఉప్పల నరసింహులు, దొమ్మరపాళెం, ఎన్‌టీఆర్ కాలనీ, వెంకటగిరి టౌన్ నెల్లూరు జిల్లా - 524132
3) కదవ వెంకటేశ్వర్లు, తండ్రి కదవ సుబ్బయ్య, డి.నెం.11-299, రాణిపేట, వెంకటగిరి టౌన్, నెల్లూరు జిల్లా - 524132

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.1,08,37,600/- (ఒక కోటి ఎనిమిది లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)
రుణఖాతా నెం.VENKGTF1903230001 డిమాండ్ నోటీసు తేది: 07.10.2022

స్థిరాస్తుల వివరములు:-

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వెంకటగిరి సబ్ జిల్లా, వెంకటగిరి టౌన్ & మున్సిపాలిటీ పెరియవరం గ్రామలెక్కదాఖలా సర్వేనెం.108/8, దొమ్మరపాళెం, డి.నెం.5-33కు పడమరవైపునున్న ఖాళీస్థలం హద్దులు: తూర్పు: డి.నెం.5-33 గల నలపాక్షి వెంకటమ్మ ఇల్లు, పడమర: తండ్రి ఖాళీ స్థలం, ఉత్తరం:రోడ్డు, దక్షిణం: మన్నేపల్లిచంద్రమ్మ ఇల్లు. ఈ హద్దుల మధ్య ఎ.0.12.33 సెంట్లు లేదా 608.64 చ.గ. లేదా 508.83చ.మీ. లేదా 76.08 అంకణముల ఖాళీ స్థలంమాత్రమే

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి భౌతికంగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: వెంకటగిరి
తేది: 03.02.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

17న శాప్ లీగ్ చదరంగం పోటీలు

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)- 2026 లీగ్ పోటీల్లో భాగంగా తిరుపతి వేదికగా జిల్లా స్థాయి చదరంగం పోటీలు జరుగనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అండర్- 13, 15, 17, 19 విభాగాల్లో పోటీలు జరగనున్నాయని, జిల్లా క్రీడాకారులే అర్హులని అందులో తెలిపారు. క్రీడాకారులు యాప్‌లో ప్లేయర్ రిజిస్ట్రేషన్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతి IIT, IISERకేంద్ర ప్రభుత్వవిద్యాసంస్థల దగ్గరలో ఫైనల్అప్రూవ్డ్ గల ప్లాట్లు అతి తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్. 9966262221/9502774175.

JOBS

Wanted Female Hostel Incharges Qualification any Degree. Age Limit: 25 to 45 Years. Salary upto: 15,000/- working Location: Master Minds College, Tirupati. Contact: 89781 80843.

హోటల్ సునీల్‌కృష్ణ - తిరుపతి నందు పనిచేయుటకు అకౌంట్స్ మేనేజర్ (Tally), రూమ్‌బాయ్స్ కావలెను ✆ 8099980999, 8886602345.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులు పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ నర్సులు కావలెను. జీ.20k. ✆ 81216 31212, 89775 45749

బజాజ్ ఎలక్ట్రానిక్స్, TPTలో ప్యాకింగ్ హెల్పర్స్, వెయిట్ లిఫ్టింగ్, బాయ్స్. జీ 13K, హౌస్ కీ.(F)జీ. 9.5K, సె.గార్డ్స్ జీ. 12K. 9989139239, 8179196300.

తిరుపతిలో ఒక CBSE స్కూల్‌లో అర్హత కలిగిన ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, రిసెప్షనిస్ట్ & టెలీకాలర్లు (స్త్రీ/ పు) కావలెను. ఏదైనా డిగ్రీ చదివిన మంచి కమ్యునికేషన్ నైపుణ్యాలు (తెలుగు, ఇంగ్లీష్, హిందీ, కన్నడ, తమిళ్) ఉన్నవారు అలానే గర్ల్స్ హాస్టల్ వార్డన్ కొరకు (లేడీస్) దరఖాస్తు చేసుకోవచ్చు. టైమింగ్స్: ఫుల్‌టైమ్. జీతం పని ఆధారంగా ఉంటుంది. సం: 63019 59921, 63019 59922. E-mail ID: hrvsstpt@gmail.com

కారు డ్రైవర్ తిరుపతిలో 3 స్టార్ హోటల్ కోసం పనిచేయుటకు కావలెను. Cont: 9000095333.

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ F/M కావలెను. ఇంటర్నేషనల్ మ్యాట్రిమోనియల్ కన్సల్టెన్సీ తిరుపతి బ్రాంచ్ కొరకు. 9866698833, 9885528453.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

శ్రీవారి సేవలో సినీ దర్శకుడు

శ్రీవారి ఆలయం ఎదుట సినీ దర్శకుడు వశిష్ట కుటుంబం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని విశ్వంభర చిత్ర దర్శకుడు ఎం. వశిష్ట గురువారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారి మూలమూర్తిని కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

కలెక్టర్‌కు వినతి

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: జిల్లాలో వడ్రంగి కార్మికులకు వర్క్ షెడ్లు ఏర్పాటు చేసేందుకు పది ఎకరాల భూమి కేటాయించాలని ఆ సంఘం నాయకులు కోరారు. గురువారం కలెక్టర్ వెంకటేశ్వర్‌ను బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల సతీష్ కుమార్, సంయుక్త కార్యదర్శి వెంకటాద్రి యాదవ్ కలిసి వినతి పత్రం అందజేశారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తే సత్ఫలితాలు వస్తాయని సంస్కృత వర్సిటీ వీసీ ఆచార్య జీఎస్ఆర్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అఖిలభారత సంస్కృత విద్యార్థుల ప్రతిభ పోటీల్లో రెండో రోజు ఆయన విద్యార్థుల ప్రదర్శనను తిలకించి మాట్లాడారు. 10 అంశాల్లో పోటీపడుతూ ప్రదర్శనలు ఇస్తున్నారు. కోఆర్డినేటర్లు భరత్ భూషణ్ రత్, ప్రదీప్ కుమార్ భాగ్ పాల్గొన్నారు.

శ్రీవారి ప్రసాదంపై రాజకీయ కుట్రలు ఆపాలి: ఎంపీ

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: తితిదే పవిత్రత దెబ్బతీసేలా, శ్రీవారి ప్రసాదంపై జరుగుతున్న రాజకీయ కుట్రలకు అడ్డుకట్ట వేయాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గురువారం ఓ ప్రకటనలో కోరారు. తిరుమలను రాజకీయ రణక్షేత్రంగా మార్చడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వివాదంలో ఉన్న భోలే బాబా, ప్రీమియర్ డెయిరీలు గత తెదేపా ప్రభుత్వ హయాం నుంచే నెయ్యి సరఫరా చేస్తున్నాయని అందులో చెప్పారు. వైకాపా హయాంలో సిండికేట్‌ను అరికట్టి, పారదర్శకమైన టెండర్ విధానం అమలు చేశామన్నారు.

చర్చిస్తున్న మేయర్ డా. శిరీష, కమిషనర్ మౌర్య

నగర ప్రజలపై భారం లేని బడ్జెట్

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి ప్రజలపై భారం లేకుండా వనరుల సాధన కోసం కృషి చేసి నగరాన్ని అభివృద్ధి చేయాలని మేయర్ డా. శిరీష అధికారులకు సూచించారు. తిరుపతి నగరపాలక సంస్థ ముసాయిదా బడ్జెట్‌పై కమిషనర్ ఎన్.మౌర్యతో కలిసి మేయర్ అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన చేసినట్లు కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. గతేడాది లోపాలు సరిచేసుకుంటూ.. ఈ ఏడాది పద్దు రూపొందించాలని, గడిచిన ఆర్థిక సంవత్సరంలో కౌన్సిల్ ఆమోదించిన ప్రాధాన్యతా క్రమంలో నిధుల ఖర్చు వినియోగంపై చర్చించారు. శ్రీవారి భక్తుల రాకపోకలు అధికంగా ఉండే నగరం కాబట్టి తితిదే సేవలు, అవకాశాలు ఉపయోగించుకునే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరాల విస్తరణ, అభివృద్ధి కోసం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని తిరుపతికి వర్తించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉపమేయర్ ఆర్సీ మునికృష్ణ, అదనపు కమిషనర్ శారదా దేవి, ఉప కమిషనర్ అమరయ్య, ఎస్ఈ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

తితిదే నిర్ణయం.. రహదారులకు మహర్దశ

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: నగరంలోని ప్రధాన రహదారుల రూపురేఖలు మారిపోనున్నాయి. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు వినియోగించే రహదారుల నిర్వహణ బాధ్యతలు తితిదే స్వీకరించింది. దీంతో పాటు పలు కొత్త రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించింది. ఫలితంగా నగర, శివారు ప్రాంతాలు, చుట్టు పక్కల పుణ్యక్షేత్రాలకు రాకపోకలు సాగించే రోడ్లు మెరుగుపడనున్నాయి. అలాగే కార్యాలయాలకు వెళ్లే రోడ్లు బాగుపడున్నాయి.

నిర్మాణానికి నిధులు.. నిర్వహణ బాధ్యతలు

చెర్లోపల్లె కూడలి నుంచి వకుళమాత ఆలయం సమీపం వరకు నిర్మిస్తున్న 80 అడుగుల రోడ్డు

కొత్తగా నిర్మిస్తున్న రహదారులు సైతం

2022 సెప్టెంబరులో తితిదే 4 రోడ్ల విస్తరణ, ఓ కొత్త రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతి పొందింది. అప్పటి తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి తితిదే పాలకమండలి ఛైర్మన్‌గా ఉండి. . తితిదే నిధులు నీళ్లప్రాయంగా ఖర్చు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణ జరుగుతున్న తరుణంలో విస్తరణ పనులు ఆగాయి. అయితే ఆ పనులు 50 శాతం పూర్తి చేసి ఉండడంతో.. వాటిని కొనసాగించాలని తాజా పాలక మండలి తీర్మానించింది. 2027 జూన్ వరకు రోడ్ల నిర్వహణ చేపడతారు. అదనపు నిధులు మంజూరుపై ప్రతిపాదనలు 2025 మే, అక్టోబర్ సమావేశాల్లో తిరస్కరించి డిసెంబరు 16న జరిగిన పాలకమండలి సమావేశంలో ఆమోదించారు.

తాజాగా సుముఖత

తిరుపతి నగరంలోని 9 రోడ్ల నిర్వహణ బాధ్యతల్ని 1990 ఏప్రిల్‌లో తితిదే స్వీకరించింది. ఆర్థిక భారమంటూ 2020లో తితిదే ఆ బాధ్యతల నుంచి తప్పుకుంది. ఏళ్ల తరబడి స్థానికుల నుంచి వ్యతిరేకత రావడంతో 2022 సెప్టెంబర్‌లో అప్పటి పాలకమండలి నిర్వహణ బాధ్యతలు చేపడతామని ప్రకటించింది. అయితే మూడేళ్ల పాటు కార్యరూపం దాల్చకపోవడంతో నగరపాలక సంస్థ అధీనంలో ఉండేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పాత రహదారులతో పాటు మరో తొమ్మిది రహదారులను తితిదే అధీనంలోకి తీసుకుంది. ఇందులోని ఐదు రోడ్లు నగర శివారు ప్రాంతాలను కలుపుతుండటంతో వాటి విస్తరణకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తోంది.

నిర్వహణ చేపట్టే రహదారులివే..

ఓరియంటల్ కళాశాల కూడలి- నంది సర్కిల్, అలిపిరి- నంది సర్కిల్, రాయలచెరువు రోడ్డు - చిత్తూరు రోడ్డు, ఖాదీకాలనీ - అన్నారావు సర్కిల్- వినాయకనగర్, తిరుచానూరు- అర్బన్‌హాట్ మార్కెట్‌యార్డు, తిరుచానూరు మార్కెట్‌యార్డు- అన్నమయ్య కూడలి, పాత అలిపిరి రోడ్డు, గోవిందరాజు సత్రాలు- అన్నమయ్య మార్గం, పాత మున్సిపల్ కార్యాలయం- చెర్లోపల్లె కూడలి, చంద్రగిరి- శ్రీనివాస మంగాపురం, లీలామహల్ రోడ్డు, రేణిగుంట రోడ్డు, నారాయణాద్రి ఆసుపత్రి- తిరుచానూరు

పలు రోడ్లకు నిధుల వరద

రూ. 18 కోట్లతో నారాయణాద్రి ఆసుపత్రి కూడలి- తిరుచానూరు రహదారి నాలుగు వరసలుగా అభివృద్ధి. రూ. 20 కోట్లతో ఆర్టీవో కార్యాలయం కూడలి- పద్మావతి ఫ్లోర్ మిల్లు వరకు 80 అడుగుల మేర విస్తరణ. తాగునీటి పైప్‌లైన్ మార్చేందుకు రూ.2.80 కోట్లు కేటాయింపు. రూ. 25 కోట్లతో చెర్లోపల్లె కూడలి- మంగాపురం వరకు రోడ్డును నాలుగు వరుసలుగా విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు. రేణిగుంట రోడ్డులో 1.4 కి.మీ పెండింగ్ రోడ్డుకు రూ. 4 కోట్లు కేటాయించారు. రూ. 30 కోట్లతో వకుళమాత ఆలయం నుంచి చెర్లోపల్లె వరకు రహదారి నిర్మాణం. ఈ పనులు 90 శాతం పూర్తి చేశారు.

మాట్లాడుతున్న కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ సభ్యులు

8న ప్రపంచ కమ్మ మహానాడు

తిరుపతి(భవానీనగర్): తమిళనాడులోని కాంచీపురం జిల్లా శ్రీపెరంబదూర్ తాలూకా సేతుమంగళంలో ఫిబ్రవరి 8న కమ్మ గ్లోబల్ ఫెడరేషన్.. ప్రపంచ కమ్మ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఆ ఫెడరేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జి సూర్యదేవరలత తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. కమ్మ వారి ఐక్యతకోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామన్నారు. 2024లో హైదరాబాద్‌లో మొదటి మహానాడు జరిగిందని తర్వాత చేపడుతున్న ఈ సభ జరుగుతుందని తిరుపతి పరిసర వాసులంతా తరలి రావాలని పిలుపునిచ్చారు. మోహన్ చౌదరి, ఆర్.ఎస్ చౌదరి, యాచంద్ర చౌదరి పాల్గొన్నారు.

కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: లైంగిక వేధింపులకు గురై ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ యువజన విభాగం నగర అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్యను నిరసిస్తూ బస్టాండ్ కూడలిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కుమార్, త్రినాథ్, సాయి, వినోద్ ఉన్నారు.

సమస్యలు తీర్చడమే ధ్యేయం

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: చంద్రగిరి నియోజకవర్గంలో సమస్యలు లేని గ్రామాలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. గురువారం మండలంలోని సొరకాయలపాల్యం, వెంకటరామాపురం, కేకేవీపురం పంచాయతీల్లో 'మీ గ్రామానికి.. మీ పులివర్తి నాని' కార్యక్రమాన్ని నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, సింగల్ విండో ఛైర్మన్ జనార్దన్ చౌదరి, నాయకులు ఉమాపతి నాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్, చంగయ్య, రాఘవేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతికే తలమానికంగా అవిలాల ట్యాంక్‌బండ్

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: అవిలాల చెరువును నగరానికే తలమానికంగా అద్భుతమైన పర్యావరణ హిత పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి తెలిపారు. చెరువును ఆయన గురువారం తుడా వీసీ గోవిందరావు, అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో చెరువుల నగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. పేరూరు చెరువు నుంచి నీటిని తరలిస్తామని, తద్వారా తిరుపతిలో భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. వర్షాకాలం లోపు కీలక పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. చెరువు పరిసరాలను 'గ్రీన్ బెల్ట్'గా అభివృద్ధి చేయాలని సూచించారు. పిల్లల ఆట స్థలం, వ్యాయామశాల ఏర్పాటుకు చేయాలన్నారు. ఆర్డీవో రామ్మోహన్, తహసీల్దార్ జనార్దన్ రాజు, తుడా కార్యదర్శి డా. యన్.వి.శ్రీకాంత్ బాబు, ఎస్ఈ రవీంద్రయ్య పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న తుడా ఛైర్మన్ సి. దివాకర్ రెడ్డి, వీసీ గోవిందరావు

కవుల నిలయం తిరుక్షేత్రం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: తిరుపతి పుణ్యక్షేత్రంలో కవులకు కొదవలేదని, యువ రచయితలు ఏటా పెరుగుతూ ఉన్నారని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. స్థానిక నెహ్రూ మున్సిపల్ క్రీడా మైదానంలో జరుగుతున్న 18వ తిరుపతి పుస్తక మహోత్సవ ప్రదర్శనశాలకు సందర్శకుల తాకిడి బాగా పెరుగుతోంది. గురువారం సాయంత్రం కెఎంఎం విద్యాసంస్థల అధినేత సాకే శ్రీనివాసులు రచించిన, తిమ్మావజ్జల ప్రభ కుమార్ ఆంగ్ల అనువాదం, మధురాంతకం నరేంద్ర రచించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ ప్రసిద్ధ రచయిత డాక్టర్ మధురాంతకం నరేంద్ర మాట్లాడారు. ప్రదర్శనశాల కన్వీనర్ నడింపల్లి సత్యనారాయణ రాజు తిరుపతి రచయితలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించారు. అతన్ని రచయితలు సన్మానించారు.

ఉన్నత విద్య పునర్నిర్మాణంతోనే దేశ ఆర్థిక పటిష్ఠత

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: దేశం పారిశ్రామికంగా రాణించాలంటే ఉన్నత విద్యలో సాంకేతిక పరిజ్ఞానం అవసరమని యూజీసీ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అవిచల్ రాజ్‌కపూర్ అన్నారు. గురువారం వర్సిటీలో జాతీయ విద్యా విధానం -2020, 'ఉన్నత విద్య మారుతున్న దృశ్యం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు పెరగాలన్నారు. వర్సిటీ వీసీ ఆచార్య నరసింగరావు, రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు పాల్గొన్నారు. • **తిరుపతి(మహిళా వర్సిటీ):** శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో శుక్రవారం యూజీసీ ఆధ్వర్యంలో 'వికాస్-26' జోనల్ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు యూజీసీ సంయుక్త కార్యదర్శి అవిచల్ రాజ్ కపూర్ తెలిపారు. గురువారం వర్సిటీలో ఆయన సదస్సు వివరాలు వెల్లడించారు.

యూజీసీ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అవిచల్ రాజ్ కపూర్‌ను సన్మానిస్తున్న ఎస్వీయూ వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్

స్త్రీశక్తి రద్దీకి అనుగుణంగా కొత్త ఈ-బస్సులు

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుగుణంగా ఈ-బస్సులు జూన్, జులైలో రాబోతున్నాయని ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూలనాగరాజు పేర్కొన్నారు. గురువారం అనంతపురం జిల్లా ప్రజారవాణా అధికారి కార్యాలయ నూతన భవన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. సీఎం చొరవతో 750 కొత్త బస్సులు వస్తున్నాయని కడప జోన్ పరిధి అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలో 250 బస్సులు కొత్తవి వస్తున్నాయన్నారు. ఇందులో ఎక్కువగా తిరుపతికి కేటాయిస్తారన్నారు.

IN THE COURT OF THE III rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE: TIRUPATI
O.S. No. 146 of 2024

State Bank of India, RASMECC & SARC, Tirupati Rep. by its Chief Manager ..Plaintiff
-Versus-
1.M/s. SAILU FASHIONS Proprietor Smt.B.Sailaja,
2.Sri. B.Seshadrinath, S/o Sri.B.Srinivasulu ..Defendants
SUMMONS TO DEFENDANTS No 1 and 2

To
1.M/s. SAILU FASHIONS Proprietor, Smt.B.Sailaja, W/o Sri. B.Seshadrinath, D.No.10-209, G.M.Street, Renigunta, Tirupati (Dist) Pin: 517 520
2.Sri. B.Seshadrinath, S/o Sri.B.Srinivasulu, Residing at D.No.14-617, 6th Line, Panchali Nagar, Oxford School Road, Renigunta, Tirupati District Pin-517 520

Please take summons that the above suit filed by the plaintiff for recovery of loan amount against Defendants and the matter is posted to 12-02-2026 for your appearance either in person or through your counsel at about 10.30 a.m. in the above court. In the event of your absence, the matter will be decided exparte.

N.SUBRAMANYAM
ADVOCATE, TIRUPATI

కళాశాలలో తల్లిదండ్రుల దినోత్సవం

నారాయణవనం, న్యూస్‌టుడే: సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల రజతోత్సవాల్లో భాగంగా 9వ రోజు తల్లిదండ్రుల దినోత్సవం నిర్వహించారు. గురువారం కళాశాల ఆడిటోరియంలో తల్లిదండ్రులు, విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. జొన్నవిత్తుల వేంకటరామశర్మ విద్యార్థి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో సనాతన ధర్మం పాత్ర అనే అంశంపై ప్రవచనాలు చేశారు. కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఛైర్మన్ డా.అశోకరాజు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అనంతపురం జేఎన్టీయూ అకడమిక్ ఆడిట్ డైరెక్టర్ ప్రొ. దుర్గాప్రసాద్, కళాశాల ప్రిన్సిపాళ్లు మధు, జనార్దన్ రాజు పాల్గొన్నారు.

జొన్నవిత్తుల వేంకటరామ శర్మను సన్మానిస్తున్న ఛైర్మన్ డా.అశోకరాజు

వెండి వస్తువుల కొనుగోలుపై తగ్గింపు

తిరుపతి(బైరాగిపట్టెడ): ఫిబ్రవరి 15వ తేదీ వరకు జీఆర్‌టీ జ్యువెలర్స్ సిల్వర్ కలెక్షన్ ఎగ్జిబిషన్ అండ్ సేల్, స్టైలిష్ సిల్వర్ ఆభరణాలు, సొగసైన డిన్నర్ సెట్లు, ఇతర విస్తృత శ్రేణి వెండి వస్తువులను అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో తమ కంపెనీల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వస్తువుల కొనుగోలుపై తగ్గింపు ఉందని పేర్కొన్నారు.

ఉచిత గురుకుల శిక్షణకు రిజిస్ట్రేషన్

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల పది విద్యార్థులకు సువర్ణావకాశం. 'సూపర్ -60' పేరిట ఉచిత గురుకుల శిక్షణ కోసం పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీలోపు గడువు ఉందన్నారు. పలు పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తామని వివరించారు. అభయ సీసీఎల్, సాధికారత ప్రాంగణం, శ్రీ సత్యసాయి సేవా క్షేత్రం, ఎస్ఆర్ఐటి ఎదురుగా రోటరీపురం, అనంతపురం వద్ద సంప్రదించాలని కోరారు.

అపోలో ఛైర్మన్ పుట్టినరోజు వేడుకలు

తిరుపతి(వైద్యవిభాగం): అపోలో సంస్థల ఛైర్మన్ ప్రతాప్ సి. రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం తిరుపతిలో ఘనంగా జరిగారు. ఏపీ హ్యూమన్ రైట్స్ సంస్థ అధ్యక్షులు ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో రుయా హాస్పిటల్ వద్ద కేకు కోశారు. సహాయకులకు అన్నదానం చేశారు. విద్యార్థులకు రాత పుస్తకాలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కేశవులు, దేవరాజ్, నాయుడు పాల్గొన్నారు.

ఫైనల్స్‌కు మహిళా వర్సిటీ విద్యార్థినులు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: క్వాంటం హ్యాలీ హకథాన్-2025లో భాగంగా గురువారం శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో నిర్వహించిన సెమీ ఫైనల్స్‌లో విద్యార్థులు పాల్గొన్నారు. 20 బృందాలను ఫైనల్‌కు ఎంపిక చేశారు. ఇందులో పద్మావతీ మహిళా వర్సిటీకి చెందిన క్యూరీ బృందం చోటు దక్కించుకుంది. ఈ నెల 6, 7 తేదీలలో విజయవాడలో జరిగే ఫైనల్‌కు ఆరుగురు విద్యార్థులు, ఇద్దరు అధ్యాపకులు హాజరుకానున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి చెక్కులను గురువారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణీ చేశారు. నగరంలోని ఆరుగురికి రూ.7,79,987 విలువ గల చెక్కులను అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వరికుంట్ల నారాయణ, గంగమ్మగుడి పాలకమండలి ఛైర్మన్ మహేష్ యాదవ్, కొండా రాజమోహన్, రమేష్ నాయుడు, మధు రాయల్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కోడూరు బాలసుబ్రహ్మణ్యం

'తప్పులకు శిక్ష అనుభవిస్తారు'

తిరుపతి(భవానీనగర్) న్యూస్‌టుడే: చేసిన తప్పిదాలను అంగీకరించి ప్రజల ముందుకొచ్చి మాజీ సీఎం జగన్ క్షమాపణ కోరాలని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. జంగిల్ రాజ్యం జగన్ హయాంలో జరిగిందని, బాబాయి హత్య, డాక్టర్ సుధాకర్‌పై హింస, నాణ్యతలేని మద్యం విక్రయాలు వంటి ఘటనలను ఆయన గుర్తు చేశారు. వైకాపా హయాంలో ఒకే సామాజిక వర్గానికి పదవులు ఇచ్చారన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి, అంబటి రాంబాబు, జోగి రమేష్ చేసిన తప్పులకు చట్టపరంగా తగిన శిక్ష అనుభవిస్తారన్నారు. సమావేశంలో తెదేపా నేతలు బుల్లెట్ రమణ, కృష్ణ యాదవ్, కరాటే చంద్ర, విశ్వనాథం తదితరులు ఉన్నారు.

'అంబటి సంస్కారవంతుడని కితాబు ఇవ్వడం విడ్డూరం'

తిరుపతి(భవానీనగర్) న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరులో పరామర్శ యాత్ర సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు సంస్కారవంతుడని కితాబు ఇవ్వడం విడ్డూరమని తిరుపతి జనసేన ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్ పేర్కొన్నారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. కాపు కులానికే అంబటి రాంబాబు మాయని మచ్చ అని ఆరోపించారు. అంబటి రాంబాబును త్రిబుల్ ఎక్స్ సబ్బుకు బ్రాండ్ అంబాసిడర్‌గా తీసుకుంటే బాగుంటుందని ఆయన ఎద్దేవా చేశారు. వైకాపా కల్తీ నెయ్యి అంశాన్ని డైవర్ట్ చేయడానికే కుల రాజకీయాలను తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. సుభాషిణి, కిశోర్, మనోజ్, సాయి దేవ్, నవీన్, లోకేష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్ రాయల్

స్వామివారికి కానుకగా పరదాలు

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుపతి నగరానికి చెందిన పరదాల మణి రెండు పరదాలు, రెండు కురాళాలను కానుకగా అందించారు. గురువారం ఉదయం నిర్వహించిన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సేవల అనంతరం ఆలయ అధికారులకు అందించారు. పరదాల మణి, ప్రత్యేకశ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భక్తులు సమర్పించిన పరదాలను ప్రదర్శిస్తున్న అధికారులు, దాతలు, అర్చకులు

మార్కెట్‌పై అవగాహన అవసరం

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: మేనేజ్‌మెంట్ విద్యార్థినులకు ఫైనాన్షియల్ మార్కెట్‌పై అవగాహన అవసరమని సీడీఎస్ఎల్ డిప్యూటీ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో గురువారం 'ఫైనాన్షియల్ మార్కెట్ లిటరసి అండ్ ఇన్వెస్ట్‌మెంట్, స్టార్టప్ అప్రోచ్' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఐఎస్ఎం శిక్షకులు రాజా, ఎంబీఏ విభాగాధిపతి కాత్యాయని పాల్గొన్నారు.

In the Court of the Principal Junior Civil Judge of Tirupat
O.S. No. 953 / 2021

Canara Bank (Formerly Syndicate Bank),Tiruchanoor Branch
Rep. by its Senior Manager ...Plaintiff
Vs
S. Sudheer & another ...Defendants
Suit Summons to the Defendants
No.1 & 2

D1) S. Sudheer S/o Sreeramulu D.No. 3-80/3, New Street, Tiruchanoor, Tirupati Rural Mandal
D2) Smt. K. Aruna W/o K. Lokanadha Reddy, D.No. 3-81/2, New Street, Tiruchanoor, Tirupati Rural Mandal

ఇందుమూలముగా మీకు తెలియజేయడం ఏమనగా! వాది అయిన బ్యాంకు తమ రుణం వసూలు నిమిత్తంపై ప్రతివాదులపై దావా దాఖలు పరచియున్నారు. గౌరవనీయ న్యాయస్థానం వారు ప్రతివాదులకు పత్రికా ముఖముగా సమన్లు ఆదేశించియున్నారు. కోర్టువారు తేది.17.2.2026న ఉదయం 10.30 గం॥లకు నేరులోగాని లేక వకీలు ద్వారా హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది. 17.02.2026
B. Ravi, Advocate, Tirupati

'జగన్‌ను రాజకీయంగా నాశనం చేయడానికే కుట్ర'

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: జగన్‌ను రాజకీయంగా నాశనం చేయడానికి చంద్రబాబు కుట్ర చేస్తున్నారని, దానిలో భాగంగానే తిరుమల లడ్డూపై విష ప్రచారం చేస్తున్నారని మాజీ తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. నగరంలోని తన నివాసంలో గురువారం అయన మీడియా సమావేశం నిర్వహించారు. పవన్ కల్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఆరోపించారు.

తెలుగు నెరవుతో మహిళా వర్సిటీ ఒప్పందం

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీలంకలో స్థిరపడిన తెలుగు ప్రజలకు తెలుగు భాష, సంస్కృతిని నేర్పించడానికి శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ తెలుగు అధ్యయన శాఖ, శ్రీకాళహస్తిలోని తెలుగు నెరవు సంస్థతో గురువారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వీసీ ఆచార్య ఉమ సమక్షంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఉష, తెలుగు నెరవు సంస్థ మేనేజింగ్ ట్రస్టీ సావెం రమేష్ ఒప్పందం పత్రాలపై సంతకాలు చేశారు. కార్యక్రమంలో డీన్ వాణి, తెలుగు శాఖాధిపతి కొలకలూరి మధుజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి తాళం.. దొంగల చేతివాటం..!

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తాళం వేసిన ఇంట్లోకి దొంగలు చొరబడి ఉన్నది ఊడ్చేశారు. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవింద వివరాల మేరకు.. శ్రీనివాసపురం పంచాయతీ సత్యసాయినగర్‌లో పయ్యావుల గీత (29) ఒంటరిగా నివసిస్తుంది. ఎంబీఏ పూర్తి ఉద్యోగాన్వేషణలో ఉన్నారు. అనారోగ్యంతో పుత్తూరులోని స్నేహితురాలు నళిని ఇంటికి జనవరి 27న వెళ్లింది. ఆస్పత్రిలో చికిత్స తర్వాత పలు ఆలయాలకు వెళ్లి గురువారం ఉదయం ఇంటికి వచ్చింది. తలుపు వద్ద పగులకొట్టిన ఆనవాళ్లు కనిపించాయి. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువాలోని రూ.30 వేల నగదు, 16 గ్రాముల బంగారు నగలు, దేవుడి గదిలోని 250 గ్రాముల వెండి వస్తువులు కనిపించలేదు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ చిన్నగోవిందు, ఎస్ఐ జ్యోతి పరిశీలించారు. నిఘా కెమెరాల్లో పరిశీలించగా ఈనెల 2న దొంగతనం జరిగినట్లు తేలింది. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో జరిమానా

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 17మందికి జరిమానా విధిస్తూ తిరుపతి ప్రత్యేక కోర్టు రెండో తరగతి ఇన్‌ఛార్జి న్యాయమూర్తి షేక్ కరీముల్లా మస్తాన్ గురువారం తీర్పు వెలువరించినట్లు కోర్టు పోలీసు శివుడు తెలిపారు. తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణాచారి పర్యవేక్షణలో వాహన తనిఖీలు నిర్వహించారు. 17 మంది వాహన చోదకులు మద్యం తాగి నడిపారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. కేసు విచారణలో నిందితులు నేరం అంగీకరించారు. వారికి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. నగరంలో ట్రాఫిక్ అంతరాయం కేసుల్లో పట్టుబడిన 22మందికి రూ.11వేల జరిమానా విధించింది.

బంగారు గొలుసు దొంగ అరెస్టు

తిరుపతి(నేరవిభాగం): మహిళ మెడలోని బంగారు గొలుసు కాజేసిన దొంగను అరెస్టు చేసినట్లు తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు తెలిపారు. గతేడాది నవంబర్ 15న కొర్లగుంటకు చెందిన లావణ్య అరుణాచలం ఆలయానికి వెళ్లి తిరుపతి ఆర్టీసీ బస్టాండుకు వచ్చింది. అక్కడ గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలోని 22 గ్రాముల బంగారు గొలుసు కాజేశారు. కేసు నమోదు చేసి నిందితుడు అన్నమయ్య జిల్లా పీలేరు మండలం వడ్డిపల్లి గ్రామానికి చెందిన బత్తెల సుధాకర్ (37)ను గురువారం అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

లక్కీడ్రా పేరుతో మోసగిస్తున్న యువకుడు..

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయం ఎదుట లక్కీడ్రా పేరుతో భక్తులను మోసగిస్తున్న యువకుడిని తిరుమల వన్‌టౌన్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఎస్ఐలు రమేష్‌బాబు, చలపతి తెలిపిన మేరకు.. హైదరాబాద్‌కు చెందిన గోలి అనిల్, సిద్దమోని నరేందర్ తిరుమలలో తితిదే నిబంధనలకు విరుద్ధంగా లక్కీడ్రా పేరుతో ఆలయం ఎదుట వాణిజ్య ప్రకటనలు చిత్రీకరించి, ఇన్‌స్టాలో పోస్ట్ చేసి ప్రచారం చేస్తున్నారు. దీనిపై తితిదే విజిలెన్స్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు గురువారం గోలి అనిల్‌ను అరెస్ట్ చేశారు. అతని నుంచి కారు స్వాధీనం చేసుకున్నారు. నరేందర్‌పై ఇప్పటికే హైదరాబాద్‌లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ తిరుపతి జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి టౌన్, మధురానగర్, డి.నెం. 18-8-56/82లో కాపురముండు ఎస్.ఆర్. మురగేషన్ గారి కుమారుడు ఎస్.ఎం.రాజేంద్రన్, సెల్ 9701540361 వారి తరఫున తెలియజేయుదం ఏమనగా!

నా క్లయింట్‌కు సంబంధించిన నెం.49, అవిలాల గ్రామ లెక్కదాఖలా, సర్వే నెం. 155, గల డాక్యుమెంట్ నెం. 6176/85, తేది. 02.09.1985 గల ఇంటి జాగా పత్రం తిరుపతి మధురా నగర్ తన ఇంటి వద్ద నుండి బస్టాండుకు ప్రయాణిస్తుండుగా తేది. 30.12.2025న దారి పోయినది. సదరు విషయమై మీ సేవా MLD01 2500614646 ద్వారా తిరుపతి అలిపిరి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగినది. సదరు డాక్యుమెంట్ దొరికినవారు నా క్లయింట్‌కు గాని, నాకు గాని తెచ్చి ఇచ్చినచో తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు కాకుండా సదరు పత్రముల ద్వారా ఎవరైనా ఏలాంటి క్రయ, విక్రయ, అగ్రిమెంట్ అడుమాన తనఖాలు చేసిన యెడల అట్టివి చట్టరీత్యా ఎంత మాత్రము చెల్లనేరవు. అట్టివారలపై నా క్లయింట్ తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు, బాధ్యులగుదురని హెచ్చరించడమైనది.

గొంది హరినాథ నాయుడు
అడ్వకేట్, డి.నెం.4-5-1245, రిజర్వాయర్ రోడ్, నియర్ ఓల్డ్ మెటర్నిటి సర్కిల్, తిరుపతి
సెల్ : 9440078339, 8179089199

రాళ్లుఇలా.. ప్రయాణమెలా..?

తిరుపతి ప్రకాశం పార్కు వెనుకవైపు సప్తగిరి కాలనీ గంగమ్మ గుడి ఆలయం వీధిలో రహదారి రాళ్లు తేలి గుంతలతో ప్రమాదకరంగా కన్పిస్తుంది. నిత్యం ఈ మార్గంలో వెళ్లే వాకర్స్ విద్యార్థులు, పాదచారులు, ద్విచక్రవాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట ఈ ప్రాంతం చిమ్మచీకటిగా ఉండటంతో ద్విచక్రవాహన చోదకులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నట్లు స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులు పర్యవేక్షించి మరమ్మతు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. - **ఈనాడు, తిరుపతి**

చువ్వలు తేలి.. ప్రమాదం పొంచి

రేణిగుంట రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద అధికలోడుతో వెళ్లిన వాహనాల కారణంగా పైకప్పు పెచ్చులూడి ప్రమాదకరంగా మారింది. ఇనుప చువ్వలు బయటికి కన్పిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. ఈ మార్గంలో వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. దీనిని నిర్లక్ష్యం చేస్తే వంతెన మరింత దెబ్బతినే ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత అధికారులు మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు. - **ఈనాడు, తిరుపతి**

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

నగదు లెక్కిస్తున్న ఆలయ అధికారులు

శ్రీ పరశురామేశ్వరుని హుండీ లెక్కింపు

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని గుడిమల్లం శ్రీ పరశురామేశ్వరస్వామి ఆలయ హుండీలను గురువారం లెక్కింపు చేపట్టారు. ఛైర్మన్ గిరినాయుడు, ఈవో రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లు, పరివార దేవతామూర్తుల హుండీలు లెక్కించారు. నెల రోజులకు సంబంధించి రూ. 4,26,757 ఆదాయం వచ్చింది. అన్నదానానికి రూ. రెండు లక్షలు సమకూరినట్లు అధికారులు వివరించారు. ఆలయ ప్రధాన అర్చకులు వంశీకృష్ణశర్మ, యోగేంద్ర పవన్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా సంకటహర హోమం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సంకటహర చతుర్థిని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంకటహర హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలోని అంజి అంజి వినాయక స్వామి ఆలయం వద్ద పూజలు జరిపారు. స్వామి వారికి విశేష అభిషేకాలు, వెండి ఉడుపులతో ప్రత్యేక అలంకరణలు చేశారు.

దక్షిణామూర్తికి విశేషాభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమేధా దక్షిణామూర్తికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. గురువారం ధూప, దీప నివేదనలు పూర్తయ్యాక భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

కలెక్టర్‌కు బ్రహ్మోత్సవ ఆహ్వానం

కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఆలయ అధికారులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌ను కాళహస్తీశ్వరాలయ అధికారులు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. గురువారం ఆయన కార్యాలయంలో ఆలయ ప్రొటోకాల్ ఏఈవో మోహన్ తీర్థ ప్రసాదాలు ఇచ్చారు.

శివరాత్రి గోడపత్రికల ఆవిష్కరణ

రేణిగుంట, న్యూస్‌టుడే: మండలంలోని వెదళ్లచెరువు గ్రామంలో వెలసిన ఓంకార జ్యోతిర్లింగేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 15న శివరాత్రి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం గోడపత్రికలు ఆవిష్కంచారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కృష్ణయ్యస్వామి, చంద్రశేఖరస్వామి, తెదేపా నాయకుడు సింగంశెట్టి సుబ్బరామయ్య, సురేంద్రరాజు ఉన్నారు.

సౌర విద్యుత్తుతో ఎన్నో సత్ఫలితాలు

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న బొజ్జల సుధీర్‌రెడ్డి, పనబాక లక్ష్మి తదితరులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సౌర విద్యుత్తు వాడకంతో ఎన్నో సత్ఫలితాలు ఉన్నాయని, ఛార్జీలు తగ్గించుకోవచ్చని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఆవరణలో ఏడు కిలోవాట్ల రూఫ్‌టాప్‌తో ఏర్పాటు చేసిన సోలార్ సిస్టమ్, ఆధునిక లాకర్లను తెదేపా తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మితో కలిసి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంకు పాలకమండలి అధ్యక్షుడు ఖాదర్‌బాషా, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, బ్యాంకు సీఈవో ధనంజయులు తదితరులు పాల్గొన్నారు..

✦ **శ్రీకాళహస్తి గ్రామీణం (ఏర్పేడు), న్యూస్‌టుడే:** శ్రీకాళహస్తి మండలం ఎంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సురక్షిత తాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు. ఇండోస్ కాఫీ వర్క్స్ పరిశ్రమ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కేంద్రాన్ని గురువారం అందుబాటులోకి తెచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు వెంకటసుబ్బారెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, ఈశ్వర్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, రమేష్‌నాయుడు ఉన్నారు.

నకిలీ పత్రాలు ఇవ్వరాదు

రేణిగుంట, న్యూస్‌టుడే: నకిలీ బీసీ ధ్రువీకరణ పత్రాలు పొందుతున్న వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకటాద్రియాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన వెంకటాపురంలో మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో నకిలీ పత్రాలు ఎక్కువగా పొందుతున్నారన్నారు.

సువర్ణం సాధ్యమయ్యేనా..!

వ్యర్థాలు తొలగించడంతో సుందరంగా కన్పిస్తున్న సువర్ణముఖి నదీ తీరం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పురాణ ప్రాశస్త్యం కలిగిన సువర్ణముఖి నది ప్రక్షాళన ప్రశ్నార్థకంగా మారుతోంది. గత పాలకులు హామీలతోనే సరిపెట్టారు. అమృత్ నిధులతో నదీ తీరం ప్రక్షాళనకు గత తెదేపా హయాంలో శిలాఫలకాన్ని కూడా వేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా నదిని శుభ్రం చేయించి హారతుల కార్యక్రమాన్ని ప్రారంభించారు తప్ప.. ఇక్కడ కలుస్తున్న వ్యర్థాలను కట్టడి చేయడంలో విఫలమయ్యారు. దీంతో సువర్ణముఖి దుర్గంధముఖిగా మారింది.

కాగితాల్లోనే నది ప్రక్షాళన

వ్యర్థాలతోనే అధ్వానం

సువర్ణముఖి నది శుభ్రత సంరక్షించుకోవాల్సిన నదీ తీరంలోని ప్రజలు, దుకాణదారులు, లాడ్జీల నిర్వాహకులు వ్యర్థాలన్నీ నదిలో పడేస్తూ రావడంతో తీరం రెండు వైపులా అధ్వానంగా మారింది. అంతేకాకుండా ఎగువ సన్నిధి వీధి పొడవునా అందరూ మురుగును నదిలో కలపడం అలవాటుగా మారిపోయింది. దీంతో స్నానఘట్టాల వద్ద నది దుర్వాసనతో పాటు పరిసరాలు మరింత అధ్వానంగా మారిపోయాయి.

బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

సువర్ణముఖి నది ప్రాభవాన్ని సంరక్షించేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ముక్కంటి ఆలయంలో ప్రారంభం కానున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు నదీ తీరం రెండు వైపులా పరిసరాలు శుభ్రం చేయడంతో పాటు ఆధ్యాత్మిక భావన శోభిల్లే విధంగా ఎరుపు, తెలుపు రంగులు వేయించారు. వీలైనంత మేర వ్యర్థాలు తొలగించారు. ఇలా తాత్కాలికంగా కాకుండా పూర్తి స్థాయిలో సువర్ణముఖి నది ప్రక్షాళన దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సంరక్షణకు చర్యలు

సువర్ణముఖి ప్రక్షాళన మా నాన్న ఆశయం. అయితే దశల వారీగా నదిని శుభ్రం చేయించడం, వ్యర్థాలు వేయకుండా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. అందులో భాగంగా ఫ్లడ్ వాల్ పొడవునా కంచె ఏర్పాటు చేయించాం. మలి విడతగా ముక్కంటి ఆలయ పరిసరాల్లోని నదిలో మురుగునీరు కలవనీయకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేయమని అధికారులను ఆదేశించాం. సువర్ణముఖి పవిత్రత సంరక్షించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

- బొజ్జల సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్యే

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి : 80085 74555
నాగలాపురం : 98854 43308
ఓబులవారిపల్లె : 99664 67525
రైల్వేకోడూరు : 97035 72572

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సమస్య: శ్రీరాంనగర్ కాలనీ ఉద్యానానికి సమీపంలో వ్యర్థాలు సక్రమంగా తొలగించడం లేదు. రోడ్లపై అలాగే ఉండిపోతున్నాయి. - **శ్రీలక్ష్మి**

సమాధానం: పరిశీలించి పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. **- దామోదరం, పారిశుద్ధ్య విభాగ అధికారి, శ్రీకాళహస్తి**

ఏర్పేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని పాపానాయుడుపేటలో స్వర్ణముఖినదికి ఆనుకుని వ్యర్థాలు నిల్వచేస్తున్నారు. దీంతో దుర్వాసన వస్తుంది. స్థానికులు, గుడిమల్లం ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. **- నారాయణ**

సమాధానం: సంబంధిత పంచాయతీ కార్యదర్శితో చర్చించి సమస్యను పరిష్కరిస్తాం. **- రమణకుమార్, డిప్యూటీ ఎంపీడీవో, ఏర్పేడు**

ఉచిత క్యాన్సర్ పరీక్షలు

రేణిగుంట, న్యూస్‌టుడే: స్థానిక పీహెచ్‌సీ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహించినట్లు మండల వైద్యాధికారి చక్రపాణి తెలిపారు. గురువారం రేణిగుంట పంచాయతీ, తారకరామానగర్ ప్రాంతాల్లో ఈ పింక్ బస్సు శిబిరాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్విమ్స్ వైద్యులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తా

శంకర్‌రెడ్డిని సన్మానిస్తున్న నేతలు

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: ఆలయాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని తెదేపా నియోజకవర్గ కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రామగిరి వాలీశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, ఈవో హేమచంద్రరావు గురువారం ఆయనకు అందించారు. కార్యక్రమంలో ముత్తుకుమారస్వామి ఆలయ ఛైర్మన్ సుబ్రహ్మణ్యంనాయుడు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్‌నాయుడు, పార్టీ మండలాధ్యక్షుడు తిరుమలరెడ్డి ఉన్నారు.

'అపహరించడం దారుణం'

రేణిగుంట, న్యూస్‌టుడే: విద్యార్థి నాయకులు అక్బర్, వినోద్‌ను కిడ్నాప్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ హరినాథ్ డిమాండ్ చేశారు. గురువారం రేణిగుంటలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేశారు. వారిని రేణిగుంట కార్యదర్శి ఈశ్వరమ్మ, రాజశేఖర్, దిలీప్‌బాషా, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భాగస్వామ్యం అవసరం

మాట్లాడుతున్న డీఎస్పీ నరసింహమూర్తి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సామాజిక సేవలో విద్యార్థులు భాగస్వాములు కావాలంటూ డీఎస్పీ నరసింహమూర్తి కోరారు. పట్టణంలోని ఆర్‌పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ సమావేశానికి గురువారం ఆయన వచ్చారు. క్రమశిక్షణతో పాటు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సమావేశంలో కమిషనర్ రమేష్‌బాబు, లీడర్ ఆఫ్ ది కోర్సు వెంకటేశ్వర్లు, హెచ్ఎం వెంకటయ్య, స్కౌట్స్ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి విజయకుమార్ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి

రేణిగుంట, న్యూస్‌టుడే: ఉద్యోగాల పేరుతో సైబర్ నేరగాళ్లు యువతను మోసం చేస్తున్నారని రేణిగుంట పట్టణ సీఐ జయచంద్ర తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ విమానాశ్రయంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కొందరు ఫోన్లు చేస్తున్నారని, తర్వాత వారి నుంచి డబ్బు వసూలు చేస్తున్నారన్నారు. అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు.

క్రీడాకారులతో ఉపాధ్యాయులు

మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ ఫెడరేషన్ సమావేశం

వరదయ్యపాళెం: విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం పెంచడానికి మ్యాజిక్ బస్ కృషి చేస్తోందని ఎంఈవో సరస్వతి అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం హెచ్ఎం రమణయ్య అధ్యక్షతన స్పోర్ట్స్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిషోర్ కుమార్, ఎంఈవో గున్నయ్య, ఎస్‌జీఎఫ్ఐ కోఆర్డినేటర్ బందిలకుమార్, మ్యాజిక్ బస్ క్లస్టర్ మేనేజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పని దినాలు పెంచాలి

రేణిగుంట, న్యూస్‌టుడే: గ్రామీణ ఉపాధి కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఎంపీడీవో కార్యాలయ ఏవో పిచ్చిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధిలేని పేదలకు పనులు కల్పించాలని కోరారు. నాయకులు హరినాథ్, ఈశ్వరమ్మ, మునిస్వామి పాల్గొన్నారు.

పరిశోధనాలయం.. అలరించే ఆహ్లాదం

తిరుపతి భారతీయ విజ్ఞాన శిక్షణ, పరిశోధన సంస్థ (ఐసర్) ముఖభాగం పచ్చదనంతో ఆహ్లాదకరంగా దర్శనమిస్తోంది. ఏర్పేడు- వెంకటగిరి ప్రధాన రహదారి ఆనుకుని వివిధ పుష్పజాతి మొక్కలు, పచ్చని గడ్డి, అందంగా ఏర్పాటు చేసిన రాళ్లు ఆకట్టుకుంటున్నాయి. అటవీప్రాంతాల నుంచి వచ్చే నీరు భూమిలోకి ఇంకేలా రాతికట్టడంతో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భజలాలను పెంపొందించేలా చర్యలు చేపట్టారు. దీంతో చుట్టూ పచ్చని తోరణం ఏర్పడింది. - **న్యూస్‌టుడే, ఏర్పేడు**

డ్రైన్లు నిర్మించండి

రేణిగుంట, న్యూస్‌టుడే: పంచాయతీలోని వడ్డిమిట్టలో డ్రైన్ల పరిస్థితి దారుణంగా ఉంది. ఇక్కడ నూతన కాల్వలు నిర్మించాల్సి ఉన్నా అధికారులు ఆ విధంగా చర్యలు తీసుకోవడం లేదు. పైగా ఇక్కడ మురుగు మొత్తం ఇలా రోడ్డుపై పారడంతో దుర్వాసన వెదజల్లుతుంది. వెంటనే సంబంధిత పంచాయతీ సిబ్బంది స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

విద్యార్థికి సర్ సీవీ రామన్ యంగ్ జీనియస్ అవార్డు

చిట్వేలి (ఓబులవారిపల్లె): మండలానికి చెందిన జ్వలిత్ చౌదరి సర్ సీవీ రామన్ యంగ్ జీనియస్ అవార్డు అందుకున్నాడు. ఇటీవల దక్షిణ భారతదేశ స్థాయిలో జరిగిన టాలెంట్ పరీక్షల్లో ప్రతిభ చూపి అవార్డుకు ఎంపికయ్యాడు. హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో సినీహీరో శ్రీకాంత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విద్యార్థికి బంగారు పతకం అందజేసి అభినందించారు.

జ్వలిత్ చౌదరికి పతకం ఇస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హీరో శ్రీకాంత్

నేడు సమీక్ష .. శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 6న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలపై అన్నీ శాఖల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వస్తున్నట్లు తెలిపారు.

దుండగులను శిక్షించాలి

సత్యవేడు: తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాకు చెందిన మహిళా న్యాయవాది స్వప్నను చంపిన వారిని అరెస్ట్ చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించి బస్టాండ్ వద్ద నిరసన చేశారు. ముని, జానయ్య, దినకరన్, మునిశేఖర్, రాజా, అఖిల, వినోద్ ఉన్నారు.

సకాలంలో సర్వే చేయండి

పుల్లంపేట, న్యూస్‌టుడే: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా స్వర్ణగ్రామ- స్వర్ణవార్డు అధికారి జీవీ నారాయణరెడ్డి అన్నారు. గురువారం పుల్లంపేట నూకలవారివీధిలో జరుగుతున్న సర్వేను తనిఖీ చేశారు. ఏవో శ్రీధర్‌రెడ్డి, 'డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.



మహిళను వేధిస్తున్న వ్యక్తి అరెస్టు

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలానికి చెందిన ఓ మహిళను వేధిస్తున్న శివ అనే వ్యక్తిని ఏర్పేడు పోలీసులు గురువారం అరెస్టు చేశారు.

జోగేష్, శశిప్రీతమ్‌లను అభినందిస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

విద్యార్థులకు ఎస్పీ అభినందనలు

తిరుపతి (నేరవిభాగం), సత్యవేడు, న్యూస్‌టుడే: ఇటీవల విశాఖపట్నంలో జరిగిన 9వ అంతర్జాతీయ కరాటే పోటీల్లో మండలంలోని ఇరుగుళం గ్రామానికి చెందిన జోగేష్, శశిప్రీతమ్‌లు స్వర్ణ, కాంస్య పతకాలు సాధించారు. గురువారం ఎస్పీ సుబ్బరాయుడు వీరిని అభినందించారు.

ఉత్సవాలకు రండి

ఏర్పేడు, న్యూస్‌టుడే: అధికారులు సమన్వయంతో పనిచేసి మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎస్పీ సుబ్బరాయుడు అన్నారు. గురువారం ఆయన ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎస్పీకి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

నిర్వీర్యం చేస్తే ఉద్యమిస్తాం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: ఉపాధి పథకంలో మహాత్మాగాంధీ పేరు తొలగించి, చట్టాన్ని నిర్వీర్యం చేస్తే ఉద్యమిస్తామని సీపీఎం నాయకులు అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఎంపీడీవో సురేంద్రనాథ్‌కు వినతిపత్రం ఇచ్చారు. నేతలు పెనగడం గురవయ్య, గంధం మణి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయండి

వరదయ్యపాళెం: కార్మిక చట్టాలను రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 12వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ సంఘాల సంయుక్త సమావేశాన్ని గురువారం వరదయ్యపాళెంలో నిర్వహించారు.

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈనెల 12న చేయనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మాదరాజు గంగాధర్ పిలుపునిచ్చారు. గురువారం ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఏపీఎండీసీ కార్యాలయం వద్ద కరపత్రాలు విడుదల చేశారు.

ఆలయ ఛైర్మన్‌గా గణేష్ నాయుడు

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని రావిళ్లవారికండ్రిగ సమీపంలో వెలసిన ఇరుకలేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్‌గా గణేష్‌నాయుడును గురువారం నియమించారు. ఆలయాభివృద్ధికి కృషిచేస్తానని ఆయన తెలిపారు.

మాట్లాడుతున్న జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర

'కల్తీ నెయ్యి వాడారనేది నిజం'

చిట్వేలి(ఓబులవారిపల్లె), న్యూస్‌టుడే: చేసిన తప్పులు తెలుస్తాయని వైకాపా భయపడుతోందని జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర అన్నారు. గురువారం చిట్వేలి జనసేన కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారని సిట్ నివేదిక చెబుతున్నా బుకాయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు నరసింహ, షేక్ రియాజ్, మన్మధ, గంగయ్య, శివ, సాయి, చక్రి, వెంకటేష్, రాజు, మణి ఉన్నారు.

ఇంటి పన్ను.. ఆన్‌లైన్‌లోనే వసూలు

రైల్వేకోడూరు: ఇంటి పన్నులు నగదు రూపంలో కాకుండా ఆన్‌లైన్ ద్వారా వసూలు చేయాలని తిరుపతి జిల్లా స్వర్ణ గ్రామ- వార్డు అధికారి, డీఎల్‌డీవో నారాయణరెడ్డి సూచించారు. పట్టణంలోని మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఆయన సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కు నోటీసులిచ్చి వివరణ తీసుకోండి

రైల్వేకోడూరు పోలీసులకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: తనపై నమోదు చేసిన లైంగిక వేధింపుల కేసును కొట్టేయాలని రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అత్యవసరంగా దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లన్నీ ఏడేళ్లలోపు జైలు శిక్షకు వీలున్న నేపథ్యంలో శ్రీధర్‌కు నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. వ్యాజ్యాన్ని పరిష్కరించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి గురువారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకుని మోసం చేశారంటూ ఓ మహిళ.. అరవ శ్రీధర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా ఎమ్మెల్యే శ్రీధర్‌పై రైల్వేకోడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. దీన్ని కొట్టేయాలని కోరుతూ శ్రీధర్.. హైకోర్టులో పిటిషన్ వేశారు. శ్రీధర్ తరఫున న్యాయవాది టి.నాగార్జునరెడ్డి వాదనలు వినిపించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
SKIT బ్రాంచ్, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(1)(క్రింద)

A/c Nos.37238861820, 37254437628

[illegible]

309/1	1.89	0.31
309/2	1.55	0.81

[illegible]

తేదీ : [illegible]
ప్రదేశం : శ్రీకాళహస్తి
సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

వైకాపాలో నిర్మాణం... కూటమిలో అనుగ్రహం

- సహకరిస్తున్న కూటమి నేతలు
- చోద్యం చూస్తున్న అధికారులు

నిర్మాణ దశలో ఉన్న ఇళ్లు

రేణిగుంట: వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన భూకబ్జాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వాగులు.. వంకలు.. శ్మశానాలు.. ఇలా ప్రభుత్వ భూములు ఎక్కడున్నా కబ్జా పర్వం సాగింది. మండలంలోని రేణిగుంట పంచాయతీకి చెందిన వైకాపా నాయకులు కూడా ఈ బాటలోనే నడిచారు.

వాగును మింగేసి..

రేణిగుంట పంచాయతీ పాలకులందరూ వైకాపా వారే. ఇందులో కొందరూ వార్డు సభ్యులు వివేకానందకాలనీ సమీపంలో ఉన్న వాగును ఆక్రమించి ఇళ్లు నిర్మించారు. వాటికి పంచాయతీ నుంచి అనుమతులు కూడా పొందారు. ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వీరి పనులకు అడ్డంకులు ఏర్పడ్డాయి. అక్కడ నిర్మాణంలో ఉన్న పనులు నిలిచిపోయాయి.

ప్రభుత్వం మారినా..

వైకాపా నేతలు కొందరు కూటమి నేతలతో జట్టు కట్టి, నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభిస్తున్నారు. గతేడాది రెవెన్యూ శాఖ వారు ఈ నిర్మాణాలపై నోటీసులు ఇచ్చినా. ఇప్పటివరకూ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అందుకు కారణం అధికార పార్టీ నాయకులే సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఒక్కొక్క ఇంటికి రూ. లక్ష ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అది కూడా వెంటనే ఇస్తే రెవెన్యూ అధికారులకు కొంత, స్థానిక నేతలకు కొంత ఇవ్వాలని చెప్పినట్లు స్థానికంగా కొందరు వార్డు సభ్యులు తెలిపారు. ఈ విషయమై తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డిని వివరణ కోరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గంజాయి కేసులో నిందితుడి అరెస్ట్

సత్యవేడు, న్యూస్‌టుడే: గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితుణ్ని గురువారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. గత డిసెంబర్‌లో రెండు కేజీల గంజాయిని తమిళనాడుకు తరలించే క్రమంలో ఉలవసేను వద్ద ఒకరు పట్టుబడగా మరొక వ్యక్తిని గురువారం పట్టుకున్నట్లు ఎస్సై సాయినాథ్ చౌదరి తెలిపారు.

ఆరుగురికి జరిమానా

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: స్థానిక జాతీయ రహదారి వద్ద ఎస్సై రాఘవేంద్ర ఆధ్వర్యంలో రెండు రోజుల కిందట నిర్వహించిన తనిఖీలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని సత్యవేడు కోర్టులో గురువారం హాజరుపరచగా.. మేజిస్ట్రేటు నాగరాజు ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రణాళికతో అభ్యాసం.. విజయానికి సోపానం

శ్రీకాళహస్తి: పదోతరగతి విద్యార్థులు ప్రణాళికలతో చదివి పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎస్.కుమార్ సూచించారు. పట్టణంలోని పానగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. వంద రోజుల ప్రణాళిక అమలు గురించి పరిశీలించారు.

చికిత్స పొందుతూ రైతు మృతి

ఏర్పేడు: అప్పుల బాధతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రైతు గురువారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు.. ఏర్పేడు మండలం ముసిలిపేడు గ్రామానికి చెందిన సురేష్ బాబు (47) వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. పెట్టుబడులకు చేసిన అప్పులు తీర్చలేక ఈనెల 1న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. అతణ్ని తిరుపతి రుయాకు తరలించగా.. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.

(c) eenadu

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతిపత్రం

నాయుడుపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలన్నారు. శ్మశానవాటికలకు పక్కారోడ్లు, తడ మండలంలో ఇరకం దీవి సరసమ్మ కట్ట ప్రాంతంలో మౌలిక వసతులపై చర్చించారు.

కలెక్టర్ వెంకటేశ్వర్‌తో ఎమ్మెల్యే విజయశ్రీ, మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యం

రూ. 14 కోట్ల పనులపై సామాజిక తనిఖీ

బాలాయపల్లి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీలకు సచివాలయ ఉద్యోగులు సహకరించాలని ఎంపీడీవో నారాయణ సూచించారు. బాలాయపల్లిలో గురువారం ఈ తనిఖీలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు 24 పంచాయతీల్లో కలిపి రూ. 14 కోట్లతో చేసిన 1300 పనులపై ఒక ఎస్సార్పీ పర్యవేక్షణలో ముగ్గురు డీఆర్పీలు తనిఖీలు చేస్తారన్నారు. అందులో శ్రామిక వేతనాల కింద రూ. 12.19 కోట్లు, మెటీరియల్‌కు రూ. 1.42 కోట్లు వెచ్చించినట్లు దస్త్రాలున్నాయన్నారు. గురువారం నుంచి డీఆర్పీలు ఒక్కో పంచాయతీలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి నాణ్యత, కూలీలకు వేతనాలు పంపిణీ వంటి వివరాలను నమోదు చేస్తారన్నారు. ఆయా పంచాయతీల్లో గ్రామ కార్యదర్శి, ఇంజినీరింగ్ సహాయకులు సహకరించాలన్నారు. ఏపీఎం జ్యోతి, ఈసీ సుధీర్‌కుమార్ రెడ్డి, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

ఉగాదికి టిడ్కో గృహాల్లో ప్రవేశాలు చేపట్టాలి

టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న ఎండీ సునీల్‌కుమార్‌రెడ్డి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని బిరదవాడ వద్ద టిడ్కో గృహాల్లోకి లబ్ధిదారులు ప్రవేశించేందుకు పనులు పూర్తి చేయాలని ఎండీ సునీల్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన గృహాలను పరిశీలించి, అధికారులు, గుత్తేదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఉగాదినాటి పనులు పూర్తికావాలని, గృహ ప్రవేశాలు జరగాలని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న కరెంటు, తాగునీటి పనుల వివరాలు పరిశీలించారు. భవిష్యత్తులో లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. టిడ్కో ఎస్ఈ మహేష్, కమిషనర్ ఎస్‌కే.ఫజుల్లుల్లా సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుల పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి పనితీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, ఆశించిన స్థాయిలో పనులు జరగడం లేదని అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ ఉపన్యాసాలు ఇవ్వడానికి రాలేదని, అధికారులు ఎందుకు హాజరుకాలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన నిధులను సద్వినియోగం చేసుకొని పేదలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. రెండు రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు, ఖర్చులపై వివరణ ఇవ్వాలన్నారు. ఆసుపత్రి పర్యవేక్షకుడు రమేష్‌బాబు, ఏఎంసీ అధ్యక్షుడు ఎ.రమేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

● తరలి వెళ్లిన ప్రతినిధులు.. అమరావతిలో జరుగుతున్న 'మన నీరు-మన భవిష్యత్తు' కార్యక్రమంలో పాల్గొనేందుకు నియోజకవర్గం నుంచి సాగునీటి సంఘాల ప్రతినిధులు 8 వాహనాల్లో బయలుదేరారు. ఆయా వాహనాలను జెండా ఊపి ఎమ్మెల్యే విజయశ్రీ ప్రారంభించారు.

రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

సచివాలయ కార్యదర్శులు, సర్పంచులతో చర్చిస్తున్న ఎంపీడీవో శేఖర్ నాయక్

తడ, న్యూస్‌టుడే: గ్రామాలకు మంజూరైన రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో శేఖర్ నాయక్ పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన సచివాలయ కార్యదర్శులు, సర్పంచులతో సమావేశం నిర్వహించారు. మండలంలో 32 రహదారుల నిర్మాణానికి రూ. 1.57 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అందులో కేవలం ఐదు పనులు మాత్రమే పూర్తయ్యాయన్నారు. మిగతా పనులు ఈనెల 10 లోపు మొదలుపెట్టి వచ్చే నెలలోగా పూర్తి చేస్తే బిల్లులు చెల్లిస్తామన్నారు.

ఉత్సవాలకు రండి

ఏర్పేడు, న్యూస్‌టుడే: అధికారులు సమన్వయంతో పనిచేసి మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎస్పీ సుబ్బరాయుడు అన్నారు. గురువారం ఆయన ఆలయాన్ని సందర్శించారు.

నియంత్రికల దోపిడీలు..
రైతన్న బాధలు

డిస్కం, రైతులకు అదనపు భారం

పాలచ్చూరు వద్ద రాగి తీగలు కోసం ధ్వంసం చేసిన నియంత్రిక

నాయుడుపేట, న్యూస్‌టుడే: డివిజన్ పరిధిలో ఇటీవల కాలంలో వరుసగా జరుగుతున్న విద్యుత్తు నియంత్రికల చోరీ కేసులను ఛేదించడంలో పోలీసుల జాప్యం కారణంగా డిస్కం, రైతులపై అదనపు భారం పడింది. రాగి ధర విపరీతంగా పెరగడంతో దొంగలు పంట పొలాల వద్ద ఉండే విద్యుత్తు నియంత్రికలు, పంపు సెట్లను ధ్వంసం చేసి విలువైన రాగి తీగలను చోరీ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి మండలాల్లో ఇటీవల కాలంలో తరహా దొంగతనాలు అధికంగా జరుగుతున్నాయి. డిస్కం శాఖ ఐదు పంపుసెట్లకు ఒక విద్యుత్తు నియంత్రికను ఏర్పాటు చేసింది. వీటిని దొంగలు ఎక్కడికక్కడ ధ్వంసం చేస్తుండడంతో డిస్కం, రైతులకు నష్టాలు తప్పడం లేదు.

ధర పెరిగినందుకే..

బహిరంగ మార్కెటులో రాగి ధర కేజీ రూ. 1300 వరకు ఉంది. దీన్ని అవకాశంగా చేసుకొని కొందరు పొలాల్లో ఉన్న నియంత్రికలు, వ్యవసాయ పంపుసెట్లు, స్టార్టర్ల నందు అమర్చిన తీగల కోసం నియంత్రికలను ధ్వంసం చేస్తున్నారు. 25 కె.వి. విద్యుత్తు నియంత్రికలో 20 కిలోల వరకు రాగితీగ ఉంటుంది. ఇవి కాకుండా పంపుసెట్ల స్టార్టర్లలో రెండు నుంచి ఐదు కిలోల వరకు రాగి తీగ ఉంటుంది. ఒక నియంత్రికను ధ్వంసం చేసి రాగి తీగను తీసి మార్కెట్‌లో విక్రయిస్తే రూ. 20 వేల వరకు వస్తోంది. దీంతో దొంగలు నియంత్రికలపై పడుతున్నారు. పది రోజుల వ్యవధిలో డివిజన్‌లో 25 విద్యుత్తు నియంత్రికలు, రైతులకు సంబంధించిన ఆరు పంపుసెట్లు, 60 స్టార్టర్లును ధ్వంసం చేశారు వీటి విలువ రూ. 80 లక్షల వరకు ఉంటుందని అంచనా.

మండలాల వారీగా..

మండలం	సంఖ్య
నాయుడుపేట	07
ఓజిలి	15
పెళ్లకూరు	06

తప్పని ఇబ్బందులు..

డిస్కం కొత్త నియంత్రిక ఏర్పాటు చేయాలంటే ఒక్కోదానికి రూ. 1.50 లక్షలు ఖర్చవుతుంది. చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ ఆధారంగా కొత్తదానికి ప్రతిపాదనలు పంపాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తికావడానికి నెల సమయం పడుతుంది. ఈలోపు పంపుసెట్లు కింద పంటలు సాగుచేసిన రైతులు సాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్తు నియంత్రికలు, స్టార్టర్ల చోరీలపై డిస్కం అధికారులు చేసిన ఫిర్యాదులపై దర్యాప్తు నామమాత్రంగా ఉండడంతో నియంత్రికలు చోరీలకు అదుపు లేకుండా పోతుంది. ఇదే విషయాన్ని సీఐ సంగమేశ్వరరావు వద్ద ప్రస్తావించగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

వెంకటగిరి, న్యూస్‌టుడే: ? పట్టణంలోని రైల్వేస్టేషన్ ముందు భాగంలో చెత్త నిల్వలు పేరుకుపోయాయి. సమీపంలో సేకరించిన చెత్త నిల్వలను ఇక్కడ పడేస్తున్నారు. దుర్వాసన వస్తోంది. పుర అధికారులు స్పందించి చెత్త నిల్వలు తొలగించాలి. - కుమార్, వెంకటగిరి

సమాధానం: చెత్త నిల్వలు తొలగిస్తాం. ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం.
- రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వెంకటగిరి

? రైతు డిపో వద్ద మలుపులో రోడ్డు పాడైంది. విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు - విద్యార్థినుల తల్లిదండ్రులు

? జనరల్ పాఠశాల ఎదురుగా చిన్న సైడు కాల్వలు పొంగి మురుగునీరు రోడ్డుపై చేరుతోంది.- శివ, స్థానికుడు

సమాధానం: మరమ్మత్తులు చేస్తాం. సిబ్బందిని పంపి పూడిక తొలగిస్తాం.- కమిషనర్, ఎస్‌కే.ఫజుల్లుల్లా

శిక్షణకు కదిలిన ఆయకట్టు సంఘం

అమరావతిలో జరిగే శిక్షణ కార్యక్రమానికి వెళుతున్న సాగునీటి సంఘం అధ్యక్షులు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అమరావతిలో జరిగే ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి మండలంలోని సాగునీటి సంఘాల అధ్యక్షులు బయలుదేరారు. గురువారం ఉదయం సుమారు 65 మంది రెండు బస్సుల్లో బయలు దేరి వెళ్లారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు రత్నయ్య, సొసైటీ డైరెక్టర్ విజయ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, జాన్‌రమేష్, మల్లికార్జునరావు, సుబ్రహ్మణ్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మేనకూరులో రీసర్వే ప్రారంభం

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలోని మేనకూరులో రెవెన్యూశాఖ అధికారులు రీసర్వే ప్రారంభించారు. పారిశ్రామికవాడ కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతంలో భూముల ధరలు అధికంగా ఉండటంతో ఆక్రమణలు జోరుగా సాగుతున్నాయి. వైకాపా హయాంలో అడ్డగోలు రిజిస్ట్రేషన్లు జరగడంతో ఇన్నాళ్లు సర్వే జరగకుండా కొందరు నాయకులు అడ్డుకున్నారు. కానీ రెండు రోజుల క్రితం అధికారులు రీ సర్వే ప్రక్రియ ప్రారంభించారు. దస్త్రాల్లో ఉన్న మేర అన్ని భూములు గుర్తించి నివేదిక ఇస్తామని మండల సర్వేయరు చరణ్ తెలిపారు.

ప్రధాన నాయకుల్ని సన్మానించిన తెదేపా పట్టణాధ్యక్షుడు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: తెదేపా ప్రధాన నాయకులు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఎస్. విజయభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచి గూడూరు ప్రభావతమ్మ, మాజీ ఛైర్ పర్సన్ మైలారి శోభారాణిలను శుక్రవారం తెదేపా పట్టణాధ్యక్షుడు, పుర వైస్‌ఛైర్మన్ షేక్ రఫీ సన్మానించారు. పోలేరమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ ఎస్. సుబ్బారావు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఎ.సుధీర్, నాయకులు ధనంజయ, కృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, మునిగోపి, శ్రీనివాసులు, రేవతి తదితరులు పాల్గొన్నారు.

రాత్రి గస్తీలు విధిగా చేపట్టాలి

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడు, చిట్టమూరు మండలాల్లో పోలీసులు రాత్రి గస్తీలను విధిగా చేపట్టాలని సీఐ హుసేన్‌బాషా సూచించారు. గురువారం వాకాడు సర్కిల్ కార్యాలయంలో ఎస్సైలతో సమావేశం నిర్వహించారు. రెండు మండలాల్లో పాఠశాలల్లో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.

విద్యుత్తు స్తంభాల తొలగింపు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని అన్నమేడు గ్రామం సమీపంలోని పాత విద్యుత్తు స్తంభాలను శుక్రవారం విద్యుత్తు శాఖ అధికారులు తొలగించారు. ఈనాడులో 'కొత్తవి వేశారు. . పాతవి అలాగే వదిలేశారు' శీర్షికన వార్త ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు.

స్పందనకు పందనం

కాల్వల్లో పూడిక తీత

నాయుడుపేట పట్టణం : పడమరవీధి, అంకమ్మ గుడి ప్రాంతాల్లోని కాలువల్లో శుక్రవారం పారిశుద్ధ్య సిబ్బంది పూడికతీత చేపట్టారు. పూడిక తియ్యక దోమలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్న విషయమై ఈనాడులో వార్త ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు.

దారంతా కంకరమయం

నాయుడుపేట-మల్లాం రోడ్డులో పలుచోట్ల గుంతలు ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో గుంతలకు ప్యాచ్‌లు వేసేందుకు నెల రోజుల కిందట కంకర పోసి వదిలేశారు. నేటికీ వాటిపై తారు వేయలేదు. వాహనాల రాకపోకలతో కంకర లేచి గుంతలు దర్శనమిస్తున్నాయి. వాహనదారులు రోడ్డుకు ప్యాచ్ వేయడమంటే ఇదేనా అంటూ విమర్శిస్తున్నారు. ర.భ.శాఖ అధికారులు పట్టించుకోవాలని వాపోతున్నారు. - చిట్టమూరు, న్యూస్‌టుడే

అమర్చారు.. వదిలేశారు..!

పురపాలక సంఘం పిచ్చిరెడ్డితోపు, లోతువానిగుంట, బాలాజీనగర్, పరిసర ప్రాంతాల్లో కుళాయి పైపులు రోడ్లకు అడ్డంగా దర్శనమిస్తున్నాయి. వీటిని కొన్నేళ్ల కిందట సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పనులు జరిగే సమయంలో వేసి ఇక్కడ కనెక్షన్లు ఇవ్వడంతో అమర్చారు. తర్వాత ఆ పనులు ఆపేయడంతో అలాగే వదిలేశారు. ప్రతి ఇంటికి ఒక కుళాయి చొప్పున అమర్చారు. గందరగోళంగా మారిన వీటిని తొలగించాలని పలువురు కోరుతున్నారు. -నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే

రోడ్లు వేశారు.. కాలువలు మరిచారు

పట్టణంలోని పలు ప్రాంతాల్లో కాలువలు లేకుండా హడావుడిగా సీసీ రోడ్లు నిర్మిస్తున్నారు. కొత్తగా రోడ్ల నిర్మాణం చేపడుతున్న ప్రాంతాల్లో ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి రాకపోకలకు అనుకూలంగా మార్చాలి. ఇందుకు భిన్నంగా పట్టణంలో కొత్త రోడ్లు నిర్మించడంతో కొన్ని చోట్ల సమస్యలు నెలకొంటున్నాయి. ఇటీవల రూ.2 కోట్లతో చేపట్టిన పనులన్నీ ఇదే తరహాలో ఉండడంతో మురుగు వెళ్లే అవకాశం లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. - నాయుడుపేట, న్యూస్‌టుడే

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్య వైశ్య కల్యాణ మండపం సమీపంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో భాగంగా పుర ప్రజలు నుంచి వినతులు స్వీకరిస్తామని, సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మండల సర్వసభ్య సమావేశం..

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలోని పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కొడవలూరు అనసూయమ్మ అధ్యక్షతన శుక్రవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో సాయిప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీ కాలం ముగియనుండడంతో వారికి సత్కారాలు చేయనున్నట్లు అనసూయమ్మ తెలిపారు. అన్ని శాఖల అధికారులతో పాటు జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు అందరూ హాజరుకావాలని ఆమె కోరారు.

ముందస్తు పరీక్షలతో వ్యాధులు దూరం

దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: ముందస్తు పరీక్షలు చేసుకోవడం వల్ల వ్యాధులను దూరం చేసుకోవచ్చని కమాండెంట్ సాయిప్రసాద్ అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ ప్రాంగణంలో తిరుపతికి చెందిన రమాదేవి ఆసుపత్రి, ఫిరోజ్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ప్రతి ఆరు నెలలకోసారి వైద్యపరీక్షలు చేసుకోవడం అవసరమన్నారు. కార్యక్రమంలో వైద్యులు కిషోర్ కుమార్, మౌనిక, బెటాలియన్ వైద్యులు కిరణ్‌ప్రసాద్, సునీత, సహాయక కమాండెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోహన్‌బాబు దిష్టిబొమ్మ దహనం

సినీనటుడు మోహన్‌బాబు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీఐటీయూ నేతలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: సినీనటుడు మోహన్‌బాబు దిష్టిబొమ్మను సీఐటీయూ నేతలు దహనం చేశారు. అనంతరం సంఘ ఉపాధ్యక్షుడు చెంగయ్య మాట్లాడుతూ.. మోహన్‌బాబు నిర్వహిస్తున్న యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై ప్రజాస్వామ్య పద్ధతిలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేయడానికి వెళ్తున్న విద్యార్థి సంఘ నేతలు అక్బర్, వినోద్‌లపై దాడి చేయడమే కాకుండా కిడ్నాప్ చేయడం దారుణమన్నారు. అన్యాయాలను ప్రశ్నిస్తే ఇలా దాడులు చేయడం సరికాదన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో స్వరూపరాణి, రాజయ్య, బాలకృష్ణ, రత్నమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఉపాధ్యక్షుడు వినోద్‌లపై దాడికి పాల్పడిన తిరుపతి విద్యానికేతన్ కళాశాల యాజమాన్యం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకుడు శివకవి ముకుంద పేర్కొన్నారు. సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాయకులు సతీష్, అబ్దుల్‌ఫయాజ్, మస్తాన్‌రెడ్డి ఉన్నారు.

తూతూమంత్రంగా తనిఖీలు.. యథేచ్ఛగా తవ్వకాలు

మెట్టు వద్ద ఏర్పడిన గుంతలు

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలోని మెట్టు గ్రామంలో ఓ వ్యక్తి గనుల శాఖ నుంచి తీసుకున్న అనుమతుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో చేపట్టిన అక్రమ గ్రావెల్ తవ్వకాలపై నేటికి రెండు వారాలు గడిచినా సంబంధిత శాఖ చర్యలకు మీనమేషాలు లెక్కిస్తోంది. 7.31 ఎకరాల భూముల విస్తీర్ణంలో గ్రావెల్ తవ్వకాలను చేపట్టాలని అనుమతులు ఇచ్చింది. మరో 40 ఎకరాల్లో కొండలకు బాంబులు పెట్టి పగుల కొట్టి అక్రమంగా తవ్వకాలు చేపడుతున్నారు. ఈ సంఘటనపై గ్రామస్థులు విన్నపం మేరకు ఈనాడులో వరుస కథనాలను ప్రచురించినా అధికారులు తూతూమంత్రంగా పరిశీలన చేశారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ప్రస్తుతం తవ్వకాలను నిలపలేదని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రావెల్ తవ్వకాలతో ఏర్పడిన గుంతలు గ్రామానికి సమీపంలో ఉండడంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. గనుల శాఖ ఏడీ శ్రీనివాసరావును వివరణ కోరగా తమ శాఖ అధికారులు పరిశీలించారని, ఎంత విస్తీర్ణంలో తవ్వకాలు జరిగాయో అన్నది సర్వే చేపడతాం అన్నారు.

దరఖాస్తు పెట్టుకో.. సీఎం సహాయనిధి అందుకో..

నియోజకవర్గంలో 620 మందికి రూ. 4.80 కోట్లు పంపిణీ

వాకాడులో పేదలకు సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

వాకాడు-చిట్టమూరు, న్యూస్‌టుడే: గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ హయాంలో గూడూరు నియోజకవర్గంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆసుపత్రి ఖర్చులకు అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఒకరిద్దరికి మినహా మిగిలిన వారికి ఆర్థిక భరోసా కల్పించిన దాఖలాలు లేవు. దాంతో పేదలు చికిత్సకు డబ్బులు లేక ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2024 జూన్ నుంచి ఇప్పటివరకు నియోజకవర్గంలోని గూడూరు గ్రామీణం, పట్టణం, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో 620 మంది పేదలకు సీఎం సహాయ నిధి కింద రూ. 4.80 కోట్ల మేర చెక్కులను అందించారు.

దరఖాస్తు ఇలా.. బాధితులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వెచ్చించిన నగదు బిల్లులను తీసుకొని వచ్చి స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొంటే పది రోజుల్లో పరిశీలించి తగిన సాయం చెక్కు రూపంలో అందజేస్తారు. వీటితో పాటుగా బాధితుడి ఆధార్ కార్డును పొందుపర్చాలి.

ప్రతి బాధితుడికి సాయం అందాలి..

తన నియోజకవర్గంలో పార్టీలకతీతంగా తన వద్దకు వచ్చి సీఎం సహాయనిధి మంజూరు చేయమని కోరిన ప్రతి పేదవానికి సాయం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌కు నోటీసులిచ్చి వివరణ తీసుకోండి

రైల్వేకోడూరు పోలీసులకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: తనపై నమోదు చేసిన లైంగిక వేధింపుల కేసును కొట్టేయాలని రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అత్యవసరంగా దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లన్నీ ఏడేళ్లలోపు జైలు శిక్షకు వీలున్న నేపథ్యంలో శ్రీధర్‌కు నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. వ్యాజ్యాన్ని పరిష్కరించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి గురువారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకుని మోసం చేశారంటూ ఓ మహిళ.. అరవ శ్రీధర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా ఎమ్మెల్యే శ్రీధర్‌పై రైల్వేకోడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. దీన్ని కొట్టేయాలని కోరుతూ శ్రీధర్.. హైకోర్టులో పిటిషన్ వేశారు. శ్రీధర్ తరపున న్యాయవాది టి.నాగార్జునరెడ్డి వాదనలు వినిపించారు.

పందుల సంచారం.. దోమల దాడులు

తితిదే కల్యాణ మండపం మార్గంలో పందుల సంచారం

వెంకటగిరి, న్యూస్‌టుడే: మున్సిపాలిటీలోని ప్రజలు దోమలు, పందులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 25 వార్డుల్లో 60 వేల మంది జనాభా నివాసముంటున్నారు. సుమారు వందల కిలోమీటర్ల మేర మురుగు కాలువలు ఉన్నాయి. వీటిలో ప్రధానమైన కాలువలు కైవల్యనది, గోడ్డేరు వాగులో కలుస్తాయి. మున్సిపాలిటీలో 100 మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు. కానీ మురుగు కాలువలను శుభ్రం చేస్తున్న దాఖలాలు లేవు. చెత్త తొలగిస్తున్నారు తప్పిస్తే, కాలువల పరిశుభ్రతపై దృష్టిసారించడం లేదు. దీంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. పట్టపగలే దోమల దాడులకు ప్రజలు తల్లడిల్లుతున్నారు.

ఇబ్బందిపడుతున్న ప్రజలు

ప్రజలు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. గతంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే రామకృష్ణ ఫాగింగ్ చర్యలు చేపట్టాలని, యంత్రాలు మరమ్మతులకు గురైతే రిపేర్లు చేసి వినియోగించాలని తెలిపారు. కానీ నేటికీ పట్టణ పరిధిలో ఫాగింగ్ చర్యలు సక్రమంగా జరగడం లేదు. కౌన్సిల్ సమావేశంలో అనేక సార్లు కౌన్సిలర్లు దీనిపై చర్యలు చేపట్టాలని కోరినా స్పందన లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.38 లక్షలు వెచ్చించి కాలువలు పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ఏడాదిన్నర కావస్తున్నా నేటికీ కాలువలు శుభ్రం కాలేదు.

పెంపకందారుల నిర్లక్ష్యం

పట్టణంలో పందుల సంచారం పెరిగింది. వందలాది పందులు పట్టణంలోని పలు ప్రాంతాల్లో తిరుగుతున్నాయి. ఇటీవల కాలంలో తూర్పువీధిలో పందుల సంచారంతో ట్రాఫిక్ నిలిచింది. ప్రజల నివాసాలకు దూరంగా ఉండాల్సిన వీటిని పట్టించుకోకుండా వదిలేయడంతో పట్టణంలోనే తిరుగుతున్నాయి. ఈ విషయమై స్థానికులు పందుల పెంపకందారులను ప్రశ్నించగా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వాపోతున్నారు. తితిదే కల్యాణ మండపం మార్గంలోను అధికంగా పందులు సంచరిస్తున్నాయి.

యజమానులకు నోటీసులు ఇస్తాం

పందుల యజమానులకు నోటీసులు ఇచ్చి వాటిని దూరంగా పంపుతాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. దోమల నివారణకు వార్డుల వారీగా ఫాగింగ్‌కు చర్యలు తీసుకున్నాం.
- సాంబశివయ్య, పురకమిషనర్, వెంకటగిరి

హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్టు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: గురువారం రాత్రి జరిగిన హత్యాయత్నం కేసులో పవన్‌కల్యాణ్, కృష్ణయ్య, మురళీ అనే ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా న్యాయమూర్తి 15 రోజులు రిమాండ్‌కు పంపారు. పెరికలంపాటికండ్రిగ సమీపంలో రెండు రోజుల కిందట రెండు వర్గాల మధ్య జరిగిన గొడవల్లో పోలీసులు ఆరుగురిపై కేసు నమోదు చేశారు. ఇందులో ముగ్గురిని అరెస్టు చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నారు.

ఓజిలిలో నియంత్రికల చోరీ

క్రైం కార్నర్

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలోని హర్మేనిపాడు, కారూరు, కుందాం, కర్రబల్లువోలు, సగుటూరు, మొండికట్ట తదితర గ్రామాల్లోని పంట పొలాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు గత కొంత కాలం నుంచి చోరీలకు గురవుతున్నట్లు విద్యుత్తుశాఖ ఏఈ అనిల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాజగోపాలపురంలో దొంగతనం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని రాజగోపాలపురానికి చెందిన నరేష్, చిట్టబాబు ఇళ్లల్లో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పది సవర్ల బంగారు ఆభరణాలు, రూ. 4.20 లక్షల నగదు చోరీ చేశారు. ఒకే ఇంట్లో కింద, పైనా నివాసం ఉంటున్న ఇరువురు గురువారం ఉదయం తమ బంధువుల ఊళ్లకు వెళుతూ బయట గేటుకు తాళాలు వేశారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్లలో ఎవరూ లేరని గమనించి ఇంటి వెనుక భాగం నుంచి తాళాలు పగులగొట్టి చోరీ చేశారు. బీరువాలోని వస్తువులు చెల్లాచెదురుగా పడేశారు. ఇంటికి వచ్చిన బాధితులు పరిశీలించి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు.

అన్నపై తమ్ముడి దాడి

పెళ్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని పాలచ్చూరు గ్రామంలో బుధవారం రాత్రి అన్నదమ్ముళ్ల మధ్య జరిగిన వివాదంలో చింతబోయిన సుధీర్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. వినోద్ అనే వ్యక్తి మద్యం తాగి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులతో వాగ్వాదానికి దిగాడు. అన్న సుధీర్ మందలించడంతో దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఆదిలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా ముక్కంటి ఆలయంలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆలయ అధికారులు ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. గురువారం తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకి ఆహ్వాన పత్రికలు అందించారు.

విద్యార్థికి సర్ సీవీ రామన్ యంగ్ జీనియస్ అవార్డు

చిట్వేలి (ఓబులవారిపల్లె): మండలానికి చెందిన జ్వలిత్ చౌదరి సర్ సీవీ రామన్ యంగ్ జీనియస్ అవార్డు అందుకున్నాడు. ఇటీవల దక్షిణ భారతదేశ స్థాయిలో జరిగిన టాలెంట్ పరీక్షల్లో ప్రతిభ చూపి అవార్డుకు ఎంపికయ్యాడు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సినీహీరో శ్రీకాంత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విద్యార్థికి బంగారు పతకం అందజేసి అభినందించారు.

క్రీడా వస్తువుల పంపిణీ

రేణిగుంట : యువత క్రీడల్లో రాణించాలని గ్రామీణ సీఐ మంజునాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక గాజుల మండ్యం ఎస్సీ కాలనీకి చెందిన యువతకు ఆషా ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్ పంపిణీ చేశారు.

(c) eenadu

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో..

నేడు ప్రతిభా పాటవ పోటీలు

ఈనాడు, విశాఖపట్నం: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం ఉమ్మడి జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు జరగనున్నాయి. గోపాలపట్నం పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న మురళీకృష్ణ డిగ్రీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలోని 80 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రాంతీయస్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ఆయా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వారు ఉదయం 9 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.

చిరు ప్రాయం.. పెద్ద ఘనత

అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపిక

పతకాలతో దుర్గ సాయి శివకీర్తన

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: చిన్న వయసులోనే రోలర్ స్కేటింగ్ పోటీల్లో నగర బాలిక ఎం.దుర్గసాయి శివకీర్తన దూసుకెళుతోంది. ఈనెల ఒకటో తేదీన గోవాలో ముగిసిన జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో స్వర్ణ పతకాలు గెలుపొందింది. 6-7 ఏళ్ల వయసు విభాగంలో 500మీటర్లు, 1000 మీటర్ల ఇన్‌లైన్ స్పీడు షార్ట్‌రేస్, లాంగ్ రేస్ విభాగంలో తలపడి ఈ విజయం సాధించింది. ఈ ఏడాది మేలో ఇండోనేసియాలో జరగనున్న అంతర్జాతీయ పోటీలకు ఎంపికైంది. ప్రస్తుతం ఆమె ఆదర్శనగర్ డెయిరీఫారం వద్ద గల రెడ్డీస్ స్పోర్ట్స్ కాంప్లెక్సు స్కేటింగ్ రింక్‌లో శిక్షణ పొందుతోంది.

గడువులోగా మాస్టర్‌ప్లాన్ రోడ్ల విస్తరణ: గంటా | 8లో

ప్లాట్లు కొంటే పాట్లు ఉచితం

రిజిస్ట్రేషన్‌లో వీఎంఆర్డీఏ అలసత్వం | విసిగి వేసారుతున్న కొనుగోలుదారులు

ఈనాడు, విశాఖపట్నం : మధ్య తరగతి ప్రజలు అప్పు చేసి, బంగారం తాకట్టు పెట్టి స్థలాలు కొనుగోలు చేస్తే విశాఖ మహా ప్రాంత అభివృద్ధి సంస్థ(వీఎంఆర్‌డీఏ) రిజిస్ట్రేషన్ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తోంది. కొనుగోలుదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు స్పందించడం లేదు. ఫలితంగా వందల మంది ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు ఎదురు చూస్తున్నారు.

మూడు జిల్లాల్లో 8 లేఅవుట్లు: విశాఖ, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో వీఎంఆర్‌డీఏ ఎనిమిది లేఅవుట్లను అభివృద్ధి చేసింది. 398 ఎకరాల్లో 2200 ప్లాట్లు వేశారు. వాటిల్లో లాటరీ కింద 844, వేలంలో 161 విక్రయించారు. వీటిలో ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేసినవి చాలా తక్కువ. విజయనగరం జిల్లాలోని జియ్యన్నవలస, రఘుమండ, విశాఖజిల్లా ఆనందపురం లేఅవుట్లలోని ప్లాట్లను దాదాపుగా అమ్మేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వాటిని కొనుగోలు చేశారు. ఇతర ప్రాంతాలకు చెందినవారు రిజిస్ట్రేషన్ల కోసం తరచూ విశాఖ రాలేక ఇబ్బందులు పడుతున్నారు. ఫోన్లలో సంప్రదిస్తున్నా వీఎంఆర్డీఏ ఉద్యోగులు పట్టించుకోవడం లేదు.

రఘుమండ లేఅవుట్‌లోని ప్లాట్లు

లేఅవుట్	మొత్తం ప్లాట్లు	విక్రయించినవి
పాలవలస	558	521
జీవీస్ అగ్రహారం-1	388	9
జీవీస్ అగ్రహారం-2	83	4
రామవరం	375	3
జియ్యన్నవలస	152	150
రఘుమండ	287	280
గరివిడి	211	3
అడ్డూరు	146	35

అన్నీ అడ్డంకులే..: ప్లాట్లకు ఆన్‌లైన్‌లోనే డబ్బులు చెల్లించాలి. దరఖాస్తు చేశాక గడువులోపు చెల్లించకపోతే ఆ మొత్తానికి వీఎంఆర్డీఏ వడ్డీ వసూలు చేస్తోంది. అయితే డబ్బులు చెల్లించి ఏడాదైనా రిజిస్ట్రేషన్లు చేయకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సంబంధిత ప్లాట్లకు చెందిన సర్వే, స్కెచ్ వివరాలు ప్లానింగ్ విభాగం అందించాలి. ఈ ప్రక్రియ ఆలస్యమవుతుండటంతో త్వరితగతిన రిజిస్ట్రేషన్లు చేయలేకపోతున్నారు.

ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తున్నాం..: ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో ఎదురవుతున్న ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయి. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం. ప్రతి విభాగం నుంచి అదనపు సిబ్బందిని నియమించి పని చేయిస్తాం. స్కెచ్చులు, సర్వే చేయడానికి అదనపు సిబ్బందిని నియమించుకోవాలని సూచించాం. ప్లాటు కొనుగోలు చేసిన తర్వాత 72 గంటల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నాం. – **తేజ్‌భరత్, వీఎంఆర్‌డీఏ కమిషనర్**

ఈనాడు, విశాఖపట్నం : రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న దొంగలను పట్టుకోవడం, రైల్వే ఆస్తుల పరిరక్షణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా తదితర కేసులను ఛేదించడంలో వాల్తేరు డివిజన్ రైల్వే పోలీసులు అత్యున్నత ప్రతిభ చూపారు. వారి సేవల్ని మెచ్చిన రైల్వేశాఖ బుధవారం భువనేశ్వర్‌లో జరిగిన కార్యక్రమంలో విశిష్ట సేవా పురస్కారాలతో సత్కరించింది.

దొంగల ఆటకట్టు.. గంజాయి గుట్టురట్టు

★ ప్రతిభ చాటిన వాల్తేరు ఆర్పీఎఫ్ అధికారులు
★ విశిష్ట రైలు సేవా పురస్కారాల ప్రదానం

బెహరా బరుణ్‌కుమార్: వాల్తేరు డివిజన్‌లో అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రైల్వే ఆస్తులకు భద్రత కల్పించడం, ప్రయాణికుల రక్షణ విషయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించారు. పూరి రథయాత్ర సమయంలో ప్రయాణికుల రద్దీని నియంత్రించడంలో విజయవంతమయ్యారు. మర్రిపాలెం కేంద్రంగా కదిలే రైళ్ల నుంచి డీజిల్ దొంగతనానికి పాల్పడుతున్న నేరస్థులను అరెస్టు చేసి విలువైన ఇంధనం స్వాధీనం చేసుకున్నారు.
★ రాయగడ ప్రాంతంలో రైళ్లలోని ఆహార ధాన్యాలను ఎత్తుకెళ్లే దొంగలను మాటువేసి పట్టుకున్నారు. దొంగలించిన ఆహార ధాన్యాల బస్తాలను స్వాధీనం చేసుకున్నారు.

కిల్లి ఉమామహేశ్వరరావు: వాల్తేరు డివిజన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎగ్జిక్యుటివ్)హోదాలో విధులు నిర్వహిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆయన 2006లో ఆర్పీఎఫ్‌లో చేరారు. నేర కేసులను ఛేదించడంలో ప్రతిభ చూపారు. ప్రయాణికుల వస్తువులు, బంగారం దోచుకునే నాలుగు దొంగల ముఠా ఆట కట్టించారు. రూ.93.48 లక్షల సొత్తు స్వాధీనం చేసుకున్నారు. 75 మంది ప్రయాణికులకు వారి వస్తువులను తిరిగి అప్పగించారు.
★ విశాఖ మీదుగా ఒడిశా, తమిళనాడు, కర్ణాటక ఇతర రాష్ట్రాలకు మాదక ద్రవ్యాలను తరలించే ముఠాలను పట్టుకున్నారు. ★ 35 మంది గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేసి 582 కేజీల గంజాయి, రూ.1.16 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే 30 నార్కోటిక్స్ కేసులు నమోదు చేశారు. ★ రైల్వేకు చెందిన విలువైన ఖనిజాలను తరలిస్తున్న దొంగలను, హత్య కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరిని పట్టుకున్నారు.
★ విశాఖ రైల్వే స్టేషన్‌లో గత ఏడాది తనిఖీ చేసి మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న 12 మంది వ్యక్తులను పట్టుకున్నారు. 12 మంది బాలికలను కాపాడారు.

రేషన్ డీలర్ల అక్రమాలపై కన్నెర్ర

61 మందికి షోకాజ్ నోటీసులు జారీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లాలో అక్రమాలకు పాల్పడుతున్న రేషన్ డిపో డీలర్లపై పౌర సరఫరాల శాఖ కన్నెర్ర జేసింది. నిబంధనలు ఉల్లంఘించిన 61 మంది డీలర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

★ రేషన్ సరుకుల పంపిణీలో భాగంగా డిపోల ద్వారా ఇతర లబ్ధిదారుల కోసం పోర్టబులిటీ సదుపాయం అమలులో ఉంది.
★ అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెలా 26 నుంచి సరకుల పంపిణీ జరుగుతోంది. ఈ మేరకు ఈపోస్ యంత్రాల వినియోగానికి డీలర్లకు అవకాశం కల్పించారు.
★ ఇదే అదునుగా కొందరు డీలర్లు తమ డిపో పరిధిలోని దివ్యాంగులు, వృద్ధులతో పాటు సాధారణ కార్డుదారులకు ఇంటి వద్దే వేలిముద్రలు తీసుకుని, సరకులు పంపిణీ చేస్తున్నారు. అలాగే తమకు కావాల్సిన వారికి పోర్టబులిటీ కింద రేషన్ సరకుల్ని పంపిణీ చేసి, అక్రమాలకు తెర లేపారు.
★ అలా పంపిణీ చేసిన బియ్యంలో ఎక్కువ మొత్తం నల్లబజారుకు తరలిపోయినట్టు అధికారులు గుర్తించారు. దీంతో జేసీ విద్యాధరి ఆదేశాలతో బాధ్యులైన 61 మంది డిపో డీలర్లకు నోటీసులు అందించారు.

గుట్టుగా పంపిణీ..!

★ స్థానిక కార్డుదారులతో పాటు, పోర్టబులిటీ కింద సరకులు తీసుకుంటున్న లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు వీలుగా ఆయా డిపో డీలర్లకు సరకుల్ని కేటాయిస్తున్నారు.

గ్యాస్ ఏజెన్సీలపై దృష్టి..

జిల్లాలో కొందరు గ్యాస్ ఏజెన్సీ డీలర్లు క్షేత్రస్థాయిలో సిలిండర్ల పంపిణీకి, ఇతర సర్వీసులకు అధిక మొత్తంలో వసూళ్లు చేస్తున్నారు, ఉజ్వల కనెక్షన్ల జారీలో అవకతవకలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు అందడంతో అధికారులు దృష్టి సారించారు. ఇప్పటికే పెదగంట్యాడకు చెందిన ఓ ఏజెన్సీ లైసెన్సును జేసీ సస్పెండ్ చేశారు.

★ ఏజెన్సీ నిర్వాహకులు, సిలిండర్లు పంపిణీ చేసే సిబ్బంది అక్రమాలకు పాల్పడితే 0891-2590100, 0891-2590102 ఫోన్ నెంబర్లలో ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

విశాఖ ఉక్కు సీఎండీ పదవికి దరఖాస్తుల ఆహ్వానం

ఉక్కునగరం, న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారానికి ఛైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) పదవికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ ఉక్కు మంత్రిత్వశాఖ గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. సెర్చ్ కమ్ సెలక్షన్ కమిటీ(ఎస్‌సీఎస్‌సీ) విధానంలో ఈ ఎంపిక చేయనున్నారు. మార్చి 5వ తేదీ సాయంత్రం 7 గంటల లోపు దరఖాస్తులు కేంద్ర సంయుక్త కార్యదర్శి దయానిధి పాండే, రూమ్ నెం.3102, ఉక్కు మంత్రిత్వశాఖ, జె.పి.ఎ.పి.-3, నేతాజీనగర్, న్యూఢిల్లీ-110023కు చేరువయ్యేలా పోస్ట్ చేయాల్సి ఉంటుంది. గడువు అనంతరం వచ్చే దరఖాస్తులను పరిశీలించరు.

రూ.1.39 కోట్ల స్థిరాస్తుల జప్తు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద రూ.1.39 కోట్ల విలువైన స్థిరాస్తులను జప్తు చేశారు. నార్త్ ఫ్రాంటియర్ రైల్వేలో చీఫ్ ఇంజినీర్‌గా పని చేసిన ఐఆర్ఎస్ఈ అధికారి అల్లాడబోయిన సతీష్‌పై 2016లో విశాఖ సీబీఐ అధికారులు ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేశారు. విశాఖ సీబీఐ సమాచారం మేరకు విశాఖ ఈడీ సబ్ జోనల్ కార్యాలయం అధికారులు సతీష్, ఆయన భార్య, అత్తమామల పేరిట ఉన్న 9 నివాస స్థలాలు, ప్లాట్లు, 3 ఫిక్స్‌డ్ డిపాజిట్లు జప్తు చేశారు.

కాలుష్యాన్ని వెదజల్లుతూ వెళ్తున్న లారీ

ప్రచారానికి పరిమితం.. వెల్లువగా కాలుష్యం..!

వాహనాలకు విధిగా కాలుష్య ధ్రువీకరణ పత్రం ఉండాలని, లేకుంటే పెట్రోలు బంకుల్లో డీజిల్, పెట్రోలు పట్టరని పోలీసులు చెబుతున్నారు. ఈ మేరకు గురువారం ఆనందపురం పోలీసులు నీళ్ల కుండీలు, ఆనందపురం కూడలిలో ఉన్న పెట్రోల్ బంకులో ప్రచారం చేపట్టారు. ఆ ముందు దారిలో ఓ లారీ భారీగా కాలుష్యం వెదజల్లుతూ వెళ్లడం కనిపించింది. ప్రచారానికి పరిమితం కాకుండా కాలుష్య కారక వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. – ఈనాడు, విశాఖపట్నం

ప్రచారం చేస్తున్న పోలీసులు

హలో డాక్టర్.. 'సామాజిక' యాక్టర్..!

లఘు చిత్రాలు, వీడియోలతో అవగాహన
డాక్టర్ సీఎం సింగ్ సుశ్రుత గౌరవ రత్న సమ్మాన్ అవార్డుకు ఎంపిక
పశుసంవర్ధక శాఖ ఏడీ ప్రసాదరావు ప్రస్థానమిదీ

ఈనాడు, విశాఖపట్నం: డాక్టర్ మాదిన ప్రసాదరావు.. విశాఖ పశు సంవర్ధక శాఖలో సంయుక్త సంచాలకులు (జేడీ). పాడి రైతులకు అవగాహన కల్పించడంలో ఒక్కోసారి కళాకారుడిగా మారతారు. మరోసారి శిక్షకుడిగా మారి పశు వైద్యులు, సిబ్బంది, రైతులకు మెలకువలు నేర్పుతున్నారు. మూడు దశాబ్దాలుగా వేలాది మంది పాడి రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. జాతీయస్థాయిలో డాక్టర్ సీఎం సింగ్ సుశ్రుత గౌరవ రత్న సమ్మాన్-2025 అవార్డు అందుకున్నారు.

40 మిలియన్ వీక్షణలు..: ప్రసాదరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా పెద్ద శ్రీరాంపురం. పాడి రైతులకు సేవ చేయాలన్న తండ్రి కలను నిజం చేస్తూ 1995లో పశు వైద్యుడిగా ప్రయాణాన్ని ప్రారంభించారు. 'కనీసం రెండు పాలిచ్చే పశువులు పెంచుకుంటే కుటుంబానికి ఆర్థిక భరోసా' అనే సందేశాన్ని రైతుల మనసుల్లో నాటారు.

● ఇప్పటివరకు 7 పుస్తకాలు, 154 వ్యాసాలు, 10 విజయగాథలు రచించారు. 'ఈటీవీ' అన్నదాతలో ఆయనవి 174 కార్యక్రమాలు, ఇతర టీవీ ఛానళ్లలో 36 కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.

● సామాజిక మాధ్యమాల ద్వారా ఉచితంగా టెలిమెడిసన్ సేవలందించడంతో పాటు ప్రతిరోజు 100 మందికి పైగా పాడి రైతుల ప్రశ్నలకు స్పందిస్తున్నారు. నూతన పద్ధతులు క్షేత్రస్థాయిలో రైతులకు చేరేలా కృషి చేస్తున్నారు. ఈ వనరులు ప్రస్తుతం రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమంలో కీలకంగా మారాయి.

లఘు చిత్రంలో గొర్రెల పెంపకందారుగా ప్రసాదరావు

● కొవిడ్ సమయంలో లఘు చిత్రాలు, యూట్యూబ్ వీడియోల ద్వారా పశువుల ఆరోగ్యం, వ్యాధి నివారణ, పాడి పోషణ, ప్రభుత్వ పథకాలపై రైతులు, పశువైద్య సిబ్బందికి అవగాహన కల్పించడం ప్రారంభించారు. ఇప్పటి వరకు 6 లఘు చిత్రాలు, 350కి పైగా యూట్యూబ్ వీడియోలు రూపొందించారు. ఆ వీడియోలు అనతి కాలంలోనే 1.10 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు, 40 మిలియన్ వీక్షణలతో ప్రజలకు చేరువైంది.

అందుకున్న అవార్డులు..: గతంలో పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా 'రైతు నేస్తం' అవార్డు, 2007లో ఏపీ ప్రభుత్వం నుంచి డాక్టర్ సీకే రావు అవార్డు, 2023లో కేంద్ర ప్రభుత్వం నుంచి దక్షిణ ప్రాంత ఉత్తమ ఫీల్డ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌గా గుర్తింపు పొందారు.

'ఇగ్నో'లో ప్రవేశాలకు గడువు పొడిగింపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో)లో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 15 వరకు గడువు పొడిగించినట్లు విశాఖపట్నం కేంద్రం సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ జి.ధర్మారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో ప్రవేశాలు, ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం **https://ignouadmission.samarth.edu.in** వెబ్‌సైట్‌లో చూడాలని ఆయన కోరారు.

ఆ నిర్లక్ష్యాన్ని 'పూడ్చలేరా'?

'భూగర్భ విద్యుత్ కేబుల్' గుంతలతో తీవ్ర అవస్థలు

వేపగుంట ప్రాంతంలో చెక్కలు వేసుకుని రాకపోకలు సాగిస్తున్న స్థానికులు

ఈనాడు–విశాఖపట్నం, గోపాలపట్నం–న్యూస్‌టుడే: మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ ప్రాజెక్టు పనుల కోసం తవ్వి వదిలేసిన గుంతలు నగరవాసులకు చుక్కలు చూపిస్తున్నాయి. రోజుల తరబడి పూడ్చకపోవడంతో ఆ ప్రభావం ట్రాఫిక్‌పై పడుతోంది. అదుపు తప్పిన వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం, గుత్తేదారు నిర్లక్ష్యం దీనికి కారణమనే విమర్శలొస్తున్నాయి.

30శాతం పనులే పూర్తి: ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో రీయాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్‌డీఎస్ఎస్)కు సంబంధించి భూగర్భ విద్యుత్తు కేబుల్ పనులు చేపట్టారు. శ్రీకాకుళం, అనకాపల్లి, విశాఖ, రాజమహేంద్రవరం పరిధిలో 11కేవీ లైను 1300 కి.మీ., 33కేవీ 563 కి.మీ. మేర ఆయా పనులు జరుగుతున్నాయి. విశాఖలో చేపట్టిన 33 కేవీ 450 కి.మీ., 11కేవీ 1100 కి.మీ. మేర ప్రాజెక్టును గుత్తేదారుకు రూ.1300కోట్లకు అప్పగించారు. అయితే ఇప్పటి వరకు కేవలం 30శాతం పనులే నగరంలో పూర్తి కావడం గమనార్హం.

రోడ్లపై మట్టి కుప్పలు: నగరంలో ప్రధాన రహదారుల వెంబడి కేబుల్ వేసేందుకు గుంతలు తవ్వారు. తవ్వగా వచ్చిన మట్టిని రోడ్లపై కుప్పలుగా వేశారు. వాటిని పూడ్చడంలో జాప్యం జరుగుతుండటంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అటు విస్తరణ ఇటు తవ్వకాలు

ఇందిరానగర్, లక్ష్మీనగర్, వెంకటాపురం, పాతగోపాలపట్నం పరిధిలో విద్యుత్ కేబుల్ పనులు జరుగుతున్నాయి. మరో పక్క ఎన్ఎస్‌టీఎల్ 80 అడుగుల రోడ్డు నుంచి గోపాలపట్నం కుమారి కల్యాణ మండపం వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టారు. రహదారి విస్తరణ డిజైన్ గురించి విద్యుత్ అధికారులతో జీవీఎంసీ అధికారులకు సమన్వయం చేయకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి.

★ గోపాలపట్నం-వేపగుంట-పాత గోశాల కూడలి వరకు రోడ్డుపై కుప్పలుగా వేసిన మట్టితో బీఆర్టీఎస్ సర్వీసు రోడ్డు ఇరుకుగా మారి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి.

★ దుకాణాలు, ఇళ్లల్లోకి వెళ్లడానికి స్థానికులు చెక్క వంతెనలు ఏర్పాటు చేసుకున్నారు. పోర్టు స్టేడియం వెనుకవైపు రోడ్డులో సీతమ్మధార, కిమ్స్ ప్రాంతాల్లోని ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి కేబుల్‌ను ఇనార్బిట్ మాల్‌కు కనెక్షను ఇస్తున్నారు. ఇందు కోసం తవ్విన గుంతలను పూడ్చకుండా వదిలేశారు.

★ కొన్ని వార్డుల్లో నాయకులు కమీషన్ల కోసం పేచీలు పెట్టి పనులు జరగకుండా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

7న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు 7న విశాఖ రానున్నారు. ఆ రోజు ఉదయం 8.20 గంటలకు విమానాశ్రయానికి చేరుకుని, అక్కడ నుంచి కిర్లంపూడి లేఅవుట్‌లోని ఇంటికి చేరుకుంటారు. 10న ఉదయం బయలుదేరి హైదరాబాద్‌కు వెళ్తారు.

వల నిండుగా.. కల పండగా

ఆశాజనకంగా మత్స్య దిగుబడులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ చేపలరేవు కేంద్రంగా ఆరు నెలల, 15 రోజుల వ్యవధిలో లక్ష టన్నులకు పైగా మత్స్యరాశుల దిగుబడి వచ్చింది. గత ఏడాదితో పోల్చితే ప్రస్తుతం సీజన్ ప్రారంభం నుంచి మత్స్య దిగుబడులు ఆశాజనకంగానే ఉంటున్నాయి. దీంతో నిర్దేశిత లక్ష్యం దిశగా మత్స్యశాఖ దూసుకెళుతోంది.

ట్యూనా చేపలు

'కూటమి' చేయూత..

● కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్యపరిశ్రమ అభివృద్ధికి చేయూత అందిస్తుంది.

● మత్స్యకారులకు ఇంధన రాయితీ, ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి రూ.10 లక్షల పరిహారం, వలలు, ఇతర సామగ్రి పంపిణీ, బోట్లకు ఉచితంగా ట్రాన్స్‌పాండర్లు అమర్చడం వంటి కార్యక్రమాలు అమలు చేస్తుంది.

● వేట విధానాలపై శిక్షణ ఇవ్వడంతో పాటు ట్యూనా చేపల వేటకు అనుకూలమైన ప్రోత్సాహకాలు అందిస్తుండడంతో దిగుబడులు పెరుగుతున్నాయి.

ఇదీ పరిస్థితి..!: ■ విశాఖ చేపలరేవు ద్వారా 700 మరబోట్లు, వెయ్యి ఇంజిన్ బోట్లు, 3 వేల వరకు తెప్పబోట్లు వేట సాగిస్తున్నాయి.
■ ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు వేట నిషేధం అమల్లో ఉంటుంది. మిగిలిన పది నెలల పాటు వేట సాగుతోంది. ■ ప్రస్తుత సీజన్‌లో 1.44 లక్షల టన్నుల దిగుబడులు లక్ష్యంగా మత్స్యశాఖ నిర్ణయించింది. 2025 జూన్ 15 నుంచి డిసెంబరు 31 వరకు 1,00,351 టన్నుల మేర దిగుబడులు వచ్చాయి.
■ వాటిల్లో చేపలు 79,569 టన్నులు, రొయ్యలు 20,782 టన్నులు ఉన్నాయి. ఆయా మత్స్యరాశుల విలువ రూ.1,608 కోట్లు వరకు ఉంటుందని మత్స్యశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.
■ ట్యూనా చేపల శుద్ధి, నిల్వకు అవసరమైన వసతులు కల్పిస్తే వాటిని విదేశాలకు ఎగుమతి చేయొచ్చని, ప్రస్తుతం వాటిల్లో ఎక్కువ శాతం దేశీయ మార్కెట్లకు తరలించాల్సి వస్తోందని మత్స్యకారులు, బోటు ఆపరేటర్లు చెబుతున్నారు.



మత్స్యకారుల్లో ఉత్సాహం : అన్ని విధాలుగా అనుకూల పరిస్థితులు ఉండడంతో, ప్రస్తుత సీజన్‌లో లక్ష్యానికి మించి దిగుబడులు వస్తాయని భావిస్తున్నాం. ప్రభుత్వం తరఫున అన్ని కార్యక్రమాలు, పథకాలు సకాలంలోనే అమలు జరుగుతుండడంతో మత్స్యకారులు ఉత్సాహంగా వేట సాగిస్తున్నారు.
–పి.లక్ష్మణరావు, డీడీ, మత్స్యశాఖ



(c) eenadu

7, 8న స్వచ్ఛతపై అవగాహన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖ ప్రజలకు స్వచ్ఛతపై మరింత అవగాహన కల్పించేలా 'శిఖర్ సే సాగర్ తక్' పేరిట 7, 8న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిషనర్ కేతన్‌గార్గ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 7న బీచ్‌లో స్వచ్ఛ నడక, 8న పర్యావరణ పరిరక్షణపై సైకిల్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our **NAD KOTHA ROAD BRANCH**.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT VV	50	2,00,000	1,00,00,000
LT V	50	1,00,000	50,00,000
LT CC	50	60,000	30,00,000
LT C	50	30,000	15,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
LT P	50	4,000	2,00,000

Please Contact Branch Manager **Mr. S.SRINIVASA RAO,** for further details. **Mobile Nos. 80083-13115, Landline: 0891-2572015, 2572735.**

రవాణా సేవల్లో సందేహాలా..!

రవాణా శాఖ సేవల్లో ఎటువంటి సందేహాలున్నా వాటిని నివృత్తి చేసి వారి పనులు సులభంగా జరిగేలా మాధవధారలోని జిల్లా కార్యాలయంలో 'హెల్ప్ డెస్క్' ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీఓ దేవి గురువారం తెలియజేశారు. ప్రజలకు అవినీతి రహితంగా, వేగంగా సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రవాణా సేవల కోసం దళారులను ఆశ్రయించ వద్దన్నారు. ఎల్ఎల్ఆర్, డీఎల్, వాహన రిజిస్ట్రేషన్, బదిలీ, చిరునామా మార్పు, డూప్లికేట్ ధ్రువపత్రాలు, పర్మిట్లు వంటి 80 సేవలను 'సారథి' వాహన వెబ్‌సైట్ ద్వారా ఇంటి నుంచే దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందన్నారు. సాంకేతిక సమస్యలు, ఇతర ఏ ఇబ్బందులు ఉన్నా కార్యాలయం వద్ద ఉన్న హెల్ప్‌డెస్క్‌కు సంప్రదించాలని కోరారు. - న్యూస్‌టుడే, మాధవధార

రవాణా శాఖ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ వద్ద సందేహాలను నివృత్తి చేస్తున్న సిబ్బంది

సమీకృత వేద పాఠశాలల్లో ప్రవేశాలు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో చెన్నైకి చెందిన శ్రీ ప్రత్యక్ష ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సంప్రదాయ, సమీకృత వేద పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు కంచి కామకోటి పీఠం, ప్రత్యక్ష ఛారిటబుల్ ట్రస్ట్ చీఫ్ కోఆర్డినేటర్ మాందాత లక్ష్మి పేర్కొన్నారు. ద్వారకానగర్‌లోని శంకరమఠంలో గురువారం సాయంత్రం విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ప్రత్యక్ష ట్రస్ట్, కంచి పీఠం దృష్టి సారించిందన్నారు. బ్రాహ్మణ బాలికల కోసం నాలుగవ తరగతి నుంచి గ్రాడ్యుయేషన్ వరకు(ఇంటర్, బీఏ, బీకాం, బీబీఏ, బీఎస్సీ, బీఏఎల్ఎల్‌బీ, బీఏ సంగీతం, బీఏ ఫుడ్ అండ్ న్యూట్రిషన్ కోర్సుల్లో) సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. బ్రాహ్మణ అబ్బాయిల కోసం సమీకృత వేదం, స్మార్థ, ఇంగ్లీషు విద్య పాఠశాలలు ఉన్నాయన్నారు. నాయీబ్రాహ్మణ, కుమ్మరి, యాదవ వర్గాలకు చెందిన అబ్బాయిలకు ప్రవేశాలు కల్పించనున్నామన్నారు. మరిన్ని వివరాలకు 9500195021, 8217563887 నంబర్లలో సంప్రదించాలని కోరారు. సమావేశంలో శంకర మఠం అధ్యక్షుడు డాక్టర్ రవిరాజు, సంప్రదాయ పాఠశాల కమిటీ సభ్యురాలు రాధ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాందాత లక్ష్మి, చిత్రంలో డాక్టర్ రవిరాజు, రాధ

✦ **ప్రవేశాలకు ఇంటర్వ్యూలు జరిగే తేదీలు, ప్రదేశాలు:** ఈనెల 6న శ్రీకాకుళం, 7న విజయనగరం, 8న విశాఖపట్నం శంకరమఠంలో, 19న విజయవాడ, 20న రాజమహేంద్రవరం, 21న కాకినాడ, 25న హైదరాబాద్‌లో జరుగుతాయన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SHRIRAM Finance)
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, జోనల్ కార్యాలయం, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడిన, ఎస్‌సీయూఎఫ్ బ్రాంచ్-II చెన్నై, తేదీ 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైన మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడిన) ... [illegible]

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	ఎన్‌పిఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. MRNPTFF2310090004, తేదీ: 10.10.2023 1. మయాన్ హోమ్స్ ... 2. నమ్మి అప్పల రాజు ... 3. నమ్మి మోనిక చంద్ర ... 4. నమ్మి సుధీర్ కుమార్ ... [illegible]	08.07.2025	23.12.2025
	రుణం మొత్తం రూ. 1,00,00,000/-	మొత్తం బకాయి: రూ.91,62,751.11/- ... తేదీ 23.12.2025 నాటికి

ఆస్తి షెడ్యూల్: LOAN AGR.NO. MRNPTFF2310090004 ... [illegible]

తేదీ: 23.12.2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నేడు 'పీఎం పరీక్షా పే చర్చా' ప్రత్యక్ష ప్రసారం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో పరీక్షలంటే భయం, ఒత్తిడి తగ్గించి, ఆత్మవిశ్వాసం కలిగించేలా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్వహిస్తున్న పరీక్ష పే చర్చా కార్యక్రమం శుక్రవారం విశాఖ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది. అందులో విద్యాలయాల్లో తగిన ఏర్పాట్లు చేసి ప్రసారాన్ని విద్యార్థులంతా వీక్షించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ మేరకు అన్ని మండలాల విద్యాశాఖాధికారులకు ఇప్పటికే సూచనలివ్వడంతో పాటు సీనియర్ ప్రధానోపాధ్యాయులతో కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. 1 డిసెంబరు 2025 నుంచి 11 జనవరి 2026 మధ్య దేశ వ్యాప్తంగా 4.5 కోట్ల మంది విద్యార్థులు పరీక్షలకు సంబంధించిన సందేహాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోగా.. రాష్ట్ర వ్యాప్తంగా 24 లక్షల మంది, విశాఖ జిల్లా నుంచి 1.37 లక్షల మంది విద్యార్థులు, 500 మంది ఉపాధ్యాయులు, 2వేల మంది తల్లిదండ్రులు ప్రశ్నలు నమోదు చేసుకున్నారన్నారు. తొలి విడత ఈనెల 6వ తేదీన, మలి విడత 9వ తేదీన ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని పేర్కొన్నారు.

తల్లిదండ్రులు మందలించేది మీ బాగు కోసమే

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: మనిషి వృద్ధిలోకి రావాలంటే తల్లిదండ్రులు, గురువుల మాటలు గౌరవించాలని ప్రభుత్వ సలహాదారు, ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. 'విద్యా దీప్ - సంస్కార స్ఫూర్తి' కార్యక్రమంలో భాగంగా అడ్డురోడ్డులోని శ్రీఐదర్ పాఠశాలలో గురువారం సుమారు రెండు వేల మంది విద్యార్థులకు భవిష్యత్తు దిశానిర్దేశం చేశారు. తల్లిదండ్రులు మందలిస్తే అది మీ బాగు కోసమేనని విద్యార్థులు గుర్తించాలన్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చాగంటి మాట్లాడుతూ ఒక్కరు లేకుండా కాలం గడిచే జీవితంలో వృద్ధిలోకి రాలేమన్నారు. అమ్మను మోసగించడం అంటే మానవత్వం లోపించడమేనని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు తీసుకునే వారిని అందరూ దూరంగా పెడతారని, ఒంటరి వారు అవుతారన్నారు. విద్యార్థినుల నృత్యాలు అలరించాయి. పేట సీఐ అప్పన్న మాజీ ఎంపీపీ వినోద్‌రాజు, తెదేపా మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మాజీ అధ్యక్షుడు వెంకటరాజు, ప్రధాన కార్యదర్శి అల్లు నరసింహమూర్తి, కొరుప్రోలు పీఏసీఎస్ ఛైర్మన్ గుర్రం రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న చాగంటి

మహాసభలకు తరలిన ఉద్యోగులు

వన్‌టౌన్: ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర మహాసభల నేపథ్యంలో గురువారం విజయవాడలో నిర్వహించిన ర్యాలీలో జిల్లాకు చెందిన నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కమిటీ విశాఖ జిల్లా ఛైర్మన్ కొత్తి నాగేశ్వరరెడ్డి, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఆర్.ప్రసాద్, కార్యదర్శి పి.శ్యామ్ ప్రసాద్, ఇతర నాయకులు టీఎస్ఎస్ ప్రసాద్, వాసు, వీవీఆర్‌వీ.సత్యనారాయణ, నియోగి, మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే మహాసభల్లో పలు అంశాలపై చర్చిస్తామని వారు పేర్కొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న జిల్లా కమిటీ సభ్యులు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SHRIRAM Finance)
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, జోనల్ కార్యాలయం, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

[illegible]

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	ఎన్‌పిఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. MRNPTFF2404290003, తేదీ: 30.04.2024 1. మధుపాడ్ శ్రీనివాసరావు ... 2. మధుపాడ అప్పలనరసమ్మ ... 3. నెల్ల కృష్ణ ... [illegible]	10.05.2025	12.12.2025
	రుణం మొత్తం రూ. 20,00,000/-	మొత్తం బకాయి: రూ.24,55,303.90/- ... తేదీ 12.12.2025 నాటికి

ఆస్తి షెడ్యూల్: LOAN AGR. NO. MRNPTFF2404290003 ... [illegible]

తేదీ: 12.12.2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్‌భరత్ అధికారులను ఆదేశించారు. ఐ.ఎఫ్.ఆర్. నేపథ్యంలో జరుగుతున్న పనులను గురువారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు పర్యాటక ప్రాంతాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కమిషనర్ తేజ్‌భరత్ మాట్లాడుతూ పచ్చదనం మరింత పెంచాల్సిన అవసరం ఉందని, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా సబ్‌మెరైన్ మ్యూజియం, యుద్ధ విమాన మ్యూజియం, కైలాసగిరి, తెన్నేటిపార్కు తదితర ప్రాంతాల్లో చేపడుతున్న పనుల పురోగతిపై ఆరా తీశారు. పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సబ్‌మెరైన్ పరిసరాలను పరిశీలిస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్, ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ తదితరులు

చోరీ నిందితుల అరెస్టు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: బంగారు ఆభరణాలను చోరీ చేసిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని డీసీపీ క్రైం కె.లతామాధురి తెలిపారు. గురువారం నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 'బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురానికి చెందిన వి.జ్యోతి(35) ఈనెల 3న విశాఖ వచ్చారు. రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఆటోలో వెళ్తుండగా, సంగం శరత్ థియేటర్ వద్ద మరో ఇద్దరు మహిళలు ఆటో ఎక్కారు. జ్యోతి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆటో దిగి వెళ్లిపోయారు. బ్యాగులో ఉండాల్సిన రూ.6 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు మాయమైనట్టు మరుసటి రోజు (4వ తేదీ) గుర్తించారు. వెంటనే నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గురువారం రైల్వేస్టేషన్ సమీపంలో పోలీసులు తనిఖీలు చేస్తుండగా, విజయనగరం జిల్లా కొత్తవలసకు చెందిన ఎం.గంగ(50), అనకాపల్లి జిల్లా కె.కోటపాడుకు చెందిన ఆర్.ఎల్లారమ్మ(44) పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అనుమానం వచ్చిన పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. విచారణ చేయగా... జ్యోతికి చెందిన బంగారు ఆభరణాలు చోరీ చేసినట్టు అంగీకరించారు. వారిని అదుపులోకి తీసుకుని, ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై గతంలో పలు చోరీ కేసులు నమోదై ఉన్నాయని' డీసీపీ తెలిపారు. సమావేశంలో ఏసీపీ నరసింహమూర్తి, సీఐ కె.రామారావు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ లతామాధురి

కానిస్టేబుల్‌పై దాడికి యత్నించిన యువకుడికి రిమాండ్

మాధవధార, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్‌పై బీరు సీసాతో దాడి చేసేందుకు యత్నించిన యువకుడిని గురువారం కంచరపాలెం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 3న కప్పరాడ వద్ద బహిరంగ ప్రదేశంలో కొంతమంది యువకులు మద్యం తాగుతున్నారు. విధుల్లో ఉన్న కానిస్టేబుల్ నారాయణ అక్కడకు చేరుకొని ఇక్కడి నుంచి తక్షణమే వెళ్లిపోవాలని సూచించారు. దీంతో బంగారు రాజేష్ కానిస్టేబుల్‌తో వాగ్వాదానికి దిగి తన చేతిలో ఉన్న బీరు సీసా పగులగొట్టి దాడి చేసేందుకు యత్నించాడు. మిగతా యువకులు అతన్ని అడ్డుకున్నారు. వెంటనే కానిస్టేబుల్ నారాయణ కంచరపాలెం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చేలోపే అక్కడ నుంచి రాజేష్ పరారయ్యాడు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు రాజేష్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	125	120
లైవ్	152	140
డ్రెస్డ్	220	250
స్కిన్‌లెస్	251	260

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును. అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

REAL ESTATE

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

121Sq. yards నార్త్, ఈస్ట్ కార్నర్ రెండు అంతస్తులు, మంచి లోకేషన్, మంచి రెంట్స్ వస్తాయి. తక్షణమే అమ్మకానికి ✆ 9885824528.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు పేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

ANAKAPALLI

అనకాపల్లి RTC కాంప్లెక్స్ దగ్గర AMAL కాలేజ్ వెనుక 162 గు॥ N/F పంచాయతీ లేఅవుట్‌లో ప్లాటు అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర॥ 6302888458

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

2600 Sq.Ft. Commercial Space for Sale. Near Madhavadhara VUDA Colony Corner Building. Near 48 Last Bus Stop, Vizag. Now receiving Rs.70,000/- Month Rent. ✆ 8143099665.

JOBS

Wanted Job Openings in Global City Vizag * Team Development Managers / Business Partners. Qlf: 40+, M/F. Prefer. Retd./ VRS / Employees, Housewives, LIC, Insurance, Marketing Agents. Salary: 20,000/- to 30,000/- + Incentives. T&C Apply. 7675964466, 9398372019.

ITI/ Diploma/ B.Tech, Civil or Any Degree Holders M/F with M.S. Office knowledge at Aditya Architects & Engineers, Sankaramatam Road, Vizag. ✆ 9440195777, 9182377149.

Wanted Male Admin Incharges, Marketing Staff and Female Telecallers (Must be Married) Qualification any Degree. Age Limit 25 to 45 Years. Salary: 12000/- to 22000/-. Working Location: Master Minds College, Vizag. Contact: 80085 57071, 92487 22267.

Wanted Cashier-1 Waiters -5, Stall Boys-5, Captain-1 to work at Subbaiahgaru Hotel, Vizag. Contact (✆): 8919836717.

VBC On TV News Channel Req News Readers-2, Reporters-3, Content Writers-3, Video Editor-1 Dwarakanagar, VSP. ✆ 9032535228

Wanted Faculty for Computers Geography Maths Reasoning Arithmetic English Vinex Degree College, Vizag. Ph: 9848053431

WALK-IN-INTERVIEW
A Two Decades Successfully Completed ORG; Wanted the below candidates in Visakhapatnam Division & Branches.
❖DIVISIONAL MANAGERS: M/F
☛Qlf: Retired in any banking sector, any Insurance Companies and head of the department in any Govt. Sectors.
☛Salary + Incentives (T&C Apply)
❖ADMINISTRATION CHIEF: M/F
☛Qlf: Working/ Retired/ VRS in any Govt. Departments.
☛Salary + Incentives (T&C Apply)
❖CLIENT SUPPORTING MANAGERS: Only Female
☛Age: 30 Years and above
☛Qlf: Any Degree, Minimum 1 Year Exp; in any Department & Companies.
☛Salary + Allowances (T&C Apply)
Note: Interviews at Office Premises Appointment Immediately.
INTERVIEWS ON: 6th & 7th - Feb 26
Con: GORLE RAMA RAO, GM DOCTORS COLONY, VSP
✆ 9553529529 9167761071

WANTED
BTAH, Gajuwaka, Vizag.
1. SUPERVISORS Mechanical for Dumpers
2. WELDERS
3. ELECTRICIAN for Dumpers
4. MECHANICS for Loaders & Excavators
5. SUPERVISORS (STORE) for Dumper Spares
9966228132

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైవ్స్. Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 7842125628.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు *బ్రాంచ్ మేనేజర్స్, *టీమ్‌లీడర్స్ & టెలీకాలర్స్ (F) జీతం+కమీషన్ ఇవ్వబడును. Ph.: 7075301602.

స్త్రీలు కావలెను (20 నుండి 50) తెలుగులో మంచి వాక్చాతుర్యంతో మాట్లాడగలిగే వారికి జీ: 9000 & బోనస్ మీ బయోడేటా వాట్సాప్ ✆ 8074051881 గాజువాక.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులు పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ నర్సులు కావలెను. జీ.20k. ✆ 81216 31212, 89775 45749

ఉచితహాస్టల్‌తో శిక్షణ& ఉపాధి నిరుద్యోగ యువతీ/ యువకులకు ఎలక్ట్రానిక్స్ హార్డ్‌వేర్ అసెంబ్లీ ఆపరేటర్, M.S.Office, స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ ఇవ్వబడును. 9704633675, 7331144859.

Wanted Computer ఆపరేటర్ టైపింగ్ తెలుగు, ఇంగ్లీషులో ప్రావీణ్యం కల్గి స్పీడుగా టైప్ చేయగల Exp. కావలెను. 9989765615, 9912208283

వైజాగ్ రెస్టారెంట్‌లో పనిచేయడానికి యువకులు కావలెను (వెయిటర్‌లు), భోజనం & వసతి కల్పించబడును అనుభవం అవసరం లేదు ✆ 9676575827.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అసెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్ డి.నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌ఐటి విజయార్ ట్రేడ్ సెంటర్, వివిప రోడ్డు విశాఖపట్నం-530020. ఫోన్ : 96409 33383, 98312 00669

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 9(1) తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

[illegible]

బ్రాంచ్ పేరు : LIC బిల్డింగ్ విశాఖపట్నం (046200)

ఇ-వేలం తేదీ & సమయం: 09.03.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేదీ: 09.03.2026, ఉ॥ 3.00 గం.ల వరకు

ఋణగ్రహీత పేరు & చిరునామా : ఖాతా నెం. 0462009000000052 & 046200EG00000105.

[illegible]

రిజర్వు ధర : రూ. 148.20 లక్షలు ధరావత్తు : రూ. 14.82 లక్షలు బిడ్ పెంపుదల మొత్తం : రూ. 0.10 లక్షలు

[illegible]

రిజర్వు ధర : రూ. 228.20 లక్షలు ధరావత్తు : రూ. 22.82 లక్షలు బిడ్ పెంపుదల మొత్తం : రూ. 0.10 లక్షలు

[illegible] https://BAANKNET.COM ... www.pnbindia.in ...

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేదీ: 04.02.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **శ్రీ చిదంబరం గారు**
స్క్రీన్-2: **మన శంకర వరప్రసాద్ గారు**

9న జిల్లాస్థాయి కోలాటం పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామంలో శ్రీరామచంద్రమ్మ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ఈనెల 9న జిల్లాస్థాయి కోలాటం పోటీలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ఛైర్మన్ మాసవరపు అప్పలనాయుడు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేత బృందాలకు నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేస్తామన్నారు. ఆసక్తి గల వారు 99080 59782 నంబరుకు ఫోనులో సంప్రదించాలని కోరారు.

డీఆర్ బకాయిలు జమ చేయరూ..

పెందుర్తి, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా సీతమ్మధార ఏటీవో పరిధిలోని పింఛనుదారులకు తక్షణమే డీఆర్ బకాయిలు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం పెందుర్తి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లం కృష్ణారావు, వై.కామరాజు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 30 నెలలకు సంబంధించిన డీఆర్ బకాయిలను ప్రభుత్వం ఈ ఏడాది సంక్రాంతి సమయంలోనే విడుదల చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లోని లబ్ధిదారులకు జమ చేయగా సీతమ్మధార ఏటీవో పరిధిలోని 14వేల మందిని విస్మరించారని వాపోయారు. దీంతో పింఛనుదారులు తీవ్ర ఆర్థిక సమస్యలతో పాటు మానసిక వేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం మరిశవానిపాలెం చెరువు వద్ద రహదారి అంచులు కోతకు గురై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – శ్రీను, కలపాక

✓: త్వరలో సమస్య పరిష్కరించేలా కృషి చేస్తాం. – మల్లికార్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో, పరవాడ

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 94వవార్డు శానాతివానిపాలెం కాలనీలో కాలువలు చెత్తతో పేరుకుపోయాయి. – హరినారాయణ

✓: కాలువలను శుభ్రం చేయిస్తాం. – ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం బంగారమ్మపాలెంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. – డి.అప్పారావు, సబ్బవరం

✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – గుణ లక్ష్మి, గ్రామ కార్యదర్శి, బంగారమ్మపాలెం

?: సబ్బవరం సమీప గణపతిపురంలోని మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – పి.నాగరాజు, సబ్బవరం

✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

ఉన్నత చదువులకు ఉపకార వేతనాల ఊతం

పెందుర్తి పాలిటెక్నిక్ కళాశాల నుంచి 32 మంది ఎంపిక

పెందుర్తి, న్యూస్‌టుడే

పేద పిల్లలు ఉన్నత విద్యాభ్యాసం చేసి కుటుంబాలకు అండగా ఉండాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు అందజేస్తోంది. అందులో భాగంగా సాంకేతిక విద్య అభ్యసించే బాలికలను ప్రోత్సహించేందుకు ప్రగతి ఉపకార వేతనాల పేరిట డిప్లొమా, ఇంజినీరింగ్ చదివే విద్యార్థినులకు ఏడాదికి రూ.50వేలు చొప్పున అందిస్తోంది. అలాగే చదువులో ప్రతిభ చూపుతున్న వారికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి పీఎం యశస్వి పేరిట ఏడాదికి రూ.30వేలు చొప్పున ఉపకార వేతనాలు అందిస్తోంది. పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న 8మంది బాలికలు ప్రగతి ఉపకార వేతనాలకు, 24 మంది పీఎం యశస్వి స్కాలర్‌షిప్‌నకు ఎంపికయ్యారు.

▲ పీఎం యశస్వి ఉపకార వేతనాలను ఏఐసీటీఈ 2024-25 సంవత్సరానికి గాను ఈ ఏడాది నుంచే ప్రవేశపెట్టింది. ఎంపిక చేసిన గ్రూపులకు మాత్రమే ఇవి అందుతాయి. రాష్ట్రంలో 107 మంది ఎంపికవగా వారిలో పెందుర్తి పాలిటెక్నిక్ కళాశాల నుంచి అత్యధికంగా 24మంది ఉన్నారు. గత నాలుగేళ్లుగా ప్రగతి ఉపకార వేతనాలకు 31మంది లబ్ధి పొందినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపకార వేతనాలు అందుకున్న విద్యార్థుల మనోభావాలు వారి మాటల్లోనే..

▲ నేను ఈఈఈ డిప్లొమా చేస్తున్నా. నాన్న సూర్యనారాయణ ఆటో డ్రైవర్. తల్లి కరుణకుమారి గృహిణి. తల్లిదండ్రుల కోరిక మేరకు పోటీ పరీక్షలు రాసి సర్కారు ఉద్యోగం సాధించాలని ఆశ. అందుకు పీఎం యశస్వి ఉపకార వేతనం అండగా ఉంటుంది. – వి.కిశోర్‌కుమార్, పాత ఐటీఐ కూడలి

▲ తండ్రి నాగరాజు పెయింటింగ్ పనులు చేస్తుంటారు. తల్లి సత్యవతి గృహిణి. పీఎం యశస్వి ఉపకార వేతనానికి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉంది. బ్యాంకింగ్, రైల్వే రంగంలో స్థిర పడాలని ఆకాంక్ష. అందుకు ఈ ఉపకార వేతనం మార్గం చూపుతుంది. – కారి సంధ్య, కంచరపాలెం

▲ నేను సివిల్ డిప్లొమా చదువుతున్నా. తండ్రి అకాల మరణం చెందడంతో అమ్మ అప్పలమ్మ వ్యవసాయం చేస్తూ నన్ను చదివిస్తోంది. ప్రగతి ఉపకార వేతనం ద్వారా ఏడాదికి రూ.50వేలు అందడం వల్ల అమ్మకు కష్టం తప్పింది. బాగా చదివి ఆమెకు ఏ లోటూ లేకుండా చూసుకోవాలన్నదే నా లక్ష్యం. – గళ్లా వసంత, ఎస్.కోట

▲ నేను ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ డిప్లొమా చదువుతున్నా. నాన్న జగన్నాథం సెలూన్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అమ్మ వెంకటలక్ష్మి గృహిణి. నేను బాగా చదువుకుని మంచి ఉద్యోగం సాధించాలని సంకల్పం. ప్రగతి ఉపకార వేతనం నా ఉన్నత చదువులకు ఎంతో దోహదం చేస్తుంది. – ఎన్.యశస్విని, విశాఖ కలెక్టర్ కార్యాలయ ప్రాంతం.

జనాభాకు అనుగుణంగా ఆసుపత్రులు నిర్వహించాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: ఆసుపత్రులకు వచ్చే జనాభాకు అనుగుణంగా వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత వంటి చర్యలు చేపట్టాలని జిల్లా జనాభా పరిశోధన కేంద్రం సభ్యులు డాక్టర్ యడ్ల రమణ, డాక్టర్ సీహెచ్.పాదాలు సూచించారు. వీరు గురువారం పెందుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం, ఎన్‌సీడీ కార్యక్రమాలను, శస్త్ర చికిత్సల గదులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఓపీ సేవలు, ఇతర వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శంకర్‌ప్రసాద్, పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ హెచ్ ఆర్‌కె దొర, జిల్లా మానసిక ఆరోగ్య కేంద్రం నోడల్ అధికారి డాక్టర్ నిత్య, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెందుర్తి సీహెచ్‌సీని సందర్శించిన జనాభా పరిశోధన కేంద్రం ప్రతినిధులతో వైద్యులు, సిబ్బంది

బస్సు సర్వీసులు పెంచాలంటూ నిరసన

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో అమలవుతున్న స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత రవాణా సదుపాయం కల్పించినా బస్సు సర్వీసులు పెంచకపోవడం వల్ల ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని సీపీఎం నాయకులు వాపోయారు. ఈ మేరకు సీపీఎం గోపాలపట్నం జోన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సుజాతనగర్ బస్‌స్టాప్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. జోన్ కమిటీ కార్యదర్శి బి.జగన్, జిల్లా కమిటీ సభ్యులు బి.రమణి, నాయకులు కె.అప్పలనాయుడు, ప్రభావతి, అప్పన్న, చిన్న, తదితరులు పాల్గొని ప్రయాణికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. బస్సుల సంఖ్య పెంచడంతో పాటు రాత్రి వేళ కూడా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు.

సుజాతనగర్ బస్‌స్టాప్ వద్ద మహిళలకు కరపత్రాలు అందజేస్తున్న సీపీఎం నాయకులు

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

■ ఘనంగా విద్యార్థుల స్నాతకోత్సవం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని భాష్యం పాఠశాలలో గురువారం ప్రాథమిక విద్యార్థుల స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ప్రిన్సిపల్ జీవీ దీపిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏఎస్ఐ ఎం.ఈశ్వరరావు, డాక్టర్ ఆదిక్య ముఖ్య అతిథులుగా పాల్గొని చిన్నారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాల బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం టెన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా సామూహిక సీమంతాలు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ ద్రోణంరాజునగర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం సామూహిక సీమంతాల కార్యక్రమం ఘనంగా జరిగింది. పెందుర్తి ఐసీడీఎస్ సీడీపీవో సీతాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత ముఖ్య అతిథిగా పాల్గొని గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అనిత, పద్మ, కనక, ఏఎన్ఎం జగ్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణులు, కార్పొరేటర్ శానాపతి వసంత, ఐసీడీఎస్ అధికారులు, తదితరులు

కమ్యూనిటీ హాలు మరమ్మతులకు శ్రీకారం

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్ తదితరులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాక 76వ వార్డులో రూ.50లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ తెదేపా ఫ్లోర్‌లీడర్ గంధం శ్రీనివాస్ గురువారం శంకుస్థాపన చేశారు. నడుపూరు కుమ్మరి వీధి, గాంధీనగర్‌లో కమ్యూనిటీ హాలు మరమ్మతులు, పార్కు ప్రహరీ పనులను ప్రారంభించారు. వార్డు అధ్యక్ష కార్యదర్శులు జుత్తుక రాజు, కూన వెంకటరావు, నాయకులు తెంటు సత్యనారాయణ, బాసంగి తిరుపతిరావు, బొడ్డు సత్యారావు, శివ, తదితరులు పాల్గొన్నారు.

సర్వే వేగవంతం చేయండి

వేపగుంట, న్యూస్‌టుడే: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వేగవంతం చేయాలని ఎంహెచ్‌వో అప్పలనాయుడు సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం గురువారం జోనల్ కార్యాలయంలో ఆయన ఏఎన్ఎంలతో సమీక్ష నిర్వహించారు. ఏయే సచివాలయాల్లో ఎంత మేర సర్వే జరిగింది. ఇంకా ఎంత మిగిలి ఉందన్న విషయంపై ఆరా తీశారు. అక్కడున్న సర్వే జరగడానికి గల కారణాలు తెలుసుకున్నారు. సర్వర్ సమస్య అధికంగా ఉంటోందని ఏఎన్ఎంలు చెప్పగా సర్వర్ పనిచేసే సమయాలు గుర్తించి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో శానిటరీ సూపర్‌వైజర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఏఎన్ఎంలు

కృత్రిమ మేధను సద్వినియోగం చేసుకోవాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: కృత్రిమ మేధను సక్రమంగా, విశ్వసనీయంగా వినియోగించుకోవడం ద్వారా పనులు సులభతరం చేసుకోవడంతో పాటు అధిక ప్రయోజనాలు పొందవచ్చని వేల్ టెక్ టెక్నాలజీ సంస్థ డైరెక్టర్ ఉమాశంకర్ సూచించారు. స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఏఐ ఆధారిత సదస్సులో ఉమాశంకర్ విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. కరస్పాండెంట్ దియోనిలా, ఉప ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసరావు, ఏవో రవిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

పునరావాస కేంద్రానికి అప్పగింత

పెందుర్తి, న్యూస్‌టుడే: మద్యానికి బానిసై కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తిని గురువారం పునరావాస కేంద్రానికి అప్పగించినట్లు పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. పెందుర్తి మండలం పినగాడి గ్రామానికి చెందిన అంగటి సూరిబాబు మద్యానికి బానిసై తరచూ ఇంట్లో గొడవ చేస్తున్నాడు. దీనిపై అతడి భార్య సంతోషి పెందుర్తి పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు పోలీసులు సూరిబాబును చినముషిడివాడలోని న్యూలైఫ్ డ్రగ్స్ పునరావాస కేంద్రానికి తరలించారు.

గణనాథుడికి జేజేలు

పెందుర్తి, న్యూస్‌టుడే: సంకష్ట హర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం వినాయకుడి ఆలయాల్లో విశేష హోమాలు, అభిషేకాలు, అర్చనలు జరిగాయి. పెందుర్తి సూర్యానగర్‌లోని సంపత్ వినాయక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణపతి హోమం జరిగింది. పండితులు వేదమంత్రాలతో హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వేంపరాల వెంకటేశ్వర్లు, కీర్తి కామేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, నిట్టల బాపూరావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ★ వేంకటాద్రి ఘాట్‌రోడ్డులో కొలువైన ఆయుష్య గణపతి ఆలయంలో అర్చకులు గణనాథుడికి విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆయా పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హోమ పూజలో పాల్గొన్న భక్తులు

హరిహర సుతుడికి ఉత్తర నక్షత్ర పూజలు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: హరిహర సుతుడు అయ్యప్ప స్వామి ఆవిర్భవించిన ఉత్తర నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం సుజాతనగర్‌లోని పూర్ణ పుష్కల సమేత ధర్మశాస్తా అయ్యప్ప స్వామి ఆలయంలో విశేష అభిషేకాలు, పూజలు జరిగాయి. ఆలయ ధర్మకర్త వాకా చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు వేకువజామున మణికంఠుడికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. విశేష హారతులిచ్చి శరణుఘోషతో ఆరాధించారు.

గొర్లెవానిపాలెంలో తీర్థం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గొర్లెవానిపాలెం గ్రామ దేవతలు కుంచుమాంబ, బంగారమ్మతల్లి అమ్మవార్ల తీర్థం గురువారం ఘనంగా జరిగింది. ఆ గ్రామానికి చెందిన జిల్లా తెదేపా ఆర్గనైజింగ్ కార్యదర్శి గండి దేముడు ఆధ్వర్యంలో జరిగిన ఈ తీర్థం అత్యంత వేడుకగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఉదయం జిల్లా స్థాయిలో బాలుర కబడ్డీ పోటీలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఎంపీటీసీ సభ్యుడు కృష్ణ చైతన్య, త్రిమూర్తులు, వినోద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూజలందుకున్న కుంచుమాంబ

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు పరిధిలోని పలు కాలనీల్లో రూ.6కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన జరుగుతుందని వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత తెలిపారు. శ్రమశక్తినగర్, సిద్ధార్థనగర్, లక్ష్మీనగర్, ఎస్సీ బీసీ కాలనీ, శాంతినగర్, భాస్కరరెడ్డి లేఅవుట్, కుమ్మరికాలనీ, పులగవానిపాలెం, జుత్తాడ రోడ్డు, తదితర ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, మేయర్ పీలా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొని పనులు ప్రారంభిస్తారని ఆమె తెలియజేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన పెంటకోట అప్పారావు, తండ్రి అప్పారావు, నివాసము D.No.14-3, ద్రోణంరాజునగర్, పెందుర్తి గ్రామం, పెందుర్తి మండలం, విశాఖపట్నంలో నివాసము ఉంటున్నారు. సదరు పెంటకోట అప్పారావుగారు తేది 21-10-2009 నాడు బూరుగుపల్లి వెంకట నాగేశ్వరరావు గారి వద్దనుండి దస్తావేజు నెం.2536/2009 ద్వారా కొనుగోలు చేయడం జరిగినది. ఆయన వద్ద బూరుగుపల్లి వెంకట నాగేశ్వరరావు గారికి చెందిన లింకు దస్తావేజు నెం.6165/2005 ఉన్నది. తేది 02-02-2026 నాడు పెందుర్తి నుండి చినముషిడివాడ ఆటోనందు ప్రయాణము చేయుచూ ఉండగా లింకు దస్తావేజు నెం.6165/2005 తేది 17-10-2005గా కలది తేది 02-02-2026 నాడు పోయినది. నా క్లయింట్ ఎంతగా వెతికినను సదరు దస్తావేజు కాగితములు దొరకలేదు. కావున సదరు దస్తావేజులు ఎవరికైన దొరికినయెడల నాకుగాని లేదా పైన తెలియజేసిన నా క్లయింట్‌కుగాని ఇప్పించగలరని కోరి ప్రార్థించుచున్నాము. **షెడ్యూల్:** విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, పెందుర్తి గ్రామం, పులగాలిపాలెం పంచాయతీ, సర్వే నెం.118/15లో చేరిన య.0.04 సెంట్స్ లేక 193.6 చ.గ॥ ఖాళీ స్థలంకు హద్దులు: **తూర్పు:** మాలో 1వ ఆసామీ సోదరులైన కిల్లి దేముడు, కిల్లి త్రిమూర్తులు యితరులకు విక్రయించిన భూమి, **దక్షిణం:** కోరుపోలు పైడిరాజు, మేళ్ళ రత్న శేఖర్ వగైరాల భూమి, **పడమర:** పులగాలిపాలెం నుండి జుత్తాడ పోవు రోడ్డు, **ఉత్తరం:** మాలో 1వ ఆసామీ సోదరులైన కిల్లి దేముడు, కిల్లి త్రిమూర్తులు యితరులకు విక్రయించిన భూమి.

MALLA TULASI RAM, B.Sc., LLB ; Advocate
Off. & Res. # 15-2, Sarada Nagar, Pendurthi, VSP-531173.
Ph: 9348422444, 9490002727

పెనుగోకమాంబకు నీరాజనం

నరవ (వేపగుంట), న్యూస్‌టుడే : నరవ పరిసర ప్రాంతాల ప్రజల ఆరాధ్య దైవం పెనుగోకమాంబ అమ్మవారి పండగ గురువారం ఘనంగా జరిగింది . ఉదయం నుంచి భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో అమ్మవారి పరస నిర్వహించారు. అమ్మవారి ప్రతిమలను భక్తులు భుజాలపై పెట్టుకుని గ్రామంలో ఊరేగించారు. రాత్రి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

గొల్లల పాలెంలో...

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గొల్లలపాలెం గ్రామదేవత శ్రీదుర్గమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. 7 గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారి గుడికి చేరుకుని ధూప, దీప, నైవేద్యాలతో పూజలు చేశారు. పసుపు కుంకుమలు సమర్పించి ముడుపులు చెల్లించారు. నిర్వాహకులు భక్తులకు ఉచిత తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఏర్పాటు చేసిన గుర్రాల పోటీల్లో విజేతలకు పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ బహుమతులు అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

గుర్రాల పోటీలో విజేతలను అభినందిస్తున్న పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, తదితరులు

కలపాకలో దుర్గమాంబ పండగ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం కలపాక గ్రామంలో గురువారం శ్రీదుర్గమాంబ అమ్మవారి పండగ కనులపండువగా జరిగింది. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, సర్పంచి బొండా కనకారావు, ఎంపీటీసీ సభ్యురాలు ప్రభ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, కూటమి నాయకులు నగిరెడ్డి చిన్నారావు, ఇందల కొండలరావు, ఎన్టీపీసీ హెచ్‌వోపీ ఆయస్కాంతజెనా తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ప్రసాదం, మజ్జిగ వితరణ చేశారు. సాయంత్రం ఘటాల ఊరేగింపు జరిగాక అనుపోత్సవం చేపట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సాంఘిక నాటక ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఉత్సవకమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బొట్టవానిపాలెంలో.. : పరవాడ మండలం బొట్టవానిపాలెం గ్రామంలో గురువారం శ్రీమరిడిమాంబ పండగ కనులపండువగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, గ్రామపెద్దలు, ఉత్సవకమిటీ ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం అనుపోత్సవం ఘనంగా జరిగింది. సాంఘిక నాటక ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

అమ్మవారి సన్నిధిలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, తదితరులు

మరిశవానిపాలెంలో..: పరవాడ మండలం మరిశవానిపాలెంలో గురువారం శ్రీదుర్గమాంబ అమ్మవారి అనుపోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు కుంకుమ పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను మేళతాళాలు, కోలాటం, బాణసంచా వెలుగుల నడుమ ఊరేగించారు. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. గ్రామపెద్దలు, ఉత్సవకమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలయంలో పట్టాభిషేక పారాయణం

సింహపురి కాలనీ (వేపగుంట), న్యూస్‌టుడే: సింహపురికాలనీ సీతారామాలయ వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ ప్రాంగణంలో సీతారాముల పట్టాభిషేక పారాయణం జరిపారు. ఉదయం భక్తులు ఆలయానికి చేరుకుని పారాయణం చేశారు. ఉత్సవాల్లో భాగంగా శాంతి హోమం నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

భక్తులకు అన్నసమారాధన

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర 14 గ్రామాల ప్రజల ఆరాధ్య దైవం ముత్యమాంబ అమ్మవారి మాసాంతర అన్నదాన కార్యక్రమం గురువారం ప్రారంభించారు. భక్తుల ఆర్థిక సహాయంతో ప్రతీ నెలా రెండవ గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపి భక్తులకు అన్నసమారాధన చేపట్టాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు. కొల్లూరు నానాజీ, ముత్తానాయుడు, అర్చకులు శేషాద్రిశర్మ తదితరులు పాల్గొన్నారు.

సిరుల స్వామికి స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే : భక్తుల కొంగు బంగారమైన సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు స్వామి వారిని అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై అధిష్ఠింపజేసి బంగారు సంపెంగ పుష్పాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. అనంతరం అదే వేదికపై నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు.

శిథిలావస్థకు చేరిన సామాజిక భవనం

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవ ఎస్సీకాలనీ సమీప సామాజిక భవనం నిరుపయోగంగా ఉంది. 15ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనం శిథిలావస్థకు చేరినప్పటికీ కొత్తది నిర్మించలేదని స్థానికులు వాపోతున్నారు. ఈ భవనాన్ని కొందరు వాహనాల పార్కింగ్‌కు వినియోగిస్తుండగా, మరి కొందరు అసాంఘిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పింఛనర్ల సమస్యలపై పోరు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ప్రభుత్వ పింఛనర్ల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరుకు సిద్ధం కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గురువారం పెదగంట్యాడ ఉక్కు సీడబ్ల్యూసీలో ఆల్ పెన్షనర్స్, రిటైర్డు పర్సన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పింఛనర్ల సమావేశం నిర్వహించారు. పీసీసీ కార్యదర్శి జెర్రిపోతుల ముత్యాలు.. మాట్లాడుతూ కనీస పింఛను రూ.9వేలు ఇవ్వాలని కోరారు.

విజేతలకు అభినందన

సబ్బవరం, న్యూస్‌టుడే: ఇటీవల తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ఐపీఎస్ జీఎం స్పోర్ట్స్ మీట్‌లో జరిగిన వాలీబాల్ పోటీలో గాలి భీమవరం ఆర్యభట్ట పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈమేరకు కళాశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో సంబంధిత విద్యా సంస్థ ఛైర్మన్ సీహెచ్ మహందాతనాయుడు, ప్రిన్సిపల్ ఎన్.సుధీర్ బాబు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పీడీ ప్రవీణ్, వైస్ ప్రిన్సిపల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల ఛైర్మన్ మహందాతనాయుడు చేతులమీదుగా జ్ఞాపిక అందుకుంటున్న విద్యార్థులు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి

సబ్బవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తోందని, ఇందులో భాగంగా పలు ప్రయోజనకర పథకాలు అమలు చేస్తోందని సహాయ కార్మిక అధికారి (ఏఎల్‌వో) పి.సూర్యనారాయణ పేర్కొన్నారు. సబ్బవరం శ్రీగాయత్రి విశ్వకర్మ సంక్షేమ సంఘం సభ్యులు గురువారం స్థానిక మర్లమాంబ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇందులో భాగంగా 50 మంది భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు అందించారు. యూనియన్ అధ్యక్షులు పొన్నాడ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుడి వద్ద ఈ-శ్రమ్ కార్డు, బీమా కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. గౌరవ అధ్యక్షులు పట్నాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు లేబర్ కార్డులు అందిస్తున్న ఏఎల్‌వో సూర్యనారాయణ

(c) eenadu

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

లోకేశ్ (85 పరుగులు)

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న శేఖర్‌రావు స్మారక క్రికెట్ పోటీల్లో గురువారం బ్యాటర్లు బౌండరీల మోత మోగించారు. ★ పీఎంపాలెంలోని ఏసీఏ-వీడీసీఏ బి-మైదానంలో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆర్‌వీవీకే సీసీ జట్టు 8 వికెట్ల తేడాతో శారదా సీసీ జట్టుపై విజయం సాధించింది. ఆర్‌వీవీకే జట్టు బ్యాటర్లు కేవై.సూర్యకుమార్ 71,చంద్రరావు 48, శారదా సీసీ బ్యాటర్ ఎం.భానుప్రకాష్ 70 పరుగులు చొప్పున చేశారు. రెండో మ్యాచ్‌లో శ్రీగణేష్ సీసీ జట్టు 22 పరుగుల తేడాతో మాధవధార సీసీ జట్టుపై గెలుపొందింది. శ్రీగణేష్ బ్యాటర్లు టి.లోకేశ్ 85, దీక్షిత్ 34, మాధవధార జట్టు క్రీడాకారుడు షేక్ నవాజ్ 69 పరుగులు చేశారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 98.91 శాతం హాజరు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సైన్సు గ్రూపు విద్యార్థులకు గురువారం నిర్వహించిన ప్రయోగ పరీక్షల్లో 7730 మందికి 7,646 మంది(98.91శాతం) హాజరయ్యారని ఆర్‌ఐవో పి.మురళీధర్ తెలిపారు. ఉదయం 94 కేంద్రాలు, మధ్యాహ్నం 97 కేంద్రాల్లో ప్రయోగ పరీక్షలు జరిగాయన్నారు. నగరంలో పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు.

హుండీ ఆదాయం రూ.17 లక్షలు

జ్ఞానాపురం, న్యూస్‌టుడే: నగరంలోని కాన్వెంట్‌కూడలి సమీప ఎర్నిమాంబ ఆలయంలో 50 రోజులకు హుండీ ఆదాయం రూ.17,27,167 వచ్చినట్లు ఆలయ ఈఓ సురేష్ బాబా తెలిపారు. గురువారం ఆలయ ఆవరణలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ టి.రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో శ్రీ హరిసేవ సంఘం సభ్యులు లెక్కింపు చేపట్టారు.

లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది

భళా.. తంజావూరు చిత్రకళ!

నైపుణ్యం సాధించిన ఎర్నీంద్రరావు

రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: చిత్ర కళలో.. తంజావూరు చిత్రకళకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ చిత్రాలు ఏళ్లపాటు చెక్కు చెదరవు. అలాంటి కళను నేర్చుకుని ఎన్నో దేవతామూర్తుల రూపాలకు ప్రాణం పోశారు చినవాల్తేరుకు చెందిన బొబ్బాది ఎర్నీంద్రరావు. పాఠశాలలో చదువుకునే సమయంలోనే చిత్రకళపై మక్కువ పెరిగింది. నిత్య సాధనతో పట్టు సాధించారు. అలా ఆకళ అతని జీవనయానంగా మారిపోయింది. ఈస్ట్‌పాయింట్‌కాలనీ స్కూల్లో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తున్న ప్రసాద్ శిక్షణలో మరింత రాటుదేలారు.

వేంకటేశ్వరస్వామి పరిణయం చిత్రం

ఇదీ ప్రత్యేకత

సాధారణ చిత్రాలు గీయాలంటే రంగులు, కుంచె ఉంటే చాలు. కానీ తంజావూరు పెయింటింగ్స్ గీయడానికి ప్లైవుడ్, క్లాత్, ఫెవికాల్, చాక్ పౌడర్, అరబిక్ గమ్, గోల్డ్‌ఫాయిల్, రంగురాళ్లు ఉపయోగిస్తారు. ఒక బొమ్మను గీయాలంటే కనీసం నెలరోజుల సమయం పడుతుంది. పరిమాణాన్ని బట్టి ధర రూ.5వేల నుంచి రూ.5 లక్షల వరకు ఉంటుంది. ఇది 1500 ఏళ్లనాటి పురాతన కళ అని ఎర్నీంద్రరావు తెలిపారు. గతంలో తమిళనాడు ప్రాంతానికి ఈ చిత్రాలు పరిమితమై ఉండేవన్నారు. వీటిని మన్నిక జీవితకాలం ఉంటుందన్నారు. భవిష్యత్తులో 3డీలో రూపొందించాలనే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. 25ఏళ్లుగా శిక్షణ పొంది తంజావూరు కళపై పట్టు సాధించినట్లు పేర్కొన్నారు.

చిత్రాలు గీస్తున్న ఎర్నీంద్రరావు

అందుకున్న పురస్కారాలు:

ఇప్పటి వరకు సుమారు 200 రాష్ట్ర, జాతీయ స్థాయి పెయింటింగ్ ప్రదర్శనల్లో పాల్గొని 14 అవార్డులు అందుకున్నారు. జాతీయస్థాయి ప్రదర్శనలో 'దాహం' అనే పెయింటింగ్‌కు లలితకళా అకాడమీ హైదరాబాద్ అవార్డు లభించింది. ★ 2024లో హైదరాబాద్ మాదాపూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఆర్ట్ గ్యాలరీలో తంజావూరు చిత్రాల ప్రదర్శన చేపట్టారు.

భార్యాభర్తల ఆత్మహత్యాయత్నం

రక్షించిన దువ్వాడ బ్లూకోల్ట్ పోలీసులు

కూర్మన్నపాలెం(అగనంపూడి), న్యూస్‌టుడే: భార్యాభర్తల మధ్య కలహాలతో ఆత్మహత్య చేసుకోవాలని గురువారం అగనంపూడి సమీపం సాయినగర్‌కాలనీ పక్కనున్న రైల్వే పట్టాలపైకి వెళ్తుండగా దువ్వాడ పోలీసులు అడ్డుకున్నారు. దువ్వాడ సీఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం... ఒరిస్సాకు చెందిన పంకజ్‌దాస్, మంజులత దువ్వాడలో పని చేసుకుంటూ నివాసం ఉంటున్నారు. వీరి మధ్య మనస్పర్థలు తలెత్తి ఇద్దరు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. సాయినగర్‌కాలనీ రైలు పట్టాల వైపు వెళ్తున్న వీరిని డయల్ 112 నుంచి వచ్చిన సమాచారం మేరకు బ్లూ కోల్ట్ పోలీసులు స్పందించి రక్షించారు. ఇద్దరికీ కౌన్సెలింగ్ చేసి దువ్వాడ జీఆర్పీ పోలీసులకు అప్పగించారు.

కొమ్మారెమ్మా విరగ్గాసే..!

సాధారణంగా మన్యం ప్రాంతంలో పనస చెట్ల నిండా కాయలు కాస్తుంటాయి. అయితే ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఉన్న ఓ పనస చెట్టు నిండా కాయలు ఉండటం చూసి విద్యార్థులు, అధ్యాపకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మొదలు నుంచి కాండం, కొమ్మల వరకు ఎటుచూసినా పనస కాయలతో నిండిపోయింది. ప్రస్తుతం అవి చిన్న పరిమాణంలో ఉన్నాయి.. ఒక నెల తర్వాత పెద్దవిగా మారుతాయని అధ్యాపకుడు చెబుతున్నారు. - ఈనాడు, విశాఖపట్నం

భద్రతా ప్రమాణాలకు పెద్దపీట

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలోని పరిశ్రమల పరిసరాల్లో భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేయాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సంక్షోభ నివారణ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పరిశ్రమల్లో, బయట ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, ఆఫ్‌సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ అమలు చేయాలని పరిశ్రమల యజమానులకు సూచించారు. విశాఖలో నిర్వహించనున్న అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ నేపథ్యంలో భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు పక్కాగా అమలు చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేష్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, వివిధ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

ఉక్కుకు గనులు కేటాయించాలి

శిబిరం వద్ద మాట్లాడుతున్న సిటూ నాయకురాలు మణి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర ప్రజల పోరాట ఫలితంగా కల్పిస్తున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ(సిటూ) నాయకురాలు పి.మణి కోరారు. ఉక్కు పరిరక్షణ కోరుతూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని గురువారం ఆమె సందర్శించారు. ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి, ఉత్పత్తి సామర్థ్యం పెంచాలని కోరారు. ఐక్య ఉద్యమాల తోనే కర్మాగార పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు.

విశ్రాంత తహసీల్దార్‌కు జైలు, జరిమానా

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: పట్టాదారు పాసు పుస్తకాల జారీకి లంచం తీసుకున్న నేరం రుజువుకావడంతో విశ్రాంత తహసీల్దార్‌కు 3 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ అవినీతి నిరోధక శాఖ న్యాయస్థానం న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. ఆ వివరాలు... ఎస్.సిద్దయ్య 2014లో భీమిలి తహసీల్దార్‌గా విధులు నిర్వహించారు. ఆ సమయంలో భీమునిపట్నం మండలం కృష్ణరాజుపేట గ్రామానికి చెందిన ఎస్.వెంకట్రావు, ఎస్.సత్యనారాయణ మజ్జివలస గ్రామంలో 33 సెంట్ల భూమిని కొనుగోలు చేసి, పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేశారు. దీంతో సిద్దయ్య రూ.15 వేలు లంచం డిమాండ్ చేయడంతో, భూ యజమానులు అవినీతి నిరోధక శాఖ అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. సిద్దయ్య 2015 ఫిబ్రవరి 9న లంచం తీసుకునే సమయంలో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా శిక్ష విధించారు.

10న గాజువాకలో జాబ్‌మేళా

గాజువాక, (శ్రామికనగర్), న్యూస్‌టుడే: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10న గాజువాక ఎంవీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం ప్రాంగణంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, సుమారు 15 కంపెనీల యాజమాన్యాలు నిరుద్యోగుల దరఖాస్తుల ఆధారంగా ఉపాధి కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు ఉపకారవేతనాలు

అనిమా దదీచ్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా ఎమ్మెస్సీ, బీఎస్సీ, ఎంఎస్, బీఎస్సీ తదితర కోర్సుల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఏటా రూ.2 కోట్లకు పైగా ఉపకార వేతనాలు అందజేస్తున్నామని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఆచార్య అనిమా దదీచ్ పేర్కొన్నారు. గురువారం విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా 28 కోర్సులు నిర్వహిస్తున్నామని, పరిశోధనలకు వీలుగా రూ.1.50 కోట్లతో ప్రయోగశాలలను అభివృద్ధి చేశామన్నారు. ఈనెల 10న ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ ప్యూర్ అండ్ అప్లైడ్ కెమిస్ట్రీ (ఐయూపీఏసీ) మార్గదర్శకంలో గ్లోబల్ ఉమెన్ బ్రేక్‌ఫాస్ట్ పేరిట అంతర్జాతీయ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు.

ఐవోసీఎల్ పెట్రోలు బంక్ పనుల అడ్డగింత

ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

పనులను అడ్డుకోవడానికి ప్రయత్నించిన ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

కూర్మన్నపాలెం (అగనంపూడి), న్యూస్‌టుడే: దశాబ్దాల క్రితం తమకు ఇచ్చిన భూమిని ఐవోసీఎల్ పెట్రోలు బంకుకు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ అగనంపూడికి చెందిన పలువురు ఆందోళనకు దిగారు. గురువారం ఐవోసీఎల్ యాజమాన్యం పనులు చేపడుతుండగా అడ్డుకోవడానికి ప్రయత్నించడంతో పోలీసులు ఆందోళనకారులను స్టేషన్‌కు తరలించారు. గాజువాక మండలం అగనంపూడి సర్వే నెం.56/1లో 50 సెంట్ల స్థలాన్ని ఐవోసీఎల్ పెట్రోలు బంకు ఏర్పాటుకు ప్రభుత్వం కేటాయించింది. 1997లో తమకు డి.ఫామ్ పట్టా ఇచ్చిన భూమిని వేరొకరికి ఎలా కేటాయిస్తారని వాగ్వాదానికి దిగారు. బంకు యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు అక్కడకు చేరుకొని పనులు అడ్డుకునేందుకు ప్రయత్నించిన పలువురిని అదుపులోకి తీసుకుని సాయంత్రం సొంత పూచీకత్తుపై విడిచిపెట్టారు. స్థలం విషయంలో బాధితులకు వ్యతిరేకంగా కోర్టు తీర్పు ఇవ్వడంతో 50 సెంట్ల బంకు ఏర్పాటుకు కేటాయించినట్లు గాజువాక తహసీల్దార్ శ్రీనాథ్ తెలిపారు.

గడువులోగా మాస్టర్‌ప్లాన్ రోడ్ల విస్తరణ: గంటా

సిరిపురం (ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: భీమిలి నియోజకవర్గంలో రూ.170 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన 7 మాస్టర్‌ప్లాన్ రోడ్ల విస్తరణ గడువులోగా పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. మాస్టర్‌ప్లాన్ రోడ్ల ప్రగతి, టీడీఆర్, నష్టపరిహారం అంశాలపై వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. అనంతరం వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్‌భరత్‌తో కలిసి గంటా మీడియాతో మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం సిద్ధమయ్యే నాటికి రహదారుల విస్తరణ పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామని సీఎం చంద్రబాబు రోడ్ల ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని తెలిపారు. విమానాశ్రయం నుంచి వచ్చే వారికి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. రాజకీయ లబ్ధి కోసమే 'చలో గంటావారు' పేరుతో వైకాపా ఆందోళనలు చేస్తోందన్నారు. ఆర్డీవో సంగీత్ మాధుర్, సీసీపీ ప్రభాకర్, సీయూపీ శిల్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, చిత్రంలో వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్ భరత్ అధికారులు

1500 కిలోల పీడీఎస్ బియ్యం స్వాధీనం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: పేదల బియ్యం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని దువ్వాడ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వడ్లపూడికి చెందిన ఎ.నానాజీ రేషన్ డిపో వద్ద పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి సబ్బవరం క్రేనిమిల్లుకు తరలిస్తుండగా దువ్వాడ పైవంతెన వద్ద పోలీసులు తనిఖీ చేపట్టారు. గాజువాక, పెదగంట్యాడ, కూర్మన్నపాలెం ప్రాంతాల్లో చౌకధర దుకాణాల వద్ద కిలో రూ.15కు కొనుగోలు చేసి సేకరించిన 1500 కిలోల బియ్యం తరలిస్తుండగా అక్కడి వ్యక్తుల సమాచారం మేరకు దువ్వాడ పైవంతెన వద్ద ఎస్సై వెంకట లక్ష్మి సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నారు. వ్యాన్ స్వాధీనం చేసుకొని పోలీసుస్టేషన్‌కు తరలించారు. బియ్యం అక్రమంగా తరలిస్తున్న నానాజీని అరెస్టు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI Bank of India

యంవిపి కాలనీ బ్రాంచ్ డోర్ నెం. 1-56-23, ప్లాట్ నెం. 219, సెక్టార్-2, MVP కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530017. ఫోన్: 0891- 2712211, ఇమెయిల్: mvpcolony.visakhapatnam@bankofindia.bank.in

స్వాధీనత ప్రకటన

అపెండిక్స్-IV రూల్ నెం.8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం బ్యాంక్ ఆఫ్ ఇండియా, యంవిపి కాలనీ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి [illegible] రూ.1,52,77,388.08/- [illegible] తేది 21.10.2025 [illegible] రూ.49,11,692/- [illegible] తేది 10.10.2025 [illegible] తేది.04.11.2025 [illegible] తేది.02.02.2026 [illegible]

ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది [illegible] రూ.1,52,77,388.08/- [illegible] తేది 21.10.2025 [illegible] రూ.49,11,692/- [illegible] తేది 10.10.2025 [illegible]

స్థిరాస్తి వివరములు: [illegible]

టర్మ్ లోన్ మరియు క్యాష్ క్రెడిట్ కొరకు హైపోథికేటెడ్ ఆస్తులు: ఎ) విశాఖపట్నం-531173, పెందుర్తి మండలం, గోపాలపట్నం, యస్ఆర్ పురం గ్రామం, డి.నెం. 43/6 వద్ద హైపోథికేషన్ ఆఫ్ ప్లాంట్ & మెషినరీ. బి) విశాఖపట్నం-531173, పెందుర్తి మండలం, గోపాలపట్నం, యస్ఆర్ పురం గ్రామం, డి.నెం. 43/6 వద్ద హైపోథికేషన్ ఆఫ్ స్టాక్స్.

తేది : 02.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI Bank of India

కూర్మన్నపాలెం బ్రాంచ్, డి.నెం. 30-77-10, గాంధీ విగ్రహం దగ్గర, రామాలయం ఎదురుగా, వడ్లపూడి, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-530046, ఫోన్: 0891-2764519. ఇ-మెయిల్: Kurmannapalem.Vishakapattnam@bankofindia.bank.in

సెక్యూరిటైజేషన్ చట్టం నెం.54/2002 ప్రకారం ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ ఇండియా, కూర్మన్నపాలెం బ్రాంచ్** వారికి ఋణగ్రహీత(లు): M/s వివేస్సా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు చెల్లించవలసిన బకాయి **రూ.1,79,28,688/-** (ఒక కోటి డెబ్బై తొమ్మిది లక్షల ఇరవై ఎనిమిది వేల ఆరు వందల ఎనభై ఎనిమిది రూపాయలు) + **తేది. 14.10.2025** నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు **బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని **తేది 10-03-2026** న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు తెలియజేయడమైనది. డిమాండ్ నోటీసు తర్వాత చెల్లింపులు ఏమైనా ఉన్నచో తీసివేయబడతాయి.

సదరు వేలం అమ్మకం ఆన్‌లైన్ ద్వారా బ్యాంక్ యొక్క సర్వీస్ ప్రొవైడర్: **మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇ-వేలం పోర్టల్: https://baanknet.com** వెబ్‌సైట్ ద్వారా క్రింది పేర్కొన్న తేదీ, సమయంలో జరుగునని ఇందుమూలంగా ప్రకటన. ఆసక్తిగల బిడ్డర్లు ఇ-మెయిల్ చిరునామా, పాన్ కార్డు మరియు ఇ-వ్యాలెట్ కలిగియుండవలెను. ఆన్‌లైన్ శిక్షణ, ఇ-వ్యాలెట్ ద్వారా ఇఎమ్‌డి సొమ్ము డిపాజిట్ చేసేందుకు మరియు ఇ-వేలంలో పాల్గొనేందుకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించగలరు: **మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet)**, వెబ్‌పోర్టల్ **https://baanknet.com** హెల్ప్‌డెస్క్: **8291220220**, ఇ-మెయిల్: **support.baanknet@psballiance.com.** ఇ.ఎం.డి. సొమ్మును చెల్లించి, బిడ్స్ కాపీలు, పాన్‌కార్డ్ కాపీ, యుటిఆర్ నెం. తెలియజేస్తూ దిగువ తెలిపిన అధీకృత అధికారికి పంపవలెను.

ఇ-వేలం తేది & సమయం: 10-03-2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 5.00 గం॥ వరకు
(అమ్మకం ముగిసే వరకు బిడ్డింగ్ కొనసాగితే 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ధరావత్తును RTGS/NEFT ద్వారా చలాన్‌లోని ఖాతా వివరములుకు పొందుపరిచి జమచేయాలి

స్థిరాస్తుల వివరములు

ఆస్తి-I (568575110000354): (ఆస్తి షెడ్యూలు - ఫ్లాట్): డాక్యుమెంట్ నెం. 2447/2022 తేది 13-05-2022 ప్రకారం ఆస్తి M/s వివేస్సా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది. విశాఖపట్నం, జివియంసి పరిధి, గాజువాక మండలం, వడ్లపూడి గ్రామం, సర్వేనెం. 52/1P & 52/3Pలో మొత్తం విస్తీర్ణం 4618.77 చ॥గ॥ల భూమిలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 45.00 చ॥గ॥లతో "వైష్ణో హైట్స్"లో బ్లాక్-1, గ్రౌండ్ ఫ్లోర్ లో కార్పెట్ ఏరియా సమానమైన 79.70 చ॥మీ॥ (లేదా) ఉమ్మడి ఏరియాతో కలిపి 1264 చ॥అ॥ విస్తీర్ణంలో సూపర్ బిల్ట్-అప్ ఏరియాతో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. జి-3 కలదు మరియు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. జి-4, దక్షిణం: ఫ్లాట్ నెం. జి-2, తూర్పు: వరండా, పడమర: సెట్ బ్యాక్.

రిజర్వు ధర: రూ. 33,73,000/-	ధరావత్తు: రూ.3,37,300/-	బిడ్ పెంపుదల: రూ. 50,000/-

ఆస్తి-II (568575110000355): (ఆస్తి షెడ్యూలు - ఫ్లాట్): డాక్యుమెంట్ నెం. 2446/2022 తేది 13-05-2022 ప్రకారం ఆస్తి M/s వివేస్సా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది. విశాఖపట్నం, జివియంసి పరిధి, గాజువాక మండలం, వడ్లపూడి గ్రామం, సర్వేనెం. 52/1P & 52/3Pలో మొత్తం విస్తీర్ణం 4618.77 చ॥గ॥ల భూమిలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 50.00 చ॥గ॥లతో "వైష్ణో హైట్స్"లో బ్లాక్-1, గ్రౌండ్ ఫ్లోర్ లో సమానమైన కార్పెట్ ఏరియా 92.15 చ॥మీ॥ (లేదా) ఉమ్మడి ఏరియాతో కలిపి 1467 చ॥అ॥ విస్తీర్ణంలో సూపర్ బిల్ట్-అప్ ఏరియాతో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. జి-2 కలదు మరియు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. జి-1, దక్షిణం: ఫ్లాట్ నెం. జి-3, తూర్పు: వరండా, పడమర: సెట్ బ్యాక్.

రిజర్వు ధర: రూ. 42,19,000/-	ధరావత్తు: రూ.4,21,900/-	బిడ్ పెంపుదల: రూ. 50,000/-

ఆస్తి-III (568575110000356): (ఆస్తి షెడ్యూలు - ఫ్లాట్): డాక్యుమెంట్ నెం. 2448/2022 తేది 13-05-2022 ప్రకారం ఆస్తి M/s వివేస్సా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది. విశాఖపట్నం, జివియంసి పరిధి క్రింద గాజువాక మండలం, వడ్లపూడి గ్రామం, సర్వేనెం. 52/1P & 52/3Pలో మొత్తం విస్తీర్ణం 4618.77 చ॥గ॥ల భూమిలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 45.00 చ॥గ॥లతో "వైష్ణో హైట్స్"లో బ్లాక్-1, గ్రౌండ్ ఫ్లోర్ లో సమానమైన కార్పెట్ ఏరియా 81.94 చ॥మీ॥ (లేదా) ఉమ్మడి ఏరియాతో కలిపి 1288 చ॥అ॥ విస్తీర్ణంలో సూపర్ బిల్ట్-అప్ ఏరియాతో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. జి-4 కలదు మరియు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. జి-5, దక్షిణం: ఫ్లాట్ నెం. జి-3, తూర్పు: వరండా, పడమర: సెట్ బ్యాక్.

రిజర్వు ధర: రూ. 33,73,000/-	ధరావత్తు: రూ.3,37,300/-	బిడ్ పెంపుదల: రూ. 50,000/-

ఆస్తి-IV (568575110000357): (ఆస్తి షెడ్యూలు - ఫ్లాట్): డాక్యుమెంట్ నెం. 2449/2022 తేది 13-05-2022 ప్రకారం M/s వివేస్సా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది. విశాఖపట్నం, జివియంసి పరిధి, గాజువాక మండలం, వడ్లపూడి గ్రామం, సర్వేనెం. 52/1P & 52/3Pలో మొత్తం విస్తీర్ణం 4618.77 చ॥గ॥ల భూమిలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 60.00 చ॥గ॥లతో "వైష్ణో హైట్స్"లో బ్లాక్-1, గ్రౌండ్ ఫ్లోర్ లో సమానమైన కార్పెట్ ఏరియా 119.30 చ॥మీ॥ (లేదా) ఉమ్మడి ఏరియాతో కలిపి 1870 చ॥అ॥ విస్తీర్ణంలో సూపర్ బిల్ట్-అప్ ఏరియాతో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. జి-1 కలదు మరియు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. జి-2, దక్షిణం: సెట్ బ్యాక్, తూర్పు: వరండా, పడమర: సెట్ బ్యాక్.

మొత్తం కాంప్లెక్స్ యొక్క ఆస్తి షెడ్యూలు: విశాఖపట్నం, జివియంసి పరిధిలోని గాజువాక మండలం, వడ్లపూడి గ్రామం, సర్వేనెం. 52/1P & 52/3Pలో మొత్తం భూమి 4618.77 చ॥గ॥ల విస్తీర్ణంలో 3 బిల్డింగ్ బ్లాక్స్ మరియు హద్దులు: ఉత్తరం: ఇతరుల యొక్క భూమి, దక్షిణం: 60' వెడల్పు రోడ్ & ఇతరుల యొక్క భూమి, తూర్పు: సర్వేనెం. 52/5 & 103/1లోని భూమి, పడమర: 33' వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర: రూ. 51,61,000/-	ధరావత్తు: రూ.5,16,100/-	బిడ్ పెంపుదల: రూ. 50,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ https://www.bankofindia.bank.in/tenders లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి లేదా బ్యాంక్ ఆఫ్ ఇండియా, కూర్మన్నపాలెం బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలో సంప్రదించగలరు. ఫోన్ నెం: 90526 26367.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 05.02.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరాబ్యాంకు దోపిడీ యత్నం కేసు కొలిక్కి?

ప్రధాన నిందితుడిని గుర్తించిన అనకాపల్లి పోలీసులు

సీసీ కెమెరాల్లో రికార్డయిన నిందితుల చిత్రం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి రింగురోడ్డులోని కెనరా బ్యాంకులో దుండగులు దోపిడీకి యత్నించిన కేసు దర్యాప్తులో పోలీసులు పురోగతి సాధించారు. ప్రధాన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మిగిలిన ఆరుగురి కోసం గాలింపు ముమ్మరం చేశారు.

గత ఏడాది డిసెంబరు 18వ తేదీన పట్టపగలే ఏడుగురు దుండగులు తుపాకులతో బ్యాంకులోకి ప్రవేశించి సిబ్బంది, ఖాతాదారులను బెదిరించి నగదు, నగలు చోరీకి యత్నించిన విషయం తెలిసిందే. నిందితుల ఆచూకీ కోసం ఎస్పీ తుహిన్‌సిన్హా నేతృత్వంలో అనకాపల్లి డీఎస్పీ శ్రావణి, పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్, ఎస్సైలు సంతోష్ కుమార్, భాస్కరరావు ప్రత్యేక దృష్టి సారించారు. వీరితోపాటు సిబ్బంది తీవ్రంగా శ్రమించి నిందితుల్లో ఒకరిని పట్టుకున్నట్లు సమాచారం. ఇతడు బిహార్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ఏడుగురు నిందితులు ఓ బృందంగా ఏర్పడి పలు బ్యాంకుల్లో, జ్యువెలరీ దుకాణాల్లో చోరీలకు పాల్పడుతున్నట్లు తేలింది. ఇప్పటికే వీరు బిహార్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో పలు బ్యాంకులు, జ్యువెలరీ దుకాణాల్లో చోరీలకు పాల్పడినట్లు గుర్తించారు.

అగనంపూడిలో నివాసం ఉంటూ...: పోలీసులకు పట్టుబడిన ప్రధాన నిందితుడు బిహార్ రాష్ట్రానికి చెందిన వాడిగా గుర్తించారు. అగనంపూడిలో నివాసం ఉంటూ బిహార్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వారిని ఇక్కడికి తీసుకొచ్చాడు. వీరితోపాటు కలిసి అనకాపల్లిలో దోపిడీకి యత్నించారు. విఫలం కావడంతో ఇక్కడి నుంచి పరారై కర్ణాటక రాష్ట్రం కోసలలోని జ్యువెలరీ దుకాణంలో తుపాకీతో యజమానిని బెదిరించి పట్టపగలే నగలు దోచుకున్నారు. ఏడుగురు నిందితులపై ఒడిశా, బిహార్‌లలో బ్యాంకు దోపిడీలతోపాటు హత్య కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఒడిశాలో బ్యాంకు దోపిడీ సమయంలో పోలీసులకు ఫోన్ చేస్తున్నారన్న అనుమానంతో ఇద్దరిని తుపాకీతో కాల్చారని విచారణలో వెల్లడైనట్లు సమాచారం. అనకాపల్లిలో బ్యాంకు దోపిడీ యత్నం సమయంలో బ్యాంకు సిబ్బంది అలారం మోగించడంతో పోలీసులు వస్తున్నారని భయపడి వీరు పారిపోయారు. ఈ కేసులో మిగతా నిందితులను త్వరగా పట్టుకోవడానికి దర్యాప్తు ముమ్మరం చేశారు.

పెళ్లి చేసుకుంటానని మోసం.. యువకుడిపై కేసు

మాధవధార, న్యూస్‌టుడే: ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగికంగా వేధించిన ఓ వ్యక్తిపై కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాటిచెట్లపాలెం ప్రాంతానికి చెందిన ఓ యువతి అదే ప్రాంతానికి చెందిన కార్తీక్‌తో కొంతకాలం క్రితం పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. ఇరువురు కుటుంబ సభ్యులు పెళ్లికి కూడా అంగీకరించారు. ఈలోగా ఆమె గర్భం దాల్చింది. వివాహం కాకుండానే గర్భవతి కావడంతో అబార్షన్ చేయించుకోవాలని, తరువాత పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఈ ఏడాది జనవరిలో అబార్షన్ చేయించాడు. అనంతరం అప్పటి నుంచి కార్తీక్ ఆమెను దూరం పెడుతూ వచ్చాడు. వివాహం చేసుకోవాలని కోరగా ఏదో ఒకటి చెప్పి నిరాకరిస్తున్నాడు. దీంతో మోసం చేశాడని గమనించిన యువతి కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

వినూత్నంగా నిరసన తెలుపుతున్న సిటూ నాయకులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : కేంద్రం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 12న చేపట్టే అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ. కుమార్ కోరారు. అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సమ్మెకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. కేంద్రం విధానాలతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఉరితాళ్లను మెడకు తగిలించుకుని, వినూత్నంగా నిరసన తెలిపారు. ఆందోళనలో కార్మిక సంఘాల నాయకులు దేవా, లక్ష్మి, మణి, కుమార్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

స్వాధీనత ప్రకటన

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి. బెంచ్-II, చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. మరియు శ్రీరామ్‌ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొంది కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నది మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 వద్ద దీని రిజిస్టర్డు ఆఫీసు కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్ ను నడుపుటకు ఆర్.బి.ఐ.వద్ద కూడా రిజిస్టరై ఉన్నది, **డో.నెం.15-62A మొదటి అంతస్తు, జైపూర్ రోడ్, విజయనగరం జిల్లా. పిన్ : 535591.** సెక్యూరిటైజేషన్ అండ్ రీ కనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 లో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దీని అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలుగల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు సదరు **(వడ్డి లక్ష్మీసరోజ)** మొత్తాన్ని తిరిగి చెల్లించనందున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువు కోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని 02-02-2026 తేదిన స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయిపడిన మొత్తం
R1. వడ్డి వెంకట విలాస్ కుమార్ S/O సత్యనారాయణ రాజు, ఇంటి నెం.30-4-10/6, కృష్ణ గార్డెన్స్, డాబా గార్డెన్స్ దగ్గర, విశాఖపట్నం అర్బన్, విశాఖపట్నం జిల్లా. పిన్: 530020. సెల్ : 8341810575. R2. వడ్డి లక్ష్మి సరోజ W/O వడ్డి వెంకట విలాస్ కుమార్, ఇంటి నెం. 30-4-10/6, కృష్ణ గార్డెన్స్, డాబా గార్డెన్స్ దగ్గర, విశాఖపట్నం అర్బన్, విశాఖపట్నం జిల్లా. పిన్: 530020. సెల్ : 9573327638. R3. నారం వెంకట శశి కిషోర్ S/O వెంకట రమణ రావు, ఇంటి నెం.30-5-24/6, కృష్ణ గార్డెన్స్, డాబా గార్డెన్స్ దగ్గర, విశాఖపట్నం అర్బన్, విశాఖపట్నం జిల్లా. పిన్:530020. సెల్ : 9603212455.	రూ. 59,34,708/- (అక్షరాలలో రూపాయలు యాభై తొమ్మిది లక్షల ముప్పది నాలుగు వేల ఏడు వందల ఎనిమిది మాత్రమే) SALUBTF2401310005 డిమాండ్ నోటీసు ప్రకారం తేదీ:- 07.07.2025

ఋణగ్రహీత తనఖా ఉంచిన స్థిరాస్థి వివరణ
డాక్యుమెంట్ నెం. 13398/2023 ప్రకారం గల సిరాస్థి.

విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో, అల్లిపురం వార్డు లో ఉన్న సర్వే నెంబర్:706 లో గల స్థలం విస్తీర్ణం: 91 చదరపు గజాలు లేదా 76.08 చదరపు మీటర్లు స్థలం లో నిర్మించి చిన: ఆర్ సి సి భవనం, గ్రౌండ్ ఫ్లోర్ ఆవరణ ప్రకారం 676 చదరపు అడుగులు, ఫస్ట్ ఫ్లోర్ 676 చదరపు అడుగులు, సెకండ్ ఫ్లోర్ 676 చదరపు అడుగులు డోర్ నెంబర్: 30-4-10/6, అసెస్మెంట్ నెంబర్: 1086181608 తో గల కొలతలు: తూర్పు నుంచి పడమర దిశకు:13 అడుగులు(3.96 మీటర్లు), ఉత్తరం నుంచి దక్షిణ దిశకు: 63 అడుగులు(19.20 మీటర్లు) ఆస్తికి సరిహద్దులు: **తూర్పు:** వడ్డి సత్యకుమారి ఆర్ సి సి భవనం. **దక్షిణం:**12 అడుగుల వెడల్పు రోడ్డు. **పడమర :** వడ్డి వెంకట్ సందరసుబ్బరావు ఆర్ సి సి భవనం. **ఉత్తరం:** 15 అడుగుల వెడల్పు రోడ్డు.

సాధారణ ప్రజానీకం అంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా, ఇందులో పైన తెలిపిన స్థిరాస్థిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు. మరియు ఈ నోటీసు అందిన తరువాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ముందస్తు లిఖితపూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదైనా సెక్యూర్డ్ ఆస్థిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగాను బదిలీ చేయరాదు, లావాదేవీలు జరుపరాదు / అన్యాక్రాంతములు చేయరాదు.

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్ - మన శంకర వరప్రసాద్ గారు
రాములమ్మ - భర్త మహాశయులకు విజ్ఞప్తి
తాతా - అనగనగా ఒకరాజు
సప్తగిరి - నారీ నారీ నడుమ మురారీ

నేడు పదో తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు కె.ఎస్.డి.ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు వెంకోజీపాలెం సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో పరీక్షలను ఎదుర్కోవడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.గంగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి డాక్టర్ మేధా చిరంజీవి పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఆసక్తి గల విద్యార్థులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

7న బీచ్‌రోడ్డులో శోభాయాత్ర

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ధర్మప్రచార లక్ష్యంలో భాగంగా శ్రీరామాలయ సేవా సంఘం విశాఖపట్నం, శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భద్రాచలం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 7, 8 తేదీల్లో సీతారామ కల్యాణ మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఎస్.వి.గౌరీశ్వరావు తెలిపారు. శనివారం బీచ్‌రోడ్డు కాళీమాతా ఆలయం నుంచి పార్కు హోటల్ వరకు శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం గాదిరాజు ప్యాలెస్‌లో స్వామి అమ్మవార్ల కల్యాణం, సాయంత్రం ఊంజల్ సేవ జరపనున్నట్లు పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

?: వివేకానందనగర్ (ఎండాడ)లో 'జూ'ని ఆనుకుని ఉన్న అపార్ట్‌మెంట్ పరిసరాల్లో కాలువలు, రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. -రాజు, విశ్రాంతి ఉద్యోగి. ✓: పరిశీలించి, శుభ్రతకు తగిన చర్యలు తీసుకుంటాం. -రవి, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్.

?: మధురవాడ వంతెన సమీప ప్రాంతాల్లో నడకమార్గాలను ఆక్రమించి, దుకాణాలు ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. -స్థానికులు ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. -అయ్యప్పనాయుడు, జెడ్సీ

?: బక్కన్నపాలెం(మధురవాడ)లోని కే3 కాలనీ పరిసరాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. - కే3 కాలనీ వాసులు. ✓: సిబ్బందిని పంపి, మరమ్మతులు చేయిస్తాం. -వేణు, విద్యుత్తు ఏఈ

?: పీఎంపాలెం ప్రధాన రహదారిలో కాలువలు అధ్వానంగా ఉండడంతో దుర్వాసన వస్తోంది. -రమణ, పీఎంపాలెం ✓: కాలువలను శుభ్రం చేయిస్తాం. -సాయికుమార్, వార్డు పారిశుద్ధ్య అధికారి.

?: సాగర్‌నగర్ కూడలిలో ట్రాఫిక్ పోలీసులు లేక వాహనాలు నిలిచిపోతున్నాయి. -బాలు, స్థానికుడు ✓: ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపడతాం. -ప్రభాకర్, ట్రాఫిక్ సీఐ.

?: బక్కన్నపాలెం(మధురవాడ) నుంచి రేవళ్లపాలేనికి వెళ్లే మార్గం గోతులమయంగా మారింది. -రేవళ్లపాలెం ప్రజలు. ✓: రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడతాం. -అయ్యప్పనాయుడు, జెడ్సీ

కలగానే.. డిగ్రీ కళాశాల ఏర్పాటు..!

విద్యార్థులకు తప్పని ఇబ్బందులు

కొమ్మాది, న్యూస్‌టుడే

జీవీఎంసీ 5, 6, 7, 8 వార్డుల పరిధిలో ఉండే విద్యార్థులకు అవసరమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కలగానే మిగిలిపోతోంది. స్థానికంగా ఇంటర్ చదివిన విద్యార్థులు డిగ్రీ చదవడానికి దూర ప్రాంతాలకు వెళ్తూ అవస్థలు పడుతున్నారు. పలువురి అమ్మాయిలు నగరానికి వెళ్ల లేక మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా... కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టడం లేదని, కూటమి పాలనలోనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి..!: ■ మధురవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను 2012- 13 విద్యా సంవత్సరంలో చంద్రంపాలెం ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని రెండు గదుల్లో ఏర్పాటు చేశారు. నాలుగేళ్ల పాటు పాఠశాల ఆవరణలోనే కళాశాల కొనసాగింది. గత తెదేపా ప్రభుత్వం హయాంలో బక్కన్నపాలెం శివారులో రూ.2.30 కోట్లతో నూతన భవనాన్ని నిర్మించి శాశ్వత ప్రాతిపదికన కళాశాలను నిర్వహిస్తున్నారు. ■ మధురవాడ, కొమ్మాది, పరదేశిపాలెం, బోరవానిపాలెం, స్వతంత్రనగర్, వాంబేకాలనీ, మారికవలస రాజీవ్ గృహకల్ప, పీఎం పాలెం, ఎండాడ తదితర ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థులు స్థానికంగానే ఇంటర్ విద్య అభ్యసిస్తున్నారు. ■ ఏటా 150 మందికి పైగా విద్యార్థులు ఇంటర్ పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత డిగ్రీ కళాశాల లేకపోవడంతో కొందరు విద్యార్థులు అప్పులు చేసి నగరంలోని ప్రైవేటు కళాశాలలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారు. ఇంకొందరు ఫీజులు చెల్లించలేక మధ్యలోనే చదువు నిలిపేస్తున్నారు. ■ ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి, డిగ్రీ కళాశాల ఏర్పాటుపై దృష్టి సారించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

మధురవాడ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ ఏడాది విద్యార్థులు

ఇళ్ల సమస్య పరిష్కారానికి హామీ

మధురవాడ, న్యూస్‌టుడే : స్వతంత్రనగర్ కాలనీలో ఏళ్ల నుంచి నివాసం ఉంటున్న పలువురి పేదల గృహాలకు సంబంధించిన సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపుతామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. గురువారం ఆయన ప్రభుత్వ అధికారులతో కలిసి స్వతంత్రనగర్ పార్కును, పక్కనే ప్రభుత్వ స్థలంలో నిర్మించుకున్న ఇళ్లను పరిశీలించారు. అర్హులైన 30 మందికి 2014-19 మధ్యలో పట్టాలు ఇచ్చామని, మిగిలిన వారికి పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. 6వ వార్డులోని యోగా థీమ్ పార్కు మాదిరిగా మిగిలిన వార్డుల్లోని జీవీఎంసీ పార్కుల నిర్వహణను అసోసియేషన్లకు అప్పగిస్తామన్నారు. మధురవాడ మార్కెట్ నుంచి స్వతంత్రనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిని అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్సీ వి.అయ్యప్పనాయుడు, ఈఈ శాంతిరాజు, డీఈ మణికుమార్, ఏసీపీ శాస్త్రిశ బ్నాన్, నాయకులు లక్ష్మణరావు, వెంకట్రావు, గురునాథ్, అచ్యుత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆదమరిస్తే.. ప్రమాదమే..!

జీవీఎంసీ 8వ వార్డు పరిధి దసపల్లా లేఅవుట్ (ఎండాడ) నుంచి బీచ్‌రోడ్డుకు వెళ్లే రహదారి పక్కన తాగునీటి పైపులైన్ల మరమ్మతులు కోసం తవ్విన గొయ్యి ప్రమాదకరంగా మారింది. నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలల నుంచి ఇక్కడ ఇదే పరిస్థితి ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఎండాడ

'పరీక్షా పే చర్చా' ప్రసారానికి ఏర్పాట్లు

భీమునిపట్నం, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించి వారిని పరీక్షకు సన్నద్ధం చేసేందుకు 'పరీక్షా పే చర్చా' కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ సందేశం ఈనెల 6, 9 తేదీల్లో ఉదయం 10 గంటలకు దేశవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఈ ప్రకారం జిల్లాలోని 6 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రసారాన్ని తిలకించేందుకు ఆయా పాఠశాలలు, కళాశాలల్లో తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు వచ్చాయి. 6, 9 తేదీల్లో యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుందని రాష్ట్ర నోడల్ అధికారి, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) సంచాలకులు ఎం.వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. దీనిపై విశాఖ డీఈవో ఎన్.ప్రేమకుమార్, భీమిలి ప్రభుత్వ డైట్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రధానాచార్యులు జి.జి.ఎస్.నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేస్తూ పరీక్ష పే చర్చా కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ సందేశాన్ని వీక్షించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ప్రతిభా పురస్కారాల అందజేత

సాగర్‌నగర్, న్యూస్‌టుడే : గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్స్‌లో ఎమ్మెస్సీ చదువుతున్న ఇద్దరు గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు దివంగత సినీ నటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు, అన్నపూర్ణ పేరిట ప్రతిభా పురస్కారాలు అందించారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వీసీ ఆచార్య ఎర్రోల్ డిసౌజా ముఖ్యఅతిథిగా పాల్గొని బి.స్వాతిశ్రీ రజి, వి.లక్ష్మి వరప్రసాదినికి రూ.32 వేలు చొప్పున నగదు పురస్కారాలను అందించారు. విద్యార్థినుల ప్రతిభను ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్, ఇతర ఆచార్యులు అభినందించారు.

విద్యార్థినులకు చెక్కులు అందజేస్తున్న వీసీ ఆచార్య ఎరోల్ డిసౌజా

సిరుల స్వామికి స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే : భక్తుల కొంగు బంగారమైన సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు స్వామి వారిని అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై అధిష్ఠింపజేసి బంగారు సంపెంగ పుష్పాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. అనంతరం అదే వేదికపై నిత్య కల్యాణోత్సవాన్ని కనుల పండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సేవించారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు, అలంకరణలో స్వామి, అమ్మవార్లు (అంతర చిత్రంలో)

వైద్య శిబిరానికి స్పందన

కొమ్మాది, న్యూస్‌టుడే : జీవీఎంసీ 6వ వార్డు కొమ్మాదిలో గురువారం విజ్డిస్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సంస్థ వ్యవస్థాపకులు తలశిల విజయ మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరానికి వైద్యనిపుణులు హాజరై రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. నిర్వాహకులు ఫణి, ఉప్పరయ్య తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మందులు అందిస్తున్న సిబ్బంది

వారు వదిలేస్తే.. వీరు తీసుకెళ్లారు..!

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సముద్రంలో వేటకు వెళ్లిన పలువురి మత్స్యకారులకు గురువారం నిరాశ ఎదురైంది. వలలో ఎక్కువశాతం వ్యర్థాలు, చిన్న చేపలే చిక్కడంతో వాటిని తీసుకొచ్చి గుడ్లవానిపాలెం అమ్మవార్ల ఆలయాల తీరంలో వదిలేశారు. దీంతో స్థానికులు కొందరు అక్కడకు వెళ్లి, ఆ చేపల్ని ఏరుకుని తీసుకెళ్లారు.

బంగారమ్మకు అలంకరణ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే : తాటిచెట్లపాలెం (దసపల్లా లేఅవుట్) బంగారమ్మ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలతో పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పి.వెంకటేశ్వర్మ సమక్షంలో అమ్మవారిని అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

బాలల ఆట పరికరాలు వచ్చేశాయి..

భీమునిపట్నం, న్యూస్‌టుడే : భీమిలి జమ్మిచెరువు పార్కులోకి వచ్చే పిల్లలు ఆడుకునేందుకు అవసరమయ్యే క్రీడా పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ పార్కులో గతంలో ఏర్పాటు చేసిన పరికరాలు తుప్పుపట్టి పాడైపోయాయి. ఇందులో జారుడు బల్లలు, ఊయలలు తుప్పుపట్టి రంధ్రాలుపడ్డాయి. బాలలు వీటి మీద ఆడుకోవడానికి ప్రయత్నిస్తే కాళ్లు, చేతులు గీరుకుపోయి గాయాలపాలవుతున్నారు. జీవీఎంసీ ఈ పార్కును రూ.42.50 లక్షలతో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టింది. పాడైన పాత పరికరాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఈ ఏడాది జనవరి 19న ఆట పరికరాలకు 'ఇంకెన్నాళ్లీ నిరీక్షణ' శీర్షికన ప్రచురించిన వార్తా కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. ఈ మేరకు పాత వాటిని తీసేసి అదేచోట కొత్త వాటిని అమర్చారు. క్రీడా పరికరాలు అందుబాటులోకి రావడంతో బాలలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జేసీ పార్కులో కొత్తగా ఏర్పాటు చేసిన ఆట పరికరాలు

మహిళకు ఆర్థిక సాయం

భీమునిపట్నం, న్యూస్‌టుడే : భీమిలి తోటవీధికి చెందిన ఓ మహిళ వైద్య సాయానికి స్థానిక కరిగొట్ల స్వీట్ శ్రీదేవి ఫౌండేషన్ తరపున రూ.8వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కర్రి అనిత అనే మహిళ ఇటీవల తాను జీవనోపాధి కోసం పనిచేస్తున్న చోట పేపర్ కటింగ్ యంత్రంలో ప్రమాదవశాత్తూ ఎడమచేయి నలిగిపోయి తీవ్రంగా గాయపడింది. ఈమెకు వైద్య ఖర్చుల నిమిత్తం ఈ ఫౌండేషన్ ఛైర్మన్ కె.శ్రీరామ్ తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు.

సృజనాత్మక ఆవిష్కరణలకు ప్రోత్సాహం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న 'ఎలక్ట్రి ఫైయింగ్ స్టాండర్డ్స్' పేరుతో విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ తన ఛాంబర్‌లో గురువారం విడుదల చేశారు. ఎలక్ట్రికల్, ఇంజినీరింగ్ రంగాల్లో ప్రమాణాలు, నాణ్యత, భద్రత ప్రాముఖ్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు, సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ఇటువంటి పోటీలు ఉపయోగపడతాయని వీసీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆచార్య టీఆర్ జ్యోత్స్న, జి.వి.శివకృష్ణారావు, డాక్టర్ కె.పద్మ తదితరులు పాల్గొన్నారు.

రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు

పద్మనాభం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వంలో రైతుల పట్టాదారు పాసు పుస్తకాలపై నాయకుల ఫొటోలు ముద్రించి ఇవ్వగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పెంట గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామంలో 458 మంది రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇనాం భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. తహసీల్దార్ కె.ఆనందరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీవో సంగీత్ మాథుర్, ఏఎంసీ ఛైర్మన్ కె.రామస్వామినాయుడు, సర్పంచ్ బి.పావని, పార్టీ నాయకులు కె.దామోదరరావు, కె.లీలావతి, కె.రమణ, కె.నగేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతుకు పట్టాదారు పాసుపుస్తకం అందజేస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఆర్డీవో సంగీత్ మాథుర్

ప్రాథమిక చికిత్సపై అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అచ్యుత్

పద్మనాభం, న్యూస్‌టుడే: అత్యవసర సమయాల్లో రోగులకు అందించాల్సిన వైద్య సహాయంపై ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడు అవగాహన పెంచుకోవాలని విశాఖపట్నం ఆర్య హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ జి.అచ్యుత్ అన్నారు. మండల గ్రామీణ వైద్యులకు పద్మనాభంలోని ఒక ప్రైవేటు అతిథి గృహంలో కడుపు నొప్పి సంబంధిత వ్యాధులపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. జనరల్ సర్జన్ డాక్టర్ కె.సత్యానంద్, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు జంగం జోషి, గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు ఆర్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న స్వామికి పూజలు

సింహాచలం, న్యూస్‌టుడే : విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గురువారం సతీ సమేతంగా సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, బేడామండపం ప్రదక్షిణం చేశారు. ఆలయ పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు స్వామి వారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

కప్పస్తంభం వద్ద మొక్కుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు

రూ. 12 లక్షలతో విద్యుత్తు దీపాల ఏర్పాటు

కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ హేమలత, తదితరులు

కొమ్మాది, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వార్డులో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని 5వ వార్డు తెదేపా కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. వార్డులో రూ.12 లక్షలతో పలు చోట్ల విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు. వాటిని గురువారం రాత్రి కార్పొరేటర్ చేతుల మీదుగా వెలిగించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణ్‌రావు, నాయకులు శ్రీను, రమాదేవి, కామరాజు, రామకృష్ణారెడ్డి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలే లక్ష్యం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనలో విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర కీలకమని మండల విద్యాశాఖాధికారి ఎం.శివరాణి అన్నారు. భీమిలి మండలం లక్ష్మీపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులకు పోషకాహారాన్ని అందించాలన్నారు. అనంతరం తమ పిల్లలు ఉత్తమ ఫలితాలను సాధించేలా రానున్న నెలరోజులు శ్రద్ధ పెడతామని తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యారావు, ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి రేఖ అప్పారావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యం

కరపత్రాలు ప్రదర్శిస్తున్న నిర్వాహకులు

పీఎంపాలెం, న్యూస్‌టుడే : పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్య సమాజం నిర్మితమవుతుందని పలువురు పేర్కొన్నారు. 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా గురువారం 7వ వార్డు ద్రోణంరాజు కల్యాణ మండపంలో పారిశుద్ధ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. వాష్, సహస్ సంస్థల ఆధ్వర్యంలో ఘన వ్యర్థాల నిర్వహణ, పని ప్రదేశంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య రక్షణకు పాటించాల్సిన సూత్రాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో వాష్ ఇన్‌స్టిట్యూట్ జిల్లా కో-ఆర్డినేటర్ పి.లలితాదేవి, రిసోర్స్ పర్సన్ హరి వెంకటరమణ, స్వచ్ఛ కార్పొరేషన్ల డైరెక్టర్లు బి.రామిరెడ్డి, సీఎం.రమణ, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్‌ఎఫ్ చొరవతో ఏ3 మెస్ పునఃప్రారంభం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ కామర్స్ వసతి గృహం ఏ3 మెస్‌ను గురువారం చీఫ్ వార్డెన్ డాక్టర్ డి.రమేష్ ప్రారంభించారు. ఈ మెస్ మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఏఐఎస్‌ఎఫ్ ప్రతినిధులు ఏయూ అధికారులపై ఒత్తిడి పెంచారు. అధికారులు స్పందించి బాగు చేయించారు. చీఫ్ వార్డెన్ రిబ్బన్ కట్ చేసి గురువారం పునఃప్రారంభించారు. పనులు పూర్తి చేసి మెస్ అందుబాటులోకి తీసుకొచ్చినందుకు ఏఐఎస్‌ఎఫ్ ఏయూ కార్యదర్శి అభిషేక్, జిల్లా అధ్యక్షుడు నాగరాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ డాక్టర్ కె.వి.రమణమూర్తి, ఏఐఎస్‌ఎఫ్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెస్‌ను ప్రారంభిస్తున్న చీఫ్ వార్డెన్ డాక్టర్ డి.రమేశ్ తదితరులు

మత్స్యకారులకు అవగాహన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐ.ఎఫ్.ఆర్) జరగనున్న నేపథ్యంలో ఈనెల 14 నుంచి 21వ తేదీ వరకు చేపల వేట నిషేధించినట్లు మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ పి.లక్ష్మణరావు పేర్కొన్నారు. పెదజాలరిపేటలో గురువారం మత్స్యకారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆయా రోజుల్లో సముద్రంలో చేపల వేట చేయకూడదని సూచించారు. ఎఫ్‌డీవో ఆశాజ్యోతి, మెరైన్, నేవీ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు

ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని ఇంటర్ బోర్డు విశ్రాంత కమిషనర్ బి.ఉదయలక్ష్మి అన్నారు. కృష్ణా డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థి జీవితంలో ఎదురవుతున్న సవాళ్లు అధిగమించడం అనే అంశంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకుని ధైర్యంగా ముందుకు సాగాలని కోరారు. విద్యార్థులు ధ్యానం, యోగా చేస్తే మంచిదని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంటర్ బోర్డు విశ్రాంత కమిషనర్ బి.ఉదయలక్ష్మి

ప్రహరీ నిర్మాణంపై అభ్యంతరం

అడివివరం(సింహాచలం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 98వ వార్డు పరిధి విజినిగిరిపాలెం వెళ్లే మార్గంలో వరాహ పుష్కరిణి చెరువు గట్టు ప్రహరీ నిర్మాణంపై గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ఏడాది తుపాను నేపథ్యంలో అక్కడి ప్రహరీ కూలిపోయింది. దీంతో సింహాచలం దేవస్థానం అధికారులు గోడ నిర్మాణానికి ప్రతిపాదించారు. వెంటనే విజినిగిరిపాలెం వాసులు స్థానిక కార్పొరేటర్ ద్వారా భీమిలి ఎమ్మెల్యే గంటాను కలిసి, ప్రస్తుతం ఉన్న రహదారి విస్తరించి ప్రహరీ నిర్మించాలని విన్నవించారు. అయినా దేవస్థానం అధికారులు గతంలో మాదిరిగానే గోడ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. దీనిపై గ్రామస్థులు అభ్యంతరం తెలిపి, నిర్మాణ పనుల్ని అడ్డుకున్నారు.

నిర్మాణ ప్రాంతానికి చేరుకున్న విజినిగిరిపాలెం వాసులు

కనీస పింఛను పెంచాలి

సమావేశంలో మాట్లాడుతున్న పింఛనుదారుల సంఘం ప్రధాన కార్యదర్శి బాబ్జీ

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస, చిట్టివలస ప్రాంత పీఎఫ్ పింఛనుదారుల సంఘ సమావేశం పట్టణ ప్రధాన రోడ్డులోని జీఆర్ భవన్‌లో గురువారం జరిగింది. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కానూరి రాంబాబు, దామోదర బాబ్జీ మాట్లాడుతూ. . కనీస పీఎఫ్ పింఛనును రూ.9వేలకు పెంచాలన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 9న కలెక్టర్ కార్యాలయం, 10న పీఎఫ్ కార్యాలయాల వద్ద, 11న జీవీఎంసీ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు మోర అప్పలరాజు, ముత్యాలు, వీర్రాజు, ఆదినారాయణ, సూరిబాబు, రాము పాల్గొన్నారు.

DOCUMENT MISSING

Under instruction from my client Smt. Chegondi Prameela NLK W/o Satya Kumar R/o D.No: 10-10-13B, Bhirav Street, Near Ravichettu Centre Ramalayam, Bramin street, Vijayawada -520001, NTR district. following Notice as under here.

My client has lost original property document on 16-01-2025, while travelling in Passenger Auto at Church Center, Bhavanipuram, Vijayawada suddelnly Auto hit divider and skid then my client get away from that Auto & return to home by another auto After reacting home she realized she lost docments, she return to the accident spot searched for the document, but couldn't found it. The Registred documents is a original document no: 6928/2023 of my clients Residencial sites at Registred at sub-Registred at Bheemuni Patnam, with in limits of G.V.M.C Zone, Bheemuni Patanam, Municipal Corporation area Sangivalasa, Valanda pet, R.S No: 26-2A, ward No:9, Block No: 41, Near Door No: 9-41-43, Extent of 110-9 Sqyds or 93.156 Sqmts, If any body found the same please inform to the above mentioned or below my address

Pilla Kanaka Simhachalam, Advocate, Pithala Kanakaiah street, Tailor pet, Vijayawada -1, Cell: 9652147147

(c) eenadu

విశాఖ తూర్పు

7న బీచ్‌రోడ్డులో శోభాయాత్ర

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ధర్మప్రచార లక్ష్యంలో భాగంగా శ్రీరామాలయ సేవా సంఘం విశాఖపట్నం, శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భద్రాచలం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 7, 8 తేదీల్లో సీతారామ కల్యాణ మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఎన్.వి.గౌరీశ్వరావు తెలిపారు. బీచ్ రోడ్డు కాళీమాతా ఆలయం నుంచి పార్కు హోటల్ వరకు శనివారం శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం గాదిరాజు ప్యాలెస్‌లో స్వామిఅమ్మవార్ల కల్యాణం, సాయంత్రం ఊంజల్ సేవ జరపనున్నట్లు పేర్కొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

సమావేశంలో పాల్గొన్న డీఈఓ ప్రేమకుమార్, దాతలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ఉపకరణాలు సమకూర్చి విద్యాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సహకారం అభినందనీయమని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం డీఈఓ కార్యాలయంలో నిర్వహించిన 'విద్యాంజలి' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో ఏయే సంస్థలు ఎలాంటి సహకారం అందించారో వివరించి కృతజ్ఞతలు తెలిపారు. ఇక ముందు కూడా దాతలు ముందుకు రావాలని కోరారు. సమగ్ర శిక్షా ఏపీసీ చంద్రశేఖరరావు, ఉప విద్యాశాఖాధికారి సోమేశ్వరరావు, ఏఎంఓ జి.లక్ష్మి, సీఎంఓ శ్రీనివాసరావు, ఎంఈఓ జయప్రద, సెక్టోరియల్ అధికారులు, ఎంఈఓలు, ఎన్జీఓలు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 22వ వార్డు న్యూరేసపువానిపాలెం ప్రాంతంలోని కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. వీటివల్ల దుర్వాసన వస్తోంది. దోమలు వృద్ధి చెందుతున్నాయి. – రవికాంత్ ✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: పదోవార్డు సుందర్‌నగర్, ఆదర్శనగర్ ప్రాంతాల్లోని కుళాయిల్లో సన్నటి ధార రావడంతో ఇబ్బందులు పడుతున్నాం. –సౌజన్య, గృహిణి, సుందర్ నగర్ ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. –శ్రీనివాస్, ఏఈ

ఇందిరానగర్ (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: పదోవార్డు ఇందిరానగర్, రాజీవ్‌నగర్ కాలనీల్లో యూజీడీ లీకులతో దుర్వాసన వెంటాడుతోంది. –రామకృష్ణ, విశ్రాంత ఉద్యోగి ✓: సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం. –చంద్రశేఖర్, సూపర్‌వైజర్

అరిలోవ, న్యూస్‌టుడే: ?: 13వ వార్డు పరిధిలోని సిద్ధార్థనగర్, దుర్గాబజార్ సమీప ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. –సూర్యనారాయణ, సిద్ధార్థనగర్ ✓: సిబ్బందిని పంపించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. –ఎం.రామకృష్ణ, వీధి దీపాల పర్యవేక్షకులు

స్పందనకు వందనం

వ్యర్థాల తొలగింపు: మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 16వ వార్డు శివాజీపాలెంలోని రహదారిలో వ్యర్థాలు కుప్పలుగా పడి ఉన్నాయి. ఇప్పటికే సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురించిన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సూరిబాబు స్పందించారు. సిబ్బందితో కుప్పలు తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేయించారు.

ఎట్టకేలకు శునకాల నివారణ చర్యలు: విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పదోవార్డు ఆదర్శనగర్ అంతర్గత వీధుల్లో ఇటీవల కుక్కల బెడద అధికంగా ఉంది. ఈ సమస్యను స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకురావడంతో పశుసంవర్ధక అధికారి డాక్టర్ రాజారవికుమార్ స్పందించారు. సంబంధిత వాహన సిబ్బందిని పంపించి నియంత్రణ చర్యలు చేపట్టారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: కిర్లంపూడి లేఅవుట్ వద్ద కొద్ది రోజులుగా చెత్త పేరుకుపోయింది. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వెలువడిన వార్తాంశానికి 21వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోవింద్ స్పందించారు. సంబంధిత సిబ్బందితో గురువారం శుభ్రత చర్యలు చేపట్టారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఆరోగ్య కిట్లు

అరిలోవ, న్యూస్‌టుడే

అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం మహిళా శిశు సంక్షేమశాఖ ఆరోగ్య కిట్లు సమకూర్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ కేంద్రాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే భవనాలకు రంగులు, ప్రీ స్కూల్ పుస్తకాలు పీపీ-1, పీపీ-2 ప్రీ స్కూల్ కిట్లు, మినీ అంగన్‌వాడీల స్థాయి పెంపునకు చర్యలు చేపట్టింది. తాజాగా చిన్నారులకు అవసరమయ్యే ఆరోగ్య రక్ష కిట్లు కూడా సమకూర్చింది.

★ రాష్ట్రంలో ఆరోగ్యకర మానవ వనరులు అభివృద్ధి చెందాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష మేరకు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ పలు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం ద్వారా అవసరమైన ఔషధాలను సమకూర్చింది. పిల్లలకు వచ్చే సాధారణ వ్యాధులు, జలుబు, దగ్గు లాంటి రుగ్మతల నివారణకు ఈ మందులను వినియోగించనున్నారు.

★ ఈ కేంద్రాలకు అందించిన కిట్లలో 11 రకాల ఔషధాలు ఉన్నాయి. పారాసిటమల్ సిరప్, నియోమైసిన్ ఆయింట్‌మెంట్, చెవి, కంటి సమస్యలకు చుక్కల మందు, తెగిన గాయాలకు అయోడిన్, దగ్గు, జలుబు, విరేచనాలకు సిరప్‌లు, చేతుల శుభ్రతకు అవసరమైన సామగ్రి అందజేశారు.

ఔషధాల కిట్, ఆట పరికరాలు

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదులు పరిశీలిస్తే..

★ 7 నెలల నుంచి మూడేళ్ల వయసు గల పిల్లలు 41,901 మంది.
★ 3 సంవత్సరాల నుంచి ఆరేళ్ల వయసు పిల్లలు 11,285 ★ గర్భిణులు 6723
★ అంగన్‌వాడీ కేంద్రాలు 720
★ సొంత భవనాలున్నవి 213

వినియోగంపై అవగాహన కల్పించాం..

ఈ మందుల వినియోగంపై అంగన్‌వాడీ సిబ్బందికి అవగాహన కల్పించి అన్ని కేంద్రాలకు మెడికల్ కిట్లు అందజేశాం. పిల్లల తల్లిదండ్రులకు కూడా చిన్నారుల ఆరోగ్య స్థితిగతులు ఎప్పటికప్పుడు తెలియజేసి తగిన సూచనలిస్తున్నాం. –సెల్వియా, అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణాధికారిణి

అసౌకర్యాల బడిలో తప్పని అవస్థలు

అరిలోవ, న్యూస్‌టుడే: బాలల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాల్సిన ప్రాథమిక పాఠశాలలు కొన్ని చోట్ల అసౌకర్యాలకు నిలయాలుగా మారాయి. నాడు-నేడు పనుల్లో భాగంగా పాఠశాలల్లో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడంతో విద్యార్థులు అవస్థలకు గురవుతున్నారు. 12వ వార్డు పరిధి చినగదిలి, సంతపాలెం ప్రాథమిక పాఠశాలల్లో 2023లో అదనపు గదుల నిర్మాణం చేపట్టారు. తర్వాత రెండో విడత నిధులు విడుదల చేయకపోవడంతో ఆ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. రక్షణ గోడలు లేని మెట్ల మార్గం కారణంగా పిల్లలు తరచూ గాయపడుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

సంతపాలెం పాఠశాలలో అసంపూర్తిగా తరగతి గదులు

ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

మాట్లాడుతున్న ఇంటర్ బోర్డు విశ్రాంత కమిషనర్ బి.ఉదయలక్ష్మి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని ఇంటర్ బోర్డు విశ్రాంత కమిషనర్ బి.ఉదయలక్ష్మి అన్నారు. కృష్ణా డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థి జీవితంలో ఎదురయ్యేటువంటి సవాళ్లు అధిగమించడం అనే అంశంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకుని ధైర్యంగా ముందుకు సాగాలని కోరారు. విద్యార్థులు ధ్యానం, యోగా చేస్తే మంచిదని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.విజయబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

శివాజీపాలెం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: విశాఖ దక్షిణం నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను గురువారం శివాజీపాలెంలో ఆయన కార్యాలయంలో అభిమానులు, కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. గజమాలలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ ముందుగా కేక్ కోసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల ఉన్నతికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు సీహెచ్.వి.పట్టాభిరామ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు అభినందనలు తెలియజేస్తున్న నాయకులు

ఏఐఎస్ఎఫ్ చొరవతో ఏ3 మెస్ పునఃప్రారంభం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ కామర్స్ వసతి గృహం ఏ3 మెస్సును చీఫ్ వార్డెన్ డాక్టర్ డి.రమేష్ ప్రారంభించారు. ఈ మెస్ మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు ఏయూ అధికారులపై ఒత్తిడి పెంచారు. అధికారులు స్పందించి బాగు చేయించారు. చీఫ్ వార్డెన్ రిబ్బన్ కట్ చేసి గురువారం పునఃప్రారంభించారు. పనులు పూర్తి చేసి మెస్ అందుబాటులోకి తీసుకొచ్చినందుకు ఏఐఎస్ఎఫ్ ఏయూ కార్యదర్శి అభిషేక్, జిల్లా అధ్యక్షుడు నాగరాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ డాక్టర్ కె.వి.రమణమూర్తి, ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెస్‌ను ప్రారంభిస్తున్న చీఫ్ వార్డెన్ డాక్టర్ డి.రమేష్ తదితరులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శివాజీపాలెం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు పీతలవానిపాలెం, సిద్ధార్థనగర్ ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులకు సంబంధించి గురువారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని శంకుస్థాపన చేశారు. యూజీడీ పనులు సంబంధించి సుమారు రూ.68 లక్షల వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్, తెదేపా పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ, నాయకులు ఒమ్మి అప్పారావు, కె.ఆనంద్, దువ్వి స్వామి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తదితరులు

సిరుల స్వామికి స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: భక్తుల కొంగు బంగారమైన సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది.

అలంకరణలో స్వామి, అమ్మవార్లు

అర్చకులు స్వామి వారిని అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై అధిష్ఠింపజేసి బంగారు సంపెంగ పుష్పాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. అనంతరం అదే వేదికపై నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

గణపతికి జేజేలు

అరిలోవ, న్యూస్‌టుడే: పెదగదిలి సాలిపేటలోని అభయ గణపతి, చినగదిలి నేతాజీనగర్‌లోని సిద్ధి గణపతి ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి. సంకట హర చతుర్థి సందర్భంగా గురువారం ఆలయ ప్రాంగణంలో లక్ష్మీ గణపతి హోమం, మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

పూజలందుకున్న గణనాథుడు

అన్నప్రసాదం వడ్డిస్తున్న దాతలు

ఆలయంలో అన్న సమారాధన

అరిలోవ, న్యూస్‌టుడే: అరిలోవ సెక్టార్-4 వెర్నిదుర్గానగర్ వరసిద్ధి వినాయక మందిరంలో గురువారం నారాయణసేవ జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పేదలకు, భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఉదయం గణేశ పూజ, మధ్యాహ్నం బాబాకు హారతి సమర్పించాక అన్నసమారాధన చేపట్టినట్లు తెలిపారు. ఏడువాక సన్యాసిరావు, శ్రీమహాలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో ప్రతి గురువారం అన్నసమారాధన చేపడుతున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు.

14 నుంచి 21 వరకు చేపలవేట నిషేధం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐ.ఎఫ్.ఆర్) జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 14 నుంచి 21వ తేదీ వరకు చేపల వేట నిషేధించినట్లు మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ పి.లక్ష్మణరావు పేర్కొన్నారు. పెదజాలరిపేటలో గురువారం మత్స్యకారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆయా రోజుల్లో సముద్రంలో చేపల వేట చేయకూడదని సూచించారు. ఎఫ్‌డీవో ఆశాజ్యోతి, మెరైన్, నేవీ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు

విద్యార్థి దశలో పదో తరగతి కీలకం: కలెక్టర్

విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. రైల్వేన్యూకాలనీలోని జీవీఎంసీ హైస్కూల్, కె.ఎన్.ఎం.బాలికోన్నత పాఠశాలలను కలెక్టర్ సందర్శించి పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థి దశలో పదో తరగతి చాలా కీలకమన్నారు. సిలబస్, ప్రిపరేషన్ స్లిప్ టెస్టుల నిర్వహణ, ప్రభుత్వం అమలు చేస్తున్న వంద రోజుల యాక్షన్ ప్లాన్ పురోగతి గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థులను నిరంతరం పర్యవేక్షించి వ్యక్తిగత శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. వంద రోజుల ప్రణాళికను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట డీఈవో ఎన్.ప్రేమకుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సైన్స్ ప్రయోగాలతో విజ్ఞానం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: ప్రకాశరావుపేటలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలను సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ గురువారం మధ్యాహ్నం సందర్శించారు. విద్యార్థులతో కాసేపు మాట్లాడి కొన్ని విజ్ఞాన ప్రయోగాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి స్థాయిలో పరిశీలన చాలా ముఖ్యమన్నారు. చూసిన వెంటనే నిర్ణయాలు తీసుకోకూడదన్నారు. పాఠ్య పుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజంలో అంశాలను కూడా చదవాలన్నారు. విజ్ఞాన ప్రయోగాల ద్వారా విషయాలను ప్రత్యక్షంగా అర్థం చేసుకోవాలన్నారు. ప్రశ్నించే మనస్తత్వం పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయమాలిని, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రయోగం చేసి విద్యార్థులకు చూపిస్తున్న చంద్రశేఖర్

పరీక్షలను ఎదుర్కోవడంపై అవగాహన సదస్సు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు కె.ఎస్.డి.ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు వెంకోజీపాలెం సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో పరీక్షలను ఎదుర్కోవడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.గంగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి డాక్టర్ మేధా చిరంజీవి పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఆసక్తి గల విద్యార్థులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ఘనంగా వాకర్స్ క్లబ్ వార్షికోత్సవ వేడుకలు

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 వాకర్స్ క్లబ్ సభా ప్రాంగణంలో గురువారం 31వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షుడు ఎస్.పి.రవీంద్ర మాట్లాడుతూ క్రమశిక్షణతో ఆదర్శవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాకర్స్ క్లబ్ సేవలను కొనియాడారు. అనంతరం ఫిబ్రవరి నెల వాకర్స్ వాయిస్ సంచికను ఆవిష్కరించారు. దివంగత అధ్యక్షుడు కె.త్రిపురసుందరరావు జ్ఞాపకార్థం నిర్వహించిన నడక పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఓలేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హాస్యనాటికలు ప్రదర్శించారు. ఈటి రాంబాబు, సెల్వరాజు, పి.ఎల్వీ.ప్రసాద్, చంద్రరావు, సీత చేసిన అభినయం ఆద్యంతం నవ్వులు పూయించాయి. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్.ప్రసాదరావు, కె.వి.వి.ఎస్.వర్మ, జిల్లా 101 గవర్నర్ ఆర్.ఆర్.ఎస్.మహేష్, పూర్వ గవర్నర్ కె.ద్వారకానాథ్, రీజనల్ కౌన్సిలర్ టి.రంగారావు, డిప్యూటీ గవర్నర్ ఎస్.భానుప్రకాష్, గవర్నర్ ఎలక్ట్ కె.జ్యోతి కమల తదితరులు పాల్గొన్నారు.

హాస్యనాటికలో ఓ సన్నివేశం

మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: నగర భద్రతా మండలి, ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ తహసీల్దార్ కార్యాలయం పక్కనున్న ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో మాదకద్రవ్యాల వినియోగం-అనర్థాలు అనే అంశంపై గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిరోధక విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ సీమా సిక్రి మాట్లాడుతూ విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకూడదంటూ, వాటి వల్ల తలెత్తే అనర్థాల గురించి వివరించారు. ప్రిన్సిపల్ వెంకటరమణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ సీమా సిక్రి

ఆక్రమణల తొలగింపు

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 16వ వార్డు హెచ్‌బీకాలనీ ప్రాంతం రజకవీధిలో స్టీల్‌ప్లాంట్ స్థలాలకు ఆనుకుని ఉన్న రహదారులను ఆక్రమించి గుడారాలు ఏర్పాటు చేసుకుని నివసిస్తున్న వారిని జీవీఎంసీ సహకారంతో స్టీల్‌ప్లాంట్ హోంగార్డు సిబ్బంది గురువారం సాయంత్రం తొలగించారు. ఎవరైనా ఆక్రమించి షెడ్డులు ఏర్పాటు చేస్తే తొలగిస్తామని స్టీల్‌ప్లాంట్ సిబ్బంది తెలిపారు.

రేకుల షెడ్డులను తొలగించిన స్టీల్‌ప్లాంట్ భద్రతా సిబ్బంది

'కాలుష్య ధ్రువీకరణ లేకపోతే పెట్రోల్ పోయరు'

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : వాహన చోదకులు కచ్చితంగా కాలుష్య ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెట్రోల్‌బంకుల్లో పెట్రోల్ విక్రయించరని హార్బర్ ట్రాఫిక్ సీఐ షణ్ముఖరావు తెలిపారు. పోలీసు కమిషనర్ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ఈ మేరకు వాహన చోదకులతో పాటు, పెట్రోల్‌బంకు నిర్వాహకులు సహకరించాలని ఆయన కోరారు. గురువారం పాతనగరంలోని పలు బంకుల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కాలుష్య ధ్రువీకరణ పత్రంతో పాటు, శిరస్త్రాణం ధరించాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై విజయ్‌కుమార్, ఏఎస్ఐ గణేష్ బాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వాహన చోదకులతో హార్బర్ ట్రాఫిక్ పోలీసులు

కొండవాలు ప్రాంతాల్లో సర్వే

హనుమంతువాక పరిసరాల్లో పర్యటిస్తున్న సచివాలయ అధికారులు, రెవెన్యూ సిబ్బంది

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: హనుమంతువాక నుంచి ముడసర్లోవ వరకు కొండవాలు ప్రాంతాల్లో గురువారం రెవెన్యూ సిబ్బంది స్థానిక సంఘాల ప్రతినిధులతో కలిసి భూసరిహద్దుల పరిశీలన చేపట్టారు. బీఆర్‌టీఎస్ సేవామార్గం నుంచి ఎంతమేర రెవెన్యూ భూమి ఉందో గూగుల్ మ్యాప్ ద్వారా పరిశీలించి హద్దులు నిర్ణయించారు. ఇప్పటివరకు రెవెన్యూ స్థలంలో నిర్మాణాలను సింహాచలం దేవస్థానం సిబ్బంది కొన్నిచోట్ల అడ్డుకున్నారని ప్రస్తుతం ఆ సమస్య తీరినట్లేనని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. రెవెన్యూ సర్వేయర్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, స్థానిక సంఘాల ప్రతినిధులు బుడుమూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణంపై అభ్యంతరం

అడివివరం(సింహాచలం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 98వ వార్డు పరిధి విజినిగిరిపాలెం వెళ్లే మార్గంలో వరాహ పుష్కరిణి చెరువు గట్టు ప్రహరీ నిర్మాణంపై గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ఏడాది తుపాను నేపథ్యంలో అక్కడి ప్రహరీ కూలిపోయింది. దీంతో సింహాచలం దేవస్థానం అధికారులు గోడ నిర్మాణానికి ప్రతిపాదించారు. వెంటనే విజినిగిరిపాలెం వాసులు స్థానిక కార్పొరేటర్ ద్వారా భీమిలి ఎమ్మెల్యే గంటాను కలిసి, ప్రస్తుతం ఉన్న రహదారి విస్తరించి ప్రహరీ నిర్మించాలని విన్నవించారు. అయినా దేవస్థానం అధికారులు గతంలో మాదిరిగానే గోడ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. దీనిపై గ్రామస్థులు అభ్యంతరం తెలిపి, నిర్మాణ పనుల్ని అడ్డుకున్నారు.

సృజనాత్మక ఆవిష్కరణలకు ప్రోత్సాహం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) స్టూడెంట్ ఛాప్టర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న 'ఎలక్ట్రి ఫైయింగ్ స్టాండర్డ్స్' పేరుతో విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ తన ఛాంబర్‌లో గురువారం విడుదల చేశారు. ఎలక్ట్రికల్, ఇంజినీరింగ్ రంగాల్లో ప్రమాణాలు, నాణ్యత, భద్రత ప్రాముఖ్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు, సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ఇటువంటి పోటీలు ఉపయోగపడతాయని వీసీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆచార్య టీఆర్ జ్యోత్స్న, జి.వి.శివకృష్ణారావు, డాక్టర్ కె.పద్మ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ తదితరులు

ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని నిరసన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీకి తగినట్లు ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్కే.ఎస్వీ కుమార్ డిమాండ్ చేశారు. మద్దిలపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం బస్సులను పెంచకుండా ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. కాలం చెల్లిన బస్సులతో సరిపెడుతున్నారన్నారు. రద్దు చేసిన బస్సులను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వి.కృష్ణారావు, పి.వెంకటరావు, కుమారి, జీవీఎస్ చలపతి, ఎం.త్రినాథం, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మద్దిలపాలెం సమీపంలో నిరసన చేపడుతున్న సీపీఎం నాయకులు

పశ్చిమ బెంగాల్ విద్యార్థులు ఏయూ సందర్శన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా ఆరాంబాగ్‌లోని ఉన్న నేతాజీ మహా విద్యాలయానికి చెందిన భూగర్భ శాస్త్ర విభాగం విద్యార్థులు గురువారం ఏయూలోని భూగర్భ శాస్త్ర విభాగం మ్యూజియం, ఇతర ప్రయోగశాలను సందర్శించారు. నలుగురు అధ్యాపకులతో పాటు మొత్తం 52 మంది విద్యార్థులు ఈ సందర్శనలో పాల్గొన్నారు. విభాగాధిపతి ఆచార్య కె.సత్యనారాయణ రెడ్డి, అనుబంధ ఆచార్యులు డాక్టర్ ఎ.యుగంధరరావు విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలతో పాటు విభాగంలోని వివిధ కార్యకలాపాల గురించి విద్యార్థులకు వివరించారు.

భూగర్భశాస్త్ర మ్యూజియాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

సిరుల స్వామికి స్వర్ణ పుష్పార్చన

అలంకరణలో స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే : భక్తుల కొంగు బంగారమైన సింహాద్రి నాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు స్వామి వారిని అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై అధిష్ఠింపజేసి బంగారు సంపెంగ పుష్పాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. అనంతరం అదే వేదికపై నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

వైభవంగా పాదపూజ

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: లలితానగర్‌లోని లలితా పీఠంలో పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతి స్వామి ఆశీస్సులతో భక్తులు గురువారం గురుపాదపూజ నిర్వహించారు. పీఠం ఉత్తరాధికారి దత్తేశ్వరానంద భారతి స్వామి సన్నిధిలో భక్తులతో పాదపూజ చేయించారు. అధికసంఖ్యలో భక్తులు పీఠానికి చేరుకొని పుష్పాలతో స్వామి వారికి పూజ చేశారు. ఈ సందర్భంగా దత్తేశ్వరానంద స్వామి భక్తులకు అనుగ్రహభాషణం చేశారు. కార్యక్రమాన్ని పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ దగ్గరుండి పర్యవేక్షించారు.

పాదపూజలో పాల్గొన్న భక్తులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 29వ వార్డు దండుబజార్ రహదారిలో ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. –నాని, స్థానికుడు ✓: పరిశీలించి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం. –శ్రీను, ట్రాఫిక్ సీఐ

అల్లిపురం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 33వ వార్డులోని పలు ప్రాంతాల్లో కుక్కల బెడద అధికంగా ఉంది. ఒంటరిగా రాకపోకలు సాగించే వారిపై దాడులు చేస్తున్నాయి. -వెంకటేశ్వరరావు, అల్లిపురం ✓: సిబ్బందితో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, కుక్కల్ని పట్టిస్తాం. –డాక్టర్ కృష్ణంరాజు, ఏఎంహెచ్‌ఓ

పూర్ణమార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 35వ వార్డు రామకృష్ణ మార్కెట్ వద్ద చెత్తడబ్బాల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను సకాలంలో తొలగించడం లేదు. –రాజేశ్వరి, కొబ్బరితోట. ✓: సకాలంలో వ్యర్థాలు తొలగించేలా ఆదేశాలు ఇస్తాం. –డాక్టర్ కృష్ణంరాజు, ఏఎంహెచ్‌ఓ.

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు వుడాకాలనీ శాంతి ల్యాండ్ మార్క్ గెడ్డ వ్యర్థాలతో నిండి మురుగు నిలిచిపోతుంది. తీవ్ర దుర్వాసన వస్తోంది. –కె.రామలక్ష్మి ✓: సిబ్బందిని పంపించి గెడ్డను శుభ్రం చేయిస్తాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

నిధులు గలగల.. పనులు చకచకా..

రూ.1.80 కోట్లతో హిందూ శ్మశానవాటిక అభివృద్ధి

జ్ఞానాపురం, న్యూస్‌టుడే

నగరంలోని కాన్వెంట్ కూడలి సమీప హిందూ శ్మశానవాటిక ప్రాంగణంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కొన్నాళ్ల నుంచి అధ్వానంగా ఉన్న శ్మశానవాటిక దుస్థితిపై 'ఈనాడు'లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చొరవతో జీవీఎంసీ అధికారులు స్పందించారు. రూ.1.80 కోట్లు నిధులు మంజూరు చేసి, ఇద్దరు గుత్తేదారులకు పనులు అప్పగించారు.

ఇదీ పరిస్థితి..!

★ రాబోయే ఆరు నెలల వ్యవధిలోనే పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. మృతదేహాలకు దహనం కార్యక్రమాలు నిర్వహించే మండపాలను పూర్తిగా తొలగించి, పునర్ నిర్మించనున్నారు.

ప్రహరీ నిర్మాణానికి తవ్విన పునాది

★ ప్రాంగణంలో భవనాలకు, రహదారికి ఇరువైపులా విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, తాగునీటి సదుపాయం, సుందరీకరణ పనులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టనున్నారు.

★ మొత్తం నిధుల్లో రూ.81 లక్షలతో ప్రహరీ నిర్మాణం పూర్తి చేసి, శ్మశానవాటిక ప్రాంగణానికి ప్రధానద్వారం వద్ద గేటును ఏర్పాటు చేసి, ఇతర పనులు చేయనున్నారు. ★ మరో రూ.99 లక్షలతో మరుగుదొడ్ల పునర్ నిర్మాణం, కాలువలకు మరమ్మతులు, ఇతర భవనాలకు మరమ్మతులు చేపట్టనున్నారు.

జేసీబీతో మండపాన్ని కూల్చివేస్తున్న దృశ్యం

నాణ్యతకు పెద్దపీట

ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలకు పెద్దపీట వేసేలా చర్యలు చేపడుతున్నాం. ప్రజల సౌకర్యార్థం శ్మశానవాటికలో మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టాం. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసేలా అధికారులకు, గుత్తేదారులకు ఆదేశాలు ఇచ్చాం. –వంశీకృష్ణ, దక్షిణం ఎమ్మెల్యే

సైన్స్ ప్రయోగాలతో విజ్ఞానం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: ప్రకాశరావుపేటలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలను సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ గురువారం మధ్యాహ్నం సందర్శించారు. విద్యార్థులతో కాసేపు మాట్లాడి కొన్ని విజ్ఞాన ప్రయోగాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి స్థాయిలో పరిశీలన చాలా ముఖ్యమన్నారు. చూసిన వెంటనే నిర్ణయాలు తీసుకోకూడదన్నారు. పాఠ్య పుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజంలో అంశాలను కూడా చదవాలన్నారు. విజ్ఞాన ప్రయోగాల ద్వారా విషయాలను ప్రత్యక్షంగా అర్థం చేసుకోవాలన్నారు. ప్రశ్నించే మనస్తత్వం పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయమాలిని, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రయోగం చేసి విద్యార్థులకు చూపిస్తున్న చంద్రశేఖర్

పర్ణశాల సందర్శించిన అధికారులు

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల రామాలయాన్ని విశాఖపట్నం పోర్టు అధికారి జీజే రావు, భద్రాచలం రామాలయం ఈఓ దామోదర్‌రావు గురువారం సందర్శించారు. ఆలయ సిబ్బంది వీరిని ఆలయ మర్యాదలతో రామాలయం లోపలకు తోడ్కొని వెళ్లారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించగా శ్రీసీతా రామచంద్రస్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇక్కడి పంచవటి కుటీరం, సీతమ్మ నార చీరల ప్రదేశాలను వారు తిలకించారు.

7న ఉచిత న్యాయ సలహా శిబిరం

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: పేద ముస్లిం కుటుంబాల కోసం ఈనెల 7న ఉచిత న్యాయ సలహా శిబిరం నిర్వహిస్తున్నట్లు ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు హైదర్ అలీ సింకా, కమిటీ ప్రతినిధి ఎస్.కె.అహ్మద్ వలి పేర్కొన్నారు. రైల్వేన్యూకాలనీలోని సంస్థ కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ముస్లిం కుటుంబాలకు చెందిన భార్య, భర్తలు చిన్న చిన్న సమస్యలు, గొడవలతో విడిపోయి మూడు, నాలుగేళ్లుగా వేరుగా ఉంటున్నారని ఇటువంటి వారికి న్యాయవాదులు, ముస్లిం పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడి వారిని కలపాలనే ఉద్దేశంతో న్యాయ సలహా శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మునీర్ ఖాన్‌బాబా, సయ్యద్ అమీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు

నేడు పదో తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు కె.ఎస్.డి.చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు వెంకోజీపాలెం సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో పరీక్షలను ఎదుర్కోవడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.గంగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి డాక్టర్ మేధా చిరంజీవి పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు.

ఎట్టకేలకు విద్యుత్తు స్తంభాల ఏర్పాటు

తాటిచెట్లపాలెం, కంచరపాలెం, న్యూస్‌టుడే: తాటిచెట్లపాలెం నుంచి కంచరపాలెం వెళ్లే రహదారిలో విద్యుత్తు దీపాలు సక్రమంగా వెలగకపోవడంతో ఈ ప్రాంతంలో రాత్రి వేళల్లో తీవ్ర అంధకారం నెలకొంటోంది. వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఈ రోడ్డులో గ్యాస్ లారీలు, పోర్టు నుంచి బొగ్గు తీసుకొచ్చే భారీ లారీలు రాకపోకలు సాగించడంతో రోడ్డంతా గోతులమయంగా తయారైంది. ఇక్కడి సమస్యలపై ఇటీవల 'ఈనాడు'లో 'వెలగని దీపాలు తప్పని అవస్థలు' శీర్షికతో ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు. జీవీఎంసీ నుంచి రూ.20 లక్షలు మంజూరు చేసి విద్యుత్తు స్తంభాల ఏర్పాటుకు గుత్తేదారుకు పనులు అప్పగించారు. దీంతో ఎట్టకేలకు డివైడర్‌లో నూతన స్తంభాలు ఏర్పాటు చేశారు. త్వరలోనే దీపాలు వెలిగేలా చూస్తామని అధికారులు తెలిపారు.

తాటిచెట్లపాలెం - కంచరపాలెం రోడ్డులో అమర్చిన స్తంభాలు

తాటిచెట్లపాలెం - కైలాసపురం రోడ్డుకు మహర్దశ

తాటిచెట్లపాలెం(కైలాసపురం), న్యూస్‌టుడే: తాటిచెట్లపాలెం - కైలాసపురం రోడ్డు అభివృద్ధికి జీవీఎంసీ అధికారులు ఎట్టకేలకు శ్రీకారం చుట్టారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఈ రోడ్డు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఆర్అండ్‌బీ కూడలి, మాధవధార, మురళీనగర్, ఎన్‌జీజీఓఎస్ కాలనీ, సీఐఎస్ఎఫ్ క్వార్టర్స్ ప్రాంతాల ప్రజలు నగరంతో పాటు రైల్వేస్టేషన్‌కు వెళ్లేందుకు ఈ రోడ్డును ఎక్కువగా వినియోగిస్తుంటారు. దీంతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. అయినా ఇప్పటివరకు విస్తరించలేదు. ఈ సమస్యపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేయడంతో జీవీఎంసీ అధికారులు ఎట్టకేలకు స్పందించి 60 అడుగుల రోడ్డుగా విస్తరించి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించి కాలువలు నిర్మించారు. రూ.1 కోటి వ్యయంతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వీటికి సంబంధించి పనులు గత కొద్ది రోజులుగా చురుకుగా సాగుతున్నాయి.

నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు

మత్స్యకారులకు అవగాహన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐ.ఎఫ్.ఆర్) జరగనున్న నేపథ్యంలో ఈనెల 14 నుంచి 21వ తేదీ వరకు చేపల వేట నిషేధించినట్లు మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ పి.లక్ష్మణరావు పేర్కొన్నారు. పెదజాలరిపేటలో గురువారం మత్స్యకారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆయా రోజుల్లో సముద్రంలో చేపల వేట చేయకూడదని సూచించారు. ఎఫ్‌డీఓ ఆశాజ్యోతి, మెరైన్, నేవీ అధికారులు పాల్గొన్నారు.

● వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయస్థాయి యూత్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో వైజాగ్ కడప జిల్లాకు చెందిన క్రీడాకారుడు ఏ.పృథ్వీ రజత పతకం గెలుపొందాడు. పోటీలు గురువారం ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో ముగిశాయి. పృథ్వీ 56 కిలోల విభాగంలో సత్తా చాటాడని విశాఖకు చెందిన వెయిట్ లిఫ్టింగ్ రిఫరీ కంచరాన సూర్యనారాయణ తెలిపారు.

పృథ్వీతో సూర్యనారాయణ తదితరులు

పని చేసే వారికి ప్రాధాన్యం

రాజాబాబును సత్కరిస్తున్న భాజపా నాయకులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : భాజపాలో కష్టపడి పని చేసే వారికి ప్రాధాన్యం ఉంటుందని నాయకులు అన్నారు. పార్టీ నగర మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చిటికెల రాజాబాబును గురువారం సత్కరించారు. మహారాణిపేటలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భాజపా వైద్య విభాగం కన్వీనర్ ఆర్.రవికుమార్, ఇతర నాయకులు అల్బర్ట్, చొక్కాకుల రాంబాబు, అత్తిలి శంకర్రావు, చంద్రశేఖర్, రామ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. భాజపా బలోపేతానికి మైనార్టీ మోర్చా ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమానికి కేంద్రం కృషి చేస్తోందన్నారు.

• 'దక్షిణం' అభివృద్ధికి పెద్దపీట

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం పాలనతో విశాఖ దక్షిణం అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన పుట్టినరోజు సందర్భంగా అధికారులు, కూటమి పార్టీల నాయకులు, అభిమానులు, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ ఈఓ శోభారాణి ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, అర్చకులు వేద ఆశీర్వచనం చేసి, అమ్మవారి ప్రసాదం, చిత్రపటం అందించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ. రెహమాన్, స్వామి వివేకానంద సేవా సంస్థ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు.

అల్లిపురం, న్యూస్‌టుడే : అల్లిపురం సమీప వెంకటేశ్వరమెట్ట తెదేపా కార్యాలయం వద్ద పార్టీ జిల్లా నాయకుడు విల్లూరి చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొని వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నగరంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

సీతంపేట, న్యూస్‌టుడే: జనసేన పార్టీ నగర అధ్యక్షుడు, విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు సీతంపేటలోని నగర పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి 27వ వార్డు జనసేన అధ్యక్షుడు గుండు సురేష్‌బాబు నేతృత్వం వహించారు. ఎమ్మెల్యే కేక్ కోసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి పార్టీ ఉత్తరాంధ్ర మహిళా సమన్వయకర్త ఆమ రావు దుర్గ రూ.10 వేలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. 27వ వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు, వార్డు ఇన్‌ఛార్జులు మర్రివేముల శ్రీనివాస్, నారా నాగేశ్వరరావు, మణి, దూడి సతీష్, పార్టీ వీరమహిళలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణను అభినందిస్తున్న నాయకులు

కేక్ కోస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ఎట్టకేలకు వ్యర్థాల తొలగింపు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 44వ వార్డు ముస్లిం తాటిచెట్లపాలెంలోని పల్లవి అపార్ట్‌మెంట్ వద్ద జీవీఎంసీకి చెందిన ఖాళీ స్థలంలో స్థానికులు వ్యర్థాలు పారబోయడంతో పాటు పిచ్చి మొక్కలు బాగా పెరిగిపోయాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ రామ వార్డులో పర్యటించే సమయంలో నివాసితులు ఆయనకు ఇక్కడి సమస్యను తెలియజేశారు. ఇంజినీరింగ్ విభాగం ఏఈ రమణమ్మ నేతృత్వంలో ఎట్టకేలకు వ్యర్థాలు తొలగించి స్థలాన్ని చదును చేయించారు.

వ్యర్థాలు తొలగించి చదును చేస్తున్న దృశ్యం

నాడు నీడ.. నేడు ఎండ..

కంచరపాలెం, న్యూస్‌టుడే: బస్సు షెల్టర్ పునఃనిర్మించకపోవడంతో ప్రయాణికులు ఎండలోనే నిరీక్షిస్తున్నారు. కంచరపాలెం జాతీయ రహదారి శిర్డీసాయి బాబా ఆలయం ఎదురుగా ఉన్న బస్సు షెల్టర్ గతంలో వందలాది మంది ప్రయాణికులకు నీడనిచ్చేది. నాలుగు నెలల క్రితం బస్‌షెల్టరుపైకి లారీ దూసుకురావడంతో అది పూర్తిగా ధ్వంసమైంది. తిరిగి పునఃనిర్మించకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చేది ఎండాకాలం కావడంతో షెల్టర్ కట్టాలని వారంతా కోరుతున్నారు.

ఎండలోనే నిరీక్షిస్తున్న ప్రయాణికులు

ఘనంగా వాకర్స్ క్లబ్ వార్షికోత్సవ వేడుకలు

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 వాకర్స్ క్లబ్ సభా ప్రాంగణంలో గురువారం 31వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షుడు ఎస్.పి.రవీంద్ర మాట్లాడుతూ క్రమశిక్షణతో ఆదర్శవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాకర్స్ క్లబ్ సేవలను కొనియాడారు. అనంతరం ఫిబ్రవరి నెల వాకర్స్ వాయిస్ సంచికను ఆవిష్కరించారు. దివంగత అధ్యక్షుడు కె.త్రిపురసుందరరావు జ్ఞాపకార్థం నిర్వహించిన నడక పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఓలేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హాస్యనాటికలు ప్రదర్శించారు. ఈటి రాంబాబు, సెల్వరాజు, పి.ఎల్వీ.ప్రసాద్, చంద్రరావు, సీత చేసిన అభినయం ఆద్యంతం నవ్వులు పూయించాయి. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్.ప్రసాదరావు, కె.వి.వి.ఎస్.వర్మ, జిల్లా 101 గవర్నర్ ఆర్.ఆర్.ఎస్.మహేష్, పూర్వ గవర్నర్ కె.ద్వారకానాథ్, రీజనల్ కౌన్సిలర్ టి.రంగారావు, డిప్యూటీ గవర్నర్ ఎస్.భానుప్రకాష్, గవర్నర్ ఎలక్ట్ కె.జ్యోతి కమల తదితరులు పాల్గొన్నారు.

హాస్యనాటికలోని ఓ సన్నివేశం

నామమాత్రం క్రమబద్ధీకరణ

క్షేత్రస్థాయిలో స్పందన కరవు

మాధవధార, న్యూస్‌టుడే

జీవీఎంసీ ఉత్తరం జోన్‌లో భవనాల క్రమబద్ధీకరణ(బీపీఎస్) కార్యక్రమం నత్తనడకన సాగుతోంది. అనుమతులు ఉల్లంఘించి నిర్మించిన కట్టడాలకు ఆమోదముద్ర వేసేందుకు అవకాశం కల్పించినప్పటికీ క్షేత్ర స్థాయిలో స్పందన నామమాత్రంగానే ఉంది. ప్రభుత్వం జీవో జారీ చేసి 80 రోజులు దాటినా ఫీజులు పెంపు, ప్రచార లోపం కారణంగా లక్ష్యానికి చేరుకునే పరిస్థితి కానరావడం లేదు. కూటమి ప్రభుత్వం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం(బీపీఎస్) అమలుకు అవకాశం ఇచ్చినా ఈసారి ఎల్ఆర్ఎస్ ఛార్జీలు కలపడంతో దాన్ని భారంగా భావించి భవన యజమానులు దరఖాస్తు చేసుకొనేందుకు ముందుకు రావడం లేదని లైసెన్స్‌డ్ సర్వేయర్లు చెబుతున్నారు.

▶▶ వేల సంఖ్యలో ఉన్నా: ఈ పథకం కింద 1985 నుంచి గతేడాది ఆగస్టు 31లోపు నిబంధనలు పాటించకుండా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశం కల్పించారు. అనుమతించిన ప్లాన్‌ను అతిక్రమించిన వాటితో పాటు, అనుమతి లేకుండా నిర్మించిన వాటిని క్రమబద్ధీకరించుకునేందుకు అన్ని రకాల పత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చు. ఉత్తరం నియోజకవర్గంలో వేల సంఖ్యలో అనధికారిక నిర్మాణాలు ఉన్నట్లు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. మార్చి 11 వరకు సమయం ఉండటంతో దీని కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని అధికారులు కోరుతున్నారు.

▶▶ జతపరచాల్సిన పత్రాలు: రిజిస్టర్ దస్తావేజులు, సబ్ రిజిస్ట్రార్ జారీ చేసిన ఎన్‌కంబరెన్స్, మార్కెట్ విలువ పత్రాలు, బిల్డింగ్ ప్లాన్, తాజా ఫొటోలు, అదనపు నిర్మాణాల డ్రాయింగ్‌లు, మొత్తం భవనం ఉండే బిల్టప్ ఏరియా, సైట్ ప్లాన్ ఇండెమ్నిటీ బాండ్, రోడ్డు విస్తరణకు సమ్మతి పత్రం, లైసెన్స్ ఉన్న స్ట్రక్చరల్ ఇంజినీర్ ధ్రువీకరణ పత్రం దరఖాస్తుకు జతచేయాలి.

▶▶ యజమానే దరఖాస్తు చేసుకోవచ్చు: బీపీఎస్‌కు నేరుగా సంబంధిత యజమానే పోర్టల్‌లో దరఖాస్తు చేసుకుని పత్రాలు అప్‌లోడ్ చేసుకోవచ్చునని అధికారులు చెబుతున్నారు. ఇప్పటివరకు లైసెన్స్‌లు పొందిన టెక్నికల్ పర్సన్లు (ఎల్‌టీపీ)లు అప్‌లోడ్ చేసేందుకు కొందరు ప్రజల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు రావడంతో ప్రభుత్వం ఈ అవకాశం యజమానులకే కల్పించింది. సాంకేతిక సమస్యలున్నా, సందేహాలున్నా సమీప సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను సంప్రదించవచ్చునన్నారు. అవగాహన కలిగిన ప్రతిఒక్కరూ పోర్టల్‌లో దరఖాస్తు చేయడంతో పాటు, డెబిట్, క్రెడిట్ కార్డులు, యూపీఐ, నెఫ్ట్, ఆర్టీజీఎస్ ద్వారా ఫీజులు చెల్లించవచ్చు.

☛ ఉత్తరంలో అనధికారిక నిర్మాణాలు (అంచనా): **2345**

☛ ఇప్పటి వరకు వచ్చిన అర్జీలు: **600**

వీధి కుక్కల స్వైర విహారం

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 53వ వార్డుల్లోని పలుకాలనీల్లో కుక్కల బెడద ఎక్కువగా కనిపిస్తోంది. తెల్లవారుజామున, చీకటిపడిన తర్వాత వాకర్స్, వాహన చోదకులపై దాడులకు దిగుతున్నాయి. పార్వతీనగర్, గ్రీన్‌గార్డెన్స్, జాకీర్ హుస్సేన్‌నగర్, ఆంధ్ర కేసరినగర్ వీధుల్లో గుంపులుగా సంచరించడంతో స్థానికులను భయాందోళనకు గురవుతున్నారు. ఇళ్లలోంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. రోజురోజుకీ కుక్కలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జీవీఎంసీ వెటర్నరీ విభాగం అధికారులు స్పందించి కుక్కల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆంధ్రకేసరి నగర్ వీధుల్లో సంచరిస్తున్న వీధి కుక్కలు

విద్యార్థి దశలో పదో తరగతి కీలకం: కలెక్టర్

విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. రైల్వేన్యూకాలనీలోని జీవీఎంసీ హైస్కూల్, కె.ఎన్.ఎం.బాలికోన్నత పాఠశాలలను కలెక్టర్ సందర్శించి పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థి దశలో పదో తరగతి చాలా కీలకమన్నారు. సిలబస్, ప్రిపరేషన్ స్లిప్ టెస్టుల నిర్వహణ, ప్రభుత్వం అమలు చేస్తున్న వంద రోజుల యాక్షన్ ప్లాన్ పురోగతి గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థులను నిరంతరం పర్యవేక్షించి వ్యక్తిగత శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. వంద రోజుల ప్రణాళికను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట డీఈవో ఎన్.ప్రేమకుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సృజనాత్మక ఆవిష్కరణలకు ప్రోత్సాహం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న 'ఎలక్ట్రిఫైయింగ్ స్టాండర్డ్స్' పేరుతో విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ తన ఛాంబర్‌లో గురువారం విడుదల చేశారు. ఎలక్ట్రికల్, ఇంజినీరింగ్ రంగాల్లో ప్రమాణాలు, నాణ్యత, భద్రత ప్రాముఖ్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు, సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ఇటువంటి పోటీలు ఉపయోగపడతాయని వీసీ పేర్కొన్నారు.

'కాలుష్య ధ్రువీకరణ లేకపోతే పెట్రోల్ పోయరు'

వాహన చోదకులతో హార్బర్ ట్రాఫిక్ పోలీసులు

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : వాహన చోదకులు కచ్చితంగా కాలుష్య ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెట్రోల్‌బంకుల్లో పెట్రోల్ విక్రయించరని హార్బర్ ట్రాఫిక్ సీఐ షణ్ముఖరావు తెలిపారు. పోలీసు కమిషనర్ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ఈ మేరకు వాహన చోదకులతో పాటు, పెట్రోల్ బంకు నిర్వాహకులు సహకరించాలని ఆయన కోరారు. గురువారం పాతనగరంలోని పలు బంకుల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కాలుష్య ధ్రువీకరణ పత్రంతో పాటు, శిరస్త్రాణం ధరించాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై విజయ్‌కుమార్, ఏఎస్ఐ గణేష్‌బాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భూ దోపిడీ అడ్డుకోవాలని విన్నపం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ ఎంపీ శ్రీభరత్‌కు చెందిన గీతం విశ్వవిద్యాలయానికి భూ కేటాయింపులు చేయొద్దని, వర్సిటీ ఆక్రమణలో ఉన్న భూ వివరాలు వెల్లడించాలని వైకాపా నాయకులు కోరారు. ఈ మేరకు వారు గురువారం కలెక్టర్ హరేంధిరప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందించారు. విశాఖలో కూటమి నాయకుల భూ దోపిడీని అడ్డుకోవాలని వారు కోరారు. గీతం సంస్థకు భూముల్ని అప్పగించేందుకు వీలుగానే, బీసీ మహిళను మేయర్ స్థానం నుంచి దించేశారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కేకే.రాజు, ఎమ్మెల్సీ రవిబాబు, ఇతర నాయకులు రమణకుమారి, వెంకటరమణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 5వ అదనపు జుడిషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ కాకినాడ
D.V.C.No.6 of 2024
Between:
Smt.అప్పన (గుండ) రాజమణి ...Petitioner
and
అప్పన రాజబాబు మరియు ఇతరులు...Respondents
To:
R3) Appana Lalitha, D/o. (Late) Nagabhushanam, A/61 yrs, House Wife, D.No.50-64-18, Kanakammavari Veedhi, Seethampeta, Visakhapatnam, Visakhapatnam District.
R4) Appana Veni, D/o. (Late) Nagabhushanam, A/51 yrs, House Wife, D.No. 50-64-18, Kanakammavari Veedhi, Seethampeta, Visakhapatnam, Visakhapatnam District.
R5) Madhavi, D/o. Appana Lalitha, A/27 yrs, Pvt. Employee, D.No. 50-64-18, Kanakammavari Veedhi, Seethampeta, Visakhapatnam, Visakhapatnam District.
పై నెంబర్ కేసు, వాది అయిన అప్పన రాజమణి డొమెస్టిక్ వయొలెన్స్ ఆక్ట్ ప్రకారం, ప్రతివాదులు అయిన మీ అందరిపై దాఖలు చేయడం జరిగినది. ఈ కేసులో ప్రతివాదులు నం.3 to 5 అయిన మీ ముగ్గురు శ్రీ కోర్టు వారు ఎన్ని సార్లు నోటీసులు పంపించినను, మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోవడం లేదు. కావున మీకు ఇందుమూలంగా తెలియపరచునది ఏమనగా ఈ కేసు మీ యొక్క హాజరుకై ది.23-02-2026 తేదిన ఉదయం 10.30 గంటలకు వాయిదా అయి ఉన్నది. కావున ఆ వాయిదా రోజున ప్రతివాదులు నం.3 to 5 అయిన మీ ముగ్గురు శ్రీ కోర్టు వారి ముందర స్వయంగా హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైనా వుంటే తెలియపరచగలరు. లేనిచో ఈ కేసు మీ పరోక్షంలో తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)
కొటికలపూడి సత్యశ్రీనివాసరావు, తరాల రాజారావు, అడ్వకేట్
కాకినాడ ది.05-2-2026
డో.నెం.6-2-43/1ఎ, మాదిరెడ్డివారి వీధి, కాకినాడ. సెల్: 98481 65578

(c) eenadu

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

త్రిశక్తి అమ్మవారికి విశేష పూజలు

చినగంట్యాడ (గాజువాక), న్యూస్‌టుడే : చిన గంట్యాడలోని త్రిశక్తి అమ్మవారికి పవిత్ర మాఘమాసం గురువారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనాలు కల్పించారు. వివిధ కాలనీల నుంచి మహిళలు సామూహిక అర్చనల్లో పాలుపంచుకున్నారు.

బాధిత కుటుంబానికి బాసట

శ్రీనగర్(గాజువాక), న్యూస్‌టుడే : సమాజంలో ఆపన్నులను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని తెదేపా పీవర్ సెల్ రాష్ట్ర నాయకుడు పప్పు రాజారావు అన్నారు. గురువారం 71వ వార్డు సుందరయ్య కాలనీలో పక్షవాతంతో మంచానికే పరిమితమైన మిర్తిపాటి రాజు కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. పీవా ఉత్తరాంధ్ర అధ్యక్షుడు రాపర్తి సుబ్బారావు, పద్మశాలి సంఘం ప్రతినిధులు తెల్లపు సతీష్, గుడే సుశీల గణేష్, వాసపల్లి జగ్గారావు, నామాల అర్జున్, పి.లక్ష్మణ, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వృద్ధురాలి మృతి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : మింది గ్రామానికి చెందిన వృద్ధురాలు ఒకరు కాలువలో పడి మృతిచెందారని గాజువాక పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జి.సింహాచలం(80) అనారోగ్యంతో బాధపడుతోంది. గురువారం ఉదయం పోర్టు రోడ్డు మారుతి కూడలి నుంచి ములగాడ వెళ్లే మార్గంలో కాలువలో ఒక గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. సమాచారం తెలుసుకున్న మృతురాలి మనుమరాలు మృతదేహాన్ని పరిశీలించి తన నాన్నమ్మదిగా గుర్తించడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

కణితిరోడ్డు(గాజువాక), న్యూస్‌టుడే : గాజువాక 66వ వార్డు అజీమాబాద్‌లో కమ్మ వ్యాధి అవగాహన మాసోత్సవాల్లో భాగంగా ఆరోగ్య కార్యకర్తలు గురువారం ర్యాలీ నిర్వహించారు. వార్డు మాజీ కార్పొరేటర్ రఫీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందన్నారు. మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపూడి రాంబాబు, మైనార్టీ నాయకులు అన్వర్ వలీ, మౌలి, లీలా రాణి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇలా ప్రత్యేక సమావేశం

సమావేశంలో పాల్గొన్న ఇలా కార్యవర్గ ప్రతినిధులు, ఏపీఐఐసీ కమిషనర్ కిశోర్

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : ఆటోనగర్ ఇలా కార్యాలయంలో గురువారం ఇలా కార్యవర్గం ప్రత్యేక సమావేశం జరిగింది. ఇలా ఛైర్మన్ కె.సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఏపీఐఐసీ కమిషనర్ కిశోర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ్యంగా యూజీడీ, ఆర్‌ఓబీ, బీటీరోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, విద్యుత్తు పనులపై చర్చించారు. పనులు చురుగ్గా జరుగుతున్నాయని, త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నామని ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇలా కార్యదర్శి చీటి సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ కె.ఈశ్వరరావు, కోశాధికారి పద్మావతి, ప్రతినిధులు పాల్గొన్నారు.

మరమ్మతులకు వస్తే ఇక మూలకే..

పాఠశాలల్లో పనిచేయని ఆర్వో ప్లాంట్లు

గోపాలపట్నం జెడ్పీ స్కూల్లో ఉపయోగంలో లేని శుద్ధ జల యూనిట్

మల్కాపురం, గోపాలపట్నం, న్యూస్‌టుడే : నాడు.. నేడు కింద ఎంపిక చేసిన పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వోప్లాంట్లు పనిచేయడం లేదు. వీటిని ఏర్పాటు చేసిన కొన్ని రోజులకే ఇవి మూలకు చేరాయి. వాటిని మరమ్మతులు చేసి తిరిగి ఉపయోగంలోకి తీసుకొచ్చే అవకాశం ఉన్నా.. ఆ దిశగా ఎవరూ చర్యలు తీసుకోలేదు. రూ. లక్షల ప్రజాధనం దీనివల్ల వృథాగా మారింది. ప్రస్తుతం ఆర్వోప్లాంట్లు పనిచేయని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలకు జీవీఎంసీ వారు వాటర్ క్యాన్ల ద్వారా నీటిని అందజేస్తున్నారు. ఏదైనా ఒకరోజు జీవీఎంసీ నీరు సరఫరా కాపోతే తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని సంస్థలు ఇచ్చిన ఆర్వో ప్లాంట్లు కూడా మూలకు చేరాయి. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని వీటిని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

★ షిప్‌యార్డు జీవీ నిలయం ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో.. ఆర్వోప్లాంటు రెండేళ్లుగా పనిచేయడం లేదు (రోటరీ క్లబ్ వారు వెల్లడించిన) ప్రస్తుతం జీవీఎంసీ 40 మంది విద్యార్థులకు క్యాన్ల ద్వారా తాగునీటిని అందజేస్తున్నారు.

★ షిప్‌యార్డు కాలనీలో షిప్‌యార్డు హైస్కూల్ ఎయిడెడ్ పాఠశాలలో ఆర్వోప్లాంటు పనిచేయడం లేదు. (గతంలో రోటరీ క్లబ్ వారు అందజేశారు) జీవీఎంసీ 60 మంది విద్యార్థులకు తాగునీటిని అందిస్తోంది. ★ షిప్‌యార్డుకాలనీలో ఉన్న జీవీఎంసీ ఒడియా, ఇంగ్లిష్ మీడియం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు 'నాడు-నేడు'లో గత వైకాపా హయాంలో రూ. లక్షల విలువ చేసే ఆర్వోప్లాంటు యంత్రాన్ని ఏర్పాటు చేశారు. కొద్దిరోజులకే పనిచేసే, ప్రస్తుతం మూలన చేరింది. ఇక్కడ సుమారు 450 విద్యార్థులు చదువుతున్నారు.

★ ఏకేసీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలు, కాకరలోవలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలు, చింతలోవలో ప్రాథమిక పాఠశాలలు ఆర్వోప్లాంటు లేకపోవడంతో ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు జీవీఎంసీ వారు క్యాన్ల ద్వారా నిత్యం తాగునీటిని అందిస్తున్నారు.

షిప్‌యార్డులో జీవీఎంసీ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో మూలకు చేరిన ఆర్వోప్లాంటు

గోపాలపట్నం మండల పరిధిలోని మండల, జిల్లా పరిషత్ పాఠశాలల్లోని శుద్ధజల యూనిట్లు మూలకు చేరాయి.

★ కొత్తపాలెం జిల్లా పరిషత్ పాఠశాల, పద్మనాభనగర్ మండల ప్రాథమిక పాఠశాలలో శుద్ధజల యూనిట్లకు ఇలా తాళాలు వేసి కనిపించాయి. గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాలల యూనిట్లు శిథిలమయ్యాయి.

ఆసుపత్రిని సందర్శించిన పీఆర్సీ బృందం

గోపాలపట్నం, న్యూస్‌టుడే : జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా గోపాలపట్నం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని జనాభా పరిశోధన కేంద్రం (పాపులేషన్ రీసెర్చ్ సెంటర్, పీఆర్సీ) బృందం గురువారం సందర్శించింది. ఆసుపత్రిలోని మాతాశిశు విభాగం, ఆపరేషన్ థియేటర్, వైద్య సేవల పనితీరు, అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలోని గదులు, వార్డులు, ఇతర పరిసరాల పరిశుభ్రతపై సమగ్రంగా పరిశీలించారు. మానసిక ఆరోగ్య సేవలు, అనుబంధ ఆరోగ్య కార్యక్రమాలు అమలును మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు చేశారు. కార్యక్రమంలో పీఆర్సీ సభ్యులు యద్ద రమణ, సీహెచ్ పావని, డీసీహెచ్ఎస్ కార్యాలయ సాద్, స్థానిక సూపరింటెండెంట్ సుజాత, జిల్లా మానసిక ఆరోగ్య బృంద నోడల్ అధికారి నిత్య తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నంలో సినిమాలు

శ్రీనరసింహ: మన శంకర వరప్రసాద్‌గారు
నరసింహ : ఓం శాంతి..శాంతి శాంతిః, మౌర్య : ఆరెంజ్
ఎస్టీబీఎల్‌లో: స్క్రీన్-1:ఓం శాంతి శాంతి శాంతిః
స్క్రీన్-2 : నారీ నారీ నడుమ మురారి, స్క్రీన్-3 : అనగనగా ఒకరాజు, స్క్రీన్-4: మన శంకర వరప్రసాద్‌గారు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: గాజువాక 76వ వార్డులోని హౌసింగ్‌బోర్డుకాలనీ ఎంజీఎల్, ఎల్‌జీఐ బ్లాకుల్లో నీటి సరఫరా సక్రమంగా అందడం లేదు. -సురేశ్, 76వ వార్డు, నారాయణ, నడుపూరు, సమాధానం: సరఫరా మెరుగునకు చర్యలు తీసుకుంటాం. -కేదార్‌నాథ్, ఏఈ

?: పార్కుసిటీ రోడ్డులో వీధి దీపాలు పని చేయడం లేదు. డ్రైవర్లుకాలనీలో వీధి దీపాల స్థితి. -శంకరరావు, పార్కుసిటీ, మురళీ, 70వ వార్డు, ✔: స్వీయదీప పంపి చర్యలు తీసుకుంటాం. -శివ, వీధి దీపాల నిర్వాహకుడు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 52వ వార్డు కర్మగారికాలనీ టిడ్కో గృహాల వెనుక చెత్తాచెదారం తొలగించాలి. - అప్పలరాజు, రత్నకాలనీ, ✔: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. - మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ?: జీవీఎంసీ 90వ వార్డు జయప్రకాశ్‌నగర్‌లో రోడ్లు నిర్మించాలి. - జోగి, జయప్రకాశ్‌నగర్ ✔: రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. - ఎస్.వెంకటలక్ష్మి, పనుల విభాగం డీఈ

పింఛనర్ల సమస్యలపై పోరు

సమావేశంలో మాట్లాడుతున్న పీసీసీ కార్యదర్శి ముత్యాలు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ప్రభుత్వ పింఛనర్ల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరుకు సిద్ధం కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గురువారం పెదగంట్యాడ ఉక్కు సీడబ్ల్యూసీలో ఆల్ పెన్షనర్స్, రిటైర్డు పర్సన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పింఛనర్ల సమావేశం నిర్వహించారు. సభ్యుడు కణితి అప్పలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పీసీసీ కార్యదర్శి జెర్రిపోతుల ముత్యాలు.. మాట్లాడుతూ కనీస పింఛను రూ.9వేలు ఇవ్వాలని, దానికి అనుగుణంగా డీఏ, తెల్లకార్డులు అందించాలని కోరారు. సంఘం నాయకులు బీజే అప్పలస్వామి, నమ్మి అప్పలనాయుడు, కాకినాడ పెంటారావు, వెంకటేశ్వర్లు, శెట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు పెంచాలని నిరసన

గాజువాక, న్యూస్‌టుడే: ఆర్టీసీ సర్వీసులను మరింత పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఎం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పాతగాజువాక కూడలిలో కార్యకర్తలు నిరసన చేపట్టారు. సిబ్బంది, ప్రయాణికులకు కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా సమావేశంలో డివిజన్ కార్యదర్శి ఎం.రాంబాబు మాట్లాడుతూ ఉచిత బస్సులను ప్రవేశ పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని, రద్దీ దృష్ట్యా సర్వీసులను పెంచాలన్నారు. వృద్ధులు, విద్యార్థులు బస్సుల కొరత వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాయకులు రాము, సంతోషం, లోకేశ్, సత్యనారాయణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్, తదితరులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాక 76వ వార్డులో రూ.50లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ తెదేపా ఫ్లోర్‌లీడర్ గంధం శ్రీనివాస్ గురువారం శంకుస్థాపన చేశారు. నడుపూరు కుమ్మరి వీధి, గాంధీనగర్‌లో కమ్యూనిటీ హాలు మరమ్మతులు, పార్కు ప్రహరీ పనులను ప్రారంభించారు. వార్డు అధ్యక్ష కార్యదర్శులు జుత్తుక రాజు, కూన వెంకటరావు, నాయకులు తెంటు సత్యనారాయణ, బాసంగి తిరుపతి రావు, బొడ్డు సత్యారావు, శివ, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణపై అవగాహన

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం గోపాలపట్నం ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కిమ్స్ ఆసుపత్రి వైద్యులు కిశోర్‌కుమార్ మాట్లాడుతూ.. పొగ, మద్యం తాగడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం క్యాన్సర్ రావడానికి ముఖ్య కారణాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.మురళీమోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ మురళీమోహన్‌రావు, కిమ్స్ వైద్యులు కిశోర్‌కుమార్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఎన్ఏడీకూడలి (కాకానినగర్), న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని రాష్ట్ర నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ ప్రతినిధి అంబటి నవకుమార్ అన్నారు. జిల్లా ఛైర్మన్ పాండ్రంగి రుక్మాకరరావు ఆధ్వర్యంలో ఎన్ఏడీ భాష్యం, గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పర్యావరణంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాల కోసం పర్యావరణాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో మొక్కలు నాటించారు. కార్యక్రమంలో హెచ్ఎం స్వర్ణలత, భాష్యం ప్రిన్సిపల్ మణికంఠరెడ్డి, సభ్యులు డి.పోలారావు, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పడిపోయినా పట్టించుకోరేం..

దర్పణం

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం 59వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీలో రెండు ప్రధాన రహదారుల మధ్య ఉన్న పార్కు గేటు ఊడిపోయి నెలలవుతున్నా సంబంధిత విభాగం సిబ్బంది చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. గేటు ఊడిపోవడంతో ఆకతాయిలు లోపలికి వెళ్లి మంచినీటి బోరు పాడు చేశారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణం పార్కుని శుభ్రం చేయాలని కోరుతున్నారు.

స్తంభం.. రహదారికి అడ్డం..

ఫోకస్

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 68వ వార్డు మింది గ్రామంలో చౌకధరల దుకాణం దాటాక పిండిమిల్లుకు సమీపంలో రోడ్డుపై విద్యుత్తు స్తంభం ఉండటంతో ఆ ప్రాంతానికి వచ్చేసరికి వాహనాల రాకపోకలకు అవరోధంగా మారుతోంది. అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్తు స్తంభాన్ని పక్కకు తొలగించి వాహనదారులకు ఇక్కట్లు కలగకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

బాబోయ్ దుమ్ము..

కరాస, న్యూస్‌టుడే : జీవీఎంసీ 56వ వార్డులో నివాసం ఉండే దయానందనగర్, చాకలిగెడ్డ, పైడిమాంబకాలనీవాసులు కాలుష్యంతో సతమతమవుతున్నారు. ఈ ప్రాంతంలో వెనుకవైపు ఉండే పోర్టుకు చెందిన రోడ్డులో నిత్యం భారీ వాహనాలు బొగ్గు, ఐరన్‌వోర్ వంటి వాటితో రాకపోకలు సాగిస్తుంటాయి. ఆ వాహనాల నుంచి వచ్చే పొగ, రహదారిపై చెలరేగే దుమ్ముతో వచ్చే కాలుష్యంతో ఆ ప్రాంతవాసులు ఇబ్బంది పడుతున్నారు.

చురుగ్గా రహదారి నిర్మాణ పనులు

ఎన్ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 90వ వార్డులో ఏపీఎస్‌బీకాలనీ నుంచి సుసర్లకాలనీ వరకు జరుగుతున్న తారు రోడ్డు నిర్మాణ పనులను స్థానిక వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ అధికారులతో కలిసి గురువారం పర్యటించి పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ రహదారి నిర్మాణంతో గోపాలపట్నం-ఎన్ఏడీకూడలి బీఆర్టీఎస్ ఎస్‌రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గనున్నాయన్నారు. కార్యక్రమంలో డీఈ వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కోరమాండల్ సాయం

రీడింగ్‌రూమ్ పనులను పరిశీలిస్తున్న గ్రంథాలయాధికారి సూర్యకళ

గాజువాక, న్యూస్‌టుడే : వసతుల కొరతతో సతమతమవుతున్న గాజువాక శాఖా గ్రంథాలయానికి కోరమాండల్ ఇంటర్నేషనల్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్సార్) కింద రూ.15 లక్షల నిధులు కేటాయించింది. ఆ నిధులతో కొత్తగా రీడింగ్ సెక్షన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయి. గ్రంథాలయాధికారి బి.సూర్యకళ పనులను పర్యవేక్షించారు.

కళామందిరానికి నూతన సొబగులు

ప్రారంభానికి సిద్ధమైన కళామందిరం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాక 75వ వార్డు నెల్లిముక్కు ఉక్కు నిర్వాసిత కాలనీలోని పాత సామాజిక భవనం స్థానే ఆధునిక కళామందిరం పనులు తుది దశకు చేరుకున్నాయి. జీవీఎంసీ సాధారణ నిధులు సుమారు రూ.50 లక్షలతో కొత్త రూపు తీసుకువచ్చారు. పాత భవనాన్ని పూర్తిగా తొలగించి దిగువ భాగంలో కళావేదిక, పైన ప్రధాన హాలు, రెండు చోట్ల బాత్రూంలు, సీసీ ఫ్లోరింగ్‌లు, విశాల ప్రహరీని అందుబాటులోకి తెచ్చారు. మరో నెలరోజుల్లో నూతన మందిరాన్ని ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి తెలిపారు.

రోడ్డు పనుల్లో నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

గోపాలపట్నం, న్యూస్‌టుడే : గోపాలపట్నంలోని రోడ్డు విస్తరణ పనుల్లో నిర్లక్ష్యం తగదని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు జీవీఎంసీ పనుల విభాగం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జీవీఎంసీ 91, 92వ వార్డుల్లో చేపడుతున్న విస్తరణ పనులను జీవీఎంసీ పనుల విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. సుమారు రూ.7 కోట్లతో ఐదు రీచ్‌ల ప్రకారం నిర్మిస్తున్న రహదారి విస్తరణలో గుత్తేదారులతో పనిచేయించుకోకపోవడం సరికాదన్నారు. విద్యుత్తు స్తంభాల తొలగింపు త్వరితగతిన పూర్తిచేయాలని ఏఈ శ్యామ్‌సుందర్‌కి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పనుల విభాగం ఈఈ ప్రసన్న, డీఈ వెంకటలక్ష్మి, తెదేపా నాయకులు దాడి రమేశ్‌నాయుడు, నారిపిన్ని సత్తిరాజు, తులసీరామ్, కొల్లి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

విస్తరణ పనుల గురించి అధికారులను ఆరా తీస్తున్న ఎమ్మెల్యే గణబాబు

గైరమ్మ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ

గోపాలపట్నం (కొత్తపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 86వ వార్డు కొత్తపాలెంలోని గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో గౌరీపరమేశ్వరులు (గైరమ్మ) సంబరాలను శనివారం నిర్వహించనున్నారు. ఈ మేరకు పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు చేతుల మీదుగా ఉత్సవ ప్రచార పత్రిక గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్, సంఘ సభ్యులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి : డీఈవో

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ సందర్శించారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో కొంతసేపు మాట్లాడారు. విద్యార్థులు ఇష్టంగా చదవాలని, ఉపాధ్యాయులు సులభతర బోధన చేసి పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న డీఈవో ప్రేమ్‌కుమార్

మౌలిక వసతుల నిర్వహణలో రాజీపడేదిలేదు

మార్కెట్‌లో పర్యటిస్తున్న జెడ్సీ హైమావతి

సింధియా, న్యూస్‌టుడే : ప్రజలకు అవసరమయ్యే ప్రధాన మౌలిక వసతుల కల్పనలో రాజీపడేదిలేదని పశ్చిమ జోన్ కమిషనర్ కె.హైమావతి అన్నారు. గురువారం ఉదయం ఆమె శ్రీహరిపురం, మల్కాపురం పరిసరాల్లో అన్ని వార్డుల్లో సుడిగాలి పర్యటన చేశారు. ములగాడ ఎమ్మార్వో కార్యాలయం, రైతుబజారు పరిసరాలను, గాజువాక డిపో, గుల్లలపాలెం వ్యాపార సముదాయం వద్ద పారిశుద్ధ్య పరిస్థితిని పరిశీలించారు. ఆమె వెంట జోన్ శానిటరీ సూపర్‌వైజర్ వై.వెంకటేశ్వరరావు, ఏడు వార్డు మలేరియా అధికారులు పాల్గొన్నారు.

ఆటోల బ్యాటరీలు చోరీ

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం గాజువాక డిపో పరిసరాల్లో రోడ్లపై నిలిపిన ఆటోలకు చెందిన బ్యాటరీలు చోరీకి గురయ్యాయి. ఈ వైనంపై బాధితుల ఇచ్చిన ఫిర్యాదుతో గాజువాక క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. డిపో సమీపాన సేవా రహదారి వెంట కొండ ప్రాంత నివాసితులు నిత్యం తమ వాహనాలను నిలుపుతారు. ఈనెల 4వ తేదీన తిరిగి ఉదయం చూసే సరికి దాదాపు 12 మంది ఆటోల బ్యాటరీలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసుని గాజువాక క్రైం పోలీసులు విచారణ చేపడుతున్నారు.

సృజనాత్మక ఆవిష్కరణలకు ప్రోత్సాహం

ఏయూ ప్రాంగణం: ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న 'ఎలక్ట్రి ఫైయింగ్ స్టాండర్డ్స్' పేరుతో విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ తన ఛాంబర్‌లో గురువారం విడుదల చేశారు. ఎలక్ట్రికల్, ఇంజినీరింగ్ రంగాల్లో ప్రమాణాలు, నాణ్యత, భద్రత ప్రాముఖ్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు, సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ఇటువంటి పోటీలు ఉపయోగపడతాయని వీసీ పేర్కొన్నారు.

ప్రసన్నగిరిపై ప్రత్యేక పూజలు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : బీహెచ్‌పీవీ కూడలిలోని ప్రసన్నగిరిపై బాల వినాయకుని ఆలయంలో గురువారం సంకట హర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామి వారిని సుందరంగా అలంకరించి అర్చకులు విశిష్ట పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సంకట హర చతుర్థి విశిష్టతను భక్తులకు అర్చకులు వివరించారు.

బాల వినాయకునికి సంకట హర చతుర్థి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

తాగునీటి కష్టాలకు ఇక సెలవు

నడుపూరు పంపు హౌస్ వద్ద నిర్మాణంలో ఉన్న ఓహెచ్‌టీ

గాజువాక, న్యూస్‌టుడే: అందరికీ తాగునీరందించాలన్న లక్ష్యంతో మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ) గాజువాక శివార్లలో కొత్తగా ఓవర్ హెడ్ ట్యాంకు(ఓహెచ్‌టీ)ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం మూడుచోట్ల పనులు చకచక జరుగుతున్నాయి. మరో 3 నెలల్లో వీటిని వినియోగంలోకి తేవాలన్న పట్టుదలతో అధికారులు ఉన్నారు. తొలిదశలో రూ.11 కోట్లతో ఈ రిజర్వాయర్లను నిర్మిస్తున్నారు.

★ ఇన్నాళ్లు అరకొర నీటి సరఫరా కారణంగా గాజువాక, పెదగంట్యాడ, వడ్లపూడి సమీప, శివారు కాలనీవాసులు వేసవి కాలంవస్తే తాగునీటికి నానా అవస్థలు పడేవారు. బొటాబొటిగా వస్తున్న కుళాయినీరు ఎటూచాలక దిక్కులు చూడాల్సిన పరిస్థితి ఉండేది. దీనిపై అధ్యయనం చేసిన ఇంజినీరింగ్ అధికారులు నడుపూరు పంపుహౌస్ వద్ద 2 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఓహెచ్‌టీ పనులు చేపట్టగా సగం పూర్తయ్యాయి. ఇదే సామర్థ్యంతో 74వ వార్డు దయాల్‌నగర్ కొండపై నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం పునాది దశలో ఉంది. గాజువాక శివారు వడ్లపూడి యాతపాలెంలోనూ 5 లక్షల లీటర్ల కెపాసిటీతో మరో ఓహెచ్‌టీ నిర్మిస్తున్నారు.

★ ఈ మూడు పూర్తయితే సుమారు 40 కాలనీలకు పుష్కలంగా తాగునీరు అందించే వీలుంటుందని చెబుతున్నారు. ట్యాంకులకు అనుసంధానంగా పంపింగ్ లైన్లు వేయనున్నారు. ఇంతవరకూ కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(కేబీఆర్) నుంచి నీటి సరఫరాకు ట్యాంకుల కొరత వల్ల నీరందక ఇబ్బందులు పడేవారు. కొత్త ట్యాంకులతో ఆ కొరత తీరుస్తుందని, నీటి కష్టాలు త్వరలోనే గట్టెక్కుతాయని సంబంధిత అధికారులు తెలిపారు.

దయాల్‌నగర్‌లో జరుగుతున్న ఓహెచ్‌టీ పనులు

విద్యార్థి దశలో పదో తరగతి కీలకం: కలెక్టర్

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. రైల్వేన్యూకాలనీలోని జీవీఎంసీ హైస్కూల్, కె.ఎన్.ఎం. బాలికోన్నత పాఠశాలలను కలెక్టర్ సందర్శించి పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థి దశలో పదో తరగతి చాలా కీలకమన్నారు. సిలబస్, ప్రిపరేషన్ స్లిప్ టెస్టుల నిర్వహణ, ప్రభుత్వం అమలు చేస్తున్న వంద రోజుల యాక్షన్ ప్లాన్ పురోగతి గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థులను నిరంతరం పర్యవేక్షించి వ్యక్తిగత శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. వంద రోజుల ప్రణాళికను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట డీఈవో ఎన్.ప్రేమకుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is informed to the public at large that my client **SAI VARAHA CONSTRUCTIONS Rep by its Prop BODDETI APPA RAO** R/o Flat No. 40, Opp Electrical Sub Station, Bhagatsingh Nagar, Kottapalem, Gopalapatnam Visakhapatnam is intending to enter in to Development Agreement for construction of multi floor building in the below Mentioned Schedule Property from **REKHANA VIJAI GOPAL S/o RJ MOHAN RAO, Residing at Door No. 49-48-25/5, INDIRA VANI APARTMENTS, AKKAYYAPALEM,** VISAKHAPATNAM.

As such if any Person / Persons having any Claims, Charge, Mortgage, Sale Agreements, Court Attachments, Court Disputes etc shall be informed to the below mentioned address within **10 days** from the date of this notice with documentary proof, otherwise no objections will be entertained at later stage and will not bind my Clients in any manner in this regard.

SCHEDULE OF THE PROPERTY

Showing all that piece and parcel of vacant site measuring to an extent of **267 Sq yards or 223.246 Sq mts bearing Plot No. 46, Situated in the approved layout of VUDA L P No. 34/89 named as BHAGAT SINGH NAGAR Covered by Survey No(s). 115, 118, 119, 120, 121, 123, 136, AND 138 of YELLAPUVANIPALEM Village,** Gopalapatnam Mandal, within the limits of GVMC, Gopalapatnam Sub Registry, Visakhapatnam District and bounded as follows: **East:** PLOT NO. 47 - 60 feet or 18.28 mts, **South:** 40 FEET ROAD - 40 feet or 12.19 mts, **West:** PLOT No 45 - 60 feet or 18.28 mts, **North:** PLOT NO 38 - 40 feet or 12.19 mts.

Sd/- **Sri NELLURI SIVA PRASADA RAO**
ADVOCATE
Flat No 201, Eswar Enclave, Krishnarayapuram, Vepagunta, Visakhapatnam -530047.
Date: 05-02-2026
Cell: 89190 06018

రేపు టీపీపీ ఛైర్మన్ పర్యటన

విజయనగరం ఉడాకాలనీ: 20 పాయింట్ల ప్రోగ్రాం(టీపీపీ) ఛైర్మన్ లంక దినకర్ శుక్రవారం రాత్రి 9.30 గంటలకు విజయనగరం చేరుకుని బస చేస్తారు. శనివారం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టుల తీరుపై సమీక్షిస్తారు. విద్య, వైద్యంతోపాటు వివిధ ప్రభుత్వ పథకాలపై ఆరా తీస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు విలేకరుల సమావేశం, 2.30కు స్థానిక ఎన్డీఏ నాయకులతో సమావేశం నిర్వహించనున్నారు.

ఈనాడు విజయనగరం

శుక్రవారం ఫిబ్రవరి 6, 2026

నేర్పిస్తాం.. ముందుకు నడిపిస్తాం

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అక్షరాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. విజయనగరం మండలం దుప్పాడ పంచాయతీలో ఉల్లాస్‌లో భాగంగా గురువారం నిర్వహించిన శిబిరాన్ని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి తనిఖీ చేశారు. పలువురు మహిళలతో అక్షరాలు రాయించారు. జిల్లాలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో 60,715, మెప్మా- 12,000, డ్వామా పర్యవేక్షణలో 38,200 మందిని అక్షరాస్యులుగా మార్చనున్నట్లు తెలిపారు. డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్, కార్యక్రమం నోడల్ అధికారి ఎ.వేణుగోపాలకృష్ణ, ఏపీఎం స్వామి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

మహిళతో అక్షరాలు రాయిస్తున్న కలెక్టరు రాంసుందర్‌రెడ్డి

ఉపాధి మాట.. అవినీతి ఊట

ఈనాడు, విజయనగరం

ఉమ్మడి జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకం నిధులు పక్కదారి పట్టాయి. అక్రమాల వల్ల ఇప్పటికీ అవినీతి ఊట ఊరుతోంది. నీటి యాజమాన్య సంస్థలో (డ్వామా) కింది స్థాయి ఉద్యోగుల నుంచి పీడీ వరకు అందరూ అందినంత దోచేశారు. విజయనగరం జిల్లాలో వైకాపాకు చెందిన కీలక ప్రజాప్రతినిధి అండతో అర్హత లేకున్నా డిప్యుటేషన్‌పై వచ్చి అడ్డదారిలో నాలుగేళ్ల పాటు పీడీగా కొనసాగిన ఓ అధికారిణి అవినీతి, అక్రమాలపై ఫిర్యాదులు వెల్లువెత్తినా పంచాయతీరాజ్ కమిషనరేట్ అధికారులు బుట్టదాఖలు చేశారు. కూటమి పాలనలోనూ విచారణ ఊసెత్తేవారే లేరు. శుక్రవారం జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ వాటిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఇక్కడే ఎక్కువ.. రెండు జిల్లాల్లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.869.27 కోట్లు, 2023-24లో రూ.509.28 కోట్లు వెచ్చించారు. వైకాపా హయాంలో ఓ ప్రజాప్రతినిధి అండతో అప్పటి పీడీ దండిగా దోచేశారు. దీనిపై ఒకరిద్దరు డ్వామా ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. అదనపు పీడీలున్నా ప్రతి సామాజిక తనిఖీ పీడీ నిర్వహించడం.. ఆ అధికారి హయాంలో 63 సామాజిక తనిఖీలకు ముందు రోజే రూ.50 వేల చొప్పున చెల్లించారని సమాచారం.

మన్యంలో.. ● మోదుగ, పి.కోనవలస పంచాయతీల్లో రోడ్ల నిర్మాణం, పాచిపెంట జూనియర్ కళాశాల, పి.కోనవలస, పి.పనుకువలసలో భూమి చదును పనుల్లో అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులొచ్చాయి. ● సాలూరు మండలంలో 2019-20 నుంచి 20221-22 వరకు రూ.29.54 లక్షలను గ్రామ పంచాయతీ సహా పలువురి వ్యక్తిగత ఖాతాల్లో నిబంధనలకు విరుద్ధంగా జమ చేశారు. బోర్డుల కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడ్డారు.

అక్రమాలు ఇలా..

★ చెరువుల్లో పూడిక తొలగింపు, కందకాల తవ్వకాలకు సంబంధించి కూలీల పేరిట దొంగ మస్తర్లు వేశారు. ఎక్కువ కొలతలు వేసినట్లు గుర్తించారు.

★ భోగాపురం మండలంలో మృతులు, పరిశ్రమల కార్మికులు, వలస వెళ్లినవారు పనులు చేసినట్లు నమోదు చేసి రూ.45 లక్షలు స్వాహా చేశారు. ఓదూరు పాప, శీల సూరి, ఎరుబోతు గౌరమ్మ మృతి చెందినా వేతనం తీసుకున్నట్లు చూపారు. కవులువాడ పంచాయతీ కొత్త చెరువు, కొయ్యవాని చెరువుల్లో పనులు చేయకుండా రూ.20 లక్షలు లాగేశారు.

★ బోగస్ సంస్థ పేరిట మెంటాడ మండల అధికారులు బోర్డులు కొనుగోలు చేశారని విచారణలో బయటపడింది.

★ రామభద్రపురం మండలంలో సుమారు రూ.6 కోట్లతో 102 చెక్‌డ్యామ్‌లు, చప్టాల పనుల్లో సుమారు రూ.3 కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీలో బయటపడింది. ఓ ఏపీవో సుమారు రూ.26 లక్షలకు పైగా మెక్కేసినా ఇప్పటి వరకు రికవరీ చేయలేకపోయారు.

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో.. ఉమ్మడి జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు నేడు

విజయనగరం విద్య, న్యూస్‌టుడే: ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల విద్యార్థులకు ఉమ్మడి జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీలు జరగనున్నాయి. విజయనగరం ఎస్పీ బంగ్లా సమీపంలో శ్రీ చైతన్య డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు ఇవి ప్రారంభం కానున్నాయి. విజయనగరం, గజపతినగరం, బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం, పాలకొండ, రాజాం కేంద్రాల్లోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొంటారు. గత నాలుగు నెలలుగా ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో ప్రాంతీయ స్థాయి పోటీలు జరిగాయి. నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది బహుమతులందుకుని 84 మంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వారంతా శుక్రవారం ఉదయం 9 గంటలకు కేంద్రానికి చేరుకోవాలి. విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆర్టీసీ బస్సులతో సమస్యలా? అధికారికి చెప్పండి

రేపు ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

మీ ప్రాంతంలోకి వచ్చే బస్ సర్వీసులు నిలిచిపోయాయా.. సమయానికి చేరడం లేదా.. సిబ్బంది ప్రవర్తనతో ఇబ్బంది పడుతున్నారా.. స్త్రీశక్తి పథకం అమలులో లోపాలేమైనా ఉన్నాయా.. బస్టాండ్లలో సమస్యలు కనిపిస్తున్నాయా.. తీర్థయాత్రలకు వెళ్లే సర్వీసుల వివరాలు కావాలా.. ఆర్టీసీకి సంబంధించి ఎలాంటి సమాచారాన్నైనా తెలుసుకునేందుకు.. అధికారులకు సూచనలు, సలహాలు అందించేందుకు 'ఈనాడు' మీకు అవకాశం కల్పిస్తోంది. నేరుగా జిల్లా ప్రజా రవాణాధికారిణితో మాట్లాడొచ్చు. మీరు చేయాల్సిందల్లా ఒక్క ఫోన్ కాల్ మాత్రమే.

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

తేదీ: 07/02/26(శనివారం) సమయం: సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు
సంప్రదించాల్సిన నంబరు: 99592 25604

పదో తరగతి విద్యార్థులకు వసతి గృహాలు

అక్కడే ఉండేలా.. ఆనందంగా చదివేలా

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

పదో తరగతి పరీక్షల్లో తొలిసారిగా పలు సంస్కరణలను కూటమి ప్రభుత్వం తీసుకొస్తోంది. గుణాత్మక విద్యతో వంద శాతం ఉత్తీర్ణత, చూచిరాతలకు అవకాశం లేకుండా పకడ్బందీగా నిర్వహించే దిశగా చర్యలు చేపడుతోంది. ఇందుకోసం యంత్రాంగాన్ని కేంద్రీకృత విధానంలోనే నియమించేలా కసరత్తు చేపట్టింది. ముఖ్య పర్యవేక్షకులు, డిపార్ట్‌మెంటు అధికారులు, ఇన్విజిలేటర్ల నియామకాలను రాష్ట్రస్థాయి నుంచే నియమించనుంది. ఇలా చేయడం ఇదే తొలిసారి. గతంలో జిల్లాస్థాయిలోనే ప్రక్రియ సాగేది. దీంతో ప్రైవేటు విద్యార్థుల కోసం అనుకూలంగా వ్యవహరించడం, నిబంధనలు సరిగా పాటించలేదన్న ఆరోపణలు వినిపించాయి.



వంద రోజుల ప్రణాళికలో భాగంగా స్టడీ అవర్‌ను పరిశీలిస్తున్న డీఈవో

'టీఐఎస్' సమాచారంతో..

టీఐఎస్(టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్)లో పొందుపర్చిన సమాచారం ఆధారంగా ఉపాధ్యాయుల సర్వీసు, పాఠశాల నుంచి పరీక్షా కేంద్రాల మధ్య దూరాన్ని ప్రాతిపదికగా తీసుకుని నియామకాలు జరుగుతాయని అధికారులు పేర్కొంటున్నారు. గతంలోనే టీఐఎస్ ఉన్నప్పటికీ ఈసారి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ సహాయంతో ఉపాధ్యాయుని వ్యక్తిగత, సర్వీసు వివరాలను సమగ్రంగా పొందుపర్చారు. ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించి కూడా మార్పులు చేశారు. ఈ నెల 14 నాటికి సీఎస్, డీఎస్‌లకు, మార్చి ఒకటి నాటికి ఇన్విజిలేటర్లకు లీప్ యాప్‌లో నేరుగా ఉత్తర్వులు రానున్నట్లు తెలుస్తోంది.

పరీక్షా కేంద్రాలు	119
మొత్తం విద్యార్థులు	22,959
ప్రభుత్వ పాఠశాలల్లో బాలలు	16,143

వెనుకబడిన వారికి..

పరీక్షల్లో అందరూ ఉత్తీర్ణులయ్యేలా చూడడం, ప్రైవేటుకు దీటుగా గరిష్ఠ మార్కులు(590పైగా) సాధించే వారి సంఖ్య గణనీయంగా పెంచేందుకు తొలిసారిగా వినూత్నంగా విద్యార్థులకు సీజనల్ వసతిగృహాలు ఏర్పాటు చేయనున్నారు. దీర్ఘకాలంగా తరగతులకు గైర్హాజరవుతున్నవారు, వందరోజుల ప్రణాళికలో ఒక్క పరీక్షా రాయలేనివారు, కొన్నే రాసినవారు, సరిగా హాజరుకాని వారిని ఉంచి ప్రత్యేకంగా దృష్టిసారిస్తారు. జిల్లాలో ఈ ప్రణాళికలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 16,143 మంది విద్యార్థులున్నారు. 90 శాతం హాజరు నమోదవుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వసతిగృహాల ఏర్పాటు కోసం వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థులను బట్టి రెవెన్యూ డివిజన్‌కు ఒకటి లేదా రెండు చొప్పున పెట్టాలని ఆలోచన చేసినట్లు డీఈవో యు.మాణిక్యం నాయుడు తెలిపారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఉపకులపతి, రిజిస్ట్రార్ తదితరులు

కొలువుదీరుదాం రండి..

జేఎన్‌టీయూలో 12న ఉద్యోగ మేళా

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయంలో ఈనెల 12న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య వి.వి.సుబ్బారావు తెలిపారు. జేఎన్‌టీయూజీవీ, నిర్మాణ్ ఆర్గనైజేషన్- ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపికలు జరుగుతాయన్నారు. గురువారం రిజిస్ట్రార్ జి.జయసుమతో కలిసి సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. అభ్యర్థులను ముఖాముఖికి సిద్ధం చేసేందుకు ఈనెల 9 నుంచి 11 వరకు ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమం ఉంటుదన్నారు. రూ.100 రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

ఐటీఐలో 7న..

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరంలోని వీటీ అగ్రహారంలో ఉన్న ప్రభుత్వ ఐటీఐలో నిరుద్యోగ అభ్యర్థులకు ఈనెల 7న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఉపాధి కల్పన విభాగం జిల్లా అధికారి ఆర్.వహీదా ఓ ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ విద్యార్హతలు కలిగినవారు ధ్రువపత్రాలు, ఆధార్‌కార్డు, బయోడేటా ప్రతులతో హాజరవ్వాలని సూచించారు. ముందుగా www.employment.ap.gov.in, www.ncs.gov.in వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

అర్హతలు: ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్ **పాల్గొనే కంపెనీలు:** మేధా సర్వో, రాయల్ ఎన్‌ఫీల్డ్, టాటా ఎలక్ట్రానిక్స్, వోల్టాస్, కియా మోటార్స్, హ్యుందాయ్, యోకోహామా.. **ఉద్యోగాలివే:** ట్రైనీ, అసెంబ్లీ ఆపరేటర్, ఆపరేటర్, ఎన్‌ఏపీఎస్ ట్రైనీ **జీత భత్యాలు:** రూ.11,400- రూ.21,000 **ఉద్యోగాలు కల్పించే ప్రదేశాలు:** ఏపీ, తమిళనాడు, కర్ణాటక.

యూత్ ఛాంపియన్‌షిప్‌లో భవానీకి కాంస్యం

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న యూత్ వెయిట్ లిఫ్టింగ్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజయనగరం మండలం కొండకరకాం ప్రాంతానికి చెందిన రెడ్డి భవానీ సత్తా చాటింది. 48 కిలోల విభాగంలో 55 కిలోల(67 కిలోల స్నాచ్, 88 కిలోల క్లీన్ అండ్ జర్క్) బరువులెత్తి వెండి పతకం సాధించింది.

లోటు పూడ్చాల్సిందే..!

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆర్థిక సంవత్సరంలో వివిధ శాఖల రెవెన్యూ వసూళ్ల పురోగతిపై గురువారం తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి సమీక్షించారు. నిర్దేశించిన లక్ష్యం, పురోగతి, లోటుపాట్లపై చర్చించారు. రెవెన్యూ లోటున్న శాఖలు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలని ఆదేశించారు. విద్య, వైద్య, బ్యాంకింగ్ తదితర శాఖలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని వాణిజ్య పన్నులశాఖకు చెప్పారు. అబ్కారీ శాఖ ద్వారా రానున్న రెండు నెలల్లో రూ.98 కోట్ల వసూళ్లకు ఆదేశించారు.

ఆదాయం పరిస్థితి ఇలా.. (రూ.కోట్లలో)

ప్రభుత్వశాఖ	లక్ష్యం	ఇప్పటివరకు
రిజిస్ట్రేషన్	345.11	277.20
గనులు భూగర్భశాఖ	124	71.93
అబ్కారీ	1,373.1	1275.01
వాణిజ్య పన్నులు	320.20	238.2

జీఎం నుంచి పురస్కారం అందుకుంటున్న ఉమామహేశ్వరరావు

ఆర్పీఎఫ్ ఏఎస్ఐకు విశిష్ట రైల్ సేవా పురస్కారం

కొత్తవలస, న్యూస్‌టుడే: అత్యుత్తమ దర్యాప్తు సామర్థ్యం, సమగ్ర నేర నిరోధక నైపుణ్యం, ప్రయాణికుల రక్షణ, రైల్వే ఆస్తుల భద్రత తదితర సేవల్లో చూపిన అంకితభావానికి కొత్తవలస రైల్వే రక్షణ దళం(ఆర్పీఎఫ్) సహాయ సబ్ ఇన్‌స్పెక్టర్ కిల్లి ఉమామహేశ్వరరావు 'విశిష్ట రైల్ సేవ పురస్కారం-2025' అందుకున్నారు. భువనేశ్వర్‌లోని ఈస్ట్‌కోస్ట్ రైల్వే ప్రధాన కార్యాలయంలో బుధవారం రాత్రి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రైల్వే జీఎం పరమేశ్వర్ ఫంక్వాల్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

అదిగో అమ్మ సిరిమాను

గంట్యాడ, న్యూస్‌టుడే: గంట్యాడవాసుల ఇలవేల్పు ఎల్లమ్మతల్లి పండగ చాటింపు ప్రక్రియ ముగిసింది. ఏటా రథసప్తమి తరువాత వచ్చే తొమ్మిదో రోజున సిరిమాను చెట్టు తరలింపు ఉంటుంది. అందులో భాగంగా ఈ ఏడాది గంట్యాడకు చెందిన రేవళ్ల సత్యనారాయణ సోదరుల కల్లాల్లోని పాసి చెట్టును సిరిమానుగా గుర్తించారు. గురువారం గ్రామస్థులంతా ఊరేగింపుగా వెళ్లి చెట్టుకు పసుపు, కుంకుమలను సమర్పించి చీరలు తొడిగి చెట్టును అమ్మవారుగా భావించి గాటువేశారు. మేళ తాళాలు, మంగళవాయిద్యాల నడుమ సిరిమానును రామాలయానికి తరలించారు. జామి ఎల్లమాంబతల్లి పండగ రోజునే గంట్యాడలో ఎల్లమ్మతల్లి పండగ జరగనుంది. ఈ క్రతువులో మాజీ ఎమ్మెల్యే కేఏ నాయుడు, మాజీ ఎంపీపీ కొండలరావు, తెదేపా మండలాధ్యక్షుడు భాస్కరరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సిరిమానుకు పూజలు చేస్తున్న భక్తులు

7న ఎస్సీ కమిషన్ సభ్యుడి రాక

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యుడు రావాడ సీతారాం శనివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9.30 గంటలకు విజయనగరం చేరుకుంటారు. జిల్లా పరిషత్తు అతిథి గృహం వద్ద ఎస్సీ సామాజిక వర్గాల నుంచి వినతులు స్వీకరిస్తారు. వారి సమస్యల పరిష్కారానికి అధికారులతో సమీక్షిస్తారు. 11 గంటలకు చీపురుపల్లి వెళ్తారు. అనంతరం రాజాం నియోజకవర్గంలో పర్యటించనున్నారు.

అపరాధ రుసుముతో ఫీజు చెల్లింపునకు అవకాశం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు తత్కాల్ పథకం ద్వారా అపరాధ రుసుము రూ.1000తో పరీక్ష ఫీజు చెల్లించవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు గురువారం తెలిపారు. ఈ నెల 12 వరకు అవకాశం ఉందని చెప్పారు. విద్యార్థులు www.bse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా పాఠశాల లాగిన్‌లో మాత్రమే పరీక్ష ఫీజు చెల్లించాలని డీఈవో సూచించారు. ఒకసారి పరీక్ష తప్పినవారు మాత్రమే ఈ పథకం కింద అర్హులన్నారు.

(c) eenadu

వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్న విజయనగరం-పాలకొండ రహదారి

ప్రధాన మార్గం.. అడ్డంకులతో కష్టం

విజయనగరం-పాలకొండ రోడ్డు విస్తరణ

న్యూస్‌టుడే-గరివిడి/చీపురుపల్లి

విజయనగరం-పాలకొండ ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి... విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాలతో పాటు ఒడిశాకు రాకపోకలకు కీలకమైన మార్గమిది. ఏళ్లుగా విస్తరణకు నోచుకోలేదు సరికదా అధ్వానంగా తయారైంది. ప్రస్తుతం రోడ్డు వెడల్పు 5.50 మీటర్ల నుంచి 14 మీటర్ల వరకే ఉండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది. ప్రమాదాలకు కారణమవుతోంది.

70 కి.మీ పొడవు గల ఈ రాష్ట్ర రహదారిని ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యంతో నాలుగు వరుసలుగా విస్తరించాలని ప్రభుత్వం భావించింది. ర.భ. శాఖ రూ.642 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు రూపొందించింది. దీనిపై ఓ సలహా సంస్థ ద్వారా అధ్యయనం చేయించగా పీపీపీ విధానంలో విస్తరిస్తే.. గుత్తేదారులకు గిట్టుబాటు కాదని, వయబులిటీ గ్యాప్ ఫండ్‌గా ప్రభుత్వం ఎక్కువ నిధులు వెచ్చించాల్సి ఉంటుందన్నారు. భూసేకరణకు ఎక్కువ చెల్లించాలని నివేదించడంతో విస్తరణకు అవకాశం లేకుండా పోయింది. జాతీయ రహదారిగా ఉన్నతీకరించాలన్న మరో ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉండడంతో దానికైనా మోక్షం లభిస్తుందో లేదో చూడాలి.

ఎన్‌హెచ్‌గా అభివృద్ధికి ప్రతిపాదించాం... ఈ రోడ్డును పీపీపీ విధానంలో విస్తరించాలన్న ప్రతిపాదనకు వాణిజ్య పరంగా వయబులిటీ లేదని తొలిదశలో అవకాశం రాలేదు. జాతీయ రహదారిగా ఉన్నతీకరించాలన్న ప్రతిపాదన పంపాం. రెండో దశలో విస్తరణకు అవకాశం ఉంటుందని భావిస్తున్నాం. - రవిశేఖర్, డీఈ, ర.భ.శాఖ.

అప్పుడలా.. ఇప్పుడిలా

2016లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలోనే ఈ రోడ్డును పీపీపీ విధానంలో విస్తరించడానికి చర్యలు చేపట్టారు. అదే ఏడాది డిసెంబరు 8న రూ.613.91 కోట్లతో నిర్మించడానికి అనుమతులిచ్చారు. కి.మీ నిర్మాణానికి రూ.5.42 కోట్లు అవుతుందని డీపీఆర్‌ను సిద్ధం చేశారు. ఈ రహదారిలో చీపురుపల్లి, గరివిడి, నెల్లిమర్ల, రాజాం పట్టణాల వద్ద బైపాస్‌లు నిర్మించాలని ప్రతిపాదించారు. టెండర్లు పిలవగా గుత్తేదారులు ముందుకు రాకపోవడం, 2019లో ఎన్నికలు రావడంతో ప్రక్రియ నిలిచిపోయింది.

సాధ్యం కాదని తేల్చడంతో నిరాశ

ఏళ్లుగా ఎదురుచూపు

విజయనగరం-పాలకొండ మీదుగా ఒడిశా రాష్ట్రం హడ్డుబంగి వరకు ఉన్న రోడ్డును అభివృద్ధి చేయాలన్న డిమాండు కొన్నేళ్లుగా ఉంది. ఈ మార్గంలో విజయనగరం, నెల్లిమర్ల, గరివిడి, చీపురుపల్లి, రాజాం, పాలకొండ వంటి ప్రధాన పట్టణాలున్నాయి. ఇవన్నీ పారిశ్రామికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందుతున్నాయి. 2018 ట్రాఫిక్ గణన ప్రకారం ఈ రోడ్డుపై రోజుకు నాలుగు చక్రాల వాహనాలు 22,443 వరకు తిరుగుతున్నాయి.

పరుగులో అదరహో...

పరుగు తీస్తున్న ఎడ్లు

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని నల్లబిల్లి గ్రామంలో మల్లికార్జునస్వామి జాతర సందర్భంగా గురువారం సాయంత్రం నిర్వహించిన ఎడ్లబళ్ల పరుగు పోటీలు ఉత్సాహంగా సాగాయి. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల నుంచి 14 జతల ఎడ్లు పోటీల్లో పాల్గొన్నాయి. అర్జునగిరికి చెందిన పరవాద నాయుడు, నర్సయ్యపేట నివాసి ముమ్మన రామకృష్ణ, దేవరపల్లి నుంచి వచ్చిన జైవీరాంజనేయ ఎడ్లు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. వారికి రూ.15వేలు, రూ.13, రూ.12 వేలు నగదు బహుమతులను గ్రామపెద్దలు నాగిరెడ్డి మురళి, బోజంకి మహేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అందించారు.

సాలూరులో అనిశా సోదాలు

సాలూరు, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ శాఖ విశ్రాంత ఎస్ఈ కె.శ్రీనివాసరావుపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించి గురువారం సాలూరులోని ఆయన బంధువు నారాయణరావు ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం వరకు బంధువుల నుంచి పలు వివరాలు సేకరించారు. ఆయనకు సంబంధించిన ఆస్తి పత్రాలు ఏమైనా ఉన్నాయా? తనిఖీలు చేశారు. విశాఖపట్నం అనిశా అధికారులు ఈ సోదాలు చేశారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, జోనల్ కార్యాలయం, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మా రిజిస్టర్డు ఆఫీసును కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము మరియు బ్రాంచ్ ఆఫీస్ మహారాణిపేట (హెచ్ నెం. 14-1-2/B, గ్రౌండ్ ఫ్లోర్, మహారాణిపేట, నౌరోజీ రోడ్, వైజాగ్-530002) వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు రుణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు పంతున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	ఎన్‌పిఎ తేది 08.07.2025	డిమాండ్ నోటీసు తేది 23.12.2025
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. MRNPTTF2310090004, తేది: 10.10.2023 1. మయాన్ హోమ్స్ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్టనర్ సమ్మి అప్పల రాజు, తండ్రి: ఎస్. ఆది నారాయణ, హెచ్ నెం.8-12, 1వ అంతస్తు, బి బ్లాక్, శ్రీనివాస నర్సరీ కాంప్లెక్స్, RTC కాంప్లెక్స్ రోడ్, విజయనగరం జిల్లా-535002. (ఋణగ్రహీత) 2. సమ్మి అప్పల రాజు, తండ్రి : ఎస్. ఆది నారాయణ, హెచ్ నెం.7-42-8/1, సంగివలస, భీముని పట్నం, విశాఖపట్నం-531162. (సహ-ఋణగ్రహీత) 3. సమ్మి మౌనిక యాదవ్, C/o సమ్మి అప్పల రాజు, హెచ్ నెం.7-42-8/1, సంగివలస, భీముని పట్నం, విశాఖపట్నం-531162. (హామీదారు) 4. సమ్మి సురేష్ కుమార్, తండ్రి : ఎస్. ఆది నారాయణ, హెచ్ నెం.7-42-8/1, సంగివలస, భీముని పట్నం, విశాఖపట్నం-531162. (హామీదారు)	రుణం మొత్తం రూ. 1,00,00,000/- (ఒక కోటి రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ.91,62,751.11/- (తొంభై ఒక్క లక్షల అరవై రెండు వేల ఏడు వందల యాభై ఒక్క రూపాయల మరియు పదకొండు పైసలు మాత్రమే) తేది 23.12.2025 నాటికి

ఆస్తి షెడ్యూల్: LOAN AGR.NO. MRNPTTF2310090004 : విజయనగరం సబ్-రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం.6593/2023 ప్రకారం మాయన్ హోమ్స్ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్టనర్ సమ్మి అప్పల రాజు గారి పేరున గల, వారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు:

విజయనగరం జిల్లా, విజయనగరం ఉప-జిల్లా, విజయనగరం మున్సిపాలిటీ, విజయనగరం బిట్-1, తోటపాలెం, దగ్గర డి.నెం.8-30-1, సర్వే నెంలు. 98/1, 98/2, 98/3, 98/4, 98/5, 98/6-A-2, 98/6-B, 98/7భాగం, 98/8, 98/9-A, 98/9-B, 98/10, 98/11, 98/12, 98/13-A-1, 98/13-A-2, 98/13-B, 98/14, 98/15, 98/16, 98/17, 99/1-A-1, 99/1-A-2, 99/1-B, 99/2 & 99/3 మరియు విజయనగరం జిల్లా, విజయనగరం ఉప-జిల్లా, విజయనగరం మున్సిపాలిటీ, ధర్మపురి గ్రామం నందు సర్వే నెంలు.52/5 & 52/6 భాగం నందు మొత్తం విస్తీర్ణం ఎ. 5.8646 సెంట్లులోని VMRDA వారిచే ఆమోదించబడిన LP నెం. 75/2020/1093/VMRDA/DPMS లేఅవుట్ నందు ప్లాట్ నెం.57, 58 & 15 తూర్పు భాగం కొలతలు మరియు హద్దులు:

ఐటమ్ నెం.01: సర్వే నెం.99/1 నందు విస్తీర్ణం 194.4 చ॥గ॥లులోని ప్లాట్ నెం.57 కొలతలు మరియు హద్దులు: తూర్పు: సర్వే నెం.99/4 & 99/5లోని భూమి - 35.3 అ॥లు లేదా 10.75 మీటర్లు, దక్షిణం: ప్లాట్ నెం.56 స్థలం - 50.05 అ॥లు లేదా 15.85 మీటర్లు, పడమర: 40 అ॥ల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు - 35.0 అ॥లు లేదా 10.66 మీటర్లు, ఉత్తరం: ప్లాట్ నెం.58 స్థలం - 47.115 అ॥లు లేదా 14.63 మీటర్లు.

ఐటమ్ నెం.02: సర్వే నెం.99/1 నందు విస్తీర్ణం 220.5 చ॥గ॥లులోని ప్లాట్ నెం.58. కొలతలు మరియు హద్దులు: తూర్పు: సర్వే నెం.99/4 & 99/5లోని భూమి - 44.0 అ॥లు లేదా 13.41 మీటర్లు, దక్షిణం: ప్లాట్ నెం.57 స్థలం - 47.115 అ॥లు లేదా 14.63 మీటర్లు, పడమర: 40 అ॥ల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు - 43.85 అ॥లు లేదా 13.88 మీటర్లు, ఉత్తరం: ప్లాట్ నెం.59 స్థలం - 30.105 అ॥లు లేదా 13.00 మీటర్లు.

ఐటమ్ నెం.03: సర్వే నెం.98/15 & 98/17 నందు విస్తీర్ణం 93.33 చ॥గ॥లులోని ప్లాట్ నెం.15 తూర్పు భాగం. కొలతలు మరియు హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.16 స్థలం - 60 అ॥లు లేదా 18.28 మీటర్లు, దక్షిణం: 40 అ॥ల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు - 14 అ॥లు లేదా 4.26 మీటర్లు, పడమర: 40 అ॥ల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు - 60 అ॥లు లేదా 18.28 మీటర్లు, ఉత్తరం: లేఅవుట్ ఖాళీ ప్రదేశం - 14 అ॥లు లేదా 4.26 మీటర్లు.

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద రుణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: 23.12.2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నగరపాలక సంస్థ కార్యాలయము, విజయనగరం
బహిరంగ వేలము నోటీసు

ఆర్.ఓ.సి.నెం. 1736/2024/ఎ1, తేదీ: 04.02.2026

విజయనగరం నగరపాలక సంస్థనకు సంబంధించి 2026-27 ఆర్థిక సంవత్సరమునకు గాను ఈ దిగువ తెలిపిన వాటికి లీజుకి యిచ్చుటకు తే: 13.02.2026దిన శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయములో ఉదయము గం. 11.00 ని॥లకు శ్రీ కమిషనరు వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము పాటలు నిర్వహించబడును. వేలము పాటలో పాల్గొనదలచిన వారు నిర్ణీత ధరావత్తు పైకం చెల్లించి తేది: 01.01.2026 తరువాత పొందినటువంటి సాల్వెన్సీ సర్టిఫికేట్ మరియు ఇ.సి.తో 2026-27 సంవత్సరము విజయనగరం జిల్లా గజిట్ వేలము నోటిఫికేషన్ నెం. 36/2026, తే: 24.01.2026ది నందలి షరతులకు లోబడి పాటలో పాల్గొనవలయును.

బహిరంగ వేలం పాట వివరములు :-

వ. నెం.	బహిరంగ వేలము పాట వివరములు	తేది. 01-04-2026 నుండి అమలుకు ప్రతిపాదించబడిన సాల్వెన్సీ	పాట కాలములో కట్టవలసిన ధరావత్తు
1	ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మార్కెట్ ఏరియాలోని, విజయనగరం అగ్రికల్చరల్ మార్కెట్ యార్డ్‌లోని మరియు గవర్నమెంట్ వారి ఉత్తర్వులులో జి.ఓ.ఫుడ్స్.జి.ఆర్.నెం. 389, తే: 10.01.1972దిన మరియు జి.ఒ.ఆర్.నెం. 14092 తే: 01.12.1972దిని, ఉదహరించిన ప్రకారము విజయనగరం అగ్రికల్చరల్ మార్కెట్ వారిచే నోటిఫై చేయబడిన దినుసులు మినహాయించి తదితర మున్సిపల్ స్థలములో మరియు పట్టణం నందలి రోడ్డుపై తిరిగి అమ్మే వస్తువులు మరియు దిగుమతి చేయు వస్తువులపై 2026-27 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి రోడ్డు మార్జిన్ మార్కెట్ ఆశీలు రుసుములు వసూలు చేసుకొనే గుత్త లీజు హక్కు వి.టి.అగ్రహారం, తోటపాలెం మరియు కణపాక ప్రాంతములు మరియు విలీన పంచాయితీలతో సహా (పెద్ద చెరువు చుట్టూ మరియు ఎమ్.జి.రోడ్ ఏరియాలో రోడ్డుపై అమ్ముట నిషేధించడమైనది. మరియు ఆశీలు వసూలు చేయరాదు).	రూ. 10,00,000/-లు	రూ. 3,00,000/-లు
2	పట్టణ పోలీసు స్టేషన్‌కు ఎదురుగా వున్న ఖాళీ స్థలములో పార్కింగ్ చేసిన వాహనములకు ఫీజు వసూలు చేయుటకు 2026-27 ఆర్థిక సంవత్సరమునకు	రూ. 5,000/-లు	రూ. 30,000/-లు
3	పెద్ద చెరువు గట్టున ఆనుకొని రామానాయుడు రోడ్డులో పురపాలక సంఘం వారు కట్టిన ప్లాట్ ఫారంపై ఆశీలు వసూలుచేయుటకు	రూ. 5,000/-లు	రూ. 30,000/-లు

నోటు :

1. ఇదివరకు గుత్తలు సక్రమముగా చెల్లించనివారు, లోగడ బకాయిలను చెల్లించనివారు మరియు వారి కుటుంబ సభ్యులు వేలము నందు పాల్గొనుటకు అనర్హులు. ఇంకనూ వివరములు పొందగోరువారు కార్యాలయము పనిచేయు వేళలలో రెవెన్యూ అధికారి/కార్యాలయ రెవెన్యూ విభాగము వారిని సంప్రదించవలయును.
2. లీజు అనుమతి పొందిన వారు వేలము పాట పాడిన మొత్తమునకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వవలెను.

సం/- కమిషనరు (ఎఫ్.ఏ.సి)
విజయనగరం నగరపాలక సంస్థ

ఆశలు చిగురించేలా.. పంట పండేలా

న్యూస్‌టుడే, బొబ్బిలి

జిల్లాలో ఈ ఏడాది మామిడి పూత విరగ్గాసింది.. తోటలు పూత, పచ్చదనంతో కళకళలాడుతున్నాయి.. ఇది కీలక దశ అని.. అప్రమత్తంగా ఉంటే ఆశించిన ఫలితాలు సాధించొచ్చని ఉద్యానశాఖాధికారులు చెబుతున్నారు. అయితే గత కొన్నేళ్లుగా వాతావరణంలో మార్పులు, తెగుళ్ల బెడద, ధరల పతనం కారణంగా మామిడి రైతులు తీవ్ర నష్టాలు చవిచూశారు. దిగుబడులు తగ్గాయి.. దీంతో చివరి దశలో ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో నూజివీడు శాస్త్రవేత్తలతో జిల్లా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

బాడంగి మండలంలో ఆశాజనకంగా మామిడిపూత

గతేడాది తెగుళ్లతో మామిడి రైతులకు నష్టం

నూజివీడు శాస్త్రవేత్తలతో అవగాహనకు సదస్సులు

ప్రత్యేక కార్యక్రమాలు

ఈ ఏడాది ఉపాధి పథకంలో రైతులకు ఉచితంగా మొక్కలు ఇవ్వడంతో సాగు విస్తీర్ణం పెరిగింది. గత సీజన్‌లో అనుభవాల దృష్ట్యా పంటలకు నష్టం కలగకుండా ఉండేందుకు నూజివీడుకు చెందిన శాస్త్రవేత్తల ద్వారా రైతులకు అవగాహన కల్పించేందుకు సదస్సుల నిర్వహణకు ఉద్యానశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఈ సాగు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. మార్చి నెలాఖరు నుంచి జూన్ వరకు పంట కోతలు ఉంటాయి. ఆలోగా నష్ట నివారణ చర్యలు చేపడితే.. హెక్టారుకు 8-9 టన్నుల దిగుబడి సాధించవచ్చని చెబుతున్నారు.

జిల్లాలో సాగు విస్తీర్ణం: 35,549 హెక్టార్లు

రకాలు: పనుకులు, బంగినపల్లి, రసాలు, సువర్ణరేఖ, కలెక్టర్, హిమయత్తు, మెట్టవలస పీచు మాను
ఎగుమతులు: కోల్‌కతా, రాయపూర్, ఢిల్లీ, బెంగళూరు
పండిస్తున్న ప్రాంతాలు: బొండపల్లి, మెరకముడిదాం, గంట్యాడ, తెర్లాం, బాడంగి, బొబ్బిలి మండలాలు

ఇలా కాపాడుకోండి..

పూత రాలకుండా విచ్చుకున్న పువ్వు ఎలాంటి మందులూ పిచికారీ చేయకూడదు. అలా చేస్తే కొమ్మల్లో ఒత్తిడి పెరిగి పూత రాలి పిందె రాకుండా ఉండే ప్రమాదముంది. ఈ సీజన్‌లో తేనె మంచు పురుగు కాస్త ఎక్కువగానే వ్యాపించింది. లీటరు నీటిలో మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ సల్ఫర్ 2 గ్రా. కలిపి పిచికారీ చేస్తే ఆరోగ్యకరమైన పూత వస్తుంది. బూడిద తెగులు, రసం పీల్చే పురుగుల నివారణకు లీటరు నీటిలో బూప్రొఫెజిన్ 1.2 మి.లీ హెక్సాకొనజోల్ 2 మి.లీ కలిపి పిచికారీ చేయాలి. 'ఈ ఏడాది పూత బాగుంది. గత ఏడాది నష్టాలను దృష్టిలో పెట్టుకుని, ఈ ఏడాది మామిడి రైతులకు పంట కాపాడుకోవడంలో సూచనలకు నూజివీడు శాస్త్రవేత్తలతో ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం.' అని జిల్లా ఉద్యాన శాఖాధికారి చిట్టిరాజు చెప్పారు.

'అసత్యాలు అతనికి అలవాటే'

మాట్లాడుతున్న మాజీ మంత్రి పడాల అరుణ

గజపతినగరం, న్యూస్‌టుడే: కల్తీ నెయ్యి వ్యవహారంలో సిట్ క్లీన్ చిట్ ఇచ్చిందని మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి చెప్పడం చూస్తుంటే దొంగే దొంగ అంటున్న చందంగా ఉందని మాజీ మంత్రి, జనసేన పార్టీ రాష్ట్ర వ్యవహారాల కమిటీ సభ్యురాలు పడాల అరుణ అన్నారు. గురువారం ఆమె తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. బాబాయ్‌ని చంపించి గుండెపోటుగా చిత్రీకరించిన వ్యక్తికి ఇలాంటి అసత్యాలు చెప్పడం అలవాటేనని ఎద్దేవా చేశారు. సమావేశంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు జగన్, లక్ష్మునాయుడు తదితరులు ఉన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	250	260

లాటరీ తీస్తున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

లాటరీ విధానంలో 11 బార్లకు లైసెన్సులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో 11 బార్ల కేటాయింపునకు సంబంధించి గురువారం నగరంలోని కలెక్టరేట్‌లో అధికారులు లాటరీ తీశారు. రెండు రౌండ్లలో సాగిన ప్రక్రియలో 6 బల్లలను ఏర్పాటు చేశారు. ఒక్కో బల్ల వద్ద తహసీల్దారు, స్టేషన్ హౌస్ అధికారి ఉన్నారు. కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి యజమానితో పాటు రిజర్వ్ కింద మరో ఇద్దరి పేర్లను వెల్లడించారు. 62 దరఖాస్తుల ద్వారా రూ.3.10 కోట్ల రుసుము వసూలైనట్లు అబ్కారీ శాఖ కమిషనర్ బి.శ్రీనాధుడు తెలిపారు. ఉప కమిషనర్ వై.శ్రీనివాస చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పశువుల పాక దగ్ధం

రేగిడి, న్యూస్‌టుడే: రేగిడి మండలంలోని సోమరాజుపేటలో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రైతు మజ్జి అప్పలనాయుడుకు చెందిన పశువుల పాక దగ్ధమైంది. స్థానికులు, బాధిత రైతు వివరాల ప్రకారం.. అంతా నిద్రలో ఉన్న సమయంలో అగ్ని ప్రమాదం జరిగి, మంటలు వ్యాపించాయి. బాధిత కుటుంబీకులు మేల్కొని కేకలు వేయడంతో స్థానికులు పరుగున వచ్చి, మంటలు అదుపు చేశారు. ప్రమాదంలో టైరు బండి, నాటుబండితో సహా పలు వస్తువులు కాలి పోయాయి. గురువారం ఘటనా స్థలాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఆస్తి నష్టం సుమారుగా రూ. 2లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ప్రమాదానికి కారణం తెలియరాలేదన్నారు.

తలనొప్పి తాళలేక విద్యార్థి ఆత్మహత్య

కొత్తవలస/దేవాడ, న్యూస్‌టుడే: తలనొప్పి తట్టుకోలేక ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన కొత్తవలసలో గురువారం వెలుగులోకి వచ్చింది. సీఐ షణ్ముఖరావు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా రామచంద్రపురం మండలం యానాం సమీపంలోని పల్లెపాలెం గ్రామానికి చెందిన విద్యార్థి(16) కొత్తవలస మండలం చింతలదిమ్మ వద్ద ఉన్న ఓ ప్రైవేటు డిఫెన్స్ అకాడమీలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్నాడు. తలనొప్పిగా ఉందంటూ బుధవారం సాయంత్రం క్రీడా మైదానానికి వెళ్లకుండా హాస్టల్‌లోనే ఉండిపోయాడు. తోటి విద్యార్థులు తిరిగొచ్చి చూసేసరికి గదిలోని పంకాకు వేలాడుతూ కనిపించాడు. వెంటనే పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై మృతుడి తండ్రి సుబ్రహ్మణ్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

'రంజిత్ సార్.. నేను వెళ్లిపోతున్నా. ఈ తల నొప్పి తాళలేను. చనిపోతే బెటర్ అనిపిస్తోంది. ఇలానే ఉంటే అమ్మానాన్నలకు డబ్బులు దండగ. ఇంక బతకాలనే ఆశ కూడా లేదు. చాలా కష్టంగా ఉంది. బుర్ర మొత్తం ఒకటే నొప్పి'.
- విద్యార్థి రాసిన లేఖలో మాటలు

తెల్లవారితే ఇంటికి వెళ్లాల్సి ఉండగా...

తలనొప్పిగా ఉందని, ఇంటికెళ్తానని బాలుడు బుధవారం ఉదయం సెలవు అడిగినట్లు కళాశాల యాజమాన్యం చెబుతోంది. అనుమతి కోసం ఆయన తండ్రి సుబ్రహ్మణ్యానికి ఫోన్‌లో సమాచారం ఇవ్వగా గురువారం పంపించాలని సూచించినట్లు చెప్పారు. ఈ క్రమంలో సాయంత్రం సెలవు చీటీతో పాటు ఆత్మహత్య లేఖరాసి అఘాయిత్యానికి పాల్పడినట్లు యాజమాన్యం చెప్పింది.

క్రిమిసంహారక మందు తాగి వ్యాపారి మృతి

బలిజిపేట, న్యూస్‌టుడే: మనస్తాపంతో వ్యాపారి ఆత్మహత్య చేసుకున్న ఘటన బలిజిపేట మండలంలో చోటుచేసుకుంది. ఏఎస్సై రమణ వివరాల మేరకు.. గౌరీపురం గ్రామ చెరువును వ్యాపారి సైదు సత్యనారాయణ(52) లీజుకు తీసుకుని చేపలు పెంచుతున్నాడు. ఏలూరు జిల్లా కైకలూరుకు చెందిన ఆయన మొదటి భార్య చనిపోగా, కొన్నాళ్ల క్రితం రెండో పెళ్లి చేసుకున్నాడు. మూడేళ్లుగా గరుగుబిల్లి మండలం రావుపల్లిలో నివాసముంటున్నాడు. చేపల వ్యాపారంలో సుమారు రెండు నెలల క్రితం రూ.లక్షల్లో నష్టం వచ్చింది. ఇదే కారణంతో అతని భార్యతో గొడవలు పడగా, ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పులు కావడం, భార్యతో గొడవ నేపథ్యంలో మనస్తాపానికి గురైన ఆయన గురువారం ఉదయం గౌరీపురం చేపల చెరువు వద్ద క్రిమిసంహారక మందు తాగాడు. విషయం తెలుసుకున్న సమీప బంధువులు పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కైకలూరుకు చెందిన బంధువులకు అప్పగించినట్లు ఆయన చెప్పారు.

వ్యాన్ బోల్తా: ఒకరి దుర్మరణం

పాచిపెంట, న్యూస్‌టుడే: వ్యాన్ బోల్తా పడి ఒకరు మృతి చెందగా, ఇద్దరికి గాయాలైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై అర్జున్ వివరాల మేరకు.. గరెళ్లవలసకు చెందిన మంచాల గణేష్ (22), కొనిశి జమరాజు, కేసలి గ్రామానికి చెందిన కొనిశి వసంతరావు బుధవారం సాయంత్రం శివలింగాపురం అంగన్వాడీ కేంద్రానికి పాల ప్యాకెట్లు అందజేసేందుకు వ్యాన్‌లో వెళ్తుండగా కొదువలస ఘాట్‌రోడ్డులో అదుపు తప్పి బోల్తా పడింది. ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు సాలూరు ప్రాంతీయాసుపత్రికి, అక్కడి నుంచి విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. గణేష్ పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళంలోని కిమ్స్‌కు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. అందొచ్చిన కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు సత్యవతి, పద్మారావు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఎస్సై తెలిపారు.

అనారోగ్య సమస్యలతో బలవన్మరణం

మృతుడు పరమేశు (పాతచిత్రం)

సాలూరు, న్యూస్‌టుడే: మూర్ఛవ్యాధి కారణంగా మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై అనిల్ వివరాల మేరకు.. సాలూరులోని డబ్బి వీధికి చెందిన బి.పరమేశు(37) భవన నిర్మాణ కార్మికుడు. మూర్ఛవ్యాధితో బాధపడుతున్నాడు. ఎప్పటికప్పుడు మూర్ఛ వస్తుండడంతో మనస్తాపానికి గురై గురువారం ఇంట్లో పంకాకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పరమేశు పెద్ద కుమారుడు పాఠశాల నుంచి వచ్చి చూసేసరికి వేలాడుతూ ఉండడంతో తల్లికి సమాచారమిచ్చి, ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

క్షేత్ర సహాయకుడిపై దాడి: ఇద్దరి అరెస్టు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలోని వసి గ్రామంలో క్షేత్ర సహాయకుడు గుమ్మడి ఎర్నిబాబును పాత గొడవలు మనసులో పెట్టుకుని వెదురు కర్రలతో దాడిచేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు వసి పైడిరాజు, సోమేష్‌ను అరెస్టు చేసి గురువారం రిమాండుకు తరలించామని సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు.

వైభవంగా ధ్వజారోహణం

విజయనగరంలోని అయ్యన్నపేట అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. గురువారం రెండోరోజు నిత్యారాధన, బాలభోగం, వైనతేయ ప్రతిష్ఠ, గరుడ హోమం సాగాయి. అనంతరం నిర్వహించిన ధ్వజారోహణం ఆకట్టుకుంది. సాయంత్రం తిరువీధి ఉత్సవం, ఎదుర్కోలోత్సవం చేపట్టారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. మహిళలు కోలాటంతో అలరించారు.
- న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

సుప్రభాత సేవలో వేంకటేశ్వరస్వామి

శ్రీవారి తిరువీధి ఉత్సవంలో మహిళల కోలాటం

పాతబాకీ వివాదం.. తీసింది ప్రాణం

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: చిన్నపాటి వివాదం ఓ ప్రాణాన్ని బలితీసుకున్న ఘటన పూసపాటిరేగ మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై దుర్గాప్రసాద్ వివరాల మేరకు. . మండలంలోని పిట్టపేటకు చెందిన బి.నాగరాజు(62).. సమీప బంధువు వంశీ గురువారం రాత్రి గ్రామ సమీపంలో ఓ రేకుల షెడ్డులో కలిసి మద్యం తాగుతుండగా.. పాత బాకీ విషయమై వాగ్వాదం చోటుచేసుకుంది. మాటామాట పెరిగి మద్యం సీసాతో నాగరాజు తలపై వంశీ బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

నేడు ప్రమాణ స్వీకారం

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిగా డొంకాడ రామకృష్ణ శుక్రవారం నగరంలోని కేంద్ర గ్రంథాలయ వద్ద ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకానున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU Classifieds

JOBS

HDFC Lifeలో ఉద్యోగ అవకాశాలు ఫుల్ టైమ్ (డిగ్రీ) 25,000/- & పార్ట్ టైమ్ (10th) 15,000/- గృహిణులు, రిటైర్డ్, etc. Contact: 8247748056.

Do you need Workers? Hire with ease www.mrvijay.in HR solutions call: 8309661801.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులు పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ నర్సులు కావలెను. జీ.20k. ✆ 81216 31212, 89775 45749

హైదరాబాద్‌లో గల మా సంస్థలో పనిచేయుటకు Domestic helper's కావలెను. Food & accommodation కలదు. Ph: 8247566969.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

బాలికల సంఖ్య పెరగాలి

డివిజన్‌స్థాయి వైద్యాధికారుల సమీక్షలో ఆర్డీవో రామ్మోహనరావు

బొబ్బిలి, గజపతినగరం: లింగనిర్ధారణ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో రామ్మోహనరావు అన్నారు. గురువారం తన కార్యాలయంలో డివిజన్ స్థాయి వైద్యులతో లింగ నిర్ధారణ పరీక్ష నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలపై వివక్ష, మూఢనమ్మకాలతో గర్భంలోనే తుంచేస్తున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రోగ్రాం అధికారిణి సంతోషకుమారి, వైద్యులు సంధ్య, శ్రీదేవి, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ★ ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శకుంతల ఆధ్వర్యంలో సిబ్బంది పురిటిపెంట న్యూకాలనీలో అవగాహన కల్పించారు.

రూ.9.81 కోట్లతో తాగునీటి పథకం విస్తరణ

రాజాం, న్యూస్‌టుడే: రూ.9.81 కోట్లతో రాజాం రక్షిత తాగునీటి పథకం విస్తరణ పనులు చేపట్టనున్నట్లు పురపాలక ప్రజారోగ్య విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.జ్యోతి పేర్కొన్నారు. స్థానిక పురపాలిక కార్యాలయంలో కమిషనర్ ఆకురాతి రామచంద్రరావును గురువారం కలిశారు. అమృత్ 2.0లో మంజూరైన నిధులు, చేపట్టనున్న పనులపై వివరించారు. మారుతీనగర్, వస్త్రపురి కాలనీలో ఒక్కో ట్యాంకు 5 లక్షల లీటర్ల సామర్థ్యంతో రెండు ట్యాంకులను నిర్మించనున్నట్లు చెప్పారు. రేగిడి వద్ద పాత పంప్ హౌస్ మరమ్మతులు, ప్రధాన, పంపిణీ పైపులైను విస్తరణ పనులను రెండేళ్లలో పూర్తి చేసేలా ఒప్పందం జరిగిందన్నారు. డీఈ బి.ఈశ్వరరావు, ఏఈ పి.వెంకటరామ్‌రాజ్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

?: పాత బస్టాండు దగ్గర కాలువలో చెత్త పేరుకుపోయింది. - **స్థానికులు** ★ చెత్తను తొలగిస్తాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ న్యూస్‌టుడే, రాజాం పట్టణం**

?: బోనంగి బీసీ వసతిగృహానికి వెళ్లే దారిలో తుప్పలు పేరుకుపోయాయి. - **విద్యార్థులు** ★ తుప్పలు తొలగింపజేస్తాం. - **విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

?: సోంపురం పంచాయతీలో బోరు మరమ్మతులకు గురయ్యింది. - **స్థానికులు** ★ మరమ్మతులు చేపడతాం. - **బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి** - న్యూస్‌టుడే, రామభద్రపురం

?: అలజంగి సీరవీధి కాలువలో చెత్త పేరుకుపోయింది. - **స్థానికులు** ★ చెత్తను తొలగిస్తాం. - **భాస్కరరావు, డిప్యూటీ ఎంపీడీవో** - న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

ఆ 195 గ్రామాల్లో తాగునీటి తిప్పలు!

- న్యూస్‌టుడే, చీపురుపల్లి

వేసవి రాకముందే గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇక్కట్లు మొదలయ్యాయి. రక్షిత పథకాల నిర్వహణ లోపం.. పైపులు, కుళాయిల మరమ్మతులు.. లీకులతో నీటి వృథా వెరసి నీటి కష్టాలు తప్పడం లేదు. ప్రధానంగా చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, రాజాం, జి.సిగడాం, పొందూరు మండలాల్లోని 195 గ్రామాలకు తాగునీటి సరఫరా చేసే సుజలధార పథకం నుంచి సరఫరా తగ్గింది. దీంతో ఆయా గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు.

ముందస్తు చర్యలేవీ?

సంకిలి వద్ద నాగావళి నదిలో ఉన్న రెండు బావుల నుంచి మోటార్లతో తాగునీటిని పైపులైన్ల ద్వారా పెనుబాక వద్దనున్న భూతల జలాశయాలకు తీసుకొస్తున్నారు. అక్కడి నుంచి 350, 450 మిల్లీమీటర్ల సామర్థ్యం గల పైపులైన్ల ద్వారా గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటికే బావుల నుంచి నీటి సరఫరా తగ్గింది. ఏటా మార్చి, ఏప్రిల్‌లో జేసీబీలను ఏర్పాటు చేసి కాలువలో ఇసుక తవ్వి నీటిని వెల్స్ దగ్గరకు మళ్లిస్తుంటారు. ఈ ఏడాది ముందుగానే నీటి పారుదల, నిల్వ సామర్థ్యం తగ్గిపోవడంతో బావుల వద్ద మోటార్లు మధ్యలో ఆపేస్తున్నారు. నీరు చేరాక మళ్లీ వేస్తున్నారు. దీనివల్ల అవసరమైన నీరు ట్యాంకులకు చేరకు ఇక్కట్లు తప్పడం లేదు. చీపురుపల్లి పట్టణానికి అరకొరగా నీరు సరఫరా అవుతోంది.

పూర్తిస్థాయి నీరందించని చీపురుపల్లిలోని సుజలధార ట్యాంకు

కొరవడిన పర్యవేక్షణ

సుజలధార నీటి పథకం నిర్వహించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ ప్రాజెక్టు సబ్‌డివిజన్ కార్యాలయం చీపురుపల్లిలో ఉంది. డీఈ ఆధ్వర్యంలో దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ పథకం నిర్వహణ సక్రమంగా లేక ఈ పరిస్థితి నెలకొందని ఆరోపణలున్నాయి. లీకులు, మరమ్మతులు, విద్యుత్తు సరఫరాకు అంతరాయంతో తరచూ నిలిచిపోతోంది. బొద్దాం వద్ద పైపులైనుకు లీకులు ఏర్పడడంతో మెరకముడిదాం మండలానికి పూర్తిస్థాయిలో సరఫరా లేదు. దీని పరిష్కారానికి ఐతాంవలస వద్ద మరో మోటారు ఏర్పాటు చేయాలి. సంకిలి ఊట బావుల వద్ద నీటి నిల్వ సామర్థ్యం పెంచే ప్రణాళికలు వేయాలి.

నీటిని మళ్లిస్తాం

తాగునీటి పథకానికి సంబంధించి సంకిలిలో నది వద్ద బావుల నీటి సామర్థ్యం తగ్గింది. జేసీబీని ఏర్పాటు చేయించి నీటిని వెల్స్ వద్దకు మళ్లించే చర్యలు చేపడతాం. గ్రామాలకు తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం.

- యుగంధర్, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ప్రాజెక్టు, చీపురుపల్లి

కనకమహాలక్ష్మి జాతర విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న కళా వెంకటరావు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ఈనెల 22 నుంచి మూడు రోజుల పాటు జరగనున్న చీపురుపల్లి కనకమహాలక్ష్మి జాతరను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. జాతర ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, దేవాదాయ తదితర శాఖల అధికారులతో దేవస్థానం ఆవరణలో గురువారం సమావేశం నిర్వహించారు. జాతరలో విద్యుత్తు సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు మూడు రోజుల పాటు నిరంతరాయంగా అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు, ఏఈ కె.మురళీబాబు, డీఎస్పీ ఎస్.రాఘవులు, ఎంపీడీవో ఐ.సురేష్, తహసీల్దార్ డి.ధర్మరాజు, సీఐ జి.శంకరరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

24న బుడతనాపల్లి ఎల్లమ్మ తీర్థం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బుడతనాపల్లి ఎల్లమ్మతల్లి తీర్థ మహోత్సవాన్ని ఈనెల 24న నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ సభ్యులు బొమ్మిడి రాంబాబు, ఎర్రయ్యలు తెలిపారు. గురువారం ఆలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 23వ తేదీన ఘటాలు, 24న తీర్థమహోత్సవం జరుగుతుందన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

'ఆక్రమణలపై ప్రశ్నిస్తే బెదిరింపులా'

చీపురుపల్లి గ్రామీణం: పుర్రేయవలస గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 12లో 6.02 ఎకరాల్లో విస్తరించి ఉన్న వాయిరాల చెరువును కొందరు స్థిరాస్తి వ్యాపారులు ఆక్రమించారని దాని మధ్య గుండా 30 అడుగుల రోడ్డును లేఅవుట్‌కు వెళ్లేలా నిర్మించుకున్నారని, దీనిపై రైతులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవని చీపురుపల్లి జనసేన నియోజకవర్గ బాధ్యుడు విసినిగిరి శ్రీనివాసరావు ఆరోపించారు. గురువారం ఆయన రైతులతో కలిసి సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ చెరువును కబ్జా చేసి, చుట్టూ ఫెన్సింగ్ వేసిన వారిని ప్రశ్నిస్తే.. మండలంలోని వైకాపా నాయకులు కొందరు రైతులపై బెదిరింపులకు పాల్పడడం తగదన్నారు. ఈ సమస్యను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

నిర్మాణం పూర్తిచేశారు.. నీటి సౌకర్యం మరిచారు

బొబ్బిలి మండలంలోని పారాదిలోని ఆర్‌ఎస్‌కే వద్ద నిర్మించిన మరుగుదొడ్డి నిరుపయోగంగా దర్శనమిస్తోంది. ఇక్కడకు వచ్చే రైతుల వినియోగం దీనిని రూ.3 లక్షలతో నిర్మించారు. నీటి సదుపాయం మాత్రం కల్పించలేదు. దీంతో ఏదైనా అవసరం నిమిత్తం ఇక్కడకు వచ్చే రైతులు ఇబ్బందులు తప్పడంలేదని రైతులు వాపోతున్నారు. సమస్యను ఎంపీడీవో రవికుమార్ వద్ద ప్రస్తావించగా నీటి సదుపాయం కల్పించి, వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

కాలువలు లేక.. రోడ్డుపైనే మురుగు

బాడంగి గ్రామంలోని జగనన్న కాలనీలోని రోడ్డు మురుగుతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. కాలువలు లేకపోవడంతో వాడుకనీరు రోడ్డుపై నిలిచిపోతోంది. దీంతో ఇటువైపు నుంచి వెళ్లాలంటే వాహనదారులు అవస్థలు పడుతున్నారు. నడిచి వెళ్లడానికి కూడా ఇబ్బంది అవుతుందని వాపోతున్నారు. సమస్యను ఈవోపీఆర్డీ దేవకుమార్ వద్ద ప్రస్తావించగా సమస్యను పరిష్కరిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, బాడంగి

కుళాయి నిలవాలంటే.. కర్ర కట్టాల్సిందే

గంట్యాడ మండలంలో తాగునీటి కుళాయిలు సరిగ్గా లేక ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారు. సరైన ప్లాట్‌ఫారాలు లేక ఎప్పుడు గాలివీచినా కిందకి పడిపోతున్నాయి. తాత్కాలికంగా ఈ సమస్యను తొలగించుకోవడానికి కర్రలను కుళాయిలకు కట్టారు. నీరు పట్టుకోవడానికి అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. సమస్యను డిప్యూటీ ఎంపీడీవో విజయ్‌కుమార్ వద్ద ప్రస్తావించగా పరిష్కరిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

ఆదమరిస్తే ప్రమాదమే...

రాజాం పట్టణంలోని గాయత్రి కాలనీలోని మూడో లైనులో కాలువలపై పలకలు లేక భయంకరంగా ఉన్నాయి. రాజాం-చీపురుపల్లి రహదారికి దగ్గరలో ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులు భయాందోళన చెందుతున్నారు. ఇటువైపుగా పిల్లలు వెళ్లే భయంగా ఉంటుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సమస్యను కమిషనర్ రామచంద్రరావు వద్ద ప్రస్తావించగా కాలువలపై పలకలు ఏర్పాటు చేస్తామన్నారు.

- న్యూస్‌టుడే, రాజాం పట్టణం

ఆపత్కాలంలో అండ

రామభద్రపురంలో పూడి వినోద్‌కు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే

రాజాం, రామభద్రపురం: బాధిత కుటుంబాలకు ఆపత్కాలంలో సీఎం సహాయనిధి దోహదపడుతుందని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి, రాజాం పట్టణాల్లో 17 కుటుంబాలకు రూ.5.95 లక్షల ఆర్థిక సాయం చెక్కులను గురువారం పంపిణీ చేశారు. అనంతరం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు నారాయణరావు, సూర్యప్రకాశరావు, ధర్మారావు పాల్గొన్నారు. ★ నిరుపేదలకు అండగా ప్రభుత్వం ఉంటుందని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు. రామభద్రపురం మండలంలోని సోంపురం పంచాయతీలో బంకురు శ్రీదేవికి రూ.లక్ష, రామభద్రపురంలో పూడివినోద్‌కు రూ.1.23లక్షలు చెక్‌ను ఎమ్మెల్యే బేబీనాయన, పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతిరావు, భాస్కరరావు చేతులమీదుగా అందజేశారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ

విద్యార్థినికి కళ్లద్దాలు తొడుగుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్

రాజాం, న్యూస్‌టుడే: ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యంపై పూర్తిశ్రద్ధ కనబర్చుతోందని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ పేర్కొన్నారు. పిల్లల్లో దృష్టి లోపాల పరిష్కారానికి కళ్లద్దాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 94 ప్రభుత్వ బడుల్లో 11,672 మంది విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించగా, 505 మందికి లోపాలున్నట్లు గుర్తించి ఉచితంగా కళ్లద్దాలు సమకూర్చినట్లు చెప్పారు. బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు నారాయణరావు, ఆఫ్తాల్మిక్ అధికారి వసంతరావు, హెచ్‌ఎం అచ్యుత్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఆర్థిక బకాయిలు చెల్లించాలి

బొబ్బిలి: ఉద్యోగుల ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలంటూ ఎమ్మెల్యే బేబీనాయనకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ బాధ్యులు గురువారం కోటలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.35 వేల కోట్లకు చేరాయన్నారు. ప్రత్యామ్నాయంగా అసోసియేషన్ 'బాకీకి భూమి' అనే ప్రతిపాదన ప్రభుత్వానికి నివేదించిందన్నారు.

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

బొబ్బిలి గ్రామీణం: దిబ్బగుడివలసలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే బేబీనాయన పంపిణీ చేశారు. తహసీల్దారు శ్రీను, భాస్కరరావు, సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు నాగరాజు పాల్గొన్నారు. * మండలంలో కుక్కకాటుతో మృతిచెందిన బాలుడు రమణ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. తల్లిదండ్రులు సంగమేశ్వరరావు, వెంకటలక్ష్మిని ఓదార్చరు. ఆర్థిక సాయం అందించారు.

ఎక్కడి పనులు అక్కడే

బొబ్బిలి, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో చేపట్టిన కొన్ని పనులు ఇప్పటికీ పూర్తికాలేదు. కొన్ని సాంకేతిక ఇబ్బందుల కారణంగా కూటమి ప్రభుత్వం కూడా వాటి జోలికి వెళ్లడంలేదు. దీంతో నిధులు మురుగుతున్నాయి.

అరకొర పనులు...

భైరవసాగరం సుందరీకరణ పనులకు అమృత్ పథకంలో రూ.కోటి వరకు మంజూరవ్వగా పాదచారులు నడిచేలా వాకింగ్ ట్రాక్ పనులు ప్రారంభించారు. దీనికోసం గట్టును చదును చేశారు. తర్వాత గుత్తేదారు మధ్యలోనే వదిలేశారు. ఇది పూర్తయితే పాతబొబ్బిలికి వెళ్లేందుకు సులభమవుతుంది. రాణిమల్లమ్మదేవి పార్కు చుట్టూ వాకింగ్ ట్రాక్ పనులు పదేళ్లుగా నిలిచిపోయాయి. అప్పట్లో రూ.12 లక్షలు దీని కోసం ఖర్చు చేశారు. నిధులు చాలక మధ్యలో ఆపేశారు. తాజాగా చెరువు చుట్టూ రక్షణ గోడ నిర్మించేందుకు నిధులు కేటాయించారు కానీ వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి నిధులివ్వలేదు. చెరువుల అభివృద్ధి పనులు కూడా ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. పట్టణంలో సుమారు 80 వేల మంది నివసిస్తున్నారు. చాలా మంది ఉదయం, సాయంత్రం నడకకు వెళ్తుంటారు. వీరికి సరైన ట్రాక్‌లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తగ్గట్లుగా అభివృద్ధి చేయడంలో పురపాలిక విఫలమవుతోంది.

గార్బేజి స్టోరేజీ యూనిట్ల ఊసేలేదు

పట్టణాన్ని సుందరంగా మార్చడంతోపాటు పురపాలక సంఘానికి ఇంధన ఖర్చులు తగ్గించేందుకు పలు చోట్ల గార్బేజి స్టోరేజీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీనిలో భాగంగా స్వామివారివీధి, మేదరబంద తదితర ప్రాంతాల నుంచి సేకరించిన చెత్తను అక్కడి నుంచి పట్టణానికి అయిదు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెత్తశుద్ధి కేంద్రానికి తరలించాలని ప్రతిపాదించారు. ఇందుకు రూ.కోటిన్నర వరకు నిధులు కేటాయించారు. ఆయా స్థలాలు మావంటూ పలువురు ఆందోళన చేయడంతో పనులు నిలిపివేశారు. గడువు ముగుస్తుండడంతో నిధులు మురిగిపోతున్నాయి. ఈ యూనిట్లు పూర్తైతే సుమారు రూ.20 లక్షల మేరకు ఇంధన ఖర్చులు పురపాలికకు ఆదా అయ్యే అవకాశం ఉంది.

చర్యలు తీసుకుంటాం

స్థల సమస్యల కారణంగా పనులు ప్రారంభం కాలేదు. పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. -ఎల్.రామలక్ష్మి, పుర కమిషనర్

చంపావతినది ప్రక్షాళనకు చర్యలు

గజపతినగరం, న్యూస్‌టుడే: పురిటిపెంట వద్ద చంపావతినది చెత్త, ఇతర వ్యర్థాలు కారణంగా కలుషితమవుతుండడంతో మంత్రి కొండపల్లి ఆదేశాలతో ప్రక్షాళనకు అధికారులు చర్యలు చేపట్టారు. గురువారం ఎంపీడీవో కల్యాణి, పురిటిపెంట పంచాయతీ కార్యదర్శి జగదీశ్వరరావు, ఇతర సిబ్బంది నది పరిసర ప్రాంతంలోని చెత్తను జేసీబీతో తీయించి వాహనాల ద్వారా విజయనగరం వద్ద గల గుణుపూరుపేట డంపింగు యార్డుకు తరలించారు. తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి ప్రదీప్‌కుమార్ పనులు పర్యవేక్షించారు.

నేడు ఆలయ వార్షికోత్సవం

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నాగంపేట వద్ద ఉమా రామలింగేశ్వర సహిత వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షికోత్సవం శుక్రవారం జరగనున్నట్లు ఆలయ ధర్మకర్త కుచ్చర్లపాటి త్రిమూర్తులరాజు తెలిపారు. వేకువజామున 5 గంటలకు పుణ్యాహవచనం, మండపారాధన, 6 గంటలకు ఆలయంలో ప్రతిష్ఠించిన దేవతామూర్తులకు పంచామృతాభిషేకాలు, 7 గంటలకు తోమాలసేవ, 9 గంటలకు స్వామివార్ల కల్యాణం జరుగుతుందన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బొబ్బిలి: మండల న్యాయ సేవా కమిటీలో పారా లీగల్ వాలంటీర్లుగా పనిచేసేందుకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కమిటీ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి బీహెచ్‌వీ లక్ష్మీకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులన్నారు. వాలంటీర్లకు ఏ విధమైన జీత భత్యాలు, పారితోషకం ఉండదన్నారు.

7న తెర్లాంలో విద్యుత్తు సమస్యల పరిష్కార వేదిక

తెర్లాం: విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 7న తెర్లాం విద్యుత్తు ఉప కేంద్రంలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సమావేశం నిర్వహించనున్నట్లు ఏఈ శ్రీనివాసరావు చెప్పారు.

ద్విచక్ర వాహనం ఢీ: ఇద్దరికి గాయాలు

గజపతినగరం: బైకు ఢీకొని దత్తిరాజేరు మండలానికి చెందిన వృద్ధుడు గాయపడిన ఘటన ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద చోటుచేసుకుంది. ఎస్సై కిరణ్‌కుమార్ వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన వ్యక్తి కిరోసిందురౌత్ బైకుపై విజయనగరం నుంచి ఒడిశా వెళ్తుండగా అటుగా వస్తున్న వ్యక్తిని ఢీకొన్నాడు. ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సంక్షిప్త సమాచారం

గ్రామ కమిటీలు ఏర్పాటు చేయండి

బొండపల్లి: మండలంలో గ్రామ కమిటీలను ఈనెల 10వ తేదీలోగా నియమించి వైకాపా బలోపేతానికి కృషి చేయాలని గజపతినగరం వైకాపా సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అప్పలనర్సయ్య అన్నారు. గొట్లాంలో పార్టీ నాయకులతో మాట్లాడారు.

మూడు రోజుల జైలు శిక్ష

బొబ్బిలి: మద్యం తాగి వాహన నడిపిన కేసులో పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం సీబిల్లి పెద్దవలసకు చెందిన వడ్డి చరణ్ కుమార్‌కు గురువారం మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పినట్లు సీఐ నారాయణరావు తెలిపారు.

ఏజెంట్లను నియమించుకోండి

బొబ్బిలి: ప్రతి పోలింగ్ కేంద్రానికి ఏజెంటును నియమించుకుని, వారి జాబితాను కార్యాలయానికి అందజేయాలని ఆర్డీవో రామ్మోహనరావు అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో పలు రాజకీయపక్షాల నేతలతో సమావేశం నిర్వహించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

మెంటాడ: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమనిమహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ జిల్లా సమన్వయకర్త ఝాన్సీరాణి, సంరక్షణ కార్యదర్శి భాగ్యలక్ష్మి అన్నారు. ప్రచార రథంతో మెంటాడలో అవగాహన కల్పించారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

మెంటాడ: గ్రామంలో తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపాలని శీలవలస, గువ్వల దెప్పి, ఎగువ మిర్తివలస గ్రామస్థులు ఎంపీడీవో సుదర్శనంకు వినతిపత్రం అందజేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

గరివిడి: చీపురుపల్లిలో నిర్మిస్తున్న శ్రీ అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి గరివిడి అభ్యాస్ పాఠశాల యాజమాన్యం రూ.54 వేలు విరాళాన్ని అందించింది. ప్రతినిధి సుధీర్ కమిటీ సభ్యులుఆదిబాబు, శ్రీనివాసరావుకు పాఠశాలలో చెక్కును అందజేశారు.

రైల్వే ఆస్తులను కాపాడాలి

దత్తిరాజేరు: ప్రతి ఒక్కరూ రైల్వే ఆస్తులను కాపాడాలని ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టరు పండా అన్నారు. పెదమానాపురంలో స్థానికులతో ఆయన సమావేశమయ్యారు.

కుష్ఠు వ్యాధి నిర్మూలనకు కృషి

గాంధీ పాఠశాలలో ప్రతిజ్ఞ చేయిస్తున్న వైద్య సిబ్బంది

బాడంగి, న్యూస్‌టుడే: బాడంగి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గురువారం కుష్ఠు వ్యాధి నిర్మూలనపై చిన్నారులకు స్థానిక వైద్యుడు ఇమ్రాన్, వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. వ్యాధి నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సిబ్బంది, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రామారావు, సర్పంచి రమేష్, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టల్ కార్యాలయాల్లో మరిన్ని సేవలు

గజపతినగరం, న్యూస్‌టుడే: గ్రామీణ పోస్టాఫీసుల్లో మరిన్ని సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక మార్కెట్టు కమిటీ అవరణలో గజపతినగరం సబ్ డివిజన్ పరిధిలోని సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్పీడు పోస్టు, పార్సిల్ బుకింగ్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్

కార్మికులకు న్యాయం చేయాలి

నినాదాలు చేస్తున్న సిటు నాయకులు, కార్మికులు

తెర్లాం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీన్ని రద్దు చేసి కార్మికులకు న్యాయం చేయాలని సిటు నాయకులు ఎస్.గోపాల్, పి.శంకరరావు డిమాండు చేశారు. గురువారం ఉపాధి వేతనదారులతో మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో నిరసన చేపట్టారు. గాంధీజీ పేరును తొలగించి వీబీ జీ రామ్ జీగా మార్చడం అన్యాయమన్నారు. ఈ నెల 12న తమ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం వినతి పత్రాన్ని ఇన్‌ఛార్జి ఎంపీడీవో వెంకటరమణకు అందజేశారు.

త్వరితగతిన సర్వే చేయాలి

వంగర, సంతకవిటి, న్యూస్‌టుడే: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షరాంధ్ర సర్వేలో వంగర మండలం వెనుకబడి ఉందని, సర్వేలు వేగవంతం చేయాలని చీపురుపల్లి డీడీవో హేమసుందరరావు అధికారులను ఆదేశించారు. గురువారం వంగర మండల పరిషత్తు కార్యాలయంలో వారితో మాట్లాడారు. ఫిబ్రవరి 15వ తేదీ లోగా వంద శాతం సర్వేలు పూర్తిచేయాలన్నారు. ఎంపీడీవో రాజారావు, డిప్యూటీ ఎంపీడీవో కె.రాజారావు పాల్గొన్నారు. ★ మోదుగులుపేట, అక్కరాపల్లి, చింతలపేట గ్రామాల్లో భూముల రీసర్వేలో దొర్లిన తప్పులు సరిచేసి పాసుపుస్తకాలు జారీ చేస్తున్నట్లు తహసీల్దార్ బి.సుదర్శనరావు తెలిపారు.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

నగరాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి

విజయనగరం పట్టణం: సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని కమిషనరు కె.అప్పలరాజు కోరారు. గురువారం డివిజన్ పర్యటనలో భాగంగా 2, 3, 4 సచివాలయాల పరిధిలో పర్యటించారు. ప్లాస్టిక్ నిషేధాన్ని పాటించాలని పిలుపునిచ్చారు.

తెరపై ఈనాడు

● ఎన్సీఎస్: 3(తెలుగు), యుఫోరియా ● శ్రీకృష్ణ: అనగనగా ఒక రాజు ● ఆదిత్య: నారీ నారీ నడుమ మురారి ● లీలామహల్: బరాబర్ ప్రేమిస్తా ● రంజనీ స్క్రీన్- 1: మన శంకరవరప్రసాద్‌గారు ● శివరంజనీ స్క్రీన్-2: ఆపరేషన్ పద్మ, యుఫోరియా, బరాబర్ ప్రేమిస్తా ● హిమగిరి: మన శంకరవరప్రసాద్‌గారు ● సప్తగిరి: శ్రీ చిదంబరం గారు, విత్ లవ్ - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

కబడ్డీ రాష్ట్ర జట్టుకు ఎంపిక

కె.భాను

నరేష్

శంకర్రావు

డెంకాడ, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: చండీగఢ్‌లో ఈనెల 9 నుంచి 14 వరకు జరగనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు రాష్ట్ర మహిళా కబడ్డీ జట్టుకు డెంకాడ మండలం రఘుమండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని కె.భాను, పురుషుల జట్టుకు సంతకవిటి మండలం మామిడిపల్లి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నరేష్ ఎంపికైనట్లు రఘుమండ జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బి.ఇందిరాదేవి తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కోరాడ ప్రభావతి, ఛైర్మన్ ఐవీపీ.రాజు, అధ్యక్షుడు దొర అభినందించారు. ● నెల్లిమర్ల మండలం జరజాపుపేటకు చెందిన కాళ్ల శంకర్రావు కబడ్డీ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు.

యువత క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలి

బ్యాటింగ్ చేస్తున్న ఎస్పీ ఏఆర్.దామోదర్

నెల్లిమర్ల, విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: యువత క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఎస్పీ దామోదర్ అన్నారు. సతివాడలో నెల్లిమర్ల పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను గురువారం ప్రారంభించారు. విద్యార్థులు, యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ప్రీమియర్ లీగ్ పోటీలు దోహదపడతాయన్నారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలన్నారు. భోగాపురం గ్రామీణ సీఐ జి.రామకృష్ణ, ఎస్సై సీహెచ్.లీలారావు, ఎస్సైలు గణేష్, సన్యాసినాయుడు పాల్గొన్నారు. ● విజయనగరం గ్రామీణ పోలీసు స్టేషన్‌ను ఎస్పీ దామోదర్ పరిశీలించారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు.

గోస్తనీ పారేలా.. గొంతు తడిసేలా!!

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరం నగరపాలక సంస్థ గొంతు తడిపేందుకు రంగం సిద్ధమైంది. తాగునీటి సరఫరాకు ప్రధాన వనరుగా ఉన్న ముషిడిపల్లి నీటి పథకానికి పూర్వ వైభవం తెచ్చేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా మధుపాడ వాటర్ వర్క్స్ సామర్థ్యాన్ని పెంచి, పైపులైన్ల ద్వారా గోస్తనీ నదీ జలాలను రప్పించనున్నారు. ఈమేరకు రూ.66.36 కోట్లతో ఒప్పందం ఖరారైంది. రెండేళ్లలో పనులు పూర్తికానున్నాయి.

ముషిడిపల్లి నీటి పథకం వద్ద ఊట బావి దుస్థితి

ఇక్కట్లు తొలగేనా?

ముషిడిపల్లి నుంచి నగరంలోని 25 డివిజన్లకు తాగునీరు అందాలి. 15 వేల కుళాయిలున్నాయి. 1.50 లక్షల మంది దీనిపైనే ఆధారపడి ఉన్నారు. ఏళ్ల నాటి పథకం కావడం, పైపులైన్లు దెబ్బతినడం, లీకులు తదితర కారణాలతో సక్రమంగా నీరు అందడం లేదు. శివారు కాలనీల్లో పరిస్థితి మరింత ఘోరం. కొత్త పనులు జరిగితే ఈ కష్టాలు తీరుతాయని భావిస్తున్నారు.

సరఫరా తీరు (ఎంఎల్‌డీలలో)	
రోజూ నీటి అవసరం:	40
ప్రస్తుతం ఇస్తోంది: (రోజు విడిచి రోజు)	26
ముషిడిపల్లి ద్వారా:	10
ఇతర పథకాల నుంచి:	16
ప్రస్తుతం కుళాయిలు:	28,333
నీళ్ల ట్యాంకులు:	36

ఆ సమస్యకు పరిష్కారం..

ప్రస్తుతం ప్రీస్ట్రెస్డ్ కాంక్రీట్ పైపు(పీఎస్‌సీ) ఉంది. దీనిని 30 ఏళ్ల క్రితం వేశారు. దాని స్థానంలో డీఐ పైపులైను వేయనున్నారు. తద్వారా లీకుల సమస్యకు పరిష్కారం దొరకనుంది. ఈ పనులు ఎప్పుడో ప్రారంభం కావల్సి ఉండగా.. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ముందుకు సాగలేదు.

పనులిలా..

అమృత్ 2.0 ద్వారా 21.56 కి.మీ పొడవున గ్రావిటీ పంపింగ్ మెయిన్ లైను వేస్తారు. 1.5 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన రెండు గ్యాలరీలను నిర్మిస్తారు. అక్కడే సంప్, కలెక్షన్ బావి ఏర్పాటు కానున్నాయి. వైఎస్సార్ నగర్‌లో 1000 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకు, సంప్, పంప్‌హౌస్ నిర్మిస్తారు. పనులన్నీ పూర్తయితే 10 వేల కుళాయి కనెక్షన్లు ఇవ్వనున్నారు. అదనంగా 10 ఎంఎల్‌డీల నీరు అందనుంది.

ఎన్‌సీసీతో ఒప్పందం..

అమృత్ 2.0 కింద పనులు జరగనున్నాయి. ఎన్‌సీసీ సంస్థ టెండరు దక్కించుకుంది. ప్రజారోగ్య సాంకేతిక శాఖతో ఒప్పందం కుదిరింది. పనులు పూర్తయితే నగరపాలక సంస్థకు నీటి సామర్థ్యం పెరుగుతుంది' అని శాఖ విజయనగరం డివిజన్ ఈఈ జ్యోతి తెలిపారు.

తవ్వేసుకుంటాం.. అమ్మేసుకుంటాం

విజయనగరం శివారుల్లోని జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయానికి సమీపంలో ఉన్న కొండను అక్రమార్కులు తవ్వేస్తున్నారు. జనసంచారం ఉండకపోవడంతో అడ్డు లేకుండా పోతోంది. కంకర, రాళ్లను జిల్లా కేంద్రంతో పాటు నెల్లిమర్ల సమీప గ్రామాలకు తరలిస్తున్నారు. రాత్రి వేళల్లో పెద్దఎత్తున వాహనాలు తిరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కొన్ని నెలలుగా ఇదే తంతు సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని ఆర్ఐ రాజు తెలిపారు. - న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

సూచికలు కనం.. పోలీసుల మాట వినం

మయూరికూడలి సమీపంలో ఆటోలు ఇలా..

విజయనగరం జిల్లా కేంద్రంలోని ఏ కూడలిలో చూసినా ట్రాఫిక్ కనిపిస్తోంది. దీంతో చాలామంది అడ్డ దారుల్లో వెళ్లిపోతున్నారు. సిగ్నల్స్ ఉన్నా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఆటో చోదకులు, ద్విచక్రవాహనదారులు ఇలా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. మయూరికూడలి, బాలాజీ కూడలి, ఐస్ ఫ్యాక్టరీ మార్గాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. - న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

ఆదివాసీల సంస్కృతి గొప్పది

థింసా నృత్యం చేస్తున్న గిరిజనులు

సరస్వతీ దేవి చిత్రపటం వద్ద పద్మశ్రీ మండావి తదితరులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: గిరిజనుల సంస్కృతి ఎంతో గొప్పదని, దానిని కాపాడాలని ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పద్మశ్రీ డా.అజయ్‌కుమార్ మండావి పిలుపునిచ్చారు. ఇందుకోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని పేర్కొన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో గురువారం 'గిరిజన విజ్ఞానం- అవకాశాలు, సవాళ్లు' అంశంపై నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. గిరిజన కళలు, జీవనోపాధి కల్పన, ఆర్థిక స్వావలంబన తదితర అంశాలపై చర్చించారు. విద్యాలయ ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య తంత్రవాహి శ్రీనివాసన్, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ జితేంద్రమోహన్ మిశ్రా, విశ్రాంత ఐపీఎస్ అధికారి చిన వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు.

మీతో ఈనాడు

ఫోన్ చేయండి (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

?: ప్రధాన దారుల్లో వీధిదీపాలను వేగంగా ఆర్పేస్తున్నారు. ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు ● పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - కె.అప్పలరాజు, కమిషనరు

?: కేవీపేట, వేణుగోపాలపురం మెయిన్ బ్రాంచి వద్ద [illegible] - స్థానికులు ● [illegible] - రత్నాకర్, డీఈఈ - న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

?: చిప్పపేట కాలనీకి వెళ్లే రహదారి గుంతలతో అధ్వానంగా ఉంది. - స్థానికులు ● ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. - గణేష్, ఇంజినీరింగ్ జేఈ - న్యూస్‌టుడే, భోగాపురం

?: భోగాపురంలో బస్టాండు వద్ద నిర్మించిన కల్వర్టు అధ్వానంగా ఉంది. మరమ్మతులు చేయాలి. - స్థానికులు ● మరమ్మతులు చేపడతాం. - జయమ్మ, ఈవో - న్యూస్‌టుడే, భోగాపురం

?: కోరుకొండ శివారు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు జరగడం లేదు. - స్థానికులు ● శుభ్రం చేయిస్తాం. - శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ - న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

సచివాలయాల సేవలు మెరుగుపడాలి



ప్రింటర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే అదితి, మేయరు విజయలక్ష్మి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సచివాలయాలను కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. గురువారం మేయరు విజయలక్ష్మితో కలిసి 19 ప్రింటర్లను సంబంధిత ఉద్యోగులకు అందజేశారు. కమిషనరు అప్పలరాజు పాల్గొన్నారు. ★ మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని అసభ్యపదజాలంతో దూషించడం దారుణమన్నారు.

ప్రతిపాదనను పరిశీలించాలి

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా 'బాకీ భూమి' ప్రతిపాదనను పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పువ్వల శ్రీనివాసరావు, బి.బాల భాస్కరరావు కోరారు. నగరంలోని యువజన వసతిగృహంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు కంది వెంకటరమణ, రామచంద్ర పండా, వెంకట సతీష్ పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

వైకాపావి తప్పుడు రాజకీయాలు

మాట్లాడుతున్న జనసేన నాయకులు

డెంకాడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైకాపా నాయకులు అసభ్య పదజాలంతో తప్పుడు రాజకీయాలు చేస్తున్నారని జనసేన ఉత్తరాంధ్ర మహిళా రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్, డెంకాడ ఎంపీపీ బి.వాసుదేవరావు ఆరోపించారు. మండలంలోని చింతలవలసలో గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారని సిట్ నివేదిక స్పష్టంగా తెలపడంతో, దీనిని పక్కదోవ పట్టించడానికే మాజీ ముఖ్యమంత్రి జగన్ అంబటి రాంబాబును పావుగా ఉపయోగిస్తున్నారన్నారు. జొన్నాడ పీఏసీఎస్ ఛైర్మన్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రోగులతో ఆప్యాయంగా మెలగాలి

ఎల్.కోట, ఎస్.కోట, న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన సేవలు అందిస్తూ.. వారితో స్నేహంగా, ఆప్యాయంగా మెలగాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కోరారు. గురువారం ఎల్.కోట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశం వైద్యాధికారి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భవన నిర్మాణం దాదాపు పూర్తయినట్లు తెలిపారు. సర్పంచి పార్వతి, ఎంపీపీ వైస్ ఛైర్మన్ మల్లునాయుడు, దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ రత్నాజీ, ఎంపీడీవో దొర తదితరులు పాల్గొన్నారు. ● నియోజకవర్గంలో 15.56 కి.మీల పొడవున రోడ్ల అభివృద్ధికి రూ.9.28 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే లలితకుమారి తెలిపారు. పనులు పూర్తయితే గుంతల కష్టాలు తీరుతాయన్నారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

నాణ్యమైన భోజనం పెట్టాలి

దస్త్రాలు పరిశీలిస్తున్న శ్రీరామమూర్తి

ఎల్.కోట, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వం పెంచిన ఛార్జీలు డిసెంబరు నుంచే చెల్లింపులు ప్రారంభమైనట్లు భోజన పథక సహాయ సంచాలకుడు గేదెల శ్రీరామమూర్తి తెలిపారు. గురువారం ఎల్.కోట ఎమ్మార్సీని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2024 ఏప్రిల్ నుంచి ధరలు పెంచిందన్నారు. డిసెంబరు వరకు భోజనాల ఛార్జీలు, గౌరవ వేతనాలు చెల్లింపులు పూర్తయినట్లు తెలిపారు. కొత్తవలస పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. గనివాడ, గేదెలవానిపాలెం, మల్లివీడు సచివాలయాలను సందర్శించారు. ● నెల్లిమర్లలోని బాలికల ఉన్నత పాఠశాలను నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ బంగారు సరోజిని సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు.

బాధితులకు తక్షణ సాయం

ఉడాకాలనీ, న్యూస్‌టుడే: హింసకు గురైన మహిళలకు వెంటనే సహాయం అందించాలని డీఆర్వో మురళి ఆదేశించారు. గురువారం వన్‌స్టాప్ సెంటర్ నిర్వహణపై తన ఛాంబర్‌లో సమీక్షించారు. మహిళలకు వైద్యం, పోలీసు, న్యాయ సహాయం, కౌన్సెలింగ్, 24/7 ఉచిత తాత్కాలిక ఆశ్రయం వంటి సేవలను ఒకేచోట సమగ్రంగా అందిస్తున్నామన్నారు.

సాఫ్ట్‌బాల్ స్లగ్గర్లు వితరణ

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలోని గొల్జాం ఉన్నత పాఠశాలకు సర్పంచి సంతోషమ్మ, వెంకట రామకృష్ణ దంపతులు రూ.30 వేలు విలువ చేసే సాఫ్ట్‌బాల్ స్లగ్గర్లు వారి ప్రతినిధి నరసింగరావు ద్వారా హెచ్‌ఎం జి.సుదర్శన్‌కు అందజేశారు.

క్రియాశీలకంగా పనిచేయాలి

విజయనగరం అర్బన్: పార్టీని బలోపేతం చేసే దిశగా నూతన కమిటీలు క్రియాశీలకంగా పనిచేయాలని తెదేపా విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవీపీ.రాజు సూచించారు. నగరంలోని 16వ డివిజన్‌లో నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

ఉత్సవ కమిటీ నియామకం

శృంగవరపుకోట: పుణ్యగిరి జాతరకు తొమ్మిది మందితో కూడిన ఉత్సవ కమిటీని నియమించారు. కమిటీలో పి.అప్పలరాజు, కె.అప్పారావు, పి.లక్ష్మీదేవి, ఎన్.ఈశ్వరమ్మ, కె.కొండమ్మ, ఎస్.సురేష్, బి.నాగరవీంద్రబాబు, బి.రాజేంద్రప్రసాద్, పి.కనకమహాలక్ష్మి ఉన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

డెంకాడ, న్యూస్‌టుడే: డెంకాడ మండలం జొన్నాడలో ఉన్న పైడితల్లి దేవస్థానం హుండీల ఆదాయాన్ని దేవాదాయశాఖ సిబ్బంది లెక్కించారు. ఈనెల 2 నుంచి 5 వరకు రూ.7,08,473 సమకూరినట్లు ఏకసభ్య ధర్మకర్త జి.శ్రీనివాసరావు తెలిపారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

పూసపాటిరేగ: బొర్రవానిపాలెం రెవెన్యూ పరిధిలో జరుగుతున్న ఆక్రమణలను అడ్డుకోవాలని రెల్లివలస గ్రామానికి చెందిన రైతులు డిప్యూటీ తహసీల్దారు సంజీవ్‌కు ఫిర్యాదు చేశారు. కొంత మంది జేసీబీలతో చదును చేసి మొక్కలు నాటుతున్నారని ఆరోపించారు.

తప్పులను సరిదిద్దాలి

విజయనగరం అర్బన్: రీసర్వేలో చోటు చేసుకున్న తప్పులను సరిదిద్దేందుకు తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని తెదేపా నాయకులు గంటా పోలినాయుడు, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బొద్దుల నర్సింగరావు కోరారు. అశోక్‌బంగ్లాలో మాట్లాడారు.

మృతదేహం గుర్తింపు

అయ్యన్నపేట: విజయనగరం రైల్వేస్టేషన్ సమీపంలో సుమారు 55 ఏళ్ల వయసు గల వ్యక్తి మృతిచెందాడు. సిబ్బంది సహకారంతో మృతదేహాన్ని మహారాజా ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ రామారావు తెలిపారు.

సకాలంలో పన్నుల వసూళ్లు

జామి: జామిలో డీఎల్‌పీవో శిరీషారాణి పర్యటించారు. సిబ్బందితో మాట్లాడి.. సకాలంలో పన్నులు వసూలు చేయాలన్నారు.

పుణ్యగిరి జాతరపై సమీక్ష

శృంగవరపుకోట: పుణ్యగిరి ఉమాకోటిలింగేశ్వరస్వామి, సన్యాసయ్యపాలెం సన్యాసేశ్వరస్వామి ఆలయాల్లో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.

కలెక్టర్‌కు వినతి

ఎస్.కోట: పట్టణంలో రెడ్‌క్రాస్ సొసైటీ కార్యకలాపాల నిర్వహణకు గదిని కేటాయించాలని ఎస్.కోట బ్రాంచి ఛైర్మన్ పి.వరలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యుడు సూర్యారావు, కోశాధికారి వెంకన్నబాబు కలెక్టరు రాంసుందర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు.

14 రహదారులు.. రూ.16.6 కోట్లు

గ్రామీణ మార్గాలకు మహర్దశ

డెంకాడ, న్యూస్‌టుడే: గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనుంది. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించలేదు. ఫలితంగా సరైన మార్గాలు లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి రాకుండా కూటమి ప్రభుత్వం కొత్త నిర్మాణాలకు పెద్దపీట వేస్తోంది. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నెల్లిమర్ల నియోజకవర్గంలో 22 కిలో మీటర్ల మేర మొత్తం 14 రహదారులను బీటీ రహదారులుగా అభివృద్ధి చేసేందుకు రూ.16.6 కోట్లను మంజూరు చేసింది. స్థానిక ఎమ్మెల్యే లోకం నాగమాధవి చొరవతో ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

పూసపాటిరేగ: పూర్తయిన గులివిందలపేట రోడ్డు

పనుల ప్రగతి ఇలా..

● పూసపాటిరేగ మండలం గులివిందలపేట, చిన పసుపాం, భోగాపురం మండలం చోడిపల్లిపేట, రామచంద్రపేట రహదారులు పూర్తయ్యాయి ● డెంకాడ మండలం సింగవరం పంచాయతీ పరిధిలో ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి ఏటొడ్డు కల్లాలు, చొల్లంగిపేట పంచాయతీ పరిధిలోని పోతయ్యపాలెం. ● పూసపాటిరేగ మండలం కుమిలి, కొవ్వాడ అగ్రహారం, చినపోరాం, కందివలస పంచాయతీ మాదవయ్యపేట. ● భోగాపురం మండలం చాకలిపేట, మెట్ట సబ్బన్నపేట ● నెల్లిమర్ల మండలం రామతీర్థం గ్రామాల్లో బీటీ రహదారుల పనులు వివిధ దశల్లో జరుగుతున్నాయి.

మార్చి నెలాఖరుకు పూర్తిచేస్తాం

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మంజూరు చేసిన బీటీ రహదారుల నిర్మాణ పనులను మార్చి నెలాఖరు నాటికి పూర్తిచేయాలని గుత్తేదారులను ఆదేశించాం. 14 పనులకు గానూ ప్రస్తుతం నాలుగు రహదారుల నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగతావి వివిధ దశల్లో జరుగుతున్నాయి. తొలివిడతలో 10 కి.మీ., మూడో విడత కింద 12 కి.మీ. మేర పనులు చేపట్టనున్నాం. - ఆర్.వెంకటేశ్, పీఐయూ జేఈ

కస్పా పాఠశాల పరిశీలన

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: వంద రోజుల ప్రణాళిక అమలులో భాగంగా 10వ తరగతి విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలిస్తున్నట్లు డీఈవో మాణిక్యం నాయుడు తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ పరిధిలోని కస్పా ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. రైజింగ్ స్థాయిలో ఉన్నవారిని షైనింగ్ స్టార్ విభాగంలోకి తీసుకు రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు.

అప్పన్నపాలెంలో ఎన్జీ రంగా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు

మండలంలో వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యటన

జామి, న్యూస్‌టుడే: మండలంలోని అప్పన్నపాలెం గ్రామంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు గురువారం పర్యటించారు. డి.మోహనరెడ్డి(అపరాలు), సి.వి.చంద్రమోహనరెడ్డి(చిరుధాన్యాలు), కె.లక్ష్మణ(ప్రధాన శాస్త్రవేత్త, సమన్వయకర్త), ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాస్ పాల్గొన్నారు. విజయనగరం జిల్లాలో 70 వేల ఎకరాల్లో సాగవుతున్న వరి మాగాణిలో అపరాలు దిగుబడి తగ్గడానికి గల కారణాలు తెలుసుకున్నారు. మినుము రకాలైన జీఎన్‌జీ 104, ఎల్‌బీజీ 752 పంటలను పరిశీలించారు.

భక్తిశ్రద్ధలతో వార్షికోత్సవ పూజలు

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: మండలంలోని జరజాపుపేట ప్రాంతంలో గ్రామదేవత రాజ బంగారమ్మతల్లి ఆలయ నిర్మాణ వార్షికోత్సవ పూజలు గురువారం ఘనంగా జరిగాయి. అమ్మవారికి నూతనంగా తయారు చేసిన మకరతోరణం, కిరీటాన్ని ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం కలశాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. చిన్నమద్దిలవారి కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్థులు

(c) eenadu

టిడ్కో.. ఇంకెన్నాళ్లు..!

- గృహాల కోసం ఏళ్లుగా నిరీక్షణ
- లబ్ధిదారులకు వడ్డీ, అద్దె భారం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

● భీమవరం పట్టణానికి చెందిన లక్ష్మి (దర్జీ) తొమ్మిదేళ్ల కిందట రూ. లక్ష కట్టి 430 చదరపు గజాల ఇంటికి దరఖాస్తు చేసుకున్నారు. తన కుమారుడికి నెలల వయసు ఉండగా నగదు చెల్లించానని, ఇప్పుడు 10 ఏళ్లు వచ్చి అయిదో తరగతి చదువుతున్నా సొంతిల్లు చూపలేదన్నారు.

● తాడేపల్లిగూడేనికి చెందిన ఓ లబ్ధిదారు బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రూ. లక్ష డీడీగా కట్టారు. ఇప్పటి వరకు ఇంటి తాళాలు ఇవ్వలేదు. తాకట్టు పెట్టిన బంగారం తీసుకెళ్లకపోతే వేలం వేస్తామని బ్యాంకు నుంచి, మిగిలిన వాయిదాలు కట్టకపోతే ఇల్లు దక్కదని అధికారులు అంటున్నారు. ప్రతి నెలా అద్దె ఆలస్యమైతే ఇల్లు ఖాళీ చేయాలని యజమాని చెబుతున్నారని ఆవేదన చెందారు.

భీమవరంలో అప్పగించాల్సిన గృహాలు

టిడ్కో ఇంటి కల ఏళ్లుగా సాకారం కావడం లేదు. 2017లో అప్పటి ప్రభుత్వం గృహ నిర్మాణాలు ప్రారంభించింది. ఇప్పుడూ అదే సర్కారు ఉండటంతో అందిస్తారని గంపెడాశలతో ఎదురుచూస్తున్నారు.

తొమ్మిదేళ్ల కిందట రూ. 50 వేలు, రూ. లక్ష కట్టిన లబ్ధిదారులకు వడ్డీలు పెరిగిపోతున్నాయి. మరో వైపు అద్దెల భారంతో సతమతమవుతుంటే బ్యాంకు వాయిదాలు చెల్లించాలంటూ బ్యాంకర్లు ఒత్తిడి తీసుకురావడంతో ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో పనులు పూర్తవుతున్న సమయంలో వైకాపా అధికారంలోకి వచ్చింది. అప్పట్లో నేతలు 2022 నాటికి గృహాలు అందిస్తామన్నారు. అయిదేళ్లు ఇళ్లు ఇవ్వకపోగా కొన్నిచోట్ల రివర్స్ టెండర్‌తో పనులు ఆలస్యమయ్యాయి. దాంతో భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లులో పనులు నిలిచిపోయాయి. గతంలో కొందరికి ఇళ్లు అప్పగించినా మౌలిక సదుపాయాలు కల్పించలేదు.

పట్టణాల వారీగా ప్రస్తుత ప్రగతి ఇదీ

ప్రాంతం	ఇళ్లు	గతంలో ఇచ్చినవి	కేటాయించాల్సి ఉన్నవి
భీమవరం	8352	1984	6368
తాడేపల్లిగూడెం	5376	4256	1120
పాలకొల్లు	6144	2592	3552

వీడని సమస్యలు

డ్రెయినేజీ వ్యవస్థ పూర్తి చేయాలి. తాగునీటికి పైపులైను సౌకర్యం కల్పించినా సంపు నిర్మించలేదు. మురుగునీటి శుద్ధి పనులు వేగవంతంతో పాటు రహదారులు అభివృద్ధి చేయాలి. విద్యుత్తు సరఫరాలో అవాంతరాలు అధిగమించేలా పరివర్తకాలు, ఉపకేంద్రాలు ఏర్పాటు చేయాలి. పూర్తయిన భవనాలకు రంగులు వేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలి. 'గృహ నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు వేగవంతమయ్యాయి. వచ్చే నెలలో గృహాలు ఇవ్వాలనే లక్ష్యంతో పనులు పూర్తి చేస్తున్నాం. కొన్నింటిని జూన్‌లో అప్పగిస్తామని' టిడ్కో ఈఈ టి.వి. నారాయణరావు తెలిపారు.

చూపారు.. వాత్సల్యం

వీరవాసరం, న్యూస్‌టుడే: విధి వంచితులకు 'మిషన్ వాత్సల్య' కొండంత అండగా నిలుస్తోంది. తల్లి, తండ్రిని కోల్పోయిన 18 ఏళ్ల లోపు పిల్లలకు భరోసా కల్పించేందుకు కేంద్రం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. 2023లో కేంద్రం తన వాటా ఆర్థిక సాయం విడుదల చేసినా అప్పటి వైకాపా ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వడంలో జాప్యం చేయడంతో ఎంతోమంది అభాగ్యులకు నిరాశే మిగిలింది. కూటమి సర్కారు అధికారంలోకి రాగానే రెండు దఫాలుగా నిధులు విడుదల చేసింది.

ప్రభుత్వం వాత్సల్య పథకం లబ్ధిదారులకు నెలకు రూ. 4 వేల చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60/40 నిష్పత్తిలో నిధులు విడుదల చేస్తున్నాయి. గతేడాది ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు రూ. 1.26 కోట్లు వచ్చిందని ఐసీడీఎస్ పీడీ డి. శ్రీలక్ష్మి తెలిపారు. ఈ లెక్కన ఏడు నెలలకు సంబంధించి ఒక్కొక్కరికి రూ. 28 వేల చొప్పున ఇచ్చింది. ఇటీవల కలెక్టర్ ఆమోదంతో ఈ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ఏ ఆసరా లేని వారు వాత్సల్యం పథకానికి దగ్గర్లోని ప్రాజెక్టు కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పిల్లలూ.. శాసనసభ సమావేశాలు చూస్తారా!

ఆసక్తి గల విద్యార్థులకు అవకాశం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శాసనసభలో గత నవంబరులో 'విద్యార్థి అసెంబ్లీ సమావేశాలు' నిర్వహించడం తెలిసిందే. తాజాగా బడ్జెట్ సమావేశాలను నేరుగా తిలకించే అవకాశాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కల్పించారు. ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాలను రోజుకు 30 మంది చొప్పున విద్యార్థులు 45 నిమిషాల పాటు వీక్షించనున్నారు. చట్టసభలపై అవగాహన పెంచడమే దీని లక్ష్యం.

ఏం చేయాలంటే..

ప్రధానోపాధ్యాయులు లేదా ప్రిన్సిపల్ తమ పాఠశాల, కళాశాల నుంచి శాసనసభ సమావేశాల సందర్శనకు వెళ్లే విద్యార్థుల జాబితాతో పాటు వారి సంతకాలు, ఆధార్ నంబరు తదితర వివరాలతో కూడిన జాబితాను స్కాన్ చేసి legis.passes@gmail.comకు పంపాలి. మరింత సమాచారం కోసం 86324 49184 లేదా 86324 49185 చరవాణి నంబర్లకు ఫోన్ చేయవచ్చని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భీమవరానికి అయోధ్య రాముని స్వర్ణ ధనుస్సు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : అయోధ్యలో కల్యాణ రాముని స్వర్ణ ధనుస్సు భీమవరం వచ్చింది. గురువారం రాత్రి పట్టణంలో ఆకుల వారి వీధిలో ఉన్న సత్యసాయి మందిరానికి భక్తుల దర్శనం నిమిత్తం అయోధ్య ప్రతినిధి శ్రీనివాసశాస్త్రి తీసుకొచ్చినట్లు ఆలయ కన్వీనర్ రాయప్రోలు చలపతి తెలిపారు. ఆరు అడుగుల ధనుస్సుకు సుమారు కిలో బంగారంతో తొడుగు చేయించారు. శ్రీరాముని పాదుకలు, బాలరాముని పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని భక్తులు దర్శించుకున్నారు.

ఆదిలక్ష్మిగా మావుళ్లమ్మ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా అమ్మవారికి అష్టలక్ష్మి అలంకరణలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఆదిలక్ష్మి రూపంలో నేత్రపర్వంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. శుక్రవారం ధాన్యలక్ష్మిగా కనిపించనున్నారు.

సులభంగా.. సౌఖ్యంగా రైల్వే సేవలన్నింటికీ రైల్ వన్ యాప్ 6లో ఉత్తమ యాజమాన్య పద్ధతులతో పంటల్లో అధికోత్పత్తి

చేప పెరిగేదెలా.. చేవ పెంచేదెలా?

మేత ధర కిలోకు రూ.2.50 పెంపు

గణపవరం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో చేపల సాగు క్లిష్టంగా మారింది. ఆక్వా రైతులు గత వైకాపా ప్రభుత్వ హయాంలో తీవ్ర నష్టాలు చవిచూశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాది పాటు ధరలు ఆశాజనకంగా కొనసాగాయి. తాజాగా కిలోకు రూ. 2.50 మేత ధరలు పెంచుతున్నట్లు పరిశ్రమల యాజమాన్యాలు ప్రకటించడంతో.. రైతులు లబోదిబోమంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ఆక్వా సాగు సుమారు 2.5 లక్షల ఎకరాల్లో ఉంది.

ముడి సరకుతో.. చేపల మేతలో వినియోగించే వేరుశనగ చక్క, తవుడు, సోయా ధరలు పెరగడంతో.. మేత ధరలు పెంచినట్లు పరిశ్రమల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. ఎగుమతులపై కేంద్రం దృష్టి సారిస్తే ముడి సరకు ధరలు అదుపులోకి వచ్చే అవకాశముందని వెల్లడిస్తున్నాయి. అప్పటి వరకు తామేమీ చేయలేమని చేతులెత్తేస్తున్నాయి.

లక్ష టన్నుల్లో..

చేపల మేత పిల్లెట్లను ఏడాదికి సుమారు లక్ష టన్నుల వరకు వినియోగిస్తున్నారు. తాజాగా కిలోకు రూ. 2.50 పెరగడంతో.. లక్ష టన్నులకు రూ. 250 కోట్ల మేర రైతులపై అదనపు భారం పడనుంది. ప్రస్తుత మార్కెట్ ప్రకారం చేపలు విక్రయిస్తుంటే పెట్టుబడులు సైతం రావడం లేదని రైతులు వాపోతున్నారు. ఎకరాకు రూ. 15 వేల మేర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

(c) eenadu

పాసుపుస్తకాల పరిశీలన వేగవంతం చేయండి : జేసీ

ఉండిలో సమీక్షిస్తున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

ఉండి, న్యూస్‌టుడే: పట్టాదారు పాసు పుస్తకాల పరిశీలన, ఈకేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలని జేసీ టి.రాహుల్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఉండి మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం అధికారులు, సిబ్బందితో వివిధ అంశాలపై సమీక్షించారు. పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎటువంటి తప్పిదాలకు చోటివ్వకుండా సక్రమంగా వాటినే రైతులకు అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. తహసీల్దార్ కె.నాగార్జున, డిప్యూటీ తహసీల్దార్ కూనపరాజు సూర్యనారాయణరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉండిలో 9న అప్రెంటిస్‌షిప్ మేళా

ఉండి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా ఈనెల తొమ్మిదో తేదీన జరుగుతుందని జిల్లా కన్వీనర్ సీహెచ్ జయలక్ష్మి తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ/ప్రైవేటు ఐటీఐల్లో 2024, 2025 సంవత్సరాల్లో వివిధ కోర్సులు పూర్తి చేసి అప్రెంటిస్‌షిప్ పూర్తి కాని ఆసక్తి గల విద్యార్థులు ధ్రువపత్రాలతో నేరుగా హాజరుకావాలన్నారు.

నేడు ఉద్యాన పంటల సాగుపై అవగాహన

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: భీమవరం టౌన్ హాలులో శుక్రవారం కోకో, కొబ్బరి, కూరగాయల సాగుపై, ఉత్పత్తుల నాణ్యతపై రైతులకు సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉద్యాన అధికారి ఎం.హరిప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరు కానున్నట్లు తెలిపారు. ఉద్యాన యూనివర్సిటీ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తారని వివరించారు.

ఉత్తమ యాజమాన్య పద్ధతులతో పంటల్లో అధికోత్పత్తి

'ఈనాడు' ఫోన్ ఇన్‌లో రైతులకు కేవీకే శాస్త్రవేత్తల సూచనలు

ఉండి, న్యూస్‌టుడే: విత్తు కొద్దీ పంట అన్నారు పెద్దలు. విత్తన ఎంపిక నుంచి వరి నాట్లు, సమపాళ్లలో ఎరువులు చల్లడం వంటి ఉత్తమ యాజమాన్య పద్ధతులు అవలంబించినప్పుడే తక్కువ పెట్టుబడితో అధికోత్పత్తి సాధించవచ్చని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో కేవీకే ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జునరావు, శాస్త్రవేత్తలు ఏ.శ్రీనివాసరావు(మత్స్య), వినయలక్ష్మి(పంటల ఉత్పత్తి), ఆర్.బిందుప్రవీణ(ఉద్యానం) ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన వ్యవసాయం, ఆక్వా రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

ఈనాడు మీతోడు

? **సమస్య :** నాట్లేసి 25 రోజులు దాటింది. ఎలుకల బెడద అధికంగా ఉంది. నివారణ చర్యలు సూచించండి.
- కె.గోపాలకృష్ణ, దెందులూరు, జి.ప్రసాదరావు, ఇరగవరం

» **సమాధానం:** చేల గట్లపై కలుపు లేకుండా పూర్తిస్థాయిలో శుభ్రపరచుకోవాలి. సామూహిక ఎలుకల నిర్మూలన చర్యలు చేపడితే మంచి ఫలితాలుంటాయి. 96 గ్రాముల నూకలు, రెండు గ్రాముల చొప్పున బ్రోమోడయోలిన్ మందు, నూనె కలిపి విషపు ఎర తయారు చేసుకోవాలి. తొలుత ఎలుకల బొరియలను గుర్తించాలి. విషపు ఎరను చిన్నప్యాకెట్లుగా చేసి ఆ ప్రదేశంలో పెడితే చాలావరకూ నివారించొచ్చు. బొరియల్లో పొగ బారించడం, నేరుగా పట్టించడం ద్వారా కూడా ఎలుకల నిర్మూలన చర్యలు చేపట్టొచ్చు.

? చేలపై కాండం తొలుచు పురుగు కన్పిస్తోంది. అరికట్టే విధానాలు తెలియజేయండి. - నిమ్మల శివ సత్యనారాయణ, ఆకివీడు, కె.సుబ్రహ్మణ్యం, భీమడోలు

» ఎకరానికి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 8 కిలోలు/ క్లోరాంట్రనిలిప్రోల్ 4 కిలోల గుళికలు పలచగా నీరు ఉంచి 20 కిలోల ఇసుకలో కలిపి పొలమంతా సమానంగా చల్లుకోవాలి. ఆ తరువాత నాలుగు రోజుల వరకూ బయటనీరు లోపలికి, చేలల్లో నీరు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. - ఎన్.మల్లికార్జునరావు, ప్రధాన శాస్త్రవేత్త, ఉండి

? వరిలో గత పంట అవశేషాలు ఇప్పటికీ కన్పిస్తున్నాయి. వీటిని సమర్థవంతంగా ఎలా అరికట్టవచ్చు. - డి.జీవరత్నం, తుందుర్రు, పి.రాజేష్, పెదవేగి.

» ఎన్‌జీరంగా విశ్వవిద్యాలయం డికంపోజర్ ఏ, బీలను ఒక్కొక్కటి కిలో చొప్పున తీసుకొని 100-200 కిలోల పశువుల ఎరువులో కలిపి వరి పంట అవశేషాలపై చల్లితే అవి 25-30 రోజుల వ్యవధిలో కుళ్లిపోతాయి. లేనిపక్షంలో ఘజియాబాద్ వేస్ట్ డికంపోజర్ ద్రావణం 200 లీటర్ల డ్రమ్ములో 2 కిలోల బెల్లాన్ని దంచి డీకంపోజర్ కల్చర్ వేసి 200 లీటర్ల నీటిలో నింపి వారం రోజుల పాటు నీడలో ఉంచి ఉదయం, సాయంత్రం వాటిని కలిపితే ద్రావణం తయారవుతోంది. ఎకరం పొలంలో వాటిని పిచికారీ చేస్తే ఆ అవశేషాలు 20-25 రోజుల వ్యవధిలో కుళ్లుతాయి. - పి.వినయలక్ష్మి, పంటల ఉత్పత్తి విభాగం శాస్త్రవేత్త, కేవీకే, ఉండి.

? రబీ చేలపై జింకు ధాతు లోప సమస్య బాగా వేధిస్తోంది. - బి.వెంకట సుబ్బారావు, కొణితివాడ, వీరవాసరం మండలం, ప.గో.జిల్లా, ఎస్.శివాజీ, ఉంగుటూరు, ఏలూరు జిల్లా

» నాట్లేసి 2- 6 వారాల్లోపు ముదురాకుల చివర్లో మధ్య ఈనెకు ఇరువైపులా తుప్పు రంగు మచ్చలు ఏర్పడతాయి. ఆకులు చిన్నవై పెలుసుగా తయారవుతాయి. వాటిని వంచగానే శబ్దం చేస్తూ విరిగిపోతాయి. మొక్కలు గిడస బారి దుబ్బులు చేయవు. ఆఖరి దమ్ములో 20 కిలోలు జింకు సల్ఫేట్ వేయాలి. లేనిపక్షంలో పైరుపై 2 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. 5 రోజుల వ్యవధిలో రెండు, మూడు సార్లు పిచికారీ చేయాలి.

వివాహ వేడుకకు జగన్

కాళ్ల, న్యూస్‌టుడే: శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు కుమారుడు చిట్టిరాజు(ఐపీఎస్) వివాహ వేడుక కాళ్ల మండలం పెదఅమిరం రాధాకృష్ణ కన్వెన్షన్‌లో గురువారం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హాజరై వధూవరులు చిట్టిరాజు, తేజరిషితలను ఆశీర్వదించారు. ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైకాపా నాయకులు తదితరులు హాజరయ్యారు. చిత్రంలో మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

8న ట్రిపుల్ ఐటీలో నైతిక విలువలపై చాగంటి ప్రసంగం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు నైతికత, విలువలు, వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సును ఈ నెల 8న నిర్వహిస్తున్నట్లు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు ట్రిపుల్ ఐటీ శాక్ ఆడిటోరియంలో ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ప్రసంగం ఉంటుందన్నారు.

కుట్టని తేనెటీగల పెంపకాన్ని చేపట్టండి

తేనె సేకరణ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్న మల్లికార్జునరావు

ఉండి, న్యూస్‌టుడే: కుట్టని తేనెటీగల పెంపకాన్ని చేపడితే మంచి ప్రయోజనాలుంటాయని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జునరావు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉండి కేవీకేలో శిక్షణకొచ్చిన యువతకు శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ పెంపక విధానాలు, అనువైన పెట్టెల సేకరణ, పుప్పొడి, తేనె సేకరణ అంశాలపై నూతనంగా తయారుచేసిన పరికరాలతో వివరించారు. కేవీకే శాస్త్రవేత్తలు ఏ.శ్రీనివాసరావు, ఆర్.బిందుప్రవీణ, పి.వినయలక్ష్మి పాల్గొన్నారు.

ఉగాదికి ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలి : కలెక్టర్

పాలకోడేరు, న్యూస్‌టుడే: భీమవరం పట్టణ ప్రజలకు కేటాయించిన ఇళ్ల నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ నాగరాణి అధికారులు, గుత్తేదారుని ఆదేశించారు. పాలకోడేరు మండలం విస్సాకోడేరు పంపుల చెరువు వద్ద పేదల లేఅవుట్‌ను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆప్షన్ త్రీ కింద కేటాయించిన 3600 ఇళ్ల నిర్మాణాల తాజా పరిస్థితిని ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేవలం ఇప్పటి వరకు 231 ఇళ్లను పూర్తిచేయడంపై అధికారులు, గుత్తేదారుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఉగాదికి 1900 ఇళ్ల నిర్మాణాల లక్ష్యంగా పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలని స్థానిక గుత్తేదారు పల్లా ఏసుబాబుకు స్పష్టం చేశారు. ఉగాది నాటికి గృహప్రవేశాలకు ఏర్పాట్లు చేయాలని లేనిపక్షంలో చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. స్థానికంగా నివసిస్తున్న పలువురు లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీకి చేరే రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ కమిషనర్ రామచంద్రారెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ పీడీ జి.పిచ్చయ్య, డీఈ శ్రీరామరాజు, ఏఈ శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాకే రహదారులు నిర్మించాలి.. భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఆక్రమణలు తొలగించిన తరువాత మాత్రమే ఆయా ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ పనులు చేపట్టాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. భీమవరంలోని విష్ణు కన్వెన్షన్ హాలులో పంచాయతీరాజ్ కార్యకలాపాలపై గురువారం ఆమె సమీక్ష నిర్వహించారు. గ్రామ పంచాయతీల్లో ఆక్రమణలపై దృష్టి పెట్టపోవడంతో పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. వీరవాసరం, పాలకొల్లు, తణుకు, గొల్లలకోడేరు ప్రాంతాల్లో రహదారుల వెంబడి చెత్తకుప్పలు కనిపిస్తున్నాయన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఎన్.రామ్‌నాథ్‌రెడ్డి, డివిజినల్ పంచాయతీ అధికారి ఐ.జ్యోతిర్మయి, డీఎల్‌డీవోలు జి.రవి, ప్రభాకర్, డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కలెక్టర్ సమక్షంలో నిర్వహిస్తున్న అధికారులు

బార్లకు లాటరీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: తణుకు, నరసాపురం ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో జనరల్ కేటగిరీలో మద్యం బార్లకు గురువారం కలెక్టరేట్‌లో లాటరీ తీసే కార్యక్రమాన్ని కలెక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం 8 బార్లకు లాటరీ నిర్వహించగా తాడేపల్లిగూడెంలో 4, తణుకులో 1 బార్‌కు ఎవరూ దరఖాస్తు చేసుకోలేదు. కార్యక్రమంలో డీఆర్వో శివన్నారాయణరెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్‌వీ ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

రాత పరీక్ష తేదీ మార్పు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో డేటా ఎంట్రీ ఆపరేటర్, ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 7న నిర్వహించాల్సిన రాత పరీక్షను 12వ తేదీకి మార్పు చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి తెలిపారు. సీఆర్ఆర్ కళాశాల ఇంటర్మీడియట్ బ్లాక్‌లో ఉదయం 11 గంటలకు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, మధ్యాహ్నం 3 గంటలకు ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ పోస్టులకు రాత పరీక్ష ఉంటుందని ఆమె గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
05న రాత్రి 10గంటల సమయానికి	06న	07న
ధర్మప్పారాయ నిలయం	107	108
తితిదే సత్రం	12	16
రాణి చిన్నమ్మారావు సత్రం	15	23
కాటేజీలు	29	22
బాలాజీ	07	07

సంప్రదించాల్సిన నంబర్లు:
90375 69891, 90375 67892
ఆన్‌లైన్ బుకింగ్ కోసం:www.aptemples.ap.gov.in

సులభంగా.. సౌఖ్యంగా

రైల్వే సేవలన్నింటికీ రైల్ వన్ యాప్

తణుకు, న్యూస్‌టుడే: రైలు టికెట్ కొనాలంటే ఇక క్యూలైన్లో నిల్చోవాల్సిన పనిలేదు. పండగ సీజన్లు, రద్దీ వేళల్లో బుకింగ్ కౌంటర్ వద్ద జనరల్ టికెట్ తీసుకునేలోగా కొన్ని సార్లు రైలు వెళ్లిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో కుటుంబ సమేతంగా వెళ్లే ప్రయాణికులు అవస్థలు పడుతుంటారు. ఇలాంటివాటికి చెక్ పెట్టేందుకు రైల్వే సేవలను ప్రయాణికులకు సులభతరం చేసేందుకు ఆ శాఖ రైల్ వన్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఇంటి నుంచే టికెట్లు కొనుగోలు చేసుకోవచ్చు. మనం ప్రయాణించాల్సిన రైలు ఎక్కడుందో తెలుసుకోవచ్చు. ఈ యాప్‌లో క్యూఆర్ కోడ్ స్కాన్ సదుపాయం కూడా ఉంది.

3 శాతం రాయితీ.. యాప్‌లో జనరల్ టికెట్ కొనుగోలు చేయడం, నగదు రహిత సేవలు ప్రోత్సహించేందుకు టికెట్ ధరలో 3 శాతం రాయితీ కూడా ఇస్తున్నారు. ఈ సదుపాయం జనవరి 14 నుంచి జులై 14 వరకు అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. దీని ద్వారా రిజర్వుడ్, అన్ రిజర్వుడ్, ప్లాట్‌ఫాం, సీజన్ టికెట్లు, సెర్చ్ ట్రైన్స్, పీఎన్ఆర్ స్టేటస్, కోచ్ పొజిషన్, ట్రాక్ యువర్ ట్రైన్, ఫుడ్ ఆర్డర్ తదితర సేవలు పొందొచ్చు.

వినియోగం ఇలా..

- ప్లే స్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అన్‌రిజర్వ్‌డ్ ఆప్షన్ లోకి వెళ్లి సాధారణ టికెట్లు, సీజనల్ పాస్‌లు కొనుగోలు చేయొచ్చు. ప్లాట్‌ఫాం టికెట్ కొనడానికి దూరంతో సంబంధం లేదు.
- మీకు కావాల్సిన రూట్‌లో రైళ్లను వెతుక్కునే సదుపాయం కల్పించారు. రైళ్ల లైవ్ ట్రాకింగ్ చూసుకోవచ్చు. సేవలు, అసౌకర్యాలపై తెలియజేయొచ్చు. రేటింగ్ ఇవ్వొచ్చు.
- ఆర్-వాలెట్‌లో డబ్బులు వేసి తర్వాత టికెట్ బుకింగ్ సమయంలో వినియోగించుకోవచ్చు.
- పీఎన్ఆర్, రైళ్ల కోచ్‌ల వరుస, రిఫండ్ ప్రాసెస్ లాంటి సదుపాయాలు కూడా ఉన్నాయి.

తత్కాల్‌లో పరీక్ష రుసుముకు అవకాశం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మార్చిలో జరిగే పదో తరగతి, ఒఎస్ఎస్‌సీ, ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలకు రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులకు తత్కాల్ పథకంలో పరీక్ష రుసుము కట్టేందుకు అవకాశం ఉందని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. ఈ నెల 6 నుంచి 12వ తేదీ లోపు రూ.1000 చెల్లించి పరీక్షకు హాజరు కావచ్చని ప్రకటనలో తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 150, 159, 170 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలయ్యేలా చూడండి

ఎమ్మెల్యే రామాంజనేయులుకు వినతిపత్రం అందిస్తున్న సంఘ నాయకులు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా కృషి చేయాలంటూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు వారు గురువారం పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజును కలిసి విజ్ఞప్తి చేశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు యాళ్ల మోహనరావు, గౌరవాధ్యక్షుడు షేక్‌ఉమర్‌అలీషా, కార్యదర్శి జక్కరయ్య, ఉపాధ్యక్షురాలు మానస తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడికి పాల్పడిన తండ్రికి జీవిత కాల జైలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: బాలికపై లైంగిక దాడికి పాల్పడిన తండ్రికి జీవితకాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ ఏలూరు పోక్సో కోర్టు న్యాయమూర్తి కనుగుల వాణిశ్రీ గురువారం తీర్పు ఇచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి 2022లో తన కుమార్తె అయిన బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారని తాడేపల్లిగూడెం గ్రామీణ ఎస్సై జేవీఎన్ ప్రసాద్ తెలిపారు. బాధితురాలి భవిష్యత్తు, పునరావాసం కోసం రూ.2 లక్షలు పరిహారంగా చెల్లించాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

ఎవరు కూల్చారు?

మండపాకలో రాత్రి పూట పడగొట్టిన గ్రంథాలయం

తణుకు, న్యూస్‌టుడే: తణుకు మండలం మండపాకలోని గ్రంథాలయాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న ఈ గ్రంథాలయం కొన్నేళ్లుగా శిథిలావస్థలో ఉండి నిరుపయోగంగా మారింది. దీన్ని అదనుగా తీసుకొని కొందరు వారి స్వలాభం కోసం కూల్చివేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మరో వైపు రాత్రికి రాత్రే ఈ భవనాన్ని కూల్చాల్సిన అవసరం ఎందుకొచ్చిందని..? అధికారుల అండతోనే ఇది జరిగిందని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ భవనాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని గ్రామ కార్యదర్శి శేఖర్ చెబుతుండగా, పోలీసులు మాత్రం నోటి మాటతోనే చెప్పారని చెబుతుండటం గమనార్హం.

8న భీమవరంలో ఐకాస సమావేశం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఈనెల 8న మధ్యాహ్నం 2 గంటలకు ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ ఐకాస సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం ఛైర్మన్ భూపతి రాజు రవీంద్రరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. వీఆర్‌ఏ నుంచి తహసీల్దార్ వరకు అన్ని హోదాల్లో ఆసక్తి కలిగిన వారికి కమిటీలో చోటు కల్పిస్తామని వెల్లడించారు.

విద్యాంజలి 2.0తో పాఠశాలల అభివృద్ధి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ విద్యాంజలి 2.0 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని సమగ్ర శిక్ష ఏపీసీ పి.శ్యాంసుందర్ తెలిపారు. పాఠశాలలకు అవసరమైన సేవలను విద్యాంజలి పోర్టల్‌లో నమోదు చేసే విధానంపై అవగాహనను భీమవరం ఏఆర్‌కేఆర్ పురపాలక పాఠశాలలో గురువారం నిర్వహించారు. కార్యక్రమ సమన్వయకర్తలు సీహెచ్ చంద్రశేఖర్, వై.చంద్రశేఖర్, నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత సర్వేను వేగవంతం చేయండి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని కలెక్టర్ నాగరాణి అధికారులను ఆదేశించారు. ఎంపీడీవోలు ఇతర అధికారులతో ఆమె గురువారం గూగుల్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో 6,30,791 గృహాలు సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,37,274 ఇళ్లలో సర్వే పూర్తయిందన్నారు.

అప్పడా రిజిస్ట్రేషన్లు తప్పనిసరి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆక్వాసాగుదారులందరూ సాగు వివరాలను కచ్చితంగా అప్పడాలో నమోదు చేయించుకోవాలని కలెక్టర్ నాగరాణి పేర్కొన్నారు. ఆ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులతో ఆమె గురువారం గూగుల్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. ఫిబ్రవరి 10 నాటికి నూరు శాతం పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

తవ్వేసి.. వదిలేసి!

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపు వాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భీమవరం పట్టణంలో ఎటుచూసినా లీకవుతున్న పైపులైన్లు, మరమ్మతుల కోసం తవ్వి వదిలేసిన గోతులే దర్శనమిస్తున్నాయి. వీటికి సకాలం మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. మరోవైపు తవ్వి వదిలేసిన గోతుల చెంత వాహనదారులు అవస్థలు పడుతున్నారు. నీళ్లట్యాంకు రోడ్డులో తవ్వి వదిలేసిన గొయ్యి చెంత పరిస్థితి ఇది. - **ఈనాడు, భీమవరం**

యండగండిలో ఇల్లు దగ్ధం

యండగండి(ఉండి), న్యూస్‌టుడే: యండగండిలో జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు పూర్తిగా ఆహుతైంది. బాధితులు, స్థానికుల వివరాల ప్రకారం గ్రామంలో మంచినీటి చెరువుకు సమీపంలో ఆగ్రామ ఎంపీటీసీ మాజీ సభ్యుడు చిలువూరి సత్యనారాయణరాజు కుమారుడు సుబ్బరాజు, లక్ష్మిలకు చెందిన పెద్ద తాటాకింట్లో బుధవారం సాయంత్రం షార్టు సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు రేగాయి. ఆ సమయంలో ఇంట్లో సుబ్బరాజు ఉన్నారు. ఆయన కట్టుబట్టలతో బయటపడ్డారు. నిమిషాల వ్యవధిలోనే ఇల్లు అగ్నికి ఆహుతైంది. ఇంటి అటకపై ఉంచిన రెండు కిలోల వెండి, పది కాసుల బంగారు ఆభరణాలు, కొంత నగదు, ఎలక్ట్రానిక్స్ పరికరాలు బూడిదైపోయాయని బాధితులు వాపోతున్నారు. బాధిత కుటుంబానికి యండగండి క్షత్రియ సేవా సమితి ఆర్థిక సహాయాన్ని అందజేసింది.

తణుకు పురపాలక సంఘ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది 05.02.2026.

తణుకు పురపాలక సంఘం 12వ వార్డు, సర్వే నెం. 298/1A, 298/1B, 299/2B, 299/1B, 300/1, ఆఫ్ తణుకు నందు G.O.Ms.No. 480, Dt. 19.09.2000 ప్రకారము అనుమతి పొందిన మాస్టర్ ప్లాన్ ఇరగవరం రోడ్డు నుండి కొమరవరం రోడ్డు వరకు 100' రోడ్డును అభివృద్ధి పరచుటకు రోడ్డు అభివృద్ధి ప్రణాళిక (RDP) ను గౌరవ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ కంట్రీ ప్లానింగ్ & (RDDTP) రాజమహేంద్రవరం వారు RDP No. 7/2023/R, ది.22.7.2023 ద్వారా అనుమతిని ఇచ్చియున్నారు మరియు గౌరవ తణుకు మున్సిపల్ కౌన్సిల్ వారు సి.ఆర్. నెం. 349, తేది. 10.12.2025 ద్వారా రోడ్డు విస్తరణ చేయుటకు ఆమోదం తెలిపియున్నారు.

అందుపై తణుకు నందు ప్రతిపాదిత రోడ్డు విస్తరణలో భాగముగా G.O.Ms. No.4, MA & UD డిపార్ట్‌మెంట్, Dt. 09.01.2025 లో రూల్ నెం.XIV in No.169(1) (C) ప్రకారము ఏమైనా క్లెమ్ లు మరియు అభ్యంతరములు (objections) ఉన్న యెడల 7 రోజులలోపు పురపాలక సంఘ కార్యాలయమునకు తెలియజేయవలసిందిగా కోరడమైనది.

సం/- కమిషనరు,
తణుకు పురపాలక సంఘము.

THE ANDHRA SUGARS LIMITED
REGISTERED OFFICE: VENKATARAYAPURAM, TANUKU-534215 (A.P)
PHONE:08819-224911 Email: info.tnk@theandhrasugars.com
website:www.theandhrasugars.com CIN: L15420AP1947PLC000326

Extract of Un-audited Financial Results for the Quarter / Nine Months Ended 31.12.2025
(As per Regulation 33 read with Regulation 47(1) of SEBI (LODR) Regulations, 2015)

The Board of Directors of the Company, at its meeting held on 05th February, 2026 approved the unaudited financial results of the Company, for the quarter and nine months ended 31st December, 2025
The results along with the Limited review reports given by the Statutory Auditors, has been posted on the Company's website at www.theandhrasugars.com and can also be accessed by Scanning the QR Code.

For and on behalf of the Board of Directors

Place : Tanuku
Date : 05-02-2026

P.NARENDRANATH CHOWDARY
Chairman & Managing Director
DIN:00015764

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE

LAND FOR SALE

2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ల మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559

TO LET

COMMERCIAL

ఏలూరు శ్రీరామ్‌నగర్ 7వ రోడ్ [illegible] G+3 బిల్డింగ్ 2100 sft (Each Floor) [illegible] సంప్రదించండి: ✆ 94401 87995, 76808 32325.

JOBS

ESM/Civilian, Age Limit- Below 45Y, Post- Operation Manager, Area- East, West Godavari Dt. ✆ 8925801859, 8939815415.

WANTED Tally Prime (Pure Accounting) GST Workings (GSTR1 & 3B) TDS Workings, M.S.Office (Especially Excell & Word) Keyboard Typing, Emails operating నందు 5సం॥ పైబడి అనుభవం కలిగిన అభ్యర్థులు (పురుష) ఏలూరులో ప్రముఖ సంస్థనందు పనిచేయుటకు office-jobs2026@gmail.com కు బయోడేటా పంపగలరు

Vizagలోని Trusted Company seeks "Managers (M/F) [illegible] Work [illegible] Retd./VRS/ Good Communication Skills [illegible] Age: 40+, Any Degree. [illegible] Con: 9440579695 (10 AM to 5 PM).

ఏలూరులో ప్రముఖ లాడ్జినందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్: 99893 22927.

భీమవరంలో ఫైనాన్స్ కంపెనీ యందు పనిచేయుటకు రికవరీ స్టాఫ్ (Male) జీ: 14000. to 16000. Ph: 91339 87779, 96526 74226.

భీమవరం ఇభ రెడీమేడ్ షోరూమ్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, క్యాషియర్, ఫ్లోర్ మేనేజర్ కావలెను. ✆ 92466 77388, 99089 91239.

సెక్యూరిటీ గార్డ్స్, ASO పురుషులు కావలెను. గూడెంలో పని చేయుటకు అర్హత: ఇంటర్ ఆపైన, 12 గంటలు డ్యూటీ, జీతం 15000/-. ✆ 72880 04466

SECURITY GUARDS

దువ్వ, తణుకు ఫ్యాక్టరీలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు-16మంది కావలెను. జీతం: 16000/- 8గం॥ డ్యూటీ, W/H, PF & ESI. [illegible] ✆ 95818 58667.

గమనిక
[illegible]

[illegible] 49399, 9849999183.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
• For the information of Trade & Industry [illegible] 4.80 [illegible] 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

మల్లికార్జునుడికి సుందర కోవెల

నూతనంగా నిర్మించిన శివాలయం

పాలకోడేరు, న్యూస్‌టుడే: గొరగనమూడిలో దాతలు, భక్తుల సహకారంతో నిర్మించిన మల్లికార్జునస్వామి, భ్రమరాంబికాదేవి ఆలయం విశేషంగా ఆకట్టుకుంటోంది. గతంలో ఇక్కడ ఉన్న పాత ఆలయాన్ని తొలగించి సుమారు రూ.కోటి వ్యయంతో నిర్మించారు. ఆలయానికి అనుబంధంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, కాల భైరవుడి ఆలయాలను కూడా నిర్మించారు. ఈ నెల 25న ఆలయ ప్రతిష్ఠాపన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

భీమవరం

• భీమవరం • ఉండి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారు. కొన్నింటిలో వారే ముందంజలో దూసుకుపోతున్నారు. ప్రభుత్వం వారికి బ్యాంకు రుణాలు ఇచ్చి సూక్ష్మపరిశ్రమలు, కుటీర పరిశ్రమల ఏర్పాటుకు చేయూతనిస్తోంది. కొందరు సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

అతివకు ఆలంబన.. ఆర్థిక స్వావలంబన

ఆహార ఉత్పత్తులు తయారు చేస్తూ స్వయం ఉపాధి

ఆర్థికంగా స్థిరపడాలని..

డీఆర్‌డీఏ సహకారంతో బ్యాంకు నుంచి రూ.10 లక్షల రుణం తీసుకున్నా. భీమవరంలో ఆరు నెలల కిందట నువ్వులు, వేరుసెనగ, అవిసె, బాదం తదితర రకాల నూనెల తయారీ యూనిట్ ప్రారంభించా. వాటితో పాటు డ్రై ఫ్రూట్స్, చికెన్ పచ్చళ్లు తయారు చేసి విక్రయించి ఉపాధి పొందుతున్నా. అన్ని ఖర్చులు పోను నెలకి రూ.60 వేల ఆదాయం వస్తోంది. నా భర్త కూడా నాకు చేదోడు వాదోడుగా ఉంటున్నారు. మొదట్లో ఇంట్లో ఉండక ఇలాంటివి నీకెందుకని చాలా మంది అన్నారు. అయినా నిరాశపడకుండా ముందడుగు వేశా. కష్టపడి వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసి బ్యాంకు రుణం తీర్చాలి. నేను ఆర్థికంగాను స్థిరపడాలన్నదే నా కోరిక.

- బి.సౌభాగ్య, భీమవరం పట్టణం

నెలకు రూ.70 వేల ఆదాయం

నేను డ్వాక్రా సంఘంలో సభ్యురాలిగా రుణం తీసుకుని మూడేళ్ల నుంచి పచ్చళ్లు, పిండి వంటలు తయారు చేసి విక్రయిస్తున్నా. చికెన్, మటన్, రొయ్య, పీత వంటి మాంసం పచ్చళ్లు, మామిడి, ఉసిరి వంటి ఊరగాయలు తదితర 28 రకాలు తయారు చేస్తుంటా. కంది, నువ్వులు, కరివేపాకు వంటి 8 రకాల పొడులు తయారు చేస్తున్నా. తద్వారా నేను ఆర్థికంగా నిలబడటంతో పాటు మరో నలుగురికి ఉపాధినిస్తున్నా. మొదట రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టా. ఖర్చులు పోను నెలకి కనీసం రూ.70 వేలు ఆదాయం వస్తోంది.

- సీహెచ్ కనకదుర్గ, తుందుర్రు

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం:	80085 74471	గునుపూడి:	80085 74474
భీమవరం మండలం:	80085 74533	వీరవాసరం:	80085 74475
పాలకోడేరు:	80085 74467	ఉండి:	80085 74526
ఆకివీడు:	80085 74525	కాళ్ల:	94401 04042

భీమవరం పట్టణం, గునుపూడి, గ్రామీణం, న్యూస్‌టుడే: ? బ్యాంక్ కాలనీలో కఠారి నగర్-8వ వీధి ప్రధాన రహదారిలో ఉన్న డ్రెయినులో ఎంతో కాలంగా పూడిక తీయడం లేదు. **- ఎస్.సత్యనారాయణమూర్తి, స్థానికుడు.**

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- చంటి, పురపాలక పారిశుద్ధ్య అధికారి**

? యనమదుర్రు పంచాయతీలో ప్రధాన రహదారి వెంబడి వేస్తున్న చెత్తతో తీవ్ర దుర్వాసన వస్తోంది. **- రమేష్**

✔ తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **-వీరాజు, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి.**

? రెస్ట్‌హౌస్‌రోడ్డు, మావుళ్లమ్మగుడి ప్రాంతాల్లో రహదారులపై వాహనాలు అడ్డదిడ్డంగా నిలపడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. **- విశ్వేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగి**

✔ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. **- ఎం.నాగరాజు, వన్‌టౌన్ సీఐ**

? ప్రభుత్వాసుపత్రి నుంచి ప్రకాశంచౌక్ వరకు రహదారిలో కొంత భాగం నిర్మాణం పూర్తి చేయలేదు. **- రాంప్రసాద్, స్థానికుడు**

✔ మిగిలిన భాగంలో నిర్మాణ పనులు పూర్తి చేయిస్తాం. బిందు పిలిచాం. **- కె.రామచంద్రారెడ్డి, పురపాలక కమిషనర్**

పాలకోడేరు, న్యూస్‌టుడే: ?వేండ్ర వినాపేటలో వీధిదీపాలు వెలగడం లేదు. **- ఎం.చిన్నశ్రీను**

✔ మరమ్మతులు చేయిస్తాం. **-జి.గోపి, ఇన్‌ఛార్జి కార్యదర్శి**

ఆకివీడు, న్యూస్‌టుడే: ? ఆకివీడు ప్రధాన రహదారిలో పేరుకుపోయిన చెత్తపోగును తొలగించడం లేదు. **-కనక లక్ష్మీనారాయణ.**

✔ తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- సాకేత్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

ఉండి, న్యూస్‌టుడే: ?కొల్లమూరిపేటలో కొన్ని వీధి దీపాలు వెలగడం లేదు.- **వెంకటలక్ష్మి**

✔ ఆప్రాంతాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. **- అనిల్‌కుమార్, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి, ఉండి.**

అంగన్‌వాడీలకు ఆరోగ్య కిట్లు.. ఆట పరికరాలు

ప్రభుత్వం పంపిణీ చేసిన ఔషధాలు

వీరవాసరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు తరచూ చిన్న చిన్న ప్రమాదాలకు గురవుతుంటారు. ఇక కొందరు చిన్నారులు దగ్గు, జలుబు, జ్వరం, చర్మ వ్యాధులతో బాధపడుతుంటారు. కేంద్రాల్లో వచ్చే చిన్నారులు ఇటువంటి ఇబ్బందులతో బాధపడుతున్నా సిబ్బంది ఏమీ చేయలేని పరిస్థితి. గతంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరాచేసే ఔషధాలను అప్పటి వైకాపా ప్రభుత్వం నిలిపివేసింది. తాజాగా కూటమి ప్రభుత్వం కిట్లు పంపిణీ చేసింది. ఇందులో 11 రకాల ఔషధాలున్నాయి. వీటిని చిన్నారులకు ఏఏ మోతాదులో అందజేయాలో తెలియజేసినట్లు ఐసీడీఎస్ సీడీపీవో టీకేవీ లక్ష్మీకాంతం తెలిపారు.

వడ్డిగూడెం కేంద్రానికి పంపిణీ చేసిన ఆట వస్తువులతో చిన్నారులు

విస్సాకోడేరు ప్రాజెక్టు పరిధిలో..

అంగన్‌వాడీ కేంద్రాలు 192	సక్షంకు ఎంపికైనవి: 33
ఆర్నెల్ల నుంచి ఆరేళ్ల పిల్లలు 7,163	

సౌకర్యాల కల్పనకు చర్యలు

సొంత భవనాలున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు మెరుగుపరిచి చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో పూర్వ ప్రాథమిక విద్య బోధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా సక్షం కార్యక్రమంలో మౌలిక సౌకరాల కల్పనకు చర్యలు తీసుకుంది. విస్సాకోడేరు ప్రాజెక్టు పరిధిలో మొత్తం 33 కేంద్రాలను సక్షంలో అభివృద్ధి చేస్తున్నారు. గత ఏడాది తాగునీటి శుద్ధి ప్లాంట్లు, టీవీలు అందజేశారు. పోషణ వాటికలకు నిధులు మంజూరు చేశారు. తాజాగా ఆయా కేంద్రాల్లో గోడలను చిన్నారులు ఆకట్టుకునేలా సుందరీకరించేందుకు, చిన్నారుల మనోవికాసం కోసం ఒక్కో కేంద్రానికి రూ.9,200లతో ఆట పరికరాలను అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

పేదల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం భరోసా

లబ్ధిదారులతో ఎమ్మెల్యే రామాంజనేయులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ఆయన కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో 32 మందికి రూ.17.63 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భీమవరం నియోజకవర్గానికి చెందిన 542 మందికి రూ.4.52 కోట్లు నగదు అందించున్నారు. దరఖాస్తు చేసుకున్న రోజుల వ్యవధిలో సాయం అందేలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడంతో లబ్ధిదారులు ఆర్థికంగా నష్టపోకుండా నగదు సకాలంలో వస్తుందన్నారు. వబిలిశెట్టి రామకృష్ణ, కోళ్ల నాగేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

మహిళకు చెక్కును అందిస్తున్న రఘురామకృష్ణరాజు

పెదఅమిరం(కాళ్ల), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం మండలంలోని పెదఅమిరం క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగింది. 33 మందికి వైద్య ఖర్చుల నిమిత్తం విడుదలైన రూ.22.50 లక్షల చెక్కులను ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : జేసీ

విద్యార్థినితో మాట్లాడుతున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పది విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం భీమవరం పీఎస్ఎం బాలికల ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. 100 రోజుల ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ప్రగతిని తెలుసుకున్నారు.

సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు

ఉండి, న్యూస్‌టుడే: ఉండి కొత్తపేటలోని సాయిబాబా ఆలయాన్ని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ శ్రీనివాసుల నాయుడు గురువారం సందర్శించారు. ఈసందర్భంగా వేదపండితులు సన్నిధిరాజు చలపతిరావు ప్రత్యేక పూజలు చేయించారు. పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎం.పాల్గొనకుమార్, సీహెచ్ ఈశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.మధుసూదనరావు, మండల శాఖ అధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు జీవిరామారావు తదితరులు స్వాగతం పలికారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: కలెక్టర్ నాగరాణి భీమవరం తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రైతులకెంతో కీలకమైనవి కాబట్టి పట్టాదారు పాసుపుస్తకాల్లో తప్పులు లేకుండా చూడాలని ఆదేశించారు. పూర్తిగా పరిశీలించాకే వాటిని జారీ చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా సత్వర సేవలందించాలన్నారు. ఆమె వెంట జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

లింకు దస్తావేజు పోయినది

భీమవరం టౌన్, జువ్వలపాలెం రోడ్డు, కంచరాజ రవికుమార్ రాజు, (సెల్ నెం. 9701256771) H.No. 27-1-7, ఐంటిదారుడు, భీమవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు గల వారి పేరిట వెంకటరాఘవరావు, ఆఫ్ పాల్గిపిరెడ్డి మండలం, మెడికల్ అధ్యక్షుడు S.R.O. నందు రిజిస్టరు కాబడిన దస్తావేజు నెం.4277/1982 (కంచరాజ రామచంద్రరాజు) వారి 03/02/2026 రోజున నా తండ్రి గారి పేరు మీద ఉన్న దస్తావేజును ఇంటి నుండి బయట మార్గమధ్యలో (జువ్వలపాలెం రోడ్డు) నుండి భీమవరం బస్‌స్టాండ్ జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యలో పైన పేర్కొన్న దస్తావేజు పోయినది. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల పై చిరునామాకి తెలియజేయగలరు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

EP NO 5 of 2018 in OS NO 190 of 2009

Between :

Kotha Ayyappa Swamy ...DHr

AND

Javvadi Venkata Satyanarayana Murthy ...JDr

పై నెంబరు EP గ్రంథంలో ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని ది.20-02-2026 సం. తేదీన పై కోర్టు వారి ఎదుట బహిరంగముగా వేలం వేయబడును. వేలము వారు వేలం పాటలో పాల్గొని సదరు ఆస్తిని పొందగలరు.

షెడ్యూలు

West Godavari District, Narasapur Sub-Registry, Veeravasaram Mandal, Matyapuri Village an extent of Ac 6-25 cts in R.S. No.527/1B, 527/1C, 527/2, 528/1, 528/2 & 529/2. **Bounded by : East :** Land of Jawvadi Yedukondalu and Singineedi Kesava Rao, **South :** Land of Jawvadi Udaya Bhaskara Rao, **West :** Land of Jawvadi Suryanarayana and Others, **North :** Contheru Drain.

మొత్తం 6-25 Cents లో అవిభక్త 1/6 వంతు రేక 1-0416 Cents విస్తీర్ణం

Amina Value : Rs.30,00,000/-

DHr Value Rs.8,40,000/-

భీమవరం అల్లూరి శివాజీ రాజు, M.Com., L.L.B.

తేది.04-02-2026 DHr తరుపు అడ్వకేటు, భీమవరం

IDBI BANK

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, డి.నం.46-22-11, కర్రి సూరిరెడ్డి ప్లాజా, దానవాయిపేట పార్క్ రోడ్, రాజమండ్రి-533 103, ఏపీ. www.idbibank.in

విక్రయ ప్రకటన

శ్రీ ప్రసాద్ చలసాని తండ్రి పేరు ధర్మారావు, డి.నం.3-103/1, రామాలయం వీధి, గుమ్ములూరు గ్రామం, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి, ఏపీ-534235.	**శ్రీ వెంకట అప్పారావు అడబాల తండ్రి పేరు సోమేశ్వర రావు,** డి.నం.1-89, లాక్‌పేట, గుమ్ములూరు, ఆకివీడు, పశ్చిమగోదావరి-534235.	**శ్రీ త్రిమూర్తులు అన్నం తండ్రి పేరు గాంధి,** డి.నం.1-190, మెయిన్ రోడ్, గుమ్ములూరు, ఆకివీడు, పశ్చిమగోదావరి-534235.
శ్రీ వెంకట నాగేశ్వరరావు చినిమిల్లి తండ్రి పేరు తోట రావు, డి.నం.2-62, మెయిన్ రోడ్, గుమ్ములూరు, ఆకివీడు, పశ్చిమగోదావరి-534235.	**శ్రీ పోలిశెట్టి ఉమా మహేశ్వర రావు తండ్రి పేరు సత్యనారాయణ,** డి.నం.2-62, మేను వీధి, గుమ్ములూరు, ఆకివీడు, పశ్చిమగోదావరి-534235.	**శ్రీ కనుమూరి కాశీరాజు (తాకట్టుంచినవారు),** డి.నం.4-56, రాజు వీధి, I భీమవరం, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి-534235.

స్థిరాస్తుల విక్రయానికి నోటీసు

అపెండిక్స్ IV-A (రూల్ 8(6) ప్రొవిజనులు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8(6) ప్రొవిజనులతో కలిపి చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఆసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం ప్రకటన. సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి **రుణగ్రహీతలు/గ్యారంటర్‌లకు** నోటీసు ఇచ్చేదేమంటే, దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ అనగా ఐడిబిఐ బ్యాంకుకు తాకట్టుపెట్టబడినది/ఛార్జి చేయబడినది మరియు ఐడిబిఐ బ్యాంకు యొక్క అధీకృత అధికారి (ఏఓ) సెక్యూర్డ్ క్రెడిటార్ చేత **(ఆగస్టు 28, 2024న)** భౌతిక స్వాధీనం చేసుకోబడినది మరియు **రూ. 24,44,73,662/- (రూపాయలు ఇరవై నాలుగు కోట్ల నలభై నాలుగు లక్షల డెబ్బైమూడువేల ఆరువందల అరవై రెండు మాత్రమే)** (**జూన్ 04, 2024**నాటికి గల బకాయిలు మరియు దానిపై జూన్ 05, 2024 నుంచి వర్తించు ఖర్చులు, ఛార్జీలు మరియు అదనపు వడ్డీలు సహా) **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్‌కు** గల బకాయా సొమ్మును రాబట్టుకొనేందుకుగానూ **"ఎక్కడ ఏది ఎలా ఉన్నదో అక్కడ అది అలాగే" "పునర్వ్యమర్శకు తావులేని"** ప్రాతిపదికన **మార్చి 10, 2026న** విక్రయించబడును.

ఇ-వేలం తేది, రిజర్వు ధర మరియు ధరావతులు దిగువ విధంగా ఉన్నవి.

వేలం తేది మరియు సమయం	మార్చి 10, 2026 మ. 12.00 గం. నుంచి మ.1.00 గం.	
బిడ్‌లను దాఖలు చేయు ఆఖరి తేది	మార్చి 09, 2026.	
తాకట్టుంచిన ఆస్తి సంక్షిప్త వివరణ	**రిజర్వు ధర (రూ.)**	**ధరావతు (రూ)**
ఆస్తి-I & II లు శ్రీ కనుమూరి కాశీరాజు పేరిట డాక్యుమెంట్ నం.10712/2010 తేది 22.11.2010 ద్వారా మరియు శ్రీ పోలిశెట్టి ఉమామహేశ్వరరావు పేరిట డాక్యుమెంట్ నం.10761/2010 తేది 24.11.2010 ద్వారా గలవు.	7,59,07,000/-	75,90,700/-

స్థిరాస్తుల వివరమైన వివరణ కింద ఇవ్వబడింది

ఆస్తి -I & II లు శ్రీ పోలిశెట్టి ఉమామహేశ్వరరావు పేరిట డాక్యుమెంట్ నం.10761/2010 తేది 24.11.2010 ద్వారా మరియు శ్రీ కనుమూరి కాశీరాజు పేరిట డాక్యుమెంట్ నం.10712/2010 తేది 22.11.2010 ద్వారా గలవు. ఐనోల్ గ్రామం, పటాన్‌చెరువు మండలం, మెదక్ జిల్లా, వేదాత్రేయ నిలయం లే ఆవుట్‌లోని (మొత్తం 25 ప్లాట్లు)గా దిగువ పట్టికలో తెలుపబడిన వివిధ రకాల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం.

సేల్‌డీడ్	10761/2010		10712/2010	
సర్వే నం.	119/ఇ, 119/రు, 119/ఉ, 119/ఈ, 119/ఆ & 120/అ (ఎస్ఆర్‌ఓ సంగారెడ్డి)		125/2/ఆ, 126/అ, 119/ఈ, 119/రు, 119/ఉ, 119/ఇ & 119/ఆ (ఎస్ఆర్‌ఓ సంగారెడ్డి)	
విస్తీర్ణం (చ.గజాలు)	3483.92 (2912.90 చ.మీ.లు)		3779.35 (3159.91 చ.మీ.లు)	
మొత్తం ప్లాట్లు	13		12	
డైరెక్షనులు	ప్లాటు నం.116, 117, 118 = మొత్తం 817.32 చ.గజాలకు హద్దులు.	ప్లాటు నం.136, 136/ఎ, 136/బి, 136/సి, 136/డి, 137, 137/ఎ, 137/బి, 138 మరియు 139 = మొత్తం 2660.60 చ.గజాలు. హద్దులు:	ప్లాటు నం.2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11 = మొత్తం 3246.03 చ.గజాలకు హద్దులు:	ప్లాటు నం.145 మరియు 130 = మొత్తం 533.32 చ.గజాలకు హద్దులు:
ఉత్తరం:	ప్లాటు నం.119.	33 అడుగుల వెడల్పు రోడ్డు.	ప్లాటు నం.1.	ప్లాటు నం.144 మరియు 131.
దక్షిణం:	40 అడుగుల వెడల్పు రోడ్డు.	ప్లాటు నం.140 మరియు 135.	50 అడుగుల వెడల్పు రోడ్డు.	ప్లాటు నం.146 మరియు 129.
తూర్పు:	33 అడుగుల వెడల్పు రోడ్డు.	33 అడుగుల వెడల్పు రోడ్డు.	పక్కవారి భూమి.	33 అడుగుల వెడల్పు రోడ్డు.
పడమర:	ప్లాటు నం.157 టు 159.	33 అడుగుల వెడల్పు రోడ్డు.	33 అడుగుల వెడల్పు రోడ్డు.	33 అడుగుల వెడల్పు రోడ్డు.

https://www.bankeauctionwizard.com and IDBI బ్యాంకు వెబ్‌సైట్ అనగా www.idbibank.in లో ఇవ్వబడిన లింకును దయచేసి విక్రయం తాలూకు వివరమైన నియమ నిబంధనలకు చూడండి. ఏవేని స్పష్టీకరణలకు ఆసక్తి గల పార్టీలు శ్రీ కె.బాలాజీ మేనేజర్ (సంప్ర.నం.89853 89627, ఇమెయిల్- kharasavalasa.balajee@idbi.co.in) శ్రీ ఎం.శ్రీకాంత్‌నాయుడు, మేనేజర్ (సంప్ర. నం.9703353160, ఇమెయిల్- Mahipathi.Srikanthnaidu@idbi.co.in) ను సంప్రదించండి. ఇ-వేలం సపోర్టుకై, దయచేసి కుమారి బి ఎం సుష్మిత/శ్రీమతి పూజ మొబైల్ 89519 44388/96861 96751, ఇమెయిల్: sushmita.b@antaressystems.com/pooja.m@antaressystems.com and website www.bankeauctionwizard.com.

స్థలం: రాజమహేంద్రవరం, తేది: 06.02.2026 **అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్**

వ్యర్థాలతో అనర్థాలు

కాళ్ల, న్యూస్‌టుడే: మండలం లోని దొడ్డనపూడిలో ఆక్వామెన్ పంట కాలువ చెత్తతో నిండిపోయింది. కాళ్ల పీహెచ్‌సీ వద్ద రుద్రాయ కోడులో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. జక్కరం-కోపల్లె మధ్యలో బొండాడ మురుగు కాలువ గట్టును డంపింగ్ యార్డులా మార్చేశారు. దీంతో ఆయు పర్యావరణానికి, జలు ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తమ రైతు, లయన్స్ అధ్యక్షుడ్ని సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

సేవలకు సత్కారం

ఉండి, న్యూస్‌టుడే: కలెక్టర్ చదలవాడ నాగరాణి నుంచి ఉత్తమ రైతుగా, ఉత్తమ సేవకునిగా అవార్డులు అందుకున్న భూపతిరాజు హరనాథరాజుతో పాటు గౌరవ డాక్టరేట్ అందుకున్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గాదిరాజు రంగరాజుని లయన్స్ క్లబ్ ప్రతినిధులు గురువారం ఉండిలో సత్కరించారు. ప్రజాసేవలో హరనాథరాజు, రంగరాజులు చేస్తున్న కృషిని ఎంపీటీసీ సభ్యుడు రుద్రరాజు యువరాజు, పారిశ్రామిక వేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు అభినందించారు.

అన్నీ రహదారిపైనే

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని ప్రధాన కూడలి సమీపంలో ఉన్న రోజువారీ మార్కెట్ ప్రాంతానికి వెళ్లే రహదారిలో ట్రాఫిక్ సమస్యతో జనం నిత్యం అవస్థలు పడుతున్నారు. ఆ ప్రాంతంలో వ్యాపారులు సరకులను రహదారిపై ఉంచి విక్రయిస్తుండడంతో పాటు సరుకుల లారీలు నిలిపి ఉంచి దిగుమతులు చేయడంతో సమస్య జటిలం చేస్తోంది. ఈ విషయాన్ని మేనేజర్ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా వాహనాల నిలుపుదల చర్యలు తీసుకుంటామన్నారు.

చోరీ నిందితుడి అరెస్టు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లిలో ఇటీవల వరుస చోరీలకు పాల్పడిన నిందితుడిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు.. భీమవరం మండలం దేగాపురం గ్రామానికి చెందిన ఓలేటి దుర్గా మల్లేశ్వరరావు ముదినేపల్లి జి.జంక్షన్, అలేఖ్య అపార్టుమెంటులో ద్విచక్ర వాహనం, కిరాణా దుకాణంలో చోరీలకు పాల్పడ్డాడు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించి గురువారం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ... ఎస్సై వీరభద్రరావు తెలిపారు.

దారి కాచి ఉపాధ్యాయుడిపై దాడి

ఆకివీడు, న్యూస్‌టుడే: ట్యూషన్లు చెప్పి ఇంటికి వెళ్తున్న ఉపాధ్యాయుడిని దారికాచి గాయపరిచిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. ఆకివీడుకు చెందిన గురు ట్యూషన్లు చెప్పి రాత్రి 9 గంటల సమయంలో ఇంటికి వెళ్తుండగా ముగ్గురు వీధి ప్రాంతంలో పాదుక ఆపేశారు దారికాచి దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన గురును స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఆయన గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కళాకారులు రాజారావు, నాజర్‌లకు నివాళి

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రజానాట్యమండలి వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు గరికపాటి రాజారావు, బుర్రకథ పితామహుడు 'షేక్ నాజర్' జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఎ.సీతారామప్రసాద్, కళా రంజని నాటక పరిషత్ అధ్యక్షుడు జె.శ్రీనివాస్ మాట్లాడారు. కళా రంగానికి, తెలుగు జాతికి వారు అందించిన సేవలు ఎనలేనివి అని కొనియాడారు. కన్వీనర్ సీహెచ్.రంగనాయుడు, యాదవ సంఘాధ్యక్షుడు కె.శ్రీనివాస్, మావుళ్లమ్మ దర్శకర్తల మండలి సభ్యుడు ఎ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఆరోగ్య కేంద్రంలో తనిఖీ..భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం మారుతీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో జి.గీతాబాయి గురువారం తనిఖీ చేశారు. ఓపీ నమోదులో ఆభా ఐడీ వివరాలు తెలుసుకున్నారు. ఎన్‌సీడీ 4.0 సర్వే అమలుపై ఆరా తీశారు. నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. వైద్యులు జి.సుబాష్, ఎస్.ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మావుళ్లమ్మ ఉత్సవాలకు రూ.15 లక్షలు అందజేత భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మ వార్షిక మహోత్సవాలకు రూ.15 లక్షలను దేవాదాయశాఖ తరఫున నిరుద్ది కూరగాయలు పండ్ల వర్తక సంఘానికి గురువారం అందజేశారు. నగదును ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు రాష్ట్రంలోనే ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు.

35 మంది గైర్హాజరు.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలకు 35 మంది గైర్హాజరయ్యారని డీఐఈవో జి.ప్రభాకర్ తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు మొత్తం 2567 మందికి 2532 మంది హాజరయ్యారన్నారు.

అవి ఇవి అన్నీ

రక్తదాన శిబిరం.. అజ్జమూరు (ఆకివీడు), న్యూస్‌టుడే: భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కలిదిండి వినోద్‌వర్మ పుట్టినరోజు సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. భాజపా మండల అధ్యక్షులు ముదునూరి వెంకట సూర్యనాగమణి ఆధ్వర్యంలో ఆకివీడు ఏరియా ఆసుపత్రిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, ఆకివీడు ఏఎంసీ చైర్మన్ బొల్లా వెంకట్రావు, ఏడుకొండలు, వరప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

'పథకం నిర్వీర్యానికి కుట్ర'.. పాలకోడేరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు భాజపా ప్రభుత్వం కుట్ర చేస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం ఆరోపించారు. పాత చట్టాన్ని పునరుద్ధరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం పాలకోడేరులో ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దారు ఎన్‌వీ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి శేషు ఆత్రేయ, నాయకులు మరియమ్మ, గోపాలకృష్ణ, తోట సత్యం తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ కలిగిన పార్టీ తెలుగుదేశం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: యువతపైనే దేశభవిష్యత్తు ఆధారపడి ఉందని తెదేపా పట్టణాధ్యక్షుడు మద్దుల రాము అన్నారు. భీమవరంలోని ఆ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన ఆధ్వర్యంలో నాయకుల సమావేశం జరిగింది. తెదేపా క్రమశిక్షణ కలిగిన పార్టీ అని తెలుగు యువత ఆ కీర్తిని మరింత పెంచేలా పని చేయాలని సూచించారు. వైకాపా నాయకులు అబద్ధాల ప్రచారం చేస్తూ రెచ్చగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో తెదేపా పట్టణ ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్, తెలుగు యువత పట్టణాధ్యక్షుడు గొలగాని రమేష్, చింతపల్లి బాలాజీ, చెరుకు తిరుపతిరావు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

తహసీల్దార్ రాంబాబుకు వినతిపత్రం అందిస్తున్న శ్రీనివాస్ తదితరులు

భీమవరం అర్బన్, వీరవాసరం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఇంజేటి శ్రీనివాస్, వైకుంఠరావు డిమాండ్ చేశారు. వారి ఆధ్వర్యంలో గురువారం భీమవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసీల్దార్ రావి రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. వీబీజీరామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు. వీరవాసరంలోనూ తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు.

అమరావతి సదస్సుకు నీటిసంఘాల ప్రతినిధులు

ఉండి, న్యూస్‌టుడే: అమరావతిలో జరిగిన సదస్సుకు నీటి వినియోగదారుల సంఘాల(డబ్ల్యూయూఏ), నీటి పంపిణీ సంఘాల(డీసీ) అధ్యక్షులు తరలివెళ్లారు. ఉండి డీసీ చైర్మన్ తోట పండు, ఫ్రెష్ చైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు, కోలమూరు, యండగండి నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులు యర్రా సుబ్రహ్మణ్యం, త్రినాధరాజు, జలవనరులశాఖ ఉండి సబ్ డివిజన్ పరిధిలోని డబ్ల్యూయూఏలు, డీసీ చైర్మన్లు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలకు అనుగుణంగా నీటి సంఘాల వ్యవస్థను పటిష్ఠపరిచేందుకు కృషిచేస్తామని పలువురు అధ్యక్షులు తెలిపారు.

రాళ్లు రహదారులు.. నీళ్ల కష్టాలు

17 వార్డు నివేదన

జనాభా- 4200

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో 17వ వార్డు విస్తరించింది. గునుపూడి, ఇంట్రాతులవారి వీధి, పసలపాడు వీధి, యనమల వారి వీధి తదితర ప్రాంతాలు ఇక్కడ ఉన్నాయి. పంచారామక్షేత్రాల్లో ఒకటైన గునుపూడి ఉమాసోమేశ్వర జనార్దన స్వామి ఆలయానికి వెళ్లేందుకు రహదారులు సక్రమంగా లేవు. వానొస్తే ముంపులోకి చేరే ప్రధాన ప్రాంతం ఇదే.

ప్రధాన సమస్యలు.. ● డ్రెయినుకు జెటిలేట్ లేదు. దాంతో వానాకాలంలో ముంపు బారిన పడే ప్రాంతాలు ఈ వార్డులోనే ఎక్కువగా ఉన్నాయి. ● వానాకాలంలో ముంపుతో ఉండటంతో రహదారులు గుంతలతో రాళ్లు లేచి ప్రమాదకరంగా మారాయి. ● వీధి దీపాలు సక్రమంగా వెలగవు. రాత్రివేళల్లో పలు కూడళ్లు అంధకారంలో ఉంటాయి. ● డ్రెయినుకు సకాలంలో శుభ్రం చేయడం లేదు. ● ప్రధాన వీధుల్లో పైపులైను లీకేజీలతో నీరు కలుషితమవుతుంది. కొన్నిప్రాంతాలకు నీళ్లు సరిగ్గా రావు.

రాళ్లు, గుంతలతో ఉన్న ప్రధాన రహదారి

అధికారి ఏమన్నారంటే..

వార్డులోని ప్రాంతాలను పరిశీలిస్తా. రహదారులు, తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తాం. చిన్నపాటి సమస్యలను గుర్తించి పరిష్కరిస్తాం.

-కె.రామచంద్రారెడ్డి, భీమవరం కమిషనర్

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

ప్రాంగణ ఎంపికల్లో కొలువులు

పాలకొల్లు, న్యూస్‌టుడే: స్థానిక ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో గురువారం డివీస్ లేబొరేటరీస్ ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. మొత్తం 21 మందికి రాత పరీక్షలు, ముఖాముఖి నిర్వహించగా ఎనిమిదికి కొలువులు లభించినట్లు ప్రిన్సిపల్ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. సంస్థ ప్రతినిధులు సీ హెచ్ పూర్ణప్రసాద్, శరత్ ఈ కార్యక్రమం నిర్వహించారు. కొలువు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ కేవీఆర్ నరసింహారావు అభినందించారు.

త్రిసభ్య కమిటీల పదవీకాలం పొడిగింపు

పోడూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని సహకార సంఘాల త్రిసభ్య కమిటీల పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులను కవిటం సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్పర్సన్ ఊడగ శ్రీనివాసరావుకు గురువారం కార్యదర్శి రమేశ్‌రెడ్డి అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం : 80085 74504	ఆచంట: 90631 44737
పాలకొల్లు : 80085 74510	వాసవీ పెనుగొండ: 80085 74469
పోడూరు : 90631 44741	పెనుమంట్ర: 91212 29087

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ? సిద్ధాంతం దొరబాబు వీధి స్కూల్ సమీపంలో చెత్త వేస్తున్నారు. దుర్వాసనతో పాటు గాలికి చెత్త మీదకు వస్తోంది. **- గోపాలకృష్ణ, సిద్ధాంతం**

✔ పరిశీలించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తా. **-కిశోర్‌బాబు, కార్యదర్శి, సిద్ధాంతం**

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? మారుతి నగర్‌లో రహదారి వెంబడి చెత్త వేస్తున్నారు. సిబ్బంది సక్రమంగా తొలగించడం లేదు. **-జి. బాబూరావు, నరసాపురం**

✔ చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **-పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పురపాలక సంఘం**

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు మండలం లంకలకోడేరు రాజీవ్‌కాలనీలో డ్రెయినేజీ వ్యర్థాలతో పూడిపోవడంతో మురుగు నీరు రహదారిపై నిలిచిపోతోంది. దుర్వాసన, దోమల బెడద భరించలేకపోతున్నాం. **-ఈశ్వర్, స్థానికుడు**

✔ పూడిక తీయిస్తాం. **-కె.రాజేశ్, పంచాయతీ కార్యదర్శి**

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? స్థానిక రామారావు పేటలో కొన్ని రోజులుగా పూడిక తీయక డ్రెయిన్లలో మురుగు ముందుకు సాగడం లేదు. దుర్వాసన, దోమల బెడద అధికంగా ఉంటుంది. **- చందు, స్థానికుడు**

✔ చర్యలు తీసుకుంటాం. **-లక్ష్మణ్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? కడలివారిపాలెంలో విద్యుత్తు పరివర్తకం చుట్టూ చెట్లు పెరిగి ప్రమాదకరంగా మారింది. పొదలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి. **-నాగరాజు, మొగల్తూరు.**

✔ చర్యలు చేపడతా. **-ప్రభాకరరావు, ఇన్‌ఛార్జి విద్యుత్తు ఏఈ, మొగల్తూరు**

నరసాపురం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని 216వ జాతీయ రహదారి నుంచి రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి వెళ్లే గేటు వద్ద తాగునీటి పైపులైను నుంచి శుద్ధి జలాలు లీకై వృథాగా పోతున్నాయి. **-ఏడుకొండలు, నరసాపురం**

✔ పైపులైను మరమ్మతులకు చర్యలు చేపడతా. **-ఆర్.గంగావరప్రసాద్, డీఈ, పురపాలకసంఘం, నరసాపురం**

నిబంధనలు పాటించడం తప్పనిసరి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: యువత వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు పాటించడం బాధ్యతతోపాటు వ్యక్తిగత భద్రతకు అవసరం అని నరసాపురం పట్టణ సీఐ బి.యాదగిరి అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో వాహన తనిఖీలు నిర్వహించారు. అతివేగం, పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధించారు.

వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ

మురుగు.. ఆరోగ్యం కనుమరుగు

రుస్తుంబాద, (నరసాపురం), న్యూస్‌టుడే:

పట్టణంలోని మొత్తం వార్డులు: 31	జనాభా: సుమారు 60 వేలు
ప్రజలకు సరఫరా చేస్తున్న శుద్ధిజలాలు: 9 ఎంఎల్డీ	గృహాలు, వాపార సంస్థల నుంచి వెలువడుతున్న మురుగు సుమారు 7 ఎంఎల్డీ

వేములదీవి కాలువలోకి పైపుల నుంచి వస్తున్న మురుగు

పురపాలక సంఘంలో మురుగును కాలువలు, గోదావరిలోకి విడుదల చేస్తుండటంతో జలాలు కలుషితమవుతున్నాయి. పట్టణంలోని డ్రెయిన్లను నేరుగా వేములదీవికాలువ, శేషావతారం కాలువల్లోకి కలిపారు. మాధవాయిపాలెం, పొన్నపల్లి తదితర ప్రాంతాల డ్రెయిన్లను గోదావరిలోకి అనుసంధానించారు. దీంతో పుష్కరఘాట్‌, సాగునీటి కాలువలు కలుషితమవుతున్నాయి. ప్రజలు అనారోగ్యం బారిన పడి ఇబ్బందులు పడుతున్నారు.

తాగునీరు కలుషితం: పలుచోట్ల డ్రెయిన్లలో మురుగు ప్రధాన కాలువ, వేములదీవి, శేషావతారం కాలువల్లోకి వదులుతున్నారు. లక్ష్మణేశ్వరం, తూర్పుతాళ్లు, కేపీపాలెం, మొగల్తూరు ప్రాంతాల్లోని సమగ్ర రక్షితమంచినీటి పథకాల వద్ద ఉన్న చెరువు(సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు)లను ఆయా కాలువల నుంచి నీటితో నింపుతున్నారు. ఆయా గ్రామాల్లోని తాగునీటి పథకాల పరిధిలోని పలువురు ప్రజలు ప్రాణాంతక వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. సాగునీటి కాలువల్లోకి మురుగు వదలొద్దని ప్రజలు పలు పర్యాయాలు ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు అందించినా ప్రయోజనం లేదు.

స్థల ఎంపిక ప్రక్రియలో..

పట్టణంలో మురుగు శుద్ధి చేసేందుకు ప్రభుత్వం రెండు ఎస్టీపీలను మంజూరు చేసింది. వాటి నిర్మాణానికి అవసరమైన స్థలం ఎంపిక కోసం ప్రయత్నిస్తున్నాం. అనంతరం ప్రజారోగ్య శాఖకు స్వాధీనం చేసిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. **-ఆర్.గంగావరప్రసాద్, డీఈ, పురపాలక సంఘం, నరసాపురం**

'నెయ్యి కల్తీ చేయడం మహాపాపం'

ఆచంట, న్యూస్‌టుడే: తిరుమలలో లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో కల్తీ జరగడం నిజమని, అది మహా పాపమని జనసేన నాయకులు అన్నారు. ఆచంట మండల జనసేన నాయకుల ఆధ్వర్యంలో గురువారం పెదమల్లం మాచేనమ్మ ఆలయం వద్ద భక్తులకు కరపత్రాలు పంచారు.

ఇష్టపడి చదవాలి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారని మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ జక్కం బాబ్జి అమ్మాజీ పేర్కొన్నారు. రాయల్ వశిష్ఠ క్లబ్ ఆధ్వర్యంలో నరసాపురంలోని పీచుపాలెం పురపాలక ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 'వ్యక్తిత్వ వికాసం, పరీక్షల్లో అవగాహన' అంశాలపై గురువారం నిర్వహించిన సదస్సులో వారు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పరీక్షల అట్టలు అందజేశారు. వైఎస్సీ హెచ్ఎం డైరెక్టర్ చినిమిల్లి శ్రీనివాసరావు, కౌన్సిలర్ బొమ్మిడి సూర్యకుమారి కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినికి పరీక్ష సామగ్రి అందిస్తున్న బాబ్జి అమ్మాజీ

నాడు అధ్వానం.. నేడు సుందరం

పాలకొల్లు పట్టణ పరిధి బ్రిడ్జిపేట బైపాస్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు పూల మొక్కలతో సుందరంగా కనిపిస్తున్నాయి. ఇక్కడ గతంలో పూల మొక్కల కుండీలను ఏర్పాటు చేయగా.. వైకాపా హయాంలో వాటికి చుక్క నీరు పోసిన పాపాన పోలేదు. దీంతో మొక్కలు ఎండి పోయి ఉత్తి కుండీలే మిగిలాయి. కూటమి ప్రభుత్వం రాగానే వాటిపై దృష్టి సారించి కొత్త మొక్కలు నాటి వాటికి ఎరువులు వేస్తూ, రోజూ నీరు పోస్తున్నారు. ఫలితంగా నాడు వెలవెలబోయిన కుండీలే నేడు అందమైన పూల మొక్కలతో పురప్రజలకు ఆహ్లాదాన్ని ఇస్తున్నాయి. వీటి నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పురపాలక కమిషనర్ బి.విజయసారథి తెలిపారు. **-న్యూస్‌టుడే, పాలకొల్లు మార్కెట్**

కూటమి ప్రభుత్వంతో దివ్యాంగులకు మేలు

పోడూరు, న్యూస్‌టుడే: దివ్యాంగులకు అధిక మొత్తంలో నెలనెలా పింఛను అందిస్తూ కూటమి ప్రభుత్వం ఎంతో మేలు చేస్తోందని పెనుమదం సర్పంచి తానేటి బాబూరావు అన్నారు. పెనుమదంలో గురువారం దివ్యాంగుల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు కడలి ఆంజనేయులు, వీఆర్వో రాజశేఖర్, మాజీ ఉపసర్పంచి పాటంశెట్టి నాగరాజు, ఏఎన్ఎం వెంకటలక్ష్మి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు దేవరపు వీరరాఘవులు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు 7 వరాలు ప్రకటించిన సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం గ్రామకార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వీరిని నాయకులు శాలువాతో సత్కరించి అభినందించారు.

సాయిబాబాకు పుష్పాభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణం స్వరాజ్యరామం వీధిలోని శిర్డీసాయి మందిరం 31వ వార్షికోత్సవంలో భాగంగా గురువారం ఘంటశాల బ్రహ్మాజీ, హేమవతి, కె.ఎస్.ఎన్.మూర్తి, పద్మావతి దంపతులు బాబాకు వివిధ పుష్పాలతో సహస్రనామ పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం బాబాను పల్లకిలో ఊరేగించారు. అనంతరం పంచహారతులు ఇచ్చారు. రాత్రి నరసాపురం ఆదిపరాశక్తి నృత్యనికేతనం నిర్వహించిన శిర్డీ సాయి బాబా లీలా వైభవం కూచిపూడి నృత్య ప్రదర్శన అందరినీ అలరించింది.

సంకటహర గణపతికి వెండి హారం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణం రాయిపేటలోని పుంతలో ముసలమ్మ(శీతల మాత) ఆలయంలో ధవళ వీర వెంకట సత్యనారాయణ, విజయ దంపతులు సంకటహర చతుర్థి సందర్భంగా సంకటహర గణపతికి వెండి హారం సమర్పించారు. ఆలయ అర్చకులు మంచిలి ఉమా చంద్రశేఖరరావు హారం సంప్రోక్షణ చేసి స్వామివారికి అలంకరించారు. ✦ నరసాపురం పట్టణంలోని బాల గణపతి ఆలయంతో పాటు పలు గణపతి ఆలయాల్లో మాఘమాస బహుళ చవితి సందర్భంగా సంకటహర చతుర్థి వైభవంగా నిర్వహించారు. గణపతికి పంచామృతాభిషేకాలు, సహస్రనామార్చనలు, గరిక పూజలు, అర్చనలు నిర్వహించారు.

రజతహారం అందజేసిన సత్యనారాయణ దంపతులు

వైభవంగా ఆదిలక్ష్మమ్మ జాతర

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరులో గురువారం ఆదిలక్ష్మమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన చేశారు.

లక్ష్మీగణపతి హోమం.. పెనుమంట్ర, న్యూస్‌టుడే: పెనుమంట్ర లక్ష్మీగణపతి ఆలయ వార్షికోత్సవం గురువారం కనుల పండువగా నిర్వహించారు. తొలుత ఆలయంలో భూపతిరాజు రవీంద్రరాజు, టి.విజయకుమార్, డి.శ్రీనివాసరెడ్డి, ఎం.శ్రీనివాస్ దంపతులతో స్వామివారికి అభిషేకాలు, లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు.

అదనపు నైపుణ్యంతో ఉజ్వల భవిష్యత్తు: పితాని

వాసవీ పెనుగొండ, ఆచంట, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రభుత్వం అందించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు. గురువారం స్థానిక ఎస్వీకేపీ, డాక్టర్ కేఎస్ రాజు ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరీర్ సర్వీస్(ఎన్‌సీఎస్) ఆధ్వర్యంలో ఉద్యోగ దిక్సూచి పేరుతో ఉద్యోగమేళా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు అదనపు నైపుణ్యాన్ని సంపాదించుకుని ఉజ్వల భవిష్యత్తు సొంతం చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ వైవీవీ అప్పారావు మాట్లాడుతూ ఈ ఉద్యోగ మేళాలో 1213 పోస్టులకు 604 మంది యువతీ యువకులు పోటీ పడ్డారని, 242 మంది ఎంపికైనట్లు వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో దాసి రాజు, స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి పి.లోకమాన్, సర్పంచి నక్కా శ్యామలా సోని పాల్గొన్నారు. ✦ రైతులకు సేవలందించి ఆచంట ఏఎంసీకి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఏఎంసీ పాలకవర్గానికి సూచించారు. గురువారం ఆచంట ఏఎంసీ మొదటి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీపీ సూర్యకుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

దశలవారీగా ప్రజా సమస్యల పరిష్కారం.. మార్టేరు, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ దశల వారీగా పరిష్కరిస్తామని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు. గురువారం మార్టేరులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు తగిన ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు.

పడితే గాని పట్టించుకోరా...!

ప్రభుత్వ పాఠశాల భవనంలో నిర్వహిస్తున్న నత్తారామేశ్వరం సచివాలయం వద్ద ప్రమాదకర పరిస్థితి నెలకొంది. రహదారి పక్కన నీటిని బయటకు పంపే కుండీపై వేసిన సిమెంటు ఫలకం పాడైంది. దాని నుంచి ఊచలు బయటకొచ్చాయి. సచివాలయానికి వచ్చే వారితో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వచ్చే వారంతా ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తారు. ఏమాత్రం ఆదమరిచినా అందులో కాలు పడి గాయపడే అవకాశాలున్నాయి. సచివాలయ వద్దే ఈ సమస్య ఉన్నా యంత్రాంగం పట్టించుకోకపోవడం గమనార్హం. **- న్యూస్‌టుడే, పెనుమంట్ర**

పెచ్చులు ఊడి.. ఊచలు బయటకొచ్చి

మండల కేంద్రమైన పెనుమంట్ర పంచాయతీ పరిధిలోని బ్రాహ్మణచెర్వులో ఉన్న 40 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న మంచినీటి ట్యాంకు ప్రమాదకరంగా మారుతోంది. కింద భాగంలో పిల్లర్లు పెచ్చులూడి ఊచలు బయటకొచ్చాయి. పైభాగంలో సైతం ఎక్కడికక్కడే దెబ్బతినడంతో ఏక్షణంలో ఏ జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. సరైన నిర్వహణ లేక బలహీనంగా మారుతున్న ఈ ట్యాంకు కింద భాగంలో వాల్వు జంక్షన్ నుంచి లీకవుతున్న నీటితో మరింత అధ్వానంగా మారుతోంది. ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పెనుమంట్ర**

సా..గుతున్న రహదారి పనులు

యలమంచిలి, న్యూస్‌టుడే: మండలంలోని దొడ్డిపట్ల నుంచి అడవిపాలెం వరకు రూ.20 కోట్లతో చేపట్టిన ప్రధాన రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీనికి ఆనుకుని 20 గ్రామాలకు పైగా ఉండటంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పాలకొల్లు పట్టణానికి వెళ్లాలంటే ఇతర మార్గాల్లో చుట్టుతిరిగి వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. రహదారి నిర్మాణంలో తొలుత ఒకవైపు పనులు చేసి, తర్వాత రెండో వైపు చేసుంటే కనీసం ద్విచక్ర వాహనాలకైనా అవకాశం ఉండేది. ఇవేమి లేకపోగా పనుల్లో వేగం కనిపించకపోవడం ప్రయాణికులకు ఆవేదన కలిగిస్తోంది.

అడవిపాలెంలో సీసీ రోడ్డు నిర్మాణం

కర్ర విరిగితే ప్రమాదమే

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం దగ్గులూరు తూర్పు వీధి అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఫ్యూజు బాక్సు కింద భాగం నుంచి పరివర్తకానికి వెళ్లే విద్యుత్తు తీగలు బయటకు కర్రకు కట్టి ప్రమాదకరంగా ఉన్నాయి. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. కర్ర విరిగినా అవి తగిలి ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. దీనిపై విద్యుత్తు ఏఈ ఎల్.శ్రీనివాస్‌ను సంప్రదించగా.. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రమాదకరంగా తీగలు

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : జేసీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పది విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జేసీ టి.రాహుల్‌కుమార్ రెడ్డి అన్నారు. భీమవరం పీఎస్ఎం బాలికల ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. 100రోజుల ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ప్రగతిని తెలుసుకున్నారు.

సదుపాయాలు కల్పించండి

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం రోజున శివాలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని పాలకొల్లు తహసీల్దార్ వై.దుర్గా కిశోర్ అన్నారు. పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయం, మండలంలోని శివదేవుని స్వామి ఆలయంలో శివరాత్రి కోసం చేయాల్సిన ఏర్పాట్లపై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు, వైద్య సేవలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పోలీసు, రెవెన్యూ, పురపాలక, విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ ఉండాలన్నారు. సమావేశంలో పట్టణ సీఐ కె.రజనీకుమార్, కమిషనర్ బి.విజయసారథి, ఈవో ముచ్చర్ల శ్రీనివాస్, ఆలయ ఛైర్మన్ మీసాల రాము పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పౌష్టికాహార లోపం, చరవాణులు, టీవీల వినియోగం విద్యార్థుల్లో దృష్టి లోపానికి కారణం అవుతున్నాయని పోడూరు పీహెచ్‌సీ కంటి వైద్యాధికారి పి.సునీల్‌కుమార్ అన్నారు. పాలకొల్లు పట్టణ, మండలాల్లోని పలు పాఠశాలల్లోని దృష్టిలోపం ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. పట్టణం, మండలంలోని పలు పాఠశాలల్లోని సుమారు 300 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆహ్లాదం.. ఆమడ దూరం

నిరుపయోగంగా ఫౌంటెయిన్లు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే

పాలకొల్లు పట్టణంలో పురపాలక కార్యాలయం, యడ్లబజార్, తహసీల్దార్ కార్యాలయం, లాకుల కూడలి, తదితర ప్రాంతాల్లో రూ.లక్షలు వెచ్చించి వాటర్ ఫౌంటెయిన్‌లు ఏర్పాటు చేశారు. వీటిలో ఏ ఒక్కటీ వినియోగంలో లేదు. నిత్యం పట్టణానికి పరిసర ప్రాంతాల నుంచి అనేక మంది రాకపోకలు సాగిస్తారు. పుర ప్రజలతోపాటు వీరందరికీ ఆహ్లాదం కరవవుతుంది.



✦ స్థానిక తహసీల్దార్ కార్యాలయం కూడలిలో కప్పు సాసర్ నమూనాలో రూ.5 లక్షల పురపాలక నిధులతో వాటర్ ఫౌంటెయిన్ నిర్మించారు. దీనిని కనీసం ఉపయోగించకుండానే మరమ్మతులకు గురయ్యింది.

✦ పాలకొల్లు లాకుల కూడలి నరసాపురం ప్రధాన కాలువకు ఆనుకుని సుమారు రూ.15 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెయిన్‌ను ఉపయోగించడం లేదు.

● దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. 'పట్టణ పరిధిలోని ఫౌంటెయిన్లు మరమ్మత్తులకు గురయ్యాయనే విషయాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లాం. త్వరిత గతిన మరమ్మతులు పూర్తిచేసి త్వరలో పునఃప్రారంభిస్తాం. **- బి.విజయసారథి, పురపాలక కమిషనర్**

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని నరసాపురం ఆర్డీవో దాసిరాజు సూచించారు. గురువారం ఆచంట ఉమారామలింగేశ్వర ఆలయంలో ఈ నెల 13 నుంచి 17 వరకు నిర్వహించే మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరయ్యే భక్తులకు తాగునీటి సౌకర్యం, క్యూలైన్లు, పారిశుద్ధ్యం, శాంతిభద్రతల విషయంలో ముందస్తు ప్రణాళికతో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఎంపీడీవో కృష్ణమోహన్, ఇన్‌ఛార్జి తహసీల్దార్ సోమేశ్వరరావు, ఎస్సై కె.వెంకటరమణ, ఆలయ ట్రస్టీబోర్డు ఛైర్మన్ ఎన్.గజేశ్వరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న దాసిరాజు

సమన్వయంతో ఉత్సవాలు విజయవంతం చేద్దాం.. పెనుమంట్ర, న్యూస్‌టుడే: అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని నరసాపురం ఆర్డీవో దాసిరాజు కోరారు. నత్తారామేశ్వరంలోని మహాశివరాత్రి ఉత్సవ నిర్వహణపై గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆలయ, పరిసర ప్రాంతాల్లో చెత్త తొలగింపునకు అవసరమయ్యే సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు. నిధుల సమస్య ఉంటే ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణం పారిశుద్ధ్య మెరుగుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి మద్యం అమ్మకాలు చేయకుండా చూడాలన్నారు. ఆర్టీసీ బస్సు సర్వీసులపై ఆరా తీశారు. సమావేశంలో తహసీల్దార్ రవికుమార్, ఎస్సై స్వామి, ఈవో వేణు, సర్పంచి ధర్మారెడ్డి, ఎంపీటీసీ టీఎన్‌వీ. సత్యనారాయణరెడ్డి, పెద్దలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకం పేరు మార్చు తగదు

నరసాపురం గ్రామీణ, వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పేరును వీబీజీ రామ్‌జీ పథకంగా మార్చడం తగదని సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నిరసన తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును కొనసాగించాలని, వీబీజీ రామ్‌జీ పేరును తొలగించాలని, నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కవురు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, నాయకులు పాల్గొన్నారు. ✦ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కాపాడుకుందామని, కొత్త చట్టాన్ని ఐక్యంగా అడ్డుకుందామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు పెనుగొండ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉపాధిహామీ కార్మికులు ధర్నా చేసి అనంతరం ఉప తహసీల్దార్ డి.రాజేశ్‌కు వినతిపత్రం అందించారు. వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కమిటీ సభ్యుడు షేక్ పాదుషా, నాయకులు పాల్గొన్నారు. ✦ లేబర్ కోడ్‌ల రద్దు, కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సూర్నీడి వెంకటేశ్వరరావు కోరారు. ఈ మేరకు వాసవీ పెనుగొండ వెలుగు కార్యాలయంలో సీఐటీయూ నాయకులు, వీవోఏలు సమ్మె నోటీసును సీసీ ఎస్.పార్వతికి అందించారు.

నరసాపురం: నిరసన తెలుపుతున్న సీపీఎం కార్యకర్తలు, నాయకులు

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

మార్టేరు, ఆచంట, న్యూస్‌టుడే: మండలంలో గురువారం విద్యుత్తు సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెనుగొండ-మార్టేరు మధ్య ఉన్న 33 కేవీ లైనులో కండెన్సర్ తెగిపోవడంతో ఈ సమస్య ఏర్పడింది. దీంతో పెనుమంట్ర మండలంలోని మూడు విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో గ్రామాలకు తరచూ విద్యుత్తు సరఫరా ఆగిపోయేది. గత మూడు రోజులుగా ఈ లైనులో సమస్య ఏర్పడుతున్నా యంత్రాంగం పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదు. ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత రెండు రోజులుగా అర్ధరాత్రి సమయంలో సరఫరా నిలిచిపోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు మండల పరిషత్తు సమావేశం

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశం శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బీఎస్ఎల్ మంగాకుమారి తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు.

సమగ్ర కుటుంబ సర్వేలో పారదర్శకత అవసరం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజల వాస్తవ స్థితిగతులను గుర్తించి వాటికనుగుణంగా జీవన పరిస్థితులను మెరుగుపరిచేందుకు చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో నాసరురెడ్డి అన్నారు. మండల పరిషత్తు కార్యాలయం నుంచి గురువారం నిర్వహించిన టెలికాన్ఫరెన్సు ద్వారా సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. సర్వేను ఈ నెల 25వ తేదీ లోగా పూర్తిచేయాలన్నారు.

15 మంది చోదకులకు జరిమానా

మొగల్తూరు, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని ఎస్సై జి.వాసు హెచ్చరించారు. మొగల్తూరులో 216 జాతీయ రహదారిపై ఆయన గురువారం వాహన తనిఖీ చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరు చోదకులపై కేసులు నమోదు చేశారు. సరైన పత్రాలు లేని 15 మంది చోదకులకు రూ.2275 అపరాధ రుసుము విధించామని ఎస్సై తెలిపారు.

మల్లికార్జునుడికి సుందర కోవెల

పాలకోడేరు, న్యూస్‌టుడే: గొరగనమూడిలో దాతలు, భక్తుల సహకారంతో నిర్మించిన మల్లికార్జునస్వామి, భ్రమరాంబికాదేవి ఆలయం విశేషంగా ఆకట్టుకుంటోంది. గతంలో ఇక్కడ ఉన్న పాత ఆలయాన్ని తొలగించి సుమారు రూ.కోటి వ్యయంతో నిర్మించారు. ఆలయానికి అనుబంధంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, కాల భైరవుడి ఆలయాలను కూడా నిర్మించారు. ఈ నెల 25న ఆలయ ప్రతిష్ఠాపన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం

•తాడేపల్లిగూడెం •తణుకు

మల్లికార్జునుడికి సుందర కోవెల

పాలకోడేరు, న్యూస్‌టుడే: గొరగనమూడిలో దాతలు, భక్తుల సహకారంతో నిర్మించిన మల్లికార్జునస్వామి, భ్రమరాంబికాదేవి ఆలయం విశేషంగా ఆకట్టుకుంటోంది. గతంలో ఇక్కడ ఉన్న పాత ఆలయాన్ని తొలగించి సుమారు రూ.కోటి వ్యయంతో నిర్మించారు. ఆలయానికి అనుబంధంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, కాల భైరవుడి ఆలయాలను కూడా నిర్మించారు. ఈ నెల 25న ఆలయ ప్రతిష్ఠాపన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

నూతనంగా నిర్మించిన శివాలయం

మెగా వైద్య శిబిరం

అప్పారావుపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఏలూరు ఆశ్రం ఆసుపత్రి సౌజన్యంతో తాడేపల్లిగూడెం మానవత ఆధ్వర్యంలో అప్పారావుపేటలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 140 మందికి క్యాన్సర్, స్త్రీల సంబంధిత వ్యాధులు, కంటి, ఎముకలు, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలకు సిఫార్సు చేశారు. ప్రముఖ వైద్యులు చిట్టాల సురేంద్రకుమార్, చిట్టాల పద్మిని, ఆశ్రం వైద్యులు, మానవత ఛైర్మన్ పైడికొండల సింధు, అధ్యక్షుడు జవ్వాది సాయి రాజేంద్ర, మాజీ సర్పంచి కొండపల్లి నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మందులు అందజేస్తున్న సింధు తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99498 53114
తణుకు	85558 50651
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం సాలిపేట పురపాలక వాణిజ్య సముదాయం ఎదురు రోడ్డులో చెత్త పేరుకుపోయింది. **- విక్రమ్, స్థానికుడు**
✔ చెత్త తొలగింపజేస్తాం. **- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
? తాడేపల్లిగూడెం గాంధీబొమ్మ సెంటరులో కుళాయి నీరు రాక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. **- సత్యనారాయణ, స్థానికుడు**
✔ నీరు సమృద్ధిగా అందేలా మరమ్మతులు చేయిస్తాం. **- వెంకటేశ్వరరావు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్**
అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ? అత్తిలి మండలం మంచిలి గ్రామం రహదారికి ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డు వద్ద చెత్తకు రాత్రి సమయాల్లో నిప్పుపెడుతున్నారు. దట్టమైన పొగతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **- రామారావు**
✔ చర్యలు తీసుకుంటాం. **- ప్రసాద్ కార్యదర్శి, మంచిలి**

హాజరు మమ.. అవగాహన భ్రమ

క్షేత్రస్థాయిలో కానరాని అధికారులు
మొక్కుబడిగా పొలం పిలుస్తోంది..

తణుకు, న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం క్షేత్రస్థాయిలో మొక్కుబడిగా సాగుతోంది. వ్యవసాయ లాభసాటిగా మార్చి రైతును మహారాజుగా నిలపాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యం క్షేత్రస్థాయిలో నీరుగారుతోంది. ఈ కార్యక్రమం ద్వారా రైతుకు సమగ్ర సమాచారం అందడం లేదని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, జలవనరులు, మత్స్య, వ్యవసాయ మార్కెటింగ్, విద్యుత్తు, సెరీకల్చర్ శాఖల అధికారులతోపాటు రైతు మిత్ర సంఘాలు, భూసార పరీక్షల సిబ్బంది హాజరై సూచనలు, సలహాలు, ముందస్తు ప్రణాళికలు, ప్రభుత్వం అందించే పథకాల గురించి రైతులకు తెలియజేయాలి. కానీ వ్యవసాయ శాఖ అధికారులు తప్ప మిగిలిన వారెవరూ ఈ కార్యక్రమం వైపు కన్నెత్తి చూడటం లేదని కర్షకులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సైతం మమ అనిపిస్తున్నారని వారు వాపోతున్నారు.

వారంలో రెండు రోజులు.. ప్రతి మంగళ, బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాలు చొప్పున ప్రతి నెలలో సుమారు 18 నుంచి 20 గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించాలి. ప్రస్తుతం రబీ సీజన్‌లో కొనసాగుతున్న కార్యక్రమాలకు వ్యవసాయ అధికారులు మాత్రమే హాజరుకావడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నెలలో కనీసం నాలుగైదు రోజులైనా మిగిలిన శాఖాధికారులు హాజరవ్వాలని కోరుతున్నారు.

లక్ష్యానికి దూరంగా.. సదస్సుల్లో సాగు ఖర్చులు తగ్గించుకోవడం, దిగుబడుల పెంపు, తెగుళ్ల నివారణ, తదితరాలపై అవసరమైన సూచనలు చేయాలి. గిట్టుబాటు ధరలు ఉండేలా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి. కౌలు రైతుల విషయంలో మరింత శ్రద్ధ వహించాలి. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టు (ఏపీఎంఐపీ) ద్వారా రాయితీపై అందించే బిందు, తుంపర సేద్యం పరికరాలపై అవగాహన కల్పించాల్సి ఉన్నా అధికారుల ఆచూకీ మాత్రం ఉండడం లేదు.

ఇదీ పరిస్థితి.. తణుకు నియోజకవర్గంలో పట్టణంతోపాటు, తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాలకు సంబంధించి సుమారు 39,000 ఎకరాల్లో 19,200 మంది రైతులు వరి సాగు చేస్తున్నారు. దీనితోడు మరికొంత మంది రైతులు అరటి, జామ, కూరగాయలు, వివిధ రకాల పండ్లు తదితర పంటలు సాగు చేస్తున్నారు. అయితే ఏ గ్రామంలో పొలం పిలుస్తోంది నిర్వహిస్తున్నారనే సమాచారం రైతులకు అందడంలేదు. వారంతా పనులకు వెళ్లిపోయిన తర్వాత వ్యవసాయ అధికారులు గ్రామాలకు వెళ్లి అటుగా వచ్చిపోయే రైతులను కూర్చోబెట్టి మమ అనిపిస్తున్నారని అన్నదాతలు చెబుతున్నారు.

విద్యార్థినితో మాట్లాడుతున్న జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పది విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం భీమవరం పీఎస్‌ఎం బాలికల ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. 100 రోజుల ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ప్రగతిని తెలుసుకున్నారు.

తహసీల్దారుకు వినతిపత్రం సమర్పిస్తున్న నాగేశ్వరరావు

వీబీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే వీబీ జీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు కోరారు. కొత్తగా ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ రూరల్ తాడేపల్లిగూడెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం కార్యకర్తలు, నాయకులు ధర్నా చేసి తహసీల్దారు ఎం.సునీల్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి విడనాడి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జవ్వాది శ్రీను, రామకృష్ణ, మడక రాజు, యాకోబు దేవి, బుద్ధాల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదుకు 20 ఆఖరు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ-పంట నమోదుకు ఈ నెల 20వ తేదీతో గడువు ముగుస్తుందని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.కె.హబీబ్ బాషా తెలిపారు. 'పొలం పిలుస్తోంది'లో భాగంగా ఎనికేపల్లిలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అన్నదాతలతో కలిసి వరి చేలను పరిశీలించారు. ఈ-పంట నమోదు చేయకుంటే ప్రభుత్వ పథకాల లబ్ధి అందదని ఆయన స్పష్టం చేశారు. ఏడీఏ ఉషారాజకుమారి, మండల వ్యవసాయాధికారి ఇంగర్ ఆశీర్వాదం, రైతులు పాల్గొన్నారు.

హిందూ ధర్మాన్ని కాపాడటం మనందరి బాధ్యత

గణేష్‌నగర్, కుంచనపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ప్రపంచ దేశాల్లో ఎంతో పవిత్రంగా భావించే హిందూ ధర్మాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. కుంచనపల్లి ద్వారకానగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కుటుంబ సమేతంగా నాయకులతో కలిసి ఆయన గురువారం స్వామిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి సింహవాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ ధర్మం గొప్పదనాన్ని ప్రచారం చేయాలన్నారు. ఇతర మతాల్లో ఉన్న నిబద్ధత హిందూ మతంలో కనిపించడం లేదన్నారు. అనంతరం శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు కుమారుడి వివాహానికి హాజరయ్యారు. బుధవారం రాత్రి శాప్ ఛైర్మన్ రవి నాయుడుతో కలిసి ఇండోర్ స్టేడియం అభివృద్ధి పనులను పరిశీలించారు. భాజపా పట్టణ శాఖ అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

స్వామివారి ఊరేగింపులో ఎమ్మెల్యే శ్రీనివాస్, కుటుంబ సభ్యులు, నాయకులు

సమస్యల పరిష్కారానికి సమష్టిగా పని చేయాలి

తణుకు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. కూటమి పార్టీల సమన్వయంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. జనసేన పార్టీ పశ్చిమ జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు అధ్యక్షతన గురువారం స్థానిక వీకే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన జనసేన నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులకు అందిస్తున్నట్లు, సంక్షేమాన్ని కూటమి పార్టీల నాయకుల సమన్వయంతో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తెదేపా, భాజపా శ్రేణులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ

అర్బన్ రీ సర్వే పైలట్ ప్రాజెక్టుగా గూడెం పురపాలిక

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అర్బన్ రీ సర్వే కార్యక్రమానికి పైలట్ ప్రాజెక్టుగా తాడేపల్లిగూడెం పురపాలక సంఘాన్ని ఎంపిక చేసినట్లు తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు తెలిపారు. గురువారం తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో సచివాలయం కార్యదర్శులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ల్యాండ్ రికార్డులు, ఓనర్‌షిప్ రికార్డులు పూర్తి చేయాలని ఆదేశించారు. సోమవారం నుంచి సచివాలయం, మున్సిపల్ సిబ్బంది ప్రతి ఇంటికి వస్తారని.. ఈ సందర్భంగా ఆస్తి యజమానులు సంబంధిత దస్తావేజులు, ఆధార్ కార్డుల నకళ్లు, పాస్‌పోర్టు సైజు ఫొటోలు ఇవ్వాలన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది ఆస్తికి సంబంధించిన ఫొటో తీసుకొని డిజిటలైజేషన్ చేస్తారన్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రత్యేక సంఖ్యతో కూడిన ఆస్తి పత్రం ఇస్తారని కమిషనర్ వివరించారు. మున్సిపాలిటీని ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో దీన్ని చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాము.. నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామన్నారు. సహాయ కమిషనర్ జి.సీతారాం, మేనేజర్ రవి సుధాకర్, రెవెన్యూ అధికారి ప్రసాద్, స్వర్ణ వార్డు మేనేజర్ నాగరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు

ఏకీకృత కుటుంబ సర్వే పరిశీలన.. తాడేపల్లిగూడెం పురపాలక సంఘంలోని 1, 2, 3, 4, 33, 34, 35 వార్డుల్లో కొనసాగుతున్న ఏకీకృత కుటుంబ సర్వేను మున్సిపల్ కమిషనర్ గురువారం పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వే ప్రాజెక్టు పూర్తి చేయడానికి సచివాలయం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ఉదయం 6 గంటల నుంచే పని మొదలు పెడుతున్నారని ప్రజలు వారికి సహకరించాలని కోరారు.

'లేబర్ కోడ్స్ రద్దు చేయండి'

తణుకు, న్యూస్‌టుడే: కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్పొరేట్, పెట్టుబడిదారులకు అనుకూలంగా ప్రధాని మోదీ వ్యవహరిస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆక్వామరైన్ టెక్నాలజీ కార్మిక సంఘ కార్యాలయంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, ఎంప్లాయీస్ యూనియన్ల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దు చేసి పాత చట్టాలను యథాతథంగా అమలు చేయాలని కోరుతూ ఈ నెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అధ్వానంగా పుంత మార్గం

రేలంగి శివారు ప్రాంతమైన బొజ్జరాజపాలెం చేరే పుంత మార్గం గోతులు పడి అధ్వానంగా తయారైంది. వర్షాకాలంలో వ్యవసాయోత్పత్తులు తరలించడానికి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు మూడు కిలోమీటర్ల నిడివి కలిగిన ఈ మార్గాన్ని అభివృద్ధి చేస్తే రేలంగి నుంచి అత్తిలి వెళ్లే ఆర్అండ్‌బీ ప్రధాన రహదారిలో వాహనాల రద్దీ తగ్గుతుంది. దీంతోపాటు విద్యార్థులు పుంత మార్గంలో క్షేమంగా ఇంటికి చేరగలుగుతారని చెబుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి చక్రధరరావు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా రహదారి అభివృద్ధికి ప్రతిపాదనలు పంపించామని.. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, ఇరగవరం**

ఆదమరిస్తే అంతే..

జువ్వలపాలెం నుంచి కుంచనపల్లి గ్రామంలోకి ప్రవేశించాలంటే ఏలూరు కాలువపై ఉన్న ఏకైక వంతెన ఒక్కటే మార్గం. మరమ్మతులు చేయకపోవడంతో రెయిలింగ్ రెండు చోట్ల దెబ్బతింది. ద్విచక్ర వాహనదారులు ఈ వంతెనపై వెళ్లేటప్పుడు ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా కాలువలోకి పడిపోవడం ఖాయం. రాత్రి సమయాల్లో నడిచి వెళ్లాలంటే పాదచారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రెయిలింగ్‌ను బాగు చేయించాలని కుంచనపల్లి, జువ్వలపాలెం గ్రామస్థులు, వాహన చోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం అర్బన్**

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మారంపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలంలోని మారంపల్లి జిల్లా పరిషత్తు ఓరియంటల్(సంస్కృత) ఉన్నత పాఠశాలలో 1997-98 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ తమ కుటుంబ సభ్యులతో పాటు వచ్చి పరస్పరం ఆత్మీయంగా పలకరించుకున్నారు. ముందుగా వారు తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు

తణుకు, న్యూస్‌టుడే: సంకటహర చతుర్థి సందర్భంగా పట్టణంలోని రాష్ట్రపతి రోడ్డులోని వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో గురువారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకాల అనంతరం స్వామిని పూలు, తులసిదళాలతో, సాయంత్రం రుద్రాక్షలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ట్రస్టీ కొమ్మిరెడ్డి సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

స్వామికి రుద్రాక్షల అలంకరణ

సర్కారు పాఠశాలల్లో మెరుగైన బోధన

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతోందని ఏలూరు డీవైఈవో నిమ్మగడ్డ రవీంద్ర భారతి అన్నారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో యూటీఎఫ్ ఆధ్వర్యాన 'ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం.. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుదాం' గోడపత్రాలను గురువారం ఆమె ఆవిష్కరించారు. ఎంఈవో-2 సాయిబాబా, యూటీఎఫ్ గౌరవాధ్యక్షుడు శీతాల సత్యనారాయణ, అధ్యక్ష, కార్యదర్శులు జోగినాయుడు, రాంబాబు పాల్గొన్నారు.

కొట్లాట కేసులో నిందితులకు జరిమానా

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కొట్లాట కేసులో తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురానికి చెందిన రాటాల సత్యనారాయణ, రాటాల వీర వెంకట మణికంఠ దర్గవరప్రసాద్, రాటాల వెంకట దుర్గారావు, రాటాల నారాయణస్వామికి రూ.44 వేలు జరిమానా విధిస్తూ 2వ అదనపు జ్యుడిషియల్ ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి అన్నామణి గురువారం తీర్పునిచ్చారని గ్రామీణ ఎస్సై జేవీఎన్ ప్రసాద్ తెలిపారు. 2021లో గ్రామంలో ఇరు వర్గాలవారు పరస్పరం దాడులకు పాల్పడి కొట్టుకున్నారు. బాధితుడు అడ్డాల సూర్యచంద్రరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు గురువారం తుది విచారణకు రాగా న్యాయమూర్తి అన్నామణి పైవిధంగా తీర్పు చెప్పారని ఎస్సై తెలిపారు.

కాలువలో మహిళ మృతదేహం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలం గుమ్మంపాడు లాకుల వద్ద కాలువలో చామన ఛాయ రంగు, 4.5 అడుగుల ఎత్తు గల మహిళ (సుమారు 65 ఏళ్లు) మృతదేహాన్ని గురువారం సాయంత్రం పోలీసులు గుర్తించారు. ఆమె ఎరుపురంగు చీర ధరించి ఉన్నారని తెలిపారు. గుమ్మంపాడు, బల్లిపాడు, మండపాకకు చెందిన వారు మృతదేహాన్ని గుర్తిస్తే పోలీసులను సంప్రదించాలన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎస్సై శ్రీనివాసు తెలిపారు.

రూ.5 లక్షల విలువ చేసే చౌక బియ్యం స్వాధీనం

తణుకు, న్యూస్‌టుడే: అక్రమంగా చౌక బియ్యం తరలిస్తున్న వాహనాన్ని విజిలెన్స్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. తణుకు పట్టణానికి చెందిన కొల్లి బాబు అనే వ్యక్తి గురువారం సాయంత్రం వాహనంలో ఐదు టన్నుల బియ్యం తరలిస్తుండగా హౌసింగ్ బోర్డు కాలనీలో పట్టుకున్నారు. వాటిని ఎక్కడి నుంచి తెస్తున్నారు? ఎక్కడికి తీసుకెళ్తున్నారని ఆరా తీయగా అదే కాలనీలో స్థానికంగా ఓ ఇంట్లో నిల్వ ఉంచిన మరో 7.363 టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 12,363 కిలోల బియ్యంతో పాటు, వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకొని 6ఏ కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఎస్సై నాగరాజు తెలిపారు. బియ్యం విలువ రూ.4,94,520 ఉంటుందన్నారు. ఆయా ప్రాంతాల్లో బియ్యాన్ని సేకరించి పెద్ద మొత్తంలో తూర్పుగోదావరి జిల్లాకు, కోళ్లఫారాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో పౌర సరఫరాల డీటీ శ్రీదేవి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బియ్యం స్వాధీనం చేసుకున్న అధికారులు

సమ్మెకు సీపీఎం సంపూర్ణ మద్దతు

తణుకు, న్యూస్‌టుడే: కార్మికులకు నష్టం చేసే ఉపాధి హామీ చట్టంలోని మార్పులను, లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి పాత చట్టాలు అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పీవీ.ప్రతాప్ కోరారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ అశోక్ వర్మకు వినతిపత్రం అందజేశారు. ప్రతాప్, పట్టణ కార్యదర్శి ఎ.అజయకుమారి మాట్లాడుతూ గ్రామీణ కార్మికులకు ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకానికి మార్పులు పేరుతో పేదలకు దూరం చేయడం సిగ్గు చేటన్నారు. ఏడాదిలో 100రోజుల ఉపాధి గ్యారంటీ ఉండేదని.. ఇప్పుడు అది లేకుండా చేశారన్నారు. కామన మునిస్వామి, గుబ్బల గోపి, కె.నాగరత్నం, అంబటి రామకృష్ణ పాల్గొన్నారు.

సిపాయిపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఈ నెల 12న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు సిపాయిపేటలోని సంఘ భవనంలో గురువారం సమితి సమావేశం నిర్వహించారు. మండల పర్తి హరీశ్, కె.లక్ష్మీనారాయణ, కళింగ లక్ష్మణరావు పాల్గొన్నారు.

14, 15 తేదీల్లో ఇస్లాం ధార్మిక రాష్ట్ర మహాసభ

ప్రత్తిపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఈ నెల 14, 15 తేదీల్లో ఇస్లాం ధార్మిక రాష్ట్ర మహాసభను పెంటపాడు మండలం ప్రత్తిపాడులోని ఎన్‌కే గ్రౌండ్స్‌లో నిర్వహిస్తామని ముస్లిం పెద్ద, తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ బాజీ తెలిపారు. ముందుగా ఏర్పాట్లను ముస్లిం పెద్దలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా నిర్వహించే ఈ మహాసభలో ఖురాన్ మార్గదర్శకాలు, నేటి యువత మత్తుపదార్థాలు, చెడు వ్యసనాలకు లోనవకుండా ఉండేందుకు మత పెద్దలు అవగాహన కల్పిస్తారని వివరించారు. వక్తలుగా మెస్సాన్ ఫరూక్, ముక్తి అస్లాం(బెంగళూరు), తయ్యబ్(గుంటూరు) పాల్గొని ఇస్లాం సారాంశాన్ని వివరిస్తారని తెలిపారు.

క్రమశిక్షణతో చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణత

ఇరగవరం, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చని మండల విద్యాశాఖాధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. తూర్పు విప్పర్రులో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను గురువారం ఆయన పరిశీలించారు. పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో విద్యార్థులు ప్రత్యేక తరగతులకు గైర్హాజరు కావద్దని సూచించారు.

CHANGE OF NAME
I, MARAPATLA MERI KUMARI (New Name) previously called as MARAPATLA MANGA (Old Name), W/o Srikanth, Resident of D No.3-41, Patha Peta, Padala, Tadepalligudem, West Godavari District, A.P-534102. I Have changed my name as MARAPATLA MANGA (OLD NAME) Hereafter my name is known as MARAPATLA MERI KUMARI (NEW NAME), Today onwards Use my New Name for all further Transactions.

పేదింటి బిడ్డలు.. ఫెన్సింగ్‌లో మెరికలు

ప్రతిభ చాటుతున్న తూర్పు విప్పర్రు పాఠశాల విద్యార్థులు

ఇరగవరం, న్యూస్‌టుడే: తూర్పు విప్పర్రు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఫెన్సింగ్ (కత్తిసాము)లో రాణిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకత చాటుకుంటున్నారు. ఆత్మరక్షణ, ఏకాగ్రతకు దోహదపడే క్రీడ కావడంతో బాలికలు కూడా ఆసక్తి చూపుతూ రాష్ట్రస్థాయి పోటీలకు సైతం అర్హత సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఉషశ్రీ, పీఈటీ సుమలత ప్రత్యేక దృష్టి సారించడంతో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి తమ కలలు సాకారం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు ఈ పేదింటి బిడ్డలు.



లక్ష్యం ఎంబీబీఎస్

నా పేరు కానూరి ఉమాశ్రీ దుర్గ. 7వ తరగతి చదువుతున్నా. తండ్రి శ్రీనివాస్ వ్యాన్ డ్రైవర్. ఫెన్సింగ్‌లో అండర్ -17 విభాగంలో ఫాయిల్ టీమ్ ఈవెంట్‌లో రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించా. ఖోఖోలోనూ రాణిస్తున్నా. భవిష్యత్తులో డాక్టర్ కావాలన్నది నా లక్ష్యం.

పోలీసు అధికారి కావాలని

నా పేరు సబ్బితి రోహిత్. 7వ తరగతి. తండ్రి నాగరాజు పెట్రోల్ బంకులో పని చేస్తారు. ఫెన్సింగ్‌లో అండర్ -14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో మూడో స్థానంలో నిలిచా. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీల్లో కూడా రాణిస్తున్నా. పోలీసు శాఖలో ఉద్యోగం సాధిస్తా.

ఖోఖో..అథ్లెటిక్స్‌లోనూ..

నా పేరు రాయుడు శ్రీదివ్య. 8వ తరగతి చదువుతున్నా. తండ్రి దుర్గారావు కూలిపని చేస్తారు. ఫెన్సింగ్ పోటీల్లో అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. ఖోఖో, అథ్లెటిక్స్‌లో కూడా రాణిస్తున్నా. పోలీసు అధికారి కావాలన్నది నా లక్ష్యం.

ఉన్నత ఉద్యోగం సాధిస్తా

నా పేరు పోలినాటి మహాదుర్గా వీరవేణి. 8వ తరగతి చదువుతున్నా. తండ్రి వెంకట కృష్ణ కూలి పని చేస్తారు. ఫెన్సింగ్‌లో అండర్ -17 విభాగంలో ఫాయిల్ టీమ్ ఈవెంట్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. త్రోబాల్, ఖోఖో, అథ్లెటిక్స్‌లో రాణిస్తున్నాను. బాగా చదువుకొని క్రీడా కోటాలో ఉన్నత ఉద్యోగం సాధించడమే నా ఆశయం.

సమన్వయంతో పని చేద్దాం

గణపవరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ అర్ధవరం రాము అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి మహేశ్ కోరారు. పాసు పుస్తకాల్లో తప్పులను త్వరలోనే సరిచేస్తామని తహసీల్దార్ అప్పారావు హామీ ఇచ్చారు. వాకపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సర్పంచి ఆదిమూలం శ్రీనివాసరావు కోరారు. నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు చర్యలు చేపట్టామని ఏఈ పరమేశ్వరరావు పేర్కొన్నారు. అసంపూర్తిగా వెల్‌నెస్ కేంద్రాలు పూర్తి చేస్తామని, రూ.4.25 కోట్లతో సీసీ రోడ్లు నిర్మిస్తామని పీఆర్ జేఈ దుర్గాప్రసాద్ చెప్పారు.

దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ బైరాగి మఠం (కస్పా పెంటపాడు గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా.)
సీల్డ్ టెండర్ ప్రకటన
పశ్చిమగోదావరి జిల్లా, పెంటపాడు మండలం కస్పా పెంటపాడు గ్రామంలో ఉన్న శ్రీ బైరాగి మఠం నందు ఉగాది నుండి శ్రీరామ నవమి అనగా ది (19.03.2026 నుండి 30.03.2026) వరకు లైటింగ్ మరియు షామియానా వేయుటకు సీల్డ్ టెండర్లు కోరడమైనది.

క్ర.నెం	పని వివరములు	ధరావత్తు	టెండర్ షెడ్యూల్	కాలము
01	లైటింగ్ వేయుట మరియు క్లాత్ డెకరేషన్ చేయుట	10,000/-	1,000/-	19.03.2026 నుండి 30.03.2026 వరకు
02	షామియానా మరియు వంట సామాగ్రి వీఐపీ కుర్చీలు సాదా కుర్చీలు సప్లై చేయుట	5,000/-	500/-	26.03.2026 నుండి 30.03.2026 వరకు

1. టెండర్లు హిందువులు మాత్రమే దాఖలు చేయవలెను. 2. టెండర్స్ షెడ్యూల్ మఠం కార్యాలయంలో ది. 10.2.2026 నుండి 15.02.26 సాయంత్రం 5 గంటల వరకు విక్రయించబడును. 3. సీల్డ్ టెండర్ దాఖలు చేయు తేదీ 16.02.26 ఉదయం 10.00 గం. ల నుండి 11 గం.ల వరకు. 4. సీల్డ్ టెండర్లు ది. 16.02.2026 ఉదయం గం 11.30 ని నుండి తెరవబడును. 5. టెండర్ దాఖలు చేయువారు పైన ఉదాహరించిన ధరావత్తు సొమ్ము చెక్ / డిమాండ్ డ్రాఫ్ట్ ఫిట్ పర్సన్, శ్రీ బైరాగి మఠం వారి పేరుతో తప్పక జతపరచవలెను. ధరావత్తులు లేని టెండర్లు పరిశీలింపబడవు. 6. సీల్డ్ టెండర్ కవరుపై టెండర్ వివరము మరియు టెండర్ దారుని చిరునామా ఫోన్ నెంబర్ తో సహా వివరముగా వ్రాయవలెను. 7. వివరములు కొరకు మఠం ఆఫీసు నందు లేదా ఈ దిగువ ఫోన్ నెంబర్ ద్వారా తెలుసుకోగలరు.

సం/- బి.వి.చంద్రశేఖర్, M.Sc. B.Ed.
ఫిట్ పర్సన్, సెల్: 8639677596
తేది: 05.02.2026

(c) eenadu

ఈనాడు
వైఎస్సార్ కడప

శుక్రవారం ఫిబ్రవరి 6, 2026 5

ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలకు సిద్ధమైన సీబీఐటీ ప్రాంగణం

నేడు ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

మైదుకూరు, ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: తెలుగువారి ప్రియ పత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. ఈటీవీ.. మీటీవీ అంటూ మూడు దశాబ్దాలుగా ఈటీవీని తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @ 50, ఈటీవీ @ 30 వసంతాల వేడుకలకు ప్రొద్దుటూరు వేదికైంది. సీబీఐటీ ప్రాంగణంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. రంగురంగుల విద్యుత్‌కాంతుల మధ్య అంగరంగ వైభవంగా శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి వేడుకలు ప్రారంభం కానున్నాయి. సినీ గీతాలు, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. ప్రముఖ గాయనీ గాయకులు గీతామాధురి, రేవంత్, సాహితీ చాగంటి, పృథ్వీచంద్ర పాటలతో అలరించనున్నారు. త్రియోరీ బ్యాండ్ తమ సంగీతంతో ఉర్రూతలూగించనున్నారు. ఈటీవీ ఢీ ఫేమ్ పండు, భూమిక డ్యాన్స్‌లతో హోరెత్తించనున్నారు. బుల్లితెర ప్రముఖ సుమ యాంకర్‌గా వ్యవహరిస్తారు. అద్భుతంగా వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాసులు తప్పనిసరి. పాసుతోపాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్‌బ్యాండ్‌ను ధరించిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు ముస్తాబైన ప్రధాన వేదిక

నడిరోడ్లపై పోకిరీల్స్

◆ వాహనాలతో ప్రమాదకర పోకడలు ◆ పట్టించుకోని పోలీసు అధికారులు

విన్యాసం చేస్తున్న యువకులు

● కడప చెందిన ఓ యువకుడు వస్త్ర దుకాణంలో పనిచేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. తల్లి వద్దని వారిస్తున్నా.. ఇటీవల అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో బయటికి వెళ్లాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ కోసం స్నేహితులతో కాలేజీ సిటీ వద్ద ద్విచక్ర వాహనాలపై విన్యాసాలు చేస్తూ ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. ● ద్విచక్ర వాహనంపై విన్యాసాలు చేస్తూ కడప అలంఖాన్‌పల్లె సమీపంలో ఓ యువకుడు అదుపు తప్పి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి.

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లో లైకులు, షేర్ల కోసం కొందరు యువకులు ప్రమాదకర పోకడలు పోతున్నారు. కడపకు నాలుగు వైపులా శివారు ప్రాంతాల్లో ఉన్న రహదారులపై రీల్స్ కోసం పోకిరీ వేశాలేస్తున్నారు. ద్విచక్ర వాహనాలతో విచిత్ర విన్యాసాలు చేస్తున్నారు. మరికొందరు రింగ్ రోడ్లపై పోటీలకు తెర లేపి వేగంగా నడుపుతున్నారు. వాహనం ఎదుటి చక్రాన్ని గాలిలోకి ఎత్తి నడుపుతున్నారు. ఈ సమయంలో వెనకాల మరొకరిని కూర్చోబెట్టుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు.

ఇవీ అడ్డాలు

● కడప అలంఖాన్‌పల్లె నుంచి కమలాపురం వైపు. ● దేవుని కడప మార్గం. ● రిమ్స్, డీటీసీ సమీపం, ఊటుకూరు కూడలి నుంచి పులివెందులకు వెళ్లే రింగ్ రోడ్లు. ● పులివెందుల, చెన్నూరు వెళ్లే దారులు. రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు విన్యాసాలు ప్రదర్శిస్తున్నారు. వీరి సంఖ్య నిత్యం 150 నుంచి 200 వరకు ఉంటుందంటే అతిశయోక్తి కాదు.

సంవత్సరం	మృతులు
2022	65
2023	81
2024	90
2025	170

పోలీసులు స్పందిస్తే మేలు

కడప శివారు ప్రాంతాల్లో బైక్ స్టంట్లు, పోటీలపై పోలీసులు స్పందించాల్సి ఉంది. కొందరికి ఈ విషయం తెలిసినా అడ్డుకట్ట వేసే దిశగా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి నగరానికి నాలుగు వైపులా ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. పెట్రోలింగ్ పెంచాలి. యువకులను గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వాలి. లేకుంటే ఎన్నో కుటుంబాలకు కడుపు కోతే మిగులుతుంది.

ఆరు బార్‌లకు టెండర్లు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో ఆరు బార్లకు సంబంధించిన లాటరీ ప్రక్రియ కడప కలెక్టరేట్‌లో గురువారం ప్రశాంతంగా సాగింది. సంయుక్త కలెక్టర్ నిధి మీనా ఆధ్వర్యంలో లాటరీ తీశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. లాటరీని ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, డీఈపీవో రవికుమార్, ఏఈఎస్ వినోద్‌కుమార్ పర్యవేక్షించారు.

భూబకాసురుల బరితెగింపు

◆ చెరబట్టింది 250 ఎకరాలు ◆ వైకాపా నేతలే అక్రమార్కులు



కాశినాయన మండలం మూలపల్లె వద్ద వైకాపా నేతలు చదును చేసిన భూములు

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- కాశినాయన: తినమరిగిన వైకాపా నేతలు కూటమి ప్రభుత్వంలోనూ బరితెగిస్తున్నారు. బద్వేలు నియోజకవర్గంలో 'భూ'చోళ్ల అవతారమెత్తారు. అనుకూలురైన కొందరు రెవెన్యూ ఉద్యోగులతో కలిసి ప్రభుత్వ భూముల్లో పాగా వేస్తున్నారు. కాశినాయన మండలం మూలపల్లె వద్ద ఇలా ఇప్పటి వరకు దాదాపు 250 ఎకరాల ప్రభుత్వ భూమిని చెరబట్టారు. గత కొద్దిరోజులుగా యంత్రాలతో యథేచ్ఛగా చదును పనులు చేపట్టారు. చెట్లు తొలగించారు. చెరువులు, కుంటలను పూడ్చేశారు. ప్రజలు ఫిర్యాదు చేసినా స్థానిక రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. జిల్లా అధికారులకు వినతులు వెలువెత్తడంతో కలెక్టర్ శ్రీధర్ స్పందించారు. చర్యలకు ఆదేశించడంతో ఆర్డీవో చంద్రమోహన్ అక్కడికి గురువారం చేరుకున్నారు. దర్జాగా చదును పనులు చేస్తున్న యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. డ్రోన్ కెమెరాతో క్షుణ్నంగా సర్వే చేయించారు.

మిగులు భూమికి దొంగ పుస్తకాలు

మూలపల్లె 1 ఆర్ఎస్ఆర్ ప్రకారం మొత్తం విస్తీర్ణం 1,015 ఎకరాలు. అందులో 400 ఎకరాలు అటవీ శాఖకు సంబంధించినది. మరో 200 ఎకరాలకు పైగా పేదలకు పట్టాలు ఇచ్చారు. మిగిలిన 400 ఎకరాల భూమిపై అక్రమార్కుల కళ్లు పడ్డాయి. వీటికి గతంలో అప్పటి రెవెన్యూ అధికారుల సహకారంతో దొంగ పట్టాదారు పాసు పుస్తకాలు సృష్టించారు. ప్రతి నెలా ఈ భూమిపై పలువురు ఫిర్యాదులు చేస్తున్నా అధికారులు పట్టించుకోలేదు.

పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రమోహన్

మూడు నెలలుగా పనులు

మూలపల్లె వద్ద భూముల ఆక్రమణకు కబ్జాదారులు మూడు నెలలుగా పనులు చేస్తూనే ఉన్నారు. గంగనపల్లె, నరసనపల్లె, మూలపల్లె గ్రామ పశువులు, జీవాలు నీళ్లు తాగేందుకు ఉపయుక్తంగా ఉండే కుంటను ఆనవాళ్లు లేకుండా పూడ్చేశారు. అదేమని అడిగిన స్థానికులను బెదిరించారు. తమ అనుమతి లేనిదే సదరు భూమిలోకి ఏ అధికారీ వెళ్లకూడదంటూ హుకూం జారీ చేశారు. అక్కడ ఎవరు మట్టి తవ్వి తరలించి జేబులు నింపుకొన్నారు. ఎట్టకేలకు అధికారులు స్పందించారు. యంత్రాలను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు. ఆక్రమితదారులపై క్రిమినల్ కేసుల నమోదుకు కలెక్టర్ ఆదేశించారు.

లయ తప్పిన జిల్లా పాలన గుండె

◆ కలెక్టరేట్‌లో కానరాని సమయపాలన
◆ అంతా మా ఇష్టమన్నట్లు విధుల నిర్వహణ



జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లా పరిపాలనకు గుండె వంటిది కలెక్టరేట్. ఇక్కడి నుంచే జిల్లాకు సంబంధించిన ప్రభుత్వ శాఖల పర్యవేక్షణ కొనసాగుతుంటుంది. అటువంటి చోట పలు విభాగాలు, శాఖల్లోని కొందరు ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎప్పుడంటే అప్పుడు విధులకు వస్తారు.. వెళ్తారు. సాధారణంగా ఏ ఉద్యోగికైనా సెలవు కావాలంటే దరఖాస్తు చేసుకుంటారు. ఉన్నతాధికారుల అనుమతి తీసుకుంటారు. కడప కలెక్టరేట్‌లో మాత్రం ఇవేమీ లేవు. పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

● రాకడ పోకడ.. ఎవరికి రుకు: కడప కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో మూడు విభాగాలున్నాయి. అందులో ఏ బ్లాక్‌లో 19 శాఖలు, బీ బ్లాక్‌లో 17, సీ బ్లాక్‌లో 17 కార్యాలయాలున్నాయి. కలెక్టర్, సంయుక్త కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి కార్యాలయ ఛాంబర్లతో పాటు జీఎస్‌డబ్ల్యూఎస్ ప్రత్యేక కలెక్టర్ కార్యాలయం, టీజీపీ, పీజీఆర్ఎస్ తదితర కార్యాలయాలు ఇక్కడే ఉన్నాయి. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఎక్కువ. అయితే ఇక్కడ పనిచేసే ఉద్యోగులు కొందరు ఉదయం ఎప్పుడొస్తారో.. తిరిగి ఎన్ని గంటలకు కార్యాలయాలు వీడివెళ్తారో తెలియని పరిస్థితి. కొంతమంది విభాగాధిపతులు తీరు కూడా అలాగే ఉండటంతో పట్టించుకునే వారే కరవయ్యారు. కలెక్టర్ ఎక్కువగా క్యాంపులకు వెళ్తుండటం.. జేసీ కొత్తగా విధుల్లో చేరడంతో పర్యవేక్షణ లోపించి ఉద్యోగుల పనితీరు అస్తవ్యస్తంగా మారింది.

జేసీ పట్టించుకునేనా!

కొన్ని శాఖల ఉద్యోగులు కార్యాలయాలకు ఆదివారం సెలవుతో శుక్ర, శనివారాల్లో క్యాంపుల పేరుతో విహార యాత్రలకు వెళ్తున్నారు. సొంత పనులు చక్కదిద్దుకునే పనిలో పడ్డారు. ఈ నేపథ్యంలో సంయుక్త కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నిధి మీనా ప్రత్యేక దృష్టిసారించి పరిపాలనను గాడిన పెట్టేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సిరులొలికిస్తున్న విరులు

చామంతికి మొన్నటి వరకు ధరలు తక్కువగా పలకడంతో పెద్దగా లాభాలు రాలేదు. వారం, పది రోజులుగా గిరాకీ లభిస్తోంది. కిలోకు రూ. 160- 180 చెల్లించ డానికి వ్యాపారులు ముందుకొస్తున్నారు. ఈ 'ధర' హాసంతో అన్నదాతలు ఊరట చెందుతున్నారు. ఒంటిమిట్ట, చెంచుగారిపల్లెలో విరులతో సిరులొలుకుతున్న పూలతోటలను చిత్రంలో చూడొచ్చు. ఇక్కడి నుంచి కడప, తిరుపతి, చెన్నైకి రవాణా చేస్తున్నారు. సుమాల పరిమాణం, రంగు, నాణ్యతతో కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. - న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

స్త్రీశక్తికి కొత్తగా ఈ-బస్సులు

అనంతపురం, న్యూస్‌టుడే: స్త్రీశక్తి పథకంలో మహిళల ఉచిత ప్రయాణానికి అనుగుణంగా జూన్, జులై నెలలో ఈ-బస్సులు రాబోతున్నాయని ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూలనాగరాజు తెలిపారు. అనంతపురంలో గురువారం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా 750 కొత్త బస్సులు వస్తున్నాయన్నారు. కడప జోన్ పరిధిలోని అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలకు వీటిలో 250 కేటాయించనున్నట్లు చెప్పారు.

నర్తించిన సిరి సిరి మువ్వలు

పులివెందులలో రంగనాథస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పూల అంగళ్ల కూడలి లోని రంగనాథస్వామి వాణిజ్య సముదాయం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదిక వద్ద పలువురు చిన్నారులు నృత్యాలు చేసి అలరించారు. అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తిలకించారు. - న్యూస్‌టుడే, పులివెందుల

రైతుకు మళ్లీ ఎరువు బరువు

కమలాపురం, న్యూస్‌టుడే: ఎరువు మళ్లీ బరువెక్కింది. రబీ సీజన్ ప్రారంభమయ్యాక ధర పెరగడం రెండోసారి. బస్తాకు రూ. 50 నుంచి రూ. 250 వరకు అన్నదాతలపై అదనపు భారం పడనుంది. తద్వారా పెట్టుబడి వ్యయమూ మరింత పెరగనుంది. ఎకరాకు రూ. 1,000 నుంచి రూ. 1,200 వరకు అదనపు భారం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశీయంగా మిశ్రమ ఎరువుల తయారీకి అవసరమైన ముడి సరకు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి రావడం, అంతర్జాతీయ మార్కెట్‌లో వీటి ధరలు హెచ్చుగా ఉండటం ఈ పరిస్థితికి కారణమని అధికారులు చెబుతున్నారు. ● జిల్లాలో రబీ సీజన్‌లో సుమారు 99 వేల హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేశారు. ● సాధారణంగా ఖరీఫ్ కంటే రబీలో ఎరువుల వినియోగం ఎక్కువ. ఎకరాకు 6 నుంచి 10 బస్తాల వరకు వాడతారు. ● వరి, మొక్కజొన్న, కూరగాయలు, అరటి తదితర పంటలకు మిశ్రమ ఎరువుల వాడకం ఎక్కువ ఉంటుంది. దీంతో రైతులు ధరాఘాతాన్ని ఎదుర్కోవాల్సి వస్తోంది.

ధరల పెరుగుదల ఇలా..(రూ.లలో)

ఎరువు	రబీ ప్రారంభం	ప్రస్తుతం
14:35:14	1,950	2,150
15:15:15	1,590	1,650
20:20:0:13	1,450	1,500
16:16:16	1,600	1,675

కాకమ్మ కథలొద్దు.. పనులు చూపితే చాలు

సమీక్షిస్తున్న పథకం సంచాలకుడు షణ్ముఖ్‌కుమార్.. చిత్రంలో డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, పీఆర్ ఎస్ఈ మద్దన్న

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: డ్వామా, పంచాయతీరాజ్ సిబ్బందితో ఉపాధి హామీ, వాటర్‌షెడ్ల సంచాలకుడు(డైరెక్టర్) షణ్ముఖ్‌కుమార్ కడపలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరి పనితీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకమ్మ కథలొద్దు.. కూలీలకు పనులు చూపితే చాలన్నారు. పెండ్లిమర్రి, చింతకొమ్మదిన్నె, పోరుమామిళ్ల, కమలాపురం, వీరపునాయునిపల్లె, బద్వేలు, ఒంటిమిట్ట, వల్లూరు, కాశినాయన, కొండాపురం, అట్లూరు, రాజుపాళెం, గోపవరం, తదితర మండలాల్లో పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో పనుల కల్పన పరిస్థితి దయనీయంగా ఉందని, ఇలాంటి పరిస్థితికి కారణమెవరని ప్రశ్నించారు. కొందరు చెప్పిన మాటలకు మండి పడ్డారు. పనిచేయకుంటే సస్పెండ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సమీక్షలో డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ మద్దన్న తదితరులు పాల్గొన్నారు.

పేదలకు బిల్లుల దిగులు

కడప సచివాలయము, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కలను సాకారానికి 2014లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం కింద అర్హులకు పక్కా గృహాలు మంజూరు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చి వైకాపా ప్రభుత్వం గృహ నిర్మాణాల బిల్లులను ఉద్దేశపూర్వకంగా నిలిపేసింది. బిల్లులు విడుదల చేయకుండా ఐదేళ్ల పాటు లబ్ధిదారులకు మొండిచెయ్యి చూపింది. ఈ పరిస్థితులతో కొందరు అప్పులు చేసి నిర్మించుకోగా, మరి కొందరు పనులు నిలిపేశారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకున్న వారికి 2016 నుంచి 2019 మధ్య ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం కింద అప్పటి తెదేపా ప్రభుత్వం జిల్లాలో 2,1034 ఇళ్లు మంజూరు చేసింది. ఒక్కో ఇంటికి రూ. 2 లక్షల చొప్పున, ఎస్సీ, ఎస్టీలకు రూ. 2.50 లక్షల చొప్పున యూనిట్ విలువగా నిర్ణయించింది. జిల్లా వ్యాప్తంగా 21,034 గృహాల బిల్లులు పెండింగ్‌లో ఉండగా.. బీబీఎల్‌లో 1,751, ఎల్ఎల్ 27, ఆర్ఎల్ 835, ఆర్సీలో 9,611, మరో 4,356 ఇళ్లు పూర్తయ్యాయి. మొత్తంగా రూ. 29 కోట్ల మేర బిల్లులు చెల్లించాల్సి ఉంది. వీటి కోసం లబ్ధిదారులు నిరీక్షిస్తున్నారు.



పైపైకి వేరుసెనగ పప్పు

పది రోజుల్లో రూ. 80 పెరిగిన ధర

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ఊర్మిండి, పొడి, వివిధ రకాల వేపుళ్లు, పాకంపప్పు, ఇలా ఒకటేమిటి అనేక వంటకాలు, తినుబండారాలకు వేరుసెనగ పప్పే కీలకం. అందుకే అది వంటింటి రారాజు. అటువంటి వేరుసెనగ పప్పు ధరలు మండుతున్నాయి. సామాన్యుడి సంచిలోకి వచ్చేందుకు మొరాయిస్తున్నాయి. కావాల్సిందే అనుకుంటే జేబుకు చిల్లు పెడుతున్నాయి. కేవలం పది రోజుల్లో ఎనిమిది పదుల రూపాయల వరకు పెరిగి జనాలకు భారంగా మారాయి.

పడి పోయిన సాగు విస్తీర్ణం

సంక్రాంతి వరకు రూ. 120 ఉన్న పప్పు ధర ఇప్పుడు ఏకంగా రూ. 200లకు చేరింది. ఇంతగా పెరగడానికి పంట తక్కువ విస్తీర్ణంలో సాగు కావడం.. ఆశించిన దిగుబడులు రాకపోవడం కారణంగా చెబుతున్నారు. ఒకప్పుడు జిల్లాలో గణనీయంగా సాగు చేసేవారు. ఖరీఫ్‌లో సాగైంది కేవలం 1,377 హెక్టార్లు మాత్రమే. ప్రస్తుత రబీలోనూ 1,927 హెక్టార్లకే పరిమితమైంది. ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణంలో కేవలం 23.05 శాతం, రబీలో 37.94 శాతానికి పడిపోయింది. రెండు కార్లలో పంట సాగు చేసిన నాటి నుంచి రైతన్నను వాతావరణం దెబ్బతిస్తూనే ఉంది. ఖరీఫ్‌లో వర్షం పడకపోవడంతో పూత పట్టక అరకొర దిగుబడే దిక్కైంది. రబీలోనూ అదే పరిస్థితి. సాగు విస్తీర్ణం, దిగుబడి తగ్గడంతో కొరత ఏర్పడి ధర పైపైకి ఎగబాకింది.

ఛార్జింగా! చేద్దాం ఈ విధంగా!!

మీకోసం

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనానికి ఛార్జింగ్ పెట్టి ఓ మహిళ నిద్రించింది. సదరు వాహనం నుంచి మంటలు చెలరేగడంతో సమీపంలో ఉన్న ఆమెకూ అంటుకుని ప్రాణాలు విడిచింది. ఎర్రగుంట్లలో ఇటీవల ఈ ఘటన చోటుచేసుకుంది. ఎలక్ట్రికల్ వాహనాల బ్యాటరీలకు ఛార్జింగ్ పెట్టేటప్పుడు కాస్త జాగ్రత్త అవసరం. చాలా మంది ఛార్జింగ్ పెట్టేసి మరిచిపోతుంటారు. ఇదే ప్రమాదాలకు తావు తీస్తుందంటున్నారు నిపుణులు. కొన్ని సూచనలూ చేస్తున్నారు.

● కొన్ని ద్విచక్ర వాహనాలకు ఒకే బ్యాటరీ ఉంటుంది. మరికొన్నింటికి రెండు ఉంటాయి. ఒకే బ్యాటరీ వాహనానికి 2 గంటలు, రెండు బ్యాటరీలుంటే నాలుగు గంటలు చాలని చెబుతున్నారు. ● నీటిలో బ్యాటరీ మునగకుండా చూడాలి. లేకుంటే షార్ట్‌సర్క్యూట్ అవుతుంది. ● వేసవిలో సాధ్యమైనంత వరకు నీడలోనే నిలిపి ఉంచితే మేలు. ● ఉరుములు, మెరుపులు వచ్చేటప్పుడు ఛార్జింగ్ పెట్టరాదు.

- ఉమ్మడి కడప జిల్లాలో సుమారు 50 షోరూంలున్నాయి.
- దాదాపు 50 వేలకు పైగా విద్యుత్తు ద్విచక్ర వాహనాలు రోడ్లపై నడుస్తున్నాయి.
- సుమారు అయిదు వేల వరకు కార్లు, ఆటోలు తిరుగుతున్నాయి.
- కడప- తిరుపతి మార్గంలో పది విద్యుత్తు బస్సులు నడుస్తున్నాయి.

పశు పక్షాదులను ప్రేమిద్దాం!

● అవగాహన కల్పిస్తున్న అధికార గణం

అవగాహన కార్యక్రమం నిర్వహణలో జిల్లా అధికారులు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: పశువులు, పక్షులపై క్రూరత్వం కాకుండా ప్రేమ చూపాలంటూ పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనం బాట పట్టారు. ఊరూరా తిరుగుతూ పశుపక్ష్యాదులపై ప్రేమగా మెలగాలంటూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలతో పాటు ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని అవగాహన కల్పిస్తున్నారు.

ఏం చెబుతున్నారు.. ఏమేం చేస్తున్నారంటే!

● జంతువులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ● పెంపుడు జంతువులతో మనుషులకు సంక్రమించే వ్యాధుల గురించి వివరిస్తున్నారు. ● జంతువులు, పెంపుడు కుక్కలు, పిల్లులు వంటి వాటికి టీకాలు వేయించాలని సూచిస్తున్నారు. ● పశువులు, పక్షులకు తిండి, తాగునీరు కల్పించడంతో పాటు వాటి ఆరోగ్యాన్ని ఎలా కాపాడాలో వివరిస్తున్నారు. ● పశువుల పేడతో గోబర్ గ్యాస్ తయారీని గ్రామీణులకు తెలుపుతున్నారు. ● జిల్లా వ్యాప్తంగా ఉన్న గోశాలలను అధికారులు సందర్శించి అక్కడి పశువులకు వైద్య సేవలందించడం, ఏదేని సమస్యలుంటే పరీక్షించి చికిత్స అందిస్తున్నారు.

● కార్యక్రమానికి జనం నుంచి ముఖ్యంగా విద్యార్థుల నుంచి స్పందన బాగుందని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి శ్రీనివాసులు తెలిపారు.

కడపలో కనికట్టు పనులు

మాజీ మేయర్ హయాంలో నిర్వాకం ◆ ఇంజినీరింగ్ అధికారులపై వేటుకు సిద్ధం!

ఈనాడు, కడప- న్యూస్‌టుడే, నగరపాలక: వైకాపా ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పేరుతో కనికట్టు చేశారు. కడప నగరపాలక సంస్థలో నాసిరకం పనులు చేపట్టారు. అయినా బిల్లులు చెల్లించారు. వీటిపై వచ్చిన ఫిర్యాదులపై విజిలెన్స్ విచారణ సాగింది. సదరు నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి అందింది. దీంతో చర్యలకు ఉపక్రమించింది.

● ఇష్టారీతిన బిల్లుల చెల్లింపు: కేఎంసీ మేయర్ కొమ్మద్ది సురేష్ హయాంలో పలు తాగునీటి పథకాల నిర్మాణాలు చేపట్టారు. వీటిలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని విజిలెన్స్ నివేదిక పేర్కొంది. సీసీ పనుల్లో నాణ్యత తక్కువగా ఉన్నప్పటికీ చెక్‌మెజర్‌మెంట్లలో సరైన ప్రమాణాలు పాటించకుండా సిఫారసు చేసి బిల్లులు చెల్లించినట్లు తెలిపింది. ఈ వ్యవహారంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు నిర్ధారించింది. ఈ వ్యవహారం ఇప్పుడు అధికారుల మెడకు చుట్టుకుంటోంది.

● రాజకీయ ఒత్తిళ్లు తేవొద్దు: గతంలో నగరపాలక ఈఈగా పని చేసిన ఎన్. చెన్నకేశవరెడ్డి(ప్రస్తుతం కడప కార్పొరేషన్‌లో ఎస్ఈ)పై శాఖాపరమైన విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని, లేకుంటే చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. విచారణ సమయంలో రాజకీయంగా, ఇతరత్రా ఒత్తిళ్లు తెచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఇదే తరహాలో అప్పట్లో డీఈఈలు పి. కరీముల్లా(ఈఈ, కుడా), ఎస్. దస్తగిరి(ఈఈ, హిందూపురం), ఎం. శ్రీనివాసులు(ఈఈ, ప్రొద్దుటూరు), ఏఈ అబ్దుల్ రఫూఫ్(నంద్యాల), డి. మణిగోపాల్‌రెడ్డి (డీఈ, కడప), విశ్రాంత ఏఈ ఎం. దస్తగిరిరెడ్డి, విశ్రాంత ఈఈలు కె.ఎం. దౌలా, సి. సుబ్బరాయుడుల పైనా విచారణ చేపట్టింది. ఈ వ్యవహారం నగరపాలక సంస్థలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

జై శ్రీరంగా.. జైజై శ్రీరంగా

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని పురాతన శ్రీరంగనాథస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామిని సుందరంగా అలంకరించి గరుడ వాహనంపై కొలువుదీర్చారు. ఆలయం వద్ద నుంచి పూల అంగళ్ల కూడలి వరకు.. అక్కడి నుంచి పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామికి పూజలు చేశారు. జై శ్రీరంగా.. జైజై శ్రీరంగా అంటూ మొక్కులు తీర్చుకున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

(c) eenadu

ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకుంటేనే పథకాలు

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రనాయక్

కమలాపురం, న్యూస్‌టుడే : అన్నదాతలు 'ఫార్మర్ రిజిస్ట్రీ' నమోదు చేసుకుంటే చరవాణికి 11 అంకెల గుర్తింపు సంఖ్య వస్తుందని, దీని ద్వారానే పీఎం కిసాన్‌తో పాటు రాయితీ ఎరువులు, విత్తనాలు, పెట్టుబడి సాయం, బీమా, పంట రుణాలు తదితర పథకాలు పొందొచ్చని జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రనాయక్ అన్నారు. నమోదు చేసుకోకపోతే వాటిని లబ్ధిపొందలేరన్నారు. గురువారం స్థానిక ఏడీఏ కార్యాలయంలో ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో కలిసి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ-పంట నమోదును వెబ్‌సైట్‌లో స్వయంగా చేసుకోవచ్చని, లేదా ఆర్ఎస్‌కే సిబ్బందితో చేయించుకోవలన్నారు. చరవాణిలో ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌ను ఆధార్ సంఖ్య ద్వారా నమోదు చేసుకుంటే పొందే ప్రయోజనాల గురించి వివరించారు. శాస్త్రవేత్తలు సాయిమహేశ్వరి, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు అధికారి ప్రవీణ్, ఏరియా కోఆర్డినేటర్ డాక్టర్ అంకయ్య మాట్లాడారు.

సాఫ్ట్‌గా సత్తా

జాతీయ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు రాయలసీమ వ్యాయామ కళాశాల విద్యార్థులు సాఫ్ట్‌బాల్‌లో సత్తా చాటుతున్నారు. స్పోర్ట్స్ డైరెక్టరు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వినయ్‌కుమార్, శివ, పి.ప్రేమ్ పృధ్విరాజ్, సాయి, ధనుష్, భూలక్ష్మీ, స్రవంతి, నందిని, ఆదిలక్ష్మీ, ఉమా, ప్రవళిక శిక్షణ పొందుతున్నారు. ఆలిండియా అంతర్ విశ్వవిద్యాలయాల సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ టోర్నీకి ఎంపికయ్యారు.

సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన ఆర్పీసీఈ విద్యార్థులు

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

నా పేరు పి.స్రవంతి. ఆర్పీసీఈలో ప్రథమ బీపీఈడీ చదువుతున్నాను. మాది అనంతపురం జిల్లా కల్యాణదుర్గం. తల్లిదండ్రులు రత్నమ్మ, నారాయణస్వామిల ప్రోత్సాహంతో ఇప్పటివరకు రాష్ట్ర, జాతీయస్థాయిల్లో 15 సార్లు ఆడాను. ఆలిండియా అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపిక కావడంపై సంతోషంగా ఉంది.

ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతా

నా పేరు టి.వినయ్‌కుమార్. మాది ప్రొద్దుటూరు, ఆర్పీసీఈలో బీపీఈడీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాను. అమ్మ కళమ్మ, నాన్న గంగాద్రి రైతు. ఇప్పటి వరకు సాఫ్ట్‌బాల్‌లో రెండు సార్లు జాతీయ స్థాయిలో పాల్గొన్నాను. వైవీయూ క్రీడా మైదానంలో జరిగిన పోటీల్లో సత్తా చాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యాను. భవిష్యత్తులో పీఈటీ ఉద్యోగం సాధించి విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతాను.

దేశం తరఫున ఆడడమే ధ్యేయం

నా పేరు ఐ.శివ. ఆర్పీసీఈలో బీపీఈడీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాను. మాది అన్నమయ్య జిల్లా వద్దిపల్లె. తల్లిదండ్రులు లక్ష్మీదేవి చెంగయ్య రైతు కూలీలు. పాఠశాల స్థాయి నుంచి సాఫ్ట్‌బాల్ క్రీడ ఆడుతున్నాను. ఇప్పటి వరకు 12 సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నాను. జూనియర్, సీనియర్ విభాగాల్లో రెండు బంగారు పతకాలు సాధించాను. దేశం తరఫున పతకం సాధించాలన్నదే ధ్యేయం.

పీఈటీ ఉద్యోగమే నా ధ్యేయం

నా పేరు జె.నందిని. ఆర్పీసీఈలో ద్వితీయ సంవత్సరం బీపీఈడీ చదువుతున్నా. మాది తూర్పుగోదావరి జిల్లా పాండురంగపురం. సాఫ్ట్‌బాల్‌లో ఆలిండియా అంతర్ జిల్లాల పోటీల్లో రెండు సార్లు పాల్గొన్నాను. ఆలిండియా అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపికైనందుకు సంతోషంగా ఉంది. పీఈటీ ఉద్యోగం సాధించి విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే నా ఆశయం.

భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు

రాజంపేట: ఆహారం రుచి చూస్తున్న ఏపీ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి

నందలూరు, రాజంపేట గ్రామీణ, ఒంటిమిట్ట, సిద్దవటం : విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట, సిద్దవటం మండలంలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడీలు, చౌకదుకాణాలు గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మౌలిక వసతులు, మెనూ ప్రకారం భోజనం అందుతుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సిద్దవటంలోని పలువురు డీలర్లు చౌక దుకాణాలు మూసి వెళ్లడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎఎస్వో తారకన్నాథ్‌రెడ్డి, ఏసీడీపీవో శోభారాణి, డీటీ సౌజన్య, రమేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పీఆర్సీ కమిషన్‌కు పోస్ట్‌కార్డు ఉద్యమం

కడప ప్రధాన తపాలా కార్యాలయం వద్ద యూటీఎఫ్ నాయకులు

కడప విద్య, న్యూస్‌టుడే : పీఆర్సీ కమిషన్ నియమించి 29 శాతం మధ్యంతర భృతి వెంటనే చెల్లించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. తమ ఆర్థిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రికి పోస్టు కార్డులను యూటీఎఫ్ ఆధ్వర్యంలో పంపారు. గురువారం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో ఆ కార్డులను పోస్టు బాక్సులో వేసి వారు మాట్లాడారు. పీఆర్సీ కమిషన్‌ను నియమించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. గత పదకొండో పీఆర్సీని సైతం అప్పటి వైకాపా ప్రభుత్వం మూడున్నరేళ్ల ఆలస్యం అమలు చేయడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఉద్యోగులకు జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం తక్షణమే 12వ పీఆర్సీని ఏర్పాటు చేసి అది అమలయ్యే వరకూ పెరుగుతున్న ధరలకనుగుణంగా 29 శాతం మధ్యంతరభృతి చెల్లించాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించని పక్షంలో ఈ నెల 17వ తేదీన చలోవిజయవాడ నిర్వహించనున్నామని తెలిపారు. యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు సుజాతరాణి, కోశాధికారి నరసింహారావు, జిల్లా కార్యదర్శులు రమణ, ఏజాస్‌అహ్మద్, గోపీనాథ్, సుబ్బారావు పాల్గొన్నారు.

సెలవుపై చేనేత, జౌళిశాఖ ఏడీ

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకుడు (ఏడీ) పిచ్చేశ్వరరావు సెలవుపై వెళ్లారు. ఆయన వ్యక్తిగత కారణాల వల్ల ఈ నెల 28 వరకు సెలవు పెట్టారు. అదే కార్యాలయంలో అభివృద్ధి (డీఓ) అధికారిణి శ్రీదేవికి తాత్కాలిక బాధ్యతలు అప్పగించారు. శనివారం పూర్తి స్థాయిలో బాధ్యతలు ఎవరికి అప్పగించేది తెలియనుంది.

బడ్జెట్‌లో 10 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలి

మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్

కడప విద్య, న్యూస్‌టుడే : కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి పది శాతం, జీడీపీలో ఆరు శాతం నిధులు కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. గురువారం స్థానిక యూటీఎఫ్ భవన్‌లో పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 2.6 శాతం మాత్రమే నిధులు కేటాయించడం దుర్మార్గమన్నారు. తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థి నాయకులను అపహరించడం, తల్లిదండ్రుల నుంచి రూ.27.16 కోట్లు వసూలు చేసిన ఘటనలపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని, లేదంటే చలో అసెంబ్లీకి పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, అంకన్న, సునీల్, సహాయ కార్యదర్శులు రాజేశ్, రాంబాబు, నాయకులు వినోద్, నేతి నాగేశ్వర, షారుక్, అఖండ, రమణ తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్ష ఫీజు చెల్లించేందుకు చివరి అవకాశం

కడప విద్య, న్యూస్‌టుడే : మార్చి-2026 పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫీజు చెల్లించని రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు తత్కాల్ స్కీం కింద ఈ నెల 6 నుంచి 12వ తేదీ వరకూ చివరి చెల్లించే అవకాశం కల్పించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్ తెలిపారు. నామినల్ రోల్స్‌ను సమర్పించేందుకూ అవకాశం కల్పించినట్లు తెలిపారు. సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమకు ఉన్న లాగిన్ ద్వారా మాత్రమే డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఐఎన్ వెబ్‌సైట్ ద్వారా ఫీజు చెల్లించడం, నామినల్ రోల్స్ సమర్పించడం చేయాలని సూచించారు. ఇదే చివరి అవకాశమన్నారు. తిరిగి ఫీజు చెల్లింపు గడువు పెంచడం జరగదని స్పష్టం చేశారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు దరఖాస్తు చేసుకుని ఫీజు చెల్లించని విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం వర్తిస్తుందన్నారు.

వైకాపా మాజీ ఎమ్మెల్యే చేపల చెరువుల పరిశీలన

చేపల చెరువు వద్ద ఆర్డీవో సాయిశ్రీ, మత్స్యశాఖ డీడీ రవికుమార్

చాపాడు, న్యూస్‌టుడే: వైకాపాకు చెందిన మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి చెందిన చేపల చెరువులను గురువారం అధికారులు పరిశీలించారు. అక్రమంగా భూములు లాక్కొని, అనుమతుల్లేకుండా చేపలు పెంచుతున్నారని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ కలెక్టరుకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, మత్స్యశాఖ డీడీ రవికుమార్, ఏడీ సర్వేయరు శాంతరాజు, తహసీల్దారు రమాకుమారి క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాలు సేకరించారు. భీమవరానికి చెందిన చేపల పెంపకం దారుడు కుచ్చుపాప రెవెన్యూ పరిధిలో 150 ఎకరాల భూమిని లీజుకు తీసుకుని చేపలు పెంచుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో మాజీ ఎమ్మెల్యేకు 55 ఎకరాలు, ఆయన మేనల్లుడికి 30 ఎకరాలు, మిగిలినవి నక్కలదిన్నె, నరహరిపురం, కుచ్చుపాపకు చెందిన రైతులకు చెందినవని వెల్లడించారు. ఎకరాకు ఏటా రూ.21 వేలు లీజు చెల్లిస్తున్నామని, ప్రతి రెండేళ్లకోసారి పదిశాతం ఇంక్రిమెంటు పెంచుతున్నట్లు అధికారులకు వివరించారు. రైతులందరికీ ఏ డాక్యుమెంట్లతో లీజు చెల్లిస్తున్నారని ప్రశ్నించగా, పట్టాదారు పాసు పుస్తకాలున్నాయన్నారు. సంబంధిత పాసు పుస్తకాలు వెబ్‌ల్యాండ్‌లో ఉన్నాయా లేదా పరిశీలించాలని ఆర్డీవో తహసీల్దారును ఆదేశించారు. మత్స్యశాఖ నుంచి 2023లో అనుమతులు తీసుకున్నారని, ఇంకా ఏడాది కాలం రెన్యువల్ గడువుందన్నారు. సంబంధిత రైతులందరూ తమ డాక్యుమెంట్లతో చాపాడు తహసీల్దారు కార్యాలయంలో సంప్రదించాలని ఆర్డీవో ఆదేశించారు.

మార్కెటింగ్ శాఖ ఏడీగా మురళీమోహన్

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకుడిగా మురళీమోహన్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పల్నాడు జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడీ కార్యాలయ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనకు ఏడీగా ఉద్యోగోన్నతి కల్పించి జిల్లాకు నియమించారు. ఇక్కడ గత కొన్నేళ్ల కిందట హిమశైల పనిచేస్తూ కమిషనర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. అప్పటి నుంచి ఇన్‌ఛార్జి పాలన సాగింది. మురళీమోహన్ బాధ్యతలు చేపట్టడంతో ఆ స్థానం భర్తీ అయింది.

14, 15 తేదీల్లో హెడ్‌మాస్టర్ అకౌంట్ టెస్ట్

కడప విద్య, న్యూస్‌టుడే : నిర్దేశించిన పరీక్ష కేంద్రాల్లో ఈ నెల 14, 15 తేదీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ హెడ్‌మాస్టర్ అకౌంట్ టెస్ట్ జరగనుందని జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్ తెలిపారు. ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ టెస్ట్ ఈ నెల 14వ తేదీన రెండు పూటలా నిర్ణయించిన పరీక్ష కేంద్రాల్లోనే జరుగుతాయన్నారు. వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఐఎన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు. 2025 డిసెంబరులో జరిగిన సీఎల్ఐఎస్‌సీ పరీక్ష ఫలితాలను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఐఎన్ వెబ్‌సైట్ లో ఉంచినట్లు తెలిపారు.

12 నుంచి విభిన్న ప్రతిభావంతుల క్రికెట్ టోర్నీ

కడప క్రీడలు, న్యూస్‌టుడే : విభిన్న ప్రతిభావంతుల దక్షిణ మండల క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు కడపలో నిర్వహించనున్నట్లు డిఫరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర వ్యవస్థాపక కార్యదర్శి మధుసూదన్ నాయక్, దివ్యాంగుల క్రికెట్ సంఘం కార్యదర్శి మనోహర్‌రాజు పేర్కొన్నారు. గురువారం ఏపీఐఐసీ జోనల్ మేనేజరు శ్రీనివాసమూర్తిని కలిసి టోర్నమెంట్ విజయవంతానికి సహకారం అందించాలని కోరారు. అనంతరం ఆయన్ను సన్మానించారు.

పెంచలయ్యకు 75 శాతం పెన్షన్

ఈనాడు, కడప : కడప ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సీఎస్ఆర్ఎంవోగా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన డాక్టర్ పెంచలయ్యకు 75 శాతం పెన్షన్ మాత్రమే మంజూరు చేయాలని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులను ప్రభుత్వం గురువారం ఆదేశించింది. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కృష్ణాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పని చేసిన వంశీకృష్ణ సుమన్ విధులకు హాజరు కాకపోయినా 2022 మే 5 నుంచి 2024 సెప్టెంబరు వరకు జీతాలు, అలవెన్సులు చెల్లింపులో పెంచలయ్య అక్రమాలకు పాల్పడ్డారనే అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయిలో కాకుండా కొంత వరకు మాత్రమే ఉద్యోగ విరమణ అనంతరం ప్రయోజనాలు కల్పించాలని ఆదేశించింది. తదుపరి తుది తీర్పు మేరకు శాఖాపరమైన, క్రిమినల్ చర్యలు ఉంటాయని ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం

దువ్వూరు, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. దువ్వూరు ఎస్సీ కాలనీకి చెందిన సుజానమ్మ(80) బుధవారం రాత్రి రహదారి దాటుతుండగా ద్విచక్రవాహనం ఢీకొంది. ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఆమెను ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు వివరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ధనుంజయుడు తెలిపారు.

బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని బద్వేలు-మైదుకూరు జాతీయ రహదారి రాణిబావి సమీపంలో గురువారం జరిగిన రహదారి ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. రేఖలకుంట చెందిన ముత్తురు సిద్దయ్య(50), లక్ష్మీ బాలాజీ నగర్ గ్రామానికి చెందిన బయనబోయిన మద్దెయ్య ద్విచక్రవాహనంపై బద్వేలు నుంచి స్వగ్రామానికి వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ప్రమాదంలో సిద్దయ్య మృతి చెందగా మద్దెయ్యకు తీవ్రగాయాలయ్యాయి. ఎస్సై శివప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

మైదుకూరు: మైదుకూరు పురపాలక పరిధి కేశలింగాయపల్లె సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వనిపెంటకు చెందిన కొండపేట గౌస్(37) నంద్యాలలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. గత నెల 31న మైదుకూరు నుంచి వనిపెంటకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. గాయపడిన గౌస్ చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో పడి యువకుడి మృతి

బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలోని ముడుమాల పంచాయతీ జౌకుపల్లె గ్రామ సమీపంలోని బ్రహ్మంసాగర్ నీటి కాలువలో మృతదేహం గురువారం లభ్యమైంది. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడు మండల పరిధిలోని గుండాపురం గ్రామానికి చెందిన పి.ఓబులేశు(19)గా గుర్తించారు. యువకుడు బుధవారం రాత్రి జౌకుపల్లెలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి వచ్చినట్లు స్థానికులు వివరించారు. మృతదేహాన్ని బద్వేలు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివప్రసాద్ తెలిపారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్

నిందితులను చూపుతున్న సీఐ బాలమద్దిలేటి, ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : కడప నగర శివారులోని సీకేదిన్నె మండలం మేరీనగర్‌లో ఇటీవల జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు సీకేదిన్నె సీఐ బాలమద్దిలేటి, ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. గురువారం సీకేదిన్నె పోలీస్ స్టేషన్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. గత ఆదివారం రాత్రి మేరీనగర్‌లో సుబ్బరాయుడు, ఈశ్వరయ్య మధ్య ఘర్షణ జరిగిందన్నారు. ఈశ్వరయ్య, అతని అన్న పెంచలయ్య, కుమారుడు శంకర్‌లు కత్తి, రాడ్లు కట్టెలు తీసుకుని చిన్న సుబ్బరాయుడు, పెద్ద సుబ్బరాయుడులపై దాడి దిగారు. పొడిచారు. పెద్ద సుబ్బరాయుడు రిమ్స్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. గురువారం సాయంత్రం నిందితులైన ఈశ్వరయ్య, అతని అన్న పెంచలయ్యలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ, ఎస్ఐ వివరించారు.

హెచ్‌ఎంకు అరదండాలు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: మద్యం మత్తులో విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించిన హెచ్ఎం వెంకట సుబ్బారెడ్డిని గురువారం అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు పోలీసులు చెప్పారు. ఈ విషయంపై ఆ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో అతనిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేసిన విషయం విదితమే. అయితే ఈ ఘటనపై మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాదు దర్యాప్తు చేసి కోర్టు ముందు హాజరుపరిచినట్లు వారు వివరించారు.

పోలీసుల అదుపులో చోరుడు

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి నుంచి బంగారం నగలు అపహరించిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. పట్టణంలోని మేదరవీధికి చెందిన ఎల్లాలు గత నెల 29న హోమస్‌పేటలో మద్యం తాగాడు. ఈ క్రమంలో బైక్‌లో వెళ్తున్న దస్తగిరిపేటకు చెందిన రాజేష్‌ను లిఫ్ట్ ఇవ్వాలని కోరాడు. ఎల్లాలు మద్యం మత్తులో ఉండటంతో అతన్ని బైక్‌పై ఎక్కించుకున్న రాజేష్ పథకం ప్రకారం పట్టణ శివారు ప్రాంతంలోకి తీసుకెళ్లాడు. అతని నుంచి రూ.4 లక్షల విలువైన 20 గ్రాముల బంగారం గొలుసు, ఉంగరాలు అపహరించి పరారయ్యాడు. ఈ ఘటనపై బాధితుడు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు రాజేష్‌ను గుర్తించి అరెస్టు చేసినట్లు సీఐ నాగభూషణ్ తెలిపారు. అతనిపై పలు ఠాణాల్లో కేసులున్నాయి. ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

బ్ర.మఠాన్ని యునెస్కో గుర్తించాలని వినతి

యునెస్కో అధికారి ఆనంద్‌కాంత్‌తో మాట్లాడుతున్న ఎంపీ పుట్టా మహేష్

బ్రహ్మంగారి మఠం, న్యూస్‌టుడే: బ్రహ్మంగారిమఠాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ కోరారు. ఈ మేరకు గురువారం యునెస్కో అధికారి ప్రతినిధి ఆనంద్‌కాంత్‌ను వారు దిల్లీలో కలిశారు. బ్రహ్మంగారిమఠం ప్రాధాన్యతను వివరించారు. మఠానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. ఇందుకు ఆనంద్‌కాంత్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ వివరించారు.

మదనపల్లెలో ఏసీబీ సోదాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లెలో గురువారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. కడపలోని రిమ్స్ ఆసుపత్రిలో సదరం ధ్రువపత్రం కోసం రూ.30 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎంఆర్‌డీ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ బుధవారం ఏసీబీకి చిక్కారు. ఈ నేపథ్యంలో మదనపల్లెలోని బీకేపల్లెలో ఉన్న సుబ్బయ్య ఇంట్లో కడప, అనంతపురం ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి విలువైన పత్రాలు, సామగ్రి దొరకలేదన్నారు.

చర్చల సఫలంతో దీక్ష విరమణ

కార్మికులకు నిమ్మరసం ఇచ్చి రిలే దీక్ష విరమింపజేస్తున్న ఆర్టీసీ పీవో ధనలక్ష్మి, డిపో మేనేజరు కన్యాకుమారి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : సమస్యల సాధనకు కడప ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం ఎదుట రిలే దీక్ష చేస్తున్న ఎన్ఎంయూ జోనల్ నాయకుడు సుబ్బారావుకు గురువారం ఆర్టీసీ అధికారులు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా శిబిరం వద్ద యూనియన్ నాయకులు టపాసులు పేల్చారు. జిల్లాలోని ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కడప ఆర్ఎం కార్యాలయం ఎదుట 80 రోజులుగా రిలే దీక్షలు చేస్తున్నారు. గురువారం ఎట్టకేలకు అధికారులు యూనియన్ నాయకులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో ఆర్టీసీ పీవో ధనలక్ష్మి, డిపో మేనేజరు కన్యాకుమారి శిబిరానికి వచ్చి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. అధికారులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, డిపో అధ్యక్ష, కార్యదర్శులు జయరాం, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక జీవనం అలవర్చుకోవాలి

ప్రత్యేక అలంకణలో లూర్దుమాత

మారుతీనగర్ : పవిత్ర లూర్దుమాత మార్గదర్శకమే క్రైస్తవులకు ముక్తి మార్గమని లక్కిరెడ్డిపల్లె విచారణ గురువులు విజయమోహన్‌రెడ్డి అన్నారు. లూర్దుమాత మహోత్సవాల్లో భాగంగా గురువారం పాతచర్చి ఆవరణంలో ఆయన దివ్యబలిపూజ నిర్వహించి ప్రసంగించారు. ఏసుక్రీస్తుపై విశ్వాసముంచిన వారు నిత్య జీవం పొందుతారన్నారు. కార్యక్రమంలో ముద్దనూరు విచారణ గురువులు మర్రెడ్డి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. కార్యక్రమంలో విచారణ గురువులు ఈరి మరియన్న, సహాయ గురువులు సుధాకర్, కడప డీన్ ప్రసాదరావు, సిప్రియన్, సురేష్ పాల్గొన్నారు.

దివ్యబలి పూజకు హాజరైన విశ్వాసులు

సైబర్ నేరాలపై అవగాహన

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆయా పోలీసు స్టేషన్ సిబ్బంది గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి ఆన్‌లైన్ మోసాల గురించి వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు, బాలికలు వేధింపులకు గురైతే సమీపంలోని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. సామాజిక మాధ్యమాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరితోనూ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని పేర్కొన్నారు. ఏదైనా ఆపద వస్తే డయల్ 112కు సమాచారం ఇవ్వాలన్నారు.

వారాహి దేవి ఆలయ నిర్మాణాల కూల్చివేత

భవనం తొలగింపు పనులు పర్యవేక్షిస్తున్న సిబ్బంది

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పెన్నా నది తీరం రామేశ్వరం రిజర్వు అటవీ ప్రాంతంలో ఉన్న వారాహిదేవి ఆలయ ప్రాంగణంలో గురువారం రాత్రి అటవీ అధికారులు నూతన కట్టడాలు కూల్చివేశారు. లక్ష్మీనరసింహ స్వామి, నవగ్రహ విగ్రహాలు ధ్వంసమయ్యాయి. దీంతో ఒక్కసారిగా భక్తులు ఆందోళనకు గురై ప్రశ్నించగా అటవీ క్షేత్రస్థాయి అధికారిణి హేమాంజలి అక్కడి నుంచి వెళ్లిపోయారు. విశ్వహిందూ పరిషత్తు, హిందూ సంఘాల నాయకులు అక్కడికి చేరుకొని పరిస్థితిపై ఆరా తీశారు. ఈ విషయమై ఎఫ్ఆర్వో హేమాంజలి మాట్లాడుతూ కోర్టు ఆదేశాల మేరకు అటవీ ప్రాంతంలో చేపట్టిన ఆలయ నూతన కట్టడాలను తొలగించే ప్రయత్నంలో విగ్రహాలు ధ్వంసమయ్యాయని వారాహి దేవి గుడికి ఎలాంటి ఇబ్బంది కలిగించలేదన్నారు.

ఉత్సాహంగా సాగిన సంకల్పయాత్ర

ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట, న్యూస్‌టుడే: సినీ నిర్మాత బండ్ల గణేష్ చేపట్టిన సంకల్పయాత్ర గురువారం ఒంటిమిట్ట రామయ్య క్షేత్రం నుంచి మొదలై మంటపంపల్లె, నందలూరు మీదుగా సాగింది. మంటపంపల్లెలో మైదుకూరు మండలం భాగ్యనగరం, సిద్దవటం మండలం భాకరాపేటకు చెందిన చిన్నారులు, మహిళలు కోలాటం నృత్య ప్రదర్శనలతో ఆయనకు స్వాగతం పలికారు. కళాకారులతో కలిసి ఆయన కోలాటం చేసి జోష్ నింపారు. నందలూరులో కూటమి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మధ్యాహ్నం నందలూరు కన్యకాచెరువు సమీపంలోని అనంతపురమ్మ గంగమ్మ ఆలయం వద్దకు ఆయన చేరుకుని కాసేపు సేద తీరారు. తిరిగి సాయంత్రం పాదయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో రేవూరి వేణుగోపాల్, గొబ్బిళ్ల సుబ్బరాయుడు, ఉప్పుశెట్టి రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

మంటపంపల్లెలో చిన్నారులతో కలిసి కోలాటం చేస్తున్న సినీ నిర్మాత బండ్ల గణేష్

ADMISSION NOTIFICATION
INDIRA PRIYADARSHINI COLLEGE OF NURSING
Prakuthi Nagar, Rayachoty Road, Utukur, Kadapa - 516003.
Applications are invited into B.Sc (N) Course for the academic year 2025 - 2026 under management quota.
Courses:- B.Sc Nursing 4 years.
Eligibility:- Passed in Intermediate Bi.PC
For Further details Contact
Cell No. 9346568710, 8328434709.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

అన్ని అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో వర్క్‌కి సూపర్‌వైజర్స్, కం|| ఆపరేటర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ, క్లర్క్స్, అటెండర్స్, రికార్డ్ అసిస్టెంట్స్. 10th- డిగ్రీ, జీ: 25K to 32K. ✆ 9121044796, 9573635594.

JOBS

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులు పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు వంట, ఇంటి పనికి వర్కర్స్ నర్సులు కావలెను. జీ.20k. ✆ 81216 31212, 89775 45749

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 330/- మాత్రమే
Contact:
KDP: 9989997626 8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజంపేట

•రాజంపేట •బద్వేలు

దిల్లీ ఎస్టీయూ ధర్నాలో జిల్లా నాయకులు

జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు

కలసపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉపాధ్యాయరంగ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ ఏఐజాక్టో (ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో గురువారం దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎస్టీయూ నాయకులు ధర్నా చేపట్టారు. ఆ సంఘం రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ టెట్, సీపీఎస్ రద్దు, జాతీయ విద్యాహక్కు చట్ట సవరణ, ఖాళీల భర్తీ, పాఠశాలల విలీనం తదితర డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఎస్టీయూ అనుబంధ జాతీయ ఉపాధ్యాయ సంఘాలు ఏఐఎస్టీఎఫ్, ఏఐఎఫ్ఈటీవోలు ఈ ధర్నాలో పాల్గొన్నాయి.

లడ్డూ కల్తీ నుంచి దృష్టి మళ్లించడానికే అలజడులు

మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్

రాజంపేట: తిరుమల లడ్డూ కల్తీ విషయంలో ప్రజలను వైకాపా నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని భాజపా జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్ అన్నారు. రాజంపేటలో ఆయన మాట్లాడుతూ.. లడ్డూలో కల్తీ చేసి కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకునేందుకే రాష్ట్రంలో అలజడులు సృష్టించి డైవర్షన్ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.

నందలూరు: డైవర్షన్ పాలిటిక్స్‌కి చిరునామా వైకాపా అని కడప జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి గురువుగారి వాసు విమర్శించారు. స్థానిక సౌమ్యనాథ స్వామి ఆలయంలో ఆయన మాట్లాడారు.

బద్వేలు సమస్యలపై మంత్రికి వినతి

మంత్రి రామానాయుడుకి సమస్యలు తెలుపుతున్న ఎల్ఎస్పీ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వెంకటరమణారెడ్డి

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: అమరావతిలో గురువారం జరిగిన నీటి సంఘం ఛైర్మన్‌ల సదస్సులో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును ఎల్ఎస్పీ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వెంకటరమణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బద్వేలు ప్రాంత సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ముఖ్యమైన బద్వేలు, పోరుమామిళ్ల, చెన్నంపల్లె చెరువులు, సగిలేరు ప్రాజెక్టు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

నిత్యం రద్దీ.. ట్రాఫిక్‌తో కుస్తీ

రాజంపేట పట్టణంలో రోడ్డుపైకి వచ్చిన తోపుడు బండ్లు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట పట్టణాన్ని ట్రాఫిక్ సమస్య వేధిస్తోంది. రహదారి ఆక్రమణలు, ఇష్టారాజ్యంగా వాహనాల నిలిపివేతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంతో సమస్య నిత్యకృత్యంగా మారింది. రాజంపేట-తిరుపతి రహదారిపై పరిస్థితి తీవ్రంగా ఉంటోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎక్కడెక్కడ ఎక్కువంటే..

పురపాలక పరిధిలో మార్కెట్ నుంచి పాత బస్టాండ్ వరకు ఏళ్లుగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టలేదు. దాంతో ఇక్కడ ఒక వాహనం నిలిచినా.. మిగిలినవి బారులు తీసే పరిస్థితి నెలకొంది. ● రోడ్లు భవనాల శాఖ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మార్గం, రాపూరు వెళ్లే ప్రధాన రహదారిలో చిరువ్యాపారస్థులు తోపుడు బండ్లతో పాటు అంగళ్లు రోడ్డపైకి రావడంతో ప్రయాణికులు నిరీక్షించే అవకాశం లేకుండా పోతోంది. ● స్థానిక బండ్రాల వీధిలో సరకుల వాహనాలు రోడ్లపై నిలిపి అన్‌లోడ్ చేస్తున్నారు. దాంతో ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఇక్కడ పట్టణంతో పాటు గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కమిషనర్ దృష్టికి తీసుకెళ్తాం

రాజంపేటలో ట్రాఫిక్ సమస్య ఉంది. ముఖ్యంగా మార్కెట్ వద్ద రోడ్డు ఇరుకుగా ఉండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనికి తోపుడు బండ్లు ప్రధాన కారణంగా ఉంటోంది. ఉదయం, సాయంత్రం మార్కెట్, పాతబస్సు స్టాండ్ వద్ద ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా పోలీసులను ఏర్పాటు చేస్తాం. ఈ విషయాన్ని పురపాలక కమిషనర్ దృష్టికి తీసుకెళ్తాం. - పట్టణ సీఐ నాగార్జున

శివరాత్రి ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

మాట్లాడుతున్న రితేష్‌రెడ్డి, పక్కన ఆర్డీవో చంద్రమోహన్, డీఎస్పీ రాజేంద్రప్రసాద్

బద్వేలు, గోపవరం: శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి కోరారు. స్థానిక ఆర్డీవో సభాభవన్‌లో గురువారం జరిగిన అధికారుల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. లంకమల, మల్లెంకొండ జాతరలకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారన్నారు. బద్వేలు, పోరుమామిళ్ల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని పోలీసులను కోరారు. వైద్యశిబిరాలు, శుద్ధ జలాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. ఆర్డీవో చంద్రమోహన్, మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదలకు ఆసరాగా సీఎం సహాయ నిధి

లబ్ధిదారులతో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్‌మోహన్‌రాజు

బద్వేలు, న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరమని తెదేపా నియోజక వర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి అన్నారు. బద్వేలు తెదేపా కార్యాలయంలో గురువారం ఆయన రూ.20,84,969 విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, పురపాలక తెదేపా అధ్యక్షుడు వెంగళ్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజంపేట: పేదలకు సీఎం సహాయ నిధి ఆసరాగా నిలుస్తోందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో 13 మంది బాధిత లబ్ధిదారులకు రూ.5,80,789విలువ గల చెక్కులను ఆయన అందజేశారు. ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందన్నారు. రవికుమార్‌నాయుడు, సుబ్రహ్మణ్యంనాయుడు, బాపనయ్యనాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్.వేణుగోపాల్ పాల్గొన్నారు.

నందలూరు, న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని మాజీ ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ సుబ్బరాయుడు అన్నారు. రూ. 6,75,776 విలువైన 12 చెక్కులను తెదేపా నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి అండగా నిలుస్తున్నారని అన్నారు. ఇందుకు సహకరిస్తున్న రాజంపేట తెదేపా ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్ రాజుకు కృతజ్ఞతలు తెలుపుకోవాలన్నారు. తెదేపా అధ్యక్షులు సుబ్బయ్య, విజయసాగర్, ప్రవీణ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజమే ధ్యేయం

మాట్లాడుతున్న హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వ్యవస్థాపకులు రమణ

రాజంపేట, న్యూస్‌టుడే: కాలుష్య రహిత సమాజాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత నేటితరంపై ఉందని హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వ్యవస్థాపకులు పి.వి.రమణ అన్నారు. స్థానిక ఫ్యూచర్‌మైండ్ పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏవో ట్రిక్స్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నందకిశోర్‌గౌడ్, సంస్థ ప్రతినిధులు శివాజీ, మణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో బహుళ ప్రయోజనాలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో బహుళ ప్రయోజనాలు పొందవచ్చునని ఉద్యానశాఖ జిల్లా ఉప సంచాలకులు సతీష్ తెలిపారు. మండలంలోని చిన్నకొత్తపల్లిలో ఏకశిల ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో నిర్మించిన ఉత్పత్తుల సేకరణ కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. సాగుదారులే ఉత్పత్తుల విక్రయాలు చేసుకుంటే దళారుల దగా ఉండదని సూచించారు. దాంతో నికరాదాయం కూడా లభిస్తుందని తెలిపారు. ఎఫ్‌పీవో ఏర్పాటుకు అన్నదాతలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. వారికి ఉద్యానశాఖ ద్వారా రాయితీలు ఇస్తామని వెల్లడించారు. దిగుబడులు నాణ్యత గ్రేడింగ్, ప్యాకింగ్ చేసుకోవడానికి అనువుగా ఉంటాయని చెప్పారు. ఆహారశుద్ధి పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకొచ్చే ఔత్సాహికులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తామని తెలిపారు. హెచ్‌వో రెడ్డెయ్య, ఏకశిల ఎఫ్‌పీవో అధ్యక్షుడు సుబ్బరాయుడు, సీఈవో మౌనిక పాల్గొన్నారు.

రైతులతో జిల్లా ఉద్యానశాఖ ఉప సంచాలకులు సతీష్

తెదేపా బలోపేతానికి కృషి

వీరబల్లి, న్యూస్‌టుడే: తెదేపా బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎం.భాను గోపాల్‌రాజు అన్నారు. మండలంలోని యర్రంరాజుగారిపల్లిలో వెంకట్రామరాజు అధ్యక్షతన జరిగిన బూత్‌కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సుబ్బరామరాజు, వెంకట్రామరాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోండి

వీరబల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని సమాఖ్య మహిళలు ఆర్థికంగా ఎదగాలని బరోడా బ్యాంకు మేనేజరు రమాదేవి, వెలుగు ఏపీఎం కాదర్‌వలి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పుస్తకాల నిర్వహణ, వందశాతం చెల్లింపులు జరుపుకొనే సంఘాలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. సీసీలు కృష్ణయ్య, సుధాకర్, నాగేంద్ర పాల్గొన్నారు.

ఆలయ పునరుద్ధరణకు చర్యలు

సుండుపల్లి: మండల కేంద్రంలోని చుండుపల్లెమ్మ తల్లి ఆలయ పునరుద్ధరణకు చర్యలు తీసుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దాతల సహకారంతో భాజపా నాయకులు పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఆలయంలో ప్రతిష్ఠించేందుకు చుండుపల్లెమ్మ(చుండుపల్లె యల్లమ్మ) విగ్రహాన్ని మహేష్‌వర్మ సిద్ధం చేసినట్లు వివరించారు.

ఎంపీడీవో అయితే నాకేంటి

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట ఎంపీడీవోపై మండలంలోని ఓ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న అధికారి చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమంలో దుమారం రేపుతున్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కుటుంబ సర్వే జిల్లా వ్యాప్తంగా జరుగుతోంది. దీనిలో గ్రామ సచివాలయ పరిధిలోని సిబ్బంది పాల్గొనాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే 'ఇతర శాఖల అధికారులు చెప్పినట్లు చేయాల్సిన అవసరం లేదు. ఎంపీడీవో అయితే నాకేంటి' అని ఆ ఆరోగ్య అధికారి హెల్త్ సిబ్బందికి చెబుతున్న ఓ ఆడియో సందేశం ప్రస్తుతం సామాజిక మాధ్యమంలో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై రాజంపేట ఎంపీడీవో వరప్రసాద్ మాట్లాడుతూ ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు.

తడబడి.. తప్పిపోయి

వరికుంటపాడు, న్యూస్‌టుడే : చీపురు పుల్లల సేకరణకు వెళ్లి తప్పిపోయిన వృద్ధురాలిని గురువారం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు నెల్లూరు పోలీసులు చెప్పారు. అట్లూరు మండలం వేములూరుకు చెందిన నాగమ్మ చీపురుపుల్లల సేకరణకు బుధవారం వెళ్లి సరిహద్దు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో తప్పిపోయారు. దీంతో ఆమె కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేశారు. కాకొల్లువారిపల్లె బస్టాండులో వృద్ధురాలు ఉన్నట్లు గుర్తించి అదే రోజు కనియంపాడులో ఉన్న బంధువుల వద్దకు చేర్చారు. దీంతో ఎస్సైకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు బోధన సామగ్రి అందజేత

విద్యార్థులతో డీసీసీ బ్యాంకు ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి తదితరులు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని పదో తరగతి విద్యార్థులకు డీసీసీ బ్యాంకు ఛైర్మన్ ఎం.సూర్య నారాయణరెడ్డి గురువారం మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా 500 మంది విద్యార్థులకు మెటీరియల్‌ను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ఇస్తామని వెల్లడించారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

కలసపాడు: మండలంలోని పెండ్లిమర్రి కేజీబీవీలో 'పది', ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు గురువారం వివేకనంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. పరీక్షల భయాన్ని వీడి రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని అన్నారు. శ్రీధర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రెడ్డి జ్యోతి, ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాశినాయన, న్యూస్‌టుడే: వివేకానంద ఫౌండేషన్ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్ రెడ్డి వరికుంట్ల కస్తూర్బాగాంధీ పాఠశాలలోని 74 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చతుర్థి వేడుకలు

ప్రత్యేక అలంకరణలో గణపతి

రాజంపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని ఈడిగపాళెంలో బాలసుబ్రహ్మణ్యం, గణపతి స్వామి ఆలయంలో గురువారం సంకష్టహర చతుర్థి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంకష్టహర చతుర్థి వ్రతం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు

రాజంపేట: రాజంపేట పట్టణంలోని పాతబస్టాండు కూడలి ప్రాంతంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నేటి నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు సుధాకర్ తెలిపారు. వేడుకల్లో భాగంగా రోజు ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు, కల్యాణోత్సవం ఉంటుందని వివరించారు. 15 వరకు వేడుకలు ఉంటాయని, భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

27, 28 తేదీల్లో యూటీయూసీ రాష్ట్ర మహాసభలు

కడప విద్య: హిందూపురంలో ఫిబ్రవరి 27, 28 తేదీల్లో యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (యూటీయూసీ) రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానిక ఆర్ఎస్పీ కార్యాలయంలో పీఎస్‌యూ, ఆర్‌వైఎఫ్ రాష్ట్ర నాయకులు సుబ్బరాయుడు, కల్యాణ్ ఆధ్వర్యంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.

దారంతా రాళ్లు.. రాకపోకలకు ఇక్కట్లు

మండలంలోని అబ్బుసాహెబ్‌పేట నుంచి ఉప్పర్తివారిపల్లెకు వెళ్లే రహదారి రాళ్లు తేలి అధ్వానంగా ఉంది. రాకపోకలు సాగించాలంటే స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు మరమ్మతులు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటుగా ఐదు గ్రామాల ప్రజలు ప్రయాణం సాగిస్తుంటారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో మల్లేశ్వరి మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. - న్యూస్‌టుడే, బద్వేలు గ్రామీణ

ప్రశాంతంగా యూరియా పంపిణీ

గంగపేరూరు(ఒంటిమిట్ట), న్యూస్‌టుడే: స్థానిక రైతు సేవా కేంద్రంలో గురువారం రైతులకు యూరియా పంపిణీ చేశామని ఏఈవో జయలక్ష్మి చెప్పారు. గంగపేరూరు, చిన్నకొత్తపల్లి, ఇబ్రహీంపేటకు చెందిన 164 మంది సాగుదారులకు కూపన్లు ఇచ్చి యూరియాను అందజేశామన్నారు. ఈ కేంద్రాన్ని వ్యవసాయాధికారిణి మంజులరాణి తనిఖీ చేశారు. ఎలాంటి ఘర్షణలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీకి పేర్లు నమోదు తీరును పరిశీలిస్తున్న ఏవో మంజులరాణి

అవకాశాలు అందిపుచ్చుకుంటేనే భవిష్యత్తు

కళాశాలలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శివరామనందసరస్వతి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: ఏఐ సాంకేతికతను వినియోగించుకుని విద్యార్థులు అవకాశాలు అందిపుచ్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే శివరామనందసరస్వతి సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపల్ డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపల్ ఆయన్ను ఘనంగా సన్మానించారు. వైస్ ప్రిన్సిపల్ ప్రకాష్‌రావు, మంజునాథసుధాకర్, విశ్రాంత వైద్యులు మార్కారెడ్డి, వెంకటేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

హిందూ శ్మశాన వాటికలకు స్థలం కేటాయించాలి

తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న భాజపా నాయకులు

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మాచిరెడ్డిగారిపల్లి, ముదుంపాడు, పెద్దినేనికాలువ, చిన్నగొల్లపల్లి, పొలిమేరపల్లి, రాయవరం పంచాయతీ, జంగంపల్లిలో హిందూ శ్మశాన వాటికలకు స్థలం కేటాయించాలని భాజపా మండల అధ్యక్షుడు రమణ కోరారు. ఈ మేరకు నాయకులతో కలిసి తహసీల్దార్ మహబూబ్‌చాంద్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ప్రత్యేక స్థలాలు లేక చాలా మంది నిరుపేదలు మృతదేహాలను వంకలు, వాగుల్లో పూడ్చుతున్నారని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు గుర్తించి కేటాయించాలని విన్నవించారు. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగశంకరయ్య, కార్యదర్శి నాగేశ్వరరావు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

సుండుపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ జ్యోతిర్మయి అన్నారు. యర్రమనేనిపాలెంలోని జొన్నలమొరం ఆక్రమణకు గురవుతోందని రెవెన్యూ క్లినిక్‌లో సోమవారం కొందరు స్థానికులు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు గురువారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసినట్లు వివరించారు.

వీరబల్లి: ప్రభుత్వ భూముల ఆక్రమణలపై పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులపై తహసీల్దారు ఖాజాబీ స్పందించారు. ఆక్రమించిన ప్రభుత్వ స్థలాలు, చెరువుల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించారు.

శిథిలావస్థలో ప్రభుత్వ భవనాలు
భయం భయంగా విధులు

సిద్దవటంలో మూతపడిన ఉపఖజానా కార్యాలయ భవనం

సిద్దవటం, అట్లూరు, వీరబల్లి, బి.కోడూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ కార్యాలయ భవనాలు దయనీయంగా ఉన్నాయి. శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. వర్షాకాలంలో సిబ్బందిని భయందోళనకు గురి చేస్తున్నాయి. ఇప్పటికే కొన్నింటిని అద్దె భవనాల్లోకి మార్చగా.. మరి కొన్ని శిథిల వాటిల్లోనే కొనసాగిస్తున్నారు. నూతన వాటికి ప్రతిపాదనలు పంపినా.. నిధులు మంజూరు కాకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు ఏమంటున్నారంటే..

ఉపఖజానా, మండల సమాఖ్య కార్యాలయాలను అద్దె భవనాల్లోకి నిర్వర్తిస్తున్నాం. నూతన భవన నిర్మాణాలకు గత అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఇంకా మంజూరు కాలేదని ఉపఖజానా అధికారి అనిల్‌కుమార్, ఏపీఎం సుజాత తెలిపారు.

అద్దె వాటిల్లో విధులు

సిద్దవటంలోని ఉపఖజానా, పాత ఆసుపత్రి భవనం, సబ్‌జైలు, న్యాయస్థానం భవనాలు ఏళ్ల క్రితం నాటివి కావడంతో శిథిలావస్థకు చేరాయి. రెవెన్యూ, ఎంపీడీవో, అటవీశాఖ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఇదే పరిస్థితి ఉండగా. . మరమ్మతులు చేసి వాటిల్లోనే విధులు కొనసాగిస్తున్నారు. ఉపఖజానా, మండల సమాఖ్య భవనాలు (డ్వాక్రా) వర్షాలకు పెచ్చులూడి పడుతుండటంతో ఇటీవల ఖాళీ చేశారు. మండల సమాఖ్య నూతన కార్యాలయానికి సరిపడా నిధులు మంజూరు కాలేదు. న్యాయస్థాన భవన నిర్మాణానికి నిధులు మంజూరైనా.. పురావస్తు శాఖ నుంచి అనుమతులు లేకపోవడంతో ఆ దిశగా అడుగులు పడటం లేదు. దాంతో న్యాయస్థానం సిబ్బంది ఉపాధి హామీ భవనాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. పోలీసు క్వార్టర్స్‌లోనూ ఇదే దుస్థితి నెలకొంది. ● అట్లూరు మండలంలోని పోలీసు స్టేషన్, వీరబల్లి మండలంలో రెవెన్యూ కార్యాలయం, పశువైద్యశాల, బి.కోడూరు మండలంలో సగిలేరు గురుకుల పాఠశాల భవనాలు అధ్వానంగా ఉన్నాయి.

● సిద్దవటంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సొసైటీ), గృహ నిర్మాణశాఖ, ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖలకు సొంత భవనాలు కరవైనాయి.

నానో టెక్నాలజీతో నీటి కాలుష్యం నియంత్రణ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: నానో టెక్నాలజీతో నీటి కాలుష్యం నియంత్రణ, వ్యవసాయ స్థిరత్వం, ప్రజా ఆరోగ్యం వంటి సమస్యల పరిష్కారించ వచ్చునని తిరుపతికి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన డా.షిహాబుద్దీన్, మలియెక్కల్‌లు అన్నారు. స్థానిక అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో నానో టెక్నాలజీ ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ఉత్పత్తి అయిన కలుషిత జలాల్లో కేవలం 27 శాతం మాత్రమే శుద్ధి చేస్తున్నామని, మిగిలిన నీటిని కూడా శుద్ధి చేయడానికి ఈ పద్ధతి ఎంతో ఉపయోగ పడుతుందని వివరించారు. కార్యక్రమంలో వీసీ సాయిబాబారెడ్డి, అన్నమాచార్య డీన్ డాక్టర్ కృష్ణ మోహన్‌రాజు, కళాశాల సిబ్బంది గౌతమి, తిరుమలయ్యలు పాల్గొన్నారు.

హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447

?: నివాసగృహాల మీదుగా విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. - పవన్‌కుమార్, వి.రాజుపాలెం

✓: సమస్య పరిష్కారమయ్యేలా చూస్తాం. - గోవిందు, లైన్ ఇన్‌స్పెక్టర్, వెదురూరు - న్యూస్‌టుడే, చాపాడు

?: గోపవరంలో దీపాలు వెలుగుతున్నాయి. - ప్రకాశ్, గోపవరం

✓: ఎల్ఈడీ దీపాలు రాత్రి వేళలో వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - సునీల్‌కుమార్ రెడ్డి, ఇన్‌ఛార్జి కార్యదర్శి, గోపవరం

?: నంగనూరుపల్లె ఎంపీపీ సమీపంలో చెత్త పేరుకుపోయింది. తొలగించాలి. - గుర్రప్ప, నంగనూరుపల్లె

✓: స్వచ్ఛత పనులు చేపట్టి చెత్త తొలగించేలా చూస్తాం. - రామాంజనేయరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో

?: ప్రొద్దుటూరు-జమ్మలమడుగు పాతబైపాసు రోడ్డు పక్కన మట్టి దిబ్బలున్నాయి. - ధర్మతేజ, ఈశ్వరరెడ్డినగర్

✓: మట్టి కుప్పలను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - సురేంద్రనాథ్‌రెడ్డి, ఏఈ - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

?: ముద్దనూరు మీసేవ కాలనీలో ఇళ్ల మధ్యలో చెట్లకు విద్యుత్తు తీగలు తగులుతున్నాయి. - రమణ, స్థానికుడు

✓: కాలనీలో చెట్లకు తగులుతున్న విద్యుత్తు తీగలను సరి చేయిస్తాం. - శ్రీనివాసులరెడ్డి, విద్యుత్తు శాఖ ఏఈ

?: పట్టణంలోని యానాది కాలనీలో రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు ఉన్నాయి. - సుబ్బయ్య, యానాదీ కాలనీ

✓: కంప చెట్లను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - వీరభద్రుడు, ఈవోపీఆర్డీ - న్యూస్‌టుడే, ముద్దనూరు

స్పందించారు.. పరిష్కరించారు

ప్రొద్దుటూరు వాసవీ కూడలి సమీపంలో గుంతలుండటంపై గత నెల 22న 'మేమున్నాం మీకుతోడుగా' శీర్షికన ప్రచురితమైంది. స్పందించిన డీఈ లక్ష్మీనరసింహులు చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

యూరియా పంపిణీ నేడు

దువ్వూరు, న్యూస్‌టుడే : దువ్వూరు మండలం గుడిపాడు, చల్లబసాయపల్లె రైతు సేవా కేంద్రాల్లో శుక్రవారం యూరియా పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయాధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. గుడిపాడు, కటికపల్లె, చల్లబసాయపల్లె, మనేరాంపల్లె గ్రామాల పరిధిలో యూరియా కావాల్సిన రైతులు సేవా కేంద్రం వద్దకు వచ్చి తీసుకోవాలని సూచించారు.

చాముండీదేవి అలంకరణలో పెద్దమ్మతల్లి

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు పట్టణం పాతూరులోని పెద్దమ్మ తల్లి గురువారం చాముండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయదారులతో పాటు భక్తులు పెద్దఎత్తున చేరుకుని పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

శేషారెడ్డిపల్లెలో పూజలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని శేషారెడ్డిపల్లెలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి గురువారం పర్యటించారు. శివాలయం, రాములోరి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దస్తగిరి స్వామి (జెండా పండగ) కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేరు గొప్ప.. ఊరు దిబ్బ

ఇరుకు గదుల్లో పురపాలక సంఘం సమావేశాలు

పీవోపీ దెబ్బతిన్న సభాభవనంలో భద్రపరిచిన రికార్డులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలకసంఘం భవనంలో వసతులు సక్రమంగా లేవు. స్పెషల్ గ్రేడ్ పురపాలక సంఘంగా గుర్తింపు పొందిన పురపాలక కార్యాలయానికి 17ఏళ్ల కిందట నూతన భవనం నిర్మించారు. అప్పటి నుంచి ఇప్పటికీ కౌన్సిల్ సమావేశాలతో పాటు కలెక్టర్ తదితర అధికారుల సమావేశాలకు కుర్చీలు, బల్లలు, మైకులను అద్దె విధానంలో వినియోగిస్తున్నారు.

● పురపాలక సభాభవనంలో సెంట్రల్ ఏసీ విధానం ఉండేది. కొద్ది మాసాల కిందట శ్లాబ్ లీకేజీ కావడంతో పీవోపీలు దెబ్బతిన్నాయి. సమావేశాలకు అనుకూలంగా లేకపోవడంతో చిన్నపాటి గదిలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. కౌన్సిల్ సభాభవనం ప్రస్తుతం రికార్డులను భద్రపరిచే గదిలా మారింది.

● కౌన్సిల్ సమావేశాలను నిబంధనల ప్రకారం నిర్వహించాలి. కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు ఆశీనులు కావడానికి కుర్చీలను అద్దె ప్రతిపాదికన తీసుకుంటున్నారు. ఇందుకు ప్రతి నెల రూ.27,000 నుంచి రూ.30,000 వెచ్చించాల్సి వస్తోంది. కుర్చీలు, బల్లలు ఏర్పాటుకు నాలుగేళ్ల కిందట టెండర్‌ను పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదు.

● జిల్లాలోని పురపాలక, నగర పంచాయతీలు కొన్నేళ్ల కిందట ఏర్పాటయ్యాయి. ఆయా ప్రాంతాల్లో కౌన్సిల్ సభా భవనం అసెంబ్లీ సమావేశ మందిరంలా ఆకర్షణగా ఏర్పాటు చేసుకున్నా ప్రొద్దుటూరులో పరిస్థితి మారడం లేదు.

త్వరలో పనులు ప్రారంభం

కౌన్సిల్ సభా భవనంలో పీవోపీని మార్చడం, భవనం శ్లాబ్ లీకేజీని గుర్తించేందుకు రూ.2 లక్షలతో టెండర్‌ను పిలిచారు. త్వరలో పనులు ప్రారంభిస్తాం. - సురేంద్రనాథరెడ్డి, పురపాలకసంఘం ఏఈ

బి.మఠానికి భక్తుల పాదయాత్ర

బ్రహ్మంగారిమఠం: కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా నుంచి కాలినడకన వచ్చిన భక్తులు గురువారం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కొన్నేళ్లుగా ఏటా పాదయాత్రగా వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నామని స్పష్టం చేశారు. అనంతరం నూతన మఠాధిపతి వెంకటాద్రి స్వామిని సన్మానించారు.


కర్ణాటక రాష్ట్రం నుంచి పాదయాత్రగా వచ్చిన భక్తుల బృందం

మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

ఆహ్వానపత్రాలను ఆవిష్కరిస్తున్న ఈవో రమణ, ఆలయ ఛైర్మన్ నారాయణరెడ్డి

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ నడిబొడ్డున ఉన్న శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవం సందర్భంగా ఆహ్వాన పత్రాలను గురువారం ఆలయ ఈవో రమణ, ఛైర్మన్ నారాయణరెడ్డిలు ఆవిష్కరించారు. శివరాత్రి ఉత్సవాలలో భాగంగా తెల్లవారుజామున 3 గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం భరతనాట్యం, స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ఉంటుందన్నారు.

కమ్యూనిటీ భవనం.. అలంకారప్రాయం

తొళ్లప్రొద్దుటూరు ఆర్అండ్ఆర్ కాలనీలో రూ.లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ భవనం ప్రారంభానికి నోచుకోకపోవడంతో అలంకారప్రాయంగా మారింది. దీంతో కంపచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగాయి. కొన్ని కిటికీ అద్దాలు పగిలిపోవడంతో భద్రత కొరవడింది. రూ.లక్షలు ఖర్చు చేసి నిర్మించిన కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకు చేరే అవకాశం ఉంది. - న్యూస్‌టుడే, కొండాపురం

మలుపు.. ప్రమాదాలకు పిలుపు

ప్రొద్దుటూరు గోపవరం నుంచి నక్కలదిన్నె మధ్యలో ప్రమాదకరమైన మలుపులున్నాయి. మితిమీరిన వేగంతో వెళ్లే వాహనాలు అదుపుతప్పితే ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. ఈ విషయమై ఆర్అండ్‌బీ డీఈ లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ మలుపులను గుర్తించి వేగ నిరోధకాలను ఏర్పాటు చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

పురాతన కట్టడం.. పరిరక్షిస్తే పదిలం

పురాతన కట్టడాలు చరిత్రకు సాక్ష్యం. ఆంగ్లేయుల కాలంలో రూపుదిద్దుకున్న కేసీ కాలువపై కట్టడాలు అనేకచోట్ల ఉన్నాయి. అయితే వాటి పరిరక్షణ కరవైంది. మైదుకూరు పురపాలక పరిధి మామిళ్లపల్లె సమీపంలో కట్టడంపై రావిచెట్లు పెరుగుతున్నాయి. నిర్లక్ష్యం చేస్తే చీలికలకు దారి తీసి లీకేజీతో దెబ్బతినే ప్రమాదం ఉంది. - న్యూస్‌టుడే, మైదుకూరు

అతిథి గృహం.. మరమ్మతులు శూన్యం

ముద్దనూరులోని అర్అండ్‌బీ అతిథి గృహం శిథిలావస్థకు చేరింది. కార్యాలయం పైపెచ్చులూడి పోవడంతో పాటు లోపల చంపట బండలు కుంగిపోయాయి. దీంతో భవనం నిరుపయోగంగా మారింది. ఈ విషయమై అర్అండ్‌బీ ఏఈ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామని నిధులు మంజూరు కాగానే పనులు చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, ముద్దనూరు

వ్యర్థాలకు నిప్పు.. పర్యావరణానికి ముప్పు

గోపవరం పంచాయతీ పరిధిలోని సంపద సృష్టి కేంద్రానికి సమీపంలో పాత టైర్లు, వ్యర్థాల కాల్చివేతతో పెద్ద ఎత్తున పొగ వ్యాపించింది. పర్యావరణ పరిరక్షణకు విఘాతం ఏర్పడుతోంది. ఖాళీ స్థలాల్లో వ్యర్థాలకు నిప్పు పెట్టడంపై ప్రకృతి ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

ఉప కారాగారాల పరిశీలన

జమ్మలమడుగు సబ్‌జైలులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బాబా పక్రుద్దీన్

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు, ప్రొద్దుటూరు ఉప కారాగారాలను సీనియర్ సివిల్ జడ్జి బాబా పక్రుద్దీన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఖైదీల యోగక్షేమాలు, కేసు వివరాలను తెలుసుకున్నారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు. ఉచిత న్యాయ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

గెలుపొందిన విద్యార్థులతో జవివే నాయకులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: సమాజంలోని మూఢ నమ్మకాలను పారదోలి సైన్స్‌పై అవగాహన పెంచడమే జన విజ్ఞాన వేదిక లక్ష్యమని ఆ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ చెప్పారు. గురువారం జమ్మలమడుగు పీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జవివే ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో సత్తా చాటిన వారికి బహుమతులు అందజేశారు. హెచ్ఎం శశికళ, జవివే జిల్లా అధ్యక్షుడు పల్లవోలు రమణ, విరసం సభ్యురాలు వరలక్ష్మి, ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గురు కుమార్ పాల్గొన్నారు.

'ఉనికి కోసమే కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు'

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్ ఉనికి కోసమే కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి ఆరోపించారు. స్థానిక తన కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకపోయినా మాజీ మంత్రి, వైకాపా నాయకుడు అంబటి రాంబాబు కుటుంబ సభ్యుల పరామర్శ పేరుతో హంగామా సృష్టించారన్నారు. 30 నిమిషాల్లో చేరాల్సిన ప్రయాణాన్ని 8 గంటలు చేసి ప్రజలకు అసౌకర్యం కల్పించి ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. గత వైకాపా పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి, సంక్షేమం, శాంతి భద్రతలు లేవన్నారు. నాయకులు కామిశెట్టి బాబు, రామునాయుడు, టప్పా బాషా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగారెడ్డి చిత్రంలో నాయకులు

క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

మాట్లాడుతున్న సీఐ విశ్వనాథ్‌రెడ్డి చిత్రంలో మానవతా సంస్థ సభ్యులు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: నైతిక విలువలు, క్రమశిక్షణ పాటిస్తూ కష్టపడితే ఉజ్వల భవిషత్తు ఉంటుందని ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎర్రగుంట్ల జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నైతిక విలువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో శివప్రసాద్, మానవతా సంస్థ నాయకులు రఘురాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కడపలో బీసీ సదస్సు 8న

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: కడపలో ఫిబ్రవరి 8వ తేదీన జరిగే బీసీ సదస్సును జయప్రదం చేయలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం ఎర్రగుంట్ల పార్టీ కార్యాలయంలో బీసీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో 143 వెనుకబడిన కులాల వారు ఉన్నట్లు తెలిపారు. స్థానిక సంస్థలలో బీసీలకు కేటాయించిన సీట్లను తగ్గించడంతో ఎక్కువ మంది పదవులు కోల్పోయే అవకాశం ఉన్నట్లు వివరించారు. రాష్ట్రంలో కుల గణన చేపట్టి అందుకు అనుగుణంగా సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నరసింహులు, రాధాకృష్ణ, నారాయణ, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: స్థానిక గోవిందమాంబ జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు సంపత్‌కుమార్ విద్యార్థినులకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.

బాలికలకు కళ్లద్దాల పంపిణీ

చాపాడు: చాపాడులోని కస్తూర్బా బాలికల పాఠశాలలోని విద్యార్థినులకు తెదేపా మండలశాఖ అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి కళ్లద్దాలు పంపిణీ చేశారు. గురువారం పాఠశాలలో వైద్యాధికారులు శివప్రసాద్‌రెడ్డి, చంద్రమౌళితేజ, తెదేపా నాయకులు అందజేశారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

చాపాడు: మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న యువతి అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. బుధవారం రాత్రి ఇంటి ఆవరణలో నిద్రిస్తున్నానని చెప్పింది. గురువారం తెల్లవారుజామున చూస్తే యువతి కనిపించలేదన్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

ప్రకృతి సేద్యం.. ప్రగతికి మార్గం

ఆదర్శంగా నిలుస్తున్న అన్నదాతలు

నూతన పద్ధతులు పాటిస్తూ సాగులో ముందుకెళ్తున్నారు పలువురు రైతులు. శాస్త్రవేత్తల సలహాలతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధిస్తున్నారు. ఇతరులకు సూచనలిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్న ఆదర్శ రైతులపై స్ఫూర్తిదాయక కథనం.
- న్యూస్‌టుడే ప్రొద్దుటూరు గ్రామీణ, ఎర్రగుంట్ల

సేంద్రియ ఎరువులతో సాగు చేస్తున్న చీనీ మొక్కలు

అయిదు అంచెల విధానంతో..

నాకున్న అయిదు ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాను. రైతులు ఆత్మహత్యల వైపు చూడకుండా ప్రకృతి వ్యవసాయంతో లాభసాటిగా మార్చాలన్నదే నా సంకల్పం. అయిదు అంచెల విధానంలో ఎకరాకు దాదాపు రూ.50 వేల ఖర్చుతో సుమారు రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు రాబడి సాధించవచ్చు.
- సాకే ఆంజనేయులు, కదిరివారిపల్లె, ఎర్రగుంట్ల మండలం

చీనీ మొక్కల సాగు

నాలుగేళ్లుగా 1.90 ఎకరాల విస్తీర్ణంలో 200 చీనీ మొక్కలను ప్రకృతి సేద్యంతో సాగు చేస్తున్నారు. ఇవే కాకుండా అవిసె, మామిడి, ఉసిరి మొక్కలను ఉపాధి హామీ నిధులతో సాగు చేస్తున్నాను. పసుపు, అరటి, జామ, దానిమ్మ, మునగ, నేరేడు, సపోట, మిర్చి, కూరగాయల సాగు చేస్తున్నాను. దేశీ ఆవుల నుంచి తయారు చేసిన ఘన, ద్రవ బీజామృతాలను వినియోగిస్తున్నాను.
- బసిరెడ్డి దస్తగిరిరెడ్డి, నక్కలదిన్నె, ప్రొద్దుటూరు మండలం

పశుగ్రాసం కొరత.. పాడిరైతు వెత

మైలవరం, న్యూస్‌టుడే: పశు పోషణకు గ్రాసం భారంగా మారింది. రబీ కింద సాగు చేసిన పంటలు ప్రస్తుతం చేతికొస్తున్నాయి. వీటిలో వరి, వేరుసెనగ పంటల నుంచే గ్రాసం అత్యధికంగా వస్తుంది. జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం, ముద్దనూరు, కొండపురం, ఎర్రగుంట్ల ప్రాంతాల్లోని పాడి పశు పోషకులు గ్రాసాన్ని అధిక ధరలకు కొనుగోలు చేసి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు యంత్రాలతో వరి కోతలు కోయడంతో ఎండుగడ్డి కొరత ఏర్పడి పాడి రైతులకు కష్టాలు తప్పడం లేదు.

● వరిసాగు జమ్మలమడుగు నియోజకవర్గంలో తక్కువగా ఉండడంతో ఇతర ప్రాంతాల నుంచి పశుగ్రాసం కొనుగోలు చేస్తున్నారు. 50 సెంట్ల పొలంలోని వరి గడ్డి రూ.26వేలు నుంచి రూ.30 వేల వరకు ధర పలుకుతోంది. గొర్రెలు, మేకల యజమానులు ట్రాక్టరు వేరుసెనగ గ్రాసాన్ని రూ.20 వేలకుపైబడి కొనుగోలు చేస్తున్నారు. ● జమ్మలమడుగు డివిజన్‌లో ఆవులు, ఎద్దులు(18,468), గేదెలు (1,46,679), గొర్రెలు (3,84,592), మేకలు (1,25,369) ఉన్నాయి.

రాయితీ విత్తనాలతో మేలు

పశుగ్రాసం పెంపకానికి ప్రభుత్వం 'హరిత గోపాలం' పథకం కింద ప్రోత్సాహం అందిస్తోంది. 5 ఎకరాల్లోపు పొలం ఉండి జాబ్ కార్డు కలిగిన వారు 25 సెంట్ల నుంచి ఎకరా వరకు సాగు చేసుకోవచ్చు. ఉచితంగా విత్తనాలు పంపిణీ చేసి, గడ్డి పోషణకు రెండేళ్లకు రూ.56,488 ప్రోత్సాహంగా అందజేస్తారు. సాగు చేసుకోవాలనుకునేవారు సమీప రైతు సేవా కేంద్రం లేదా పశు వైద్య కేంద్రంలో సంప్రదించాలి. - డాక్టరు శ్రీధర్‌రెడ్డి, సహాయ సంచాలకులు, జమ్మలమడుగు డివిజన్

రక్షిత తాగునీటికి ఆందోళన

ధర్నా చేస్తున్న కౌన్సిలరు ఇర్ఫాన్ బాషా, నాయకులు

ప్రొద్దుటూరు గ్రామీణ, పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక పురపాలక పరిధిలోని 10, 11, 12, 13 వార్డుల్లో కాలం చెల్లిన గొట్టాలకు ప్రత్యామ్నాయంగా కొత్త పైపులైన్లను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా డిమాండు చేశారు. రక్షిత జలాన్ని సరఫరా చేయాలని కోనేటి కాల్వవీధి కూడలిలో పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. కలుషిత నీటి సరఫరాతో తాగేందుకు, కనీస అవసరాలకు వినియోగించలేని విధంగా దుర్వాసన, చర్మవ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు మండిపడ్డారు. కౌన్సిల్ సమావేశాల్లో కొత్తగా గొట్టాలు ఏర్పాటు చేయాలని అధికారులను ప్రశ్నిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీదేవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, డీసీసీ కార్యదర్శి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

తప్పులకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటాం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ఈ నెల రెండో తేదీ జమ్మలమడుగు డిపోనకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సులో విశ్రాంత ఆర్మీ ఉద్యోగి చనిపోయిన ఘటన చాలా బాధాకరమని అలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని డీఎం సుబ్బమ్మ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఆమె మాట్లాడుతూ రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రొద్దుటూరులో బస్సెక్కారని కన్నెలూరు దిగాల్సిన ఆయన పాత బస్టాండ్‌లోనూ దిగలేదని చెప్పారు. బస్సు డిపోనకు చేరుకోగా డ్రైవర్ గుర్తించి దిగాలని చెప్పగా కాసేపటికి దిగుతానని చెప్పడంతో ఆయన వెళ్లిపోయారు. మూడో తేదీ తెల్లవారుజామున బస్సును శుభ్రం చేసేందుకు వెళ్లిన సిబ్బంది ఎవరికీ చెప్పకుండా మృతదేహాన్ని కిందకు దించేసినట్లు విచారణలో తేలిందన్నారు. అద్దె బస్సుల డ్రైవర్లు, యజమానులతో సమావేశం నిర్వహించి మళ్లీ ఇలాంటి పొరపాట్లు జరగకుండా హెచ్చరికలు జారీ చేశామన్నారు.

బస్సు సర్వీసులు పెంచాలని వినతి

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: జమ్మలమడుగు- ప్రొద్దుటూరు మధ్యలో ఉన్న గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికే వచ్చే పాఠశాల, కళాశాలల విద్యార్థులకు ఆర్డినరీ బస్సు సర్వీసులను పెంచాలని గురువారం డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డిపో మేనేజర్ సుబ్బమ్మకు వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల బస్సు పాసులకు అనుగుణంగా సర్వీసులు లేకపోవడంతో నాన్‌స్టాప్ బస్సుల్లో అదనంగా డబ్బులు చెల్లించి ప్రయాణించాల్సి వస్తోందన్నారు. నాయకులు సుబహాన్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలి

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను చెల్లించాలని సీఐటీయూ పట్టణ గౌరవ అధ్యక్షుడు ఏసుదాసు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కనీసవేతనం రూ.16 వేలు ఇవ్వాలన్నారు. సీఐటీయూ పట్టణ ఉపాధ్యక్షుడు వినయ్‌కుమార్, నాయకులు బాషా, చంటి, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్‌లో విజయం సులభమే

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: సివిల్స్ పరీక్షలో విజయం సాధించడం సులభమేనని విశ్రాంతి ఐఏఎస్ అధికారి వీఎన్ విష్ణు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. సివిల్స్ పరీక్ష అనగానే కొందరు సాధించలేమనే అపోహలో ఉంటారని కానీ సులభమేనన్నారు. చాపాడు మండలం నక్కలదిన్నెకు చెందిన తాను 1982లో ఐఏఎస్ సాధించి వివిధ హోదాల్లో పనిచేసినట్లు వివరించారు. రాయలసీమ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించాలన్నదని తన లక్ష్యమని అందుకు కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. దాదాపు 31 మంది విద్యార్థులకు మెంటర్‌గా వ్యవహరిస్తే 12 మంది సివిల్స్‌లో విజయం సాధించినట్లు వివరించారు. యువత ముందుకొస్తే ఉచితంగా కోచింగ్ అందిస్తానని ఆయన వెల్లడించారు.

తెదేపా మండల అధ్యక్షుడిగా బయపురెడ్డి

పెద్దముడియం, న్యూస్‌టుడే: తెదేపా పెద్దముడియం మండల అధ్యక్షుడిగా సుద్దపల్లె గ్రామానికి చెందిన కాటసాని బయపురెడ్డి నియామకం అయ్యారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పజెప్పినందుకు తెదేపా జిల్లా అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

జన్మదిన శుభాకాంక్షలు

సౌమ్యులు, మృదుస్వభావి, అకుంఠిత దీక్షాపరులు, శ్రీ అమృత్ మిల్క్ డైరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి.సంకేత్ కుమార్‌రెడ్డి సార్ గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ పి.సంకేత్‌కుమార్‌రెడ్డి గారు
మేనేజింగ్ డైరెక్టర్,
శ్రీ అమృత్ మిల్క్ డైరీ, మైదుకూరు.
యన్.సూరిబాబు
అమృత్ మిల్క్ ట్రాన్స్‌పోర్టర్ & డిస్ట్రిబ్యూటర్
మైదుకూరు, సెల్: 9573050559.

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

27, 28 తేదీల్లో యూటీయూసీ రాష్ట్ర మహాసభలు

కడప విద్య, న్యూస్‌టుడే : హిందూపురంలో ఫిబ్రవరి 27, 28 తేదీల్లో యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (యూటీయూసీ) రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానిక ఆర్ఎస్‌పీ కార్యాలయంలో పీఎస్‌యూ, ఆర్‌వైఎఫ్ రాష్ట్ర నాయకుడు సుబ్బరాయుడు, కల్యాణ్ ఆధ్వర్యంలో మహాసభల కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగం, కనీస వేతనాల అమలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల వల్ల కార్మికులు పడుతున్న ఇబ్బందులు, ప్రైవేటీకరణ విధానాల కారణంగా కార్మికుల, ఉద్యోగుల భద్రతకు ఏర్పడుతున్న ముప్పు వంటి ప్రధాన అంశాలపై మహాసభల్లో సమగ్రంగా చర్చిస్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపి, ఆనంద్, అయ్యన్న, నరేంద్ర, అయ్యస్వామి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమను సస్యశ్యామలం చేయడమే లక్ష్యం

కడప చిన్నచౌకు: వైకాపా వలె కూటమి ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేయదని తెదేపా నగర అధికార ప్రతినిధి జిలానీబాషా అన్నారు. రాయలసీమను సస్యశ్యామలం చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. గురువారం కడప ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా అసత్యప్రచారాలను ప్రజలు నమ్మరన్నారు. కూటమి ప్రభుత్వంపై నిందలు వేయడం తగదన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ప్రాజెక్టులకు వెచ్చించారన్నారు. 2014-19లో రూ.12వేల కోట్లు, ఈ రెండేళ్ల కాలంలో రూ.4వేల కోట్లు ప్రాజెక్టులపై వెచ్చించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. రాయలసీమ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వైకాపా పలు పోరాటాల పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు జయకుమార్, వరప్రసాద్, రహమాన్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం : రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (రూపాయల్లో) ఇలా...బంగాళదుంప-35, క్యాబేజీ-30, క్యారెట్-40, బీన్స్-40, బీట్‌రూట్-35, కీర-40, దోస-40, దొండకాయలు-45, ముల్లంగి-30, అల్లం-80, క్యాలీఫ్లవర్-25, క్యాప్సికం-60, టమాటా-12, మిరపకాయలు 30, వంకాయలు-20, బెండకాయలు-40, బీర-40, కాకర-40, మటి క్యాయ-40, చిక్కుడు-30, అలసందకాయలు-30, ఆనపకాయలు-40, ఉల్లిపాయలు-25.

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

వేంపల్లె : వేంపల్లె ఎస్ఐగా తాహీర్ హుస్సేన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న మోడీ రంగారావు బదిలీపై గ్రామీణ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆళ్లగడ్డ ఎస్ఐ తాహీర్ హుస్సేన్‌ను వేంపల్లెకు బదిలీ చేశారు.

ఇకపై పాలిసెట్ పులివెందులలోనే..

సింహాద్రిపురం : పదో తరగతి చదువుతున్న విద్యార్థులు పాలిసెట్ పరీక్షలు రాసేందుకు దూర ప్రాంతాల్లోని కేంద్రాలకు వెళ్లేందుకు ఇక అవసరం లేదని సింహాద్రిపురం పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్ తెలిపారు. సింహాద్రిపురం, లింగాల, తొండూరు, కొండాపురం, వేంపల్లె, వీరపునాయునిపల్లె, సమీప మండలాల్లోని సుమారు 2 వేల మంది విద్యార్థులకు పులివెందులలోని అహోబిలాపురం ప్రభుత్వ పాఠశాల, ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో పాలిసెట్ పరీక్ష సెంటర్ ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గుర్తించి దరఖాస్తు సమయంలో నమోదు చేసుకోవాలని కోరారు.

ఘనంగా సంకటహర చతుర్థి పూజలు

పులివెందుల, న్యూస్‌టుడే: పట్టణంలో గురువారం సంకటహర చతుర్థి పూజలు ఘనంగా జరిగాయి. వినాయక స్వామి ఆలయం, కదిరి రోడ్డులోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయం, శ్రీమల్లేశ్వరస్వామి ఆలయంలోని మహాగణపతికి సహస్రనామార్చన, వివిధ రకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకాలు, నిర్వహించారు. అనంతరం స్వామివారికి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించారు. మహిళలు నేతి దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు.

అలంకరణలో మహాగణపతి

రిమ్స్‌కు నిర్లక్ష్యపు జబ్బు

• చికిత్స చేస్తేనే రోగులకు వైద్యసేవలు

సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే : రిమ్స్ ఆసుపత్రి అధికార యంత్రాంగానికి నిర్లక్ష్య జబ్బు పట్టింది. వారు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో కొందరు విభాగాధిపతులు, వైద్యులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారు. ఫలితంగా జిల్లా నలు మూలల నుంచి వస్తున్న పేదలు మంది రోగులకు వైద్యం సకాలంలో అందడంలేదు.

వైద్య సేవలు గగనం

డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) ఆదేశాల మేరకు వైద్యులు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యులు ఓపీ విభాగంలో ఉండి రోగులకు వైద్య సేవలందించాల్సి ఉంది. రోగులకు అన్ని విభాగాల్లో ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ వైద్యులు, హౌస్ సర్జన్లు అందుబాటులో ఉండి రోగులకు వైద్యం చేయాలి. అయితే కొన్ని విభాగాల్లో పీజీలు తప్ప ఇతర వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. ఉన్నా వైద్యం చేయకుండా పక్క సీట్లో కూర్చుని కబుర్లతో కాలక్షేపం చేస్తూ పీజీ వైద్యులతో వైద్యం చేయిస్తున్నారని రోగులు మండిపడుతున్నారు. ఓపీలోని కొన్ని విభాగాల్లో పీజీ, హౌస్ సర్జన్లు తప్ప మిగిలిన వైద్యులు రోగులను ముట్టుకోవడం లేదని, రోగుల నాడీ పట్టుకున్న పాపాన పోలేదని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జనరల్ సర్జరీ ఫీమేల్ విభాగంలో వైద్యులున్నా చూడక పోవడంతో వైద్యం కోసం గంటల తరబడి నిరీక్షిస్తున్న మహిళా రోగులు

పర్యవేక్షణ గాలికి..

ఓపీలో, పీజీ విభాగాల్లో వైద్యులు, ఇతర సిబ్బంది ఉన్నారా..? రోగులకు వైద్యం చేస్తున్నారా..? అని నిత్యం పర్యవేక్షించాల్సిన ఆసుపత్రి ఉన్నతాధికారులు తమ కార్యాలయాలకే పరిమితమయ్యారనే విమర్శలున్నాయి. పర్యవేక్షణ గాలికొదిలేశారు. త్వరలో ఉద్యోగ విరమణ చేస్తున్న.. ఎవరు ఎట్లాపోతే మాకేం అన్నట్లుగా కొందరు వ్యవహరిస్తున్నారని ఆసుపత్రి వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో కొందరు వైద్యులు, సిబ్బంది తమకు ఇష్టం వచ్చినట్లు విధులు నిర్వహిస్తున్నారు.

ఛైర్మన్ స్పందిస్తేనే..

కొందరు వైద్యులు, సిబ్బంది తీరును రిమ్స్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా స్పందించలేదు. ఆసుపత్రి ఛైర్మన్, జిల్లా కలెక్టర్ స్పందించి రిమ్స్ ఆసుపత్రిని పట్టిపీడిస్తున్న జబ్బును వదిలించాలని రోగులు, వారి సహాయకులు కోరుతున్నారు. కలెక్టర్ తరచూ ఆసుపత్రిని తనిఖీ చేస్తే ఇక్కడి ఉన్నతాధికారుల్లో చలనం వస్తుందని, ఫలితంగా రోగులకు సక్రమంగా వైద్యం అందుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కలెక్టర్‌కు నివేదిస్తా..

కడప రిమ్స్ సూపరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఇద్దరూ నిరంతరం పరిశీలన చేపట్టి విధుల్లో లేని వైద్యులపై, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ వారు ఆసుపత్రిలో తిరిగిన సందర్భాలు లేవు. దీంతో ఎవరికి వారు యమునా తీరు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇక్కడి పరిస్థితులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాను. - రంగస్వామి, రిమ్స్ పరిపాలన అధికారి

సమతుల ఆహారంతోనే ఆరోగ్యం

పులివెందుల, న్యూస్‌టుడే: సమతుల ఆహారంతో ఆరోగ్యంగా ఉండొచ్చని పులివెందుల ఎంఈఓ-2 రామనాయుడు, ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి అన్నారు. పట్టణంలోని సత్రం పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను ఆయన ప్రారంభించారు. చిన్నారుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. చిన్నారులు తయారుచేసిన ఆహార పదార్థాలను ఎంఈఓ పరిశీలించి, ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సీఆర్పీ సుమలత, ఉపాధ్యాయులు సూర్యనారాయణరెడ్డి, సుమాంజలి, శిరీష, పాల్గొన్నారు.

పిల్లలు తయారుచేసిన ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ఎంఈఓ-2 రామనాయుడు

130 మంది ఉద్యోగాలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో కందుల చంద్రఓబుల్ రెడ్డి

మారుతీనగర్ : స్థానిక కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ హైదరాబాద్ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 4వ సంవత్సరం విద్యార్థులు 130 మంది ఎంపికైనట్లు కందుల గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సెక్రటరీ డాక్టర్ కందుల చంద్రఓబుల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రసాద్ తెలిపారు. వారిని అభినందించారు. డీన్ ఇండస్ట్రీ రిలేషన్స్ వేణుగోపాల్, డీన్ ప్లేస్‌మెంట్ అండ్ ట్రైనింగ్ నాగరాజు, పలు విభాగాధిపతులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలు వమ్ము చేయొద్దు

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే : విద్యార్థులు మంచి నడవడిక అలవర్చుకుని.. కష్టపడి చదివి తల్లిదండ్రులకు, జిల్లా కేజీబీవీకి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి సూచించారు. రూ. 1.64 కోట్లతో నిర్మించిన పెండ్లిమర్రి కేజీబీవీలో జూనియర్ కళాశాల నూతన భవనాలను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా బాగా చదువుకుని భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకునేలా ప్రణాళిక రూపొందించుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీసీ ప్రేమంతకుమార్, జీసీడీఓ ఆరోగ్యమేరీ, కేజీబీవీ ప్రిన్సిపల్ సరస్వతి, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, తహసీల్దారు అనురాధ, సీఐ చల్లని దొర, తెదేపా మండల సమన్వయకర్త గంగిరెడ్డి, చీమలపెంట సర్పంచి ప్రతాప్‌రెడ్డి, నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నాగమల్లారెడ్డి, చెంద్రాయుడు, ఆంజనేయులు, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి

ఉద్యోగుల సమస్యలపై వినతి

అరవిందనగర్ (కడప): ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్యరెడ్డికి వినతి పత్రం అందజేశారు. గురువారం కడపలోని కమలాపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన్ను కలిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రఘురామనాయుడు, కార్యదర్శి కృష్ణ ప్రసాద్ వివరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నాగరాజు, సుమలత తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల విఘాతానికి వైకాపా కుట్రలు

అరవిందనగర్ (కడప) : రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించేలా వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన బ్యాచ్ కుట్రలు పన్నుతోందని శాసన మండలి సభ్యుడు సి.రామచంద్రయ్య ఆరోపించారు. గురువారం కడపలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా హయాంలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందన్నారు. ఇప్పుడు రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తుంటే వైకాపా అడ్డు తగులుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచకాలు సృష్టించి పెట్టుబడులు రానీయకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రస్తుతం చంద్రబాబునాయుడు అనుభవం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతోందని, ఆర్థికంగా మెరుగైన పరిస్థితి నెలకొంటున్నారన్నారు. రాష్ట్రంలో రౌడీలను పెట్టుకుని జగన్‌మోహన్‌రెడ్డి నడిపిన పాలనను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రానికి రావాల్సిన మరిన్ని సంక్షేమ పథకాలు వస్తాయని, అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందనడంలో సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న శాసనమండలి సభ్యుడు రామచంద్రయ్య, చిత్రంలో హరిప్రసాద్

స్థానిక సంస్థలకు సిద్ధం కండి

అరవిందనగర్ (కడప) : రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ నాయకులు సన్నద్ధంగా ఉండాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఓబయ్య, జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప, బాధ్యులు జయరాం, బాలచంద్ర పిలుపునిచ్చారు. గురువారం కడపలోని ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాడారు. బీఎస్పీ కాలమానిని ఆవిష్కరించారు. నాయకులు బేబీ, రవికుమార్, లావణ్య, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహోత్తర కార్యం

అరవిందనగర్ (కడప): అన్నదానం మనిషిలోని మంచి తనాన్ని పెంచే మహోత్తర కార్యమని తెలుగుదేశం పార్టీ కోశాధికారి, శ్రీసాయి యువజన సేవా సంఘం ఛైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం కడపలోని ప్రేమాలయ వృద్ధాశ్రమంలో మలిరెడ్డి సుబ్బారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని అన్నదానం చేపట్టారు. పేదలను ఆదుకోవడంలో మానవత్వం ఉంటుందన్నారు. నాయకులు కృష్ణారెడ్డి, శివశంకర్, భాస్కర్‌రెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న తెదేపా నాయకుడు మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

కూడలిలో గుంత.. రాకపోకలకు చింత

పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో ఉన్న గుంతతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రింగురోడ్డు కూడలి కావడంతో వాహనదారులు ఆ గుంతపైనే వెళ్లాల్సి వస్తోంది. ఇప్పటికే ఇక్కడ కొంత మంది అదుపుతప్పి తీవ్ర గాయాలపాలయ్యారని స్థానికులు చెబుతున్నారు. ఈ మధ్యనే భార్య, భర్తలు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదుపుతప్పి గాయలపాలయ్యారు. ఈ గుంత వల్లే వాహనదారులు అదుపుతప్పి కిందపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి ఇక్కడ ఏర్పడిన గుంతకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పులివెందుల**

వృక్షో రక్షితి.. రక్షితః

చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని విద్యుత్తు శాఖ అధికారులు గుర్తించారు. సింహాద్రిపురం - పులివెందుల ప్రధాన రహదారిలో నిడివెలగల గ్రామం నుంచి కొత్తగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్తు లైన్‌కు చాలా ప్రాంతాల్లో చెట్లు అడ్డుగా వచ్చాయి. ఏళ్లనాటి చెట్లను తొలగించడం మంచిది కాదని భావించి అవకాశం ఉన్న చోట చెట్ల కొమ్మలను మాత్రమే తొలగించి లైన్ ఏర్పాటు చేశారు. అలాగే కొమ్మలు మాత్రమే తొలగించి చెట్ల మధ్యలో స్తంభాలు ఏర్పాటు చేసి తీగలను అమర్చారు. రహదారిపై ప్రయాణికులకు నీడనిస్తున్న పాతకాలం నాటి చెట్లను తొలగించకుండా ఉంచడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, సింహాద్రిపురం

పంట కాలువ ప్రక్షాళన..!

మైలవరం ప్రాజెక్ట్ నుంచి కమలాపురానికి నీళ్లు వచ్చే ప్రధాన కాలువ అంతా పిచ్చి మొక్కలు, జంబు పెరిగి నీరు పారని పరిస్థితి ఏర్పడింది. నీరు పారక రైతులు ఇబ్బందులు పడ్డారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ కాలువలో పూడిక, చెట్ల తొలగింపు పనులు చేపట్టలేదు. ఫలితంగా నేడు కాలువ కనిపించనంతగా జంబు, కంపచెట్లు పెరిగిపోయాయి. ప్రస్తుతం వచ్చిన కూటమి ప్రభుత్వం పంట కాలువ ప్రక్షాళనకు పూనుకుంది. 50 కిలోమీటర్ల కాలువను పొక్లెయిన్‌తో పూడికతో పాటు జంబును తొలగిస్తున్నారు. ఏళ్లుగా కాలువలో పేరుకుపోయిన పూడిక, చెట్లు తొలగిస్తుండటంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. **- ఈనాడు, కడప**

నకిలీ సర్టిఫికెట్లతో కొలువులు

సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే : రిమ్స్ ఆసుపత్రిలో పని చేసే పలువురు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొంది అర్హులైన వారి పొట్టకొడుతున్నారని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ ఆరోపించారు. గురువారం స్థానిక ఏఐవైఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిమ్స్ అధికారులు తక్షణం స్పందించి సర్టిఫికెట్లను పునఃపరిశీలన చేసి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, భరత్, మునిరత్నం పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: పొలతల శైవ క్షేత్రంలో ఈనెల 14 నుంచి జరిగే మహాశివ రాత్రి ఉత్సవాలకు ఆలయ కమిటీ ఛైర్మన్ రాజారెడ్డి, ఈవో కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో ఉత్సవ ఏర్పాట్ల పనులు చురుగ్గా సాగుతున్నాయి. వాహనాల పార్కింగ్, క్యూలైన్లు ఏర్పాట్ల పనులను జేసీబీలతో శుభ్రం చేయిస్తున్నారు.

మహారాజశ్రీ ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No.38/2025
OS No.149/1983

1. M. Annaiah having died Rep. by his grandson M.Mohan Kumar, S/o Muniraju, aged about 50 years, business residing at D.No. 14/410, Prakasam Street, Madanapalli Town, Annamayya Dist.
2. D. Gurumurthy having died his L.R 5th D.Hr.
3. D.R. Sundara Raj S/o Rangaiah Chetty, aged about 85 years, Hindu, Business, residing at B.K.Palli, Madanapalli town, Annamayya Dist. (died)
4. B.Narasimhulu Chetty, S/o Venkata Narayana Chetty, aged about 90 years, Hindu, Business, residing at Nehru Bazaar, Madanapalli town, Annamayya Dist. (died)
5. D.S.R.Prasad, S/o Gurumurthy, aged about 70 years, Hindu, business, residing at D.No.11/174, Sepoy Street, Madanapalli Town, Annamayya Dist. (died). - D.Hr.

Vs

M.Sogra Khathun, W/o S.M.Ghouse Mohiddin, aged about 87 years, Muslim, Business, Proprietrix of Rahath Talkies, Kadapa, residing at D.No.20/3.17, Co-Operative Colony, Kadapa City (died). - J.Dr.

నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా డి. హెచ్. ఆర్. జే. డి. ఆర్. అయిన ఎం. సోగ్రాఖాతున్ భర్త ఎస్. ఎం. గౌస్ మొహిద్దీన్ పైన క్రింద తెలిపిన షెడ్యూలు ఆస్తిని వేలం వేసి తనకు రావలసిన సైకమును రాబట్టుకొనుటకు పైకేసు వేసియున్నారు. సదరు ఎం. సోగ్రాఖాతున్ చనిపోయినందున, ఆమెకు వారసులు ఎవరూ లేనందున క్రింది షెడ్యూలు ఆస్తిని వేలం వేయుటకు ఎవ్వరికైన ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు నందు 13.02.2026వ తేదీన ఉదయం 10.30 గం॥లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును.

SCHEDULE

Item No.1:- House property situated in Kadapa Municipal Corporation, Kadapa City bearing Old D.No.4/134-D, New D.No.4/506 situated in Ayyaswamy Pillai Street, Kadapa situated in D.No. 4/506, bounded by
East: Road, **West:** Site in plot No.48, **South:** Road, **North:** Sit in plot No.46 Admeasuring East to West : 50 links or 10.06 Mts, South to North : 80 links of 16.09 Mts.
Along with right to egress and ingress through rasthas on East and Southern side and with all easementary rights.
Value of the property is Rs.5,00,000/-
Item No.2:- Circar punji D.No.8 of an extent of Ac.0.36 cents and in circar punji D.No.9 to an extent Ac.1.56 cents total Ac.1.92 cents in one plot with the Cinema Hall under the name and style of the Rahath Picture Palace, total construction, after the mortgage deed any further construction with Cinema Projector and all other Mechanary, furniture, Electrical equipments and Etc., is bounded by
East: Jayasree theatre, **West:** Buggavanka canal, **North:** Public Road, **South:** Prathap Cine theatre.
Value of the property is Rs.5,00,000/-

By order of the Court
ఇట్లు : **టి.రామలింగేశ్వరరాజు**
న్యాయవాది, కడప.

హుండీ ఆదాయం రూ.4.26 లక్షలు

వేంపల్లె, న్యూస్‌టుడే: వేంపల్లెలోని వృషభాచలేశ్వర ఆలయాల అనుబంధ ఆలయాల హుండీ ఆదాయం ద్వారా రూ. 4.26లక్షలు సమకూరింది. ఈ మేరకు దేవాదాయశాఖ, ప్రొద్దుటూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆలయ ఈవో సుభాష్ నేతృత్వంలో మూడు ఆలయాల హుండీలను గురువారం లెక్కించారు. ఎద్దులకొండ వృషభాచలేశ్వర ఆలయ హుండీల ద్వారా రూ. 1.46 లక్షలు, మెయిన్‌బజార్‌లోని ఆంజనేయస్వామి ఆలయ హుండీ ద్వారా రూ. 52వేలు, నాలుగురోడ్ల కూడలిలోని వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ద్వారా రూ. 2.27 లక్షలు సమకూరింది. ఆలయకమిటీ ఛైర్మన్ పీవీరమణ, అర్చకుడు హరిప్రవీణ్, పాలకమండలి సభ్యులు రామయ్య, జ్యోతి, రాజమ్మ పాల్గొన్నారు.

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న అధికారులు, సిబ్బంది

పల్లెలకు పనుల పండగ

● రూ.4.87 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం

వల్లూరు, న్యూస్‌టుడే : కడప - తాడిపత్రి ప్రధాన రహదారి నుంచి తోల్లగంగన్నపల్లె వరకూ పల్లె పండగ కింద రూ. 20 లక్షలతో సిమెంటు రహదారి నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. పల్లె పండగ 2.0 కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతో గ్రామీణ రోడ్లకు మహర్దశ చేకూరుతోంది. ఇంతకాలం రహదారి సౌకర్యాలకు నోచుకోని గ్రామాలు, సిమెంటు రోడ్డుకు నోచని కాలనీలు, శివారు గ్రామాలకు ఆ సదుపాయం సమకూరుతోంది. రోడ్లన్నీ గుంతలతో అధ్వానంగా ఉండటంతో రాకపోకలకు గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. పల్లె పండగ కింద సిమెంటు రోడ్లు నిర్మిస్తుండటంతో రాకపోకల్లో ప్రజలు పడిన సమస్యలన్నీ తొలిగిపోనున్నాయి. అలాగే పల్లెల రూపురేఖలు మారనున్నాయి. పల్లె పండగ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వారం కిందట ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి వల్లూరులో రూ. 50 లక్షలతో మూడు చోట్ల సిమెంటు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండల వ్యాప్తంగా 14 పంచాయతీల పరిధిలో. . 82 ప్రదేశాల్లో.. పల్లె పండగ 2.0 కింద రూ. 4.87 కోట్ల నిధులతో సిమెంటు రహదారులు నిర్మిస్తున్నట్లు ఎంపీడీవో రఘురామ్ చెప్పారు. ఈ నెలాఖరులోపు పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయన్నారు. తోల్లగంగన్నపల్లె వద్ద స్థానిక నాయకుడు శివకేశవరెడ్డి ఆధ్వర్యంలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నిర్మాణ పనులను గురువారం పీఆర్ ఏఈ ప్రశాంత్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. సిమెంటు రహదారి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అంబవరం వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న కూలీలు

వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : జాతీయస్థాయి యూత్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన క్రీడాకారుడు ఏ.పృథ్వీ రజత పతకం గెలుపొందారు. పోటీలు గురువారం ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో ముగిశాయి. పృథ్వీ 56 కిలోల విభాగంలో సత్తా చాటాడని విశాఖకు చెందిన వెయిట్ లిఫ్టింగ్ రిఫరీ కంచరాన సూర్యనారాయణ తెలిపారు.

పృథ్వీతో సూర్యనారాయణ తదితరులు

అనుమానాస్పద మృతి

పులివెందుల, న్యూస్‌టుడే: మండలంలోని కనంపల్లె నామాలగుండు సమీపంలో జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనులకు వచ్చిన పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన కృష్ణ ఘోష్(38) అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. బుధవారం అర్ధరాత్రి జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో ఒక చోట అనుమానాస్పదంగా పడి ఉండడాన్ని తోటి వారు గమనించారు. చికిత్స నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీనిపై బంధువు ప్రకాశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడి బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసినట్లు పట్టణ సీఐ సీతారామిరెడ్డి తెలిపారు.

అరటి తోట దగ్ధం

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల పురపాలక పరిధిలోని వెంకటాపురం గ్రామ పొలాల్లోని అరటి తోట దగ్ధమైంది. వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు మహేంద్రనాయుడు అరటి తోటకు గురువారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. విషయం తెలుసుకున్న రైతు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో పంటతోపాటు డ్రిప్ పరికరాలు కాలిపోయాయి. దీంతో రూ. 80వేలు దాకా నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయారు.

మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఇల్లు కూల్చిన ఘటనలో అయిదుగురి అరెస్ట్

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో జనవరి 26వ తేదీ ఇల్లు కూల్చిన ఘటనలో గురువారం అయిదుగురిని అరెస్టు చేసినట్లు సీఐ చిన్నపెద్దయ్య తెలిపారు. ఎర్రముక్కపల్లెకు చెందిన భారవి, భాస్కర్ అనే అన్నదమ్ములకు చెందిన ఇంటిని కొందరు పొక్లెయిన్‌తో కూల్చివేశారు. బాధితులిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. దర్యాప్తులో భాగంగా కడపకు చెందిన శివారెడ్డితో పాటు మరో నలుగురిని అరెస్టు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. ఇల్లు కూల్చిన ఘటనలో ప్రధాన నిందితుడి కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు తెలిపారు.

చోరీలతో రైతుల బెంబేలు

తొండూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని భద్రంపల్లె గ్రామంలో ఒక వారంలోనే మూడుసార్లు వ్యవసాయ సంబంధిత సామగ్రి చోరీలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఇప్పటికే 14 బోర్ల తీగలు, 5 స్టార్‌బాక్స్‌లు, 3 మోటార్ల దుండగులు చోరీ చేశారు. వరుస చోరీలతో రైతులు లబోదిబోమంటున్నారు. ఒకే గ్రామంలో ఇలా పదే పదే చోరీలు జరుగుతున్నా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నాతాధికారులు చొరవ చూపాలని రైతులు సుబ్బారెడ్డి, రజినీకాంత్‌రెడ్డి, రమణారెడ్డి, అనిల్ కోరుతున్నారు. దీనిపై ఎస్ఐ ఘనమద్దిలేటి మాట్లాడుతూ రాత్రి సమయంలో గ్రామాల్లో నిఘా పటిష్టం చేస్తామని చెప్పారు.

రేపు నగర సమస్యలపై రౌండ్‌టేబుల్ సమావేశం

కడప విద్య, న్యూస్‌టుడే : కడప నగరాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు ప్రెస్‌క్లబ్‌లో నగరంలో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్న ఆ వేదిక కన్వీనర్ కుమారస్వామిరెడ్డి, కోకన్వీనర్ రామకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగర అభివృద్ధిని కోరుకునే వారందరూ హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

బేస్‌బాల్‌లో విద్యార్థి ప్రతిభ

లింగాల, న్యూస్‌టుడే: పార్నపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి నాగచైతన్య బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. జనవరి 30వ తేదీ నుంచి ఈనెల 3వతేదీ వరకు దిల్లీలో జరిగిన జాతీయ స్థాయి అండర్-19 పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఆడి సత్తాచాటాడు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు గురువారం అభినందిచారు.

నాగచైతన్యను అభినందిస్తున్న ఉపాధ్యాయబృందం

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu